సత్యం శివం సుందరమ్

1352

॥ శ్రీరామ ॥

మహాకవి శ్రీ తులసీదాస విరచిత

శ్రీ రామచరిత మానసము

(ఆంధ్రానువాదము)

श्रीरामचरितमानसम् सटीकम् (तेलुगु)

హిందీటీకా

శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్

తెలుగు అనువాదము

డాక్టర్ యం. కృష్ణమాచార్యులు
M.A., M.Ed., Ph.D

డాక్టర్ గోలి వేంకటరామయ్య
భాషాప్రవీణ M.A., Ph.D

గీతాప్రెస్, గోరఖ్‌పూర్

నివేదన

'శ్రీరామచరితమానసము'నకు కేవలము హిందీసాహిత్యమునందే గాక విశ్వసాహిత్యమునందును అత్యున్నత స్థానము గలదు. ఇందు ఉత్తమకావ్యలక్షణములన్నియు విలసిల్లుచున్నవి. ఇది నవరసభరితము, సర్వాంగ సుందరము. ఇందు ప్రస్తావింపబడిన గార్హస్థ్యజీవనము, రాజధర్మములు ఆదర్శప్రాయములు. ఇందు పేర్కొనబడిన భక్తి, జ్ఞాన, త్యాగ, వైరాగ్య, సదాచారములను గూర్చిన ఉపదేశములు సర్వోన్నతములు. ఇవి ఆబాలగోపాలమునకును అత్యంతోపయోగకరములు. భగవంతునియొక్క సగుణసాకారతత్త్వములు, ఆయన గుణప్రభావవిశేషములు, భక్తి తత్త్వ రహస్యములు సరళ సుందర శైలిలో తెలుపబడినవి. కనుక ఈ కావ్యము పండితులనూ పామరులనూ ఆనందింపజేయును, సంపన్నులనూ, నిరుపేదలనూ ఆకర్షించును. గృహస్థులును, సన్న్యాసులును, స్త్రీలును, పురుషులును, బాలురును, వృద్ధులును అందఱును మక్కువతో దీనిని పఠింతురు. భక్తి జ్ఞాన వైరాగ్య సదాచారములను గూర్చి లోకమునకు చక్కగా చాటిన గ్రంథములలో ఇది మేటి.

ఇంతేగాక రామచరితమానసమునందలి ప్రతిపద్యము దివ్యమంత్రసదృశము, సర్వశుభంకరము, కనుక ఇది ఆశీర్వాదాత్మకము. దీనిని శ్రద్ధగా పఠించిన వారికి లౌకిక, పారమార్థిక కార్యములన్నియును సిద్ధించును. ఇందలి ఉపదేశములను పఠించి మననము చేయుటవలనను, వాటిని ఆచరించుటవలనను, ఇందలి భగవల్లీలలను చింతనచేయుచు కీర్తించుటవలనను, వారు భగవదనుగ్రహమునకు పాత్రులగుటయేగాక వారికి పరమపురుషార్థమైన మోక్షముగూడ లభించును. శ్రీ సీతారాములకృపకు పాత్రుడును, మహాభక్తుడును ఐన గోస్వామితులసీదాసు భగవల్లీలలను అనుభవపూర్వకముగా ఇందు వర్ణించెను. ఇది పరమేశ్వరునిఆజ్ఞానుసారము వ్రాయబడిన పవిత్ర గ్రంథము. దీనిపై పరమశివుడు 'సత్యం, శివం, సుందరమ్' అని వ్రాసి, తన 'సంతకము'ను ఉంచెను. కావున దీని ప్రభావము అలౌకికము. ఇట్టి దివ్య గ్రంథము యొక్క పఠన పాఠనములు, మనన- అను శీలనములు, ప్రచారములు జగత్తునకు కల్యాణదాయకములు. సర్వత్ర సర్వథా మారణకాండ జరుగుచున్న ఈ కాలమున ప్రపంచమునందలి జనులు సుఖశాంతులను పొందుటకును, పరస్పరప్రేమానురాగములతో తమజీవితములను గడపుటకును, భగవదనుగ్రహప్రాప్తికిని, రామచరితమానసపఠనము, అనుశీలనము అత్యంతావశ్యకములు.

'భగవద్గీతవలెనే శ్రీరామచరితమానసమును బహుళప్రచారమొనర్చుటకు ఇప్పటికే దానికి హిందీ, ఇంగ్లీషు, మఱియు పెక్కు భారతీయభాషలలో అనువాదములను, వ్యాఖ్యానములను వెలయించుట జరిగినది. ప్రస్తుతము తెలుగువారి అభిలాషను గమనించి, ఈ ఆంధ్రానువాదమును ప్రకటించుచున్నాము. శ్రీ హనుమాన్ ప్రసాద్‌పోద్దార్ గారి హిందీ టీకయే ఈ అనువాదములకు ఆధారము. భగవదనుగ్రహముచే లభించిన ఈ సంపదను వినమ్రభావముతో భగవంతునిసేవకై అర్పించుచున్నాము. ఈ కావ్యమును అలతి అలతి పదములతో తెలుగునకు అనువదించి ఇచ్చిన డాక్టర్ యం. కృష్ణమాచార్యుల వారికిని, డాక్టర్. గోలి వేంకట రామయ్య గారికిని మా కృతజ్ఞతలు. తెలుగు పాఠకులు దీనిని ఆదరించి, ప్రోత్సహించుచు లౌకికాలౌకిక ప్రయోజనములను పొందుదురని మా విశ్వాసము.

- ప్రకాశకులు

విషయ సూచిక

i) శ్రీ గోస్వామి శ్రీతులసీదాసు జీవిత విశేషములు viii

ii) నవాహ్నిక, మాసపారాయణ విరామ స్థానములు xii

iii) శ్రీరామచరితమానస పారాయణ విధి xiii

iv) ధ్యాన శ్లోకములు xv

v) శ్రీజానకీ జీవనాష్టకమ్ - శ్రీరామస్తుతి xvi

I బాలకాండము

1. మంగళాచరణము 1
2. ప్రార్థన 2
3. గురుప్రస్తుతి 3
4. సజ్జనుల మహిమ 4
5. రామాయణ మహత్త్వము 12
6. శ్రీరామనామ మహిమ 21
7. యాజ్ఞవల్క్య భరద్వాజ సంవాదము 42
8. సతీదేవి సందేహము 47
9. దక్షయజ్ఞము-సతీదేవి తనుత్యాగము 54
10. పార్వతీజననము 57
11. పార్వతీ తపశ్చర్య 62
12. కామదహనము 69
13. పార్వతీ పరమేశ్వరుల పరిణయము 74
14. శివపార్వతుల సంవాదము 89
15. శ్రీరామావతార రహస్యము 99
16. నారదుని మోహము 102
17. శతరూపా స్వాయంభువమనువుల వృత్తాంతము 113
18. ప్రతాప భానుని ఉదంతము 121
19. రావణాదుల జననములు 137
20. భూదేవివ్యాకులపాటు 143
21. బ్రహ్మస్తుతి 145
22. దేవతలకు భగవంతునిఅభయము 146
23. శ్రీరామజననము-బాల్యము 149
24. విశ్వామిత్రుని యాగసంరక్షణము 161
25. అహల్యాశాప విమోచనము 165
26. మిథిలకు శ్రీరామలక్ష్మణుల ఆగమనము 166
27. రామలక్ష్మణులు మిథిలానగర శోభలను తిలకించుట 171
28. శ్రీరామలక్ష్మణులు పుష్పవాటికను సందర్శించుట 177
29. శివధనుర్భంగము 187
30. పరశురాముని ఆగమనము 206
31. జనకుడు దూతలద్వారా దశరథుని ఆహ్వానించుట 220
32. దశరథుడు సపరివారముగా పెండ్లికి తరలుట 228
33. పెండ్లివారికి స్వాగతమర్యాదలు 233
34. శ్రీ సీతారాముల, భరతాదుల కల్యాణమహోత్సవములు 238
35. అయోధ్యకు పెండ్లివారి ప్రయాణములు 259
36. పెండ్లివారు అయోధ్యకు చేరుట - నిత్యనూతనోత్సవములు 268

II అయోధ్యాకాండము

37. భగవన్నుతి 283
38. యువరాజ పట్టాభిషేక సంకల్పము 284
39. దేవతల పన్నాగము-మంథర దుర్బోధ 292
40. కైకేయి కోపగృహమునకేగుట - రెండు వరములను కోరుట 300
41. దశరథుని పరితాపము 308

42. శ్రీరామునివినతి-తల్లి కౌసల్య అనుమతి 321
43. సీతాదేవి అభ్యర్థన-రాముని ఆమోదము 326
44. లక్ష్మణుని విన్నపము-అన్న ఆమోదము 335
45. లక్ష్మణునకు సుమిత్రామాత అనుజ్ఞ 337
46. శ్రీ సీతారామలక్ష్మణుల వనగమనము 342
47. శ్రీ రామగుహుల సమాగమము 348
48. నావికుని అనుగ్రహించుట - నావపై గంగను దాటుట 357
49. శ్రీరాముడు ప్రయాగను చేరుట- భరద్వాజుని దర్శించుట 361
50. గ్రామప్రజల ప్రేమ పారవశ్యములు 368
51. వాల్మీకి మహర్షితో సమాగమము 375
52. చిత్రకూట నివాసము 382
53. అయోధ్యకు సుమంత్రుని ఆగమనము 389
54. సుమంత్రుడు ఓదార్చుట - పుత్రశోకముతో దశరథుడు స్వర్గస్థుడగుట 393
55. అయోధ్యకు భరతుని ఆగమనము 400
56. భరతుని పరితాపము 403
57. కౌసల్యాభరతులసంవాదము 405
58. భరతుడు తండ్రికి అంత్యసంస్కారములను ఆచరించుట 410
59. భరతునకు వసిష్ఠునిఉపదేశము 411
60. భరతుని విన్నపము 415
61. భరతుడు సపరివారముగా చిత్రకూటమునకు బయలుదేఱుట 421
62. భరతగుహుల సమాగమము 424
63. ప్రయాగను జేరి భరతుడు భరద్వాజ మహర్షిని దర్శించుట 436
64. భరతునకు భరద్వాజుని ఆతిథ్యము 443
65. ఇంద్రుని భయము - బృహస్పతి అభయము 447
66. భరతుడు చిత్రకూటమునకు చేరుట 454
67. శ్రీరామభరతుల సమాగమము 463
68. అయోధ్యావాసులకు కోలుల భిల్లుల ఆతిథ్యము 472
69. వసిష్ఠభరతుల సమాలోచనలు 476
70. జనకుని ఆగమనము 488
71. ఉభయపక్షముల గౌరవ మర్యాదలు చర్చలు 496
72. భరతునకు శ్రీరాముని ఆదేశము 515
73. సర్వతీర్థ నిమజ్జనము - భరతకూపమహత్త్వము 517
74. శ్రీరామపాదుకాప్రదానము 521
75. భరతుడు అయోధ్యకు మఱలుట - పాదుకా పట్టాభిషేకము 526

III అరణ్యకాండము

76. దైవస్తుతి 533
77. జయంతుని గర్వభంగము 534
78. శ్రీరాముడు అత్రి మహర్షిని దర్శించుట 536
79. అత్రికృత శ్రీరామస్తుతి 537
80. సీతాదేవికి అనసూయాదేవి ఉపదేశములు 538
81. శరభంగమహాముని దర్శనము 542
82. ఋషులకు అభయ ప్రదానము - సుతీక్ష్ణుని దర్శనము 543
83. అగస్త్యమహామునితో సమాగమము 547
84. పంచవటీ నివాసము 550
85. శూర్పణఖకు శృంగభంగము 552
86. ఖరదూషణ సంహారము 554
87. శూర్పణఖ రావణునితో మొఱపెట్టుకొనుట 560
88. రావణమారీచసంవాదము 563
89. సీతాపహరణము 565
90. రావణజటాయువులయుద్ధము 568
91. సీతాన్వేషణము 570

92. జటాయుకృతశ్రీరామస్తుతి 572
93. శ్రీరామునకు శబరిఆతిథ్యము 575
94. శ్రీరామునివిరహము 577
95. నారదునకు శ్రీరాముని ఉపదేశము 581

IV కిష్కింధాకాండము

96. దైవప్రార్థన 587
97. హనుమద్రామసమాగమము - సుగ్రీవునితో మైత్రి 588
98. వాలివధ 593
99. వర్షశరదృతువుల వర్ణనము 600
100. లక్ష్మణుని ఆగ్రహము 604
101. వానరులచే సీతాన్వేషణము 607
102. స్వయంప్రభ వృత్తాంతము 610
103. సంపాతి సహకారము 612
104. సముద్రమును లంఘించుటకై అంగదాదుల చర్చ 614

V సుందరకాండము

105. ప్రస్తుతి 617
106. మారుతి సముద్రమును లంఘించుట 618
107. హనుమంతుని లంకానగర ప్రవేశము 621
108. హనుమద్విభీషణుల సమాగమము - సీతాదేవి దర్శనము 623
109. రావణుని బెదరింపు-సీత హెచ్చరిక 625
110. త్రిజటా స్వప్నము 627
111. ముద్రికాప్రదానము-హనుమత్సందేశము 629
112. అశోకవన విధ్వంసము 633
113. మారుతి రావణ సంవాదము 635
114. లంకాదహనము 639
115. చూడామణి ప్రదానము 640
116. హనుమదాదులు శ్రీరామునకు సీతాసందేశమును విన్పించుట 642
117. సమరసన్నాహములు 646
118. మండోదరి హితముపల్కుట 648
119. విభీషణుని హితవచనములు 649
120. విభీషణ శరణాగతి 652
121. శుకసారణుల వృత్తాంతము 660
122. సముద్రుని గర్వభంగము 665

VI లంకాకాండము

123. భగవత్ప్రార్థన 669
124. వారధి నిర్మాణము 670
125. రావణునకు మండోదరి విన్నపము 674
126. అంగద రాయబారము 684
127. లంకపై ముట్టడి - రాక్షసులతో వానరభల్లూకముల పోరాటము 703
128. మేఘనాదుని భీకర సమరము 712
129. లక్ష్మణుడు మూర్ఛిల్లుట 715
130. ఓషధికై హనుమంతుడు వెడలుట - కాలనేమిని హతమార్చుట 716
131. సంజీవని పర్వతమును తీసికొని వచ్చు మారుతితో భరతుని సమాగమము 718
132. లక్ష్మణునికై శ్రీరాముని ఆవేదన 720
133. కుంభకర్ణుని వధ 722
134. లక్ష్మణ మేఘనాదుల సమరము 730
135. మేఘనాదుని వధ 734
136. రావణుడు వానరయోధులతో తలపడుట 738
137. రామరావణ యుద్ధము 746
138. త్రిజట సీతాదేవిని ఓదార్చుట 761
139. రావణవధ-మందోదరీ విలాపము 763
140. విభీషణుడు రాజ్యాభిషిక్తుడగుట 770

141. అవనిజాతకు అగ్నిపరీక్ష 773
142. బ్రహ్మస్తుతి 776
143. ఇంద్రుడు శ్రీరాముని స్తుతించుట 778
144. పరమశివుని విన్నపము 781
145. పుష్పకముపై శ్రీరాముడు సపరివారముగా అయోధ్యకు బయలుదేరుట 782

VII ఉత్తరకాండము

146. భగవన్నుతి 789
147. అయోధ్యలో శ్రీరామభరతుల సమాగమము 790
148. శ్రీరామపట్టాభిషేకము 801
149. వేదపురుషులు శ్రీరాముని స్తుతించుట 804
150. పరమేశ్వరుడు శ్రీరాముని స్తుతించుట 806
151. సుగ్రీవాదులకు వీడ్కోలు 809
152. రామరాజ్యము 813
153. సనకాదులు శ్రీరాముని దర్శించుట 822
154. సోదరులకు శ్రీరాముని ఉపదేశము 826
155. పౌరులకు శ్రీరాముని హితబోధ 831
156. శ్రీరామునకు వసిష్ఠుని విన్నపము 835
157. నారదుడు శ్రీరాముని స్తుతించుట 837
158. కాకభుశుండి వృత్తాంతము 839
159. సంక్షిప్త రామాయణము 847
160. మాయా ప్రభావము 852
161. భుశుండి మోహము-శ్రీరాముని ప్రభావము 856
162. భగవంతుని అపారమహిమ 870
163. భుశుండి పూర్వజన్మ వృత్తాంతము 873
164. కలియుగ లక్షణములు 876
165. భుశుండికి శివుని శాపము 883
166. పరమేశ్వర స్తవము 886
167. భక్తి మార్గవైశిష్ట్యము 897
168. సప్త ప్రశ్నలు-సమాధానములు 905
169. శ్రీరామకథా శ్రవణ ఫలము 912
170. ఈ కావ్యవిశేషముల గూర్చి ఒక్కమాట 918
171. శ్రీరామశలాకా ప్రశ్నావళి 924
172. శ్రీ రామాయణ హారతి 926
173. శ్రీరామాష్టకమ్ 927
174. శ్రీరామమంగళాశాసనమ్ 928

పిబరే రామరసమ్

శ్లో॥ వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామండపే
మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనే సంస్థితమ్ ।
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్ ॥

గీ॥ పిబ రే రామరసం రసనే । పిబరే రామరసమ్ ॥ ॥ పిబరే ॥

1) దూరీకృతపాతకసంసర్గం । పూరితనానావిధఫలవర్గమ్ ॥ ॥ పిబరే ॥
2) జననమరణభయశోకవిదూరం । సకలశాస్త్రనిగమాగమసారమ్ ॥ ॥ పిబరే ॥
3) పరిపాలితసరసిజబ్రహ్మాండం । పరమపవిత్రీకృతపాషండమ్ ॥ ॥ పిబరే ॥
4) శుద్ధపరమహంసఆశ్రమగీతం । శుకశౌనకకౌశికముఖపీతమ్ ॥ ॥ పిబరే ॥

శ్రీరామ జయరామ జయజయ రామ ॥

శ్రీ గోస్వామి తులసీదాసు జీవితవిశేషములు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రయాగ సమీపమున 'బాందా' జిల్లాలో 'రాజాపురము' అను గ్రామము గలదు. అచట ఆత్మారామ్ దూబే - అను సుప్రసిద్ధుడైన సరయూపారీణబ్రాహ్మణుడు ఉండెను. శ్రీమతి హులసీదేవి ఆయన ధర్మపత్ని. క్రీ.శ. **1497**, విక్రమశకం **1554**వ సంవత్సరమున శ్రావణ శుద్ధ సప్తమినాడు అభుక్తమూలా నక్షత్రమున ఆ పుణ్యదంపతులకు జన్మించిన ముద్దులబిడ్డడే మన గోస్వామి తులసీదాసు. అతడు మాతృగర్భమున **12** (పండ్రెండు) మాసములు మసలెను. శిశువైన తులసీదాసు పుట్టగనే రోదనము కావింపలేదు. ఆతనిముఖమునుండి 'రామ్' అను శబ్దము (రామనామము) వినిపించెను. ఆయననోటిలో ముప్పది రెండు(**32**) దంతములుండెను. చూచుటకు అతడు ఐదు (**5**) సంవత్సరముల ఈడుగల బాలకునివలె ఒప్పుచుండెను. ఇట్టి అద్భుతలక్షణములుగల బాలకుని జూచి, ఆయనతండ్రి అమంగళములను శంకించి భీతిల్లెను. కుమారునివిషయమై ఆత్మారాముడు పెక్కు విధములగు ఊహాగానములను చేయసాగెను. తల్లియైన 'హులసి' మిక్కిలి చింతించెను. అశుభములను శంకించి, ఆమె ఆ పసికందును దశమినాటి రాత్రి దాసీచేతులలో ఉంచి, ఆ దాసియొక్క అత్తగారింటికి పంపెను. మఱునాడే ఆ పవిత్ర మాతృమూర్తి ఈ లోకమును వీడెను. 'చునియాఀ' అను పేరుగల ఆదాసి ఆ శిశువును మిక్కిలి ప్రేమానురాగములతో పెంచెను. తులసీదాసునకు దాదాపు ఐదున్నర సంవత్సరములప్రాయమున చునియాఀ గూడ దివంగతురాలయ్యెను. ఇప్పుడతడు అనాథబాలుడై ఇంటింటికిని తిరుగసాగెను. జగజ్జననియైన పార్వతీదేవికి ఈ అమాయకబాలునిపై కృపగలిగెను. ఆమె బ్రాహ్మణస్త్రీవేషమున ప్రతిదినము ఆ బాలునికడకు వచ్చి, స్వహస్తములతో అతనిచే అన్నము తినిపించుచుండెడిది.

రామశైలనివాసియైన శ్రీ అనంతానందజీ ప్రియశిష్యుడు శ్రీ నరహరి ఆనంద. అతడు పరమేశ్వర ప్రేరణచే ఈ బాలకుని వెదకుచు వచ్చెను. ఈ బాలునకు 'రామ్ బోలా' అను పేరు పెట్టి, అతడు వానిని తనతో అయోధ్యకు తీసికొనివెళ్లెను. విక్రమ శకము **1561** (క్రీ॥శ॥ **1504**)వ సంవత్సరమున మాఘ శుద్ధ పంచమీ శుక్రవారము నాడు అతడు ఆ బాలునకు ఉపనయన సంస్కారములను జరిపెను. ఎవ్వరి ప్రేరణ లేకయే ఏకసంతగ్రాహియైన 'రామ్‌బోలా' గురూపదేశమైన వెంటనే గాయత్రీ మంత్రమును ఉచ్చరించెను. దానిని జూచి అందఱును చకితులైరి. పిమ్మట నరహరి స్వామి రామ్‌బోలాకు వైష్ణవసంప్రదాయమును అనుసరించి, పంచసంస్కారములను జరిపించి, రామమంత్ర దీక్షను ఒసంగెను. అయోధ్యయందే అతనిచే విద్యాధ్యయనము చేయించెను. బాలకుడైన రామ్‌బోలా మిక్కిలి బుద్ధిమంతుడు, చురుకైన వాడు. అతడు ఏకసంతగ్రాహి. 'గురుముఖతః' ఒకసారి విన్నంతనే ఆ విషయము అతనికి కంఠస్థమగుచుండెను. ఆ గురుశిష్యులిద్దఱును అచట కొంత కాలము గడిపి, అనంతరము 'వరాహ క్షేత్రము'నకు చేరిరి. అక్కడ శ్రీ నరహరిస్వామి తులసీదాసునకు రామచరితమును వినిపించెను. కొలదిదినములపిమ్మట వారు కాశీనగరమును చేరిరి. కాశీలో శేషసనాతనస్వామివారికడ తులసీదాసు పదునైదు (**15**) సంవత్సరముల కాలము అధ్యయనము చేసి, వేదములను, వేదాంగములను జిహ్వాగ్రమున నిలుపుకొనెను. ఇచ్చట ఆయనకు సాంసారికవాసనలు జాగృతములయ్యెను. గురునాజ్ఞను దీసికొని, తిరిగి తన జన్మ స్థానమునకు చేరెను. అచట తన వారెవ్వరును మిగిలి యుండకపోవుటను అతడు గ్రహించెను. తన మాతాపిత్రాదులకు విధ్యుక్తములైన శ్రాద్ధకర్మలనాచరించెను. అచటనేయుండి జనులకు శ్రీరామచరితమును వినిపింపసాగెను.

విక్రమ శకము **1583** (క్రీ॥శ॥ **1526**)వ సంవత్సరమున జ్యేష్ఠ శుద్ధ త్రయోదశీ గురువారము నాడు భారద్వాజగోత్రజయైన 'రత్నావళి'యను సుందరి(కన్య)తో ఆయనకు వివాహమయ్యెను. ఆ క్రొత్త దంపతులు సుఖసంతోషములతో తమజీవితమును కొనసాగించుచుండిరి. ఒకసారి రత్నావళి తన సోదరునితోగూడి, పుట్టింటికి వెళ్లెను. కొంతసేపైన తరువాత తులసీదాసు భార్యమీది ప్రేమతో తన ఇంటినుండి బయలుదేఱి, తన భార్యపుట్టింటికి చేరెను. అతనిని జూచి, భార్య రత్నావళి తన భర్తను చులకన జేయుచు ఇట్లనెను. "రక్తమాంసములతో గూడిన ఈ నా తనువుపైగల ఆసక్తిలో సగమైనను మీకు భగవంతునిపై ఉన్నచో మీరు తరించియుండెడివారు." ఆమెమాటలు తులసీదాసు మనస్సులో బాగుగా నాటుకొనెను. దానితో ఆయనలో అంతర్మథనము జరిగెను. ఆయనకు కనువిప్పు కలిగెను. వెంటనే ఆయనమనస్సు భగవంతునిమీదికి మఱలెను. మఱుక్షణముననే అతడు అచటినుండి తన ఇంటికి చేరెను, పిదప ప్రయాగ వెళ్ళెను. అచ్చట తులసీదాసు గృహస్థవేషమును పరిత్యజించి, సాధువేషమును స్వీకరించెను. పిమ్మట తీర్థయాత్రలను గావించుచు అతడు కాశీ చేరెను. ఈ సమయముననే ఆయనకు మానససరోవరమున 'కాకభుశుండి' దర్శనమాయెను.

కాశిలో తులసీదాసు రామకథాప్రవచనమును చేయసాగెను. ప్రతినిత్యము తులసీదాసు తన సంధ్యావందనము ముగిసిన పిమ్మట ఆ తీర్థమును ఒక చెట్టుమొదట చల్లుచుండెడివాడు. ఆ చెట్టు పైనున్న ఒక బ్రహ్మరాక్షసుడు ఆ తీర్థప్రభావమున శాపవిముక్తుడై, మానవరూపమున తులసీదాసు సమ్ముఖమున నిలిచెను. అతడు "నీ తీర్థ ప్రభావమున నాకు శాపవిముక్తి కలిగినది. నీకు నేను ఏవిధముగా సహాయపడగలనో తెలుపుము." అని తులసీదాసును అడిగెను. అప్పుడు తులసీదాసు "నాకు శ్రీరాముని దర్శనము కలుగు ఉపాయమును తెలుపుడు"- అని ఆయనను ప్రార్థించెను. అప్పుడు అతడు "అట్టి శక్తి నాకు లేదు. నీవు హనుమంతుని ఆశ్రయించినచో నీ కోరిక నెఱవేఱును" అని పలికెను. "అది సరే! హనుమంతునిదర్శనము కలుగుట యెట్లు?" అని తులసీదాసు ప్రశ్నించెను. దానికి సమాధానముగా అతడు-

"యత్ర యత్ర రఘునాథకీర్తనం, తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్ ।
బాష్పవారిపరిపూర్ణలోచనం, మారుతిం నమత రాక్షసాంతకమ్ ॥"

అను శ్లోకమును పఠించెను- అనగా శ్రీ రఘురాముని కథాప్రవచనము (కీర్తనము) జరుగుచోట ఆంజనేయుడు తప్పక ఉండితీరును.

తులసీదాసు ప్రవచనమును వినుటకు నిత్యము ఒక వృద్ధ బ్రాహ్మణుడు వచ్చుచుండెడివాడు. అతడు శ్రీరామకథా శ్రవణము చేయుచు ఆర్ద్ర హృదయముతో ప్రేమవిహ్వలుడగుచుండెను. అతడు ఎవరో కాదు, మాఱువేషమున వచ్చిన ఆంజనేయస్వామియే. తులసీదాసు ఆయనకు ప్రణమిల్లి "స్వామీ! మీరు ఎవరు? అందఱికంటెను ముందుగా వచ్చి, చివరకు వెళ్లుచున్నారు". అని అడిగెను. అప్పుడు ఆంజనేయుడు ఆయనకు తన రూపమును జూపెను. అంతట తులసీదాసు మిక్కిలి హర్షితుడై "స్వామీ! నాకు శ్రీరామునిదర్శనము కలిగింపుము" అని ప్రార్థించెను. ఆంజనేయుడు ఇట్లు నుడివెను. "నీవు చిత్రకూటమునకు వెళ్ళుము. అచ్చట నీకు శ్రీరఘునాథునిదర్శనము కాగలదు." ఈ మాటలను విని, తులసీదాసు శ్రీరామదర్శనమునకు త్వరపడుచున్నవాడై చిత్రకూటమునకు చేరెను. అక్కడ రామఘట్టమునందు ఒక పీఠమును ఏర్పఱచుకొనెను. ఒకనాడు అతడు కామదగిరికి ప్రదక్షిణమొనర్చుటకు బయలుదేఱెను. మార్గమున ఆయనకు శ్రీరామునిదర్శనమాయెను. మిక్కిలి అందమైన ఇద్దఱు రాజకుమారులు ధనుర్బాణములను ధరించి, గుఱ్ఱములపై వెళ్లుచుండిరి. తులసీదాసు వారిని జూచి

ముగ్ధుడాయెను. కాని వారిని అతడు గుర్తింపలేదు. పిమ్మట ఆంజనేయుడు ఆయనకడకు వచ్చి, వాస్తవమును ఎఱింగించెను. అప్పుడతడు మిక్కిలి పశ్చాత్తాపపడసాగెను. హనుమంతుడతనిని అనునయించి, మఱల మఱునాటి ప్రాతఃకాలమున శ్రీరామ దర్శనమగునని తెలిపెను.

వి॥ శ॥ **1607**వ సంవత్సరమున మౌనిఅమావాస్య, (పుష్యబహుళ అమావాస్య) బుధవారమునాడు శ్రీరామచంద్ర ప్రభువు మఱల అతనిముందు ప్రత్యక్షమాయెను. బాలరూపుడుగా ఉన్న శ్రీరాముడు తులసీదాసుతో "బాబా! మాకు చందనము ఇమ్ము" అని అడిగెను. ఈసారి పొరపాటు జరుగకుండ ఆంజనేయుడు చిలుక రూపము ధరించి, ఈ దోహాను పలికెను.

చిత్రకూట కే ఘాట్ పర్ భఇ సంతన కీ భీర్ । తులసిదాస చందన్ ఘిసేఁ తిలక్ దేత రఘువీర్ ॥

అనగా చిత్రకూటమునందలి రామఘట్టమున సజ్జనసమూహములు గలవు. తులసీదాసు చందనము దీసెను. రఘువీరుడు తిలకమును దిద్దెను.

నీవు తీయు చందనమును దిద్దువాడు సాక్షాత్తు శ్రీరామచంద్రభగవానుడే.

తులసీదాసు అద్భుతమైన రామునితేజస్సునకు అబ్బురపడి, తనశరీరస్పృహను కోల్పోయెను. భగవానుడు తనచేతితో చందనమును దీసికొని తనకును, తులసీదాసునకును ముఖములయందు తిలకమును దిద్దెను. అనంతరము అతడు అంతర్ధానమాయెను.

వి॥ శ॥ **1628**వ సంవత్సరమున ఆంజనేయుని అనుమతితో తులసీదాసు అయోధ్యకై బయలుదేఱెను. ఆ సమయమున ప్రయాగయందు మాఘమేలా జరుగుచుండెను. అతడు అచ్చట కొన్ని దినములు గడిపెను. ఆఱు పర్వదినములపిమ్మట ఒక వటవృక్షచ్ఛాయయందు ఆయనకు మహర్షులైన భరద్వాజ, యాజ్ఞవల్క్యుల దర్శనమయ్యెను. వరాహక్షేత్రమునందు గురువుద్వారా తాను వినినకథయే అచట చెప్పబడుచుండెను. అచటినుండి అతడు కాశీనగరమునకు చేరి, ప్రహ్లాదఘట్టమున ఒక బ్రాహ్మణునిఇంటియందు నివసింపసాగెను. అచ్చట అతనిలో కవితాశక్తి జాగృతమయ్యెను. సంస్కృత భాషలో శ్లోకరచన చేయసాగెను. కాని పగటివేళ వ్రాసిన శ్లోకములన్నియును రాత్రియందు లుప్తములగుచుండెను. ఈ సంఘటనము ప్రతిదినము కొనసాగుచు వచ్చెను. ఎనిమిదవ దినమున తులసీదాసునకు ఒక కల వచ్చెను. ఆ కలలో "నీవు నీ (వ్యవహార) భాషయందు కావ్యరచన చేయుము" అని అతనిని పరమేశ్వరుడు ఆదేశించెను. తులసీదాసు మేల్కొని కూర్చుండెను. ఆసమయమున శివపార్వతులు ఆతనికి ప్రత్యక్షమైరి. తులసీదాసు ఆ ఆదిదంపతులకు ప్రణమిల్లెను. పరమేశ్వరుడు పలికెను. "నీవు అయోధ్యకు వెళ్లి, వ్యవహార (అవధి) భాషలో కావ్య రచనచేయుము. నా ఆశీర్వాదప్రభావమున నీకవిత సామవేదముతో సమానముగా ఫలములను గూర్చును. సామవేదమువలె దీనిని ప్రజలందఱును గానముచేయుదురు." ఇట్లు ఆశీర్వదించి, గౌరీశంకరులు అంతర్ధానమైరి. వారి ఆజ్ఞలను శిరసావహించి, తులసీదాసు కాశీనుండి అయోధ్యకు చేరెను.

త్రేతాయుగమున శ్రీరామజన్మదినోత్సవము జరుపబడునట్లే **1631**వ సంవత్సరమున అయోధ్యలో శ్రీరామనవమిఉత్సవములు జరుపబడుచుండెను. ఆనాడు ప్రాతఃకాలమున శ్రీతులసీదాసు 'శ్రీరామచరితమానస'రచనను ప్రారంభించెను. రెండు సంవత్సరముల ఏడు మాసముల ఇఱువది ఆఱుదినములలో ఆ గ్రంథరచన పూర్తియయ్యెను. **1633**వ సంవత్సరమున మార్గశిర శుక్ల పక్షమున శ్రీ సీతారాములవివాహమహోత్సవమునాడు ఏడు కాండములును సంపూర్ణమాయెను.

ఆ పిదప తులసీదాసు భగవదాజ్ఞను అనుసరించి, కాశీ చేరెను. అచట అన్నపూర్ణావిశ్వేశ్వరులకు 'శ్రీరామచరిత మానసమును' విన్పించెను. ఆ రాత్రి ఆ గ్రంథము విశ్వనాథునిమందిరమున ఉంచబడెను. ప్రాతఃకాలమున పుస్తకమును తెఱచిచూడగా అందు 'సత్యం, శివం, సుందరమ్' అను మధుర పదత్రయము వ్రాయబడి యుండెను. క్రింద శంకరభగవానునిసంతకముగూడ ఉండెను. అచ్చట నున్న జనులు 'సత్యం, శివం, సుందరమ్' అను పదములను గూడ వినిరి.

ఈ విషయములను వినిన అక్కడి పండితులమనస్సులలో ఈర్ష్య జనించెను. వారు అందఱును ఒకటై తులసీదాసును నిందింపసాగిరి. ఆ గ్రంథమునుగూడ నష్టపఱచుటకు ప్రయత్నించిరి. దానిని దొంగిలించి తీసికొనివచ్చుటకై ఇద్దఱు దొంగలను పంపిరి. వారు వెళ్లిచూడగా తులసీదాసు కుటీరసమీపమున ఇద్దఱు వీరులు ధనుర్బాణములను ధరించి, కాపలాకాయుచుండిరి. వారు శ్యామగౌరవర్ణశోభితులై యుండిరి. వారిదర్శనముతో చోరులబుద్ధి మాఱిపోయెను. వెంటనే చోరవృత్తికి స్వస్తిపలికి, శ్రీరామభజనను చేయసాగిరి. తనకొఱకై భగవంతుడు కష్టపడినట్లు తెలిసికొని, కుటీరమునందలి వస్తువులనన్నింటిని అతడు దానమొనర్చి, గ్రంథమును మాత్రము తనమిత్రుడైన 'తోడర్‌మల్' కడనుంచెను. ఆ పిమ్మట అతడు మఱియొక ప్రతిని వ్రాసెను. దీనిని ఆధారముగా చేసికొనియే ఇతరప్రతులు సిద్ధపఱచబడినవి. ఈ గ్రంథము క్రమక్రమముగా ప్రసిద్ధి వహించెను.

ఇచ్చట పండితులకు ఏమియు తోచక ఆ పుస్తకమును పరిశీలింపవలసినదిగా శ్రీ మధుసూదన సరస్వతిగారిని ప్రార్థించిరి. శ్రీ మధుసూదనసరస్వతిగారు ఆగ్రంథమును సావధానముగా సమగ్రముగా పరిశీలించి, మిక్కిలి ప్రసన్నులై తమ సమ్మతిని ఇట్లు తెల్పిరి.

ఆనందకాననేహ్యస్మిన్ జంగమస్తులసీతరుః । కవితామంజరీ భాతి రామభ్రమరభూషితా ॥

'కాశి'యను ఆనంద వనమున 'తులసీదాసు' అనెడి సంచరించుతులసిమొక్క కలదు. దాని కవితారూపమంజరి మిక్కిలి సుందరమైనది. దానిపై శ్రీరాముడనెడి తుమ్మెద సర్వదా పరిభ్రమించు చుండును.

దీనితో పండితులకు సంతుష్టి కలుగకపోగా, వారి ఈర్ష్య ఇంకను అధికమైనది. ఈ గ్రంథ ప్రామాణిక పరీక్షకు వారు మఱియొక ఉపాయమును ఆలోచించిరి. వారు విశ్వేశ్వరునిఎదుట ఒక పీఠముపై వేదశాస్త్ర పురాణగ్రంథములను, వాటి అన్నింటికిని అడుగుభాగమున తులసీరామాయణగ్రంథమును ఉంచిరి. పిమ్మట మందిరము మూయబడెను. ప్రాతఃకాలమున మందిరద్వారములు తెఱచిచూడగా అట్టడుగున ఉంచబడిన శ్రీరామచరితమానసము వేదపురాణాదిగ్రంథములపైభాగమున వారికిగనబడెను. పండితులందఱును సిగ్గుతో తలవంచుకొనిరి. వారు శ్రీ తులసీదాస గోస్వామివారికి క్షమాపణ చెప్పుకొని భక్తితో ఆయన పాదోదకమును సేవించిరి.

ఇపుడు తులసీదాసు 'అసీఘట్టము'న ఉండసాగెను. ఒకనాటిరాత్రి కలిపురుషుడు ఆయనయొద్దకు వచ్చి, ఆయనను బాధింపసాగెను. గోస్వామీజీ ఆంజనేయుని ధ్యానించెను. 'మారుతి' వినయపదములను వ్రాయుమని ఆయనను ఆజ్ఞాపించెను. తులసీదాసు 'వినయ పత్రిక'ను రచించి, భగవంతునిపాదముల కడ సమర్పించెను. శ్రీరాముడు దానిపై తనహస్తాక్షరములను ఉంచెను. ఆయనకు అభయప్రదానము చేసెను. అంతట తులసీదాసునకు కలిపురుషుని భయము తొలగిపోయెను. 1680 సంవత్సరమున ఆషాఢ బహుళ తదియ శనివారము నాడు అసీఘట్టమున రామనామమును స్మరించుచు తులసీదాసు తన తనువును వీడి, పరమపదమును జేరెను.

* * *

నవాహ్నికపారాయణ విరామస్థానములు

	పుట		పుట
మొదటి విరామము	99	ఆఱవ విరామము	569
రెండవ విరామము	186	ఏడవ విరామము	680
మూడవ విరామము	278	ఎనిమిదవ విరామము	801
నాల్గవ విరామము	370	తొమ్మిదవ విరామము	917
ఐదవ విరామము	462		

మాసపారాయణ విరామస్థానములు

	పుట		పుట
మొదటి విరామము	26	పదునాఱవ విరామము	370
రెండవ విరామము	50	పదునేడవ విరామము	383
మూడవ విరామము	75	పదునెనిమిదవ విరామము	415
నాల్గవ విరామము	99	పందొమ్మిదవ విరామము	445
ఐదవ విరామము	121	ఇఱువదియవ విరామము	462
ఆఱవ విరామము	143	ఇఱువదియొకటవ విరామము	532
ఏడవ విరామము	166	ఇఱువది రెండవ విరామము	586
ఎనిమిదవ విరామము	186	ఇఱువది మూడవ విరామము	616
తొమ్మిదవ విరామము	208	ఇఱువది నాల్గవ విరామము	668
పదియవ విరామము	232	ఇఱువది ఐదవ విరామము	710
పదునొకండవ విరామము	254	ఇఱువది ఆఱవ విరామము	761
పన్నెండవ విరామము	281	ఇఱువది ఏడవ విరామము	788
పదుమూడవ విరామము	304	ఇఱువది ఎనిమిదవ విరామము	846
పదునాల్గవ విరామము	328	ఇఱువది తొమ్మిదవ విరామము	897
పదునైదవ విరామము	352	ముప్పదియవ విరామము	917

శ్రీరామచరితమానసపారాయణవిధి

శ్రీరామచరితమానసమును పారాయణము చేయువారు ప్రారంభమున గోస్వామితులసీదాసును, వాల్మీకి మహర్షిని, పరమేశ్వరుని, ఆంజనేయస్వామిని ఆవాహనముచేసి, పూజింపవలెను. పిమ్మట శ్రీసీతారామలక్ష్మణ భరతశత్రుఘ్నులను ఆవాహనమొనర్చి, వారిని ధ్యానించి, వారికి షోడశోపచారపూజలు సలుపవలయును. వారి ఆవాహన-ధ్యాన-అర్చనాది శ్లోకములు-

ఆవాహన మంత్రములు

1. తులసీకనమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ శుచివ్రత ।
నైరృత్య ఉపవిశ్యేదం పూజనం ప్రతిగృహ్యతామ్ ॥ 1 ॥ ఓం తులసీదాసాయ నమః ।

2. శ్రీ వాల్మీక నమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ శుభప్రద ।
ఉత్తరపూర్వయోర్మధ్యే తిష్ఠ గృహ్ణీష్వ మేఽర్చనమ్ ॥ 2 ॥ ఓం వాల్మీకాయ నమః ।

3. గౌరీపతే నమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ మహేశ్వర ।
పూర్వదక్షిణయోర్మధ్యే తిష్ఠ పూజాం గృహాణ మే ॥ 3 ॥ ఓం గౌరీపతయే నమః ।

4. శ్రీ లక్ష్మణ నమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ సహప్రియః ।
యామ్యభాగే సమాతిష్ఠ, పూజనం సంగృహాణ మే ॥ 4 ॥ ఓం శ్రీ సపత్నీకాయ లక్ష్మణాయ నమః ।

5. శ్రీ శత్రుఘ్న నమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ సహప్రియః ।
పీఠస్య పశ్చిమే భాగే పూజనం స్వీకురుష్వ మే ॥ 5 ॥ ఓం శ్రీ సపత్నీకాయ శత్రుఘ్నాయ నమః ।

6. శ్రీ భరత నమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ సహప్రియః ।
పీఠకస్యోత్తరే భాగే తిష్ఠ పూజాం గృహాణ మే ॥ 6 ॥ ఓం శ్రీ సపత్నీకాయ భరతాయ నమః ।

7. శ్రీ హనుమన్ నమస్తుభ్యమ్, ఇహాగచ్ఛ కృపానిధే ।
పూర్వభాగే సమాతిష్ఠ, పూజనం స్వీకురు ప్రభో ॥ 7 ॥ ఓం శ్రీ హనుమతే నమః ।

8. అథ ప్రధానపూజా చ కర్తవ్యా విధిపూర్వకమ్ ।
పుష్పాంజలిం గృహీత్వా తు ధ్యానం కుర్యాత్ పరస్య చ ॥ 8 ॥

9) రక్తాంభోజదళాభిరామనయనం పీతాంబరాలంకృత
శ్యామాంగం ద్విభుజం ప్రసన్నవదనం శ్రీసీతయా శోభితమ్ ।
కారుణ్యామృతసాగరం ప్రియగణైః భ్రాత్రాదిభిర్భావితం
వందే విష్ణుశివాదిసేవ్యమనిశం భక్తేష్టసిద్ధిప్రదమ్ ॥ 9 ॥

10) ఆగచ్ఛ జానకీనాథ జానక్యా సహ రాఘవ ।
గృహాణ మమ పూజాం చ వాయుపుత్రాదిభిర్యుతః ॥ 10 ॥ ఇత్యావాహనం ।

11) సువర్ణరచితం రామ దివ్యాస్తరణశోభితమ్ ।
ఆసనం హి మయా దత్తం గృహాణ మణిచిత్రితమ్ ॥ 11 ॥ ఇతి షోడశోపచారైః పూజయేత్ ।

ఓమ్ అస్య శ్రీమన్మానసరామాయణశ్రీరామచరితస్య శ్రీశివకాకభుశుండి యాజ్ఞవల్క్య గోస్వామితులసీదాసా ఋషయః, శ్రీ సీతారామో దేవతా, శ్రీరామనామ బీజం భవరోగ హరీ భక్తిః శక్తిః, మమ నియన్త్రితాశేషవిఘ్నతయా శ్రీ సీతారామప్రీతిపూర్వకసకలమనోరథసిద్ధ్యర్థం పాఠే వినియోగః ।

అథ ఆచమనమ్

శ్రీ సీతారామాభ్యాం నమః । శ్రీరామచంద్రాయ నమః । శ్రీరామభద్రాయ నమః ।

ఇతి మంత్రత్రితయేన ఆచమనం కుర్యాత్ । శ్రీయుగళ బీజమంత్రేణ ప్రాణాయామం కుర్యాత్ ॥

అథ కరన్యాసః

జగ మంగల గునగ్రామ రామ కే । దాని ముకుతి ధన ధరమ ధామ కే॥ అంగుష్ఠాభ్యాం నమః
రామ రామ కహి జే జముహాహీఀ। తిన్హహి న పాపపుంజ సముహాహీఀ॥ తర్జనీభ్యాం నమః
రామ సకల నామన్హ తే అధికా । హోఉ నాథ అఘ ఖగ గన బధికా॥ మధ్యమాభ్యాం నమః
ఉమా దారు జోషిత కీ నాఈఀ । సబహి నచావత రాము గొసాఈఀ॥ అనామికాభ్యాం నమః
సన్ముఖ హోఇ జీవ మొహి జబహీఀ । జన్మ కోటి అఘ నాసహిఀ తబహీఀ ॥ కనిష్ఠికాభ్యాం నమః
మామభిరక్షయ రఘుకులనాయక। ధృత బర చాప రుచిర కర సాయక ॥ కరతలకరపృష్ఠాభ్యాం నమః

ఇతి కరన్యాసః ।

అథ హృదయాదిన్యాసః

జగ మంగల గునగ్రామ రామ కే । దాని ముకుతి ధన ధరమ ధామ కే ॥ హృదయాయ నమః
రామ రామ కహి జే జముహాహీఀ । తిన్హహి న పాపపుంజ సముహాహీఀ । శిరసే స్వాహా
రామ సకల నామన్హ తే అధికా । హోఉ నాథ అఘ ఖగ గన బధికా॥ శిఖాయై వషట్
ఉమా దారు జోషిత కీ నాఈఀ । సబహి నచావత రాము గొసాఈఀ ॥ కవచాయ హుమ్
సన్ముఖ హోఇ జీవ మొహి జబహీఀ । జన్మ కోటి అఘ నాసహిఀ తబహీఀ ॥ నేత్రాభ్యాం వౌషట్
మామభిరక్షయ రఘుకులనాయక। ధృత బర చాప రుచిర కర సాయక॥ అస్త్రాయ ఫట్

ఇతి హృదయాదిన్యాసః

అథ ధ్యానమ్

మామవలోకయ పంకజలోచన। కృపాబిలోకని సోచ బిమోచన॥
నీల తామరస స్యామ కామ అరి । హృదయ కంజ మకరంద మధుప హరి॥
జాతుధాన బరూథ బల భంజన। ముని సజ్జన రంజన అఘ గంజన॥
భూసుర ససి నవ బృంద బలాహక। అసరన సరన దీన జన గాహక॥
భుజబల బిపుల భార మహి ఖండిత। ఖర దూషన బిరాధ బధ పండిత॥
రావనారి సుఖరూప భూపబర। జయ దసరథ కుల కుముద సుధాకర॥
సుజస పురాన బిదిత నిగమాగమ। గావత సుర ముని సంత సమాగమ॥
కారునీక బ్యలీక మద ఖండన। సబ బిధి కుసల కోసలామండన॥
కలి మల మథన నామ మమతాహన। తులసిదాస ప్రభు పాహి ప్రణత జన॥ ఇతి ధ్యానమ్

ధ్యాన శ్లోకములు

1) జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిమ్ ।
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే ॥

2) శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

3) అగజాననపద్మార్కం గజాననమహర్నిశమ్ ।
అనేకదం తం భక్తానామ్ ఏకదంతముపాస్మహే ॥

4) వాగీశాద్యాస్సుమనసః సర్వార్థానాముపక్రమే ।
యం నత్వా కృతకృత్యాస్స్యుః తం నమామి గజాననమ్ ॥

5) శ్రీరాఘవం దశరథాత్మజమప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయరత్నదీపమ్ ।
ఆజానుబాహుమ్ అరవిందదళాయతాక్షం
రామం నిశాచరవినాశకరం నమామి ॥

6) ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥

7) రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే ।
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః ॥

8) ఆంజనేయమతిపాటలాననం కాంచనాద్రికమనీయవిగ్రహమ్ ।
పారిజాతతరుమూలవాసినం భావయామి పవమాననందనమ్ ॥

9) యత్ర యత్ర రఘునాథకీర్తనం, తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్ ।
బాష్పవారి పరిపూర్ణలోచనమ్, మారుతిం నమత రాక్షసాంతకమ్ ॥

10) మనోజవం మారుతతుల్యవేగం, జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్ ।
వాతాత్మజం వానరయూథముఖ్యం, శ్రీరామదూతం శిరసా నమామి ॥

11) కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్ ।
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్ ॥

12) ఆనందకాననేహ్యస్మిన్ జంగమస్తులసీతరుః ।
కవితామంజరీ భాతి రామభ్రమరభూషితా ॥

* * *

శ్రీ జానకీ జీవనాష్టకమ్

ఆలోక్య యస్యాతిలలామలీలాం సద్భాగ్యభాజౌ పితరౌ కృతార్థౌ ।
తమర్భకం దర్పకదర్పచోరం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 1 ॥
శ్రుత్వైవ యో భూపతిమాత్తవాచం వనం గతస్తేన న నోదితోఽపి ।
తం లీలయాహ్లాదవిషాదశూన్యం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 2 ॥
జటాయుషో దీనదశాం విలోక్య ప్రియావియోగప్రభవం చ శోకమ్ ।
యో వై విసస్మార తమార్ద్రచిత్తం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 3 ॥
యో వాలినా ధ్వస్తబలం సుకంఠం న్యయోజయద్రాజపదే కపీనామ్ ।
తం స్వీయసంతాపసుతప్తచిత్తం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 4 ॥
యద్ధ్యాననిర్ధూతవియోగవహ్నిః విదేహబాలా విబుధారివన్యామ్ ।
ప్రాణాందధే ప్రాణమయం ప్రభుం తం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 5 ॥
యస్యాతివీర్యాంబుధివీచిరాజౌ వంశ్యైరహో వైశ్రవణో విలీనః ।
తం వైరివిధ్వంసనశీలలీలం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 6 ॥
యద్రూపరాకేశమయూఖమాలానురంజితా రాజరమాపి రేజే ।
తం రాఘవేంద్రం విబుధేంద్రవంద్యం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 7 ॥
ఏవం కృతా యేన విచిత్రలీలా మాయామనుష్యేణ నృపచ్ఛలేన ।
తం వై మరాళం మునిమానసానాం శ్రీజానకీజీవనమానతోఽస్మి ॥ 8 ॥

శ్రీరామస్తుతి

శ్రీరామచంద్ర కృపాళు భజు మన హరణ భవభయదారుణమ్ ।
నవకంజలోచన కంజముఖ కరకంజ పదకంజారుణమ్ ॥ 1 ॥
కందర్ప అగణిత అమిత ఛబి నవనీల నీరదసుందరమ్ ।
పటపీత మానహు తడిత రుచి శుచి నౌమి జనకసుతావరమ్ ॥ 2 ॥
భజు దీనబంధు దినేశ దానవ దైత్య వంశ నికందనమ్ ।
రఘునంద ఆనందకంద కోసలచంద దశరథనందనమ్ ॥ 3 ॥
సిరముకుట కుండల తిలక చారు ఉదారు అంగ విభూషణమ్ ।
ఆజానుభుజ శరచాపధర సంగ్రామజితఖరదూషణమ్ ॥ 4 ॥
ఇతి వదతి తులసీదాస శంకర శేషమునిమనరంజనమ్ ।
మమ హృదయకంజ నివాస కురు కామాది ఖల దల గంజనమ్ ॥ 5 ॥

సత్యం శివం సుందరమ్

శ్రీగణేశాయ నమః

శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

ప్రథమ సోపానము

బాలకాండము

మంగళాచరణము

శ్లో ॥ వర్ణానామర్థసంఘానాం రసానాం ఛందసామపి ।
మంగళానాం చ కర్త్తారౌ వందే వాణీవినాయకౌ ॥ 1 ॥

సమస్త వర్ణములకును, వాటి అర్థములకును, నవరసములకును, వివిధ ఛందస్సులకును, సమస్త శుభకార్యములకును అధి దేవతలైన సరస్వతీ దేవికిని శ్రీ గణేశునకును నమస్కరించుచున్నాను. (1)

శ్లో ॥ భవానీశంకరౌ వందే శ్రద్ధావిశ్వాసరూపిణౌ ।
యాభ్యాం వినా న పశ్యంతి సిద్ధాః స్వాంతఃస్థమీశ్వరమ్ ॥ 2 ॥

శ్రద్ధా విశ్వాసములు లేనిదే సిద్ధులు అంతఃకరణ స్థితుడైన పరమేశ్వరుని దర్శింప జాలరు. కావున శ్రద్ధా విశ్వాసములకు ప్రతీకలైన పార్వతీ పరమేశ్వరులకు నమస్కరించెదను. (2)

శ్లో ॥ వందే బోధమయం నిత్యం గురుం శంకరరూపిణమ్ ।
యమాశ్రితో హి వక్రోఽపి చంద్రః సర్వత్ర వంద్యతే ॥ 3 ॥

వక్రరూపుడైన చంద్రుడుగూడ శంకరుని ఆశ్రయించుటవలన ఎల్లజనులచే పూజింప బడుచున్నాడు. జ్ఞాన స్వరూపుడును, నిత్యుడును, ఆదిగురువు ఐన అట్టి శంకరునకు నమస్కరించెదను. (3)

శ్లో ॥ సీతారామగుణగ్రామపుణ్యారణ్యవిహారిణౌ ।
వందే విశుద్ధవిజ్ఞానౌ కవీశ్వరకపీశ్వరౌ ॥ 4 ॥

కవీశ్వరుడైన వాల్మీకియు, కపీశ్వరుడైన మారుతియు, సర్వదా శ్రీ సీతారాములగుణగణపుణ్య వనమునందు విహరించు విశుద్ధ విజ్ఞాన ఖనులు. ఆ మహా మహితాత్ములకు ప్రణమిల్లు చున్నాను. (4)

శ్లో ॥ ఉద్భవస్థితిసంహారకారిణీం క్లేశహారిణీమ్ ।
సర్వశ్రేయస్కరీం సీతాం నతోఽహం రామవల్లభామ్ ॥ 5 ॥

శ్రీరామచంద్రుని ప్రియ పత్ని సీతమ్మ. ఆ తల్లి సృష్టి స్థితి లయ కారిణియైన మహా శక్తి స్వరూపిణి, అవిద్యాది సర్వక్లేశహారిణి, సమస్త శుభప్రదాయిని. ఆ సీతా మాతకు నా నమస్సుమాంజలులు. (5)

శ్లో ॥ యన్మాయావశవర్తి విశ్వమఖిలం బ్రహ్మాదిదేవాసురా
యత్సత్త్వాదమృషైవ భాతి సకలం రజ్జౌ యథాహేర్భ్రమః।
యత్పాదప్లవమేకమేవ హి భవాంభోధేస్తితీర్షావతాం
వందేఽహం తమశేషకారణపరం రామాఖ్యమీశం హరిమ్ ॥ 6 ॥

శ్రీరాముడు శ్రీ మహా విష్ణువు యొక్క అవతారము. ఆయన మాయకు ఈ సమస్త విశ్వము, బ్రహ్మాది దేవతలు, అసురగణములు వశవర్తులు. ఆయన అస్తిత్వ ప్రభావముచే మిథ్యా జగత్తు అంతయును రజ్జు సర్పభ్రాంతిచే సత్యముగా తోచును. ఆయన పాదములే భవ సాగరమును దాటగోరు వారికి నౌకలు. ఆతడు అశేషకారణములకు అతీతుడు, శ్రేష్ఠుడు. అనగా మూలకారణమైనవాడు. అట్టి శ్రీరామచంద్ర ప్రభువునకు నా ప్రణామములు. (6)

శ్లో ॥ నానాపురాణనిగమాగమసమ్మతం యద్
రామాయణే నిగదితం క్వచిదన్యతోఽపి ।
స్వాంతఃసుఖాయ తులసీ రఘునాథగాథా-
భాషానిబంధమతిమంజులమాతనోతి ॥ 7 ॥

రఘుకుల తిలకుడైన శ్రీరామచంద్రునిగాథ వేదపురాణశాస్త్రసమ్మతము, ఆ కథనే శ్రీమద్రామాయణ మహాకావ్యముగా ఆదికవి వాల్మీకిమహర్షి మనోజ్ఞముగా వర్ణించెను. ఇతర కవులును ఆ గాథను వివిధ రీతుల రచించిరి. అట్లే ఈ తులసీదాసు తన ఆత్మానందముకొఱకై ఆ రామాయణ గాథనే సరళమైన మధురమైన భాషలో వ్రాయుచున్నాడు. (7)

ప్రార్థన

సో- జో సుమిరత సిధి హోఇ, గన నాయక కరిబర బదన ।
కరఉ అనుగ్రహ సోఇ, బుద్ధి రాసి సుభ గున సదన ॥ 1 ॥

పరమశివునిప్రమథగణములకు అధిపతియగు గజాననుడు తనను స్మరించినవారికి కార్య సిద్ధిని గలిగించును. అతడు విజ్ఞానఖని (భక్తులకు బుద్ధి ప్రదాత), సుగుణాల రాశి, అట్టి శ్రీ వినాయకుడు నన్ను అనుగ్రహించుగాక. (సోరఠ॥ 1)

మూక హోఇ బాచాల, పంగు చఢఇ గిరిబర గహన ।
జాసు కృపాఁ సొ దయాల, ద్రవఉ సకల కలిమల దహన ॥ 2 ॥

దయాళువైన భగవంతునిఅనుగ్రహముచే మూగవాడు వక్త యగును. కుంటివాడు దుర్గమములైన పర్వతములను సైతము ఎక్కగలడు. కలి కల్మషములను రూపుమాపు ఆ భగవంతుడు నాపై కృపజూపుగాక. (2)

నీల సరోరుహ స్యామ, తరున అరున బారిజ నయన ।
కరఉ సో మమ ఉర ధామ, సదా ఛీరసాగర సయన ॥ 3 ॥

నల్లగల్వలవలె నీలమైన శరీర కాంతిగలవాడు, విచ్చిన ఎఱ్ఱదామరలవంటి విశాలనేత్రములు గలవాడు, క్షీర సాగర శయనుడైన శ్రీమన్నారాయణుడు సర్వదా నా హృదయమున నివసించు గాక. (3)

కుంద ఇందు సమ దేహ, ఉమా రమన కరునా అయన ।
జాహి దీన పర నేహ, కరఉ కృపా మర్దన మయన ॥ 4 ॥

పార్వతీ పతియైన పరమేశ్వరుడు మల్లె పూవులవలె, చంద్రుని వలె తెల్లని దేహ కాంతిగలవాడు, కరుణామూర్తి, దీనజనరక్షకుడు, మన్మథమర్దనుడైన ఆ పరమశివుడు నన్ను బ్రోచు గాక. (4)

గురుప్రస్తుతి

బందఉఁ గురు పద కంజ, కృపా సింధు నరరూప హరి ।
మహామోహ తమ పుంజ, జాసు బచన రబి కర నికర ॥ 5 ॥

నేను నా గురుదేవులపాదపద్మములకు నమస్కరించుచున్నాను. ఆయన కృపాసముద్రుడు, మనుష్యరూపమునుదాల్చిన శ్రీహరి. సూర్యకిరణములు అంధకారమునువలె. విజ్ఞాననిధియైన ఆయనవచనములు అజ్ఞానమును పటాపంచలు గావించును. (5)

చౌ- బందఉఁ గురు పద పదుమ పరాగా । సురుచి సుబాస సరస అనురాగా ॥
అమిఅ మూరిమయ చూరన చారూ । సమన సకల భవరుజ పరివారూ ॥ 1 ॥
సుకృతి సంభు తన బిమల బిభూతీ । మంజుల మంగల మోద ప్రసూతీ ॥
జన మన మంజు ముకుర మల హరనీ । కిఏఁ తిలక గున గన బస కరనీ ॥ 2 ॥
శ్రీగుర పద నఖ మని గన జోతీ । సుమిరత దిబ్య దృష్టి హియఁ హోతీ ॥
దలన మోహ తమ సో సప్రకాసూ । బడే భాగ ఉర ఆవఇ జాసూ ॥ 3 ॥
ఉఘరహిఁ బిమల బిలోచన హీ కే । మిటహిఁ దోష దుఖ భవ రజనీ కే ॥
సూఝహిఁ రామ చరిత మని మానిక । గుపుత ప్రగట జహఁ జో జెహి ఖానిక ॥ 4 ॥

నా గురుదేవునిపవిత్రపాదపద్మములధూళి సుందరమైనది, సురుచిరమైనది, సువాసనలను వెదజల్లునది, అనురాగ మధురిమలను చిలుకునది. అది జన్మమృత్యురూపసాంసారిక బాధలను నశింపజేయు దివ్యౌషధము. అమృత రూపవనస్పతియొక్క దివ్య చూర్ణము. అట్టి గురుపాదపద్మరజమునకు నా వందనములు. ఈ ధూళి శంకరునిశరీరముపై

గల విభూతివలె నిర్మలమైనది, శుభకరమైనది, ఆనంద ప్రదమైనది. ఇది భక్తుని మనోదర్పణముపై గల మాలిన్యమును తొలగించును. తిలకముగా ధరించినచో పెక్కు సుగుణములను సమకూర్చును. శ్రీ గురుదేవుని నఖద్యుతులు మణులవలె ప్రకాశించుచు స్మరణ మాత్రముననే అవి అజ్ఞానాంధకారమును రూపుమాపి, ఆత్మానందమును గూర్చును. గురుదేవుల పాద పద్మములను హృదయమున నిలుపుకొనినవాడు భాగ్యశాలి. గురుదేవులకృపచే వానిమనోనేత్రములు విచ్చుకొనును. పాపములును, సాంసారికబాధలును దూరమగును. శ్రీరామకథలు అనెడి మణిమాణిక్యములు ఏగనియందు ప్రక్షిప్త(గుప్త)ములుగానున్నను, ప్రకటితములైనను, అవి ఆహృదయమున ప్రకాశమానములగు చుండును. (చౌపాఈ॥ 1-4)

దో-జథా సుఅంజన అంజి దృగ, సాధక సిద్ధ సుజాన।
కౌతుక దేఖత సైల బన, భూతల భూరి నిధాన ॥ 1 ॥

సిద్ధాంజనమును కనులలో పెట్టుకొనిన సిద్ధులు, సాధకులు శిఖరములపైనను వనముల మధ్యయందును, భూగర్భములయందునుగల సమస్తనిధులను అనాయాసముగా చూచినట్లు గురుపాదకమలధూళిని కన్నులకద్దుకొనినవారు సిద్ధిని, జ్ఞానమును అవలీలగా పొందుదురు. (దోహా - 1)

చౌ- గురు పద రజ మృదు మంజుల అంజన । నయన అమిఅ దృగ దోష బిభంజన ॥
తెహిఁ కరి బిమల బిబేక బిలోచన । బరనఉఁ రామ చరిత భవ మోచన ॥ 1 ॥
బందఉఁ ప్రథమ మహీసుర చరనా । మోహ జనిత సంసయ సబ హరనా ॥
సుజన సమాజ సకల గున ఖానీ । కరఉఁ ప్రనామ సప్రేమ సుబానీ ॥ 2 ॥

సజ్జనుల మహిమ

సాధు చరిత సుభ చరిత కపాసూ । నిరస బిసద గునమయ ఫల జాసూ ॥
జో సహి దుఖ పరఛిద్ర దురావా । బందనీయ జెహిఁ జగ జస పావా ॥ 3 ॥
ముద మంగలమయ సంత సమాజూ । జో జగ జంగమ తీరథరాజూ ॥
రామ భక్తి జహఁ సురసరి ధారా । సరసఇ బ్రహ్మ బిచార ప్రచారా ॥ 4 ॥
బిధి నిషేధమయ కలిమల హరనీ । కరమ కథా రబినందని బరనీ ॥
హరి హర కథా బిరాజతి బేనీ । సునత సకల ముద మంగల దేనీ ॥ 5 ॥
బటు బిస్వాస అచల నిజ ధరమా । తీరథరాజ సమాజ సుకరమా ॥
సబహి సులభ సబ దిన సబ దేసా । సేవత సాదర సమన కలేసా ॥ 6 ॥
అకథ అలౌకిక తీరథరాఊ । దేఇ సద్య ఫల ప్రగట ప్రభాఊ ॥ 7 ॥

గురుదేవునిపాదపద్మరజము కోమలమైనది, మనోజ్ఞమైనది. అది నేత్ర దోషములను రూపు మాపు నయనామృతసిద్ధాంజనము. ఈ అంజనముచే నామనోనేత్రములను నిర్మలమొనర్చుకొని, సంసారబంధములనుండి విముక్తిని ప్రసాదించు శ్రీరామచరితమును వర్ణించెదను. అజ్ఞానజనితములైన సందేహములనుపాఱద్రోలు భూసురోత్తములకు ముందుగా వందనములనాచరింతును. అనంతరము సద్గుణసంపన్నులైన సాధువులకును, సత్పురుషులకును వినయముతో ప్రణమిల్లెదను. ప్రత్తి ఎండినదై, స్వచ్ఛమై గుణమయమై యుండును. అట్లే

సాధువులచరిత్ర అనాసక్తమై, పాపరహితమై సద్గుణ సంపన్నమై అలరారును, వడకుట, నేయుట మొదలగు సందర్భములలో ప్రత్తితాను కష్టములను సహించి, ఇతరుల ఛిద్రములను కప్పివేసి, గొప్ప కీర్తిని సంపాదించును. అట్లే సాధువులు ఎన్ని కష్టములనైనను ఓర్చుకొనుచు ఇతరులను ఉద్ధరించెదరు. అట్టి సాధువుల సమాజము ఆనందమయము, కల్యాణ ప్రదము. అది (ఆ సమాజము) ఒక కదలుచున్న ప్రయాగ. (త్రివేణీ సంగమము) అచట రామ భక్తి అనునది గంగా ప్రవాహము. బ్రహ్మవిచారమే సరస్వతీ నది. విధినిషేధ రూపములైనకథలు కలియుగపాపములను ప్రక్షాళనచేయు యమునా తరంగములు. ఈ మూడును ఇచట కలియును. శివకేశవులగాథలు త్రివేణీ సంగమమై శ్రోతలకు ఆనందమును, శుభములను అందించును. ఈ సాధు సమాజ రూపమైన ప్రయాగ క్షేత్రమున స్వధర్మము నందలి విశ్వాసమే అక్షయవటము. సత్కార్యములే తీర్థ రాజ పరివారములు. తీర్థ రాజ మైన ఇట్టి ప్రయాగ వివిధదేశములలో సర్వకాలములయందును సాధుజనరూపమున అందఱికిని లభ్యమగును. వారిని సాదరముగా సేవించుటచే అవిద్యాదిక్లేశములన్నియును పటాపంచలగును. ఈ తీర్థ రాజము అలౌకికము, వర్ణనాతీతము, సద్యః ఫలదాయకము. దీని ప్రభావము ప్రత్యక్షము. (చౌ॥ 1-7)

దో- సుని సముఝహిఀ జన ముదిత మన, మజ్జహిఀ అతి అనురాగ ।
లహహిఀ చారి ఫల అఛత తను, సాధు సమాజ ప్రయాగ ॥ 2 ॥

ఈ సాధుసమాజరూపమైన ప్రయాగ మహిమను విని, అవగాహన చేసికొని, అత్యంత భక్తితో అందు మునకలు వేయువారికి ఈ జన్మలోనే ధర్మార్థ కామ మోక్ష (చతుర్విధ పురుషార్థ) ఫలములు సిద్ధించును. (దో॥ 2)

చౌ- మజ్జన ఫల పేఖిఅ తతకాలా । కాక హోహిఀ పిక బకఉ మరాలా ॥
సుని ఆచరజ కరై జని కోఈ । సతసంగతి మహిమా నహిఀ గోఈ ॥ 1 ॥
బాలమీక నారద ఘటజోనీ । నిజ నిజ ముఖని కహీ నిజ హోనీ ॥
జలచర థలచర నభచర నానా । జే జడ చేతన జీవ జహానా ॥ 2 ॥
మతి కీరతి గతి భూతి భలాఈ । జబ జెహిఀ జతన జహాఀ జెహిఀ పాఈ ॥
సో జానబ సతసంగ ప్రభాఊ । లోకహుఀ బేద న ఆన ఉపాఊ ॥ 3 ॥
బిను సతసంగ బిబేక న హోఈ । రామ కృపా బిను సులభ న సోఈ ॥
సతసంగత ముద మంగల మూలా । సోఇ ఫల సిధి సబ సాధన ఫూలా ॥ 4 ॥
సఠ సుధరహిఀ సతసంగతి పాఈ । పారస పరస కుధాత సుహాఈ ॥
బిధి బస సుజన కుసంగత పరహీఀ । ఫని మని సమ నిజ గున అనుసరహీఀ ॥ 5 ॥
బిధి హరి హర కబి కోబిద బానీ । కహత సాధు మహిమా సకుచానీ ॥
సో మో సన కహి జాత న కైసేఀ । సాక బనిక మని గున గన జైసేఀ ॥ 6 ॥

సాధుసమాజరూపమైన ఈ ప్రయాగలో మునిగినచో ఫలము వెంటనే లభించును. కాకులు కోయిలలగును. కొంగలు హంసలుగా మాఱును. దీనికి ఆశ్చర్యపడవలసిన పనియేలేదు. సత్సాంగత్యమహిమ జగద్విదితము. వాల్మీకి, నారద, అగస్త్యాదిమహర్షులజీవితగాథలే యిందుకు ప్రబలనిదర్శనములు. భూచరములు, జలచరములు, ఖేచరములు

మొదలగు చరాచరప్రాణులన్నియును సత్సంగప్రభావమువలననే ఐశ్వర్యములను, బుద్ధి, కీర్తి, సద్గతులను, పొందినవి. ఈ ఐశ్వర్యాదులను పొందుటకు సత్సాంగత్యము తప్ప మఱియేమార్గమూ లోకమున గాని వేదములలో గాని ప్రస్తావింపబడలేదు. సత్సాంగత్యము లేనిదే వివేకము అబ్బదు. శ్రీరాముని దయ వలననే సత్సాంగత్యము లభించును. ఆనంద ప్రాప్తికిని, శ్రేయోలాభములకును సత్సాంగత్యమే మూలము. సాధనములన్నియును పుష్పములు. సత్సంగప్రాప్తియే ఫలము. ఇనుము పరుస వేదిని తాకిన బంగారమగునట్లు దుష్టులు గూడ సత్సంగతి వలన సత్పురుషులుగా అయ్యెదరు. విధివశమున సత్పురుషులకు దుష్టసాంగత్యము ప్రాప్తించినను పాము పడగపైగల మణివలె వారు సద్గుణములతోడనే విలసిల్లుదురు. సర్పవిషముచే మణి ఏ విధముగను ప్రభావితముగాక స్వయంప్రకాశమానమగును. అట్లే దుష్టసాంగత్యముచే సజ్జనులు ఏ మాత్రమూ ప్రభావితులు గాక తమ సుగుణములతోడనే శోభిల్లుచుందురు. కవులుగాని, విజ్ఞానులుగాని కడకు బ్రహ్మవిష్ణు మహేశ్వరులుగాని సత్పురుషమహిమలను పూర్తిగా వర్ణింపజాలరు. ఇక నేను వర్ణింపబూనుట కూరలమ్మువాడు మణుల నాణ్యతను తెల్పునట్లుండును. (చౌ॥ 1-6)

దో- బందఉఁ సంత సమాన చిత, హిత అనహిత నహిఁ కోఇ ।
అంజలి గత సుభ సుమన జిమి, సమ సుగంధ కర దోఇ ॥ 3 (క) ॥
సంత సరల చిత జగత హిత, జాని సుభాఉ సనేహు ।
బాలబినయ సుని కరి కృపా, రామచరన రతి దేహు ॥ 3 (ఖ) ॥

దోసిట జేరిన పుష్పములు రెండు చేతులకును (అనగా తమను తెంపిన చేతికిని, తమను పట్టుకొనిన చేతికిని) సుగంధమును సమానముగనే పంచియిచ్చును. అట్లే సాధుపుంగవులు అందఱిని సమ భావముతోడనే చూచెదరు. వారికి శత్రువులు గాని, మిత్రులుగాని, ఉండరు. అట్టి సాధుపురుషులకు నమస్కరించెదను. సాధువులు సరళ చిత్తులు, లోకోపకారులు. వారి సద్భావమును స్నేహమును తెలిసికొని, "ఓ సాధువులారా! ఈ బాలుని ప్రార్థనను మన్నించి, శ్రీరామునిచరణకమలములపై ప్రీతికలుగునట్లు అనుగ్రహింపుడు" - అని వారిని తులసీదాసు వేడు కొనుచున్నాడు. (దో॥ 3 క,ఖ)

చౌ- బహురి బంది ఖల గన సతిభాఏఁ । జే బిను కాజ దాహినెహు బాఏఁ ॥
పర హిత హాని లాభ జిన్హ కేరేఁ । ఉజరేఁ హరష బిషాద బసేరేఁ ॥ 1 ॥
హరి హర జస రాకేస రాహు సే । పర అకాజ భట సహసబాహు సే ॥
జే పర దోష లఖహిఁ సహసాఖీ । పర హిత ఘృత జిన్హ కే మన మాఖీ ॥ 2 ॥
తేజ కృసాను రోష మహిషేసా । అఘ అవగున ధన ధనీ ధనేసా ॥
ఉదయ కేత సమ హిత సబహీ కే । కుంభకరన సమ సోవత నీకే ॥ 3 ॥
పర అకాజు లగి తను పరిహరహీఁ । జిమి హిమ ఉపల కృషీ దలి గరహీఁ ॥
బందఉఁ ఖల జస సేష సరోషా । సహస బదన బరనఇ పర దోషా ॥ 4 ॥
పుని ప్రనవఉఁ పృథురాజ సమానా । పర అఘ సునఇ సహస దస కానా ॥
బహురి సక్ర సమ బినవఉఁ తేహీ । సంతత సురానీక హిత జేహీ ॥ 5 ॥
బచన బజ్ర జెహి సదా పిఆరా । సహస నయన పర దోష నిహారా ॥ 6 ॥

దుష్టులు తమకు అవ్యాజ ప్రేమతో హితమునుచేకూర్చు వారిని సైతము హింసింతురు. ఇతరులకు హాని చేయుటలోనే తమకు లాభము కలదని భావింతురు. ఇతరుల పతనమును జూచి ఆనందింతురు, ఉన్నతిని జూచి దుఃఖ పడుదురు. అట్టి దుష్టులకుసైతము నేను సద్భావముతో నమస్కరింతును. వీరు హరిహరులకీర్తియనెడి పూర్ణచంద్రునకు రాహువు వంటివారు. (అనగా హరిహరులను కీర్తించినను దానికితట్టు కొనలేక ఆ కీర్తించువారికి విఘ్నములను గూర్తురు.) ఇతరులకు కీడు చేయుటలో వీరు సహస్ర బాహువులు, ఇతరుల దోషములను వేయి కన్నులతో వెదకు చుందురు. నేతిని చెడగొట్టు ఈగవలె వీరి మనస్సులు ఇతరుల హితములను భంగపఱచుటలో నిమగ్నమగుచుండును. వీరు ఇతరులకు తాపమును గూర్చుటలో అగ్నివంటివారు, క్రోధములో యమునివంటివారు, పాపములు, అవగుణములు అనెడి ధనములకు వీరు కుబేరులు. కేతువు (తోకచుక్క) వలె అందఱిహితములను నాశనముచేయుదురు. వీరు నిద్రించుటలో కుంభకర్ణులగుటయే లోకమునకు మేలు. వడగండ్లు పంటలను పాడుచేసి, తాముగూడ కరగి పోవునట్లే వీరు ఇతరులకు కీడు చేయుటకై తమ ప్రాణములనుగూడ ఒడ్డెదరు. వేయినాలుకలతో ఇతరుల దోషములను ఆక్రోశముతో ఎన్ను వీరిని శేషుడని భావించి, నమస్కరించెదను. ఇతరుల పాప కృత్యములను గూర్చి పదివేల చెవులతో (చెవులప్పగించి) విందురు. భగవత్కథలను వినుటకై పదివేల చెవులను గోరిన పృథురాజుగా వీరిని భావించెదను. సురా(మద్య)పాన ప్రియులైన వీరిని సురానీక (దేవతాసమూహ)ప్రియుడైన ఇంద్రునిగా భావించెదను. కఠినాతి కఠినమైన వజ్రాయుధమే ఇంద్రునకు ఇష్టము. అట్లే కఠినాతి కఠినములైన పరుష వచనములే వీరికి ఇష్టములు. ఇతరుల దోషములను ఎన్నుటలో వీరు సహస్రాక్షులు. (చౌ॥ 1-6)

దో- ఉదాసీన అరి మీత హిత, సునత జరహిఁ ఖల రీతి।
జాని పాని జుగ జోరి జన, బినతీ కరఇ సప్రీతి ॥ 4 ॥

దుష్టులు తమ మిత్రుల యొక్క, శత్రువుల యొక్క, తటస్థుల యొక్క ఉన్నతిని జూచి, ఈర్ష్యతో మలమల మాడిపోవుదురు. వీరి యారీతిని గమనించి, వినయముతో ప్రేమతో చేతులు జోడించి వీరికి నమస్కరింతును.(దో॥ 4)

చౌ- మైఁ అపనీ దిసి కీన్హ నిహోరా। తిన్హ నిజ ఓర న లాఉబ భోరా ॥
బాయస పలిఅహిఁ అతి అనురాగా। హోహిఁ నిరామిష కబహుఁ కి కాగా ॥ 1 ॥
బందఉఁ సంత అసజ్జన చరనా। దుఖప్రద ఉభయ బీచ కఛు బరనా ॥
బిఛురత ఏక ప్రాన హరి లేహీఁ। మిలత ఏక దుఖ దారున దేహీఁ ॥ 2 ॥
ఉపజహిఁ ఏక సంగ జగ మాహీఁ। జలజ జోఁక జిమి గున బిలగాహీఁ ॥
సుధా సురా సమ సాధు అసాధూ। జనక ఏక జగ జలధి అగాధూ ॥ 3 ॥
భల అనభల నిజ నిజ కరతూతీ। లహత సుజస అపలోక బిభూతీ ॥
సుధా సుధాకర సురసరి సాధూ। గరల అనల కలిమల సరి బ్యాధూ ॥ 4 ॥
గున అవగున జానత సబ కోఈ। జో జెహి భావ నీక తెహి సోఈ ॥ 5 ॥

నా ధర్మముగా వారిని నేను ప్రార్థించితిని. కాని వారు తమ స్వభావములను మానుకొందురా? కాకులను ఎంతటి తియ్యని పాయసముతో పోషించినను అవి మాంసమును తినుట మానుకొనునా? నేను సాధువులకును దుష్టులకును నమస్కరింతును. ఉభయులును కష్టపెట్టెడి వారే. కాని వారి మధ్య మిక్కిలి అంతరము గలదు. సాధువులు మనకు

దూరమైనప్పుడు మన ప్రాణములే పోయినట్లగును. దుష్టులు మనకు చేరువయైనప్పుడు ఎనలేని బాధకలుగును. ఏకాలమునందైనను సజ్జనులును దుర్జనులును ఈ లోకమున ప్రక్క ప్రక్కనే జన్మించుచుందురు. కాని వారి వారి స్వభావములు వేఱు. కమలములు జలగలు నీటిలోనే పుట్టు చుండును. అమృతము మదిర రెండును సముద్రము నుండియే ఉద్భవించినవి. సజ్జనులును దుర్జనులును వారి వారి కర్మఫలములను అనుసరించి కీర్తి-అపకీర్తులను పొందెదరు. సాధువుల స్వభావములు అమృతము, చంద్రుడు, పవిత్ర గంగానది వంటివి. దుష్టుల స్వభావములు విషము, అగ్ని, కలి పాపములతో గూడిన కర్మనాశనదివంటివి. వీరి గుణావగుణములను ఎల్లరును ఎఱుంగుదురు. ఎవరికి నచ్చిన వాటిని వారుగ్రహింతురు. (చౌ॥ 1-5)

దో-భలో భలాఇహి పై లహఇ, లహఇ నిచాఇహి నీచు।
సుధా సరాహిఅ అమరతాఀ, గరల సరాహిఅ మీచు ॥ 5 ॥

సజ్జనులు మంచినే పట్టుకొందురు. దుర్జనులు చెడును విడిచిపెట్టరు. అమృతము అమరత్వమును ప్రసాదించును. విషము మరణమునే సమకూర్చును. ఈ రెండును తమతమ గుణములకు ప్రసిద్ధములు, దోహదకారులు. (దో॥ 5)

చౌ- ఖల అఘ అగున సాధు గున గాహా। ఉభయ అపార ఉదధి అవగాహా ॥
తెహి తేఀ కఛు గున దోష బఖానే। సంగ్రహ త్యాగ న బిను పహిచానే ॥ 1 ॥
భలెఉ పోచ సబ బిధి ఉపజాఏ। గని గున దోష బేద బిలగాఏ ॥
కహహిఀ బేద ఇతిహాస పురానా। బిధి ప్రపంచు గున అవగున సానా ॥ 2 ॥
దుఖ సుఖ పాప పున్య దిన రాతీ। సాధు అసాధు సుజాతి కుజాతీ ॥
దానవ దేవ ఊఀచ అరు నీచూ। అమిఅ సుజీవను మాహురు మీచూ ॥ 3 ॥
మాయా బ్రహ్మ జీవ జగదీసా। లచ్ఛి అలచ్ఛి రంక అవనీసా ॥
కాసీ మగ సురసరి క్రమనాసా। మరు మారవ మహిదేవ గవాసా ॥ 4 ॥
సరగ నరక అనురాగ బిరాగా। నిగమాగమ గున దోష బిభాగా ॥ 5 ॥

దుర్జనుల పాపకృత్యములను దోషములను, సజ్జనుల సద్గుణములను తెలిపెడి కథలు సముద్రములవలె అపారములు, అగాధములు. ఇందులో సజ్జనులగుణములు, దుర్జనులదోషములును వర్ణింపబడినవి. ఏలనన వారితారతమ్యములను గుర్తింపనిదే సుగుణములను గ్రహించుటకును, దుర్గుణములను నిరాకరించుటకును సాధ్యము కాదు. గుణదోషములు రెండును బ్రహ్మసృష్టిలోని భాగములే. వేదములు వాటి తారతమ్యములను వేర్వేఱుగా స్పష్టముగా విశదీకరించెను. వేదములతోపాటు ఇతిహాసపురాణాదులు గూడ బ్రహ్మసృష్టి గుణదోషములసమ్మేళనమని వక్కాణించెను. ఇట్టి వైరుధ్యములు ఈ సృష్టిలో అనంతములు. సుఖదుఃఖములు, పుణ్యాపాపములు, దివారాత్రములు, మంచిచెడులు, సుజాతికుజాతులు, దేవదానవులు, ఉచ్చనీచములు, అమృతవిషములు, జననమరణములు, బ్రహ్మ-మాయలు ఈశ్వర-జీవులు,సంపదలు-దారిద్ర్యములు, రాజు-పేదలు, కాశీ-మగధలు, గంగా-కర్మనాశనదులు, మార్వార-మాళవ దేశములు, బ్రాహ్మణుడు-కసాయివాడు, స్వర్గనరకములు, వైరాగ్యానురాగములు మొదలగునవి ఈ వైవిధ్యములకు ప్రబలనిదర్శనములు. వేదశాస్త్రములు వీటి మంచిచెడులను వివరించినవి. (చౌ॥ 1-5)

దో-జడ చేతన గున దోషమయ, బిస్వ కీన్హ కరతార।
సంత హంస గున గహహిఀ పయ, పరిహరి బారి బికార ॥ 6 ॥

భగవంతుడు చేతనాచేతనరూపమైన విశ్వమునందు మంచిచెడులను సృష్టించెను. హంస పాలను గ్రహించి నీటిని వదలినట్లే సాధువులు గుణములను గ్రహించి, దోషములను దూరముగా పరిహరించెదరు. (దో॥ 6)

చౌ- అస బిబేక జబ దేఇ బిధాతా । తబ తజి దోష గునహిఀ మను రాతా ॥
కాల సుభాఉ కరమ బరిఆఈఀ । భలేఉ ప్రకృతి బస చుకఇ భలాఈఀ ॥ 1 ॥
సో సుధారి హరిజన జిమి లేహీఀ । దలి దుఖ దోష బిమల జసు దేహీఀ ॥
ఖలఉ కరహిఀ భల పాఇ సుసంగూ । మిటఇ న మలిన సుభాఉ అభంగూ ॥ 2 ॥
లఖి సుబేష జగ బంచక జేఊ । బేష ప్రతాప పూజిఅహిఀ తేఊ ॥
ఉఘరహిఀ అంత న హోఇ నిబాహూ । కాలనేమి జిమి రావన రాహూ ॥ 3 ॥
కిఏహుఀ కుబేషు సాధు సనమానూ । జిమి జగ జామవంత హనుమానూ ॥
హాని కుసంగ సుసంగతి లాహూ । లోకహుఀ బేద బిదిత సబ కాహూ ॥ 4 ॥
గగన చఢఇ రజ పవన ప్రసంగా । కీచహిఀ మిలఇ నీచ జల సంగా ॥
సాధు అసాధు సదన సుక సారీఀ । సుమిరహిఀ రామ దేహిఀ గని గారీఀ ॥ 5 ॥
ధూమ కుసంగతి కారిఖ హోఈ । లిఖిఅ పురాన మంజు మసి సోఈ ॥
సోఇ జల అనల అనిల సంఘాతా । హోఇ జలద జగ జీవన దాతా ॥ 6 ॥

భగవదనుగ్రహమున విచక్షణాశక్తిని కల్గియున్నవారు చెడును విసర్జించి, మంచిని మాత్రమే గ్రహింతురు. ఒక్కొక్కప్పుడు మంచివారు సైతము మాయామోహితులై కాలము, స్వభావము, కర్మల ప్రభావముచే సన్మార్గము నుండి వైదొలగుదురు. భగవద్భక్తులు ఈ పొరపాటును తెలిసికొని, వాటిని సవరించు కొందురు. దుఃఖదోషములను అధిగమించి (పాఱద్రోలి) నిర్మలమైనయశమును పొందుదురు. అట్లే దుష్టులుగూడ ఒక్కొక్కసారి సత్సాంగత్యప్రభావమున సత్కర్మలను ఆచరింతురు. కాని వారిదుష్టస్వభావములు మాత్రము మాఱవు. కపట వేషధారులైన ధూర్తులు మొదట గౌరవింపబడినను కాలక్రమమున వారివారి నిజ స్వరూపములు బట్టబయలగును. కాలనేమి, రావణుడు, రాహువు మొదలగు వారి వృత్తాంతములే ఇందులకు ప్రబలనిదర్శనములు. సజ్జనుల రూపములు, వేషములు ఎట్లున్నను వారు హనుమజ్జాంబవంతాదులవలె అందఱిచే గౌరవింప బడుదురు. దుష్టసహవాసము ప్రమాదకరము. సజ్జనమైత్రి వరప్రసాదము. ఇది లోకవిదితము, వేదప్రామాణికము. వాయు సాంగత్యమున పైకెగురుధూళి ఉన్నతస్థితికి చేరును. అదియే పతనోన్ముఖముగా సాగిపోవు నీటితో కూడినప్పుడు బురదయై అధోగతి పాలగును. సజ్జనులఇండ్లలో పెఱిగినచిలుకలు, గోర్వంకలు, రామ నామమును జపించును. (పలుకును) దుర్జనులఇండ్లలోనిచిలుకలు దుర్భాషలాడును. పొగ మలినములతో కలిసినచో నల్లబారును. కాని సిరాగా మాఱినచో పవిత్రపురాణములనే వ్రాయవచ్చును ఆ పొగయే-నీరు, అగ్ని, గాలితో కలిసి, మేఘముగా మాఱినప్పుడు వర్షజలముల ద్వారా జీవులకు ప్రాణదాత యగును. (చౌ॥ 1-6)

దో- గ్రహ భేషజ జల పవన పట, పాఇ కుజోగ సుజోగ ।
హోహిఁ కుబస్తు సుబస్తు జగ, లఖహిఁ సులచ్ఛన లోగ ॥ 7 (క) ॥
సమ ప్రకాస తమ పాఖ దుహుఁ, నామ భేద బిధి కీన్హ ।
ససి సోషక పోషక సముఝి, జగ జస అపజస దీన్హ ॥ 7 (ఖ) ॥
జడ చేతన జగ జీవ జత, సకల రామమయ జాని ।
బందఉఁ సబకే పద కమల, సదా జోరి జుగ పాని ॥ 7 (గ) ॥
దేవ దనుజ నర నాగ ఖగ, ప్రేత పితర గంధర్బ ।
బందఉఁ కిన్నర రజనిచర, కృపా కరహు అబ సర్బ ॥ 7 (ఘ) ॥

గ్రహములు, ఓషధులు, జలములు, వాయువు, వస్త్రములు - ఇవియన్నియును వాటివాటి సాహచర్యములను బట్టి మంచి, లేక చెడుగా భావింపబడుచుండును. విజ్ఞులైన వారు ఈ లోకసత్యములను ఎఱుంగ గలరు. శుక్ల, కృష్ణపక్షములయందు వెన్నెల, చీకటి సమానముగనే యుండును. కాని విధాత వాటికి వేర్వేఱు పేర్లను పెట్టెను. లోకము చంద్రునికళలవృద్ధికి తోడ్పడు శుక్ల పక్షమును ప్రశంసించును. క్షీణదశకు ఆకరమగు కృష్ణపక్షమును ఏవగించుకొనును. విశ్వమునందలి చేతనాచేతన పదార్థములన్నియును శ్రీరామమయములు. కావున నేను వాటిచరణకమలములకు చేతులుజోడించి మ్రొక్కెదను. దేవతలు, దైత్యులు, మానవులు, నాగులు, పక్షులు, ప్రేతలు, పితరులు, గంధర్వ, కిన్నర, రాక్షసులు మున్నగు సమస్త ప్రాణికోటికిని ప్రణమిల్లుదును. తదనుగ్రహము నాకు లభించునుగాక.(దో॥ 7. క,ఖ,గ,ఘ)

చౌ- ఆకర చారి లాఖ చౌరాసీ । జాతి జీవ జల థల నభ బాసీ ॥
సీయ రామమయ సబ జగ జానీ । కరఉఁ ప్రనామ జోరి జుగ పానీ ॥ 1 ॥
జాని కృపాకర కింకర మోహూ । సబ మిలి కరహు ఛాడి ఛల ఛోహూ ॥
నిజ బుధి బల భరోస మొహి నాహీఁ । తాతేఁ బినయ కరఉఁ సబ పాహీఁ ॥ 2 ॥
కరన చహఉఁ రఘుపతి గున గాహా । లఘు మతి మోరి చరిత అవగాహా ॥
సూఝ న ఏకఉ అంగ ఉపాఊ । మన మతి రంక మనోరథ రాఊ ॥ 3 ॥
మతి అతి నీచ ఊఁచి రుచి ఆఛీ । చహిఅ అమిఅ జగ జురఇ న ఛాఛీ ॥
ఛమిహహిఁ సజ్జన మోరి ఢిఠాఈ । సునిహహిఁ బాలబచన మన లాఈ ॥ 4 ॥
జౌఁ బాలక కహ తోతరి బాతా । సునహిఁ ముదిత మన పితు అరు మాతా ॥
హఁసిహహిఁ కూర కుటిల కుబిచారీ । జే పర దూషన భూషనధారీ ॥ 5 ॥
నిజ కబిత్త కేహి లాగ న నీకా । సరస హోఉ అథవా అతి ఫీకా ॥
జే పర భనితి సునత హరషాహీఁ । తే బర పురుష బహుత జగ నాహీఁ ॥ 6 ॥
జగ బహు నర సర సరి సమ భాఈ । జే నిజ బాఢ़ి బఢహిఁ జల పాఈ ॥
సజ్జన సకృత సింధు సమ కోఈ । దేఖి పూర బిధు బాఢఇ జోఈ ॥ 7 ॥

భూమ్యాకాశములయందును జలములయందును జీవించు చతుర్విధములైన (జరాయుజ, అండజ, స్వేదజ, ఉద్భిజములు) (1) మానవులు, జంతువులు. (2) పక్షులు. (3) క్రిమి కీటకాదులు. (4) మొక్కలు. ఎనుబది నాలుగు లక్షల జీవరాసులు సీతారామమయములని భావించి, వాటికి అంజలి ఘటింతును. ఓ దయానిధులారా ! నన్ను మీసేవకునిగా భావించి, నిష్కపటచిత్తములతో నాపై కృపజూపుడు. నాబుద్ధి బలముపై నాకు విశ్వాసము లేదు. కనుక మీకు విన్నవించుచున్నాను. రఘుకులతిలకుడైన శ్రీరామునిగుణములను వర్ణింప గోరుచున్నాను. నా బుద్ధి అల్పమైనది. శ్రీరాముని చరితము అగాధమైనది. నేను ఏ కావ్యాంగములనూ ఎఱుగను, నా మనోరథము, మాత్రము రాజువలె ఉన్నతమైనది కాని నామనస్సు, బుద్ధి నిరుపేదల వలె అల్పములైనవి, నా కోరిక ఘనమైనది, బుద్ధిమాత్రము అల్పమైనది. నేను అమృతమును కోరుచున్నాను. కాని మజ్జిగ సంపాదించు శక్తికూడ నాకు లేదు. సజ్జనులు నా అతిసాహసమును మన్నించి, ఈ బాలుని వచనములను ఆదరముతో ఆలకింతురు గాక. తల్లిదండ్రులు తమపిల్లల చిలుకపలుకులను విని ఆనందించెదరు. కఠినాత్ములు, కుటిలురు, దురాలోచనాపరులు ఇతరుల దోషములనెన్నుటయే ఒక ఘనకార్యముగా భావించి, వారిని పరిహసించుచుందురు. మనోహరముగానున్నను లేక పేలవముగా నున్నను ఎవరి కవిత్వము వారికి మధురముగానే ఉండును. కాని ఇతరులరచనలను విని మెచ్చుకొను సజ్జనులు చాల అరుదుగా మాత్రమే ఉందురు. కుంభ వృష్టి పడినప్పుడు వరదలతో పొంగిపొరలు నదులు, తటాకముల వలె తమ ఉన్నతికి పొంగి పోవు జనులు లోకమున కోకొల్లలు. కాని పూర్ణ చంద్రుని జూచి గంతులు వేయు సముద్రునివలె ఇతరులఔన్నత్యమును జూచి, సంతసించు సహృదయులు చాలతక్కువగా ఉందురు. (చౌ॥ 1-7)

దో- భాగ ఛోట అభిలాషు బడ, కరఉఁ ఏక బిస్వాస ।
పైహహిఁ సుఖ సుని సుజన సబ, ఖల కరిహహిఁ ఉపహాస ॥ 8 ॥

నా శక్తి అల్పము, కాని లక్ష్యము అనల్పము (ఉన్నతము) దుర్జనులు పరిహసించినను సుజనులు నా రచనకు ఆనందింతురని నా పరమ విశ్వాసము. (దో॥ 8)

చౌ - ఖల పరిహాస హోఇ హిత మోరా । కాక కహహిఁ కలకంఠ కఠోరా ॥
హంసహి బక దాదుర చాతకహీ । హఁసహిఁ మలిన ఖల బిమల బతకహీ ॥ 1 ॥
కబిత రసిక న రామ పద నేహూ । తిన్హ కహఁ సుఖద హాస రస ఏహూ ॥
భాషా భనితి భోరి మతి మోరీ । హఁసిబే జోగ హఁసేఁ నహిఁ ఖోరీ ॥ 2 ॥
ప్రభు పద ప్రీతి న సాముఝి నీకీ । తిన్హహి కథా సుని లాగిహి ఫీకీ ॥
హరి హర పద రతి మతి న కుతరకీ । తిన్హ కహుఁ మధుర కథా రఘుబర కీ ॥ 3 ॥
రామ భగతి భూషిత జియఁ జానీ । సునిహహిఁ సుజన సరాహి సుబానీ ॥
కబి న హోఉఁ నహిఁ బచన ప్రబీనూ । సకల కలా సబ బిద్యా హీనూ ॥ 4 ॥
ఆఖర అరథ అలంకృతి నానా । ఛంద ప్రబంధ అనేక బిధానా ॥
భావ భేద రస భేద అపారా । కబిత దోష గున బిబిధ ప్రకారా ॥ 5 ॥
కబిత బిబేక ఏక నహిఁ మోరేఁ । సత్య కహఉఁ లిఖి కాగద కోరేఁ ॥ 6 ॥

దుర్జనుల పరిహాసముగూడ నాకు హితమే. కోయిల పాట కాకులకు కఠోరముగా ఉండును. కొంగలు హంసలను, కప్పలు చాతకపక్షులను పరిహసించుచుండును. నీచులు సచ్చరిత్రులను విని నవ్వెదరు. కవిత్వమునందును శ్రీరామచంద్రుని పాదపద్మములయందును భక్తిలేని కవితారసికులకు ఈ కవిత హాస్యరస ప్రధానమై సుఖమునిచ్చును. నా రచన లౌకికభాషలో సాగినది. పైగా నా బుద్ధి అల్పమైనది. కావున నవ్వదగినది. అందువలన వారు నవ్వుటలో దోషము లేదు. శ్రీహరి చరణకమలములయందు భక్తిలేని వారికిని, అవగాహనారహితులకును ఈ కథ పేలవముగా కనిపింప వచ్చును. హరిహరభక్తులకును, కుతర్కబుద్ధులుకానివారికిని శ్రీ రఘునాథునిచరితము మధురముగా ఉండును, హాయిని గొల్పును. సజ్జనులు ఈ గాథను శ్రీరామభక్తివైభవభూషితమైనదిగా గ్రహించి, (విని) మనోహరముగ ప్రశంసింతురు. నేను కవిని గాను. వాక్చతురుడనూ గాను. వాక్యరచనకళలయందును, నాకు ప్రావీణ్యము లేదు. శబ్దార్థ ప్రయోగములు వివిధములు. అలంకారములు, ఛందస్సులు అనేకములు. భావరసభేదములు అపరిమితములు. కవితాగుణములు, దోషములు వివిధములు ఈ కవితావిశేషములలో ఏ ఒక్కదానిని గూర్చియు నేనెఱుగనేయెఱుగను. ఈ సత్యమును ప్రమాణపూర్వకముగా తెల్పుచున్నాను. (చౌ॥ 1-6)

దో- భనితి మోరి సబ గున రహిత, బిస్వ బిదిత గున ఏక।
సో బిచారి సునిహహిఁ సుమతి, జిన్హ కేఁ బిమల బిబేక ॥ 9 ॥

నా కవితలో ఎట్టి సుగుణములూ లేవు. కాని జగత్ప్రసిద్ధమైన రామకథయను ఒకే ఒక్క సుగుణము గలదు. జ్ఞానులును, వివేక వంతులును దానిని ఎఱింగి సాదరముగా ఆలకింతురు. (దో॥ 9)

రామాయణ మహత్త్వము

చౌ - ఏహి మహఁ రఘుపతి నామ ఉదారా। అతి పావన పురాన శ్రుతి సారా ॥
మంగల భవన అమంగల హారీ। ఉమా సహిత జెహి జపత పురారీ ॥ 1 ॥
భనితి బిచిత్ర సుకబి కృత జోఊ। రామ నామ బిను సోహ న సోఊ ॥
బిధుబదనీ సబ భాఁతి సఁవారీ। సోహ న బసన బినా బర నారీ ॥ 2 ॥
సబ గున రహిత కుకబి కృత బానీ। రామ నామ జస అంకిత జానీ ॥
సాదర కహహిఁ సునహిఁ బుధ తాహీ । మధుకర సరిస సంత గునగ్రాహీ ॥ 3 ॥
జదపి కబిత రస ఏకఉ నాహీఁ। రామ ప్రతాప ప్రగట ఏహి మాహీఁ ॥
సోఇ భరోస మోరేఁ మన ఆవా। కెహిఁ న సుసంగ బడప్పను పావా ॥ 4 ॥
ధూమఉ తజఇ సహజ కరుఆఈ। అగరు ప్రసంగ సుగంధ బసాఈ ॥
భనితి భదేస బస్తు భలి బరనీ। రామ కథా జగ మంగల కరనీ ॥ 5 ॥

ఇందు సాంబశివుడు సర్వదా జపించు శ్రీరామచంద్రునిపావననామము గలదు. ఇది మిక్కిలి పవిత్రమైనది. వేద, పురాణములసారము, కల్యాణములకు పెన్నిధి, అశుభములను రూపుమాపునది. అనేకాలంకారభూషితయైనను, ఎంతగా సౌందర్యవతియైనను వస్త్రములను ధరింపని స్త్రీ శోభింపదు. అట్లే అది మహాకవిచే వ్రాయబడినను, మిక్కిలి ప్రశంసనీయమైనదేయైనను రామనామము లేని కావ్యము శోభింపదు. కాని అల్పజ్ఞుడైన కుకవిచే వ్రాయబడినను, అది

గుణరహితమైనదేయైనను రామనామవైభవముచే అలంకృతమైన కావ్యమును సజ్జనులు సాదరముగా చదివి, విని, ఆనందింతురు. తుమ్మెదలు పుష్పములలోని మధువును గ్రోలినట్లు సత్పురుషులు గుణములనే గ్రహింతురు. ఇందు కవితారసపోషణలేకున్నను శ్రీరామచంద్రునిప్రతాపము బహుధా కీర్తింపబడినది. ఇదియే నా సంపూర్ణ విశ్వాసమునకు మూలము. సత్సాంగత్యమువలన గౌరవము దక్కని వారెవరు? పొగ అగరు సాంగత్యమున తన సహజమైన ఘాటును, కటుకుదనమును వదలి సుగంధమునే వ్యాపింప జేయును. అట్లే నా కవిత సౌందర్య శోభితము కాకున్నను రామకథావర్ణనామహితమగుటవలన శుభప్రదమైనది. (చౌ॥ 1-5)

ఛం-మంగల కరని కలిమల హరని తులసీ కథా రఘునాథ కీ।
గతి కూర కబితా సరిత కీ జ్యోఁ సరిత పావన పాథ కీ ॥
ప్రభు సుజస సంగతి భనితి భలి హోఇహి సుజన మన భావనీ।
భవ అంగ భూతి మసాన కీ సుమిరత సుహావని పావనీ ॥

తులసీదాసు పలుకు చున్నాడు. శ్రీరఘునాథునిచరితము కలియుగపాపములను కడిగి వేయును, కల్యాణపరంపరను గూర్చును. శోభారహితమైన నా కవితాస్రవంతి పావనగంగానదివలె ఎన్ని మలుపులు తిరిగినను శ్రీహరి వైభవ సాంగత్యముచే సుజనులకు మనోహరముగా ఉండును. స్మశానములోని అపవిత్రమైన భస్మముకూడశంభునిశరీరస్పర్శచేత సుశోభితమై, స్మరణ మాత్రముననే పవిత్ర మొనర్చును. (ఛంద్)

దో- ప్రియ లాగిహి అతి సబహి మమ, భనితి రామ జస సంగ।
దారు బిచారు కి కరఇ కొఉ, బందిఅ మలయ ప్రసంగ ॥ 10 (క) ॥
స్యామ సురభి పయ బిసద అతి, గునద కరహిఁ సబ పాన ।
గిరా గ్రామ్య సియ రామ జస, గావహిఁ సునహిఁ సుజాన ॥ 10 (ఖ) ॥

మలయపర్వతమునందలి చందనవృక్షములసమీపమునగల ఏ వృక్షమైనను అది చందన వృక్షముగనే మారును. అందఱు దానిని ఆదరింతురు. అట్లే శ్రీరామ వైభవ సాహచర్య ప్రభావమున నా కవిత ఎల్లరకును అత్యంత ప్రీతికరమేయగును. నల్లని ఆవుపాలుగూడ తెల్లగాను, పుష్టికరముగను ఉండును. అందఱును దానిని సేవింతురు. అట్లే నా భాష గ్రామ్యమేయైనను సీతారాములకథను వర్ణించుటవలన సజ్జనులు దానిని గానము చేయుదురు, చెవులప్పగించి విందురు. (దో॥ 10. క,ఖ)

చౌ - మని మానిక ముకుతా ఛబి జైసీ। అహి గిరి గజ సిర సోహ న తైసీ ॥
నృప కిరీట తరునీ తను పాఈ। లహహిఁ సకల సోభా అధికాఈ ॥ 1 ॥
తైసెహిఁ సుకబి కబిత బుధ కహహీఁ। ఉపజహిఁ అనత అనత ఛబి లహహీఁ ॥
భగతి హేతు బిధి భవన బిహాఈ। సుమిరత సారద ఆవతి ధాఈ ॥ 2 ॥
రామ చరిత సర బిను అన్హవాఏఁ। సో శ్రమ జాఇ న కోటి ఉపాఏఁ ॥
కబి కోబిద అస హృదయఁ బిచారీ। గావహిఁ హరి జస కలిమల హారీ ॥ 3 ॥

కీన్హేం ప్రాకృత జన గున గానా । సిర ధుని గిరా లగత పఛితానా ॥
హృదయ సింధు మతి సీప సమానా। స్వాతి సారదా కహహిం సుజానా ॥ 4 ॥
జౌం బరసఇ బర బారి బిచారూ । హోహిం కబిత ముకుతామని చారూ ॥ 5 ॥

పాములపడగలపైగలమణులును పర్వతములపైగల మాణిక్యములును, గజములమస్తకముల యందుండు ముత్యములును అంతగా శోభింపవు. అవియే రాజులకిరీటములయందును, తరుణీమణులతనువులపైనను చేరి, వింతకాంతులను వెదజల్లును. అట్లే సత్కవులమస్తిష్కములనుండి జాలువారినకవితలు రసజ్ఞులహృదయములయందు శోభిల్లును. "కవిః కరోతి కావ్యాని, రసం జానాతి పండితః" అని ప్రాజ్ఞులు పల్కుచుందురు. కావ్య నిర్మాణమునకు పూనుకొనిన కవి స్మరించినంతమాత్రముననే శ్రీరామభక్తి పారవశ్యమున సరస్వతీదేవి బ్రహ్మలోకమునుండి భూమికి పరుగులుదీయుచు వచ్చును. ఆమెచే కవి శ్రీరామచరితమనెడి సరోవరమునందు స్నానము చేయించినప్పుడే ఆమె యొక్క దూరప్రయాణపుబడలిక తొలగిపోవును. ఇది తప్ప వేఱుగా కోటి ఉపాయములు చేసినను ఆ బడలిక తీరదు. ఈ విషయమును గ్రహించియే కవులును, పండితులును కలిపాపములను రూపుమాపు రామచరితయశోగానమును చేయుదురు. కవులు సామాన్యమానవుల చరిత్రమును పొగడినచో సరస్వతిదేవి తనరాకకు పశ్చాత్తాపపడును. పండితులు కవిహృదయమును సముద్రముతోడను అతని బుద్ధిని ముత్యపు చిప్పతోడను సరస్వతీదేవిని స్వాతివానతోడను పోల్చెదరు. ఇందులో (బుద్ధియనెడి ముత్యపుచిప్పలో) సుందరభావములనెడి వర్షపుచినుకులు పడినచో అందమైన కవితాముక్తామణులరూపములో అది భాసించును. (చౌ॥ 1-5)

దో- జుగుతి బేధి పుని పోహిఅహిం, రామచరిత బర తాగ।
పహిరహిం సజ్జన బిమల ఉర, సోభా అతి అనురాగ ॥ 11 ॥

ఈ కవితా ముక్తామణులను యుక్తితో భేదించి, రామకథాసూత్రమున గూర్చి, సజ్జనులు తమ నిర్మల హృదయములయందు ధరించినచో అవి (ఆ హృదయములు) మిక్కిలి అనురాగశోభితములగును, భక్తి భరితములగును. (దో॥ 11)

చౌ- జే జనమే కలికాల కరాలా । కరతబ బాయస బేష మరాలా ॥
చలత కుపంథ బేద మగ ఛాండే। కపట కలేవర కలిమల భాండే ॥ 1 ॥
బంచక భగత కహాఇ రామ కే । కింకర కంచన కోహ కామ కే ॥
తిన్హ మహం ప్రథమ రేఖ జగ మోరీ । ధీంగ ధరమధ్వజ ధంధక ధోరీ ॥ 2 ॥
జౌం అపనే అవగున సబ కహఊం । బాఢఇ కథా పార నహిం లహఊం ॥
తాతే మైం అతి అలప బఖానే । థోరే మహుం జానిహహిం సయానే ॥ 3 ॥
సముఝి బిబిధి బిధి బినతీ మోరీ । కోఉ న కథా సుని దేఇహి ఖోరీ ॥
ఏతెహు పర కరిహహిం జె అసంకా । మోహి తే అధిక తె జడ మతి రంకా ॥ 4 ॥
కబి న హోఉం నహిం చతుర కహావఉం। మతి అనురూప రామ గున గావఉం ॥
కహం రఘుపతి కే చరిత అపారా । కహం మతి మోరి నిరత సంసారా ॥ 5 ॥

జెహిఁ మారుత గిరి మేరు ఉడాహీఁ । కహహు తూల కెహి లేఖే మాహీఁ ॥
సముఝుత అమిత రామ ప్రభుతాఈ । కరత కథా మన అతి కదరాఈ ॥ 6 ॥

పాప పంకిలమైన ఈ కలియుగమున పుట్టి, హంసవేషము ధరించి, కాకులవలె ప్రవర్తించువారును, వైదిక మార్గములను వీడి, దుర్మార్గములో సాగిపోయెడి వారును, పాపాత్ములును, రామభక్తులమని చెప్పి కొనుచు లోకులను మోసగించు వంచకులును, కామక్రోధలోభములకు దాసులును, పాషండులును, ధర్మ ధ్వజులును (ధర్మవంచకులును) ఐన వారిలో నేను ప్రథముడను, నా దుర్గుణములకు లెక్కయే లేదు. వాటిని వివరింప సాగినచో ఆ కథయే విస్తృతమగును. వాటిలో కొన్నింటిని మాత్రమే తెల్పితిని. సహృదయులు ఈ మాత్ర వివరణముతో అర్థము చేసికొన గలరు. నా యీ మనవిని గ్రహించి, ఈ నా కథను విన్న వారెవ్వరును నన్ను దోషిగా తలంపరు. ఐనప్పటికిని శంకించిన వారు నా కంటెను మిక్కిలి మూర్ఖులు, మంద బుద్ధులు. నేను కవిని గాను, చతురుడనూ గాను, శ్రీరాముని కథా వైభవమును నా బుద్ధికి తోచినట్లుగా వర్ణించుచున్నాను. శ్రీరాముని అపారమైన చరిత్ర యెక్కడ? సంసార వ్యామోహములలో కూరుకొని పోయిన నా బుద్ధి యెక్కడ? మేరు పర్వతమునుగూడ కదలించు శక్తిగల వాయువుముందర దూది యెట్లు నిలువ గలదు. శ్రీరాముని అనంత వైభవములను తలంచినప్పుడు ఈ కథను చెప్పుటకు నాకు ధైర్యము చాలదు. (చౌ॥ 1-6)

దో-సారద సేస మహేస బిధి, ఆగమ నిగమ పురాన ।
నేతి నేతి కహి జాసు గున, కరహిఁ నిరంతర గాన ॥ 12 ॥

వాగ్దేవియు, శేషుడు, పరమశివుడు, పరమేష్ఠియు, వేదశాస్త్రపురాణములు శ్రీరామచంద్రుని గుణములను నిరంతరము గానముచేయుచు పూర్తిగా వర్ణించుచుండును. కాని అతనిఅనంతగుణములను వర్ణింప జాలక నేతి, నేతి (న+ఇతి, న+ఇతి) అనుచు గానము చేయుచునే యుండును. (దో॥ 12)

చౌ - సబ జానత ప్రభు ప్రభుతా సోఈ । తదపి కహేఁ బిను రహా న కోఈ ॥
తహాఁ బేద అస కారన రాఖా । భజన ప్రభాఉ భాఁతి బహు భాషా ॥ 1 ॥
ఏక అనీహ అరూప అనామా । అజ సచ్చిదానంద పర ధామా ॥
బ్యాపక బిస్వరూప భగవానా । తెహిఁ ధరి దేహ చరిత కృత నానా ॥ 2 ॥
సో కేవల భగతన హిత లాగీ । పరమ కృపాల ప్రనత అనురాగీ ॥
జెహి జన పర మమతా అతి ఛోహూ । జెహిఁ కరునా కరి కీన్హ న కోహూ ॥ 3 ॥
గఈ బహోర గరీబ నెవాజూ । సరల సబల సాహిబ రఘురాజూ ॥
బుధ బరనహిఁ హరి జస అస జానీ । కరహిఁ పునీత సుఫల నిజ బానీ ॥ 4 ॥
తెహిఁ బల మైఁ రఘుపతి గున గాథా । కహిహఉఁ నాఇ రామ పద మాథా ॥
మునిన్హ ప్రథమ హరి కీరతి గాఈ । తెహిఁ మగ చలత సుగమ మోహి భాఈ ॥ 5 ॥

శ్రీరామునివైభవము వర్ణింపనలవికానిదని ఎఱింగియు ఎవ్వరును వర్ణించుట మానలేదు. ఆయనభజనప్రభావమును వేదములు అనేకవిధములుగా తెల్పినవి. ఏ కొద్దిపాటి గుణగానమైనను మానవులను

భవసాగరము నుండి తరింపజేయును. పరమేశ్వరుడొక్కడే. అతడు నిష్కాముడు, నిరాకారుడు, జన్మనామములు లేనివాడు, సచ్చిదానంద స్వరూపుడు, పరంధాముడు, విశ్వవ్యాపి, విశ్వరూపుడు. ఐనను దివ్య శరీరములను ధరించి, పెక్కు అవతారములద్వారా తనలీలలను ప్రకటించుచుండును. భగవంతుడు పరమ కృపాళువు, శరణాగతవత్సలుడు. కావున భక్తసంరక్షణమునకే వారి శ్రేయస్సుకొఱకే తన ఈ లీలలను ప్రదర్శించు చుండును. తన కరుణాదృష్టిని అయాచితముగనే భక్తులపై అతడు ప్రసరింపజేయుచుండును. భక్తులపై ఆయనకు గల కృపావాత్సల్యములు అపారములు. ఒక్కసారి కృపజూపినవారిపై ఎన్నడును ఆయన కోపగింపడు. భక్తులు నష్టపోయినదానిని లభ్యమగునట్లు చేయును. అనగా భక్తులయోగక్షేమములను వహించుచుండువాడతడే. అతడు దీనబంధువు, సరళస్వభావుడు, సర్వశక్తిమంతుడు, అందఱికిని ప్రభువు. దీనిని ఎఱింగియే బుద్ధిమంతులు శ్రీహరియశమును కీర్తించుచు తమవాక్కులను పునీత మొనర్చుకొనుచు జీవితములను సఫలముచేసికొనుచుందురు. ఈ కారణముననే శ్రీరామునిపాదకమలములకు శిరసా ప్రణమిల్లి, ఆయన గుణములను గానమొనర్చెదను. పూర్వము వ్యాస వాల్మీకాది మహర్షులు, శ్రీహరి వైభవములను వర్ణించిరి. వారి మార్గమును అనుసరించుటయే నాకును సులభము. (చౌ॥ 1-5)

దో-అతి అపార జే సరిత బర, జౌఀ నృప సేతు కరాహిఀ ।
చఢి పిపీలికఉ పరమ లఘు, బిను శ్రమ పారహి జాహిఀ ॥ 13 ॥

ఒక మహానదిపైన ఏ రాజైనను వంతెనను కట్టించినపిమ్మట చిన్న చిన్న చీమలుగూడ ఆ నదిని అవలీలగా దాటగలవు. (దో॥ 13)

చౌ - ఏహి ప్రకార బల మనహి దేఖాఈ । కరిహఉఀ రఘుపతి కథా సుహాఈ ॥
బ్యాస ఆది కబి పుంగవ నానా । జిన్హ సాదర హరి సుజస బఖానా ॥ 1 ॥
చరన కమల బందఉఀ తిన్హ కేరే । పురవహుఀ సకల మనోరథ మేరే ॥
కలి కే కబిన్హ కరఉఀ పరనామా । జిన్హ బరనే రఘువతి గున గ్రామా ॥ 2 ॥
జే ప్రాకృత కబి పరమ సయానే । భాషాఀ జిన్హ హరి చరిత బఖానే ॥
భఏ జె అహహిఀ జె హోఇహహిఀ ఆగేఀ । ప్రనవఉఀ సబహి కపట సబ త్యాగేఀ ॥ 3 ॥
హోహు ప్రసన్న దేహు బరదానూ । సాధు సమాజ భనితి సనమానూ ॥
జో ప్రబంధ బుధ నహిఀ ఆదరహీఀ । సో శ్రమ బాది బాల కబి కరహీఀ ॥ 4 ॥
కీరతి భనితి భూతి భలి సోఈ । సురసరి సమ సబ కహఀ హిత హోఈ ॥
రామ సుకీరతి భనితి భదేసా । అసమంజస అస మోహి అఁదేసా ॥ 5 ॥
తుమ్హరీ కృపాఀ సులభ సోఉ మోరే । సిఅని సుహావని టాట పటోరే ॥ 6 ॥

ఈ విధముగా నా మనస్సును దృఢపఱచుకొని, మనోహరమైన శ్రీరామ వృత్తాంతమును రచించెదను. శ్రీరామకథావైభవమును వర్ణించినవ్యాసాదిమహర్షులకు నా నమోవాకములు. నా మనోరథమును వారు సఫలము చేయుదురు గాక. శ్రీరఘుపతిగుణములను వర్ణించిన ఈ కలియుగకవులకును నేను ప్రణమిల్లుదును. శ్రీహరిగాథలను వర్ణించిన ప్రాకృతకవులకును, భూత భవిష్యద్వర్తమానకవులందరికిని నిస్సంకోచముగా నమస్కరింతును. నా కవితను సాధుసమాజము గౌరవించును గాక. సహృదయులైన బుద్ధిమంతులుమెచ్చనివ్యర్థ కవిత్వములను వ్రాసినవాడు

మూర్ఖుడే. కీర్తి, కవిత, సంపద అనునవి గంగా జలములవలె అందఱికిని హితమును చేకూర్చునవిగా ఉండవలెను. శ్రీరామునికీర్తి అతిమనోహరమైనది అతి సాధారణమైన నా కవితద్వారా దానిని వర్ణించుట అసమంజసమగునేమో యని నా భయము. ఓ మహా కవులారా ! మీ కృపవలన ఈ భయము గూడ దూరము కాగలదు. ఏలనన పట్టు దారముతో చేసిన నగిషీలు గోనెపట్టపై గూడ అందముగానే యుండును. (చౌ॥ 1-6)

దో- సరల కబిత కీరతి బిమల, సోఇ ఆదరహిఁ సుజాన ।
సహజ బయర బిసరాఇ రిపు, జో సుని కరహిఁ బఖాన ॥ 14 (క) ॥
సో న హోఇ బిను బిమల మతి, మొహి మతి బల అతి థోర ।
కరహు కృపా హరి జస కహఉఁ, పుని పుని కరఉఁ నిహోర ॥ 14 (ఖ) ॥
కబి కోబిద రఘుబర చరిత, మానస మంజు మరాల ।
బాల బినయ సుని సురుచి లఖి, మో పర హోహు కృపాల ॥ 14 (గ) ॥

కవిత సరళమై, నిష్కళంకమైనపాత్రపోషణ యున్నచో సుజనులు మెచ్చుకొందురు. శత్రువులు గూడ వైరములను విస్మరించి, దానిని ప్రశంసింతురు. అట్టి కవితారచన ప్రజ్ఞావంతులకే సాధ్యము. నేనైతే మంద బుద్ధిని. కావున కవులారా ! నేను శ్రీహరికీర్తిని గానము చేయునట్లు కృపజూపుడు. శ్రీరఘువర చరితమనెడి మానససరోవరమునందు విహరించు హంసలవంటి కవి పండితులారా ! ఈ బాలుని ప్రార్థనను మన్నించి, నాపై కనికరింపుడు అని పదేపదే విన్నవించుకొనుచున్నాను. (దో॥ 14. క,ఖ,గ)

సో- బందఉఁ ముని పద కంజు, రామాయన జెహిఁ నిరమయఉ ।
సఖర సుకోమల మంజు, దోష రహిత దూషన సహిత ॥ 14 (ఘ) ॥
బందఉఁ చారిఉ బేద, భవ బారిధి బోహిత సరిస ।
జిన్హహి న సపనెహుఁ ఖేద, బరనత రఘుబర బిసద జసు ॥14 (ఙ) ॥
బందఉఁ బిధి పద రేను, భవ సాగర జెహిఁ కీన్హ జహఁ ।
సంత సుధా ససి ధేను, ప్రగటే ఖల బిష బారునీ ॥ 14 (చ) ॥

రామాయణము ఖర సహితమైనను (ఖర = ఖరుడను రాక్షసుడు, కఠినము) కోమలము, మంజులము (ఖరుడను రాక్షసవృత్తాంతముతో గూడినను అది కోమలము, మంజులము) దూషణ సహితమైనను (దూషణ = దూషణుడు అను రాక్షసుడు, దోషములు) అది దోషరహితము (దూషణుడను రాక్షసుని వృత్తాంతముతో గూడినను అది (రచన) దోషరహితము.) అట్టి మంజుల కావ్యమును రచించిన వాల్మీకి ముని పుంగవునకు నా నమస్కారములు. సంసారసాగరమునుండి తరించుటకు ఆలంబనమగుటలో నౌకలైన వేదములు నిరంతరము శ్రీహరి వైభవమునే గానము చేయును. వాటికి నా ప్రణామములు. అమృతము, చంద్రుడు, కామధేనువు వంటి సాధు కోటిని, విషము, మదిరల వంటి దుర్జనులుగల ఈ భవ సాగరమును, సృష్టించిన బ్రహ్మకును నా నమస్కారములు. (సోరఠ-14. ఘ,ఙ,చ)

దో- బిబుధ బిప్ర బుధ గ్రహ చరన, బంది కహఉఁ కర జోరి ।
హోఇ ప్రసన్న పురవహు సకల, మంజు మనోరథ మోరి ॥ 14 (ఛ) ॥

సకల దేవతలకును, బ్రాహ్మణులకును, పండితులకును, గ్రహములకును చేతులెత్తి, నమస్కరించు చున్నాను. వారు నా మనోరథము నెరవేరునట్లు దయదలతురు గాక. (దో॥ 14. ఛ)

చౌ- పుని బందఉఁ సారద సురసరితా । జుగల పునీత మనోహర చరితా ॥
మజ్జన పాన పాప హర ఏకా । కహత సునత ఎక హర అబిబేకా ॥ 1 ॥
గుర పితు మాతు మహేస భవానీ । ప్రనవఉఁ దీనబంధు దిన దానీ ॥
సేవక స్వామి సఖా సియ పీ కే । హిత నిరుపధి సబ బిధి తులసీ కే ॥ 2 ॥
కలి బిలోకి జగ హిత హర గిరిజా । సాబర మంత్రజాల జిన్హ సిరిజా ॥
అనమిల ఆఖర అరథ న జాపూ । ప్రగట ప్రభాఉ మహేస ప్రతాపూ ॥ 3 ॥
సో ఉమేస మొహి పర అనుకూలా । కరిహిఁ కథా ముద మంగల మూలా ॥
సుమిరి సివా సివ పాఇ పసాఊ । బరనఉఁ రామచరిత చిత చాఊ ॥ 4 ॥
భనితి మోరి సివ కృపాఁ బిభాతీ । ససి సమాజ మిలి మనహుఁ సురాతీ ॥
జే ఏహి కథహి సనేహ సమేతా । కహిహహిఁ సునిహహిఁ సముఝి సచేతా ॥ 5 ॥
హోఇహహిఁ రామ చరన అనురాగీ । కలి మల రహిత సుమంగల భాగీ ॥ 6 ॥

సరస్వతీ దేవికిని, గంగాదేవికిని ప్రణమిల్లుదును. ఆ ఇద్దరును మనోజ్ఞ పవిత్ర చరిత్రలు గలవారే. తన పవిత్ర జలములలో స్నానము చేసి, ఆ జలమును సేవించినవారి పాపములను గంగ హరించును. తన గుణ వైభవముల విను వారి, కీర్తించు వారి అజ్ఞానమును సరస్వతీ దేవి తొలగించును. నాకు తలిదండ్రులును, గురువులును ఐన పార్వతీపరమేశ్వరులకు నా ప్రణతులు. వారు దీనజనబాంధవులు, వరప్రదాతలు. సీతాపతి యైన శ్రీరామచంద్రునకు సేవకులు, స్వామి, మిత్రులు, 'తులసీదాసు' అను పేరుగల నాకు నిర్హేతుక హితకరులు. అట్టి ఆదిదంపతులకు అంజలి ఘటింతును. కలికల్మషములను నశింపజేయుటకై, లోకహితమునకై పార్వతీపరమేశ్వరులు శాబరమంత్రములను రచించిరి. అవి అసంబద్ధములై అర్థవంతములు, జపార్హములు కాకున్నను శివమహిమవలన ప్రభావాన్వితములైనవి. నా ప్రియప్రభువైన ఉమాపతి ఈ కథను ఆనందమయము, మంగళ ప్రదము గావించును. ఈ విధముగా శివ పార్వతులను స్మరించి, వారి అనుగ్రహముచే శ్రీరామవృత్తాంతమును భక్తితత్పరత్వములతో వర్ణించెదను. తారకలతో, చంద్రునితో రాత్రి వెలుగొందునట్లు ఈశ్వరునికృపచే నా కవిత శోభిల్లును. భక్తి తత్పరులై దీనిని పఠించిన వారును, శ్రవణముచేసినవారును కలిపాపములనుండి ముక్తులై, సౌభాగ్యశోభితులై, శ్రీరామపాదధ్యానానందములను అనుభవింతురు. (చౌ॥ 1-6)

దో- సపనేహుఁ సాచేహుఁ మోహి పర, జౌఁ హర గౌరి పసాఉ ।
తౌ ఫుర హోఉ జొ కహెఉఁ సబ, భాషా భనితి ప్రభాఉ ॥ 15 ॥

పార్వతీపరమేశ్వరులఅనుగ్రహము కలలోనైనను నిజముగా నాపై ప్రసరించినచో వ్యవహారభాషలో వ్రాసినను ఈ కవితా ప్రభావము వాస్తవముగా బహుజనరంజకముగానే ఉండును. (దో॥ 15)

చౌ- బందఉఁ అవధ పురీ అతి పావని । సరజూ సరి కలి కలుష నసావని ॥
ప్రనవఉఁ పుర నర నారి బహోరీ । మమతా జిన్హ పర ప్రభుహి న థోరీ ॥ 1 ॥

సియనిందక అఘ ఓఘ నసాఏ। లోక బిసోక బనాఇ బసాఏ ॥
బందఉఁ కౌసల్యా దిసి ప్రాచీ। కీరతి జాసు సకల జగ మాచీ ॥ 2 ॥
ప్రగటెఉ జహఁ రఘుపతి ససి చారూ। బిస్వ సుఖద ఖల కమల తుసారూ ॥
దసరథ రాఉ సహిత సబ రానీ। సుకృత సుమంగల మూరతి మానీ ॥ 3 ॥
కరఉఁ ప్రనామ కరమ మన బానీ। కరహు కృపా సుత సేవక జానీ ॥
జిన్హహి బిరచి బడ భయఉ బిధాతా। మహిమా అవధి రామ పితు మాతా ॥ 4 ॥

కలికాలుష్యములను కడిగివేయు సరయూనదీతీరమునగల పవిత్రమైన అయోధ్యాపురికి నా వందనములు. శ్రీరామునకు అత్యంతప్రేమపాత్రులైనట్టి అయోధ్యాపురపౌరులకు నమస్కరింతును. (అయోధ్యా పురవాసులు శ్రీరామునియెడ అత్యంత ప్రేమపరిపూర్ణులు) సీతా మహా సాధ్విని అపవాదు పాలు చేసినను ఆరజకాదులను క్షమించి, వారి పాపములను, శోకములను పారద్రోలి, దయానిధియైన శ్రీరాముడు వారిని వైకుంఠ వాసులనుగా జేసెను. దశదిశల యందును తన కీర్తి కాంతులను వెదజల్లుచున్న కౌసల్య యనెడి పూర్వదిశకు నా వందనములు. విశ్వమునకే సుఖదాయకుడును, కమలవనమును మంచునష్టపఱచినట్లు దుష్టులనెడి కమలసమూహములను రూపుమాపు శ్రీరాముడనెడి మనోహరుడైన చంద్రుడు ఈ ప్రాగ్దిశ యందే ఉదయించెను. దశరథుని, కౌసల్యాదులను శ్రీరాముని తల్లిదండ్రులుగా సృష్టించి, బ్రహ్మదేవుడు ఖ్యాతికెక్కెను. రామచంద్రునితల్లిదండ్రులుగా వారివైభవము ఇనుమడించెను. పుణ్యమూర్తులైన ఆ దశరథకౌసల్యాదులకు త్రికరణశుద్ధిగా నేను నమస్కరింతును. వారు తమపుత్రుని సేవకుడనైనన్ను కృపజూతురుగాక. (చౌ॥ 1-4)

సో- బందఉఁ అవధ భుఆల, సత్య ప్రేమ జెహి రామ పద।
బిఛురత దీనదయాల, ప్రియ తను తృన ఇవ పరిహరెఉ ॥ 16 ॥

శ్రీరామచంద్రునిపై మిక్కిలి ప్రేమ గలిగి, ఆయన వియోగమునకు తట్టుకొన లేక తనప్రాణములను తృణప్రాయముగా త్యజించిన అయోధ్యాపతియైన దశరథునకు నా ప్రణామములు. (సో॥ 16)

చౌ- ప్రనవఉఁ పరిజన సహిత బిదేహూ। జాహి రామ పద గూఢ సనేహూ ॥
జోగ భోగ మహఁ రాఖెఉ గోఈ। రామ బిలోకత ప్రగటెఉ సోఈ ॥ 1 ॥
ప్రనవఉఁ ప్రథమ భరత కే చరనా। జాసు నేమ బ్రత జాఇ న బరనా ॥
రామ చరన పంకజ మన జాసూ। లుబుధ మధుప ఇవ తజఇ న పాసూ ॥ 2 ॥
బందఉఁ లఛిమన పద జలజాతా। సీతల సుభగ భగత సుఖ దాతా ॥
రఘుపతి కీరతి బిమల పతాకా। దండ సమాన భయఉ జస జాకా ॥ 3 ॥
సేష సహస్రసీస జగ కారన। జో అవతరెఉ భూమి భయ టారన ॥
సదా సో సానుకూల రహ మో పర। కృపాసింధు సౌమిత్రి గునాకర ॥ 4 ॥
రిపుసూదన పద కమల నమామీ। సూర సుసీల భరత అనుగామీ ॥
మహాబీర బినవఉఁ హనుమానా। రామ జాసు జస ఆప బఖానా ॥ 5 ॥

శ్రీరామచంద్రునిపై తమకుగల ప్రేమానురాగములను యోగభోగములలో దాచినను, ఆయన దర్శనమైన వెంటనే వాటిని ప్రకటిత మొనర్చిన విదేహరాజైన జనకునకును ఆయనపరివారమునకును నా ప్రణామములు. భరతుని నియమములు, వ్రతములు వర్ణనాతీతములు. తుమ్మెదలు మకరందము కొఱకువలె ఆయన మనస్సు నిరంతరము శ్రీరాముని చరణ కమలములకై తహతహలాడు చుండును. అట్టి భరతునకు ముందుగా నేను నమస్కరింతును. శ్రీరామచంద్రునినిర్మలకీర్తిపతాకకు లక్ష్మణుడు ధ్వజమువంటివాడు. శీతలములై, సుందరములై, భక్తులకు సుఖప్రదములైన ఆయనపాదపద్మములకు వందనములు. జగత్కారణుడు, సహస్రఫణియుఐన ఆదిశేషుడు విశ్వమునందలిభయమును పాఱద్రోలుటకు సుమిత్రానందనుడై అవతరించెను. సద్గుణ ఖని, కృపాసింధువైన అట్టి లక్ష్మణుడు నాకు ప్రసన్నుడగు గాక. రిపుసూదనుడు, వీరుడు, సుశీలుడు, సర్వదా భరతుని అనుగామియైన శత్రుఘ్నునకు ప్రణమిల్లెదను. ప్రత్యక్షముగా శ్రీరాముని ప్రశంసలకు పాత్రుడు, మహా శూరుడు ఐన శ్రీ హనుమంతునకు నేను ప్రణమిల్లుదును. (చౌ॥ 1-5)

సో- ప్రనవఉఁ పవనకుమార, ఖల బన పావక గ్యానఘన ।
జాసు హృదయ ఆగార, బసహిఁ రామ సర చాప ధర ॥ 17 ॥

మూర్తీభవించినజ్ఞానము, రాక్షసవనమునకు దావాగ్ని, ధనుర్బాణధారియైనకోదండరాముని నిరంతరము తనహృదయమునందు నిలుపుకొను వాయునందనుడైన ఆంజనేయస్వామికి నా అభివాదములు. (సో॥ 17)

చౌ- కపిపతి రీఛ నిసాచర రాజా । అంగదాది జే కీస సమాజా ॥
బందఉఁ సబ కే చరన సుహాఏ । అధమ సరీర రామ జిన్హ పాఏ ॥ 1 ॥
రఘుపతి చరన ఉపాసక జేతే । ఖగ మృగ సుర నర అసుర సమేతే ॥
బందఉఁ పద సరోజ సబ కేరే । జే బిను కామ రామ కే చేరే ॥ 2 ॥
సుక సనకాది భగత ముని నారద । జే మునిబర బిగ్యాన బిసారద ॥
ప్రనవఉఁ సబహి ధరని ధరి సీసా । కరహు కృపా జన జాని మునీసా ॥ 3 ॥
జనకసుతా జగ జనని జానకీ । అతిసయ ప్రియ కరునా నిధాన కీ ॥
తాకే జుగ పద కమల మనావఉఁ । జాసు కృపాఁ నిరమల మతి పావఉఁ ॥ 4 ॥
పుని మన బచన కర్మ రఘునాయక । చరన కమల బందఉఁ సబ లాయక ॥
రాజివనయన ధరేఁ ధను సాయక । భగత బిపతి భంజన సుఖదాయక ॥ 5 ॥

వానర రాజైన సుగ్రీవునకును, భల్లూక ప్రభువైన జాంబవంతునకును రాక్షస రాజైన విభీషణునకును, అంగదాది సమస్త వానరవీరులకును నా వందనములు. పశు, రాక్షసాది ఆకృతులను పొందినను, వారు శ్రీరాముని సాన్నిధ్యమును పొందగల్గిరి. శ్రీరాముని పాదకమలములను నిష్కామ భక్తితో ఆరాధించుచు సేవించు పక్షులు, మృగములు, దేవతలు, మనుష్యులు, అసురులు, అందఱికిని నా నమస్కృతులు. శుకయోగికిని, సనకాదిమునులకును, నారదాదిమహర్షులకును, పరమభక్తులకును, జ్ఞానులకును శతథా నమస్కరించెదను. ఓ మునీశ్వరులారా ! నన్ను మీదాసునిగా మన్నించి, కరుణింపుడు. జనకసుతయు, జగజ్జననియు, కరుణామయుడైన శ్రీరామునకుప్రాణప్రియయుఐన

జానకీదేవిచరణాబ్జములకు మ్రొక్కెదను. ఆ తల్లి దయతో నాకు నిర్మలబుద్ధిని ప్రసాదించుగాక. సర్వశక్తిసంపన్నుడు, కమలనయనుడు, ధనుర్బాణధారియు, భక్తుల క్లేశములను హరించి, సుఖములను ఒసంగువాడును ఐన శ్రీరామచంద్రునకు త్రికరణ శుద్ధిగా ప్రణమిల్లుదును. (చౌ॥ 1-5)

దో- గిరా అరథ జల బీచి సమ, కహిఅత భిన్న న భిన్న।
బందఉఀ సీతా రామ పద, జిన్హహి పరమ ప్రియ ఖిన్న ॥ 18 ॥

శబ్దము-అర్థము, జలము-తరంగములు వేర్వేరుగా కనబడుచున్నను యథార్థముగా ఒక్కటియే. అట్లే సీతారాములుభిన్నరూపులుగా కనబడుచున్నను అభిన్నులే. దీనులయెడ, దుఃఖితులయెడ దయచూపెడి ఆ పరమపవిత్రదంపతులకు నా ప్రణతులు. (దో॥ 18)

శ్రీరామనామ మహిమ

చౌ- బందఉఀ నామ రామ రఘుబర కో। హేతు కృసాను భాను హిమకర కో ॥
బిధి హరి హరమయ బేద ప్రాన సో। అగున అనూపమ గున నిధాన సో ॥ 1 ॥
మహామంత్ర జోఇ జపత మహేసూ। కాసీఀ ముకుతి హేతు ఉపదేసూ ॥
మహిమా జాసు జాన గనరాఊ। ప్రథమ పూజిఅత నామ ప్రభాఊ ॥ 2 ॥
జాన ఆదికబి నామ ప్రతాపూ। భయఉ సుద్ధ కరి ఉలటా జాపూ ॥
సహస నామ సమ సుని సివ బానీ। జపి జేఈఀ పియ సంగ భవానీ ॥ 3 ॥
హరషే హేతు హేరి హర హీ కో। కియ భూషన తియ భూషన తీ కో ॥
నామ ప్రభాఉ జాన సివ నీకో। కాలకూట ఫలు దీన్హ అమీ కో ॥ 4 ॥

కృశానుడు (అగ్ని), భానుడు(సూర్యుడు), హిమకరుడు(చంద్రుడు) అను వీరు ర,ఆ,మ అను రూపములలో బీజాక్షరములుగానున్న రామనామమును స్మరించెదను. ఇది సృష్టి స్థితి లయ కారకులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల రూపము. వేదములకు ప్రాణము. నిర్గుణము, నిరుపమానము, గుణనిధానము. శివుడు రామనామమహామంత్రమును సదా జపించు చుండును. ముక్తి క్షేత్రమైన కాశిలో మృతిచెందు వారికి విశ్వేశ్వరుడు ఈ మంత్రమును ఉపదేశించుటచే వారికి నేరుగా ముక్తి లభించును. ఈ రామనామ మహిమ వలననే శ్రీ గణేశునకు ప్రథమపూజార్హత లభించినది. (గణేశుడు తనతల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరులకు ప్రదక్షిణమొనర్చి భూ ప్రదక్షిణ ఫలమును పొందెను. 'రా' అనునది తండ్రికి ప్రతీక, 'మ' అనునది 'తల్లి'కి ప్రతీక. ఆ 'రామ' అను పవిత్రమైన అక్షర ద్వయమును వ్రాసి ప్రదక్షిణము చేసెను. తత్ప్రభావమున గణపతి మహామహిమోపేతుడయ్యెను. రామనామప్రభావము ఇట్టిది.) ఆదికవి వాల్మీకి ఈ మంత్రమును తలక్రిందులుగా (తారుమారుగా) జపించినను పవిత్రుడాయెను. రామనామము విష్ణు సహస్రనామ తుల్యమని శివునివలన యెఱింగిన పార్వతీదేవి సర్వదా దానిని జపించుచునే యుండును. రామనామముపై పార్వతీదేవికిగల మక్కువను తెలిసికొని శివుడు ప్రసన్నుడై తన దేహములో ఆమెకు అర్థభాగమును ఒసంగెను. రామనామ ప్రభావముననే శివుడు మ్రింగిన కాలకూట విషముగూడ అమృతముగా మాఱెను. (చౌ॥ 1-4)

దో- బరషా రితు రఘుపతి భగతి, తులసీ సాలి సుదాస।
రామ నామ బర బరన జుగ, సావన భాదవ మాస ॥ 19 ॥

రామభక్తి వర్షఋతువువంటిది. తులసీదాసు, సుజనులైన రామభక్తులు వరిపంట. వైభవోపేతములైన 'రా,మ' అను రెండక్షరములును శ్రావణ భాద్రపద మాసములు. అనగా వరిపైరునకు వర్షము దోహదకారియైనట్లు భక్తులకు 'రామ'నామము పరమానందదాయకము. (దో॥ 19)

చౌ-ఆఖర మధుర మనోహర దోఊ । బరన బిలోచన జన జియ జోఊ ॥
సుమిరత సులభ సుఖద సబ కాహూ । లోక లాహు పరలోక నిబాహూ ॥ 1 ॥
కహత సునత సుమిరత సుఠి నీకే । రామ లఖన సమ ప్రియ తులసీ కే ॥
బరనత బరన ప్రీతి బిలగాతీ । బ్రహ్మ జీవ సమ సహజ సఁఘాతీ ॥ 2 ॥
నర నారాయన సరిస సుభ్రాతా । జగ పాలక బిసేషి జన త్రాతా ॥
భగతి సుతియ కల కరన బిభూషన । జగ హిత హేతు బిమల బిధు పూషన ॥ 3 ॥
స్వాద తోష సమ సుగతి సుధా కే । కమఠ సేష సమ ధర బసుధా కే ॥
జన మన మంజు కంజ మధుకర సే । జీహ జసోమతి హరి హలధర సే ॥ 4 ॥

రామనామమునందలి 'రా,మ' అను రెండక్షరములును మధురమైనవి, మనోహరమైనవి. వర్ణమాలా శరీరమునకు నేత్రముల వంటివి. భక్తులకు ప్రాణప్రదములు. స్మరించుటకును సులభములు, సుఖ ప్రదములు. ఇవి ఈ లోకమున సుఖ లాభములను, పరలోకమున ముక్తిని ప్రసాదించును. ఇవి కర్ణపేయములు. స్మరించుటకు మనోహరములు. తులసీదాసునకు రామలక్ష్మణులవలె ఈ రెండక్షరములు అత్యంత ప్రియమైనవి. 'ర' 'మ' అనువర్ణములను వర్ణించుటలో వైవిధ్యమున్నను వాస్తవముగా ఆ రెండింటి మధ్య పరస్పర ప్రేమయేగలదు. (రకారో బ్రహ్మవాచకః, మకారో జీవ సంజ్ఞకః) జీవేశ్వరులవలె అవి సహజముగనే అవినాభావ సంబంధము గలవి. ఇవి నర నారాయణుల వలె సౌభ్రాతృత్వమును నెరపునవి. లోక రక్షకములు. విశేషముగ భక్తులను బ్రోచునవి. భక్తి యనెడి సుందరికి కర్ణాభరణముల వంటివి. జగత్తునకు హితమును గూర్చుటలో నిర్మలసూర్యచంద్రుల వంటివి. ముక్తిసుధవలె మధురమై ఆనందదాయకమైనవి. కూర్మమువలె శేషునివలె భూభారమును మోయునవి. భక్తుల మనస్సుల నెడి కమలముల యందు విహరించెడి తుమ్మెదలు. నాలుక యనెడి యశోదాదేవికి కృష్ణబలరాములనామములవలె, పలుకుటకు మధురములు, ఆనందదాయకములు. (చౌ॥ 1-4)

దో- ఏకు ఛత్రు ఏకు ముకుటమని, సబ బరనని పర జోఉ ।
తులసీ రఘుబర నామ కే, బరన బిరాజత దోఉ ॥ 20 ॥

తులసీదాసు పలుకుచున్నాడు. శ్రీ 'రామ'చంద్రుని నామమునందలి 'రామ' అను రెండక్షరములు అన్ని అక్షరములకును ఉన్నతోన్నతములై ఒకటి ఛత్రము గాను, మఱియొకటి మకుటముగాను విరాజిల్లుచున్నవి. (దో॥ 20)

చౌ-సముఝత సరిస నామ అరు నామీ । ప్రీతి పరసపర ప్రభు అనుగామీ ॥
నామ రూప దుఇ ఈస ఉపాధీ । అకథ అనాది సుసాముఝి సాధీ ॥ 1 ॥

కో బడ ఛోట కహత అపరాధూ । సుని గున భేదు సముఝిహహిఀ సాధూ ॥
దేఖిఅహిఀ రూప నామ ఆధీనా । రూప గ్యాన నహిఀ నామ బిహీనా ॥ 2 ॥
రూప బిసేష నామ బిను జానేఀ । కరతల గత న పరహిఀ పహిచానేఀ ॥
సుమిరిఅ నామ రూప బిను దేఖేఀ । ఆవత హృదయఀ సనేహ బిసేషేఀ ॥ 3 ॥
నామ రూప గతి అకథ కహానీ । సముఝత సుఖద న పరతి బఖానీ ॥
అగున సగున బిచ నామ సుసాఖీ । ఉభయ ప్రబోధక చతుర దుభాషీ ॥ 4 ॥

సరిగా అవగాహన చేసికొన్నచో నామము, నామి అభిన్నములే. కాని ఆ రెండింటిమధ్య స్వామి సేవకులకువలె ప్రీతి గలదు. నామ, రూపములు భగవంతుని ఉపాధులు. అవి అనిర్వచనీయములు. శాశ్వతములు. భక్తితో కూడిన పవిత్రబుద్ధి మాత్రమే వీటి శాశ్వతస్వరూపమును ఎఱుంగ గలదు. నామ రూపములలో 'ఏది గొప్ప' అని ఆలోచించుటయేఒక అపరాధము. వీటి గుణముల తారతమ్యములు సాధువులకే ఎఱుక. రూపము నామమును అనుసరించును. నామము లేనిచో రూపమును తెలసికొనలేము. ఒక ప్రత్యేక రూపముగల వస్తువును చేతిలో ఉంచినను నామము లేనిదే దానిని గుర్తింపజాలము. కాని వస్తు రూపమును చూడకున్నను నామమును స్మరింపగనే రూపము హృదయ ఫలకమున గోచరించును. నామరూపములఅనుబంధరహస్యము చెప్పనలవికానిది. దానిని గ్రహించిన వారు అనుభవించు ఆనందము వర్ణనాతీతము. భగవంతుని సగుణనిర్గుణరూపములకు నామమే సుందరమైన సాక్షి. ద్విభాషాజ్ఞాని వలె ఇది ఆ రెండింటి జ్ఞానమును తెల్పును. (చౌ॥ 1-4)

దో- రామ నామ మనిదీప ధరు, జీహ దేహరీఀ ద్వార ।
తులసీ భీతర బాహేరహుఀ, జౌఀ చాహసి ఉజిఆర ॥ 21 ॥

తులసీదాసు పలుకుచున్నాడు. నీవు లోపల, బయట కూడ ప్రకాశమును కోరుకొనినచో ముఖమనెడిద్వారమున నాలుకయనెడిగడపపై రామ నామమను మణిదీపమును ఉంచుము. (దో॥ 21)

చౌ- నామ జీహఀ జపి జాగహిఀ జోగీ । బిరతి బిరంచి ప్రపంచ బియోగీ ॥
బ్రహ్మసుఖహి అనుభవహిఀ అనూపా । అకథ అనామయ నామ న రూపా ॥ 1 ॥
జానా చహహిఀ గూఢ గతి జేఊ । నామ జీహఀ జపి జానహిఀ తేఊ ॥
సాధక నామ జపహిఀ లయ లాఏఀ । హోహిఀ సిద్ధ అనిమాదిక పాఏఀ ॥ 2 ॥
జపహిఀ నాము జన ఆరత భారీ । మిటహిఀ కుసంకట హోహిఀ సుఖారీ ॥
రామ భగత జగ చారి ప్రకారా । సుకృతీ చారిఉ అనఘ ఉదారా ॥ 3 ॥
చహూ చతుర కహుఀ నామ అధారా । గ్యానీ ప్రభుహి బిసేషి పిఆరా ॥
చహుఀ జుగ చహుఀ శ్రుతి నామ ప్రభాఊ । కలి బిసేషి నహిఀ ఆన ఉపాఊ ॥ 4 ॥

బ్రహ్మసృజించిన ఈ దృశ్యజగత్తునెడ విరక్తులైన జీవన్ముక్తులు, యోగులు ఈ నామజపప్రభావమున తత్త్వజ్ఞానరూపమైన పగటికాలమునందు జాగృతులగుదురు. వారు నామరూప రహితమైన

అనుపమ-అనిర్వచనీయ-అనామయ బ్రహ్మానందమును అనుభవించెదరు. జిజ్ఞాసువులుగూడ ఆత్మపరమాత్మల తత్త్వమును నామజపముద్వారా మాత్రమే తెలిసికొనగలరు. అర్థసిద్ధిని గోరుసాధకులు గూడ తదేకమనస్కులై నామమును జపించుటవలన అణిమాద్యష్టసిద్ధులను పొందెదరు. ఆర్తులైన భక్తులు నామ జపమును చేయుటచే ఘోరసంకటములనుండి విముక్తులై సుఖశాంతులను పొందెదరు. ప్రపంచమున రామభక్తులు నాలుగు విధములుగా గలరు. ఆర్తులు, జిజ్ఞాసువులు, అర్థార్థులు, జ్ఞానులు. వీరందఱును పుణ్యాత్ములు, ఉదారులు. ఈ భక్తులందఱికిని నామజపమే ఆధారము. కాని వీరిలో జ్ఞానులైన భక్తులు భగవంతునకు అత్యంతప్రియులు. చతుర్యుగములయందును, చతుర్వేదముల యందును నామ ప్రభావప్రశంస గలదు. కలియుగమున మాత్రము నామజపము విశేషప్రభావాన్వితము. ఇంతకుమించిన సులభమైన తరణోపాయము మఱియొకటి లేదు. (చౌ॥ 1-4)

దో- సకల కామనా హీన జే, రామ భగతి రస లీన ।
నామ సుప్రేమ పియూష హ్రద, తిన్హహుఁ కిఏ మన మీన ॥ 22 ॥

సర్వవిషయవాంఛారహితులై రామభక్తిరసమునందు మునిగినవారియొక్క మనస్సులు రామనామ మనెడి మనోహరప్రేమామృతసరోవరమునందు చేపలవలె హాయిని అనుభవించు చుండును. (దో॥ 22)

చౌ- అగున సగున దుఇ బ్రహ్మ సరూపా । అకథ అగాధ అనాది అనూపా ॥
మోరేఁ మత బడ నాము దుహూ తేఁ । కిఏ జెహిఁ జుగ నిజ బస నిజ బూతేఁ ॥ 1 ॥
ప్రౌఢి సుజన జని జానహిఁ జన కీ । కహఉఁ ప్రతీతి ప్రీతి రుచి మన కీ ॥
ఏకు దారుగత దేఖిఅ ఏకూ । పావక సమ జుగ బ్రహ్మ బిబేకూ ॥ 2 ॥
ఉభయ అగమ జుగ సుగమ నామ తేఁ । కహెఉఁ నాము బడ బ్రహ్మ రామ తేఁ ॥
బ్యాపకు ఏకు బ్రహ్మ అబినాసీ । సత చేతన ఘన ఆనంద రాసీ ॥ 3 ॥
అస ప్రభు హృదయఁ అఛత అబికారీ । సకల జీవ జగ దీన దుఖారీ ॥
నామ నిరూపన నామ జతన తేఁ । సోఉ ప్రగటత జిమి మోల రతన తేఁ ॥ 4 ॥

పరబ్రహ్మ నిర్గుణ-సగుణరూపుడు. ఈ రెండు రూపములును అనిర్వచనీయములు, అగాధములు. అనాది-నిరుపమానములు. నామము ఈ రెండింటి కంటెను గొప్పది. ఏలనన ఈ రెండు రూపములును నామము యొక్క శక్తికి వశమైయుండును. సజ్జనులు దీనిని నా ప్రౌఢోక్తిగా భావింపరాదు. నేను నా మనస్ఫూర్తిగా శ్రద్ధాదరములతో చెప్పుచున్నాను. పై రెండు రూపములుగల బ్రహ్మజ్ఞానము అగ్నితో సమానము. నిర్గుణబ్రహ్మ కఱ్ఱలోగల అవ్యక్తాగ్ని. మనకు కనబడు వ్యక్తాగ్ని సగుణ బ్రహ్మ. తాత్త్వికముగా ఈ రెండింటిని తెలిసి కొనుట కష్టము. కాని నామజపమువలన రెండును సుగమములగును. నామము నిర్గుణబ్రహ్మ కంటెను, సగుణరామునికంటెను మహిమోపేతమైనది. బ్రహ్మము ఒక్కడే, అతడు సర్వవ్యాపి, శాశ్వతుడు, సచ్చిదానంద ఘన స్వరూపుడు. ఇట్టి నిర్వికారబ్రహ్మ తమ హృదయముల యందే యున్నను జీవులు దీనులును, దుఃఖితులును అగుట జరుగు చుండును. నామమహిమను తెలిసికొని, జపించుటచే రత్నమును గుర్తించినంతనే దాని విలువ తెలిసినట్లు బ్రహ్మము ప్రకటితుడగును. (చౌ॥ 1-4)

దో- నిరగున తేఁ ఏహి భాఁతి బడ, నామ ప్రభాఉ అపార ।
కహఉఁ నాము బడ రామ తేఁ, నిజ బిచార అనుసార ॥ 23 ॥

ఇట్లు నామవైభవము నిర్గుణబ్రహ్మముకంటెను గొప్పది. నా భావనలో నామము సగుణుడైన రామునికంటెను గొప్పది. (దో॥ 23)

చౌ-రామ భగత హిత నర తను ధారీ । సహి సంకట కిఏ సాధు సుఖారీ ॥
నాము సప్రేమ జపత అనయాసా । భగత హోహిఁ ముద మంగల బాసా ॥ 1 ॥
రామ ఏక తాపస తియ తారీ । నామ కోటి ఖల కుమతి సుధారీ ॥
రిషి హిత రామ సుకేతుసుతా కీ । సహిత సేన సుత కీన్హి బిబాకీ ॥ 2 ॥
సహిత దోష దుఖ దాస దురాసా । దలఇ నాము జిమి రబి నిసి నాసా ॥
భంజేఉ రామ ఆపు భవ చాపూ । భవ భయ భంజన నామ ప్రతాపూ ॥ 3 ॥
దండక బను ప్రభు కీన్హ సుహావన । జన మన అమిత నామ కిఏ పావన ॥
నిసిచర నికర దలే రఘునందన । నాము సకల కలి కలుష నికందన ॥ 4 ॥

శ్రీరాముడు భక్తులకొఱకు తాను స్వయముగా మానవాకృతిని స్వీకరించి, కష్టములకు ఓర్చి సాధువులను రక్షించెను. కాని భక్తులు ప్రేమాదరములతో నామజపము చేసి, శుభములకును, ఆనందమునకును నిలయములైరి. రామచంద్రుడు స్వయముగా మునిపత్నియైన అహల్యను ఉద్ధరించెను. కాని రామనామము కోట్లకొలది దుర్జనుల మనస్సులను మార్చివేసెను. విశ్వామిత్రుల యాగ రక్షణకై శ్రీరాముడు సుకేతుసుతయైన తాటకను, ఆమె కుమారుడైన సుబాహుని ససైన్యముగా వధించెను. కాని రామ నామము భక్తులపాపములను, కష్టములను సూర్యుడంధకారమును రూపుమాపునట్లు తొలగించును. శ్రీరామచంద్రుడు స్వయముగా శివధనుర్భంగము గావించెను. రామనామవైభవము జననమరణభయ శోకములను దూరమొనర్చును. శ్రీరాముడు దుష్టశిక్షణ, శిష్టరక్షణ కావించి, దండకారణ్యాశోభలను ఇనుమడింప జేసెను. రామనామము అసంఖ్యాకులైన మనుష్యులమనస్సులను పవిత్రమొనర్చును. రఘునందనుడు రాక్షస సమూహములను తునుమాడెను. కాని రామ నామము కలి కల్మషములనన్నింటిని నిర్మూలించును. (చౌ॥ 1-4)

దో- సబరీ గీధ సుసేవకని, సుగతి దీన్హి రఘునాథ ।
నామ ఉధారే అమిత ఖల, బేద బిదిత గున గాథ ॥ 24 ॥

రఘునాథుడు శబరి, జటాయువు మొదలగు భక్తులకు మాత్రమే ముక్తిని ప్రసాదించెను. కాని రామ నామము పెక్కుమంది దుర్మార్గులనుగూడ ఉద్ధరించెను. రామనామమహిమను వేదములును ప్రస్తుతించినవి. (దో॥ 24)

చౌ- రామ సుకంఠ బిభీషన దోఊ । రాఖే సరన జాన సబు కోఊ ॥
నామ గరీబ అనేక నెవాజే । లోక బేద బర బిరిద బిరాజే ॥ 1 ॥
రామ భాలు కపి కటకు బటోరా । సేతు హేతు శ్రము కీన్హ న థోరా ॥
నాము లేత భవసింధు సుఖాహీఁ । కరహు బిచారు సుజన మన మాహీఁ ॥ 2 ॥
రామ సకుల రన రావను మారా । సీయ సహిత నిజ పుర పగు ధారా ॥
రాజా రాము అవధ రజధానీ । గావత గున సుర ముని బర బానీ ॥ 3 ॥

సేవక సుమిరత నాము సప్రీతీ । బిను శ్రమ ప్రబల మోహ దలు జీతీ ॥
ఫిరత సనేహఁ మగన సుఖ అపనేఁ । నామ ప్రసాద సోచ నహిఁ సపనేఁ ॥ 4 ॥

శ్రీరాముడు శరణాగతులైన సుగ్రీవుని, విభీషణుని మాత్రమే రక్షించెను. కాని రామ నామము అసంఖ్యాకపామరజనులను గూడ పరిరక్షించెను. ఈ నామయశోవైభవములు లోకములలోను, వేదములయందును ప్రస్తుతింపబడినవి. శ్రీరాముడు వానర భల్లూకములసాయమున పెక్కు శ్రమలకోర్చి వారధిని నిర్మించి, సాగరమును దాటెను. కాని రామనామము స్మరణచేసినంతనే భక్తులను భవసాగరమునుండి దాటించును. సాధువులారా ! గొప్పదనము ఎవరిదో గ్రహింపుడు. శ్రీరాముడు దుష్ట రావణుని సపరివారముగా వధించి, సీతాసమేతుడై అయోధ్యకు విచ్చేసెను. రాజుగా పట్టాభిషిక్తుడాయెను. సురలు, మునులు ఆయనకల్యాణగుణములను మధురముగా గానము చేసిరి. కాని భక్తులు నామ స్మరణ చేయగనే మోహమనెడి దుర్జయసైన్యమునుజయించి, భక్తిపరవశులై (పారవశ్యమున) ఆత్మానందమును అనుభవింతురు. నామస్మరణప్రభావమున స్వప్నమునందును వారికి చింతలుండవు. (చౌ॥ 1-4)

దో- బ్రహ్మ రామ తేఁ నాము బడ, బర దాయక బర దాని ।
రామచరిత సత కోటి మహఁ, లియ మహేస జియఁ జాని ॥ 25 ॥

ఈ విధముగా నిర్గుణబ్రహ్మకంటెను, సగుణరూపరామునికంటెను. రామనామము మహత్తరమైనది. ఇది వరప్రదాయకులకును వరములను ప్రసాదించునది. ఈ రహస్యము నెఱింగిన వాడగుటచే శివుడు నూఱుకోట్ల శ్లోకములుగల రామాయణమునుండి అత్యంతమహిమాన్వితమైన 'రామనామము'ను గ్రహించెను. (దో॥ 25)

మాసపారాయణము మొదటి విరామము

చౌ- నామ ప్రసాద సంభు అబినాసీ । సాజు అమంగల మంగల రాసీ ॥
సుక సనకాది సిద్ధ ముని జోగీ । నామ ప్రసాద బ్రహ్మసుఖ భోగీ ॥ 1 ॥
నారద జానెఉ నామ ప్రతాపూ । జగ ప్రియ హరి హరి హర ప్రియ ఆపూ ॥
నాము జపత ప్రభు కీన్హ ప్రసాదూ । భగత సిరోమని భే ప్రహలాదూ ॥ 2 ॥
ధ్రువఁ సగలాని జపెఉ హరి నాఊఁ । పాయఉ అచల అనూపమ ఠాఊఁ ॥
సుమిరి పవనసుత పావన నామూ । అపనే బస కరి రాఖే రామూ ॥ 3 ॥
అపతు అజామిలు గజు గనికాఊ । భఏ ముకుత హరి నామ ప్రభాఊ ॥
కహౌఁ కహఁ లగి నామ బడాఈ । రాము న సకహిఁ నామ గున గాఈ ॥ 4 ॥

శివుడు రామనామమహిమవలననే మృత్యుంజయుడయ్యెను. అమంగళకరవస్తువులను (కపాలములు మొదలగువానిని) ధరించియు మంగళప్రదుడాయెను. శుకమహర్షియు, సనకాదిమహామునులును, సిద్ధులును, యోగులును ఈ రామనామజపప్రభావముననే బ్రహ్మానందమును అనుభవించిరి. లోకములకే శ్రీహరి ప్రియమైనవాడు, ఆ శ్రీహరికి శివుడు బహిఃప్రాణము. రామనామ మహత్త్వరహస్యములను ఎఱింగిన నారదుడు ఆ హరిహరులిద్దఱికిని ప్రేమాస్పదుడు. ఈ నామజప మహత్త్వమువలననే ప్రహ్లాదుడు భక్తశిరోమణియై, శ్రీహరికృపకు పాత్రుడయ్యెను.

చింతాక్రాంతుడైన ధ్రువుడు ఈ రామనామమును జపించియే తత్ప్రభావమున నక్షత్ర మండలమున స్థిరమైన, సర్వోన్నత స్థానమును అలంకరించెను. పావనియైన హనుమంతుడు ఈ పావననామస్మరణముచే శ్రీరాముని తనవశమునందుంచుకొనగల్గెను. పతితుడైన అజామీళుడు, ఆర్తుడైన గజేంద్రుడు, చిలుకకు రామనామమును నేర్పిన గణికాంగనయు శ్రీహరినామమహిమచే ముక్తిని పొందిరి. నామమహిమనుగూర్చి నేనేమి (ఎంతని) చెప్పగలను? ఆ శ్రీరాముడు సైతము నామమహిమను వర్ణింపజాలడు. (చౌ॥ 1-4)

దో- నాము రామ కో కలపతరు, కలి కల్యాన నివాసు ।
జో సుమిరత భయొ భాఁగ తేఁ, తులసీ తులసీదాసు ॥ 26 ॥

కలియుగమునందు రామనామము కల్పవృక్షము. మఱియు ముక్తి ధామము. నామమహిమవలననే గంజాయిమొక్కవలె నికృష్టుడైన తులసీదాసు తులసి మొక్కవలె పవిత్రుడాయెను. (దో॥ 26)

చౌ- చహుఁ జుగ తీని కాల తిహుఁ లోకా । భఏ నామ జపి జీవ బిసోకా ॥
బేద పురాన సంత మత ఏహూ । సకల సుకృత ఫల రామ సనేహూ ॥ 1 ॥
ధ్యాను ప్రథమ జుగ మఖబిధి దూజేఁ । ద్వాపర పరితోషత ప్రభు పూజేఁ ॥
కలి కేవల మల మూల మలీనా । పాప పయోనిధి జన మన మీనా ॥ 2 ॥
నామ కామతరు కాల కరాలా । సుమిరత సమన సకల జగ జాలా ॥
రామ నామ కలి అభిమత దాతా । హిత పరలోక లోక పితు మాతా ॥ 3 ॥
నహిఁ కలి కరమ న భగతి బిబేకూ । రామ నామ అవలంబన ఏకూ ॥
కాలనేమి కలి కపట నిధానూ । నామ సుమతి సమరథ హనుమానూ ॥ 4 ॥

చతుర్యుగములయందును, త్రికాలములయందును, ముల్లోకములయందును రామనామజప మహత్త్వమువలననే జనులు శోకరహితులైరి. రామనామముపై ప్రీతి యేర్పడుట పెక్కు పుణ్యములపంటయని సాధువుల అభిప్రాయము. వేద, పురాణములు గూడ ఈ విషయమునే ప్రకటించు చున్నవి. కృతయుగమున జనులు ధ్యానముచేతను, త్రేతాయుగమున యజ్ఞములవలనను, ద్వాపరయుగమున అర్చనల వలనను భగవంతుడు ప్రసన్నుడగును. కలియుగము కేవలము పాపములకు మూలము. ఈ యుగమున మానవుల మనస్సులు పాప సముద్రములలో చేపలవలె తిరుగాడుచుండును. ఇట్టి భయంకరమైన కలియుగమున రామనామమే జనులకు కల్పవృక్షము. దానిస్మరణ మాత్రముననే సంసారమాయామోహములు మటుమాయమగును. కలియుగమున రామనామము వాంఛితఫలప్రదము. ఈ లోకమున అది తల్లిదండ్రులవలె పోషించి, రక్షించును, పరలోకమున మోక్షమును ప్రసాదించును. కలియుగమున ఈ రామనామముతప్ప కర్మ, భక్తి, జ్ఞానములలో ఏదియు ఆలంబనము కాజాలదు. కలియుగమనెడి కపట కాలనేమిరాక్షసుని కడతేర్చుటకు పరాక్రమశాలియు, జ్ఞానియు ఐన హనుమంతుని వంటిది ఈ రామనామము. (చౌ॥ 1-4)

దో- రామ నామ నరకేసరీ, కనకకసిపు కలికాల ।
జాపక జన ప్రహలాద జిమి, పాలిహి దలి సురసాల ॥ 27 ॥

రామనామము నరసింహుడు. కలియుగము హిరణ్యకశిపుడు. నామజపముచేయువారు ప్రహ్లాదులు. నరసింహుడు హిరణ్యకశిపుని వధించి, ప్రహ్లాదుని కాపాడినట్లు రామనామము కలిపాపములను రూపుమాపి భక్తులను ఆదుకొనును. (దో॥ 27)

చౌ- భాయఁ కుభాయఁ అనఖ ఆలసహూఁ । నామ జపత మంగల దిసి దసహూఁ ॥
సుమిరి సో నామ రామగున గాథా । కరఉఁ నాఇ రఘునాథహి మాథా ॥ 1 ॥
మోరి సుధారిహి సో సబ భాఁతీ । జాసు కృపా నహిఁ కృపాఁ అఘాతీ ॥
రామ సుస్వామి కుసేవకు మోసో । నిజ దిసి దేఖి దయానిధి పోసో ॥ 2 ॥
లోకహుఁ బేద సుసాహిబ రీతీ । బినయ సునత పహిచానత ప్రీతీ ॥
గనీ గరీబ గ్రామనర నాగర । పండిత మూఢ మలీన ఉజాగర ॥ 3 ॥
సుకబి కుకబి నిజ మతి అనుహారీ । నృపహి సరాహత సబ నర నారీ ॥
సాధు సుజాన సుసీల నృపాలా । ఈస అంస భవ పరమ కృపాలా ॥ 4 ॥
సుని సనమానహిఁ సబహి సుబానీ । భనితి భగతి నతి గతి పహిచానీ ॥
యహ ప్రాకృత మహిపాల సుభాఊ । జాన సిరోమని కోసలరాఊ ॥ 5 ॥
రీఝుత రామ సనేహ నిసోతేఁ । కో జగ మంద మలినమతి మోతేఁ ॥ 6 ॥

నామస్మరణను భక్తి భావముతో గాని, వైరభావముతో గాని, క్రోధముతో గాని, అలసత్వముతో గాని, ఏ రీతిగాజేసినను తత్ర్పభావమున అంతటను, అన్నింటను హితమే చేకూరును. అట్టి కల్యాణప్రదమైన రామనామమును స్మరించి, శ్రీరఘునాథునకు శిరసాప్రణమిల్లి, ఆయనగుణములను వర్ణించెదను. ఆ ప్రభువు నా దోషములనన్నింటిని మన్నించును. దయాళువైన శ్రీరాముని కృప అనంతము. భగవంతుడు భక్తులకు ఎంతగా కృపను పంచినను కృపాదేవికి తనివియేతీరదు. ఇంకను విస్తృతముగా ప్రదానము చేయవలెనని ఆమె కోరుచుండును. శ్రీరాముడు ఉత్తమోత్తముడైన స్వామి, నేను అధమ సేవకుడను. ఐనను తనసహజదయాగుణమువలన ఆతడునన్ను కాపాడును. వేదములలో చెప్పబడినట్లు ఉత్తమప్రభువు వినయశీలురప్రార్థనలను మన్నించును. ఇది లోకప్రసిద్ధము. ధనికులు-నిరుపేదలు, నగరవాసులు-గ్రామీణులు, పండితులు-పామరులు, ఖ్యాతి కెక్కినవారు - అపఖ్యాతిపాలైనవారు, సుకవులు-కుకవులు ఐన స్త్రీ పురుషులందఱును తమతమబుద్ధులననుసరించి, యథాశక్తి రాజును ప్రశంసింతురు. సాధువు, కుశలుడు (బుద్ధిమంతుడు) సుశీలుడు, ఈశ్వరాంశ సంభూతుడైన రాజు అందఱి ప్రశంసలను విని, వారి వారి మాటలతీరుతెన్నులను, భక్తి విశ్వాసములను, ఉద్దేశ్యములను గమనించి, మృదుమధురవచనములతో యథాయోగ్యముగ వారిని ఆదరించును. సాధారణ రాజు విషయమే ఇట్లుండగా జ్ఞానస్వరూపుడు, కోసలరాజైన శ్రీరామచంద్రునిగూర్చి ఇక చెప్పనేల? నిర్మల భక్తితో శ్రీరాముడు ప్రసన్నుడగును. కాని ప్రపంచములో నన్ను మించిన మూర్ఖుడు గాని మలిన బుద్ధిగాని ఎవ్వడుండును? (చౌ॥ 1-6)

దో- సఠ సేవక కీ ప్రీతి రుచి, రఖిహహిఁ రామ కృపాలు।
ఉపల కిఏ జలజాన జెహిఁ, సచివ సుమతి కపి భాలు ॥ 28 (క) ॥

హౌఁహు కహేవత సబు కహత, రామ సహత ఉపహాస ।
సాహిబ సీతానాథ సో, సేవక తులసీదాస ॥ 28 (ఖ) ॥

ఐనను దయామయుడైన శ్రీరామచంద్రప్రభువు అల్పసేవకుడనైన నాప్రేమను భక్తిని తప్పక ఆదరించును. ఏలనన ఆయన రాళ్లను ఓడలుగా వానర భల్లూకములను బుద్ధిమంతులైన మంత్రులుగా చేసిన మహాప్రభువు. "అట్టి మహానుభావునకు ఈ అల్పుడైన తులసీదాసు సేవకుడు – అని అందఱును పలికెదరు. దానిని నేను సిగ్గువిడిచి అంగీకరించుచున్నాను. కృపాళువైన ఆ మహా ప్రభువు ఈ నిందను గూడ సహించును. మహాప్రభువైన ఆ రామచంద్రుడెక్కడ? అల్పసేవకుడైన ఈ తులసీదాసు ఎక్కడ? (దో॥ 28. క,ఖ)

చౌ- అతి బడి మోరి ఢిఠాఈ ఖోరీ । సుని అఘ నరకహుఁ నాక సకోరీ ॥
సముఝి సహమ మొహి అపడర అపనేఁ । సో సుధి రామ కీన్హి నహిఁ సపనేఁ ॥ 1 ॥
సుని అవలోకి సుచిత చఖ చాహీ । భగతి మోరి మతి స్వామి సరాహీ ॥
కహత నసాఇ హోఇ హియఁ నీకీ । రీఝత రామ జాని జన జీ కీ ॥ 2 ॥
రహతి న ప్రభు చిత చూక కిఏ కీ । కరత సురతి సయ బార హిఏ కీ ॥
జెహిఁ అఘ బధేఉ బ్యాధ జిమి బాలీ । ఫిరి సుకంఠ సోఇ కీన్హి కుచాలీ ॥ 3 ॥
సోఇ కరతూతి బిభీషన కేరీ । సపనేహుఁ సో న రామ హియఁ హేరీ ॥
తే భరతహి భేఁటత సనమానే । రాజసభాఁ రఘుబీర బఖానే ॥ 4 ॥

నా అపోహలు, దోషములు కుప్పలుతెప్పలు. నా పాపములను విని, నరకముగూడ ముఖముచాటేసినది. దీనిని తలచుకొన్న కొలదియు, నాకు మిథ్యాభయము కలుగుచున్నది. కాని శ్రీరామచంద్రుడు స్వప్నములో గూడ నా దోషములను తలంపడు. పైగా ఆ ప్రభువు నన్ను గూర్చి విని, సహృదయ నేత్రములతో చూచి, నా భక్తిని, బుద్ధిని ప్రశంసించును. నా వాక్కులలో దోషములు ఉండవచ్చును, కాని హృదయము మాత్రము నిర్మలము. శ్రీరాముడు ఈ దాసునిహృదయమును గ్రహించి ప్రసన్నుడగును. శ్రీరామచంద్రునిహృదయమున దాసుల తప్పిదములకు చోటే ఉండదు. వారిహృదయ నిర్మలత్వమును వందలసార్లు స్మరించుచుండును. ఏ పాపకృత్యమునకు శిక్షగా వేటగానివలె ప్రభువు వాలిని సంహరించెనో సుగ్రీవుడు గూడ ఆ దోషమునే చేసెను. ఒక విధముగా విభీషణుడు గూడ తప్పిదమునే చేసెను. కాని శ్రీరాముడు వారి దోషములను కలలోగూడ పట్టించుకొనడు. పైగా రఘునాథుడు భరతుని కలిసినప్పుడు వారిని గౌరవించి, నిండుసభలో వారి గుణములను ప్రశంసించెను. (చౌ॥ 1-4)

శ్రీరామ కథా వైభవము

దో- ప్రభు తరు తర కపి డార పర, తే కిఏ ఆపు సమాన ।
తులసీ కహూఁ న రామ సే, సాహిబ సీలనిధాన ॥ 29 (క) ॥
రామ నికాఈఁ రావరీ, హై సబహీ కో నీక ।
జౌఁ యహ సాఁచీ హై సదా, తౌ నీకో తులసీక ॥ 29 (ఖ) ॥
ఏహి బిధి నిజ గున దోష కహి, సబహి బహురి సిరు నాఇ ।
బరనఉఁ రఘుబర బిసద జసు, సుని కలి కలుష నసాఇ ॥ 29 (గ) ॥

శ్రీరామచంద్ర ప్రభువు చెట్లక్రింద కూర్చొని యుండగా వానరుల మూకలు కొమ్మలపై ఎగురుచుండెను. (మర్యాదాపురుషోత్తముడు, సచ్చిదానంద ఘన పరమాత్మయైన శ్రీరాముడెక్కడ? శాఖామృగములైన వానరములెక్కడ?) ఐనను ప్రభువు వాటికి తనతో సమానమైన స్థానమునిచ్చెను. తులసీదాసు పలుకుచున్నాడు. శ్రీరామచంద్రునితో సమానులగు దయాశీలురెవ్వరును లేరు. ఓ రామా ! నీ దృష్టిలో ఉత్తముడైనవాడు అందఱిదృష్టిలోను ఉత్తముడే యగును. ఇది సత్యమైనచో తులసీదాసునకు సర్వదా హితమే జరుగును - ఇట్లు నా గుణదోషములను పేర్కొని, అందఱికిని ప్రణామము లాచరించి, కలికల్మషాపహారియైన శ్రీరాముని నిర్మల యశమును ప్రస్తుతించెదను. (దో॥ 29. క,ఖ,గ)

చౌ- జాగబలిక జో కథా సుహాఈ । భరద్వాజ మునిబరహి సునాఈ ॥
కహిహఉఁ సోఇ సంబాద బఖానీ । సునహుఁ సకల సజ్జన సుఖు మానీ ॥ 1 ॥
సంభు కీన్హ యహ చరిత సుహావా । బహురి కృపా కరి ఉమహి సునావా ॥
సోఇ సివ కాగభుసుండిహి దీన్హా । రామ భగత అధికారీ చీన్హా ॥ 2 ॥
తెహి సన జాగబలిక పుని పావా । తిన్హ పుని భరద్వాజ ప్రతి గావా ॥
తే శ్రోతా బకతా సమసీలా । సవఁదరసీ జానహిఁ హరిలీలా ॥ 3 ॥
జానహిఁ తీని కాల నిజ గ్యానా । కరతల గత ఆమలక సమానా ॥
ఔరఉ జే హరిభగత సుజానా । కహహిఁ సునహిఁ సముఝహిఁ బిధి నానా ॥ 4 ॥

యాజ్ఞవల్క్యముని భరద్వాజమహర్షికి చెప్పిన మనోహరగాథను నేను మీకు తెల్పెదను. సజ్జనులారా! సావధానులై విని ఆనందించుడు. శివుడు ఈ మంజులగాథను రచించి, దయతో పార్వతీ దేవికి వినిపించెను. మఱల అదే కథను శివుడు రామభక్తుడైన కాకభుశుండిని అర్హునిగా తలంచి, అతనికి విన్పించెను. ఆతడు యాజ్ఞవల్క్య మునికి తెల్పెను. ఆముని మఱల దానిని భరద్వాజమునికి వినిపించెను. వక్తశ్రోతలు ఐన వీరిద్దఱు సచ్ఛీలురు, సమదర్శనులు, శ్రీహరి లీలలను తెలిసిన వారు, విజ్ఞానులు. త్రికాలములును వీరికి కరతలామలకములు. ఇతర భక్తులుగూడ ఈ చరితమును అనేక విధములుగా చెప్పి, విని ఆ లీలలను గ్రహించెదరు. (చౌ॥ 1-4)

దో- మైఁ పుని నిజ గుర సన సునీ, కథా సో సూకరఖేత ।
సముఝీ నహిఁ తసి బాలపన, తబ అతి రహేఉఁ అచేత ॥ 30 (క) ॥
శ్రోతా బకతా గ్యాననిధి, కథా రామ కై గూఢ ।
కిమి సముఝౌఁ మైఁ జీవ జడ, కలి మల గ్రసిత బిమూఢ ॥ 30 (ఖ)॥

నేను అదే కథను వరాహక్షేత్రమున నా గురుదేవులద్వారా వినియుంటిని. అప్పుడు నేను బాలుడనగుటచే దీనిని సరిగా గ్రహింపలేక పోయితిని, శ్రీరామునిగాథ అతినిగూఢమైనది. శ్రోత, వక్త ఇరువురును జ్ఞాననిధులై యుండవలెను. కలియుగ పాపగ్రస్తుడను, మూఢుడను అగు నాకు ఇదియెట్లు బోధపడును? (దో॥ 30. క,ఖ)

చౌ- తదపి కహీ గుర బారహిఁ బారా । సముఝి పరీ కఛు మతి అనుసారా ॥
భాషాబద్ధ కరబి మైఁ సోఈ । మోరేఁ మన ప్రబోధ జెహిఁ హోఈ ॥ 1 ॥

జస కఛు బుధి బిబేక బల మేరేఁ । తస కహిహఉఁ హియఁ హరి కే ప్రేరేఁ ॥
నిజ సందేహ మోహ భ్రమ హరనీ । కరఉఁ కథా భవ సరితా తరనీ ॥ 2 ॥
బుధ బిశ్రామ సకల జన రంజని । రామకథా కలి కలుష బిభంజని ॥
రామకథా కలి పన్నగ భరనీ । పుని బిబేక పావక కహుఁ అరనీ ॥ 3 ॥
రామకథా కలి కామద గాఈ । సుజన సజీవని మూరి సుహాఈ ॥
సోఇ బసుధాతల సుధా తరంగిని । భయ భంజని భ్రమ భేక భుఅంగిని ॥ 4 ॥
అసుర సేన సమ నరక నికందిని । సాధు బిబుధ కుల హిత గిరినందిని ॥
సంత సమాజ పయోధి రమా సీ । బిస్వ భార భర అచల ఛమా సీ ॥ 5 ॥
జమ గన ముహఁ మసి జగ జమునా సీ । జీవన ముకుతి హేతు జను కాసీ ॥
రామహి ప్రియ పావని తులసీ సీ । తులసిదాస హిత హియఁ హులసీ సీ ॥ 6 ॥
సివప్రియ మేకల సైల సుతా సీ । సకల సిద్ధి సుఖ సంపతి రాసీ ॥
సదగున సురగన అంబ అదితి సీ । రఘుబర భగతి ప్రేమ పరమితి సీ ॥ 7

ఐనను గురువు గారు మాటి మాటికిని దీనిని చెప్పుటచే నేను నా బుద్ధిననుసరించి, కొద్దిగా గ్రహింప గలిగితిని. అదే కథను సరళమైన భాషలో కవితాబద్ధము చేసి, ఆనందించెదను. నా అల్పమైన బుద్ధి వివేకములతో శ్రీహరి ప్రేరణతో వ్రాయుదును. నేను రచింపబోవుకథ నా సందేహములను, అజ్ఞానమును, దోషములను నివారించి, సంసారసాగరమును దాటించునావగా ఉపయోగపడును. శ్రీరామకథ పండితులకు శాంతిని చేకూర్చును. అందఱికిని ఆనందమును ఇచ్చును. కలికల్మషములను హరించును. కలియుగమనెడి సర్పమునకు రామకథ నెమలివంటిది. వివేకాగ్ని ప్రభవింపజేయుటకు అరణి (నిప్పును పుట్టించు కఱ్ఱ) వంటిది. శ్రీరామకథ కలియుగమున కామధేనువు, సజ్జనులపాలిటి సంజీవని, అవనిపై అమృతవాహిని, జననమరణభయమును నిర్మూలించునది, భ్రమలనెడికప్పలకు సర్పమువంటిది, నరకయాతనలను కలిగించు అసురులను తుదముట్టించి, ఇది సాధురూపులైన దేవతలను రక్షించుటలో దుర్గవంటిది. శ్రీరామకథ సజ్జనసమాజమనెడి క్షీరసాగరమునకు లక్ష్మీదేవివంటిది. విశ్వభారమును వహించుటలో పృథ్వివంటిది. యమదూతలను పాఱద్రోలుటలో యమునానదివంటిది. జీవులకు ముక్తిని ప్రసాదించుటలో కాశీక్షేత్రము వంటిది. శ్రీరామునకు తులసివలె ప్రియమైనది. తులసీదాసునకు తల్లియైన 'హులసి' వలె మనఃపూర్వకముగా హితకారిణి. శ్రీరామకథ శివునకు ప్రియమైన నర్మదవంటిది. ఇది సకల సిద్ధులను, సుఖ సంపదలను అనుగ్రహించునది. సజ్జనులకు దేవమాతయైన అదితివంటిది. శ్రీరఘునాథుని ప్రేమవాత్సల్యములకు ఈ కథ పరమసీమ. (1-7)

దో- రామకథా మందాకినీ, చిత్రకూట చిత చారు ।
తులసీ సుభగ సనేహ బన, సియ రఘుబీర బిహారు ॥ 31 ॥

శ్రీరామకథ మందాకినీ నది. భక్తుల నిర్మలహృదయము చిత్రకూటపర్వతము. గాఢమైన ప్రేమయే వనము. అందులో సీతారాములు విహరింతురు. అని తులసీదాసు పలుకుచున్నాడు. (దో॥ 31)

చౌ- రామచరిత చింతామని చారూ । సంత సుమతి తియ సుభగ సింగారూ ॥
జగ మంగల గునగ్రామ రామ కే । దాని ముకుతి ధన ధరమ ధామ కే ॥ 1 ॥
సదగుర గ్యాన బిరాగ జోగ కే । బిబుధ బైద భవ భీమ రోగ కే ॥
జనని జనక సియ రామ ప్రేమ కే । బీజ సకల బ్రత ధరమ నేమ కే ॥ 2 ॥
సమన పాప సంతాప సోక కే । ప్రియ పాలక పరలోక లోక కే ॥
సచివ సుభట భూపతి బిచార కే । కుంభజ లోభ ఉదధి అపార కే ॥ 3 ॥
కామ కోహ కలిమల కరిగన కే । కేహరి సావక జన మన బన కే ॥
అతిథి పూజ్య ప్రియతమ పురారి కే । కామద ఘన దారిద దవారి కే ॥ 4 ॥
మంత్ర మహామని బిషయ బ్యాల కే । మేటత కఠిన కుఅంక భాల కే ॥
హరన మోహ తమ దినకర కర సే । సేవక సాలి పాల జలధర సే ॥ 5 ॥
అభిమత దాని దేవతరు బర సే । సేవత సులభ సుఖద హరి హర సే ॥
సుకబి సరద నభ మన ఉడగన సే । రామభగత జన జీవన ధన సే ॥ 6 ॥
సకల సుకృత ఫల భూరి భోగ సే । జగ హిత నిరుపధి సాధు లోగ సే ॥
సేవక మన మానస మరాల సే । పావన గంగ తరంగ మాల సే ॥ 7 ॥

శ్రీరామునికథ ఒక దివ్యచింతామణి వంటిది. అది సత్పురుషులసద్బుద్ధియనెడి స్త్రీకి అలంకారము. శ్రీరామునికల్యాణగుణసమూహము జగత్కల్యాణకారకము. అది ధర్మబుద్ధిని, సంపదలను, సంసారబంధవిముక్తిని, పరమధామమును ప్రసాదించును. ఇది జ్ఞాన వైరాగ్య యోగములకు సద్గురువు. సంసారరూపభీకరరోగములను నివారించుటలో దివ్యవైద్యులైన అశ్వినీ కుమారుల వంటిది. సజ్జనులకు ఆ గుణసమూహము ఆదివ్యదంపతులపై భక్తివిశ్వాసములను ఉత్పన్నము చేయును. ఫలితముగా సీతారాములు ప్రేమతో వారిని తల్లిదండ్రులవలె పోషించి, పాలింతురు. సమస్త వ్రత ధర్మనియమములకు బీజము ఆ గుణసమూహము. అది (గుణసముహము) పాపసంతాప శోకములను రూపుమాపును, ఈ లోకమునందును, పరలోకమునందును మనలను రక్షించును. జ్ఞాన మనెడి రాజునకు కుశలుడైన మంత్రి వంటిది, సేనాని వంటిది, లోభమను సముద్రమును ఆపోసనము పట్టు అగస్త్యుని వంటిది. శ్రీరాముని గుణములు కామక్రోధాది పాపములనెడి ఏనుగుల సమూహమును అంతమొందించు సింహ కిశోరములు. శ్రీరామచరిత్రము త్రిపురారియైన పరమేశ్వరునకు పూజ్యమైన, ప్రియతమమైన అతిథి వంటిది. ఆయన గుణగణములు దారిద్ర్యదావాగ్నిని రూపుమాపి, కోరికలనుదీర్చుమేఘసమూహము. విషయరూపసర్పములవిషమును నిర్మూలించు మహామంత్రములు, మణులు. లలాటలిఖితమైన అనివార్యదుష్కృతప్రారబ్ధకర్మములను పూర్తిగాతుడిచివేయునట్టివి. అవి అజ్ఞానాంధకారమును మటుమాయమొనర్చు సూర్యకిరణములు, సేవకులనెడి పైరుపంటలనుపోషించుజలధరములు. శ్రీరామచరితము మనోవాంఛలనీడేర్చుటలో కల్పవృక్షము, సేవించు వారికి అది హరిహరులవలె సులభము, సుఖప్రదము. సుకవుల మనస్సులనెడి శరదాకాశమున ప్రకాశించు నక్షత్ర సముదాయము. భక్తులకు అది జీవన సర్వస్వము, సంపూర్ణ పుణ్యఫల స్వరూపము, పరమానందదాయకము. లోకహితమునుగూర్చుటలో సజ్జనతుల్యము. భక్తుల మనస్సరోవరములయందు విహరించెడి రాజహంస. సేవించు వారిని పునీతులను గావించు గంగా తరంగమాల. (1-7)

దో- కుపథ కుతరక కుచాలి కలి, కపట దంభ పాషండ ।
దహన రామ గున గ్రామ జిమి, ఇంధన అనల ప్రచండ ॥ 32 (క) ॥

రామచరిత రాకేస కర, సరిస సుఖద సబ కాహు।
సజ్జన కుముద చకోర చిత హిత బిసేషి బడ లాహు ॥ 32 (ఖ) ॥

కలియుగమునందలి దుర్మార్గములు, వితండ వాదములు, అధర్మాచరణములు, కపటములు, దంభములు, పాషండత్వము అనెడి కట్టెలను భస్మమొనర్చుటలో రామచంద్రుని గుణసమూహము ప్రచండాగ్నివంటిది. రామ చరితము అందఱికిని సమానముగా సుఖములనుగూర్చుటలో నిండు పున్నమనాటి వెన్నెలవంటిది. వెన్నెల కలువపూవులకును, చకోరపక్షులకును మిక్కిలిహాయిని గూర్చునట్లు ఈ చరితము భక్తులకు ప్రత్యేకముగా శుభపరంపరను గూర్చును. (దో॥ 32. క,ఖ)

చౌ- కీన్హి ప్రస్న జెహి భాఁతి భవానీ। జెహి బిధి సంకర కహా బఖానీ ॥
సో సబ హేతు కహబ మైఁ గాఈ। కథాప్రబంధ బిచిత్ర బనాఈ ॥ 1 ॥
జెహిఁ యహ కథా సునీ నహిఁ హోఈ। జని ఆచరజు కరై సుని సోఈ ॥
కథా అలౌకిక సునహిఁ జె గ్యానీ। నహిఁ ఆచరజు కరహిఁ అస జానీ ॥ 2 ॥
రామకథా కై మితి జగ నాహీఁ। అసి ప్రతీతి తిన్హ కే మన మాహీఁ ॥
నానా భాఁతి రామ అవతారా। రామాయన సత కోటి అపారా ॥ 3 ॥
కలపభేద హరిచరిత సుహాఏ। భాఁతి అనేక మునీసన్హ గాఏ ॥
కరిఅ న సంసయ అస ఉర ఆనీ। సునిఅ కథా సాదర రతి మానీ ॥ 4 ॥

పార్వతీదేవి పరమశివుని ప్రశ్నించిన విషయములను, పరమేశ్వరుడు ఆమెకు ఇచ్చిన సమాధానములను, ఒక విచిత్ర కథా ప్రబంధముగా వ్రాసి, గానము చేసెదను. ఈ కథను ఇదివరలో వినని వారు ఆశ్చర్య పడవలదు. దీనిని వినెడి జ్ఞానులు "జగత్తునందు రామకథలు అనంతములు." అని విశ్వసింతురు. అందులకు ఆశ్చర్యపడరు. శ్రీరామచంద్రుని అవతారములు అనేకములు. రామాయణములు అసంఖ్యాకములు. మహామునులు వేర్వేఱు కల్పములలో శ్రీహరి గాథలను వివిధములుగా వర్ణించిరి. ఈ విషయమును మనస్సులలో ఉంచుకొని నిస్సందేహముగా ఈ కథను భక్తిశ్రద్ధలతో ఆలకింపుడు. (చౌ॥ 1-4)

దో- రామ అనంత అనంత గున, అమిత కథా బిస్తార।
సుని ఆచరజు న మానిహహిఁ, జిన్హ కేఁ బిమల బిచార ॥ 33 ॥

శ్రీరామచంద్రుడు అనంతుడు. ఆయన గుణములు అనంతములు, కథలు అపరిమితములు. నిర్మల మనస్సుతో వినినవారికి ఇది ఆశ్చర్యమును గొలుపదు. (దో॥ 33)

చౌ- ఏహి బిధి సబ సంసయ కరి దూరీ। సిర ధరి గుర పద పంకజ ధూరీ ॥
పుని సబహీ బినవఉఁ కర జోరీ। కరత కథా జెహిఁ లాగ న ఖోరీ ॥ 1 ॥
సాదర సివహి నాఇ అబ మాథా। బరనఉఁ బిసద రామ గున గాథా ॥
సంబత సోరహ సై ఎకతీసా। కరఉఁ కథా హరి పద ధరి సీసా ॥ 2 ॥

నౌమీ భౌమ బార మధు మాసా । అవధపురీఁ యహ చరిత ప్రకాసా ॥
జెహి దిన రామ జనమ శ్రుతి గావహిఁ । తీరథ సకల తహాఁ చలి ఆవహిఁ ॥ 3 ॥
అసుర నాగ ఖగ నర ముని దేవా । ఆఇ కరహిఁ రఘునాయక సేవా ॥
జన్మ మహోత్సవ రచహిఁ సుజానా । కరహిఁ రామ కల కీరతి గానా ॥ 4 ॥

ఈ విధముగా సంశయములనన్నింటిని దూరమొనర్చుకొని నా గురుపాదుల పాదపద్మరజమును శిరమున దాల్చి, మఱల అందఱికిని అంజలి ఘటించి, నా ఈ కథా రచనలో దోషములు దొరలకుండుటకై ప్రార్థించెదను. మహేశ్వరునకు సాదరముగా ప్రణమిల్లి, శ్రీహరి పాదములచెంత నా శిరమును చేర్చి 1631 వ సంవత్సరమున (క్రీస్తుశకము 1574) పవిత్ర రామకథను తెల్పుచున్నాను. చైత్ర శుద్ధ నవమీ మంగళవారమునాడు అయోధ్యా నగరమున ఈ కథారచన ప్రారంభమాయెను. శ్రీరాముని జన్మదినమునాడు సర్వతీర్థములు అయోధ్యను చేరుకొనునని వేదములు తెల్పుచున్నవి, ఆనాడు అసురులు, నాగులు, పక్షులు, మానవులు, మునులు, దేవతలు వచ్చి, శ్రీరఘునాథుని సేవింతురు. బుద్ధిమంతులు రామజన్మ మహోత్సవమును జరిపి, ఆయన కీర్తిని గానము చేయుదురు. (చౌ॥ 1-4)

దో- మజ్జహిఁ సజ్జన బృంద బహు, పావన సరజూ నీర ।
జపహిఁ రామ ధరి ధ్యాన ఉర, సుందర స్యామ సరీర ॥ 34 ॥

ఆనాడు సజ్జనులు గుంపులుగుంపులుగా వచ్చి, పవిత్రసరయూనదిలో స్నానముల నాచరింతురు. శ్రీరాముని శ్యామ సుందరాకారమును మనస్సున ధ్యానించి, ఆయన నామమును జపించెదరు. (దో॥ 34)

చౌ- దరస పరస మజ్జన అరు పానా । హరఇ పాప కహ బేద పురానా ॥
నదీ పునీత అమిత మహిమా అతి । కహి న సకఇ సారదా బిమల మతి ॥ 1 ॥
రామ ధామదా పురీ సుహావని । లోక సమస్త బిదిత అతి పావని ॥
చారి ఖాని జగ జీవ అపారా । అవధ తజేఁ తను నహిఁ సంసారా ॥ 2 ॥
సబ బిధి పురీ మనోహర జానీ । సకల సిద్ధిప్రద మంగల ఖానీ ॥
బిమల కథా కర కీన్హ అరంభా । సునత నసాహిఁ కామ మద దంభా ॥ 3 ॥
రామచరితమానస ఏహి నామా । సునత శ్రవన పాఇఅ బిశ్రామా ॥
మన కరి బిషయ అనల బన జరఈ । హోఇ సుఖీ జౌఁ ఏహి సర పరఈ ॥ 4 ॥
రామచరితమానస ముని భావన । బిరచేఉ సంభు సుహావన పావన ॥
త్రిబిధ దోష దుఖ దారిద దావన । కలి కుచాలి కులి కలుష నసావన ॥ 5 ॥
రచి మహేస నిజ మానస రాఖా । పాఇ సుసమఉ సివా సన భాషా ॥
తాతేఁ రామచరితమానస బర । ధరేఉ నామ హియఁ హేరి హరషి హర ॥ 6 ॥
కహఉఁ కథా సోఇ సుఖద సుహాఈ । సాదర సునహు సుజన మన లాఈ ॥ 7 ॥

సరయూనది దర్శనము, స్పర్శ, స్నానము, జలపానము పాపములను హరించునని వేదములును, పురాణములును తెలుపుచున్నవి. ఈ నది అతి పవిత్రము. దీని మహిమ అనంతము. విద్యా స్వరూపిణియైన సరస్వతీదేవియు ఈ నదీమహిమను వర్ణింపజాలదు. పరమశోభలకు నిలయమైన అయోధ్యా నగరము శ్రీరామచంద్రునిపరమధామమును ప్రసాదించును. ఇది లోకప్రసిద్ధము, పవిత్రము. అయోధ్యలో అసువులు వీడినచో చతుర్విధములైన ప్రాణులకును జన్మరాహిత్యము సిద్ధించును. అయోధ్య సర్వవిధ మనోహరము. సకలసిద్ధిప్రదము, మంగళకరము. అందువలన నిర్మలమైన రామకథారచనకు ఇచటనే శ్రీకారము చుట్టితిని. దీనిశ్రవణమాత్రమున కామ, మద, దంభములు మాయమైపోవును. ఈ కథ 'రామచరితమానసము' అనునామముతో విలసిల్లును. (శ్రీరామచరితమనెడి మానససరస్సు.) దీనిని వినినంతనే మనశ్శాంతి లభించును. దావానలములో ఏనుగువలె విషయవాంఛలలో మలమలమాడిపోవుమనస్సు ఈ సరస్సులో మునింగినంతనే ప్రశాంతికి నోచుకొనును. మునులకు మనఃప్రీతికరమైన పవిత్రరామచరితమానసము పరమేశ్వర రచితము. ఇది త్రివిధ దోషములను, దుఃఖములను, దారిద్ర్యములను పాఱద్రోలును. కలికల్మషములను రూపుమాపును. శివుడు దీనిని తనమనస్సున గుప్త మొనర్చి, తగిన సమయమున పార్వతీదేవికి తెల్పెను. ఈ రామచరితమును శివుడు తనమనస్సులో నిల్పుకొని ప్రసన్నుడాయెను. కనుక దీనికి "రామచరిత మానసము' అనుపేరు ఏర్పడెను. సుఖదము, సుందరము ఐన ఆ కథను తెల్పుదును. సజ్జనులారా ! సాదరముగా మనస్సులను నిలిపివినుడు. (చౌ॥ 1-7)

దో- జస మానస జెహి బిధి భయఉ, జగ ప్రచార జెహి హేతు ।
అబ సోఇ కహఉఁ ప్రసంగ సబ, సుమిరి ఉమా బృషకేతు ॥ 35 ॥

ఈ కథాస్వరూపస్వభావములెట్టివి? ఇదియెట్లు రచింపబడినది? ఏ విధముగా ప్రసిద్ధి వహించినది? ఈ విషయములను అన్నింటిని శ్రీ గౌరీ శంకరులను స్మరించుచు విన్నవించెదను. (దో॥ 35)

చౌ- సంభు ప్రసాద సుమతి హియఁ హులసీ । రామచరితమానస కబి తులసీ ॥
కరఇ మనోహర మతి అనుహారీ । సుజన సుచిత సుని లేహు సుధారీ ॥ 1 ॥
సుమతి భూమి థల హృదయ అగాధూ । బేద పురాన ఉదధి ఘన సాధూ ॥
బరషహిఁ రామ సుజస బర బారీ । మధుర మనోహర మంగలకారీ ॥ 2 ॥
లీలా సగున జో కహహిఁ బఖానీ । సోఇ స్వచ్ఛతా కరఇ మల హానీ ॥
ప్రేమ భగతి జో బరని న జాఈ । సోఇ మధురతా సుసీతలతాఈ ॥ 3 ॥
సో జల సుకృత సాలి హిత హోఈ । రామ భగత జన జీవన సోఈ ॥
మేధా మహి గత సో జల పావన । సకిలి శ్రవన మగ చలెఉ సుహావన ॥ 4 ॥
భరెఉ సుమానస సుథల థిరానా । సుఖద సీత రుచి చారు చిరానా ॥ 5 ॥

పరమేశ్వరానుగ్రహము తులసీదాసుపై ప్రసరించినది. తత్ప్రభావమున ఆతని హృదయమున మధుర భావనలు పెల్లుబికినవి. ఆకారణముగ తులసీదాసు 'రామచరిత మానసము' నకు కవి ఆయెను. అతడు తనబుద్ధినిఅనుసరించి యథాశక్తి ఈ మనోహరరచన కావించెను. సత్పురుషులారా ! సహృదయులై దీనిని విని, ఆనందించి ఆదరింపుడు. సద్బుద్ధియేభూమి, హృదయము లోతైన స్థానము. వేదపురాణములు సముద్రములు. సాధుజనులనెడి మేఘములు

స్వచ్ఛమై, మధురమై, మనోహరమై, శుభప్రదమైన శ్రీరామయశోవైభవమనెడి వర్షమును కురిపించును. ఈ సజ్జనులు వర్ణించు సగుణస్వరూపుడైన భగవంతుని యొక్క లీలలు శ్రీరాముని యశోరూపనిర్మలజలములు. ఇవి కలికల్మష పంకములను తొలగించును. వర్ణనలకు అందని ప్రేమపూరితమైన భక్తి ఆ చల్లని నీటిమాధుర్యము. శ్రీరామకథయనెడి జలము పుణ్యకర్మలనెడి పంటపొలాలకు ప్రాణప్రదము. శ్రీరామభక్తులకు అదియే జీవనము. ఈ పవిత్రమనోహరజలము బుద్ధియనెడి భూమిపై బడును. ఆ జలము ఒక చోటచేరి చెవులనెడి చక్కనికాల్వలలోపలికి ప్రవేశించి హృదయములయందు నిలిచిపోవును. అచ్చట చిరకాలము స్థిరముగా నుండి స్వచ్ఛమై, శీతలమై, రుచికరమై, సుఖ ప్రదమగును. (చౌ॥ 1-5)

దో- సుఠి సుందర సంబాద బర, బిరచే బుద్ధి బిచారి।
తెఇ ఏహి పావన సుభగ సర, ఘాట మనోహర చారి॥ 36 ॥

ఈ రామచరితమానసములో అత్యంత మనోహరముగా వర్ణింప బడిన నాలుగు సంవాదములు ఈ (మానస) సరోవరమునకు పవిత్ర సుందర స్నానఘట్టములు. 1. భుశుండీ-గరుడుల సంవాదము. 2. శివపార్వతుల సంవాదము. 3. యాజ్ఞవల్క్య-భరద్వాజుల సంవాదము. 4. తులసీదాసు-ఇతర సాధువుల సంవాదము. (దో॥ 36)

చౌ- సప్త ప్రబంధ సుభగ సోపానా। గ్యాన నయన నిరఖత మన మానా॥
రఘుపతి మహిమా అగున అబాధా। బరనబ సోఇ బర బారి అగాధా॥ 1 ॥
రామ సీయ జస సలిల సుధాసమ। ఉపమా బీచి బిలాస మనోరమ॥
పురఇని సఘన చారు చౌపాఈ। జుగుతి మంజు మని సీప సుహాఈ॥ 2 ॥
ఛంద సోరఠా సుందర దోహా। సోఇ బహురంగ కమల కుల సోహా॥
అరథ అనూప సుభావ సుభాసా। సోఇ పరాగ మకరంద సుబాసా॥ 3 ॥
సుకృత పుంజ మంజుల అలి మాలా। గ్యాన బిరాగ బిచార మరాలా॥
ధుని అవరేబ కబిత గున జాతీ। మీన మనోహర తే బహుభాఁతీ॥ 4 ॥
అరథ ధరమ కామాదిక చారీ। కహబ గ్యాన బిగ్యాన బిచారీ॥
నవ రస జప తప జోగ బిరాగా। తే సబ జలచర చారు తడాగా॥ 5 ॥
సుకృతీ సాధు నామ గున గానా। తే బిచిత్ర జల బిహగ సమానా॥
సంతసభా చహుఁ దిసి అవఁరాఈ। శ్రద్ధా రితు బసంత సమ గాఈ॥ 6 ॥
భగతి నిరూపన బిబిధ బిధానా। ఛమా దయా దమ లతా బితానా॥
సమ జమ నియమ ఫూల ఫల గ్యానా। హరి పద రతి రస బేద బఖానా॥ 7 ॥
ఔరఉ కథా అనేక ప్రసంగా। తెఇ సుక పిక బహుబరన బిహంగా॥ 8 ॥

ఇందలి 7 (ఏడు) కాండములు మానససరోవరమునకు మెట్లు. వీటిని జ్ఞాన నేత్రములతో చూచినంతనే మనస్సు ప్రసన్నమగును. శ్రీ రఘుపతి యొక్క గుణాతీతమైన అపారమహిమ సరోవరజలములవలె గంభీరమైనది. ఇందు

వర్ణితమైనసీతారాములయశస్సు అమృతప్రాయమైనజలము. ఉపమాలంకారములు మనోహర తరంగములు. చౌపాఈలు కలువపూవులు. వివిధకవితారీతులు ఇందలి మనోహరములైన ముత్యపుచిప్పలు, సుందరఛందస్సులు, సోరఠాలు, దోహాలు వివిధములైన వన్నెచిన్నెలతో విరాజిల్లు కమలసందోహములు. అనుపమార్థములు, మహోన్నత భావములు, భాషామధురిమలు ఇందలి పరాగమకరంద సుగంధములు. పవిత్రవృత్తాంతములు తుమ్మెదలగుంపులు. జ్ఞానవైరాగ్యవిచార చర్చలు రాయంచలు. కవితా ధ్వనులు, వక్రోక్తులు, గుణ జాతులు వివిధములగు మనోహర మత్స్యములు. ధర్మార్థ కామమోక్షములు, జ్ఞాన విజ్ఞాన చర్చలు, కావ్యమునందలి నవరసములు, జపతపములు, యోగ వైరాగ్య ప్రసంగములు ఇవి యన్నియును ఈ సరోవరమునందలి సుందరజలచరములు. పుణ్యాత్ముల, సాధువుల, శ్రీరామనామములవర్ణనలు ఇందలి జలపక్షులు, సాధుజనులసమావేశములు నాలుగు వైపులనున్న మామిడి తోపులు. శ్రద్ధ వసంత ఋతువుతో సమానము, నానావిధ భక్తిరీతులు, క్షమ, దయ, ఇంద్రియ నిగ్రహము - అనెడిగుణములు ఇందలి లతావితానములు. మనోనిగ్రహము, యమనియమములు ఇందలి పుష్పములు. జ్ఞానమే ఫలము, శ్రీహరిచరణ కమలములపైగల భక్తియే ఈ జ్ఞాన ఫలరసము-అనునవి వేద ప్రతిపాదిత విషయములు. సందర్భానుసారముగా ప్రస్తావింపబడిన ఇతరవిషయములు, కథలు శుకపికాది వివిధవర్ణపక్షులు. (చౌ॥ 1-8)

దో- పులక బాటికా బాగ బన, సుఖ సుబిహంగ బిహారు ।
మాలీ సుమన సనేహ జల, సీంచత లోచన చారు ॥ 37 ॥

ఈ కథా శ్రవణమువలనగలుగు రోమాంచము సుందర పుష్పవాటిక లేక ఉద్యానవనము. సుఖమే ఇందలిపక్షులవిహారము. నిర్మలమైనమనస్సే తోటమాలి. అతడు తనసుందరనేత్రములనెడి కుండల ద్వారా ప్రేమ యనెడి జలములతో ఈ తోటను తడుపును. (దో॥ 37)

చౌ- జే గావహిం యహ చరిత సంభారే । తెఇ ఏహి తాల చతుర రఖవారే ॥
సదా సునహిం సాదర నర నారీ । తెఇ సురబర మానస అధికారీ ॥ 1 ॥
అతి ఖల జే బిషఈ బగ కాగా । ఏహిం సర నికట న జాహిం అభాగా ॥
సంబుక భేక సెవార సమానా । ఇహాఁ న బిషయ కథా రస నానా ॥ 2 ॥
తెహి కారన ఆవత హియఁ హారే । కామీ కాక బలాక బిచారే ॥
ఆవత ఏహిం సర అతి కఠినాఈ । రామ కృపా బిను ఆఇ న జాఈ ॥ 3 ॥
కఠిన కుసంగ కుపంథ కరాలా । తిన్హ కే బచన బాఘ హరి బ్యాలా ॥
గృహ కారజ నానా జంజాలా । తే అతి దుర్గమ సైల బిసాలా ॥ 4 ॥
బన బహు బిషమ మోహ మద మానా । నదీం కుతర్క భయంకర నానా ॥ 5 ॥

ఈ కథను గానము చేయువారు ఈ సరోవరమునకు రక్షకులు. దీనిని సాదరముగా వినెడి స్త్రీ పురుషులు ఈ సరోవరమునకు అధికారులైన ఉత్తమదేవతలు. అత్యంత దుష్టులు, విషయలోలురు, కొంగలు, కాకుల వంటివారు. వారు ఈ సరోవరప్రాంతమునకురారు. ఏలనన ఇందు నత్తలు, కప్పలు, నాచువంటి విషయవాంఛాప్రసంగములే లేవు. అందువలన కాకులు, కొంగల వంటి విషయాసక్తులైన దౌర్భాగ్యులు ఈ సరోవరముయొక్క దరిదాపులకు గూడ

రాజాలరు. ఈ సరోవరమును చేరుట వారికి మిగుల కష్టము. శ్రీరామునికృప లేనిదే ఎవ్వరూ ఈ సరస్సును చేరలేరు. దుష్ట సహవాసము భయంకరమైన చెడు మార్గము. ఈ దుష్టుల వచనములు పులులు, సింహములు, సర్పముల వంటివి. సాంసారికములైన వివిధకార్యకలాపములు దుర్గమపర్వతములు. మోహము, మదము, అభిమానము అనునవి గహనారణ్యములు, వివిధములైన కుతర్కములు భయంకరములైన నదులు. (చౌ॥ 1-5)

దో- జే శ్రద్ధా సంబల రహిత, నహిఁ సంతన్హ కర సాథ ।
తిన్హ కహుఁ మానస అగమ అతి, జిన్హహి న ప్రియ రఘునాథ ॥ 38 ॥

శ్రద్ధయను దారి బత్తెము, సాధు జనుల సాంగత్యము, శ్రీరామచంద్రునియెడ భక్తి అనునవి లేనివారికి ఈ మానససరోవరము చేరవీలులేనిది. (దో॥ 38)

చౌ- జౌఁ కరి కష్ట జాఇ పుని కోఈ । జాతహిఁ నీద జుడాఈ హోఈ ॥
జడతా జాడ బిషమ ఉర లాగా । గఏహుఁ న మజ్జన పావ అభాగా ॥ 1 ॥
కరి న జాఇ సర మజ్జన పానా । ఫిరి ఆవఇ సమేత అభిమానా ॥
జౌఁ బహోరి కోఉ పూఛన ఆవా । సర నిందా కరి తాహి బుఝావా ॥ 2 ॥
సకల బిఘ్న బ్యాపహిఁ నహిఁ తేహీ । రామ సుకృపాఁ బిలోకహిఁ జేహీ ॥
సోఇ సాదర సర మజ్జను కరఈ । మహా ఘోర త్రయతాప న జరఈ ॥ 3 ॥
తే నర యహ సర తజహిఁ న కాఊ । జిన్హ కేఁ రామ చరన భల భాఊ ॥
జో నహాఇ చహ ఏహిఁ సర భాఈ । సో సతసంగ కరఉ మన లాఈ ॥ 4 ॥
అస మానస మానస చఖ చాహీ । భఇ కబి బుద్ధి బిమల అవగాహీ ॥
భయఉ హృదయఁ ఆనంద ఉఛాహూ । ఉమగేఉ ప్రేమ ప్రమోద ప్రబాహూ ॥ 5 ॥
చలీ సుభగ కబితా సరితా సో । రామ బిమల జస జల భరితా సో ॥
సరజూ నామ సుమంగల మూలా । లోక బేద మత మంజుల కూలా ॥ 6 ॥
నదీ పునీత సుమానస నందిని । కలిమల తృన తరు మూల నికందిని ॥ 7 ॥

ఎవ్వడైనా పెక్కు కష్టముల కోర్చి, ఆ సరోవరమును సమీపించినను, అచ్చటికి వెళ్లినంతనే నిద్రయను చలిజ్వరము పట్టుకొనును. హృదయములో మూర్ఖత్వమనెడివణకు పుట్టును. అందువలన అచటికి చేరియు ఆ దురదృష్టవంతుడు ఆ మానససరోవరమున స్నానము చేయలేడు. ఈ మానససరోవరమున స్నానమాడుటకును, నీరు త్రాగుటకును అశక్తుడై అభిమానముతో మఱలి పోవును. ఎవ్వరైనను ఈ సరస్సునుగూర్చి అడిగినచో, దానిని నిందించుచు అతడు తనచర్యను సమర్థించుకొనును. కాని శ్రీరామచంద్రుని కృపాదృష్టికి పాత్రులైనవారు ఈ విఘ్నములను (ఇబ్బందులను) అధిగమించెదరు. భక్తి విశ్వాసములతో (సాదరముగా) ఈ సరోవరమున స్నానమాడెడివారు ఆధ్యాత్మిక - ఆధిదైవిక - ఆధి భౌతికములైన తాపత్రయముల నుండి రక్షింపబడుదురు. సోదరులారా ! శ్రీరామ చరణ కమలములపై అనన్యభక్తిగల వారు ఈ సరస్సును ఎన్నడును, ఏ విధముగను విడువరు. ఇందు స్నానము చేయగోరెడి వారు శ్రద్ధతో

సజ్జనసాంగత్యము చేయవలెను. ఇట్టి మానససరోవరమును మనోనేత్రములతో గాంచి, అందు మునుకలువేసినందున ఈ కవి (తులసి) బుద్ధి నిర్మలమైనది. హృదయము ఉత్సాహభరితమై ప్రేమానందములలో మునిగితేలెను. అట్టి సరస్సునుండి శ్రీరామ యశోవైభవమను జలధార ప్రవహించెను. ఈ నది పేరే సరయు. ఇది సకలశుభములకు కూడలి. లౌకిక వైదిక మతములు రెండును దీని సుందర తీరములు. మనోహరమానససరోవరపుత్రికయైన ఈ పవిత్రసరయూనదీప్రవాహమున చిన్నచిన్న గడ్డిపోచలవంటివియును, పెద్దపెద్ద మహావృక్షములవంటివియును ఐన కలియుగమహాపాపములన్నియును సమూలముగా కొట్టుకొనిపోవును. (చౌ॥ 1-7)

దో- శ్రోతా త్రిబిధ సమాజ పుర గ్రామ నగర దుహుఁ కూల।
సంతసభా అనుపమ అవధ, సకల సుమంగల మూల ॥ 39 ॥

ఈ నదీతీరమునగల పల్లెలు, పట్టణములు, నగరములు మూడు విధములైనశ్రోతలకు నివాసస్థానములు. వీటిలో సాధుసమాజ సమంచితమై నిరుపమానమైన అయోధ్య సమస్త శుభములకును ఆలవాలము. (దో॥ 39)

చౌ- రామభగతి సురసరితహి జాఈ। మిలీ సుకీరతి సరజు సుహాఈ ॥
సానుజ రామ సమర జసు పావన। మిలెఉ మహానదు సోన సుహావన ॥ 1 ॥
జుగ బిచ భగతి దేవధుని ధారా। సోహతి సహిత సుబిరతి బిచారా ॥
త్రిబిధ తాప త్రాసక తిముహానీ। రామ సరూప సింధు సముహానీ ॥ 2 ॥
మానస మూల మిలీ సురసరిహీ। సునత సుజన మన పావన కరిహీ ॥
బిచ బిచ కథా బిచిత్ర బిభాగా। జను సరి తీర తీర బన బాగా ॥ 3 ॥
ఉమా మహేస బిబాహ బరాతీ। తే జలచర అగనిత బహుభాఁతీ ॥
రఘుబర జనమ అనంద బధాఈ। భవఁర తరంగ మనోహరతాఈ ॥ 4 ॥

సద్యశోమూర్తియైన సరయూనది శ్రీరామభక్తి యనెడి సురనదియైన గంగను జేరును. అనంతరము అనుజుడైన లక్ష్మణునితో గూడిన శ్రీరాముని యొక్క ప్రతాపయశోరూపమైన శోణనదము వీటితో చేరును. సరయూ శోణనదులతో కూడిన గంగ జ్ఞాన వైరాగ్యములతో గూడిన భక్తివలె విలసిల్లు చుండును. భవతాపహారిణులైనమూడునదీప్రవాహములును ఒక్కటిగా శ్రీరాముడనెడి సాగరమును జేరును. శ్రీరాముని యశస్సు అనెడి సరయూనది శ్రీరామ చరితమను మానస సరోవరము నుండి బయలుదేఱినది. పైగా రామభక్తియనెడి గంగాస్రోతస్సులో గలసినది. కావున దీనిని వినినసజ్జనులమనస్సులు పవిత్రములగును. మధ్యమధ్యనవచ్చు వివిధ కథలు, ఈ నదీతట సమీపమునగలతోటలు,వనములు, పార్వతీపరమేశ్వరులవివాహ మహోత్సవమును చూడవచ్చిన అతిథులు ఇందలి (ఈ ప్రవాహమునందలి) వివిధములైన అసంఖ్యాక జలచరములు. శ్రీరాముని జన్మదిన శుభాకాంక్షలు నదీ తరంగ శీకరములు. (చౌ॥ 1-4)

దో- బాలచరిత చహు బంధు కే, బనజ బిపుల బహురంగ।
నృప రానీ పరిజన సుకృత, మధుకర బారిబిహంగ ॥ 40 ॥

నలుగురు దివ్యసోదరుల బాల్యలీలలే రామకథయనెడి గంగయందుగల రంగురంగుల కమలములు. దశరథ మహారాజు, అతని రాణులు, కుటుంబ సభ్యుల పుణ్యములే తుమ్మెదలు, జల పక్షులు. (దో॥ 40)

చౌ- సీయ స్వయంబర కథా సుహాఈ। సరిత సుహావని సో ఛబి ఛాఈ ॥
నదీ నావ పటు ప్రస్న అనేకా। కేవట కుసల ఉతర సబిబేకా ॥ 1 ॥
సుని అనుకథన పరస్పర హోఈ। పథిక సమాజ సోహ సరి సోఈ ॥
ఘోర ధార భృగునాథ రిసానీ। ఘాట సుబద్ధ రామ బర బానీ ॥ 2 ॥
సానుజ రామ బిబాహ ఉఛాహూ। సో సుభ ఉమగ సుఖద సబ కాహూ ॥
కహత సునత హరషహిఁ పులకాహీఁ। తే సుకృతీ మన ముదిత నహాహీఁ ॥ 3 ॥
రామ తిలక హిత మంగల సాజా। పరబ జోగ జను జురే సమాజా ॥
కాఈ కుమతి కేకఈ కేరీ। పరీ జాసు ఫల బిపతి ఘనేరీ ॥ 4 ॥

శ్రీ సీతాదేవి స్వయంవరమనెడి సుందర కథయే ఈ నదికి శోభావహము. వివేకపూరితములైన అనేకప్రశ్నలు ఇందలిపడవలు, వివేక యుక్తములైన వాటిసమాధానములే సమర్థులైన నావికులు. ఈ కథా శ్రవణానంతరము జరుగు చర్చలే యశస్సు అనెడి సరయూ తీరమున సాగిపోవుయాత్రికులు. వారితో ఈ నదీశోభలు ఇనుమడించు చున్నవి. పరశురామునికోపము ఇందలిభయానకమైన ప్రవాహము. శ్రీరాముని శ్రేష్ఠములైన వచనములు సుబద్ధ ఘట్టములు. శ్రీ రాముని, అతని సోదరుల వివాహ మహోత్సవములు ఈ నదీ ప్రవాహపు ఉచ్ఛల తరంగములు. ఇవి తమ ఇంపు సొంపులతో అందఱికిని హాయిని గూర్చును. ఈ మహోత్సవములు శ్రోతలను వక్తలను హర్షపుల కాంకితులను జేయును. ఈ నదియందు ఓలలాడువారే పుణ్యాత్ములు. శ్రీరామునియువరాజపట్టాభిషేకమునకు చేయు ఏర్పాట్లు ఈ పర్వదినమున నదీతీరమున జేరిన యాత్రికుల సమూహములు. కైకేయి దుర్బుద్ధియే తీరములయందుగల నాచు. దాని వలన ఘోర విపత్తు సంభవించుట సహజము. (చౌ॥ 1-4)

దో- సమన అమిత ఉతపాత సబ, భరతచరిత జపజాగ।
కలి అఘ ఖల అవగున కథన, తే జలమల బగ కాగ ॥ 41 ॥

ఉత్పాతములను అన్నింటిని శాంతపఱుచు భరతునిచరిత్రము నదీతీరమున ఆచరింపబడు జప యజ్ఞము. కలియుగపాపములనుగూర్చియు, దుష్టుల అవగుణములనుగుఱించియు చేయబడిన వర్ణనలు ఈ నదియందలి మలినములు, కాకులు, కొంగలు. (దో॥ 41)

చౌ- కీరతి సరిత ఛహూఁ రితు రూరీ। సమయ సుహావని పావని భూరీ ॥
హిమ హిమసైలసుతా సివ బ్యాహూ। సిసిర సుఖద ప్రభు జనమ ఉఛాహూ ॥ 1 ॥
బరనబ రామ బిబాహ సమాజూ। సో ముద మంగలమయ రితురాజూ ॥
గ్రీషమ దుసహ రామ బనగవనూ। పంథకథా ఖర ఆతప పవనూ ॥ 2 ॥
బరషా ఘోర నిసాచర రారీ। సురకుల సాలి సుమంగలకారీ ॥
రామ రాజ సుఖ బినయ బడాఈ। బిసద సుఖద సోఇ సరద సుహాఈ ॥ 3 ॥
సతీ సిరోమని సియ గునగాథా। సోఇ గున అమల అనూపమ పాథా ॥
భరత సుభాఉ సుసీతలతాఈ। సదా ఏకరస బరని న జాఈ ॥ 4 ॥

శ్రీరామునివైభవమనెడి ఈనది ఆఋఋతువులయందును, అన్ని వేళలయందును శోభాయమానముగా ఉండును. శివపార్వతులవివాహము హేమంతఋతువు. శ్రీరాముని జన్మదినోత్సవము సుఖదాయకమైన శిశిరఋతువు. శ్రీరామునివివాహమహోత్సవవర్ణన ఆనందమంగళప్రదమైన ఋతురాజైనవసంతము. శ్రీరామునివనవాసగమనము దుస్సహమైనగ్రీష్మఋతువు. వనవాససమయకథలు తీవ్రవాతాతపములు. భయంకరముగా రాక్షసులతోచేసినయుద్ధములు వర్షఋతువు. ఇది పంటపొలాలకు వర్షములవలె దేవతల పాలిటి వరప్రసాదము. శ్రీరాముని రాజ్య పాలనమునందలి సుఖము, వినమ్రత, వైభవము అనునవి నిర్మలమైన, మనోహరమైన, సుఖప్రదమైన శరదృతువు. పతివ్రతాశిరోరత్నమైన సీతాదేవివర్ణన ఈ నదీజలములనిర్మలత్వము, అపురూపమైన గుణము. భరతుని స్వభావము వర్ణనాతీతమైన నదీ శీతలత్వము. (చౌ॥ 1-4)

దో- అవలోకని బోలని మిలని, ప్రీతి పరసపర హాస ।
భాయప భలి చహు బంధు కీ, జల మాధురీ సుబాస ॥ 42 ॥

నలుగురుసోదరులు పరస్పరము చూచుకొనుట, మాట్లాడుకొనుట, కలియుట, ప్రేమించుట, నవ్వుకొనుట మొదలైన వారియొక్క భ్రాతృప్రేమ రీతులు ఈ నీటి మధురిమలు, సుగంధములు. (దో॥ 42)

చౌ- ఆరతి బినయ దీనతా మోరీ । లఘుతా లలిత సుబారి న థోరీ ॥
అదభుత సలిల సునత గునకారీ । ఆస పిఆస మనోమల హారీ ॥ 1 ॥
రామ సుప్రేమహి పోషత పానీ । హరత సకల కలి కలుష గలానీ ॥
భవ శ్రమ సోషక తోషక తోషా । సమన దురిత దుఖ దారిద దోషా ॥ 2 ॥
కామ కోహ మద మోహ నసావన । బిమల బిబేక బిరాగ బఢావన ॥
సాదర మజ్జన పాన కిఏ తేఁ । మిటహిఁ పాప పరితాప హిఏ తేఁ ॥ 3 ॥
జిన్హ ఏహి బారి న మానస ధోఏ । తే కాయర కలికాల బిగోఏ ॥
తృషిత నిరఖి రబి కర భవ బారీ । ఫిరిహహిఁ మృగ జిమి జీవ దుఖారీ ॥ 4 ॥

నా ఆర్తి, ప్రార్థన, దైన్యము - ఇవియన్నియును నిర్మలములైన ఈ నదీజలముల లఘుత్వమునకు చిహ్నములు. ఈ జలమును గూర్చి విన్నంత మాత్రముననే అది గుణమునిచ్చును. ఇది దాని వైశిష్ట్యము. ఆశాదాహమును, మనోమాలిన్యమును తొలగించును. ఈ జలము శ్రీరామభక్తికి పుష్టిని గూర్చును, కలియుగసమస్తపాపములను, మనస్తాపములను హరించును. జననమరణరూపభవబంధములను త్రుంచి వేయును. సంతోషమునకే సంతసమును గూర్చును. పాప, తాప, దారిద్ర్యములను నశింప జేయును. ఈ నీరు కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యములను పాఱద్రోలి, నిర్మలజ్ఞానవైరాగ్యములను పెంపుజేయును. సాదరముగా (భక్తిశ్రద్ధలతో) స్నాన పానములొనర్చిన వారి హృదయములయందలి పాప తాపములను హరించును. శ్రీరాముని యశస్సు అనెడి ఈ నదీజలములతో తమహృదయములను క్షాళనము చేసికొననివారు పిరికివారు. కలి(కాల) ప్రభావమునకు లోనగుదురు. అట్టి జీవులు విషయ వాంఛలకై అఱ్ఱులుచాచుచు మృగతృష్ణకై ఆరాటముతో పరుగులుతీయుజింకలవలె నిరాశోప హతులగుదురు. (చౌ॥ 1-4)

యాజ్ఞవల్క్య భరద్వాజ సంవాదము

దో- మతి అనుహారి సుబారి గున, గన గని మన అన్హవాఇ ।
సుమిరి భవానీ సంకరహి, కహ కబి కథా సుహాఇ ॥ 43 (క) ॥
అబ రఘుపతి పద పంకరుహ, హియఁ ధరి పాఇ ప్రసాద ।
కహఉఁ జుగల మునిబర్జ కర, మిలన సుభగ సంబాద ॥ 43 (ఖ) ॥

ఈ ఉత్తమ జలములగుణములను బుద్ధికి అందినంత వఱకు కొనియాడి, ఆ జలములయందు మానసస్నానమునాచరించి, శివపార్వతులను సంస్మరించి, తులసీదాస కవి ఈ మనోజ్ఞమైన కథను వినిపించు చున్నాడు. శ్రీరఘురాముని చరణకమలములను నా హృదయమున నిడుకొని, ఆయన దయకు పాత్రుడనై మునిశ్రేష్ఠులైన యాజ్ఞవల్క్య భరద్వాజుల సంవాదమును తెల్పెదను. (దో॥ 43. క,ఖ)

చౌ- భరద్వాజ ముని బసహిఁ ప్రయాగా । తిన్హహి రామ పద అతి అనురాగా ॥
తాపస సమ దమ దయా నిధానా । పరమారథ పథ పరమ సుజానా ॥ 1 ॥
మాఘ మకరగత రబి జబ హోఈ । తీరథపతిహిఁ ఆవ సబ కోఈ ॥
దేవ దనుజ కిన్నర నర శ్రేనీఁ । సాదర మజ్జహిఁ సకల త్రిబేనీఁ ॥ 2 ॥
పూజహిఁ మాధవ పద జలజాతా । పరసి అఖయ బటు హరషహిఁ గాతా ॥
భరద్వాజ ఆశ్రమ అతి పావన । పరమ రమ్య మునిబర మన భావన ॥ 3 ॥
తహాఁ హోఇ ముని రిషయ సమాజా । జాహిఁ జె మజ్జన తీరథరాజా ॥
మజ్జహిఁ ప్రాత సమేత ఉఛాహా । కహహిఁ పరస్పర హరి గున గాహా ॥ 4 ॥

భరద్వాజముని ప్రయాగనివాసి. ఆయనకు శ్రీరాముని పాద పద్మములపై మిక్కిలి మక్కువగలదు. ఆయన తపస్వి, శమ, దమ, దయానిధానము, పరమార్థ మార్గమున చక్కనికుశలుడు. మాఘమాసమున సూర్యుడు మకరరాశిలో ప్రవేశించినప్పుడు[1] జనులందఱును తీర్థరాజమైన ప్రయాగను దర్శింతురు. దేవతలు, దైత్యులు, కిన్నరులు, మనుష్యులు, అందఱును సాదరముగా గంగా యమునా సరస్వతీ నదుల త్రివేణీ సంగమమున స్నానములనాచరింతురు. వారు ప్రయాగ తీర్థరాజ స్వామియైన వేణీ మాధవుని పాదపద్మములను పూజించి, అక్షయవటమును సేవించి, పులకాంకితులయ్యెదరు. భరద్వాజాశ్రమము అతిపవిత్రమైనది, రమణీయమైనది,

1. ఉత్తర భారతమునందు (వింధ్యకుఉత్తరమునందు) (చైత్రాది) ప్రతిమాసము కృష్ణ పక్షముతో పారంభమగును. ఈ సందర్భమునకు తగినట్లు చెప్పవలెనన్న వింధ్యకు దక్షిణమున ఉండువారు పాటించు పుష్య బహుళ (కృష్ణ)పక్ష పాడ్యమిని వారు (వింధ్యకు ఉత్తరమున ఉండువారు) మాఘ బహుళ (కృష్ణ)పక్ష పాడ్యమిగా భావింతురు. బహుళ (కృష్ణ) పాడ్యమితోనే అక్కడ క్రొత్తమాసము ప్రారంభమగును. అనగా మన మాసము శుక్ల పక్షముతోడను, వారి మాసము కృష్ణ పక్షముతోడను ప్రారంభమగును. కావున మాఘ మాసములో మకరసంక్రాంతి వచ్చుట సంభవమే.

మునీశ్వరులకు మనోజ్ఞమైనది. తీర్థరాజమైన ప్రయాగలో స్నానమాచరించిన ఋషులు, మునులు ఈ భరద్వాజాశ్రమమున సభచేయుదురు. ప్రాతఃకాలమున ఉత్సాహముతో స్నాన సంధ్యలనాచరించి, వారు పరస్పరము శ్రీహరిగుణ విశేషములను గూర్చి ముచ్చటించు కొందురు. (చౌ॥ 1-4)

దో- బ్రహ్మ నిరూపన ధరమ బిధి, బరనహిఁ తత్త్వ బిభాగ।
కహహిఁ భగతి భగవంత కై, సంజుత గ్యాన బిరాగ ॥ 44 ॥

మునులు తమ గోష్ఠులయందు బ్రహ్మనిరూపణము, ధర్మ విధానములు, తత్త్వ విభాగములు (వేదాంత, కర్మమీమాంసా, సాంఖ్య దర్శనములు) చర్చించెదరు. జ్ఞాన వైరాగ్యములతో గూడిన భక్తిని గూర్చియు ముచ్చటింతురు. (దో॥ 44)

చౌ- ఏహి ప్రకార భరి మాఘ నహాహీఁ। పుని సబ నిజ నిజ ఆశ్రమ జాహీఁ ॥
ప్రతి సంబత అతి హోఇ అనందా। మకర మజ్జి గవనహిఁ మునిబృందా ॥ 1 ॥
ఏక బార భరి మకర నహాఏ। సబ మునీస ఆశ్రమన్హ సిధాఏ ॥
జాగబలిక ముని పరమ బిబేకీ। భరద్వాజ రాఖే పద టేకీ ॥ 2 ॥
సాదర చరన సరోజ పఖారే। అతి పునీత ఆసన బైఠారే ॥
కరి పూజా ముని సుజసు బఖానీ। బోలే అతి పునీత మృదు బానీ ॥ 3 ॥
నాథ ఏక సంసఉ బడ మోరేఁ। కరగత బేదతత్త్వ సబు తోరేఁ ॥
కహత సో మొహి లాగత భయ లాజా। జౌఁ న కహఉఁ బడ హోఇ అకాజా ॥ 4 ॥

ఈ విధముగా మాఘమాసమంతయు ప్రతి దినము త్రివేణీలో స్నానముల నాచరించి, పిదప తమ తమ ఆశ్రమములకు వెళ్లుదురు. ఈ యానందోత్సవము ప్రతి సంవత్సరము జరుగుచుండును. మకర స్నానములఅనంతరము మునీశ్వరులు తమతమ స్థానములకు చేరుదురు. ఒకానొకసారి మునీశ్వరులందఱును మకరస్నానములఅనంతరము తమఆశ్రమములకు వెళ్లిపోయిరి. కాని భరద్వాజముని పరమజ్ఞానియైన యాజ్ఞవల్క్య మహాముని పాదములకు నమస్కరించి, ఆయనను తనఆశ్రమమున నిల్పుకొనెను. ఆయనపాదపద్మములను సాదరముగా కడిగి, ఉన్నతాసనముపై కూర్చుండ బెట్టి, ఆయన కీర్తిని పొగడి, భరద్వాజుడు మృదు మధురముగా ఇట్లనెను. "ఓ మహాత్మా! మీరు వేదవిదులు. నాకొక సందేహము గలదు. దానిని అడుగుటకు భయము, బిడియము కలుగుచున్నవి. ఇప్పుడు మిమ్ము అడుగకున్నచో మఱల నాకు ఇట్టి అవకాశము లభింపదు. (చౌ॥ 1-4)

దో- సంత కహహిఁ అసి నీతి ప్రభు, శ్రుతి పురాన ముని గావ।
హోఇ న బిమల బిబేక ఉర, గుర సన కిఏఁ దురావ ॥ 45 ॥

ఏ విషయమునైనను గురువుగారికడ దాచినచో నిర్మలజ్ఞానము అబ్బదు- అని వేద పురాణములును, సాధు సజ్జనులును చెప్పియుండుట ప్రసిద్ధమే. (దో॥ 45)

చౌ- అస బిచారి ప్రగటఉఁ నిజ మోహూ । హరహు నాథ కరి జన పర ఛోహూ ॥
రామ నామ కర అమిత ప్రభావా । సంత పురాన ఉపనిషద గావా ॥ 1 ॥
సంతత జపత సంభు అబినాసీ । సివ భగవాన గ్యాన గున రాసీ ॥
ఆకర చారి జీవ జగ అహహీఁ । కాసీఁ మరత పరమ పద లహహీఁ ॥ 2 ॥
సోపి రామ మహిమా మునిరాయా । సివ ఉపదేసు కరత కరి దాయా ॥
రాము కవన ప్రభు పూఛఉఁ తోహీ । కహిఅ బుఝాఇ కృపానిధి మోహీ ॥ 3 ॥
ఏక రామ అవధేస కుమారా । తిన్హ కర చరిత బిదిత సంసారా ॥
నారి బిరహఁ దుఖు లహేఉ అపారా । భయఉ రోషు రన రావను మారా ॥ 4 ॥

అందువలన నా అజ్ఞానమును మీముందు ఉంచెదను. దయతో నా సందేహములను నివృత్తి చేయుడు. సజ్జనుల, పురాణముల, ఉపనిషత్తుల దృష్టిలో రామనామమహిమ అపారమైనది. కల్యాణ స్వరూపుడు, అవ్యయుడు, జ్ఞాన గుణ నిధియైన శంకరుడు సర్వదా రామనామమును జపించుచుండును. కాశీలో మృతిచెందెడి చతుర్విధ జీవరాసులకును శంకరుడు రామనామమును ఉపదేశించును. తత్ప్రభావమున ఆ జీవకోటికి మోక్షము లభించును. మహాత్మా! ఈ రాముడెవరు? నాకు విశదముగా తెల్పుడు. ఒక రాముడు అయోధ్యాపతియైనదశరథునికుమారుడు. అతడు భార్యా వియోగముచే మిక్కిలి దుఃఖితుడయ్యెను. కడకు అతడు యుద్ధములో క్రుద్ధుడై రావణుని సంహరించెను. ఆయన వృత్తాంతము జగద్విదితము. (చౌ॥ 1-4)

దో- ప్రభు సోఇ రామ కి అపర కోఉ, జాహి జపత త్రిపురారి ।
సత్యధామ సర్బగ్య తుమ్హ, కహహు బిబేకు బిచారి ॥ 46 ॥

పరమశివుడు నిరంతరము జపించునది ఈ రాముని నామమేనా? లేక మఱియొక రాముని నామమా? మీరు సత్యవ్రతులు, సర్వజ్ఞులు, దయతో తెల్పుడు. (దో॥ 46)

చౌ- జైసేఁ మిటై మోర భ్రమ భారీ । కహహు సో కథా నాథ బిస్తారీ ॥
జాగబలిక బోలే ముసుకాఈ । తుమ్హహి బిదిత రఘుపతి ప్రభుతాఈ ॥ 1 ॥
రామభగత తుమ్హ మన క్రమ బానీ । చతురాఈ తుమ్హారి మైఁ జానీ ॥
చాహహు సునై రామ గున గూఢా । కీన్హిహు ప్రస్న మనహుఁ అతి మూఢా ॥ 2 ॥
తాత సునహు సాదర మను లాఈ । కహఉఁ రామ కై కథా సుహాఈ ॥
మహామోహు మహిషేసు బిసాలా । రామకథా కాలికా కరాలా ॥ 3 ॥
రామకథా ససి కిరన సమానా । సంత చకోర కరహిఁ జెహి పానా ॥
ఐసెఇ సంసయ కీన్హ భవానీ । మహాదేవ తబ కహా బఖానీ ॥ 4 ॥

మహాత్మా! "నాభ్రమనివారణకై మీరు నాకు ఆకథను సవిస్తరముగా తెలుపుడు" - యాజ్ఞవల్క్య మహర్షి చిఱునవ్వుతో ఇట్లనెను. శ్రీరాముని వైభవము మీకు ఇదివఱకే తెలియును. మీరు త్రికరణశుద్ధిగా శ్రీరామభక్తులు. మీ

చాతుర్యము నాకు తెలియును. శ్రీరాముని గుణగణములను వినగోరి, తెలియని వానివలె నన్ను ఇట్లు ప్రశ్నించుచున్నారు. నాయనా! ఏకాగ్రచిత్తముతో వినుము. శ్రీరాముని మనోహరకథను వినిపించెదను. మహామోహమనెడిమహిషాసురుని కడతేర్చుటకు శ్రీరామకథ కాళీమాతవంటిది. అది చంద్రుని వెన్నెలవంటిది. దానిని చకోరములవంటి సాధుపుంగవులు నిరంతరము పానముచేయుదురు. ఈ సందేహమునే పార్వతీదేవి ప్రకటింపగా మహాదేవుడు రామకథను విశదముగా వర్ణించెను. (చౌ॥ 1-4)

దో- కహఉఁ సో మతి అనుహారి అబ, ఉమా సంభు సంబాద ।
భయఉ సమయ జెహి హేతు జెహి, సును ముని మిటిహి బిషాద ॥ 47 ॥

ఇప్పుడు నేను నాబుద్ధిని అనుసరించి, ఆ శివపార్వతులసంవాదమునే నీకు వినిపించెదను. ఆ సంవాదము ఎప్పుడు ఎందులకు జరిగినదో వినుడు. మునీశ్వరా! మీ సందేహము దూరమగును. (దో॥ 47)

చౌ- ఏక బార త్రేతా జుగ మాహీఁ । సంభు గఏ కుంభజ రిషి పాహీఁ ॥
సంగ సతీ జగజనని భవానీ । పూజే రిషి అఖిలేస్వర జానీ ॥ 1 ॥
రామకథా మునిబర్జ బఖానీ । సునీ మహేస పరమ సుఖు మానీ ॥
రిషి పూఛీ హరిభగతి సుహాఈ । కహీ సంభు అధికారీ పాఈ ॥ 2 ॥
కహత సునత రఘుపతి గున గాథా । కఛు దిన తహాఁ రహే గిరినాథా ॥
ముని సన బిదా మాగి త్రిపురారీ । చలే భవన సఁగ దచ్ఛకుమారీ ॥ 3 ॥
తెహి అవసర భంజన మహిభారా । హరి రఘుబంస లీన్హ అవతారా ॥
పితా బచన తజి రాజు ఉదాసీ । దండక బన బిచరత అబినాసీ ॥ 4 ॥

త్రేతాయుగమున ఒకసారి శివుడు అగస్త్యుని యొద్దకు వెళ్లెను. జగజ్జననియు భవపత్నియు ఐన సతీదేవి ఆయనను అనుసరించెను. అగస్త్య మహర్షి సర్వేశ్వరుడైన శంకరుని పూజించెను. ఆ సమయమున మునిశ్రేష్ఠుడైన అగస్త్యుడు శ్రీరామకథను సవిస్తరముగా వినిపించెను. దానిని విని మహేశ్వరుడానందించెను. తర్వాత మహిమాన్వితమైన హరిభక్తిని గూర్చి అగస్త్యుడు శివుని అడిగెను. ఆయనను అర్హునిగా తలచి, శివుడు హరిభక్తి మహత్త్వమును దెలిపెను. ఈ విధముగా హరి గుణములను వినుచు వినిపించుచు శంకరుడు అచట కొంతకాలము గడిపెను. పిమ్మట అగస్త్యుని వీడ్కొని, మహేశ్వరుడు సతీసమేతుడై కైలాసమునకు బయలుదేరెను. అదే సమయమున శ్రీహరి భూభారమునుతొలగించుటకు శ్రీరాముడుగా రఘువంశమున అవతరించెను. పితృవాక్యపరిపాలనకై రాజ్యమును త్యజించి, రామచంద్రప్రభువు దండకారణ్యమున మునివేషముతో సంచరించు చుండెను. (చౌ॥ 1-4)

దో- హృదయఁ బిచారత జాత హర, కెహి బిధి దరసను హోఇ ।
గుప్త రూప అవతరెఉ ప్రభు, గఏఁ జాన సబు కోఇ ॥ 48 (క) ॥

సో- సంకర ఉర అతి ఛోభు, సతీ న జానహిఁ మరము సోఇ ।
తులసీ దరసన లోభు, మన డరు లోచన లాలచీ ॥ 48 (ఖ) ॥

“నేను శ్రీహరిదర్శనమునుచేసికొనుట యెట్లు? ప్రభువు మాఱు రూపమున అవతరించెను. నేనచటికి వెళ్లినచో ఆయన ఎవరో అందఱును తెలిసి కొందురు” అని మహాదేవుడు ఆలోచించుచు వెళ్లెను. శంకరుని హృదయము ఊగిసలాటకు లోనయ్యెను. సతీదేవికి ఈ విషయము తెలియదు. శంకరునికన్నులు శ్రీహరినిదర్శించుటకు తొందరపడుచుండెను. మనస్సు భయాందోళనలకు గురియయ్యెను. అని తులసీదాసు చెప్పుచున్నాడు. (దో॥ 48. క,ఖ)

చౌ- రావన మరన మనుజ కర జాచా। ప్రభు బిధి బచను కీన్హ చహ సాచా ॥
జౌఁ నహిఁ జాఉఁ రహఇ పఛితావా। కరత బిచారు న బనత బనావా ॥ 1 ॥
ఎహి బిధి భఏ సోచబస ఈసా। తేహీ సమయ జాఇ దససీసా ॥
లీన్హ నీచ మారీచహి సంగా। భయఉ తురత సోఇ కపట కురంగా ॥ 2 ॥
కరి ఛలు మూఢ హరీ బైదేహీ। ప్రభు ప్రభాఉ తస బిదిత న తేహీ ॥
మృగ బధి బంధు సహిత హరి ఆఏ। ఆశ్రము దేఖి నయన జల ఛాఏ ॥ 3 ॥
బిరహ బికల నర ఇవ రఘురాఈ। ఖోజత బిపిన ఫిరత దోఉ భాఈ ॥
కబహూఁ జోగ బియోగ న జాకేఁ। దేఖా ప్రగట బిరహ దుఖు తాకేఁ ॥ 4 ॥

“మానవునిచేతిలోనే తనకు మరణము సంభవించునట్లు రావణుడు బ్రహ్మనుండి వరమును పొందెను. బ్రహ్మ వాక్కును సత్యమొనర్చుట శ్రీహరి కార్యము. నేను ఇప్పుడు వెళ్లి, ఆయనను దర్శింపనిచో తరువాత నాకు పశ్చాత్తాపమే మిగులును-” అను ఆలోచనలు శంకరుని మనస్సులో మెదలుచుండెను. ఇంతలోనే నీచుడైన రావణుడు మారీచుడను రాక్షసుని తన వెంటగొని పోయెను. వెంటనే మారీచుడు మాయలేడిగా మాఱెను. శ్రీహరిశక్తిని ఎఱుగని మూర్ఖరావణుడు మోసముతో వైదేహిని అపహరించెను. మాయామృగమును వధించి, శ్రీరాముడు లక్ష్మణునితోగూడి, ఆశ్రమమునకు వచ్చెను. ఆశ్రమమున సీతనుగానక దుఃఖపడెను. శ్రీరఘునాథుడు సామాన్యమానవులవలె విరహవ్యాకులుడయ్యెను. సోదరులిరువురును సీతాదేవికై వనమంతయు గాలించిరి. సీతారాముల సంయోగమునకు ఎన్నడును వియోగము అనెడి మాటయే లేదు. అట్టి శ్రీరామునియందు విరహశోకము ప్రత్యక్షముగా కనబడెను. (చౌ॥ 1-4)

దో- అతి బిచిత్ర రఘుపతి చరిత, జానహిఁ పరమ సుజాన।
జే మతిమంద బిమోహ బస, హృదయఁ ధరహిఁ కఛు ఆన ॥ 49 ॥

శ్రీరఘునాథునిచరిత్ర అతివిచిత్రమైనది. దానిని జ్ఞానులే తెలిసికొనగలరు. మందబుద్ధులు మోహవశమున విపరీతముగా అర్థము చేసికొందురు. (దో॥ 49)

చౌ- సంభు సమయ తెహి రామహి దేఖా। ఉపజా హియఁ అతి హరషు బిసేషా ॥
భరి లోచన ఛబిసింధు నిహారీ। కుసమయ జాని న కీన్హి చిన్హారీ ॥ 1 ॥
జయ సచ్చిదానంద జగ పావన। అస కహి చలెఉ మనోజ నసావన ॥
చలే జాత సివ సతీ సమేతా। పుని పుని పులకత కృపానికేతా ॥ 2 ॥
సతీఁ సో దసా సంభు కై దేఖీ। ఉర ఉపజా సందేహు బిసేషీ ॥
సంకరు జగతబంద్య జగదీసా। సుర నర ముని సబ నావత సీసా ॥ 3 ॥

తిన్హ నృపసుతహి కీన్హ పరనామా । కహి సచ్చిదానంద పరధామా ॥
భఏ మగన ఛబి తాసు బిలోకీ । అజహుఁ ప్రీతి ఉర రహతి న రోకీ ॥ 4 ॥

ఆసమయమున శివుడు శ్రీరాముని జూచెను. హరునిహృదయము ఆనందముతో పొంగిపోయెను. శోభానిధియైనశ్రీరాముని శివుడు కన్నులపండువుగాజూచెను. కాని తానెవరో చెప్పుటకు అది సమయముకాదని మిన్నకుండెను. "ఓ జగత్కల్యాణకర్తా! సచ్చిదానందరూపా! నీకు జయమగుగాక" అని పల్కుచు కామారియైన పరమేశ్వరుడు వెళ్లి పోయెను. కృపాళువైన పరమశివుడు మిక్కిలిహర్షమునుబొందుచు పులకితగాత్రుడై సతీదేవితో వెళ్లుచుండెను. శంకరుని స్థితిని జూచి సతీదేవిమనస్సులో ఒకసందేహము గలిగెను. ఆమె తనలోతాను ఇట్లు ఆలోచించెను. "శివుడు జగత్పూజ్యుడు, విశ్వేశ్వరుడు. దేవతలు, మునులు, మనుష్యులు అందఱును ఆయనకు ప్రణమిల్లుదురు. ఐనను అట్టి శివుడు ఒకరాజకుమారుని 'సచ్చిదానందా! పరంధామా!' అని సంబోధించి, ఆయనకు ప్రణమిల్లెను. ఆయనసౌందర్యమునుజూచి, భక్తిపరవశుడయ్యెను. ఆ పారవశ్యము ఇప్పటి వఱకును తగ్గలేదు. (చౌ॥ 1-4)

సతీదేవి సందేహము

దో- బ్రహ్మ జో బ్యాపక బిరజ అజ, అకల అనీహ అభేద।
సో కి దేహ ధరి హోఇ నర, జాహి న జానత బేద ॥ 50 ॥

సర్వవ్యాపి, మాయాతీతుడు, అజుడు, పూర్ణస్వరూపుడు, నిష్కాముడు, భేదరహితుడు, వేదములకును అగోచరుడైన పరబ్రహ్మ మానవదేహమును ధరించునా? (దో॥ 50)

చౌ-బిష్ను జో సుర హిత నరతను ధారీ । సోఉ సర్బగ్య జథా త్రిపురారీ ॥
ఖోజఇ సో కి అగ్య ఇవ నారీ । గ్యానధామ శ్రీపతి అసురారీ ॥ 1 ॥
సంభుగిరా పుని మృషా న హోఈ । సివ సర్బగ్య జాన సబు కోఈ ॥
అస సంసయ మన భయఉ అపారా । హోఇ న హృదయఁ ప్రబోధ ప్రచారా ॥ 2 ॥
జద్యపి ప్రగట న కహేఉ భవానీ । హర అంతరజామీ సబ జానీ ॥
సునహి సతీ తవ నారి సుభాఊ । సంసయ అస న ధరిఅ ఉర కాఊ ॥ 3 ॥
జాసు కథా కుంభజ రిషి గాఈ । భగతి జాసు మైఁ మునిహి సునాఈ ॥
సోఇ మమ ఇష్టదేవ రఘుబీరా । సేవత జాహి సదా ముని ధీరా ॥ 4 ॥

ఒకవేళ విష్ణుమూర్తి దేవతలను రక్షించుటకు మానవదేహమును దాల్చినచో త్రిపురారియైన శంకరునివలె శ్రీహరియు సర్వజ్ఞుడు గదా! అట్టి జ్ఞాననిధి లక్ష్మీపతి, అసురారి, అజ్ఞానివలె భార్యను వెదకుచు తిరుగునా? మఱి శివుడు సర్వజ్ఞుడనుమాట జగద్విదితము. ఆయన వాక్కు అసత్యము కానేరదు"- ఈ విధముగా ఆమె మనస్సు పరిష్కరింపజాలని సందేహములతో నిండిపోయెను. మోహవశమున ఆమెకు జ్ఞానస్ఫురణ కాలేదు. భవాని మౌనముగా ఉన్నను పరమేశ్వరుడు అంతర్యామిగావున ఆమెమనస్సును తెలిసికొని ఇట్లనెను. "సతీ! నీది స్త్రీస్వభావము. ఇట్టిసందేహములను మనస్సులో ఉంచుకొనరాదు. ఈ రఘురాముడే నాఇష్ట దైవము. అగస్త్యుడు వినిపించినది ఈయనకథనే. నేను వివరించినదియు ఈయనభక్తినిగూర్చియే. మునీశ్వరులందఱును సర్వదా ఈయననే సేవింతురు. (చౌ॥ 1-4)

ఛం- ముని ధీర జోగీ సిద్ధ సంతత బిమల మన జెహి ధ్యావహీఁ ।
కహి నేతి నిగమ పురాన ఆగమ జాసు కీరతి గావహీఁ ॥
సోఇ రాము బ్యాపక బ్రహ్మ భువన నికాయ పతి మాయా ధనీ ।
అవతరేఉ అపనే భగత హిత నిజతంత్ర నిత రఘుకులమనీ ॥

సర్వవ్యాపకుడైన పరబ్రహ్మ, సమస్తలోకములకు స్వామి, మాయాపతి, పరమస్వతంత్రుడు, నిత్యుడు, ఐన ఆ శ్రీహరియే భక్తరక్షణకై రఘువంశమున శ్రీరాముడై అవతరించెను. మునులు, యోగులు, సిద్ధులు నిరంతరము నిర్మల మనస్సుతో ఆయననే ధ్యానించెదరు. వేదములు, పురాణములు, శాస్త్రములు, "నేతి, నేతి" యని ఆయన వైభవమునే ప్రస్తుతించును. (ఛం॥)

సో- లాగ న ఉర ఉపదేసు, జదపి కహేఉ సివఁ బార బహు ।
బోలే బిహసి మహేసు, హరిమాయా బలు జాని జియఁ ॥ 51 ॥

పరమశివుడు పెక్కు పర్యాయములు చెప్పినను ఆ ఉపదేశము సతీదేవి మనస్సున నాటుకొనలేదు. అది విష్ణుమాయయని తెలిసికొని శివుడు చిఱునవ్వుతో ఇట్లనెను. (సో॥ 51)

చౌ- జౌఁ తుమ్హరేఁ మన అతి సందేహూ । తౌ కిన జాఇ పరీఛా లేహూ ॥
తబ లగి బైఠ అహఉఁ బటఛాహీఁ । జబ లగి తుమ్హ ఐహహు మోహి పాహీఁ ॥ 1 ॥
జైసేఁ జాఇ మోహ భ్రమ భారీ । కరేహు సో జతను బిబేక బిచారీ ॥
చలీఁ సతీ సివ ఆయసు పాఈ । కరహిఁ బిచారు కరౌఁ కా భాఈ ॥ 2 ॥
ఇహాఁ సంభు అస మన అనుమానా । దచ్ఛసుతా కహుఁ నహిఁ కల్యానా ॥
మోరెహు కహేఁ న సంసయ జాహీఁ । బిధి బిపరీత భలాఈ నాహీఁ ॥ 3 ॥
హోఇహి సోఇ జో రామ రచి రాఖా । కో కరి తర్క బఢావై సాఖా ॥
అస కహి లగే జపన హరినామా । గఈఁ సతీ జహఁ ప్రభు సుఖధామా ॥ 4 ॥

"నీమనస్సున సంశయమున్నచో, స్వయముగా నీవే వెళ్లి, పరీక్షించి, సంశయ నివృత్తి ఏలచేసికొనవు? నీవు మఱలివచ్చువఱకు నేను ఈ వటవృక్షచ్ఛాయలో కూర్చొనియుందును. అజ్ఞానము, భ్రమతోగూడిన నీసందేహము తొలగించుకొను ఉపాయమును గూడ నీవే వివేకముతో ఆలోచించుకొనుము"- పరమశివునిఆజ్ఞను పొందినసతీదేవి అచటనుండి వెడలిపోయెను. శ్రీరాముని దివ్యత్వమును ఎట్లు పరీక్షింపదగును? అని ఆమె ఆలోచింపసాగెను. ఇచ్చట శివుడు ఈ విధముగా ఆలోచింపమొదలిడెను." దక్షపుత్రికయగు సతీదేవికి ఏదియో ఆపద రానున్నది. నేను నచ్చజెప్పినప్పటికిని ఆమెసందేహము దూరము కాలేదు. ఇది విధివైపరీత్యము. దైవ సంకల్పమే జరిగితీరును. నేను ఈ విషయమున ఎక్కువగా ఆలోచింపనవసరము లేదు"- అనుకొనుచు శివుడు శ్రీహరినామజపము చేయుచుండెను. సతీదేవిమాత్రము శుభప్రదుడైన శ్రీరాముడున్న చోటికి చేరెను. (చౌ॥ 1-4)

దో- పుని పుని హృదయఁ బిచారు కరి, ధరి సీతా కర రూప ।
ఆగేఁ హోఇ చలి పంథ తెహిఁ, జెహిఁ ఆవత నరభూప ॥ 52 ॥

మనస్సులో చాలఆలోచించిన తరువాత సతీదేవి సీతాదేవిరూపమును ధరించి, శ్రీరాముడు వచ్చుమార్గమున ముందుకు నడిచెను. (దో॥ 52)

చౌ-లఖిమన దీఖ ఉమాకృత బేషా। చకిత భఏ భ్రమ హృదయఁ బిసేషా ॥
కహి న సకత కఛు అతి గంభీరా। ప్రభు ప్రభాఉ జానత మతిధీరా ॥ 1 ॥
సతీ కపటు జానేఉ సురస్వామీ। సబదరసీ సబ అంతరజామీ ॥
సుమిరత జాహి మిటఇ అగ్యానా। సోఇ సరబగ్య రాము భగవానా ॥ 2 ॥
సతీ కీన్హ చహ తహఁహుఁ దురాఊ। దేఖహు నారి సుభావ ప్రభాఊ ॥
నిజ మాయా బలు హృదయఁ బఖానీ। బోలే బిహసి రాము మృదు బానీ ॥ 3 ॥
జోరి పాని ప్రభు కీన్హ ప్రనామూ। పితా సమేత లీన్హ నిజ నామూ ॥
కహేఉ బహోరి కహాఁ బృషకేతూ। బిపిన అకేలి ఫిరహు కెహి హేతూ ॥ 4 ॥

మాఱువేషమునఉన్న సతీదేవిని జూచి, లక్ష్మణుడు చకితుడై, భ్రమకులోనాయెను. కాని అతిగంభీరుడై అతడు ఏమియు మాట్లాడలేకపోయెను. ధీరుడైన లక్ష్మణుడు శ్రీరాముని మహిమను బాగుగా తెలిసిన వాడు. సర్వదర్శియు, సకలహృదయమర్మజ్ఞుడును, దేవాదిదేవుడునుఐనశ్రీరాముడు సతీదేవిమాఱువేషమును గ్రహించెను. సర్వజ్ఞుడైన శ్రీరామునిస్మరణమాత్రముననే అజ్ఞానము పటాపంచలగును. (యాజ్ఞవల్క్యుడు భరద్వాజ మునితో పల్కుచున్నాడు.) స్త్రీస్వభావము విచిత్రమైనది. సర్వజ్ఞుడైన శ్రీరామునికడనే సతీదేవి తనస్వరూపమును దాచుచున్నది. అంతట శ్రీరాముడుతనమాయా ప్రభావమున నిజమును గ్రహించి, నవ్వి, మృదుమధురముగా ఇట్లనెను. మొట్టమొదట ప్రభువు ఆమెకు అంజలి ఘటించి, తనపేరును, తన తండ్రి పేరును తెలుపుచు ప్రశ్నించెను. "పరమ శివుడెక్కడ? ఒంటరిగా నీవు ఈ అడవిలో సంచరించుటకు కారణమేమి?" (చౌ॥ 1-4)

దో- రామ బచన మృదు గూఢ సుని, ఉపజా అతి సంకోచు।
సతీ సభీత మహేస పహిఁ, చలీఁ హృదయఁ బడ సోచు ॥ 53 ॥

శ్రీరామునికోమలమైనగూఢవచనములను విని, సతీదేవిహృదయము తల్లడిల్లెను. భయముతో ఆమె చింతాక్రాంతురాలై శివుని యొద్దకు బయలుదేఱెను. (దో॥ 53)

చౌ- మైఁ సంకర కర కహా న మానా। నిజ అగ్యాను రామ పర ఆనా ॥
జాఇ ఉతరు అబ దేహఉఁ కాహా। ఉర ఉపజా అతి దారున దాహా ॥ 1 ॥
జానా రామ సతీఁ దుఖు పావా। నిజ ప్రభాఉ కఛు ప్రగటి జనావా ॥
సతీఁ దీఖ కౌతుకు మగ జాతా। ఆగేఁ రాము సహిత శ్రీ భ్రాతా ॥ 2 ॥
ఫిరి చితవా పాఛేఁ ప్రభు దేఖా। సహిత బంధు సియ సుందర బేషా ॥
జహఁ చితవహిఁ తహఁ ప్రభు ఆసీనా। సేవహిఁ సిద్ధ మునీస ప్రబీనా ॥ 3 ॥
దేఖే సివ బిధి బిష్ను అనేకా। అమిత ప్రభాఉ ఏక తేఁ ఏకా ॥
బందత చరన కరత ప్రభు సేవా। బిబిధ బేష దేఖే సబ దేవా ॥ 4 ॥

"నేను పరమేశ్వరునిమాటలను పరిగణింపలేదు. నాఅజ్ఞానమును శ్రీరామునిపై ఆపాదించితిని, ప్రదర్శించితిని. నేను శివుని యెదుట ఏమని మాట్లాడగలను?'' అని అనుకొనినంతనే ఆమెహృదయమున భయసంతాపములు ఉత్పన్నములాయెను. శ్రీరాముడు సతీదేవిభయాందోళనలను ఎఱింగి, తనమహిమను చూపదలచెను. ప్రయాణించుమార్గములో ఆమె ఒక ఆశ్చర్యకరదృశ్యమును గాంచెను. సీతారామలక్ష్మణులు తనకంటె ముందు పోవుచుండిరి. వెనుకకు మఱలి చూచినప్పుడు అచ్చటను సీతారాములే కనబడిరి. ఎటువైపుచూచినను రామచంద్రప్రభువు సిద్ధులతో మునీశ్వరులతో సేవింపబడుచున్నట్లు కనబడెను. పెక్కుమంది బ్రహ్మవిష్ణుమహేశ్వరులను చూచెను. వారు ఒకరికి మఱియొకరు ప్రభావ మహితులుగా కనబడిరి. దేవతలు వివిధవేషములలో శ్రీరామచంద్రునకు ప్రణమిల్లి, ఆరాధించుచుండుటను ఆమె చూచెను. (చౌ॥ 1-4)

దో- సతీ బిధాత్రీ ఇందిరా, దేఖీఀ అమిత అనూప ।
జెహిఀ జెహిఀ బేష అజాది సుర, తెహి తెహి తన అనురూప ॥ 54 ॥

ఆమె పెక్కుమంది సతీ, లక్ష్మి, సరస్వత్యాది దేవతలను చూచెను. బ్రహ్మాది దేవతలు ఏయే వేషములను ధరించియుండిరో వీరును వారికి తగినరీతిగనే వేషములను ధరించియుండిరి. (దో॥ 54)

చౌ- దేఖే జహఀ తహఀ రఘుపతి జేతే । సక్తిన్హ సహిత సకల సుర తేతే ॥
జీవ చరాచర జో సంసారా । దేఖే సకల అనేక ప్రకారా ॥ 1 ॥
పూజహిఀ ప్రభుహి దేవ బహు బేషా । రామ రూప దూసర నహిఀ దేఖా ॥
అవలోకే రఘుపతి బహుతేరే । సీతా సహిత న బేష ఘనేరే ॥ 2 ॥
సోఇ రఘుబర సోఇ లఛిమను సీతా । దేఖి సతీ అతి భఈఀ సభీతా ॥
హృదయ కంప తన సుధి కఛు నాహీఀ । నయన మూది బైఠీఀ మగ మాహీఀ ॥ 3 ॥
బహురి బిలోకెఉ నయన ఉఘారీ । కఛు న దీఖ తహఀ దచ్ఛకుమారీ ॥
పుని పుని నాఇ రామ పద సీసా । చలీఀ తహాఀ జహఀ రహే గిరీసా ॥ 4 ॥

సతీదేవి అన్నివైపుల యందును శ్రీరామచంద్రుని, శక్తి(పత్ని) సమేతముగానున్న దేవగణములను కాంచెను. సకల చరాచర ప్రపంచమును సర్వప్రాణికోటిని ఆమె తిలకించెను. దేవతలు అనేకరూపములలో ఆ ప్రభువును ఆరాధించుచుండిరి. సీతారాములు అనేకులున్నను వారిరూపములుమాత్రము ఒక్కటిగానే యుండెను. దేవతారూపములలోనున్న సీతారాములఆకృతులలో భిన్నత్వము లేదు. అంతటను సీతారామలక్ష్మణులనే దర్శించి, సతీదేవి చకితురాలయ్యెను. ఆందోళితచిత్తముతో దేహస్మృతినిగోల్పోయి, కన్నులుమూసికొని, మార్గమధ్యమున కూర్చుండిపోయెను. కన్నులు తెఱచినంతనే పూర్వ దృశ్యములన్నియు మాయమైయుండెను. మాటిమాటికిని సీతారాములకు నమస్కరించుచు శివుని కడకు చేరెను. (చౌ॥ 1-4)

దో- గఈఀ సమీప మహేస తబ, హఀసి పూఛీ కుసలాత ।
లీన్హి పరీఛా కవన బిధి, కహహు సత్య సబ బాత ॥ 55 ॥

చెంతచేరినసతీదేవిని శివుడు నవ్వుచు కుశల ప్రశ్నలడిగి, "ప్రభువును ఎట్లు పరీక్షించితివి? సవిస్తరముగా నిజముగా తెల్పుము'' - అని పలికెను. (దో॥ 55)

మాసపారాయణము - రెండవ విరామము

చౌ- సతీఁ సముఝి రఘుబీర ప్రభాఊ। భయ బస సివ సన కీన్హ దురాఊ ॥
కఛు న పరీఛా లీన్హి గొసాఈఁ। కీన్హ ప్రనాము తుమ్హారిహి నాఈఁ ॥ 1 ॥
జో తుమ్హ కహా సో మృషా న హోఈ। మోరేఁ మన ప్రతీతి అతి సోఈ ॥
తబ సంకర దేఖెఉ ధరి ధ్యానా। సతీఁ జో కీన్హ చరిత సబు జానా ॥ 2 ॥
బహురి రామమాయహి సిరు నావా। ప్రేరి సతిహి జెహిఁ ఝూఁఠ కహావా ॥
హరి ఇచ్ఛా భావీ బలవానా। హృదయఁ బిచారత సంభు సుజానా ॥ 3 ॥
సతీఁ కీన్హ సీతా కర బేషా। సివ ఉర భయఉ బిషాద బిసేషా ॥
జౌఁ అబ కరఉఁ సతీ సన ప్రీతీ। మిటఇ భగతి పథు హోఇ అనీతీ ॥ 4 ॥

శ్రీరాముని ప్రభావమును తెలిసికొనినసతీదేవి నిజమును కప్పిపుచ్చి పలికెను. "స్వామీ! నేనేమియు పరీక్షింపలేదు. అక్కడికి వెళ్లి మీ వలెనే శ్రీరామునకు ప్రణమిల్లితిని. మీవచనములు అసత్యములు కానేరవు. నాకు మీపై పూర్తిగా విశ్వాసము గలదు."- అప్పుడు పరమేశ్వరుడు ధ్యానముద్రవహించి, సతీదేవిపొందిన విచిత్రానుభవములను అన్నింటిని గ్రహించెను. సతీదేవి నోటినుండి అనృతవచనములు వచ్చుటకు శ్రీరామునిమాయతప్ప వేఱు కారణము ఉండదు- అని తలంచి, రాముని మాయకు ప్రణమిల్లెను. పిమ్మట శివుడు శ్రీహరి సంకల్పము, విధి నిర్ణయము బలీయములని భావించెను. సతీదేవి సీతాదేవి రూపమును ధరించుటను తెలిసికొని, ఆయన మిక్కిలివిచారపడెను. "నేనిప్పుడు ఈమెను పత్నిప్రేమతో చూచినచో భక్తిమార్గమునకు కళంకమేర్పడును. ఇది నీతి విరుద్ధమగును. (చౌ॥ 1-4)

దో- పరమ పునీత న జాఇ తజి, కిఏఁ ప్రేమ బడ పాపు।
ప్రగటి న కహత మహేసు కఛు, హృదయఁ అధిక సంతాపు ॥ 56 ॥

సతీదేవి పరమపవిత్రచరిత. ఆమెను దూరమొనర్చుటయు ధర్మము గాదు. ప్రేమతో ఆదరించుట దోషమగును."-అని విచారపడుచు మహేశ్వరుడు మౌనమును దాల్చెను. కాని ఆయన హృదయము సంతాపముతో నిండెను. (దో॥ 56)

చౌ- తబ సంకర ప్రభు పద సిరు నావా। సుమిరత రాము హృదయఁ అస ఆవా ॥
ఏహిఁ తన సతిహి భేట మొహి నాహీఁ। సివ సంకల్పు కీన్హ మన మాహీఁ ॥ 1 ॥
అస బిచారి సంకరు మతిధీరా। చలే భవన సుమిరత రఘుబీరా ॥
చలత గగన భై గిరా సుహాఈ। జయ మహేస భలి భగతి దృఢాఈ ॥ 2 ॥
అస పన తుమ్హ బిను కరఇ కో ఆనా। రామభగత సమరథ భగవానా ॥
సుని నభగిరా సతీ ఉర సోచా। పూఛా సివహి సమేత సకోచా ॥ 3 ॥

కీన్హ కవన పన కహహు కృపాలా। సత్యధామ ప్రభు దీనదయాలా ॥
జదపి సతీఁ పూఛా బహు భాఁతీ। తదపి న కహెఉ త్రిపుర ఆరాతీ ॥ 4 ॥

పరమశివుడు శ్రీరామునిచరణకమలములను స్మరించి "ఈ శరీరముతో సతీదేవిని దాంపత్య భావముతో చూడను"- అని నిశ్చయించుకొనెను. పిదప అతడు స్థిరబుద్ధితో శ్రీరాముని స్మరించుచు కైలాసమునకు వెళ్లెను. అప్పుడొక మనోహరమైన ఆకాశవాణి వినిపించెను. 'మహాదేవా! మీకు జయము. మీరు భక్తితో తీసికొన్న నిర్ణయము ఉత్తమమైనది. మీరు తప్ప ఇట్టి ప్రతిజ్ఞను ఎవరు తీసికొనగలరు? మీరు శ్రీరామభక్తులు, సమర్థులు, సాక్షాత్ పరమేశ్వరులు"- ఆకాశవాణి పల్కులు విని సతీదేవి మనస్సులో భీతిల్లి, సంకోచముతో శంకరుని అడిగెను. "ఓ కృపాళువు! ప్రభూ! మీరు చేసిన ప్రతిజ్ఞ యేమి? మీరు సత్యస్వరూపులు, దయానిధులు," సతీదేవి ఎంతగా అడిగినను శివుడామెకు సమాధానమియ్యలేదు. (చౌ॥ 1-4)

దో- సతీఁ హృదయఁ అనుమాన కియ, సబు జానెఉ సర్బగ్య।
కీన్హ కపటు మైఁ సంభు సన, నారి సహజ జడ అగ్య ॥ 57 (క) ॥

సో- జలు పయ సరిస బికాఇ, దేఖహు ప్రీతి కి రీతి భలి।
బిలగ హోఇ రసు జాఇ, కపట ఖటాఈ పరత పుని ॥ 57 (ఖ) ॥

సతీదేవిమనస్సు ఆందోళనకు గురియయ్యెను. "సర్వజ్ఞుడైన పరమశివుడు అంతయు తెలిసికొనినాడు. స్త్రీస్వభావముచే మూర్ఖురాలను, వివేకహీనురాలనుఐననేను ప్రేమస్వరూపమును తెలిసికొనజాలనైతిని. నీరుగూడ పాలతో గలిసినప్పుడు పాలతో సమానముగ అమ్మబడును. కాని అందులో కపటరూపమనెడి ఆమ్లము పడిన ఆ పాలు విఱిగిపోవును. నీరు వేఱగును. రుచి (ప్రేమ)యే మాఱిపోవును. (దో॥ 57. క,ఖ)

చౌ- హృదయఁ సోచు సముఝత నిజ కరనీ। చింతా అమిత జాఇ నహిఁ బరనీ ॥
కృపాసింధు సివ పరమ అగాధా। ప్రగట న కహెఉ మోర అపరాధా ॥ 1 ॥
సంకర రుఖ అవలోకి భవానీ। ప్రభు మోహి తజెఉ హృదయఁ అకులానీ ॥
నిజ అఘ సముఝి న కఛు కహి జాఈ। తపఇ అవాఁ ఇవ ఉర అధికాఈ ॥ 2 ॥
సతిహి ససోచ జాని బృషకేతూ। కహీఁ కథా సుందర సుఖ హేతూ ॥
బరనత పంథ బిబిధ ఇతిహాసా। బిస్వనాథ పహుఁచే కైలాసా ॥ 3 ॥
తహఁ పుని సంభు సముఝి పన ఆపన। బైఠే బట తర కరి కమలాసన ॥
సంకర సహజ సరూపు సమ్హారా। లాగి సమాధి అఖండ అపారా ॥ 4 ॥

సతీదేవి తానుచేసినపనిని తలచుకొని చాలా చింతించెను. చెప్పలేని విచారమును పొందెను. "కృపాసముద్రుడైన పరమేశ్వరుడు మిగుల గంభీరుడు. అందువలననే నా అపరాధములను గూర్చి బయటికి ఏమియు అనలేదు."- అని తలపోసెను. సతీదేవి శివునిముఖకవళికలలో మార్పులు గమనించి, ప్రభువు తనను పరిత్యజించినాడని తలంచి, మిగులవగచెను. కాని తనతప్పిదమును తలంచుకొని, ఏమియు మాట్లాడలేకపోయెను. ఆమెమనస్సు కొలిమివలె

లోలోననే మిక్కిలి మండిపోసాగెను. సతీదేవివిచారమును గ్రహించి, శివుడు ఆమెసంతోషమునకై మార్గములో అనేకకథలను చెప్పుచు కైలాసమునకు చేరెను. తన ప్రతిజ్ఞను జ్ఞప్తికి దెచ్చుకొని, ఒక వటవృక్షచ్ఛాయలో పద్మాసనమును వేసికొని, ధ్యానమగ్నుడాయెను. తనసహజస్వరూపమున స్థితుడై అఖండ సమాధిలో ఉండి పోయెను. (చౌ॥ 1-4)

దో- సతీ బసహిఀ కైలాస తబ, అధిక సోచు మన మాహిఀ ।
మరము న కోఊ జాన కఛు, జుగ సమ దివస సిరాహిఀ ॥ 58 ॥

సతీదేవి కైలాసముననే యుండెను. ఆమె చాల పరితపించుచుండెను. ఈ రహస్యము ఎవ్వరికిని తెలియదు. ఆమెకు దినమొకయుగముగా గడచుచుండెను. (దో॥ 58)

చౌ- నిత నవ సోచు సతీ ఉర భారా । కబ జైహఉఀ దుఖ సాగర పారా ॥
మైఀ జొ కీన్హ రఘుపతి అపమానా । పుని పతిబచను మృషా కరి జానా ॥ 1 ॥
సో ఫలు మోహి బిధాతాఀ దీన్హా । జో కఛు ఉచిత రహా సోఇ కీన్హా ॥
అబ బిధి అస బూఝిఅ నహిఀ తోహీ । సంకర బిముఖ జిఆవసి మోహీ ॥ 2 ॥
కహి న జాఇ కఛు హృదయ గలానీ । మన మహుఀ రామహి సుమిర సయానీ ॥
జౌఀ ప్రభు దీనదయాలు కహావా । ఆరతి హరన బేద జసు గావా ॥ 3 ॥
తౌ మైఀ బినయ కరఉఀ కర జోరీ । ఛూటఉ బేగి దేహ యహ మోరీ ॥
జౌఀ మోరేఀ సివ చరన సనేహూ । మన క్రమ బచన సత్య బ్రతు ఏహూ ॥ 4 ॥

అనుదినము సతీదేవిహృదయము విచారముతో బరువెక్కుచుండెను. "ఈ శోకసముద్రమును ఎట్లు దాటగలను? నేను శ్రీరఘురాముని అవమానపఱచితిని. నా భర్త మాటలను అసత్యములుగా భావించితిని. విధాత నాకు తగినశిక్షనే విధించెను. కాని శంకరుని వీడి, నేను ఎట్లు ప్రాణములతో ఉండగలను?" అని చెప్పలేనంతగా పరితపింపసాగెను. పిదప ఆత్మపరిశీలన చేసికొనినసతీదేవి తనమనస్సులో శ్రీరాముని స్మరించి, ఇట్లు ప్రార్థించెను. "ప్రభూ! నీవు దయానిధివి. వేదములు నిన్ను ఆపద్బాంధవుడని ప్రస్తుతించినవి. ఈ శరీరమును త్యజించుటకు నన్ను అనుగ్రహింపుము. నీకు నా ప్రణామములు. నేను నిజముగా పరమేశ్వరునిచరణకమలములనే నమ్మియున్న దాననైనచో, మనోవాక్కర్మలచే పతివ్రతనేయైనచో అతి త్వరలో నా ప్రాణములు నన్నువిడిచిపోవుగాక. (చౌ॥ 1-4)

దో- తౌ సబదరసీ సునిఅ ప్రభు, కరఉ సో బేగి ఉపాఇ ।
హోఇ మరను జెహిఀ బినహిఀ శ్రమ, దుసహ బిపత్తి బిహాఇ ॥ 59 ॥

కావున సర్వసాక్షీ! ప్రభూ! నేను ప్రాణములను త్యజించుటకు అనువగు ఏదైననొక ఉపాయమును ఆలోచింపుడు. ఆవిధముగా ఈ పతివియోగబాధనుండి నేను విముక్తురాలను కాగలను. (దో॥ 59)

చౌ- ఏహి బిధి దుఖిత ప్రజేసకుమారీ । అకథనీయ దారున దుఖు భారీ ॥
బీతేఀ సంబత సహస సతాసీ । తజీ సమాధి సంభు అబినాసీ ॥ 1 ॥

రామ నామ సివ సుమిరన లాగే । జానెఉ సతీఁ జగతపతి జాగే ॥
జాఇ సంభు పద బందను కీన్హా । సనముఖ సంకర ఆసను దీన్హా ॥ 2 ॥
లగే కహన హరికథా రసాలా । దచ్ఛ ప్రజేస భఏ తెహి కాలా ॥
దేఖా బిధి బిచారి సబ లాయక । దచ్ఛహి కీన్హ ప్రజాపతి నాయక ॥ 3 ॥
బడ అధికార దచ్ఛ జబ పావా । అతి అభిమాను హృదయఁ తబ ఆవా ॥
నహిఁ కోఉ అస జనమా జగ మాహీఁ । ప్రభుతా పాఇ జాహి మద నాహీఁ ॥ 4 ॥

ఇట్లు దక్షుని కుమార్తెయగు సతీదేవి వర్ణింపనలవికాని దారుణదుఃఖమును అనుభవించెను. 87 వేల సంవత్సరములు గడిచిపోయెను. అంతట శివుడు ధ్యానమును చాలించెను. శివుడు రామనామమును ఉచ్చరింపగనే సమాధినుండి బయటపడిన వానినిగా ఆయనను గుర్తించి, సతీదేవి ఆయనపాదములకు మ్రొక్కెను. శివుడు తనయెదుట ఒక ఆసనమున కూర్చుండుమని ఆమెను ఆజ్ఞాపించెను. ఆమెకు మధురమైన శ్రీహరికథలను వినిపింపసాగెను. అప్పటికి సతీదేవితండ్రియగు దక్షుడు ప్రజాపతి యాయెను. బ్రహ్మ ఆయనను ఆ పదవికి తగిన వానినిగా భావించి, ప్రజాపతులకు నాయకునిగా నియమించెను. అట్టి ఉన్నత పదవి లభింపగనే దక్షునకు గర్వము తలకెక్కెను. ఈ ప్రపంచములో అధికారమదోన్మత్తుడు కానివాడెవడు? (చౌ॥ 1-4)

దక్షయజ్ఞము - సతీదేవి తనుత్యాగము

దో- దచ్ఛ లిఏ ముని బోలి సబ, కరన లగే బడ జాగ ।
నెవతే సాదర సకల సుర, జే పావత మఖ భాగ ॥ 60 ॥

దక్షుడు గొప్ప యజ్ఞము చేయసంకల్పించి, మునులనందఱిని పిలిపించెను. వారు యజ్ఞమును ఆరంభించిరి. యజ్ఞహవిర్భాగములను అందుకొనుటకు దేవతలనందఱిని దక్షుడు సాదరముగా ఆహ్వానించెను. (దో॥ 60)

చౌ- కిన్నర నాగ సిద్ధ గంధర్బా । బధున్హ సమేత చలే సుర సర్బా ॥
బిష్ను బిరంచి మహేసు బిహాఈ । చలే సకల సుర జాన బనాఈ ॥ 1 ॥
సతీఁ బిలోకే బ్యోమ బిమానా । జాత చలే సుందర బిధి నానా ॥
సుర సుందరీ కరహిఁ కల గానా । సునత శ్రవన ఛూటహిఁ ముని ధ్యానా ॥ 2 ॥
పూఛెఉ తబ సివఁ కహెఉ బఖానీ । పితా జగ్య సుని కఛు హరషానీ ॥
జౌఁ మహేసు మోహి ఆయసు దేహీఁ । కఛు దిన జాఇ రహౌఁ మిస ఏహీఁ ॥ 3 ॥
పతి పరిత్యాగ హృదయఁ దుఖు భారీ । కహఇ న నిజ అపరాధ బిచారీ ॥
బోలీ సతీ మనోహర బానీ । భయ సంకోచ ప్రేమ రస సానీ ॥ 4 ॥

కిన్నరులు, నాగులు, సిద్ధులు, గంధర్వులు, ఇతర దేవతలు, పత్నీసమేతులై యజ్ఞమునకు బయలుదేఱిరి. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు దప్ప ఇతర దేవతలందఱును తమ తమ విమానములపై యజ్ఞవాటికను చేరిరి. అందమైన విమానములు ఆకాశమున సాగిపోవుటను సతీదేవి చూచెను. మునులతపస్సులనుగూడ భంగపఱిచెడిఅప్సరసలమధురగానములను వినెను.

ఈ కోలాహలములకు కారణమేమని అడిగిన సతీదేవికి శివుడు విషయమునంతయును వివరించెను. తనతండ్రిచేయుచున్న యజ్ఞమునుగూర్చి విన్న సతీదేవి సంతోషముతో ఇట్లాలోచించెను. "మహాదేవుడు అనుమతించినచో ఈ నెపముతోనైనను కొంతకాలము నేను నాపుట్టినింట ఉండవచ్చును. పతిపరిత్యాగఖేదము ఆమెను బాధించుచుండెను. కాని నేరము తనదగుటచే ఏమియు మాట్లాడక మిన్నకుండెను. చివరకు భయసంకోచములతో, ప్రేమపూరితమైన వచనములతో ఇట్లనెను. (చౌ॥ 1-4)

దో- పితా భవన ఉత్సవ పరమ, జౌఁ ప్రభు ఆయసు హోఇ ।
తౌ మైఁ జాఉఁ కృపాయతన, సాదర దేఖన సోఇ ॥ 61 ॥

"ప్రభూ! మా తండ్రిగారి ఇంట గొప్ప వేడుకలు జరుగుచున్నవి. దయానిధీ! మీరు అనుమతించినచో నేనువెళ్లి, ఆవేడుకలను సాదరముగా చూచివచ్చెదను." (దో॥ 61)

చౌ- కహెహు నీక మోరెహుఁ మన భావా । యహ అనుచిత నహిఁ నెవత పఠావా ॥
దచ్ఛ సకల నిజ సుతా బోలాఈఁ । హమరేఁ బయర తుమ్హఉ బిసరాఈఁ ॥ 1 ॥
బ్రహ్మసభాఁ హమ సన దుఖు మానా । తేహి తేఁ అజహుఁ కరహిఁ అపమానా ॥
జౌఁ బిను బోలేఁ జాహు భవానీ । రహఇ న సీలు సనేహు న కానీ ॥ 2 ॥
జదపి మిత్ర ప్రభు పితు గుర గేహా । జాఇఅ బిను బోలేహుఁ న సఁదేహా ॥
తదపి బిరోధ మాన జహఁ కోఈ । తహాఁ గఏఁ కల్యాను న హోఈ ॥ 3 ॥
భాఁతి అనేక సంభు సముఝావా । భావీ బస న గ్యాను ఉర ఆవా ॥
కహ ప్రభు జాహు జో బినహిఁ బొలాఏఁ । నహిఁ భలి బాత హమారే భాఏఁ ॥ 4 ॥

పరమేశ్వరుడు పలికెను. "నీమాట బాగుగనే యున్నది. నాకును అట్లే అనిపించుచున్నది. కాని నీ తండ్రి నిన్ను ఆహ్వానింపకుండుట ఉచితముగా లేదు. దక్షుడు తనకుమార్తెలను అందఱినీ పిలిచినాడు. నాయెడగల కోపమువలన నిన్ను మాత్రము పిలువ లేదు. ఒకానొకప్పుడు బ్రహ్మసభలో నాయందు మీ తండ్రి అప్రసన్నుడాయెను అందువలన ఇప్పుడుగూడ నన్ను అవమానించుచున్నాడు. భవానీ! ఆహ్వానింపకుండ వెళ్లినచో మనఆత్మగౌరవము, ఆదరాభిమానములు దెబ్బతినును. స్నేహితులు, యజమాని, తండ్రి, గురువు - వీరికడకు పిలువకున్నను పోవచ్చును. కాని ద్వేషించు వారి కడకు వెళ్లుట శుభము గాదు" అని శివుడామెకు అనేకవిధముల నచ్చజెప్పెను. కాని విధివశమున ఆమాటలు ఆమెచెవికి ఎక్కలేదు. పరమశివుడు మఱల ఇట్లనెను. "పిలువనిపేరంటమునకుపోవుట శుభప్రదము గాదని నా అభిప్రాయము." (చౌ॥ 1-4)

దో- కహి దేఖా హర జతన బహు, రహఇ న దచ్ఛకుమారి ।
దిఏ ముఖ్య గన సంగ తబ, బిదా కీన్హ త్రిపురారి ॥ 62 ॥

దక్షకుమారిని ఆపుటకు శివుడెంత ప్రయత్నించినను సతీదేవి తనపట్టును విడువకపోవుటచే ముఖ్యగణములను వెంటనిచ్చి, ఆమెను పంపెను. (దో॥ 62)

చౌ- పితా భవన జబ గఈఁ భవానీ । దచ్ఛ త్రాస కాహుఁ న సనమానీ ॥
సాదర భలెహిఁ మిలీ ఏక మాతా । భగినీఁ మిలీఁ బహుత ముసుకాతా ॥ 1 ॥

దచ్ఛ న కఛు పూఛీ కుసలాతా । సతిహి బిలోకి జరే సబ గాతా ॥
సతీఀ జాఇ దేఖేఉ తబ జాగా । కతహుఁ న దీఖ సంభు కర భాగా ॥ 2 ॥
తబ చిత చఢేఉ జో సంకర కహేఊ । ప్రభు అపమాను సముఝి ఉర దహేఊ ॥
పాఛిల దుఖు న హృదయఁ అస బ్యాపా । జస యహ భయఉ మహా పరితాపా ॥ 3 ॥
జద్యపి జగ దారున దుఖ నానా । సబ తేఁ కఠిన జాతి అవమానా ॥
సముఝి సో సతిహి భయఉ అతి క్రోధా । బహు బిధి జననీఁ కీన్హ ప్రబోధా ॥ 4 ॥

సతీదేవి తండ్రియింటికి చేరగనే దక్షునికి భయపడి ఎవ్వరును ఆమెను గౌరవముతో చూడలేదు. తల్లి మాత్రమే ప్రేమతో ఆమెను సమీపించెను. చెల్లెండ్రు చిఱునవ్వులతో పరిహాసముతో పల్కరించిరి. దక్షుడు ఆమెక్షేమసమాచారములనుగూడ అడుగలేదు, సతీదేవిని చూచి, క్రోధముతో ఊగిపోయెను. సతీదేవి యజ్ఞశాలకు వెళ్ళి చూడగా అచట శివునికి అర్పించుటకై యజ్ఞభాగము కన్పింప లేదు. అప్పుడు శివుడు చేసినహెచ్చరిక ఆమెకు బోధపడెను. తనస్వామికిజరిగిన అవమానమును తెలిసికొని, ఆమెహృదయము దహించుకొని పోయెను. పతిని అవమానించుటవలన కల్గినదుఃఖము ఆమెకు పతి తనను పరిత్యజించినపుడుకూడ కలుగలేదు. ప్రపంచములో దుఃఖములనేకములున్నను తమవారిని అవమానించినప్పుడు కలిగెడిదుఃఖము భరింపరానిది. ఆలోచించినకొలదియు ఆమెకు కోపము అధికమాయెను. తల్లి ఆమెను ఊరడించుటకు చాలా ప్రయత్నించెను. (చౌ॥ 1-4)

దో- సివ అపమాను న జాఇ సహి, హృదయఁ న హోఇ ప్రబోధ ।
సకల సభహి హఠి హటకి తబ, బోలీఁ బచన సక్రోధ ॥ 63 ॥

ఐనను శివునకు జరిగినఅవమానము ఆమెకు భరింపరానిదాయెను. తల్లి అనునయవాక్యములఫలితము శూన్యమాయెను. యజ్ఞకార్యక్రమమును ఆపి వేసి, యజ్ఞశాలలో ఉన్న వారిని మందలించుచు సతీదేవి ఇట్లనెను. (దో॥ 63)

చౌ- సునహు సభాసద సకల మునిందా । కహీ సునీ జిన్హ సంకర నిందా ॥
సో ఫలు తురత లహబ సబ కాహూఁ । భలీ భాఁతి పఛితాబ పితాహూఁ ॥ 1 ॥
సంత సంభు శ్రీపతి అపబాదా । సునిఅ జహాఁ తహఁ అసి మరజాదా ॥
కాటిఅ తాసు జీభ జో బసాఈ । శ్రవన మూది న త చలిఅ పరాఈ ॥ 2 ॥
జగదాతమా మహేసు పురారీ । జగత జనక సబ కే హితకారీ ॥
పితా మందమతి నిందత తేహీ । దచ్ఛ సుక్ర సంభవ యహ దేహీ ॥ 3 ॥
తజిహఉఁ తురత దేహ తెహి హేతూ । ఉర ధరి చంద్రమౌలి బృషకేతూ ॥
అస కహి జోగ అగిని తను జారా । భయఉ సకల మఖ హాహాకారా ॥ 4 ॥

"సభాసదులారా! మునులారా! వినుడు. శివుని అవమానించిన వారును, దానిని చూచి మిన్నకుండినవారును, అందఱును దానిఫలితమును వెంటనే అనుభవించెదరు. మా తండ్రికూడా తన తప్పునకు పశ్చాత్తాపపడును. సజ్జనులకును, శంకరునకును, విష్ణువునకును నింద జరిగినచోట నియమము ప్రకారము శక్తి యున్నచో ఆ నిందించినవానినాలుకను వెంటనే కోసివేయవలెను. లేదా చెవులు మూసికొని, ఆ స్థలమునుండి వెళ్లిపోవలెను.

త్రిపురారియైనపరమేశ్వరుడు జగదాత్మ, జగత్పిత, సర్వ శుభంకరుడు. మందబుద్ధి యైన నా తండ్రి అట్టి మహాదేవుని అవమానపఱచినాడు. అట్టి దక్షునివలన జన్మించినది ఈ శరీరము. కావున చంద్ర శేఖరుడు, వృషభ ధ్వజుడు ఐన పరమ శివుని ధ్యానించుచు నేను ఈ శరీరమును ఇప్పుడే త్యజించెదను'' అని పల్కుచు సతీదేవి యోగాగ్నిలోతన తనువును భస్మమొనర్చెను. ఆ దృశ్యమును జూచిన సదస్యులెల్లరును 'హాహా' కారముల నొనర్చిరి. (చౌ॥ 1-4)

దో- సతీ మరను సుని సంభు గన, లగే కరన మఖ ఖీస।
జగ్య బిధంస బిలోకి భృగు, రచ్ఛా కీన్హి మునీస ॥ 64 ॥

సతీదేవి దేహత్యాగదృశ్యమును చూచి, శివునిప్రమథగణములు ఆగ్రహముతో యజ్ఞమును ధ్వంసము చేయనారంభించినవి. యజ్ఞము ధ్వంసమై పోవుట చూచి, భృగుమహర్షి దానిని రక్షించెను. (దో॥ 64)

చౌ- సమాచార సబ సంకర పాఏ। బీరభద్రు కరి కోప పఠాఏ ॥
జగ్య బిధంస జాఇ తిన్హ కీన్హా। సకల సురన్హ బిధివత ఫలు దీన్హా ॥ 1 ॥
భై జగబిదిత దచ్ఛ గతి సోఈ। జసి కఛు సంభు బిముఖ కై హోఈ ॥
యహ ఇతిహాస సకల జగ జానీ। తాతే మైఀ సంఛేప బఖానీ ॥ 2 ॥

ఈ సమాచారమునువినినశంకరుడు మిగులక్రుద్ధుడై వీరభద్రుని పంపెను. అతడు యజ్ఞమును ధ్వంసము చేయుటయే గాక అచటి దేవతలను యథోచితముగా శిక్షించెను. శివద్రోహులకు పట్టెడిగతియే దక్షునకు గూడ పట్టెను. ఈ కథ ప్రపంచములోని వారందఱును ఎఱిగినదే. కనుక ఈ వృత్తాంతము సంక్షిప్తముగా వివరింపబడినది. (చౌ॥ 1-2)

పార్వతీ జననము

సతీఀ మరత హరి సన బరు మాగా। జనమ జనమ సివ పద అనురాగా ॥
తెహి కారన హిమగిరి గృహ జాఈ। జనమీఀ పారబతీ తను పాఈ ॥ 3 ॥
జబ తేఀ ఉమా సైల గృహ జాఈఀ। సకల సిద్ధి సంపతి తహఀ ఛాఈఀ ॥
జహఀ తహఀ మునిన్హ సుఆశ్రమ కీన్హే। ఉచిత బాస హిమ భూధర దీన్హే ॥ 4 ॥

సతీదేవి దేహత్యాగముచేయుటకుముందు తాను జన్మజన్మలకును శివునిపాదపద్మములపై అనురాగమును కల్గియుండునట్లు వరమిమ్మని శ్రీహరిని ప్రార్థించెను. ఆ కారణమున ఆమె హిమవంతునిగృహములో పార్వతిగా జన్మించెను. ఆమె జన్మింపగానే ఆ ప్రదేశము సకలసిద్ధులకును, సంపదలకును నిలయమాయెను. మునులు ఆ హిమగిరియందు సుందరములైనఆశ్రమములను నిర్మించుకొనిరి. హిమవంతుడుగూడ వారికి యథోచితస్థానములను సమకూర్చెను. (చౌ॥ 3-4)

దో- సదా సుమన ఫల సహిత సబ, ద్రుమ నవ నానా జాతి।
ప్రగటీఀ సుందర సైల పర, మని ఆకర బహు భాఀతి ॥ 65 ॥

ఆ మహోన్నతదివ్యపర్వతము నానావిధఫలపుష్పభరితమై నూతనవృక్షములతో శోభిల్లు చుండెను. అనేకములైన మణులగనులుగూడ అచట వెలసెను. (దో॥ 65)

చౌ- సరితా సబ పునీత జలు బహహీఀ। ఖగ మృగ మధుప సుఖీ సబ రహహీఀ ॥
సహజ బయరు సబ జీవన్హ త్యాగా। గిరి పర సకల కరహిఀ అనురాగా ॥ 1 ॥
సోహ సైల గిరిజా గృహ ఆఏఀ। జిమి జను రామభగతి కే పాఏఀ ॥
నిత నూతన మంగల గృహ తాసూ। బ్రహ్మాదిక గావహిఀ జసు జాసూ ॥ 2 ॥

నారద సమాచార సబ పాఏ । కౌతుకహీం గిరి గేహ సిధాఏ ॥
సైలరాజ బడ ఆదర కీన్హా । పద పఖారి బర ఆసను దీన్హా ॥ 3 ॥
నారి సహిత ముని పద సిరు నావా । చరన సలిల సబు భవను సించావా ॥
నిజ సౌభాగ్య బహుత గిరి బరనా । సుతా బోలి మేలీ ముని చరనా ॥ 4 ॥

అచటి నదులు నిర్మలజలములతో ప్రవహించుచుండెను. పక్షులు, మృగములు భ్రమరములు హాయిగా అచట తిరుగాడుచుండెను. జీవులన్నియును తమతమ సహజవైరములను విడిచి, పరస్పరప్రేమతో నివసించుచుండెను. గిరిజాదేవి జన్మించినది మొదలుకొని హిమవంతుడును శ్రీరామభక్తినిపొందినవారివలె పరమానంద భరితుడాయెను. ఆ పర్వతరాజుభవనమున ప్రతిదినము మంగళ కరములైన ఉత్సవములు జరుగుచుండెను. బ్రహ్మాదిదేవతలు హిమాలయవైభవమును పొగడుచుండిరి. నారదమహర్షి ఈ విషయమునెఱింగి, మానసోల్లాసమునకై హిమాలయమునకు చనుదెంచెను. పర్వతరాజు ఆయనను సాదరముగా అర్ఘ్యపాద్యాదులతో పూజించి, ఉన్నతాసనముపై ఆసీనుని జేసెను. ఆతడు తనభార్యతోగూడి మహర్షిపాదములకు ప్రణమిల్లెను. మునిపాదోదకములను ఇల్లంతయు చల్లించెను. తన అదృష్టమునకు సంతసించుచు హిమవంతుడు తనకుమార్తెను ఆ మహర్షి పాదములకడ నుంచెను. (చౌ॥ 1-4)

దో- త్రికాలగ్య సర్బగ్య తుమ్హ, గతి సర్బత్ర తుమ్హారి ।
కహహు సుతా కే దోష గున, మునిబర హృదయం బిచారి ॥ 66 ॥

హిమవంతుడు నారదమహామునితో ఇట్లనెను. "మహాత్మా! మీరు సర్వజ్ఞులు, త్రికాలవేదులు, సర్వలోకసంచారులు, కావున బాగుగా యోచించి, ఈ బాలిక గుణదోషములను తెల్పుడు." (దో॥ 66)

చౌ- కహ ముని బిహసి గూఢ మృదు బానీ । సుతా తుమ్హారి సకల గున ఖానీ ॥
సుందర సహజ సుసీల సయానీ । నామ ఉమా అంబికా భవానీ ॥ 1 ॥
సబ లచ్ఛన సంపన్న కుమారీ । హోఇహి సంతత పియహి పిఆరీ ॥
సదా అచల ఏహి కర అహివాతా । ఏహి తేం జసు పైహహిం పితు మాతా ॥ 2 ॥
హోఇహి పూజ్య సకల జగ మాహీం । ఏహి సేవత కఛు దుర్లభ నాహీం ॥
ఏహి కర నాము సుమిరి సంసారా । త్రియ చఢిహహిం పతిబ్రత అసిధారా ॥ 3 ॥
సైల సులచ్ఛన సుతా తుమ్హారీ । సునహు జె అబ అవగున దుఇ చారీ ॥
అగున అమాన మాతు పితు హీనా । ఉదాసీన సబ సంసయ ఛీనా ॥ 4 ॥

నారదుడు నవ్వి కోమలమైన వాణితో పరమరహస్యములను ఇట్లు పలికెను. "మీ కూతురు సకల సద్గుణ రాశి. సహజముగనే సౌందర్యవతి, సుశీల, వివేకవతి. ఈమెకు ఉమ, అంబిక, భవాని అనునవి పేర్లు. ఈ సుకుమారి సర్వసులక్షణ సంపన్న. ఈమె తనపతికి అత్యంతప్రేమపాత్రురాలగును. సుస్థిరమైన దాంపత్యజీవనమును అనుభవించును. తనతల్లిదండ్రులకు యశమును గూర్చును. ఈ కన్య ఈ సకల జగత్తునకు పూజ్యురాలగును. ఈమెను సేవించినవారికి దుర్లభమైనది ఏదియు ఉండదు. ఈమె నామమును స్మరించెడి స్త్రీలందఱును అసిధారావ్రతతుల్యమైన కఠోర పాతివ్రత్య జీవితమును పాటింతురు. ఓ గిరిరాజా! నీ కుమార్తె సులక్షణ. కాని

ఈమెహస్తరేఖలలో కొన్ని అవగుణములును గలవు. ఈమెకు కాబోవు భర్త నిర్గుణుడు, అభిమానములేనివాడు, తల్లిదండ్రులు లేనివాడు, ఉదాసీనుడు, సంశయహీనుడు. (చౌ॥ 1-4)

దో- జోగీ జటిల అకామ మన, నగన అమంగల బేష।
అస స్వామీ ఏహి కహఁ మిలిహి, పరీ హస్త అసి రేఖ ॥ 67 ॥

యోగి, జటాధారి, నిష్కామహృదయుడు, దిగంబరుడు, అమంగళ వేషధారి,- ఇట్టి లక్షణములుగల వాడు ఈమెకు భర్తయగునని ఈమె చేతిరేఖలు తెల్పుచున్నవి. (దో॥ 67)

చౌ- సుని ముని గిరా సత్య జియఁ జానీ। దుఖ దంపతిహి ఉమా హరషానీ ॥
నారదహూఁ యహ భేదు న జానా। దసా ఏక సముఝబ బిలగానా ॥ 1 ॥
సకల సఖీఁ గిరిజా గిరి మైనా। పులక సరీర భరే జల నైనా ॥
హోఇ న మృషా దేవరిషి భాషా। ఉమా సో బచను హృదయఁ ధరి రాఖా ॥ 2 ॥
ఉపజేఉ సివ పద కమల సనేహూ। మిలన కఠిన మన భా సందేహూ ॥
జాని కుఅవసరు ప్రీతి దురాఈ। సఖీ ఉఛఁగ బైఠీ పుని జాఈ ॥ 3 ॥
ఝూఠి న హోఇ దేవరిషి బానీ। సోచహిఁ దంపతి సఖీఁ సయానీ ॥
ఉర ధరి ధీర కహఇ గిరిరాఊ। కహహు నాథ కా కరిఅ ఉపాఊ ॥ 4 ॥

నారదుని వచనములను విని, అవి సత్యములే యగునని తలంచి, హిమవంతుడును, ఆయన భార్యయైన మైనా(మేనాదేవియు) మిగుల వగచిరి. కాని పార్వతీదేవి మాత్రము ప్రసన్నురాలైయుండెను. నారదుడు ఈ భేదమును గ్రహింపలేదు. ఏలనన బయటికి వారిస్థితి ఒకేవిధముగా కన్పించినను వారి అంతర్గతభావములు వేర్వేఱుగా నుండెను. పార్వతియు, ఆమెసఖులును, హిమవంతుడును, మైనా దేవియు అందఱును పులకితగాత్రులైరి, బాష్పాకులితనేత్రులైరి, దేవర్షిమాటలు అసత్యములు కానేరవు, అనితలచి, పార్వతీదేవి ఆ మాటలను తనమనస్సులో నిల్పుకొనెను. ఆమెకు శివపాదపద్మములపై భక్తి అంకురించెను. కాని ఆయనను కలియుట కష్టమని ఆమె తలంచెను. అది సరియైన సమయము కాదని తనప్రేమను మనస్సులోనే దాచుకొని, సఖియొడిలో చేరెను. దేవర్షివచనములు సత్యములే యగునని భావించి, హిమవంతుడు మైనాదేవి, ఆమె సఖులు మున్నగువారు మిక్కిలిచింతాక్రాంతులైరి. పర్వతరాజు ధైర్యమువహించి, కర్తవ్యమును ఉపదేశింపుడని మునీశ్వరుని అడిగెను. (చౌ॥ 1-4)

దో- కహ మునీస హిమవంత సును, జో బిధి లిఖా లిలార।
దేవ దనుజ నర నాగ ముని, కోఉ న మేటనిహార ॥ 68 ॥

నారదమహర్షి పలికెను. "పర్వతరాజా! లలాటమున బ్రహ్మవ్రాసినవ్రాతను తప్పించుటకు దేవదానవులకును, మానవులకును, నాగులకును, మునులకును మఱియెవ్వరికిని సాధ్యము గాదు. (దో॥ 68)

చౌ- తదపి ఏక మైఁ కహఉఁ ఉపాఈ। హోఇ కరై జౌఁ దైఉ సహాఈ ॥
జస బరు మైఁ బరనేఉఁ తుమ్హ పాహీఁ। మిలిహి ఉమహి తస సంసయ నాహీఁ ॥ 1 ॥

జే జే బర కే దోష బఖానే । తే సబ సివ పహిఀ మైఀ అనుమానే ॥
జౌఀ బిబాహు సంకర సన హోఈ । దోషఉ గున సమ కహ సబు కోఈ ॥ 2 ॥
జౌఀ అహి సేజ సయన హరి కరహీఀ । బుధ కుఛు తిన్హ కర దోషు న ధరహీఀ ॥
భాను కృసాను సర్బ రస ఖాహీఀ । తిన్హ కహఀ మంద కహత కొఉ నాహీఀ ॥ 3 ॥
సుభ అరు అసుభ సలిల సబ బహఈ । సురసరి కొఉ అపునీత న కహఈ ॥
సమరథ కహుఀ నహిఀ దోషు గోసాఈఀ । రబి పావక సురసరి కీ నాఈఀ ॥ 4 ॥

ఐనను నేనొక ఉపాయమును చెప్పెదను. దైవము అనుగ్రహించినచో కార్యసిద్ధియగును. నేను వర్ణించినవాడే ఉమకు భర్త కాగలడు. ఇందులో సందేహము లేదు. నేను చెప్పినలక్షణములన్నియు పరమశివునియందుగలవని నా ఊహ. పరమశివుడు ఈమెను పరిణయమాడినచో ఆ దోషములన్నియును గుణములే యగును. శ్రీహరి పాలసముద్రమున పాముపై పడుకొనినను బుధులు (పండితులు) దానిని దోషముగా ఎంచరు. సూర్యాగ్నులు అన్నిరకములగు రసములను గ్రహించినను వారిని ఎవ్వరును నిందింపరు. గంగా జలమున శుద్ధాశుద్ధ జలములు చేరినను గంగను అపవిత్రమైన దానినిగా ఎవ్వరును భావింపరు. శ్రీహరివలె, సూర్యాగ్నులవలె, గంగానదివలె సమర్థులగు వారికి ఎట్టి దోషములును అంటవు. (చౌ॥ 1-4)

దో- జౌఀ అస హిసిషా కరహిఀ నర, జడ బిబేక అభిమాన।
పరహిఀ కలప భరి నరక మహుఀ, జీవ కి ఈస సమాన ॥ 69 ॥

కాని మూర్ఖుడెవ్వడైనను జ్ఞానగర్వమున గొప్పవారితో పోటీపడి అనుకరించినచో వాడు ఒకకల్పమువఱకును నరకమును అనుభవించును. జీవుడెన్నడైనను పరమాత్మతో సమానుడగునా? (దో॥ 69)

చౌ- సురసరి జల కృత బారుని జానా । కబహుఀ న సంత కరహిఀ తెహి పానా ॥
సురసరి మిలేఀ సో పావన జైసేఀ । ఈస అనీసహి అంతరు తైసేఀ ॥ 1 ॥
సంభు సహజ సమరథ భగవానా । ఏహి బిబాహఀ సబ బిధి కల్యానా ॥
దురారాధ్య పై అహహిఀ మహేసూ । ఆసుతోష పుని కిఏఀ కలేసూ ॥ 2 ॥
జౌఀ తపు కరై కుమారి తుమ్హారీ । భావిఉ మేటి సకహిఀ త్రిపురారీ ॥
జద్యపి బర అనేక జగ మాహీఀ । ఏహి కహఀ సివ తజి దూసర నాహీఀ ॥ 3 ॥
బర దాయక ప్రనతారతి భంజన । కృపాసింధు సేవక మన రంజన ॥
ఇచ్ఛిత ఫల బిను సివ అవరాధేఀ । లహిఅ న కోటి జోగ జప సాధేఀ ॥ 4 ॥

మద్యము గంగాజలముతో సిద్ధమైనదని తెలిసినను సజ్జనులు ఎవ్వరును దానిని ముట్టరు. అదేమదిర గంగానదిలో కలిసినప్పుడు పవిత్రమగును. అట్లే జీవేశ్వరులమధ్యగల అంతరముగూడ ఇట్టిదియేయని గ్రహింపవలెను. శివుడు సహజముగనే సర్వసమర్థుడు, భగవంతుడు: అన్ని విధముల ఈ వివాహము శుభప్రదము. కాని మహాదేవుని సేవ చాలక్లిష్టమైనది. ఐనను తపస్సుచేత అతడు శీఘ్రముగా సంతుష్టుడగును. నీ కుమార్తె శివునిగూర్చి తపమాచరించినచో ఆ త్రిపురారి ఆమెకు విధిలిఖితమును గూడ తొలగించును. ప్రపంచములో 'వరులు' పెక్కుమంది కలరు. కాని శంకరుడే

ఈమెకు తగినవరుడు. శివుడు వరదుడు. శరణువేడినవారి క్లేశములనుబాపువాడు. కృపాసముద్రుడు. సేవించినవారిమనస్సులను ప్రసన్నమొనర్చువాడు. పరమశివుని సేవింపనిదే కోట్ల కొలది జపయోగములవలనగూడ జనులు తమ వాంఛిత ఫలములను పొందజాలరు. (చౌ॥ 1-4)

దో- అస కహి నారద సుమిరి హరి, గిరిజహి దీన్హి అసీస ।
హోఇహి యహ కల్యాన అబ, సంసయ తజహు గిరీస ॥ 70 ॥

ఈ విధముగా పలికి, నారదమహర్షి శ్రీహరిని స్మరించి, పార్వతీదేవిని ఆశీర్వదించి, "పర్వత రాజా! భయముపీడుము. అంతయు శుభమగును"- అని పలికి, వెడలిపోయెను. (దో॥ 70)

చౌ- కహి అస బ్రహ్మభవన ముని గయఊ । ఆగిల చరిత సునహు జస భయఊ ॥
పతిహి ఏకాంత పాఇ కహ మైనా । నాథ న మైం సముఝే ముని బైనా ॥ 1 ॥
జౌం ఘరు బరు కులు హోఇ అనూపా । కరిఅ బిబాహు సుతా అనురూపా ॥
న త కన్యా బరు రహఉ కుఆరీ । కంత ఉమా మమ ప్రానపిఆరీ ॥ 2 ॥
జౌం న మిలిహి బరు గిరిజహి జోగూ । గిరి జడ సహజ కహిహి సబు లోగూ ॥
సోఇ బిచారి పతి కరేహు బిబాహూ । జెహిం న బహోరి హోఇ ఉర దాహూ ॥ 3 ॥
అస కహి పరీ చరన ధరి సీసా । బోలే సహిత సనేహ గిరీసా ॥
బరు పావక ప్రగటై ససి మాహీం । నారద బచను అన్యథా నాహీం ॥ 4 ॥

యాజ్ఞవల్క్యమహర్షి పలికెను. నారదుడు ఆ విధముగా చెప్పి, బ్రహ్మలోకమునకు వెళ్లెను. మునీశ్వరా! తర్వాతికథను వినుడు. మేనాదేవి తనభర్తతో ఏకాంతమున ఇట్లనెను. "ప్రభూ! మహర్షి మాటలు నాకు అర్థముకాలేదు. వరుడు, అతని కులము, వంశము మనకుమార్తెకు తగినట్లున్నచో వివాహము జరిపింపుడు. లేనిచో కన్నెగానే ఉండిపోనిండు. (అయోగ్యుడైన వరునితో ఆమెపెండ్లి జరిపింప రాదు.) పార్వతి నాకు ప్రాణముతో సమానము. మనగిరిజవివాహము యోగ్యుడైనవానితో కానిచో లోకులు- "పర్వతరాజు సహజముగనే జడు(మూర్ఖు)డు" అని యందురు. దీనిని మనస్సులో పెట్టుకొని ఆమె వివాహమును నిర్ణయింపుడు. తరువాత విచారించియు ప్రయోజనము లేదు."- అని ఈ విధముగా పలికి, మేనాదేవి తనపతిపాదములకు ప్రణమిల్లెను. హిమవంతుడు ప్రేమతో ఇట్లు ప్రత్యుత్తరమునిచ్చెను "చంద్రుడు అగ్నిని విరజిమ్మిగాక. నారదుని పలుకులు అసత్యములు గావు. (చౌ॥ 1-4)

దో- ప్రియా సోచు పరిహరహు సబు, సుమిరహు శ్రీభగవాన ।
పారబతిహి నిరమయఉ జెహిం, సోఇ కరిహి కల్యాన ॥ 71 ॥

ప్రియా! నిశ్చింతగా భగవంతుని స్మరింపుము. పార్వతిని సృష్టించినవాడే ఆమెకు శ్రేయస్సును గూర్చును. (దో॥ 71)

చౌ- అబ జౌం తుమ్హహి సుతా పర నేహూ । తౌ అస జాఇ సిఖావను దేహూ ॥
కరై సో తపు జెహిం మిలహిం మహేసూ । ఆన ఉపాయం న మిటిహి కలేసూ ॥ 1 ॥

నారద బచన సగర్భ సహేతూ। సుందర సబ గున నిధి బృషకేతూ ॥
అస బిచారి తుమ్హ తజహు అసంకా। సబహి భాఁతి సంకరు అకలంకా ॥ 2 ॥
సుని పతి బచన హరషి మన మాహీఁ। గఈ తురత ఉఠి గిరిజా పాహీఁ ॥
ఉమహి బిలోకి నయన భరె బారీ। సహిత సనేహ గోద బైఠారీ ॥ 3 ॥
బారహిఁ బార లేతి ఉర లాఈ। గదగద కంఠ న కఛు కహి జాఈ ॥
జగత మాతు సర్బగ్య భవానీ। మాతు సుఖద బోలీఁ మృదు బానీ ॥ 4 ॥

నీకు కుమార్తెపై ప్రేమయున్నచో శివునితో పెండ్లిజరుగుటకై తపస్సుచేయుమని ఆమెకు సూచింపుము. ఈ సమస్యనుండి బయటపడుటకు వేఱు ఉపాయము లేదు. నారదునిపలుకులు సాభిప్రాయములు, సకారణములు. శంకరుడు అతిసుందరుడు. సకలసద్గుణసంపన్నుడు. అన్ని విధముల నిష్కళంకుడు. ఈ విషయమును గ్రహించి, నీ సందేహములను వీడుము"- భర్త మాటలకు మైనాదేవి మిక్కిలి సంతసించెను. వెంటనే పార్వతియొద్దకేగెను. పార్వతిని చూచినంతనే ఆమెకన్నులు అశ్రుపూరితములు ఆయెను. ఆ గారాల బిడ్డను ప్రేమతో తనయొడిలో కూర్చుండబెట్టుకొని, పదేపదే తనగుండెలకు హత్తుకొనెను. కంఠము గద్గదమై, ఆమె యేమియు మాట్లాడలేకపోయెను. జగజ్జననియు, భవానియు, సర్వజ్ఞురాలును ఐన పార్వతి మృదుమధురముగా ఇట్లనెను. (చౌ॥ 1-4)

పార్వతీ తపశ్చర్య

దో- సునహి మాతు మైఁ దీఖ అస, సపన సునావఉఁ తోహి।
సుందర గౌర సుబిప్రబర, అస ఉపదేసెఉ మోహి ॥ 72 ॥

"అమ్మా! వినుము నేను గాంచిన స్వప్నవృత్తాంతమును దెల్పెదను. ఒక అందమైన తెల్లని బ్రాహ్మణోత్తముడు నాకు ఉపదేశించెను. (దో॥ 72)

చౌ- కరహి జాఇ తపు సైలకుమారీ। నారద కహా సో సత్య బిచారీ ॥
మాతు పితహి పుని యహ మత భావా। తపు సుఖప్రద దుఖ దోష నసావా ॥ 1 ॥
తపబల రచఇ ప్రపంచు బిధాతా। తపబల బిష్ను సకల జగ త్రాతా ॥
తపబల సంభు కరహిఁ సంఘారా। తపబల సేషు ధరఇ మహిభారా ॥ 2 ॥
తప అధార సబ సృష్టి భవానీ। కరహి జాఇ తపు అస జియఁ జానీ ॥
సునత బచన బిసమిత మహతారీ। సపన సునాయఉ గిరిహి హఁకారీ ॥ 3 ॥
మాతు పితహి బహుబిధి సముఝాఈ। చలీఁ ఉమా తప హిత హరషాఈ ॥
ప్రియ పరివార పితా అరు మాతా। భఏ బికల ముఖ ఆవ న బాతా ॥ 4 ॥

"ఓ శైలకుమారీ! నారదుని పలుకులు ముమ్మాటికిని సత్యములు. తపస్సు చేయుము. నీ తల్లిదండ్రులకుగూడ ఈ మాటలు నచ్చినవి. తపస్సు సుఖప్రదమై బాధలను, పాపములను హరించును. ఈ జగత్తును బ్రహ్మ సృష్టించుటకును, విష్ణువు పాలించుటకును, శివుడు లయమొందించుటకును, శేషుడు ఈ భూభారమును మోయుటకును వారివారి తపోబలములే కారణములు. భవానీ! ఈ సమస్తసృష్టికిని తపస్సే ఆధారము. దీనిని గ్రహించి,

నీవు తపస్సు చేయుము''- ఈ మాటలు విని తల్లి, మిగులఆశ్చర్యమును పొందెను. హిమవంతునకు మేనాదేవి ఈ స్వప్నవృత్తాంతమును వినిపించెను. మాతాపితరులను అనేకవిధముల ఓదార్చి, ఉమాదేవి హర్షముతో తపస్సునకై బయలుదేఱెను. ఆమెతల్లిదండ్రులు, ఇతరప్రియపరివారములు వ్యాకులచిత్తులైరి. అందఱి కంఠములును మూగ పోయెను. (చౌ॥ 1-4)

దో- బేదసిరా ముని ఆఇ తబ, సబహి కహా సముఝాఇ ।
పారబతీ మహిమా సునత, రహే ప్రబోధహి పాఇ ॥ 73 ॥

వేదశిరుడను మునివచ్చి, వారినందఱిని తనసదుపదేశములతో ఊరడించెను. పార్వతీదేవి మహిమను దెలిసికొని, వారు ప్రసన్నులైరి. (దో॥ 73)

చౌ- ఉర ధరి ఉమా ప్రానపతి చరనా । జాఇ బిపిన లాగీం తపు కరనా ॥
అతి సుకుమార న తను తప జోగూ । పతి పద సుమిరి తజేఉ సబు భోగూ ॥ 1 ॥
నిత నవ చరన ఉపజ అనురాగా । బిసరీ దేహ తపహిం మను లాగా ॥
సంబత సహస మూల ఫల ఖాఏ । సాగు ఖాఇ సత బరష గవాఁఏ ॥ 2 ॥
కఛు దిన భోజను బారి బతాసా । కిఏ కఠిన కఛు దిన ఉపబాసా ॥
బెల పాతీ మహి పరఇ సుఖాఈ । తీని సహస సంబత సోఇ ఖాఈ ॥ 3 ॥
పుని పరిహరే సుఖానెఉ పరనా । ఉమహి నాము తబ భయఉ అపరనా ॥
దేఖి ఉమహి తప ఖీన సరీరా । బ్రహ్మగిరా భై గగన గభీరా ॥ 4 ॥

పార్వతీదేవి తనకు ప్రాణసదృశుడైన పరమశివునియొక్కపాదపద్మములను మనస్సునధ్యానించుచు వనమునకువెళ్లి, తపస్సును ప్రారంభించెను. ఆమెసుకుమారశరీరము తపస్సునకు తట్టుకొనలేనిదేయైనను పట్టుదలతో దీక్షబూని తపస్సును చేయసాగెను. సర్వభోగములను త్యజించెను. దినములు గడచుకొలదియు శంకరుని చరణములపై ఆమెకు భక్తి ప్రపత్తులు అతిశయించెను. తపస్సులో లీనమగుటచే ఆమెకు దేహముపై ధ్యాసయే లేకపోయెను. వేయి సంవత్సరములు కందమూల ఫలములను, వందసంవత్సరములు కేవలము ఆకులనుమాత్రమే ఆహారముగా తీసికొనుచు తపమాచరించెను. కొన్ని దినములు నీరు, గాలి మాత్రమే ఆమెకు ఆహారమాయెను. మఱికొన్ని దినములు కఠోరమైన ఉపవాసదీక్షతో గడిపెను. మూడువేల సంవత్సరములు బిల్వవృక్షములనుండి రాలి, ఎండిపోయిన ఆకులనే ఆహారముగా ఆమె స్వీకరించెను. క్రమక్రమముగా ఆ శుష్కపర్ణములను గూడ తినుట మానెను. కనుక ఆమెకు 'అపర్ణ' అను పేరు ప్రసిద్ధికెక్కెను. తపస్సువలన ఆమె శరీరము రానురాను శుష్కించిపోసాగెను. అంతట ఆకాశమునుండి గంభీరమైన బ్రహ్మవాణి వినవచ్చెను. (చౌ॥ 1-4)

దో- భయఉ మనోరథ సుఫల తవ, సును గిరిరాజకుమారి ।
పరిహరు దుసహ కలేస సబ, అబ మిలిహహిం త్రిపురారి ॥ 74 ॥

"ఓ గిరి రాజకుమారీ! వినుము నీ మనోరథము సఫలమైనది. ఇంక నీ కఠోర తపస్సును మానుము. త్వరలో త్రిపురారి నీకు భర్త కాగలడు. (దో॥ 74)

చౌ- అస తపు కాహుఁ న కీన్హ భవానీ । భఏ అనేక ధీర ముని గ్యానీ ॥
అబ ఉర ధరహు బ్రహ్మ బర బానీ । సత్య సదా సంతత సుచి జానీ ॥ 1 ॥
ఆవై పితా బొలావన జబహీఁ । హఠ పరిహరి ఘర జాఏహు తబహీఁ ॥
మిలహిఁ తుమ్హహి జబ సప్త రిషీసా । జానేహు తబ ప్రమాన బాగీసా ॥ 2 ॥
సునత గిరా బిధి గగన బఖానీ । పులక గాత గిరిజా హరషానీ ॥
ఉమా చరిత సుందర మైఁ గావా । సునహు సంభు కర చరిత సుహావా ॥ 3 ॥
జబ తేఁ సతీఁ జాఇ తను త్యాగా । తబ తేఁ సివ మన భయఉ బిరాగా ॥
జపహిఁ సదా రఘునాయక నామా । జహఁ తహఁ సునహిఁ రామ గున గ్రామా ॥ 4 ॥

ఓ భవానీ! ధీరులు, మునులు, జ్ఞానులు ఎందఱో కలరు. కాని ఎవ్వరును ఇట్టి ఘోరతపమును ఆచరించియుండలేదు. సర్వశ్రేష్ఠమైన ఈ బ్రహ్మవాణిని సర్వదా సత్యముగా నిర్మలమైనదానినిగా తలంచి, దీనిని నీ మనస్సులో ఉంచుకొనుము. నీ తండ్రి నిన్ను ఇంటికి రమ్మని కోరినప్పుడు నీదీక్షను మాని ఇంటికి పొమ్ము. సప్తర్షులు నిన్ను చూచుటకు వత్తురు. అప్పుడు ఈ బ్రహ్మవాణి సత్యమగును."- ఆకసమునుండివినబడిన బ్రహ్మవాణికి పార్వతీదేవి పులకించిపోయెను. (యాజ్ఞవల్క్యుడు భరద్వాజునితో పల్కుచున్నాడు) నేనింత వఱకు పార్వతీదేవి సుందర కథను దెల్పితిని. ఇప్పుడు శంకరుని పవిత్ర గాథను వినుడు. సతీదేవి తనశరీరమును త్యజించినదిమొదలుకొని శంకరునిలో వైరాగ్యము అధికమాయెను. సదా రామనామమును జపించుచు శ్రీరామునిగుణకీర్తన శ్రవణములయందే నిమగ్నుడాయెను. (చౌ॥ 1-4)

దో- చిదానంద సుఖధామ సివ, బిగత మోహ మద కామ ।
బిచరహిఁ మహి ధరి హృదయఁ హరి, సకల లోక అభిరామ॥ 75 ॥

చిదానందుడు, సర్వ సుఖనిధానము, మోహ, మద, కామరహితుడైన శివుడు పరమానందప్రదుడైన శ్రీహరిని స్మరించుచు భువిపై సంచరింప సాగెను. (దో॥ 75)

చౌ- కతహుఁ మునిన్హ ఉపదేసహిఁ గ్యానా । కతహుఁ రామ గున కరహిఁ బఖానా ॥
జదపి అకామ తదపి భగవానా । భగత బిరహ దుఖ దుఖిత సుజానా ॥ 1 ॥
ఏహి బిధి గయఉ కాలు బహు బీతీ । నిత నై హోఇ రామ పద ప్రీతీ ॥
నేము ప్రేము సంకర కర దేఖా । అబిచల హృదయఁ భగతి కై రేఖా ॥ 2 ॥
ప్రగటే రాము కృతగ్య కృపాలా । రూప సీల నిధి తేజ బిసాలా ॥
బహు ప్రకార సంకరహి సరాహా । తుమ్హ బిను అస బ్రతు కో నిరబాహా ॥ 3 ॥
బహుబిధి రామ సివహి సముఝావా । పారబతీ కర జన్మ సునావా ॥
అతి పునీత గిరిజా కై కరనీ । బిస్తర సహిత కృపానిధి బరనీ ॥ 4 ॥

పరమేశ్వరుడు ఒక చోట మునీశ్వరులకు జ్ఞానోపదేశములను జేసెడి వాడు. వేఱొక తావున శ్రీరామచంద్రుని గుణగణములను గానము చేయుచుఉండెడివాడు. మహేశ్వరుడు పరమజ్ఞానియు, కామరహితుడునైనను

సతీవియోగముచే దుఃఖితుడగుచుండెను. ఈ విధముగా చాలకాలము గడిచెను. ఆయనలో రామభక్తి పెల్లుబుకుచు నిత్యనూతనమగుచుండెను. శ్రీరాముడు శివునికఠోర నియమములను, అనన్యప్రేమను, దృఢభక్తిని గ్రహించెను. కృతజ్ఞుడు, కృపాళువు, రూపశీలశోభితుడు ఐన శ్రీరామచంద్రుడు గొప్పతేజస్సుతో శివునకు ప్రత్యక్షమాయెను. ఆయన అనేకవిధముల శంకరుని స్తుతించి, "మీరు తప్ప ఈ కఠోరనియమములను ఇతరులెవ్వరు పాటింపగలరు?" అనెను. రఘురాముడు శంకరునకు పెక్కు రీతుల నచ్చజెప్పి, పార్వతీదేవిజన్మ వృత్తాంతమును ఆమె పవిత్రతపశ్చర్య గాథను వివరించెను. (చౌ॥ 1-4)

దో- అబ బినతీ మమ సునహు సివ, జౌఁ మో పర నిజ నేహు।
జాఇ బిబాహహు సైలజహి, యహ మొహి మాగేఁ దేహు ॥ 76 ॥

శ్రీరాముడు శివునితో ఇట్లనెను. "నాపై మీకు భక్తియున్నచో నా ప్రార్థనను వినుడు. మీరు పార్వతిని వివాహమాడుడు. అట్లు నాకు వాగ్దానము చేయుడు." (దో॥ 76)

చౌ- కహ సివ జదపి ఉచిత అస నాహీఁ । నాథ బచన పుని మేటి న జాహీఁ ॥
సిర ధరి ఆయసు కరిఅ తుమ్హారా। పరమ ధరము యహ నాథ హమారా ॥ 1 ॥
మాతు పితా గుర ప్రభు కై బానీ । బినహిఁ బిచార కరిఅ సుభ జానీ ॥
తుమ్హ సబ భాఁతి పరమ హితకారీ । అగ్యా సిర పర నాథ తుమ్హారీ ॥ 2 ॥
ప్రభు తోషేఉ సుని సంకర బచనా । భక్తి బిబేక ధర్మ జుత రచనా ॥
కహ ప్రభు హర తుమ్హార పన రహేఊ । అబ ఉర రాఖేహు జో హమ కహేఊ ॥ 3 ॥
అంతరధాన భఏ అస భాషీ । సంకర సోఇ మూరతి ఉర రాఖీ ॥
తబహిఁ సప్తరిషి సివ పహిఁ ఆఏ । బోలే ప్రభు అతి బచన సుహాఏ ॥ 4 ॥

దీని ఉచితానుచితములమాటయెట్లున్నను మీ ఆజ్ఞ జవదాటరానిది. దానిని శిరసావహించుటయే నా పరమధర్మము. తల్లిదండ్రులు, గురువు యజమాని - మున్నగువారి ఆజ్ఞలను శుభప్రదములని భావించి, ఎట్టి ఆలోచనలను చేయక ఆచరింపవలెను. మీరు నాకు అత్యంత హితమును గూర్చువారు. మీ ఆన నాకు శిరోధార్యము." అని శివుడు పలికెను. శంకరుని భక్తిజ్ఞానధర్మనిరతినిజూచి, శ్రీరామచంద్రుడు మిక్కిలి ప్రసన్నుడాయెను. "ఓ మహేశ్వరా! మీవ్రతము సఫలమైనది. నేనునుడివిన వాక్యములను మీమనస్సులో నుంచుకొనుడు"- అని పలికి శ్రీరాముడు అంతర్ధానమాయెను. శివుడు తనహృదయములో శ్రీహరిని నిల్పుకొనియే యుండెను. అదేసమయమున సప్తమహర్షులు శివునికడకు ఏతెంచిరి. మహాదేవుడు మిక్కిలి మృదుమధురముగా వారితో ఇట్లనెను. (చౌ॥ 1-4)

దో- పారబతీ పహిఁ జాఇ తుమ్హ, ప్రేమ పరిచ్ఛా లేహు ।
గిరిహి ప్రేరి పఠఏహు భవన, దూరి కరేహు సందేహు ॥ 77 ॥

"మీరు పార్వతికడకు వెళ్లి, ఆమె భక్తిని పరీక్షింపుడు. ఆమెతండ్రియైన హిమవంతుడు ఆమెను ఇంటికి తీసికొని వచ్చునట్లు చేయుడు. ఆమె సందేహములను నివృత్తిచేయుడు." (దో॥ 77)

చౌ-రిషిన్హ గౌరి దేఖీ తహఁ కైసీ । మూరతిమంత తపస్యా జైసీ ॥
బోలే ముని సును సైలకుమారీ । కరహు కవన కారన తపు భారీ ॥ 1 ॥
కేహి అవరాధహు కా తుమ్హ చహహూ । హమ సన సత్య మరము కిన కహహూ ॥
కహత బచన మను అతి సకుచాఈ । హఁసిహహు సుని హమారి జడతాఈ ॥ 2 ॥
మను హఠ పరా న సునఇ సిఖావా । చహత బారి పర భీతి ఉఠావా ॥
నారద కహా సత్య సోఇ జానా । బిను పంఖన్హ హమ చహహిఁ ఉడానా ॥ 3 ॥
దేఖహు ముని అబిబేకు హమారా । చాహిఅ సదా సివహి భరతారా ॥ 4 ॥

మూర్తీభవించిన తపస్సువలెనున్న పార్వతీదేవిని చూచి, సప్తమహర్షులు ఇట్లు ప్రశ్నించిరి. "ఓ పార్వతీ! ఈ ఘోరతపస్సును చేయుటకు కారణమేమి? ఎవరిని ఆరాధించుచున్నావు. నీ కోరిక యేమి? నీ మనసులోని మాటను తెల్పుము"- పార్వతీదేవి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను. "నామనసులోని మాటను చెప్పుటకు సంకోచించుచున్నాను. దానిని విన్నచో మీరు నా జడత్వమునకు నవ్వెదరు. నా మనస్సు ఎవ్వరి మాటలను పట్టించు కొనక, ఒకే విధముగా పట్టుదలవహించియున్నది. అది గాలిలో మేడలు కట్టుకొనుచున్నది. నారదుని మాటలను విశ్వసించి, నేను ఱెక్కలులేకుండగనే ఎగురుటకు ప్రయత్నించుచున్నాను. ఋషులారా! నా అవివేకమును గమనింపుడు. నేను పరమేశ్వరుని పతిగా పొంద దలచితిని. (చౌ॥ 1-4)

దో- సునత బచన బిహసే రిషయ, గిరిసంభవ తవ దేహ ।
నారద కర ఉపదేసు సుని, కహహు బసేఉ కిసు గేహ ॥ 78 ॥

ఈ మాటలను వినగానే ఋషులు నవ్వి ఇట్లు పలికిరి. "నీవు శైలజవు. నీ శరీరము పర్వత సంభవమేగదా! నారదుని ఉపదేశమును విన్నవారి కాపురము ఏది నిలబడినది? చెప్పుము. (దో॥ 78)

చౌ- దచ్ఛసుతన్హ ఉపదేసేన్హి జాఈ । తిన్హ ఫిరి భవను న దేఖా ఆఈ ॥
చిత్రకేతు కర ఘరు ఉన ఘాలా । కనకకసిపు కర పుని అస హాలా ॥ 1 ॥
నారద సిఖ జె సునహిఁ నర నారీ । అవసి హోహిఁ తజి భవను భిఖారీ ॥
మన కపటీ తన సజ్జన చీన్హా । ఆపు సరిస సబహీ చహ కీన్హా ॥ 2 ॥
తెహి కేఁ బచన మాని బిస్వాసా । తుమ్హ చాహహు పతి సహజ ఉదాసా ॥
నిర్గున నిలజ కుబేష కపాలీ । అకుల అగేహ దిగంబర బ్యాలీ ॥ 3 ॥
కహహు కవన సుఖు అస బరు పాఏఁ । భల భూలిహు ఠగ కే బౌరాఏఁ ॥
పంచ కహేఁ సివఁ సతీ బిబాహీ । పుని అవడేరి మరాఏన్హి తాహీ ॥ 4 ॥

నారదుడు దక్షకుమారులకు ఉపదేశములనిచ్చెను. వారు మఱల ఇంటిముఖమే చూడలేదు. చిత్రకేతుకుటుంబముగూడ నారదునివలననే చిక్కులపాలాయెను. హిరణ్యకశిపునిపరిస్థితియు అట్లేఐనది. నారదుని ఉపదేశములను విన్న స్త్రీపురుషులెవ్వరైనను ఇల్లు-వాకిలి వదలి, బిచ్చగాండ్రు కావలసినదే. ఆయనకు శరీరముపైన

మాత్రమే సజ్జనలక్షణములు, కాని మనస్సులో కపటము. అతడు ఇతరులను గూడ తనవలెనే చేయనిచ్ఛగించును. ఆయన మాటలను విశ్వసించుచు నీవు శివుని నీభర్తగా పొందగోరు చున్నావు. శంకరుడు సహజముగా ఉదాసీనుడు, గుణహీనుడు, లజ్జారహితుడు, వికృతవేషధారి, కపాలధారి, కులము, గృహము లేనివాడు, దిగంబరుడు, సర్పములను భూషణములుగా ధరించినవాడు. ఇట్టి వరుని పెండ్లియాడి, నీవేమి సుఖపడగలవు? నీవు ఆ నారదునిమాయమాటలకు మోసపోయితివి. ఈశ్వరుడు పరులమాటలను విని, సతీదేవిని పరిణయమాడెను. తరువాత ఆమెను పరిత్యజించి, ఆమె దేహత్యాగమునకు కారణమాయెను. (చౌ॥ 1-4)

దో- అబ సుఖ సోవత సోచు నహిఁ, భీఖ మాగి భవ ఖాహిఁ ।
సహజ ఏకాకిన్హ కే భవన, కబహుఁ కి నారి ఖటాహిఁ ॥ 79 ॥

ఇప్పుడు శివుడు నిశ్చింతగా హాయిగా నిద్రించుచున్నాడు. బిచ్చమెత్తుకొని జీవించు చున్నాడు. అట్టి ఏకాకికడ ఏ స్త్రీయైనను సుఖముగా జీవింపగలదా? (దో॥ 79)

చౌ- అజహూఁ మానహు కహా హమారా । హమ తుమ్హ కహుఁ బరు నీక బిచారా ॥
అతి సుందర సుచి సుఖద సుసీలా । గావహిఁ బేద జాసు జస లీలా ॥ 1 ॥
దూషన రహిత సకల గున రాసీ । శ్రీపతి పుర బైకుంఠ నివాసీ ॥
అస బరు తుమ్హహి మిలాఉబ ఆనీ । సునత బిహసి కహ బచన భవానీ ॥ 2 ॥
సత్య కహెహు గిరిభవ తను ఏహా । హఠ న ఛూట ఛూటై బరు దేహా ॥
కనకఉ పుని పషాన తేఁ హోఈ । జారెహుఁ సహజు న పరిహర సోఈ ॥ 3 ॥
నారద బచన న మైఁ పరిహరఊఁ । బసఉ భవను ఉజరఉ నహిఁ డరఊఁ ॥
గుర కేఁ బచన ప్రతీతి న జేహీ । సపనేహుఁ సుగమ న సుఖ సిధి తేహీ ॥ 4 ॥

ఇప్పటికైనను మామాటలను వినుము. నీకొఱకు మేము ఒక మంచివరుని వెదకినాము. అతడు సుందరుడు, పవిత్రుడు, సుఖప్రదుడు, సుశీలుడు. అతని వైభవమును, లీలలను వేదములు గూడ ప్రస్తుతించును. అతడు దోషరహితుడు, సద్గుణరాశి, లక్ష్మీపతి, వైకుంఠవాసుడు, అట్టి వరునితో నీకు వివాహము జరిపింపగలము."- ఈ మాటలను వినగానే భవాని నవ్వి ఇట్లనెను. "మీరు వచించినది సత్యమే. ఈ శరీరము శైలజమే. శరీరము పోయినను హఠముమాత్రము పోదు. బంగారముగూడ రాళ్ల నుండియే జనించును. దానిని నిప్పులలో కాల్చినను దానిస్వభావము మారదు. నేను నారదునిమాటలను విస్మరింపను. నా కాపురము కలకలలాడనిండు లేక పాడుబడనిండు. దానికి నేను భయపడను. గురు వచనములమీద విశ్వాసము లేని వారు కలలోనైనను సుఖమును, జయమును పొందజాలరు. (చౌ॥ 1-4)

దో- మహాదేవ అవగున భవన, బిష్ను సకల గున ధామ ।
జెహి కర మను రమ జాహి సన, తెహి తేహీ సన కామ ॥ 80 ॥

మహాదేవుడు దోషములకు నిలయమే కావచ్చును. విష్ణువు సకలసద్గుణ నిధానమే కావచ్చును. కాని మనసు ఎవరియందు లగ్నమగునో వారినే అది కోరుకొనును. (దో॥ 80)

చౌ- జౌం తుమ్హ మిలతేహు ప్రథము మునీసా । సునతిఉం సిఖ తుమ్హారి ధరి సీసా ॥
అబ మైం జన్ము సంభు హిత హారా । కో గున దూషన కరై బిచారా ॥ 1 ॥
జౌం తుమ్హరే హఠ హృదయం బిసేషీ । రహి న జాఇ బిను కిఏం బరేషీ ॥
తౌ కౌతుకిఅన్హ ఆలసు నాహీం । బర కన్యా అనేక జగ మాహీం ॥ 2 ॥
జన్మ కోటి లగి రగర హమారీ । బరఉం సంభు న త రహఉం కుఆరీ ॥
తజఉం న నారద కర ఉపదేసూ । ఆపు కహహిం సత బార మహేసూ ॥ 3 ॥
మైం పా పరఉం కహఇ జగదంబా । తుమ్హ గృహ గవనహు భయఉ బిలంబా ॥
దేఖి ప్రేము బోలే ముని గ్యానీ । జయ జయ జగదంబికే భవానీ ॥ 4 ॥

ఓ మునీశ్వరులారా! ఒక వేళమీరు ముందుగనే కలిసియున్నచో మీయుపదేశమునే శిరసావహించి యుండెడి దాననేమో? కాని ఇప్పుడు నా జీవితము ఈశ్వరార్పితమైనది. ఇంక గుణదోషములను ఎవరు విచారింతురు? ఒకవేళ మీకు వివాహమహోత్సవములు జరిపి, ఆనందించుటకు ఆసక్తికలదేని లోకములో కన్యలకు, వరులకు కొదువలేదు. ఇట్టి వినోదములతో కాలముగడుపువారికి అలసటయే యుండదు. కోట్లకొలది జన్మలనెత్తి యైనను నేను పరమశివునే భర్తగా పొందెదను. లేదా కన్యగానే మిగిలిపోయెదను. ఆ శంకరుడే స్వయముగా వచ్చి, వందసార్లు చెప్పినను నారదునిఉపదేశమును నేను ఉల్లంఘింపను. మీకు నమస్కరించెదను. దయచేసి మీరు మీఇండ్లకుచనుడు. ఇప్పటికే ఆలస్యమైనది"- అని పలికెను. మునులు పార్వతీదేవిభక్తివిశ్వాసములను గాంచి, "ఓ భవానీ! జగదంబా! నీకు జయమగుగాక" అని పలికిరి. (చౌ॥ 1-4)

దో- తుమ్హ మాయా భగవాన సివ, సకల జగత పితు మాతు ।
నాఇ చరన సిర ముని చలే, పుని పుని హరషత గాతు ॥ 81 ॥

"పరమశివుడు భగవంతుడు. నీవు మాయవు. మీరు ఇరువురును జగత్తునకు మాతాపితరులు." అని పలికి మునీశ్వరులు పార్వతీదేవిపాదములకు ప్రణమిల్లి, పులకితగాత్రులై వెళ్లిపోయిరి. (దో॥ 81)

చౌ- జాఇ మునిన్హ హిమవంతు పఠాఏ । కరి బినతీ గిరజహిం గృహ ల్యాఏ ॥
బహురి సప్తరిషి సివ పహిం జాఈ । కథా ఉమా కై సకల సునాఈ ॥ 1 ॥
భఏ మగన సివ సునత సనేహా । హరషి సప్తరిషి గవనే గేహా ॥
మను థిర కరి తబ సంభు సుజానా । లగే కరన రఘునాయక ధ్యానా ॥ 2 ॥
తారకు అసుర భయఉ తెహి కాలా । భుజ ప్రతాప బల తేజ బిసాలా ॥
తెహిం సబ లోక లోకపతి జీతే । భఏ దేవ సుఖ సంపతి రీతే ॥ 3 ॥
అజర అమర సో జీతి న జాఈ । హారే సుర కరి బిబిధ లరాఈ ॥
తబ బిరంచి సన జాఇ పుకారే । దేఖే బిధి సబ దేవ దుఖారే ॥ 4 ॥

అక్కడినుండి సప్తర్షులు హిమవంతునికడకేగి, ఆయనను పార్వతీదేవియొద్దకు పంపగా అతడామెను ఇంటికి పిలుచుకొనివచ్చెను. పిదప మహర్షులు శివునియొద్దకు వెళ్లి, ఉమాదేవివృత్తాంతమును అంతయు వినిపించిరి.

పార్వతీదేవిప్రేమనుగూర్చి వినిన శివుని మనస్సు ఆనందమగ్నమాయెను. సప్తర్షులు, సంతోషించి, తమతమనివాసములకు చేరిరి. పిమ్మట మహాజ్ఞానియైన శివుడు తన మనస్సును స్థిరపఱచుకొని, శ్రీరఘునాథునిధ్యానములో మునిగెను. ఆ కాలమున 'తారకుడు' అను రాక్షసుడు తనభుజబలప్రతాపతేజస్సులచే సకలలోకములను, లోకపాలకులను జయించెను. దేవతలు తమసుఖసంపదలను కోల్పోయిరి. బ్రహ్మయిచ్చిన వరములకారణముగ ఆ తారకాసురుడు జరా మరణములు లేనివాడు. కనుక వానిని జయించుట అసాధ్యము. దేవతలు వానితో యుద్ధమొనర్చి పరాజితులైరి. వారు బ్రహ్మదేవునితో మొఱపెట్టుకొనిరి. బ్రహ్మదేవుడు దేవతలు దుఃఖితులగుట గాంచెను. (చౌ॥ 1-4)

దో- సబ సన కహా బుఝాఇ బిధి, దనుజ నిధన తబ హోఇ ।
సంభు సుక్ర సంభూత సుత, ఏహి జీతఇ రన సోఇ ॥ 82 ॥

వారిని బ్రహ్మ ఓదార్చి, శివాంశసంభూతుడే యుద్ధమున ఈ రాక్షసుని ఓడించి, చంపగలడని పలికెను. (దో॥ 82)

చౌ- మోర కహా సుని కరహు ఉపాఈ । హోఇహి ఈస్వర కరిహి సహాఈ ॥
సతీఁ జో తజీ దచ్ఛ మఖ దేహా । జనమీ జాఇ హిమాచల గేహా ॥ 1 ॥
తెహిఁ తపు కీన్హ సంభు పతి లాగీ । సివ సమాధి బైఠే సబు త్యాగీ ॥
జదపి అహఇ అసమంజస భారీ । తదపి బాత ఏక సునహు హమారీ ॥ 2 ॥
పఠవహు కాము జాఇ సివ పాహీఁ । కరై ఛోభు సంకర మన మాహీఁ ॥
తబ హమ జాఇ సివహి సిర నాఈ । కరవాఉబ బిబాహు బరిఆఈ ॥ 3 ॥
ఏహి బిధి భలేహిఁ దేవహిత హోఈ । మత అతి నీక కహఇ సబు కోఈ ॥
అస్తుతి సురన్హ కీన్హి అతి హేతూ । ప్రగటేఉ బిషమబాన ఝషకేతూ ॥ 4 ॥

బ్రహ్మ మఱియును ఇట్లు చెప్పెను. "నేను చెప్పినది విని, దానిని ఆచరింపుడు. భగవంతుడు మీకు మేలుచేయును. మనపథకము సఫలమగును. దక్షుని యజ్ఞములో ప్రాణత్యాగమొనర్చిన సతీదేవి మఱల హిమవంతునికూతురుగా జన్మించినది. ఆమె శంకరుని వివాహమాడుటకు తపమును ఆచరించినది. కాని శివుడు సర్వసంగపరిత్యాగియై ధ్యానమగ్నుడై యున్నాడు. సమంజసము కాకపోయినను నేను చెప్పెడి ఉపాయమును వినుడు. మీరు వెళ్లి, శివునికడకు మన్మథుని పంపుడు. అతడు శివునకు మనోవికారములను కల్గించును. దానివలన శివునకు తపోభంగము కలుగును. పిమ్మట మనము అచ్చటికి వెళ్లి, శివుని ప్రార్థించి, పార్వతితో ఆయనకు వివాహము జరుగునట్లు చూతము. దేవతలను రక్షించుటకు ఇది యొక్కటే మార్గము." బ్రహ్మమాటలకు దేవతలందఱును సంతసించిరి. భక్తితో స్తుతింపగా పంచబాణుడు, మీనకేతనుడు ఐన మన్మథుడు వారికి ప్రత్యక్షమాయెను. (చౌ॥ 1-4)

కామదహనము

దో- సురన్హ కహీ నిజ బిపతి సబ, సుని మన కీన్హ బిచార ।
సంభు బిరోధ న కుసల మొహి, బిహసి కహేఉ అస మార ॥ 83 ॥

దేవతలు మదనునితో తమ ఆపదను గూర్చి విన్నవించిరి. వారిమాటలు విని, అతడు నవ్వి, శివునితో వైరము నాకు శుభముగాదు. (దో॥ 83)

చౌ-తదపి కరబ మైఁ కాజు తుమ్హారా। శ్రుతి కహ పరమ ధరమ ఉపకారా ॥
పర హిత లాగి తజఇ జో దేహీ। సంతత సంత ప్రసంసహిఁ తేహీ ॥ 1 ॥
అస కహి చలెఉ సబహి సిరు నాఈ। సుమన ధనుష కర సహిత సహాఈ ॥
చలత మార అస హృదయఁ బిచారా। సివ బిరోధ ధ్రువ మరను హమారా ॥ 2 ॥
తబ ఆపన ప్రభాఉ బిస్తారా। నిజ బస కీన్హ సకల సంసారా ॥
కోపెఉ జబహిఁ బారిచరకేతూ। ఛన మహుఁ మిటే సకల శ్రుతి సేతూ ॥ 3 ॥
బ్రహ్మచర్జ బ్రత సంజమ నానా। ధీరజ ధరమ గ్యాన బిగ్యానా ॥
సదాచార జప జోగ బిరాగా। సభయ బిబేక కటకు సబు భాగా ॥ 4 ॥

ఐనను నేను మీకు సహాయపడెదను. పరోపకారమే పరమ ధర్మమని వేదములు చెప్పుచున్నవి. ఇతరులమేలుకొఱకు ప్రాణములను సైతము అర్పించువారిని సజ్జనులు మెచ్చుకొందురు. ఇట్లు పలికి అందఱికిని నమస్కరించి, మన్మథుడు తనధనుస్సును, పుష్పబాణములను ధరించి, వసంతుడు మొదలగు వారితో కార్యసాధనకై బయలుదేఱెను. “శివునితో వైరమువలన తనకు మరణము నిశ్చయము”- అని మనస్సులో అతడు తలపోసెను. తనప్రభావమును విస్తరింప జేసెను. సమస్తప్రపంచమును తనవశము చేసికొనెను. ఈ మత్స్యధ్వజుడు విజృంభింపగానే వేదమర్యాదలన్నియును అడుగంటెను. బ్రహ్మచర్యము, వ్రతములు, సంయమములు, ధైర్యము, ధర్మము, జ్ఞానము, విజ్ఞానము, సదాచారము, జపయోగవైరాగ్యములు మొదలగు వివేకవాహినులు అచట నిలువలేక పలాయనము చిత్తగించెను. (చౌ॥ 1-4)

ఛం- భాగెఉ బిబేకు సహాయ సహిత సో సుభట సంజుగ మహి మురే।
సదగ్రంథ పర్బత కందరన్హి మహుఁ జాఇ తెహి అవసర దురే ॥
హోనిహార కా కరతార కో రఖవార జగ ఖరభరు పరా।
దుఇ మాథ కెహి రతినాథ జెహి కహుఁ కోపి కర ధను సరు ధరా ॥

వివేకము తనసహాయకులతోపాటు పాఱిపోయెను. వివేకయోధులు రణభూమినుండి పలాయితులై సద్గ్రంథరూపములలో పర్వతగుహలలో దాగికొనిరి. ప్రపంచములో అల్లకల్లోలములు చెలరేగినవి. కొందఱు ఇట్లు చెప్పుచుండిరి- “భగవంతుడా! ఏమికానున్నది? మనకు రక్షకుడెవ్వరు? మన్మథుడు తన ధనుర్బాణములను ఎక్కుపెట్టిన ఆ రెండు తలల అసాధారణ వ్యక్తి (శూలధారి) ఎవరు? (ఛంద్)

దో- జే సజీవ జగ అచర చర, నారి పురుష అస నామ।
తే నిజ నిజ మరజాద తజి, భఏ సకల బస కామ ॥ 84 ॥

ప్రపంచములోని స్త్రీపురుషప్రకృతులైన చరాచరజీవులన్నియును తమ జీవన మర్యాదలను విస్మరించి, కామమునకు బానిసలైనవి. (దో॥ 84)

చౌ- సబ కే హృదయఁ మదన అభిలాషా । లతా నిహారి నవహిఁ తరు సాఖా ॥
నదీఁ ఉమగి అంబుధి కహుఁ ధాఈఁ । సంగమ కరహిఁ తలావ తలాఈఁ ॥ 1 ॥
జహఁ అసి దసా జడన్హ కై బరనీ । కో కహి సకఇ సచేతన కరనీ ॥
పసు పచ్ఛీ నభ జల థలచారీ । భఏ కామబస సమయ బిసారీ ॥ 2 ॥
మదన అంధ బ్యాకుల సబ లోకా । నిసి దిను నహిఁ అవలోకహిఁ కోకా ॥
దేవ దనుజ నర కిన్నర బ్యాలా । ప్రేత పిసాచ భూత బేతాలా ॥ 3 ॥
ఇన్హ కై దసా న కహేఉఁ బఖానీ । సదా కామ కే చేరే జానీ ॥
సిద్ధ బిరక్త మహాముని జోగీ । తేపి కామబస భఏ బియోగీ ॥ 4 ॥

అందఱిహృదయములలో కామక్రీడాభిలాష జనించెను. లతలను జూచి, చెట్లశాఖలు వంగెను. నదులుప్పొంగి సముద్రుని జేరుటకు పరుగులు తీసెను. సరస్సులు, కుంటలుగూడ సంగమించెను. అచేతనముల స్థితియే యిట్లుండగా ఇక చేతనములసంగతి చెప్పనేల? ఆకాశమునను, నేలపైనను, నీటిలోను ఉండు పశుపక్ష్యాదులు కాలనియమములనుగూడ పాటింపక కామమునకు వశమాయెను. జనులందఱును కామాంధులైరి. చక్రవాకములకు దివారాత్రములవిచక్షణ లేకపోయెను. దేవతలు, దైత్యులు, మానవులు, కిన్నరులు, నాగులు, భూత భేతాళపిశాచాదులు సహజముగా కామమునకు దాసులు. వీరిని గూర్చి చెప్పవలసిన పనియేలేదు కాని సిద్ధులు, విరక్తులు, మహామునులు, యోగులును కామవికారములకు బానిసలై, నియమములకు నీళ్లువదలి, విరహములను అనుభవించిరి. (చౌ॥)

ఛం-భఏ కామబస జోగీస తాపస పావఁరన్హి కీ కో కహే ।
దేఖహిఁ చరాచర నారిమయ జే బ్రహ్మమయ దేఖత రహే ॥
అబలా బిలోకహిఁ పురుషమయ జగు పురుష సబ అబలామయం ।
దుఇ దండ భరి బ్రహ్మాండ భీతర కామకృత కౌతుక అయం ॥

యోగీశ్వరులును, తపస్వినులును కామాతురులైనప్పుడు ఇక పామరులసంగతి చెప్పనేల? సమస్త చరాచరజగత్తును బ్రహ్మమయముగా భావించువారుగూడ దానిని స్త్రీమయముగా చూచుచుండిరి. జగత్తు స్త్రీలకు పురుషమయముగాను, పురుషులకు స్త్రీమయముగాను గోచరించుచుండెను. కామునిలీలలు బ్రహ్మాండమంతటను రెండు గడియల పాటు విజృంభించెను. (ఛం॥)

సో- ధరీ న కాహూఁ ధీర, సబ కే మన మనసిజ హరే ।
జే రాఖే రఘుబీర, తే ఉబరే తెహి కాల మహుఁ ॥ 85 ॥

మనోధైర్యము ఎవ్వరికిని లేకపోయెను. అందఱిమనస్సులను మన్మథుడు దోచివేసెను. శ్రీరఘునాథునిరక్షణలో ఉన్నవారు మాత్రమే నిగ్రహముతో నిలిచియుండిరి. (సో॥ 85)

చౌ- ఉభయ ఘరీ అస కౌతుక భయఊ । జౌ లగి కాము సంభు పహిఁ గయఊ ॥
సివహి బిలోకి ససంకెఉ మారూ । భయఉ జథాథితి సబు సంసారూ ॥ 1 ॥

భఏ తురత సబ జీవ సుఖారే। జిమి మద ఉతరి గఏఁ మతవారే ॥
రుద్రహి దేఖి మదన భయ మానా। దురాధరష దుర్గమ భగవానా ॥ 2 ॥
ఫిరత లాజ కఛు కరి నహిఁ జాఈ। మరను ఠాని మన రచేసి ఉపాఈ ॥
ప్రగటేసి తురత రుచిర రితురాజా। కుసుమిత నవ తరు రాజి బిరాజా ॥ 3 ॥
బన ఉపబన బాపికా తడాగా। పరమ సుభగ సబ దిసా బిభాగా ॥
జహఁ తహఁ జను ఉమగత అనురాగా। దేఖి ముఏహుఁ మన మనసిజ జాగా ॥ 4 ॥

మన్మథుడు శివుని సమీపించునంతవఱకు ఈ లీలలు కొనసాగుచునే యుండెను. శివుని జూడగనే మన్మథుడు గడగడవణకసాగెను. వెంటనే ప్రపంచము తనయథాస్థితిని పొందెను. త్రాగినవాడు మత్తువీడినంతనే శాంతిని అనుభవించునట్లు జీవులందఱును ప్రశాంతతను పొందిరి. దుర్జయుడును, దుర్గముడును, భగవానుడును, (షడ్గుణైశ్వర్య సంపన్నుడును) ఐన రుద్రుని జూచి, మన్మథుడు భీతిల్లెను. వెనుకకు మఱలిపోవుట సిగ్గుచేటు, ముందుకు పోజాలడు. (ముందు నూయి, వెనుక గొయ్యి) తనకు మరణము నిశ్చయమని తలంచి, అతడు ఒకయుక్తిని పన్నెను. వెంటనే వసంత ఋతువును ప్రేరేపించెను. వృక్షములన్నియును చిగిర్చి, పుష్పశోభితములాయెను. వనములును, ఉపవనములును బావులును, చెఱువులును, ప్రకృతియు ప్రేమమయములై కనబడెను. ఈ దృశ్యము, ప్రేతాత్మలనుగూడ కామ వశములుగా జేసెను. (చౌ॥ 1-4)

ఛం-జాగఇ మనోభవ ముఏహుఁ మన బన సుభగతా న పరై కహీ।
సీతల సుగంధ సుమంద మారుత మదన అనల సఖా సహీ ॥
బికసే సరన్హి బహు కంజ గుంజత పుంజ మంజుల మధుకరా।
కలహంస పిక సుక సరస రవ కరి గాన నాచహిఁ అపఛరా ॥

మృతులకుగూడ కాముడు జాగృతిగూర్చెను. వనసౌందర్యములు వర్ణనాతీతములయ్యెను. శీతలసుగంధిలమందపవనములు కామాగ్నిని ప్రజ్వలింప జేసెను. సరోవరములలో కమలములు శోభలను వెదజల్లెను. వాటిపై జేరిన అందమైన తుమ్మెదలు రొదచేయసాగెను. కలహంసలు, కోకిలలు, చిలుకలు మధుర గానములను వినిపించెను. అప్సరసలు మధురసంగీతములతో అద్భుతనాట్యములను ప్రదర్శించిరి. (ఛం॥)

దో- సకల కలా కరి కోటి బిధి, హారేఉ సేన సమేత।
చలీ న అచల సమాధి సివ, కోపేఉ హృదయనికేత ॥ 86 ॥

మన్మథుడు తనపరివారములతోగూడ అనేకములైన ఉపాయములను పన్నెను. కాని శివునితపస్సమాధి చెక్కుచెదరలేదు- మదనునికి కోపము హెచ్చాయెను. (దో॥ 86)

చౌ- దేఖి రసాల బిటప బర సాఖా। తేహి పర చడేఉ మదను మన మాఖా ॥
సుమన చాప నిజ సర సంధానే। అతి రిస తాకి శ్రవన లగి తానే ॥ 1 ॥
ఛాడే బిషమ బిసిఖ ఉర లాగే। ఛూటి సమాధి సంభు తబ జాగే ॥
భయఉ ఈస మన ఛోభు బిసేషీ। నయన ఉఘారి సకల దిసి దేఖీ ॥ 2 ॥

సౌరభ పల్లవ మదను బిలోకా। భయఉ కోపు కంపెఉ త్రైలోకా ॥
తబ సివఁ తీసర నయన ఉఘారా। చితవత కాము భయఉ జరి ఛారా ॥ 3 ॥
హాహాకార భయఉ జగ భారీ। డరపే సుర భఏ అసుర సుఖారీ ॥
సముఝి కామసుఖు సోచహిఁ భోగీ। భఏ అకంటక సాధక జోగీ ॥ 4 ॥

అతడు అందమైన ఒకమామిడికొమ్మనెక్కి, తనపుష్పధనుస్సునందు పూలబాణములను సంధించెను. ఆకర్ణాంతముగా లాగి అతడు తనతీక్ష్ణమైన పుష్పబాణములను ఐదింటిని ఒకేసారి వదలెను. అవి నేరుగా శివుని హృదయమున గ్రుచ్చుకొనెను. శివునిసమాధి చెదరిపోయెను, మనస్సు క్షోభించెను. పరమేశ్వరుడు కనులు తెఱచి, నలువైపులను చూచెను. మామిడిచెట్టుపై ఆకులలో దాగియున్నమన్మథుని చూడగనే శివుడు క్రుద్ధుడాయెను. ముల్లోకములును కంపించెను. మూడవకంటిని తెఱవగనే మన్మథుడు మసియైపోయెను. విశ్వమునందంతటను హాహాకారములు మిన్నుముట్టెను. దేవతలు భయకంపితులైరి. దైత్యులు సంతసించిరి. విషయలోలురు కామసుఖములను స్మరించుకొనుచు చింతించిరి. యోగసాధకులు నిష్కంటకులైరి. (చౌ॥ 1-4)

ఛం-జోగీ అకంటక భఏ పతి గతి సునత రతి మురుఛిత భఈ ।
రోదతి బదతి బహు భాఁతి కరునా కరతి సంకర పహిఁ గఈ ॥
అతి ప్రేమ కరి బినతీ బిబిధ బిధి జోరి కర సన్ముఖ రహీ ।
ప్రభు ఆసుతోష కృపాల సివ అబలా నిరఖి బోలే సహీ ॥

యోగులు నిష్కంటకులైరి. కాని మన్మథునిపత్ని రతీదేవి తన భర్తమరణవార్త విని మూర్ఛిల్లెను. ఆమె శోకవిహ్వలయై శివునిసన్నిధికి ఏతెంచి, పరిపరివిధముల ప్రార్థించుచు ఆయనయెదుట నిలబడెను. నిస్సహాయస్థితిలోనున్న ఆమెను జూచి, జాలిగొని కరుణాళువు ఐన పరమశివుడు ఇట్లు పలికెను. (ఛం॥)

దో- అబ తేఁ రతి తవ నాథ కర, హోఇహి నాము అనంగు ।
బిను బపు బ్యాపిహి సబహి పుని, సును నిజ మిలన ప్రసంగు ॥ 87 ॥

ఓ రతీ! నేటినుండి నీ భర్త 'అనంగుడు' అనబడును. దేహము లేకున్నను అందఱిని వ్యాకుల పఱచును. నీ భర్తను పొందెడి మార్గమును వినుము. (దో॥ 87)

చౌ- జబ జదుబంస కృష్న అవతారా। హోఇహి హరన మహా మహిభారా ॥
కృష్న తనయ హోఇహి పతి తోరా। బచను అన్యథా హోఇ న మోరా ॥ 1 ॥
రతి గవనీ సుని సంకర బానీ। కథా అపర అబ కహఉఁ బఖానీ ॥
దేవన్హ సమాచార సబ పాఏ। బ్రహ్మాదిక బైకుంఠ సిధాఏ ॥ 2 ॥
సబ సుర బిష్ను బిరంచి సమేతా। గఏ జహాఁ సివ కృపానికేతా ॥
పృథక పృథక తిన్హ కీన్హి ప్రసంసా। భఏ ప్రసన్న చంద్ర అవతంసా ॥ 3 ॥
బోలే కృపాసింధు బృషకేతూ। కహహు అమర ఆఏ కెహి హేతూ ॥
కహ బిధి తుమ్హ ప్రభు అంతరజామీ। తదపి భగతి బస బినవఉఁ స్వామీ ॥ 4 ॥

పృథ్వీభారమును బాపుటకు శ్రీహరి యదువంశమున శ్రీకృష్ణుడుగా అవతరించును. అప్పుడే నీభర్త ఆయనకు ప్రద్యుమ్నుడనుపేర కుమారుడుగా జన్మించును. నాపలుకులు సత్యములు. శివునిమాటలు విని రతీదేవి వెడలి పోయెను. ఇప్పుడు మఱియొక కథను వినిపించెదను. బ్రహ్మాదిదేవతలు ఈ సమాచారమును విని నేరుగా వైకుంఠమునకు చేరిరి. పిమ్మట విష్ణువు వారిని వెంటబెట్టుకొని పరమేశ్వరునిసన్నిధికి చేరెను. వారు చంద్రశేఖరుని పెక్కువిధముల ప్రస్తుతించిరి. దయాళువైన పరమశివుడు ప్రసన్నుడై "దేవతలారా! మీరాకకు కారణమేమి? అని యడిగెను. బ్రహ్మ "ఓ ప్రభూ ఓ అంతర్యామీ! దయతో మామనవిని ఆలకింపుడు. (చౌ॥ 1-4)

పార్వతీ పరమేశ్వరుల పరిణయము

దో-సకల సురన్హ కే హృదయఀ అస, సంకర పరమ ఉఛాహు।
నిజ నయనన్హి దేఖా చహహిఀ, నాథ తుమ్హార బిబాహు ॥ 88 ॥

బ్రహ్మ పల్కెను. "స్వామీ! దేవతలందఱిహృదయములలో ఒకేకోరిక కలదు. వారు మీవివాహమహోత్సవమును చూడ గోరుచున్నారు. (దో॥ 88)

చౌ- యహ ఉత్సవ దేఖిఅ భరి లోచన। సోఇ కఛు కరహు మదన మద మోచన ॥
కాము జారి రతి కహుఀ బరు దీన్హా। కృపాసింధు యహ అతి భల కీన్హా ॥ 1 ॥
సాసతి కరి పుని కరహిఀ పసాఊ । నాథ ప్రభున్హ కర సహజ సుభాఊ ॥
పారబతీఀ తపు కీన్హ అపారా। కరహు తాసు అబ అంగీకారా ॥ 2 ॥
సుని బిధి బినయ సముఝి ప్రభుబానీ। ఐసెఇ హోఉ కహా సుఖు మానీ ॥
తబ దేవన్హ దుందుభీఀ బజాఈఀ। బరషి సుమన జయ జయ సుర సాఈఀ ॥ 3 ॥
అవసరు జాని సప్తరిషి ఆఏ । తురతహిఀ బిధి గిరిభవన పఠాఏ ॥
ప్రథమ గఏ జహఀ రహీఀ భవానీ। బోలే మధుర బచన ఛల సానీ ॥ 4 ॥

ఓ మన్మథ గర్వాపహారీ! మీ వివాహమును మేము కనువిందుగా జూచెడి ఉపాయమును దెల్పుడు. కరుణాసాగరా! మదనుని భస్మమొనర్చినపిమ్మట రతీదేవికి వరములనిచ్చి, మేలొనగూర్చితిరి. ప్రభూ! మొదట దండించి, పిదప క్షమించుట మహాత్ముల లక్షణము. పార్వతీదేవి గొప్పతపస్సు చేసినది. దయతో ఆమెను అర్ధాంగిగా స్వీకరింపుడు- "బ్రహ్మదేవునివిజ్ఞాపనను విని, శ్రీరామునిఆజ్ఞను జ్ఞప్తికి దెచ్చుకొని, శివుడు ప్రసన్నుడై 'అట్లే యగుగాక' (తథాస్తు)" - అని అనుగ్రహించెను. పూలవానగుఱిసెను. దేవతలందఱును దుందుభులు మ్రోగించి, 'జయ జయ ధ్వానములు' చేసిరి. ఇదియే తగిన'అదను' అని భావించి, సప్తర్షులు అచటికి వచ్చిరి. బ్రహ్మ వారిని హిమవంతునికడకు పంపెను. వారు మొదట పార్వతీదేవి యొద్దకు వెళ్లి, మధురముగా వినోదవచనములను పలికిరి. (చౌ॥ 1-4)

దో- కహా హమార న సునేహు తబ, నారద కేఀ ఉపదేస।
అబ భా ఝూఠ తుమ్హార పన, జారేఉ కాము మహేస ॥ 89 ॥

"ఆ సమయమున నారదుని మాటలను పాటించి, మా పలుకులను వినక పోయితివి. ఇప్పుడు నీ ప్రతిజ్ఞ వమ్మైనది. మహాదేవుడిప్పుడు మన్మథునే భస్మము గావించెను. (దో॥ 89)

మాసపారాయణము - మూడవ విరామము

చౌ- సుని బోలీం ముసుకాఇ భవానీ । ఉచిత కహేహు మునిబర బిగ్యానీ ॥
తుమ్హారేం జాన కాము అబ జారా । అబ లగి సంభు రహే సబికారా ॥ 1 ॥
హమరేం జాన సదా సివ జోగీ । అజ అనవద్య అకామ అభోగీ ॥
జౌం మైం సివ సేయే అస జానీ । ప్రీతి సమేత కర్మ మన బానీ ॥ 2 ॥
తౌ హమార పన సునహు మునీసా । కరిహహిం సత్య కృపానిధి ఈసా ॥
తుమ్హ జో కహా హర జారేఉ మారా । సోఇ అతి బడ అబిబేకు తుమ్హారా ॥ 3 ॥
తాత అనల కర సహజ సుభాఊ । హిమ తేహి నికట జాఇ నహిం కాఊ ॥
గఏం సమీప సో అవసి నసాఈ । అసి మన్మథ మహేస కీ నాఈ ॥ 4 ॥

ఈ మాటలను విని పార్వతీదేవి చిఱునవ్వుతో ఇట్లనెను. "జ్ఞాన నిధులైన మునీశ్వరులారా! మీరులెస్సగా పలికితిరి. పరమేశ్వరుడు కాముని ఇప్పుడే కాల్చినాడనియు, ఇంతవఱకును అతడు సవికారుడనియు మీ ఉద్దేశ్యము. కాని నా అభిప్రాయములో శివుడు సర్వదా యోగి, జన్మరహితుడు, అనింద్యుడు, నిష్కాముడు, నిర్వికార-నిరంజనుడు. ఈ విషయమును ఎఱింగియు నేను త్రికరణశుద్ధిగా ప్రీతితో ఆయనను సేవించితిని. కావున ఓ మునులారా! వినుడు దయామయుడైన ప్రభువు నా ప్రతిజ్ఞను సఫలము చేయును. శివుడు మన్మథుని భస్మమొనర్చినాడనుట అవివేకము. హిమము ఎట్టి పరిస్థితులలోను అగ్నిని సమీపింపలేదు. ఒకవేళ సమీపించినచో అది కఱిగి పోవును. అట్లే మన్మథుడు తనకైతానే మహాదేవునికడకు వెళ్లి భస్మమైనాడు. ఇది సత్యము, న్యాయము. (చౌ॥ 1-4)

దో- హియం హరషే ముని బచన సుని, దేఖి ప్రీతి బిస్వాస ।
చలే భవానిహి నాఇ సిర, గఏ హిమాచల పాస ॥ 90 ॥

పార్వతీదేవివచనములను విని, సప్తర్షులు ఆమెభక్తివిశ్వాసములకు సంతసించిరి. ఆమెకు శిరసా ప్రణమిల్లి, హిమవంతుని కడకు చేరిరి. (దో॥ 90)

చౌ- సబు ప్రసంగు గిరిపతిహి సునావా । మదన దహన సుని అతి దుఖు పావా ॥
బహురి కహేఉ రతి కర బరదానా । సుని హిమవంత బహుత సుఖు మానా ॥ 1 ॥
హృదయం బిచారి సంభు ప్రభుతాఈ । సాదర మునిబర లిఏ బొలాఈ ॥
సుదిను సునఖతు సుఘరీ సోచాఈ । బేగి బేదబిధి లగన ధరాఈ ॥ 2 ॥
పత్రీ సప్తరిషిన్హ సోఇ దీన్హీ । గహి పద బినయ హిమాచల కీన్హీ ॥
జాఇ బిధిహి తిన్హ దీన్హి సో పాతీ । బాచత ప్రీతి న హృదయం సమాతీ ॥ 3 ॥

లగన బాచి అజ సబహి సునాఈ। హరషే ముని సబ సుర సముదాఈ ॥
సుమన బృష్టి నభ బాజన బాజే। మంగల కలస దసహుఁ దిసి సాజే ॥ 4 ॥

వారు హిమవంతునకు విషయములను అన్నింటిని తెల్పిరి. మదనుడు భస్మమగుటను విని, అతడు మిగుల దుఃఖించెను. రతీదేవికి ఇచ్చినవరమునుగూర్చి విన్నపిమ్మట సంతోషించెను. మనస్సులో శివమహిమను తలచుకొని, మునీశ్వరులను సాదరముగా ఆహ్వానించెను. వారిచే శుభదిననక్షత్ర ఘటికలను పరిశీలింపజేసి, వేదోక్తముగా వివాహముహూర్తమును నిర్ణయించెను. హిమవంతుడు లగ్నపత్రికను వ్రాయించి, దానిని సప్తర్షులకు ఇచ్చి, వారికి పాదాభివందనమాచరించి విన్నవించెను. వారు ఆ పత్రికను బ్రహ్మదేవునకు అందించిరి. బ్రహ్మ దానిని చదివి మహానందభరితుడాయెను. బ్రహ్మ లగ్న పత్రికను చదివి విన్పింపగా మునులు దేవతలు సంతోషపడిరి. ఆకాశమునుండి పుష్పవర్షము కురిసెను. వివిధవాద్యములు మ్రోగెను. దశదిశల మంగళకలశములు అలంకరింపబడెను. (చౌ॥ 1-4)

దో- లగే సఁవారన సకల సుర, బాహన బిబిధ బిమాన।
హోహిఁ సగున మంగల సుభద, కరహిఁ అపఛరా గాన॥ 91 ॥

దేవతలందఱును తమతమ వాహనములను విమానములను సిద్ధపఱచిరి. శుభశకునములు పొడసూపెను. ఆనందముతో అప్సరసలు నాట్యములాడిరి. (దో॥ 91)

చౌ-సివహి సంభు గన కరహి సిఁగారా। జటా ముకుట అహి మౌరు సఁవారా ॥
కుండల కంకన పహిరే బ్యాలా। తన బిభూతి పట కేహరి ఛాలా ॥ 1 ॥
ససి లలాట సుందర సిర గంగా। నయన తీని ఉపబీత భుజంగా ॥
గరల కంఠ ఉర నర సిర మాలా। అసివ బేష సివధామ కృపాలా ॥ 2 ॥
కర త్రిసూల అరు డమరు బిరాజా। చలే బసహఁ చఢి బాజహిఁ బాజా ॥
దేఖి సివహి సురత్రియ ముసుకాహీఁ। బర లాయక దులహిని జగ నాహీఁ ॥ 3 ॥
బిష్ను బిరంచి ఆది సురబ్రాతా। చఢి చఢి బాహన చలే బరాతా ॥
సుర సమాజ సబ భాఁతి అనూపా। నహిఁ బరాత దూలహ అనురూపా ॥ 4 ॥

భూతగణములు శివుని అలంకరించిరి. జటాజూటములపై సర్పములను అలంకరించిరి. సర్పములతోడనే కుండలములను కంకణములను ధరింపజేసిరి. సుందర శరీరముపై విభూతిని అలందిరి. వ్యాఘ్రచర్మమును ధరింపజేసిరి. పరమశివుని లలాటమున చంద్రుడు, శిరస్సున గంగ, ముఖమున త్రినేత్రములు, నాగయజ్ఞోపవీతము, కంఠమున గరళము, ఉరమున కపాలమాలికలు శోభిల్లుచుండెను. ఈ విధముగా ఆయన విలక్షణవేషధారిగా ఉన్నను శుభప్రదుడు, కృపాళువు. హస్తములయందు త్రిశూలము, డమరుకము ధరించి, మంగళ వాద్యములతో నందివాహనారూఢుడై విచ్చేసెను. శివుని గాంచిన దేవాంగనలు "ఈ వరునికి తగినవధువు ఈ జగత్తులోనే దొరకదు"- అని తమలో తాము చిఱునవ్వులను చిందించుచు అనుకొనిరి. బ్రహ్మ, విష్ణువు మొదలగు దేవతలు తమతమ వాహనములతో ఊరేగింపులో పాల్గొనిరి. దేవతల కోలాహలముతో సాగుచున్న ఈ ఊరేగింపు అత్యద్భుతముగా నున్నను అది వరునకు తగినట్లుగా లేదు. (చౌ॥ 1-4)

దో- బిష్ను కహా అస బిహసి తబ, బోలి సకల దిసిరాజ।
బిలగ బిలగ హోఇ చలహు సబ, నిజ నిజ సహిత సమాజ ॥ 92 ॥

అప్పుడు విష్ణుమూర్తి దిక్పాలురను పిలిచి, నవ్వి ఇట్లనెను. "మీరు మీ పరివారములతో వేర్వేఱుగా నడచుచుండుడు. (దో॥ 92)

చౌ- బర అనుహారి బరాత న భాఈ। హఁసీ కరైహహు పర పుర జాఈ ॥
బిష్ను బచన సుని సుర ముసుకానే। నిజ నిజ సేన సహిత బిలగానే ॥ 1 ॥
మనహీఁ మన మహేసు ముసుకాహీఁ। హరి కే బింగ్య బచన నహిఁ జాహీఁ ॥
అతి ప్రియ బచన సునత ప్రియ కేరే। భృంగిహి ప్రేరి సకల గన టేరే ॥ 2 ॥
సివ అనుసాసన సుని సబ ఆఏ। ప్రభుపద జలజ సీస తిన్హ నాఏ ॥
నానా బాహన నానా బేషా। బిహసే సివ సమాజ నిజ దేఖా ॥ 3 ॥
కోఉ ముఖహీన బిపుల ముఖ కాహూ। బిను పద కర కోఉ బహు పద బాహూ ॥
బిపుల నయన కోఉ నయన బిహీనా। రిష్టపుష్ట కోఉ అతి తనఖీనా ॥ 4 ॥

సోదరులారా! ఈ ఊరేగింపు వరునకు తగినట్లుగా లేదు. క్రొత్తచోట ఏల నవ్వులపాలయ్యెదరు?" విష్ణువచనములను విని, దేవతలు నవ్వి, తమ సేనలతో వేర్వేఱుగా నడవసాగిరి. మహాదేవుడు గూడ విష్ణువు యొక్క ప్రియవచనములను విని నవ్వి, "శ్రీహరి తనవ్యంగ్యధోరణిని ఎన్నడును మానడు."- అనియనుకొనెను. శివుడు భృంగిని పంపి, తన పరివారములను రప్పించెను. శివుని ఆజ్ఞతో వారందఱును వచ్చి, తమ ప్రభువుయొక్క పాదపద్మములకు నమస్కరించిరి: చిత్రవిచిత్రములైన వారివేషములను వాహనములను జూచి, శివుడు నవ్వెను. కొందఱికి నోళ్ళేలేవు. మఱికొందఱికి పెక్కునోళ్ళు గలవు. కొందఱికి చేతులును, కాళ్లను లేవు. మఱికొందఱికి అనేకములున్నవి. నేత్రములు లేనివారు కొందఱు. బహునేత్రములు గలవారు మఱికొందఱు. కొందఱులావుగా బలిష్ఠముగా నుండిరి. మఱికొందరు బక్కగా బలహీనముగా నుండిరి. (చౌ॥ 1-4)

ఛం-తన ఖీన కోఉ అతి పీన పావన కోఉ అపావన గతి ధరేఁ।
భూషన కరాల కపాల కర సబ సద్య సోనిత తన భరేఁ ॥
ఖర స్వాన సుఅర సృకాల ముఖ గన బేష అగనిత కో గనై।
బహు జినస ప్రేత పిసాచ జోగి జమాత బరనత నహిఁ బనై ॥

కొందఱు కృశించినదేహములుగలవారు. మఱికొందఱు బలిష్ఠకాయులు. కొందఱు పవిత్రవేషధారులు, వికృతవేషధారులు మఱికొందరు. వారిసొమ్ములు భయమును గొలుపుచున్నవి. చేతులలో పుఱ్ఱెలు కలిగియుండిరి. శరీరములు రక్తసిక్తములై యుండెను. వారు గార్దభముల, శునకముల, సూకరముల, జంబుకముల ముఖములు కలిగియుండిరి. ఈ ప్రమథగణములవేషములను లెక్కింప నలవికాదు. ప్రేత పిశాచ యోగినులు అసంఖ్యాకముగా నుండిరి. (ఛం॥)

సో-నాచహిఁ గావహిఁ గీత, పరమ తరంగీ భూత సబ।
దేఖత అతి బిపరీత, బోలహిఁ బచన బిచిత్ర బిధి ॥ 93 ॥

ఆ భూతప్రేతములు పరమానందముతో పాటలు పాడుచు నాట్యములు సల్పుచు చూచుటకు వికారముగా నుండి విచిత్ర ధ్వనులను జేయుచుండెను. (సో॥ 93)

చౌ- జస దూలహు తసి బనీ బరాతా। కౌతుక బిబిధ హోహిఁ మగ జాతా ॥
ఇహాఁ హిమాచల రచేఉ బితానా। అతి బిచిత్ర నహిఁ జాఇ బఖానా ॥ 1 ॥
సైల సకల జహఁ లగి జగ మాహీఁ। లఘు బిసాల నహిఁ బరని సిరాహీఁ ॥
బన సాగర సబ నదీఁ తలావా। హిమగిరి సబ కహుఁ నెవత పఠావా ॥ 2 ॥
కామరూప సుందర తన ధారీ। సహిత సమాజ సహిత బర నారీ ॥
గఏ సకల తుహినాచల గేహా। గావహిఁ మంగల సహిత సనేహా ॥ 3 ॥
ప్రథమహిఁ గిరి బహు గృహ సఁవరాఏ। జథాజోగు తహఁ తహఁ సబ ఛాఏ ॥
పుర సోభా అవలోకి సుహాఈ। లాగఇ లఘు బిరంచి నిపునాఈ ॥ 4 ॥

ఊరేగింపు ఇప్పుడు పెండ్లి కొడుకునకు తగినట్లు ఉండెను. వారు మార్గమధ్యములో వివిధములగు వినోదములు చేయుచుండిరి. ఇక్కడ హిమవంతుడు ఒక అపూర్వమైన వివాహమండపమును సిద్ధము చేయించెను. ఆయన ప్రపంచములోని చిన్న, పెద్ద పర్వతముల, అడవుల, సముద్రముల, నదుల, తటాకముల అధిదేవతలను ఆహ్వానించెను. కామరూపులైనట్టి వారు సుందరశరీరములతో సతీసమేతులై పరివారములతో హిమవంతుని గృహమునకు చేరిరి. స్నేహపూర్వకముగా మంగళగీతములను పాడిరి. పర్వతరాజు పెక్కు అతిథిగృహములను అలంకరింపజేసి, వారికై ఏర్పఱచెను. వారు తమతమ యోగ్యతలను అనుసరించి, వాటిలో చేరిరి. మనోహరమైన ఈ నగరశోభను తిలకించిన వారు బ్రహ్మసృష్టిని తక్కువగా భావించుచుండిరి. (చౌ॥ 1-4)

ఛం-లఘు లాగ బిధి కీ నిపునతా అవలోకి పుర సోభా సహీ।
బన బాగ కూప తడాగ సరితా సుభగ సబ సక కో కహీ ॥
మంగల బిపుల తోరన పతాకా కేతు గృహ గృహ సోహహీఁ।
బనితా పురుష సుందర చతుర ఛబి దేఖి ముని మన మోహహీఁ ॥

నిజముగా ఈ నగరవైభవము బ్రహ్మసృష్టిని మించియుండెను. వన-ఉపవన వాపీకూపతటాకముల శోభలు వర్ణనాతీతములు. ప్రతిగృహము మంగళ తోరణములతో ధ్వజపతాకములతో విలసిల్లుచుండెను. అచటి స్త్రీలు పురుషులు అందమైనవారు, చతురులు. వారి సౌందర్యములు మునుల మనస్సులను గూడ ఆకర్షించుచుండెను. (ఛం॥)

దో- జగదంబా జహఁ అవతరీ, సో పురు బరని కి జాఇ।
రిద్ధి సిద్ధి సంపత్తి సుఖ, నిత నూతన అధికాఇ ॥ 94 ॥

జగన్మాతయే అవతరించిన ఆ నగరశోభను ఎంతని వర్ణింపగలను? ఐశ్వర్యము, జయము, సుఖ సంపదలు అన్నియు ఒక్కచోటనే యుండెను. అవి నిత్య నూతనముగా వృద్ధిచెందుచుండెను. (దో॥ 94)

చౌ- నగర నికట బరాత సుని ఆఈ। పుర ఖరభరు సోభా అధికాఈ ॥
కరి బనావ సజి బాహన నానా। చలే లేన సాదర అగవానా ॥ 1 ॥
హియఁ హరషే సుర సేన నిహారీ। హరిహి దేఖి అతి భఏ సుఖారీ ॥
సివ సమాజ జబ దేఖన లాగే। బిడరి చలే బాహన సబ భాగే ॥ 2 ॥
ధరి ధీరజు తహఁ రహే సయానే। బాలక సబ లై జీవ పరానే ॥
గఏఁ భవన పూఛహిఁ పితు మాతా। కహహిఁ బచన భయ కంపిత గాతా ॥ 3 ॥
కహిఅ కాహ కహి జాఇ న బాతా। జమ కర ధార కిధౌఁ బరిఆతా ॥
బరు బౌరాహ బసహఁ అసవారా। బ్యాల కపాల బిభూషన ఛారా ॥ 4 ॥

ఊరేగింపు నగరమును చేరుచున్నదనివినగానే నగరములో కోలాహలము అధికమాయెను. ఆ నగరశోభ ఇనుమడించెను. ఆహ్వానసంఘసభ్యులు తాము అలంకరించుకొని, తమ వాహనములను గూడ అలంకరించి, పెండ్లి కుమారుని, ఆయనపరివారములను సాదరముగా ఆహ్వానించుటకు ముందుకు నడిచిరి. దేవతాబృందములను జూచి, అందఱును ఆనందించిరి. శ్రీహరిని జూచి మిక్కిలి హర్షపులకితులైరి. కాని శివునిపరివారములను గాంచి, వారి వాహనములు భయముతో వెనుదిరిగి పరుగులు దీయసాగెను. యువకులు ధైర్యము వహించి, అచటనే నిలిచిరి. కాని పిల్లలు ప్రాణభీతితో పరుగులు దీసిరి. గృహములకు చేరిన పిమ్మట వారు వణకుచు తల్లిదండ్రులతో ఇట్లు చెప్పదొడంగిరి. "ఏమని చెప్పగలము? మాటలు వచ్చుట లేదు. ఇది పెండ్లి యూరేగింపా? లేక యముని సైన్యమా? పెండ్లికుమారుడు పిచ్చివాడు. ఎద్దుపై నెక్కి వచ్చుచున్నాడు. సర్పములు, కపాలములు, భస్మము ఆయన ఆభరణములు. (చౌ॥ 1-4)

ఛం- తన ఛార బ్యాల కపాల భూషన నగన జటిల భయంకరా।
సఁగ భూత ప్రేత పిసాచ జోగిని బికట ముఖ రజనీచరా ॥
జో జిఅత రహిహి బరాత దేఖత పున్య బడ తెహి కర సహీ ॥
దేఖిహి సో ఉమా బిబాహు ఘర ఘర బాత అసి లరికన్హ కహీ ॥

పెండ్లికుమారుడు శరీరముపై భస్మమును పూసికొని, సర్పములను, కపాలములను ధరించి యుండెను. అతడు దిగంబరముగా జటాధారియై భయంకరముగా ఉండెను. ఆయన వెంట భయంకరముఖములుగల భూతప్రేతపిశాచయోగినులును, రాక్షసులును గలరు. ఈ వరుని ఊరేగింపునుజూచి, బ్రతికినవాడు పుణ్యాత్ముడు. అతడే (ఆ బ్రతికి యున్నవాడే) ఈ పార్వతీవివాహమును జూడగలడు"- ప్రతియింటిలోను బాలురు ఈ మాటలనే పలుకుచుండిరి. (ఛంద్)

దో-సముఝి మహేస సమాజ సబ, జనని జనక ముసుకాహిఁ।
బాల బుఝాఏ బిబిధ బిధి, నిడర హోహు డరు నాహిఁ ॥ 95 ॥

ఇదియంతయు శివునిపరివారము-అని తెలిసికొని పెద్దలు నవ్వుకొనిరి. వారు పిల్లలకు పెక్కురీతుల నచ్చజెప్పి, భయపడవలదని ధైర్యమునుగొల్పిరి. (దో॥ 95)

చౌ- లై అగవాన బరాతహి ఆఏ। దిఏ సబహి జనవాస సుహాఏ ॥
మైనాఁ సుభ ఆరతీ సఁవారీ। సంగ సుమంగల గావహిఁ నారీ ॥ 1 ॥
కంచన థార సోహ బర పానీ। పరిఛన చలీ హరహి హరషానీ ॥
బికట బేష రుద్రహి జబ దేఖా। అబలన్హ ఉర భయ భయఉ బిసేషా ॥ 2 ॥
భాగి భవన పైఠీఁ అతి త్రాసా। గఏ మహేసు జహాఁ జనవాసా ॥
మైనా హృదయఁ భయఉ దుఖు భారీ। లీన్హీ బోలి గిరీస కుమారీ ॥ 3 ॥
అధిక సనేహఁ గోద బైఠారీ। స్యామ సరోజ నయన భరె బారీ ॥
జెహిఁ బిధి తుమ్హహి రూపు అస దీన్హా। తెహిఁ జడ బరు బాఉర కస కీన్హా ॥ 4 ॥

ఆహ్వానసంఘసభ్యులు పెండ్లికుమారుని, ఆతనిపరివారములను కలిసికొని, వారిని సాదరముగా తగిన విడిది గృహములకు చేర్చిరి. పార్వతితల్లియగు మేనాదేవి మంగళహారతిని వెలిగించెను. ఇతర స్త్రీలు మంగళగీతములను పాడిరి. ఆమె బంగరుహారతిపళ్లెమును చేతబట్టుకొని ద్వార (వర) పూజ చేయుటకు బయలుదేఱెను. స్త్రీలు ఆ మహాదేవుని జూడగానే భయచకితలైరి. వారు తమఇండ్లలో దూరిరి. శివుడు తనవిడిదిగృహమున ప్రవేశించెను. మేనాదేవి తనహృదయమున మిక్కిలి పరితాపమునొందెను. పార్వతిని పిలిచెను. ప్రేమతో కుమార్తెను తనయొడిలో కూర్చుండబెట్టుకొని, నల్లకలువలవంటి తనకనులనుండి అశ్రువులను రాల్చుచు ఇట్లనెను. "మూర్ఖుడైన విధాత నిన్ను ఇంత అందముగా సృష్టించి, నీకు ఒక పిచ్చివానిని భర్తగా జేసెను. (చౌ॥ 1-4)

ఛం- కస కీన్హ బరు బౌరాహ బిధి జెహిఁ తుమ్హహి సుందరతా దఈ।
జో ఫలు చహిఅ సురతరుహిఁ సో బరబస బబూరహిఁ లాగఈ ॥
తుమ్హ సహిత గిరి తేఁ గిరౌఁ పావక జరౌఁ జలనిధి మహుఁ పరౌఁ।
ఘరు జాఉ అపజసు హోఉ జగ జీవత బిబాహు న హౌఁ కరౌఁ ॥

నిన్నింతఅందముగా సృష్టించినవిధాత నీకు ఈ పిచ్చివానిని భర్తగా ఎట్లు నిర్ణయించెను? కల్పవృక్షమునకు కాయవలసినఫలము ఒక తుమ్మచెట్టును ఎట్లు చేరును? నిన్ను నాచేతులలో ఉంచుకొని, గిరశిఖరములనుండి క్రిందికి దూకెదను. అగ్నిలో పడెదను లేదా సముద్రములో మునిగెదను. నా ఇల్లు ఏమైపోయినను సరే. ప్రపంచమున నాకు అప్రతిష్ఠ వచ్చినను రానిమ్ము. నా కంఠములో ప్రాణమున్నంతవఱకు ఈ పిచ్చివానితో నీ వివాహము జరుగనీయను."- అనిపల్కెను. (ఛం॥)

దో-భఈఁ బికల అబలా సకల, దుఖిత దేఖి గిరినారి।
కరి బిలాపు రోదతి బదతి, సుతా సనేహు సఁభారి ॥ 96 ॥

హిమవంతునిపత్ని దుఃఖితురాలగుటజూచి ఇతరస్త్రీలుగూడ మిగులవగచిరి. కుమార్తెపై తనకుగలప్రేమను తలచుకొని, మేనాదేవి మిగుల విలపించెను. (దో॥ 96)

చౌ- నారద కర మైం కాహ బిగారా । భవను మోర జిన్హ బసత ఉజారా ॥
అస ఉపదేసు ఉమహి జిన్హ దీన్హా । బౌరే బరహి లాగి తపు కీన్హా ॥ 1 ॥
సాచెహుం ఉన్హ కేం మోహ న మాయా । ఉదాసీన ధను ధాము న జాయా ॥
పర ఘర ఘాలక లాజ న భీరా । భాంఝు కి జాన ప్రసవ కై పీరా ॥ 2 ॥
జననిహి బికల బిలోకి భవానీ । బోలీ జుత బిబేక మృదు బానీ ॥
అస బిచారి సోచహి మతి మాతా । సో న టరఇ జో రచఇ బిధాతా ॥ 3 ॥
కరమ లిఖా జౌం బాఉర నాహూ । తౌ కత దోసు లగాఇఅ కాహూ ॥
తుమ్హ సన మిటహిం కి బిధి కే అంకా । మాతు బ్యర్థ జని లేహు కలంకా ॥ 4 ॥

“ఇట్టిపిచ్చివానికొఱకు తపస్సుచేయుమని పార్వతికి ఉపదేశించి, నా ఇంటిని గూల్చుటకుపూనుకొనిన నారదునకు నేను ఏమి అపకారము చేసియుంటిని? నిజముగా ఆయనకు ఎవ్వరిపైనను ప్రేమ, మమకారములు లేవు. నిర్ధనుడు, ఇల్లు-ఇల్లాలు లేనివాడు, ఉదాసీనుడు ఇతరులకాపురములను కూల్చువాడు, సిగ్గు-భయము లేనివాడు, గొడ్రాలికి కడుపుతీపి ఏమి తెలియును?” (గొడ్రాలికి ప్రసవవేదన ఎట్లు తెలియును?) ఇట్లు తల్లి దుఃఖితయగుట చూచి, పార్వతీదేవి వివేకముతో మృదుమధురముగా ఇట్లు పలికెను. “అమ్మా! విధివ్రాతను తప్పించుటకు ఎవ్వరికిని సాధ్యముగాదు. నా ప్రారబ్ధమున పిచ్చివానిని భర్తగా పొందవలసియున్నచో ఇతరులను నిందించి ప్రయోజనము ఏమి? విధివ్రాతను నీవు చెఱుపగలవా? అనవసరముగా మనస్సును పాడుచేసికొనవలదు. కళంకమును నెత్తిన వేసికొన వలదు. (చౌ॥ 1-4)

ఛం- జని లేహు మాతు కలంకు కరునా పరిహరహు అవసర నహీం ।
దుఖు సుఖు జొ లిఖా లిలార హమరేం జాబ జహం పాఉబ తహీం ॥
సుని ఉమా బచన బినీత కోమల సకల అబలా సోచహీం ।
బహు భాంతి బిధిహి లగాఇ దూషన నయన బారి బిమోచహీం ॥

“మాతా! అనవసరమైన కళంకమును పొందవలదు. ఏడుపు మానుము. ఇది విచారింప వలసిన సమయము గాదు. నా నొసట వ్రాయబడిన సుఖదుఃఖములను నేనెచ్చటికిపోయిననుఅనుభవింపక తప్పదు.” పార్వతీదేవి యొక్క ఈ సవినయకోమలవచనములను విని, స్త్రీలందఱును విధాతను నిందించుచు కన్నీరు గార్చిరి. (ఛంద్)

దో-తెహి అవసర నారద సహిత, అరు రిషి సప్త సమేత ।
సమాచార సుని తుహినగిరి, గవనే తురత నికేత ॥ 97 ॥

ఈ సమాచారమును దెలిసికొని, హిమవంతుడు నారదుని, ఇతర సప్తర్షులను వెంటబెట్టుకొని వచ్చెను.

(దో॥ 97)

చౌ- తబ నారద సబహీ సముఝావా । పూరుబ కథాప్రసంగు సునావా ॥
మయనా సత్య సునహు మమ బానీ । జగదంబా తవ సుతా భవానీ ॥ 1 ॥
అజా అనాది సక్తి అబినాసిని । సదా సంభు అరధంగ నివాసిని ॥
జగ సంభవ పాలన లయ కారిని । నిజ ఇచ్ఛా లీలా బపు ధారిని ॥ 2 ॥

జనమీఁ ప్రథమ దచ్ఛ గృహ జాఈ। నాము సతీ సుందర తను పాఈ ॥
తహఁహుఁ సతీ సంకరహి బిబాహీఁ। కథా ప్రసిద్ధ సకల జగ మాహీఁ ॥ 3 ॥
ఏక బార ఆవత సివ సంగా। దేఖేఉ రఘుకుల కమల పతంగా ॥
భయఉ మోహు సివ కహా న కీన్హా। భ్రమ బస బేషు సీయ కర లీన్హా ॥ 4 ॥

అప్పుడు నారదుడు ఉమాదేవి పూర్వజన్మ వృత్తాంతమునుజెప్పి, అందఱిని శాంతింప జేసెను. "మేనాదేవీ! నా మాటలను నమ్ముము. నీ కూతురు జగజ్జనని, భవాని, ఈమె ఆద్యంతములు లేని శక్తి స్వరూపిణి, శివునకు సర్వదా 'అర్ధాంగి' లోకసృష్టిస్థితిలయకారిణి, ఇచ్ఛా మాత్రమున మాయారూపమును ధరింపగలదు. పూర్వజన్మమున దక్షునిపుత్రికగానుండెను. అప్పుడామెనామధేయము సతీదేవి. ఆ అవతారమునగూడ ఆమె శంకరునే వివాహమాడెను. ఇదిలోకవిదితము. ఒకనాడు శివునితో గూడి గృహోన్ముఖురాలై వచ్చుచుండగా రఘుకులతిలకుడైన శ్రీరామునిముఖసరోజమును జూచెను. శివుని మాటలను లెక్కింపక భ్రమవశమున సీతాదేవిరూపమును దాల్చెను. (చౌ॥ 1-4)

ఛం-సియ బేషు సతీఁ జో కీన్హ తెహిఁ అపరాధ సంకర పరిహరీఁ।
హర బిరహఁ జాఇ బహోరి పితు కేఁ జగ్య జోగానల జరీఁ ॥
అబ జనమి తుమ్హరే భవన నిజ పతి లాగి దారున తపు కియా।
అస జాని సంసయ తజహు గిరిజా సర్బదా సంకర ప్రియా॥

సీతాదేవి రూపమును దాల్చిన దోషమునకు శంకరుడీమెను పరిత్యజించెను. పతివియోగమును సహింపజాలక ఈమె తనతండ్రియైన దక్షుని ఇంట యజ్ఞశాలయందు యోగాగ్నిలో దగ్ధమయ్యెను. మఱల మీ గృహమున జన్మించి, శివుని తనపతిగా పొందుటకు కఠోరతపమాచరించినది. ఈ విషయములను ఎఱింగి, మీ సందేహమును వీడుడు. గిరిజాదేవి సర్వదా శివుని అర్ధాంగియే". (ఛం॥)

దో-సుని నారద కే బచన తబ, సబ కర మిటా బిషాద।
ఛన మహుఁ బ్యాపేఉ సకల పుర, ఘర ఘర యహ సంబాద ॥ 98 ॥

నారదుని వచనములను వినినంతనే ఎల్లరిశోకములు తొలగిపోయినవి. క్షణములోనే ఈ వృత్తాంతము ఇంటింటికిని వ్యాపించెను. (దో॥ 98)

చౌ- తబ మయనా హిమవంతు అనందే। పుని పుని పారబతీ పద బందే ॥
నారి పురుష సిసు జుబా సయానే। నగర లోగ సబ అతి హరషానే ॥ 1 ॥
లగే హోన పుర మంగల గానా। సజే సబహిఁ హాటక ఘట నానా ॥
భాఁతి అనేక భఈ జెవనారా। సూపసాస్త్ర జస కఛు బ్యవహారా ॥ 2 ॥
సో జెవనార కి జాఇ బఖానీ। బసహిఁ భవన జేహిఁ మాతు భవానీ ॥
సాదర బోలే సకల బరాతీ। బిష్ను బిరంచి దేవ సబ జాతీ ॥ 3 ॥

బిబిధి పాఁతి బైఠీ జెవనారా। లాగే పరుసన నిపున సుఆరా ॥
నారిబృంద సుర జేవఁత జానీ। లగీఁ దేన గారీఁ మృదు బానీ ॥ 4 ॥

మేనాదేవియు, హిమవంతుడును పార్వతీదేవిదివ్యత్వమును తెలిసికొని, ఆనందపరవశులై ఆమెకు పాదాభివందనమొనరించిరి. పౌరులెల్లరును స్త్రీలు, పురుషులు, బాలురు బాలికలు, యువకులు, వృద్ధులును మిక్కిలి ఆనందముతో పొంగిపోయిరి. అందఱును మంగళగీతములను పాడిరి. నానావిధసువర్ణకలశములను అలంకరించిరి. పాకశాస్త్ర ప్రావీణ్యముతో కమ్మని భోజన పదార్థములనుసిద్ధపఱచిరి. జగన్మాతయైన భవానీనివాససదనమునందలి వంటలరుచులను వర్ణింపనెవరితరము? హిమవంతుడు బ్రహ్మ,విష్ణువు మొదలగు దేవతలను అందఱిని సాదరముగా ఆహ్వానించెను. అతిథులు బారులుతీరికూర్చుండియుండగా నిపుణులైనవారు ఆహారపదార్థములను వడ్డించిరి. స్త్రీలు కోమల స్వరములతో సరసోక్తులాడిరి. (చౌ॥ 1-4)

ఛం- గారీఁ మధుర స్వర దేహిఁ సుందరి బింగ్య బచన సునావహీఁ।
భోజను కరహిఁ సుర అతి బిలంబు బినోదు సుని సచు పావహీఁ ॥
జేవఁత జో బఢ్యో అనందు సో ముఖ కోటిహూఁ న పరై కహ్యో।
అచవాఁఇ దీన్హే పాన గవనే బాస జహఁ జాకో రహ్యో ॥

సుందరీమణులు మధురగానములతో వ్యంగ్య ధోరణిలో సరసముగా హాస్యములాడిరి. దేవతలందఱును వాటిని విని, అమితానందముతో నెమ్మది నెమ్మదిగా భుజించిరి. అప్పటివేడుకలను ఆనందములను కోటిగొంతులుగూడ పూర్తిగా వర్ణింపజాలవు. భోజనానంతరము వారు తాంబూలములను సేవించి, తమ తమ విడుదులకు జనిరి. (ఛం॥)

దో- బహురి మునిన్హ హిమవంత కహుఁ, లగన సునాఈ ఆఇ।
సమయ బిలోకి బిబాహ కర, పఠఏ దేవ బోలాఇ ॥ 99 ॥

మునులు హిమవంతునకు లగ్నపత్రికలను చదివి వినిపించిరి. వివాహ ముహూర్తము సమీపించినదని మఱల దేవతలను ఆహ్వానించిరి. (దో॥ 99)

చౌ- బోలి సకల సుర సాదర లీన్హే। సబహి జథోచిత ఆసన దీన్హే ॥
బేదీ బేద బిధాన సఁవారీ। సుభగ సుమంగల గావహిఁ నారీ ॥ 1 ॥
సింఘాసను అతి దిబ్య సుహావా। జాఇ న బరని బిరంచి బనావా ॥
బైఠే సివ బిప్రన్హ సిరు నాఈ। హృదయఁ సుమిరి నిజ ప్రభు రఘురాఈ ॥ 2 ॥
బహురి మునీసన్హ ఉమా బోలాఈఁ। కరి సింగారు సఖీఁ లై ఆఈఁ ॥
దేఖత రూపు సకల సుర మోహే। బరనై ఛబి అస జగ కబి కో హై ॥ 3 ॥
జగదంబికా జాని భవ భామా। సురన్హ మనహిఁ మన కీన్హ ప్రనామా ॥
సుందరతా మరజాద భవానీ। జాఇ న కోటిహుఁ బదన బఖానీ ॥ 4 ॥

హిమవంతుడు సాదరముగా దేవతలనందఱిని వివాహవేదికకు ఆహ్వానించి, వారిని ఉచితాసనములపై కూర్చుండబెట్టెను. వేదిక వేదోక్తముగా సిద్ధపఱచబడెను. ముత్తైదువలు కల్యాణ గీతములను పాడిరి. ఒక దివ్యసుందరసింహాసనమును వేదికపై ఏర్పఱచిరి. దానిసౌందర్యము వర్ణనాతీతము. ఏలనన అది బ్రహ్మనిర్మితము. వేదమూర్తులైన బ్రాహ్మణులకు నమస్కరించి, శ్రీరాముని మనసా ధ్యానించి, శివుడాసింహాసనమును అలంకరించెను. పిదప మహర్షులు పార్వతీదేవిని ఆదరముతో ఆహ్వానించిరి. సఖులు ఆమెను అలంకరించి, వెంటబెట్టుకొనివచ్చిరి. ఆమెరూపలావణ్యములకు దేవతలందఱును ముగ్ధులైరి. ఆమెసౌందర్యమును ఎంతటిమహాకవియు వర్ణింపజాలడు. ఆమెను జగన్మాతయైన భవానిగా గుర్తించి దేవతలందఱును మనస్సులలో ప్రణామములాచరించిరి. ఆమె సౌందర్యనిధి. ఆమెరూపరేఖావిలాసములను వర్ణింప ఎవ్వరికిని తరముగాదు. (చౌ॥ 1-4)

ఛం- కోటిహుఁ బదన నహిఁ బనై బరనత జగ జనని సోభా మహా ।
సకుచహిఁ కహత శ్రుతి సేష సారద మందమతి తులసీ కహా ॥
ఛబిఖాని మాతు భవాని గవనీఁ మధ్య మండప సివ జహాఁ ।
అవలోకి సకహిఁ న సకుచ పతి పద కమల మను మధుకరు తహాఁ ॥

జగజ్జనని పార్వతీదేవి సౌందర్యమును వర్ణించుటకు కోటి కంఠములుగూడ చాలవనగా మందమతియైన తులసీదాసు ఎట్లు వర్ణింపగలడు? వేదములు, శేషుడు, సరస్వతీ దేవిగూడ అందుకు చాలరు. సౌందర్యరాశియైన భవానీమాత మండపమునకు వచ్చి, శివుని పాదారవిందములను దర్శించుటకు సిగ్గుపడెను, కాని వాటి మకరందమును ఆమె మనోభ్రమరము గ్రోలెను. (ఛం॥)

దో-ముని అనుసాసన గనపతిహి, పూజెఉ సంభు భవాని ।
కోఉ సుని సంసయ కరై జని, సుర అనాది జియఁ జాని ॥ 100 ॥

మునులఆదేశముప్రకారము శివపార్వతులు మొట్టమొదట మహాగణపతిని పూజించిరి. ఈ పూజావిషయమున ఎవ్వరికిని సందేహము రానక్కర లేదు. ఏలనన దేవతలు అనాది కాలమునుండియు కలరు. (దో॥ 100)

చౌ- జసి బిబాహ కై బిధి శ్రుతి గాఈ । మహామునిన్హ సో సబ కరవాఈ ॥
గహి గిరీస కుస కన్యా పానీ । భవహి సమరపీఁ జాని భవానీ ॥ 1 ॥
పానిగ్రహన జబ కీన్హ మహేసా । హియఁ హరషే తబ సకల సురేసా ॥
బేదమంత్ర మునిబర ఉచ్చరహీఁ । జయ జయ జయ సంకర సుర కరహీఁ ॥ 2 ॥
బాజహిఁ బాజన బిబిధ బిధానా । సుమనబృష్టి నభ భై బిధి నానా ॥
హర గిరిజా కర భయఉ బిబాహూ । సకల భువన భరి రహా ఉఛాహూ ॥ 3 ॥
దాసీఁ దాస తురగ రథ నాగా । ధేను బసన మని బస్తు బిభాగా ॥
అన్న కనకభాజన భరి జానా । దాఇజ దీన్హ న జాఇ బఖానా ॥ 4 ॥

మహర్షులు వేదోక్తపద్ధతిలో వివాహకార్యక్రమమును జరిపించిరి. హిమవంతుడు కుశపాణియై పార్వతిదేవిహస్తమును శివునిచేతిలో నుంచి, వారి 'పాణిగ్రహణ' మహోత్సవమును జరిపెను. ఈ

పాణిగ్రహణమహోత్సవమును దర్శించినదేవతలహృదయములు ఆనందడోలికలలో ఊగెను. మునీశ్వరులు వేదాశీర్వచనమంత్రములను పఠింపగా అక్కడివారందఱును 'జయ-జయ' ధ్వానములు గావించిరి. వివిధవాద్యసంగీతగోష్ఠులు నిర్వహింపబడినవి. ఆకసమునుండి పుష్పవృష్టి గురిసినది. శివపార్వతులకల్యాణమహోత్సవము సకలలోకములకును ఆనందదాయకమయ్యెను. వరదక్షిణగా దాసదాసీలు, రథములు, గుఱ్ఱములు, ఏనుగులు, ఆవులు, వస్త్రములు, మణులు, వివిధములగుఆహారపదార్థములు, సువర్ణపాత్రలు, మొదలగునవి అన్నియును శివునకు సమర్పింపబడెను.అవి బండ్లపై వారి బసలకు చేర్చబడెను. (చౌ॥ 1-4)

ఛం- దాఇజ దియో బహు భాఀతి పుని కర జోరి హిమభూధర కహ్యో।
కా దేఉఀ పూరనకామ సంకర చరన పంకజ గహి రహ్యో॥
సివఀ కృపాసాగర ససుర కర సంతోషు సబ భాఀతిహిఀ కియో।
పుని గహే పద పాథోజ మయనాఀ ప్రేమ పరిపూరన హియో॥

అనేకవిధములైన కానుకలను వరదక్షిణగా సమర్పించి, హిమవంతుడు చేతులు జోడించి, యిట్లు పలికెను- "ఓ పరమేశ్వరా! మీరు పూర్ణకాములు. మీకు నేనేమి ఇయ్యగలను?" అని శివుని పాదపద్మములకు ప్రణమిల్లెను. కృపాసాగరుడైన శంకరుడు హిమవంతుని అనేకవిధముల ప్రసన్నునిగా చేసెను. పిమ్మట మేనాదేవియు సంతుష్టాంతరంగయై శివునిపాదములకు మోకరిల్లి ఇట్లనెను. (ఛం॥)

దో-నాథ ఉమా మమ ప్రాన సమ, గృహకింకరీ కరేహు।
ఛమేహు సకల అపరాధ అబ, హోఇ ప్రసన్న బరు దేహు ॥ 101 ॥

"ఓ ప్రభూ! నా కుమార్తెయైన ఈ ఉమ నాకు ప్రాణాధిక ప్రియమైనది. మీరు ఈమెను ఇల్లాలుగా సేవకురాలుగా స్వీకరింపుడు, ఈమె అపరాధములను అన్నింటిని మన్నింపుడు, దయతో ప్రసన్నచిత్తులై నాకీవరమును ప్రసాదింపుడు. (దో॥ 101)

చౌ- బహు బిధి సంభు సాసు సముఝాఈ। గవనీ భవన చరన సిరు నాఈ।
జననీఀ ఉమా బోలి తబ లీన్హీ। లై ఉఛంగ సుందర సిఖ దీన్హీ ॥ 1 ॥
కరేహు సదా సంకర పద పూజా। నారిధరము పతి దేఉ న దూజా ॥
బచన కహత భరే లోచన బారీ। బహురి లాఇ ఉర లీన్హి కుమారీ ॥ 2 ॥
కత బిధి సృజీఀ నారి జగ మాహీఀ। పరాధీన సపనేహు ఀసుఖు నాహీఀ ॥
భై అతి ప్రేమ బికల మహతారీ। ధీరజు కీన్హ కుసమయ బిచారీ ॥ 3 ॥
పుని పుని మిలతి పరతి గహి చరనా। పరమ ప్రేము కఛు జాఇ న బరనా ॥
సబ నారిన్హ మిలి భేటి భవానీ। జాఇ జనని ఉర పుని లపటానీ ॥ 4 ॥

శివుడామెకు పెక్కురీతుల నచ్చజెప్పెను. ఆమె శివునిపాదములకు నమస్కరించి, 'ఉమ'ను ఒడిలో కూర్చుండ బెట్టుకొని ఇట్లుపదేశించెను. "సర్వదా శంకరునిపాదములను పూజింపుము. ఇదియే స్త్రీ ధర్మము. భార్యకు భర్తయే దైవము"- ఇట్లనుచుండగా ఆమె కన్నులు ప్రేమాశ్రువులతో నిండెను. ఆమె మఱల తన కుమార్తెను గుండెకు హత్తుకొనెను. "విధాత స్త్రీలను ఎందులకు సృజించెను? పరాధీనకు స్వప్నములోగూడ సుఖము ఉండదు గదా!" ఇట్లు పలుకుచు మేనాదేవి ప్రేమ విహ్వలయయ్యెను. కాని దుఃఖించుటకు అది సమయముగాదని ధైర్యమువహించెను. మేనాదేవి మాటిమాటికిని పార్వతీదేవిని కౌగిలించుకొనుచు ఆమెకాళ్లపై బడెను. ఆమెప్రేమ మిక్కిలి ఉత్కృష్టముగానుండెను. అది వర్ణింపనలవిగానిదియై యుండెను. భవాని స్త్రీలందఱికిని వీడ్కోలు చెప్పి, తల్లి అక్కున జేరెను. (చౌ॥ 1-4)

ఛం- జననిహి బహురి మిలి చలీ ఉచిత అసీస సబ కాహూఀ దఈఀ।
ఫిరి ఫిరి బిలోకతి మాతు తన తబ సఖీఀ లై సివ పహిఀ గఈఀ॥
జాచక సకల సంతోషి సంకరు ఉమా సహిత భవన చలే।
సబ అమర హరషే సుమన బరషి నిసాన నభ బాజే భలే॥

పార్వతీదేవి తనతల్లినుండి వీడ్కోలు తీసికొనెను. అందఱుగూడ ఆమెను సముచితముగా ఆశీర్వదించిరి. ఆమె మాటిమాటికిని తల్లివైపు తిరిగి చూడసాగెను. సఖులు ఆమెను శంకరునికడకు చేర్చిరి. శంకరుడు అర్థులను యోగ్యతానుసారముగా తగిన కానుకలతో తృప్తిపఱచి, 'ఉమ'తోగూడి, సపరివారముగా కైలాసమునకేగెను. దేవతలందఱును సంతోషముతో పుష్పవృష్టిని గురిపించిరి. ఆకాశమున నగారాలు మ్రోగెను. (ఛం॥)

దో-చలే సంగ హిమవంతు తబ, పహుఀచావన అతి హేతు।
బిబిధ భాఀతి పరితోషు కరి, బిదా కీన్హ బృషకేతు॥ 102 ॥

హిమవంతుడు అత్యంతప్రేమాదరములతో పార్వతీపరమేశ్వరులను వీడ్కొలుపుటకై వారివెంట వెళ్లెను. శివుడు ఆయనను అన్నివిధముల సాదరవచనములతో సంతృప్తి పఱచి, పంపెను. (దో॥ 102)

చౌ- తురత భవన ఆఏ గిరిరాఈ। సకల సైల సర లిఏ బొలాఈ॥
ఆదర దాన బినయ బహుమానా। సబ కర బిదా కీన్హ హిమవానా॥ 1 ॥
జబహిఀ సంభు కైలాసహిఀ ఆఏ। సుర సబ నిజ నిజ లోక సిధాఏ॥
జగత మాతు పితు సంభు భవానీ। తెహిఀ సింగారు న కహఉఀ బఖానీ॥ 2 ॥
కరహిఀ బిబిధ బిధి భోగ బిలాసా। గనన్హ సమేత బసహిఀ కైలాసా॥
హర గిరిజా బిహార నిత నయఊ। ఏహి బిధి బిపుల కాల చలి గయఊ॥ 3 ॥
తబ జనమెఉ షటబదన కుమారా। తారకు అసురు సమర జెహిఀ మారా॥
ఆగమ నిగమ ప్రసిద్ధ పురానా। షన్ముఖ జన్మ సకల జగ జానా॥ 4 ॥

వెంటనే పర్వతరాజైన హిమవంతుడు తనయింటికి చేరి, ఇతర పర్వతరాజులను, నదీదేవతలను పిలిచి, ఆదరాభిమానములతో సవినయముగా కానుకలతో సన్మానించి, వీడుకొలిపెను. శివుడు కైలాసమునకు చేరగానే దేవతలందఱును తమతమ నివాసములకు వెళ్ళిరి. పార్వతీపరమేశ్వరులు జగత్తునకే తలిదండ్రులు. కావున ఆ దంపతులశృంగారవర్ణనమును ఈ తులసీదాసు చేయడు. శివపార్వతులు అనేక భోగభాగ్యములతో తులతూగుచు తమప్రమథగణములతో కైలాసమున ఉండిరి. ప్రతిదినము వినోదకాలక్షేపములు జరుగుచుండెను. ఇట్లు చాలకాలముగడిచినపిదప వారికి 'షణ్ముఖుడు' ఐన కుమారస్వామి జన్మించెను. అతడు యుద్ధములో తారకాసురుని సంహరించెను. ఈ కథ వేద,పురాణ,శాస్త్రములలో వర్ణింపబడినది. ఇది జగద్విదితము. (చౌ॥ 1-4)

ఛం- జగు జాన షన్ముఖ జన్మ కర్మ ప్రతాపు పురుషారథు మహా ।
తెహి హేతు మైం బృషకేతు సుత కర చరిత సంఛేపహిం కహా ॥
యహ ఉమా సంభు బిబాహు జే నర నారి కహహిం జె గావహీం ।
కల్యాన కాజ బిబాహ మంగల సర్బదా సుఖు పావహీం ॥

షణ్ముఖుని జన్మవృత్తాంతము, కర్మకౌశలము, శౌర్యపరాక్రమములు, అద్భుతపౌరుషము లోకప్రసిద్ధములు. కావున పరమేశ్వరతనయుడైన కార్తికేయునిఇతివృత్తము మిక్కిలిసంక్షిప్తముగా తెలిపితిని. శివపార్వతుల వివాహగాథను చెప్పినవారును, వినినవారును, గానముచేసినవారును, స్త్రీ పురుషులందఱును తమతమకార్యములయందు విజయములను, వివాహాది శుభకార్యములయందు సుఖ సంతోషములను పొందుదురు. (ఛం॥)

దో-చరిత సింధు గిరిజారమన, బేద న పావహిం పారు ।
బరనై తులసీదాసు కిమి, అతి మతిమంద గవాఁరు ॥ 103 ॥

గిరిజాపతియైనమహాదేవునిచరితము సముద్రమువలె అపారమైనది. వేదములుగూడ దానిని వర్ణింప జాలవు. మందబుద్ధియైన తులసీదాసు ఎట్లు వర్ణింపగలడు? (దో॥ 103)

చౌ- సంభు చరిత సుని సరస సుహావా । భరద్వాజ ముని అతి సుఖు పావా ॥
బహు లాలసా కథా పర బాఢీ । నయనన్హి నీరు రోమావలి ఠాఢీ ॥ 1 ॥
ప్రేమ బిబస ముఖ ఆవ న బానీ । దసా దేఖి హరషే ముని గ్యానీ ॥
అహో ధన్య తవ జన్మ మునీసా । తుమ్హహి ప్రాన సమ ప్రియ గౌరీసా ॥ 2 ॥
సివ పద కమల జిన్హహి రతి నాహీం । రామహి తే సపనేహుఁ న సోహాహీం ॥
బిను ఛల బిస్వనాథ పద నేహూ । రామ భగత కర లచ్ఛన ఏహూ ॥ 3 ॥
సివ సమ కో రఘుపతి బ్రతధారీ । బిను అఘ తజీ సతీ అసి నారీ ॥
పను కరి రఘుపతి భగతి దెఖాఈ । కో సివ సమ రామహి ప్రియ భాఈ ॥ 4 ॥

మనోహరము, సుఖప్రదము ఐన శంభునిచరితము విని, భరద్వాజమహర్షి పరమానందభరితుడాయెను. ఆయనకు ఇంకను వినవలెనను కోరిక కల్గెను. నేత్రములు అశ్రుపూర్ణములాయెను. శరీరము రోమాంచమాయెను. భక్తి పారవశ్యమున ఆయన నోట మాటరాలేదు. ఆయన స్థితిని గమనించి, జ్ఞానియైన యాజ్ఞవల్క్యుడు ప్రసన్నుడై ఇట్లనెను. "మునీశ్వరా! నీ జన్మధన్యము. గౌరీశుడు నీకు ప్రాణసముడు. శంకరుని చరణకమలములయందు భక్తి లేనివాడు శ్రీరామునిదయకు కలలో గూడ పాత్రుడు కాలేడు. విశ్వనాథుడైన శివుని పాదములయందు నిర్మలభక్తి కలిగియుండుటయే శ్రీరామభక్తికి నిదర్శనము. శివునివంటి రామభక్తుడెవడు కలడు? నిరపరాధియైన సతీదేవినిగూడ పరిత్యజించి, శ్రీరఘునాథునియందు తనకుగల భక్తిశ్రద్ధలను ప్రతిజ్ఞాపూర్వకముగ ప్రకటించెను. శ్రీరామునకు శివునివంటి ప్రేమాస్పదుడెవ్వడు? (చౌ॥ 1-4)

దో- ప్రథమహిఁ మైఁ కహి సివ చరిత, బూఝా మరము తుమ్హార।
సుచి సేవక తుమ్హ రామ కే, రహిత సమస్త బికార ॥ 104 ॥

నేను మొదటనే శివచరిత్రమును మీకు వినిపించి, మీ హృదయమునందలి రామభక్తి పారవశ్యమును గ్రహించితిని. మీరు శ్రీరాముని పవిత్ర సేవకులు, దోష రహితులు. (దో॥ 104)

చౌ- మైఁ జానా తుమ్హార గున సీలా। కహఉఁ సునహు అబ రఘుపతి లీలా ॥
సును ముని ఆజు సమాగమ తోరేఁ। కహి న జాఇ జస సుఖు మన మోరేఁ ॥ 1 ॥
రామ చరిత అతి అమిత మునీసా। కహి న సకహిఁ సత కోటి అహీసా ॥
తదపి జథాశ్రుత కహఉఁ బఖానీ। సుమిరి గిరాపతి ప్రభు ధనుపానీ ॥ 2 ॥
సారద దారునారి సమ స్వామీ। రాము సూత్రధర అంతరజామీ ॥
జెహి పర కృపా కరహిఁ జను జానీ। కబి ఉర అజిర నచావహిఁ బానీ ॥ 3 ॥
ప్రనవఉఁ సోఇ కృపాల రఘునాథా। బరనఉఁ బిసద తాసు గున గాథా ॥
పరమ రమ్య గిరిబరు కైలాసూ। సదా జహాఁ సివ ఉమా నివాసూ ॥ 4 ॥

నేను మీ గుణములను సత్స్వభావమును తెలిసికొంటిని. ఇప్పుడు శ్రీరాముని దివ్యగాథను మీకు తెలిపెదను. మునీశ్వరా! వినుడు. మీ సమాగమమువలన నాకుకలిగిన ఆనందమునకు మేరయేలేదు. శ్రీరామునిచరిత్రము అపారమైనది. నూఱుకోట్లమంది శేషులుగూడ దానిని వర్ణింపజాలరు. ఆ కోదండరామునిమీదనే నామనస్సును లగ్నమొనర్చి, ఆయనప్రేరణతో (అనుగ్రహముతో) నాకు తెలిసినంతవఱకు మీకు వివరింతును. వాగ్దేవియైన సరస్వతి ఒక ఆటబొమ్మ. అంతర్యామియైన శ్రీరాముడే సూత్రధారుడు. భక్తుడైన కవిపై ఆ రామునకు అనుగ్రహము కలిగినంతనే అతడు ఆ కవి హృదయమున సరస్వతీదేవిని నాట్యమాడించును. కృపాళువైన శ్రీరామునకు ప్రణమిల్లి, ఆయనఉజ్జ్వలగుణములను వర్ణించెదను. పార్వతీపరమేశ్వరుల నివాసస్థానమైన కైలాసము పర్వతములలో శ్రేష్ఠమైనది, రమణీయమైనది. (చౌ॥ 1-4)

దో- సిద్ధ తపోధన జోగిజన, సుర కిన్నర మునిబృంద।
బసహిఁ తహాఁ సుకృతీ సకల, సేవహిఁ సివ సుఖకంద ॥ 105 ॥

సిద్ధులు, తపోధనులు, యోగులు, దేవతలు, కిన్నరులు, మునులు ఆ కైలాసమున నివసించు చుందురు. వారందఱును మిక్కిలిపుణ్యాత్ములు. వారు ఆనందస్వరూపుడైన పరమశివుని ఆరాధించుచుందురు. (దో॥ 105)

చౌ- హరి హర బిముఖ ధర్మ రతి నాహీఁ। తే నర తహఁ సపనెహుఁ నహిఁ జాహీఁ ॥
తెహి గిరి పర బట బిటప బిసాలా। నిత నూతన సుందర సబ కాలా ॥ 1 ॥
త్రిబిధ సమీర సుసీతలి ఛాయా। సివ బిశ్రామ బిటప శ్రుతి గాయా ॥
ఏక బార తెహి తర ప్రభు గయఊ। తరు బిలోకి ఉర అతి సుఖ భయఊ ॥ 2 ॥
నిజ కర డాసి నాగరిపు ఛాలా। బైఠే సహజహిఁ సంభు కృపాలా ॥
కుంద ఇందు దర గౌర సరీరా। భుజ ప్రలంబ పరిధన మునిచీరా ॥ 3 ॥
తరున అరున అంబుజ సమ చరనా। నఖ దుతి భగత హృదయ తమ హరనా ॥
భుజగ భూతి భూషన త్రిపురారీ। ఆనను సరద చంద ఛబి హారీ ॥ 4 ॥

హరిహరులయెడ విముఖతగలవారు, భక్తి లేనివారు, కైలాసమును కలలోగూడ చేరలేరు. ఆ పర్వతముమీద విశాలమైన ఒకవటవృక్షము గలదు. అది ఆఱుఋతువులలోగూడ నిత్యనూతనముగా పరమసుందరముగా ఉండును. అచ్చట శీతలమందసుగంధపవనములు వీచుచుండును. ఆ చెట్టునీడ మిక్కిలి ఆహ్లాదకరము. పరమేశ్వరునకు అది విశ్రాంతిస్థానమని వేదములు తెలుపుచున్నవి. ఒకానొకప్పుడు శివుడు ఆ వృక్షచ్ఛాయకు చేరి, దానిచల్లనినీడలో హాయిని అనుభవించెను. ఆయన పులిచర్మముపై కూర్చొని, విశ్రాంతి తీసికొనుచుండెను. ఆయనశరీరము మల్లెపూలు, చంద్రుడు, శంఖములవలె తెల్లనికాంతితో శోభిల్లుచుండెను. ఆజానుబాహువుఐన శివుడు మునులవలె నారవస్త్రములను ధరించియుండెను. పాదములు అప్పుడే వికసించినఎఱ్ఱనిపద్మములవలెనుండెను. నఖకాంతులు భక్తుల హృదయములలోని అజ్ఞానాంధకారమును రూపుమాపుచుండెను. ఆయన నాగాభరణుడు. భస్మముతో అనులిప్తమైన ఆయనశరీరచ్ఛాయ శరత్కాలపూర్ణిమనాటి చంద్రుని కాంతులను తిరస్కరించుచుండెను. (చౌ॥ 1-4)

దో- జటా ముకుట సురసరిత సిర, లోచన నలిన బిసాల।
నీలకంఠ లావన్యనిధి, సోహ బాలబిధు భాల ॥ 106 ॥

శిరమున జటామకుటము, దానిపై గంగ, కమలములవంటి విశాల నేత్రములు, నీలవర్ణ శోభితమైన కంఠము, లలాటమున నెలవంక- ఈ విధముగా శివుడు శోభాయమానుడై యుండెను. (దో॥ 106)

శివపార్వతుల సంవాదము

చౌ- బైఠే సోహ కామరిపు కైసేఁ। ధరేఁ సరీరు సాంతరసు జైసేఁ ॥
పారబతీ భల అవసరు జానీ। గఈఁ సంభు పహిఁ మాతు భవానీ ॥ 1 ॥
జాని ప్రియా ఆదరు అతి కీన్హా। బామ భాగ ఆసను హర దీన్హా ॥
బైఠీఁ సివ సమీప హరషాఈ। పూరుబ జన్మ కథా చిత ఆఈ ॥ 2 ॥

పతి హియఁ హేతు అధిక అనుమానీ । బిహసి ఉమా బోలీఁ ప్రియ బానీ ॥
కథా జో సకల లోక హితకారీ । సోఇ పూఛన చహ సైలకుమారీ ॥ 3 ॥
బిస్వనాథ మమ నాథ పురారీ । త్రిభువన మహిమా బిదిత తుమ్హారీ ॥
చర అరు అచర నాగ నర దేవా । సకల కరహిఁ పద పంకజ సేవా ॥ 4 ॥

కామవిజేతయైన శంకరుడు మూర్తీభవించిన శాంతరసమువలె శోభిల్లుచుండెను. ఇదే మంచి సమయమని తలచి, భవాని ఆయనకడకు వచ్చెను. శివుడు తనఅర్ధాంగిని సాదరముగా తనవామభాగమున కూర్చుండబెట్టుకొనెను. పార్వతీదేవి మిక్కిలిప్రసన్నురాలై కూర్చొని, తన పూర్వజన్మ వృత్తాంతమును జ్ఞప్తికిదెచ్చుకొనెను. భర్తకు తనపైగల అమితానురాగమును గ్రహించి, ప్రసన్నచిత్తముతో మధురముగా ఇట్లనెను. సర్వలోకహితంకరమైన కథను ఆమె పరమేశ్వరునినుండి వినగోరెను. "ఓ విశ్వనాథా! త్రిపురారీ! ప్రభూ! నీ మహిమ ముల్లోకములయందును ప్రసిద్ధము. చరాచరప్రాణులు, నాగులు, మానవులు, దేవతలు- అందఱును మీ పాదపద్మములను సేవింతురు. (చౌ॥ 1-4)

దో-ప్రభు సమరథ సర్బగ్య సివ, సకల కలా గున ధామ।
జోగ గ్యాన బైరాగ్య నిధి ప్రనత కలపతరు నామ ॥ 107 ॥

ప్రభూ! మీరు సమర్థులు, సర్వజ్ఞులు, కల్యాణస్వరూపులు. అన్ని సద్గుణములకును, కళలకును కాణాచి. యోగజ్ఞానవైరాగ్యసముద్రులు. శరణాగతులకు మీరు కల్పవృక్షము. (దో॥ 107)

చౌ- జౌఁ మో పర ప్రసన్న సుఖరాసీ । జానిఅ సత్య మోహి నిజ దాసీ ॥
తౌ ప్రభు హరహు మోర అగ్యానా । కహి రఘునాథ కథా బిధి నానా ॥ 1 ॥
జాసు భవను సురతరు తర హోఈ । సహి కి దరిద్ర జనిత దుఖు సోఈ ॥
ససిభూషన అస హృదయఁ బిచారీ । హరహు నాథ మమ మతి భ్రమ భారీ ॥ 2 ॥
ప్రభు జే ముని పరమారథబాదీ । కహహిఁ రామ కహుఁ బ్రహ్మ అనాదీ ॥
సేస సారదా బేద పురానా । సకల కరహిఁ రఘుపతి గున గానా ॥ 3 ॥
తుమ్హ పుని రామ రామ దిన రాతీ । సాదర జపహు అనఁగ ఆరాతీ ॥
రాము సో అవధ నృపతి సుత సోఈ । కీ అజ అగున అలఖగతి కోఈ ॥ 4 ॥

ఓ సుఖనిధీ! మీరు నాయెడ ప్రసన్నులైనచో, నిజముగా నన్ను మీ దాసురాలినిగా భావించినచో శ్రీ రఘురాముని కథలను చెప్పి, నా అజ్ఞానమును దూరము చేయుడు. ఓ శశిశేఖరా! కల్పవృక్షపునీడలో నివసించువానిని దారిద్ర్యదుఃఖము ఎట్లు దఱిజేరును? కనుక మీ సామీప్యము (నీడ)నన్నునాలో మతిభ్రమకు తావు ఉండకూడదు. పరమార్థతత్త్వమును తెలిసిన జ్ఞానులు, బ్రహ్మవాదులైన మునులు శ్రీరామచంద్రుని అనాదిబ్రహ్మగా పేర్కొందురు. శేషుడు, శారద, వేదములు, పురాణములు శ్రీరామునిగుణములను ప్రస్తుతిచేయుచుండును. మీరును అహర్నిశలు 'రామ రామ' యని సాదరముగా జపించుచుందురు. ఈ రాముడు అయోధ్యాపతికుమారుడైన శ్రీరాముడేనా? లేక జన్మరహితుడు, నిర్గుణుడు, ఊహాతీతుడు ఐన మఱియొక రాముడా? (చౌ॥ 1-4)

దో-జౌఁ నృప తనయ త బ్రహ్మ కిమి, నారి బిరహఁ మతి భోరి।
దేఖి చరిత మహిమా సునత, భ్రమతి బుద్ధి అతి మోరి॥ 108 ॥

ఒకవేళ అతడు రాజకుమారుడేయైనచో నిర్గుణ బ్రహ్మ యెట్లగును? నిర్గుణ బ్రహ్మయే యైనచో భార్యావిరహమునకు లోనగుటయేమి? ఒకవైపు ఆయనయొక్క మానవోచితజీవనరీతిని, మఱియొకవైపు ఆయన యొక్క లోకోత్తర మహిమలను చూచుచు వినుచు నా మతి మిక్కిలి భ్రమకు లోనగుచున్నది. (దో॥ 108)

చౌ- జౌఁ అనీహ బ్యాపక బిభు కోఊ। కహహు బుఝాఇ నాథ మోహి సోఊ॥
అగ్య జాని రిస ఉర జని ధరహూ। జెహి బిధి మోహ మిటై సోఇ కరహూ॥ 1 ॥
మైఁ బన దీఖి రామ ప్రభుతాఈ। అతి భయ బికల న తుమ్హహి సునాఈ॥
తదపి మలిన మన బోధు న ఆవా। సో ఫలు భలీ భాఁతి హమ పావా॥ 2 ॥
అజహూఁ కఛు సంసఉ మన మోరేఁ। కరహు కృపా బినవఉఁ కర జోరేఁ॥
ప్రభు తబ మోహి బహు భాఁతి ప్రబోధా। నాథ సో సముఝి కరహు జని క్రోధా॥ 3 ॥
తబ కర అస బిమోహ అబ నాహీఁ। రామకథా పర రుచి మన మాహీఁ॥
కహహు పునీత రామ గున గాథా। భుజగరాజ భూషన సురనాథా॥ 4 ॥

ప్రభూ! ఇచ్ఛారహితుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడును ఐన మఱియొక పరబ్రహ్మయున్నచో ఆయననుగూర్చి నాకు వివరింపుడు. నా అజ్ఞానమునకు కినుకబూనవద్దు. నామోహమును దూరము చేయుడు. పూర్వజన్మలో నేను శ్రీరామునిమహిమలను వనమున చూడగల్గితిని. అప్పుడు మిక్కిలిభీతిచెంది ఆ మహిమలను నేను వివరింపజాలకుంటిని. అందువలన నామనస్సు కుదుటబడలేదు. దానికి తగినఫలితమును చక్కగాఅనుభవించితిని. నాకు ఇంకను ఆవిషయమున కొంచెము సంశయము గలదు. మీకు నమస్కరించెదను. దయతో నా సందేహమునుదీర్పుడు. అప్పుడుగూడ శ్రీరామ తత్త్వమునుగూర్చి నాకు మీరు బోధించియుంటిరి. కాని నేను గ్రహింపలేక పోయితిని. 'నాథా! అప్పటి ఆ ప్రసంగమును గుర్తుకు తెచ్చుకొని, నాపై కోపగింపకుడు. మునుపటిమోహము నాలో లేదు. ఇప్పుడు శ్రీరాముని కథాశ్రవణమునందు నాకు మిక్కిలిఅభిలాష కలదు. ఓ నాగభూషణా! శ్రీరామునిపవిత్ర గుణములవైభవములను వివరింపుడు. (చౌ॥ 1-4)

దో-బందఉఁ పద ధరి ధరని సిరు, బినయ కరఉఁ కర జోరి।
బరనహు రఘుబర బిసద జసు, శ్రుతి సిద్ధాంత నిచోరి॥ 109 ॥

మీ పాదపద్మములకు శిరసా ప్రణమిల్లుచున్నాను. అంజలిఘటించి, వేడుచున్నాను. వేదముల సారమైన శ్రీరాముని తత్త్వయశో వైభవములను సంగ్రహముగా వర్ణింపుడు. (దో॥ 109)

చౌ- జదపి జోషితా నహిఁ అధికారీ। దాసీ మన క్రమ బచన తుమ్హారీ॥
గూఢఉ తత్త్వ న సాధు దురావహిఁ। ఆరత అధికారీ జహఁ పావహిఁ॥ 1 ॥
అతి ఆరతి పూఛఉఁ సురరాయా। రఘుపతి కథా కహహు కరి దాయా॥
ప్రథమ సో కారన కహహు బిచారీ। నిర్గున బ్రహ్మ సగున బపు ధారీ॥ 2 ॥

పుని ప్రభు కహహు రామ అవతారా। బాలచరిత పుని కహహు ఉదారా ॥
కహహు జథా జానకీ బిబాహీం। రాజ తజా సో దూషన కాహీం ॥ 3 ॥
బన బసి కీన్హే చరిత అపారా। కహహు నాథ జిమి రావన మారా ॥
రాజ బైఠి కీన్హీం బహు లీలా। సకల కహహు సంకర సుఖసీలా ॥ 4 ॥

స్త్రీగా దానిని తెలిసికొనుటకు నేను ఎంతవఱకు అర్హురాలనో ఎఱుంగను. త్రికరణశుద్ధిగా నేను మీదాసురాలను. సజ్జనులు ఆర్తులైన అర్హులకు ఎట్టి రహస్యములనైనను దాచక చెప్పెదరు. ఓ పరమేశ్వరా! నేను దీనురాలనై మిమ్ము ప్రార్థించుచున్నాను. శ్రీరఘునాథ వృత్తాంతమును దయతో వివరింపుడు. నిర్గుణ బ్రహ్మయైన భగవంతుడు సగుణస్వరూపుడుగా ఏల అవతరించెనో తెల్పుడు. శ్రీరాముని అవతారకారణము, ఆయన బాల్యలీలలు, జానకితో వివాహము, రాజ్యత్యాగము మున్నగు విషయములను అన్నింటిని తెల్పగలరు. ఇంకను వనవాససమయమున ఆయనయొక్క అద్భుతకృత్యములు, రావణుని వధించినరీతి, రాజ్యాభిషిక్తుడైన పిదప ఆయన లీలలు - వీటన్నింటిని సమగ్రముగా తెల్పుడు. (చౌ॥ 1-4)

దో-బహురి కహహు కరునాయతన, కీన్హ జో అచరజ రామ।
ప్రజా సహిత రఘుబంసమని, కిమి గవనే నిజ ధామ॥ 110 ॥

ఓ కృపానిధీ! రఘువంశమణియైన శ్రీరాముడు తనఅద్భుతలీలలను ప్రకటించినపిదప తనను ఆశ్రయించిన వారితోపాటు పరంధామమును చేరినరీతినిగూడ తెల్పుడు. (దో॥ 110)

చౌ- పుని ప్రభు కహహు సో తత్త్వ బఖానీ। జేహిం బిగ్యాన మగన ముని గ్యానీ ॥
భగతి గ్యాన బిగ్యాన బిరాగా। పుని సబ బరనహు సహిత బిభాగా ॥ 1 ॥
ఔరఉ రామ రహస్య అనేకా। కహహు నాథ అతి బిమల బిబేకా ॥
జో ప్రభు మైం పూఛా నహిం హోఈ। సోఉ దయాల రాఖహు జని గోఈ ॥ 2 ॥
తుమ్హ త్రిభువన గుర బేద బఖానా। ఆన జీవ పాంవర కా జానా ॥
ప్రస్న ఉమా కై సహజ సుహాఈ। ఛల బిహీన సుని సివ మన భాఈ ॥ 3 ॥
హర హియం రామచరిత సబ ఆఏ। ప్రేమ పులక లోచన జల ఛాఏ ॥
శ్రీరఘునాథ రూప ఉర ఆవా। పరమానంద అమిత సుఖ పావా ॥ 4 ॥

ప్రభూ! జ్ఞానులైన మునులు సర్వదా నిమగ్నులైయుండు భగవత్తత్త్వమును, భక్తి, జ్ఞాన, విజ్ఞాన, వైరాగ్యములనుగూర్చి వేర్వేఱుగా తెల్పుడు. శ్రీరామునివృత్తాంతమునందుగల ఇతరగోప్యవిషయములనుగూడ విశదపఱచుడు. స్వామీ! మీ జ్ఞానము అత్యంతనిర్మలమైనది. నేను ప్రస్తావింపని విషయములేవైనను ఉన్నచో వాటినిగూడ వివరింపుడు. మీరు సర్వలోకములకును గురువులని వేదములు ప్రకటించుచున్నవి. సామాన్యులకు ఈ తత్త్వరహస్యములెట్లు తెలియును?" పార్వతీదేవిప్రశ్నలు నిష్కపటములై సహజసుందరములగుటవలన శివుడు ఆమెయెడల మిక్కిలిప్రసన్నుడాయెను. శ్రీరామచంద్రునిచరితమంతయును ఆ మహాదేవునిమనసునందు నిండారెను. శ్రీరాముని దివ్య మంగళరూపమూ లీలావిలాసములును ఆయనహృదయదర్పణమునందు ప్రతిఫలించెను. ప్రేమాతిరేకముచే శరీరము పులకరించెను. పరమానందస్వరూపుడైన శంకరునకే అమితానందము కలిగెను. (చౌ॥ 1-4)

దో-మగన ధ్యానరస దండ జుగ, పుని మన బాహెర కీన్హ।
రఘుపతి చరిత మహేస తబ, హరషిత బరనై లీన్హ॥ 111 ॥

పరమేశ్వరుడు క్షణకాలముపాటు ధ్యానమగ్నుడాయెను. పిదప ఎట్టకేలకు బాహ్యస్మృతికి వచ్చెను. అమితానందముతో శ్రీరామచరితమును వర్ణింప సాగెను. (దో॥ 111)

చౌ- ఝూఠెఉ సత్య జాహి బిను జానేఀ। జిమి భుజంగ బిను రజు పహిచానేఀ॥
జెహి జానేఀ జగ జాఇ హెరాఈ। జాగేఀ జథా సపన భ్రమ జాఈ ॥ 1 ॥
బందఉఀ బాలరూప సోఇ రామూ। సబ సిధి సులభ జపత జిసు నామూ ॥
మంగల భవన అమంగల హారీ। ద్రవఉ సో దసరథ అజిర బిహారీ ॥ 2 ॥
కరి ప్రనామ రామహి త్రిపురారీ। హరషి సుధా సమ గిరా ఉచారీ ॥
ధన్య ధన్య గిరిరాజకుమారీ। తుమ్హ సమాన నహిఀ కొఉ ఉపకారీ ॥ 3 ॥
పూఀఛెహు రఘుపతి కథా ప్రసంగా। సకల లోక జగ పావని గంగా ॥
తుమ్హ రఘుబీర చరన అనురాగీ। కీన్హిహు ప్రస్న జగత హిత లాగీ ॥ 4 ॥

"అజ్ఞానికి త్రాడు సర్పమువలె తోచినట్లు రామతత్త్వమును ఎఱుగని వారికి ఈ మిథ్యాప్రపంచము సత్యముగా భాసించును. నిదురనుండి మేల్కొనినవారికి స్వప్నజగత్తు మాయమైనట్లు శ్రీరామతత్త్వజ్ఞులకు ఈ మాయాజగత్తు అదృశ్యమగును. శ్రీరామనామమును జపించినంతమాత్రముననే సర్వసిద్ధులును అనాయాసముగా లభించును. దశరథునిప్రాంగణమున క్రీడించు మంగళ మూర్తియు, పాపహారియు అగు శ్రీరామచంద్రునిబాలస్వరూపమునకు నేను ప్రణమిల్లెదను. ఆయనకృప నాపై ప్రసరించుగాక." త్రిపురారియైన శివుడు ఈ విధముగా శ్రీరాముని స్మరించి, నమస్కరించి, ఆనందభరితుడై అమృతమయవచనములను ఇట్లు పలికెను. "పార్వతీ! నీవు ధన్యురాలవు. లోకోపకారమున నీకు ఎవ్వరును సాటిరారు. శ్రీరఘురాముని కథాప్రసంగము జగత్పావనిగంగవలె లోకములను పవిత్రమొనర్చును. ఆ రాఘవుని చరణ కమలములపైగల భక్తిచే లోకకల్యాణమునకై నీవు ఇట్లు ప్రశ్నించితివి. (చౌ॥ 1-4)

దో-రామ కృపా తేఀ పారబతి, సపనెహుఀ తవ మన మాహిఀ।
సోక మోహ సందేహ భ్రమ, మమ బిచార కఛు నాహిఀ॥ 112 ॥

పార్వతీ! శ్రీరామునికృపచే స్వప్నమునగూడ శోకమోహసందేహభ్రమలు నీ మనస్సునందు ప్రవేశింప జాలవు. (దో॥ 112)

చౌ- తదపి అసంకా కీన్హిహు సోఈ। కహత సునత సబ కర హిత హోఈ ॥
జిన్హ హరి కథా సునీ నహిఀ కానా। శ్రవన రంధ్ర అహిభవన సమానా ॥ 1 ॥
నయనన్హి సంత దరస నహిఀ దేఖా। లోచన మోరపంఖ కర లేఖా ॥
తే సిర కటు తుంబరి సమతూలా। జే న నమత హరి గుర పద మూలా ॥ 2 ॥

జిన్హ హరిభగతి హృదయఁ నహిఁ ఆనీ। జీవత సవ సమాన తెఇ ప్రానీ ॥
జో నహిఁ కరఇ రామ గున గానా। జీహ సో దాదుర జీహ సమానా ॥ 3 ॥
కులిస కఠోర నిఠుర సోఇ ఛాతీ। సుని హరిచరిత న జో హరషాతీ ॥
గిరిజా సునహు రామ కై లీలా। సుర హిత దనుజ బిమోహనసీలా ॥ 4 ॥

ఐనను నీవు అప్పటి సందేహములనే ప్రకటించితివి. ఆ సందేహములను నివృత్తి చేయువారికిని, వాటిని వినెడి వారికిని శుభములే కలుగును. హరికథలను వినని చెవులు పాములపుట్టలు. సజ్జనులను దర్శింపనివారికన్నులు నెమలియీకలకన్నులు. శ్రీహరి పాదములపైనను, గురుచరణముల మీదను మోకరిల్లని శిరస్సులు కటుతుంబ(చేదుగుమ్మడి)కాయలు. శ్రీహరిభక్తిశూన్యమైనహృదయముగలవాడు జీవన్మృతుడు. శ్రీరాముని గుణములను కీర్తింపని నాలుక కప్పనాలుక. శ్రీహరి కథలు విని, ఆనందింపని వాని హృదయము వజ్రాయుధము(వజ్రము) వలె అతికఠోరమైనది, నిష్ఠురమైనది. కనుక ఓగిరిజా! దేవతలను ఆనందింపజేయునదియు, దైత్యులను మోహింప జేయునదియు ఐన శ్రీరామలీలాగాథను వినుము. (చౌ॥ 1-4)

దో- రామకథా సురధేను సమ, సేవత సబ సుఖ దాని।
సతసమాజ సురలోక సబ, కో న సునై అస జాని ॥ 113 ॥

రామకథ కామధేనువువలె భక్తులకోర్కెలనుదీర్చి, వారికి సుఖములను గూర్చును. సాధుసమాజము దేవతలకు నివాసస్థానము. ఈ కీలకమును ఎఱిగినవాడు ఈ కథను వినియేతీరును. (దో॥ 113)

చౌ- రామకథా సుందర కర తారీ। సంసయ బిహగ ఉడావనిహారీ ॥
రామకథా కలి బిటప కుఠారీ। సాదర సును గిరిరాజకుమారీ ॥ 1 ॥
రామ నామ గున చరిత సుహాఏ। జనమ కరమ అగనిత శ్రుతి గాఏ ॥
జథా అనంత రామ భగవానా। తథా కథా కీరతి గున నానా ॥ 2 ॥
తదపి జథా శ్రుత జసి మతి మోరీ। కహిహఉఁ దేఖి ప్రీతి అతి తోరీ ॥
ఉమా ప్రస్న తవ సహజ సుహాఈ। సుఖద సంతసమ్మత మోహి భాఈ ॥ 3 ॥
ఏక బాత నహిఁ మోహి సోహానీ। జదపి మోహ బస కహేహు భవానీ ॥
తుమ్హ జో కహా రామ కోఉ ఆనా। జెహి శ్రుతి గావ ధరహిఁ ముని ధ్యానా ॥ 4 ॥

శ్రీరామునికథలనెడి కరతాళములు (చప్పట్లు) సంశయములనెడి పక్షులను పాఱద్రోలును. రామకథ కలియుగ మనెడి వృక్షములను (కలియుగ పాపములను) నిర్మూలించు కుఠారము(గొడ్డలి). ఓ గిరిరాజకుమారీ! సాదరముగా వినుము శ్రీరామునిసుందరనామధేయము, గుణములు, చరితము, జన్మ, కర్మలు, అగణితములు(లెక్కింపనలవి కానివి). శ్రీరామచంద్రుడు అనంతుడు. అట్లే అతని గుణ గణములు, కీర్తి, కథలు అపరిమితములు. రాముని యెడల నీకుగల కుతూహలమును జూచి, నేను విన్నరీతిగా యథాశక్తి నీకు తెలిపెదను. నీ ప్రశ్నలు సహజమనోహరములు, సుఖప్రదములు, సజ్జన సమ్మతములు, నాకును హర్షోల్లాసములను గూర్చునవి. కాని "వేదములచే ప్రశంసింపబడువాడును, మునులచే ధ్యానింపబడువాడును అగు రాముడు మఱియొకడు ఉండ వచ్చును." అను నీ వచనము నాకు ఆమోద యోగ్యము గాదు. బహుశా మోహవశమున నీవు అట్లు అనియుండవచ్చును. (చౌ॥ 1-4)

దో- కహహిం సునహిం అస అధమ నర, గ్రసే జె మోహ పిసాచ ।
పాషండీ హరి పద బిముఖ, జానహిం ఝూఠ న సాచ ॥ 114 ॥

మోహపిశాచముచే ఆవహింపబడిన వారును, పాషండులును, హరిచరణసేవావిముఖులును, సత్యాసత్యములను గ్రహింపజాలనిఅధములును, అట్టి మాటలను పలుకుదురు, విందురు. (దో॥ 114)

చౌ- అగ్య అకోబిద అంధ అభాగీ । కాఈ బిషయ ముకుర మన లాగీ ॥
లంపట కపటీ కుటిల బిసేషీ । సపనెహుం సంతసభా నహిం దేఖీ ॥ 1 ॥
కహహిం తె బేద అసమ్మత బానీ । జిన్హ కేం సూఝ లాభు నహిం హానీ ॥
ముకుర మలిన అరు నయన బిహీనా । రామ రూప దేఖహిం కిమి దీనా ॥ 2 ॥
జిన్హ కేం అగున న సగున బిబేకా । జల్పహిం కల్పిత బచన అనేకా ॥
హరిమాయా బస జగత భ్రమాహీం । తిన్హహి కహత కఛు అఘటిత నాహీం ॥ 3 ॥
బాతుల భూత బిబస మతవారే । తే నహిం బోలహిం బచన బిచారే ॥
జిన్హ కృత మహామోహ మద పానా । తిన్హ కర కహా కరిఅ నహిం కానా ॥ 4 ॥

అజ్ఞానులు, మూర్ఖులు, అంధులు, నిర్భాగ్యులు, మనోదర్పణములపై విషయమాలిన్యములుగలవారు, సంసారలంపటులు, కపటులు, కుటిలురు, స్వప్నమునగూడ సజ్జనులనుగూర్చి స్మరింపనివారు, యుక్తాయుక్తవిచక్షణలేనివారు వేదవిరుద్ధములైనవచనములను పలికెదరు. హృదయదర్పణము మసిబారి, నేత్రహీనులైనవారు అత్యంతకృపణులు, శ్రీరాముని దర్శింప జాలరు. పరమాత్మయొక్క నిర్గుణసగుణరూపములను ఎఱుగనివారు, అంతులేని అసత్యప్రలాపములను ఆడెడి వారు, హరి మాయకు వశులై జగత్తులో పరిభ్రమించెడివారు ఏమైనను పలుకగలరు. వాయుప్రకోపబాధితులు, భూతవశులు, ఉన్మాదులు తెలివితక్కువగా మాటలాడుదురు. మహామోహమదిరాపాన మత్తులమాటలను లెక్క చేయరాదు. (చౌ॥ 1-4)

సో- అస నిజ హృదయం బిచారి, తజు సంసయ భజు రామ పద ।
సును గిరిరాజకుమారి, భ్రమ తమ రబి కర బచన మమ ॥ 115 ॥

ఓ గిరిరాజకుమారీ! నా పలుకులను ఆలకించి, నీ సందేహములను అన్నింటిని విడనాడుము. శ్రీరాముని చరణములను భజింపుము. నా వచనములు భ్రమతమస్సులను పాఱద్రోలు సూర్యకిరణములు. (సో॥ 115)

చౌ- సగునహి అగునహి నహిం కఛు భేదా । గావహిం ముని పురాన బుధ బేదా ॥
అగున అరూప అలఖ అజ జోఈ । భగత ప్రేమ బస సగున సో హోఈ ॥ 1 ॥
జో గున రహిత సగున సోఇ కైసేం । జలు హిమ ఉపల బిలగ నహిం జైసేం ॥
జాసు నామ భ్రమ తిమిర పతంగా । తెహి కిమి కహిఅ బిమోహ ప్రసంగా ॥ 2 ॥
రామ సచ్చిదానంద దినేసా । నహిం తహం మోహ నిసా లవలేసా ॥
సహజ ప్రకాసరూప భగవానా । నహిం తహం పుని బిగ్యాన బిహానా ॥ 3 ॥

హరష బిషాద గ్యాన అగ్యానా। జీవ ధర్మ అహమితి అభిమానా ॥

రామ బ్రహ్మ బ్యాపక జగ జానా। పరమానంద పరేస పురానా ॥ 4 ॥

సగుణనిర్గుణబ్రహ్మలకుమధ్య ఎట్టిభేదమూ లేదని వేదశాస్త్ర పురాణములు ప్రతిపాదించుచున్నవి. పండితులు, మహర్షులు దీనిని ఎలుగెత్తి చాటుచున్నారు. నిర్గుణుడు, నిరాకారుడు, అజుడు, అగోచరుడు ఐన పరమాత్మయే భక్తులప్రేమలకువశుడై సగుణుడు అగుచున్నాడు. నిర్గుణుడు సగుణుడెట్లగు చున్నాడు? నీరు మంచుగా మాఱును. వాస్తవముగా ఆ రెండింటికి మధ్య ఎట్టి భేదమూ లేదు. అట్లే భగవంతుని సగుణ నిర్గుణ స్వరూపములలో భేదము ఏ మాత్రమూ లేదు. శ్రీరామనామోచ్చారణయే భ్రమయనెడి చిమ్మ చీకట్లను సూర్యకిరణములవలె పాఱద్రోలును. అట్టిమహిమాన్వితుడైన శ్రీరాముడు మోహవశుడైనాడనిపల్కుట చెల్లదు. శ్రీరాముడు సచ్చిదానందస్వరూపుడైన భాస్కరుడు. అచట అజ్ఞానమనెడి రాత్రి లేశమాత్రముగూడ నిలువజాలదు. షడైశ్వర్యయుక్తుడగుపరమాత్మ సహజముగనే శాశ్వత ప్రకాశరూపుడు. అచ్చట విజ్ఞానమనెడి ప్రాతఃకాలముగూడ ఉండదు. (రాత్రియే లేనప్పుడు ఇక ప్రభాతప్రస్తావనకు తావే ఉండదు గదా!) హర్షశోకములు, జ్ఞాన-అజ్ఞానములు, అహంకార-అభిమానములు బద్ధజీవుల లక్షణములు. శ్రీరామచంద్రుడు సర్వవ్యాపియైన పరబ్రహ్మ, పరమానందస్వరూపుడు, పరాత్పరుడు, పరమేశ్వరుడు, పురాణ పురుషుడు. ఇది లోక ప్రసిద్ధము. (చౌ॥ 1-4)

దో-పురుష ప్రసిద్ధ ప్రకాస నిధి, ప్రగట పరావర నాథ।

రఘుకులమని మమ స్వామి సోఇ, కహి సివఁ నాయఉ మాథ॥ 116 ॥

'పురాణపురుషుడు, తేజోనిధి, సకలరూపములలో వ్యక్తమగువాడు, మాయాజీవజగత్తులకు ప్రభువు, అని ప్రసిద్ధి కెక్కిన రఘుకులమణియైన శ్రీరామచంద్రుడు నాకు స్వామి'' అని పలికి శ్రీరామునకు పరమశివుడు శిరసానమస్కరించెను. (దో॥ 116)

చౌ- నిజ భ్రమ నహిఁ సముఝహిఁ అగ్యానీ। ప్రభు పర మోహ ధరహిఁ జడ ప్రానీ ॥

జథా గగన ఘన పటల నిహారీ। ఝాఁపెఉ భాను కహహిఁ కుబిచారీ ॥ 1 ॥

చితవ జో లోచన అంగులి లాఏఁ। ప్రగట జుగల ససి తేహి కే భాఏఁ ॥

ఉమా రామ బిషఇక అస మోహా। నభ తమ ధూమ ధూరి జిమి సోహా ॥ 2 ॥

బిషయ కరన సుర జీవ సమేతా। సకల ఏక తేఁ ఏక సచేతా ॥

సబ కర పరమ ప్రకాసక జోఈ। రామ అనాది అవధపతి సోఈ ॥ 3 ॥

జగత ప్రకాస్య ప్రకాసక రామూ। మాయాధీస గ్యాన గున ధామూ ॥

జాసు సత్యతా తేఁ జడ మాయా। భాస సత్య ఇవ మోహ సహాయా ॥ 4 ॥

అజ్ఞానులు తాము భ్రమపడుచు తమమోహములను ప్రభువుపై ఆపాదించెదరు. మూర్ఖుడు మేఘావృతమైనఆకాశమునుజూచి, సూర్యుడు మేఘములచే కప్పబడినట్లు భ్రమపడుచుండును. తన వ్రేలితో కంటిని ఒత్తు కొనినవాడు ఆకాశముననున్న ఒకే చంద్రుని ఇద్దఱుగా చూచును. ఆకాశము నిర్మలమైనది, స్వచ్ఛమైనది, కాని అది అంధకారము, పొగ, ధూళి మున్నగు వానిచే కప్పబడినట్లు అజ్ఞాని భావించును. అట్లే మాయాతీతుడు, నిర్మలుడైన

శ్రీరామచంద్రునిపై అజ్ఞాని తనమోహమును ఆపాదించును. విషయవస్తువులు ఇంద్రియముల చేతను, ఇంద్రియములు తదధిష్ఠాన దేవతలవలనను ఇంద్రియదేవతలు జీవాత్మలచేతను చైతన్యవంతములగుచున్నవి. కాని వీటన్నింటిని చైతన్య వంతములుగా చేయువాడు అయోధ్యాపతియు, పరమాత్మయు ఐన ఆ శ్రీరామచంద్రుడే. ఆయనయే ప్రకాశకుడు, అనాది, పరబ్రహ్మ. జగత్తంతయు ప్రకాశ్యము, శ్రీరాముడు ప్రకాశకుడు. అతడు మాయాధీశుడు. జ్ఞానగుణనిధి. ఆయనఅస్తిత్వమువలననే అచేతన (జడ) వస్తువులుగూడ మోహకారణముగ సత్యములుగా తోచును. (చౌ॥ 1-4)

దో-రజత సీప మహుఁ భాస జిమి, జథా భాను కర బారి।
జదపి మృషా తిహుఁ కాల సోఇ, భ్రమ న సకఇ కోఉ టారి ॥ 117 ॥

సూర్యకిరణప్రకాశప్రభావమున సముద్రపుఆలిచిప్పలు వెండివలెను, ఎండమావులు జలములవలెను కనబడును. సర్వకాలములయందును ఇవి అసత్యములే యైనను ఈ భ్రమనుండి ఎవ్వరును తప్పించు కొనజాలరు. (దో॥ 117)

చౌ- ఏహి బిధి జగ హరి ఆశ్రిత రహఈ। జదపి అసత్య దేత దుఖ అహఈ ॥
జౌఁ సపనేఁ సిర కాటై కోఈ। బిను జాగేఁ న దూరి దుఖ హోఈ ॥ 1 ॥
జాసు కృపాఁ అస భ్రమ మిటి జాఈ। గిరిజా సోఇ కృపాల రఘురాఈ ॥
ఆది అంత కోఉ జాసు న పావా। మతి అనుమాని నిగమ అస గావా ॥ 2 ॥
బిను పద చలఇ సునఇ బిను కానా। కర బిను కరమ కరఇ బిధి నానా ॥
ఆనన రహిత సకల రస భోగీ। బిను బానీ బకతా బడ జోగీ ॥ 3 ॥
తన బిను పరస నయన బిను దేఖా। గ్రహఇ ఘ్రాన బిను బాస అసేషా ॥
అసి సబ భాఁతి అలౌకిక కరనీ। మహిమా జాసు జాఇ నహిఁ బరనీ ॥ 4 ॥

అదే విధముగా జగత్తంతయు శ్రీహరిపైననే ఆధారపడియున్నది. స్వప్నములో తల నరికివేయబడినచో మెలకువ వచ్చునంత వఱకును దుఃఖానుభవము కలుగుచునే యుండును. అట్లే అసత్యమేయైనను మోహమనెడి ఈ 'ఊబి' జీవునకు బాధాకరమేయగును. ఓ గిరిజా! ఈ భ్రమను తొలగింపగలవాడు కృపాళువైన శ్రీరాముడే. ఆయన ఆద్యంత రహితుడు, వేదములు గూడ ఊహించియే ఆయనను పొగడినవి. ఆతడు పాదములు లేకుండగనే నడచువాడు. చెవులు లేని శ్రోత, చేతులు లేని కార్య నిర్వాహకుడు, జిహ్వారహితముగ అన్నింటిని రుచి చూడగలవాడు. నోరులేని గొప్ప వక్త. శరీరము లేకున్నను స్పృశించువాడు. కన్నులు లేని ద్రష్ట. నాసిక లేకున్నను ఆఘ్రాణించువాడు. ఆ పరబ్రహ్మలీలలు అన్నియును అలౌకికములే. ఆయన మహిమలు వర్ణనాతీతములు. (చౌ॥ 1-4)

దో-జెహి ఇమి గావహిఁ బేద బుధ, జాహి ధరహిఁ ముని ధ్యాన।
సోఇ దసరథ సుత భగత హిత, కోసలపతి భగవాన ॥ 118 ॥

వేదములచే పండితులచే ఇట్లు ప్రస్తుతింపబడువాడును, మునులకు ధ్యేయమైనవాడును అగు ఆ పరమాత్మయే భక్తులకు హితమునుగూర్చుటకై దశరథపుత్రుడుగా, అయోధ్యాపతియైన శ్రీరామచంద్రుడుగా అవతరించెను. (దో॥ 118)

చౌ- కాసీఁ మరత జంతు అవలోకీ। జాసు నామ బల కరఉఁ బిసోకీ ॥
సోఇ ప్రభు మోర చరాచర స్వామీ। రఘుబర సబ ఉర అంతరజామీ ॥ 1 ॥
బిబసహుఁ జాసు నామ నర కహహీఁ। జనమ అనేక రచిత అఘ దహహీఁ ॥
సాదర సుమిరన జే నర కరహీఁ। భవ బారిధి గోపద ఇవ తరహీఁ ॥ 2 ॥
రామ సో పరమాతమా భవానీ। తహఁ భ్రమ అతి అబిహిత తవ బానీ ॥
అస సంసయ ఆనత ఉర మాహీఁ। గ్యాన బిరాగ సకల గున జాహీఁ ॥ 3 ॥
సుని సివ కే భ్రమ భంజన బచనా। మిటి గై సబ కుతరక కై రచనా ॥
భఇ రఘుపతి పద ప్రీతి ప్రతీతీ। దారున అసంభావనా బీతీ ॥ 4 ॥

కాశీలో మరణించు ఏ ప్రాణినైనను నేను(శివుడు) రఘువరునినామమహిమచేత ముక్తునిగా జేయుదును. ఈ చరాచరజగత్తునకు ఆయన ప్రభువు. సర్వహృదయములను ఎఱిగినవాడు. యాదృచ్ఛికముగనైనను మనుష్యులు ఆయననామస్మరణచేసినచో అనేకజన్మలసంచితపాపములును దగ్ధములగును. భక్తితో ధ్యానించువారు సంసారసముద్రమును గోష్పాదసదృశమైన దానినిగా సులభముగా దాటగలరు. భవానీ! ఆ పరబ్రహ్మయే శ్రీరామచంద్రుడు. ఆయనవిషయమున ఎట్టి సందేహములకును తావులేదు. సందేహపడువానిమనస్సునుండి జ్ఞానవైరాగ్యాది గుణములన్నియు తొలగిపోవును.'' భ్రమ నివారకములైన శివుని మాటలను విని, పార్వతీదేవి యొక్క సందేహములన్నియును తొలగిపోయెను. ఊహాజనితదారుణసంశయములు, తర్కవితర్కములు మటుమాయమయ్యెను. శ్రీరాముని పాదపద్మములయందు ఆమెకు భక్తి విశ్వాసములు ఇనుమడించెను. (చౌ॥ 1-4)

దో-పుని పుని ప్రభు పద కమల గహి, జోరి పంకరుహ పాని।
బోలీఁ గిరిజా బచన బర, మనహుఁ ప్రేమ రస సాని ॥ 119 ॥

శివునిపాదపద్మములకు మ్రొక్కి తనకరకమలములతో అంజలి ఘటించి, పార్వతీదేవి అమృతమయవాక్కులను ఇట్లు పలికెను. (దో॥ 119)

చౌ- ససి కర సమ సుని గిరా తుమ్హారీ। మిటా మోహ సరదాతప భారీ ॥
తుమ్హ కృపాల సబు సంసఉ హరేఊ। రామ స్వరూప జాని మోహి పరేఊ ॥ 1 ॥
నాథ కృపాఁ అబ గయఉ బిషాదా। సుఖీ భయఉఁ ప్రభు చరన ప్రసాదా ॥
అబ మోహి ఆపని కింకరి జానీ। జదపి సహజ జడ నారి అయానీ ॥ 2 ॥
ప్రథమ జో మైఁ పూఛా సోఇ కహహూ। జౌఁ మో పర ప్రసన్న ప్రభు అహహూ ॥
రామ బ్రహ్మ చినమయ అబినాసీ। సర్బ రహిత సబ ఉర పుర బాసీ ॥ 3 ॥
నాథ ధరేఉ నరతను కెహి హేతూ। మోహి సముఝాఇ కహహు బృషకేతూ ॥
ఉమా బచన సుని పరమ బినీతా। రామకథా పర ప్రీతి పునీతా ॥ 4 ॥

ఓ కృపానిధీ! మీ చల్లని మాటలు శరచ్చంద్ర కిరణములవలె ఆహ్లాదకరములు. అజ్ఞానజనితమైన నా మోహము శరదాతపము వంటిది. శరదృతువు నందు చల్లని చంద్రికలచే తాపము ఉపశమించినట్లు మీ శీతలవచనములచే నా మోహము తొలగిపోయినది.(1) మీరు నా సంశయములనన్నింటిని నివృత్తి చేసితిరి. ఇప్పుడు శ్రీరాముని యథార్థస్వరూపము తెలిసినది. నాథా! మీ దయవలన నా విషాదము దూరమైనది. మీ అనుగ్రహముచే నాకు సుఖశాంతులు లభించినవి. నన్ను మీ దాసురాలినిగా భావించి, నాయెడ ప్రసన్నభావము గలవారై, స్త్రీసహజచాపల్యముచే నేనడుగుచున్న ఈ ప్రశ్నకు సమాధానమును తెల్పుడు. శ్రీరాముడు పరబ్రహ్మ, జ్ఞానస్వరూపుడు, అవ్యయుడు, నిర్మలుడు, సర్వహృదయాంతర్యామి. ఓ వృషభధ్వజా! ఆయన మానుషరూపమును ఏల దాల్చెనో విశదీకరింపుడు? పార్వతీదేవియొక్క సవినయవచనములను ఆలకించి, శ్రీరామ వృత్తాంతమునెడ ఆమెకు గల మక్కువను గమనించి, (చౌ॥ 1-4)

దో-హియఁ హరషే కామారి తబ, సంకర సహజ సుజాన ।
బహు బిధి ఉమహి ప్రసంసి పుని, బోలే కృపానిధాన ॥ 120 (క) ॥

జ్ఞానస్వరూపుడు, కామారి, కృపాళువుఐన శివుడు మనస్సులోఆనందించి, బహువిధముల ఆమెను ప్రశంసించుచు ఇట్లు పలికెను. (దో॥ 120. క)

నవాహ్నికపారాయణము - మొదటి విరామము
మాసపారాయణము నాల్గవ విరామము

శ్రీరామావతార రహస్యము

సో- సును సుభ కథా భవాని, రామచరితమానస బిమల ।
కహా భుసుండి బఖాని, సునా బిహగ నాయక గరుడ ॥120 (ఖ) ॥
సో సంబాద ఉదార, జెహి బిధి భా ఆగేఁ కహబ ।
సునహు రామ అవతార, చరిత పరమ సుందర అనఘ ॥ 120 (గ) ॥
హరి గున నామ అపార, కథా రూప అగనిత అమిత ।
మైఁ నిజ మతి అనుసార, కహఉఁ ఉమా సాదర సునహు ॥ 120 (ఘ) ॥

ఓ భవానీ! శ్రీరామచరిత మానసమనెడి నిర్మలమైన, శుభంకరమైన కథను వినుము. మొదట దీనిని కాకభుశుండిముని పక్షిరాజైన గరుత్మంతునకు చెప్పెను. వారిసంవాదమునుగూర్చి ముందు చెప్పెదను. మొదట రామావతారమునుగూర్చి వినుము. అది అతిసుందరము, పాపనాశకము. శ్రీహరిగుణములు, నామములు, కథలు, రూపములు అసంఖ్యాకములు, అపారములు. ఐనను యథాశక్తిగా తెల్పెదను. సాదరముగా వినుము. (సో॥ 120. ఖ,గ,ఘ)

1) ఆశ్వయుజమాసమున చిత్తకార్తెలో సూర్యకిరణ తాపము అధికముగా ఉండును దానిని 'శరదాతపము' అని యందురు. రాత్రి వేళలో వెన్నెల ప్రభావమున అది చల్లబడును.

చౌ- సును గిరిజా హరిచరిత సుహాఏ। బిపుల బిసద నిగమాగమ గాఏ ॥
హరి అవతార హేతు జెహి హోఈ। ఇదమిత్థం కహి జాఇ న సోఈ ॥ 1 ॥
రామ అతర్క్య బుద్ధి మన బానీ। మత హమార అస సునహి సయానీ ॥
తదపి సంత ముని బేద పురానా। జస కఛు కహహిఁ స్వమతి అనుమానా ॥ 2 ॥
తస మైఁ సుముఖి సునావఉఁ తోహీ। సముఝి పరఇ జస కారన మోహీ ॥
జబ జబ హోఇ ధరమ కై హానీ। బాఢహిఁ అసుర అధమ అభిమానీ ॥ 3 ॥
కరహిఁ అనీతి జాఇ నహిఁ బరనీ। సీదహిఁ బిప్ర ధేను సుర ధరనీ ॥
తబ తబ ప్రభు ధరి బిబిధ సరీరా। హరహిఁ కృపానిధి సజ్జన పీరా ॥ 4 ॥

గిరిజా! మనోహరమైన, విస్తృతమైన, ఉజ్జ్వలమైన శ్రీహరిచరితములను నిగమాగమములు ప్రస్తుతించినవి. బుద్ధిమంతురాలా! శ్రీహరిఅవతారములకు కారణములను ఇదమిత్థముగా చెప్పలేము. వాటికి కారణములు అనేకములు. శ్రీరాముడు వాఙ్మనోబుద్ధులకు అందని వాడు. ఐనను సత్పురుషులు, మునులు తమతమ ప్రజ్ఞలను అనుసరించి శ్రీరాముని స్తుతించిరి. వేదములును, పురాణములును ప్రస్తుతించినవి. ఓ సుముఖీ! ధర్మమునకు గ్లాని ఏర్పడినప్పుడును, నీచులు, అసురులు, గర్వోన్మత్తులు విజృంభించి, చెప్పుటకువీలులేని అధర్మకార్యములకు పాల్పడినప్పుడును, బ్రాహ్మణులు, గోవులు, దేవతలు దుఃఖములకు లోనైనప్పుడును, భూభారము పెఱిగినప్పుడును కృపాళువైన శ్రీహరి ఆయా అవతారములను ధరించి, సాధు జనుల దుఃఖములను తొలగించుచుండును. (చౌ॥ 1-4)

దో- అసుర మారి థాపహిఁ సురన్హ, రాఖహిఁ నిజ శ్రుతి సేతు ।
జగ బిస్తారహిఁ బిసద జస, రామ జన్మ కర హేతు ॥ 121 ॥

హరి రాక్షసులను సంహరించి, దేవతలను రక్షించును. వేదమర్యాదలను కాపాడును. లోకములోతన ఉజ్జ్వలకీర్తిని విస్తరింప జేయును. ఇట్టి కారణములతో గూడినదే రామావతారము గూడా. (దో॥ 121)

చౌ- సోఇ జస గాఇ భగత భవ తరహీఁ। కృపాసింధు జన హిత తను ధరహీఁ ॥
రామ జనమ కే హేతు అనేకా। పరమ బిచిత్ర ఏక తేఁ ఏకా ॥ 1 ॥
జనమ ఏక దుఇ కహఉఁ బఖానీ। సావధాన సును సుమతి భవానీ ॥
ద్వారపాల హరి కే ప్రియ దోఊ। జయ అరు బిజయ జాన సబ కోఊ ॥ 2 ॥
బిప్ర శ్రాప తేఁ దూనఉ భాఈ। తామస అసుర దేహ తిన్హ పాఈ ॥
కనకకసిపు అరు హాటక లోచన। జగత బిదిత సురపతి మద మోచన ॥ 3 ॥
బిజఈ సమర బీర బిఖ్యాతా। ధరి బరాహ బపు ఏక నిపాతా ॥
హోఇ నరహరి దూసర పుని మారా। జన ప్రహలాద సుజస బిస్తారా ॥ 4 ॥

ఈ విధముగా భక్తులు ఆయనయశోవైభవములను కీర్తించి, సంసార సాగరమును దాటుదురు. దయానిధియైన శ్రీహరి తనభక్తులహితమునకై అవతారములను దాల్చును. శ్రీరామజననమునకు పెక్కుకారణములు కలవు. ఒకదాని కంటె మఱియొకటి అద్భుతమైనది. భవానీ! ఆ కారణములలో ఒకటి రెండింటినిగూర్చి తెలిపెదను. శ్రీహరికి

జయ-విజయులు అను ఇద్దఱు ప్రియమైన ద్వారపాలకులుండిరనుట సర్వవిదితము. సనకాది మునుల శాపకారణమున వీరు తామసస్వభావులైన రాక్షసులుగా జన్మించిరి. వారి పేర్లు హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు. వారు సురపతియైన ఇంద్రునిగూడ జయించి, వీరులుగా ప్రసిద్ధి కెక్కిరి. హిరణ్యాక్షుని వధించుటకు శ్రీహరి వరాహావతారమును దాల్చెను. నరసింహావతారమున హిరణ్యకశిపుని వధించి, భక్తప్రహ్లాదునికీర్తిని వ్యాపింప జేసెను. (చౌ॥ 1-4)

దో- భఏ నిసాచర జాఇ తెఇ, మహాబీర బలవాన ।
కుంభకరన రావన సుభట, సుర బిజఈ జగ జాన ॥ 122 ॥

వారే మఱల రావణకుంభకర్ణులు-అనుపేర్లతో మహావీరులైన రాక్షసులుగా జన్మించిరి. వారు గొప్ప యోధులై దేవతలను గూడ జయించిరి. ఇది లోకవిదితము. (దో॥ 122)

చౌ- ముకుత న భఏ హతే భగవానా । తీని జనమ ద్విజ బచన ప్రవానా ॥
ఏక బార తిన్హ కే హిత లాగీ । ధరెఉ సరీర భగత అనురాగీ ॥ 1 ॥
కస్యప అదితి తహాఀ పితు మాతా । దసరథ కౌసల్యా బిఖ్యాతా ॥
ఏక కలప ఏహి బిధి అవతారా । చరిత పవిత్ర కిఏ సంసారా ॥ 2 ॥
ఏక కలప సుర దేఖి దుఖారే । సమర జలంధర సన సబ హారే ॥
సంభు కీన్హ సంగ్రామ అపారా । దనుజ మహాబల మరఇ న మారా ॥ 3 ॥
పరమ సతీ అసురాధిప నారీ । తెహిఀ బల తాహి న జితహిఀ పురారీ ॥ 4 ॥

సనకాదులశాపకారణమున జయ-విజయులు రాక్షసులుగా మూడు జన్మలెత్తవలసి యుండెను. కనుక హిరణ్యాక్ష, హిరణ్య కశిపులను భగవానుడు స్వయముగా సంహరించినను ఆ జన్మతో వారికి శాపవిముక్తి కలుగ లేదు. ప్రతిపర్యాయము తనభక్తులపైగల అనురాగమువలన భగవానుడు అవతారములను ఎత్తుచు వచ్చెను. ఒక అ(వామనా)వతారములో అదితి కశ్యపులు ఆయనకు తలిదండ్రులు. వారే రామావతారమున కౌసల్యాదశరథులు. ఒక కల్పములో ఈ విధముగా అవతారములనెత్తి భగవంతుడు జగత్తులో తన అద్భుత లీలలను ప్రకటించుచు వచ్చెను. మఱొక కల్పమున జలంధరుడను రాక్షసుడు దేవతలనందఱిని యుద్ధములో ఓడించెను. వారిఆపదలను నివారించుటకై మహేశ్వరుడుగూడ పెక్కుమాఱులు ఆతనితో భయంకరముగా పోరాడెను. కాని మహాశక్తిమంతుడైన ఆ రాక్షసుని వధింపలేకపోయెను. ఆ రాక్షసుని భార్యయైన బృందపాతివ్రత్య మహిమవలన త్రిపురాసుర సంహారియైన శివుడుగూడ వానిని వధింప లేకపోయెను. (చౌ॥ 1-4)

దో-ఛల కరి టారెఉ తాసు బ్రత, ప్రభు సుర కారజ కీన్హ ।
జబ తెహిఀ జానెఉ మరమ తబ, శ్రాప కోప కరి దీన్హ॥ 123 ॥

ఒక కపటోపాయముచే విష్ణుమూర్తి ఆమెపాతివ్రత్యమును భంగపఱచి దేవతలను కాపాడెను. ఈమోసమును గ్రహించినబృంద కుపితయై విష్ణువును శపించెను. (దో॥ 123)

చౌ- తాసు శ్రాప హరి దీన్హ ప్రమానా । కౌతుకనిధి కృపాల భగవానా ॥
తహాఀ జలంధర రావన భయఊ । రన హతి రామ పరమ పద దయఊ ॥ 1 ॥

ఏక జనమ కర కారన ఏహా। జెహి లగి రామ ధరీ నరదేహా ॥
ప్రతి అవతార కథా ప్రభు కేరీ। సును ముని బరనీ కబిన్హ ఘనేరీ ॥ 2 ॥
నారద శ్రాప దీన్హ ఏక బారా। కలప ఏక తెహి లగి అవతారా ॥
గిరిజా చకిత భఈం సుని బానీ। నారద బిష్నుభగత పుని గ్యానీ ॥ 3 ॥
కారన కవన శ్రాప ముని దీన్హా। కా అపరాధ రమాపతి కీన్హా ॥
యహ ప్రసంగ మొహి కహహు పురారీ। ముని మన మోహ ఆచరజ భారీ ॥ 4 ॥

లీలావిలాసుడు, కృపాళువు ఐన శ్రీహరి ఆమెశాపమును అంగీకరించెను. ఆ జలంధరుడే మఱొకకల్పమున రావణుడై జన్మించెను. శ్రీరాముడు యుద్ధమున ఆతనిని వధించి, వానికి మోక్షమును ప్రసాదించెను. శ్రీరాముడు మానవుడుగా అవతరించుటకు ఇదియొక కారణము. భరద్వాజా! వినుము. ప్రతి అవతారగాథను కవులు అనేకవిధములుగా గానముచేసిరి. శ్రీహరి మానవుడుగా అవతరించుటకు నారదునిశాపముగూడ ఒకకారణము. ఈ మాట వినగానే పార్వతీదేవి చకితురాలయ్యెను. "ఓ త్రిపురారీ! నారదుడు విష్ణు భక్తుడు, జ్ఞాని. అట్టి దేవర్షి భగవంతుని ఎందులకు శపించెను? లక్ష్మీపతి చేసిన అపరాధమేమి? ఆ గాథను విపులముగా తెల్పుడు. మునీశ్వరుని మనస్సుకూడ మోహావేశమునకు లోనగుట ఆశ్చర్యకరముగదా!" అని పలికెను. (చౌ॥ 1-4)

నారదుని మోహము

దో-బోలే బిహసి మహేస తబ, గ్యానీ మూఢ న కోఇ।
జెహి జస రఘుపతి కరహిం జబ, సో తస తెహి ఛన హోఇ ॥ 124 (క) ॥

శివుడు నవ్వి ఇట్లనెను. "ఎవ్వడును జ్ఞానియు కాడు, మూఢుడును కాడు. శ్రీరఘునాథునిసంకల్పానుసారమే అన్నియు జరుగుచుండును. (దో॥ 124. క)

సో-కహఉం రామ గున గాథ, భరద్వాజ సాదర సునహు।
భవ భంజన రఘునాథ, భజు తులసీ తజి మాన మద ॥ 124 (ఖ) ॥

ఓ భరద్వాజా! శ్రీరాముని గుణగణములనుగూర్చి తెల్పెదను. సాదరముగా వినుము. తులసీదాసు చెప్పుచున్నాడు. మనసా! గర్వమును, స్వాభిమానమును వీడి, శ్రీ రఘునాథుని శరణుపొందుము. ఆయన నిన్ను ఈ భవసాగరమును దాటించును. (సో॥ 124. ఖ)

చౌ- హిమగిరి గుహా ఏక అతి పావని। బహ సమీప సురసరీ సుహావని ॥
ఆశ్రమ పరమ పునీత సుహావా। దేఖి దేవరిషి మన అతి భావా ॥ 1 ॥
నిరఖి సైల సరి బిపిన బిభాగా। భయఉ రమాపతి పద అనురాగా ॥
సుమిరత హరిహి శ్రాప గతి బాధీ। సహజ బిమల మన లాగి సమాధీ ॥ 2 ॥
ముని గతి దేఖి సురేస డెరానా। కామహి బోలి కీన్హ సనమానా ॥
సహిత సహాయ జాహు మమ హేతూ। చలేఉ హరషి హియం జలచరకేతూ ॥ 3 ॥

సునాసీర మన మహుఁ అసి త్రాసా। చహత దేవరిషి మమ పుర బాసా ॥
జే కామీ లోలుప జగ మాహీఁ। కుటిల కాక ఇవ సబహి డెరాహీఁ ॥ 4 ॥

హిమాలయ పర్వతమునందు అతి పవిత్రమైన గుహయొకటి గలదు. అది మిక్కిలిమనోజ్ఞము. దానిసమీపమున నిర్మలమైనగంగానది ప్రవహించుచుండును. అట్టి పవిత్రస్థలమునుజూచిన దేవర్షి నారదునిమనస్సు ఆహ్లాదభరిత మాయెను. ఆ పర్వతశిఖరములను, నదులను, వనములను చూచిన నారదమహర్షిలో శ్రీహరిభక్తి పెల్లుబికెను. భగవన్నామస్మరణవలన దక్షునిశాపమునుండి ("ఎచ్చటను నిలుకడలేక నీవు త్రిలోకసంచారమును చేయుచుందువుగాక" అనునది దక్షుని శాపము, దానినుండి) నారదుడు విముక్తుడాయెను. అతడు సమాధిలో మునిగి యుండెను. ఆ ముని యొక్క తపోనిమగ్న స్థితిని గుర్తించి, దేవేంద్రుడు భయపడెను. తపఃప్రభావముచే అతడు తన స్వర్గమును ఆక్రమించునేమో యని భీతిల్లెను. వెంటనే మన్మథుని రప్పించి, ఆదరసత్కారములను కావించి "నా మేలుకొఱకు నీవు నారదునితపస్సును భంగపఱచుము." అని పలికెను. ప్రపంచములో కామలోభ ప్రవృత్తులు గలవారు కాకులవలె ఎల్లప్పుడు ఇతరులను జూచి భయపడుచుండుట సహజము గదా! (చౌ॥ 1-4)

దో-సూఖ హాడ లై భాగ సఠ, స్వాన నిరఖి మృగరాజ।
ఛీని లేఇ జని జాన జడ, తిమి సురపతిహి న లాజ॥ 125 ॥

ఎండినఎముకను కొఱుకుచున్న ఒక తెలివిమాలినకుక్క సింహమును గాంచి, ఆ సింహము తననుండి ఆయెముకను లాగుకొనునేమోయని భయపడి, దానిని నోటగఱచుకొని పాఱిపోవును. దేవేంద్రుడు భయపడుట గూడ అట్టిదియే. (దో॥ 125)

చౌ- తెహి ఆశ్రమహిఁ మదన జబ గయఊ। నిజ మాయాఁ బసంత నిరమయఊ ॥
కుసుమిత బిబిధ బిటప బహురంగా। కూజహిఁ కోకిల గుంజహిఁ భృంగా ॥ 1 ॥
చలీ సుహావని త్రిబిధ బయారీ। కామ కృసాను బఢావనిహారీ ॥
రంభాదిక సురనారి నబీనా। సకల అసమసర కలా ప్రబీనా ॥ 2 ॥
కరహిఁ గాన బహు తాన తరంగా। బహుబిధి క్రీడహిఁ పాని పతంగా ॥
దేఖి సహాయ మదన హరషానా। కీన్హేసి పుని ప్రపంచ బిధి నానా ॥ 3 ॥
కామ కలా కఛు మునిహి న బ్యాపీ। నిజ భయఁ డరెఉ మనోభవ పాపీ ॥
సీమ కి చాఁపి సకఇ కొఉ తాసూ। బడ రఖవార రమాపతి జాసూ ॥ 4 ॥

నారదుని ఆశ్రమమునకు చేరి, మన్మథుడు వసంతమును సృష్టించెను. వృక్షములపై చిత్రవిచిత్రములగుపూవులు వికసించెను. కోకిలలు పంచమస్వరమును వినిపించెను. తుమ్మెదలు రొద చేయసాగెను. కామాగ్నిని రగిలింపజేయు శీతలమందసుగంధపవనములు వీచసాగెను. నవయువతులు, కామ కేళిలో ప్రవీణలైన రంభాది-అప్సరసలు అనేకరాగములలో పాటలు పాడిరి. కందుకాది వివిధ క్రీడలు సల్పిరి. మదనుడు తన సహాయకులను జూచి, సంతసించెను. అనేక-ఉపాయములను పన్నెను. నారదుని ముందర తనకపటోపాయములు పనిచేయకపోవుటచే మన్మథుడు భయపడెను. శ్రీహరి రక్షణలో ఉన్నవారి హద్దులను ఎవరు భంగపఱచ గలరు? (చౌ॥ 1-4)

దో-సహిత సహాయ సభీత అతి, మాని హారి మన మైన।
గహేసి జాఇ ముని చరన తబ, కహి సుఠి ఆరత బైన ॥ 126 ॥

మన్మథుడు తనఓటమిని అంగీకరించి, తనసహాయకులతోపాటు నారదుని పాదములపై బడి వినయముతోప్రార్థించెను. (దో॥ 126)

చౌ- భయఉ న నారద మన కఛు రోషా। కహి ప్రియ బచన కామ పరితోషా ॥
నాఇ చరన సిరు ఆయసు పాఈ। గయఉ మదన తబ సహిత సహాఈ ॥ 1 ॥
ముని సుసీలతా ఆపని కరనీ। సురపతి సభాఀ జాఇ సబ బరనీ ॥
సుని సబ కేఀ మన అచరజు ఆవా। మునిహి ప్రసంసి హరిహి సిరు నావా ॥ 2 ॥
తబ నారద గవనే సివ పాహీఀ। జితా కామ అహమితి మన మాహీఀ ॥
మార చరిత సంకరహి సునాఏ। అతిప్రియ జాని మహేస సిఖాఏ ॥ 3 ॥
బార బార బినవఉఀ ముని తోహీ। జిమి యహ కథా సునాయహు మోహీ ॥
తిమి జని హరిహి సునావహు కబహూఀ। చలేహుఀ ప్రసంగ దురాఏహు తబహూఀ ॥ 4 ॥

నారదుని మనస్సులో కోపము ఏమాత్రము లేదు. పైగా అతడు ప్రియవచనములతో మన్మథుని ఓదార్చెను. మన్మథుడు ఆయనపాదములకుమ్రొక్కి సెలవుగైకొని సపరివారముగా వెళ్లిపోయెను. అతడు దేవేంద్రునిసభకు వెళ్లి, తన ప్రయత్నవైఫల్యములను, నారదుని తపోనిష్ఠాగరిమనుగూర్చి వివరించెను. అందఱును ఆశ్చర్య పడి, నారదుని గొప్పదనమును పొగడిరి. శ్రీహరికి ప్రణమిల్లిరి. కాముని జయించితిననుగర్వముతోగూడిననారదుడు పరమశివునికడకు వెళ్లి, ఆయనసమక్షమున తనస్వాతిశయమును ప్రకటించెను. పరమశివుడాయనను మందలించుచు ఇట్లనెను. "ఓ మునీ! స్వాతిశయముతోగూడిన నీ కామవిజయ గాథను ఎన్నడును విష్ణుమూర్తికడ ప్రస్తావింప వద్దు. సందర్భము వచ్చినను దానిని దాచియుంచుము. (చౌ॥ 1-4)

దో-సంభు దీన్హ ఉపదేస హిత, నహిఀ నారదహి సోహాన।
భరద్వాజ కౌతుక సునహు, హరి ఇచ్ఛా బలవాన ॥ 127 ॥

శివుని హితవచనములు నారదుని చెవికెక్కలేదు. ఓ భరద్వాజా! అనంతరము జరిగిన వినోద గాథను తెలిపెదను వినుము. శ్రీహరి సంకల్పము బలీయమైనది. (దో॥ 127)

చౌ- రామ కీన్హ చాహహిఀ సోఇ హోఈ। కరై అన్యథా అస నహిఀ కోఈ ॥
సంభు బచన ముని మన నహిఀ భాఏ। తబ బిరంచి కే లోక సిధాఏ ॥ 1 ॥
ఏక బార కరతల బర బీనా। గావత హరి గున గాన ప్రబీనా ॥
ఛీరసింధు గవనే మునినాథా। జహఀ బస శ్రీనివాస శ్రుతిమాథా ॥ 2 ॥
హరషి మిలే ఉఠి రమానికేతా। బైఠే ఆసన రిషిహి సమేతా ॥
బోలే బిహసి చరాచర రాయా। బహుతే దినన కీన్హి ముని దాయా ॥ 3 ॥

కామ చరిత నారద సబ భాషే। జద్యపి ప్రథమ బరజి సివఁ రాఖే ॥
అతి ప్రచండ రఘుపతి కై మాయా। జెహి న మోహ అస కో జగ జాయా ॥ 4 ॥

శ్రీరాముని సంకల్పమే నెఱవేఱును. దానికి విరుద్ధముగా ఎన్నడును, ఏమియు జరుగదు. శివుని సూచనను పెడచెవిన బెట్టి, నారదుడు బ్రహ్మలోకమునకు వెడలెను. పిమ్మట ఆ గానకళావిశారదుడు మహతీనాదముతో శ్రీహరిని కీర్తించుచు, వేదశిరోభూషణుడైన శ్రీమహావిష్ణువు నివసించుక్షీరసాగరమును జేరెను. లక్ష్మీపతి లేచి, ఎదురేగి దరహాసముతో నారదుని ఆహ్వానించి, "మునీశ్వరా! చాలాకాలమునకు విచ్చేసితిరి." అని పలికెను. శివుడు వారించినను లెక్కింపక తన కామవిజయగాథను విష్ణువునకు వర్ణించి చెప్పెను. శ్రీరఘునాథునిమాయ అనుల్లంఘ్యము. దానికి లోనుకానివారు ఈ ప్రపంచమున ఉండరు. (చౌ॥ 1-4)

దో-రూఖ బదన కరి బచన మృదు, బోలే శ్రీభగవాన।
తుమ్హరే సుమిరన తేఁ మిటహిఁ, మోహ మార మద మాన॥ 128 ॥

శ్రీమహావిష్ణువు ఉదాసీనభావముతో విని, మృదుమధురముగా నారదునితో ఇట్లు పల్కెను. "మునీశ్వరా! మిమ్ము స్మరించినంత మాత్రముననే జనుల మోహము, మదము, కామము, అభిమానము మున్నగునవి అన్నియును దూరమగును. ఇంక మీ విషయము చెప్పనేల? (దో॥ 128)

చౌ- సును ముని మోహ హోఇ మన తాకేఁ। గ్యాన బిరాగ హృదయ నహిఁ జాకేఁ ॥
బ్రహ్మచరజ బ్రత రత మతిధీరా। తుమ్హహి కి కరఇ మనోభవ పీరా ॥ 1 ॥
నారద కహెఉ సహిత అభిమానా। కృపా తుమ్హారి సకల భగవానా ॥
కరునానిధి మన దీఖ బిచారీ। ఉర అంకురెఉ గరబ తరు భారీ ॥ 2 ॥
బేగి సో మైఁ డారిహఉఁ ఉఖారీ। పన హమార సేవక హితకారీ ॥
ముని కర హిత మమ కౌతుక హోఈ। అవసి ఉపాయ కరబి మైఁ సోఈ ॥ 3 ॥
తబ నారద హరి పద సిర నాఈ। చలే హృదయఁ అహమితి అధికాఈ ॥
శ్రీపతి నిజ మాయా తబ ప్రేరీ। సునహు కఠిన కరనీ తెహి కేరీ ॥ 4 ॥

"మునీశ్వరా! హృదయమున జ్ఞానవైరాగ్యములు లేనివారు మోహమునకు లోనగుదురు. మీరు బ్రహ్మచర్యవ్రతదీక్షాదక్షులు, ధీరులు. మిమ్ము మన్మథుడేమిచేయగలడు?"- నారదుడు స్వాతిశయముతో "ప్రభూ! ఇదియంతయు నీఅనుగ్రహఫలమే"- అనియనెను. దయాళువైన విష్ణువు ఆలోచించెను. "ఈ నారదుని హృదయములో దురభిమాన బీజము నాటుకొని మొలకెత్తినది. వెంటనే దానిని నిర్మూలించెదను. భక్తులను కాపాడుటయే నా వ్రతము. దీనికై ఒక సంఘటనను సృష్టించెదను.అది నారదునకు శ్రేయస్సును గూర్చును. అట్లు చేయుట నాకు లీలావిలాసము."- నారదుడు విష్ణువునకు వందన మాచరించి, అతి గర్వముతో వెళ్లిపోయెను. విష్ణువు తనమాయను ప్రేరేపించెను. ఆమాయాచర్యల ప్రాబల్యములను వినుము. (చౌ॥ 1-4)

దో-బిరచెఉ మగ మహుఁ నగర తెహిఁ, సత జోజన బిస్తార।
శ్రీనివాసపుర తేఁ అధిక, రచనా బిబిధ ప్రకార ॥ 129 ॥

విష్ణుమాయాప్రభావమున మార్గమధ్యమున వెంటనే నూఱుయోజనములవిస్తీర్ణముగల ఒకమహానగరము ఏర్పడెను. అందు నిర్మితములైన వివిధములగు భవన శోభలతో ఆ అద్భుతనగరము వైకుంఠమునుగూడ మించి పోయెను. (దో॥ 129)

చౌ- బసహిఁ నగర సుందర నర నారీ। జను బహు మనసిజ రతి తనుధారీ ॥
తెహిఁ పుర బసఇ సీలనిధి రాజా । అగనిత హయ గయ సేన సమాజా ॥ 1 ॥
సత సురేస సమ బిభవ బిలాసా। రూప తేజ బల నీతి నివాసా ॥
బిస్వమోహనీ తాసు కుమారీ। శ్రీ బిమోహ జిసు రూపు నిహారీ ॥ 2 ॥
సోఇ హరిమాయా సబ గున ఖానీ। సోభా తాసు కి జాఇ బఖానీ ॥
కరఇ స్వయంబర సో నృపబాలా। ఆఏ తహఁ అగనిత మహిపాలా ॥ 3 ॥
ముని కౌతుకీ నగర తెహిఁ గయఊ । పురబాసిన్హ సబ పూఛత భయఊ ॥
సుని సబ చరిత భూపగృహఁ ఆఏ। కరి పూజా నృప ముని బైఠాఏ ॥ 4 ॥

ఆ నగరమునగల స్త్రీపురుషులందఱును రతీమన్మథులవలె అతిసుందరులు. ఆ నగరమును 'శీలనిధి' అను రాజు పాలించుచుండెను. అతని మహాసైన్యమున అసంఖ్యాకములైన అశ్వములు, గజములు, పదాతిదళములు గలవు. ఆతని వైభవము ఇంద్ర వైభవమునకు నూఱు రెట్లు అధికముగా ఉండెను. అతడు సహజముగనే సుందరరూపము, మహాతేజస్సు, గొప్పబలము, నైతికపటుత్వము గలవాడు ఆతనికూతురు విశ్వమోహిని. ఆమె అందచందములకు లక్ష్మీదేవియు ముగ్ధురాలగును. సర్వశుభలక్షణసంపన్నయైన ఆ రాజకుమారి మహా విష్ణువు యొక్క మాయాశక్తియే. ఆమె శోభను ఎట్లు వర్ణింపగలము? ఆమెకు స్వయంవరము చాటింపబడెను. పెక్కుమంది రాజులు అందులకై విచ్చేసియుండిరి. అతికుతూహలముతో నారదుడు అచటికి వచ్చి, నగరవాసులనుండి అన్ని విషయములను తెలిసికొనెను. రాజు తనభవనమునకు విచ్చేసిననారదుని సత్కరించి, ఉచితాసనముపై కూర్చుండ బెట్టెను. (చౌ॥ 1-4)

దో- ఆని దెఖాఈ నారదహి, భూపతి రాజకుమారి।
కహహు నాథ గున దోష సబ, ఏహి కే హృదయఁ బిచారి ॥ 130 ॥

రాజు తనకుమార్తెను పిలిపించి, నారదమునికి చూపి, "ఓ మునీశ్వరా! ఈమె గుణదోషములను గూర్చి యోచించి, తెల్పుడు'' అనియనెను. (దో॥ 130)

చౌ- దేఖి రూప ముని బిరతి బిసారీ। బడీ బార లగి రహే నిహారీ ॥
లచ్ఛన తాసు బిలోకి భులానే। హృదయఁ హరష నహిఁ ప్రగట బఖానే ॥ 1 ॥
జో ఏహి బరఇ అమర సోఇ హోఈ। సమరభూమి తెహి జీత న కోఈ ॥
సేవహిఁ సకల చరాచర తాహీ। బరఇ సీలనిధి కన్యా జాహీ ॥ 2 ॥
లచ్ఛన సబ బిచారి ఉర రాఖే। కఛుక బనాఇ భూప సన భాషే ॥
సుతా సులచ్ఛన కహి నృప పాహీఁ। నారద చలే సోచ మన మాహీఁ ॥ 3 ॥

కరౌం జాఇ సొఇ జతన బిచారీ। జెహి ప్రకార మొహి బరై కుమారీ ॥

జప తప కఛు న హోఇ తెహి కాలా। హే బిధి మిలఇ కవన బిధి బాలా ॥ 4 ॥

రాజకుమారి సౌందర్యమును చూడగనే నారదునివైరాగ్యము అంతయు మాయమై పోయెను. అతడామెను తదేకదృష్టితో చూడసాగెను. ఆమెశుభలక్షణములనుగాంచి నారదుడు తననుతాను మఱచిపోయెను. వెంటనే అతడు ఆమెపై మరులుగొనెను. కానిదానిని అతడు బయటికి ప్రకటింపలేదు. తనలోతాను ఇట్లు తర్కించుకొనెను. "ఈమెను వివాహమాడినవాడు అమరుడగును. వాని జన్మధన్యము. అతడు సర్వవిజేత. రణరంగమున ఆతనిని ఎవ్వరును జయింప జాలరు. ఈమె వరించిన వానికి చరాచర ములన్నియును సేవలొనర్చును." నారదుడు ఈ విధముగా ఆమెశుభలక్షణములను అన్నింటిని మనస్సున తర్కించుకొని, మురిసి పోయెను. బయటికి ఆమె లక్షణములలో కొన్నింటిని మాత్రమే తెల్పుచు, "ఈమె చాలా అదృష్టవంతురాలు" అని చెప్పి, వెళ్లి పోయెను. పిదప అతడు తనలోతాను ఇట్లు ఆలోచించుకొనసాగెను. ఈ రాజకుమారి నన్ను వరించునట్లు చూచెదను. జపతపములకు ఇది సమయముగాదు. "విధాతా! ఈ కన్య నన్ను వరించునుపాయమేమి?" (చౌ॥ 1-4)

దో- ఎహి అవసర చాహిఅ పరమ, సోభా రూప బిసాల।
జో బిలోకి రీఝై కుఅఁరి, తబ మేలై జయమాల ॥ 131 ॥

ఈ సమయమున నేను మిక్కిలిసుందరునిగా రూపొందవలెను. రాజకుమారి నన్ను జూచి, తన వరమాలను నామెడలోనే వేయవలెను. (దో॥ 131)

చౌ- హరి సన మాగౌం సుందరతాఈ। హోఇహి జాత గహరు అతి భాఈ ॥

మోరేం హిత హరి సమ నహిం కోఊ। ఎహి అవసర సహాయ సొఇ హోఊ ॥ 1 ॥

బహుబిధి బినయ కీన్హి తెహి కాలా। ప్రగటెఉ ప్రభు కౌతుకీ కృపాలా ॥

ప్రభు బిలోకి ముని నయన జుడానే। హోఇహి కాజు హిఏం హరషానే ॥ 2 ॥

అతి ఆరతి కహి కథా సునాఈ। కరహు కృపా కరి హోహు సహాఈ ॥

ఆపన రూప దేహు ప్రభు మోహీ। ఆన భాంతి నహిం పావౌం ఓహీ ॥ 3 ॥

జెహి బిధి నాథ హోఇ హిత మోరా। కరహు సో బేగి దాస మైం తోరా ॥

నిజ మాయా బల దేఖి బిసాలా। హియం హఁసి బోలే దీనదయాలా ॥ 4 ॥

"ఈక్షణముననే శ్రీహరి కడకు వెళ్లి, ఆయనసౌందర్యమును నాకిమ్మని ప్రార్థించెదను. కాని అచటికి వెళ్లుటకు చాలా సమయము పట్టును. ఆ హరితప్ప నాకు హితమొనర్చువారు మఱియొకరు ఎవ్వరును లేరు. ఈ సమయమున నాకు ఆయనయే దిక్కు." అని భావించి, నారదుడు శ్రీహరిని అనేక విధముల ప్రార్థించెను. లీలామయుడు, కృపాళువు ఐన నారాయణుడు తత్క్షణమే ప్రత్యక్షమాయెను. ఆ ప్రభువును గాంచి మునీశ్వరుడు మిక్కిలి సంతసించెను. ఆనందముతో అతని కన్నులు చెమ్మగిల్లెను. తన కోరిక తప్పక నెరవేరునని దృఢముగా నమ్మెను. తనకు సహాయపడుమని అత్యంత దీనుడై అతడు విష్ణుమూర్తిని వేడుకొనెను. "మీ సౌందర్యమును నాకు ప్రసాదింపుడు. నేను ఆమెను తప్పక వివాహమాడవలెను. ప్రభూ! నాకు త్వరగా మేలు చేయుడు. నేను మీదాసుడను. నాకు హితము కల్గునట్లు అనుగ్రహింపుడు." దీనదయాళువైన శ్రీమహావిష్ణువు తనమాయాప్రభావమును జూచి, నవ్వి ఇట్లనెను. (చౌ॥ 1-4)

దో-జెహి బిధి హోఇహి పరమ హిత, నారద సునహు తుమ్హార ।
సోఇ హమ కరబ న ఆన కఛు, బచన న మృషా హమార ॥ 132 ॥

ఓ నారద మహర్షీ! నీకు పరమహితమైనదానిని తప్పకచేయగలను. మఱొక విధముగా చేయను. నామాట ఎన్నడును అసత్యము గాదు. (దో॥ 132)

చౌ- కుపథ మాగ రుజ బ్యాకుల రోగీ । బైద న దేఇ సునహు ముని జోగీ ॥
ఏహి బిధి హిత తుమ్హార మైఁ ఠయఊ । కహి అస అంతరహిత ప్రభు భయఊ ॥ 1 ॥
మాయా బిబస భఏ ముని మూఢా । సముఝీ నహిఁ హరి గిరా నిగూఢా ॥
గవనే తురత తహాఁ రిషిరాఈ । జహాఁ స్వయంబర భూమి బనాఈ ॥ 2 ॥
నిజ నిజ ఆసన బైఠే రాజా । బహు బనావ కరి సహిత సమాజా ॥
ముని మన హరష రూప అతి మోరేఁ । మోహి తజి ఆనహి బరిహి న భోరేఁ ॥ 3 ॥
ముని హిత కారన కృపానిధానా । దీన్హ కురూప న జాఇ బఖానా ॥
సో చరిత్ర లఖి కాహుఁ న పావా । నారద జాని సబహిఁ సిర నావా ॥ 4 ॥

"మునీశ్వరా! వినుము. ఒక వ్యాకులుడైనరోగి తనకు హానికరమైన ఆహారమును అడిగినచో వైద్యుడు దానిని ఇయ్యడు. అట్లే నేను నీకు హితమును గూర్చుటకే నిశ్చయించితిని." అనిచెప్పి, శ్రీహరి అచటినుండి అంతర్ధానమయ్యెను. మాయామోహితుడైన నారదుడు శ్రీహరివచనముల అంతరార్థమును గ్రహింపలేక పోయెను. పిమ్మట అతడు స్వయంవర మంటపమునకు చేరెను. చక్కగా అలంకృతులైన రాజన్యులెల్లరును సపరివారముగా విచ్చేసి, సముచితాసనములపై ఆసీనులైయుండిరి. మహర్షి తనలో తాను ఉప్పొంగి పోవుచుండెను. "నా రూపలావణ్యములను జూచిన రాకుమారి నన్నే వరించును. ఇతరులను వరింపదు." అని తలంచుకొనుచుండెను. మహర్షిహితమునుగోరి భగవంతుడు అతనిని కురూపిగా మార్చెను. కాని ఎవ్వరును ఆతనిమార్పును గమనింపనేలేదు. నారదుడనియే భావించి, అందఱును ఆయనకు మ్రొక్కుచు ఉండిరి. (చౌ॥ 1-4)

దో-రహే తహాఁ దుఇ రుద్ర గన, తే జానహిఁ సబ భేఉ ।
బిప్రబేష దేఖత ఫిరహిఁ, పరమ కౌతుకీ తేఉ ॥ 133 ॥

అచ్చట శివునిప్రమథగణములలోనివారు ఇద్దఱుండిరి. వారికి ఈ రహస్యమంతయును తెలిసియుండెను. వారు బ్రాహ్మణ వేషములలో సంచరించుచు ఈ వినోదమును చూచుచు ఆనందించుచుండిరి. (దో॥ 133)

చౌ- జెహిఁ సమాజ బైఠే ముని జాఈ । హృదయఁ రూప అహమితి అధికాఈ ॥
తహఁ బైఠే మహేస గన దోఊ । బిప్రబేష గతి లఖఇ న కోఊ ॥ 1 ॥
కరహిఁ కూటి నారదహి సునాఈ । నీకి దీన్హి హరి సుందరతాఈ ॥
రీఝిహి రాజకుఅఁరి ఛబి దేఖీ । ఇన్హహి బరిహి హరి జాని బిసేషీ ॥ 2 ॥

మునిహి మోహ మన హాథ పరాఏం। హఁసహిం సంభు గన అతి సచు పాఏం ॥
జదపి సునహిం ముని అటపటి బానీ। సముఝి న పరఇ బుద్ధి భ్రమ సానీ ॥ 3 ॥
కాహుం న లఖా సో చరిత బిసేషా। సో సరూప నృపకన్యాం దేఖా ॥
మర్కట బదన భయంకర దేహీ। దేఖత హృదయం క్రోధ భా తేహీ ॥ 4 ॥

నారదుడు తనసౌందర్యమునుగూర్చి మిక్కిలిగర్వముతో ఉండెను. నారదుడు కూర్చున్నవరుసలోనే ఈ శివగణములవారుగూడ కూర్చొని యుండిరి. వారు బ్రాహ్మణ వేషములలో ఉండుటచే వారినిజస్వరూపములను ఎవ్వరును తెలిసికొనలేక పోయిరి. నారదునికి వినబడునట్లుగా వారు వ్యంగ్య వచనములను పలుకుచుండిరి. "శ్రీహరి ఈయనకు చాల అందమైన రూపమును ఇచ్చినాడు. రాజకుమారి ఈయనను చూడగనే ముగ్ధురాలై హరి (వానరము) అని తలచి ఇతనినే వరించును."- నారదుడు మోహ పరవశుడై యుండెను. వారి పరిహాసములను విన్నను అతడు వాటి వ్యంగ్యార్థములను గ్రహింప లేదు. శివ గణములవారు ఈ వినోదమునకు ఆనందించుచుండిరి. ఈ విశేష దృశ్యమును ఎవ్వరును చూడలేదు. కేవలము రాజకుమారి మాత్రము ఆతని నిజస్వరూపమును జూచెను. అతనివానరముఖమును భయంకరాకారమునుజూచి ఏవగించు కొనెను. (చౌ॥ 1-4)

దో-సఖీం సంగ లై కుఅఁరి తబ, చలి జను రాజమరాల।
దేఖత ఫిరఇ మహీప సబ, కర సరోజ జయమాల॥ 134 ॥

రాజకుమారి తనసఖులతోగూడి రాజహంసవలె నడచుచు సభలో ప్రవేశించెను. ఆమె వరమాలను చేతబట్టి రాజన్యులను అందఱిని జూచుచు ముందుకు సాగుచుండెను. (దో॥ 134)

చౌ- జెహి దిసి బైఠే నారద ఫూలీ। సో దిసి తెహిం న బిలోకీ భూలీ ॥
పుని పుని ముని ఉకసహిం అకులాహీం। దేఖి దసా హరగన ముసుకాహీం ॥ 1 ॥
ధరి నృపతను తహం గయఉ కృపాలా। కుఅఁరి హరషి మేలెఉ జయమాలా ॥
దులహిని లై గే లచ్ఛినివాసా। నృపసమాజ సబ భయఉ నిరాసా ॥ 2 ॥
ముని అతి బికల మోహం మతి నాఠీ। మని గిరి గఈ ఛూటి జను గాఁఠీ ॥
తబ హర గన బోలే ముసుకాఈ। నిజ ముఖ ముకుర బిలోకహు జాఈ ॥ 3 ॥
అస కహి దోఉ భాగే భయం భారీ। బదన దీఖ ముని బారి నిహారీ ॥
బేషు బిలోకి క్రోధ అతి బాఢా। తిన్హహి సరాప దీన్హ అతి గాఢా ॥ 4 ॥

నారదుడు కూర్చున్న వైపు ఆమె కన్నెత్తియైనను చూడలేదు. నారదుడు పదే పదే నిలబడుచు వ్యాకులుడగుచుండెను. అతని స్థితిని గాంచి శివగణముల వారు నవ్వుకొనుచుండిరి. కృపాళువైన శ్రీహరి రాజు వేషములో అచటికి (ఆ సభకు) విచ్చేసెను. రాజకుమారి అతిహర్షముతో వరమాలను ఆయనమెడలో వేసెను. లక్ష్మీపతి ఆమెను తనవెంట తీసికొని వెళ్లెను. రాజులందఱును నిరాశకు గుఱియైరి. మోహకారణముగా నారదమహర్షిబుద్ధి భ్రష్టమైనది. కొంగుముడిలోనిమణి జారిపోయినవానివలె అతడు వ్యాకులచిత్తుడాయెను. శివునిగణములవారు నవ్వుచు అతనితో "ఒకసారి

నీముఖమును అద్దములో చూచుకొనుము." అనిపల్కి భయముతో పాఱిపోయిరి. నారదుడు నీటిలో తన వికృత రూపమును చూచుకొని మిక్కిలి క్రుద్ధుడాయెను. వెంటనే అతడు శివ గణముల వారిని కఠినముగా శపించెను. (చౌ॥ 1-4)

దో- హోహు నిసాచర జాఇ తుమ్హ, కపటీ పాపీ దోఉ।
హఁసెహు హమహి సో లేహు ఫల, బహురి హఁసెహు ముని కోఉ ॥ 135 ॥

"ఓ పాపాత్ములారా! వంచకులారా! మీరు రాక్షసులై జన్మింతురుగాక. నన్ను పరిహసించి నందులకు తగినఫలితమును అనుభవించెదరు. మఱల ఏమునినిగూడ పరిహసింపరు గదా?"- అని శపించెను. (దో॥ 135)

చౌ- పుని జల దీఖ రూప నిజ పావా। తదపి హృదయఁ సంతోష న ఆవా ॥
ఫరకత అధర కోప మన మాహీఁ। సపది చలే కమలాపతి పాహీఁ ॥ 1 ॥
దేహఉఁ శ్రాప కి మరిహఉఁ జాఈ। జగత మోరి ఉపహాస కరాఈ ॥
బీచహిఁ పంథ మిలే దనుజారీ। సంగ రమా సొఇ రాజకుమారీ ॥ 2 ॥
బోలే మధుర బచన సురసాఈఁ। ముని కహఁ చలే బికల కీ నాఈఁ ॥
సునత బచన ఉపజా అతి క్రోధా। మాయా బస న రహా మన బోధా ॥ 3 ॥
పర సంపదా సకహు నహిఁ దేఖీ। తుమ్హరేఁ ఇరిషా కపట బిసేషీ ॥
మథత సింధు రుద్రహి బౌరాయహు। సురన్హ ప్రేరి బిష పాన కరాయహు ॥ 4 ॥

నారదముని మఱల నీటిలో తన రూపమును ఒకసారి చూచుకొనెను. అప్పుడు ఆయనకు తననిజస్వరూపమే కనబడెను. ఐనను సంతుష్టుడు కాలేదు. పెదవులు వణకుచుండెను. మనస్సు కోపముతో నిండిపోయెను. వెంటనే ఆతడు శ్రీహరియొద్దకు పోయెను. "ఇప్పుడే పోయి శ్రీహరిని శపించెదను. లేదా నా ప్రాణములను త్యజించెదను. అతడు లోకములో నన్ను నవ్వులపాలు చేసెను." అనియనుకొనుచు పోవుచుండగా శ్రీహరి త్రోవలోనే నారదుని కలిసెను. లక్ష్మీదేవియు, ఆ రాజకుమారియు అతని వెంటనుండిరి. దేవదేవుడైన విష్ణువు "మునీశ్వరా! వ్యాకులచిత్తుడవై ఎక్కడికి వెళ్లుచున్నావు?" అని మృదుమధురముగా పలికెను. ఈ మాటలు విన్ననారదునికోపము ఇనుమడించెను. మాయా మోహితుడైనమునికి బుద్ధినశించుటచే అతడిట్లనెను. "నీవు ఇతరుల సంపదలనుజూచి ఓర్వలేవు, సముద్రమథనసమయమున దేవతలప్రేరణతో నీవు ఆ భోళాశంకరునిచే విషమును ద్రావించితివి. నీవు ఈర్ష్యాళువు కపటివి. (చౌ॥ 1-4)

దో- అసుర సురా బిష సంకరహి, ఆపు రమా మని చారు।
స్వారథ సాధక కుటిల తుమ్హ, సదా కపట బ్యవహారు ॥ 136 ॥

రాక్షసులకు మదిర (మద్యము)ను, శివునకు విషమును ఇచ్చి, నీవు మాత్రము సౌందర్యరాశియైన లక్ష్మీదేవిని, కౌస్తుభమణిని తీసికొంటివి. నీవు మిక్కిలి స్వార్థపరుడువు, కుటిలుడవు. (దో॥ 136)

చౌ- పరమ స్వతంత్ర న సిర పర కోఈ। భావఇ మనహి కరహు తుమ్హ సోఈ ॥
భలెహి మంద మందెహి భల కరహూ। బిసమయ హరష న హియఁ కఛు ధరహూ ॥ 1 ॥

డహకి డహకి పరిచెహు సబ కాహూ । అతి అసంక మన సదా ఉఛాహూ ॥
కరమ సుభాసుభ తుమ్హహి న బాధా । అబ లగి తుమ్హహి న కాహూఁ సాధా ॥ 2 ॥
భలే భవన అబ బాయన దీన్హా । పావహుగే ఫల ఆపన కీన్హా ॥
బంచెహు మోహి జవని ధరి దేహా । సోఇ తను ధరహు శ్రాప మమ ఏహా ॥ 3 ॥
కపి ఆకృతి తుమ్హ కీన్హి హమారీ । కరిహహిఁ కీస సహాయ తుమ్హారీ ॥
మమ అపకార కీన్హ తుమ్హ భారీ । నారి బిరహఁ తుమ్హ హోబ దుఖారీ ॥ 4 ॥

నీవు పరమ స్వతంత్రుడవు. ఎవరిఅధీనములోను ఉండవు. అందువలన నీకు తోచినట్లు చేయుచుందువు. మంచిని చెడుగా, చెడును మంచిగా చేయుచుందువు. నీ హృదయములో హర్ష విషాదములు లేవు. నిరంతరము ప్రతివ్యక్తిని మోసగించుచుందువు. కుయుక్తులకు అలవాటు పడినవాడవు. నీకు భయము లేదు. శుభాశుభకర్మలు నిన్ను బాధింపవు. ఇంతవఱకు ఎవ్వరునూ నిన్ను సరియైనమార్గములో పెట్టలేదు. నీవు ఇచ్చినవాయనమును నీవే పుచ్చుకొనుము. నీవు చేసికొనినకర్మలఫలమును తప్పక నీవే అనుభవింపగలవు. నీవు ఏ రూపమున నన్ను మోసగించితివో ఆ రూపమునే పొందగలవు. ఇదే నీకు నా శాపము. నీవు నాకు వానరాకృతిని ఇచ్చితివి. కావున నీవు వానరులను ఆశ్రయింపక తప్పదు. నేను వరించిన స్త్రీని నాకు దక్కకుండ చేసితివి. కావున నీవు గూడ స్త్రీ వియోగముతో దుఃఖించెదవు. (చౌ॥ 1-4)

దో- శ్రాప సీస ధరి హరషి హియఁ, ప్రభు బహు బినతీ కీన్హి ।
నిజ మాయా కై ప్రబలతా, కరషి కృపానిధి లీన్హి ॥ 137 ॥

ప్రభువు నారదునిశాపమును సంతోషముతో స్వీకరించెను. మఱియు మునిని అనేకవిధముల ప్రార్థించెను. తరువాత తనమాయా ప్రాబల్యమును తొలగించెను. (దో॥ 137)

చౌ- జబ హరి మాయా దూరి నివారీ । నహిఁ తహఁ రమా న రాజకుమారీ ॥
తబ ముని అతి సభీత హరి చరనా । గహే పాహి ప్రనతారతి హరనా ॥ 1 ॥
మృషా హోఉ మమ శ్రాప కృపాలా । మమ ఇచ్ఛా కహ దీనదయాలా ॥
మైఁ దుర్బచన కహే బహుతేరే । కహ ముని పాప మిటిహిఁ కిమి మేరే ॥ 2 ॥
జపహు జాఇ సంకర సత నామా । హోఇహి హృదయఁ తురత బిశ్రామా ॥
కోఉ నహిఁ సివ సమాన ప్రియ మోరేఁ । అసి పరతీతి తజహు జని భోరేఁ ॥ 3 ॥
జెహి పర కృపా న కరహిఁ పురారీ । సో న పావ ముని భగతి హమారీ ॥
అస ఉర ధరి మహి బిచరహు జాఈ । అబ న తుమ్హహి మాయా నిఅరాఈ ॥ 4 ॥

శ్రీహరి మాయనుతొలగించినంతనే లక్ష్మీదేవియు, రాకుమారియు అదృశ్యమై పోయిరి. నారదుడు భయకంపితుడై, శ్రీహరి పాదములపైబడి "ఓ శరణాగతవత్సలా! నన్ను రక్షింపుము. ఓ కృపాళూ! నాశాపము పనిచేయకుండు గాక" అంతట దీనదయాళువైన ప్రభువు "ఇదియంతయు నా సంకల్పమే" అని పల్కెను. నారదముని

మఱల ఇట్లనెను. "ప్రభూ మిమ్ము నేను అనేకవిధముల తూలనాడితిని. నా పాపములకు నిష్కృతియే లేదు." అందులకు భగవంతుడు ఇట్లు పలికెను. "ఓ మహర్షీ! నీవు వెళ్ళి, శంకరుని శతనామ(స్తోత్రము)ములను జపింపుము. నీ మనసు కుదుటబడును. శివుడు నాకు అత్యంత ప్రియతముడు. పొరపాటునగూడ నీవు ఈవిషయమును మఱువవలదు. ఓ మునీశ్వరా! శివునికృపకు పాత్రులు కానివారు నా భక్తులు కాజాలరు. దీనిని విశ్వసించి, భూలోకమునచరింపుము. నామాయ నీదఱికి చేరదు. (చౌ॥ 1-4)

దో- బహుబిధి మునిహి ప్రబోధి ప్రభు, తబ భఏ అంతరధాన ।
సత్యలోక నారద చలే, కరత రామ గున గాన ॥ 138 ॥

ఇట్లు అనేకవిధముల నారదుని ఊరడించి, విష్ణువు అంతర్ధానమాయెను. నారదుడు శ్రీరాముని గుణములను కీర్తించుచు సత్యలోకమును చేరెను. (దో॥ 138)

చౌ- హర గన మునిహి జాత పథ దేఖీ । బిగత మోహ మన హరష బిసేషీ ॥
అతి సభీత నారద పహిఁ ఆఏ । గహి పద ఆరత బచన సునాఏ ॥ 1 ॥
హర గన హమ న బిప్ర మునిరాయా । బడ అపరాధ కీన్హ ఫల పాయా ॥
శ్రాప అనుగ్రహ కరహు కృపాలా । బోలే నారద దీనదయాలా ॥ 2 ॥
నిసిచర జాఇ హోహు తుమ్హ దోఊ । బైభవ బిపుల తేజ బల హోఊ ॥
భుజబల బిస్వ జితబ తుమ్హ జహిఆ । ధరిహహిఁ బిష్ను మనుజ తను తహిఆ ॥ 3 ॥
సమర మరన హరి హాథ తుమ్హారా। హోఇహహు ముకుత న పుని సంసారా ॥
చలే జుగల ముని పద సిర నాఈ । భఏ నిసాచర కాలహి పాఈ ॥ 4 ॥

మోహరహితుడై, ప్రసన్నుడై వచ్చుచున్న నారదమునిని జూచి, శివగణములవారు భయపడుచు వచ్చి, ఆయన పాదములపైబడి దీనులై ప్రార్థించిరి. "మునీశ్వరా! మేము నిజముగా బ్రాహ్మణులము కాము. శివగణములలోనివారము. మీ యెడ మహాపరాధము చేసి, దాని ఫలితమును అనుభవించినాము. కృపాళూ! మమ్ము శాపవిముక్తులను గావింపుడు."- దీనవత్సలుడైన నారదుడు ఇట్లనెను. "మీరు ఇద్దఱును రాక్షసులుగా జన్మించెదరు. మీకు గొప్పఐశ్వర్యము, తేజస్సు, బలము ప్రాప్తించును. మీరు మీ భుజబలములతో విశ్వమును జయించెదరు. అపుడు విష్ణువు మానవావతారమునుదాల్చును. మీరు యుద్ధమున శ్రీహరిచే నిహతులై మోక్షమును పొందెదరు. ఆపై మీకు పునర్జన్మయుండదు." వారు మునికి ప్రణమిల్లి స్వనివాసములకు చేరిరి. కొలది కాలమునకు పిమ్మట వారు రాక్షసులై జన్మించిరి. (చౌ॥ 1-4)

దో-ఏక కలప ఏహి హేతు ప్రభు, లీన్హ మనుజ అవతార ।
సుర రంజన సజ్జన సుఖద, హరి భంజన భుబి భార ॥ 139 ॥

ఈ కారణమువలననే ఒకకల్పమునందు దేవతలను ప్రసన్నులుగా జేయుటకును, సజ్జనులకు సుఖములను ఇచ్చుటకును, భూభారమును బాపుటకును శ్రీహరి మానవావతారమును దాల్చెను. (దో॥ 139)

చౌ- ఏహి బిధి జనమ కరమ హరి కేరే । సుందర సుఖద బిచిత్ర ఘనేరే ॥
కలప కలప ప్రతి ప్రభు అవతరహీఁ । చారు చరిత నానాబిధి కరహీఁ ॥ 1 ॥

తబ తబ కథా మునీసన్హ గాఈ। పరమ పునీత ప్రబంధ బనాఈ ॥
బిబిధ ప్రసంగ అనూప బఖానే। కరహిఁ న సుని ఆచరజు సయానే ॥ 2 ॥
హరి అనంత హరికథా అనంతా। కహహిఁ సునహిఁ బహుబిధి సబ సంతా ॥
రామచంద్ర కే చరిత సుహాఏ। కలప కోటి లగి జాహిఁ న గాఏ ॥ 3 ॥
యహ ప్రసంగ మైఁ కహా భవానీ। హరిమాయాఁ మోహహిఁ ముని గ్యానీ ॥
ప్రభు కౌతుకీ ప్రనత హితకారీ। సేవత సులభ సకల దుఖ హారీ ॥ 4 ॥

ఈ విధముగా శ్రీహరిజన్మకర్మలు అనేకములు. అవి మనోజ్ఞములు సుఖదాయకములు, దివ్యములు. ప్రతికల్పమునందును భగవంతుడు అవతారములను దాల్చి, తనదివ్యలీలలను ప్రదర్శించుచుండును. అపుడు మహర్షులు పరమపవిత్రమైనకావ్యములను రచించి, ఆయనచరితములను పెక్కురీతుల వర్ణించుచుందురు. వాటిని వినినవివేకవంతులు సంభ్రమాశ్చర్యములకు లోనగుదురు. శ్రీహరి అనంతుడు. తత్కథలును అనంతములు. సత్పురుషులు వాటిని అనేకవిధముల వినెదరు, వర్ణించెదరు. శ్రీరామచంద్రునిమనోహరగాథను గానముచేయుటకు ఎన్ని కల్పములైనను చాలవు. భవానీ! జ్ఞానులైన మునీశ్వరులుగూడ శ్రీహరిమాయామోహితులగుదురని తెల్పుటకే నీకు నేనీకథను చెప్పితిని. ప్రభువులీలామయుడు, శరణాగతవత్సలుడు, సులభ సేవ్యుడు, అందఱి దుఃఖములను హరించువాడు. (చౌ॥ 1-4)

సో- సుర నర ముని కోఉ నాహిఁ, జెహి న మోహ మాయా ప్రబల ।
అస బిచారి మన మాహిఁ, భజిఅ మహామాయా పతిహి ॥ 140 ॥

దేవతలు, మునులు, మానవులలో శ్రీహరిమాయకు లోనుకానివారు ఎవ్వరును లేరు. ఈ విషయమును గ్రహించి, మాయాధీశుడైన భగవంతుని పాదపద్మములను భజింపవలెను. (సో॥ 140)

శతరూపాస్వాయంభువమనువుల వృత్తాంతము

చౌ- అపర హేతు సును సైలకుమారీ। కహఉఁ బిచిత్ర కథా బిస్తారీ ॥
జెహి కారన అజ అగున అరూపా। బ్రహ్మ భయఉ కోసలపుర భూపా ॥ 1 ॥
జో ప్రభు బిపిన ఫిరత తుమ్హ దేఖా। బంధు సమేత ధరేఁ మునిబేషా ॥
జాసు చరిత అవలోకి భవానీ। సతీ సరీర రహిహు బౌరానీ ॥ 2 ॥
అజహుఁ న ఛాయా మిటతి తుమ్హారీ। తాసు చరిత సును భ్రమ రుజ హారీ ॥
లీలా కీన్హి జో తెహిఁ అవతారా। సో సబ కహిహఉఁ మతి అనుసారా ॥ 3 ॥
భరద్వాజ సుని సంకర బానీ। సకుచి సప్రేమ ఉమా ముసుకానీ ॥
లగే బహురి బరనై బృషకేతూ। సో అవతార భయఉ జెహి హేతూ ॥ 4 ॥

ఓ పార్వతీ! భగవానుడు శ్రీరాముడుగా అవతరించుటకు మఱియొక కారణముగూడ గలదు. అజుడు, నిర్గుణుడు, నిరాకారుడైన భగవంతుడు అయోధ్యాపతిగా ఏల అవతరించెనో సవిస్తరముగా తెల్పెదను, వినుము. మునివేషధారియై తన సోదరునితోగూడి తిరుగుచుండగా ఆ ప్రభువునే పూర్వ జన్మలో నీవు చూచితివి. అతని లీలలను

జూచి, సతీ రూపమున నీవు భ్రమకు లోనయితివి. నేటికిని ఆ భ్రమనీడ నిన్నువీడలేదు. ఆ భ్రమజాడ్యమును రూపుమాపు శ్రీరామచరితమును వినుము. ఆ అవతారమున ప్రభువుచూపినలీలలను నా శక్త్యనుసారము వర్ణించెదను. (యాజ్ఞవల్క్యుడు పలుకుచున్నాడు) భరద్వాజా! శంకరుని వచనములను విని ఉమాదేవి బిడియముతో ఒక చిఱునవ్వు నవ్వెను. భగవంతుని అవతార కారణములను వృషకేతుడైన శివుడు వర్ణింప సాగెను. (చౌ॥ 1-4)

దో-సో మైఁ తుమ్హ సన కహఉఁ సబు, సును మునీస మన లాఇ।
రామ కథా కలిమల హరని, మంగల కరని సుహాఇ ॥ 141 ॥

ఓ భరద్వాజా! ఆ విషయమునంతయును నేను చెప్పెదను మునీశ్వరా! సావధానముగా వినుడు. శ్రీరాముని చరితము కలిపాపములను నశింప జేయును. అది మనోజ్ఞము, మంగళ ప్రదము. (దో॥ 141)

చౌ- స్వాయంభూ మను అరు సతరూపా। జిన్హ తేఁ భై నరసృష్టి అనూపా ॥
దంపతి ధరమ ఆచరన నీకా। అజహుఁ గావ శ్రుతి జిన్హ కై లీకా ॥ 1 ॥
నృప ఉత్తానపాద సుత తాసూ। ధ్రువ హరిభగత భయఉ సుత జాసూ ॥
లఘు సుత నామ ప్రియబ్రత తాహీ। బేద పురాన ప్రసంసహిఁ జాహీ ॥ 2 ॥
దేవహూతి పుని తాసు కుమారీ। జో ముని కర్దమ కై ప్రియ నారీ ॥
ఆదిదేవ ప్రభు దీనదయాలా। జఠర ధరేఉ జెహిఁ కపిల కృపాలా ॥ 3 ॥
సాంఖ్య సాస్త్ర జిన్హ ప్రగట బఖానా। తత్త్వ బిచార నిపున భగవానా ॥
తెహిఁ మను రాజ కీన్హ బహు కాలా। ప్రభు ఆయసు సబ బిధి ప్రతిపాలా ॥ 4 ॥

ఈ మానవ జాతియంతయును స్వాయంభువమనువు-శతరూప అనుదంపతుల సంతతి. వీరు మిక్కిలి ధర్మాచరణపరులని వేదములు స్తుతించుచున్నవి. వీరి కుమారుడు ఉత్తానపాదుడు. అతని కుమారుడు హరిభక్తుడైన ధ్రువుడు. మనువు యొక్క చిన్న కుమారుడైన ప్రియవ్రతుని వేదపురాణములు ప్రశంసించినవి. వారి (ఆ దంపతుల) కుమార్తె దేవహూతి. ఆమెభర్త కర్దముడు. ఈ పుణ్యదంపతులకు కపిలుడు ఉదయించెను. అతడు ఆదిదేవుడు, సమర్థుడు, దీనదయాళువు. కపిలభగవానుడు సాంఖ్య తత్త్వమును విశదముగా ప్రతిపాదించెను. అతడు తత్త్వవిచారణలో అత్యంతకుశలుడు. ఈ స్వాయంభువమనువు చాలాకాలము భగవదాజ్ఞానుసారము రాజ్యపాలనమొనర్చెను. (చౌ॥ 1-4)

సో- హోఇ న బిషయ బిరాగ, భవన బసత భా చౌథపన ।
హృదయఁ బహుత దుఖ లాగ, జనమ గయఉ హరిభగతి బిను ॥ 142 ॥

అతడిట్లు (మనువు) తలంచెను. "జీవితము యొక్క చరమ (చతుర్థ)దశ ఐన ముసలితనము మీద బడినది. ఇంకను గృహస్థ-ఆశ్రమములోనే యున్నాను. విషయవిరక్తి కలుగలేదు. హరిభక్తి రహితముగా నా జీవితము వ్యర్థముగా గడిచినది". అని తలచి మిక్కిలి దుఃఖితుడాయెను. (సో॥ 142)

చౌ- బరబస రాజ సుతహి తబ దీన్హా। నారి సమేత గవన బన కీన్హా ॥
తీరథ బర నైమిష బిఖ్యాతా। అతి పునీత సాధక సిధి దాతా ॥ 1 ॥

బసహిఀ తహఀ ముని సిద్ధ సమాజా । తహఀ హియఀ హరషి చలెఉ మను రాజా ॥
పంథ జాత సోహహిఀ మతిధీరా । గ్యాన భగతి జను ధరేఀ సరీరా ॥ 2 ॥
పహుంచే జాఇ ధేనుమతి తీరా । హరషి నహానే నిరమల నీరా ॥
ఆఏ మిలన సిద్ధ ముని గ్యానీ । ధరమ ధురంధర నృపరిషి జానీ ॥ 3 ॥
జహఀ జహఀ తీరథ రహే సుహాఏ । మునిన్హ సకల సాదర కరవాఏ ॥
కృస సరీర మునిపట పరిధానా । సత సమాజ నిత సునహిఀ పురానా ॥ 4 ॥

మనువు తనకుమారునకు రాజ్యభారమునప్పగించి, భార్యతోగూడి వనములకేగెను. నైమిశారణ్యము పుణ్యతీర్థములలో ప్రసిద్ధిగాంచినది. అది సాధకులకు సిద్ధిప్రదాత. అచ్చట మునులు సిద్ధులు నివసించుచుండిరి. వారినిజూచి మనువు ప్రసన్నుడాయెను. ఆ దంపతులు ఆ మార్గమున నడచుచుండగా జ్ఞానము భక్తి సశరీరములై సంచరించుచున్నట్లుండెను. వారు గోమతీతీరమునకు చేరి ఆనదీజలములలో స్నానములనాచరించిరి. అతనిని ధర్మాత్ముడైన రాజర్షిగా గుర్తించి, సిద్ధులు, మునులు, జ్ఞానులు ఆయనను కలిసికొనుటకు వచ్చిరి. మునులతోగూడి వారు (ఆ దంపతులు) సర్వతీర్థములను సేవించిరి. వారి శరీరములు కృశించినవి. వారు జటావల్కలధారులై సజ్జనులకడ పురాణశ్రవణము చేయుచుండిరి. (చౌ॥ 1-4)

దో-ద్వాదస అచ్ఛర మంత్ర పుని, జపహిఀ సహిత అనురాగ ।
బాసుదేవ పద పంకరుహ, దంపతి మన అతి లాగ ॥ 143 ॥

మంత్రరాజమైన ద్వాదశాక్షరీమంత్రమును (ఓమ్ నమో భగవతే వాసుదేవాయ) భక్తితో జపించుచుండిరి. ఆ రాజదంపతులు భగవంతుడైన వాసుదేవునిచరణకమలములయందు మనస్సులను లగ్నము చేసిరి. (దో॥ 143)

చౌ- కరహిఀ అహార సాక ఫల కందా । సుమిరహిఀ బ్రహ్మ సచ్చిదానందా ॥
పుని హరి హేతు కరన తప లాగే । బారి అధార మూల ఫల త్యాగే ॥ 1 ॥
ఉర అభిలాష నిరంతర హోఈ । దేఖిఅ నయన పరమ ప్రభు సోఈ ॥
అగున అఖండ అనంత అనాదీ । జెహి చింతహిఀ పరమారథబాదీ ॥ 2 ॥
నేతి నేతి జెహి బేద నిరూపా । నిజానంద నిరుపాధి అనూపా ॥
సంభు బిరంచి బిష్ను భగవానా । ఉపజహిఀ జాసు అంస తేఀ నానా ॥ 3 ॥
ఐసెఉ ప్రభు సేవక బస అహఈ । భగత హేతు లీలాతను గహఈ ॥
జౌఀ యహ బచన సత్య శ్రుతి భాషా । తౌ హమార పూజిహి అభిలాషా ॥ 4 ॥

వారు కేవలము కూరగాయలు, ఫలములు, కందమూలములు మాత్రమే భుజించుచు, సచ్చిదానందస్వరూపుడైన పరబ్రహ్మను స్మరింపసాగిరి. క్రమక్రమముగా ఫలమూలాదులను కూడ త్యజించి, నీటిని మాత్రమే స్వీకరించుచు శ్రీహరినిగూర్చి తపస్సు చేసిరి. నిరంతరము వారిలో ప్రభు దర్శనాభిలాషయే మెదలుచుండెను. ఆ పరమాత్మ నిర్గుణుడు, అఖండుడు, అనంతుడు, అనాది. బ్రహ్మజ్ఞులు ఆయనను నిరంతరము స్మరించుచుందురు. 'నేతినేతి' వచనములతో వేదములు ఆపరమాత్మను నిరూపించుచున్నవి. ఆయనఅంశనుండియే అసంఖ్యాకులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఆవిర్భవించిరి. అట్టి ఆనంద స్వరూపుడు, ఉపాధిరహితుడు, అసమానుడుఐన పరబ్రహ్మను వారు (ఆ

దంపతులు) ప్రత్యక్షముగా చూడగోరిరి. శక్తిశాలియు, సమర్థుడును ఐన ప్రభువు తన భక్తులకువశుడై లీలాశరీరములను ధరించి, వారికి దర్శనమిచ్చుచుండును. "వేదములలో పేర్కొనబడిన పైవిషయములన్నియు సత్యములైనచో మాకోర్కెలు తప్పక సఫలములగును." (చౌ॥ 1-4)

దో-ఏహి బిధి బీతే బరష షట, సహస బారి ఆహార।
సంబత సప్త సహస్ర పుని, రహే సమీర అధార॥ **144** ॥

ఈ విధముగా భావించుచు, కేవలము నీటిని మాత్రమే ఆహారముగా గొనుచు, ఆఱు వేల సంవత్సరములు వారు జీవించిరి. తరువాత ఏడు వేల సంవత్సరముల కాలము వాయు భక్షణముతో కాలము గడిపిరి. (దో॥ 144)

చౌ- బరష సహస దస త్యాగెఉ సోఊ। ఠాఢే రహే ఏక పద దోఊ ॥
బిధి హరి హర తప దేఖి అపారా। మను సమీప ఆఏ బహు బారా ॥ 1 ॥
మాగహు బర బహు భాఁతి లోభాఏ। పరమ ధీర నహిఁ చలహిఁ చలాఏ ॥
అస్థిమాత్ర హోఇ రహే సరీరా। తదపి మనాగ మనహిఁ నహిఁ పీరా ॥ 2 ॥
ప్రభు సర్బగ్య దాస నిజ జానీ। గతి అనన్య తాపస నృప రానీ ॥
మాగు మాగు బరు భై నభ బానీ। పరమ గభీర కృపామృత సానీ ॥ 3 ॥
మృతక జిఆవని గిరా సుహాఈ। శ్రవన రంధ్ర హోఇ ఉర జబ ఆఈ ॥
హృష్టపుష్ట తన భఏ సుహాఏ। మానహుఁ అబహిఁ భవన తే ఆఏ ॥ 4 ॥

అనంతరము పది వేల సంవత్సరములు వాయుభక్షణమునుగూడమాని, ఒంటికాలిపై నిలబడి తపమాచరించిరి. వారిఅపారతపశ్చర్యను గాంచి (త్రిమూర్తులు) బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ప్రత్యక్షమై, వారిని వరములను కోరుకొమ్మనిరి. కానివారు ఎట్టి ప్రలోభములకును లోనుకాలేదు. వరములను కోరుకొనలేదు. వారిశరీరములు అస్థిపంజరములుగామిగిలినను వారి మనస్సులు మాత్రము నిశ్చలముగానుండెను. సర్వజ్ఞుడైన భగవంతుడు వారిని తనఅనన్యభక్తులుగా గుర్తించెను. ఆకాశమునుండి "వరమును కోరుకొనుము"అను అమృతతుల్యమైన వాణి వినిపించెను. మృతులను గూడ సజీవులనుగా జేయు ఈ అమృతవచనము వారి హృదయములకు చేరెను. వెంటనే వారి శరీరములు సర్వాంగ శోభితములై, అప్పుడే రాజభవనములనుండి విచ్చేసినట్లు భాసించెను. (చౌ॥ 1-4)

దో-శ్రవన సుధా సమ బచన సుని, పులక ప్రఫుల్లిత గాత ।
బోలే మను కరి దండవత, ప్రేమ న హృదయఁ సమాత॥ **145** ॥

అమృతప్రాయమైనఆకాశవాణి చెవులబడినంతనే వారితనువులు పులకించెను. హృదయములయందు ప్రేమ పొంగిపొరలగా ఆ దంపతులు సాష్టాంగదండప్రణామములను ఆచరించి, ఇట్లు పల్కిరి. (దో॥ 145)

చౌ- సును సేవక సురతరు సురధేనూ। బిధి హరి హర బందిత పద రేనూ ॥
సేవత సులభ సకల సుఖ దాయక । ప్రనతపాల సచరాచర నాయక ॥ 1 ॥

జౌఀ అనాథ హిత హమ పర నేహూ। తౌ ప్రసన్న హోఀఇ యహ బర దేహూ ॥
జో సరూప బస సివ మన మాహీఀ। జెహి కారన ముని జతన కరాహీఀ ॥ 2 ॥
జో భుసుండి మన మానస హంసా। సగున అగున జెహి నిగమ ప్రసంసా ॥
దేఖహిఀ హమ సో రూప భరి లోచన। కృపా కరహు ప్రనతారతి మోచన ॥ 3 ॥
దంపతి బచన పరమ ప్రియ లాగే। మృదుల బినీత ప్రేమ రస పాగే ॥
భగత బఛల ప్రభు కృపానిధానా। బిస్వబాస ప్రగటే భగవానా ॥ 4 ॥

ఆశ్రయించిన (సేవించు) వారికి కల్పతరువు, కామధేనువు ఐన హే ప్రభో! బ్రహ్మ విష్ణు మహేశ్వరులుగూడ నీ పాదరేణువులను సేవింతురు. సేవించు వారికి నీవు సులభుడవు, సుఖ ప్రదాతవు, శరణాగతవత్సలుడవు, ఈ చరాచర సృష్టికి స్వామివి. ఓ అనాథనాథా! మాపై కృపజూపి మాకొక వరమునిమ్ము. నీ రూపమును పరమశివుడు తనహృదయములో నిరంతరము ధ్యానించుచుండును. మునులు సర్వదా దానిని దర్శించుటకు ఉవ్విళ్ళూరుచుందురు. నీ రూపము భుశుండిమానససరోవరమునందు విహరించెడిహంస. నిన్ను సగుణనిర్గుణ బ్రహ్మముగా వేదములు ప్రస్తుతించును. శరణాగతులదుఃఖములను దూరము చేయునట్టి నీరూపమును నేత్రపర్వముగా మాకు ప్రత్యక్షమొనర్పుము. కోమలములు, వినయశోభితములు, ప్రేమరససిక్తములు ఐన ఆ దంపతుల వచనములతో భగవానుడు సంతుష్టుడాయెను. భక్తవత్సలుడు, సర్వవ్యాపి, కృపాళువు, సర్వసమర్థుడైన ఆ పరమాత్మ వారికి ప్రత్యక్షమాయెను. (చౌ॥ 1-4)

దో- నీల సరోరుహ నీల మని, నీల నీరధర స్యామ।
లాజహిఀ తన సోభా నిరఖి, కోటి కోటి సత కామ ॥ 146 ॥

నీలకమలమువలె కోమలము, నీలమణివలె దేదీప్యమానము, నీల మేఘమువలె సరసము అగు పరమాత్ముని ఆ నీల దేహశోభలను గాంచి, కోటి మన్మథులు గూడ లజ్జితులగుదురు. (దో॥ 146)

చౌ- సరద మయంక బదన ఛబి సీంవా। చారు కపోల చిబుక దర గ్రీవా ॥
అధర అరున రద సుందర నాసా। బిధు కర నికర బినిందక హాసా ॥ 1 ॥
నవ అంబుజ అంబక ఛబి నీకీ। చితవని లలిత భావఀతీ జీ కీ ॥
భృకుటి మనోజ చాప ఛబి హారీ। తిలక లలాట పటల దుతికారీ ॥ 2 ॥
కుండల మకర ముకుట సిర భ్రాజా। కుటిల కేస జను మధుప సమాజా ॥
ఉర శ్రీబత్స రుచిర బనమాలా। పదిక హార భూషన మనిజాలా ॥ 3 ॥
కేహరి కంధర చారు జనేఊ। బాహు బిభూషన సుందర తేఊ ॥
కరి కర సరిస సుభగ భుజదండా। కటి నిషంగ కర సర కోదండా ॥ 4 ॥

శరచ్చంద్రునివంటి అపారముఖసౌందర్యము, చెక్కిళ్లమిలమిలలు, చిబుకపు సోయగములు, శంఖమునుబోలుగళము, ఎఱ్ఱనిపెదవులు, మనోహరములైన దంతములు, చూడముచ్చటైన నాసిక, వెన్నెలవంటి చిఱునవ్వు, వికసించిన పద్మములవంటి కన్నులు, ఆకర్షణీయములైన చూపులునుగల ఆ పరమాత్ముని రూపము మిక్కిలి మనోజ్ఞముగా

నుండెను. మన్మథుని ధనుస్సును తల దన్ను కనుబొమలు, లలాటతిలకశోభలు, చెవుల(వ్రేలాడుమకరకుండలములు, శిరముపై నిగనిగలాడు కిరీటము, తుమ్మెదలబోలు ముంగురులు, చూచువారినిసమ్మోహపఱచుచుండెను. వక్షముపై శ్రీవత్సము, సుందరవనమాల, రత్నఖచిత హారములు, మణులుపొదిగినఆభరణములు అత్యంత శోభాయమానముగా నుండెను. సింహమువంటి బలిష్ఠమైనస్కంధముపై పవిత్రయజ్ఞోపవీతము వ్రేలాడుచుండెను. ఏనుగు తొండములవలె బలిష్ఠములైన భుజములపై అందమైన భుజకీర్తులు, మూపు పై భాగమున తూణీరము, చేతులయందు ధనుర్బాణములుగల అత్యంతరమణీయరూపమును వారు దర్శించిరి. (చౌ॥ 1-4)

దో-తడిత బినిందక పీత పట, ఉదర రేఖ బర తీని ।
నాభి మనోహర లేతి జను, జమున భవఁర ఛబి ఛీని॥ 147 ॥

విద్యుత్కాంతులను అధఃకరించు పీతాంబరము, ఉదరముపై అందమైన త్రివళులు, యమునా జలముల ఆవృతము (సుడు)ల యొక్క గాంభీర్యమును తిరస్కరించు నాభిపొంకము అతి మనోహరముగా ఉండెను. (దో॥ 147)

చౌ- పద రాజీవ బరని నహిఁ జాహీఁ । ముని మన మధుప బసహిఁ జేన్హ మాహీఁ ॥
బామ భాగ సోభతి అనుకూలా । ఆదిసక్తి ఛబినిధి జగమూలా ॥ 1 ॥
జాసు అంస ఉపజహిఁ గునఖానీ । అగనిత లచ్ఛి ఉమా బ్రహ్మానీ ॥
భృకుటి బిలాస జాసు జగ హోఈ । రామ బామ దిసి సీతా సోఈ ॥ 2 ॥
ఛబిసముద్ర హరి రూప బిలోకీ । ఎకటక రహే నయన పట రోకీ ॥
చితవహిఁ సాదర రూప అనూపా । తృప్తి న మానహిఁ మను సతరూపా ॥ 3 ॥
హరష బిబస తన దసా భులానీ । పరే దండ ఇవ గహి పద పానీ ॥
సిర పరసే ప్రభు నిజ కర కంజా । తురత ఉఠాఏ కరునాపుంజా ॥ 4 ॥

సర్వదా మునీశ్వరుల మనస్సులనెడి తుమ్మెదలు విహరించు ఆ చరణకమలములసౌందర్యములు వర్ణనాతీతములు. అనుకూలవతి సౌందర్యరాశి, జగన్మాత, ఆది శక్తియైన సీతాదేవి ఆ స్వామి వామభాగమున అలరారుచుండెను. ఆ సీతామాత అంశనుండియే ఉమా లక్ష్మి సరస్వతులు ఉద్భవింతురు. ఆమె కనుసన్నల మాత్రమున జగత్సృష్టికార్యము జరుగుచుండును. మనువు శతరూపలు శ్రీహరి యొక్క అనంత రూప సౌందర్యవైభవమును కన్నులార చూచుచునే యుండిరి. ఎంత చూచినను తనివిదీరని ఆ దివ్యాకృతినిగాంచి వారిహృదయములు ఆనందసాగరమున ఓలలాడెను. ఆ పరమానంద పారవశ్యములో వారు శరీరస్మృతినిగూడ వీడిరి. పిమ్మట సాష్టాంగదండప్రణామములనాచరించి, శ్రీహరి పాదములను విడువక పట్టుకొనిరి. కరుణామయుడైన శ్రీహరి వారిశిరస్సులను తాకి, తనకర కమలములతో వారిని లేవనెత్తెను. (చౌ॥ 1-4)

దో- బోలే కృపానిధాన పుని, అతి ప్రసన్న మోహి జాని ।
మాగహు బర జోఇ భావ మన, మహాదాని అనుమాని ॥ 148 ॥

కృపానిధియైన శ్రీహరి ఇట్లు పలికెను. "నేను అత్యంతము ప్రసన్నుడనైతిని. మీరుకోరిన వరమును ఇచ్చెదను. నన్ను మహాదాతగా భావించి, కోరుకొనుడు". (దో॥ 148)

చౌ- సుని ప్రభు బచన జోరి జుగ పానీ। ధరి ధీరజు బోలీ మృదు బానీ ॥
నాథ దేఖి పద కమల తుమ్హారే। అబ పూరే సబ కామ హమారే ॥ 1 ॥
ఏక లాలసా బడి ఉర మాహీం। సుగమ అగమ కహి జాతి సొ నాహీం ॥
తుమ్హహి దేత అతి సుగమ గొసాఈం। అగమ లాగ మోహి నిజ కృపనాఈం ॥ 2 ॥
జథా దరిద్ర బిబుధతరు పాఈ। బహు సంపతి మాగత సకుచాఈ ॥
తాసు ప్రభాఉ జాన నహిం సోఈ। తథా హృదయం మమ సంసయ హోఈ ॥ 3 ॥
సో తుమ్హ జానహు అంతరజామీ। పురవహు మోర మనోరథ స్వామీ ॥
సకుచ బిహాఇ మాగు నృప మోహీ। మోరేం నహిం అదేయ కఛు తోహీ ॥ 4 ॥

ప్రభువచనములను విని, ఆ దంపతులు అంజలిఘటించి, ధైర్యము వహించి, యిట్లనిరి. "ఓ ప్రభూ! మీ చరణకమలములదర్శనముతోడనే మా కోరికలన్నియు తీరినవి. ఐనను ఒక తీరనికోరిక మిగిలియున్నది. అది సుసాధ్యమో? కష్టసాధ్యమో? మేమెఱుగము. దయామయులైన మీరు ఇచ్చుటకు సమర్థులు. కాని కృపణులమైన మేము పొందుట కష్ట సాధ్యముగా తోచును. దరిద్రుడు కల్పతరువును గాంచి, సంపదలను కోరుకొనుటకు సంకోచించును. ఏలనన అతడు దాని మహిమను ఎఱుగడు. అట్లే మాహృదయములుగూడ సంకోచించుచున్నవి. స్వామీ! నీవు అంతర్యామివి. మా కోరికను నీ వెఱుగుదువు. కావున దానిని నీవు మాకు ప్రసాదింపుము." – భగవంతుడు మఱల ఇట్లు పలికెను. "రాజా! సంకోచపడకు. మీకోరికను అడుగుడు. మీరేదడిగినను నేను ఇయ్యగలను". (చౌ॥ 1-4)

దో-దాని సిరోమని కృపానిధి, నాథ కహఉం సతిభాఉ।
చాహఉం తుమ్హహి సమాన సుత, ప్రభు సన కవన దురాఉ ॥ 149 ॥

మనువు పలికెను. "ఓ మహాదాతా! దయాసాగరా! స్వామీ! నామనస్సులోగల నిజమైన కోరికను తెలిపెదను. నీ యొద్ద దాచవలసినది ఏముండును? నీ వంటి పుత్రుని ప్రసాదింపుము.-" (దో॥ 149)

చౌ- దేఖి ప్రీతి సుని బచన అమోలే। ఏవమస్తు కరునానిధి బోలే ॥
ఆపు సరిస ఖోజౌం కహం జాఈ। నృప తవ తనయ హోబ మైం ఆఈ ॥ 1 ॥
సతరూపహి బిలోకి కర జోరేం। దేబి మాగు బరు జో రుచి తోరేం ॥
జో బరు నాథ చతుర నృప మాగా। సొఇ కృపాల మొహి అతి ప్రియ లాగా ॥ 2 ॥
ప్రభు పరంతు సుఠి హోతి ఢిఠాఈ। జదపి భగత హిత తుమ్హహి సొహాఈ ॥
తుమ్హ బ్రహ్మాది జనక జగ స్వామీ। బ్రహ్మ సకల ఉర అంతరజామీ ॥ 3 ॥

అస సముఝుత మన సంసయ హోఈ । కహా జో ప్రభు ప్రవాన పుని సోఈ ॥
జే నిజ భగత నాథ తవ అహహీం । జో సుఖ పావహిం జో గతి లహహీం ॥ 4 ॥

ఆరాజు (మనువు) యొక్క అనన్యభక్తిని జూచి, ఆతని అనర్ఘవచనములను విని, దయానిధియైన ప్రభువు ఇట్లనెను. "అట్లే కానిమ్ము రాజా! నా వంటివానిని ఎక్కడని వెదకగలను? కావున నేనే మీకు పుత్రుడుగా జన్మించెదను."- చేతులు జోడించి నమస్కరించిన శతరూపాదేవితో ప్రభువు ఇట్లనెను. దేవీ! నీకోరిక ఏమి? అడుగుము"- శతరూపాదేవి పలికెను. "ప్రభూ! కృపాళూ! చతురుడైన రాజుయొక్క కోరికయే నా కోరిక. కాని ప్రభూ! నా ధృష్టత్వమును క్షమింపుము. నాకు మఱియొక కోరిక గలదు. నీవు భక్తవత్సలుడవు. బ్రహ్మాదిదేవతలకు తండ్రివి. లోకరక్షకుడవు. అంతర్యామివి, పరబ్రహ్మవు. ఇట్టి మీ ప్రభావమును జూచి నాకు సంకోచము గలుగుచున్నది. కాని మీరు పలికినదే సత్యము. మీ పరమ భక్తులు ఏ అలౌకిక దివ్యసుఖములను అనుభవించి, పరమగతిని పొందెదరో,- (చౌ॥ 1-4)

దో- సోఇ సుఖ సోఇ గతి సోఇ భగతి, సోఇ నిజ చరన సనేహు ।
సోఇ బిబేక సోఇ రహని ప్రభు, హమహి కృపా కరి దేహు ॥ 150 ॥

అదే దివ్యానందమును, పరమగతిని, మీపాదపద్మములపై భక్తి విశ్వాసములను, వివేకమును, విశిష్ట జీవితమును మాకు దయతో ప్రసాదింపుడు. (దో॥ 150)

చౌ- సుని మృదు గూఢ రుచిర బర రచనా । కృపాసింధు బోలే మృదు బచనా ॥
జో కఛు రుచి తుమ్హారే మన మాహీం । మైం సో దీన్హ సబ సంసయ నాహీం ॥ 1 ॥
మాతు బిబేక అలౌకిక తోరేం । కబహుం న మిటిహి అనుగ్రహ మోరేం ॥
బంది చరన మను కహేఉ బహోరీ । అవర ఏక బినతీ ప్రభు మోరీ ॥ 2 ॥
సుత బిషఇక తవ పద రతి హోఊ । మోహి బడ మూఢ కహై కిన కోఊ ॥
మని బిను ఫని జిమి జల బిను మీనా । మమ జీవన తిమి తుమ్హహి అధీనా ॥ 3 ॥
అస బరు మాగి చరన గహి రహేఊ । ఏవమస్తు కరునానిధి కహేఊ ॥
అబ తుమ్హ మమ అనుసాసన మానీ । బసహు జాఇ సురపతి రజధానీ ॥ 4 ॥

కోమలములు, గూఢములు, మనోహరములు ఐన ఆ శతరూపాదేవివచనములు విని, కృపాసింధువైన భగవానుడు మృదుమధురముగా ఇట్లు పలికెను. "మీ మనస్సులలోనున్న కోరికలనన్నింటిని నేను వరములుగా ఇచ్చితిని. సందేహము వలదు. తల్లీ! నా కృపవలన మీ అలౌకికవివేకము చెక్కుచెదరదు."- మఱల మనువు భగవంతునిపాదములకు మ్రొక్కి యిట్లు పలికెను- "ప్రభూ! నాది మఱియొక్క విన్నపము. నన్ను ఎవ్వరైనను పరమమూర్ఖునిగా భావింపవచ్చును. మీ చరణములపై నాకుగలప్రేమ ఒక కుమారునిపైతండ్రికిగల ప్రేమవలె నుండవలెను. ఇదియే నా కోరిక. మణిలేకుండా పాము, నీరులేకుండ చేప నిలువ లేనట్లు మీరు లేకుండ నేను ఉండజాలను." ఇట్టి వరమును గోరి మనువు మఱల ప్రభువునకు పాదాభివందనమును జేసెను. కరుణానిధియైనప్రభువు. "అట్లేయగు గాక" ఇప్పుడు మీరు నా ఆజ్ఞను పాలింపుడు. దేవేంద్రుని రాజధానియైన అమరావతియందు వసింపుడు. (చౌ॥ 1-4)

సో- తహఁ కరి భోగ బిసాల, తాత గఏఁ కఛు కాల పుని ।
హోఇహహు అవధ భుఆల, తబ మైఁ హోబ తుమ్హార సుత ॥ 151 ॥

నాయనా! అక్కడ కొలదికాలము సుఖములను అనుభవించిన పిదప, నీవు అయోధ్యాపతివై జన్మించెదవు. అప్పుడు నేను నీ కుమారుడనగుదును. (సో॥ 151)

చౌ- ఇచ్ఛామయ నరబేష సఁవారేఁ । హోఇహఉఁ ప్రగట నికేత తుమ్హారేఁ ॥
అంసన్హ సహిత దేహ ధరి తాతా । కరిహఉఁ చరిత భగత సుఖదాతా ॥ 1 ॥
జే సుని సాదర నర బడభాగీ । భవ తరిహహిఁ మమతా మద త్యాగీ ॥
ఆదిసక్తి జెహిఁ జగ ఉపజాయా । సోఉ అవతరిహి మోరి యహ మాయా ॥ 2 ॥
పురఉబ మైఁ అభిలాష తుమ్హారా । సత్య సత్య పన సత్య హమారా ॥
పుని పుని అస కహి కృపానిధానా । అంతరధాన భఏ భగవానా ॥ 3 ॥
దంపతి ఉర ధరి భగత కృపాలా । తెహిఁ ఆశ్రమ నివసే కఛు కాలా ॥
సమయ పాఇ తను తజి అనయాసా । జాఇ కీన్హ అమరావతి బాసా ॥ 4 ॥

ఇచ్ఛాపూర్వకముగ మానవరూపమునుదాల్చి నేను నీయింట జన్మించెదను. నాయనా! నా అంశలన్నింటితో మానవ దేహమును ధరించి, భక్తులకు ఆనందము గూర్చుగాథను నడుపుదును. ఈ కథలను భాగ్యశాలురు భక్తిశ్రద్ధలతో విని, మమతాగర్వములనుత్యజించి, భవసాగరమును దాటుదురు. జగదుత్పత్తికి కారణము, ఆదిశక్తియు ఐన ఈమాయగూడ అవతారమును ఎత్తును. నేను నీ మనోరథములను అన్నింటిని పూర్తిచేయుదును. ఇది ముమ్మాటికిని సత్యము.” అని దయానిధి యైన భగవానుడు అంతర్ధానమాయెను. ఆ దంపతులు కొలదికాలము ఆ ఆశ్రమములో భక్తజనమందారమైన ఆ భగవంతునిమూర్తిని హృదయములలో ధ్యానించుచు గడిపిరి. తరువాత సహజముగా అనాయాసముగ దేహత్యాగము చేసి, దేవరాజధానియైన అమరావతిని జేరిరి. (చౌ॥ 1-4)

దో-యహ ఇతిహాస పునీత అతి, ఉమహి కహీ బృషకేతు ।
భరద్వాజ సును అపర పుని, రామ జనమ కర హేతు ॥ 152 ॥

(యాజ్ఞవల్క్యుడు చెప్పుచున్నాడు.) భరద్వాజా! పరమ పవిత్రమైన ఈ కథను శివుడు పార్వతికి వినిపించెను. శ్రీ రాముని అవతారమునకు మఱియొక కారణము గూడ గలదు, వినుము. (దో॥ 152)

మాసపారాయణము - ఐదవ విరామము

ప్రతాపభానుని ఉదంతము

చౌ- సును ముని కథా పునీత పురానీ । జో గిరిజా ప్రతి సంభు బఖానీ ॥
బిస్వ బిదిత ఎక కైకయ దేసూ । సత్యకేతు తహఁ బసఇ నరేసూ ॥ 1 ॥
ధరమ ధురంధర నీతి నిధానా । తేజ ప్రతాప సీల బలవానా ॥
తెహి కేఁ భఏ జుగల సుత బీరా । సబ గున ధామ మహా రనధీరా ॥ 2 ॥

రాజ ధనీ జో జేఠ సుత ఆహీ। నామ ప్రతాపభాను అస తాహీ ॥
అపర సుతహి అరిమర్దన నామా। భుజబల అతుల అచల సంగ్రామా ॥ 3 ॥
భాఇహి భాఇహి పరమ సమీతీ। సకల దోష ఛల బరజిత ప్రీతీ ॥
జేఠే సుతహి రాజ నృప దీన్హా। హరి హిత ఆపు గవన బన కీన్హా ॥ 4 ॥

ఓ మునీశ్వరా! ఇదియొక పవిత్రమైన ప్రాచీనగాథ–వినుడు. దీనిని పరమశివుడు పార్వతీదేవికి వినిపించెను. ప్రపంచ ప్రసిద్ధి వహించిన కైకయ రాజ్యమును సత్యకేతుడు అను రాజు పాలించు చుండెను. అతడు ధర్మాత్ముడు, నీతినిధానము, తేజస్వి, పరాక్రమవంతుడు, సుశీలుడు, బలశాలి. అతనికి ఇద్దఱు పుత్రులుండిరి. వారుగూడ యోధులు, సద్గుణ సంపన్నులు. వారిలో జ్యేష్ఠుడైన ప్రతాపభానుడు రాజ్యమునకు ఉత్తరాధికారి. రెండవవాడైన అరిమర్దనుడు మహాబలశాలి. సంగ్రామరంగమున తొణకనివీరుడు. వారి ఐకమత్యము నిరుపమానము, నిష్కళంకము. రాజు జ్యేష్ఠకుమారునకు రాజ్యభారమును అప్పగించి, శ్రీహరిధ్యానముకై వనములకేగెను. (చౌ॥ 1-4)

దో- జబ ప్రతాపరబి భయఉ నృప, ఫిరీ దోహాఈ దేస।
ప్రజా పాల అతి బేదబిధి, కతహుఁ నహీఁ అఘ లేస ॥ 153 ॥

ప్రతాపభానుడు రాజ్యాధికారమును చేబట్టినట్లు దేశమునందంతటను చాటబడెను. అతని రాజ్యపాలనము వేదోక్తధర్మములను అనుసరించుచు సాగుచుండెను. ఆతనిపాలనలో రాజ్యమున పాపకృత్యములు మచ్చునకైనను లేకుండెను. (దో॥ 153)

చౌ- నృప హితకారక సచివ సయానా। నామ ధరమరుచి సుక్ర సమానా ॥
సచివ సయాన బంధు బలబీరా। ఆపు ప్రతాపపుంజ రనధీరా ॥ 1 ॥
సేన సంగ చతురంగ అపారా। అమిత సుభట సబ సమర జుఝారా ॥
సేన బిలోకి రాఉ హరషానా। అరు బాజే గహగహే నిసానా ॥ 2 ॥
బిజయ హేతు కటకఈ బనాఈ। సుదిన సాధి నృప చలేఉ బజాఈ ॥
జహఁ తహఁ పరీఁ అనేక లరాఈఁ। జీతే సకల భూప బరిఆఈఁ ॥ 3 ॥
సప్త దీప భుజబల బస కీన్హే। లై లై దండ ఛాడి నృప దీన్హే ॥
సకల అవని మండల తేహి కాలా। ఏక ప్రతాపభాను మహిపాలా ॥ 4 ॥

ఆతనిమంత్రియైన ధర్మరుచి నీతిజ్ఞుడు, బుద్ధిమంతుడు. రాజనీతిలో శుక్రాచార్యునితో సమానుడు. రాజైనప్రతాపభానుడు స్వయముగా పరాక్రమవంతుడు, రణధీరుడు. చతురుడైన మంత్రి, బలశాలియైన తమ్ముడు అతనికి అండగా నుండిరి. అపారమైనచతురంగబలములు గలవు. వీరులైన యోధులు ప్రాణములకు తెగించి పోరాడువారు. సైన్యములు రాజునకు హర్షమును గూర్చునవిగా ఉండెను. నగారాలు మ్రోగుచుండగా మంచిముహూర్తమున రాజు దిగ్విజయయాత్రకు బయలుదేరెను. యుద్ధములలో అతడు రాజులను అందఱిని జయించెను. తన భుజబలముతో సప్తద్వీపములను వశపఱచుకొనెను. పరాజితులైన రాజులనుండి పన్నులను స్వీకరించి, వారిని విడిచిపెట్టెను. ఇట్లు ప్రతాపభానుడు అఖండమండలమునకు ఏకైకచక్రవర్తి ఆయెను. (చౌ॥ 1-4)

దో- స్వబస బిస్వ కరి బాహుబల, నిజ పుర కీన్హ ప్రబేసు ।
అరథ ధరమ కామాది సుఖ, సేవఇ సమయఁ నరేసు ॥ 154 ॥

ఈ విధముగా సమస్త భూమండలమును జయించి, రాజు తననగరమున ప్రవేశించి, సర్వసుఖములను అనుభవించుచుండెను, ధర్మార్థకామములను యథాయోగ్యముగ అనుసరించుచు ప్రజలను పాలించుచుండెను. (దో॥ 154)

చౌ- భూప ప్రతాపభాను బల పాఈ । కామధేను భై భూమి సుహాఈ ॥
సబ దుఖ బరజిత ప్రజా సుఖారీ । ధరమసీల సుందర నర నారీ ॥ 1 ॥
సచివ ధరమరుచి హరి పద ప్రీతీ । నృప హిత హేతు సిఖవ నిత నీతీ ॥
గుర సుర సంత పితర మహిదేవా । కరఇ సదా నృప సబ కై సేవా ॥ 2 ॥
భూప ధరమ జే బేద బఖానే । సకల కరఇ సాదర సుఖ మానే ॥
దిన ప్రతి దేఇ బిబిధ బిధి దానా । సునఇ సాస్త్ర బర బేద పురానా ॥ 3 ॥
నానా బాపీఁ కూప తడాగా । సుమన బాటికా సుందర బాగా ॥
బిప్రభవన సురభవన సుహాఏ । సబ తీరథన్హ బిచిత్ర బనాఏ ॥ 4 ॥

ప్రతాపభానునిపాలనలో భూమి కామధేనువువలె కోరినఫలములను ఒసంగుచుండెను. ప్రజలు దుఃఖమునే ఎఱుంగక హాయిగా జీవించుచుండిరి. స్త్రీపురుషులు సుందరులు, ధర్మాత్ములు. మంత్రియైన ధర్మరుచి శ్రీహరిభక్తుడు. రాజునకు హితైషి. అందువలన రాజు గురువులను, దేవతలను, సజ్జనులను పితరులను, బ్రాహ్మణులను, భక్తివిశ్వాసములతో సేవించుచుండెను. రాజధర్మములను అన్నింటిని వేదోక్తముగా సాదరముగా నిర్వహించుచుండెను. నిత్యము అనేకదానములనుజేయుచు వేదశాస్త్ర పురాణములను వినుచుండెను. సమస్త తీర్థక్షేత్రములలో బావులను, చెఱువులను, ఉద్యానవనములను ఏర్పాటు చేయించెను. దేవతా మందిరములను, బ్రాహ్మణులకు గృహములను కట్టించెను. (చౌ॥ 1-4)

దో- జహఁ లగి కహే పురాన శ్రుతి, ఏక ఏక సబ జాగ ।
బార సహస్ర సహస్ర నృప, కిఏ సహిత అనురాగ ॥ 155 ॥

రాజు వేదశాస్త్రపురాణములలో పేర్కొనబడిన పెక్కు యజ్ఞములను విధ్యుక్తముగా భక్తి శ్రద్ధలతో చేసెను. (దో॥ 155)

చౌ- హృదయఁ న కఛు ఫల అనుసంధానా । భూప బిబేకీ పరమ సుజానా ॥
కరఇ జె ధరమ కరమ మన బానీ । బాసుదేవ అర్పిత నృప గ్యానీ ॥ 1 ॥
చఢి బర బాజి బార ఏక రాజా । మృగయా కర సబ సాజి సమాజా ॥
బింధ్యాచల గభీర బన గయఊ । మృగ పునీత బహు మారత భయఊ ॥ 2 ॥
ఫిరత బిపిన నృప దీఖ బరాహూ । జను బన దురేఉ ససిహి గ్రసి రాహూ ॥
బడ బిధు నహిఁ సమాత ముఖ మాహీఁ । మనహుఁ క్రోధ బస ఉగిలత నాహీఁ ॥ 3 ॥

కోల కరాల దసన ఛబి గాఈః । తను బిసాల పీవర అధికాఈః ॥
ఘురుఘురాత హయ ఆరౌ పాఏఁ । చకిత బిలోకత కాన ఉఠాఏఁ ॥ 4 ॥

ప్రతాపభానుడు మిక్కిలి వివేకముగలవాడు. అతడు ఎట్టి ప్రతిఫలములను ఆసింపక తాను ఆచరించు ధర్మ కార్యములను అన్నింటిని త్రికరణ శుద్ధిగా భగవదర్పణము గావించుచుండెను. ఒక నాడు అతడు ఉత్తమాశ్వమునెక్కి వేటకై వలసిన సాధనములతో వింధ్యాటవికి వెళ్లెను. అచట శాస్త్రోక్తములైన అనేక ఉత్తమ (చంపదగిన) మృగములను వేటాడెను.[1] అడవిలో తిరుగుచు అతడొక వనవరాహమును జూచెను. దాని దంతములు రాహుగ్రస్తమైన చంద్రునివలె భాసించుచుండెను. దాని శరీరము పర్వతాకారసదృశము. గుఱ్ఱపు గిట్టల శబ్దములను విని, అది నిక్కపొడుచు కొనిన చెవులతో సావధానముగా ఇటునటు పరికించుచు ఘుర్ఘురించుచుండెను. (చౌ॥ 1-4)

దో- నీల మహీధర సిఖర సమ, దేఖి బిసాల బరాహు ।
చపరి చలేఉ హయ సుటుకి నృప, హాఁకి న హోఇ నిబాహు ॥ 156 ॥

నీలగిరిశృంగమువలె ఉన్నత (విశాల)మైన ఆ సూకరమును గాంచి, రాజుచిక్కలువేయుచు తనగుఱ్ఱమును అతి వేగముగ పఱుగెత్తించెను. "ఇప్పుడు నీవు తప్పించుకొనలేవు'' అని అతడు ఆ వరాహమును కవ్వించెను. (దో॥ 156)

చౌ- ఆవత దేఖి అధిక రవ బాజీ । చలేఉ బరాహ మరుత గతి భాజీ ॥
తురత కీన్హ నృప సర సంధానా । మహి మిలి గయఉ బిలోకత బానా ॥ 1 ॥
తకి తకి తీర మహీస చలావా । కరి ఛల సుఅర సరీర బచావా ॥
ప్రగటత దురత జాఇ మృగ భాగా । రిస బస భూప చలేఉ సఁగ లాగా ॥ 2 ॥
గయఉ దూరి ఘన గహన బరాహూ । జహఁ నాహిన గజ బాజి నిబాహూ ॥
అతి అకేల బన బిపుల కలేసూ । తదపి న మృగ మగ తజఇ నరేసూ ॥ 3 ॥
కోల బిలోకి భూప బడ ధీరా । భాగి పైఠ గిరిగుహాఁ గభీరా ॥
అగమ దేఖి నృప అతి పఛితాఈః । ఫిరేఉ మహాబన పరేఉ భులాఈః ॥ 4 ॥

అతి వేగముగా వచ్చుచున్న గుఱ్ఱమును జూచి, తప్పించుకొనుటకై అది వాయువేగముతో పరుగిడ సాగెను. వెంటనే రాజు ధనుస్సున బాణమును సంధించెను. కాని ప్రతిపర్యాయము అది తప్పించు కొనుచునే యుండెను. ఒక సారి పైకికనిపించును. మఱొక సారి దాగుకొనును. వేఱొక సారి పరుగులు తీయును. రాజు మిక్కిలి క్రుద్ధుడై దానిని వెంటాడెను. ఆ వరాహము చాలా దూరము పరుగెత్తి, ఏనుగు గాని, గుఱ్ఱముగాని చొరరానిఘనారణ్యములో ప్రవేశించెను. రాజు ఏకాకిగా అట్టి దట్టమైన అడవిలోనికి పోవుట కష్టము. ఐనను అతడు తనప్రయత్నమును మానలేదు. ధీరుడైన రాజునుజూచి, ఆ వరాహము ఒక పర్వతగుహలోనికి ప్రవేశించెను. ఆ గుహలో ప్రవేశించుటకు వీలులేక అతడు నిరాశతో వెనుకకుమఱలెను. కాని ఆ దట్టమైనఅడవిలో అతడు దారితప్పెను. (చౌ॥ 1-4)

1) వనవాసులైన మహర్షులు తమ తపశ్శక్తిలో ఆఱవభాగమును రాజులకు ధారపోయుదురు. ఆ శక్తితో ప్రభువులు బలసంపన్నులై, చక్కగా రాజ్యపాలన చేయుచుందురు. కావున వనములలోని క్రూర మృగముల బారి నుండి తపోధనులను రక్షించుచుండుట రాజులకు విధి- వేటాడదగిన మృగములను గూర్చి శాస్త్రములు తెల్పినవి. ఆ మృగములను సూచించుచు తులసీదాసు 'పునీత' అను పదమును ప్రయోగించెను.

దో-ఖేద ఖిన్న ఛుద్ధిత తృషిత, రాజా బాజి సమేత।
ఖోజత బ్యాకుల సరిత సర, జల బిను భయఉ అచేత ॥ 157 ॥

అతిప్రయాసకారణముగా మిక్కిలిడస్సిన ఆరాజు ఖిన్నుడై, ఆకలిదప్పులతో వ్యాకులుడై, గుఱ్ఱమును దీసికొని నదీతటాకములను వెదకుచు నీరుదొరకక స్పృహతప్పి పడిపోయెను. (దో॥ 157)

చౌ- ఫిరత బిపిన ఆశ్రమ ఎక దేఖా। తహఁ బస నృపతి కపట మునిబేషా ॥
జాసు దేస నృప లీన్హ ఛడాఈ। సమర సేన తజి గయఉ పరాఈ ॥ 1 ॥
సమయ ప్రతాపభాను కర జానీ। ఆపన అతి అసమయ అనుమానీ ॥
గయఉ న గృహ మన బహుత గలానీ। మిలా న రాజహి నృప అభిమానీ ॥ 2 ॥
రిస ఉర మారి రంక జిమి రాజా। బిపిన బసఇ తాపస కేఁ సాజా ॥
తాసు సమీప గవన నృప కీన్హా। యహ ప్రతాపరబి తెహిఁ తబ చీన్హా ॥ 3 ॥
రాఉ తృషిత నహిఁ సో పహిచానా। దేఖి సుబేష మహాముని జానా ॥
ఉతరి తురగ తేఁ కీన్హ ప్రనామా। పరమ చతుర న కహేఉ నిజ నామా ॥ 4 ॥

అతడు కొంతతడవునకు లేచి, వనమున దిరుగుచు ఒక ఆశ్రమమునకు జేరెను. అక్కడ ఒక రాజు కపటమునివేషధారియై నివసించుచుండెను. ఇదివరలో అతడు ప్రతాపభానునిచే పరాజితుడై రాజ్యమునుగోల్పోయియుండెను. యుద్ధములో సైన్యమును వదిలివేసి పాఱిపోయియుండెను. ప్రతాపభానునిఅదృష్టమును, తనదురదృష్టమును తలచుకొనుచు అతడు తిరిగి తనరాజ్యమునకు పోలేదు. ప్రతాపభానునితో సంధిచేసికొనుటకు అతనికి అభిమానము అడ్డువచ్చెను. ఆ రాజు క్రోధమును తనహృదయములోనే దాచుకొని, అతిదరిద్రునివలె మునివేషముతో ఆయడవిలోనే తలదాచుకొని యుండెను. ప్రతాపభానుడు అతనికడకు చేరెను. వెంటనే అతడు ప్రతాపభానుని గుర్తించెను. దాహబాధలో వికలుడైయున్న రాజు ఆతనిని గుర్తింప లేదు. రాజు అతనిని మునీశ్వరునిగా భావించి, గుఱ్ఱమును దిగి, వందనమునాచరించెను. కాని చతురుడైన రాజు తనపేరునుమాత్రము అతనికి చెప్పలేదు. (చౌ॥ 1-4)

దో-భూపతి తృషిత బిలోకి తెహిఁ, సరబరు దీన్హ దెఖాఇ।
మజ్జన పాన సమేత హయ, కీన్హ నృపతి హరషాఇ ॥ 158 ॥

దాహార్తుడైన ఆ రాజునకు ఆ కుహనా సన్న్యాసి ఒకసరోవరమునుజూపెను. రాజు గుఱ్ఱముతోగూడ ఆ సరస్తీరమునకు చేరి, అందు స్నానము చేసి నీరు గ్రోలెను. (దో॥ 158)

చౌ-గై శ్రమ సకల సుఖీ నృప భయఊ। నిజ ఆశ్రమ తాపస లై గయఊ ॥
ఆసన దీన్హ అస్త రబి జానీ। పుని తాపస బోలేఉ మృదు బానీ ॥ 1 ॥
కో తుమ్హ కస బన ఫిరహు అకేలేఁ। సుందర జుబా జీవ పరహేలేఁ ॥
చక్రబర్తి కే లచ్ఛన తోరేఁ। దేఖత దయా లాగి అతి మోరేఁ ॥ 2 ॥

నామ ప్రతాపభాను అవనీసా। తాసు సచివ మైఁ సునహు మునీసా ॥
ఫిరత అహేరేఁ పరెఉఁ భులాఈ। బడేఁ భాగ దేఖెఉఁ పద ఆఈ ॥ 3 ॥
హమ కహఁ దుర్లభ దరస తుమ్హారా। జానత హౌఁ కఛు భల హోనిహారా ॥
కహ ముని తాత భయఉ అఁధిఆరా। జోజన సత్తరి నగరు తుమ్హారా ॥ 4 ॥

పూర్తిగా సేదదీరి, సుఖియైనరాజును ఆ కపట సన్న్యాసి తనఆశ్రమమునకు తీసికొనిపోయెను. సాయం సమయమగుటచే ఆసీనుని గావించి, తపస్వి మృదువచనములతో ఇట్లనెను. "నీవు ఎవరు? అందమైన యువకుడవైనను ప్రాణములను లెక్కసేయక ఈ అడవిలో ఒంటరిగా ఏల తిరుగుచుంటివి? నీలో చక్రవర్తి లక్షణములు కన్పించుచున్నవి. నిన్ను జూచి నాకు జాలివేయుచున్నది.''- రాజు సమాధానమును ఇచ్చెను. "మునీశ్వర! ప్రతాపభానుడు అను రాజుగలడు నేను అతని మంత్రిని, వేటకై వచ్చి, దారి తప్పితిని. అదృష్టవశమున ఇచట మీ పాదదర్శనమైనది. మీ దర్శనము అతిదుర్లభము. దీనిని శుభసూచకముగా నేను భావించుచున్నాను.'' అనంతరము ముని ఇట్లనెను. "నాయనా! చీకటిపడినది. నీ నగరము ఇచ్చటికి డెబ్బది యోజనముల దూరమున ఉన్నది. (చౌ॥ 1-4)

దో-నిసా ఘోర గంభీర బన, పంథ న సునహు సుజాన।
బసహు ఆజు అస జాని తుమ్హ, జాఏహు హోత బిహాన ॥ 159 (క) ॥
తులసీ జసి భవతబ్యతా, తైసీ మిలఇ సహాఇ।
ఆపును ఆవఇ తాహి పహిఁ, తాహి తహాఁ లై జాఇ ॥ 159 (ఖ) ॥

ఓ సజ్జనుడా! ఇది ఘోరాంధకారము అలముకొనిన రాత్రి, కీకారణ్యము, మార్గము చొరరానిది. కావున ఈ రాత్రికి ఇక్కడనేయుండి రేపు ప్రాతఃకాలమున వెళ్లుము. (తులసీదాసు పల్కుచున్నాడు) కానున్నది కాకమానదు. పరిస్థితులు అనుకూలించినప్పుడు అదృష్టము అతనిని వెదకుకొనుచు వచ్చును. లేదా ఆ అదృష్టము వ్యక్తులను తనవైపునకే లాగుకొనును. (దో॥ 159. క,ఖ)

చౌ- భలెహిఁ నాథ ఆయసు ధరి సీసా। బాఁధి తురగ తరు బైఠ మహీసా ॥
నృప బహు భాఁతి ప్రసంసెఉ తాహీ। చరన బంది నిజ భాగ్య సరాహీ ॥ 1 ॥
పుని బోలెఉ మృదు గిరా సుహాఈ। జాని పితా ప్రభు కరఉఁ ఢిఠాఈ ॥
మొహి మునీస సుత సేవక జానీ। నాథ నామ నిజ కహహు బఖానీ ॥ 2 ॥
తెహి న జాన నృప నృపహి సో జానా। భూప సుహృద సో కపట సయానా ॥
బైరీ పుని ఛత్రీ పుని రాజా। ఛల బల కీన్హ చహఇ నిజ కాజా ॥ 3 ॥
సముఝి రాజసుఖ దుఖిత అరాతీ। అవాఁ అనల ఇవ సులగఇ ఛాతీ ॥
సరల బచన నృప కే సుని కానా। బయర సఁభారి హృదయఁ హరషానా ॥ 4 ॥

"అట్లే కానిండు మహాత్మా!''- అని చెప్పి, రాజు ఆ సన్న్యాసిఆజ్ఞను శిరసావహించి, గుఱ్ఱమును చెట్టుకు కట్టివేసి, అచటనే కూర్చుండెను. రాజు అతనిని అనేకవిధముల పొగడి, పాదాభివందనము ఆచరించెను. తనఅదృష్టమును కొనియాడుకొనుచు సవినయముగా మృదుమధురముగా పల్కెను. "మునీశ్వర! నేను మిమ్ము తండ్రివలె తలంతును.

నన్ను మీపుత్రునిగా లేక సేవకునిగా భావించి, మీ పేరు మొదలగువివరములు తెల్పగలరు.''- రాజు ఆ సన్న్యాసిని గుర్తింపకున్నను అతడు ఆ రాజును గుర్తించెను. రాజు నిష్కపటి, కాని ఆ ముని కపటి. అతడా రాజునకు శత్రువు, క్షత్రియుడు, పైగా రాజవంశజుడు. కావున తనకార్యమును బలప్రయోగముచేతనో లేక మోసముతోడనో సాధింపనెంచెను. అతడు తన పూర్వపురాజసుఖములను తలంచుకొని దుఃఖపడుచుండెను. అతనిలో ఈర్ష్యాగ్ని కొలిమివలెమండుచుండెను. నిర్మలమనస్కుడైన ప్రతాపభానునిపల్కులు వినియు, తనలోని ద్వేషమును అణచుకొనుచు, అతడు లోలోన సంతసించెను. (చౌ॥ 1-4)

దో- కపట బోరి బానీ మృదుల, బోలెఉ జుగుతి సమేత।
నామ హమార భిఖారి అబ, నిర్ధన రహిత నికేత ॥ 160 ॥

ఆ సన్న్యాసి మృదువుగనే కపటవచనములను ఇట్లు పలికెను "నా పేరు బికారి" నేను నిర్ధనుడను, ఇల్లు వాకిలి లేనివాడను. (దో॥ 160)

చౌ- కహ నృప జే బిగ్యాన నిధానా। తుమ్హ సారిఖే గలిత అభిమానా ॥
సదా రహహిఁ అపనపౌ దురాఏఁ। సబ బిధి కుసల కుబేష బనాఏఁ ॥ 1 ॥
తెహి తేఁ కహహిఁ సంత శ్రుతి టేరేఁ। పరమ అకించన ప్రియ హరి కేరేఁ ॥
తుమ్హ సమ అధన భిఖారి అగేహా। హోత బిరంచి సివహి సందేహా ॥ 2 ॥
జోసి సోసి తవ చరన నమామీ। మో పర కృపా కరిఅ అబ స్వామీ ॥
సహజ ప్రీతి భూపతి కై దేఖీ। ఆపు బిషయ బిస్వాస బిసేషీ ॥ 3 ॥
సబ ప్రకార రాజహి అపనాఈ। బోలెఉ అధిక సనేహ జనాఈ ॥
సును సతిభాఉ కహఉఁ మహిపాలా। ఇహాఁ బసత బీతే బహు కాలా ॥ 4 ॥

రాజు పల్కెను. "మీవంటి జ్ఞానులు, నిరహంకారులు సర్వదా తమనిజస్వరూపములను దాచియుంచెదరు. ఏలనన దైన్యస్థితిలో కన్పించుటయే సర్వవిధముల క్షేమమని భావింతురు. మిక్కిలి అకించనులు (మమతాహంకార రహితులు) ఐన వారినే శ్రీహరి ప్రేమించునని వేదములు, సజ్జనులు పల్కుట ప్రసిద్ధము. నిర్ధనులు, గృహహీనులు ఐన మీవంటి బికారులను జూచి, వీరు నిజముగనే సజ్జనులా? బికారులా? అని బ్రహ్మకును, పరమేశ్వరునకును సందేహము కలుగుచుండును. మీరు ఎవ్వరైనను కానిండు మీకృపకై ప్రణమిల్లి ప్రార్థింతును.''- రాజుయొక్క స్వాభావిక ప్రేమను, తనపై ఆయనకు గల విశ్వాసమును జూచి, ఆ సన్న్యాసి అన్ని విధముల రాజును తనవశములో నుంచుకొని, అధికప్రేమను ప్రకటించుచు ఇట్లనెను. "రాజా! వినుము. సత్యము చెప్పెదను. నేనిచట చాల కాలము నుండియు నివసించుచున్నాను. (చౌ॥ 1-4)

దో- అబ లగి మోహి న మిలెఉ కోఉ, మైఁ న జనావఉఁ కాహు।
లోకమాన్యతా అనల సమ, కర తప కానన దాహు ॥ 161 (క) ॥

ఇంతవఱకు నాయొద్దకు ఎవ్వరును రాలేదు. నన్నుగూర్చి ఎవ్వరికిని నేను తెల్పుకొనలేదు. ఎందుకనగా లోక ప్రతిష్ఠ తపస్సనెడివనమును దగ్ధముచేయు అగ్నివంటిది. (దో॥ 161. క)

సో- తులసీ దేఖి సుబేషు, భూలహిఁ మూఢ న చతుర నర।
సుందర కేకిహి పేఖు, బచన సుధా సమ అసన అహి॥ 161 (ఖ) ॥

తులసీదాసు చెప్పుచున్నాడు. సుందరమైన వేషములను జూచి మూఢులేగాదు విజ్ఞులు గూడ మోసపోవుదురు. అందమైననెమలిని చూడుడు దానికంఠస్వరముఅమృతతుల్యము. కాని సర్పములు దానిఆహారము. (సో॥ 161, ఖ)

చౌ- తాతేఁ గుపుత రహఉఁ జగ మాహీఁ। హరి తజి కిమపి ప్రయోజన నాహీఁ ॥
ప్రభు జానత సబ బినహిఁ జనాఏఁ। కహహు కవని సిధి లోక రిఝాఏఁ ॥ 1 ॥
తుమ్హ సుచి సుమతి పరమ ప్రియ మోరేఁ। ప్రీతి ప్రతీతి మోహి పర తోరేఁ ॥
అబ జౌఁ తాత దురావఉఁ తోహీ। దారున దోష ఘటఇ అతి మోహీ ॥ 2 ॥
జిమి జిమి తాపసు కథఇ ఉదాసా। తిమి తిమి నృపహి ఉపజ బిస్వాసా ॥
దేఖా స్వబస కర్మ మన బానీ। తబ బోలా తాపస బగధ్యానీ॥ 3 ॥
నామ హమార ఏకతను భాఈ। సుని నృప బోలెఉ పుని సిరు నాఈ ॥
కహహు నామ కర అరథ బఖానీ। మోహి సేవక అతి ఆపన జానీ ॥ 4 ॥

కపటసన్న్యాసి పల్కెను. "అందులకే ప్రపంచమునకు దూరముగా మసలుచున్నాను. శ్రీహరితోతప్ప నాకుఎవ్వరితోడను పనిలేదు. మనము తెలుపుకొనకున్నను ప్రభువునకన్నియును తెలియును. లోకులను తృప్తిపఱచుటవలనకలుగుప్రయోజనమేమి? నీవు అతిపవిత్రుడవు. నీ బుద్ధి మంచిది. నీపై నాకు ఎంతో ప్రీతిగలదు. నీకును నాపై ప్రేమవిశ్వాసములు మెండుగా గలవు. నాయనా! ఇప్పుడుగూడ నీకడ నేనేమైన దాచినచో నేను దోషినగుదును." ఆ కపట సన్న్యాసి ప్రాపంచికవిషయముల యెడ ఔదాసీన్యము ప్రకటించు కొలదియు రాజునకు ఆతనిపై విశ్వాసము ఇనుమడింపసాగెను. రాజు మనసా, వాచా, కర్మణా తనకు వశుడైనట్లు తెలిసికొని, ఆ బకధ్యానియైన కపటముని పలికెను. "సోదరా! నా పేరు ఏకతనుడు" ఈ మాటకు రాజు నమస్కరించి, "మీ పేరునకు అర్థమును తెల్పుడు."- అనియడిగెను. (చౌ॥ 1-4)

దో-ఆదిసృష్టి ఉపజీ జబహిఁ, తబ ఉతపతి భై మోరి।
నామ ఏకతను హేతు తెహి, దేహ న ధరీ బహోరి॥ 162 ॥

ఆ బకధ్యాని ఇట్లనెను. "సృష్టి ప్రారంభమైనప్పుడే నేను జన్మించితిని. తరువాత మఱియొకదేహమును దాల్చలేదు. అందువలననే నాపేరు 'ఏకతనుడు'. (దో॥ 162)

చౌ- జని ఆచరజు కరహు మన మాహీఁ। సుత తప తేఁ దుర్లభ కఛు నాహీఁ ॥
తపబల తేఁ జగ సృజఇ బిధాతా। తపబల బిష్ను భఏ పరిత్రాతా ॥ 1 ॥
తపబల సంభు కరహిఁ సంఘారా। తప తేఁ అగమ న కఛు సంసారా ॥
భయఉ నృపహి సుని అతి అనురాగా। కథా పురాతన కహై సో లాగా ॥ 2 ॥
కరమ ధరమ ఇతిహాస అనేకా। కరఇ నిరూపన బిరతి బిబేకా ॥
ఉదభవ పాలన ప్రలయ కహానీ। కహేసి అమిత ఆచరజ బఖానీ ॥ 3 ॥

సుని మహీప తాపస బస భయఊ। ఆపన నామ కహన తబ లయఊ ॥

కహ తాపస నృప జానఉఁ తోహీ। కీన్హెహు కపట లాగ భల మోహీ ॥ 4 ॥

"పుత్రా! ఆశ్చర్యపడవలదు. తపస్సుచే సాధ్యము కానిది ఏదియును లేదు. తపోబలముచేతనే బ్రహ్మ లోకములను సృష్టించును. విష్ణువు పరిపాలించును. మహేశ్వరుడు లయమొనర్చును. ప్రపంచములో తపస్సుద్వారా అప్రాప్యమైనదిఏదియును లేదు." ఈ మాటలను వినిన రాజునకు ఆతనిపై అనురాగము అధికమయ్యెను. అపుడు తపస్వి ప్రాచీనగాథలను, ధర్మకర్మలకు సంబంధించిన ఇతిహాసములను చెప్పసాగెను. జ్ఞానవైరాగ్యములనుగూర్చియు వ్యాఖ్యానింపసాగెను. సృష్టిస్థితి లయములను గూర్చిన ఆశ్చర్యకర గాథలను విస్తారముగా వివరింపసాగెను. వీటినన్నింటిని విని, రాజు ఆతనికి పూర్తిగా వశుడై, తన పేరును ప్రకటించెను. ఆ సన్న్యాసి "రాజా! నాకంతయు తెలియును నీవు నీపేరును ప్రకటింపక దాచితివి. నీ ప్రవర్తన నాకు మంచిగానే తోచినది. (చౌ॥ 1-4)

సో- సును మహీస అసి నీతి, జహఁ తహఁ నామ న కహహిఁ నృప ।

మొహి తోహి పర అతి ప్రీతి, సోఇ చతురతా బిచారి తవ ॥ 163 ॥

రాజా! రాజులు తమ పేర్లను ముందువెనుకలనాలోచింపక సర్వత్ర ప్రకటింపరాదని నీతిశాస్త్రము పేర్కొనుచున్నది. నీ చాతుర్యమునుగ్రహించిన నాకు నీపై ప్రేమ అధికమాయెను. (సో॥ 163)

చౌ- నామ తుమ్హార ప్రతాప దినేసా। సత్యకేతు తవ పితా నరేసా ॥

గుర ప్రసాద సబ జానిఅ రాజా। కహిఅ న ఆపన జాని అకాజా ॥ 1 ॥

దేఖి తాత తవ సహజ సుధాఈ। ప్రీతి ప్రతీతి నీతి నిపునాఈ ॥

ఉపజి పరీ మమతా మన మోరేఁ। కహఉఁ కథా నిజ పూఛే తోరేఁ ॥ 2 ॥

అబ ప్రసన్న మైఁ సంసయ నాహీఁ। మాగు జో భూప భావ మన మాహీఁ ॥

సుని సుబచన భూపతి హరషానా। గహి పద బినయ కీన్హి బిధి నానా ॥ 3 ॥

కృపాసింధు ముని దరసన తోరేఁ। చారి పదారథ కరతల మోరేఁ ॥

ప్రభుహి తథాపి ప్రసన్న బిలోకీ। మాగి అగమ బర హోఉఁ అసోకీ ॥ 4 ॥

నీ పేరు ప్రతాపభానుడు, నీ తండ్రిపేరు సత్యకేతువు. గురువుగారికృపవలన నాకంతయు తెలియును. కాని నిజము పల్కుట ప్రమాదకరమని భావించి, నేను ముందుగా చెప్పలేదు. నాయనా! నీ సరళత్వము, ప్రేమవిశ్వాసములు నీతి నైపుణ్యములు చూచి, నాకు నీపై మమత్వము పెఱిగినది. కావున నీవు అడిగిన వెంటనే నా కథను తెల్పితిని. నేను ప్రసన్నుడనైతిని. ఇందు సంశయములేదు. రాజా! నీకు కావలసిన దానిని కోరుకొనుము." ఈ మాటలకు రాజు సంతోషించి, ఆ సన్న్యాసిపాదములకు నమస్కరించి ప్రార్థించెను. "ఓ దయాసాగరా! మీదర్శనము చేతనే నాకు చతుర్విధపురుషార్థములు హస్తగతములైనవి. ఐనను మీరు ప్రసన్నులుగాన దుర్లభమైన ఒకవరమును గోరెదను. దానివలన నా శోకము దూరమగును. (చౌ॥ 1-4)

దో- జరా మరన దుఖ రహిత తను, సమర జితై జని కోఉ ।

ఏకఛత్ర రిపుహీన మహి, రాజ కలప సత హోఉ॥ 164 ॥

నా శరీరము జరామరణదుఃఖరహితమగుగాక. యుద్ధమున నన్ను ఎవ్వరును జయింపకుందురు గాక. భూమిపై నూఱుకల్పములు నా ఏకచ్ఛత్రాధిపత్యము నిలిచియుండుగాక. (దో॥ 164)

చౌ- కహ తాపస నృప ఐసెఇ హోఊ। కారన ఏక కఠిన సును సోఊ ॥
కాలఉ తుఅ పద నాఇహి సీసా। ఏక బిప్రకుల ఛాడి మహీసా ॥ 1 ॥
తపబల బిప్ర సదా బరిఆరా। తిన్హ కే కోప న కొఉ రఖవారా ॥
జౌం బిప్రన్హ బస కరహు నరేసా। తౌ తుఅ బస బిధి బిష్ను మహేసా ॥ 2 ॥
చల న బ్రహ్మకుల సన బరిఆఈ। సత్య కహఉం దోఉ భుజా ఉఠాఈ ॥
బిప్ర శ్రాప బిను సును మహిపాలా। తోర నాస నహిం కవనెహుం కాలా ॥ 3 ॥
హరషెఉ రాఉ బచన సుని తాసూ। నాథ న హోఇ మోర అబ నాసూ ॥
తవ ప్రసాద ప్రభు కృపానిధానా। మో కహుం సర్బ కాల కల్యానా ॥ 4 ॥

ఆకుహనాసన్న్యాసి పల్కెను. "రాజా! అట్లేయగుగాక. కాని ఒక జటిల సమస్యగలదు. దానిని వినుము. బ్రాహ్మణులుతప్ప అందఱును నీకు 'దాసో-హమ్' అనియందురు. మృత్యుదేవత గూడనీముందు నతమస్తకమగును. ఏలనన తపోబలమువలన బ్రాహ్మణులు శక్తిసంపన్నులౌదురు. వారి క్రోధమునుండి తప్పించుకొనుట సాధ్యముగాదు. నీవు బ్రాహ్మణులను వశముచేసికొన్నచో నీకు ఆత్రిమూర్తులును వశమగుదురు. నేను శపథము చేసి, ఎలుగెత్తి చాటగలను. బ్రాహ్మణులపై దౌర్జన్యము పనిచేయదు. విప్రశాపము తప్ప నిన్నెవ్వరును ఏమియు చేయలేరు. కడకు యముడుగూడ నీ జోలికి రాజాలడు. "ఆతని మాటలకు ప్రతాపభానుడు మిక్కిలి ప్రసన్నుడై పలికెను. "స్వామీ! నాకెట్టి ప్రమాదమూలేదు. మీ దయవలన నాకు శుభములే కలుగును. (చౌ॥ 1-4)

దో-ఏవమస్తు కహి కపటముని, బోలా కుటిల బహోరి।
మిలబ హమార భులాబ నిజ, కహహు త హమహి న ఖోరి ॥ 165 ॥

"అట్లే కానిమ్ము" అని పలికి ఆ కపటసన్న్యాసి మఱల ఇట్లనెను. "కాని నీవు ఈ అడవిలో దారితప్పినదియు, నాతో కలిసినదియు ఎవ్వరితోడను చెప్పవలదు. చెప్పినచో ఆ దోషము నాదికాదు. (దో॥ 165)

చౌ- తాతేం మైం తోహి బరజఉం రాజా। కహేం కథా తవ పరమ అకాజా ॥
ఛఠేం శ్రవన యహ పరత కహానీ। నాస తుమ్హార సత్య మమ బానీ ॥ 1 ॥
యహ ప్రగటేం అథవా ద్విజశ్రాపా। నాస తోర సును భానుప్రతాపా ॥
ఆన ఉపాయం నిధన తవ నాహీం। జౌం హరి హర కోపహిం మన మాహీం ॥ 2 ॥
సత్య నాథ పద గహి నృప భాషా। ద్విజ గుర కోప కహహు కో రాఖా ॥
రాఖఇ గుర జౌం కోప బిధాతా। గుర బిరోధ నహిం కొఉ జగ త్రాతా ॥ 3 ॥
జౌం న చలబ హమ కహే తుమ్హారేం। హోఉ నాస నహిం సోచ హమారేం ॥
ఏకహిం డర డరపత మన మోరా। ప్రభు మహిదేవ శ్రాప అతి ఘోరా ॥ 4 ॥

రాజా! మన ఈ ప్రసంగమును ఎవ్వరితోనైనను చెప్పినచో నీకు తీవ్రమైనహాని కలుగును. అందువలన చెప్పవలదని ఆంక్ష విధించుచున్నాను. ఈ వృత్తాంతము మూడవవానిచెవిన బడినచో నీవు నశింతువు. ఇది సత్యము. ఓ ప్రతాపభానూ! ఈ రహస్యము బయటికిపొక్కినను, లేక ఏ బ్రాహ్మణుడైనను శపించినను నీవు నశింపక తప్పదు. బ్రహ్మ, మహేశ్వరులు కోపగించినను వేరే ఏవిధముగానైనను నీవు చావవు." మునికి పాదాభివందనమాచరించి రాజు పలికెను. "స్వామీ! బ్రాహ్మణుడు, గురువు ఐన వారికోపములనుండి ఎవరు రక్షించెదరు? బ్రహ్మ కోపించినను గురువు రక్షించును. కాని గురువు విరోధియైనచో ఇక రక్షకులెవ్వరు? మీరు చెప్పినట్లు చేయనిచో నేను నశింపకతప్పదు. దీనినిగూర్చి నాకు చింతలేదు. కాని కేవలము ఒక్క భయము మాత్రము గలదు. బ్రాహ్మణ శాపము మిక్కిలి భయంకరమైనది. (చౌ॥ 1-4)

దో- హోహిఀ బిప్ర బస కవన బిధి, కహహు కృపా కరి సోఉ।
తుమ్హ తజి దీనదయాల నిజ, హితూ న దేఖఉఀ కోఉ॥ 166 ॥

బ్రాహ్మణులు ఏ విధముగా వశమగుదురు? దయతో తెల్పుడు. ఓ దయాళూ! మీరు తప్ప నా హితము గోరెడి వారెవ్వరును లేరు. (దో॥ 166)

చౌ- సును నృప బిబిధ జతన జగ మాహీఀ। కష్టసాధ్య పుని హోహిఀ కి నాహీఀ ॥
అహఇ ఏక అతి సుగమ ఉపాఈ। తహాఀ పరంతు ఏక కఠినాఈ ॥ 1 ॥
మమ ఆధీన జుగుతి నృప సోఈ। మోర జాబ తవ నగర న హోఈ ॥
ఆజు లగేఀ అరు జబ తేఀ భయఊఀ। కాహూ కే గృహ గ్రామ న గయఊఀ ॥ 2 ॥
జౌఀ న జాఉఀ తవ హోఇ అకాజూ। బనా ఆఇ అసమంజస ఆజూ ॥
సుని మహీస బోలేఉ మృదు బానీ। నాథ నిగమ అసి నీతి బఖానీ ॥ 3 ॥
బడే సనేహ లఘున్హ పర కరహీఀ। గిరి నిజ సిరని సదా తృన ధరహీఀ ॥
జలధి అగాధ మౌలి బహ ఫేనూ। సంతత ధరని ధరత సిర రేనూ ॥ 4 ॥

కపటసన్న్యాసి చెప్పెను. "రాజా! వినుము బ్రాహ్మణులను వశపఱచుకొనుటకు ప్రపంచములో పెక్కు ఉపాయములున్నవి. వాటిని ఆచరించుట కష్టము. వాటి సాఫల్యముగూడ సందేహాస్పదమే. ఒక సులభోపాయముగలదు. కాని దానిలోనూ ఒకచిక్కు గలదు. రాజా! ఈ యుక్తి నాఅధీనమున ఉన్నది. నేను నీ నగరమునకు రాజాలను. పుట్టినప్పటినుండియు నేను ఏ గ్రామమునకుగాని, ఎవ్వరిఇంటికిగాని వెళ్లియెఱుగను. నేను రానిచో నీ కార్యము నెరవేరదు. ఇదియొక సందిగ్ధావస్థ"- రాజు ఈ మాటలు విని మృదువుగా ఇట్లనెను. "స్వామీ! వేదములలో ఒకనీతి తెల్పబడినది. పెద్దవారు చిన్నవారిపై కనికరము చూపుదురు. పర్వతములు తమశిఖరములపై గడ్డిని మోయుచున్నవి. సముద్రుడు శిరస్సుపై నురుగును ధరించును. భూమి తనతలపై ధూళిని భరించును. (చౌ॥ 1-4)

దో- అస కహి గహే నరేస పద, స్వామీ హోహు కృపాల ।
మోహి లాగి దుఖ సహిఅ ప్రభు, సజ్జన దీనదయాల ॥ 167 ॥

"కావున స్వామీ! నాపై దయ జూపుడు. నాకొఱకై ఈ కష్టములను భరింపుడు" అనుచు రాజు ఆ ముని పాదములపై మోకరిల్లెను. (దో॥ 167)

చౌ- జాని నృపహి ఆపన ఆధీనా। బోలా తాపస కపట ప్రబీనా ॥
సత్య కహఉఁ భూపతి సును తోహీ। జగ నాహిన దుర్లభ కఛు మోహీ ॥ 1 ॥
అవసి కాజ మైఁ కరిహఉఁ తోరా। మన తన బచన భగత తైఁ మోరా ॥
జోగ జుగుతి తప మంత్ర ప్రభాఊ। ఫలఇ తబహిఁ జబ కరిఅ దురాఊ ॥ 2 ॥
జౌఁ నరేస మైఁ కరౌఁ రసోఈ। తుమ్హ పరుసహు మొహి జాన న కోఈ ॥
అన్న సో జోఇ జోఇ భోజన కరఈ। సోఇ సోఇ తవ ఆయసు అనుసరఈ ॥ 3 ॥
పుని తిన్హ కే గృహ జేవఁఇ జోఊ। తవ బస హోఇ భూప సును సోఊ ॥
జాఇ ఉపాయ రచహు నృప ఏహూ। సంబత భరి సంకలప కరేహూ ॥ 4 ॥

రాజు పూర్తిగా తనకు అధీనుడైనట్లు తెలిసికొని, కపటియైన ఆ సన్న్యాసి ఇట్లనెను. 'రాజా! వినుము. నిజము పల్కుచున్నాను. ప్రపంచములో నాకు దుర్లభమైనది ఏదియును లేదు. నీవు త్రికరణ శుద్ధిగా నాకు భక్తుడవు. కనుక నేను నీపనిని తప్పక చేసెదను. కాని యోగము, యుక్తి, తపస్సు, మంత్రము రహస్యముగా సాధన చేసినప్పుడే సఫలములగుచుండును. రాజా! నేను వంట చేసెదను. నీవు దానిని వడ్డింపుము. కాని నేను ఎవ్వరో ఎవ్వరికిని తెలియకూడదు. ఆ అన్నముతినిన వారందఱును నీ ఆజ్ఞకు లోబడియుందురు. వారియిండ్లలో భుజించిన వారును నీకు అధీనులగుదురు. రాజా! ఈ వ్రతమును ఒక సంవత్సరము ఆచరింపవలెను. (చౌ॥ 1-4)

దో-నిత నూతన ద్విజ సహస సత, బరేహు సహిత పరివార।
మైఁ తుమ్హరే సంకలప లగి, దినహిఁ కరబి జెవనార॥ 168 ॥

రాజా! ప్రతిదినము ఒక లక్షమంది(బ్రాహ్మణులను సకుటుంబముగా భోజనమునకు ఆహ్వానింపుము. వారికి నేను ఒక సంవత్సరము వఱకు వండిపెట్టెదను. (దో॥ 168)

చౌ- ఏహి బిధి భూప కష్ట అతి థోరేఁ। హోఇహహిఁ సకల బిప్ర బస తోరేఁ ॥
కరిహహిఁ బిప్ర హోమ మఖ సేవా। తెహిఁ ప్రసంగ సహజెహిఁ బస దేవా ॥ 1 ॥
ఔర ఏక తోహి కహఉఁ లఖాఊ। మైఁ ఏహిఁ బేష న ఆఉబ కాఊ ॥
తుమ్హరే ఉపరోహిత కహుఁ రాయా। హరి ఆనబ మైఁ కరి నిజ మాయా ॥ 2 ॥
తపబల తెహి కరి ఆపు సమానా। రఖిహఉఁ ఇహాఁ బరష పరవానా ॥
మైఁ ధరి తాసు బేషు సును రాజా। సబ బిధి తోర సఁవారబ కాజా ॥ 3 ॥
గై నిసి బహుత సయన అబ కీజే। మొహి తోహి భూప భేఁట దిన తీజే ॥
మైఁ తపబల తోహి తురగ సమేతా। పహుఁచైహఉఁ సోవతహి నికేతా ॥ 4 ॥

ఈ విధముగా చాల స్వల్పశ్రమతో బ్రాహ్మణులందఱును నీ వశమగుదురు. వారు హవనము, యజ్ఞము, పూజలు, దైవసేవలు చేయుచుండెడివారుగావున దేవతలుగూడ సహజముగనే నీకు వశులయ్యెదరు. ఒక గుర్తును చెప్పెదను. నేను ఈ వేషములో రాను. నామాయాశక్తిచే నేను నీ పురోహితుని అపహరించెదను. నా తపశ్శక్తిచే అతనిని నావలె మార్చి, ఒక సంవత్సరము వఱకు ఇచటనే ఉంచెదను. నేను అతనిరూపమును ధరించి, నీకార్యమును పూర్తిగా నెరవేర్చెదను. రాజా! చాల రాత్రియైనది ఇక నిద్రింపుము. నా తపోబలమువలన నిద్రించుచున్ననిన్ను నీగుఱ్ఱముతోగూడ నీయింటికి చేర్చెదను. మూడవరోజున మఱల నీకు నాదర్శనమగును. (చౌ॥ 1-4)

దో- మైం ఆఉబ సోఇ బేషు ధరి, పహిచానేహు తబ మోహి ।
జబ ఏకాంత బోలాఇ సబ, కథా సునావౌం తోహి ॥ 169 ॥

నేను చెప్పిన ప్రకారము పురోహితునివేషముతో నీయింటికి వచ్చెదను. నిన్ను ప్రక్కకు పిలిచి, ఈ విషయము నంతయును నీకు తెల్పెదను. అప్పుడు నీవు నన్ను గుర్తించెదవు. (దో॥ 169)

చౌ- సయన కీన్హ నృప ఆయసు మానీ । ఆసన జాఇ బైఠ ఛలగ్యానీ ॥
శ్రమిత భూప నిద్రా అతి ఆఈ । సో కిమి సోవ సోచ అధికాఈ ॥ 1 ॥
కాలకేతు నిసిచర తహఁ ఆవా । జెహిఁ సూకర హోఇ నృపహి భులావా ॥
పరమ మిత్ర తాపస నృప కేరా । జానఇ సో అతి కపట ఘనేరా ॥ 2 ॥
తెహి కే సత సుత అరు దస భాఈ । ఖల అతి అజయ దేవ దుఖదాఈ ॥
ప్రథమహిఁ భూప సమర సబ మారే । బిప్ర సంత సుర దేఖి దుఖారే ॥ 3 ॥
తెహిఁ ఖల పాఛిల బయరు సఁభారా । తాపస నృప మిలి మంత్ర బిచారా ॥
జెహిఁ రిపు ఛయ సోఇ రచేన్హి ఉపాఊ । భావీ బస న జాన కఛు రాఊ ॥ 4 ॥

ఆ కపటసన్న్యాసియొక్క ఆజ్ఞమేరకు రాజు నిద్రించెను. బాగుగా అలసిపోవుటచే అతడు గాఢనిద్రలో మునిగెను. ఆ కపటసన్న్యాసి పీఠముపై కూర్చుండి, తన యుక్తిని కార్యరూపములో పెట్టుటను గూర్చి ఆలోచించుచుండెను. అపుడు వనవరాహరూపములో రాజును దారిమళ్లించిన 'కాలకేతువు' అను రాక్షసుడు అచటికి వచ్చెను. అతడు ఈ కపటసన్న్యాసికి మిత్రుడు. అనేకమాయోపాయములను ఎఱిగినవాడు. అతనికి నూర్గురుకుమారులును, పదిమంది సోదరులును ఉండిరి. వారు దుష్టులు, అజేయులు. వారు దేవతలనుగూడ హింసించువారు. వారివలన బ్రాహ్మణులు, సజ్జనులు, దేవతలు దుఃఖితులగుట జూచి, ప్రతాపభానుడు వారినందఱిని యుద్ధమున చంపియుండెను. దుష్టుడైన ఆ కాలకేతువు ఈ కపట సన్న్యాసితో గలిసి, తమఉమ్మడిశత్రువైన ప్రతాపభానునినాశమునకు కుట్ర పన్నియుండెను. విధివైపరీత్యములవలన రాజునకు ఈ విషయము తెలియదు. (చౌ॥ 1-4)

దో- రిపు తేజసీ అకేల అపి, లఘు కరి గనిఅ న తాహు ।
అజహుఁ దేత దుఖ రబి ససిహి, సిర అవసేషిత రాహు ॥ 170 ॥

తేజశ్శాలియైన శత్రువు ఒంటరివాడైనను వానిని చులకనగా భావింపరాదు. కేవలము తలమాత్రమే మిగిలియున్న రాహువు ఇప్పటికిని సూర్యచంద్రులను దుఃఖితులను జేయుచునే యున్నాడు. (దో॥ 170)

చౌ- తాపస నృప నిజ సఖహి నిహారీ। హరషి మిలెఉ ఉఠి భయఉ సుఖారీ ॥
మిత్రహి కహి సబ కథా సునాఈ। జాతుధాన బోలా సుఖ పాఈ ॥ 1 ॥
అబ సాధెఉఁ రిపు సునహు నరేసా। జౌఁ తుమ్హ కీన్హ మోర ఉపదేసా ॥
పరిహరి సోచ రహహు తుమ్హ సోఈ। బిను ఔషధ బిఆధి బిధి ఖోఈ ॥ 2 ॥
కుల సమేత రిపు మూల బహాఈ। చౌథేఁ దివస మిలబ మైఁ ఆఈ ॥
తాపస నృపహి బహుత పరితోషీ। చలా మహాకపటీ అతి రోషీ ॥ 3 ॥
భానుప్రతాపహి బాజి సమేతా। పహుఁచాఏసి ఛన మాఝు నికేతా ॥
నృపహి నారి పహిఁ సయన కరాఈ। హయగృహఁ బాఁధేసి బాజి బనాఈ ॥ 4 ॥

కుహనాముని తనమిత్రుని జూచి సంతోషించి, అతనికి కథనంతయు వినిపించెను. ఆ రాక్షసుడు అందులకానందించి, “రాజా! నీవు నా ఉపదేశానుసారము ఇంతపని చేసితివి. శత్రువు మనవశమైనట్లేయని భావింపుము. ఇంక చింతమాని, హాయిగా నిద్రపొమ్ము. మందులేకుండగనే విధాత రోగమును కుదిర్చెను. శత్రువును వానివంశముతోగూడ నిర్మూలించి, నాల్గవ రోజు నిన్ను కలిసెదను. “ఇట్లు ముని వేషధారియైన రాజును ఓదార్చి, మహా మాయావియు, క్రోధియు ఐన ఆ రాక్షసుడు వెడలిపోయెను. ఆ కాలకేతువు ఒక్క క్షణకాలములో ప్రతాపభానుని వాని గుఱ్ఱముతో పాటు అతనిరాజమందిరమునకు చేర్చెను. రాజును రాణియొద్ద పరుండ బెట్టి, గుఱ్ఱమును అశ్వశాలలో ఉంచెను. (చౌ॥ 1-4)

దో-రాజా కే ఉపరోహితహి, హరి లై గయఉ బహోరి।
లై రాఖేసి గిరి ఖోహ మహుఁ, మాయా కరి మతి భోరి ॥ 171 ॥

ఆ కాలకేతువు తనమాయాశక్తితో రాజపురోహితుని అపహరించి, వానికి బుద్ధిమాంద్యమును కల్గించి, ఒక పెద్దగుహలో దాచెను. (దో॥ 171)

చౌ- ఆపు బిరచి ఉపరోహిత రూపా। పరెఉ జాఇ తెహి సేజ అనూపా ॥
జాగెఉ నృప అనభఏఁ బిహానా। దేఖి భవన అతి అచరజు మానా ॥ 1 ॥
ముని మహిమా మన మహుఁ అనుమానీ। ఉఠెఉ గవఁహిఁ జెహిఁ జాన న రానీ ॥
కానన గయఉ బాజి చఢి తేహీఁ। పుర నర నారి న జానెఉ కేహీఁ ॥ 2 ॥
గఏఁ జామ జుగ భూపతి ఆవా। ఘర ఘర ఉత్సవ బాజ బధావా ॥
ఉపరోహితహి దేఖ జబ రాజా। చకిత బిలోక సుమిరి సోఇ కాజా ॥ 3 ॥
జుగ సమ నృపహి గఏ దిన తీనీ। కపటీ ముని పద రహ మతి లీనీ ॥
సమయ జాని ఉపరోహిత ఆవా। నృపహి మతే సబ కహి సముఝావా ॥ 4 ॥

పిమ్మట రాక్షసుడు స్వయముగా రాజపురోహితుని రూపమును దాల్చి, వాని సుందరశయ్యపై పరుండెను. తెల్లవాఱకముందే ప్రతాపభానుడు నిద్రనుండి మేల్కొని, తాను తనయింటిలోనుండుట గమనించి, ఆశ్చర్యచకితుడాయెను. ఇదియంతయు ఆ మహర్షితపఃప్రభావమని తలంచి, రాణికి కనబడకుండ మఱల

గుఱ్ఱమునెక్కి, ఎవరికిని దెలియకుండ వనమునకు బోయెను. మధ్యాహ్నమునకు రాజు తిరిగి వచ్చెను. ఈ విషయముతెలిసిన ప్రజలు ఇంటింటను మంగళవాద్యములతో ఉత్సవములను జేసికొనిరి. రాజు తనపురోహితుని గాంచి, జరిగిన దంతయును ఒకసారి జ్ఞప్తికి దెచ్చుకొని, ఆశ్చర్య పడెను. రాజు ఆ మూడురోజులను మూడు యుగములుగా భావించెను. ఆ కపటసన్న్యాసిపాదములనే ధ్యానించుచు గడిపెను. అనుకొన్నసమయమునకు ఆ కుహనాపురోహితుడు (రాక్షసుడు) వచ్చి తాము లోగడ అనుకొన్న పథకమును వివరించెను. (చౌ॥ 1-4)

దో-నృప హరషెఉ పహిచాని గురు, భ్రమ బస రహా న చేత।
బరే తురత సత సహస బర, బిప్ర కుటుంబ సమేత ॥ 172 ॥

అతనిని గురువుగా భావించి రాజు సంతోషించెను. (వాస్తవముగా అతడు కుహనామునిగాదు, కాలకేతురాక్షసుడు.) ఆతని మనస్సు పూర్తిగా భ్రమకు లోనైయుండెను. వెంటనే రాజు ఒక లక్షమంది బ్రాహ్మణులను వారి కుటుంబములతో గూడ భోజనమునకు ఆహ్వానించెను. (దో॥ 172)

చౌ- ఉపరోహిత జెవనార బనాఈ। ఛరస చారి బిధి జసి శ్రుతి గాఈ ॥
మాయామయ తెహిఀ కీన్హి రసోఈ। బింజన బహు గని సకఇ న కోఈ ॥ 1 ॥
బిబిధ మృగన్హ కర ఆమిష రాఁధా। తెహి మహుఀ బిప్ర మాఁసు ఖల సాఁధా ॥
భోజన కహుఀ సబ బిప్ర బొలాఏ। పద పఖారి సాదర బైఠాఏ ॥ 2 ॥
పరుసన జబహిఀ లాగ మహిపాలా। భై అకాసబానీ తెహి కాలా ॥
బిప్రబృంద ఉఠి ఉఠి గృహ జాహూ। హై బడి హాని అన్న జని ఖాహూ ॥ 3 ॥
భయఉ రసోఈఀ భూసుర మాఁసూ। సబ ద్విజ ఉఠే మాని బిస్వాసూ ॥
భూప బికల మతి మోహఀ భులానీ। భావీ బస న ఆవ ముఖ బానీ ॥ 4 ॥

ఆ కుహనాపురోహితుడు నాలుగురకముల వంటలను షడ్రసోపేతముగ పాకశాస్త్రము ననుసరించి, మాయచేత సిద్ధము చేసెను. లెక్కలేనన్ని వ్యంజనములను కల్పించెను. అనేకజంతువుల మాంసములతోపాటు బ్రాహ్మణులమాంసమునుగూడ కలిపెను. రాజు బ్రాహ్మణులనందఱిని భోజనములకై పిలిచి, పాదప్రక్షాళనమొనర్చి వారిని సాదరముగా కూర్చుండబెట్టెను. రాజు ఆభోజనపదార్థములను వారికి వడ్డింపగనే కాలకేతువు సృష్టించిన ఆకాశవాణి "ఓ బ్రాహ్మణులారా! లేచి మీరు మీఇండ్లకు పొండు. ఈ భోజనము హానికరము. ఇందులో బ్రాహ్మణులమాంసము కలుపబడినది. దీనిని భుజింపకుడు" అని పలికెను. ఆకాశవాణిని వినగానే బ్రాహ్మణులందఱును లేచినిలబడిరి. రాజు వ్యాకులచిత్తుడాయెను ఆతని నోట మాటరాలేదు. బుద్ధి భ్రమకు లోనయ్యెను. (చౌ॥ 1-4)

దో-బోలే బిప్ర సకోప తబ, నహిఀ కఛు కీన్హ బిచార।
జాఇ నిసాచర హోహు నృప, మూఢ సహిత పరివార ॥ 173 ॥

బ్రాహ్మణులందఱును కోపముతో ముందువెనుకలాలోచింపక పలికిరి. "మూర్ఖుడవైన ఓ రాజా! నీవుకుటుంబ సహితముగా రాక్షసుడవై జన్మింపుము. (దో॥ 173)

చౌ- ఛత్రబంధు తైఁ బిప్ర బొలాఈ। ఘాలై లిఏ సహిత సముదాఈ ॥
ఈస్వర రాఖా ధరమ హమారా। జైహసి తైఁ సమేత పరివారా ॥ 1 ॥
సంబత మధ్య నాస తవ హోఊ। జలదాతా న రహిహి కుల కోఊ ॥
నృప సుని శ్రాప బికల అతి త్రాసా। భై బహోరి బర గిరా అకాసా ॥ 2 ॥
బిప్రహు శ్రాప బిచారి న దీన్హా। నహిఁ అపరాధ భూప కఛు కీన్హా ॥
చకిత బిప్ర సబ సుని నభబానీ। భూప గయఉ జహఁ భోజన ఖానీ ॥ 3 ॥
తహఁ న అసన నహిఁ బిప్ర సుఆరా। ఫిరెఉ రాఉ మన సోచ అపారా ॥
సబ ప్రసంగ మహిసురన్హ సునాఈ। త్రసిత పరెఉ అవనీఁ అకులాఈ ॥ 4 ॥

ఓ క్షత్రియాధమా! నీవు బ్రాహ్మణులను ఆహ్వానించి, వారిని సపరివారముగా భ్రష్టులను గావింపదలచితివి. భగవంతుడు మా పవిత్రతను (ధర్మములను) కాపాడినాడు. ఇపుడు నీవే సపరివారముగా నశింపగలవు. ఒక సంవత్సరములోపల నీవు నాశనమయ్యెదవు. నీ వంశమున నీకు తిలాంజలియిచ్చెడివారుగూడ ఉండరు.'' ఈ శాపమును విని, రాజు భయముతో మిక్కిలి వ్యాకులుడయ్యెను. పిమ్మట ఉత్తమమైన ఆకాశవాణి పలికెను. 'ఓ బ్రాహ్మణులారా! వాస్తవమును తెలిసికొనకుండా మీరు ఈతనిని శపించితిరి. ఇతడు ఏ తప్పును చేయలేదు.''- ఆకాశవాణిని విని, బ్రాహ్మణులందఱును చకితులైరి. రాజు వెంటనే వంటశాలలోనికి పోయిచూచెను. అక్కడ భోజనపదార్థములుగాని వంటవాడుగాని కన్పించలేదు. రాజు మిగుల చింతించి, వారికడకు వచ్చెను. పిమ్మట అతడు జరిగిన వృత్తాంతమంతయు వారితో చెప్పి, భయముతో విహ్వలుడై నేలపై పడిపోయెను. (చౌ॥ 1-4)

దో- భూపతి భావీ మిటఇ నహిఁ, జదపి న దూషన తోర।
కిఏఁ అన్యథా హోఇ నహిఁ, బిప్రశ్రాప అతి ఘోర ॥ 174 ॥

బ్రాహ్మణులు పలికిరి "రాజా! నీవు నిర్దోషివేయైనను విధినెవ్వరూ తప్పింపలేరు. బ్రాహ్మణశాపము భయంకరము, అప్రతిహతము. (దో॥ 174)

చౌ- అస కహి సబ మహిదేవ సిధాఏ। సమాచార పురలోగన్హ పాఏ ॥
సోచహిఁ దూషన దైవహి దేహీఁ। బిరచత హంస కాగ కియ జేహీఁ ॥ 1 ॥
ఉపరోహితహి భవన పహుఁచాఈ। అసుర తాపసహి ఖబరి జనాఈ ॥
తెహిఁ ఖల జహఁ తహఁ పత్ర పఠాఏ। సజి సజి సేన భూప సబ ధాఏ ॥ 2 ॥
ఘేరెన్హి నగర నిసాన బజాఈ। బిబిధ భాఁతి నిత హోఇ లరాఈ ॥
జూఝే సకల సుభట కరి కరనీ। బంధు సమేత పరెఉ నృప ధరనీ ॥ 3 ॥
సత్యకేతు కుల కొఉ నహిఁ బాఁచా। బిప్రశ్రాప కిమి హోఇ అసాఁచా ॥
రిపు జితి సబ నృప నగర బసాఈ। నిజ పుర గవనే జయ జసు పాఈ ॥ 4 ॥

ఈ విధముగా పలికి, వారందఱును వెళ్లిపోయిరి. నగరవాసులు ఈ సమాచారమును విని, మిక్కిలి చింతించి విధాతను నిందించిరి. విధాత హంసనుజేయబోయి కాకినిజేసినాడు. (ఇట్టి పుణ్యాత్ముని దేవతగాజేయక రాక్షసుని జేసినాడు) కాలకేతువు నిజమైన రాజ పురోహితుని ఇంటికి జేర్చి, కపట సన్న్యాసికి ఈ విషయమును అంతయును జెప్పెను. ఆ కపటసన్న్యాసి శత్రురాజులందఱికిని ఉత్తరములను వ్రాయగా వారు సైన్యముతో ప్రతాపభానునిపైకి దండెత్తి వచ్చిరి. నగారాలను మ్రోగించుచు నగరమును ఆక్రమించిరి. పెక్కు దినములు యుద్ధము జరిగెను. ప్రతాపభానునిసైనికులు అందఱును పరాక్రమముతోపోరాడిరిగాని, కడకు మృతులైరి. రాజు, అతనితమ్ముడు రణరంగమున మడిసిరి. సత్యకేతువంశములో ఎవ్వరును మిగులలేదు. బ్రాహ్మణులశాపము ఎట్లు అసత్యమగును? శత్రురాజులు నగరమును పునర్నిర్మించి, వారి వారి రాజ్యములకు వెళ్లిరి. వారు విజేతలుగా కీర్తిగాంచిరి. (చౌ॥ 1-4)

దో- భరద్వాజ సును జాహి జబ, హోఇ బిధాతా బామ।
ధూరి మేరుసమ జనక జమ, తాహి బ్యాలసమ దామ ॥ 175 ॥

(యాజ్ఞ వల్క్యుడు పలుకుచున్నాడు) భరద్వాజా! వినుము. విధి ప్రతికూలించినప్పుడు ధూళి మేరుపర్వతముగా, తండ్రి మృత్యువుగా, త్రాడు పాముగా మాఱును. (దో॥ 175)

రావణాదుల జననములు

చౌ- కాల పాఇ ముని సును సోఇ రాజా। భయఉ నిసాచర సహిత సమాజా ॥
దస సిర తాహి బీస భుజదండా। రావన నామ బీర బరిబండా ॥ 1 ॥
భూప అనుజ అరిమర్దన నామా। భయఉ సో కుంభకరన బలధామా ॥
సచివ జో రహా ధరమరుచి జాసూ। భయఉ బిమాత్ర బంధు లఘు తాసూ ॥ 2 ॥
నామ బిభీషన జెహి జగ జానా। బిష్నుభగత బిగ్యాన నిధానా ॥
రహే జె సుత సేవక నృప కేరే। భఏ నిసాచర ఘోర ఘనేరే ॥ 3 ॥
కామరూప ఖల జినస అనేకా। కుటిల భయంకర బిగత బిబేకా ॥
కృపా రహిత హింసక సబ పాపీ। బరని న జాహిఀ బిస్వ పరితాపీ ॥ 4 ॥

ఓ మునీశ్వరా! వినుము. కొలది కాలమునకు పిమ్మట ఆ రాజూ ఆతని పరివారములూ రాక్షసులై జన్మించిరి. ఆతనికి పది తలలు ఇఱువది భుజములు ఉండెను. అతని పేరు రావణుడు. అతడు ప్రచండుడు, శూరుడు, వీరుడు. రాజుతమ్ముడైన అరిమర్దనుడు మహాబలశాలియైనకుంభకర్ణుడుగా జన్మించెను. మంత్రియైనధర్మరుచి రావణునిసవతితమ్ముడుగా పుట్టెను. ఆతనిపేరు విభీషణుడు. అతడు విష్ణుభక్తుడు, విజ్ఞానఖని, అని ప్రసిద్ధి గాంచెను. రాజు యొక్క కుమారులు, సేవకులు, ఇతరులు భయంకర రాక్షసులుగా జన్మించిరి. వారు కామరూపులు, దుష్టులు, కుటిలురు, వివేకహీనులు, నిర్దయులు, హింసాపరులు, పాపులు. ప్రపంచమును పీడించువారు. వారి దుష్కృత్యములకు అంతమేలేదు. (చౌ॥ 1-4)

దో- ఉపజే జదపి పులస్త్యకుల, పావన అమల అనూప।
తదపి మహీసుర శ్రాప బస, భఏ సకల అఘరూప ॥ 176 ॥

వారు పవిత్రమైన, నిర్మలమైన నిరుపమానమైన పులస్త్యుని వంశమున జన్మించినను బ్రాహ్మణ శాపము వలన పాపులైరి. (దో॥ 176)

చౌ- కీన్హ బిబిధ తప తీనిహుఀ భాఈ । పరమ ఉగ్ర నహిఀ బరని సో జాఈ ॥
గయఉ నికట తప దేఖి బిధాతా । మాగహు బర ప్రసన్న మైఀ తాతా ॥ 1 ॥
కరి బినతీ పద గహి దససీసా । బోలెఉ బచన సునహు జగదీసా ॥
హమ కాహూ కే మరహిఀ న మారేఀ । బానర మనుజ జాతి దుఇ బారేఀ ॥ 2 ॥
ఏవమస్తు తుమ్హ బడ తప కీన్హా । మైఀ బ్రహ్మాఀ మిలి తెహి బర దీన్హా ॥
పుని ప్రభు కుంభకరన పహిఀ గయఊ । తెహి బిలోకి మన బిసమయ భయఊ ॥ 3 ॥
జౌఀ ఏహిఀ ఖల నిత కరబ అహారూ । హోఇహి సబ ఉజారి సంసారూ ॥
సారద ప్రేరి తాసు మతి ఫేరీ । మాగెసి నీద మాస షట కేరీ ॥ 4 ॥

ముగ్గురు సోదరులును ఘోరతపస్సు చేసిరి. వారి ఉగ్రతపస్సులకు బ్రహ్మ ప్రత్యక్షమై "నాయనలారా! నేను ప్రసన్నుడనైతిని. వరములను కోరుకొనుడు."- అనియనెను. రావణుడు సవినయముగా పాదాభివందనమాచరించి, "ప్రభూ! నర వానరులవలనతప్ప మఱియెవ్వరివలనగూడ నాకు చావులేకుండ వరమిమ్ము." అని అర్థించెను. (శివుడు పలుకుచున్నాడు) నేను, బ్రహ్మ కలిసి, అట్లే కానిమ్ము" అని వరమిచ్చితిమి. " పిమ్మట బ్రహ్మ కుంభకర్ణుని యొద్దకు వచ్చెను. అతనిని జూచి ఆశ్చర్యము వేసెను. "ఈ దుష్టుడు నిత్యము భుజించినచో ప్రపంచమే నాశనమగును" అని తలచి, వానితలలో ప్రవేశింపుమని శారదామాతను కోరెను. అతడు తనకు ఒక్కనాడు మాత్రము జాగృతిని ఆఱు మాసములు నిద్రను ప్రసాదింపుమని ప్రార్థించెను. (చౌ॥ 1-4)

దో-గఏ బిభీషన పాస పుని, కహెఉ పుత్ర బర మాగు ।
తెహిఀ మాగెఉ భగవంత పద, కమల అమల అనురాగు॥ 177 ॥

చివరకు బ్రహ్మ విభీషణుని యొద్దకు వచ్చెను. అతడు విష్ణుపాదపద్మములపై అనన్య భక్తిని ప్రసాదింపుమని కోరెను. (దో॥ 177)

చౌ- తిన్హహి దేఇ బర బ్రహ్మ సిధాఏ । హరషిత తే అపనే గృహ ఆఏ ॥
మయ తనుజా మందోదరి నామా । పరమ సుందరీ నారి లలామా ॥ 1 ॥
సోఇ మయఀ దీన్హి రావనహి ఆనీ । హోఇహి జాతుధానపతి జానీ ॥
హరషిత భయఉ నారి భలి పాఈ । పుని దోఉ బంధు బిఆహేసి జాఈ ॥ 2 ॥
గిరి త్రికూట ఏక సింధు మఝారీ । బిధి నిర్మిత దుర్గమ అతి భారీ ॥
సోఇ మయ దానవఀ బహురి సఀవారా । కనక రచిత మనిభవన అపారా ॥ 3 ॥
భోగావతి జసి అహికుల బాసా । అమరావతి జసి సక్రనివాసా ॥
తిన్హ తేఀ అధిక రమ్య అతి బంకా । జగ బిఖ్యాత నామ తెహి లంకా ॥ 4 ॥

వారు కోరుకొనిన రీతిగా వరములనిచ్చి, బ్రహ్మ సత్యలోకమును చేరెను. ముగ్గురు సోదరులును సంతుష్టులై గృహోన్ముఖులైరి. మయుడను దానవునకు 'మండోదరి' అను కూతురుండెను. ఆమె నారీశిరోమణి. మయుడామెను రావణునకు సహధర్మచారిణినిగా జేసెను. రావణుడు రాక్షసరాజగునని ఆతనికి తెలియును. అట్టి అందాలరాశిని పొంది, రావణుడు సంతుష్టుడాయెను. తన ఇద్దఱుసోదరులవివాహములనుగూడ అతడే జరిపించెను. సముద్ర మధ్యభాగమున బ్రహ్మ నిర్మితమైన 'త్రికూటపర్వతము' ఉండెను. అది అతివిశాలము, దుర్గమము ఐన కోట. మయదానవుడు మాయావి, శిల్పి. దానిని అతడు మణిమాణిక్యములతో అలంకరించెను. అందు రత్నఖచితములైన బంగారు భవనములు అనేకములుండెను. నాగజాతి నివసించు పాతాళలోక రాజధానియగు 'భోగవతి' కంటెను, దేవతలు నివసించు స్వర్గరాజధానియైన 'అమరావతి' కంటెను మిన్నయై, దుర్గమమై యుండెను. అది 'లంక'యను పేరుతో సాటిలేనిదిగా ప్రసిద్ధి గాంచెను. (చౌ॥ 1-4)

దో- ఖాఈం సింధు గభీర అతి, చారిహుం దిసి ఫిరి ఆవ।
కనక కోట మని ఖచిత దృఢ, బరని న జాఇ బనావ॥ 178 (క)॥
హరి ప్రేరిత జెహిం కలప జొఇ, జాతుధానపతి హోఇ।
సూర ప్రతాపీ అతులబల, దల సమేత బస సోఇ॥ 178 (ఖ)॥

దానికి నాలుగువైపులగల సముద్రము 'అగడ్త'గా నుండెను. మణులుచెక్కిన బలిష్ఠములైన ప్రాకారకుడ్యములు మహావైభవోపేతములు. ప్రతికల్పమునందును శూరుడును, వీరుడును, ప్రతాపవంతుడును, బలశాలియు అగు రాక్షసరాజు గొప్ప సేనలతో ఆ లంకానగరమున నివసించుచుండుట భగవంతుడైన ఆ శ్రీహరి సంకల్పమే. (దో॥ 178. క,ఖ)

చౌ- రహే తహఁ నిసిచర భట భారే। తే సబ సురన్హ సమర సంఘారే॥
అబ తహఁ రహహిఁ సక్ర కే ప్రేరే। రచ్ఛక కోటి జచ్ఛపతి కేరే॥ 1॥
దసముఖ కతహుం ఖబరి అసి పాఈ। సేన సాజి గఢ ఘేరెసి జాఈ॥
దేఖి బికట భట బడి కటకాఈ। జచ్ఛ జీవ లై గఏ పరాఈ॥ 2॥
ఫిరి సబ నగర దసానన దేఖా। గయఉ సోచ సుఖ భయఉ బిసేషా॥
సుందర సహజ అగమ అనుమానీ। కీన్హి తహఁ రావన రజధానీ॥ 3॥
జెహి జస జోగ బాఁటి గృహ దీన్హే। సుఖీ సకల రజనీచర కీన్హే॥
ఏక బార కుబేర పర ధావా। పుష్పక జాన జీతి లై ఆవా॥ 4॥

మొదట ఆ లంకలో రాక్షసయోధులు నివసించుచుండిరి దేవతలు వారినందఱిని యుద్ధములో హతమార్చిరి. ఇంద్రుని ఆజ్ఞానుసారము కుబేరుని భటులైన ఒక కోటిమంది యక్షులు దానికి రక్షకులుగా నుండిరి. రావణునకు ఈ వార్త తెలిసినంతనే సైన్యముతో ఆ కోటను ముట్టడించెను. ఆ సైన్యమును జూచి, యక్షులు ప్రాణభయముతో పాఱిపోయిరి. విజేతయైనదశకంఠుడు ఆ నగరమునంతయును తిరిగిచూచెను. తనకుతగినరాజధాని లభించినదని సంతోషపడెను. సహజముగా అందమైన, దుర్గమమైన ఆ నగరమును అతడు తనరాజధానిగా జేసికొనెను. రాక్షసులకు వారివారి యోగ్యతలను బట్టి గృహములను ఇచ్చి సంతోష పఱచెను. రావణుడు ఒకసారి కుబేరునిపై దండెత్తి, అతనిని ఓడించి, అతని పుష్పక విమానమును గొనివచ్చెను. (చౌ॥ 1-4)

దో- కౌతుకహీఁ కైలాస పుని, లీన్హేసి జాఇ ఉఠాఇ ।
మనహుఁ తౌలి నిజ బాహుబల, చలా బహుత సుఖ పాఇ ॥ 179 ॥

మఱియొక సమయమున రావణుడు అవలీలగా కైలాసపర్వతమును ఎత్తి తనభుజబలమును పరీక్షించుకొని, సంతోషముతో తిరిగి వచ్చెను. (దో॥ 179)

చౌ- సుఖ సంపతి సుత సేన సహాఈ । జయ ప్రతాప బల బుద్ధి బడాఈ ॥
నిత నూతన సబ బాఢత జాఈ । జిమి ప్రతిలాభ లోభ అధికాఈ ॥ 1 ॥
అతిబల కుంభకరన అస భ్రాతా । జెహి కహుఁ నహిఁ ప్రతిభట జగ జాతా ॥
కరఇ పాన సోవఇ షట మాసా । జాగత హోఇ తిహూఁ పుర త్రాసా ॥ 2 ॥
జౌఁ దిన ప్రతి అహార కర సోఈ । బిస్వ బేగి సబ చౌపట హోఈ ॥
సమర ధీర నహిఁ జాఇ బఖానా । తెహి సమ అమిత బీర బలవానా ॥ 3 ॥
బారిదనాద జేఠ సుత తాసూ । భట మహుఁ ప్రథమ లీక జగ జాసూ ॥
జెహి న హోఇ రన సనముఖ కోఈ । సురపుర నితహిఁ పరావన హోఈ ॥ 4 ॥

లాభమధికమైన లోభముగూడ అధికమైనట్లు, రావణుని సుఖసంపదలు, పుత్రులు, సైన్యము, జయము ప్రతాపము, బలము, బుద్ధివైభవము, కీర్తి నిత్యనూతనముగా వృద్ధిచెందుచుండెను. అతి బలశాలియైన కుంభకర్ణుడు అతని సోదరుడు. అతడు సాటిలేని యోధుడు, మద్యము త్రాగి ఆఱునెలలు వరుసగా నిద్రించును. అతడు నిద్రలేవగానే లోకములన్నియు భయముతో వణకును. అతడు ప్రతిదినము భోజనము చేసినచో లోకములే మిగులవు. సంగ్రామ రంగమున అతడప్రతిమానవీరుడు. కుంభకర్ణుని వంటి పరాక్రమవంతులు లంకలో పెక్కుమంది గలరు. మేఘనాదుడు రావణుని పెద్ద కుమారుడు. యుద్ధములో అద్వితీయుడు. అతనిని ఎదిరించు వారు ఎవ్వరును లేరు. ఆతనిభయముతో సురపురి యందు దేవతలు అనుక్షణము గడగడలాడుచుండెడివారు. (చౌ॥ 1-4)

దో- కుముఖ అకంపన కులిసరద, ధూమకేతు అతికాయ ।
ఏక ఏక జగ జీతి సక, ఐసే సుభట నికాయ ॥ 180 ॥

ఇంకను కుముఖుడు, అకంపనుడు, వజ్రదంతుడు, ధూమకేతువు, అతికాయుడు మొదలగు యోధులు, పెక్కుమంది గలరు. వారిలో ఒక్కొక్కడు ప్రపంచమునే జయింపగల సమర్థుడు. (దో॥ 180)

చౌ- కామరూప జానహిఁ సబ మాయా । సపనేహుఁ జిన్హ కేఁ ధరమ న దాయా ॥
దసముఖ బైఠ సభాఁ ఏక బారా । దేఖి అమిత ఆపన పరివారా ॥ 1 ॥
సుత సమూహ జన పరిజన నాతీ । గనై కో పార నిసాచర జాతీ ॥
సేన బిలోకి సహజ అభిమానీ । బోలా బచన క్రోధ మద సానీ ॥ 2 ॥
సునహు సకల రజనీచర జూథా । హమరే బైరీ బిబుధ బరూథా ॥
తే సనముఖ నహిఁ కరహిఁ లరాఈ । దేఖి సబల రిపు జాహిఁ పరాఈ ॥ 3 ॥

తెన్హ కర మరన ఏక బిధి హోఈ। కహఉఁ బుఝాఇ సునహు అబ సోఈ ॥
ద్విజభోజన మఖ హోమ సరాధా। సబ కై జాఇ కరహు తుమ్హ బాధా ॥ 4 ॥

ఈ రాక్షసులందఱును కామరూపులే. రాక్షసమాయలలో ప్రవీణులు. వారి హృదయములలో దయా ధర్మములు స్వప్నమునగూడ కనబడవు. దశకంఠుడైన రావణుడు ఒకసారి సభలో గూర్చొని తన అపరిమితపరివారమును జూచెను. అతనికుమారులు, మనుమలు, బంధువులు, సేవకులు, రాక్షసయోధులు అసంఖ్యాకముగా ఉండిరి. సహజముగా దురభిమానియైనరావణుడు తన సేనలను జూచి, క్రోధముతో గర్వముతో ఇట్లనెను. "ఓ రాక్షస వీరులారా! వినుడు. దేవతలు మనకు శత్రువులు. వారు మనకు ఎదురుగా నిలిచి యుద్ధము చేయరు. బలశాలియైన శత్రువును జూచి వారు పాఱిపోవుదురు. వారియందఱిమృత్యువునకు ఒకటే ఉపాయమున్నది. మీకు తెల్పెదను వినుడు. వారి బలమును వృద్ధిపఱచు బ్రాహ్మణ భోజనములు, యజ్ఞములు, హోమములు, శ్రాద్ధములు ధ్వంసమొనర్పుడు. (చౌ॥ 1-4)

దో- ఛుధా ఛీన బలహీన సుర, సహజెహిఁ మిలిహహిఁ ఆఇ।
తబ మారిహఉఁ కి ఛాడిహఉఁ, భలీ భాఁతి అపనాఇ॥ 181 ॥

దేవతలు ఆకలితో క్రుంగి కృశించి, గత్యంతరములేక మనలను శరణు జొచ్చెదరు. అప్పుడు వారిని మనము చంపవచ్చును. లేదా మనకు అధీనులనుగా జేసికొనవచ్చును. (దో॥ 181)

చౌ- మేఘనాద కహుఁ పుని హఁకరావా। దీన్హీ సిఖ బలు బయరు బఢావా ॥
జే సుర సమర ధీర బలవానా। జిన్హ కేఁ లరిబే కర అభిమానా ॥ 1 ॥
తిన్హహి జీతి రన ఆనెసు బాఁధీ। ఉఠి సుత పితు అనుసాసన కాంధీ ॥
ఎహి బిధి సబహీ అగ్యా దీన్హీ। ఆపును చలెఉ గదా కర లీన్హీ॥ 2 ॥
చలత దసానన డోలతి అవనీ। గర్జత గర్భ స్రవహిఁ సుర రవనీ ॥
రావన ఆవత సునెఉ సకోహా। దేవన్హ తకే మేరు గిరి ఖోహా ॥ 3 ॥
దిగపాలన్హ కే లోక సుహాఏ। సూనే సకల దసానన పాఏ ॥
పుని పుని సింఘనాద కరి భారీ। దేఇ దేవతన్హ గారి పచారీ ॥ 4 ॥
రన మద మత్త ఫిరఇ జగ ధావా। ప్రతిభట ఖోజత కతహుఁ న పావా ॥
రబి ససి పవన బరున ధనధారీ। అగిని కాల జమ సబ అధికారీ ॥ 5 ॥
కిన్నర సిద్ధ మనుజ సుర నాగా। హఠి సబహీ కే పంథహిఁ లాగా ॥
బ్రహ్మసృష్టి జహఁ లగి తనుధారీ। దసముఖ బసబర్తీ నర నారీ ॥ 6 ॥
ఆయసు కరహిఁ సకల భయభీతా। నవహిఁ ఆఇ నిత చరన బినీతా ॥ 7 ॥

పిమ్మట మేఘనాదుని పిలిపించి, అతనిపరాక్రమము, దేవతలయెడఅతనికిగల వైరము అధికమగునట్లు అతనిని ప్రేరేపించెను. "కుమారా! దేవతలలో రణధీరులు బలశాలురు, యుద్ధోత్సాహులు ఐన వారిని జయించి, బందీలుగా దీసికొని రావలయును. మేఘనాదుడు లేచి, తండ్రికి నమస్కరించి, ఆయన ఆజ్ఞను పాటించుటకు బయలుదేఱెను.

ఇట్లు రావణుడు ఎల్లరకును ఆజ్ఞలను ఇచ్చి, తాను స్వయముగా గదాధారియై దేవతలను జయించుటకు బయలు దేఱెను. ఆతనినడకకు భూమి దద్దరిల్లెను, అతనిగర్జనలవలన సురకాంతలకు గర్భపాతములయ్యెను. కోపోద్రిక్తుడైన రావణుడు వచ్చుటను విని, దేవతలు అందఱును పాఱిపోయి, మేరుపర్వతగుహలలో తలదాచుకొనిరి. దిక్పాలకప్రదేశములు అన్నియును రావణునకు శూన్యములై కన్పించెను. మాటిమాటికిని అతడు గర్జనలతో దేవతలను దూషించుచు కవ్వించుచుండెను. యుద్ధోన్మాదముతో తనకు దీటైన యోధునకై వెదకుచు విశ్వమంతయు గాలించెను. కాని అట్టి వీరుడెవ్వడును దొరకలేదు. సూర్యచంద్రులను, ఇంద్రాగ్నియమవరుణవాయుకుబేరాది దిక్పాలకులను, దేవ, కిన్నర, సిద్ధ, నాగ, మనుష్యాది వివిధ గణములను పట్టుబట్టి తరిమికొట్టెను. బ్రహ్మ సృష్టిలోగల శరీరధారులైన స్త్రీ పురుషులెల్లరును రావణునకు వశవర్తులైరి. భయభ్రాంతులై అందఱును అతని ఆజ్ఞలను పాలించుచుండిరి. ప్రతిదినము సవినయముగా అతనికి పాదాక్రాంతులై జీవించుచుండిరి. (చౌ॥ 1-7)

దో- భుజబల బిస్వ బస్య కరి, రాఖేసి కోఉ న సుతంత్ర ।
మండలీక మని రావన, రాజ కరఇ నిజ మంత్ర ॥ 182 (క) ॥
దేవ జచ్ఛ గంధర్బ నర, కిన్నర నాగ కుమారి ।
జీతి బరీఁ నిజ బాహుబల, బహు సుందర బర నారి ॥ 182 (ఖ) ॥

రావణుడు తనభుజబలముచే జగత్తునంతయు వశపఱచుకొనెను. ఎవ్వడును స్వేచ్ఛగా ప్రవర్తించుటకు వీలులేదు. రావణుడు సమస్తభూమండలాధిపతియై తనయిష్ట ప్రకారము రాజ్యపాలన చేయుచుండెను. దేవయక్షగంధర్వకిన్నరనాగమనుష్యజాతి కన్యలను, ఇతరసుందరీమణులను తనబాహు బలముచే జయించి పెండ్లియాడెను. (దో॥ 182. క,ఖ)

చౌ- ఇంద్రజీత సన జో కఛు కహేఊ । సో సబ జను పహిలేహిఁ కరి రహేఊ ॥
ప్రథమహిఁ జిన్హ కహుఁ ఆయసు దీన్హా । తిన్హ కర చరిత సునహు జో కీన్హా ॥ 1 ॥
దేఖత భీమరూప సబ పాపీ । నిసిచర నికర దేవ పరితాపీ ॥
కరహిఁ ఉపద్రవ అసుర నికాయా । నానా రూప ధరహిఁ కరి మాయా ॥ 2 ॥
జెహి బిధి హోఇ ధర్మ నిర్మూలా । సో సబ కరహిఁ బేద ప్రతికూలా ॥
జెహిఁ జెహిఁ దేస ధేను ద్విజ పావహిఁ । నగర గాఉఁ పుర ఆగి లగావహిఁ ॥ 3 ॥
సుభ ఆచరన కతహుఁ నహిఁ హోఈ । దేవ బిప్ర గురు మాన న కోఈ ॥
నహిఁ హరిభగతి జగ్య తప గ్యానా । సపనేహుఁ సునిఅ న బేద పురానా ॥ 4 ॥

ఇంద్రజిత్తు రావణునిఆజ్ఞలను ఎప్పటికప్పుడు వెంటనే ఆచరించుచుండెడివాడు. ఇతరులుగూడ రావణాజ్ఞలను శిరసావహించుచుండెడివారు. భయంకరులు, పాపులుఐన ఆరాక్షసులు రావణునిఅండచూచుకొని దేవతలను హింసించుచుండిరి. మాయాప్రయోగములనుజేయుచు ఉపద్రవములను సృష్టించుచుండిరి. కామరూపధారులై ఇతరులను భయకంపితులనుగా జేయుచుండిరి. ధర్మ కార్యములకు విఘాతములను గల్గించుచు వేదవిరుద్ధముగా కర్మలను ఆచరించుచుండిరి. గోవులు, బ్రాహ్మణులుఉన్ననగరములను, పురములను, గ్రామములను అగ్నికి ఆహుతి

జేయుచుండిరి. వారి భయమువలనశుభకార్యములునుఆగిపోవుచుండెను. దేవతలు, బ్రాహ్మణులు, గురువులు అగౌరవములపాలగుచుండిరి. హరిభక్తి, యజ్ఞాచరణములు, తపశ్చర్యలు, జ్ఞాననిష్ఠలు క్రమముగా అడుగంటి పోవుచుండెను. వేద పురాణ ప్రవచనములు స్వప్నమున గూడ వినబడుట లేదు. (చౌ॥ 1-4)

ఛం- జప జోగ బిరాగా తప మఖ భాగా శ్రవన సునఇ దససీసా।
ఆపును ఉఠి ధావఇ రహై న పావఇ ధరి సబ ఘాలఇ ఖీసా॥
అస భ్రష్ట అచారా భా సంసారా ధర్మ సునిఅ నహిఁ కానా।
తెహి బహుబిధి త్రాసఇ దేస నికాసఇ జో కహ బేద పురానా॥

జపతపములు, యోగవైరాగ్యములు, యజ్ఞ యాగములు మున్నగు మాటలు చెవిసోకినంతనే రావణుడు స్వయముగా వెళ్లి, వాటిని విధ్వంసముచేయుచుండెను. 'ధర్మము' అను మాటయే విన్పింపకుండెను. భ్రష్టాచారములు ఎల్లెడల వ్యాపించెను. వేదపురాణపఠనము చేసెడివారిని భయపెట్టుచు, బాధించుచు, దేశబహిష్కరణకు గుఱిచేసెడివారు. (ఛం॥)

సో- బరని న జాఇ అనీతి, ఘోర నిసాచర జో కరహిఁ।
హింసా పర అతి ప్రీతి, తిన్హ కే పాపహి కవని మితి ॥ 183 ॥

ఆ నిశాచరులు చేయు దుష్కృత్యములను వర్ణించుటకు మాటలు చాలవు. వారికి హింసాకృత్యములే అత్యంతప్రీతిపాత్రములయ్యెను. వారిపాప కార్యములకు పరిమితియే లేకుండెను. (సో॥ 183)

మాసపారాయణము-ఆఱవ విరామము

భూదేవి వ్యాకులపాటు

చౌ- బాఢే ఖల బహు చోర జుఆరా। జే లంపట పరధన పరదారా ॥
మానహిఁ మాతు పితా నహిఁ దేవా। సాధున్హ సన కరవావహిఁ సేవా ॥ 1 ॥
జిన్హ కే యహ ఆచరన భవానీ। తే జానేహు నిసిచర సబ ప్రానీ ॥
అతిసయ దేఖి ధర్మ కై గ్లానీ। పరమ సభీత ధరా అకులానీ ॥ 2 ॥
గిరి సరి సింధు భార నహిఁ మోహీ। జస మొహి గరుఅ ఏక పరద్రోహీ ॥
సకల ధర్మ దేఖఇ బిపరీతా। కహి న సకఇ రావన భయ భీతా ॥ 3 ॥
ధేను రూప ధరి హృదయఁ బిచారీ। గఈ తహాఁ జహఁ సుర ముని ఝారీ ॥
నిజ సంతాప సునాఏసి రోఈ। కాహూ తేఁ కఛు కాజ న హోఈ ॥ 4 ॥

పరధనములను, పరస్త్రీలను అపహరించువారును, దుష్టులును, చోరులును జూదరులును ఎక్కువైరి. తలిదండ్రులను, దేవతలను గౌరవించువారే కఱవైరి. పైగా వారు సజ్జనులచేతనే సేవలు చేయించుకొనుచుండిరి.

(శివుడు పల్కుచున్నాడు) భవానీ! ఈ విధముగా ప్రవర్తించువారిని అందఱిని నీవు రాక్షసులనుగానే భావింపుము. ఇట్టి ధర్మశైథిల్యమును జూచి భూదేవి మిక్కిలి వ్యాకులత నొందెను. "పర్వతములు, నదులు, సముద్రములు నాకు ఏ మాత్రము బరువు గావు. కాని ఈ పాపాత్ములు మిక్కిలి బరువైనారు."- అని భావించుచు భూదేవి అధర్మకార్యములను చూచుచుగూడ రావణునకు వెఱచి, పెదవిని విప్పకుండెను. మనసులో ఎంతగానో ఆలోచించి, భూదేవి గోరూపమును దాల్చి, దేవతలకడకు, మునుల యొద్దకు వెళ్లి, విలపించుచు తనదుఃఖకారణములను వారికి వినిపించెను. కాని ఎవ్వరును ఆమెకు సహాయపడుటకై ముందుకు రాలేదు.(చౌ॥ 1-4)

ఛం- సుర ముని గంధర్బా మిలి కరి సర్బా గే బిరంచి కే లోకా।
సంగ గోతనుధారీ భూమి బిచారీ పరమ బికల భయ సోకా॥
బ్రహ్మఁ సబ జానా మన అనుమానా మోర కఛూ న బసాఈ।
జా కరి తైఁ దాసీ సో అబినాసీ హమరేఉ తోర సహాఈ॥

దేవతలు గంధర్వులు మునులుగలిసి, బ్రహ్మలోకమునకు వెళ్లిరి. శోక భయములతో పృథ్వియు గోరూపమున వారిని అనుసరించియే యుండెను. వారివలన బ్రహ్మదేవుడు విషయములనన్నింటిని గ్రహించియు, తనఅశక్తతను ప్రకటించుచు, భూదేవితో ఇట్లనెను. నీ సేవలను అందుకొనుచున్న ఆ స్వామియే (ఆ శ్రీమహావిష్ణువే) మనలను అందఱినీ కాపాడగలడు. మన అందఱికిని రక్షకుడు అతడే. (ఛం॥)

సో- ధరని ధరహి మన ధీర, కహ బిరంచి హరిపద సుమిరు।
జానత జన కీ పీర, ప్రభు భంజిహి దారున బిపతి ॥ 184 ॥

బ్రహ్మ పలికెను. "ఓ ధరిత్రీ! మనస్సును పదిలపఱచుకొని, శ్రీహరి చరణములను స్మరింపుము. ప్రభువు తనభక్తులకష్టములను ఎఱుగును. దారుణమైన నీ ఆపదను తొలగించును. (సో॥ 184)

చౌ- బైఠే సుర సబ కరహిఁ బిచారా। కహఁ పాఇఅ ప్రభు కరిఅ పుకారా ॥
పుర బైకుంఠ జాన కహ కోఈ। కోఉ కహ పయనిధి బస ప్రభు సోఈ ॥ 1 ॥
జాకే హృదయఁ భగతి జసి ప్రీతీ। ప్రభు తహఁ ప్రగట సదా తేహిఁ రీతీ ॥
తేహిఁ సమాజ గిరిజా మైఁ రహేఉఁ। అవసర పాఇ బచన ఏక కహేఉఁ ॥ 2 ॥
హరి బ్యాపక సర్బత్ర సమానా। ప్రేమ తేఁ ప్రగట హోహిఁ మైఁ జానా ॥
దేస కాల దిసి బిదిసిహు మాహీఁ। కహహు సో కహాఁ జహాఁ ప్రభు నాహీఁ ॥ 3 ॥
అగ జగమయ సబ రహిత బిరాగీ। ప్రేమ తేఁ ప్రభు ప్రగటఇ జిమి ఆగీ ॥
మోర బచన సబ కే మన మానా। సాధు సాధు కరి బ్రహ్మ బఖానా ॥ 4 ॥

దేవతలందఱును కూర్చొని ఆలోచించిరి. మన బాధలను విన్నవించు కొనుటకు ప్రభువును ఎచ్చట వెదక వలెను? స్వామి వైకుంఠమున దొరకునని కొందఱును, క్షీరసాగరమున వసించునని మఱికొందఱును పలికిరి. తనయెడ ప్రగాఢభక్తివిశ్వాసములుగలవారిహృదయములయందు ప్రభువు ప్రకటితుడగుచుండును. పార్వతీ! ఆ సదస్సులో నేనునుఉంటిని. ఆ సందర్భమున నేను ఒకమాటను పలికితిని. "శ్రీహరి సర్వవ్యాపి, భక్తిశ్రద్ధలు గలచోట తననుతాను

ప్రకటించుకొనునని నావిశ్వాసము. ప్రభువులేని ప్రదేశము, కాలము, దిశ ఉండవు. చరాచరజగత్స్వరూపుడైనను అతడు వికారరహితుడు, విరక్తుడు. రాపిడిద్వారా అగ్ని ప్రకటితమగునట్లు భక్తిద్వారా ఆయన ప్రకటితుడగుచుండును."- నా మాటలను అందఱును అంగీకరించిరి. బ్రహ్మయు "బాగు బాగు" అనెను. (చౌ॥ 1-4)

దో- సుని బిరంచి మన హరష తన, పులకి నయన బహ నీర ।
అస్తుతి కరత జోరి కర, సావధాన మతిధీర ॥ 185 ॥

నా వచనములను విని బ్రహ్మదేవుడు తన మనస్సులో ఎంతో ఆనందించెను. ఆయనశరీరము పులకరించెను. కనులనుండి ఆనందాశ్రువులు పొంగిపొరలెను. ఆస్థితినుండి బయటపడి అతడు చేతులు జోడించి, పరమాత్మను స్తుతింప సాగెను. (దో॥ 185)

బ్రహ్మస్తుతి

ఛం- జయ జయ సురనాయక జన సుఖదాయక ప్రనతపాల భగవంతా ।
గో ద్విజ హితకారీ జయ అసురారీ సింధుసుతా ప్రియకంతా ॥
పాలన సుర ధరనీ అద్భుత కరనీ మరమ న జానఇ కోఈ ।
జో సహజ కృపాలా దీనదయాలా కరఉ అనుగ్రహ సోఈ ॥ 1 ॥
జయ జయ అబినాసీ సబ ఘట బాసీ బ్యాపక పరమానందా ।
అబిగత గోతీతం చరిత పునీతం మాయారహిత ముకుందా ॥
జెహి లాగి బిరాగీ అతి అనురాగీ బిగతమోహ మునిబృందా ।
నిసి బాసర ధ్యావహిఁ గున గన గావహిఁ జయతి సచ్చిదానందా॥ 2 ॥
జెహిఁ సృష్టి ఉపాఈ త్రిబిధ బనాఈ సంగ సహాయ న దూజా ।
సో కరఉ అఘారీ చింత హమారీ జానిఅ భగతి న పూజా ॥
జో భవ భయ భంజన ముని మన రంజన గంజన బిపతి బరూథా ।
మన బచ క్రమ బానీ ఛాడి సయానీ సరన సకల సుర జూథా ॥ 3 ॥
సారద శ్రుతి సేషా రిషయ అసేషా జా కహుఁ కోఉ నహిఁ జానా ।
జెహి దీన పిఆరే బేద పుకారే ద్రవఉ సో శ్రీభగవానా ॥
భవ బారిధి మందర సబ బిధి సుందర గునమందిర సుఖపుంజా ।
ముని సిద్ధ సకల సుర పరమ భయాతుర నమత నాథ పదకంజా ॥ 4 ॥

ఓ దేవాది దేవా! భక్తసుఖదాయకా! శరణాగతరక్షకా! నీకు జయము జయము. గోబ్రాహ్మణులకు అభయప్రదాతా! అసురవినాశకారీ! సింధుకన్యాపతీ! నీకు జయము జయము. దేవతలను, భూదేవిని పాలించు ప్రభూ! నీ లీలలు అద్భుతములు. వాటి రహస్యములను ఎవ్వరును ఎఱుంగరు. నీవు అవ్యాజ కృపాళుడవు, దీనదయాళుడవు. మాపై కృపజూపుము. ఓఅచ్యుతా! సకల హృదయనివాసీ! సర్వవ్యాపకా! పరమానందస్వరూపా! వాచామగోచరా! అనిర్వచనీయా! మాయాతీతా! ఇంద్రియాతీతా! పవిత్రచరిత్రా! మోక్షప్రదాయకా! నీకు జయము జయము. విరాగులై-మోహరహితులైనమునులు అత్యంత-

అనురాగముతో సర్వదాధ్యానించుచు నీగుణములను కీర్తించుచుందురు. అట్టి సచ్చిదానంద స్వరూపుడవైన నీకు జయమగుగాక. సత్త్వరజస్తమోమయమైన జగత్తును సృష్టించు నీవు సర్వస్వతంత్రుడవు. బ్రహ్మవిష్ణుమహేశ్వరరూపములలో నీవే సృష్టిస్థితిలయములకు కారకుడవు. మాప్రార్థనలను ఆలకింపుము. భక్తి అనగా ఏమో మాకు తెలియదు. మేము పూజలను చేసిఎఱుగము. నీవు జననమరణ భయములను రూపుమాపువాడవు. మునుల మనస్సులను ఆనందింప జేయువాడవు. వారిఆపదలను తొలగించువాడవు. అట్టి భగవానుడవైన నిన్ను దేవతలమైన మేము మనసా వాచా కర్మణా శరణుజొచ్చుచున్నాము. ఋషులు, వాగ్దేవి, వేదములు, ఆదిశేషుడుగూడ నీమహిమలను ఎఱుగజాలరు. నీవు దీనజనబాంధవుడవు. మాపై కృపజూపుము. సంసార సముద్రమునకు మందరాచలరూపుడవు. సర్వవిధసుందరుడవు. కల్యాణగుణములకు నిధివి. ప్రభూ! మునులు, సిద్ధులు, దేవతలు అందఱు మిక్కిలివ్యాకులపాటుతో నీపాదపద్మములకు ప్రణమిల్లు చున్నారు. (ఛం॥ 1-4)

దో-జాని సభయ సురభూమి సుని, బచన సమేత సనేహ।
గగనగిరా గంభీర భఇ, హరని సోక సందేహ ॥ 186 ॥

దేవతలను భూదేవిని మిక్కిలి భయగ్రస్తులనుగా తెలిసికొని, వారి భక్తి ప్రపూర్ణవచనములను విని, శోకసందేహములను దూరమొనర్చుచు గంభీరముగా ఆకాశవాణి ఇట్లనెను. (దో॥ 186)

దేవతలకు భగవంతుని అభయము

చౌ- జని డరపహు ముని సిద్ధ సురేసా। తుమ్హహి లాగి ధరిహఉఁ నర బేసా ॥
అంసన్హ సహిత మనుజ అవతారా। లేహఉఁ దినకర బంస ఉదారా ॥ 1 ॥
కస్యప అదితి మహాతప కీన్హా। తిన్హ కహుఁ మైఁ పూరబ బర దీన్హా ॥
తే దసరథ కౌసల్యా రూపా। కోసలపురీఁ ప్రగట నరభూపా ॥ 2 ॥
తిన్హ కేఁ గృహ అవతరిహఉఁ జాఈ। రఘుకుల తిలక సో చారిఉ భాఈ ॥
నారద బచన సత్య సబ కరిహఉఁ। పరమ సక్తి సమేత అవతరిహఉఁ ॥ 3 ॥
హరిహఉఁ సకల భూమి గరుఆఈ। నిర్భయ హోహు దేవ సముదాఈ ॥
గగన బ్రహ్మబానీ సుని కానా। తురత ఫిరే సుర హృదయ జుడానా ॥ 4 ॥
తబ బ్రహ్మఁ ధరనిహి సముఝావా। అభయ భఈ భరోస జియఁ ఆవా ॥ 5 ॥

ఓ మునులారా! సిద్ధులారా! దేవతలారా! భయపడకుడు. నేను నా సర్వాంశలతో సర్వోత్తమమైన సూర్యవంశమునందు మానవాకృతితో అవతరించెదను. పూర్వము అదితికశ్యపులు గొప్ప తపమాచరించిరి. వారికి ఇదివఱకే వరములను ఇచ్చియుంటిని. వారు అయోధ్యానగరమున కౌసల్యాదశరథులుగా జన్మించినారు. వారియింట నేను నలుగురుసోదరులరూపములలో అవతరించెదను. రఘువంశమునకు వన్నెతేగలను. నారదుని మాటలనన్నింటిని వాస్తవములు చేయగలను. నా ఆదిశక్తియు నాతోపాటు అవతరించును. దేవతలారా! భూభారమును తొలగించెదను. నిర్భయముగా మీరు మీ స్థానములకు చేరుడు."- ఈ ఆకాశవాణి పల్కులను దేవతలు చెవులార విని, చల్లబడిన హృదయములతో తమతమస్థానములకు వెళ్లిరి. బ్రహ్మదేవుడు భూదేవిని ఓదార్చెను. ఆమెభయము తొలగెను, మనసు కుదుట బడెను. (చౌ॥ 1-5)

దో- నిజ లోకహి బిరంచి గే, దేవన్హ ఇహఇ సిఖాఇ ।
బానర తను ధరి ధరి మహి, హరి పద సేవహు జాఇ ॥ 187 ॥

దేవతలతో "మీరుగూడ వానరులై జన్మించి, భూమిపై భగవత్సేవ చేయుడు."- అని చెప్పి బ్రహ్మ సత్యలోకమునకు వెళ్లెను. (దో॥ 187)

చౌ- గఏ దేవ సబ నిజ నిజ ధామా । భూమి సహిత మన కహుఁ బిశ్రామా ॥
జో కఛు ఆయసు బ్రహ్మాఁ దీన్హా । హరషే దేవ బిలంబ న కీన్హా ॥ 1 ॥
బనచర దేహ ధరీ ఛితి మాహీఁ । అతులిత బల ప్రతాప తిన్హ పాహీఁ ॥
గిరి తరు నఖ ఆయుధ సబ బీరా । హరి మారగ చితవహిఁ మతిధీరా ॥ 2 ॥
గిరి కానన జహఁ తహఁ భరి పూరీ । రహే నిజ నిజ అనీక రచి రూరీ ॥
యహ సబ రుచిర చరిత మైఁ భాషా । అబ సో సునహు జో బీచహిఁ రాఖా ॥ 3 ॥
అవధపురీఁ రఘుకులమని రాఊ । బేద బిదిత తెహి దసరథ నాఊ ॥
ధరమ ధురంధర గుననిధి గ్యానీ । హృదయఁ భగతి మతి సారంగపానీ ॥ 4 ॥

దేవతలందఱును స్వస్థానములకు చేరిరి. వారికిని, భూమాతకును మనశ్శాంతి లభించెను. వారు ప్రసన్నహృదయములతో బ్రహ్మదేవునిఆజ్ఞను పాటించుటకు సన్నద్ధులైరి. వారు వెంటనే మిక్కిలిబలపరాక్రమములతో భూమిపై వానరులై జన్మించిరి. వారు శూరులు, వీరులు. గిరులు, తరువులు, నఖములు వారి ఆయుధములు. వారు ధీరులు, బుద్ధిమంతులు. వారు భగవంతుని ఆగమనమునకై నిరీక్షించుచుండిరి. పర్వతములలో, అడవులలో గొప్పసైన్యముగా ఏర్పడి పెక్కుచోట్ల నివాసములను ఏర్పఱచుకొనిరి. భవానీ! మనోహరమైన ఈ కథను తెల్పితిని. మధ్యలో వదలివేసినకథను గూడ వినుము. రఘుకుల శిరోమణి యైన దశరథమహారాజు అయోధ్యానగరమును పాలించుచుండెను. ఆయన పేరు వేదములలోగూడ ప్రసిద్ధమైనది. అతడు సర్వసద్గుణనిధి, జ్ఞాని, ధర్మధురంధరుడు. ఆయన హృదయము విష్ణుభక్తితో నిండియుండెను. ఆయన మనస్సు నిరంతరము ఆ శ్రీహరినే స్మరించుచుండెను. (చౌ॥ 1-4)

దో- కౌసల్యాది నారి ప్రియ, సబ ఆచరన పునీత ।
పతి అనుకూల ప్రేమ దృఢ, హరి పద కమల బినీత ॥ 188 ॥

ఆయన ధర్మపత్నులైన కౌసల్య మొదలగు రాణులు పరమపవిత్రలు. పతియాజ్ఞను జవదాటరు. శ్రీహరిచరణకమలములయందు అత్యంతభక్తి గలవారు. (దో॥ 188)

చౌ- ఏక బార భూపతి మన మాహీఁ । భై గలాని మోరేఁ సుత నాహీఁ ॥
గుర గృహ గయఉ తురత మహిపాలా । చరన లాగి కరి బినయ బిసాలా ॥ 1 ॥
నిజ దుఖ సుఖ సబ గురహి సునాయఉ । కహి బసిష్ఠ బహుబిధి సముఝాయఉ ॥
ధరహు ధీర హోఇహహిఁ సుత చారీ । త్రిభువన బిదిత భగత భయహారీ ॥ 2 ॥

సృంగీ రిషిహి బసిష్ఠ బొలావా। పుత్రకామ సుభ జగ్య కరావా ॥
భగతి సహిత ముని ఆహుతి దీన్హేం। ప్రగటే అగిని చరూ కర లీన్హేం ॥ 3 ॥
జో బసిష్ఠ కఛు హృదయఁ బిచారా। సకల కాజు భా సిద్ధ తుమ్హారా ॥
యహ హబి బాఁటి దేహు నృప జాఈ । జథా జోగ జెహి భాగ బనాఈ ॥ 4 ॥

దశరథ మహారాజు తనకు సంతానము లేకుండుటచే విచారపడుచుండెను. ఒకసారి ఆయన తనకులగురువైన వసిష్ఠునికడకేగి ఆయనచరణములకు నమస్కరించి, తనసుఖదుఃఖములనన్నింటిని ఆయనకు విన్నవించుకొనెను. వసిష్ఠుడు ఆయనను పెక్కు విధముల ఓదార్చెను. "ధైర్యము వహింపుము, త్వరలో నీకు నలుగురుకుమారులు కలిగెదరు. వారు ముల్లోకములలో ప్రసిద్ధి కెక్కెదరు. భక్తుల భయమును పోగొట్టెదరు."- పిమ్మట వసిష్ఠుడు శృంగి మహర్షిని ఆహ్వానించి, ఆయనచే 'పుత్రకామేష్టి' యాగమును చేయించెను. ముని శ్రద్ధాదరములతో ఆహుతులను సమర్పించెను. హవిష్యాన్నపాయసముతో అగ్నిదేవుడు ప్రత్యక్షమై, దశరథునితో పలికెను. వసిష్ఠుడు చెప్పినట్లు నీ మనోభీష్టములన్నియును సిద్ధించును. రాజా! నీవు ఈ పాయసమును తీసికొని ఉచితరీతిని నీ భార్యలకు పంచుము. (చౌ॥ 1-4)

దో- తబ అదృస్య భఏ పావక, సకల సభహి సముఝాఇ।
పరమానంద మగన నృప, హరష న హృదయఁ సమాఇ ॥ 189 ॥

అగ్నిదేవుడు ఈవిషయములను సభాసదులకును వివరించి అదృశ్యుడాయెను. రాజు పరమానంద భరితుడాయెను. ఆయన హృదయము ఆనందముతో ఉప్పొంగి పోయెను. (దో॥ 189)

చౌ- తబహిఁ రాయఁ ప్రియ నారి బొలాఈఁ। కౌసల్యాది తహాఁ చలి ఆఈఁ ॥
అర్ధ భాగ కౌసల్యహి దీన్హా। ఉభయ భాగ ఆధే కర కీన్హా ॥ 1 ॥
కైకేఈ కహఁ నృప సో దయఊ। రహ్యో సో ఉభయ భాగ పుని భయఊ ॥
కౌసల్యా కైకఈ హాథ ధరి। దీన్హ సుమిత్రహి మన ప్రసన్న కరి ॥ 2 ॥
ఏహి బిధి గర్భసహిత సబ నారీ। భఈఁ హృదయఁ హరషిత సుఖ భారీ ॥
జా దిన తేఁ హరి గర్భహిఁ ఆఏ। సకల లోక సుఖ సంపతి ఛాఏ ॥ 3 ॥
మందిర మహఁ సబ రాజహిఁ రానీఁ । సోభా సీల తేజ కీ ఖానీఁ ॥
సుఖ జుత కఛుక కాల చలి గయఊ । జెహిఁ ప్రభు ప్రగట సో అవసర భయఊ ॥ 4 ॥

దశరథ మహారాజు వెంటనే తనప్రియపత్నులను రప్పించెను. కౌసల్యాది రాణులు విచ్చేసిరి. రాజు పాయసములో సగభాగమును కౌసల్యకొసంగెను. మిగిలిన పాయసమును రెండు భాగములుగా జేసెను. అందులో ఒక భాగమును కైకేయికి ఇచ్చెను. మిగిలిన దానిని మఱల రెండు భాగములుగా జేసెను. వాటిని కౌసల్యా, కైకేయీలచేతులయందుఉంచి, వారిని ప్రసన్నలనుగాజేసి వారి అనుమతితో వాటిని సుమిత్రకు ఇచ్చెను. రాణులు ముగ్గురును గర్భవతులైరి. వారి హృదయములలో సుఖానందములు ఇనుమడించెను. శ్రీహరియంశలు వారిగర్భములయందు చేరినప్పటినుండి

లోకములలో సుఖసంపదలు ఎక్కువయ్యెను. సౌందర్యసౌశీల్యతేజోరాసులైన రాణులతో రాజమందిరములు శోభిల్లెను. ఇట్లు ఆనందముగా కొంతకాలము గడిచెను. భగవంతుడవతరించు సమయము ఆసన్నమాయెను. (చౌ॥ 1-4)

శ్రీరామ జననము - బాల్యము

దో- జోగ లగన గ్రహ బార తిథి, సకల భఏ అనుకూల ।
చర అరు అచర హర్షజుత, రామ జనమ సుఖమూల ॥ 190 ॥

లగ్నగ్రహతిథివారయోగములన్నియును అనుకూలములాయెను. సృష్టియందలి ప్రాణులన్నియు ఆనందముతో నుండెను. ఏలనన శ్రీరాముని జననము సర్వప్రాణికోటికిని సుఖదాయకము. (దో॥ 190)

చౌ- నౌమీ తిథి మధు మాస పునీతా । సుకల పచ్ఛ అభిజిత హరిప్రీతా ॥
మధ్యదివస అతి సీత న ఘామా । పావన కాల లోక బిశ్రామా ॥ 1 ॥
సీతల మంద సురభి బహ బాఊ । హరషిత సుర సంతన మన చాఊ ॥
బన కుసుమిత గిరిగన మనిఆరా । స్రవహిఁ సకల సరితాఽమృతధారా ॥ 2 ॥
సో అవసర బిరంచి జబ జానా । చలే సకల సుర సాజి బిమానా ॥
గగన బిమల సంకుల సుర జూథా । గావహిఁ గున గంధర్బ బరూథా ॥ 3 ॥
బరషహిఁ సుమన సుఅంజులి సాజీ । గహగహి గగన దుందుభీ బాజీ ॥
అస్తుతి కరహిఁ నాగ ముని దేవా । బహుబిధి లావహిఁ నిజ నిజ సేవా ॥ 4 ॥

పవిత్ర చైత్రశుద్ధనవమితిథినాడు మధ్యాహ్నసమయమున అభిజిల్లగ్నమున ఎక్కువ చలిగానివేడిగాని లేకుండెను. సర్వలోకములకును ప్రశాంతిని చేకూర్చుసమయమది. చల్లనివాయువులు సువాసనలను వెదజల్లుచు మెల్లగావీచుచుండెను. దేవతలు ఆనందించుచుండిరి. సజ్జనులమనస్సులు ఉత్సాహభరితములాయెను. పర్వతములు మణిమయములై కాంతులను విరజిమ్ముచుండెను. వృక్షములు నానావిధపుష్పములతో విరాజిల్లుచుండెను. నదులు అమృత ప్రవాహములతో నిండియుండెను. ఈ విధముగా వృక్షముల మీది సుమశోభలు, పర్వతములపైగల మణులకాంతులు, నదీప్రవాహ తరంగముల తళతళలు కనువిందుగావించుచుండగా ప్రకృతి అంతయునుఅపూర్వ శోభావిలసితమై, చూడముచ్చటగానుండెను. భగవంతుడు అవతరించు సమయము ఆసన్నమైనదని గ్రహించి, బ్రహ్మాదిదేవతలు తమతమవాహనములపై విచ్చేసిరి. నిర్మలాకాశము దేవతలసమూహములతో నిండిపోయెను. గంధర్వులు భగవద్గుణములను గానము చేయసాగిరి. వారు అంజలిఘటించి, పుష్ప వర్షములను గురిపించిరి. ఆకసమున నగారాలు మ్రోగెను. దేవతలు, నాగులు, మునులు భగవంతుని వేనోళ్ల పొగడుచు అపూర్వములైన ఉపాయనములతో తమ సేవలనందించిరి. (చౌ॥ 1-4)

దో- సుర సమూహ బినతీ కరి, పహుఁచే నిజ నిజ ధామ ।
జగనివాస ప్రభు ప్రగటే, అఖిల లోక బిశ్రామ ॥ 191 ॥

అపుడు లోకకల్యాణార్థమై జగదాధారుడైన ప్రభువుఅవతరించెను. దేవతాగణములు అనేక విధముల ప్రస్తుతులొనర్చి, తమతమలోకములకు వెళ్లి పోయిరి. (దో॥ 191)

ఛం-భఏ ప్రగట కృపాలా దీనదయాలా కౌసల్యా హితకారీ ।
హరషిత మహతారీ మునిమన హారీ అద్భుత రూప బిచారీ ।
లోచన అభిరామా తను ఘనస్యామా నిజ ఆయుధ భుజ చారీ ॥
భూషన బనమాలా నయన బిసాలా సోభాసింధు ఖరారీ ॥ 1 ॥
కహ దుఇ కర జోరీ అస్తుతి తోరీ కెహి బిధి కరౌఁ అనంతా ।
మాయా గున గ్యానాతీత అమానా బేద పురాన భనంతా ॥
కరునా సుఖ సాగర సబ గున ఆగర జెహి గావహిఁ శ్రుతి సంతా ।
సో మమ హిత లాగీ జన అనురాగీ భయఉ ప్రగట శ్రీకంతా ॥ 2 ॥
బ్రహ్మాండ నికాయా నిర్మిత మాయా రోమ రోమ ప్రతి బేద కహై ।
మమ ఉర సో బాసీ యహ ఉపహాసీ సునత ధీర మతి థిర న రహై ॥
ఉపజా జబ గ్యానా ప్రభు ముసుకానా చరిత బహుత బిధి కీన్హ చహై ।
కహి కథా సుహాఈ మాతు బుఝాఈ జెహి ప్రకార సుత ప్రేమ లహై ॥ 3 ॥
మాతా పుని బోలీ సో మతి డోలీ తజహు తాత యహ రూపా ।
కీజై సిసులీలా అతి ప్రియసీలా యహ సుఖ పరమ అనూపా॥
సుని బచన సుజానా రోదన ఠానా హోఇ బాలక సురభూపా।
యహ చరిత జె గావహిఁ హరిపద పావహిఁ తే న పరహిఁ భవకూపా ॥ 4 ॥

కృపాళువు, పరమదయానిధి, కౌసల్యానందవర్ధనుడైన శ్రీరామచంద్ర ప్రభువు ఉదయించెను. మునిమనోహరుడైనప్రభువుయొక్కఅత్యద్భుతరూపమునుగాంచి, కౌసల్యామాత పరమానంద భరితురాలయ్యెను. ప్రభువు యొక్క నీలమేఘచ్ఛాయయు ఎల్లరకును నేత్రానందకరమైయుండెను. చతుర్భుజములయందు దివ్యాయుధములను, మెడలో మణిహారములను, వనమాలను ధరించియుండెను. విశాలనేత్రములతో సౌందర్యరాశియైన ఆ ఖరారి అద్భుత రీతిలో అవతరించెను. కౌసల్యామాత చేతులు జోడించి ఇట్లు పల్కెను."ఓ ప్రభూ! నీవు అనంతుడవు. నిన్ను ఎంతని స్తుతింపగలము? నీవు మాయాజ్ఞానగుణములకు అతీతుడవనియు, సర్వప్రమాణములకును అందనివాడవనియు, వేదపురాణాదులు ప్రస్తుతించుచున్నవి. కరుణాసముద్రుడు, సర్వసుఖనిధానమూ, సద్గుణరాశియు అని శ్రుతులచే, సజ్జనులచే స్తుతింపబడు భక్తపరాధీనుడైన లక్ష్మీపతి నేడు నాకు ప్రత్యక్షమాయెను. ప్రభూ! నీ ప్రతిరోమమునందును మాయావిరచిత బ్రహ్మాండసమూహములున్నవని వేదములు తెలుపుచున్నవి. అట్టి నీవు నాగర్భమున చేరితివి. ఇది మిక్కిలి ఆశ్చర్యకరము. ఈ విషయమును వినిన ధీరపురుషుల బుద్ధులును భ్రమకులోనగును."– ఇట్లు తల్లి కౌసల్యకు జ్ఞానోదయమైన వెంటనే భగవంతుడు ఒక చిఱునవ్వు నవ్వెను. ప్రభువు అనేక లీలలను ప్రకటింపదలంచెను. ఆమెపూర్వజన్మవృత్తాంతములనన్నింటిని ఆమెకు దెల్పెను. దానివలన ఆమెకు

భగవంతునిపైగల అనన్యభక్తి పుత్రవాత్సల్యముగామాఱెను. మఱల కౌసల్యామాత ఇట్లు పలికెను. "నాయనా! ఈ రూపమును వీడి, ముద్దులను మూటగట్టు శిశురూపమున నీ ప్రియమైన లీలలను చూపుము. నాకాసుఖమే నిరుపమానమైనది."- తల్లి మాటలు విని ఆ దేవదేవుడు చిన్న శిశు రూపమును దాల్చి ఏడ్వసాగెను. (తులసీదాసు చెప్పుచున్నాడు) ఈ ఘట్టమును గానము చేయువారు ఈ సంసారకూపమునుండి విముక్తులై, ఆ శ్రీహరి పాదపద్మములను చేరుదురు. (చౌ॥ 1-4)

దో-బిప్ర ధేను సుర సంత హిత, లీన్హ మనుజ అవతార।
నిజ ఇచ్ఛా నిర్మిత తను, మాయా గున గో పార ॥ 192 ॥

దేవతలను, బ్రాహ్మణులను, సజ్జనులను, గోవులను కాపాడుటకై భగవంతుడు మానవుడుగా అవతరించెను. త్రిగుణాత్మకమైన మాయకు ఆయన అతీతుడు. ఇంద్రియములకు అగోచరుడు. ఆయన తనువు సంకల్ప సిద్ధమైనది. అది అలౌకికము, కర్మబంధములకు అతీతము. (దో॥ 192)

చౌ- సుని సిసు రుదన పరమ ప్రియ బానీ। సంభ్రమ చలి ఆఈఁ సబ రానీ ॥
హరషిత జహఁ తహఁ ధాఈఁ దాసీ। ఆనంద మగన సకల పురబాసీ ॥ 1 ॥
దసరథ పుత్రజన్మ సుని కానా। మానహుఁ బ్రహ్మానంద సమానా ॥
పరమ ప్రేమ మన పులక సరీరా। చాహత ఉఠన కరత మతి ధీరా ॥ 2 ॥
జాకర నామ సునత సుభ హోఈ। మోరేఁ గృహ ఆవా ప్రభు సోఈ ॥
పరమానంద పూరి మన రాజా। కహా బొలాఇ బజావహు బాజా ॥ 3 ॥
గుర బసిష్ఠ కహఁ గయఉ హఁకారా। ఆఏ ద్విజన సహిత నృపద్వారా ॥
అనుపమ బాలక దేఖెన్హి జాఈ। రూప రాసి గున కహి న సిరాఈ ॥ 4 ॥

అత్యంతమధురము, ప్రియతమము ఐన శిశురోదనమును వినగానే రాణులందఱును ఉత్కంఠతో పరుగెత్తుకొనివచ్చిరి. దాసీలు ఇటునటు సంతోషముతో తిరుగసాగిరి. పురవాసులు ఆనంద నిమగ్నులైరి. దశరథుడు పుత్రజననవార్తను విని పరమానందభరితుడాయెను. ప్రేమాతిశయముతో ఆయన తనువు పులకరించెను. ఆనందాతిరేకమున అధైర్యమును వీడి, బుద్ధిని పదిలపఱుచుకొని, ప్రేమాధిక్యముతో పులకరించినశరీరమును సంబాళించుకొని, పుత్రదర్శనకుతూహలముతో లేచెను. "నామశ్రవణమాత్రముననే సమస్తశుభములను ప్రసాదించుప్రభువు నాయింట వెలసినాడు.'- అని తలపోయుచు ఆయన అమితానందభరితుడాయెను. మంగళవాద్యములను మ్రోగింపజేయుటకై ఆజ్ఞను ఇచ్చెను. కులగురువైనవసిష్ఠమహర్షిని పిలిపించెను. ఆయన బ్రాహ్మణులతో గూడి, రాజాంతఃపురమునకు విచ్చేసెను. అందచందాలరాశి, అగణితగుణఖనియైన ఆ అపురూప బాలకుని వారందఱును దర్శించిరి. ఆ బాలరామునియనంతగుణరూపవైభవములు వర్ణింపనలవికానివి. (చౌ॥ 1-4)

దో-నందీముఖ సరాధ కరి, జాతకరమ సబ కీన్హ।
హాటక ధేను బసన మని, నృప బిప్రన్హ కహఁ దీన్హ॥ 193 ॥

రాజు నాందీముఖశ్రాద్ధమును ఆచరించి, జాతకర్మసంస్కారములను జరిపించి, బ్రాహ్మణులకు బంగారమును, ఆవులను, వస్త్రములను, మణులను దానముగా ఇచ్చెను. (దో॥ 193)

చౌ- ధ్వజ పతాక తోరన పుర ఛావా । కహి న జాఇ జెహి భాఁతి బనావా ॥
సుమనబృష్టి అకాస తేఁ హోఈ । బ్రహ్మానంద మగన సబ లోఈ ॥ 1 ॥
బృంద బృంద మిలి చలీఁ లొగాఈఁ । సహజ సిఁగార కిఏఁ ఉఠి ధాఈఁ ॥
కనక కలస మంగల భరి థారా । గావత పైఠహిఁ భూప దుఆరా ॥ 2 ॥
కరి ఆరతి నెవఛావరి కరహీఁ । బార బార సిసు చరనన్హి పరహీఁ ॥
మాగధ సూత బందిగన గాయక । పావన గున గావహిఁ రఘునాయక ॥ 3 ॥
సర్బస దాన దీన్హ సబ కాహూ । జెహిఁ పావా రాఖా నహిఁ తాహూ ॥
మృగమద చందన కుంకుమ కీచా । మచీ సకల బీథిన్హ బిచ బీచా ॥ 4 ॥

ధ్వజపతాకతోరణములతో వర్ణింపనలవికానిరీతిలో నగరము అలంకరింపబడెను. ఆకాశమునుండి పూలవానగురిసెను. ప్రజలందఱును బ్రహ్మానందభరితులైరి. ఎట్టి అలంకారములను చేసికొనకయే, ఎట్లున్నవారు అట్లే వనితలు గుంపులుగుంపులుగా వచ్చిరి. స్వర్ణకలశములను, బంగారు పళ్లెరములలో సుగంధమంగళద్రవ్యములను తీసికొని, వారు మంగళ గీతములను పాడుచు రాజద్వారమున ప్రవేశించిరి. బాలునకు దీపహారతులను చూపిరి, దిష్టి తీసిరి, బాలునకు మంగళాశాసనములను పలికిరి. పదేపదే బాలునిపాదములపై బడి కానుకలను సమర్పించిరి. వందిమాగధులు, సూతులు, గాయకులు రఘుకుల స్వామిగుణములను గానముచేసిరి. అందఱును తమసకలసంపదలను విరివిగా దానముచేసిరి. దానములను తీసికొనినవారుగూడ వాటిని తమకడ ఉంచుకొనక ఇతరులకు ఇచ్చివేసిరి. నగర వీధులన్నియును కస్తూరి, చందనము, కుంకుమలకలయంపితో తడిసిపోయెను. (చౌ॥ 1-4)

దో-గృహ గృహ బాజ బధావ సుభ, ప్రగటే సుషమా కంద।
హరషవంత సబ జహఁ తహఁ, నగర నారి నర బృంద ॥ 194 ॥

అందాలరాశియైన ఆబాలునిజననమునకు ఇంటింటా మంగళవాద్యములు మ్రోగెను. స్త్రీ పురుషులందఱును ఆనందసాగరమున ఓలలాడిరి. (దో॥ 194)

చౌ- కైకయసుతా సుమిత్రా దోఊ । సుందర సుత జనమత భైఁ ఓఊ ॥
వహ సుఖ సంపతి సమయ సమాజా । కహి న సకఇ సారద అహిరాజా ॥ 1 ॥
అవధపురీ సోహఇ ఎహి భాఁతీ । ప్రభుహి మిలన ఆఈ జను రాతీ ॥
దేఖి భాను జను మన సకుచానీ । తదపి బనీ సంధ్యా అనుమానీ ॥ 2 ॥
అగర ధూప బహు జను అఁధిఆరీ । ఉడఇ అబీర మనహుఁ అరునారీ ॥
మందిర మని సమూహ జను తారా । నృప గృహ కలస సో ఇందు ఉదారా ॥ 3 ॥
భవన బేదధుని అతి మృదు బానీ । జను ఖగ ముఖర సమయఁ జను సానీ ॥
కౌతుక దేఖి పతంగ భులానా । ఏక మాస తెఇఁ జాత న జానా ॥ 4 ॥

కైకేయీ సుమిత్రలు గూడ అందమైన కుమారులను ప్రసవించిరి. ఆ సుఖ సంపదలను, ఆ సంతోష సమయమును, ఆ సమాజమును వర్ణించుటకు శారదా దేవికి గాని, శేషునకు గాని అలవి కాదు. రాత్రి యనెడి కాంత(నిశాదేవి) తన ప్రభువును చూచుటకు వచ్చి, సూర్యునిజూచి, లజ్జతో వెనుకకు మఱలి, సంధ్యగా మాఱినట్లు అయోధ్యా నగర శోభ భాసిల్లెను. అగరుధూపములపొగ సంధ్యాకాలపుచీకటివలె ఒప్పుచుండెను. ఒకరిపై నొకరు చల్లుకొను ఎఱ్ఱనిరంగు సూర్యాస్తమయసమయమునందలి అరుణకాంతివలె మందిరములపైగలమణులు నక్షత్రములవలెను, రాజప్రాసాదముపైగలకలశము చంద్రునివలె శోభిల్లుచుండెను. రాజభవనమున అత్యంతమృదుమధురముగా సాగు వేదఘోషలు సమయానుకూలముగా పక్షులుకావించు కలకలారావములవలె నుండెను. ఈ ఉత్సాహపూర్ణదృశ్యములను గాంచి, సూర్యుడుగూడ తనవేగమును మఱచినాడా అనునట్లు, మందగమనుడయ్యెను. ఆ సూర్యునకు తెలియకుండగనే ఒక నెల గడిచి పోయెను. (చౌ॥ 1-4)

దో- మాస దివస కర దివస భా, మరమ న జానఇ కోఇ ।
రథ సమేత రబి థాకెఉ, నిసా కవన బిధి హోఇ ॥ 195 ॥

ఒక మాసకాలము ఒకదినముగా అయ్యెను. ఈ రహస్యము ఎవ్వరికిని తెలియదు. సూర్యుడు తనరథమును ఆపి, అచటనే నిలబడి పోయెను. మఱి రాత్రి యేవిధముగా వచ్చును? (దో॥ 195)

చౌ- యహ రహస్య కాహూఁ నహిఁ జానా । దినమని చలే కరత గునగానా ॥
దేఖి మహోత్సవ సుర ముని నాగా । చలే భవన బరనత నిజ భాగా ॥ 1 ॥
ఔరఉ ఏక కహఉఁ నిజ చోరీ । సును గిరిజా అతి దృఢ మతి తోరీ ॥
కాకభుసుండి సంగ హమ దోఊ । మనుజరూప జానఇ నహిఁ కోఊ ॥ 2 ॥
పరమానంద ప్రేమసుఖ ఫూలే । బీథిన్హ ఫిరహిఁ మగన మన భూలే ॥
యహ సుభ చరిత జాన పై సోఈ । కృపా రామ కై జాపర హోఈ ॥ 3 ॥
తెహి అవసర జో జెహి బిధి ఆవా । దీన్హ భూప జో జెహి మన భావా ॥
గజ రథ తురగ హేమ గో హీరా । దీన్హే నృప నానాబిధి చీరా ॥ 4 ॥

ఈ రహస్యమును ఎవ్వరును ఎఱుగరు. సూర్యభగవానుడు శ్రీరాముని గుణములను గానముచేయుచు వెళ్లెను. దేవతలు, నాగులు, మునులు ఈ యుత్సవమును గాంచి, తమమహద్భాగ్యమును అదే పనిగా కొనియాడుకొనుచు వెళ్లిరి. ఓ గిరిజా! శ్రీరామునిచరణములపై నీకుగలభక్తిని నేనెఱుగుదును. నీకొక పరమగోప్యమును వెల్లడించెదను వినుము. కాకభుశుండియు, నేనును అప్పుడు అక్కడనే యుంటిమి. కాని మనుష్యరూపములలో ఉన్నందున మమ్ము ఎవరును గుర్తింపనే లేదు. పరమానందభరితులమై మేము వీధులన్నియును తిరుగుచుంటిమి. శ్రీరామునికృపకు పాత్రుడైనవాడే ఈ మంగళకరమైన ఉత్సవమును చూచుటకు నోచుకొనును. ఆ శుభసందర్భమున అర్థులు కోరిన వాటినెల్లను రాజు దానము చేసెను. ఏనుగులు, రథములు, గుఱ్ఱములు, గోవులు వెండి, బంగారములు, రత్నములు, వస్త్రములు దానము చేయబడెను. (చౌ॥ 1-4)

దో- మన సంతోషే సబన్హి కే, జహఁ తహఁ దేహిఁ అసీస ।
సకల తనయ చిర జీవహుఁ, తులసిదాస కే ఈస ॥ 196 ॥

తులసీదాసునకు ప్రభువులైన ఆ నలుగురు రాకుమారులను చిరంజీవులై యుండునట్లు సంతుష్టులైన నగరవాసులందఱును మంగళాశాసనములను పలికిరి. (దో॥ 196)

చౌ- కఛుక దివస బీతే ఏహి భాఀతీ । జాత న జానిఅ దిన అరు రాతీ ॥
నామకరన కర అవసరు జానీ । భూప బోలి పఠఏ ముని గ్యానీ ॥ 1 ॥
కరి పూజా భూపతి అస భాషా । ధరిఅ నామ జో ముని గుని రాఖా ॥
ఇన్హ కే నామ అనేక అనూపా । మైఀ నృప కహబ స్వమతి అనురూపా ॥ 2 ॥
జో ఆనంద సింధు సుఖరాసీ । సీకర తేఀ త్రైలోక సుపాసీ ॥
సో సుఖ ధామ రామ అస నామా । అఖిల లోక దాయక బిశ్రామా ॥ 3 ॥
బిస్వ భరన పోషన కర జోఈ । తాకర నామ భరత అస హోఈ ॥
జాకే సుమిరన తేఀ రిపు నాసా । నామ సత్రుహన బేద ప్రకాసా ॥ 4 ॥

ఇట్లు కొంతకాలము గడిచెను. రాత్రింబగళ్లు గతించిపోవుచున్నట్లు అనిపింపనే లేదు. నామకరణ సంస్కార సమయము వచ్చినదని గమనించి, రాజు జ్ఞానియైన వసిష్ఠమహామునిని పిలిపించెను. ఆయనను పూజించినపిదప రాజు ఇట్లు పలికెను. "మునీశ్వరా! వీరికి నామకరణ సంస్కారములను జరుపుడు. మీరు నిర్ణయించిన పేర్లను పెట్టుడు."- వసిష్ఠ మహర్షి పలికెను. రాజా! వీరికి అపూర్వములైన నామములు అనేకము గలవు. ఐనను నాబుద్ధికి స్ఫురించినవాటిని తెల్పెదను. సర్వసుఖనిధానమైన ఈ ఆనందసింధువు యొక్క ఒక్క బిందువుతోడనే ముల్లోకములు సుఖమయములగును. ఈ సుఖనిధి పేరు 'శ్రీరాముడు'. ఇతడు సర్వలోకసుఖశాంతిప్రదాత. ఈ రెండవవాడు జగత్తును భరించిపోషించువాడు. కావున ఈతనిపేరు 'భరతుడు' మఱియొకడు 'శత్రుఘ్నుడు' ఈతనినామస్మరణచేతనే శత్రువులు మృతులగుదురు- ఈతనినామము వేదప్రసిద్ధము. (చౌ॥ 1-4)

దో- లచ్ఛన ధామ రామ ప్రియ, సకల జగత ఆధార ।
గురు బసిష్ఠ తెహి రాఖా, లఛిమన నామ ఉదార ॥ 197 ॥

మఱియు సర్వసులక్షణలక్షితుడు, శ్రీరామచంద్రునకు అత్యంత ప్రీతిపాత్రుడు జగదాధారుడైన సుమిత్రా కుమారునకు వసిష్ఠమహర్షి 'లక్ష్మణుడు' అను పేరు పెట్టెను. (దో॥ 197)

చౌ- ధరే నామ గుర హృదయఀ బిచారీ । బేద తత్త్వ నృప తవ సుత చారీ ॥
ముని ధన జన సరబస సివ ప్రానా । బాల కేలి రస తెహిఀ సుఖ మానా ॥ 1 ॥
బారేహి తే నిజ హిత పతి జానీ । లఛిమన రామచరన రతి మానీ ॥
భరత సత్రుహన దూనఉ భాఈ । ప్రభు సేవక జసి ప్రీతి బడాఈ ॥ 2 ॥
స్యామ గౌర సుందర దోఉ జోరీ । నిరఖహిఀ ఛబి జననీఀ తృన తోరీ ॥
చారిఉ సీల రూప గున ధామా । తదపి అధిక సుఖసాగర రామా ॥ 3 ॥
హృదయఀ అనుగ్రహ ఇందు ప్రకాసా । సూచత కిరన మనోహర హాసా ॥
కబహుఀ ఉఛంగ కబహుఀ బర పలనా । మాతు దులారఇ కహి ప్రియ లలనా ॥ 4 ॥

కులగురువైనవసిష్ఠుడు బాగుగాఆలోచించి, ఆనలుగురు రాకుమారులకును 'నామకరణము' చేసెను. పిమ్మట ఇట్లనెను. "రాజా! నీ నలుగురు కుమారులును వేదస్వరూపులు. వారిలో శ్రీరాముడు మునులకు పెన్నిధి(సర్వార్థసిద్ధిప్రదాత), భక్తులకు సర్వస్వము, పరమశివునకు ప్రాణము. ఇప్పుడతడు మీప్రేమకు పరవశుడై తన లీలానందరసములో నిమగ్నుడు అయ్యెను."- బాల్యమునుండియు లక్ష్మణుడు శ్రీరాముని తన పరమ హితైషిగా, స్వామిగా భావించి, ఆయన చరణములను ప్రేమతో ఆశ్రయించియుండువాడు. భరత శత్రుఘ్నులమధ్యగల ప్రేమ స్వామి సేవకుల ప్రేమవంటిది. శ్రీరామభరతులు శ్యామవర్ణ శోభితులు. లక్ష్మణశత్రుఘ్నులు గౌరవర్ణ విలసితులు. ఈ రెండు జంటలను జూచి, తల్లులు ఆనందించుచుండిరి, దిష్టిదీయుచుండిరి. సోదరులు నలుగురును రూపశీల గుణనిధానములు. ఐతే అందఱికిని శ్రీరాముడు అత్యంతసుఖానందదాయకుడు. ఆయన హృదయమున ఎల్లప్పుడు కృపారూపచంద్రుడు విలసిల్లుచుండును. ఆయనచిఱునవ్వువెన్నెలద్వారా ఆ కృప సర్వదా ప్రకటితమగుచుండును. తనయొడిలోనున్నప్పుడును, ఊయెలలో ఉన్నప్పుడును తల్లి "నా ముద్దులనాయనా!" 'జోఅచ్యుతానంద! జోజో ముకుందా! లాలిపరమానంద! రామ! గోవిందా! జో! జో!' అనుచు ఆయనకు జోలలు పాడుచుండును.(1) (చౌ॥ 1-4)

దో-బ్యాపక బ్రహ్మ నిరంజన, నిర్గున బిగత బినోద।
సో అజ ప్రేమ భగతి బస, కౌసల్యా కేఁ గోద ॥ 198 ॥

సర్వవ్యాపియు, నిరంజనుడును, నిర్గుణుడును, లౌకికవినోదరహితుడును, అజుడును ఐన ఆ పరబ్రహ్మ కౌసల్యా దేవి యొక్క భక్తి వాత్సల్యములకు వశుడై, ఆమె యొడిలో ఆడుకొనుచుండెను. (దో॥ 198)

చౌ- కామ కోటి ఛబి స్యామ సరీరా। నీల కంజ బారిద గంభీరా ॥
అరున చరన పంకజ నఖ జోతీ। కమల దలన్హి బైఠే జను మోతీ ॥ 1 ॥
రేఖ కులిస ధ్వజ అంకుస సోహే। నూపుర ధుని సుని ముని మన మోహే ॥
కటి కింకినీ ఉదర త్రయ రేఖా। నాభి గభీర జాన జెహిఁ దేఖా ॥ 2 ॥
భుజ బిసాల భూషన జుత భూరీ। హియఁ హరి నఖ అతి సోభా రూరీ ॥
ఉర మనిహార పదిక కీ సోభా। బిప్ర చరన దేఖత మన లోభా ॥ 3 ॥
కంబు కంఠ అతి చిబుక సుహాఈ। ఆనన అమిత మదన ఛబి ఛాఈ ॥
దుఇ దుఇ దసన అధర అరునారే। నాసా తిలక కో బరనై పారే ॥ 4 ॥
సుందర శ్రవన సుచారు కపోలా। అతి ప్రియ మధుర తోతరే బోలా ॥
చిక్కన కచ కుంచిత గభుఆరే। బహు ప్రకార రచి మాతు సఁవారే ॥ 5 ॥

1. జో అచ్యుతానంద! జో జో ముకుందా!
రార పరమానంద! రామ! గోవిందా! ॥ జో జో ॥
తొలుత బ్రహ్మాండంబు తొట్టిగావించి,
నాలుగు వేదముల గొలుసుల మరించి,
బలువైన ఫణిరాజు పాన్పుగావించి,
చెలియ డోలికలోన చేర్చి లాలించె ॥ ॥ జో జో ॥ అన్నమాచార్య ॥

పీత ఝగులిఆ తను పహిరాఈ। జాను పాని బిచరని మొహి భాఈ ॥
రూప సకహిఀ నహిఀ కహి శ్రుతి సేషా। సో జానఇ సపనెహుఀ జెహిఀ దేఖా ॥ 6 ॥

నీలకమలమును, గంభీరమేఘమునుబోలు అతనిశ్యామసుందరవిగ్రహము కోటిమన్మథులశోభలతో వెలుగొందుచుండెను. ఎఱ్ఱనిచరణపంకజములపై తెల్లనినఖములకాంతి ఎఱ్ఱనికమలపత్రములపై ముత్యములవలె ప్రకాశించుచుండెను. ఆయనపాదములఅడుగుభాగమున వజ్ర ధ్వజ-అంకుశ చిహ్నములు అలరారుచుండెను. నూపుర ధ్వనులు మునీశ్వరుల మనస్సులను మోహింపజేయు చుండెను. నడుముచుట్టునుగలమొలనూలుకింకిణులు, ఉదరముపై త్రివళులు, గంభీరనాభిశోభలు, సర్వమనోహరములై ఒప్పాఱుచుండెను. విశాలభుజములు భూషణశోభితములు. ఎదపైగల పులిగోరు అందములను చిందించుచుండెను. వక్షఃస్థలమున మణిమయహారములును, భృగుమహర్షి పాదముద్రలును చూచువారిని ముగ్ధులనొనర్చుచుండెను. శంఖమునుబోలుకంఠము, సుందరమైన చిబుకము, మనోజ్ఞమైన ముఖము, అసంఖ్యాక మన్మథ శోభలను గలిగియుండెను. తెల్లని పలువరస ఎఱ్ఱని పెదవులచే కప్పబడుచుండెను. అతులములైన ఆ నాసికాతిలకములపరమశోభలు వర్ణనాతీతములు. చెవులు సుందరములు. బుగ్గలు అత్యంతసుందరములు. మధురములైన చిలుకపలుకులు వినసొంపుగా నుండెను. దట్టముగా పుట్టుకతోవచ్చిన ఆఉంగరాలజుట్టును తల్లి అనేకవిధములుగా సింగారించుచుండెను. మేనిపై పచ్చనిజిలుగువస్త్రములు మిలమిలలాడుచుండెను. చేతులపై మోకాళ్లపై దోగాడు ఆబాలరాముడు చూచెడివారికి ముచ్చట గొలుపుచుండెను. శ్రీరాముని సౌందర్యములను వేదములేగాదు సహస్రఫణియైన ఆదిశేషుడుగూడ వర్ణింపజాలడు. స్వప్నమున ఆ సౌందర్యములను అనుభవించినవారు మాత్రమే దానిని గ్రహింపగలరు. (చౌ॥ 1-6)

దో-సుఖ సందోహ మోహపర, గ్యాన గిరా గోతీత।
దంపతి పరమ ప్రేమ బస, కర సిసుచరిత పునీత ॥ 199 ॥

ఆనంద స్వరూపుడు, మాయాతీతుడు, జ్ఞానమునకును వాక్కులకును, ఇంద్రియములకును గోచరముగాని వాడును ఐన ఆ ప్రభువు కౌసల్యా దశరథుల వాత్సల్యములకువశుడై బాల్య లీలలను ప్రదర్శించుచుండెను.(దో॥ 199)

చౌ- ఏహి బిధి రామ జగత పితు మాతా। కోసలపుర బాసిన్హ సుఖదాతా ॥
జిన్హ రఘునాథ చరన రతి మానీ। తిన్హ కీ యహ గతి ప్రగట భవానీ ॥ 1 ॥
రఘుపతి బిముఖ జతన కర కోరీ। కవన సకఇ భవ బంధన ఛోరీ ॥
జీవ చరాచర బస కై రాఖే। సో మాయా ప్రభు సోఀ భయ భాఖే ॥ 2 ॥
భృకుటి బిలాస నచావఇ తాహీ। అస ప్రభు ఛాడి భజిఅ కహు కాహీ ॥
మన క్రమ బచన ఛాడి చతురాఈ। భజత కృపా కరిహహిఀ రఘురాఈ ॥ 3 ॥
ఏహి బిధి సిసుబినోద ప్రభు కీన్హా। సకల నగరబాసిన్హ సుఖ దీన్హా ॥
లై ఉఛంగ కబహుఀక హలరావై। కబహుఀ పాలనేఀ ఘాలి ఝులావై ॥ 4 ॥

జగత్పితయైన శ్రీరాముడు అయోధ్యావాసులందఱికిని ఇట్లు ఆనందము గూర్చుచుండెను. భవానీ! శ్రీరామచంద్రుడు తనపాదపద్మములను నమ్మినవారిప్రేమలకువశుడై పరమానందమును పంచియిచ్చుచుండెను.

శ్రీరామునియెడ భక్తివిశ్వాసములు లేనివారు ఎంతగా ప్రయత్నించినను భవబంధములనుండి విముక్తులుకాలేరు. చరాచరజీవులను తనఅధీనములో నుంచుకొను మాయా శక్తియే ప్రభువునకు భయపడి, ఆయన కనుసన్నలకు నృత్యము చేయుచుండెను. ఎవ్వరైనను ఇట్టి ప్రభువును వదలి ఎవ్వరిని భజింతురు? అభిమానమును వీడి త్రికరణశుద్ధిగా అనన్యభక్తితో తనను సేవించువారిపై శ్రీరఘునాథుడు తప్పక కృపజూపును. శ్రీరామచంద్రుడు తన బాల్య లీలలచే పురజనులందఱిని సంతోష పఱచుచుండెను. కౌసల్యాదేవి బాలరాముని తనయొడిలో ఆడించుచు ఊయలలో ఊపుచు, తాను ఎంతగానో మురిసిపోవుచుండెను. (చౌ॥ 1-4)

దో-ప్రేమ మగన కౌసల్యా, నిసి దిన జాత న జాన।
సుత సనేహ బస మాతా, బాలచరిత కర గాన ॥ 200 ॥

కౌసల్యామాత పుత్రప్రేమలో మునిగితేలుచు రాత్రింబవళ్లు ఎన్నెన్ని గడచిపోవుచున్నదియు గమనింపకుండెను. పుత్రవాత్సల్యమునకువశమై శ్రీరామునిబాల్యలీలలను ప్రస్తుతించుచు గానము చేయుచుండెను. (దో॥ 200)

చౌ- ఏక బార జననీఁ అన్హవాఏ। కరి సిఁగార పలనాఁ పౌఢాఏ ॥
నిజ కుల ఇష్టదేవ భగవానా। పూజా హేతు కీన్హ అస్నానా ॥ 1 ॥
కరి పూజా నైబేద్య చఢావా। ఆపు గఈ జహఁ పాక బనావా ॥
బహురి మాతు తహవాఁ చలి ఆఈ। భోజన కరత దేఖ సుత జాఈ ॥ 2 ॥
గై జననీ సిసు పహిఁ భయభీతా। దేఖా బాల తహాఁ పుని సూతా ॥
బహురి ఆఇ దేఖా సుత సోఈ। హృదయఁ కంప మన ధీర న హోఈ ॥ 3 ॥
ఇహాఁ ఉహాఁ దుఇ బాలక దేఖా। మతిభ్రమ మోర కి ఆన బిసేషా ॥
దేఖి రామ జననీ అకులానీ। ప్రభు హఁసి దీన్హ మధుర ముసుకానీ ॥ 4 ॥

ఒకనాడు కౌసల్యాదేవి రామచంద్రునకు స్నానము చేయించి, అలంకరణ చేసి, ఉయ్యాలలో పరుండబెట్టెను. తానును స్నానముచేసి, తమఇష్టదేవతారాధనమునకు సిద్ధపడుచుండెను. ఆరాధనసమయమున నైవేద్యమును భగవంతునికడ ఉంచి, తాను వంటఇంటిలోనికి వెళ్లెను. తిరిగి వచ్చుసరికి ఆ నైవేద్యమును శ్రీరాముడు ఆరగించుచుండుట చూచెను. ఆ దృశ్యమునుగాంచి, భయపడి ఆమె ఊయెల మందిరమునకు వెళ్లెను అచట ఊయెలలో బాలరాముడు నిద్రించుచుండెను. మఱల పూజా మందిరమునకు వచ్చి అచటగూడ తనరాముడు ఉండుటచూచి చకితురాలయ్యెను. ఆమె హృదయము కంపించెను. మనస్సు కలవరపాటునకులోనయ్యెను. "ఇచట-మఱియు అచ్చట ఇద్దఱు రాములు ఉండుట ఎట్లు సంభవము? ఇది నా భ్రమయా? దైవ లీలయా?" అని తర్కించుకొన సాగెను. శ్రీరాముడు తన తల్లి వ్యాకులపాటును జూచి ఒక చిఱునవ్వు నవ్వెను. (చౌ॥ 1-4)

దో-దేఖరావా మాతహి నిజ, అద్భుత రూప అఖండ।
రోమ రోమ ప్రతి లాగే, కోటి కోటి బ్రహ్మండ ॥ 201 ॥

అపుడు ప్రభువు తన తల్లికి అత్యద్భుతమైన తన 'అఖండరూపము'ను జూపెను. ఆ రూపమున ఆమె కోటానుకోట్ల బ్రహ్మండములను చూడగల్గెను. (దో॥ 201)

చౌ- అగనిత రబి ససి సివ చతురానన। బహు గిరి సరిత సింధు మహి కానన ॥
కాల కర్మ గున గ్యాన సుభాఉ। సోఉ దేఖా జో సునా న కాఉ ॥ 1 ॥
దేఖీ మాయా సబ బిధి గాఢీ। అతి సభీత జోరేఁ కర ఠాఢీ ॥
దేఖా జీవ నచావఇ జాహీ। దేఖీ భగతి జో ఛోరఇ తాహీ ॥ 2 ॥
తన పులకిత ముఖ బచన న ఆవా। నయన మూది చరనని సిరు నావా ॥
బిసమయవంత దేఖి మహతారీ। భఏ బహురి సిసురూప ఖరారీ ॥ 3 ॥
అస్తుతి కరి న జాఇ భయ మానా। జగత పితా మైఁ సుత కరి జానా ॥
హరి జననీ బహుబిధి సముఝాఈ। యహ జని కతహుఁ కహసి సును మాఈ ॥ 4 ॥

ఆ అసంఖ్యాక సూర్య చంద్రులను, బ్రహ్మలను, పరమేశ్వరులను పెక్కు పర్వతములను, నదులను, సముద్రములను, భూగోళములను, వనములను, కాల కర్మ స్వభావ గుణ జ్ఞానములను, కని విని యెఱుగని దృశ్యములను ఆమె ఆ రూపమున గాంచెను. సర్వశక్తి స్వరూపిణియైన మాయ భయముతో చేతులుజోడించి, ఆయన ముందు నిలబడియుండుటను జూచెను. మాయకువశుడైఆడునట్టిజీవుని, జీవునివిముక్తుని జేయు భక్తినిగూడ ఆమె దర్శించెను. కౌసల్య పులకితగాత్రయయ్యెను. ఆమెనోట మాటరాలేదు. కనులుమూసికొని శ్రీరామునిపాదములపై బడెను. విస్మితురాలైన తల్లిని జూచి, ఖరారియైన శ్రీరాముడు తనబాలరూపమును దాల్చెను. ఆమె కనులు తెఱచి చూడగా తనముందు బాలరాముడు దర్శనమిచ్చెను. అంతట ఆమె సంభ్రమాశ్చర్యములకులోనై, ఆయననుస్తుతించుటకుగూడ అశక్తయయ్యెను. "జగత్పితయైన పరమాత్ముని నా కుమారునిగా భావించితినే"- అని పలురీతులవగచెను. శ్రీహరి ఆమెను అనేకవిధముల ఓదార్చి, "దీనిని రహస్యముగానే ఉంచుము" అనియనెను. (చౌ॥ 1-4)

దో-బార బార కౌసల్యా, బినయ కరఇ కర జోరి।
అబ జని కబహూఁ బ్యాపై, ప్రభు మోహి మాయా తోరి ॥ 202 ॥

కౌసల్య మాటిమాటికిని వినయముతో చేతులుజోడించి "ప్రభూ! మఱల నీమాయ నన్నెప్పుడును కప్పకుండును గాక"- అని ప్రార్థించెను. (దో॥ 202)

చౌ- బాలచరిత హరి బహుబిధి కీన్హా। అతి అనంద దాసన్హ కహఁ దీన్హా ॥
కఛుక కాల బీతేఁ సబ భాఈ। బడే భఏ పరిజన సుఖదాఈ ॥ 1 ॥
చూడాకరన కీన్హ గురు జాఈ। బిప్రన్హ పుని దఛినా బహు పాఈ ॥
పరమ మనోహర చరిత అపారా। కరత ఫిరత చారిఉ సుకుమారా ॥ 2 ॥
మన క్రమ బచన అగోచర జోఈ। దసరథ అజిర బిచర ప్రభు సోఈ ॥
భోజన కరత బోల జబ రాజా। నహిఁ ఆవత తజి బాల సమాజా ॥ 3 ॥
కౌసల్యా జబ బోలన జాఈ। ఠుముకు ఠుముకు ప్రభు చలహిఁ పరాఈ ॥
నిగమ నేతి సివ అంత న పావా। తాహి ధరై జననీ హఠి ధావా ॥ 4 ॥
ధూసర ధూరి భరేఁ తను ఆఏ। భూపతి బిహసి గోద బైఠాఏ ॥ 5 ॥

శ్రీరాముడు తనబాల్యలీలలచే తనభక్తులనందఱిని మిక్కిలి ఆనందపఱచుచుండెను. ముద్దులొలుకు ఆ నలుగురు సోదరుల బాల్య క్రీడలను జూచుచు తల్లిదండ్రులే గాక ఆ అంతఃపురవాసులందఱును మిక్కిలి మురిసిపోవుచుండిరి. వసిష్ఠగురువులు ఆ చిన్నారులకు చూడాకర్మ సంస్కారములను జరిపించిరి. బ్రాహ్మణులకు పుష్కలముగా దక్షిణలొసంగబడెను. ఆ నలుగురు రాజకుమారులును వివిధ వినోద క్రీడలలో ఆరితేరిరి. మనోవాక్కర్మలకు అగోచరుడైన ప్రభువు దశరథుని భవనప్రాంగణములయందు ఆడుకొనుచుండెను. రామా! భోజనమునకు రారా! రారా![1] అని దశరథుడు ఎంతగా పిలిచినను రాముడు తనమిత్రులను వీడివచ్చెడి వాడుకాడు. పిమ్మట కౌసల్య తీసికొనివచ్చుటకు పోగా ఆ బాలరాముడు తన బుడిబుడినడకలతో తల్లికి అందకుండా పాఱిపోవుచుండెడివాడు. నేతినేతి (న+ఇతి, న+ఇతి) యని శ్రుతులచే వర్ణింపబడువానిని, శివునకును అందని తత్త్వస్వరూపుని తల్లి బలవంతముగా పట్టుకొనప్రయత్నించెను. క్రీడలలో దుమ్ముకొట్టుకొనియున్న దేహముగల కుమారుని రాజు తనయొడిలో కూర్చుండ బెట్టుకొనెను. (చౌ॥ 1-5)

దో- భోజన కరత చపల చిత, ఇత ఉత అవసరు పాఇ।
భాజి చలే కిలకత ముఖ, దధి ఓదన లపటాఇ॥ 203 ॥

భోజన సమయమునందును ఆ చిన్నారి రాముడు కుదురుగా ఉండెడివాడు కాడు. అదనుచూచుకొని నోటిలో పెఱుగన్నమును ఉంచుకొని ఇటునటు పఱుగెత్తుచు నవ్వుచుండెడి వాడు. (దో॥ 203)

చౌ- బాలచరిత అతి సరల సుహాఏ। సారద సేష సంభు శ్రుతి గాఏ॥
జిన్హ కర మన ఇన్హ సన నహిఁ రాతా। తే జన బంచిత కిఏ బిధాతా॥ 1॥
భఏ కుమార జబహిఁ సబ భ్రాతా। దీన్హ జనేఊ గురు పితు మాతా॥
గురగృహఁ గఏ పఢన రఘురాఈ। అలప కాల బిద్యా సబ ఆఈ॥ 2॥
జాకీ సహజ స్వాస శ్రుతి చారీ। సో హరి పఢ యహ కౌతుక భారీ॥
బిద్యా బినయ నిపున గున సీలా। ఖేలహిఁ ఖేల సకల నృప లీలా॥ 3॥
కరతల బాన ధనుష అతి సోహా। దేఖత రూప చరాచర మోహా॥
జిన్హ బీథిన్హ బిహరహిఁ సబ భాఈ। థకిత హోహిఁ సబ లోగ లుగాఈ॥ 4॥

శ్రీరామునిబాల్యలీలలు మిక్కిలి సరళమైనవి, మనోజ్ఞములైనవి. ఆ లీలలను వాగ్దేవియు, శేషుడును, పరమశివుడును, వేదపురుషుడును తన్మయత్వముతో గానము చేయుచుండిరి. ఈరామబాల్యలీలలయందు అనురాగమును పొందనివానిజీవితము వ్యర్థమని విధాత పలికెను. కౌమార దశకు చేరగనే ఈ నలుగురు కుమారులకును తల్లిదండ్రులు ఉపనయన సంస్కారములనొనర్చిరి. శ్రీరఘునాథుడు సోదరులతోగూడి విద్యాభ్యాసమునకై గురుకులమునకు వెళ్లెను. కొలదికాలములోనే వారు అస్త్రశస్త్రాది సకలవిద్యలలో పారంగతులైరి. తనశ్వాసలద్వారా నాలుగువేదములఆవిర్భావమునకు కారణభూతుడైన ఆరామచంద్రభగవానుడు మఱల వాటిని అభ్యసించుటకు గురువు

---

1. శ్రీరామ రఘురామ శృంగారరామయని చింతింపరాదె ఓ మనసా! ॥ శ్రీరామ ॥
   1) తళుకు చెక్కుల ముద్దుపెట్టు కౌసల్య మును తపమేమి చేసెనో తెలియ!
   2) దశరథుడు శ్రీరామ రారా యని బిల్వ మును తపమేమిచేసెనో తెలియ! ॥ శ్రీరామ ॥ (త్యాగరాజ)

నా(శయించుట నిజముగా ఒక లీలావిలాసము. ఆ నలుగురును విద్యావినయగుణశీలసంపన్నులైరి. రాజోచితవిద్యలయందును వారుకౌశలమును సంపాదించిరి. ధనుర్బాణములు వారిచేతులలో మిక్కిలిమనోహరముగాశోభిల్లుచుండెను. చరాచరసృష్టియంతయు వారిరూపసౌందర్యములకు మోహపరవశమగుచుండెను. వారివిహారములనుగాంచి, నగరములోనివారు అందఱును ముగ్ధులై, (ప్రేమవిహ్వలురై, ఎచటివారచటనే నిలిచిపోవుచుండిరి. (చౌ॥ 1-4)

దో-కోసలపుర బాసీ నర, నారి బృద్ధ అరు బాల।
ప్రానహు తే ప్రియ లాగత, సబ కహుఁ రామ కృపాల ॥ 204 ॥

అయోధ్యలోని స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు - అందఱును శ్రీరాముని తమప్రాణములకన్న మిన్నగా (ప్రేమించుచుండిరి. (దో॥ 204)

చౌ- బంధు సఖా సఁగ లేహిఁ బొలాఈ। బన మృగయా నిత ఖేలహిఁ జాఈ ॥
పావన మృగ మారహిఁ జియఁ జానీ। దిన ప్రతి నృపహి దెఖావహిఁ ఆనీ ॥ 1 ॥
జే మృగ రామ బాన కే మారే। తే తను తజి సురలోక సిధారే ॥
అనుజ సఖా సంగ భోజన కరహీఁ। మాతు పితా అగ్యా అనుసరహీఁ ॥ 2 ॥
జెహి బిధి సుఖీ హోహిఁ పుర లోగా। కరహిఁ కృపానిధి సోఇ సంజోగా ॥
బేద పురాన సునహిఁ మన లాఈ । ఆపు కహహిఁ అనుజన్హ సముఝాఈ ॥ 3 ॥
ప్రాతకాల ఉఠి కై రఘునాథా। మాతు పితా గురు నావహిఁ మాథా ॥
ఆయసు మాగి కరహిఁ పుర కాజా। దేఖి చరిత హరషఇ మన రాజా ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు తనసోదరులతో, సహచరులతో ప్రతిదినము వనములకు వెళ్లి మోక్షార్హమైన మృగములను వేటాడుచుండెను. (శాస్త్రములలో రాజులకు చెప్పబడిన రీతిగా వేటాడదగిన మృగములనే వారు వేటాడుచుండిరి) రామ బాణములకు గురియై మృతి చెందిన మృగములను దశరథుడు చూచి, ఆతని కౌశలమునకు తృప్తి పడుచుండెడి వాడు. శ్రీరాముని బాణములచే అసువులను వీడిన జంతువులు నేరుగా పరమపదమునకు పోవుచుండెను. ఆ జంతువుల పురాకృతసుకృతఫలమట్టిది. శ్రీరామచంద్రుడు తన తమ్ములతోమిత్రులతో కలిసి భుజించుచుండెడివాడు. అతడు మాతాపితరులఆజ్ఞలను శిరసావహించు చుండెను. తనప్రజలందఱికిని సుఖములను కూర్చుచుండెడివాడు. అతడు వేదపురాణములను శ్రవణమాత్రముననగ్రహించి, వాటిఅంతరార్థములను సోదరులకు విశదీకరించుచుండెడివాడు. ప్రాతఃకాలముననే లేచి, శ్రీరఘునాథుడు తల్లిదండ్రులకును, గురువులకును ప్రణమిల్లి వారి ఆజ్ఞలతో నగర కార్యకలాపములలో పాల్గొనుచుండెడివాడు. ఆతని నిత్యకార్యక్రమరీతులకు రాజు మిక్కిలి సంతుష్టుడగు చుండెను. (చౌ॥ 1-4)

దో-బ్యాపక అకల అనీహ అజ, నిర్గున నామ న రూప।
భగత హేతు నానా బిధి, కరత చరిత్ర అనూప ॥ 205 ॥

సర్వవ్యాపి, అవిభాజ్యుడు, ఇచ్ఛారహితుడు, అజుడు, నిర్గుణుడు, నామ, రూప రహితుడు ఐన పరమాత్మ శ్రీరామునిఅవతారమున తనభక్తులకై నానావిధములైన అలౌకికలీలలను ప్రదర్శించు చుండెను. (దో॥ 205)

విశ్వామిత్రుని యాగసంరక్షణము

చౌ- యహ సబ చరిత కహా మైం గాఈ। ఆగిలి కథా సునహు మన లాఈ ॥
బిస్వామిత్ర మహాముని గ్యానీ। బసహిం బిపిన సుభ ఆశ్రమ జానీ ॥ 1 ॥
జహం జప జగ్య జోగ ముని కరహీం। అతి మారీచ సుబాహుహి డరహీం ॥
దేఖత జగ్య నిసాచర ధావహిం। కరహిం ఉపద్రవ ముని దుఖ పావహిం ॥ 2 ॥
గాధితనయ మన చింతా బ్యాపీ। హరి బిను మరహిం న నిసిచర పాపీ ॥
తబ మునిబర మన కీన్హ బిచారా। ప్రభు అవతరేఉ హరన మహి భారా ॥ 3 ॥
ఏహూం మిస దేఖౌం పద జాఈ। కరి బినతీ ఆనౌం దోఉ భాఈ ॥
గ్యాన బిరాగ సకల గున అయనా। సో ప్రభు మైం దేఖబ భరి నయానా ॥ 4 ॥

భవానీ! ఈ కథను ఇంతవఱకు గానము చేసితిని. తరువాతి కథను శ్రద్ధగా వినుము. జ్ఞానియైన విశ్వామిత్రమహాముని ఒక వనమునందు పవిత్రమైన ఆశ్రమమున వసించుచుండెను. అచట ఆ ముని జపయోగయజ్ఞములను ఆచరించుచుండెడివాడు. కాని మారీచసుబాహువులు అనురాక్షసులవలన ఆయనకు క్లేశములు సంభవించుచుండెను. ఆయన యజ్ఞములను చేయునప్పుడు వారు వాటిని అపవిత్రముచేయుచు ఉపద్రవములను సృష్టించుచుండిరి. ముని చాల దుఃఖితుడగుచుండెను. ఆ శ్రీహరిసహాయము లేకుండ ఈ క్రూరరాక్షసులబాధలనుండి బయటపడుట అసాధ్యమని తలంచెను. అతడు ఇంకను ఇట్లు ఆలోచించెను. “భూభారమును తొలగించుటకై శ్రీహరి అయోధ్యలో శ్రీరామునిగా ఇప్పటికే అవతరించియున్నాడు. శ్రీరామునిసహాయమున ఈ రాక్షసులను తుదముట్టింపజేయవలెను. ఈ నెపముతో అయోధ్యకు వెళ్లి, ప్రభు పాదపద్మములదర్శనమును చేసికొందును. రాజునకు విన్నవించుకొని, ఆయన అనుమతితో రామలక్ష్మణులను ఇచ్చటికి తీసికొని వచ్చెదను. జ్ఞాన వైరాగ్య సద్గుణనిధియైన ప్రభువును కన్నులార దర్శించెదను. అహో! శ్రీరామచంద్ర భగవానుని దర్శింపబోవుచున్న నా అదృష్టమే అదృష్టము.” (చౌ॥ 1-4)

దో-బహుబిధి కరత మనోరథ, జాత లాగి నహిం బార।
కరి మజ్జన సరఊ జల, గఏ భూప దరబార ॥ 206 ॥

తనలో మనోరథములు పెక్కు మెదలుచున్నను రాక్షససంహారమిషతో విశ్వామిత్రుడు ఏ మాత్రము జాగుచేయక అయోధ్యకు బయలుదేఱెను. సరయూనదిలో స్నానమాడి, రాజ సభలో ప్రవేశించెను. (దో॥ 206)

చౌ- ముని ఆగమన సునా జబ రాజా। మిలన గయఉ లై బిప్ర సమాజా ॥
కరి దండవత మునిహి సనమానీ। నిజ ఆసన బైఠారేన్హి ఆనీ ॥ 1 ॥
చరన పఖారి కీన్హి అతి పూజా। మో సమ ఆజు ధన్య నహిం దూజా ॥
బిబిధ భాంతి భోజన కరవావా। మునిబర హృదయం హరష అతి పావా ॥ 2 ॥

పుని చరనని మేలే సుత చారీ। రామ దేఖి ముని దేహ బిసారీ ॥
భఏ మగన దేఖత ముఖ సోభా। జను చకోర పూరన ససి లోభా ॥ 3 ॥
తబ మన హరషి బచన కహ రాఉః। ముని అస కృపా న కీన్హిహు కాఉః ॥
కెహి కారన ఆగమన తుమ్హారా। కహహు సో కరత న లావఉఁ బారా ॥ 4 ॥
అసుర సమూహ సతావహిఁ మోహీ। మైఁ జాచన ఆయఉఁ నృప తోహీ ॥
అనుజ సమేత దేహు రఘునాథా। నిసిచర బధ మైఁ హోబ సనాథా ॥ 5 ॥

మునీశ్వరుని ఆగమనమును తెలిసికొని, దశరథ మహారాజు బ్రాహ్మణులతో గూడి ఎదురేగి, దండ ప్రణామములాచరించి, స్వాగతసత్కారములతో తీసికొని వచ్చి, ఉన్నతాసనమున కూర్చుండబెట్టెను. మునీశ్వరునకు అర్ఘ్యపాద్యాది పూజలను చేసి, అతడు "నేడు నా జన్మధన్యమైనది. నావంటి భాగ్యశాలి మఱియొకడుండడు"- అనియనుకొనుచు చక్కని అతిథిమర్యాదలతో ఆమునిని సంతృప్తిపఱచెను. ముని మిక్కిలి సంతుష్టుడాయెను. పిదప రాజు తననలుగురు కుమారులను అచటికి రప్పించెను. వారు మునికి ప్రణమిల్లిరి. శ్రీరామచంద్రుని దర్శించినంతనే ముని తనను తాను మఱచిపోయెను. చంద్రుని గాంచిన చకోరమువలె శ్రీరామునిసౌందర్యమునకు ఆయన ముగ్ధుడాయెను. రాజు మిక్కిలి సంతోషముతో ఇట్లనెను. "మునీశ్వరా! దయతో మీరు ఇచటికి వచ్చి, మమ్ము అనుగ్రహించితిరి. ఇదివరలో ఈ విధముగా మీ కృప మాపై ప్రసరింపలేదు. నేడు మీ ఆగమనమునకు కారణమేమి? దయతో తెల్పుడు. మీ ఆజ్ఞను తత్క్షణమే శిరసావహించెదను."- అందులకు ముని ప్రత్యుత్తరమునిచ్చెను. "రాజా! రాక్షసులు నన్ను మిక్కిలి బాధలపాలుచేయుచున్నారు. కావున మీసహాయమును అర్థించుటకై వచ్చితిని. రామలక్ష్మణులను నా వెంటపంపుము. వారి సహాయమున రాక్షసులను నిర్మూలించి నేను రక్షణ పొందగలను. ఇదియే నారాకకు కారణము."- (చౌ॥ 1-5)

దో- దేహు భూప మన హరషిత, తజహు మోహ అగ్యాన।
ధర్మ సుజస ప్రభు తుమ్హ కౌఁ, ఇన్హ కహఁ అతి కల్యాన ॥ 207 ॥

"రాజా! మోహము, అజ్ఞానము వదలి ప్రసన్నచిత్తుడవై వారిని నాకు అప్పగింపుము. దానివలన ధర్మము (పుణ్యము) సత్కీర్తి ప్రతిష్ఠలు నీకు ప్రాప్తించును. వారికి పరమశ్రేయోలాభములు కలుగును."- (దో॥ 207)

చౌ- సుని రాజా అతి అప్రియ బానీ। హృదయ కంప ముఖ దుతి కుములానీ ॥
చౌథేఁపన పాయఉఁ సుత చారీ। బిప్ర బచన నహిఁ కహేహు బిచారీ ॥ 1 ॥
మాగహు భూమి ధేను ధన కోసా। సర్బస దేఉఁ ఆజు సహరోసా ॥
దేహ ప్రాన తేఁ ప్రియ కఛు నాహీఁ। సోఉ ముని దేఉఁ నిమిష ఏక మాహీఁ ॥ 2 ॥
సబ సుత ప్రియ మోహి ప్రాన కి నాఈఁ। రామ దేత నహిఁ బనఇ గోసాఈఁ ॥
కహఁ నిసిచర అతి ఘోర కఠోరా। కహఁ సుందర సుత పరమ కిసోరా ॥ 3 ॥
సుని నృప గిరా ప్రేమ రస సానీ। హృదయఁ హరష మానా ముని గ్యానీ ॥
తబ బసిష్ఠ బహుబిధి సముఝావా। నృప సందేహ నాస కహఁ పావా ॥ 4 ॥

అతి ఆదర దౌఉ తనయ బొలాఏ। హృదయ(లాఇ బహు భా(తి సిఖాఏ ॥
మేరే ప్రాన నాథ సుత దోఊ। తుమ్హ ముని పితా ఆన నహి(కోఊ ॥ 5 ॥

మునీశ్వరునిపలుకులు రాజునకు మిక్కిలి అప్రియములాయెను. ఆయన హృదయము కంపించెను. ముఖము వెలవెలబోయెను. అప్పుడు అతడు ఇట్లనెను. (దుఃఖావేశముతో) "బ్రాహ్మణుడా! ఈ నలుగురు కుమారులు నాకు వృద్ధావస్థయందు కలిగిరి. మీరు ఇట్లు కోరుకొనుట సముచితముగాదు. మునీశ్వరా! భూములు, గోవులు, ధనధాన్యములు, సంపదలు మొదలగువానిని కోరుకొనుడు. వాటిని సంతోషముతో ఇయ్యగలను. ఎవ్వరికైనను దేహప్రాణములకన్న ప్రియమైనదేదియును లేదు. వాటిని గూడ ఈ క్షణమే ఇయ్యగలను. నాకుమారులందఱును నాకు బహిఃప్రాణములు. ఎట్టి పరిస్థితులలోనైనను శ్రీరామునివదలియుండలేను. అతిభయంకరులైన ఆరాక్షసులెక్కడ? మిక్కిలిసుకుమారులైన నాచిన్నారులెక్కడ?" రాజుయొక్క ప్రేమరససిక్తములైన వచనములనువిని, రామునియెడ ఆయనకు గల ప్రేమకు మునియెంతో ముగ్ధుడాయెను. పిమ్మట వసిష్ఠుడు రాజునకు తగువిధముగా నచ్చజెప్పి, ఆయన భయసందేహములను దూరముచేసెను. అంతట దశరథుడు ప్రేమతో తనఇద్దఱుకుమారులను (రామ లక్ష్మణులను) దగ్గరకు తీసికొని, హృదయమునకు హత్తుకొని, అనేకవిధముల ఉపదేశవచనములను పలికెను. పిమ్మట ఆయన మునితో ఇట్లనెను. "స్వామీ! ఈ నా కుమారులు నాకు పంచప్రాణములు. ఇపుడు మీరేవారికి తండ్రి, గురువు, సంరక్షకులు." (చౌ॥ 1-5)

దో-సౌ(పే భూప రిషిహి సుత, బహుబిధి దేఇ అసీస।
జననీ భవన గఏ ప్రభు, చలే నాఇ పద సీస ॥ 208 (క) ॥

తరువాత రాజు తన కుమారులను పెక్కురీతుల ఆశీర్వదించి, వారిని ఋషీశ్వరునకు అప్పగించెను. రామలక్ష్మణులు తల్లులకడకు వెళ్లి, పాదాభివందనములను ఆచరించి, వారి ఆశీస్సులను గైకొనిరి. (దో॥ 208. క)

సో-పురుషసింహ దౌఉ బీర, హరషి చలే ముని భయ హరన।
కృపాసింధు మతిధీర, అఖిల బిస్వ కారన కరన ॥ 208 (ఖ) ॥

కృపా సాగరులు, మహాధీరులు, చరాచరాత్మక సృష్టికి కారణభూతులైన ఆ పురుష సింహములగు రామలక్ష్మణులు విశ్వామిత్రుని భయవిముక్తునిగా జేయుటకు ప్రసన్నమనస్కులై బయలుదేఱిరి.[1] (సో॥ 208.ఖ)

చౌ- అరున నయన ఉర బాహు బిసాలా। నీల జలజ తను స్యామ తమాలా ॥
కటి పట పీత కసే(బర భాథా। రుచిర చాప సాయక దుహు(హాథా ॥ 1 ॥
స్యామ గౌర సుందర దౌఉ భాఈ। బిస్వామిత్ర మహానిధి పాఈ ॥
ప్రభు బ్రహ్మన్యదేవ మై(జానా। మొహి నితి పితా తజెఉ భగవానా ॥ 2 ॥

1. వెడలెను కోదండపాణి, అనుజ సౌమిత్రితోగూడి, ॥ వెడలెను ॥
పుడమిలో జనులెల్ల పొగడ, పూజితుడై మునితోగూడి, ॥ వెడలెను ॥
శిరమున కొండెయు జార, ఉరమున హారములు మెరయ,
కరమున శరచాపములు ఘనముగ మెరయ
సురుచిర వాద్యములు మ్రోయ, సురలెల్లను స్తుతి చేయ,
వర త్యాగరాజనుతుడు వసుధ భారమును బాప ॥ వెడలెను ॥ ॥ త్యాగరాజ ॥

చలే జాత ముని దీన్హి దెఖాఈ। సుని తాడకా క్రోధ కరి ధాఈ ॥
ఏకహిం బాన ప్రాన హరి లీన్హా। దీన జాని తెహి నిజ పద దీన్హా ॥ 3 ॥
తబ రిషి నిజ నాథహి జియం చీన్హీ। బిద్యానిధి కహుం బిద్యా దీన్హీ ॥
జాతే లాగ న ఛుధా పిపాసా। అతులిత బల తను తేజ ప్రకాసా ॥ 4 ॥

అరుణకమలనయనుడు, విశాలవక్షుడు, ఆజానుబాహుడు, నీలోత్పల తమాలసదృశశ్యామలగాత్రుడైన శ్రీరామచంద్రుడు, పీతాంబరధారియై చేతులయందు ధనుర్బాణములతో, భుజమున తూణీరముతో శోభిల్లుచుండెను. శ్యామగౌరవర్ణశోభితులైన ఆ సోదరులు ఇరువురును అత్యంతసుందరులు. ఆయిరువురితోగూడివెళ్లుచున్న విశ్వామిత్రుడు అమూల్యధనరాసులను పొందినట్లు సంతసించెను. ఆయన తన మనస్సులో ఇట్లనుకొనెను. "ప్రభువు నిజముగా భక్తపరాధీనుడని, బ్రాహ్మణ ప్రియుడని తెలిసికొంటిని. నా కొఱకై తల్లిదండ్రులనుగూడ వదలివచ్చెను." మార్గమధ్యమున తాటకయను రాక్షసి వీరి అలికిడినివిని, కోపముతో వీరిపై విరుచుకొనిపడెను. ఆమెను ముని వారికి చూపెను. అంతట రాముడు ఒకేబాణముతో ఆమెను తుదముట్టించి, కనికరముతో పరమధామమునకు చేర్చెను. దీని ద్వారా రామచంద్రప్రభువు సాక్షాత్తుగా పరమేశ్వరుడే యని ముని తనఅంతరంగమున ఎఱింగెను. ప్రభువు విజ్ఞాననిధియని తెలిసినప్పటికిని విశ్వామిత్రుడు మిక్కిలి హర్షముతో వారికి 'బల, అతిబల' అనుమంత్రములను ఉపదేశించెను. దాని వలన క్షుత్పిపాసాబాధలు వారిని దఱిజేరవు. పైగా అవి వారికి బలమును, శక్తిని కూర్చును. (చౌ॥ 1-4)

దో-ఆయుధ సర్బ సమర్పి కై, ప్రభు నిజ ఆశ్రమ ఆని।
కంద మూల ఫల భోజన, దీన్హ భగతి హిత జాని॥ 209 ॥

మునీశ్వరుడు తనఅస్త్రశస్త్రములను అన్నింటిని వారికి సమర్పించి, వారిని తనఆశ్రమమునకు తీసికొని వచ్చెను. పరమహితైషులైన ఆ రామలక్ష్మణులకు అత్యంతశ్రద్ధాదరములతో కందమూల ఫలముల విందొనర్చెను. (దో॥ 209)

చౌ- ప్రాత కహా ముని సన రఘురాఈ। నిర్భయ జగ్య కరహు తుమ్హ జాఈ ॥
హోమ కరన లాగే ముని ఝారీ। ఆపు రహే మఖ కీం రఖవారీ ॥ 1 ॥
సుని మారీచ నిసాచర క్రోహీ। లై సహాయ ధావా మునిద్రోహీ ॥
బిను ఫర బాన రామ తెహి మారా। సత జోజన గా సాగర పారా ॥ 2 ॥
పావక సర సుబాహు పుని మారా। అనుజ నిసాచర కటకు సంఘారా ॥
మారి అసుర ద్విజ నిర్భయకారీ। అస్తుతి కరహిం దేవ ముని ఝారీ ॥ 3 ॥
తహం పుని కఛుక దివస రఘురాయా। రహే కీన్హి బిప్రన్హ పర దాయా ॥
భగతి హేతు బహు కథా పురానా। కహే బిప్ర జద్యపి ప్రభు జానా ॥ 4 ॥
తబ ముని సాదర కహా బుఝాఈ। చరిత ఏక ప్రభు దేఖిఅ జాఈ ॥
ధనుషజగ్య సుని రఘుకుల నాథా। హరషి చలే మునిబర కే సాథా ॥ 5 ॥

ఆశ్రమ ఏక దీఖ మగ మాహీం। ఖగ మృగ జీవ జంతు తహఁ నాహీం ॥
పూఛా మునిహి సిలా ప్రభు దేఖీ। సకల కథా ముని కహా బిసేషీ ॥ 6 ॥

ప్రాతఃకాలమున శ్రీరాముడు మునీశ్వరునితో యజ్ఞమును నిర్భయముగా ఆరంభింపుడని పలికెను. మునీశ్వరులతో గూడి విశ్వామిత్రుడు యజ్ఞారంభము గావించెను. సోదరులిఱువురును యజ్ఞరక్షకులై నిల్చిరి. 'స్వాహా' అను శబ్దములు చెవినబడినంతనే మునులకువిరోధులైన మారీచసుబాహువులు తమ పరివారములతో విజృంభించిరి. యజ్ఞమునకు విఘ్నములను కల్గించుటకై పూనుకొనిరి. శ్రీరాముడు ఫలకము (ములికి) లేని ఒకే ఒక బాణముతో మారీచుని శతయోజనములకావల సముద్ర తీరమున పడునట్లు కొట్టెను. ఆగ్నేయాస్త్రముతో సుబాహువును వధించెను. లక్ష్మణుడు రాక్షససైన్యములను పూర్తిగా రూపుమాపెను. ఈ విధముగా రామలక్ష్మణులసంరక్షణలో యజ్ఞము నిర్విఘ్నముగా ముగిసెను. వారు మునులను భయరహితులనుగా జేసిరి. దేవతలు, విశ్వామిత్రాదిమునులు వారిని ప్రస్తుతించిరి. లక్ష్మణసహితుడైన శ్రీరఘునాథుడు వారిని అనుగ్రహించుచు అచట కొంతకాలము ఉండెను. రాముడు అన్నింటిని ఎఱిగినవాడేఐనప్పటికిని, విశ్వామిత్రుడు భక్తిపరవశుడై వారికి పెక్కుపురాణగాథలను వినిపించెను. పిదప విశ్వామిత్రమహర్షి సాదరముగా ఇట్లు పలికెను. "ప్రభూ! ఒక ధనుర్యజ్ఞమహోత్సవమును తిలకింతము రండు"- ఆ మాటలు వినగానే రఘునాథుడు సలక్ష్మణుడై ఆయనవెంట సంతోషముతో బయలుదేఱెను. మార్గమధ్యమున వారు పశుపక్ష్యాదులు, ఏ ఇతర ప్రాణులు లేని ఒక ఆశ్రమమును జూచిరి. అచట ఒక ఱాయిమాత్రము పడియుండెను. శ్రీరాముడు దానిని గూర్చియడిగెను. ముని ఆకథను సవిస్తరముగా తెలిపెను. (చౌ॥ 1-6)

అహల్యా శాపవిమోచనము

దో- గౌతమ నారి శ్రాప బస, ఉపల దేహ ధరి ధీర।
చరనకమల రజ చాహతి, కృపా కరహు రఘుబీర ॥ 210 ॥

"గౌతమమహర్షిధర్మపత్నియైన అహల్య శాపవశమున శిలయై నీ పాదకమల రేణువును కాంక్షించు చున్నది. రఘువీరా! ఆమెపై కృపజూపుడు." అని విశ్వామిత్రుడు పలికెను. (దో॥ 210)

ఛం- పరసత పద పావన సోక నసావన ప్రగట భఈ తపపుంజ సహీ।
దేఖత రఘునాయక జన సుఖ దాయక సనముఖ హోఇ కర జోరి రహీ ॥
అతి ప్రేమ అధీరా పులక సరీరా ముఖ నహిఁ ఆవఇ బచన కహీ।
అతిసయ బడభాగీ చరనన్హి లాగీ జుగల నయన జలధార బహీ ॥ 1 ॥
ధీరజు మన కీన్హా ప్రభు కహుఁ చీన్హా రఘుపతి కృపాఁ భగతి పాఈ।
అతి నిర్మల బానీ అస్తుతి ఠానీ గ్యానగమ్య జయ రఘురాఈ ॥
మైఁ నారి అపావన ప్రభు జగ పావన రావన రిపు జన సుఖదాఈ।
రాజీవ బిలోచన భవభయ మోచన పాహి పాహి సరనహిఁ ఆఈ ॥ 2 ॥

ముని శ్రాప జో దీన్హా అతి భల కీన్హా పరమ అనుగ్రహ మైఀ మానా ।
దేఖెఉఀ భరి లోచన హరి భవమోచన ఇహఇ లాభ సంకర జానా ॥
బినతీ ప్రభు మోరీ మైఀ మతి భోరీ నాథ న మాగఉఀ బర ఆనా।
పద కమల పరాగా రస అనురాగా మమ మన మధుప కరై పానా ॥ 3 ॥
జెహిఀ పద సురసరితా పరమ పునీతా ప్రగట భఈ సివ సీస ధరీ ।
సోఈ పద పంకజ జెహి పూజత అజ మమ సిర ధరెఉ కృపాల హరీ ॥
ఏహి భాఀతి సిధారీ గౌతమ నారీ బార బార హరి చరన పరీ।
జో అతి మన భావా సో బరు పావా గై పతిలోక అనంద భరీ ॥ 4 ॥

పవిత్రమైన, శోకనాశకారియైన శ్రీరామపాదము సోకినంతనే మహా తపస్వినియైన అహల్య లేచినిలబడి అంజలిఘటించెను. భక్తులకు ఆనందప్రదుడైన శ్రీరాముని గాంచి ఆమె ప్రేమవిహ్వలయైనది, పులకితగాత్రయైనది. ఆమెనోట మాటయేరాలేదు. అత్యంత భాగ్యశాలినియైన అహల్య ప్రభుచరణములకు ప్రణమిల్లెను. కన్నీరు సంతతధారగా ప్రవహించెను. ఆమె ధైర్యమును కూడగట్టుకొని భక్తిపారవశ్యముతో నిర్మలవాణితో శ్రీరామచంద్రుని ప్రభువుగా గుర్తించి, స్తుతింపసాగెను. "బ్రహ్మజ్ఞానులకే గోచరమగు ఓ రఘురామా! మీకు జయము. నేను అపవిత్రురాలను. మీరు లోకపావనులు, భక్తులకు సుఖప్రదులు. ఓ రావణారీ! కమలనయనా! జననమరణక్లేశములను తొలగించు వాడా! నేను మీ శరణు జొచ్చితిని. నన్ను రక్షింపుడు రక్షింపుడు. ముని నాకు శాపమిచ్చి మేలే చేసెను. దానిని నేను పరమానుగ్రహముగా భావింతును. దానివలన మోక్ష ప్రదాతయైన శ్రీహరిని నేత్ర పర్వముగా దర్శించుకొనగల్గితిని. మీ దర్శన భాగ్యమునకై ఆ పరమశివుడుగూడ తహతహలాడును. నేను మంద బుద్ధిని. నాకు ఒక వరమును ప్రసాదింపుడు. నా మనస్సనెడి మధుపము(తుమ్మెద) సర్వదా మీ పాదకమల రసాస్వాదనమును చేయుచుండునట్లు అనుగ్రహింపుడు. మీ పాదములనుండియే పరమపవిత్రమైన గంగ ఉద్భవించి, శివుని జటాజూటమునలంకరించినది. మీ శ్రీపాదములను కడిగి, బ్రహ్మ వాటిని భక్తితో సేవించెను. అట్టి మీ పాదము నా శిరముపై మోపబడెను. నేను ధన్యురాలను."- అని పల్కుచు అహల్య పదే పదే భగవంతునకు ప్రణమిల్లెను. తానడిగినవరములను పొంది, అహల్య మహదానందముతో తనపతిదేవుని పాదముల చెంతకు చేరెను. (ఛం॥ 1-4)

దో- అస ప్రభు దీనబంధు హరి, కారన రహిత దయాల।
తులసిదాస సఠ తేహి భజు, ఛాడి కపట జంజాల ॥ 211 ॥

శ్రీరామచంద్రప్రభువు దీనజనబాంధవుడు. అవ్యాజకరుణాపారీణుడు. ఓ మూఢమనసా! ఈ కపటములైనజంజాటములను వదలి, ఆయనను భజింపుము. (అని తులసీదాసు తెలుపుచున్నాడు) (దో॥ 211)

మాసపారాయణము-ఏడవ విరామము

మిథిలకు శ్రీరామలక్ష్మణుల ఆగమనము

చౌ- చలే రామ లఛిమన ముని సంగా । గఏ జహాఀ జగ పావని గంగా ॥
గాధిసూను సబ కథా సునాఈ । జెహి ప్రకార సురసరి మహి ఆఈ ॥ 1 ॥

తబ ప్రభు రిషిన్హ సమేత నహాఏ। బిబిధ దాన మహిదేవన్హి పాఏ ॥
హరషి చలే ముని బృంద సహాయా। బేగి బిదేహ నగర నిఅరాయా ॥ 2 ॥
పుర రమ్యతా రామ జబ దేఖీ। హరషే అనుజ సమేత బిసేషీ ॥
బాపీం కూప సరిత సర నానా। సలిల సుధాసమ మని సోపానా ॥ 3 ॥
గుంజత మంజు మత్త రస భృంగా। కూజత కల బహుబరన బిహంగా ॥
బరన బరన బికసే బనజాతా। త్రిబిధ సమీర సదా సుఖదాతా ॥ 4 ॥

రామలక్ష్మణులు విశ్వామిత్రునివెంట పవిత్రగంగానదీతీరమునకు చేరిరి. అచట ముని శ్రేష్ఠుడు గాధిసుతుడు దేవనదియైనగంగ భూమికి అవతరించినకథను వినిపించెను. వారు మునులతో గూడి గంగానదిలో స్నానములనాచరించిరి. బ్రాహ్మణులకు అనేకదానములను ఒసంగిరి. మునిసమాజముతోగూడి శ్రీరాముడు సహానుజుడై వెంటనే మిథిలానగరమును సమీపించెను. రామలక్ష్మణులు మిథిలానగరశోభలను గాంచి మిక్కిలి హర్షితులైరి. వాపీకూపతటాకములలోని అమృతతుల్యములగు జలములు, మణిమయ సోపానములు వారిని ఎంతయో ఆశ్చర్యమున ముంచెత్తెను. పుష్పరసాస్వాదనమైకమున తుమ్మెదలు ఝుంకారములు చేయుచుండెను. వివిధవర్ణశోభితపక్షులకలకూజితములు మనోజ్ఞములుగా నుండెను. పలువన్నెలుగలకమలములు వికసితములై చిత్రవిచిత్రములుగా గోచరించుచుండెను. శీతలమందమారుతములు పరిమళభరితములై ఆహ్లాదకరముగా వీచుచుండెను. (చౌ॥ 1-4)

దో-సుమన బాటికా బాగ బన, బిపుల బిహంగ నివాస।
ఫూలత ఫలత సుపల్లవత, సోహత పుర చహుఁ పాస ॥ 212 ॥

నగరమునకు నలువైపుల ఉద్యానవనములు, పుష్పవాటికలు నానావిధపక్షులకావాసములై, పుష్ప ఫలములతో అలరారుచుండెను. (దో॥ 212)

చౌ- బనఇ న బరనత నగర నికాఈ। జహాఁ జాఇ మన తహఁఇఁ లోభాఈ ॥
చారు బజారు బిచిత్ర అఁబారీ। మనిమయ బిధి జను స్వకర సఁవారీ ॥ 1 ॥
ధనిక బనిక బర ధనద సమానా। బైఠే సకల బస్తు లై నానా ॥
చౌహట సుందర గలీం సుహాఈ। సంతత రహహిఁ సుగంధ సిఁచాఈ ॥ 2 ॥
మంగలమయ మందిర సబ కేరేం। చిత్రిత జను రతినాథ చితేరేం ॥
పుర నర నారి సుభగ సుచి సంతా। ధరమసీల గ్యానీ గునవంతా ॥ 3 ॥
అతి అనూప జహఁ జనక నివాసూ। బిథకహిఁ బిబుధ బిలోకి బిలాసూ ॥
హోత చకిత చిత కోట బిలోకీ। సకల భువన సోభా జను రోకీ ॥ 4 ॥

ఆనగర శోభలు వర్ణనాతీతములు. అత్యంతమనోహరములు. సుందరములైన అంగడివీధులు, మణిమయములై చిత్రవిచిత్రముగానున్నఅట్టాలికలు, బ్రహ్మయే స్వయముగా తీర్చిదిద్దినట్లుండెను. కుబేరునితోతులదూగు ధనికులు, వ్యాపారులు అంగళ్లలో అమూల్యములైన వివిధవస్తువులను ప్రదర్శించియుంచిరి. పరిశుభ్రములైన వీధులు, కూడళ్లు,

సుగంధ జలములచే తడుపబడి యుండెను. ఆ పురవాసులగృహములు మంగళకరములై యుండెను. మదనుడే స్వయముగా చిత్రించినాడాయనునట్లు మిక్కిలిఅందమైన చిత్రపటములు గోడలపై వ్రేలాడదీయబడియుండెను. ఆనగరములోని స్త్రీ పురుషులు సుందరులు, పవిత్రులు, సాధుస్వభావులు, ధర్మాత్ములు, జ్ఞానులు, గుణవంతులు. నిరుపమానమైన జనకుని నివాసస్థానమును, ఐశ్వర్యవైభవములను గాంచి, దేవతలే ఆశ్చర్యచకితులగుచుండిరి. ఆ రాజ ప్రాసాదముల శోభలు తిలకించినవారికి సమస్త లోకములలోని సౌందర్యములన్నియు ఈ ప్రాకారముల మధ్య కుప్పబోయబడినట్లు తోచుచుండెను. (చౌ॥ 1-4)

దో- ధవల ధామ మని పురట పట, సుఘటిత నానా భాఁతి।
సియ నివాస సుందర సదన, సోభా కిమి కహి జాతి ॥ **213** ॥

ధవళకాంతులతో ధగధగలాడుచున్న రాజభవనములలో వివిధరీతుల రత్నఖచితములైన బంగారుజరీతెరలు వ్రేలాడదీయబడియుండెను. సీతాదేవి ప్రాసాదశోభలు వర్ణింపనలవిగానివి. (దో॥ 213)

చౌ- సుభగ ద్వార సబ కులిస కపాటా। భూప భీర నట మాగధ భాటా ॥
బనీ బిసాల బాజి గజ సాలా। హయ గయ రథ సంకుల సబ కాలా ॥ 1 ॥
సూర సచివ సేనప బహుతేరే। నృపగృహ సరిస సదన సబ కేరే ॥
పుర బాహెర సర సరిత సమీపా। ఉతరే జహఁ తహఁ బిపుల మహీపా ॥ 2 ॥
దేఖి అనూప ఏక అఁవరాఈ। సబ సుపాస సబ భాఁతి సుహాఈ ॥
కౌసిక కహెఉ మోర మను మానా। ఇహాఁ రహిఅ రఘుబీర సుజానా ॥ 3 ॥
భలేహిఁ నాథ కహి కృపానికేతా। ఉతరే తహఁ మునిబృంద సమేతా ॥
బిస్వామిత్ర మహాముని ఆఏ। సమాచార మిథిలాపతి పాఏ ॥ 4 ॥

రాజభవనద్వారములు వజ్రఖచిత కవాటములతో అలరారుచుండెను. అట సామంతులు, నటులు, భటులు, వందిమాగధులు నడయాడుచుండిరి. విశాలములైన అశ్వశాలలు, గజశాలలు, రథశాలలు అసంఖ్యాకములైన హయ, గజ, రథములతో నిండి యుండెను. ముఖ్యయోధుల, మంత్రుల, సేనాపతుల హర్మ్యములు రాజప్రాసాదములకు దీటుగా నుండెను. విచ్చేసిన రాజన్యులకై నగరమునకు వెలుపల నదీతటాక సమీపములయందు పెక్కు వసతి గృహములు చక్కగా ఏర్పాటుచేయబడియుండెను. విశ్వామిత్రుడు అన్ని వసతులుగల ఒక మామిడితోపును చూచి “రఘువీరా! ఈ ప్రదేశము నాకు నచ్చినది. మనము ఇక్కడనేయుందము.''- అనెను. వినయాంచితుడైన శ్రీరాముడు “అట్లే స్వామీ!'' అని ఆమోద ప్రమోదములను తెలిపెను. మునిబృందములతో వారు అచటనే ఉండిరి. విశ్వామిత్రుని ఆగమన వార్త జనక మహారాజునకు తెలిసెను. (చౌ॥ 1-4)

దో- సంగ సచివ సుచి భూరి భట, భూసుర బర గుర గ్యాతి ।
చలే మిలన మునినాయకహి, ముదిత రాఉ ఏహి భాఁతి ॥ **214** ॥

జనక మహారాజు తనకు విశ్వాసపాత్రులైన మంత్రులను, యోధులను బ్రాహ్మణులను, గురువైన శతానందుని, రాజ బంధువులను వెంటనిడుకొని, అత్యంత ప్రసన్నచిత్తుడై మునీశ్వరుడైన విశ్వామిత్రుల వారిని దర్శించుటకు వచ్చెను. (దో॥ 214)

చౌ- కీన్హ ప్రనాము చరన ధరి మాథా। దీన్హి అసీస ముదిత మునినాథా ॥
బిప్రబృంద సబ సాదర బందే। జాని భాగ్య బడ రాఉ అనందే ॥ 1 ॥
కుసల ప్రస్న కహి బారహిఁ బారా। బిస్వామిత్ర నృపహి బైఠారా ॥
తెహి అవసర ఆఏ దౌఉ భాఈ। గఏ రహే దేఖన ఫులవాఈ ॥ 2 ॥
స్యామ గౌర మృదు బయస కిసోరా। లోచన సుఖద బిస్వ చిత చోరా ॥
ఉఠే సకల జబ రఘుపతి ఆఏ। బిస్వామిత్ర నికట బైఠాఏ ॥ 3 ॥
భఏ సబ సుఖీ దేఖి దౌఉ భ్రాతా। బారి బిలోచన పులకిత గాతా ॥
మూరతి మధుర మనోహర దేఖీ। భయఉ బిదేహు బిదేహు బిసేషీ ॥ 4 ॥

జనకమహారాజు విశ్వామిత్రునిపాదములకు సాష్టాంగప్రణామములాచరించెను. ముని ప్రసన్నుడై ఆయనను ఆశీర్వదించెను. జనకుడు విప్రబృందములకు వందనములాచరించి, తాను ధన్యుడనైతినని వినమ్రవచనములను పలికి, అమితానందమును పొందెను. కుశలప్రశ్నలు ముగిసిన పిదప విశ్వామిత్ర మహర్షి రాజును సుఖాసీనుని గావించెను. ఉద్యానవనశోభలను తిలకించుటకువెళ్లినరామలక్ష్మణులు అదేసమయమున అచటికి వచ్చిరి. కౌమారావస్థలో కనువిందుగావించుచు శ్యామ, గౌరవర్ణములతో అలరారుచున్న ఆరాకుమారులు అందఱిహృదయములను చూరగొనిరి. శ్రీరామునిరాకతో అందఱును లేచి నిలుచుండిరి. విశ్వామిత్రుడు ఆయనను తనకడకూర్చుండబెట్టుకొనెను. చూడముచ్చటైన వారి అందచందములను గాంచి, అచటి వారినేత్రములు ఆనందాశ్రుపూరితములయ్యెను, శరీరములు పులకించెను. శ్రీరామునిమనోహరరూపలావణ్యములకు అబ్బురపడి, విదేహరాజు (జనకుడు) నిజముగా విదేహు(విస్మృతదేహు)డాయెను. (చౌ॥ 1-4)

దో- ప్రేమ మగన మను జాని నృపు, కరి బిబేకు ధరి ధీర ।
బోలెఉ ముని పద నాఇ సిరు, గదగద గిరా గభీర॥ **215** ॥

ఆనందపరవశమైన తనమనస్సును పదిలపఱచుకొని, జనకుడు మునిపాదములకు ప్రణమిల్లి, గంభీరగద్గదస్వరముతో ఇట్లనెను. (దో॥ 215)

చౌ- కహహు నాథ సుందర దౌఉ బాలక। మునికుల తిలక కి నృప కుల పాలక ॥
బ్రహ్మ జో నిగమ నేతి కహి గావా। ఉభయ బేష ధరి కీ సోఇ ఆవా ॥ 1 ॥

సహజ బిరాగరూప మను మోరా। థకిత హోత జిమి చంద చకోరా ॥
తాతే ప్రభు పూఛఉఁ సతిభాఊ। కహహు నాథ జని కరహు దురాఊ ॥ 2 ॥
ఇన్హహి బిలోకత అతి అనురాగా। బరబస బ్రహ్మసుఖహి మన త్యాగా ॥
కహ ముని బిహసి కహెహు నృప నీకా। బచన తుమ్హార న హోఇ అలీకా ॥ 3 ॥
ఏ ప్రియ సబహి జహాఁ లగి ప్రానీ। మన ముసుకాహిఁ రాము సుని బానీ ॥
రఘుకుల మని దసరథ కే జాఏ। మమ హిత లాగి నరేస పఠాఏ ॥ 4 ॥

"స్వామీ! ఈ బాలకులు ఇద్దఱును మునికులభూషణులా! లేక రాజకులదీపకులా? లేదా వేదములచే 'నేతి, నేతి'అని వర్ణింపబడిన నిర్గుణ నిరాకార పరబ్రహ్మము యొక్క రెండు సగుణసాకార స్వరూపములా? పరబ్రహ్మస్వరూపులా? దయతో తెలుపుడు. సహజముగా వైరాగ్యపూర్ణమైన నామనస్సుసైతము వీరిని జూచి 'చంద్రునిజూచినచకోరమువలె' ముగ్ధమగుచున్నది. "మునీశ్వరా! నిండు మనస్సుతో అడుగుచున్నాను వీరెవరు? ఏమియు దాచక దయతో వివరముగా తెల్పుడు. వీరిని గాంచినపిమ్మట నామనస్సు ప్రేమపరవశమై బ్రహ్మానందసుఖమునుగూడ కోరుకొనుట లేదు."- అంతట మునివరుడు నవ్వి, ఇట్లు పలికెను. "రాజా! మీరు లెస్సపలికితిరి. మీ వచనములెన్నడును అసత్యములు కానేరవు. ప్రపంచములోని సమస్త ప్రాణులకును వీరు ప్రియతములు."- మునిపల్కులు విని, శ్రీరాముడు మనస్సులోనే నవ్వుకొనెను. రహస్యమును విప్పవలదనినట్లు సంజ్ఞచేసెను. అపుడు ముని వచించెను. "వీరు రఘుకులశ్రేష్ఠులైన దశరథమహారాజు కుమారులు. నాకు సహాయముగా నుండుటకై పంపబడిరి. (చౌ॥ 1-4)

దో-రాము లఖను దోఉ బంధుబర, రూప సీల బల ధామ ।
మఖ రాఖేఉ సబు సాఖి జగు, జితే అసుర సంగ్రామ ॥ 216 ॥

రామలక్ష్మణ నామధేయులైన ఈ సోదరులు రూప, శీల, బల సంపన్నులు. వీరు రాక్షసులను యుద్ధములో తునుమాడి, నా యజ్ఞమును సంరక్షించిరి. ఇది లోకవిదితము. (దో॥ 216)

చౌ- ముని తవ చరన దేఖి కహ రాఊ। కహి న సకఉఁ నిజ పున్య ప్రభాఊ ॥
సుందర స్యామ గౌర దోఉ భ్రాతా। ఆనందహూ కే ఆనందదాతా ॥ 1 ॥
ఇన్హ కై ప్రీతి పరసపర పావని। కహి న జాఇ మన భావ సుహావని ॥
సునహు నాథ కహ ముదిత బిదేహూ। బ్రహ్మ జీవ ఇవ సహజ సనేహూ ॥ 2 ॥
పుని పుని ప్రభుహి చితవ నరనాహూ। పులక గాత ఉర అధిక ఉఛాహూ ॥
మునిహి ప్రసంసి నాఇ పద సీసూ। చలెఉ లవాఇ నగర అవనీసూ ॥ 3 ॥
సుందర సదను సుఖద సబ కాలా। తహాఁ బాసు లై దీన్హ భుఆలా ॥
కరి పూజా సబ బిధి సెవకాఈ। గయఉ రాఉ గృహ బిదా కరాఈ ॥ 4 ॥

జనక మహారాజు పలికెను. "మునీశ్వరా! నా పుణ్యవిశేషమువలన మీ పాదదర్శనభాగ్యము కలిగినది. శ్యామ, గౌర వర్ణవిలసితులైన ఈ సోదరులు ఆనందమునకే ఆనందమును చేకూర్చినారు. ఈ సోదరులప్రేమానురాగములు

మనోహరములైనవి, అత్యంతపవిత్రములైనవి. లోకమునకు ఆదర్శప్రాయములైనవి. బ్రహ్మాజీవుల అనుబంధములవలె వీరిప్రేమ సహజమైనది. వాక్కుల కందనిది.''- విదేహభూపతి శ్రీరామచంద్ర ప్రభువును తదేకదృష్టితో చూచుచు ఆనందపులకితగాత్రుడాయెను. ఆయనహృదయము భక్తి పరిపూర్ణమైనది. మునిని ప్రశంసించుచు ఆయన పాదములకు ప్రణమిల్లి, రాజు వారిని నగరమునకు తోడ్కొని పోయెను. అన్ని ఋతువులలోను సుఖకరములైన భవనములలో వారిని నివసింప జేసెను. ఉచితరీతిని మునిని సేవించి, ఆయనఅనుజ్ఞతో రాజు తన ప్రాసాదమును జేరెను. (చౌ॥ 1-4)

దో- రిషయ సంగ రఘుబంస మని, కరి భోజను బిశ్రాము।
బైఠే ప్రభు భ్రాతా సహిత, దివసు రహా భరి జాము ॥ 217 ॥

రఘువంశ శిరోమణియైన శ్రీరాముడు ఋషులతో గూడి, భోజనాదికమును ముగించుకొని, విశ్రమించి, లక్ష్మణునితోపాటు కూర్చొని యుండెను. అపుడు సూర్యాస్తమయమునకు ఇంకను ఒక జాము ప్రొద్దు ఉండెను. (దో॥ 217)

రామలక్ష్మణులు మిథిలా నగర శోభలను తిలకించుట

చౌ- లఖన హృదయఁ లాలసా బిసేషీ। జాఇ జనకపుర ఆఇఅ దేఖీ ॥
ప్రభు భయ బహురి మునిహి సకుచాహీఁ। ప్రగట న కహహిఁ, మనహిఁ ముసుకాహీఁ ॥ 1 ॥
రామ అనుజ మన కీ గతి జానీ। భగత బఛలతా హియఁ హులసానీ ॥
పరమ బినీత సకుచి ముసుకాఈ। బోలే గుర అనుసాసన పాఈ ॥ 2 ॥
నాథ లఖను పురు దేఖన చహహీఁ। ప్రభు సకోచ డర ప్రగట న కహహీఁ ॥
జౌఁ రాఉర ఆయసు మైఁ పావౌఁ। నగర దెఖాఇ తురత లై ఆవౌఁ ॥ 3 ॥
సుని మునీసు కహ బచన సప్రీతీ। కస న రామ తుమ్హ రాఖహు నీతీ ॥
ధరమ సేతు పాలక తుమ్హ తాతా। ప్రేమ బిబస సేవక సుఖదాతా ॥ 4 ॥

జనకపురశోభలను తిలకింపవలెననుకోరిక లక్ష్మణునకు ప్రగాఢముగానుండెను. విశ్వామిత్రమహర్షియు, అన్న శ్రీరాముడును అందులకు ఆమోదింతురో లేదోయను భయసందేహములతో సంకోచపడుచు దానిని ప్రకటింపలేక లక్ష్మణుడు తనలోతాను నవ్వుకొనుచుండెను. (నూతన నగరశోభలను దర్శింపవలెననుకుతూహలము బాలురకుండుట సహజముగదా!) లక్ష్మణుని మనోభావములను గమనించినశ్రీరామునిలో భక్త(సోదర) వాత్సల్యము పెల్లుబికెను. అతడు గుర్వాజ్ఞబడయుటకు వినయసంకోచములతో ముసిముసి నవ్వులతో ఇట్లనెను. "స్వామీ! లక్ష్మణుడు నగర విశేషములను చూడగోరు చున్నాడు. భయసంకోచములతో మిమ్ము అడుగలేక యున్నాడు. మీ ఆజ్ఞయైనచో పట్టణశోభలను తిలకించిరాగలము.''- ఈ మాటలకు విశ్వామిత్రుడు ప్రీతితో ఇట్లనెను. "నాయనా! రామా! నీతిని, ధర్మమును రక్షించుటలో నీవు అసమానుడవు. భక్తికి వశుడవై, నీవు సేవకులకు సుఖానందములను గూర్చుచుందువు. (చౌ॥ 1-4)

దో- జాఇ దేఖి ఆవహు నగరు, సుఖ నిధాన దౌఉ భాఇ।
కరహు సుఫల సబ కే నయన, సుందర బదన దెఖాఇ ॥ 218 ॥

మీ ఇరువురు సోదరులును వెళ్ళి నగర శోభలను తిలకించిరండు. మీ తను సౌందర్య విలాసములతో నగరప్రజలకు నేత్రసాఫల్యములను గూర్చుడు. మిమ్ము కన్నులారగాంచిన పౌరులజన్మలు ధన్యములగును.''- (దో॥ 218)

చౌ- ముని పద కమల బంది దౌఉ భ్రాతా। చలే లోక లోచన సుఖ దాతా ॥
బాలక బృంద దేఖి అతి సోభా। లగే సంగ లోచన మను లోభా ॥ 1 ॥
పీత బసన పరికర కటి భాథా। చారు చాప సర సోహత హాథా ॥
తన అనుహరత సుచందన ఖోరీ। స్యామల గౌర మనోహర జోరీ ॥ 2 ॥
కేహరి కంధర బాహు బిసాలా। ఉర అతి రుచిర నాగమని మాలా ॥
సుభగ సోన సరసీరుహ లోచన। బదన మయంక తాపత్రయ మోచన ॥ 3 ॥
కానన్హి కనక ఫూల ఛబి దేహీం। చితవత చితహి చోరి జను లేహీం ॥
చితవని చారు భృకుటి బర బాంకీ। తిలక రేఖ సోభా జను చాంకీ ॥ 4 ॥

మునిపాదములకు నమస్కరించి, సోదరులిద్దఱును లోకులకు (చూచువారికి) నయనానందకరముగా బయలుదేఱిరి. బాలకులనేత్రములు, మనస్సులు వారి అద్భుతసౌందర్యములకు ఆకర్షితములై, వారివెంట నడిచినవి. రామలక్ష్మణులు పీతాంబరములను దాల్చి, నడుములకుతూణీరములను బిగించుకొని, చేతులలో ధనుర్బాణములనుబూని, శ్యామగౌరవర్ణశరీరములకు తగినచందనతిలకములతో విలసిల్లుచు చూపరులకు అమితానందములను గూర్చుచుండిరి. సింహసదృశ కంధరములతో, ఆజానుబాహువులతో, విశాల వక్షములపై గజముక్త (ముత్యాల) మాలలతో, రాజీవలోచనములతో, తాపత్రయములను హరించెడి చంద్రవదనశోభలతో అలరారుచుండిరి. వారి సువర్ణమయకర్ణకుండలములు, అందములనువిరజిమ్ము చూపులు, ధనుస్సౌందర్యములను నిలువరించుకనుబొమలు, అత్యంతమనోజ్ఞములై ఒప్పాఱుచుండెను. ముఖములపై దిద్దినతిలకములు వారి అందచందములకు ముద్రలు వేసినట్లుండెను. (చౌ॥ 1-4)

దో-రుచిర చౌతనీం సుభగ సిర, మేచక కుంచిత కేస।
నఖ సిఖ సుందర బంధు దౌఉ, సోభా సకల సుదేస॥ 219 ॥

వారు శిరములపై చతురస్రాకారములుగల టోపీలు ధరించియుండిరి. నల్లని కుటిల కుంతలముల (ఉంగరాల జుట్టు) తో నఖ శిఖపర్యంతము వారు సౌందర్య రాసులై ఒప్పారిరి. (దో॥ 219)

చౌ- దేఖన నగరు భూపసుత ఆఏ। సమాచార పురబాసిన్హ పాఏ ॥
ధాఏ ధామ కామ సబ త్యాగీ। మనహుం రంక నిధి లూటన లాగీ ॥ 1 ॥
నిరఖి సహజ సుందర దౌఉ భాఈ। హోహిం సుఖీ లోచన ఫల పాఈ ॥
జుబతీం భవన ఝరోఖన్హి లాగీం। నిరఖహిం రామ రూప అనురాగీం ॥ 2 ॥
కహహిం పరసపర బచన సప్రీతీ। సఖి ఇన్హ కోటి కామ ఛబి జీతీ ॥
సుర నర అసుర నాగ ముని మాహీం। సోభా అసి కహుం సునిఅతి నాహీం ॥ 3 ॥

బిష్ను చారి భుజ బిధి ముఖ చారీ । బికట బేష ముఖ పంచ పురారీ ॥
అపర దేఉ అస కోఉ న ఆహీ । యహ ఛబి సఖీ పటతరిఅ జాహీ ॥ 4 ॥

నగర సందర్శనోత్సుకులై ఇద్దఱు రాకుమారులు బయలుదేఱినారనివిన్న పౌరులఆరాటము చెప్పనలవికానిదిగా ఉండెను. వారిని జూచుటకై ఆపురవాసులు తమపనులను ఎక్కడికక్కడ మానివేసి, నిర్ధనులు నిధులను దోచుకొనుటకు పరుగెత్తినట్లుగా పరుగులుదీసిరి. ఆ సోదరులసహజసౌందర్యములను జూచి, తమ నేత్రములు సఫలములైనవని వారు ఆనందించిరి. యువతులు కిటికీల ద్వారా గాంచుచు శ్రీరామునిఅపూర్వసౌందర్యామృతమును అనురాగముతో జుఱ్ఱుకొనసాగిరి. వారు ప్రేమవిహ్వలలై పరస్పరము ఇట్లు సంభాషించు కొనసాగిరి. "సఖీ! కోటి మన్మథులసౌందర్యములుగూడ ఈయన అంద చందాలముందు దిగదుడుపే. మానవులలో, మునులలో,నాగులలో, అసురులలో, కడకు దేవతలలో సైతము ఇట్టిసౌందర్యములు గలవారున్నట్లు ఇప్పటివఱకు వినియుండలేదు. విష్ణువేమో నాలుగు భుజములవాడు, బ్రహ్మఅయితే నాలుగు శిరస్సులు గలవాడు, ఇక శివుని సంగతి సరేసరి ఆయన ఐదు ముఖముల వాడే గాక భయంకర వేషధారి. కనుక చెలీ! అందమున ఈయనతో పోల్చదగినవారు దేవతలలోగూడ ఎవ్వరునులేరు. (చౌ॥ 1-4)

దో-బయ కిసోర సుషమా సదన, స్యామ గౌర సుఖ ధామ ।
అంగ అంగ పర వారిఅహిఀ, కోటి కోటి సత కామ ॥ 220 ॥

అత్యంతమనోహరములైన మేనిఛాయలతోనొప్పుచు కౌమారదశలోనున్న ఈ రాజకుమారుల అంగసౌష్ఠవము కోటి మన్మథుల సౌందర్యములను గూడ అధఃకరించుచున్నది. (దో॥ 220)

చౌ- కహహు సఖీ అస కో తనుధారీ । జో న మోహ యహ రూప నిహారీ ॥
కొఉ సప్రేమ బోలీ మృదు బానీ । జో మైఀ సునా సో సునహు సయానీ ॥ 1 ॥
ఏ దోఊ దసరథ కే ఢోటా । బాల మరాలన్హి కే కల జోటా ॥
ముని కౌసిక మఖ కే రఖవారే । జిన్హ రన అజిర నిసాచర మారే ॥ 2 ॥
స్యామ గాత కల కంజ బిలోచన । జో మారీచ సుభుజ మదు మోచన ॥
కౌసల్యా సుత సో సుఖ ఖానీ । నాము రాము ధను సాయక పానీ ॥ 3 ॥
గౌర కిసోర బేషు బర కాఛేఀ । కర సర చాప రామ కే పాఛేఀ ॥
లఛిమను నాము రామ లఘు భ్రాతా । సును సఖి తాసు సుమిత్రా మాతా ॥ 4 ॥

"సఖీ! ఈ రూపసౌందర్యమును జూచి, ముగ్ధులు కానివారు ఎవరుందురు?" మఱొక సఖి తనమృదువచనములతో ఇట్లు పలికెను. "ఓ చతురమతీ! నేను విన్నవిషయమును తెల్పెదను వినుము. బాలరాజహంసలవలె అందముగానున్న ఈ జంట దశరథమహారాజకుమారులు, యుద్ధములో రాక్షసులను సంహరించి, విశ్వామిత్రయాగమును సంరక్షించినారు. శ్యామలవర్ణగాత్రుడు, కమల నేత్రుడు, ధనుర్బాణధారి, మారీచసుబాహులమదమణచినవాడు, జ్యేష్ఠుడు, కౌసల్యానందవర్ధనుడు ఐనవాడు ఈ శ్రీరాముడు. బంగారు వన్నెవాడు, కిశోరదశలో నున్నవాడు, సురుచిరవేషభూషణములతో విల్లంబులతోగూడి శ్రీరాముని వెన్నంటినడచువాడు, అతని అనుజుడు సుమిత్రానందవర్ధనుడైనవాడు లక్ష్మణుడు. (చౌ॥ 1-4)

దో- బిప్రకాజు కరి బంధు దోఉ, మగ మునిబధూ ఉధారి।
ఆఏ దేఖన చాపమఖ, సుని హరషీఁ సబ నారి ॥ 221 ॥

విశ్వామిత్రుని యజ్ఞకార్యములను నెఱవేర్చి, మార్గములో గౌతమపత్ని అహల్యను ఉద్ధరించి, ఈ మిథిలలో ధనుర్యాగమును చూడవచ్చినారు.'' ఈ మాటలను విని, ముదితలందఱును ముదము జెందిరి. (దో॥ 221)

చౌ- దేఖి రామ ఛబి కోఉ ఏక కహఈ। జోగు జానకిహి యహ బరు అహఈ ॥
జౌఁ సఖి ఇన్హహి దేఖ నరనాహూ। పన పరిహరి హఠి కరఇ బిబాహూ ॥ 1 ॥
కోఉ కహ ఏ భూపతి పహిచానే। ముని సమేత సాదర సనమానే ॥
సఖి పరంతు పను రాఉ న తజఈ। బిధి బస హఠి అబిబేకహి భజఈ ॥ 2 ॥
కోఉ కహ జౌఁ భల అహఇ బిధాతా। సబ కహఁ సునిఅ ఉచిత ఫలదాతా ॥
తౌ జానకిహి మిలిహి బరు ఏహూ। నాహిన ఆలి ఇహాఁ సందేహూ ॥ 3 ॥
జౌఁ బిధి బస అస బనై సఁజోగూ। తౌ కృతకృత్య హోఇ సబ లోగూ ॥
సఖి హమరేఁ ఆరతి అతి తాతేఁ। కబహుఁక ఏ ఆవహిఁ ఏహి నాతేఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రుని సౌందర్యమును తిలకించి మఱియొక తరుణి ఇట్లనెను. "ఈ వరుడు జానకీదేవికి తగినవాడు. చెలీ! జనకమహారాజు ఈయనరూపలావణ్యములను బాగుగా జూచిననో తన ప్రతిజ్ఞను వీడి జానకీదేవివివాహము తప్పక ఈయనతోనే జరిపించును.''- మఱియొక భామిని ఇట్లు భాషించెను. "జనకరాజు వీరిని గుర్తించినాడు. మునితో పాటు వీరిని గూడ సాదరముగా సమ్మానించినాడు. కాని రాజు తనప్రతిజ్ఞను వదలడు. విధికివశుడై అతడు పట్టుదలతో అవివేకమునే ఆశ్రయించును. "వేఱొక వధూటి(అందాలరాశి) ఇట్లు వచించెను. "విధాత బుద్ధిమంతుడు, యోగ్యతానుసారమే ఫలములనిచ్చును- అని వినియుంటిమి. కనుక సీతమ్మకు ఇతడే వరుడగును. ఇందు సందేహము లేదు. ఒకవేళ దైవికముగా ఆయిరువురికిని మూడుముడులు పడినచో మనమందఱమూ కృతార్థులమే. నా హృదయమున మిక్కిలి ఆతురత కలుగుచున్నది. ఈ పెండ్లి జరిగినచో ఆనెపముతోడనైనను ఇతడు మఱల మఱల మన నగరమునకు రాగలడు. (చౌ॥ 1-4)

దో- నాహిఁ త హమ కహుఁ సునహు సఖి, ఇన్హ కర దరసను దూరి।
యహ సంఘటు తబ హోఇ జబ, పున్య పురాకృత భూరి ॥ 222 ॥

లేనిచో మఱల ఈయనను జూచుటకు వలనుపడదు. మనపూర్వజన్మపుణ్యఫల ప్రభావముననే ఇట్టి సంఘటన జరుగును.'' (దో॥ 222)

చౌ- బోలీ అపర కహేహు సఖి నీకా। ఏహిఁ బిఆహ అతి హిత సబహీ కా ॥
కోఉ కహ సంకర చాప కఠోరా। ఏ స్యామల మృదు గాత కిసోరా ॥ 1 ॥
సబు అసమంజస అహఇ సయానీ। యహ సుని అపర కహఇ మృదు బానీ ॥
సఖి ఇన్హ కహఁ కోఉ కోఉ అస కహహీఁ। బడ ప్రభాఉ దేఖత లఘు అహహీఁ ॥ 2 ॥

పరసి జాసు పద పంకజ ధూరీ । తరీ అహల్యా కృత అఘ భూరీ ॥
సో కి రహిహి బిను సివధను తోరేఁ । యహ ప్రతీతి పరిహరిఅ న భోరేఁ ॥ 3 ॥
జెహిఁ బిరంచి రచి సీయ సఁవారీ । తెహిఁ స్యామల బరు రచెఉ బిచారీ ॥
తాసు బచన సుని సబ హరషానీఁ । ఐసెఇ హోఉ కహహిఁ మృదు బానీఁ ॥ 4 ॥

మఱియొక లావణ్యవతి ఇట్లునుడివెను. "నెచ్చెలీ! నీవు లెస్స పలికితివి. ఈ వివాహము అందఱికిని శుభప్రదము." వేఱొక ముదిత ఇట్లు వచించెను. "శివధనుస్సు చాల కఠినమైనది. ఈ రాకుమారుడు మిక్కిలి సుకుమారుడు. ఒకవిధముగా ఇది అసమంజసము." ఈ మాటలు విని, మఱియొక మానిని తన కోమలవాణితో ఇట్లనెను. "ఓ సఖీ! ఈ విషయమున నేను విన్నది ఏమనగా- ఇతడు చూచుటకు చిన్నవాడుగా ఉన్నను గొప్ప ప్రభావశాలి. ఘోరశాపమునకు గురియైన అహల్య ఈతని పాద ధూళిసోకినంతనే పవిత్రయై తరించినదట. ఇక శివధనుస్సును విఱుచుట ఈయనకు అదెంతపని? ఈ విశ్వాసమును ఎన్నడును పొరపాటుననైనను వదలరాదు. సీతాదేవిని సృష్టించిన ఆ బ్రహ్మయే ఈ శ్యామలాంగుని ఆమెకు తగిన వరునిగా నిర్ణయించియుండును." ఈ పలుకులకు అందఱును ప్రసన్నలైరి. అట్లే జరిగితీరునని వచించిరి. (చౌ॥ 1-4)

దో- హియఁ హరషహిఁ బరషహిఁ సుమన, సుముఖి సులోచని బృంద ।
జాహిఁ జహాఁ జహఁ బంధు దోఉ, తహఁ తహఁ పరమానంద ॥ 223 ॥

పరమానందముతో ఆ సులోచనలు వారిపై పుష్పవృష్టిని గురిపించిరి. ఆ సోదరులు వెళ్లిన తావులన్నియును ఆనందమయములాయెను. (దో॥ 223)

చౌ- పుర పూరబ దిసి గే దోఉ భాఈ । జహఁ ధనుమఖ హిత భూమి బనాఈ ॥
అతి బిస్తార చారు గచ ఢారీ । బిమల బేదికా రుచిర సఁవారీ ॥ 1 ॥
చహుఁ దిసి కంచన మంచ బిసాలా । రచే జహాఁ బైఠహిఁ మహిపాలా ॥
తెహి పాఛేఁ సమీప చహుఁ పాసా । అపర మంచ మండలీ బిలాసా ॥ 2 ॥
కఛుక ఊఁచి సబ భాఁతి సుహాఈ । బైఠహిఁ నగర లోగ జహఁ జాఈ ॥
తిన్హ కే నికట బిసాల సుహాఏ । ధవల ధామ బహుబరన బనాఏ ॥ 3 ॥
జహఁ బైఠేఁ దేఖహిఁ సబ నారీ । జథా జోగు నిజ కుల అనుహారీ ॥
పుర బాలక కహి కహి మృదు బచనా । సాదర ప్రభుహి దెఖావహిఁ రచనా ॥ 4 ॥

సోదరులిద్దఱును నగరమున తూర్పుదిశగా నడిచిరి. అచట ధనుర్యాగమునకై రంగము సిద్ధమొనర్పబడియుండెను. అతి విశాల ప్రాంగణము మధ్య భాగమున ఒక సమున్నత రమ్యవేదిక నిర్మింపబడి యుండెను. ఆ వేదికకు నలువైపుల రాజకుమారులు కూర్చొనుటకు సమున్నతస్వర్ణాసనములు సిద్ధపఱచబడినవి. వీటిచుట్టును నగరవాసులు కూర్చుండుటకు అనువుగా వలయాకారమున ఎత్తైన మెట్లు నిర్మింపబడియున్నవి. వాటివెనుక ధవళకాంతులనీనుచు వివిధవర్ణచిత్రములతో గూడిన మందిరములు నిర్మితములై యున్నవి. అందు స్త్రీలు తమతమయోగ్యతలను అనుసరించి, ఆసీనులై ధనుర్యాగమును జూచెదరు. నగరములోని బాలకులు తమ జిలిబిలి పలుకులతో శ్రీరామచంద్ర ప్రభువునకు ధనుర్యాగశాలారచనను జూపుచు సాదరముగా వివరించుచుండిరి. (చౌ॥ 1-4)

దో-సబ సిసు ఏహి మిస ప్రేమబస, పరసి మనోహర గాత।
తన పులకహిం అతి హరషు హియఁ, దేఖి దేఖి దౌఉ భ్రాత ॥ 224 ॥

బాలురందఱును ఈనెపముతో శ్రీరాముని స్పృశించుచు ప్రేమపరవశులై, మురిసి పోవుచుండిరి. ఆ సోదరులిద్దఱిని జూచి, వారు మహదానందముననుభవించిరి. (దో॥ 224)

చౌ- సిసు సబ రామ ప్రేమబస జానే। ప్రీతి సమేత నికేత బఖానే ॥
నిజ నిజ రుచి సబ లేహిం బొలాఈ। సహిత సనేహ జాహిం దౌఉ భాఈ ॥ 1 ॥
రామ దేఖావహిం అనుజహి రచనా । కహి మృదు మధుర మనోహర బచనా ॥
లవ నిమేష మహుఁ భువన నికాయా। రచఇ జాసు అనుసాసన మాయా ॥ 2 ॥
భగతి హేతు సోఇ దీనదయాలా। చితవత చకిత ధనుష మఖసాలా ॥
కౌతుక దేఖి చలే గురు పాహీం। జాని బిలంబు త్రాస మన మాహీం ॥ 3 ॥
జాసు త్రాస డర కహుఁ డర హోఈ। భజన ప్రభాఉ దేఖావత సోఈ ॥
కహి బాతేం మృదు మధుర సుహాఈం। కిఏ బిదా బాలక బరిఆఈం ॥ 4 ॥

బాలురందఱును తమపై ప్రదర్శించు అనురాగములకు సంతుష్టుడైన శ్రీరాముడు వారు చూపినస్థలములనన్నింటిని మెచ్చుకొనెను. బాలురందఱును తమయిష్టానుసారము చనవులతో వారిని పిలిచిరి. ఆ సోదరులును ఆ బాలురయొద్దకు మిక్కిలిప్రేమతో వెళ్లిరి. శ్రీరాముడు తన మృదుమధురవచనములతో తమ్మునకు రంగభూమిరచనావైశిష్ట్యమును వివరించెను. క్షణమాత్రమున తనమాయద్వారా అనేకవిశ్వములను సృజించినపరమాత్ముడైన శ్రీరాముడు ఆ ధనుర్యాగశాలను బాలురపైగల వాత్సల్యకారణమున అత్యాశ్చర్యముతో తిలకించెను. ఈ విధముగా రంగభూమివిచిత్రములనన్నింటిని చూచినపిదప వారు తమఆలస్యమునకు భయపడుచు గురువుగారి యొద్దకు చేరిరి. భయమునకేభయమునుగొలుపు ప్రభువు భక్తిని ప్రకటించెను. వారు తమవెంటవచ్చిన బాలురను ఎట్టకేలకు మృదుమధురవచనములతో వీడ్కొలిపిరి. (చౌ॥ 1-4)

దో-సభయ సప్రేమ బినీత అతి, సకుచ సహిత దౌఉ భాఇ।
గుర పద పంకజ నాఇ సిర, బైఠే ఆయసు పాఇ॥ 225 ॥

సోదరులిద్దఱు భయము, ప్రేమ, వినయసంకోచములతో గురువుగారికి పాదాభివందనముల నాచరించి కూర్చుండిరి. (దో॥ 225)

చౌ- నిసి ప్రబేస ముని ఆయసు దీన్హా। సబహీం సంధ్యాబందను కీన్హా ॥
కహత కథా ఇతిహాస పురానీ। రుచిర రజని జుగ జామ సిరానీ ॥ 1 ॥
మునిబర సయన కీన్హి తబ జాఈ। లగే చరన చాపన దౌఉ భాఈ ॥
జిన్హ కే చరన సరోరుహ లాగీ। కరత బిబిధ జప జోగ బిరాగీ ॥ 2 ॥

తెఇ దోఉ బంధు ప్రేమ జను జీతే । గుర పద కమల పలోటత ప్రీతే ॥
బార బార ముని అగ్యా దీన్హీ । రఘుబర జాఇ సయన తబ కీన్హీ ॥ 3 ॥
చాపత చరన లఖను ఉర లాఏఁ । సభయ సప్రేమ పరమ సచు పాఏఁ ॥
పుని పుని ప్రభు కహ సోవహు తాతా । పౌఢే ధరి ఉర పద జలజాతా ॥ 4 ॥

సంధ్యాసమయమయ్యెను. అంతట విశ్వామిత్రుని ఆజ్ఞతో అచటివారందఱును సంధ్యా వందనములను ఆచరించిరి. రాత్రి రెండుజాములవఱకును ముని వారికి ప్రాచీనపురాణేతిహాసములను గూర్చి చెప్పెను. విశ్వామిత్రుడు శయనింపగా రామలక్ష్మణులు ఆయనకు పాదసేవలొనర్చిరి. జపతపములచే, యోగములచే భగవదుపాసనలొనర్చుపరమవిరాగులు మహాయోగులు ఎవని పాదపద్మములను పొందుటకు నిరంతరము సేవలొనర్చుచుందురో అట్టిశ్రీరాముడు సలక్ష్మణుడై ఇప్పుడు తమగురువైన విశ్వామిత్రునకు పాదసేవలు చేయుచుండెను. గురువు పదేపదే చెప్పగా రఘురాముడు శయనించెను. లక్ష్మణుడు తనఅన్నగారిపాదములను హృదయమున స్మరించుచు భయభక్తులతో రామునిపాదములనొత్తుచు, అనిర్వచనీయపరమానందమును అనుభవించెను. శ్రీరామచంద్ర చరణముల సేవను వదలి వెళ్ళుటకతనికేమాత్రము ఇష్టము లేకుండెను. కాని రామచంద్రప్రభువు 'నాయనా! ఇక వెళ్లి విశ్రమింపుము' అని పదేపదే చెప్పిన పిమ్మట లక్ష్మణుడు ప్రభుపాదములను ధ్యానించుచు పరుండెను. (చౌ॥ 1-4)

దో- ఉఠే లఖను నిసి బిగత సుని, అరునసిఖా ధుని కాన ।
గుర తేఁ పహిలెహిఁ జగతపతి, జాగే రాము సుజాన ॥ 226 ॥

తెల్లవారుజామున కోడికూత (కోడి=కాలజ్ఞాని, కోడికూత=కాలసూచి) వినగానే మొదట లక్ష్మణుడు మేల్కొనెను. జగన్నాథుడైన శ్రీరాముడుగూడ గురువుగారికంటెను ముందుగనే నిద్రలేచెను. (దో॥ 226)

శ్రీరామలక్ష్మణులు పుష్పవాటికను సందర్శించుట

చౌ- సకల సౌచ కరి జాఇ నహాఏ । నిత్య నిబాహి మునిహి సిర నాఏ ॥
సమయ జాని గుర ఆయసు పాఈ । లేన ప్రసూన చలే దోఉ భాఈ ॥ 1 ॥
భూప బాగు బర దేఖెఉ జాఈ । జహఁ బసంత రితు రహీ లోభాఈ ॥
లాగే బిటప మనోహర నానా । బరన బరన బర బేలి బితానా ॥ 2 ॥
నవ పల్లవ ఫల సుమన సుహాఏ । నిజ సంపతి సుర రూఖ లజాఏ ॥
చాతక కోకిల కీర చకోరా । కూజత బిహగ నటత కల మోరా ॥ 3 ॥
మధ్య బాగ సరు సోహ సుహావా । మని సోపాన బిచిత్ర బనావా ॥
బిమల సలిలు సరసిజ బహురంగా । జలఖగ కూజత గుంజత భృంగా ॥ 4 ॥

అందఱును కాలకృత్యములను దీర్చుకొని, నిత్యానుష్ఠానములను ముగించుకొనిరి. విశ్వామిత్రమహర్షికి నమస్కరించిరి. గుర్వాజ్ఞబడసి, పూవులను తీసికొనివచ్చుటకై రామలక్ష్మణులు తోటకు బయలుదేఱిరి. వారు జనకమహారాజుగారి సుందరోద్యానవనమున ప్రవేశించిరి. అచట వసంత ఋతుశోభ మూర్తీభవించి యుండెను.

వివిధవర్ణములపుష్పములు వికసించి యుండెను. మనోహరమైన వృక్షములు నూతనఫలపుష్పములతో కల్పతరువులనుగూడ తలదన్నుచుండెను. లతామండపములయందు చాతకపక్షుల, కోయిలల, చిలుకల, చకోరముల మధురస్వరములు మిక్కిలి ఆహ్లాదమును గొలుపుచుండెను. నెమళ్లు నాట్యమాడు చుండెను. ఆ వనమధ్య భాగమున ఒక రమణీయ సరోవరము గలదు. మణిమయసోపానములతో నిర్మలమధురజలములతో వికసితవివిధవర్ణ కమలములతో శోభిల్లుచున్న ఆ సరస్సునందు జలపక్షులకలకలారావములు, తుమ్మెదల ఝుంకారములు మనోజ్ఞములై ఒప్పారుచుండెను. (చౌ॥ 1-4)

దో- బాగు తడాగు బిలోకి ప్రభు, హరషే బంధు సమేత।
పరమ రమ్య ఆరాము యహు, జో రామహి సుఖ దేత ॥ 227 ॥

ఆతోటను, సరోవరమునుజూచి, రామలక్ష్మణులు మిక్కిలి ముగ్ధులైరి. అందఱికిని సర్వసుఖ ప్రదుడైన శ్రీరామునిగూడ ఆహ్లాదపఱచునట్టి ఆ ఉద్యానవనము ఎంత అందముగానున్నదో? (దో॥ 227)

చౌ- చహుఁ దిసి చితఇ పూఁఛి మాలీగన। లగే లేన దల ఫూల ముదిత మన ॥
తెహి అవసర సీతా తహఁ ఆఈ। గిరిజా పూజన జనని పఠాఈ ॥ 1 ॥
సంగ సఖీఁ సబ సుభగ సయానీఁ। గావహిఁ గీత మనోహర బానీఁ ॥
సర సమీప గిరిజా గృహ సోహా। బరని న జాఇ దేఖి మను మోహా ॥ 2 ॥
మజ్జను కరి సర సఖిన్హ సమేతా। గఈ ముదిత మన గౌరి నికేతా ॥
పూజా కీన్హి అధిక అనురాగా। నిజ అనురూప సుభగ బరు మాగా ॥ 3 ॥
ఏక సఖీ సియ సంగు బిహాఈ। గఈ రహీ దేఖన ఫులవాఈ ॥
తెహిఁ దోఉ బంధు బిలోకే జాఈ। ప్రేమ బిబస సీతా పహిఁ ఆఈ ॥ 4 ॥

నలుదెసల తోటరామణీయకమును గాంచినపిమ్మట ప్రశాంతచిత్తులై, వారు తోటమాలి ఆమోదముతో పూజకై తులసీదళములను, బిల్వ పత్రములను, పుష్పములను ఏఱుచుండిరి. అదే సమయమున సీతాదేవి గౌరీదేవిని పూజించుటకు తల్లి అనుమతితో అచటికి వచ్చెను. ఆమెవెంట ఆమెసఖులైన సుందరీమణులును వచ్చిరి. వారు మధురముగా పాటలు ఆలపించుచుండిరి. సరోవర సమీపముననే గిరిజాదేవిమందిరము గలదు. ఆ మందిరశోభ వర్ణనాతీతము. అది చూచిన వారి మనస్సులను హరించు చుండెను. సఖులతో గూడి, సరోవరమున స్నానమాడి, సీతాదేవి ప్రసన్న చిత్తముతో గిరిజా మందిరమునకు బోయెను. మిక్కిలి భక్తి శ్రద్ధలతో గౌరీదేవిని పూజించి, తనకు తగిన సుందరుడైన వరుని గోరెను. వారిలో ఒకసఖి సీతాదేవినివదలి తోటను జూచుటకు బయలుదేఱెను. ఆమె రామలక్ష్మణులను చూచి, వారి అందచందములకు అబ్బురపడి, సీతాదేవికడకు వచ్చెను. (చౌ॥ 1-4)

దో- తాసు దసా దేఖీ సఖిన్హ, పులక గాత జలు నైన।
కహు కారను నిజ హరష కర, పూఛహిఁ సబ మృదు బైన ॥ 228 ॥

పులకితగాత్రయై ఆనందాశ్రువులతో అచటికి చేరిన ఆమెదశనుజూచి, సఖులు ఆమె సంతోషమునకు కారణములను అడుగసాగిరి. (దో॥ 228)

చౌ- దేఖన బాగు కుఅఁర దుఇ ఆఏ। బయ కిసోర సబ భాఁతి సుహాఏ ॥
స్యామ గౌర కిమి కహౌఁ బఖానీ। గిరా అనయన నయన బిను బానీ ॥ 1 ॥
సుని హరషీఁ సబ సఖీఁ సయానీ। సియ హియఁ అతి ఉతకంఠా జానీ ॥
ఏక కహఇ నృపసుత తెఇ ఆలీ। సునే జె ముని సఁగ ఆఏ కాలీ ॥ 2 ॥
జిన్హ నిజ రూప మోహనీ డారీ। కీన్హే స్వబస నగర నర నారీ ॥
బరనత ఛబి జహఁ తహఁ సబ లోగూ। అవసి దేఖిఅహిఁ దేఖన జోగూ ॥ 3 ॥
తాసు బచన అతి సియహి సొహానే। దరస లాగి లోచన అకులానే ॥
చలీ అగ్ర కరి ప్రియ సఖి సోఈ। ప్రీతి పురాతన లఖఇ న కోఈ॥ 4 ॥

ఆమె ఇట్లనెను. "కౌమారదశలోనున్న ఇద్దఱు రాకుమారులు తోటనుజూడవచ్చిరి. వారు అతిసుందరులు. ఒకడు శ్యామసుందరుడు, మఱియొకడు గౌరవర్ణశోభితుడు. వారిని నేను వర్ణింప జాలను. వాక్కునకు కనులు లేవు. చూచెడి కనులు మాట్లాడ జాలవు."- ఈ మాటలు విని చతురలైనసఖులు సంతోషించిరి. సీతాదేవి ఉత్కంఠతను జూచి, ఒక చెలికత్తె ఇట్లనెను. "ఓ నెచ్చెలీ! విశ్వామిత్రుని వెంట ఇద్దఱు రాకుమారులు వచ్చియున్నారని వింటిమి. బహుశా వారేవీరుకావచ్చును. వారు తమసౌందర్యవైభవములతో మననగరమునందలి స్త్రీపురుషుల మనస్సులను దోచినారు. ఎక్కడ విన్నను వారి అందములనుగూర్చిన చర్చలే. వారు దర్శనీయులు, తప్పక చూడవలెను. ఆ సఖివచనములు సీతాదేవికి అత్యంతప్రియములాయెను. వారిని దర్శించుటకై ఆమె కన్నులు ఆరాటపడసాగెను. ఆసఖిని ముందుంచుకొని, తాను ఆమె వెంటనడిచెను. అది శాశ్వత ప్రేమానుబంధమని ఎవ్వరును ఎఱుగరు. (శ్రీరాముడు విష్ణ్వవతారము, సీతాదేవి శ్రీ మహాలక్ష్మి). (చౌ॥ 1-4)

దో- సుమిరి సీయ నారద బచన, ఉపజీ ప్రీతి పునీత।
చకిత బిలోకతి సకల దిసి, జను సిసు మృగీ సభీత ॥ 229 ॥

నారద మహర్షి వచనములు జ్ఞాపకమునకు రాగా సీతాదేవి మనస్సులో పవిత్రప్రేమ అంకురించెను. చకితయై భీతహరిణివలె నలుదిశలను పరికించెను. (దో॥ 229)

చౌ- కంకన కింకిని నూపుర ధుని సుని । కహత లఖన సన రాము హృదయఁ గుని ॥
మానహుఁ మదన దుందుభీ దీన్హీ। మనసా బిస్వ బిజయ కహఁ కీన్హీ ॥ 1 ॥
అస కహి ఫిరి చితఏ తెహి ఓరా। సియ ముఖ ససి భఏ నయన చకోరా ॥
భఏ బిలోచన చారు అచంచల। మనహుఁ సకుచి నిమి తజే దిగంచల ॥ 2 ॥
దేఖి సీయ సోభా సుఖు పావా। హృదయఁ సరాహత బచను న ఆవా ॥
జను బిరంచి సబ నిజ నిపునాఈ। బిరచి బిస్వ కహఁ ప్రగటి దేఖాఈ ॥ 3 ॥
సుందరతా కహుఁ సుందర కరఈ। ఛబిగృహఁ దీపసిఖా జను బరఈ ॥
సబ ఉపమా కబి రహే జుఠారీ। కెహిఁ పటతరౌఁ బిదేహకుమారీ ॥ 4 ॥

చేతికంకణములగలగలలను, ఒడ్డాణపుగంటలసవ్వడులను, కాలియందెలి ఘలంఘలలను విని, శ్రీరాముడు నివ్వెరపాటుతో లక్ష్మణుని జూచుచు ఇట్లనెను. "మన్మథుడు విశ్వమును జయించు కోరికతో దుందుభినివాయించుచున్నట్లు మధురధ్వనులు వినిపించు చున్నవి" అని చెప్పి, అతడు ఆ ధ్వనులు వినబడుచున్నదిశకు జూచెను. వెంటనే ఆతడు సీతాదేవిముఖచంద్రునిజూచు చకోరమాయెను. కన్నులప్పగించిచూచుచు అతడు అట్లే ఉండి పోయెను. ఆ వంశమున జనకునకుపూర్వికుడైన 'నిమి' సీతారాముల మధ్య ఉండుటకు సంకోచించి, అటనుండి వెడలి పోయెనాయన్నట్లు శ్రీరాముడు రెప్పలార్పక సీతాదేవిని చూచుచు అట్లే నిలబడిపోయెను. ఆమెసౌందర్యమునకు ఆతడు ముగ్ధుడై, లోలోన ఎంతగానో మెచ్చుకొనెను. కాని నోట మాటరాక పోయెను. బ్రహ్మదేవుడు తన సృష్టిరచనాకౌశలమునకు ఆకృతిని ఇయ్యగోరి, ప్రపంచములోని సౌందర్యమును అంతయు ఒక చోట కుప్పబోసి సీతాదేవిగా రూపొందించెనా యనునట్లు ఆమె విలసిల్లుచుండెను. ఆమె నిజముగానే మూర్తీభవించినసౌందర్యము, అందములకే అందమును చేకూర్చునది. సుందరరూపభవనమునందు ఆమె ఒక దీపశిఖయై వెలుగొందెను. కవుల ఉపమానములన్నియును ఆమె సౌందర్యముముందు వెలవెల బోవును. వాస్తవముగా ఆమె సౌందర్యమునకు పోల్చదగిన ఉపమానమే లేదనుట ముమ్మాటికి నిజము. ఆమెకు ఆమెయేసాటి. (చౌ॥ 1-4)

దో- సియ సోభా హియఁ బరని ప్రభు, ఆపని దసా బిచారి ।
బోలే సుచి మన అనుజ సన, బచన సమయ అనుహారి ॥ 230 ॥

ఈ విధముగా జానకీసౌందర్యమును మనస్సులోనే మెచ్చు కొనుచు, తన స్థితిని తలచుకొనుచు సందర్భాను సారముగా ప్రభువు తనతమ్మునితో పవిత్రమనస్కుడై ఇట్లనెను. (దో॥ 230)

చౌ- తాత జనకతనయా యహ సోఈ । ధనుషజగ్య జెహి కారన హోఈ ॥
పూజన గౌరి సఖీఁ లై ఆఈఁ । కరత ప్రకాసు ఫిరఇ ఫులవాఈఁ ॥ 1 ॥
జాసు బిలోకి అలౌకిక సోభా । సహజ పునీత మోర మను ఛోభా ॥
సో సబు కారన జాన బిధాతా । ఫరకహిఁ సుభద అంగ సును భ్రాతా ॥ 2 ॥
రఘుబంసిన్హ కర సహజ సుభాఊ । మను కుపంథ పగు ధరఇ న కాఊ ॥
మోహి అతిసయ ప్రతీతి మన కేరీ । జెహిఁ సపనెహుఁ పరనారి న హేరీ ॥ 3 ॥
జిన్హ కై లహహిఁ న రిపు రన పీఠీ । నహిఁ పావహిఁ పరతియ మను డీఠీ ॥
మంగన లహహిఁ న జిన్హ కై నాహీఁ । తే నరబర థోరే జగ మాహీఁ ॥ 4 ॥

"తమ్ముడా! ఈమె జనకునికూతురు. ఈమెవివాహముకొఱకే ధనుర్యాగము జరుపబడుచున్నది ఈమె గౌరీపూజకై సఖులతోపాటు ఇచటికి వచ్చినది. ఈ వనమును ప్రకాశింప జేయుచున్నది. సహజముగా పునీతమై, నిశ్చలముగానుండు నామనస్సు ఈమెఅపూర్వ సౌందర్యమును జూచి, చలించు చున్నది. కారణము ఆ విధాతకే యెఱుక. కాని సోదరా! నాకుడికన్ను అదరుట శుభమునే సూచించుచున్నది. రఘువంశజుల మనస్సు ఎప్పుడును చెడుత్రోవకు బోదు. అది వారికి సహజము. నా మనస్సుపై నాకు పూర్తి విశ్వాసముగలదు. పరస్త్రీని కలలోగూడ అది కన్నెత్తి చూడదు. యుద్ధములో శత్రువులకు వెన్నుచూపనివారు, పరస్త్రీలఆకర్షణలకు లొంగనివారు, యాచకులను రిక్తహస్తములతో పంపనివారు అయినట్టి ఉత్తమపురుషులు లోకమున అరుదు. (చౌ॥ 1-4)

దో- కరత బతకహి అనుజ సన, మన సియ రూప లొభాన ।
ముఖ సరోజ మకరంద ఛబి, కరఇ మధుప ఇవ పాన ॥ 231 ॥

ఈ విధముగా శ్రీరాముడు తనతమ్మునితో మాట్లాడుచున్నను తుమ్మెద పూదేనెనువలె ఆయన మనస్సు సీతాదేవి సౌందర్యామృతమునే గ్రోలుచుండెను. (దో॥ 231)

చౌ- చితవతి చకిత చహూఁ దిసి సీతా । కహఁ గఏ నృపకిసోర మను చింతా ॥
జహఁ బిలోక మృగ సావక నైనీ । జను తహఁ బరిస కమల సిత శ్రేనీ ॥ 1 ॥
లతా ఓట తబ సఖిన్హ లఖాఏ । స్యామల గౌర కిసోర సుహాఏ ॥
దేఖి రూప లోచన లలచానే । హరషే జను నిజ నిధి పహిచానే ॥ 2 ॥
థకే నయన రఘుపతి ఛబి దేఖేఁ । పలకన్హిహూఁ పరిహరీఁ నిమేషేఁ ॥
అధిక సనేహఁ దేహ భై భోరీ । సరద ససిహి జను చితవ చకోరీ ॥ 3 ॥
లోచన మగ రామహి ఉర ఆనీ । దీన్హే పలక కపాట సయానీ ॥
జబ సియ సఖిన్హ ప్రేమబస జానీ । కహి న సకహిఁ కఛు మన సకుచానీ ॥ 4 ॥

అటునుండి సీతాదేవి బిత్తర బిత్తరచూపులతో నలుదిశల పరికించుచు వచ్చుచుండెను. ఈ రాజకుమారులెక్కడ? కనబడరేమి? అని కలవరపడుచు వచ్చెను. ఆ మృగనయన చూచినచోట్లెల్ల తెల్లని కమలములు సంతతధారగా వర్షించుచున్నట్లుండెను. అనగా అన్నిచోట్ల సాత్త్విక భావమే వ్యాప్తమగుచుండెను. అపుడు లతానికుంజముల వెనుకనున్న శ్యామలగౌరవర్ణశోభితులైన ఆ రాకుమారులను సఖులామెకు చూపిరి. నయనానందకరములైన రాముని రూపవైభవములచే ఆకర్షితురాలై, ఆమె తనచూపులతోడనే ఆయనసౌందర్యసుధలను గ్రోలెను, కోల్పోయిననిధిని పొందినవారివలె ఆమె సంతసించెను. శ్రీరాముని రూపలావణ్యములను గాంచి ఆమె నేత్రములు నిశ్చలములయ్యెను. కనురెప్పలకదలికలు ఆగిపోయెను. స్నేహాధిక్యమువలన ఆమె ప్రేమ విహ్వలయయ్యెను. శరత్కాల చంద్రుని జూచిన చకోరివలె పరవశురాలాయెను. జానకి చూపులద్వారా శ్రీరామచంద్రుని తనహృదయమున బంధించి, తెలివిగా కనురెప్పలనెడి కవాటము (తలుపు)లను మూసివేసెను. చెలులు ఆమెతాదాత్మ్యస్థితిని జూచియు, చూడనట్లే మిన్నకుండిరి. (చౌ॥ 1-4)

దో- లతాభవన తేఁ ప్రగట భే, తెహి అవసర దోఉ భాఇ ।
నికసే జను జుగ బిమల బిధు, జలద పటల బిలగాఇ ॥ 232 ॥

ఆ సమయమున మేఘములనెడితెరలను తొలగించుకొనివచ్చెడి చంద్రునివలె సోదరులిరువురును లతానికుంజములనుండి బయటికి వచ్చిరి. (దో॥ 232)

చౌ- సోభా సీవఁ సుభగ దోఉ బీరా । నీల పీత జలజాభ సరీరా ॥
మోరపంఖ సిర సోహత నీకే । గుచ్ఛ బీచ బిచ కుసుమ కలీ కే ॥ 1 ॥
భాల తిలక శ్రమబిందు సుహాఏ । శ్రవన సుభగ భూషన ఛబి ఛాఏ ॥
బికట భృకుటి కచ ఘూఘరవారే । నవ సరోజ లోచన రతనారే ॥ 2 ॥

చారు చిబుక నాసికా కపోలా। హాస బిలాస లేత మను మోలా ॥
ముఖఛబి కహి న జాఇ మొహి పాహీం। జో బిలోకి బహు కామ లజాహీం ॥ 3 ॥
ఉర మని మాల కంబు కల గీవా। కామ కలభ కర భుజ బలసీంవా ॥
సుమన సమేత బామ కర దోనా। సావంర కుఅంర సఖీ సుఠి లోనా ॥ 4 ॥

ఈ సాటిలేని వీరులసౌందర్యములకు అవధులు లేవు. వారిశరీరకాంతులు నీల సువర్ణ కమలములను బోలియున్నవి. పూలగుత్తులతో అలంకరింపబడి, నెమలిఈకలతో శోభిల్లుచున్న శిరోభూషణములను వారు ధరించియుండిరి. లలాటమున తిలకములు, కనుబొమలపై స్వేదబిందువులు మిలమిలలాడుచుండెను. చెవులయందు కర్ణాభరణములు అలరారుచుండెను. ధనురాకారమున కనుబొమలు, మంజులకుటిలకుంతలములు, కెందామరలవంటి కన్నులు, శోభాయమానములై ఒప్పుచుండెను. చిబుకములు, నాసికలు, కపోలములు మిక్కిలి మనోజ్ఞములైయుండెను. వారి దరహాసములు చూచువారి మనస్సులను దోచుకొనుచుండెను. వారి ముఖ సౌందర్యములు అసమానములై మన్మథసౌందర్యములను త్రోసిరాజనుచుండెను. వక్షఃస్థలములపై మణిమాలలు, శంఖములవంటి కంఠములు, ఏనుగుతొండముల వంటి అపారశక్తి సంపన్నములైన బాహువులు, నిరుపమానములై విలసిల్లు చుండెను. ఒక యువతి ఇట్లు పలికెను. "ఎడమ చేతిలో పూలతోనిండినదొన్నెగల ఆ శ్యామవర్ణుడు మిక్కిలి అందగాడు. (చౌ॥ 1-4)

దో-కేహరి కటి పట పీత ధర, సుషమా సీల నిధాన।
దేఖి భానుకులభూషనహి, బిసరా సఖిన్హ అపాన ॥ 233 ॥

సింహమధ్యముడు, పీతాంబరధారి, పరమశోభానిధానము, ఉత్తమ శీలసంపన్నుడు, సూర్యవంశ భూషణుడు ఐన శ్రీరామచంద్రుని జూచి, చెలులు తమను తాము మఱచిరి. (దో॥ 233)

చౌ-ధరి ధీరజు ఎక ఆలి సయానీ। సీతా సన బోలీ గహి పానీ ॥
బహురి గౌరి కర ధ్యాన కరేహూ। భూపకిసోర దేఖి కిన లేహూ ॥ 1 ॥
సకుచి సీయం తబ నయన ఉఘారే। సనముఖ దొఉ రఘుసింఘ నిహారే ॥
నఖ సిఖ దేఖి రామ కై సోభా। సుమిరి పితా పను మను అతి ఛోభా ॥ 2 ॥
పరబస సఖిన్హ లఖీ జబ సీతా। భయఉ గహరు సబ కహహిం సభీతా ॥
పుని ఆఉబ ఎహి బెరిఆం కాలీ। అస కహి మన బిహసీ ఎక ఆలీ ॥ 3 ॥
గూఢ గిరా సుని సియ సకుచానీ। భయఉ బిలంబు మాతు భయ మానీ ॥
ధరి బడి ధీర రాము ఉర ఆనే। ఫిరీ అపనపఉ పితుబస జానే ॥ 4 ॥

తనను తాను సంబాళించుకొని, ఒకసఖి సీతాదేవిచేయిపట్టుకొని ఇట్లనెను. "గిరిజాదేవిని తరువాత ధ్యానింపవచ్చును. ఇపుడీ రాజకుమారులను ఏలచూడవు?" అపుడు సీతాదేవి బిడియముతో కనులు తెరచెను. ఎదుట రెండురఘుకులసింహకిశోరములను జూచెను. శ్రీరాముని వర్చస్సును నఖశిఖ పర్యంతము పరికించెను. వెంటనే తన తండ్రి ప్రతిజ్ఞ జ్ఞప్తికి రాగానే ఆమె ఆందోళనకు గురియాయెను. సీతాదేవిప్రేమపారవశ్యములను గమనించి, నెచ్చెలులు భయపడిరి. "చాల ప్రొద్దుపోయినది. రేపు ఇదే సమయమునకు మఱల ఇక్కడికి చేరుదము"- అనుచు ఒకసఖి

తనలోతాను నవ్వుకొనెను. గూఢార్థ విలసితమైన ఈ వాక్యమును విని, సీతాదేవి సిగ్గుపడెను. ప్రొద్దుపోయినందులకు తల్లియేమనునోయని భయపడుచుండెను. ధైర్యముతో శ్రీరామచంద్రుని తనహృదయమున దాచుకొని, తాను తండ్రిచాటుబిడ్డనని తలంచుచు వెళ్లెను. (చౌ॥ 1-4)

దో-దేఖన మిస మృగ బిహగ తరు, ఫిరఇ బహోరి బహోరి ।
నిరఖి నిరఖి రఘుబీర ఛబి, బాఢఇ ప్రీతి న థోరి ॥ 234 ॥

జింకలను, పక్షులను, వృక్షములను చూచునెపమున సీతాదేవి మాటిమాటికిని వెనుకకుదిరిగి శ్రీరామునిఅనుపమసౌందర్యమును చూచుచున్నకొలది ఆమెప్రేమ అధికము కాజొచ్చెను. (దో॥ 234)

చౌ- జాని కఠిన సివచాప బిసూరతి। చలీ రాఖి ఉర స్యామల మూరతి ॥
ప్రభు జబ జాత జానకీ జానీ। సుఖ సనేహ సోభా గున ఖానీ ॥ 1 ॥
పరమ ప్రేమమయ మృదు మసి కీన్హీ। చారు చిత్త భీతీం లిఖి లీన్హీ ॥
గఈ భవానీ భవన బహోరీ। బంది చరన బోలీ కర జోరీ ॥ 2 ॥
జయ జయ గిరిబరరాజ కిసోరీ। జయ మహేస ముఖ చంద చకోరీ ॥
జయ గజబదన షడానన మాతా। జగత జనని దామిని దుతి గాతా ॥ 3 ॥
నహిం తవ ఆది మధ్య అవసానా। అమిత ప్రభాఉ బేదు నహిం జానా ॥
భవ భవ బిభవ పరాభవ కారిని। బిస్వ బిమోహని స్వబస బిహారిని ॥ 4 ॥

సీతాదేవి శివునిధనుస్సు అతికఠినమైనందులకు వగచుచు, తనహృదయములో శ్రీరాముని సుమకోమలమూర్తిని నిలుపుకొని వెడలెను. శ్రీరామచంద్రుడుగూడ సుఖస్నేహశోభాసుగుణములఖనియగు జానకీదేవివెళ్లుటను గమనించి ఆమెరూపమును తనచిత్తమనెడి భిత్తిపై ప్రేమయను సిరాతో చిత్రించుకొనెను. సీతాదేవి మఱల భవానీమందిరమునకుచని, అంజలిఘటించి, గౌరీదేవిని ఇట్లు ప్రార్థించెను. "ఓ గిరిరాజసుతా! నీకు జయము. శివునిముఖచంద్రునకు నీవు చకోరివి. గజాస్యుడైన గణాధిపతికిని, షణ్ముఖుడగు కుమారస్వామికిని మాతవు. జగజ్జననీ! నీ తనువు విద్యుల్లతా శోభలతో విలసిల్లునది. నీకు జయము. నీవు ఆద్యంతములు లేనిదానవు. నీ అపరిమితప్రభావమును వేదములు గూడ వర్ణింపజాలవు. సృష్టిస్థితిలయకారిణివి నీవు. ప్రపంచమును మోహింప జేయగల మహత్త్వమునీది. నీవు స్వతంత్రముగా విహరింతువు. (చౌ॥ 1-4)

దో-పతిదేవతా సుతీయ మహుం, మాతు ప్రథమ తవ రేఖ ।
మహిమా అమిత న సకహిం కహి, సహస సారదా సేష ॥ 235 ॥

ఓ మాతా! నీవు పతివ్రతాలలామవు. నీ అపారమహిమలను వేలకొలది సరస్వతులు గాని, ఆదిశేషులుగాని సంపూర్ణముగా వర్ణింప జాలరు. (దో॥ 235)

చౌ- సేవత తోహి సులభ ఫల చారీ। బరదాయనీ పురారి పిఆరీ ॥
దేబి పూజి పద కమల తుమ్హారే। సుర నర ముని సబ హోహిం సుఖారే ॥ 1 ॥

మోర మనోరథు జానహు నీకేం । బసహు సదా ఉర పుర సబహీ కేం ॥
కీన్హెఉం ప్రగట న కారన తేహీం । అస కహి చరన గహే బైదేహీం ॥ 2 ॥
బినయ ప్రేమ బస భఈ భవానీ । ఖసీ మాల మూరతి ముసుకానీ ॥
సాదర సియం ప్రసాదు సిర ధరేఊ । బోలీ గౌరి హరషు హియం భరేఊ ॥ 3 ॥
సును సియ సత్య అసీస హమారీ । పూజిహి మన కామనా తుమ్హారీ ॥
నారద బచన సదా సుచి సాచా । సో బరు మిలిహి జాహిం మను రాచా ॥ 4 ॥

ఓవరప్రదాయినీ! త్రిపురారిప్రియపత్నీ! నీ సేవలను చేయుటవలన ధర్మార్థకామమోక్షములనెడి (చతుర్విధ) పురుషార్థములు సులభముగా ప్రాప్తించును. నీ చరణ కమలములను ఆశ్రయించి, నిన్ను పూజించుటచే దేవతలు, మునులు కడకు మనుష్యులుగూడ సుఖులయ్యెదరు. నీవు అన్నిప్రాణులహృదయములలో నివసించెదవు. నా మనోరథము నీవెఱింగినదే. కావున నేను దానిని ప్రకటించుటలేదు.'' అని సీతాదేవి భవానీపాదములను ఆశ్రయించెను. సీతాదేవిభక్తికిని, వినయమునకును గౌరీదేవి ప్రసన్నురాలయ్యెను. భవానీకంఠసీమనలంకరించినమాల క్రిందికి జాఱెను. విగ్రహము దరహాసము చేసెను. సీతాదేవి ఆమాలను తనశిరస్సున ధరించెను. గిరిజాదేవి ఆనందముతో ఇట్లు పలికెను. "ఓ సీతా! వినుము. నా ఆశీర్వచనము అమోఘము. నీ అభిలాష నెరవేరును. నారదుని పవిత్ర వచనములు సత్యములు. నీవు మనసుపడిన వరుడే నీకు పతియగును. (చౌ॥ 1-4)

ఛం-మను జాహిం రాచెఉ మిలిహి సో బరు సహజ సుందర సాంవరో ।
కరునానిధాన సుజాన సీలు సనేహు జానత రావరో ॥
ఏహి భాంతి గౌరి అసీస సుని సియ సహిత హియం హరషీం అలీ ।
తులసీ భవానిహి పూజి పుని పుని ముదిత మన మందిర చలీ ॥

నీ అనురక్తికి ఆలవాలమైన ఆ సహజసుందరశ్యామవర్ణుడే నిన్ను చేపట్టును. అతడు పరమదయాళువు, సర్వజ్ఞుడు, నీ శీలమును, భక్తిని(స్నేహమును) అతడెఱుగును.''- గౌరీదేవి ఆశీర్వాదములకు సీతతోపాటు ఆమెసఖులుగూడ హర్షితలైరి. సీతాదేవి భవానికి పదేపదే మ్రొక్కులిడుచు, పూజలొనర్చి, ప్రశాంతచిత్తయై తనభవనమునకు చేరెను. అని- తులసీదాసు పలుకుచున్నాడు. (ఛం॥)

సో- జాని గౌరి అనుకూల, సియ హియ హరషు న జాఇ కహి ।
మంజుల మంగల మూల, బామ అంగ ఫరకన లగే ॥ 236 ॥

తనమనోరథమును ఎఱింగి గిరిజాదేవి ఆశీర్వదించుటచే సీతాదేవి చెప్పలేనంతగా ఆనందించెను. ఆమెశరీరవామభాగము అదరుట శుభసూచకమయ్యెను. (సో॥ 236)

చౌ- హృదయం సరాహత సీయ లొనాఈ । గుర సమీప గవనే దోఉ భాఈ ॥
రామ కహా సబు కౌసిక పాహీం । సరల సుభాఉ ఛుఅత ఛల నాహీం ॥ 1 ॥
సుమన పాఇ ముని పూజా కీన్హీ । పుని అసీస దుహు భాఇన్హ దీన్హీ ॥
సుఫల మనోరథ హోహుం తుమ్హారే । రాము లఖను సుని భఏ సుఖారే ॥ 2 ॥

కరి భోజను మునిబర బిగ్యానీ। లగే కహన కఛు కథా పురానీ ॥
బిగత దివసు గురు ఆయసు పాఈ। సంధ్యా కరన చలే దోఉ భాఈ ॥ 3 ॥
ప్రాచీ దిసి ససి ఉయఉ సుహావా। సియ ముఖ సరిస దేఖి సుఖు పావా ॥
బహురి బిచారు కీన్హ మన మాహీం। సీయ బదన సమ హిమకర నాహీం ॥ 4 ॥

శ్రీరాముడు సీతాదేవి లావణ్యమును మెచ్చుకొనుచుండెను. సోదరులు ఇద్దఱు గురువుగారి కడకు వచ్చిరి. సరళస్వభావుడు, కపటమును ఎఱుగనివాడు ఐన శ్రీరాముడు విషయమునంతయును విశ్వామిత్రునకు నివేదించెను. మునీశ్వరుడు పూలతో దేవతార్చనను ముగించెను. పిమ్మట "మీ మనోరథములు నెరవేరుగాక" అని ఆ ఇరువురు సోదరులను ఆశీర్వదించెను. అది విని రామలక్ష్మణులు ప్రసన్నచిత్తులైరి. విజ్ఞానఖనియైన విశ్వామిత్రముని భోజనానంతరము వారికి అనేకపౌరాణికగాథలను వినిపించెను. ఆ విధముగా దినమంతయు గడిపి, సాయంకాలమున గుర్వాజ్ఞనుబడసి, ఆ ఇద్దఱును సంధ్యోపాసనకై వెళ్లిరి. పూర్వదిశయందు చంద్రోదయమాయెను. సీతాదేవిముఖమునుబోలిన చంద్రబింబమును గాంచి శ్రీరామచంద్రుడు సంతసించెను. కొంచెమాలోచించిన పిదప ఈ చంద్రుడు సీతాదేవి ముఖముతో సమానుడు కాడని భావించెను. (చౌ॥ 1-4)

దో- జనము సింధు పుని బంధు బిషు, దిన మలీన సకలంక।
సియ ముఖ సమతా పావ కిమి, చందు బాపురో రంక ॥ 237 ॥

సముద్రమీతనిజన్మస్థానము. ఆ సముద్రమునందే విషముగూడ జన్మించెను. కనుక విషము ఇతని తోబుట్టువు. ఇతడు కళంకితుడు. పగలంతయు శోభాహీనుడు. పాపము! అట్టి కళావిహీనుడైన చంద్రుడు సీతాదేవి ముఖమునకెట్లు సాటియగును? (దో॥ 237)

చౌ- ఘటఇ బఢఇ బిరహిని దుఖదాఈ। గ్రసఇ రాహు నిజ సంధిహిం పాఈ ॥
కోక సోకప్రద పంకజ ద్రోహీ। అవగున బహుత చంద్రమా తోహీ ॥ 1 ॥
బైదేహీ ముఖ పటతర దీన్హే। హోఇ దోషు బడ అనుచిత కీన్హే ॥
సియ ముఖ ఛబి బిధు బ్యాజ బఖానీ। గుర పహిం చలే నిసా బడి జానీ ॥ 2 ॥
కరి ముని చరన సరోజ ప్రనామా। ఆయసు పాఇ కీన్హ బిశ్రామా ॥
బిగత నిసా రఘునాయక జాగే। బంధు బిలోకి కహన అస లాగే ॥ 3 ॥
ఉయఉ అరున అవలోకహు తాతా। పంకజ కోక లోక సుఖదాతా ॥
బోలే లఖను జోరి జుగ పానీ। ప్రభు ప్రభాఉ సూచక మృదు బానీ ॥ 4 ॥

అంతేగాక చంద్రుడు వృద్ధిక్షయములు గలవాడు. విరహాతురులను దుఃఖితులనుగా జేయును. అప్పుడప్పుడు ఇతడు రాహువుచే కబళింపబడుచుండును. ఇతడు చక్రవాకములకు శోకప్రదుడు. కమలములకు ద్రోహము చేయువాడు. "చంద్రా! నీలో ఇన్ని అవగుణములు ఉన్నందున జానకీదేవి ముఖమును నీతో పోల్చుట అనుచితము, దోషము"- అని ఈ విధముగా చంద్ర నెపముతో సీతాదేవి ముఖసౌందర్యమును స్మరించుచు, చాల రాత్రియైనదని గమనించి, గురువునొద్దకు వెళ్లెను. ముని చరణములకు ప్రణమిల్లి, ఆయన అనుమతితో శ్రీరాముడు విశ్రమించెను. రాత్రి గడిచిన పిదప మేల్కొని, తమ్ముని జూచి ఇట్లనెను. "తమ్ముడా! చూడుము. కమలములకును, చక్రవాకములకును,

సమస్త లోకములకును సుఖప్రదమైన అరుణోదయమైనది''- లక్ష్మణుడు చేతులుజోడించి, ప్రభుప్రతాపమును ప్రకటించుచు మృదువచనములతో ఇట్లనెను. (చౌ॥ 1-4)

దో- అరునోదయఁ సకుచే కుముద, ఉడగన జోతి మలీన।
జిమి తుమ్హార ఆగమన సుని, భఏ నృపతి బలహీన ॥ 238 ॥

అరుణోదయముతో కలువలు ముకుళించెను. తారకలు కాంతి విహీనములయ్యెను. అట్లే మీ రాక కారణముగ రాజన్యులందఱును దుర్బలులైరి. (దో॥ 238)

చౌ- నృప సబ నఖత కరహిఁ ఉజిఆరీ। టారి న సకహిఁ చాప తమ భారీ ॥
కమల కోక మధుకర ఖగ నానా। హరషే సకల నిసా అవసానా ॥ 1 ॥
ఐసెహిఁ ప్రభు సబ భగత తుమ్హారే। హోఇహహిఁ టూటేఁ ధనుష సుఖారే ॥
ఉయఉ భాను బిను శ్రమ తమ నాసా। దురే నఖత జగ తేజు ప్రకాసా ॥ 2 ॥
రబి నిజ ఉదయ బ్యాజ రఘురాయా। ప్రభు ప్రతాపు సబ నృపన్హ దిఖాయా ॥
తవ భుజ బల మహిమా ఉదఘాటీ। ప్రగటీ ధను బిఘటన పరిపాటీ ॥ 3 ॥
బంధు బచన సుని ప్రభు ముసుకానే। హోఇ సుచి సహజ పునీత నహానే ॥
నిత్యక్రియా కరి గురు పహిఁ ఆఏ। చరన సరోజ సుభగ సిర నాఏ ॥ 4 ॥
సతానందు తబ జనక బొలాఏ। కౌసిక ముని పహిఁ తురత పఠాఏ ॥
జనక బినయ తిన్హ ఆఇ సునాఈ। హరషే బోలి లిఏ దోఉ భాఈ ॥ 5 ॥

రాత్రులయందు నక్షత్రములవలె మినుకుమినుకులాడుచున్న ఈ రాజులు చీకటివలె దుర్భేద్యమైన ఈ ధనుస్సును భంగపఱచజాలరు. రాత్రి గడిచినంతనే కమలములు, చక్రవాకములు, తుమ్మెదలు, వివిధములైన పక్షులు సంతసించును. అట్లే ధనుర్భంగము జరిగినచో మీభక్తులు సంతసించెదరు. ఇదిగో సూర్యోదయమైనది. అదిగో అంధకారము దూరమైనది. నక్షత్రములు అదృశ్యములైనవి. ప్రపంచమున వెలుగులు నిండినవి. ఓ రఘునాథా! రాజులందఱికిని మీ ప్రతాపమును ప్రకటించుటకే సూర్యుడు ఉదయించుచున్నాడు. మీ భుజబలమును నిరూపించుటకే ఈ ధనుర్భంగము చాటింపబడినది.''- తమ్ముని వచనములకు శ్రీరాముడు దరహసితుడయ్యెను. శ్రీరాముడు సహజముగా నిత్యపవిత్రుడైనను శౌచ స్నానాదులను ఆచరించెను. అనుష్ఠానానంతరము గురుపాదములకు ప్రణమిల్లెను. జనక మహారాజు తనపురోహితుడైన శతానందుని విశ్వామిత్రునికడకు పంపెను. జనకుని విన్నపమును ఆతడు మునికి వినిపించెను. విశ్వామిత్రుడు సంతుష్టుడై సోదరులిద్దఱిని తన యొద్దకు పిలిచెను. (చౌ॥ 1-5)

దో- సతానంద పద బంది ప్రభు, బైఠే గుర పహిఁ జాఇ।
చలహు తాత ముని కహేఉ తబ, పఠవా జనక బొలాఇ ॥ 239 ॥

శ్రీరాముడు శతానందులకు నమస్కరించి, గురువునొద్ద కూర్చొనెను. అప్పుడు విశ్వామిత్రుడు "నాయనా! పద. జనక మహారాజు పిలువనంపినాడు''- అనియనెను. (దో॥ 239)

మాసపారాయణము-ఎనిమిదవ విరామము

నవాహ్నికపారాయణము-రెండవ విరామము

శివ ధనుర్భంగము

చౌ- సీయ స్వయంబరు దేఖిఅ జాఈ। ఈసు కాహి ధౌఀ దేఇ బడాఈ ॥
లఖన కహా జస భాజను సోఈ। నాథ కృపా తవ జాపర హోఈ ॥ 1 ॥
హరషే ముని సబ సుని బర బానీ। దీన్హి అసీస సబహిఀ సుఖు మానీ ॥
పుని మునిబృంద సమేత కృపాలా। దేఖన చలే ధనుషమఖ సాలా ॥ 2 ॥
రంగభూమి ఆఏ దోఉ భాఈ। అసి సుధి సబ పురబాసిన్హ పాఈ ॥
చలే సకల గృహ కాజ బిసారీ। బాల జుబాన జరఠ నర నారీ ॥ 3 ॥
దేఖీ జనక భీర భై భారీ। సుచి సేవక సబ లిఏ హఀకారీ ॥
తురత సకల లోగన్హ పహిఀ జాహూ। ఆసన ఉచిత దేహు సబ కాహూ ॥ 4 ॥

"మనము సీతాస్వయంవరమును చూడవలెను. భగవదనుగ్రహము ఎవరిపై ప్రసరించునో చూచెదము"- అని విశ్వామిత్రుడు పలుకగా లక్ష్మణుడు ఇట్లనెను. "ప్రభూ! మీకృప ఎవరిపై నుండునో వారే ఈ అదృష్టమునకు నోచుకొందురు."- లక్ష్మణుని ఈ మంచి మాటలను విని, సంతసించి, మునులు వారిని ఆశీర్వదించిరి. కృపానిధియైన శ్రీరాముడు మునులతోగూడి ధనుర్యాగశాలకు వెళ్లెను. సోదరులిద్దఱును రంగభూమికి వచ్చినట్లు తెలియగనే నగరమునందలి స్త్రీ పురుషులు, బాలురు, యువకులు, వృద్ధులు అందఱును తమ పనులనన్నింటిని విడిచిపెట్టి, అచటికి చేరిరి. ఆ మహాసమూహమునుగాంచి, జనకమహారాజు తనకు విశ్వాసపాత్రులైన సేవకులను బిలిచి, "మీరు వెంటనే సభకు వచ్చిన వారి నందఱిని ఉచితాసనములపై యథా యోగ్యముగ, కూర్చుండ బెట్టుడు"- అని చెప్పెను.(చౌ॥ 1-4)

దో- కహి మృదు బచన బినీత తిన్హ, బైఠారే నర నారి।
ఉత్తమ మధ్యమ నీచ లఘు, నిజ నిజ థల అనుహారి ॥ 240 ॥

ఆ సేవకులు వినయపూర్వకముగా మృదువచనములను బల్కుచు విచ్చేసిన వారినందఱిని (పెద్ద, చిన్న, ఉత్తమ, మధ్యమ తారతమ్యములను గమనించుచు) యథాయోగ్యముగ సుఖాసీనులను గావించిరి. (దో॥ 240)

చౌ- రాజకుఅఀర తెహి అవసర ఆఏ। మనహుఀ మనోహరతా తన ఛాఏ ॥
గునసాగర నాగర బర బీరా। సుందర స్యామల గౌర సరీరా ॥ 1 ॥
రాజ సమాజ బిరాజత రూరే। ఉడగన మహుఀ జను జుగ బిధు పూరే ॥
జిన్హ కేఀ రహీ భావనా జైసీ। ప్రభు మూరతి తిన్హ దేఖీ తైసీ ॥ 2 ॥
దేఖహిఀ రూప మహా రనధీరా। మనహుఀ బీర రసు ధరేఀ సరీరా ॥
డరే కుటిల నృప ప్రభుహి నిహారీ। మనహుఀ భయానక మూరతి భారీ ॥ 3 ॥
రహే అసుర ఛల ఛోనిప బేషా। తిన్హ ప్రభు ప్రగట కాలసమ దేఖా ॥
పురబాసిన్హ దేఖే దోఉ భాఈ। నర భూషన లోచన సుఖదాఈ ॥ 4 ॥

మూర్తీభవించిన సౌందర్యములాయనునట్లు ఆ రాకుమారులు (రామలక్ష్మణులు)సభలో ఆసీనులైరి. వారి వన్నెచిన్నెలు సర్వాకర్షకములై ఒప్పుచుండెను. సద్గుణనిధులు, అస్త్రవిద్యావిశారదులు, మహావీరులు, ఐనట్టి, వారు తారాగణములమధ్య ఇద్దఱు చంద్రులవలె ఆ రాజసమూహములో ప్రకాశించిరి. సభలోని వారికందఱికిని వారివారి హృదయములలోని భావములకనుగుణముగా శ్రీరామచంద్రుడు కన్పట్టెను. శ్రీరామచంద్రప్రభువును రణధీరులైన రాజన్యులు ఆకృతిదాల్చినవీరరసముగా జూచిరి. కుటిలురు భయంకరమూర్తిగా గాంచి భీతిల్లిరి. మాఱువేషములలోనున్న రాక్షసులు ప్రభువును కాలయమునిగా గాంచిరి. నగరవాసులు ఆ ఇరువురు సోదరులను నేత్రానందకరులైన పురుషోత్తములనుగా దర్శించిరి. (చౌ॥ 1-4)

దో- నారి బిలోకహిఁ హరషి హియఁ, నిజ నిజ రుచి అనురూప ।
జను సోహత సింగార ధరి, మూరతి పరమ అనూప ॥ 241 ॥

స్త్రీలందఱును హర్షితహృదయలై తమతమ భావములననుసరించి, మూర్తీభవించిన శృంగార రసముగా గాంచిరి. (దో॥ 241)

చౌ- బిదుషన్హ ప్రభు బిరాటమయ దీసా । బహు ముఖ కర పగ లోచన సీసా ॥
జనక జాతి అవలోకహిఁ కైసేఁ । సజన సగే ప్రియ లాగహిఁ జైసేఁ ॥ 1 ॥
సహిత బిదేహ బిలోకహిఁ రానీ । సిసు సమ ప్రీతి న జాతి బఖానీ ॥
జోగిన్హ పరమ తత్త్వమయ భాసా । సాంత సుద్ధ సమ సహజ ప్రకాసా ॥ 2 ॥
హరిభగతన్హ దేఖే దొఉ భ్రాతా । ఇష్టదేవ ఇవ సబ సుఖ దాతా ॥
రామహి చితవ భాయఁ జెహి సీయా । సో సనేహు సుఖు నహిఁ కథనీయా ॥ 3 ॥
ఉర అనుభవతి న కహి సక సోఊ । కవన ప్రకార కహై కబి కోఊ ॥
ఏహి బిధి రహా జాహి జస భాఊ । తెహిఁ తస దేఖెఉ కోసలరాఊ ॥ 4 ॥

పండితులు ప్రభువును అనేకములైన ముఖములు, చేతులు, పాదములు, శిరస్సులు గల విరాట్ స్వరూపునిగా దర్శించిరి. జనకుని బంధువులు ఆయనను తమఆత్మీయునిగా తలపోసిరి. జనకుని రాణులు ఆయనను వాత్సల్య భావముతో బాలునిగా భావించిరి. వారిప్రీతి వర్ణనాతీతము. యోగులు శుద్ధ శాంతస్వరూపుడైన పరబ్రహ్మగా కనుగొనిరి. భక్తులు ఆయిరువురిని సుఖప్రదాతలైన తమ ఇష్టదేవతలుగా తలంచిరి. సీతాదేవి ఆ ప్రభువును అనిర్వచనీయప్రేమానందమూర్తిగా గాంచెను. ఆమె తనహృదయములోగలిగిన ప్రేమసుఖానుభూతిని ప్రకటింపలేక పోయెను. ఇంక కవియెట్లు ప్రకటింప గలడు? ఈ విధముగా వారందఱును ఆ కోసలరాకుమారుని తమతమ హృదయములలోని భావములకు అనురూపముగా దర్శించిరి. (చౌ॥ 1-4)

దో- రాజత రాజ సమాజ మహుఁ, కోసలరాజ కిసోర ।
సుందర స్యామల గౌర తన, బిస్వ బిలోచన చోర ॥ 242 ॥

శ్యామల, గౌరవర్ణ శరీరులైన ఆ అయోధ్యారాకుమారులు ఈ విధముగా అందఱిదృష్టిని ఆకట్టుకొని, సభలో విరాజిల్లిరి. (దో॥ 242)

చౌ- సహజ మనోహర మూరతి దోఊ। కోటి కామ ఉపమా లఘు సోఊ ॥
సరద చంద నిందక ముఖ నీకే। నీరజ నయన భావతే జీ కే ॥ 1 ॥
చితవని చారు మార మను హరనీ। భావతి హృదయ జాతి నహిఁ బరనీ ॥
కల కపోల శ్రుతి కుండల లోలా। చిబుక అధర సుందర మృదు బోలా ॥ 2 ॥
కుముదబంధు కర నిందక హాఁసా। భృకుటీ బికట మనోహర నాసా ॥
భాల బిసాల తిలక ఝలకాహీఁ। కచ బిలోకి అలి అవలి లజాహీఁ ॥ 3 ॥
పీత చౌతనీఁ సిరన్హి సుహాఈఁ। కుసుమ కలీఁ బిచ బీచ బనాఈఁ ॥
రేఖేఁ రుచిర కంబు కల గీవాఁ। జను త్రిభువన సుషమా కీ సీవాఁ ॥ 4 ॥

వారిమూర్తులు సహజమనోహరములైనవి. కోటిమన్మథుల సౌందర్యములుగూడ వారి అందచందములకు సాటిగావు. శరత్పూర్ణిమాచంద్రుడుగూడ వారిముందు దిగదుడుపే- వారికమల నయనశోభలు అందఱికిని మనోరంజకములాయెను. వారిచూపులు అందఱికిని ప్రీతికరములాయెను, అవి మన్మథునిగూడ మురిపించుచుండెను, అవి వర్ణనాతీతములు, కపోలముల నిగనిగలు మనోహరములు, కర్ణకుండలములు చంచలములు, చుబుకములు, పెదవులు మిక్కిలి మనోజ్ఞములు, పలుకులు అతిమధురములు, చిఱునవ్వులు చంద్రకిరణములను పరిహసించును, కనుబొమలు, నాసికలు, ఫాలతిలకములు పరమాకర్షణీయములు. నల్లనికేశపాశములు మధుపాళిని మరపించుచుండెను శిరోభూషణములైన పచ్చనిఉష్ణీషముల (పాగాల) మధ్య గల పూలనగిషీలు నేత్రానందకరములు. శంఖములవంటి కంఠసీమలపై అలరారు త్రిరేఖలు ముల్లోకముల సౌందర్యములకు పరాకాష్ఠగా నుండెను. (చౌ॥ 1-4)

దో- కుంజర మని కంఠా కలిత, ఉరన్హి తులసికా మాల।
బృషభ కంధ కేహరి ఠవని, బల నిధి బాహు బిసాల ॥ 243 ॥

వారి హృదయసీమలను గజముక్తామణుల సుందరహారములు, తులసీమాలలు అలంకరించి యుండెను. వారిభుజస్కంధములు వృషభములమూపురములవలె బలిష్ఠములై సమున్నతములై యుండెను. నిలబడియున్నప్పుడు వారు సింహకిశోరములవలె ధీరగంభీరులై యుండిరి. వారి బాహువులు దీర్ఘములు, బలిష్ఠములు. (దో॥ 243)

చౌ- కటి తూనీర పీత పట బాఁధేఁ। కర సర ధనుష బామ బర కాఁధేఁ ॥
పీత జగ్య ఉపబీత సుహాఏ। నఖ సిఖ మంజు మహాఛబి ఛాఏ ॥ 1 ॥
దేఖి లోగ సబ భఏ సుఖారే। ఏకటక లోచన చలత న తారే ॥
హరషే జనకు దేఖి దోఉ భాఈ।ముని పద కమల గహే తబ జాఈ ॥ 2 ॥
కరి బినతీ నిజ కథా సునాఈ। రంగ అవని సబ మునిహి దెఖాఈ ॥
జహఁ జహఁ జాహిఁ కుఅఁర బర దోఊ। తహఁ తహఁ చకిత చితవ సబు కోఊ ॥ 3 ॥
నిజ నిజ రుఖ రామహి సబు దేఖా। కోఉ న జాన కఛు మరము బిసేషా ॥
భలి రచనా ముని నృప సన కహేఊ। రాజాఁ ముదిత మహాసుఖ లహేఊ ॥ 4 ॥

తూణీరములు కటిఘటితములై యుండెను. పీతాంబరములతో, చేతులవిల్లంబులతో, మెడలపై యజ్ఞోపవీతములతో, ఆ రాకుమారులు ఆపాదమస్తకము మధురాకృతులు గల్గియుండిరి. అచటి వారెల్లరు వారిని రెప్పవాల్చక చూడసాగిరి. జనకమహారాజు వారిని జూచి ముచ్చటపడుచు విశ్వామిత్రుని పాదములకు ప్రణమిల్లెను. అతడు మునికి శివధనుస్సుకథను వినిపించి, రంగభూమిని చూపించెను. ముద్దులొలుకు రాకుమారులు వెళ్లిన ప్రతిప్రదేశమునందును జనులు ఆశ్చర్యచకితులైచూడసాగిరి. శ్రీరాముడు తమనే చూచుచున్నట్లు అందఱును భావించిరి. ఈ రహస్యమెవ్వరికిని బోధపడలేదు. మునీశ్వరుడు రంగభూమిని మెచ్చుకొనెను. జనకుడు సంతుష్టుడాయెను. (చౌ॥ 1-4)

దో- సబ మంచన్హ తేఁ మంచు ఏక, సుందర బిసద బిసాల ।
ముని సమేత దోఉ బంధు తహఁ, బైఠారే మహిపాల॥ 244 ॥

సమున్నత సుందర-ఆసనములపై జనకుడు మునిని, రామలక్ష్మణులను ఆసీనులుగా జేసెను. (దో॥ 244)

చౌ- ప్రభుహి దేఖి సబ నృప హియఁ హారే । జను రాకేస ఉదయ భఏఁ తారే ॥
అసి ప్రతీతి సబ కే మన మాహీఁ । రామ చాప తోరబ సక నాహీఁ ॥ 1 ॥
బిను భంజెహుఁ భవ ధనుషు బిసాలా । మేలిహి సీయ రామ ఉర మాలా ॥
అస బిచారి గవనహు ఘర భాఈ । జసు ప్రతాపు బలు తేజు గవాఁఈ ॥ 2 ॥
బిహసే అపర భూప సుని బానీ । జే అబిబేక అంధ అభిమానీ ॥
తోరెహుఁ ధనుషు బ్యాహు అవగాహా । బిను తోరేఁ కో కుఅఁరి బిఆహా ॥ 3 ॥
ఏక బార కాలఉ కిన హోఊ । సియ హిత సమర జితబ హమ సోఊ ॥
యహ సుని అవర మహిప ముసుకానే । ధరమసీల హరిభగత సయానే ॥ 4 ॥

శ్రీరామచంద్రునిజూచిన రాజన్యులందఱును రాకాసుధాకరునిముందు తారకలవలె తేజోవిహీనులైరి. "శ్రీరాముడే ధనుర్భంగముగావించును. ఇందు సందేహము లేదు"- అని అందఱును విశ్వసించిరి. "శివధనుర్భంగవిషయముమాట ఎట్లున్నను సీతాదేవి శ్రీరాముని కంఠమున విజయమాలను అలంకరించుట తథ్యము. కావున కీర్తి, ప్రతాపము, బలము, తేజస్సు- అన్నింటిని మఱచిపోయి, మన ఇండ్లకు పోవుదము. రండు" అని కొందఱు తమనిశ్చితభావములను ప్రకటించిరి. వారి మాటలను విని, అవివేకులు, అజ్ఞానాంధులు, దురభిమానులు ఐన మఱికొందఱు రాజులు వారిని పరిహాసముచేయుచు "ధనుర్భంగము కావించినను శ్రీరామునివివాహము సీతతో జరుగుట అసంభవము. ధనుర్భంగము కానిచో అది యెట్లు జరుగును? కాల యముడే వచ్చి ఎదిరించినను అతనితో పోరుసల్పుటకు మేము సిద్ధము"- అని పల్కిరి. ఆ మూర్ఖులను జూచి, ధర్మశీలురు, హరిభక్తులైన రాజులు నవ్వుకొనిరి. (చౌ॥ 1-4)

సో- సీయ బిఆహబి రామ, గరబ దూరి కరి నృపన్హ కే ।
జీతి కో సక సంగ్రామ, దసరథ కే రనబాఁకురే॥ 245 ॥

వారు (ఆ సజ్జనులు) పలికిరి. "ఈ రాజులగర్వములనణచి శ్రీరాముడు సీతను తప్పకుండా పెండ్లియాడును. రణధీరులైన దశరథకుమారులను యుద్ధములో ఎదుర్కొని జయింపగల వారెవ్వరు? (సో॥ 245)

చౌ- బ్యర్థ మరహు జని గాల బజాఈ। మన మోదకన్హి కి భూఖ బుతాఈ ॥
సిఖ హమారి సుని పరమ పునీతా। జగదంబా జానహు జియఁ సీతా ॥ 1 ॥
జగత పితా రఘుపతిహి బిచారీ। భరి లోచన ఛబి లేహు నిహారీ ॥
సుందర సుఖద సకల గున రాసీ। ఏ దౌఉ బంధు సంభు ఉర బాసీ ॥ 2 ॥
సుధా సముద్ర సమీప బిహాఈ। మృగజలు నిరఖి మరహు కత ధాఈ ॥
కరహు జాఇ జా కహుఁ జోఇ భావా। హమ తౌ ఆజు జనమ ఫలు పావా ॥ 3 ॥
అస కహి భలే భూప అనురాగే। రూప అనూప బిలోకన లాగే ॥
దేఖహిఁ సుర నభ చఢే బిమానా। బరషహిఁ సుమన కరహిఁ కల గానా ॥ 4 ॥

వ్యర్ద ప్రేలాపనలతో ప్రాణములను పోగొట్టుకొనవద్దు. ఊహాజనిత మధురపదార్థములతో ఆకలి తీరదు. మా పవిత్ర సూచనను పాటించి, సీతాదేవిని సాక్షాత్తు లోకమాతగా శ్రీరామచంద్రుని జగత్ పితగా ఎఱుంగుడు. ఆయన సౌందర్యమును కన్నులార ఆస్వాదింపుడు. సుందరులు, సుఖప్రదాయకులు సద్గుణసంపన్నులు ఐన రామలక్ష్మణులు ఎల్లప్పుడును శివుని హృదయములో నివసింతురు. ప్రక్కనే ఉన్న (సమీపముననేయున్న) అమృత సాగరమును వదలి ఎండమావులకై పరుగెత్తుచు ఏల మరణించెదరు? అనగా జగజ్జననియైన సీతాదేవిని వ్యర్థముగా ఏలకోరెదరు? సరే మీ ఇష్టమువచ్చినట్లు ప్రవర్తింపుడు. మేము మాత్రము మా జన్మలు ధన్యమైనట్లు తలంచెదము.''- ఈవిధముగా పలికి, సజ్జనులైన ఆ రాజులు భక్తి తత్పరులై రాముని అనుపమసౌందర్యమును తనివితీరగ్రోలిరి. దేవతలు ఆకాశమున విమానములలో నుండి ఈ దృశ్యమును గాంచుచు పుష్పవృష్టిని గురిపించిరి. మధురగానములను వినిపించిరి. (చౌ॥ 1-4)

దో-జాని సుఅవసరు సీయ తబ, పఠఈ జనక బొలాఇ।
చతుర సఖీఁ సుందర సకల, సాదర చలీఁ లవాఇ॥ 246 ॥

ఇదియే సరియైనసమయమని భావించి, జనకుడు సీతాదేవిని పిలువనంపెను. ఆమెను సుందరీమణులైన చెలులు స్వయంవరమునకు తోడ్కొని వచ్చిరి. (దో॥ 246)

చౌ- సియ సోభా నహిఁ జాఇ బఖానీ। జగదంబికా రూప గున ఖానీ ॥
ఉపమా సకల మోహి లఘు లాగీఁ। ప్రాకృత నారి అంగ అనురాగీఁ ॥ 1 ॥
సియ బరనిఅ తెఇ ఉపమా దేఈ। కుకబి కహాఇ అజసు కో లేఈ ॥
జౌఁ పటతరిఅ తీయ సమ సీయా। జగ అసి జుబతి కహాఁ కమనీయా ॥ 2 ॥
గిరా ముఖర తన అరధ భవానీ। రతి అతి దుఖిత అతను పతి జానీ ॥
బిష బారునీ బంధు ప్రియ జేహీ। కహిఅ రమాసమ కిమి బైదేహీ ॥ 3 ॥
జౌఁ ఛబి సుధా పయోనిధి హోఈ। పరమ రూపమయ కచ్ఛపు సోఈ ॥
సోభా రజు మందరు సింగారూ। మథై పాని పంకజ నిజ మారూ ॥ 4 ॥

జగజ్జననియైన సీతాదేవిసౌందర్యము వర్ణనాతీతము. ఆమె సద్గుణసౌందర్యరాశి. సామాన్య స్త్రీలను వర్ణించు సందర్భమున ఉపయోగింపబడు ఉపమానములెవ్వియును ఆమె విషయమున పనికిరావు. ఈ ఉపమానములతో

సీతాదేవిని వర్ణించి, ఎవరు 'కుకవి'గా అపకీర్తిపాలగుదురు? వేఱొక స్త్రీతో పోల్చుదమనిన ప్రపంచమున అట్టి మఱియొకసౌందర్యవతి లేనేలేదు. సరస్వతీదేవి ఎక్కువగా మాట్లాడునది. భవాని అర్ధాంగిని, అనగా సగము స్త్రీ, సగము పురుషుడు. మన్మథునిభార్య రతీదేవి తన భర్త 'అనంగుడు' అగుటచే విచారగ్రస్తయై యున్నది. విషము, మదిరలకు తోబుట్టువైన లక్ష్మీదేవితో ఈమెను పోల్చుట తగదు. లావణ్యమను అమృత సాగరమును పరమసౌందర్య మనెడి కూర్మమును కుదురుగా జేసి, శోభను త్రాడుగా జేసి, శృంగారరసమును మందరపర్వతముగా జేసి, మన్మథుడు స్వయముగా మథించినచో- (చౌ॥ 1-4)

దో-ఏహి బిధి ఉపజై లచ్ఛి జబ, సుందరతా సుఖ మూల ।
తదపి సకోచ సమేత కబి, కహహిఁ సీయ సమతూల ॥ 247 ॥

అట్టి మథనమువలన శృంగారదేవతయైన లక్ష్మీదేవి ఉద్భవించినను ఆమె కూడ సీతాదేవికి సాటిరాదు. అనగా లావణ్య పరమ సౌందర్య శోభాశృంగారముల మధురాకృతియే సీతాదేవి. (దో॥ 247)

చౌ-చలీఁ సంగ లై సఖీఁ సయానీ। గావత గీత మనోహర బానీ ॥
సోహ నవల తను సుందర సారీ। జగత జనని అతులిత ఛబి భారీ ॥ 1 ॥
భూషన సకల సుదేస సుహాఏ। అంగ అంగ రచి సఖిన్హ బనాఏ ॥
రంగభూమి జబ సియ పగు ధారీ। దేఖి రూప మోహే నర నారీ ॥ 2 ॥
హరషి సురన్హ దుందుభీఁ బజాఈఁ। బరసి ప్రసూన అపఛరా గాఈఁ ॥
పాని సరోజ సోహ జయమాలా। అవచట చితఏ సకల భుఆలా ॥ 3 ॥
సీయ చకిత చిత రామహి చాహా। భఏ మోహబస సబ నరనాహా ॥
ముని సమీప దేఖే దౌఉ భాఈ। లగే లలకి లోచన నిధి పాఈ ॥ 4 ॥

చతురలైన ఆమెసఖులు మధురగీతములను గానముచేయుచు ఆమెవెంట నడిచిరి. అందమైనవినూత్నవస్త్రములతో సుశోభితయైన జగజ్జనని (సీతమ్మ) నిరుపమానసౌందర్యరాశిగా శోభిల్లుచుండెను. సఖులచే సర్వాలంకారభూషితయై ఆమె అలరారుచుండెను. సీతాదేవి స్వయంవరసభలో అడుగిడినంతనే ఆమెదివ్యసౌందర్యశోభలకు స్త్రీపురుషులెల్లరును ముగ్ధులైరి. దేవతలు పరమానందముతో దుందుభులు మ్రోగించిరి. అప్సరసలు గీతములను ఆలపించుచు పుష్పవృష్టిగురిపించిరి. సీతాదేవికరకమలములయందు జయమాల శోభిల్లుచుండెను. ఆమె ఒక్కసారి సభలోని రాజన్యులనందఱిని పరికించి చూచెను. ఆమెచకితచిత్తము తహతహపాటుతో కేవలము శ్రీరాముని దర్శనమునకై ఆరాటపడసాగెను. రాజులందఱును మోహవివశులైరి. ముని ప్రక్కన ఆసీనులైయున్న రామలక్ష్మణులను జూచి, ఆమెనేత్రములు నిధినిగాంచినట్లు ఆనందపరవశమైనవి. (ఆ చూపులు అచటి నుండి మఱలిరాలేదు.) (చౌ॥ 1-4)

దో-గురజన లాజ సమాజు బడ, దేఖి సీయ సకుచాని ।
లాగి బిలోకన సఖిన్హ తన, రఘుబీరహి ఉర ఆని ॥ 248 ॥

సీతాదేవి గురుజనుల యెదుట ఇతర సదస్యుల సమ్ముఖమున సిగ్గు పడినదై, శ్రీరాముని తదేక దృష్టితో గాంచుటకు సంకోచించి, ఆయనరూపమును తనహృదయమునందే నిల్పుకొని, సఖులవైపు తిరిగెను. (దో॥ 248)

చౌ- రామ రూపు అరు సియ ఛబి దేఖేఁ। నర నారిన్హ పరిహారీఁ నిమేషేఁ ॥
సోచహిఁ సకల కహత సకుచాహీఁ। బిధి సన బినయ కరహిఁ మన మాహీఁ ॥ 1 ॥
హరు బిధి బేగి జనక జడతాఈ। మతి హమారి అసి దేహి సుహాఈ ॥
బిను బిచార పను తజి నరనాహూ। సీయ రామ కర కరై బిబాహూ ॥ 2 ॥
జగు భల కహిహి భావ సబ కాహూ। హఠ కీన్హేఁ అంతహుఁ ఉర దాహూ ॥
ఏహిఁ లాలసాఁ మగన సబ లోగూ। బరు సాఁవరో జానకీ జోగూ ॥ 3 ॥
తబ బందీజన జనక బొలాఏ। బిరిదావలీ కహత చలి ఆఏ ॥
కహ నృపు జాఇ కహహు పన మోరా। చలే భాట హియఁ హరషు న థోరా ॥ 4 ॥

సభాసదులందఱును సీతారాములరూపవైభవములను రెప్పలార్పక చూడసాగిరి. వారు తమఆనందములను బయటికి ప్రకటింపక మనస్సులలోనే పదిలపఱచుకొనిరి. పిదప వారు బ్రహ్మదేవుని గూర్చి లోలోన ఇట్లు ప్రార్థించిరి. "ఓ విధాతా! జనకుడు పట్టుదలను వీడి, సముచితముగా ప్రవర్తించుగాక. తనప్రతిజ్ఞను ప్రక్కనబెట్టి నిస్సంకోచముగా సీతాదేవిని శ్రీరామునకిచ్చి, వివాహము చేయుగాక. ఇదియే సరియైన విధానము. అపుడు జనకుడు అందఱి మన్ననలను అందుకొనును. లేక అతడు పట్టుదలను వీడనిచో పశ్చాత్తాపపడక తప్పదు." అందఱును ఇట్లే అభిప్రాయపడుచుండిరి. జానకీరమణికి ఈ శ్యామ సుందరుడే తగిన వరుడని భావించుచుండిరి. రాజు వందిమాగధులను పిలిపింపగా వారు ఆయనకీర్తిని పొగడుచు వచ్చిరి. రాజు "మీరు వెళ్ళి నా ప్రతిజ్ఞను చాటుడు" అని వారిని ఆదేశించెను. వారు సంతోషముతో వెళ్ళిరి. (చౌ॥ 1-4)

దో- బోలే బందీ బచన బర, సునహు సకల మహిపాల।
పన బిదేహ కర కహహిఁ హమ, భుజా ఉఠాఇ బిసాల ॥ 249 ॥

వారు గంభీరముగా ఇట్లు పలికిరి. "ఓ రాజులారా! మేము జనకమహారాజుగారి దృఢప్రతిజ్ఞను ఎలుగెత్తి చాటుచున్నాము. (దో॥ 249)

చౌ- నృప భుజబలు బిధు సివధను రాహూ। గరుఅ కఠోర బిదిత సబ కాహూ ॥
రావను బాను మహాభట భారే। దేఖి సరాసన గవఁహిఁ సిధారే ॥ 1 ॥
సోఇ పురారి కోదండు కఠోరా। రాజ సమాజ ఆజు జోఇ తోరా ॥
త్రిభువన జయ సమేత బైదేహీ। బినహిఁ బిచార బరఇ హఠి తేహీ ॥ 2 ॥
సుని పన సకల భూప అభిలాషే। భటమానీ అతిసయ మన మాఖే ॥
పరికర బాఁధి ఉఠే అకులాఈ। చలే ఇష్టదేవన్హ సిర నాఈ ॥ 3 ॥
తమకి తాకి తకి సివధను ధరహీఁ। ఉఠఇ న కోటి భాఁతి బలు కరహీఁ ॥
జిన్హ కే కఛు బిచారు మన మాహీఁ। చాప సమీప మహీప న జాహీఁ ॥ 4 ॥

రాజులభుజబలమనెడి చంద్రునకు ఈ శివధనుస్సు ఒక రాహువువంటిది. ఇది 'బరువైనది, కఠినమైనది' అను విషయమును ఎల్లరును ఎఱుగుదురు. మహాబలశాలురైన రావణుడు, బాణాసురుడు గూడ, దీనిని గాంచి, వెంటనే

తిన్నగా నిష్క్రమించిరి. సాటిలేని ఈ శివధనుస్సును ఈ సభలో భంగము చేసిన వానిని జనకసుత వరించును. అతడు త్రిభువనవిజేతయే యగును.'' ఈ రాజప్రతిజ్ఞను విని, రాజన్యులెల్లరును పేరాసకులోనైరి. మనస్సులలో ఆరాటముతో దురభిమానులైన ఈర్ష్యాళువులు నడుము బిగించి, తమ ఇష్ట దైవములను స్మరించుకొనుచు ముందుకు రాసాగిరి. వారు ఆవేశముతో శివధనుస్సు వైపు చూచిరి. దానిపై దృష్టిని నిలిపి, బలమునంతయును ఉపయోగించుచు దానిని ఎత్తుటకు ప్రయత్నించిరి. కాని అది కదలనైన కదలలేదు. వివేకవంతులైన కొందఱు ఆ ధనుస్సుచాయలకే వెళ్లలేదు. (చౌ॥ 1-4)

దో- తమకి ధరహిం ధను మూఢ నృప, ఉఠఇ న చలహిం లజాఇ ।
మనహుం పాఇ భట బాహుబలు, అధికు అధికు గరుఆఇ ॥ 250 ॥

మూర్ఖులైన రాజులు తమకముతో ధనుస్సును తాకు చుండిరి. కాని దానిని కదలింప లేక సిగ్గుతో తలవంచుకొని, వెనుకకు మఱలుచుండిరి. ఆ యోధుల బాహుబలములను గ్రహించి, ఆ ధనుస్సు ఇంకను బరువెక్కుచున్నట్లు ఉండెను. (దో॥ 250)

చౌ- భూప సహస దస ఏకహి బారా । లగే ఉఠావన టరఇ న టారా ॥
డగఇ న సంభు సరాసను కైసేం । కామీ బచన సతీ మను జైసేం ॥ 1 ॥
సబ నృప భఏ జోగు ఉపహాసీ । జైసేం బిను బిరాగ సన్యాసీ ॥
కీరతి బిజయ బీరతా భారీ । చలే చాప కర బరబస హారీ ॥ 2 ॥
శ్రీహత భఏ హారి హియం రాజా । బైఠే నిజ నిజ జాఇ సమాజా ॥
నృపన్హ బిలోకి జనకు అకులానే । బోలే బచన రోష జను సానే ॥ 3 ॥
దీప దీప కే భూపతి నానా । ఆఏ సుని హమ జో పను ఠానా ॥
దేవ దనుజ ధరి మనుజ సరీరా । బిపుల బీర ఆఏ రనధీరా ॥ 4 ॥

పిదప పదివేల మంది రాజన్యులు ఒక్కుమ్మడిగా ఆ ధనువును కదలింప ప్రయత్నించిరి. కాని వారి ప్రయత్నములెల్లను వమ్మయ్యెను. కాముకునిఇచ్చకపుమాటలు పతివ్రతమనస్సును చలింపజేయజాలనట్లు వారిబలములు శివధనుస్సును కదలింప లేకపోయెను. వైరాగ్యము లేని సన్యాసి వలె వారందఱును నవ్వులపాలైరి. వారు తమకీర్తిని, విజయమును, వీరత్వమును ధనుస్సునకప్పగించి, నిస్సహాయ స్థితిలో వెనుకకు మఱలిరి. రాజన్యులందఱును పరాజితులై నిరాశానిఃస్పృహలతో తమ తమ స్థానములకు చేరి చతికిలబడిరి. వారిని జూచి జనకమహారాజు కోపముతో పలికెను. "మేము చేసిన ప్రతిజ్ఞను విని, ప్రపంచము యొక్క నలుమూలలనుండి పెక్కుమంది రాజులు విచ్చేసిరి. దేవతలు, దైత్యులు గూడ మానవాకారములతో వచ్చినారు. వేవే వీరులు, యోధులు గూడ విచ్చేసిరి. (చౌ॥ 1-4)

దో- కుఅఁరి మనోహర బిజయ బడి, కీరతి అతి కమనీయ ।
పావనిహార బిరంచి జను, రచేఉ న ధను దమనీయ ॥ 251 ॥

మనోహారిణియైన కన్యకామణిని, అఖండవిజయమును, శాశ్వత కీర్తిని పొందదగిన మహావీరుని బ్రహ్మ ఇంత వఱకు సృష్టింపనే లేదని నాకనిపించుచున్నది. అట్లే అమోఘమైన ఈ ధనుస్సును, దీనిని భంగపఱచగలవీరుని బ్రహ్మ

సృష్టింపలేదు, సృష్టింపలేడు. అంతరార్థమేమనగా బ్రహ్మ సృష్టికి అతీతుడైన శ్రీరాముడు మాత్రమే శివధనుర్భంగముగావించి, మనోహారిణియైన కన్యకామణిని, అఖండ విజయమును, శాశ్వత కీర్తిని పొందగలడు.(దో॥ 251)

చౌ- కహహు కాహి యహు లాభు న భావా। కాహుఁ న సంకర చాప చఢావా ॥
రహఉ చఢాఉబ తోరబ భాఈ। తిలు భరి భూమి న సకే ఛడాఈ ॥ 1 ॥
అబ జని కోఉ మాఖై భట మానీ। బీర బిహీన మహీ మైఁ జానీ ॥
తజహు ఆస నిజ నిజ గృహ జాహూ। లిఖా న బిధి బైదేహి బిబాహూ ॥ 2 ॥
సుకృతు జాఇ జౌఁ పను పరిహరఊఁ। కుఅఁరి కుఆరి రహఉ కా కరఊఁ ॥
జౌఁ జనతేఉఁ బిను భట భుబి భాఈ। తౌ పను కరి హోతేఉఁ న హఁసాఈ ॥ 3 ॥
జనక బచన సుని సబ నర నారీ। దేఖి జానకిహి భఏ దుఖారీ ॥
మాఖే లఖను కుటిల భఇఁ భౌఁహేఁ। రదపట ఫరకత నయన రిసౌఁహేఁ ॥ 4 ॥

జనకుడు ఇంకను ఇట్లు వచించెను. "ఈ బహుమతులకై ఆశపడనివారు ఎవ్వరు? కాని ఎవ్వరూ శివధనుస్సును ఎక్కుపెట్టలేకపోయిరి. ఎక్కుపెట్టుట, విఱుచుట వేరే సంగతులు. వాటిని అటు ఉండనిండు కాని ధనుస్సును వారెవ్వరునూ ఇసుమంతయును కదలింపలేకపోయిరి. పృథ్విలో వీరుడైన వాడు ఒక్కడూలేడని నేను భావించినచో అభిమానము ఉన్నవాడెవ్వడును తప్పుగా తలంపరాదు. మీ ఆశలనన్నింటిని వదలుకొని, గృహోన్ముఖులు కండు. సీతావివాహమును బ్రహ్మ నిర్ణయింపలేదేమో? (సీతమ్మ బ్రహ్మ సృష్టికాదుగదా!) నేను నా ప్రతిజ్ఞను విరమించుకొన్నచో నా పుణ్యమును కోల్పోవుదును. ఇప్పుడు నేను చేయవలసినదేమి? రాజకుమారి కన్యగానే మిగులును. రాజన్యులారా! ఈ భూమిపై వీరులే లేరని తెలిసియున్నచో నేను ఈ ప్రతిజ్ఞను చేయకయే యుందును. ఇట్లు నవ్వులపాలు కాకపోవుదును." జనకుని మాటలు వినిన స్త్రీపురుషులందఱును జానకివైపు జూచి విచారగ్రస్తులైరి. కాని లక్ష్మణుడు కోపావేశమును అణచుకొనలేకపోయెను. ఆతని భ్రుకుటి ముడివడెను. పెదవులు వణికెను. కన్నులు నిప్పులు రాల్చెను. (చౌ॥ 1-4)

దో- కహి న సకత రఘుబీర డర, లగే బచన జను బాన।
నాఇ రామ పద కమల సిరు, బోలే గిరా ప్రమాన ॥ 252 ॥

జనకుని మాటలు బాణములవలె ఆతని హృదయమున గ్రుచ్చుకొన్నను రామునకు భయపడి ఏమియు మాటాడక మిన్నకుండెను. కాని చివరకు శ్రీరాముని పాదపద్మములకు ప్రణమిల్లి, దృఢముగా పల్కెను. (దో॥ 252)

చౌ- రఘుబంసిన్హ మహుఁ జహఁ కోఉ హోఈ। తేహిఁ సమాజ అస కహఇ న కోఈ ॥
కహీ జనక జసి అనుచిత బానీ। బిద్యమాన రఘుకుల మని జానీ ॥ 1 ॥
సునహు భానుకుల పంకజ భానూ। కహఉఁ సుభాఉ న కఛు అభిమానూ ॥
జౌఁ తుమ్హారి అనుసాసన పావౌఁ। కందుక ఇవ బ్రహ్మాండ ఉఠావౌఁ ॥ 2 ॥
కాచే ఘట జిమి డారౌఁ ఫోరీ। సకఉఁ మేరు మూలక జిమి తోరీ ॥
తవ ప్రతాప మహిమా భగవానా। కో బాపురో పినాక పురానా ॥ 3 ॥

నాథ జాని అస ఆయసు హోఊ। కౌతుకు కరౌం బిలోకిఅ సోఊ ॥
కమల నాల జిమి చాప చఢావౌం। జోజన సత ప్రమాన లై ధావౌం ॥ 4 ॥

రఘువంశమణియైన శ్రీరామచంద్రుడు ఈ సభలోనే విరాజిల్లుచున్నాడని తెలిసియు జనకుడు ఇట్లు మాట్లాడుట అనుచితము. సభలో రఘువంశజుడైన వాడెవ్వడున్నను ఇట్లు మాట్లాడనే రాదు. ఓ సూర్యవంశతిలకా! నా అభిమానముతో గాక సహజముగానే పలుకుచున్నాను. మీరు అనుమతించినచో ఈ బ్రహ్మాండమునే బంతివలె ఎత్తగలను. (ఆదిశేషుడు గదా!) దానినొక మట్టికుండనువలె పగులగొట్టగలను కూడ. మేరుపర్వతమునుగూడ ముల్లంగినివలె ముక్కలు ముక్కలు చేయగలను. ఈ ప్రాతధనుస్సు ఒక లెక్కా? ప్రభూ! నాకాజ్ఞయిండు నేను చేయు అద్భుతములను తిలకింపుడు. తామరతూడునువలె ఈ ధనుస్సును వంచి, దానిని చేతబట్టి నూఱుయోజనములు పరుగెత్తగలను. (చౌ॥ 1-4)

దో- తోరౌం ఛత్రక దండ జిమి, తవ ప్రతాప బల నాథ।
జౌం న కరౌం ప్రభు పద సపథ, కర న ధరౌం ధను భాథ ॥ 253 ॥

ప్రభూ! మీ ప్రతాప ప్రభావములవలన నేను ఈ ధనుస్సును పుట్టగొడుగును వలె విరిచి వైచెదను. అట్లు చేయనిచో నేను ధనుర్బాణములనే ధరింపనని మీ పాదములపై ఒట్టు పెట్టుకొని చెప్పుచున్నాను. (దో॥ 253)

చౌ- లఖన సకోప బచన జే బోలే। డగమగాని మహి దిగ్గజ డోలే ॥
సకల లోగ సబ భూప డెరానే। సియ హియం హరషు జనకు సకుచానే ॥ 1 ॥
గుర రఘుపతి సబ ముని మన మాహీం। ముదిత భఏ పుని పుని పులకాహీం ॥
సయనహిం రఘుపతి లఖను నెవారే। ప్రేమ సమేత నికట బైఠారే ॥ 2 ॥
బిస్వామిత్ర సమయ సుభ జానీ। బోలే అతి సనేహమయ బానీ ॥
ఉఠహు రామ భంజహు భవచాపా। మేటహు తాత జనక పరితాపా ॥ 3 ॥
సుని గురు బచన చరన సిరు నావా। హరషు బిషాదు న కఛు ఉర ఆవా ॥
ఠాఢే భఏ ఉఠి సహజ సుభాఏం। ఠవని జుబా మృగరాజు లజాఏం ॥ 4 ॥

లక్ష్మణుని ఈ మాటలకు పృథ్వి కంపించెను. దిగ్గజములు గడగడలాడెను. అక్కడ నున్నవారితోగూడ రాజన్యులెల్లరును భయభ్రాంతులైరి. సీతాదేవి సంతోషపడెను. జనకుడు సిగ్గుపడెను. శ్రీరాముడును, విశ్వామిత్రాది మునీశ్వరులును ప్రశాంత చిత్తులై, పులకిత గాత్రులైరి. శ్రీరాముడు సంజ్ఞతో లక్ష్మణుని నివారించి, ప్రేమతో తన ప్రక్కన కూర్చొన జేసెను. ఇది సరియైన సమయమని గ్రహించి, విశ్వామిత్రుడు ప్రేమతో "రామా! లెమ్ము శివధనుర్భంగముగావింపుము. నాయనా! జనకరాజు విచారమును తొలగింపుము"- అని పలికెను. గురునాజ్ఞను వినినంతనే శ్రీరాముడు ఆయనకు పాదాభివందనమాచరించెను. ఆ రాముని మనస్సులో శోకముగాని, హర్షముగాని లేవు. సహజమైన శాంత స్వభావముతో శౌర్యమున సింహకిశోరమును మించుచు లేచి నిలబడెను.(1) (చౌ॥ 1-4)

---

1. అలకలల్లలాడగగని ఆరాణ్ముని యెటు పొంగెనో?
చెలువుమీఱగను మారీచుని మదమణచెడువేళ ॥ అలక ॥
ముని కనుసైగ దెలిసి శివధనువును విరిచెడి సమయమున
త్యాగరాజవినుతుని మోమున రంజిల్లు ॥ అలక ॥ (త్యాగరాజ)

దో-ఉదిత ఉదయగిరి మంచ పర, రఘుబర బాలపతంగ ।
బికసే సంత సరోజ సబ, హరషే లోచన భృంగ ॥ 254 ॥

ప్రభాతసూర్యుడు ఉదయాద్రిని అధిరోహించినట్లు శ్రీరాముడు ఎత్తైనపీఠమును ఎక్కగనే సజ్జనులముఖకమలములు వికసించినవి. వారి చూపులు అనెడి తుమ్మెదలు హర్షోల్లాసములను ప్రదర్శించినవి. (దో॥ 254)

చౌ-నృపన్హ కేరి ఆసా నిసి నాసీ । బచన నఖత అవలీ న ప్రకాసీ ॥
మానీ మహిప కుముద సకుచానే । కపటీ భూప ఉలూక లుకానే ॥ 1 ॥
భఏ బిసోక కోక ముని దేవా । బరిసహిఁ సుమన జనావహిఁ సేవా ॥
గుర పద బంది సహిత అనురాగా । రామ మునిన్హ సన ఆయసు మాగా ॥ 2 ॥
సహజహిఁ చలే సకల జగ స్వామీ । మత్త మంజు బర కుంజర గామీ ॥
చలత రామ సబ పుర నర నారీ । పులక పూరి తన భఏ సుఖారీ ॥ 3 ॥
బంది పితర సుర సుకృత సఁభారే । జౌఁ కఛు పున్య ప్రభాఉ హమారే ॥
తౌ సివధను మృనాల కీ నాఈఁ । తోరహుఁ రాము గనేస గోసాఈఁ ॥ 4 ॥

రాజుల ఆశానిశీధులు అంతరించెను. వారివచనములు నక్షత్రములవలె నిస్తేజములాయెను. గర్విష్ఠులైన రాజులు కలువలవలె ముడుచుకొని పోయిరి. కపటులైన రాజులు దివాంధముల (గ్రుడ్ల గూబల) వలెదాగుకొనిరి. మునులు, దేవతలు చక్రవాకములవలె సంతసించి, పుష్ప వృష్టిని గురిపించిరి. శ్రీరాముడు భక్తిశ్రద్ధలతో గురువునకు ప్రణమిల్లి, మునులఆజ్ఞకై ప్రార్థించెను. జగన్నాథుడైన శ్రీరామచంద్రుడు శ్రేష్ఠమైన మదపుటేనుగువలె తనసహజగమనముతో నడిచెను. పురజనులు పులకితగాత్రులైరి. వారు తమపూర్వసత్కార్యములను తలంచుకొని, పితరులకును, దేవతలకును వందనములాచరించి, ఇట్లు ప్రార్థించిరి. "ఓ గణేశా! మా పూర్వపుణ్యఫలమేమాత్రమైనను ఉన్నచో శ్రీరాముడు శివధనుస్సును ఒక తామరతూడునువలె భంగపఱచుగాక." (చౌ॥ 1-4)

దో-రామహి ప్రేమ సమేత లఖి, సఖిన్హ సమీప బొలాఇ ।
సీతా మాతు సనేహ బస, బచన కహఇ బిలఖాఇ ॥ 255 ॥

వాత్సల్యపూర్వకముగా శ్రీరామచంద్రునిజూచుచు సఖులను తనయొద్దకు పిలిచి, సీతాదేవి యొక్క తల్లియైన సునయనాదేవి స్నేహవశమున వికల మనస్కురాలై పలికెను. (దో॥ 255)

చౌ-సఖి సబ కౌతుకు దేఖనిహారే । జేఉ కహావత హితూ హమారే ॥
కోఉ న బుఝాఇ కహఇ గుర పాహీఁ । ఏ బాలక అసి హఠ భలి నాహీఁ ॥ 1 ॥
రావన బాన ఛుఆ నహిఁ చాపా । హారే సకల భూప కరి దాపా ॥
సో ధను రాజకుఅఁర కర దేహీఁ । బాల మరాల కి మందర లేహీఁ ॥ 2 ॥
భూప సయానప సకల సిరానీ । సఖి బిధి గతి కఛు జాతి న జానీ ॥
బోలీ చతుర సఖీ మృదు బానీ । తేజవంత లఘు గనిఅ న రానీ ॥ 3 ॥

కహఁ కుంభజ కహఁ సింధు అపారా। సోషేఉ సుజసు సకల సంసారా ॥
రబి మండల దేఖత లఘు లాగా। ఉదయఁ తాసు తిభువన తమ భాగా ॥ 4 ॥

"సఖులారా! అందఱును వినోదముగా చూచుచున్నారేమి? మన మేలుగోరువారెవ్వరైనను విశ్వామిత్రునితో చెప్పినచో బాగుగానుండును. ఈ ఘోరమైన శివధనుస్సును ఎక్కుపెట్టుమని ముద్దులొలుకు ఈ పసిబాలుని ఆజ్ఞాపించుట వాంఛనీయముగాదు. రావణుడు, బాణాసురుడు గూడ ఈ శివధనుస్సును తాకలేకపోయిరి. బీరములుపలికినరాజులెల్లరును తోకలుముడిచిరి. అట్టి మహాధనుస్సును ఈ రాకుమారునిచేతులలో పెట్టుచున్నారు. బాలమరాళము మందరగిరిని మోయగలదా? రాజుగారి బుద్ధి కౌశలము అడుగంటినది. విధాత సంకల్పము ఎట్లున్నదో?"- ఒక తెలివిగల సఖి ఇట్లు పలికెను." మహారాణీ! తేజోవంతుల విషయములో వయస్సును చూడరాదు. చూడుడు కుంభసంభవుడైన అగస్త్యుడెక్కడ? మహాసముద్రమెక్కడ? కాని ఆయన దానిని పూర్తిగా పానము చేసి, లోకప్రసిద్ధుడాయెను. చూచుటకు సూర్యమండలము చిన్నదేయైనను అతడు ఉదయింపగనే ముల్లోకములలోని అంధకారము పటాపంచలగును. (చౌ॥ 1-4)

దో- మంత్ర పరమ లఘు జాసు బస, బిధి హరి హర సుర సర్బ।
మహామత్త గజరాజ కహుఁ, బస కర అంకుస ఖర్బ ॥ 256 ॥

బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, ఇతర దేవతలు గూడ చిన్న చిన్న మంత్రములకే బద్ధులయ్యెదరు. మదపుటేనుగు చిన్న అంకుశమునకే లొంగిపోవును. (దో॥ 256)

చౌ- కామ కుసుమ ధను సాయక లీన్హే। సకల భువన అపనేఁ బస కీన్హే ॥
దేబి తజిఅ సంసఉ అస జానీ। భంజబ ధనుషు రామ సును రానీ ॥ 1 ॥
సఖీ బచన సుని భై పరతీతీ। మిటా బిషాదు బఢీ అతి ప్రీతీ ॥
తబ రామహి బిలోకి బైదేహీ। సభయ హృదయఁ బినవతి జెహి తేహీ ॥ 2 ॥
మనహీఁ మన మనావ అకులానీ। హోహు ప్రసన్న మహేస భవానీ ॥
కరహు సఫల ఆపని సెవకాఈ। కరి హితు హరహు చాప గరుఆఈ ॥ 3 ॥
గననాయక బరదాయక దేవా। ఆజు లగేఁ కీన్హిఉఁ తుఅ సేవా ॥
బార బార బినతీ సుని మోరీ। కరహు చాప గురుతా అతి థోరీ ॥ 4 ॥

అతిపేశలమైన ధనుస్సుతో పుష్పబాణములతో మదనుడు సకలలోకములను వశపఱచు కొనును. దేవీ! సందేహమును వీడుడు. వినుడు శ్రీరాముడు అవలీలగా తప్పక ధనుర్భంగము గావించును." సఖీవచనములను విని, రాణికి రామచంద్రునిసామర్థ్యముపై నమ్మకము కలిగెను. విషాదము తొలగి పోయెను. రామునిపై అనురాగము అధిక మాయెను. ఆ సమయమున సీతాదేవి రామ చంద్రుని జూచి, వ్యాకులచిత్తయై సకలదేవతలను మనస్సులోనే ప్రార్థించెను. "ఓమహేశా! ఓభవానీ! నన్నుధన్యురాలిని గావింపుడు. నాయెడ ప్రసన్నులై శివచాపము యొక్క బరువును తగ్గింపుడు. ఓ గణాధిపా! వరదాయకా! ఈ రోజుకొఱకై నిరీక్షించుచు నిన్ను సేవించుచు ఉంటిని. నా ప్రార్థనను మన్నించి, ధనుస్సును మిక్కిలి తేలికగా చేయుము. (చౌ॥ 1-4)

దో-దేఖి దేఖి రఘుబీర తన, సుర మనావ ధరి ధీర।
భరే బిలోచన ప్రేమ జల, పులకావలీ సరీర ॥ 257 ॥

సీతాదేవి రఘునాథుని రెప్పవాల్చక చూచుచు ఆందోళననుమాని, ధైర్యమును వహించెను. అనంతరము ఆమె సూర్యభగవానుని ప్రార్థించెను. ఆమెకన్నులు సజలములాయెను. శరీరము రోమాంచమయ్యెను. (దో॥ 257)

చౌ-నీకేఁ నిరఖి నయన భరి సోభా। పితు పను సుమిరి బహురి మను ఛోభా ॥
అహహ తాత దారుని హఠ ఠానీ। సముఝుత నహిఁ కఛు లాభు న హానీ ॥ 1 ॥
సచివ సభయ సిఖ దేఇ న కోఈ। బుధ సమాజ బడ అనుచిత హోఈ ॥
కహఁ ధను కులిసహు చాహి కఠోరా। కహఁ స్యామల మృదుగాత కిసోరా ॥ 2 ॥
బిధి కెహి భాఁతి ధరౌఁ ఉర ధీరా। సిరస సుమన కన బేధిఅ హీరా ॥
సకల సభా కై మతి భై భోరీ। అబ మొహి సంభుచాప గతి తోరీ ॥ 3 ॥
నిజ జడతా లోగన్హ పర డారీ। హోహి హరుఅ రఘుపతిహి నిహారీ ॥
అతి పరితాప సీయ మన మాహీఁ। లవ నిమేష జుగ సయ సమ జాహీఁ ॥ 4 ॥

చూడముచ్చటైన శ్రీరామునిసౌందర్యమును ఆమె నేత్రపర్వముగా జూచెను. కాని తన తండ్రి నిబంధన తలంపునకు రాగానే ఆమెమనస్సు కలవరపాటునకు లోనయ్యెను. ఆమె తనలోతాను ఇట్లు అనుకొనెను. "మాతండ్రి ఎంతో గట్టిపట్టు పట్టినారు. దాని మంచి, చెడు ఫలితములను ఆలోచింపనేలేదు. ఆయనమంత్రులందఱును ఎంతోవివేకముగలవారైయుండియు, ఆయనకు భయపడి, ఏ ఒక్కరును సరియైన సూచనలను చేయనేలేదు. ఇంతమంది పండితులున్న ఈ సభలో ఇట్లు జరుగుట అనుచితము. వజ్రసమానమైన ఆ ధనుస్సు ఎక్కడ? కిశోరావస్థలో కోమలగాత్రుడైన ఈ శ్యామసుందరుడెక్కడ? ఓ విధాతా! నాహృదయమును స్తిమితపఱుచుకొను మార్గమేమి? శిరీషపుష్పకణము వజ్రమును భేదింప గలదా? సదస్యులబుద్ధులును మందగించినవి. ఓ శంభునిచాపమా! నీపై మాత్రమే నాకు విశ్వాసము ఉన్నది. నీవే నన్ను కాపాడవలెను. నీ జడత్వమంతయు ఈ సభలోనివారిపై వేయుము. శ్రీరఘునాథుని కోమలత్వము చూచియైనను తేలికగా మాఱుము. ఈ విధముగా సీతాదేవిమనస్సు వ్యాకులతకు గురియయ్యెను. ఆమె ఒక్కొక్క క్షణమును నూఱుయుగములుగా గడపుచుండెను. (చౌ॥ 1-4)

దో-ప్రభుహి చితఇ పుని చితవ మహి, రాజత లోచన లోల।
ఖేలత మనసిజ మీన జుగ, జను బిధు మండల డోల ॥ 258 ॥

ఆమె ఒక క్షణము శ్రీరామచంద్రుని జూచును. మఱుక్షణమే తన చంచల దృక్కులను భూమిమీదికి మఱల్చును. చూడగా ఈ రీతి మన్మథుని రెండు చేపలు చంద్రమండలములో ఊయలలు ఊగుచున్నట్లు ఒప్పుచుండెను. (దో॥ 258)

చౌ-గిరా అలిని ముఖ పంకజ రోకీ। ప్రగట న లాజ నిసా అవలోకీ ॥
లోచన జలు రహ లోచన కోనా। జైసేఁ పరమ కృపన కర సోనా ॥ 1 ॥

సకుచీ బ్యాకులతా బడి జానీ। ధరి ధీరజు ప్రతీతి ఉర ఆనీ ॥
తన మన బచన మోర పను సాచా । రఘుపతి పద సరోజ చితు రాచా ॥ 2 ॥
తౌ భగవాను సకల ఉర బాసీ। కరిహి మోహి రఘుబర కై దాసీ ॥
జెహి కేం జెహి పర సత్య సనేహూ। సో తెహి మిలఇ న కఛు సందేహూ ॥ 3 ॥
ప్రభు తన చితఇ ప్రేమ తన ఠానా। కృపానిధాన రామ సబు జానా ॥
సియహి బిలోకి తకేఉ ధను కైసేం। చితవ గరురు లఘు బ్యాలహి జైసేం ॥ 4 ॥

కమలములోని తుమ్మెదలవలె ఆమెవాణి నోటిలోనే బంధింపబడినది. సిగ్గువలన అదిబయటికి వచ్చుట లేదు. లోభిసంపద ఇంటిమాఱుమూలయందే ఉండిపోయినట్లు ఆమె కన్నీరు కనుగొనలయందే ఆగి పోయినది. తన మనస్సంఘర్షణకారణముగా మిక్కిలి బాధపడినను ఆమె నిబ్బరము వహించి, విశ్వాసముతో తనలో తాను ఇట్లనుకొనెను. "మనసా వాచా కర్మణా నా నిశ్చయము (మనోరథము) ధర్మబద్ధమయితే, నిజముగా నా మనస్సు రామచంద్రునిపాదపద్మములకే అంకితమైనచో అందఱి హృదయములలో వసించు భగవంతుడు (విష్ణుమూర్తి) నన్ను తప్పక రఘుకులస్వామిపాదదాసిగా చేయును గాక. స్వచ్ఛమైన ప్రేమగలవారు తాము ప్రేమించుచున్నవారిని తప్పక పొందగలరు." ఆమె శ్రీరాముని వైపుచూచి, "ఈ శరీరము ఆయనదికానిచో ఇందు ప్రాణములు ఉండవు" అని భావించెను. కృపానిధియైన శ్రీరాముడు విషయములనన్నింటిని గ్రహించెను. ముందుగా సీతాదేవిని జూచెను. పిమ్మట అతడు గరుత్మంతుడు ఒక చిన్న పామును జూచినట్లు ధనుస్సువైపు చూచెను. (చౌ॥ 1-4)

దో- లఖన లఖేఉ రఘుబంసమని, తాకేఉ హర కోదండు ।
పులకి గాత బోలే బచన, చరన చాపి బ్రహ్మాండు ॥ 259 ॥

రఘుకులమణియగు శ్రీరామచంద్రుడు శివచాపమును తదేకదృష్టితో చూచుటనుగాంచిన లక్ష్మణుడు హర్షపులకితగాత్రుడై బ్రహ్మాండమును తన పాదముతో నొక్కి పట్టి, బిగ్గరగా పలికెను." (దో॥ 259)

చౌ- దిసికుంజరహు కమఠ అహి కోలా। ధరహు ధరని ధరి ధీర న డోలా ॥
రాము చహహిం సంకర ధను తోరా। హోహు సజగ సుని ఆయసు మోరా ॥ 1 ॥
చాప సమీప రాము జబ ఆఏ। నర నారిన్హ సుర సుకృత మనాఏ ॥
సబ కర సంసఉ అరు అగ్యానూ। మంద మహీపన్హ కర అభిమానూ ॥ 2 ॥
భృగుపతి కేరి గరబ గరుఆఈ। సుర మునిబరన్హ కేరి కదరాఈ ॥
సియ కర సోచు జనక పఛితావా। రానిన్హ కర దారున దుఖ దావా ॥ 3 ॥
సంభుచాప బడ బోహితు పాఈ। చఢే జాఇ సబ సంగు బనాఈ ॥
రామ బాహుబల సింధు అపారూ। చహత పారు నహిం కోఉ కడహారూ ॥ 4 ॥

ఓ దిగ్గజములారా! ఆదికూర్మమా! ఆదిశేషుడా! ఆదివరాహమా! భూమి కంపించకుండ గట్టిగా (నిశ్చలముగా) నిలుపుడు. శ్రీరామచంద్రుడు శివధనుర్భంగము గావించుటకు సన్నద్ధుడగుచున్నాడు. నాఆజ్ఞను విని, సావధానులుకండు. "శ్రీరాముడు ధనువును సమీపింపగనే స్త్రీ పురుషులందఱును దేవతలను, తమశుభకర్మలను

స్మరింపసాగిరి. అందఱి సందేహములు, అజ్ఞానము, రాజులదురభిమానము, పరశురాముని అహంకారము, దేవతల, మునుల భయములు, సీతాదేవివిచారము, జనకునిపశ్చాత్తాపము, రాణులదారుణదుఃఖదావానలము- ఇవియన్నియును కలిసి, శివధనుస్సు అనెడి పడవపై ఎక్కికూర్చొనెను. అవి శ్రీరామచంద్రుని భుజబలమనెడి అపారసముద్రమును దాటుటకు కోరిక పడుచుండెను. కాని ఈ నావను నడపువాడే లేడు. (చౌ॥ 1-4)

దో-రామ బిలోకే లోగ సబ, చిత్ర లిఖే సే దేఖి।
చితఈ సీయ కృపాయతన, జానీ బికల బిసేషి ॥ 260 ॥

శ్రీరాముడు ప్రేక్షకులను అందఱినీ చూచెను. వారు చిత్తరువులలోని బొమ్మలవలె నిశ్చలముగా నుండిరి. ఆ కృపానిధి సీతాదేవిని జూచి, ఆమె వ్యాకులపాటును గ్రహించెను. (దో॥ 260)

చౌ-దేఖీ బిపుల బికల బైదేహీ। నిమిష బిహాత కలప సమ తేహీ ॥
తృషిత బారి బిను జో తను త్యాగా। ముఏఁ కరఇ కా సుధా తడాగా ॥ 1 ॥
కా బరషా సబ కృషీ సుఖానేఁ। సమయ చుకేఁ పుని కా పఛితానేఁ ॥
అస జియఁ జాని జానకీ దేఖీ। ప్రభు పులకే లఖి ప్రీతి బిసేషీ ॥ 2 ॥
గురహి ప్రనాము మనహిఁ మన కీన్హా। అతి లాఘవఁ ఉఠాఇ ధను లీన్హా ॥
దమకేఉ దామిని జిమి జబ లయఊ। పుని నభ ధను మండల సమ భయఊ ॥ 3 ॥
లేత చఢావత ఖైంచత గాఢేఁ। కాహుఁ న లఖా దేఖ సబు ఠాఢేఁ ॥
తెహి ఛన రామ మధ్య ధను తోరా। భరే భువన ధుని ఘోర కఠోరా ॥ 4 ॥

సీతాదేవి మిక్కిలి వ్యాకులత చెందినట్లు గ్రహించెను. ఆమెకు క్షణమొక యుగముగా అనిపించుచున్నది. దప్పిగొన్న వ్యక్తి నీటికై పరితపించి చనిపోయినచో తరువాత అమృతతటాకమును దెచ్చినను ప్రయోజనము శూన్యము. పైరు ఎండిపోయినతరువాత వర్షమువలన ఏమి లాభము? సమయమునకు ఉపయోగపడనిచో పిదప పశ్చాత్తాపపడి ప్రయోజనమేమి? ఈ విధముగా ఆలోచించి, సీతాదేవిని జూచి, ఆమె ప్రేమను కనుగొని, పులకించి పోయెను. మనస్సులోనే గురువునకు ప్రణమిల్లెను. అతిలాఘవముగా ధనుస్సును లేవనెత్తెను. దానిని పట్టుకొనగానే ధనుస్సు మెఱుపువలె ప్రకాశించెను. ఆకాశమున విద్యుద్వలయము ఏర్పడెను. శ్రీరాముడు ధనుస్సును చేతబట్టుటగాని, వింటినారిని ఎక్కుపెట్టుట గాని, దానిని లాగుట గాని ఎవ్వరును చూడనేలేదు. అందఱును చూచుచుండగనే శ్రీరామచంద్రుడు విల్లెక్కు పెట్టి, దానిని రెండుగా విఱిచెను. ధనుర్భంగ ధ్వనులు భయంకరముగా అన్ని లోకములయందును నిండెను. (చౌ॥ 1-4)

ఛం-భరె భువన ఘోర కఠోర రవ రబి బాజి తజి మారగు చలే।
చిక్కరహిఁ దిగ్గజ డోల మహి అహి కోల కూరుమ కలమలే ॥
సుర అసుర ముని కర కాన దీన్హేఁ సకల బికల బిచారహీఁ ॥
కోదండ ఖండెఉ రామ తులసీ జయతి బచన ఉచారహీఁ ॥

ఘోరమైన ఆ కఠోరశబ్దము సమస్తలోకముల యందును ప్రతిధ్వనించెను, సూర్యుని రథాశ్వములు తమవిహిత మార్గమును వీడి ప్రక్కకు దిరిగెను, దిగ్గజములు ఘీంకరించెను. భూమి ఊగిపోయెను. శేష, వరాహ కచ్ఛపములు శాంతిని

గోల్పోయెను. దేవతలు, రాక్షసులు, మునులు చెవులు మూసికొని కలవరపాటునకు లోనైరి. శ్రీరాముడు శివునివింటిని విరిచెనని అందఱికిని విశ్వాసము కలిగెను. అందఱును 'జయ జయ' ధ్వానములను జేసిరని తులసీదాసు తెల్పుచున్నాడు. (ఛం॥)

సో- సంకర చాపు జహాజు, సాగరు రఘుబర బాహుబలు ।
బూడ సో సకల సమాజు, చఢా జో ప్రథమహిఁ మోహ బస ॥ 261 ॥

శ్రీరామచంద్రునిఅపారభుజబలము సముద్రమువంటిది. శంకరునిధనుస్సు ఓడవంటిది. అజ్ఞానాదికారణములచే ఈ పడవను ఆశ్రయించిన వారందఱును ధనుర్భంగమగుటవలన శ్రీరాముని అపారపరాక్రమసముద్రములో మునిగిపోయిరి. (సో॥ 261)

చౌ- ప్రభు దోఉ చాపఖండ మహి డారే। దేఖి లోగ సబ భఏ సుఖారే ॥
కౌసికరూప పయోనిధి పావన। ప్రేమ బారి అవగాహు సుహావన ॥ 1 ॥
రామరూప రాకేసు నిహారీ। బఢత బీచి పులకావలి భారీ ॥
బాజే నభ గహగహే నిసానా। దేవబధూ నాచహిఁ కరి గానా ॥ 2 ॥
బ్రహ్మాదిక సుర సిద్ధ మునీసా। ప్రభుహి ప్రసంసహిఁ దేహిఁ అసీసా ॥
బరిసహిఁ సుమన రంగ బహు మాలా। గావహిఁ కిన్నర గీత రసాలా ॥ 3 ॥
రహీ భువన భరి జయ జయ బానీ। ధనుష భంగ ధుని జాత న జానీ ॥
ముదిత కహహిఁ జహఁ తహఁ నర నారీ। భంజెఉ రామ సంభుధను భారీ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు ధనుస్సు యొక్క రెండు ముక్కలను నేలపై పడవేసెను. దానిని చూచిన జనులందఱును సంతోషముతో పొంగిపోయిరి. విశ్వామిత్రుడు ఒక పవిత్రమైన సాగరము. ఆయన వాత్సల్యము సుందరము, అగాధము ఐన జలము. సాగరములోని అలలు చంద్రుని గాంచి, ఉప్పొంగినట్లు శ్రీరామునిముఖ చంద్రునిగాంచి ఆయన (మేని) యందు పులకావళులు అధికమాయెను. ఆకసమున దేవతల డిండిమధ్వనులు ప్రతిధ్వనించెను. దివ్యాంగనలనృత్యగానములవిలాసములు కనువిందుగావించెను. బ్రహ్మాది దేవతలు, సిద్ధులు, మునీశ్వరులు శ్రీరాముని ప్రస్తుతించుచు మంగళాశాసనములను పలికిరి. చిత్ర విచిత్రములైన పుష్పమాలికలను కురిపించిరి. కిన్నరులు రసవత్తరముగా గానము చేసిరి. చతుర్దశ భువనములు జయ జయ ధ్వానములతో చాలతడవు మాఱుమ్రోగెను. వాటిలో శివధనుర్భంగ టంకారధ్వని ఎప్పుడు విలీనమైనదో ఎవ్వరికినీ తెలియదు. స్త్రీ పురుషులు ప్రసన్నచిత్తులై "శ్రీరాముడు శివచాపమును విరిచెను" అని పలుకుచుండిరి. (చౌ॥ 1-4)

దో- బందీ మాగధ సూతగన, బిరుద బదహిఁ మతిధీర।
కరహిఁ నిఛావరి లోగ సబ, హయ గయ ధన మని చీర ॥ 262 ॥

వందిమాగధులు, సూతులు, కావించిన స్తుతిపాఠములతో సభమాఱుమ్రోగెను. అందఱును పట్టరాని ఆనందముతో గుఱ్ఱములను , ఏనుగులను, ధనమును, మణులను, వస్త్రభూషణములను కానుకలుగా సమర్పించిరి. (దో॥ 262)

చౌ- ఝాఁఝి మృదంగ సంఖ సహనాఈ। భేరి ఢోల దుందుభీ సుహాఈ॥
బాజహిఁ బహు బాజనే సుహాఏ। జహఁ తహఁ జుబతిన్హ మంగల గాఏ ॥ 1 ॥
సఖిన్హ సహిత హరషీ అతి రానీ। సూఖత ధాన పరా జను పానీ॥
జనక లహెఉ సుఖు సోచు బిహాఈ। పైరత థకేఁ థాహ జను పాఈ ॥ 2 ॥
శ్రీహత భఏ భూప ధను టూటే। జైసేఁ దివస దీప ఛబి ఛూటే॥
సీయ సుఖహి బరనిఅ కెహి భాఁతీ। జను చాతకీ పాఇ జలు స్వాతీ ॥ 3 ॥
రామహి లఖను బిలోకత కైసేఁ। ససిహి చకోర కిసోరకు జైసేఁ॥
సతానంద తబ ఆయసు దీన్హా। సీతాఁ గమను రామ పహిఁ కీన్హా ॥ 4 ॥

తాళమృదంగములు లయాన్వితములై మ్రోగినవి. శంఖములు, సన్నాయిలు, డోళ్లు, నగారాలు మొదలగు వివిధవాద్యములగోష్ఠి వీనులవిందుగావించెను. అంతటా యువతీమణులు మంగళ గీతములను గానము చేసిరి. ఎండి పోవుచున్నపైరుపంటలకునీరు లభించినట్లు తన సఖులతో గూడిన మహారాణి ముఖము కలకలలాడెను. నీటిలో కాలూనుటకు గట్టిపట్టు దొరకగా అలసి పోయిన ఈతగాడు మిక్కిలి సంతసించినట్లు జనకుడు తనఆందోళనను త్యజించి, ఎంతగానో ఆనందించెను. ధనుర్భంగమగుటవలన సూర్యోదయమున దీపములవలె రాజులముఖములు వెలవెలబోయినవి. సీతాదేవి ఆనందమునకు అవధులే లేకుండెను. స్వాతికార్తెవానకు ఆడుచాతకపక్షివలె సీతాదేవి మురిసి పోయెను. చకోరశాబకము చంద్రుని చూచునట్లు సౌమిత్రి శ్రీరాముని గాంచుచుండెను. శతానందునిఆజ్ఞతో సీతాదేవి శ్రీరాముని సమీపించుటకు ముందుకు నడచెను. (చౌ॥ 1-4)

దో-సంగ సఖీఁ సుందర చతుర, గావహిఁ మంగలచార।
గవనీ బాల మరాల గతి, సుషమా అంగ అపార ॥ 263 ॥

రూపవతులు, చతురలు ఐన చెలులు ఆమెతోపాటు నడచుచు మంగళ గీతములను ఆలపించిరి. సీతాదేవి బాలమరాళగమనముతో నడచుచుండెను. ఆమెయొక్కపరమసౌందర్యశోభలు అద్భుతముగా ఉండెను. (దో॥ 263)

చౌ- సఖిన్హ మధ్య సియ సోహతి కైసేఁ। ఛబిగన మధ్య మహాఛబి జైసేఁ ॥
కర సరోజ జయమాల సుహాఈ। బిస్వ బిజయ సోభా జెహిఁ ఛాఈ ॥ 1 ॥
తన సకోచు మన పరమ ఉఛాహూ। గూఢ ప్రేము లఖి పరఇ న కాహూ ॥
జాఇ సమీప రామ ఛబి దేఖీ। రహి జను కుఅఁరి చిత్ర అవరేఖీ ॥ 2 ॥
చతుర సఖీఁ లఖి కహా బుఝాఈ। పహిరావహు జయమాల సుహాఈ ॥
సునత జుగల కర మాల ఉఠాఈ। ప్రేమ బిబస పహిరాఇ న జాఈ ॥ 3 ॥
సోహత జను జుగ జలజ సనాలా। ససిహి సభీత దేత జయమాలా ॥
గావహిఁ ఛబి అవలోకి సహేలీ। సియఁ జయమాల రామ ఉర మేలీ ॥ 4 ॥

సౌందర్యరాసులమధ్య మహాసౌందర్యరాశిగా సీతాదేవి తనసఖులమధ్య మిక్కిలి శోభిల్లెను. ఆమెకరకమలములయందలి 'జయమాల' విశ్వవిజయశోభలను వెదజల్లెను. ఆమెశరీరము సిగ్గుతోఒదిగియున్నను మనసు పరమానందభరితమైయుండెను. ఆమె మనో-నురాగములను ఎవరును పసిగట్టలేకపోయిరి. శ్రీరాముని సమీపించి, ఆయన అందచందములకు ముగ్ధురాలై, చిత్రించిన బొమ్మవలె నిశ్చలముగా నిలిచిపోయెను. ఆమెతన్మయస్థితిని గమనించిన ఒక నెచ్చెలి "శ్రీరామచంద్రునకు నీమనోహరజయమాలను వేయుము"- అని పలికెను. ఆ మాటలు విని సీతాదేవి తన చేతులతో జయమాలను ఎత్తెను. ప్రేమవివశయై ఆయన కంఠసీమయందు వేయలేకపోయెను. రెండు కమలములు తమ కాండములపై నిలబడి, చంద్రునకు జంకుతో జయమాలను సమర్పించుచున్నట్లు సీతాదేవి కరకమలములయందు జయమాల అలరారెను. కనులకు విందొనర్చు ఈ మనోజ్ఞదృశ్యమును గాంచి, చెలులు మఱల గానముచేసిరి. వెంటనే సీతాదేవి జయ (వర) మాలను శ్రీరాముని కంఠమున అలంకరించెను. (చౌ॥ 1-4)

సో- రఘుబర ఉర జయమాల, దేఖి దేవ బరిసహిఁ సుమన ।
సకుచే సకల భుఆల, జను బిలోకి రబి కుముదగన ॥ 264 ॥

శ్రీరాముని కంఠసీమయందు జయ(వర) మాలను జూచి, దేవతలు పుష్ప వృష్టినిగురిపించిరి. సూర్యోదయమున కలువలవలె రాజులముఖములెల్లను ముడుచుకొని పోయినవి. (సో॥ 264)

చౌ- పుర అరు బ్యోమ బాజనే బాజే । ఖల భఏ మలిన సాధు సబ రాజే ॥
సుర కిన్నర నర నాగ మునీసా । జయ జయ జయ కహి దేహిఁ అసీసా ॥ 1 ॥
నాచహిఁ గావహిఁ బిబుధ బధూటీఁ । బార బార కుసుమాంజలి ఛూటీఁ ॥
జహఁ తహఁ బిప్ర బేదధుని కరహీఁ । బందీ బిరిదావలి ఉచ్చరహీఁ ॥ 2 ॥
మహి పాతాల నాక జసు బ్యాపా । రామ బరీ సియ భంజెఉ చాపా ॥
కరహిఁ ఆరతీ పుర నర నారీ । దేహిఁ నిఛావరి బిత్త బిసారీ ॥ 3 ॥
సోహతి సీయ రామ కై జోరీ । ఛబి సింగారు మనహుఁ ఎక ఠోరీ ॥
సఖీఁ కహహిఁ ప్రభుపద గహు సీతా । కరతి న చరన పరస అతి భీతా ॥ 4 ॥

నగరమునందును నభమునందును వాద్యములు మ్రోగినవి. దుష్టులు ఉదాసీనులైరి. సాధుజనులు సంతోషించిరి. సురకిన్నర నరనాగ మునీశ్వరులు "జయము జయము" అని ఆశీర్వదించిరి. దివ్యాంగనలు పాటలు పాడుచు నాట్యములు చేయుచుండిరి. వారిదోసిళ్లనుండి పూవులు భూమికి జారుచుండెను. బ్రాహ్మణులవేదఘోషలు సర్వత్ర వినిపించుచుండెను. వందిమాగధులు బిరుదావళులను ఉచ్చరించుచుండిరి. శ్రీరాముడు శివధనుర్భంగము గావించి, సీతను వరించెనను శుభవార్త స్వర్గ మర్త్య పాతాళ లోకములయందు క్షణములో వ్యాపించెను. నగరప్రజలు మంగళహారతులను ఇచ్చుచుండిరి. వారు తమశక్తికిమించిన కానుకలను సమర్పించుచుండిరి. శ్రీసీతారాములజంట సౌందర్యశృంగారములు ఒకచోట మూర్తీభవించినట్లు మనోహరముగా ఉండెను. సఖులు "సీతా! నీ ప్రభుపాదములకు ప్రణమిల్లుము"- అని పలికిరి. కాని సీతాదేవి ఆయన పాదములను తాకుటకు భయపడెను. (చౌ॥ 1-4)

దో-గౌతమ తియ గతి సురతి కరి, నహిఁ పరసతి పగ పాని ।
మన బిహసే రఘుబంసమని, ప్రీతి అలౌకిక జాని ॥ 265 ॥

గౌతమ పత్నియగు అహల్య గతిని స్మరించి, సీతాదేవి తనపతి పాదములను చేతులతో తాకుటకు వెనుకాడెను. ఈ అలౌకిక ప్రేమనుగాంచి, శ్రీరాముడు తనలో తాను నవ్వుకొనెను. (దో॥ 265)

చౌ- తబ సియ దేఖి భూప అభిలాషే। కూర కపూత మూఢ మన మాఖే ॥
ఉఠి ఉఠి పహిరి సనాహ అభాగే। జహఁ తహఁ గాల బజావన లాగే ॥ 1 ॥
లేహు ఛడాఇ సీయ కహ కోఊ। ధరి బాఁధహు నృప బాలక దోఊ ॥
తోరేఁ ధనుషు చాడ నహిఁ సరఈ। జీవత హమహి కుఅఁరి కో బరఈ ॥ 2 ॥
జౌఁ బిదేహు కఛు కరై సహాఈ। జీతహు సమర సహిత దౌఉ భాఈ ॥
సాధు భూప బోలే సుని బానీ। రాజసమాజహి లాజ లజానీ ॥ 3 ॥
బలు ప్రతాపు బీరతా బడాఈ। నాక పినాకహి సంగ సిధాఈ ॥
సోఇ సూరతా కి అబ కహుఁ పాఈ। అసి బుధి తౌ బిధి ముహఁ మసి లాఈ ॥ 4 ॥

సీతాదేవిని జూచిన రాజన్యులకు ఆమెపై మోహము అధికమాయెను. దుష్టులు, మూర్ఖులు ఐన రాజులు క్రుద్ధులైరి. ఆ భాగ్యహీనులు కవచములను ధరించి, బీరములను పలుక సాగిరి. వారిలో ఒకడు ఇట్లు పలుక సాగెను. "సీతను బలవంతముగా ఎత్తుకొనిపోయెదము. ఆ రాకుమారులను ఇద్దఱిని బంధించెదము. ధనుర్భంగమాత్రమున పని పూర్తిగాలేదు. మేము బ్రతికియుండగా రాకుమారిని ఎవరు పెండ్లియాడెదరో చూచెదముగాక." మఱియొకడిట్లు మాటాడెను. మాకు వ్యతిరేకముగా "జనకరాజు వారికి సాయపడినచో వారితోపాటు ఆయననుగూడ యుద్ధమున ఓడించెదము. వారి ప్రగల్భ వచనములను విని" సజ్జనులైన కొందఱు రాజులు ఇట్లనిరి. "ఈ మూర్ఖులను జూచి, సిగ్గునకే సిగ్గగుచున్నది. అరే ఓ మూర్ఖులారా! మీ బలపరాక్రమములు, గౌరవ ప్రతిష్ఠలు ధనుస్సుతోనే పోయినవి. మఱల మీకు వీరత్వము క్రొత్తగా పుట్టుకొని వచ్చినదా? మీలో ఇట్టి దుష్టత్వము ఉన్నందులకే విధాత మీ ముఖములను నల్లగా మాడ్చినాడు. (చౌ॥ 1-4)

దో- దేఖహు రామహి సయన భరి, తజి ఇరిషా మదు కోహు।
లఖన రోషు పావకు ప్రబల, జాని సలభ జని హోహు ॥ 266 ॥

ఈర్ష్య, గర్వము, క్రోధములను వదలి, శ్రీరామచంద్రుని కనులపండువుగా చూడుడు. లక్ష్మణుని కోపాగ్నికి శలభములు కావద్దు. (దో॥ 266)

చౌ- బైనతేయ బలి జిమి చహ కాగూ। జిమి ససు చహై నాగ అరి భాగూ ॥
జిమి చహ కుసల అకారన కోహీ। సబ సంపదా చహై సివద్రోహీ ॥ 1 ॥
లోభీ లోలుప కల కీరతి చహఈ। అకలంకతా కి కామీ లహఈ ॥
హరిపద బిముఖ పరమ గతి చాహా। తస తుమ్హార లాలచు నరనాహా ॥ 2 ॥
కోలాహలు సుని సీయ సకానీ। సఖీఁ లవాఇ గఈఁ జహఁ రానీ ॥
రాము సుభాయఁ చలే గురు పాహీఁ। సియ సనేహు బరనత మన మాహీఁ ॥ 3 ॥

రానిన్హ సహిత సోచబస సీయా । అబ ధౌఁ బిధిహి కాహ కరనీయా ॥
భూప బచన సుని ఇత ఉత తకహీఁ । లఖను రామ డర బోలి న సకహీఁ ॥ 4 ॥

గరుత్మంతుని కర్హమైన ఆహారమును కాకి కోరినట్లు, సింహము యొక్క ఆహారమును కుందేలు ఆశించినట్లు, అకారణకోపిష్ఠి సుఖశాంతులకు అఱ్ఱులుసాచినట్లు, శివవైరి సమస్తసంపదలను కాంక్షించినట్లు, లోభులు, దురాశాపరులు కీర్తికై(ప్రాకులాడినట్లు, కాముకుడైనవాడు నిష్కళంకత్వమును వాంఛించినట్లు, శ్రీహరిపాదపద్మములయెడ విముఖులైనవారు మోక్షమునకై కాంక్షపడినట్లు, ఓ రాజులారా! సీతాదేవిని మీరు కోరుకొనుట వ్యర్థము. "ఈ కోలాహలమును అంతయు విని సీతాదేవి భయపడెను. సఖులామెను అక్కడినుండి రాణికడకు తీసికొనిపోయిరి. శ్రీరాముడు సీతాదేవిని మనస్సులో మెచ్చుకొనుచు తనసహజగమనముతో గురువునొద్దకు వచ్చెను. "విధాత ఏమి చేయనున్నాడో?" అని సీతాదేవియు, రాణులును కలవరపడిరి. రాజుల మాటలు విని, లక్ష్మణుడు ఇటునటు చూచుచుండెను. కాని శ్రీరామునకు వెఱచి ఊరకుండెను. (చౌ॥ 1-4)

దో- అరున నయన భృకుటీ కుటిల, చితవత నృపన్హ సకోప ।
మనహుఁ మత్త గజగన నిరఖి, సింఘకిసోరహి చోప ॥ 267 ॥

లక్ష్మణునికన్నులు ఎఱ్ఱబారెను. భ్రుకుటి ముడిపడెను. సింహకిశోరము ఏనుగుల గుంపును జూచి లంఘించుటకు ఆరాటపడుచున్నట్లు లక్ష్మణుడు క్రుద్ధుడై ఆ మూర్ఖులైన రాజుల వైపు జూచెను. (దో॥ 267)

పరశురాముని ఆగమనము

చౌ- ఖరభరు దేఖి బికల పుర నారీఁ । సబ మిలి దేహిఁ మహీపన్హ గారీఁ ॥
తేహిఁ అవసర సుని సివ ధను భంగా । ఆయఉ భృగుకుల కమల పతంగా ॥ 1 ॥
దేఖి మహీప సకల సకుచానే । బాజ ఝపట జను లవా లుకానే ॥
గౌరి సరీర భూతి భల భ్రాజా । భాల బిసాల త్రిపుండ బిరాజా ॥ 2 ॥
సీస జటా ససిబదను సుహావా । రిసబస కఛుక అరున హోఇ ఆవా ॥
భృకుటీ కుటిల నయన రిస రాతే । సహజహుఁ చితవత మనహుఁ రిసాతే ॥ 3 ॥
బృషభ కంధ ఉర బాహు బిసాలా । చారు జనేఉ మాల మృగఛాలా ॥
కటి మునిబసన తూన దుఇ బాఁధే । ధను సర కర కుఠారు కల కాఁధే ॥ 4 ॥

ఈ గందరగోళమును గాంచి, స్త్రీలందఱును వ్యాకులపడి, రాజులను దూషింపసాగిరి. అదే సమయమున భృగువంశజుడైన పరశురాముడు శివధనుర్భంగధ్వానమును విని, అచటికి ఏతెంచెను. ఆయనను చూడగనే రాజులు అందఱును గడగడ వణకసాగిరి. ఆకసమున డేగను చూడగానే లావుకపిట్టలు భయముతో దాగికొనినట్లు పరశురాముని గాంచినంతనే రాజులెల్లరును భీతచిత్తులై దాగికొనిరి. ఆయనగౌరవర్ణశరీరముపై భస్మము, లలాటముపై త్రిపుండ్రములు శోభిల్లు చుండెను. శిరమున జటాజూటమును గల్గియుండెను. సుందరముఖచంద్రుడు కోపమున కొంచెము ఎఱ్ఱబారియుండెను. కనుబొమలు ముడివడియుండెను. కన్నులు క్రోధముతో ఎఱుపెక్కియుండెను. చూచువారికి

ఆయన సహజదృష్టియు క్రోధమునే ప్రకటించుచుండెను. భుజములు వృషభమూపురములవలె బలిష్ఠములై సమున్నతములై ఒప్పుచుండెను. ఱొమ్ము విశాలముగా, బాహువులు పొడవుగా ఉండెను. ఆయన యజ్ఞోపవీతమును, రుద్రాక్షమాలను, జింకచర్మమును ధరించియుండెను. వల్కలధారియై, చేతులలో ధనుర్బాణములను, రెండు తూణీరములను, భుజమున గండ్రగొడ్డలిని కలిగియుండెను. (చౌ॥ 1-4)

దో- సాంత బేషు కరనీ కఠిన, బరని న జాఇ సరూప।
ధరి మునితను జను బీర రసు, ఆయఉ జహఀ సబ భూప ॥ 268 ॥

అతడు మునివేషధారియైనను ఆయనకృత్యములన్నియును చెప్పలేనంత కఠోరముగా ఉండెను. వీరరసము ముని రూపమును దాల్చి, రాజుల మధ్యకు వచ్చినదా యనునట్లుండెను. (దో॥ 268)

చౌ- దేఖత భృగుపతి బేషు కరాలా। ఉఠే సకల భయ బికల భుఆలా ॥
పితు సమేత కహి కహి నిజ నామా। లగే కరన సబ దండ ప్రనామా ॥ 1 ॥
జెహి సుభాయఀ చితవహిఀ హితు జానీ। సో జానఇ జను ఆఇ ఖుటానీ ॥
జనక బహోరి ఆఇ సిరు నావా। సీయ బొలాఇ ప్రనాము కరావా ॥ 2 ॥
ఆసిష దీన్హి సఖీఀ హరషానీఀ। నిజ సమాజ లై గఈఀ సయానీఀ ॥
బిస్వామిత్రు మిలే పుని ఆఈ। పద సరోజ మేలే దొఉ భాఈ ॥ 3 ॥
రాము లఖను దసరథ కే ఢోటా। దీన్హి అసీస దేఖి భల జోటా ॥
రామహి చితఇ రహే థకి లోచన। రూప అపార మార మద మోచన ॥ 4 ॥

పరశురాముని భయంకరాకారమునుగాంచి, రాజులెల్లరును వికలమనస్కులై భయముతో లేచినిలబడిరి. తమ పేర్లను, కులగోత్రములతో సహా చెప్పుకొని, దండప్రణామములనాచరించిరి. పరశురాముడు ఎవ్వరినైనను సహజముగా చూచినను తమకు ఇక 'నూకలు చెల్లినట్లే' అని అందఱును భావించుచుండిరి. జనకుడు ఆయనకు ప్రణమిల్లి, సీతాదేవిని పిలిచి, ఆమెతో నమస్కరింప జేసెను. పరశురాముడు ఆమెను ఆశీర్వదించెను. చెలులు మిగుల హర్షించి, ఆమెను తమతో పాటు లోనికి దీసికొని పోయిరి. పిమ్మట విశ్వామిత్రుడు రామలక్ష్మణులచే ఆయన పాదములకు ప్రణమిల్లజేసెను. పిమ్మట "వీరు దశరథ మహారాజు పుత్రులు, రామలక్ష్మణులు''- అని తెలిపెను. ఆ సుందరరాకుమారులజంటను జూచి, పరశురాముడు వారినాశీర్వదించెను. మన్మథుని సౌందర్యమునే అధః కరించుశ్రీరామునిఅద్భుతమైన సౌందర్యమును పరశురాముడు రెప్పలార్పక చూచెను. (చౌ॥ 1-4)

దో- బహురి బిలోకి బిదేహ సన, కహహు కాహ అతి భీర।
పూఛత జాని అజాన జిమి, బ్యాపెఉ కోపు సరీర ॥ 269 ॥

పరశురాముడు ఒక పర్యాయము అందఱిని కలయజూచి, తనకేమియు తెలియనట్లు "ఈ జనసమూహము ఇచటికి చేరుటకు కారణమేమి?'' అని జనకుని అడిగెను. ఇట్లు ప్రశ్నించుచునే ఆతడు కోపోద్రిక్తుడాయెను. (దో॥ 269)

చౌ- సమాచార కహి జనక సునాఏ। జెహి కారన మహీప సబ ఆఏ ॥
సునత బచన ఫిరి అనత నిహారే। దేఖే చాపఖండ మహి డారే ॥ 1 ॥
అతి రిస బోలే బచన కఠోరా। కహు జడ జనక ధనుష కై తోరా ॥
బేగి దెఖాఉ మూఢ న త ఆజూ। ఉలటఉఁ మహి జహఁ లహి తవ రాజూ ॥ 2 ॥
అతి డరు ఉతరు దేత నృపు నాహీఁ। కుటిల భూప హరషే మన మాహీఁ ॥
సుర ముని నాగ నగర నర నారీ। సోచహిఁ సకల త్రాస ఉర భారీ ॥ 3 ॥
మన పఛితాతి సీయ మహతారీ। బిధి అబ సఁవరీ బాత బిగారీ ॥
భృగుపతి కర సుభాఉ సుని సీతా। అరధ నిమేష కలప సమ బీతా ॥ 4 ॥

రాజులందఱును అక్కడ సమావేశమైనకారణమును జనకుడు ఆయనకు తెలిపెను. జనకుని ప్రత్యుత్తరమును వినుచునే నేలపై బడియున్న శివధనుస్సుముక్కలను గాంచెను. కట్టలు తెంచుకొనిన కోపముతో పరశురాముడు కఠోర వచనములను బలికెను. “ఓ మూర్ఖజనకుడా! ధనుస్సును విరిచినదెవరో తెలుపుము. వెంటనే అతనిని చూపుము. లేనిచో నీరాజ్యమును అస్తవ్యస్తముగావించెదను. భయకారణముగ జనకుడు అందులకు ప్రత్యుత్తరమునీయలేదు. దీనిని చూచుచున్న కుటిలురైన రాజులు మిక్కిలి సంతోషించిరి. దేవతలు, మునులు, నాగులు, పురజనులు కలతచెందిరి. అందఱిహృదయములలో భయాందోళనలు అలముకొనెను. “అయ్యో! పూర్తియైన కార్యమును విధాత చెడగొట్టు చున్నాడే” అని సీతాదేవితల్లి విచార పడెను. పరశురాముని క్రోధస్వభావమునుజూచి సీతాదేవి క్షణమొక యుగముగా భావించెను. (చౌ॥ 1-4)

దో-సభయ బిలోకే లోగ సబ, జాని జానకీ భీరు।
హృదయఁ న హరషు బిషాదు కఛు, బోలే శ్రీరఘుబీరు ॥ 270 ॥

జనులెల్లరును భయభ్రాంతులగుటను, సీతాదేవి భీతిల్లుటను గాంచియు శ్రీరాముడు హర్షశోకాది వికారములకు ఏ మాత్రము లోనుగాకుండ పరశురామునితో ఇట్లు పలికెను. (దో॥ 270)

మాసపారాయణము-తొమ్మిదవ విరామము

చౌ- నాథ సంభుధను భంజనిహారా । హోఇహి కెఉ ఏక దాస తుమ్హారా ॥
ఆయసు కాహ కహిఅ కిన మోహీ। సుని రిసాఇ బోలే ముని కోహీ ॥ 1 ॥
సేవకు సో జో కరై సెవకాఈ। అరి కరనీ కరి కరిఅ లరాఈ ॥
సునహు రామ జెహిఁ సివధను తోరా। సహసబాహు సమ సో రిపు మోరా ॥ 2 ॥
సో బిలగాఉ బిహాఇ సమాజా। న త మారే జైహహిఁ సబ రాజా ॥
సుని ముని బచన లఖన ముసుకానే। బోలే పరసుధరహి అపమానే ॥ 3 ॥

బహు ధనుహీం తోరీం లరికాఈం । కబహుం న అసి రిస కీన్హి గొసాఈం ॥
ఏహి ధను పర మమతా కెహి హేతూ । సుని రిసాఇ కహ భృగుకులకేతూ ॥ 4 ॥

"స్వామీ! ఎవరో మీ దాసుడే ఈ శివధనుస్సును విఱిచి ఉండవచ్చును. మీ ఆజ్ఞను నాకు తెల్పుడు." ఈమాటలకు పరశురాముడు ఇంకను కోపోద్రిక్తుడాయెను. సేవకుని పని "సేవ చేయుట మాత్రమే. కనుక రామా! వినుము. నాకు విరుద్ధముగా ఈ శివధనువును విఱిచినవాడు సహస్ర బాహువువలె నాకు శత్రువు. ఈ సమూహమునుండి అతనిని బయటికి రానిమ్ము. లేనిచో ఈ రాజులందఱును నిహతులగుదురు." ముని బెదరింపులను వినగానే లక్ష్మణుడు నిరాదరమును ప్రకటించుచిఱునవ్వుతో ఇట్లనెను. "స్వామీ! నా బాల్యమున నేను అనేకచాపములను విఱిచితిని. కానీ మీరు ఎప్పుడును కోపగింపలేదు. ఈ చాపముపైననే మీకింత ప్రీతియేల?" ఈ మాటలు వినగానే భార్గవ రాముడు పట్టరాని కోపముతో ఇట్లు పలికెను. (చౌ॥ 1-4)

దో-రే నృప బాలక కాల బస, బోలత తోహి న సంభార ।
ధనుహీ సమ తిపురారి ధను, బిదిత సకల సంసార ॥ 271 ॥

"ఓరీ! రాకుమారా! నీకు చావుమూడినది. నీవేమి పల్కుచుంటివో నీకు తెలియుటలేదు. లోక ప్రశస్తమైన ఈ శివధనుస్సును ఇతర ధనుస్సులతో పోల్చుట తగునా?" (దో॥ 271)

చౌ- లఖన కహా హఁసి హమరేం జానా । సునహు దేవ సబ ధనుష సమానా ॥
కా ఛతి లాభు జూన ధను తోరేం । దేఖా రామ నయన కే భోరేం ॥ 1 ॥
ఛుఅత టూట రఘుపతిహు న దోసూ । ముని బిను కాజ కరిఅ కత రోసూ ॥
బోలే చితఇ పరసు కీ ఓరా । రే సఠ సునెహి సుభాఉ న మోరా ॥ 2 ॥
బాలకు బోలి బధఉం నహిం తోహీ । కేవల ముని జడ జానహి మోహీ ॥
బాల బ్రహ్మచారీ అతి కోహీ । బిస్వ బిదిత ఛత్రియకుల ద్రోహీ ॥ 3 ॥
భుజబల భూమి భూప బిను కీన్హీ । బిపుల బార మహిదేవన్హ దీన్హీ ॥
సహసబాహు భుజ ఛేదనిహారా । పరసు బిలోకు మహీపకుమారా ॥ 4 ॥

లక్ష్మణుడు నవ్వి ఇట్లనెను. "మునీశ్వరా! వినుడు. మా దృష్టిలో చాపములన్నియును సమానమే. తుప్పుపట్టిన ఈపాతచాపమును విఱుచుటవలన కలుగునష్టమేమి? శ్రీరామచంద్రుడు దానిని క్రొత్త చాపమని భావించి యుండెను. కాని ఆతడు దానిని తాకినంతనే అది విఱిగినది. ఇందులో శ్రీరాముని దోషము ఏ మాత్రమూ లేదు. మీరు వ్యర్థముగా ఏల కోపగించెదరు"- పరశురాముడు తన గండ్రగొడ్డలివైపు ఒకసారిచూచి పలికెను. "అరే! దుష్టుడా నీకు నా స్వభావమునుగూర్చి తెలియదు. నీవు బాలుడవుగావున నిన్ను చంపదలచుకొనలేదు. మూర్ఖుడా! నన్ను కేవలము ఒక మునిగా భావించితివా? నేను ఆజన్మ బ్రహ్మచారిని. కోపిష్ఠిని, నేను క్షత్రియులకు విరోధినని లోకవిదితము. నా బాహుబలముచే పెక్కు పర్యాయములు పృథ్విని క్షత్రియరహితముగా జేసి, దానిని బ్రాహ్మణులకు దానము చేసితిని. ఓరాకుమారా! నా పరశువును జూడుము. దీనితో సహస్రబాహుభుజములను నఱికివేసితిని."- (చౌ॥ 1-4)

దో- మాతు పితహి జని సోచబస, కరసి మహీసకిసోర।
గర్భన్హ కే అర్భక దలన, పరసు మోర అతి ఘోర ॥ 272 ॥

రాజకుమారా! నీ తల్లిదండ్రులను పుత్రశోకమునకు గురిచేయ వద్దు. నా పరశువు చాల భయంకరమైనది. దాని భయమునకు గర్భస్థ శిశువులు గూడ మృతులైరి. (దో॥ 272)

చౌ- బిహసి లఖను బోలే మృదు బానీ। అహో మునీసు మహా భటమానీ ॥
పుని పుని మోహి దెఖావ కుఠారూ। చహత ఉడావన ఫూఁకి పహారూ ॥ 1 ॥
ఇహాఁ కుమ్హడబతియా కోఉ నాహీఁ। జే తరజనీ దేఖి మరి జాహీఁ ॥
దేఖి కుఠారు సరాసన బానా। మైఁ కఛు కహా సహిత అభిమానా ॥ 2 ॥
భృగుసుత సముఝి జనేఉ బిలోకీ। జో కఛు కహహు సహఉఁ రిస రోకీ ॥
సుర మహిసుర హరిజన అరు గాఈ। హమరేఁ కుల ఇన్హ పర న సురాఈ ॥ 3 ॥
బధేఁ పాపు అపకీరతి హారేఁ। మారతహూఁ పా పరిఅ తుమ్హారేఁ ॥
కోటి కులిస సమ బచను తుమ్హారా। బ్యర్థ ధరహు ధను బాన కుఠారా ॥ 4 ॥

లక్ష్మణుడు హసన్ముఖుడై మృదుమధురముగా ఇట్లు పలికెను. "ఆహా! ఈ మునీశ్వరుడు తానొక అసాధారణ యోధుడనని భావించుకొనుచున్నాడు. మాటిమాటికిని తనగొడ్డలిని చూపించుచున్నాడు. బహుశా 'ఉఫ్' అని ఊది పర్వతమును సైతము ఎగురగొట్టదలచుకొనినాడేమో? చూపుడువ్రేలిని చూపగనే వాడిపోవుటకు ఇక్కడ గుమ్మడిపూవు లేదు. మీ కరములయందు గొడ్డలిని, ధనుర్బాణములను చూచిన పిమ్మటనే నేను కొంచెము అభిమానముతో మాట్లాడితిని. మీరు భృగువంశజులని గ్రహించి, మీ యజ్ఞోపవీతమును జూచి, కోపమును నిగ్రహించుకొని, మీ మాటలను సహించితిని. మా వంశము వారెవ్వరును దేవతలు బ్రాహ్మణులు, గోవులు, శ్రీహరి భక్తులు మొదలగు వారిపై తమ ప్రతాపమును చూపరు. ఏలనన వారిని చంపినచో మహాపాపము, వారితో ఓడినచో అపకీర్తి ప్రాప్తించును. మీరు మమ్ముకొట్టినను తిట్టినను మేము మీకు పాదాభివందనమునే చేయుదుము. మీ ప్రతిమాటయు కోటిఅశనిపాతములతో సమానము. (అతికఠోరము.) ఇక పరశువును గాని, ధనుర్బాణములనుగాని మీరు ధరింపవలసిన అవసరమేలేదు. (చౌ॥ 1-4)

దో- జో బిలోకి అనుచిత కహేఉఁ, ఛమహు మహాముని ధీర।
సుని సరోష భృగుబంసమని, బోలే గిరా గభీర ॥ 273 ॥

"ఓ ధీరమునీ! పరశువుమున్నగు మీ ఆయుధములనుజూచి నేనేమైనా అనుచిత వచనములను పలికినచో నన్ను క్షమింపుడు." ఈ మాటలను విని, పరశురాముడు క్రుద్ధుడై గంభీరముగా ఇట్లనెను. (దో॥ 273)

చౌ- కౌసిక సునహు మంద యహు బాలకు। కుటిల కాలబస నిజ కుల ఘాలకు ॥
భాను బంస రాకేస కలంకూ। నిపట నిరంకుస అబుధ అసంకూ ॥ 1 ॥
కాల కవలు హోఇహి ఛన మాహీఁ। కహఉఁ పుకారి ఖోరి మొహి నాహీఁ ॥
తుమ్హ హటకహు జౌఁ చహహు ఉబారా। కహి ప్రతాపు బలు రోషు హమారా ॥ 2 ॥

లఖన కహెఉముని సుజసు తుమ్హారా। తుమ్హహి అఛత కో బరనై పారా ॥
అపనే ముంహ తుమ్హ ఆపని కరనీ। బార అనేక భాంతి బహు బరనీ ॥ 3 ॥
నహిం సంతోషు త పుని కఛు కహహూ। జని రిస రోకి దుసహ దుఖ సహహూ ॥
బీరబ్రతీ తుమ్హ ధీర అఛోభా। గారీ దేత న పావహు సోభా ॥ 4 ॥

"ఓ విశ్వామిత్రా! వినుము. ఈ బాలుడు మిక్కిలి మందుడు, కుటిలుడు మఱియు ఆత్మఘాతకుడేగాక, వంశనాశకుడుగూడ అగుచున్నాడు. సూర్యవంశమను పూర్ణచంద్రునకు ఇతడొక కళంకము. ఉద్దండుడు, మూర్ఖుడు, ఏ మాత్రమూ భయభక్తులు లేనివాడు. ఇప్పటికిప్పుడే ఇతనిని యముని కడకు పంపగలను. వాస్తవముగా నేను ఉన్న మాటనే చెప్పుచున్నాను. తరువాత ఎవ్వరూ నన్ను నిందింపరాదు. మీరు అతనిని రక్షింపదలచినచో నాబల పరాక్రమములను, కోపమును గూర్చి ఆతనికి చెప్పి, అతని దూకుడును అరికట్టండి."- మఱల లక్ష్మణుడు ఇట్లనెను. "ఓ మునీశ్వరా! మీ కీర్తిని మీరే పొగడుకొనుచుండగా ఇతరులతో పనియేమి? మీఘనకార్యములనుగూర్చి మీ నోటిద్వారా పెక్కుమార్లు మీరేవల్లెవేసితిరి. ఇంకా తృప్తి లేనిచో మరికొన్నింటిని వల్లెవేయుడు. మీ కోపమును ఆపుకొన వద్దు. దానిని పూర్తిగా వెళ్లగ్రక్కుడు. లేనిచో దానిని భరించుట మీకు కష్టము కావచ్చును. మీరు వీరులు, ధీరులు క్షోభరహితులు. కావున మీరు ఈ విధముగా దూషించుట సముచితముగాదు. (చౌ॥ 1-4)

దో- సూర సమర కరనీ కరహిం, కహి న జనావహిం ఆపు।
బిద్యమాన రన పాఇ రిపు, కాయర కథహిం ప్రతాపు ॥ 274 ॥

వీరులైనవారు యుద్ధములో తమశౌర్యమును జూపెదరు. తమ బలపరాక్రమములను గూర్చి తామే చెప్పికొనరు. శత్రువునెదుట పిరికివాడుమాత్రమే తనప్రతాపమును గూర్చి ప్రగల్భములను పలుకుచుండును. (దో॥ 274)

చౌ- తుమ్హ తౌ కాలు హాంక జను లావా। బార బార మొహి లాగి బొలావా ॥
సునత లఖన కే బచన కఠోరా। పరసు సుధారి ధరెఉ కర ఘోరా ॥ 1 ॥
అబ జని దేఇ దోసు మొహి లోగూ। కటుబాదీ బాలకు బధజోగూ ॥
బాల బిలోకి బహుత మైం బాంచా। అబ యహు మరనిహార భా సాంచా ॥ 2 ॥
కౌసిక కహా ఛమిఅ అపరాధూ। బాల దోష గున గనహిం న సాధూ ॥
ఖర కుఠార మైం అకరున కోహీ। ఆగేం అపరాధీ గురుద్రోహీ ॥ 3 ॥
ఉతర దేత ఛోడఉం బిను మారేం। కేవల కౌసిక సీల తుమ్హారేం ॥
న త ఏహి కాటి కుఠార కఠోరేం। గురహి ఉరిన హోతెఉం శ్రమ థోరేం ॥ 4 ॥

ఓ మునీశ్వరా! మాటిమాటికి నా కొఱకు యముని ఎలుగెత్తి పిలుచు చున్నారు. లక్ష్మణుని ఈ కఠోరవచనములను విని, పరశురాముడు పదునైన తన గండ్రగొడ్డలిని, ఎత్తి చేతిలోనికి తీసికొని పలికెను. "ఎవ్వరూ నన్ను నిందింపవలదు. పరుషములాడు ఈ బాలుడు వధార్హుడు. బాలుడని భావించియే, వీనిని ఇంతవఱకును క్షమించితిని. కాని నిజముగా ఇతడు ఇంతకుముందే చంపబడవలసినవాడు."- విశ్వామిత్రుడు పలికెను. "ఈతని అపరాధమును క్షమింపుడు. ఏలనన సజ్జనులు బాలుర గుణదోషములను పట్టించుకొనరు." పరశురాముడు పలికెను." నాకుఠారము మిక్కిలి పదునైనది.

నేను దయారహితుడను, కోపిష్ఠిని, ఈ గురుద్రోహి, అపరాధి, నాయెదుటనే యుండి నన్ను ఎదిరించు చున్నాడు. ఐనప్పటికిని మీమీది గౌరవముతో నేను ఇతనిని ఇంతవఱకును ఉపేక్షించుచువచ్చితిని. విశ్వామిత్రా! కేవలము మీమీది ప్రేమతో మాత్రమే ఇతనిని వదలివేయుచు ఉంటిని. లేనిచో ఈ గొడ్డలితో ఈతనిని నఱికి, నా గురు ఋణమును అవలీలగా తీర్చుకొని యుండెడివాడను." (చౌ॥ 1-4)

దో- గాధిసూను కహ హృదయఁ హఁసి, మునిహి హరిఅరఇ సూఝ।
అయమయ ఖాఁడ న ఊఖమయ, అజహుఁ న బూఝ అబూఝ ॥ 275 ॥

విశ్వామిత్రుడు మనస్సులోనే నవ్వుకొని ఇట్లు తలపోసెను. "ఈ మునికి ఎచ్చటనూ తనకు తిరుగేలేనట్లు కనిపించుచున్నది. అనగా క్షత్రియులను అందఱినీ జయించియుండుటవలన రామలక్ష్మణులను గూడ సాధారణ క్షత్రియులుగా భావించుచున్నాడు. ఈ సోదరులు ఇనుపఖడ్గములు. (చప్పరించుటకు) ఇక్షు ఖండములు గారు. ముని ఇంకను వీరిప్రభావమును గ్రహింపకపోవుట విచారకరము. (దో॥ 275)

చౌ- కహెఉ లఖన ముని సీలు తుమ్హారా। కో నహిఁ జాన బిదిత సంసారా ॥
మాతా పితహి ఉరిన భఏ నీకేఁ। గుర రిను రహా సోచు బడ జీ కేఁ ॥ 1 ॥
సో జను హమరెహి మాథే కాఢా। దిన చలి గఏ బ్యాజ బడ బాఢా ॥
అబ ఆనిఅ బ్యవహరిఆ బోలీ। తురత దేఉఁ మైఁ థైలీ ఖోలీ ॥ 2 ॥
సుని కటు బచన కుఠార సుధారా। హాయ హాయ సబ సభా పుకారా ॥
భృగుబర పరసు దెఖావహు మోహీ। బిప్ర బిచారి బచఉఁ నృపద్రోహీ ॥ 3 ॥
మిలే న కబహుఁ సుభట రన గాఢే। ద్విజదేవతా ఘరహి కే బాఢే ॥
అనుచిత కహి సబ లోగ పుకారే। రఘుపతి సయనహిఁ లఖను నెవారే ॥ 4 ॥

లక్ష్మణుడు పలికెను. "ఓ మునీశ్వరా! మీ శీలమును ఎవరెరుగరు? అది లోకప్రసిద్ధము. మాతాపితరులఋణమును బాగుగా తీర్చితివి. ఇంక గురువుగారిఋణము తీర్చవలసియున్నది. అందులకే నీవు విచారించుచుంటివేమో? బహుశా ఆ ఋణము మా ద్వారా తీరవలసియున్నదేమో? చాలా దినములు గడిచినవి. వడ్డీకూడా ఎంతో పెఱిగియుండవచ్చును. ఎవరినైనా ఒక మహాగణకుని పిల్చుకొని రండు. ఇప్పుడే ముల్లెవిప్పి, నేను ఆ ఋణమును పూర్తిగా తీర్చగలను."- లక్ష్మణుని పరుషవాక్యములను విని, పరశు రాముడు తన గొడ్డలిని పైకెత్తెను. సభలో హాహాకారములు చెలరేగెను. మఱల లక్ష్మణుడు పలికెను. "ఓ పరశురామా! మీరు నాపై గొడ్డలిని ఎత్తితిరి. నృపద్రోహీ! బ్రాహ్మణుడవైనందున నీవు బ్రతికిపోయితివి. నీవు ఇంత వఱకును సరియైనయోధునిచేతిలో పడలేదు. ఓ భూసురుడా! నీ గృహమునందే నీవు గొప్ప వాడవు." ఈ మాటలను విని, యందఱును "అనుచితము అనుచితము" అని పలుకుచు లేచిరి. అపుడు శ్రీరాముడు 'ఊరకుండుము' అని లక్ష్మణునకు సంజ్ఞ చేసెను. (చౌ॥ 1-4)

దో- లఖన ఉతర ఆహుతి సరిస, భృగుబర కోపు కృసాను।
బఢత దేఖి జల సమ బచన, బోలే రఘుకులభాను ॥ 276 ॥

లక్ష్మణుని మాటలు ఆజ్యములై పరశురాముని కోపాగ్నిని ప్రజ్వలింపజేసినవి. దానిని చల్లార్చుటకు జలము వంటి చల్లని మాటలను శ్రీరాముడు పలికెను. (దో॥ 276)

చౌ- నాథ కరహు బాలక పర ఛోహూ। సూధ దూధముఖ కరిఅ న కోహూ ॥
జౌఁ పై ప్రభు ప్రభాఉ కఛు జానా। తౌ కి బరాబరి కరత అయానా ॥ 1 ॥
జౌఁ లరికా కఛు అచగరి కరహీఁ। గుర పితు మాతు మోద మన భరహీఁ ॥
కరిఅ కృపా సిసు సేవక జానీ। తుమ్హ సమ సీల ధీర ముని గ్యానీ ॥ 2 ॥
రామ బచన సుని కఛుక జుడానే। కహి కఛు లఖను బహురి ముసుకానే ॥
హఁసత దేఖి నఖ సిఖ రిస బ్యాపీ। రామ తోర భ్రాతా బడ పాపీ ॥ 3 ॥
గౌర సరీర స్యామ మన మాహీఁ। కాలకూటముఖ పయముఖ నాహీఁ ॥
సహజ టేఢ అనుహరఇ న తోహీ। నీచు మీచు సమ దేఖ న మోహీ ॥ 4 ॥

“ప్రభూ! ఈ బాలునిపై దయజూపుడు. ఈ పసివానిపై క్రోధము వలదు. మీ ప్రతాపమునుగూర్చి ఏమాత్రము ఎఱింగియున్నను ఈ విధముగా మిమ్ము ఎదిరించి యుండెడివాడుకాడు. పిల్లలు చేసినఅల్లరికి తల్లిదండ్రులు, గురువులు మనస్సులలో సంతోషపడెదరు. ఇతనిని బాలునిగా, మీ సేవకునిగా భావింపుడు. కృపజూపుడు. మీరు సమదర్శనులు, సుశీలురు, ధీరులు, మునులు, జ్ఞానులు.”- శ్రీరామచంద్రుని వచనములను విని, పరశురాముడు చల్లబడుచుండగా లక్ష్మణుడు ఏదోయని నవ్వెను. అతడు నవ్వగానే పరశురాముడు నఖశిఖ పర్యంతము కోపముతో ఊగిపోవుచు ఇట్లు పల్కెను. “ఓ రామా! నీ తమ్ముడు మహాపాపి. శరీరము ఎఱ్ఱగా నున్నను ఈతని మనస్సు నల్లనిది. ఈతడు పసివాడుగాడు విషనాగు. స్వాభావికముగనే ఇతడు వక్రబుద్ధి. నిన్ను అనుసరింపడు (నీవలె సుశీలుడు గాడు). ఈ అధముడు నన్ను మృత్యుదేవతగా ఎఱుంగడు.” (చౌ॥ 1-4)

దో- లఖన కహేఉ హఁసి సునహు ముని, క్రోధు పాప కర మూల ।
జెహి బస జన అనుచిత కరహిఁ, చరహిఁ బిస్వ ప్రతికూల ॥ 277 ॥

లక్ష్మణుడు నవ్వి ఇట్లనెను. “ఓ మునీశ్వరా! వినుము. కోపమే పాపాలకు మూలము. దానికిలోనైన వాడు దుష్కర్మలను ఆచరించును. అతడు లోకమునకు కీడునే తలపెట్టును. (దో॥ 277)

చౌ- మైఁ తుమ్హార అనుచర మునిరాయా। పరిహరి కోపు కరిఅ అబ దాయా ॥
టూట చాప నహిఁ జురిహి రిసానే। బైఠిఅ హోఇహిఁ పాయ పిరానే ॥ 1 ॥
జౌఁ అతి ప్రియ తౌ కరిఅ ఉపాఈ। జోరిఅ కోఉ బడ గునీ బోలాఈ ॥
బోలత లఖనహిఁ జనకు డెరాహీఁ। మష్ట కరహు అనుచిత భల నాహీఁ ॥ 2 ॥
థర థర కాఁపహిఁ పుర నర నారీ। ఛోట కుమార ఖోట బడ భారీ ॥
భృగుపతి సుని సుని నిరభయ బానీ। రిస తన జరఇ హోఇ బల హానీ ॥ 3 ॥
బోలే రామహి దేఇ నిహోరా। బచఉఁ బిచారి బంధు లఘు తోరా ॥
మను మలీన తను సుందర కైసేఁ। బిష రస భరా కనక ఘటు జైసేఁ ॥ 4 ॥

ఓ మునిరాజా! నేను మీ సేవకుడను. కోపమును పరిత్యజించి, నాపై దయజూపుడు. కోపమువలన విఱిగినధనుస్సు అతకదు. నిలబడియున్నందున మీ కాళ్లకు నొప్పులు పుట్టియుండవచ్చును. కూర్చుండుడు, ఈ ధనుస్సు మీకు అంతగా ప్రియమైనచో ఒక నిపుణుని పిలిపించి, అతికింపజేయుడు." లక్ష్మణుని ఈమాటలకు భీతిల్లిన జనకమహారాజు "దయచేసి వాగ్వివాదములను ఆపండి. హద్దులు మీఱుట ఉచితముగాదు."- అనెను. పురప్రజలు గడగడలాడ సాగిరి. "ఈ చిన్నవాడు నిజముగా మిక్కిలి అల్లరివాడు" అనియనుకొనిరి. లక్ష్మణుని నిర్భయవాక్యములను విని, పరశురాముడు క్రోధాగ్నితో మండిపోవుచుండెను. ఆయనశక్తి క్షీణించుచుండెను. శ్రీరామునిపై దయజూపుచున్నట్లుగా అతడు పలికెను. "ఇతడు నీ తమ్ముడు గాబట్టి వదిలి వేయుచున్నాను. ఈతని శరీరము మాత్రము అందమైనది. కాని మనస్సు మలినమైనది. ఇతడు విషముతో నిండిన బంగారుపాత్రవంటివాడు. (పయోముఖ విషకుంభము)". (చౌ॥ 1-4)

దో- ముని లఛిమన బిహసే బహురి, నయన తరేరే రామ ।
గుర సమీప గవనే సకుచి, పరిహరి బానీ బామ ॥ 278 ॥

ఈ మాటలు విని లక్ష్మణుడు మఱల నవ్వెను. అపుడు శ్రీరామచంద్రుడు అతనిని కనుసన్నలతో వారించెను. లక్ష్మణుడు సంకోచముతో తనవ్యంగ్యధోరణినిమాని, గురు సమీపమునకు చేరెను. (దో॥ 278)

చౌ- అతి బినీత మృదు సీతల బానీ। బోలే రాము జోరి జుగ పానీ ॥
సునహు నాథ తుమ్హ సహజ సుజానా। బాలక బచను కరిఅ నహిఁ కానా ॥ 1 ॥
బర్రై బాలకు ఏకు సుభాఊ। ఇన్హహి న సంత బిదూషహిఁ కాఊ ॥
తేహిఁ నాహీఁ కఛు కాజ బిగారా। అపరాధీ మైఁ నాథ తుమ్హారా ॥ 2 ॥
కృపా కోపు బధు బఁధబ గోసాఈఁ। మో పర కరిఅ దాస కీ నాఈఁ ॥
కహిఅ బేగి జెహి బిధి రిస జాఈ। మునినాయక సోఇ కరౌఁ ఉపాఈ ॥ 3 ॥
కహ ముని రామ జాఇ రిస కైసేఁ। అజహుఁ అనుజ తవ చితవ అనైసేఁ ॥
ఎహి కేఁ కంఠ కుఠారు న దీన్హా। తౌ మైఁ కాహ కోపు కరి కీన్హా ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు చేతులుజోడించి, అత్యంతవినయముతో శీతలమధుర వచనములను పల్కెను. "ప్రభూ! వినుడు. మీరు సహజముగానే జ్ఞానులు. బాలుని వచనములను పట్టించుకొనకుడు. కందురీగల స్వభావము, బాలకుల స్వభావము ఒకటియే (కందురీగ సహజముగా ఎవ్వరికినీ హాని చేయదు. కాని తన జోలికి వచ్చిన వారిని మాత్రము కుట్టును. పిల్లల స్వభావము కూడ అట్టిదే.) సజ్జనులు వారిని దోషులుగా పరిగణింపరు. అపరాధము చేసినవాడను నేను. లక్ష్మణుడు మీకు ఎట్టి హానియు చేయలేదు. స్వామీ! నేను మీ సేవకుడను. కృప, క్రోధము, వధ, బంధనము- వీటిలో ఏ శిక్షనైనను నాకు విధింపుడు. మీ కోపమును తొలగు ఉపాయమును చెప్పుడు. దానిని నేను ఆచరించెదను." ముని సమాధానమును ఇచ్చెను. "రామా! నా కోపము ఎట్లు చల్లారును? నీ తమ్ముడు ఇంకను నా వైపు వ్యంగ్య దృష్టితోడనే చూచుచున్నాడు. అతని శిరస్సును ఛేదింపనిదే నా కోపము ఎట్లు చల్లారును. (చౌ॥ 1-4)

దో- గర్భ స్రవహిఁ అవనిప రవని, సుని కుఠార గతి ఘోర।
పరసు అఛత దేఖఉఁ జిఅత, బైరీ భూపకిసోర ॥ 279 ॥

నా గొడ్డలిచేసినఘోరమైనకృత్యములనుగూర్చి విన్నంతమాత్రముననే క్షత్రియస్త్రీలకు గర్భస్రావమగును. అట్టిగొడ్డలి ఉండికూడ శత్రువైన ఈరాకుమారుడు జీవించియుండుటను చూడవలసి వచ్చుచున్నది. (దో॥ 279)

చౌ- బహఇ న హాథు దహఇ రిస ఛాతీ । భా కుఠారు కుంఠిత నృపఘాతీ ॥
భయఉ బామ బిధి ఫిరెఉ సుభాఊ । మోరే హృదయఁ కృపా కసి కాఊ ॥ 1 ॥
ఆజు దయా దుఖు దుసహ సహావా । సుని సౌమిత్రి బిహసి సిరు నావా ॥
బాఉ కృపా మూరతి అనుకూలా । బోలత బచన ఝరత జను ఫూలా ॥ 2 ॥
జౌఁ పై కృపాఁ జరిహిఁ ముని గాతా । క్రోధ భఏఁ తను రాఖ బిధాతా ॥
దేఖు జనక హఠి బాలకు ఏహూ । కీన్హ చహత జడ జమపుర గేహూ ॥ 3 ॥
బేగి కరహు కిన ఆఁఖిన్హ ఓటా । దేఖత ఛోట ఖోట నృప ఢోటా ॥
బిహసే లఖను కహా మన మాహీఁ । మూదేఁ ఆఁఖి కతహుఁ కోఉ నాహీఁ ॥ 4 ॥

నాహృదయము కోపముతోనిండియున్నను చేయి కదలుటలేదు. అయ్యో! అసంఖ్యాకులైన రాజులను వధించిన ఈ గొడ్డలి మొద్దుబాఱిపోయినది. విధి నాకు వ్యతిరేకమైనది. నా స్వభావము మాఱినది. లేనిచో నా హృదయములో ఇతరులపై కృప యెప్పుడుండెను? నేడు ఈ దయ నాలో దుస్సహదుఃఖమును కలిగించుచున్నది"- ఈమాటలు వినగానే లక్ష్మణుడు తలవంచుకొని, చిఱునవ్వుతో ఇట్లనెను. "మీ కృపా వీచికలు మీ ఆకారమునకు తగినట్లే యున్నవి. మీ వచనములు చెట్లనుండి రాలు పూలవలెనున్నవి. ఓ మునీశ్వరా! కృప జూపినప్పుడుగూడ మీ శరీరము దహించుకొనిపోయినచో క్రోధమునకు వశమైనప్పుడు మీ తనువును ఆ విధాతయే రక్షింపవలెను." పరశురాముడు పల్కెను. "జనకా! మూర్ఖుడైన ఈ బాలుడు అర్థములేని పట్టుదలతో యమపురిలో తననివాసమును ఏర్పఱచుకొనదలచినట్లున్నాడు. వెంటనే ఇతనిని నాయెదుటనుండి ఏల తొలగింపవు? చూచుటకు ఇతడు చాల చిన్నవాడు. కాని మిక్కిలి తుంటరి." లక్ష్మణుడు నవ్వుచు తనలో అనుకొనెను. "కనులు మూసికొన్నచో ఏమియు కనబడదు గదా!" (చౌ॥ 1-4)

దో- పరసురాము తబ రామ ప్రతి, బోలే ఉర అతి క్రోధు।
సంభు సరాసను తోరి సఠ, కరసి హమార ప్రబోధు ॥ 280 ॥

కోపోద్రిక్తుడైన పరశురాముడు శ్రీరాముని వైపునకు మఱలి, ఇట్లునుడివెను. "ఓ శఠుడా! శివధనుస్సును విఱిచినది చాలక తిరిగి నాకే జ్ఞానోపదేశమును చేయుచున్నావా?" (దో॥ 280)

చౌ- బంధు కహఇ కటు సమ్మత తోరేఁ । తూ ఛల బినయ కరసి కర జోరేఁ ॥
కరు పరితోషు మోర సంగ్రామా । నాహిఁ త ఛాడ కహాఉబ రామా ॥ 1 ॥
ఛలు తజి కరహి సమరు సివద్రోహీ । బంధు సహిత న త మారఉఁ తోహీ ॥
భృగుపతి బకహిఁ కుఠార ఉఠాఏఁ । మన ముసుకాహిఁ రాము సిర నాఏఁ ॥ 2 ॥
గునహ లఖన కర హమ పర రోషూ । కతహుఁ సుధాఇహు తే బడ దోషూ ॥
టేఢ జాని సబ బందఇ కాహూ । బక్ర చంద్రమహి గ్రసఇ న రాహూ ॥ 3 ॥

రామ కహేఉ రిస తజిఅ మునీసా। కర కుఠారు ఆగేఁ యహ సీసా ॥
జెహిఁ రిస జాఇ కరిఅ సోఇ స్వామీ। మోహి జానిఅ ఆపన అనుగామీ ॥ 4 ॥

నీ సమ్మతితోడనే నీ తమ్ముడు దురుసుగా మాట్లాడుచున్నాడు. నీవేమో చేతులు జోడించి, నక్కవినయములను ప్రదర్శించుచున్నావు. నాతో యుద్ధముచేసి, నన్ను తృప్తిపఱచుము. లేదా 'రాముడు' అను పేరును నీవు త్యజింపుము. ఓ శివద్రోహీ! నీ కపటమును మాని, నాతో యుద్ధమునకు రమ్ము. లేనిచో నీ సోదరునితోగూడ నిన్ను వధింతును.'' ఈ విధముగా పరశురాముడు తనకుఠారమును ఎత్తుచు మితిమీఱి మాట్లాడుచుండెను. శ్రీరాముడు శిరస్సువంచి, దరహాసముతో తనలో తాను ఇట్లు తలపోయసాగెను. "లక్ష్మణుడు తప్పు చేయగా ఈయన నన్ను కోపగించుచున్నాడేమి? ఒక్కొక్కప్పుడు మెత్తదనముగూడ గొప్ప దోషమేయగును. అప్పుడప్పుడు వక్రబుద్ధిని సాధారణముగా అందఱూ గౌరవించుచుందురు. వంకరగా ఉన్న చంద్రుని (నెలవంక) జోలికి రాహువు గూడ పోడుగదా!'' పిమ్మట శ్రీరాముడు పరశురామునితో ఇట్లనెను. "మునీశ్వరా! కోపమును వీడుడు. మీ చేతిలో గొడ్డలియున్నది. ఎదురుగా నాతల యున్నది. మీ కోపము చల్లారుటకు తగినట్లు చేయుడు. నేను మీ దాసుడను. (చౌ॥ 1-4)

దో- ప్రభుహి సేవకహి సమరు కస, తజహు బిప్రబర రోసు ।
బేషు బిలోకేఁ కహేసి కఛు, బాలకహూ నహిఁ దోసు ॥ 281 ॥

స్వామి సేవకులమధ్య యుద్ధము ఎట్లు సంభవించును? ఓ బ్రాహ్మణోత్తమా! క్రోధమును వీడుడు. మీ వీరోచితవేషమునుబట్టి ఈ బాలుడు ఏమేమో అన్నాడు. ఆలోచించినచో ఇందు అతనిదోషముకూడా ఏమియు కన్పట్టదు. (బ్రాహ్మణవేషముతో వచ్చినచో మీకు ఈ బాధలు కలిగియుండెడివి కావు.) (దో॥ 281)

చౌ- దేఖి కుఠార బాన ధను ధారీ। భై లరికహి రిస బీరు బిచారీ ॥
నాము జాన పై తుమ్హహి న చీన్హా। బంస సుభాయఁ ఉతరు తేహిఁ దీన్హా ॥ 1 ॥
జౌఁ తుమ్హ ఔతేహు ముని కీ నాఈఁ। పద రజ సిర సిసు ధరత గోసాఈఁ ॥
ఛమహు చూక అనజానత కేరీ। చహిఅ బిప్ర ఉర కృపా ఘనేరీ ॥ 2 ॥
హమహి తుమ్హహి సరిబరి కసి నాథా। కహహు న కహాఁ చరన కహఁ మాథా ॥
రామ మాత్ర లఘు నామ హమారా। పరసు సహిత బడ నామ తోహారా ॥ 3 ॥
దేవ ఏకు గును ధనుష హమారేఁ। నవ గున పరమ పునీత తుమ్హారేఁ ॥
సబ ప్రకార హమ తుమ్హ సన హారే। ఛమహు బిప్ర అపరాధ హమారే ॥ 4 ॥

కుఠారమును, ధనుర్బాణములను ధరించినమిమ్ముజూచి, వీరుడనుకొని, అతడు ఇట్లు పలికియుండవచ్చును. మీ పేరును మాత్రము ఇదివరలో విన్నాడు. కాని మీ స్వరూపమును గుర్తింపలేదు. తనవంశమునకు తగినరీతిలో అతడు మీకు సమాధానమును ఇచ్చియున్నాడు. ఒకవేళ మీరు మునివేషధారియై వచ్చియున్నచో స్వామీ! ఈ బాలుడు మీపాదధూళిని తనశిరస్సుపై ఉంచుకొనెడి వాడు. తెలియకచేసినతప్పును మన్నింపగలరు. బ్రాహ్మణ హృదయము కృపతో నిండియుండవలెను గదా! ప్రభూ! మీకును నాకును సామ్యము ఎక్కడ? చెప్పండి. శిరస్సు ఎక్కడ? పాదములు

ఎక్కడ? 'రాముడు' అను చిన్న పేరునాది. మీపేరో? పరశువుతో గూడిన రాముడు. పెద్దది. బ్రాహ్మణోత్తమా! నా యొద్ద ఒకే ఒక గుణము (అల్లెత్రాడు) గల ధనుస్సుగలదు. మీలో పరమ పవిత్రములైన తొమ్మిది గుణములు గలవు.

శమో దమస్తపశ్శౌచం క్షాంతిరార్జవ మేవ చ ।
జ్ఞానం, విజ్ఞాన మాస్తిక్యం, బ్రహ్మకర్మ స్వభావజమ్ ॥ గీత - 18-52
శమ, దమ, తప, శౌచములు, క్షాంతి, ఆర్జవము, జ్ఞాన, విజ్ఞాన, ఆస్తికత్వములు
అనునవి బ్రాహ్మణుల సహజగుణములు.
మేము అన్ని విధముల మా ఓటమిని అంగీకరించెదము. బ్రాహ్మణోత్తమా! మా అపరాధములను క్షమింపుడు. (చౌ॥ 1-4)

దో- బార బార ముని బిప్రబర, కహా రామ సన రామ ।
బోలె భృగుపతి సరుష హసి, తహూఁ బంధు సమ బామ ॥ 282 ॥

శ్రీరాముడు పదే పదే పరశురాముని మునీశ్వరా! బ్రాహ్మణోత్తమా! అనుచు సంబోధించెను. దానికి భార్గవరాముడు కుపితుడై "నీవును నీ తమ్ముని వలె కపటివి"- అనియనెను. (దో॥ 282)

చౌ- నిపటహిఁ ద్విజ కరి జానహి మోహీ । మైఁ జస బిప్ర సునావఉఁ తోహీ ॥
చాప స్రువా సర ఆహుతి జానూ । కోపు మోర అతి ఘోర కృసానూ ॥ 1 ॥
సమిధి సేన చతురంగ సుహాఈ । మహా మహీప భఏ పసు ఆఈ ॥
మైఁ ఏహిఁ పరసు కాటి బలి దీన్హే । సమర జగ్య జప కోటిన్హ కీన్హే ॥ 2 ॥
మోర ప్రభాఉ బిదిత నహిఁ తోరేఁ । బోలసి నిదరి బిప్ర కే భోరేఁ ॥
భంజేఉ చాపు దాపు బడ బాఢా । అహమితి మనహుఁ జీతి జగు ఠాఢా ॥ 3 ॥
రామ కహా ముని కహహు బిచారీ । రిస అతి బడి లఘు చూక హమారీ ॥
ఛుఅతహిఁ టూట పినాక పురానా । మైఁ కెహి హేతు కరౌఁ అభిమానా ॥ 4 ॥

"నీవు నన్ను కేవలము ఒక సాధారణబ్రాహ్మణునిగా భావించుచున్నావు. నేను ఎటువంటి బ్రాహ్మణుడనో తెలిపెదను. నాధనుస్సు 'స్రువము' బాణములు ఆజ్యములు. నా కోపము మండుచున్న అగ్ని. చతురంగ బలములు సమిధలు. మహారాజులు బలిపశువులు. వారిని ఈ గొడ్డలితోడనే నఱికి బలిగావించితిని. ఇట్టి రణయజ్ఞములను అసంఖ్యాకముగా చేసితిని. నా ప్రభావము నీకు తెలియదు. అందువలననే నీవు నన్ను సామాన్య బ్రాహ్మణునిగా తలంచి అవహేళన చేయుచున్నావు. 'ధనుస్సు విఱిచితిని' అని మిక్కిలి మిడిసిపడుచున్నావు. విశ్వమునే జయించిన వానివలె మురిసిపోవుచున్నావు."- శ్రీరామచంద్రుడు ప్రత్యుత్తరము నిచ్చెను. "మునీశ్వరా! నెమ్మదిగా ఆలోచింపుడు. మీకోపమేమొ చాలా గొప్పది. నా అపరాధము మిక్కిలి చిన్నది. ధనుస్సేమో కటికిప్రాతది. తాకియు తాకకముందే విఱిగి పోయినది. నేను ఏకారణమున గర్వపడెదను. (చౌ॥ 1-4)

దో- జౌఁ హమ నిదరహిఁ బిప్ర బది, సత్య సునహు భృగునాథ ।
తౌ అస కో జగ సుభటు జెహి, భయ బస నావహిఁ మాథ ॥ 283 ॥

ఓ భృగు నాథా! బ్రాహ్మణుడవని నిన్ను నిరాదరణ చేసినట్లుగా మీరు భావించియున్నచో సత్యమును వచించెదను, వినుడు. మేము భయముతో తలవంచవలసిన వీరుడు ప్రపంచమున ఎవడు కలడో తెలుపుడు. (దో॥ 283)

చౌ- దేవ దనుజ భూపతి భట నానా। సమబల అధిక హోఉ బలవానా॥
జౌం రన హమహి పచారై కోఊ। లరహిం సుఖేన కాలు కిన హోఊ॥ 1॥
ఛత్రియ తను ధరి సమర సకానా। కుల కలంకు తెహి పావఁర ఆనా॥
కహఉఁ సుభాఉ న కులహి ప్రసంసీ। కాలహు డరహిం న రన రఘుబంసీ॥ 2॥
బిప్రబంస కై అసి ప్రభుతాఈ। అభయ హోఇ జో తుమ్హహి డెరాఈ॥
సుని మృదు గూఢ బచన రఘుపతి కే। ఉఘరే పటల పరసుధర మతి కే॥ 3॥
రామ రమాపతి కర ధను లేహూ। ఖైంచహు మిటై మోర సందేహూ॥
దేత చాపు ఆపుహిం చలి గయఊ। పరసురామ మన బిసమయ భయఊ॥ 4॥

దేవతలలోగాని, రాక్షసులలోగాని, మహారాజులలోగాని ఏ వీరుడైనను మాతో సమానుడుగాని, లేక మమ్ము మించినవాడుగాని మాతో తలపడుటకు సిద్ధమైనచో అతడు యముడైనను సరే సంతోషముతో వానిని మేము ఎదుర్కొన గలము. ఏ క్షత్రియుడైనను యుద్ధమునకు వెఱచినచో తన వంశమునకే అతడు మచ్చతెచ్చినవాడగును. రఘువంశములో జన్మించినవాడెవ్వడును యుద్ధమున యమునికైనను భయపడడు. ఇది వాస్తవము, పొగడ్త గాదు. ఎవ్వరికిని భయపడనివాడుగూడ మీకు భయపడును. విప్రవంశ మహిమయే అట్టిది.'' రఘురాముని కోమలమైన, నిగూఢమైన పల్కులను విని, పరశురామునిబుద్ధిని గప్పివేసిన తెర తొలగిపోయినది. వెంటనే అతడు ఇట్లు పలికెను. "ఓ రామా! లక్ష్మీపతి యొక్క ఈ ధనుస్సును చేతబట్టి సంధింపుము. నా సందేహము తీరిపోవును.'' అని అందించుచుండగనే ధనుస్సు స్వయముగా శ్రీరాముని చేతులలోనికి పోయెను. (ధనుస్సుతో పాటు విష్ణు సంబంధతేజస్సు కూడా పరశురాముని నుండి శ్రీరాముని చేరెను.) పరశురామునకు అత్యంతము సంభ్రమాశ్చర్యములు గలిగెను. (చౌ॥ 1-4)

దో-జానా రామ ప్రభాఉ తబ, పులక ప్రఫుల్లిత గాత।
జోరి పాని బోలే బచన, హృదయఁ న ప్రేము అమాత॥ 284॥

అప్పుడు శ్రీరామునిలోకోత్తరమహిమను పరశురాముడు గుర్తించెను. అతడు పులకిత గాత్రుడయ్యెను. మనస్సు ఆనందముతో పొంగిపోయెను. హృదయమున ఉద్రేకమును ఆపుకొన లేకపోయెను. చేతులు జోడించి యిట్లు స్తుతింపసాగెను. (దో॥ 284)

చౌ- జయ రఘుబంస బనజ బన భానూ। గహన దనుజ కుల దహన కృసానూ॥
జయ సుర బిప్ర ధేను హితకారీ। జయ మద మోహ కోహ భ్రమ హారీ॥ 1॥
బినయ సీల కరునా గున సాగర। జయతి బచన రచనా అతి నాగర॥
సేవక సుఖద సుభగ సబ అంగా। జయ సరీర ఛబి కోటి అనంగా॥ 2॥

కరౌ(కాహ ముఖ ఏక ప్రసంసా । జయ మహేస మన మానస హంసా ॥
అనుచిత బహుత కహేఉఁ(అగ్యాతా । ఛమహు ఛమామందిర దోఉ భ్రాతా ॥ 3 ॥
కహి జయ జయ జయ రఘుకులకేతూ । భృగుపతి గఏ బనహి తప హేతూ ॥
అపభయఁ(కుటిల మహీప డెరానే । జహఁ(తహఁ(కాయర గవఁహిఁ(పరానే ॥ 4 ॥

"రఘువంశమనెడి కమలవనమునకు సూర్యుడా! దైత్యకులమనెడి అడవిని గాల్చు అగ్నిదేవుడా! నీకు జయము. దేవ బ్రాహ్మణగోగణార్తి హరణా! నీకు జయము. మదమోహ క్రోధ భ్రమలను తొలగించువాడా! నీకు జయము. వినయ శీల! కృపాగుణసాగరా! మృదు మధుర వచనరచనాధురంధరా! నీకు జయము. ఆశ్రితజనమందారా! మనోహరాంగా! కోటిమన్మథసుందరాకారా! నీకు జయము. మీ అపారకృపామహిమలను ఒక్కనోట నేనెట్లు ప్రశంసింపగలను? నీవు మహాదేవుని మానససరోవరమున విహరించు హంసవు. నీకు జయము. నేను అజ్ఞానముచే అనుచితములైన అనేకవాక్యములను పలికితిని. సోదరులైన మీరిద్దఱును క్షమానిధానములు. నన్ను మన్నింపుడు. ఓ రఘుకులతిలకా! శ్రీరామచంద్రా! నీకు జయము.'' అని పల్కుచు భార్గవరాముడు తపోవనమునకు వెళ్లిపోయెను. ఇది గమనించి దుష్టులైన రాజులు మేము శ్రీరాముని అవమాన పఱచితిమి. అతడు మాపై ప్రతీకారమును తీర్చుకొనునేమో?''- అని భయపడి ఎక్కడి వారక్కడ గుట్టుచప్పుడుగాకుండ పాఱిపోయిరి. (చౌ॥ 1-4)

దో- దేవన్హ దీన్హీఁ(దుందుభీ, ప్రభు పర బరషహిఁ(ఫూల ।
హరషే పుర నర నారి సబ, మిటీ మోహమయ సూల ॥ 285 ॥

దేవతలు దుందుభులను మ్రోగించిరి, పుష్ప వృష్టిని గురిపించిరి. మిథిలాపురమునందలి ప్రజలు సంతోషించిరి. వారిమోహజనితబాధ తొలగిపోయెను. (దో॥ 285)

చౌ- అతి గహగహే బాజనే బాజే । సబహిఁ(మనోహర మంగల సాజే ॥
జూథ జూథ మిలి సుముఖి సునయనీఁ(। కరహిఁ(గాన కల కోకిలబయనీఁ(॥ 1 ॥
సుఖు బిదేహ కర బరని న జాఈ । జన్మదరిద్ర మనహుఁ(నిధి పాఈ ॥
బిగత త్రాస భఇ సీయ సుఖారీ । జను బిధు ఉదయఁ(చకోరకుమారీ ॥ 2 ॥
జనక కీన్హ కౌసికహి ప్రనామా । ప్రభు ప్రసాద ధను భంజేఉ రామా ॥
మొహి కృతకృత్య కీన్హ దుహుఁ(భాఈఁ(। అబ జో ఉచిత సో కహిఅ గోసాఈఁ(॥ 3 ॥
కహ ముని సును నరనాథ ప్రబీనా । రహా బిబాహు చాప ఆధీనా ॥
టూటతహీఁ(ధను భయఉ బిబాహూ । సుర నర నాగ బిదిత సబ కాహూ ॥ 4 ॥

నగరమున నగారాలు మ్రోగింపబడెను. మనోహరవస్తువులు ప్రదర్శింపబడెను. సుముఖులు, సునయనలు తమతమ కోకిలకంఠములతో సామూహికముగా కమ్మనిగీతములను గానముచేసిరి. జనకమహారాజుసంతోషమునకు అవధులు లేకుండెను. ఆయనకు గర్భదరిద్రునకు నిధులు దొరకినంత సంతోషము కలిగెను. సీతాదేవి భయము వీడి,

చంద్రునిజూచిన చకోరమువలె సంతసించెను. జనకమహారాజు విశ్వామిత్రునకు నమస్కరించి, ఇట్లు వచించెను. "మీ ఆశీర్వాదమువలననే శ్రీరామచంద్రుడు శివధనుర్భంగము గావించినాడు. ఈ సోదరులిద్దఱును నన్ను కృతార్థునిగాజేసిరి. స్వామీ! మీరు ఉచితమని భావించినదానినే చేయుడు." విశ్వామిత్రుడు పల్కెను. "ఓ రాజశిరోమణీ! వినుము. వివాహము ధనుర్భంగముపై ఆధారపడెను. కావున ధనుర్భంగమైనప్పుడే వివాహము ఐనది. దేవతలు, నాగులు, మానవులు అందఱును ఈ విషయమును ఎఱుగుదురు. (చౌ॥ 1-4)

దో- తదపి జాఇ తుమ్హ కరహు అబ, జథా బంస బ్యవహారు ।
బూఝి బిప్ర కులబృద్ధ గుర, బేద బిదిత ఆచారు ॥ 286 ॥

ఐనప్పటికిని నీవు మీవంశమర్యాదననుసరించి, బ్రాహ్మణులను, కులవృద్ధులను, మీ గురువర్యులగు శతానందులవారిని సంప్రదించి, వేదోక్తముగా ఆవివాహ మహోత్సవమును జరిపింపుము. (దో॥ 286)

జనకుడు దూతలద్వారా దశరథుని ఆహ్వానించుట

చౌ- దూత అవధపుర పఠవహు జాఈ । ఆనహిఁ నృప దసరథహి బోలాఈ ॥
ముదిత రాఉ కహి భలేహిఁ కృపాలా । పఠఏ దూత బోలి తేహి కాలా ॥ 1 ॥
బహురి మహాజన సకల బోలాఏ । ఆఇ సబన్హి సాదర సిర నాఏ ॥
హాట బాట మందిర సురబాసా । నగరు సఁవారహు చారిహుఁ పాసా ॥ 2 ॥
హరషి చలే నిజ నిజ గృహ ఆఏ । పుని పరిచారక బోలి పఠాఏ ॥
రచహు బిచిత్ర బితాన బనాఈ । సిర ధరి బచన చలే సచు పాఈ ॥ 3 ॥
పఠఏ బోలి గునీ తిన్హ నానా । జే బితాన బిధి కుసల సుజానా ॥
బిధిహి బంది తిన్హ కీన్హ అరంభా । బిరచే కనక కదలి కే ఖంభా ॥ 4 ॥

దశరథమహారాజును (సపరివారముగా) ఆహ్వానించి, ఇక్కడికి తీసికొనివచ్చుటకై అయోధ్యకు దూతలను పంపుము." జనక మహారాజు ప్రసన్నవదనుడై "ఓ కృపాళూ! చాల మంచిది" అని పలికి, వెంటనే దూతలను అయోధ్యకు పంపెను. తరువాత ఆహ్వానితులైన పురప్రముఖులు వచ్చి, సాదరముగా మహారాజునకు నమస్కరించిరి. "అంగడులు, వీధులు, భవనములు, దేవాలయములు, నగరము యొక్క నలువైపులను అలంకరింపుడు" అని వారినాజ్ఞాపించెను. వారు సంతోషముతో తమగృహములకు వెళ్లి పోయిరి. తనసేవకులను పిలిచి, అతడు "ఒక మనోహరమండపమును అత్యద్భుతముగా నిర్మింపచేసి అలంకరింపుడు." అని ఆజ్ఞయిచ్చెను. వారు నమ్రతతో ఆయనఆజ్ఞను ఔదలదాల్చిరి. వారు మండపనిర్మాణ శిల్పులను పిలిపించిరి. ఆ శిల్పులు బ్రహ్మదేవుని పూజించి, తమ పనులను ప్రారంభించిరి. మొదట బంగారు అరటి స్తంభములను సిద్ధపఱచిరి. (చౌ॥ 1-4)

దో- హరిత మనిన్హ కే పత్ర ఫల, పదుమరాగ కే ఫూల ।
రచనా దేఖి బిచిత్ర అతి, మను బిరంచి కర భూల ॥ 287 ॥

పచ్చలుపొదిగినపండ్లు, ఆకులతో, పద్మరాగ ఖచితమైన పూవులతో ఆ మండపము శోభిల్లుచుండెను. దాని రచనా వైచిత్రిని గాంచి విరించియు (బ్రహ్మయు) చకితుడాయెను. (దో॥ 287)

చౌ- బేను హరిత మనిమయ సబ కీన్హే। సరల సపరబ పరహిఁ నహిఁ చీన్హే ॥
కనక కలిత అహిబేలి బనాఈ। లఖి నహిఁ పరఇ సపరన సుహాఈ ॥ 1 ॥
తెహి కే రచి పచి బంధ బనాఏ। బిచ బిచ ముకుతా దామ సుహాఏ ॥
మానిక మరకత కులిస పిరోజా। చీరి కోరి పచి రచే సరోజా ॥ 2 ॥
కిఏ భృంగ బహురంగ బిహంగా। గుంజహిఁ కూజహిఁ పవన ప్రసంగా ॥
సుర ప్రతిమా ఖంభన గఢి కాఢీఁ। మంగల ద్రబ్య లిఏఁ సబ ఠాఢీఁ ॥ 3 ॥
చౌకేఁ భాఁతి అనేక పురాఈఁ। సింధుర మనిమయ సహజ సుహాఈఁ ॥

ముడులుగల సాధారణమైన వెదురులు పచ్చలతోడనే సిద్ధపఱచబడినవి. వాటిని చూచిన వారు అవి నిజముగా వెదురులేయని అందఱునుతలంచుచుండిరి. బంగారు తీగలతో గూడియున్న తమలపాకులను జూచి, అవి నిజమైన తమలపాకులని భ్రమపడుచుండిరి. ఈ లతలను ఒక దానితో మఱియొకదానిని పెన వైచి మరకతములను, పచ్చలను వజ్రములను చీల్చి, వేర్వేఱు ఆకారములలో కోసి ఎఱుపు, ఆకుపచ్చ, తెలుపు, పసుపురంగుల కమలములను సిద్ధపఱచిరి. వాటిపై తుమ్మెదలను, వేర్వేఱు పక్షులనుగూడ చెక్కిరి. గాలికి కదలినప్పుడు అవి ఝుంకారములను, కిలకిలారావములను చేయుచున్నవా? అనునట్లుండెను. ప్రాంగణమునందలిస్తంభములపై దేవతామూర్తులను శుభప్రదములైన వస్తువులతో చెక్కిరి. ముంగిళ్లలో అనేకరీతులచదరపుముగ్గులను వేసి, వాటి మధ్య గజముత్యములను బఱచిరి. (చౌ॥ 1-4)

దో- సౌరభ పల్లవ సుభగ సుఠి, కిఏ నీలమని కోరి।
హేమ బౌర మరకత ఘవరి, లసత పాటమయ డోరి ॥ 288 ॥

వారు అద్భుతమైన మామిడిఆకులను మణులతోను బంగారు, పచ్చలు పొదిగిన మామిడి పువ్వులను పట్టుదారములతో వ్రేలాడునట్లు అమర్చిరి. (దో॥ 288)

చౌ- రచే రుచిర బర బందనివారే। మనహుఁ మనోభవఁ ఫంద సఁవారే ॥
మంగల కలస అనేక బనాఏ। ధ్వజ పతాక పట చమర సుహాఏ ॥ 1 ॥
దీప మనోహర మనిమయ నానా। జాఇ న బరని బిచిత్ర బితానా ॥
జెహిఁ మండప దులహిని బైదేహీ। సో బరనై అసి మతి కబి కేహీ ॥ 2 ॥
దూలహు రాము రూప గున సాగర। సో బితాను తిహుఁ లోక ఉజాగర ॥
జనక భవన కై సోభా జైసీ। గృహ గృహ ప్రతి పుర దేఖిఅ తైసీ ॥ 3 ॥
జెహిఁ తెరహుతి తెహి సమయ నిహారీ। తెహి లఘు లగహిఁ భువన దస చారీ ॥
జో సంపదా నీచ గృహ సోహా। సో బిలోకి సురనాయక మోహా ॥ 4 ॥

అందమైనద్వారతోరణములను మన్మథుడే నిర్మించినాడాయన్నట్లు ఏర్పఱచిరి. అందు మంగళకలశములు, సుందరధ్వజపతాకములు, మనోజ్ఞములైనతెరలు, చూడముచ్చటగొల్పు చామరములు అలంకరింపబడినవి.

మణిఖచితములైన పెక్కుదీపములతో దేదీప్యమానముగానున్న ఆ మండపవైభవము వర్ణనాతీతము. జగన్మోహనాకారులైన సీతారాములు సర్వాలంకారములతో నవవధూవరులై కూర్చొనుటకు నిర్మింపబడుచున్న ఆ మండపశోభలను ఎవ్వరును వర్ణింపజాలరు. అది ముల్లోకములను మురిపింపజేయునదిగా ఉన్నది. జనక మహారాజుప్రాసాదముల వలెనే నగరములోని ఇతరహర్మ్యములు గూడ వివిధాలంకారములతో మిఱుమిట్లు గొల్పుచుండెను. రాజధానియగు మిథిలానగర శోభలముందు పదునాలుగులోకములశోభలుగూడ వెలవెలబోవు చుండెను. ఆ నగరమునందలి సాధారణపౌరుల గృహాలంకార వైభవములు ఇంద్రునకును అసూయను కల్గించుచుండెను. (చౌ॥ 1-4)

దో- బసఇ నగర జెహిఁ లచ్ఛి కరి, కపట నారి బర బేషు ।
తెహి పుర కై సోభా కహత, సకుచహిఁ సారద సేషు ॥ 289 ॥

సాక్షాల్లక్ష్మీదేవియే మానవకాంత(సీత)గా అవతరించి, నివసించు ఆ నగరశోభలను వర్ణించుటకు ఆ శారదా దేవికిగాని, ఆ ఆదిశేషునకు గాని, సాధ్యముగాకుండెను. (దో॥ 289)

చౌ- పహుఁచే దూత రామ పుర పావన । హరషే నగర బిలోకి సుహావన ॥
భూప ద్వార తిన్హ ఖబరి జనాఈ । దసరథ నృప సుని లిఏ బొలాఈ ॥ 1 ॥
కరి ప్రనాము తిన్హ పాతీ దీన్హీ । ముదిత మహీప ఆపు ఉఠి లీన్హీ ॥
బారి బిలోచన బాఁచత పాతీ । పులక గాత ఆఈ భరి ఛాతీ ॥ 2 ॥
రాము లఖను ఉర కర బర చీఠీ । రహి గఏ కహత న ఖాటీ మీఠీ ॥
పుని ధరి ధీర పత్రికా బాఁచీ । హరషీ సభా బాత సుని సాఁచీ ॥ 3 ॥
ఖేలత రహే తహాఁ సుధి పాఈ । ఆఏ భరతు సహిత హిత భాఈ ॥
పూఛత అతి సనేహఁ సకుచాఈ । తాత కహాఁ తేఁ పాతీ ఆఈ ॥ 4 ॥

జనకునిదూతలు అయోధ్యాపట్టణమును చేరిరి. వారు ఆ నగరశోభలను గాంచి, మిక్కిలి సంతసించిరి. రాజభవనద్వారముకడ నిల్చి, రాజునకు తమరాకను దెల్పిరి. రాజు వారిని లోనికి రప్పించెను. వారు ప్రభువునకు నమస్కరించి, ఆహ్వానపత్రికను అందించిరి. రాజు ప్రసన్నచిత్తుడై, స్వయముగా ఆ ఉత్తరమును అందుకొనెను. దానిని చదువుచున్నప్పుడు ఆయననేత్రములు ఆనందాశ్రువులతో నిండెను. తనువు పులకరించెను. హృదయము సంతోషముతో నిండెను. కోసలపతి హృదయములో శ్రీరామ లక్ష్మణులుండిరి. చేతులలో శుభాహ్వానపత్రికయుండెను. ప్రేమాధిక్యముతో దానిని చూచుచున్న ఆదశరథునికంఠము మూగపోయెను. తిన్నగా ఆతడు మనస్సును కుదుటబఱచుకొని, ఉత్తరమును చదివి, వినిపించెను. ఆ శుభవార్తలను విని, సభాసదులు ఆనందమును పట్టలేక పోయిరి. భరతుడు తన ప్రియ సోదరుడైన శత్రుఘ్నునితోడను, ఇతర మిత్రులతోడను ఆడుకొనుచుండెను. ఈ వార్త తెలియగనే పరుగెత్తుకొని వచ్చి, ప్రేమతో, సంకోచముతో "నాన్న గారూ! ఈ యుత్తరము ఎక్కడినుండి వచ్చినది?" అనియడిగెను. (చౌ॥ 1-4)

దో- కుసల ప్రానప్రియ బంధు దోఉ, అహహిఁ కహహు కెహిఁ దేస ।
సుని సనేహ సానే బచన, బాచీ బహురి నరేస ॥ 290 ॥

"ప్రాణములకంటెను ప్రియమైన నా సోదరులు ఇద్దఱును కుశలమా? వారు ఏ దేశములో ఉన్నారు? తెలుపుడు." ఈ ప్రేమపూరితవచనములను విని, రాజు ఆ ఉత్తరమును మఱల చదివి వినిపించెను. (దో॥ 290)

చౌ- సుని పాతీ పులకే దోఉ భ్రాతా। అధిక సనేహు సమాత న గాతా॥
ప్రీతి పునీత భరత కై దేఖీ। సకల సభాఁ సుఖు లహేఉ బిసేషీ ॥ 1 ॥
తబ నృప దూత నికట బైఠారే। మధుర మనోహర బచన ఉచారే॥
భైయా కహహు కుసల దోఉ బారే। తుమ్హ నీకేఁ నిజ నయన నిహారే ॥ 2 ॥
స్యామల గౌర ధరేఁ ధను భాథా। బయ కిసోర కౌసిక ముని సాథా॥
పహిచానహు తుమ్హ కహహు సుభాఊ। ప్రేమ బిబస పుని పుని కహ రాఊ ॥ 3 ॥
జా దిన తేఁ ముని గఏ లవాఈ। తబ తేఁ ఆజు సాఁచి సుధి పాఈ॥
కహహు బిదేహ కవన బిధి జానే। సుని ప్రియ బచన దూత ముసుకానే ॥ 4 ॥

ఆ ఉత్తరములోని విషయములనన్నింటిని విని, సోదరులిరువురును పులకితగాత్రులైరి. వారి ఆనందములకు అవధులు లేకుండెను. భరతునిపవిత్రప్రేమను తెలిసికొని, సదస్యులెల్లరును ఆనందపరవశులైరి. రాజు దూతలను తన యొద్ద కూర్చుండ బెట్టుకొని, వారితో "మిత్రులారా! నా గారాల బిడ్డలిద్దఱును కుశలమా? వారిని మీరు స్వయముగా చూచియుంటిరా?'' అని మృదుమధురముగా నడిగెను. "వారు శ్యామల గౌరవర్ణులు, ధనుర్బాణములను ధరించియున్నవారు, కిశోరావస్థలో ఉన్నవారు, విశ్వామిత్రునితో పాటు ఉన్నారు. మీరు వారిని గుర్తించియున్నచో వారిని గూర్చి తెలుపుడు.'' ఇట్లు రాజు ప్రేమ పూర్వకముగా పదే పదే వారిని అడిగెను. "విశ్వామిత్రుడు వారిని తనవెంట తీసికొని వెళ్లిన పిమ్మట నేడే వారిక్షేమసమాచారములు మాకు తెలిసినవి. జనకుడు వారిని ఎట్లు గుర్తించెను? తెల్పుడు.'' దశరథుని ఈ ప్రియవచనములను విని, దూతలు దరహాసముతో ప్రేమపూర్వకముగా ఇట్లు పలికిరి. (చౌ॥ 1-4)

దో- సునహు మహీపతి ముకుట మని, తుమ్హ సమ ధన్య న కోఉ।
రాము లఖను జిన్హ కే తనయ, బిస్వ బిభూషన దోఉ ॥ 291 ॥

ఓ రాజకులశిరోరత్నమా! వినుడు. విశ్వమునకే అలంకారప్రాయులైన రామలక్ష్మణులను కుమారులనుగా పొందిన మీవంటి భాగ్యశాలురు ఈలోకములో ఎవ్వరునూలేరు. (దో॥ 291)

చౌ- పూఛన జోగు న తనయ తుమ్హారే। పురుషసింఘ తిహు పుర ఉజిఆరే॥
జిన్హ కే జస ప్రతాప కేఁ ఆగే। ససి మలీన రబి సీతల లాగే ॥ 1 ॥
తిన్హ కహఁ కహిఅ నాథ కిమి చీన్హే। దేఖిఅ రబి కి దీప కర లీన్హే॥
సీయ స్వయంబర భూప అనేకా। సమిటే సుభట ఏక తేఁ ఏకా ॥ 2 ॥
సంభు సరాసను కాహుఁ న టారా। హారే సకల బీర బరిఆరా॥
తీని లోక మహఁ జే భటమానీ। సభ కై సకతి సంభు ధను భానీ ॥ 3 ॥

సకఇ ఉఠాఇ సరాసుర మేరూ । సోఉ హియఁ హారి గయఉ కరి ఫేరూ ॥
జెహిఁ కౌతుక సివసైలు ఉఠావా । సోఉ తెహి సభాఁ పరాభఉ పావా ॥ 4 ॥

పురుష సింహులును, విశ్వజ్యోతులును ఐన మీ కుమారులను గూర్చి అడుగనేల? వారికీర్తిశోభల ముందు చంద్రుడు వెలవెల బోవును. వారి ప్రతాపముముందు సూర్యుడు చల్లబడును. ప్రభూ! వారిని ఎట్లు గుర్తించితిరి? అని మీరు మమ్ము అడుగుచున్నారు. సూర్యుని జూచుటకు దివిటీ అవసరమా? సీతాస్వయంవరమునకు పెక్కుమందిరాజన్యులు విచ్చేసిరి. వారిలో ఒకరినిమించినవీరుడు మఱి యొకడు. కాని వారిలో ఎవ్వరును శివధనుస్సును కదిలింపలేక పోయిరి. ముల్లోకములలో వీరులమని విఱ్ఱవీగువారిఅభిమానములను శివధనుస్సు నిర్వీర్యముగావించెను. మేరుపర్వతమును ఎత్తిన బాణాసురుడును శివధనుస్సు ముందు తన ఓటమిని అంగీకరించి, దానికి ప్రదక్షిణమొనర్చి, వెడలి పోయెను. కైలాసమును ఎత్తిన రావణాసురుడుకూడా ఆ సభలో పరాజితుడాయెను. (చౌ॥ 1-4)

దో- తహఁ రామ రఘుబంసమని, సునిఅ మహా మహిపాల ।
భంజెఉ చాప ప్రయాస బిను, జిమి గజ పంకజ నాల ॥ 292 ॥

మహారాజా! వినుడు. "ఆ సమయమున రఘుకులమణియగు శ్రీరాముడు అవలీలగా ఆ శివధనుస్సును ఏనుగు తామరతూడునువలె విఱిచివేసెను. (దో॥ 292)

చౌ- సుని సరోష భృగునాయకు ఆఏ । బహుత భాఁతి తిన్హ ఆఁఖి దెఖాఏ ॥
దేఖి రామ బలు నిజ ధను దీన్హా । కరి బహు బినయ గవను బన కీన్హా ॥ 1 ॥
రాజన రాము అతులబల జైసేఁ । తేజ నిధాన లఖను పుని తైసేఁ ॥
కంపహిఁ భూప బిలోకత జాకేఁ । జిమి గజ హరి కిసోర కే తాకేఁ ॥ 2 ॥
దేవ దేఖి తవ బాలక దోఊ । అబ న ఆఁఖి తర ఆవత కోఊ ॥
దూత బచన రచనా ప్రియ లాగీ । ప్రేమ ప్రతాప బీర రస పాగీ ॥ 3 ॥
సభా సమేత రాఉ అనురాగే । దూతన్హ దేన నిఛావరి లాగే ॥
కహి అనీతి తే మూదహిఁ కానా । ధరము బిచారి సబహిఁ సుఖు మానా ॥ 4 ॥

అపూర్వమైన ధనుర్భంగటంకారమును విని, పరశురాముడు క్రోధముతో మిథిలకు విచ్చేసి, అనేక విధముల నిష్ఠురోక్తులాడెను. కడకు శ్రీరామచంద్రుని శక్తిసామర్థ్యములను దెలిసికొని, తనవిష్ణు ధనుస్సును గూడ ఆయనకు ఇచ్చివేసి, వినమ్రుడై తపోవనమునకు వెళ్లి పోయెను. శ్రీరాముడు అతులిత బలధాముడైనట్లే లక్ష్మణుడును మహా తేజస్సంపన్నుడు. ఆతని యొక్క తీవ్రములైన చూపులకు గుఱియైన రాజులు సింహకిశోరముచే చూడబడినఏనుగులవలె భయకంపితులైరి. మీ కుమారులను ఒక్కసారి చూచినంతమాత్రముననే వారు మాకనులలో శాశ్వతముగ నిలిచి పోయిరి. ఆ కనులలో ఇతరుల స్ఫురణకు చోటులేదు. వారి సౌందర్య తేజఃప్రతాపములముందు ఎవ్వరును సాటిరారు." ప్రేమ, ప్రతాపము, వీర రసములతో నిండిన ఆ దూతల పల్కులను విని, సభాసదులెల్లరును ఆనందించిరి. వారితోపాటు దశరథుడును ఆనందమగ్నుడై వారికి పెక్కు కానుకలను సమర్పింపబోయెను. వారు మాత్రము "ఇది యుచితముగాదు,

ధర్మవిరుద్ధము'' అనుచు అందులకు తమ వైముఖ్యమును ప్రకటించిరి. (కన్యాపక్షమువారు కానుకలను స్వీకరించుట సముచితము కాదుగదా!) వారి సౌశీల్యమును ధర్మవచనములను అచటి వారెల్లరును పొగడిరి. (చౌ॥ 1-4)

దో-తబ ఉఠి భూప బసిష్ఠ కహుఁ, దీన్హి పత్రికా జాఇ ।
కథా సునాఈ గురహి సబ, సాదర దూత బొలాఇ ॥ 293 ॥

పిదప రాజు తమగురువైన వసిష్ఠులవారి కడకేగి, ఆయనకు ఆహ్వానపత్రమును స్వయముగా సమర్పించెను. పిమ్మట దూతలను సాదరముగా పిలిపించెను. వారు భక్తి శ్రద్ధలతో గురువుగారికి సమస్త విషయములను వివరించిరి. (దూతల ద్వారా వినిపించుటలో రెండు ప్రత్యేకతలున్నవి. (1)తననుగూర్చిగాని, తన పుత్రులను గూర్చి గాని తాను స్వయముగా తెల్పుట పద్ధతి గాదు. (2) తన పుత్రులైన రామలక్ష్మణుల ప్రతాపములను గూర్చి మఱియొక సారి విని, ఆనందించుటకు ఆయనకు అవకాశము కలుగును.) (దో॥ 293)

చౌ-సుని బోలే గుర అతి సుఖు పాఈ । పున్య పురుష కహుఁ మహి సుఖ ఛాఈ ॥
జిమి సరితా సాగర మహుఁ జాహీఁ । జద్యపి తాహి కామనా నాహీఁ ॥ 1 ॥
తిమి సుఖ సంపతి బినహిఁ బొలాఏఁ । ధరమసీల పహిఁ జాహిఁ సుభాఏఁ ॥
తుమ్హ గుర బిప్ర ధేను సుర సేబీ । తసి పునీత కౌసల్యా దేబీ ॥ 2 ॥
సుకృతీ తుమ్హ సమాన జగ మాహీఁ । భయఉ న హై కోఉ హోనేఉ నాహీఁ ॥
తుమ్హ తే అధిక పున్య బడ కాకేఁ । రాజన రామ సరిస సుత జాకేఁ ॥ 3 ॥
బీర బినీత ధరమ బ్రత ధారీ । గున సాగర బర బాలక చారీ ॥
తుమ్హ కహుఁ సర్బ కాల కల్యానా । సజహు బరాత బజాఇ నిసానా ॥ 4 ॥

ఈ శుభసమాచారములకు సంతుష్టుడై వసిష్ఠుడు ఇట్లనెను. "పుణ్యపురుషులను ఎల్లెడలను సౌఖ్యమే వెన్నంటినడచుచుండును. సముద్రము కోరకున్నను నదులన్నియును ఆ సముద్రమునే చేరును. అట్లే సుఖసంపదలుగూడ ధర్మాత్ములయొద్దకు అయాచితముగనేవచ్చిచేరును. నీవలెనే కౌసల్యా దేవియు దేవతలకును, గురువులకును, బ్రాహ్మణులకును, గోవులకును భక్తితో సేవలు చేయును. ఆమె పవిత్రకార్యాచరణము ప్రశంసావహము. నీతో సమానుడైన పుణ్యాత్ముడు ఈ జగత్తులో 'న భూతో న భవిష్యతి'. రాజా! రామునివంటి పుత్రునిగన్న నీకంటెను పుణ్యపురుషుడెవడుండును? నీ నలుగురు కుమారులును వీరులు, వినయ శీలురు, ధర్మవ్రతులు, సద్గుణసముద్రులు, ఉత్తములు. నీకెల్లప్పుడును శుభమే జరుగును. కావున దుందుభి నాదములతో వివాహప్రయాణములకు శీఘ్రముగా సిద్ధమగుము. (చౌ॥ 1-4)

దో-చలహు బేగి సుని గుర బచన, భలేహిఁ నాథ సిరు నాఇ ।
భూపతి గవనే భవన తబ, దూతన్హ బాసు దెవాఇ ॥ 294 ॥

శీఘ్రముగా బయలుదేఱుము. "అను వసిష్ఠుని ఆదేశమును విని, దశరథుడు "ప్రభూ! అట్లే కానిండు'' అని పలికి, నమస్కరించి, దూతలకు విడిదిని ఏర్పఱచి, నిజ మందిరమునకు అరిగెను. (దో॥ 294)

చౌ- రాజా సబు రనివాస బొలాఈ। జనక పత్రికా బాచి సునాఈ ॥
సుని సందేసు సకల హరషానీం। అపర కథా సబ భూప బఖానీం ॥ 1 ॥
ప్రేమ ప్రఫుల్లిత రాజహిం రానీ। మనహుం సిఖిని సుని బారిద బానీ ॥
ముదిత అసీస దేహిం గుర నారీం। అతి ఆనంద మగన మహతారీం ॥ 2 ॥
లేహిం పరస్పర అతి ప్రియ పాతీ। హృదయం లగాఇ జుడావహిం ఛాతీ ॥
రామ లఖన కై కీరతి కరనీ। బారహిం బార భూపబర బరనీ ॥ 3 ॥
ముని ప్రసాదు కహి ద్వార సిధాఏ। రానిన్హ తబ మహిదేవ బొలాఏ ॥
దిఏ దాన ఆనంద సమేతా। చలే బిప్రబర ఆసిష దేతా ॥ 4 ॥

దశరథుడు రాణులనందఱిని పిలిచి, జనకుని ఉత్తరమును చదివివినిపించెను. వారందఱును ఆ శుభవార్తకు అమితానందమునందిరి. తాను దూతలద్వారా విన్న విషయములను అన్నింటిని రాజు స్వయముగా వారికి తెలిపెను. మేఘగర్జనలకు నెమళ్లవలె రాణులెల్లరు పరమానందభరితలైరి. గురుపత్ని, పెద్దముత్తైదువలు అందఱును ఆశీర్వచనములను పలికిరి. తల్లులు అత్యంతము ఆనందించిరి. వారు అత్యంతప్రియమైన ఆ ఉత్తరమును ఒకరితరువాత మఱియొకరు తీసికొని, దానిని తమ హృదయములకు హత్తుకొని ప్రశాంతతను బొందిరి. ఇతరులచే ప్రశంసింపబడిన రామలక్ష్మణులకీర్తి ప్రతాపములను రాజశ్రేష్ఠుడైన దశరథుడును పదే పదే మెచ్చుకొనెను. “ఇదియంతయు మునీశ్వరుల కృప”- అనిపలుకుచు తన మందిరమునకు వెళ్లెను. రాణులు బ్రాహ్మణులకు ఆనందముతో అనేక దానములనొసంగిరి. వారు ఆశీర్వదించి వెళ్లిరి. (చౌ॥ 1-4)

సో- జాచక లిఏ హంకారి, దీన్హి నిఛావరి కోటి బిధి।
చిరు జీవహుం సుత చారి, చక్రబర్తి దసరత్థ కే ॥ 295 ॥

పిమ్మట రాణులు అర్థులకు (వస్త్రములు మొదలగు) అనేక విధములైన కానుకలను ఇచ్చిరి. “దశరథ మహారాజుగారి నలుగురు కుమారులును కలకాలము వర్ధిల్లుదురుగాక” - (సో॥ 295)

చౌ- కహత చలే పహిరేం పట నానా। హరషి హనే గహగహే నిసానా ॥
సమాచార సబ లోగన్హ పాఏ। లాగే ఘర ఘర హోన బధాఏ ॥ 1 ॥
భువన చారి దస భరా ఉఛాహూ। జనకసుతా రఘుబీర బిఆహూ ॥
సుని సుభ కథా లోగ అనురాగే। మగ గృహ గలీం సంవారన లాగే ॥ 2 ॥
జద్యపి అవధ సదైవ సుహావని। రామ పురీ మంగలమయ పావని ॥
తదపి ప్రీతి కై ప్రీతి సుహాఈ। మంగల రచనా రచీ బనాఈ ॥ 3 ॥
ధ్వజ పతాక పట చామర చారూ। ఛావా పరమ బిచిత్ర బజారూ ॥
కనక కలస తోరన మనిజాలా। హరద దూబ దధి అచ్ఛత మాలా ॥ 4 ॥

అనిపలుకుచు వారు నానావిధములైన నూతన వస్త్రములను ధరించి, ఆనందముతో వెడలిపోయిరి. నగారాలు మ్రోగినవి. ఈ శుభవార్త జనులందఱిలో వ్యాపింపగనే ఇంటింటా పండుగవాతావరణము విలసిల్లెను. శ్రీ సీతారాముల

వివాహవార్త చతుర్దశభువనములయందును ఆనందోత్సాహములను వెల్లివిరియ జేసెను. ప్రజలు ప్రేమార్ద్రహృదయములతో తమగృహములను, పురవీధులను అలంకరింప సాగిరి. శ్రీరాముని పవిత్రజన్మస్థానమగుటచే సహజముగనే మనోహరమైన అయోధ్యను ప్రజలు ప్రీతితో ఇంకను అందముగా అలంకరించిరి. పురవీధులు, అంగడులు, ధ్వజపతాకములతో, తోరణములతో, తెరలతో, మనోహరములైన చామరములతో అలరారెను. బంగారుకలశములతో విజయద్వారములతో, మణులతోరణములతో పసుపు,పెఱుగు, అక్షతలు, గరిక, పూలమాలలతో గృహములు అలంకరింపబడెను. (చౌ॥ 1-4)

దో-మంగలమయ నిజ నిజ భవన, లోగన్హ రచే బనాఇ।
బీథీం సీంచీం చతురసమ, చౌకేం చారు పురాఇ॥ 296॥

ఈ విధముగా పౌరులందఱును తమతమ ఇండ్లను మంగళకరముగా అలంకరించిరి. వీధులన్నింటను ప్రాంగణములయందును, లోగిళ్లలోను, చతురసమ (చందనము, కేసరి, కస్తూరి, కర్పూరము) సుగంధ ద్రవ్యములతో కలయంపి చల్లబడెను. ద్వారములన్నియు అందముగా అలంకరింప బడెను. రంగవల్లులు తీర్చబడెను.
(దో॥ 296)

చౌ-జహఁ తహఁ జూథ జూథ మిలి భామిని। సజి నవ సప్త సకల దుతి దామిని॥
బిధుబదనీం మృగ సావక లోచని। నిజ సరూప రతి మాను బిమోచని॥ 1॥
గావహిం మంగల మంజుల బానీం। సుని కలరవ కలకంఠి లజానీం॥
భూప భవన కిమి జాఇ బఖానా। బిస్వ బిమోహన రచేఉ బితానా॥ 2॥
మంగల ద్రబ్య మనోహర నానా। రాజత బాజత బిపుల నిసానా॥
కతహుం బిరిద బందీ ఉచ్చరహీం। కతహుం బేద ధుని భూసుర కరహీం॥ 3॥
గావహిం సుందరి మంగల గీతా। లై లై నాము రాము అరు సీతా॥
బహుత ఉఛాహు భవను అతి థోరా। మానహుం ఉమగి చలా చహు ఓరా॥ 4॥

విద్యుల్లతలవలె ప్రకాశించుచంద్రముఖులు, హరిణేక్షణలు, అందమున రతీదేవిని మించినయువతీ లలామలు గుంపులు గూడి పదునాఱు విధములగు అలంకరణములను చేసికొని, మంజుల మనోహర స్వరములతో మంగళగీతములను ఆలపించుచుండిరి. వారి మధురస్వరములు కోయిలలను గూడ తలవంచుకొనునట్లు చేయుచుండెను. రాజ భవనములరామణీయకములను వర్ణించుటకెవరితరము? అచట విశ్వమునే ముగ్ధమోహనముగావించు సుందర మండపము ఏర్పఱచబడినది. మంగళకరములైన వస్తువులు ప్రదర్శింపబడెను. నగారాలు మ్రోగింపబడెను. వందిమాగధులు బిరుదావళులను పలుకుచుండిరి. బ్రాహ్మణులు వేదములను పఠించుచుండిరి. రూపవతులైన స్త్రీలు సీతారాముల పేర్లతో మంగళ గీతములను గానముచేయుచుండిరి. భవనము చిన్నదై ఉత్సాహము అధికమై నలుదిశల పొంగి ప్రవహించు చుండెను. (చౌ॥ 1-4)

దో-సోభా దసరథ భవన కఇ, కో కబి బరనై పార।
జహాం సకల సుర సీస మని, రామ లీన్హ అవతార॥ 297॥

సమస్తదేవతాశిరోమణియైన శ్రీరాముడు అవతరించిన ఆ దశరథమహారాజుభవనవైభవమును ఏ కవి వర్ణింపగలడు? (దో॥ 297)

దశరథుడు సపరివారముగా పెండ్లికి తరలుట

చౌ- భూప భరత పుని లిఏ బొలాఈ। హయ గయ స్యందన సాజహు జాఈ ॥
చలహు బేగి రఘుబీర బరాతా। సునత పులక పూరే దొఉ భ్రాతా ॥ 1 ॥
భరత సకల సాహనీ బొలాఏ। ఆయసు దీన్హ ముదిత ఉఠి ధాఏ ॥
రచి రుచి జీన తురగ తిన్హ సాజే। బరన బరన బర బాజి బిరాజే ॥ 2 ॥
సుభగ సకల సుఠి చంచల కరనీ। అయ ఇవ జరత ధరత పగ ధరనీ ॥
నానా జాతి న జాహిఁ బఖానే। నిదరి పవను జను చహత ఉడానే ॥ 3 ॥
తిన్హ సబ ఛయల భఏ అసవారా। భరత సరిస బయ రాజకుమారా ॥
సబ సుందర సబ భూషనధారీ। కర సర చాప తూన కటి భారీ ॥ 4 ॥

దశరథమహారాజు భరతుని పిలిచి "నీవు వెళ్లి, గుఱ్ఱములను, ఏనుగులను, రథములను అలంకరింప జేయుము. శీఘ్రముగా శ్రీరామునివివాహమునకు ఊరేగింపుగా వెళ్లవలెను.'' అని ఆజ్ఞాపించెను. భరతశత్రుఘ్నులు ఇరువురును పులకితగాత్రులైరి. భరతుడు అశ్వశాలలఅధ్యక్షులను పిలిపించి, వారికి తగుసూచనలను ఇచ్చెను. వారు ప్రసన్నులై వెంటనే వెళ్లి, అందములొలుకు జీనులతో గుఱ్ఱములను అలంకరించిరి. వివిధ వర్ణములతో ఆ హయములు శోభిల్లుచుండెను. గుఱ్ఱములన్నియును అతిసుందరములైనవి. శీఘ్రగమనములు గలవి. కాలుచున్న ఇనుముపై నడచుచున్నవా యనునట్లు అవి భూమిపై వెళ్లుచుండెను. వేర్వేఱుజాతులకుచెందిన ఆ యశ్వములు వాయువేగమునుమించి పరుగిడగలవు. భరతునకు సమవయస్కులైన రాకుమారులు ఆ గుఱ్ఱములను అధిరోహించిరి. వారు నానా విధభూషణాలంకృతులై, ధనుర్బాణములను చేతబట్టి, నడుములకు తూణీరములను ధరించి శోభిల్లుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఛరే ఛబీలే ఛయల సబ, సూర సుజాన నబీన।
జుగ పదచర అసవార ప్రతి, జే అసికలా ప్రబీన ॥ 298 ॥

వారందఱును నవయువకులు, చతురులు, యుద్ధనిపుణులు. ప్రతిరౌతుప్రక్కన కత్తి యుద్ధములో ఆరితేఱిన పాదచారులు ఇద్దఱేసి యుండిరి. (దో॥ 298)

చౌ- బాఁధేఁ బిరద బీర రన గాఢే। నికసి భఏ పుర బాహెర ఠాఢే ॥
ఫేరహిఁ చతుర తురగ గతి నానా। హరషహిఁ సుని సుని పనవ నిసానా ॥ 1 ॥
రథ సారథిన్హ బిచిత్ర బనాఏ। ధ్వజ పతాక మని భూషన లాఏ ॥
చవఁర చారు కింకిని ధుని కరహీఁ। భాను జాన సోభా అపహరహీఁ ॥ 2 ॥
సావఁకరన అగనిత హయ హోతే। తే తిన్హ రథన్హ సారథిన్హ జోతే ॥
సుందర సకల అలంకృత సోహే। జిన్హహి బిలోకత ముని మన మోహే ॥ 3 ॥

జే జల చలహిఁ థలహి కీ నాఈఁ । టాప న బూడ బేగ అధికాఈఁ ॥
అస్త్ర సస్త్ర సబు సాజు బనాఈ। రథీ సారథిన్హ లిఏ బోలాఈ ॥ 4 ॥

రణధీరులు, వీరులు గుఱ్ఱములనెక్కి నగరమువెలుపల నిలిచిరి. కుశలురైన రౌతులు తమ హయములను వివిధగమనరీతులలో నడిపించిరి. డోలు, నగారాలమ్రోతలను విని సంతసించిరి. రథసారథులు ధ్వజపతాకములతోను, మణులతోను, భూషణములతోను రథములను అలంకరించిరి. ఛత్రచామరములతోడను, గంటలతోడను సమలంకృతములైన ఆ రథములు సూర్యరథమును మించి ప్రకాశించుచుండెను. యజ్ఞవేదికనుండి ఆవిర్భవించిన అసంఖ్యాకములైన శ్యామకర్ణశోభితములైన దివ్యాశ్వములు ఆ రథములకు కట్టబడెను. వాటి రూపరేఖావిలాసములు మునీశ్వరులమనసులనుగూడ దోచుకొనుచుండెను. అవి నేలమీదవలెనే నీటిమీదగూడ వేగముగా సాగిపోగలవు. అవి నీటిపై పరుగులుదీయునపుడు వేగకారణముగా వాటి గిట్టలుగూడ తడువవు. రథములను అస్త్రశస్త్రములతో అమర్చిన పిదప సారథులు రథికులను పిలిచిరి. (చౌ॥ 1-4)

దో- చఢి చఢి రథ బాహెర నగర, లాగీ జురన బరాత ।
హోత సగున సుందర సబహి, జో జెహి కారజ జాత ॥ 299 ॥

రథికులు రథములను అధిరోహించి, పెండ్లియూరేగింపునకై నగరమువెలుపల గుమిగూడిరి. అందఱికిని శుభశకునములే ఎదురగుచుండెను. (దో॥ 299)

చౌ- కలిత కరిబరన్హి పరీఁ అంబారీఁ । కహి న జాహిఁ జెహి భాఁతి సఁవారీఁ ॥
చలే మత్త గజ ఘంట బిరాజీ। మనహుఁ సుభగ సావన ఘన రాజీ ॥ 1 ॥
బాహన అపర అనేక బిధానా। సిబికా సుభగ సుఖాసన జానా ॥
తిన్హ చఢి చలే బిప్రబర బృందా । జను తను ధరేఁ సకల శ్రుతి ఛందా ॥ 2 ॥
మాగధ సూత బంది గునగాయక। చలే జాన చఢి జో జెహి లాయక ॥
బేసర ఊఁట బృషభ బహు జాతీ। చలే బస్తు భరి అగనిత భాఁతీ ॥ 3 ॥
కోటిన్హ కాఁవరి చలే కహారా। బిబిధ బస్తు కో బరనై పారా ॥
చలే సకల సేవక సముదాఈ। నిజ నిజ సాజు సమాజు బనాఈ ॥ 4 ॥

సమున్నతములైన భద్రగజములపై అందమైనఅంబారీలు అమర్చబడెను. మదపుటేనుగులు ఘంటానాదములతో వీనులవిందుగావించుచు శ్రావణమేఘములవలె కదలుచుండెను. పల్లకీలు, చిన్న చిన్న రథములు మొదలగు వాహనములలో వేదమూర్తులైన బ్రాహ్మణులు ప్రయాణమైరి. వందిమాగధులు, సూతులు భట్రాజులు తగు వాహనముల నెక్కిరి. వివిధ వస్తువులను ఒంటెలపై, ఎడ్లపై కంచరగాడిదలపై వేసిరి. పాదచారులు మఱికొన్నివస్తువులను మోయుచు ముందుకు సాగుచుండిరి. సేవకులందఱును తమతమపరికరములను తీసికొని గుంపులు గుంపులుగా నడుచుచుండిరి. (చౌ॥ 1-4)

దో- సబ కేఁ ఉర నిర్భర హరషు, పూరిత పులక సరీర।
కబహిఁ దేఖిబే నయన భరి, రాము లఖను దోఉ బీర ॥ 300 ॥

అందఱిహృదయములును అపారమైనఆనందముతో నిండియుండెను. వారితనువులు పులకరించెను. శ్రీరామలక్ష్మణులను కన్నులార ఎపుడు కాంచగలము? అని అందఱును ఉవ్విళ్లూరుచుండిరి (దో॥ 300)

చౌ- గరజహిఁ గజ ఘంటా ధుని ఘోరా। రథ రవ బాజి హింస చహు ఓరా ॥
నిదరి ఘనహి ఘుర్మ్మరహిఁ నిసానా। నిజ పరాఇ కఛు సునిఅ న కానా ॥ 1 ॥
మహా భీర భూపతి కే ద్వారేఁ । రజ హోఇ జాఇ పషాన పబారేఁ ॥
చఢీ అటారిన్హ దేఖహిఁ నారీఁ। లిఏఁ ఆరతీ మంగల థారీఁ ॥ 2 ॥
గావహిఁ గీత మనోహర నానా। అతి ఆనందు న జాఇ బఖానా ॥
తబ సుమంత్ర దుఇ స్యందన సాజీ। జోతే రబి హయ నిందక బాజీ ॥ 3 ॥
దౌఉ రథ రుచిర భూప పహిఁ ఆనే। నహిఁ సారద పహిఁ జాహిఁ బఖానే ॥
రాజ సమాజు ఏక రథ సాజా। దూసర తేజ పుంజ అతి భ్రాజా ॥ 4 ॥

ఏనుగులఘీంకారములు, వాటిఘంటారవములు, రథచక్రములసవ్వడులు, గుఱ్ఱముల సకిలింపులు, నగారాల మ్రోతలు- ఇవి యన్నియు మేఘగర్జనలనుగూడ మించిపోయెను. ఒకరి మాటలు మఱియొకరికి వినబడకుండెను. దశరథ మహారాజుభవనముముందఱ ఇసుకవేస్తే రాలనంతగా జనులు గుమిగూడి యుండిరి. స్త్రీలు అట్టాలికలపైనుండి హారతి పళ్లెములను చేబూని, ఊరేగింపునకై ఎదురు చూచుచుండిరి. మఱియు వారు మనోజ్ఞముగా పాటలు పాడుచుండిరి. వారియానందమునకు అవధియే లేకుండెను. దశరథునకు మిక్కిలి ఆంతరంగికుడైన సుమంత్రుడు వేగములో సూర్యరథాశ్వములను గూడ మించునట్టి గుఱ్ఱములను పూన్చి, రెండు రథములను సిద్ధపఱచెను. ఆ సుందరరథములను రాజుకడకు తీసికొని వచ్చెను. ఆ రథముల యొక్క అందచందములు వర్ణనాతీతములు. ఒక రథములో రాజుగారి సంబారములు ఉంచబడెను. మఱియొక రథము తేజఃపుంజమై శోభాయమానముగా ఉండెను. (చౌ॥ 1-4)

దో- తెహిఁ రథ రుచిర బసిష్ఠ కహుఁ, హరషి చఢాఇ నరేసు ।
ఆపు చఢెఉ స్యందన సుమిరి, హర గుర గౌరి గనేసు ॥ 301 ॥

ఈ సుందరరథముపై రాజు తమకులగురువైన వసిష్ఠుని హర్షముతో ఆసీనుని జేసెను. పిమ్మట శివుని, తన గురువగు వసిష్ఠుని, గౌరిగణేశులను మనస్సులో ధ్యానించి, దశరథుడు మఱియొక రథముపై నెక్కెను. (దో॥ 301)

చౌ- సహిత బసిష్ఠ సోహ నృప కైసేఁ। సుర గుర సంగ పురందర జైసేఁ ॥
కరి కుల రీతి బేద బిధి రాఊ। దేఖి సబహి సబ భాఁతి బనాఊ ॥ 1 ॥
సుమిరి రాము గుర ఆయసు పాఈ। చలే మహీపతి సంఖ బజాఈ ॥
హరషే బిబుధ బిలోకి బరాతా। బరషహిఁ సుమన సుమంగల దాతా ॥ 2 ॥
భయఉ కోలాహల హయ గయ గాజే। బ్యోమ బరాత బాజనే బాజే ॥
సుర నర నారి సుమంగల గాఈఁ। సరస రాగ బాజహిఁ సహనాఈఁ ॥ 3 ॥

ఘంట ఘంటి ధుని బరని న జాహీం। సరవ కరహిం పాఇక ఫహరాహీం ॥
కరహిం బిదూషక కౌతుక నానా। హాస కుసల కల గాన సుజానా ॥ 4 ॥

సురగురువగు బృహస్పతితోగూడిన ఇంద్రునివలె దశరథుడు వసిష్ఠునితోగూడి ఒప్పాఱెను. వంశానుగతములైన వేదోక్తవిధులన్నియును నెఱవేర్పబడెను. అందఱును ప్రయాణమునకవసరమైన సామగ్రితో బయలుదేఱిరి. దశరథమహారాజు శ్రీరామచంద్రుని తలంచుకొనుచు వసిష్ఠునిఆజ్ఞలతో శంఖారావములతో ముందునకు సాగెను. ఈ పెండ్లి యూరేగింపును జూచి, దేవతలుగూడ ప్రసన్నులైరి. తమశుభాశీస్సులతో, పూలవానలను కురిపించిరి. అశ్వహేషలతో, గజఘీంకృతులతో, వాద్యఘోషలతో భూమ్యాకాశములు మాఱుమ్రోగుచుండెను. ఆకాశమున దేవాంగనలును, పుడమిపై మానవభామినులును మంగళగీతములను మధురముగా ఆలపించుచుండిరి. మంగళవాద్యములు మ్రోగుచుండెను. చిఱుగంటల సవ్వడులు, మహాఘంటానాదములు మిళితములై మిన్ను ముట్టెను. కొందఱు పాదచారులు గాలిలోనికెగిరి, పెక్కువిధములగు నృత్యవిన్యాసములను గావించిరి. విదూషకులు హాస్యోక్తులను పలుకుచుండిరి. కొందఱు వినోద గీతములను గానము చేయుచుండిరి. (చౌ॥ 1-4)

దో- తురగ నచావహిం కుఅఁర బర, అకని మృదంగ నిసాన।
నాగర నట చితవహిం చకిత, డగహిం న తాల బంధాన ॥ 302 ॥

స్ఫురద్రూపులైన రాజకుమారులు మృదంగాదివాద్యములలయలకు అనుగుణముగా గుఱ్ఱములతో నాట్యవిన్యాసములు చేయించిరి. ఏ మాత్రమూ తాళగతులుతప్పని వాటినృత్యభంగిమలను గాంచి నర్తకులు ఆశ్చర్యపడిరి. (దో॥ 302)

చౌ- బనఇ న బరనత బనీ బరాతా। హోహిం సగున సుందర సుభదాతా ॥
చారా చాషు బామ దిసి లేఈ। మనహుఁ సకల మంగల కహి దేఈ ॥ 1 ॥
దాహిన కాగ సుఖేత సుహావా। నకుల దరసు సబ కాహూఁ పావా ॥
సానుకూల బహ త్రిబిధ బయారీ। సఘట సబాల ఆవ బర నారీ ॥ 2 ॥
లోవా ఫిరి ఫిరి దరసు దెఖావా। సురభీ సనముఖ సిసుహి పిఆవా ॥
మృగమాలా ఫిరి దాహిని ఆఈ। మంగల గన జను దీన్హి దెఖాఈ ॥ 3 ॥
ఛేమకరీ కహ ఛేమ బిసేషీ। స్యామా బామ సుతరు పర దేఖీ ॥
సనముఖ ఆయఉ దధి అరు మీనా। కర పుస్తక దుఇ బిప్ర ప్రబీనా ॥ 4 ॥

పెండ్లిఊరేగింపువైభవము వర్ణింపనలవిగానిది. అన్నియు శుభశకునములే కలుగుచుండెను. నీలకంఠపక్షి ఆహారమునుగొని ఎడమవైపునుండి ఎగురుచు పోవుచుండెను. కుడివైపునగల పంటపొలాలలో కాకి, ముంగిస కనబడెను. శీతలమందసుగంధిలవాయువులు అనుకూలముగా వీచుచుండెను. ముత్తైదువలు బుజములపై నిండుకుండలతోడను, చంకనపసిపిల్లలతోడను ఎదురైరి. ఒక నక్క పెక్కుపర్యాయములు కనబడెను. తనదూడకు పాలిచ్చుచున్న ఆవు కనబడెను. జింకలగుంపు ఎడమనుండి కుడివైపునకు పరుగెత్తెను. శుభసూచకముగా ఒకతెల్లనిపాలపిట్ట కనవచ్చెను. చెట్టుపైనొకశ్యామపక్షి గోచరమయ్యెను. ఒకడు పెఱుగును చేతులలో పట్టుకొని ఎదురుగా వచ్చెను. సరోవరమున

ఎగురుచున్న చేపలు కనవచ్చెను. విద్వాంసులైన ఇద్దఱు బ్రాహ్మణులు తమ చేతులలో పుస్తకములను ఉంచుకొని ఎదురైరి. (చౌ॥ 1-4)

దో- మంగలమయ కల్యానమయ, అభిమత ఫల దాతార।
జను సబ సాచే హోన హిత, భఏ సగున ఏక బార ॥ 303 ॥

మంగళమయములు, కల్యాణప్రదములు, వాంఛితఫలదాయకములు ఐన శకునములు కొల్లలుగా పొడసూపెను. (దో॥ 303)

చౌ- మంగల సగున సుగమ సబ తాకేఁ। సగున బ్రహ్మ సుందర సుత జాకేఁ ॥
రామ సరిస బరు దులహిని సీతా। సమధీ దసరథు జనకు పునీతా ॥ 1 ॥
సుని అస బ్యాహు సగున సబ నాచే। అబ కీన్హే బిరంచి హమ సాఁచే ॥
ఏహి బిధి కీన్హ బరాత పయానా। హయ గయ గాజహిఁ హనే నిసానా ॥ 2 ॥
ఆవత జాని భానుకుల కేతూ। సరితన్హి జనక బఁధాఏ సేతూ ॥
బీచ బీచ బర బాస బనాఏ। సురపుర సరిస సంపదా ఛాఏ ॥ 3 ॥
అసన సయన బర బసన సుహాఏ। పావహిఁ సబ నిజ నిజ మన భాఏ ॥
నిత నూతన సుఖ లఖి అనుకూలే। సకల బరాతిన్హ మందిర భూలే ॥ 4 ॥

సగుణబ్రహ్మయేకుమారుడుగాగల దశరథునకు శకునములన్నియును శుభప్రదములేయగును. సీతారాములు వధూవరులుగా, దశరథజనకులు వియ్యంకులుగాగల వివాహమహోత్సవమునందు శుభశకునములన్నియును నాట్యములు సేయుచు బ్రహ్మ తమజన్మలను సఫలమొనర్చెనని ఘోషించినవి. ఈ విధముగా గుఱ్ఱములసకిలింపులు, ఏనుగుల బృంహితములు, నగారాల ఢాంకారములు మొదలగు వాటి మధ్య ఆ ఊరేగింపు పురోగమించుచుండెను. సూర్యవంశ శ్రేష్ఠుడైన దశరథుడు వచ్చుచున్నాడని విని జనకుడు దారిలోని నదులన్నింటిపైనను వంతెనలను నిర్మింపజేసెను. త్రోవలో విడిదికి సురలోక భవనములను క్రిందుపఱచు విశ్రాంతిగృహములను ఏర్పాటుచేసెను. అందు వరునిపక్షమువారికి మనోవాంఛితములైన భోజనపదార్థములను, పరుపులను, వస్త్రములను సమకూర్చెను. తమ మనోనుకూలములైన నూతనసుఖసౌకర్యములను జూచి, ఆ పెండ్లివారు తమఇండ్లనుగూడ మఱచి పోవుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఆవత జాని బరాత బర, సుని గహగహే నిసాన।
సజి గజ రథ పదచర తురగ, లేన చలే అగవాన ॥ 304 ॥

నగారాలమ్రోతలు చెవినబడగానే వరునిపక్షమువారిఊరేగింపు నగరమును సమీపించు చున్నదని తెలిసికొని, వారిస్వాగతసత్కారములకై జనకుని పరివారములు రథగజతురగ పదాతులతో బయలుదేఱెను. (దో॥ 304)

(మాసపారాయణము-పదియవ విరామము)

పెండ్లివారికి స్వాగత మర్యాదలు

చౌ- కనక కలస భరి కోపర థారా। భాజన లలిత అనేక ప్రకారా ॥
భరే సుధాసమ సబ పకవానే। నానా భాఁతి న జాహిఁ బఖానే ॥ 1 ॥
ఫల అనేక బర బస్తు సుహాఈఁ। హరషి భేఁట హిత భూప పఠాఈఁ ॥
భూషన బసన మహామని నానా। ఖగ మృగ హయ గయ బహుబిధి జానా ॥ 2 ॥
మంగల సగున సుగంధ సుహాఏ। బహుత భాఁతి మహిపాల పఠాఏ ॥
దధి చిఉరా ఉపహార అపారా। భరి భరి కాఁవరి చలే కహారా ॥ 3 ॥
అగవానన్హ జబ దీఖి బరాతా। ఉర ఆనందు పులక భర గాతా ॥
దేఖి బనావ సహిత అగవానా। ముదిత బరాతిన్హ హనే నిసానా ॥ 4 ॥

పాలు, పానకము, నీరు చల్లని పానీయములు మొదలగువాటితో నింపిన బంగారుపాత్రలు, నానా విధములైన అమృతతుల్యములైన పక్వాన్నములతో నిండిన పళ్లెములు, వివిధములైన ఫలములు, అందమైనవస్తువులు జనకుడు సంతోషముతో వారిఆతిథ్యమునకై సమకూర్చెను. ఆభరణములను, వస్త్రములను, అమూల్యరత్నములను, పక్షులను, ఏనుగులను, జింకలను, గుఱ్ఱములను, అనేక వాహనములను, సుగంధమంగళద్రవ్యములను, శుభశకునములుగా భావింపబడు పెక్కువస్తువులను జనకమహారాజు వారికి పంపెను. సేవకులు పెఱుగులు, అటుకులు, అసంఖ్యాకములైన ఉపాహారములను కావళ్లలో వరుసలుగట్టి మోసికొనివచ్చిరి. ఆహ్వానసంఘుసభ్యులు ఆ ఊరేగింపును గాంచి, అపరిమితానందము నొందిరి. వారి శరీరములు రోమాంచితములాయెను. వారిని చూచి, వరునిపక్షమువారు సంతోషముతో నగారాలను మ్రోగించిరి. (చౌ॥ 1-4)

దో- హరషి పరసపర మిలన హిత, కఛుక చలే బగమేల ।
జను ఆనంద సముద్ర దుఇ, మిలత బిహాఇ సుబేల ॥ 305 ॥

ఇరుపక్షములనుండి కొందఱు సంతోషమును పట్టలేక ఎదుటివారిని కలిసికొనుటకు పరుగులు దీసిరి. రెండుపక్షములవారును, రెండు ఆనంద సముద్రములు తమహద్దులను దాటి కలియుచున్నవాయనునట్లు కలిసిరి. (దో॥ 305)

చౌ- బరషి సుమన సుర సుందరి గావహిఁ। ముదిత దేవ దుందుభీఁ బజావహిఁ ॥
బస్తు సకల రాఖీఁ నృప ఆగేఁ। బినయ కీన్హి తిన్హ అతి అనురాగేఁ ॥ 1 ॥
ప్రేమ సమేత రాయఁ సబు లీన్హా। భై బకసీస జాచకన్హి దీన్హా ॥
కరి పూజా మాన్యతా బడాఈ। జనవాసే కహుఁ చలే లవాఈ ॥ 2 ॥
బసన బిచిత్ర పాఁవడే పరహీఁ। దేఖి ధనదు ధన మదు పరిహరహీఁ ॥
అతి సుందర దీన్హేఉ జనవాసా। జహఁ సబ కహుఁ సబ భాఁతి సుపాసా ॥ 3 ॥
జానీ సియఁ బరాత పుర ఆఈ। కఛు నిజ మహిమా ప్రగటి జనాఈ ॥
హృదయఁ సుమిరి సబ సిద్ధి బోలాఈఁ। భూప పహునఈ కరన పఠాఈఁ ॥ 4 ॥

సురసుందరీమణులు పుష్పవృష్టిని గురిపించుచు పాటలు పాడిరి. దేవతలు ఆనందముతో దుందుభులు మ్రోగించిరి. ఆహ్వానసంఘమువారు తాము తెచ్చిన వస్తువులనన్నింటిని దశరథుని ముందుంచి మిక్కిలిప్రేమతో సమర్పించిరి. రాజు వాటిని సాదరముగా స్వీకరించి, తనప్రజలకు కానుకలుగా ఇచ్చెను, అర్థులకు పంచెను. పిదప ఆహ్వానసంఘసభ్యులు గౌరవాదరములతో వారిని సన్మానించి, వారికై ఏర్పాటు చేయబడిన విడుదులలో వారిని ప్రవేశపెట్టిరి. మగపెండ్లివారు నడుచుటకు క్రింద పఱచబడిన వస్త్రములశోభలను చూచి కుబేరుడుగూడ తనధనగర్వమును విడిచి పెట్టెను. వారికి ఏర్పఱచబడిన విడిదిగృహములు సుందరములై సకలవసతులను కలిగియుండెను. మగపెండ్లివారు మిథిలానగరమునకు వచ్చినట్లు తెలియగనే సీతాదేవి తనమహిమలను కొన్నింటిని చూపెను. ఆమె తన సిద్ధులను స్మరించి, వాటిని దశరథుని స్వాగతమునకై పంపెను. (చౌ॥ 1-4)

దో- సిధి సబ సియ ఆయసు అకని, గఈఁ జహాఁ జనవాస।
లిఏఁ సంపదా సకల సుఖ, సురపుర భోగ బిలాస ॥ 306 ॥

ఆ సిద్ధులు సీతాదేవి ఆజ్ఞలను అనుసరించి, విడిది గృహములయందు వారికి స్వర్గసుఖసౌకర్యములను సమకూర్చెను. (దో॥ 306)

చౌ- నిజ నిజ బాస బిలోకి బరాతీ। సుర సుఖ సకల సులభ సబ భాఁతీ ॥
బిభవ భేద కఛు కోఉ న జానా। సకల జనక కర కరహిఁ బఖానా ॥ 1 ॥
సియ మహిమా రఘునాయక జానీ। హరషే హృదయఁ హేతు పహిచానీ ॥
పితు ఆగమను సునత దోఉ భాఈ। హృదయఁ న అతి ఆనందు అమాఈ ॥ 2 ॥
సకుచన్హ కహి న సకత గురు పాహీఁ। పితు దరసన లాలచు మన మాహీఁ ॥
బిస్వామిత్ర బినయ బడి దేఖీ। ఉపజా ఉర సంతోషు బిసేషీ ॥ 3 ॥
హరషి బంధు దోఉ హృదయఁ లగాఏ। పులక అంగ అంబక జల ఛాఏ ॥
చలే జహాఁ దసరథు జనవాసే। మనహుఁ సరోబర తకేఉ పిఆసే ॥ 4 ॥

వరపక్షమువారు తమబసలలో కోరుకొనినసుఖములను అన్నింటిని సులభముగా పొందిరి. ఈ ఐశ్వర్యరహస్యము ఎవ్వరికిని అంతుపట్టలేదు. అందఱును జనకుని ప్రశంసించిరి. ఇది సీతాదేవి మహిమయని శ్రీరామునికి మాత్రమే తెలియును. ఆమె ప్రగాఢప్రేమకు అతడు సంతసించెను. తమ తండ్రిరాక తెలియగానే రామలక్ష్మణులు ఇరువురును పట్టరాని ఆనందముతో అచట నిలువలేకపోయిరి. తండ్రిని చూడవలెనను కోరికయున్నను గురువును అడుగుటకు వెనుకాడిరి. వారి వినయవిధేయతలకు విశ్వామిత్రుడు మిక్కిలిసంతసించెను. ఆనందముతో అతడు ఆ ఇరువురిని ఆలింగనముచేసికొనెను. అతనిశరీరము పులకించెను. కన్నుల నీరునిండెను. వారు దశరథునిఅతిథిగృహమునకు వెళ్లిరి. దప్పిగొన్నవానికడకు సరస్సే నడిచివచ్చినట్లాయెను. (చౌ॥ 1-4)

దో- భూప బిలోకే జబహిఁ ముని, ఆవత సుతన్హ సమేత।
ఉఠే హరషి సుఖసింధు మహుఁ, చలే థాహ సీ లేత ॥ 307 ॥

రామలక్ష్మణులతోగూడి వచ్చుచున్నవిశ్వామిత్రుని జూచి, దశరథ మహారాజు మిక్కిలి హర్షితుడై, వారిని కలియుటకు ఎదురేగెను. శ్రీరామకల్యాణశుభవార్తలవలనను, జనకుడు జరిపించిన అతిథి సత్కారముల కారణమునను

ఆనంద సముద్రమున మునిగి తేలుచున్న దశరథుడు ఆ ఆనంద పారవశ్యము నుండి బయట పడుటకు రామలక్ష్మణులదర్శనము ఒక ఆలంబనమయ్యెను. (దో॥ 307)

చౌ- మునిహి దండవత కీన్హ మహీసా। బార బార పద రజ ధరి సీసా ॥
కౌసిక రాఉ లిఏ ఉర లాఈ। కహి అసీస పూఛీ కుసలాఈ ॥ 1 ॥
పుని దండవత కరత దోఉ భాఈ। దేఖి నృపతి ఉర సుఖు న సమాఈ ॥
సుత హియఁ లాఇ దుసహ దుఖ మేటే। మృతక సరీర ప్రాన జను భేఁటే ॥ 2 ॥
పుని బసిష్ఠ పద సిర తిన్హ నాఏ। ప్రేమ ముదిత మునిబర ఉర లాఏ ॥
బిప్ర బృంద బందే దుహుఁ భాఈఁ। మనభావతీ అసీసేఁ పాఈఁ ॥ 3 ॥
భరత సహానుజ కీన్హ ప్రనామా। లిఏ ఉఠాఇ లాఇ ఉర రామా ॥
హరషే లఖన దేఖి దోఉ భ్రాతా। మిలే ప్రేమ పరిపూరిత గాతా ॥ 4 ॥

దశరథుడు విశ్వామిత్రునకు సాష్టాంగ ప్రణామములను ఆచరించి, ఆయన పాదధూళిని శిరమున దాల్చెను. మునీశ్వరుడు ఆయనను కౌగిలించుకొని, ఆశీర్వదించి, కుశలప్రశ్నలు వేసెను. రామలక్ష్మణులిద్దఱును తనకు దండప్రణామములాచరింపగా దశరథుడు తన హృదయమున పట్టరాని ఆనందమును అనుభవించెను. ఆయిరువురిని హృదయమునకు హత్తుకొని గాఢాలింగన సుఖానందములను పొందెను. ఇన్నాళ్లవియోగబాధ ఒక్కసారిగా తొలగిపోయెను. పోయినప్రాణము తిరిగి వచ్చినంతసుఖమును అనుభవించెను. పిదపరామలక్ష్మణులు వసిష్ఠునకు పాదాభివందనమాచరించిరి. ఆ మునిశ్రేష్ఠుడు వారిని ఆలింగనముచేసికొని, ఆశీర్వదించెను. పిదప వారిరువురును బ్రాహ్మణులకు నమస్కరించిరి. వారు "అభీష్ట సిద్ధిరస్తు" అని ఆ యిరువురిని ఆశీర్వదించిరి. భరతుడు తనతమ్ముడైన శత్రుఘ్నునితో గూడి వచ్చి, శ్రీరామునకు నమస్కరించెను. అతడు వారినిలేపి తనఅక్కునజేర్చుకొనెను. సోదరులిద్దఱిని గాంచి, భరతునకు ప్రణమిల్లి, లక్ష్మణుడు అత్యంతానందముతో వారిని ఆలింగనము చేసికొనెను. (చౌ॥ 1-4)

దో- పురజన పరిజన జాతిజన, జాచక మంత్రీ మీత।
మిలే జథాబిధి సబహి ప్రభు, పరమ కృపాల బినీత ॥ 308 ॥

పరమ కృపాళువు, వినయశీలియుఐన శ్రీరామచంద్రుడు పురజనులను, పరిజనులను, బంధువులను, మంత్రులను, మిత్రులను అందఱిని యథావిధిగా లోకమర్యాదననుసరించి పరామర్శించెను. (దో॥ 308)

చౌ- రామహి దేఖి బరాత జుడానీ। ప్రీతి కి రీతి న జాతి బఖానీ ॥
నృప సమీప సోహహిఁ సుత చారీ। జను ధన ధరమాదిక తనుధారీ ॥ 1 ॥
సుతన్హ సమేత దసరథహి దేఖీ। ముదిత నగర నర నారి బిసేషీ ॥
సుమన బరిసి సుర హనహిఁ నిసానా। నాకనటీఁ నాచహిఁ కరి గానా ॥ 2 ॥
సతానంద అరు బిప్ర సచివ గన। మాగధ సూత బిదుష బందీజన ॥
సహిత బరాత రాఉ సనమానా। ఆయసు మాగి ఫిరే అగవానా ॥ 3 ॥

ప్రథమ బరాత లగన తేఁ ఆఈ। తాతేఁ పుర ప్రమోదు అధికాఈ ॥
బ్రహ్మానందు లోగ సబ లహహీఁ। బఢహుఁ దివస నిసి బిధి సన కహహీఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రుని జూచినంతనే అయోధ్యావాసులవిరహాగ్ని ఒక్కసారిగా చల్లారెను. అప్పటి వారి ప్రేమానందములు వర్ణనాతీతములు. దశరథమహారాజుసమీపముననున్న ఆ నలుగురు సోదరులును మూర్తీభవించిన చతుర్విధపురుషార్థముల (ధర్మార్థకామమోక్షముల) వలె శోభిల్లిరి. పుత్రులతోగూడియున్న దశరథునిజూచి మిథిలానగరవాసులు పరమానందమును అనుభవించిరి. దేవతలు పూవులను వర్షించిరి. దుందుభులను మ్రోగించిరి. దివ్యాంగనలు గీతములను ఆలపించుచు నృత్యములను జేసిరి. ఆహ్వానసంఘసభ్యులైన గురువు శతానందుడు, ఇతరబ్రాహ్మణులు, మంత్రులు, మాగధులు, సూతులు, విద్వాంసులు, స్తుతిపాఠకులు మొదలగు వారందఱును దశరథునకును, వరపక్షము వారందఱికిని యథోచిత స్వాగత సత్కారములను ఆచరించి, వారి యాజ్ఞనుగొని వెనుకకు మఱలిపోయిరి. వివాహమహోత్సవమునకై మగపెండ్లివారు ముందుగా వచ్చినారని తెలియగనే నగరమునందంతటను ఆనందము వెల్లివిరిసెను. జనులెల్లరును బ్రహ్మానందమును అనుభవించిరి. దివారాత్రములను దీర్ఘములుగా జేయుమని వారు విధిని ప్రార్థించిరి. (చౌ॥ 1-4)

దో- రాము సీయ సోభా అవధి, సుకృత అవధి దోఉ రాజ।
జహఁ తహఁ పురజన కహహిఁ అస, మిలి నర నారి సమాజ ॥ 309 ॥

నగరములోని స్త్రీ పురుషులందఱును గుంపులుగూడి తమలో తాము ఇట్లనుకొనసాగిరి. "సీతారాములు సౌందర్యమునకు సీమలు. దశరథజనకమహారాజులు పుణ్యమునకు పరాకాష్ఠలు. అర్థాత్ సీతారాములవంటి సౌందర్య మూర్తులులేరు. జనక దశరథులవంటి పుణ్యపురుషులునూలేరు. (దో॥ 309)

చౌ- జనక సుకృత మూరతి బైదేహీ। దసరథ సుకృత రాము ధరేఁ దేహీ ॥
ఇన్హ సమ కాహుఁ న సివ అవరాధే। కాహుఁ న ఇన్హ సమాన ఫల లాధే ॥ 1 ॥
ఇన్హ సమ కోఉ న భయఉ జగ మాహీఁ। హై నహిఁ కతహూఁ హోనేఉ నాహీఁ ॥
హమ సబ సకల సుకృత కై రాసీ। భఏ జగ జనమి జనకపుర బాసీ ॥ 2 ॥
జిన్హ జానకీ రామ ఛబి దేఖీ। కో సుకృతీ హమ సరిస బిసేషీ ॥
పుని దేఖబ రఘుబీర బిఆహూ। లేబ భలీ బిధి లోచన లాహూ ॥ 3 ॥
కహహిఁ పరసపర కోకిలబయనీఁ। ఏహి బిఆహఁ బడ లాభు సునయనీఁ ॥
బడేఁ భాగ బిధి బాత బనాఈ। నయన అతిథి హోఇహహిఁ దోఉ భాఈ ॥ 4 ॥

దశరథునిపుణ్యము శ్రీరాముడుగా మూర్తీభవించినది. జనకునిపుణ్యఫలముగా జానకి అవతరించినది. ఈ ఇరువురివలె ఆ పరమశివుని మఱెవ్వరును ఆరాధింపలేదు. ఫలముగూడ మఱియెవ్వరును పొందలేదు. వీరికి సమానులైన పుణ్యమూర్తులు 'న భూతో న భవిష్యతి'. మనముకూడ అనేకజన్మలలో చేసికొనిన పుణ్యఫలముగా ఈ జనకమహారాజురాజ్యములో జన్మించితిమి. శ్రీ సీతారాముల అలౌకికసౌందర్యమును కనులార చూడగల్గిన పుణ్యాత్ములు మన కంటె ఈ లోకములో ఎవరున్నారు? ఇప్పుడు శ్రీ సీతారాముల వివాహమహోత్సవమును తిలకించి, నేత్రములున్న

ఫలమును పొందెదము.'' కోకిలకంఠస్వరముగల స్త్రీలు తమలో తాము ఇట్లనుకొనిరి. "ఓ తరుణులారా! ఈ వివాహమువలన మనకెంతో లాభము. మనఅదృష్టమువలన విధాత మనకు ఈ అవకాశమును గల్గించినాడు. సోదరులిద్దఱు తఱచుగా మనకు అతిథులుగా వచ్చెదరు. మనకు నేత్రానందమును కూర్చెదరు. (చౌ॥ 1-4)

దో- బారహిం బార సనేహ బస, జనక బొలాఉబ సీయ।
లేన ఆఇహహిం బంధు దొఉ, కోటి కామ కమనీయ ॥ 310 ॥

వాత్సల్యముతో జనకుడు మాటిమాటికి సీతాదేవిని అయోధ్యనుండి ఇచటికి పిలుచుకొని వచ్చును. కోటిమన్మథాకారులైన ఈ సోదరులు ఆమెను మఱల తీసికొని పోవుటకు ఇచటికి వచ్చెదరు. (దో॥ 310)

చౌ- బిబిధ భాంతి హోఇహి పహునాఈ। ప్రియ న కాహి అస సాసుర మాఈ॥
తబ తబ రామ లఖనహి నిహారీ। హోఇహహిం సబ పుర లోగ సుఖారీ ॥ 1 ॥
సఖి జస రామ లఖన కర జోటా। తైసెఇ భూప సంగ దుఇ ఢోటా ॥
స్యామ గౌర సబ అంగ సుహాఏ। తే సబ కహహిం దేఖి జే ఆఏ ॥ 2 ॥
కహా ఏక మైం ఆజు నిహారే। జను బిరంచి నిజ హాథ సంవారే ॥
భరతు రామహీ కీ అనుహారీ। సహసా లఖి న సకహిం నర నారీ ॥ 3 ॥
లఖను సత్రుసూదను ఏకరూపా। నఖ సిఖ తే సబ అంగ అనూపా ॥
మన భావహిం ముఖ బరని న జాహీం। ఉపమా కహుం త్రిభువన కొఉ నాహీం ॥ 4 ॥

ఇక్కడ మనము అన్ని విధములుగా వారికి ఆతిథ్యము ఇచ్చెదము. ఇట్టి మామగారిఇల్లు ఎవరికి ఇష్టముఉండదు? వారు వచ్చినప్పుడెల్ల వారిని దర్శించి, మనము ధన్యజీవులముగావచ్చును. ఓ సఖీ! దశరథునితోపాటు మఱి యొక రాజకుమారుల జంట కూడ వచ్చినది. వారును రామలక్ష్మణుల జంటవలె సుందరాకారులు. ఒకరు నీలముగా మఱొకరు గౌరవర్ణముతో ఉన్నారు. వారిని జూచినవారందఱును అట్లే చెప్పుచున్నారు.'' ఒక యువతి ఇట్లు పల్కెను. "నేను నేడే వారిని జూచినాను. బ్రహ్మ స్వయముగా తన కరములతో ప్రత్యేకముగా వారిని సృష్టించినాడా యనునట్లు వారు మిక్కిలి మనోహరముగా ఉన్నారు. భరతుడైతే పూర్తిగా శ్రీరామునివలెనే ఉన్నాడు. వారిని హఠాత్తుగా చూచినవారు ఎవ్వరునూ వారిని గుర్తింపలేరు. లక్ష్మణశత్రుఘ్నులు ఒకే పోలికలుగలిగియున్నారు. ఇద్దఱును ఆపాదమస్తకము నిరుపమానసౌందర్యమూర్తులు. వారిని గాంచినపుడు కలిగెడిఆత్మానందము వర్ణింపనలవిగానిది. ముల్లోకములలో వారికి సాటియైనవారు లేనేలేరు. (చౌ॥ 1-4)

ఛం-ఉపమా న కొఉ కహ దాస తులసీ కతహుం కబి కోబిద కహైం ।
బల బినయ బిద్యా సీల సోభా సింధు ఇన్హ సే ఏఇ అహైం ॥
పుర నారి సకల పసారి అంచల బిధిహి బచన సునావహీం ।
బ్యాహిఅహుం చారిఉ భాఇ ఏహిం పుర హమ సుమంగల గావహీం ॥

(తులసీదాసు చెప్పుచున్నాడు) "వారికి ఎవ్వరును సాటిరారు'' అని కవులు, పండితులు పొగడుచున్నారు. బలము, వినయము, శీలము, విద్య అందము- మూర్తీభవించినట్లున్నారు. వారికి వారేసాటి. మిథిలాపురస్త్రీలు తమ కొంగులు

పట్టుకొని విధాతను ఇట్లు వేడుకొనుచుండిరి. "ఈ నలుగురి వివాహములు ఇచ్చటనే జరుగవలయును. మేమందరము మంగళ గీతములను పాడెదము." (ఛం॥)

సో- కహహిం పరస్పర నారి, బారి బిలోచన పులక తన।
సఖి సబు కరబ పురారి, పున్య పయోనిధి భూప దోఉ ॥ 311 ॥

చెమర్చిన కన్నులతో, పులకించిన దేహములతో స్త్రీలందఱును తమలో తాము ఇట్లనుకొనిరి. సఖీ! త్రిపురారియైన ఆపరమశివుడు మన కోరికలను తప్పక ఈడేర్చును. ఏలనన ఈ రాజులు ఇరువురును పుణ్యాత్ములే. ఇంతమంది మనోరథమును భగవంతుడు తప్పక సఫలమొనర్చును. అనగా ఈ నలుగురి వివాహములు ఇక్కడనే జరిగి తీరును. (సో॥ 311)

శ్రీ సీతారాముల, భరతాదుల కళ్యాణ మహోత్సవములు

చౌ- ఏహి బిధి సకల మనోరథ కరహీం। ఆనంద ఉమగి ఉమగి ఉర భరహీం ॥
జే నృప సీయ స్వయంబర ఆఏ। దేఖి బంధు సబ తిన్హ సుఖ పాఏ ॥ 1 ॥
కహత రామ జసు బిసద బిసాలా। నిజ నిజ భవన గఏ మహిపాలా ॥
గఏ బీతి కఛు దిన ఏహి భాంతీ। ప్రముదిత పురజన సకల బరాతీ ॥ 2 ॥
మంగల మూల లగన దిను ఆవా। హిమ రితు అగహను మాసు సుహావా ॥
గ్రహ తిథి నఖతు జోగు బర బారూ। లగన సోధి బిధి కీన్హ బిచారూ ॥ 3 ॥
పఠై దీన్హి నారద సన సోఈ। గనీ జనక కే గనకన్హ జోఈ ॥
సునీ సకల లోగన్హ యహ బాతా। కహహిం జోతిషీ ఆహిం బిధాతా ॥ 4 ॥

ఈ విధముగా పురస్త్రీలు ప్రార్థించుచుండిరి. వారి హృదయములయందు ఆనందము వెల్లి విరియుచుండెను. సీతాదేవి స్వయంవరమునకు పెక్కుమంది రాజన్యులును వచ్చియుండిరి. వారు ఆ నలుగురు సోదరులను జూచి సంతసించిరి. శ్రీరాముని నిర్మలఘనకీర్తిని పొగడుచు వారు తమ గృహములకు చేరిరి. ఇట్లు చాలా దినములు గడిచినవి. పురజనులు, వరపక్షము వారు ఆనందముగా ఉండిరి. శుభప్రదమైన ఆ వివాహ ముహూర్తసమయము రానే వచ్చెను. అది మార్గశీర్ష మాసము, హేమంత ఋతు ప్రారంభ సమయము. బ్రహ్మదేవుడు సరియైన తిథివారనక్షత్రగ్రహయోగములను పరిశీలించి, సుముహూర్త కాలమును నిర్ణయించి, నారదుని వెంట పంపెను. జనకుని సంస్థాన జ్యోతిష పండితులుగూడ అదే ముహూర్తమును నిర్ణయించియుండిరి. ఇదివిన్న జనులు "మన జ్యోతిషులు గూడ బ్రహ్మయంతటి వారు" అనిరి. (చౌ॥ 1-4)

దో- ధేనుధూరి బేలా బిమల, సకల సుమంగల మూల।
బిప్రన్హ కహేఉ బిదేహ సన, జాని సగున అనుకూల ॥ 312 ॥

మిక్కిలి శుభప్రదమైన గోధూళిసమయమున మంచి శకునములను జూచి, బ్రాహ్మణులు జనకునకు సందేశమును పంపిరి. (దో॥ 312)

చౌ- ఉపరోహితహి కహెఉ నరనాహా। అబ బిలంబ కర కారను కాహా ॥
సతానంద తబ సచివ బొలాఏ। మంగల సకల సాజి సబ ల్యాఏ ॥ 1 ॥
సంఖ నిసాన పనవ బహు బాజే। మంగల కలస సగున సుభ సాజే ॥
సుభగ సుఆసిని గావహిఁ గీతా। కరహిఁ బేద ధుని బిప్ర పునీతా ॥ 2 ॥
లేన చలే సాదర ఏహి భాఁతీ। గఏ జహాఁ జనవాస బరాతీ ॥
కోసలపతి కర దేఖి సమాజూ। అతి లఘు లాగ తిన్హహి సురరాజూ ॥ 3 ॥
భయఉ సమఉ అబ ధారిఅ పాఊ। యహ సుని పరా నిసానహిఁ ఘాఊ ॥
గురహి పూఛి కరి కుల బిధి రాజా। చలే సంగ ముని సాధు సమాజా ॥ 4 ॥

జనకమహారాజు తనకులగురువైన శతానందుని జూచి "ఇక విలంబమేల? అనెను. శతానందుడు మంత్రులను బిలిచెను. వారు మంగళద్రవ్యములతో విచ్చేసిరి. శంఖములు, నగారాలు, డోళ్లు, ఇతర వాద్యములు మ్రోగింపబడినవి. మంగళ కలశములు, శుభశకునములను సూచించువస్తువులు అలంకరింప బడెను. సువాసినులు గీతములను గానముచేసిరి. బ్రాహ్మణులు వేదములను పఠించిరి. ఈ విధముగ జనులందఱును సాదరముగా మగపెండ్లి వారువిడిసిన గృహములకు వెళ్లి, వారిని ఆహ్వానించుటకు తరలిరి. అయోధ్యాపతియగుదశరథునిఐశ్వర్యమును జూచినవారికి దేవేంద్రుడును చిన్నవాడుగానే తోచును. వారు సవినయముగా దశరథునితో ఇట్లు పలికిరి. "శుభముహూర్తము సమీపించినది, దయతో విచ్చేయుడు''- వెంటనే నగారాలు మ్రోగెను. గురువగువసిష్ఠునిఅభిప్రాయమునడిగితెలిసికొని, వంశాచార కార్యములను యథావిధిగా నిర్వర్తించి, దశరథమహారాజు మునులతో సాధువులతో సపరివారముగా బయలు దేఱెను. (చౌ॥ 1-4)

దో- భాగ్య బిభవ అవధేస కర, దేఖి దేవ బ్రహ్మాది।
లగే సరాహన సహస ముఖ, జాని జనమ నిజ బాది ॥ 313 ॥

బ్రహ్మాది దేవతలు దశరథమహారాజు భాగ్య వైభవములను జూచి, ఆయనను వేనోళ్ల పొగడుటయే గాక, అట్టి భాగ్యమునకు నోచుకొనని తమ జన్మలు వ్యర్థములని భావించిరి. (దో॥ 313)

చౌ- సురన్హ సుమంగల అవసరు జానా। బరషహిఁ సుమన బజాఇ నిసానా ॥
సివ బ్రహ్మాదిక బిబుధ బరూథా। చఢే బిమానన్హి నానా జూథా ॥ 1 ॥
ప్రేమ పులక తన హృదయఁ ఉఛాహూ। చలే బిలోకన రామ బిఆహూ ॥
దేఖి జనకపురు సుర అనురాగే। నిజ నిజ లోక సబహిఁ లఘు లాగే ॥ 2 ॥
చితవహిఁ చకిత బిచిత్ర బితానా। రచనా సకల అలౌకిక నానా ॥
నగర నారి నర రూప నిధానా । సుఘర సుధరమ సుసీల సుజానా ॥ 3 ॥
తిన్హహి దేఖి సబ సుర సురనారీఁ। భఏ నఖత జను బిధు ఉజిఆరీఁ ॥
బిధిహి భయఉ ఆచరజు బిసేషీ। నిజ కరనీ కఛు కతహుఁ న దేఖీ ॥ 4 ॥

ఆ సుముహూర్తము మిక్కిలి మంగళకరమైనదని తెలిసికొని, దేవతలు కుసుమ వృష్టి గురిపించిరి. దుందుభులను మ్రోగించిరి. బ్రహ్మ, శంకరుడు మొదలగు దేవతలు శ్రీ సీతారాముల వివాహ మహోత్సవమును తిలకించుటకై పరమోత్సాహముతో తమతమ విమానములపై మిథిలకు ఏతెంచిరి. ఆ నగరవైభవమునుగాంచినదేవతలు తమలోకములను అత్యల్పమైనవిగా తలంచిరి. అద్భుతమైన మండపమును ఇతరవివిధ- అలౌకికశిల్పములను జూచి, వారు చకితులైరి. నగరములోని స్త్రీ పురుషులు సుందరులు, సౌష్ఠవకాయులు, ధర్మాత్ములు, సచ్ఛీలురు, జ్ఞానులు. వారిముందు దేవతలు, దివ్యాంగనలు వెన్నెలలో చిన్న చిన్న నక్షత్రములవలె కనబడిరి. తనరచనను ఒక్కదానిని గూడ చూడకయే బ్రహ్మ మిక్కిలి ఆశ్చర్యచకితుడాయెను. (చౌ॥ 1-4)

దో- సివఁ సముఝాఏ దేవ సబ, జని ఆచరజ భులాహు ।
హృదయఁ బిచారహు ధీర ధరి, సియ రఘుబీర బిఆహు ॥ 314 ॥

అపుడు పరమేశ్వరుడు దేవతలతో పలికెను. "మీరు ఆశ్చర్యపడవలదు. ప్రశాంతముగా ఆలోచింపుడు. ఇది సామాన్యుల వివాహముగాదు. శ్రీ సీతారాముల పరిణయము. (దో॥ 314)

చౌ- జిన్హ కర నాము లేత జగ మాహీఁ । సకల అమంగల మూల నసాహీఁ ॥
కరతల హోహిఁ పదారథ చారీ । తెఇ సియ రాము కహెఉ కామారీ ॥ 1 ॥
ఏహి బిధి సంభు సురన్హ సముఝావా । పుని ఆగేఁ బర బసహ చలావా ॥
దేవన్హ దేఖే దసరథు జాతా । మహామోద మన పులకిత గాతా ॥ 2 ॥
సాధు సమాజ సంగ మహిదేవా । జను తను ధరేఁ కరహిఁ సుఖ సేవా ॥
సోహత సాథ సుభగ సుత చారీ । జను అపబరగ సకల తనుధారీ ॥ 3 ॥
మరకత కనక బరన బర జోరీ । దేఖి సురన్హ భై ప్రీతి న థోరీ ॥
పుని రామహి బిలోకి హియఁ హరషే । నృపహి సరాహి సుమన తిన్హ బరషే ॥ 4 ॥

వారినామోచ్చారణమాత్రమున అమంగళములన్నియును సమూలముగా రూపుమాయును. మఱియు చతుర్విధ పురుషార్థములు సిద్ధించును. వారే సీతారాములు." అని కామారి యగు పరమశివుడు అమరులకు తెలిపి, తనవాహనమైన నందీశ్వరుని ముందునకు నడిపెను. అమితానందముతో పులకిత గాత్రుడైన దశరథుడు జనకునిభవనమువైపునకు వెళ్లుటను దేవతలు చూచిరి. అతనితో గూడి సమస్త సుఖములు ఆకృతిదాల్చినట్లు సాధువులు, బ్రాహ్మణులు వెంటనడచుచుండిరి. తోడుగా నలుగురు కుమారులును మూర్తీభవించిన మోక్షము (సాలోక్యము, సామీప్యము, సారూప్యము, సాయుజ్యము) వలె శోభిల్లుచుండిరి. మరకతసువర్ణచ్ఛాయలుగల రెండుజంటలనుజూచి, దేవతలు మహదానందమును పొందిరి. శ్రీరాముని గాంచి మిక్కిలి ఆనందించిరి. దశరథ మహారాజును పొగడుచు పూవులను వర్షించిరి. (చౌ॥ 1-4)

దో- రామ రూపు నఖ సిఖ సుభగ, బారహిఁ బార నిహారి ।
పులక గాత లోచన సజల, ఉమా సమేత పురారి ॥ 315 ॥

నఖశిఖపర్యంతము శ్రీరాముని అపూర్వరూపసౌందర్యమునుగాంచి ఉమామహేశ్వరులు హర్షవిహ్వాలులైరి. వారికన్నులలో ఆనందాశ్రువులు నిండెను. (దో॥ 315)

చౌ- కేకి కంఠ దుతి స్యామల అంగా। తడిత బినిందక బసన సురంగా॥
బ్యాహ బిభూషన బిబిధ బనాఏ। మంగల సబ సబ భాఁతి సుహాఏ॥ 1॥
సరద బిమల బిధు బదను సుహావన। నయన నవల రాజీవ లజావన॥
సకల అలౌకిక సుందరతాఈ। కహి న జాఇ మనహీఁ మన భాఈ॥ 2॥
బంధు మనోహర సోహహిఁ సంగా। జాత నచావత చపల తురంగా॥
రాజకుఅఁర బర బాజి దెఖావహిఁ। బంస ప్రసంసక బిరిద సునావహిఁ॥ 3॥
జెహి తురంగ పర రాము బిరాజే। గతి బిలోకి ఖగనాయకు లాజే॥
కహి న జాఇ సబ భాఁతి సుహావా। బాజి బేషు జను కామ బనావా॥ 4॥

శ్రీరామునితనుచ్ఛాయలునెమలికంఠశోభలతో ప్రకాశించుచుండెను. విద్యుల్లతలనుమించి శోభాయమానములగు వస్త్రములును, వివిధములగు ఆభరణములును ఆయన అవయవములపై మిక్కిలి శోభించుచుండెను. శరత్పూర్ణిమ నాటి నిర్మల చంద్రుని అధఃకరించు ముఖశోభలు, అప్పుడే వికసించిన కెందామరలను త్రోసిరాజను కనులకాంతులుగల ఆయనఅలౌకిక సౌందర్యము మిక్కిలి మనోజ్ఞము, వర్ణనాతీతము. శ్రీరామునితోబాటు మనోహరులైన ఆయనతమ్ములు గుఱ్ఱములతో విన్యాసములుచేయించుచు నడిపించుచుండిరి. వందిమాగధులు స్తోత్రపాఠములు సాగించుచుండిరి. శ్రీరాముడు అధిరోహించిన గుఱ్ఱమునుజూచి గరుత్మంతుడే సిగ్గుపడుచుండెను. మన్మథుడే ఆ అశ్వాకృతి దాల్చినాడా అనునట్లు దాని అందచందములు అద్భుతావహముగా ఉండెను. (చౌ॥ 1-4)

ఛం-జను బాజి బేసు బనాఇ మనసిజు రామ హిత అతి సోహఈ।
ఆపనేఁ బయ బల రూప గున గతి సకల భువన బిమోహఈ॥
జగమగత జీను జరావ జోతి సుమోతి మని మానిక లగే।
కింకిని లలామ లగాము లలిత బిలోకి సుర నర ముని ఠగే॥

మన్మథుడు శ్రీరాముని గుఱ్ఱముగా మాఱి, మిక్కిలిశోభిల్లుచుండెను. దానియౌవనము, బలము, రూపము, గమనము, గుణములకు సమస్తలోకములును మోహవశమైనవి. అందమైన ముత్యములు, మణులు, మాణిక్యములు పొదిగిన దానిజీను కన్నులకు మిరుమిట్లు గొల్పుచుండెను. దానికళ్లెమునకు కట్టినగంటలరవములు దేవతలను, మానవులను, మునులనుగూడ మోహింపజేయునవిగా ఉండెను. (ఛం॥)

దో-ప్రభు మనసహిఁ లయలీన మను, చలత బాజి ఛబి పావ।
భూషిత ఉడగన తడిత ఘను, జను బర బరహి నచావ॥ 316॥

నక్షత్రములతోడను, విద్యుల్లతలతోడను భాసించు మేఘములను జూచి, నెమళ్ళు నాట్యము చేసినట్లు శ్రీరాముని ఇచ్ఛానుసారము ఆ హయము మనోజ్ఞపదవిన్యాసములతో నడచుచుండెను. (దో॥ 316)

చౌ- జెహిఀ బర బాజి రాము అసవారా। తెహి సారదఉ న బరనై పారా ॥
సంకరు రామ రూప అనురాగే। నయన పంచదస అతి ప్రియ లాగే ॥ 1 ॥
హరి హిత సహిత రాము జబ జోహే। రమా సమేత రమాపతి మోహే ॥
నిరఖి రామ ఛబి బిధి హరషానే। ఆఠఇ నయన జాని పఛితానే ॥ 2 ॥
సుర సేనప ఉర బహుత ఉఛాహూ। బిధి తే డేవఢ లోచన లాహూ ॥
రామహి చితవ సురేస సుజానా। గౌతమ శ్రాపు పరమ హిత మానా ॥ 3 ॥
దేవ సకల సురపతిహి సిహాహీఀ। ఆజు పురందర సమ కోఉ నాహీఀ ॥
ముదిత దేవగన రామహి దేఖీ। నృపసమాజ దుహుఀ హరషు బిసేషీ ॥ 4 ॥

శ్రీరాముడధిరోహించినగుఱ్ఱము యొక్క అతిలోకవైభవములను వాగ్దేవియు వర్ణింపజాలదు. శ్రీరాముని అందచందములను గాంచిన పదునైదు కన్నులుగల పంచముఖ పరమేశ్వరుడు తనధన్యతను తానే అభినందించుకొనెను. శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవికూడ శ్రీరాముని సౌందర్యమునకు ముగ్ధులైరి. చతుర్ముఖుడైనబ్రహ్మ శ్రీరామునిలావణ్యాలాలిత్యములకు మిక్కిలి హర్షితుడాయెను. కాని తనకు ఎనిమిది కన్నులు మాత్రమే యున్నందున తనివిదీరగాంచలేక విచారపడెను. దేవసేనాపతియైన షణ్ముఖుడు తాను భాగ్యశాలినని యనుకొనెను. ఏలనన బ్రహ్మదేవునికంటె ఒకటిన్నర రెట్లు (పన్నెండు) కన్నులు కలిగియున్నందున తాను శ్రీరాముని వైభవమును తృప్తికరముగా దర్శింపగల్గెను. ఇంద్రుడు తనవేయికన్నులతో శ్రీరామచంద్రుని తనివిదీరజూచి, గౌతమమునిశాపము తనపాలిటివరమైనట్లు మిక్కిలి సంబరపడెను. దేవతలందఱును ఆపురందరునిజూచి అసూయపడసాగిరి. అతనియంతటి ధన్యుడెవ్వడునులేడనియనుకొనసాగిరి. శ్రీరాముని జూచి దేవతలెల్లరును ప్రసన్నచిత్తులైరి. జనకదశరథ మహారాజుల పరివారముల హృదయములలో ఆనందము వెల్లివిరిసెను. (చౌ॥ 1-4)

ఛం-అతి హరషు రాజసమాజ దుహు దిసి దుందుభీఀ బాజహిఀ ఘనీ।
బరషహిఀ సుమన సుర హరషి కహి జయ జయతి జయ రఘుకులమనీ ॥
ఏహి భాఀతి జాని బరాత ఆవత బాజనే బహు బాజహీఀ ॥
రానీ సుఆసిని బోలి పరిఛని హేతు మంగల సాజహీఀ।

ఇరుపక్షములవారు ఆనందోత్సాహములతో నిండియుండిరి. నగారాలు మ్రోగుచుండెను. 'రఘుకులమణికి జయము జయము' అనుచు దేవతలు కుసుమ వర్షమును గురిపించిరి. ఈ విధముగా పెండ్లి కుమారుని ఊరేగింపు సమీపింపగా అనేకవాద్యములు మనోజ్ఞములై మ్రోగెను. సీతాదేవి యొక్క మాతృమూర్తి సునయనాదేవి ముత్తైదువలతోగూడి వరపూజకై మంగళద్రవ్యములను సిద్ధము చేయించెను. (ఛం॥)

దో-సజి ఆరతీ అనేక బిధి, మంగల సకల సఀవారి।
చలీఀ ముదిత పరిఛని కరన, గజగామిని బర నారి ॥ 317 ॥

అందములొలుకు గజగామినులు అనేకవిధములైన హారతిపళ్లెములను, మంగళద్రవ్యములను తీసికొని వరపూజకై(ద్వార మర్యాదలకై) వెళ్లిరి. (దో॥ 317)

చౌ- బిధుబదనీఁ సబ సబ మృగలోచని। సబ నిజ తన ఛబి రతి మదు మోచని ॥
పహిరేఁ బరన బరన బర చీరా। సకల బిభూషన సజేఁ సరీరా ॥ 1 ॥
సకల సుమంగల అంగ బనాఏఁ। కరహిఁ గాన కలకంఠి లజాఏఁ ॥
కంకన కింకిని నూపుర బాజహిఁ। చాలి బిలోకి కామ గజ లాజహిఁ ॥ 2 ॥
బాజహిఁ బాజనె బిబిధ ప్రకారా। నభ అరు నగర సుమంగలచారా ॥
సచీ సారదా రమా భవానీ। జే సురతియ సుచి సహజ సయానీ ॥ 3 ॥
కపట నారి బర బేష బనాఈ। మిలీఁ సకల రనివాసహిఁ జాఈ ॥
కరహిఁ గాన కల మంగల బానీఁ। హరష బిబస సబ కాహుఁ న జానీఁ ॥ 4 ॥

ఆ స్త్రీలందఱును చంద్రముఖులు, మృగనయనలు. వారితనుశోభలు రతీదేవి సౌందర్యవైభవమును, తిరస్కరించుచుండెను. వారు చిత్రవిచిత్రవర్ణములుగల వస్త్రాభరణములను ధరించి యుండిరి. పరిమళ ద్రవ్యములను అలందుకొనిరి. కోకిలల కంఠస్వరములతో గీతములను గానముచేయుచుండిరి. గాజుల గలగలలతోడను, ఒడ్డాణమునకును, నూపురములకుగల చిఱుగజ్జెలసవ్వడులతోడను వారు నడచుచుండగా మన్మథునిఏనుగుగూడ సిగ్గుతో తలవంచుకొనుచుండెను. వివిధసంగీతవాద్యములగోష్ఠి కొనసాగుచుండెను. నభమునందును, నగరమునందును ఆశీర్వచనగీతములు ఆలపింపబడెను. శచీ దేవియు, లక్ష్మీ సరస్వతీ పార్వతులును, ఇతర దివ్యాంగనలును మాఱువేషములతో రాణివాసములలో జేరి, మధురస్వరములతో మంగళగీతములను పాడుచుండిరి. అక్కడనున్నవారు ప్రేమలోనిమగ్నులై యున్నందున ఆ క్రొత్తగా వచ్చినవారిని ఎవ్వరూ గుర్తింపనేలేదు. (చౌ॥ 1-4)

ఛం-కో జాన కెహి ఆనంద బస సబ బ్రహ్మ బర పరిఛన చలీ।
కల గాన మధుర నిసాన బరషహిఁ సుమన సుర సోభా భలీ ॥
ఆనందకందు బిలోకి దూలహు సకల హియఁ హరషిత భఈ।
అంభోజ అంబక అంబు ఉమగి సుఅంగ పులకావలి ఛఈ ॥

ఎవరుఎవరిని గుర్తింపగలరు? అందఱును ఆనందపరవశులే. నిర్గుణబ్రహ్మ అవతారమైన శ్రీరామచంద్రుడే సాక్షాత్తుగా పెండ్లికుమారుడు. ఆయన 'వరపూజ'కు అందఱును తరలివచ్చిరి. మనోహర - గీతములతో, మధురదుందుభినాదములతో, దేవతాపుష్పవృష్టులతో అంతయు కోలాహలముగా ఉండెను. ఆనంద కందుడైన[1] పెండ్లి కుమారుని గాంచి, స్త్రీలెల్లరు హర్షోల్లసితలైరి. వారినేత్రకమలములు చెమర్చినవి. వారి సుందర తనువులు పులకించినవి. (ఛం॥)

1) కం=జలమును, ద=దదాతి=ఇచ్చునది, ఇతికందః=నీటిని ఇచ్చునది, మేఘము. అట్లే రాముడు ఆనందకందుడు. మేఘము నీటినివలె శ్రీరాముడు లోకములకు అయాచితముగ, సమృద్ధిగ ఆనందమును పంచియిచ్చువాడు. ఈ రామచరిత మానసము నందు కృపాకంద, సుఖ కంద, కరుణాకంద, మొదలగు రీతులలో శ్రీ తులసీదాస మహాకవి కంద శబ్దమును సందర్భ శుద్ధితో చక్కగా ప్రయోగించెను.

దో- జో సుఖు భా సియ మాతు మన, దేఖి రామ బర బేషు।
సో న సకహిఁ కహి కలప సత, సహస సారదా సేషు ॥ 318 ॥

సీతాదేవిజననియైన సునయనాదేవి వరునిరూపములోనున్న శ్రీరామునిగాంచినప్పుడు పొందినఆనందమును వేలకొలది సరస్వతులు, ఆదిశేషులు నూఱు కల్పములలోగూడ వర్ణింప జాలరు. (దో॥ 318)

చౌ- నయన నీరు హటి మంగల జానీ। పరిఛని కరహిఁ ముదిత మన రానీ ॥
బేద బిహిత అరు కుల ఆచారూ। కీన్హ భలీ బిధి సబ బ్యవహారూ ॥ 1 ॥
పంచ సబద ధుని మంగల గానా। పట పాఁవడే పరహిఁ బిధి నానా ॥
కరి ఆరతీ అరఘు తిన్హ దీన్హా। రామ గమను మండప తబ కీన్హా ॥ 2 ॥
దసరథు సహిత సమాజ బిరాజే। బిభవ బిలోకి లోకపతి లాజే ॥
సమయఁ సమయఁ సుర బరషహిఁ ఫూలా। సాంతి పఢహిఁ మహిసుర అనుకూలా ॥ 3 ॥
నభ అరు నగర కొలాహల హోఈ। ఆపని పర కఛు సునఇ న కోఈ ॥
ఏహి బిధి రాము మండపహిఁ ఆఏ। అరఘు దేఇ ఆసన బైఠాఏ ॥ 4 ॥

మంగళకరసమయముగావున కనులనుండి వచ్చు ఆనందాశ్రువులను ఆపుకొని, రాణి ప్రసన్న చిత్తముతో ద్వార సమీపమున 'వరపూజ' చేసెను. రాణి వేదోక్తముగా వంశాచారవ్యవహారములను చక్కగా పాటించి, నడిపెను. ఐదు రకములైన సంగీత వాద్యములు, (తంత్రీ, తాళ, నగారా, ఝుంఝు, తురహి) ఐదు విధములైన ధ్వనులు (వేద, వంది, జయ, శంఖ, గీత ధ్వనులు) వినిపింపబడెను. నడచుదారిలో వివిధవర్ణములుగల వస్త్రములు పఱచబడెను. రాణి శ్రీరామునకు మంగళహారతిని ఇచ్చి, అర్ఘ్యమును సమర్పించెను. శ్రీరామచంద్రుడు మండపములో ప్రవేశించెను. దశరథుడు తనపరివారములతో సభలోఆసీనుడయ్యెను. ఆతని ఐశ్వర్యమును జూచి, దిక్పాలురును అసూయపడిరి. అప్పుడప్పుడు దేవతలు పుష్పవర్షములను కురిపించుచునేయుండిరి. బ్రాహ్మణోత్తములు సందర్భాను సారము శాంతిపాఠములను కావించుచునే యుండిరి. ఆకాశమునందును, నగరమునందును, జరుగుచున్న కోలాహలముల మధ్య ఒకరి మాటలు మఱియొకరికి విన్పింపకుండెను. మండపమున ప్రవేశించిన శ్రీరామునకు అర్ఘ్యమునిచ్చి, సముచితాసనముపై సుఖాసీనుని జేసిరి. (చౌ॥ 1-4)

ఛం-బైఠారి ఆసన ఆరతీ కరి నిరఖి బరు సుఖు పావహీఁ।
మని బసన భూషన భూరి వారహిఁ నారి మంగల గావహీఁ ॥
బ్రహ్మాది సురబర బిప్ర బేష బనాఇ కౌతుక దేఖహీఁ।
అవలోకి రఘుకుల కమల రబి ఛబి సుఫల జీవన లేఖహీఁ ॥

పెండ్లి కుమారుని సుఖాసీనుని గావించి, హారతులనిచ్చి, స్త్రీలు సంతోషతరంగితలైరి. మణులు, వస్త్రములు, ఆభరణములు పుష్కలముగా సమర్పించి, మంగళ గీతములను పాడిరి. బ్రహ్మాది దేవతలు బ్రాహ్మణ వేషములలో వచ్చి, ఈ మహోత్సవములను కనులారగాంచిరి. రఘుకులకమలమునకు సూర్యుడైన శ్రీరాముని యొక్క సౌందర్యమును జూచి, వారు తమ జన్మలు సార్థకమైనవని భావించిరి. (ఛం॥)

దో-నాచ॰ బారీ భాట నట, రామ నిఛావరి పాఇ।
ముదిత అసీసహిఁ నాఇ సిర, హరషు న హృదయఁ సమాఇ॥ 319 ॥

మంగళవాద్యములవారు, దివిటీలవారు, భట్రాజులు, నటులు శ్రీరామునిపక్షమువారినుండి అమూల్యములైన కానులను పొందిరి. వారి హృదయములలో హర్షోల్లాసములు పొంగిపొరలెను. పిదప వారు ఆనందముతో ఆశీర్వదించిరి. (దో॥ 319)

చౌ- మిలే జనకు దసరథు అతి ప్రీతీఁ। కరి బైదిక లౌకిక సబ రీతీఁ ॥
మిలత మహా దౌఉ రాజ బిరాజే। ఉపమా ఖోజి ఖోజి కబి లాజే ॥ 1 ॥
లహీ న కతహుఁ హారి హియఁ మానీ। ఇన్హ సమ ఏఇ ఉపమా ఉర ఆనీ ॥
సామధ దేఖి దేవ అనురాగే। సుమన బరషి జసు గావన లాగే ॥ 2 ॥
జగు బిరంచి ఉపజావా జబ తేఁ। దేఖే సునే బ్యాహ బహు తబ తేఁ ॥
సకల భాఁతి సమ సాజు సమాజూ। సమ సమధీ దేఖే హమ ఆజూ ॥ 3 ॥
దేవ గిరా సుని సుందర సాఁచీ। ప్రీతి అలౌకిక దుహు దిసి మాచీ ॥
దేత పాఁవడే అరఘు సుహాఏ। సాదర జనకు మండపహిఁ ల్యాఏ ॥ 4 ॥

వైదిక, లౌకికవిధులన్నియు ముగిసినపిమ్మట జనకుడు దశరథుడు ప్రేమానురాగములతో పరస్పరము ఆలింగనముచేసికొనిరి. వారి ఆలింగనానందానుభవములను వర్ణించుటకు కవులు ఉపమానములను వెదకసాగిరి. ఎట్టి ఉపమానములును లభ్యములు కానందున వారికివారేసాటియని వర్ణించిరి. ఈ వియ్యంకుల సమాగమమును జూచి, దేవతలు ఆనందముతో పుష్పములను వర్షించి, వారి కీర్తిని కొనియాడిరి. వారు ఇంకను ఇట్లు పలికిరి– "బ్రహ్మ సృష్టి ప్రారంభమైనప్పటినుండి ఇంతవఱకును పెక్కువివాహములను చూచితిమి, వింటిమి. కాని అన్నివిధములుగా వైభవోపేతమైన వివాహమును, అనుకూలురైనవియ్యంకులను నేడే చూచుచున్నాము.'' దేవతలమధురములైన సత్యవచనములను విని, ఇరుపక్షముల వారును, అలౌకికసుఖానందములను పొందిరి. మనోహరములైన అమూల్యవస్త్రములపై నడిపించుచు అర్ఘ్యములనొసగి జనకమహారాజు దశరథుని సకలరాజమర్యాదలతో మండపమునకు పిలుచుకొని వచ్చెను. (చౌ॥ 1-4)

ఛం-మండపు బిలోకి బిచిత్ర రచనాఁ రుచిరతాఁముని మన హరే।
నిజ పాని జనక సుజాన సబ కహుఁ ఆని సింఘాసన ధరే ॥
కుల ఇష్ట సరిస బసిష్ట పూజే బినయ కరి ఆసిష లహీ।
కౌసికహి పూజత పరమ ప్రీతి కి రీతి తౌ న పరై కహీ ॥

ఆ మండపరచనాసౌందర్యములు మునులమనస్సులనుగూడ దోచెను. సజ్జన శిరోమణియైన జనకుడు స్వయముగా అందఱికిని ఆసనములను అమర్చెను. ఆయన తనకులదైవముతో సమానమగువసిష్ఠుని పూజించెను. ఆయనకు నమస్కరించి, అతడు ఆశీస్సులను అందుకొనెను. విశ్వామిత్రుని పూజించువేళ అతడు ప్రకటించిన భక్తివిశ్వాసములు అపూర్వములు. (ఛం॥)

దో- బామదేవ ఆదిక రిషయ, పూజే ముదిత మహీస ।
దిఏ దిబ్య ఆసన సబహి, సబ సన లహీ అసీస ॥ 320 ॥

వామదేవుడు మొదలగు ఋషులను సగౌరవముగా ఆసీనులనుగావించి, జనకుడు వారిని భక్తి శ్రద్ధలతో పూజించి, వారి ఆశీస్సులను పొందెను. (దో॥ 320)

చౌ- బహురి కీన్హి కోసలపతి పూజా । జాని ఈస సమ భాఉ న దూజా ॥
కీన్హి జోరి కర బినయ బడాఈ । కహి నిజ భాగ్య బిభవ బహుతాఈ ॥ 1 ॥
పూజే భూపతి సకల బరాతీ । సమధీ సమ సాదర సబ భాఁతీ ॥
ఆసన ఉచిత దిఏ సబ కాహూ । కహౌఁ కాహ ముఖ ఏక ఉఛాహూ ॥ 2 ॥
సకల బరాత జనక సనమానీ । దాన మాన బినతీ బర బానీ ॥
బిధి హరి హరు దిసిపతి దినరాఊ । జే జానహిఁ రఘుబీర ప్రభాఊ ॥ 3 ॥
కపట బిప్ర బర బేష బనాఏఁ । కౌతుక దేఖహిఁ అతి సచు పాఏఁ ॥
పూజే జనక దేవ సమ జానేఁ । దిఏ సుఆసన బిను పహిచానేఁ ॥ 4 ॥

పిమ్మట జనకుడు దశరథుని పరమశివునిగా భావించి పూజించెను. చేతులు జోడించి, వినయముతో ప్రార్థన చేసి, తన యదృష్టమునకు మురిసిపోయెను. అతడు మగపెండ్లివారిని అందఱిని దశరథునితో సమానముగా గౌరవించి, వారిని ఉచితాసములపై కూర్చుండజేసెను. ఆయన ఉత్సాహమునుగూర్చి తులసీదాసు తన ఒక్కనోటితో ఎట్లు వర్ణింపగలడు. జనకుడు వారినందఱిని దానములతో బహుమానములతో వినయముతో సద్వచనములతో గౌరవించెను. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు, దిక్పాలురు, సూర్యుడు రఘునాథుని ప్రభావమును ఎఱుంగుదురు. వారు బ్రాహ్మణవేషములలోవచ్చి, కూర్చొని అత్యుత్సాహముతో ఆ వివాహమహోత్సవమును తిలకించిరి. జనకుడువారిని గుర్తింపకున్నను వారిని దేవతలుగా భావించి, ఉన్నతాసనములపై కూర్చుండ బెట్టెను. (చౌ॥ 1-4)

ఛం- పహిచాన కో కెహి జాన సబహి అపాన సుధి భోరీ భఈ ॥
ఆనంద కందు బిలోకి దూలహు ఉభయ దిసి ఆనంద మఈ ॥
సుర లఖే రామ సుజాన పూజే మానసిక ఆసన దఏ ॥
అవలోకి సీలు సుభాఉ ప్రభు కో బిబుధ మన ప్రముదిత భఏ ॥

ప్రతి వ్యక్తియు తనను తానే మఱచిపోయిన ఆ శుభవేళ ఎవరు ఎవరిని గుర్తించెదరు. ఆనంద కందుడైన వరుని జూచి, అందఱును ఆనంద పరవశులైరి. విజ్ఞుడైన శ్రీరామచంద్రుడు దేవతలను గుర్తించి మానసపూజలను అందించి, తనహృదయమునందే వారికి పీఠముల నిచ్చెను. ప్రభువు సౌశీల్యమునకు వారు మిక్కిలి ప్రసన్నులైరి. (ఛం॥)

దో- రామచంద్ర ముఖ చంద్ర ఛబి, లోచన చారు చకోర ।
కరత పాన సాదర సకల, ప్రేము ప్రమోదు న థోర ॥ 321 ॥

అందఱి సుందరనేత్రచకోరములు అపూర్వమైన వర్ణనాతీతమైన శ్రీరామముఖచంద్ర శోభాచంద్రికలను త్రాగు చుండెను. వారి ప్రేమానురాగములు నిరుపమానములు. (దో॥ 321)

చౌ- సమఉ బిలోకి బసిష్ఠ బొలాఏ। సాదర సతానందు సుని ఆఏ ॥
బేగి కుఅఁరి అబ ఆనహు జాఈ। చలే ముదిత ముని ఆయసు పాఈ ॥ 1 ॥
రానీ సుని ఉపరోహిత బానీ। ప్రముదిత సఖిన్హ సమేత సయానీ ॥
బిప్ర బధూ కులబృద్ధ బొలాఈఁ। కరి కుల రీతి సుమంగల గాఈఁ ॥ 2 ॥
నారి బేష జే సుర బర బామా। సకల సుభాయఁ సుందరీ స్యామా ॥
తిన్హహి దేఖి సుఖు పావహిఁ నారీఁ। బిను పహిచాని ప్రనహు తే ప్యారీఁ ॥ 3 ॥
బార బార సనమానహిఁ రానీ। ఉమా రమా సారద సమ జానీ ॥
సీయ సఁవారి సమాజు బనాఈ। ముదిత మండపహిఁ చలీఁ లవాఈ ॥ 4 ॥

వివాహశుభసమయము సమీపించినది. వసిష్ఠుడు శతానందుని బిలిచి "వెళ్ళి పెండ్లికుమార్తెను తీసికొనిరండు" అని పల్కెను. ఋషిఆజ్ఞానుసారము అతడు వెళ్లెను. పురోహితునిసందేశమును విని, రాణి, ఆమెసఖులు ప్రసన్నచిత్తులైరి. బ్రాహ్మణోత్తమస్త్రీలను తమకులమువారైన పెద్దముత్తైదువలను కోరగా వారు మంగళగీతములను ఆలపించుచు వంశసంప్రదాయములను నడిపిరి. దేవభామినులు షోడశవర్షప్రాయమానవయువతులుగా అచటికి విచ్చేసిరి. రాణివాసస్త్రీలు వారిని గుర్తింపకున్నను గౌరవించిరి. వారిని ఉమా రమా శారదలతో సమానముగా భావించి, రాణి వారికి పదేపదే గౌరవ మర్యాదలను నెరపెను. రాణివాసస్త్రీలు సీతాదేవిని చక్కగా అలంకరించి, ఆమెచుట్టును వలయాకారమున నిలిచి, ఆనందముతో మండపమునకు తీసికొని వచ్చిరి. (చౌ॥ 1-4)

ఛం-చలి ల్యాఇ సీతహి సఖీఁ సాదర సజి సుమంగల భామినీఁ।
నవసప్త సాజేఁ సుందరీఁ సబ మత్త కుంజర గామినీఁ ॥
కల గాన సుని ముని ధ్యాన త్యాగహిఁ కామ కోకిల లాజహీఁ।
మంజీర నూపుర కలిత కంకన తాల గతి బర బాజహీఁ ॥

మంగళకరమైనద్రవ్యములను తీసికొని, అంతఃపురస్త్రీలు, సఖులు ఆమెను మండపమునకు తోడ్కొనివచ్చిరి. వారందఱును పదునాఱువిధములుగా అలంకరించుకొని మదగజగమనములతో వచ్చిరి. వారిమధుర గానములలోబడి, ఋషులు తమ ధ్యానములనే విస్మరించిరి, మదనునికోయిలలు సిగ్గుపడెను. వారి కటిభూషణములు, నూపురములు, కరకంకణములు వారి పాటలతాళములకు వంత పలుకు చుండెను. (ఛం॥)

దో- సోహతి బనితా బృంద మహుఁ, సహజ సుహావని సీయ।
ఛబి లలనా గన మధ్య జను, సుషమా తియ కమనీయ ॥ 322 ॥

సుందరీమణులమధ్య సీతాదేవి మూర్తీభవించిన సౌందర్యరాశిగా శోభిల్లు చుండెను. (దో॥ 322)

చౌ- సియ సుందరతా బరని న జాఈ। లఘు మతి బహుత మనోహరతాఈ ॥
ఆవత దీఖి బరాతిన్హ సీతా। రూప రాసి సబ భాఁతి పునీతా ॥ 1 ॥

సబహి మనహిఁ మన కిఏ ప్రనామా । దేఖి రామ భఏ పూరనకామా ॥
హరషే దసరథ సుతన్హ సమేతా । కహి న జాఇ ఉర ఆనందు జేతా ॥ 2 ॥
సుర ప్రనాము కరి బరిసహిఁ ఫూలా । ముని అసీస ధుని మంగల మూలా ॥
గాన నిసాన కొలాహలు భారీ । ప్రేమ ప్రమోద మగన నర నారీ ॥ 3 ॥
ఏహి బిధి సీయ మండపహిఁ ఆఈ । ప్రముదిత సాంతి పఢహిఁ మునిరాఈ ॥
తెహి అవసర కర బిధి బ్యవహారూ । దుహుఁ కులగుర సబ కీన్హ అచారూ ॥ 4 ॥

సీతాదేవిసౌందర్యవైభవములను వర్ణించుటకు నాబుద్ధిబలము చాలదు. ఆమె నడచి వచ్చుచుండగా చూచిన మగపెండ్లివారు ఒకతేజఃపుజము కదలివచ్చుచున్నట్లు భావించిరి. వారందఱును మనస్సులలోనే ఆమెకు ప్రణతులు చెల్లించిరి. రాముని జూచి, అందఱును పూర్ణకాములైరి. (కృతార్థులైరి) దశరథుడు పుత్రులతోపాటు అపరిమితానందమును అనుభవించెను. దేవతలు నమస్సుమాంజలులర్పించిరి. మునులు శుభాశీస్సులనందించిరి. వనితామణులగీతములు, నగారాల మ్రోతలు గొప్ప కోలాహలమును సృష్టించెను. అందఱును పరమానందభరితులైరి. ఈ విధముగా సీతాదేవి మండపమున ప్రవేశించెను. మునీశ్వరులు ప్రమోదముతో శాంతిమంత్రములను పఠించిరి. కుల గురువులైన వసిష్ఠ శతానందులు ఉభయవంశాచారములను అనుసరించి, కార్యక్రమములను నడిపిరి. (చౌ॥ 1-4)

ఛం-ఆచారు కరి గుర గౌరి గనపతి ముదిత బిప్ర పుజావహీఁ ।
సుర ప్రగటి పూజా లేహిఁ దేహిఁ అసీస అతి సుఖు పావహీఁ ॥
మధుపర్క మంగల ద్రబ్య జో జెహి సమయ ముని మన మహుఁ చహైఁ ।
భరే కనక కోపర కలస సో తబ లిఏహిఁ పరిచారక రహైఁ ॥ 1 ॥
కుల రీతి ప్రీతి సమేత రబి కహి దేత సబు సాదర కియో ।
ఏహి భాఁతి దేవ పుజాఇ సీతహి సుభగ సింఘాసను దియో ॥
సియ రామ అవలోకని పరసపర ప్రేము కాహు న లఖి పరై ।
మన బుద్ధి బర బానీ అగోచర ప్రగట కబి కైసే కరై ॥ 2 ॥

వంశ సంప్రదాయములను పాటించి, గురువులు బ్రాహ్మణులద్వారా గౌరీగణేశులపూజలు చేయించిరి. దేవతలు వారిపూజలను స్వయముగా స్వీకరించి, ఆనందించిరి, ఆశీర్వదించిరి. మధుపర్కములను, వంటకములను, మధుర పానీయములను అవసరసమయములలో అందించుటకు సేవకులు పళ్లెములతోడను, పాత్రలతోడను సంసిద్ధముగానుండిరి. సూర్యుడు స్వయముగా తన వంశాచారములను గుర్తు చేయుచుండెను. వారు వాటిని సాదరముగా పాటించుచుండిరి. ఈ విధముగా బ్రాహ్మణులు శ్రీరామునిచే దేవతలపూజలను చేయించిరి. పిమ్మట మునులు సీతాదేవిని సుందర సింహాసనమున కూర్చుండబెట్టిరి. శ్రీసీతారాములు పరస్పరము చూచుకొనినప్పటి వారిసనాతన ప్రేమభావములు ఎవరిబుద్ధికిని అందకుండెను. శ్రేష్ఠమైన మనస్సు, బుద్ధి, వాక్కులకుగూడ అవి అతీతములైనవి. ఇంక కవి యెట్లు వర్ణింపగలడు. (శ్రీసీతారాముల పరస్పర ప్రేమ చేతనము. బుద్ధి జడము. చేతన తత్త్వమును చేతనమే గ్రహింపగలదు. దానిని జడమైన బుద్ధియెట్లు గ్రహింపగలదు? "యతోవాచో నివర్తన్తే అప్రాప్యమనసాసహ" అని గదా! శ్రుతి ప్రమాణము.) (ఛం॥ 1-2)

దో- హోమ సమయ తను ధరి అనలు, అతి సుఖ ఆహుతి లేహిఁ ।
బిప్ర బేష ధరి బేద సబ, కహి బిబాహ బిధి దేహిఁ ॥ 323 ॥

హోమసమయమున అగ్నిదేవుడు స్వయముగావచ్చి ఆహుతులను ప్రత్యక్షముగా స్వీకరించుచుండెను. వేదములు బ్రాహ్మణవేషములను దాల్చివచ్చి, వివాహవిధులను తెలుపుచుండెను. (దో॥ 323)

చౌ- జనక పాటమహిషీ జగ జానీ। సీయ మాతు కిమి జాఇ బఖానీ ॥
సుజసు సుకృత సుఖ సుందరతాఈ। సబ సమేటి బిధి రచీ బనాఈ ॥ 1 ॥
సమఉ జాని మునిబరన్హ బొలాఈఁ। సునత సుఆసిని సాదర ల్యాఈఁ ॥
జనక బామ దిసి సోహ సునయనా। హిమగిరి సంగ బనీ జను మయనా ॥ 2 ॥
కనక కలస మని కోపర రూరే। సుచి సుగంధ మంగల జల పూరే ॥
నిజ కర ముదిత రాయఁ అరు రానీ । ధరే రామ కే ఆగేఁ ఆనీ ॥ 3 ॥
పఢహిఁ బేద ముని మంగల బానీ। గగన సుమన ఝరి అవసరు జానీ ॥
బరు బిలోకి దంపతి అనురాగే। పాయ పునీత పఖారన లాగే ॥ 4 ॥

జనకునిపట్టమహిషియు, సీతాదేవిజననియునైన సునయనాదేవివైభవమును ఎవరు వర్ణింపగలరు? కీర్తిని, సుకృతమును, సుఖసౌందర్యములను కలబోసి, బ్రహ్మ ఆమెను సృష్టించెను. సుముహూర్తమును తెలిసికొని, మునులు ఆమెను పిలిచిరి. సువాసినులు ఆమెను వెంటబెట్టుకొని వచ్చిరి. హిమవంతుని ప్రక్కన మేనాదేవి యున్నట్లు జనకునివామభాగమున సునయనాదేవి శోభిల్లుచుండెను. రాజు, రాణి స్వహస్తములతో పవిత్రసుగంధిల మంగళజలములతో నిండియున్న సువర్ణకలశములను, మణి ఖచితములైన పళ్లెరములను తెచ్చి, ప్రసన్నచిత్తములతో వాటిని శ్రీరాముని ముందుంచిరి. ఋషులు శ్రావ్యకంఠస్వరములతో వేదమంత్రములను పఠించుచుండగా, ఆకసమునుండి పుష్పవృష్టి గురియుచుండగా ఆ రాజదంపతులు అనురాగముతో వరుని జూచుచు ఆయన పావనచరణములను కడిగిరి.[1] (చౌ॥ 1-4)

ఛం-లాగే పఖారన పాయ పంకజ ప్రేమ తన పులకావలీ।
నభ నగర గాన నిసాన జయ ధుని ఉమగి జను చహుఁ దిసి చలీ ॥

1. బ్రహ్మకడిగిన పాదము, బ్రహ్మము తానైన పాదము ॥ బ్రహ్మ ॥
చెలగి వసుధగొలిచినదీపాదము, బలితలమోపిన పాదము
తలకక గగనము దన్నిన పాదము, బలరిపుగాచిన పాదము ॥ బ్రహ్మ ॥
కామిని పాపము కడిగిన పాదము, పాముతలనిడిన పాదము
ప్రేమతో శ్రీసతి పిసికెడి పాదము, పామిడి తురగపు పాదము ॥ బ్రహ్మ ॥
పరమ యోగులకు పరిపరివిధముల వరమొసగెడునీపాదము
తిరు వేంకటగిరి తిరమని చూపిన పరమపదమునీపాదము ॥ బ్రహ్మ ॥ (అన్నమాచార్య)

జే పద సరోజ మనోజ అరి ఉర సర సదైవ బిరాజహీఀ ।
జే సకృత సుమిరత బిమలతా మన సకల కలి మల భాజహీఀ ॥ 1 ॥
జే పరసి మునిబనితా లహీ గతి రహీ జో పాతకమఈ ।
మకరందు జిన్హకో సంభు సిర సుచితా అవధి సుర బరనఈ ॥
కరి మధుప మన ముని జోగిజన జే సేఇ అభిమత గతి లహైఀ ।
తే పద పఖారత భాగ్యభాజను జనకు జయ జయ సబ కహైఀ ॥ 2 ॥
బర కుఅఀరి కరతల జోరి సాఖోచారు దోఉ కులగుర కరైఀ ।
భయొ పానిగహను బిలోకి బిధి సుర మనుజ ముని ఆనంద భరైఀ ॥
సుఖమూల దూలహు దేఖి దంపతి పులక తన హులస్యో హియో ।
కరి లోక బేద బిధాను కన్యాదాను నృపభూషన కియో ॥ 3 ॥
హిమవంత జిమి గిరిజా మహేసహి హరిహి శ్రీ సాగర దఈ ।
తిమి జనక రామహి సియ సమరపీ బిస్వ కల కీరతి నఈ ॥
క్యోఀ కరై బినయ బిదేహు కియో బిదేహు మూరతి సాఀవరీ ॥
కరి హోము బిధిబత గాంఠి జోరీ హోన లాగీఀ భాఀవరీ ॥ 4 ॥

శ్రీరామునిచరణములను కడుగుచుండగా వారు పులకిత గాత్రులైరి. ఆకాశమునను నగరమునను గీతములు, నగారాల మ్రోతలు, జయ జయ ధ్వానములు దశదిశల మాఱుమ్రోగెను. ఆ పాదపద్మములు అత్యంతపవిత్రములు. అవి కామారియైన పరమశివునిహృదయమున సర్వదా విరాజిల్లునవి, స్మరించినంత మాత్రముననే మనస్సులను నిర్మలమొనర్చునవి, కలియుగపాపతాపములను పాఱద్రోలునవి, గౌతమపత్నిఅహల్యకు తనధూళిస్పర్శచే శాపవిముక్తిని కల్గించి, మోక్షమును ప్రసాదించినవి, శివుని శిరమున విలసిల్లు పవిత్ర గంగకు జన్మ స్థానమైనవి, శ్రీరామచరణకమల మకరందరసమే గంగ. ఆ గంగ దేవతలచే పవిత్రతకు పరాకాష్ఠగా భావింప బడినది. మునుల, యోగుల మనస్సులనెడి తుమ్మెదలచే సర్వదా సేవింపబడుచు వారికి అభీష్టగతులను ప్రసాదించునట్టివి ఆ రామచరణములు. అట్టి శ్రీరామ పవిత్రచరణములను కడిగినజనకుడు నిజముగా మహాభాగ్యశాలి. అందఱును ఆ జనకునకు 'జేజేలు' పలికిరి. కుల గురువులు ఇద్దఱును వధూవరులచేతులను కలిపి, వారిప్రవరలను (గోత్రనామములను) ప్రవచించిరి. పాణిగ్రహణ మహోత్సవమును తిలకించి, బ్రహ్మాదిదేవతలు, విశ్వామిత్రాదిమహామునులు, పురజనులు పరమానందభరితులైరి. సకల సుఖనిధానమైన వరునిగని రాజదంపతులతనువులు ఆనందపరవశములైనవి. ఈ విధముగా రాజశ్రేష్ఠుడైన జనకమహారాజు వేదోక్తముగా లోకాచార రీతిననుసరించి, కన్యాదానమును గావించెను. హిమవంతుడు పార్వతీదేవిని పరమశివునకు అర్పించినట్లును, సముద్రుడు లక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువునకు సమర్పించినట్లును, జనకమహారాజు సీతాదేవిని శ్రీరామచంద్రునకు సమర్పించి, లోక విఖ్యాతుడయ్యెను. జనకుని ఈ మహోన్నతవినూతనకీర్తి ప్రపంచమునందంతటను వ్యాపించెను. శ్యామసుందరుడైన శ్రీరాముడు విదేహరాజును నిజముగా విదేహుని(తన్మయుని)గా జేసెను. అట్టి స్థితిలో జనకుడు శ్రీరామునకు విన్నపమును ఎట్లు చేసికొనగలడు?

ఆనూతనవధూవరులు విధ్యుక్తముగా హోమములను నిర్వహించిరి. వేదపండితులైన పురోహితులు బ్రహ్మముడులు (వారి వస్త్రపుటంచులను ముడి) వేయగా వారు అగ్నికి ప్రదక్షిణములు గావించిరి. (ఛం॥ 1-4)

దో-జయ ధుని బందీ బేద ధుని, మంగల గాన నిసాన।
సుని హరషహిఁ బరషహిఁ బిబుధ, సురతరు సుమన సుజాన ॥ 324 ॥

జయ జయ ధ్వనులను, వందిమాగధులధ్వనులను, వేదఘోషలను, మంగళగీతములను, దుందుభినాదములను- ఈ పంచధ్వనులను విని, దేవతలు మిక్కిలి సంతసించి, కల్పవృక్ష ప్రసూనములను అనవరతము కురిపించిరి. (దో॥ 324)

చౌ- కుఅఁరు కుఅఁరి కల భావఁరి దేహీఁ। నయన లాభు సబ సాదర లేహీఁ ॥
జాఇ న బరని మనోహర జోరీ। జో ఉపమా కఛు కహౌఁ సా థోరీ ॥ 1 ॥
రామ సీయ సుందర ప్రతిఛాహీఁ। జగమగాత మని ఖంభన మాహీఁ ॥
మనహుఁ మదన రతి ధరి బహు రూపా। దేఖత రామ బిఆహు అనూపా ॥ 2 ॥
దరస లాలసా సకుచ న థోరీ। ప్రగటత దురత బహోరి బహోరీ ॥
భఏ మగన సబ దేఖనిహారే। జనక సమాన అపాన బిసారే ॥ 3 ॥
ప్రముదిత మునిన్హ భాఁవరీఁ ఫేరీఁ। నేగసహిత సబ రీతి నిబేరీఁ ॥
రామ సీయ సిర సేందుర దేహీఁ। సోభా కహి న జాతి బిధి కేహీఁ ॥ 4 ॥
అరున పరాగ జలజు భరి నీకేఁ। ససిహి భూషఅహి లోభ అమీ కేఁ ॥
బహురి బసిష్ఠ దీన్హి అనుసాసన। బరు దులహిని బైఠే ఎక ఆసన ॥ 5 ॥

చూచు వారికి కన్నుల పండువుగా సీతారాములు అగ్నికి ప్రదక్షిణములను ఆచరించుచుండిరి. ఆ మనోహరమైన జంటను వర్ణించుటకు ఏ ఉపమానములుగూడ చాలవు. నిరుపమానమైన, అపూర్వమైన ఈ వివాహమహోత్సవమును జూచుటకు రతీ మన్మథులు పెక్కు రూపములలో వచ్చియున్నారా యనునట్లుగా స్తంభములపై పొదగబడిన మణులలో ఆ సీతారాముల ప్రతిరూపములు ప్రకాశించెను. రతీమన్మథులు సీతారాముల అందచందములను గాంచుటకై గల తమ అభిలాషను ఒకసారి వెల్లడించుచు, మఱియొక సారి సిగ్గుచే సంకోచించుచున్నారా? అనునట్లు, ఆ మణిఖచిత స్తంభములలో అవి మాటిమాటికి ప్రకటితములగుచుండెను. మఱియు దాగుకొనుచుండెను. సదస్యులుగూడ జనకునివలెనే ఆనందములో తమనుతాము మఱచిపోయిరి. మునీశ్వరుల ఆదేశానుసారము సీతారాములు అగ్నికి ప్రదక్షిణములు గావించిరి. సకలకార్యములను నిర్వర్తించి, ఎల్లరకును బహుమతులను సమర్పించిరి. శ్రీరాముడు సీతాదేవినుదుట కుంకుమను దిద్దిన దృశ్యము నయనానందకరము. ఆ- దర్శనానందము అనుభవైక వేద్యము, వర్ణనాతీతము. శ్రీరాముడు తన కరకమలమునందు సిందూరమనెడి పుప్పొడిని బాగుగా నింపుకొని, ఆమె అనురాగామృతమును పొందుటకై సీతాదేవి ముఖచంద్రుని అలంకరించెను. (భూష అహి అనగా భూషితుని చేయుచున్నది-) (కమలము జలమునందుండును. జలము లేనప్పుడు అది ముడుచుకొని పోవును. అమృతపానము చేసినచో అది ఎన్నడును ముడుచుకొని పోదు- కావున అది అమృతమును ఆసించుచున్నది- చంద్రుడు అమృత కిరణుడు గదా!) శ్రీసీతారాముల ప్రేమ సనాతనమైనది. కాని లౌకిక రీతిలో ఇప్పుడు వారు పరస్పరము మిత్రులు. వారి

యీ(పేమను దృఢపఱచుటకై శ్రీరాముడు తనకరకమలమునందు సిందూరమును చేర్చుకొని సీతాదేవి ముఖచంద్రుని అలంకరించెను. వసిష్ఠుని ఆజ్ఞతో ఆ నవవధూవరులు ఒకే ఆసనమునలంకరించిరి. (చౌ॥ 1-5)

ఛం- బైఠే బరాసన రాము జానకి ముదిత మన దసరథు భఏ ।
తను పులక పుని పుని దేఖి అపనేఁ సుకృత సురతరు ఫల నఏ ॥
భరి భువన రహా ఉఛాహు రామ బిబాహు భా సబహీఁ కహా ।
కేహి భాఁతి బరని సిరాత రసనా ఏక యహు మంగలు మహా ॥ 1 ॥
తబ జనక పాఇ బసిష్ఠ ఆయసు బ్యాహ సాజ సఁవారి కై ।
మాండవీ శ్రుతకీరతి ఉరమిలా కుఅఁరి లఈఁ హఁకారి కై ॥
కుసకేతు కన్యా ప్రథమ జో గున సీల సుఖ సోభామఈ ।
సబ రీతి ప్రీతి సమేత కరి సో బ్యాహి నృప భరతహి దఈ ॥ 2 ॥
జానకీ లఘు భగినీ సకల సుందరి సిరోమని జాని కై ।
సో తనయ దీన్హీ బ్యాహి లఖనహి సకల బిధి సనమాని కై ॥
జెహి నాము శ్రుతకీరతి సులోచని సుముఖి సబ గున ఆగరీ ।
సో దఈ రిపుసూదనహి భూపతి రూప సీల ఉజాగరీ ॥ 3 ॥
అనురూప బర దులహిని పరస్పర లఖి సకుచ హియఁ హరషహీఁ ।
సబ ముదిత సుందరతా సరాహహిఁ సుమన సుర గన బరషహీఁ ॥
సుందరీఁ సుందర బరన్హ సహ సబ ఏక మండప రాజహీఁ ।
జను జీవ ఉర చారిఉ అవస్థా బిభున సహిత బిరాజహీఁ ॥ 4 ॥

సీతారామచంద్రులు ఒకే ఆసనముపై కూర్చొనియుండుట చూచి దశరథునిమనస్సు ఉప్పొంగెను. సుకృత మనెడి కల్పవృక్షము క్రొత్త ఫలములను అందించుచున్నట్లు ఆయన శరీరము మాటిమాటికిని రోమాంచమాయెను. "శ్రీసీతారాముల వివాహము 'జయ'ప్రదముగా జరిగినది." అని చతుర్దశ భువనములలోని వారందఱును మిక్కిలి ఆనందముతో ఎలుగెత్తి చాటిరి. "ఈ వివాహ మహోత్సవము మహామంగళకరము- నాచిన్ని నాలుక దీనిని ఎట్లు వర్ణింపగలదు? వసిష్ఠుని ఆదేశముమేరకు జనక మహారాజు వివాహమునకు అవసరములగు సామగ్రులను అన్నింటిని సమకూర్చి, మాండవి, శ్రుతకీర్తి, ఊర్మిళ, అను రాకుమార్తెలను పిలిపించెను. జనకరాజు తనతమ్ముడైన కుశధ్వజుని పెద్దకూతురు, గుణ శీలసుఖసౌందర్యముల ఖనియైన 'మాండవి'ని 'భరతు'నకు ఇచ్చి మిక్కిలి ప్రేమానురాగములతో యథా విధిగా వివాహము జరిపించెను. పిమ్మట సీతాదేవి చెల్లెలు, సౌందర్యరాశియగు 'ఊర్మిళ'ను 'లక్ష్మణు'నకిచ్చి, పెండ్లి చేసెను. పిదప సులోచన, సుముఖి సుగుణరూపశీలసంపన్నయగు 'శ్రుతకీర్తి'యను కన్యను 'శత్రుఘ్ను'నకు ఇచ్చి, పాణిగ్రహణము కావించెను. వధూవరులజంటలు ఒకరినొకరు చూచుకొనుచు మనస్సులలో ఆనందించిరి. బయటికి

మాత్రము సిగ్గుదొంతరలలో మునిగిపోయిరి. ఈ నవదంపతులను గాంచి, దేవతలు సంతోషముతో పుష్పవృష్టిని గురిపించిరి. అందమైన నవవధూవరులజంటలు ఒకేమండపమున శోభిల్లు చుండగా సదస్యులెల్లరును పరమానందభరితులైరి. వారు జీవునియొక్క జాగ్రత్-స్వప్న-సుషుప్తి-తురీయ, అను నాల్గు అవస్థలు తమ అధిపతులైన విశ్వ తైజస ప్రాజ్ఞ బ్రహ్మలతో కూడి నట్లుండిరి. (ఛం॥ 1-4)

దో- ముదిత అవధపతి సకల సుత, బధున్హ సమేత నిహారి ।
జను పాఏ మహిపాల మని, క్రియన్హ సహిత ఫల చారి ॥ 325 ॥

అయోధ్యాధీశుడైన దశరథ మహారాజు తన కుమారులను కోడండ్లను జూచి, క్రియా సహితముగా (యజ్ఞ, శ్రద్ధా, యోగ, జ్ఞాన ,క్రియలు) చతుర్విధపురుషార్థ (ధర్మార్థ కామ మోక్ష)ములను పొందినట్లు భావించెను. (దో॥ 325)

చౌ- జసి రఘుబీర బ్యాహ బిధి బరనీ । సకల కుఁఅర బ్యాహే తెహిఁ కరనీ ॥
కహి న జాఇ కఛు దాఇజ భూరీ । రహా కనక మని మండపు పూరీ ॥ 1 ॥
కంబల బసన బిచిత్ర పటోరే । భాఁతి భాఁతి బహు మోల న థోరే ॥
గజ రథ తురగ దాస అరు దాసీ । ధేను అలంకృత కామదుహా సీ ॥ 2 ॥
బస్తు అనేక కరిఅ కిమి లేఖా । కహి న జాఇ జానహిఁ జిన్హ దేఖా ॥
లోకపాల అవలోకి సిహానే । లీన్హ అవధపతి సబు సుఖు మానే ॥ 3 ॥
దీన్హ జాచకన్హి జో జెహి భావా । ఉబరా సో జనవాసెహిఁ ఆవా ॥
తబ కర జోరి జనకు మృదు బానీ । బోలే సబ బరాత సనమానీ ॥ 4 ॥

సీతారాములవివాహమువలెనే తక్కినరాజకుమారులవివాహములుగూడా జరుపబడినవి. వరులకిచ్చిన కట్నకానుకలతో, బంగారముతో, మణులతో మండపము నిండిపోయినది. శాలువలు, కంబళములు, వస్త్రములు, రంగురంగుల పట్టుబట్టలు, ఏనుగులు, రథములు, గుఱ్ఱములు దాసదాసీ జనములు, కామధేనువుతో సమానమైన గోవులు, ఇంకను అనేక వస్తువులు విరివిగా ఒసంగబడెను. వాటిని జూచి దిక్పాలురే అసూయపడిరి. దశరథుడు వానినన్నింటిని అంగీకరించి, అర్థులకు వారు వారు కోరినరీతిగా దానము చేసెను. మిగిలినవస్తువులు విడుదులకు చేరెను. వచ్చిన చుట్టముల నందఱిని గౌరవించిన పిదప జనకుడు చేతులు జోడించి మృదుమధురవచనములతో తృప్తి పఱచెను. (చౌ॥ 1-4)

ఛం-సనమాని సకల బరాత ఆదర దాన బినయ బడాఇ కై ।
ప్రముదిత మహాముని బృంద బందే పూజి ప్రేమ లడాఇ కై ॥
సిరు నాఇ దేవ మనాఇ సబ సన కహత కర సంపుట కిఏఁ ।
సుర సాధు చాహత భాఉ సింధు కి తోష జల అంజలి దిఏఁ ॥ 1 ॥

కర జోరి జనకు బహోరి బంధు సమేత కోసలరాయ సోఁ ।
బోలే మనోహర బయన సాని సనేహ సీల సుభాయ సోఁ ॥
సంబంధ రాజన రావరేఁ హమ బడే అబ సబ బిధి భఏ ।
ఏహి రాజ సాజ సమేత సేవక జానిబే బిను గథ లఏ ॥ 2 ॥
ఏ దారికా పరిచారికా కరి పాలిబీఁ కరునా నఈ ।
అపరాధు ఛమిబో బోలి పఠఏ బహుత హౌఁ ఢీట్యో కఈ ॥
పుని భానుకులభూషన సకల సనమాన నిధి సమధీ కిఏ ।
కహి జాతి నహిఁ బినతీ పరస్పర ప్రేమ పరిపూరన హిఏ ॥ 3 ॥
బృందారకా గన సుమన బరిసహిఁ రాఉ జనవాసెహి చలే ।
దుందుభీ జయ ధుని బేద ధుని నభ నగర కౌతూహల భలే ॥
తబ సఖీఁ మంగల గాన కరత మునీస ఆయసు పాఇ కై ।
దూలహ దులహినిన్హ సహిత సుందరి చలీఁ కొహబర ల్యాఇ కై ॥ 4 ॥

వరపక్షమువారినందఱిని దానములతో, విన్నపములతో, ప్రశంసలతో సగౌరవముగా సత్కరించెను. పిమ్మట జనకమహారాజు మునీశ్వరులను పూజించెను. వారికి మహదానందముతో సాదరముగా నివాళులర్పించెను. దోసిలొగ్గి, నతమస్తకుడై, భూసురులకును విన్నవించెను. వారందఱికిని అంజలిఘటించి "దేవతలు సజ్జనులు భావమునే గ్రహింతురు. ఒక దోసెడు నీటితో సముద్రుని తృప్తి పఱచగలమా? అని వచించెను. పిమ్మట జనకమహారాజు, అతనితమ్ముడైన కుశధ్వజుడు చేతులు జోడించి, దశరథునితో ఇట్లు పలికిరి. "రాజా! మీతో వియ్యమందుటవలన అన్నివిధములుగా మా గౌరవము ఇనుమడించినది. ఈ రాజ్యములతోగూడ మమ్ములను నిశ్శుల్కసేవకులుగా భావింపుడు. ఈ బాలికలను మీ సేవికలుగా తలంచి, దయా దృష్టితో వారి ఆలనపాలనలు చూడుడు. మా అపరాధములను క్షమింపుడు. మిమ్ము ఇంత దూరము రప్పించి, శ్రమ పెట్టితిమి"- రఘుకుల రత్నమైన దశరథుడు తన వియ్యంకులను గొప్పగా గౌరవించెను. వారి పరస్పర గౌరవ ప్రేమలు వర్ణనాతీతములు. ఆ ఉభయులును పరస్పరాలింగనములతో ఆనందించుచుండగా దేవతలు పూలవాన కురిపించి, దుందుభులను మ్రోగించిరి. రాజు తనవిడిదికి చేరెను. జయ జయ ధ్వానములు, వేద ఘోషలు సాగుచునే యుండెను. భూనభోంతరిక్షములయందు కోలాహలములు కొనసాగుచునేయుండెను. మునీశ్వరులఆజ్ఞలనుబడసి సుందరీమణులు మంగళ గీతములను పాడుచు తమకులదేవతలను ఆరాధించుటకై వధూవరులను పూజాగృహమునకు తీసికొని వచ్చిరి. (ఛం॥ 1-4)

దో- పుని పుని రామహి చితవ సియ, సకుచతి మను సకుచై న ।
హరత మనోహర మీన ఛబి, ప్రేమ పిఆసే నైన ॥ 326 ॥

సీతాదేవి మాటిమాటికిని శ్రీరాముని జూచును, సిగ్గుపడును. కాని మనస్సులో మాత్రము సంకోచింపక పదే పదే చూడ నిచ్చగించును. ప్రేమపిపాసగల ఆమెకనులు అందమైన చేపల సింగారములను అధఃకరించుచుండెను. (దో॥ 326)

మాసపారాయణము పదకొండవ విరామము

చౌ- స్యామ సరీరు సుభాయఁ సుహావన। సోభా కోటి మనోజ లజావన ॥
జావక జుత పద కమల సుహాఏ। ముని మన మధుప రహత జిన్హ ఛాఏ ॥ 1 ॥
పీత పునీత మనోహర ధోతీ। హరతి బాల రబి దామిని జోతీ ॥
కల కింకిని కటి సూత్ర మనోహర। బాహు బిసాల బిభూషన సుందర ॥ 2 ॥
పీత జనేఉ మహాఛబి దేఈ। కర ముద్రికా చోరి చితు లేఈ ॥
సోహత బ్యాహ సాజ సబ సాజే। ఉర ఆయత ఉరభూషన రాజే ॥ 3 ॥
పిఅర ఉపరనా కాఖాసోతీ। దుహుఁ ఆఁచరన్హి లగే మని మోతీ ॥
నయన కమల కల కుండల కానా। బదను సకల సౌందర్జ నిధానా ॥ 4 ॥
సుందర భృకుటి మనోహర నాసా। భాల తిలకు రుచిరతా నివాసా ॥
సోహత మౌరు మనోహర మాథే। మంగలమయ ముకుతా మని గాథే ॥ 5 ॥

శ్రీరామచంద్రుడు నీలమేఘశ్యాముడు, సహజసుందరుడు. కోటిమన్మథాకారుడు, మునుల మనస్సులనెడితుమ్మెదలనుఆకర్షించు ఆయనపాదపద్మములు లత్తుకతోగూడి మిక్కిలి మనోజ్ఞముగా ఉండెను. పవిత్రమై మనోహరమైన ఆయన పట్టుపీతాంబరశోభలు ప్రాతఃకాలసూర్యుని, విద్యుల్లతలమెఋపులను మించిప్రకాశించుచుండెను. నడుమున మొలనూలుగజ్జెలకలరవములు ఆహ్లాదకరముగా నుండెను. విశాలభుజములభూషణములు, సర్వమనోజ్ఞయజ్ఞోపవీతము చూచువారికి మానసోల్లాసమును గూర్చుచుండెను. చేతులవ్రేళ్లఅంగుళీయకములు రమణీయములై యుండెను. వివాహాలంకారశోభలతో శ్రీరాముడు మిగుల ఆకర్షణీయముగానుండెను. విశాలవక్షఃస్థలమున ఆభరణములు ఆహ్లాదకరముగా ఉండెను. భుజములపై వల్లెవాటుగా ధరింపబడిన పచ్చని ఉత్తరీయాంచలముల యందు పొదగబడిన ముత్యాల మణుల కాంతులు మిఋమిట్లు గొలుపుచుండెను. కమలములవంటి నేత్రములు, చెవుల వ్రేలాడు కుండలములు, సౌందర్యఖనియైన ముఖము, అందమైన కనుబొమలు, మనోహరమైన నాసిక, లలాటమున శోభలకు ఆకరమైన తిలకము, శిరమున ముత్యములు మణులు పొదిగినకలికితురాయి (పెండ్లికుమారుని తలపాగ) అత్యంత శోభావహములై యుండెను. (చౌ॥ 1-5)

ఛం-గాథే మహామని మౌర మంజుల అంగ సబ చిత చోరహీఁ।
పుర నారి సుర సుందరీఁ బరహి బిలోకి సబ తిన తోరహీఁ ॥
మని బసన భూషన వారి ఆరతి కరహిఁ మంగల గావహీఁ।
సుర సుమన బరిసహిఁ సూత మాగధ బంది సుజసు సునావహీఁ ॥ 1 ॥
కొహబరహిఁ ఆనే కుఅఁర కుఅఁరి సుఆసినిన్హ సుఖ పాఇ కై।
అతి ప్రీతి లౌకిక రీతి లాగీఁ కరన మంగల గాఇ కై ॥
లహకౌరి గౌరి సిఖావ రామహి సీయ సన సారద కహైఁ।
రనివాసు హాస బిలాస రస బస జన్మ కో ఫలు సబ లహైఁ ॥ 2 ॥
నిజ పాని మని మహుఁ దేఖిఅతి మూరతి సురూపనిధాన కీ।
చాలతి న భుజబల్లీ బిలోకని బిరహ భయ బస జానకీ ॥

కౌతుక బినోద ప్రమోదు ప్రేము న జాఇ కహి జానహిఁ అలీఁ ।
బర కుఅఁరి సుందర సకల సఖీఁ లవాఇ జనవాసెహి చలీఁ ॥ 3 ॥
తెహి సమయ సునిఅ అసీస జహఁ తహఁ నగర నభ ఆనందు మహా ।
చిరు జిఅహుఁ జోరీఁ చారు చార్యో ముదిత మన సబహీఁ కహా ॥
జోగీంద్ర సిద్ధ మునీస దేవ బిలోకి ప్రభు దుందుభి హనీ ।
చలె హరషి బరషి ప్రసూన నిజ నిజ లోక జయ జయ జయ భనీ ॥ 4 ॥

మంజులమకుటమున అమూల్యములైన మణులు పొదగబడినవి. శ్రీరాముని ప్రత్యంగ లావణ్యాలాలిత్యములు అందఱి మనస్సులను దోచుకొనుచుండెను. నగరస్త్రీలు, దివ్యాంగనలు వరునకు దిష్టి దీయుచుండిరి. వారు మణులను, వస్త్రములను, భూషణములను కానుకలుగా సమర్పించి, మంగళ గీతములను పాడుచు హారతులనిచ్చిరి.(1) దేవతలు పూలవానలను గురిపించిరి. వందిమాగధులు, సూతులు శ్రీరాముని కీర్తిని గానముచేసిరి. ముత్తైదువలు నాలుగువధూవరులజంటలను కులదేవతాగృహములకు దీసికొని వచ్చిరి. అతిప్రీతితో మంగళ గీతములను గానము చేయుచు లౌకికకృత్యములను నెరవేర్చిరి. పార్వతీదేవి శ్రీరాముని చేతను, సరస్వతీదేవి సీతాదేవిచేతను బువ్వంబంతి చేయించిరి. రాణివాసము రాసవిలాసములలో మునిగితేలుచుండెను. సీతారాములదర్శనమున తమజన్మలు సఫలములైనట్లు అందఱును తలంచిరి. జానకీదేవి తనకంకణమణులలో ప్రతిఫలించినశ్రీరామునిరూపములను జూచుచు, తనచూపులను ప్రక్కకు మఱల్పదు. చేతులను కదల్పదు. ఆ సమయమునందలి వినోదహాసవిలాసములు, ప్రేమానురాగములు వర్ణనాతీతములు. అవి సఖులకే తెలియును. వారు వధూవరులను విడిదిగృహములకు తీసికొనివచ్చిరి. ఆసమయమున నగరమునందును, ఆకాశమునందును సర్వత్ర ఆశీర్వాదవచనములు వినబడెను. అంతటను ఆనందమే నిండియుండెను. అందఱును ప్రసన్నచిత్తులై "నాలుగు జంటల వారును చిరంజీవులై విలసిల్లుదురుగాక" అని ఆశీర్వదించిరి. దేవతలు, మునీశ్వరులు, సిద్ధులు, యోగులు శ్రీరామచంద్రుని జూచి, దుందుభులను మ్రోగించుచు, పుష్పములను వర్షించుచు జయ జయ నాదములను పలుకుచు ఆనందముతో స్వస్థలములకు వెళ్లిరి. (ఛం॥ 1-4)

దో- సహిత బధూటిన్హ కుఅఁర సబ, తబ ఆఏ పితు పాస ।
సోభా మంగల మోద భరి, ఉమగెఉ జను జనవాస ॥ 327 ॥

పిదప నలుగురు రాకుమారులును తమ తమ వధువులతో గూడి తండ్రిగారికడకు వచ్చిరి. విడిది గృహములు సౌందర్య శోభానందములతో నిండి పోయెను. (దో॥ 327)

చౌ- పుని జెవనార భఈ బహు భాఁతీ । పఠఏ జనక బోలాఇ బరాతీ ॥
పరత పాఁవడే బసన అనూపా । సుతన్హ సమేత గవన కియొ భూపా ॥ 1 ॥

1. సీతాకల్యాణ వైభోగమే, రామకల్యాణవైభోగమే.
పవనజస్తుతిపాత్ర పావన చరిత్ర, రవిసోమ వరనేత్ర రమణీయగాత్ర ॥ సీతా ॥
నిగమాగమ విహార నిరుపమ శరీర, నగధరాఘవిదార నతలోకాధార ॥ సీతా ॥
పరమేశనుతగీత భవజలధిపోత, తరణికుల సంజాత త్యాగరాజనుత ॥ సీతా ॥ (త్యాగరాజ)

సాదర సబ కే పాయ పఖారే। జథాజోగు పీఢన్హ బైఠారే ॥
ధోఏ జనక అవధపతి చరనా। సీలు సనేహు జాఇ నహిం బరనా ॥ 2 ॥
బహురి రామ పద పంకజ ధోఏ। జే హర హృదయ కమల మహుఁ గోఏ ॥
తీనిఉ భాఇ రామ సమ జానీ। ధోఏ చరన జనక నిజ పానీ ॥ 3 ॥
ఆసన ఉచిత సబహి నృప దీన్హే। బోలి సూపకారీ సబ లీన్హే॥
సాదర లగే పరన పనవారే। కనక కీల మని పాన సఁవారే ॥ 4 ॥

రుచికరములైన వివిధపక్వాన్నములతో విందు ఏర్పాటుచేయబడెను. జనకుడు వరపక్షమువారినందఱిని ఆహ్వానించెను. దశరథుడు పుత్రులతో తనపరివారములతోగూడి విందు నారగింపబోయెను. అమూల్యవస్త్రములు మార్గమున పఱచబడెను. పాద ప్రక్షాళనానంతరము అందఱును యథోచితాసనములపై ఆసీనులైరి. జనకుడు స్వయముగా దశరథునికాళ్లకడిగెను. వారిస్నేహ సౌశీల్యములు ప్రశంసనీయములు. పిమ్మట పరమశివుడు సర్వదా తనహృదయమున నిలుపుకొను శ్రీరామచరణములను జనకుడు కడిగెను. మిగిలిన ముగ్గురు సోదరులనుగూడ శ్రీరామునివలెనే భావించి, వారిపాదములనుగూడ కడిగెను. జనకుడు వారిని యోగ్యములైనఆసనములపై సుఖాసీనులను గావించి, వడ్డించు వారిని రప్పించెను. మణులుపొదిగిన బంగారుతీగలతోకుట్టిన విస్తళ్లను వేయసాగిరి. (చౌ॥ 1-4)

దో-సూపోదన సురభీ సరపి, సుందర స్వాదు పునీత।
ఛన మహుఁ సబ కేఁ పరుసి గే, చతుర సుఆర బినీత ॥ 328 ॥

నేర్పరులైన వంటవారు రుచికరములైన అన్నము, పప్పు, ఆవు నేయి క్షణములో వడ్డించిరి. (దో॥ 328)

చౌ-పంచ కవల కరి జేవన లాగే। గారి గాన సుని అతి అనురాగే ॥
భాఁతి అనేక పరే పకవానే। సుధా సరిస నహిం జాహిం బఖానే ॥ 1 ॥
పరుసన లగే సుఆర సుజానా। బింజన బిబిధ నామ కో జానా ॥
చారి భాఁతి భోజన బిధి గాఈ। ఏక ఏక బిధి బరని న జాఈ ॥ 2 ॥
ఛరస రుచిర బింజన బహు జాతీ। ఏక ఏక రస అగనిత భాఁతీ ॥
జేవఁత దేహిం మధుర ధుని గారీ। లై లై నామ పురుష అరు నారీ ॥ 3 ॥
సమయ సుహావని గారి బిరాజా। హఁసత రాఉ సుని సహిత సమాజా ॥
ఏహి బిధి సబహీం భోజను కీన్హా। ఆదర సహిత ఆచమను దీన్హా ॥ 4 ॥

మొదటి ఐదుకబళములను (ప్రాణాహుతులను) మంత్రయుక్తముగా స్వీకరించి, అందఱును భోజనమునకు ఉపక్రమించిరి. వ్యంగ్యములైన వరుస (సరసాలాపములతో గూడిన) పాటలను ప్రసన్న చిత్తములతో వినిరి. అపూర్వములైన అమృతతుల్యములైన వివిధపక్వాన్నములు వడ్డింపబడినవి. కుశలురైన వంటవారు విచిత్రములైన స్వాదువ్యంజనములను, చతుర్విధ భోజన పదార్థములను (భక్ష్య భోజ్య చోష్య లేహ్యములను) వడ్డించిరి. వ్యంజనములు

షడ్రసోపేతములై స్వాదిష్టములాయెను. ఒక్కొక్క రుచికి పలురకముల వంటకములుండెను. భోజనసమయమున వనితామణులు ఇతరస్త్రీ పురుషులనుగూర్చి పేరుపేరున మధురముగా వ్యంగ్యహాస్యగీతములను పాడిరి. సందర్భోచితముగా రక్తి కట్టించు ఆ హాస్యము ఆనంద దాయకమాయెను. వాటిని విని, దశరథ మహారాజు తన పరివారముతో గూడ వినోదింప సాగెను. భోజనానంతరము సాదరముగా హస్త ప్రక్షాళన గావింపబడెను. (చౌ॥ 1-4)

దో- దేఇ పాన పూజే జనక, దసరథు సహిత సమాజ ।
జనవాసెహి గవనే ముదిత, సకల భూప సిరతాజ ॥ 329 ॥

జనకుడు దశరథునకును, ఆయన పరివారములకును తాంబూలములను ఇచ్చి, యథోచిత సత్కారములను గావించెను. రాజశిరోమణియైన దశరథుడు సంతుష్టుడై సకలమర్యాదలతో తనవిడిది గృహమునకు చేరెను. (దో॥ 329)

చౌ- నిత నూతన మంగల పుర మాహీం । నిమిష సరిస దిన జామిని జాహీం ॥
బడే భోర భూపతిమని జాగే । జాచక గున గన గావన లాగే ॥ 1 ॥
దేఖి కుఅంర బర బధున్హ సమేతా । కిమి కహి జాత మోదు మన జేతా ॥
ప్రాతక్రియా కరి గే గురు పాహీం । మహాప్రమోదు ప్రేము మన మాహీం ॥ 2 ॥
కరి ప్రనాము పూజా కర జోరీ । బోలే గిరా అమిఅం జను బోరీ ॥
తుమ్హరీ కృపాం సునహు మునిరాజా । భయఉం ఆజు మైం పూరనకాజా ॥ 3 ॥
అబ సబ బిప్ర బోలాఇ గోసాఈం । దేహు ధేను సబ భాంతి బనాఈం ॥
సుని గుర కరి మహిపాల బడాఈ । పుని పఠఏ ముని బృంద బోలాఈ ॥ 4 ॥

మిథిలానగరమున ప్రతిదినము మంగళోత్సవములు నిత్య నూతనముగా జరుగుచునే యుండెను. కావున దివారాత్రములు క్షణములో గడిచిపోవుచుండెను. ఒకనాడు దశరథుడు ప్రాతఃకాలముననే మేల్కొనెను. సూతులతనిగుణగణములను ప్రశంసించిరి. తన నలుగురు కుమారులను, కోడండ్లను జూచి, దశరథుని మనస్సు ఆనందముతో పొంగిపోవుచుండెను. ఆయన తనప్రాతఃకాల కృత్యములను ముగించుకొని, వసిష్ఠునియొద్దకు వెళ్లెను. దశరథుని హృదయము ప్రేమానందములతో నిండియుండెను. అతడు వసిష్ఠుని పూజించి, చేతులు జోడించి, నమస్కరించుచు అమృతమయవచనములతో ఇట్లు పలికెను. "మునీశ్వరా! మీదయవలన నేటికి నాకోరికలన్నియు తీరినవి. స్వామీ! బ్రాహ్మణులను పిల్చి, చక్కగా అలంకరింపబడినగోవులను వారికి దానముగా ఇప్పింపుడు"- ఈ మాటలకు వసిష్ఠుడు రాజును మెచ్చుకొని, ముని బృందమును పిలిపించెను. (చౌ॥ 1-4)

దో- బామదేఉ అరు దేవరిషి, బాలమీకి జాబాలి ।
ఆఏ మునిబర నికర తబ, కౌసికాది తపసాలి ॥ 330 ॥

వామదేవుడు, నారద మహర్షి, వాల్మీకి, జాబాలి, విశ్వామిత్రుడు మొదలగు తపోనిధులైన మునిశ్రేష్ఠులు వచ్చిరి. (దో॥ 330)

చౌ- దండ ప్రనామ సబహి నృప కీన్హే। పూజి సప్రేమ బరాసన దీన్హే ॥
చారి లచ్ఛ బర ధేను మగాఈం। కామసురభి సమ సీల సుహాఈం ॥ 1 ॥
సబ బిధి సకల అలంకృత కీన్హీం। ముదిత మహిప మహిదేవన్హ దీన్హీం ॥
కరత బినయ బహు బిధి నరనాహూ। లహేఉం ఆజు జగ జీవన లాహూ ॥ 2 ॥
పాఇ అసీస మహీసు అనందా। లిఏ బోలి పుని జాచక బృందా ॥
కనక బసన మని హయ గయ స్యందన। దిఏ బూఝి రుచి రబికులనందన ॥ 3 ॥
చలే పఢత గావత గున గాథా। జయ జయ జయ దినకర కుల నాథా ॥
ఏహి బిధి రామ బిఆహ ఉఛాహూ। సకఇ న బరని సహస ముఖ జాహూ ॥ 4 ॥

రాజు వారికి దండప్రణామములాచరించి, భక్తిశ్రద్ధలతో పూజించి, వారిని సుఖాసీనులను గావించెను. కామధేనువుతో సమానములగు నాలుగు లక్షల ఉత్తమగోవులను తెప్పించెను. వాటిని బాగుగా అలంకరించి, పూజించి, బ్రాహ్మణులకు దానమిచ్చెను. ఈ విధముగా తన జీవితము సార్థకమైనదని వారికి సవినయముగ తెలుపుకొనెను. బ్రాహ్మణులఆశీర్వాదములనందుకొని, ఆతడు ప్రసన్నచిత్తుడాయెను. అర్థులకు వారి వారి అర్హతలను అనుసరించి, బంగారములను వస్త్రములను మణులను గుఱ్ఱములను ఏనుగులను రథములను దానము చేసెను. వారు ఆయనగుణములను కీర్తించుచు 'జయ జయ' ధ్వానములతో ఇండ్లకు చేరిరి. ఈ విధముగా శ్రీరామచంద్రుని వివాహమహోత్సవము తక్కిన సోదరుల పాణిగ్రహణోత్సవములు ముగిసినవి. ఆ వైభవమును వేయిపడగల ఆదిశేషుడు గూడ వర్ణింపజాలడు. (చౌ॥ 1-4)

దో- బార బార కౌసిక చరన, సీసు నాఇ కహ రాఉ।
యహ సబు సుఖు మునిరాజ తవ, కృపా కటాచ్ఛ పసాఉ॥ 331 ॥

దశరథుడు మాటిమాటికిని విశ్వామిత్రునకు నమస్కరించి, "ఈ ఆనందమంతయు మీ కృపాకటాక్ష ప్రసాదమే"- అని పలికెను. (దో॥ 331)

అయోధ్యకు పెండ్లివారి ప్రయాణములు

చౌ- జనక సనేహు సీలు కరతూతీ। నృపు సబ భాఁతి సరాహ బిభూతీ ॥
దిన ఉఠి బిదా అవధపతి మాగా। రాఖహిం జనకు సహిత అనురాగా ॥ 1 ॥
నిత నూతన ఆదరు అధికాఈ। దిన ప్రతి సహస భాఁతి పహునాఈ ॥
నిత నవ నగర అనంద ఉఛాహూ। దసరథ గవను సోహాఇ న కాహూ ॥ 2 ॥
బహుత దివస బీతే ఏహి భాఁతీ। జను సనేహ రజు బంధే బరాతీ ॥
కౌసిక సతానంద తబ జాఈ। కహా బిదేహ నృపహి సముఝాఈ ॥ 3 ॥
అబ దసరథ కహఁ ఆయసు దేహూ। జద్యపి ఛాడి న సకహు సనేహూ ॥
భలేహిం నాథ కహి సచివ బోలాఏ। కహి జయ జీవ సీస తిన్హ నాఏ ॥ 4 ॥

దశరథమహారాజు జనకునిస్నేహసౌశీల్యములను, ఐశ్వర్యప్రాభవములను, సకలగౌరవ మర్యాదలను, అనేకవిధముల ప్రశంసించెను. ఆయన ప్రతిదినము తాము గృహోన్ముఖులగుటకు అనుజ్ఞను ప్రార్థించుచుండెను. కాని

జనకుడు వారిని ప్రేమతో నిలుపుచుండెను. ఆదరసత్కారములు నిత్యనూతనముగా వర్ధిల్లుచుండెను. అనేకవిధములుగా అతిథిమర్యాదలతో వినోదప్రదర్శనములు సాగిపోవుచుండెను. నగరములో నవనవోన్మేషముగా ఆనందోత్సాహములు వెల్లివిరియుచుండెను. దశరథునిఅయోధ్యాప్రయాణములకు మిథిలావాసులు ఎవ్వరును సుముఖులుగా లేకుండిరి. ఈ విధముగా పెండ్లి వారు మిథిలానగరజనుల ప్రేమపాశములలో బంధింపబడి, పెక్కుదినములు గడిపిరి. పిదప విశ్వామిత్రుడు, శతానందుడు జనకుని యొద్దకుజని ఇట్లు సూచన చేసిరి. "మీరు మీ బంధు ప్రేమకారణమున దశరథమహారాజు అయోధ్యవెళ్లుటకు ఆమోదింపలేకున్నను ప్రయాణములకు దయతో అనుజ్ఞఇయ్యవలెను." జనకుడు "ప్రభూ! అట్లే కానిండు" అని పలికి మంత్రులను పిలిపించెను. వారువచ్చి "మహారాజునకు జయము జయము" అని యనుచు నతశిరస్కులైరి. (చౌ॥ 1-4)

దో- అవధనాథు చాహత చలన, భీతర కరహు జనాఉ।
భఏ ప్రేమబస సచివ సుని, బిప్ర సభాసద రాఉ॥ 332 ॥

జనకుడు పలికెను. "అయోధ్యాపతి తిరుగుప్రయాణములకు త్వరపడుచున్నాడని రాణివాసమునకు తెల్పుడు." ఇది వినగానే మంత్రులు, బ్రాహ్మణులు, సభాసదులు, రాజుగారును ప్రేమవిహ్వలులైరి. (దో॥ 332)

చౌ- పురబాసీ సుని చలిహి బరాతా। బూఝత బికల పరస్పర బాతా॥
సత్య గవను సుని సబ బిలఖానే। మనహుఁ సాఁఝ సరసిజ సకుచానే॥ 1 ॥
జహఁ జహఁ ఆవత బసే బరాతీ। తహఁ తహఁ సిద్ధ చలా బహు భాఁతీ॥
బిబిధ భాఁతి మేవా పకవానా। భోజన సాజు న జాఇ బఖానా॥ 2 ॥
భరి భరి బసహఁ అపార కహారా। పఠఈఁ జనక అనేక సుసారా॥
తురగ లాఖ రథ సహస పచీసా। సకల సఁవారే నఖ అరు సీసా॥ 3 ॥
మత్త సహస దస సింధుర సాజే। జిన్హహి దేఖి దిసికుంజర లాజే॥
కనక బసన మని భరి భరి జానా। మహిషీఁ ధేను బస్తు బిధి నానా॥ 4 ॥

పెండ్లివారి తిరుగుప్రయాణవార్త వినగానే మిథిలావాసులు "ఇది నిజమా?" అని ఆశ్చర్యముతో పరస్పరము ప్రస్తావించు కొనిరి. అతిథులు వెళ్లిపోవుచున్నారని వారిముఖములు సంధ్యాకాలకమలములవలె వెలవెలబోయెను. అయోధ్యనుండి మిథిలకు వచ్చునప్పుడు పెండ్లి వారు బసచేసినప్రదేశములకు వారి తిరుగు ప్రయాణములకుగూడ ముందుగనే ఆహార పదార్థములు చేర్చబడినవి. పెక్కువిధములగు పండ్లు, పక్వాన్నములు, భోజనసామగ్రులు, బండ్లపైనను, కావడులద్వారాను జనకునిచే పంపబడెను. అలంకృతములైన ఒకలక్ష గుఱ్ఱములు, 25 వేల రథములు వారి వెంట వంపబడెను. దిగ్గజములనుగూడ మించునట్టి పదివేల మదపుటేనుగులను సాలంకారముగా పంపెను. బండ్లమీద బంగారములను, వస్త్రములను, రత్నములను,[1] చూడియావులను, పాడియావులను, మఱియు అనేక ప్రకారములైన కానుకలను పంపించెను. (చౌ॥ 1-4)

---

1) మూలమున మహిషీ గణమును (గేదెలను) ఇచ్చినట్లు గలదు. కాని ఒక మహారాజు తామస గుణము గల గేదెలను ఇచ్చుట సంప్రదాయము గాదు. సాత్త్విక స్వభావము గల గోవులను దానము చేయుటయే సంప్రదాయము- కావున మూలమునగల 'మహిషీ' అను పదమును చూడియావులు అనియు, 'ధేను' అను పదమును పాడియావులు అనియు అనువదించుట జరిగినది.

దో-దాఇజ అమిత న సకిఅ కహి, దీన్హ బిదేహఁ బహోరి ।
జో అవలోకత లోకపతి, లోక సంపదా థోరి ॥ 333 ॥

జనకుడు బహూకరించిన అపరిమితములైన ఉపాయనములముందు తమసంపదలు అత్యల్పములని దిక్పాలురు భావించిరి. (దో॥ 333)

చౌ- సబు సమాజు ఏహి భాఁతి బనాఈ । జనక అవధపుర దీన్హ పఠాఈ ॥
చలిహి బరాత సునత సబ రానీఁ । బికల మీనగన జను లఘు పానీఁ ॥ 1 ॥
పుని పుని సీయ గోద కరి లేహీఁ । దేఇ అసీస సిఖావను దేహీఁ ॥
హోఏహు సంతత పియహి పిఆరీ । చిరు అహిబాత అసీస హమారీ ॥ 2 ॥
సాసు ససుర గుర సేవా కరెహూ । పతి రుఖ లఖి ఆయసు అనుసరెహూ ॥
అతి సనేహ బస సఖీఁ సయానీ । నారి ధరమ సిఖవహిఁ మృదు బానీ ॥ 3 ॥
సాదర సకల కుఅఁరి సముఝాఈఁ । రానిన్హ బార బార ఉర లాఈఁ ॥
బహురి బహురి భేటహిఁ మహతారీఁ । కహహిఁ బిరంచి రచీఁ కత నారీఁ ॥ 4 ॥

ఈ విధముగా కానుకలను ఏర్పఱచి, వాటిని జనకుడు అయోధ్యకు పంపెను. పెండ్లివారు మఱలి పోవుచున్నారను వార్త వినగానే రాణులెల్లరును నీరు తక్కువగానున్న మడుగులలోని చేపలవలె గిలగిలలాడిరి. వారు మాటి మాటికిని సీతమ్మను గుండెలకు హత్తుకొనుచు ఆశీర్వదించిరి. "నీవు నీ పతికి అత్యంతప్రీతిపాత్రురాలవు అగుదువు. ఆయనతో ఎల్లప్పుడును సుఖజీవనము కలుగుగాక. దీర్ఘసుమంగళీభవ ఇదియే మాఆశీర్వాదము. నీవు అత్తమామలకును, గురువులకును సేవలొనర్పుము. నీ భర్తమాటను జవదాటకుము"- అని హిత వచనములను పలికిరి. చతురలైన సఖీమణులు ప్రేమతో చొరవలుచూపి, ఆమెకు గృహిణీధర్మములను ఉపదేశించిరి. రాణులు నలుగురు వధువులను అక్కునజేర్చుకొనుచు "బ్రహ్మదేవుడు స్త్రీలను ఏల సృష్టించెను." అనుచు తమ విచారమును ప్రకటించిరి. (చౌ॥ 1-4)

దో- తెహి అవసర భాఇన్హ సహిత, రాము భానుకుల కేతు ।
చలే జనక మందిర ముదిత, బిదా కరావన హేతు ॥ 334 ॥

ఆ సమయమున భానుకులకేతువు (శ్రేష్ఠుడు) ఐన శ్రీరామచంద్రుడు ప్రసన్నమనస్కుడై తన సోదరులతో గూడి, జనకుని యొద్ద సెలవు గైకొనుటకు వచ్చెను. (దో॥ 334)

చౌ- చారిఉ భాఇ సుభాయఁ సుహాఏ । నగర నారి నర దేఖన ధాఏ ॥
కోఉ కహ చలన చహత హహిఁ ఆజూ । కీన్హ బిదేహ బిదా కర సాజూ ॥ 1 ॥
లేహు నయన భరి రూప నిహారీ । ప్రియ పాహునే భూప సుత చారీ ॥
కో జానై కెహిఁ సుకృత సయానీ । నయన అతిథి కీన్హే బిధి ఆనీ ॥ 2 ॥

మరనసీలు జిమి పావ పిఊషా। సురతరు లహై జనమ కర భూఖా ॥
పావ నారకీ హరిపదు జైసేఁ। ఇన్హ కర దరసను హమ కహఁ తైసేఁ ॥ 3 ॥
నిరఖి రామ సోభా ఉర ధరహూ। నిజ మన ఫని మూరతి మని కరహూ ॥
ఏహి బిధి సబహి నయన ఫలు దేతా। గఏ కుఅఁర సబ రాజ నికేతా ॥ 4 ॥

మిథిలానగరములోని స్త్రీపురుషులందఱును సహజసుందరులైన ఆ సోదరులను జూచుటకు పరుగులు దీసిరి. వారిలో ఒకరు "ఈ దినమే వీరు తిరుగు ప్రయాణములు చేయుచున్నారు. అందులకే జనకుడు వారికి తగినఏర్పాట్లు కావించినాడు. కావున మనఅతిథులు, ప్రేమాస్పదులు, సుందరులు ఐన ఈ నలుగురు రాకుమారులను కనులపండువుగా తనివిదీర దర్శింపుడు. వారి సౌందర్యమకరందమును మీనేత్ర చషకములతో తృప్తిగా గ్రోలుడు. సఖీ! ఎవరి పుణ్యఫలముగా విధాత వీరిని ఇక్కడకు గొనివచ్చి, మనకు కనువిందు గావించెనో? ఎవరెరుగుదురు? చనిపోవుచున్నవానికి అమృతము లభించినట్లును, జీవిత మంతయు ఆకలితో అలమటించుచున్నవానికి కల్పవృక్షముదొరకినట్లును, నరకమునకు పోవుచున్నవానికి పరమపదము ప్రాప్తించినట్లును, మనకు వీరిదర్శనభాగ్యము కల్గెను. శ్రీరామచంద్రుని అలౌకికసౌందర్యమును తనివిదీర చూచి సర్పము మణిని తనపడగపై భద్రపఱచుకొనినట్లు ఆయనరూపమును మీ హృదయములలో పదిలపఱచుకొనుడు." ఈ విధముగా అందఱికిని నయనానందమును గూర్చుచు రాకుమారులు రాజభవనమునకు చేరిరి. (చౌ॥ 1-4)

దో-రూప సింధు సబ బంధు లఖి, హరషి ఉఠా రనివాసు।
కరహిఁ నిఛావరి ఆరతీ, మహా ముదిత మన సాసు ॥ 335 ॥

అతిలోకసుందరులైన ఆ రాకుమారులను జూచి రాణివాసమువారందఱును హర్షోల్లాసభరితలైరి. వధువులతల్లులు కానుకలను వెదజల్లిరి. మంగళహారతులను ఇచ్చిరి. (దో॥ 335)

చౌ- దేఖి రామ ఛబి అతి అనురాగీఁ। ప్రేమబిబస పుని పుని పద లాగీఁ ॥
రహీ న లాజ ప్రీతి ఉర ఛాఈ। సహజ సనేహు బరని కిమి జాఈ ॥ 1 ॥
భాఇన్హ సహిత ఉబటి అన్హవాఏ। ఛరస అసన అతి హేతు జెవాఁఏ ॥
బోలే రాము సుఅవసరు జానీ। సీల సనేహ సకుచమయ బానీ ॥ 2 ॥
రాఉ అవధపుర చహత సిధాఏ। బిదా హోన హమ ఇహాఁ పఠాఏ ॥
మాతు ముదిత మన ఆయసు దేహూ। బాలక జాని కరబ నిత నేహూ ॥ 3 ॥
సునత బచన బిలఖేఉ రనివాసూ। బోలి న సకహిఁ ప్రేమబస సాసూ ॥
హృదయఁ లగాఇ కుఅఁరి సబ లీన్హీ। పతిన్హ సౌఁపి బినతీ అతి కీన్హీ ॥ 4 ॥

శ్రీరాముని అద్భుత సౌందర్యమునకు ముగ్ధలై ప్రేమపారవశ్యమున వారు మాటిమాటికిని ఆయన పాదములను జంకుగొంకులులేక స్పృశించుచుండిరి. వారిహృదయములు ప్రేమపూర్ణములాయెను. శ్రీరామునకును, ఆయన సోదరులకును సుగంధద్రవ్యములను బూసి, స్నానములు చేయించిరి. పిదప షడ్రసోపేతముగా భోజనము చేయించిరి. అది అదనుగాదలచి, శ్రీరామచంద్రుడు స్నేహసౌశీల్య సంకోచయుతవచనములను ఇట్లు పలికెను. "మా తండ్రి గారు

అయోధ్యకు వెళ్లగోరు చున్నారు. మీ అనుమతి కొఱకై మమ్ములను ఇచటికి పంపినారు. కావున అమ్మా! మమ్ము మీ పిల్లలవలె భావించి, వాత్సల్యముతో మాకు అనుజ్ఞను ఇండు.'' ఈ మాటలను వినగానే రాణివాసమువారు ఆందోళన పడిరి, అత్తగార్లు మాటలాడజాలక పోయిరి. వారు రాకుమార్తెలను అక్కున జేర్చుకొని, వారిని వారి భర్తలకు అప్పగించి ఇట్లనిరి. (చౌ॥ 1-4)

ఛం-కరి బినయ సియ రామహి సమరపీ జోరి కర పుని పుని కహై ।
బలి జాఉఁ తాత సుజాన తుమ్హ కహుఁ బిదిత గతి సబ కీ అహై ॥
పరివార పురజన మోహి రాజహి ప్రానప్రియ సియ జానిబీ ।
తులసీస సీలు సనేహు లఖి నిజ కింకరీ కరి మానిబీ ॥

సీతాదేవితల్లి ఆమెను శ్రీరామునకుఅప్పగించి, చేతులు జోడించి ప్రార్థించుచు ఇట్లనెను. "నాయనా! నీవు సజ్జనశిరోమణివి! నేను ఒట్టుపెట్టుకొని చెప్పుచున్నాను. సీత నాకును రాజు గారికిని మాత్రమే గాక మా బంధువులకును నగరప్రజలకును ప్రాణములతో సమానము. ఆమెస్నేహసౌశీల్యములను గమనించి, ఓ తులసీ(దాస) ప్రభూ! ఆమెను మీ సేవకురాలిగా భావింపుడు. (ఛం॥)

సో- తుమ్హ పరిపూరన కామ, జాన సిరోమని భావప్రియ ।
జన గున గాహక రామ, దోష దలన కరునాయతన ॥ 336 ॥

రామా! నీవు పూర్ణకాముడవు. జ్ఞానులకు తలమానికము. భావ ప్రియుడవు. భక్తులగుణములనే గ్రహించి, వారి దోషములను రూపుమాపెదవు. కరుణానిధివి. (సో॥ 336)

చౌ- అస కహి రహీ చరన గహి రానీ। ప్రేమ పంక జను గిరా సమానీ ॥
సుని సనేహసానీ బర బానీ। బహుబిధి రామ సాసు సనమానీ ॥ 1 ॥
రామ బిదా మాగత కర జోరీ। కీన్హ ప్రనాము బహోరి బహోరీ ॥
పాఇ అసీస బహురి సిరు నాఈ। భాఇన్హ సహిత చలే రఘురాఈ ॥ 2 ॥
మంజు మధుర మూరతి ఉర ఆనీ। భఈఁ సనేహ సిథిల సబ రానీ ॥
పుని ధీరజు ధరి కుఅఁరి హఁకారీఁ । బార బార భేటహిఁ మహతారీఁ ॥ 3 ॥
పహుఁచావహిఁ ఫిరి మిలహిఁ బహోరీ। బఢీ పరస్పర ప్రీతి న థోరీ ॥
పుని పుని మిలత సఖిన్హ బిలగాఈ। బాల బచ్ఛ జిమి ధేను లవాఈ ॥ 4 ॥

ఈ విధముగా పలికి ఆమె శ్రీరాముని పాదములకు ప్రణమిల్లెను. ప్రేమోద్వేగముచే ఆమె కంఠము మూగబోయెను. ఆమె మౌనము వహించెను. ప్రేమ పూరితమైన ఆమె పల్కులను విని, శ్రీరాముడు చేతులు జోడించి నమస్కరించి, అనుజ్ఞకై సగౌరవముగా ఆమెను ప్రార్థించెను. మాటి మాటికిని ప్రణమిల్లెను. ఆమె ఆశీస్సులను గైకొని, రఘు రాముడు నతమస్తకుడై తన తమ్ములతో గూడి ఆమెనుండి సెలవు గైకొనెను. వారి సుందర మధుర మూర్తులను హృదయములలో నిలుపుకొని, రాణులు ప్రేమవిహ్వలలైరి. నిబ్బరము వహించి తమ కూతుళ్లను బిల్చి, వారిని పదే పదే

అక్కున జేర్చుకొనిరి. వారిని కొంత దూరము సాగనంపిరి. మనస్సు నిలువక రాణులు కొంత దూరము వారితో నడిచి తిరిగి వచ్చిరి. కాని ప్రేమతమకమున మఱల వారిని సమీపించి ఆలింగనము చేసికొనిరి. ఇట్లు పెక్కు పర్యాయములు రాణులు వారిని అనుగమించిరి. ఎట్టకేలకు దూడలనుండి ఆవులను వేఱు చేసినట్లు సఖులు వారిని గృహములకు మఱలించిరి. (చౌ॥ 1-4)

దో- ప్రేమబిబస నర నారి సబ, సఖిన్హ సహిత రనివాసు ।
మానహుఁ కీన్హ బిదేహపుర, కరునాఁ బిరహఁ నివాసు॥ 337 ॥

మిథిలానగరమునందలి స్త్రీ పురుషులు దాసదాసీలు, రాణివాసమువారు ప్రేమోద్వేగములకు లోనైరి. కరుణరసము, విరహవేదన ఆపురములో మూర్తీభవించినట్లుండెను. (దో॥ 337)

చౌ- సుక సారికా జానకీ జ్యాఏ । కనక పింజరన్హి రాఖి పఢాఏ ॥
బ్యాకుల కహహిఁ కహాఁ బైదేహీ । సుని ధీరజు పరిహరఇ న కేహీ ॥ 1 ॥
భఏ బికల ఖగ మృగ ఏహి భాఁతీ । మనుజ దసా కైసేఁ కహి జాతీ ॥
బంధు సమేత జనకు తబ ఆఏ । ప్రేమ ఉమగి లోచన జల ఛాఏ ॥ 2 ॥
సీయ బిలోకి ధీరతా భాగీ । రహే కహావత పరమ బిరాగీ ॥
లీన్హి రాయఁ ఉర లాఇ జానకీ । మిటీ మహామరజాద గ్యాన కీ ॥ 3 ॥
సముఝావత సబ సచివ సయానే । కీన్హ బిచారు న అవసర జానే ॥
బారహిఁ బార సుతా ఉర లాఈఁ । సజి సుందర పాలకీఁ మగాఈఁ ॥ 4 ॥

బంగారు పంజరములలో ఉంచబడి, జానకీదేవికడ మాటలు నేర్చుకొనిన చిలుకలు గోరువంకలు వైదేహి ఎక్కడ? వైదేహి ఎక్కడ? అని పలుకసాగినవి. ఇది విని, మనశ్శాంతిని ఎవరు కోల్పోరు? పశుపక్ష్యాదులే ఈ విధముగా వ్యాకులపడుచున్నప్పుడు ఇక మనుష్యుల సంగతి చెప్పనేల? జనకుడు తన సోదరుడైన కుశధ్వజునితోపాటు అచటికి వచ్చెను. ప్రేమాతిరేకమున ఆతనికన్నులు చెమ్మగిల్లెను. ఆయనను అందఱును విరాగి అనుకొందురు. కాని భర్తవెంటవెళ్లుచున్న సీతాదేవిని జూచి, ఆయన ధైర్యము, వైరాగ్యము ఎగిరి పోయెను. బిడ్డను అక్కున జేర్చుకొనెను. చూచుచుండగనే ప్రేమ ప్రవాహము వఱదలుకాగా ఆయనజ్ఞానమనెడిఆనకట్ట బీటలువాఱెను. మంత్రులు ఆత్మీయులు ఆయనను ఊఱడించిరి. అది శోకమునకు సమయముగాదని గ్రహించి, జనకుడు కుమార్తెలను కౌగిలించుకొని, వారికి ధైర్యము చెప్పెను. పల్లకీలను దెప్పించెను. (చౌ॥ 1-4)

దో- ప్రేమబిబస పరివారు సబు, జాని సులగన నరేస ।
కుఅఁరి చఢాఈఁ పాలకిన్హ, సుమిరే సిద్ధి గనేస ॥ 338 ॥

జనకుని పరివారమంతయు ప్రేమ వివశమాయెను. శుభముహూర్తమున జనకుడు శ్రీ గణేశుని, సిద్ధి దేవిని స్మరించుచు వధువులను పల్లకీలలో కూర్చుండ బెట్టెను. (దో॥ 338)

చౌ- బహుబిధి భూప సుతా సముఝాఈం। నారిధరము కులరీతి సిఖాఈం ॥
దాసీం దాస దిఏ బహుతేరే। సుచి సేవక జే ప్రియ సియ కేరే ॥ 1 ॥
సీయ చలత బ్యాకుల పురబాసీ। హోహిం సగున సుభ మంగల రాసీ ॥
భూసుర సచివ సమేత సమాజా। సంగ చలే పహుంచావన రాజా ॥ 2 ॥
సమయ బిలోకి బాజనే బాజే। రథ గజ బాజి బరాతిన్హ సాజే ॥
దసరథ బిప్ర బోలి సబ లీన్హే। దాన మాన పరిపూరన కీన్హే ॥ 3 ॥
చరన సరోజ ధూరి ధరి సీసా। ముదిత మహీపతి పాఇ అసీసా ॥
సుమిరి గజానను కీన్హ పయానా। మంగలమూల సగున భఏ నానా ॥ 4 ॥

జనకమహారాజు తనబిడ్డలకు పెక్కువిధముల ఉపదేశములనిచ్చెను. స్త్రీధర్మములను, వంశ సంప్రదాయములను బోధించెను. సీతాదేవికి విశ్వాసపాత్రులైన దాసదాసీజనులను ఆమెతోపాటు పంపెను. సీతాదేవి భర్తవెంట అత్తవారింటికి ప్రయాణమైనప్పుడు నగరవాసులు వ్యాకులపాటునకు లోనైరి. శుభశకునములు మంగళకరములైన చిహ్నములు గోచరించెను. బ్రాహ్మణులతో మంత్రులతో, ప్రజలతో కలిసి, జనకుడు కొంతదూరము వారిని అనుగమించెను. బాజాభజంత్రీలు మ్రోగెను. రథగజతురంగములు అలంకరింపబడెను. దశరథుడు బ్రాహ్మణులందఱికిని దానములనిచ్చి, వారిని సంతుష్టుల జేసెను. వారి పాదధూళిని శిరమున దాల్చి, వారి నుండి ఆశీస్సులనుబొందెను. శ్రీ గణేశుని స్మరించి, ప్రయాణమయ్యెను. మంచి శకునములెదురయ్యెను. (చౌ॥ 1-4)

దో- సుర ప్రసూన బరషహిం హరషి, కరహిం అపఛరా గాన ।
చలే అవధపతి అవధపుర, ముదిత బజాఇ నిసాన ॥ 339 ॥

దేవతలు హర్షముతో పుష్పములను వర్షించిరి. అప్సరసలు పాడిరి, ఆడిరి. నగారాల మ్రోతలు అనుసరింపగా దశరథుడు సంతోషముతో అయోధ్యానగరమునకు బయలు దేఱెను. (దో॥ 339)

చౌ- నృప కరి బినయ మహాజన ఫేరే। సాదర సకల మాగనే టేరే ॥
భూషన బసన బాజి గజ దీన్హే। ప్రేమ పోషి ఠాఢే సబ కీన్హే ॥ 1 ॥
బార బార బిరిదావలి భాషీ। ఫిరే సకల రామహి ఉర రాఖీ ॥
బహురి బహురి కోసలపతి కహహీం। జనకు ప్రేమబస ఫిరై న చహహీం ॥ 2 ॥
పుని కహ భూపతి బచన సుహాఏ। ఫిరిఅ మహీస దూరి బడి ఆఏ ॥
రాఉ బహోరి ఉతరి భఏ ఠాఢే। ప్రేమ ప్రబాహ బిలోచన బాఢే ॥ 3 ॥
తబ బిదేహ బోలే కర జోరీ। బచన సనేహ సుధాం జను బోరీ ॥
కరౌం కవన బిధి బినయ బనాఈ। మహారాజ మోహి దీన్హి బడాఈ ॥ 4 ॥

దశరథుడు బ్రాహ్మణులను, ప్రముఖులైన పురజనులను, ప్రజలను అనునయించి, సాదరముగా వెనుకకు పంపెను. సంప్రదాయముననుసరించి, వారి వారికి తగినట్లుగా సొమ్ములను, వస్త్రములను, గుఱ్ఱములను, ఏనుగులను

ఇచ్చి అందఱిని సంతృప్తి పఱిచెను. వారు రాజును పదేపదే పొగడుచు, శ్రీరాముని తమహృదయములయందు నిలుపుకొని, వెనుకకు మఱలిరి. దశరథుడు ఎంతగా చెప్పినను జనకుడు ప్రేమవశమున మఱలిపోలేకపోయెను. పిమ్మట దశరథుడు రథము దిగి, మర్యాదగా ఇట్లనెను. "మహారాజా! మీరు చాలా దూరము వచ్చితిరి. ఇంకనైనను మఱలిపొండు."- ఆయన కన్నులలో నీరు నిండెను. అప్పుడు జనకుడు చేతులు జోడించి, ప్రేమామృతవచనములను ఇట్లు పలికెను. "మహారాజా! మీరు నాపై అమితగౌరవమును చూపితిరి. ఆ ఋణభారమును నేను ఎట్లు తీర్చుకొన గలను? (చౌ॥ 1-4)

దో- కోసలపతి సమధీ సజన, సనమానే సబ భాఁతి ।
మిలని పరసపర బినయ అతి, ప్రీతి న హృదయఁ సమాతి ॥ 340 ॥

కోసలాధిపతియైన దశరథుడు తనవియ్యంకుని మిక్కిలి ఆదరించెను. అతినమ్రతతో వారు పరస్పరాలింగనములను కావించుకొనిరి. వారి హృదయములు ప్రేమతో నిండిపోయెను. (దో॥ 340)

చౌ- ముని మండలిహి జనక సిరు నావా । ఆసిరబాదు సబహి సన పావా ॥
సాదర పుని భేఁటే జామాతా । రూప సీల గున నిధి సబ భ్రాతా ॥ 1 ॥
జోరి పంకరుహ పాని సుహాఏ । బోలే బచన ప్రేమ జను జాఏ ॥
రామ కరౌఁ కెహి భాఁతి ప్రసంసా । ముని మహేస మన మానస హంసా ॥ 2 ॥
కరహిఁ జోగ జోగీ జెహి లాగీ । కోహు మోహు మమతా మదు త్యాగీ ॥
బ్యాపకు బ్రహ్మ అలఖు అబినాసీ । చిదానందు నిరగున గునరాసీ ॥ 3 ॥
మన సమేత జెహి జాన న బానీ । తరకి న సకహిఁ సకల అనుమానీ ॥
మహిమా నిగము నేతి కహి కహఈ । జో తిహుఁ కాల ఏకరస రహఈ ॥ 4 ॥

జనకుడు మునులందఱికిని నమస్కరించి, వారినుండి ఆశీస్సులు గైకొనెను. పిమ్మట ఆయన ఆప్యాయతతో స్నేహసౌశీల్యగుణోపేతులైన అల్లుండ్లను కౌగిలించు కొనెను. చేతులు జోడించి, ప్రేమ భరితకంఠముతో ఇట్లనెను. "ఓ రామా! నేను ఏ విధముగా మిమ్ము కొనియాడగలను? మీరు మునులయొక్కయు మహాదేవుని యొక్కయు మనస్సులనెడి సరోవరములయందు సంచరించెడి హంసలు. మీకొఱకు యోగులు కామక్రోధమోహమదములను త్యజించి, యోగ సాధన చేయుచుందురు. నీవు సర్వవ్యాపివి, పరబ్రహ్మవు, అవ్యయుడవు, అగోచరుడవు, చిదానంద స్వరూపుడవు, నిర్గుణుడవైనను, గుణనిధివి, అవాఙ్మానసగోచరుడవు, తార్కికులహేతువాదములకు అందనివాడవు. వేదములు నీ మహిమలను 'నేతి నేతి' అని వర్ణించును. త్రికాలములయందును ఒకే విధముగా ఉండువాడవు. నిర్వికారుడవు. (చౌ॥ 1-4)

దో- నయన బిషయ మో కహుఁ భయఉ, సో సమస్త సుఖ మూల ।
సబఇ లాభు జగ జీవ కహఁ, భఏఁ ఈసు అనుకూల ॥ 341 ॥

సర్వ సుఖ నిధానమైన మీరు నాకు కనువిందు గావించితిరి. ఈశ్వరానుగ్రహము లభించిన వారికి ఈ ప్రపంచమున ప్రాప్తముకానిది ఏదియును ఉండదు. (దో॥ 341)

చౌ- సబహి భాంతి మొహి దీన్హి బడాఈ। నిజ జన జాని లీన్హ అపనాఈ ॥
హోహిఁ సహస దస సారద సేషా। కరహిఁ కలప కోటిక భరి లేఖా ॥ 1 ॥
మోర భాగ్య రాఉర గున గాథా। కహి న సిరాహిఁ సునహు రఘునాథా ॥
మైఁ కఛు కహఉఁ ఏక బల మోరేఁ। తుమ్హ రీఝహు సనేహ సుఠి థోరేఁ ॥ 2 ॥
బార బార మాగఉఁ కర జోరేఁ। మను పరిహరై చరన జని భోరేఁ ॥
సుని బర బచన ప్రేమ జను పోషే। పూరనకామ రాము పరితోషే ॥ 3 ॥
కరి బర బినయ ససుర సనమానే। పితు కౌసిక బసిష్ఠ సమ జానే ॥
బినతీ బహురి భరత సన కీన్హీ। మిలి సప్రేము పుని ఆసిష దీన్హీ ॥ 4 ॥

మీరు అన్నివిధముల నన్ను ఉన్నతుని జేసితిరి. మీదాసునిగా నన్ను అనుగ్రహించితిరి. పదివేలమంది శారదలు, శేషులు కోటి కల్పములలోగూడ నా అదృష్టమును మీ గుణములను గానము చేయుచునే యుందురు. ఐనను రఘునాథా! నా ఈ అదృష్టమును, మీ గుణములను తెల్పెడి గాథలు ఎన్నటికిని సమాప్తము కానేకావు. స్వల్ప ప్రేమ (భక్తి) తోడనే మీరు ప్రసన్నులయ్యెదరు. ఈ దృఢ విశ్వాసముతో చేతులు జోడించి, మీకు ఒక్కమాటను విన్నవించెదను. నా మనస్సు ఒక్కక్షణమైనను మీపాదపద్మములను మఱువకుండుగాక" భక్తిభరితములైన జనకునివచనములను విని, శ్రీరామచంద్రుడు మిక్కిలి సంతుష్టుడాయెను. వినమ్రభావముతో అతడు జనకమహారాజును తన తండ్రిగారితో, గురువు విశ్వామిత్రునితో, కుల గురువు వసిష్ఠునితో సమానముగా భావించి, గౌరవించెను. పిదప జనకుడు భరతునితోగూడ సాదరముగా విన్నవించుకొనెను. ప్రేమతో కౌగిలించుకొని, ఆయనను ఆశీర్వదించెను. (చౌ॥ 1-4)

దో- మిలే లఖన రిపుసూదనహి, దీన్హి అసీస మహీస।
భఏ పరసపర ప్రేమబస, ఫిరి ఫిరి నావహిఁ సీస ॥ 342 ॥

అనంతరము జనకరాజు లక్ష్మణుని, శత్రుఘ్నునిగూడ ప్రేమతో కౌగిలించుకొని, ఆశీస్సులు పలికెను. వారు ప్రేమాధిక్యమున పరస్పరము పదే పదే నతశిరస్కులైరి. (దో॥ 342)

చౌ- బార బార కరి బినయ బడాఈ। రఘుపతి చలే సంగ సబ భాఈ ॥
జనక గహే కౌసిక పద జాఈ। చరన రేను సిర నయనన్హ లాఈ ॥ 1 ॥
సును మునీస బర దరసన తోరేఁ। అగము న కఛు ప్రతీతి మన మోరేఁ ॥
జో సుఖు సుజసు లోకపతి చహహీఁ। కరత మనోరథ సకుచత అహహీఁ ॥ 2 ॥
సో సుఖు సుజసు సులభ మొహి స్వామీ। సబ సిధి తవ దరసన అనుగామీ ॥
కీన్హి బినయ పుని పుని సిరు నాఈ। ఫిరే మహీసు ఆసిషా పాఈ ॥ 3 ॥
చలీ బరాత నిసాన బజాఈ। ముదిత ఛోట బడ సబ సముదాఈ ॥
రామహి నిరఖి గ్రామ నర నారీ। పాఇ నయన ఫలు హోహిఁ సుఖారీ ॥ 4 ॥

కడకు జనకమహారాజునకు పెక్కుపర్యాయములు విన్నవించుకొని శ్రీరామచంద్రుడు తన సోదరులతోగూడి బయలు దేఱెను. జనకుడు విశ్వామిత్రుని పాదములకు ప్రణమిల్లి, ఆయన పాదధూళిని కన్నులకు అద్దుకొని, శిరమున దాల్చెను. మఱియు ఇట్లు పలికెను. "మునీశ్వరా! మీ దర్శన భాగ్యమువలన లభ్యముకానిదేదియు లేదు. ఇది నా పరిపూర్ణవిశ్వాసము. లోకపాలురుగూడ సంకోచపడుచునే కోరుకొనెడి సుఖసంపదలు, కీర్తిప్రతిష్ఠలు, ఈనాడు నాకు సులభముగా లభ్యమైనవి. ఏలనన సర్వ సిద్ధులును మీ దర్శనమునే అనుసరించి యుండును." ఈ విధముగా మాటిమాటికిని విన్నవించి, నమస్కరించి, ఆశీస్సులను పొంది, జనకుడు గృహోన్ముఖుడాయెను. నగారాలు మ్రోగుచుండగా పెండ్లి వారు బయలుదేఱిరి. పిన్నలును, పెద్దలును అందఱు సంతసించిరి. మార్గములో వివిధ గ్రామములప్రజలు శ్రీరామచంద్రుని గాంచి తమనేత్ర సాఫల్యములకు సంబరపడిరి. (చౌ॥ 1-4)

దో- బీచ బీచ బర బాస కరి, మగ లోగన్హ సుఖ దేత ।
అవధ సమీప పునీత దిన, పహుఁచీ ఆఇ జనేత ॥ 343 ॥

త్రోవలో అచ్చటచ్చట బసచేయుచు ప్రజలను సంతోషపఱచుచు ఒక శుభదినమున పెండ్లివారు అయోధ్యను సమీపించిరి. (దో॥ 343)

పెండ్లివారు అయోధ్యకు చేరుట - నిత్యనూతనోత్సవములు

చౌ- హనే నిసాన పనవ బర బాజే । భేరి సంఖ ధుని హయ గయ గాజే ॥
ఝాఁఝి బిరవ డిండిమీఁ సుహాఈ । సరస రాగ బాజహిఁ సహనాఈ ॥ 1 ॥
పుర జన ఆవత అకని బరాతా । ముదిత సకల పులకావలి గాతా ॥
నిజ నిజ సుందర సదన సఁవారే । హాట బాట చౌహాట పుర ద్వారే ॥ 2 ॥
గలీఁ సకల అరగజాఁ సిఁచాఈఁ । జహఁ తహఁ చౌకేఁ చారు పురాఈఁ ॥
బనా బజారు న జాఇ బఖానా । తోరన కేతు పతాక బితానా ॥ 3 ॥
సఫల పూగఫల కదలి రసాలా । రోపే బకుల కదంబ తమాలా ॥
లగే సుభగ తరు పరసత ధరనీ । మనిమయ ఆలబాల కల కరనీ ॥ 4 ॥

నగారాలమ్రోతలు, డోళ్ళశబ్దములు, శంఖనాదములు, ఏనుగులఘీంకారములు, గుఱ్ఱముల సకిలింపులు, కరతాళధ్వనులు, మృదంగరవములు, మధురరాగములనుఆలపించునాదస్వరములు వీటి కోలాహలముల మధ్యవచ్చెడి పెండ్లివారిని గాంచి, అయోధ్యా నగరవాసులు అత్యంతము! హర్షితులైరి. వారితనువులు పులకితములయ్యెను. వారు తమఅందమైన గృహములను, వీధులను, అంగళ్లను, కూడళ్లను, నగర ద్వారములను కనులపండువుగా అలంకరించిరి. సుగంధ ద్రవ్యములను గలిపిన కలాపిని వీధులలో చల్లిరి. రంగవల్లులు తీర్చిదిద్దిరి. ధ్వజపతాకతోరణములతో నగరమంతయు శోభాయమానమయ్యెను. పండ్లతో బరువెక్కిన పోక, అరటి, మామిడి, వకుళ, కదంబ తమాల వృక్షముల వరుసలు కన్నులకింపు గొల్పుచుండెను. వాటి శాఖలు నేలను ముద్దాడుచుండెను. వాటి చుట్టును మణులు పొదిగిన అరుగులు (ఆలవాలములు) వింత శోభలను వెలార్చు చుండెను. (చౌ॥ 1-4)

దో- బిబిధ భాఁతి మంగల కలస, గృహ గృహ రచే సఁవారి ।
సుర బ్రహ్మాది సిహాహిఁ సబ, రఘుబర పురీ నిహారి ॥ 344 ॥

ప్రతిగృహమునందును నానావిధమంగళకలశములు అమర్చబడియుండెను. ఆ అయోధ్యా నగర-అలంకార శోభలకు ముగ్ధులైన బ్రహ్మాదిదేవతలు దానిని జూచి (ఇట్టి కల్యాణ మహోత్సవము మాలోకమున గూడ జరిగిన ఎంత బాగుండును?అని) ఈర్ష్య పడుచునే ప్రశంసించిరి. (దో॥ 344)

చౌ- భూప భవను తెహి అవసర సోహా । రచనా దేఖి మదన మను మోహా ॥
మంగల సగున మనోహరతాఈ । రిధి సిధి సుఖ సంపదా సుహాఈ ॥ 1 ॥
జను ఉఛాహ సబ సహజ సుహాఏ । తను ధరి ధరి దసరథ గృహఁ ఛాఏ ॥
దేఖన హేతు రామ బైదేహీ । కహహు లాలసా హోహి న కేహీ ॥ 2 ॥
జూథ జూథ మిలి చలీఁ సుఆసిని । నిజ ఛబి నిదరహిఁ మదన బిలాసిని ॥
సకల సుమంగల సజేఁ ఆరతీ । గావహిఁ జను బహు బేష భారతీ ॥ 3 ॥
భూపతి భవన కొలాహలు హోఈ । జాఇ న బరని సమఉ సుఖు సోఈ ॥
కౌసల్యాది రామ మహతారీఁ । ప్రేమబిబస తన దసా బిసారీఁ ॥ 4 ॥

ఆ సమయమున రాజభవనసౌందర్యవైభవములను గాంచి, మన్మథునిమనస్సు గూడ ఆకర్షితమయ్యెను. శుభశకునములు, రామణీయకము, ఐశ్వర్య మహత్త్వములు, సుఖసంపదలు, ఉత్సాహము ఇవి యన్నియును సహజసుందరదేహములను దాల్చి, దశరథుని గృహమున ప్రవేశించినట్లుండెను. శ్రీరామచంద్రుని, సీతాదేవిని చూచుటకు ఎవరి కన్నులు ఉబలాట పడవు? మన్మథ సతియైన రతీదేవి సౌందర్యమును గూడ తిరస్కరించు సుందరీమణులు అచటికి గుంపులు గుంపులుగా వచ్చిరి. అందఱును మంగళద్రవ్యములను, హారతులను పట్టుకొని, పాటలు పాడుచుండిరి. సరస్వతీదేవియే వీరిరూపములలో వచ్చి, గానముచేయుచున్నట్లుండెను. రాజభవనము ఆనందోత్సాహకోలాహలములతో కలకలలాడుచుండెను. ఆసమయసుఖానందములు వర్ణనాతీతములు. కౌసల్యాదేవి మొదలగు మాతృమూర్తులు ప్రేమపారవశ్యమున తమనుతాము మఱచిపోయిరి. (చౌ॥ 1-4)

దో- దిఏ దాన బిప్రన్హ బిపుల, పూజి గనేస పురారి ।
ప్రముదిత పరమ దరిద్ర జను, పాఇ పదారథ చారి ॥ 345 ॥

గర్భదరిద్రునకు చతుర్విధపురుషార్థఫలములు ప్రాప్తించినంతగా రాణివాసమువారు అపరిమితానందములను పొందిరి. శ్రీ గణేశుని, పరమశివుని పూజించి, వారు బ్రాహ్మణోత్తములకు పుష్కలముగా విశేషదానములను గావించిరి. (దో॥ 345)

చౌ- మోద ప్రమోద బిబస సబ మాతా । చలహిఁ న చరన సిథిల భఏ గాతా ॥
రామ దరస హిత అతి అనురాగీఁ । పరిఛని సాజు సజన సబ లాగీఁ ॥ 1 ॥
బిబిధ బిధాన బాజనే బాజే । మంగల ముదిత సుమిత్రాఁ సాజే ॥
హరద దూబ దధి పల్లవ ఫూలా । పాన పూగఫల మంగల మూలా ॥ 2 ॥
అచ్ఛత అంకుర లోచన లాజా । మంజుల మంజరి తులసి బిరాజా ॥
ఛుహే పురట ఘట సహజ సుహాఏ । మదన సకున జను నీడ బనాఏ ॥ 3 ॥

సగున సుగంధ న జాహిఁ బఖానీ । మంగల సకల సజహిఁ సబ రానీ ॥
రచీఁ ఆరతీఁ బహుత బిధానా । ముదిత కరహిఁ కల మంగల గానా ॥ 4 ॥

మోద ప్రమోదవివశలైన రాణులు అత్యంతానందముతో నిశ్చేష్టలై నిలిచి పోయిరి. శ్రీరామచంద్రుని దర్శనమునకై ద్వారపూజకై ఆనందోత్సాహములతో మంగళద్రవ్యములను, హారతులను సిద్ధపఱచిరి. నానావిధవాద్యములసంగీతగోష్ఠి సాగుచుండెను. సుమిత్రాదేవి సంతోషముతో పసుపు, దూర్వాగడ్డి, పెఱుగు, ఆకులు, పుష్పములు, తములపాకులు, వక్కలు, శుభప్రదములైన వ్రేళ్లు, అక్షతలు, బార్లీ మొక్కలు, గోరోజనము, పేలాలు తులసిమొక్కలు మొదలగు మంగళ ద్రవ్యములను తీసికొని వచ్చెను. రంగురంగుల సువర్ణకలశములు మన్మథపక్షులగూళ్లవలెనుండెను. శుభశకునములనిచ్చు సుగంధ ద్రవ్యములు అనేకము తీసికొని రాబడెను. రాణులందఱును శుభకార్యములయందు నిమగ్నలైరి. నానావిధ హారతులతో మధురగానములను చేయసాగిరి. (చౌ॥ 1-4)

దో- కనక థార భరి మంగలన్హి, కమల కరన్హి లిఏఁ మాత ।
చలీఁ ముదిత పరిఛని కరన, పులక పల్లవిత గాత ॥ 346 ॥

బంగారు పళ్లెములలో మంగళకరమైన సుగంధ ద్రవ్యములను తీసికొని, రాణులు ద్వారపూజకై వచ్చి తమకరకమలములతో కుమారులకు మంగళహారతులనిచ్చిరి. హర్షాతిరేకములతో వారు పులకిత గాత్రలైరి. (దో॥ 346)

చౌ- ధూప ధూమ నభు మేచక భయఊ । సావన ఘన ఘమండు జను ఠయఊ ॥
సురతరు సుమన మాల సుర బరషహిఁ । మనహుఁ బలాక అవలి మను కరషహిఁ ॥ 1 ॥
మంజుల మనిమయ బందనివారే। మనహుఁ పాకరిపు చాప సఁవారే ॥
ప్రగటహిఁ దురహిఁ అటన్హ పర భామిని । చారు చపల జను దమకహిఁ దామిని ॥ 2 ॥
దుందుభి ధుని ఘన గరజని ఘోరా । జాచక చాతక దాదుర మోరా॥
సుర సుగంధ సుచి బరషహిఁ బారీ । సుఖీ సకల ససి పుర నర నారీ ॥ 3 ॥
సమఉ జాని గుర ఆయసు దీన్హా। పుర ప్రబేసు రఘుకులమని కీన్హా ॥
సుమిరి సంభు గిరిజా గనరాజా । ముదిత మహీపతి సహిత సమాజా ॥ 4 ॥

వారిచ్చిన ధూపధూమములు ఆకాశమున శ్రావణమేఘములను సృష్టించుచుండెను. దేవతలు, ఆకసము నుండి కల్ప వృక్ష ప్రసూనములను వర్షింపగా ఆ పుష్ప గుచ్ఛములవిలసనములు, బలాక (తెల్లని) పక్షుల గుంపులవలె ప్రజల (చూచువారి) మనస్సులను దోచుకొనుచుండెను. మణిఖచిత తోరణ కాంతులు ఇంద్రధనుశ్శోభలను తలపించుచుండెను. తరుణీమణులు ఇటునటు తిరుగుచుండగా సుందరములై చపలములైన విద్యుల్లతలు మెఱయుచున్నట్లుండెను. దుందుభులనాదములు మేఘగర్జనలను స్ఫురింపజేయుచుండెను. యాచకులగగ్గోలు, చాతకములు, కప్పలు, నెమళ్ల అఱుపులవలె ఉండెను. దేవతలు పవిత్రసుగంధజలములను కురిపింపగా వర్షజలములకు పైరుపంటలు కలకలలాడినట్లు నగరవాసులు సంబరపడిరి. శుభముహూర్తమున వసిష్ఠులవారి ఆజ్ఞతో దశరథమహారాజు తనపరివారములతోగూడి పార్వతీపరమేశ్వరులను, శ్రీ గణేశుని స్మరించుచు పరమానందముతో నగరమున ప్రవేశించెను. (చౌ॥ 1-4)

దో- హోహిఁ సగున బరషహిఁ సుమన, సుర దుందుభీఁ బజాఇ ।
బిబుధ బధూ నాచహిఁ ముదిత, మంజుల మంగల గాఇ ॥ 347 ॥

శుభశకునములయ్యెను. దేవతలు దుందుభులు మ్రోగించిరి. పుష్పవృష్టిని గురిపించిరి. గంధర్వులు గానము చేసిరి. దివ్యాంగనలు, మంగళ గీతములను ఆలపించుచు నాట్యములాడిరి. (దో॥ 347)

చౌ- మాగధ సూత బంది నట నాగర । గావహిఁ జసు తిహు లోక ఉజాగర ॥
జయ ధుని బిమల బేద బర బానీ । దస దిసి సునిఅ సుమంగల సానీ ॥ 1 ॥
బిపుల బాజనే బాజన లాగే । నభ సుర నగర లోగ అనురాగే ॥
బనే బరాతీ బరని న జాహీఁ । మహా ముదిత మన సుఖ న సమాహీఁ ॥ 2 ॥
పురబాసిన్హ తబ రాయ జొహారే । దేఖత రామహి భఏ సుఖారే ॥
కరహిఁ నిఛావరి మనిగన చీరా । బారి బిలోచన పులక సరీరా ॥ 3 ॥
ఆరతి కరహిఁ ముదిత పుర నారీ । హరషహిఁ నిరఖి కుఅఁర బర చారీ ॥
సిబికా సుభగ ఒహార ఉఘారీ । దేఖి దులహినిన్హ హోహిఁ సుఖారీ ॥ 4 ॥

త్రిలోకవ్యాప్తమైన దశరథుని యొక్క, శ్రీరామచంద్రుని యొక్క ఉజ్జ్వలనిర్మలకీర్తిప్రతిష్ఠలను చతురులైన వందిమాగధులు, సూతులు, భట్రాజులు, నటులు గానముచేసిరి. జయధ్వనులు, వేదఘోషలు దశదిశల ప్రతిధ్వనించెను. వివిధవాద్యములగోష్ఠి జరిగెను. ఆకాశమున దేవతలు, నగరమున ప్రజలు ప్రేమపరవశులైరి. పెండ్లిఊరేగింపుదృశ్యములకు వారు పరమానందభరితులైరి. అయోధ్యావాసులు మహారాజునకు వందనములనాచరించిరి. శ్రీరామచంద్రుని దర్శింపగనే ప్రసన్నమనస్కులై మణులను, వస్త్రములను కానుకలుగా సమర్పించిరి. వారికన్నులు ఆనందాశ్రువులతో ఆర్ద్రములాయెను, తనువులు పులకరించెను. పురస్త్రీలు హర్షాతిరేకముతో ఆ నలుగురు రాకుమారులకు మంగళహారతులు పట్టిరి. పల్లకీలతెరలను మాటిమాటికిని కొద్దిగా తెఱచుచు వారు నవవధువులను గాంచుచు ముచ్చటపడుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి సబహీ దేత సుఖు, ఆఏ రాజదుఆర ।
ముదిత మాతు పరిఛని కరహిఁ, బధున్హ సమేత కుమార ॥ 348 ॥

ఈ విధముగా ఎల్లరకును ఆనందమునుగూర్చుచు నవవధూవరులజంటలు రాజ భవనద్వారములను చేరినవి. రాజమాతలు ఆనందముతో వారికి ద్వారపూజలతో స్వాగతమర్యాదలను నెరపిరి. (దో॥ 348)

చౌ- కరహిఁ ఆరతీ బారహిఁ బారా । ప్రేము ప్రమోదు కహై కో పారా ॥
భూషన మని పట నానా జాతీ । కరహిఁ నిఛావరి అగనిత భాఁతీ ॥ 1 ॥
బధున్హ సమేత దేఖి సుత చారీ । పరమానంద మగన మహతారీ ॥
పుని పుని సీయ రామ ఛబి దేఖీ । ముదిత సఫల జగ జీవన లేఖీ ॥ 2 ॥
సఖీఁ సీయ ముఖ పుని పుని చాహీ । గాన కరహిఁ నిజ సుకృత సరాహీ ॥
బరషహిఁ సుమన ఛనహిఁ ఛన దేవా । నాచహిఁ గావహిఁ లావహిఁ సేవా ॥ 3 ॥

దేఖి మనోహర చారిఉ జోరీం। సారద ఉపమా సకల ఢంఢోరీం ॥
దేత న బనహిం నిపట లఘు లాగీం। ఏకటక రహీం రూప అనురాగీం ॥ 4 ॥

వారు వరుసగా హారతులను ఇచ్చిరి. వారిప్రేమాతిరేకస్థితిని ఎవ్వరును వర్ణింపజాలరు. నానా విధములైన ఆభరణములను, వస్త్రములను, రత్నములను ఆ శుభసమయమున కానుకలుగా సమర్పించిరి. నవవధువులతోగూడి వచ్చుచున్న తమ నలుగురు పుత్రులను జూచి, రాజమాతలు పరమానంద భరితలైరి. శ్రీ సీతారాములను తనివిదీర జూచి, వారు తమజన్మలు ధన్యమైనట్లు భావించిరి. సఖులు మాటిమాటికి సీతాదేవిని అదే పనిగా దర్శించుచు తమపుణ్య విశేషమును కొనియాడుచు గానము చేసిరి. దేవతలు ప్రతి క్షణము పూలవర్షములతో, నాట్యములతో, మధురగానములతో తమభక్తి ప్రపత్తులను ప్రకటించు కొనుచుండిరి. ఆ నాలుగుజంటలను జూచి, వాగ్దేవి వారివైభవములను వర్ణించుటకు ఉపమానములను వెదకుచుండెను. కాని ఏ ఉపమానములుగూడ వారి రూపసౌభాగ్యములతో సరిపోలకుండెను. కావున అనురక్తితో రెప్పవాల్పక వారినే చూడసాగెను. (చౌ॥ 1-4)

దో- నిగమ నీతి కుల రీతి కరి, అరఘ పాంవడే దేత।
బధున్హ సహిత సుత పరిఛి సబ, చలీం లవాఇ నికేత ॥ 349 ॥

వేదమార్గవిధానములు, వంశసంప్రదాయములు ముగిసినపిమ్మట రాజమాతలు ఆ నవ వధూవరులకు హారతులను, అర్ఘ్యములను ఇచ్చి, నూతన వస్త్రములపై నడిపించుచు ప్రాసాదములోనికి గొనివచ్చిరి. (దో॥ 349)

చౌ- చారి సింఘాసన సహజ సుహాఏ। జను మనోజ నిజ హాథ బనాఏ ॥
తిన్హ పర కుఅఁరి కుఅఁర బైఠారే। సాదర పాయ పునీత పఖారే ॥ 1 ॥
ధూప దీప నైబేద బేద బిధి। పూజే బర దులహిని మంగలనిధి ॥
బారహిం బార ఆరతీ కరహీం। బ్యజన చారు చామర సిర ఢరహీం ॥ 2 ॥
బస్తు అనేక నిఛావరి హోహీం। భరీం ప్రమోద మాతు సబ సోహీం ॥
పావా పరమ తత్వ జను జోగీం। అమృతు లహేఉ జను సంతత రోగీం ॥ 3 ॥
జనమ రంక జను పారస పావా। అంధహి లోచన లాభు సుహావా ॥
మూక బదన జను సారద ఛాఈ। మానహుం సమర సూర జయ పాఈ ॥ 4 ॥

మన్మథశిల్పసౌందర్యములను పుణికిపుచ్చుకొని, సహజశోభలతో అలరారుచున్న సింహాసనములపై వధూవరులను గూర్చుండబెట్టి, సాదరముగా వారిపవిత్రపాదములను కడిగిరి. పిమ్మట విధ్యుక్తముగా వారికి ధూపదీపనైవేద్యములతో పూజాకార్యక్రమములను నిర్వర్తించిరి. రాజమాతలు వారికి హారతులెత్తి, విసనకఱ్ఱలతో వింజామరలతో విసరుచుండిరి. వారికి అమూల్యములైన ఉపాయనములను సమర్పించిరి. యోగులు బ్రహ్మానందమును పొందినట్లును, దీర్ఘరోగికి అమృతము అబ్బినట్లును, రాణులు మహదానంద భరితలైరి. గర్భ దరిద్రునకు స్పర్శమణి దొరికినట్లు, అంధునకు చూపు వచ్చినట్లు, మూగవానికి శారదాదేవి వలన వాగ్ధాటి అబ్బినట్లు, వీరునకు సంగ్రామమున విజయము లభించినట్లు- వారు మిక్కిలి ఆనందించిరి. (చౌ॥ 1-4)

దో- ఏహి సుఖ తే సత కోటి గున, పావహిం మాతు అనందు।
భాఇన్హ సహిత బిఆహి ఘర, ఆఏ రఘుకులచందు ॥ 350 (క) ॥

లోక రీతి జననీఀ కరహిఀ, బర దులహిని సకుచాహిఀ।
మోదు బినోదు బిలోకి బడ, రాము మనహిఀ ముసుకాహిఀ॥ 350 (ఖ)॥

రఘువంశ మణియైన శ్రీరామచంద్రుడు సోదర సహితుడై వివాహ మహోత్సవములను జరుపుకొని, అయోధ్యలో అడుగిడిన ఆ శుభసమయమున తల్లులు పై సుఖానందములకు శతకోటి రెట్లు ఆనందమును తనివిదీర అనుభవించిరి. ఆ నవవధూవరులు సిగ్గుదొంతరలో మునిగిపోవునట్లుగా రాజమాతలు తమ సంప్రదాయ వినోదములను హాస్యప్రసంగములతో నడిపించిరి. శ్రీరాముడు వారి ఆనందోత్సాహములను గమనించి, దరహాసముతో మనస్సులోనే సంతసించెను. (దో॥ 350. క,ఖ)

చౌ- దేవ పితర పూజే బిధి నీకీ। పూజీఀ సకల బాసనా జీ కీ॥
సబహి బంది మాగహిఀ బరదానా। భాఇన్హ సహిత రామ కల్యానా॥ 1॥
అంతరహిత సుర ఆసిష దేహీఀ। ముదిత మాతు అంచల భరి లేహీఀ॥
భూపతి బోలి బరాతీ లీన్హే। జాన బసన మని భూషన దీన్హే॥ 2॥
ఆయసు పాఇ రాఖి ఉర రామహి। ముదిత గఏ సబ నిజ నిజ ధామహి॥
పుర నర నారి సకల పహిరాఏ। ఘర ఘర బాజన లగే బధాఏ॥ 3॥
జాచక జన జాచహిఀ జోఇ జోఈ। ప్రముదిత రాఉ దేహిఀ సోఇ సోఈ॥
సేవక సకల బజనిఆ నానా। పూరన కిఏ దాన సనమానా॥ 4॥

తమ మనోరథములన్నియును నెఱవేరినవని రాణులు దేవతలను పితరులను పూజించిరి. శ్రీరామునకును, తక్కిన రాకుమారులకును శుభములు కలుగునట్లుగా నమస్కరించుచు వారిని వరములను గోరిరి. అదృశ్య రూపములతో దేవతలు వారికి ఆకసమునుండియే ఆశీస్సులను పలికిరి. వారు అమితానందముతో తమచీరకొంగులుపట్టి ఆశీస్సులను గ్రహించిరి. పెండ్లికి వచ్చినవారికి అందఱికిని మహారాజు వాహనములను, వస్త్రములను, ఆభరణములను, మణులను కానుకలుగా సమర్పించెను. వారు రాజాజ్ఞను గైకొని, ఆనందముతో తమతమఇండ్లకు చేరిరి. నగరములోని స్త్రీ పురుషులందఱికిని మహారాజు ఆభరణములను నూతన వస్త్రములను పంచెను. ఇంటింటా మంగళ వాద్యములు మ్రోగెను. పాత్రులైనఅర్థులకు కోరినవస్తువులనెల్ల దానము చేసెను. సేవకులకును, మేళములవారికిని, తదితరులకును తృప్తికరముగా బహుమతులను పంచెను. (చౌ॥ 1-4)

దో- దేహిఀ అసీస జోహారి సబ, గావహిఀ గున గన గాథ।
తబ గుర భూసుర సహిత గృహఀ, గవను కీన్హ నరనాథ॥ 351॥

వారందఱును ఆశీర్వదించుచు నమస్కరించి, దశరథుని కొనియాడుచు వెళ్లిరి. పిదప రాజు గురువుగారితోడను, ఇతరబ్రాహ్మణులతోడను కలిసి, రాజభవనమున ప్రవేశించెను. (దో॥ 351)

చౌ- జో బసిష్ట అనుసాసన దీన్హీ। లోక బేద బిధి సాదర కీన్హీ॥
భూసుర భీర దేఖి సబ రానీ। సాదర ఉఠీఀ భాగ్య బడ జానీ॥ 1॥

పాయ పఖారి సకల అన్హవాఏ। పూజి భలీ బిధి భూప జెవాఁఏ ॥
ఆదర దాన ప్రేమ పరిపోషే। దేత అసీస చలే మన తోషే ॥ 2 ॥
బహు బిధి కీన్హి గాధిసుత పూజా । నాథ మోహి సమ ధన్య న దూజా ॥
కీన్హి ప్రసంసా భూపతి భూరీ। రానిన్హ సహిత లీన్హి పగ ధూరీ ॥ 3 ॥
భీతర భవన దీన్హ బర బాసూ। మన జొగవత రహ నృపు రనివాసూ ॥
పూజే గుర పద కమల బహోరీ। కీన్హి బినయ ఉర ప్రీతి న థోరీ ॥ 4 ॥

వసిష్ఠుని ఆదేశానుసారము రాజు లోకాచారములను, వైదికవిధులను చక్కగా ఆచరించెను. రాణులు బ్రాహ్మణబృందములను జూచి, తమభాగ్యములను తలచుకొనుచు వారిని సాదరముగా ఆహ్వానించిరి. రాజు వారిపాదములను కడిగి, స్నానములు చేయించి, పూజించి, భోజనాదికములను జరిపించెను. వారి ప్రేమాదరములకును, దానములకును తృప్తి చెందిన విప్రోత్తములు వారిని ఆశీర్వదించి, తమ గృహములకు అరిగిరి. దశరథమహారాజు గాధిసుతుడైన విశ్వామిత్రునకు అనేకవిధములగు పూజలొనర్చి "మునీశ్వరా! నేను మిక్కిలి ధన్యుడను" అని పలికెను. అతడు మునిని శ్లాఘించుచు ఆయన పాదధూళిని తనశిరమున దాల్చెను. రాణులుగూడ ఆ పాదధూళిని తమ శిరస్సులపై దాల్చిరి. ఆ మహర్షికి రాజభవనమున అందఱు సేవలు చేయుటకు అనుగుణముగా రాజు చక్కనినివాసవసతిని ఏర్పఱచెను. రాజు మిక్కిలి వినయముతో భక్తితో వసిష్ఠుని పూజించెను. (చౌ॥ 1-4)

దో- బధున్హ సమేత కుమార సబ, రానిన్హ సహిత మహీసు ।
పుని పుని బందత గుర చరన, దేత అసీస మునీసు ॥ 352 ॥

రాజకుమారులు, నవవధువులు, దశరథుడు, రాణులు గురువుగారి పాదములకు పదే పదే ప్రణమిల్లిరి. వసిష్ఠ మహాముని వారిని ఆశీర్వదించెను. (దో॥ 352)

చౌ- బినయ కీన్హి ఉర అతి అనురాగేఁ। సుత సంపదా రాఖి సబ ఆగేఁ ॥
నేగు మాగి మునినాయక లీన్హా। ఆసిరబాదు బహుత బిధి దీన్హా ॥ 1 ॥
ఉర ధరి రామహి సీయ సమేతా। హరషి కీన్హ గుర గవను నికేతా ॥
బిప్రబధూ సబ భూప బొలాఈఁ। చైల చారు భూషన పహిరాఈఁ ॥ 2 ॥
బహురి బొలాఇ సుఆసిని లీన్హీఁ। రుచి బిచారి పహిరావని దీన్హీఁ ॥
నేగీ నేగ జోగ సబ లేహీఁ। రుచి అనురూప భూపమని దేహీఁ ॥ 3 ॥
ప్రియ పాహునే పూజ్య జే జానే। భూపతి భలీ భాఁతి సనమానే ॥
దేవ దేఖి రఘుబీర బిబాహూ। బరషి ప్రసూన ప్రసంసి ఉఛాహూ ॥ 4 ॥

దశరథుడు తనకుమారులతోగూడి, అత్యంతభక్తిప్రపత్తులతో తనసంపదను వసిష్ఠుని ముందుంచి, స్వీకరింపుడని ప్రార్థించెను. కాని ఆ మహాముని సంప్రదాయానుసారము పురోహితునిగా పొందదగిన కానుకలనుమాత్రము స్వీకరించి, నిండుమనస్సుతో వారిని ఆశీర్వదించెను. పిమ్మట సీతారాముల దివ్యరూపములను తనహృదయమున నిలుపుకొని, వసిష్ఠుడు ప్రసన్నచిత్తుడై తన నివాసమునకు వెళ్లెను. రాజు బ్రాహ్మణస్త్రీలందఱికిని

వస్త్రాభరణములను కానుకలుగా ఇచ్చెను. నగరములోని ముత్తైదువలందఱికిని వారికిష్టములైన వస్త్రములను బహూకరించెను. శుభసమయములకు తగినట్లుగా అందఱికిని బహుమతులనుపంచెను. తనకు ప్రేమాస్పదులు, పూజ్యులు ఐన అతిథులందఱిని దశరథుడు సన్మానించెను. శ్రీరామునివివాహమహోత్సవమును జూచి, దేవతలందఱును సంతసించి, పుష్పములను వర్షించిరి. (చౌ॥ 1-4)

దో- చలే నిసాన బజాఇ సుర, నిజ నిజ పుర సుఖ పాఇ ।
కహత పరసపర రామ జసు, ప్రేమ న హృదయఁ సమాఇ ॥ 353 ॥

దుందుభులను మ్రోగించుచు దేవతలు శ్రీరామునిగుణవైభవములను పరస్పరము తెలుపు కొనుచు, వారిని కీర్తించుచు తమలోకములకు వెళ్లిరి. శ్రీరామునియెడలగలప్రేమతో వారి హృదయములు నిండి పోయెను. (దో॥ 353)

చౌ- సబ బిధి సబహి సమది నరనాహూ । రహా హృదయఁ భరి పూరి ఉఛాహూ ॥
జహఁ రనివాసు తహాఁ పగు ధారే । సహిత బహూటిన్హ కుఅఁర నిహారే ॥ 1 ॥
లిఏ గోద కరి మోద సమేతా । కో కహి సకఇ భయఉ సుఖు జేతా ॥
బధూ సప్రేమ గోద బైఠారీఁ । బార బార హియఁ హరషి దులారీఁ ॥ 2 ॥
దేఖి సమాజు ముదిత రనివాసూ । సబ కేఁ ఉర అనంద కియో బాసూ ॥
కహేఉ భూప జిమి భయఉ బిబాహూ । సుని సుని హరషు హోత సబ కాహూ ॥ 3 ॥
జనక రాజ గున సీలు బడాఈ । ప్రీతి రీతి సంపదా సుహాఈ ॥
బహుబిధి భూప భాట జిమి బరనీ । రానీఁ సబ ప్రముదిత సుని కరనీ ॥ 4 ॥

అందఱికిని అన్నివిధముల సాదరముగా బహుమాన సత్కారములను జరిపి, వారిని ప్రసన్నులుగా జేసిన పిదప దశరథుడు హర్షోల్లసితహృదయుడై రాణివాసమునకు చేరెను. అచట రాజకుమారులను వారివధువులను జూచెను. కుమారులను తనఒడిలో కూర్చుండబెట్టుకొని, అపరిమితానందమును అనుభవించెను. వధువులను వాత్సల్యముతో తన యొడిలో కూర్చుండబెట్టుకొని వారిని లాలించెను. ఈ దృశ్యమును గాంచి, రాణివాసమువారు ఎనలేని ఆనందమును అనుభవించిరి. వివాహములు జరిగిన తీరును రాణులకు రాజు వివరించిచెప్పెను. అది విని అందఱును సంతసించిరి. జనకుని గుణశీలస్వభావములను, ఆయన ఔన్నత్యమును, ప్రేమాభిమానములను సంపదలను గూర్చి భట్రాజువలెవర్ణించి కొనియాడెను. జనకుని ఆదరసత్కారములను సంపూర్ణముగా విని, రాణివాస స్త్రీలు మిక్కిలి సంతసించిరి. (చౌ॥ 1-4)

దో- సుతన్హ సమేత నహాఇ నృప, బోలి బిప్ర గుర గ్యాతి ।
భోజన కీన్హ అనేక బిధి, ఘరీ పంచ గఇ రాతి ॥ 354 ॥

రాజు తనపుత్రులతోగూడ స్నానాదుల నొనర్చి, బ్రాహ్మణులను, గురువుగారిని కుటుంబ సభ్యులను పిలిచి, విందు భోజనములకు ఏర్పాట్లు చేయించెను. ఈ విధముగా రాత్రి ఐదు గడియలు గడిచెను. (దో॥ 354)

చౌ- మంగలగాన కరహిం బర భామిని । భై సుఖమూల మనోహర జామిని ॥
అంచఇ పాన సబ కాహూం పాఈ । స్రగ సుగంధ భూషిత ఛబి ఛాఈ ॥ 1 ॥
రామహి దేఖి రజాయసు పాఈ । నిజ నిజ భవన చలే సిర నాఈ ॥
ప్రేము ప్రమోదు బినోదు బడాఈ । సమఉ సమాజు మనోహరతాఈ ॥ 2 ॥
కహి న సకహిం సత సారద సేసూ । బేద బిరంచి మహేస గనేసూ ॥
సో మైం కహౌం కవన బిధి బరనీ । భూమినాగు సిర ధరఇ కి ధరనీ ॥ 3 ॥
నృప సబ భాంతి సబహి సనమానీ । కహి మృదు బచన బొలాఈం రానీ ॥
బధూ లరికనీం పర ఘర ఆఈం । రాఖేహు నయన పలక కీ నాఈం ॥ 4 ॥

సౌభాగ్యవతులైన సుందరీమణులు మంగళగీతములను పాడుచుండిరి. ఆ రాత్రియంతయు సుఖసంతోషములతో గడిచెను. ఆచమనానంతరము రాజు, ఆయన పరివారము తాంబూలచర్వణముల గావించిరి. వారు సుగంధపుష్పమాలాలంకృతులైరి. అతిథులు శ్రీరామచంద్రుని తనివిదీర చూచి, నమస్కరించి, సెలవుగైకొని తమ నివాసములకు ఏగిరి. అప్పటి ప్రేమానందములు, వినోదములు, మహత్త్వము, సంపదలు, సౌందర్యములను వర్ణించుటకు వందల కొలది సరస్వతులకుగాని, శేషులకు గాని, వేదములకుగాని, బ్రహ్మమహేశ్వరులకు గాని, శ్రీ గణేశునకు గాని సాధ్యముగాదు- ఇక నేనెట్లు వర్ణింపగలను? ఒక చిన్నపాము సమస్తభూమిభారమును మోయగలదా? అందఱిని అన్ని విధముల ఆదరించిన పిదప రాజు తనరాణులను బిల్చి, ఇట్లు చెప్పెను. "వధువులు చిఱుప్రాయముల వారు. పుట్టింటి నుండి వేఱే ఇంటికి వచ్చిరి. వారిని కంటికి రెప్పలవలె కాపాడుకొనవలయును." (చౌ॥ 1-4)

దో- లరికా శ్రమిత ఉనీద బస, సయన కరావహు జాఇ ।
అస కహి గే బిశ్రామగృహం, రామ చరన చితు లాఇ ॥ 355 ॥

"బాలురు అలిసిపోయిరి. వారిని నిద్ర ఆవహించు చున్నట్లున్నది. వారిని నిద్రబుచ్చుడు." అని పలికి, రాజు తనశయనాగారమునకు బోయెను. అతడు శ్రీరామునే ధ్యానించు చుండెను. (దో॥ 355)

చౌ- భూప బచన సుని సహజ సుహాఏ । జరిత కనక మని పలంగ డసాఏ ॥
సుభగ సురభి పయ ఫేన సమానా । కోమల కలిత సుపేతీం నానా ॥ 1 ॥
ఉపబరహన బర బరని న జాహీం । స్రగ సుగంధ మనిమందిర మాహీం ॥
రతనదీప సుఠి చారు చందోవా । కహత న బనఇ జాన జెహిం జోవా ॥ 2 ॥
సేజ రుచిర రచి రాము ఉఠాఏ । ప్రేమ సమేత పలంగ పౌఢాఏ ॥
అగ్యా పుని పుని భాఇన్హ దీన్హీ । నిజ నిజ సేజ సయన తిన్హ కీన్హీ ॥ 3 ॥
దేఖి స్యామ మృదు మంజుల గాతా । కహహిం సప్రేమ బచన సబ మాతా ॥
మారగ జాత భయావని భారీ । కెహి బిధి తాత తాడకా మారీ ॥ 4 ॥

సహజ మధురములైన రాజుపలుకులను విని, రాణులు మణిఖచితములైన బంగారు మంచములపై పరుపులను, వాటిపై పాలనురుగువంటి తెల్లనివస్త్రములను, మనోజ్ఞములైన మెత్తలను ఏర్పాటు చేయించిరి. మణిమయభవనములను

పూలమాలలతో, సుగంధద్రవ్యములతో గుబాళింపజేసిరి. రత్నకాంతులదీపములను, వాటిపైగల గుమ్మటములశోభలను వర్ణింపనలవిగాదు. చూచినవారికే వాటిసౌందర్యము గ్రాహ్యమగును. తల్పులు పరుపులను అలంకరింపజేసిరి. శ్రీరాముని శయనింపజేసిరి. రాముని అనుమతితో సోదరులు తమతమపాన్పులపై శయనించిరి. అంతట రాజమాతలు ఆ శ్యామసుందరునితో ఇట్లనిరి. “నాయనా! అత్యంత భయంకరయైన తాటకను త్రోవలో నీవెట్లు చంపితివి? (చౌ॥ 1-4)

దో- ఘోర నిసాచర బికట భట, సమర గనహిఀ నహిఀ కాహు ।
మారే సహిత సహాయ కిమి, ఖల మారీచ సుబాహు ॥ 356 ॥

మారీచసుబాహువులనెడి క్రూరరాక్షసులను, వారి బలములతో పాటు ఎట్లు చంపగలిగితివి? వారు వికట యోధులు, యుద్ధపటిమగలవారు. (దో॥ 356)

చౌ- ముని ప్రసాద బలి తాత తుమ్హారీ। ఈస అనేక కరవరేఀ టారీ ॥
మఖ రఖవారీ కరి దుహుఀ భాఈఀ। గురు ప్రసాద సబ బిద్యా పాఈఀ ॥ 1 ॥
మునితియ తరీ లగత పగ ధూరీ। కీరతి రహీ భువన భరి పూరీ ॥
కమఠ పీఠి పబి కూట కఠోరా। నృప సమాజ మహుఀ సివధను తోరా ॥ 2 ॥
బిస్వ బిజయ జసు జానకి పాఈ। ఆఏ భవన బ్యాహి సబ భాఈ ॥
సకల అమానుష కరమ తుమ్హారే। కేవల కౌసిక కృపాఀ సుధారే ॥ 3 ॥
ఆజు సుఫల జగ జనము హమారా। దేఖి తాత బిధుబదన తుమ్హారా ॥
జే దిన గఏ తుమ్హహి బిను దేఖేఀ। తే బిరంచి జని పారహిఀ లేఖేఀ ॥ 4 ॥

నాయనా! విశ్వామిత్రునికృపవలననే పరమేశ్వరుడు నిన్ను అనేక- ఆపదల నుండి కాపాడెను. ఇది మా పరమవిశ్వాసము. ఆయనఆశీర్వాదముతో సకల విద్యలను నేర్చి, ఆయాగసంరక్షణము గావించితివి. నీ చరణధూళిసోకగనే అహల్య ముక్తిని పొందెను. నీకీర్తి విశ్వమంతయును వ్యాపించినది. మహాకూర్మము వీపువలె, వజ్రమువలె, పర్వతశిఖరమువలె కఠినాతికఠినమైన శివధనుస్సును పెక్కుమంది రాజులసమక్షమున నిండుసభలో నీవు విరిచితివి. విశ్వవిజేతవని కీర్తిగాంచితివి. జానకిని చేపట్టితివి. సోదరులవివాహములనుగూడ జరిపించి, వారితోగూడి ఇంటికి వచ్చితివి. నీ ఘనకార్యములన్నియును అలౌకికములు. మానవాతీతములు. విశ్వామిత్రునికృపవలననే ఇవి సాధ్యములైనవి. నాయనా! పూర్ణచంద్రునిబోలు నీ ముఖశోభలను జూచి మా జన్మలు ధన్యములైనవని భావించుచున్నాము. నిన్ను చూడని దినములను మాఆయువులో లెక్కింపరాదని విధాతను వేడుకొనుచున్నాము. (చౌ॥ 1-4)

దో- రామ ప్రతోషీఀ మాతు సబ, కహి బినీత బర బైన ।
సుమిరి సంభు గుర బిప్ర పద, కిఏ నీదబస నైన ॥ 357 ॥

శ్రీరాముడు మిక్కిలివినయముతో మధురవచనములను పలికి, తల్లులకు సంతృప్తి గూర్చెను. పరమశివుని, గురుదేవుని, బ్రాహ్మణోత్తముల పాదములను స్మరించుచు నిదురించెను. (దో॥ 357)

చౌ- నీదఉఁ బదన సోహ సుఠి లోనా। మనహుఁ సాంఝ సరసీరుహ సోనా॥
ఘర ఘర కరహిఁ జాగరన నారీఁ। దేహిఁ పరసపర మంగల గారీఁ॥ 1॥
పురీ బిరాజతి రాజతి రజనీ। రానీఁ కహహిఁ బిలోకహు సజనీ॥
సుందర బధున్హ సాసు లై సోఈఁ। ఫనికన్హ జను సిరమని ఉర గోఈఁ॥ 2॥
ప్రాత పునీత కాల ప్రభు జాగే। అరునచూడ బర బోలన లాగే॥
బంది మాగధన్హి గునగన గాఏ। పురజన ద్వార జొహారన ఆఏ॥ 3॥
బంది బిప్ర సుర గుర పితు మాతా। పాఇ అసీస ముదిత సబ భ్రాతా॥
జననిన్హ సాదర బదన నిహారే। భూపతి సంగ ద్వార పగు ధారే॥ 4॥

నిద్రలో గూడ శ్రీరామునిముఖము సంధ్యాకాలమున సగము ముకుళించిన ఎఱ్ఱకమలము వలె శోభాయమానముగా ఉండెను. స్త్రీలు ప్రతిగృహమునందును జాగరణలు చేసిరి. వారు పరస్పరసరసాలాపములతో మంగళగీతములతో ఆ రాత్రి గడిపిరి. రాణులు "సఖులారా! ఈ రాత్రి మిక్కిలి మనోహరముగా ఉన్నది. అయోధ్యానగరము శోభాయమానమై విలసిల్లుచున్నది.'' అని ఒకరితోనొకరు చెప్పుకొనుచుండిరి. సర్పములు తమ శిరములపై గల మణులను హృదయములలో దాచుకొనినట్లు అత్తలు తమ కోడండ్రను చేతులతో పెనవైచుకొని నిద్రించిరి. ప్రాతఃకాలమునందు బ్రాహ్మీముహూర్తముననే శ్రీరామచంద్రుడు నిద్రనుండి మేల్కొనెను. కోళ్లు కూయసాగెను. వందిమాగధులు గుణగానము చేసిరి. పౌరులు ఆయనదర్శనమునకై ద్వారముకడ వేచియుండిరి. సోదరులు నలుగురును బ్రాహ్మణులకును, దేవతలకును, గురువులకును, మాతాపితరులకును వందనముల నాచరించి, వారి ఆశీర్వాదములను పొంది ప్రసన్నచిత్తులైరి. ఆసోదరులు తండ్రితోగూడి ప్రజలకు దర్శనమిచ్చుటకై రాజద్వారముకడకువెళ్లుచుండగా తల్లులు మిక్కిలివాత్సల్యముతో వారిముఖములను జూచి, మిగుల సంతసించిరి. (చౌ॥ 1-4)

దో- కీన్హి సౌచ సబ సహజ సుచి, సరిత పునీత నహాఇ।
ప్రాతక్రియా కరి తాత పహిఁ, ఆఏ చారిఉ భాఇ॥ 358॥

సహజ పవిత్రులైన ఆ సోదరులు కాలకృత్యములను దీర్చుకొని పవిత్ర సరయూనదీ జలములలో స్నానములు చేసిరి. ప్రాతస్సంధ్యావందనమాచరించి, తండ్రి కడకు చేరిరి. (దో॥ 358)

నవాహ్నిక పారాయణము - మూడవ విరామము

చౌ- భూప బిలోకి లిఏ ఉర లాఈ। బైఠే హరషి రజాయసు పాఈ॥
దేఖి రాము సబ సభా జుడానీ। లోచన లాభ అవధి అనుమానీ॥ 1॥

పుని బసిష్టు ముని కౌసికు ఆఏ। సుభగ ఆసనన్హి ముని బైఠాఏ ॥
సుతన్హ సమేత పూజి పద లాగే। నిరఖి రాము దోఉ గుర అనురాగే ॥ 2 ॥
కహహిం బసిష్టు ధరమ ఇతిహాసా। సునహిం మహీసు సహిత రనివాసా ॥
ముని మన అగమ గాధిసుత కరనీ। ముదిత బసిష్ట బిపుల బిధి బరనీ ॥ 3 ॥
బోలే బామదేఉ సబ సాంచీ। కీరతి కలిత లోక తిహుం మాచీ ॥
సుని ఆనందు భయఉ సబ కాహూ। రామ లఖన ఉర అధిక ఉఛాహూ ॥ 4 ॥

దశరథుడు వారిని చూడగానే అక్కునజేర్చుకొనెను. ఆయనఅనుజ్ఞతో వారు హర్షితులై సుఖాసీనులైరి. సభాసదులందఱును శ్రీరామచంద్రుని గాంచి, (సురరక్షకుని జూచుచూడ్కులు చూడ్కులు) అని అనుకొనుచు-తమనయనసాఫల్యములను ప్రశంసించుకొనిరి. ఇంతలో వసిష్ఠుడును, విశ్వామిత్రుడును అచటికి చేరిరి. రాజు వారిని సుఖాసీనులను గావించి, తనకుమారులతోపాటు వారికి ప్రణమిల్లెను. గురువులిద్దఱును శ్రీరాముని గాంచి హర్షోల్లసితులైరి. వసిష్ఠుడు ఇతిహాసప్రస్తావనలద్వారా పెక్కు ధర్మోపదేశములను గావించెను. రాజు తనరాణులతోగూడి, వాటిని మిక్కిలి శ్రద్ధగా వినెను. మునులకుగూడ గ్రాహ్యము గాని విశ్వామిత్రుని అద్భుతకృత్యములను వసిష్ఠుడు ఆనందముతో వర్ణించి చెప్పెను. వామదేవుడు పలికెను. "వసిష్ఠుని వచనములు అక్షరసత్యములు. విశ్వామిత్రునికీర్తి ముల్లోకముల యందును వ్యాపించినది.'' ఈ మాటలు విని, అందఱును ఆనందించిరి. రామలక్ష్మణులు పరమానందభరితులైరి. (చౌ॥ 1-4)

దో- మంగల మోద ఉఛాహ నిత, జాహిం దివస ఏహి భాంతి।
ఉమగీ అవధ అనంద భరి, అధిక అధిక అధికాతి ॥ 359 ॥

ఈ విధముగా ప్రతినిత్యము శుభప్రదములైన సత్కథాప్రస్తావనలతో, మోదప్రమోదములనుగూర్చు ఉత్సవములతో, దినములు గడచుచుండెను. అయోధ్యానగరము అహరహము ఆనందప్రవాహములో దినదినాభివృద్ధిగా మునిగితేలుచుండెను. (దో॥ 359)

చౌ- సుదిన సోధి కల కంకన ఛోరే। మంగల మోద బినోద న థోరే ॥
నిత నవ సుఖు సుర దేఖి సిహాహీం। అవధ జన్మ జాచహిం బిధి పాహీం ॥ 1 ॥
బిస్వామిత్రు చలన నిత చహహీం। రామ సప్రేమ బినయ బస రహహీం ॥
దిన-దిన సయగున భూపతి భాఊ। దేఖి సరాహ మహామునిరాఊ ॥ 2 ॥
మాగత బిదా రాఉ అనురాగే। సుతన్హ సమేత ఠాఢ భే ఆగే ॥
నాథ సకల సంపదా తుమ్హారీ। మైం సేవకు సమేత సుత నారీ ॥ 3 ॥
కరబ సదా లరికన్హ పర ఛోహూ। దరసను దేత రహబ ముని మోహూ ॥
అస కహి రాఉ సహిత సుత రానీ। పరేఉ చరన ముఖ ఆవ న బానీ ॥ 4 ॥

దీన్హి అసీస బిప్ర బహు భాఁతీ। చలే న ప్రీతి రీతి కహి జాతీ ॥

రాము సప్రేమ సంగ సబ భాఈ। ఆయసు పాఇ ఫిరే పహుఁచాఈ ॥ 5 ॥

ఒక శుభముహూర్తమున వధూవరుల-ఉద్వాహదీక్షాకంకణములు విడువబడెను. ఆసమయమున మంగళకరములైన ఆనందోత్సవములు కొనసాగెను. ఉత్సాహభరితములైన ఈ నిత్యనూతన వినోద కార్యక్రమములను గాంచి, దేవతలు ఈర్ష్యపడుచునే ప్రశంసల జల్లులు కురిపించిరి. తాము అయోధ్యలో జన్మించుటకు ఆ విధాతను వారు తహతహపాటుతో అర్థించిరి. విశ్వామిత్రుడు తన ఆశ్రమమునకు వెళ్లుటకై ప్రతిదినము తొందరపడుచునేయుండెను. కాని శ్రీరాముని వినమ్రప్రార్థనలకు వశుడై నిలబడి పోవుచుండెను. దినదినమునకు ఇనుమడించుచున్న రాజుగారిభక్తివిశ్వాసములకు ఆయన ముగ్ధుడగుచుండెను. ఎట్టకేలకు ఒకనాడు విశ్వామిత్రుని అభ్యర్థనను ఆలకించి, రాజు భక్తి పరవశుడై కుమారులను ముందు నిలిపి యిట్లు పలికెను. "ఓ మునిప్రవరా! ఈ సంపదయంతయు మీదే. నేను, నా భార్యా పుత్రులు మీ సేవకులమే. ఈ బాలురను అనుగ్రహింపుడు. మాకప్పుడప్పుడు మీ దర్శనభాగ్యము కలిగించుచుండుడు'' అనంతరము దశరథుడు భార్యాపుత్రులతోగూడి విశ్వామిత్రునకు పాదాభివందనముల నాచరించెను. స్నేహవశమున ఆయన నోట మాటపెగలలేదు. అప్పటి వారి పరస్పర ప్రేమాదరములు వర్ణనాతీతములు. విశ్వామిత్రుడు పెక్కువిధముల వారినాశీర్వదించి, తన ఆశ్రమమునకు వెడలిపోయెను. శ్రీరాముడును, ఆయనసోదరులును కొంతదూరము విశ్వామిత్రుని అనుగమించిరి. ఆయన యాజ్ఞతో వెనుకకు మఱలిరి. (చౌ॥ 1-5)

దో- రామ రూపు భూపతి భగతి, బ్యాహు ఉఛాహు అనందు।

జాత సరాహత మనహిఁ మన, ముదిత గాధికులచందు ॥ 360 ॥

గాధివంశచంద్రుడైన విశ్వామిత్రుడు ప్రసన్నచిత్తుడై, శ్రీరాముని అలౌకికరూపమును, దశరథునిభక్తి విశ్వాసములను, నలుగురు సోదరులవివాహమహోత్సవములను, ప్రజల ఆనందోత్సాహములను మనస్సులో కొనియాడుచు వెళ్లెను. (దో॥ 360)

చౌ- బామదేవ రఘుకుల గుర గ్యానీ। బహురి గాధిసుత కథా బఖానీ ॥

సుని ముని సుజసు మనహిఁ మన రాఊ। బరనత ఆపన పున్య ప్రభాఊ ॥ 1 ॥

బహురే లోగ రజాయసు భయఊ। సుతన్హ సమేత నృపతి గృహఁ గయఊ ॥

జహఁ తహఁ రామ బ్యాహు సబు గావా। సుజసు పునీత లోక తిహుఁ ఛావా ॥ 2 ॥

ఆఏ బ్యాహి రాము ఘర జబ తేఁ। బసఇ అనంద అవధ సబ తబ తేఁ ॥

ప్రభు బిబాహఁ జస భయఉ ఉఛాహూ। సకహిఁ న బరని గిరా అహినాహూ ॥ 3 ॥

కబికుల జీవను పావన జానీ। రామ సీయ జసు మంగల ఖానీ ॥

తెహి తే మైఁ కఛు కహా బఖానీ। కరన పునీత హేతు నిజ బానీ ॥ 4 ॥

వామదేవుడు, వసిష్ఠుడు మఱిల విశ్వామిత్రునికథలను వర్ణించిచెప్పసాగిరి. మునిమహత్త్వములను విని, దశరథుడు తనభాగ్యమును కొనియాడుకొనెను. రాజాజ్ఞతో ప్రజలు తమ ఇండ్లకు చేరిరి. రాజు తనకుమారులతోపాటు అంతఃపురము లోనికేగెను. ప్రజలు ప్రతిప్రదేశమునందును శ్రీరాముని వివాహ గాధను గానము చేయుచుండిరి. ఆయన నిర్మలయశస్సు ముల్లోకములలోను వ్యాపించెను. శ్రీరాముడు సీతాదేవిని పెండ్లియాడి అయోధ్యలో అడుగిడినప్పటినుండియు అచట అన్నివిధముల ఆనందము వెల్లివిరియుచుండెను. సీతారాముల పాణిగ్రహణమహోత్సవవైభవములను వాగ్దేవిగాని, ఆదిశేషుడుగాని, మఱెవ్వరుగాని సమగ్రముగా వర్ణింపజాలరు. కల్యాణపరంపరకు నెలవైన శ్రీసీతారాములకీర్తి కవులజీవితములను ధన్యము గావించునని విశ్వసించి, నా వాణిని పవిత్రమొనర్చుకొనుటకై నేను ఆ గాథలను యథాశక్తి వర్ణించితిని. (చౌ॥ 1-4)

ఛం-నిజ గిరా పావని కరన కారన రామ జసు తులసీఁ కహ్యో ।
రఘుబీర చరిత అపార బారిధి పారు కబి కౌనేఁ లహ్యో ॥
ఉపబీత బ్యాహ ఉఛాహ మంగల సుని జె సాదర గావహీఁ ।
బైదేహి రామ ప్రసాద తే జన సర్బదా సుఖు పావహీఁ ॥

తన వాణిని పునీతమొనర్చుకొనుటకు తులసీదాసు శ్రీరామచంద్రుని కథను వర్ణించెను. కాని ఆ కథ ఒకఅపారమహావారిధి. దానిని ఎంతటిమహాకవియు దాటలేడు. శ్రీరామునిపవిత్రయజ్ఞోపవీతధారణమును, మంగళప్రదకల్యాణమహోత్సవమును భక్తి శ్రద్ధలతో వినెడివారు, గానము చేసెడివారు శ్రీజానకీరామచంద్రుల అనుగ్రహమునకు పాత్రులై, సుఖ సంపదలలో ఓలలాడుదురు. (ఛం॥)

సో- సియ రఘుబీర బిబాహు, జే సప్రేమ గావహిఁ సునహిఁ ।
తిన్హ కహుఁ సదా ఉఛాహు, మంగలాయతన రామ జసు ॥ 361 ॥

శ్రీ సీతారాములకల్యాణగాధను భక్తిశ్రద్ధలతో గానముచేయువారి, వినువారి, జీవితములు ఎల్లప్పుడును ఉత్సాహభరితములై ధన్యములగును. శ్రీరామచంద్రుని యశోవైభవగానములు శుభ సుఖనిధానములు. (సో॥ 361)

మాసపారాయణము - పన్నెండవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే

ప్రథమః సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి బాలకాండము అను ప్రథమ సోపానము సమాప్తము

(బాలకాండము సమాప్తము)

Kevata ke Bhagya



దో- పద పఖారి జలు పాన కరి, ఆపు సహిత పరివార।
పితర పారు కరి ప్రభుహి పుని, ముదిత గయఉ లెఇ పార ॥ 101 ॥

శ్రీరామచంద్రుని చరణములను కడిగి నావికుడు ఆ పాదతీర్థమును తన పరివారముతో గూడి స్వీకరించెను. తత్పుణ్యప్రభావమున వాని పితరులును భవసాగరమును దాటిరి. పిమ్మట ఆనందోత్సాహములతో ఆ పడవవాడు సీతారామలక్ష్మణులను గంగానదిని దాటించెను. (దో॥ 101) (359 పేజి చూడండి)

శ్రీ గణేశాయ నమః

శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

ద్వితీయ సోపానము

అయోధ్యాకాండము

భగవన్నుతి

శ్లో॥ యస్యాంకే చ విభాతి భూధరసుతా దేవాపగా మస్తకే

భాలే బాలవిధుర్గలే చ గరలం యస్యోరసి వ్యాలరాట్ ।

సోఽయం భూతివిభూషణః సురవరః సర్వాధిపః సర్వదా

శర్వః సర్వగతః శివః శశినిభః శ్రీశంకరః పాతు మామ్ ॥ 1 ॥

సర్వేశ్వరుడైన శంకరుని వామాంకమున గిరిరాజసుత పార్వతియు, జటాజూటమున గంగా దేవియు, ఫాలమున నెలవంకయు, గళమున గరళము, మెడలో నాగరాజు విలసిల్లుచుందురు. అతడు భస్మవిభూషితుడు. దేవతలలో శ్రేష్ఠుడు. లయకారకుడు. భక్తులపాపములను రూపుమాపువాడు, సర్వవ్యాపకుడు. కల్యాణ ప్రదుడు. చంద్రుని వలె శ్వేత కాంతులతో విరాజిల్లు చుండువాడు. అట్టి పరమేశ్వరుడు సర్వదా నన్ను రక్షించుచుండుగాక. (1)

శ్లో॥ ప్రసన్నతాం యా న గతాభిషేకతస్తథా న మమ్లే వనవాసదుఃఖతః ।

ముఖాంబుజశ్రీ రఘునందనస్య మే సదాస్తు సా మంజులమంగళప్రదా ॥ 2 ॥

రఘువంశమునకు ఆనందప్రదుడైన శ్రీరామచంద్రునియొక్క ముఖకమలశోభ రాజ్యాభిషేక వార్తను విని, పెఱుగనూలేదు, అట్లే వనవాసక్లేశములకు తఱుగనూలేదు. సర్వకాలసర్వావస్థలయందును ఒకేరీతిగావిలసిల్లు ఆయనముఖకాంతులు సర్వదా నాకు శుభములను కూర్చుగాక. (2)

శ్లో॥ నీలాంబుజశ్యామలకోమలాంగం సీతాసమారోపితవామభాగమ్ ।

పాణౌ మహాసాయకచారుచాపం నమామి రామం రఘువంశనాథమ్ ॥ 3 ॥

నీలాంబుజమువలె శ్యామలము, అతికోమలముఐన శరీరముగలవాడును, వామాంకమున సీతాదేవితో శోభిల్లుచుండువాడును, అమోఘములైన ధనుర్బాణములను చేతబట్టిన వాడును అగు రఘువంశ ప్రభువైన శ్రీరామచంద్రునకు నేను నమస్కరించుచున్నాను. (3)

దో- శ్రీగురు చరన సరోజ రజ, నిజ మను ముకురు సుధారి ।
బరనఉఁ రఘుబర బిమల జసు, జో దాయకు ఫల చారి ॥

శ్రీ గురుపాదకమలరేణువులచే నామనోదర్పణమును పవిత్రమొనర్చుకొని, ధర్మార్థ కామమోక్షఫలప్రదాయిని యగు శ్రీరామచంద్రునినిర్మలకీర్తిని వర్ణించుచున్నాను. (దోహ)

యువరాజ పట్టాభిషేక సంకల్పము

చౌ- జబ తేఁ రాము బ్యాహి ఘర ఆఏ । నిత నవ మంగల మోద బధాఏ ॥
భువన చారిదస భూధర భారీ । సుకృత మేఘ బరషహిఁ సుఖ బారీ ॥ 1 ॥
రిధి సిధి సంపతి నదీఁ సుహాఈ । ఉమగి అవధ అంబుధి కహుఁ ఆఈ ॥
మనిగన పుర నర నారి సుజాతీ । సుచి అమోల సుందర సబ భాఁతీ ॥ 2 ॥
కహి న జాఇ కఛు నగర బిభూతీ । జను ఎతనిఅ బిరంచి కరతూతీ ॥
సబ బిధి సబ పుర లోగ సుఖారీ । రామచంద ముఖ చందు నిహారీ ॥ 3 ॥
ముదిత మాతు సబ సఖీఁ సహేలీ । ఫలిత బిలోకి మనోరథ బేలీ ॥
రామ రూపు గున సీలు సుభాఊ। ప్రముదిత హోఇ దేఖి సుని రాఊ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు వివాహితుడై ఇంటికి చేరినప్పటినుండియు అయోధ్యలో మంగళకరములైన ఆనందోత్సవములు నిత్యనూతనముగా జరుగుచునేయుండెను. పదునాలుగు భువనములనెడిపర్వతములపై పుణ్యములనెడుమేఘములు సుఖసంపదలనెడి జలములను వర్షించుచుండెను. నదీనదములు వేగముగా సాగరమును జేరునట్లు బుద్ధి సిద్ధులు సంపదలు అయోధ్యను జేరెను. కులీనులైనపురజనులు పవిత్రములైన అనర్ఘరత్నములవలె ప్రకాశించిరి. ఆ నగరవైభవము వర్ణనాతీతము. బ్రహ్మదేవునిసృష్టివైశిష్ట్యమునకు అది పరాకాష్ఠ. అయోధ్యావాసులు శ్రీరామచంద్రునిముఖసౌందర్యశోభలకు ముగ్ధులైరి. రాణులు, వారి సఖులు తమమనోరథలతలు పుష్పఫలములతో వృద్ధిచెందుచుండుట గాంచి ఆనందించిరి. దశరథమహారాజు శ్రీరామచంద్రునిరూపగుణసౌశీల్యస్వభావములను తాను జూచియు, ఇతరుల నుండి వినియు సంతుష్టాంతరంగుడాయెను. (చౌపాఈ ॥ 1-4)

దో- సబ కేఁ ఉర అభిలాషు అస, కహహిఁ మనాఇ మహేసు ।
ఆప అఛత జుబరాజ పద, రామహి దేఉ నరేసు ॥ 1 ॥

"మహారాజు తన జీవితకాలములోనే శ్రీరాముని యువరాజుగా చేయవలెను'' అనెడి ఒక అభిలాష అందటి హృదయములలో ఉండెను. తమ ఈ ఏకైకమనోరథమును తీర్చుమని వారు పరమశివుని ప్రార్థించుచుండిరి. (దో॥ 1)

చౌ- ఏక సమయ సబ సహిత సమాజా । రాజసభాఁ రఘురాజు బిరాజా ॥
సకల సుకృత మూరతి నరనాహూ । రామ సుజసు సుని అతిహి ఉఛాహూ ॥ 1 ॥
నృప సబ రహహిఁ కృపా అభిలాషేఁ । లోకప కరహిఁ ప్రీతి రుఖ రాఖేఁ ॥
త్రిభువన తీని కాల జగ మాహీఁ । భూరి భాగ దసరథ సమ నాహీఁ ॥ 2 ॥
మంగలమూల రాము సుత జాసూ । జో కఛు కహిఅ థోర సబు తాసూ ॥
రాయఁ సుభాయఁ ముకురు కర లీన్హా । బదను బిలోకి ముకుటు సమ కీన్హా ॥ 3 ॥
శ్రవన సమీప భఏ సిత కేసా । మనహుఁ జరఠపను అస ఉపదేసా ॥
నృప జుబరాజు రామ కహుఁ దేహూ । జీవన జనమ లాహు కిన లేహూ ॥ 4 ॥

ఒకనాడు దశరథమహారాజు తనసభాసదులతో సభయందు విరాజిల్లుచుండెను. సుకృతసద్గుణరాశియగు మహారాజు శ్రీరామచంద్రునిసత్కీర్తిని విని, మిక్కిలి సంబరపడు చుండెను. రాజులందఱు ఆయనఅనుగ్రహమును కోరుకొనుచుండిరి. ఇంద్రాదిదిక్పాలురు ఎల్లరును ఆయనమనోభావములను గ్రహించి, తదనుగుణముగా ఆయన స్నేహమును అభిలషించుచుండిరి. ముల్లోకములలోను త్రికాలములయందును దశరథునివంటి భాగ్యశాలి ఎవ్వరునులేరు. ఆనందప్రదుడైన దశరథరామునిగూర్చి ఎంత చెప్పినను తక్కువయే. ఒక నాడు రాజు అద్దములో తనముఖమును చూచుకొని, కిరీటమునుసరిచేసికొనుచుండెను. చెవుల దగ్గరనున్న తలవెంట్రుకలు తెల్లబడి, ఆయనముసలితనమును గుర్తు చేయుచుండెను. "రాజా! రాముని యువరాజుగా చేసి, నీజన్మను సార్థకమొనర్చుకొనుము.'' అని అవి సందేశమునిచ్చుచున్నట్లుండెను. (చౌ॥ 1-4)

దో- యహ బిచారు ఉర ఆని నృప, సుదిను సుఅవసరు పాఇ ।
ప్రేమ పులకి తన ముదిత మన, గురహి సునాయఉ జాఇ ॥ 2 ॥

ఈ ఆలోచనను తనమనస్సున నిలుపుకొని, ఒక శుభదినమున శుభసమయమునందు ప్రేమతో పులకితగాత్రుడై, తనకోర్కెను గురువైన వసిష్ఠునకు నివేదించెను. (దో॥ 2)

చౌ- కహఇ భుఆలు సునిఅ మునినాయక । భఏ రామ సబ బిధి సబ లాయక ॥
సేవక సచివ సకల పురబాసీ । జే హమారె అరి మిత్ర ఉదాసీ ॥ 1 ॥
సబహి రాము ప్రియ జెహి బిధి మోహీ । ప్రభు అసీస జను తను ధరి సోహీ ॥
బిప్ర సహిత పరివార గొసాఈఁ । కరహిఁ ఛోహు సబ రౌరిహి నాఈఁ ॥ 2 ॥

జే గుర చరన రేను సిర ధరహీం । తే జను సకల బిభవ బస కరహీం ॥
మొహి సమ యహు అనుభయఉ న దూజేం । సబు పాయఉం రజ పావని పూజేం ॥ 3 ॥
అబ అభిలాషు ఏకు మన మోరేం । పూజిహి నాథ అనుగ్రహ తోరేం ॥
ముని ప్రసన్న లఖి సహజ సనేహూ । కహేఉ నరేస రజాయసు దేహూ ॥ 4 ॥

దశరథుడు ఇట్లు పలికెను. "మునీశ్వరా! రాముడు ఇప్పుడు అన్ని విధముల యోగ్యుడు. అతడు నాకు మిక్కిలి ప్రియతముడు అట్లే మంత్రులు, పురజనులు, సేవకులు, మిత్రులు, శత్రువులు, ఉదాసీనులు మొదలగువారందఱికిని ప్రియతముడు. మీ ఆశీర్వాదమే రామునిరూపుదాల్చి, శోభిల్లుచున్నది. ప్రభూ! బ్రాహ్మణులందఱును మీవలెనే అతనిపై ప్రేమ జూపుచున్నారు. గురుపాదధూళిని శిరమున ధరించువారికి సమస్తైశ్వర్యములును ప్రాప్తించును. ఈ సత్యము నాకు అనుభవసిద్ధము- మీచరణపవిత్రధూళిని తలదాల్చి నేను అన్నింటిని పొందగలిగితిని. నా మనస్సులో ఒకకోరిక గలదు. ప్రభూ! అదియును మీ అనుగ్రహమువలననే పూర్తియగును." రాజుగారిపుత్రవాత్సల్యమునకును, గురుభక్తికిని రామునిపైగల ప్రేమానురాగములకును ప్రసన్నుడై ముని ఇట్లు పలికెను. "రాజా! నీ అభిలాషను దెలుపుము"- (చౌ॥ 1-4)

దో- రాజన రాఉర నాము జసు, సబ అభిమత దాతార ।
ఫల అనుగామీ మహిప మని మన అభిలాషు తుమ్హార ॥ 3 ॥

" ఓ రాజశిరోమణీ! మీ పేరుప్రతిష్ఠలే సకలమనోరథసాధకములు. మీ అభిలాషలు మనస్సు నుండి బయటికి ప్రకటింపబడకముందే వాటిని ఫలములు అనుగమించుచున్నవి. (దో॥ 3)

చౌ- సబ బిధి గురు ప్రసన్న జియఁ జానీ । బోలేఉ రాఉ రహఁసి మృదు బానీ ॥
నాథ రాము కరిఅహిం జుబరాజూ । కహిఅ కృపా కరి కరిఅ సమాజూ ॥ 1 ॥
మోహి అఛత యహు హోఇ ఉఛాహూ । లహహిం లోగ సబ లోచన లాహూ ॥
ప్రభు ప్రసాద సివ సబఇ నిబాహీం । యహ లాలసా ఏక మన మాహీం ॥ 2 ॥
పుని న సోచ తను రహఉ కి జాఊ । జెహిం న హోఇ పాఛేం పఛితాఊ ॥
సుని ముని దసరథ బచన సుహాఏ । మంగల మోద మూల మన భాఏ ॥ 3 ॥
సును నృప జాసు బిముఖ పఛితాహీం । జాసు భజన బిను జరని న జాహీం ॥
భయఉ తుమ్హార తనయ సోఇ స్వామీ । రాము పునీత ప్రేమ అనుగామీ ॥ 4 ॥

రాజు తనపై గురువునకుగల ప్రసన్నభావమును గ్రహించి, మృదుమధురముగా ఇట్లనెను. "ప్రభూ! శ్రీరామచంద్రుని యువరాజుగా చేయవలయును. అవసరమైన ఏర్పాట్లు చేయుటకు అనుజ్ఞ ఇయ్యండి. నా జీవితకాలముననే ఈ ఆనందోత్సవము జరుగవలెను. శివుని అనుగ్రహముచే నా కోరికలన్నియు నెరవేరినవి. ఈ ఒక్కకోరిక నా మనస్సులోనే మిగిలి పోయినది. ఇది తీరినచో ఈ శరీరము ఉన్నను పోయినను నాకు చింతలేదు. దీనిని పూర్తిచేయనిచో నేను పశ్చాత్తాపపడవలసి వచ్చును. మంగళకరములైన ఆనందదాయకములైన దశరథునివచనములను విని, వసిష్ఠుడు మిక్కిలి సంతసించి, ఇట్లనెను. "రాజా! వినుము. శ్రీరామునకు విముఖులైనవారు పశ్చాత్తాపపడెదరు.

అతనిని సేవింపనివారి మనస్తాపము చల్లారదు. అట్టి సకలలోకమహేశ్వరుడైన శ్రీరాముడు మీ పవిత్ర ప్రేమానురాగములకు అనుగామియై మీ కుమారునిగా జన్మించినాడు. (చౌ॥ 1-4)

దో- బేగి బిలంబు న కరిఅ నృప, సాజిఅ సబుఇ సమాజు ।
సుదిన సుమంగలు తబహిఁ జబ, రాము హోహిఁ జుబరాజు ॥ 4 ॥

"రాజా! ఆలసింపవద్దు. వెంటనే ఏర్పాట్లు జరిపింపుడు. శ్రీరాముడు యువరాజైనదినమే మంగళకరము. అదే సుదినము"- (దో॥ 4)

చౌ- ముదిత మహీపతి మందిర ఆఏ । సేవక సచివ సుమంత్రు బొలాఏ ॥
కహి జయజీవ సీస తిన్హ నాఏ । భూప సుమంగల బచన సునాఏ ॥ 1 ॥
జౌఁ పాఁచహి మత లాగై నీకా । కరహు హరషి హియఁ రామహి టీకా ॥ 2 ॥
మంత్రీ ముదిత సునత ప్రియ బానీ । అభిమత బిరవఁ పరేఉ జను పానీ ॥
బినతీ సచివ కరహిఁ కర జోరీ । జిఅహు జగతపతి బరిస కరోరీ ॥ 3 ॥
జగ మంగల భల కాజు బిచారా । బేగిఅ నాథ న లాఇఅ బారా ॥
నృపహి మోదు సుని సచివ సుభాషా । బఢత బౌఁడ జను లహీ సుసాఖా ॥ 4 ॥

రాజు ప్రసన్నచిత్తుడై తనప్రాసాదమునకు వచ్చి, సేవకుల ద్వారా సుమంత్రుడు మొదలగు మంత్రులను పిలిపించెను. వారందఱును 'మహారాజునకు జయమగుగాక" అని పలుకుచు వచ్చి, నమస్కరించిరి. రాజు ఆమంత్రులకు ఈ శుభవార్తను దెల్పుచు ఇట్లు పల్కెను." ముఖ్యులైన మీకు సమ్మతమైనచో ఆనందముగా శ్రీరాముని యువరాజుగా చేయుడు." ఈ ప్రియ వచనములను వినగానే మనోరథములనెడి మొక్కలకు వర్షపుజల్లులు పడినట్లు వారు సంతోష పడిరి. వారు చేతులు జోడించి, "ఓ జగత్ప్రభూ! మీరు కలకాలము జీవింతురుగాక" అని వినమ్రముగా పలికిరి. "మీరు లోకకల్యాణదాయకమైన ఉత్తమ కార్యమును తలపెట్టితిరి. ప్రభూ! ఆలసింపక త్వరపడుడు" అనిరి. మంత్రుల మధురవచనములను విని, పెఱుగుచున్న తీగెకు చెట్టుకొమ్మపట్టు దొరికినట్లు రాజు మిక్కిలి సంతసించెను. (చౌ॥ 1-4)

దో- కహేఉ భూప మునిరాజ కర, జోఇ జోఇ ఆయసు హోఇ ।
రామ రాజ అభిషేక హిత, బేగి కరహు సోఇ సోఇ ॥ 5 ॥

దశరథుడు మంత్రులను ఆదేశించెను. "శ్రీరామునియువరాజపట్టాభిషేకమునకై మునిశ్రేష్ఠుడైన వసిష్ఠుడు ఇచ్చెడిఆజ్ఞలను అన్నింటిని మీరు వెంటనే ఆచరింపుడు. (దో॥ 5)

చౌ- హరషి మునీస కహేఉ మృదు బానీ । ఆనహు సకల సుతీరథ పానీ ॥
ఔషధ మూల ఫూల ఫల పానా । కహే నామ గని మంగల నానా ॥ 1 ॥
చామర చరమ బసన బహు భాఁతీ । రోమ పాట పట అగనిత జాతీ ॥
మనిగన మంగల బస్తు అనేకా । జో జగ జోగు భూప అభిషేకా ॥ 2 ॥

బేద బిదిత కహి సకల బిధానా । కహెఉ రచహు పుర బిబిధ బితానా ॥
సఫల రసాల పూగఫల కేరా । రోపహు బీథిన్హ పుర చహుఁ ఫేరా ॥ 3 ॥
రచహు మంజు మని చౌకేఁ చారూ । కహహు బనావన బేగి బజారూ ॥
పూజహు గనపతి గుర కులదేవా । సబ బిధి కరహు భూమిసుర సేవా ॥ 4 ॥

అతిహర్షముతో వసిష్ఠుడు "సమస్త తీర్థములనుండి జలములను తీసికొని రండు" అని ఆదేశించెను. పిమ్మట ఆముని పేరుపేరున అందఱికిని ఓషధులను, వేర్లను, పూవులను, పండ్లను, పర్ణములను, తాంబూలములను తీసికొని రావలసినదిగా ఆజ్ఞాపించెను. చామరములు, అజినములు, అనేకవిధములగు వస్త్రములు, ఉన్ని వస్త్రములు, పట్టు బట్టలు, మణులు మున్నగు మంగళ ద్రవ్యములను, ఇంకను రాజ్యాభిషేకమునకు అవసరమగు ఇతర వస్తువులను తెమ్మని ఆదేశించెను. వేదోక్తవిధులను అన్నింటిని దెలిపెను. "నగరమును నానావిధములైన మంగళ తోరణములతో వితానములతో అలంకరింపుడు. ఫల శోభితములైన మామిడి, అరటి, పోక వృక్షములతో వీథులను అలంకరింపుడు. ప్రాంగణములను, అంగళ్లను మనోహరములగు మణులతో అలంకరింపుడు. శ్రీ గణేశుని, గురువులను, కులదేవతలను పూజింపుడు. బ్రాహ్మణులను సేవింపుడు" అని ఆజ్ఞలనిచ్చెను. (చౌ॥ 1-4)

దో- ధ్వజ పతాక తోరన కలస, సజహు తురగ రథ నాగ ।
సిర ధరి మునిబర బచన సబు, నిజ నిజ కాజహిఁ లాగ ॥ 6 ॥

ధ్వజపతాకములను, తోరణములను, కలశములను, గుఱ్ఱములను, రథములను, ఏనుగులను అలంకరింపుడు"- మునీశ్వరుని ఆజ్ఞలను శిరసావహించి, అందఱును తమ తమ విధులలో నిమగ్నులైరి. (దో॥ 6)

చౌ- జో మునీస జెహి ఆయసు దీన్హా । సో తెహిఁ కాజు ప్రథమ జను కీన్హా । ।
బిప్ర సాధు సుర పూజత రాజా । కరత రామ హిత మంగల కాజా ॥ 1 ॥
సునత రామ అభిషేక సుహావా । బాజ గహాగహ అవధ బధావా ॥
రామ సీయ తన సగున జనాఏ । ఫరకహిఁ మంగల అంగ సుహాఏ ॥ 2 ॥
పులకి సప్రేమ పరసపర కహహీఁ । భరత ఆగమను సూచక అహహీఁ ॥
భఏ బహుత దిన అతి అవసేరీ । సగున ప్రతీతి భేఁట ప్రియ కేరీ ॥ 3 ॥
భరత సరిస ప్రియ కో జగ మాహీఁ । ఇహఇ సగున ఫలు దూసర నాహీఁ ॥
రామహి బంధు సోచ దిన రాతీ । అండన్హి కమఠ హృదఉ జెహి భాఁతీ ॥ 4 ॥

వసిష్ఠమహర్షిఆజ్ఞలు 'వచ్చియురాకముందే' వారు తమతమ కార్యములను అతి శీఘ్రముగా నెఱవేర్చుచుండిరి. రాజు దేవతలను, సాధువులను, బ్రాహ్మణులను పూజించు చుండెను. శ్రీరామునిక్షేమమునకై వలసినశుభకార్యములను అన్నింటిని పూర్తి చేయించు చుండెను. శ్రీరామచంద్రునియువరాజపట్టాభిషేకవార్త వినగానే అయోధ్యలో జయజయ ధ్వానములు మిన్నంటెను. సీతారాములతనువులపై శుభశకునములు పొడసూపెను. మంగళకరములైన వారిఅంగములు అన్నియును అదరెను. వారు తమలో "ఈ శుభశకునములన్నియును భరతుని ఆగమనమును సూచించుచున్నవి. ఆతడు తన మేనమామ ఇంటికి వెళ్లి చాలాకాలమాయెను. ఆతనిని చూచుటకు మనస్సు ఉవ్విళ్ళూరుచున్నది. ఇట్టి

శకునములు ప్రియతముడైన భరతునిరాకను తెలుపుచున్నవి. ఈ జగత్తులో మనకు భరతునికంటె ప్రియమైనవాడు ఎవరు? కావున ఈ శకునములకు అర్థమిదియే." అని భావించిరి. తాబేలు తన గ్రుడ్లను తటమునందుంచి, తాను నీటిలో ఉండి గ్రుడ్లనుగూర్చి చింతన చేయుచు, వాటిని రక్షించుచుండును. అట్లే శ్రీరాముడు రాత్రింబవళ్లు భరతుని గూర్చియే చింతన చేయుచుండెను. (చౌ॥ 1-4)

దో- ఏహి అవసర మంగలు పరము, సుని రహఁసెఉ రనివాసు ।
సోభత లఖి బిధు బఢత జను, బారిధి బీచి బిలాసు ॥ 7 ॥

ఆ సమయమున ఈ సమాచారమును విని, రాణివాసపు స్త్రీలు చంద్రునివృద్ధిని జూచి సముద్ర తరంగములు పొంగినట్లు అత్యంతానందమును పొందిరి. (దో॥ 7)

చౌ- ప్రథమ జాఇ జిన్హ బచన సునాఏ । భూషన బసన భూరి తిన్హ పాఏ ॥
ప్రేమ పులకి తన మన అనురాగీఁ । మంగల కలస సజన సబ లాగీఁ ॥ 1 ॥
చౌకేఁ చారు సుమిత్రాఁ పూరీ । మనిమయ బిబిధ భాఁతి అతి రూరీ ॥
ఆనంద మగన రామ మహతారీ । దిఏ దాన బహు బిప్ర హఁకారీ ॥ 2 ॥
పూజీఁ గ్రామదేబి సుర నాగా । కహెఉ బహోరి దేన బలిభాగా ॥
జెహి బిధి హోఇ రామ కల్యానూ । దేహు దయా కరి సో బరదానూ ॥ 3 ॥
గావహిఁ మంగల కోకిలబయనీఁ । బిధుబదనీఁ మృగసావకనయనీఁ ॥ 4 ॥

మొదట రాణివాసమునకు వచ్చి, ఈ వార్తను అందజేసినవారికి రాణులు వస్త్రాభరణములను ఘనముగా బహూకరించిరి. రాణులు ప్రేమాతిరేకమున పులకితగాత్రలైరి. వారు మంగళకలశములను అలంకరింపసాగిరి. లక్ష్మణుని తల్లియైన సుమిత్రాదేవి మణులతో మిలమిలలాడుచున్న అనేకరంగవల్లులతో ప్రాంగణములను అతిరమణీయముగా అలంకరింపజేసెను. శ్రీరాముని తల్లియగు కౌసల్యాదేవి ఆనందపరవశయై, బ్రాహ్మణులకు అనేక దానములను ఇచ్చెను. ఆమె గ్రామదేవతలను, ఇతరదేవతలను, నాగులను భక్తితో పూజించి, శ్రీరామునకు శుభములు కల్గుటకై వరములనిమ్మని ప్రార్థించెను. పెక్కుమ్రొక్కుబడులను చెల్లించెను. చంద్రముఖులు, హరిణలోచనలైనస్త్రీలు కోకిలకంఠస్వరములతో గీతములను మధురముగా ఆలపించిరి. (చౌ॥ 1-4)

దో- రామ రాజ అభిషేకు సుని, హియఁ హరషే నర నారి ।
లగే సుమంగల సజన సబ, బిధి అనుకూల బిచారి ॥ 8 ॥

పురజనులందఱును శ్రీరామునియువరాజపట్టాభిషేకవార్తను విని "విధాత మనపక్షమున ఉన్నా"డని తలంచి, అత్యంతానందముతో శుభకార్యములను చేయసాగిరి. (దో॥ 8)

చౌ- తబ నరనాహఁ బసిష్ఠు బొలాఏ । రామధామ సిఖ దేన పఠాఏ ॥
గుర ఆగమను సునత రఘునాథా । ద్వార ఆఇ పద నాయఉ మాథా ॥ 1 ॥

సాదర అరఘు దేఇ ఘర ఆనే । సోరహ భాఁతి పూజి సనమానే ॥
గహే చరన సియ సహిత బహోరీ । బోలే రాము కమల కర జోరీ ॥ 2 ॥
సేవక సదన స్వామి ఆగమనూ । మంగల మూల అమంగల దమనూ ॥
తదపి ఉచిత జను బోలి సప్రీతీ । పఠఇఅ కాజ నాథ అసి నీతీ ॥ 3 ॥
ప్రభుతా తజి ప్రభు కీన్హ సనేహూ । భయఉ పునీత ఆజు యహు గేహూ ॥
ఆయసు హోఇ సో కరౌఁ గోసాఈఁ । సేవకు లహఇ స్వామి సేవకాఈఁ ॥ 4 ॥

అపుడు దశరథుడు వసిష్ఠులవారిని పిలిపించి, తగిన ఉపదేశమును ఇచ్చుటకు ఆయనను శ్రీరాముని భవనమునకు పంపెను. గురువుగారిరాకను విని, శ్రీరాముడు ఎదురేగి ఆయన పాదములకు నమస్కరించెను. సాదరముగా అర్ఘ్యపాద్యములనిచ్చి, లోనికి గొనివచ్చి, షోడశోపచారములతో గురుపూజలొనర్చి గౌరవించెను. సీతాదేవితోగూడి పాదాభివందనమొనర్చి, అంజలిఘటించి, శ్రీరాముడు పలికెను. "సేవకుని ఇంటికి ప్రభువు విచ్చేయుటవలన సకల శుభములును చేకూరును. వారిరాక అశుభములను పారద్రోలును. ఐనను ప్రభూ! లోకాచారముననుసరించి, సేవకుని మీ యొద్దకు రమ్మని ఆదేశింపవలసి యుండెను. ప్రభూ! మీ గురుతర కార్యక్రమములను ప్రక్కనబెట్టి, మీరు స్వయముగా ఇచటికి విచ్చేసి, మీ వాత్సల్యములను ప్రసరింపజేయుటచే ఈ గృహము పునీతమైనది. స్వామీ! మీ ఆజ్ఞలను నేను తలదాల్తును. స్వామిపరిచర్యలలోనే సేవకునకు మేలు చేకూరును". (చౌ॥ 1-4)

దో- సుని సనేహ సానే బచన, ముని రఘుబరహి ప్రసంస ।
రామ కస న తుమ్హ కహహు అస, హంస బంస అవతంస ॥ 9 ॥

ప్రేమపూర్ణములైన ఈ వచనములను విని, వసిష్ఠుడు శ్రీరామచంద్రుని మిక్కిలి ప్రశంసించుచు పలికెను. "రామా! సూర్యవంశభూషణుడవైననీవుతప్ప ఇట్టివాక్యములను ఇతరులెవ్వరు పల్కుదురు"? (దో॥ 9)

చౌ- బరని రామ గున సీలు సుభాఊ । బోలే ప్రేమ పులకి మునిరాఊ ॥
భూప సజేఉ అభిషేక సమాజూ । చాహత దేన తుమ్హహి జుబరాజూ ॥ 1 ॥
రామ కరహు సబ సంజమ ఆజూ । జౌఁ బిధి కుసల నిబాహై కాజూ ॥
గురు సిఖ దేఇ రాయ పహిఁ గయఊ । రామ హృదయఁ అస బిసమఉ భయఊ ॥ 2 ॥
జనమే ఏక సంగ సబ భాఈ । భోజన సయన కేలి లరికాఈ ॥
కరనబేధ ఉపబీత బిఆహా । సంగ సంగ సబ భఏ ఉఛాహా ॥ 3 ॥
బిమల బంస యహు అనుచిత ఏకూ । బంధు బిహాఇ బడేహి అభిషేకూ ॥
ప్రభు సప్రేమ పఛితాని సుహాఈ । హరఉ భగత మన కై కుటిలాఈ ॥ 4 ॥

వసిష్ఠ మహర్షి శ్రీరామచంద్రునిగుణ శీల స్వభావములను వర్ణించి, పులకిత గాత్రుడై ఇట్లు పలికెను. "రామా యువరాజపట్టాభిషేకమునకు ఏర్పాట్లు జరుగుచున్నవి. మహారాజు నిన్ను యువరాజుగాచేయదలచినాడు. కావున రామా! నేడు నీవు ఉపవాసము, హోమములు మొదలగు విధ్యుక్తములైన సంయమనతపోనిష్ఠలను పాటింపుము. దానివలన

విధాత ఈ కార్యమును సఫలమొనర్చును. ఇట్లుపదేశించి, గురువు వసిష్ఠుడు మహారాజుకడకేగెను. ఈ మాటలకు శ్రీరాముడాశ్చర్యచకితుడాయెను. "నేను, నాసోదరులును ఒకేసమయమున జన్మించితిమి. బాల్యమున కలిసి తింటిమి, నిద్రించితిమి, ఆడుకొంటిమి. కర్ణవేధము, ఉపనయనము, వివాహము మున్నగు సంస్కారములన్నియును అందఱికిని ఒకే సమయమున జరిగినవి. సోదరులందఱిని వీడి, పెద్దవానికి ఒక్కనికే యువరాజపట్టాభిషేకము చేయుట నిర్మలమైన ఈ సూర్య వంశమున అనుచితకార్యము అనెడివిచికిత్సకు లోనయ్యెను. తులసీదాసు పలుకుచున్నాడు. శ్రీరామచంద్రునినిర్మలప్రేమపూర్ణములైనమనోభావములు భక్తులమనస్సులలోనికుటిలత్వమును దూరముచేయుగాక. (చౌ॥ 1-4)

దో- తెహి అవసర ఆఏ లఖన, మగన ప్రేమ ఆనంద ।
సనమానే ప్రియ బచన కహి, రఘుకుల కైరవ చంద ॥ 10 ॥

అదేసమయమున ప్రేమానందమగ్నుడైన లక్ష్మణుడచటికి వచ్చెను. రఘుకుల కుముదమును వికసింపజేయుచంద్రుడైన శ్రీరాముడు అతనిని ప్రియవచనములతో ఆదరించెను. (దో॥ 10)

చౌ- బాజహిఁ బాజనె బిబిధ బిధానా । పుర ప్రమోదు నహిఁ జాఇ బఖానా ॥
భరత ఆగమను సకల మనావహిఁ । ఆవహుఁ బేగి నయన ఫలు పావహిఁ ॥ 1 ॥
హాట బాట ఘర గలీఁ అథాఈఁ । కహహిఁ పరసపర లోగ లొగాఈఁ ॥
కాలి లగన భలి కేతిక బారా । పూజిహి బిధి అభిలాషు హమారా ॥ 2 ॥
కనక సింఘాసన సీయ సమేతా । బైఠహిఁ రాము హోఇ చిత చేతా ॥
సకల కహహిఁ కబ హోఇహి కాలీ । బిఘన మనావహిఁ దేవ కుచాలీ ॥ 3 ॥
తిన్హహి సోహాఇ న అవధ బధావా । చోరహి చందిని రాతి న భావా ॥
సారద బోలి బినయ సుర కరహీఁ । బారహిఁ బార పాయ లై పరహీఁ ॥ 4 ॥

వివిధవాద్యగోష్ఠులు జరుగుచుండెను. అయోధ్యానగరప్రజలహర్షాతిరేకస్థితి వర్ణనాతీతము. అందఱును భరతునిఆగమనమును కాంక్షించుచుఉండిరి. " భరతుడు శీఘ్రముగా వచ్చి, ఈ యుత్సవమును కనువిందుగా జూచి, సంతసించును''. అని యనుకొనుచుండిరి. అంగళ్లలో, వీధులలో, ఇండ్లలో, సందులలో, కూడళ్లలో స్త్రీలు, పురుషులు తమలోతాము ఇట్లు మాట్లాడుకొనుచుండిరి. "దేవుడు మాకోర్కెను నెఱవేర్చునట్టి ఆ సుముహూర్తము రేపు ఎప్పుడు వచ్చును? అప్పుడు స్వర్ణసింహాసనముపై సీతాసమేతుడై శ్రీరామచంద్రుడు విరాజిల్లును. మామనోరథములు ఈడేరును''. ఇక్కడ అందఱును 'వేడుకలు ఎప్పుడు జరుగును?' అని పలుకుచుండిరి. అక్కడ (స్వర్గమున) కుత్సితులైన దేవతలు విఘ్నములు కలుగవచ్చునని భావించుచుండిరి. చోరులు వెన్నెలరాత్రులకు ఇష్టపడనట్లు దేవతలు అయోధ్యలోని ఆనందోత్సాహములను జూచి, విచారపడుచుండిరి. దేవతలు సరస్వతీ దేవిని ఆవాహనమొనర్చి, ఆమెకు మాటిమాటికిని పాదాభివందనమొనర్చుచు, వినయముతో ఇట్లు విన్నవించుకొనిరి. (చౌ॥ 1-4)

దేవతల పన్నాగము - మంథర దుర్బోధ

దో- బిపతి హమారి బిలోకి బడి, మాతు కరిఅ సోఇ ఆజు ।
రాము జాహిఁ బన రాజు తజి, హోఇ సకల సురకాజు ॥ 11 ॥

"అమ్మా! మా ఆపదను జూచి, శ్రీరామచంద్రుడు రాజ్యమును వీడి, అడవులకు వెళ్లునట్లు చేయుము. దానివలన దేవతలకార్యము సిద్ధించును. (దో॥ 11)

చౌ- సుని సుర బినయ ఠాఢి పఛితాతీ । భఇఉఁ సరోజ బిపిన హిమరాతీ ॥
దేఖి దేవ పుని కహహిఁ నిహోరీ । మాతు తోహి నహిఁ థోరిఉ ఖోరీ ॥ 1 ॥
బిసమయ హరష రహిత రఘురాఊ । తుమ్హ జానహు సబ రామ ప్రభాఊ ॥
జీవ కరమ బస సుఖ దుఖ భాగీ । జాఇఅ అవధ దేవ హిత లాగీ ॥ 2 ॥
బార బార గహి చరన సఁకోచీ । చలీ బిచారి బిబుధ మతి పోచీ ॥
ఊఁచ నివాసు నీచి కరతూతీ । దేఖి న సకహిఁ పరాఇ బిభూతీ ॥ 3 ॥
ఆగిల కాజు బిచారి బహోరీ । కరిహహిఁ చాహ కుసల కబి మోరీ ॥
హరషి హృదయఁ దసరథ పుర ఆఈ । జను గ్రహ దసా దుసహ దుఖదాఈ ॥ 4 ॥

దేవతలప్రార్థనలను విని, సరస్వతీదేవి మౌనమువహించి, "నేను కమలవనమునకు తుషారపాతమును కలిగించు హేమంతరాత్రినైతిని." అని తనలోతాను విచారపడెను. విచార గ్రస్తయైన సరస్వతీదేవిని జూచి, దేవతలు మఱల వినయముతో ప్రార్థించిరి." తల్లీ! ఇందులో మీకు ఏ దోషమూ అంటదు. ఏలనన శ్రీరఘునాథుడు హర్షవిషాదరహితుడు. మీరు రామచంద్రునిప్రభావమును ఎఱుగుదురు. కర్మవశులైనజీవులు సుఖదుఃఖములకు లోనగుదురు. కాని శ్రీరఘునాథుడు జీవుడుకాడు. కావున దేవతలమేలుగోరి మీరు అయోధ్యకుజనుడు". వారు పదేపదే ఆమెపాదములను పట్టుకొని, వేడుకొనిరి. ఆమె సంకోచమునకులోనై ఇట్లు తలపోసెను. "దేవతలు మిగులలఘుబుద్ధులు. వీరి నివాసము గొప్పది. కాని వీరి కృత్యములు అల్పములైనవి. ఇతరులఉన్నతిని జూచి వీరు ఓర్చుకొనలేరు." కాని మఱల యోచనచేసి, వాగ్దేవి ఇట్లు అనుకొనెను. "శ్రీరాముడు అడవికి వెళ్లుటవలన రాక్షస సంహారము జరుగును. కుశలురైన కవులు నన్నాహ్వానించెదరు. నేను అందఱి నాల్కలపైజేరి, శ్రీరాముని చరిత్రమును తెలిపెదను. నా ప్రతిష్ఠ ఇనుమడించును." సరస్వతీదేవి ఈ విధముగా భావించి, హర్షముతో అయోధ్యకుజనెను. దుస్సహమైన దుఃఖమునుగూర్చునట్టి ఏదో ఒక గ్రహమువచ్చినట్లాయెను. (చౌ॥ 1-4)

దో- నాము మంథరా మందమతి, చేరీ కైకఇ కేరి ।
అజస పెటారీ తాహి కరి, గఈ గిరా మతి ఫేరి ॥ 12 ॥

భరతుని తల్లియైన కైకేయికడ 'మంథర' అను ఒకమందబుద్ధి దాసిగానుండెను. సరస్వతీదేవి దాని బుద్ధిని వక్రీకరించి, దానిని అపకీర్తిపాలుజేయసంకల్పించెను. (దో॥ 12)

చౌ- దీఖ మంథరా నగరు బనావా । మంజుల మంగల బాజ బధావా ॥
పూఛెసి లోగన్హ కాహ ఉఛాహూ । రామ తిలకు సుని భా ఉర దాహూ ॥ 1 ॥

కరఇ బిచారు కుబుద్ధి కుజాతీ । హోఇ అకాజు కవని బిధి రాతీ ॥
దేఖి లాగి మధు కుటిల కిరాతీ । జిమి గవఁ తకఇ లేఉఁ కెహి భాఁతీ ॥ 2 ॥
భరత మాతు పహిఁ గఇ బిలఖానీ । కా అనమని హసి కహ హఁసి రానీ ॥
ఊతరు దేఇ న లేఇ ఉసాసూ । నారి చరిత కరి ఢారఇ ఆఁసూ ॥ 3 ॥
హఁసి కహ రాని గాలు బడ తోరేఁ । దీన్హ లఖన సిఖ అస మన మోరేఁ ॥
తబహుఁ న బోల చేరి బడి పాపిని । ఛాడఇ స్వాస కారి జను సాఁపిని ॥ 4 ॥

మంథర సుందరమైన నగరాలంకారములను జూచి, మంగళకరవాద్యగోష్ఠులను విని, "విశేషమేమిటి?" అని జనులను అడిగెను. శ్రీరామచంద్రుని 'యువరాజపట్టాభిషేక సమాచారము'నుగూర్చి వినగానే ఆమె హృదయము అసూయతో నిండిపోయెను. ఆ దుర్బుద్ధి మంథర నిమ్నజాతికి చెందిన దాసి. తెల్లవారకముందే ఆ సన్నాహములను వమ్ముచేయుట ఎట్లు? అని యోచింపసాగెను. ఒక కుటిలురాలైన భిల్లజాతి స్త్రీ చెట్టుకొమ్మకువ్రేలాడు తేనెపట్టును దక్కించు కొనుటకై ఆరాట పడునట్లు మంథర వగచెను. ఆమె వెక్కి వెక్కి యేడ్చుచు, భరతునితల్లియైన కైకేయికడకు వచ్చెను. "నీ విచారమునకు కారణమేమి?" అని రాణి అడుగగా ఆమె ఏమియు పలుకక ఒక పెద్దనిట్టూర్పు వదలెను. స్త్రీలకు సహజమైనరీతిలో ఆమె కన్నీటిని బొటబొటగార్చెను. కైకేయి నవ్వుచు అనెను. "నీవు వదరుబోతువు. లక్ష్మణుడు నీకేదో గుణపాఠము చెప్పినాడని నా నమ్మకము." ఐనను ఆ దుష్టురాలు ఏమియు పలుకలేదు. ఒక ఆడుత్రాచు బుసకొట్టుచున్నట్లు దీర్ఘ నిఃశ్వాసములను మాత్రము విడుచుచుండెను. (చౌ॥ 1-4)

దో- సభయ రాని కహ కహసి కిన, కుసల రాము మహిపాలు ।
లఖను భరతు రిపుదమను సుని, భా కుబరీ ఉర సాలు ॥ 13 ॥

అప్పుడు రాణి భయపడి పలికెను. "ఓసీ! నీవు మాట్లాడవేమి? శ్రీరాముడు, రాజుగారు, లక్ష్మణ భరత శత్రుఘ్నులు కుశలమే గదా!" ఈ మాటలు వినగానే ఆ గూనిదాసిహృదయము పరితపించెను. (దో॥ 13)

చౌ- కత సిఖ దేఇ హమహి కోఉ మాఈ । గాలు కరబ కెహి కర బలు పాఈ ॥
రామహి ఛాడి కుసల కెహి ఆజూ । జేహి జనేసు దేఇ జుబరాజూ ॥ 1 ॥
భయఉ కౌసిలహి బిధి అతి దాహిన । దేఖత గరబ రహత ఉర నాహిన ॥
దేఖహు కస న జాఇ సబ సోభా । జో అవలోకి మోర మను ఛోభా ॥ 2 ॥
పూతు బిదేస న సోచు తుమ్హారేఁ । జానతి హహు బస నాహు హమారేఁ ॥
నీద బహుత ప్రియ సేజ తురాఈ । లఖహు న భూప కపట చతురాఈ ॥ 3 ॥
సుని ప్రియ బచన మలిన మను జానీ । ఝుకీ రాని అబ రహు అరగానీ ॥
పుని అస కబహుఁ కహసి ఘరఫోరీ । తబ ధరి జీభ కఢావఉఁ తోరీ ॥ 4 ॥

ఆ దాసి పలికెను. "అమ్మా! ఎవరెందుకు నాకు గుణపాఠము నేర్పాలి? నేను ఎవరికి ఎందుకు బెదరవలెను? యువరాజపదవిని పొందుచున్నరాముడుతప్ప నేడు ఎవరు సంతోషముతోనున్నారు? దేవుడిప్పుడు, కౌసల్యకు చాల అనుకూలుడు? ఆమె గర్వమునకు అవధియే లేకున్నది. నీవే నగరశోభను స్వయముగా ఏల తిలకింపవు? దానిని జూచి నా మనస్సు మిక్కిలి క్షోభపడుచున్నది. నీకుమారుడు దేశాంతరమున నున్నాడు. నీకావిషయమై ఏ మాత్రము ధ్యాసయే

లేదు. నీభర్త నీవశములోనేయున్నట్లు భ్రమపడుచున్నావు. మెత్తనిపఱుపుమీద పండుకొని నిద్రించుటయే నీకు మంచిదిగా తోచును, నీభర్త ఎంతటి కపటియో, చతురుడో నీ వెరుగవు.'' మంథర యొక్క ఇచ్చకపుమాటలు విని, ఆమెమనస్సులోని కల్మషమును గ్రహించి, కైకేయి ఆమెను మందలించుచు ఇట్లనెను. "చాలించు. నీ అధికప్రసంగము. కుటుంబమున తగవులు పెట్టుటలో నీకు నీవే సాటి. మఱల ఇట్లు మాట్లాడినచో నీ నాల్కను చీలికలు చేసెదను. (చౌ॥ 1-4)

దో- కానే ఖోరే కూబరే, కుటిల కుచాలీ జాని ।
తియ బిసేషి పుని చేరి కహి, భరతమాతు ముసుకాని ॥ 14 ॥

'ఒంటి కంటివాడు, కుంటివాడు, గూనివాడు' వీరు దుష్టులు. అందునా దాసీలైతే ఇంకా దుష్టురాండ్రు.'' ఇట్లు చెప్పి, భరతునితల్లి నవ్వెను. (దో॥ 14)

చౌ- ప్రియబాదిని సిఖ దీన్హిఉఁ తోహీ । సపనెహుఁ తో పర కోపు న మోహీ ॥
సుదిను సుమంగల దాయకు సోఈ । తోర కహా ఫుర జెహి దిన హోఈ ॥ 1 ॥
జేఠ స్వామి సేవక లఘు భాఈ । యహ దినకర కుల రీతి సుహాఈ ॥
రామ తిలకు జౌఁ సాఁచెహుఁ కాలీ । దేఉఁ మాగు మన భావత ఆలీ ॥ 2 ॥
కౌసల్యా సమ సబ మహతారీ । రామహి సహజ సుభాయఁ పిఆరీ ॥
మో పర కరహిఁ సనేహు బిసేషీ । మైఁ కరి ప్రీతి పరీఛా దేఖీ ॥ 3 ॥
జౌఁ బిధి జనము దేఇ కరి ఛోహూ । హోహుఁ రామ సియ పూత పుతోహూ ॥
ప్రాన తేఁ అధిక రాము ప్రియ మోరేఁ । తిన్హ కేఁ తిలక ఛోభు కస తోరేఁ ॥ 4 ॥

"ఓ ప్రియంవద మంథరా! ఇదియంతయు నీమేలు కోరియే చెప్పినాను. నీ మీద నాకు స్వప్నములోగూడ కోపము ఉండదు. నీవు చెప్పిన విషయము (రామపట్టాభిషేకవిషయము) ఎప్పుడు సత్యమగునో అదియే శుభదినము. సోదరులలో పెద్దవాడు రాజ్యమునకు ప్రభువగుటయు, చిన్నవాడు సేవకుడు అగుటయు సూర్యవంశపు ఆచారము. శ్రీరాముడు రేపు యువరాజు ఐనచో నీ మనస్సున ఏ కోరికయున్నను నన్నడుగుము. నేను సంతోషముగా తీర్చెదను. కౌసల్యనువలె మమ్ములను అందఱిని అతడు ప్రేమాదరములతో సమానముగా గౌరవించును. అది ఆయనకు సహజస్వభావము. అతడు నన్ను అందఱికంటెను అత్యంత ప్రేమతో చూచును. ఆయనకు నామీదగల ప్రేమను నేను చాలాసార్లు పరీక్షించియుంటిని. విధాత నన్ను చల్లగా జూచి, మఱల నాకు మానవజన్మను ప్రసాదించినచో నాకు శ్రీరాముడు కుమారుడూ, సీత కోడలూ కావలెను. శ్రీరాముడు నాకు ప్రాణములకంటెను ఎక్కువ ప్రీతిపాత్రుడు. అతని రాజ్యాభిషేకోత్సవము నిన్ను ఎందులకు క్షోభపెట్టుచున్నది? (చౌ॥ 1-4)

దో- భరత సపథ తోహి సత్య కహు, పరిహరి కపట దురాఉ ।
హరష సమయ బిసమఉ కరసి, కారన మోహి సునాఉ ॥ 15 ॥

భరతునిమీద ఒట్టు. నీవు నీకపటప్రవర్తనను మాని, నిజము చెప్పుము. సంతోష పడవలసిన సమయమున దుఃఖించుటకుగల కారణమేమి? (దో॥ 15)

చౌ- ఏకహిం బార ఆస సబ పూజీ । అబ కఛు కహబ జీభ కరి దూజీ ॥
ఫోరై జోగు కపారు అభాగా । భలెఉ కహత దుఖ రఉరెహి లాగా ॥ 1 ॥
కహహిం ఝూఠి ఫురి బాత బనాఈ । తే ప్రియ తుమ్హహి కరుఇ మైం మాఈ ॥
హమహుం కహబి అబ ఠకురసోహాతీ । నాహిం త మౌన రహబ దిను రాతీ ॥ 2 ॥
కరి కురూప బిధి పరబస కీన్హా । బవా సో లునిఅ లహిఅ జో దీన్హా ॥
కొఉ నృప హోఉ హమహి కా హానీ । చేరి ఛాడి అబ హోబ కి రానీ ॥ 3 ॥
జారై జోగు సుభాఉ హమారా । అనభల దేఖి న జాఇ తుమ్హారా ॥
తాతేం కఛుక బాత అనుసారీ । ఛమిఅ దేబి బడి చూక హమారీ ॥ 4 ॥

మంథర పలికెను. "నా ఆశలన్నియు ఒకేసారి పూర్తియైనవి. నేను చెప్పవలసిన మాటలు ఏవైనను మిగిలియున్నచో వాటిని మఱియొక నాలుకతో చెప్పవలెను. నా దౌర్భాగ్యమైన తలను పగులగొట్ట వలెను. మీకు మంచి మాటలు చెప్పినను అవి దుఃఖమునే కలిగించుచున్నవి. అమ్మా! నిజమును కప్పిపుచ్చి మాట్లాడెడి వాళ్లే మీకు ఇష్టులు. నేను చెప్పినది మీకు నచ్చదు. నేటి నుండి నేనుగూడ మీకడ ఇచ్చకపుమాటలనే పలికెదను. లేనిచో మౌనముగనే యుండెదను. బ్రహ్మ నన్ను 'కురూపి'గా సృష్టించి, పరాధీననుగా జేసినాడు. ఇందు ఇతరులదోషము ఏ మాత్రము లేదు. "చేసికొన్న వారికి చేసికొన్నంత మహాదేవ!" నా కర్మను నేను అనుభవింపవలసినదే. ఎవరు యువరాజైన నాకేమి? నేను దాసినిగాక రాణిని కాగలనా? శ్రీరాముడు యువరాజైనచో నీవు కౌసల్యాదేవికి దాసివే అగుదువు. రాణిగా ఉందువా? నా స్వభావము కాల్చదగినది. నీకు కలుగబోవు హానిని నేను చూడజాలను. అందులకే ఒకటి రెండు మాటలను పలికితిని. నన్ను క్షమింపుము. నాది పొరపాటే" (చౌ॥ 1-4)

దో- గూఢ కపట ప్రియ బచన సుని, తీయ అధరబుధి రాని ।
సురమాయా బస బైరినిహి, సుహృద జాని పతిఆని ॥ 16 ॥

కపటముతో నిండిన 'ఈ తీయని మాటలను విని, నిలకడలేనిబుద్ధిగల కైకేయి, దేవతల మాయకు వశమై శత్రువైన మంథరను స్నేహితురాలుగా విశ్వసించెను. (దో॥ 16)

చౌ- సాదర పుని పుని పూఁఛతి ఓహీ । సబరీ గాన మృగీ జను మోహీ ॥
తసి మతి ఫిరీ అహఇ జసి భాబీ । రహసీ చేరి ఘాత జను ఫాబీ ॥ 1 ॥
తుమ్హ పూఁఛహు మైం కహత డెరాఊం । ధరెహు మోర ఘరఫోరీ నాఊం ॥
సజి ప్రతీతి బహుబిధి గఢి ఛోలీ । అవధ సాఢసాతీ తబ బోలీ ॥ 2 ॥
ప్రియ సియ రాము కహా తుమ్హ రానీ । రామహి తుమ్హ ప్రియ సో ఫురి బానీ ॥
రహా ప్రథమ అబ తే దిన బీతే । సమఉ ఫిరేం రిపు హోహిం పిరీతే ॥ 3 ॥
భాను కమల కుల పోషనిహారా । బిను జల జారి కరఇ సోఇ ఛారా ॥
జరి తుమ్హారి చహ సవతి ఉఖారీ । రూంధహు కరి ఉపాఉ బర బారీ ॥ 4 ॥

కైకేయి మఱీ మఱీ ప్రేమతో అడిగెను. భిల్ల స్త్రీ పాటకు జింకవలె ఆమె మంథర యొక్క మచ్చు మాటలకు ముగ్ధురాలయ్యెను. విధి వైపరీత్యమున ఆమె బుద్ధి మాఱిపోయెను. దాసి తన పాచిక పాఱినదని లోలోన సంతసించెను. "నీవు అడుగుచున్నను చెప్పుటకు నాకు భయమగు చున్నది. ఏలనన ఇంతకు ముందు నీవు నన్ను కుటుంబనాశనివి అని, యుంటివి" ఈ విధముగా అనేకరీతుల తియ్యనిమాటలతో అయోధ్యపాలిటిశనియైనమంథర ఆమెవిశ్వాసమును చూరగొనెను. "రాణీ! సీతారాములు నీకు అత్యంతప్రియులని చెప్పియుంటివి. నీవనిన రామునకును ఇష్టమే. ఇది సత్యము. కాని ఆ దినములు గడిచిపోయినవి. కాలము మాఱినచో మిత్రులుగూడ శత్రువులే యయ్యెదరు. కమలములు నీటిలోనున్నప్పుడే సూర్యుడు వాటిని పోషించును. నీటి నుండి బయటపడినప్పుడు ఆ కమలములే సూర్యకిరణముల వేడికి భస్మమగును.(1)

నీ సవతి కౌసల్య నిన్ను సమూలముగ నాశనము చేయదలచినది. కావున బాగుగాఆలోచించి, ఆమెమార్గమునకు అవరోధములను కలిగించి నిన్ను నీవు రక్షించు కొనుము. (చౌ॥ 1-4)

దో- తుమ్హహి న సోచు సోహాగ బల, నిజ బస జానహు రాఉ।
మన మలీన ముహ మీఠ నృపు, రాఉర సరల సుభాఉ ॥ 17 ॥

నీభర్తప్రేమలోమునిగి, ఆయనతీయనిమాటలను నమ్మెదవు. నీవు మిక్కిలి అమాయికురాలవు. రాజు నీ వశుడని భావించుచున్నావు. ఆయనమనసంతయు విషమే. మాటలు మాత్రమే తియ్యనివి. (దో॥ 17)

చౌ- చతుర గంభీర రామ మహతారీ । బీచు పాఇ నిజ బాత సంవారీ ॥
పఠఏ భరతు భూప ననిఅఉరేం । రామ మాతు మత జానబ రఉరేం ॥ 1 ॥
సేవహిం సకల సవతి మోహి నీకేం । గరబిత భరతమాతు బల పీ కేం ॥
సాలు తుమ్హార కౌసిలహి మాఈ । కపట చతుర నహిం హోఇ జనాఈ ॥ 2 ॥
రాజహి తుమ్హ పర ప్రేము బిసేషీ । సవతి సుభాఉ సకఇ నహిం దేఖీ ॥
రచి ప్రపంచు భూపహి అపనాఈ । రామతిలక హిత లగన ధరాఈ ॥ 3 ॥
యహ కుల ఉచిత రామ కహుం టీకా । సబహి సోహాఇ మోహి సుఠి నీకా ॥
ఆగిలి బాత సముఝి డరు మోహీ। దేఉ దైఉ ఫిరి సో ఫలు ఓహీ ॥ 4 ॥

రామునితల్లి కౌసల్య చతురురాలు. ఆమెమనస్సులోతులు నీ వెఱుగవు. ఆమె ప్రతి- అవకాశమును తనకు అనుకూలముగా మలచుకొనును. రామునితల్లి సూచనను పాటించి, రాజుగారు భరతుని ఆయన అమ్మమ్మగారింటికి పంపెను. "రాణులందఱును తనకు సేవలు చేయుదురనియు, నీవు మాత్రము చేయవనియు, రాజుగారికి నీయందే అనురాగము మెండుగావున నీవు గర్వితమతివనియు, కౌసల్యాదేవి భావించును. అమ్మా నీవు కౌసల్యకు ప్రక్కలో

1 కమలములు నీటబాసిన, కమలాప్తునిరశ్మి సోకి, కమలిన భంగిన్,
తమ తమనెలవులు దప్పిన, తమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ!

బల్లెమువంటిదానవు. కాని ఆమె మిక్కిలిజాణ. బయటికి ఆమె తనమనోభావములను తెలియనీయదు. రాజుగారికి నీమీదగలప్రేమను జూచి, సవతులకు అసూయ. కావున రాజుగారిని లోబఱచుకొనుటకై రామునియువరాజపట్టాభిషేకమునకు శుభముహూర్తమును నిర్ణయింపజేసినది. వంశాచారమననుసరించి శ్రీరాముడు యువరాజగుట సమంజసమే. అందఱును దీనికి సమ్మతించెదరు. నాకుగూడ ఇష్టమే. కాని రాబోవు ఫలితములను ఊహించి చూడగా నాకు భయమగుచున్నది. దైవము దీనిప్రభావమును విపరీతమొనర్చి, ఆ దుష్ఫలితములను కౌసల్యయే అనుభవించునట్లు చేయుగాక." (చౌ॥ 1-4)

దో- రచి పచి కోటిక కుటిలపన, కీన్హేసి కపట ప్రబోధు ।
కహిసి కథా సత సవతి కై, జెహి బిధి బాఢ బిరోధు ॥ 18 ॥

ఈ విధముగా మంథర పెక్కు కపటకుటిలవచనములను పలికెను. సవతుల గాథలను పెక్కు చెప్పి, కైకేయి మనస్సును మార్చి వేసెను. (దో॥ 18)

చౌ- భావీ బస ప్రతీతి ఉర ఆఈ । పూఁఛ రాని పుని సపథ దేవాఈ ॥
కా పూఁఛహు తుమ్హ అబహుఁ న జానా । నిజ హిత అనహిత పసు పహిచానా ॥ 1 ॥
భయఉ పాఖు దిన సజత సమాజూ । తుమ్హ పాఈ సుధి మోహి సన ఆజూ ॥
ఖాఇఅ పహిరిఅ రాజ తుమ్హారేఁ । సత్య కహేఁ నహిఁ దోషు హమారేఁ ॥ 2 ॥
జౌఁ అసత్య కఛు కహబ బనాఈ । తౌ బిధి దేఇహి హమహి సజాఈ ॥
రామహి తిలక కాలి జౌఁ భయఊ । తుమ్హ కహుఁ బిపతి బీజు బిధి బయఊ ॥ 3 ॥
రేఖ ఖఁచాఈ కహఉఁ బలు భాషీ । భామిని భఇహు దూధ కఇ మాఖీ ॥
జౌఁ సుత సహిత కరుహు సేవకాఈ । తౌ ఘర రహహు న ఆన ఉపాఈ ॥ 4 ॥

విధివైపరీత్యమున కైకేయికి మంథరపై పూర్తివిశ్వాసము కుదురుకొనెను. ఆమె ఒట్టు పెట్టుకొని, మఱల అడిగెను. అప్పుడు మంథర ఇట్లు పలికెను. "ఇంకను తెలుపవలసినదేమున్నది? ఇప్పటికిని నీకు అవగతము కాకపోవుట ఆశ్చర్యకరము. జంతువులుసైతము తమ మంచి చెడ్డలను గుర్తింప గలవు. పదునైదు దినముల నుండియు ఏర్పాట్లు జరుగుచునే యున్నవి. నీకు ఈ సమాచారము నేడు నాద్వారా తెలిసినదా? ఆశ్చర్యము! నేను నీ ఉప్పు, పులుసు తినుచున్నందున నిజము పలుకుచున్నాను. కల్లబొల్లి మాటలను చెప్పుచున్నచో, దేవుడు నాకు శిక్ష విధించును. రాముడు రేపు యువరాజ్యాభిషిక్తుడైనచో ఆ మఱుక్షణమునుండియే నీకు కష్టములు ప్రారంభమగునని తెలిసికొనుము. అమ్మా! నేను నూటికి నూఱు పాళ్లు గట్టిగా ఒట్టు పెట్టుకొని చెప్పుచున్నాను. నిన్ను పాలలోని ఈగను వలె అందఱును తీసివేయుదురు. నీవు నీ కొడుకుతోగూడ కౌసల్యకు సేవలు చేసినచోమాత్రమే ఈ ఇంటిలో నిలువగలవు. వేఱు ఉపాయము లేదు. (చౌ॥ 1-4)

దో- కద్రూఁ బినతహి దీన్హ దుఖు, తుమ్హహి కౌసిలాఁ దేబ ।
భరతు బందిగృహ సేఇహహిఁ, లఖను రామ కే నేబ ॥ 19 ॥

కశ్యపుని భార్యయైన కద్రువ తన సవతియైన 'వినత'ను కష్టపెట్టినట్లు కౌసల్య నిన్ను కష్టాలపాలుచేయును. భరతుడు చెరసాలపాలగును. లక్ష్మణుడు రామునకు ఆంతరంగికు డగును.'' (దో॥ 19)

చౌ- కైకయసుతా సునత కటు బానీ । కహి న సకఇ కఛు సహమి సుఖానీ ॥
తన పసేఉ కదలీ జిమి కాఁపీ । కుబరీఁ దసన జీభ తబ చాఁపీ ॥ 1 ॥
కహి కహి కోటిక కపట కహానీ । ధీరజు ధరహు ప్రబోధిసి రానీ ॥
ఫిరా కరము ప్రియ లాగి కుచాలీ । బకిహి సరాహఇ మాని మరాలీ ॥ 2 ॥
సును మంథరా బాత ఫురి తోరీ । దహిని ఆఁఖి నిత ఫరకఇ మోరీ ॥
దిన ప్రతి దేఖఉఁ రాతి కుసపనే । కహఉఁ న తోహి మోహ బస అపనే ॥ 3 ॥
కాహ కరౌఁ సఖి సూధ సుభాఊ । దాహిన బామ న జానఉఁ కాఊ ॥

మంథర పలికినచేదుమాటలను వినగానే కైకేయిముఖము భీతితో వాడిపోయెను. ఆమె నోట మాటరాలేదు. చెమటకు శరీరము తడిసెను. ఆమె ఎండినఅరటిఆకువలె వణకెను. అప్పుడు ఆ గూనిదాసి నాలుకకొఱుకు కొనెను. (కైకేయి గుండె ఆగిపోయినచో తన పన్నాగము చెల్లదని ఆమెకు భయము వేసెను) తరువాత కపటముతో నిండిన పెక్కు ఉదంతములతో ఆమె రాణిని అనునయించెను. ధైర్యము వహింపుమనెను. కల్లబొల్లి మాటలతో ఆమె మనస్సును గట్టి పఱచెను. విధి వైపరీత్యమువలన కైకేయి మాఱిపోయెను. ఆమెకు మంథర తన హితైషిణిగా తోచెను. కొంగవంటిమంథరను హంసగా భావించి, ఆమెను ప్రశంసించెను. కైకేయి ఇట్లు పలికెను. "మంథరా! వినుము. నీవు చెప్పునదియెంతయు సత్యము. నాకుడికన్నుగూడ ప్రతిదినము అదఱుచున్నది. తఱచు నాకు చెడ్డకలలు వచ్చుచున్నవి. తెలివితక్కువదాననై వాటిని నీకు చెప్పలేదు. అమాయకురాలను. మంచి చెడులను గమనింపలేక పోయితిని. (చౌ॥ 1-4)

దో- అపనేఁ చలత న ఆజు లగి, అనభల కాహుక కీన్హ ।
కేహిఁ అఘ ఏకహి బార మోహి, దైఅఁ దుసహ దుఖు దీన్హ ॥ 20 ॥

నేను ఇంత వఱకు ఎవ్వరికిని బుద్ధి పూర్వకముగా అపకారము చేసియుండలేదు. విధి ఈ దుఃస్థితిని నాకు ఎందుకు తెచ్చిపెట్టుచున్నాడో తెలియకున్నది. (దో॥ 20)

చౌ- నైహర జనము భరబ బరు జాఈ । జిఅత న కరబి సవతి సేవకాఈ ॥
అరి బస దైఉ జిఆవత జాహీ । మరను నీక తెహి జీవన చాహీ ॥ 1 ॥
దీన బచన కహ బహుబిధి రానీ । సుని కుబరీఁ తియమాయా ఠానీ ॥
అస కస కహహు మాని మన ఊనా । సుఖు సోహాగు తుమ్హ కహుఁ దిన దూనా ॥ 2 ॥
జెహిఁ రాఉర అతి అనభల తాకా । సోఇ పాఇహి యహు ఫలు పరిపాకా ॥
జబ తేఁ కుమత సునా మైఁ స్వామిని । భూఖ న బాసర నీఁద న జామిని ॥ 3 ॥
పూఁఛెఉఁ గునిన్హ రేఖ తిన్హ ఖాంచీ । భరత భుఆల హోహిఁ యహ సాఁచీ ॥
భామిని కరహు త కహౌఁ ఉపాఊ । హై తుమ్హరీఁ సేవా బస రాఊ ॥ 4 ॥

నేను నా పుట్టింటికి వెళ్లి, నా శేషజీవితమును అచటనే గడిపెదను. కాని బ్రతికియున్నంత వఱకు నేను సవతి సేవలుమాత్రము చేయను. బానిసగా పరులవశములో ఉండుటకంటెను చావే నయము." ఈ విధముగా రాణి అనేకదీనవచనములను పలుకగా ఆ కుబ్జ తన కపటమును ఇంకను బలము చేసెను. "అమ్మా! నిన్ను నీవు హీనపఱచుకొనవలదు. నీ దాంపత్య సుఖజీవితము రెండింతలుగా సాగును. నీకు కీడుతలపెట్టినవారు దానిఫలితమును తప్పక అనుభవింతురు. అమ్మా! ఈ దుర్వార్త విన్నక్షణమునుండియు నాకు అన్నమే సయించుట లేదు. రాత్రులయందు నిద్రపట్టుట లేదు. నేను జోస్యులను అడుగగా వారు "భరతుడు రాజగుట తథ్యము" అని గట్టిగా చెప్పినారు. అమ్మా! నీవు చేయుదునన్నచో నేనొక ఉపాయమును చెప్పెదను. రాజు నీ వశమునందే యున్నాడు."

(చౌ॥ 1-4)

దో- పరఉఁ కూప తుఅ బచన పర, సకఉఁ పూత పతి త్యాగి ।
కహసి మోర దుఖు దేఖి బడ, కస న కరబ హిత లాగి ॥ 21 ॥

కైక పలికెను. "నీవు బావిలో దూకుమన్నచో దూకుటకైనను నేను సిద్ధము. అవసరమగుచో నా పుత్రుని, భర్తను గూడ త్యజింతును. నీవు నా దుఃఖమును తొలగించు మార్గమును చూపినచో నా మేలుకొఱకు నేనెందుకు చేయను?" (దో॥ 21)

చౌ- కుబరీఁ కరి కబులీ కైకేఈ । కపట ఛురీ ఉర పాహన టేఈ ॥
లఖఇ న రాని నికట దుఖు కైసేఁ । చరఇ హరిత తిన బలిపసు జైసేఁ ॥ 1 ॥
సునత బాత మృదు అంత కఠోరీ । దేతి మనహుఁ మధు మాహుర ఘోరీ ॥
కహఇ చేరి సుధి అహఇ కి నాహీఁ । స్వామిని కహిహు కథా మోహి పాహీఁ ॥ 2 ॥
దుఇ బరదాన భూప సన థాతీ । మాగహు ఆజు జుడావహు ఛాతీ ॥
సుతహి రాజు రామహిఁ బనబాసూ । దేహు లేహు సబ సవతి హులాసూ ॥ 3 ॥
భూపతి రామ సపథ జబ కరఈ । తబ మాగేహు జేహిఁ బచను న టరఈ ॥
హోఇ అకాజు ఆజు నిసి బీతేఁ । బచను మోర ప్రియ మానేహు జీ తేఁ ॥ 4 ॥

ఇట్లు ఆ గూనిమంథర కైకేయిని వశపఱచుకొని, అనగా ఆమెను బలిపశువునుగా జేసి, కపటమనెడికత్తికి తనహృదయమనెడిరాతిపై పదును పెట్టెను. బలిపశువు తనకు రాబోవు ఆపదలను గుర్తింపక గడ్డిని మేసినట్లు కైకేయి తనకు ప్రాప్తింపబోవు కళంకమును, వైధవ్యమును గుర్తింపలేక ఆ గూనిదాసిమాటలకు చెవియొగ్గెను. మంథరమాటలు ప్రస్తుతము తియ్యగానున్నను కడకు విషతుల్యములేయగును. ఆమె తేనెలో విషమునుకలిపి త్రాగించెను. ఆ దాసి ఇట్లు పలికెను. "అమ్మా! నీవు లోగడ నాకొక కథ చెప్పి యుంటివి. జ్ఞాపకమున్నదా? ఒకసారి రాజుగారు నీకు రెండువరములను ఇచ్చుటకు వాగ్దానము చేసియున్నారు. నేడు ఆ రెండు వరములను కోరుకొని, నీ మనస్సును చల్లబఱచుకొనుము. భరతునకు రాజ్యమును, రామునకు వనవాసమును కోరుకొనుము. నీ సవతుల ఆనందమును పూర్తిగా లాగికొనుము.

శ్రీరాముని మీద ఒట్టు పెట్టుకొనిన తరువాతనే ఈ వరములనడుగుము. లేనిచో రాజుగారు తన మాటతప్పవచ్చును. ఈ రాత్రి గడిచినచో మనపథకము ఫలింపదు. నా మాటను ప్రాణతుల్యముగా భావింపుము.'' (చౌ॥ 1-4)

దో- బడ కుఘాతు కరి పాతకిని, కహేసి కోపగృహఁ జాహు।
కాజు సఁవారేహు సజగ సబు, సహసా జని పతిఆహు ॥ 22 ॥

ఈ విధముగా పాపాత్మురాలైన ఆ గూనిమంథర కైకేయిని తనదురాలోచనలనెడి కత్తివేటుకు గురిచేసి, "ఇప్పుడు నీవు కోపగృహమునకు పొమ్ము. అతి జాగ్రతతో పనిని సాధించుకొనుము. తొందరపడి రాజుగారిని విశ్వసింపకుము.''- అని పలికెను. (దో॥ 22)

కైకేయి కోపగృహమునకు ఏగుట-రెండు వరములను కోరుట

చౌ- కుబరిహి రాని ప్రానప్రియ జానీ। బార బార బడి బుద్ధి బఖానీ ॥
తోహి సమ హిత న మోర సంసారా। బహే జాత కఇ భఇసి అధారా ॥ 1 ॥
జౌఁ బిధి పురబ మనోరథు కాలీ। కరౌఁ తోహి చఖ పూతరి ఆలీ ॥
బహుబిధి చేరిహి ఆదరు దేఈ। కోపభవన గవనీ కైకేఈ ॥ 2 ॥
బిపతి బీజు బరషా రితు చేరీ। భుఇఁ భఇ కుమతి కైకఈ కేరీ ॥
పాఇ కపట జలు అంకుర జామా। బర దోఉ దల దుఖ ఫల పరినామా ॥ 3 ॥
కోప సమాజు సాజి సబు సోఈ। రాజు కరత నిజ కుమతి బిగోఈ ॥
రాఉర నగర కొలాహలు హోఈ। యహ కుచాలి కఛు జాన న కోఈ ॥ 4 ॥

కైకేయి మంథరను ప్రాణప్రియముగా భావించెను. పదే పదే ఆమెను మెచ్చుకొనుచు, "ఈ జగత్తున నీ వలె నాహితము గోరెడివారెవరు గలరు? ప్రవాహములో కొట్టుకొని పోవుచున్న నాకు ఒక ఆలంబనముగా దొరకితివి. విధాత రేపు నా అభిలాషను పూర్తి చేసినచో నేను నిన్ను నాకంటి పాపగా భావించెదను.'' అని తనదాసిని మిక్కిలి శ్లాఘించుచు కైకేయి కోపగృహమునకు పోయెను. మంథర వర్ష-ఋతువు, ఆపదయనెడి బీజము కైకేయిబుద్ధియనెడినేలలో నాటబడినది. కపటమనెడి నీటిధారచే తడుపబడి, అది మొలకెత్తినది. ఫలితముగా వరములనెడి రెండు చిగురుటాకులను వేసినది. దుఃఖము దీనిపరిణామఫలము. కోపమును సూచించుటకై తగినవేషమునుదాల్చి కైకేయి కోపగృహమున నేలపై పరుండెను. రాజ్యాధికారము కల్గియుండియు దుర్బుద్ధి కారణముగా ఆమె అన్నింటిని కోల్పోయెను. రాజ భవనము, నగరము ఆనందోత్సాహములతో నిండియుండెను. ఎవ్వరునూ ఈ కుతంత్రమును పసిగట్టలేదు. (చౌ॥ 1-4)

దో- ప్రముదిత పుర నర నారి సబ, సజహిఁ సుమంగలచార।
ఎక ప్రబిసహిఁ ఎక నిర్గమహిఁ, భీర భూప దరబార ॥ 23 ॥

నగర వాసులైన స్త్రీ పురుషులెల్లరును అత్యుత్సాహముతో పట్టాభిషేకపు ఏర్పాట్లలో మునిగి తేలుచుండిరి. రాజభవనద్వారమున ప్రజలు గుమిగూడి, లోపలికిని బయటికిని నిరంతరము తిరుగుచుండిరి. (దో॥ 23)

చౌ- బాల సఖా సుని హియఁ హరషాహీఁ । మిలి దస పాంచ రామ పహిఁ జాహీఁ ॥
ప్రభు ఆదరహిఁ ప్రేము పహిచానీ । పూఁఛహిఁ కుసల ఖేమ మృదు బానీ ॥ 1 ॥
ఫిరహిఁ భవన ప్రియ ఆయసు పాఈ । కరత పరసపర రామ బడాఈ ॥
కో రఘుబీర సరిస సంసారా । సీలు సనేహు నిబాహనిహారా ॥ 2 ॥
జెహిఁ జెహిఁ జోని కరమ బస భ్రమహీఁ । తహఁ తహఁ ఈసు దేఉ యహ హమహీఁ ॥
సేవక హమ స్వామీ సియనాహూ । హోఉ నాత యహ ఓర నిబాహూ ॥ 3 ॥
అస అభిలాషు నగర సబ కాహూ । కైకయసుతా హృదయఁ అతి దాహూ ॥
కో న కుసంగతి పాఇ నసాఈ । రహఇ న నీచ మతేఁ చతురాఈ ॥ 4 ॥

శ్రీరామచంద్రునిచిన్ననాటిస్నేహితులు యువరాజపట్టాభిషేకవార్తను విని, మిక్కిలి సంతుష్ట హృదయులైరి. వారు గుంపులుగుంపులుగా శ్రీరామచంద్రునికడకు వచ్చిరి. వారి ప్రేమలను గుర్తించి, శ్రీరాముడు వారిని ఆదరించి, మృదుమధురముగా వారిక్షేమసమాచారములను అడిగెను. తమ ప్రియమిత్రుడైన రామచంద్రునినుండి సెలవు గైకొని వెళ్లుచు "శ్రీరామునివంటి స్నేహశీలురు ఈ జగత్తున ఎవరుందురు? మా కర్మవశమున ఎవరికడుపున పుట్టినను జన్మజన్మలయందును సీతాపతియే మాకు ప్రభువుగను, మేము ఆయనకు సేవకులుగను ఉండునట్లు భగవంతుడు మమ్ములను అనుగ్రహించు గాక. ఈ సంబంధము ఎప్పటికిని ఇట్లే నిలిచియుండుగాక"- అని తమలో తాము అనుకొనుచుండిరి. నగరములోని ప్రతివ్యక్తి యొక్క అభిలాషయు ఇదియే. కైకేయిహృదయముమాత్రము ఈర్ష్యాగ్నితో మండిపోవుచుండెను. దుర్జనసహవాసమువలన చెడిపోనివారెవరు? నీచుల సాంగత్యము వలన వివేకము నశించును.

(చౌ॥ 1-4)

దో- సాఁఝ సమయ సానంద నృపు, గయఉ కైకఈ గేహఁ ।
గవను నిఠురతా నికట కియ, జను ధరి దేహ సనేహఁ ॥ 24 ॥

సంధ్యాసమయమున దశరథమహారాజు సంతోషముతో మూర్తీభవించినప్రేమ నిష్ఠురత్వముకడకు వచ్చినట్లు కైకేయిగృహమునకు వచ్చెను. (దో॥ 24)

చౌ- కోపభవన సుని సకుచెఉ రాఊ । భయ బస అగహుడ పరఇ న పాఊ ॥
సురపతి బసఇ బాహఁబల జాకేఁ । నరపతి సకల రహహిఁ రుఖ తాకేఁ ॥ 1 ॥
సో సుని తియ రిస గయఉ సుఖాఈ । దేఖహు కామ ప్రతాప బడాఈ ॥
సూల కులిస అసి అఁగవనిహారే । తే రతినాథ సుమన సర మారే ॥ 2 ॥
సభయ నరేసు ప్రియా పహిఁ గయఊ । దేఖి దసా దుఖు దారున భయఊ ॥
భూమి సయన పటు మోట పురానా । దిఏ డారి తన భూషన నానా ॥ 3 ॥
కుమతిహి కసి కుబేషతా ఫాబీ । అన అహివాతు సూచ జను భాబీ ॥
జాఇ నికట నృపు కహ మృదు బానీ । ప్రానప్రియా కెహి హేతు రిసానీ ॥ 4 ॥

కోపభవనముపేరు చెవినిబడినంతనే రాజుగుండె జల్లుమనెను. భూమిపై కాళ్లు నిలువలేదు. దేవరాజైన ఇంద్రునియంతటివానికి కుడిభుజముగానుండువాడును, రాజులందఱికిని తలమానికమైనవాడును అగు దశరథమహారాజు ఒక స్త్రీకోపమునకు వణకిపోయెను. త్రిశూలము, వజ్రాయుధము, ఖడ్గముల దాడిని ఎదుర్కొనగల ధీరులు సైతము మన్మథునిపూలబాణములతాకిడికి నిల్వజాలరు. మన్మథునిమహిమ, బలప్రతాపముల ప్రభావములట్టివి. దశరథుడు భయపడుచు తన ముద్దులభార్యయైన కైకేయికడకు చేరెను. ఆమెస్థితిని జూచి ఆయనకు అమితమైనదుఃఖము కలిగెను. ఆ సమయమున కైకేయి తన ఆభరణములను అన్నింటిని తీసివేసి, ఒక పాతముతకవస్త్రమును ధరించి, నేలపై పరుండియుండెను. విధాత రాబోవు వైధవ్యమును ముందుగనే సూచించుచున్నాడాయనునట్లు ఆమె వేషము కుత్సితపథకములకు తగినట్లే యుండెను. రాజు ఆమెను సమీపించి, మృదు మధురముగా "ప్రియా! ఏల అలిగితివి?" అని పల్కెను. (చౌ॥ 1-4)

ఛం- కెహి హేతు రాని రిసాని పరసత పాని పతిహి నెవారఈ ।
మానహుఀ సరోష భుఅంగ భామిని బిషమ భాఀతి నిహారఈ ॥
దోఉ బాసనా రసనా దసన బర మరమ ఠాహరు దేఖఈ ।
తులసీ నృపతి భవతబ్యతా బస కామ కౌతుక లేఖఈ ॥

"రాణీ! కోపమేల?" అనుచు రాజు ఆమెను చేతితో తాకగానే కైక ఆ చేతిని విదలించి వేసెను. తోకత్రొక్కిన ఆడుత్రాచువలె ఆయనవైపు చూచెను. ఆమె రెండుకోరికలే నాలుకలుగా, వరములనెడివి రెండుకోరలుకాగా, కాటువేయుటకు అనువైనఆయువుపట్టుకొఱకు వెదకుచుండెను. తులసీదాసు చెప్పుచున్నాడు. దశరథరాజు దీనిని ప్రేమపూర్వకసరసముగా భావించెను. (ఛంద్)

సో- బార బార కహ రాఉ, సుముఖి సులోచని పికబచని ।
కారన మోహి సునాఉ, గజగామిని నిజ కోప కర ॥ 25 ॥

మహారాజు "ఓ సుముఖీ! సులోచనా! సుభాషిణీ! గజగామినీ! నీ కోపకారణమును తెలుపుము" అని పదే పదే పలికెను. (సోరఠ॥ 25)

చౌ- అనహిత తోర ప్రియా కెఇఀ కీన్హా । కెహి దుఇ సిర కెహి జము చహ లీన్హా ॥
కహు కెహి రంకహి కరౌఀ నరేసూ । కహు కెహి నృపహి నికాసౌఀ దేసూ ॥ 1 ॥
సకఉఀ తోర అరి అమరఉ మారీ । కాహ కీట బపురే నర నారీ ॥
జానసి మోర సుభాఉ బరోరూ । మను తవ ఆనన చంద చకోరూ ॥ 2 ॥
ప్రియా ప్రాన సుత సరబసు మోరేఀ । పరిజన ప్రజా సకల బస తోరేఀ ॥
జౌఀ కఛు కహౌఀ కపటు కరి తోహీ । భామిని రామ సపథ సత మోహీ ॥ 3 ॥
బిహసి మాగు మనభావతి బాతా । భూషన సజహి మనోహర గాతా ॥
ఘరీ కుఘరీ సముఝి జియఀ దేఖూ । బేగి ప్రియా పరిహరహి కుబేషూ ॥ 4 ॥

"ప్రియా! నీకు అపకారమును చేసినవారు ఎవరు? ఎవరి శిరమును ఛేదింపవలెను? యముడు ఎవరిని కోరుచున్నాడు? ఏ దరిద్రుని రాజుగా చేయవలెను? ఏ సామంతరాజును దేశబహిష్కృతుని జేయవలెను? నీకు శత్రువులు

దేవతలైనను సరే వారిని వధించెదను. ఇక మనుష్యులేమిలెక్క? వారు కీటకములతో సమానము. సుందరీ! నీవు నా స్వభావమును ఎఱుగుదువు. నీముఖచంద్రునకు నేను చకోరమును. ప్రియా! నా ప్రాణములు, పుత్రులు, కుటుంబము, ప్రజలు సర్వస్వము నీ అధీనము. నేనీ మాటలను కపటముతో చెప్పుట లేదు. వందసార్లు రామునిపై 'ఒట్టు పెట్టి! చెప్పుచున్నాను. ఇది ముమ్మాటికి సత్యము. నీ మనోరథమేమో నిండు మనసుతో తెలుపుము. సుందరమైన నీ తనువును ఆభరణములతో అలంకరించుకొనుము. సమయాసమయములను ఎఱింగి, ఈ వికృత వేషమును త్యజింపుము.

(చౌ॥ 1-4)

దో- యహ సుని మన గుని సపథ బడి, బిహసి ఉఠీ మతిమంద ।
భూషన సజతి బిలోకి మృగు, మనహుఁ కిరాతిని ఫంద ॥ 26 ॥

రాజుగారి ఈ మాటలను విని, ఆయనవాగ్దానప్రభావమును మనస్సునదలచి బుద్ధిహీనరాలైన కైకేయి నవ్వుచూ లేచి, ఆభరణములను ధరించెను. జింకను జూచి వేటాడు ఒక కిరాతస్త్రీవలె వలపన్నెను. (దో॥ 26)

చౌ- పుని కహ రాఉ సుహృద జియఁ జానీ । ప్రేమ పులకి మృదు మంజుల బానీ ॥
భామిని భయఉ తోర మనభావా । ఘర ఘర నగర అనంద బధావా ॥ 1 ॥
రామహి దేఉఁ కాలి జుబరాజూ । సజహి సులోచని మంగల సాజూ ॥
దలకి ఉఠేఉ సుని హృదఉ కఠోరూ । జను ఛుఇ గయఉ పాక బరతోరూ ॥ 2 ॥
ఐసిఉ పీర బిహసి తేహిఁ గోఈ । చోర నారి జిమి ప్రగటి న రోఈ ॥
లఖహిఁ న భూప కపట చతురాఈ । కోటి కుటిల మని గురూ పఢాఈ ॥ 3 ॥
జద్యపి నీతి నిపున నరనాహూ । నారిచరిత జలనిధి అవగాహూ ॥
కపట సనేహు బఢాఇ బహోరీ । బోలీ బిహసి నయన ముహు మోరీ ॥ 4 ॥

కైకేయికోపము తగ్గినదని తలచి, రాజు మోహపరవశుడై మృదుమధురముగా పలికెను. "ఓ భామినీ! నీ మనోరథము నెఱవేఱుచున్నది. నగరములో ప్రతిగృహము ఆనందోత్సాహములతో వెల్లివిరియుచున్నది. ఓ సుందరనయనా! రేపు రాముని యువరాజును చేయుచున్నాను. కావున మంగళకరవస్త్రములను ధరింపుము" ఇది వినగానే పాషాణహృదయ యైన కైకేయి గుండె బ్రద్దలాయెను. ఇది ఆమెకు పుండుపై కారముచల్లినట్లాయెను. ఆమె కృత్రిమముగా నవ్వుచు హృదయమునందలి తనవిషాదమును దాచుకొనెను. తేలుకుట్టినదొంగ బహిరంగముగా ఏడ్వలేడు గదా! రాజు ఆమె కపటచాతుర్యమును గమనింపలేదు. ఏలనన కుటిలత్వబోధనలో పండితురాలైన మంథర ఆమెకు ఉపదేశమిచ్చి యున్నది. రాజు ఇంగితజ్ఞుడేయైనను స్త్రీచిత్తము సముద్రమువలె అగాధమైనది. తెలిసికొన వీలుకానిది. ఆమె మఱల కపటప్రేమను నటించుచు, నవ్వుచు కనులును, మూతియు త్రిప్పుచు పలికెను. (చౌ॥ 1-4)

దో- మాగు మాగు పై కహహు పియ, కబహుఁ న దేహు న లేహు ।
దేన కహేహు బరదాన దుఇ, తేఉ పావత సందేహు ॥ 27 ॥

"ప్రియతమా! అడుగుము, అడుగుము' అని అనుటయే గాని ఇంత వఱకు ఏమియు ఇచ్చియే యెఱుగరు. మీరు నాకు లోగడ రెండు వరములను ఇచ్చి యుంటిరి. కాని వాటిని నేను పొందగలనో? లేనో?" (దో॥ 27)

చౌ- జానెఉఁ మరము రాఉ హఁసి కహఈ । తుమ్హహి కొహాబ పరమ ప్రియ అహఈ ॥
థాతీ రాఖి న మాగిహు కాఊ । బిసరి గయఉ మొహి భోర సుభాఊ ॥ 1 ॥
ఝూఠెహుఁ హమహి దోషు జని దేహూ । దుఇ కై చారి మాగి మకు లేహూ ॥
రఘుకుల రీతి సదా చలి ఆఈ । ప్రాన జాహుఁ బరు బచను న జాఈ ॥ 2 ॥
నహిఁ అసత్య సమ పాతక పుంజా । గిరి సమ హోహిఁ కి కోటిక గుంజా ॥
సత్యమూల సబ సుకృత సుహాఏ । బేద పురాన బిదిత మను గాఏ ॥ 3 ॥
తెహి పర రామ సపథ కరి ఆఈ । సుకృత సనేహ అవధి రఘురాఈ ॥
బాత దృఢాఇ కుమతి హఁసి బోలీ । కుమత కుబిహగ కులహ జను ఖోలీ ॥ 4 ॥

రాజునవ్వి, "ఓ! ఇప్పుడు నీ మనస్సు అర్థమైనది. కనుక నీవు అలకబూనుట యుక్తమే- అని అనిపించుచున్నది. నీవు న్యాసముగా ఉంచినవరములను ఇంతవఱకు అడుగనేలేదు. మఱచుట నా స్వభావమగుటచే అవినాకు జ్ఞప్తిలో లేవు. నాపై మిథ్యాదోషము మోపకుండ రెండింటికి మాఱుగా నాలుగు వరములను కోరుకొనుము. ప్రాణములు పోయినాసరే! ఇచ్చిన మాట తప్పకుండుట రఘువంశజులనీతి. అసత్యముతో సమానమైన పాపమేమున్నది? కోటాను కోట్ల గంజాయి విత్తనాలు పర్వతముతో సమానమగునా? సత్యమే సర్వసద్గుణములకు మూలము' అని వేదములు, పురాణములు, మనువు నొక్కి చెప్పిన విషయము సువిదితము. అంతేగాక నేను రామునిపై ప్రమాణము చేసియుంటిని. రామచంద్రుడు నా నోముల పంట, ప్రేమకు పరాకాష్ఠ" ఈ విధముగా రాజు తన వాగ్దానమును ధ్రువపఱచిన పిమ్మట ఆ కుబుద్ధి కైకేయి ఒక విషపు నవ్వు నవ్వి, సంచాన పక్షి (డేగ) కండ్లపై కప్పిన టోపీని తీసివేసి, దానిని వేటకు వదలినట్లు ఆమె తన దురాలోచనలను కన్నులతో ప్రకటించుచు పలికెను. (చౌ॥ 1-4)

దో- భూప మనోరథ సుభగ బను, సుఖ సుబిహంగ సమాజు ।
భిల్లిని జిమి ఛాడన చహతి, బచను భయంకరు బాజు ॥ 28 ॥

రాజు యొక్క మనోరథమే ఒక సుందరవనము. అతని సుఖములే అందమైన పక్షుల సమూహము. కైకేయి అనెడి కిరాతవనిత వాటిపై తన క్రూర వచనములనెడి భయంకరములైన సంచాన పక్షులను వదలెను. (దో॥ 28)

మాసపారాయణము-పదమూడవ విరామము

చౌ- సునహు ప్రానప్రియ భావత జీ కా । దేహు ఏక బర భరతహి టీకా ॥
మాగఉఁ దూసర బర కర జోరీ । పురవహు నాథ మనోరథ మోరీ ॥ 1 ॥
తాపస బేష బిసేషి ఉదాసీ । చౌదహ బరిస రాము బనబాసీ ॥
సుని మృదు బచన భూప హియఁ సోకూ । ససి కర ఛుఅత బికల జిమి కోకూ ॥ 2 ॥
గయఉ సహమి నహిఁ కఛు కహి ఆవా । జను సచాన బన ఝపటెఉ లావా ॥
బిబరన భయఉ నిపట నరపాలూ । దామిని హనెఉ మనహుఁ తరు తాలూ ॥ 3 ॥

మాథేఁ హాథ మూది దౌఉ లోచన । తను ధరి సోచు లాగ జను సోచన ॥
మోర మనోరథు సురతరు ఫూలా । ఫరత కరిని జిమి హతెఉ సమూలా ॥ 4 ॥
అవధ ఉజారి కీన్హి కైకేఈఁ । దీన్హసి అచల బిపతి కై నేఈఁ ॥ 5 ॥

ఆమె పలికెను. "ప్రాణనాథా! వినుడు. భరతుడు అయోధ్యకు యువరాజు అగుట నా మొదటివరము. నాథా! చేతులు జోడించి, మిమ్ము మఱియొక వరమునుగూడ కోరుకొనుచున్నాను. నా మనోరథమును తీర్చుడు. వైభవవిలాసములను వీడి, తాపసివేషము దాల్చి, ఉదాసీనుడై, మునులవలె శ్రీరాముడు పదునాలుగువత్సరములు వనవాసము చేయవలెను. ఇదియే నా రెండవవరము. దయచేసి ఈ రెండువరములను నాకు ప్రసాదింపుము. కైకేయి మెత్తనిపలుకులు చెవినబడగానే చంద్రకిరణములు సోకిన చక్రవాకమువలె రాజు శోకతప్త హృదయుడయ్యెను. గ్రద్దచేతిలోచిక్కి గిలగిల కొట్టుకొనుచున్న పక్షివలె రాజు చకితుడై, అయోమయావస్థలో పడిపోయెను. గొంతు పెగలకుండెను. తాటి చెట్టుపై పిడుగుపడినట్లు ఆయనముఖము వివర్ణమాయెను. తలపై చేతులుంచుకొని, కన్నులు మూసికొని, శోకమూర్తియై వగచెను. "నామనోరథ రూపమగు కల్పవృక్షము ఇప్పుడే ఫలింపబోవుచుండగా, కైకేయియను ఏనుగు దానిని సమూలముగా పెకలించివేయుచున్నది. ఈమె అయోధ్యను నాశనముచేయుచున్నది. శాశ్వతమైనఆపదలకు పునాది వేయుచున్నది. (చౌ॥ 1-5)

దో- కవనేఁ అవసర కా భయఉ, గయఉఁ నారి బిస్వాస ।
జోగ సిద్ధి ఫల సమయ జిమి, జతిహి అబిద్యా నాస ॥ 29 ॥

ఈ సమయమున జరుగవలసినదేమి? జరిగినదేమి? ఒక యోగి యోగసిద్ధిని పొందు సమయమున అజ్ఞానముచే భ్రష్టుడైనట్లు నేను స్త్రీవ్యామోహములో పడి చెడిపోయితిని." (దో॥ 29)

చౌ- ఏహి బిధి రాఉ మనహిఁ మన ఝాఁఖా । దేఖి కుభాఁతి కుమతి మన మాఖా ॥
భరతు కి రాఉర పూత న హోహీఁ । ఆనేహు మోల బెసాహి కి మోహీఁ ॥ 1 ॥
జో సుని సరు అస లాగ తుమ్హారేఁ । కాహె న బోలహు బచను సఁభారేఁ ॥
దేహు ఉతరు అను కరహు కి నాహీఁ । సత్యసంధ తుమ్హ రఘుకుల మాహీఁ ॥ 2 ॥
దేన కహెహు అబ జని బరు దేహూ । తజహు సత్య జగ అపజసు లేహూ ॥
సత్య సరాహి కహెహు బరు దేనా । జానెహు లేఇహి మాగి చబేనా ॥ 3 ॥
సిబి దధీచి బలి జో కఛు భాషా । తను ధను తజెఉ బచన పను రాఖా ॥
అతి కటు బచన కహతి కైకేఈ । మానహుఁ లోన జరే పర దేఈ ॥ 4 ॥

ఈ విధముగా దశరథుడు లోలోన పరితపించుచుండెను. ఆయనదుఃస్థితినిజూచి దుర్బుద్ధిగలరాణి క్రుద్ధురాలై యిట్లు పలికెను. "భరతుడు మీ కుమారుడు కాడా? నన్ను బానిసగా కొనుక్కొని వచ్చినారా? నా పలుకులు వినగానే అవి ములుకులవలె గ్రుచ్చుకొన్నచో ముందుగనే ఎందుకు ఆలోచింపలేదు. ఔనా? కాదా? స్పష్టముగా తెల్పుడు. ప్రతిజ్ఞను పాలించుదురా? లేదా? మీరు రఘువంశజులలో సత్యసంధులని పేరుమోసినవారు. మీరిచ్చిన వరములను మీరే

నిరాకరింపుడు. సత్యమును వీడి అపకీర్తిపాలుకండు. సత్యపాలనమునుగూర్చి గట్టిగా చెప్పి, నాకు వరములను ఇచ్చియుంటిరి. బహుశా నేను శనగలను అడుగుతానని మీరు భావించి యుండవచ్చును, శిబి, దధీచి, బలిచక్రవర్తిమున్నగు మహాపురుషులు తమ సంపదలను, ప్రాణములనుగూడ లెక్కచేయక తమమాటలను నిలబెట్టుకొనినారు.'' కైకేయికటు వచనములు పుండుపై కారము చల్లినట్లు రాజును బాధించెను. (చౌ॥ 1-4)

దో- ధరమ ధురంధర ధీర ధరి, నయన ఉఘారే రాయఁ ।
సిరు ధుని లీన్హి ఉసాస అసి, మారేసి మోహి కుఠాయఁ ॥ 30 ॥

ధర్మాత్ముడైన రాజు ధైర్యమును దెచ్చుకొని, కన్నులు దెఱచి, ఒక నిట్టూర్పువిడిచి, తలబాదుకొనుచు, "ఈమె నా ఆయువుపట్టుపై పెద్ద దెబ్బతీసినది.'' అని వాపోయెను. (దో॥ 30)

చౌ- ఆగేఁ దీఖి జరత రిస భారీ । మనహుఁ రోష తరవారి ఉఘారీ ॥
మూఠి కుబుద్ధి ధార నిఠురాఈ । ధరీ కూబరీఁ సాన బనాఈ ॥ 1 ॥
లఖీ మహీప కరాల కఠోరా । సత్య కి జీవను లేఇహి మోరా ॥
బోలే రాఉ కఠిన కరి ఛాతీ । బానీ సబినయ తాసు సోహాతీ ॥ 2 ॥
ప్రియా బచన కస కహసి కుభాఁతీ । భీర ప్రతీతి ప్రీతి కరి హాఁతీ ॥
మోరేఁ భరతు రాము దుఇ ఆఁఖీ । సత్య కహఉఁ కరి సంకరు సాఖీ ॥ 3 ॥
అవసి దూతు మైఁ పఠఇబ ప్రాతా । ఐహహిఁ బేగి సునత దోఉ భ్రాతా ॥
సుదిన సోధి సబు సాజు సజాఈ । దేఉఁ భరత కహుఁ రాజు బజాఈ ॥ 4 ॥

క్రోధమనెడిఖడ్గము ఒరనుండి బయటికివచ్చియున్నట్లు రోషాగ్నిభుగభుగలతో మండిపడుచున్న కైకేయి ఆయన సమ్ముఖమున కన్నులనుండి నిప్పులు గురియుచు నిలబడెను. ఆ ఖడ్గమునకు దుర్బుద్ధియే పిడి. నిష్ఠురత్వమేధార (కత్తి అంచు). మంథరయనుసానపై అది పదును పెట్టబడినది. ఈ ఖడ్గము చాల భయంకరమైనది, కఠోరమైనది. "ఇది నిజముగా నాప్రాణములను తీయదుగదా!'' అనిరాజు భయపడెను. పిమ్మట రాజు తనగుండెను దిటవు చేసికొని, వినమ్రముగా కైకేయికి ప్రియమగు రీతిలో పలికెను. "ప్రియా! భయమును వీడి, ప్రేమ విశ్వాసములను గంగపాలుచేసి, ఇట్టి అప్రియవచనములను ఎట్లు పలికితివి? భరతుడు రాముడు ఇద్దఱును నాకు రెండు కన్నుల వంటివారు. ఈశ్వరుని సాక్షిగా ప్రమాణము చేసి ఈ మాటను చెప్పుచున్నాను. ప్రాతఃకాలముననే అవశ్యముగా దూతలను బంపి, భరత శత్రుఘ్నులను ఇచటకు రప్పించెదను. ఒక శుభముహూర్తమును నిర్ణయించి, వైభవోపేతముగా భరతునకు రాజ్యమును అప్పగించెదను. (చౌ॥ 1-4)

దో- లోభు న రామహి రాజు కర, బహుత భరత పర ప్రీతి ।
మైఁ బడ ఛోట బిచారి జియఁ, కరత రహేఉఁ నృపనీతి ॥ 31 ॥

రామునకు రాజ్యకాంక్ష ఏమాత్రము లేదు. అతనికి భరతునిపై అపారప్రేమ గలదు. పెద్ద,చిన్న అను విషయమును నా మనస్సులో విచారణ చేసి రాజనీతిని పాటించుచుంటిని. (దో॥ 31)

చౌ- రామ సపథ సత కహఉఁ సుభాఊ । రామమాతు కఛు కహెఉ న కాఊ ॥
మైఁ సబు కీన్హ తోహి బిను పూఛేఁ । తెహి తేఁ పరెఉ మనోరథు ఛూఛేఁ ॥ 1 ॥
రిస పరిహరు అబ మంగల సాజూ । కఛు దిన గఏఁ భరత జుబరాజూ ॥
ఏకహి బాత మోహి దుఖు లాగా । బర దూసర అసమంజస మాగా ॥ 2 ॥
అజహూఁ హృదఉ జరత తెహి ఆఁచా । రిస పరిహాస కి సాఁచెహుఁ సాఁచా ॥
కహు తజి రోషు రామ అపరాధూ । సబు కోఉ కహఇ రాము సుఠి సాధూ ॥ 3 ॥
తుహూఁ సరాహసి కరసి సనేహూ । అబ సుని మోహి భయఉ సందేహూ ॥
జాసు సుభాఉ అరిహి అనుకూలా । సో కిమి కరిహి మాతు ప్రతికూలా ॥ 4 ॥

శ్రీరాముని తల్లి కౌసల్య ఎప్పుడును ఏమియు అడుగలేదు. ఈ మాటను రామునిపై ఎన్ని పర్యాయములైనను 'ఒట్టు పెట్టుకొని' చెప్పగలను. నీకు చెప్పకయే నేను ఈ యేర్పాట్లు గావించితిని. అందులకే నాకోర్కె ఫలించుట లేదు. నీ కోపమును మాని, ఇప్పుడు మంగళకరములైన దుస్తులను ధరింపుము. కొన్నిదినములతరువాత భరతుడు యువరాజగును. ఒక్క విషయము మాత్రము నన్ను మిక్కిలి బాధించు చున్నది. నీ రెండవ కోరిక పూర్తిగా అసమంజసము. దానివలన కలిగిన దుఃఖాగ్ని ఇప్పటికిని నా హృదయమును దహించి వేయుచున్నది. ఇది కోపమా? హాస్యమా? లేక నిజముగనే పలికితివా? కోపమును మాని, రాముని తప్పేమిటో తెలుపుము. రాముడు గొప్పసాధుపురుషుడని అందఱును పలుకుచుందురు. అంతెందుకు? నీవుకూడ రాముని మెచ్చుకొనుచుంటివి. ప్రేమించుచుంటివి. ఇప్పటి నీ ధోరణిని బట్టి నీ విషయమున సందేహము గలుగుచున్నది. శత్రువునకును కీడుతలపెట్టని వాడు తల్లికి ప్రతికూలముగా ఎట్లు చరించును? (చౌ॥ 1-4)

దో- ప్రియా హాస రిస పరిహరహి, మాగు బిచారి బిబేకు ।
జెహిఁ దేఖౌఁ అబ నయన భరి, భరత రాజ అభిషేకు ॥ 32 ॥

ప్రియా! పరిహాసము, కోపము వీడి, వివేకముతో యోచన చేసి కోరుకొనుము. దానివలన భరతునిరాజ్యాభిషేకమును నేత్రానందకరముగా చూడవచ్చును. (దో॥ 32)

చౌ- జిఅఇ మీన బరు బారి బిహీనా । మని బిను ఫనికు జిఐ దుఖ దీనా ॥
కహఉఁ సుభాఉ న ఛలు మన మాహీఁ । జీవను మోర రామ బిను నాహీఁ ॥ 1 ॥
సముఝి దేఖు జియఁ ప్రియా ప్రబీనా । జీవను రామ దరస ఆధీనా ॥
సుని మృదు బచన కుమతి అతి జరఈ । మనహు అనల ఆహుతి ఘృత పరఈ ॥ 2 ॥
కహఇ కరహు కిన కోటి ఉపాయా । ఇహాఁ న లాగిహి రాఉరి మాయా ॥
దేహు కి లేహు అజసు కరి నాహీఁ । మోహి న బహుత ప్రపంచ సోహాహీఁ ॥ 3 ॥
రాము సాధు తుమ్హ సాధు సయానే । రామమాతు భలి సబ పహిచానే ॥
జస కౌసిలాఁ మోర భల తాకా । తస ఫలు ఉన్హహి దేఉఁ కరి సాకా ॥ 4 ॥

బహుశా నీరులేకుండా చేప జీవింపవచ్చును, మణిలేకుండ సర్పము దీనమైన జీవితమును గడపవచ్చును. కాని నిర్మలమనస్సుతో నిజము పల్కుచున్నాను. రాముడు లేనిదే నా జీవితము ఉండదు. ఓ చతురప్రియా! బాగుగా ఆలోచింపుము. నేను జీవించుట రామ దర్శనముపై ఆధారపడియుండును." అగ్నికి ఆజ్యము తోడైనట్లు

రాజుగారిహితవచనములు దుర్బుద్ధియగు కైకేయిక్రోధాగ్నిని ప్రజ్వలింపజేసినవి. కైకేయి పలికెను. "మీరు ఎన్ని పన్నుగడలు పన్నినను నాకడ అవి పనిచేయవు. ఇష్టమయినచో నేను కోరిన వరములను ఇచ్చివేయుడు. లేనిచో 'లేదు' అని చెప్పి, అపకీర్తిని మూటకట్టుకొనుడు. నాకు ఈ మోసపుమాటలు నచ్చవు. రాముడు సాధువు, మీరు పరమసాధువులు, రామునితల్లియు తక్కువేమీగాదు. ఆమె ఇంకనూ పరమసాధువు. నేను అందఱినిగూర్చియు బాగుగా తెలిసికొనినాను. కౌసల్య నామేలు ఎట్లు కోరినదో నేనుగూడ ఆమెకునట్లే చక్కగా జ్ఞాపకము ఉండునట్లు ప్రతిఫలమును కూర్చెదను. (చౌ॥ 1-4)

దో- హోత ప్రాతు మునిబేష ధరి, జౌఁ న రాము బన జాహిఁ।
మోర మరను రాఉర అజస, నృప సముఝిఅ మన మాహిఁ ॥ 33 ॥

తెల్లవాఱగనే రాముడు మునివేషమును దాల్చి, వనమునకు పోనిచో నేను ప్రాణత్యాగము చేయుట, మీరు అపకీర్తి పాలగుట తథ్యము, గ్రహింపుడు." (దో॥ 33)

చౌ- అస కహి కుటిల భఈ ఉఠి ఠాఢీ । మానహుఁ రోష తరంగిని బాఢీ ॥
పాప పహార ప్రగట భఇ సోఈ । భరీ క్రోధ జల జాఇ న జోఈ ॥ 1 ॥
దోఉ బర కూల కఠిన హఠ ధారా । భవఁర కూబరీ బచన ప్రచారా ॥
ఢాహత భూపరూప తరు మూలా । చలీ బిపతి బారిధి అనుకూలా ॥ 2 ॥
లఖీ నరేస బాత ఫురి సాఁచీ । తియ మిస మీచు సీస పర నాచీ ॥
గహి పద బినయ కీన్హ బైఠారీ । జని దినకర కుల హోసి కుఠారీ ॥ 3 ॥
మాగు మాథ అబహీఁ దేఉఁ తోహీ । రామ బిరహఁ జని మారసి మోహీ ॥
రాఖు రామ కహుఁ జేహి తేహి భాఁతీ । నాహిఁ త జరిహి జనమ భరి ఛాతీ ॥ 4 ॥

అని పలికి ఆ కుటిలాత్మురాలు కైకేయి, పాపమనెడిపర్వతమునబుట్టి క్రోధమనెడి జలములతోగూడిన నదీతరంగములు ఉవ్వెత్తుగా లేచినట్లు, నిటారుగా లేచి నిలబడెను. రెండు వరములును ఆ క్రోధరూపనదికి రెండుతీరములు. కైకేయికఠినమైనపట్టుదలయే ఆనదీ ప్రవాహవేగము, మంథరమాటలే సుడిగుండములు. ఆ నది దశరథుడనెడి మహా వృక్షమును సమూలముగా పెకలించి, విపత్తులనెడి సముద్రములో కల్పుటకు పూనుకొనెను. కైకేయి ఆ వరములను నిజముగానే కోరుకొనుచున్నట్లు దశరథుడు గ్రహించి, స్త్రీ రూపమున మృత్యువే తన నెత్తిపై నాట్యమాడుచున్నట్లు భావించి, కైకేయికాళ్లను పట్టుకొని, కూర్చుండబెట్టి "నీవు సూర్యవంశవృక్షమును నఱికివేయుగొడ్డలివి కావలదు." అని ప్రాధేయపడెను. "నీవు నా శిరస్సును కోరినను ఇప్పుడే ఇచ్చెదను. కాని రాముని నానుండి వేఱుచేసి నన్ను చంపవద్దు. ఎట్లైనను సరే రాముని ఇచట ఉండనిమ్ము. లేనిచో జీవితమంతయు నీకు హృదయవేదన తప్పదు." (చౌ॥ 1-4)

దశరథుని పరితాపము

దో- దేఖీ బ్యాధి అసాధ నృపు, పరేఉ ధరని ధుని మాథ ।
కహత పరమ ఆరత బచన, రామ రామ రఘునాథ ॥ 34 ॥

కైకేయిని పట్టిపీడించుచున్న రోగమును నివారించుట అసాధ్యమని గ్రహించి, దశరథుడు తలబాదుకొనుచు 'రామా! రామా! ఓ రఘురామా! అని విలపించుచు కుప్పగూలి పోయెను. (దో॥ 34)

చౌ- బ్యాకుల రాఉ సిథిల సబ గాతా । కరిని కలపతరు మనహుఀ నిపాతా ॥
కంఠు సూఖ ముఖ ఆవ న బానీ । జను పాఠీను దీన బిను పానీ ॥ 1 ॥
పుని కహ కటు కఠోర కైకేఈ । మనహుఀ ఘాయ మహుఀ మాహుర దేఈ ॥
జౌఀ అంతహుఀ అస కరతబు రహేఊ । మాగు మాగు తుమ్హ కెహిఀ బల కహేఊ ॥ 2 ॥
దుఇ కి హోఇ ఎక సమయ భుఆలా । హఀసబ ఠఠాఇ ఫులాఉబ గాలా ॥
దాని కహాఉబ అరు కృపనాఈ । హోఇ కి ఖేమ కుసల రౌతాఈ ॥ 3 ॥
ఛాడహు బచను కి ధీరజు ధరహూ । జని అబలా జిమి కరునా కరహూ ॥
తను తియ తనయ ధాము ధను ధరనీ । సత్యసంధ కహుఀ తృన సమ బరనీ ॥ 4 ॥

దశరథుడు అతివ్యాకులమనస్కుడాయెను. కల్పవృక్షమును ఒక (పిచ్చిపట్టిన) ఆడుఏనుగు పెకలించి పడగొట్టినట్లు ఆయన శరీరము శిథిలమయ్యెను. కంఠము ఎండిపోయెను, నోటమాటరాకుండెను, నీరు దొఱకని చేపవలె గిలగిలలాడెను. గాయముపై విషము చల్లుచు కైకేయి మఱల కఠోర వచనములను ఇట్లు పలికెను. "చివరకు ఈ విధముగా చేయదలచుకొని, మాటి మాటికిని 'అడుగు అడుగు' అని యేల పల్కితిరి? రాజా! పగలబడి నవ్వుట చెంపలు ఉబ్బుట, రెండును ఒకేసారి సాధ్యమా? కృపణత్వము వహించుట దాతయని పేరుగాంచుట ఇవి ఒకేసారి సాధ్యము కావుగదా? అట్లే యుద్ధము చేయుట, గాయములు కాకుండుట- ఇవి అసంభవములు. ప్రతిజ్ఞా భంగమునైనను చేయుము. లేదా ధైర్యముతో ప్రవర్తింపుము. ఒక ఆడుదానివలె ఏడ్చుట, మొత్తుకొనుట తగదు. సత్య ప్రతిజ్ఞునకు శరీరము, భార్యాపుత్రులు, గృహము, సంపదలు, పృథ్వి మొదలగునవి అన్నియును గడ్డిపోచతో సమానములని చెప్పబడినవి." (చౌ॥ 1-4)

దో- మరమ బచన సుని రాఉ కహ, కహు కఛు దోషు న తోర ।
లాగెఉ తోహి పిసాచ జిమి, కాలు కహావత మోర ॥ 35 ॥

కైకేయి పలికిన కర్ణకఠోరపు మాటలు విని, దశరథుడు, "నీకు తోచినట్లు మాట్లాడుము. ఇందులో నీ దోషము లేదు. నా మృత్యువే పిశాచమై నిన్ను ఆవహించి, ఇట్లు మాట్లాడించు చున్నది" అనెను. (దో॥ 35)

చౌ- చహత న భరత భూపతహి భోరేఀ । బిధి బస కుమతి బసీ జియ తోరేఀ ॥
సో సబు మోర పాప పరినామూ । భయఉ కుఠాహర జెహిఀ బిధి బామూ ॥ 1 ॥
సుబస బసిహి ఫిరి అవధ సుహాఈ । సబ గున ధామ రామ ప్రభుతాఈ ॥
కరిహహిఀ భాఇ సకల సెవకాఈ । హోఇహి తిహుఀ పుర రామ బడాఈ ॥ 2 ॥
తోర కలంకు మోర పఛితాఊ । ముఏహుఀ న మిటిహి న జాఇహి కాఊ ॥
అబ తోహి నీక లాగ కరు సోఈ । లోచన ఓట బైఠు ముహు గోఈ ॥ 3 ॥

జబ లగి జిఔం కహఉం కర జోరీ । తబ లగి జని కఛు కహసి బహోరీ ॥
ఫిరి పఛితైహసి అంత అభాగీ । మారసి గాఈ నహారూ లాగీ ॥ 4 ॥

“భరతుడు తాను యువరాజు కావలెనని పొరపాటునగూడ కోరడు. విధివైపరీత్యమున నీకే ఈ దుర్బుద్ధి కలిగినది. ఇది యంతయు నా పాపఫలమే. అందులకే విధాత తగని సమయమున నాకు ప్రతికూలుడైనాడు. నీవలన పాడుబడుచున్న సర్వాంగసుందరమైన ఈ అయోధ్య శ్రీరాముని పరిపాలనలో మఱల వికసించి, శోభాయమానమగును. సోదరులందఱును కలిసి, అతనికి సేవలొనర్తురు. శ్రీరామునికీర్తి ముల్లోకములలో వ్యాపించును. కాని నీ కళంకము, నా పశ్చాత్తాపము మన మరణానంతరముగూడ మాసిపోవు. నీకు ఇష్టమైనట్లు చేయుము, నాయెదుటనుండి తొలగిపొమ్ము. నీ ముఖమును నాకు చూపవద్దు. నేను బ్రతికియున్నంత కాలము నాతో మాట్లాడ వలదని నిన్ను దోసిలొగ్గి అర్థించుచున్నాను. ఓ దౌర్భాగ్యురాలా! కడకు నీవు గూడ పశ్చాత్తాపపడక తప్పదు. వారు (తోలుదారము) కొఱకు ఆవును వధించుచున్నావు. (‘రాజమాత’యని పిలిపించుకొనుటకై పతిని వధించుచున్నావు.) (చౌ॥ 1-4)

దో- పరేఉ రాఉ కహి కోటి బిధి, కాహే కరసి నిదాను ।
కపట సయాని న కహతి కఛు, జాగతి మనహుం మసాను ॥ 36 ॥

ఎన్ని విధముల నచ్చజెప్పినను వినక, నీవు నా సర్వనాశనమునకు పూనుకొంటివి” అని యనుచు, విలపించుచు రాజు నేలకొరిగెను. కపటప్రవర్తనలో ఆరితేరిన కైకేయి శ్మశానములో మౌనముగా ప్రేతల నాహ్వానించుచున్నట్లు, ఏమియు మాట్లాడక నిలుచుండెను. (దో॥ 36)

చౌ- రామ రామ రట బికల భుఆలూ । జను బిను పంఖ బిహంగ బెహాలూ ॥
హృదయం మనావ భోరు జని హోఈ । రామహి జాఇ కహై జని కోఈ ॥ 1 ॥
ఉదఉ కరహు జని రబి రఘుకుల గుర । అవధ బిలోకి సూల హోఇహి ఉర ॥
భూప ప్రీతి కైకఇ కఠినాఈ । ఉభయ అవధి బిధి రచీ బనాఈ ॥ 2 ॥
బిలపత నృపహి భయఉ భినుసారా । బీనా బేను సంఖ ధుని ద్వారా ॥
పఢహిం భాట గున గావహిం గాయక । సునత నృపహి జను లాగహిం సాయక ॥ 3 ॥
మంగల సకల సోహాహిం న కైసేం । సహగామినిహి బిభూషన జైసేం ॥
తెహిం నిసి నీద పరీ నహిం కాహూ । రామ దరస లాలసా ఉఛాహూ ॥ 4 ॥

‘రామా! రామా’ యని విలపించుచు ఱెక్కలూడిన పక్షివలె రాజు విలవిలలాడెను. అతడు మనస్సులో “తెల్లవాఱకుండును గాక, రామునకు ఈ విషయమును ఎవ్వరును చెప్పకుందురు గాక” అని అనుకొనెను. “ఓ రఘువంశమూలపురుషుడా! సూర్య భగవానుడా! ఉదయింప వలదు. అయోధ్యదుర్దశను జూచినచో నీకు అపారవేదనయే మిగులును” అని సూర్యుని అర్థించెను. రాజు యొక్క ప్రేమను, కైకేయి యొక్క కాఠిన్యమును విధాత పరాకాష్ఠకు జేర్చెను. రాజు విలపించుచునేయుండెను. ఇంతలోనే తెల్లవాఱెను. రాజద్వారముకడ వీణావేణుశంఖధ్వనులు ప్రతిధ్వనించుచుండెను. వందిమాగధులు స్తోత్ర పాఠములను పఠించుచుండిరి. గాయకులు గుణ గానములను కావించుచుండిరి. కాని అవి రాజుచెవులకు శూలములవలె గ్రుచ్చుకొను చుండెను. ఈ మంగళగానములు పతితో సహగమనము చేయబోవు స్త్రీకి ఆభరణములవలె రాజునకు మిక్కిలి

బాధాకరములేయయ్యెను. తెల్లవారిన పిదప యువరాజపట్టాభిషిక్తుడగు శ్రీరామచంద్రుని చూడవలెనను కోరికతో పురజనులు ఎవ్వరును ఆ రాత్రి నిద్రింపనే లేదు. (చౌ॥ 1-4)

దో- ద్వార భీర సేవక సచివ, కహహిఀ ఉదిత రబి దేఖి ।
జాగేఉ అజహుఀ న అవధపతి, కారను కవను బిసేషి ॥ 37 ॥

రాజద్వారమున జనసమూహము చేరెను. సూర్యోదయమైనను దశరథ మహారాజు ఇంకను నిద్రలేవని కారణమేమని వారు సేవకులను మంత్రులను అడుగుచుండిరి. (దో॥ 37)

చౌ- పఛిలే పహర భూపు నిత జాగా । ఆజు హమహి బడ అచరజు లాగా ॥
జాహు సుమంత్ర జగావహు జాఈ । కీజిఅ కాజు రజాయసు పాఈ ॥ 1 ॥
గఏ సుమంత్రు తబ రాఉర మాహీఀ । దేఖి భయావన జాత డెరాహీఀ ॥
ధాఇ ఖాఇ జను జాఇ న హేరా । మానహుఀ బిపతి బిషాద బసేరా ॥ 2 ॥
పూఛేఀ కోఉ న ఊతరు దేఈ । గఏ జెహిఀ భవన భూప కైకేఈ ॥
కహి జయజీవ బైఠ సిరు నాఈ । దేఖి భూప గతి గయఉ సుఖాఈ ॥ 3 ॥
సోచ బికల బిబరన మహి పరేఊ । మానహుఀ కమల మూలు పరిహరేఊ ॥
సచిఉ సభీత సకఇ నహిఀ పూఁఛీ । బోలీ అసుభ భరీ సుభ ఛూఛీ ॥ 4 ॥

"రాజుగారు ప్రతిదినము రాత్రిచివరిజాముననే నిద్రలేచెడి వారు. ఈనాడు ఇంత వఱకును నిద్రలేవకుండుట మాకు ఆశ్చర్యమును కలిగించు చున్నది. సుమంత్రా! పొమ్ము, రాజు గారిని నిద్రలేపుము. వారి ఆజ్ఞలతో మేము మా పనులలో నిమగ్నులమయ్యెదము." అని వారు పలికిరి. సుమంత్రుడు రాజప్రాసాదమున ప్రవేశింపగనే అచటి విషాదకర దృశ్యమును జూచి భయపడెను. కనబడని ఒక పెనుభూతము అతనిపైబడి మ్రింగునాయనునట్లు ఉండెను. విపత్తు విషాదములకు అది నెలవుగా కనబడెను. ఎవ్వరిని అడిగినను ఏమియును చెప్పకుండిరి. పిమ్మట అతడు కైకేయిమందిరమున ప్రవేశించెను. 'జయము జయము మహారాజునకు' అని పలికి, అతడు తలవంచుకొని కూర్చుండెను, రాజుగారిస్థితిని జూచి, చింతాక్రాంతుడయ్యెను. కమలము మూలమునుండి వేఱై, క్రిందపడివాడిపోయినట్లు రాజుగారు నేలపై పడియుండిరి. ఆయన ముఖము వివర్ణమై శోకాకులమైయుండెను. భయముతో మంత్రి ఏమియు అడుగజాలక పోయెను. దోష పూరితయు, గుణరహితయు ఐన కైకేయి పలికెను.

(చౌ॥ 1-4)

దో- పరీ న రాజహి నీద నిసి, హేతు జాన జగదీసు ।
రాము రాము రటి భోరు కియ, కహఇ న మరము మహీసు ॥ 38 ॥

"రాజుగారు రాత్రియంతయు నిద్రింపలేదు. దానికిగల కారణమును దేవుడే యెఱుంగును. తెల్లవాఱువఱకు 'రామా! రామా! యనుట తప్ప మఱేమియు చేయలేదు. కారణమేమో తెలుపలేదు. (దో॥ 38)

చౌ- ఆనహు రామహి బేగి బొలాఈ । సమాచార తబ పూఁఛెహు ఆఈ ॥
చలెఉ సుమంత్రు రాయ రుఖ జానీ । లఖీ కుచాలి కీన్హి కఛు రానీ ॥ 1 ॥
సోచ బికల మగ పరఇ న పాఉ । రామహి బోలి కహిహి కా రాఉ ॥
ఉర ధరి ధీరజు గయఉ దుఆరేఁ । పూఁఛహిఁ సకల దేఖి మను మారేఁ ॥ 2 ॥
సమాధాను కరి సో సబహీ కా । గయఉ జహాఁ దినకర కుల టీకా ॥
రామ సుమంత్రహి ఆవత దేఖా । ఆదరు కీన్హ పితా సమ లేఖా ॥ 3 ॥
నిరఖి బదను కహి భూప రజాఈ । రఘుకులదీపహి చలెఉ లెవాఈ ॥
రాము కుభాఁతి సచివ సఁగ జాహీఁ । దేఖి లోగ జహఁ తహఁ బిలఖాహీఁ ॥ 4 ॥

వెంటనే వెళ్లి, రాముని ఇచటికి పిలుచుకొని రమ్ము. వచ్చిన పిమ్మట విషయమును తెలిసికొనవచ్చును.'' రాజుగారి వైఖరిని బట్టి రాణియేదో కుతంత్రమును పన్నినట్లు ఊహించుచు సుమంత్రుడు అచటినుండి వెడలి పోయెను. 'శ్రీరామచంద్రుని పిలిచి రాజుగారు ఏమి పలుక వచ్చును?'' ఈ ఆలోచనలతో కలతచెందిన సుమంత్రుడు ముందుకు నడువలేక పోయెను. మనస్సును దృఢపఱచుకొని రాజద్వారమును జేరెను. చింతాక్రాంతుడుగా నున్న ఆయనను జూచి అందఱును కారణమడుగసాగిరి. వారికి ఎల్లరకును సర్దిచెప్పి, అతడు సూర్యకుల తిలకుడైన శ్రీరామచంద్రునిమందిరమునకు చేరెను. శ్రీరాముడు సుమంత్రుని పితృతుల్యునిగా భావించి, గౌరవించెను. సుమంత్రుడు శ్రీరామునకు రాజాజ్ఞను వినిపించి, రఘుకులదీపమైన రాముని తనవెంట నిడుకొని బయలు దేఱెను. ఛత్ర చామరములు లేకుండ పాదచారియై మంత్రితో వచ్చు రాముని జూచి ప్రజలు మిక్కిలి వగచిరి. (చౌ॥ 1-4)

దో- జాఇ దీఖ రఘుబంసమని, నరపతి నిపట కుసాజు ।
సహమి పరెఉ లఖి సింఘినిహి, మనహుఁ బృద్ధ గజరాజు ॥ 39 ॥

ఒక ఆడు సింహమును జూచి భీతిల్లి, నేలపై పడిన ఏనుగువలె శోకసంతప్తహృదయుడై అస్తవ్యస్తముగా పడియున్న రాజును శ్రీరామచంద్రుడు చూచెను. (దో॥ 39)

చౌ- సూఖహిఁ అధర జరఇ సబు అంగూ । మనహుఁ దీన మనిహీన భుఅంగూ ॥
సరుష సమీప దీఖి కైకేఈ । మానహుఁ మీచు ఘరీఁ గని లేఈ ॥ 1 ॥
కరునామయ మృదు రామ సుభాఊ । ప్రథమ దీఖ దుఖు సునా న కాఊ ॥
తదపి ధీర ధరి సమఉ బిచారీ । పూఁఛీ మధుర బచన మహతారీ ॥ 2 ॥
మొహి కహు మాతు తాత దుఖ కారన । కరిఅ జతన జెహిఁ హోఇ నివారన ॥
సునహు రామ సబు కారన ఏహూ । రాజహి తుమ్హ పర బహుత సనేహూ ॥ 3 ॥
దేన కహెన్హి మొహి దుఇ బరదానా । మాగెఉఁ జో కఛు మోహి సోహానా ॥
సో సుని భయఉ భూప ఉర సోచూ । ఛాడి న సకహిఁ తుమ్హార సఁకోచూ ॥ 4 ॥

రాజుపెదవులు ఎండిపోయియుండెను. ప్రత్యంగము(జ్వరముతో) కాలిపోవు చుండెను. మణిహీనమైన సర్పమువలె అతడు నిస్సహాయస్థితిలో పడియుండెను. రాజుగారి అంతిమ ఘడియలను లెక్కపెట్టుచున్న మృత్యుదేవతవలె

సమీపముననే కైకేయి క్రోధమూర్తియై నిలబడియుండెను. శ్రీరామచంద్రుడు కోమలస్వభావుడు, కరుణామూర్తి, అతడెన్నడును దుఃఖమునుగూర్చియే వినియుండలేదు. ఈ శోక వాతావరణము జూచుట ఆయనకు ఇదియే మొదటిసారి. ఐనను సందర్భమును గుర్తించి, ధైర్యము వహించి, మృదువుగా అడిగెను. 'మాతా! పితృదేవుల దుఃఖకారణమేమో తెల్పుడు తెలిసినచో దుఃఖనివారణప్రయత్నమును చేయవచ్చును.'' అప్పుడు ఆమె సమాధానమిచ్చెను.'' రామా! రాజుగారి దుఃఖమునకు నీమీది ప్రేమయే కారణము. వీరు నాకు రెండు వరములను ఇచ్చుటకు వాగ్దానముచేసి యుండిరి. నాకు ఇష్టములైన వరములను నేను అడిగితిని. దానిని విని రాజు గారి హృదయము దుఃఖపూరితమైనది. ఏలనన వారు నీమీది మమకారమును వదలుకొనలేకున్నారు. (చౌ॥ 1-4)

దో- సుత సనేహు ఇత బచను ఉత, సంకట పరేఉ నరేసు ।
సకహు త ఆయసు ధరహు సిర, మేటహు కఠిన కలేసు ॥ 40 ॥

ఒకవైపు పుత్రప్రేమ, మఱియొకవైపు ప్రతిజ్ఞాపాలనము- ఈ రెండింటి మధ్య నిర్ణయము తీసికొనలేక రాజుగారు ధర్మసంకటమునకు లోనైనారు. సాధ్యమైనచో ఆయన ఆజ్ఞను శిరసావహింపుము. ఆయన దుర్భర దుఃఖమును రూపుమాపుము. (దో॥ 40)

చౌ- నిధరక బైఠి కహఇ కటు బానీ । సునత కఠినతా అతి అకులానీ ॥
జీభ కమాన బచన సర నానా । మనహుఀ మహిప మృదు లచ్ఛ సమానా ॥ 1 ॥
జను కఠోరపను ధరేఀ సరీరూ । సిఖఇ ధనుషబిద్యా బర బీరూ ॥
సబు ప్రసంగు రఘుపతిహి సునాఈ । బైఠి మనహుఀ తను ధరి నిఠురాఈ ॥ 2 ॥
మన ముసుకాఈ భానుకుల భానూ । రాము సహజ ఆనంద నిధానూ ॥
బోలే బచన బిగత సబ దూషన । మృదు మంజుల జను బాగ బిభూషన ॥ 3 ॥
సును జననీ సోఇ సుతు బడభాగీ । జో పితు మాతు బచన అనురాగీ ॥
తనయ మాతు పితు తోషనిహారా । దుర్లభ జనని సకల సంసారా ॥ 4 ॥

సంకోచముననదియేమాత్రము లేక కైకేయి పలికిన కఠోరవచనములకు కఠోరత్వమే తలవంచు కొనెను. ఆమె నాలుక ఒక ధనుస్సుకాగా ఆమె వచనములు బాణములు. అవి నేరుగా దశరథుని హృదయమున గ్రుచ్చుకొనెను. కాఠిన్యము అస్త్రవిద్యను అభ్యసించుచున్నట్లుండెను. మూర్తీభవించిన నిష్ఠురత్వమువలె కైకేయి కూర్చొని కథనంతయు శ్రీరామునకు వివరించెను. స్వభావతః ఆనంద స్వరూపుడైన శ్రీరామచంద్రుడు మనస్సులో నవ్వుకొని, దోషరహితములైన కోమలమధురవచనములను పలికెను. అవి వాగ్దేవి ఆభరణములాయనునట్లుండెను. "మాతా! వినుము. మాతాపితరుల ఆజ్ఞలను పాలించుటయందు అనురాగముగల పుత్రుడే నిజముగా భాగ్యశాలి. జననీ! తల్లిదండ్రులను సంతృప్తిపఱచుపుత్రుడు ప్రపంచములో దుర్లభుడు. (చౌ॥ 1-4)

దో- మునిగన మిలను బిసేషి బన, సబహి భాఀతి హిత మోర ।
తెహి మహఀ పితు ఆయసు బహురి, సమ్మత జననీ తోర ॥ 41 ॥

వనములో గూడ అన్ని విధముల నాకు మేలే జరుగును. అక్కడ ముఖ్యముగా మునులతో సమాగమమగును. పైగా మీరు చెప్పినట్లు ఇది మా తండ్రిగారి ఆజ్ఞ. దీనికి మీ సమ్మతియు కలదు. (దో॥ 41)

చౌ- భరతు ప్రానప్రియ పావహిఁ రాజూ । బిధి సబ బిధి మోహి సనముఖ ఆజూ ॥
జౌఁ న జాఉఁ బన ఐసెహు కాజా । ప్రథమ గనిఅ మోహి మూఢ సమాజా ॥ 1 ॥
సేవహిఁ అరఁడు కలపతరు త్యాగీ । పరిహరి అమృత లేహిఁ బిషు మాగీ ॥
తెఉ న పాఇ అస సమఉ చుకాహీఁ । దేఖు బిచారి మాతు మన మాహీఁ ॥ 2 ॥
అంబ ఏక దుఖు మోహి బిసేషీ । నిపట బికల నరనాయకు దేఖీ ॥
థోరిహిఁ బాత పితహి దుఖ భారీ । హోతి ప్రతీతి న మోహి మహతారీ ॥ 3 ॥
రాఉ ధీర గున ఉదధి అగాధూ । భా మోహి తేఁ కఛు బడ అపరాధూ ॥
జాతేఁ మోహి న కహత కఛు రాఊ । మోరి సపథ తోహి కహు సతిభాఊ ॥ 4 ॥

నాబహిఃప్రాణమైన భరతుడు రాజ్యమేలును. విధాత నేడు నాకంతయును అనుకూలముగనే చేయుచున్నాడు. ఇట్టి పరిస్థితులలోగూడ వనములకు పోనిచో నేనొక మహామూర్ఖుడనే అగుదును. ఇట్టి సదవకాశమును వదలుకొనుట కల్పవృక్షమును కాదని ఆముదపు చెట్టునకై ఆరాటపడుట వంటిది. అమృతమును నిరాకరించి, విషమును కోరుకొనుటవంటిది. కాని మాతా! మహారాజు మిగుల వ్యాకులపాటుతో ఉండుట చూచి, నాకు మిక్కిలి దుఃఖము కలుగు చున్నది. ఇంత చిన్నవిషయమునకే తండ్రిగారు ఇంతగా దుఃఖితులైనారా? నిజముగా నాకు విశ్వాసము కలుగుట లేదు. మహారాజుగారు ధీరులు, సద్గుణనిధులు వాస్తవముగా నావలన ఏదో మహాపరాధము జరిగియుండవచ్చును. అందువలననే రాజుగారు నాతో మాట్లాడుట లేదు కాబోలును. తల్లీ! నామీద ఒట్టు, నిజము వచింపుడు. (చౌ॥ 1-4)

దో- సహజ సరల రఘుబర బచన, కుమతి కుటిల కరి జాన ।
చలఇ జోఁక జల బక్రగతి, జద్యపి సలిలు సమాన ॥ 42 ॥

రఘునాథుని పలుకులు స్వాభావికముగా నిర్మలములేయైనను దుర్బుద్ధియైన కైకేయి వాటిని వక్రముగానే అర్థము చేసికొనెను. నీరు ఎంత ప్రశాంతముగా నేరుగా ప్రవహించినను అందులో జలగ వక్రముగనే సంచరించును. (దో॥ 42)

చౌ- రహసీ రాని రామ రుఖ పాఈ । బోలీ కపట సనేహు జనాఈ ॥
సపథ తుమ్హార భరత కై ఆనా । హేతు న దూసర మైఁ కఛు జానా ॥ 1 ॥
తుమ్హ అపరాధ జోగు నహిఁ తాతా । జననీ జనక బంధు సుఖదాతా ॥
రామ సత్య సబు జో కఛు కహహూ । తుమ్హ పితు మాతు బచన రత అహహూ ॥ 2 ॥
పితహి బుఝాఇ కహహు బలి సోఈ । చౌథేఁపన జెహిఁ అజసు న హోఈ ॥
తుమ్హ సమ సుఅన సుకృత జెహిఁ దీన్హే । ఉచిత న తాసు నిరాదరు కీన్హే ॥ 3 ॥

లాగహిం కుముఖ బచన సుభ కైసే । మగహం గయాదిక తీరథ జైసే ॥

రామహి మాతు బచన సబ భాఏ । జిమి సురసరి గత సలిల సుహాఏ ॥ 4 ॥

శ్రీరాముని వినయమునకు కైకేయి ప్రసన్నచిత్తయై, కపట ప్రేమను నటించుచు, "నీపైన, భరతునిపైన ఒట్టు. రాజుగారి దుఃఖమునకు మఱియొక కారణమును నేనెఱుగను." అని యనెను. "నాయనా! నీవు తల్లిదండ్రులయెడల అపరాధముచేయుట అసంభవము. నీవు తల్లిదండ్రులకును సోదరులకును ఆనందమునిచ్చువాడవు. సత్యమునే పల్కుచుంటివి. మాతాపితృవాక్యపరిపాలనాతత్పరుడవు. ప్రేమతో పల్కుచుంటివి. ఈ ముసలితనములో మీ తండ్రిగారికి అపకీర్తి రాకుండునట్లు ఆయనకు నచ్చజెప్పుము. ఏ పుణ్యఫలమువలన నీవంటిపుత్రుడు కలిగెనో దానిని నిరాదరణచేయుట మంచిదిగాదు." దుర్భాషలాడు కైకేయి ముఖమునుండి మగధదేశములో గయాక్షేత్రమువలె ఇచ్చకపు మాటలు వచ్చుచుండెను. కాని అన్ని విధములైన జలప్రవాహము (మంచి చెడు)లు గూడ గంగానది(జలముల)లో చేరిన పిదప పవిత్రములుగానే భావింపబడినట్లు శ్రీరామచంద్రునకు ఆమెవాక్కులు శుభములుగనే అనిపించెను. (చౌ॥ 1-4)

దో- గఇ మురుఛా రామహి సుమిరి, నృప ఫిరి కరవట లీన్హ ।
సచివ రామ ఆగమన కహి, బినయ సమయ సమ కీన్హ ॥ 43 ॥

రాజుగారు మూర్ఛనుండి తేరుకొని, రామచంద్రుని స్మరించుచు ప్రక్కకు మఱలి పండుకొనిరి. శ్రీరామచంద్రుడు అచటికి వచ్చినవిషయమును చెప్పి, మంత్రి సమయానుకూలమగు విజ్ఞప్తిని జేసెను. (దో॥ 43)

చౌ- అవనిప అకని రాము పగు ధారే । ధరి ధీరజు తబ నయన ఉఘారే ॥

సచివం సంభారి రాఉ బైఠారే । చరన పరత నృప రాము నిహారే ॥ 1 ॥

లిఏ సనేహ బికల ఉర లాఈ । గై మని మనహుం ఫనిక ఫిరి పాఈ ॥

రామహి చితఇ రహెఉ నరనాహూ । చలా బిలోచన బారి ప్రబాహూ ॥ 2 ॥

సోక బిబస కఛు కహై న పారా । హృదయం లగావత బారహిం బారా ॥

బిధిహి మనావ రాఉ మన మాహీం । జెహిం రఘునాథ న కానన జాహీం ॥ 3 ॥

సుమిరి మహేసహి కహఇ నిహోరీ । బినతీ సునహు సదాసివ మోరీ ॥

ఆసుతోష తుమ్హ అవఢర దానీ । ఆరతి హరహు దీన జను జానీ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు వచ్చినవార్త చెవిసోకగనే రాజు ధైర్యమువహించి మెల్లగా కన్నులు దెఱచెను. ఆయనను మంత్రి తిన్నగా కూర్చుండ బెట్టెను. శ్రీరాముడు ఆయనకు పాదాభివందనమాచరించెను. సర్పము తాను పోగొట్టుకొనిన మణిని మఱల పొందినట్లు ప్రేమచే వ్యాకులుడైన దశరథుడు శ్రీరాముని తనహృదయమునకు హత్తుకొనెను. శ్రీరాముని చూడగనే దశరథుని కన్నులు అశ్రుపూర్ణములయ్యెను. శోకవివశుడైన రాజు మాట్లాడలేక పోయెను. మాటి మాటికిని శ్రీరామచంద్రుని తనఅక్కున జేర్చుకొనుచుండెను. 'శ్రీరాముడు అడవులకు పోకుండుగాక' అని అతడు తనమనస్సులోనే విధికి విన్నవించుకొనుచుండెను. అతడు శివుని స్మరించుచు ప్రార్థించెను. "ఓసదాశివా! నా ప్రార్థనను ఆలకింపుము. నీవు ఆశుతోషుడవు (శీఘ్రముగా సంతసించు వాడవు), కోరిన కోరికలను దీర్చువాడవు. ఈ దీనసేవకునిదుఃఖమును దూరముచేయుము. (చౌ॥ 1-4)

దో- తుమ్హ ప్రేరక సబ కే హృదయఀ, సో మతి రామహి దేహు ।
బచను మోర తజి రహహిఀ ఘర, పరిహరి సీలు సనేహు ॥ 44 ॥

నీవు అందఱిహృదయములకును ప్రేరణగలిగించువాడవు. శ్రీరామచంద్రుడు నా వచనములను పాటింపక తన సహజ స్నేహశీలస్వభావములను వీడి, ఇంటిలో ఉండునట్లు అతనికి బుద్ధిని ప్రసాదింపుము. (దో॥ 44)

చౌ- అజసు హోఉ జగ సుజసు నసాఊ । నరక పరౌఀ బరు సురపురు జాఊ ॥
సబ దుఖ దుసహ సహావహు మోహీ । లోచన ఓట రాము జని హోఀహీ ॥ 1 ॥
అస మన గునఇ రాఉ నహిఀ బోలా । పీపర పాత సరిస మను డోలా ॥
రఘుపతి పితహి ప్రేమబస జానీ । పుని కఛు కహిహి మాతు అనుమానీ ॥ 2 ॥
దేస కాల అవసర అనుసారీ । బోలే బచన బినీత బిచారీ ॥
తాత కహఉఀ కఛు కరఉఀ ఢిఠాఈ । అనుచితు ఛమబ జాని లరికాఈ ॥ 3 ॥
అతి లఘు బాత లాగి దుఖు పావా । కాహుఀ న మోహి కహి ప్రథమ జనావా ॥
దేఖి గోసాఇఀహి పూఀఛిఉఀ మాతా । సుని ప్రసంగు భఏ సీతల గాతా ॥ 4 ॥

ఈ కార్యమువలన నా ప్రతిష్ఠదెబ్బ తిని, నాకు అపకీర్తి వచ్చినను వచ్చుగాక. స్వర్గము లభ్యముగాక నరకమే ప్రాప్తించు గాక, ఎట్టి దుఃఖములనైనను సహింపగలను గాని శ్రీరాముని చూడకుండ మాత్రము ఉండలేను. కనుక ఆతనిని నానుండి దూరము చేయవలదు.'' ఈ విధముగా రాజు తనమనస్సులోనే కలవరపడుచుండెను. కాని బయటికి మాట్లాడలేకుండెను. ఆయన మనస్సు రావిఆకువలె కొట్టుకొనుచుండెను. తండ్రి ప్రేమవివశుడగుటను జూచి, కైక మఱల ఏమైనను జెప్పినచో తండ్రిగారు మిక్కిలి విలవిలలాడుదురని భావించి, దేశకాల- అవసరములకు అనుగుణముగా శ్రీరాముడు నమ్రవచనములను పల్కెను. "నాయనగారూ! నేను ఒకవిషయమును చెప్పుటకు సాహసించుచున్నాను. నా ఈ అనుచితకార్యమును బాల్యచేష్టగా భావించి క్షమింపుడు. ఇంత చిన్నవిషయమునకై మీరు ఇంతగా దుఃఖపడుచున్నారు. ఎవ్వరును ఈ విషయమును నాకు ముందుగా తెల్పియుండలేదు. మీరు దుఃఖితులగుటను జూచి, నేను తల్లిగారిని అడిగితిని. ఆమెవలన విషయమునంతయును విని, ప్రశాంత చిత్తుడనైతిని.

(చౌ॥ 1-4)

దో- మంగల సమయ సనేహ బస, సోచ పరిహరిఅ తాత ।
ఆయసు దేఇఅ హరషి హియఀ, కహి పులకే ప్రభు గాత ॥ 45 ॥

తండ్రిగారూ! సంతోషింప వలసిన సమయమున ప్రేమవిహ్వలురై విచారపడకుడు. ప్రసన్న చిత్తముతో నన్ను ఆజ్ఞాపింపుడు.'' ఈ మాటలను పలుకుచుండగా శ్రీరామునిశరీరము పులకించి పోయెను. (దో॥ 45)

చౌ- ధన్య జనము జగతీతల తాసూ । పితహి ప్రమోదు చరిత సుని జాసూ ॥
చారి పదారథ కరతల తాకేఀ । ప్రియ పితు మాతు ప్రాన సమ జాకేఀ ॥ 1 ॥

ఆయసు పాలి జనమ ఫలు పాఈ । ఐహఉఁ బేగిహిఁ హోఉ రజాఈ ॥
బిదా మాతు సన ఆవఉఁ మాగీ । చలిహఉఁ బనహి బహురి పగ లాగీ ॥ 2 ॥
అస కహి రామ గవను తబ కీన్హా । భూప సోక బస ఉతరు న దీన్హా ॥
నగర బ్యాపి గఇ బాత సుతీఛీ । ఛుఅత చఢీ జను సబ తన బీఛీ ॥ 3 ॥
సుని భఏ బికల సకల నర నారీ । బేలి బిటప జిమి దేఖి దవారీ ॥
జో జహఁ సునఇ ధునఇ సిరు సోఈ । బడ బిషాదు నహిఁ ధీరజు హోఈ ॥ 4 ॥

(తులసీదాసు పలుకుచున్నాడు) ఈ పృథ్వియందు ఎవనిచరిత్రను విని, అతని తండ్రి పరమానందభరితుడగునో అట్టికుమారునిజన్మ ధన్యము. తనతల్లిదండ్రులను ప్రాణతుల్యులనుగా ప్రేమించు కుమారునకు ధర్మార్థకామమోక్షములు కరతలామలకములు. “మీ ఆజ్ఞను పాటించి, నా జన్మను సఫలమొనర్చుకొని, శీఘ్రముగా తిరిగి రాగలను. నాకు అనుజ్ఞ నిండు. నేను తల్లిగారిఅనుమతిని గైకొని వత్తును. మఱల మీ పాదములకడ ప్రణమిల్లి, వనములకు వెళ్లెదను” ఇట్లు పల్కి శ్రీరాముడు వెళ్లిపోయెను. శోకతప్తుడైన రాజు ఏమియు పలుక జాలక పోయెను. ఈ దారుణవార్త నగరమునందంతటను తేలుకుట్టిన శరీరమున విషము వలె ప్రాకెను. దావానలముయొక్క సెగలు సోకినంతనే తీగలు, వృక్షములు వివర్ణములైనట్లు ఈ వార్తను విన్న స్త్రీ పురుషులముఖములన్నియును వెలవెల బోయెను. ప్రతివ్యక్తియు ఈవార్తకు చలించి, తలబాదుకొనుచు ఎక్కడి వారక్కడ కూలబడిరి. ఈ దుఃఖము దుర్భరమైనది.
(చౌ॥ 1-4)

దో- ముఖ సుఖాహిఁ లోచన స్రవహిఁ, సోకు న హృదయఁ సమాఇ ।
మనహుఁ కరున రస కటకఈ, ఉతరీ అవధ బజాఇ ॥ 46 ॥

వారి ముఖములెండి పోయెను. కన్నీరు మున్నీరయ్యెను. హృదయములు శోక సంతప్తములయ్యెను. కరుణరసవాహిని ఢంకామ్రోగించి, అయోధ్యలో దిగినట్లాయెను. పురమంతయు శోకాకులమయ్యెను. ఆనందము పలాయనము చిత్తగించెను. (దో॥ 46)

చౌ- మిలెహి మాఝ బిధి బాత బెగారీ । జహఁ తహఁ దేహిఁ కైకఇహి గారీ ॥
ఏహి పాపినిహి బూఝి కా పరెఊ । ఛాఇ భవన పర పావకు ధరెఊ ॥ 1 ॥
నిజ కర నయన కాఢి చహ దీఖా । డారి సుధా బిషు చాహత చీఖా ॥
కుటిల కఠోర కుబుద్ధి అభాగీ । భఇ రఘుబంస బేను బన ఆగీ ॥ 2 ॥
పాలవ బైఠి పేడు ఏహిఁ కాటా । సుఖ మహుఁ సోక ఠాటు ధరి ఠాటా ॥
సదా రాము ఏహి ప్రాన సమానా । కారన కవన కుటిలపను ఠానా ॥ 3 ॥
సత్య కహహిఁ కబి నారి సుభాఊ । సబ బిధి అగహు అగాధ దురాఊ ॥
నిజ ప్రతిబింబు బరుకు గహి జాఈ । జాని న జాఇ నారి గతి భాఈ ॥ 4 ॥

పౌరులు పల్కుచుండిరి. "అన్ని ఏర్పాట్లును జరిగిన తరువాత విధి ఈ కార్యక్రమమునంతయును చెడగొట్టెను." మూలమూలలయందును (ప్రతిప్రదేశమునందును) ప్రజలు కైకేయిని తిట్టిపోయుచుండిరి. "ఈ పాపాత్మురాలు క్రొత్తగా నిర్మించిన భవనమును తగులబెట్టుటకు ఏల ప్రయత్నించుచున్నది? అరే! ఈమె చేజేతులా తన కన్నులను పెకలించి, తానే చూడగోరుచున్నది? అమృతమును పాఱబోసి విషమును రుచి చూచుచున్నది. ఈ కుటిల కఠోర దుర్బుద్ధి, దౌర్భాగ్యురాలు కైక రఘువంశముఅనెడివనమును కాల్చెడి అగ్నియైనది. తాను కూర్చున్నకొమ్మను తానే నఱకుకొనుచున్నది. శుభానందోత్సాహములమధ్య దుర్భర శోకములను సృష్టించినది. రాముడు ఈమెకు సర్వదా ప్రాణసమానుడు. మఱి ఆమె ఇంత కుటిలత్వమును కాఠిన్యమును వహించుటకుగల కారణమేమి? కవులపలుకులు వాస్తవములు. స్త్రీల స్వభావములు అగ్రాహ్యములు, అగాధములు, ఎవ్వరైనను తమనీడనైనను పట్టుకొనవచ్చునేమోగాని స్త్రీలచిత్తములను దెలిసికొనుట కష్టము. అవి భేదబుద్ధితో నిండియుండును. (చౌ॥ 1-4)

దో- కాహ న పావకు జారి సక, కా న సముద్ర సమాఇ।

కా న కరై అబలా ప్రబల, కెహి జగ కాలు న ఖాఇ॥ 47 ॥

అగ్నిచే కాల్చబడనిదేది? సముద్రమున మునుగని వస్తువేది? అట్లే స్త్రీ ప్రబలయైనచో ఆమె చేయజాలని పనియేమి? ఈ నశ్వరజగత్తున మృత్యువుచే కబళింపబడనిదేది? (దో॥ 47)

చౌ- కా సునాఇ బిధి కాహ సునావా। కా దెఖాఇ చహ కాహ దెఖావా॥

ఏక కహహిఁ భల భూప న కీన్హా। బరు బిచారి నహిఁ కుమతిహి దీన్హా॥ 1 ॥

జో హఠి భయఉ సకల దుఖ భాజను। అబలా బిబస గ్యాను గును గా జను॥

ఏక ధరమ పరమితి పహిచానే। నృపహి దోసు నహిఁ దేహిఁ సయానే॥ 2 ॥

సిబి దధీచి హరిచంద కహానీ। ఏక ఏక సన కహహిఁ బఖానీ॥

ఏక భరత కర సమ్మత కహహీఁ। ఏక ఉదాస భాయఁ సుని రహహీఁ॥ 3 ॥

కాన మూది కర రద గహి జీహా। ఏక కహహిఁ యహ బాత అలీహా॥

సుకృత జాహిఁ అస కహత తుమ్హారే। రాము భరత కహుఁ ప్రానపిఆరే॥ 4 ॥

బ్రహ్మ మొదట నిర్ణయించినదేమి? ఇప్పుడు ప్రకటించినదేమి? అతడు చూపదలచిన దృశ్యమేమి? ఇప్పుడు చూపించినదేమి? ఒక పౌరుడిట్లు పలికెను. "రాజుగారు దుర్బుద్ధియైన కైకేయికి వరములనిచ్చుట మంచిపనిగాదు. ముందు వెనుకల నాలోచింపక ఇచ్చిన వరములు దుఃఖములకు మూలములైనవి. ముఖ్యముగా స్త్రీకివశమగుటవలన తనజ్ఞానగుణములను కోల్పోయినాడు. "ధర్మమునెఱింగిన మఱికొందఱు బుద్ధిమంతులు రాజును దోషిగా భావింప లేదు. వారు పరస్పరము సత్యవ్రతులైన శిబి, దధీచి, హరిశ్చంద్రుల కథలను చెప్పికొనుచుండిరి. బహుశా ఇది భరతుని పన్నాగమై యుండవచ్చునని కొందఱు ఊహించిరి. కాని ఇతరులు ఈ మాటను వినియు మౌనము వహించిరి. మఱికొందఱు చెవులు మూసికొని, నాలుకలు కఱచుకొని ఆశ్చర్యమును ప్రకటించుచు "ఇది అబద్ధము. ఇట్టి మాటలు పల్కినచో నీ పుణ్యము నశించును. భరతునకు శ్రీరాముడు ప్రాణతుల్యుడు. (చౌ॥ 1-4)

దో- చందు చవై బరు అనల కన, సుధా హోఇ బిషతూల ।
సపనేహుఁ కబహుఁ న కరహిఁ కిఛు, భరతు రామ ప్రతికూల ॥ 48 ॥

చంద్రుడు శీతల కిరణములకు మాఱుగా అగ్నిని కురియవచ్చును. అమృతము విషము గావచ్చును. కాని భరతుడు కలలోగూడ శ్రీరామచంద్రునకు ప్రతికూలముగా ఏకార్యమును చేయనే చేయడు. (దో॥ 48)

చౌ- ఏక బిధాతహి దూషను దేహీఁ । సుధా దెఖాఇ దీన్హ బిషు జేహీఁ ॥
ఖరభరు నగర సోచు సబ కాహూ । దుసహ దాహు ఉర మిటా ఉఛాహూ ॥ 1 ॥
బిప్రబధూ కులమాన్య జఠేరీ । జే ప్రియ పరమ కైకఈ కేరీ ॥
లగీఁ దేన సిఖ సీలు సరాహీ । బచన బానసమ లాగహిఁ తాహీ ॥ 2 ॥
భరతు న మొహి ప్రియ రామ సమానా । సదా కహహు యహు సబు జగు జానా ॥
కరహు రామ పర సహజ సనేహూ । కెహిఁ అపరాధ ఆజు బను దేహూ ॥ 3 ॥
కబహుఁ న కియహు సవతి ఆరేసూ । ప్రీతి ప్రతీతి జాన సబు దేసూ ॥
కౌసల్యాఁ అబ కాహ బిగారా । తుమ్హ జెహి లాగి బజ్ర పుర పారా ॥ 4 ॥

కొందఱు విధాతను దూషించిరి. అతడు అమృతమును జూపి, విషమును ఇచ్చినాడనిరి. నగరమంతయు అల్లకల్లోలమాయెను. ప్రతివ్యక్తియు విషాదమునకు గురియయ్యెను. వారి హృదయములలో దుస్సహమైనబాధ, దుర్భరమైనవేదన నిండియుండెను. ఉత్సాహము అడుగంటెను. బ్రాహ్మణ స్త్రీలు వృద్ధులైన కులస్త్రీలు, కైకేయికి ప్రీతిపాత్రలైనవారు ఆమె సౌశీల్యమును పొగడుచు, ఆమెకు నచ్చజెప్పసాగిరి. కాని వారిహితవచనములు ఆమె చెవులకు ములుకులయ్యెను. వారు ఇట్లు పలుకసాగిరి. "నాకు భరతునికంటెను శ్రీరామచంద్రుడే మిక్కిలి ప్రేమపాత్రుడని ఇంతవఱకును నీవు చెప్పుచుంటివి గదా! ఈ విషయము జగత్ప్రసిద్ధము. నీకు శ్రీరామునిపై సహజముగా ప్రేమగలదు. మఱి వనములకు పంపుటకు అతడు చేసిన అపరాధమేమి? నీవు ఎప్పుడును సవతులపై ఈర్ష్య చెందలేదు. వారియెడల నీకు గల ప్రేమవిశ్వాసములను అందఱును ఎఱుగుదురు. కౌసల్య నీకు చేసిన అపకారమేమి? నగర ప్రజలపై ఈ వజ్రాయుధమును ఏల ప్రయోగించితివి? (చౌ॥ 1-4)

దో- సీయ కి పియ సఁగు పరిహరిహి, లఖను కి రహిహహిఁ ధామ ।
రాజు కి భూఁజబ భరత పుర, నృపు కి జిఇహి బిను రామ ॥ 49 ॥

సీతాదేవి శ్రీరాముని విడిచియుండగలదా? లక్ష్మణుడు ఇంటిలో నిలుచునా? శ్రీరాముడు లేని అయోధ్యను భరతుడు ఏలునా? శ్రీరాముడు లేకుండ రాజు బ్రతుక గలడా? (దో॥ 49)

చౌ- అస బిచారి ఉర ఛాడహు కోహూ । సోక కలంక కోఠి జని హోహూ ॥
భరతహి అవసి దేహు జుబరాజూ । కానన కాహ రామ కర కాజూ ॥ 1 ॥
నాహిన రాము రాజ కే భూఖే । ధరమ ధురీన బిషయ రస రూఖే ॥
గుర గృహ బసహుఁ రాము తజి గేహూ । నృప సన అస బరు దూసర లేహూ ॥ 2 ॥

జౌఁ నహిఁ లగిహహు కహేఁ హమారే । నహిఁ లాగిహి కఛు హాథ తుమ్హారే ॥
జౌఁ పరిహాస కీన్హి కఛు హోఈ । తౌ కహి ప్రగట జనావహు సోఈ ॥ 3 ॥
రామ సరిస సుత కానన జోగూ । కాహ కహిహి సుని తుమ్హ కహుఁ లోగూ ॥
ఉఠహు బేగి సోఇ కరహు ఉపాఈ । జెహి బిధి సోకు కలంకు నసాఈ ॥ 4 ॥

ఈ విషయములను ఆలోచించి, నీ కోపమును మానుకొనుము. శోకకళంకములకు నెలవు కావలదు. భరతుని యువరాజుగా చేయదలచికొనినచో అవశ్యముగా చేయుము. కాని శ్రీరాముని అడవులకు పంపుట ఎందులకు? శ్రీరామునకు రాజ్యకాంక్ష లేదు. అతడు ధర్మమూర్తి. విషయ వాంఛలకు ఇష్టపడడు. శ్రీరాముడు ఇల్లు వదలి గురువు గారి ఇంటిలో నుండునట్లు రెండవ వరమును అడుగుము. నీవు మా సూచనలను పాటింపనిచో నీకెట్టి ప్రయోజనమూ చేకూరదు. ఒకవేళ ఇది అంతయు పరిహాసమునకై చేయుచున్నచో ఆ విషయమును స్పష్టముగా చెప్పుము. రామునివంటి పుత్రుడు వనవాసమునకు అర్హుడా? ఈ విషయమును విన్నచో లోకులు నిన్నేమందురు? త్వరగా లేచి, ఈ శోకమూ, కళంకమూ తొలగిపోవు ఉపాయమును చూడుము. (చౌ॥ 1-4)

ఛం- జెహి భాఁతి సోకు కలంకు జాఇ ఉపాయ కరి కుల పాలహీ ।
హఠి ఫేరు రామహి జాత బన జని బాత దూసరి చాలహీ ॥
జిమి భాను బిను దిను ప్రాన బిను తను చంద బిను జిమి జామినీ ।
తిమి అవధ తులసీదాస ప్రభు బిను సముఝి ధౌఁ జియఁ భామినీ ॥

ఈ విధముగా చేసినచో నగరవాసులశోకము తొలగిపోవును. నీకు కలిగెడి కళంకము మాసి పోవును. అట్టి ఉపాయమును చేసి, నీ వంశమును రక్షించుకొనుము. శ్రీరాముడు వనములకు పోకుండ నీవు ఎట్లైనను అతనిని ఆపుము. మఱియొక మాటనే పలుక వలదు. (తులసీదాసు పలుకుచున్నాడు) సూర్యుడు లేని పగలు, చంద్రుడు లేని రాత్రి, ప్రాణములు లేని శరీరము శోభావిహీనములగునట్లే శ్రీరాముడులేని అయోధ్య ఎట్టి కళాకాంతులులేక తన వైభవమును కోల్పోవును. కావున ఓ భామినీ! ఈ విషయములను గ్రహింపుము.'' (ఛం)

సో- సఖిన్హ సిఖావను దీన్హ, సునత మధుర పరినామ హిత ।
తెఇఁ కఛు కాన న కీన్హ, కుటిల ప్రబోధీ కూబరీ ॥ 50 ॥

సఖులు కైకేయికి వినుటకు మధురములు, పరిణామమున శుభంకరములు ఐన బోధలను చేసిరి. కాని కుటిల కుబ్జ మంథర చేసిన ఉపదేశము తన మనస్సున బాగుగా నాటుకొని యుండుట వలన ఆమె వారి మాటలను పెడచెవిన బెట్టెను. (సో॥ 50)

చౌ- ఉతరు న దేఇ దుసహ రిస రూఖీ । మృగిన్హ చితవ జను బాఘిని భూఖీ ॥
బ్యాధి అసాధి జాని తిన్హ త్యాగీ । చలీఁ కహత మతిమంద అభాగీ ॥ 1 ॥
రాజు కరత యహ దైఅఁ బిగోఈ । కీన్హేసి అస జస కరఇ న కోఈ ॥
ఏహి బిధి బిలపహిఁ పుర నర నారీఁ । దేహిఁ కుచాలిహి కోటిక గారీఁ ॥ 2 ॥

జరహిఁ బిషమ జర లేహిఁ ఉసాసా । కవని రామ బిను జీవన ఆసా ॥
బిపుల బియోగ ప్రజా అకులానీ । జను జలచర గన సూఖత పానీ ॥ 3 ॥
అతి బిషాద బస లోగ లౌగాఈఁ । గఏ మాతు పహిఁ రాము గొసాఈఁ ॥
ముఖ ప్రసన్న చిత చౌగున చాఊ । మిటా సోచు జని రాఖై రాఊ ॥ 4 ॥

దుస్సహమైన కోపముతో క్రౌర్యము వహించిన కైకేయికన్నులు ఎఱుపెక్కెను. ఆమె వారికి ఎట్టి సమాధానమును ఇయ్యక, ఆకలిగొన్న ఆడుపులి జింకలవైపు జూచినట్లు ఆమె వారి వైపు చూచెను. ఆమెజబ్బు నయమగునదికాదని తెలిసికొని, మందబుద్ధి, అభాగిని అని ఆమెను నిందించుచు వారు వెడలిపోయిరి. ఆమెకు రాజ్యవైభవములు ఎన్నియున్నను విధి వాటిని దూరము చేసెను. ఈమె చేసిన ఈ దుష్కృత్యమును ఇతరులు ఊహించుటకును సాహసింపరు.'' ఈ విధముగా నగరములోని స్త్రీ పురుషులందఱును పరితపించిరి. కైకేయిని పెక్కురీతుల తిట్టిపోసిరి. అయోధ్యావాసులు శోకాగ్నిచే సంతప్తులైరి. దీర్ఘనిఃశ్వాసలు వదలుచు "రాముడు లేనిచోట బ్రతుకుపై ఆశ యెట్లుండును?'' అనియనుకొనుచుండిరి. చెఱువులోని నీరు ఇంకిపోవునపుడు జలచరములవలె రామవియోగాశంకతో వారు వ్యాకులురైరి. స్త్రీ పురుషులందఱును విషాదవిహ్వలులైరి. ఇంతలో శ్రీరాముడు కౌసల్యామాతకడకు వెళ్లెను. ఆయనముఖము ప్రసన్నముగాను, మనస్సు మిక్కిలి ఉల్లాసముగాను ఉండెను. మహారాజు తనను వనములకు పోకుండా ఆపునేమోయను భయము ఏ మాత్రములేకుండ ఉండెను. రాజ్యాభిషేకవార్త వినగానే తనసోదరులను వీడి, పెద్దవాడైన తనకే పట్టాభిషేకమును ఏల చేయుచున్నారని ఇదివరలో శ్రీరాముడు విచారమును ప్రకటించియుండెను. ఇపుడు కైకేయిమాతఆజ్ఞ, తన తండ్రిగారి మౌనసమ్మతి తనవిచారమును దూరమొనర్చెనని శ్రీరాముడు సంతోషించెను. (చౌ॥ 1-4)

శ్రీరాముని వినతి - తల్లి కౌసల్య అనుమతి

దో- నవ గయందు రఘుబీర మను, రాజు అలాన సమాన ।
ఛూట జాని బన గవను సుని, ఉర అనందు అధికాన ॥ 51 ॥

శ్రీ రఘునాథుని మానసికస్థితి అప్పుడే బంధింపబడినగున్నఏనుగువలె ఉండెను. రాజ్యాభిషేకము ఆయేనుగునుబంధించు పగ్గమువంటిది. వనవాసవార్తను విన్నంతనే బంధవిముక్తుడైనంత ఆనందమును అనుభవించెను. (దో॥ 51)

చౌ- రఘుకులతిలక జోరి దౌఉ హాథా । ముదిత మాతు పద నాయఉ మాథా ॥
దీన్హి అసీస లాఇ ఉర లీన్హే । భూషన బసన నిఛావరి కీన్హే ॥ 1 ॥
బార బార ముఖ చుంబతి మాతా । నయన నేహ జలు పులకిత గాతా ॥
గోద రాఖి పుని హృదయఁ లగాఏ । స్రవత ప్రేమరస పయద సుహాఏ ॥ 2 ॥
ప్రేము ప్రమోదు న కఛు కహి జాఈ । రంక ధనద పదబీ జను పాఈ ॥
సాదర సుందర బదను నిహారీ । బోలీ మధుర బచన మహతారీ ॥ 3 ॥

కహహు తాత జననీ బలిహారీ । కబహిఁ లగన ముద మంగలకారీ ॥

సుకృత సీల సుఖ సీవఁ సుహాఈ । జనమ లాభ కఇ అవధి అఘాఈ ॥ 4 ॥

రఘువంశతిలకుడైన శ్రీరాముడు అంజలి ఘటించి, ప్రసన్నచిత్తముతో కౌసల్యామాత చరణములపై మోకరిల్లెను. తల్లి అతనిని ఆశీర్వదించి, తన హృదయమునకు హత్తుకొనెను. ఆయనను ఆభరణములతో నూతనవస్త్రములతో ముంచెత్తెను. మాటిమాటికిని శ్రీరాముని ముద్దాడెను. ఆమె శరీరము పులకించెను. కన్నులలో ఆనంద బాష్పములు పెల్లుబికెను. తన యొడిలో కూర్చుండ బెట్టుకొని అక్కున జేర్చుకొనెను. తల్లి వక్షఃస్థలమునుండి ప్రేమ స్తన్యములు పొంగారెను. ఆమె ప్రేమానందములు వర్ణనాతీతములు ఒక నిరుపేద కుబేరుడైనంత ఆనందమును ఆమె అనుభవించెను. సాదరముగా శ్రీరామునిముఖమును జూచి, తల్లి మృదుమధురముగా పల్కెను. "నాయనా! ప్రేమతో అడుగుచున్నాను. నిశ్చయముగా తెల్పుము. ఆనందమంగళప్రదమైన ఆ శుభముహూర్తము ఎప్పుడు? పుణ్యాత్ములశీలసుఖములకును మానవజన్మసాఫల్యసిద్ధికిని పరాకాష్ఠయైన ఆ శుభసమయమెప్పుడు? (చౌ॥ 1-4)

దో- జెహి చాహత నర నారి సబ, అతి ఆరత ఎహి భాఁతి ।

జిమి చాతక చాతకి తృషిత, బృష్టి సరద రితు స్వాతి ॥ 52 ॥

దప్పిగొన్న చాతకపక్షులు శరదృతువునందు స్వాతివానకు ఎదురుచూచినట్లు ఆబాలగోపాలము యువరాజ పట్టాభిషేక శుభముహూర్తముకొఱకు ఎదురుచూచు చున్నారు. (దో॥ 52)

చౌ- తాత జాఉఁ బలి బేగి నహాహూ । జో మన భావ మధుర కఛు ఖాహూ ॥

పితు సమీప తబ జాఏహు భైఆ । భఇ బడి బార జాఇ బలి మైఆ ॥ 1 ॥

మాతు బచన సుని అతి అనుకూలా । జను సనేహ సురతరు కే ఫూలా ॥

సుఖ మకరంద భరే శ్రియమూలా । నిరఖి రామ మను భవఁరు న భూలా ॥ 2 ॥

ధరమ ధురీన ధరమ గతి జానీ । కహేఉ మాతు సన అతి మృదు బానీ ॥

పితాఁ దీన్హ మోహి కానన రాజూ । జహఁ సబ భాఁతి మోర బడ కాజూ ॥ 3 ॥

ఆయసు దేహి ముదిత మన మాతా । జెహిఁ ముద మంగల కానన జాతా ॥

జని సనేహ బస డరపసి భోరేఁ । ఆనందు అంబ అనుగ్రహ తోరేఁ ॥ 4 ॥

నాయనా! ప్రేమతో పలుకు చున్నాను. త్వరగా స్నానమొనర్చి, నీకు ఇష్టములగు మధుర పదార్థములను భుజింపుము. పిదప తండ్రిగారికడకు వెళ్లుము. ఇప్పటికే చాల ఆలస్యమైనది. "తల్లి ప్రేమానురాగములనెడి కల్పవృక్ష పుష్పములనుండి సుఖసంపదలనెడి మకరందములతో నిండిన వచనములు శ్రీరామునకు వీనుల విందు గావించెను. ఐనను పూలవంటి ఆ వచనములకుగూడ రామచంద్రుని మనస్సనెడి భ్రమరము ఆకర్షింపబడలేదు. ధర్మధురీణుడైన రాముడు ధర్మ మర్మములను ఎఱింగినవాడుగావున తల్లితో మధురముగా ఇట్లు పలికెను. "అమ్మా! తండ్రి గారు నాకప్పగించినవనరాజ్యమున నేను గొప్పగొప్ప కార్యములను నెఱవేర్పవలసి యున్నది. అమ్మా! నీవు ప్రసన్నమైన మనస్సుతో నాకు ఆజ్ఞనిమ్ము. దానివలన నా వనయాత్రలో ఆనందము, శుభము చేకూరును. నా ప్రేమలో నిమగ్నవై పొరపాటున గూడ భయపడవలదు. నీ కృపవలన అంతయు శుభమే జరుగును. (చౌ॥ 1-4)

దో- బరష చారిదస బిపిన బసి, కరి పితు బచన ప్రమాన।
ఆఇ పాయ పుని దేఖిహఉఁ, మను జని కరసి మలాన॥ 53 ॥

తండ్రిగారిఆజ్ఞమేరకు పదునాల్గు సంవత్సరములు వనవాసమును గడిపి, తిరిగి రాగలను. ఆ పిమ్మట మీ పాదములను దర్శింపగలను. కావున మనస్సున బాధకు తావీయ వలదు.'' (దో॥ 53)

చౌ- బచన బినీత మధుర రఘుబర కే । సర సమ లగే మాతు ఉర కరకే ॥
సహమి సూఖి సుని సీతలి బానీ। జిమి జవాస పరెఁ పావస పానీ॥ 1 ॥
కహి న జాఇ కఛు హృదయ బిషాదూ। మనహుఁ మృగీ సుని కేహరి నాదూ ॥
నయన సజల తన థర థర కాఁపీ । మాజహి ఖాఇ మీన జను మాపీ ॥ 2 ॥
ధరి ధీరజు సుత బదను నిహారీ । గదగద బచన కహతి మహతారీ ॥
తాత పితహి తుమ్హ ప్రానపిఆరే । దేఖి ముదిత నిత చరిత తుమ్హారే ॥ 3 ॥
రాజు దేన కహుఁ సుభ దిన సాధా । కహెఉ జాన బన కెహిఁ అపరాధా ॥
తాత సునావహు మోహి నిదానూ । కో దినకర కుల భయఉ కృసానూ ॥ 4 ॥

రఘువంశ శ్రేష్ఠుడైన రామచంద్రుని వినమ్రవచనములు మిక్కిలి మృదు మధురములేయై నను అవి ఆస్థితిలో ఆమెకు కటువుగా తోచెను. హృదయములో బాణములవలె గ్రుచ్చుకొని, అవి ఆమెను బాధింప సాగెను. ఆ చల్లని వాక్కులను విని వర్షపు నీటిలో జవసము (తెల్లుగడ్డి) వలె కౌసల్యాముఖము వాడిపోయెను. ఆమె మనోవేదన వర్ణింపనలవికానిదాయెను. సింహగర్జన విన్న జింకవలె ఆమెమనస్సు వికలమాయెను. నేత్రములు అశ్రుపూర్ణములాయెను. శరీరము గడగడ వణకసాగెను. తొలకరి వర్షపునీటినురుగునుతిన్నచేపవలె గిలగిలలాడెను. ఆమె ధైర్యమును కూడగట్టుకొని, కుమారుని ముఖమును జూచుచు గద్గదస్వరముతో పల్కెను. "నాయనా! నీవు తండ్రిగారికి ప్రాణసమానుడవు. వారు నీచరితమును జూచి సంతసించెదరు. మహారాజుగారే నీయువరాజపట్టాభిషేకసుముహూర్తమును నిర్ణయింపజేసిరి. ఇప్పుడు ఏ అపరాధమునకు నిన్ను వనములకు పంపుచున్నారు? కుమారా! దీనికిగలకారణములను దెల్పుము. ఈ సూర్యవంశవనమునకు చిచ్చుపెట్టినదెవరు?''
(చౌ॥ 1-4)

దో- నిరఖి రామ రుఖ సచివసుత, కారను కహెఉ బుఝాఇ।
సుని ప్రసంగు రహి మూక జిమి, దసా బరని నహిఁ జాఇ॥ 54 ॥

శ్రీరామునికనుసన్నలను అనుసరించి, సుమంత్రునిపుత్రుడు కౌసల్యకు విషయమునంతయును వివరించెను. (హర్షశోకాదివికారరహితుడును మర్యాదా పురుషోత్తముడును ఐన రాముడు తన సవతితల్లి యొక్క తప్పునుసైతము తన నోట చెప్పడు) ఆ వృత్తాంతమును విన్న కౌసల్యాగొంతు మూగవోయెను. అప్పటిఆమెమానసికస్థితిని వర్ణించుట అసాధ్యము. (దో॥ 54)

చౌ- రాఖి న సకఇ న కహి సక జాహూ । దుహూఁ భాఁతి ఉర దారున దాహూ ॥
లిఖత సుధాకర గా లిఖి రాహూ । బిధి గతి బామ సదా సబ కాహూ ॥ 1 ॥
ధరమ సనేహ ఉభయఁ మతి ఘేరీ । భఇ గతి సాఁప ఛుఛుందరి కేరీ ॥
రాఖఉఁ సుతహి కరఉఁ అనురోధూ । ధరము జాఇ అరు బంధు బిరోధూ ॥ 2 ॥
కహఉఁ జాన బన తౌ బడి హానీ । సంకట్ సోచ బిబస భఇ రానీ ॥
బహురి సముఝి తియ ధరము సయానీ । రాము భరతు దోఉ సుత సమ జానీ ॥ 3 ॥
సరల సుభాఉ రామ మహతారీ । బోలీ బచన ధీర ధరి భారీ ॥
తాత జాఉఁ బలి కీన్హెహు నీకా । పితు ఆయసు సబ ధరమక టీకా ॥ 4 ॥

(కర్తవ్యము-మమతల సంఘర్షణలవలన) కౌసల్య శ్రీరాముని ఆపలేదు, వనములకు వెళ్ళుమని చెప్పలేదు. రెండు విధములా ఆమె హృదయమున సంతాపమే కలుగుచుండెను. ఒక్కొక్కపుడు విధాతనిర్ణయములు అందఱికిని ప్రతికూలములే. అతడు చంద్రుని వ్రాయబోయి రాహువును వ్రాసినాడు. (రాజ్యమునకు మాఱుగా వనవాసమును ప్రసాదించినాడు. అని మనస్సులో విచారపడెను) ధర్మము, పుత్రవాత్సల్యము. అను ఈ రెండింటి మధ్య కౌసల్య బుద్ధి ఊగిసలాటకు లోనయ్యెను. ఆమెమనఃస్థితి చుంచెలుకనునోటగఱచిన పాముస్థితి వలె నుండెను..[1] "నేను పట్టుదలవహించి, శ్రీరాముని నిల్పినచో ధర్మమునకు విరుద్ధమగును. సోదరులకు పరస్పర విరోధములు ఏర్పడును. ఒకవేళ వనములకు పొమ్మని చెప్పినచో విశేషనష్టము సంభవించును." ఇట్టి ధర్మ సంకటమునకులోనై రాణి విచారగ్రస్తురాలయ్యెను చివరకు తన భర్త యెడల తన ధర్మమును దెలిసికొని, రాముడు, భరతుడు ఇరువురును తనకు సమానులేయని భావించి, నిష్కపట స్వభావయైన కౌసల్య గుండెనిబ్బరమునుపూని శ్రీరామునితో ఇట్లు పలికెను. "కుమారా! ముమ్మాటికిని నీవు మంచిపనియే చేసితివి. పిత్రాజ్ఞాపాలనము సర్వధర్మములలో శ్రేష్ఠమైనది. నీ ధర్మనిష్ఠకు నాజోహారులు- (కౌసల్యా సుప్రజారామ) (చౌ॥ 1-4)

దో- రాజు దేన కహి దీన్హ బను, మోహి న సో దుఖ లేసు ।
తుమ్హ బిను భరతహి భూపతిహి, ప్రజహి ప్రచండ కలేసు ॥ 55 ॥

మీ తండ్రిగారు మొదట రాజ్యమును ఇయ్యజూపి, పిదప వనవాసమును ఇచ్చినారు. ఇందులకు నేను లేశమాత్రమూ దుఃఖించుటలేదు. కాని నీవు లేకున్నచో భరతునకును, మహారాజుగారికిని, అయోధ్యావాసులకును తీరనిక్లేశములు కలుగును. (దో॥ 55)

చౌ- జౌఁ కేవల పితు ఆయసు తాతా । తౌ జని జాహు జాని బడి మాతా ॥
జౌఁ పితు మాతు కహేఉ బన జానా । తౌ కానన సత అవధ సమానా ॥ 1 ॥

1) సర్పము చుంచెలుకను సామాన్యమైన ఎలుకయని భావించి, దానిని నోటగఱచుకొనును. పిమ్మట దానిని విషపూరితమైన చుంచెలుకయని యెఱుంగును. మ్రింగినచో సర్పము చనిపోవును. క్రక్కినచో ఆ సర్పము గ్రుడ్డిదియగును. మ్రింగలేక, క్రక్కలేక ఆ సర్పము ఊగిసలాటలో పడును. కౌసల్య యొక్క మానసికస్థితి గూడ ఇట్టిదే. వనవాసమునకు వలదని చెప్పుట ధర్మహాని. అది తనకు మరణ సమానము. శ్రీరాముడు తనకంటిపాప. అనుమతించినచో కంటిపాప కనుమఱుగగును. అది తనకు అంధత్వతుల్యము.

పితు బనదేవ మాతు బనదేవీ । ఖగ మృగ చరన సరోరుహ సేవీ ॥
అంతహుఁ ఉచిత నృపహి బనబాసూ । బయ బిలోకి హియఁ హోఇ హరాఁసూ ॥ 2 ॥
బడభాగీ బను అవధ అభాగీ । జో రఘుబంసతిలక తుమ్హ త్యాగీ ॥
జౌఁ సుత కహౌఁ సంగ మొహి లేహూ । తుమ్హరే హృదయఁ హోఇ సందేహూ ॥ 3 ॥
పూత పరమ ప్రియ తుమ్హ సబహీ కే । ప్రాన ప్రాన కే జీవన జీ కే ॥
తే తుమ్హ కహహు మాతు బన జాఊఁ । మైఁ సుని బచన బైఠి పఛితాఊఁ ॥ 4 ॥

నాయనా! ఇది కేవలము తండ్రిగారిఆజ్ఞమాత్రమేయైనచో వనములకు పోవలదు. తల్లిస్థానము తండ్రిస్థానముకంటె ఉన్నతము. తల్లిదండ్రులిద్దఱును నిన్ను వనములకు పొమ్మనినచో అడవులు వంద అయోధ్యలతో సమానము. అచ్చట వనదేవతలే నీ తల్లిదండ్రులు. పశుపక్ష్యాదులే నీ సేవకులు. రాజులు వార్ధకమున వనవాసము చేయుట యుక్తము. కాని నీ సౌకుమార్యమును జూచి, నా మనస్సు వ్యాకులపడుచున్నది. ఓ రఘువంశభూషణా! నీవు వెళ్లి అడుగిడువనమే మిక్కిలి భాగ్యవంతమైనది. నీవు వదలెడి అయోధ్య భాగ్యహీనమైనది. కుమారా! నన్ను గూడ నీతో తీసికొని పొమ్మని అడిగినచో (తల్లి ఈ నెపముతో నన్నాపుటకు ప్రయత్నించు చున్నదని) నీకు సంశయము కలుగును. కుమారా! నీవు అందఱికిని ప్రియతముడవు. ప్రాణులకు ప్రాణము, జీవులకు జీవనమైనవాడవు. "అమ్మా! నేను వనములకు వెళ్లెదను" అని నీవు చెప్పగా విని, నేను (చేతులు ముడుచుకొని) కూర్చొని, కుమిలి పోవలసి వచ్చినది. (చౌ॥ 1-4)

దో- యహ బిచారి నహిఁ కరఉఁ హఠ, ఝూఠ సనేహు బఢాఇ ।
మాని మాతు కర నాత బలి, సురతి బిసరి జని జాఇ ॥ 56 ॥

నీ మీద నాకున్న అనురాగమును ఎక్కువగా ప్రదర్శించి, నేను నిన్ను నిలుపజాలను. కాని ఈ తల్లిబంధమును, ఈ తల్లిని మాత్రము మఱువవద్దు. (దో॥ 56)

చౌ- దేవ పితర సబ తుమ్హహి గొసాఈఁ । రాఖహుఁ పలక నయన కీ నాఈఁ ॥
అవధి అంబు ప్రియ పరిజన మీనా । తుమ్హ కరునాకర ధరమ ధురీనా ॥ 1 ॥
అస బిచారి సొఇ కరహు ఉపాఈ । సబహి జిఅత జెహిఁ భేఁటహు ఆఈ ॥
జాహు సుఖేన బనహి బలి జాఊఁ । కరి అనాథ జన పరిజన గాఊఁ ॥ 2 ॥
సబ కర ఆజు సుకృత ఫల బీతా । భయఉ కరాల కాలు బిపరీతా ॥
బహుబిధి బిలపి చరన లపటానీ । పరమ అభాగిని ఆపుహి జానీ ॥ 3 ॥
దారున దుసహ దాహు ఉర బ్యాపా । బరని న జాహిఁ బిలాప కలాపా ॥
రామ ఉఠాఇ మాతు ఉర లాఈ । కహి మృదు బచన బహురి సముఝాఈ ॥ 4 ॥

నా కన్నతండ్రీ! కనురెప్పలు కనులను రక్షించునట్లు దేవతలును, పితరులును నిన్ను అడవిలో రక్షించుచుందురు గాక. నీవనవాసమయము సరస్సులోని నీరువంటిది. (జీవనాధారము) నీ ప్రియతమజనులు, కుటుంబసభ్యులు

అందులోని చేపలు. నీవు కరుణాసాగరుడవు. ధర్మమూర్తివి. వనవాస సమయము పూర్తికాగానే నీవు వెంటనే తిరిగి రమ్ము. నీ పునరాగమనమునకై నిరీక్షించుచు వారు జీవించి యుందురను విషయమును విస్మరింపవద్దు. నీ ప్రజలును, కుటుంబసభ్యులును, పురవాసులును నీవు వనములకు వెళ్లినచో దిక్కులేనివారగుదురు. ఐనను నీవనవాసవ్యవధి వఱకు వారు తమ ప్రాణములను నిలుపుకొని యుందురు. కనుక వారు బ్రతికి యుండగనే నీవు అయోధ్యకు తిరిగి రమ్ము. నిండు మనస్సుతో నిన్ను పంపుచున్నాను. వనములలో నీవు సుఖముగా నుండుము, వెళ్ళిరమ్ము. ప్రజలందఱి సత్కర్మఫలములు నేటితో ముగిసినవి. ఈ కరాళకాలము మాకు వ్యతిరేకమైనది.'' ఇట్లు అనేక విధములుగా విలపించి, తనను భాగ్యహీనురాలినిగా భావించి, కౌసల్య శ్రీరామచంద్రుని చరణములకు అంటుకొని పోయెను. ఆమె హృదయమున దుర్భరశోకము అలముకొనెను. ఆమెశోక విలాపములు వర్ణింపనలవికానివి. శ్రీరామచంద్రుడు తల్లిని లేపి, కూర్చుండబెట్టి, తన హృదయమునకు హత్తుకొని, మృదువచనములతో ఆమెను ఊరడించెను. (చౌ॥ 1-4)

సీతాదేవి అభ్యర్థన - రాముని ఆమోదము

దో- సమాచార తెహి సమయ సుని, సీయ ఉఠీ అకులాఇ ।
జాఇ సాసు పద కమల జుగ, బంది బైఠి సిరు నాఇ ॥ 57 ॥

అదే సమయమున శ్రీరామచంద్రునివనవాసవార్తను విని, సీతాదేవి వ్యాకులపాటునకు లోనయ్యెను. ఆమె అత్తగారికడకువచ్చి, ఆమెకు పాదాభివందనమాచరించి, అవనతవదనయై కూర్చుండెను. (దో॥ 57)

చౌ- దీన్హి అసీస సాసు మృదు బానీ । అతి సుకుమారి దేఖి అకులానీ ॥
బైఠి నమితముఖ సోచతి సీతా । రూప రాసి పతి ప్రేమ పునీతా ॥ 1 ॥
చలన చహత బన జీవననాథూ । కెహి సుకృతీ సన హోఇహి సాథూ ॥
కీ తను ప్రాన కి కేవల ప్రానా । బిధి కరతబు కఛు జాఇ న జానా ॥ 2 ॥
చారు చరన నఖ లేఖతి ధరనీ । నూపుర ముఖర మధుర కబి బరనీ ॥
మనహుఀ ప్రేమ బస బినతీ కరహీఀ । హమహి సీయ పద జని పరిహరహీఀ ॥ 3 ॥
మంజు బిలోచన మోచతి బారీ । బోలీ దేఖి రామ మహతారీ ॥
తాత సునహు సియ అతి సుకుమారీ । సాస ససుర పరిజనహి పిఆరీ ॥ 4 ॥

కౌసల్యాదేవి తనకోమలస్వరముతో ఆమెను ఆశీర్వదించెను. ఆమె సీతాదేవి యొక్క సౌకుమార్యమును జూచి మిక్కిలి వ్యాకులపడెను. పతిప్రేమలోపునీతయైన సౌందర్యరాశి సీతాదేవి తలవంచుకొని, ఆలోచించుచుండెను. "ప్రాణనాథుడు వనవాస గమనమునకు సన్నద్ధుడగుచున్నాడు. వారి (నాపతి)తో గూడి వెళ్లుటకు నాప్రాణ శరీరములలో ఏది పుణ్యము చేసికొనినదో? నా శరీరము, ప్రాణములు రెండును కలిసి ఆయన వెంట పోవునా? లేక ప్రాణములు మాత్రమేనా? విధాత కృత్యములు అగ్రాహ్యములు'' సీతాదేవి తన సుందర చరణ నఖములచే నేలను రాచుచుండెను. ఆ సమయమున ఆమె నూపురములు మధురధ్వనులను చేయుచుండెను. అవి సీతాదేవిచరణములనుండి మమ్ము దూరముచేయవలదని ప్రార్థించుచున్నట్లుండెను. సీతాదేవిసుందర నేత్రములనుండి అశ్రువులు స్రవించుచుండెను.

ఆమెస్థితికి చలించి, కౌసల్యాదేవి పలికెను. "నాయనా! సీత మిక్కిలి సుకుమారి. అత్తమామలకును కుటుంబములోని వారెల్లరకును ప్రీతిపాత్రురాలైనది. (చౌ॥ 1-4)

దో- పితా జనక భూపాల మని, ససుర భానుకుల భాను ।
పతి రబికుల కైరవ బిపిన, బిధు గున రూప నిధాను ॥ 58 ॥

ఈమెతండ్రి రాజశ్రేష్ఠుడైన జనకుడు, మామగారు సూర్యవంశభానుడు, భర్త సూర్యవంశమనెడి కుముదవనమునకు చంద్రుడు, రూపసద్గుణనిధి. (దో॥ 58)

చౌ- మైఁ పుని పుత్రబధూ ప్రియ పాఈ । రూప రాసి గున సీల సుహాఈ ॥
నయన పుతరి కరి ప్రీతి బఢాఈ । రాఖెఉఁ ప్రాన జానకిహిఁ లాఈ ॥ 1 ॥
కలపబేలి జిమి బహుబిధి లాలీ । సీఁచి సనేహ సలిల ప్రతిపాలీ ॥
ఫూలత ఫలత భయఉ బిధి బామా । జాని న జాఇ కాహ పరినామా ॥ 2 ॥
పలఁగ పీఠ తజి గోద హిఁడోరా । సియఁ న దీన్హ పగు అవని కఠోరా ॥
జిఅనమూరి జిమి జొగవత రహఊఁ । దీప బాతి నహిఁ టారన కహఊఁ ॥ 3 ॥
సోఇ సియ చలన చహతి బన సాథా । ఆయసు కాహ హోఇ రఘునాథా॥
చంద కిరన రస రసిక చకోరీ । రబి రుఖ నయన సకఇ కిమి జోరీ ॥ 4 ॥

ఈ సౌందర్యరాశి నా ముద్దుల కోడలు. సౌశీల్యవతి, సద్గుణ సంపన్న. ఈమెను నాకంటి పాపనువలె చూచుకొనుచుంటిని. ఈమెనాబహిఃప్రాణము, అంతేగాదు, నా సర్వస్వమూ ఈ జానకియే. ఈ కల్పలతను నా ప్రేమయనెడి జలములతో పోషించుచున్నాను. ఈ లత పుష్పఫలములతో శోభించవలసినతరుణమున విధాత ఈమెకు ప్రతికూలమైనాడు. దీని పరిణామమేమగునో తెలియదుగదా! సీత సుతిమెత్తనిపఱుపు, కోమలమైన ఆసనము, చల్లని యొడి, తూగుటుయ్యేలలపై తప్ప కఠినమైన నేలపై కాలుగూడ మోపియెఱుగదు. సంజీవని మొక్కనువలె సురక్షితముగా ఈమెను కాపాడుకొనుచున్నాను. దీపపువత్తిని సరిచేయుమని గూడ ఎప్పుడును చెప్పలేదు. అట్టి సుకుమారియైన సీత నీవెంట వనములకు రాగోరుచున్నది. రఘునాథా! నీ ఆజ్ఞకై ఎదురుచూచుచున్నది. చంద్రుని శీతలకిరణామృతమును ఆస్వాదించు చకోరము ప్రచండ సూర్యకిరణముల తాకిడికి ఎట్లు తట్టుకొనగలదు? (చౌ॥ 1-4)

దో- కరి కేహరి నిసిచర చరహిఁ, దుష్ట జంతు బన భూరి ।
బిష బాటికాఁ కి సోహ సుత, సుభగ సజీవని మూరి ॥ 59 ॥

వనములలో ఏనుగులు, సింహములు, రాక్షసులు మొదలగు దుష్ట ప్రాణులు సంచరించు చుండును. కుమారా! కోమలమైన సంజీవనీ మూలిక విష వృక్షముల మధ్య నెగడగలదా? (దో॥ 59)

చౌ- బన హిత కోల కిరాత కిసోరీ । రచీఁ బిరంచి బిషయ సుఖ భోరీ ॥
పాహన కృమి జిమి కఠిన సుభాఊ। తిన్హహి కలేసు న కానన కాఊ ॥ 1 ॥

కై తాపస తియ కానన జోగూ । జిన్హ తప హేతు తజా సబ భోగూ ॥
సియ బన బసిహి తాత కెహి భాఁతీ । చిత్రలిఖిత కపి దేఖి డెరాతీ ॥ 2 ॥
సురసర సుభగ బనజ బన చారీ । డాబర జోగు కి హంసకుమారీ ॥
అస బిచారీ జస ఆయసు హోఈ । మైఁ సిఖ దేఉఁ జానకిహి సోఈ ॥ 3 ॥
జౌఁ సియ భవన రహై కహ అంబా । మొహి కహఁ హోఇ బహుత అవలంబా ॥
సుని రఘుబీర మాతు ప్రియ బానీ । సీల సనేహ సుధాఁ జను సానీ ॥ 4 ॥

బ్రహ్మదేవుడు అడవిలో నివసించుటకు కోల కిరాత జాతి స్త్రీలను సృష్టించినాడు. వారు ఈ సుఖ భోగములకు నోచుకొనరు. సహజముగా కఠిన స్వభావము గల కీటకములు ఱాళ్లలో నుండును. వాటికి అవి క్లేశకరములుగావు. తాపసపత్నులు సాంసారికసుఖములను వీడి, తపముల నొనర్చుచు అడవులలోనే తమజీవితములను వెళ్లబుచ్చుచుందురు. కాని కుమారా! చిత్రపటమునందలికోతిని జూచి భయపడుసీత వనములలో ఎట్లుండగలదు? మానససరోవరమునందలి సుందరకమలములమధ్య విహరించురాజహంస మురికి గుంటలో ఉండగలదా? ఆలోచింపుము. నీఆజ్ఞగా నేను జానకికి ఉపదేశింపగలను. ఆమె గృహమున (ఇచట)నే ఉండినచో నాకు తోడుగా ఉండును."- ప్రేమాదరములతో కౌసల్య పలికిన అమృత వచనములను శ్రీరాముడు వినెను. (చౌ॥ 1-4)

దో- కహి ప్రియ బచన బిబేకమయ, కీన్హి మాతు పరితోష ।
లగే ప్రబోధన జానకిహి, ప్రగటి బిపిన గున దోష ॥ 60 ॥

శ్రీరాముడు మృదువుగా ప్రియవచనములతో తల్లిని అనునయించెను. అనంతరము వనవాస క్లేశములను వాటి గుణ దోషములను గూర్చి, జానకికి వివరింప సాగెను. (దో॥ 60)

మాసపారాయణము - పదునాల్గవ విరామము

చౌ- మాతు సమీప కహత సకుచాహీఁ । బోలే సమఉ సముఝి మన మాహీఁ ॥
రాజకుమారి సిఖావను సునహూ । ఆన భాఁతి జియఁ జని కఛు గునహూ ॥ 1 ॥
ఆపన మోర నీక జౌఁ చహహూ । బచను హమార మాని గృహ రహహూ ॥
ఆయసు మోర సాసు సెవకాఈ । సబ బిధి భామిని భవన భలాఈ ॥ 2 ॥
ఎహి తే అధిక ధరము నహిఁ దూజా । సాదర సాసు ససుర పద పూజా ॥
జబ జబ మాతు కరిహి సుధి మోరీ । హోఇహి ప్రేమ బికల మతి భోరీ ॥ 3 ॥
తబ తబ తుమ్హ కహి కథా పురానీ । సుందరి సముఝాఎహు మృదు బానీ ॥
కహఉఁ సుభాయఁ సపథ సత మోహీ । సుముఖి మాతు హిత రాఖఉఁ తోహీ ॥ 4 ॥

తల్లి సమక్షమున సీతాదేవితో మాట్లాడుటకు రాముడు సంకోచపడెను. కాని ఆపద్ధర్మమును అనుసరించి, ఆమెతో ఇట్లు పలికెను. "ఓ రాజకుమారీ! నాసూచనను శ్రద్ధగా ఆలకింపుము. మనసులో వేఱొక విధముగా ఆలోచింప వలదు. నీవు మన ఇద్దఱి మేలును కోరు కొనుచున్నచో నామాటను పాటించి, ఇంటిలో (ఇచట)నే యుండుము. ఆ

విధముగా నాఆజ్ఞను పాలించినదానవూ కాగలవు, తల్లి గారికి సేవలనూ చేయగలవు. ఇంటిలో ఉండుటచే అన్ని విధాలుగ మేలే జరుగును. సాదరముగా అత్తమామలకు సేవలుచేయుట కంటె స్త్రీకి మఱియొక ధర్మమే లేదు. మా తల్లి గారు నామీది ప్రేమపారవశ్యముచే వ్యాకులపడినప్పుడు నీవు మృదు మధురముగా పౌరాణికగాథలను వినిపించుచు ఆమెను ఓదార్పగలవు. మా తల్లిగారిసేవల కొఱకే నిన్ను ఇచట ఉండుమని కోరుచున్నాను. ఇది ముమ్మాటికి నిజము.(చౌ॥ 1-4)

దో- గుర శ్రుతి సమ్మత ధరమ ఫలు, పాఇఅ బినహిఁ కలేస ।
హఠ బస సబ సంకట సహే, గాలవ నహుష నరేస ॥ 61 ॥

నాఆజ్ఞను పాలించుచు నీవు ఇంటిలో (ఇచట)నే యున్నచో గురువులు, వేదములు బోధించెడి సమస్త ధర్మములును నీకు అవలీలగా అబ్బును. పట్టుదలవహించినచో గాలవముని, నహుషుడు పడిన కష్టములను నీవు ఎఱుగుదువు. (దో॥ 61)

చౌ- మైఁ పుని కరి ప్రవాన పితు బానీ । బేగి ఫిరబ సును సుముఖి సయానీ ॥
దివస జాత నహిఁ లాగిహి బారా । సుందరి సిఖవను సునహు హమారా ॥ 1 ॥
జౌఁ హఠ కరహు ప్రేమ బస బామా । తౌ తుమ్హ దుఖు పాఉబ పరినామా ॥
కానను కఠిన భయంకరు భారీ । ఘోర ఘాము హిమ బారి బయారీ ॥ 2 ॥
కుస కంటక మగ కాఁకర నానా । చలబ పయాదెహిఁ బిను పదత్రానా ॥
చరన కమల మృదు మంజు తుమ్హారే । మారగ అగమ భూమిధర భారే ॥ 3 ॥
కందర ఖోహ నదీఁ నద నారే । అగమ అగాధ న జాహిఁ నిహారే ॥
భాలు బాఘ బృక కేహరి నాగా । కరహిఁ నాద సుని ధీరజు భాగా ॥ 4 ॥

ఓ సుకుమారీ! బుద్ధిమంతురాలా! వినుము. మా తండ్రిగారిఆజ్ఞను పాలించి, నేను శీఘ్రముగా తిరిగిరాగలను. ఈ వనవాసకాలము ఇట్లే గడిచిపోవును. నా మాట వినుము. ఒక వేళ నామీదిప్రేమతో హఠముచేసినచో చివరకు దుఃఖములను అనుభవింపవలసి వచ్చును. వనవాసము మిక్కిలి కష్టభూయిష్ఠము, భయానకము, అచటి ఎండ, చలి, వర్షము, గాలి అన్నియును దుర్భరములే. మార్గము గడ్డి, ముండ్లు, ఱాళ్లతో నిండియుండును. వాటిపై పాదరక్షలు లేకుండ నడువవలసివచ్చును. కమలములవంటి నీ చరణములు మిక్కిలి కోమలములు. త్రోవలలో దుర్గమములైన పర్వతములు, గుహలు, బిలములు, ఉండును. మిక్కిలి లోతైె దాటుటకు వీలులేని నదీనదములు, వాగులు, వంకలు ఎదురగును. అవి చూచుటకే భయంకరములు. వనములలో ఎలుగుబంట్లు, తోడేళ్లు, ఏనుగులు, పులులు, సింహములు చేయు భీతిగొలుపు ధ్వనులకు ఎట్టి వారి ధైర్యమైనను చెదరిపోవును. (చౌ॥ 1-4)

దో- భూమి సయన బలకల బసన, అసను కంద ఫల మూల ।
తే కి సదా సబ దిన మిలహిఁ, సబుఇ సమయ అనుకూల ॥ 62 ॥

అక్కడ నేలపై పరుండవలెను. వల్కలములను ధరింపవలెను. దొరికిన మేరకు కందమూలఫలములే ఆహారము. ఋతుధర్మములను అనుసరించి లభించుఫలములనే భుజించుచుండవలెను. ఒక్కొక్కప్పుడు అవియును లభింపవు. (దో॥ 62)

చౌ- నర అహార రజనీచర చరహీం । కపట బేష బిధి కోటిక కరహీం ॥
లాగఇ అతి పహార కర పానీ । బిపిన బిపతి నహిం జాఇ బఖానీ ॥ 1 ॥
బ్యాల కరాల బిహగ బన ఘోరా । నిసిచర నికర నారి నర చోరా ॥
డరపహిం ధీర గహన సుధి ఆఏం । మృగలోచని తుమ్హ భీరు సుభాఏం ॥ 2 ॥
హంసగవని తుమ్హ నహిం బన జోగూ । సుని అపజసు మొహి దేఇహి లోగూ ॥
మానస సలిల సుధాం ప్రతిపాలీ । జిఅఇ కి లవన పయోధి మరాలీ ॥ 3 ॥
నవ రసాల బన బిహరనసీలా । సోహ కి కోకిల బిపిన కరీలా ॥
రహహు భవన అస హృదయం బిచారీ । చందబదని దుఖు కానన భారీ ॥ 4 ॥

అక్కడ నరమాంసభక్షకులైన రాక్షసులు సంచరించుచుందురు. వారు అనేకవిధములగు కామరూపములను ధరించుచుందురు. కొండలలో ఉండెడినీరు ఆరోగ్యమునకు భంగకరము. అడవులలో ఎదురగుకష్టములు వర్ణింపనలవికానివి. భయంకరమైన సర్పములు, పక్షులు తిరుగుచుండును. స్త్రీపురుషులను ఎత్తుకొనిపోవు రాక్షసులు గుంపులుగుంపులుగా తిరుగాడుచుందురు. ఆకారడవులను తలంచుకొన్నచో ఎంతటి ధైర్యముగలవారైనను భయపడుదురు. ఓ మృగనయనా! నీవు సహజముగ భయస్థురాలవు. హంసగమనా! నీవు వన వాసమునకు తగవు. నీవు వనవాసముచేసినచో జనులు నన్ను నిందింతురు. మానస సరోవరమున అమృతజలములచే మనుగడ సాగించు హంస సముద్రపుఉప్పునీటితో ఎట్లు జీవింపగలదు? లేతచిగురుమామిడితోపులలో విహరించుకోయిలలు కరీల (బలుసు/కలే) పొదలలో సంతోషమును పొందునా? చంద్రముఖీ! ఈ విషయములనన్నింటిని బాగుగా ఆలోచింపుము. ఇంటి యొద్దనే యుండుట యుక్తము. వనములలో చాలా కష్టములుండును. (చౌ॥ 1-4)

దో- సహజ సుహృద గుర స్వామి సిఖ, జో న కరఇ సిర మాని ।
సో పఛితాఇ అఘాఇ ఉర, అవసి హోఇ హిత హాని ॥ 63 ॥

గురువులు, ప్రభువులు, సుహృదులు స్వాభావికముగా మేలుగోరువారు. వారి ఉపదేశములను శిరసావహింపనివారికి తప్పక హానికలుగును. తరువాత పశ్చాత్తాపపడవలసి వచ్చును.” (దో॥ 63)

చౌ- సుని మృదు బచన మనోహర పియ కే । లోచన లలిత భరే జల సియ కే ॥
సీతల సిఖ దాహక భఇ కైసేం । చకఇహి సరద చంద నిసి జైసేం ॥ 1 ॥
ఉతరు న ఆవ బికల బైదేహీ । తజన చహత సుచి స్వామి సనేహీ ॥
బరబస రోకి బిలోచన బారీ । ధరి ధీరజు ఉర అవనికుమారీ ॥ 2 ॥
లాగి సాసు పగ కహ కర జోరీ । ఛమబి దేబి బడి అబినయ మోరీ ॥
దీన్హి ప్రానపతి మొహి సిఖ సోఈ । జెహి బిధి మోర పరమ హిత హోఈ ॥ 3 ॥
మైం పుని సముఝి దీఖి మన మాహీం । పియ బియోగ సమ దుఖు జగ నాహీం ॥ 4 ॥

తనకు ప్రియతముడైన శ్రీరామునిమృదుమధురవచనములను విని, సీతాదేవి యొక్క మనోహరనేత్రములు సజలములాయెను. ఆయన చల్లనిఉపదేశము చక్రవాకపక్షులను శరదృతువునందలి వెన్నెలరాత్రివలె ఆమెను బాధించెను. సంతప్తహృదయముతో ఆమె నిరుత్తరయయ్యెను. "నాపై ఎనలేని పవిత్రప్రేమగల నాభర్త నన్ను ఇచటనే వదలిపోవుటకు ఇష్టపడుచున్నాడు." అని ఆమె భావించెను. అశ్రుధారలను బలవంతముగా ఆపుకొని, ధైర్యమును కూడగట్టుకొని, భూమిసుత (సీత) అత్తగారి పాదములను గట్టిగా పట్టుకొని వగచెను. "అత్తగారూ! నన్ను క్షమింపుడు. నాకు పరమహితకరమైన ఉపదేశమునే నా ప్రాణపతి ఇచ్చినారు. కాని పతివియోగముకంటెను ప్రపంచములో స్త్రీకి మఱియొకదుఃఖము లేదని నామనస్సునకు తోచుచున్నది. (చౌ॥ 1-4)

దో- ప్రాననాథ కరునాయతన, సుందర సుఖద సుజాన ।

తుమ్హ బిను రఘుకుల కుముద బిధు, సురపుర నరక సమాన ॥ 64 ॥

ఓ ప్రాణనాథా! కరుణానిధీ! సుందర! సుఖప్రదా! సజ్జన శిరోమణీ! రఘువంశకుముద చంద్రుడా! మీరు లేని స్వర్గముగూడ నాకు నరకప్రాయమే. (దో॥ 64)

చౌ- మాతు పితా భగినీ ప్రియ భాఈ । ప్రియ పరివారు సుహ్రుద సముదాఈ ॥

సాసు ససుర గుర సజన సహాఈ । సుత సుందర సుసీల సుఖదాఈ ॥ 1 ॥

జహఁ లగి నాథ నేహ అరు నాతే । పియ బిను తియహి తరనిహు తే తాతే ॥

తను ధను ధాము ధరని పుర రాజూ । పతి బిహీన సబు సోక సమాజూ ॥ 2 ॥

భోగ రోగసమ భూషన భారూ । జమ జాతనా సరిస సంసారూ ॥

ప్రాననాథ తుమ్హ బిను జగ మాహీఁ । మో కహుఁ సుఖద కతహుఁ కఛు నాహీఁ ॥ 3 ॥

జియ బిను దేహ నదీ బిను బారీ । తైసిఅ నాథ పురుష బిను నారీ ॥

నాథ సకల సుఖ సాథ తుమ్హారేఁ । సరద బిమల బిధు బదను నిహారేఁ ॥ 4 ॥

తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు, సుహృదులు, అత్తమామలు, గురువు, కుటుంబ సభ్యులు, సేవకులు, కడకు కుమారులు గూడ ఎంతటి సజ్జనులు, సుశీలురు ఐనను భర్త లేనిచో సూర్యునికంటెను ఎక్కువగా తపింపజేయువారే. శరీరము, ధనము, గృహము, భూమి, నగరము, రాజ్యము ఇవియన్నియు భర్తకు దూరమైనప్పుడు స్త్రీకి శోకకారణములే. భోగము రోగతుల్యమే యగును. ఆభరణములు భారమగును. సంసారము యమయాతన వంటిదగును. ఓ ప్రాణేశ్వరా! మీరు లేకుండ ఇవి యేవియును ఈ ప్రపంచమున నాకు సుఖమునియ్యజాలవు. జీవుడులేని శరీరమువలె, నీరులేని నదిలాగున నాథా! భర్తలేనిభార్యజీవితముగూడ శోభిల్లదు. మీతోకూడియుండి శరత్పూర్ణిమనాటి చంద్రునిబోలు మీముఖమును చూచుచుండుటవలన నాకు సమస్తసుఖములును లభించును. (చౌ॥ 1-4)

దో- ఖగ మృగ పరిజన నగరు బను, బలకల బిమల దుకూల।
నాథ సాథ సురసదన సమ, పరనసాల సుఖ మూల॥ 65 ॥

నాథా! మీతో కూడియుండుటవలన పశుపక్ష్యాదులే కుటుంబసభ్యులు. వనమే మహా నగరము. వల్కలములే నిర్మలవస్త్రములు. పర్ణశాలయే స్వర్గధామము- అగును. (దో॥ 65)

చౌ- బనదేబీం బనదేవ ఉదారా । కరిహహిం సాసు ససుర సమ సారా ॥
కుస కిసలయ సాథరీ సుహాఈ । ప్రభు సంగ మంజు మనోజ తురాఈ ॥ 1 ॥
కంద మూల ఫల అమిఅ అహారూ । అవధ సౌధ సత సరిస పహారూ ॥
ఛిను ఛిను ప్రభు పద కమల బిలోకీ । రహిహఉఁ ముదిత దివస జిమి కోకీ ॥ 2 ॥
బన దుఖ నాథ కహే బహుతేరే । భయ బిషాద పరితాప ఘనేరే ॥
ప్రభు బియోగ లవలేస సమానా । సబ మిలి హోహిం న కృపానిధానా ॥ 3 ॥
అస జియఁ జాని సుజాన సిరోమని । లేఇఅ సంగ మోహి ఛాడిఅ జని ॥
బినతీ బహుత కరౌం కా స్వామీ । కరునామయ ఉర అంతరజామీ ॥ 4 ॥

ఉదారహృదయములుగల వనదేవతలే నన్ను అత్తమామలవలె సంరక్షించెదరు. నా ప్రభువుప్రక్కన ఉన్నచో కుశకిసలయములే మన్మథతల్పములు. కందమూలఫలములే అమృతప్రాయభోజనపదార్థములు. వనపర్వతములన్నియును అయోధ్యారాజభవనములతో సమానము. ప్రతిక్షణము పతిదేవునిచరణకమలములను జూచుచు పగటివేళ చక్రవాకమువలె ఆనందించెదను. నాథా! వనములలో మిక్కిలి దుఃఖము, భయము, విషాదము, సంతాపములను అనుభవింపవలసి వచ్చునని మీరు తెలిపియుంటిరి. కాని దయానిధీ! ఇవి అన్నియును కలిసిగూడ భర్తృవిరహదుఃఖముతో లేశమాత్రమైనను సమానముగావు. ఓ సజ్జనశిరోమణీ! ఈ విషయములనన్నింటిని బాగుగా పరిశీలించి, నన్ను మీతోపాటు తీసికొనిపొండు. ఇక్కడ వదలివేయకుడు. స్వామీ! ఇంతకంటె ఎక్కువగా ఏమని ప్రార్థింపను? మీరు కరుణామయులు. సర్వప్రాణులహృదయములలో నివసించువారు. (చౌ॥ 1-4)

దో- రాఖిఅ అవధ జో అవధి లగి, రహత న జనిఅహిం ప్రాన।
దీనబంధు సుందర సుఖద, సీల సనేహ నిధాన॥ 66 ॥

ఓ దీనబంధూ! సుందరా! సుఖప్రదాతా! స్నేహసౌశీల్యనిధానా! మీ వనవాసకాలము వఱకు నన్ను ఇక్కడనే ఉంచి వెళ్లినచో మీరు లేకుండా నేను ఒక్కక్షణము గూడ బ్రతికి యుండజాలను. ఇది ముమ్మాటికిని నిజము. (దో॥ 66)

చౌ- మోహి మగ చలత న హోఇహి హారీ । ఛిను ఛిను చరన సరోజ నిహారీ ॥
సబహి భాఁతి పియ సేవా కరిహౌం । మారగ జనిత సకల శ్రమ హరిహౌం ॥ 1 ॥
పాయ పఖారి బైఠి తరు ఛాహీం । కరిహఉఁ బాఉ ముదిత మన మాహీం ॥
శ్రమ కన సహిత స్యామ తను దేఖేం । కహఁ దుఖ సమఉ ప్రానపతి పేఖేం ॥ 2 ॥

సమ మహి తృన తరుపల్లవ డాసీ । పాయ పలోటిహి సబ నిసి దాసీ ॥
బార బార మృదు మూరతి జోహీ । లాగిహి తాత బయారి న మోహీ ॥ 3 ॥
కో ప్రభు సఁగ మొహి చితవనిహారా । సింఘబధుహి జిమి ససక సిఆరా ॥
మైఁ సుకుమారి నాథ బన జోగూ । తుమ్హహి ఉచిత తప మో కహుఁ భోగూ ॥ 4 ॥

ప్రతిక్షణము మీపాదపద్మసందర్శనప్రభావమున వనములలో నాకు మార్గాయాసము ఏ మాత్రము కలుగదు. ప్రాణేశ్వరా! నేను పెక్కువిధముల మీకు సేవలొనర్చుచు, మీకు మార్గాయాసము లేకుండ మీ బడలికలను తీర్చెదను. శీతలవృక్షచ్ఛాయలయందు కూర్చుండి, మీచరణములను కడిగెదను. ప్రసన్నచిత్తముతో వీచెదను. స్వేదబిందువులతో శోభించు మీశ్యామసుందరశరీరమును చూచునప్పుడు దుఃఖములు నన్నెట్లు స్పృశించును? సమతలమైన నేలపై గడ్డితో, ఆకులతో శయ్యను ఏర్పఱచి, ఈ దాసి రాత్రియంతయు మీపాదసేవచేయును. మీకోమలమూర్తిని అనుక్షణము చూచుచున్నప్పుడు వేడిగాలులు నన్ను తాకనే తాకవు. నా స్వామి చెంతనుండగా నావైపు కన్నెత్తి చూడగల వారెవ్వరు? ఆడుసింహమువైపు కుందేళ్లు, నక్కలు చూడగలవా? నన్ను సుకుమారినిగా తెలిపి, ఇంటిలో (ఇచటనే) నన్ను వదలి, మీరు మాత్రమే వనములకు వెళ్లుచున్నారు. నన్ను విషయభోగములను అనుభవింపు మనుచు మీరు వనములలో తపస్సు చేయుటకై వెళ్లుచున్నట్లు తెల్పుచున్నారు- (చౌ॥ 1-4)

దో- ఐసెఉ బచన కఠోర సుని, జౌఁ న హృదఉ బిలగాన ।
తౌ ప్రభు బిషమ బియోగ దుఖ, సహిహహిఁ పావఁర ప్రాన ॥ 67 ॥

ఇట్టి కఠోర వచనములను వినియు నా గుండె పగులలేదనగా ఈ తుచ్ఛప్రాణములు మీ వియోగక్లేశములకుగూడ తట్టు కొనగలవు. (అర్థాత్ మీ వియోగమునకు నా ప్రాణములు నిలువనే నిలువవు.)''- (దో॥ 67)

చౌ- అస కహి సీయ బికల భఇ భారీ । బచన బియోగు న సకీ సఁభారీ ॥
దేఖి దసా రఘుపతి జియఁ జానా । హఠి రాఖేఁ నహిఁ రాఖిహి ప్రానా ॥ 1 ॥
కహెఉ కృపాల భానుకులనాథా । పరిహరి సోచు చలహు బన సాథా ॥
నహిఁ బిషాద కర అవసరు ఆజూ । బేగి కరహు బన గవన సమాజూ ॥ 2 ॥
కహి ప్రియ బచన ప్రియా సముఝాఈ । లగే మాతు పద ఆసిష పాఈ ॥
బేగి ప్రజా దుఖ మేటబ ఆఈ । జననీ నిఠుర బిసరి జని జాఈ ॥ 3 ॥
ఫిరిహి దసా బిధి బహురి కి మోరీ । దేఖిహఉఁ నయన మనోహర జోరీ ॥
సుదిన సుఘరీ తాత కబ హోఇహి । జననీ జిఅత బదన బిధు జోఇహి ॥ 4 ॥

ఈ విధముగా పలికి, సీతాదేవి అత్యంతము వ్యాకులచిత్త అయ్యెను. (శారీరక వియోగము కంటెను ముందు) ఆమెకు వియోగమను మాటయే సహింపరానిదయ్యెను. ఆమె స్థితిని జూచిన రఘునాథుడు'' ఆమెను ఇంటిలో (ఇచట)నే యుంచినచో ఆమె మరణము తథ్యము'' అని విశ్వసించెను. కావున దయాళువు, సూర్యవంశ ప్రభువు ఐన శ్రీరాముడు

ఇట్లు పలికెను. "ప్రియా! చింతింపకుము. నాతోపాటు విచ్చేయుము. దుఃఖింపనవసరములేదు. త్వరగా వనగమనమునకు సిద్ధము కమ్ము." ఇట్టి ప్రియవచనములతో శ్రీరామచంద్రుడు తనసీతను ఓదార్చెను. మఱల తల్లికి పాదాభివందనము చేసి, ఆమె ఆశీర్వాదములను పొందెను. అపుడు తల్లి వచించెను. "కుమారా! వెంటనే వెళ్లి నీప్రజలదుఃఖములను దూరముచేయుము. కఠినాత్మురాలైన ఈ తల్లిని మఱువకుము. విధాతా! నా అదృష్టము తిరిగివచ్చునా? చూడ ముచ్చటైన ఈ జంటను నేను మఱల చూడగలనా? నాయనా! చంద్రబింబమునుబోలు నీ మనోహర ముఖమును మఱల చూచుశుభక్షణములు నీ తల్లికి ఎప్పుడు లభించునో గదా? (చౌ॥ 1-4)

దో- బహురి బచ్ఛ కహి లాలు కహి, రఘుపతి రఘుబర తాత ।
కబహిఁ బొలాఇ లగాఇ హియఁ, హరషి నిరఖిహఉఁ గాత ॥ 68 ॥

"వత్సా! ముద్దులతనయా! రఘుపతీ! రఘువరా! అని పదే పదే పిలుచుచు నిన్ను నా హృదయమునకు హత్తుకొని, నీ వదనమును మఱల ఎప్పుడు చూడగలను?" (దో॥ 68)

చౌ- లఖి సనేహ కాతరి మహతారీ । బచను న ఆవ బికల భఇ భారీ ॥
రామ ప్రబోధు కీన్హ బిధి నానా । సముఉ సనేహు న జాఇ బఖానా ॥ 1 ॥
తబ జానకీ సాసు పగ లాగీ । సునిఅ మాయ మైఁ పరమ అభాగీ ॥
సేవా సమయ దైఅఁ బను దీన్హా । మోర మనోరథు సఫల న కీన్హా ॥ 2 ॥
తజబ ఛోభు జని ఛాడిఅ ఛోహూ । కరము కఠిన కఛు దోసు న మోహూ ॥
సునిసియ బచన సాసు అకులానీ । దసా కవని బిధి కహౌఁ బఖానీ ॥ 3 ॥
బారహిఁ బార లాఇ ఉర లీన్హీ । ధరి ధీరజు సిఖ ఆసిష దీన్హీ ॥
అచల హోఉ అహివాతు తుమ్హారా । జబ లగి గంగ జమున జల ధారా ॥ 4 ॥

ప్రేమ విహ్వలయై నోట మాటకూడ పలుకలేని తనతల్లిని జూచి, శ్రీరాముడు ఆమెను పెక్కురీతుల ఓదార్చెను. ఆ దృశ్యమును గాని, ఆ ప్రేమనుగాని వర్ణించుట అసాధ్యము. అపుడు జానకి అత్తగారిపాదములకు ప్రణమిల్లి పలికెను. "అమ్మా! నేను మిక్కిలి దురదృష్ట వంతురాలిని. మీకు సేవచేయవలసిన సమయమున విధాత నాకు వనవాసమును విధించెను. నా మనోరథము సఫలముకాలేదు. మీరు మీదుఃఖమును వీడుడు. కాని నాపైగల ప్రేమవాత్సల్యములను మఱువవలదు. కర్మగతి కఠినమైనది. నాదోషమేమియును లేదు." సీతాదేవివచనములకు కౌసల్య మిక్కిలి పరితపించెను. అప్పటి ఆమెస్థితిని తులసీదాసు వర్ణింపజాలడు. ఆమె మాటిమాటికిని సీతను అక్కున జేర్చుకొనుచు ధైర్యము వహించి, ఇట్లు పలికెను." గంగా యమునా నదులలో జలధారలు ఉన్నంత వఱకు నీ సౌభాగ్యము చెక్కుచెదరక నిలుచును." అని యాశీర్వదించెను. (చౌ॥ 1-4)

దో- సీతహి సాసు అసీస సిఖ, దీన్హి అనేక ప్రకార ।
చలీ నాఇ పద పదుమ సిరు, అతి హిత బారహిఁ బార ॥ 69 ॥

సీతాదేవికి కౌసల్య పెక్కు ఆశీర్వచనములను, ఉపదేశములను ఇచ్చెను. సీతాదేవి పదే పదే ఆమెకు పాదాభివందన మొనర్చి ఆమె ఆజ్ఞగైకొని వెళ్లెను. (దో॥ 69)

లక్ష్మణుని విన్నపము-అన్న ఆమోదము

చౌ- సమాచార జబ లఛిమన పాఏ । బ్యాకుల బిలఖ బదన ఉఠి ధాఏ ॥
కంప పులక తన నయన సనీరా । గహే చరన అతి ప్రేమ అధీరా ॥ 1 ॥
కహి న సకత కఛు చితవత ఠాఢే । మీను దీన జను జల తేఁ కాఢే ॥
సోచు హృదయఁ బిధి కా హోనిహారా । సబు సుఖు సుకృతు సిరాన హమారా ॥ 2 ॥
మో కహుఁ కాహ కహబ రఘునాథా । రఖిహహిఁ భవన కి లేహహిఁ సాథా ॥
రామ బిలోకి బంధు కర జోరేఁ । దేహ గేహ సబ సన తృను తోరేఁ ॥ 3 ॥
బోలే బచను రామ నయ నాగర । సీల సనేహ సరల సుఖ సాగర ॥
తాత ప్రేమ బస జని కదరాహూ । సముఝి హృదయఁ పరినామ ఉఛాహూ ॥ 4 ॥

లక్ష్మణునకు ఈ సమాచారము అంతయును తెలియగానే వ్యాకులమనస్కుడై విచారవదనుడై, పరుగుపరుగున అన్నకడకు వచ్చెను. శరీరము కంపించుచుండగా సజలనయనుడై, ప్రేమవిహ్వలుడై శ్రీరామునిచరణములను పట్టుకొనెను. లక్ష్మణుడేమియు మాట్లాడలేక పోయెను. కేవలము నిలబడి చూచుచుండెను. నీటిలో నుండి బయటికి తీయబడిన చేపవలె అతడు దీనముగా గిలగిలలాడుచుండెను. అతడు మానసికముగా విచారగ్రస్తుడై ఆందోళనపడసాగెను. "భగవంతుడా! ఏమి కానున్నది? మాసుఖము, పూర్వపుణ్యములు పూర్తియైనవా? శ్రీరామచంద్రుడు నాకేమి ఆజ్ఞనిచ్చును? నన్ను ఇంటియొద్దనే ఉంచునా? లేక వెంటదీసికొని పోవునా?" ఈ విధముగా లక్ష్మణుడు విచారవదనుడై దేహగేహపరివారముల యందు ఆసక్తిని, మమకారమును వదలి, చేతులు కట్టుకొని నిలబడియుండుట జూచి, నీతి శాస్త్రనిపుణుడు, స్నేహశీలసుఖసాగరుడైన శ్రీరాముడు ఇట్లు పలికెను. "నాయనా! ప్రేమాతిరేకమున నీవు అధైర్యమునకు లోనుకావలదు. నీవు ఇచ్చట ఉండుటవలన పరిణామము శుభమే అగునని ఎఱుంగుము. (చౌ॥ 1-4)

దో- మాతు పితా గురు స్వామి సిఖ, సిర ధరి కరహిఁ సుభాయఁ ।
లహేఉ లాభు తిన్హ జనమ కర, నతరు జనము జగ జాయఁ ॥ 70 ॥

సహజముగా తల్లిదండ్రుల హితోక్తులను, గురువుల ఉపదేశములను, ప్రభువుల ఆజ్ఞలను ఔదలదాల్చు వాని జన్మయే సార్థకము. అట్లు చేయని వానిజన్మనిరర్థకము. (దో॥ 70)

చౌ- అస జియఁ జాని సునహు సిఖ భాఈ । కరహు మాతు పితు పద సేవకాఈ ॥
భవన భరతు రిపుసూదను నాహీఁ । రాఉ బృద్ధ మమ దుఖు మన మాహీఁ ॥ 1 ॥
మైఁ బన జాఉఁ తుమ్హహి లేఇ సాథా । హోఇ సబహి బిధి అవధ అనాథా ॥
గురు పితు మాతు ప్రజా పరివారూ । సబ కహుఁ పరఇ దుసహ దుఖ భారూ ॥ 2 ॥
రహహు కరహు సబ కర పరితోషూ । నతరు తాత హోఇహి బడ దోషూ ॥
జాసు రాజ ప్రియ ప్రజా దుఖారీ । సో నృపు అవసి నరక అధికారీ ॥ 3 ॥

రహహు తాత అసి నీతి బిచారీ । సునత లఖను భఏ బ్యాకుల భారీ ॥
సిఅరేఁ బచన సూఖి గఏ కైసేఁ । పరసత తుహిన తామరసు జైసేఁ ॥ 4 ॥

"సోదరా! దీనిని మనసులో ఉంచుకొని, నాసూచనను పాటించి, తల్లిదండ్రులను సేవించుచు ఇక్కడనే యుండుము. భరతశత్రుఘ్నులును ఇంటలేరు. మహారాజుగారు వృద్ధులు, నాగుఱించి వారు చాల దుఃఖితులగుచున్నారు. ఇట్టిస్థితిలో నేను నిన్నుగూడ వనమునకు తీసికొని పోయినచో అయోధ్య అన్నివిధముల అనాథయగును. గురువుగారు, తల్లిదండ్రులు, ప్రజలు, పరివారము అందఱును దుర్భరమైన దుఃఖమును పొందెదరు. కావున నీవిచ్చటనే యుండి అందఱిని ఓదార్చి, సంతుష్టులను జేయుము. లేనిచో సోదరా! గొప్ప తప్పిదమే యగును. తనను ప్రేమించుప్రజలను దుఃఖములపాలుసేయురాజు నిశ్చయముగా నరకమునకే పోవును. కావున నాయనా! దీనిని నీ ధర్మముగా భావించి ఇచటనే యుండుము." లక్ష్మణుడు ఈ మాటలను విని, అత్యంత వ్యాకులుడాయెను. శ్రీరాముని అనునయ వచనములు చల్లనివేయైనను మంచు తాకిడికి కమలము వలె ఆవచనములలోని తీవ్రతకు లక్ష్మణుని ముఖము వాడిపోయెను. (చౌ॥ 1-4)

దో- ఉతరు న ఆవత ప్రేమబస, గహే చరన అకులాఇ ।
నాథ దాసు మైఁ స్వామి తుమ్హ, తజహు త కాహ బసాఇ ॥ 71 ॥

ప్రేమాధిక్యమున లక్ష్మణుడు సమాధానమియ్యలేక పోయెను. కాని ఎంతో వ్యాకులుడై శ్రీరాముని చరణములపై బడి పలికెను. "ప్రభూ! నేను సేవకుడను, మీరు నా ప్రభువులు. మీరే నన్ను త్యజించినచో నేనేమిజేయగలను? (దో॥ 71)

చౌ- దీన్హి మోహి సిఖ నీకి గోసాఈఁ । లాగి అగమ అపనీ కదరాఈఁ ॥
నరబర ధీర ధరమ ధుర ధారీ । నిగమ నీతి కహుఁ తే అధికారీ ॥ 1 ॥
మైఁ సిసు ప్రభు సనేహఁ ప్రతిపాలా । మందరు మేరు కి లేహిఁ మరాలా ॥
గుర పితు మాతు న జానఉఁ కాహూ । కహఉఁ సుభాఉ నాథ పతిఆహూ ॥ 2 ॥
జహఁ లగి జగత సనేహ సగాఈ । ప్రీతి ప్రతీతి నిగమ నిజు గాఈ ॥
మోరే సబఇ ఏక తుమ్హ స్వామీ । దీనబంధు ఉర అంతరజామీ ॥ 3 ॥
ధరమ నీతి ఉపదేసిఅ తాహీ । కీరతి భూతి సుగతి ప్రియ జాహీ ॥
మన క్రమ బచన చరన రత హోఈ । కృపాసింధు పరిహరిఅ కి సోఈ ॥ 4 ॥

స్వామీ! మీరు నాకు చాలా మంచిఉపదేశమునే ఇచ్చితిరి. కాని నేను దుర్బల హృదయుడనగుటవలన దానిని అనుసరించుట కష్టతరము. ధీరులు, ధర్మనిరతులు ఐన శ్రేష్ఠులు మాత్రమే వేద, నీతి శాస్త్ర ప్రబోధములకు అధికారులు. నేను ప్రభువులవారిప్రేమతో పెఱిగిన పసిబాలుడను. హంసయెప్పుడైనను మందరాచలమును, మేరుపర్వతమును ఎత్తగలదా? ప్రభూ! నిక్కము వచించుచున్నాను, విశ్వసింపుడు. మిమ్ము దప్ప తల్లిని, తండ్రిని, గురువును ఎవ్వరినీ

నేనెఱుగను. ఓ దీనబంధూ! అంతర్యామీ! వేదములు ప్రవచించిన స్నేహబంధములు, ప్రేమ, విశ్వాసము, అన్నియును ఈ జగత్తున నాకు మీరే. యశమును, ఐశ్వర్యమును, సద్గతిని కోరుకొను వానికి ధర్మమును నీతిశాస్త్రమును బోధింపవలెను. కాని, నాకు అవియేమియు వద్దు. ఓ కృపాసింధూ! మనోవాక్కర్మలచే మీయందనురక్తుడై యుండు వానిని త్యజింపదగునా? (చౌ॥ 1-4)

దో- కరునాసింధు సుబంధు కే, సుని మృదు బచన బినీత।
సముఝాఏ ఉర లాఇ ప్రభు, జాని సనేహఁ సభీత ॥ 72 ॥

కరుణాసింధువైన శ్రీరామచంద్రుడు తనసోదరునివినయపూర్వకకోమలవచనములను విని, ప్రేమాతిరేకముచే అతడు కలతచెందినాడని యెఱింగి, అతనిని హృదయమునకు హత్తుకొని, అనునయించెను. (దో॥ 72)

లక్ష్మణునకు సుమిత్రా మాత అనుజ్ఞ

చౌ- మాగహు బిదా మాతు సన జాఈ। ఆవహు బేగి చలహు బన భాఈ॥
ముదిత భఏ సుని రఘుబర బానీ। భయఉ లాభ బడ గఇ బడి హానీ ॥ 1 ॥
హరషిత హృదయఁ మాతు పహిఁ ఆఏ। మనహుఁ అంధ ఫిరి లోచన పాఏ॥
జాఇ జనని పగ నాయఉ మాథా। మను రఘునందన జానకి సాథా ॥ 2 ॥
పూఁఛే మాతు మలిన మన దేఖీ। లఖన కహీ సబ కథా బిసేషీ॥
గఈ సహమి సుని బచన కఠోరా। మృగీ దేఖి దవ జను చహు ఓరా ॥ 3 ॥
లఖన లఖేఉ భా అనరథ ఆజూ। ఎహిఁ సనేహ బస కరబ అకాజూ ॥
మాగత బిదా సభయ సకుచాహీఁ। జాఇ సంగ బిధి కహిహి కి నాహీఁ ॥ 4 ॥

(మఱియు పల్కెను) "సోదరా! నీవు వెళ్ళి తల్లిగారిఅనుజ్ఞను తీసికొని రమ్ము. త్వరగా వనములకు వెళ్లుదము." రఘునాథుని పల్కులను విని, లక్ష్మణుడు సంతసించెను. గొప్ప సంకటము తొలగి, ఎంతో లాభము చేకూరినట్లు అతడు హాయిని అనుభవించెను. అంధునకు చూపువచ్చినంత ఆనందముతో అతడు తల్లి సుమిత్రకడకు చేరెను. ఆమె పాదములకు ప్రణమిల్లెను. కాని అతని మనస్సు రఘుకులానందప్రదుడగు శ్రీరామునిపాదములమీదను, జగజ్జననియైన జానకీదేవిచరణకమలములయందును ఉండెను. చింతాకులుడైయున్న లక్ష్మణుని గాంచి సుమిత్ర కారణమడిగెను. లక్ష్మణుడు జరిగినకథనంతయును తెల్పెను. లక్ష్మణుడు తెల్పిన కఠోరమైన వనవాసవార్తను విని, అడవిలో నలువైపులా అగ్ని జ్వాలలనుజూచినలేడివలె ఆమె భయకంపిత యయ్యెను. వాత్సల్యకారణముగ తల్లి తనకోరికను కాదనుననియు, అనర్థము వాటిల్లుననియు లక్ష్మణుడు భావించెను. కనుక అనుజ్ఞనడుగుటకు వెనుకాడెను. మనస్సులో, "భగవంతుడా! వనములకు వెళ్లుచున్న శ్రీరాముని అనుసరించుటకు తల్లి అనుమతించునో లేదో?" అని ఆందోళన చెందెను. (చౌ॥ 1-4)

దో- సముఝి సుమిత్రాఀ రామ, సియ రూపు సుసీలు సుభాఉ ।
నృప సనేహు లఖి ధునెఉ సిరు, పాపిని దీన్హ కుదాఉ ॥ 73 ॥

సుమిత్రాదేవి శ్రీ సీతారాములరూపములను, సౌశీల్యములను, స్వభావములను తలంచుకొని, అట్లే రాజునకు వారిపై గల ప్రేమాను రాగములనుగూడ స్మరించి, తన తలబాదు కొనుచు "కైకేయి ఆయువు పట్టుపై పెద్ద దెబ్బ కొట్టినది" అని తలచెను. (దో॥ 73)

చౌ- ధీరజు ధరెఉ కుఅవసర జానీ । సహజ సుహృద బోలీ మృదు బానీ ॥
తాత తుమ్హారి మాతు బైదేహీ । పితా రాము సబ భాఁతి సనేహీ ॥ 1 ॥
అవధ తహాఁ జహఁ రామ నివాసూ । తహఁఇఁ దివసు జహఁ భాను ప్రకాసూ ॥
జౌఀ పై సీయ రాము బన జాహీఀ । అవధ తుమ్హార కాజు కఛు నాహీఀ ॥ 2 ॥
గుర పితు మాతు బంధు సుర సాఈఀ । సెఇఅహిఀ సకల ప్రాన కీ నాఈఀ ॥
రాము ప్రానప్రియ జీవన జీ కే । స్వారథ రహిత సఖా సబహీ కే ॥ 3 ॥
పూజనీయ ప్రియ పరమ జహాఁ తేఀ । సబ మానిఅహిఀ రామ కే నాతేఀ ॥
అస జియఀ జాని సంగ బన జాహూ । లేహు తాత జగ జీవన లాహూ ॥ 4 ॥

సహజముగా మంచిహృదయముగలదియగుటచే సుమిత్ర అది శోకమునకు తగిన సమయముగాదని గ్రహించి, ధైర్యము వహించి, మృదువచనములతో ఇట్లనెను. "నాయనా! వైదేహియే నీకు తల్లి, ప్రేమ స్వరూపుడైన శ్రీరాముడే నీకు తండ్రి, రాముడున్నచోటే అయోధ్య, సూర్యుడు వెలుగొందుచున్న సమయమే పగలు. నిజముగా సీతారాములు వనవాసమునకు పోవుచున్నచో నీకు అయోధ్యతో పనియేలేదు. గురువు, తల్లిదండ్రులు, సోదరుడు, దేవతలు, ప్రభువు- వీరందఱిని ప్రాణతుల్యముగా భావించి సేవింపవలెను. కాని శ్రీరామచంద్రుడు ప్రాణములకంటెను ప్రీతిపాత్రుడు. అందఱికిని ఆత్మయైనవాడు, నిఃస్వార్థ మిత్రుడు, శ్రీరామునియెడ భక్తిశ్రద్ధలుగలవారే ఈ ప్రపంచమున అందఱికిని పూజ్యులు, పరమప్రియులు.[1] దీనిని మనసులో నిలుపుకొని, అన్నతో నీవును వనములకు వెళ్లుము. ఈ జగత్తులో నీజన్మను సార్థక మొనర్చుకొనుము. (చౌ॥ 1-4)

దో- భూరి భాగ భాజను భయహు, మోహి సమేత బలి జాఉఀ ।
జౌఀ తుమ్హారేఀ మన ఛాడి ఛలు కీన్హ రామ పద ఠాఉఀ ॥ 74 ॥

"కుమారా! నీ చిత్తము సర్వదా శ్రీరాముని చరణములకు నెలవు అగుటవలన నీవు ఎంతో భాగ్యశాలివి. నీకు తల్లినగుటవలన నేనును మిక్కిలి అదృష్టవంతురాలను. నీ రామభక్తికి నివాళులర్పించుచున్నాను. (దో॥ 74)

---

1. రామభక్తి సామ్రాజ్యము ఏ మానవులకబ్బెనో మనసా!
ఆమానవుల సందర్శన మత్యంత బ్రహ్మానందమే ॥ రామ ॥ (త్యాగరాజ)

చౌ- పుత్రవతీ జుబతీ జగ సోఈ । రఘుపతి భగతు జాసు సుతు హోఈ ॥
నతరు బాఁఝ భలి బాది బిఆనీ । రామ బిముఖ సుత తేఁ హిత జానీ ॥ 1 ॥
తుమ్హారెహిఁ భాగ రాము బన జాహీఁ । దూసర హేతు తాత కఛు నాహీఁ ॥
సకల సుకృత కర బడ ఫలు ఏహూ । రామ సీయ పద సహజ సనేహూ ॥ 2 ॥
రాగు రోషు ఇరిషా మదు మోహూ । జని సపనెహుఁ ఇన్హ కే బస హోహూ ॥
సకల ప్రకార బికార బిహాఈ । మన క్రమ బచన కరెహు సెవకాఈ ॥ 3 ॥
తుమ్హ కహుఁ బన సబ భాఁతి సుపాసూ । సఁగ పితు మాతు రాము సియ జాసూ ॥
జెహిఁ న రాము బన లహహిఁ కలేసూ । సుత సోఇ కరెహు ఇహఇ ఉపదేసూ ॥ 4 ॥

శ్రీరఘునాథునకు భక్తుడైనపుత్రునిగన్న స్త్రీయే నిజముగా పుత్రవతి. రామునకు విరోధియైన పుత్రునిగనుటకంటెను గొడ్రాలుగానుండుటయే మేలు. పశువువలె అట్టి వానికి జన్మనిచ్చుట వ్యర్థము. శ్రీరాముడు వనములకు వెళ్లుట నీ అదృష్ట ఫలమే. వేఱే కారణము లేనే లేదు. నాయనా! శ్రీ సీతారాములపాదపద్మములపై నిసర్గమైన ప్రేమయుండుట పురాకృత సుకృత ఫలమే. రాగము, రోషము, ఈర్ష్య, మదము, మోహము- వీటికి స్వప్నములో గూడ వశము కారాదు. అన్ని రకముల వికారములను త్యజించి, మనోవాక్కర్మలచే సీతారాములను సేవింపుము. వారు నీకు తల్లిదండ్రులుగా ఉన్నప్పుడు వనములోనే నీకు సుఖశాంతులు లభించును. పుత్రా! శ్రీరామునికి క్లేశములు కలుగకుండా నీవు మెలగవలెను. ఇదియే నా ఉపదేశము. (చౌ॥ 1-4)

ఛం- ఉపదేసు యహు జెహిఁ తాత తుమ్హారే రామ సియ సుఖ పావహీఁ ।
పితు మాతు ప్రియ పరివార పుర సుఖ సురతి బన బిసరావహీఁ ॥
తులసీ ప్రభుహి సిఖ దేఇ ఆయసు దీన్హ పుని ఆసిష దఈ ।
రతి హోఉ అబిరల అమల సియ రఘుబీర పద నిత నిత నఈ ॥

నాయనా! నీవు తోడుగా ఉండుటవలన సీతారాములు సుఖముగా ఉండవలెను. వారు తల్లిదండ్రులను, ప్రియపరివారమును, నగరసుఖములను మఱచి పోవలెను. ఇదియే నా ఉపదేశము.'' తులసీదాసు చెప్పుచున్నాడు ఈ విధముగా సుమిత్రాదేవి మన లక్ష్మణస్వామికి ఉపదేశించి, వనవాసగమనమునకు అతనిని అనుమతించెను. "శ్రీ సీతారాములచరణములపై నీ విశుద్ధ ప్రగాఢప్రేమ నిత్యనూతనముగా ఉండుగాక'' అని దీవించెను. (ఛం)

సో- మాతు చరన సిరు నాఇ, చలే తురత సంకిత హృదయఁ ।
బాగుర బిషమ తోరాఇ, మనహుఁ భాగ మృగు భాగ బస ॥ 75 ॥

లక్ష్మణుడు మాతృపదములకు మోకరిల్లి, భాగ్యవశమున వలనుండి తప్పించు కొనిన జింకవలె భయపడుచు వెళ్లెను. (మఱియేమి విఘ్నము వచ్చిపడునోయని భయము.) (సో॥ 75)

చౌ- గఏ లఖను జహఁ జానకినాథూ । భే మన ముదిత పాఇ ప్రియ సాథూ ॥
బంది రామ సియ చరన సుహాఏ । చలే సంగ నృపమందిర ఆఏ ॥ 1 ॥

కహహిఁ పరసపర పుర నర నారీ । భలి బనాఇ బిధి బాత బిగారీ ॥
తన కృస మన దుఖు బదన మలీనే । బికల మనహుఁ మాఖీ మధు ఛీనే ॥ 2 ॥
కర మీజహిఁ సిరు ధుని పఛితాహీఁ । జను బిను పంఖ బిగహ అకులాహీఁ ॥
భఇ బడి భీర భూప దరబారా । బరని న జాఇ బిషాదు అపారా ॥ 3 ॥
సచివఁ ఉఠాఇ రాఉ బైఠారే । కహి ప్రియ బచన రాము పగు ధారే ॥
సియ సమేత దోఉ తనయ నిహారీ । బ్యాకుల భయఉ భూమిపతి భారీ ॥ 4 ॥

పిమ్మట లక్ష్మణుడు మిక్కిలి ప్రసన్న చిత్తుడై, శ్రీరామునికడకు వెళ్లెను. సీతారాములకు నమస్కరించి, వారితోగూడ రాజప్రాసాదమునకు నడిచెను. "బాగుగా ఆలోచించి నిర్ణయించిన కార్యమును విధాత యెట్లు భంగపఱచెను?" అని నగరవాసులందఱును తమలో తాము చర్చించు కొనుచుండిరి. వారి శరీరములు కృశించెను. మనస్సులు దుఃఖభరితములాయెను, ముఖములు వాడిపోయెను. తేనెపట్టులోని తేనెను తొలగింపగా బాధపడు తేనెటీగలవలె వారందఱును వ్యాకులచిత్తులైరి. ఱెక్కలుతెగినపక్షులవలె కలవరపాటునకు గురియైరి, చేతులు పిసుకుకొనుచుండిరి. తలలుబాదుకొనుచుండిరి. రాజభవనద్వారముకడ ప్రజలు గుమిగూడిరి. 'శ్రీరామచంద్రుడు విచ్చేసినాడు' అని పల్కుచు మంత్రి రాజుగారిని లేపి కూర్చుండ బెట్టెను. సీతా, లక్ష్మణ సహితుడై శ్రీరాముడు వనవాసమునకు సిద్ధమగుట జూచి, రాజు మిక్కిలి శోకాకులుడయ్యెను. (చౌ॥ 1-4)

దో- సీయ సహిత సుత సుభగ దోఉ, దేఖి దేఖి అకులాఇ ।
బారహిఁ బార సనేహ బస, రాఉ లేఇ ఉర లాఇ ॥ 76 ॥

సుకుమారియైన జానకిని, రామలక్ష్మణులను రాజు పరికించి, పరికించి చూచెను. అతడు కుమారులనిద్దఱిని ప్రేమతో పిచ్చిగా తనహృదయమునకు హత్తుకొనెను. (దో॥ 76)

చౌ- సకఇ న బోలి బికల నరనాహూ । సోక జనిత ఉర దారున దాహూ ॥
నాఇ సీసు పద అతి అనురాగా । ఉఠి రఘుబీర బిదా తబ మాగా ॥ 1 ॥
పితు అసీస ఆయసు మోహి దీజై । హరష సమయ బిసమఉ కత కీజై ॥
తాత కిఏఁ ప్రియ ప్రేమ ప్రమాదూ । జసు జగ జాఇ హోఇ అపబాదూ ॥ 2 ॥
సుని సనేహ బస ఉఠి నరనాహాఁ । బైఠారే రఘుపతి గహి బాహాఁ ॥
సునహు తాత తుమ్హ కహుఁ ముని కహహీఁ । రాము చరాచర నాయక అహహీఁ ॥ 3 ॥
సుభ అరు అసుభ కరమ అనుహారీ । ఈసు దేఇ ఫలు హృదయఁ బిచారీ ॥
కరఇ జో కరమ పావ ఫల సోఈ । నిగమ నీతి అసి కహ సబు కోఈ ॥ 4 ॥

మిక్కిలి శోకగ్రస్తుడగుటచే రాజు ఏమియు మాట్లాడలేక పోయెను. శ్రీరామచంద్రుడు ప్రేమతో రాజుగారిపాదములకు ప్రణమిల్లి, అనుజ్ఞను అర్థించెను. "నాయనగారూ! నన్ను ఆశీర్వదించి, ఆజ్ఞయిండు. హర్షింపవలసిన సమయమున మీరెందులకు దుఃఖించెదరు? తండ్రీ! ప్రియమైన వస్తువునెడగల వ్యామోహముతో కర్తవ్యము విస్మరించినచో కీర్తి దెబ్బతినును. నిందలుకల్గును." ఈ మాటలకు మహారాజు ప్రేమతో లేచి, రఘునాథుని స్వయముగా కూర్చుండ బెట్టి, పలికెను. "కుమారా! వినుము. శ్రీరాముడు సకల చరాచర ప్రాణికోటికిని ప్రభువని నిన్ను

గూర్చి మునులు పల్కుచుందురు. శుభాశుభకర్మలను పరిశీలించి, విధాత వాటిఫలితములను ప్రసాదించును. చేసిన కర్మలకు ఫలితములను అనుభవించుట అనివార్యము. (అవశ్యం అనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్) ఇదియే సర్వసమ్మతమైన వేదనీతి. (చౌ॥ 1-4)

దో- ఔరు కరై అపరాధు కొఉ, ఔర పావ ఫల భోగు।
అతి బిచిత్ర భగవంత గతి, కో జగ జానై జోగు ॥ 77 ॥

కాని విధివైపరీత్యమున ఈ సమయమున అపరాధము ఒకరిది కాగా దాని ఫలితమును వేఱొకరు అనుభవించుచున్నారు. భగవంతునిలీలలు విచిత్రములైనవి. ప్రపంచమున వాటిని ఎవ్వరును తెలిసికొన జాలరు.” (దో॥ 77)

చౌ- రాయఁ రామ రాఖన హిత లాగీ। బహుత ఉపాయ కిఏ ఛలు త్యాగీ ॥
లఖీ రామ రుఖ రహత న జానే। ధరమ ధురంధర ధీర సయానే ॥ 1 ॥
తబ నృప సీయ లాఇ ఉర లీన్హీ। అతి హిత బహుత భాంతి సిఖ దీన్హీ ॥
కహి బన కే దుఖ దుసహ సునాఏ। సాసు ససుర పితు సుఖ సముఝాఏ ॥ 2 ॥
సియ మను రామ చరన అనురాగా। ఘరు న సుగము బను బిషము న లాగా ॥
ఔరఉ సబహిఁ సీయ సముఝాఈ। కహి కహి బిపిన బిపతి అధికాఈ ॥ 3 ॥
సచివ నారి గుర నారి సయానీ। సహిత సనేహ కహహిఁ మృదు బానీ ॥
తుమ్హ కహుఁ తౌ న దీన్హ బనబాసూ। కరహు జో కహహిఁ ససుర గుర సాసూ ॥ 4 ॥

శ్రీరాముని ఆపుటకు దశరథుడు నిండు మనస్సుతో అనేకవిధముల ప్రయత్నించెను. కాని శ్రీరాముడు ధర్మనిరతుడు, ధీరుడు, బుద్ధిమంతుడు అనియు, తాను ఎంతగా ప్రయత్నించినను అతడు తనదృఢనిశ్చయమును మార్చుకొనడనియు తెలిసికొని, రాజు సీతాదేవిని దగ్గఱకుదీసికొని ఆమెకు పెక్కురీతుల బోధించెను. వనవాసక్లేశములనుగూర్చియు, అత్తమామలకును, తల్లిదండ్రులకును సేవలు చేయుటలోగల సుఖములను గూర్చియు తెలిపెను. కాని సీతాదేవిమనస్సు శ్రీరామునిచరణములమీదనే యుండెను. కావున గృహవాసము సుఖమని గాని, వనవాసము కష్టమనిగాని ఆమె భావింప లేదు. ఇతరులును వనవాస కష్టములనుగూర్చి మిక్కిలి భయావహముగా వర్ణించిరి. సుమంత్రుని భార్యయు, వసిష్ఠ మహర్షిభార్యయైన అరుంధతియు ఇంకను వివేకవతులైన కొందఱును మిక్కిలి ప్రేమతో మృదుమధురముగా ఆమెతో పల్కిరి. “రాజుగారు నిన్ను వనవాసము చేయుమని ఆదేశింపలేదు గదా! కావున నీ అత్తమామలు, గురువు ఆజ్ఞాపించినట్లు చేయుము.” (చౌ॥ 1-4)

దో- సిఖ సీతలి హిత మధుర మృదు, సుని సీతహి న సోహాని।
సరద చంద చందిని లగత, జను చకఈ అకులాని ॥ 78 ॥

హితకరములైన ఈ చల్లనిమధురవచనములు సీతాదేవికి ఏ మాత్రమూ రుచింపలేదు. శరదృతువునందలి చంద్రుని వెన్నెలలకు చక్రవాకమువలె ఆమె వ్యాకులత నొందెను. (దో॥ 78)

చౌ- సీయ సకుచ బస ఉతరు న దేఈ । సో సుని తమకి ఉఠీ కైకేఈ ॥
ముని పట భూషన భాజన ఆనీ । ఆగేం ధరి బోలీ మృదు బానీ ॥ 1 ॥
నృపహి ప్రానప్రియ తుమ్హ రఘుబీరా । సీల సనేహ న ఛాడిహి భీరా ॥
సుకృతు సుజసు పరలోకు నసాఊ । తుమ్హహి జాన బన కహిహి న కాఊ ॥ 2 ॥
అస బిచారి సోఇ కరహు జో భావా । రామ జనని సిఖ సుని సుఖు పావా ॥
భూపహి బచన బానసమ లాగే । కరహిం న ప్రాన పయాన అభాగే ॥ 3 ॥
లోగ బికల మురుఛిత నరనాహూ । కాహ కరిఅ కఛు సూఝ న కాహూ ॥
రాము తురత ముని బేషు బనాఈ । చలే జనక జననిహి సిరు నాఈ ॥ 4 ॥

సంకోచవశమున సీతాదేవి సమాధానమును చెప్పలేదు. ఇది చూచి, కైకేయి తమకముతో వనవాసమునకు తగిన వల్కలములను ఆభరణములను, పాత్రలను తెచ్చి, శ్రీరాముని ముందుంచి, మృదువుగా ఇట్లు పలికెను. "ఓ రామా! నీవు రాజుగారికి ప్రాణసమానుడవు. ప్రేమ వశమున దుర్బలహృదయుడైన రాజు స్నేహశీలములను విడిచిపెట్టలేరు. రాజుగారు తన యశమును, పుణ్యమును, పరలోకసౌఖ్యములనుసైతము వదలుకొందురు. నిన్ను మాత్రము వనములకు పోనియ్యరు. ఈ విషయమును బాగుగా యోచించి, నీకు యుక్తమైన దానిని ఆచరింపుము." కైకేయిమాతఉపదేశవచనములకు శ్రీరాముడు సంతసించెను. మహారాజునకు ఈ మాటలు ములుకులవలె గ్రుచ్చుకొనెను. "నా ప్రాణములింకను ఏలనిలిచియున్నవి?" అనినుడువుచు రాజు మూర్ఛితుడాయెను. ప్రజలు వికలులైరి. ఏమి చేయుటకును వారికి తోచదాయెను. శ్రీరామచంద్రుడు వెంటనే మునివేషము దాల్చి తల్లిదండ్రులకు నమస్కరించి ముందునకు సాగెను. (చౌ॥ 1-4)

శ్రీ సీతారామలక్ష్మణుల వనగమనము

దో- సజి బన సాజు సమాజు సబు, బనితా బంధు సమేత ।
బంది బిప్ర గుర చరన ప్రభు, చలే కరి సబహి అచేత ॥ 79 ॥

వనవాసమునకు అవసరములగు వస్తువులను గైకొని, సీతాలక్ష్మణసహితుడై శ్రీరాముడు బ్రాహ్మణులకును, వసిష్ఠునకును ప్రణమిల్లెను. వనములకు బయలుదేఱుచున్న రాముని జూచి, అందఱును అచేతనులైరి. (దో॥ 79)

చౌ- నికసి బసిష్ఠ ద్వార భఏ ఠాఢే । దేఖే లోగ బిరహ దవ దాఢే ॥
కహి ప్రియ బచన సకల సముఝాఏ । బిప్ర బృంద రఘుబీర బొలాఏ ॥ 1 ॥
గుర సన కహి బరషాసన దీన్హే । ఆదర దాన బినయ బస కీన్హే ॥
జాచక దాన మాన సంతోషే । మీత పునీత ప్రేమ పరితోషే ॥ 2 ॥
దాసీం దాస బొలాఇ బహోరీ । గురహి సౌంపి బోలే కర జోరీ ॥
సబ కై సార సంభార గోసాఈం । కరబి జనక జననీ కీ నాఈం ॥ 3 ॥

బారహిం బార జోరి జుగ పానీ । కహత రాము సబ సన మృదు బానీ ॥
సోఇ సబ భాంతి మోర హితకారీ । జెహి తేం రహై భుఆల సుఖారీ ॥ 4 ॥

అక్కడినుండి బయలుదేఱి, వారు వసిష్ఠునినివాసమునకు చేరిరి. అక్కడనూ ప్రజలెల్లరు గుమిగూడి, రామునియెడబాటునకు తట్టుకొనలేక విరహాగ్నికి విలవిలలాడు చుండుటను వారు చూచిరి. రఘురాముడు తన ప్రియ వచనములతో వారిని ఓదార్చి, బ్రాహ్మణులను పిలిపించెను. వారికి సంవత్సర గ్రాసమును ఇప్పింపవలసినదిగా, అతడు వసిష్ఠుని ప్రార్థించెను, ఆదరముతో దానములతో వినయముతో వారి మనస్సులను ఆనందింపజేసెను. పిదప దానసమ్మానములతో అర్థులను సంతోషపఱచెను. మిత్రులను తన ప్రేమతో సంతుష్టులను గావించెను. పిమ్మట దాసదాసీలను పిలిపించి, వారిని గురువునకు అప్పగించి, చేతులు జోడించి, "స్వామీ! మీరు తల్లిదండ్రులవలె వీరిని కాపాడుడు." అని ప్రార్థించెను. అచటనున్న ప్రతివ్యక్తికిని నమస్కరించి, మృదుమధురముగా పలికెను. "రాజుగారిని ఆనందపఱచువారే నాకు హితులు. (చౌ॥ 1-4)

దో- మాతు సకల మోరే బిరహం, జెహిం న హోహిం దుఖ దీన ।
సోఇ ఉపాఉ తుమ్హ కరెహు సబ, పుర జన పరమ ప్రబీన ॥ 80 ॥

పరమసహృదయులైన ఓ పౌరులారా! నాతల్లులకు నావియోగబాధ తెలియకుండ చేయుడు. (దో॥ 80)

చౌ- ఏహి బిధి రామ సబహి సముఝావా । గుర పద పదుమ హరషి సిరు నావా ॥
గనపతి గౌరి గిరీసు మనాఈ । చలే అసీస పాఇ రఘురాఈ ॥ 1 ॥
రామ చలత అతి భయఉ బిషాదూ । సుని న జాఇ పుర ఆరత నాదూ ॥
కుసగున లంక అవధ అతి సోకూ । హరష బిషాద బిబస సురలోకూ ॥ 2 ॥
గఇ మురుఛా తబ భూపతి జాగే । బోలి సుమంత్రు కహన అస లాగే ॥
రాము చలే బన ప్రాన న జాహీం । కెహి సుఖ లాగి రహత తన మాహీం ॥ 3 ॥
ఏహి తేం కవన బ్యథా బలవానా । జో దుఖు పాఇ తజహిం తను ప్రానా ॥
పుని ధరి ధీర కహఇ నరనాహూ । లై రథు సంగ సఖా తుమ్హ జాహూ ॥ 4 ॥

ఈ విధముగా శ్రీరాముడు పురప్రముఖులందఱికిని నచ్చజెప్పి, గురువుగారి పాదపద్మములకు సాదరముగా ప్రణమిల్లి, గణేశుని, గౌరీదేవిని, పరమేశ్వరుని ధ్యానించి, వారి ఆశీర్వాదములతో బయలుదేఱెను. శ్రీరాముడు బయలుదేఱువేళ నగరమంతయును విషాదముతో ఆర్తనాదములతో నిండిపోయెను. లంకలో అపశకునములు పొడసూపెను. అయోధ్య శోకవిహ్వలమాయెను. దేవలోకము హర్షశోకసమ్మిళితమాయెను. మూర్ఛనుండి స్పృహలోనికి వచ్చిన రాజు సుమంత్రుని బిలిచి, యిట్లు పలికెను. "శ్రీరాముడు వనములకు పోయినను నా ప్రాణములుమాత్రము పోకున్నవి. ఏ సుఖము నాసించి, అవి ఈ శరీరమును అంటిపెట్టుకొనియున్నవో తెలియుట లేదు. దుఃఖమునకు గురియైగూడ ఈ ప్రాణములు పోవుటలేదు. ఇంతకంటెను వ్యథ ఏముండును?" మఱల ధైర్యమును దెచ్చుకొని రాజు ఇట్లు పలికెను. "మిత్రమా! నీవు రథమును దీసికొని రామునితో వెళ్లుము. (చౌ॥ 1-4)

దో- సుఠి సుకుమార కుమార దోఉ, జనకసుతా సుకుమారి ।
రథ చఢాఇ దేఖరాఇ బను, ఫిరెహు గఏం దిన చారి ॥ 81 ॥

రాజకుమారులిద్దఱును, జానకియు మిక్కిలి సుకుమారులు. వారిని రథముపై ఎక్కించుకొని, వనమును చూపి, నాలుగుదినములలో తిరిగిరమ్ము. (దో॥ 81)

చౌ- జౌం నహిం ఫిరహిం ధీర దోఉ భాఈ । సత్యసంధ దృఢవ్రత రఘురాఈ ॥
తౌ తుమ్హ బినయ కరెహు కర జోరీ । ఫేరిఅ ప్రభు మిథిలేసకిసోరీ ॥ 1 ॥
జబ సియ కానన దేఖి డెరాఈ । కహెహు మోరి సిఖ అవసరు పాఈ ॥
సాసు ససుర అస కహెఉ సందేసూ । పుత్రి ఫిరిఅ బన బహుత కలేసూ ॥ 2 ॥
పితుగృహ కబహుం కబహుం ససురారీ । రహెహు జహాం రుచి హోఇ తుమ్హారీ ॥
ఏహి బిధి కరెహు ఉపాయ కదంబా । ఫిరఇ త హోఇ ప్రాన అవలంబా ॥ 3 ॥
నాహిం త మోర మరను పరినామా । కఛు న బసాఇ భఏం బిధి బామా ॥
అస కహి మురుఛి పరా మహి రాఊ । రాము లఖను సియ ఆని దెఖాఊ ॥ 4 ॥

రఘునాథుడు సత్యవ్రతుడు గావున సోదరులిద్దఱును 'మేము తిరిగిరాము' అని చెప్పినచో చేతులు జోడించి, 'దయచేసి జనకసుత నైనను అయోధ్యకు పంపుడు' అని ప్రార్థింపుము. సీతాదేవి అడవిదృశ్యములకు భయపడినప్పుడు దానిని అవకాశముగా తీసికొని, ఇట్లు నా సందేశమును వినిపింపుము. 'కుమారీ! నీ అత్తమామలసందేశమును అనుసరించి, ఈ భయంకరవనమునుండి మఱలిరమ్ము. నీవు తండ్రిగారి ఇంటిలోనైనను అత్తగారింటిలోనైనను నీయిష్టప్రకారము నీకు తోచినంతకాలము ఉండవచ్చును.' ఏవిధముగనైనను ఏ ఉపాయములతోడనైనను, ఆమెను అయోధ్యకు తోడ్కొనిరమ్ము. కనీసము సీతమ్మ వచ్చినను నాప్రాణములకు ఆలంబనముదొరకును. లేనిచో పర్యవసానము నా మరణమే. విధి వైపరీత్యమునకు ఎవ్వరును ఏమియు చేయజాలరు." అనియిట్లు పలికిన పిమ్మట "నాకు సీతారామలక్ష్మణులను తెచ్చిచూపుము." అని పల్కుచు దశరథ మహారాజు మూర్ఛితుడాయెను. (చౌ॥ 1-4)

దో- పాఇ రజాయసు నాఇ సిరు, రథు అతి బేగ బనాఇ।
గయఉ జహాం బాహెర నగర, సీయ సహిత దోఉ భాఇ॥ 82 ॥

రాజాజ్ఞను పొందిన సుమంత్రుడు ఆయనకు నమస్కరించి, వెంటనే వేగవంతములైన హయములనుబూన్చిన రథముపై నగరపుపొలిమేరలను చేరెను. అక్కడ సీతారామలక్ష్మణులుండిరి. (దో॥ 82)

చౌ- తబ సుమంత్ర నృప బచన సునాఏ । కరి బినతీ రథ రాము చఢాఏ ॥
చఢి రథ సీయ సహిత దోఉ భాఈ । చలే హృదయం అవధహి సిరు నాఈ ॥ 1 ॥
చలత రాము లఖి అవధ అనాథా । బికల లోగ సబ లాగే సాథా ॥
కృపాసింధు బహుబిధి సముఝావహిం । ఫిరహిం ప్రేమ బస పుని ఫిరి ఆవహిం ॥ 2 ॥
లాగతి అవధ భయావని భారీ । మానహుం కాలరాతి అంధిఆరీ ॥
ఘోర జంతు సమ పుర నర నారీ । డరపహిం ఏకహి ఏక నిహారీ ॥ 3 ॥
ఘర మసాన పరిజన జను భూతా । సుత హిత మీత మనహుం జమదూతా ॥
బాగన్హ బిటప బేలి కుమ్హిలాహీం । సరిత సరోవర దేఖి న జాహీం ॥ 4 ॥

పిదప సుమంత్రుడు శ్రీరామునకు రాజుగారిసందేశమును వినిపించి, రథమును అధిరోహింపుమని ప్రార్థించి, వారిని రథారూఢులుగా జేసెను. అంతట వారు అయోధ్యకు ప్రణమిల్లి, ముందునకుసాగిరి. శ్రీరామచంద్రుడు అయోధ్యను అనాథగా చేసిపోవుట చూచి, వ్యాకులురైన ప్రజలు వారిరథమువెంట పరుగులుదీసిరి. దయామూర్తియైన ఆ రామచంద్రుడు వారికి అనేకవిధముల నచ్చజెప్పి, తిరిగిపొండని పల్కెను. వారు కొంత దూరము అయోధ్యవైపునకునడచి ప్రేమవశమున మఱల శ్రీరాముని అనుసరింపసాగిరి. ఇప్పుడు అయోధ్యలో కాళరాత్రి వ్యాపించినట్లు భయానకవాతావరణము ఏర్పడెను. నగరములోని స్త్రీ పురుషులు ఒకరికిమఱియొకరు క్రూరమృగములుగా కన్పట్టుచుండిరి. వారిగృహములు శ్మశానములవలెను, అందున్నవారు భూతప్రేతములవలెను, మిత్రులు, పుత్రులు, హితైషులు యమదూతలవలెను కనబడసాగిరి. తోటలోని వృక్షములు, లతలు తేజోవిహీనములయ్యెను. నదులు, తటాకములు భయంకరముగా కన్పట్టుచుండెను. (చౌ॥ 1-4)

దో- హయ గయ కోటిన్హ కేలిమృగ, పురపసు చాతక మోర।
పిక రథాంగ సుక సారికా, సారస హంస చకోర ॥ 83 ॥

అసంఖ్యాకములైన ఏనుగులు, గుఱ్ఱములు, వినోదమునకై పెంచిన జింకలు, నగరములోని పశువులు, కోయిలలు, నెమళ్లు, చిలుకలు, గోర్వంకలు, మైనా పక్షులు, హంసలు, చకోర పక్షులు- (దో॥ 83)

చౌ- రామ బియోగ బికల సబ ఠాఢే । జహఁ తహఁ మనహుఁ చిత్ర లిఖి కాఢే ॥
నగరు సఫల బను గహబర భారీ । ఖగ మృగ బిపుల సకల నర నారీ ॥ 1 ॥
బిధి కైకఈ కిరాతిని కీన్హీ । జెహిఁ దవ దుసహ దసహుఁ దిసి దీన్హీ ॥
సహి న సకే రఘుబర బిరహాగీ । చలే లోగ సబ బ్యాకుల భాగీ ॥ 2 ॥
సబహిఁ బిచారు కీన్హ మన మాహీఁ । రామ లఖన సియ బిను సుఖు నాహీఁ ॥
జహాఁ రాము తహఁ సబుఇ సమాజూ । బిను రఘుబీర అవధ నహిఁ కాజూ ॥ 3 ॥
చలే సాథ అస మంత్రు దృఢాఈ । సుర దుర్లభ సుఖ సదన బిహాఈ ॥
రామ చరన పంకజ ప్రియ జిన్హహీ । బిషయ భోగ బస కరహిఁ కి తిన్హహీ ॥ 4 ॥

శ్రీరాముని యెడబాటునకు కలతచెంది కలవరపాటునకులోనై ఎక్కడివక్కడ చిత్రములోనిబొమ్మలవలె నిలిచిపోయినవి. ఇంతకుముందు నగరమంతయు ఫలవృక్షములతో నిండిన దట్టమైన వనము వలెనుండెను. అందలి స్త్రీపురుషులు, పశు పక్షులు సుఖసంపదలతో హాయిగా నుండిరి. కాని విధాత కైకేయి యనెడి కిరాత స్త్రీని సృష్టించెను. ఆమె ఈ వనమును కాల్చుటకు దశదిశల దుస్సహదావాగ్నులను ప్రజ్వలింపజేసెను. తత్ఫలితముగా ఏర్పడిన శ్రీరామచంద్రుని విరహాగ్నిని భరింపలేక అందఱును వ్యాకులురై పరుగులు దీసిరి. అందఱును తమ తమ మనస్సులలో ఒకే ఆలోచనను కలిగియుండిరి. "సీతారామ లక్ష్మణులు లేనిదే సుఖము లేదు. శ్రీరాముడున్నచోటనే సమాజము

సుఖముగా ఉండును. శ్రీరాముడు లేని అయోధ్యలో మాకేమి పని?''(1) ఇట్లు దృఢనిశ్చయము చేసికొని, వారు శ్రీరాముని అనుసరించిరి. దేవతలకుగూడ అసూయను గలిగించు సుఖశాంతులకు నెలవైన తమఇండ్లనుగూడ వదలి వేసిరి. శ్రీరాముని చరణకమలములను ప్రేమించు వారు విషయభోగములలో చిక్కుపడుదురా? (చౌ॥ 1-4)

దో- బాలక బృద్ధ బిహాఇ గృహఁ, లగే లోగ సబ సాథ।
తమసా తీర నివాసు కియ, ప్రథమ దివస రఘునాథ ॥ 84 ॥

బాలురను వృద్ధులను తమ ఇండ్లలో వదలి, నగర ప్రజలందఱును ఆయనను అనుసరించిరి. శ్రీ రఘురాముడు మొదటి దినమున తమసానదీతీరమున బసచేసెను. (దో॥ 84)

చౌ- రఘుపతి ప్రజా ప్రేమబస దేఖీ । సదయ హృదయఁ దుఖు భయఉ బిసేషీ ॥
కరునామయ రఘునాథ గొసాఁఈ । బేగి పాఇఅహిఁ పీర పరాఈ ॥ 1 ॥
కహి సప్రేమ మృదు బచన సుహాఏ । బహుబిధి రామ లోగ సముఝాఏ ॥
కిఏ ధరమ ఉపదేస ఘనేరే । లోగ ప్రేమ బస ఫిరహిఁ న ఫేరే ॥ 2 ॥
సీలు సనేహు ఛాడి నహిఁ జాఈ । అసమంజస బస భే రఘురాఈ ॥
లోగ సోగ శ్రమ బస గఏ సోఈ । కఛుక దేవమాయాఁ మతి మోఈ ॥ 3 ॥
జబహిఁ జామ జుగ జామిని బీతీ । రామ సచివ సన కహేఉ సప్రీతీ ॥
ఖోజ మారి రథు హాఁకహు తాతా । ఆన ఉపాయఁ బనిహి నహిఁ బాతా ॥ 4 ॥

ప్రేమ (భక్తి) పరవశులైన తనప్రజలను జూచి, దయాళువైన శ్రీరామునిహృదయము ద్రవించెను. శ్రీరామచంద్రప్రభువు కరుణామయుడు. ఇతరుల దుఃఖమును వెంటనే గ్రహించును. ప్రేమపూర్వకముగా కోమలమధురవచనములతో వారికి అనేకవిధముల నచ్చజెప్పెను. ధార్మికమైన ఉపదేశములనిచ్చెను. కాని ప్రేమవిహ్వలురైన వారు తిరిగి పోవుటకు సమ్మతింపలేదు. శ్రీరామచంద్రునియెడగల తమస్నేహశీలములను వారు విడువలేకపోయిరి. శ్రీరాముడు ఇట్టి ధర్మసంకటమున చిక్కుకొనెను. ఆ రాత్రి శోకశ్రమలకారణముగ ప్రజలందఱును నిద్రలో మునిగియుండిరి. దేవతల మాయవలన గూడ వారి బుద్ధి మోహములో పడిపోయెను. రాత్రి రెండు జాములు గడిచిన పిమ్మట శ్రీరామచంద్రుడు ప్రేమపూర్వకముగా సుమంత్రునితో ఇట్లు పలికెను. "తండ్రీ! రథమును ఇచ్చటి నుండియే మఱలించుకొనిపొండు. ఆ రథచక్రముల జాడలుగూడ ఎవ్వరికిని తెలియకుండునట్లు చూడుడు. ఆకారణమున రథము ఏ దిశకు వెళ్లినదియు ఎవ్వరును తెలిసికొన జాలరు. ఇంతకంటె గత్యంతరము లేదు. (చౌ॥ 1-4)

దో- రామ లఖన సియ జాన చఢి, సంభు చరన సిరు నాఇ।
సచివఁ చలాయఉ తురత రథు, ఇత ఉత ఖోజ దురాఇ ॥ 85 ॥

1. సీతమ్మ మాయమ్మ, శ్రీరాముడు మాకుతండ్రి ॥ సీతమ్మ ॥
వాతాత్మజ సౌమిత్రి వైన తేయరిపుమర్దన
ధాత భరతాదులు సోదరులు మాకు ఓ మనసా! ॥ సీతమ్మ ॥ (త్యాగరాజ)

శివుని ప్రార్థించి, సీతారామలక్ష్మణులు రథమును అధిరోహించిరి. మంత్రి వెంటనే రథమును అటునిటు త్రిప్పుచు జాడలు గుర్తుపట్టకుండునట్లు చేసెను. (దో॥ 85)

చౌ- జాగే సకల లోగ భఏఁ భోరూ । గే రఘునాథ భయఉ అతి సోరూ ॥
రథ కర ఖోజ కతహుఁ నహిఁ పావహిఁ । రామ రామ కహి చహు దిసి ధావహిఁ ॥ 1 ॥
మనహుఁ బారినిధి బూడ జహాజూ । భయఉ బికల బడ బనిక సమాజూ ॥
ఏకహి ఏక దేహిఁ ఉపదేసూ । తజే రామ హమ జాని కలేసూ ॥ 2 ॥
నిందహిఁ ఆపు సరాహహిఁ మీనా । ధిగ జీవను రఘుబీర బిహీనా ॥
జౌఁ పై ప్రియ బియోగు బిధి కీన్హా । తౌ కస మరను న మాగేఁ దీన్హా ॥ 3 ॥
ఏహి బిధి కరత ప్రలాప కలాపా । ఆఏ అవధ భరే పరితాపా ॥
బిషమ బియోగు న జాఇ బఖానా । అవధి ఆస సబ రాఖహిఁ ప్రానా ॥ 4 ॥

తెల్లవాఱినంతనే నిద్ర నుండి లేచి, సీతారామ లక్ష్మణులను గాంచక ప్రజలు గగ్గోలుపడి, 'రఘునాథుడు వెళ్లిపోయినాడు,' అని పలికిరి. రథచక్రపుజాడలు ఎచ్చటను గన్పింపలేదు. 'రామా! రామా!' అనుచు నలుదెసలకును పరుగెత్తిరి. సముద్రమున ఓడ మునిగినప్పుడు వికలురైనవ్యాపారులస్థితివలె ఆ ప్రజలస్థితి కనపడెను. 'మనము వనవాస క్లేశములకు తట్టుకొన లేమని భావించి, శ్రీరాముడు మనలను ఇచటనే వదలివెళ్లినాడు'- అనుచు వారు పరస్పరము చెప్పికొనసాగిరి. వారు తమనుతాము (అందఱును ఒక్కుమ్మడిగా నిద్రావశులైనందులకు) దూషించుకొనసాగిరి. శ్రీరాముని ఎడబాసి, జీవించుట వ్యర్థము. విధాత మనప్రియతమప్రభువును మననుండి వేఱుచేసి, అతడు మనకు మృత్యువును ఏల ప్రసాదింపలేదు?' అని ఒకరినొకరు ప్రశ్నించు కొనుచు, (నీటినుండి తీయగానే చనిపోవు) చేపల నెంతో పొగడిరి. ఇట్లు పరిపరి విధములుగా పరితపించుచు వారు అయోధ్యకు తిరిగి వచ్చిరి. వారి విరహబాధ వర్ణనాతీతము. శ్రీరాముడు వనవాసమునుండి తిరిగివచ్చునను ఆశతో వారు జీవించుచుండిరి. (చౌ॥ 1-4)

దో- రామ దరస హిత నేమ బ్రత, లగే కరన నర నారి ।
మనహుఁ కోక కోకీ కమల, దీన బిహీన తమారి ॥ 86 ॥

శ్రీరాముని పునరాగమనమునకై స్త్రీ పురుషులందఱును ఉపవాసాదివ్రతనియమములను పాటింపసాగిరి. సూర్యుడు లేనప్పుడు చక్రవాక పక్షులవలె, కమలముల భంగి, శ్రీరాముడు లేనందున వారు దీనావస్థకు గురియైరి. (దో॥ 86)

చౌ- సీతా సచివ సహిత దోఉ భాఈ । సృంగబేరపుర పహుఁచే జాఈ ॥
ఉతరే రామ దేవసరి దేఖీ । కీన్హ దండవత హరషు బిసేషీ ॥ 1 ॥
లఖన సచివఁ సియఁ కిఏ ప్రనామా । సబహి సహిత సుఖు పాయఉ రామా ॥
గంగ సకల ముద మంగల మూలా । సబ సుఖ కరని హరని సబ సూలా ॥ 2 ॥

కహి కహి కోటిక కథా ప్రసంగా । రాము బిలోకహిఁ గంగ తరంగా ॥
సచివహి అనుజహి ప్రియహి సునాఈ । బిబుధ నదీ మహిమా అధికాఈ ॥ 3 ॥
మజ్జను కీన్హ పంథశ్రమ గయఊ । సుచి జలు పిఅత ముదిత మన భయఊ ॥
సుమిరత జాహి మిటఇ శ్రమ భారూ । తెహి శ్రమ యహ లౌకిక బ్యవహారూ ॥ 4 ॥

సీతాదేవితోడను, మంత్రి తోడను సోదరులిద్దఱును శృంగబేరపురమునకు చేరిరి. అచట సురనదియైన గంగనుజూచి, శ్రీరాముడు రథమునుండి దిగి, సంతోషముతో జాహ్నవికి దండ ప్రణామములాచరించెను. లక్ష్మణుడును, సీతాదేవియు, సుమంత్రుడును గంగాదేవికి ప్రణమిల్లిరి. అందఱును అమితానందమును పొందిరి. భాగీరథి ఆనందస్వరూపిణి, సర్వమంగళములకును ఆలవాలము, సకల సుఖప్రదాయిని, సమస్త దుఃఖములను దూరము చేయునది. గంగాతరంగములను జూచుచు శ్రీరాముడు గంగానదీమహిమలనుగూర్చి పెక్కుకథలను సుమంత్రునకు లక్ష్మణునకు సీతాదేవికి చెప్పెను. తరువాత వారందఱును నదిలో స్నానములాచరించి, ప్రయాణపుబడలికలను దీర్చుకొనిరి. పవిత్రనదీతీర్థమును స్వీకరించుటచే వారిమనస్సులు ప్రసన్నములాయెను. శ్రీరామునినామశ్రవణమాత్రముననే సకలశ్రమలు దూరమగును. అట్టి ప్రభువు స్వచ్ఛందముగా మానవశరీరమును దాల్చి, లౌకిక శ్రమలకు గురియగుట ఆయన లీలావిలాసమే. (చౌ॥ 1-4)

దో- సుద్ధ సచ్చిదానందమయ, కంద భానుకుల కేతు ।
చరిత కరత నర అనుహరత, సంసృతి సాగర సేతు ॥ 87 ॥

శ్రీరామచంద్రుడు సత్త్వ రజస్తమో గుణములకతీతుడైన సచ్చిదానందవిగ్రహుడు. ఐనను అతడు సామాన్య మానవులవలె ప్రవర్తించుచుండెను. సూర్యవంశమునకే ఆయన అలంకారము. మానవులు భవసాగరమును దాటుటకు అతడొకసేతువు. (దో॥ 87)

శ్రీరామ గుహుల సమాగమము

చౌ- యహ సుధి గుహఁ నిషాద జబ పాఈ । ముదిత లిఏ ప్రియ బంధు బొలాఈ ॥
లిఏ ఫల మూల భేఁట భరి భారా । మిలన చలేఉ హియఁ హరషు అపారా ॥ 1 ॥
కరి దండవత భేఁట ధరి ఆగేఁ । ప్రభుహి బిలోకత అతి అనురాగేఁ ॥
సహజ సనేహ బిబస రఘురాఈ । పూఁఛీ కుసల నికట బైఠాఈ ॥ 2 ॥
నాథ కుసల పద పంకజ దేఖేఁ । భయఉఁ భాగభాజన జన లేఖేఁ ॥
దేవ ధరని ధను ధాము తుమ్హారా । మైఁ జను నీచు సహిత పరివారా ॥ 3 ॥
కృపా కరిఅ పుర ధారిఅ పాఊ । థాపిఅ జను సబు లోగు సిహాఊ ॥
కహేహు సత్య సబు సఖా సుజానా । మోహి దీన్హ పితు ఆయసు ఆనా ॥ 4 ॥

నిషాదరాజైన గుహునకు శ్రీరాముని ఆగమనవార్త తెలియగనే అతడు సంతోషముతో తనబంధుమిత్రులను బిలిచి, ఫలమూలాదిఉపాయనములను కావళ్లకు ఎత్తుకొని, శ్రీరాముని దర్శించుటకై అపారహర్షముతో వచ్చెను. కానుకలను ప్రభువుముందుంచి, ఆయనకు ప్రణామములను ఆచరించి, మిక్కిలి భక్తితో దర్శింపసాగెను. శ్రీరామచంద్రుడు అతని సహజ ప్రేమకు వశుడై, దగ్గరకు పిలిచి, కుశలమడిగెను. నిషాదరాజు పలికెను. "ప్రభూ! మీ చరణకమలముల దర్శనమే మా సర్వసుఖములకును మూలము. నేను మిక్కిలి భాగ్యశాలిని. ఈ నేల, సంపదలు, అన్నియు మీవే. నేను, నా పరివారము మీ సామాన్య సేవకులము. దయతో మానగరమునకు (శృంగబేర పురమునకు) విచ్చేసి, ఈ దాసునికీర్తిని ఇనుమడింపజేయుడు. అందఱును నా అదృష్టమును కొనియాడెదరు." శ్రీరామచంద్రుడు పలికెను. "ప్రియమిత్రమా! నీవు లెస్స పలికితివి. కాని తండ్రిగారు నాకొసంగిన ఆజ్ఞవేఱుగా ఉన్నది. (చౌ॥ 1-4)

దో- బరష చారిదస బాసు బన, ముని బ్రత బేషు అహారు।
గ్రామ బాసు నహిఁ ఉచిత సుని, గుహహి భయఉ దుఖు భారు ॥ 88 ॥

నేను మునివేషముతో కందమూలఫలములను భుజించుచు పదునాలుగు సంవత్సరములు వనములలో నివసింపవలెను. గ్రామములోనుండుట నాకు ఉచితముగాదు." ఈ మాటలకు గుహుడు మిగుల దుఃఖితుడాయెను. (దో॥ 88)

చౌ- రామ లఖన సియ రూప నిహారీ । కహహిఁ సప్రేమ గ్రామ నర నారీ ॥
తే పితు మాతు కహహు సఖి కైసే । జిన్హ పఠఏ బన బాలక ఐసే ॥ 1 ॥
ఏక కహహిఁ భల భూపతి కీన్హా । లోయన లాహు హమహి బిధి దీన్హా ॥
తబ నిషాదపతి ఉర అనుమానా । తరు సింసుపా మనోహర జానా ॥ 2 ॥
లై రఘునాథహి ఠాఉఁ దెఖావా । కహేఉ రామ సబ భాఁతి సుహావా ॥
పురజన కరి జోహారు ఘర ఆఏ । రఘుబర సంధ్యా కరన సిధాఏ ॥ 3 ॥
గుహఁ సఁవారి సాఁథరీ డసాఈ । కుస కిసలయమయ మృదుల సుహాఈ ॥
సుచి ఫల మూల మధుర మృదు జానీ । దోనా భరి భరి రాఖేసి పానీ ॥ 4 ॥

సీతారామలక్ష్మణులసౌందర్యమును జూచి ఆ గ్రామములోని స్త్రీపురుషులు మిక్కిలి సంబరపడి, ఇట్లు చర్చించుకొనిరి. "ఈ సుకుమారులైన బాలకులను అడవులకు పంపిన ఆ తల్లిదండ్రులెట్టివారు? వారిలో ఒకరు "రాజు చేసినది మంచిపనియే. ఈ నెపమున విధాత మనకు నేత్రానందమును గల్గించినాడు". అనిరి. శ్రీరామాదులు బసచేయుటకు నిషాదరాజు ఒక చక్కని శింశుపావృక్షచ్ఛాయలో ఏర్పాట్లు కావించెను. అతడు ఆ రఘువరునకు ఆ స్థానమును చూపెను. రామచంద్రుడు దానిని ఎంతో మెచ్చుకొనెను. నగరప్రజలు వారికి నమస్కరించి ఇండ్లకు చేరిరి. శ్రీరాముడు, సౌమిత్రియు సాయంసంధ్యోపాసన నిర్వర్తించుటకై వెళ్లిరి. గుహుడు మెత్తని చిగురుటాకులతో, కుశలతో చూడముచ్చటైన పరుపును సిద్ధముచేసి, స్వయముగా తీసికొని వచ్చి పఱచెను. నిర్మలమధురఫలములను, మూలములను దొన్నెలలో గొనివచ్చెను. నీటిని గూడ దొన్నెలలో తెచ్చెను. (చౌ॥ 1-4)

దో- సియ సుమంత్ర భ్రాతా సహిత, కంద మూల ఫల ఖాఇ।
సయన కీన్హ రఘుబంసమని, పాయ పలోటత భాఈ ॥ 89 ॥

శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, సుమంత్రుడు కందమూల ఫలములను ఆరగించిరి. పిదప రఘుకులమణి నిద్రింపగా లక్ష్మణుడు ఆయన పాదముల నొత్తెను. (దో॥ 89)

చౌ- ఉఠే లఖను ప్రబు సోవత జానీ । కహి సచివహి సోవన మృదు బానీ ॥
కఛుక దూరి సజి బాన సరాసన । జాగన లగే బైఠి బీరాసన ॥ 1 ॥
గుహఁ బొలాఇ పాహరూ ప్రతీతీ । ఠావఁ ఠావఁ రాఖే అతి ప్రీతీ ॥
ఆపు లఖన పహిఁ బైఠెఉ జాఈ । కటి భాథీ సర చాప చఢాఈ ॥ 2 ॥
సోవత ప్రభుహి నిహారి నిషాదూ । భయఉ ప్రేమబస హృదయఁ బిషాదూ ॥
తను పులకిత జలు లోచన బహఈ । బచన సప్రేమ లఖన సన కహఈ ॥ 3 ॥
భూపతి భవన సుభాయఁ సుహావా । సురపతి సదను న పటతర పావా ॥
మనిమయ రచిత చారు చౌబారే । జను రతిపతి నిజ హాథ సఁవారే ॥ 4 ॥

శ్రీరామచంద్ర ప్రభువు నిద్రింపగానే లక్ష్మణుడు సుమంత్రుని గూడ "నిద్రింపుము" అని చెప్పి, తాను ధనుర్బాణములను గైకొని, అల్లంతదూరమున వీరాసనమున కూర్చొని మేల్కొనియుండెను. గుహుడు విశ్వాసపాత్రులైన కాపలాదారులను వేర్వేఱు స్థలములలో నియమించి, తానును స్వయముగా అమ్ములపొదితోను, ధనుర్బాణములతోను లక్ష్మణుని ప్రక్కన కూర్చుండెను. ప్రభువు నిద్రించుటను జూచి, నిషాదరాజుహృదయము ప్రేమవశమున విషాదమునకు లోనయ్యెను. ఐనను శరీరము పులకితమాయెను. కన్నులు చెమర్చెను. లక్ష్మణునితో ప్రేమపూర్వకముగా ఇట్లు పలికెను. " దశరథ మహారాజు ప్రాసాదము సహజముగా మిక్కిలి అందముగా నుండును. దానికి ఇంద్రభవనముగూడ సాటిరాదు. మన్మథుడు స్వయముగా నిర్మించెనా? అనునట్లు ఆ ప్రాసాదము యొక్క పైగదులు (బాల్కనీలు) మణి ఖచితములైనవి. (చౌ॥ 1-4)

దో- సుచి సుబిచిత్ర సుభోగమయ, సుమన సుగంధ సుబాస ।
పలఁగ మంజు మనిదీప జహఁ, సబ బిధి సకల సుపాస ॥ 90 ॥

ఆ భవనములు పవిత్రములు. మధుర భోగపదార్థములతో నిండినవి. పూలసువాసనలతో గుబాళించునవి. చిత్రవిచిత్రములైన మెత్తని పాన్పులు మణిదీపములు, అనేక సౌకర్యములు గలవి. (దో॥ 90)

చౌ- బిబిధ బసన ఉపధాన తురాఈఁ । ఛీర ఫేన మృదు బిసద సుహాఈఁ ॥
తహఁ సియ రాము సయన నిసి కరహీఁ । నిజ ఛబి రతి మనోజ మదు హరహీఁ ॥ 1 ॥
తే సియ రాము సాథరీఁ సోఏ । శ్రమిత బసన బిను జాహిఁ న జోఏ ॥
మాతు పితా పరిజన పురబాసీ । సఖా సుసీల దాస అరు దాసీ ॥ 2 ॥
జోగవహిఁ జిన్హహి ప్రాన కీ నాఈఁ । మహి సోవత తెఇ రామ గొసాఈఁ ॥
పితా జనక జగ బిదిత ప్రభాఊ । ససుర సురేస సఖా రఘురాఊ ॥ 3 ॥

రామచందు పతి సో బైదేహీ । సోవత మహి బిధి బామ న కేహీ ॥
సియ రఘుబీర కి కానన జోగూ । కరమ ప్రధాన సత్య కహ లోగూ ॥ 4 ॥

పరుపులపై పరుచు వస్త్రములు దిండ్లు మొదలగునవి పాలమీగడలవలె స్వచ్ఛమై, సుందరమై, కోమలమై యుండును. అట్టి పరుపులపై అచ్చట నిద్రించుచుండెడివారు. అందచందములలో రతీమన్మథులను గూడ అధః కరించునట్టి సీతారాములు నేడు ఈ ఆకులలములతో ఏర్పఱచబడి వస్త్రములుగూడ లేని చాపపై అలసి సొలసి పరుండినారు. వారిని చూచుటకు గూడ బాధ వేయుచున్నది. వారిని తమ ప్రాణములతో సమానముగా చూచుకొను తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను, ప్రజలను, మిత్రులను, దాస, దాసీజనులను వదలి, ఈనాడు ఇచట నేలపై పరుండినారు. జగద్విఖ్యాతినందిన జనకునియంతటి మహారాజునకు కూతురై, ఇంద్ర సఖుడైన దశరథమహారాజునకు కోడలై, పురుషోత్తముడైన శ్రీరామచంద్రునకు పత్నియైన సీతాదేవి నేడు ఇక్కడ భూమిపై శయనించినది. "విధి బలీయమైనది. కర్మ ప్రభావము అధిగమింపరానిది" అని లోకులు పలుకుట నిజమే. సీతారాములు వనవాసమునకు అర్హులా? (చౌ॥ 1-4)

దో- కైకయనందిని మందమతి, కఠిన కుటిలపను కీన్హ ।
జెహిఁ రఘునందన జానకిహి, సుఖ అవసర దుఖు దీన్హ ॥ 91 ॥

నీచబుద్ధిగల కైకేయి తన కుటిలత్వమువలన సుఖింపవలసిన సమయమున సీతారాములను దుఃఖములపాలు చేసినది. (దో॥ 91)

చౌ- భఇ దినకర కుల బిటప కుఠారీ । కుమతి కీన్హ సబ బిస్వ దుఖారీ ॥
భయఉ బిషాదు నిషాదహి భారీ । రామ సీయ మహి సయన నిహారీ ॥ 1 ॥
బోలే లఖన మధుర మృదు బానీ । గ్యాన బిరాగ భగతి రస సానీ ॥
కాహు న కోఉ సుఖ దుఖ కర దాతా । నిజ కృత కరమ భోగ సబు భ్రాతా ॥ 2 ॥
జోగ బియోగ భోగ భల మందా । హిత అనహిత మధ్యమ భ్రమ ఫందా ॥
జనము మరను జహఁ లగి జగ జాలూ । సంపతి బిపతి కరము అరు కాలూ ॥ 3 ॥
ధరని ధాము ధను పుర పరివారూ । సరగు నరకు జహఁ లగి బ్యవహారూ ॥
దేఖిఅ సునిఅ గునిఅ మన మాహీఁ । మోహమూల పరమారథు నాహీఁ ॥ 4 ॥

కైకేయి సూర్యవంశమనెడి వృక్షమునకు ఒక గొడ్డలియైనది. ఆదుర్బుద్ధి ప్రపంచమునే దుఃఖమునముంచినది." సీతారాములు నేలపై పండుకొని యుండుట నిషాదరాజునకు మిక్కిలి విషాదమును కలిగించెను. అపుడు లక్ష్మణుడు జ్ఞానభక్తివైరాగ్యములతోగూడిన మృదుమధుర వచనములు పలికెను. "సోదరా! ఒకరి సుఖములకు గాని దుఃఖములకుగాని మఱియొక రెవ్వరును కారణముకాదు. ప్రతివ్యక్తియు తన కర్మఫలమును తానే అనుభవింపవలయును. సంయోగవియోగములు, సుఖదుఃఖానుభవములు శత్రుమిత్రోదాసీనులు- ఇవియన్నియును

భ్రమపాశములు. జననమరణములు, సంపదలు- ఆపదలు, కర్మలు, కాలములు- ఇవియన్నియును సంసారబంధములు. భూమి, ఇల్లు, ధనము, నగరము, పరివారములు, స్వర్గనరకములు మొదలగునవి, చూచినవి, వినినవి, మనస్సులో ఆలోచించినవి- ఇవియన్నియును అజ్ఞాన జనితములు. నిజముగా ఇవియెవ్వియును సత్యములుగావు. (చౌ॥ 1-4)

దో- సపనేఁ హోఇ భిఖారి నృపు, రంకు నాకపతి హోఇ।
జాగేఁ లాభు న హాని కఛు, తిమి ప్రపంచ జియఁ జోఇ॥ 92 ॥

ఒకవేళ బిచ్చగాడు స్వప్నములో రాజైనను లేదా ఇంద్రుడు దరిద్రుడైనను మేల్కొనిన పిదప వారికి లాభముగాని, నష్టముగాని ఉండదు. అట్లే దృశ్యప్రపంచవిషయమును మనము గ్రహింపవలెను. (దో॥ 92)

చౌ- అస బిచారి నహిఁ కీజిఅ రోసూ। కాహుహి బాది న దేఇఅ దోసూ॥
మోహ నిసాఁ సబు సోవనిహారా। దేఖిఅ సపన అనేక ప్రకారా॥ 1 ॥
ఏహిఁ జగ జామిని జాగహిఁ జోగీ। పరమారథీ ప్రపంచ బియోగీ॥
జానిఅ తబహిఁ జీవ జగ జాగా। జబ సబ విషయ బిలాస బిరాగా॥ 2 ॥
హోఇ బిబేకు మోహ భ్రమ భాగా। తబ రఘునాథ చరన అనురాగా॥
సఖా పరమ పరమారథు ఏహూ। మన క్రమ బచన రామ పద నేహూ॥ 3 ॥
రామ బ్రహ్మ పరమారథ రూపా। అబిగత అలఖ అనాది అనూపా॥
సకల బికార రహిత గతభేదా। కహి నిత నేతి నిరూపహిఁ బేదా॥ 4 ॥

ఇట్లాలోచించి, ఎవ్వరినీ కోపగించుటగాని, దోషారోపణ చేయుటగాని తగదు. అందఱును మోహమనెడి రాత్రిలో నిద్రించువారే. నిద్రించునపుడు అనేక విధములైన స్వప్నములు కలుగును. ఈ జగత్తనెడి రాత్రియందు యోగులు జాగరూకులైయుందురు. వారు పరమార్థమునందులీనమై దృశ్య ప్రపంచమునెడ విరక్తులయ్యెదరు. సంసారభోగవిలాసవస్తువులనుండి విరక్తుడైన వాడే నిజముగా మేల్కొనిన వాడని గ్రహింపవలెను. వివేకవంతుని నుండి మోహభ్రమలు పాఱిపోవును. అపుడు పారమార్థికసత్యజ్ఞానముచే శ్రీరఘునాథునిచరణములయందు ప్రేమ ఏర్పడును. మిత్రమా! మనో వాక్కర్మలచే శ్రీరాముని చరణములయందుగల ప్రేమయే పరమ పురుషార్థము. శ్రీరాముడు పరమార్థ స్వరూపుడైన బ్రహ్మ. అతడు అనిర్దేశ్య స్వరూపుడు, అగోచరుడు, ఆద్యంత రహితుడు, అనుపమసత్యస్వరూపుడు, అవికారుడు, భేద శూన్యుడు. వేదములు నేతి, నేతి యని పల్కుచు అతని స్వరూప నిరూపణమును చేయుచున్నవి. (చౌ॥ 1-4)

దో- భగత భూమి భూసుర సురభి, సుర హిత లాగి కృపాల।
కరత చరిత ధరి మనుజ తను, సునత మిటహిఁ జగ జాల॥ 93 ॥

కృపాళువైన శ్రీరాముడు భూగోబ్రాహ్మణదేవతాభక్త బృందముల దుఃఖనివారణకై మానవ శరీరము దాల్చి, లీలలు ప్రదర్శించు చుండును. ఆలీలావిశేషములను వినినంత మాత్రముననే భవబంధములు తొలగిపోవును." (దో॥ 93)

మాసపారాయణము-పదునైదవ విరామము

చౌ- సఖా సముఝి అస పరిహరి మోహూ । సియ రఘుబీర చరన రత హోహూ ॥
కహత రామ గున భా భినుసారా । జాగే జగ మంగల సుఖదారా ॥ 1 ॥
సకల సౌచ కరి రామ నహావా । సుచి సుజాన బట ఛీర మగావా ॥
అనుజ సహిత సిర జటా బనాఏ । దేఖి సుమంత్ర నయన జల ఛాఏ ॥ 2 ॥
హృదయఁ దాహు అతి బదన మలీనా । కహ కర జోరి బచన అతి దీనా ॥
నాథ కహేఉ అస కోసలనాథా । లై రథు జాహు రామ కేఁ సాథా ॥ 3 ॥
బను దేఖాఇ సురసరి అన్హవాఈ । ఆనేహు ఫేరి బేగి దోఉ భాఈ ॥
లఖను రాము సియ ఆనేహు ఫేరీ । సంసయ సకల సఁకోచ నిబేరీ ॥ 4 ॥

లక్ష్మణుడు పలికెను. "మిత్రమా! దీనిని గ్రహించి, మోహమును వీడుము. శ్రీరామచంద్రుని చరణములను సేవింపుము." ఈ విధముగా శ్రీరాముని గుణములను వర్ణించు చుండగా తెల్లవాఱెను. జగత్కల్యాణకరుడు, సుఖప్రదాయకుడు అగు శ్రీరాముడు మేల్కాంచెను. పవిత్రుడు, సచ్ఛీలుడు ఐన శ్రీరాముడు స్నానాది నిత్యకృత్యములనాచరించిన పిమ్మట మఱ్ఱిపాలు తెప్పించెను. తాను, తన తమ్ముడైన లక్ష్మణుడు జటాజూటములను చుట్టుకొనిరి. ఈ దృశ్యమును జూచి, సుమంత్రునిహృదయము పరితపించెను. నేత్రములు సజలములాయెను. విషాదవదనుడై, చేతులు జోడించి, అతడు ఇట్లు విన్నవించెను. "ఓ ప్రభూ! కోసలరాజు దశరథుడు నన్ను ఇట్లు ఆజ్ఞాపించెను. 'రథమును తీసికొని, శ్రీరామునకు అడవి వఱకు తోడుగా వెళ్లుము. అడవిని చూపించి, గంగానదిలో స్నానము చేసినపిమ్మట సోదరులిద్దఱిని ఇంటికి తీసికొని రమ్ము. అన్ని సంశయములను, సంకోచములను దూరమొనర్చి, సీతారామలక్ష్మణులను తోడ్కొని రమ్ము.' (చౌ॥ 1-4)

దో- నృప అస కహేఉ గోసాఇఁ జస, కహఇ కరౌఁ బలి సోఇ ।
కరి బినతీ పాయన్హ పరేఉ, దీన్హ బాల జిమి రోఇ ॥ 94 ॥

ప్రభూ! మహారాజు ఈ విధముగా నుడివెను. కాని ఇప్పుడు మీరు చెప్పిన రీతిగా నడచుకొందునని ప్రమాణపూర్వకముగా పల్కుచున్నాను. ఇట్లు విన్నవించి, సుమంత్రుడు శ్రీరామచంద్రుని పాదములపై బడి, బాలుని వలె ఏడ్వసాగెను. (దో॥ 94)

చౌ- తాత కృపా కరి కీజిఅ సోఈ । జాతేఁ అవధ అనాథ న హోఈ ॥
మంత్రిహి రామ ఉఠాఇ ప్రబోధా । తాత ధరమ మతు తుమ్హ సబు సోధా ॥ 1 ॥
సిబి దధీచ హరిచంద నరేసా । సహే ధరమ హిత కోటి కలేసా ॥
రంతిదేవ బలి భూప సుజానా । ధరము ధరేఉ సహి సంకట నానా ॥ 2 ॥
ధరము న దూసర సత్య సమానా । ఆగమ నిగమ పురాన బఖానా ॥
మైఁ సోఇ ధరము సులభ కరి పావా । తజేఁ తిహూఁ పుర అపజసు ఛావా ॥ 3 ॥
సంభావిత కహుఁ అపజస లాహూ । మరన కోటి సమ దారున దాహూ ॥
తుమ్హ సన తాత బహుత కా కహఊఁ । దిఏఁ ఉతరు ఫిరి పాతకు లహఊఁ ॥ 4 ॥

"తండ్రీ! దయచేసి, అయోధ్యను దిక్కులేని దానినిగా చేయవద్దు." శ్రీరాముడు మంత్రిని లేవనెత్తి, ఆయనకు నచ్చజెప్పుచు ఇట్లు పలికెను. మిత్రమా! మీరు అన్ని ధర్మములను బాగుగా తెలిసినవారు. శిబి, దధీచి, హరిశ్చంద్రుడు ధర్మరక్షణకై అనేకకష్టములను సహించిరి. బుద్ధిమంతులైన రంతిదేవుడు, బలిచక్రవర్తి పెక్కు ఇడుమలకు ఓర్చి ధర్మమును పాలించిరి. సత్యపాలనముతో సమానమైన ధర్మము ఏదియును లేదని వేదశాస్త్ర పురాణములు ముక్త కంఠముతో పలుకుచున్నవి. అప్రయత్నముగాలభించిన ఆ ధర్మపాలనావకాశమును హాయిగా పాటించుచున్నాను. ధర్మమును విడిచి పెట్టినచో ముల్లోకములలో అపకీర్తితప్పదు. పరువు ప్రతిష్ఠలుగలవానికి అపకీర్తి కోటిమృత్యువులతో తుల్యమగు దారుణసంతాపమును గల్గించును. మిత్రమా! నేనునీకు ఎక్కువగా చెప్పవలసినది యేమున్నది? పెద్దలముందు ఇంతకంటె ఎక్కువగా చెప్పుటయు పాపహేతువేయగును. (చౌ॥ 1-4)

దో- పితు పద గహి కహి కోటి నతి, బినయ కరబ కర జోరి ।
చింతా కవనిహు బాత కై, తాత కరిఅ జని మోరి ॥ 95 ॥

మీరు అయోధ్య చేరి తండ్రిగారి పాదములకు ప్రణమిల్లి, అంజలి ఘటించి, నాకు మాఱుగా "నన్ను గూర్చి చింతింప వలదు" అని విన్నవింపుడు. (దో॥ 95)

చౌ- తుమ్హ పుని పితు సమ అతి హిత మోరేం । బినతీ కరఉఁ తాత కర జోరేం ॥
సబ బిధి సోఇ కరతబ్య తుమ్హారేం । దుఖ న పావ పితు సోచ హమారేం ॥ 1 ॥
సుని రఘునాథ సచివ సంబాదూ । భయఉ సపరిజన బికల నిషాదూ ॥
పుని కఛు లఖన కహీ కటు బానీ । ప్రభు బరజే బడ అనుచిత జానీ ॥ 2 ॥
సకుచి రామ నిజ సపథ దేవాఈ । లఖన సందేసు కహిఅ జని జాఈ ॥
కహ సుమంత్రు పుని భూప సందేసూ । సహి న సకిహి సియ బిపిన కలేసూ ॥ 3 ॥
జెహి బిధి అవధ ఆవ ఫిరి సీయా । సోఇ రఘుబరహి తుమ్హహి కరనీయా ॥
నతరు నిపట అవలంబ బిహీనా । మైం న జిఅబ జిమి జల బిను మీనా ॥ 4 ॥

మీరును మా పితృపాదులవలె నా హితమును గోరెడువారు. మా తండ్రిగారు మా కొఱకై విచారపడుచు దుఃఖమగ్నులు కాకుండ చూచెడి బాధ్యత మీపై గూడ ఉన్నదను విషయమును మీరు మరువవలదని, చేతులు జోడించి, మిమ్ముఅర్థించుచున్నాను. "శ్రీరామచంద్రునకును సుమంత్రునకును మధ్యజరిగిన సంభాషణమును విని, నిషాదరాజు, అతనికుటుంబసభ్యులు మిక్కిలి వ్యాకులపడిరి. లక్ష్మణుడు కొన్ని కఠినవచనములను పలికెను. అట్లుపలుకుట అనుచితమని శ్రీరాముడు లక్ష్మణుని వారించెను. లక్ష్మణుని పరుషపుమాటలు ఎవరితోడను చెప్పవలదు. అని "శ్రీరాముడు తనపై ఒట్టు పెట్టుకొని" సుమంత్రునితో వినయముగా పలికెను. సుమంత్రుడు 'సీతాదేవి వనవాసక్లేశములకు తట్టుకొనజాలదు' అని రాజుగారి సందేశమును రామునకు వినిపించెను. కావున "కనీసము సీతాదేవియైనను అయోధ్యకు తిరిగి వచ్చుటకు ఆమెకు నచ్చజెప్పవలెను. లేనిచో రాజుగారు ఎట్టి ఆధారమూ లేక నీటి నుండి బయట పడిన చేపవలె విలవిలలాడెదరు. (చౌ॥ 1-4)

దో- మఇకేం ససురేం సకల సుఖ, జబహిం జహాఁ మను మాన ।
తహఁ తబ రహిహి సుఖేన సియ, జబ లగి బిపతి బిహాన ॥ 96 ॥

ఆమె పుట్టింటనైనను మెట్టినింటనైనను ఈ వనవాసకాలము ముగియువఱకు తన యిష్టము వచ్చినచోట సుఖముగా నుండవచ్చును. (దో॥ 96)

చౌ- బినతీ భూప కీన్హ జెహి భాఁతీ । ఆరతి ప్రీతి న సో కహి జాతీ ॥
పితు సందేసు సుని కృపానిధానా । సియహి దీన్హ సిఖ కోటి బిధానా ॥ 1 ॥
సాసు ససుర గుర ప్రియ పరివారూ । ఫిరహు త సబ కర మిటై ఖభారూ ॥
సుని పతి బచన కహతి బైదేహీ । సునహు ప్రానపతి పరమ సనేహీ ॥ 2 ॥
ప్రభు కరునామయ పరమ బిబేకీ । తను తజి రహతి ఛాఁహ కిమి ఛేఁకీ ॥
ప్రభా జాఇ కహఁ భాను బిహాఈ । కహఁ చంద్రికా చందు తజి జాఈ ॥ 3 ॥
పతిహి ప్రేమమయ బినయ సునాఈ । కహతి సచివ సన గిరా సుహాఈ ॥
తుమ్హ పితు ససుర సరిస హితకారీ । ఉతరు దేఉఁ ఫిరి అనుచిత భారీ ॥ 4 ॥

“ప్రేమతో ఈ సందేశమును ఇచ్చుచు రాజుగారు ఎట్టి దైన్యమునకు లోనైయుండిరో తెల్పుటకు మాటలు చాలవు” దయానిధియైన శ్రీరాముడు తండ్రిగారి సందేశము విని, సీతాదేవికి పెక్కువిధముల నచ్చజెప్పుటకు యత్నించెను. “నీవు తిరిగి అయోధ్యకు పోయినచో అత్తమామలు, గురువుగారు, ప్రియజనులు, కుటుంబసభ్యులు మొదలగు వారి అందఱి దుఃఖములు దూరమగును.” పతిదేవుని వచనములు విని జానకీ దేవి ఇట్లనెను. “నా ప్రాణనాథా! వినుడు. మీరు కరుణామయులు, పరమజ్ఞానులు. ప్రాణసఖులు. శరీరమునువీడి, దానిఛాయ వేఱుగా ఉండగలదా? తెలుపుడు. సూర్యుని వదలి సూర్యకాంతియు, చంద్రుని వదలి చంద్రికయు వేఱుగా ఉండునా?” ఇట్లు పతిదేవునితో ప్రేమపూర్వకముగా పలికి, మంత్రితో మృదు మధురముగా ఇట్లనెను. “మీరు మా తండ్రిగారివలె, మామగారివలె నా హితమును అభిలషించు వారు. మీ యెదుట మాటకుమాట చెప్పుట ఎంతయు అనుచితము.” (చౌ॥ 1-4)

దో- ఆరతి బస సనముఖ భఇఉఁ, బిలగు న మానబ తాత ।
ఆరజసుత పద కమల బిను, బాది జహాఁ లగి నాత ॥ 97 ॥

ఐనప్పటికిని ఆర్తితో నేను మీముందు మాట్లాడుచున్నందులకు మీరు అన్యథా భావింప వలదు. నా ప్రభువు చరణ కమలములకు దూరముగా నాకెట్టి బంధములునూ వ్యర్థమే. (దో॥ 97)

చౌ- పితు బైభవ బిలాస మైఁ డీఠా । నృప మని ముకుట మిలిత పద పీఠా ॥
సుఖనిధాన అస పితు గృహ మోరేఁ । పియ బిహీన మన భావ న భోరేఁ ॥ 1 ॥
ససుర చక్కవఇ కోసలరాఊ । భువన చారిదస ప్రగట ప్రభాఊ ॥
ఆగేఁ హోఇ జెహి సురపతి లేఈ । అరధ సింఘాసన ఆసను దేఈ ॥ 2 ॥
ససుర ఏతాదృస అవధ నివాసూ । ప్రియ పరివారు మాతు సమ సాసూ ॥
బిను రఘుపతి పద పదుమ పరాగా । మోహి కేఉ సపనెహుఁ సుఖద న లాగా ॥ 3 ॥

అగమ పంథ బనభూమి పహారా । కరి కేహరి సర సరిత అపారా ॥
కోల కిరాత కురంగ బిహంగా । మొహి సబ సుఖద ప్రానపతి సంగా ॥ 4 ॥

నా తండ్రిగారిఐశ్వర్యవైభవములను జూచితిని. వారిపాదపీఠమునకు మహారాజు లెల్లరును తమ మణికిరీటములతో ప్రణమిల్లెడి వారు. అట్టి సుఖనిధానమైన నా తండ్రిగారిఇల్లు గూడ నాపతి దేవుడు నాచెంత లేనిచో పొరపాటున నైనను సుఖమునీయదు. కోసలప్రభువులును నాకు మామగారును ఐన దశరథమహారాజుగారి వైభవము, కీర్తి ప్రతిష్ఠలు పదునాలుగు లోకములయందును ప్రసిద్ధములు. దేవేంద్రుడుగూడ వారికి తనఅర్ధసింహాసనమునిచ్చి గౌరవించుచుండును. అట్టి మామగారు, అయోధ్యానివాసులు, ప్రియకుటుంబజనులు, మాతృప్రేమను వర్షించు అత్తగార్లు - వీరందఱును రఘునాథుని చరణ కమల ధూళి లేకుండ నాకు కలలోనైనను ఆనందమును ఈయజాలరు. నా ప్రాణేశ్వరుడు చెంతనుండినచో దుర్గమములైన అడవిత్రోవలు, వనభూములు, కొండలు, నదులు, తటాకములు నాకడ్డుకావు. ఏనుగులు, సింహములు భయంకరములు కానే కావు. జింకలు, పక్షులు ప్రియమిత్రములే యగును. కోలులు, భిల్లులు ఆత్మీయులేయగుదురు. ఇవి యన్నియు నాకు సుఖములను ఇచ్చునవియే యగును. (చౌ॥ 1-4)

దో- సాసు ససుర సన మోరి హుఀతి, బినయ కరబి పరి పాయఀ।
మోర సోచు జని కరిఅ కఛు, మైఀ బన సుఖీ సుభాయఀ ॥ 98 ॥

నన్నుగూర్చి ఏమాత్రమూ దిగులుపడవలదని నాకుమాఱుగా నా అత్తమామలకు విన్నవింపుడు. సహజముగా నాకు వనములయందు మక్కువ ఎక్కువ. (దో॥ 98)

చౌ- ప్రాననాథ ప్రియ దేవర సాథా । బీర ధురీన ధరేఀ ధను భాథా ॥
నహిఀ మగ శ్రము భ్రము దుఖ మన మోరేఀ । మొహి లగి సోచు కరిఅ జని భోరేఀ ॥ 1 ॥
సుని సుమంత్రు సియ సీతలి బానీ । భయఉ బికల జను ఫని మని హానీ ॥
నయన సూఝ నహిఀ సునఇ న కానా । కహి న సకఇ కఛు అతి అకులానా ॥ 2 ॥
రామ ప్రబోధు కీన్హ బహు భాఀతీ । తదపి హోతి నహిఀ సీతలి ఛాతీ ॥
జతన అనేక సాథ హిత కీన్హే। ఉచిత ఉతర రఘునందన దీన్హే॥ 3 ॥
మేటి జాఇ నహిఀ రామ రజాఈ । కఠిన కరమగతి కఛు న బసాఈ ॥
రామ లఖన సియ పద సిరు నాఈ । ఫిరేఉ బనిక జిమి మూర గవాఀఈ ॥ 4 ॥

వీరులలో అగ్రగణ్యులైన నా ప్రాణనాథుడు, నా మఱది, ధనుర్బాణధారులై, నాతో గూడి యున్నారు. కావున మార్గాయాసము గాని, భ్రమగాని, మనోవ్యధగాని ఏ మాత్రము నన్ను తాకవు. మీరు పొరపాటునగూడ నన్ను గూర్చి విచారింపకుడు'' సీతాదేవి చల్లని మాటలను పలికినను (ఆమె అయోధ్యకు మఱలుటకు సమ్మతింపకుండుటచే) సుమంత్రుడు మణిని పోగొట్టుకొన్న సర్పమువలె వికలమనస్కుడాయెను. ఆ స్థితిలో ఆయనకన్నులు కనలేకుండెను. చెవులు వినలేకుండెను, మిక్కిలి పరితాపమువలన ఆయననోట మాటరాకుండెను. శ్రీరాముడు ఆయనను ఎంతగానో ఓదార్చెను. కాని ఆయనమనస్సు ఊరటచెందలేదు. మంత్రి శ్రీరాముని మఱల్చుటకు మిక్కిలి ప్రయత్నించెను. కాని

అందులకు సమ్మతింపక రఘురాముడు ఆయనను తగు రీతిగా సముదాయించెను. శ్రీరాముని ఆజ్ఞ అనుల్లంఘ్యము. కర్మగతి అనివార్యము. అదియెవ్వరికిని స్వాధీనములో ఉండదు. సుమంత్రుడు శ్రీ సీతారామలక్ష్మణులకు శిరసా ప్రణమిల్లి, మూల ధనముతోపాటు సర్వమునుకోల్పోయిన వ్యాపారి వలె వెనుకకు మఱలెను. (చౌ॥ 1-4)

దో- రథు హాఁకెఉ హయ రామ తన, హేరి హేరి హిహినాహిఁ ।
దేఖి నిషాద బిషాదబస, ధునహిఁ సీస పఛితాహిఁ ॥ 99 ॥

సుమంత్రుడు రథాశ్వములను అదలింపగానే అవి శ్రీరామునివైపుచూచుచు సకిలింపసాగెను. ఈ దృశ్యమును గాంచి, నిషాదులెల్లరును విషాదముతో తలలు బాదుకొనుచు దుఃఖింప సాగిరి. (దో॥ 99)

నావికుని అనుగ్రహించుట-నావపై గంగను దాటుట

చౌ- జాసు బియోగ బికల పసు ఐసేఁ । ప్రజా మాతు పితు జిఇహహిఁ కైసేఁ ॥
బరబస రామ సుమంత్రు పఠాఏ । సురసరి తీర ఆపు తబ ఆఏ ॥ 1 ॥
మాగీ నావ న కేవటు ఆనా । కహఇ తుమ్హార మరము మైఁ జానా ॥
చరన కమల రజ కహుఁ సబు కహఈ । మానుష కరని మూరి కఛు అహఈ ॥ 2 ॥
ఛుఅత సిలా భఇ నారి సుహాఈ । పాహన తేఁ న కాఠ కఠినాఈ ॥
తరనిఉ ముని ఘరినీ హోఇ జాఈ । బాట పరఇ మోరి నావ ఉడాఈ ॥ 3 ॥
ఏహిఁ ప్రతిపాలఉఁ సబు పరివారూ । నహిఁ జానఉఁ కఛు అఉర కబారూ ॥
జౌఁ ప్రభు పార అవసి గా చహహూ । మోహి పద పదుమ పఖారన కహహూ ॥ 4 ॥

నోరులేని మూగ జీవులు సైతము శ్రీరాముని యెడబాటునకు తట్టుకొనలేక వ్యాకుల పాటునకు లోనైనవి. ఇక ప్రజలు, తల్లిదండ్రులు ఆయన వియోగమును ఎట్లు సహింపగలరు? ఎట్లు జీవించియుండ గలరు? శ్రీరామచంద్రుడు ఎట్టకేలకు సుమంత్రుని అయోధ్యకు మఱల్చెను. పిదప ఆయన గంగానదీతీరమునకు జేరెను. గంగను దాటుటకు శ్రీరాముడు నావికుని అడిగెను. కాని అతడు పడవను తీసికొని రాలేదు. సరిగదా ఇట్లు పలికెను. "నాకు మీ రహస్యము తెలియును. మీ చరణకమలధూళిలో మనుష్యులను సృష్టించు మూలికయున్నదని ప్రతీతి. ఆ ధూళి సోకినంతనే ఒక పాషాణము అందమైన స్త్రీగా మాఱినదట! చెక్క ఱాతికంటెను కఠినమైనది కాదు గదా! నా నావగూడ నారీమణి (అహల్యవలె) అయినచో నేను నావను, నా జీవికను గూడ కోల్పోవలసివచ్చును. ఈ నావవలననే నా కుటుంబపోషణ జరుగుచున్నది. ఇది నాకు ప్రాణము. ఏలనన మఱి యొక పని (వృత్తి)ని నేను చేయజాలను. ప్రభూ! నిజముగా మీరు గంగానదిని దాట దలచినచో మొదట మీ చరణములను కడుగనిండు. (చౌ॥ 1-4)

ఛం- పద కమల ధోఇ చఢాఇ నావ న నాథ ఉతరాఈ చహౌఁ ।
మోహి రామ రాఉరి ఆన దసరథ సపథ సబ సాచీ కహౌఁ ॥

బరు తీర మారహుఀ లఖను పై జబ లగి న పాయ పఖారిహౌఀ ।
తబ లగి న తులసీదాస నాథ కృపాల పారు ఉతారిహౌఀ ॥

ఓ ప్రభూ! మీచరణకమలములను కడిగినతరువాతనే మిమ్ములను నావను ఎక్కనిచ్చెదను. నాకు సుంకము అక్కరలేదు. మీమీద, దశరథ మహారాజుపైన ప్రమాణముచేసి నిజము పల్కుచున్నాను. లక్ష్మణుడు తనబాణములతో నన్ను కొట్టినను కొట్టనిమ్ము. ఓతులసీ దాస ప్రభూ! కృపాళూ! మీ కాళ్లు కడుగనంత వఱకు మిమ్ము నదిని దాటింపను. (ఛం)

సో- సుని కేవట కే బైన, ప్రేమ లపేటే అటపటే ।
బిహసే కరునాఐన, చితఇ జానకీ లఖన తన ॥ 100 ॥

పడవ వాని మాటలు నర్మగర్భితములు. ప్రేమ పూర్ణములు. దయానిధియైన శ్రీరాముడు ఆ మాటల ఆంతర్యమును గ్రహించి, జానకీదేవివైపును లక్ష్మణునివైపును జూచి నవ్వెను. (సో॥ 100)

చౌ- కృపాసింధు బోలే ముసుకాఈ । సోఇ కరు జెహిఀ తవ నావ న జాఈ ॥
బేగి ఆను జల పాయ పఖారూ । హోత బిలంబు ఉతారహి పారూ ॥ 1 ॥
జాసు నామ సుమిరత ఎక బారా । ఉతరహిఀ నర భవసింధు అపారా ॥
సోఇ కృపాలు కేవటహి నిహోరా । జెహిఀ జగు కియ తిహుఀ పగహు తె థోరా ॥ 2 ॥
పద నఖ నిరఖి దేవసరి హరషీ । సుని ప్రభు బచన మోహఀ మతి కరషీ ॥
కేవట రామ రజాయసు పావా । పాని కఠవతా భరి లెఇ ఆవా ॥ 3 ॥
అతి ఆనంద ఉమగి అనురాగా । చరన సరోజ పఖారన లాగా ॥
బరషి సుమన సుర సకల సిహాహీఀ । ఎహి సమ పున్యపుంజ కోఉ నాహీఀ ॥ 4 ॥

దయాళువైన శ్రీరాముడు చిఱునవ్వులొలుకుచు పడవవానితో ఇట్లనెను. " సోదరా! నీ నావను రక్షించుచర్యనే చేయుము. త్వరగా నీళ్లు తెచ్చి కాళ్లు కడుగుము. ఆలస్యమగుచున్నది. మమ్ము నదిని దాటింపుము.'' శ్రీరాముని యొక్క నామస్మరణమాత్రముననే మనుజుడు అపార భవసాగరమును దాటును. ఆయన వామనావతారమున ముల్లోకములును తన మూడు పాదములకంటెను చిన్నవని నిరూపించెను. అట్టి కృపాళువైన శ్రీరామచంద్రుడు గంగానదిని దాటుటకు ఒక పడవవానిని ప్రార్థించుచున్నాడు. ప్రభువు మాటలనువిని, ఆ విష్ణుమూర్తియేనా? ఈ నావికుని ప్రార్థించుచున్నది.' అని గంగ తలంచెను. వెంటనే ఆమె మనస్సు ప్రభువు కృప వైపునకు ఆకర్షిత మయ్యెను. బలిచక్రవర్తి యొక్క తలపై మోపినపాదమునే కడుగుమని ఒక నావికుని అతనిపై తన కృపను ప్రసరింప జేయుటకు అడుగుచున్నాడు నిజముగా ప్రభువెంత దయాళువు?'' ఇట్లాలోచించుచు గంగ శ్రీ రామపాదనఖములను జూచి, అవితన పుట్టుక స్థానములని గుర్తించి, ఎంతయో పొంగిపోయెను. శ్రీరాముని ఆజ్ఞతో నావికుడు ఒక చెక్కగిన్నెలో నీళ్లు తెచ్చెను. అతడు ప్రేమ పూరితమనస్కుడై, పరమానందభరితుడై భగవంతుని చరణములను కడిగెను. దేవతలు విరులజల్లులగురిపించుచు "ఈయనతో సరితూగగల పుణ్యపురుషుడు లేడు'' అని ఆయనను ప్రశంసించిరి.

(చౌ॥ 1-4)

దో- పద పఖారి జలు పాన కరి, ఆపు సహిత పరివార ।
పితర పారు కరి ప్రభుహి పుని, ముదిత గయఉ లెఇ పార ॥ 101 ॥

శ్రీరామచంద్రుని చరణములను కడిగి నావికుడు ఆ పాదతీర్థమును తన పరివారముతో గూడి స్వీకరించెను. తత్పుణ్యప్రభావమున వాని పితరులును భవసాగరమును దాటిరి. పిమ్మట ఆనందోత్సాహములతో ఆ పడవవాడు సీతారామలక్ష్మణులను గంగానదిని దాటించెను. (దో॥ 101)

చౌ- ఉతరి ఠాఢ భఏ సురసరి రేతా । సీయ రాము గుహ లఖన సమేతా ॥
కేవట ఉతరి దండవత కీన్హా । ప్రభుహి సకుచ ఏహి నహిఁ కఛు దీన్హా ॥ 1 ॥
పియ హియ కీ సియ జాననిహారీ । మని ముదరీ మన ముదిత ఉతారీ ॥
కహెఉ కృపాల లేహి ఉతరాఈ । కేవట చరన గహే అకులాఈ ॥ 2 ॥
నాథ ఆజు మై కాహ న పావా । మిటే దోష దుఖ దారిద దావా ॥
బహుత కాల మైఁ కీన్హి మజూరీ । ఆజు దీన్హ బిధి బని భలి భూరీ ॥ 3 ॥
అబ కఛు నాథ న చాహిఅ మోరేఁ । దీనదయాల అనుగ్రహ తోరేఁ ॥
ఫిరతీ బార మోహి జో దేబా । సో ప్రసాదు మైఁ సిర ధరి లేబా ॥ 4 ॥

నిషాద రాజైన గుహునితో, లక్ష్మణునితో సీతారాములు పడవను దిగి, భాగీరథీ తీరమున నిలిచిరి. పడవవాడును పడవనుండి దిగి, శ్రీరామునకు నమస్కరించెను. అది చూచి శ్రీరాముడు నావికునకు బహుమతి నీయ దలచెను. తన పతిమనమునందలి భావమును పసిగట్టిన సీతాదేవి రత్న ఖచితమైన ఉంగరమును దీసెను. శ్రీరాముడు నావికునితో "నీ సుంకమును దీసికొనుము" అని పలికెను. నావికుడు అందులకు నొచ్చుకొని, ప్రభుపాదములను పట్టుకొని, పలికెను. "ప్రభూ! నేను ఈనాడు మీనుండి పొందనిది ఏమున్నది? నా పాపములు, దుఃఖము, దారిద్ర్యము అన్నియు నానుండి దూరమైనవి. నా జీవిక కొఱకై చాలాకాలమునుండి శ్రమపడుచుంటిని. కాని విధాత నిజముగా నాకు ఈనాడే సంతృప్తికరముగా ప్రతిఫలములనిచ్చినాడు. ప్రభూ! దీనావనా! నీ అనుగ్రహముతప్ప నాకు ఇంకేమియు అక్కఱలేదు. మీరు తిరిగి వచ్చునప్పుడు మీరేమిచ్చినను ఆ ప్రసాదమును నేను స్వీకరించెదను.

(చౌ॥ 1-4)

దో- బహుత కీన్హ ప్రభు లఖన సియఁ, నహిఁ కఛు కేవటు లేఇ ।
బిదా కీన్హ కరునాయతన, భగతి బిమల బరు దేఇ ॥ 102 ॥

శ్రీరామచంద్ర ప్రభువు, సీతాదేవి, లక్ష్మణుడు ఎంతగా బలవంతము చేసినను నావికుడేమియు తీసికొనలేదు. కరుణానిధియైన శ్రీరాముడు అతనికి నిర్మల భక్తిని వరముగా అనుగ్రహించి, వీడ్కొనెను. (దో॥ 102)

చౌ- తబ మజ్జను కరి రఘుకులనాథా । పూజి పారథివ నాయఉ మాథా ॥
సియఁ సురసరిహి కహెఉ కర జోరీ । మాతు మనోరథ పురఉబి మోరీ ॥ 1 ॥

పతి దేవర సంగ కుసల బహోరీ । ఆఇ కరౌం జెహిం పూజా తోరీ ॥
సుని సియ బినయ ప్రేమ రస సానీ । భఇ తబ బిమల బారి బర బానీ ॥ 2 ॥
సును రఘుబీర ప్రియా బైదేహీ । తవ ప్రభాఉ జగ బిదిత న కేహీ ॥
లోకప హోహిం బిలోకత తోరేం । తోహి సేవహిం సబ సిధి కర జోరేం ॥ 3 ॥
తుమ్హ జో హమహి బడి బినయ సునాఈ । కృపా కీన్హి మొహి దీన్హి బడాఈ ॥
తదపి దేబి మైం దేబి అసీసా । సఫల హోన హిత నిజ బాగీసా ॥ 4 ॥

పిదప రఘునాథుడు స్నానమాచరించి, పార్థివ పూజనొనర్చి, పరమశివునకు ప్రణమిల్లెను. సీతాదేవి గంగాదేవిని పూజించి, అంజలి ఘటించి, "మాతా! నా మనోరథమును పూర్తి చేయుము. మఱల నా పతిదేవునితో, మఱదితో తిరిగి వచ్చి, నీకు పూజలొనర్తును.'' అని ప్రార్థించెను. సీతాదేవి యొక్క ప్రేమపూర్వక ప్రార్థనను విని, నిర్మలగంగాజలములనుండి ఒక దివ్యవాణి వినిపించెను. "రఘురాముని ప్రియపత్నీ! ఓ సీతా ! నీ మహత్త్వమును ఈ జగత్తున ఎఱుంగని వారెవరు? నీ కృపాదృష్టి సోకినంతనే జనులు లోకపాలకులగుదురు. సర్వ సిద్ధులును కరములు మోడ్చి, నీకు ఊడిగములు చేయుచుండును. నీవు వినయముతో నన్ను ప్రార్థించి, నీ అపారకృపను నాపై ప్రసరింపచేసితివి. నాకు ఔన్నత్యమును కూర్చితివి. నావాణిని సఫలమొనర్చు కొనుటకు నీకు మంగళవచనములు పలుకుచున్నాను. (చౌ॥ 1-4)

దో- ప్రాననాథ దేవర సహిత, కుసల కోసలా ఆఇ।
పూజిహి సబ మనకామనా, సుజసు రహిహి జగ ఛాఇ ॥ 103 ॥

నీవు నీప్రాణేశ్వరునితో, మఱదితో క్షేమముగా అయోధ్యకు తిరిగిరాగలవు. నీ మనోరథములన్నియును నెఱవేఱును. నీ కీర్తి ప్రపంచమునందంతటను వ్యాపించును. (దో॥ 103)

చౌ- గంగ బచన సుని మంగల మూలా । ముదిత సీయ సురసరి అనుకూలా ॥
తబ ప్రభు గుహహి కహెఉ ఘర జాహూ । సునత సూఖ ముఖు భా ఉర దాహూ ॥ 1 ॥
దీన బచన గుహ కహ కర జోరీ । బినయ సునహు రఘుకులమని మోరీ ॥
నాథ సాథ రహి పంథు దెఖాఈ । కరి దిన చారి చరన సెవకాఈ ॥ 2 ॥
జెహిం బన జాఇ రహబ రఘురాఈ । పరనకుటీ మైం కరబి సుహాఈ ॥
తబ మొహి కహం జసి దేబ రజాఈ । సోఇ కరిహఉం రఘుబీర దోహాఈ ॥ 3 ॥
సహజ సనేహ రామ లఖి తాసూ । సంగ లీన్హ గుహ హృదయం హులాసూ ॥
పుని గుహం గ్యాతి బోలి సబ లీన్హే । కరి పరితోషు బిదా తబ కీన్హే ॥ 4 ॥

మంగళకరములైన ఈ పల్కులను విని, దేవనదీ వచనములు శుభంకరములని విశ్వసించి, సీతాదేవి సంతోషించెను. పిదప శ్రీరామచంద్రుడు గుహుని 'తిరిగి పొమ్ము' అని చెప్పెను. ఆ మాట చెవిసోకినంతనే ఆతనిముఖము పాలిపోయెను. హృదయము పరితపించెను. చేతులు జోడించి, గుహుడు దీనముగా వేడుకొనెను. "ఓ

రఘుకుల శిరోమణీ! నాదొక విన్నపము. నేను కొన్నిదినములు మీతోపాటు ఉండి, మీకు దారి చూపుచు మీపాదపద్మముల సేవచేసెదను. మీరున్న వనములలో మీకై పర్ణకుటీరములను నిర్మించుచుందును. పిదప మీ ఆజ్ఞానుసారము నడచుకొందును అని ప్రమాణము చేయుచున్నాను." అతనిసహజస్నేహసౌశీల్యములను జూచి, శ్రీరామచంద్రుడు అతనిని తనతో వచ్చుటకు అనుమతించెను. గుహునిహృదయము ఆనందముతో ఉప్పొంగెను. పిమ్మట గుహుడు తనవారినందఱిని పిలిచి, తగిన మాటలతో సంతృప్తుల గావించి, వారిని గృహోన్ముఖులజేసెను. (చౌ॥ 1-4)

దో- తబ గనపతి సివ సుమిరి ప్రభు, నాఇ సురసరిహి మాథ ।

సఖా అనుజ సియ సహిత బన, గవను కీన్హ రఘునాథ ॥ 104 ॥

పిమ్మట శ్రీరామచంద్రప్రభువు గణపతిని, శివుని స్మరించి, గంగాదేవికి ప్రణమిల్లి, గుహునితో, లక్ష్మణునితో, సీతాదేవితో గూడి వనములకు బయలు దేఱెను. (దో॥ 104)

శ్రీరాముడు ప్రయాగను చేరుట-భరద్వాజుని దర్శించుట

చౌ- తెహి దిన భయఉ బిటప తర బాసూ । లఖన సఖాఁ సబ కీన్హ సుపాసూ ॥

ప్రాత ప్రాతకృత కరి రఘురాఈ । తీరథరాజు దీఖ ప్రభు జాఈ ॥ 1 ॥

సచివ సత్య శ్రద్ధా ప్రియ నారీ । మాధవ సరిస మీతు హితకారీ ॥

చారి పదారథ భరా భఁడారూ । పున్య ప్రదేస దేస అతి చారూ ॥ 2 ॥

ఛేత్రు అగమ గఢు గాఢ సుహావా । సపనెహుఁ నహిఁ ప్రతిపచ్ఛిన్హ పావా ॥

సేన సకల తీరథ బర బీరా । కలుష అనీక దలన రనధీరా ॥ 3 ॥

సంగము సింహాసను సుఠి సోహా । ఛత్రు అఖయబటు ముని మను మోహా ॥

చవఁర జమున అరు గంగ తరంగా । దేఖి హోహిఁ దుఖ దారిద భంగా ॥ 4 ॥

ఆనాడు ప్రభువు సీతాదేవితో గూడ ఒక చెట్టు క్రింద నివసించెను. లక్ష్మణుడు, గుహుడు వారికి అనుకూలమైన ఏర్పాట్లు కావించిరి. ప్రాతఃకాలమున శ్రీరాముడు శౌచస్నానాదులాచరించి, అచటినుండి బయలుదేఱి, తీర్థములకురాజైన ప్రయాగకు చేరెను. ఈ తీర్థ రాజమునకు సత్యమే మంత్రి, విశ్వాసము అతనిభార్య. వేణీమాధవుడు అతనిస్నేహితుడు. నాలుగు పురుషార్థములును అతనిసంపదలు. గంగాయమునాసంగమప్రదేశమే అతని రాజ్యము. ఆ పుణ్యభూమి దుర్గమము, దృఢము, బలమైన కోట. ఎట్టి శత్రువులును స్వప్నములో గూడ అచట అడుగిడలేరు. సకలతీర్థములును ఈ తీర్థరాజము యొక్క యోధులు. వారు పాపములనెడి శత్రువులను పాఱద్రోలురణధీరులు. గంగా యమునా సరస్వతీ సంగమస్థానమే ఆ తీర్థరాజ సింహాసనము. మునుల మనస్సులను ముగ్ధులగావించు అక్షయవటము ఆతనిఛత్రము. గంగా యమునా తరంగములాయన చామరములు, వాటిదర్శనమే దుఃఖములను, దారిద్ర్యములను దూరము చేయును. (చౌ॥ 1-4)

దో- సేవహిఁ సుకృతీ సాధు సుచి, పావహిఁ సబ మనకామ।
బందీ బేద పురాన గన, కహహిఁ బిమల గున గ్రామ ॥ 105 ॥

పుణ్యాత్ములును, పవిత్రమనస్కులునైన సాధువులును ఆ తీర్థరాజమును సేవించి, తమ మనోరథములను పొందెదరు. వేదపురాణములు ఆతని వందిమాగధులు. వారతని నిర్మల గుణములను గానము చేసెదరు. (దో॥ 105)

చౌ- కో కహి సకఇ ప్రయాగ ప్రభాఊ । కలుష పుంజ కుంజర మృగరాఊ ॥
అస తీరథపతి దేఖి సుహావా । సుఖ సాగర రఘుబర సుఖు పావా ॥ 1 ॥
కహి సియ లఖనహి సఖహి సునాఈ । శ్రీముఖ తీరథరాజ బడాఈ ॥
కరి ప్రనాము దేఖత బన బాగా । కహత మహాతమ అతి అనురాగా ॥ 2 ॥
ఏహి బిధి ఆఇ బిలోకీ బేనీ । సుమిరత సకల సుమంగల దేనీ ॥
ముదిత నహాఇ కీన్హి సివ సేవా । పూజి జథాబిధి తీరథ దేవా ॥ 3 ॥
తబ ప్రభు భరద్వాజ పహిఁ ఆఏ । కరత దండవత ముని ఉర లాఏ ॥
ముని మన మోద న కఛు కహి జాఈ । బ్రహ్మానంద రాసి జను పాఈ ॥ 4 ॥

పాపములనెడి గజసమూహములను హతమార్చు సింహమగు ప్రయాగరాజు మాహాత్మ్యమును ఎవరు వర్ణింపగలరు. ఇట్టి శోభాసంపన్నమైన తీర్థరాజమును జూచి, సుఖసాగరుడైన శ్రీరాముడు ఆనందమున మునిగెను. ఆయన ఆ తీర్థరాజమహిమను సీతాదేవికిని, లక్ష్మణునకును, గుహునకును స్వయముగా వినిపించెను. ఆ తీర్థరాజమునకు నమస్కరించి, అచటి వనములను, ఉపవనములను దర్శించి, వాటిమహిమను మిక్కిలి ప్రేమాదరములతో వర్ణించెను. స్మరణ మాత్రముననే సకలశుభములనొసగెడి ఆ త్రివేణీ సంగమమును శ్రీరాముడు తనివిదీర దర్శించెను. అందు స్నానమాచరించి, భక్తి ప్రపత్తులతో పరమశివుని, తీర్థదేవతలను ఆరాధించెను. పిదప శ్రీరామచంద్రుడు భరద్వాజమునియొద్దకు వెళ్లి, దండప్రణామములను ఆచరించెను. ముని బ్రహ్మానందభరితుడై శ్రీరాముని ఆలింగనము చేసికొనెను. (చౌ॥ 1-4)

దో- దీన్హి అసీస మునీస ఉర, అతి అనందు అస జాని।
లోచన గోచర సుకృత ఫల, మనహుఁ కిఏ బిధి ఆని ॥ 106 ॥

భరద్వాజ మహర్షి శ్రీరాముని ఆశీర్వదించెను. శ్రీ సీతారామలక్ష్మణులదర్శనముద్వారా తమపుణ్యఫలములను అన్నింటిని విధాత ఆ దినముననే తమకు అనుగ్రహించినట్లు భావించి, ముని మిక్కిలి సంతసించెను. (దో॥ 106)

చౌ- కుసల ప్రస్న కరి ఆసన దీన్హే। పూజి ప్రేమ పరిపూరన కీన్హే॥
కంద మూల ఫల అంకుర నీకే। దిఏ ఆని ముని మనహుఁ అమీ కే ॥ 1 ॥
సీయ లఖన జన సహిత సుహాఏ । అతి రుచి రామ మూల ఫల ఖాఏ ॥
భఏ బిగతశ్రమ రాము సుఖారే। భరద్వాజ మృదు బచన ఉచారే ॥ 2 ॥

ఆజు సుఫల తపు తీరథ త్యాగూ । ఆజు సుఫల జప జోగ బిరాగూ ॥
సఫల సకల సుభ సాధన సాజూ । రామ తుమ్హహి అవలోకత ఆజూ ॥ 3 ॥
లాభ అవధి సుఖ అవధి న దూజీ । తుమ్హారేఁ దరస ఆస సబ పూజీ ॥
అబ కరి కృపా దేహు బర ఏహూ । నిజ పద సరసిజ సహజ సనేహూ ॥ 4 ॥

క్షేమసమాచారములను తెలిసికొనిన పిమ్మట ముని శ్రీరామునకు ఉచితాసనమును సమకూర్చి, భక్తితో పూజించి, ఆయనను సంతృప్తుని గావించెను. అమృతతుల్యములై రుచికరములైన కందమూలఫలములను, అంకురములను సమర్పించెను. సీతా లక్ష్మణ గుహులతో గూడి శ్రీరామచంద్రుడు ఆ పదార్థములను ప్రీతితో ఆరగించెను. సేదదీరి ప్రభువు ప్రశాంత చిత్తుడాయెను. భరద్వాజుడు ఆయనతో మృదువుగా ఇట్లనెను. "రామా! నీ దర్శనము వలన నాతపస్సు. తీర్థసేవనము. త్యాగము నేడు సఫలములైనవి. నా జపము, యోగము, వైరాగ్యము సాఫల్యమును పొందినవి. నేనొనర్చిన పుణ్యకార్యములకు ఫలము లభించినది. ఇంత కంటె అధికమైన సుఖలాభములేముండును? నీ దర్శనముతో నా మనోరథములన్నియును నెఱవేఱినవి, అంతే గాదు నా జన్మమే ధన్యమైనది. నీ చరణకమలములయందే నాకు సహజ భక్తి కలుగునట్లు దయతో వరమును ప్రసాదింపుడు. (చౌ॥ 1-4)

దో- కరమ బచన మన ఛాడి ఛలు, జబ లగి జను న తుమ్హార ।
తబ లగి సుఖు సపనేహుఁ నహీఁ, కిఏఁ కోటి ఉపచార ॥ 107 ॥

మనో వాక్కాయకర్మలచే నీపై అనన్యభక్తి కలిగియున్ననేతప్ప మానవుడెన్ని ఉపాయములు చేసినను అతనికి కలలోగూడ సుఖశాంతులు కలుగవు. (దో॥ 107)

చౌ- సుని ముని బచన రాము సకుచానే । భావ భగతి ఆనంద అఘానే ॥
తబ రఘుబర ముని సుజసు సుహావా । కోటి భాఁతి కహి సబహి సునావా ॥ 1 ॥
సో బడ సో సబ గున గన గేహూ । జెహి మునీస తుమ్హ ఆదర దేహూ ॥
ముని రఘుబీర పరసపర నవహీఁ । బచన అగోచర సుఖు అనుభవహీఁ ॥ 2 ॥
యహ సుధి పాఇ ప్రయాగ నివాసీ । బటు తాపస ముని సిద్ధ ఉదాసీ ॥
భరద్వాజ ఆశ్రమ సబ ఆఏ । దేఖన దసరథ సుఅన సుహాఏ ॥ 3 ॥
రామ ప్రనామ కీన్హ సబ కాహూ । ముదిత భఏ లహి లోయన లాహూ ॥
దేహిఁ అసీస పరమ సుఖు పాఈ । ఫిరే సరాహత సుందరతాఈ ॥ 4 ॥

మునివచనములకు శ్రీరాముడు కొంతసిగ్గుపడెను. కాని ఆయనయొక్కభక్తి భావమునకు మిక్కిలి సంతృప్తుడాయెను. పిదప రఘువీరుడు భరద్వాజునియశమును వేనోళ్ల పొగడెను. "మునీశ్వరా! మీ ఆదరణకుపాత్రుడైనవాడు గుణాఢ్యుడు, ఉత్తముడు. "ఈ విధమైన సంభాషణలతో శ్రీరాముడును, భరద్వాజమహర్షియు పరస్పరము ప్రేమాదరములతో వినమ్రముగా నమస్కరించు కొనిరి. వారు పొందిన ఆనందమునకు

మేరయే లేకుండెను. శ్రీరాముని రాకను విని, ప్రయాగలోని బ్రహ్మచారులు, తపోధనులు, మునులు, సిద్ధులు, సన్న్యాసులు మొదలగు వారందఱును దశరథ కుమారులను చూచుటకై భరద్వాజాశ్రమమునకు వచ్చిరి. శ్రీరామచంద్రుడు అందఱికిని నమస్కరించెను. వారికి నేత్రానందమును కలిగించెను. వారు సీతారామలక్ష్మణుల సౌందర్యములను మెచ్చుకొని, ఆశీర్వదించి,హర్షముతో వెళ్లిపోయిరి. (చౌ॥ 1-4)

దో- రామ కీన్హ బిశ్రామ నిసి, ప్రాత ప్రయాగ నహాఇ।
చలే సహిత సియ లఖన జన, ముదిత మునిహి సిరు నాఇ ॥ 108 ॥

శ్రీరాముడు ఆ రాత్రి ఆ ఆశ్రమమునందే విశ్రమించెను. ఉదయమున ప్రయాగలో స్నానమాచరించి, ప్రసన్నచిత్తుడై, మునికి నమస్కరించి, సీతాలక్ష్మణగుహులతో ముందునకు సాగెను. (దో॥ 108)

చౌ- రామ సప్రేమ కహెఉ ముని పాహీం । నాథ కహిఅ హమ కెహి మగ జాహీం ॥
ముని మన బిహసి రామ సన కహహీం । సుగమ సకల మగ తుమ్హ కహుఁ అహహీం ॥ 1 ॥
సాథ లాగి ముని సిష్య బొలాఏ । సుని మన ముదిత పచాసక ఆఏ ॥
సబన్హి రామ పర ప్రేమ అపారా । సకల కహహిం మగు దీఖ హమారా ॥ 2 ॥
ముని బటు చారి సంగ తబ దీన్హే । జిన్హ బహు జనమ సుకృత సబ కీన్హే ॥
కరి ప్రనాము రిషి ఆయసు పాఈ । ప్రముదిత హృదయఁ చలే రఘురాఈ ॥ 3 ॥
గ్రామ నికట జబ నికసహిం జాఈ । దేఖహిం దరసు నారి నర ధాఈ ॥
హోహిం సనాథ జనమ ఫలు పాఈ । ఫిరహిం దుఖిత మను సంగ పఠాఈ ॥ 4 ॥

అటనుండి బయలుదేఱుటకుముందు శ్రీరామచంద్రుడు సాదరముగా ఆ మునీశ్వరునితో "ప్రభూ! మేము ఏ దారిన వెళ్లవలెనో తెల్పుడు" అని పలికెను. ముని మనస్సులో నవ్వుకొని "నీకు అన్ని మార్గములును సుగమములే" అనియనెను. శ్రీరామునకు దారిచూపుటకై భరద్వాజుడు తనశిష్యులను పిలిచెను. వెంటనే పెక్కుమంది శిష్యులు అచ్చటికి చేరిరి. వారందఱికిని శ్రీరామునిపైగల ప్రేమ అపారము. కావున అందఱును "త్రోవ మాకు తెలియును, మాకు తెలియును" అనిరి. అపుడు భరద్వాజమహర్షి వారిలో నలుగురు బ్రహ్మచారులను శ్రీరామునకు తోడుగా నిచ్చెను. శ్రీరామునకు మార్గమును జూపుటయు, ఆ విధముగనైనను శ్రీరాముని సాంగత్యము లభించుటయు నిజముగా అనేకజన్మలలో చేసికొనిన తమపుణ్య ఫలముగా వారు భావించిరి. శ్రీ రఘునాథుడు మునికి నమస్కరించి, ఆయన అనుజ్ఞను పొంది, ప్రసన్న చిత్తుడై అటనుండి బయలు దేఱెను. వారేదైననొక గ్రామమును సమీపించినపుడు అచటి స్త్రీ పురుషులెల్లరును వారిదర్శనములకై పరుగెత్తుకొనివచ్చుచుండిరి. వారు తమజన్మలు సఫలములైనట్లు తలంచుచుండిరి. కొంతదూరము వారిని అనుగమించుచువచ్చిరి. తాము ధన్యులైనట్లు తలచి పొంగిపోవుచుండిరి. విధిలేక విచారముతో గృహోన్ముఖులగుచుండిరి. (చౌ॥ 1-4)

దో- బిదా కిఏ బటు బినయ కరి, ఫిరే పాఇ మన కామ।
ఉతరి నహాఏ జమున జల, జో సరీర సమ స్యామ ॥ 109 ॥

కొంతదూరము వెళ్లినపిదప శ్రీరామచంద్రుడు 'ఇంక మఱలిపొండు' అని ఆబ్రహ్మచారులకు విన్నవించెను. వారు తమ మనోవాంఛితమైన అనన్యభక్తిని పొంది, మఱలిరి. నీలవర్ణశోభలతో విలసిల్లుచున్న యమునాజలములలో శ్రీరాముడు మొదలగు వారందఱును స్నానములనాచరించిరి. (దో॥ 109)

చౌ- సునత తీరబాసీ నర నారీ । ధాఏ నిజ నిజ కాజ బిసారీ ॥
లఖన రామ సియ సుందరతాఈ । దేఖి కరహిఁ నిజ భాగ్య బడాఈ ॥ 1 ॥
అతి లాలసా బసహిఁ మన మాహీఁ । నాఉఁ గాఉఁ బూఝత సకుచాహీఁ ॥
జే తిన్హ మహుఁ బయబిరిధ సయానే । తిన్హ కరి జుగుతి రాము పహిచానే ॥ 2 ॥
సకల కథా తిన్హ సబహి సునాఈ । బనహి చలే పితు ఆయసు పాఈ ॥
సుని సబిషాద సకల పఛితాహీఁ । రానీ రాయఁ కీన్హ భల నాహీఁ ॥ 3 ॥

యమునానదీతీరముననుండు ప్రజలు వారిఆగమనవార్తను విని, తమతమ పనులనన్నింటిని ప్రక్కనబెట్టి, పరుగుపరుగున విచ్చేసిరి. శ్రీ సీతారామలక్ష్మణుల అందచందములకు అబ్బురపడి, వారు తమ భాగ్యములకు పొంగిపోయిరి. వారితో పరిచయములకై వారెల్లరును ఉవ్విళ్లూరుచుండిరి. కాని ఊరుపేర్లడుగుటకు సంకోచపడుచుండిరి. వయోవృద్ధులును, బుద్ధిమంతులును యుక్తితో శ్రీరాముని గుర్తించిరి. వారు అచటివారికి రామలక్ష్మణులు తమ పితృవాక్య పాలనకై వనములకు వచ్చినట్లు తెల్పిరి. ఈ విషయములను విన్న పిమ్మట 'రాజు-రాణులు' మంచి పనిచేయలేదని వగచిరి. (చౌ॥ 1-3)

తెహి అవసర ఏక తాపసు ఆవా । తేజపుంజ లఘుబయస సుహావా ॥
కబి అలఖిత గతి బేషు బిరాగీ । మన క్రమ బచన రామ అనురాగీ ॥ 4 ॥

అదే సమయమున అచటికి ఒక 'తపస్వి' వచ్చెను అతడు ఒక మహాతేజస్వి, యువకుడు, సుందరుడు. అతడెవరో కవికిని తెలియరాదు. ఆ భగవంతునకు మాత్రమే యెఱుక. అతడు విరాగి, కాని సహజముగనే త్రికరణ శుద్ధిగా శ్రీరామచంద్రునిపై అనురాగి. (చౌ॥ 4)

దో- సజల నయన తన పులకి నిజ, ఇష్టదేఉ పహిచాని ।
పరేఉ దండ జిమి ధరనితల, దసా న జాఇ బఖాని ॥ 110 ॥

తన ఇష్టదైవమును గుర్తింపగానే ఆయనకనులు చెమర్చెను, శరీరము పులకించెను, ఆయన భక్తిపారవశ్యమునమునిగెను. వెంటనే సాష్టాంగప్రణామములనాచరించెను. ఆ ప్రేమావేశము వర్ణింపతరముగాదు. (దో॥ 110)

---

1) తేజస్వియైన తపస్వి యొక్క ప్రస్తావన ప్రక్షిప్తము-అని కొందఱు టీకాకారులు భావింతురు. మఱికొందఱు ఈ ప్రస్తావన సందర్భోచితముగా లేదని తలంతురు. కాని ప్రాచీన ప్రతులన్నింటిలోను ఇది కనబడుచున్నది. శ్రీ తులసీదాసు అలౌకికానుభవము గలవాడు. ఈ ప్రసంగ రహస్యమేమో ఎవ్వరికిని తెలియదు. కనుక దీనిని ప్రక్షిప్తమనుట-ఏమాత్రము తగదు. ఈ తాపసిని "కబిఅలఖితగతి" అని చెప్పుటచే అతడెవరో నిశ్చయముగా చెప్పజాలము. ఆ తాపసి ధ్యానస్థుడైన 'తులసీదాసు' ఐనను లేదా 'ఆంజనేయుడు' ఐనను కావచ్చును. తులసీదాసు ఈవిషయమును ఎందులకో నిగూఢముగా ఉంచెను.

చౌ- రామ సప్రేమ పులకి ఉర లావా । పరమ రంక జను పారసు పావా ॥
మనహుఁ ప్రేము పరమారథు దోఊ । మిలత ధరేఁ తన కహ సబు కోఊ ॥ 1 ॥
బహురి లఖన పాయన్హ సోఇ లాగా । లీన్హ ఉఠాఇ ఉమగి అనురాగా ॥
పుని సియ చరన ధూరి ధరి సీసా । జనని జాని సిసు దీన్హి అసీసా ॥ 2 ॥
కీన్హ నిషాద దండవత తేహీ । మిలెఉ ముదిత లఖి రామ సనేహీ ॥
పిఅత నయన పుట రూపు పియూషా । ముదిత సుఅసను పాఇ జిమి భూఖా ॥ 3 ॥

శ్రీరాముడు పులకితగాత్రుడై ఆతాపసిని ప్రేమతో ఆలింగనమొనర్చుకొనెను. నిర్ధనునకు పరుసవేది దొరకినప్పుడు కలుగునంత ఆనందమును అతడు అనుభవించెను. వారి కలయికను చూచిన వారందఱును ప్రేమ-పరమార్థములు శరీరములను ధరించి, కలిసినవనిరి. పిదప ఆ తాపసి లక్ష్మణునకు నమస్కరించెను. సౌమిత్రి అతనిని లేవనెత్తి ప్రేమతో కౌగిలించుకొనెను. పిదప తాపసి సీతామాతపాదధూళిని తనశిరసున దాల్చెను. ఆమె అతని తనతనయునిగా ఆదరించి, ఆశీర్వదించెను. నిషాదుడు ఆ తాపసికి నమస్కరించెను. అతడు శ్రీరామచంద్రునిభక్తుడని యెఱింగి తాపసి అతనిని సాదరముగా కౌగిలించుకొనెను. శ్రీరామచంద్రుని సౌందర్యామృతమును అతడు తనకనులతో తనివిదీరఁగ్రోలెను. ఆకలిగొన్న వానికి ఆహారము లభించినట్లు ఆనందించెను. (చౌ॥ 1-3)

తే పితు మాతు కహహు సఖి కైసే । జిన్హ పఠఏ బన బాలక ఐసే ॥
రామ లఖన సియ రూపు నిహారీ । హోహిఁ సనేహ బికల నర నారీ ॥ 4 ॥

ఒకగ్రామీణ స్త్రీ ఇతర స్త్రీలతో పలుకుచుండెను. "సఖీ ఇట్టి బాలకులను అడవులపాలు చేసిన ఆ తలిదండ్రులు ఎంతకఠినాత్ములో కదా!" శ్రీ సీతారామలక్ష్మణుల అందచందములను గాంచి, వారందఱును ప్రేమ పరవశులై వ్యాకుల చిత్తులైరి. (చౌ॥ 4)

దో- తబ రఘుబీర అనేక బిధి, సఖహి సిఖావను దీన్హ ।
రామ రజాయసు సీస ధరి, భవన గవను తెఇఁ కీన్హ ॥ 111 ॥

అప్పుడు రఘువీరుడు గుహునకు పెక్కురీతుల నచ్చజెప్పి, మఱలి పొమ్మని పలికెను. శ్రీరామచంద్రుని ఆజ్ఞను శిరసావహించి, అతడు గృహోన్ముఖుడాయెను. (దో॥ 111)

చౌ- పుని సియఁ రామ లఖన కర జోరీ । జమునహి కీన్హ ప్రనాము బహోరీ ॥
చలే ససీయ ముదిత దోఉ భాఈ । రబితనుజా కఇ కరత బడాఈ ॥ 1 ॥
పథిక అనేక మిలహిఁ మగ జాతా । కహహిఁ సప్రేమ దేఖి దోఉ భ్రాతా ॥
రాజ లఖన సబ అంగ తుమ్హారేఁ । దేఖి సోచు అతి హృదయ హమారేఁ ॥ 2 ॥
మారగ చలహు పయాదెహి పాఏఁ । జ్యోతిషు ఝూఠ హమారేఁ భాఏఁ ॥
అగము పంథు గిరి కానన భారీ । తెహి మహఁ సాథ నారి సుకుమారీ ॥ 3 ॥
కరి కేహరి బన జాఇ న జోఈ । హమ సంగ చలహిఁ జో ఆయసు హోఈ ॥
జాబ జహాఁ లగి తహఁ పహుఁచాఈ । ఫిరబ బహోరి తుమ్హహి సిరు నాఈ ॥ 4 ॥

సీతారామలక్ష్మణులు యమునా నదికి నమస్కరించిరి. వారు సూర్యసుతయైన యమునా దేవిని కీర్తించుచు ఆనందముతో ముందునకు నడచిరి. త్రోవలో పెక్కుమంది ప్రయాణికులు వారిని కలిసిరి. వారు ఈ సోదరులను జూచి ప్రేమతో ఇట్లనిరి. "మీ రాజలక్షణములను చూచి, మాకు విచారము కలుగుచున్నది. మీరు పాదచారులై సంచరించుచున్నారు. దీనినిబట్టి జ్యోతిష శాస్త్రము అసత్యమని మేము తలంచుచున్నాము. దట్టమైన అడవి, ఎత్తైన కొండల మార్గము దుర్గమము. అంతేగాక మీతోపాటు సుకుమారియైన స్త్రీకూడ కలదు. ఈ అడవులలో భయంకరములైన ఏనుగులు, సింహములు గలవు. మీ ఆజ్ఞయైనచో మేము మీతో పాటు వచ్చెదము. మీరు వెళ్లదలచినచోటికి మిమ్ము చేర్చెదము. పిదప మీకు నమస్కరించి, తిరిగి వచ్చెదము" (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి పూఁఛహిఁ ప్రేమ బస, పులక గాత జలు నైన।
కృపాసింధు ఫేరహిఁ తిన్హహి, కహి బినీత మృదు బైన ॥ 112 ॥

ఈ విధముగా సజలనయనులై, పులకిత శరీరులై వారు అడుగ సాగిరి. దయాసాగరుడైన శ్రీరామచంద్రుడు వినయముతో మధురవచనములతో వారిని వారిగృహములకు పంపెను. (దో॥ 112)

చౌ- జే పుర గాఁవ బసహిఁ మగ మాహీఁ । తిన్హహి నాగ సుర నగర సిహాహీఁ ॥
కెహి సుకృతీఁ కెహి ఘరీఁ బసాఏ । ధన్య పున్యమయ పరమ సుహాఏ ॥ 1 ॥
జహఁ జహఁ రామ చరన చలి జాహీఁ । తిన్హ సమాన అమరావతి నాహీఁ ॥
పున్యపుంజ మగ నికట నివాసీ । తిన్హహి సరాహహిఁ సురపురబాసీ ॥ 2 ॥
జే భరి నయన బిలోకహిఁ రామహి । సీతా లఖన సహిత ఘనస్యామహి ॥
జే సర సరిత రామ అవగాహహిఁ । తిన్హహి దేవ సర సరిత సరాహహిఁ ॥ 3 ॥
జెహి తరు తర ప్రభు బైఠహిఁ జాఈ । కరహిఁ కలపతరు తాసు బడాఈ ॥
పరసి రామ పద పదుమ పరాగా । మానతి భూమి భూరి నిజ భాగా ॥ 4 ॥

సీతారామలక్ష్మణులకు దారిలో సౌభాగ్యవంతములైన పెక్కు పల్లెలు, గ్రామములు కనువిందు గావించుచుఒప్పారెను. వాటిశోభలకు నాగలోక, దేవలోకముల నివాసులు గూడ ఈర్ష్యపడుచు వాటిని ప్రశంసించుచుండిరి. వాటినిగూర్చి దేవతలు ఇట్లు అనుకొనుచుండిరి. "ఏ పుణ్యాత్ముడు ఏ శుభముహూర్తమున ఈ గ్రామములను నెలకొల్పెనోగాని ఈనాడు అవి ధన్యములు, పవిత్రములు, సుందరములునై ఒప్పుచున్నవి." శ్రీరామచంద్రుడు అడుగిడిన స్థలములన్నియును అమరావతిని మించి విలసిల్లుచున్నవి. ఆ దారుల ప్రక్కన నివసించు వారు మిక్కిలి పుణ్యాత్ములు. స్వర్గవాసులుగూడ వారిని మెచ్చుకొనుచుండిరి. వారు శ్యామసుందరుడైన శ్రీరాముని, సీతాలక్ష్మణులను కన్నులవిందుగా జూచిరి. శ్రీరాముడు స్నానమాడిన సరస్సులును, నదులును, దేవనదీ సరోవరముల ప్రశంసలకు పాత్రములైనవి. తమనీడలలో శ్రీరాముని సేదదీర్చిన వృక్షములను కల్పతరువు పొగడుచుండెను. శ్రీరామునిచరణస్పర్శకు నోచుకొనిన భూమి తనను భాగ్యశాలినిగా భావించుకొనెను. (చౌ॥ 1-4)

దో- ఛాఁహ కరహిఁ ఘన బిబుధగన, బరషహిఁ సుమన సిహాహిఁ ।
దేఖత గిరి బన బిహగ మృగ, రాము చలే మగ జాహిఁ ॥ 113 ॥

శ్రీరాముడు పర్వతములను వనములను, పశుపక్షులను చూచుచువెళ్ళుచుండగా మేఘములు ఆయనకు ఛత్రములవలె నీడనిచ్చుచుండెను. దేవతలు వారిని ప్రశంసించుచు పూలవానలను కురిపించుచుండిరి. (దో॥ 113)

గ్రామప్రజల ప్రేమ పారవశ్యములు

చౌ- సీతా లఖన సహిత రఘురాఈ । గాఁవ నికట జబ నికసహిఁ జాఈ ॥
సుని సబ బాల బృద్ధ నర నారీ । చలహిఁ తురత గృహకాజు బిసారీ ॥ 1 ॥
రామ లఖన సియ రూప నిహారీ । పాఇ నయనఫలు హోహిఁ సుఖారీ ॥
సజల బిలోచన పులక సరీరా । సబ భఏ మగన దేఖి దోఉ బీరా ॥ 2 ॥
బరని న జాఇ దసా తిన్హ కేరీ । లహి జను రంకన్హ సురమని ఢేరీ ॥
ఏకన్హ ఏక బోలి సిఖ దేహీఁ । లోచన లాహు లేహు ఛన ఏహీఁ ॥ 3 ॥
రామహి దేఖి ఏక అనురాగే । చితవత చలే జాహిఁ సంగ లాగే ॥
ఏక నయన మగ ఛబి ఉర ఆనీ । హోహిఁ సిథిల తన మన బర బానీ ॥ 4 ॥

సీతారామలక్ష్మణులు సమీపింపగనే ప్రతిగ్రామములోని బాలురు, వృద్ధులు, స్త్రీ పురుషులు తమ ఇళ్ళు వాకిళ్లను, పనులను వదలి వారిని దర్శించుటకై వచ్చుచుండిరి. వారిని దర్శించి, తమ నేత్రములు సఫలములైనవని భావించుచుండిరి. వారినేత్రములు ఆనందబాష్పములు కురియుచుండెను. శరీరములు హర్షవిహ్వలములగుచుండెను. సోదరులిద్దఱిని గాంచి జనులు ప్రేమానందములలో మునుగుచుండిరి. వారిహర్షాతిరేకస్థితి వర్ణనాతీతము. నిఱుపేదకు చింతామణి లభించినంత ఆనందమును అనుభవించుచుండిరి. తమ నేత్రములసాఫల్యక్షణమిదియేయని వారు చెప్పుకొనుచుండిరి. వారిలో కొందఱు శ్రీరాముని జూచి ప్రేమపరవశులై ఆయన వెంట నడచు చుండిరి. నేత్రములద్వారా వారిసౌందర్యములను తమహృదయములలోనికి చేర్చుకొని, వారు తను మనో వచనముల విహ్వలస్థితిని పొందిరి. (చౌ॥ 1-4)

దో- ఏక దేఖి బట ఛాఁహ భలి, డాసి మృదుల తృన పాత ।
కహహిఁ గవాఁఇఅ ఛినకు శ్రము, గవనబ అబహిఁ కి ప్రాత ॥ 114 ॥

మఱి కొందఱు చక్కని వటవృక్షములను జూచి, వాటి క్రింద మెత్తని గడ్డిని పఱచి "ఇచ్చట విశ్రమించి సేదదీర్చుకొనుడు, కొద్దిసేపు ఐన తరువాతగాని, లేక ఉదయమునగాని వెళ్లుదురుగాక" అనియనుచుండిరి. (దో॥ 114)

చౌ- ఏక కలస భరి ఆనహిఁ పానీ । అఁచఇఅ నాథ కహహిఁ మృదు బానీ ॥
సుని ప్రియ బచన ప్రీతి అతి దేఖీ । రామ కృపాల సుసీల బిసేషీ ॥ 1 ॥
జానీ శ్రమిత సీయ మన మాహీఁ । ఘరిక బిలంబు కీన్హ బట ఛాహీఁ ॥
ముదిత నారి నర దేఖహిఁ సోభా । రూప అనూప నయన మను లోభా ॥ 2 ॥
ఏకటక సబ సోహహిఁ చహుఁ ఓరా । రామచంద్ర ముఖ చంద చకోరా ॥
తరున తమాల బరన తను సోహా । దేఖత కోటి మదన మను మోహా ॥ 3 ॥

దామిని బరన లఖన సుఠి నీకే । నఖ సిఖ సుభగ భావతే జీ కే ॥
మునిపట కటిన్హ కసేఁ తూనీరా । సోహహిఁ కర కమలని ధను తీరా ॥ 4 ॥

మఱికొందఱు కడవలలో నీరుతెచ్చి, మధురవచనములతో "ప్రభూ! కొద్దిగా ఈ నీటిని స్వీకరింపుడు" అని అనుచుండిరి. వారితియ్యని మాటలకును అపారప్రేమలకును, కృపాళువైన శ్రీరాముడు ముగ్ధుడాయెను. సీతాదేవి అలసిపోయినట్లు గమనించి, కొంతసేపు మఱ్ఱిచెట్టు నీడలో విశ్రమించెను. అచటి స్త్రీ పురుషులెల్లరును వారిఅనుపమసౌందర్యములను జూచిఆనందించిరి. సీతారాములఅందచందములు వారిమనస్సులను దోచెను. నేత్రములకువిందొనర్చెను నలుదెసల నిలబడి ప్రజలు శ్రీరామచంద్రుని సౌందర్య చంద్రికలకు చకోరములైరి. తమాల వృక్షచ్ఛాయలతో కోటి మన్మథాకారుడైన ప్రభువు వారిని ముగ్ధులను జేసెను. విద్యుత్కాంతి సమానదేహుడగు లక్ష్మణుడు ఆపాదమస్తకము సుశోభితుడై ఒప్పారెను. మునివల్కలములను, అమ్ములపొదిని, కరకమలములలో ధనుర్బాణములను ధరించి, సోదరులిద్దఱును శోభాయమానులైరి. (చౌ॥ 1-4)

దో- జటా ముకుట సీసని సుభగ, ఉర భుజ నయన బిసాల ।
సరద పరబ బిధు బదన బర, లసత స్వేద కన జాల ॥ 115 ॥

వారితలలపై జటామకుటములు, వారివిశాలవక్షములు, దీర్ఘబాహువులు, మనోహర నేత్రములు, చూడముచ్చట గొలుపుచుండెను. వారిసుందరవదనములు శరత్పూర్ణిమనాటి చంద్రునిబోలి స్వేదబిందువులతో శోభిల్లుచుండెను. (దో॥ 115)

చౌ- బరని న జాఇ మనోహర జోరీ । సోభా బహుత థోరి మతి మోరీ ॥
రామ లఖన సియ సుందరతాఈ । సబ చితవహిఁ చిత మన మతి లాఈ ॥ 1 ॥
థకే నారి నర ప్రేమ పిఆసే । మనహుఁ మృగీ మృగ దేఖి దిఆ సే ॥
సీయ సమీప గ్రామతియ జాహీఁ । పూఁఛత అతి సనేహఁ సకుచాహీఁ ॥ 2 ॥
బార బార సబ లాగహిఁ పాఏఁ । కహహిఁ బచన మృదు సరల సుభాఏఁ ॥
రాజకుమారి బినయ హమ కరహీఁ । తియ సుభాయఁ కఛు పూఁఛత డరహీఁ ॥ 3 ॥
స్వామిని అబినయ ఛమబి హమారీ । బిలగు న మానబ జాని గవాఁరీ ॥
రాజకుఅఁర దోఉ సహజ సలోనే । ఇన్హ తేఁ లహీ దుతి మరకత సోనే ॥ 4 ॥

అన్ని విధములుగా ఈడుజోడైన ఆ సీతారాముల జంటను వర్ణించుటకు ఎవరి తరము? వారి సౌందర్యము అద్భుతావహము. నాబుద్ధి చాల అల్పము. అందఱును తమమనస్సులను, చిత్తములను, బుద్ధులను జతపఱిచి శ్రీ సీతారామలక్ష్మణులదివ్యసౌందర్యములను చూచుచుండిరి. సౌందర్యపిపాసగల స్త్రీపురుషులు దీపశిఖనుజూచిన జింకలవలె తమనుతాము మఱచిపోయిరి. గ్రామీణస్త్రీలు సీతాదేవిని సమీపించిరి. కాని ప్రేమాధిక్యముచే ఆమెనడుగుటకు సంకోచించిరి. అందఱును సీతామాత చరణములపైబడి, కోమలసరళస్వరములతో ఇట్లనిరి. "రాజకుమారీ! మా విన్నపము ఒకటి గలదు. స్త్రీ స్వభావ కారణమున అడుగుటకు భయపడుచున్నాము. మా సాహసమును మన్నింపుడు. మేము పల్లె వాసులము. మా మాటలకు అన్యధా భావింపవలదు. ఈ రాకుమారులిద్దఱును సహజ సౌందర్య లావణ్యమూర్తులు. మరకతమణులు, బంగారము వీరినుండి కాంతులను గ్రహించి, శోభిల్లుచున్నవి. (చౌ॥ 1-4)

దో- స్యామల గౌర కిసోర బర, సుందర సుషమా ఐన।
సరద సర్బరీనాథ ముఖు, సరద సరోరుహ నైన ॥ 116 ॥

వీరిలో ఒకరిది శ్యామ వర్ణము, మఱియొకరిది గౌరవర్ణము. ఇద్దఱును సుందరులు, సుకుమారులు, శోభాపుంజములు, వీరి ముఖములు శరచ్చంద్రులు, నేత్రములు శరత్కాల కమలములు. "వీరిద్దఱెవరు?" (దో॥ 116)

మాసపారాయణము - పదునాఱవ విరామము
నవాహ్నికపారాయణము - నాల్గవ విరామము

చౌ- కోటి మనోజ లజావనిహారే । సుముఖి కహహు కో ఆహిఁ తుమ్హారే ॥
సుని సనేహమయ మంజుల బానీ । సకుచీ సియ మన మహుఁ ముసుకానీ ॥ 1 ॥
తిన్హహి బిలోకి బిలోకతి ధరనీ । దుహుఁ సకోచ సకుచతి బరబరనీ ॥
సకుచి సప్రేమ బాల మృగ నయనీ । బోలీ మధుర బచన పికబయనీ ॥ 2 ॥
సహజ సుభాయ సుభగ తన గోరే । నాము లఖను లఘు దేవర మోరే ॥
బహురి బదను బిధు అంచల ఢాఁకీ । పియ తన చితఇ భౌఁహ కరి బాఁకీ ॥ 3 ॥
ఖంజన మంజు తిరీఛే నయనని । నిజ పతి కహేఉ తిన్హహి సియఁ సయనని ॥
భఈఁ ముదిత సబ గ్రామబధూటీఁ । రంకన్హ రాయ రాసి జను లూటీఁ ॥ 4 ॥

"ఓ సుందర వదనా! కోటి మన్మథులను మించి ప్రకాశించు వీరు నీకేమి కావలయును? తెలుపుము"- వారి ప్రేమపూర్వక మధురవాక్యములను విని, సీతాదేవి బిడియపడుచు తనలో తానే నవ్వుకొనెను. మొదట రామలక్ష్మణులవైపును, పిదప భూమి వైపును చూచి, సీతాదేవి లజ్జా సంకోచములతో మౌనము వహించెను. పిమ్మట ఆహరిణలోచన సిగ్గుపడుచు కోకిలవంటి మధురస్వరముతో వారికి ప్రేమతో సమాధానమిచ్చెను. "సరళ స్వభావుడు, సుందరుడు, గౌరవర్ణము గల ఆ చిన్న వాడు నా మఱది. ఆయన పేరు లక్ష్మణుడు." తరువాత చంద్ర బింబమును బోలు తన ముఖమును చీర కొంగుతో కప్పుకొని, తన ప్రభువువైపు చూచి, భ్రూకుటి ముడిచి, కాటుక పిట్ట వంటి కన్నులతో ఓర చూపుతో అతడు 'తనపతి' యని కను సన్నలతోడనే తెలిపెను. ఆ గ్రామీణ యువతులు అందఱు నిఱుపేదకు ధననిధులు లభించినంతగా సంతసించిరి. (చౌ॥ 1-4)

దో- అతి సప్రేమ సియ పాయఁ పరి, బహుబిధి దేహిఁ అసీస ।
సదా సోహాగిని హోహు తుమ్హ, జబ లగి మహి అహి సీస ॥ 117 ॥

వారు అత్యంత భక్తితో సీతామాత పాదములకు ప్రణమిల్లిరి. పిదప "శేషునితలపై ఈ పృథ్వీభారము ఉన్నంతవఱకును నీవు సౌభాగ్యవతివై ఉందువుగాక" అని ఆశీర్వదించిరి. (దో॥ 117)

చౌ- పారబతీ సమ పతిప్రియ హోహూ । దేబి న హమ పర ఛాడబ ఛోహూ ॥
పుని పుని బినయ కరిఅ కర జోరీ । జౌఁ ఏహి మారగ ఫిరిఅ బహోరీ ॥ 1 ॥

దరసను దేబ జాని నిజ దాసీ । లఖీఀ సీయఀ సబ ప్రేమ పిఆసీ ॥
మధుర బచన కహి కహి పరితోషీఀ । జను కుముదినీఀ కౌముదీఀ పోషీఀ ॥ 2 ॥
తబహిఀ లఖన రఘుబర రుఖ జానీ । పూఀఛెఉ మగు లోగన్హి మృదు బానీ ॥
సునత నారి నర భఏ దుఖారీ । పులకిత గాత బిలోచన బారీ ॥ 3 ॥
మిటా మోదు మన భఏ మలీనే । బిధి నిధి దీన్హ లేత జను ఛీనే ॥
సముఝి కరమ గతి ధీరజు కీన్హా । సోధి సుగమ మగు తిన్హ కహి దీన్హా ॥ 4 ॥

వారు ఇంకను ఇట్లు పలికిరి. "పరమ శివునకు పార్వతీదేవివలె నీవును నీ పతికి ప్రేమ పాత్రురాలవు కమ్ము. దేవీ! మాపై నీ కృపాప్రేమలను మాత్రము విడువవలదు. మఱల ఈ దారిలోనే రావలసినదిగా చేతులు జోడించి మేము ప్రార్థించుచున్నాము. మమ్ము మీ చెలులుగా భావించి, మీ దర్శనభాగ్యమును ప్రసాదింపుడు." వారి ప్రేమపిపాసను జూచి, సీతాదేవి తనమధురవచనములతో వెన్నెల కలువలనువలె వారిని సంతోషపఱచెను. అదే సమయమున లక్ష్మణుడు శ్రీరామచంద్రుని అభిప్రాయము నెఱింగి, కోమల స్వరముతో వారిని మార్గమడిగెను. ఈ మాటను వినిన వెంటనే స్త్రీపురుషులు దుఃఖితులైరి. వారు గగుర్పాటు పొందిరి, కన్నులనీరు నిండెను. హృదయముల యందలి ఆనందములు మటు మాయమాయెను. విధాత తానొసంగిన సంపదలను తిరిగి లాగుకొనినట్లు వారు నిస్పృహకు లోనైరి. ఇది కర్మగతి యని భావించి ధైర్యము వహించి, తమలో తాము చర్చించుకొని వారికి సుగమమైన మార్గమును జూపిరి. (చౌ॥ 1-4)

దో- లఖన జానకీ సహిత తబ, గవను కీన్హ రఘునాథ ।
ఫేరే సబ ప్రియ బచన కహి, లిఏ లాఇ మన సాథ ॥ 118 ॥

శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై అక్కడి నుండి ముందునకు సాగెను. వెంటవచ్చిన వారిని ప్రియ వచనములతో తిరిగి పంపెను. వారి హృదయములను మాత్రము తనతో తీసికొని పోయెను. (దో॥ 118)

చౌ- ఫిరత నారి నర అతి పఛితాహీఀ । దైఅహి దోషు దేహిఀ మన మాహీఀ ॥
సహిత బిషాద పరసపర కహహీఀ । బిధి కరతబ ఉలటే సబ అహహీఀ ॥ 1 ॥
నిపట నిరంకుస నిఠుర నిసంకూ । జెహిఀ ససి కీన్హ సరుజ సకలంకూ ॥
రూఖ కలపతరు సాగరు ఖారా । తెహిఀ పఠఏ బన రాజకుమారా ॥ 2 ॥
జౌఀ పై ఇన్హహి దీన్హ బనబాసూ । కీన్హ బాది బిధి భోగ బిలాసూ ॥
ఏ బిచరహిఀ మగ బిను పదత్రానా । రచే బాది బిధి బాహన నానా ॥ 3 ॥
ఏ మహి పరహిఀ డాసి కుస పాతా । సుభగ సేజ కత సృజత బిధాతా ॥
తరుబర బాస ఇన్హహి బిధి దీన్హా । ధవల ధామ రచి రచి శ్రము కీన్హా ॥ 4 ॥

మఱలి వెళ్లునప్పుడు ఆ జానపదులు మిక్కిలిపరితపించిరి. లోలోన దైవమును నిందించిరి. 'విధాత కార్యములన్నియును విపరీతములే' అని మిక్కిలి చింతాక్రాంతులై పలుకుచుండిరి.'' విధాత అతిస్వతంత్రుడు, నిరంకుశుడు, నిర్దయుడు, భయరహితుడు, అమృతకిరణుడైన చంద్రుని రోగిగా (క్షీణించువానినిగా) కళంకసహితునిగా ఒనర్చెను, కల్పవృక్షమును చెట్టుగా, స్థావరముగాజేసెను, సముద్రమును ఉప్పునీటితో నింపెను. అతడే ఈ రాజకుమారులను వనములకు పంపెను. వీరిని అడవులపాలుగావించినవిధాత భోగవిలాసములను వ్యర్థముగా సృష్టించెను. పాదరక్షలుగూడ లేకుండ వీరిని తిరుగునట్లుగా జేసిన విధాత నానావిధ వాహనములనువృథాగాసృజించెను. వీరు కుశలను ఆకులను పఱచుకొని, పవళించునట్లుగాజేసి, అతడు మెత్తనిపాన్పులను ఏల సృష్టించెను? వీరికి చెట్లక్రింద నివాసములను ఏర్పఱచిన అతడు ఉజ్జ్వల సౌధములను నిర్మించి, మిక్కిలి ప్రయాసపడెను. (చౌ॥ 1-4)

దో- జౌఀ ఏ ముని పట ధర జటిల, సుందర సుఠి సుకుమార।
బిబిధ భాఀతి భూషన బసన, బాది కిఏ కరతార ॥ 119 ॥

ఈ సుందరసుకుమార యువకులు మునివస్త్రములను, జడలను ధరించునట్లుగాజేసి, విధాత వివిధాభరణములను, వస్త్రములను నిర్మించుటవ్యర్థమే. (దో॥ 119)

చౌ- జౌఀ ఏ కంద మూల ఫల ఖాహీఀ । బాది సుధాది అసన జగ మాహీఀ ॥
ఏక కహహిఀ ఏ సహజ సుహాఏ । ఆపు ప్రగట భఏ బిధి న బనాఏ ॥ 1 ॥
జహఀ లగి బేద కహీ బిధి కరనీ । శ్రవన నయన మన గోచర బరనీ ॥
దేఖహు ఖోజి భుఅన దస చారీ । కహఀ అస పురుష కహాఀ అసి నారీ ॥ 2 ॥
ఇన్హహి దేఖి బిధి మను అనురాగా । పటతర జోగ బనావై లాగా ॥
కీన్హ బహుత శ్రమ ఐక న ఆఏ । తెహిఀ ఇరిషా బన ఆని దురాఏ ॥ 3 ॥
ఏక కహహిఀ హమ బహుత న జానహిఀ । ఆపుహి పరమ ధన్య కరి మానహిఀ ॥
తే పుని పున్యపుంజ హమ లేఖే । జే దేఖహిఀ దెఖిహహిఀ జిన్హ దేఖే ॥ 4 ॥

వీరికి కందమూలఫలములను ఆహారముగాజేసి, అతడు అమృతము మొదలగు మధుర పదార్థములను ఏలసృజించెను?'' మఱి కొందఱీ విధముగా పలికిరి. "వీరు సహజసుందరులు. బ్రహ్మ వీరిని సృజింపలేదు. వీరు తమను తామే ప్రకటించుకొనిరి. విధాతసృష్టినిగూర్చి వేదములు వర్ణించినవి. దాని ప్రకారము ఇట్టి స్త్రీగాని, పురుషులు గాని పదునాల్గు లోకములలో ఎక్కడ వెదకిచూచినను కానరారు. వీరిరూపసౌభాగ్యములు కని, విని యెఱుగనట్టివి, ఊహలకు అందనట్టివి. వీరిని జూచి విధాత అనురక్తుడై వీరివంటివారిని సృష్టింప ప్రయత్నించి యుండవచ్చును. ఎంతగా పరిశ్రమించినను వీరిని పోలిన వారిని సృజించుటకు సాధ్యము గాక అసూయతో వీరిని వనములలో దాచెనేమో?''- మఱికొందఱు ఈ విధముగా నుడివిరి. " మాకు ఎక్కువగా తెలియదు. కాని మేము మాత్రము ఎంతయో ధన్యులము. మా ఉద్దేశ్యములో వీరిని చూచిన వారును, చూచుచున్నవారును, చూడబోవు వారును అందఱును ధన్యజీవులే పుణ్యాత్ములే. (చౌ॥ 1-4)

దో- ఎహి బిధి కహి కహి బచన ప్రియ, లేహిఀ నయన భరి నీర।
కిమి చలిహహిఀ మారగ అగమ, సుఠి సుకుమార సరీర ॥ 120 ॥

ఇట్టి ప్రియవచనములను పలుకుచు వారు కన్నీరు గార్చిరి. "మిక్కిలి సుకుమారులైన వీరు ఈ కారడవులలో దుర్గమమార్గములలో ఎట్లు నడువగలరు?" అని అనుచుండిరి. (దో॥ 120)

చౌ- నారి సనేహ బికల బస హోహీఀ । చకఈఀ సాఀఝ సమయ జను సోహీఀ ॥
మృదు పద కమల కఠిన మగు జానీ । గహబరి హృదయఀ కహహిఀ బర బానీ ॥ 1 ॥
పరసత మృదుల చరన అరునారే । సకుచతి మహి జిమి హృదయ హమారే ॥
జౌఀ జగదీస ఇన్హహి బను దీన్హా । కస న సుమనమయ మారగు కీన్హా ॥ 2 ॥
జౌఀ మాగా పాఇఅ బిధి పాహీఀ । ఏ రఖిఅహిఀ సఖి ఆఀఖిన్హ మాహీఀ ॥
జే నర నారి న అవసర ఆఏ । తిన్హ సియ రాము న దేఖన పాఏ ॥ 3 ॥
సుని సురూపు బూఝహిఀ అకులాఈ । అబ లగి గఏ కహాఀ లగి భాఈ ॥
సమరథ ధాఇ బిలోకహిఀ జాఈ । ప్రముదిత ఫిరహిఀ జనమఫలు పాఈ ॥ 4 ॥

సంధ్యా సమయమున తమకు కలుగబోవు వియోగమును శంకించి, చక్రవాకులు వ్యాకుల పాటునకు గురియగును. అట్లే ఆ స్త్రీలు తమకు సీతారామలక్ష్మణులతో ఎడబాటు కలుగునను శంకతో స్నేహవికలురైరి. వారిచరణ కమలకోమలత్వమును మార్గ కాఠిన్యమును తలంచుకొని, దుఃఖితలై గద్గదకంఠములతో పలికిరి. "వీరి ఎఱ్ఱనిమృదుపాదములను స్పృశించుటకు భూమి మా హృదయములవలె మిక్కిలి సంకోచపడుచున్నది. జగదీశ్వరుడు వీరికి వనవాసములను నిర్దేశించినపుడు మార్గములను పూలతో ఏల నింపలేదు? విధాత మనము కోరినవరములను ఇచ్చునట్లయితే వీరిని సర్వదా మనకన్నులలోనే ఉంచుకొనవలెనని కోరెడివారము." సమయమునకు అచటికి రానివారు సీతారాములను దర్శింపలేకపోయిరి. అట్టి వారు ఆ దంపతులసహజసౌందర్యములనుగూర్చి విని, "మిత్రమా! వారెంతదూరము పోయి ఉందురు?" అని అడుగుచుండిరి. వారిలో సమర్థులు పరుగెత్తుకొని వెళ్లి వారిని చూచుచుండిరి. తమజన్మలు ధన్యములైనవని తలచి, ఆనందముతో మఱలి వచ్చుచుండిరి. (చౌ॥ 1-4)

దో- అబలా బాలక బృద్ధ జన, కర మీజహిఀ పఛితాహిఀ ।
హోహిఀ ప్రేమబస లోగ ఇమి, రాము జహాఀ జహఀ జాహిఀ॥ 121 ॥

అబలలైన అతివలు, పిల్లలు, వృద్ధులు, చేయునదిలేక చేతులు నలుపుకొనుచు పరితపించుచుండిరి. ఈ విధముగా శ్రీరాముడు ఎక్కడికి వెళ్లినను అచటివారు ప్రేమ పారవశ్యములనే పొందుచు వచ్చిరి. (దో॥ 121)

చౌ- గావఀ గావఀ అస హోఇ అనందూ । దేఖి భానుకుల కైరవ చందూ ॥
జే కఛు సమాచార సుని పావహిఀ । తే నృప రానిహి దోసు లగావహిఀ ॥ 1 ॥
కహహిఀ ఏక అతి భల నరనాహూ । దీన్హ హమహి జోఇ లోచన లాహూ ॥
కహహిఀ పరసపర లోగ లోగాఈఀ । బాతేఀ సరల సనేహ సుహాఈఀ ॥ 2 ॥

తే పితు మాతు ధన్య జిన్హ జాఏ । ధన్య సో నగరు జహాఁ తేఁ ఆఏ ॥
ధన్య సో దేసు సైలు బన గాఊఁ । జహఁ జహఁ జాహిఁ ధన్య సోఇ ఠాఊఁ ॥ 3 ॥
సుఖు పాయఉ బిరంచి రచి తేహీ । ఏ జెహి కే సబ భాఁతి సనేహీ ॥
రామ లఖన పథి కథా సుహాఈ । రహీ సకల మగ కానన ఛాఈ ॥ 4 ॥

సూర్యవంశమనెడి కలువను వికసింపజేయు శ్రీరాముడనెడి చంద్రుడు ఏ గ్రామమును సమీపించినను ఆ గ్రామము ఆనంద డోలికలలో తేలియాడుచు ఉండెను. వనవాస కథను వినిన జనులు రాజును, రాణిని తూలనాడుచుండిరి. కొందఱు, "ఒక విధముగా రాజుగారు చేసినది మంచిపనే. దానివలన మాకు నేత్రానందము కలిగినది. మేము ధన్యులమైతిమి." అని అనుచుండిరి. ఇతరులు సరళమైన ప్రేమపూరిత మధురవచనములను పలుకుచుండిరి. వారు అనుచుండిరి. "వీరికి జన్మనిచ్చిన ఆ తల్లిదండ్రులు ధన్యులు. వీరు నివసించు నగరము ధన్యము. వీరు నడచిన మైదానములు, పర్వతములు, అడవులు, గ్రామములు ధన్యాతి ధన్యములు. వీరు దర్శించిన ప్రదేశములన్నియును ధన్యములు. వీరిని సృష్టించిన విధాతయు తన సృష్టిసాఫల్యమునకు సంతసించి యుండును." తాను శ్రీరామునకు ప్రీతిపాత్రుడగుటచే మిక్కిలి భాగ్యశాలిగా బ్రహ్మతలపోసెను. బాటసారులై సాగిపోవుచున్న రామలక్ష్మణులమధురవృత్తాంతము సమస్తమార్గములయందును, వనములయందును వ్యాపించెను. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి రఘుకుల కమల రబి, మగ లోగన్హ సుఖ దేత ।
జాహిఁ చలే దేఖత బిపిన, సియ సౌమిత్రి సమేత ॥ 122 ॥

రఘువంశకమలమునకు సూర్యునివంటి శ్రీరామచంద్రుడు అందఱికిని సుఖములను గూర్చుచు సీతా లక్ష్మణులతో వనములను దర్శించుచుముందునకు సాగుచుండెను. (దో॥ 122)

చౌ- ఆగేఁ రాము లఖను బనె పాఛేఁ । తాపస బేష బిరాజత కాఛేఁ ॥
ఉభయ బీచ సియ సోహతి కైసేఁ । బ్రహ్మ జీవ బిచ మాయా జైసేఁ ॥ 1 ॥
బహురి కహఉఁ ఛబి జసి మన బసఈ । జను మధు మదన మధ్య రతి లసఈ ॥
ఉపమా బహురి కహఉఁ జియఁ జోహీ । జను బుధ బిధు బిచ రోహిని సోహీ ॥ 2 ॥
ప్రభు పద రేఖ బీచ బిచ సీతా । ధరతి చరన మగ చలతి సభీతా ॥
సీయ రామ పద అంక బరాఏఁ । లఖన చలహిఁ మగు దాహిన లాఏఁ ॥ 3 ॥
రామ లఖన సియ ప్రీతి సుహాఈ । బచన అగోచర కిమి కహి జాఈ ॥
ఖగ మృగ మగన దేఖి ఛబి హోహీఁ । లిఏ చోరి చిత రామ బటోహీఁ ॥ 4 ॥

ముందు శ్రీరామచంద్రుడు, వెనుక లక్ష్మణుడు తాపసివేషములలో హాయిగా నడచుచుండగా వారిమధ్య సీతాదేవి బ్రహ్మజీవులమధ్య మాయవలె విలసిల్లుచుండెను. మన్మథునకును వసంతునకును నడుమ రతీదేవివలెను, చంద్రునకును ఆతనికుమారుడైన బుధునకును మధ్య రోహిణివలెను, సీతాదేవి ప్రకాశించుచుండెను. శ్రీరామచంద్రుని పాదముద్రలపైన తాను అడుగులిడక నెమ్మదిగా మర్యాదతో సీతాదేవి నడచుచుండెను. వారిద్దఱిపాదముద్రలకు

ఎడమవైపున తనమర్యాదను పాటించుచు లక్ష్మణుడు నడచుచుండెను. శ్రీ సీతారామలక్ష్మణుల అలౌకికప్రేమ వర్ణింపనలవికానిది. పశుపక్షులుగూడ వారిసౌందర్యములకు పరవశించి పోవుచున్నవి. పథికుడైన శ్రీరాముడు వాటిమనస్సులనుగూడ హరించెను. (చౌ॥ 1-4)

దో- జిన్హ జిన్హ దేఖే పథిక ప్రియ, సియ సమేత దోఉ భాఇ।
భవ మగు అగము అనందు తెఇ, బిను శ్రమ రహే సిరాఇ॥ 123 ॥

శ్రీ సీతారామలక్ష్మణులను బాటసారులుగా జూచిన వారందఱును ఎట్టి శ్రమలేకుండగనే ఆనందముతో పునర్జన్మరాహిత్యమును పొందుచుండిరి. (దో॥ 123)

చౌ- అజహుఁ జాసు ఉర సపనెహుఁ కాఊ। బసహుఁ లఖను సియ రాము బటాఊ॥
రామ ధామ పథ పాఇహి సోఈ। జో పథ పావ కబహుఁ ముని కోఈ॥ 1 ॥
తబ రఘుబీర శ్రమిత సియ జానీ। దేఖి నికట బటు సీతల పానీ॥
తహఁ బసి కంద మూల ఫల ఖాఈ। ప్రాత నహాఇ చలే రఘురాఈ॥ 2 ॥
దేఖత బన సర సైల సుహాఏ। బాలమీకి ఆశ్రమ ప్రభు ఆఏ॥
రామ దీఖ ముని బాసు సుహావన। సుందర గిరి కానను జలు పావన॥ 3 ॥
సరని సరోజ బిటప బన ఫూలే। గుంజత మంజు మధుప రస భూలే॥
ఖగ మృగ బిపుల కోలాహల కరహీఁ। బిరహిత బైర ముదిత మన చరహీఁ॥ 4 ॥

నేటికిని పాంథులుగానున్న సీతారామలక్ష్మణులపవిత్రరూపములను తమ హృదయములలో నిలుపుకొనినవారు శ్రీరాముని సాకేతధామమును జేరుదురు. తపోధనులైన మునీశ్వరులకును ఆ స్థానము ప్రాప్తించుట దుర్లభము. సీతాదేవిబడలికలను గమనించిన శ్రీరామచంద్రుడు చల్లనినీటివసతిగల ప్రదేశమున ఒకవటవృక్షచ్ఛాయలో ఆ దినము విశ్రాంతి దీసికొనెను. కందమూలఫలముల నారగించి, వారు ఆరాత్రి అచటనే గడిపిరి. ప్రాతఃకాలమున స్నానాదికములనాచరించి, శ్రీరఘురాముడు అచటనుండి బయలుదేఱెను. సుందర వనములను, సరస్సులను, కొండలను చూచుచు శ్రీరామచంద్రుడు వాల్మీకిఆశ్రమమునకు చేఱెను. మనోహర పర్వతములతో, వనములతో పవిత్రజలములతో ఆ ఋష్యాశ్రమము అత్యంత శోభాయమానముగా ఉండెను. అక్కడి సరోవరములయందలి కమలములు. వనవృక్షముల పుష్పములు వికసింపగా వాటిమకరందములను ఆస్వాదించిన తుమ్మెదలు మత్తిల్లి 'ఝుంకార' ధ్వనులను చేయుచుండెను. పలురకములపక్షులు మధురారావములను కావించుచుండెను. జంతువులు తమతమ సహజవైరములను మాని, హాయిగా సంచరించుచుండెను. (చౌ॥ 1-4)

వాల్మీకి మహర్షితో సమాగమము

దో- సుచి సుందర ఆశ్రము నిరఖి, హరషే రాజివనేన।
సుని రఘుబర ఆగమను ముని, ఆగేఁ ఆయఉ లేన॥ 124 ॥

రాజీవలోచనుడైన శ్రీరాముడు ఆ సుందరపవిత్ర-ఆశ్రమమును గాంచి, ప్రసన్నాంతరంగుడాయెను. రఘునాథునిఆగమనవార్తను విని, వాల్మీకిమహాముని వారిని ఆహ్వానించుటకు వచ్చెను. (దో॥ 124)

చౌ- ముని కహుఁ రామ దండవత కీన్హా । ఆసిరబాదు బిప్రబర దీన్హా ॥
దేఖి రామ ఛబి నయన జుడానే । కరి సనమాను ఆశ్రమహిఁ ఆనే ॥ 1 ॥
మునిబర అతిథి ప్రానప్రియ పాఏ । కంద మూల ఫల మధుర మగాఏ ॥
సియ సౌమిత్రి రామ ఫల ఖాఏ । తబ ముని ఆశ్రమ దిఏ సుహాఏ ॥ 2 ॥
బాలమీకి మన ఆనఁదు భారీ । మంగల మూరతి నయన నిహారీ ॥
తబ కర కమల జోరి రఘురాఈ । బోలే బచన శ్రవన సుఖదాఈ ॥ 3 ॥
తుమ్హ త్రికాల దరసీ మునినాథా । బిస్వ బదర జిమి తుమ్హరేఁ హాథా ॥
అస కహి ప్రభు సబ కథా బఖానీ । జెహి జెహి భాఁతి దీన్హ బను రానీ ॥ 4 ॥

శ్రీరాముడు మునీశ్వరునకు నమస్కరించి, ఆయనఆశీస్సులను పొందెను. రాముని నిరుపమానశోభలను ముని కనులపండువుగా చూచెను. సాదరముగా వారిని ఆయన తన ఆశ్రమమునకు తీసికొని వచ్చెను. వాల్మీకి మహాముని తనప్రియతమ - అతిథులకై మధురములైన కందమూల ఫలములను తెప్పించెను. వారు ఆ ఫలములను ఆరగించినపిదప, విశ్రమించుటకై చక్కని ఆసనములను ఏర్పాటుచేయించెను. దివ్యమంగళరూపుడైన శ్రీరాముని జూచిన వాల్మీకి హృదయము ఆనందముతో ఉప్పొంగిపోయెను. శ్రీరామచంద్రుడు తనకరకమలములుజోడించి, వీనులవిందుగొల్పుమధురవచనములను పలికెను. "మునీశ్వరా! మీరు త్రికాలవేదులు. విశ్వమంతయు మీకు కరతలామలకము'' అని పలికి శ్రీరాముడు కైకేయి తమను వనవాసమునకు పంపిన వృత్తాంతమును దెలిపెను.

(చౌ॥ 1-4)

దో- తాత బచన పుని మాతు హిత, భాఇ భరత అస రాఉ।
మో కహుఁ దరస తుమ్హార ప్రభు, సబు మమ పున్య ప్రభాఉ ॥ 125 ॥

శ్రీరాముడు మఱల పలికెను. "ప్రభూ! తండ్రిగారిఆజ్ఞను పాలించుట తల్లిగారికి (కైకేయికి) హితమును చేకూర్చుట, భరతునివంటి తమ్ముడు రాజగుట, మీ దర్శనభాగ్యము గల్గుట ఇవియన్నియు నాపుణ్యఫలములే.

(దో॥ 125)

చౌ- దేఖి పాయ మునిరాయ తుమ్హారే । భఏ సుకృత సబ సుఫల హమారే ॥
అబ జహఁ రాఉర ఆయసు హోఈ । ముని ఉదబేగు న పావై కోఈ ॥ 1 ॥
ముని తాపస జిన్హ తేఁ దుఖు లహహీఁ । తే నరేస బిను పావక దహహీఁ ॥
మంగల మూల బిప్ర పరితోషూ । దహఇ కోటి కుల భూసుర రోషూ ॥ 2 ॥

అస జియఁ జాని కహిఅ సోఇ ఠాఊఁ । సియ సౌమిత్రి సహిత జహఁ జాఊఁ ॥
తహఁ రచి రుచిర పరన త్రృన సాలా । బాసు కరౌఁ కఛు కాల కృపాలా ॥ 3 ॥
సహజ సరల సుని రఘుబర బానీ । సాధు సాధు బోలే ముని గ్యానీ ॥
కస న కహహు అస రఘుకులకేతూ । తుమ్హ పాలక సంతత శ్రుతి సేతూ ॥ 4 ॥

"మునీశ్వరా! మీ పాదదర్శనమువలన నాపుణ్యకర్మలు సఫలములైనవి. మీఆజ్ఞ ప్రకారము మునీశ్వరులకును తపోధనులకును ఎట్టి ఆటంకములును కలుగనిచోట రమణీయమైన ఒక పర్ణశాలను నిర్మించుకొని, అక్కడ సీతాలక్ష్మణులతో నివసింపదలచితిని. మునులకోపము అగ్నిలేకుండగనే రాజులను భస్మము చేయును. బ్రాహ్మణులసంతోషము సర్వశుభములకును మూలము. వారికోపము అసంఖ్యాకవంశములను నిర్మూలించును. నేను సీతాలక్ష్మణులతో గూడి నివసింపదగిన స్థానమును తెల్పుడు. అచట చక్కనిపర్ణకుటీరమును నిర్మించుకొని, కొంతకాలము నివసింపగలము." సహజసరళములైన రఘువరునిపల్కులను విని, వాల్మీకి ఇట్లనెను. "బాగుబాగు ఓరఘుకులతిలకా! చక్కగా సెలవిచ్చితివి. సర్వదా వేదమర్యాదలను కాపాడు నీవు ఇట్లు పలుకుటయే తగును.

(చౌ॥ 1-4)

ఛం- శ్రుతి సేతు పాలక రామ తుమ్హ జగదీస మాయా జానకీ ।
జో సృజతి జగు పాలతి హరతి రుఖ పాఇ కృపానిధాన కీ ॥
జో సహససీసు అహీసు మహిధరు లఖను సచరాచర ధనీ ।
సుర కాజ ధరి నరరాజ తను చలె దలన ఖల నిసిచర అనీ ॥

రామచంద్రా! నీవు వేదమర్యాదలను సంరక్షించుజగదీశ్వరుడవు. ఆదిశక్తియు, కరుణామూర్తియుఐన జానకీదేవి నీ కనుసన్నలతో ప్రేరణతో జగదుత్పత్తియు, పాలనసంహారములను కావించును. తనసహస్రఫణములపై భూభారమును మోయు సకలచరాచరములకు స్వామియైన శేషుడే ఈ లక్ష్మణుడు. దేవతల కార్యసిద్ధికై మీరు రాజకుమారులుగా అవతరించి, నిశాచరుల నాశనమునకై బయలు దేఱితిరి. (ఛం)

సో- రామ సరూప తుమ్హార, బచన అగోచర బుద్ధిపర ।
అబిగత అకథ అపార, నేతి నేతి నిత నిగమ కహ ॥ 126 ॥

రామా! నీ స్వరూపము వాక్కులకును, బుద్ధికిని అగోచరము. అది అవ్యక్తము, అవర్ణనీయము, అనంతము, వేదములుగూడ దానిని 'నేతి-నేతి' అని వర్ణించినవి. (సో॥ 126)

చౌ- జగు పేఖన తుమ్హ దేఖనిహారే । బిధి హరి సంభు నచావనిహారే ॥
తేఉ న జానహిఁ మరము తుమ్హారా । ఔరు తుమ్హహి కో జాననిహారా ॥ 1 ॥
సోఇ జానఇ జెహి దేహు జనాఈ । జానత తుమ్హహి తుమ్హఇ హోఇ జాఈ ॥
తుమ్హరిహి కృపాఁ తుమ్హహి రఘునందన । జానహిఁ భగత భగత ఉర చందన ॥ 2 ॥
చిదానందమయ దేహ తుమ్హారీ । బిగత బికార జాన అధికారీ ॥
నర తను ధరెహు సంత సుర కాజా । కహహు కరహు జస ప్రాకృత రాజా ॥ 3 ॥

రామ దేఖి సుని చరిత తుమ్హారే । జడ మోహహిఁ బుధ హోహిఁ సుఖారే ॥
తుమ్హ జో కహహు కరహు సబు సాఁచా । జస కాఛిఅ తస చాహిఅ నాచా ॥ 4 ॥

రామా! ఈ జగత్తు నీ లీలావిలాసము. నీవు దీనికి దర్శకుడవు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులనే నీవు ఆడించుచున్నావు. వారే నీతత్త్వమును ఎఱుగనిచో మఱియెవ్వరెఱుగుదురు?[1] నీవు స్వయముగా ఎవ్వరికి ప్రకటితుడవగుదువో వారేనిన్ను తెలిసికొన గల్గుదురు. వారు నిన్ను తెలిసికొనినంతనే నీ రూపమును పొందుదురు. భక్తుల హృదయములను ఆహ్లాదపఱచు చందనరూపమైన ఓ స్వామీ! నీ అనుగ్రహము ప్రసరించినప్పుడే భక్తులు నిన్ను తెలిసికొనగలరు. నీ దేహము పాంచభౌతికముకాదు. అది చిదానందమయము, వికారరహితము-అని విజ్ఞులుమాత్రమే గ్రహింపగలరు. నీవు సత్పురుషుల, దేవతల కార్యములను నెఱవేర్చుటకై దివ్యమానవశరీరమును ధరించితివి. ప్రాకృతులైన రాజులవలె మాట్లాడెదవు, చరించెదవు, రామా! నీ చరితమును కని, విని, మూర్ఖులు మోహ పరవశులగుదురు. కాని, జ్ఞానులు ఆనందించెదరు. నీవు చెప్పునదియు, చేయునదియు సత్యము. వేషమునకు తగినరీతిగా వ్యవహరించుటయే యుక్తముగదా! (చౌ॥ 1-4)

దో- పూఁఛేహు మోహి కి రహౌఁ కహఁ, మైఁ పూఁఛత సకుచాఉఁ ।
జహఁ న హోహు తహఁ దేహు కహి, తుమ్హహి దేఖావౌఁ ఠాఉఁ ॥ 127 ॥

'నేనెక్కడ నివసింపవలెను?'అని నీవు నన్నడిగితివి. ముందు నీవు లేని చోటును చూపుము. అప్పుడు నీవు ఉండవలసిన స్థలమును నేను తెల్పెదను.'' (దో॥ 127)

చౌ- సుని ముని బచన ప్రేమ రస సానే । సకుచి రామ మన మహుఁ ముసుకానే ॥
బాలమీకి హఁసి కహహిఁ బహోరీ । బానీ మధుర అమిఅ రస బోరీ ॥ 1 ॥
సునహు రామ అబ కహఉఁ నికేతా । జహాఁ బసహు సియ లఖన సమేతా ॥
జిన్హ కే శ్రవన సముద్ర సమానా । కథా తుమ్హారి సుభగ సరి నానా ॥ 2 ॥
భరహిఁ నిరంతర హోహిఁ న పూరే । తిన్హకే హియ తుమ్హ కహుఁ గృహ రూరే ॥
లోచన చాతక జిన్హ కరి రాఖే । రహహిఁ దరస జలధర అభిలాషే ॥ 3 ॥
నిదరహిఁ సరిత సింధు సర భారీ । రూప బిందు జల హోహిఁ సుఖారీ ॥
తిన్హ కేఁ హృదయ సదన సుఖదాయక । బసహు బంధు సియ సహ రఘునాయక ॥ 4 ॥

1. ఏమయ్య! రామా! బ్రహ్మేంద్రాదులకునైన నీమాయదెలియ వశమా!
కామారి వినుత గుణధామా! కువలయదళ
శ్యామా ననుగన్న తండ్రీ రామా! ॥ ఏమయ్య ॥
సుతుడనుచు దశరథుడు హితుడనుచు సుగ్రీవుడు
అతి బలుండనుచు గపులు
క్షితి నాథుడనుచు భూపతులు గొలిచిరిగాని
పతిత పావనుడనుచు మతిదెలియలేరైరి ॥ ఏమయ్య ॥ (రామదాసు)

ప్రేమామృతపూర్ణమైన మునివచనములకు శ్రీరామచంద్రుడు కొద్దిగా సిగ్గుపడి దరహాసమొనర్చెను. వాల్మీకి మహర్షియు నవ్వి, మఱల సుధాసిక్తములైన తియ్యని పలుకులతో ఇట్లనెను. "రామా! వినుము. నీవు సీతాలక్ష్మణులతోగూడి నివసింపదగిన స్థానములను తెల్పెదను. రాత్రింబవళ్లు నీ దివ్యకథలనెడినదులతో నిండుచున్నను ఎవరి చెవులు సముద్రములవలె తృప్తి చెందవో అట్టివారి హృదయములు నీకు సుందర సదనములు. ఎవరి నేత్రములు చాతకములవలె నీ శరీరమనెడి మేఘమును దర్శించుటకు ఇచ్ఛగించుచు నీ సౌందర్య మేఘము యొక్క ఒకే ఒక్క చినుకుతో తృప్తిచెంది నదులను, సముద్రములను గూడ తిరస్కరించునో అట్టివారి హృదయములు నీకు నివాసస్థానములు. అనగా-చాతక పక్షి మేఘజలబిందువునుమాత్రమే స్వీకరించి(త్రాగి) తన దాహమును తీర్చుకొనును. దానితో తృప్తి పడును. నదీజలములనుగాని, సముద్రజలములనుగాని అది కోరుకొనదు. అట్లే నీ సచ్చిదానందస్వరూపములోని ఒక్క అంశమునైనను దర్శించి, పరమానందమును పొందెడివారు భూలోకము మొదలుకొని బ్రహ్మలోకమువఱకుగల వివిధలోకసౌందర్యములనుసైతము చూచుటకు ఇష్టపడరు. అక్కడనే నీవు సీతాదేవితో, సౌమిత్రితో నివసింపుము. (చౌ॥ 1-4)

దో- జసు తుమ్హార మానస బిమల, హంసిని జీహా జాసు ।
ముకతాహల గున గన చునఇ, రామ బసహు హియఁ తాసు ॥ 128 ॥

నీ నిర్మలయశస్సు అనెడి మానససరోవరమునందలి నీ సద్గుణములనెడి ముత్యములను హంసవలె ఎవడు తననాలుకతో ఏరుకొనునో (లీనమై నీ గుణగానము చేయునో) అట్టి వారి హృదయములలో నీవు నివసింపుము. (దో॥ 128)

చౌ- ప్రభు ప్రసాద సుచి సుభగ సుబాసా । సాదర జాసు లహఇ నిత నాసా ॥
తుమ్హహి నిబేదిత భోజన కరహీం । ప్రబు ప్రసాద పట భూషన ధరహీం ॥ 1 ॥
సీస నవహిఁ సుర గురు ద్విజ దేఖీ । ప్రీతి సహిత కరి బినయ బిసేషీ ॥
కర నిత కరహిఁ రామ పద పూజా । రామ భరోస హృదయఁ నహిఁ దూజా ॥ 2 ॥
చరన రామ తీరథ చలి జాహీఁ । రామ బసహు తిన్హ కే మన మాహీఁ ॥
మంత్రరాజు నిత జపహిఁ తుమ్హారా । పూజహిఁ తుమ్హహి సహిత పరివారా ॥ 3 ॥
తరపన హోమ కరహిఁ బిధి నానా । బిప్ర జెవాఁఇ దేహిఁ బహు దానా ॥
తుమ్హ తేఁ అధిక గురహి జియఁ జానీ । సకల భాయఁ సేవహిఁ సనమానీ ॥ 4 ॥

రామా! ఎవరి నాసికలు నీ కర్పింపబడిన పవిత్రపుష్పసుగంధములను నిత్యము సాదరముగా ఆఘ్రాణించునో, ఎవరు నీకు నివేదింపబడిన పదార్థములను భుజించెదరో ఎవరు నీ పాదములకడ సమర్పింపబడిన వస్త్రాభరణములను ప్రసాదముగా ధరించెదరో అట్టి వారి హృదయములు నీ నివాసస్థానములు. ఎవరిమస్తకములు దేవతలకును, గురువులకును, బ్రాహ్మణులకును వినయముతో ప్రణమిల్లునో, ఎవరిచేతులు సర్వదా నీ పాదపద్మములను సేవించునో, ఎవరి హృదయములలో నీపై అనన్య భక్తివిశ్వాసములు గాఢముగా ఉండునో, ఎవరిపాదములు నీ పవిత్రక్షేత్రములవైపు నడుచునో, అట్టివారి హృదయములలో నివసింపుము. ఎవరైతే 'రామనామ'మనెడి 'మంత్రరాజము'ను సంతతము జపింతురో, సపరివారముగా నిన్ను పూజింతురో, వివిధ తర్పణములను, హోమములను చేయుదురో, బ్రాహ్మణులను

భోజనములతో, దానములతో తృప్తిపఱచుదురో, ఎవరైతే నిన్ను పూజించుటకంటెను తమగురువులను ఎక్కువభక్తిభావముతో సేవించెదరో- (చౌ॥ 1-4)

దో- సబు కరి మాగహిఁ ఏక ఫలు, రామ చరన రతి హోఉ।
తిన్హ కేఁ మన మందిర బసహు, సియ రఘునందన దోఉ ॥ 129 ॥

ఈ పనులను అన్నింటిని చేయుచునే 'శ్రీరామ చరణముల యందే ఎల్లప్పుడును మాకు భక్తియుండును గాక' అను ఏకైకఫలమును ఆశించువారి హృదయములనెడి మందిరముల యందే నీవు సీతాలక్ష్మణసమేతుడవై నివసింపుము.(1) (దో॥ 129)

చౌ- కామ కోహ మద మాన న మోహా। లోభ న ఛోభ న రాగ న ద్రోహా ॥
జిన్హ కేఁ కపట దంభ నహిఁ మాయా । తిన్హ కేఁ హృదయ బసహు రఘురాయా ॥ 1 ॥
సబ కే ప్రియ సబ కే హితకారీ । దుఖ సుఖ సరిస ప్రసంసా గారీ ॥
కహహిఁ సత్య ప్రియ బచన బిచారీ । జాగత సోవత సరన తుమ్హారీ ॥ 2 ॥
తుమ్హహి ఛాడి గతి దూసరి నాహీఁ । రామ బసహు తిన్హ కే మన మాహీఁ ॥
జననీ సమ జానహిఁ పరనారీ । ధను పరావ బిష తేఁ బిష భారీ ॥ 3 ॥
జే హరషహిఁ పర సంపతి దేఖీ । దుఖిత హోహిఁ పర బిపతి బిసేషీ ॥
జిన్హహి రామ తుమ్హ ప్రానపిఆరే । తిన్హ కే మన సుభ సదన తుమ్హారే ॥ 4 ॥

కామము, క్రోధము, మదము, అభిమానము, మోహము, లోభము, క్షోభము, రాగము, ద్వేషము, కపటము, దంభము, మాయ, అనునవి మచ్చునకైన లేని మనస్సులుగలవారి హృదయములలో నీవు నివసింపుము. అందఱికిని ప్రీతిపాత్రులు, హితకారులు, సుఖదుఃఖములను మానావమానములను సమానముగా భావించువారు, సత్యమునే గ్రహించి, బాగుగా ఆలోచించి ప్రియముగ పలికెడివారు, నిద్రించునపుడును, మేల్కొనియున్నప్పుడును నిన్నే శరణుజొచ్చువారు, నిన్ను తప్ప వేరెవరినిఆశ్రయింపనివారు, పరస్త్రీలను తల్లులవలెను పరధనమును విషము వలెను భావించువారు మహితాత్ములు- అట్టివారి హృదయములలో నివసింపుము. ఇతరుల అభివృద్ధిని జూచి సంతోషపడువారు, ఇతరుల దుఃఖములనుగాంచి మిక్కిలి బాధపడు వారు, నిన్ను ప్రాణాధికముగా భావించి సేవించు వారు ధన్యాత్ములు. అట్టివారి హృదయములే నీకు నివాస స్థానములు. (చౌ॥ 1-4)

దో- స్వామి సఖా పితు మాతు గుర, జిన్హ కే సబ తుమ్హ తాత।
మన మందిర తిన్హ కేఁ బసహు, సీయ సహిత దోఉ భ్రాత ॥ 130 ॥

1. కమలాక్షునర్చించుకరములు కరములు- ఆంధ్రమహాభాగవతము సప్తమస్కంధము - పద్యము. 169 - పోతన ప్రణీతము

ప్రభూ! స్వామి, మిత్రుడు, తల్లి, తండ్రి, గురువు, సర్వము నీవేయని భావించు మనస్సులుగలవారి హృదయమందిరములలో నీవు సీతాలక్ష్మణ సమేతుడవై నివసింపుము. (దో॥ 130)

చౌ- అవగున తజి సబ కే గున గహహీం । బిప్ర ధేను హిత సంకట సహహీం ॥
నీతి నిపున జిన్హ కఇ జగ లీకా । ఘర తుమ్హార తిన్హ కర మను నీకా ॥ 1 ॥
గున తుమ్హార సముఝఇ నిజ దోసా । జెహి సబ భాంతి తుమ్హార భరోసా ॥
రామ భగత ప్రియ లాగహిం జేహీ । తెహి ఉర బసహు సహిత బైదేహీ ॥ 2 ॥
జాతి పాంతి ధను ధరము బడాఈ । ప్రియ పరివార సదన సుఖదాఈ ॥
సబ తజి తుమ్హహి రహఇ ఉర లాఈ । తెహి కే హృదయం రహహు రఘురాఈ ॥ 3 ॥
సరగు నరకు అపబరగు సమానా । జహం తహం దేఖ ధరేం ధను బానా ॥
కరమ బచన మన రాఉర చేరా । రామ కరహు తెహి కేం ఉర డేరా ॥ 4 ॥

ఇతరులదోషములను ఏ మాత్రము పట్టించుకొనక, కేవలము వారిసద్గుణములనే స్వీకరించువారు, నీతి నైపుణ్యములద్వారా జగత్తునందు నియమనిబంధనలను నిల్పెడివారు, ఎన్ని కష్టములకైనను ఓర్చుకొని గోబ్రాహ్మణరక్షణకై పాటుపడువారు సుకృతాత్ములు. అట్టి వారి హృదయములలో నివసింపుము. గుణములు నీవిగా దోషములు తమవిగా భావించువారు, నీమీద అనన్యభక్తి గలిగి, నీ భక్తులను ప్రేమించువారు ధన్యజీవులు. అట్టి వారి హృదయములలో సీతాదేవితోగూడి నివసింపుము. తమజాతిని, బంధువులను, సంపదలను, లౌకికములైన సర్వధర్మములను, కీర్తి ప్రతిష్ఠలను, ప్రియపరివారములను , గృహసుఖసంతోషములను వదలి, కేవలము నిన్ను తమలో నిలుపుకొనువారిహృదయములే నీకు నివాసస్థానములు. ధనుర్బాణధారులైన మిమ్ములనే సర్వత్ర దర్శించువారు, స్వర్గ నరక, మోక్షములను సమానముగా భావించు వారు, మనోవాక్కాయ కర్మలచే మీకు దాసులు ఐన వారు పరమభక్తులు. అట్టి వారి హృదయములలో నివసింపుము. (చౌ॥ 1-4)

దో- జాహి న చాహిఅ కబహుం కఛు, తుమ్హ సన సహజ సనేహు ।
బసహు నిరంతర తాసు మన, సో రాఉర నిజ గేహు ॥ 131 ॥

నీపై సహజప్రేమ గలిగి, ఇంకేమియు అపేక్షింపనివానిమనస్సులోనే నీవు నిరంతరము నివాసము చేయుము- అదియే నీ నిజనివాసము.” (దో॥ 131)

చౌ- ఏహి బిధి మునిబర భవన దెఖాఏ । బచన సప్రేమ రామ మన భాఏ ॥
కహ ముని సునహు భానుకులనాయక । ఆశ్రమ కహఉం సమయ సుఖదాయక ॥ 1 ॥
చిత్రకూట గిరి కరహు నివాసూ । తహం తుమ్హార సబ భాంతి సుపాసూ ॥
సైలు సుహావన కానన చారూ । కరి కేహరి మృగ బిహగ బిహారూ ॥ 2 ॥
నదీ పునీత పురాన బఖానీ । అత్రిప్రియా నిజ తపబల ఆనీ ॥
సురసరి ధార నాఉం మందాకిని । జో సబ పాతక పోతక డాకిని ॥ 3 ॥

అత్రి ఆది మునిబర బహు బసహీం । కరహిం జోగ జప తప తన కసహీం ॥
చలహు సఫల శ్రమ సబ కర కరహూ । రామ దేహు గౌరవ గిరిబరహూ ॥ 4 ॥

ఈ విధముగా మునిశ్రేష్ఠుడైన వాల్మీకి శ్రీరామచంద్రుని నివాసస్థానములను దెల్పెను. ప్రేమపూర్ణములైన ఆ వచనములు శ్రీరామునకు మిక్కిలి ప్రీతిని గూర్చెను. మఱల ముని పల్కెను. "ఓ సూర్యకులతిలకా! నీకు ఒక సుఖప్రదమైన స్థానమును దెలిపెదను. నీవు చిత్రకూట పర్వతముపై నివసింపుము. నీకు కావలసిన వసతులన్నియును అచట గలవు. ఆ పర్వతము మిక్కిలి మనోహరమైనది. ఏనుగులు, సింహములు, జింకలు, పక్షులు నిర్భయముగా విహరించు ఆ వనము అతి రమణీయమైనది. అత్రిమహర్షిపత్నియైన అనసూయాదేవి తన తపః ప్రభావముచే రప్పించిన పవిత్రమందాకినీనది అచటగలదు. అది పురాణ ప్రసిద్ధమైనది. అది గంగానదియొక్క ఒక పాయ. ఢాకిని పసిబాలురను భక్షించినంత అవలీలగా పాపహారిణియైన ఈ పవిత్ర మందాకిని గోహత్యాది సమస్తఘోరపాపములను సైతము హరించును. యోగము, జపము, తపస్సులచే తమ శరీరములను తపింపజేయు 'అత్రి' మొదలగు పెక్కుమందిఋషులు అచటనే నివసింతురు. శ్రీరామా! అచటికి వెళ్లి, వారి తపస్సులను సఫలమొనర్పుము. చిత్రకూట పర్వత గౌరవమును పెంచుము." (చౌ॥ 1-4)

దో- చిత్రకూట మహిమా అమిత, కహీ మహాముని గాఇ।
ఆఇ నహాఏ సరిత బర, సియ సమేత దౌఉ భాఇ ॥ 132 ॥

వాల్మీకిమహాముని చిత్రకూటపర్వతముయొక్క అపారమహిమలను వర్ణించెను. సోదరులిద్దఱును సీతాదేవితో గూడి, ఆ పర్వతమును జేరి, మందాకినీపవిత్రజలములలో స్నానములు చేసిరి. (దో॥ 132)

చిత్రకూట నివాసము

చౌ- రఘుబర కహేఉ లఖన భల ఘాటూ । కరహు కతహుఁ అబ ఠాహర ఠాటూ ॥
లఖన దీఖ పయ ఉతర కరారా । చహుఁ దిసి ఫిరేఉ ధనుష జిమి నారా ॥ 1 ॥
నదీ పనచ సర సమ దమ దానా । సకల కలుష కలి సాఉజ నానా ॥
చిత్రకూట జను అచల అహేరీ । చుకఇ న ఘాత మార ముఠభేరీ ॥ 2 ॥
అస కహి లఖన ఠాఉఁ దెఖరావా । థలు బిలోకి రఘుబర సుఖు పావా ॥
రమేఉ రామ మను దేవన్హ జానా । చలే సహిత సుర థపతి ప్రధానా ॥ 3 ॥
కోల కిరాత బేష సబ ఆఏ । రచే పరన తృన సదన సుహాఏ ॥
బరని న జాహిఁ మంజు దుఇ సాలా । ఏక లలిత లఘు ఏక బిసాలా ॥ 4 ॥

రఘునాథుడు పలికెను. "లక్ష్మణా! ఈ నదీతీరము మిక్కిలి చూడముచ్చటగా నున్నది. ఇచ్చటనే ఒకచోట మనము ఉండుటకు ఏర్పాటు చేయుము. లక్ష్మణుడు పయస్వినీ(మందాకినీ) నదికి ఉత్తర దిశయందు నాలుగువైపుల విల్లువలె ప్రవహించు కాలువగల ఒక ఎత్తైన ప్రదేశమును జూచెను. "నదియే ఈ ధనుస్సు యొక్క అల్లెత్రాడు. శమదమదానములు బాణములు. కలియుగ పాపములు దానివేటజంతువులు. చిత్రకూటపర్వతమే ఒక మొక్కవోని వేటగాడు. ఈ ధనుస్సుతో చిత్రకూటము చాటుమాటుగా గాక ఎదురుగానుండియే వేటాడును. కొట్టికొట్టి వాటిని

పారద్రోలును, దానిగురి తప్పదు'' అని పలుకుచు లక్ష్మణుడు ఆ స్థలమును రామునకు చూపించెను. ఆస్థలమును గాంచి శ్రీరాముడు సంతసించెను. శ్రీరాముని మనస్సును ఆ స్థలము తృప్తి పఱచినదని తెలిసికొనిన దేవతలు తమశిల్పియైన విశ్వకర్మను తోడ్కొని అచటికి వచ్చిరి. వారందఱును కోలుల, భిల్లుల వేషములలో వచ్చి, ఆకులతో గడ్డితో రమణీయములైన కుటీరములను రెండింటిని నిర్మించిరి. వాటిలో ఒకటి చిన్నది. రెండవది పెద్దది. (చౌ॥ 1-4)

దో- లఖన జానకీ సహిత ప్రభు, రాజత రుచిర నికేత।
సోహ మదను ముని బేష జను, రతి రితురాజ సమేత॥ 133 ॥

ఆ సుందరపర్ణకుటీరములయందు శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణులతో మదనుడే మునివేషమును దాల్చి, తన భార్యయైన రతీదేవితో, స్నేహితుడగు వసంతునితో గూడి ఉన్నాడా? అనునట్లు శోభాయమానుడైయుండెను. (దో॥ 133)

మాసపారాయణము-పదునేడవ విరామము

చౌ- అమర నాగ కిన్నర దిసిపాలా। చిత్రకూట ఆఏ తెహి కాలా॥
రామ ప్రనాము కీన్హ సబ కాహూ। ముదిత దేవ లహి లోచన లాహూ॥ 1 ॥
బరషి సుమన కహ దేవ సమాజూ। నాథ సనాథ భఏ హమ ఆజూ॥
కరి బినతీ దుఖ దుసహ సునాఏ। హరషిత నిజ నిజ సదన సిధాఏ॥ 2 ॥
చిత్రకూట రఘునందను ఛాఏ। సమాచార సుని సుని ముని ఆఏ॥
ఆవత దేఖి ముదిత మునిబృందా। కీన్హ దండవత రఘుకుల చందా॥ 3 ॥
ముని రఘుబరహి లాఇ ఉర లేహీం। సుఫల హోన హిత ఆసిష దేహీం॥
సియ సౌమిత్రి రామ ఛబి దేఖహీం। సాధన సకల సఫల కరి లేఖహీం॥ 4 ॥

ఒకనాడు దేవతలు, నాగులు, కిన్నరులు, దిక్పాలురు చిత్రకూటమునకు వచ్చిరి. వారికి శ్రీరాముడు ప్రణామములాచరించెను. ఆనందముతో వారిని దర్శించి దేవతలుగూడ తమనేత్ర సాఫల్యముల నొందిరి. వారు పుష్పములను గురిపించి, "ప్రభూ! సర్వరక్షకులైన మీ నీడలో మేము భద్రముగానుంటిమి. సర్వసమర్థులైన మీ రక్షణలో నుండుటచే మా గౌరవము ఇనుమడించినది. మా మనస్సులు స్తిమిత పడినవి'' అని పలుకుచు, వారి కష్టములను ఏకరువు పెట్టిరి. శ్రీరాముని అనునయవాక్యములకు వారు తృప్తి చెంది, వెళ్లిపోయిరి. శ్రీరాముడు చిత్రకూటమునకు వచ్చిన వార్తను విని, పెక్కుమందిమునులు అచటికి చేరిరి. రఘువంశ చంద్రుడు ప్రసన్నచిత్తులైన ఆ మునులకు నమస్కరించెను. వారు ఆయనను గాఢాలింగనములతో ఆదరించి, ఆశీర్వదించిరి. శ్రీ సీతారామ లక్ష్మణుల సౌందర్యములకు ముగ్ధులై తమ తపస్సులు ఫలించినవని భావించిరి. (చౌ॥ 1-4)

దో- జథాజోగ సనమాని ప్రభు, బిదా కిఏ మునిబృంద।
కరహిం జోగ జప జాగ తప, నిజ ఆశ్రమన్హి సుఛంద॥ 134 ॥

శ్రీరామచంద్రుడు వారిని సముచితగౌరవాదరములతో సమ్మానించి పంపెను. వారు తమఆశ్రమములకు వెళ్లి, నిరాటంకముగా తమయోగజపయజ్ఞములలో తపస్సులలో నిమగ్నులైరి. (దో॥ 134)

చౌ- యహ సుధి కోల కిరాతన్హ పాఈ । హరషే జను నవ నిధి ఘర ఆఈ ॥
కంద మూల ఫల భరి భరి దోనా । చలే రంక జను లూటన సోనా ॥ 1 ॥
తిన్హ మహఁ జిన్హ దేఖే దోఉ భ్రాతా । అపర తిన్హహి పూఁఛహిఁ మగు జాతా ॥
కహత సునత రఘుబీర నికాఈ । ఆఇ సబన్హి దేఖే రఘురాఈ ॥ 2 ॥
కరహిఁ జొహారు భేఁట ధరి ఆగే । ప్రభుహి బిలోకహిఁ అతి అనురాగే ॥
చిత్ర లిఖే జను జహఁ తహఁ ఠాఢే । పులక సరీర నయన జల బాఢే ॥ 3 ॥
రామ సనేహ మగన సబ జానే । కహి ప్రియ బచన సకల సనమానే ॥
ప్రభుహి జొహారి బహోరి బహోరీ । బచన బినీత కహహిఁ కర జోరీ ॥ 4 ॥

అడవులలో నున్న కోలులు కిరాతులు ఈ సమాచారమును విని, నవనిధులు తమ ఇండ్లకు వచ్చినంతగా పొంగిపోయిరి. కందమూలఫలములను దొన్నెలలో దీసికొని, అత్యుత్సాహముతో నిర్ధనుడు బంగారు గనిని దోచుకొనుటకై పరుగులు దీసినట్లు, వారు బారులుదీర్చి, శ్రీరాముని గాంచుటకై పరుగెత్తిరి. అనగా వారు శ్రీరాముని అనుగ్రహరూపమైన బంగారమును దోచుకొనుటకై పరుగుదీసిరి. శ్రీరామలక్ష్మణులను ఇదివఱకే చూచినవారిని ఇతరులు త్రోవలో వారిని గూర్చి అడుగుచుండిరి. శ్రీరాముని అందచందములను గూర్చి మార్గమున చర్చించు కొనుచు వారందఱును వచ్చి రఘునాథుని జూచిరి. వారు తాము తెచ్చిన కానుకలను ప్రభువు ముందఱనుంచి, నమస్కరించి అతిప్రేమతో శ్రీరాముని జూడసాగిరి. ఎక్కడివారక్కడనే బొమ్మల వలె నిలిచిపోయిరి. వారి శరీరములు పులకరించెను. కన్నుల ప్రేమాశ్రువులు వరదలై పాఱెను. శ్రీరాముడు తనయెదుట ప్రేమమగ్నులైయున్న వారినందఱిని ప్రియవచనములతో గౌరవించెను. వారు శ్రీరామచంద్రునకు పదే పదే ప్రణమిల్లి, అంజలి ఘటించి వినయముతో పలికిరి. (చౌ॥ 1-4)

దో- అబ హమ నాథ సనాథ సబ, భఏ దేఖి ప్రభు పాయ ।
భాగ హమారేఁ ఆగమను, రాఉర కోసలరాయ ॥ 135 ॥

"ప్రభూ! మీ పాదదర్శనముతోడనే మాకుకొండంతఅండ లభించినది. మా భాగ్యవశమున మీరు ఇచటికి ఏతెంచితిరి. (దో॥ 135)

చౌ- ధన్య భూమి బన పంథ పహారా । జహఁ జహఁ నాథ పాఉ తుమ్హ ధారా ॥
ధన్య బిహగ మృగ కాననచారీ । సఫల జనమ భఏ తుమ్హహి నిహారీ ॥ 1 ॥
హమ సబ ధన్య సహిత పరివారా । దీఖ దరసు భరి నయన తుమ్హారా ॥
కీన్హ బాసు భల ఠాఉఁ బిచారీ । ఇహాఁ సకల రితు రహబ సుఖారీ ॥ 2 ॥

హమ సబ భాఀతి కరబ సేవకాఈ । కరి కేహరి అహి బాఘ బరాఈ ॥
బన బేహడ గిరి కందర ఖోహా । సబ హమార ప్రభు పగ పగ జోహా ॥ 3 ॥
తహఀ తహఀ తుమ్హహి అహేర ఖేలాఉబ । సర నిరఝర జలఠాఉఁ దెఖాఉబ ॥
హమ సేవక పరివార సమేతా । నాథ న సకుచబ ఆయసు దేతా ॥ 4 ॥

ప్రభూ! మీరు పాదమువోపినభూమి, అరణ్యములు, మార్గములు, పర్వతములు ధన్యములు. వనములలో సంచరించు పశు పక్ష్యాదులు గూడ ధన్యజీవులు. ఏలనన వాటి జన్మలు మీ దర్శనముచే సఫలములైనవి. కనుల పండువుగా మిమ్ములను దర్శించిన మేమందఱము మా కుటుంబములతో గూడ పునీతుల మైతిమి. మీరు నివసించుటకు మంచి చోటును ఎన్నుకొంటిరి. అన్ని కాలములలో (సర్వదా) ఇచట మీరు సుఖముగా ఉందురు. ఏనుగులు, సింహములు, సర్పములు, పులులు మొదలగువాటిప్రమాదములనుండి రక్షణపొందుటలో మేము తోడుగానుండి మిమ్ము సేవించుచుందుము. ఇక్కడి కీకారణ్యములను, పర్వతములను, గుహలను, లోయలను మేము అడుగడుగునను ఎఱుగుదుము. వేటాడుటకు మిమ్ము వేర్వేఱు ప్రదేశములకు తీసికొని వెళ్ళెదము. సరస్సులు, జలపాతములు మొదలగు జలాశయములను మీకు చూపగలము. మేము, మా పరివారములు మీకు సేవకులము. ప్రభూ! మమ్ములను ఆజ్ఞాపింపుడు. సంకోచింప వలదు- (చౌ॥ 1-4)

దో- బేద బచన ముని మన అగమ, తే ప్రభు కరునా ఐన ।
బచన కిరాతన్హ కే సునత, జిమి పితు బాలక బైన ॥ 136 ॥

వేదములు గూడ వర్ణింపలేని, మునుల మనస్సులకును గ్రాహ్యము గాని కరుణానిధియైన ప్రభువు వారి మాటలను తండ్రి బాలురమాటలనువలె ప్రేమతో వినెను. (దో॥ 136)

చౌ- రామహి కేవల ప్రేము పిఆరా । జాని లేఉ జో జాననిహారా ॥
రామ సకల బనచర తబ తోషే । కహి మృదు బచన ప్రేమ పరిపోషే ॥ 1 ॥
బిదా కిఏ సిర నాఇ సిధాఏ । ప్రభు గున కహత సునత ఘర ఆఏ ॥
ఏహి బిధి సియ సమేత దోఉ భాఈ । బసహిఀ బిపిన సుర ముని సుఖదాఈ ॥ 2 ॥
జబ తేఀ ఆఇ రహే రఘునాయకు । తబ తేఀ భయఉ బను మంగలదాయకు ॥
ఫూలహిఀ ఫలహిఀ బిటప బిధి నానా । మంజు బలిత బర బేలి బితానా ॥ 3 ॥
సురతరు సరిస సుభాయఀ సుహాఏ । మనహుఀ బిబుధ బన పరిహరి ఆఏ ॥
గుంజ మంజుతర మధుకర శ్రేనీ । త్రిబిధ బయారి బహఇ సుఖ దేనీ ॥ 4 ॥

“శ్రీరాముడు భక్తవత్సలుడు. అతడు భక్తులనుండి ప్రేమనే కోరుకొనును”. అది తెలిసినవాడే నిజముగా తెలిసినవాడు. అప్పుడు రామచంద్రుడు వనవాసులైన కోలులను భిల్లులను ప్రేమపూర్వకవచనములతో సంతృప్తి పఱచి, వీడ్కొలిపెను. వారు శిరసా ప్రణమిల్లి, గృహోన్ముఖులై, వెళ్లుచు ప్రభు గుణములను ప్రశంసించుచు ముందునకు సాగిరి. ఈ విధముగా దేవతలకును, మునులకును సుఖదాయకులైన సోదరులు సీతాదేవితో గూడి, ఆ వనములో నివసించుచుండిరి. అది మొదలుకొని వనమంతయు మంగళప్రదమాయెను. వివిధవృక్షములు పుష్పఫల

భరితములాయెను. వాటిపై ప్రాకిన తీగెలు చక్కని లతామండపములను ఏర్పఱచెను. అవి కల్ప వృక్షములవలె సహజమనోహరములై నందనవనమునుండివచ్చినవా యనునట్లుండెను. భ్రమర శ్రేణులు మధురముగా ఝుంకారములను గావించుచుండెను. శీతల మంద సుగంధ పవనములు వీచుచుండెను. (చౌ॥ 1-4)

దో- నీలకంఠ కలకంఠ సుక, చాతక చక్క చకోర ।
భాఁతి భాఁతి బోలహిఁ బిహగ, శ్రవన సుఖద చిత చోర ॥ 137 ॥

నీలకంఠములు, (మయూరములు) కోయిలలు, చిలుకలు, గోరువంకలు, చక్రవాకములు, చకోరములు, మున్నగు వివిధములైన పక్షులు మనోహరములైన తమపలుకులతో వీనులవిందుగావించుచుండెను. (దో॥ 137)

చౌ- కరి కేహరి కపి కోల కురంగా । బిగతబైర బిచరహిఁ సబ సంగా ॥
ఫిరత అహేర రామ ఛబి దేఖీ । హోహిఁ ముదిత మృగబృంద బిసేషీ ॥ 1 ॥
బిబుధ బిపిన జహఁ లగి జగ మాహీఁ । దేఖి రామ బను సకల సిహాహీఁ ॥
సురసరి సరసఇ దినకర కన్యా । మేకలసుతా గోదావరి ధన్యా ॥ 2 ॥
సబ సర సింధు నదీఁ నద నానా । మందాకిని కర కరహిఁ బఖానా ॥
ఉదయ అస్త గిరి అరు కైలాసూ । మందర మేరు సకల సురబాసూ ॥ 3 ॥
సైల హిమాచల ఆదిక జేతే । చిత్రకూట జసు గావహిఁ తేతే ॥
బింధి ముదిత మన సుఖు న సమాఈ । శ్రమ బిను బిపుల బడాఈ పాఈ ॥ 4 ॥

ఏనుగులు, సింహములు, వానరములు, అడవిపందులు, జింకలు మొదలగు జంతువులన్నియు తమతమ సహజవైరములను వదలి, మైత్రితో మసలుచుండెను. వనమున తిరుగుచున్న శ్రీరామచంద్రుని గాంచి, జంతువులన్నియును ఆనందించుచుండెను. విశ్వము నందలి దివ్య వనములన్నియును శ్రీరామవనమును జూచి, కొనియాడుచుండెను. గంగ యమున సరస్వతి నర్మద గోదావరి మొదలగు పుణ్య నదులును, సమస్త సరోవరములును, సముద్రములును, ఇతర నదీనదములును మందాకినిని ప్రస్తుతించుచుండెను. ఉదయాచలము, అస్తాచలము, కైలాసము, మేరువు, మందరాచలము మున్నగు దేవతానివాసస్థానములు, హిమాలయము మొదలగు పర్వతములు రామ నివాసమైన చిత్ర కూటమును పొగడుచుండెను. వింధ్యాచలము మిక్కిలి ప్రసన్నమై యుండెను. దాని యానందమునకు అవధి లేకుండెను. అనాయాసముగా దాని గౌరవము ఇనుమడించెను. (చౌ॥ 1-4)

దో- చిత్రకూట కే బిహగ మృగ, బేలి బిటప తృన జాతి ।
పున్య పుంజ సబ ధన్య అస, కహహిఁ దేవ దిన రాతి ॥ 138 ॥

చిత్రకూటము నందలి పశుపక్ష్యాదులు, లతా వృక్షములు, తృణములు, అంకురములు మొదలగునవి అన్నియును పుణ్యరాసులు- అని దేవతలు అహర్నిశలు కొనియాడుచుండిరి. (దో॥ 138)

చౌ- నయనవంత రఘుబరహి బిలోకీ । పాఇ జనమ ఫల హోహిఁ బిసోకీ ॥
పరసి చరన రజ అచర సుఖారీ । భఏ పరమ పద కే అధికారీ ॥ 1 ॥
సో బను సైలు సుభాయఁ సుహావన । మంగలమయ అతి పావన పావన ॥
మహిమా కహిఅ కవని బిధి తాసూ । సుఖసాగర జహఁ కీన్హ నివాసూ ॥ 2 ॥

పయ పయోధి తజి అవధ బిహాఈ । జహఁ సియ లఖను రాము రహె ఆఈ ॥
కహి న సకహిఁ సుషమా జసి కానన । జౌఁ సత సహస హోహిఁ సహసానన ॥ 3 ॥
సో మైఁ బరని కహౌఁ బిధి కేహీఁ । డాబర కమఠ కి మందర లేహీఁ ॥
సేవహిఁ లఖను కరమ మన బానీ । జాఇ న సీలు సనేహు బఖానీ ॥ 4 ॥

సకల ప్రాణులు శ్రీరాముని దర్శించి, కన్నులున్నందులకు తమ జన్మలు సఫలములైనవని భావించి, ఆనందించినవి. జడములైన గిరులు, తరులు, భూమి, నదులు మొదలగునవి భగవంతునిపాదధూళిని స్పృశించి, సుఖించినవి. ఈ విధముగ చరాచరములన్నియును పరమ పదప్రాప్తికి అర్హతను సంపాదించినవి. ఆ వనము, పర్వతము మిక్కిలి మనోజ్ఞములు, మంగళ ప్రదములు, అవి పవిత్రములైన వానినిగూడ అత్యంత పవిత్రములుగా జేయునవి. సుఖ సాగరుడైన శ్రీరామునకు నివాసస్థానమగు చిత్రకూటమును వర్ణించుటకు ఎవరికి తరము? లోక కల్యాణార్థమై క్షీరసాగరమును వదలి, అయోధ్యను గూడ వీడిన శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై నివసించుచున్న ఆ వనశోభావైభవములను వేయితలలుగలశేషులు లక్షమందియైనను వర్ణింపజాలరు. ఇక దానిని వర్ణింప నేనెంతవాడను? చిన్న సరస్సులో ఉన్న తాబేలు మందరపర్వతమును ఎత్తగలదా? లక్ష్మణుడు మనోవాక్కాయ కర్మలచే అనవరతము శ్రీరాముని సేవలు చేయుచుండెను. అతని స్నేహశీలములు వర్ణనాతీతములు. (చౌ॥ 1-4)

దో- ఛిను ఛిను లఖి సియ రామ పద, జాని ఆపు పర నేహు ।
కరత న సపనెహుఁ లఖను చితు, బంధు మాతు పితు గేహు ॥ 139 ॥

శ్రీసీతారాముల పాదములను అనుక్షణము దర్శించుచు, వారికి తనపైగల వాత్సల్యమును తెలిసికొని, లక్ష్మణుడు స్వప్నములోగూడ తనసోదరులను, తల్లిదండ్రులను, ఇంటిని, బంధువులను స్మరింపకుండెను. (దో॥ 139)

చౌ- రామ సంగ సియ రహతి సుఖారీ । పుర పరిజన గృహ సురతి బిసారీ ॥
ఛిను ఛిను పియ బిధు బదను నిహారీ । ప్రముదిత మనహుఁ చకోరకుమారీ ॥ 1 ॥
నాహ నేహు నిత బఢత బిలోకీ । హరషిత రహతి దివస జిమి కోకీ ॥
సియ మను రామ చరన అనురాగా । అవధ సహస సమ బను ప్రియ లాగా ॥ 2 ॥
పరనకుటీ ప్రియ ప్రియతమ సంగా । ప్రియ పరివారు కురంగ బిహంగా ॥
సాసు ససుర సమ మునితియ మునిబర । అసను అమిఅ సమ కంద మూల ఫర ॥ 3 ॥
నాథ సాథ సాఁథరీ సుహాఈ । మయన సయన సయ సమ సుఖదాఈ ॥
లోకప హోహిఁ బిలోకత జాసూ । తెహి కి మోహి సక బిషయ బిలాసూ ॥ 4 ॥

అయోధ్యను, తనకుటుంబసభ్యులను, ఇంటినిగూడ మఱచి, సీతాదేవి తన పతియైన శ్రీరామునితో సంతోషముగా నుండెను. అనుక్షణము ఆమె చకోరము చంద్రుని జూచినట్లు తన పతిని జూచుచు ఆనందించుచుండెను.

తనపై పతిప్రేమగూడ నిత్యము పెఱుగుచుండుట జూచి, పగటిపూట చక్రవాకమువలె ప్రసన్నురాలగుచుండెను. సీతాదేవి మనస్సు శ్రీరామచంద్రుని పాదపద్మములపైననే మిక్కిలి మక్కువ గలిగియుండెను. ఆ వనము ఆమెకు వేయి అయోధ్యలను మించి ప్రీతి గొల్పుచుండెను. తన ప్రియునితో గూడి నివసించుచుండుటచే ఆ పర్ణకుటీరముగూడ ఆమెకు మిక్కిలి ఆనందదాయకముగానుండెను. మృగములు, పక్షులు, కుటుంబ పరివారములాయెను. మునిపత్నులు అత్తగార్లవలెను, మునీశ్వరులు మామగార్ల వలెను ఆమెపై వాత్సల్యమును ప్రకటించుచుండిరి. కందమూలఫలములు అమృతతుల్యములైయుండెను. తనస్వామితోగూడి శయనించిన కుశపత్రములశయ్యగూడ మన్మథునినూఱుపాన్పులతో సమానముగా హాయిని గొల్పుచుండెను. సకల వైభవములకును కుదురైన లక్ష్మి(సీతా)దేవి దర్శనమాత్రమున జీవులు లోకపాలురగుచుండగా ఆమెను భోగవిలాస వస్తువులు మోహింపజేయునా? (చౌ॥ 1-4)

దో- సుమిరత రామహి తజహిఁ జన, తృన సమ బిషయ బిలాసు।
రామప్రియా జగ జనని సియ, కఛు న ఆచరజు తాసు ॥ 140 ॥

రామచంద్రునిస్మరణానందమును అనుభవించు భక్తులకు భోగవిలాసములు తృణప్రాయములు. అట్టి శ్రీరామచంద్రునిప్రియపత్నియు, జగన్మాతయు ఐన సీతాదేవి భోగవిలాసములను త్యాగము చేయుట ఏమాత్రమూ ఆశ్చర్యకరమైన విషయముగాదు (దో॥ 140)

చౌ- సీయ లఖన జెహి బిధి సుఖు లహహీఁ । సోఇ రఘునాథ కరహిఁ సోఇ కహహీఁ ॥
కహహిఁ పురాతన కథా కహానీ । సునహిఁ లఖను సియ అతి సుఖు మానీ ॥ 1 ॥
జబ జబ రాము అవధ సుధి కరహీఁ । తబ తబ బారి బిలోచన భరహీఁ ॥
సుమిరి మాతు పితు పరిజన భాఈ । భరత సనేహు సీలు సెవకాఈ ॥ 2 ॥
కృపాసింధు ప్రభు హోహిఁ దుఖారీ । ధీరజు ధరహిఁ కుసమఉ బిచారీ ॥
లఖి సియ లఖను బికల హోఇ జాహీఁ । జిమి పురుషహి అనుసర పరిఛాహీఁ ॥ 3 ॥
ప్రియా బంధు గతి లఖి రఘునందను । ధీర కృపాల భగత ఉర చందను ॥
లగే కహన కఛు కథా పునీతా । సుని సుఖు లహహిఁ లఖను అరు సీతా ॥ 4 ॥

శ్రీరాముడు నిరంతరము సీతాలక్ష్మణులు సంతోషముగా ఉండునట్లుచేయు చుండెను. ఆయన పౌరాణికకథలను ఉపాఖ్యానములను చెప్పుచుండగా వారు వాటిని మిక్కిలి శ్రద్ధగా విని ఆనందించుచుండిరి. అయోధ్యనుగూర్చి ఆలోచనలు వచ్చినప్పుడు శ్రీరామునికన్నులు చెమ్మగిల్లుచుండెను. తనతల్లిదండ్రులను, కుటుంబసభ్యులను, సోదరులను, భరతునిస్నేహసౌశీల్యసేవాభావములను తలంచుకొనినప్పుడు దయాళువైన శ్రీరాముడు దుఃఖితుడగుచుండెను. కాని అందులకు అది తగినసమయము గాదని తలచి, ధైర్యము వహించుచుండెను. శ్రీరాముడు దుఃఖితుడగుటను చూచినప్పుడు సీతా లక్ష్మణులును కలవరపడుచుండిరి. మనుష్యుని నీడ అతనినే అనుసరించును గదా! ధీరుడు, దయాళువు, భక్తులహృదయములను చందనమువలె చల్లబఱచువాడును ఐన శ్రీరామచంద్రుడు పత్నియైన సీతాదేవిదశను, సోదరుడైన లక్ష్మణుని స్థితినిచూచి, ధార్మిక కథలను చెప్పుచుండెను. వాటిని విని, వారు సుఖమును పొందుచుండిరి. (చౌ॥ 1-4)

దో- రాము లఖన సీతా సహిత, సోహత పరన నికేత।
జిమి బాసవ బస అమరపుర, సచీ జయంత సమేత ॥ 141 ॥

అమరావతీనగరమున ఇంద్రుడు తనభార్యయైన శచీదేవితో కుమారుడైన జయంతునితో శోభిల్లునట్లు శ్రీరాముడు ఆ పర్ణకుటీరములో సీతాలక్ష్మణులతో సుశోభితుడై యుండెను. (దో॥ 141)

చౌ- జోగవహిఁ ప్రభు సియ లఖనహిఁ కైసేఁ । పలక బిలోచన గోలక జైసేఁ ॥
సేవహిఁ లఖను సీయ రఘుబీరహి । జిమి అబిబేకీ పురుష సరీరహి ॥ 1 ॥
ఏహి బిధి ప్రభు బన బసహిఁ సుఖారీ । ఖగ మృగ సుర తాపస హితకారీ ॥
కహెఉఁ రామ బన గవను సుహావా । సునహు సుమంత్ర అవధ జిమి ఆవా ॥ 2 ॥

కనురెప్పలు కన్నులను కాపాడుచుండునట్లు శ్రీ సీతారాములు లక్ష్మణుని పరిరక్షించు చుండిరి. అట్లే సామాన్య మానవుడు తనశరీరమునువలె లక్ష్మణుడు సీతారాములను నిరంతరము సేవించుచుండెను. ఈ విధముగా పక్షులకును, మృగములకును, దేవతలకును తాపసులకును హితకారియైన శ్రీరామచంద్రప్రభువు వనమునందు సుఖముగా నివసించుచుండెను. (తులసీదాసు చెప్పుచున్నాడు) నేనింత వఱకును మనోహరమైన రామవనగమనకథలను తెల్పితిని. సుమంత్రుడు అయోధ్యకు చేరినవిధమును వినుడు.(1) (చౌ॥॥ 1-3)

అయోధ్యకు సుమంత్రుని ఆగమనము

చౌ- ఫిరెఉ నిషాదు ప్రభుహి పహుఁచాఈ । సచివ సహిత రథ దేఖెసి ఆఈ ॥
మంత్రీ బికల బిలోకి నిషాదూ । కహి న జాఇ జస భయఉ బిషాదూ ॥ 3 ॥
రామ రామ సియ లఖన పుకారీ । పరెఉ ధరనితల బ్యాకుల భారీ ॥
దేఖి దఖిన దిసి హయ హిహినాహీఁ । జను బిను పంఖ బిహగ అకులాహీఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రునినుండి సెలవుదీసికొని, నిషాదరాజు గృహోన్ముఖుడై తిరిగి వచ్చుచు శృంగబేరపురము కడ గంగాతీరమున సుమంత్రుని, ఆతని రథమును గుఱ్ఱములను జూచెను. వ్యాకులుడైన మంత్రిని జూచి, గుహుడు మిక్కిలి పరితపించెను. (నిషాదరాజు ఒంటరిగా వచ్చుటను జూచి) సుమంత్రుడు "హా రామా! హా సీతా! హా లక్ష్మణా!" అని రోదించుచు వ్యాకులత చెంది, నేలపై బడిపోయెను. రథమునకు గట్టిన గుఱ్ఱములు (రాముడు వెళ్లిన) దక్షిణ దిశకు మఱలి సకిలించు చుండెను. వాటిస్థితి ఱెక్కలు విఱిగిన పక్షులవలె నుండెను. (చౌ॥ 3-4)

1. శ్రీ సీతారామలక్ష్మణులు వాల్మీకి ఆశ్రమమునకు చేరకముందే యమునానదీ తీరమునుండి శ్రీరాముడు గుహుని శృంగబేరమునకు పంపివైచెను. (ఈ ప్రస్తావన 111వ దోహాలో గలదు) అంతవఱకును సీతారామ లక్ష్మణులు అయోధ్యకు మఱలివత్తురని భావించుచు వారి రాకకై సుమంత్రుడు శృంగబేరపురముకడ గంగాతీరమున నిరీక్షించు చుండెను. గుహుడు ఒక్కడే తిరిగి వచ్చుటచూచి అతడు నిరాశపడెను.

దో- నహిం తృన చరహిం న పిఅహిం జలు, మోచహిం లోచన బారి।
బ్యాకుల భఏ నిషాద సబ, రఘుబర బాజి నిహారీ ॥ 142 ॥

ఆ గుఱ్ఱములు గడ్డిని మేయుటలేదు. నీరు త్రాగుటయు లేదు. దిగులుతో కన్నీరు కార్చుచున్నవి. వాటిని జూచి నిషాదులందఱును కలత చెందిరి. (దో॥ 142)

చౌ- ధరి ధీరజు తబ కహఇ నిషాదూ । అబ సుమంత్ర పరిహరహు బిషాదూ ॥
తుమ్హ పండిత పరమారథ గ్యాతా । ధరహు ధీర లఖి బిముఖ బిధాతా ॥ 1 ॥
బిబిధ కథా కహి కహి మృదు బానీ । రథ బైఠారేఉ బరబస ఆనీ ॥
సోక సిథిల రథు సకఇ న హాంకీ । రఘుబర బిరహ పీర ఉర బాంకీ ॥ 2 ॥
చరఫరాహిం మగ చలహిం న ఘోరే । బన మృగ మనహుం ఆని రథ జోరే ॥
అఢుకి పరహిం ఫిరి హేరహిం పీఛేం । రామ బియోగ బికల దుఖ తీఛేం ॥ 3 ॥
జో కహ రాము లఖను బైదేహీ । హింకరి హింకరి హిత హేరహిం తేహీ ॥
బాజి బిరహ గతి కహి కిమి జాతీ । బిను మని ఫనిక బికల జెహి భాంతీ ॥ 4 ॥

ధైర్యము వహించి, నిషాదరాజు ఇట్లు పలికెను. "సుమంత్రా! విషాదమును మానుడు. మీరు జ్ఞానులు, పరమార్థమును ఎఱిగినవారు. విధాత ప్రతికూలుడని తెలిసికొని, ధైర్యమును పూనుడు." మృదుమధురముగా పెక్కుకథలను వినిపించి, ఓదార్చి, గుహుడు ఎట్టకేలకు సుమంత్రుని రథమునెక్కించెను. కాని మంత్రి శోకవిహ్వాలుడగుటచే రథమును నడుపలేక పోయెను. శ్రీరామునివిరహమువలన అతనిమనస్సు మిక్కిలి బాధపడుచుండెను. రామవియోగ దుఃఖమున గుఱ్ఱములు మార్గమున సరిగా నడువ జాలకుండెను. వాటి అడుగులు తడబడు చుండెను. లాగుటకు అలవాటులేని అడవిజంతువులను దెచ్చి రథమునకు కట్టినట్లుండెను. అవి తట్టుకొని క్రిందపడుచుండెను. పదే పదే వెనుదిరిగి చూచుచుండెను. రామ వియోగముచే అవి మిక్కిలి దుఃఖపడుచుండెను. ఎవ్వరైనను సీతారామలక్ష్మణుల నామములను ఉచ్చరించినచో అవి వారి వైపు తిరిగి, సకిలించుచు ప్రేమతో చూచుచుండెను. వాటివిరహవ్యాకులస్థితి మణిరహిత సర్పమువలెనుండెను. (చౌ॥ 1-4)

దో- భయఉ నిషాదు బిషాదబస, దేఖత సచివ తురంగ।
బోలి సుసేవక చారి తబ, దిఏ సారథీ సంగ ॥ 143 ॥

మంత్రిని గుఱ్ఱములను గాంచి, నిషాదరాజుగూడ విషాదమునకు లోనయ్యెను. అతడు తనకు విశ్వాసపాత్రులైన నలుగురు సేవకులను సుమంత్రునితో పంపెను. (దో॥ 143)

చౌ- గుహ సారథిహి ఫిరేఉ పహుంచాఈ । బిరహు బిషాదు బరని నహిం జాఈ ॥
చలే అవధ లెఇ రథహి నిషాదా । హోహిం ఛనహిం ఛన మగన బిషాదా ॥ 1 ॥

సోచ సుమంత్ర బికల దుఖ దీనా । ధిగ జీవన రఘుబీర బిహీనా ॥
రహిహి న అంతహుఁ అధమ సరీరూ । జసు న లహేఉ బిఛురత రఘుబీరూ ॥ 2 ॥
భఏ అజస అఘ భాజన ప్రానా । కవన హేతు నహిఁ కరత పయానా ॥
అహహ మంద మను అవసర చూకా । అజహుఁ న హృదయ హోత దుఇ టూకా ॥ 3 ॥
మీజి హాథ సిరు ధుని పఛితాఈ । మనహుఁ కృపన ధన రాసి గవాఁఈ ॥
బిరిద బాఁధి బర బీరు కహాఈ । చలేఉ సమర జను సుభట పరాఈ ॥ 4 ॥

సుమంత్రునకు తోడుగా కొంతదూరము వెళ్లి, పిమ్మట ఆయనను వీడ్కొని, నిషాదరాజైన గుహుడు తనయింటికి మఱలెను. అతని విరహమును దుఃఖమును వర్ణించుటకు మాటలు చాలవు. నలుగురు నిషాదులును మంత్రి వెంట అయోధ్యకు పోవుచుండిరి. దీనావస్థకు లోనైన సుమంత్రుని, గుఱ్ఱములను జూచి, వారు అనుక్షణము శోకమగ్నులగుచుండిరి. వ్యాకులుడైన సుమంత్రుడు ఇట్లు ఆలోచించెను. "శ్రీ రఘువీరుడు లేకుండ నా జీవితము వ్యర్థము. ఈ తుచ్ఛ శరీరము ఏ విధముగను శాశ్వతము గాదు. శ్రీరాముడు వనములకు వెళ్లినంతనే ఈ శరీరము నశించియున్నచో కీర్తియైనను దక్కెడిది. నా ప్రాణములు అపయశమునకును, పాపములకును భాండములైనవి. ఇవి ఈ దేహమును ఏల వదలి పోలేకయున్నవి? ఓ మూఢమనసా! చక్కని సదవకాశమును నీవు కోల్పోయినావు. ఇప్పటికిని నా హృదయము ఏల ముక్కలు ముక్కలు గాలేదు?'' చేతులునలుపుకొనుచు, తలబాదుకొనుచు, తన ధనమును కోల్పోయిన లోభివలె అతడు పశ్చాత్తాపపడసాగెను. ఉత్తమవీరుడనిపించుకొన్నవాడు వీరవేషముతో తలపాగా చుట్టి విజయాభిమానముతో రణరంగమునకు పోయి, మూలధనమునుకూడా కోల్పోయి, పాఱివచ్చినవానివలె అతడు ఇంటి ముఖము పట్టెను. (చౌ॥ 1-4)

దో- బిప్ర బిబేకీ బేదబిద, సమ్మత సాధు సుజాతి ।
జిమి ధోఖేఁ మదపాన కర, సచివ సోచ తెహి భాఁతి ॥ 144 ॥

ఒక వివేకవంతుడు, వేదవిదుడు, సదాచారనిరతుడు, ఐన ఉత్తమ బ్రాహ్మణుడు ప్రమాద వశమున సురాపానము చేసి, పశ్చాత్తప్తుడగుచున్నవానివలె సుమంత్రుడు శోకించుచు బాధపడుచుండెను. (దో॥ 144)

చౌ- జిమి కులీన తియ సాధు సయానీ । పతిదేవతా కరమ మన బానీ ॥
రహై కరమ బస పరిహరి నాహూ । సచివ హృదయఁ తిమి దారున దాహూ ॥ 1 ॥
లోచన సజల డీఠి భఇ థోరీ । సునఇ న శ్రవన బికల మతి భోరీ ॥
సూఖహిఁ అధరఁ లాగి ముఁహ లాటీ । జిఉ న జాఇ ఉర అవధి కపాటీ ॥ 2 ॥
బిబరన భయఉ న జాఇ నిహారీ । మారేసి మనహుఁ పితా మహతారీ ॥
హాని గలాని బిపుల మన బ్యాపీ । జమపుర పంథ సోచ జిమి పాపీ ॥ 3 ॥
బచను న ఆవ హృదయఁ పఛితాఈ । అవధ కాహ మైం దేఖబ జాఈ ॥
రామ రహిత రథ దేఖిహి జోఈ । సకుచిహి మోహి బిలోకత సోఈ ॥ 4 ॥

చతురురాలు, కులీనయైన సాధ్వి, మనోవాక్కాయ కర్మలచే పతిని దైవముగా ఆరాధించు ఒక స్త్రీ విధివశమున తనభర్తకు దూరమైనచో ఎట్లు హృదయపరితాపము నొందునో ఆ విధముగా సుమంత్రుడు దుఃఖించుచుండెను. నేత్రములు అశ్రుపూరితములాయెను. దృష్టి మందగించెను. చెవులకు ఏమియు వినబడకుండెను. వ్యాకులితమైన బుద్ధి నిలకడగా లేకుండెను. పెదవులు ఎండిపోయెను. నోరు పిడచగట్టుకొని పోయెను. ఐనను ఆతని ప్రాణములు మాత్రము పోకుండెను. ఏలనన పదునాలుగు సంవత్సరముల వనవాసానంతరము శ్రీరాముడు తిరిగి వచ్చుననెడి 'ఆశ' ఆతని హృదయములో మిగిలియుండెను. ఈ 'ఆశ' యనెడి కవాటమే ఆతని ప్రాణములను నిలిపెను. సుమంత్రునిముఖము చూచుటకు వీలులేనంతగా వివర్ణమై యుండెను. పశ్చాత్తాపమునకు లోనైన మాతాపితృహంతకునివలె ఆయనహృదయము గగ్గోలు పడుచుండెను. మహాపాపి యమపురికి(నరకమునకు) పోవుచు దారిలో ఆలోచించుచున్నట్లు ఆయనమనస్సు శ్రీరామవియోగమున విచారగ్రస్తమై యుండెను. ఆతని నోట మాటరాకుండెను. "అయోధ్యకు వెళ్లి నేను చూడవలసినదేమి? శ్రీరామచంద్రుడు లేని రథమును జూచి, ఎవ్వరును నా ముఖమునే చూడరు. (చౌ॥ 1-4)

దో- ధాఇ పూఁఛిహహిఁ మోహి జబ, బికల నగర నర నారి।
ఉతరు దేబ మైఁ సబహి తబ, హృదయఁ బజ్రు బైఠారి॥ 145 ॥

నగరములోని వికలురైన ప్రజలు పరుగెత్తుకొని వచ్చి అడిగినప్పుడు నేను నా గుండెను ఱాయి చేసికొని, వారిని సమాధాన పఱచవలెను. (దో॥ 145)

చౌ- పుఛిహహిఁ దీన దుఖిత సబ మాతా। కహబ కాహ మైఁ తిన్హహి బిధాతా॥
పూఛిహి జబహిఁ లఖన మహతారీ। కహిహఉఁ కవన సఁదేస సుఖారీ॥ 1 ॥
రామ జనని జబ ఆఇహి ధాఈ। సుమిరి బచ్ఛు జిమి ధేను లవాఈ॥
పూఁఛత ఉతరు దేబ మైఁ తేహీ। గే బను రామ లఖను బైదేహీ॥ 2 ॥
జొఇ పూఁఛిహి తెహి ఊతరు దేబా। జాఇ అవధ అబ యహు సుఖు లేబా॥
పూఁఛిహి జబహిఁ రాఉ దుఖ దీనా। జివను జాసు రఘునాథ అధీనా॥ 3 ॥
దేహఉఁ ఉతరు కౌను ముహు లాఈ। ఆయఉఁ కుసల కుఅఁర పహుఁచాఈ॥
సునత లఖన సియ రామ సఁదేసూ। తృన జిమి తను పరిహరిహి నరేసూ॥ 4 ॥

ఓ విధాతా! దీనవదనలై దుఃఖితలైన తల్లులు అడిగినప్పుడు నేనేమి చెప్పవలెను? లక్ష్మణుని తల్లి నన్నడిగినచో ఆమెకు ఏ సంతోషవార్తను తెల్పవలెను? అప్పుడే ప్రసవించిన గోవు తన దూడనుగూర్చి ఆలోచించుచు పరుగెత్తునట్లు కౌసల్యాదేవి శ్రీరామచంద్రునిగూర్చి ఆలోచించుచు పరుగు పరుగున వచ్చినచో ఆమెకు నా సమాధాన మేమి? శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు వనములకేగిరి." అని మాత్రమే చెప్పవలసి వచ్చును. ఎవ్వరడిగినను ఈ సమాధానమునే ఇయ్యవలసివచ్చును. అయ్యో! అయోధ్యకు వెళ్లి, నేనుపొందెడిసుఖము ఇది? శోక విహ్వలుడైన దశరథమహారాజు తనపంచప్రాణములను శ్రీరామునిపైననే నిలుపుకొని, నన్నడిగినచో నేను ఏ మొగము పెట్టుకొని సమాధానమును ఇయ్యవలెను? "రాజకుమారులను అడవులలో భద్రముగా వదలి వచ్చినాను." అని సీతారామ లక్ష్మణులను గూర్చి నేననుచుండగనే ఆ దశరథ మహారాజు గారి ప్రాణములు వెంటనే అనంతాకాశములో కలిసి పోవును. ఇంతమందిని కష్టపెట్టి ఇంకను బ్రతికి, నేను ఏమి బావుకొందును? (చౌ॥ 1-4)

దో- హృదఉ న బిదరేఉ పంక జిమి, బిఛురత ప్రీతము నీరు ।
జానత హౌఁ మోహి దీన్హ బిధి, యహు జాతనా సరీరు ॥ 146 ॥

నీరులేక ఎండిపోయిననేల నెర్రెలతో బీటలువాఱినట్లు ప్రియతముడైన శ్రీరాముని విరహముచే నాహృదయము బ్రద్దలు కావలసినది. కాని అట్లు కాలేదు, ప్రాణములు పోలేదు. జీవులకు మరణానంతరము ప్రాప్తించు యాతనా శరీరమును విధాత నాకు ఇప్పుడే ఇచ్చినాడని అనిపించుచున్నది. (దో॥ 146)

చౌ- ఏహి బిధి కరత పంథ పఛితావా । తమసా తీర తురత రథు ఆవా ॥
బిదా కిఏ కరి బినయ నిషాదా । ఫిరే పాయఁ పరి బికల బిషాదా ॥ 1 ॥
పైఠత నగర సచివ సకుచాఈ । జను మారేసి గుర బాఁభన గాఈ ॥
బైఠి బిటప తర దివసు గవాఁవా । సాఁఝ సమయ తబ అవసరు పావా ॥ 2 ॥
అవధ ప్రబేసు కీన్హ అఁధిఆరేఁ । పైఠ భవన రథు రాఖి దుఆరేఁ ॥
జిన్హ జిన్హ సమాచార సుని పాఏ । భూప ద్వార రథు దేఖన ఆఏ ॥ 3 ॥
రథు పహిచాని బికల లఖి ఘోరే । గరహిఁ గాత జిమి ఆతప ఓరే ॥
నగర నారి నర బ్యాకుల కైసేఁ । నిఘటత నీర మీనగన జైసేఁ ॥ 4 ॥

సుమంత్రుడు ఈ విధముగా పరితపించుచుండగనే తమసానదీ తీరమునకు జేరెను. అతడు తనవెంట వచ్చిన నిషాదులను ప్రార్థనాపూర్వకముగా వీడ్కొలిపెను. వారు వ్యాకుల చిత్తులై సుమంత్రుని పాదములకు మ్రొక్కి, ఎట్టకేలకు గృహోన్ముఖులైరి. గోబ్రాహ్మణ గురువులను హత్య చేసిన వానివలె వెలవెలబోవుచు మంత్రి అయోధ్యా నగరమును సమీపించెను. ఒక చెట్టు క్రింద గూర్చొని దినమంతయు గడిపెను. సంధ్యాకాలమున చీకటి పడగానే నగరమున ప్రవేశించెను. సుమంత్రునిరాకను గూర్చి తెలియగనే జనులు రథమును జూచుటకు రాజద్వారమునొద్దకు వచ్చిరి. రథమును గుర్తించి, గుఱ్ఱముల దైన్యస్థితిని జూచిరి. వ్యాకులమైన శ్వేతహయములశరీరములు సూర్యాతపమున కఱిగిపోవుచున్న వడగండ్లవలె తోచెను. ఆ నగరపౌరులుగూడ ఎండిపోవుచున్న చెఱువులోని చేపలవలె వ్యాకుల చిత్తులైరి. (చౌ॥ 1-4)

సుమంత్రుడు ఓదార్చుట-పుత్ర శోకముతో దశరథుడు స్వర్గస్థుడగుట

దో- సచివ ఆగమను సునత సబు, బికల భయఉ రనివాసు ।
భవను భయంకరు లాగ తేహి, మానహుఁ ప్రేత నివాసు ॥ 147 ॥

ఒంటరిగా వచ్చిన మంత్రిని జూచి రాణివాసమంతయును శోకాకులమయ్యెను. రాజ భవనము ఆయనకు నిర్జీవమై ప్రేతభూమిగా కన్పట్టెను. (దో॥ 147)

చౌ- అతి ఆరతి సబ పూఁఛహిఁ రానీ । ఉతరు న ఆవ బికల భఇ బానీ ॥
సునఇ న శ్రవన నయన నహిఁ సూఝా । కహహు కహాఁ నృపు తెహి తెహి బూఝా ॥ 1 ॥
దాసిన్హ దీఖ సచివ బికలాఈ । కౌసల్యా గృహఁ గఈఁ లవాఈ ॥
జాఇ సుమంత్ర దీఖ కస రాజా । అమిఅ రహిత జను చందు బిరాజా ॥ 2 ॥
ఆసన సయన బిభూషన హీనా । పరేఉ భూమితల నిపట మలీనా ॥
లేఇ ఉసాసు సోచ ఎహి భాఁతీ । సురపుర తేఁ జను ఖఁసేఉ జజాతీ ॥ 3 ॥
లేత సోచ భరి ఛిను ఛిను ఛాతీ । జను జరి పంఖ పరేఉ సంపాతీ ॥
రామ రామ కహ రామ సనేహీ । పుని కహ రామ లఖన బైదేహీ ॥ 4 ॥

మిక్కిలి దుఃఖముతో రాణులు అతనిని ప్రశ్నించిరి. కాని సుమంత్రుడు ప్రత్యుత్తరము నీయలేక పోయెను. అతనిగొంతు మూగవోయెను. చెవులు వినబడుట లేదు. కన్నులు కనబడుట లేదు. కలిసినవారినందఱిని "రాజుగారెక్కడ? రాజుగారెక్కడ?" అనియడుగుచుండెను.. మంత్రిగారి వ్యాకులపాటును గమనించిన దాసీలు ఆయనను కౌసల్యాదేవిమందిరమునకు తీసికొని వెళ్లిరి. అక్కడ కళావిహీనుడైన చంద్రుని వలె పడియున్న మహారాజును అతడు చూచెను సింహాసనమును శయ్యను ఆభరణములను త్యజించి, అతడు అతిదీనావస్థలో నేలపై పడియుండెను. దీర్ఘనిశ్వాసములను విడుచుచు 'యయాతి'యే స్వర్గమునుండి క్రింద పడియున్నాడా? అనునట్లు చింతామగ్నుడై యుండెను. హృదయము విచారముచే వికలముకాగా గృధ్రరాజైన సంపాతి ఱెక్కలు కాలిపోగా నేలపైబడినట్లు రాజు వెక్కివెక్కి ఏడ్చుచు పడియుండెను. "ఓ రామ! రామా! సీతా! లక్ష్మణా! అని మాటిమాటికి అనుచు రోదించు చుండెను. (చౌ॥ 1-4)

దో- దేఖి సచివఁ జయ జీవ కహి, కీన్హేఉ దండ ప్రనాము ।
సునత ఉఠేఉ బ్యాకుల నృపతి, కహు సుమంత్ర కహఁ రాము ॥ 148 ॥

సుమంత్రుడు రాజును జూచి, 'మహారాజునకు జయము జయము' అనియనుచు ప్రణమిల్లెను. ఇది వినగానే రాజు వ్యాకులుడై కూర్చొని, "సుమంత్రా! రాముడెచ్చటనున్నాడో చెప్పుము" అనిపలికెను. (దో॥ 148)

చౌ- భూప సుమంత్రు లీన్హ ఉర లాఈ । బూడత కఛు అధార జను పాఈ ॥
సహిత సనేహ నికట బైఠారీ । పూఁఛత రాఉ నయన భరి బారీ ॥ 1 ॥
రామ కుసల కహు సఖా సనేహీ । కహఁ రఘునాథు లఖను బైదేహీ ॥
ఆనే ఫేరి కి బనహి సిధాఏ । సునత సచివ లోచన జల ఛాఏ ॥ 2 ॥
సోక బికల పుని పూఁఛ నరేసూ । కహు సియ రామ లఖన సందేసూ ॥
రామ రూప గున సీల సుభాఊ । సుమిరి సుమిరి ఉర సోచత రాఊ ॥ 3 ॥

రాఉ సునాఇ దీన్హ బనబాసూ । సుని మన భయఉ న హరషు హరాఁసూ ॥
సో సుత బిఛురత గఏ న ప్రానా । కో పాపీ బడ మోహి సమానా ॥ 4 ॥

నీటిలో మునిగిపోవుచున్న వానికి ఆధారము దొరికినవెంటనే పట్టుకొన్నట్లు దశరథుడు సుమంత్రుని తన హృదయమునకు హత్తుకొనెను. ప్రేమతో మంత్రిని తనయొద్ద కూర్చుండ బెట్టుకొని, అశ్రుపూరిత నేత్రుడై అడుగసాగెను. "ప్రియమైన నేస్తమా! రామచంద్రునికుశల వార్తను దెలుపుము. శ్రీరాముడు, లక్ష్మణుడు, జానకి ఎక్కడనున్నారు? తెల్పుము. నీవు వారిని తీసికొని వచ్చినావా? లేక వారు వనములకు వెళ్లినారా?'' ఈ మాటలను వినగానే మంత్రి నేత్రములు అశ్రుపూరితములాయెను. శోకవిహ్వలుడైన రాజు "సీతారామలక్ష్మణుల సందేశమేమి?'' అని ప్రశ్నించెను. శ్రీరాముని రూపగుణశీలస్వభావములను తలచుకొని, విచార పడుచు రాజు పలికెను. "రాజును చేయుదునని చెప్పి వనముల పాలు చేసితిని. ఐనను రాముని మనస్సులో హర్షముగాని విషాదముగాని లేవు. ఇట్లు కుమారుని ఎడబాటునకు గురియైగూడ నా ప్రాణములు పోవుట లేదు. నా వంటి మహాపాపి ఎవడుండును?

(చౌ॥ 1-4)

దో- సఖా రాము సియ లఖను జహఁ, తహాఁ మోహి పహుఁచాఉ ।
నాహిఁ త చాహత చలన అబ, ప్రాన కహఉఁ సతిభాఉ ॥ 149 ॥

మిత్రమా! శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు ఉన్న చోటికి నన్నును చేర్చుము. లేనిచో నిజము పల్కుచున్నాను నా ప్రాణములు వెంటనే పోవును.'' (దో॥ 149)

చౌ- పుని పుని పూఁఛత మంత్రిహి రాఊ । ప్రియతమ సుఅన సఁదేస సునాఊ ॥
కరహి సఖా సోఇ బేగి ఉపాఊ । రాము లఖను సియ నయన దెఖాఊ ॥ 1 ॥
సచివ ధీర ధరి కహ మృదు బానీ । మహారాజ తుమ్హ పండిత గ్యానీ ॥
బీర సుధీర ధురంధర దేవా । సాధు సమాజు సదా తుమ్హ సేవా ॥ 2 ॥
జనమ మరన సబ దుఖ సుఖ భోగా । హాని లాభు ప్రియ మిలన బియోగా ॥
కాల కరమ బస హోహిఁ గొసాఈఁ । బరబస రాతి దివస కీ నాఈఁ ॥ 3 ॥
సుఖ హరషహిఁ జడ దుఖ బిలఖాహీఁ । దోఉ సమ ధీర ధరహిఁ మన మాహీఁ ॥
ధీరజ ధరహు బిబేకు బిచారీ । ఛాడిఅ సోచ సకల హితకారీ ॥ 4 ॥

రాజు మాటిమాటికిని మంత్రితో ఇట్లు పలికెను. "నా ప్రియతమపుత్రులసందేశమును వినిపింపుము. మిత్రమా! సీతారామలక్ష్మణులను నాయెదుట నిలుపుఉపాయమును ఆలోచింపుము.'' మంత్రి ధైర్యము వహించి, మృదుమధురముగా ఇట్లు పలికెను. "మహారాజా! మీరు పండితులు, జ్ఞానులు, శూరులు, వీరులు, ధీరులలో శ్రేష్ఠులు. మీరెల్లప్పుడు దేవతలను, సాధువులను సేవించువారు. జనన మరణములు, సుఖ దుఃఖములు, లాభ నష్టములు, ప్రియ వ్యక్తులతోడి సంయోగ వియోగములు మొదలగునవి యన్నియును కాల కర్మ వశములు. రాత్రింబవళ్లవలె ఇవి నిరంతరము పరిభ్రమించుచునేయుండెను. మూర్ఖులు సుఖములకు పొంగెదరు, దుఃఖములకు క్రుంగెదరు. ధీరులైనవారు సుఖదుఃఖములను సమానముగా జూచెదరు. మీరు వివేకముతో ధైర్యము వహింపుడు. మీరందఱికిని హితమును గూర్చువారు. కనుక విచారింప వలదు. (చౌ॥ 1-4)

దో- ప్రథమ బాసు తమసా భయఉ, దూసర సురసరి తీర ।
న్హాఇ రహే జలపాను కరి, సియ సమేత దౌఉ బీర ॥ 150 ॥

సీతారామలక్ష్మణులు మొదట తమసానదీతీరముననూ, పిమ్మట పవిత్రగంగానదీ తటముననూ బసచేసిరి. వారు గంగానదిలో స్నానములనాచరించి, పవిత్ర జలములను పానముచేసిరి. (దో॥ 150)

చౌ- కేవట కీన్హి బహుత సేవకాఈ । సో జామిని సింగరౌర గవాఁఈ ॥
హోత ప్రాత బట ఛీరు మగావా । జటా ముకుట నిజ సీస బనావా ॥ 1 ॥
రామ సఖాఁ తబ నావ మగాఈ । ప్రియా చఢాఇ చఢే రఘురాఈ ॥
లఖన బాన ధను ధరే బనాఈ । ఆపు చఢే ప్రభు ఆయసు పాఈ ॥ 2 ॥
బికల బిలోకి మోహి రఘుబీరా । బోలే మధుర బచన ధరి ధీరా ॥
తాత ప్రనాము తాత సన కహేహూ । బార బార పద పంకజ గహేహూ ॥ 3 ॥
కరబి పాయఁ పరి బినయ బహోరీ । తాత కరిఅ జని చింతా మోరీ ॥
బన మగ మంగల కుసల హమారేఁ । కృపా అనుగ్రహ పున్య తుమ్హారేఁ ॥ 4 ॥

గుహుడను నిషాదరాజు వారికి చాలాసేవలు చేసెను. వారు ఆరాత్రి శృంగబేర పురమునందు గడిపిరి. రెండవ దినము ప్రాతఃకాలమున వారు మఱ్ఱిపాలను తెప్పించి దానితో శిరమున జటాజూటములను కట్టుకొనిరి. శ్రీరామచంద్రుని మిత్రుడైన నిషాదరాజు పడవను సిద్ధపఱచెను. శ్రీరాముడు మొదట తనధర్మపత్నియైన సీతాదేవిని ఎక్కించి, పిమ్మట తానెక్కెను. రాముని ఆజ్ఞ మేరకు లక్ష్మణుడు ధనుర్బాణములను అందులో నుంచి, తానుగూడ ఎక్కెను. నా వ్యాకుల పాటును జూచి, శ్రీరాముడు ధైర్యము వహించి, మృదుమధురముగా ఇట్లు పలికెను. "మిత్రమా! తండ్రి గారికి నా ప్రణామములను తెలుపుము. నాకు మాఱుగా వారికి నీవు పాదాభివందనములను జేయుము. నా మాటగా తండ్రి గారికి ఇట్లు విన్నవింపుము. 'మీరు నా గుఱించి చింతింపవలదు. మీ కృపతో అనుగ్రహముతో మీ పుణ్యకర్మల ఫలితముగా మా వనవాసము శుభప్రదమగును. (చౌ॥ 1-4)

ఛం- తుమ్హరేఁ అనుగ్రహ తాత కానన జాత సబ సుఖు పాఇహౌఁ ।
ప్రతిపాలి ఆయసు కుసల దేఖన పాయ పుని ఫిరి ఆఇహౌఁ ॥
జననీఁ సకల పరితోషి పరి పరి పాయఁ కరి బినతీ ఘనీ ।
తులసీ కరహు సోఇ జతను జేహిఁ కుసలీ రహహిఁ కోసలధనీ ॥

"తండ్రిగారూ! మీ దయచే వనమున నాకు శుభమే లభించును. మీ ఆజ్ఞాపాలనము చేసిన పిదప మీ పాదములను దర్శించెదను." మఱియునాతో ఇట్లనెను. తల్లులందఱి చరణములకు మ్రొక్కి వారిని సంతృప్తి పఱచి, వారికి విన్నవించుము. (తులసీదాసు ప్రభువైన శ్రీరాముడిట్లు పలికెను) 'కోసలపతియైన దశరథుడు క్షేమముగానుండుటకు అన్ని ప్రయత్నములను చేయుచుండుడు. (ఛం)

సో- గుర సన కహాబ సఁదేసు, బార బార పద పదుమ గహి ।
కరబ సోఇ ఉపదేసు, జెహిఁ న సోచ మోహి అవధపతి ॥ 151 ॥

గురువైన వసిష్ఠులవారిచరణములకు నా ప్రణామములను తెల్పుము. 'అయోధ్యాపతియైన దశరథ మహారాజు నాకొఱకై చింతింప కుండునట్లుగా ఉపదేశింపుడు'. అనుచు నా ప్రార్థనగా తెల్పుము. (సో॥ 151)

చౌ- పురజన పరిజన సకల నిహోరీ । తాత సునాఏహు బినతీ మోరీ ॥
సోఇ సబ భాఁతి మోర హితకారీ । జాతేఁ రహ నరనాహు సుఖారీ ॥ 1 ॥
కహాబ సఁదేసు భరత కే ఆఏఁ । నీతి న తజిఅ రాజపదు పాఏఁ ॥
పాలెహు ప్రజహి కరమ మన బానీ । సేఏహు మాతు సకల సమ జానీ ॥ 2 ॥
ఓర నిబాహెహు భాయప భాఈ । కరి పితు మాతు సుజన సేవకాఈ ॥
తాత భాఁతి తెహి రాఖబ రాఊ । సోచ మోర జెహిఁ కరై న కాఊ ॥ 3 ॥
లఖన కహే కఛు బచన కఠోరా । బరజి రామ పుని మోహి నిహోరా ॥
బార బార నిజ సపథ దేవాఈ । కహబి న తాత లఖన లరికాఈ ॥ 4 ॥

నగర వాసులకును కుటుంబ సభ్యులకును నామాటగా తెల్పుము. రాజుగారి క్షేమమునకు పాటుపడువారే నాకు నిజమైన హితకారులు. భరతుడు వచ్చిన తరువాత నా సందేశమును వినిపింపుము. "రాజ పదవిని పొందిన తరువాత నీతిని విస్మరింపరాదు. (తమ్మునకు అన్నఇచ్చు ఈ ఉపదేశము నీతిశాస్త్ర సమ్మతమే మహారాజు రాజ పదవిని నీకు ఇచ్చెను. ఇయ్యబడిన రాజ్యమును త్యజింపరాదు. దానిని పాలింపవలెను. అని రాజనీతి తెల్పుచున్నది.) మనోవాక్కాయకర్మలచే ప్రజాపాలనము చేయవలెను. తల్లులను అందఱిని సమానముగా గౌరవింపుము. సోదరా! తల్లిదండ్రులకును స్వజనులకును సేవలొనర్చి, నీ భ్రాతృత్వమును కడవఱకు నిల్పుకొనుము. నన్నుగూర్చి చింతింపకుండునట్లు తండ్రిగారిని ప్రేమతో సేవించుచుండుము' ఈ సమయమున లక్ష్మణుడు కొన్ని నిష్ఠురోక్తులాడెను. కాని శ్రీరాముడు అతనిని వారించి, తనపై ప్రమాణము చేసి, పసివాడైన లక్ష్మణుని మాటలను చెప్ప వలదని నన్ను ప్రార్థించెను.(ఇది లక్ష్మణునకు రాముని యెడలగల ప్రేమకు నిదర్శనము). (చౌ॥ 1-4)

దో- కహి ప్రనాము కఛు కహన లియ, సియ భఇ సిథిల సనేహ ।
థకిత బచన లోచన సజల, పులక పల్లవిత దేహ ॥ 152 ॥

సీతాదేవియు ప్రణమిల్లుచు ఏదియో చెప్పదలచెను. కాని ప్రేమవిహ్వలయైనందున గొంతుపెగలక ఏమియు చెప్పలేకపోయెను. ఆమె కన్నులలో నీరు నిండెను. శరీరము రోమాంచమాయెను. (దో॥ 152)

చౌ- తెహి అవసర రఘుబర రుఖ పాఈ । కేవట పారహి నావ చలాఈ ॥
రఘుకులతిలక చలే ఎహి భాఁతీ । దేఖఉఁ ఠాఢ కులిస ధరి ఛాతీ ॥ 1 ॥

అస కహి సచివ బచన రహి గయఊ । హాని గలాని సోచ బస భయఊ ॥ 2 ॥
సూత బచన సునతహిఁ నరనాహూ । పరేఉ ధరని ఉర దారున దాహూ ॥
తలఫత బిషమ మోహ మన మాపా । మాజా మనహుఁ మీన కహుఁ బ్యాపా ॥ 3 ॥
కరి బిలాప సబ రోవహిఁ రానీ । మహా బిపతి కిమి జాఇ బఖానీ ॥
సుని బిలాప దుఖహూ దుఖు లాగా । ధీరజహూ కర ధీరజు భాగా ॥ 4 ॥

ఇంతలో నావికుడు శ్రీరామచంద్రుని అనుమతిని పొంది, పడవను ఆవలితీరమునకు చేర్చెను. రఘుకులమణియైన రామచంద్రుడు వనములకు వెళ్లిపోయెను. నేనుగుండెఱాయి చేసికొని చూచుచు నిలబడిపోయితిని. శ్రీరాముని ఈ సందేశమును తీసికొని వచ్చుటకే కాబోలు ఈ బొందిలో ప్రాణములు ఇంకను మిగిలియున్నవి. ఇట్లు చెప్పుచుండగనే దుఃఖాతిరేకమున మంత్రి నోటమాట పెగలలేదు. అతడు శోకతప్త హృదయుడాయెను. సారథియైన సుమంత్రుని మాటలు వినినంతనే దశరథుడు తొలకరి జల్లునుఱుగును సేవించిన చేపలాగున విలవిలలాడుచు నేలపై బడిపోయెను. దుఃఖముచే ఆయనహృదయము పరితపించిపోయెను. మనస్సు మోహావశమున కొట్టుమిట్టాడుచుండెను. రాణులందఱును విలపించుచుండిరి. హృదయవిదారకమైన ఈ దృశ్యము వర్ణింపనలవికానిది. ఈ విలాపమును విని, దుఃఖమునకే దుఃఖము కలుగుచుండెను. ధైర్యము యొక్క ధీరత్వము సడలు చుండెను. (చౌ॥ 1-4)

దో- భయఉ కొలాహలు అవధ అతి, సుని నృప రాఉర సోరు ।
బిపుల బిహగ బన పరేఉ నిసి, మానహుఁ కులిస కఠోరు ॥ 153 ॥

మహారాణి కౌసల్యాదేవిభవనములోని ఈ రోదనములను విని, అయోధ్యా నగరమంతయును హాహాకారములతో నిండిపోయెను. విశాలమైనపక్షులవనమున రాత్రి సమయమున కఠోరవజ్రపాతము జరిగినట్లాయెను. (దో॥ 153)

చౌ- ప్రాన కంఠగత భయఉ భుఆలూ । మని బిహీన జను బ్యాకుల బ్యాలూ ॥
ఇంద్రీఁ సకల బికల భఇఁ భారీ । జను సర సరసిజ బను బిను బారీ ॥ 1 ॥
కౌసల్యాఁ నృపు దీఖ మలానా । రబికుల రబి అఁథయఉ జియఁ జానా ॥
ఉర ధరి ధీర రామ మహతారీ । బోలీ బచన సమయ అనుసారీ ॥ 2 ॥
నాథ సముఝి మన కరిఅ బిచారూ । రామ బియోగ పయోధి అపారూ ॥
కరనధార తుమ్హ అవధ జహాజూ । చఢేఉ సకల ప్రియ పథిక సమాజూ ॥ 3 ॥
ధీరజు ధరిఅ త పాఇఅ పారూ । నాహిఁ త బూడిహి సబు పరివారూ ॥
జౌఁ జియఁ ధరిఅ బినయ పియ మోరీ । రాము లఖను సియ మిలహిఁ బహోరీ ॥ 4 ॥

రాజుగారిప్రాణములు కంఠగతములాయెను. అతడు మణినిగోల్పోయిన సర్పమువలె వ్యాకులుడాయెను. నీరులేనిసరస్సునందలి కమలములవలె ఆయన ఇంద్రియములన్నియును వికలములాయెను. రాజుగారిదుఃఖమును జూచి సూర్యవంశపుభానుడు అస్తమింప బోవుచున్నట్లు కౌసల్య గ్రహించెను. ధైర్యమును చిక్కబట్టుకొని ఆమె

సందర్భోచితముగా ఇట్లు పలికెను. "నాథా! యోచింపుడు శ్రీరామవియోగము అనెడి అపారసముద్రముపై ప్రయాణించు అయోధ్య యనెడి ఓడకు మీరు కర్ణధారులు. ఈ ప్రియజనులందఱును యాత్రికులు. వీరు ఈ ఓడను ఎక్కి వియోగసముద్రమును దాటదలచినారు. మీరు ధైర్యమును వహించినచో అందఱును తీరమును చేరగలరు. లేనిచో పరివారమంతయును అందు మునిగిపోవును. నా ప్రార్థనను మన్నించినచో సీతారామలక్ష్మణులను మఱల మీరు చూడగలరు. (చౌ॥ 1-4)

దో- ప్రియా బచన మృదు సునత నృపు, చితయఉ ఆఁఖి ఉఘారి ।
తలఫత మీన మలీన జను, సీఁచత సీతల బారి ॥ 154 ॥

కొనయూపిరితో కొట్టుకొనుచున్న చేపపై చల్లని నీరు చల్లినట్లు తన ప్రియపత్ని కౌసల్య మృదువచనములను పలుకగా వాటినివినినంతనే దశరథుడు తిన్నగా కన్నులు తెఱచి చూచెను. (దో॥ 154)

చౌ- ధరి ధీరజు ఉఠి బైఠ భుఆలూ । కహు సుమంత్ర కహఁ రామ కృపాలూ ॥
కహాఁ లఖను కహఁ రాము సనేహీ । కహఁ ప్రియ పుత్రబధూ బైదేహీ ॥ 1 ॥
బిలపత రాఉ బికల బహు భాఁతీ । భఇ జుగ సరిస సిరాతి న రాతీ ॥
తాపస అంధ సాప సుధి ఆఈ । కౌసల్యహి సబ కథా సునాఈ ॥ 2 ॥
భయఉ బికల బరనత ఇతిహాసా । రామ రహిత ధిగ జీవన ఆసా ॥
సో తను రాఖి కరబ మైఁ కాహా । జెహిఁ న ప్రేమ పను మోర నిబాహా ॥ 3 ॥
హా రఘునందన ప్రాన పిరీతే । తుమ్హ బిను జిఅత బహుత దిన బీతే ॥
హా జానకీ లఖన హా రఘుబర । హా పితు హిత చిత చాతక జలధర ॥ 4 ॥

రాజు ధైర్యము వహించి, లేచి కూర్చొని ఇట్లనెను. "సుమంత్రా! చెప్పుము. సుతిమెత్తని హృదయముగలవాడైన, దయాళువైన నా రాముడెక్కడ? చిన్నారి లక్ష్మణుడెక్కడ? స్నేహశీలియైన నా రాముడెక్కడ? నా ప్రాణములకు ప్రాణమైన మా కోడలు జానకి ఎక్కడ?'' రాజు వికలుడై పరిపరివిధముల పరితపించుచుండెను. ఆ రాత్రి ఒక యుగమువలెగడిచెను. అప్పుడు ఆయనకు అంధుడైన తాపసి (శ్రవణకుమారుని తండ్రి) శాపము స్మృతికి వచ్చెను. ఆ కథనంతయును కౌసల్యకు వినిపించెను. ఆ గాథను వర్ణించుచు ఇంకను వికలమనస్కుడాయెను. "శ్రీరాముడు లేకుండ నేను జీవించుట అసంభవము. ప్రేమను సఫలము చేయలేని ఈ శరీరమువలన లాభమేమి? నా ప్రాణసమానా! రఘునందనా! నీవు కనబడకున్నను నేను ఇంతకాలము జీవించి యుంటిని. హా! జానకీ! హా! లక్ష్మణా! హా! రఘురామా! తండ్రి చిత్తమనెడి చాతకమునకు జీవనమునిచ్చు మేఘమా! (చౌ॥ 1-4)

దో- రామ రామ కహి రామ కహి, రామ రామ కహి రామ ।
తను పరిహరి రఘుబర బిరహఁ, రాఉ గయఉ సురధామ ॥ 155 ॥

రామా! రామా! "అని పదే పదే కలవరించుచు రాజు రామవియోగబాధను భరింపలేక శరీరమును వీడి స్వర్గస్థుడాయెను. (దో॥ 155)

చౌ- జిఅన మరన ఫలు దసరథ పావా । అండ అనేక అమల జసు ఛావా ॥
జిఅత రామ బిధు బదను నిహారా । రామ బిరహ కరి మరను సఁవారా ॥ 1 ॥
సోక బికల సబ రోవహిఁ రానీ । రూపు సీలు బలు తేజు బఖానీ ॥
కరహిఁ బిలాప అనేక ప్రకారా । పరహిఁ భూమితల బారహిఁ బారా ॥ 2 ॥
బిలపహిఁ బికల దాస అరు దాసీ । ఘర ఘర రుదను కరహిఁ పురబాసీ ॥
అఁథయఉ ఆజు భానుకుల భానూ । ధరమ అవధి గున రూప నిధానూ ॥ 3 ॥
గారీఁ సకల కైకఇహి దేహీఁ । నయన బిహీన కీన్హ జగ జేహీఁ ॥
ఎహి బిధి బిలపత రైని బిహానీ । ఆఏ సకల మహాముని గ్యానీ ॥ 4 ॥

దశరథుడు తనజీవితమునూ, మరణమునుగూడ సఫలము చేసికొనెను. ఆయననిర్మలకీర్తి బ్రహ్మాండములన్నింటను వ్యాపించెను. జీవితకాలమున శ్రీరామునిముఖచంద్రుని దర్శించెను. శ్రీరామునివిరహమున ఆ రాముని స్మరించుచునే అసువులనువీడి, మరణమునూ సార్థకము జేసికొనెను. రాణులందఱును శోకవిహ్వలలై విలపించిరి. రాజుగారిరూపశీలబలతేజస్సులను అనేకవిధముల వర్ణించుచు రోదించిరి. నేలపైబడి దొర్లిరి. దాసదాసీజనులు వ్యాకులపాటుతో పరితపించిరి. అయోధ్యానగరములోని ప్రతిగృహమునందును రోదనలే. నేడు “ధర్మమునకును, రూపగుణములకును, ఆధారము ఐన, సూర్యవంశదీపకుడు అస్తమించెను.” అని ఎల్లరును అనుకొనుచుండిరి. లోకమును నయనవిహీనమొనర్చిన కైకేయిని తిట్టసాగిరి. ఏడ్పులతో పెడబొబ్బలతో ఆ రాత్రి గడచెను. ప్రాతఃకాలమున జ్ఞానులైన మునులు ఏతెంచిరి. (చౌ॥ 1-4)

దో- తబ బసిష్ఠ ముని సమయ సమ, కహి అనేక ఇతిహాస ।
సోక నెవారెఉ సబహి కర, నిజ బిగ్యాన ప్రకాస ॥ 156 ॥

వసిష్ఠ మహాముని సమయోచితముగా పెక్కు ఇతిహాసగాథలను చెప్పి, తన విజ్ఞానము ద్వారా వారి శోకమును కొంతవఱకు నివారించెను. (దో॥ 156)

అయోధ్యకు భరతుని ఆగమనము

చౌ- తేల నావఁ భరి నృప తను రాఖా । దూత బోలాఇ బహురి అస భాషా ॥
ధావహు బేగి భరత పహిఁ జాహూ । నృప సుధి కతహుఁ కహహు జని కాహూ ॥ 1 ॥
ఎతనెఇ కహేహు భరత సన జాఈ । గుర బోలాఇ పఠయఉ దోఉ భాఈ ॥
సుని ముని ఆయసు ధావన ధాఏ । చలే బేగ బర బాజి లజాఏ ॥ 2 ॥
అనరథు అవధ అరంభెఉ జబ తేఁ । కుసగున హోహిఁ భరత కహుఁ తబ తేఁ ॥
దేఖహిఁ రాతి భయానక సపనా । జాగి కరహిఁ కటు కోటి కలపనా ॥ 3 ॥
బిప్ర జెవాఁఇ దేహిఁ దిన దానా । సివ అభిషేక కరహిఁ బిధి నానా ॥
మాగహిఁ హృదయఁ మహేస మనాఈ । కుసల మాతు పితు పరిజన భాఈ ॥ 4 ॥

నావలో నూనెను నింపి, అందులో రాజుగారి కళేబరమును భద్రపఱచుటకు ఆ మహర్షి ఆదేశించెను. పిదప దూతలను పిలిచి, వారితో ఇట్లు పలికెను. "మీరు వేగముగా భరతునికడకు వెళ్లుడు. రాజుగారిమరణవార్తను ఎవ్వరికిని తెలుపవలదు. వెళ్లి 'గురువుగారు మీ ఇద్దఱిని వెంటనే బయలుదేఱి రమ్మనినారు' అని చెప్పుడు." గురువుగారి ఆజ్ఞతో దూతలు వెంటనే గుఱ్ఱముల కంటెను వేగముగా పరుగెత్తుకొని పోయిరి. అయోధ్యలో ఈ అనర్థములు ప్రారంభమైనప్పటినుండి భరతునకు అపశకునములే ఎదురగుచుండెను. రాత్రులయందు భయంకరస్వప్నములు వచ్చుచుండెను. మేల్కొనినపిదప పలురకములైనఆలోచనలు వచ్చుచుండెను. అతడు అరిష్టనివారణకొఱకు బ్రాహ్మణులను భోజనదానములతో తృప్తి పఱచుచుండెను. విధ్యుక్తముగా రుద్రాభిషేకములను చేయుచుండెను. మాతాపితరుల కుటుంబ సభ్యుల, సోదరుల క్షేమమునకై, పరమేశ్వరుని ప్రార్థించుచుండెను. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి సోచత భరత మన, ధావన పహుఁచే ఆఇ ।
గుర అనుసాసన శ్రవన సుని, చలే గనేసు మనాఇ ॥ 157 ॥

ఈ విధముగా భరతుడు విచారగ్రస్తుడై యుండెను. ఇంతలో దూతలు వచ్చిరి. గురువుగారి ఆదేశమును వినగానే గణేశుని ప్రార్థించి, భరతుడు, శత్రుఘ్నునితోగూడి వెంటనే అయోధ్యకు బయలు దేఱెను. (దో॥ 157)

చౌ- చలే సమీర బేగ హయ హాఁకే । నాఘత సరిత సైల బన బాఁకే ॥
హృదయఁ సోచు బడ కఛు న సోహాఈ । అస జానహిఁ జియఁ జాఉఁ ఉడాఈ ॥ 1 ॥
ఏక నిమేష బరష సమ జాఈ । ఏహి బిధి భరత నగర నిఅరాఈ ॥
అసగున హోహిఁ నగర పైఠారా । రటహిఁ కుభాఁతి కుఖేత కరారా ॥ 2 ॥
ఖర సిఆర బోలహిఁ ప్రతికూలా । సుని సుని హోఇ భరత మన సూలా ॥
శ్రీహత సర సరితా బన బాగా । నగరు బిసేషి భయావను లాగా ॥ 3 ॥
ఖగ మృగ హయ గయ జాహిఁ న జోఏ । రామ బియోగ కురోగ బిగోఏ ॥
నగర నారి నర నిపట దుఖారీ । మనహుఁ సబన్హి సబ సంపతి హారీ ॥ 4 ॥

గుఱ్ఱములను వాయువేగముతో పఱుగులు దీయించుచు భరతుడు నదులను, కొండలను దుర్గమారణ్యములను దాటివచ్చెను. అతని మనస్సు పరిపరివిధముల ఆందోళన చెందుచుండెను. "ఆకాశమున ఎగిరిపోయిన బాగుండును." అని అతడు అనుకొనసాగెను. ఆయనకు ప్రతి క్షణము ఒక యుగముగా తోచుచుండెను. ఆలోచించుచు నగరమును సమీపించుచుండగా అపశకునములు పొడసూపెను. కాకులు చెడుస్థలములయందు కూర్చుండి అఱవసాగెను. గాడిదలు, నక్కలు అశుభములను సూచించుచు కూయసాగెను. వాటిని విని, భరతునిమనస్సు కలవరపడెను. నదులు, తటాకములు, వనములు, ఉపవనములు శోభావిహీనములుగా కన్పట్టుచుండెను. నగరము అతి భయానకముగా తోచెను. శ్రీరాముని వియోగమనెడి రోగముచే పీడింపబడు పశుపక్షులు, అశ్వములు గజములు దీనావస్థలోనుండెను. నగరపౌరులు తమ సంపదలను అన్నింటిని కోల్పోయినవారివలె దుఃఖితులైయుండిరి. (చౌ॥ 1-4)

దో- పురజన మిలహిం న కహహిం కఛు, గవహిం జొహారహిం జాహిం ।
భరత కుసల పూఁఛి న సకహిం, భయ బిషాద మన మాహిం ॥ 158 ॥

అయోధ్యావాసులు భరతునితో కలిసినను ఏమియు మాట్లాడక మౌనముగా నమస్కరించి వెళ్లుచుండిరి. భరతునిమనస్సు భయవిషాదములతో నిండియుండుటవలన అతడెవ్వరిని కుశలము అడుగకుండెను. పౌరులును అతనితో కుశలప్రశ్నలు చేయకుండిరి. (దో॥ 158)

చౌ- హాట బాట నహిం జాఇ నిహారీ । జను పుర దహఁ దిసి లాగి దవారీ ॥
ఆవత సుత సుని కైకయనందిని । హరషీ రబికుల జలరుహ చందిని ॥ 1 ॥
సజి ఆరతీ ముదిత ఉఠి ధాఈ । ద్వారెహిం భేంటి భవన లెఇ ఆఈ ॥
భరత దుఖిత పరివారు నిహారా । మానహుఁ తుహిన బనజ బను మారా ॥ 2 ॥
కైకేఈ హరషిత ఏహి భాఁతీ । మనహుఁ ముదిత దవ లాఇ కిరాతీ ॥
సుతహి ససోచ దేఖి మను మారేం । పూఁఛతి నైహర కుసల హమారేం ॥ 3 ॥
సకల కుసల కహి భరత సునాఈ । పూఁఛీ నిజ కుల కుసల భలాఈ ॥
కహు కహఁ తాత కహాఁ సబ మాతా । కహఁ సియ రామ లఖన ప్రియ భ్రాతా ॥ 4 ॥

అంగళ్లు, వీధులు వెలవెలబోవుచుండెను. నగరమునకు అన్ని దిశలయందును దావానలము వ్యాపించినట్లుండెను. సూర్యవంశమనుకమలముపాలిటి వెన్నెలయైన కైకేయి తన కుమారుడైన భరతుని ఆగమనమునకు ఆనందించెను. హారతి సిద్ధపఱచి, లేచి పరుగెత్తి ద్వారమునొద్దనే భరతుని కలిసికొని, లోనికి తీసికొనివచ్చెను. భరతుడు తనపరివారమును జూడగా వారు తుషారపాతముచే కొట్టబడి, కాంతివిహీనమైన కమలోద్యానమువలె కనబడిరి. కైకేయి వనమును గాల్చినకిరాత స్త్రీవలె అతిప్రసన్నురాలైయుండెను. విచారగ్రస్తుడైన కుమారుని గాంచి "మా తల్లిగారి ఇంటిలో అందఱును కుశలమా?'' అని ప్రశ్నించెను. 'కుశలమే' అని సమాధానమిచ్చి, భరతుడు తమఇంటిలోనివారిక్షేమసమాచారములను అడిగెను. "తండ్రిగారెక్కడ? తల్లులందఱును ఎక్కడ? సీతాదేవియు, ప్రియ సోదరులైన రామలక్ష్మణులును ఎక్కడ?'' అని యడిగెను. (చౌ॥ 1-4)

దో- సుని సుత బచన సనేహమయ, కపట నీర భరి నైన ।
భరత శ్రవన మన సూల సమ, పాపిని బోలీ బైన ॥ 159 ॥

ప్రేమతో గూడిన భరతుని వచనములను విని, కైకేయి మొసలి కన్నీరు కార్చుచు పలికిన కపట వచనములు భరతుని చెవులకును మనస్సునకు శూలముల వలె గ్రుచ్చుకొనెను. (దో॥ 159)

చౌ- తాత బాత మైం సకల సఁవారీ । భై మంథరా సహాయ బిచారీ ॥
కఛుక కాజ బిధి బీచ బిగారెఉ । భూపతి సురపతి పుర పగు ధారెఉ ॥ 1 ॥

సునత భరతు భఏ బిబస బిషాదా । జను సహమెఉ కరి కేహరి నాదా ॥
తాత తాత హా తాత పుకారీ । పరే భూమితల బ్యాకుల భారీ ॥ 2 ॥
చలత న దేఖన పాయఉఁ తోహీ । తాత న రామహి సౌఁపెహు మోహీ ॥
బహురి ధీర ధరి ఉఠే సఁభారీ । కహు పితు మరన హేతు మహతారీ ॥ 3 ॥
సుని సుత బచన కహతి కైకేఈ । మరము పాఁఛి జను మాహుర దేఈ ॥
ఆదిహు తేఁ సబ ఆపని కరనీ । కుటిల కఠోర ముదిత మన బరనీ ॥ 4 ॥

"నాయనా! నేను అన్నియు సక్రమముగనే ఏర్పాటు చేసితిని. మంథర నాకు చాల సహాయపడినది- కాని విధాత నా పనికి కొంత విఘాతమును కల్గించెను. రాజుగారు స్వర్గస్థులైరి" ఈ మాటలు వినినంతనే సింహగర్జనను వినిన ఏనుగువలె భరతుడు విషాదముతో వివశుడై "తండ్రీ! తండ్రీ! నాయనా!" అని రోదించుచు చతికిలబడెను. "తండ్రీ! మీ అవసాన కాలమున గూడ నేను మిమ్ముదర్శింపలేకపోయితిని. అయ్యో! మీరు నన్ను శ్రీరామచంద్రునకు అప్పగింపక పోయితిరి." పిమ్మట భరతుడు ధైర్యమును కూడగట్టుకొని, పలికెను. "అమ్మా! తండ్రిగారి మృతికి కారణమేమో తెలుపుము." సుతుని మాటలను విని కఠినాత్మురాలైన కైకేయి హర్షముతో తాను జేసిన పనిని మొదటినుండియు వివరించెను. ఆమె పలుకులు భరతునకు 'మర్మ స్థానమును గాయపఱచి, అందు విషము నింపినంతగా' మిక్కిలి బాధాకరములయ్యెను. (చౌ॥ 1-4)

భరతుని పరితాపము

దో- భరతహి బిసరెఉ పితు మరన, సునత రామ బన గౌను ।
హేతు అపనపఉ జాని జియఁ, థకిత రహే ధరి మౌను ॥ 160 ॥

శ్రీరామచంద్రునివనవాసవార్తను విని, భరతుడు తండ్రిగారిమరణ విషయమునే మఱచెను. దీనికంతటికిని తానే కారణమని గ్రహించి, కొంత తడవు మౌనమువహించి, కొయ్యబారిపోయెను. (దో॥ 160)

చౌ- బికల బిలోకి సుతహి సముఝావతి । మనహుఁ జరే పర లోను లగావతి ॥
తాత రాఉ నహిఁ సోచై జోగూ । బిఢఇ సుకృత జసు కీన్హెఉ భోగూ ॥ 1 ॥
జీవత సకల జనమ ఫల పాఏ । అంత అమరపతి సదన సిధాఏ ॥
అస అనుమాని సోచ పరిహరహూ । సహిత సమాజ రాజ పుర కరహూ ॥ 2 ॥
సుని సుఠి సహమెఉ రాజకుమారూ । పాకేఁ ఛత జను లాగ అఁగారూ ॥
ధీరజు ధరి భరి లేహిఁ ఉసాసా । పాపిని సబహి భాఁతి కుల నాసా ॥ 3 ॥
జౌఁ పై కురుచి రహీ అతి తోహీ । జనమత కాహె న మారే మోహీ ॥
పేడ కాటి తైఁ పాలఉ సీఁచా । మీన జిఅన నితి బారి ఉలీచా ॥ 4 ॥

మిక్కిలి క్షోభకులోనైన కుమారుని సమాధాన పఱచుటకు కైకేయి ప్రయత్నించెను. దాని వలన 'పుండుపై కారము చల్లినట్లు' భరతునకు మిక్కిలి బాధ కలిగెను. కైకేయి పలికెను. "నాయనా! మీ నాయనగారికై

దుఃఖింపకుము. ఆయన పుణ్యమును, యశమును సంపాదించికొనినాడు, విశేషసుఖములను అనుభవించినాడు. జీవితకాలమున తనజన్మను సార్థక మొనర్చుకొని కడకు స్వర్గలోకమును జేరినాడు. బాగుగా ఆలోచించి, విచారమును మాని, రాజ్యపాలనము చేపట్టుము." ఈ మాటలు చెవిన పడినంతనే భరతుడు తీవ్రమైన (పక్వమైన) గాయముపై నిప్పు కణికలు పడినట్లు ఉలిక్కిపడెను. ధైర్యమును వహించి పెద్దగా నిట్టూర్పులు విడిచి, ఇట్లనెను. "దుర్మార్గురాలా! నీవు మన వంశమును అన్నివిధములుగా సర్వనాశనము చేసితివి. నీకు ఇంత దురాశయే యున్నచో నన్ను పుట్టినప్పుడే ఏల చంపలేదు? నీవు చెట్టునుగొట్టి, దాని ఆకులను తడిపితివి. చేపలను బ్రతికించుటకై చెఱువులోని నీటిని తీసి వేసితివి.

(చౌ॥ 1-4)

దో- హంసబంసు దసరథు జనకు, రామ లఖన సే భాఇ।
జననీ తూఁ జననీ భఈ, బిధి సన కఛు న బసాఇ ॥ 161 ॥

విధాత ఒకవైపున నాకు సూర్యవంశమున జన్మను, దశరథునివంటితండ్రిని, రామలక్ష్మణులవంటి సోదరులను ప్రసాదించినాడు. కాని మఱొక వైపున నీ వంటి దుష్టురాలిని తల్లిగా జేసినాడు. విధికెదురీదుట నిష్ప్రయోజనము.

(దో॥ 161)

చౌ- జబ తైఁ కుమతి కుమత జియఁ ఠయఊ। ఖండ ఖండ హోఇ హృదఉ న గయఊ ॥
బర మాగత మన భఇ నహిఁ పీరా। గరి న జీహ ముహఁ పరేఉ న కీరా ॥ 1 ॥
భూపఁ ప్రతీతి తోరి కిమి కీన్హీ। మరనకాల బిధి మతి హరి లీన్హీ ॥
బిధిహుఁ న నారి హృదయ గతి జానీ। సకల కపట అఘ అవగున ఖానీ ॥ 2 ॥
సరల సుసీల ధరమ రత రాఊ। సో కిమి జానై తీయ సుభాఊ ॥
అస కో జీవ జంతు జగ మాహీఁ। జెహి రఘునాథ ప్రానప్రియ నాహీఁ ॥ 3 ॥
భే అతి అహిత రాము తెఉ తోహీ। కో తూ అహసి సత్య కహు మోహీ ॥
జో హసి సో హసి ముహఁ మసి లాఈ। ఆఁఖి ఓట ఉఠి బైఠహి జాఈ ॥ 4 ॥

ఓ దుర్మతీ! నీ మనస్సున ఈ దురాలోచన రాగానే నీ హృదయము ఏల ముక్కలు ముక్కలు గాలేదు? వరములడిగినప్పుడు నీ అంతరాత్మ బాధపడలేదా? నీ నాలుక ఎండిపోలేదా? నీ నోటిలో పురుగులుపడలేదా? మహారాజు నీ మీద ఎట్లు విశ్వాసమును ఉంచెను? బహుశా మరణకాలమున విధాత ఆయన బుద్ధిని అపహరించి యుండవచ్చును. స్త్రీ హృదయమును బ్రహ్మకూడ తెలిసికొనజాలడు. అది పాపములకును కపటములకును, దుర్గుణములకును కూడలి. రాజుగారు వట్టి అమాయికుడు, సుశీలుడు, ధర్మపరాయణుడు, ఆయనకు స్త్రీ స్వభావము ఎట్లు తెలియును? ఈ ప్రపంచములో శ్రీరామచంద్రుని ప్రాణసమముగా ప్రేమించని ప్రాణులను చూపుము. అట్టి శ్రీరాముడు నీకు శత్రువాయెనా? ఇంతకూ నీవెవరు? చెప్పుము. నీవు ఎవరైనను సరే- ముఖమునకు మసిపూసికొనుము. నీ ముఖమునే నాకు చూపక నాయెదుట నుండి తొలగి పొమ్ము.

(చౌ॥ 1-4)

దో- రామ బిరోధీ హృదయ తేఁ, ప్రగట కీన్హ బిధి మోహి।
మో సమాన కో పాతకీ, బాది కహఉఁ కఛు తోహి ॥ 162 ॥

శ్రీరామునియెడ వైరభావము కలిగియున్న నీ వంటి స్త్రీకడుపున విధాత నన్ను పుట్టించినాడు. నా వంటి మహాపాపి ఎవ్వడును ఉండడు. నీకు ఏమి చెప్పినను వ్యర్థమే (దో॥ 162)

చౌ- సుని సత్రుఘున మాతు కుటిలాఈ । జరహిం గాత రిస కఛు న బసాఈ ॥
తేహి అవసర కుబరీ తహఁ ఆఈ । బసన బిభూషన బిబిధ బనాఈ ॥ 1 ॥
లఖి రిస భరేఉ లఖన లఘు భాఈ । బరత అనల ఘృత ఆహుతి పాఈ ॥
హుమగి లాత తకి కూబర మారా । పరి ముహ భర మహి కరత పుకారా ॥ 2 ॥
కూబర టూటేఉ ఫూట కపారూ । దలిత దసన ముఖ రుధిర ప్రచారూ ॥
ఆహ దఇఅ మైం కాహ నసావా । కరత నీక ఫలు అనఇస పావా ॥ 3 ॥
సుని రిపుహన లఖి నఖ సిఖ ఖోటీ । లగే ఘసీటన ధరి ధరి ఝోఁటీ ॥
భరత దయానిధి దీన్హి ఛడాఈ । కౌసల్యా పహిం గే దౌఉ భాఈ ॥ 4 ॥

కైకేయి కుటిలత్వమునకు శత్రుఘ్నుడుకూడ కోపముతో మండిపడెను. కాని ఏమియు చేయలేకపోయెను. అదే సమయమున మంథర విలువైన వివిధ వస్త్రములను, ఆభరణములను ధరించి వచ్చెను. ఆమెరాక శత్రుఘ్నునకు అగ్నిలో ఆజ్యము పోసినట్లాయెను. వెంటనే కోపోద్రిక్తుడై వేగముగా ఆమె గూనిపై కాలితో తన్నెను. ఆమె ముఖము నేలకు కొట్టుకొని పడిపోయెను. గూని బ్రద్దలాయెను, తలపగిలెను, పండ్లూడెను. నోటినుండిరక్తము కారుచుండెను. "అయ్యో దేవుడా! నేనేమిచేసితిని? నేను చేసిన సేవలకు ఇతి ప్రతిఫలమా? అనుచు కేకలుపెట్టెను. అది విని అతడు నఖశిఖ పర్యంతము దుష్టురాలైన ఆమె కొప్పును పట్టుకొని ఈడ్చెను. దయాళువైన భరతుడు ఆమెను విడిపించెను. ఆ సోదరులిద్దఱును కౌసల్యా మందిరమున కేగిరి. (చౌ॥ 1-4)

కౌసల్యా భరతుల సంవాదము

దో- మలిన బసన బిబరన బికల, కృస సరీర దుఖ భార।
కనక కలప బర బేలి బన, మానహుం హనీ తుసార ॥ 163 ॥

కౌసల్యాదేవివస్త్రములు మలినములై యుండెను. ముఖము వివర్ణమైయుండెను, మనస్సు వ్యాకులతచెందియుండెను. దుఃఖభారముచే ఆమెశరీరము శుష్కించియుండెను. ఒక బంగారు కల్పలత మంచుచే కొట్టబడినట్లు ఆమె తేజోవిహీనయై కన్పట్టెను. (దో॥ 163)

చౌ- భరతహి దేఖి మాతు ఉఠి ధాఈ । మురుఛిత అవని పరీ ఝుఇఁ ఆఈ ॥
దేఖత భరతు బికల భఏ భారీ । పరే చరన తన దసా బిసారీ ॥ 1 ॥
మాతు తాత కహఁ దేహి దెఖాఈ । కహఁ సియ రాము లఖను దౌఉ భాఈ ॥
కైకఇ కత జనమీ జగ మాఝా । జౌం జనమి త భఇ కాహే న బాంఝా ॥ 2 ॥
కుల కలంకు జెహిఁ జనమేఉ మోహీ । అపజస భాజన ప్రియజన ద్రోహీ ॥
కో తిభువన మొహి సరిస అభాగీ । గతి అసి తోరి మాతు జెహి లాగీ ॥ 3 ॥

పితు సురపుర బన రఘుబర కేతూ । మైం కేవల సబ అనరథ హేతూ ॥
ధిగ మోహి భయఉఁ బేను బన ఆగీ । దుసహ దాహ దుఖ దూషన భాగీ ॥ 4 ॥

భరతుని చూడగనే ఆమె లేచి పరుగెత్తుకొని వచ్చెను. కాని తలతిరుగుటచే మధ్యలోనే మూర్ఛిల్లి నేలపైబడెను. అదిచూచి భరతుడు మిగుల వ్యాకులుడై, తనస్థితినిగూడ మఱచి, ఆమె పాదములపై బడెను. అతడిట్లడిగెను. "అమ్మా! నాన్న గారెక్కడ? వారిని చూపుము. సీతాదేవియు, నా సోదరులిద్దఱును ఎక్కడ? ఈ లోకములో కైకేయి ఏల జననమందినది? జన్మించినను గొడ్రాలుగా ఏల ఉండలేదు. ఆమె కడుపున పుట్టిన నేరమునకు నేను అపకీర్తి పాలైతిని, ప్రియజనులకు ద్రోహినైతిని, వంశకళంకితుడనైతిని. అమ్మా! ముల్లోకములలో నా వంటి దురదృష్ట వంతుడు ఉండడు. నామూలముననే నీకు ఈ దుర్దశ ప్రాప్తించినది. తండ్రిగారు స్వర్గములో, రఘువంశశ్రేష్ఠుడైన శ్రీరామచంద్రుడు వనములలో ఉన్నారు. కేతుగ్రహము వలె నేను ఈ అనర్థములకు కారణమైతిని. ఇంక నా బ్రతుకే వ్యర్థము. వంశవనమునకు నేను అగ్నినైతిని. భరింపరాని దావాగ్నికిని, దుఃఖములకును, పాపాలకును కారకుడనైతిని.

(చౌ॥ 1-4)

దో- మాతు భరత కే బచన మృదు, సుని పుని ఉఠీ సఁభారి ।
లిఏ ఉఠాఇ లగాఇ ఉర, లోచన మోచతి బారి ॥ 164 ॥

కలతచెందినభరతునిమార్దవవచనములను విని, కౌసల్యాదేవి తనవేదనను తమాయించుకొని, లేచి కూర్చొనెను. ఆమె భరతుని లేవనెత్తి తనహృదయమునకు హత్తుకొనెను. ఆమె కన్నులలో నీరు నిండెను.

(దో॥ 164)

చౌ- సరల సుభాయ మాయఁ హియఁ లాఏ । అతి హిత మనహుఁ రామ ఫిరి ఆఏ ॥
భేఁటేఉ బహురి లఖన లఘు భాఈ । సోకు సనేహు న హృదయఁ సమాఈ ॥ 1 ॥
దేఖి సుభాఉ కహత సబు కోఈ । రామ మాతు అస కాహే న హోఈ ॥
మాతాఁ భరతు గోద బైఠారే । ఆఁసు పోఁఛి మృదు బచన ఉచారే ॥ 2 ॥
అజహుఁ బచ్ఛ బలి ధీరజ ధరహూ । కుసమఉ సముఝి సోక పరిహరహూ ॥
జని మానహు హియఁ హాని గలానీ । కాల కరమ గతి అఘటిత జానీ ॥ 3 ॥
కాహుహి దోసు దేహు జని తాతా । భా మోహి సబ బిధి బామ బిధాతా ॥
జో ఏతేహుఁ దుఖ మోహి జిఆవా । అజహుఁ కొ జానఇ కా తేహి భావా ॥ 4 ॥

సరళ స్వభావయైన కౌసల్యాదేవి శ్రీరాముడే వనమునుండి తిరిగివచ్చినట్లు భావించి, అత్యంత ప్రేమతో భరతుని తనఅక్కున జేర్చుకొనెను. పిమ్మట లక్ష్మణానుజుడైన శత్రుఘ్నుని కౌగిలించు కొనెను. ఆమెహృదయములో ప్రేమశోకములు ఉప్పొంగెను. కౌసల్య స్వభావము నెఱింగిన వారు "ఆమె శ్రీరాముని తల్లిగదా! అందులకే ఆమె ప్రేమ స్వరూపిణి" అని పల్కుచుండిరి. ఆమె భరతుని తన యొడిలో కూర్చుండ బెట్టుకొని, అతని కన్నీరు తుడిచి, అనునయించుచు మృదువుగా ఇట్లు పలికెను. "కుమారా! ధైర్యముగా నుండుము. ఇది ఆపత్కాలమనిగ్రహించి,

శోకమును మానుము. కాలకర్మగతి అనివార్యము. దీనిని గ్రహించి, హృదయములో హానికి, గ్లానికి తావీయ వలదు. నాయనా! ఎవ్వరినీ దోషిగా భావింప రాదు. విధాత నాకన్ని విధములుగా ప్రతికూలుడైనాడు. ఇంత దుఃఖములోగూడ నాకు మరణమును ఇయ్యలేదు. అతని నిర్ణయమేమో? ఇంకను అతడు ఏమి చేయదలచినాడో? ఎవరికి తెలియును? (చౌ॥ 1-4)

దో- పితు ఆయస భూషన బసన, తాత తజే రఘుబీర ।
బిసమఉ హరషు న హృదయఁ కఛు, పహిరే బలకల చీర ॥ 165 ॥

నాయనా! తండ్రిగారిఆజ్ఞప్రకారము శ్రీరఘువీరుడు భూషణములను, వస్త్రములను త్యజించి, వల్కలములను ధరించినాడు. ఆతని హృదయములో హర్షవిషాదములు లేవు. (దో॥ 165)

చౌ- ముఖ ప్రసన్న మన రంగ న రోషూ । సబ కర సబ బిధి కరి పరితోషూ ॥
చలే బిపిన సుని సియ సఁగ లాగీ । రహఇ న రామ చరన అనురాగీ ॥ 1 ॥
సునతహిఁ లఖను చలే ఉఠి సాథా । రహహిఁ న జతన కిఏ రఘునాథా ॥
తబ రఘుపతి సబహీ సిరు నాఈ । చలే సంగ సియ అరు లఘు భాఈ ॥ 2 ॥
రాము లఖను సియ బనహి సిధాఏ । గఇఉఁ న సంగ న ప్రాన పఠాఏ ॥
యహు సబు భా ఇన్హ ఆంఖిన్హ ఆగేఁ । తఉ న తజా తను జీవ అభాగేఁ ॥ 3 ॥
మొహి న లాజ నిజ నేహు నిహారీ । రామ సరిస సుత మైఁ మహతారీ ॥
జిఐ మరై భల భూపతి జానా । మోర హృదయ సత కులిస సమానా ॥ 4 ॥

అతనిముఖము ప్రసన్నముగానుండెను, ఎవ్వరిపైనను ఆసక్తి గాని, ద్వేషముగాని లేవు. అందఱినీ అన్ని విధములుగా సంతృప్తి పఱచి, వనములకుబోయెను. శ్రీరామునిచరణములపై మిక్కిలి అనురక్తిగల సీతయు ఆతనిని అనుసరించెను. లక్ష్మణుడును వారివెంట వెళ్లెను, ఆతనిని ఆపుటకు శ్రీరాముడు ఎంతగా ప్రయత్నించినను అతడు ఆగలేదు. అందఱికిని శిరసా ప్రణమిల్లి, శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సహితుడై బయలు దేఱెను. ఈ విధముగా వారు వనములకు వెళ్లిరి. వారితోనేనుగాని, నా ప్రాణములుగాని, పోవుట జరుగ లేదు. ఇదియంతయు నా కనుల ముందే జరిగినను అభాగ్యురాలినైన నా ప్రాణములు మాత్రము నా శరీరమును వదల లేదు. రాజుగారు మాత్రము జీవించుట, మరణించుట అనువానిని చక్కగా ఎఱిగిరి. నా హృదయము మాత్రము వజ్రముకంటెను వందరెట్లు కఠినాతికఠినమైనది. ఇట్టినేను రాముని వంటి పుత్రునకు తల్లిని. నా ప్రేమపై నాకు సిగ్గువేయుటలేదు. (చౌ॥ 1-4)

దో- కౌసల్యా కే బచన సుని, భరత సహిత రనివాసు ।
బ్యాకుల బిలపత రాజగృహ, మానహుఁ సోక నేవాసు ॥ 166 ॥

కౌసల్య వచనములను విని, భరతుడును, ఇతర రాణి వాసమువారును శోక విహ్వలులైరి. రాజ భవనము శోకమునకు ఆవాసమయ్యెను. (దో॥ 166)

చౌ- బిలపహిఀ బికల భరత దోఉ భాఈ । కౌసల్యాఀ లిఏ హృదయఀ లగాఈ ॥
భాఀతి అనేక భరతు సముఝాఏ । కహి బిబేకమయ బచన సునాఏ ॥ 1 ॥
భరతహుఀ మాతు సకల సముఝాఈఀ । కహి పురాన శ్రుతి కథా సుహాఈఀ ॥
ఛల బిహీన సుచి సరల సుబానీ । బోలే భరత జోరి జుగ పానీ ॥ 2 ॥
జే అఘ మాతు పితా సుత మారేఀ । గాఇ గోఠ మహిసుర పుర జారేఀ ॥
జే అఘ తియ బాలక బధ కీన్హేఀ । మీత మహీపతి మాహుర దీన్హేఀ ॥ 3 ॥
జే పాతక ఉపపాతక అహహీఀ । కరమ బచన మన భవ కబి కహహీఀ ॥
తే పాతక మొహి హోహుఀ బిధాతా । జౌఀ యహు హోఇ మోర మత మాతా ॥ 4 ॥

భరత శత్రుఘ్నులు వ్యాకులపాటుతో విలపింపసాగిరి. కౌసల్య వారిని అక్కున జేర్చుకొని, ఓదార్చుచు వివేక యుక్తమైన పెక్కు వచనములను పలికెను. భరతుడును వేద పురాణములలోని అనేక ప్రస్తావనలతో రాజమాతలను ఓదార్చి, చేతులు జోడించి, నిష్కపటముగా ఋజుభావముతో పలికెను. "ఓ విధాతా! ఒకవేళ నా సమ్మతితో ఈ పని జరిగియున్నచో తలిదండ్రులను, పుత్రులను చంపిన పాపము, గోశాలలను, బ్రాహ్మణాగ్రహారములను తగుల బెట్టిన పాపము, స్త్రీ, శిశు హత్యాపాపము, మిత్రునకును, రాజునకును విషమిచ్చిన పాపము మనోవాక్కర్మలచే చేసెడి పాపములన్నియును- నాకు అంటునుగాక. (చౌ॥ 1-4)

దో- జే పరిహరి హరి హర చరన, భజహిఀ భూతగన ఘోర ।
తెహి కఇ గతి మొహి దేఉ బిధి, జౌఀ జననీ మత మోర ॥ 167 ॥

మాతా! ఈ కుట్రలో నాకు భాగమున్నచో శ్రీహరిని, పరమేశ్వరుని వదలి, భయంకరములైన భూతప్రేతములను పూజించువారికి పట్టెడిగతి నాకు ప్రాప్తించు గాక. (దో॥ 167)

చౌ- బేచహిఀ బేదు ధరము దుహి లేహీఀ । పిసున పరాయ పాప కహి దేహీఀ ॥
కపటీ కుటిల కలహప్రియ క్రోధీ । బేద బిదూషక బిస్వ బిరోధీ ॥ 1 ॥
లోభీ లంపట లోలుపచారా । జే తాకహిఀ పరధను పరదారా ॥
పావౌఀ మైఀ తిన్హ కై గతి ఘోరా । జౌఀ జననీ యహు సమ్మత మోరా ॥ 2 ॥
జే నహిఀ సాధుసంగ అనురాగే । పరమారథ పథ బిముఖ అభాగే ॥
జే న భజహిఀ హరి నరతను పాఈ । జిన్హహి న హరి హర సుజసు సోహాఈ ॥ 3 ॥
తజి శ్రుతిపంథు బామ పథ చలహీఀ । బంచక బిరచి బేష జగు ఛలహీఀ ॥
తిన్హ కై గతి మొహి సంకర దేఊ । జననీ జౌఀ యహు జానౌఀ భేఊ ॥ 4 ॥

అమ్మా! ఈ కుట్రలో నాకు భాగమున్నట్లయితే వేదములను విక్రయించువారు, ధర్మము పేర ఇతరులను మోసగించు వారు, చాడీలు చెప్పెడివారు, పరదూషణ చేయువారు, కపటులు, కుటిలురు, మోసకారులు, పోట్లాడు వారు,

కోపిష్ఠులు, వేదనింద, పరిహాసములను చేయు వారు, లోకవిరోధులు, వ్యభిచారులు, చంచలస్వభావులు, పరస్త్రీలను, పరధనమును అపహరింప జూచువారు, పొందెడి దుర్గతి నాకు పట్టుగాక. అంతేగాక తల్లీ! సజ్జన సాంగత్యమునకు ఇష్టపడని వారు, పరమార్థమునకు విముఖులు, మానవజన్మనెత్తి హరిని భజింపని వారు, హరి హరుల గుణగానమునకు ఆనందింపనివారు, వైదికమార్గములను వదలి, వామమార్గములను అనుసరించువారు, కపటవేషములను ధరించి ధనార్జన చేయువారు, పొందెడి దురవస్థలను శంకరుడు నాకు ప్రసాదించు గాక. (చౌ॥ 1-4)

దో- మాతు భరత కే బచన సుని, సాఁచే సరల సుభాయఁ।
కహతి రామ ప్రియ తాత తుమ్హ, సదా బచన మన కాయఁ॥ 168 ॥

భరతునినిష్కపటములైన స్వాభావికవచనములను విని, కౌసల్యాదేవి "నాయనా! నీవు త్రికరణ శుద్ధిగా సర్వదా శ్రీరామునకు ప్రీతిని గూర్చువాడవు. (శ్రీరామునకు ప్రీతిపాత్రుడవు)" అని పలికెను. (దో॥ 168)

చౌ- రామ ప్రానహు తేఁ ప్రాన తుమ్హారే। తుమ్హ రఘుపతిహి ప్రానహు తేఁ ప్యారే ॥
బిధు బిష చవై స్రవై హిము ఆగీ । హోఇ బారిచర బారి బిరాగీ ॥ 1 ॥
భఏఁ గ్యాను బరు మిటై న మోహూ । తుమ్హ రామహి ప్రతికూల న హోహూ ॥
మత తుమ్హార యహు జో జగ కహహీఁ । సో సపనెహుఁ సుఖ సుగతి న లహహీఁ ॥ 2 ॥
అస కహి మాతు భరతు హియఁ లాఏ । థన పయ స్రవహిఁ నయన జల ఛాఏ ॥
కరత బిలాప బహుత ఏహి భాఁతీ । బైఠెహిఁ బీతి గఈ సబ రాతీ ॥ 3 ॥
బామదేఉ వసిష్ఠ తబ ఆఏ । సచివ మహాజన సకల బొలాఏ ॥
ముని బహు భాఁతి భరత ఉపదేసే । కహి పరమారథ బచన సుదేసే ॥ 4 ॥

"శ్రీరాముడు నీకు ప్రాణములకంటెను ప్రియమైనవాడు. అట్లే శ్రీరామునకు నీవు ప్రీతి పాత్రుడవు. చంద్రుడు విషమును వెదజల్లవచ్చును, మంచు మంటలను చిమ్మవచ్చును, జలచరములు జలములయెడ విముఖత చూపవచ్చును, జ్ఞానులైనప్పటికినీ వారు మోహమునకు దూరము కాలేకపోవచ్చును, కాని ఎట్టి పరిస్థితులలోను నీవు శ్రీరామునకు ప్రతికూలుడవు కానే కావు. ఈ కుట్ర నీ సమ్మతితో జరిగినదని భావించిన వారికి ఈ జగత్తులో పుట్టగతులుండవు. వారికి కలలోగూడ సుఖశాంతులుండవు." ఇట్లు పలికి, కౌసల్య భరతుని అక్కున జేర్చుకొనెను. ఆమెకు స్తన్యములు (చనుబాలు) స్రవించెను. నేత్రములు అశ్రుపూర్ణములాయెను. ఈ విధముగా వారు విలపించుచుండగా ఆ రాత్రి గడిచెను. ఉదయమునే వామదేవుడును వసిష్ఠుడును అచటికి వచ్చిరి. వారు మంత్రులను, నగరములోని ప్రముఖులను పిలిపించిరి. పిమ్మట వసిష్ఠమహర్షి సందర్భోచితములైన పరమార్థ విషయములను దెలిపి, భరతునకు అనేకములైన ఉపదేశములను ఇచ్చెను. (చౌ॥ 1-4)

భరతుడు తండ్రికి అంత్య సంస్కారములను ఆచరించుట

దో- తాత హృదయఁ ధీరజు ధరహు, కరహు జో అవసర ఆజు।
ఉఠే భరత గుర బచన సుని, కరన కహెఉ సబు సాజు ॥ 169 ॥

వసిష్ఠ మహర్షి "నాయనా! ధైర్యమును వహించి, ఇప్పుడు చేయవలసిన విధులను ఆచరింపుము"- అని పలికెను. గురువుగారి మాటలను విని, భరతుడు లేచి, తండ్రిగారి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయవలసినదిగా తగినవారితో పలికెను. (దో॥ 169)

చౌ- నృపతను బేద బిదిత అన్హవావా । పరమ బిచిత్ర బిమాను బనావా ॥
గహి పద భరత మాతు సబ రాఖీ । రహీఁ రాని దరసన అభిలాషీ ॥ 1 ॥
చందన అగర భార బహు ఆఏ । అమిత అనేక సుగంధ సుహాఏ ॥
సరజు తీర రచి చితా బనాఈ । జను సురపుర సోపాన సుహాఈ ॥ 2 ॥
ఏహి బిధి దాహ క్రియా సబ కీన్హీ । బిధివత న్హాఇ తిలాంజులి దీన్హీ ॥
సోధి సుమృతి సబ బేద పురానా । కీన్హ భరత దసగాత బిధానా ॥ 3 ॥
జహఁ జస మునిబర ఆయసు దీన్హా । తహఁ తస సహస భాఁతి సబు కీన్హా ॥
భఏ బిసుద్ధ దిఏ సబ దానా । ధేను బాజి గజ బాహన నానా ॥ 4 ॥

వేదోక్తముగా రాజుగారికళేబరమునకు స్నానాదివిధులు నిర్వహింపబడెను. పిదప విచిత్రముగా నిర్మింపబడిన విమానమున రాజమర్యాదలతో ఆకళేబరము, సరయూనదీతీరమునకు చేర్చబడెను. భరతుడు తల్లులకు పాదాభివందనము చేసి, సహగమనము చేయకుండ వారిని ఆపెను. వారును శ్రీరాముని దర్శనాభిలాషులై నిలిచిపోయిరి. చందనము, అగరు మొదలగు అనేకసుగంధద్రవ్యములు అచటికి తీసికొనిరాబడెను సరయూతీరమున 'చితి' ఏర్పాటు చేయబడెను. అది స్వర్గమును అధిరోహించుటకు 'నిచ్చెన'యా అనునట్లుండెను. దహనసంస్కారములు ముగిసినపిదప విధ్యుక్తముగా అందఱును స్నానములుచేసి, తిలాంజలులను అర్పించిరి. శ్రుతి, స్మృతి, పురాణములలో చెప్పబడిన రీతిగా పదిరోజుల కార్యక్రమములను భరతుడు సక్రమముగా నిర్వర్తించెను. వసిష్ఠునిఆజ్ఞలను అన్నింటిని భరతుడు చక్కగా నెఱవేర్చెను. శుచియైన పిమ్మట అతడు అనేక దానములను చేసెను. గోవులు, గుఱ్ఱములు, ఏనుగులు అనేక వాహనములు- (చౌ॥ 1-4)

దో- సింఘాసన భూషన బసన, అన్న ధరని ధన ధామ।
దిఏ భరత లహి భూమిసుర, భే పరిపూరన కామ ॥ 170 ॥

సింహాసనములు, ఆభరణములు, అన్నవస్త్రములు, భూములు గృహములు, మున్నగు దానములను చేసెను. ఆదానములతో బ్రాహ్మణులు సంతృప్తులైరి. (దో॥ 170)

చౌ- పితు హిత భరత కీన్హి జసి కరనీ । సో ముఖ లాఖ జాఇ నహిఁ బరనీ ।
సుదిను సోధి మునిబర తబ ఆఏ । సచివ మహాజన సకల బొలాఏ ॥ 1 ॥
బైఠే రాజసభాఁ సబ జాఈ । పఠఏ బోలి భరత దోఉ భాఈ ॥
భరతు బసిష్ఠ నికట బైఠారే । నీతి ధరమమయ బచన ఉచారే ॥ 2 ॥
ప్రథమ కథా సబ మునిబర బరనీ । కైకఇ కుటిల కీన్హి జసి కరనీ ॥
భూప ధరముబ్రతు సత్య సరాహా । జెహిఁ తను పరిహరి ప్రేము నిబాహా ॥ 3 ॥
కహత రామ గున సీల సుభాఊ । సజల నయన పులకెఉ మునిరాఊ ॥
బహురి లఖన సియ ప్రీతి బఖానీ । సోక సనేహ మగన ముని గ్యానీ ॥ 4 ॥

భరతుడు తండ్రిగారిఅంత్య క్రియలను విధివిధానముగా ఆచరించిన రీతియు, ఆతడు చూపిన భక్తి శ్రద్ధలును శ్లాఘనీయములు. పిదప ఒక శుభదినమున వసిష్ఠుడు మంత్రులను, విశిష్ట పౌరులను పిలిపించెను. అందఱును రాజసభలో ఆసీనులైనపిదప వసిష్ఠుడు భరత శత్రుఘ్నులను పిలిపించెను. భరతుని తనయొద్ద కూర్చుండబెట్టుకొని, పెక్కు నీతులను, ధర్మములను ఉపదేశించెను. మొదట ఆ మహాముని కైకేయినడిసిన కుటిలకార్యములను వివరించెను. అనంతరము రాజుగారి ధర్మవ్రతమును, సత్యనిష్ఠను ప్రశంసించెను. రాజుగారి ఈ ప్రాణత్యాగము ఆయనకు శ్రీరామచంద్రునిపైగల గాఢప్రేమను సూచించుచున్నదని అతడు పేర్కొనెను. శ్రీరామచంద్రునిగుణశీలస్వభావములను వర్ణించుచుండగా మునీశ్వరుని నేత్రములు అశ్రుపూరితములాయెను, శరీరము గగుర్పొడిచెను. శ్రీరామునియెడ సీతాలక్ష్మణుల ప్రేమను వర్ణించుచు ముని శోకస్నేహములలో మునిగిపోయెను. (చౌ॥ 1-4)

భరతునకు వసిష్ఠుని ఉపదేశము

దో- సునహు భరత భావీ ప్రబల, బిలఖి కహెఉ మునినాథ ।
హాని లాభు జీవను మరను, జసు అపజసు బిధి హాథ ॥ 171 ॥

వికల మనస్కుడైన వసిష్ఠుడు ఇట్లు పలికెను. "భరతా! వినుము. విధి చాల బలీయమైనది. హానివృద్ధులు, జీవన-మరణములు, కీర్తి-అపకీర్తులు విధి అధీనములు. (దో॥ 171)

చౌ- అస బిచారి కెహి దేఇఅ దోసూ । బ్యరథ కాహి పర కీజిఅ రోసూ ॥
తాత బిచారు కరహు మన మాహీఁ । సోచ జోగు దసరథు నృపు నాహీఁ ॥ 1 ॥
సోచిఅ బిప్ర జో బేద బిహీనా । తజి నిజ ధరము బిషయ లయలీనా ॥
సోచిఅ నృపతి జో నీతి న జానా । జెహి న ప్రజా ప్రియ ప్రాన సమానా ॥ 2 ॥
సోచిఅ బయసు కృపన ధనవానూ । జో న అతిథి సివ భగతి సుజానూ ॥
సోచిఅ సూద్రు బిప్ర అవమానీ । ముఖర మానప్రియ గ్యాన గుమానీ ॥ 3 ॥

సోచిఅ పుని పతి బంచక నారీ । కుటిల కలహప్రియ ఇచ్ఛాచారీ ॥

సోచిఅ బటు నిజ బ్రతు పరిహరఈ । జో నహిఁ గుర ఆయసు అనుసరఈ ॥ 4 ॥

ఈ విషయములను గ్రహించినచో ఎవ్వరినీ దోషిగా ఎంచరాదు, కోపగింపరాదు. దీనిని సావధానముగా ఆలోచింపుము. దశరథునికై విచారపడవలదు. వేదవిజ్ఞానహీనులై తమ విధ్యుక్త ధర్మములను వదలి, విషయ భోగములలో మునిగిన బ్రాహ్మణులకై విచారపడవలెను. నీతికిని ధర్మములకును తిలోకములిచ్చి, ప్రజలను ప్రాణసమానముగాచూడనిరాజులకై విచారపడవలెను. ధనవంతులైనను లోభులై, అతిథి సత్కారములను, శివపూజలను చేయని వైశ్యులకై విచారపడవలెను. బ్రాహ్మణులను అవమానపఱచుచు వాచాలురై, తమ గౌరవము, జ్ఞానమునందు మాత్రమే అభిమానముగల శూద్రులకై విచారపడవలెను. పతిని మోసగించు కుటిలస్వభావురాలు, కలహప్రియ, స్వేచ్ఛాచారిణి, ఐన స్త్రీకై విచారపడవలయును. బ్రహ్మ చర్య వ్రతమును వదలి, గురునాజ్ఞను ఆచరింపని బ్రహ్మచారికై విచారపడవలెను. (చౌ॥ 1-4)

దో- సోచిఅ గృహీ జొ మోహ బస, కరఇ కరమ పథ త్యాగ ।
సోచిఅ జతీ ప్రపంచ రత, బిగత బిబేక బిరాగ ॥ 172 ॥

మోహవశమున కర్మమార్గమునువదలిన గృహస్థునకై, వివేకవైరాగ్యహీనుడై మాయా ప్రపంచమగ్నుడైన సన్న్యాసికై విచారపడవలెను. (దో॥ 172)

చౌ- బైఖానస సోఇ సోచై జోగూ । తపు బిహాఇ జెహి భావఇ భోగూ ॥

సోచిఅ పిసున అకారన క్రోధీ । జనని జనక గుర బంధు బిరోధీ ॥ 1 ॥

సబ బిధి సోచిఅ పర అపకారీ । నిజ తను పోషక నిరదయ భారీ ॥

సోచనీయ సబహిఁ బిధి సోఈ । జో న ఛాడి ఛలు హరి జన హోఈ ॥ 2 ॥

సోచనీయ నహిఁ కోసలరాఊ । భువన చారిదస ప్రగట ప్రభాఊ ॥

భయఉ న అహఇ న అబ హోనిహారా । భూప భరత జస పితా తుమ్హారా ॥ 3 ॥

బిధి హరి హరు సురపతి దిసినాథా । బరనహిఁ సబ దసరథ గున గాథా ॥ 4 ॥

తన తపస్సులను మాని, భోగలాలసుడైన వానప్రస్థునకై విచారపడవలయును. చాడీలను చెప్పెడివారు, అకారణముగ కోపగించువారు, తలిదండ్రులను గురువులను సోదరులను బంధువులను ద్వేషించు వారు మొదలగు వారికై విచారపడవలెను. ఇతరులకు కీడు తలపెట్టుచు తమఉదరపోషణార్థమైజీవించు నిర్దయులకై విచారపడవలెను. కపటస్వభావముగలిగిన హరిభక్తి హీనులకై విచారపడవలెను. కాని పదునాలుగు లోకములయందు కీర్తిగాంచిన కోసలాధిపతి దశరథునికై విచారపడనవసరమేలేదు. మీ తండ్రివంటి మహారాజు భూత, వర్తమాన కాలములలో ఇంతవఱకును ఉండలేదు. ఇక ముందు ఉండబోడు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, ఇంద్రాది దిక్పాలకులు దశరథుని గుణములను కీర్తించెదరు. (చౌ॥ 1-4)

దో- కహహు తాత కెహి భాఁతి కొఉ, కరిహి బడాఈ తాసు ।
రామ లఖన తుమ్హ సత్రుహన, సరిస సుఅన సుచి జాసు ॥ 173 ॥

నాయనా! రామలక్ష్మణులను, శత్రుఘ్నుని, నిన్ను కుమారులనుగా గన్న ఆయన గొప్పదనమును ఎవరు వర్ణింపగలరు? నీవే తెలుపుము. (దో॥ 173)

చౌ- సబ ప్రకార భూపతి బడభాగీ । బాది బిషాదు కరిఅ తెహి లాగీ ॥
యహ సుని సముఝి సోచు పరిహరహూ । సిర ధరి రాజ రజాయసు కరహూ ॥ 1 ॥
రాయఁ రాజపదు తుమ్హ కహుఁ దీన్హా । పితా బచను ఫుర చాహిఅ కీన్హా ॥
తజే రాము జెహిఁ బచనహి లాగీ । తను పరిహరెఉ రామ బిరహాగీ ॥ 2 ॥
నృపహి బచన ప్రియ నహిఁ ప్రియ ప్రానా । కరహు తాత పితు బచన ప్రవానా ॥
కరహు సీస ధరి భూప రజాఈ । హఇ తుమ్హ కహఁ సబ భాఁతి భలాఈ ॥ 3 ॥
పరసురామ పితు అగ్యా రాఖీ । మారీ మాతు లోక సబ సాఖీ ॥
తనయ జజాతిహి జౌబను దయఊ । పితు అగ్యాఁ అఘ అజసు న భయఊ ॥ 4 ॥

రాజుగారు అన్నివిధములుగా అదృష్టవంతులు. ఆయన కొఱకు విచారింప వలదు. సావధానముగా ఆలోచించి, ఊరటను పొంది, రాజాజ్ఞను శిరసావహింపుము. ఆయన రాజ పదవిని నీకు ఇచ్చినాడు. ఆయనను గౌరవింపవలెను. సత్యవాక్య పాలనకొఱకే శ్రీరాముని వనవాసమునకు పంపినారు. శ్రీరాముని వియోగాగ్నికి తన ప్రాణములను ఆహుతిగా నిచ్చినారు. రాజుగారికి ప్రాణములకంటెను సత్యవాక్పరిపాలనమే ప్రియమైనది. కనుక నాయనా! ఆయన మాటను నిలబెట్టుము. రాజాజ్ఞను శిరసావహింపుము. దీనివలన నీకు మేలుకలుగును. పరశురాముడు తండ్రిగారి ఆజ్ఞను పాలించి, తల్లిని గూడ వధించెను. లోకములన్నియు దీనికి సాక్షులే. యయాతి పుత్రుడు తన యౌవనమును తండ్రికి ఇచ్చెను. పిత్రాజ్ఞాపరిపాలనమువలన వారికి పాపముగాని, అపకీర్తిగాని రాలేదు. (చౌ॥ 1-4)

దో- అనుచిత ఉచిత బిచారు తజి, జే పాలహిఁ పితు బైన ।
తే భాజన సుఖ సుజస కే, బసహిఁ అమరపతి ఐన ॥ 174 ॥

ఉచితానుచితములనుగూర్చి విచారింపక తండ్రి యాజ్ఞను పాలించు వారు లోకములో కీర్తి ప్రతిష్ఠలను, సుఖమును పొందెదరు. కడకు స్వర్గధామమును చేరెదరు. (దో॥ 174)

చౌ- అవసి నరేస బచన ఫుర కరహూ । పాలహు ప్రజా సోకు పరిహరహూ ॥
సురపుర నృపు పాఇహి పరితోషూ । తుమ్హ కహుఁ సుకృతు సుజసు నహిఁ దోషూ ॥ 1 ॥
బేద బిదిత సమ్మత సబహీ కా । జెహి పితు దేఇ సో పావఇ టీకా ॥
కరహు రాజు పరిహరహు గలానీ । మానహు మోర బచన హిత జానీ ॥ 2 ॥

సుని సుఖు లహబ రామ బైదేహీం । అనుచిత కహబ న పండిత కేహీం ॥
కౌసల్యాది సకల మహతారీం । తేఉ ప్రజా సుఖ హోహిం సుఖారీం ॥ 3 ॥
పరమ తుమ్హార రామ కర జానిహి । సో సబ బిధి తుమ్హ సన భల మానిహి ॥
సౌంపేహు రాజు రామ కే ఆఏం । సేవా కరెహు సనేహ సుహాఏం ॥ 4 ॥

రాజుగారి వచనములను సత్యము చేయుము. శోకమును వీడి, ప్రజలను పాలింపుము. దీని వలన స్వర్గము చేరిన రాజుగారు సంతోషించెదరు. నీకు పుణ్యము దక్కును. నీవు వాసికెక్కెదవు. దోషము అంటదు. తండ్రి ఎవరికి రాజ్యమును అప్పగించునో అతడే రాజగును- అని వేదములలో స్మృతిపురాణాది శాస్త్రములలో పేర్కొనబడినది. కావున నామాట విని, విచారమును మాని, రాజ్యమును పాలింపుము. నీవు రాజైనవార్తను విన్నచో సీతారాములును సంతసించెదరు. పండితులెవ్వరును దీనిని అనుచితముగా భావింపరు. ప్రజలు సుఖముగా నుండుటచే కౌసల్యాది రాజమాతలుగూడ తృప్తిపడెదరు. శ్రీరాముడు నీకు పరమ-ఆరాధ్యుడు. నీకును శ్రీరామునకును మధ్యగలప్రేమానురాగములను తెలిసినవారు అన్నివిధములుగా నిన్ను మెచ్చుకొందురు. శ్రీరామచంద్రుడు తిరిగివచ్చినపిదప రాజ్యమును ఆయనకు అప్పగించి, ప్రేమతో సేవచేయుము''- (చౌ॥ 1-4)

దో- కీజిఅ గుర ఆయసు అవసి, కహహిం సచివ కర జోరి ।
రఘుపతి ఆఏం ఉచిత జస, తస తబ కరబ బహోరి ॥ 175 ॥

మంత్రులు అంజలి ఘటించి, భరతుని ప్రార్థించిరి. "గురువుగారి ఆజ్ఞను అవశ్యముగా పాలింపుడు. శ్రీరాముడు తిరిగి వచ్చిన పిమ్మట మీకు ఉచితమని తోచినట్లు చేయుడు.'' (దో॥ 175)

చౌ- కౌసల్యా ధరి ధీరజు కహఈ । పూత పథ్య గుర ఆయసు అహఈ ॥
సో ఆదరిఅ కరిఅ హిత మానీ । తజిఅ బిషాదు కాల గతి జానీ ॥ 1 ॥
బన రఘుపతి సురపతి నరనాహూ । తుమ్హ ఏహి భాఁతి తాత కదరాహూ ॥
పరిజన ప్రజా సచివ సబ అంబా । తుమ్హహీ సుత సబ కహఁ అవలంబా ॥ 2 ॥
లఖి బిధి బామ కాలు కఠినాఈ । ధీరజు ధరహు మాతు బలి జాఈ ॥
సిర ధరి గుర ఆయసు అనుసరహూ । ప్రజా పాలి పరిజన దుఖు హరహూ ॥ 3 ॥
గుర కే బచన సచివ అభినందను । సునే భరత హియ హిత జను చందను ॥
సునీ బహోరి మాతు మృదు బానీ । సీల సనేహ సరల రస సానీ ॥ 4 ॥

ధైర్యమును కూడగట్టుకొని, కౌసల్యాదేవి పలికెను. "కుమారా! గురువుగారి ఆజ్ఞ శ్రేయోదాయకము. దానిని హితముగా భావించి ఆదరింపుము. ఇది యంతయు విధి నిర్ణయముగా తలంచి, విషాదమును వీడుము. శ్రీరామచంద్రుడు వనములలోనున్నాడు. మహారాజు స్వర్గస్థులైనారు. నాయనా! నీవు ఈ విధముగా వెనుకాడుచున్నావు. కుటుంబమునకును, ప్రజలకును, మంత్రులకును, తల్లులకును- అందఱికిని నీవే ఆధారము. విధి వైపరీత్యమును,

ప్రతికూలకాల పరిస్థితిని గమనించి ధైర్యమును వహింపుము. నేను నీ తల్లిగా చెప్పుచున్నాను. గుర్వాజ్ఞను శిరసావహింపుము. ప్రజలను పాలించి, వారి దుఃఖములను పోగొట్టుము.'' భరతుడు గురువుగారి వచనములను, దానికి మంత్రుల సమర్థననుగ్రహించెను. అవి అతని హృదయమును చందనమువలె చల్లబఱచెను. కౌసల్యాదేవి సౌశీల్యముతో వాత్సల్యముతో పలికిన అమృతతుల్యములైన మృదువచనములనుగూడ వినెను. (చౌ॥ 1-4)

ఛం- సానీ సరల రస మాతు బానీ సుని భరతు బ్యాకుల భఏ ।
లోచన సరోరుహ స్రవత సీంచత బిరహ ఉర అంకుర నఏ ॥
సో దసా దేఖత సమయ తెహి బిసరీ సబహి సుధి దేహ కీ ।
తులసీ సరాహత సకల సాదర సీవఁ సహజ సనేహ కీ ॥

అతి కోమలములై నిష్కపటములైన మాతృవాక్యములను విని, భరతుడు మిక్కిలి కలత చెందెను. కమలములవంటి అతనికన్నులనుండి అశ్రువులు ప్రవహించి విరహాంకురములను తడుపసాగెను. అతని ఈ స్థితిని జూచి అందఱును తమ శరీరస్మృతిని గోల్పోయిరి. భరతుని ఈ సహజమైన భ్రాతృప్రేమలోకమునకే ఆదర్శమని ఎల్లరును శ్లాఘించిరి.- అని తులసీదాసు చెప్పుచున్నాడు. (ఛం)

సో- భరతు కమల కర జోరి, ధీర ధురంధర ధీర ధరి ।
బచన అమిఅఁ జను బోరి, దేత ఉచిత ఉత్తర సబహి ॥ 176 ॥

సహజముగా ధీరవరుడగుటచే భరతుడు ధైర్యమును కూడగట్టుకొని, తన కరకమలములను జోడించి, అమృతసిక్తములైన వాక్కులతో అందఱికిని సమాధానముల నీయసాగెను. (సో॥ 176)

మాసపారాయణము-పదునెనిమిదవ విరామము

భరతుని విన్నపము

చౌ- మొహి ఉపదేసు దీన్హ గుర నీకా । ప్రజా సచివ సమ్మత సబహీ కా ॥
మాతు ఉచిత ధరి ఆయసు దీన్హా । అవసి సీస ధరి చాహఉఁ కీన్హా ॥ 1 ॥
గుర పితు మాతు స్వామి హిత బానీ । సుని మన ముదిత కరిఅ భలి జానీ ॥
ఉచిత కి అనుచిత కిఏఁ బిచారూ । ధరము జాఇ సిర పాతక భారూ ॥ 2 ॥
తుమ్హ తౌ దేహు సరల సిఖ సోఈ । జో ఆచరత మోర భల హోఈ ॥
జద్యపి యహ సముఝత హఉఁ నీకేఁ । తదపి హోత పరితోషు న జీ కేఁ ॥ 3 ॥
అబ తుమ్హ బినయ మోరి సుని లేహూ । మొహి అనుహరత సిఖావను దేహూ ॥
ఊతరు దేఉఁ ఛమబ అపరాధూ । దుఖిత దోష గున గనహిఁ న సాధూ ॥ 4 ॥

“గురువుగారు నాకు మిక్కిలి మంచి ఉపదేశము నిచ్చిరి. మంత్రులకును ప్రజలకును అది సమ్మతమే. తల్లిగారు(కౌసల్య)కూడ అదే యుచితమని ఆదేశించిరి. నేను గూడ దానిని గౌరవముతో పాటింపదలచితిని. గురువు, తల్లి దండ్రులు, ప్రభువు, మిత్రులు- వీరిమాటలను సంతోషముతో స్వీకరింపవలెను. ఉచితానుచితములనుగూర్చి ఆలోచించినచో ధర్మము నష్టమగును. పాపమును తలపై మోయవలసివచ్చును. నాకు హితకరమైన దానిని అనుసరించుటకు మీరు సూచనలను ఇచ్చుచున్నారు. ఆ విషయమును నేను చక్కగా గ్రహించినను నా హృదయము ఊరట చెందుటలేదు. ఇంక నా విన్నపమును వినుడు. తరువాత నా శక్తి సామర్థ్యములను, స్వభావమును బట్టి నాకు ఏది ఉచితమో దానిని ఉపదేశింపుడు. దానిని నేను పాటించెదను. నేను ఇట్లు చెప్పుచున్నందులకు నన్ను మన్నింపుడు. ‘మహాత్ములు దుఃఖితుల గుణదోషములను లెక్కింపరు.’ (చౌ॥ 1-4)

దో- పితు సురపుర సియ రాము బన, కరన కహహు మొహి రాజు।
ఎహి తేఁ జానహు మోర హిత, కై ఆపన బడ కాజు ॥ 177 ॥

తండ్రిగారు స్వర్గములోనున్నారు. శ్రీరామచంద్రుడు వనములలో నున్నాడు. మీరు నన్ను రాజ్యమును పాలింపుమనుచున్నారు. దీనివలన నాకు మంచి జరుగునా? లేక మీకేమైనను లాభము జరుగునని ఆసించుచున్నారా? (దో॥ 177)

చౌ- హిత హమార సియపతి సేవకాఈఁ । సో హరి లీన్హ మాతు కుటిలాఈఁ ॥
మై అనుమాని దీఖ మన మాహీఁ । ఆన ఉపాయఁ మోర హిత నాహీఁ ॥ 1 ॥
సోక సమాజు రాజు కెహి లేఖేఁ । లఖన రామ సియ బిను పద దేఖేఁ ॥
బాది బసన బిను భూషన భారూ । బాది బిరతి బిను బ్రహ్మ బిచారూ ॥ 2 ॥
సరుజ సరీర బాది బహు భోగా । బిను హరిభగతి జాయఁ జప జోగా ॥
జాయఁ జీవ బిను దేహ సుహాఈ । బాది మోర సబు బిను రఘురాఈ ॥ 3 ॥
జాఉఁ రామ పహిఁ ఆయసు దేహూ । ఏకహిఁ ఆఁక మోర హిత ఏహూ ॥
మొహి నృప కరి భల ఆపన చహహూ । సోఉ సనేహ జడతా బస కహహూ ॥ 4 ॥

సీతాపతిసేవలోనే నాకు హితముగలదు. కాని, నా తల్లి కుటిలత్వముచేత అది హరింపబడినది. నేను నా మనస్సును చక్కగా శోధించిన పిమ్మట ‘సీతారాముల సేవలు తప్ప మఱియే ఉపాయమువలనగూడ నాకు హితము కలుగదు’ అని గ్రహించితిని. పరమసుఖ ప్రదమైన శ్రీ సీతారామ లక్ష్మణుల పాదములను దర్శింపని నాకు ఈ రాజ్యమువలన ఏమి ప్రయోజనము? నిజముగా ఇది శోకసముదాయహేతువే. వస్త్రములను ధరింపక ఎన్ని ఆభరణములను ధరించినను ఏమి ప్రయోజనము? వైరాగ్యములేకుండ బ్రహ్మవిచారమువలన ప్రయోజనమేమి? రోగగ్రస్తమైనశరీరమునకు వివిధభోగములు వ్యర్థములు. హరి భక్తిలేని జప యోగములూ, ఆత్మలేనిశరీరమూ నిష్ప్రయోజనములు. అట్లే శ్రీరాముడులేనిదే నాకు ఎన్నియున్నను వ్యర్థమే. నేను శ్రీరామునికడకు వెళ్లుటకు నాకు ఆజ్ఞను ప్రసాదింపుడు. దీని వలననే నాకు సర్వశ్రేయస్సులును కలుగునని నా ఏకైక నిశ్చయము. నన్ను రాజుగా జేసినచో మీకు లాభముండునని మీరు తలచుచున్నారు. కాని దానికి నామీద మీకుగల స్నేహజాడ్యమే (పిచ్చిమోహమే) కారణము. (చౌ॥ 1-4)

దో- కైకేఈ సుఅ కుటిలమతి, రామ బిముఖ గతలాజ ।
తుమ్హ చాహత సుఖు మోహబస, మొహి సే అధమ కె౯ రాజ ॥ 178 ॥

కైకేయి పుత్రుడు, కుటిలబుద్ధి, రామునకు విముఖుడు, లజ్జావిహీనుడు ఐన నావంటి అధమునిరాజ్యములో సుఖములను ఆసించుట కేవలము మోహముమాత్రమే. (దో॥ 178)

చౌ- కహఉ౯ సాఁచు సబ సుని పతిఆహూ । చాహిఅ ధరమసీల నరనాహూ ॥
మోహి రాజు హఠి దెఇహహు జబహీ౯ । రసా రసాతల జాఇహి తబహీ౯ ॥ 1 ॥
మొహి సమాన కో పాప నివాసూ । జెహి లగి సీయ రామ బనబాసూ ॥
రాయఁ రామ కహుఁ కానను దీన్హా । బిఛురత గమను అమరపుర కీన్హా ॥ 2 ॥
మైఁ సఠు సబ అనరథ కర హేతూ । బైఠ బాత సబ సునఉఁ సచేతూ ॥
బిను రఘుబీర బిలోకి అబాసూ । రహే ప్రాన సహి జగ ఉపహాసూ ॥ 3 ॥
రామ పునీత బిషయ రస రూఖే । లోలుప భూమి భోగ కే భూఖే ॥
కహఁ లగి కహౌఁ హృదయ కఠినాఈ । నిదరి కులిసు జెహిఁ లహీ బడాఈ ॥ 4 ॥

నేను నిజమును పలుకుచున్నాను. అందఱును విని విశ్వసింపుడు. ధర్మశీలుడే రాజు కావలెను. మీరు బలవంతముగా నన్ను రాజునుజేసినచో ఈ భూతలము రసాతలమును జేరును. నాకారణముగా సీతాదేవియు, శ్రీరాముడును అడవులపాలైరి. అట్టి నావంటి పాపాత్ముడు ఎవ్వడుండును? రాజుగారు శ్రీరామునకు వనవాసమును ఇచ్చి, వారి వియోగమునకు తట్టుకొనలేక స్వర్గస్థులైరి. నేను దుష్టుడను, అన్ని అనర్థములకును మూలకారణమైనవాడను. ప్రాణములతో కూర్చొని మీ మాటలను వినుచున్నాను. శ్రీరఘునాథుడు లేని ఈ భవనమును శూన్యప్రాయముగా చూచుచును, లోకము చేయు పరిహాసమును భరించుచును, ఈ ప్రాణములు ఇంకను పోకున్నవి. ఈ ప్రాణములు పవిత్రమైన శ్రీరామునిప్రేమరసమునందు ఆసక్తములు కావు. ఇది ముమ్మాటికి నిజము- ఇవి రాజ్యలోభము, విషయభోగములకై ఆకలి గొనియున్నవి. నా హృదయము వజ్రముకంటెను కఠినమైనది. (చౌ॥ 1-4)

దో- కారన తేఁ కారజు కఠిన, హోఇ దోసు నహిఁ మోర ।
కులిస అస్థి తేఁ ఉపల తేఁ, లోహ కరాల కఠోర ॥ 179 ॥

కారణములకంటెను కార్యము కఠినమగును. కనుక ఇందులో నా దోషము ఏమియునులేదు. ఎముకకంటెను వజ్రము, జాతికంటెను ఇనుము కఠినమైనవి. (దో॥ 179)

చౌ- కైకేఈ భవ తను అనురాగే । పావఁర ప్రాన అఘాఇ అభాగే ॥
జౌఁ ప్రియ బిరహఁ ప్రాన ప్రియ లాగే । దేఖబ సునబ బహుత అబ ఆగే ॥ 1 ॥
లఖన రామ సియ కహుఁ బను దీన్హా । పఠఇ అమరపుర పతి హిత కీన్హా ॥
లీన్హ బిధవపన అపజసు ఆపూ । దీన్హెఉ ప్రజహి సోకు సంతాపూ ॥ 2 ॥

మోహి దీన్హ సుఖ సుజసు సురాజూ । కీన్హ కైకఈం సబ కర కాజూ ॥
ఏహి తేం మోర కాహ అబ నీకా । తెహి పర దేన కహహు తుమ్హ టీకా ॥ 3 ॥
కైకఇ జఠర జనమి జగ మాహీం । యహ మొహి కహం కఛు అనుచిత నాహీం ॥
మోరి బాత సబ బిధిహిం బనాఈ । ప్రజా పాంచ కత కరహు సహాఈ ॥ 4 ॥

కైకేయిగర్భమునుండిజన్మించిన ఈ శరీరమును అంటిపెట్టుకొనియున్న ఈ నీచప్రాణములు మిక్కిలి అదృష్టహీనములు. నా ప్రేమనిధానమైనవానివియోగమునకు పిమ్మట గూడ నా ప్రాణములునాకు ప్రియమైనచో మున్ముందు ఇంకను చూడవలసినవి, వినవలసినవి ఐన దుర్భరవిషయములు ఎన్నియున్నవో? ఆమె (కైక) శ్రీరామలక్ష్మణులను, సీతాదేవిని అడవులకంపెను. పతిని దేవలోకమునకు పంపి ఆయనకు ఉపకారమే చేసెను. తాను దుర్భర వైధవ్యమును కొండంత అపకీర్తిని తలకెత్తుకొనెను. ప్రజలను శోకసంతప్తులనుజేసెను. నాకు మాత్రము సుఖమును, రాజ్యమును సత్కీర్తిని కట్టబెట్టెను. కైకేయి అందఱి పనులను ఎంత నైపుణ్యముతో జేసినది? నాకింతకంటెను శుభమేముండును? ఇంతేగాక ఇంకను నన్ను మీరు రాజుగా చేయదలచుకొనినారు. కైకేయి గర్భమున జన్మించినందులకునేను రాజగుట అనుచితము ఏ మాత్రము గాదు. విధాతయే నాకు అన్నింటిని సమకూర్చినాడు. మీరును నా ప్రజలును కలిసి ఇంకను నాకు చేయవలసిన సహాయమేమున్నది? (చౌ॥ 1-4)

దో- గ్రహ గ్రహీత పుని బాత బస, తెహి పుని బీఛీ మార ।
తేహి పిఆఇఅ బారునీ, కహహు కాహ ఉపచార ॥ 180 ॥

క్రూరగ్రహములచేతనో లేక పిశాచముల వలననో గ్రసితుడైనవాడు వాతరోగముచే పీడితుడగుచుండగా వానిని తేలుకఱచినచో వానిచే మద్యమును త్రాగించుట చికిత్సయగునా? (అనగా వానికి ఎట్టి చికిత్సయును లేదు. వాడు బ్రతికి బయట పడలేడు.) (దో॥ 180)

చౌ- కైకఇ సుఅన జోగు జగ జోఈ । చతుర బిరంచి దీన్హ మొహి సోఈ ॥
దసరథ తనయ రామ లఘు భాఈ । దీన్హి మోహి బిధి బాది బడాఈ ॥ 1 ॥
తుమ్హ సబ కహహు కఢావన టీకా । రాయ రజాయసు సబ కహం నీకా ॥
ఉతరు దేఉం కెహి బిధి కెహి కేహీ । కహహు సుఖేన జథా రుచి జేహీ ॥ 2 ॥
మోహి కుమాతు సమేత బిహాఈ । కహహు కహిహి కే కీన్హ భలాఈ ॥
మో బిను కో సచరాచర మాహీం । జెహి సియ రాము ప్రానప్రియ నాహీం ॥ 3 ॥
పరమ హాని సబ కహం బడ లాహూ । అదిను మోర నహిం దూషన కాహూ ॥
సంసయ సీల ప్రేమ బస అహహూ । సబుఇ ఉచిత సబ జో కఛు కహహూ ॥ 4 ॥

కైకేయికొడుకుగా నేను దేనికి అర్హుడనో చతురుడైనవిధాత నాకు దానిని ప్రసాదించినాడు. కాని దశరథునిపుత్రునిగా శ్రీరామునితమ్మునిగా జేసి ప్రసాదించిన వరము వ్యర్థమైనది. ఇది చాలదన్నట్లు మీరు గూడ నన్ను పట్టాభిషిక్తుని కమ్మనుచున్నారు. ఇది రాజుగారి ఆజ్ఞ. మీకు అందఱికిని సమ్మతమైనది. నేనూ ఎవరికి ఏ విధముగా

సమాధానమీయవలెను? ఎవరికి ఏది సుఖప్రదమో? దానిని తెల్పుడు. నా కుమాత, నేనూ తప్ప 'జరిగిన పని మంచిది' అని ఎవరు అందురు? తెల్పుడు. జడ చేతనాత్మకమైన ఈ జగత్తులో నేను తప్ప శ్రీ జానకీరామునకు ప్రాణసమానప్రియులు కానివారెవరు? ఈ పరమహాని మీకందఱికిని 'మేలు' అనిపించుచున్నదా? నాకివి చెడ్డరోజులు. ఇందులో ఎవరి దోషమూ లేదు. మీరు సంశయము, సౌశీల్యము, ప్రేమలకు వశులైనారు. కావున మీరు చెప్పుచున్నదంతయును ఉచితమేయనిపించును. (చౌ॥ 1-4)

దో- రామ మాతు సుఠి సరలచిత, మో పర ప్రేము బిసేషి ।
కహఇ సుభాయ సనేహ బస, మోరి దీనతా దేఖి ॥ 181 ॥

శ్రీరామచంద్రుని తల్లి అతి సరళ హృదయురాలు. నాపై మిక్కిలి ప్రేమ గలది. కనుక నా దైన్యస్థితిని జూచి, తనసహజప్రేమకు లోనై అట్లు పలికినది. (దో॥ 181)

చౌ- గుర బిబేక సాగర జగు జానా । జిన్హహి బిస్వ కర బదర సమానా ।
మో కహఁ తిలక సాజ సజ సోఊ । భఏఁ బిధి బిముఖ బిముఖ సబు కోఊ ॥ 1 ॥
పరిహరి రాము సీయ జగ మాహీఁ । కోఉ న కహిహి మోర మత నాహీఁ ॥
సో మైఁ సునబ సహబ సుఖు మానీ । అంతహుఁ కీచ తహాఁ జహఁ పానీ ॥ 2 ॥
డరు న మోహి జగ కహిహి కి పోచూ । పరలోకహు కర నాహిన సోచూ ॥
ఏకఇ ఉర బస దుసహ దవారీ । మొహి లగి భే సియ రాము దుఖారీ ॥ 3 ॥
జీవన లాహు లఖన భల పావా । సబు తజి రామ చరన మను లావా ॥
మోర జనమ రఘుబర బన లాగీ । ఝూఠ కాహ పఛితాఉఁ అభాగీ ॥ 4 ॥

గురుదేవులు వివేకసముద్రులు. ఇది జగమెఱిగిన సత్యము. వారికి విశ్వమంతయు కరతలామలకము. వారును నన్ను రాజ్యాభిషిక్తుని జేయసంకల్పించినారు. విధాతయే ప్రతికూలుడైనప్పుడు ప్రతివారును ప్రతికూలురేయగుదురు. ఇది తథ్యము. ఈ కుట్రలో నాకు భాగము లేదని శ్రీ సీతారాములు తప్ప ప్రపంచములో మఱియెవ్వరూ చెప్పరు. దీనిని పూర్తిగా విని, సుఖమనుకొని సహింపవలెను. ఏలనన నీరున్నచోట బురదకూడ ఉండును. ప్రపంచము'నన్ను' దూషించునని నాకు చింతలేదు. నాకు పరలోకచింతయులేదు. నా కారణమున శ్రీరామచంద్రుడు దుఃఖముల పాలయినాడు. అది నా హృదయములో ఒక దుస్సహ దావాగ్నియై మండుచున్నది. జీవితములో సర్వోత్తమమైన లాభమును లక్ష్మణుడు పూర్తిగా పొందెను. అన్నింటిని త్యజించి, అతడు తన చిత్తమును శ్రీరాముని పాదములయందే నిల్పెను. నా జన్మ శ్రీరాముని వనములకు పంపుటకే ఏర్పడినది. కనుక కపటినైన నేను పశ్చాత్తాపపడుట వృథా (చౌ॥ 1-4)

దో- ఆపని దారున దీనతా, కహఉఁ సబహి సిరు నాఇ।
దేఖేఁ బిను రఘునాథ పద, జియ కై జరని న జాఇ ॥ 182 ॥

అందఱికిని శిరసా ప్రణమిల్లి దారుణమైన నాదైన్యస్థితిని వినిపించెదను. శ్రీరాముని చరణములను దర్శింపనిదే నా ఆత్మక్షోభ చల్లారదు. (దో॥ 182)

చౌ- ఆన ఉపాఉ మోహి నహిఁ సూఝా । కో జియ కై రఘుబర బిను బూఝా ॥
ఏకహిఁ ఆఁక ఇహఇ మన మాహీఁ । ప్రాతకాల చలిహఉఁ ప్రభు పాహీఁ ॥ 1 ॥
జద్యపి మైఁ అనభల అపరాధీ । భై మోహి కారన సకల ఉపాధీ ॥
తదపి సరన సనముఖ మోహి దేఖీ । ఛమి సబ కరిహహిఁ కృపా బిసేషీ ॥ 2 ॥
సీల సకుచ సుఠి సరల సుభాఊ । కృపా సనేహ సదన రఘురాఊ ॥
అరిహుక అనభల కీన్హ న రామా । మైఁ సిసు సేవక జద్యపి బామా ॥ 3 ॥
తుమ్హ పై పాఁచ మోర భల మానీ । ఆయసు ఆసిష దేహు సుబానీ ॥
జెహిఁ సుని బినయ మోహి జను జానీ । ఆవహిఁ బహురి రాము రజధానీ ॥ 4 ॥

మఱియొక ఉపాయమేమియు నాకు కనబడుటలేదు. శ్రీరాముడు తప్ప నా మనసులోని మాటను ఇతరులెవ్వరును తెలిసికొనజాలరు. నేను తిరుగులేని ఒక నిర్ణయమునకు వచ్చితిని. ప్రాతఃకాలముననే బయలుదేఱి శ్రీరామచంద్రప్రభు సన్నిధికి చేరెదను. ఒక వేళ నేను అపరాధిననియు ఈ అనర్థములకు నేనే కారణమనియు ఆయన భావించినను, శరణుజొచ్చిన నన్ను జూచి శ్రీరామచంద్రుడు నా అపరాధములను క్షమించి, తప్పక నాపై మిక్కిలి కృప జూపును. శ్రీ రఘునాథుడు సుశీలుడు, అత్యంతసరళస్వభావుడు. కృపాస్నేహములకు పట్టుగొమ్మ. శత్రువులకును ఆయన అపకారమును తలపెట్టడు. నేనతనికి కీడుచేసినను బాలుడను, సేవకుడను ఐన నన్నతడు క్షమించును. కావున మీరు నా నిర్ణయమును మంచిగా భావించి, శ్రీరామచంద్రుని పిలుచుకొని వచ్చుటకు ప్రసన్నమనస్కులై నాకు ఆశీర్వాదములను, అనుజ్ఞను దయచేయుడు. నా విన్నపమును ఆలించి, నన్ను తనదాసునిగా తలంచి, శ్రీరామచంద్రుడు రాజధానికి తిరిగి రాగలడు. (చౌ॥ 1-4)

దో- జద్యపి జనము కుమాతు తేఁ, మైఁ సఠు సదా సదోస ।
ఆపన జాని న త్యాగిహహిఁ, మోహి రఘుబీర భరోస ॥ 183 ॥

"నేను కుమాతగర్భమున జన్మించినను, దుష్టుడను దోషిని ఐనను శ్రీరాముడు నన్ను తనవానినిగా భావించును, వదలడు." అను విశ్వాసము నాకు కలదు. (దో॥ 183)

చౌ- భరత బచన సబ కహఁ ప్రియ లాగే । రామ సనేహ సుధాఁ జను పాగే ॥
లోగ బియోగ బిషమ బిష దాగే । మంత్ర సబీజ సునత జను జాగే ॥ 1 ॥
మాతు సచివ గుర పుర నర నారీ । సకల సనేహఁ బికల భఏ భారీ ॥
భరతహి కహహిఁ సరాహి సరాహీ । రామ ప్రేమ మూరతి తను ఆహీ ॥ 2 ॥
తాత భరత అస కాహే న కహహూ । ప్రాన సమాన రామ ప్రియ అహహూ ॥
జో పావఁరు అపనీ జడతాఈఁ । తుమ్హహి సుగాఇ మాతు కుటిలాఈఁ ॥ 3 ॥

సో సతు కోటిక పురుష సమేతా । బసిహి కలప సత నరక నికేతా ॥
అహి అఘ అవగున నహిఁ మని గహఈ । హరఇ గరల దుఖ దారిద దహఈ ॥ 4 ॥

భరతుని వచనములు అందఱికిని ప్రియములాయెను. అవి స్నేహామృతములో ముంచబడినవిగా ఉండెను. జనులందఱును రామవియోగమనెడి భీషణవిషాగ్నిచే దగ్ధమగుచుండిరి. బీజయుక్తమైన మంత్రముచే ఆ విషము దిగిపోయినట్లు భరతుని వచనామృత సేచనములచే వారు ఉపశమనమును పొందిరి, హర్షితులైరి. అప్పుడు తల్లులు, మంత్రులు, గురువులు నగరములోని స్త్రీ పురుషులు ప్రేమ విహ్వలులై యుండిరి. భరతుని మాటలతో వారు తేరుకొని, ఆయనను శ్లాఘించుచు, "మీరు ఆకృతి దాల్చిన శ్రీరామప్రేమయే" అని ప్రశంసించిరి. "నాయనా! భరతా! నీ వంటి వానిపలుకులు ఇట్లుగాక మఱి ఎట్లుండును? నీవు శ్రీరామునకు ప్రాణసముడవు. ఇందు సందేహము లేదు. ఎవ్వడైన నీచుడు తన అజ్ఞానమువలన మీ తల్లి కైకేయి కుటిలత్వ కారణమున నిన్ను సందేహించినచో వాడు తన వంశమువారితోసహా నూఱు కల్పములవఱకును నరకమును అనుభవించును. సర్పము తలపైనున్న మణికి ఆ సర్పము చేసిన పాపములును దోషములును అంటవు. పైగా ఆ మణి సర్పదష్టులైనవారిని పరిరక్షించును. దుఃఖ దారిద్ర్యములను రూపుమాపును. (కైకేయి చేసిన దుష్కృత్యముల ఫలితములు భరతునకు అంటవు. పైగా అతడు బాధితులను ఆదుకొనును, సేవించును) (చౌ॥ 1-4)

భరతుడు సపరివారముగా చిత్రకూటమునకు బయలుదేఱుట

దో- అవసి చలిఅ బన రాము జహఁ, భరత మంత్రు భల కీన్హ ।
సోక సింధు బూడత సబహి, తుమ్హ అవలంబను దీన్హ ॥ 184 ॥

"భరతా! నీ నిర్ణయము సరియైనదే. శ్రీరాముడున్న వనమునకు మనము అందఱము వెళ్లుదము. శోక సముద్రమున మునిగియున్న మాకు అందఱికిని నీవు చేయూత నిచ్చితివి. (దో॥ 184)

చౌ- భా సబ కేఁ మన మోదు న థోరా । జను ఘన ధుని సుని చాతక మోరా ॥
చలత ప్రాత లఖి నిరనఉ నీకే । భరతు ప్రానప్రియ భే సబహీ కే ॥ 1 ॥
మునిహి బంది భరతహి సిరు నాఈ । చలే సకల ఘర బిదా కరాఈ ॥
ధన్య భరత జీవను జగ మాహీఁ । సీలు సనేహు సరాహత జాహీఁ ॥ 2 ॥
కహహిఁ పరసపర భా బడ కాజూ । సకల చలై కర సాజహిఁ సాజూ ॥
జెహి రాఖహిఁ రహు ఘర రఖవారీ । సో జానఇ జను గరదని మారీ ॥ 3 ॥
కొఉ కహ రహన కహిఅ నహిఁ కాహూ । కో న చహఇ జగ జీవన లాహూ ॥ 4 ॥

మేఘగర్జనలను వినిన చాతకపక్షులవలెను, నెమళ్లవలెను భరతునివచనములకు అందఱును ఆనందించిరి. ప్రాతఃకాలముననే బయలుదేఱవలెనని నిర్ణయించిన భరతుడు అందఱికిని ప్రాణప్రియుడాయెను. వసిష్ఠ మహామునికిని, భరతునకును నమస్కరించి ఎల్లరును, సెలవు గైకొని, తమతమ ఇండ్లకు తరలిపోయిరి. తనహృదయమును శ్రీరామునకు అంకిత మొనర్చిన భరతునివంటి ధన్యజీవి మఱియొకడు లేడని, పౌరులెల్లరును ఆయనస్నేహ శీలములను పొగడుచు వెళ్లిరి. 'చాలా మంచిపని జరిగినది' అని తమలో తామనుకొనుచు వారు

అందఱును శ్రీరామునికడకు వెళ్లుటకు సిద్ధమైరి. 'ఇంటి సంరక్షణకై నీవు ఇచటనే యుండుము' అని ఎవ్వరికైనను చెప్పినచో వారు తమ మెడపై కత్తివేటు పడినట్లు భావించుచుండిరి. "ఎవ్వరినీ ఆపవద్దు. తమ జీవితములను సఫలమొనర్చుకొనుటకు ఎవరు ఇష్టపడరు? అని కొందరు అనుచుండిరి. (చౌ॥ 1-4)

దో- జరఉ సో సంపతి సదన సుఖు, సుహృద మాతు పితు భాఇ।
సనముఖ హోత జో రామ పద, కరై న సహస సహాఇ ॥ 185 ॥

'శ్రీరామచంద్రుని చరణములను దర్శించుటకు తోడ్పడని సంపదలు, గృహములు, సుఖములు, మిత్రులు, తల్లిదండ్రులు, సోదరులు, అంతరించినను దిగులు పడవలసిన పనిలేదు' అని పల్కుచుండిరి. (దో॥ 185)

చౌ- ఘర ఘర సాజహిం బాహన నానా । హరషు హృదయం పరభాత పయానా ॥
భరత జాఇ ఘర కీన్హ బిచారూ । నగరు బాజి గజ భవన భండారూ ॥ 1 ॥
సంపతి సబ రఘుపతి కై ఆహీ । జౌం బిను జతన చలౌం తజి తాహీ ॥
తౌ పరినామ న మోరి భలాఈ । పాప సిరోమని సాఇం దోహాఈ ॥ 2 ॥
కరఇ స్వామి హిత సేవకు సోఈ । దూషన కోటి దేఇ కిన కోఈ ॥
అస బిచారి సుచి సేవక బోలే । జే సపనేహుం నిజ ధరమ న డోలే ॥ 3 ॥
కహి సబు మరము ధరము భల భాషా । జో జెహి లాయక సో తెహిం రాఖా ॥
కరి సబు జతను రాఖి రఖవారే । రామ మాతు పహిం భరతు సిధారే ॥ 4 ॥

ప్రతి గృహమునందును ప్రజలు వాహనములను సిద్ధపఱచుకొనుచుండిరి. ప్రాతఃకాలము నందే బయలుదేఱవలెనని వారిహృదయములు ఆరాటపడుచు హర్షోల్లాసములలో మునిగియుండెను. భరతుడు తనభవనమునకు వెళ్లి, ఇట్లు ఆలోచించెను. "ఈ నగరము, గుఱ్ఱములు, ఏనుగులు, భవనములు, సంపదలు అన్నియును శ్రీరామునివే. వీటిరక్షణకు ఏర్పాట్లు చేయకుండ వెళ్లినచో పరిణామము నాకు క్షేమకరముగాదు. ఏలనన స్వామి ద్రోహమునకు మించిన పాపమేయుండదు. ఇతరులు ఎంతగా దూషించినను స్వామి హితమును కోరువాడే నిజమైన సేవకుడు." ఇట్లు ఆలోచించి, స్వప్నములోగూడ తమధర్మ పథమును వీడని విశ్వాసపాత్రులైన సేవకులను పిలిపించెను. భరతుడు వారికి ముఖ్య విషయములను అన్నింటిని వివరముగా తెలిపి, వారిని తగినపనులయందు నియమించెను. రక్షణకై ఏర్పాట్లు పూర్తిచేసి, రక్షకులను నియమించి, కౌసల్యాదేవి యొద్దకు వెళ్లెను. (చౌ॥ 1-4)

దో- ఆరత జననీ జాని సబ, భరత సనేహ సుజాన।
కహెఉ బనావన పాలకీం, సజన సుఖాసన జాన ॥ 186 ॥

ప్రేమస్వరూపమును దెలిసిన భరతుడు శ్రీరామవిరహార్తులైన తల్లులకై పల్లకీలను, వాటిలో సుఖాసనములను సిద్ధము చేయించెను. (దో॥ 186)

చౌ- చక్క చక్కి జిమి పుర నర నారీ । చహత ప్రాత ఉర ఆరత భారీ ॥
జాగత సబ నిసి భయఉ బిహానా । భరత బొలాఏ సచివ సుజానా ॥ 1 ॥
కహెఉ లేహు సబు తిలక సమాజూ । బనహిఁ దేబ ముని రామహి రాజూ ॥
బేగి చలహు సుని సచివ జొహారే । తురత తురగ రథ నాగ సఁవారే ॥ 2 ॥
అరుంధతీ అరు అగిని సమాఊ । రథ చఢి చలే ప్రథమ మునిరాఊ ॥
బిప్ర బృంద చఢి బాహన నానా । చలే సకల తప తేజ నిధానా ॥ 3 ॥
నగర లోగ సబ సజి సజి జానా । చిత్రకూట కహఁ కీన్హ పయానా ॥
సిబికా సుభగ న జాహిఁ బఖానీ । చఢి చఢి చలత భఈఁ సబ రానీ ॥ 4 ॥

చక్రవాకపక్షులవలె నగరములోని స్త్రీపురుషులు అత్యంతార్తితో ప్రాతఃకాలమునకై వేచియుండిరి. ఆ రాత్రియంతయు మెలకువతోడనే యుండిరి. ప్రభాతసమయమున భరతుడు సర్వసమర్థులైన మంత్రులను పిలిపించి పలికెను."రాజ్యాభిషేకమునకు వలసిన వస్తువులను అన్నింటిని తీసికొని వెళ్లుదము. వనమునందే వసిష్ఠమహర్షి శ్రీరామునకు రాజ్యమును అప్పగించును." వెంటనే మంత్రులు 'చిత్తము' అని పలికి, ప్రణమిల్లి వెళ్లిరి. గుఱ్ఱములు, ఏనుగులు, రథములు సిద్ధపఱచబడెను. మొదట వసిష్ఠ మహర్షి తన భార్యయైన అరుంధతితోపాటు హోమములకు అవసరమగు వస్తువులనన్నింటిని తీసికొని రథమును అధిరోహించెను. పిమ్మట తపస్తేజోనిధులైన విప్రులు వేర్వేఱు వాహనములను ఎక్కిరి. నగర ప్రజలు తమతమ వాహనములపై నెక్కి బయలుదేఱిరి. వారందఱును చిత్రకూటమునకు పయనమైరి. చిత్ర విచిత్రములై వర్ణనాతీతములైన పల్లకీలలో రాణులు ప్రయాణమైరి. (చౌ॥ 1-4)

దో- సౌంపి నగర సుచి సేవకని, సాదర సకల చలాఇ।
సుమిరి రామ సియ చరన తబ, చలే భరత దోఉ భాఇ॥ 187 ॥

విశ్వాసపాత్రులైనసేవకులకు నగరరక్షణభారమును అప్పగించి, అందఱిని ముందు వరుసలలో పంపి, భరతశత్రుఘ్నులు శ్రీరాముని చరణములను సంస్మరించుచు బయలు దేఱిరి. (దో॥ 187)

చౌ- రామ దరస బస సబ నర నారీ । జను కరి కరిని చలే తకి బారీ ॥
బన సియ రాము సముఝి మన మాహీఁ । సానుజ భరత పయాదేహిఁ జాహీఁ ॥ 1 ॥
దేఖి సనేహు లోగ అనురాగే । ఉతరి చలే హయ గయ రథ త్యాగే ॥
జాఇ సమీప రాఖి నిజ డోలీ । రామ మాతు మృదు బానీ బోలీ ॥ 2 ॥
తాత చఢహు రథ బలి మహతారీ । హోఇహి ప్రియ పరివారు దుఖారీ ॥
తుమ్హరేఁ చలత చలిహి సబు లోగూ । సకల సోక కృస నహిఁ మగ జోగూ ॥ 3 ॥

సిర ధరి బచన చరన సిరు నాఈ । రథ చఢి చలత భఏ దోఉ భాఈ ॥

తమసా ప్రథమ దివస కరి బాసూ । దూసర గోమతి తీర నివాసూ ॥ 4 ॥

దప్పిగొన్నఏనుగులు నీటికై వేగముగా పరుగెత్తునట్లు శ్రీరామదర్శనలాలసతో స్త్రీ పురుషులెల్లరును పరుగులు దీయసాగిరి. "శ్రీరామచంద్రుడు వనములలో కష్టములు అనుభవించుచుండును" అనితలంచుచు భరతశత్రుఘ్నులు కాలినడకతోడనే పోవుచుండిరి. భరతుని ప్రేమను జూచి, ప్రజలు తాము గూడ ప్రేమమగ్నులై తమవాహనములపైనుండి దిగి నడవసాగిరి. తన పల్లకీని భరతుని సమీపమున ఆపి, కౌసల్యాదేవి కోమలవచనములను పలికెను. "నాయనా! నా మాట వినుము. రథమును ఎక్కుము. లేనిచో పరివారమంతయును బాధపడును. నీవు కాలినడకతో వెళ్లినచో అందఱును అట్లే చేసెదరు. శోకతప్తులై వారు మొదటనే బలహీనులైరి, నడువలేరు." మాతృవచనములను తలదాల్చి, ఆమెకు ప్రణమిల్లి, ఇద్దఱును రథము నెక్కిరి. మొదటినాడు తమసానదీతీరమునను, రెండవనాడు గోమతీనదీతీరమునను వారు బసచేసిరి. (చౌ॥ 1-4)

దో- పయ అహార ఫల అసన ఎక, నిసి భోజన ఎక లోగ ।

కరత రామ హిత నేమ బ్రత, పరిహరి భూషన భోగ ॥ 188 ॥

కొందఱు కేవలము పాలుత్రాగియుండిరి. కొందఱు ఫలములను మాత్రమే భుజించిరి. మఱికొందఱు రాత్రులయందుమాత్రమే భుజించిరి. భూషణములను, భోగవిలాస వస్తువులను త్యజించి, అందఱును శ్రీరామచంద్రుని కొఱకు నియమవ్రతములను పూనిరి. (దో॥ 188)

భరత గుహుల సమాగమము

చౌ- సఈ తీర బసి చలే బిహానే । సృంగబేరపుర సబ నిఅరానే ॥

సమాచార సబ సునే నిషాదా । హృదయఁ బిచార కరఇ సబిషాదా ॥ 1 ॥

కారన కవన భరతు బన జాహీఁ । హై కఛు కపట భాఉ మన మాహీఁ ॥

జౌఁ పై జియఁ న హోతి కుటిలాఈ । తౌ కత లీన్హ సంగ కటకాఈ ॥ 2 ॥

జానహిఁ సానుజ రామహి మారీ । కరఉఁ అకంటక రాజు సుఖారీ ॥

భరత న రాజనీతి ఉర ఆనీ । తబ కలంకు అబ జీవన హానీ ॥ 3 ॥

సకల సురాసుర జురహిఁ జుఝారా । రామహి సమర న జీతనిహారా ॥

కా ఆచరజు భరతు అస కరహీఁ । నహిఁ బిష బేలి అమిఅ ఫల ఫరహీఁ ॥ 4 ॥

ఆ రాత్రి 'సఈ' నదీతీరమున గడిపి, రెండవనాడు తెలవాఱగనే బయలు దేఱి శృంగవేర పురమును సమీపించిరి. భరతుడు చతురంగ బలములతో వచ్చు విషయమునంతయును నిషాదరాజైన గుహుడు విని, దుఃఖితుడై మనస్సులో ఇట్లు ఆలోచించెను. "భరతుడు వనమునకు వచ్చు కారణము ఏమై యుండును? ఈతని మనస్సున ఏదో కపటభావము ఉన్నది. లోపల కుటిలత్వము లేనిచో సైన్యములతో రావలసిన పనియేమున్నది?

లక్ష్మణునితో సహా శ్రీరాముని జంపి, నిష్కంటకముగా రాజ్యమును ఏలదలచి యుండును. కాని భరతుడు రాజనీతినిగూర్చి ఆలోచింపలేదు. మొదటనే ఈతనికి కళంకము అంటినది. ఇప్పుడు జీవితమునే చాలింపవలసివచ్చును. దేవదానవులందఱును ఏకమైవచ్చినను రణభూమిలో శ్రీరాముని ఎదురింపలేరు. భరతుడీవిధముగా ప్రవర్తించుటలో ఆశ్చర్యము లేదు. విషపుతీగెలకు అమృత ఫలములు కాయవుగదా! (చౌ॥ 1-4)

దో- అస బిచారి గుహఁ గ్యాతి సన, కహెఉ సజగ సబ హోహు ।
హథవాఁసహు బోరహు తరని, కీజిఅ ఘాటారోహు ॥ 189 ॥

ఈ విధముగా ఆలోచించి, నిషాదరాజు గుహుడు తనజాతివారితో "అందఱును జాగ్రత్తగా నుండుడు." అని హెచ్చరించెను. "నావలను స్వాధీనములో ఉంచుకొనుడు. వాటిని నీటిలో ముంచుడు. అన్ని రేవులను మూసి వేయుడు." అనియనెను. (దో॥ 189)

చౌ- హోహు సఁజోఇల రోకహు ఘాటా । ఠాటహు సకల మరై కే ఠాటా ॥
సనముఖ లోహ భరత సన లేఊఁ । జిఅత న సురసరి ఉతరన దేఊఁ ॥ 1 ॥
సమర మరను పుని సురసరి తీరా । రామ కాజు ఛనభంగు సరీరా ॥
భరత భాఇ నృపు మైఁ జన నీచూ । బడేఁ భాగ అసి పాఇఅ మీచూ ॥ 2 ॥
స్వామి కాజ కరిహఉఁ రన రారీ । జస ధవళిహఉఁ భువన దస చారీ ॥
తజఉఁ ప్రాన రఘునాథ నిహోరేఁ । దుహూఁ హాథ ముద మోదక మోరేఁ ॥ 3 ॥
సాధు సమాజ న జాకర లేఖా । రామ భగత మహుఁ జాసు న రేఖా ॥
జాయఁ జిఅత జగ సో మహి భారూ । జననీ జౌబన బిటప కుఠారూ ॥ 4 ॥

"యుద్ధసామగ్రిని సిద్ధమొనర్చుకొని, రేవులయొద్దనుండుడు. మరణించుట కైనను సిద్ధముగా ఉండుడు. నేను ముందుండి భరతుని ఎదుర్కొనెదను. నా బొందిలో ప్రాణములున్నంతవఱకును అతనిని గంగానదిని దాటనీయను. ఈ శరీరము క్షణభంగురము. ఏదో ఒకనాడు పోవలసినదే. యుద్ధములో మరణించుట, అదియు గంగానదీ తీరమున, అందునా శ్రీరాముని కార్యార్థమై! ఇంతకంటెనుపుణ్యమేముండును? భరతుడు శ్రీరాముని సోదరుడు, మఱియు రాజు. నేను సామాన్య సేవకుడను ఇట్టి మృత్యువు లభించుట నా భాగ్యము. నా స్వామికొఱకు నేను యుద్ధమొనర్తును. పదునాల్గు లోకములలో కీర్తిని గాంచెదను. శ్రీరామునికై నాఅసువులను అర్పించెదను. జయమైనను, అపజయమైనను నాకు ఆనందమే. నాకు ఏ విధముగనైనను మేలే జరుగును. సాధుసమాజములో చేరనివాడు, శ్రీరామభక్తుడు కానివాడు పృథ్వికిభారముగా ప్రపంచమున జీవించుటవ్యర్థము- అట్టివాడు మాతృయౌవనమనెడి వృక్షమును నఱకుగొడ్డలి వంటివాడు. (చౌ॥ 1-4)

దో- బిగత బిషాద నిషాదపతి, సబహి బఢాఇ ఉఛాహు ।
సుమిరి రామ మాగెఉ తురత, తరకస ధనుష సనాహు ॥ 190 ॥

నిషాదరాజు విషాదరహితుడై తనవారిడుత్సాహమును ఇనుమడింపజేసి, శ్రీరాముని స్మరించుచు తన అమ్ముల పొదిని, ధనుస్సును, కవచమును అడిగెను. (దో॥ 190)

చౌ- బేగహు భాఇహు సజహు సంజోఊ । సుని రజాఇ కదరాఇ న కోఊ ॥
భలేహిం నాథ సబ కహహిం సహరషా । ఏకహిం ఏక బఢావఇ కరషా ॥ 1 ॥
చలే నిషాద జోహారి జోహారీ । సూర సకల రన రూచఇ రారీ ॥
సుమిరి రామ పద పంకజ పనహీం । భాథీం బాంధి చఢాఇన్హి ధనహీం ॥ 2 ॥
అంగరీ పహిరి కూండి సిర ధరహీం । ఫరసా బాంస సేల సమ కరహీం ॥
ఏక కుసల అతి ఓడన ఖాండే । కూదహిం గగన మనహుం ఛితి ఛాండే ॥ 3 ॥
నిజ నిజ సాజు సమాజు బనాఈ । గుహ రాఉతహి జోహారే జాఈ ॥
దేఖి సుభట సబ లాయక జానే । లై లై నామ సకల సనమానే ॥ 4 ॥

"సోదరులారా! నా ఆజ్ఞను వినినంతనే వెంటనే యుద్ధమునకు సిద్ధముగా ఉండుడు. ఎవ్వరునూ పిరికితనమునకు లోనుకారాదు." అందఱును సంతోషముతో "అట్లే ప్రభూ" అని పలికిరి. వారు ఒకరినొకరు ఉత్సాహపఱచుకొనిరి. నిషాదులందఱును తమరాజునకు వందనమాచరించి, యుద్ధసన్నద్ధులై నదీతీరమునకు చేరిరి. వారందఱును రణశూరులు, వీరులు. యుద్ధము చేయుట యనిన వారికి వెన్నతోబెట్టినవిద్య. శ్రీరామచరణకమలముల పాదుకలను స్మరించుచు వారు కవచములను తూణీరములను, ధనుస్సులను శిరస్త్రాణములను ధరించిరి. గొడ్డళ్లకును, ఈటెలకును, బల్లెములకును పదునుపెట్టిరి. కొందఱు ఖడ్గయుద్ధములో నిపుణులు: వారు భూమిని వదలి ఆకాశములో ఎగురుచున్నంత ఉత్సాహముతో ఉండిరి. వారు తమఆయుధములను ధరించి, జట్టుకట్టి నిషాదరాజునకు నమస్కరించిరి. తమవీర సైనికులను జూచి, గుహుడు పేరుపేరున వారిని పిలిచి, గౌరవించెను. (చౌ॥ 1-4)

దో- భాఇహు లావహు ధోఖ జని, ఆజు కాజ బడ మోహి ।
సుని సరోష బోలే సుభట, బీర అధీర న హోహి ॥ 191 ॥

నిషాదరాజైన గుహుడు పలికెను. "సోదరులారా! మృత్యువునకు భయపడవలదు. ఈ దినము మనకొకమహత్కార్యము లభించినది." ఇది విని, శూరులును, వీరులును, రణోత్సాహముతో పలికిరి. "ఓ వీరాధివీరా! ధైర్యముగా నుండుడు." (దో॥ 191)

చౌ- రామ ప్రతాప నాథ బల తోరే । కరహిం కటకు బిను భట బిను ఘోరే ॥
జీవత పాఉ న పాఛేం ధరహీం । రుండ ముండమయ మేదిని కరహీం ॥ 1 ॥
దీఖ నిషాదనాథ భల టోలూ । కహేఉ బజాఉ జుఝాఊ ఢోలూ ॥
ఎతనా కహత ఛీంక భఇ బాంఏ । కహేఉ సగునిఅన్హ ఖేత సుహాఏ ॥ 2 ॥

బూఢు ఏకు కహ సగున బిచారీ । భరతహి మిలిఅ న హోఇహి రారీ ॥
రామహి భరతు మనావన జాహీం । సగున కహఇ అస బిగ్రహు నాహీం ॥ 3 ॥
సుని గుహ కహఇ నీక కహ బూఢా । సహసా కరి పఛితాహిం బిమూఢా ॥
భరత సుభాఉ సీలు బిను బూఝేం । బడి హిత హాని జాని బిను జూఝేం ॥ 4 ॥

ప్రభూ! శ్రీరామచంద్రుని ప్రతాపముతో, మీ బలములతో భరతుని సైన్యములో వీరులుగాని, గుఱ్ఱములుగాని లేకుండ చేసెదము. ప్రాణములున్నంతవరకు వెనుకడుగువేయము. పృథ్విని తలలతో మొండెములతో నింపెదము." నిషాదరాజు వీరులను జూచి పలికెను. "యుద్ధ భేరీలను మ్రోగింపుడు." ఈ మాటపలుకగానే ఎడమవైపున ఎవరోతుమ్మిరి. శకునములను తెలిసినవాడొకడు "తుమ్ము మంచిదిశనుండి వచ్చినది" మనకు విజయము తథ్యము" అనెను. మఱియొక వృద్ధుడు శకునమును పరిశీలించి పలికెను. "మనము వెళ్లి భరతుని కలియవలెను. అతనితో యుద్ధము చేయవలదు. భరతుడు శ్రీరామచంద్రుని 'తిరిగి అయోధ్యకురమ్ము' అని ప్రార్థించుటకై వచ్చుచున్నాడు. విరోధము ఉండదు. పోరాటము జరుగదు. శకునము చెప్పుచున్నదిదియే." ఈ మాటలను విని గుహుడు పలికెను. "ఈ వృద్ధుడు మంచిమాటనే వచించుచున్నాడు. మూర్ఖులు తొందరపడి పనిచేయుదురు. తరువాత పశ్చాత్తాపపడెదరు. భరతుని శీలస్వభావములను ఎఱుంగక యుద్ధము చేయుటలో మేలుకంటెను హానియే ఎక్కువగా కలదు. (చౌ॥ 1-4)

దో- గహహు ఘాట భట సమిటి సబ, లేఉం మరమ మిలి జాఇ।
బూఝి మిత్ర అరి మధ్య గతి, తస తబ కరిహఉం ఆఇ ॥ 192 ॥

సైనికులారా! మీరందఱును ఒకచోట చేరి, రేవులను మూసి వేయుడు. నేను వెళ్లి భరతుని కలిసి, అతని ఉద్దేశ్యమును తెలిసికొనెదను. అతని మనోభావము మైత్రితోకూడియుండెనా? వైరముతో కూడియుండెనా? తటస్థముగా ఉండెనా? దీనిని ఎఱింగిన తరువాతనే తగిన ఏర్పాట్లను చేయుదము. (దో॥ 192)

చౌ- లఖబ సనేహు సుభాయఁ సుహాఏఁ । బైరు ప్రీతి నహిఁ దురఇఁ దురాఏఁ ॥
అస కహి భేంట సంజోవన లాగే । కంద మూల ఫల ఖగ మృగ మాగే ॥ 1 ॥
మీన పీన పాఠీన పురానే ।భరి భరి భార కహారన్హ ఆనే ॥
మిలన సాజు సజి మిలన సిధాఏ । మంగల మూల సగున సుభ పాఏ ॥ 2 ॥
దేఖి దూరి తేం కహి నిజ నామూ । కీన్హ మునీసహి దండ ప్రనామూ ॥
జాని రామప్రియ దీన్హి అసీసా । భరతహి కహేఉ బుఝాఇ మునీసా ॥ 3 ॥
రామ సఖా సుని సందను త్యాగా । చలే ఉతరి ఉమగత అనురాగా ॥
గాఉఁ జాతి గుహఁ నాఉఁ సునాఈ । కీన్హ జోహారు మాథ మహి లాఈ ॥ 4 ॥

అతని స్నేహస్వభావముచేతనే అతని ప్రేమను తెలిసికొన గలను. ఏలనన ప్రేమగాని, వైరముగాని దాచిననూ దాగదు.'' ఈ విధముగా పలికి, అతడు కానుకలను సమకూర్చుకొనెను. పిమ్మట కందమూలఫలములకై, పక్షులకై జింకలకై సేవకులను పంపెను. బెస్తవారు పెద్ద పెద్ద పహినా చేపలను దెచ్చిరి. ఈ విధముగా కానుకలను ఏర్పఱచుకొని, గుహుడు భరతుని కలియుటకై పోయెను. త్రోవలో అతనికి శుభశకునములు ఎదురాయెను. మునీశ్వరుడైన వసిష్ఠుని జూచి నిషాదరాజు అతనికి తనపేరును తెల్పుచు దూరమునుండియే దండప్రణామములను ఆచరించెను. అతడు శ్రీరామునకు ప్రియ భక్తుడని యెఱింగి, వసిష్ఠుడు ఆశీర్వదించెను. అతనిని శ్రీరామునిమిత్రునిగా భరతునకు పరిచయము చేసెను. అతడు రాముని సఖుడని వినినంతనే భరతుడు రథమును దిగి అనురాగముప్పొంగగా అతనిని కలిసి కొనుటకు వచ్చెను. గుహుడు తన పేరును, ఊరును, జాతిని దెలిపి, భూమిపై తలమోపి నమస్కరించెను.

(చౌ॥ 1-4)

దో- కరత దండవత దేఖి తెహి, భరత లీన్హ ఉర లాఇ ।
మనహుఁ లఖన సన భేఁట భఇ, ప్రేము న హృదయఁ సమాఇ ॥ 193 ॥

గుహుడు దండ ప్రణామములను ఆచరించుటను జూచి, భరతుడు అతనిని లేపి, గుండెకు హత్తుకొనెను. భరతుని హృదయములో ప్రేమ కట్టలుతెంచుకొని, ప్రవహించెను. అతడు లక్ష్మణుని కలిసినంత ఆనందమును అనుభవించెను. (దో॥ 193)

చౌ- భేఁటత భరతు తాహి అతి ప్రీతీ । లోగ సిహాహిఁ ప్రేమ కై రీతీ ॥
ధన్య ధన్య ధుని మంగల మూలా । సుర సరాహి తెహి బరిసహిఁ ఫూలా ॥ 1 ॥
లోక బేద సబ భాఁతిహిఁ నీచా । జాసు ఛాఁహ ఛుఇ లేఇఅ సీఁచా ॥
తెహి భరి అంక రామ లఘు భ్రాతా । మిలత పులక పరిపూరిత గాతా ॥ 2 ॥
రామ రామ కహి జే జముహాహీఁ । తిన్హహి న పాప పుంజ సముహాహీఁ ॥
యహ తౌ రామ లాఇ ఉర లీన్హా । కుల సమేత జగు పావన కీన్హా ॥ 3 ॥
కరమనాస జలు సురసరి పరఈ । తెహి కో కహహు సీస నహిఁ ధరఈ ॥
ఉలటా నాము జపత జగు జానా । బాలమీకి భఏ బ్రహ్మ సమానా ॥ 4 ॥

భరతుడు గుహుని అత్యంత ప్రేమతో ఆలింగనము చేసికొనుట చూచి, ప్రజలందఱును ప్రశంసింపసాగిరి. వారు అందఱును 'ధన్యులు ధన్యులు' అని జయ జయ ధ్వానములు చేయుచుండగా దేవతలు గుహుని కొనియాడుచు పూలవర్షము కురిపించిరి. "ఈ నిషాదుడు నిమ్నజాతివాడనియు, అతనినీడసోకినను స్నానమాచరింపవలెననియు లోకులు, వేదములు భావించును. అట్టి నిషాదుని శ్రీరామచంద్రునిసోదరుడు అతిప్రేమతో హృదయమునకు హత్తుకొనుచున్నాడు. అతనిశరీరము రోమాంచమగుచున్నది.'' అని వారు పలుకుచుండిరి. ఆవులించుచు రామనామస్మరణ చేయువారి సమీపమునకు పాపములు రానేరావు. ఇక శ్రీరాముడేస్వయముగా అట్టిగుహుని ఆలింగనము చేసికొని, అతనిని, అతని జాతిని పావనమొనర్చుటచే జగత్తునే పవిత్రమొనర్చువానినిగా జేసెను. 'కర్మనాశ

నది గంగానదిని గలిసినప్పుడు దాని జలములను ఎవరు నెత్తిన చల్లుకొనరు? అనగా ఆ నీటిని సాదరముగా గ్రహింతురు. వాల్మీకి రామనామమును తలక్రిందులుగా 'మరా మరా' యని జపించినను అతడు బ్రహ్మ సమానుడైన విషయము జగద్విదితము. (చౌ॥ 1-4)

దో- స్వపచ సబర ఖస జమన జడ, పావఁర కోల కిరాత ।
రాము కహత పావన పరమ, హోత భువన బిఖ్యాత ॥ 194 ॥

చండాలురు, శబరులు, ఖసులు, యవనులు, కోలురు, కిరాతులు మొదలగు నిమ్నజాతివారు, మూర్ఖులు సైతము రామనామమును స్మరించుటచే పవిత్రులై ముల్లోకములలో ప్రసిద్ధులయ్యెదరు. ఆ రామనామ ప్రభావము అట్టిది. (దో॥ 194)

చౌ- నహిఁ అచిరిజు జుగ జుగ చలి ఆఈ । కెహి న దీన్హి రఘుబీర బడాఈ ॥
రామ నామ మహిమా సుర కహహీఁ । సుని సుని అవధ లోగ సుఖు లహహీఁ ॥ 1 ॥
రామసఖహి మిలి భరత సప్రేమా । పూఁఛీ కుసల సుమంగల ఖేమా ॥
దేఖి భరత కర సీలు సనేహూ । భా నిషాద తెహి సమయ బిదేహూ ॥ 2 ॥
సకుచ సనేహు మోదు మన బాఢా । భరతహి చితవత ఏకటక ఠాఢా ॥
ధరి ధీరజు పద బంది బహోరీ । బినయ సప్రేమ కరత కర జోరీ ॥ 3 ॥
కుసల మూల పద పంకజ పేఖీ । మైఁ తిహుఁ కాల కుసల నిజ లేఖీ ॥
అబ ప్రభు పరమ అనుగ్రహ తోరేఁ । సహిత కోటి కుల మంగల మోరేఁ ॥ 4 ॥

శ్రీరఘునాథుడు భక్తులను కరుణించుచుండుట యుగయుగములనుండియు జరుగుచునే యున్నది. కావున గుహుని కరుణించి ఇంతటియోగ్యునిగా జేయుటలో ఆశ్చర్యము లేదు. ఈ విధముగా దేవతలు శ్రీరామనామమహిమను పొగడుటను విని, అయోధ్యావాసులు పొంగిపోయిరి. శ్రీరాముని మిత్రుడైన నిషాదరాజును అత్యంత ప్రేమతో కలిసి, భరతుడు ఆయన క్షేమసమాచారములను అడిగెను. భరతుని సౌశీల్య ప్రేమస్వభావములను, భ్రాతృప్రేమను జూచి గుహుడు ముగ్ధుడై, తన్నుతానుమఱచెను. నిషాదరాజు మొదట మనస్సులో సంకోచపడెను. పిమ్మట స్నేహము ఆనందము పెల్లుబుకగా అతడు నిశ్చేష్టుడై ఱెప్పలార్పక భరతుని జూడసాగెను. పిదప ధైర్యమును దెచ్చుకొని, భరతునిపాదములకు మఱల మ్రొక్కి, సాదరముగా చేతులు జోడించి, విన్నవింపసాగెను. ప్రభూ! మీ పాదములు శుభములకు మూలములు. వాటిని జూచి, సర్వదా సర్వథా ధన్యుడనైనట్లు భావించుచున్నాను. ఇప్పుడు మీ పరమానుగ్రహమువలన నాకు తరతరాలకు మేలేజరుగును. (చౌ॥ 1-4)

దో- సముఝి మోరి కరతూతి కులు, ప్రభు మహిమా జియఁ జోఇ ।
జో న భజఇ రఘుబీర పద, జగ బిధి బంచిత సోఇ ॥ 195 ॥

"నేను ఆటవికుడను, నిమ్నజాతివాడను. ఐనను శ్రీరాముడు నన్ను అనుగ్రహించి ధన్యునిగా జేసెను. ఇట్టి శ్రీరామమహిమలను ఎఱింగియు, ఆయన చరణములను భజింపని వాడు జగత్తులో విధివంచితుడగును. (దో॥ 195)

చౌ- కపటీ కాయర కుమతి కుజాతీ । లోక బేద బాహెర సబ భాఁతీ ॥
రామ కీన్హ ఆపన జబహీ తేఁ । భయఉఁ భువన భూషన తబహీ తేఁ ॥ 1 ॥
దేఖి ప్రీతి సుని బినయ సుహాఈ । మిలెఉ బహోరి భరత లఘు భాఈ ॥
కహి నిషాద నిజ నామ సుబానీఁ । సాదర సకల జొహారీఁ రానీఁ ॥ 2 ॥
జాని లఖన సమ దేహిఁ అసీసా । జిఅహు సుఖీ సయ లాఖ బరీసా ॥
నిరఖి నిషాదు నగర నర నారీ । భఏ సుఖీ జను లఖను నిహారీ ॥ 3 ॥
కహహిఁ లహెఉ ఏహిఁ జీవన లాహూ । భేఁటెఉ రామభద్ర భరి బాహూ ॥
సుని నిషాదు నిజ భాగ బడాఈ । ప్రముదిత మన లఇ చలెఉ లెవాఈ ॥ 4 ॥

కపటిని, పిటికివాడను, దుర్బుద్ధిని, నిమ్నజాతివాడను, లోకముచే వేదములచే బహిష్కరింప బడినవాడను- ఐన నేను శ్రీరామచంద్రునిచే అనుగ్రహింపబడుటవలన లోకమున గౌరవార్హుడనైతిని''- నిషాదరాజు యొక్క ప్రేమను జూచి, అతని వినయవచనములను విని, శత్రుఘ్నుడు అతనిని కలిసెను. నిషాదరాజు తనపేరు తెల్పుకొని, సాదరముగా రాణులందఱికిని ప్రణమిల్లెను. వారు అతనిని లక్ష్మణునితో సమానముగా భావించి 'నీవు కలకాలము సుఖముగా వర్ధిల్లుము' అని ఆశీర్వదించిరి. అయోధ్యావాసులు నిషాదరాజును గాంచి, లక్ష్మణుని జూచినంత ఆనందమును పొందిరి. 'కల్యాణ స్వరూపుడైన శ్రీరామచంద్రుని గాఢాలింగన సౌఖ్యమును అనుభవించిన ఇతని జీవితము నిజముగా ధన్యమైనది, అని వారు అనుకొనిరి. తన భాగ్యమును వారు కొనియాడుటను విని ప్రసన్నచిత్తుడైన నిషాదరాజు వారిని అందఱిని తనతో పాటు తీసికొని పోయెను. (చౌ॥ 1-4)

దో- సనకారే సేవక సకల, చలే స్వామి రుఖ పాఇ ।
ఘర తరు తర సర బాగ బన, బాస బనాఏన్హి జాఇ ॥ 196 ॥

అతడు తన సేవకులకు సైగ చేసెను. వారు అతనిఅభిమతమును గ్రహించి, తమ ఇండ్లలోను, వృక్షచ్ఛాయలయందును, చెఱువుగట్టులపైనను, ఉపవనములయందును విడుదులను ఏర్పాటు చేసిరి. (దో॥ 196)

చౌ- సృంగబేరపుర భరత దీఖ జబ । భే సనేహఁ సబ అంగ సిథిల తబ ॥
సోహత దిఏఁ నిషాదహి లాగూ । జను తను ధరేఁ బినయ అనురాగూ ॥ 1 ॥
ఏహి బిధి భరత సేను సబు సంగా । దీఖి జాఇ జగ పావని గంగా ॥
రామఘాట కహఁ కీన్హ ప్రనామూ । భా మను మగను మిలే జను రామూ ॥ 2 ॥
కరహిఁ ప్రనామ నగర నర నారీ । ముదిత బ్రహ్మమయ బారి నిహారీ ॥
కరి మజ్జను మాగహిఁ కర జోరీ । రామచంద్ర పద ప్రీతి న థోరీ ॥ 3 ॥
భరత కహెఉ సురసరి తవ రేనూ । సకల సుఖద సేవక సురధేనూ ॥
జోరి పాని బర మాగఉఁ ఏహూ । సీయ రామ పద సహజ సనేహూ ॥ 4 ॥

భరతుడు 'శృంగవేర' పురమును జూడగనే స్నేహవశమున అతని శరీరము పులకించెను. భరతుడు నిషాదరాజు భుజముపై చేయివేసి నడచునప్పుడు వినయానురాగములు ఆకృతిదాల్చినట్లు ఉండెను. భరతుడు తనసేనతోపాటు జగత్పావనియైన గంగానదిని దర్శించెను. శ్రీరామఘట్టమును దర్శించి, నమస్కరించి, స్వయముగా శ్రీరాముని జూచినంత ఆనందమును పొందెను. నగర వాసులు దివ్యగంగానదిని జూచి, ప్రసన్న చిత్తులై ప్రణమిల్లిరి. ఆ నదిలో స్నానమాచరించి, అంజలి ఘటించి వారు 'శ్రీరామునిపై మా భక్తి వర్ధిల్లుచు ఉండుగాక' అని ప్రార్థించిరి. భరతుడు ఇట్లు పలికెను. ' ఓగంగాభవానీ! నీ ఇసుకరేణువులు సమస్తసుఖములకును మూలములు. సేవించు వారికి నీవు కామధేనువవు. శ్రీ సీతారాముల చరణములపై నాకు అనన్య భక్తి ఉండుగాక' అని నిన్ను ప్రార్థించుచున్నాను.

(చౌ॥ 1-4)

దో- ఏహి బిధి మజ్జను భరతు కరి, గుర అనుసాసన పాఇ ।
మాతు నహానీఁ జాని సబ, డేరా చలే లవాఇ ॥ 197 ॥

భరతుడు స్నానమాచరించి, గురునాజ్ఞను పొంది, తల్లులందఱును స్నానాదులాచరించిన పిదప, తమగుడారములను వేఱొక చోటికి తరలించెను. (దో॥ 197)

చౌ- జహఁ తహఁ లోగన్హ డేరా కీన్హా । భరత సోధు సబహీ కర లీన్హా ॥
సుర సేవా కరి ఆయసు పాఈ । రామ మాతు పహిఁ గే దోఉ భాఈ ॥ 1 ॥
చరన చాఁపి కహి కహి మృదు బానీ । జననీం సకల భరత సనమానీ ॥
భాఇహి సౌంపి మాతు సేవకాఈ । ఆపు నిషాదహి లీన్హ బోలాఈ ॥ 2 ॥
చలే సఖా కర సోఁ కర జోరేఁ । సిథిల సరీరు సనేహ న థోరేఁ ॥
పూఁఛత సఖహి సో ఠాఉఁ దేఖాఊ । నేకు నయన మన జరని జుడాఊ ॥ 3 ॥
జహఁ సియ రాము లఖను నిసి సోఏ । కహత భరే జల లోచన కోఏ ॥
భరత బచన సుని భయఉ బిషాదూ । తురత తహాఁ లఇ గయఉ నిషాదూ ॥ 4 ॥

ఆ మాఱినప్రదేశమున జనులుగూడ తమతమ గుడారములను అక్కడక్కడ ఏర్పఱచుకొనిరి. అందఱును సురక్షితముగా వచ్చిచేరిన విషయమును భరతుడు తెలిసికొనెను. దేవతలను పూజించి, గురువుగారి ఆజ్ఞతో భరతశత్రుఘ్నులు కౌసల్యాదేవియొద్దకు వెళ్లిరి. భరతుడు తల్లులందఱికిని పాదములొత్తి, మృదుమధురవచనములతో వారిని ఆదరించెను. పిదప శత్రుఘ్నునకు మాతృసేవలబాధ్యతలను అప్పగించి, తాను నిషాదరాజును పిలిపించెను. గుహుడు భరతుడు చేతులు కలిపినడిచిరి. ప్రేమాతిశయముచే వారితనువులు పులకరించెను. "శ్రీరాముడు విశ్రమించిన స్థలమును చూపి, నా నేత్రములను మనస్సును చల్లబఱచుము" అని భరతుడు గుహుని అడిగెను. 'శ్రీ సీతారాములు, లక్ష్మణుడు రాత్రివేళ ఎక్కడ విశ్రమించిరి?' అని పలుకుచుండగా ఆతని కన్నులలో అశ్రువులు నిండెను. భరతుని మాటలకు నిషాదుడు దుఃఖితుడాయెను. వెంటనే ఆ స్థలమునకు ఆయనను గొనిపోయెను. (చౌ॥ 1-4)

దో- జహఁ సింసుపా పునీత తర, రఘుబర కియ బిశ్రాము ।
అతి సనేహఁ సాదర భరత, కీన్హేఉ దండ ప్రనాము ॥ 198 ॥

శ్రీరాముడు విశ్రమించిన శింశుపావృక్షమునకు భరతుడు ప్రేమాదరములతో దండ ప్రణామములాచరించెను. (దో॥ 198)

చౌ- కుస సాఁథరీ నిహారి సుహాఈ । కీన్హ ప్రనాము ప్రదచ్ఛిన జాఈ ॥
చరన రేఖ రజ ఆఁఖిన్హ లాఈ । బనఇ న కహత ప్రీతి అధికాఈ ॥ 1 ॥
కనక బిందు దుఇ చారిక దేఖే । రాఖే సీస సీయ సమ లేఖే ॥
సజల బిలోచన హృదయఁ గలానీ । కహత సఖా సన బచన సుబానీ ॥ 2 ॥
శ్రీహత సీయ బిరహఁ దుతిహీనా । జథా అవధ నర నారి బిలీనా ॥
పితా జనక దేఉఁ పటతర కేహీ । కరతల భోగు జోగు జగ జేహీ ॥ 3 ॥
ససుర భానుకుల భాను భుఆలూ । జెహి సిహాత అమరావతిపాలూ ॥
ప్రాననాథు రఘునాథ గోసాఈఁ । జో బడ హోత సో రామ బడాఈఁ ॥ 4 ॥

అచటి దర్భశయ్యను జూచి, దానికి ప్రదక్షిణమొనర్చి నమస్కరించెను. శ్రీరామచంద్రుని పాదముద్రలధూళిని కన్నులకు అద్దుకొనెను. అతని ప్రేమాధిక్యస్థితి వర్ణింపనలవికానిది. సీతాదేవి వస్త్రములనుండి, ఆభరణముల నుండి రాలిన రెండు మూడు కనకబిందువులను జూచి, వాటిని సీతాదేవితో సమానముగా గౌరవించి, శిరస్సున ధరించెను. అతని నేత్రములు సజలములాయెను. హృదయము పరితపించుచుండగా తనసఖునితో మిక్కిలి విచారపడుచు పలికెను. "శ్రీరాముని వియోగ కారణమున అయోధ్యయందలి స్త్రీ పురుషులవలె ఈ కనక బిందువులుగూడ సీతాదేవివియోగమునకు లోనై కాంతిని గోల్పోయి, నిస్తేజములైనవి. సీతాదేవికి తండ్రియైన జనకమహారాజునకు ప్రపంచములోని భోగయోగములు రెండును కరతలామలకములు. అట్టి మహితాత్ముని ఎవరితో పోల్చగలను? ఆమెమామగారైనదశరథ మహారాజుయొక్క ప్రతాప-ఐశ్వర్యములను జూచి అమరాధిపతియైన దేవేంద్రుడు ఈర్ష్యపడియు కొనియాడుచుండెను. ఆమె ప్రాణనాథుడైన శ్రీరామునివైభవముచేతనే లోకులందఱును గొప్పదనమును పొందెదరు. (చౌ॥ 1-4)

దో- పతి దేవతా సుతీయ మని, సీయ సాఁథరీ దేఖి ।
బిహరత హృదఉ న హహరి హర, పబి తేఁ కఠిన బిసేషి ॥ 199 ॥

అట్టి పతివ్రతాశిరోమణియైన సీతాదేవి పరుండిన ఈ దర్భశయ్యను జూచి, నా హృదయము 'హాహాకారము'లతో ఏల బ్రద్దలు కాదు? ఈశ్వరా! నా హృదయము వజ్రమువలె, కాదు అంత కంటెను కఠినమైనది. (దో॥ 199)

చౌ- లాలన జోగు లఖన లఘు లోనే । భే న భాఇ అస అహహిఁ న హోనే ॥
పురజన ప్రియ పితు మాతు దులారే । సియ రఘుబీరహి ప్రానపిఆరే ॥ 1 ॥

మృదు మూరతి సుకుమార సుభాఊ । తాత బాఉ తన లాగ న కాఊ ॥
తే బన సహహిం బిపతి సబ భాంతీ । నిదరే కోటి కులిస ఏహిం ఛాతీ ॥ 2 ॥
రామ జనమి జగు కీన్హ ఉజాగర । రూప సీల సుఖ సబ గున సాగర ॥
పురజన పరిజన గుర పితు మాతా । రామ సుభాఉ సబహి సుఖదాతా ॥ 3 ॥
బైరిఉ రామ బడాఈ కరహీం । బోలని మిలని బినయ మన హరహీం ॥
సారద కోటి కోటి సత సేషా । కరి న సకహిం ప్రభు గున గన లేఖా ॥ 4 ॥

నాతమ్ముడు లక్ష్మణుడు పసివాడు, ముద్దుచేయదగినవాడు. మృదుమనోహర స్వభావుడు. అట్టి సోదరుడు 'న భూతో న భవిష్యతి' పౌరులకు ప్రీతిపాత్రుడు. తల్లిదండ్రులకు గారాల బిడ్డడు. సీతారాములకు ప్రాణతుల్యుడు. అతని దేహము కోమలము, స్వభావము సుకుమారము. అతని శరీరము ఎన్నడును వేడిగాలులకు తట్టుకొనలేదు. అయినను అతడు వనములలో ఆపదలను ఓర్చుకొనుచున్నాడు. నా ఈ హృదయము కోటివజ్రములకంటెను కఠినమైనది. శ్రీరామచంద్రుడవతరించి లోకమునంతటిని ప్రకాశింపజేసెను. ఆయన రూపగుణశీలసుఖసముద్రుడు. పురవాసులకును, కుటుంబ సభ్యులకును, గురువులకును, తలిదండ్రులకును అందఱికిని సుఖప్రదుడు. ఆయనయెడ శత్రుభావముకలవారుగూడ ఆయనను శ్లాఘింతురు. అతనిపలుకులు, ప్రవర్తన, వినయము ఎల్లరిని ముగ్ధులను గావించును. కోటిమంది సరస్వతీదేవతలు గాని, శతకోటి శేషులుగాని శ్రీరామచంద్రుని గుణములను లెక్కింపజాలరు. (చౌ॥ 1-4)

దో- సుఖస్వరూప రఘుబంసమని, మంగల మోద నిధాన ।
తే సోవత కుస డాసి మహి, బిధి గతి అతి బలవాన ॥ 200 ॥

సుఖస్వరూపుడు, రఘుకుల శిరోమణి, శుభములకును, ఆనందములకు పెన్నిధియైన శ్రీరామచంద్రుడు ఈ దర్భశయ్యపై పరుండినాడు. విధి యెంత బలీయమైనది? (దో॥ 200)

చౌ- రామ సునా దుఖు కాన న కాఊ । జీవనతరు జిమి జొగవఇ రాఊ ॥
పలక నయన ఫని మని జేహి భాంతీ । జొగవహిం జనని సకల దిన రాతీ ॥ 1 ॥
తే అబ ఫిరత బిపిన పదచారీ । కంద మూల ఫల ఫూల అహారీ ॥
ధిగ కైకఈ అమంగల మూలా । భఇసి ప్రాన ప్రియతమ ప్రతికూలా ॥ 2 ॥
మైం ధిగ ధిగ అఘ ఉదధి అభాగీ । సబు ఉతపాతు భయఉ జేహి లాగీ ॥
కుల కలంకు కరి సృజేఉ బిధాతాం । సాఇఁదోహ మొహి కీన్హ కుమాతాం ॥ 3 ॥
సుని సప్రేమ సముఝావ నిషాదూ । నాథ కరిఅ కత బాది బిషాదూ ॥
రామ తుమ్హహి ప్రియ తుమ్హ ప్రియ రామహి । యహ నిరజోసు దోసు బిధి బామహి ॥ 4 ॥

శ్రీరాముడు 'దుఃఖము' అనుమాటనే వినియెఱుగడు. మా తండ్రి ఆయనను స్వయముగా తన జీవన తరువుగా పెంచిరి. తల్లులందఱును కంటికి రెప్పవలె, మణిని పామువలె అహర్నిశలు కాపాడుకొనుచు వచ్చిరి. అట్టి శ్రీరాముడు వనములలో కాలినడకన ప్రయాణించుచున్నాడు. కందమూలఫలములను భుజించుచున్నాడు. తనను

ప్రాణసమానముగా చూచుకొనిన పతియెడ ప్రతికూలముగా ప్రవర్తించి, ఈ అమంగళములకు (అనర్థములకు) మూలమైన కైకేయి జీవితము వ్యర్థము. పాపసముద్రుడను, దురదృష్టవంతుడను, ఈ ఉపద్రవములకుకారణమైన నేను బ్రతుకుటయే నిష్ప్రయోజనము. విధాత నన్ను వంశమునకు కళంకముగా పుట్టించెను. నా 'కుమాత' నన్ను స్వామిద్రోహిగా చేసెను.'' ఈ మాటలను విని, నిషాదరాజు ప్రేమాదరములతో భరతునకు నచ్చజెప్పసాగెను. "ప్రభూ! మీరేల వృథాగా విచారపడెదరు? శ్రీరామచంద్రుడు మీకు ప్రియతముడు. మీరు ఆయనకు ప్రియతములు. ఇది ముమ్మాటికి నిజము. ఈ దోషము విధివైపరీత్యమువలన గలిగినది. (చౌ॥ 1-4)

ఛం- బిధి బామ కీ కరనీ కఠిన జెహిఀ మాతు కీన్హీ బావరీ ।
తెహి రాతి పుని పుని కరహిఀ ప్రభు సాదర సరహనా రావరీ ॥
తులసీ న తుమ్హ సో రామ ప్రీతము కహతు హౌఀ సౌఀహేఀ కిఏఀ ।
పరినామ మంగల జాని అపనే ఆనిఏ ధీరజు హిఏఀ ॥

విధి వైపరీత్యము క్రూర మైనది. అది కైకేయీ మాతకు పిచ్చెక్కించినది. ఆ రాత్రి ప్రభువు మిమ్ములను సౌజన్యముతో మాటిమాటికిని శ్లాఘించెను. తులసీదాసు చెప్పుచున్నాడు "శ్రీరామచంద్రునకు మీతో సమానమైన ప్రీతిపాత్రులులేరు. చివరకు శుభమే జరుగును. నేను ప్రమాణము చేసి చెప్పుచున్న మాటయిది. కనుక మీరు ధైర్యమును వహింపుడు.'' (ఛం)

సో- అంతరజామీ రాము, సకుచ సప్రేమ కృపాయతన ।
చలిఅ కరిఅ బిశ్రాము, యహ బిచారి దృఢ ఆని మన ॥ 201 ॥

"శ్రీరామచంద్రుడు అంతర్యామి. వినయప్రేమదయాస్వరూపుడు. దీనిని విశ్వసించి ఎట్టిచింతయులేక మీరు హాయిగా విశ్రమింపుడు.'' అని నిషాదుడనెను. (సో॥ 201)

చౌ- సఖా బచన సుని ఉర ధరి ధీరా । బాస చలే సుమిరత రఘుబీరా ॥
యహ సుధి పాఇ నగర నర నారీ । చలే బిలోకన ఆరత భారీ ॥ 1 ॥
పరదఖినా కరి కరహిఀ ప్రనామా । దేహిఀ కైకఇహి ఖోరి నికామా ॥
భరి భరి బారి బిలోచన లేహీఀ । బామ బిధాతహి దూషన దేహీఀ ॥ 2 ॥
ఏక సరాహహిఀ భరత సనేహూ । కోఉ కహ నృపతి నిబాహెఉ నేహూ ॥
నిందహిఀ ఆపు సరాహి నిషాదహి । కో కహి సకఇ బిమోహ బిషాదహి ॥ 3 ॥
ఎహి బిధి రాతి లోగు సబు జాగా । భా భినుసార గుదారా లాగా ॥
గురహి సునావఀ చఢాఇ సుహాఈఀ । నఈఀ నావ సబ మాతు చఢాఈఀ ॥ 4 ॥
దండ చారి మహఀ భా సబు పారా । ఉతరి భరత తబ సబహి సఀభారా ॥ 5 ॥

తన సఖుని పలుకులను విని, మనస్సును దిటవుచేసికొని, శ్రీరామచంద్రుని స్మరించుచు భరతుడు తనబసకు చేరెను. ఇంతలో అయోధ్యా పురజనులు శ్రీరాముని విశ్రాంతి స్థలమును దర్శించుటకై ఆతురతతో వెళ్లిరి. వారాస్థలమును గాంచి, ప్రదక్షిణపూర్వకముగా ప్రణమిల్లిరి. కైకేయి దోషములను ప్రస్తావించి, ఆమెను నిందించిరి. కంటనీరు పెట్టుచు విధాతను తప్పుపట్టిరి. కొందఱు భరతునిప్రేమను ప్రశంసించుచుండిరి. మఱికొందఱు “ రాజు రామునిపై తనకు గల ప్రేమను బాగుగా నిరూపించుకొనెను. అందులకై తనప్రాణములనే అర్పించెను.” అని అనుచుండిరి. అందఱును తమను నిందించుకొనుచు నిషాదరాజును కొనియాడుచుండిరి. ఆ సమయమున వారు పొందిన విషాదమును, మోహమును ఎవరు వర్ణింపగలరు? జనులందఱును ఆ రాత్రి మేల్కొనియే యుండిరి. ప్రాతః కాలమున నావలద్వారా పౌరులు నదినిదాటుచుండిరి. భరతుడు ముందుగా ఒక చక్కని నావపై గురువును ఎక్కించి, మఱియొక క్రొత్తనావపై తల్లులను సుఖాసీనలను జేసెను. నాలుగు గడియలలో అందఱును నదిని దాటిరి. భరతుడు గంగను దాటి అందఱూ వచ్చినదీ లేనిదీ చూచుకొనెను. (చౌ॥ 1-4)

దో- ప్రాతక్రియా కరి మాతు పద, బంది గురహి సిరు నాఇ ।
ఆగేం కిఏ నిషాద గన, దీన్హేఉ కటకు చలాఇ ॥ 202 ॥

ప్రాతఃకాల కృత్యములను నిర్వర్తించుకొని, భరతుడు తల్లులకు పాదాభివందనమొనర్చెను. గురువుగారికి ప్రణమిల్లెను. నిషాదరాజును ముందుంచుకొని, తన పరివారములను నడిపించెను. (దో॥ 202)

చౌ- కియఉ నిషాదనాథు అగూఆఈం । మాతు పాలకీం సకల చలాఈం ॥
సాథ బొలాఇ భాఇ లఘు దీన్హా । బిప్రన్హ సహిత గవను గుర కీన్హా ॥ 1 ॥
ఆపు సురసరిహి కీన్హ ప్రనామూ । సుమిరే లఖన సహిత సియ రామూ ॥
గవనే భరత పయాదేహిం పాఏ । కోతల సంగ జాహిం డోరిఆఏ ॥ 2 ॥
కహహిం సుసేవక బారహిం బారా । హోఇఅ నాథ అస్వ అసవారా ॥
రాము పయాదేహి పాయం సిధాఏ । హమ కహం రథ గజ బాజి బనాఏ ॥ 3 ॥
సిర భర జాఉం ఉచిత అస మోరా । సబ తేం సేవక ధరము కఠోరా ॥
దేఖి భరత గతి సుని మృదు బానీ । సబ సేవక గన గరహిం గలానీ ॥ 4 ॥

నిషాదరాజు ముందుండి దారితీయు చుండెను. తరువాత రాజమాతలపల్లకీలు శత్రుఘ్నుని రక్షణలో ముందునకు సాగుచుండెను. వసిష్ఠుడు బ్రాహ్మణులతోగూడి పయనించు చుండెను. భరతుడు గంగకు ప్రణమిల్లి, శ్రీ సీతారామ లక్ష్మణులను స్మరించుచూ, కాలినడకతోడనే వెళ్లుచుండెను. రౌతు ఆయన ప్రక్కన కళ్లెముతో గుఱ్ఱమును పట్టుకొని నడచు చుండెను. విశ్వాసపాత్రులైన సేవకులు మాటిమాటికిని ‘ప్రభూ! మీరు గుఱ్ఱమునధిరోహింపుడు’ అని ప్రార్థించుచుండిరి. భరతుడు ఇట్లు పలికెను. “శ్రీరామచంద్రుడు కాలినడకనే వెళ్లెను. మనకొఱకై గుఱ్ఱములను ఏనుగులను రథములను ఉంచిపోయెనా! నేను శిరస్సును భూమికానించి నడచుట ఉచితము. సేవకుని ధర్మము అన్ని ధర్మముల కంటెను కఠినాతికఠినము.” భరతుని సౌశీల్యమునకును, అతని పలుకులకును సేవకులందఱును సిగ్గుపడిరి. (చౌ॥ 1-4)

ప్రయాగను చేరి భరతుడు భరద్వాజ మహర్షిని దర్శించుట

దో- భరత తీసరే పహర కహఁ, కీన్హ ప్రబేసు ప్రయాగ ।
కహత రామ సియ రామ సియ ఉమగి ఉమగి అనురాగ ॥ 203 ॥

అపరిమితమైన భక్తితో 'సీతారామ్-సీతారామ్' అని స్మరించుచు భరతుడు సపరివారముగా మూడు జాముల వేళకు ప్రయాగను చేరెను. (దో॥ 203)

చౌ- ఝలకా ఝలకత పాయన్హ కైసేఁ । పంకజ కోస ఓస కన జైసేఁ ॥
భరత పయాదేహిఁ ఆఏ ఆజూ । భయఉ దుఖిత సుని సకల సమాజూ ॥ 1 ॥
ఖబరి లీన్హ సబ లోగ నహాఏ । కీన్హ ప్రనాము త్రిబేనిహిఁ ఆఏ ॥
సబిధి సితాసిత నీర నహానే । దిఏ దాన మహిసుర సనమానే ॥ 2 ॥
దేఖత స్యామల ధవల హలోరే । పులకి సరీర భరత కర జోరే ॥
సకల కామ ప్రద తీరథరాఊ । బేద బిదిత జగ ప్రగట ప్రభాఊ ॥ 3 ॥
మాగఉఁ భీఖ త్యాగి నిజ ధరమూ । ఆరత కాహ న కరఇ కుకరమూ ॥
అస జియఁ జాని సుజాన సుదానీ । సఫల కరహిఁ జగ జాచక బానీ ॥ 4 ॥

కమలముకుళములపైగల మంచుబిందువులవలె భరతునికోమలపాదములపై బొబ్బలు కన్పట్టెను. భరతునికాలినడక ప్రయాణమునుగూర్చి విని, అందఱును బాధపడిరి. అందఱును స్నానములను ఆచరించిన పిదప భరతుడు 'త్రివేణీ సంగమము'నకు వచ్చి ప్రణమిల్లెను. విధ్యుక్తముగా గంగాయమునల 'శ్వేత శ్యామజలసంగమము'న స్నానవిధులను ఆచరించెను. బ్రాహ్మణులను దానములతో సమ్మానించెను. సంగమస్థానమునందు ధవళనీలజలములను జూచి, పులకిత శరీరుడై చేతులు జోడించి పలికెను. "ఓ తీర్థరాజా! నీవు అందఱికోర్కెలను తీర్చువాడవు. నీ ప్రభావము వేదములలో ఖ్యాతికెక్కినది. అది లోకవిదితము. నా క్షత్రియ ధర్మమును గూడ వీడి, నేను నిన్ను భిక్షనడుగు చున్నాను. దుఃఖములలో మునిగినవాడు ఏ అధర్మమునకు దిగడు? దీని భావమును గమనించి, సజ్జన శ్రేష్ఠుడైన దాత యాచకులకు వరములను ఇచ్చును. (చౌ॥ 1-4)

దో- అరథ న ధరమ న కామ రుచి, గతి న చహఉఁ నిరబాన ।
జనమ జనమ రతి రామ పద, యహ బరదాను న ఆన ॥ 204 ॥

నాకు ధనముపై అభిలాషలేదు. ధర్మము, కామము, మోక్షము గూడ నాకు అక్కరయే లేదు. జన్మజన్మలయందును శ్రీరామునిచరణములయందే నాకు దృఢమైన భక్తిని ప్రసాదింపుము. దీనిని తప్ప ఇంకే వరమును కోరను. (దో॥ 204)

చౌ- జానహుఁ రామ కుటిల కరి మోహీ । లోగ కహఉ గుర సాహిబ ద్రోహీ ॥
సీతా రామ చరన రతి మోరేఁ । అనుదిన బఢఉ అనుగ్రహ తోరేఁ ॥ 1 ॥
జలదు జనమ భరి సురతి బిసారఉ । జాచత జలు పబి పాహన డారఉ ॥
చాతకు రటని ఘటేఁ ఘటి జాఈ । బఢేఁ ప్రేము సబ భాఁతి భలాఈ ॥ 2 ॥
కనకహిఁ బాన చఢఇ జిమి దాహేఁ । తిమి ప్రియతమ పద నేమ నిబాహేఁ ॥
భరత బచన సుని మాఝ త్రిబేనీ । భఇ మృదు బాని సుమంగల దేనీ ॥ 3 ॥
తాత భరత తుమ్హ సబ బిధి సాధూ । రామ చరన అనురాగ అగాధూ ॥
బాది గలాని కరహు మన మాహీఁ । తుమ్హ సమ రామహి కొఉ ప్రియ నాహీఁ ॥ 4 ॥

శ్రీరాముడు స్వయముగా నన్ను కుటిలుడని భావించినను, ప్రజలు నన్ను 'స్వామిద్రోహి' 'గురుద్రోహి' అనుచు దూషించినను, నీ దయవలన నాకు శ్రీ సీతారాముల చరణములపై ప్రేమ దినదినాభివృద్ధిగాంచు గాక. మేఘము చాతకమును దానిజీవితాంతము వఱకును విస్మరించి, అది నీరడిగినప్పుడు పిడుగులను, వడగండ్లను వర్షింపవచ్చును. కాని చాతక పక్షి మాత్రము మేఘమునెడ తన ప్రేమను వీడి, 'పీ, పీ' అనుచు జలమును కోరనిచో, అదియే అప్రతిష్ఠపాలగును. మేఘముపై ప్రీతిని కల్గియుండుటయే దానికి మేలు. అట్లే ప్రభువైన శ్రీరామునియెడ భక్తి కల్గి యుండుటయే భరతునకు శ్రేయస్కరము. బంగారము అగ్నిలో తప్తమైనప్పుడే అది వన్నెకెక్కును. అట్లే ప్రియప్రభుని చరణములపై భక్తి ఎక్కువయైనప్పుడే సేవకుని ప్రతిష్ఠపెఱుగును." భరతుని వాక్యములను విని, త్రివేణీ సంగమమధ్యనుండి మంగళ ప్రదమైన మధురవాణి వినిపించెను. "నాయనా! భరతా! నీవు అన్ని విధముల ఉత్తముడవు. శ్రీరాముని చరణములపైన నీకు గాఢమైన భక్తిగలదు. మనస్సులో అనవసరముగా కలత చెందుచున్నావు. శ్రీరామచంద్రునకు నీతో సమానముగా ప్రీతి పాత్రులైన వారు ఎవ్వరును లేరు. (చౌ॥ 1-4)

దో- తను పులకెఉ హియఁ హరషు సుని, బేని బచన అనుకూల ।
భరత ధన్య కహి ధన్య సుర, హరషిత బరషహిఁ ఫూల ॥ 205 ॥

త్రివేణీదేవి యొక్క అనుగ్రహ వచనములను విని, భరతుని శరీరము పులకితమయ్యెను, హృదయము ఆనందముతో పొంగిపోయెను. "భరతుడు ధన్యుడు ధన్యుడు ధన్యుడు" అనుచు దేవతలు హర్షోల్లాసములతో పూలను వర్షించిరి. (దో॥ 205)

చౌ- ప్రముదిత తీరథరాజ నివాసీ । బైఖానస బటు గృహీ ఉదాసీ ॥
కహహిఁ పరసపర మిలి దస పాఁచా । భరత సనేహు సీలు సుచి సాఁచా ॥ 1 ॥
సునత రామ గున గ్రామ సుహాఏ । భరద్వాజ మునిబర పహిఁ ఆఏ ॥
దండ ప్రనాము కరత ముని దేఖే । మూరతిమంత భాగ్య నిజ లేఖే ॥ 2 ॥
ధాఇ ఉఠాఇ లాఇ ఉర లీన్హే । దీన్హి అసీస కృతారథ కీన్హే ॥
ఆసను దీన్హ నాఇ సిరు బైఠే । చహత సకుచ గృహఁ జను భజి పైఠే ॥ 3 ॥

మునిపూఁఛబ కఛు యహ బడ సోచూ । బోలే రిషి లఖి సీలు సఁకోచూ ॥
సునహు భరత హమ సబ సుధి పాఈ । బిధి కరతబ పర కిఛు న బసాఈ ॥ 4 ॥

తీర్థరాజమైన ప్రయాగలో నివసించు బ్రహ్మచారులు, గృహస్థులు, వానప్రస్థులు, సన్న్యాసులు- అందఱును అత్యంతప్రసన్నచిత్తులైరి. చిన్న చిన్న గుంపులుగా చేరి 'భరతుని శీలస్నేహములు పవిత్రములు, సత్యములు' అని పరస్పరము చెప్పికొనుచుండిరి. శ్రీరామచంద్రుని మనోహర గుణములను వారి ద్వారా వినుచు భరతుడు భరద్వాజ ముని కడకు వెళ్లెను. తనకు సాష్టాంగనమస్కారములు చేయుచున్న భరతుని జూచి, భరద్వాజ మహర్షి తన సౌభాగ్యము ఆకృతి దాల్చి వచ్చెనని తలంచెను. మహర్షి దిగ్గున లేచి భరతుని లేవనెత్తి, హృదయమునకు హత్తుకొని, ఆశీర్వాదమునిచ్చి, కృతార్థుని జేసెను. ముని ఆయనకు ఉచితాసనమునిచ్చి, ఆదరించెను. భరతుడు తనముఖమును క్రిందికి వాల్చి, పాఱిపోయిన వాడు తిరిగి వచ్చి, ఇంటిలో ప్రవేశించి, సంకోచ పడుచున్నట్లు కూర్చొనెను. 'ముని అడిగినచో తాను ఏమని సమాధానమియ్య వలెను? అని అతడు మనస్సులో మిక్కిలి చింతించుచుండెను. భరతుని శీలసంకోచములను గ్రహించి, భరద్వాజమహర్షి పలికెను. "భరతా! వినుము. నాకంతయును తెలిసినది. విధాత కృత్యములు మన అధీనములో ఉండవు. (చౌ॥ 1-4)

దో- తుమ్హ గలాని జియఁ జని కరహు, సముఝి మాతు కరతూతి ।
తాత కైకఇహి దోసు నహిఁ, గఈ గిరా మతి ధూతి ॥ 206 ॥

నీ తల్లి చేసిన కృత్యమునకు నీవు చింతింపకుము. నాయనా! వాస్తవముగా ఇందులో కైకేయి దోషము కూడ లేదు. ఆమె బుద్ధిని సరస్వతి దేవి కలుషితమొనర్చినది. (దో॥ 206)

చౌ- యహఉ కహత భల కహిహి న కోఊ । లోకు బేదు బుధ సమ్మత దోఊ ॥
తాత తుమ్హార బిమల జసు గాఈ । పాఇహి లోకఉ బేదు బడాఈ ॥ 1 ॥
లోక బేద సమ్మత సబు కహఈ । జెహి పితు దేఇ రాజు సో లహఈ ॥
రాఉ సత్యబ్రత తుమ్హహి బోలాఈ । దేత రాజు సుఖు ధరము బడాఈ ॥ 2 ॥
రామ గవను బన అనరథ మూలా । జో సుని సకల బిస్వ భఇ సూలా ॥
సో భావీ బస రాని అయానీ । కరి కుచాలి అంతహుఁ పఛితానీ ॥ 3 ॥
తహఁఉఁ తుమ్హార అలప అపరాధూ । కహై సో అధమ అయాన అసాధూ ॥
కరతెహు రాజు త తుమ్హహి న దోషూ । రామహి హోత సునత సంతోషూ ॥ 4 ॥

అట్లని సరస్వతీ దేవిపై దోషారోపణ చేయుటగూడ సమంజసము గాదు. ఏలనన ఆమెను దేవతలు తమ కార్యమునకై ఆ విధముగా ప్రేరేపించిరి. లోకదృష్టిలో కైకేయి దోషి. వేద ప్రమాణముననుసరించి, కైకేయి నిర్దోషి. పండితులు వేదప్రమాణములను, జనవాక్యమును రెండింటినీ గౌరవింతురు. కావున, ఓ నాయనా! నీ నిర్మలయశస్సును కొనియాడి, వేదములు, లోకులుగూడ కీర్తి ప్రతిష్ఠలను పొందుచున్నారు. 'తండ్రి ఎవరికి రాజ్యమునప్పగించునో అతడే రాజ్యాధికారి' అనుమాటను వేదములు ఆమోదించును, లోకులును సమ్మతించుదురు. మీ తండ్రి సత్య ప్రతిజ్ఞుడు. నిన్ను పిలిచి, రాజ్యమును అప్పగించినచో అతనికి సంతోషము, ధర్మనిష్ఠ, యశస్సు, దక్కియుండెడివి. కాని శ్రీరాముని

వనగమనము అన్ని అనర్థములకును మూలమాయెను. దానిని విని ప్రపంచమంతయు శోకమున మునిగెను. ఈ రాముని వనగమనము గూడ భగవంతుని ఇచ్ఛయే. రాణి తాను చేసిన పనికి పశ్చాత్తాప పడినది. నిన్ను దోషిగా భావించినవాడు, నీచుడు, అసాధువు, బుద్ధిహీనుడు, నీవు రాజ్యమును అంగీకరించి యున్నప్పటికిని నీ దోషము ఏమియు ఉండెడిదిగాదు. శ్రీరాముడు గూడ దానిని విని, సంతోషించి యుండెడివాడు. (చౌ॥ 1-4)

దో- అబ అతి కీన్హెహు భరత భల, తుమ్హహి ఉచిత మత ఏహు।
సకల సుమంగల మూల జగ, రఘుబర చరన సనేహు ॥ 207 ॥

కాని భరతా! ఇప్పుడు నీవు చేసినపని మిక్కిలి ఉత్తమమైనది, సముచితమైనది. రఘునాథుని చరణములపై భక్తి కలుగుటయే సమస్త శుభములకు మూలము. (దో॥ 207)

చౌ- సో తుమ్హార ధను జీవను ప్రానా । భూరిభాగ కో తుమ్హహి సమానా ॥
యహ తుమ్హార ఆచరజు న తాతా । దసరథ సుఅన రామ ప్రియ భ్రాతా ॥ 1 ॥
సునహు భరత రఘుబర మన మాహీం । ప్రేమ పాత్రు తుమ్హ సమ కోఉ నాహీం ॥
లఖన రామ సీతహి అతి ప్రీతీ । నిసి సబ తుమ్హహి సరాహత బీతీ ॥ 2 ॥
జానా మరము నహాత ప్రయాగా । మగన హోహిం తుమ్హరేం అనురాగా ॥
తుమ్హ పర అస సనేహు రఘుబర కేం । సుఖ జీవన జగ జస జడ నర కేం ॥ 3 ॥
యహ న అధిక రఘుబీర బడాఈ । ప్రనత కుటుంబ పాల రఘురాఈ ॥
తుమ్హ తౌ భరత మోర మత ఏహూ । ధరేం దేహ జను రామ సనేహూ ॥ 4 ॥

అది (శ్రీరాముని పాదములపై గల భక్తి)యే నీకు ధనము, జీవనము, ప్రాణము. నాయనా! నీ వంటి భాగ్యశాలి ఎవడు? ఈ విషయము ఏ మాత్రము ఆశ్చర్యకరముగాదు. ఏలనన నీవు దశరథమహారాజుకుమారుడవు, శ్రీరామచంద్రునిప్రియసోదరుడవు. భరతా! వినుము. శ్రీరామచంద్రునకు నీతోసమానముగా ప్రీతిపాత్రుడైనవాడు ఎవ్వడును లేడు. శ్రీ సీతారామలక్ష్మణులు ప్రయాగలో (ఇక్కడ) ఉన్నప్పుడు ఆ రాత్రి యంతయు నీ ప్రశంసలోనే గడిపిరి. నేను ఈ సంగతిని వారు త్రివేణీ సంగమములో స్నానములుచేయుచుండగా గ్రహించితిని. ప్రయాగలో శ్రీరాముడు స్నానముచేయుసమయమున స్నాన సంకల్పమును జెప్పుచు, 'భరతఖండే' అనునప్పుడు మాటిమాటికిని 'భరత! భరత! అనుచు నీ ప్రేమలో మగ్నుడై గంగలో మునకలువేయుచుండెను. ప్రయాగలోనివారందఱును ఈ విషయమునుఎఱుగుదురు. వారికి నీపై గల ప్రేమానురాగములు అసమానములు. అజ్ఞానికి ప్రపంచములో సుఖమయ జీవితమునెడ ఎంత మక్కువ యుండునో - శ్రీరామునకు నీమీద అంతటి ప్రగాఢ ప్రేమ గలదు. అది అతని సహజ స్వభావము. రఘునాథుడు శరణాగతులను, వారికుటుంబములను కాపాడును. నీవు మూర్తీభవించిన శ్రీరాముని ప్రేమావతారము- అని నా అభిప్రాయము. (చౌ॥ 1-4)

దో- తుమ్హ కహఁ భరత కలంక యహ, హమ సబ కహఁ ఉపదేసు ।
రామ భగతి రస సిద్ధి హిత, భా యహ సమఉ గనేసు ॥ 208 ॥

భరత! నీవు 'కళంకము' అని అనుకొనిన విషయము లోకమునకు ఉపదేశము. శ్రీరామభక్తి రసామృతమును పొందుటకు ఇది శుభారంభము.(అనగా నిన్ను జూచి రామునిపై భక్తిని అలవరుచు కొందుము) (దో॥ 208)

చౌ- నవ బిధు బిమల తాత జసు తోరా । రఘుబర కింకర కుముద చకోరా ॥
ఉదిత సదా అఁథఇహి కబహూఁ నా । ఘటిహి న జగ నభ దిన దిన దూనా ॥ 1 ॥
కోక తిలోక ప్రీతి అతి కరిహీ । ప్రభు ప్రతాప రబి ఛబిహి న హరిహీ ॥
నిసి దిన సుఖద సదా సబ కాహూ । గ్రసిహి న కైకఇ కరతబు రాహూ ॥ 2 ॥
పూరన రామ సుపేమ పియూషా । గుర అవమాన దోష నహిఁ దూషా ॥
రామ భగత అబ అమిఅఁ అఘాహూఁ । కీన్హేహు సులభ సుధా బసుధాహూఁ ॥ 3 ॥
భూప భగీరథ సురసరి ఆనీ । సుమిరత సకల సుమంగల ఖానీ ॥
దసరథ గున గన బరని న జాహీఁ । అధికు కహా జెహి సమ జగ నాహీఁ ॥ 4 ॥

నాయనా! నీ నిర్మల కీర్తి చంద్రికా ప్రసారముతో శ్రీరామ భక్తులు అనెడి కుముదములు, చకోరములు హాయిగా తృప్తి గాంచును. నీ యశోరూపమైన చంద్రునిపై త్రిలోకములనెడి చకోరములు అత్యంతప్రేమను కల్గియుండును, (అనగా ముల్లోకములును నీపై ప్రేమ కలిగియుండును. శ్రీరాముడు నిన్ను ప్రేమించును) నీ కీర్తి చంద్రుడు ఎల్లప్పుడును వెల్గుచునే యుండును. ఎన్నడును అస్తమింపడు. పైగా దినదినము వృద్ధిగాంచును. శ్రీరాముని ప్రతాపమనెడిభానునికాంతులకు నీ కీర్తిచంద్రికలు వెలవెలబోవు. నీ నిర్మలకీర్తిచంద్రుడు రాత్రింబవళ్లు అందటికిని సుఖమును గూర్చును. కైకేయి కృత్యములనెడి రాహువు ఈ చంద్రుని కబళింపజాలడు. వెన్నెలలు శ్రీరాముని అమృతమయమైన ప్రేమతో నిండినవి. బృహస్పతి శిష్యుడైన చంద్రునకు గురుద్రోహ కళంకము కలదు. కాని నీయశో రూపచంద్రునకు ఎట్టి కళంకములేదు. రామభక్తి రసామృతమును నీవు జగమునందంతటను పంచితివి. దానిని శ్రీరామ భక్తులు అవలీలగా పొంది, తనివితీర ఆస్వాదించి, ఆనందింతురు. నీ వంశపూర్వజుడైన భగీరథుడు 'గంగ'ను భూమికి దీసికొనివచ్చెను. గంగాస్మరణము సర్వశుభములకును మూలము. దశరథునిగుణములు వర్ణింపనలవికానివి. అతనికి సమానుడెవ్వడును లేడు. ఇక అధికుడెట్లుండును? (చౌ॥ 1-4)

దో- జాసు సనేహ సకోచ బస, రామ ప్రగట భఏ ఆఇ ।
జే హర హియ నయనని కబహుఁ, నిరఖే నహీఁ అఘాఇ ॥ 209 ॥

ఆ దశరథుని ప్రేమకును, సౌశీల్యమునకును వశుడై స్వయముగా ఆ పరమాత్మయే శ్రీరాముడుగా అవతరించెను. శంకరునియంతటివాడు తనమనోనేత్రముతో నిరంతరము శ్రీరామచంద్రుని జూచుచు, స్మరించుచుగూడ తృప్తి చెందడు. (దో॥ 209)

చౌ- కీరతి బిధు తుమ్హ కీన్హ అనూపా । జహఁ బస రామ పేమ మృగరూపా ॥
తాత గలాని కరహు జియఁ జాఏఁ । డరహు దరిద్రహి పారసు పాఏఁ ॥ 1 ॥
సునహు భరత హమ ఝూఠ న కహహీఁ । ఉదాసీన తాపస బన రహహీఁ ॥
సబ సాధన కర సుఫల సుహావా । లఖన రామ సియ దరసను పావా ॥ 2 ॥
తెహి ఫల కర ఫలు దరస తుమ్హారా । సహిత పయాగ సుభాగ హమారా ॥
భరత ధన్య తుమ్హ జసు జగు జయఊ । కహి అస పేమ మగన ముని భయఊ ॥ 3 ॥
సుని ముని బచన సభాసద హరషే । సాధు సరాహి సుమన సుర బరషే ॥
ధన్య ధన్య ధుని గగన పయాగా । సుని సుని భరతు మగన అనురాగా ॥ 4 ॥

వారి కంటెను ఎక్కువగా నీవు కీర్తిచంద్రుని సృష్టించితివి. అందులో శ్రీరామభక్తి యనెడి మృగచిహ్నము అలరారును. నాయనా! నీవు అనవసరముగా దుఃఖించుచున్నావు. పరుసవేదిని పొందియు, దారిద్ర్యమునకు భయపడుచున్నావు- భరతా! వినుము. నేను పల్కునది పూర్తిగా యథార్థము. నేను విరాగిని, తాపసిని, వనవాసిని. మా సకలతపస్సాధనల ఫలమే శ్రీసీతారామలక్ష్మణుల దర్శనము. వారి దర్శన ఫలస్వరూపమే నీ దర్శనము. ఈ ప్రయాగతో పాటు మేమును భాగ్యశాలురమైతిమి. భరతా! నీవు ధన్యుడవు. నీ కీర్తి ప్రభావముచే నీవు సమస్త జగత్తును జయించితివి.” ఈ విధముగా పలికి మునీశ్వరుడు భరతప్రేమలో మగ్నుడాయెను. ముని వచనములను విని, సభాసదుల్లెరును ప్రసన్నచిత్తులైరి. ‘బాగు,బాగు’ అనుచు దేవతలు విరులవాన కురిసిరి. ఆకాశమునందును, ప్రయాగలోను ‘ధన్యుడు, ధన్యుడు’ అను మాటలను విని, భరతుడు అనురాగ మగ్నుడాయెను. (చౌ॥ 1-4)

దో- పులక గాత హియఁ రాము సియ, సజల సరోరుహ నైన ।
కరి ప్రనాము ముని మండలిహి, బోలే గదగద బైన ॥ 210 ॥

అతని శరీరము పులకించెను. హృదయమున శ్రీ సీతారాములు నిలిచిరి. కమలముల వంటి నేత్రములు ఆనందాశ్రుపూర్ణములాయెను. మునులకు నమస్కరించి, భరతుడు గద్గదస్వరముతో పలికెను. (దో॥ 210)

చౌ- ముని సమాజు అరు తీరథరాజూ । సాఁచిహుఁ సపథ అఘాఇ అకాజూ ॥
ఏహిఁ థల జౌఁ కిఛు కహిఅ బనాఈ । ఏహి సమ అధిక న అఘ అధమాఈ ॥ 1 ॥
తుమ్హ సర్బగ్య కహఉఁ సతిభాఊ । ఉర అంతరజామీ రఘురాఊ ॥
మోహి న మాతు కరతబ కర సోచూ । నహిఁ దుఖు జియఁ జగు జానిహి పోచూ ॥ 2 ॥
నాహిన డరు బిగరిహి పరలోకూ । పితహు మరన కర మోహి న సోకూ ॥
సుకృత సుజస భరి భుఅన సుహాఏ । లఛిమన రామ సరిస సుత పాఏ ॥ 3 ॥
రామ బిరహఁ తజి తను ఛనభంగూ । భూప సోచ కర కవన ప్రసంగూ ॥
రామ లఖన సియ బిను పగ పనహీఁ । కరి ముని బేష ఫిరహిఁ బన బనహీఁ ॥ 4 ॥

"మునుల సమూహములో అదియును సర్వతీర్థరాజమైన ప్రయాగలో సత్యము మీద ప్రమాణము చేయుటగూడ ఒక మహాపాపము. ఇట్టి ప్రదేశములో అసత్యమాడినచో దానికి సమానమగు మహాపాపముగాని, నీచకృత్యముగాని మఱియొకటి ఉండదు. నేను విశుద్ధ భావముతో పల్కుచున్నాను. మీరు సర్వజ్ఞులు. శ్రీరామచంద్రుడు అంతర్యామి. అందఱిమనస్సులలోని భావములను గ్రహించువాడు. నా తల్లియైనకైకేయికృత్యములకును నాకు విచారము లేదు. లోకము నన్ను నీచునిగా భావించుననుదుఃఖముగూడ నాకు లేదు. పరలోకగతినిగూర్చిన భయముగూడ నాకులేదు. తండ్రిగారిమృత్యుశోకము గూడ లేదు. ఏలనన వారి కీర్తి పుణ్యములు విశ్వవ్యాప్తములు. శ్రీరామలక్ష్మణులవంటి అనుపమపుత్రరత్నములనుగన్న పుణ్యాత్ముడాయన. శ్రీరామచంద్రునివియోగబాధను భరింపలేక క్షణభంగురమైన పార్థివశరీరమును వదలెను. అట్టి మహా పురుషునకై విచారింపనేల? కాని శ్రీ సీతారామలక్ష్మణులు పాదరక్షలుగూడ లేకుండ ముని వేషములతో వనములలో సంచరించుటయే నాకు విచారమును కలిగించు విషయము. (చౌ॥ 1-4)

దో- అజిన బసన ఫల అసన మహి, సయన డాసి కుస పాత ।
బసి తరు తర నిత సహత హిమ, ఆతప బరషా బాత ॥ 211 ॥

వారు అజినములను వల్కలములను ధరించి, కందమూలఫలములనుమాత్రమే భుజించుచు ఆకులలములే శయ్యగా భూమిపై పరుండి చెట్లక్రింద నివసించుచున్నారు. అనుక్షణము వారు శీతవర్షాతపవాతబాధలకు గురియగుచున్నారు. (దో॥ 211)

చౌ- ఏహి దుఖ దాహఁ దహఇ దిన ఛాతీ । భూఖ న బాసర నీద న రాతీ ॥
ఏహి కురోగ కర ఔషధు నాహీఁ । సోధేఉఁ సకల బిస్వ మన మాహీఁ ॥ 1 ॥
మాతు కుమత బఢఈ అఘ మూలా । తేహిఁ హమార హిత కీన్హ బఁసూలా ॥
కలి కుకాఠ కర కీన్హ కుజంత్రూ । గాడి అవధి పఢి కఠిన కుమంత్రూ ॥ 2 ॥
మొహి లగి యహు కుఠాటు తేహిఁ ఠాటా । ఘాలేసి సబ జగు బారహబాటా ॥
మిటఇ కుజోగు రామ ఫిరి ఆఏఁ । బసఇ అవధ నహిఁ ఆన ఉపాఏఁ ॥ 3 ॥
భరత బచన సుని ముని సుఖు పాఈ । సబహిఁ కీన్హి బహు భాఁతి బడాఈ ॥
తాత కరహు జని సోచు బిసేషీ । సబ దుఖు మిటిహి రామ పగ దేఖీ ॥ 4 ॥

ఈ దుఃఖతాపము నిత్యము నా హృదయమును దహించివేయుచున్నది. పగలు ఆకలి వేయుటలేదు. రాత్రులయందు నిద్రపట్టుటలేదు. ఎంతగా గాలించినను ఈ భయంకర రోగమునకు ఔషధమే కన్పట్టుటలేదు. నా తల్లి చెడు ఆలోచనలే ఈ పాపకార్యములకు మూలములు. నాకు హితము చేయగోరి, ఆసాకుతో ఆమె ఈ దురాలోచనలను పెంచుకొనినది. నా తల్లి దురాలోచనయే ఈ అనర్థములకు మూలమైన ఒక వడ్రంగి. అతడు నా హితమనెడి 'బాడిస'ను చేసెను. దానితో కలహరూపమనెడి కొయ్యను సిద్ధపఱచి, దానిని 'శ్రీరామ వనవాసము' అను మంత్రమును పఠించుచు

అయోధ్యలో నాటెను. (శత్రువులను రూపుమాపుటకై తాంత్రికులు 'శాతబడి' వంటి దుష్ట ప్రయోగములను జేసెదరు. ఈ సందర్భమున అట్టి దుష్ట వామాచార ప్రయోగములను గూర్చి తులసీదాసు వ్రాయుచున్నాడు.) నాకొఱకే ఆమె ఈ కుతంత్రములను పన్ని జగత్తును ఛిన్నాభిన్నము చేసి, చెఱుపు చేసినది. శ్రీరామచంద్రుడు తిరిగివచ్చిననేగాని ఈ ఉపద్రవము చల్లారదు. అప్పుడే అయోధ్య నిలబడును. మఱియొక ఉపాయమేలేదు." భరతుని వచనములకు ముని సంతుష్టుడాయెను. అతనిని పెక్కు విధముల ప్రశంసించెను. భరద్వాజుడు పలికెను. "నాయనా! నీవింత ఎక్కువగా మథనపడవలదు. శ్రీరామచంద్రుని చరణములను దర్శించినంతనే నీ దుఃఖమంతయు చల్లారును. (చౌ॥ 1-4)

భరతునకు భరద్వాజుని ఆతిథ్యము

దో- కరి ప్రబోధు మునిబర కహెఉ, అతిథి పేమప్రియ హోహు ।
కంద మూల ఫల ఫూల హమ, దేహిఀ లేహు కరి ఛోహు ॥ 212 ॥

ఈ విధముగా అనునయించి, ముని శ్రేష్ఠుడైన భరద్వాజుడు భరతునితో పలికెను. "ఇప్పుడు మీరు అందఱును మాకు ప్రియమైన అతిథులు. మేమిచ్చిన ఈ కందమూల ఫలములు, పూవులు దయతో స్వీకరింపుడు." (దో॥ 212)

చౌ- సుని ముని బచన భరత హియఀ సోచూ । భయఉ కుఅవసర కఠిన సఀకోచూ ॥
జాని గరుఇ గుర గిరా బహోరీ । చరన బంది బోలే కర జోరీ ॥ 1 ॥
సిర ధరి ఆయసు కరిఅ తుమ్హారా । పరమ ధరమ యహు నాథ హమారా ॥
భరత బచన మునిబర మన భాఏ । సుచి సేవక సిష నికట బొలాఏ ॥ 2 ॥
చాహిఅ కీన్హి భరత పహునాఈ । కంద మూల ఫల ఆనహు జాఈ ॥
భలేహిఀ నాథ కహి తిన్హ సిర నాఏ । ప్రముదిత నిజ నిజ కాజ సిధాఏ ॥ 3 ॥
మునిహి సోచ పాహున బడ నెవతా । తసి పూజా చాహిఅ జస దేవతా ॥
సుని రిధి సిధి అనిమాదిక ఆఈఀ । ఆయసు హోఇ సో కరహిఀ గొసాఈఀ ॥ 4 ॥

ముని వచనములను విని, భరతుడు మనసులోనే అనుకొనెను. "అనవసరముగా ఈ సమస్య వచ్చి పడినది." కాని పెద్దల మాటలు శిరోధార్యములని తలచి, ఆయన పాదములకు నమస్కరించి, అంజలి ఘటించి పలికెను. "ప్రభూ! మీ ఆజ్ఞ శిరోధార్యము. దానిని పాలించుట నాకు పరమధర్మము." భరతుని మాట మునీశ్వరునకు మిక్కిలి ప్రియమును గూర్చెను. అతడు విశ్వాసపాత్రులైన సేవకులను శిష్యులను పిలిచి యిట్లు చెప్పెను. "భరతునకు ఆతిథ్యమును ఇయ్యవలెను. వెళ్ళి కందమూలఫలములను తీసికొని రండు." వారు చిత్తము అని తలలూపి, సంతోషముతో తమపనులను నిర్వర్తించుటకై వెళ్ళిరి. ముని తనమనస్సులో ఆలోచించెను. "నేనొక గొప్ప అతిథిని ఆహ్వానించినాను. అతిథి దేవుని ఔన్నత్య స్థితిని బట్టి అతనికి తగిన మర్యాదలను నెరపవలెను." ముని ఆలోచనలను గ్రహించి, కుబేరుని సేవకులైన బుద్ధులు, అణిమాది-అష్ట సిద్ధులు ప్రత్యక్షమై "ప్రభూ! మాకు ఆజ్ఞను ఇండు." అని పలికిరి. (చౌ॥ 1-4)

దో- రామ బిరహ బ్యాకుల భరతు, సానుజ సహిత సమాజ ।
పహునాఈ కరి హరహు శ్రమ, కహా ముదిత మునిరాజ ॥ 213 ॥

మునివరుడు ప్రసన్నుడై పలికెను. "భరతుడును, అతని సోదరుడైన శత్రుఘ్నుడును వారి పరివారములును శ్రీరాముని విరహమువలన వ్యాకులపాటునకు లోనైరి. వారికి తగిన అతిథి సపర్యలు గావించి వారి శ్రమను తొలగింపుడు. (దో॥ 213)

చౌ- రిధి సిధి సిర ధరి మునిబర బానీ । బడభాగిని ఆపుహి అనుమానీ ॥
కహహిం పరసపర సిధి సముదాఈ । అతులిత అతిథి రామ లఘు భాఈ ॥ 1 ॥
ముని పద బంది కరిఅ సోఇ ఆజూ । హోఇ సుఖీ సబ రాజ సమాజూ ॥
అస కహి రచేఉ రుచిర గృహ నానా । జెహి బిలోకి బిలఖాహిం బిమానా ॥ 2 ॥
భోగ బిభూతి భూరి భరి రాఖే । దేఖత జిన్హహి అమర అభిలాషే ॥
దాసీం దాస సాజు సబ లీన్హేం । జోగవత రహహిం మనహి మను దీన్హేం ॥ 3 ॥
సబ సమాజు సజి సిధి పల మాహీం । జే సుఖ సురపుర సపనేహుఁ నాహీం ॥
ప్రథమహిం బాస దిఏ సబ కేహీ । సుందర సుఖద జథా రుచి జేహీ ॥ 4 ॥

ఋద్ధులు, సిద్ధులు ముని ఆజ్ఞను 'శిరోధార్యము' గానెంచి, తాము అదృష్టవంతులైనట్లు భావించుకొనిరి. వారు తమలో తాము ఇట్లనుకొనసాగిరి. "శ్రీరామచంద్రుని సోదరుడైన భరతుడు సాటిలేని అరుదైన అతిథి. మునిచరణములను పూజించి, ఈ రాజ సమూహమంతయు తృప్తి పడునట్లు మనము నేడు తగు ఏర్పాట్లు చేయవలెను." ఇట్లు అనుకొని దేవతల ప్రాసాదములను గూడ త్రోసి పుచ్చు సౌధములను కల్పించిరి. వాటిలో అనేక భోగైశ్వర్య సామగ్రులను ఉంచిరి. వాటిని జూచి, దేవతలుగూడ వాటిని పొందుటకై ఉబలాటపడిరి. దాస దాసీలు అవసరములగు వస్తువులను అన్నింటిని ప్రసన్న చిత్తములతో సమకూర్చి, ఎవరేది కోరినను దానిని అందించుటకు సిద్ధముగా నిల్చిరి. స్వర్గములో స్వప్నములోగూడ చూడని సుఖములను సిద్ధులు క్షణములో సమకూర్చిరి. మొదట అయోధ్యావాసులందఱికిని వారివారి అభిరుచులకు తగినట్లు సుందరములును, సుఖదములును ఐన నివాసములను కల్పించిరి. (చౌ॥ 1-4)

దో- బహురి సపరిజన భరత కహుఁ, రిషి అస ఆయసు దీన్హ ।
బిధి బిసమయ దాయకు బిభవ, మునిబర తపబల కీన్హ ॥ 214 ॥

పిమ్మట భరతునకును, అతనికుటుంబసభ్యులకును అదే విధముగా తగు నివాస స్థానములను ఏర్పఱచిరి. ఏలనన భరద్వాజుని ఆజ్ఞ అట్టిది. మునీశ్వరుని తపోబలమునకు బ్రహ్మ గూడ ఆశ్చర్యపడెను. (దో॥ 214)

చౌ- ముని ప్రభాఉ జబ భరత బిలోకా । సబ లఘు లగే లోకపతి లోకా ॥
సుఖ సమాజు నహిం జాఇ బఖానీ । దేఖత బిరతి బిసారహిం గ్యానీ ॥ 1 ॥
ఆసన సయన సుబసన బితానా । బన బాటికా బిహగ మృగ నానా ॥
సురభి ఫూల ఫల అమిఅ సమానా । బిమల జలాసయ బిబిధ బిధానా ॥ 2 ॥

అసన పాన సుచి అమిఅ అమీ సే । దేఖి లోగ సకుచాత జమీ సే ॥
సుర సురభీ సురతరు సబహీ కేం । లఖి అభిలాషు సురేస సచీ కేం ॥ 3 ॥
రితు బసంత బహ త్రిబిధ బయారీ । సబ కహఁ సులభ పదారథ చారీ ॥
స్రక చందన బనితాదిక భోగా । దేఖి హరష బిసమయ బస లోగా ॥ 4 ॥

ముని ప్రభావము చూచిన భరతునకు లోకపాలకుల వైభవములుగూడ అల్పములని పించెను. వర్ణనాతీతమైన ఆ సుఖ సామగ్రిని చూచి, పరమ జ్ఞానులు గూడ తమ వైరాగ్యములను మఱచెదరు. ఆసనములు, పఱుపులు, సుందరవస్త్రములు గుడారములు, వనములు, ఉపవనములు వివిధ పశుపక్ష్యాదులు, సుగంధ పుష్పములు, రుచిగలఫలములు, నిర్మల జలాశయములు, అమృతతుల్యములైన స్వాదిష్టఖాద్యపదార్థములు ఏర్పఱచబడెను. (వాటిని జూచి కనివిని యెఱుగని ఆ సుఖభోగవస్తువులను తాము అనుభవింపవచ్చునో లేదోయని అయోధ్యా వాసులు సంకోచించుచు విరక్తులవలె నిలిచి పోయిరి.) శ్రీరామ వియోగమువలన అయోధ్యావాసులు వ్రత దీక్షలో ఉన్నందున సంయమమును అవలంబించుచుండిరి. వారు ఈ భోగైశ్వర్యములను పొందుటకు విరక్తులవలె సంకోచించు చుండిరి. ప్రతి గృహమున కామధేనువు, కల్పతరువు ఉండెను. వాటిని గాంచి ఇంద్రుడును శచీదేవియు ఆశ పడుదురు. వసంత ఋతువునందువలె శీతలమందసుగంధవాయువులు వీచుచుండెను. చతుర్విధ పురుషార్థఫలములు అచట అందుబాటులో ఉన్నట్లుండెను. స్రక్చందనవనితాది భోగ్య వస్తువులను జూచి జనులందఱును హర్ష విస్మయములకు లోనగుచు ఉండిరి. (చౌ॥ 1-4)

దో- సంపతి చకఈ భరతు చక, ముని ఆయస ఖెలవార ।
తెహి నిసి ఆశ్రమ పింజరాఁ, రాఖే భా భినుసార ॥ 215 ॥

ఈ సంపద ఆడుచక్రవాకము వంటిది. భరతుడు మగచక్రవాకము వంటివాడు. ముని ఆజ్ఞ తన లీలలచే వాటిని ఆడించు చుండెను. ఈ రెండును ఆ రాత్రి ఆశ్రమమనెడి పంజరములో బంధింపబడెను. (ఒకే పంజరములో నున్నను రాత్రివేళ స్త్రీ పురుష చక్రవాకములు కలియనట్లు ప్రలోభ పఱచు విలాసవస్తువుల మధ్యనున్నను భరతుని మనస్సు వాటిచే ఆకర్షితము కాలేదు) ఇంతలో ప్రాతఃకాలమాయెను. (దో॥ 215)

మాసపారాయణము - పందొమ్మిదవ విరామము

చౌ- కీన్హ నిమజ్జను తీరథరాజా । నాఇ మునిహి సిరు సహిత సమాజా ॥
రిషి ఆయసు అసీస సిర రాఖీ । కరి దండవత బినయ బహు భాషీ ॥ 1 ॥
పథ గతి కుసల సాథ సబ లీన్హేం । చలే చిత్రకూటహిం చితు దీన్హేం ॥
రామసఖా కర దీన్హే లాగూ । చలత దేహ ధరి జను అనురాగూ ॥ 2 ॥
నహిం పద త్రాన సీస నహిం ఛాయా । పేము నేము బ్రతు ధరము అమాయా ॥
లఖన రామ సియ పంథ కహానీ । పూఁఛత సఖహి కహత మృదు బానీ ॥ 3 ॥

రామ బాస థల బిటప బిలోకేఀ । ఉర అనురాగ రహత నహిఀ రోకేఀ ॥
దేఖి దసా సుర బరిసహిఀ ఫూలా । భఇ మృదు మహి మగు మంగల మూలా ॥ 4 ॥

ప్రాతఃకాలమున భరతుడు తీర్థరాజమైన ప్రయాగలో త్రివేణీ స్నానములను ఆచరించి, సవినయముగా, సపరివారముగా మునికి నమస్కరించి, ఆయనఆజ్ఞను, ఆశీర్వాదమును పొందెను. పిదప త్రోవలను ఎఱిగిన వారిని, ఇతర జనులను తనతోపాటు వెంటనిడుకొని, భరతుడు చిత్రకూటమున మనస్సును నిలిపి బయలుదేఱెను. సాక్షాత్తు శ్రీరామ ప్రేమయే ఆకృతి దాల్చినదా? అనునట్లు రామసఖుడైనగుహునిచేతిలో చేయివేసి, అతడు నడచుచుండెను. కాళ్లకు పాదరక్షలు లేవు. శిరమునకు ఆచ్ఛాదనముగా ఛత్రములేదు. అతని ప్రేమ, నియమము, వ్రతము, ధర్మము నిష్కపటములైనవి. శ్రీ సీతారాములేవిధముగా సంచరించినదియు తెల్పుమని అతడు నిషాదరాజును కోరెను. అతడు ఆ విషయములను అన్నింటిని భరతునకు మృదుమధురముగా తెల్పుచు నడచుచుండెను. శ్రీరాముడాగిన స్థలములను, అచటి వృక్షములను జూచి భరతుని హృదయములోని ప్రేమ ఆపినను ఆగకయుండెను. భరతుని ఈ స్థితిని జూచి దేవతలు పూలను వర్షించిరి. పృథ్వి కోమలమాయెను. త్రోవలు సుఖప్రదములుగా నుండెను. (చౌ॥ 1-4)

దో- కిఏఀ జాహిఀ ఛాయా జలద, సుఖద బహఇ బర బాత ।
తస మగు భయఉ న రామ కహఀ, జస భా భరతహి జాత ॥ 216 ॥

మేఘములు వారికి నీడనిచ్చెను. వాయువులు హాయినిగొల్పుచుండెను. భరతుని ప్రయాణము శ్రీరాముని ప్రయాణము కంటెను సుఖదాయకముగా నుండెను. (దో॥ 216)

చౌ- జడ చేతన మగ జీవ ఘనేరే । జే చితఏ ప్రభు జిన్హ ప్రభు హేరే ॥
తే సబ భఏ పరమపద జోగూ । భరత దరస మేటా భవ రోగూ ॥ 1 ॥
యహ బడి బాత భరత కఇ నాహీఀ । సుమిరత జినహి రాము మన మాహీఀ ॥
బారక రామ కహత జగ జేఊ । హోత తరన తారన నర తేఊ ॥ 2 ॥
భరతు రామ ప్రియ పుని లఘు భ్రాతా । కస న హోఇ మగు మంగలదాతా ॥
సిద్ధ సాధు మునిబర అస కహహీఀ । భరతహి నిరఖి హరషు హియఀ లహహీఀ ॥ 3 ॥
దేఖి ప్రభాఉ సురేసహి సోచూ । జగు భల భలేహి పోచ కహుఀ పోచూ ॥
గుర సన కహెఉ కరిఅ ప్రభు సోఈ । రామహి భరతహి భేట న హోఈ ॥ 4 ॥

మార్గమున శ్రీరామునిజూచినవి, ఆయనచే జూడబడినవిఐన జడ, చేతన జీవులన్నియును తత్ క్షణమే మోక్షాధికారమును పొందినవి. కాని ఇప్పుడు భరతుని దర్శనముచే అవి జనన మరణ రూపములైన భవరోగములనుండి ముక్తినందినవి. భరతునకిది గొప్ప విషయముగాదు. ఏలనన శ్రీరాముడే స్వయముగా తన మనస్సున భరతుని స్మరించును. "ఈ ప్రపంచములో ఒక్కసారియైనను 'శ్రీరామ' అని స్మరించినచో ఆ వ్యక్తి తాను తరించుటయే గాక ఇతరులను గూడ తరింపజేయును. భరతుడు అయితే శ్రీరామునకు ప్రీతిపాత్రుడు మాత్రమే గాక అతనికి తమ్ముడు గూడ. అట్టి స్థితిలో ఆతనిమార్గము శుభప్రదమేలగాదు?" అని ఈ విధముగా సిద్ధులు, సాధువులు, మునీశ్వరులును

పల్కుచుండిరి. భరతునిజూచి, వారి హృదయములు ఆనందమున ఉప్పొంగుచుండెను. భరతుని ఈ ప్రేమ పారవశ్యములను జూచి (ఈ ప్రేమకు వశమై శ్రీరాముడు తిరిగి అయోధ్యకు మఱలి పోయినచో తమ కార్యము నెఱవేఱదేమోయని) ఇంద్రునకు భయము కలిగెను. ప్రపంచము మంచివారికి మంచిగా చెడ్డ వారికి చెడ్డగా కన్పట్టును. ఇంద్రుడు తమ గురువగు బృహస్పతితో పలికెను. "ప్రభూ! భరతునకు శ్రీరాముని దర్శనమే కలుగకుండ జేయుడు. (చౌ॥ 1-4)

ఇంద్రుని భయము - బృహస్పతి అభయము

దో- రాము సఁకోచీ ప్రేమ బస, భరత సపేమ పయోధి ।
బనీ బాత బెగరన చహతి, కరిఅ జతను ఛలు సోధి ॥ 217 ॥

శ్రీరామచంద్రుడు సౌశీల్యము, ప్రేమ కలవాడు. భరతుడు ప్రేమసముద్రుడు. ఇంత వఱకు ఫలించిన మన ప్రయాస వృథా కావచ్చును. కావున ఏదైననొక కపటోపాయమును ఆలోచింపుడు." (దో॥ 217)

చౌ- బచన సునత సురగురు ముసుకానే । సహసనయన బిను లోచన జానే ॥
మాయాపతి సేవక సన మాయా । కరఇ త ఉలటి పరఇ సురరాయా ॥ 1 ॥
తబ కిఛు కీన్హ రామ రుఖ జానీ । అబ కుచాలి కరి హోఇహి హానీ ॥
సును సురేస రఘునాథ సుభాఊ । నిజ అపరాధ రిసాహిఁ న కాఊ ॥ 2 ॥
జో అపరాధు భగత కర కరఈ । రామ రోష పావక సో జరఈ ॥
లోకహుఁ బేద బిదిత ఇతిహాసా । యహ మహిమా జానహిఁ దురబాసా ॥ 3 ॥
భరత సరిస కో రామ సనేహీ । జగు జప రామ రాము జప జేహీ ॥ 4 ॥

ఇంద్రునిమాటలను విని, దేవగురువైన బృహస్పతి చిఱునవ్వుతో "ఇతడు వేయి కన్నులున్నను గ్రుడ్డివాడే" అని భావించుచు ఇట్లనెను. "దేవేంద్రా! మాయాప్రభువైన శ్రీరామచంద్రుని సేవకుని పైననే మాయోపాయములను పన్నినచో అది పన్నినవానినే దెబ్బతీయును. మొదట నేను శ్రీరాముని సంకల్పానుసారమే చేసితిని. ఇప్పుడు దానికి విరుద్ధముగా ఎట్టి పన్నాగమును పన్నినను హాని జరుగును. ఇంద్రా! రఘునాథుని స్వభావమును వినుము. అతడు తన యెడ అపరాధము చేసిన వారినెవ్వరిని కోపగింపడు. కాని ఆయనభక్తుని యెడ అపరాధము చేసిన వాడు శ్రీరామునిక్రోధాగ్నికి ఆహుతి యగును. వేదములలో ప్రస్తావింపబడిన ఈ విషయము. లోకప్రసిద్ధము. దీనిని దుర్వాసుడు బాగుగా ఎఱుగును. (మహా భక్తుడైన అంబరీషుని యెడ అపరాధమొనర్చి, దుర్వాసుడు అనేకకష్టములపాలయ్యెను ఈ కథ సుప్రసిద్ధము.) లోకములన్నియును శ్రీరామ నామమును జపించును. ఆ శ్రీరాముడు భరతుని నామమును స్మరించును. శ్రీరామునకు భరతునితో సమానమైన ప్రీతిపాత్రుడు ఎవ్వడును లేడు. (చౌ॥ 1-4)

దో- మనహుఁ న ఆనిఅ అమరపతి, రఘుబర భగత అకాజు ।
అజసు లోక పరలోక దుఖ, దిన దిన సోక సమాజు ॥ 218 ॥

కావున ఇంద్రా! రఘుకులశ్రేష్ఠుడైన శ్రీరామచంద్రునిభక్తునకు అహితభావమును ఎప్పుడునూ ఏ రూపముననూ మనస్సునకు రానీయకుము. లేనిచో ఈ లోకములో అపకీర్తి, పరలోకములో దుఃఖము కల్గును. అనుక్షణము శోకము వెంటాడును. (దో॥ 218)

చౌ- సును సురేస ఉపదేసు హమారా । రామహి సేవకు పరమ పిఆరా ॥
మానత సుఖు సేవక సెవకాఈఁ । సేవక బైర బైరు అధికాఈఁ ॥ 1 ॥
జద్యపి సమ నహిఁ రాగ న రోషూ । గహహిఁ న పాప పూను గున దోషూ ॥
కరమ ప్రధాన బిస్వ కరి రాఖా । జో జస కరఇ సో తస ఫలు చాఖా ॥ 2 ॥
తదపి కరహిఁ సమ బిషమ బిహారా । భగత అభగత హృదయ అనుసారా ॥
అగున అలేప అమాన ఏకరస । రాము సగున భఏ భగత పేమ బస ॥ 3 ॥
రామ సదా సేవక రుచి రాఖీ । బేద పురాన సాధు సుర సాఖీ ॥
అస జియఁ జాని తజహు కుటిలాఈ । కరహు భరత పద ప్రీతి సుహాఈ ॥ 4 ॥

దేవేంద్రా! నా ఉపదేశమును వినుము. శ్రీరామునకు తన భక్తుడు అత్యంత ప్రియుడు. తన భక్తులను సేవించిన వారికి అతడు ప్రసన్నుడగును. తన భక్తులకు ప్రతికూలురైన వారిని శత్రువులుగా భావించును. ప్రభువు సమదృష్టి గలవాడు. ఆయనలో రాగద్వేషములుండవు. ఇతరుల పాపపుణ్యములను గాని, గుణదోషములను గాని, ఆయన గ్రహింపడు. విశ్వమునందు జీవుల సుఖదుఖఃములకు కర్మయే ప్రధానకారణము. ఎవరెట్టి కర్మలను ఆచరింతురో వారు వాటికి తగిన ఫలితములను అనుభవించెదరు. ఐనను భక్తులయెడ సమవ్యవహారమును, భక్తులను బాధించువారియెడ విషమవ్యవహారమును జరుపును. (అతడు భక్తులను ప్రేమతో అక్కున చేర్చుకొనును. తన భక్తులను బాధించు వారిని సంహరించి, మోక్షము ప్రసాదించును.) శ్రీరాముడు త్రిగుణాతీతుడు, నిస్సంగుడు, నిరహంకారి, శాశ్వతుడు. ఐనను భక్తుల ప్రేమకు వశుడై సగుణుడుగాగూడ ఒప్పుచుండును. శ్రీరాముడు ఎల్లప్పుడును తన భక్తుల కోరికలను తీర్చుచుండును. వేద పురాణములు, సాధువులు, దేవతలు దీనికి సాక్ష్యముగా నిలుతురు. దీనిని మనస్సులో గ్రహించి, నీ కుటిలత్వమును మానుము. భరతుని చరణములను బాగుగా ప్రేమించుము. (చౌ॥ 1-4)

దో- రామ భగత పరహిత నిరత, పర దుఖ దుఖీ దయాల ।
భగత సిరోమని భరత తేఁ, జని డరపహు సురపాల ॥ 219 ॥

ఇంద్రా! రామభక్తులు నిరంతరము ఇతరులహితమునందే నిరతులైయుందురు. ఇతరులు దుఃఖితులైనప్పుడు వారును దుఃఖితులగుదురు. దయజూపుదురు. భరతుడు భక్త శిరోమణి. కావున అతనిని గూర్చి నీవు భయపడవలదు. (దో॥ 219)

చౌ- సత్యసంధ ప్రభు సుర హితకారీ । భరత రామ ఆయస అనుసారీ ॥
స్వారథ బిబస బికల తుమ్హ హోహూ । భరత దోసు నహిఁ రాఉర మోహూ ॥ 1 ॥
సుని సురబర సురగుర బర బానీ । భా ప్రమోదు మన మిటీ గలానీ ॥
బరషి ప్రసూన హరషి సురరాఊ । లగే సరాహన భరత సుభాఊ ॥ 2 ॥
ఏహి బిధి భరత చలే మగ జాహీఁ । దసా దేఖి ముని సిద్ధ సిహాహీఁ ॥
జబహిఁ రాము కహి లేహిఁ ఉసాసా । ఉమగత పేము మనహుఁ చహు పాసా ॥ 3 ॥
ద్రవహిఁ బచన సుని కులిస పషానా । పురజన పేము న జాఇ బఖానా ॥
బీచ బాస కరి జమునహిఁ ఆఏ । నిరఖి నీరు లోచన జల ఛాఏ ॥ 4 ॥

ప్రభువు సత్యప్రతిజ్ఞుడు. దేవతలకు హితమునుగూర్చువాడు. భరతుడు శ్రీ రామచంద్రుని ఆజ్ఞనే అనుసరించి, నడచువాడు. నీవు నీ స్వార్థమున మునిగి అనవసరముగా కలవరపడుచున్నావు, ఇందు భరతునిదోషమేమియు లేదు. ఇది నీ అజ్ఞానము మాత్రమే.” దేవ గురువైన బృహస్పతి పలికిన హితవచనములను విని, ఇంద్రుని మనస్సు ప్రశాంతత నొందెను. అతని చింత దూరమాయెను. అతడు ప్రసన్న చిత్తుడై, భరతుని స్వభావమును ప్రశంసించుచు పుష్ప వృష్టిని గురిపించెను. భరతుడు దారివెంట భక్తి ప్రపత్తులతో వెళ్లుచుండగా మునులు, సిద్ధులు ఆయనను కొనియాడుచుండిరి. ఆయన నిట్టూర్పులలో గూడ రామ! రామ! అని వినిపించు చుండగా నాలుగుదెసల ప్రేమ పొంగిపొరలుచుండెను. అతని మాటలకు ఱాళ్లు, వజ్రములు గూడ కరిగిపోవుచుండెను. అయోధ్యావాసులకు సీతారాములపై గల ప్రేమ వర్ణింపనలవి కానిది. దారిలో అచ్చటచ్చట బస చేయుచు భరతుడు యమునాతీరమునకు జేరెను. యమునా నదీ జలములను దర్శింపగనే ఆయన కన్నులు చెమర్చెను. (చౌ॥ 1-4)

దో- రఘుబర బరన బిలోకి బర, బారి సమేత సమాజ ।
హోత మగన బారిధి బిరహ, చఢే బిబేక జహాజ ॥ 220 ॥

శ్రీరామవిరహసముద్రములో మునిగిన భరతుడు, అతని పరివారము శ్యామవర్ణ శోభితములైన యమునానదీ జలములను జూచి, ప్రేమ విహ్వలురైరి. పిమ్మట వారు వివేకమనెడి ఓడనెక్కి, శ్రీరామదర్శనమునకై ఉత్సాహితులైరి. (దో॥ 220)

చౌ- జమున తీర తెహి దిన కరి బాసూ । భయఉ సమయ సమ సబహి సుపాసూ ॥
రాతిహిఁ ఘాట ఘాట కీ తరనీ । ఆఈఁ అగనిత జాహిఁ న బరనీ ॥ 1 ॥
ప్రాత పార భఏ ఏకహి ఖేవాఁ । తోషే రామసఖా కీ సేవాఁ ॥
చలే నహాఇ నదిహి సిర నాఈ । సాథ నిషాదనాథ దోఉ భాఈ ॥ 2 ॥
ఆగేఁ మునిబర బాహన ఆఛేఁ । రాజసమాజ జాఇ సబు పాఛేఁ ॥
తెహి పాఛేఁ దోఉ బంధు పయాదేఁ । భూషన బసన బేష సుఠి సాదేఁ ॥ 3 ॥
సేవక సుహృద సచివసుత సాథా । సుమిరత లఖను సీయ రఘునాథా ॥
జహఁ జహఁ రామ బాస బిశ్రామా । తహఁ తహఁ కరహిఁ సప్రేమ ప్రనామా ॥ 4 ॥

ఆ దినమున వారు యమునా తీరమున బసచేసిరి. సమయాను కూలముగా వారికి భోజన, వసతి సౌకర్యములు ఏర్పఱచబడెను. నిషాదరాజుఆజ్ఞచే రాత్రికి రాత్రే అన్ని ఘట్టముల యందును అసంఖ్యాకములైన ఓడలు వచ్చి చేరెను. వాటి శోభలు కన్నులకు మిఱుమిట్లు గొలుపు చుండెను. ఉదయమున ఒకే సారి అందఱును నదిని దాటిరి. రామ సఖుడైన గుహుని సేవలకు ఎల్లరును సంతసించిరి. యమునానదిలో స్నానములనాచరించి, ప్రణమిల్లి నిషాద రాజుతో పాటు సోదరులిద్దఱును బయలుదేఱిరి. ముందుగా అందమైన వాహనములలో వసిష్ఠుడు మున్నగు మునీశ్వరులుండిరి, వారి వెంట రాజ పరివారము ఉండెను, వారి వెంట సోదరులిద్దఱును అతిసామాన్యములైన దుస్తులు ధరించి, నడచుచు పోవుచుండిరి. వారి ననుసరించి, సేవకులు, మిత్రులు, మంత్రికుమారులు శ్రీ సీతారామలక్ష్మణులను స్మరించుచు నడుచుచుండిరి.[1] శ్రీరాముడు విశ్రమించిన ప్రదేశములకు భక్తితో ప్రణమిల్లు చుండిరి. (చౌ॥ 1-4)

దో- మగబాసీ నర నారి సుని, ధామ కామ తజి ధాఇ ।
దేఖి సరూప సనేహ సబ, ముదిత జనమ ఫలు పాఇ ॥ 221 ॥

మార్గముల ప్రక్కన గల గ్రామవాసులు వారి రాకను విని, వెంటనే తమ పనులనన్నింటిని మానుకొని వచ్చి, వారి (భరతాదుల) స్వరూపములను, ప్రేమను చూచి, తమ జన్మలు సఫలములైనవని భావించుచుండిరి. (దో॥ 221)

చౌ- కహహిఁ సపేమ ఏక ఏక పాహీఁ । రాము లఖను సఖి హోహిఁ కి నాహీఁ ॥
బయ బపు బరన రూపు సోఇ ఆలీ । సీలు సనేహు సరిస సమ చాలీ ॥ 1 ॥
బేషు న సో సఖి సీయ న సంగా । ఆగేఁ అనీ చలీ చతురంగా ॥
నహిఁ ప్రసన్న ముఖ మానస ఖేదా । సఖి సందేహు హోఇ ఏహిఁ భేదా ॥ 2 ॥
తాసు తరక తియగన మన మానీ । కహహిఁ సకల తెహి సమ న సయానీ ॥
తెహి సరాహి బానీ ఫురి పూజీ । బోలీ మధుర బచన తియ దూజీ ॥ 3 ॥
కహి సపేమ సబ కథాప్రసంగూ । జెహి బిధి రామరాజ రస భంగూ ॥
భరతహి బహురి సరాహన లాగీ । సీల సనేహ సుభాయ సుభాగీ ॥ 4 ॥

---

1) శ్రీరఘురామ! చారుతులసీదళదామ! శమక్షమాది శృం
గారగుణాభిరామ! త్రిజగన్నుతశౌర్య రమాలలామ! దు
ర్వారకబంధ రాక్షసవిరామ! జగజ్జన కల్మషార్ణవో
త్తారకనామ! భద్రగిరి దాశరథీ! కరుణాపయోనిధీ! (1)
రాముడు, ఘోర పాతక విరాముడు, సద్గుణకల్పవల్లికా
రాముడు, షడ్వికార జయరాముడు, సాధుజనావనవ్రతో
ద్దాముడు, రాముడే పరమ దైవము మాకని నీయడుంగు కెం
దామరలే భజించెదను దాశరథీ! కరుణాపయోనిధీ! (2)

భరత శత్రుఘ్నులనుజూచి స్త్రీలు ప్రేమపూర్వకముగా తమలోతాము ఇట్లనుకొనుచుండిరి. "చెలీ! వీరు రామలక్ష్మణులా? కాదు. కాని వీరి వయస్సులు శరీర వర్ణములు, రూపములు ఆ విధముగనే యున్నవి. వీరి శీల స్నేహములు గూడ అట్లే యున్నవి. వీరి నడకలుగూడ ఆ తీరుననే యున్నవి. కాని వీరి వేషములట్లు లేవు. వీరు మునుల వలె వల్కలధారులై లేరు. సీతాదేవియు తోడుగా లేదు. "వీరి ముందు చతురంగబలములు నడచుచున్నవి. వీరి ముఖములు ప్రసన్నములుగా లేవు. మనస్సులలో విచారమున్నది. ఈ వ్యత్యాసములవలన సందేహములు కలుగుచున్నవి." వీరి సహేతుకములైన సంభాషణలు తదితర స్త్రీలకును నిజమనిపించెను. వారు ఒక వనితతో ఇట్లనిరి. "నీ వంటి బుద్ధిమంతురాలు ఎవ్వరును లేరు." ఆమెను పొగడుచు, 'నీ మాటలు నిజము' అని పల్కుచు ఆమెతో మధురవచనములను నుడివిరి. శ్రీరాముని రాజ్యపట్టాభిషేకము భంగమైన రీతిని, దానికి సంబంధించిన పూర్తివృత్తాంతమును వారు సంభాషించు కొనుచు, భరతుని స్నేహశీలములను, సౌభాగ్యమును ప్రశంసించిరి.

(చౌ॥ 1-4)

దో- చలత పయాదేఁ ఖాత ఫల, పితా దీన్హ తజి రాజు ।
జాత మనావన రఘుబరహి, భరత సరిస కో ఆజు ॥ 222 ॥

చూడుము. తండ్రిగారు ఇచ్చిన రాజ్యమునుగూడ వదలిపెట్టి వీరు కందమూలములను భుజించుచు కాలినడకన వచ్చుచున్నారు. 'మఱల అయోధ్యకు రమ్మ' అని శ్రీరాముని వేడుకొనుటకు భరతుడు ఏతెంచుచున్నాడు. ఇట్టి భరతునకు సాటిరాగలవారెవ్వరు? (దో॥ 222)

చౌ- భాయప భగతి భరత ఆచరనూ । కహత సునత దుఖ దూషన హరనూ ॥
జో కిఛు కహబ థోర సఖి సోఈ । రామ బంధు అస కాహె న హోఈ ॥ 1 ॥
హమ సబ సానుజ భరతహి దేఖేఁ । భఇన్హ ధన్య జుబతీ జన లేఖేఁ ॥
సుని గున దేఖి దసా పఛితాహీఁ । కైకఇ జనని జోగు సుతు నాహీఁ ॥ 2 ॥
కొఉ కహ దూషను రానిహి నాహిన । బిధి సబు కీన్హ హమహి జో దాహిన ॥
కహఁ హమ లోక బేద బిధి హీనీ । లఘు తియ కుల కరతూతి మలీనీ ॥ 3 ॥
బసహిఁ కుదేస కుగాఁవ కుబామా । కహఁ యహ దరసు పున్య పరినామా ॥
అస అనందు అచిరిజు ప్రతి గ్రామా । జను మరుభూమి కలపతరు జామా ॥ 4 ॥

భరతునిభ్రాతృభావము, అతని భక్తిఆచరణలను కీర్తించుటవలన, వినుటవలన దుఃఖములు, దోషములు అంతరించును. చెల్లీ! ఈ విషయమున ఎంత చెప్పినను తక్కువయే. అతడు శ్రీరామచంద్రుని సోదరుడుగదా! ఇట్టి మహత్త్వసంపన్నుడగుటలో ఆశ్చర్యమేమున్నది? తమ్మునితోగూడియున్న భరతునిజూచి మనమందఱము ధన్యురాండ్రమైతిమి. భరతుని సద్గుణములను విని, అతని ప్రస్తుత స్థితిని జూచి, స్త్రీలు విచారపడుచు 'కైకేయి వంటి కుటిల మహిళ కడుపున పుట్టవలసినవాడు కాడితడు" అని యనుచుండిరి. మఱొక వనిత "ఇందులో రాణి దోషము లేదు. ఇది విధాతకల్పితము. ఒక విధముగా ఇట్లు జరుగుట మనఅదృష్టము. లేనిచో లోకమునకును, వేద విధులకును కులగౌరవములకును నిమ్నస్థితిలోనుండి, కుగ్రామములలో నివసించుచున్న మనకు ఈ మహాపుణ్యపురుషుల దర్శనము

ఎట్లు లభించును?'' అని పలికెను. పల్లె సీమలకు వారి ఆగమనము మఱుభూములలో కల్పవృక్షము వెలసినట్లుండెను. ఇందువలన ప్రతిపల్లెయందును ఆశ్చర్యానందములు వెల్లి విరియుచుండెను. (చౌ॥ 1-4)

దో- భరత దరసు దేఖత ఖులెఉ, మగ లోగన్హ కర భాగు।
జను సింఘులబాసిన్హ భయఉ, బిధి బస సులభ ప్రయాగు ॥ 223 ॥

సింహళద్వీపవాసులకు దైవయోగముచే తీర్థరాజమైన ప్రయాగయే నడచివచ్చి దర్శనమిచ్చినట్లు దారిప్రక్కనగల పల్లెప్రజలకు పుణ్యపురుషుడైన భరతుడు స్వయముగా దర్శనమిచ్చుటచే వారు తమ భాగ్యములు పండినట్లు మురిసిపోయిరి. (దో॥ 223)

చౌ- నిజ గున సహిత రామ గున గాథా । సునత జాహిఁ సుమిరత రఘునాథా ॥
తీరథ ముని ఆశ్రమ సురధామా । నిరఖి నిమజ్జహిఁ కరహిఁ ప్రనామా ॥ 1 ॥
మనహీఁ మన మాగహిఁ బరు ఏహూ । సీయ రామ పద పదుమ సనేహూ ॥
మిలహిఁ కిరాత కోల బనబాసీ । బైఖానస బటు జతీ ఉదాసీ ॥ 2 ॥
కరి ప్రనాము పూఁఛహిఁ జెహి తేహీ । కెహి బన లఖను రాము బైదేహీ ॥
తే ప్రభు సమాచార సబ కహహీఁ । భరతహి దేఖి జనమ ఫలు లహహీఁ ॥ 3 ॥
జే జన కహహిఁ కుసల హమ దేఖే । తే ప్రియ రామ లఖన సమ లేఖే ॥
ఏహి బిధి బూఝత సబహి సుబానీ । సునత రామ బనబాస కహానీ ॥ 4 ॥

తన గుణములతోపాటు శ్రీరామచంద్రునిగుణప్రశంసలను వినుచు శ్రీరఘునాథుని స్మరించుచు భరతుడు ముందునకు సాగిపోవుచుండెను. అతడు తీర్థములలో స్నానములాడుచు, ఋష్యాశ్రమములను, దైవమందిరములను దర్శించుచు వినమ్రుడై ప్రణమిల్లుచుండెను. శ్రీరామచంద్రుని చరణకమలములపై నిరంతరము తనభక్తి చెక్కుచెదరకుండునట్లు వరమును ప్రసాదింపుమని భరతుడు ప్రార్థించు చుండెను. దారిలో ఆయనను కోలులు, కిరాతులు మున్నగు వనవాసులును, వానప్రస్థులును సన్న్యాసులును, బ్రహ్మచారులును, విరాగులును కలిసికొనుచుండిరి. వారికి ప్రణమిల్లి, శ్రీ సీతారామలక్ష్మణులు ఏవనములో ఉన్నారు? అని అడుగుచుండెను. వారు ప్రభువుల సమాచారములను తెలుపుచుండిరి. భరతుని దర్శనముచే జన్మసాఫల్యములను పొందుచుండిరి. 'సీతారామలక్ష్మణులను క్షేమముగా దర్శించినాము' అని తెలిపిన వారిని భరతుడు రామలక్ష్మణులతో సమానులుగా భావించు చుండెను. ఈ విధముగా శ్రీరాముని వనవాస విశేషములను గూర్చి వినుచు భరతాదులు ముందునకు సాగుచుండిరి. (చౌ॥ 1-4)

దో- తెహి బాసర బసి ప్రాతహీఁ, చలే సుమిరి రఘునాథ।
రామ దరస కీ లాలసా, భరత సరిస సబ సాథ ॥ 224 ॥

ఆనాడు అక్కడ ఆగి, మఱునాటి ఉదయముననే రాముని స్మరించుచు వారు బయలుదేఱిరి. భరతునివెంటనున్న వారందఱును అతనివలెనే శ్రీరామ దర్శనోత్సుకులై యుండిరి. (దో॥ 224)

చౌ- మంగల సగున హోహిఁ సబ కాహూ । ఫరకహిఁ సుఖద బిలోచన బాహూ ॥
భరతహి సహిత సమాజ ఉఛాహూ । మిలిహహిఁ రాము మిటిహి దుఖ దాహూ ॥ 1 ॥
కరత మనోరథ జస జియఁ జాకే । జాహిఁ సనేహ సురాఁ సబ ఛాకే ॥
సిథిల అంగ పగ మగ డగి డోలహిఁ । బిహబల బచన పేమ బస బోలహిఁ ॥ 2 ॥
రామసఖాఁ తెహి సమయ దెఖావా । సైల సిరోమని సహజ సుహావా ॥
జాసు సమీప సరిత పయ తీరా । సీయ సమేత బసహిఁ దౌఉ బీరా ॥ 3 ॥
దేఖి కరహిఁ సబ దండ ప్రనామా । కహి జయ జానకి జీవన రామా ॥
ప్రేమ మగన అస రాజసమాజూ । జను ఫిరి అవధ చలే రఘురాజూ ॥ 4 ॥

అందఱికిని శుభ శకునములు కనబడెను. పురుషులకు, స్త్రీలకు క్రమముగా కుడి, ఎడమ నేత్రములు, భుజములు అదరినవి. భరతుడు, అతనిపరివారము 'శ్రీరాముని దర్శనము అగును, మన దుఃఖదాహము తీరును' అని భావించిరి. హృదయములోని భావములకు అనుగుణముగనే కోరికలు కలుగు చుండును. అందఱును స్నేహ మదిరామత్తులైయుండిరి. వారి తనువులు ప్రేమ విహ్వలములై యుండెను. కాళ్ళు తడబడుచుండెను. మాటలు అస్పష్టములై యుండెను. అదే సమయమున రామసఖుడైన నిషాదరాజు సహజసుందరమై, పర్వత శిరోమణియైన 'కామదగిరి'ని వారికి చూపించెను. 'దానికి సమీపముననే పయస్విని నదీతీరమున సీతాలక్ష్మణులతో గూడి శ్రీరాముడు నివసించుచున్నాడు' అని తెలిపెను. ఆ పర్వతమును చూడగానే అందఱును జానకీజీవనశ్రీరామప్రభువునకు జయము' అనుచు సాష్టాంగదండ ప్రణామములను ఆచరించిరి. అప్పుడు వారు 'శ్రీ రఘునాథుడు అయోధ్యకు తిరిగి వచ్చినంతగా' ఆనందించిరి. (చౌ॥ 1-4)

దో- భరత ప్రేము తెహి సమయ జస, తస కహి సకఇ న సేషు ।
కబిహి అగమ జిమి బ్రహ్మసుఖు, అహ మమ మలిన జనేషు ॥ 225 ॥

ఆ సమయమున భరతుడు పొందిన భక్తిపారవశ్యములను ఆ ఆదిశేషుడుగూడ వర్ణింప జాలడు. అహంకార మమకారములతో మలిన హృదయులైన వారికి బ్రహ్మానందముఅగమ్యమైనట్లు కవులకు భరతుని ప్రేమ పారవశ్యస్థితిని వర్ణించుట అసాధ్యము. (దో॥ 225)

చౌ- సకల సనేహ సిథిల రఘుబర కేఁ । గఏ కోస దుఇ దినకర ఢరకేఁ ॥
జలు థలు దేఖి బసే నిసి బీతేఁ । కీన్హ గవన రఘునాథ పిరీతేఁ ॥ 1 ॥
ఉహాఁ రాము రజనీ అవసేషా । జాగే సీయఁ సపన అస దేఖా ॥
సహిత సమాజ భరత జను ఆఏ । నాథ బియోగ తాప తన తాఏ ॥ 2 ॥
సకల మలిన మన దీన దుఖారీ । దేఖీఁ సాసు ఆన అనుహారీ ॥
సుని సియ సపన భరే జల లోచన । భఏ సోచబస సోచ బిమోచన ॥ 3 ॥
లఖన సపన యహ నీక న హోఈ । కఠిన కుచాహ సునాఇహి కోఈ ॥
అస కహి బంధు సమేత నహానే । పూజి పురారి సాధు సనమానే ॥ 4 ॥

శ్రీరామ భక్తి పారవశ్యములతో విహ్వాలులై యున్నందున ఆ దినమంతయును అందఱును రెండు(క్రోసులదూరముమా(త్రమే నడువ గలిగిరి. ఇంతలో సూర్యుడు అస్తమించెను. జలస్థల వసతులను జూచి, ఆ రా(త్రి అచటనే (నిరాహారముగా) బసచేసిరి. (ప్రాతఃకాలమున రామభక్తుడైన భరతుడు ముందుగా (ప్రయాణము సాగించెను. అక్కడ శ్రీరామచం(ద్రుడు వేకువ జాముననే మేల్కొనెను. సపరివారముగా భరతుడు వచ్చినట్లు కలగన్న సీతాదేవి తనస్వప్నమును శ్రీరామునకు వివరించుచుండెను. "(ప్రభువు యొక్క వియోగాగ్నిలో భరతునితనువు తప్తమైనది. అతని అనుయాయులందఱును దైన్యదుఃఖములతో విచార(గస్తులై యుండిరి. అత్తగార్ల స్వరూపములు పూర్తిగా మాఱిపోయినవి." సీతాదేవి స్వప్న వృత్తాంతమును విని, శ్రీరాముని కన్నులలో నీరునిండెను. అందఱిని శోకమునుండి విముక్తులను జేయు (ప్రభువే శోకమగ్నుడాయెను. శ్రీరాముడు "ఈ స్వప్నము మంచిది గాదు. ఏదో అశుభవార్తను వినబోవుచున్నాము" అని పలికి, తమ్మునితోపాటు స్నానమాచరించి, మహాదేవుని పూజించి, సాధువులను సమ్మానించెను. (చౌ॥ 1-4)

ఛం- సనమాని సుర ముని బంది బైఠే ఉతర దిసి దేఖత భఏ।
నభ ధూరి ఖగ మృగ భూరి భాగే బికల (ప్రభు ఆ(శమ గఏ॥
తులసీ ఉఠే అవలోకి కారను కాహ చిత సచకిత రహే।
సబ సమాచార కిరాత కోలన్హి ఆఇ తెహి అవసర కహే॥

దేవతలను పూజించి, మునులకు వందనములొనర్చి, శ్రీరామచం(ద్రుడు ఆసీనుడై ఉత్తర దిశకు చూడసాగెను. ఆకాశము ధూళి ధూసరితమై యుండెను పశుపక్ష్యాదులు వ్యాకులపాటుతో పరుగెత్తుకొని ఆ(శమమువైపునకు వచ్చుట చూచెను. శ్రీరాముడు లేచి నిలబడి 'దీనికి కారణము ఏమైయుండును?' అని ఆలోచింపసాగెను. మనస్సు ఆశ్చర్యచకితమగుచుండగా, కోలులు, కిరాతులు భరతుని ఆగమన సమాచారమును పూర్తిగా దెలిపిరి- అని తులసీదాసు పలుకుచున్నాడు. (ఛం)

భరతుడు చి(త్రకూటమును చేరుట

సో- సునత సుమంగల బైన, మన (ప్రమోద తన పులక భర।
సరద సరోరుహ నైన, తులసీ భరే సనేహ జల॥ 226॥

ఆహ్లాదకరములైన మంగళవచనములను వినగానే శ్రీరాముని మనస్సు సంతసించెను, తనువు పులకరించెను. ఆయన యొక్క కమలములవంటి కన్నులలో నీరునిండెను- అని తులసీదాసు నుడువుచున్నాడు. (సో॥ 226)

చౌ- బహురి సోచబస భే సియరవనూ। కారన కవన భరత ఆగవనూ॥
ఏక ఆఇ అస కహా బహోరీ। సేన సంగ చతురంగ న థోరీ॥ 1॥
సో సుని రామహి భా అతి సోచూ। ఇత పితు బచ ఇత బంధు సకోచూ॥
భరత సుభాఉ సముఝి మన మాహీం। (ప్రభు చిత హిత థితి పావత నాహీం॥ 2॥

సమాధాన తబ భా యహ జానే । భరతు కహే మహుఁ సాధు సయానే ॥
లఖన లఖేఉ ప్రభు హృదయఁ ఖభారూ । కహత సమయ సమ నీతి బిచారూ ॥ 3 ॥
బిను పూఛేఁ కఛు కహఉఁ గొసాఈఁ । సేవకు సమయఁ న ఢీఠ ఢిఠాఈఁ ॥
తుమ్హ సర్బగ్య సిరోమని స్వామీ । ఆపని సముఝి కహఉఁ అనుగామీ ॥ 4 ॥

"భరతునిరాకకు కారణమేమి?" శ్రీరాముడు ఆలోచనలో మునిగెను. మఱియొకరువచ్చి, "ఆయనవెంట చతురంగబలములు గూడ ఉన్నవి" అని తెలిపిరి. ఇది వినగానే శ్రీరాముడు మిక్కిలి విచారపడెను. ఒకవైపు తండ్రియాజ్ఞ, మఱియొకవైపు సోదరునియెడ ప్రేమ. భరతుని స్వభావమును బాగుగాఎఱిగిన శ్రీరామచంద్రునిమనస్సునకు నిలకడ చిక్కలేదు. (భరతుని స్వభావమును, అతనికి తనపైగల భక్తి విశ్వాసములను పూర్తిగా తెలిసినవాడు గావున ఒక వేళ భరతుడు తండ్రిగారి ఆజ్ఞను త్రోసి రాజని రాజ్యమును చేపట్టక పోయినచో ఏమి చేయవలెను? అని ప్రభువు ఆలోచింపసాగెను) 'భరతుడు సాధుస్వభావుడు, బుద్ధిమంతుడు, నామాట మీఱడు' అని ఆలోచించి, మనస్సును కుదుటబఱచుకొనెను. అప్పుడు లక్ష్మణుడు ప్రభుహృదయము క్షోభపడుచుండుట చూచి, సమయానుకూలముగా, నీతియుక్తముగా ఇట్లు పలికెను. "స్వామీ! మీరు అడుగకయున్నను నేనొక విషయమును చెప్పెదను. సేవకుడు సాహసించి పలికినచో హద్దుమీఱినట్లు అగునేమో? ఐనను సందర్భమును అనుసరించి దృఢముగా నుడువుచున్నాను. నాచొరవను మన్నింపగలరు. ప్రభూ! మీరు సర్వజ్ఞులు. ఐనను నేను నా మనసులోని మాటను తెల్పుచున్నాను. (చౌ॥ 1-4)

దో- నాథ సుహృద సుఠి సరల చిత, సీల సనేహ నిధాన ।
సబ పర ప్రీతి ప్రతీతి జియఁ, జానిఅ ఆపు సమాన ॥ 227 ॥

ప్రభూ! మీరు అవ్యాజకరుణామయులు. సరళస్వభావులు. స్నేహసౌశీల్యసముద్రులు. మీరు అందఱిని సమానముగా ప్రేమించెదరు, విశ్వసించెదరు. అందఱును మీ వలెనే యుందురని భావించెదరు. (దో॥ 227)

చౌ- బిషఈ జీవ పాఇ ప్రభుతాఈ । మూఢ మోహ బస హోహిఁ జనాఈ ॥
భరతు నీతి రత సాధు సుజానా । ప్రభు పద ప్రేము సకల జగు జానా ॥ 1 ॥
తేఊ ఆజు రామ పదు పాఈ । చలే ధరమ మరజాద మెటాఈ ॥
కుటిల కుబంధు కుఅవసరు తాకీ । జాని రామ బనబాస ఏకాకీ ॥ 2 ॥
కరి కుమంత్రు మన సాజి సమాజూ । ఆఏ కరై అకంటక రాజూ ॥
కోటి ప్రకార కలపి కుటిలాఈ । ఆఏ దల బటోరి దోఉ భాఈ ॥ 3 ॥
జౌఁ జియఁ హోతి న కపట కుచాలీ । కెహి సోహాతి రథ బాజి గజాలీ ॥
భరతహి దోసు దేఇ కో జాఏఁ । జగ బౌరాఇ రాజపదు పాఏఁ ॥ 4 ॥

కాని మూఢులు, విషయలోలురైనవారు రాజ్యాధికారమును పొందినచో వారు మోహపరవశులగుదురు. అప్పుడు వారినిజస్వరూపములు బయటపడుచుండును. భరతుడు నీతి పరాయణుడు, సాధువు, సమర్థుడు, మీపై

అమితప్రేమగలవాడు. ఇది లోకవిదితము. కాని నేడు ఆ భరతుడే మీ రాజ్యాధికారమును పొంది, ధర్మ మార్గమును వీడి, వచ్చుచున్నాడు. కుటిలుడైన భరతుడు ఈ సమయమును ఎన్నుకొనినాడు. మీరు వనవాసములో ఒంటరిగా ఉన్నారు. అతడు దుర్బుద్ధితో తనసైన్యమును వెంటబెట్టుకొని రాజ్యమును నిష్కంటక మొనర్చుకొనుటకై వచ్చుచున్నాడు. ఈ సోదరులు పెక్కు కుటిలోపాయములను పన్ని, సేనలను సమీకరించుకొని వచ్చుచున్నారు. వారిలో ఎట్టి దురుద్దేశ్యములు లేనిచో రథములను, ఏనుగులను, గుఱ్ఱములను కాల్బలములను వెంటదీసికొని రావలసిన పనియేమి? భరతుని నిందించి లాభమేమి? జగత్తులో రాజ్యాధికారము ఎట్టివారినైనను మదోన్మత్తులనుగా జేయును. (చౌ॥ 1-4)

దో- ససి గుర తియ గామీ నఘుషు, చడేఉ భూమిసుర జాన ।
లోక బేద తేఁ బిముఖ భా, అధమ న బేన సమాన ॥ 228 ॥

చంద్రుడు గురుపత్నిగామియయ్యెను. నహుషుడు మహర్షులచే బ్రహ్మరథమును మోయించుకొనెను. లోకమునకును వేదములకును విరుద్ధముగా ప్రవర్తించిన వేనరాజువంటి అధముడు లోకములో ఎవ్వడును ఉండడు. (దో॥ 228)

చౌ- సహసబాహు సురనాథు త్రిసంకూ । కెహి న రాజమద దీన్హ కలంకూ ॥
భరత కీన్హ యహ ఉచిత ఉపాఊ । రిపు రిన రంచ న రాఖబ కాఊ ॥ 1 ॥
ఏక కీన్హి నహిఁ భరత భలాఈ । నిదరే రాము జాని అసహాఈ ॥
సముఝి పరిహి సోఉ ఆజు బిసేషీ । సమర సరోష రామ ముఖు పేఖీ ॥ 2 ॥
ఎతనా కహత నీతి రస భూలా । రన రస బిటపు పులక మిస ఫూలా ॥
ప్రభు పద బంది సీస రజ రాఖీ । బోలే సత్య సహజ బలు భాషీ ॥ 3 ॥
అనుచిత నాథ న మానబ మోరా । భరత హమహి ఉపచార న థోరా ॥
కహఁ లగి సహిఅ రహిఅ మను మారేఁ । నాథ సాథ ధను హాథ హమారేఁ ॥ 4 ॥

సహస్రబాహువు, ఇంద్రుడు, త్రిశంకుడు మొదలగు వారినందఱిని రాజ్యాధికారమదము కళంకితులనుగా జేసెను. శత్రుశేషమును, ఋణశేషమును ఏమాత్రమూ మిగులనీయరాదని భరతుడీయుపాయమును పన్నియుండవచ్చును. కాని మీకు సహాయపడువారు ఎవ్వరును లేరని తలచియే కాబోలు నిరాదరముతో ఈ పనికి పూనుకొనుట భరతునివంటివానికి ఎంతమాత్రమూ తగదు. నేడు సమరములో మీరోషపరాక్రమములను రుచిచూచి అతడు తన తప్పును తెలిసికొనగలడు.'' -ఈ విధముగా పలికి, లక్ష్మణుడు ఔచిత్యమును మఱచెను. అతనివీరరసవృక్షము వెంటనే పుష్పించెను. ప్రభుచరణములకు ప్రణమిల్లి, ఆయన పాదధూళిని శిరమున దాల్చి, అతడు తన సహజమైన ఆవేశముతో పలికెను. "స్వామీ! నేను చెప్పెడి విషయమును అనుచితమని భావింపవలదు. భరతునివలన మనకు తక్కువ హాని జరుగలేదు. ఈ దుష్కృత్యములను మనమెంతవఱకు సహింప గలము? ప్రభువు నా సమీపముననే ఉన్నప్పుడు, ధనుస్సు చేతిలో ఉన్నప్పుడు నా మనస్సు ఎట్లు ఓర్చుకొనును? (చౌ॥ 1-4)

దో- ఛత్రి జాతి రఘుకుల జనము, రామ అనుగ జగు జాన।
లాతహుఁ మారేఁ చఢతి సిర, నీచ కొ ధూరి సమాన ॥ 229 ॥

నేను క్షత్రియుడను, రఘువంశమున జన్మించినవాడను. శ్రీరాముని అనుసరించు సేవకుడను. ఇది లోకవిదితము. ధూళికంటెను నీచమైనదేది? కాని అదికూడ కాలితో తన్నినచో పైకిలేచి శిరముపై వ్రాలును.
(దో॥ 229)

చౌ- ఉఠి కర జోరి రజాయసు మాగా। మనహుఁ బీర రస సోవత జాగా॥
బాఁధి జటా సిర కసి కటి భాథా। సాజి సరాసను సాయకు హాథా॥ 1 ॥
ఆజు రామ సేవక జసు లేఊఁ। భరతహి సమర సిఖావన దేఊఁ॥
రామ నిరాదర కర ఫలు పాఈ। సోవహుఁ సమర సేజ దొఉ భాఈ॥ 2 ॥
ఆఇ బనా భల సకల సమాజూ। ప్రగట కరఉఁ రిస పాఛిల ఆజూ॥
జిమి కరి నికర దలఇ మృగరాజూ। లేఇ లపేటి లవా జిమి బాజూ॥ 3 ॥
తైసెహిఁ భరతహి సేన సమేతా। సానుజ నిదరి నిపాతఉఁ ఖేతా॥
జౌఁ సహాయ కర సంకరు ఆఈ। తౌ మారఉఁ రన రామ దొహాఈ॥ 4 ॥

ఈ విధముగా పలికి, లక్ష్మణుడు నిలబడి అంజలిఘటించి, భరతుని ఎదుర్కొనుటకై ఆజ్ఞను ఇమ్మని ప్రార్థించెను. నిద్రించిన వీరరసము మేల్కొనినదా? అన్నట్లు అతడుండెను. శిరస్సున జడలను కొప్పుగా జేసికొని, నడుమునకు తూణీరమును కట్టుకొని, చేతులలో ధనుర్బాణములను ధరించి, ఇట్లనెను. "నేడు నేను శ్రీరామునిసేవకుడను - అను కీర్తిని పొందెదను. భరతునకు గుణపాఠమును నేర్పెదను. శ్రీరాముని అవమానించిన నేరమునకు భరత శత్రుఘ్నులు ఇద్దఱును రణరంగమున భూశయ్యపై పరుండెదరు. పరివారములన్నియు ఒకేసారి వచ్చుట మంచిదే ఐనది. నాలోదాగియున్న క్రోధమును నేడు ప్రకటించెదను. సింహము గజయూధములను చీల్చి చెండాడినట్లు, డేగ తన గోళ్లతో పిట్టలను పట్టినట్లు, భరతుని ఆయన సేనలతో సహా, సోదరునితో గూడ యుద్ధభూమిలో పరాజితులను గావించెదను. శ్రీరామునిపై ప్రమాణముచేసి చెప్పుచున్నాను. శంకరుడే అతనికి సహాయపడినను రణభూమిలో భరతుని మట్టి కఱపించెదను. (చౌ॥ 1-4)

దో- అతి సరోష మాఖే లఖను, లఖి సుని సపథ ప్రవాన।
సభయ లోక సబ లోకపతి, చాహత భభరి భగాన ॥ 230 ॥

లక్ష్మణుడు క్రోధాగ్నితో మండి పడుటను జూచి, అతడు చేసిన ప్రతిజ్ఞను విని లోకములు కంపించెను. లోకపాలకులు తమలోకములను వీడి భయముతో పాఱిపోవుచుండిరి. (దో॥ 230)

చౌ- జగు భయ మగన గగన భఇ బానీ। లఖన బాహుబలు బిపుల బఖానీ॥
తాత ప్రతాప ప్రభాఉ తుమ్హారా। కో కహి సకఇ కొ జాననిహారా॥ 1 ॥

అనుచిత ఉచిత కాజు కిఛు హోఈ । సముఝి కరిఅ భల కహ సబు కోఈ ॥
సహసా కరి పాఛేఁ పఛితాహీఁ । కహహిఁ బేద బుధ తే బుధ నాహీఁ ॥ 2 ॥
సుని సుర బచన లఖన సకుచానే । రామ సీయఁ సాదర సనమానే ॥
కహీ తాత తుమ్హ నీతి సుహాఈ । సబ తేఁ కఠిన రాజమదు భాఈ ॥ 3 ॥
జో అచవఁత నృప మాతహిఁ తేఈ । నాహిన సాధుసభా జెహిఁ సేఈ ॥
సునహు లఖన భల భరత సరీసా । బిధి ప్రపంచ మహఁ సునా న దీసా ॥ 4 ॥

జగత్తంతయు భయముతో గడగడవణకెను. అప్పుడు లక్ష్మణుని అపార బాహుబలమును ప్రశంసించుచు ఆకాశవాణిపలికెను. “నాయనా! నీ ప్రతాపప్రభావములను ప్రశంసించుటకు ఎవరికి సాధ్యము? నీబలసామర్థ్యములను ఎవరెఱుంగగలరు? కాని ఏకార్యమునైనను ఉచితానుచితములను బాగుగా పరిశీలించి చేయవలెను. అపుడందఱును మెచ్చుకొందురు. అనాలోచితముగా తొందరపాటుతో ఏదైననొక పనిచేసి, తరువాత పశ్చాత్తాపపడుట బుద్ధిమంతుల లక్షణముకాదని వేదములు, బుధులు నొక్కిపల్కుచున్నారు. “ఈ దివ్య వచనములను విని, లక్ష్మణుడు పునరాలోచనలో పడెను. శ్రీరాముడును సీతాదేవియు ప్రేమాదరములతో ఇట్లు పలికిరి. “నాయనా! నీవు పల్కినది లోకసహజమే. రాజ్యమదము ఎవ్వరినైనను ఉన్మత్తులనుగా జేయును. సాధుపుంగవులను సేవింపనివారు రాజ్యాధికారమదిరచే ఉన్మత్తులయ్యెదరు. కాని! లక్ష్మణా! వినుము. బ్రహ్మ సృష్టిలో ఇంతవఱకును భరతునివంటి ఉత్తముని కని,విని, ఎఱుగము. (చౌ॥ 1-4)

దో- భరతహి హోఇ న రాజమదు, బిధి హరి హర పద పాఇ।
కబహుఁ కి కాఁజీ సీకరని, ఛీరసింధు బినసాఇ ॥ 231 ॥

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులపదవులు లభించినను భరతుడు రాజ్యమదమునకు లోనుకాడు. ఇంక అయోధ్యరాజ్యాధికారము అనగా ఎంత? అనగా పుల్లనిగంజిబొట్లు కొన్నింటిని చిలకరించినంత మాత్రమున పాల సముద్రము విఱిగి పోవునా? (దో॥ 231)

చౌ- తిమిరు తరున తరనిహి మకు గిలఈ । గగను మగన మకు మేఘహిఁ మిలఈ ॥
గోపద జల బూడహిఁ ఘటజోనీ । సహజ ఛమా బరు ఛాడై ఛోనీ ॥ 1 ॥
మసక ఫూఁక మకు మేరు ఉడాఈ । హోఇ న నృపమదు భరతహి భాఈ ॥
లఖన తుమ్హార సపథ పితు ఆనా । సుచి సుబంధు నహిఁ భరత సమానా ॥ 2 ॥
సగును ఖీరు అవగున జలు తాతా । మిలఇ రచఇ పరపంచు బిధాతా ॥
భరతు హంస రబిబంస తడాగా । జనమి కీన్హ గున దోష బిభాగా ॥ 3 ॥
గహి గున పయ తజి అవగున బారీ । నిజ జస జగత కీన్హి ఉజిఆరీ ॥
కహత భరత గున సీలు సుభాఊ । పేమ పయోధి మగన రఘురాఊ ॥ 4 ॥

మధ్యాహ్న సూర్యుని అంధకారము కబళించుగాక, అనంతాకాశము మేఘములలో పూర్తిగా విలీనమైపోవుగాక, సముద్రమును ఆపోశనము పట్టిన అగస్త్యుడు గోష్పాదమంత నీటిలో మునుగు గాక, పృథ్వి తనసహజసహనశీలమును గోల్పోవును గాక, దోమల నిట్టూర్పులకు మేరు పర్వతము ఎగిరిపోవును గాక, సోదరా! భరతునకు రాజ్యమదము ఎన్నటికిని కలుగదు. లక్ష్మణా! నీ మీద, తండ్రిగారి మీద ప్రమాణము చేసి చెప్పుచున్నాను. భరతునివంటి సర్వశ్రేష్ఠుడైన సోదరుడు ఎక్కడను దొరకడు. నాయనా! సద్గుణములుగల పాలను, దుర్గుణములుగల నీటిని గలిపి, బ్రహ్మ ఈ జగత్తును సృష్టించెను. కాని సూర్యవంశమనెడి సరస్సులో భరతుడను హంస జన్మించి, నీరక్షీరములను అనగా గుణదోషములను వేర్వేఱు చేసెను. సద్గుణరూపమైన పాలను గ్రహించి, దుర్గుణరూపమైన నీటిని త్యజించి, అతడు తనయశమును ప్రపంచమున ప్రకాశింపజేసెను.'' భరతుని గుణశీలస్వభావములను వర్ణించుచు శ్రీరాముడు ప్రేమసాగరమున మునిగి పోయెను. (చౌ॥ 1-4)

దో- సుని రఘుబర బానీ బిబుధ, దేఖి భరత పర హేతు ।
సకల సరాహత రామ సో, ప్రభు కో కృపానికేతు ॥ 232 ॥

శ్రీరామచంద్రుని పలుకులను విని, భరతునిపై ఆయనకు గల ప్రేమను జూచి, దేవతలు ఆయనను శ్లాఘించిరి. శ్రీరామునివంటి దయామయుడైన ప్రభువు ఎవరు? అని పొగడిరి. (దో॥ 232)

చౌ- జౌఀ న హోత జగ జనమ భరత కో । సకల ధరమ ధుర ధరని ధరత కో ॥
కబి కుల అగమ భరత గున గాథా । కో జానఇ తుమ్హ బిను రఘునాథా ॥ 1 ॥
లఖన రామ సియఀ సుని సుర బానీ । అతి సుఖు లహేఉ న జాఇ బఖానీ ॥
ఇహాఀ భరతు సబ సహిత సహాఏ । మందాకినీఀ పునీత నహాఏ ॥ 2 ॥
సరిత సమీప రాఖి సబ లోగా । మాగి మాతు గుర సచివ నియోగా ॥
చలే భరతు జహఀ సియ రఘురాఈ । సాథ నిషాదనాథు లఘు భాఈ ॥ 3 ॥
సముఝి మాతు కరతబ సకుచాహీఀ । కరత కుతరక కోటి మన మాహీఀ ॥
రాము లఖను సియ సుని మమ నాఊఀ । ఉఠి జని అనత జాహిఀ తజి ఠాఊఀ ॥ 4 ॥

"ప్రపంచములో భరతుడు జన్మించనిచో భూమిపై ధర్మమును నిలబెట్టెడి వారెవ్వరు? రఘునాథా! కవులకు గూడ ఊహలకందని భరతునిగుణములనుగూర్చి నీవుతప్ప ఇతరులు ఎవ్వరెఱుగుదురు?'' శ్రీ సీతారామలక్ష్మణులు ఈ దివ్యవాణిని విని, అంతులేని ఆనందమును పొందిరి. ఇక్కడ భరతుడు తనపరివారములతోగూడి పవిత్రమందాకినిలో స్నానములను ఆచరించెను. అందఱినీ మందాకినీతీరమున ఉంచి, తల్లుల యొక్క, గురువుల యొక్క, మంత్రుల యొక్క ఆజ్ఞలను పొంది, నిషాదరాజును శత్రుఘ్నుని తన వెంటబెట్టుకొని, భరతుడు శ్రీ సీతారాములున్న చోటికి బయలు దేఱెను. అతడు తనతల్లి కైకేయి చేసిన కృత్యములను దలచుకొని 'శ్రీ సీతారామలక్ష్మణులు నా రాకను వినగానే ఆ స్థలమును వదలి వేఱే ప్రదేశమునకు వెళ్లుదురేమో?' యను జంకుతో-ఆలోచనలో పడెను. (చౌ॥ 1-4)

దో- మాతు మతే మహుఁ మాని మొహి, జో కఛు కరహిఁ సొ థోర ।
అఘ అవగున ఛమి ఆదరహిఁ, సముఝి ఆపనీ ఓర ॥ 233 ॥

వారు నన్ను 'మాతృపక్షమువాడనని' భావించి, ఏమైనను చేయవచ్చును. కాని వారట్లు చేయరు. వారు తమసహజస్వభావమునుబట్టి నా పాపములను, అవగుణములను పరిగణింపక మన్నించి, నన్ను తప్పక ఆదరింపగలరు. (దో॥ 233)

చౌ- జౌఁ పరిహరహిఁ మలిన మను జానీ । జౌఁ సనమానహిఁ సేవకు మానీ ॥
మోరేఁ సరన రామహి కి పనహీ । రామ సుస్వామి దోసు సబ జనహీ ॥ 1 ॥
జగ జస భాజన చాతక మీనా । నేమ పేమ నిజ నిపున నబీనా ॥
అస మన గునత చలే మగ జాతా । సకుచ సనేహఁ సిథిల సబ గాతా ॥ 2 ॥
ఫేరతి మనహుఁ మాతు కృత ఖోరీ । చలత భగతి బల ధీరజ ధోరీ ॥
జబ సముఝత రఘునాథ సుభాఊ । తబ పథ పరత ఉతాఇల పాఊ ॥ 3 ॥
భరత దసా తెహి అవసర కైసీ । జల ప్రబాహఁ జల అలి గతి జైసీ ॥
దేఖి భరత కర సోచు సనేహూ । భా నిషాద తెహి సమయఁ బిదేహూ ॥ 4 ॥

నన్ను మలినమనస్కునిగా భావించి, త్యజించునుగాక. లేక సేవకుడనని నన్ను ఆదరించునుగాక. (ఏమైనను చేయనిమ్ము) నాకు శ్రీరామునిపాదుకలే శరణ్యములు. శ్రీరాముడు గొప్ప ప్రభువు. ఈ దాసుడే నిజముగా దోషి. ప్రపంచములో చాతక పక్షులు, చేపలు యశమునకు పాత్రములు. ఏలనన అవి తమ నియమములను, ప్రేమను నిత్యనూతనముగా చేసికొనుటలో సమర్థములు." ఇట్లు ఆలోచించుచు భరతుడు వారినివాసప్రదేశమును సమీపించుచుండెను. సంకోచముచే, ప్రేమపారవశ్యములచే అతడు విహ్వలస్థితిని అనుభవించుచుండెను. తల్లి దుష్కృత్యములవలన మనస్సు అతనిని వెనుకకు లాగుచుండెను. కాని భక్తి, ధైర్యము అను ఎద్దుల జంట అతనిని ముందుకు తీసికొని పోవుచుండెను. శ్రీరాముని స్వభావమును స్మరించినంతనే మార్గమున అతనికాళ్లు త్వరత్వరగా నడువసాగెను. ఆ సమయమున అతని స్థితి నీటి ప్రవాహమున కొట్టుకొని పోవు నీటి తుమ్మెదవలె నుండెను. భరతుని ఆందోళనను, ప్రేమను జూచి నిషాదరాజు తన్ను తాను మఱచి పోయెను. (చౌ॥ 1-4)

దో- లగే హోన మంగల సగున, సుని గుని కహత నిషాదు ।
మిటిహి సోచు హోఇహి హరషు, పుని పరినామ బిషాదు ॥ 234 ॥

ఇంతలో శుభశకునములాయెను. వాటిని గమనించి, నిషాదరాజు పలికెను. "విచారము పోవును, సంతోషము కలుగును. కాని ఫలితము మాత్రము దుఃఖకరమేయగును- (దో॥ 234)

చౌ- సేవక బచన సత్య సబ జానే । ఆశ్రమ నికట జాఇ నిఅరానే ॥
భరత దీఖ బన సైల సమాజూ । ముదిత ఛుధిత జను పాఇ సునాజూ ॥ 1 ॥

ఈతి భీతి జను ప్రజా దుఖారీ । త్రిబిధ తాప పీడిత గ్రహ మారీ ॥
జాఇ సురాజ సుదేస సుఖారీ । హోహిఁ భరత గతి తెహి అనుహారీ ॥ 2 ॥
రామ బాస బన సంపతి భ్రాజా । సుఖీ ప్రజా జను పాఇ సురాజా ॥
సచివ బిరాగు బిబేకు నరేసూ । బిపిన సుహావన పావన దేసూ ॥ 3 ॥
భట జమ నియమ సైల రజధానీ । సాంతి సుమతి సుచి సుందర రానీ ॥
సకల అంగ సంపన్న సురాఊ । రామ చరన ఆశ్రిత చిత చాఊ ॥ 4 ॥

భరతుడు భక్తుడైనగుహుడుపల్కిన ప్రతివచనమును సత్యమని నమ్మెను. వారు ఆశ్రమమును సమీపించిరి. భరతుడు అక్కడి వనములను పర్వత శ్రేణులను జూచి, ఆకలి గొన్నవాడు రుచికరమైన ఆహారము పొందినంతగా సంతోషించెను. పంటలకు నష్టము కలిగించు ఈతిబాధలభయముచేతను, ఆధ్యాత్మిక-ఆధిదైవిక-ఆధిభౌతిక, తాపత్రయములచేతను, దుష్టగ్రహములచేతను, వ్యాధులచేతను పీడింపబడుజనులు మఱియొక సుందరమైన సుభిక్షదేశమునకు వెళ్లి, సంతోషించినట్లు భరతుడు ఆనందించెను. మంచిరాజుపాలనలో ప్రజలవలె శ్రీరాముడు నివసించు వనసంపద శోభాయమానమై యుండెను. ఆ మనోహరవనమే పవిత్రరాజ్యము. వివేకమేదానికి రాజు. వైరాగ్యము మంత్రి. యమ(అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము) నియమములు. (శౌచసంతోష తపస్స్వాధ్యాయ- ఈశ్వర ప్రణిధానములు) ఆ రాజ్యమునకు యోధులు. పర్వతమే రాజధాని. శాంతి సుబుద్ధులు అనునవి రాణులు. శ్రేష్ఠుడైన వివేకమనెడి రాజు సర్వరాజ్యాంగములచే సుసంపన్నుడు. శ్రీరాముని చరణ కమలములను ఆశ్రయించుటచే అతని చిత్తము ఆనందోత్సాహములతో నిండియుండెను. (చౌ॥ 1-4)

దో- జీతి మోహ మహిపాలు దల, సహిత బిబేక భుఆలు ।
కరత అకంటక రాజు పురఁ, సుఖ సంపదా సుకాలు ॥ 235 ॥

వివేకమను ఆ రాజు మోహమనెడి శత్రురాజును తనదళముచే, బలముచే జయించి, రాజ్యమును నిష్కంటకముగా చేయుచుండెను. అతని రాజ్యము సుఖసంపదలతో తులతూగుచు సుభిక్షముగా నుండెను. (దో॥ 235)

చౌ- బన ప్రదేస ముని బాస ఘనేరే । జను పుర నగర గాఉఁ గన ఖేరే ॥
బిపుల బిచిత్ర బిహగ మృగ నానా । ప్రజా సమాజు న జాఇ బఖానా ॥ 1 ॥
ఖగహా కరి హరి బాఘ బరాహా । దేఖి మహిష బృష సాజు సరాహా ॥
బయరు బిహాఇ చరహిఁ ఎక సంగా । జహఁ తహఁ మనహుఁ సేన చతురంగా ॥ 2 ॥
ఝరనా ఝరహిఁ మత్త గజ గాజహిఁ । మనహుఁ నిసాన బిబిధి బిధి బాజహిఁ ॥
చక చకోర చాతక సుక పిక గన । కూజత మంజు మరాల ముదిత మన ॥ 3 ॥
అలిగన గావత నాచత మోరా । జను సురాజ మంగల చహు ఓరా ॥
బేలి బిటప తృన సఫల సఫూలా । సబ సమాజు ముద మంగల మూలా ॥ 4 ॥

ఆ వన ప్రాంతమున గల ముని ఆశ్రమములే నగరములు, పట్టణములు, గ్రామములు, పల్లెలు. అనేక చిత్ర విచిత్రములైన పశుపక్ష్యాదులే అక్కడి ప్రజలు, అచటి ఖడ్గ మృగములు, ఏనుగులు, సింహములు, పులులు, అడవిపందులు, ఎద్దులు మొదలగునవి చతురంగ బలములు. అవి పరస్పర వైరములను మాని అన్యోన్యముగా నుండెను. అచటి నీటి ప్రవాహముల ధ్వనులు, మదపుటేనుగులఘీంకారములు నగారాల మ్రోతలవలెనుండెను. చక్రవాకచకోరములు, చాతకములు, కోయిలలు, చిలుకలు, హంసలు ప్రసన్నచిత్తములతో మధురముగా కూయుచుండెను. తుమ్మెదలు 'ఝుం' అని రొదచేయుచుండెను. నెమళ్ళు పురులువిప్పి నాట్యమాడుచుండెను. ఆ రాజ్యములో అంతయు మంగళ ప్రదమే. అచట లతలు, వృక్షములు, తృణములు, ఫలములు, పుష్పములు పుష్కలముగా నున్నవి. ఈ విధముగా ఆ రాజ్యము ఆనందమయమై సుఖశాంతులతో అలరారుచుండెను.

(చౌ॥ 1-4)

దో- రామ సైల సోభా నిరఖి, భరత హృదయఁ అతి పేము ।
తాపస తప ఫలు పాఇ జిమి, సుఖీ సిరానేఁ నేము ॥ 236 ॥

శ్రీరాముడు వసించు చిత్రకూటపర్వతమును జూచిన భరతుని హృదయము తాపసి నియమదీక్షానంతరము తన తపఃఫలములను పొందినట్లు, అత్యంతానందమును పొందెను. (దో॥ 236)

మాసపారాయణము - ఇరువదియవ విరామము
నవాహ్నికపారాయణము - ఐదవ విరామము

చౌ- తబ కేవట ఊఁచేఁ చఢి ధాఈ । కహేఉ భరత సన భుజా ఉఠాఈ ॥
నాథ దేఖిఅహిఁ బిటప బిసాలా । పాకరి జంబు రసాల తమాలా ॥ 1 ॥
జిన్హ తరుబరన్హ మధ్య బటు సోహా । మంజు బిసాల దేఖి మను మోహా ॥
నీల సఘన పల్లవ ఫల లాలా । అబిరల ఛాహఁ సుఖద సబ కాలా ॥ 2 ॥
మానహుఁ తిమిర అరునమయ రాసీ । బిరచీ బిధి సఁకేలి సుషమా సీ ॥
ఏ తరు సరిత సమీప గొసాఁఈ । రఘుబర పరనకుటీ జహఁ ఛాఈ ॥ 3 ॥
తులసీ తరుబర బిబిధ సుహాఏ । కహుఁ కహుఁ సియఁ కహుఁ లఖన లగాఏ ॥
బట ఛాయాఁ బేదికా బనాఈ । సియఁ నిజ పాని సరోజ సుహాఈ ॥ 4 ॥

అప్పుడు గుహుడు పరుగుపరుగున బోయి, ఒక ఎత్తైన ప్రదేశమున నిలిచి, రెండు చేతులను చాచి, భరతునితో పలికెను. "ప్రభూ! వచ్చి చూడుడు. ఇచ్చట జువ్వి, నేరేడు, మామిడి, తమాల వృక్షములున్నవి. ఈ తరువరముల మధ్య ఒక సుందరవిశాలవటవృక్షము గలదు. దానిని జూచినమనస్సు ముగ్ధమగును. దానిదట్టమైన పచ్చనిఆకులు, ఎఱ్ఱనిపండ్లు చూడముచ్చటగా ఉన్నవి. దాని చల్లనినీడ అన్ని ఋతువుల యందును ఆహ్లాదకరముగా నుండును. విధాత దట్టమైన ఆకులనీలిమ అనెడి అంధకారమును, బాగుగా పండినపండ్ల ఎఱ్ఱదనమును ఒకే చోటచేర్చి, సర్వ శోభలను కేంద్రీకృతము

చేసినాడా? అనునట్లున్నవి. ఈ వృక్షములు నదీతీరమునకుసమీపమున గలవు. అచటనే శ్రీరాముని పర్ణకుటీరము శోభిల్లుచున్నది. అక్కడ పెక్కురకములైన తులసిమొక్కలు గలవు. కొన్ని సీతాదేవిచేతను, మఱికొన్ని లక్ష్మణుని చేతను నాటబడెను. ఈ వటవృక్షచ్ఛాయలోనే సీతాదేవి స్వయముగా తన కరకమలములతో ఒక అందమైన వేదికను సిద్ధపఱచినది. (చౌ॥ 1-4)

దో- జహఁ బైఠి మునిగన సహిత, నిత సియ రాము సుజాన।
సునహిఁ కథా ఇతిహాస సబ, ఆగమ నిగమ పురాన ॥ 237 ॥

ఆ వేదికపైన కూర్చొని జ్ఞానస్వరూపుడైన శ్రీరామచంద్రుడు మునులద్వారా వేదశాస్త్ర పురాణములను, ఇతిహాసములను వినుచున్నాడు. (దో॥ 237)

శ్రీరామ భరతుల సమాగమము

చౌ- సఖా బచన సుని బిటప నిహారీ । ఉమగే భరత బిలోచన బారీ ॥
కరత ప్రనామ చలే దోఉ భాఈ । కహత ప్రీతి సారద సకుచాఈ ॥ 1 ॥
హరషహిఁ నిరఖి రామ పద అంకా । మానహుఁ పారసు పాయఉ రంకా ॥
రజ సిర ధరి హియఁ నయనన్హి లావహిఁ । రఘుబర మిలన సరిస సుఖ పావహిఁ ॥ 2 ॥
దేఖి భరత గతి అకథ అతీవా । ప్రేమ మగన మృగ ఖగ జడ జీవా ॥
సఖహి సనేహ బిబస మగ భూలా । కహి సుపంథ సుర బరషహిఁ ఫూలా ॥ 3 ॥
నిరఖి సిద్ధ సాధక అనురాగే । సహజ సనేహు సరాహన లాగే ॥
హోత న భూతల భాఉ భరత కో । అచర సచర చర అచర కరత కో ॥ 4 ॥

సఖుడైన నిషాదరాజుమాటలను విని, ఆ వటవృక్షమును గాంచి, భరతుని నేత్రములనుండి ఆనందబాష్పములు స్రవించెను. సోదరు(భరత శత్రుఘ్ను)లిద్దఱును నమస్కరించుచు ఆశ్రమ సమీపమునకు చేరిరి. వారి ప్రేమలను వాగ్దేవియు వర్ణింపజాలదు. శ్రీరామచంద్రుని పాదచిహ్నములను జూచి, వారు నిరుపేదకు పరుసవేది లభించినంత ఆనందమును పొందిరి. ఆయన పాదధూళిని కన్నులకద్దుకొని, శిరములదాల్చి శ్రీరామచంద్రుని కలిసినంత ఆనందమును అనుభవించిరి. భరతుని ఈ అనిర్వచనీయస్థితినిజూచి, వనములోని పశుపక్ష్యాదులు, జడచేతనములును ప్రేమపరవశములాయెను. ప్రేమ పారవశ్యమున నిషాదరాజు మార్గమును మఱచెను. అపుడు దేవతలు మార్గమును దెలిపి పుష్పవృష్టిని కురిపించిరి. భరతుని సహజప్రేమను జూచి, సిద్ధులు, సాధకులు అనురాగములో మునిగిరి. వారు అతనిని కొనియాడుచు “భరతుడీ భువిపై జన్మించనిచో చేతనములు అచేతనములుగను, అచేతనములు చేతనములుగను ఎట్లు మాఱెడివి?'' అని యనుకొనుచుండిరి. (చౌ॥ 1-4)

దో- పేమ అమిఅ మందరు బిరహు, భరతు పయోధి గఁభీర।
మథి ప్రగటేఉ సుర సాధు హిత, కృపాసింధు రఘుబీర॥ 238 ॥

రామ ప్రేమయే అమృతము. శ్రీరామవిరహమే మందరాచలమనెడి కవ్వము. భరతుడే అగాధమైన క్షీరసముద్రము. కృపానిధియైన శ్రీరామచంద్రుడు సజ్జనులైన రామభక్తులనెడి దేవతల హితార్థము స్వయముగా (భరతుడనెడి క్షీరసముద్రమును విరహమనెడి మందరా చలమను కవ్వముతో) చిలికి, భరతునిలోగుప్తమైయున్న రామప్రేమామృతమును వెలికి దీసెను. (దానిని సజ్జనులకు పంచగా వారు ఆ ప్రేమామృతమును గ్రోలి పరవశులగుచున్నారు.) (దో॥ 238)

చౌ- సఖా సమేత మనోహర జోటా । లఖేఉ న లఖన సఘన బన ఓటా ॥
భరత దీఖ ప్రభు ఆశ్రము పావన । సకల సుమంగల సదను సుహావన ॥ 1 ॥
కరత ప్రబేస మిటే దుఖ దావా । జను జోగీఁ పరమారథు పావా ॥
దేఖే భరత లఖన ప్రభు ఆగే । పూఁఛే బచన కహత అనురాగే ॥ 2 ॥
సీస జటా కటి ముని పట బాఁధేఁ । తూన కసేఁ కర సరు ధను కాఁధేఁ ॥
బేదీ పర ముని సాధు సమాజూ । సీయ సహిత రాజత రఘురాజూ ॥ 3 ॥
బలకల బసన జటిల తను స్యామా । జను మునిబేష కీన్హ రతి కామా ॥
కర కమలని ధను సాయకు ఫేరత । జియ కీ జరని హరత హఁసి హేరత ॥ 4 ॥

దట్టమైన వనచ్ఛాయలలో నిషాదరాజుతోగూడిన భరతశత్రుఘ్నులను లక్ష్మణుడు చూడజాలక పోయెను. కాని భరతుడుమాత్రము సమస్తశుభములకును ఆకరమైన శ్రీరామచంద్రునిసుందరపవిత్రాశ్రమమును చూడగల్గెను. భరతుడు ఆశ్రమములో ప్రవేశింపగనే అతనిదుఃఖతాపము చల్లారెను. యోగికి పరమాత్ముడు లభించినంతగా అతడానందించెను. లక్ష్మణుడు ప్రభువునెదుట బద్ధాంజలియై నిలబడియుండెను. ప్రభువు అడిగిన దానికి లక్ష్మణుడు వినయముతో సమాధానమునిచ్చుటను భరతుడు చూచెను. అతడు శిరస్సున జటాజూటమును, నడుమునకు వల్కలమును ధరించియుండెను. వీపున తూణీరమును, చేతిలో బాణమును భుజముపైన ధనుస్సును కలిగియుండెను. వేదికపై మునులు, సాధువులతోడను సీతాదేవితోనుగూడి శ్రీరామచంద్రుడు విరాజిల్లుచుండెను. శ్రీరాముడును జటావల్కలములను ధరించియుండెను. శ్యామలశరీరముతో శ్రీరాముడును, సీతాదేవియు రతీమన్మథులే మునివేషధారులైయున్నట్లు ఉండిరి. శ్రీరామచంద్రుడు ధనుర్బాణములను లీలగాత్రిప్పుచున్నట్లుండెను. ఆయనచిఱునవ్వుతో చూచినవారిహృదయవేదనలు మాయమై, వారికి పరిపూర్ణానందము కలుగుచుండెను. (చౌ॥ 1-4)

దో- లసత మంజు ముని మండలీ, మధ్య సీయ రఘుచందు।
గ్యాన సభాఁ జను తను ధరేఁ, భగతి సచ్చిదానందు ॥ 239 ॥

జ్ఞాన సభలో సాక్షాత్తుగా భక్తి, సచ్చిదానందములే ఆకృతి దాల్చినట్లు మునీశ్వరుల మధ్య సీతారాములు విరాజిల్లుచుండిరి. (దో॥ 239)

చౌ- సానుజ సఖా సమేత మగన మన । బిసరే హరష సోక సుఖ దుఖ గన ॥
పాహి నాథ కహి పాహి గొసాఈఁ । భూతల పరే లకుట కీ నాఈఁ ॥ 1 ॥

బచన సపేమ లఖన పహిచానే । కరత ప్రనాము భరత జియఁ జానే ॥

బంధు సనేహ సరస ఏహి ఓరా । ఉత సాహిబ సేవా బస జోరా ॥ 2 ॥

మిలి న జాఇ నహిఁ గుదరత బనఈ । సుకబి లఖన మన కీ గతి భనఈ ॥

రహే రాఖి సేవా పర భారూ । చఢీ చంగ జను ఖైంచ ఖెలారూ ॥ 3 ॥

కహత సప్రేమ నాఇ మహి మాథా । భరత ప్రనామ కరత రఘునాథా ॥

ఉఠే రాము సుని పేమ అధీరా । కహుఁ పట కహుఁ నిషంగ ధను తీరా ॥ 4 ॥

భరతశత్రుఘ్నులు, నిషాదరాజైన గుహుడు అది చూచి భక్తి పరవశులైరి. వారిహర్ష శోకములు, సుఖ దుఃఖములు అన్నియును మాయమాయెను. "ప్రభూ! నన్ను రక్షింపుము రక్షింపుము" అనుచు భరతుడు ఒక కఱ్ఱ (దండము) వలె నేలపై వ్రాలెను. అతని ప్రేమ పూరితములైన మాటలను విని, భరతుడు ప్రణమిల్లుచున్నాడని లక్ష్మణుడు గ్రహించెను. ఒకవైపు భరతునియందలి సరసమైన సోదరపరమప్రేమ, మఱియొకవైపు స్వామిసేవాపారవశ్యము. ఇట్లు లక్ష్మణుడు భరతునితో కలియనూలేడు- స్వామి సేవను ఆపనూలేడు. అప్పటి లక్ష్మణుని డోలాయమానమానసికస్థితిని ఒక మహాకవియే వర్ణింపగలడు. ఆకాశములో పైకెగిరిన గాలిపటమును వెనుకకులాగినట్లు, భరతుని వైపు మొగ్గిన తనమనోవృత్తిని వెనుకకులాగి, లక్ష్మణుడు దానిని శ్రీరామసేవయందే లగ్నమొనర్చెను. వెంటనే అతడు తలను నేలకానించి, "రఘునాథా! భరతుడు ప్రణమిల్లుచున్నాడు" అని నుడివెను. ఈ మాటలు వినగానే శ్రీరామచంద్రుడు ప్రేమపరవశుడై, తటాలున లేచెను. ఉత్తరీయము, అంబులపొది, ధనుర్బాణములు ఇటునటు పడిపోయెను.

(చౌ॥ 1-4)

దో- బరబస లిఏ ఉఠాఇ ఉర, లాఏ కృపానిధాన ।

భరత రామ కీ మిలని లఖి, బిసరే సబహి అపాన ॥ 240 ॥

దయాసాగరుడైన శ్రీరామచంద్రుడు బలవంతముగా భరతుని లేవనెత్తి హృదయమునకు హత్తుకొనెను. శ్రీరామభరతులకలయికను వీక్షించి, అందఱును తమను తాము మఱచిపోయిరి. (దో॥ 240)

చౌ- మిలని ప్రీతి కిమి జాఇ బఖానీ । కబికుల అగమ కరమ మన బానీ ॥

పరమ పేమ పూరన దోఉ భాఈ । మన బుధి చిత అహమితి బిసరాఈ ॥ 1 ॥

కహహు సుపేమ ప్రగట కో కరఈ । కేహి ఛాయా కబి మతి అనుసరఈ ॥

కబిహి అరథ ఆఖర బలు సాఁచా । అనుహరి తాల గతిహి నటు నాచా ॥ 2 ॥

అగమ సనేహ భరత రఘుబర కో । జహఁ న జాఇ మను బిధి హరి హర కో ॥

సో మైఁ కుమతి కహౌఁ కేహి భాఁతీ । బాజ సురాగ కి గాఁడర తాఁతీ ॥ 3 ॥

మిలని బిలోకి భరత రఘుబర కీ । సురగన సభయ ధకధకీ ధరకీ ॥

సముఝాఏ సురగురు జడ జాగే । బరషి ప్రసూన ప్రసంసన లాగే ॥ 4 ॥

ఈ దివ్య సమాగమమును ఎట్లు వర్ణింపగలము? కవుల మనోవాక్కర్మలకుగూడ అది అగోచరము. సోదరులిద్దఱును మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారములను (అంతఃకరణ చతుష్టయమును) మఱచి పూర్తిగా పారవశ్యములో మునిగిరి. ఈ దివ్యప్రేమను వర్ణింపనెవరితరము? కవిబుద్ధి ఏ ఛాయను అనుసరించును? కవి శబ్దార్థములను అనుసరించియే వర్ణింపగలడు. నర్తకుడు తాళగతిని అనుసరించి ఆడును. శ్రీరామభరతుల ప్రేమ అగమ్యము. బ్రహ్మ విష్ణు మహేశ్వరులకును అది అగ్రాహ్యము. మందబుద్ధినైన నేను ఆప్రేమను ప్రకటింపగలనా? గడ్డిపరకలచే కట్టబడిన వాద్యముపై మధుర సంగీతము సాధ్యమా? ఆ యిరువురి సమాగమ దృశ్యమును జూచి, దేవతలు భయపడిరి. వారి గుండెలలో 'దడ' పుట్టెను. బృహస్పతి సమాధానపఱచిన పిదప వారి అజ్ఞానము నశించెను. వారు పుష్ప వృష్టిని గురిపించి ప్రశంసించిరి. (చౌ॥ 1-4)

దో- మిలి సపేమ రిపుసూదనహి, కేవటు భేఁటెఉ రామ।
భూరి భాయఁ భేఁటే భరత, లఛిమన కరత ప్రనామ॥ 241॥

శత్రుఘ్నుని గూడ ప్రేమతో కౌగిలించుకొనిన పిమ్మట శ్రీరామచంద్రుడు నిషాదరాజైన గుహుని ఆదరించెను. లక్ష్మణుడు తనకు ప్రణమిల్లుటను చూచి, భరతుడు అతనిని గాఢాలింగనముతో గౌరవించెను. (దో॥ 241)

చౌ- భేఁటెఉ లఖన లలకి లఘు భాఈ। బహురి నిషాదు లీన్హ ఉర లాఈ॥
పుని మునిగన దుహుఁ భాఇన్హ బందే। అభిమత ఆసిష పాఇ అనందే॥ 1॥
సానుజ భరత ఉమగి అనురాగా। ధరి సిర సియ పద పదుమ పరాగా॥
పుని పుని కరత ప్రనామ ఉఠాఏ। సిర కర కమల పరసి బైఠాఏ॥ 2॥
సీయఁ అసీస దీన్హి మన మాహీఁ। మగన సనేహఁ దేహ సుధి నాహీఁ॥
సబ బిధి సానుకూల లఖి సీతా। భే నిసోచ ఉర అపడర బీతా॥ 3॥
కొఉ కిఛు కహఇ న కొఉ కిఛు పూఁఛా। ప్రేమ భరా మన నిజ గతి ఛూఁఛా॥
తెహి అవసర కేవటు ధీరజు ధరి। జోరి పాని బినవత ప్రనాము కరి॥ 4॥

పిమ్మట లక్ష్మణుడు తన తమ్ముడైన శత్రుఘ్నుని పట్టలేని ఆనందముతో గాఢముగా కౌగిలించుకొనెను. నిషాదరాజైన గుహుని తనహృదయమునకు హత్తుకొనెను. భరత శత్రుఘ్నులిద్దఱును మునులకు నమస్కరించిరి, మనోవాంఛలు నెఱవేఱునట్లు వారి ఆశీస్సులను పొందిరి. వారిద్దఱును భక్తి ప్రపత్తులతో సీతాదేవిపాదధూళిని తలదాల్చి ఆమె చరణ కమలములకు పదేపదే ప్రణమిల్లిరి. సీతాదేవి తన కరకమలములతో వారి శిరస్సులను స్పృశించి, వారిని కూర్చుండ బెట్టెను. మనస్సులోనే వారికి దీవెనలను ఇచ్చెను. వాత్సల్య పారవశ్యమున ఆమె తనను తాను మఱచిపోయెను. ప్రసన్నురాలైన సీతాదేవిని గాంచి, భరతుడు శోకరహితుడాయెను. అతని మనస్సులోని కల్పిత భయాందోళనలు తొలగిపోయెను. ప్రేమాతిరేకముచే ఎవ్వరినోటను మాటరాలేదు. అందఱి మనస్సులు ప్రేమ పూర్ణములగుటవలన తమను తాము మఱచిపోయిరి. కడకు గుహుడు ధైర్యము వహించి, చేతులు జోడించి, ప్రణమిల్లి, ఇట్లు వినతి చేసెను. (చౌ॥ 1-4)

దో- నాథ సాథ మునినాథ కే, మాతు సకల పుర లోగ।
సేవక సేనప సచివ సబ, ఆఏ బికల బియోగ॥ 242 ॥

"ప్రభూ! ముని శ్రేష్ఠుడైన వసిష్ఠుడు, తల్లులు, పురజనులు సేవకులు, సేనాపతులు, మంత్రులు- అందఱును మీ వియోగముచే వ్యాకుల చిత్తులై ఇచటికి విచ్చేసినారు." (దో॥ 242)

చౌ- సీలసింధు సుని గుర ఆగవనూ। సియ సమీప రాఖే రిపుదవనూ॥
చలే సబేగ రాము తెహి కాలా। ధీర ధరమ ధుర దీనదయాలా॥ 1 ॥
గురహి దేఖి సానుజ అనురాగే। దండ ప్రనామ కరన ప్రభు లాగే॥
మునిబర ధాఇ లిఏ ఉర లాఈ। ప్రేమ ఉమగి భేఁటే దోఉ భాఈ॥ 2 ॥
ప్రేమ పులకి కేవట కహి నామూ। కీన్హ దూరి తేఁ దండ ప్రనామూ॥
రామసఖా రిషి బరబస భేఁటా। జను మహి లుఠత సనేహ సమేటా॥ 3 ॥
రఘుపతి భగతి సుమంగల మూలా। నభ సరాహి సుర బరిసహిఁ ఫూలా॥
ఏహి సమ నిపట నీచ కోఉ నాహీఁ। బడ బసిష్ఠ సమ కో జగ మాహీఁ॥ 4 ॥

గురువైన వసిష్ఠునిఆగమనవార్తను విని, సౌశీల్యసాగరుడైన శ్రీరామచంద్రుడు సీతాదేవియొద్ద శత్రుఘ్నునిఉంచెను. పరమధీరుడు, ధర్మ ధురంధరుడు, దీన దయాళువు ఐన శ్రీరాముడు వెంటనే త్వరత్వరగా వెళ్లెను. లక్ష్మణసహితుడై గురువుగారిని దర్శించి అతడు ప్రేమవిహ్వాలుడయ్యెను. ఆయనకు దండ ప్రణామములను ఆచరింపబూనెను. ఇంతలో వసిష్ఠుడు వేగముగా ముందునకు వచ్చి, వారిని అక్కున చేర్చుకొని, ఆదరించెను. ప్రేమచే పులకితుడైన గుహుడు తన పేరు తెలుపుకొని వసిష్ఠునకు కొంతదూరము నుండి, దండప్రణామములను ఆచరించెను. ఋషి అతడు రామసఖుడు అని యెఱింగి, భూమిపై బడిన స్నేహమును సేకరించినట్లు అతనిని లేపి, తన హృదయమునకు హత్తుకొనెను. "శ్రీరామునిపై భక్తియే సర్వ శుభములకును మూలము. అని ప్రశంసించుచు దేవతలు పూలవానను కురిపించిరి. "ప్రపంచములో వసిష్ఠమహర్షి శ్రేష్ఠులలోనెల్ల శ్రేష్ఠుడు. గుహుడో అతి సామాన్యుడు. (చౌ॥ 1-4)

దో- జెహి లఖి లఖనహు తేఁ అధిక, మిలే ముదిత మునిరాఉ।
సో సీతాపతి భజన కో, ప్రగట ప్రతాప ప్రభాఉ॥ 243 ॥

ఐనప్పటికిని మునీశ్వరుడు అతనిని ఆలింగనము చేసికొని, లక్ష్మణుని కంటెను ఎక్కువ ప్రేమతో ఆదరించెను. ఇదియంతయును శ్రీ సీతారాములపై అతనికి గల భక్తి ప్రభావము, సేవా మహత్త్వము. (దో॥ 243)

చౌ- ఆరత లోగ రామ సబు జానా। కరునాకర సుజాన భగవానా॥
జో జెహి భాయఁ రహా అభిలాషీ। తెహి తెహి కై తసి తసి రుఖ రాఖీ॥ 1 ॥
సానుజ మిలి పల మహుఁ సబ కాహూ। కీన్హ దూరి దుఖు దారున దాహూ॥
యహ బడి బాత రామ కై నాహీఁ। జిమి ఘట కోటి ఏక రబి ఛాహీఁ॥ 2 ॥

మిలి కేవటహి ఉమగి అనురాగా । పురజన సకల సరాహహిం భాగా ॥
దేఖీం రామ దుఖిత మహతారీం । జను సుబేలి అవలీం హిమ మారీం ॥ 3 ॥
ప్రథమ రామ భేంటీ కైకేఈ । సరల సుభాయం భగతి మతి భేఈ ॥
పగ పరి కీన్హ ప్రబోధు బహోరీ । కాల కరమ బిది సిర ధరి ఖోరీ ॥ 4 ॥

కరుణానిధియు, జ్ఞానస్వరూపుడును ఐన శ్రీరాముడు ప్రజలందఱును దుఃఖితులనియెఱింగి, వారి యభిలాషలననుసరించి, వారిని ఆదరించెను. ఒక్క క్షణములో సలక్ష్మణుడైన శ్రీరాముడు వారి నందఱిని కలిసి తన మృదుమధురవచనములతో వారి విరహాగ్నిని చల్లార్చెను. అనేకకోట్లఘటములయందు ఒకేసమయమున సూర్యుడు ప్రతిబింబములుగా భాసించునట్లు శ్రీరాముడు ఒక్క క్షణములో అందఱితో కలిసెను. సర్వసమర్థుడైన శ్రీరామచంద్రప్రభువునకు ఇది సామాన్యవిషయము. అయోధ్య వాసులందఱును ప్రేమపూర్వకముగా నిషాదరాజును కౌగిలించుకొని, అతని అదృష్టమును కొనియాడిరి. మంచుతాకిడికి లోనైన లతలవలె ఒప్పుచు శోక విహ్వాలలైయున్న తల్లులను శ్రీరాముడు దర్శించెను. మొదట కైకేయికి ప్రణమిల్లి, తన సరళ స్వభావమును, ప్రకటించి, భక్తిప్రపత్తులతో ఆమెమనోవ్యధను చల్లార్చెను. ఆమెను ఊరడించెను. కాల, కర్మ, విధి వైపరీత్యములను దోషులుగా పేర్కొనెను.

(చౌ॥ 1-4)

దో- భేటీం రఘుబర మాతు సబ, కరి ప్రబోధు పరితోషు ।
అంబ ఈస ఆధీన జగు, కాహు న దేఇఅ దోషు ॥ 244 ॥

శ్రీ రఘునాథుడు తల్లులందఱికిని ప్రణమిల్లి, వారిని ఓదార్చెను. "తల్లులారా! ఈ జగత్తంతయు ఈశ్వరాధీనము. జరిగిన సంఘటనలకు ఎవ్వరును దోషులు కారు, (దో॥ 244)

చౌ- గురతియ పద బందే దుహు భాఈం । సహిత బిప్రతియ జే సంగ ఆఈం ॥
గంగ గౌరి సమ సబ సనమానీం । దేహిం అసీస ముదిత మృదు బానీం ॥ 1 ॥
గహి పద లగే సుమిత్రా అంకా । జను భేంటీ సంపతి అతి రంకా ॥
పుని జననీ చరనని దోఉ భ్రాతా । పరే పేమ బ్యాకుల సబ గాతా ॥ 2 ॥
అతి అనురాగ అంబ ఉర లాఏ । నయన సనేహ సలిల అన్హవాఏ ॥
తెహి అవసర కర హరష బిషాదూ । కిమి కబి కహై మూక జిమి స్వాదూ ॥ 3 ॥
మిలి జననిహి సానుజ రఘురాఊ । గుర సన కహేఉ కి ధారిఅ పాఊ ॥
పురజన పాఇ మునీస నియోగూ । జల థల తకి తకి ఉతరేఉ లోగూ ॥ 4 ॥

పిదప రామలక్ష్మణులిద్దఱును గురుపత్నియైన అరుంధతీ చరణకమలములకును, ఆమెతో గూడియున్న బ్రాహ్మణ స్త్రీలకును నమస్కరించిరి. వారిని గంగాగౌరీదేవతలతో సమానముగా భావించిరి. వారందఱును ప్రసన్నచిత్తలై, ఆ ఇరువురిని ఆశీర్వదించిరి. సోదరులిద్దఱును సుమిత్రాదేవి పాదములకు నమస్కరించి, నిఱుపేదకు నిధి లభించినట్లు ఆనందించిరి. పిమ్మట కౌసల్యామాతచరణములకు ప్రణమిల్లిరి. ఆమె ప్రేమానురాగములతో వారిని హృదయమునకు

హత్తుకొని, తన కన్నీటితో తడిపెను. ఆసమయమునందలి వారి హర్ష విషాదములను కవి యెట్లు వర్ణింపగలడు? తాను తిన్న మధురపదార్థములరుచులను మూగవాడు ఎట్లు ప్రకటింపగలడు? కౌసల్యాదేవిని దర్శించిన పిదప సోదరులిద్దఱును తమ ఆశ్రమమునకు రావలసినదని గురువైన వసిష్ఠుని ప్రార్థించిరి. వసిష్ఠముని ఆజ్ఞతో అయోధ్యావాసులు జలస్థల సౌకర్యములను జూచుకొని అచట వసించిరి. (చౌ॥ 1-4)

దో- మహిసుర మంత్రీ మాతు గుర గనే లోగ లిఏ సాథ ।
పావన ఆశ్రమ గవను కియ, భరత లఖన రఘునాథ ॥ 245 ॥

బ్రాహ్మణులు, మంత్రులు తల్లులు గురువు మున్నగు ముఖ్యులను వెంటనిడుకొని శ్రీరామలక్ష్మణభరతులు ఆశ్రమము జేరిరి. (దో॥ 245)

చౌ- సీయ ఆఇ మునిబర పగ లాగీ । ఉచిత అసీస లహీ మన మాగీ ॥
గురపతినిహి మునితియన్హ సమేతా । మిలీ పేము కహి జాఇ న జేతా ॥ 1 ॥
బంది బంది పగ సియ సబహీ కే । ఆసిరబచన లహే ప్రియ జీ కే ॥
సాసు సకల జబ సీయఁ నిహారీఁ । మూదే నయన సహమి సుకుమారీఁ ॥ 2 ॥
పరీఁ బధిక బస మనహుఁ మరాలీఁ । కాహ కీన్హ కరతార కుచాలీఁ ॥
తిన్హ సియ నిరఖి నిపట దుఖు పావా । సో సబు సహిఅ జో దైఉ సహావా ॥ 3 ॥
జనకసుతా తబ ఉర ధరి ధీరా । నీల నలిన లోయన భరి నీరా ॥
మిలీ సకల సాసున్హ సియ జాఈ । తేహి అవసర కరునా మహి ఛాఈ ॥ 4 ॥

సీతాదేవి వసిష్ఠ మహర్షి పాదములకు ప్రణమిల్లెను. అతడు ఆమె మనోరథము తీరునట్లు ఆశీర్వదించెను. పిమ్మట ఆమె మునిపత్నులతోనున్న అరుంధతీదేవిని అమితప్రేమతో ఆదరించెను. వారి పరస్పరానురాగములు వర్ణనాతీతములు. ఆమె అందఱికిని నమస్కరించి, తనమనోవాంఛానుగుణముగ ఆశీర్వాదములను పొందెను. తన అత్తగార్లను చూడగానే ఆ సుకుమారి భయముతో కన్నులు మూసికొనెను. ఆమెకు వారు వేటగానివలలో చిక్కుకొనిన హంసలవలె గోచరించిరి. అత్తగార్ల దుస్థితిని జూచి, ఆమె దుఃఖించి, విధాత వారికి ఎంత దుర్దశను తెచ్చిపెట్టెను? అని చింతించెను.'' వారును ఆమెను జూచి దుఃఖించుచు విధిని అనుభవింపక తప్పదు'' అని పలికిరి. పిదప జనకసుత ధైర్యము తెచ్చుకొని, నల్లకలువలబోలు తన కన్నులలో నీరు నింపుకొని, అత్తలను కలిసికొనెను. ఆ సమయమున పృథ్వి కరుణామయమయ్యెను. (చౌ॥ 1-4)

దో- లాగి లాగి పగ సబని సియ, భేఁటతి అతి అనురాగ ।
హృదయఁ అసీసహిఁ పేమ బస, రహిఅహు భరీ సోహాగ ॥ 246 ॥

సీతాదేవి వరుసగా అత్తగార్లకు పాదాభివందనమాచరించెను. అందఱూ ప్రేమపూర్వకముగా "నీవు సర్వదా సుమంగళివిగా ఉండుము.' అని తమ మనస్సులలోనే ఆమెను ఆశీర్వదించిరి. (దో॥ 246)

చౌ- బికల సనేహఁ సీయ సబ రానీఁ । బైఠన సబహి కహెఉ గుర గ్యానీఁ ॥
కహి జగ గతి మాయిక మునినాథా । కహే కఛుక పరమారథ గాథా ॥ 1 ॥
నృప కర సురపుర గవను సునావా । సుని రఘునాథ దుసహ దుఖు పావా ॥
మరన హేతు నిజ నేహు బిచారీ । భే అతి బికల ధీర ధుర ధారీ ॥ 2 ॥
కులిస కఠోర సునత కటు బానీ । బిలపత లఖన సీయ సబ రానీ ॥
సోక బికల అతి సకల సమాజూ । మానహుఁ రాజు అకాజెఉ ఆజూ ॥ 3 ॥
మునిబర బహురి రామ సముఝాఏ । సహిత సమాజ సుసరిత నహాఏ ॥
బ్రతు నిరంబు తెహి దిన ప్రభు కీన్హా । మునిహు కహేఁ జలు కాహుఁ న లీన్హా ॥ 4 ॥

సీతాదేవియు, రాజమాతలును ప్రేమాతిరేకకారణముగా వ్యాకులపాటుతో నుండుట జూచి, గురువైన వసిష్ఠుడు "కూర్చుండుడు" అని అందఱిని ఆదేశించెను. పిదప మునీశ్వరుడు మాయామేయము, నశ్వరము అగు జగత్తును గూర్చిన వేదాంత రహస్యమును దెల్పెను. పిదప దశరథ మహారాజు స్వర్గస్థుడైన వార్తను గూడ దెల్పెను. దానిని విని శ్రీరాముడు దుస్సహమైన వేదనకు గురియయ్యెను. తనమీది ప్రేమకారణముగనే రాజు అసువులు వీడెనని తెలిసికొని, ధీరోదాత్తుడైన శ్రీరాముడుగూడ మిక్కిలి వ్యాకులచిత్తుడయ్యెను. పిడుగుపాటు వంటి భయంకర వార్తను విని, లక్ష్మణుడును, సీతాదేవియు విలపించిరి. రాణులందరును రోదించిరి. ఆదినముననే దశరథుడు ప్రాణములను త్యజించెనా? అన్నట్లు అందఱును శోకసముద్రమున మునిగిరి. వసిష్ఠుడు శ్రీరామునకు ధైర్యము చెప్పి ఓదార్చెను. రామాదులు పరివారములతో మందాకినిలో స్నానములను ఆచరించిరి. ఆదినమున ప్రభువు 'నిర్జలవ్రతము'ను పూనెను. ముని ఎంతగా చెప్పినను ఎవ్వరునూ జలములను కూడ గ్రహింపలేదు. (చౌ॥ 1-4)

దో- భోరు భఏఁ రఘునందనహి, జో ముని ఆయసు దీన్హ।
శ్రద్ధా భగతి సమేత ప్రభు, సో సబు సాదరు కీన్హ ॥ 247 ॥

మఱునాడు ప్రాతఃకాలమున మునియాదేశానుసారము శ్రీరామచంద్రుడు సర్వకార్యములను శ్రద్ధాభక్తులతో నిర్వర్తించెను. (దో॥ 247)

చౌ- కరి పితు క్రియా బేద జసి బరనీ । భే పునీత పాతక తమ తరనీ ॥
జాసు నామ పావక అఘ తూలా । సుమిరత సకల సుమంగల మూలా ॥ 1 ॥
సుద్ధ సో భయఉ సాధు సమ్మత అస । తీరథ ఆవాహన సురసరి జస ॥
సుద్ధ భఏఁ దుఇ బాసర బీతే । బోలే గుర సన రామ పిరీతే ॥ 2 ॥
నాథ లోగ సబ నిపట దుఖారీ । కంద మూల ఫల అంబు అహారీ ॥
సానుజ భరతు సచివ సబ మాతా । దేఖి మోహి పల జిమి జుగ జాతా ॥ 3 ॥

సబ సమేత పుర ధారిఅ పాఉః । ఆపు ఇహాఁ అమరావతి రాఉః ॥
బహుత కహౌఁ సబ కియఉఁ ఢిఠాఈః । ఉచిత హోఇ తస కరిఅ గొసాఁఈః ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు వేదోక్తముగా తనతండ్రిగారిశ్రాద్ధకర్మలను నిర్వర్తించెను. పాపములనెడి నిబిడాంధకారములకు సూర్యుడైన శ్రీరాముడు పితృ-ఋణమును దీర్చుకొని పవిత్రుడాయెను. ఎవనినామస్మరణము పాపములనెడిప్రత్తికి అగ్నితో సమానమో, సమస్తమంగళములకు నిలయమో, అట్టి శుద్ధస్వరూపుడు శ్రీరాముడు పరిశుద్ధుడాయెను. ఇది తీర్థములసంపర్కములచే గంగానది పవిత్రమైనట్లుగా ఉన్నదని మునులు భావించిరి. రెండు దినములు గడచినపిమ్మట శ్రీరాముడు ప్రియముగా గురువుతో పలికెను. "ప్రభూ! కందమూలఫలములను, నీటిని ఆహారముగా గొని జనులందఱును దుఃఖితులుగా ఉన్నారు. భరతశత్రుఘ్నులను, మంత్రులను, తల్లులను జూచి, నాకు క్షణమొక యుగముగా తోచుచున్నది. (శ్రీరామచంద్రుడు తన క్లేశములకు విచారపడుట లేదు. అతడు తన ఆత్మీయులకై పరితపించుచున్నాడు. కావున వారు క్షణమైన అక్కడ ఉండుట ఉచితముగాదని భావించుచున్నాడు) కనుక మీరు అందఱును సపరివారముగా అయోధ్యకు చేరుటయుక్తమని నా ప్రార్థన. మీరు ఇక్కడ, తండ్రి స్వర్గములో, మఱి అయోధ్య శూన్యమైనది గదా! ఈ విషయమున నా సాహసమును మన్నించి, మీకు ఉచితమనిపించిన రీతిగా చేయుడు."
(చౌ॥ 1-4)

దో- ధర్మ సేతు కరునాయతన, కస న కహహు అస రామ ।
లోగ దుఖిత దిన దుఇ దరస, దేఖి లహహుఁ విశ్రామ ॥ 248 ॥

గురువు గారు ఇట్లు పలికిరి "రామా! నీవు ధర్మమునకు వంతెనవంటి వాడవు. కరుణాధాముడవు. నీవు ఇట్లు పలుకుటలో ఆశ్చర్యము లేదు. ప్రజలు దుఃఖితులైనను నీ దర్శనభాగ్యముచే వారిని కొన్ని దినములు ఇచట సుఖశాంతులతో ఉండనిమ్ము. (దో॥ 248)

చౌ- రామ బచన సుని సభయ సమాజూ । జను జలనిధి మహుఁ బికల జహాజూ ॥
సుని గుర గిరా సుమంగల మూలా । భయఉ మనహుఁ మారుత అనుకూలా ॥ 1 ॥
పావన పయ తిహుఁ కాల నహాహీఁ । జో బిలోకి అఘ ఓఘ నసాహీఁ ॥
మంగలమూరతి లోచన భరి భరి । నిరఖహిఁ హరషి దండవత కరి కరి ॥ 2 ॥
రామ సైల బన దేఖన జాహీఁ । జహఁ సుఖ సకల సకల దుఖ నాహీఁ ॥
ఝరనా ఝరహిఁ సుధాసమ బారీ । త్రిబిధ తాపహర త్రిబిధ బయారీ ॥ 3 ॥
బిటప బేలి తృన అగనిత జాతీ । ఫల ప్రసూన పల్లవ బహు భాఁతీ ॥
సుందర సిలా సుఖద తరు ఛాహీఁ । జాఇ బరని బన ఛబి కెహి పాహీఁ ॥ 4 ॥

పైన చెప్పబడిన శ్రీరామునివచనములను విని ప్రజలందఱును మొదట భయపడిరి. సముద్రముమధ్యలో నావ మునిగిపోవుచున్నట్లు వారు భావించిరి. కాని పిదప వసిష్ఠుని మంగళకరవచనములను విని, నావను తీరమునకు చేర్చు అనుకూలవాయువులు వీచినంత హాయిని అనుభవించిరి. వారు ప్రతిదినము సకలపాపహారిణియైన

పయస్వినీ(మందాకినీ) నదియందు మూడేసి సార్లు స్నానమాచరించుచుండిరి. మంగళమూర్తియైన శ్రీరామచంద్రునకు దండప్రణామములొనర్చుచు, నేత్రానందకరముగా ఆయనను దర్శించుకొనుచుండిరి. అయోధ్యావాసులందఱును శ్రీరాముడున్న చిత్రకూటమునందలి కామదగిరి పర్వతమును, వనములను చూచివచ్చుచుండిరి. అచట అన్ని సుఖములును గలవు. దుఃఖమను మాటయే లేదు. అక్కడి సెలయేర్లు, అమృతజలములతో ప్రవహించుచుండెను. శీతలమందసుగంధపవనములు వారి దైహిక, దైవిక, భౌతిక తాపత్రయములను హరించివేయుచుండెను. వృక్షములు, లతలు, తృణములు, వివిధ ఫల పుష్పములు, పల్లవములు సమృద్ధిగానుండెను. సుందరశిలలు, వృక్షచ్ఛాయలు సుఖదాయకములై యుండెను. ఆ వన శోభలను వర్ణించుట కెవరితరము. (చౌ॥ 1-4)

దో- సరని సరోరుహ జల బిహగ, కూజత గుంజత భృంగ ।
బైర బిగత బిహరత బిపిన, మృగ బిహంగ బహురంగ ॥ 249 ॥

సరోవరములయందు కమలములు వికసించుచుండెను. జలపక్షులకూజితములు, తుమ్మెదల ఝుంకారములు, చిత్రవిచిత్రములైన పక్షులకిలకిలారావములు ఆహ్లాదకరముగా నుండెను. పశుపక్ష్యాదులు వైరములు మాని యధేచ్ఛగా విహరించుచుండెను. (దో॥ 249)

అయోధ్యావాసులకు కోలుల భిల్లుల ఆతిథ్యము

చౌ- కోల కిరాత భిల్ల బనబాసీ । మధు సుచి సుందర స్వాదు సుధా సీ ॥
భరి భరి పరన పుటీఁ రచి రూరీ । కంద మూల ఫల అంకుర జూరీ ॥ 1 ॥
సబహి దేహిఁ కరి బినయ ప్రనామా । కహి కహి స్వాద భేద గున నామా ॥
దేహిఁ లోగ బహు మోల న లేహీఁ । ఫేరత రామ దోహాఈ దేహీఁ ॥ 2 ॥
కహహిఁ సనేహ మగన మృదు బానీ । మానత సాధు పేమ పహిచానీ ॥
తుమ్హ సుకృతీ హమ నీచ నిషాదా । పావా దరసను రామ ప్రసాదా ॥ 3 ॥
హమహి అగమ అతి దరసు తుమ్హారా । జస మరు ధరని దేవధుని ధారా ॥
రామ కృపాల నిషాద నెవాజా । పరిజన ప్రజఉ చహిఅ జస రాజా ॥ 4 ॥

కోలులు, కిరాతులు, భిల్లులు మొదలగు ఆటవికులు స్వచ్ఛమైన అమృతతుల్య మధువులను చక్కని దొన్నెలలో తెచ్చియిచ్చుచుండిరి. అట్లే కందమూలఫలములను దెచ్చి, వినయముతో సమర్పించి, వాటి రుచులను, గుణ విశేషములను గూర్చి అందఱికిని వివరించు చుండిరి. ప్రజలు వాటికి మూల్యమును చెల్లింపబోగా వారు స్వీకరింపకుండిరి. "మూల్యము గ్రహింపనిచో మేము వీటిని స్వీకరింపము." అని పలుకుచు ప్రజలువాటిని తిరిగి ఇచ్చి వేయుచుండిరి. అప్పుడు వనవాసులు "వీటిని మీరు తిరిగిఇచ్చినచో రామునిపై ఆన" అని అనుచుండిరి. "ప్రేమతో మేము ఇచ్చిన దానిని సాధు జనులు అంగీకరించెదరు. (మీరు సాధు పురుషులు. మేము ప్రేమతో ఇచ్చిన దానికి ధర కట్టినను లేదా తిరిగి ఇచ్చినను మా ప్రేమను అవమానపఱచినట్లే) మీ వంటి పుణ్యాత్ములెక్కడ? మావంటి అల్పులెక్కడ?

శ్రీరాముని కృపవలననే మాకు మీ దర్శనభాగ్యము గల్గినది. మరుభూములకు గంగానదివలె మాకు మీ దర్శనము అతి దుర్లభము. కృపాళువైన శ్రీరామునకు నిషాదునిపై ఎంత కృప? రాజు వలెనే అతని కుటుంబము, ప్రజలు కూడా ఉండవలెను. అనగా మీరును మాపై కృపజూప వలెను. (చౌ॥ 1-4)

దో- యహ జియఁ జాని సఁకోచు తజి, కరిఅ ఛోహు లఖి నేహు ।
హమహి కృతారథ కరన లగి, ఫల తృన అంకుర లేహు ॥ 250 ॥

కావున మనస్సులలో సంకోచమును వదలి, మా ప్రేమను ఆదరించి, దయచేసి, మేమిచ్చిన కందమూలఫలములను, అంకురములను గ్రహించి, మమ్మ కృతార్థులనుగా జేయుడు. (దో॥ 250)

చౌ- తుమ్హ ప్రియ పాహునె బన పగు ధారే । సేవా జోగు న భాగ హమారే ॥
దేబ కాహ హమ తుమ్హహి గొసాఁఈ । ఈఁధను పాత కిరాత మితాఈ ॥ 1 ॥
యహ హమారి అతి బడి సెవకాఈ । లేహిఁ న బాసన బసన చొరాఈ ॥
హమ జడ జీవ జీవ గన ఘాతీ । కుటిల కుచాలీ కుమతి కుజాతీ ॥ 2 ॥
పాప కరత నిసి బాసర జాహీఁ । నహిఁ పట కటి నహిఁ పేట అఘాహీఁ ॥
సపనెహుఁ ధరమబుద్ధి కస కాఊ । యహ రఘునందన దరస ప్రభాఊ ॥ 3 ॥
జబ తేఁ ప్రభు పద పదుమ నిహారే । మిటే దుసహ దుఖ దోష హమారే ॥
బచన సునత పురజన అనురాగే । తిన్హ కే భాగ సరాహన లాగే ॥ 4 ॥

పవిత్రులైన మీరు మావనములకు అతిథులుగా వచ్చితిరి. సామాన్యముగా మీకు సేవచేయు భాగ్యము, యోగ్యతలు మాకు లేవు. స్వామీ! మీకు మేము ఏమి ఈయగలము? ఆటవికుల మైత్రి ఇంధనములు(కట్టెలు) పత్రములకే(ఆకులవఱకే) పరిమితము. మేము మీ వస్త్రములను, పాత్రలను దొంగలింపకుండుటయే మావలన మీకు లభించు గొప్ప సేవ. మేము పామరులము. జీవహింస చేయువారము. కుటిలురము, దుష్టబుద్ధులము, నిమ్నజాతుల వారము మా జీవితములు రేయింబవళ్ళు పాపకార్యములను చేయుటలోనే గడిచిపోవుచున్నవి. ఐనను ఒంటిపై బట్ట, తినుటకు తిండి కఱవైనవి. కావున కలలోనైనను ధర్మబుద్ధి యెట్లు కలుగును? ఇదియంతయును శ్రీరామచంద్రునిదర్శనప్రభావమే. ప్రభువుయొక్క పాదపద్మములను దర్శించినప్పుడే మా దుఃఖములును, దోషములును తొలగిపోయినవి"- వనవాసుల వచనములను విని, అయోధ్య వాసులు ప్రేమమగ్నులై వారి భాగ్యమును ప్రశంసించిరి. (చౌ॥ 1-4)

ఛం- లాగే సరాహన భాగ సబ అనురాగ బచన సునావహీఁ ।
బోలని మిలని సియ రామ చరన సనేహు లఖి సుఖు పావహీఁ ॥
నర నారి నిదరహిఁ నేహు నిజ సుని కోల భిల్లని కీ గిరా ।
తులసీ కృపా రఘుబంసమని కీ లోహ లై లౌకా తిరా ॥

అందఱును వారి భాగ్యమును ప్రశంసించిరి, అనురాగ వచనములను పలికిరి. వారి మాటల తీరును, వ్యవహార సరళిని, శ్రీ సీతారాములపై వారికి గల భక్తి శ్రద్ధలను జూచి ఎల్లరును ఆనందించిరి. ఆ కోలుల, భిల్లులమాటలను విన్నతరువాత స్త్రీ, పురుషులందఱును సీతారాములపై తమకుగలప్రేమ అత్యల్పమని భావించిరి. తులసీదాసు చెప్పుచున్నాడు రఘువంశమణియైన శ్రీరామచంద్రునికృపాప్రభావమున ఇనుము తనపై లావుతుంబను మోయుచున్నది. ఇనుము సహజముగా నీటిలో తాను మునుగును, తనను ఆశ్రయించిన వారిని గూడ ముంచును. కాని లావుతుంబ (ఎండు సొఱకాయ) నీటిలో తాను తేలుచుండును, తనను ఆశ్రయించిన వారిని గూడ నీటిపైన తేలియుండునట్లుగా జేయును. (ఛంద్)

ఆటవికులైన భిల్లులు, కోలులు ఇనుమువంటివారు. నాగరికులైన అయోధ్యావాసులు లావుతుంబ (ఎండు సొరకాయ) వంటివారు భిల్లులు, కోలులు భక్తితో నిరంతరము రాముని సేవించుచు రామానుగ్రహమునకు పాత్రులగుచుండిరి. రామభక్తి తత్పరులైన (ఇనుమువంటి) భిల్లుల కోలుల రామభక్తి నేడు లావుతుంబ (ఎండు సొరకాయ)వంటి అయోధ్యా వాసులకు ఆదర్శప్రాయమైనది. రామభక్తులు తాము తరింతురు. ఇతరులను తరింపజేయుదురు.

సో- బిహరహిఀ బన చహు ఓర, ప్రతిదిన ప్రముదిత లోగ సబ ।
జల జ్యోఀ దాదుర మోర, భఏ పీన పావస ప్రథమ ॥ 251 ॥

గ్రీష్మాతపముచే విలవిలలాడుచున్న కప్పలు, నెమళ్లు తొలకరి వానలతో ఆనందముగా ఎగిరెగిరి, గంతులు వేయును, నాట్యములాడును, అట్లే శ్రీరామవిరహతాపమున శుష్కించిన అయోధ్యావాసులు చిత్రకూటమున శ్రీరామ ప్రేమవర్షమున తడిసి, ఆనందముతో వనమున నలుదెసల విహరించుచుండిరి. (సో॥ 251)

చౌ- పురనర నారి మగన అతి ప్రీతీ । బాసర జాహిఀ పలక సమ బీతీ ॥
సీయ సాసు ప్రతి బేష బనాఈ । సాదర కరఇ సరిస సేవకాఈ ॥ 1 ॥
లఖా న మరము రామ బిను కాహూఀ । మాయా సబ సియ మాయా మాహూఀ ॥
సీయఀ సాసు సేవా బస కీన్హీఀ । తిన్హ లహి సుఖ సిఖ ఆసిష దీన్హీఀ ॥ 2 ॥
లఖి సియ సహిత సరల దోఉ భాఈ । కుటిల రాని పఛితాని అఘాఈ ॥
అవని జమహి జాచతి కైకేఈ । మహి న బీచు బిధి మీచు న దేఈ ॥ 3 ॥
లోకహుఀ బేద బిదిత కబి కహహీఀ । రామ బిముఖ థలు నరక న లహహీఀ ॥
యహు సంసఉ సబ కే మన మాహీఀ । రామ గవను బిధి అవధ కి నాహీఀ ॥ 4 ॥

అయోధ్యావాసులైన స్త్రీ పురుషులు అత్యంత ప్రేమమగ్నులై దినమొక క్షణముగా గడుపుచుండిరి. సీతాదేవి తన అత్తలందఱికిని ఒక్కొక్కరికి ఒక్కొక్క రూపములో సాదరముగా సేవలు చేయుచుండెను. ఈ రహస్యము శ్రీరామునకు దప్ప ఇతరులకెవ్వరికిని దెలియదు. ఏలనన సీతాదేవి పరాశక్తి, మాయా స్వరూపిణి. ఆమె తన సేవల ద్వారా అత్తగార్లను

సంతృప్తి పఱచెను. వారు ఆమెకు ఉపదేశములను, ఆశీస్సులను ఇచ్చిరి. సీతారామలక్ష్మణుల శాంత స్వభావములను జూచి, కుటిల స్వభావురాలైన కైకేయి మిక్కిలి పశ్చాత్తాపపడెను. "ఈ భూమిపగిలి, నన్నేల కబళింపదు? విధాత ఏల నాకు చావును ప్రసాదింపడు?" అని ఆమె పృథ్విని, యముని ప్రార్థించు చుండెను. "శ్రీరామునకు విముఖులైన వారికి నరకములోగూడ స్థానము ఉండదు"- అని వేదములలో ప్రస్తావింపబడిన మాట లోకవిదితము. శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చునా? రాడా? అని ప్రతివ్యక్తిమనస్సులో సందేహము కలుగుచుండెను. (చౌ॥ 1-4)

దో- నిసి న నీద నహిఁ భూఖ దిన, భరతు బికల సుచి సోచ ।
నీచ కీచ బిచ మగన జస, మీనహి సలిల సఁకోచ ॥ 252 ॥

భరతుడు ఆకలి దప్పులను మఱచెను. అతనికి రాత్రులయందును నిద్రపట్టుట లేదు. కొద్దిగా నీరున్నమడుగులో బురదలోనున్న చేపవలె భరతుడు మిగుల విలవిలలాడు చుండెను. (దో॥ 252)

చౌ- కీన్హి మాతు మిస కాల కుచాలీ । ఈతి భీతి జస పాకత సాలీ ॥
కెహి బిధి హోఇ రామ అభిషేకూ । మొహి అవకలత ఉపాఉ న ఏకూ ॥ 1 ॥
అవసి ఫిరహిఁ గుర ఆయసు మానీ । ముని పుని కహబ రామ రుచి జానీ ॥
మాతు కహేహుఁ బహురహిఁ రఘురాఊ । రామ జనని హఠ కరబి కి కాఊ ॥ 2 ॥
మొహి అనుచర కర కేతిక బాతా । తెహి మహఁ కుసమఉ బామ బిధాతా ॥
జౌఁ హఠ కరఉఁ త నిపట కుకరమూ । హరగిరి తేఁ గురు సేవక ధరమూ ॥ 3 ॥
ఏకఉ జుగుతి న మన ఠహరానీ । సోచత భరతహి రైని బిహానీ ॥
ప్రాత నహాఇ ప్రభుహి సిర నాఈ । బైఠత పఠఏ రిషయఁ బోలాఈ ॥ 4 ॥

భరతుడు ఆలోచింపసాగెను. "బాగుగా పండి, కోతకువచ్చిన పంట ఈతిబాధలవలన చేతికి అందక, పాడైపోయినట్లు రాముడు రాజ్యాభిషిక్తుడగు సమయమున సర్వమూ భగ్నమైనది. తల్లినెపమున విధికుతంత్రమును పన్నెను. ఇక శ్రీరామచంద్రుని పట్టాభిషేకము జరుగుటయెట్లు? నాకు ఏ ఉపాయమూ తోచుట లేదు. గురువు గారి ఆజ్ఞ మేరకు శ్రీరాముడు తప్పక తిరిగిరాగలడు. కాని వసిష్ఠ మహాముని శ్రీరామచంద్రుని మనస్సును గుర్తించియే తగిన విధముగా వచించును. కౌసల్యామాత చెప్పినచో శ్రీరఘునాథుడు మఱలి రాగలడు. కాని ఆమె శ్రీరామునిగన్నతల్లి, ఆయనను బలవంతము చేయునా? నేను అతని దాసుడను, లెక్కలోనికే రాను. నాకు కాలముగూడ అనుకూలము గాలేదు. విధాతయు ప్రతికూలముగా ఉన్నాడు. అనాలోచనతో నేను పట్టుబట్టినచో అది అధర్మమే యగును. ఏలనన సేవకుని ధర్మము కైలాసపర్వతముకంటెను గురుతరము." ఇంతకును అతనికి ఏ ఉపాయమూ తట్టలేదు. భరతుడు ఇట్లు ఆలోచించుచుండగానే తెల్లవాఱెను. ప్రాతఃకాలమున భరతుడు స్నానాదికములను ముగించుకొని, శ్రీరామచంద్రునకు శిరసా ప్రణమిల్లి, కూర్చొనియుండగా వసిష్ఠుడు అతనిని పిలువనంపెను. (చౌ॥ 1-4)

వసిష్ఠ భరతుల సమాలోచనలు

దో- గుర పద కమల ప్రనాము కరి, బైఠే ఆయసు పాఇ ।
బిప్ర మహాజన సచివ సబ, జురే సభాసద ఆఇ ॥ 253 ॥

గురువుగారిపాదపద్మములకు ప్రణమిల్లి, ఆయన ఆజ్ఞను బడసి భరతుడు కూర్చుండెను. అదే సమయమున విప్రులు, మహాజనులు, మంత్రులు సభా సదులందఱును అచట సమావేశమైరి. (దో॥ 253)

చౌ- బోలే మునిబరు సమయ సమానా । సునహు సభాసద భరత సుజానా ॥
ధరమ ధురీన భానుకుల భానూ । రాజా రాము స్వబస భగవానూ ॥ 1 ॥
సత్యసంధ పాలక శ్రుతి సేతూ । రామ జనము జగ మంగల హేతూ ॥
గుర పితు మాతు బచన అనుసారీ । ఖల దలు దలన దేవ హితకారీ ॥ 2 ॥
నీతి ప్రీతి పరమారథ స్వారథు । కోఉ న రామ సమ జాన జథారథు ॥
బిధి హరి హరు ససి రబి దిసిపాలా । మాయా జీవ కరమ కులి కాలా ॥ 3 ॥
అహిప మహిప జహఁ లగి ప్రభుతాఈ । జోగ సిద్ధి నిగమాగమ గాఈ ॥
కరి బిచార జియఁ దేఖహు నీకేఁ । రామ రజాఇ సీస సబ హీ కేఁ ॥ 4 ॥

మునిశ్రేష్ఠుడైన వసిష్ఠుడు సందర్భానుసారముగా ఇట్లు పలికెను. "భరతా! సభాసదులారా! వినుడు శ్రీరామచంద్రుడు సర్వస్వతంత్రుడు ధర్మపరిరక్షకుడు, భగవంతుడు. సూర్యవంశమునకే సూర్యుడు. ఆయన సత్యసంధుడు, వేదమర్యాదలను కాపాడెడివాడు. శ్రీరామునిఅవతారము జగత్కల్యాణమునకై జరిగినది. ఆయన గురువులఆజ్ఞను, తలిదండ్రుల మాటను మీఱడు. దుష్టులను హతమార్చును, దేవతలను రక్షించును, నీతి, ప్రీతి, స్వార్థము, పరమార్థము అను వాటి యథార్థములను రామునివలె ఎవ్వరును ఎఱుగరు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, సూర్యచంద్రులు, దిక్పాలకులు, మాయా జీవకాల కర్మలు, సర్పరాజు, పృథ్వీపతి మొదలగు వారిలోను, ప్రభుత్వము, యోగ సిద్ధులు, వేదశాస్త్ర విషయములు మున్నగువాటిలోను శ్రీరాముని ఆజ్ఞయే విలసిల్లుచున్నది. శ్రీరాముడు సర్వలోకములకును ప్రభువు. (చౌ॥ 1-4)

దో- రాఖేఁ రామ రజాఇ రుఖ, హమ సబ కర హిత హోఇ ।
సముఝి సయానే కరహు అబ, సబ మిలి సమ్మత సోఇ ॥ 254 ॥

కావున శ్రీరాముని ఆజ్ఞను పాలించుటలోను, మనోభీష్టములను గౌరవించుటలోను మనకు మేలుగలదు. ఈ తత్త్వ రహస్యమును ఎఱింగి యోగ్యులైన మీరు, మీకు సమ్మతమైన సూచనలను చేయుడు. (దో॥ 254)

చౌ- సబ కహుఁ సుఖద రామ అభిషేకూ । మంగల మోద మూల మగ ఏకూ ॥
కేహి బిధి అవధ చలహిఁ రఘురాఊ । కహహు సముఝి సోఇ కరిఅ ఉపాఊ ॥ 1 ॥

సబ సాదర సుని మునిబర బానీ । నయ పరమారథ స్వారథ సానీ ॥
ఉతరు న ఆవ లోగ భఏ భోరే । తబ సిరు నాఇ భరత కర జోరే ॥ 2 ॥
భానుబంస భఏ భూప ఘనేరే । అధిక ఏక తేఀ ఏక బడేరే ॥
జనమ హేతు సబ కహఀ పితు మాతా। కరమ సుభాసుభ దేఇ బిధాతా ॥ 3 ॥
దలి దుఖ సజఇ సకల కల్యానా । అస అసీస రాఉరి జగు జానా ॥
సో గొసాఇఀ బిధి గతి జెహిఀ ఛేకీ । సకఇ కొ టారి టేక జో టేకీ ॥ 4 ॥

శ్రీరాముని పట్టాభిషేకము అందఱికిని సుఖప్రదము. అదియే మంగళకరము, ఆనందదాయకము. శ్రీరామచంద్రుడు అయోధ్యకు మఱలివచ్చు మార్గమును ఆలోచింపుడు. అందఱును ఆలోచించి, సూచించిన ఉపాయమునే అనుసరింతము.” నీతిని, పరమార్థమును, లోకహితమును గోరి, ముని పల్కిన వాక్యములను అందఱును ఆదరముతో వినిరి. కాని ఎవ్వరి నుండియు, ఎట్టి సమాధానమూ రాలేదు. అందఱును మూగనోము పట్టిరి. అప్పుడు భరతుడు ప్రణమిల్లి, అంజలి ఘటించి పల్కెను. “సూర్యవంశమున పెక్కుమంది రాజులు ఉద్భవించిరి. వారు ఒకరికంటె మఱియొకరు గొప్పవారు. వారి జన్మలకు కారకులు తల్లిదండ్రులు. కాని వారి శుభాశుభకర్మ ఫలములను విధాత పంచియిచ్చును. ఐనను మీ ఆశీర్వచనము సమస్త దుఃఖములను రూపుమాపి, శుభములను చేకూర్చును. ఇది లోకవిదితము. స్వామీ! విధాతనిర్ణయమును మార్చగల వారు మీరొక్కరే. మీ నిర్ణయమును ఎవ్వరునూ త్రోసిపుచ్చలేరు. (చౌ॥ 1-4)

దో- బూఝిఅ మోహి ఉపాఉ అబ, సో సబ మోర అభాగు ।
సుని సనేహమయ బచన గుర, ఉర ఉమగా అనురాగు ॥ 255 ॥

“ఐనను మీరే మా అభిప్రాయమును అడుగుచున్నారు. ఇది నా దురదృష్టము” భరతుని వినమ్రవచనములను విని, వసిష్ఠుని హృదయమున ప్రేమ పొంగిపొరలెను. (దో॥ 255)

చౌ- తాత బాత ఫురి రామ కృపాహీఀ । రామ బిముఖ సిధి సపనెహుఀ నాహీఀ ॥
సకుచఉఀ తాత కహత ఏక బాతా । అరధ తజహిఀ బుధ సరబస జాతా ॥ 1 ॥
తుమ్హ కానన గవనహు దోఉ భాఈ । ఫేరిఅహిఀ లఖన సీయ రఘురాఈ ॥
సుని సుబచన హరషే దోఉ భ్రాతా । భే ప్రమోద పరిపూరన గాతా ॥ 2 ॥
మన ప్రసన్న తన తేజు బిరాజా । జను జియ రాఉ రాము భఏ రాజా ॥
బహుత లాభ లోగన్హ లఘు హానీ । సమ దుఖ సుఖ సబ రోవహిఀ రానీ ॥ 3 ॥
కహహిఀ భరతు ముని కహా సో కీన్హే । ఫలు జగ జీవన్హ అభిమత దీన్హే ॥
కానన కరఉఀ జనమ భరి బాసూ । ఏహిఀ తేఀ అధిక న మోర సుపాసూ ॥ 4 ॥

గురువు పలికెను. "నాయనా! నీ మాటలు సత్యమే. కాని దానికి శ్రీరామచంద్రుని కృపయే కారణము. శ్రీరామునియెడ విముఖతగలవానికి స్వప్నములోగూడ కార్యసిద్ధి గలుగదు. ఒక్క ఉపాయముతోచుచున్నది. దానిని చెప్పుటకు సంకోచముగానున్నది. సర్వస్వము నష్టపోవుచున్నప్పుడు బుద్ధిమంతులు సగమును త్యాగము చేయుటకు సిద్ధపడెదరు. కావున మీరు ఇద్దఱును (భరత శత్రుఘ్నులు) వనవాసము చేయుడు. సీతారామలక్ష్మణులను మఱల అయోధ్యకు రానిండు." ఈ మంచి, మాటలను విని, సోదరులిద్దఱును ఆనంద పరవశులైరి. వారి దేహములు హర్షపులకితములాయెను. వారి మనస్సులు ప్రసన్నములై, శరీరములు తేజోవంతములాయెను. దశరథుడు బ్రతికినట్లును, శ్రీరాముడు రాజైనంతగా సంతోషపడిరి. ఇందు హాని స్వల్పముగా లాభమధికముగా ఉన్నట్లు తోచెను. కాని రాణులకు మాత్రము సుఖదుఃఖములు సమానమనిపించెను. కావున వారు విలపింపసాగిరి. భరతుడు పలికెను. "మునీశ్వరుని ఆజ్ఞను నెఱవేర్చుటవలన జగత్తులోని సమస్త జీవుల మనోరథములీడేరును. పదునాలుగు సంవత్సరములేయేల? నేను జీవితాంతమూ వనవాసము చేయగలను. ఇంతకంటె నాకు ఆనందమును గూర్చునదియేమున్నది? (చౌ॥ 1-4)

దో- అంతరజామీ రాము సియ, తుమ్హ సరబగ్య సుజాన ।
జౌఁ ఫుర కహహు త నాథ నిజ, కీజిఅ బచను ప్రవాన ॥ 256 ॥

శ్రీ సీతారాములిద్దఱును అంతర్యాములు. మీరు సర్వజ్ఞులు, జ్ఞానులు. మీరు ఈ మాటలను హృదయ పూర్వకముగా చెప్పుచున్నచో స్వామీ! ఈ ప్రతిపాదనను మార్చబోమని నిశ్చయముగా పలుకుడు." (దో॥ 256)

చౌ- భరత బచన సుని దేఖి సనేహూ । సభా సహిత ముని భఏ బిదేహూ ॥
భరత మహా మహిమా జలరాసీ । ముని మతి ఠాఢి తీర అబలా సీ ॥ 1 ॥
గా చహ పార జతను హియఁ హేరా । పావతి నావ న బోహితు బేరా ॥
ఔరు కరిహి కో భరత బడాఈ । సరసీ సీపి కి సింధు సమాఈ ॥ 2 ॥
భరతు మునిహి మన భీతర భాఏ । సహిత సమాజ రామ పహిఁ ఆఏ ॥
ప్రభు ప్రనాము కరి దీన్హ సుఆసను । బైఠే సబ సుని ముని అనుసాసను ॥ 3 ॥
బోలే మునిబరు బచన బిచారీ । దేస కాల అవసర అనుహారీ ॥
సునహు రామ సరబగ్య సుజానా । ధరమ నీతి గున గ్యాన నిధానా ॥ 4 ॥

భరతుని పలుకులను విని, వసిష్ఠుడును, సభాసదులును అతని భక్తిని మెచ్చుకొని, పరమానంద భరితులైరి. భరతునిమహిమ ఒక మహాసముద్రమైనచో మునీశ్వరుని బుద్ధి ఆసాగరతీరమున నిలబడిన ఒక నిస్సహాయురాలైన స్త్రీతో సమానము. ఆమె ఆ మహిమా సముద్రమును దాటగోరెను. ఆమె అందులకై ఉపాయమును ఎంతగానో వెదకెను. కాని నావగాని, ఓడగాని, పడవగాని, లేక కనీసము ఒక ఊతగాని దొరక లేదు. భరతుని గొప్పదనమును ఎవరు గ్రహింపగలరు? సముద్రమును ఒక గుంటలోని ఆలిచిప్పలో ఇముడ్చగలమా? వసిష్ఠుని దృష్టిలో భరతుడు అత్యంత

మహిమాన్వితుడాయెను. ఆయన సపరివారముగా శ్రీరాముని కడకు వచ్చెను. శ్రీరామచంద్ర ప్రభువు ఆయనకు నమస్కరించి, సుఖాసీనుని గావించెను. ముని ఆజ్ఞతో అందఱును కూర్చొనిరి. పిదప దేశకాలసందర్భములకు తగినట్లు ముని వచించెను. "సర్వజ్ఞా! రామా! నీవు ధర్మనీతి, గుణ, జ్ఞానములకు నిధివి. వినుము. (చౌ॥ 1-4)

దో- సబ కే ఉర అంతర బసహు, జానహు భాఉ కుభాఉ ।
పురజన జననీ భరత హిత, హోఇ సో కహిఅ ఉపాఉ ॥ 257 ॥

నీవు అందఱి హృదయములలో అంతర్యామిగా ఉందువు. వారిమంచి చెడు భావములనుగూడ ఎఱుంగుదువు. పురవాసులకును, తల్లులకును, భరతునకును ఏది శుభ ప్రదమో ఆ ఉపాయమును తెల్పుము.

(దో॥ 257)

చౌ- ఆరత కహహిఁ బిచారి న కాఊ । సూఝ జుఆరిహి ఆపన దాఊ ॥
సుని ముని బచన కహత రఘురాఊ । నాథ తుమ్హారెహి హాథ ఉపాఊ ॥ 1 ॥
సబ కర హిత రుఖ రాఉరి రాఖేఁ । ఆయసు కిఏఁ ముదిత ఫుర భాషేఁ ॥
ప్రథమ జో ఆయసు మో కహుఁ హోఈ । మాథేఁ మాని కరౌఁ సిఖ సోఈ ॥ 2 ॥
పుని జెహి కహఁ జస కహబ గొసాఈఁ । సో సబ భాఁతి ఘటిహి సెవకాఈఁ ॥
కహ ముని రామ సత్య తుమ్హ భాషా । భరత సనేహఁ బిచారు న రాఖా ॥ 3 ॥
తెహి తేఁ కహఉఁ బహోరి బహోరీ । భరత భగతి బస భఇ మతి మోరీ ॥
మోరేఁ జాన భరత రుచి రాఖీ । జో కీజిఅ సో సుభ సివ సాఖీ ॥ 4 ॥

ఆర్తులైనవారు ఎప్పుడును ఆలోచించి మాట్లాడరు. జూదరులు తమఎత్తుగడలనే చూతురు-" మునీశ్వరుని మాటలను విని, రఘునాథుడు పలికెను. " మునీశ్వరా! ఉపాయమును మీరే తెల్పవలెను. మీ కోరికను నెఱవేర్చుచు, మీ ఆజ్ఞను పాలించుటలోనే అందఱికిని మేలుచేకూరును. మీ నిర్ణయమును నేను శిరసావహించెదను. ఓ గురువరా! ఎల్లరును మీ ఆజ్ఞనే తప్పక తలదాల్చెదరు." మునినుడివెను. రామా! నీవు సత్యము పలికితివి. భరతుని భక్తి ముందు నా స్వీయాలోచనకు చోటులేదు. కావున నా బుద్ధి భరతునిభక్తికి తలయొగ్గినది. భరతుడపేక్షించిన దానినే చేయుట మంచిదని నా అభిప్రాయము. శంకరుడే దీనికి సాక్షి. (చౌ॥ 1-4)

దో- భరత బినయ సాదర సునిఅ, కరిఅ బిచారు బహోరి ।
కరబ సాధుమత లోకమత, నృపనయ నిగమ నిచోరి ॥ 258 ॥

మొదట భరతుని అభ్యర్థనను సావధానముగా వినుడు. దానిని గూర్చి బాగుగా ఆలోచింపుడు. పిమ్మట లోక మర్యాదను, సజ్జనుల అభిప్రాయములను, రాజనీతిని, వేదోక్త విధిని వడపోసి, ఆ విధముగా నిర్ణయింపుడు.

(దో॥ 258)

చౌ- గుర అనురాగు భరత పర దేఖీ । రామ హృదయఁ ఆనందు బిసేషీ ॥
భరతహి ధరమ ధురంధర జానీ । నిజ సేవక తన మానస బానీ ॥ 1 ॥
బోలే గుర ఆయస అనుకూలా । బచన మంజు మృదు మంగలమూలా ॥
నాథ సపథ పితు చరన దోహాఈ । భయఉ న భుఅన భరత సమ భాఈ ॥ 2 ॥
జే గుర పద అంబుజ అనురాగీ । తే లోకహుఁ బేదహుఁ బడభాగీ ॥
రాఉర జా పర అస అనురాగూ । కో కహి సకఇ భరత కర భాగూ ॥ 3 ॥
లఖి లఘు బంధు బుద్ధి సకుచాఈ । కరత బదన పర భరత బడాఈ ॥
భరతు కహహిఁ సోఇ కిఏఁ భలాఈ । అస కహి రామ రహే అరగాఈ ॥ 4 ॥

భరతునిపై గురువునకు గల అపారమైన అనురాగమును జూచి, శ్రీరాముని హృదయము మిగుల ఆనందించెను. అతడు భరతుని ధర్మపరిరక్షకునిగా, త్రికరణ శుద్ధిగల తనభక్తునిగా గుర్తించెను. గురువుగారి ఆజ్ఞను అనుసరించి, శ్రీరాముడు మనోహరములైన, మంగళకరములైన మృదుమధురవచనములను పలికెను. “స్వామీ! మీమీద, మా తండ్రిగారిపాదములమీద, ప్రమాణముచేసి చెప్పుచున్నాను. భరతునితో సమానుడైన సోదరుడు ఎవ్వడును లేడు. గురుచరణకమలములను ప్రేమించు వానిని లోకము, వేదములును భాగ్యవంతునిగా గౌరవించును, ఇంతేగాక మీ అనురాగమునకు నోచుకొనిన భరతునిభాగ్యమును ఎవరు కొనియాడగలరు? అతడు నాతమ్ముడగుటవలన అతనియెదుట అతనిని పొగడుటకు నేను సంకోచపడుచున్నాను. భరతుని అభిప్రాయమును మన్నించుటయే శ్రేయస్కరము”- ఈ విధముగానుడివి శ్రీరామచంద్రుడు మౌనము వహించెను. (చౌ॥ 1-4)

దో- తబ ముని బోలే భరత సన, సబ సఁకోచు తజి తాత ।
కృపాసింధు ప్రియ బంధు సన, కహహు హృదయ కై బాత ॥ 259 ॥

అపుడు వసిష్ఠమహాముని భరతునితో పలికెను. “నాయనా! భరతా! సంకోచమును వీడి, దయానిధియు, నీకు ప్రియమైన అన్నయు ఐన శ్రీరామచంద్రునకు నీ మనసులోని మాటను తెలుపుము. (దో॥ 259)

చౌ- సుని ముని బచన రామ రుఖ పాఈ । గురు సాహిబ అనుకూల అఘాఈ ॥
లఖి అపనేఁ సిర సబు ఛరు భారూ । కహి న సకహిఁ కఛు కరహిఁ బిచారూ ॥ 1 ॥
పులకి సరీర సభాఁ భఏ ఠాఢే । నీరజ నయన నేహ జల బాఢే ॥
కహబ మోర మునినాథ నిబాహా । ఏహి తేఁ అధిక కహౌఁ మైఁ కాహా ॥ 2 ॥
మైఁ జానఉఁ నిజ నాథ సుభాఊ । అపరాధిహు పర కోహ న కాఊ ॥
మో పర కృపా సనేహు బిసేషీ । ఖేలత ఖునిస న కబహూఁ దేఖీ ॥ 3 ॥
సిసుపన తేఁ పరిహరేఉఁ న సంగూ । కబహుఁ న కీన్హ మోర మన భంగూ ॥
మైఁ ప్రభు కృపా రీతి జియఁ జోహీ । హారేహుఁ ఖేల జితావహిఁ మోహీ ॥ 4 ॥

ముని వచనములను విని, శ్రీరామచంద్రుని అభిప్రాయమును గ్రహించి, వారి అనుకూల వైఖరికి భరతుడు ఆనందించెను. కాని భారమంతయును తనపై బడుటచే ఏమియు పలుక లేక ఆలోచనలలో పడెను. అతని శరీరము పులకితమయ్యెను. సభలో లేచినిలుచుండెను. కమలములవంటి ఆయననేత్రములు కన్నీటివరదలాయెను. భరతుడు అంజలి ఘటించి, ఇట్లు పలికెను. "నేను చెప్పవలసిన విషయమును మునీశ్వరులే సెలవిచ్చిరి. ఇంతకంటెను ఎక్కువగా నేనేమితెలుపగలను? నేను నా స్వామిస్వభావమును ఎఱుగుదును. ఆయన అపరాధులను గూడ కోపగింపరు. ఆయనకు నాపైగల ప్రేమ, కృప, అపారములు. ఆటలలో గూడ ఆయనను నేను అప్రసన్నునిగా చూడలేదు. బాల్యము నుండియు ఆయనను నేను విడిచియుండలేదు. ఆయన గూడ నా మనస్సునకు ప్రతికూలముగా ఏమియును చేయలేదు. నేను ప్రభుకృపను తనివితీర అనుభవించితిని. ఆటలలో నేను ఓడిపోవుచుండగా నన్ను గెలిపించుచుండెడి వాడు. (చౌ॥ 1-4)

దో- మహూఁ సనేహ సకోచ బస, సనముఖ కహీ న బైన।
దరసన తృపిత న ఆజు లగి, పేమ పిఆసే నైన ॥ 260 ॥

నేను గూడ స్నేహ సంకోచముల కారణముగా ఎదుట నిలిచి, ఎన్నడును మాట్లాడియుండలేదు. ప్రేమ పిపాసగల నా కన్నులకు ప్రభువును ఎంతగా దర్శించినను తనివి తీరుట లేదు. (దో॥ 260)

చౌ- బిధి న సకేఉ సహి మోర దులారా । నీచ బీచు జననీ మిస పారా ॥
యహఉ కహత మోహి ఆజు న సోభా । అపనీ సముఝి సాధు సుచి కో భా ॥ 1 ॥
మాతు మంది మైఁ సాధు సుచాలీ । ఉర అస ఆనత కోటి కుచాలీ ॥
ఫరఇ కి కోదవ బాలి సుసాలీ । ముకుతా ప్రసవ కి సంబుక కాలీ ॥ 2 ॥
సపనెహుఁ దోసక లేసు న కాహూ । మోర అభాగ ఉదధి అవగాహూ ॥
బిను సముఝేఁ నిజ అఘ పరిపాకూ । జారిఉఁ జాయఁ జనని కహి కాకూ ॥ 3 ॥
హృదయఁ హేరి హారెఉఁ సబ ఓరా । ఏకహి భాఁతి భలేహిఁ భల మోరా ॥
గుర గోసాఇఁ సాహిబ సియ రామూ । లాగత మోహి నీక పరినామూ ॥ 4 ॥

కాని విధాత రామునకు నాపై గల వాత్సల్యమును జూచి సహింపలేకపోయెను. అల్పబుద్ధిగల నా తల్లిద్వారా ఆవిధి మా ఇద్దఱి మధ్య ఒక అగాధమును ఏర్పఱచెను. ఇట్లు చెప్పుటయునాకు తగదు. ఏలనన ఎవరైనను తమను తాము సాధువులుగా తలంచుకొనినంత మాత్రములో వారు సాధువులగుదురా? కాబట్టి ఇతరులచే సాధువులుగా, పవిత్రులుగా భావింపబడువారే నిజమైన సాధువులు. నా తల్లి దుష్టురాలనియు, నేను సదాచారుడను, సాధువును అనిభావించుటయే మహాపాపము. అరికె బియ్యపు కంకులనుండి సన్న బియ్యము వచ్చునా? నల్లని ఆలిచిప్పలనుండి ముత్యములు లభించునా? (వేప చెట్టునకు మామిడి పండ్లు కాయునా?) కలలోగూడ ఎవ్వరినీ దోషిగా తలంపరాదు. నిజముగా నా దౌర్భాగ్యమే ఒక అగాధ సముద్రము. ఇది నా పాపఫలము - అని తెలిసికొనకుండగనే నేను నా తల్లిని కఠిన వచనములతో నొప్పించితిని. నా పాపపరిహారమునకు ఏ ఉపాయమూ తోచకున్నది. ఒకే ఉపాయముచే నాకు మేలు

కలిగితీరును. గురువులు సర్వసమర్థులు, శ్రీ సీతారాములే నాకు యజమానులు, ఇష్టదేవతలు. కావున ఫలితము శుభప్రదమనియే నేను భావించెదను. (చౌ॥ 1-4)

దో- సాధు సభాఁ గుర ప్రభు నికట, కహఉఁ సుథల సతి భాఉ।
ప్రేమ ప్రపంచు కి ఝూఠ ఫుర, జానహిఁ ముని రఘురాఉ ॥ 261 ॥

సజ్జనులున్న ఈ సభలో గురువుల, ప్రభువుల ఎదుట, పరమపవిత్రక్షేత్రమైన ఈ చిత్రకూటమున నేను సద్భావముతో పలుకుచున్నాను. ఇది ప్రేమయా? కపటమా? సత్యమా? అసత్యమా? అనునది వసిష్ఠమహర్షియు, శ్రీరామచంద్రుడే ఎఱుగుదురు. (గురువుగారు సర్వజ్ఞులు, శ్రీరామచంద్రుడు అంతర్యామి. కావున వారికడ దాచగలిగినది ఏమియు లేదు.) (దో॥ 261)

చౌ- భూపతి మరన పేమ పను రాఖీ। జననీ కుమతి జగతు సబు సాఖీ ॥
దేఖి న జాహిఁ బికల మహతారీఁ। జరహిఁ దుసహ జర పుర నర నారీఁ ॥ 1 ॥
మహీఁ సకల అనరథ కర మూలా। సో సుని సముఝి సహిఉఁ సబ సూలా ॥
సుని బన గవను కీన్హ రఘునాథా। కరి ముని బేష లఖన సియ సాథా ॥ 2 ॥
బిను పానహిన్హ పయాదెహి పాఏఁ। సంకరు సాఖి రహెఉఁ ఎహి ఘాఏఁ ॥
బహురి నిహారి నిషాద సనేహూ। కులిస కఠిన ఉర భయఉ న బేహూ ॥ 3 ॥
అబ సబు ఆఁఖిన్హ దేఖెఉఁ ఆఈ। జిఅత జీవ జడ సబఇ సహాఈ ॥
జిన్హహి నిరఖి మగ సాఁపిని బీఛీ। తజహిఁ బిషమ బిషు తామస తీఛీ ॥ 4 ॥

రామునిపైగల ప్రేమకారణముగా మాతండ్రిగారు మరణించుటను, నా తల్లి దుర్బుద్ధిని ప్రపంచమంతయును చూచినది. ఇప్పుడు మా తల్లులవ్యాకులపాటును చూడలేము. అయోధ్యలోని పౌరులందఱును దుస్సహమైన తాపముచే సతమతమగుచున్నారు. ఈ అనర్థములకన్నింటికిని మూలమునేనే. అని తెలిసికొని దుఃఖములనన్నింటిని సహించినాను. మునివేషమును స్వీకరించి, సీతాలక్ష్మణుల వెంటనిడుకొని, శ్రీరామచంద్రుడు పాదరక్షలు గూడ లేకుండ కాలినడకన వనములకు వచ్చినాడు. ఈ విషయమును ఎఱింగియు ఇంకను నేను బ్రతికియే యున్నాను. శంకరుడే దీనికి సాక్షి. నిషాదరాజైన గుహునిస్నేహమును జూచియు వజ్రసమానమైన ఈ హృదయము పగులలేదు. ఇక్కడికి వచ్చి, ఇప్పుడు అన్నింటిని ప్రత్యక్షముగా చూచితిని. జడత్వము ఆవరించిన ఈ జీవుడు అన్నింటికినీ తట్టుకొన గలడు. మహిమాన్వితులైన సీతారామలక్ష్మణులను జూచి త్రోవలో గల సర్పములును, తేళ్ళును తమ ప్రమాదకర విషమును, తీవ్ర క్రోధమును త్యజించినవి. (చౌ॥ 1-4)

దో- తెఇ రఘునందను లఖను సియ, అనహిత లాగే జాహి।
తాసు తనయ తజి దుసహ దుఖ, దైఉ సహావఇ కాహి ॥ 262 ॥

అట్టి సీతారామలక్ష్మణులు కైకేయి దృష్టిలో శత్రువులైరి. ఆ కైకేయి పుత్రుడనైన నాకు దప్ప ఈ దుస్సహవేదనను విధాత ఎవ్వరికి విధించును? (దో॥ 262)

చౌ- సుని అతి బికల భరత బర బానీ । ఆరతి ప్రీతి బినయ నయ సానీ ॥
సోక మగన సబ సభాఁ ఖభారూ । మనహుఁ కమల బన పరేఉ తుసారూ ॥ 1 ॥
కహి అనేక బిధి కథా పురానీ । భరత ప్రబోధు కీన్హ ముని గ్యానీ ॥
బోలే ఉచిత బచన రఘునందూ । దినకర కుల కైరవ బన చందూ ॥ 2 ॥
తాత జాయఁ జియఁ కరహు గలానీ । ఈస అధీన జీవ గతి జానీ ॥
తీని కాల తిభుఅన మత మోరేఁ । పున్యసిలోక తాత తర తోరేఁ ॥ 3 ॥
ఉర ఆనత తుమ్హ పర కుటిలాఈ । జాఇ లోకు పరలోకు నసాఈ ॥
దోసు దేహిఁ జననిహి జడ తేఈ । జిన్హ గుర సాధు సభా నహిఁ సేఈ ॥ 4 ॥

ఆర్తి, ప్రేమ, నీతి, వినయములతో నిండిన భరతునివ్యాకులితహృదయమునుండి వెలువడిన ఈ సముచితవచనములను ఎల్లరును వినిరి. మంచుదెబ్బకు గురియైన కమలవనమువలె ఆ సమయమున సదస్యులెల్లరును శోకించుచు దుఃఖమగ్నులైయుండిరి. అంతట జ్ఞానియైన వసిష్ఠుడు పెక్కు పౌరాణికగాథలను వినిపించి, భరతుని ఊరడించెను. సూర్యవంశమనెడి కలువసమూహమునకు చంద్రుడైన శ్రీరాముడుగూడ యుక్తి యుక్తముగా ఇట్లు పలికెను. "నాయనా! జీవునిగతి ఈశ్వరుని అధీనమని తెలిసియు, నీవు వ్యర్థముగా బాధపడుచున్నావు. ముల్లోకములలో త్రికాలములయందును నీవంటి 'యశస్వి' లేడని నా ఉద్దేశ్యము. పుణ్య శ్లోకులెల్లరును నీ తరువాతి వారే. నీపై కుటిలత్వమును ఆపాదించువారికి ఇహపరములు దక్కవు. గురువులను, సజ్జనులను సేవింపనివారే తల్లి కైకేయిని దోషిగా తలంతురు. (చౌ॥ 1-4)

దో- మిటిహహిఁ పాప ప్రపంచ సబ, అఖిల అమంగల భార ।
లోక సుజసు పరలోక సుఖు, సుమిరత నాము తుమ్హార ॥ 263 ॥

భరతా! నీ నామస్మరణమాత్రముననే సమస్తపాపములును, అజ్ఞానమూ అశుభములూ, అన్నియు తొలగి పోవును. ఈలోకమున కీర్తి, పరలోకమున సద్గతి ప్రాప్తించును. (దో॥ 263)

చౌ- కహఉఁ సుభాఉ సత్య సివ సాఖీ । భరత భూమి రహ రాఉరి రాఖీ ॥
తాత కుతరక కరహు జని జాఏఁ । బైర పేమ నహిఁ దురఇ దురాఏఁ ॥ 1 ॥
మునిగన నికట బిహగ మృగ జాహీఁ । బాధక బధిక బిలోకి పరాహీఁ ॥
హిత అనహిత పసు పచ్ఛిఉ జానా । మానుష తను గున గ్యాన నిధానా ॥ 2 ॥
తాత తుమ్హహి మైఁ జానఉఁ నీకేఁ । కరౌఁ కాహ అసమంజస జీకేఁ ॥
రాఖేఉ రాయఁ సత్య మోహి త్యాగీ । తను పరిహరేఉ పేమ పన లాగీ ॥ 3 ॥
తాసు బచన మేటత మన సోచూ । తెహి తేఁ అధిక తుమ్హార సఁకోచూ ॥
తా పర గుర మోహి ఆయసు దీన్హా । అవసి జో కహహు చహఉఁ సోఇ కీన్హా ॥ 4 ॥

భరతా! పరమశివుని సాక్షిగా నేను సత్యమును పలుకుచున్నాను. నీ రక్షణపైననే పృథ్వి ఆధారపడి యున్నది. (మహారాజుగారి ఆజ్ఞాపాలనము నీ మీదనే ఆధారపడియున్నది. అట్లుపాలించుటవలననే పృథ్వి సురక్షితముగా ఉండును. మునులక్లేశములు తొలగును.) కావున సోదరా!వ్యర్థముగా కుతర్కము చేయవలదు. ప్రేమ, వైరము దాచినను దాగవు. చూడుము, పశుపక్ష్యాదులు మునుల సమీపమున నిర్భయముగా తిరుగుచుండును. కాని హింసాపరుడైన వేటగానిని అల్లంత దూరమున చూడగానే పాఱిపోవును. పశుపక్ష్యాదులే శత్రువులను, మిత్రులను గుర్తింపగలిగినప్పుడు మానవజన్మను పొంది, సద్గుణములను, జ్ఞానమును కలిగినవారు ఏలగుర్తింపలేరు. నాయనా! నిన్ను నేను బాగుగా ఎఱుగుదును. కాని నేనేమి చేయగలను? నా మనస్సు అయోమయస్థితికిలోనైనది. రాజుగారు సత్యమును పరిరక్షించుటకొఱకై నన్ను త్యజించిరి. నాపైగల ప్రేమకారణముగా ప్రాణములనే త్యజించిరి. అట్టి తండ్రిగారి మాటను జవదాటినచో మనస్సు బాధపడును. అన్నిటికంటెను ఎక్కువగా నా మనస్సులో నీ గుఱించియే చింతగలదు. వీటన్నింటికంటెను ముఖ్యమైనది గురువుగారి ఆజ్ఞ. కావున నీవేది చెప్పినను దానిని తప్పక చేయుదును.

(చౌ॥ 1-4)

దో- మను ప్రసన్న కరి సకుచ తజి, కహహు కరౌఁ సోఇ ఆజు ।
సత్యసంధ రఘుబర బచన, సుని భా సుఖీ సమాజు ॥ 264 ॥

ప్రశాంత చిత్తుడవై సంకోచమును వీడి, నేనేమి చేయవలెనో తెల్పుము. దానిని నేను నెఱవేర్చెదను. సత్యసంధుడైన శ్రీరాముని మాటలను విని, సభాసదులు ప్రసన్నచిత్తులైరి. (దో॥ 264)

చౌ- సుర గన సహిత సభయ సురరాజూ । సోచహిఁ చాహత హోన అకాజూ ॥
బనత ఉపాఉ కరత కఛు నాహీఁ । రామ సరన సబ గే మన మాహీఁ ॥ 1 ॥
బహురి బిచారి పరస్పర కహహీఁ । రఘుపతి భగత భగతి బస అహహీఁ ॥
సుధి కరి అంబరీష దురబాసా । భే సుర సురపతి నిపట నిరాసా ॥ 2 ॥
సహే సురన్హ బహు కాల బిషాదా । నరహరి కిఏ ప్రగట ప్రహలాదా ॥
లగి లగి కాన కహహిఁ ధుని మాథా । అబ సుర కాజ భరత కే హాథా ॥ 3 ॥
ఆన ఉపాఉ న దేఖిఅ దేవా । మానత రాము సుసేవక సేవా ॥
హియఁ సపేమ, సుమిరహు సబ భరతహి । నిజ గున సీల రామ బస కరతహి ॥ 4 ॥

స్వర్గమున ఇంద్రాదిదేవతలు 'ఇప్పుడింక అనర్థములు జరుగబోవుచున్నవి' అని భయపడి విచారించిరి. వారికి ఏ ఉపాయమూ తోచలేదు. మనస్సులోనే శ్రీరామచంద్రుని శరణుజొచ్చిరి. శ్రీ రఘునాథుడు భక్తపరాధీనుడని వారిలో వారు తర్కించుకొనిరి. అంబరీష దుర్వాసుల గాథలను తలచి, ఇంద్రుడు, దేవతలు, పూర్తిగా నిస్పృహలకు లోనైరి. (కావున పరమ భక్తుడైన భరతునకు విరుద్ధముగా ఆలోచించుటకంటె భరతుని వేడుకొనుటయే మంచిదని వారు తలంచిరి) ఇంతకుముందుగూడ దేవతలు పెక్కు సంవత్సరములు కష్టములకు ఓర్చుకొనిరి. అప్పుడు ప్రహ్లాదుడు నృసింహస్వామిని

ప్రకటింపజేసెను. దేవతలందఱును తలలు బాదుకొనుచు "ఇప్పుడు భరతుడు మాత్రమే మనలను ఆదుకొనగల్గును." అని ఒకరి చెవిలో మఱియొకరు చెప్పికొనసాగిరి. పిదప వారిలోవారు ఇట్లు తర్కించుకొనిరి. "దేవతలారా! మఱియొక ఉపాయము ఏదియును లేదు. శ్రీరాముడు తన అనన్యభక్తులప్రేమను ఎఱుగును. (తన భక్తులను సేవించువారిని ప్రభువు కటాక్షించును) కావున తనగుణశీలములచే శ్రీరాముని వశపఱచుకొనిన 'భరతుని' మనమందఱము ప్రేమానురాగములతో స్మరింతము''. (చౌ॥ 1-4)

దో- సుని సుర మత సురగుర కహెఉ, భల తుమ్హార బడ భాగు ।
సకల సుమంగల మూల జగ, భరత చరన అనురాగు ॥ 265 ॥

దేవతల ఆలోచనలను విని బృహస్పతి ఇట్లనెను. " ఈ ఆలోచన మంచిది. భరతుని చరణములపై భక్తిని నిలుపుట - మంగళప్రదము, మీకు సౌభాగ్యకరము. (దో॥ 265)

చౌ- సీతాపతి సేవక సెవకాఈ । కామధేను సయ సరిస సుహాఈ ॥
భరత భగతి తుమ్హరేఁ మన ఆఈ । తజహు సోచు బిధి బాత బనాఈ ॥ 1 ॥
దేఖు దేవపతి భరత ప్రభాఊ । సహజ సుభాయఁ బిబస రఘురాఊ ॥
మన థిర కరహు దేవ డరు నాహీఁ । భరతహి జాని రామ పరిఛాహీఁ ॥ 2 ॥
సుని సురగుర సుర సమ్మత సోచూ । అంతరజామీ ప్రభుహి సకోచూ ॥
నిజ సిర భారు భరత జియఁ జానా । కరత కోటి బిధి ఉర అనుమానా ॥ 3 ॥
కరి బిచారు మన దీన్హీ ఠీకా । రామ రజాయస ఆపన నీకా ॥
నిజ పన తజి రాఖెఉ పను మోరా । ఛోహు సనేహు కీన్హ నహిఁ థోరా ॥ 4 ॥

సీతాపతియైన శ్రీరామునిదాసులసేవ వందకామధేనువులతో సమానము, ఉత్తమోత్తమము. మీ మనసులలో భరతునిపై ప్రేమ అంకురించినది. ఇక విచారము మానుడు. విధాత మీ పనిని నెఱవేర్చును. ఇంద్రా! భరతుని మహిమను జూడుము. అతని సరళస్వభావమునకు శ్రీరామచంద్రుడే పూర్తిగా వశుడాయెను. దేవతలారా! భరతుని శ్రీరాముని ఛాయగా భావించి, మీ మనస్సులను పదిలపఱచుకొనుడు, భయపడకుడు''. దేవగురువైన బృహస్పతి భావనలను, దేవతల ఆలోచనలను సర్వాంతర్యామియైన శ్రీరామచంద్రుడు విని, విచారపడెను. ఇచ్చట భరతుని వ్యాకులపాటును జూచి, ఆయన సంకోచమునకు లోనయ్యెను. పూర్తిగా భారము తనపై బడినదని భావించి, అప్పుడు భరతుడు పరిపరి విధములుగా చింతితుడయ్యెను. బాగుగా ఆలోచించిన పిమ్మట అతడు శ్రీరాముని ఆజ్ఞను పాలించుటయే తనకు శ్రేయస్కరమని నిశ్చయించుకొనెను. ప్రభువు నిర్ణయ బాధ్యతను తనపై ఉంచుకొనక నాపై బెట్టెను. ఆ విధముగా నాపై అపరిమితప్రేమ చూపెను. ఇది ఆయనకు నాపైగల అపార కృపకు నిదర్శనము. (చౌ॥ 1-4)

దో- కీన్హ అనుగ్రహ అమిత అతి, సబ బిధి సీతానాథ ।
కరి ప్రనాము బోలే భరతు, జోరి జలజ జుగ హాథ ॥ 266 ॥

"శ్రీ జానకీరామునకు నాపై మిక్కిలి ప్రేమగలదు. ఇట్లు ఆలోచించి, భరతుడు ప్రణమిల్లి అంజలిఘటించి పలికెను. (దో॥ 266)

చౌ- కహౌం కహావౌం కా అబ స్వామీ । కృపా అంబునిధి అంతరజామీ ॥
గుర ప్రసన్న సాహిబ అనూకూలా । మిటీ మలిన మన కలపిత సూలా ॥ 1 ॥
అపడర డరేఉం న సోచ సమూలేం । రబిహి న దోసు దేవ దిసి భూలేం ॥
మోర అభాగు మాతు కుటిలాఈ । బిధి గతి బిషమ కాల కఠినాఈ ॥ 2 ॥
పాఉ రోపి సబ మిలి మొహి ఘాలా । ప్రనతపాల పన ఆపన పాలా ॥
యహ నఇ రీతి న రాఉరి హోఈ । లోకహుం బేద బిదిత నహిం గోఈ ॥ 3 ॥
జగు అనభల భల ఏకు గొసాఈం । కహిఅ హోఇ భల కాసు భలాఈం ॥
దేఉ దేవతరు సరిస సుభాఊ । సనముఖ బిముఖ న కాహుహి కాఊ ॥ 4 ॥

"స్వామీ! కరుణాసాగరా! అంతర్యామీ! ఇప్పుడు నేనేమి చెప్పగలను. మీతో ఏమి చెప్పింపగలను? గురువుగారి ప్రసన్నత, మీ ఆనుకూల్యము మలినమైన నా మనస్సునందలి కల్పితవ్యధను తుడిచివేసినవి. నా భయము నిరాధారమైనది. ఎవ్వడైనను మార్గమును మఱచినచో అందు సూర్యుని దోషములేదు. నా దౌర్భాగ్యము, నా తల్లి కుటిలత్వము, విధి ప్రాతికూల్యము, కాలవైపరీత్యము- ఇవి అన్నియును నాకు వ్యతిరేకముగా కుట్రపన్నినవి. కాని శరణాగతవత్సలుడవగు నీ ప్రతిజ్ఞ నన్ను రక్షించినది. ఇది నీకు క్రొత్తగాదు. లోకములో వేదములలో, ఇది ప్రసిద్ధమైనది. ప్రభూ! ప్రపంచమంతయు ప్రతికూలమైనను మీరు మంచివారైనప్పుడు మీద్వారా తప్ప వేరెవరి ద్వారా ఐనను ఎవరికి మేలు ఎట్లు జరుగును? అనగా మీ మంచితనమువలననే అందఱికిని మేలు జరుగును. మీ కృపయున్నచో సమస్త ప్రపంచమూ వ్యతిరేకమైననేమి? దేవా! మీ స్వభావము కల్పవృక్షముతో సమానము. అది అందఱికిని అండదండగానుండును. ఎవ్వరికినీ అనుకూలమూగాదు, ప్రతికూలమూ గాదు. (చౌ॥ 1-4)

దో- జాఇ నికట పహిచాని తర, ఛాహం సమని సబ సోచ ।
మాగత అభిమత పావ జగ, రాఉ రంకు భల పోచ ॥ 267 ॥

ఆ కల్పవృక్షమును గుర్తించి, సమీపించినచో దానిఛాయయే చింతలనన్నింటిని రూపుమాపును. ప్రభువైనను, పేదవాడైనను, సుజనుడైనను, దుర్జనుడైనను ప్రపంచమున ఎవ్వరైనను వారిమనోరథములను ఆ వృక్షము నెఱవేర్చును. (దో॥ 267)

చౌ- లఖి సబ బిధి గుర స్వామి సనేహూ । మిటెఉ ఛోభు నహిం మన సందేహూ ॥
అబ కరునాకర కీజిఅ సోఈ । జన హిత ప్రభు చిత ఛోభు న హోఈ ॥ 1 ॥
జో సేవకు సాహిబహి సంకోచీ । నిజ హిత చహఇ తాసు మతి పోచీ ॥
సేవక హిత సాహిబ సెవకాఈ । కరై సకల సుఖ లోభ బిహాఈ ॥ 2 ॥

స్వారథు నాథ ఫిరేఁ సబహీ కా । కిఏఁ రజాఇ కోటి బిధి నీకా ॥
యహ స్వారథ పరమారథ సారూ । సకల సుకృత ఫల సుగతి సింగారూ ॥ 3 ॥
దేవ ఏక బినతీ సుని మోరీ । ఉచిత హోఇ తస కరబ బహోరీ ॥
తిలక సమాజు సాజి సబు ఆనా । కరిఅ సుఫల ప్రభు జౌఁ మను మానా ॥ 4 ॥

గురువుగారునూ సర్వవిధముల నాపై జూపిన ప్రేమానురాగముల ప్రభావమున నా దుఃఖము తొలగిపోయినది. ఇప్పుడు నా మనస్సునందు ఎట్టి సందేహమూ లేదు. ఓ కరుణామూర్తీ! మీ మనస్సునకు ఎట్టి ఇబ్బందిని కలిగింపని దానిని నిస్సంకోచముగా చేయుడు. తనస్వామిని సందిగ్ధావస్థలో పడవేసి, తనక్షేమమునే కోరుకొను సేవకుని బుద్ధి అల్పమైనది. తన సుఖములను, లోభములను త్యజించి, స్వామిని సేవించుటలోనే సేవకునకు నిజమైన హితముకలదు. స్వామీ! మిమ్ము అయోధ్యకు తిరిగి రమ్మనుట మా అందఱి స్వార్థమే. మఱియు మీ ఆజ్ఞను పాటించుటలోనే అనంతశుభములు గలవు. ఇదియే స్వార్థపరమార్థసారము, సమస్తపుణ్యముల ఫలము, సద్గతులభూషణము. దేవా! నా ప్రార్థనను ఆలకించి, మీకు ఉచితమనిపించినరీతి చేయుడు. రాజ్యాభిషేకమునకు వలసిన సామగ్రియంతయు తీసికొని రాబడినది. మీ మనస్సు అంగీకరించినచో ఇచటనే రాజ్యపట్టాభిషేకమును జరుపుకొని, దయతో ఆ సామగ్రికి సార్థకతను చేకూర్చుడు. (చౌ॥ 1-4)

దో- సానుజ పఠఇఅ మోహి బన, కీజిఅ సబహి సనాథ ।
నతరు ఫేరిఅహిఁ బంధు దోఉ, నాథ చలౌఁ మైఁ సాథ ॥ 268 ॥

నన్ను, శత్రుఘ్నుని వనములకు పంపుడు. మీరు అయోధ్యకు వెళ్లి, అందఱినీ ఆదుకొనుడు. లేనిచో ఏదో ఒక విధముగా ఒప్పించి, లక్ష్మణుని శత్రుఘ్నుని అయోధ్యకు పంపుడు. నేను మీకు సేవలొనర్చుచు మీ వెంటనే ఉండగలను. (దో॥ 268)

చౌ- నతరు జాహిఁ బన తీనిఉ భాఈ । బహురిఅ సీయ సహిత రఘురాఈ ॥
జెహి బిధి ప్రభు ప్రసన్న మన హోఈ । కరునా సాగర కీజిఅ సోఈ ॥ 1 ॥
దేవఁ దీన్హ సబు మోహి అభారూ। మోరేఁ నీతి న ధరమ బిచారూ ॥
కహఉఁ బచన సబ స్వారథ హేతూ । రహత న ఆరత కేఁ చిత చేతూ ॥ 2 ॥
ఉతరు దేఇ సుని స్వామి రజాఈ । సో సేవకు లఖి లాజ లజాఈ ॥
అస మైఁ అవగున ఉదధి అగాధూ । స్వామి సనేహఁ సరాహత సాధూ ॥ 3 ॥
అబ కృపాల మోహి సో మత భావా । సకుచ స్వామి మన జాఇఁ న పావా ॥
ప్రభు పద సపథ కహఉఁ సతి భాఊ । జగ మంగల హిత ఏక ఉపాఊ ॥ 4 ॥

అట్లు కానిచో మేము ముగ్గురు సోదరులము వనవాసము చేసెదము మీరు సీతాదేవితో గూడి అయోధ్యకు దయచేయుడు. కృపానిధీ! మీ మనస్సునకు ప్రసన్నతను చేకూర్చు కార్యమును నడుపుడు. ప్రభూ! పూర్తి బాధ్యతను మీరు నాపై ఉంచితిరి. నాకు రాజనీతిగాని, ధర్మముగాని తెలియదు. నేను స్వార్థముతోడనే అన్ని విషయములను

నుడువుచున్నాను. ఆర్తుడైన వాడు వివేకమును కోల్పోవును. స్వామిఆజ్ఞకు ఎదురు పల్కుసేవకుని జూచి, లజ్జయు సిగ్గుపడును. నేను అన్ని అవగుణములకును ఆలవాలమైన వాడను. కాని స్వామి నన్ను ప్రేమతో 'సాధువు' అని పేర్కొని నన్ను ఆదరించిరి. కృపాళూ! స్వామిమనస్సును సంకోచములో పడవేయని ఏ యుపాయమైనను నాకు మంచిదేయనిపించును. ప్రభుపాదములపై ప్రమాణము చేసి సత్యమునే పలుకుచున్నాను. లోకకల్యాణమునకు ఇదియే ఏకైకమార్గము. (చౌ॥ 1-4)

దో- ప్రభు ప్రసన్న మన సకుచ తజి, జో జెహి ఆయసు దేబ ।
సో సిర ధరి ధరి కరిహి సబు, మిటిహి అనట అవరేబ ॥ 269 ॥

ప్రభూ! మీరు ప్రసన్నచిత్తులై, సంకోచములనుమాని, మీరిచ్చెడి ఆజ్ఞలను అందఱును తలదాల్చెదరు. అన్ని ఉపద్రవములును, బాధలును తొలగి పోవును." (దో॥ 269)

జనకుని ఆగమనము

చౌ- భరత బచన సుచి సుని సుర హరషే । సాధు సరాహి సుమన సుర బరషే ॥
అసమంజస బస అవధ నెవాసీ । ప్రముదిత మన తాపస బనబాసీ ॥ 1 ॥
చుపహిం రహే రఘునాథ సంకోచీ । ప్రభు గతి దేఖి సభా సబ సోచీ ॥
జనక దూత తెహి అవసర ఆఏ । ముని బసిష్ఠం సుని బేగి బొలాఏ ॥ 2 ॥
కరి ప్రనామ తిన్హ రాము నిహారే । బేషు దేఖి భఏ నిపట దుఖారే ॥
దూతన్హ మునిబర బూఝీ బాతా । కహహు బిదేహ భూప కుసలాతా ॥ 3 ॥
సుని సకుచాఇ నాఇ మహి మాథా । బోలే చర బర జోరేం హాథా ॥
బూఝబ రాఉర సాదర సాఈం । కుసల హేతు సో భయఉ గొసాఈం ॥ 4 ॥

భరతుని పవిత్ర వచనములను విని, దేవతలు హర్షితులై 'బాగు బాగు' అని ప్రశంసించుచు అతనిపై పుష్పవృష్టి గురిపించిరి. ఆ సమయమున (శ్రీరాముడు ఇప్పుడు ఏమినుడువునోయని) అయోధ్యావాసులు సందిగ్ధావస్థలోనుండిరి. కాని తపోధనులు, వనవాసులు మాత్రము (శ్రీరాముడు వనములలోనే ఉండునని ఆసించి) ప్రసన్న మనస్కులైరి. శ్రీరాముడు మాత్రము సంకోచముతో మౌనముగా ఉండిపోయెను. ప్రభుస్థితిని జూచి సదస్యులెల్లరును ఉత్కంఠతో ఎదురు చూడసాగిరి. ఇంతలో జనకమహారాజుదూతలు అచటికి వచ్చిరి. వారి ఆగమనవార్తను విని, వసిష్ఠుడు వెంటనే వారిని పిలిపించెను. వారు వచ్చి నమస్కరించి, ముని వేషమునన్ను శ్రీరాముని జూచి విచారపడిరి. జనక మహారాజులకు కుశలమా? అని వసిష్ఠుడు వారిని అడిగెను. వారు ప్రణమిల్లి, వినయముతో "స్వామీ! మీరు సాదరముగా కుశల ప్రశ్నలు వేయుటయే మాకు శుభంకరము" అనియనిరి. (చౌ॥ 1-4)

దో- నాహిం త కోసలనాథ కేం, సాథ కుసల గఇ నాథ ।
మిథిలా అవధ బిసేష తేం, జగు సబ భయఉ అనాథ ॥ 270 ॥

"స్వామీ! కుశలమంతయును కోసలనాథుడైన దశరథునితోడనే పోయినది. అందువలన జగత్తంతయుఅనాథయైనది, అయోధ్యా మిథిలానగరములు విశేషముగా దిక్కులేనివైనవి. (దో॥ 270)

(జనకుని దూతలు వసిష్ఠునకు పూర్వ వృత్తాంతమును దెల్పుచున్నారు)

చౌ- కోసలపతి గతి సుని జనకౌరా । భే సబ లోక సోక బస బౌరా ॥
జెహిఁ దేఖే తెహి సమయ బిదేహూ । నాము సత్య అస లాగ న కేహూ ॥ 1 ॥
రాని కుచాలి సునత నరపాలహి । సూఝ న కఛు జస మని బిను బ్యాలహి ॥
భరత రాజ రఘుబర బనబాసూ । భా మిథిలేసహి హృదయఁ హరాఁసూ ॥ 2 ॥
నృప బూఝే బుధ సచివ సమాజూ । కహహు బిచారి ఉచిత కా ఆజూ ॥
సముఝి అవధ అసమంజస దోఊ । చలిఅ కి రహిఅ న కహ కఛు కోఊ ॥ 3 ॥
నృపహిఁ ధీర ధరి హృదయఁ బిచారీ । పఠఏ అవధ చతుర చర చారీ ॥
బూఝి భరత సతి భాఉ కుభాఊ । ఆఏహు బేగి న హోఇ లఖాఊ ॥ 4 ॥

కోసలాధిపతియైన దశరథుడు స్వర్గస్థుడైన వార్తను విని, జనకపురవాసులందఱును శోకసంతప్తులై, స్పృహను కోల్పోయిరి. ఆ సమయమున విదేహప్రభువుదుఃఖమును జూచిన వారెవ్వరును నిజముగా 'అతడు విదేహుడు' అని నమ్మలేదు. (నిజముగా విదేహుడేయైనచో ఇట్లు శోకాతురుడు కాడు గదా!) రాణియైన కైకేయి పన్నాగమును వినగానే మణిని గోల్పోయిన సర్పమువలె జనక మహారాజు దిక్కుతోచనివాడాయెను. 'భరతునకు రాజ్యాభిషేకము, శ్రీరామునకు వనవాసము'- ఈ మాటలను విని, జనకుని హృదయము చింతావ్యాకులమయ్యెను. పండితులను మంత్రులను పిలిపించి, రాజు వారితో 'బాగుగా ఆలోచించి చెప్పుడు. ఇప్పుడు కర్తవ్యమేమి?'- అనియడిగెను. అయోధ్యపరిస్థితిని దెలిసికొని, (అయోధ్యకు వెళ్లుటయా? మానుటయా? అని రెండు విధముల) వారు సందిగ్ధావస్థకులోనై, ఏమియు చెప్పలేకపోయిరి. అపుడు రాజు నిబ్బరము పూని, సమర్థులైన నలుగురు గూఢచారులను అయోధ్యకు పంపెను. వారిని ఇట్లు ఆజ్ఞాపించెను. "మీరు వెళ్లి, భరతునకు శ్రీరామునియెడ సద్భావముగలదా? లేక దుర్భావమా? కనుగొనిరండు. కాని ఎవ్వరికినిగూడ మీరు ఎవ్వరో తెలియకూడదు. జాగ్రతసుమా!" అని వారిని పంపివైచెను. (చౌ॥ 1-4)

దో- గఏ అవధ చర భరత గతి, బూఝి దేఖి కరతూతి ।
చలే చిత్రకూటహి భరతు, చార చలే తెరహూతి ॥ 271 ॥

ఆ నలుగురు గూఢచారులును అయోధ్యకు వెడలి, భరతుని వైఖరిని గూర్చి తెలిసికొనిరి. భరతుడు చిత్రకూటమునకు తరలిరాగానే వారు మిథిలకు మఱలివచ్చిరి. (దో॥ 271)

చౌ- దూతన్హ ఆఇ భరత కఇ కరనీ । జనక సమాజ జథామతి బరనీ ॥
సుని గుర పరిజన సచివ మహీపతి । భే సబ సోచ సనేహఁ బికల అతి ॥ 1 ॥

ధరి ధీరజు కరి భరత బడాఈ । లిఏ సుభట సాహనీ బొలాఈ ॥
ఘర పుర దేస రాఖి రఖవారే । హయ గయ రథ బహు జాన సఁవారే ॥ 2 ॥
దుఘరీ సాధి చలే తతకాలా । కిఏ బిశ్రాము న మగ మహిపాలా ॥
భోరహిఁ ఆజు నహాఇ ప్రయాగా । చలే జమున ఉతరన సబు లాగా ॥ 3 ॥
ఖబరి లేన హమ పఠఏ నాథా । తిన్హ కహి అస మహి నాయఉ మాథా ॥
సాథ కిరాత ఛ సాతక దీన్హే । మునిబర తురత బిదా చర కీన్హే ॥ 4 ॥

ఆ గూఢచారులు వచ్చి జనకమహారాజసభలో భరతునిసద్భావమును, కార్యదీక్షను, యథాశక్తి వివరించిరి. అది వినిన గురువులు, పౌరులు, మంత్రులు, రాజుగారు అందఱును, విచారముతో, ప్రేమతో వ్యాకులపాటుకులోనైరి. అపుడు జనకుడు ధైర్యము వహించి భరతుని శ్లాఘించి, రథాశ్వగజపాలకులను, యోధులను, సేనాపతులను పిలిపించెను. దేశమును, నగరమును, రాజభవనమును రక్షకుల రక్షణలో నుంచి, తాను శుభముహూర్తమును ఎన్నుకొని, రథాశ్వగజాదిబలములతో, రెండుగడియలలో బయలుదేఱెను. త్రోవలో ఎక్కడా ఆగకుండ వారు ఈ దినము ఉదయముననే ప్రయాగకు చేరిరి. అక్కడ స్నానములనాచరించి, బయలుదేఱి, పరివారములతో యమునను దాటిరి. ఈ వార్తను మీకు తెలుపుటకై ముందుగా మమ్ములను పంపిరి"- వారు ఈ విధముగా పలికి ప్రణామములనాచరించిరి. వసిష్ఠుడు వారికి ఆఱేడుమంది భిల్లులను తోడుగా నిచ్చిపంపెను. (చౌ॥ 1-4)

దో- సునత జనక ఆగవను సబు, హరషేఉ అవధ సమాజు ।
రఘునందనహి సకోచు బడ, సోచ బిబస సురరాజు ॥ 272 ॥

జనక మహారాజు యొక్క ఆగమనవార్తను విని, అయోధ్యాపౌరులు సంతోషభరితులైరి. శ్రీరాముడు సంకోచమునకు లోనయ్యెను. దేవరాజైన ఇంద్రుడు మిక్కిలి చింతాక్రాంతుడయ్యెను. (దో॥ 272)

చౌ- గరఇ గలాని కుటిల కైకేఈ । కాహి కహై కెహి దూషను దేఈ ॥
అస మన ఆని ముదిత నర నారీ । భయఉ బహోరి రహబ దిన చారీ ॥ 1 ॥
ఏహి ప్రకార గత బాసర సోఊ । ప్రాత నహాన లాగ సబు కోఊ ॥
కరి మజ్జను పూజహిఁ నర నారీ । గనప గౌరి తిపురారి తమారీ ॥ 2 ॥
రమా రమన పద బంది బహోరీ । బినవహిఁ అంజులి అంచల జోరీ ॥
రాజా రాము జానకీ రానీ । ఆనఁద అవధి అవధ రజధానీ ॥ 3 ॥
సుబస బసఉ ఫిరి సహిత సమాజా । భరతహి రాము కరహుఁ జుబరాజా ॥
ఏహి సుఖ సుధాఁ సీఁచి సబ కాహూ । దేవ దేహు జగ జీవన లాహూ ॥ 4 ॥

కుటిలమతియైన కైకేయి బాధతో కుమిలి పోవుచుండెను. ఆమె తన మనోవ్యథను ఎవరికి చెప్పికొనగలదు? ఎవరిని దోషిగా నిలుపవలెను? అయోధ్యపౌరులు అందఱును జనకుని రాకవలన ఇంకను కొన్ని దినములు అక్కడ ఉండవచ్చును అని అనుకొనుచు సంతసించిరి. ఈ విధముగా ఆ దినము గడిచెను. మఱునాడుదయమున

వారందఱును స్నానములనాచరించి, గణేశుని, గౌరీదేవిని, త్రిపురారిని, సూర్యుని ఆరాధించిరి. పిమ్మట పురుషులు చేతులు జోడించి, స్త్రీలు తమ కొంగులను బట్టుకొని, విష్ణువును ప్రార్థించిరి. "శ్రీరాముడు రాజుగా, సీతమ్మ రాణిగా అయోధ్యానగరము ఆనందముతో అలరారుగాక. సమాజము సుఖశాంతులతో వర్ధిల్లుగాక. శ్రీరాముడు భరతుని యువరాజుగా చేయునుగాక. ఈ ఆనందామృతాబ్ధిలో మునిగి ప్రతి వ్యక్తియు తన జన్మను సఫలమొనర్చుకొనును గాక.
(చౌ॥ 1-4)

దో- గుర సమాజ భాఇన్హ సహిత రామ రాజు పుర హోఉ।
అఛత రామ రాజా అవధ మరిఅ మాగ సబు కోఉ॥ 273 ॥

గురువు, సమాజము, సోదరులతో గూడి అయోధ్య రామరాజ్యముగా విలసిల్లుగాక. శ్రీరాముడు రాజుగానున్నప్పుడే మేము అయోధ్యలో అసువులను వీడుదుము గాక" ఈ విధముగా అందఱును కోరుకొనిరి.
(దో॥ 273)

చౌ- సుని సనేహమయ పురజన బానీ । నిందహిఀ జోగ బిరతి ముని గ్యానీ ॥
ఏహి బిధి నిత్యకరమ కరి పురజన । రామహి కరహిఀ ప్రనామ పులకి తన ॥ 1 ॥
ఊఀచ నీచ మధ్యమ నర నారీ । లహహిఀ దరసు నిజ నిజ అనుహారీ ॥
సావధాన సబహీ సనమానహిఀ । సకల సరాహత కృపానిధానహిఀ ॥ 2 ॥
లరికాఇహి తేఀ రఘుబర బానీ । పాలత నీతి ప్రీతి పహిచానీ ॥
సీల సకోచ సింధు రఘురాఊ । సుముఖ సులోచన సరల సుభాఊ ॥ 3 ॥
కహత రామ గున గన అనురాగే । సబ నిజ భాగ సరాహన లాగే ॥
హమ సమ పున్య పుంజ జగ థోరే । జిన్హహి రాము జానత కరి మోరే ॥ 4 ॥

అయోధ్యావాసుల స్నేహమయవాక్కులను విని, జ్ఞానులైన మునీశ్వరులును వారి ముందు తమ యోగవైరాగ్యములను తక్కువగా భావించిరి. ఈ విధముగా నిత్యకర్మానుష్ఠానములను ఆచరించి, అయోధ్యావాసులు పులకితగాత్రులై, శ్రీరామునిముందు సాగిలపడిరి. ఉచ్చనిమ్న మధ్య జాతుల వారందఱును తమ తమ యోగ్యతలకు అనుగుణముగా శ్రీరాముని దర్శించిరి. శ్రీరాముడు సావధానముగా వారివారి యోగ్యతలను అనుసరించి, అందఱిని సమ్మానించెను. అందఱును కృపాళువైన శ్రీరాముని ఇట్లు ప్రశంసించిరి. "బాల్యము నుండియు అబ్బిన అలవాటు ప్రకారము శ్రీరాముడు వారివారి ప్రేమాదరములను గుర్తించి, ప్రజలయెడ తగిన రీతిగా మసలుకొనును, శ్రీరఘునాథుడు సౌశీల్యవినయసంపన్నుడు. సుందరముఖనేత్రములు గలవాడు. సరళస్వభావుడు." శ్రీరాముని అనంత సుగుణగణములను కొనియాడుచు ప్రజలు ప్రేమమగ్నులైరి. తమభాగ్యములకు పొంగిపోయిరి. శ్రీరామునిచే ఆత్మీయులుగా భావింపబడు తమవంటి అదృష్టవంతులు జగత్తులో అరుదుగా ఉందురు. అని అనుకొనుచుండిరి.
(చౌ॥ 1-4)

దో- ప్రేమ మగన తెహి సమయ సబ, సుని ఆవత మిథిలేసు।
సహిత సభా సంభ్రమ ఉఠెఉ, రబికుల కమల దినేసు॥ 274 ॥

ఆసమయమున మిథిలాధిపతియైన జనకమహారాజు వచ్చుచున్నాడని విని, అందఱును ఆనందించుచుండిరి. సూర్యవంశ భాస్కరుడగు శ్రీరామచంద్రుడు అందఱితో గూడి, తానును గౌరవభావముతో నిలబడెను. (దో॥ 274)

చౌ- భాఇ సచివ గుర పురజన సాథా । ఆగేఁ గవను కీన్హ రఘునాథా ॥
గిరిబరు దీఖ జనకపతి జబహీఁ । కరి ప్రనాము రథ త్యాగెఉ తబహీఁ ॥ 1 ॥
రామ దరస లాలసా ఉఛాహూ । పథ శ్రమ లేసు కలేసు న కాహూ ॥
మన తహఁ జహఁ రఘుబర బైదేహీ । బిను మన తన దుఖ సుఖ సుధి కేహీ ॥ 2 ॥
ఆవత జనకు చలే ఏహి భాఁతీ । సహిత సమాజ ప్రేమ మతి మాతీ ॥
ఆఏ నికట దేఖి అనురాగే । సాదర మిలన పరసపర లాగే ॥ 3 ॥
లగే జనక మునిజన పద బందన । రిషిన్హ ప్రనాము కీన్హ రఘునందన ॥
భాఇన్హ సహిత రాము మిలి రాజహి । చలే లవాఇ సమేత సమాజహి ॥ 4 ॥

జనకుని ఆహ్వానించుటకు శ్రీరఘునాథుడు తనసోదరులతో, మంత్రులతో, గురువులతో, పురజనులతో ముందునకు నడచెను. జనకుడు పర్వతరాజమైన 'కామదగిరి'ని చూడగానే ప్రణమిల్లి, రథమునుండి క్రిందికి దిగెను. శ్రీరాముని దర్శించు కాంక్షతో ఉండుటచే వారందఱును అలసటక్లేశముల మాటనే మఱచిరి. వారి మనస్సులన్నియును సీతారాములపైననే లగ్నమైయున్నవి. మనస్సు లేకుండా శరీరముపై ధ్యాస ఎవరికి ఉండును? సుఖదుఃఖములను గూర్చి ఎవరికి పట్టును? ఇట్లు జనకుడును, ఆయన పరివారములును శ్రీరాముని ప్రేమలో నిమగ్నులైరి. శ్రీరాముని సమీపింపగనే మిక్కిలి ప్రేమాదరములతో పరస్పరము గౌరవించుకొనిరి. జనకుడు వసిష్ఠాదిమహర్షులకు నమస్కరించెను. శ్రీరఘునాథుడును శతానందాది మహామునులకు ప్రణమిల్లెను. పిమ్మట సోదరులతోగూడి శ్రీరాముడు జనకుని గలిసి, ఆయనను సపరివారముగా తన ఆశ్రమమునకు సాదరముగా ఆహ్వానించి, తీసికొనివచ్చెను.(చౌ॥ 1-4)

దో- ఆశ్రమ సాగర సాంత రస, పూరన పావన పాథు ।
సేన మనహుఁ కరునా సరిత, లిఏఁ జాహిఁ రఘునాథు ॥ 275 ॥

శ్రీరామునిఆశ్రమము ఒక సాగరము. అది శాంతరసమనెడి పవిత్రజలములచే పరిపూర్ణమైయున్నది. జనకుని పరివారము ఒక కరుణారసవాహిని. దానిని ఆశ్రమసాగరమున గలుపుటకు శ్రీరాముడు తీసికొని వచ్చుచున్నాడు. (దో॥ 275)

చౌ- బోరతి గ్యాన బిరాగ కరారే । బచన ససోక మిలత నద నారే ॥
సోచ ఉసాస సమీర తరంగా । ధీరజ తట తరుబర కర భంగా ॥ 1 ॥
బిషమ బిషాద తోరావతి ధారా । భయ భ్రమ భవఁర అబర్త అపారా ॥
కేవట బుధ బిద్యా బడి నావా । సకహిఁ న ఖేఇ ఐక నహిఁ ఆవా ॥ 2 ॥
బనచర కోల కిరాత బిచారే । థకే బిలోకి పథిక హియఁ హారే ॥
ఆశ్రమ ఉదధి మిలీ జబ జాఈ । మనహుఁ ఉఠెఉ అంబుధి అకులాఈ ॥ 3 ॥

సోక బికల దోఉ రాజ సమాజా । రహా న గ్యాను న ధీరజు లాజా ॥
భూప రూప గున సీల సరాహీ । రోవహిఀ సోక సింధు అవగాహీ ॥ 4 ॥

ఈ కరుణానది జ్ఞానవైరాగ్యములనెడి తీరములను ఒరసికొనుచు వచ్చుచున్నది. శోకభరిత వచనములనెడి ఉపనదులు, కాల్వలు ఈ నదిలో కలియుచున్నవి. విచారమనెడి దీర్ఘ నిఃశ్వాసములగాలులకు ఇందలిఅలలు లేచి, నదీతీరములయందుగల ధైర్యమనెడి వృక్షములను పెకలించి వేయుచున్నవి. ప్రచండవిషాదమే ఈ నదీవేగప్రవాహము, భయము, భ్రమ అనునవి ఇందలిభయంకరములైన సుడిగుండములు. పండితులు నావికులు, విద్యయే గొప్పనావ. కాని వారు ఆ నావలను నడపలేరు. (వారి విద్య ఇచట నిరుపయోగమైనది.) దానిని నడుపు ఉపాయము ఎవ్వరును ఎఱుగరు. వనములలో సంచరించు కోలులు కిరాతులు ప్రయాణికులు. వారు ఈ నదీప్రవాహమును జూచి, మానసికముగా స్తబ్ధులైరి. ఈ కరుణానది ఆశ్రమములో గలిసినప్పుడు ఆ ఆశ్రమసముద్రమంతయును కల్లోలితమైనది. ఉభయరాజపరివారములును శోకవిహ్వలములైనవి. జ్ఞానము, ధైర్యము, లజ్జ అనునవి అదృశ్యమాయెను. దశరథరాజు యొక్క రూపగుణ శీలములను ప్రస్తుతించుచు అందఱును శోకసముద్రమున మునిగిరి. (చౌ॥ 1-4)

ఛం- అవగాహి సోక సముద్ర సోచహిఀ నారి నర బ్యాకుల మహా ।
దై దోష సకల సరోష బోలహిఀ బామ బిధి కీన్హో కహా ॥
సుర సిద్ధ తాపస జోగిజన ముని దేఖి దసా బిదేహ కీ ।
తులసీ న సమరథు కోఉ జో తరి సకై సరిత సనేహ కీ ॥

శోకసాగరమున మగ్నులైన స్త్రీపురుషులెల్లరును అతివ్యాకులపాటుతో విచారపడుచుండిరి. "విధాత ఎంత క్రూరకార్యము నొనరించినాడు?" అని అందఱును దూషించుచుండిరి. తులసీదాసు చెప్పుచున్నాడు. దేవతలు, సిద్ధులు, తాపసులు, యోగులు, మునులు మొదలగు వారందఱును ఆ సమయమున జనకరాజు పరిస్థితిని జూచి, స్నేహరూపనదిని దాటుటకు సమర్థులు కాకపోయిరి. కావున అందఱును శోకమగ్నులైరి. (ఛం)

సో- కిఏ అమిత ఉపదేస, జహఀ తహఀ లోగన్హ మునిబరన్హ ।
ధీరజు ధరిఅ నరేస, కహేఉ బసిష్ఠ బిదేహ సన ॥ 276 ॥

అక్కడక్కడ మునులు జనులకు అనేకవిధములుగా ఉపదేశములను ఇచ్చుచుండిరి. వసిష్ఠ మహర్షిజనకునితో పలికెను. "రాజా! ధైర్యము వహింపుము." (సో॥ 276)

చౌ- జాసు గ్యాను రబి భవ నిసి నాసా । బచన కిరన ముని కమల బికాసా ॥
తెహి కి మోహ మమతా నిఅరాఈ । యహ సియ రామ సనేహ బడాఈ ॥ 1 ॥
బిషఈ సాధక సిద్ధ సయానే । త్రిబిధ జీవ జగ బేద బఖానే ॥
రామ సనేహ సరస మన జాసూ । సాధు సభాఀ బడ ఆదర తాసూ ॥ 2 ॥
సోహ న రామ పేమ బిను గ్యానూ । కరనధార బిను జిమి జలజానూ ॥
ముని బహుబిధి బిదేహు సముఝాఏ । రామఘాట సబ లోగ నహాఏ ॥ 3 ॥

సకల సోక సంకుల నర నారీ । సో బాసరు బీతెఉ బిను బారీ ॥
పసు ఖగ మృగన్హ న కీన్హ అహారూ । ప్రియ పరిజన కర కౌన బిచారూ ॥ 4 ॥

జనక మహారాజుయొక్క జ్ఞాన భాస్కరుడు జనన మరణ రూపమైన రాత్రిని పటాపంచలు చేయును. ఆయన వచనకిరణములు మునుల హృదయకమలములను వికసింప జేయును. అట్టి జనకమహారాజును మోహమమకారములావరించుట నిజముగా శ్రీరామప్రేమప్రభావ ఫలితమే. విషయలోలురు, సాధకులు, జ్ఞానులు అని జీవులను వేదములు మూడు విధములుగా పేర్కొనినవి. శ్రీరాముని స్నేహసరస్సులో నిమగ్నమైన చిత్తములుగలవారిని సజ్జనసమాజము మిక్కిలి గౌరవించును. కర్ణధారుడులేనినావవలె శ్రీరామభక్తి లేని జ్ఞానము శోభింపదు. వసిష్ఠుడు జనకుని పెక్కురీతుల అనునయించెను. అందఱును శ్రీరామస్నానఘట్టమున మునుకలువేసిరి. స్త్రీపురుషులెల్లరును శోకభరితులైరి. ఆ దినమంతయు ఎవ్వరును నీటిని గూడ త్రాగలేదు. పశుపక్షిమృగాదులు సైతము ఆహారమును త్యజించినప్పుడు. ఇక పరిజనుల మాట చెప్పనేల? (చౌ॥ 1-4)

దో- దొఉ సమాజ నిమిరాజు రఘు, రాజు నహానే ప్రాత ।
బైఠే సబ బట బిటప తర, మన మలీన కృస గాత ॥ 277 ॥

మఱునాడు ప్రాతఃకాలముననే నిమివంశజుడైన జనకుని పరివారము, రఘు వంశమణియైన రామునిపరివారము స్నానములాచరించి, వటవృక్షచ్ఛాయలో ఆసీనులైరి. అందఱి మనస్సులు ఉదాసీనములై శరీరములు శుష్కించి యుండెను. (దో॥ 277)

చౌ- జే మహిసుర దసరథ పుర బాసీ । జే మిథిలాపతి నగర నివాసీ ॥
హంస బంస గుర జనక పురోధా । జిన్హ జగ మగు పరమారథు సోధా ॥ 1 ॥
లగే కహన ఉపదేస అనేకా । సహిత ధరమ నయ బిరతి బిబేకా ॥
కౌసిక కహి కహి కథా పురానీఀ । సముఝాఈ సబ సభా సుబానీఀ ॥ 2 ॥
తబ రఘునాథ కౌసికహి కహెఉ । నాథ కాలి జల బిను సబు రహెఉ ॥
ముని కహ ఉచిత కహత రఘురాఈ । గయఉ బీతి దిన పహర అఢాఈ ॥ 3 ॥
రిషి రుఖ లఖి కహ తెరహుతిరాజూ । ఇహాఀ ఉచిత నహిఀ అసన అనాజూ ॥
కహా భూప భల సబహి సోహానా । పాఇ రజాయసు చలే నహానా ॥ 4 ॥

అయోధ్యామిథిలానగరములబ్రాహ్మణులు అచట ఉండిరి. లోకాభ్యుదయము, పరమార్థతత్త్వములను కూలంకషముగా ఎఱిగిన వసిష్ఠ శతానంద విశ్వామిత్రులుగూడ అచటనే యుండిరి. ధర్మ, నీతి, వైరాగ్య, వివేక విషయములను వారు పెక్కు విధముల బోధించిరి. విశ్వామిత్రుడు సదస్యులకు పెక్కు పౌరాణికగాథలను వినిపించెను.(1)

1. అయోధ్యామిథిలానగరములను రెండింటిని కలిపినట్టి బ్రహ్మర్షి విశ్వామిత్రుని ఆగమనమును, రాజర్షియైన జనకమహారాజు ఆగమనమును ఈ ప్రకరణమున వర్ణించుట తులసీదాసు మహాకవి యొక్క ప్రత్యేకత.

పిమ్మట రఘునాథుడు విశ్వామిత్రునితో "స్వామీ! నిన్న ఎవ్వరును నీరుకూడముట్టలేదు". అనియనెను. ఆ మహర్షి "శ్రీరఘునాథుడు లెస్స పలికెను. నేడును అపరాహ్ణమైనది." అని నుడివెను. ఋషి ముఖములోని భావమును గమనించి, జనకుడు పలికెను. "ఇచట వండిన (పక్వ) ఆహారమును భుజించుట ఉచితముగాదు." రాజుగారిమాట అందఱికిని రుచించెను. ఋషీశ్వరుని ఆజ్ఞతో అందఱును మాధ్యాహ్నిక కృత్యములకు దిగిరి. (చౌ॥ 1-4)

దో- తెహి అవసర ఫల ఫూల దల, మూల అనేక ప్రకార।
లఇ ఆఏ బనచర బిపుల, భరి భరి కాఁవరి భార ॥ 278 ॥

ఇంతలో వనవాసులైన కోలులు, భిల్లులు వివిధఫలములను, పూవులను, ఆకులను, కందమూలములను గంపలలో నింపుకొని, వరుసలు గట్టి కావళ్ళల్లో తెచ్చిరి. (దో॥ 278)

చౌ- కామద భే గిరి రామ ప్రసాదా। అవలోకత అపహరత బిషాదా ॥
సర సరితా బన భూమి బిభాగా। జను ఉమగత ఆనఁద అనురాగా ॥ 1 ॥
బేలి బిటప సబ సఫల సఫూలా। బోలత ఖగ మృగ అలి అనుకూలా ॥
తెహి అవసర బన అధిక ఉఛాహూ। త్రిబిధ సమీర సుఖద సబ కాహూ ॥ 2 ॥
జాఇ న బరని మనోహరతాఈ। జను మహి కరతి జనక పహునాఈ ॥
తబ సబ లోగ నహాఇ నహాఈ। రామ జనక ముని ఆయసు పాఈ ॥ 3 ॥
దేఖి దేఖి తరుబర అనురాగే। జహఁ తహఁ పురజన ఉతరన లాగే ॥
దల ఫల మూల కంద బిధి నానా। పావన సుందర సుధా సమానా ॥ 4 ॥

శ్రీరామచంద్రునిఅనుగ్రహమువలన ఆ "కామదగిరి" అందరికిని కోరిన వస్తువులనన్నింటిని ప్రసాదించుచుండెను. వాటిని చూచినంతనే దుఃఖములన్నియును మాయమగుచుండెను. అచటి నదీతటాకములు, వనభూములు, ఆనందానురాగములతో వర్ధిల్లుచుండెను. వృక్షములు, లతలు ఫలపుష్పములతో కలకలలాడుచుండెను. పశుపక్షులు, భ్రమరములు మనోహరముగా పాడుచుండెను. ఆ సమయమున వనమునందు ఉత్సాహాతిరేకములు పెల్లుబుకుచుండెను. శీతలమందసుగంధవాయువులు అందఱికిని ఆహ్లాదమును గొల్పుచుండెను. ఆ వనరామణీయకము వర్ణనాతీతము. పృథ్వి జనకునకు ఆతిథ్యమిచ్చుచున్నట్లుండెను. మిథిలానగరవాసులు జనక, శ్రీరామ, వసిష్ఠుల ఆజ్ఞలను గైకొని వృక్ష సౌందర్యములచే ఆకర్షితులై హాయిగా విహరించుచుండిరి. పవిత్రములు, సుందరములు, అమృతతుల్యములగు ఫలములను, ఆకులను, కందమూలములను. (చౌ॥ 1-4)

దో- సాదర సబ కహఁ రామగుర, పఠఏ భరి భరి భార।
పూజి పితర సుర అతిథి గుర, లగే కరన ఫరహార ॥ 279 ॥

శ్రీరామునిగురువగు వసిష్ఠుడు సాదరముగా జనకపరివారములకు పుష్కలముగా పంపెను. పితరులను, దేవతలను, అతిథులను, గురువులను పూజించిన పిమ్మట అచట ఉన్నవారు అందఱును ఆ ఫలములను ఆరగించిరి.

(దో॥ 279)

చౌ- ఏహి బిధి బాసర బీతే చారీ। రాము నిరఖి నర నారి సుఖారీ॥
దుహు సమాజ అసి రుచి మన మాహీం। బిను సియ రామ ఫిరబ భల నాహీం॥ 1 ॥
సీతా రామ సంగ బనబాసూ। కోటి అమరపుర సరిస సుపాసూ॥
పరిహరి లఖన రాము బైదేహీ। జెహి ఘరు భావ బామ బిధి తేహీ॥ 2 ॥
దాహిన దఇఉ హోఇ జబ సబహీ। రామ సమీప బసిఅ బన తబహీ॥
మందాకిని మజ్జను తిహు కాలా। రామ దరసు ముద మంగల మాలా॥ 3 ॥
అటను రామ గిరి బన తాపస థల। అసను అమిఅ సమ కంద మూల ఫల॥
సుఖ సమేత సంబత దుఇ సాతా। పల సమ హోహిం న జనిఅహిం జాతా॥ 4 ॥

ఈ విధముగా నాలుగు (కొన్ని) దినములు గడిచినవి. శ్రీరామచంద్రుని జూచి ఎల్లరును సుఖులైరి. సీతారాములులేకుండ తిరిగిపోవుట ఉచితముగాదని ఉభయపరివారములును తలంచుచుండెను. వారికి సీతారాములతోపాటు వనవాసముగూడ కోటిస్వర్గములతో సమానముగా సుఖదాయకమై యున్నది. విధి వక్రించిన వాడే సీతారామలక్ష్మణులను వీడి ఇంటికై ఆరాటపడును. దైవము అనుకూలించినప్పుడే శ్రీరామునితోగూడి నివసించుభాగ్యము కలుగును. మందాకినీనదిలో నిత్యమూ మూడుసార్లు స్నానములు, ఆనందశుభలక్షణ సంపన్నుడైన శ్రీరామునిదర్శనము, శ్రీరామపర్వతమునకు (కామదగిరికి) ప్రదక్షిణములు వనములలో తపోభూములయందు విహారములు, అమృతతుల్యములైన కందమూలఫలములను భుజించుట -ఈ విధమైన ఆనందదాయకమైన జీవితము ఈరేడు (పదునాలుగు) సంవత్సరములైనను ఒక్క క్షణమువలె మనకు తెలియకుండగనే గడచి పోవును. (చౌ॥ 1-4)

దో- ఏహి సుఖ జోగ న లోగ సబ, కహహిం కహఁ అస భాగు।
సహజ సుభాయఁ సమాజ దుహు, రామ చరన అనురాగు॥ 280 ॥

మేము ఇంతటి సుఖములకు అర్హులముకాము. మాకు ఇట్టి భాగ్యము ఎట్లబ్బెను? - అని అందఱును నుడువుచుండిరి. ఇఱుపక్షములవారును శ్రీరామునిచరణములపై సహజమైన సంపూర్ణ ప్రేమను కలిగి యుండిరి

(దో॥ 280)

ఉభయ పక్షముల గౌరవమర్యాదలు-చర్చలు

చౌ- ఏహి బిధి సకల మనోరథ కరహీం। బచన సప్రేమ సునత మన హరహీం॥
సీయ మాతు తెహి సమయ పఠాఈం। దాసీం దేఖి సుఅవసరు ఆఈం॥ 1 ॥
సావకాస సుని సబ సియ సాసూ। ఆయఉ జనకరాజ రనివాసూ॥
కౌసల్యాఁ సాదర సనమానీ। ఆసన దిఏ సమయ సమ ఆనీ॥ 2 ॥

సీలు సనేహు సకల దుహు ఓరా । ద్రవహిఁ దేఖి సుని కులిస కఠోరా ॥
పులక సిథిల తన బారి బిలోచన । మహి నఖ లిఖన లగీఁ సబ సోచన ॥ 3 ॥
సబ సియ రామ ప్రీతి కి సి మూరతి । జను కరునా బహు బేష బిసూరతి ॥
సీయ మాతు కహ బిధి బుధి బాఁకీ । జో పయ ఫేను ఫోర పబి టాఁకీ ॥ 4 ॥

అందఱును ప్రేమ భరితములైన తమ మనోవాంఛలను ఇట్లు ప్రకటించుచుండిరి. వారి భక్తిభరిత వచనములు విన్నవారిమనస్సులను దోచుచుండెను. ఇంతలో సీతాదేవి తల్లియగు సునయనాదేవిచే కౌసల్యాది రాణులయొద్దకు పంపబడిన దాసీలు వచ్చిరి. ఆ దాసీల ద్వారా సీతాదేవి అత్తగార్లు ఆ సమయమున తీరికగా ఉన్నట్లు తెలిసికొని, జనకరాజుయొక్క రాణివాసస్త్రీలు వారిని కలిసికొనుటకు వెళ్లిరి. కౌసల్యాదేవి వారిని సాదరముగా ఆహ్వానించి, ఉచితాసనములపై కూర్చుండజేసెను. ఆ ఉభయపక్షములవారి అన్యోన్యానురాగములను, సౌశీల్యములను శోకవిచారములను చూచినచో, విన్నచో వజ్రములు గూడ ద్రవించి తీరును. వారి తనువులు పులకరించెను. కన్నుల నీరునిండెను. అందఱును విచారగ్రస్తులై తమ కాలిగోళ్లతో నేలను రాయుచు ఆలోచించుచుండిరి. సీతాదేవి అత్తగార్లందఱును సీతారాములప్రేమమూర్తులుగా కనబడిరి. కరుణరసమే అనేకరూపములలో విలపించుచున్నదా? అనునట్లు వారుండిరి. సీతాదేవిజననియైన సునయనాదేవి పలికెను. "విధాతబుద్ధి వక్రమైనది. పాలనురుగులవలె మృదువైన వస్తువులను కఠోరవజ్రములచే ఛేదించుచున్నాడు. (అనగా మీరు మిక్కిలి కోమలులు, నిర్దోషులు. కాని మీకు ఆపదపై ఆపద వచ్చుచున్నది.) (చౌ॥ 1-4)

దో- సునిఅ సుధా దేఖిఅహిఁ గరల, సబ కరతూతి కరాల ।
జహఁ తహఁ కాక ఉలూక బక, మానస సకృత మరాల ॥ 281 ॥

"అమృతము అను పేరును (పదమును) మాత్రము వినుచుందుము. కాని అది ప్రత్యక్షముగా లభింపదు. ఐతే విషముమాత్రము అక్కడక్కడ ప్రత్యక్షముగా చూడబడుచుండును. ఇట్లు విధాత కృత్యములన్నియును భయంకరములే. కాకులు గ్రుడ్లగూబలు కొంగలు అంతటను కనబడుచుండును. కాని హంసలు మాత్రము కేవలము మానస సరోవరమునందే ఉండును." (దో॥ 281)

చౌ- సుని ససోచ కహ దేబి సుమిత్రా । బిధి గతి బడి బిపరీత బిచిత్రా ॥
జో సృజి పాలఇ హరఇ బహోరీ । బాల కేలి సమ బిధి మతి భోరీ ॥ 1 ॥
కౌసల్యా కహ దోసు న కాహూ । కరమ బిబస దుఖ సుఖ ఛతి లాహూ ॥
కఠిన కరమ గతి జాన బిధాతా । జో సుభ అసుభ సకల ఫల దాతా ॥ 2 ॥
ఈస రజాఇ సీస సబహీ కేఁ । ఉతపతి థితి లయ బిషహు అమీ కేఁ ॥
దేబి మోహ బస సోచిఅ బాదీ । బిధి ప్రపంచు అస అచల అనాదీ ॥ 3 ॥
భూపతి జిఅబ మరబ ఉర ఆనీ । సోచిఅ సఖి లఖి నిజ హిత హానీ ॥
సీయ మాతు కహ సత్య సుబానీ । సుకృతీ అవధి అవధపతి రానీ ॥ 4 ॥

సునయనాదేవి వచించిన ఈ మాటలను విని, సుమిత్రాదేవి విచారముతో పలికెను. "విధాతరీతి విచిత్రము, విపరీతము. జగత్తును సృష్టించి, పాలించువాడే సంహారమును గూడ చేయును. విధాతబుద్ధి బాలురక్రీడలవలె లీలావినోదాత్మకము." పిదప కౌసల్యపలికెను. "ఇందులో దోషమెవ్వరిదీలేదు. సుఖదుఃఖములు, మేలుకీడులు కర్మాధీనములు. కర్మగతి దుర్విజ్ఞేయము. దానిని విధాతయే యెఱుగును. అతడే మన కర్మలకు శుభాశుభఫలములనిచ్చును. ఉత్పత్తి స్థితిలయములును, అట్లే అమృతము, విషముగూడ ఈశ్వరాధీనములే. అతని ఆజ్ఞ అనుల్లంఘనీయము. దేవీ! మోహవశమున విచారించుట వృథా. బ్రహ్మ సృజించిన భవ(మాయా)జాలము అచలము, అనాది. సఖీ! మహారాజుగారి జీవితమును మరణమును తలచి, దుఃఖించుటకు కారణము కేవలము మన స్వార్థమే. ఇట్టి సంఘటనలు లోకమున సహజమే". తరువాత సునయనాదేవి పలికెను. "మీరు పలికిన మాటలు సత్యములు. శ్రేష్ఠములు. మీరు పుణ్యపురుషుడైన అయోధ్యాధిపతి దశరథునిరాణులుగదా!" (చౌ॥ 1-4)

దో- లఖను రాము సియ జాహుఁ బన, భల పరినామ న పోచు ।
గహబరి హియఁ కహ కౌసిలా, మోహి భరత కర సోచు ॥ 282 ॥

కౌసల్యాదేవి శోకసంతప్తహృదయయై పలికెను. "శ్రీరాముడు, లక్ష్మణుడు సీతాదేవి వనములకు వెళ్లుటవలన మంచియే జరుగవచ్చును. హానిమాత్రము జరుగదు. కాని నాకు భరతుని గూర్చియే చింత. (దో॥ 282)

చౌ- ఈస ప్రసాద అసీస తుమ్హారీ । సుత సుతబధూ దేవసరి బారీ ॥
రామ సపథ మైఁ కీన్హి న కాఊ । సో కరి కహఉఁ సఖీ సతి భాఊ ॥ 1 ॥
భరత సీల గున బినయ బడాఈ । భాయప భగతి భరోస భలాఈ ॥
కహత సారదహు కర మతి హీచే । సాగర సీప కి జాహిఁ ఉలీచే ॥ 2 ॥
జానఉఁ సదా భరత కులదీపా । బార బార మోహి కహేఉ మహీపా ॥
కసేఁ కనకు మని పారిఖి పాఏఁ । పురుష పరిఖిఅహిఁ సమయఁ సుభాఏఁ ॥ 3 ॥
అనుచిత ఆజు కహబ అస మోరా । సోక సనేహఁ సయానప థోరా ॥
సుని సురసరి సమ పావని బానీ । భఈఁ సనేహ బికల సబ రానీ ॥ 4 ॥

ఈశ్వరుని కృపవలన మీ ఆశీర్వాదములవలన నా నలుగురు కుమారులును, కోడండ్లును గంగాజలముల వలె పవిత్రమైనవారు. సఖీ! నేనెప్పుడును శ్రీరామునిపై ప్రమాణము చేయలేదు. కాని నేడు శ్రీరామునిపై 'ఒట్టు' పెట్టుకొని, నిజము పల్కుచున్నాను. భరతుని శీలము, గుణము, వినయము, ఔదార్యము, సౌభ్రాతృత్వము, భక్తివిశ్వాసములు, మంచితనము మున్నగువానిని గూర్చి. వాగ్దేవియు వర్ణింపజాలదు. ఒక ముత్యపుచిప్పతో సముద్రజలములను తోడిపోయగలమా? నేను ఎల్లప్పుడును భరతుడే మా కులదీపకుడని భావించుచుంటిని. మహారాజుగారుకూడ ఎల్లప్పుడును నాతో ఈ మాటనే చెప్పెడివారు. బంగారమును ఆకుఱాతిపై రుద్దినప్పుడే, రత్నము కమసాలివానిచేత చిక్కినప్పుడే వాటినాణ్యత తెలియును. అట్లే వ్యక్తుల స్వభావములు సమయము వచ్చినప్పుడే ప్రకటితములగును. కాని నేడు ఈ విధముగా నేను పలుకుట అనుచితము. శోకస్నేహములలో వివేకము లోపించును" (ప్రేమ కారణముగ భరతుని పొగడుచున్నట్లు జనులు భావింతురు) గంగవలె పవిత్రమైన కౌసల్యాదేవివాణిని విని, రాణులందఱును స్నేహవికలలైరి. (చౌ॥ 1-4)

దో- కౌసల్యా కహ ధీర ధరి, సునహు దేబి మిథిలేసి ।
కో బిబేకనిధి బల్లభహి, తుమ్హహి సకఇ ఉపదేసి ॥ 283 ॥

కౌసల్య మఱల ధైర్యము వహించి, పల్కెను. "ఓమిథిలేశ్వరీ! మీరు వివేకనిధులైన జనక మహారాజుగారి ధర్మపత్నులు. మీకు ఉపదేశమును ఇయ్యగలవారు ఎవరు? (దో॥ 283)

చౌ- రాని రాయ సన అవసరు పాఈ । అపనీ భాఁతి కహబ సముఝాఈ ॥
రఖిఅహిఁ లఖను భరతు గవనహిఁ బన । జౌఁ యహ మత మానై మహీప మన ॥ 1 ॥
తౌ భల జతను కరబ సుబిచారీ । మోరేఁ సోచు భరత కర భారీ ॥
గూఢ సనేహ భరత మన మాహీఁ । రహేఁ నీక మొహి లాగత నాహీఁ ॥ 2 ॥
లఖి సుభాఉ సుని సరల సుబానీ । సబ భఇ మగన కరున రస రానీ ॥
నభ ప్రసూన ఝరి ధన్య ధన్య ధుని । సిథిల సనేహఁ సిద్ధ జోగీ ముని ॥ 3 ॥
సబు రనివాసు బిథకి లఖి రహేఊ । తబ ధరి ధీర సుమిత్రాఁ కహేఊ ॥
దేబి దండ జుగ జామిని బీతీ । రామ మాతు సుని ఉఠీ సప్రీతీ ॥ 4 ॥

ఓ రాణీ! అవకాశము లభించినప్పుడు లక్ష్మణుడు అయోధ్యలో నుండునట్లును, శ్రీరాముని సేవించుటకై భరతుడు వనవాసము చేయునట్లును మీమాటగా రాజుగారికి సూచించి, నచ్చజెప్పుడు. ఈ సూచన రాజుగారికి తృప్తికరమగుచో ఆలోచించి, ప్రయత్నము చేయుమనుడు. నాకు భరతుని గూర్చిన చింతపెద్దది. భరతునకు శ్రీరామునిపై అపారమైనప్రేమ గలదు. అతడు అయోధ్యలో ఉండుట సముచితముగా కన్పట్టదు." (అయోధ్యలో ఉన్నచో ప్రేమ వశమున అతడుగూడ ప్రాణత్యాగము చేయవచ్చును.) కౌసల్యాదేవికి భరతునిపైగల ప్రేమాతిరేకస్థితిని గమనించి, ఆమెపలికిన నిష్కపటవచనములను విని, రాణులందఱును కరుణరసములో మునిగిరి. ఆకాశమునుండి పూలవానతో పాటు "ధన్య, ధన్య" అని జయధ్వానములు వినిపించెను. సిద్ధులు, యోగులు, మునులు రామప్రేమపరవశులైరి. ఈ పరిస్థితినంతయు జూచి, రాణివాసము స్తబ్ధమాయెను. ధైర్యము వహించి, సుమిత్రాదేవి పలికెను. "రాత్రి రెండు గడియలు గడచినవి" ఈ మాటవినగానే కౌసల్యాదేవి అటనుండి లేచెను. (చౌ॥ 1-4)

దో- బేగి పాఉ ధారిఅ థలహి, కహ సనేహఁ సతిభాయ ।
హమరేఁ తౌ అబ ఈస గతి, కై మిథిలేస సహాయ ॥ 284 ॥

కౌసల్య స్నేహముతో సద్భావముతో పలికెను. "ఇంక మనగుడారములకు వెళ్లుదము. ఇప్పుడు భగవంతుడే మనకు దిక్కు. మిథిలేశ్వరుడు మనకు సహాయకుడు. (దో॥ 284)

చౌ- లఖి సనేహ సుని బచన బినీతా । జనకప్రియా గహ పాయ పునీతా ॥
దేబి ఉచిత అసి బినయ తుమ్హారీ । దసరథ ఘరిని రామ మహతారీ ॥ 1 ॥
ప్రభు అపనే నీచహు ఆదరహీఁ । అగిని ధూమ గిరి సిర తిను ధరహీఁ ॥
సేవకు రాఉ కరమ మన బానీ । సదా సహాయ మహేసు భవానీ ॥ 2 ॥

రఉరే అంగ జోగు జగ కో హై । దీప సహాయ కి దినకర సోహై ॥
రాము జాఇ బను కరి సుర కాజూ । అచల అవధపుర కరిహహిఁ రాజూ ॥ 3 ॥
అమర నాగ నర రామ బాహుబల । సుఖ బసిహహిఁ అపనేఁ అపనేఁ థల ॥
యహ సబ జాగబలిక కహి రాఖా । దేబి న హోఇ ముధా ముని భాషా ॥ 4 ॥

కౌసల్యాదేవిస్నేహమునుజూచి, ఆమెయొక్క వినమ్రవచనములనువిని, సునయనాదేవి ఆమెపవిత్ర పాదములను పట్టుకొని పలికెను. "దేవీ! నీవు దశరథమహారాజునకు ధర్మపత్నివి, శ్రీరామునకు తల్లివి. నీకీనమ్రత సహజమే. గొప్పవారు తమకంటె అల్పులనుగూడ ఆదరింతురు. అగ్ని పొగను, పర్వతములు గడ్డిని తలపై వహించును. మారాజుగారు త్రికరణశుద్ధిగా మీకు సేవకులు. సర్వదా అందఱికిని తోడుగా ఉండువారు ఆ పార్వతీపరమేశ్వరులే. జగత్తులో మీకు సహాయపడగలయోగ్యత ఎవరికి గలదు? దీపము సూర్యునకు సహాయకారి కాగల్గునా? శ్రీరామచంద్రుడు వనములకు వెళ్లి, దైవకార్యములను నెఱవేర్చి, తిరిగి వచ్చి, అయోధ్యను పరిపాలించును. శ్రీరాముని బాహుబలమువలన దేవతలు నాగులు మనుజులు తమతమ లోకములలో సుఖముగా నుందురు. ఈ విషయమును యాజ్ఞవల్క్యముని ఇంతకుముందే నుడివియుండిరి. దేవీ! మునివచనములు అసత్యములు కానేరవు. (చౌ॥ 1-4)

దో- అస కహి పగ పరి పేమ అతి, సియ హిత బినయ సునాఇ ।
సియ సమేత సియమాతు తబ, చలీ సుఆయసు పాఇ ॥ 285 ॥

ఈ విధముగా పలికి, సునయనాదేవి భక్తితో కౌసల్యాదేవిపాదములకు ప్రణమిల్లి, సీతాదేవిని తనతో తీసికొని పోవుటకు ప్రార్థించెను. అనుజ్ఞను పొంది, ఆమె సీతాదేవితోగూడి తన గుడారమునకు వెళ్లెను. (దో॥ 285)

చౌ- ప్రియ పరిజనహి మిలీ బైదేహీ । జో జెహి జోగు భాఁతి తెహి తేహీ ॥
తాపస బేష జానకీ దేఖీ । భా సబు బికల బిషాద బిసేషీ ॥ 1 ॥
జనక రామ గుర ఆయసు పాఈ । చలే థలహి సియ దేఖీ ఆఈ ॥
లీన్హి లాఇ ఉర జనక జానకీ । పాహుని పావన పేమ ప్రాన కీ ॥ 2 ॥
ఉర ఉమగేఉ అంబుధి అనురాగూ । భయఉ భూప మను మనహుఁ పయాగూ ॥
సియ సనేహ బటు బాఢత జోహా । తా పర రామ పేమ సిసు సోహా ॥ 3 ॥
చిరజీవీ ముని గ్యాన బికల జను । బూడత లహేఉ బాల అవలంబను ॥
మోహ మగన మతి నహిఁ బిదేహ కీ । మహిమా సియ రఘుబర సనేహ కీ ॥ 4 ॥

విదేహనందన సీతాదేవి తన కుటుంబ సభ్యులతో పెద్దవారినుండి చిన్నవారి వఱకును క్రమముగా అందఱిని కలిసెను. ఆమె వల్కలములను ధరించి యుండుటను జూచి, వారు శోక విహ్వలులైరి. శ్రీరాముని గురువగు వసిష్ఠుని ఆజ్ఞతో జనకుడు ఆమెయున్న గుడారమునకు వెళ్ళి, అచట సీతాదేవిని చూచెను. తనప్రాణములకంటెను మిన్నయైన సీతాదేవిని అక్కున జేర్చుకొనెను. అతని హృదయమున అనురాగసముద్రము ఉప్పొంగెను. జనకరాజుమనస్సు ఒక ప్రయాగవలెనుండెను. అందు సీతాదేవిప్రేమ అను ఒక అక్షయవటము పెఱుగుచున్నట్లు అతడు చూచెను. శ్రీరామప్రేమయనెడి బాలముకుందుడు ఆ వటపత్రమున శోభిల్లుచుండెను. జనకుడను జ్ఞానరూపుడైన

మార్కండేయ-ఋషి వ్యాకులుడై, ప్రేమసాగరములో మునుగుచు ఆ శ్రీరామప్రేమ అనెడి బాలముకుందుని ఆలంబనముగా పొందెను. విదేహునిబుద్ధి వస్తుతః మోహవశముగాదు. ఇది సీతారాములయెడ ఆయనకు గల ప్రేమ ప్రభావము. (చౌ॥ 1-4)

దో- సియ పితు మాతు సనేహ బస, బికల న సకీ సఁభారి ।
ధరనిసుతాఁ ధీరజు ధరేఉ, సముఉ సుధరము బిచారి ॥ 286 ॥

తల్లి దండ్రులపై తనకుగల ప్రేమప్రభావమున సీతాదేవి తనను తాను నిగ్రహించుకొనలేక పోయెను. కాని భూసుత యగుటవలన సమయసందర్భములను గమనించి, ధైర్యము వహించెను. (దో॥ 286)

చౌ- తాపస బేష జనక సియ దేఖీ । భయఉ పేము పరితోషు బిసేషీ ॥
పుత్రి పబిత్ర కిఏ కుల దోఊ । సుజస ధవల జగు కహ సబు కోఊ ॥ 1 ॥
జితి సురసరి కీరతి సరి తోరీ । గవను కీన్హ బిధి అండ కరోరీ ॥
గంగ అవని థల తీని బడేరే । ఏహిఁ కిఏ సాధు సమాజ ఘనేరే ॥ 2 ॥
పితు కహ సత్య సనేహఁ సుబానీ । సీయ సకుచ మహుఁ మనహుఁ సమానీ ॥
పుని పితు మాతు లీన్హి ఉర లాఈ । సిఖ ఆసిష హిత దీన్హి సుహాఈ ॥ 3 ॥
కహతి న సీయ సకుచి మన మాహీఁ । ఇహాఁ బసబ రజనీఁ భల నాహీఁ ॥
లఖి రుఖ రాని జనాయఉ రాఊ । హృదయఁ సరాహత సీలు సుభాఊ ॥ 4 ॥

తపస్విని వేషములోనున్న సీతాదేవినిజూచి, జనకునకు మిక్కిలి ప్రేమానందములు గలిగెను. పిదప ఇట్లు పలికెను. “ బిడ్డా! నీవు ఉభయవంశములను పావనమొనర్చితివి. నీ కీర్తి లోకమునకే వెలుగులనిచ్చుచున్నది, అని అందఱును భావించుచున్నారు. గంగానదికంటెను పవిత్రమైన నీ కీర్తినది అనేకబ్రహ్మాండములలో ప్రవహించుచున్నది. గంగానది కేవలము క్షేత్రత్రయమును (హరిద్వారము, ప్రయాగ, గంగాసాగరము) పవిత్ర తీర్థ స్థానములుగా మార్చినది. కాని నీ కీర్తినది అనేకసజ్జనసమాజములను తీర్థస్థానములుగా మార్చినది.” అని పలికిన జనకుని ప్రేమసిక్తమైన వాణిని విని, జానకి సిగ్గుదొంతరలలో మునిగెను. తల్లిదండ్రులు మఱల ఆమెను హృదయమునకు హత్తుకొనిరి, హితోక్తులను పలికిరి, ఆశీర్వాదములనిచ్చిరి. రాత్రివేళ అత్తగార్ల సేవలకు దూరముగా ఇచటనుండుట ఉచితముగాదని తెల్పుటకు సీతాదేవి వెనుకాడుచుండెను. సునయనాదేవి కూతురిముఖకవళికలను గ్రహించి, జనక రాజునకు తెలిపెను. ఇద్దఱును తమ మనస్సులలో ఆమెగుణశీలస్వభావములను మెచ్చుకొనిరి. (చౌ॥ 1-4)

దో- బార బార మిలి భేఁటి సియ, బిదా కీన్హి సనమాని ।
కహీ సమయ సిర భరత గతి, రాని సుబాని సయాని ॥ 287 ॥

వారు మాటిమాటికిని సీతాదేవిని అక్కున జేర్చుకొనుచుండిరి. పిదప కొంతసేపటికి వారు ఆమెను గుడారములకు సాదరముగా పంపిరి. సమయస్ఫూర్తి గలిగిన సునయనాదేవి ఈ సదవకాశమును గమనించి, తన భర్తకు భరతుని స్థితిని గూర్చి వివరింపసాగెను. (దో॥ 287)

చౌ- సుని భూపాల భరత బ్యవహారూ । సోన సుగంధ సుధా ససి సారూ ॥
మూదే సజల నయన పులకే తన । సుజసు సరాహన లగే ముదిత మన ॥ 1 ॥
సావధాన సును సుముఖి సులోచని । భరత కథా భవ బంధ బిమోచని ॥
ధరమ రాజనయ బ్రహ్మబిచారూ । ఇహాఁ జథామతి మోర ప్రచారూ ॥ 2 ॥
సో మతి మోరి భరత మహిమాహీ । కహై కాహ ఛలి ఛుఅతి న ఛాఁహీ ॥
బిధి గనపతి అహిపతి సివ సారద । కబి కోబిద బుధ బుద్ధి బిసారద ॥ 3 ॥
భరత చరిత కీరతి కరతూతీ । ధరమ సీల గున బిమల బిభూతీ ॥
సముఝత సునత సుఖద సబ కాహూ । సుచి సురసరి రుచి నిదర సుధాహూ ॥ 4 ॥

బంగారమునకు తావివలె చంద్రునిలో అమృతమువలెనున్న భరతుని సౌశీల్యమును విని, జనకుడు ఆనందాశ్రువులతోనిండిన తనకన్నులను మూసికొనెను. అనగా భరతునిప్రేమ ధ్యాసలో మునిగిపోయెను. ఆయనతనువు పులకరించెను. మనస్సులోనే భరతుని సౌశీల్యమును గూర్చి మెచ్చుకొనుచు ఇట్లు పలికెను. "ఓ సుముఖీ! సునయనా! సావధానముగా వినుము. భరతుని కథాశ్రవణము భవబంధవిమోచకము. ధర్మము, రాజనీతి, బ్రహ్మవిచారములను గూర్చి బుద్ధిబలము మేరకు నేనును కొంత యెఱుగుదును. వీటిలో నాకు కొంత ప్రవేశమున్నను భరతుని గొప్పదనము యొక్క నీడను గూడ తాకుటకు నేను అశక్తుడను. ఇక దానిని వర్ణించుట ఎట్లు సాధ్యము? కవులు, జ్ఞానులు, పండితులు, ఇతర బుద్ధిమంతులు మున్నగువారికి మాత్రమేగాక శేషుడు, సరస్వతి, శివుడు, బ్రహ్మ, గణపతి ప్రభృతి దేవతలందఱికిని, భరతుని చరిత్ర, కీర్తి, ప్రవర్తన, ధర్మశీలగుణములు ఆతనినిర్మలఐశ్వర్యముల శ్రవణము మిక్కిలి ఆనందదాయకము. ఇవి పరమపవిత్రమైన గంగకంటెను మిక్కిలి పునీతమైనవి. అమృతము కంటెను మధురమైనవి. (చౌ॥ 1-4)

దో- నిరవధి గున నిరుపమ పురుషు, భరతు భరత సమ జాని ।
కహిఅ సుమేరు కి సేర సమ, కబికుల మతి సకుచాని ॥ 288 ॥

భరతునిగుణములు అనంతములు. అతనిచరితము నిరుపమానమైనది. అతనికి అతడేసాటి. అతనిని ఎవరితో పోల్చుటకు యత్నించినను కవులబుద్ధులు కుంఠితములగును. సుమేరు పర్వతమును మనత్రాసులో తూచుట సాధ్యమా? (దో॥ 288)

చౌ- అగమ సబహి బరనత బరబరనీ । జిమి జలహీన మీన గము ధరనీ ॥
భరత అమిత మహిమా సును రానీ । జానహిఁ రాము న సకహిఁ బఖానీ ॥ 1 ॥
బరని సప్రేమ భరత అనుభాఊ । తియ జియ కీ రుచి లఖి కహ రాఊ ॥
బహురహిఁ లఖను భరతు బన జాహీఁ । సబ కర భల సబ కే మన మాహీఁ ॥ 2 ॥

దేబి పరంతు భరత రఘుబర కీ । ప్రీతి ప్రతీతి జాఇ నహిం తరకీ ॥
భరతు అవధి సనేహ మమతా కీ । జద్యపి రాము సీమ సమతా కీ ॥ 3 ॥
పరమారథ స్వారథ సుఖ సారే । భరత న సపనేహుం మనహుం నిహారే ॥
సాధన సిద్ధి రామ పగ నేహూ । మొహి లఖి పరత భరత మత ఏహూ ॥ 4 ॥

ఓ సుందరీ! నీరులేనినేలపై చేప ముందుకు పోవుటకు అసాధ్యమైనట్లు భరతుని మహిమను వర్ణించుటయు అంత అసాధ్యము. రాణీ! భరతుని అపారమహిమను శ్రీరాముడు మాత్రమే యెఱుగును. కాని ఆయనయు వర్ణింపజాలడు.'' ఈ విధముగా భరతుని ప్రభావమును వర్ణించుచు తన భార్యమనస్సును దెలిసికొని, జనక మహారాజు పలికెను.'' లక్ష్మణుడు అయోధ్యకు చేరుటయు, భరతుడు వనములలో శ్రీరాముని అనుసరించుటయు యుక్తమని నీవు పల్కుచుంటివి. అందఱి మనస్సులలో ఉన్న ఆలోచనయు ఇదియే. కాని దేవీ! శ్రీరామభరతుల మధ్యగల ప్రేమవిశ్వాసములు మన బుద్ధికి అగ్రాహ్యములు. శ్రీరామచంద్రుడు 'సమత్వము'నకు సీమ. భరతుడు మమతాప్రేమలకు పరాకాష్ఠ. భరతుడు ఎన్నడును. రామప్రేమనుతప్ప స్వార్థపరమార్థములనుగాని, ఇతరసుఖములనుగాని కలలోగూడ కోరడు. శ్రీరాముని పాదములయెడ నిరంతరభక్తియే అతనిఏకైకసాధనము, లక్ష్యము. ఇదియే భరతునిసిద్ధాంతమని నాకు తోచుచున్నది. (చౌ॥ 1-4)

దో- భోరెహుం భరత న పేలిహహిం, మనసహుం రామ రజాఇ ।
కరిఅ న సోచు సనేహ బస, కహెఉ భూప బిలఖాఇ ॥ 289 ॥

రాజు ప్రేమవిహ్వలుడై పలికెను. "భరతుడు పొరపాటునగూడ శ్రీరామచంద్రునిఆజ్ఞను మీఱడు. కావున వాత్సల్యవశమున నీవు ఆందోళనపడవలదు. (దో॥ 289)

చౌ- రామ భరత గున గనత సప్రీతీ । నిసి దంపతిహి పలక సమ బీతీ ॥
రాజ సమాజ ప్రాత జుగ జాగే । న్హాఇ న్హాఇ సుర పూజన లాగే ॥ 1 ॥
గే నహాఇ గుర పహిం రఘురాఈ । బంది చరన బోలే రుఖ పాఈ ॥
నాథ భరతు పురజన మహతారీ । సోక బికల బనబాస దుఖారీ ॥ 2 ॥
సహిత సమాజ రాఉ మిథిలేసూ । బహుత దివస భఏ సహత కలేసూ ॥
ఉచిత హోఇ సోఇ కీజిఅ నాథా । హిత సబహీ కర రౌరేం హాథా ॥ 3 ॥
అస కహి అతి సకుచే రఘురాఊ । ముని పులకే లఖి సీలు సుభాఊ ॥
తుమ్హ బిను రామ సకల సుఖ సాజా । నరక సరిస దుహు రాజ సమాజా ॥ 4 ॥

ఈ విధముగ శ్రీరామభరతులగుణప్రశంసలతో వారికి ఆ రాత్రియంతయు ఒక్క క్షణమువలె గడచెను. అయోధ్యామిథిలావాసులు ప్రాతఃకాలముననే మేల్కొని, స్నానాదికములనాచరించి, ఇష్టదైవములను ఆరాధించిరి. శ్రీరాముడు స్నానాదికములను ముగించుకొని, వసిష్ఠమహామునికడకు వెళ్లెను. ఆయన పాదములకు ప్రణమిల్లి, ఆ ముని ఇంగితమును ఎఱింగి, ఇట్లు పలికెను. మునీశ్వరా! భరతుడు, అయోధ్యావాసులు, తల్లులు వనవాసదుఃఖితులై

వ్యాకులపాటునకు లోనైయున్నారు. మిథిలాధిపతి జనకుడుగూడ సపరివారముగా క్లేశములను అనుభవించుచున్నాడు. చాలా దినములు గడిచినవి. కావున ఓ మునీశ్వరా! మీకు ఉచితమని తోచిన దానిని చేయుడు. అందఱి హితమూ మీ చేతులలోనే యున్నది" - అని పలికి శ్రీరాముడు మౌనము వహించెను. రామునిశీలస్వభావములకు వసిష్ఠుడు పులకితగాత్రుడాయెను. పిదప మునిపల్కెను. "రామా! నీవు లేకుండ ఈ ఉభయబృందములవారికిని (అయోధ్యావాసులకును, మిథిలావాసులకును) ఇల్లు, వాకిలి, ఇతర సుఖములు నరకప్రాయములు. (చౌ॥ 1-4)

దో- ప్రాన ప్రాన కే జీవ కే, జివ సుఖ కే సుఖ రామ।
తుమ్హ తజి తాత సొహాత గృహ, జిన్హహి తిన్హహి బిధి బామ ॥ 290 ॥

రామా! నీవు అందఱికిని ప్రాణములకు ప్రాణమైనవాడవు. జీవులకు జీవుడవు. సుఖములకు సుఖస్వరూపుడవు. నాయనా! నిన్ను వీడి ఐహికసుఖములను కోరుకొనువాడు దైవోపహతుడు. (దో॥ 290)

చౌ- సో సుఖు కరము ధరము జరి జాఊ। జహఀ న రామ పద పంకజ భాఊ ॥
జోగు కుజోగూ గ్యాను అగ్యానూ। జహఀ నహిఀ రామ పేమ పరధానూ ॥ 1 ॥
తుమ్హ బిను దుఖీ సుఖీ తుమ్హ తేహీఀ। తుమ్హ జానహు జియ జో జెహి కేహీఀ ॥
రాఉర ఆయసు సిర సబహీ కేఀ। బిదిత కృపాలహి గతి సబ నీకేఀ ॥ 2 ॥
ఆపు ఆశ్రమహి ధారిఅ పాఊ। భయఉ సనేహ సిథిల మునిరాఊ ॥
కరి ప్రనాము తబ రాము సిధాఏ। రిషి ధరి ధీర జనక పహిఀ ఆఏ ॥ 3 ॥
రామ బచన గురు నృపహి సునాఏ। సీల సనేహ సుభాయఀ సుహాఏ ॥
మహారాజ అబ కీజిఅ సోఈ। సబ కర ధరమ సహిత హిత హోఈ ॥ 4 ॥

శ్రీరాముని చరణకమలములపై భక్తిలేనివాని సుఖములు, కర్మలు, ధర్మములు కాల్పనా? శ్రీరామునిపై భక్తిలేని యోగము యోగమేగాదు, అది దుర్యోగము, జ్ఞానము జ్ఞానమేగాదు, అది అజ్ఞానము. అందఱి సుఖములకును నీవే కారణము.[1,2] నీవు దూరమైనచో వారికి మిగులునవి దుఃఖములే. అందఱి మనస్సులలోని భావములను నీవు ఎఱుగుదువు. నీ ఆజ్ఞయే అందఱికిని శిరోధార్యము. నీవు కృపాళుడవు. అందఱిగతియు నీకు పూర్తిగా తెలియును. ప్రస్తుతమునకు నీవు ఆశ్రమమునకు వెళ్లుము." ఇట్లు పలికి వసిష్ఠుడు స్నేహపరవశుడాయెను. అంతట శ్రీరాముడు మునికి ప్రణమిల్లి, అచ్చటినుండి వెడలిపోయెను. వసిష్ఠుడు ధైర్యము వహించి, జనకునికడకు ఏతెంచెను. గురువు శ్రీరామచంద్రుని స్నేహశీలయుక్తములైన వచనములను రాజునకు వినిపించి ఇట్లు పలికెను. "రాజా! అందఱికిని హితమును గూర్చు ధర్మయుక్తమైనఉపాయమును సూచింపుడు. (చౌ॥ 1-4)

---

1. సున్నాలెన్నియున్నను వాటికి ముందు ఒకటిని (ఒక అంకెను) చేర్చినప్పుడే ఆ సున్నాలకు (ఆ సంఖ్యకు) విలువ ఏర్పడును.
2. ఏమి చేసితేనేమి? శ్రీరామ స్వామికరుణలేని వారిలలో ॥ ఏమి ॥
   కామమోహదాసులై శ్రీరాముని కట్టు తెలియని వారిలలో ॥ ఏమి ॥ (త్యాగరాజ)

దో- గ్యాన నిధాన సుజాన సుచి, ధరమ ధీర నరపాల ।
తుమ్హ బిను అసమంజస సమన, కో సమరథ ఏహి కాల ॥ 291 ॥

మహారాజా! మీరు విజ్ఞాననిధులు, సుజనులు, పవిత్రులు, ధర్మనిష్ఠాపరులు. ఈ ధర్మసంకట పరిస్థితిని పరిష్కరించుటకు మీరే సమర్థులు. (దో॥ 291)

చౌ- సుని ముని బచన జనక అనురాగే । లఖి గతి గ్యాను బిరాగు బిరాగే ॥
సిథిల సనేహఁ గునత మన మాహీఁ । ఆఏ ఇహాఁ కీన్హ భల నాహీఁ ॥ 1 ॥
రామహి రాయఁ కహేఉ బన జానా । కీన్హ ఆపు ప్రియ ప్రేమ ప్రవానా ॥
హమ అబ బన తేఁ బనహి పఠాఈ । ప్రముదిత ఫిరబ బిబేక బడాఈ ॥ 2 ॥
తాపస ముని మహిసుర సుని దేఖీ । భఏ ప్రేమబస బికల బిసేషీ ॥
సమఉ సముఝి ధరి ధీరజు రాజా । చలే భరత పహిఁ సహిత సమాజా ॥ 3 ॥
భరత ఆఇ ఆగేఁ భఇ లీన్హే । అవసర సరిస సుఆసన దీన్హే ॥
తాత భరత కహ తెరహుతి రాఊ । తుమ్హహి బిదిత రఘుబీర సుభాఊ ॥ 4 ॥

వసిష్ఠుని వచనములను విని, జనకుడు ప్రేమపరవశుడాయెను. ఆయనస్థితిని జూచి, జ్ఞానవైరాగ్యములకును వైరాగ్యము అబ్బెను. "మేము ఇచ్చటికి వచ్చుట సముచితముగా కన్పట్టుట లేదు". అని స్నేహాతిరేకముచే అతడు తన మనస్సులో తలపోసెను. " దశరథ మహారాజు శ్రీరాముని వనములకు పొమ్మని చెప్పి, పుత్ర విరహమును భరింపజాలక అసువులను వీడి, రామునిపై తనకుగల అపారప్రేమను నిరూపించుకొనెను. కాని ఇప్పుడు మనము ఆయనను ఈ వనములనుండి గహనారణ్యములకు పంపి, మనతెలివితేటలకు సంతోషపడుచు ఇండ్లకు మఱలెదము". రాజుగారి ఈ స్థితిని జూచి, మాటలను విని, తాపసులు, మునులు బ్రాహ్మణులు ప్రేమవిహ్వలులైరి. అనువగు సమయమును జూచుకొని, జనక మహారాజు ధైర్యమును బూని, తన పరివారములతో భరతుని యొద్దకు వెళ్లెను. భరతుడు సాదరముగా ఎదురేగి, ఆయనకు స్వాగతము పలికెను. ఉచితాసనముపై ఆసీనుని గావించెను. జనకుడు ఇట్లు పలికెను. "నాయనా! శ్రీరాముని స్వభావము నీకు సుపరిచితమే. (చౌ॥ 1-4)

దో- రామ సత్యబ్రత ధరమ రత, సబ కర సీలు సనేహు ।
సంకట సహత సకోచ బస, కహిఅ జో ఆయసు దేహు ॥ 292 ॥

శ్రీరాముడు సత్యవ్రతుడు, ధర్మపరాయణుడు. ఆయనహృదయమున అందఱియెడ ప్రేమాదరములు గలవు. కావున ఎటుచెప్పుటకును వలనుపడక అతడు సంకటపరిస్థితిని ఎదుర్కొనుచున్నాడు. నీ ఆశయమును దెల్పుము. దానిని ఆయనకు తెల్పెదను." (దో॥ 292)

చౌ- సుని తన పులకి నయన భరి బారీ । బోలే భరతు ధీర ధరి భారీ ॥
ప్రభు ప్రియ పూజ్య పితా సమ ఆపూ । కులగురు సమ హిత మాయ న బాపూ ॥ 1 ॥

కౌసికాది ముని సచివ సమాజూ । గ్యాన అంబునిధి ఆపును ఆజూ ॥
సిసు సేవకు ఆయసు అనుగామీ । జాని మోహి సిఖ దేఇఅ స్వామీ ॥ 2 ॥
ఏహిం సమాజ థల బూఝుబ రాఉర । మౌన మలిన మైం బోలబ బాఉర ॥
ఛోటే బదన కహఉం బడి బాతా । ఛమబ తాత లఖి బామ బిధాతా ॥ 3 ॥
ఆగమ నిగమ ప్రసిద్ధ పురానా । సేవాధరము కఠిన జగు జానా ॥
స్వామి ధరమ స్వారథహి బిరోధూ । బైరు అంధ ప్రేమహి న ప్రబోధూ ॥ 4 ॥

ఈ మాటలను విని, భరతునితనువు పులకరించెను. నేత్రములు అశ్రుపూరితములాయెను. అతడు ధైర్యమువహించి పలికెను. "ప్రభూ! మీరు మాకు పితృతుల్యులు. మాకు ప్రీతి పాత్రులు, పూజ్యులు. మాకులగురువైన వసిష్ఠుడు మా తలిదండ్రుల కంటెను మాకు హితమును గూర్చువాడు. విశ్వామిత్రుడు మొదలగు మహర్షులును, మంత్రులును, ఇక్కడనే కలరు. జ్ఞానసాగరులైన మీరును ఇచట కలరు. ప్రభూ! నన్ను బాలునిగా, మీ ఆజ్ఞలను తలదాల్చు సేవకునిగా భావించి, ఉపదేశమును ఇండు. ఇట్టి పవిత్ర స్థలమున, సజ్జనుల మధ్య, జ్ఞానులును పూజ్యులును ఐన మీరు నన్ను అడుగుట! దానికి నేను మౌనముగా ఉన్నచో మలిన మనస్కునిగా భావింపబడుదును. ఒకవేళ ఏదైనను చెప్పినచో నేను పిచ్చివాడనే అగుదును. పిట్ట కొంచెము, కూత ఘనము అన్నట్లు ఉన్నది- నేను చిన్నవానినైనను పెద్దవానివలె మాట్లాడుచున్నాను. విధివైపరీత్యమును గమనించి, నన్ను క్షమింపుడు. 'సేవాధర్మము చాల క్లిష్టమైనది'- అని వేదశాస్త్ర పురాణములునుడువు చున్నవి. స్వామి ధర్మము, స్వార్థము ఒక చోట ఇముడజాలవు. స్వామిధర్మమున కర్తవ్యపరాయణత్వము ముఖ్యము. స్వార్థము దానికి విరుద్ధము. (నేను ప్రేమవశమున పల్కినను లేక స్వార్థముతో నుడివినను అందు దోషమే గోచరించును.) (చౌ॥ 1-4)

దో- రాఖి రామ రుఖ ధరము బ్రతు, పరాధీన మోహి జాని ।
సబ కేం సమ్మత సర్బహిత, కరిఅ పేము పహిచాని ॥ 293 ॥

కావున నన్ను అస్వతంత్రునిగా భావించి, శ్రీరామచంద్రుని ఇష్టమును, ధర్మపరాయణత్వమును, సత్యపాలనమును గౌరవించి, ఆయనయెడల అందఱి ప్రేమానురాగములను గుర్తించి, అందఱికిని సమ్మతము, శుభప్రదము ఐన దానిని నిర్ణయింపుడు. (దో॥ 293)

చౌ- భరత బచన సుని దేఖి సుభాఊ । సహిత సమాజ సరాహత రాఊ ॥
సుగమ అగమ మృదు మంజు కఠోరే । అరథు అమిత అతి ఆఖర థోరే ॥ 1 ॥
జ్యోం ముఖు ముకుర ముకురు నిజ పానీ । గహి న జాఇ అస అదభుత బానీ ॥
భూప భరతు ముని సహిత సమాజూ । గే జహం బిబుధ కుముద ద్విజరాజూ ॥ 2 ॥
సుని సుధి సోచ బికల సబ లోగా । మనహుం మీనగన నవ జల జోగా ॥
దేవం ప్రథమ కులగుర గతి దేఖీ । నిరఖి బిదేహ సనేహ బిసేషీ ॥ 3 ॥

రామ భగతిమయ భరతు నిహారే । సుర స్వారథీ హహరి హియఁ హారే ॥
సబ కొఉ రామ పేమమయ పేఖా । భఏ అలేఖ సోచ బస లేఖా ॥ 4 ॥

భరతుని వచనములను విని, ఆతని సౌశీల్యమునకు ముగ్ధుడై జనకరాజు పరివారముతో గూడి ఆయనను ప్రశంసించెను. విజ్ఞుడైన భరతునిమాటలు సుగమములైనను గంభీరములు, మృదు మధురములైనను కఠినములు, సంక్షిప్తములేయైనను వాటి అర్థములు అపారములు, అగాధములు, అద్దములోని ప్రతిబింబమువలె భరతుని వాణి అగ్రాహ్యము. (పట్టుకొనుటకు దొరకనిది) పిమ్మట దేవతలనెడి కుముదములను వికసింపజేయు శ్రీరామచంద్రుని కడకు జనక మహారాజు, భరతుడు, వసిష్ఠ మహర్షి వెళ్లిరి. ఈ విషయమును ఎఱింగి, శ్రీరాముని నిర్ణయము ఎట్లుండునో? అను ఆందోళనతో 'వర్షఋతు ఆరంభమున క్రొత్తనీటిలో విలవిలలాడు చేపవలె' ప్రజలెల్లరును వ్యాకులతనొందిరి. దేవతలు మొదట వసిష్ఠుని స్థితిని, పిదప జనకుని విశిష్టప్రేమను, కడకు రామభక్తిలో మునింగిన భరతుని జూచిరి. అపుడు స్వార్థపరులైన దేవతలు తమ కార్యము సిద్ధింపదేమోయని భయపడి, నిరాశకు లోనైరి. అందఱును శ్రీరామభక్తిపరవశులై యుండుట జూచి, వారు అంతులేని విచారమునకు లోనైరి. (చౌ॥ 1-4)

దో- రాము సనేహ సకోచ బస, కహ ససోచ సురరాజు ।
రచహు ప్రపంచహి పంచ మిలి, నాహిఁ త భయఉ అకాజు ॥ 294 ॥

దేవేంద్రుడు చింతాక్రాంతుడై, "శ్రీరామచంద్రుడు భరతాదుల ప్రేమానురాగములకు వశుడైయున్నాడు. కావున మనమందఱము కలిసి, ఏదైననొక యుక్తిని పన్నవలెను. లేనిచో మన పని చెడిపోవును" అని పలికెను.

(దో॥ 294)

చౌ- సురన్హ సుమిరి సారదా సరాహీ । దేబి దేవ సరనాగత పాహీ ॥
ఫేరి భరత మతి కరి నిజ మాయా । పాలు బిబుధ కుల కరి ఛల ఛాయా ॥ 1 ॥
బిబుధ బినయ సుని దేబి సయానీ । బోలీ సుర స్వారథ జడ జానీ ॥
మో సన కహహు భరతమతి ఫేరూ । లోచన సహస న సూఝ సుమేరూ ॥ 2 ॥
బిధి హరి హర మాయా బడి భారీ । సోఉ న భరత మతి సకఇ నిహారీ ॥
సో మతి మోహి కహత కరు భోరీ । చందిని కర కి చండకర చోరీ ॥ 3 ॥
భరత హృదయఁ సియ రామ నివాసూ । తహఁ కి తిమిర జహఁ తరని ప్రకాసూ ॥
అస కహి సారద గఇ బిధి లోకా । బిబుధ బికల నిసి మానహుఁ కోకా ॥ 4 ॥

ఆసమయమున దేవతలు సరస్వతీదేవిని స్మరించి, స్తుతించి, ప్రార్థించిరి. "దేవీ! దేవతలందఱును నీ శరణుజొచ్చినారు. మమ్ము రక్షింపుము. నీ మాయా ప్రభావముచే భరతుని బుద్ధిని మార్చుము. ఏదైన నొక కపటోపాయముపన్ని దేవతలను కాపాడుము." దేవతల ప్రార్థనలను ఆలకించిన సరస్వతీ దేవి "వీరు స్వార్థ పరత్వముచే వివేకశూన్యులైనారు." అని భావించి, దేవేంద్రునితో ఇట్లు పలికెను. "భరతుని బుద్ధిని మార్చవలసినదిగా నన్ను అడుగుచుంటివి. వేయికన్నులున్నను నీకు మేరు పర్వతము కనబడుట లేదా? బ్రహ్మ విష్ణు మహేశ్వరులమాయ మిక్కిలి

ప్రబలమైనది. అదియును భరతుని బుద్ధివైపు చూచుటకు సమర్థము గాదు. భరతునిబుద్ధి వైభవము అట్టిది. అట్టి దానిని మార్చుటకు శక్యమా? ప్రచండ కిరణములుగల సూర్యుని (సూర్యతాపమును) వెన్నెల అపహరింపగలదా? భరతుని హృదయములో శ్రీసీతారాములు నిండి యున్నారు. సూర్యుడున్నచోట చీకటి ఉండగలదా?" అని పలికి సరస్వతి బ్రహ్మలోకమునకు వెళ్లిపోయెను. రాత్రులయందు చక్రవాక పక్షులవలె దేవతలు వ్యాకులులైరి. (చౌ॥ 1-4)

దో- సుర స్వారథీ మలీన మన, కీన్హ కుమంత్ర కుఠాటు ।
రచి ప్రపంచ మాయా ప్రబల భయ భ్రమ అరతి ఉచాటు ॥ 295 ॥

దేవతలు స్వార్థపరులై, మలిన మనస్కులై కుతంత్రములను పన్నిరి. తమ ప్రబల మాయాజాలమును పఱచి, అయోధ్యప్రజలలో భయము, భ్రమ, విరక్తి, ఉద్వేగములను వ్యాపింపచేసిరి. (దో॥ 295)

చౌ- కరి కుచాలి సోచత సురరాజూ । భరత హాథ సబు కాజు అకాజూ ॥
గఏ జనకు రఘునాథ సమీపా । సనమానే సబ రబికుల దీపా ॥ 1 ॥
సమయ సమాజ ధరమ అబిరోధా । బోలే తబ రఘుబంస పురోధా ॥
జనక భరత సంబాదు సునాఈ । భరత కహాఉతి కహీ సుహాఈ ॥ 2 ॥
తాత రామ జస ఆయసు దేహూ । సో సబు కరై మోర మత ఏహూ ॥
సుని రఘునాథ జోరి జుగ పానీ । బోలే సత్య సరల మృదు బానీ ॥ 3 ॥
బిద్యమాన ఆపుని మిథిలేసూ । మోర కహబ సబ భాంతి భదేసూ ॥
రాఉర రాయ రజాయసు హోఈ । రాఉరి సపథ సహీ సిర సోఈ ॥ 4 ॥

ఈ కుతంత్రములకు పాల్పడియు, ఇంద్రుడు తనప్రయత్నము యొక్క 'జయాపజయములు' భరతుని మీదనే ఆధారపడియున్నవని భావించెను. ఇక్కడ జనకుడు వసిష్ఠాదిమునులతో గూడి, శ్రీ రఘునాథుని యొద్దకు వచ్చెను. సూర్యవంశదీపకుడైన శ్రీరాముడు అందఱిని గౌరవించెను. అప్పుడు వసిష్ఠుడు సమయసమాజధర్మములకు అనుగుణమైన వచనములను పలికెను. మొదట జనకభరతుల సంవాదమును వినిపించి,పిదప భరతుని కథనమును తెలిపెను. అనంతరము "నాయనా! రామా! అందఱును నీ ఆజ్ఞను తలదాల్చెదరు. ఇది నా అభిప్రాయము" అని పలికెను. రఘునాథుడు చేతులు జోడించి, మృదుమధురముగా సత్యమును వచించెను." మీరును, మిథిలేశ్వరుడును ఉండగా మీ సమక్షమున నేను పలుకుట అన్ని విధములుగా అనుచితము. మీరు, మహారాజు గారు ఇచ్చెడి ఆజ్ఞ అందఱికిని శిరోధార్యము. దానిని నేను తప్పక పాటింతునని శపథము చేయుచున్నాను." (చౌ॥ 1-4)

దో- రామ సపథ సుని ముని జనకు, సకుచే సభా సమేత ।
సకల బిలోకత భరత ముఖు, బనఇ న ఊతరు దేత ॥ 296 ॥

శ్రీరాముని శపథమును విని, మునీశ్వరుడు, జనక మహారాజు, సభాసదులు, అందఱును సందిగ్ధావస్థలో పడిరి. ఎవ్వరును పెదవి విప్పలేదు. అందఱును భరతుని వైపుచూడసాగిరి. (దో॥ 296)

చౌ- సభా సకుచ బస భరత నిహారీ । రామబంధు ధరి ధీరజు భారీ ॥
కుసమఉ దేఖి సనేహు సంభారా । బఢత బింధి జిమి ఘటజ నివారా ॥ 1 ॥
సోక కనకలోచన మతి ఛోనీ । హరీ బిమల గున గన జగజోనీ ॥
భరత బిబేక బరాహఁ బిసాలా । అనాయాస ఉధరీ తెహి కాలా ॥ 2 ॥
కరి ప్రనాము సబ కహఁ కర జోరే । రాము రాఉ గుర సాధు నిహోరే ॥
ఛమబ ఆజు అతి అనుచిత మోరా । కహఉఁ బదన మృదు బచన కఠోరా ॥ 3 ॥
హియఁ సుమిరీ సారదా సుహాఈ । మానస తేఁ ముఖ పంకజ ఆఈ ॥
బిమల బిబేక ధరమ నయ సాలీ । భరత భారతీ మంజు మరాలీ ॥ 4 ॥

సదస్యుల ధోరణిని గమనించి, భరతుడు మిక్కిలి ధైర్యము వహించెను. పెఱుగుచున్న వింధ్యాచలమును అగస్త్యుడు అదుపు చేసినట్లు భరతుడు నిబ్బరముతో తన ప్రేమోద్రేకములను నిరోధించెను. శోకమనెడి హిరణ్యాక్షుడు సభాసదుల బుద్ధియనెడి పృథ్విని హరించి వేసెను. ఆ బుద్ధి విమలసద్గుణసమూహములనెడి జగత్తును ఉత్పన్నము చేయునట్టిది. ఆసమయముననే భరతుని వివేకమనెడి ప్రబలవరాహము శోకరూప హిరణ్యాక్షుని తుదముట్టించి, బుద్ధియనెడి పృథ్విని అవలీలగా కాపాడెను. భరతుడు అంజలి ఘటించి, అందఱికిని నమస్కరించెను. శ్రీరామచంద్రునకును, జనకమహారాజునకును, గురువైన వసిష్ఠునకును, సాధుపురుషులకును ఇట్లు విన్నవించెను. "నేటి నా సాహసవచనములను మన్నింపుడు. నా నోట కఠినములైన మాటలు వెలువడుచున్నవి." అతడు వాగ్దేవిని స్మరించెను. వెంటనే ఆమె అతని మనస్సనెడి మానససరోవరమునుండి ఆతని ముఖకమలమున విరాజిల్లెను. నిర్మలవివేకము, ధర్మము, నీతి సమ్మిళితమైన భరతుని వాణియనెడి హంస ధర్మాధర్మములనెడి నీరక్షీరములను విభజించెను.

(చౌ॥ 1-4)

దో- నిరఖి బిబేక బిలోచనన్హి, సిథిల సనేహఁ సమాజు ।
కరి ప్రనాము బోలే భరతు, సుమిరి సీయ రఘురాజు ॥ 297 ॥

భరతుడు తన వివేకదృష్టితో ప్రేమపరవశులైన సదస్యులను జూచి, వారికి ప్రణమిల్లి, శ్రీ సీతారాములను స్మరించి, యిట్లు పలికెను. (దో॥ 297)

చౌ- ప్రభు పితు మాతు సుహృద గుర స్వామీ । పూజ్య పరమ హిత అంతరజామీ ॥
సరల సుసాహిబు సీల నిధానూ । ప్రనతపాల సర్బగ్య సుజానూ ॥ 1 ॥
సమరథ సరనాగత హితకారీ । గునగాహకు అవగున అఘ హారీ ॥
స్వామి గొసాఁఇహి సరిస గొసాఈఁ । మొహి సమాన మైఁ సాఇఁ దొహాఈఁ ॥ 2 ॥
ప్రభు పితు బచన మోహ బస పేలీ । ఆయఉఁ ఇహాఁ సమాజు సకేలీ ॥
జగ భల పోచ ఊఁచ అరు నీచూ । అమిఅ అమరపద మాహురు మీచూ ॥ 3 ॥

రామ రజాఇ మేట మన మాహీం । దేఖా సునా కతహుఁ కోఉ నాహీం ॥
సో మైం సబ బిధి కీన్హి ఢిఠాఈ । ప్రభు మానీ సనేహ సెవకాఈ ॥ 4 ॥

"ప్రభూ! నాకు తల్లి, తండ్రి, మిత్రుడు, గురువు, స్వామి, హితకారి, అంతర్యామి, అన్నియు మీరే. మీరు సరళహృదయులు, నాకు యజమానులు, పూజ్యులు, గుణశీలనిధులు, శరణాగతవత్సలురు, సర్వజ్ఞులు, ఉదారులు, సమర్థులు, శరణుజొచ్చిన వారికి హితైషులు, గుణగ్రాహులు, దోషములను, పాపములను హరించువారు. స్వామీ! నేను ప్రమాణముచేసి చెప్పుచున్నాను. మీ వంటి ప్రభువు మీరే. నావంటి అపరాధి మఱియొకడు ఉండడు. తండ్రిగారి ఆజ్ఞను ఉల్లంఘించి, మోహవశమున ప్రజలతోగూడి ఇచటికి వచ్చితిని. ప్రభూ! ప్రపంచమున మంచి-చెడు, గొప్ప-బీద, అమృతము-విషము, అమరత్వము-మృత్యువు మొదలగు పరస్పరవైరుధ్యముగలవి పెక్కుగలవు. కాని మీకు మాత్రము విరోధులెవ్వరును లేరు. శ్రీరామచంద్రుని ఆజ్ఞను మనస్సునందైనను వ్యతిరేకించు వానిని, నేను ఎచ్చటను ఇంత వఱకు కని, విని యెఱుగను. నేను అన్ని విధముల ధృష్టత్వమునకే పాల్పడితిని. కాని మీరు దీనిని గూడ సేవాస్నేహములుగనే భావించితిరి. (చౌ॥ 1-4)

దో- కృపాఁ భలాఈఁ ఆపనీ, నాథ కీన్హ భల మోర ।
దూషన బే భూషన సరిస, సుజసు చారు చహు ఓర ॥ 298 ॥

స్వామీ! మీకృపాసౌజన్యములవలన నాకు అంతయు మేలే జరిగినది. నా దోషములుగూడ భూషణములైనవి. నలుదిక్కులయందును నా కీర్తి వ్యాపించినది. (దో॥ 298)

చౌ- రాఉరి రీతి సుబాని బడాఈ । జగత బిదిత నిగమాగమ గాఈ ॥
కూర కుటిల ఖల కుమతి కలంకీ । నీచ నిసీల నిరీస నిసంకీ ॥ 1 ॥
తెఉ సుని సరన సాముహేం ఆఏ । సకృత ప్రనాము కిహేం అపనాఏ ॥
దేఖి దోష కబహుఁ న ఉర ఆనే । సుని గున సాధు సమాజు బఖానే ॥ 2 ॥
కో సాహిబ సేవకహి నెవాజీ । ఆప సమాజ సాజ సబ సాజీ ॥
నిజ కరతూతి న సముఝిఅ సపనేం । సేవక సకుచ సోచు ఉర అపనేం ॥ 3 ॥
సో గొసాఇఁ నహిఁ దూసర కోపీ । భుజా ఉఠాఇ కహఉఁ పన రోపీ ॥
పసు నాచత సుక పాఠ ప్రబీనా । గున గతి నట పాఠక ఆధీనా ॥ 4 ॥

ప్రభూ! మీరీతియు, కారుణ్య స్వభావమూ జగత్ప్రసిద్ధములు. ఇవి వేదశాస్త్రముల యందును వర్ణింపబడినవి. క్రూరులు, కుటిలురు, దుష్టులు, దుర్బుద్ధులు, కళంకితులు, నీచులు, దుశ్శీలురు, నాస్తికులు, నీతిమాలిన వారు- ఇట్టి వారు అందఱును మీ శరణుజొచ్చి, మీకు ఒక్కసారి ప్రణమిల్లిన మాత్రముననే వెంటనే వారిని అక్కున జేర్చుకొని, ఆత్మీయులుగా ఆదరించెదరు. ఆ శరణాగతులదోషములను ఏ మాత్రమూ మనస్సునకు రానీయరు. పైగా వారి గుణములను మాత్రమే గ్రహించి, వారిని సాధుజనసమక్షమున కొనియాడుదురు.

సేవకులయోగక్షేమములసమస్తభారమును వహించునట్టి మీ వంటి కృపాళువులు ఎక్కడ ఉందురు? తాముచేసిన మేలును ఏ మాత్రము తలపక, ఆశ్రితుల చింతలను, కడగండ్లను తొలగించుటయే గాక, వారిఆపదలనుజూచి వగచు స్వామి ఎక్కడ నుండును? చేతులెత్తి, నమస్కరించి, ప్రతిజ్ఞాపూర్వకముగ పలుకుచున్నాను. మీవంటి ప్రభువు మఱియొకరు లేనేలేరు. శిక్షణతో కోతులు, ఎలుగుబంట్లు నాట్యమాడును, చెప్పిన పాఠములను చిలుకలు వల్లించును. కాని చిలుకలపలుకులు, జంతువులవిన్యాసములు వాటికి శిక్షణను ఇచ్చిన వానిపై ఆధారపడును. (చౌ॥ 1-4)

దో- యోఁ సుధారి సనమాని జన, కిఏ సాధు సిరమోర ।
కో కృపాల బిను పాలిహై, బిరిదావలి బరజోర ॥ 299 ॥

అట్లే భంగపఱచబడిన సేవకులకార్యములను సంస్కరించి, మీరు వారిని సమాదరించి, సజ్జనశిరోమణులను గావించినారు. కృపానిధులైన మీకుదప్ప ఇట్టికీర్తి ప్రతిష్ఠలు మఱియెవ్వరికబ్బును? కనుక ఈ విషయమున మీకు మీరే సాటి. (దో॥ 299)

చౌ- సోక సనేహఁ కి బాల సుభాఏఁ । ఆయఉఁ లాఇ రజాయసు బాఏఁ ॥
తబహుఁ కృపాల హేరి నిజ ఓరా । సబహి భాఁతి భల మానేఉ మోరా ॥ 1 ॥
దేఖేఉఁ పాయ సుమంగల మూలా । జానేఉఁ స్వామి సహజ అనుకూలా ॥
బడేఁ సమాజ బిలోకేఉఁ భాగూ । బడీఁ చూక సాహిబ అనురాగూ ॥ 2 ॥
కృపా అనుగ్రహు అంగు అఘాఈ । కీన్హి కృపానిధి సబ అధికాఈ ॥
రాఖా మోర దులార గొసాఈఁ । అపనేఁ సీల సుభాయఁ భలాఈఁ ॥ 3 ॥
నాథ నిపట మైఁ కీన్హి ఢిఠాఈ । స్వామి సమాజ సకోచ బిహాఈ ॥
అబినయ బినయ జథారుచి బానీ । ఛమిహి దేఉ అతి ఆరతి జానీ ॥ 4 ॥

శోకమున మునింగి, మీ ప్రేమకు వశుడనై బాల్యచాపల్యముచే మీ ఆజ్ఞను ప్రక్కనబెట్టి, నేను మీ పదసన్నిధికి చేరితిని. ఐనను కృపతో నా అపరాధమును మన్నించి, నన్ను చేరదీసి అక్కునజేర్చుకొనినారు. సర్వ శుభములకును మూలమైన మీ చరణములను దర్శించితిని. స్వాభావికముగనే మీరు నాయందు అనురక్తులని గ్రహించితిని. దయామయులైన మీరు మీ కృపాకటాక్షములను నాపై అపారముగా ప్రసరింపజేసితిరి. స్వామీ! మీ సౌశీల్య సౌజన్య స్వభావములచే నన్నెంతో లాలించితిరి. నా కారణముగ క్షమార్హము గాని గొప్ప తప్పిదమే జరిగినను మీరు నాపై అపరిమితమైన అనురాగమును ప్రదర్శించితిరి. ప్రభూ! మీ యెదుట, సదస్యుల సమక్షమున నిస్సంకోచముగా, ఇష్టమువచ్చినట్లు, సవినయముగానో లేక తద్విరుద్ధముగనో పల్కితిని. నా ఈ అపరాధమును క్షమింపుడు.
(చౌ॥ 1-4)

దో- సుహృద సుజాన సుసాహిబహి, బహుత కహబ బడి ఖోరి ।
ఆయసు దేఇఅ దేవ అబ, సబఇ సుధారీ మోరి ॥ 300 ॥

దేవా! సుహృదులు, జ్ఞానులు, శ్రేష్ఠులు ఐన ప్రభువుల యెదుట ఎక్కువగా మాట్లాడుటయు దోషమే. మీరు నా కోరికలనన్నింటిని నెఱవేర్చితిరి. కావున దయతో నా కర్తవ్యమును ఆదేశింపుడు. మీ ఆజ్ఞాపాలనతోడనే అన్నియు చక్కబడును. (దో॥ 300)

చౌ- ప్రభు పద పదుమ పరాగ దొహాఈ । సత్య సుకృత సుఖ సీవఁ సుహాఈ ॥
సో కరి కహఉఁ హిఏ అపనే కీ । రుచి జాగత సోవత సపనే కీ ॥ 1 ॥
సహజ సనేహఁ స్వామి సెవకాఈ । స్వారథ ఛల ఫల చారి బిహాఈ ॥
అగ్యా సమ న సుసాహిబ సేవా । సో ప్రసాదు జన పావై దేవా ॥ 2 ॥
అస కహి ప్రేమ బిబస భఏ భారీ । పులక సరీర బిలోచన బారీ ॥
ప్రభు పద కమల గహే అకులాఈ । సమఉ సనేహు న సో కహి జాఈ ॥ 3 ॥
కృపాసింధు సనమాని సుబానీ । బైఠాఏ సమీప గహి పానీ ॥
భరత బినయ సుని దేఖి సుభాఊ । సిథిల సనేహఁ సభా రఘురాఊ ॥ 4 ॥

సత్యపుణ్యసుఖప్రదములైన ప్రభుపాదపద్మపరాగములపై ప్రతినబూని, నా మనస్సులోని కోరికను ప్రకటించుచున్నాను. జాగత్స్వప్నసుషుప్త్యవస్థలలోగూడ స్వార్థకపటములను, చతుర్విధ పురుషార్థములను వీడి, స్వామిసేవలొనర్చుటయే నా అభిలాష. సత్ప్రభువుల ఆజ్ఞలను తలదాల్చుటకంటె గొప్పసేవ యేముండును? దేవా! అట్టి ఆజ్ఞారూపమైన అనుగ్రహమును ఈ సేవకునిపై చూపుడు" ఇట్లు పలికి భరతుడు ప్రేమ పరవశుడాయెను, పులకిత గాత్రుడాయెను, ఆనందాశ్రుపూర్ణనేత్రుడాయెను. అతడు వ్యాకులుడై, ప్రభుచరణకమలములపై వ్రాలెను. ఆ సమయమునందలి వారి ప్రేమాతిరేకములు వర్ణనాతీతములు. కృపాసింధువైన శ్రీరామచంద్రుడు మనోహరములైన పలుకులతో భరతుని లాలించెను. అతనిని స్వయముగా తన యొద్దకూర్చుండబెట్టుకొనెను. భరతుని విన్నపమును ఆలకించి, అతని స్వభావమును గమనించి, సభాసదులును, శ్రీరామచంద్రుడును ప్రేమ విహ్వలులైరి. (చౌ॥ 1-4)

ఛం- రఘురాఉ సిథిల సనేహఁ సాధు సమాజ ముని మిథిలా ధనీ ।
మన మహుఁ సరాహత భరత భాయప భగతి కీ మహిమా ఘనీ ॥
భరతహి ప్రసంసత బిబుధ బరషత సుమన మానస మలిన సే ।
తులసీ బికల సబ లోగ సుని సకుచే నిసాగమ నలిన సే ॥

శ్రీరఘురాముడు, వసిష్ఠమహర్షి, మిథిలాధిపతి జనకుడు, సాధుజనులు, మున్నగు వారు భరతుని ఉదాత్త వచనములకు పరవశులైరి. అందఱును అతని భ్రాతృభావమును, అపారభక్తిమహిమను పొగడసాగిరి. దేవతలు మోహావిష్టహృదయములతో అతనిని ప్రశంసించుచు పుష్పవృష్టిని గురిపించిరి. తులసీదాసు చెప్పుచున్నాడు- అందఱును భరతునిభాషణమును విన్న పిమ్మట రాబోవు పరిణామములకు వ్యాకులత చెందుచుండిరి. రాత్రిరాకతో కమలములవలె వారు నిస్తేజనిరాశలకు లోనైరి. (ఛం)

సో- దేఖి దుఖారీ దీన, దుహు సమాజ నర నారి సబ ।
మఘవా మహా మలీన, ముఏ మారి మంగల చహత ॥ 301 ॥

ఇరుపక్షములయందలి ప్రజలదైన్యదుఃఖములను గాంచి, మహామలినమనస్కుడైన ఇంద్రుడు చచ్చిన వారిని ఇంకను చంపి, తాను లాభపడదలచెను. (సో॥ 301)

చౌ- కపట కుచాలి సీవఁ సురరాజూ । పర అకాజ ప్రియ ఆపన కాజూ ॥
కాక సమాన పాకరిపు రీతీ । ఛలీ మలీన కతహుఁ న ప్రతీతీ ॥ 1 ॥
ప్రథమ కుమత కరి కపటు సఁకేలా । సో ఉచాటు సబ కేఁ సిర మేలా ॥
సురమాయాఁ సబ లోగ బిమోహే । రామ ప్రేమ అతిసయ న బిఛోహే ॥ 2 ॥
భయ ఉచాట బస మన థిర నాహీఁ । ఛన బన రుచి ఛన సదన సోహాహీఁ ॥
దుబిధ మనోగతి ప్రజా దుఖారీ । సరిత సింధు సంగమ జను బారీ ॥ 3 ॥
దుచిత కతహుఁ పరితోషు న లహహీఁ । ఏక ఏక సన మరము న కహహీఁ ॥
లఖి హియఁ హఁసి కహ కృపానిధానూ । సరిస స్వాన మఘవాన జుబానూ ॥ 4 ॥

సురరాజు ఇంద్రుడు కపటమునకు, వంచనకు పెట్టిందిపేరు. ఇతరులపనులను భంగపఱచి, తనపబ్బము గడపుకొనుటయే అతని నైజము. అతడు కాకివలె ప్రవర్తించును. అతడు మోసకారి, మనోమాలిన్యము గలవాడు, ఎవరినీ విశ్వసింపడు. ఇంద్రుడు మొదట దురాలోచనాపరుడై కుట్ర నడిపి, దాని ఫలితమైన వ్యామోహమును అందఱిపై రుద్దెను. ఈ దేవతలమాయవలన అందఱును మిక్కిలి మోహితులైరి. కాని శ్రీరామచంద్రునిపై గలప్రేమవలన వారు అంతగా తొణక లేదు. ఎవరి మనస్సుల యందును విరక్తి, ఔదాసీన్యము స్థిరముగా లేకుండెను. ఒక క్షణములో వనములలో నుండనిచ్ఛగింతురు. మఱుక్షణముననే ఇంటిపైకి ధ్యాసను మఱలింతురు. నదీసముద్రసంగమస్థానమున జలములవలెవారి మనస్సులు సందిగ్ధావస్థకు గురియయ్యెను. అస్థిరచిత్తులైనందున వారికి మనశ్శాంతి దూరమగుచుండెను. తమమనస్సులలోని మాటలను ఇతరులకు చెప్పుటకును వెనుకాడుచుండిరి. వారి ఈ దశను జూచి, కృపానిధియైన శ్రీరామచంద్రుడు నవ్వుచు మనస్సులో ఇట్లనుకొనెను. కుక్క, ఇంద్రుడు, నవయువకుడు ఒకే (కామ) స్వభావము గలవారు. (విషయలౌల్యములో ముగ్గురును సమానులే) పాణినీయ వ్యాకరణమునసరించి, శ్వన్, యువన్, మఘవన్ అను మూడు శబ్దముల రూపములు వరుసగా శ్వా, యువా, మఘవా, అను రీతిలో ఒకే విధముగా ఉండును. (చౌ॥ 1-4)

దో- భరతు జనకు మునిజన సచివ, సాధు సచేత బిహాఇ ।
లాగి దేవమాయా సబహి, జథాజోగు జను పాఇ ॥ 302 ॥

భరతుడు, జనకుడు, మునులు, మంత్రులు, జ్ఞానులైన మహాత్ములును తప్ప. అందఱును వారివారిస్వభావములననుసరించి దేవతలమాయలలో పడిపోయిరి. (దో॥ 302)

చౌ- కృపాసింధు లఖి లోగ దుఖారే । నిజ సనేహఁ సురపతి ఛల భారే ॥
సభా రాఉ గుర మహిసుర మంత్రీ । భరత భగతి సబ కై మతి జంత్రీ ॥ 1 ॥
రామహి చితవత చిత్ర లిఖే సే । సకుచత బోలత బచన సిఖే సే ॥
భరత ప్రీతి నతి బినయ బడాఈ । సునత సుఖద బరనత కఠినాఈ ॥ 2 ॥
జాసు బిలోకి భగతి లవలేసూ । ప్రేమ మగన మునిగన మిథిలేసూ ॥
మహిమా తాసు కహై కిమి తులసీ । భగతి సుభాయఁ సుమతి హియఁ హులసీ ॥ 3 ॥
ఆపు ఛోటి మహిమా బడి జానీ । కబికుల కాని మాని సకుచానీ ॥
కహి న సకతి గున రుచి అధికాఈ । మతి గతి బాల బచన కీ నాఈ ॥ 4 ॥

కరుణాసాగరుడైన శ్రీరామచంద్రుడు ఇంద్రమాయచే దుఃఖితులైన తనప్రజల స్థితిని చూచెను. సభాసదులు, జనకుడు, గురువు, బ్రాహ్మణులు, మంత్రులు మొదలగువారందఱును భరతుని భక్తికి వశులై, ఏమియు మాట్లాడుటకును, చేయుటకును తోచనివారైరి. అందఱును చిత్తరువులవలె శ్రీరామచంద్రునివైపు రెప్పలార్పక చూచుచుండిరి. వల్లించిన మాటలవలె సంకోచముతో చిలుక పలుకులు పలుకుచుండిరి. భరతుని ప్రీతి, నమ్రత, వినయము, మహిమ వినుటకు సుఖదములు. కాని వర్ణించుట అసాధ్యము. అతని భక్తిని అణుమాత్రము చూచినను, మునులు, మిథిలేశ్వరుడైన జనకుడు ప్రేమమగ్నులైరి. అట్టి భరతుని మహిమను తులసీదాసు ఎట్లు వర్ణింపగలడు. అతని భక్తి ప్రపత్తులు కవిహృదయములలో సద్బుద్ధిని ఉదాత్తభావములను రేకెత్తింపజేయును. 'కాని నా బుద్ధి చిన్నది, భరతునిభక్తిమహిమ గొప్పది' అని తెలిసికొని, కవికులమర్యాదను పాటించుచు వాటిని వర్ణించుటకు నేను సాహసింపలేను. ఆయన గుణములను వర్ణింపవలెనను ఆసక్తి మెండుగాగలదు- కాని వానిని తెల్పుటకు నాకు శక్తి చాలదు. నా బుద్ధిబలము బాలకులమాటలవలెనైనది. మనస్సున భావమున్నది. దానిని మాటలలో ప్రకటించుటకు అశక్తుడను. (చౌ॥ 1-4)

దో- భరత బిమల జసు బిమల బిధు, సుమతి చకోరకుమారి ।
ఉదిత బిమల జన హృదయ నభ, ఏకటక రహీ నిహారి ॥ 303 ॥

భరతుని విమలయశస్సు ఒకనిర్మలచంద్రుడు. కవి సుబుద్ధి ఒక చకోరము. భక్తుల హృదయములనెడి నిర్మల-ఆకాశమున అది ఆ కీర్తి చంద్రుని కన్నులార్పక చూచును. కాని వర్ణింపలేదు. (దో॥ 303)

చౌ- భరత సుభాఉ న సుగమ నిగమహూఁ । లఘు మతి చాపలతా కబి ఛమహూఁ ॥
కహత సునత సతి భాఉ భరత కో । సీయ రామ పద హోఇ న రత కో ॥ 1 ॥
సుమిరత భరతహి ప్రేము రామ కో । జెహి న సులభు తెహి సరిస బామ కో ॥
దేఖి దయాల దసా సబహీ కీ । రామ సుజాన జాని జన జీ కీ ॥ 2 ॥
ధరమ ధురీన ధీర నయ నాగర । సత్య సనేహ సీల సుఖ సాగర ॥
దేసు కాలు లఖి సముఉ సమాజూ । నీతి ప్రీతి పాలక రఘురాజూ ॥ 3 ॥

బోలే బచన బాని సరబసు సే । హిత పరినామ సునత ససి రసు సే ॥
తాత భరత తుమ్హ ధరమ ధురీనా । లోక బేద బిద ప్రేమ ప్రబీనా ॥ 4 ॥

భరతుని స్వభావమును వేదములు గూడ సులభముగా వర్ణింపజాలవు. కావున కవీశ్వరులు నా మందబుద్ధి చాపల్యమును క్షమింతురు గాక. భరతుని సద్భావమును చెప్పినను వినినను శ్రీరామచంద్రుని చరణములయందు అనురక్తుడు కానివాడెవ్వడు? భరతుని స్మరించినను శ్రీరామునియందు భక్తి కలుగనివాడు నిజముగా దురదృష్టవంతుడు. దయాళువైన శ్రీరాముడు అచటనున్నవారిస్థితిని జూచి, భరతునిమనస్సులోని ఆంతర్యమును గ్రహించెను. ధర్మధురంధరుడు, ధీరుడు, నీతికోవిదుడు, సత్యస్నేహశీలసుఖసాగరుడు, నీతిని, ప్రీతిని పాలించు వాడైన శ్రీరామచంద్రుడు దేశకాల-అవసరములను, సమాజమును పరిశీలించి, పలికిన వచనములు వాణీ సర్వస్వములై, శుభప్రదములై, అమృతతుల్యములై యుండెను. "సోదరా! భరతా! నీవు ధర్మపరాయణుడవు. లోకాచారములను, వేదపరంపరలను ఎఱిగినవాడవు. ప్రేమ స్వరూపుడవు. (చౌ॥ 1-4)

భరతునకు శ్రీరాముని ఆదేశము

దో- కరమ బచన మానస బిమల, తుమ్హ సమాన తుమ్హ తాత ।
గుర సమాజ లఘు బంధు గున, కుసమయఁ కిమి కహి జాత ॥ 304 ॥

నాయనా! మనో వాక్కాయకర్మలపవిత్రతకు నీకు నీవే సాటి. గురుజనుల సమక్షమున, తగని సమయమున నా తమ్మునిగుణములను ఎట్లు ప్రశంసింతును? (దో॥ 304)

చౌ- జానహు తాత తరని కుల రీతీ । సత్యసంధ పితు కీరతి ప్రీతీ ॥
సముఉ సమాజు లాజ గురజన కీ । ఉదాసీన హిత అనహిత మన కీ ॥ 1 ॥
తుమ్హహి బిదిత సబహీ కర కరమూ । ఆపన మోర పరమ హిత ధరమూ ॥
మొహి సబ భాఁతి భరోస తుమ్హారా । తదపి కహఉఁ అవసర అనుసారా ॥ 2 ॥
తాత తాత బిను బాత హమారీ । కేవల గురకుల కృపాఁ సఁభారీ ॥
నతరు ప్రజా పరిజన పరివారూ । హమహి సహిత సబు హోత ఖుఆరూ ॥ 3 ॥
జౌఁ బిను అవసర అథవఁ దినేసూ । జగ కెహి కహహు న హోఇ కలేసూ ॥
తస ఉతపాతు తాత బిధి కీన్హా । ముని మిథిలేస రాఖి సబు లీన్హా ॥ 4 ॥

నాయనా! నీవు సూర్యవంశమర్యాదను, సత్యసంధుడైన తండ్రిగారి కీర్తిప్రతిష్ఠలను, ఆయన ప్రేమను, సమయసందర్భములను, సమాజమునందును, గురువులయందును పాటింప వలసిన మర్యాదను, ఉదాసీనుల మిత్ర, శత్రుమనస్సులనుగూడ ఎఱుగుదువు. అందఱి కర్తవ్యమును, నీకును నాకును హితమును గూర్చు ధర్మమును బాగుగా తెలిసినవాడవు. నీపై నాకు పూర్తిగా విశ్వాసము గలదు. ఐనను సమయసందర్భములకు అనువుగా ఒక మాట చెప్పెదను వినుము. నాయనా! తండ్రిగారు లేని సమయమున కేవలము గురువుగారి కృపయే మనలను రక్షించినది. లేనిచో మనకును, మనపరివారములకును మనప్రజలకును దుర్దశ ప్రాప్తించియుండెడిది. సమయమునకు ముందుగానే

సూర్యుడస్తమించినచో ఎవనికి క్లేశము గలుగదు? తండ్రిగారి అకాలమరణమువలన విధాత మనకు అట్టి అనర్థమునే కలుగజేసెను. కాని గురువైన వసిష్ఠులవారు, జనకమహారాజుగారు అందఱిని రక్షించిరి. (చౌ॥ 1-4)

దో- రాజ కాజ సబ లాజ పతి, ధరమ ధరని ధన ధామ ।
గుర ప్రభాఉ పాలిహి సబహి, భల హోఇహి పరినామ ॥ 305 ॥

రాజకార్యములే గాక మనవంశగౌరవప్రతిష్ఠలు, ధర్మము, పృథ్వి, ధనము, కుటుంబము- అన్నియును గురువుగారి ప్రభావముననే రక్షింపబడును. పరిణామమున అంతయు శుభమేయగును. (దో॥ 305)

చౌ- సహిత సమాజ తుమ్హార హమారా । ఘర బన గుర ప్రసాద రఖవారా ॥
మాతు పితా గుర స్వామి నిదేసూ । సకల ధరమ ధరనీధర సేసూ ॥ 1 ॥
సో తుమ్హ కరహు కరావహు మోహూ । తాత తరనికుల పాలక హోహూ ॥
సాధక ఏక సకల సిధి దేనీ । కీరతి సుగతి భూతిమయ బేనీ ॥ 2 ॥
సో బిచారి సహి సంకటు భారీ । కరహు ప్రజా పరివారు సుఖారీ ॥
బాఁటీ బిపతి సబహిఁ మోహి భాఈ । తుమ్హహి అవధి భరి బడి కఠినాఈ ॥ 3 ॥
జాని తుమ్హహి మృదు కహఉఁ కఠోరా । కుసమయఁ తాత న అనుచిత మోరా ॥
హోహిఁ కుఠాయఁ సుబంధు సహాఏ । ఓడిఅహిఁ హాథ అసనిహు కె ఘాఏ ॥ 4 ॥

గురువుగారి అనుగ్రహమే నిన్ను, నన్ను, మన సమాజమును ఇంటిలో ఉన్నను వనములో ఉన్నను రక్షించును. శేషుడు భూభారమును వహించునట్లు మాతాపితృగురుప్రభువుల ఆజ్ఞలను ఔదలదాల్చవలెను. అదియే అత్యుత్తమమైన ధర్మము. కావున నాయనా! నీవు వారి ఆజ్ఞను పాలింపుము, నన్ను గూడ పాలింపనిమ్ము. సూర్యవంశ పాలకుడవు, రక్షకుడవుకమ్ము. (ఈ విషయమును 264వ దోహాకు ముందుగల మొదటి చౌపాయిలో శ్రీరాముడు ఇంతకు ముందే తెలిపియున్నాడు.) వారి ఆజ్ఞాపాలనయే సాధకులకు సిద్ధులను ప్రసాదించును. అది కీర్తి, సద్గతి, ఐశ్వర్యములను అనుగ్రహించు త్రివేణీ సంగమము వంటిది. ఇట్లు యోచించి దుర్భర కష్టములను సైతము సహించుచు ప్రజలకును పరివారములకును సుఖశాంతులను గూర్పుము. సోదరా! నా కష్టములను మీరు అందఱును పంచుకొనినారు. కాని నావనవాస కాలము ముగియు వఱకు అమితమైన బరువు బాధ్యతలు నీపైననే ఉండును. నీవు మెత్తని మనస్సుకలవాడవేయని తెలిసినను, నేను కఠినవచనములను పల్కుచున్నాను. ఇది తగని సమయమని తెలిసియునేనిట్లు పలుకుట అనుచితము కాబోదు. ఏలనన వజ్ర ప్రహారమును ఆపుటకు చేతిని ఉపయోగించినట్లు కష్టకాలమునందు ఉత్తముడైన సోదరుడే సహాయపడును. (చౌ॥ 1-4)

దో- సేవక కర పద నయన సే, ముఖ సో సాహిబు హోఇ ।
తులసీ ప్రీతి కి రీతి సుని, సుకబి సరాహహిఁ సోఇ ॥ 306 ॥

సేవకులు కాలుసేతులతో నేత్రములతో సమానులు. ప్రభువు నోరు(ముఖము) వంటివాడు. స్వామి సేవక-అనుబంధరీతులను వినిన కవులు వారిని ప్రశంసించెదరు.(1) అని తులసీదాసు చెప్పుచున్నాడు. (దో॥ 306)

చౌ- సభా సకల సుని రఘుబర బానీ । ప్రేమ పయోధి అమిఅఁ జను సానీ ॥
సిథిల సమాజ సనేహ సమాధీ । దేఖి దసా చుప సారద సాధీ ॥ 1 ॥
భరతహి భయఉ పరమ సంతోషూ । సనముఖ స్వామి బిముఖ దుఖ దోషూ ॥
ముఖ ప్రసన్న మన మిటా బిషాదూ । భా జను గూంగెహి గిరా ప్రసాదూ ॥ 2 ॥
కీన్హ సప్రేమ ప్రనాము బహోరీ । బోలే పాని పంకరుహ జోరీ ॥
నాథ భయఉ సుఖు సాథ గఏ కో । లహెఉఁ లాహు జగ జనము భఏ కో ॥ 3 ॥
అబ కృపాల జస ఆయసు హోఈ । కరౌఁ సీస ధరి సాదర సోఈ ॥
సో అవలంబ దేవ మోహి దేఈ । అవధి పారు పావౌఁ జెహి సేఈ ॥ 4 ॥

ప్రేమసముద్రమును చిలికినపుడు వెలువడిన అమృతమువంటి రఘునాథుని వచనములను విని అందఱును ప్రేమపరవశులైరి. ఈ దశను జూచి సరస్వతీ దేవియు మూగనోము పట్టెను. స్వామి అనుగ్రహించుటవలన భరతునిదుఃఖమూ, దోషమూ దూరమాయెను. అతనికి సంతోషము కలిగెను. ముఖము ప్రసన్నమయ్యెను.(సరస్వతీ కటాక్షముచే) మూగవానికి మాటలు వచ్చినట్లు అయ్యెను. పిమ్మట భరతుడు భక్తితో ప్రణమిల్లి, కరకమలములు జోడించి పల్కెను. "స్వామీ! వనమునకు మీతోగూడివచ్చు సుఖముగూడ నాకు లభించినది. నా జన్మ సఫలమైనది. కృపాళూ! మీ ఆజ్ఞ ఏదైనప్పటికినీ నేను దానిని సాదరముగా శిరసావహింతును. ఈ వనవాసకాలమునందు సేవచేయుటకై ఏదైననొక ఆలంబనమును ఒసంగుడు. (చౌ॥ 1-4)

సర్వతీర్థ నిమజ్జనము - భరతకూపమహత్త్వము

దో- దేవ దేవ అభిషేక హిత, గుర అనుసాసను పాఇ ।
ఆనెఉఁ సబ తీరథ సలిలు, తెహి కహఁ కాహ రజాఇ ॥ 307 ॥

దేవా! గురువుగారి ఆజ్ఞతో పట్టాభిషేకమునకై సర్వతీర్థములనుండి జలములను తీసికొని వచ్చినాను. దానికి మీ ఆజ్ఞ ఏమి? (దో॥ 307)

చౌ- ఏకు మనోరథు బడ మన మాహీఁ । సభయఁ సకోచ జాత కహి నాహీఁ ॥
కహహు తాత ప్రభు ఆయసు పాఈ । బోలే బాని సనేహ సుహాఈ ॥ 1 ॥

1. కాలుసేతులు శ్రమించి, నోటికి ఆహారమును అందించును. ఈ ఆహారమువలన కలుగు బలము శక్తి ముఖమునకు (నోటికి) మాత్రమే గాక శరీరాంగములన్నింటికిని సమానముగనే లభించును. అట్లే ప్రజలొనర్చు సేవల ప్రయోజనములను రాజేగాక ప్రజలందఱును సమానముగా అనుభవింపవలెను.

చిత్రకూట సుచి థల తీరథ బన । ఖగ మృగ సర సరి నిర్ఝుర గిరిగన ॥
ప్రభు పద అంకిత అవని బిసేషీ । ఆయసు హోఇ త ఆవౌఁ దేఖీ ॥ 2 ॥
అవసి అత్రి ఆయసు సిర ధరహూ । తాత బిగతభయ కానన చరహూ ॥
ముని ప్రసాద బను మంగల దాతా । పావన పరమ సుహావన భ్రాతా ॥ 3 ॥
రిషినాయకు జహఁ ఆయసు దేహీఁ । రాఖెహు తీరథ జలు థల తేహీఁ ॥
సుని ప్రభు బచన భరత సుఖు పావా । ముని పద కమల ముదిత సిరు నావా ॥ 4 ॥

"నా మనస్సులో ఒక గొప్ప అభిలాష కలదు. భయసంకోచములవలన చెప్పలేకపోవుచున్నాను." శ్రీరామచంద్రుడు 'సోదరా! నీ అభిలాషను తెలుపుము' అని పలికెను. ప్రభునాజ్ఞను పొంది, భరతుడు భక్తితో పలికెను. "మీఆజ్ఞయైనచో చిత్రకూటమునందలి ఋష్యాశ్రమములను, తీర్థములను, వనములను, పశుపక్షులను, నదీ తటాకములను, సెలయేర్లను, పర్వతసమూహములను, విశేషముగా ప్రభుపాదముద్రలుగల భూములను చూచెదను." శ్రీరామచంద్రుడు పలికెను. "నాయనా! అవశ్యముగా అత్రి మహాముని ఆజ్ఞను బడసి, నీవు నిర్భయముగా సంచరింపుము. ఆ మహర్షి అనుగ్రహమువలన వనము శుభప్రదము, పరమపవిత్రము, అతి మనోహరము ఐనది. ఆ ఋషిపుంగవుడు చెప్పిన స్థానములోనే తీర్థ జలములను ఉంచుము." ప్రభు వచనములను విని భరతుడు మిక్కిలి సంతసించెను. అత్రి మహాముని చరణములకడ ప్రసన్నమనస్కుడై ప్రణమిల్లెను. (చౌ॥ 1-4)

దో- భరత రామ సంబాదు సుని, సకల సుమంగల మూల।
సుర స్వారథీ సరాహి కుల, బరషత సురతరు ఫూల ॥ 308 ॥

సకల శుభములకును మూలమైన శ్రీరామభరతసంవాదములను విని, స్వకార్యసిద్ధికై నిరీక్షించుచున్న దేవతలు రఘువంశమును ప్రశంసించుచు కల్పతరుప్రసూనములను కురిపించిరి. (దో॥ 308)

చౌ- ధన్య భరత జయ రామ గోసాఈఁ । కహత దేవ హరషత బరిఆఈఁ ॥
ముని మిథిలేస సభాఁ సబ కాహూ । భరత బచన సుని భయఉ ఉఛాహూ ॥ 1 ॥
భరత రామ గున గ్రామ సనేహూ । పులకి ప్రసంసత రాఉ బిదేహూ ॥
సేవక స్వామి సుభాఉ సుహావన । నేము పేము అతి పావన పావన ॥ 2 ॥
మతి అనుసార సరాహన లాగే । సచివ సభాసద సబ అనురాగే ॥
సుని సుని రామ భరత సంబాదూ । దుహు సమాజ హియఁ హరషు బిషాదూ ॥ 3 ॥
రామ మాతు దుఖు సుఖు సమ జానీ । కహి గున రామ ప్రబోధీఁ రానీ ॥
ఏక కహహిఁ రఘుబీర బడాఈ । ఏక సరాహత భరత భలాఈ ॥ 4 ॥

"భరతుడు ధన్యుడు. శ్రీరామచంద్ర ప్రభువునకు జయము" అని పల్కుచు దేవతలు ఒక్కసారిగా ఆనందాబ్ధిలో ఓలలాడిరి. భరతుని మాటలకు వసిష్ఠమహర్షి, మిథిలాధిపతి జనకమహారాజు, సభాసదులు, అందఱును సంతోషపడిరి. జనకుడు పులకితగాత్రుడై శ్రీరామభరతుల గుణములను వారిప్రేమానురాగములను ప్రశంసించెను.

స్వామిసేవకులస్వభావములు ఉదాత్తములు. వారి నియమములు, అన్యోన్యములు, పవిత్రతను గూడ పవిత్రమొనర్చుచుండెను. మంత్రులును, సదస్యులును ప్రేమ పరవశులై, తమకుతోచినరీతిగా వారిఅనురాగములను పొగడుచుండిరి. శ్రీరామభరతులసంవాదమును విని, ఇరుపక్షములవారిమనస్సులలో హర్షవిషాదములు ముప్పిరిగొనెను. శ్రీరామునితల్లియైన కౌసల్యాదేవి సుఖదుఃఖములను సమానముగా భావించెను. శ్రీరాముని గుణములను వర్ణించి, ఇతరరాణులను ఓదార్చెను. కొందఱు శ్రీరాముని గొప్పదనమును, మఱి కొందఱు భరతుని మంచితనమును కొనియాడుచుండిరి. (చౌ॥ 1-4)

దో- అత్రి కహేఉ తబ భరత సన, సైల సమీప సుకూప ।
రాఖిఅ తీరథ తోయ తహఁ, పావన అమిఅ అనూప ॥ 309 ॥

అప్పుడు అత్రి మహాముని భరతునితో పలికెను. "ఈ పర్వత సమీపమున ఒక అందమైన బావిగలదు. నిరుపమానమైన అమృతమువంటి ఈ పవిత్ర తీర్థ జలములను అందుంచుము." (దో॥ 309)

చౌ- భరత అత్రి అనుసాసన పాఈ । జల భాజన సబ దిఏ చలాఈ ॥
సానుజ ఆపు అత్రి ముని సాధూ । సహిత గఏ జహఁ కూప అగాధూ ॥ 1 ॥
పావన పాథ పున్యథల రాఖా । ప్రముదిత ప్రేమ అత్రి అస భాషా ॥
తాత అనాది సిద్ధ థల ఏహూ । లోపేఉ కాల బిదిత నహిఁ కేహూ ॥ 2 ॥
తబ సేవకన్హ సరస థలు దేఖా । కీన్హ సుజల హిత కూప బిసేషా ॥
బిధి బస భయఉ బిస్వ ఉపకారూ । సుగమ అగమ అతి ధరమ బిచారూ ॥ 3 ॥
భరతకూప అబ కహిహహిఁ లోగా । అతి పావన తీరథ జల జోగా ॥
ప్రేమ సనేమ నిమజ్జత ప్రానీ । హోఇహహిఁ బిమల కరమ మన బానీ ॥ 4 ॥

అత్రి మహాముని ఆజ్ఞననుసరించి, భరతుడు ఆ తీర్థజలపాత్రలను సేవకులద్వారా ముందుగా పంపెను. సోదరుడైన శత్రుఘ్నునితోడను, అత్రిమహామునితోడను, ఇతర సాధుసజ్జనులు మొదలగు వారితోడను గూడి, తాను ఆ అగాధకూపము కడకు వెళ్లెను. ఆ పావన జలములను ఆ పుణ్య స్థలమునందుంచెను. అత్రి మహాముని ప్రసన్నుడై పలికెను. "ఈ స్థానము అనాదియైన సిద్ధక్షేత్రము. కాలక్రమమున మఱుగునబడినది. కావున దీనినిగూర్చి ఎవ్వరికిని అంతగా తెలియదు." అప్పుడు అత్రిమహాముని శిష్యులు ఆ సజల స్థలమునుజూచి, అచట ఒకవిశిష్టమైన బావిని నిర్మించిరి. దైవయోగమువలన సమస్త ప్రపంచమునకును శుభము చేకూరెను. అన్ని తీర్థములను ఒకే చోట సేవించుట ఇంతవఱకును అసాధ్యముగా ఉండెను. అది ఇప్పుడు ఇచట సాధ్యమైనది. ఈ కూప ప్రభావమున గహనప్రాయమైన సకలతీర్థ సేవన ధర్మాచరణము మిక్కిలి సులభమైనది. అప్పటి నుండియు ఇది ('భరతుని బావి') భరతకూపము అని వాసికెక్కెను. సకల తీర్థముల జలములచే ఆ బావి మిక్కిలి పునీతమయ్యెను. ఆ బావి యందు భక్తితో స్నానమాడినవారు ఎల్లరును త్రికరణశుద్ధిగా పునీతులగుదురు. (చౌ॥ 1-4)

దో- కహత కూప మహిమా సకల, గఏ జహఁ రఘురాఉ।
అత్రి సునాయఉ రఘుబరహి, తీరథ పున్య ప్రభాఉ ॥ 310 ॥

ఆ బావి మహిమను కొనియాడుచు జనులందఱును శ్రీరాముని ఆశ్రమమునకు చేరిరి. అత్రిముని శ్రీరామునకు ఆ పుణ్యతీర్థ ప్రభావమును వివరించెను. (దో॥ 310)

చౌ- కహత ధరమ ఇతిహాస సప్రీతీ । భయఉ భోరు నిసి సో సుఖ బీతీ ॥
నిత్య నిబాహి భరత దౌఉ భాఈ । రామ అత్రి గుర ఆయసు పాఈ ॥ 1 ॥
సహిత సమాజ సాజ సబ సాదేఀ । చలే రామ బన అటన పయాదేఀ ॥
కోమల చరన చలత బిను పనహీఀ । భఇ మృదు భూమి సకుచి మన మనహీఀ ॥ 2 ॥
కుస కంటక కాంకరీఀ కురాఈఀ । కటుక కఠోర కుబస్తు దురాఈఀ ॥
మహి మంజుల మృదు మారగ కీన్హే । బహత సమీర త్రిబిధ సుఖ లీన్హే ॥ 3 ॥
సుమన బరషి సుర ఘన కరి ఛాహీఀ । బిటప ఫూలి ఫలి తృన మృదుతాహీఀ ॥
మృగ బిలోకి ఖగ బోలి సుబానీ । సేవహిఀ సకల రామ ప్రియ జానీ ॥ 4 ॥

సంతృప్తికరమైన ధార్మికచర్చలతో ఆరాత్రి గడిచెను. తెల్లవాఱగనే భరతశత్రుఘ్నులిద్దఱును తమనిత్యకృత్యములను దీర్చుకొని, శ్రీరామ-అత్రి, వసిష్ఠుల ఆజ్ఞలను గైకొని, సపరివారముగా పాదచారులై సాధారణ వేషములతో రామవనమున తిరుగుటకై బయలు దేఱిరి. వారిచరణములు మిక్కిలి కోమలములైనవి. పాదరక్షలు సైతము లేకుండ వారు తిరుగుటను జూచి, భూమియే మెత్తబడెను. గడ్డి, ముండ్లు, గులకఱాళ్లు మొదలగు బాధాకరములైన వస్తువులను తనలోదాచుకొని, భూదేవి వారి మార్గమును సుగమముగా కోమలముగా జేసెను. శీతల మందసుగంధపవనములు హాయిని గూర్చుచు వీచెను. దారిలో దేవతలు పుష్పములను వర్షించిరి. మేఘములు నీడలనిచ్చెను. వృక్షములు పుష్పఫలభరితములాయెను. తృణములు కోమలత్వము వహించి, మార్గమును సుఖ ప్రదము గావించెను. మృగములు తమచూపుల తోడను, పక్షులు తమమృదుమధురకూజితములచేతను వారిని ఆహ్లాదపఱచెను. ప్రాణులన్నియు భరతుడు శ్రీరామచంద్రునకు అత్యంతప్రీతిపాత్రుడని గుర్తించి సేవలొనర్చెను.
(చౌ॥ 1-4)

దో- సులభ సిద్ధి సబ ప్రాకృతహు, రామ కహత జముహాత ।
రామ ప్రానప్రియ భరత కహుఀ, యహ న హోఇ బడి బాత ॥ 311 ॥

ఒక సామాన్యవ్యక్తియు ఆవులించునప్పుడు రామనామమును ఉచ్చరించినచో సకల సిద్ధులను పొందగలిగినప్పుడు శ్రీరామచంద్రునకు ప్రాణతుల్యుడైన భరతునకు ఇట్టి శుభములు కలుగుట ఆశ్చర్యకరము గాదు. (దో॥ 311)

చౌ- ఏహి బిధి భరతు ఫిరత బన మాహీఀ । నేము ప్రేము లఖి ముని సకుచాహీఀ ॥
పున్య జలాశ్రయ భూమి బిభాగా । ఖగ మృగ తరు తృన గిరి బన బాగా ॥ 1 ॥
చారు బిచిత్ర పబిత్ర బిసేషీ । బూఝత భరతు దిబ్య సబ దేఖీ ॥
సుని మన ముదిత కహత రిషిరాఊ । హేతు నామ గున పున్య ప్రభాఊ ॥ 2 ॥
కతహుఀ నిమజ్జన కతహుఀ ప్రనామా । కతహుఀ బిలోకత మన అభిరామా ॥
కతహుఀ బైఠి ముని ఆయసు పాఈ । సుమిరత సీయ సహిత దౌఉ భాఈ ॥ 3 ॥

దేఖి సుభాఉ సనేహు సుసేవా । దేహిఀ అసీస ముదిత బనదేవా ॥
ఫిరహిఀ గఏఀ దిను పహర అఢాఈ । ప్రభు పద కమల బిలోకహిఀ ఆఈ ॥ 4 ॥

ఈ విధముగా భరతుడు వనములో విహరించెను. అతని నియమములను, భక్తిని జూచి, మునులే సిగ్గుపడిరి. విశేషసౌందర్యశోభితములైన పవిత్రజలాశయములను, భూఖండములను, పశుపక్షులను, వృక్షతృణములను, పర్వతములను, వన-ఉపవనములను గాంచి, భరతుడు వాటి పవిత్రతకును, దివ్యత్వమునకును అబ్బురపడెను. భరతుడడుగగా అత్రిమహాముని ప్రసన్నచిత్తుడై, వాటి పేర్లను, గుణములను, పుణ్య ప్రభావములను తత్కారణములను చక్కగా వివరించెను. భరతుడు ఒకచోట స్నానమాడును, మఱియొక చోట ప్రణమిల్లును. మనోహర దృశ్యములను దర్శించును. అతడక్కడక్కడ అత్రిమునిఆజ్ఞను బడసి కూర్చొని, శ్రీ సీతారామలక్ష్మణులను స్మరించును. అతని స్వభావమును ప్రేమానురాగ పూరితసేవాభావమును జూచి వనదేవతలు ప్రసన్నులై ఆశీర్వదించిరి. మూడవజాము సగముగడిచినపిదప భరతుడు తిరిగివచ్చి ప్రభుపాదపద్మములను దర్శించుచుండెను. (చౌ॥ 1-4)

దో- దేఖే థల తీరథ సకల, భరత పాఁచ దిన మాఁఝ ।
కహత సునత హరి హర సుజసు, గయఉ దివసు భఇ సాఁఝ ॥ 312 ॥

ఈ విధముగా భరతుడు అన్నితీర్థస్థానములను ఐదుదినములు దర్శించెను. హరిహరులనిర్మలదివ్యగాథలను వర్ణించుచు, వినుచు ఐదవదినము గూడ గడిచెను. ఇంతలో సాయంకాలమాయెను. (దో॥ 312)

శ్రీరామ పాదుకా ప్రదానము

చౌ- భోర న్హాఇ సబు జురా సమాజూ । భరత భూమిసుర తెరహుతి రాజూ ॥
భల దిన ఆజు జాని మన మాహీఀ । రాము కృపాల కహత సకుచాహీఀ ॥ 1 ॥
గుర నృప భరత సభా అవలోకీ । సకుచి రామ ఫిరి అవని బిలోకీ ॥
సీల సరాహి సభా సబ సోచీ । కహుఀ న రామ సమ స్వామి సఁకోచీ ॥ 2 ॥
భరత సుజాన రామ రుఖ దేఖీ । ఉఠి సప్రేమ ధరి ధీర బిసేషీ ॥
కరి దండవత కహత కర జోరీ । రాఖీఀ నాథ సకల రుచి మోరీ ॥ 3 ॥
మోహి లగి సహేఉ సబహిఀ సంతాపూ । బహుత భాఁతి దుఖు పావా ఆపూ ॥
అబ గోసాఇఀ మోహి దేఉ రజాఈ । సేవౌఀ అవధ అవధి భరి జాఈ ॥ 4 ॥

మఱునాడు ఉదయముననే స్నానాదికములనొనర్చి, భరతుడు, జనకమహారాజు, బ్రాహ్మణులు, ఇతర పరివారములు సమావేశమైరి. ఆ దినము యాత్రకు చాల మంచిదని తెలిసియు, చెప్పుటకు శ్రీరాముడు సంకోచించెను. వసిష్ఠుని, జనకుని, భరతుని, సభాసదులందఱిని జూచి, శ్రీరాముడు సంకోచముతో భూమివైపు చూడసాగెను. అతని ఔదార్యమును జూచి, శ్రీరామచంద్రునివంటి ఉదారస్వభావుడు ఎవ్వరూ లేరని అందఱును అనుకొనసాగిరి. జ్ఞానియైన భరతుడు శ్రీరాముని మనస్సులోని భావమును గుర్తించి, ధైర్యము వహించి, సాష్టాంగప్రణామములనాచరించి, అంజలి ఘటించి పలికెను. "ప్రభూ! మీరు నా కోరికలనన్నింటిని తీర్చితిరి. నా కారణమున వీరందఱును క్లేశములకు గురియైరి.

మీరు గూడ చాల ఇబ్బంది పడినారు. స్వామీ! ఇప్పుడు అయోధ్యకు తిరిగిపోయి మీరు వచ్చు వఱకు మీ సేవ చేయుటకు నాకు అనుజ్ఞనిండు. (చౌ॥ 1-4)

దో- జెహిఁ ఉపాయ పుని పాయ జను, దేఖై దీనదయాల ।
సో సిఖ దేఇఅ అవధి లగి, కోసలపాల కృపాల ॥ 313 ॥

ఓ దీనబంధూ! కోసలాధీశా! మీ వనవాసము ముగియువఱకు ఈ సేవకుడు మీ చరణములను దర్శించు ఉపాయమును సెలవిండు. (దో॥ 313)

చౌ- పురజన పరిజన ప్రజా గోసాఈఁ । సబ సుచి సరస సనేహఁ సగాఈఁ ॥
రాఉర బది భల భవ దుఖ దాహూ । ప్రభు బిను బాది పరమ పద లాహూ ॥ 1 ॥
స్వామి సుజాను జాని సబ హీ కీ । రుచి లాలసా రహని జన జీ కీ ॥
ప్రనతపాలు పాలిహి సబ కాహూ । దేఉ దుహూ దిసి ఓర నిబాహూ ॥ 2 ॥
అస మొహి సబ బిధి భూరి భరోసో । కిఏఁ బిచారు న సోచు ఖరో సో ॥
ఆరతి మోర నాథ కర ఛోహూ । దుహుఁ మిలి కీన్హ ఢీఠు హఠి మోహూ ॥ 3 ॥
యహ బడ దోషు దూరి కరి స్వామీ । తజి సకోచ సిఖఇఅ అనుగామీ ॥
భరత బినయ సుని సబహిఁ ప్రసంసీ । ఖీర నీర బిబరన గతి హంసీ ॥ 4 ॥

ప్రభూ! ఇంతకాలము అయోధ్యావాసులు, పరిజనులు, బంధువులు మున్నగువారందఱును మీ ప్రేమలో మునిగి తేలుచుండుటవలన పవిత్రులై పరమానందమును అనుభవించినారు. మీకొఱకై జననమరణక్లేశములను అనుభవించుటయు మాకు శ్రేయస్కరమే. కాని మీరులేని పరమపదముగూడ వ్యర్థమే. స్వామీ! మీ స్వభావములు అత్యున్నతములు, మీరు అందఱిహృదయములను ఎఱుగుదురు, ఈ సేవకుని అభిరుచిని, లాలసను, ప్రవర్తనను చక్కగా తెలిసిన వారు. శరణాగతవత్సలా! మీరు అందఱిని పాలించువారు. (చివరి వఱకును మాపై మీ కృపను ప్రసరింపజేయుచు, మమ్ము పరిపాలించుచుండగలరు.) ఇది నా సంపూర్ణ విశ్వాసము. ప్రభుకృప నా దైన్యమును పోగొట్టి, నాకు ధైర్యమును ప్రసాదించినది. ఇక నాకే మాత్రమూ విచారము లేదు. నాదోషములను మన్నించి, నిస్సంకోచముగా నన్ను మీ అనుచరునిగా భావించి, ఉపదేశమునిండు" హంసవలె పాలను నీళ్లను వేఱుచేయు భరతుని యొక్క విన్నపమును విని, అందఱును అతనిని శ్లాఘించిరి. (చౌ॥ 1-4)

దో- దీనబంధు సుని బంధు కే, బచన దీన ఛలహీన ।
దేస కాల అవసర సరిస, బోలే రాము ప్రబీన ॥ 314 ॥

దీనజనరక్షకుడు, జ్ఞాన స్వరూపుడునైన శ్రీరామచంద్రుడు భరతుని నిష్కపటదీనవచనములను విని, దేశకాలావసరములను గమనించి పల్కెను. (దో॥ 314)

చౌ- తాత తుమ్హారి మోరి పరిజన కీ । చింతా గురహి నృపహి ఘర బన కీ ॥
మాథే పర గుర ముని మిథిలేసూ । హమహి తుమ్హహి సపనేహుఁ న కలేసూ ॥ 1 ॥

మోర తుమ్హార పరమ పురుషారథు । స్వారథు సుజసు ధరము పరమారథు ॥
పితు ఆయసు పాలిహిఁ దుహు భాఈఁ । లోక బేద భల భూప భలాఈఁ ॥ 2 ॥
గుర పితు మాతు స్వామి సిఖ పాలేఁ । చలెహుఁ కుమగ పగ పరహిఁ న ఖాలేఁ ॥
అస బిచారి సబ సోచ బిహాఈ । పాలహు అవధ అవధి భరి జాఈ ॥ 3 ॥
దేసు కోసు పరిజన పరివారూ । గుర పద రజహిఁ లాగ ఛరుభారూ ॥
తుమ్హ ముని మాతు సచివ సిఖ మానీ । పాలెహు పుహుమి ప్రజా రజధానీ ॥ 4 ॥

“నాయనా! మనము ఇంటిలోనున్నను వనముననున్నను మనలను గూర్చిన, మన కుటుంబ పరివారములగుఱించిన చింత గురువులైన వసిష్ఠులను, జనకమహారాజును స్పృశించుచునే యుండును. వసిష్ఠ, విశ్వామిత్రులును, (వామదేవ, జాబాలి మున్నగువారును) జనకమహారాజుగారును మనకు రక్షకులైయుండగా నీకును, నాకును స్వప్నములోగూడ క్లేశములుండవు. మన స్వప్రయోజనములును, పురుషార్థములును, యశస్సూ, ధర్మములును, పరమార్థమూ తండ్రి గారిఆజ్ఞలను పాలించుటవలననే సిద్ధించును. దానివలన తండ్రిగారి ఆజ్ఞను నెఱవేర్చినట్లగును. వేదశాస్త్రలోకమర్యాదలను నిల్పినట్లగును. దానివలన రాజునకు మేలు కలుగును. గురువుల, తలిదండ్రుల, ప్రభువుల ఆజ్ఞలను పాలించుటకై ఆపద్ధర్మమునకు పాల్పడుటకైనను(అపమార్గమును అనుసరింపవలసివచ్చినను) వెనుకాడరాదు. ఇట్లు ఆలోచించి, విచారము మాని, నా వనవాసకాలము ముగియువఱకు నీవు అయోధ్యను పాలింపుము. మన దేశము, కోశాగారము, ప్రజలు, పరివారము- అందఱి బరువు బాధ్యతలూ గురువుగారి చరణములపైనుండును. నీవు మాత్రము వసిష్ఠముని, మంత్రులు, వీరి ఉపదేశానుసారము ప్రజలను, రాజధానిని, రాజ్యమును పరిపాలింపుము. (చౌ॥ 1-4)

దో- ముఖిఆ ముఖు సో చాహిఐ, ఖాన పాన కహుఁ ఏక ।
పాలఇ పోషఇ సకల అఁగ, తులసీ సహిత బిబేక ॥ 315 ॥

తులసీదాసు చెప్పుచున్నాడు. అధికారి- నోరువంటివాడు. నోరుమాత్రమే అన్నపానాదులను స్వీకరించును. కాని వివేకముతో శరీరము నందలి అన్ని భాగములను అది పోషించును. అట్లే రాజు ప్రజలందఱి యోగక్షేమములకై పాటుపడవలెను. (దో॥ 315)

చౌ- రాజధరమ సరబసు ఎతనోఈ । జిమి మన మాహఁ మనోరథ గోఈ ॥
బంధు ప్రబోధు కీన్హ బహు భాఁతీ । బిను అధార మన తోషు న సాఁతీ ॥ 1 ॥
భరత సీల గుర సచివ సమాజూ । సకుచ సనేహ బిబస రఘురాజూ ॥
ప్రభు కరి కృపా పాఁవరీఁ దీన్హీఁ । సాదర భరత సీస ధరి లీన్హీఁ ॥ 2 ॥
చరనపీఠ కరునానిధాన కే । జను జుగ జామిక ప్రజా ప్రాన కే ॥
సంపుట భరత సనేహ రతన కే । ఆఖర జుగ జను జీవ జతన కే ॥ 3 ॥

కుల కపాట కర కుసల కరమ కే । బిమల నయన సేవా సుధరమ కే ॥
భరత ముదిత అవలంబ లహే తేఁ । అస సుఖ జస సియ రాము రహే తేఁ ॥ 4 ॥

రాజధర్మతత్త్వసారమిదియే. సమస్త కోరికలూ మనస్సునందే గుప్తములై యున్నట్లు రాజ ధర్మములన్నియును ఇందులోనే ఇమిడియున్నవి. శ్రీరఘునాథుడు సోదరుడైన భరతునకు అనేక విధముల నచ్చజెప్పెను. కాని ప్రత్యక్షముగా ఒక ఆలంబనము లేనిదే భరతుని మనస్సున సుఖశాంతులు కుదురుకొనలేదు. గురుజనులు, మంత్రులు, ఇతర సదస్యులు ఆసీనులైయున్న నిండుసభలో భరతునిస్నేహసౌశీల్యములకు వశుడై శ్రీ రఘునాథుడు ఎట్టి నిర్ణయమును తీసికొనజాలక స్నేహసంకోచములకు లోనయ్యెను. కడకు శ్రీరామచంద్రప్రభువు కృపతో భరతునకు తనపాదుకలను అనుగ్రహించెను. భరతుడు వాటిని భక్తితో తన శిరముపై నుంచు కొనెను. దయానిధియైన శ్రీరామచంద్రుని ఆ పాదుకలు ప్రజలప్రాణములను కాపాడు రక్షకుల వంటివి. భరతుని అపారప్రేమరత్నములకు అవి భద్రపేటికలు. జీవులనుద్ధరించు 'రామ' అను అక్షరద్వయమునకు అవి ప్రతీకలు. అవి రఘువంశమునకు రక్షకకవాటములు. శుభకార్య నిర్వహణలో అవి దివ్యహస్తములు.అవి పరమధర్మప్రదర్శకములైన నేత్రములు. ఈ ఆలంబనములను (పాదుకలను)పొంది, భరతుడు పరమానందభరితుడాయెను. పాదుకలు లభించుటచే శ్రీసీతారాములు అయోధ్యకు మఱలివచ్చుచున్నంతసౌఖ్యమును భరతుడనుభవించెను. (చౌ॥ 1-4)

దో- మాగెఉ బిదా ప్రనాము కరి, రామ లిఏ ఉర లాఇ ।
లోగ ఉచాటే అమరపతి, కుటిల కుఅవసరు పాఇ ॥ 316 ॥

భరతుడు శ్రీరామచంద్రునకు ప్రణమిల్లి, అయోధ్య ప్రయాణమునకు అనుజ్ఞను గోరెను. శ్రీరాముడు భరతుని తనఅక్కున జేర్చుకొనెను. కుటిలుడైన దేవేంద్రుడు అదను జూచుకొని ప్రజల మనస్సులలో మఱల ఆందోళనను రేకెత్తింప జేసెను. (దో॥ 316)

చౌ- సో కుచాలి సబ కహఁ భఇ నీకీ । అవధి ఆస సమ జీవని జీ కీ ॥
నతరు లఖన సియ రామ బియోగా । హహరి మరత సబ లోగ కురోగా ॥ 1 ॥
రామకృపాఁ అవరేబ సుధారీ । బిబుధ ధారి భఇ గునద గొహారీ ॥
భేఁటత భుజ భరి భాఇ భరత సో । రామ ప్రేమ రసు కహి న పరత సో ॥ 2 ॥
తన మన బచన ఉమగ అనురాగా । ధీర ధురంధర ధీరజు త్యాగా ॥
బారిజ లోచన మోచత బారీ । దేఖి దసా సుర సభా దుఖారీ ॥ 3 ॥
మునిగన గుర ధుర ధీర జనక సే । గ్యాన అనల మన కసేఁ కనక సే ॥
జే బిరంచి నిరలేప ఉపాఏ । పదుమ పత్ర జిమి జగ జల జాఏ ॥ 4 ॥

అతనిపన్నాగముగూడ అయోధ్యావాసులకు హితకరమే ఆయెను. వనవాసకాలము ముగియువఱకు ప్రాణములను నిలుపుకొనుటకు అదియు వారిపాలిటి సంజీవని అయ్యెను. లేనిచో శ్రీ సీతారామలక్ష్మణులవిరహముతో

హాహాకారములనొనర్చుచు వారందఱును అసువులను బాసెడివారు. శ్రీరామునికృపవలన ఆపదలన్నియు తొలగిపోయెను. కొల్ల గొట్టుటకువచ్చిన దేవతాసైనికులే రక్షకులైరి. శ్రీరాముడు భరతుని గాఢాలింగన మొనర్చుకొనెను. ఆయిరువురి ప్రేమానందానుభవములు వర్ణనాతీతములు. భరతుని మనోవాక్కాయములలో ప్రేమ పొంగిపొరలెను. ధీరోదాత్తుడైన శ్రీరామునకును ధైర్యము సడలెను. అతని నయనకమలములు అశ్రుపూరితములయ్యెను. ఆయనస్థితినిగాంచిన దేవతలకును కన్నులు చెమ్మగిల్లెను. జనకమహారాజు, వసిష్ఠాది మహర్షులును మహామహితాత్ములు. వారి బంగారు మనస్సులు జ్ఞానాగ్నిలో తప్తములైనవి. బ్రహ్మయొక్క నిర్మలసృష్టికి వారు ప్రతీకలు, మాయా జగత్తనెడినీట జన్మించినను వారు తామరాకు వలె విరక్తులు. అట్టి ధీరులు కూడ- (చౌ॥ 1-4)

దో- తెఉ బిలోకి రఘుబర భరత, ప్రీతి అనూప అపార ।
భఏ మగన మన తన బచన, సహిత బిరాగ బిచార ॥ 317 ॥

శ్రీరామభరతుల అనుపమ-అపార పరస్పర ప్రేమానురాగములను దర్శించిన పిమ్మట వారి వైరాగ్యవివేకములు , మనోవాక్కాయములు ప్రేమవాహినిలో మునకలు వేసినవి. (దో॥ 317)

చౌ- జహఁ జనక గుర గతి మతి భోరీ । ప్రాకృత ప్రీతి కహత బడి ఖోరీ ॥
బరనత రఘుబర భరత బియోగూ । సుని కఠోర కబి జానిహి లోగూ ॥ 1 ॥
సో సకోచ రసు అకథ సుబానీ । సమఉ సనేహు సుమిరి సకుచానీ ॥
భేఁటి భరతు రఘుబర సముఝాఏ । పుని రిపుదవను హరషి హియఁ లాఏ ॥ 2 ॥
సేవక సచివ భరత రుఖ పాఈ । నిజ నిజ కాజ లగే సబ జాఈ ॥
సుని దారున దుఖు దుహూఁ సమాజా । లగే చలన కే సాజన సాజా ॥ 3 ॥
ప్రభు పద పదుమ బంది దోఉ భాఈ । చలే సీస ధరి రామ రజాఈ ॥
ముని తాపస బనదేవ నిహోరీ । సబ సనమాని బహోరి బహోరీ ॥ 4 ॥

జనక వసిష్ఠాదులబుద్ధులనుగూడ కుంఠితమొనర్చిన ఆ దివ్యప్రేమను ప్రాకృతికము, లౌకికము- అని చెప్పుట కేవలము అవివేకము. శ్రీరామభరతుల వియోగావస్థను వర్ణించు కవిని లోకులు కఠినాత్ముడని భావింతురు. ఒకరినొకరు విడిచిపోలేని ఆయిరువురి స్థితిని వర్ణించుటకు మాటలు చాలవు. కావుననే కవియొక్క మనోహరవాణియు ఆ సందర్భమున వారి ప్రేమను స్మరించి, మిన్నకుండెను. శ్రీ రఘునాథుడు భరతుని కౌగిలించుకొని ఊరటగూర్చెను. పిమ్మట ఆయన ప్రసన్నచిత్తుడై శత్రుఘ్నుని తనహృదయమునకు హత్తుకొనెను. భరతుని అనుజ్ఞనుగొని, సేవకులు, మంత్రులు తమ తమ పనులలో నిమగ్నులైరి. తిరుగు ప్రయాణముల మాట చెవిన బడినంతనే ఉభయ పక్షముల వారును మిక్కిలి దుఃఖితులైరి. పిమ్మట వారు ప్రయాణములకు సన్నద్ధులైరి. శ్రీరామచంద్ర ప్రభుచరణకమలములకు వందనములనాచరించి, ఆయన ఆజ్ఞను శిరసావహించి, భరతశత్రుఘ్నులు మునులకును, తపోధనులకును, వన దేవతలకును వినతులను సమర్పించి ఆదరసమ్మానములను గావించి, బయలుదేఱిరి. (చౌ॥ 1-4)

భరతుడు అయోధ్యకు మఱలుట, పాదుకా పట్టాభిషేకము

దో- లఖనహి భేఁటి ప్రనాము కరి, సిర ధరి సియ పద ధూరి ।
చలే సప్రేమ అసీస సుని, సకల సుమంగల మూరి ॥ 318 ॥

పిదప భరతుడు ఆలింగనముతో, శత్రుఘ్నుడు ప్రణతులతో లక్ష్మణుని గౌరవించిరి. వారు సీతాదేవి పాదధూళిని శిరస్సున దాల్చి, ఆమెశుభాశీస్సులతో ప్రయాణమైరి. (దో॥ 318)

చౌ- సానుజ రామ నృపహి సిర నాఈ । కీన్హి బహుత బిధి బినయ బడాఈ ॥
దేవ దయా బస బడ దుఖు పాయఉ । సహిత సమాజ కాననహిఁ ఆయఉ ॥ 1 ॥
పుర పగు ధారిఅ దేఇ అసీసా । కీన్హ ధీర ధరి గవను మహీసా ॥
ముని మహిదేవ సాధు సనమానే । బిదా కిఏ హరి హర సమ జానే ॥ 2 ॥
సాసు సమీప గఏ దోఉ భాఈ । ఫిరే బంది పగ ఆసిష పాఈ ॥
కౌసిక బామదేవ జాబాలీ । పురజన పరిజన సచివ సుచాలీ ॥ 3 ॥
జథా జోగు కరి బినయ ప్రనామా । బిదా కిఏ సబ సానుజ రామా ॥
నారి పురుష లఘు మధ్య బడేరే । సబ సనమాని కృపానిధి ఫేరే ॥ 4 ॥

శ్రీరాముడు లక్ష్మణునితో గూడి జనక మహారాజునకు ప్రణమిల్లెను, ఆయనను పెక్కురీతుల ప్రస్తుతించి ఇట్లు పలికెను. "మీరు దయతో సపరివారముగా వనములకు విచ్చేసి, అనేకక్లేశములను సహించితిరి. మమ్మలను ఆశీర్వదించి, నగరమునకు బయలుదేఱుడు" జనకమహారాజు మనస్సును దిటవుచేసికొని, సపరివారముగా బయలుదేఱెను. శ్రీరామచంద్రుడు మునులను, బ్రాహ్మణులను, సాధుజనులను హరిహరులతో సమానముగా భావించి, సాదరముగా వీడ్కొలిపెను. పిమ్మట సోదరులిద్దఱును అత్తగారైన సునయనాదేవి యొద్దకు వెళ్లి, ఆమె చరణములకు మ్రొక్కి ఆశీర్వాదములను గైకొనిరి. అనంతరము విశ్వామిత్ర వామదేవ జాబాలి ప్రభృతి మహర్షులకును, పరిజనులకును, పురజనులకును, మంత్రులకును యథార్హముగా వినయ వచన ప్రణామములను ఆచరించి, వారిని వీడ్కొలిపిరి. కృపానిధియైన శ్రీరామచంద్రుడు చిన్న, పెద్ద, మధ్య వయస్కులైన స్త్రీ, పురుషులందఱిని సాదరముగా పంపివైచెను. (చౌ॥ 1-4)

దో- భరత మాతు పద బంది ప్రభు, సుచి సనేహఁ మిలి భేఁటి ।
బిదా కీన్హ సజి పాలకీ, సకుచ సోచ సబ మేటి ॥ 319 ॥

శ్రీరామచంద్రుడు తల్లి కైకేయిదేవి చరణములకు వందనమాచరించి, ప్రీతితో కౌగిలించుకొని, ఆమెశోకసంకోచములను తుడిచి వైచెను. అలంకృతమైన పల్లకీలో కూర్చుండజేసి, ఆమెను వీడ్కొలిపెను. (దో॥ 319)

చౌ- పరిజన మాతు పితహి మిలి సీతా । ఫిరీ ప్రానప్రియ ప్రేమ పునీతా ॥
కరి ప్రనాము భేఁటీ సబ సాసూ । ప్రీతి కహత కబి హియఁ న హులాసూ ॥ 1 ॥
సుని సిఖ అభిమత ఆసిష పాఈ । రహీ సీయ దుహు ప్రీతి సమాఈ ॥
రఘుపతి పటు పాలకీఁ మగాఈఁ । కరి ప్రబోధు సబ మాతు చఢాఈఁ ॥ 2 ॥
బార బార హిలి మిలి దుహు భాఈఁ । సమ సనేహఁ జననీఁ పహుచాఈఁ ॥
సాజి బాజి గజ బాహన నానా । భరత భూప దల కీన్హ పయానా ॥ 3 ॥
హృదయఁ రాము సియ లఖన సమేతా । చలే జాహిఁ సబ లోగ అచేతా ॥
బసహ బాజి గజ పసు హియఁ హారేఁ । చలే జాహిఁ పరబస మన మారేఁ ॥ 4 ॥

ప్రాణనాథుడైన శ్రీరామునకు ప్రీతిపాత్రురాలైన సీతాదేవి తల్లిదండ్రులను, తన పరిచారికలను కలిసి, వీడ్కోలు చెప్పి, మఱల భర్తయొద్దకు వచ్చెను. అత్తలందఱిని కౌగిలించుకొని, వారికి పాదాభివందనమాచరించెను. ఆ శోకపరిప్లుతమైన దృశ్యమును వర్ణించుట ఎవరి తరము? సీతాదేవి వారిఉపదేశములను విని, తన మనోవాంఛితములీడేరునట్లు ఆశీర్వచనములను పొందెను. శ్రీరామచంద్రుడు తల్లులను అనునయించి, అందమైన పల్లకీలలో వారిని ఆసీనలను గావించెను. సోదరులిద్దఱును వారిని పదే పదే కౌగిలించుకొనుచు కొంత దూరము సాగనంపిరి. జనకుని పరివారములు, భరతునిఅనుయాయిగణములు, వారి వారి రథాశ్వగజపదాతిబలములతో బయలుదేఱిరి. తమతమ హృదయములలో శ్రీ సీతారామలక్ష్మణులనే స్మరించుకొనుచు జనులెల్లరును అచేతనస్థితిలో (అప్రయత్నముగనే) ముందునకు సాగిపోవుచుండిరి. ఎద్దులు, గుఱ్ఱములు, ఏనుగులు మున్నగు జంతువులు గూడ ప్రేమ పారవశ్యములతో దుఃఖాశ్రువులను రాల్చుచు ఇంటి ముఖముగా అడుగులిడుచున్నవి. (చౌ॥ 1-4)

దో- గుర గురతియ పద బంది ప్రభు, సీతా లఖన సమేత ।
ఫిరే హరష బిసమయ సహిత, ఆఏ పరన నికేత ॥ 320 ॥

పిమ్మట శ్రీ రామచంద్రుడు సీతాలక్ష్మణులతో గూడి గురువైన వసిష్ఠునకును, గురుపత్నియైన అరుంధతీదేవికిని పాదాభివందనములనాచరించి, వారి అనుజ్ఞ గైకొని, హర్ష విషాదములతో తమ పర్ణకుటీరమునకు ఏతెంచెను. (దో॥ 320)

చౌ- బిదా కీన్హ సనమాని నిషాదూ । చలెఉ హృదయఁ బడ బిరహ బిషాదూ ॥
కోల కిరాత భిల్ల బనచారీ । ఫేరే ఫిరే జొహారి జొహారీ ॥ 1 ॥
ప్రభు సియ లఖన బైఠి బటఛాహీఁ । ప్రియ పరిజన బియోగ బిలఖాహీఁ ॥
భరత సనేహ సుభాఉ సుబానీ । ప్రియా అనుజ సన కహత బఖానీ ॥ 2 ॥
ప్రీతి ప్రతీతి బచన మన కరనీ । శ్రీముఖ రామ ప్రేమ బస బరనీ ॥
తెహి అవసర ఖగ మృగ జల మీనా । చిత్రకూట చర అచర మలీనా ॥ 3 ॥

బిబుధ బిలోకి దసా రఘుబర కీ । బరషి సుమన కహి గతి ఘర ఘర కీ ॥
ప్రభు ప్రనాము కరి దీన్హ భరోసో । చలే ముదిత మన డర న ఖరో సో ॥ 4 ॥

పిమ్మట శ్రీరాముడు నిషాదరాజైన గుహుని సగౌరవముగా వీడ్కొలిపెను. అతడు తన హృదయములో తీవ్రవిరహవేదనను అనుభవించుచు గృహోన్ముఖుడయ్యెను. కోలులు, కిరాతులు, భిల్లులు మొదలగు వనవాసులను శ్రీరాముడు సాగనంపెను. వారు పదే పదే శ్రీ సీతారామలక్ష్మణులకు నమస్కరించుచు ఇండ్లకు మఱలిరి. శ్రీ సీతారామలక్ష్మణులు వటవృక్షచ్ఛాయలో గూర్చొని, ఆత్మీయులైన తమకుటుంబసభ్యులఎడబాటునకు దుఃఖితులైరి. భరతుని ప్రేమను, స్వభావమును, మృదుమధురవచనములను కొనియాడుచు శ్రీరాముడు సీతాలక్ష్మణులతో ముచ్చటించెను. ప్రేమపరవశుడై శ్రీరాముడు త్రికరణశుద్ధిగల భరతుని ప్రేమానురాగములను స్వయముగా వర్ణించెను. ఆ సమయమున చిత్రకూటమునందలి పశువులు, పక్షులు, జలచరములు మున్నగు చరాచర ప్రాణులన్నియును చెప్పలేనంతగా దిగులునకు లోనయ్యెను. శ్రీరాముని ప్రేమముగ్ధదశను పరికించి, దేవతలు పుష్పములను వర్షించి, తమ ఆవేదనను ఆయనకు నివేదించుకొనిరి. ప్రభువు వారికి నమస్కరించి, అభయప్రదానము చేసెను. వారు ప్రసన్నమనస్కులై నిర్భయముగా వెళ్లిపోయిరి. (చౌ॥ 1-4)

దో- సానుజ సీయ సమేత ప్రభు, రాజత పరన కుటీర ।
భగతి గ్యాను బైరాగ్య జను, సోహత ధరేఁ సరీర ॥ 321 ॥

పర్ణకుటీరమున శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణులతోగూడి, భక్తిజ్ఞానవైరాగ్యములు మూర్తీభవించినట్లు శోభాయమానుడై విరాజిల్లెను. (దో॥ 321)

చౌ- ముని మహిసుర గుర భరత భుఆలూ । రామ బిరహఁ సబు సాజు బిహాలూ ॥
ప్రభు గున గ్రామ గనత మన మాహీఁ । సబ చుపచాప చలే మగ జాహీఁ ॥ 1 ॥
జమునా ఉతరి పార సబు భయఊ । సో బాసరు బిను భోజన గయఊ ॥
ఉతరి దేవసరి దూసర బాసూ । రామసఖాఁ సబ కీన్హ సుపాసూ ॥ 2 ॥
సఈ ఉతరి గోమతీఁ నహాఏ । చౌథేఁ దివస అవధపుర ఆఏ ॥
జనకు రహే పుర బాసర చారీ । రాజ కాజ సబ సాజ సఁభారీ ॥ 3 ॥
సౌంపి సచివ గుర భరతహి రాజూ । తేరహుతి చలే సాజి సబు సాజూ ॥
నగర నారి నర గుర సిఖ మానీ । బసే సుఖేన రామ రజధానీ ॥ 4 ॥

మునులు, బ్రాహ్మణులు, వసిష్ఠమహర్షి, జనకమహారాజు ఇతరపరివారములు శ్రీరామవిరహముచే వ్యాకులతనొందిరి. వారు మనస్సున ప్రభుగుణగణములను స్మరించుచు మౌనముగా నడచుచుండిరి. మొదటిదినమున యమునానదిని దాటి ఉపవసించిరి. రెండవ దినమున గంగానదిని దాటి, శృంగబేరపురమున బసచేసిరి. అక్కడ శ్రీరామసఖుడైన నిషాదరాజు వారికి అన్ని ఏర్పాట్లు కావించెను. మూడవదినమున 'సయీనది'ని దాటి, గోమతీ నదీజలములలో స్నానముల నాచరించిరి. నాల్గవదినమున అందఱును అయోధ్యకు చేరిరి. జనకుడు కొన్నిదినములు అయోధ్యలో నుండెను. అతడు రాజకార్యములు, సంభారములు చక్కదిద్ది, మంత్రులకును, వసిష్ఠునకును,

భరతునకును రాజ్యభారమును అప్పగించి, పూర్తియేర్పాట్లు గావించిన పిమ్మట తనరాజధానియైన మిథిలకు చేరెను. అయోధ్యానగరమునందలి పౌరులు గురువుల ఉపదేశములను అనుసరించుచు సుఖముగా ఉండిరి. (చౌ॥ 1-4)

దో- రామ దరస లగి లోగ సబ, కరత నేమ ఉపబాస।
తజి తజి భూషన భోగ సుఖ, జిఅత అవధి కేం ఆస ॥ 322 ॥

శ్రీరామచంద్రుని దర్శననిరీక్షణలతో అందఱును నియమములను, వ్రతములను పాటించుచుండిరి. వారు భూషణములను భోగవిలాసవస్తువులను వదలిపెట్టి, వనవాసకాలావధి ముగియుటకై ఎదురుతెన్నులుచూచుచు జీవించుచుండిరి. (దో॥ 322)

చౌ- సచివ సుసేవక భరత ప్రబోధే । నిజ నిజ కాజ పాఇ సిఖ ఓధే ॥
పుని సిఖ దీన్హి బోలి లఘు భాఈ । సౌంపీ సకల మాతు సేవకాఈ ॥ 1 ॥
భూసుర బోలి భరత కర జోరే । కరి ప్రనామ బయ బినయ నిహోరే ॥
ఊంచ నీచ కారజు భల పోచూ । ఆయసు దేబ న కరబ సంకోచూ ॥ 2 ॥
పరిజన పురజన ప్రజా బోలాఏ । సమాధాను కరి సుబస బసాఏ ॥
సానుజ గే గుర గేహం బహోరీ । కరి దండవత కహత కర జోరీ ॥ 3 ॥
ఆయసు హోఇ త రహౌం సనేమా । బోలే ముని తన పులకి సపేమా ॥
సముఝబ కహబ కరబ తుమ్హ జోఈ । ధరమ సారు జగ హోఇహి సోఈ ॥ 4 ॥

భరతుడు మంత్రులకును, విశ్వాసపాత్రులైన సేవకులకును తగినఆదేశముల నిచ్చెను. వారు ఆయనఆజ్ఞలను చక్కగా నెఱవేర్చుచుండిరి. తమ్ముడైన శత్రుఘ్నునకు తల్లుల సేవాబాధ్యతలను అప్పగించెను. బ్రాహ్మణులను పిలిపించి, వారికి నమస్కరించి, "మీరు చిన్న, పెద్ద, కార్యమేదైననుసరే నిస్సంకోచముగా నాకు ఆజ్ఞలను ఇండు." అని నమ్రతతో విన్నవించెను. పిమ్మట పరిజనులను, నగర వాసులను, ప్రముఖులను పిలిపించి, వారిని సమాధాన పఱచి, వలసిన వసతులను ఏర్పాటు చేయించెను. సోదరుడైన శత్రుఘ్నునితోగూడి భరతుడు గురువుకడకు వెళ్లి, దండప్రణామములనాచరించి, పలికెను. "గురుదేవా! నియమ నిష్ఠలను పాటించుటకు మీ ఆజ్ఞను అభ్యర్థించుచున్నాను."- దీనికి వసిష్ఠుడు పులకితుడై ప్రీతితో పలికెను. "భరతా! నీవేమి యోచించినను, చెప్పినను, ఆచరించినను అదియే ధర్మ సారమగును." (చౌ॥ 1-4)

దో- సుని సిఖ పాఇ అసీస బడి, గనక బోలి దిను సాధి।
సింఘాసన ప్రభు పాదుకా, బైఠారే నిరుపాధి ॥ 323 ॥

ఈ మాటలను విని, భరతుడు గురువు గారి ఉపదేశములను, ఆశీస్సులను పొంది, జ్యోతిషపండితులను రప్పించెను. శుభముహూర్తమును నిర్ణయించి, శ్రీరామచంద్రప్రభు పాదుకలను అయోధ్యా సింహాసనముపై ప్రతిష్ఠించి పట్టాభిషేకమొనర్చెను. (దో॥ 323)

చౌ- రామ మాతు గుర పద సిరు నాఈ । ప్రభు పద పీఠ రజాయసు పాఈ ॥
నందిగావఁ కరి పరన కుటీరా । కీన్హ నివాసు ధరమ ధుర ధీరా ॥ 1 ॥
జటాజూట సిర మునిపట ధారీ । మహి ఖని కుస సాఁథరీ సఁవారీ ॥
అసన బసన బాసన బ్రత నేమా । కరత కఠిన రిషిధరమ సప్రేమా ॥ 2 ॥
భూషన బసన భోగ సుఖ భూరీ । మన తన బచన తజే తిన తూరీ ॥
అవధ రాజు సుర రాజు సిహాఈ । దసరథ ధను సుని ధనదు లజాఈ ॥ 3 ॥
తెహిఁ పుర బసత భరత బిను రాగా । చంచరీక జిమి చంపక బాగా ॥
రమా బిలాసు రామ అనురాగీ । తజత బమన జిమి జన బడభాగీ ॥ 4 ॥

శ్రీరామజననియైన కౌసల్యాదేవికిని, గురువైన వసిష్ఠునకును శిరసా ప్రణమిల్లి, ప్రభు చరణపాదుకలఆజ్ఞలను బడసి, ధర్మశ్రేష్ఠుడు, ధీరుడైన భరతుడు నందిగ్రామమున ఒక పర్ణకుటీరమును నిర్మించుకొని, అందు నివసింపసాగెను. శిరమున జటాజూటమును, మునులవలె వల్కలములను ధరించెను. నేలను త్రవ్వి, దానిపై కుశాసనమును ఏర్పఱచెను. భోజనము, వస్త్రములు, పాత్రలు, వ్రతనియమములు మొదలగు విషయములలో శ్రద్ధాదరములతో ఋషీశ్వరుల కఠిన ధర్మములనే ప్రీతితో పాటించెను. ఆభరణములను, రాజోచిత వస్త్రములను సమస్త సుఖభోగము లను త్రికరణశుద్ధిగా తృణప్రాయముగా భావించి త్యజించెను. అత్యున్నత వైభవ సంపదలతో తులతూగుచున్న అయోధ్యా రాజ్యమును జూచి ఇంద్రుడుగూడ అసూయాగ్రస్తుడగుచుండెను. దశరథునిసంపదలను విని, కుబేరుడు గూడ సిగ్గుపడుచుండెను. అట్టి అయోధ్యయందు భరతుడు సంపెంగ పుష్పవనములో భ్రమరము వలె అనాసక్తముగా నివసించుచుండెను. శ్రీరామచంద్రుని పరమభక్తులు లక్ష్మీదేవి ప్రసాదించు భోగభాగ్యములన్నింటిని కన్నెత్తియైనను చూడకుండిరి.(చౌ॥ 1-4)

దో- రామ పేమ భాజన భరతు, బడే న ఏహిఁ కరతూతి ।
చాతక హంస సరాహిఅత, టేఁక బిబేక బిభూతి ॥ 324 ॥

చాతకము తానెంతగా దప్పిగొన్నను అది మేఘజలముకొఱకే నిరీక్షించుచుండును. నిష్ఠతో నిరీక్షించు గుణము దానికి సహజము. అందువలన అది శ్లాఘనీయము. నీరక్షీరములను వేఱుచేయగలశక్తి హంస ప్రత్యేకత. అట్టి వివేకశక్తివలన అది ప్రశంసా పాత్రమైనది. చాతకమునందలి నియమనిష్ఠలును, హంసయొక్క వివేచనాశక్తియు భరతునకు సహజముగా అబ్బినగుణములు. ఏలనన శ్రీరాముని పునరాగమనమునకై నియమనిష్ఠలతో భరతుడు ఎదురు చూచుచుండెను. ధర్మాధర్మములను వేఱుచేసి, స్పష్టముగా చూడగలవాడు భరతుడు. ఈ విశిష్ట గుణములను కలిగి యుండుటయేగాక శ్రీరామునియెడ అనన్యభక్తి తత్పరతలు కలిగియుండుటయు, శ్రీరామునకు ప్రీతిపాత్రుడగుటయు ఆయన వైశిష్ట్యములు. అందువలననే భరతుడు అత్యంత శ్లాఘనీయుడు. (దో॥ 324)

చౌ- దేహ దినహుఁ దిన దూబరి హోఈ । ఘటఇ తేజు బలు ముఖఛబి సోఈ ॥
నిత నవ రామ ప్రేమ పను పీనా । బఢత ధరమ దలు మను న మలీనా ॥ 1 ॥
జిమి జలు నిఘటత సరద ప్రకాసే । బిలసత బేతస బనజ బికాసే ॥
సమ దమ సంజమ నియమ ఉపాసా । నఖత భరత హియ బిమల అకాసా ॥ 2 ॥

ధ్రువ బిస్వాసు అవధి రాకా సీ । స్వామి సురతి సురబీథి బికాసీ ॥
రామ పేమ బిధు అచల అదోషా । సహిత సమాజ సోహ నిత చోఖా ॥ 3 ॥
భరత రహని సముఝని కరతూతీ । భగతి బిరతి గున బిమల బిభూతీ ॥
బరనత సకల సుకబి సకుచాహీం । సేస గనేస గిరా గము నాహీం ॥ 4 ॥

భరతుని తనువు దినదినమునకును శుష్కింపసాగెను. కాని అతని ఆత్మబలము, తేజస్సు, ముఖవర్చస్సు దినదినాభివృద్ధి చెందుచుండెను. శ్రీరామునిపై అపారమైన ఆతనిభక్తి నిత్య నూతనముగా పరిపుష్టమగుచుండెను. ధర్మనిష్ఠలు నిరంతరము అభివృద్ధి యగుచుండెను. మనస్సు ప్రసన్నమై విలసిల్లుచుండెను. శరదృతువునందు సరోవరములు నిర్మలములైన జలములతో స్వచ్ఛముగా విరాజిల్లునట్లును, ఆకాశము నిర్మలముగా ప్రకాశించురీతీ. కమలములు చక్కగా వికసించి, శోభిల్లు విధముగా భరతుని హృదయమనెడి నిర్మలాకాశము శమ, దమ, సంయమ, నియమ-ఉపవాసాదివ్రతములనెడి నక్షత్రములచే విరాజిల్లుచుండెను, భరతుని హృదయాకాశము నందు 'రాముడు తప్పక తిరిగివచ్చును' అని దృఢ విశ్వాసమే ధ్రువతారగా, పదునాల్గు సంవత్సరముల 'అవధి'యే పూర్ణచంద్రచంద్రికలుగా, శ్రీరాముని నిరంతరస్మృతియే పాలపుంత (సురవీధి)గా ప్రకాశించుచుండెను. శ్రీరామునిపైగల నిశ్చలభక్తి తరగని చంద్రుడై సుగుణసమూహమనెడి నక్షత్రముల మధ్య విలసిల్లుచుండెను. భరతుని ప్రవర్తనను, విజ్ఞానమును, కార్యములను, భక్తి వైరాగ్యములను, నిర్మలగుణములను, ఐశ్వర్యమును, వర్ణించుటకు ఉత్తమకవులుసైతము తటపటాయించెదరు. ఏలనన శేషుడు, గణేశుడు, వాగ్దేవియు వాటిని స్పృశింపలేరు. (చౌ॥ 1-4)

దో- నిత పూజత ప్రభు పాఁవరీ, ప్రీతి న హృదయఁ సమాతి ।
మాగి మాగి ఆయసు కరత, రాజ కాజ బహు భాఁతి ॥ 325 ॥

భరతుడు నిత్యము శ్రీరామునిపాదుకలను పూజించి, పొంగిపొరలుచున్న ప్రేమభావముతో వాటిఆజ్ఞతో రాజ్యకార్యములను నిర్వహించుచుండెను. (దో॥ 325)

చౌ- పులక గాత హియఁ సియ రఘుబీరూ । జీహ నాము జప లోచన నీరూ ॥
లఖన రామ సియ కానన బసహీం । భరతు భవన బసి తప తను కసహీం ॥ 1 ॥
దోఉ దిసి సముఝి కహత సబు లోగూ । సబ బిధి భరత సరాహన జోగూ ॥
సుని బ్రత నేమ సాధు సకుచాహీం । దేఖి దసా మునిరాజ లజాహీం ॥ 2 ॥
పరమ పునీత భరత ఆచరనూ । మధుర మంజు ముద మంగల కరనూ ॥
హరన కఠిన కలి కలుష కలేసూ । మహామోహ నిసి దలన దినేసూ ॥ 3 ॥
పాప పుంజ కుంజర మృగరాజూ । సమన సకల సంతాప సమాజూ ॥
జన రంజన భంజన భవ భారూ । రామ సనేహ సుధాకర సారూ ॥ 4 ॥

భరతుని హృదయమున సర్వదా శ్రీ సీతారాములు వసించుచుండిరి. అతనినాలుకపై రామనామజపము సాగుచునే యుండెను. దానిచే తనువు పులకరించుచుండెను. నేత్రములు ఆనందాశ్రుపూర్ణములగుచుండెను. శ్రీ సీతారామలక్ష్మణులు వనములలో నివసించుచుండిరి. కాని భరతుడు ఇంటిలోనే తపస్సు చేయుచు శరీరమును శుష్కింపజేయుచుండెను. ఆ ఉభయుల (శ్రీరామ-భరతుల) పరిస్థితులను మనస్సునకు దెచ్చుకొని, ప్రజలు 'భరతుడు అన్నివిధముల శ్లాఘనీయుడు' అనియనుచుండిరి. అతని నియమవ్రతములను విని, సాధుపుంగవులు సిగ్గుపడుచుండిరి. అతని ప్రేమనిష్ఠను జూచి మునులు గూడ లజ్జతో తలలు వంచుకొనుచుండిరి. భరతునిఆచరణము పరమపవిత్రము, మధురము, మనోహరము, ఆనందప్రదము. అది కలియుగ పాపములను, క్లేశములను తొలగించునది, మహామోహమనెడి చిమ్మచీకట్లను పటాపంచలు చేయుటలో సూర్యునివంటిది. అతనిజీవనవిధానము పాపసమూహములనెడు ఏనుగుల పాలిటి సింహము. అది సర్వసంతాపహరము, భక్తులకు ఆనంద దాయకము, సంసారబంధములనుండి ముక్తిని ప్రసాదించును. అది శ్రీరామచంద్రభక్తిరసామృత ప్లావితము.(చౌ॥ 1-4)

ఛం- సియ రామ ప్రేమ పియూష పూరన హోత జనము న భరత కో ।
ముని మన అగమ జమ నియమ సమ దమ బిషమ బ్రత ఆచరత కో॥
దుఖ దాహ దారిద దంభ దూషన సుజస మిస అపహరత కో ।
కలికాల తులసీ సే సఠన్హి హఠి రామ సనముఖ కరత కో ॥

నిరంతరము శ్రీసీతారామచంద్రుల ప్రేమామృతముతో నిండియుండువాడు భరతుడు. అతడు జన్మింపకున్నచో మునుల మనస్సులకును అగమ్యమైన ఈయమనియములను, శమదమాదిక కఠినవ్రతములను అభ్యసింపగలవారెవరు? అట్లే దుఃఖము, సంతాపము, దారిద్ర్యము, దంభము మొదలగు దోషములను హరింపజేసెడి యశోమూర్తులెవరు? అంతే గాక తులసీదాసు వంటి పాపాత్ములను శ్రీరాముని సమ్ముఖమునకు తీసికొని పోజాలెడి వారెవరు? (ఛం)

సో- భరత చరిత కరి నేము, తులసీ జో సాదర సునహిం ।
సీయ రామ పద పేము, అవసి హోఇ భవ రస బిరతి ॥ 326 ॥

తులసీదాసు పలుకుచున్నాడు. అయోధ్యాకాండమునకు భరతుని చరితమే పట్టుగొమ్మ. దానిని సాదరముగా నియమ నిష్ఠలతో వినెడి వారికి శ్రీ సీతారామచంద్రుల చరణములపై భక్తి అవశ్యముగా కలుగును, సాంసారిక విషయములయందు విరక్తియు జనించును. (సో॥ 326)

మాసపారాయణము - ఇఱువది ఒకటవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే ద్వితీయ సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి
అయోధ్యాకాండము అను ద్వితీయ సోపానము సమాప్తము

(అయోధ్యాకాండము సమాప్తము)

శ్రీ గణేశాయ నమః

శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

తృతీయ సోపానము

అరణ్యకాండము

దైవ స్తుతి

శ్లో॥ మూలం ధర్మతరోర్వివేకజలధేః పూర్ణేందుమానందదం
వైరాగ్యాంబుజభాస్కరం హ్యఘఘనధ్వాంతాపహం తాపహమ్ ।
మోహాంభోధరపూగపాటనవిధౌ స్వఃసంభవం శంకరం
వందే బ్రహ్మకులం కలంకశమనం శ్రీరామభూపప్రియమ్ ॥ 1 ॥

ధర్మమనెడి వృక్షమునకు మూలమైనవాడును, వివేకమనెడి సాగరమునకు ఆనందమును గూర్చు చంద్రుడును, వైరాగ్యమనెడి కమలమును వికసింపజేసెడి సూర్యుడును, పాపములనెడి ఘోరాంధ కారములను నిశ్చయముగా రూపుమాపువాడును, తాపత్రయములను (దైహిక, దైవిక, భౌతిక తాపములను) హరించువాడును, మోహములనెడి మేఘసమూహములను చెల్లాచెదరు చేయుటలో ఆకాశమున ఉత్పన్నమైన వాయువు వంటివాడును, పరబ్రహ్మస్వరూపుడును, కళంకములను పాఱద్రోలువాడును, శ్రీరామచంద్ర ప్రభువునకు ఇష్టదైవమైనవాడును అగు శ్రీ శంకరునకు వందనమాచరింతును- (1)

శ్లో॥ సాంద్రానందపయోదసౌభగతనుం పీతాంబరం సుందరం
పాణౌ బాణశరాసనం కటిలసత్తూణీరభారం వరమ్ ।
రాజీవాయతలోచనం ధృతజటాజూటేన సంశోభితం
సీతాలక్ష్మణసంయుతం పథిగతం రామాభిరామం భజే ॥ 2 ॥

శ్రీరామచంద్రప్రభువు పరమానంద స్వరూపుడు. (అతడు) సజలమేఘ శ్యామసుందరుడు, మనోహర పీతవల్కలధారి, కరకమలములయందు ధనుర్బాణములను ధరించినవాడు, నడుమున అక్షయతూణీరశోభితుడు, విశాలకమలనేత్రుడు, శిరమున జటాజూటములతో శోభిల్లుచున్నవాడు, సీతాలక్ష్మణసమేతుడై వనపథములలో సాగిపోవుచున్నవాడు, సర్వ శ్రేష్ఠుడు, నయనాభిరాముడును ఐన ఆ రఘువరుని నేను భజింతును. (2)

సో॥ ఉమా రామ గున గూఢ, పండిత ముని పావహిఀ బిరతి ।
పావహిఀ మోహ బిమూఢ, జే హరి బిముఖ న ధర్మ రతి ॥

ఓ ఉమా! శ్రీరామునిగుణములు గూఢములైనవి, అవి పండితులకును, మునులకును పరమవైరాగ్యమును ప్రసాదించును. కాని శ్రీహరియెడ విముఖులును, ధర్మానురక్తిలేనివారును అగు మూర్ఖులు మోహగ్రస్తులగు చుందురు. (సోరఠ)

జయంతుని గర్వభంగము

చౌ- పురనర భరత ప్రీతి మైఀ గాఈ । మతి అనురూప అనూప సుహాఈ ॥
అబ ప్రభుచరిత సునహు అతి పావన । కరత జె బన సుర నర ముని భావన ॥ 1 ॥
ఏక బార చుని కుసుమ సుహాఏ । నిజ కర భూషన రామ బనాఏ ॥
సీతహి పహిరాఏ ప్రభు సాదర । బైఠే ఫటిక సిలా పర సుందర ॥ 2 ॥
సురపతి సుత ధరి బాయస బేషా । సఠ చాహత రఘుపతి బల దేఖా ॥
జిమి పిపీలికా సాగర థాహా । మహా మందమతి పావన చాహా ॥ 3 ॥
సీతా చరన చోఀచ హతి భాగా । మూఢ మందమతి కారన కాగా ॥
చలా రుధిర రఘునాయక జానా । సీఀక ధనుష సాయక సంధానా ॥ 4 ॥

అయోధ్యా పౌరుల భక్తి ప్రపత్తులను, అనన్యభక్తిభరితుడైన భరతునిప్రేమానురాగములను గూర్చి యథాశక్తి వర్ణించితిని. దేవతలను మునులను మనుష్యులను సర్వదా సంతసింపజేయు శ్రీరామచంద్రుడు వనవాసకాలమున ప్రదర్శించిన పవిత్రలీలావిలాసములను వినుడు. ఒకానొకనాడు శ్రీరాముడు సుందర కుసుమములను సేకరించి, సీతాసమేతుడై నిర్మలస్ఫటిక శిలపై కూర్చొనియుండెను. తాను స్వయముగా సిద్ధపఱచిన పుష్పభూషణములతో ఆమెను అలంకరించెను. ఆ సమయమున దేవేంద్రునికుమారుడును మందబుద్ధియునైన జయంతుడు కాకి రూపమును ధరించి, శ్రీరాముని మహిమలను పరీక్షింపదలచెను. అతని ప్రయత్నము చీమ సముద్రపులోతులను చూడదలిచినట్లుండెను. ఈ కారణమున ఆ మందబుద్ధి కాకి రూపమును ధరించి సీతాదేవి పాదములను తన ముక్కుతో పొడిచి పాఱిపోయెను. ముక్కుతో పొడువబడిన ఆ గాయమునుండి రక్తము స్రవించుచుండుట చూచిన శ్రీరాముడు ఒక గడ్డి పోచను బాణముగా చేసి, ప్రయోగించెను. (చౌపాఈ॥ 1-4)

దో- అతి కృపాల రఘునాయక, సదా దీన పర నేహ ।
తా సన ఆయి కీన్హ ఛలు, మూరఖ అవగునగేహ ॥ 1 ॥

శ్రీరఘునాథుడు అత్యంత కృపాళువు. దీనజనబాంధవుడు. అట్టి రామునకే మూర్ఖుడైన జయంతుడు వంచనతో కీడు తలపెట్టెను. (దోహా॥ 1)

చౌ- ప్రేరిత మంత్ర బ్రహ్మసర ధావా। చలా భాజి బాయస భయ పావా॥
ధరి నిజ రూప గయఉ పితు పాహీం। రామ బిముఖ రాఖా తెహి నాహీం॥ 1 ॥
భా నిరాస ఉపజీ మన త్రాసా। జథా చక్ర భయ రిషి దుర్బాసా॥
బ్రహ్మధామ సివపుర సబ లోకా। ఫిరా శ్రమిత బ్యాకుల భయ సోకా॥ 2 ॥
కాహూం బైఠన కహా న ఓహీ। రాఖి కొ సకఇ రామ కర ద్రోహీ॥
మాతు మృత్యు పితు సమన సమానా। సుధా హోఇ బిష సును హరిజానా॥ 3 ॥
మిత్ర కరఇ సత రిపు కై కరనీ। తా కహం బిబుధనదీ బైతరనీ॥
సబ జగు తాహి అనలహు తే తాతా। జో రఘుబీర బిముఖ సును భ్రాతా॥ 4 ॥
నారద దేఖా బికల జయంతా। లాగి దయా కోమల చిత సంతా॥
పఠవా తురత రామ పహిం తాహీ। కహేసి పుకారి ప్రనత హిత పాహీ॥ 5 ॥
ఆతుర సభయ గహేసి పద జాఈ। త్రాహి త్రాహి దయాల రఘురాఈ॥
అతులిత బల అతులిత ప్రభుతాఈ। మైం మతిమంద జాని నహిం పాఈ॥ 6 ॥
నిజ కృత కర్మ జనిత ఫల పాయఉం। అబ ప్రభు పాహి సరన తకి ఆయఉం॥
సుని కృపాల అతి ఆరత బానీ। ఏకనయన కరి తజా భవానీ॥ 7 ॥

మంత్రచోదితమైన ఆ బ్రహ్మాస్త్రము ఆ కాకిని వెంటాడసాగెను. భయభ్రాంతమై ఆ కాకి పరుగెత్తసాగెను. తన నిజస్వరూపముతో జయంతుడు ఇంద్రుని కడకు పోయెను. శ్రీరామ విరోధిగా ఎఱింగి ఇంద్రుడతనిని రక్షించుటకు పూనుకొనలేదు. అప్పుడు ఆ జయంతుడు విష్ణు చక్రమునకు దుర్వాసుడు భయపడినట్లు నిరాశతో భయకంపితుడయ్యెను. భయము, అలసట, దుఃఖములతో వ్యాకులుడై, అతడు బ్రహ్మలోకమునకును, శివలోకమునకును, తదితర లోకములకును వెళ్లెను. కాని ఎవ్వరును అతనిని రక్షింపకపోగా కనీసము కూర్చుండుమనియు అనలేదు. శ్రీరామునకు ద్రోహము తలపెట్టిన వానిని ఎవరు రక్షింపగలరు? (కాక భుశుండి పలుకుచున్నాడు) ఓ గరుడుడా! వినుము. అట్టి వానికి తల్లి మృత్యువుతో సమానము. తండ్రి యముని వంటివాడు. అమృతము విష ప్రాయమగును. శ్రీరామద్రోహికి మిత్రులును శత్రువులే యగుదురు. దేవనది గంగ వానికి వైతరణిగా అగును. సోదరా! వినుము. శ్రీరామునకు విముఖుడైన వానిని ప్రపంచము కార్చిచ్చు వలె భస్మమొనర్చును. నారదుడు ఆపదపాలైన జయంతుని జూచి జాలిపడెను. సాధుజనులచిత్తములు కోమలములు గదా! నారదుడు జయంతునితో "నీవు వెంటనే శ్రీరాముని యొద్దకు వెళ్లి, 'ఓ శరణాగత వత్సలా! పాహి పాహి' అని ప్రార్థించుము" అని హితము పలికెను. జయంతుడు వెంటనే శ్రీరామునికడకు వచ్చి నారదుడు చెప్పినట్లు 'ఓ శరణాగత వత్సలా! నన్ను రక్షింపుము"- అని ప్రార్థించెను. భయకంపితుడైన జయంతుడు ఆతురతతో శ్రీరామునిపాదములపైబడి వేడుకొనెను. "ఓ దీనదయాళూ! రక్షింపుము రక్షింపుము. నేను మీ అపారబలమహత్త్వములను గుర్తింపజాలని మందబుద్ధిని. నేను జేసిన కర్మఫలమును అనుభవించితిని. ప్రభూ! నన్ను కాపాడుము. మిమ్ము శరణుజొచ్చితిని." (శివుడు పల్కుచున్నాడు) ఓ పార్వతీ!

కృపానిధియైన శ్రీ రఘునాథుడు ఆ దుఃఖితుని గోడు విని, ఒక కంటిని తొలగించి, వానిని క్షమించి విడిచిపెట్టెను. (అప్పటి నుండియు కాకి వంశమే 'ఏకాక్షి' అయినట్లు ప్రసిద్ధి). (చౌ॥ 1-7)

సో- కీన్హ మోహ బస ద్రోహ, జద్యపి తెహి కర బధ ఉచిత ।
ప్రభు ఛాడేఉ కరి ఛోహ, కో కృపాల రఘుబీర సమ ॥ 2 ॥

జయంతుడు మోహవశమున వైరము పూని, శ్రీరామునకు కీడు తలపెట్టెను. చంపదగిన వాడేయైనను ప్రభువు వానిని దయదలచి వదలిపెట్టెను. శ్రీరామచంద్రునితో తులతూగగల దయామయు డెవ్వడుండును? (సో॥ 2)

శ్రీరాముడు అత్రి మహర్షిని దర్శించుట

చౌ- రఘుపతి చిత్రకూట బసి నానా । చరిత కిఏ శ్రుతి సుధా సమానా ॥
బహురి రామ అస మన అనుమానా । హోఇహి భీర సబహిఁ మొహి జానా ॥ 1 ॥
సకల మునిన్హ సన బిదా కరాఈ । సీతా సహిత చలే ద్వౌ భాఈ ॥
అత్రి కె ఆశ్రమ జబ ప్రభు గయఊ । సునత మహాముని హరషిత భయఊ ॥ 2 ॥
పులకిత గాత అత్రి ఉఠి ధాఏ । దేఖి రాము ఆతుర చలి ఆఏ ॥
కరత దండవత ముని ఉర లాఏ । ప్రేమ బారి ద్వౌ జన అన్హవాఏ ॥ 3 ॥
దేఖి రామ ఛబి నయన జుడానే । సాదర నిజ ఆశ్రమ తబ ఆనే ॥
కరి పూజా కహి బచన సుహాఏ । దిఏ మూల ఫల ప్రభు మన భాఏ ॥ 4 ॥

శ్రీ రఘునాథుడు చిత్రకూటమున అద్భుతలీలావిలాసములను అనేకమొనర్చెను. అవి శ్రవణపేయములు. ఒకనాడు శ్రీరాముడు ఇట్లు ఆలోచించెను. "నేను ఇచ్చట ఉన్న విషయమును అందఱును ఎఱుగుదురు. కావున ఎల్లరును ఇక్కడ చేరుచుందురు'' ఇట్లు తలంచి, సోదరులు ఇద్దఱును మునులఆజ్ఞలను గైకొని, సీతాదేవితోగూడి ముందునకు సాగిరి.

అత్రిముని ఆశ్రమమును చేరగానే ప్రభువురాకకు ఆమహాముని మిక్కిలి సంతోషించెను. అత్రి పులకితగాత్రుడై లేచి ఎదురుగా వచ్చుచుండెను. పరుగుపరుగున వచ్చుచున్న మునిని జూచి శ్రీరాముడును వేగముగా ముందుకు నడచెను. దండప్రణామముల నాచరించిన శ్రీరాముని ఆ మహర్షి లేవనెత్తి, హృదయమునకు హత్తుకొనెను. సోదరులిద్దఱిని ముని తన ఆనందాశ్రువులతో తడిపెను. శ్రీరామునిఅలౌకికసౌందర్యమును అతడు తనివితీర గాంచెను. ఆతని నేత్రములు చల్లబడెను. సాదరముగా తనఆశ్రమమునకు గొనిపోయెను. వారిని భక్తితో పూజించి, మధుర వచనములను పలికి వారికి, కందమూల ఫలములను సమర్పించెను. ప్రభువు వాటిని ప్రీతితో ఆరగించెను. (చౌ॥ 1-4)

సో- ప్రభు ఆసన ఆసీన, భరి లోచన సోభా నిరఖి ।
మునిబర పరమ ప్రబీన, జోరి పాని అస్తుతి కరత ॥ 3 ॥

ఆసనమును అలంకరించిన ప్రభుశోభ అత్రిమహామునికి కనువిందు గావించెను. పరమ జ్ఞానియైన అత్రి అంజలి ఘటించి, ప్రభువునిట్లు స్తుతింపసాగెను. (సో॥ 3)

అత్రికృత శ్రీరామ స్తుతి

ఛం-నమామి భక్త వత్సలం । కృపాలు శీల కోమలం ॥
భజామి తే పదాంబుజం । అకామినాం స్వధామదం ॥ 1 ॥
నికామ శ్యామసుందరం । భవాంబునాథ మందరం ॥
ప్రఫుల్ల కంజ లోచనం । మదాది దోష మోచనం ॥ 2 ॥
ప్రలంబ బాహు విక్రమం । ప్రభోఽప్రమేయ వైభవం ॥
నిషంగ చాప సాయకం । ధరం త్రిలోక నాయకం ॥ 3 ॥
దినేశ వంశ మండనం । మహేశ చాప ఖండనం ॥
మునీంద్ర సంత రంజనం । సురారి వృంద భంజనం ॥ 4 ॥
మనోజ వైరి వందితం । అజాది దేవ సేవితం ॥
విశుద్ధ బోధ విగ్రహం । సమస్త దూషణాపహం ॥ 5 ॥
నమామి ఇందిరా పతిం । సుఖాకరం సతాం గతిం ॥
భజే సశక్తి సానుజం । శచీ పతి ప్రియానుజం ॥ 6 ॥
త్వదంఘ్రి మూల యే నరాః । భజంతి హీన మత్సరాః ॥
పతంతి నో భవార్ణవే । వితర్క వీచి సంకులే ॥ 7 ॥
వివిక్త వాసినః సదా । భజంతి ముక్తయే ముదా ॥
నిరస్య ఇంద్రియాదికం । ప్రయాంతి తే గతిం స్వకం ॥ 8 ॥
తమేకమద్భుతం ప్రభుం । నిరీహమీశ్వరం విభుం ॥
జగద్గురుం చ శాశ్వతం । తురీయమేవ కేవలం ॥ 9 ॥
భజామి భావ వల్లభం । కుయోగినాం సుదుర్లభం ॥
స్వభక్త కల్ప పాదపం । సమం సుసేవ్యమన్వహం ॥ 10 ॥
అనూప రూప భూపతిం । నతోఽహముర్విజా పతిం ॥
ప్రసీద మే నమామి తే । పదాబ్జ భక్తి దేహి మే ॥ 11 ॥
పఠంతి యే స్తవం ఇదం । నరాదరేణ తే పదం ॥
వ్రజంతి నాత్ర సంశయం । త్వదీయ భక్తి సంయుతాః ॥ 12 ॥

ఓ భక్తవత్సలా! పరమదయాళూ! కోమలస్వభావ శీలములు గలవాడా! నిష్కామప్రవృత్తి గల పరమభక్తులకు పరంధామమునొసంగు వాడా! నీకు నమస్కారము. నీ చరణకమలములను సేవింతును. నితాంతశ్యామసుందరా! సంసారసముద్రమును మథించు మందరాచలమా! వికసితపద్మలోచనా! మదాదిదోషములనుండి

ముక్తినిప్రసాదించువాడా! ప్రభూ! ఆజానుబాహుడవైన నీ పరాక్రమము, ఐశ్వర్యము అప్రమేయములు. తూణీరధనుర్బాణములను ధరించిన మీరు లోకత్రయమునకును ప్రభువులు. సూర్యవంశభూషణా! శివధనుర్భంగమును గావించినవాడా! మునీశ్వరులకును, సాధుపుంగవులకును ఆనందదాయకా! అమరారులైన రాక్షసులను రూపుమాపువాడా! కామారియైన శివునిచే పూజింపబడువాడా! బ్రహ్మాదిదేవతలచే సేవింపబడువాడా! విశుద్ధజ్ఞానస్వరూపా! సమస్తదోషములను హరించువాడా! సుఖములకు పెన్నిధియైన వాడా! సజ్జనులకు ఏడుగడయైన వాడా! లక్ష్మీపతీ! నీకు ప్రణమిల్లెదను. నీవు ఉపేంద్రుడవు. ఆదిశక్తియైనసీతాదేవితోడను, సోదరుడైన లక్ష్మణునితోడను గూడియున్న నీకు మ్రొక్కెదను. మత్సరరహితులై నీ చరణములను సేవించువారు తర్కవితర్క రూప సందేహ తరంగములతోగూడిన సంసారసాగరమున బడరు. ఇంద్రియ సుఖములను త్యజించి, సర్వదా పరమానందభరితులై ముక్తికై నిన్ను భజించు ఏకాంతవాసులకు నీవు కైవల్యమును అనుగ్రహించు వాడవు. నీవు నిరుపమానప్రభుడవు. సర్వాద్భుత సమర్థుడవు. ఇచ్ఛారహితుడవు. పరమేశ్వరుడవు. సర్వ వ్యాపకుడవు. జగద్గురుడవు. సనాతనుడవు. త్రిగుణాతీతుడవు. కేవలస్వరూపుడవు. అట్టి నీకు నమస్కారములు. అట్లే భావప్రియుడవు. కుయోగులకు దుర్లభుడవు. భక్తుల పాలిటి 'కల్పవృక్షము' ఐనవాడవు. సముడవు. సుఖ సేవ్యుడవు. అట్టి నిన్ను అనుదినము ఆరాధించెదను. సాటిలేనిరూపము గల ఓ భూపతీ! జానకీనాథా! నీకు ప్రణమిల్లెదను. నా యందు ప్రసన్నుడవు కమ్ము. నీకుప్రణమిల్లుదును. నీ పదాబ్జములపై భక్తిని ప్రసాదింపుము. ఈ స్తుతిని సాదరముగా పఠించు వారు మీ యెడ భక్తి ప్రపత్తులు గలవారై, నిస్సందేహముగా పరమపదమైన వైకుంఠమును పొందెదరు. (ఛం॥ 1-12)

దో-బినతీ కరి ముని నాఇ సిరు, కహ కర జోరి బహోరి ।
చరన సరోరుహ నాథ జని, కబహుఁ తజై మతి మోరి ॥ 4 ॥

ఇట్లు ప్రార్థించి, అత్రి మహాముని శిరసా నమస్కరించి, చేతులు జోడించి పలికెను. "ప్రభూ! నా మనస్సెప్పుడును నీ పాదపద్మములను వదలక యుండుగాక." (దో॥ 4)

సీతాదేవికి అనసూయాదేవి ఉపదేశములు

చౌ- అనుసుఇయా కే పద గహి సీతా । మిలీ బహోరి సుసీల బినీతా ॥
రిషిపతినీ మన సుఖ అధికాఈ । ఆసిష దేఇ నికట బైఠాఈ ॥ 1 ॥
దిబ్య బసన భూషన పహిరాఏ । జే నిత నూతన అమల సుహాఏ ॥
కహ రిషిబధూ సరస మృదు బానీ । నారిధర్మ కఛు బ్యాజ బఖానీ ॥ 2 ॥
మాతు పితా భ్రాతా హితకారీ । మితప్రద సబ సును రాజకుమారీ ॥
అమిత దాని భర్తా బయదేహీ । అధమ సో నారి జో సేవ న తేహీ ॥ 3 ॥
ధీరజ ధర్మ మిత్ర అరు నారీ । ఆపద కాల పరిఖిఅహిఁ చారీ ॥
బృద్ధ రోగబస జడ ధనహీనా । అంధ బధిర క్రోధీ అతి దీనా ॥ 4 ॥

ఐసెహు పతి కర కిఏఁ అపమానా। నారి పావ జమపుర దుఖ నానా ॥
ఏకఇ ధర్మ ఏక బ్రత నేమా । కాయఁ బచన మన పతి పద ప్రేమా ॥ 5 ॥
జగ పతిబ్రతా చారి బిధి అహహీఁ। బేద పురాన సంత సబ కహహీఁ ॥
ఉత్తమ కే అస బస మన మాహీఁ। సపనెహుఁ ఆన పురుష జగ నాహీఁ ॥ 6 ॥
మధ్యమ పరపతి దేఖఇ కైసేఁ। భ్రాతా పితా పుత్ర నిజ జైసేఁ ॥
ధర్మ బిచారి సముఝి కుల రహఈ । సో నికిష్ట త్రియ శ్రుతి అస కహఈ ॥ 7 ॥
బిను అవసర భయ తేఁ రహ జోఈ। జానెహు అధమ నారి జగ సోఈ ॥
పతి బంచక పరపతి రతి కరఈ। రౌరవ నరక కల్ప సత పరఈ ॥ 8 ॥
ఛన సుఖ లాగి జనమ సత కోటీ। దుఖ న సముఝ తెహి సమ కో ఖోటీ ॥
బిను శ్రమ నారి పరమ గతి లహఈ। పతిబ్రత ధర్మ ఛాడి ఛల గహఈ॥ 9 ॥
పతి ప్రతికూల జనమ జహఁ జాఈ। బిధవా హోఇ పాఇ తరునాఈ॥ 10 ॥

పిదప సౌశీల్యవతియైన సీతాదేవి అత్రిమహర్షి పత్ని యైన అనసూయాదేవికి వినయముతో పాదాభివందనమాచరించెను. మునిపత్ని మిక్కిలి సంతసించినదై ఆశీర్వదించి, సీతాదేవిని తన ప్రక్కన కూర్చుండబెట్టుకొనెను. పిదప ఆమె సీతాదేవికి నిత్యనూతనములు, నిర్మలములు, మనోహరములైన దివ్యవస్త్రములను ఆభరణములను ధరింపజేసెను. పిమ్మట తనమృదుమధుర వచనములద్వారా స్త్రీధర్మములను వివరింపసాగెను. “రాజకుమారీ! వినుము. తల్లిదండ్రులు, సోదరులు, అందఱును హితమును గూర్చువారే. సహృదయులే కాని వీరందఱును కొంత పరిమితి వఱకే మేలు చేకూర్పగలరు. కాని పతి అపరిమితసుఖములనిచ్చును. అంతేగాదు, మోక్షప్రాప్తికిని తోడ్పడును. కనుక పతికి సేవలొనర్పని సతి నిజముగా అధమురాలు. ఆపదలయందే ధైర్యము, ధర్మము, మిత్రుడు, భార్య వీరికి పరీక్ష జరుగును. వృద్ధుడు, రోగి, మూర్ఖుడు, నిర్ధనుడు, అంధుడు, బధిరుడు, కోపిష్ఠి, అతిదీనుడు- ఐన పతినిగూడ అవమానపఱచు స్త్రీ నానావిధ నరకయాతనలను పొందును. త్రికరణశుద్ధిగా పతిపాదములను సేవించుటయే స్త్రీకి ఏకైక ధర్మము, వ్రతము, నియమము. ప్రపంచమున పతివ్రతలు నాలుగు విధములుగా ఉందురు. తన పతిని దప్ప స్వప్నమున గూడ పరపురుషుని స్మరింపని స్త్రీయే ‘ఉత్తమ పతివ్రత’ యని వేదములు, పురాణములు సజ్జనులు వక్కాణింతురు. పరపురుషుని తనసొంతసోదరునివలెను, తండ్రి వలెను, కుమారుని వలెను భావించు స్త్రీ మధ్యమ శ్రేణికి చెందిన పతివ్రత. తన ధర్మమును విచారించి, తన వంశమర్యాదలను పాటించి, మనో నిగ్రహము కలిగియుండు స్త్రీ తృతీయ (అధమ) శ్రేణికి చెందినదిగ వేదములు పేర్కొను చున్నవి. గత్యంతరము లేని కారణమున భయముచే పతివ్రతగా నుండెడి స్త్రీ ప్రపంచమున ‘అధమాధమురాలు’ అనియెఱుంగ వలయును. పతిని మోసగించుచు పరపురుషుని ప్రేమించు స్త్రీ అనేకకల్పములవఱకును రౌరవాది నరకయాతనలకు గురియగును. కోటి జన్మలవఱకును ప్రాప్తించు దుఃఖములనుగూడ సరకుసేయక క్షణికసుఖమునకై కక్కుర్తిపడు స్త్రీ ‘కులట’ యనబడును. మోసము, కపటములేకుండ పతివ్రతాధర్మములను పాటించు స్త్రీ అనాయాసముగనే పరమపదమును పొందును. పతికి ప్రతికూలముగా సంచరించెడి స్త్రీ మఱు జన్మలో చిన్న వయస్సులోనే వైధవ్యమును పొందును- (చౌ॥ 1-10)

సో- సహజ అపావని నారి, పతి సేవత సుభ గతి లహఇ ।
జసు గావత శ్రుతి చారి, అజహుఁ తులసికా హరిహి ప్రియ ॥ 5(క) ॥
సును సీతా తవ నామ, సుమిరి నారి పతిబ్రత కరహిఁ ।
తోహి ప్రానప్రియ రామ, కహిఉఁ కథా సంసార హిత ॥ 5(ఖ) ॥

స్త్రీ పతి సేవా పరాయణయై ఆయన సంరక్షణలో ఉన్నచో ఆమె పవిత్రతకు ఏ మాత్రము భంగము వాటిల్లదు. లేనిచో స్త్రీప్రకృతిననుసరించి, ఆమె పవిత్రతను కోల్పోవు ప్రమాదముగలదు. పతి సేవలతో ఆమెకు సద్గతి లభించును. తన పాతివ్రత్య ప్రభావముననే తులసి ఈ నాటికిని శ్రీహరికి అత్యంత ప్రీతి పాత్రమైనది. లోకముచే పూజలను అందుకొనుచున్నది. వేదములు ఆమె కీర్తిని గానము చేయును. సీతా! వినుము. నీ నామమును స్మరించిన స్త్రీ లెల్లరును పాతివ్రత్య ధర్మములను పాటించెదరు. నీవు శ్రీరామునకు ప్రాణప్రియమైన దానవు. ఈ పతివ్రతా ధర్మములను లోక హితార్థమై నీకు తెల్పితిని. (సో॥ 5. క,ఖ)

చౌ- సుని జానకీఁ పరమ సుఖు పావా । సాదర తాసు చరన సిరు నావా ॥
తబ ముని సన కహ కృపానిధానా । ఆయసు హోఇ జాఉఁ బన ఆనా ॥ 1 ॥
సంతత మో పర కృపా కరేహూ । సేవక జాని తజేహు జని నేహూ ॥
ధర్మ ధురంధర ప్రభు కై బానీ । సుని సప్రేమ బోలే ముని గ్యానీ ॥ 2 ॥
జాసు కృపా అజ సివ సనకాదీ । చహత సకల పరమారథ బాదీ ॥
తే తుమ్హ రామ అకామ పిఆరే । దీనబంధు మృదు బచన ఉచారే ॥ 3 ॥
అబ జానీ మైఁ శ్రీ చతురాఈ । భజీ తుమ్హహి సబ దేవ బిహాఈ ॥
జెహి సమాన అతిసయ నహిఁ కోఈ । తా కర సీల కస న అస హోఈ ॥ 4 ॥
కెహి బిధి కహౌఁ జాహు అబ స్వామీ । కహహు నాథ తుమ్హ అంతరజామీ ॥
అస కహి ప్రభు బిలోకి ముని ధీరా । లోచన జల బహ పులక సరీరా ॥ 5 ॥

ఈ ఉపదేశమును విని, జానకీదేవి పరమానందభరితురాలయ్యెను. అనసూయాదేవి పాదములకు మ్రొక్కెను. దయానిధి యైన శ్రీరామచంద్రుడు అత్రిమహామునితో పల్కెను. "మీ ఆజ్ఞయైనచో మేము మఱియొక వనమునకు వెళ్లెదము. మీరు మాపై ఎల్లప్పుడును కృపజూపుచుండుడు. నన్ను మీ సేవకునిగా భావింపుడు, నాపైగల మీప్రేమను వీడకుడు'' ధర్మ ప్రభువైన శ్రీరాముని పల్కులను విని, జ్ఞానియైన మునీశ్వరుడు ప్రేమతో ఇట్లు పలికెను "బ్రహ్మ, శివుడు, సనకాది సకలబ్రహ్మజ్ఞానులు మీ కృపను గోరు చుందురు. మీరు ఆ నిష్కాములకు ఇష్టదైవములు. దీన బాంధవులు. ఐనను మీరే ఇట్టి వినయ వచనములను భాషించుచున్నారు. లక్ష్మీదేవి బుద్ధికుశలత నాకు ఇప్పుడర్థమైనది. ఇతర దేవతలను అందఱిని కాదని ఆమెకేవలము మిమ్మే వరించినది. మీవలె సౌశీల్యసంపన్నులు మఱియెవ్వరునూ లేరు. ఇక మీ కంటెనుఅధికులెట్లుందురు? ఈ వినమ్రస్వభావమువలననే అందఱికంటెను మీరు శ్రేష్ఠతములైతిరి. "మీరు పొండు" అని మీతో నేను ఎట్లు చెప్పగలను? తెల్పుడు." ఈ విధముగా పలికి, ధీరుడైన ఆ ముని ప్రభువువైపు చూడసాగెను. ఆయన నేత్రములనుండి ప్రేమాశ్రువులు ప్రవహించుచుండెను. శరీరము రోమాంచితమయ్యెను. (చౌ॥ 1-5)

ఛం-తన పులక నిర్భర ప్రేమ పూరన నయన ముఖ పంకజ దిఏ।
మన గ్యాన గున గోతీత ప్రభు మైం దీఖ జప తప కా కిఏ ॥
జప జోగ ధర్మ సమూహ తేం నర భగతి అనుపమ పావఈ ।
రఘుబీర చరిత పునీత నిసి దిన దాస తులసీ గావఈ ॥

అత్రిమహాముని తనువు పులకరించెను. ప్రేమలోలుకు చూపులతో అతడు శ్రీరాముని దర్శించు చునేయుండెను. "మనస్సునకును, జ్ఞానమునకును, గుణములకును, ఇంద్రియములకును గోచరముగాని ప్రభుదర్శనము నాకు లభించుటకై నేనొనర్చిన జపతపములెవ్వి?" అని ఆతడు లోలోన ఆలోచించుచుండెను. మానవులు జపయోగధర్మములను ఆచరించుచు అనుపమమైన శ్రీరామభక్తిని పొందుచుందురు. అట్టి శ్రీరఘువీరుని పావనచరితమును తులసీదాసు రాత్రింబవళ్లు గానము చేయుచుండును- (ఛంద్)

దో-కలిమల సమన దమన మన, రామ సుజస సుఖమూల ॥
సాదర సునహిం జే తిన్హ పర, రామ రహహిం అనుకూల ॥ 6(క) ॥

సో- కఠిన కాల మల కోస, ధర్మ న గ్యాన న జోగ జప ॥
పరిహరి సకల భరోస రామహి భజహిం తె చతుర నర ॥ 6(ఖ) ॥

శ్రీరాముని స్తుతించినవారి కలికల్మషములన్నియును నశించును. మనోవికారములు దూరములగును. రామునియశోగానము సుఖములకు ఉత్పత్తి స్థానము. దీనిని భక్తితత్పరతతో విన్నవారు శ్రీరామునిఅనుగ్రహమునకు పాత్రులగుదురు. కలియుగము మిక్కిలి గడ్డు కాలము. ఇది పాపములకు కూడలి. ఇందు ధర్మ, జ్ఞాన యోగ జపములనాచరించుట మిగుల కష్టము. కావున ఇతర ఆశలన్నింటినీ వదలి అనన్య భక్తితో కేవలము శ్రీరాముని భజించువారు కృతార్థులు, ధన్యాత్ములు. (దో॥ 6.క, సో 6.ఖ)

చౌ- ముని పద కమల నాఇ కరి సీసా । చలే బనహి సుర నర ముని ఈసా ॥
ఆగేం రామ అనుజ పుని పాఛేం । ముని బర బేష బనే అతి కాఛేం ॥ 1 ॥
ఉభయ బీచ శ్రీ సోహఇ కైసీ । బ్రహ్మ జీవ బిచ మాయా జైసీ ॥
సరితా బన గిరి అవఘట ఘాటా । పతి పహిచాని దేహిం బర బాటా ॥ 2 ॥
జహఁ జహఁ జాహిం దేవ రఘురాయా । కరహిం మేఘ తహఁ తహఁ నభ ఛాయా ॥
మిలా అసుర బిరాధ మగ జాతా। ఆవతహీం, రఘుబీర నిపాతా॥ 3 ॥
తురతహిం రుచిర రూప తెహిం పావా। దేఖి దుఖీ నిజ ధామ పఠావా ॥
పుని ఆఏ జహఁ ముని సరభంగా । సుందర అనుజ జానకీ సంగా ॥ 4 ॥

దేవతలకును, మునులకును, మానవులకును, ప్రభువైన శ్రీరామచంద్రుడు అత్రిమహాముసికి నమస్కరించి, వనములకు బయలుదేఱెను. ముందు శ్రీరాముడు వెనుక లక్ష్మణుడు మునివేషములలోగూడ మిక్కిలి శోభించుచుండిరి. సోదరులిద్దఱినడుమ సీతాదేవి పరబ్రహ్మ జీవులమధ్య మాయవలె శోభిల్లుచుండెను. నదులు, వనములు, పర్వతములు, దుర్గమములైన లోయలు- అన్నియును స్వామిని గుర్తించి, ఆయనకు మార్గమును సుగమమొనర్చెను. శ్రీరామచంద్రుడు వెళ్లునపుడు మేఘములు నీడను ఇచ్చుచుండెను. మార్గమధ్యమున విరాధుడను రాక్షసుడు ఎదురయ్యెను. వానిని శ్రీరాముడు హతమార్చెను. శ్రీరాముని చేతిలో మరణించిన ఆ విరాధునకు వెంటనే దివ్యసుందరరూపము ప్రాప్తించెను. ఆర్తుడైన అతనికి శ్రీరాముడు పరంధామమును ప్రసాదించెను. పిమ్మట ప్రభువు సీతాలక్ష్మణులతోగూడి శరభంగ మహాముని ఆశ్రమమునకు చేరెను. (చౌ॥ 1-4)

శరభంగమహాముని దర్శనము

దో- దేఖి రామ ముఖ పంకజ, మునిబర లోచన భృంగ ।
సాదర పాన కరత అతి, ధన్య జన్మ సరభంగ ॥ 7 ॥

శ్రీరామచంద్రుని ముఖకమలమకరందమును ఆ మునివరుని లోచనభృంగములు ఆస్వాదించుచు ఆనందింపసాగెను. శరభంగునిజన్మ ధన్యమాయెను. (దో॥ 7)

చౌ- కహ ముని సును రఘుబీర కృపాలా । సంకర మానస రాజమరాలా ॥
జాత రహేఉఁ బిరంచి కే ధామా । సునేఉఁ శ్రవన బన ఐహహిఁ రామా ॥ 1 ॥
చితవత పంథ రహేఉఁ దిన రాతీ । అబ ప్రభు దేఖి జుడానీ ఛాతీ ॥
నాథ సకల సాధన మైఁ హీనా । కీన్హీ కృపా జాని జన దీనా ॥ 2 ॥
సో కఛు దేవ న మోహి నిహోరా । నిజ పన రాఖేఉ జన మన చోరా ॥
తబ లగి రహహు దీన హిత లాగీ । జబ లగి మిలౌఁ తుమ్హహి తను త్యాగీ ॥ 3 ॥
జోగ జగ్య జప తప బ్రత కీన్హా । ప్రభు కహఁ దేఇ భగతి బర లీన్హా ॥
ఏహి బిధి సర రచి ముని సరభంగా । బైఠే హృదయఁ ఛాడి సబ సంగా ॥ 4 ॥

శరభంగ మహాముని పలికెను. “కృపాళూ! రఘువీరా! శంకరుని మనస్సనెడి 'మానస సరస్సు'న విహరించు రాజహంసమా! వినుము. నేను బ్రహ్మలోకమునకు చనుచుండగా ఇచ్చటికి నీ రాకను గూర్చి వింటిని. అప్పటినుండియు నీ ఆగమనమునకై రాత్రింబవళ్లు ఎదురుతెన్నులు చూచుచుంటిని. నేడు నా ప్రభు దర్శనముతో నా హృదయము శాంతించినది. ప్రభూ! నేను యోగసాధనాదులను ఎఱుంగను. ఐనను నన్ను నీ సేవకునిగా మన్నించి, నాపై కృపజూపితివి. వాస్తవముగా ఇది నీవు నాపై ప్రత్యేకముగా చూపిన అనుగ్రహము కాదు, ఇది నీ సహజస్వభావమే. ఓ భక్తమానసచోరా! ఈ విధముగా చేయుటచే నీవు నీ ప్రతిజ్ఞను పాలించితివి. నేను ఈ శరీరమును త్యజించి, నీ ధామమును చేరుదును. అంత వఱకును నా హితముకొఱకై నీవు ఇచటనే యుండుము.” ఇట్లు పలికి ఆముని తానొనర్చిన యోగ, యజ్ఞ, జప, తపములన్నియును ప్రభువునకుధారపోసెను, దుర్లభమైన రామభక్తిని వరముగా పొందెను. శరభంగముని చితిని పేర్చి రాగరహితుడై దానిపై కూర్చొని ఇట్లనెను. (చౌ॥ 1-4)

దో- సీతా అనుజ సమేత ప్రభు, నీల జలద తను స్యామ ।
మమ హియఁ బసహు నిరంతర, సగున రూప శ్రీరామ ॥ 8 ॥

"నీలమేఘశ్యామా! సగుణస్వరూపా! రామా! సీతాలక్ష్మణసహితుడవై నా హృదయమున నివసింపుము."
(దో॥ 8)

చౌ- అస కహి జోగ అగిని తను జారా । రామ కృపాఁ బైకుంఠ సిధారా ॥
తాతే ముని హరి లీన న భయఊ । ప్రథమహిఁ భేద భగతి బర లయఊ ॥ 1 ॥
రిషి నికాయ మునిబర గతి దేఖీ । సుఖీ భఏ నిజ హృదయఁ బిసేషీ ॥
అస్తుతి కరహిఁ సకల ముని బృందా । జయతి ప్రనత హిత కరునా కందా ॥ 2 ॥
పుని రఘునాథ చలే బన ఆగే । మునిబర బృంద బిపుల సఁగ లాగే ॥
అస్థి సమూహ దేఖి రఘురాయా । పూఛీ మునిన్హ లాగి అతి దాయా ॥ 3 ॥
జానతహూఁ పూఛిఅ కస స్వామీ । సబదరసీ తుమ్హ అంతరజామీ ॥
నిసిచరనికర సకల ముని ఖాఏ । సుని రఘుబీర నయన జల ఛాఏ ॥ 4 ॥

ఈ విధముగా పలికి, శరభంగ మహాముని యోగాగ్నికి తనతనువును ఆహుతిగా జేసి, శ్రీరామ కృపచే వైకుంఠమును జేరెను. ముని ముందుగా భేదభక్తిని వరముగా బడసినందున భగవంతునిలో లీనముగాలేదు. మునీశ్వరుడైనశరభంగుని దుర్లభమైనసద్గతిని జూచి, మునులందఱును ప్రసన్నచిత్తులైరి. అందఱును "శరణాగత వత్సలా! కరుణామయా! ప్రభూ! నీకు జయము" అని శ్రీరాముని స్తుతించిరి. పిమ్మట శ్రీరాముడు సీతాలక్ష్మణసమేతుడై మఱియొకవనమునకు బయలుదేఱెను. పెక్కుమంది మునీశ్వరులు ఆయనతోగూడి ప్రయాణము చేసిరి. దారిలో ఎముకలకుప్పను జూచి, మిక్కిలి జాలితో ఇవి యెవరివి? అని శ్రీరాముడు వారిని అడిగెను. మునులు పలికిరి. "స్వామీ! నీవు సర్వజ్ఞుడవు. అంతర్యామివి. తెలిసియు తెలియనివానివలె మమ్ములను అడుగుచుంటివి. రాక్షసులు మునులను భక్షించినారు. ఈ ఎముకలకుప్పలు ఆమునులవి. ఈ మాటలను విని శ్రీరాముని కన్నులు చెమ్మగిల్లెను. (చౌ॥ 1-4)

ఋషులకు అభయ ప్రదానము - సుతీక్ష్ణుని దర్శనము

దో- నిసిచర హీన కరఉఁ మహి, భుజ ఉఠాఇ పన కీన్హ ।
సకల మునిన్హ కే ఆశ్రమన్హి, జాఇ జాఇ సుఖ దీన్హ ॥ 9 ॥

అప్పుడు శ్రీరాముడు కరములు సాచి "నేను ఈ నేలపై రాక్షసులు లేకుండ చేసెదను. ఇదియే నా ప్రతిజ్ఞ" అని పలికెను. క్రమముగా మున్యాశ్రమములకు చేరి, వారికి తన దర్శనభాగ్యమును గలిగించి, వారితో మధురసంభాషణములను గావించెను. (దో॥ 9)

చౌ- ముని అగస్తి కర సిష్య సుజానా । నామ సుతీఛన రతి భగవానా ॥
మన క్రమ బచన రామ పద సేవక । సపనేహుఁ ఆన భరోస న దేవక ॥ 1 ॥

ప్రభు ఆగవను శ్రవన సుని పావా । కరత మనోరథ ఆతుర ధావా ॥
హే బిధి దీనబంధు రఘురాయా । మో సే సఠ పర కరిహహిఀ దాయా ॥ 2 ॥
సహిత అనుజ మోహి రామ గొసాఈఀ । మిలిహహిఀ నిజ సేవక కీ నాఈఀ ॥
మోరే జియఀ భరోస దృఢ నాహీఀ । భగతి బిరతి న గ్యాన మన మాహీఀ ॥ 3 ॥
నహి సతసంగ జోగ జప జాగా । నహిఀ దృఢ చరన కమల అనురాగా ॥
ఏక బాని కరునానిధాన కీ । సో ప్రియ జాకేఀ గతి న ఆన కీ ॥ 4 ॥
హోఇహైఀ సుఫల ఆజు మమ లోచన । దేఖి బదన పంకజ భవ మోచన ॥
నిర్భర ప్రేమ మగన ముని గ్యానీ । కహి న జాఇ సో దసా భవానీ ॥ 5 ॥
దిసి అరు బిదిసి పంథ నహిఀ సూఝా । కో మైఀ చలేఉఀ కహాఀ నహిఀ బూఝా ॥
కబహుఀక ఫిరి పాఛేఀ పుని జాఈ । కబహుఀక నృత్య కరఇ గున గాఈ ॥ 6 ॥
అబిరల ప్రేమ భగతి ముని పాఈ । ప్రభు దేఖైఀ తరు ఓట లుకాఈ ॥
అతిసయ ప్రీతి దేఖి రఘుబీరా । ప్రగటే హృదయఀ హరన భవ భీరా ॥ 7 ॥
ముని మగ మాఝ అచల హోఇ బైసా । పులక సరీర పనస ఫల జైసా ॥
తబ రఘునాథ నికట చలి ఆఏ । దేఖి దసా నిజ జన మన భాఏ ॥ 8 ॥
మునిహి రామ బహు భాఀతి జగావా । జాగ న ధ్యానజనిత సుఖ పావా ॥
భూప రూప తబ రామ దురావా । హృదయఀ చతుర్భుజ రూప దెఖావా ॥ 9 ॥
ముని అకులాఇ ఉఠా తబ కైసేఀ । బికల హీన మని ఫనిబర జైసేఀ ॥
ఆగేఀ దేఖి రామ తన స్యామా । సీతా అనుజ సహిత సుఖ ధామా ॥ 10 ॥
పరేఉ లకుట ఇవ చరనన్హి లాగీ । ప్రేమ మగన మునిబర బడభాగీ ॥
భుజ బిసాల గహి లిఏ ఉఠాఈ । పరమ ప్రీతి రాఖే ఉర లాఈ ॥ 11 ॥
మునిహి మిలత అస సోహ కృపాలా । కనక తరుహి జను భేఀట తమాలా ॥
రామ బదను బిలోక ముని ఠాఢా । మానహుఀ చిత్ర మాఝ లిఖి కాఢా ॥ 12 ॥

సుతీక్ష్ణుడనువాడు అగస్త్య మహామునికి శిష్యుడు. అతడొక పరమ భక్తుడు, జ్ఞాని, త్రికరణ శుద్ధిగా శ్రీరామచరణసేవకుడు. అతడు కలలోగూడ ఇతరదేవతలను స్మరింపడు. ప్రభువు యొక్క రాకను వినగానే దర్శనోత్సుకుడై ఆరాటముతో సంబరపడి, ఎదురేతెంచుచు తనలో ఇట్లనుకొనెను. "విధాతా! దీనబంధువు శ్రీరాముడు నావంటి అల్పులపైగూడ దయజూపునా? రామలక్ష్మణులు నన్ను తమసేవకునిగా స్వీకరించెదరా? అట్లని నాకు దృఢవిశ్వాసము కలుగుటలేదు. భక్తియననేమో నాకు తెలియదు. నేను ఒక అజ్ఞానిని, నాలో వైరాగ్యము సున్న. నాకు సత్సాంగత్యము అబ్బలేదు. నేను యోగజపయజ్ఞాదులు చేయలేదు. నాకు ప్రభుచరణములయందు దృఢమైన అనురాగము కుదురుకొనలేదు. అనన్యభక్తితో కరుణానిధియైన ఆ ప్రభువును ఆశ్రయించినవారు ఆయనకు అత్యంత ప్రియులు. ఇది ఆయనస్వభావము". (ఈ విధముగా భగవంతుని స్వభావమును స్మరించుచు ముని ఆనందమగ్నుడై

మఱల ఇట్లనుకొనెను.) "సంసార బంధములనుండి విముక్తిని ప్రసాదించు ప్రభుముఖకమలదర్శనమువలన నేడు నా కన్నులు సార్థకములగును" (శివుడు పలుకుచున్నాడు) భవానీ! జ్ఞానియైన సుతీక్ష్ణముని సంపూర్ణముగా భక్తి పరవశుడాయెను. అతని తన్మయత్వము వర్ణనాతీతము. అతడు దిశలను, మార్గమును మఱచి పోయెను. తానెవరో, తనగమ్యమేమిటో అను విషయము అతనిస్మృతిలో లేదు. ఒక్కొక్కసారి వెనుకకు మఱలి పోవును, మఱల ముందుకు నడచును. మఱియొకతఱి ప్రభుగుణములను కీర్తించుచు నాట్యము చేయును. ముని భక్తి పారవశ్యములో మునిగిపోయెను. శ్రీరామచంద్రుడు ఆ సుతీక్ష్ణుని ప్రేమోన్మత్తదశను ఒక చెట్టు చాటుననుండి గమనించెను. భవభయబంధములను తొలగించు శ్రీరాముడు ఆ మునిప్రేమాతిశయమునకు ముగ్ధుడై అతని హృదయమునందే ప్రకటితుడాయెను. సుతీక్ష్ణుడు ప్రభువును దర్శించి, మార్గమునందే నిశ్చలుడై కూర్చుండెను. అతని తనువు పులకించి, పనసపండువలె కంటకితమాయెను. అప్పుడు శ్రీరాముడు అతని సరసనజేరి, భక్తునిప్రేమవిహ్వలస్థితిని జూచి మిక్కిలి ప్రసన్నుడాయెను. మునిని జాగృతమొనర్చుటకు పెక్కు విధముల ప్రయత్నించెను. కాని అతడు స్పృహలోనికి రాలేదు. ఏలనన అతడు రామప్రభుధ్యానసుఖములో మునిగియుండెను. అపుడు శ్రీరాముడు తనరాజరూపమును మఱుగుపఱచి, చతుర్భుజ రూపమున ప్రకటితుడయ్యెను. తనకు ఆరాధ్యుడైన శ్రీరాముని స్థానమున చతుర్భుజ రూపమును జూచి ముని మణిహీనమైన జాతిసర్పమువలె వ్యాకులుడై లేచెను అంతట ముని తనయెదుట సీతాలక్ష్మణులతో గూడిన శ్యామసుందరుడు, సుఖధాముడు ఐన శ్రీరాముని గాంచెను. మిక్కిలి భాగ్యశాలియైన సుతీక్ష్ణ మునిప్రవరుడు ప్రేమమగ్నుడై దండమువలె శ్రీరాముని చరణములపై బడెను. ఆజానుబాహువైన శ్రీరాముడు అతనిని తనచల్లనిచేతులతో లేవనెత్తి, ప్రేమతో హృదయమునకు హత్తుకొనెను. అప్పుడు ఆ యిరువురును హేమతమాలవృక్షములవలె శోభిల్లిరి. శ్రీరాముని ముఖమును దర్శించుచు ముని నిశ్చలుడై చిత్తరువులోని బొమ్మవలె నిలిచి పోయెను. (చౌ॥ 1-12)

దో- తబ ముని హృదయఁ ధీర ధరి, గహి పద బారహిఁ బార ।
నిజ ఆశ్రమ ప్రభు ఆని కరి, పూజా బిబిధ ప్రకార ॥ 10 ॥

పిమ్మట ఆ ముని ధైర్యముతో పదే పదే ప్రభుపాదములకు ప్రణమిల్లెను. స్వామిని ఆశ్రమమునకు తోడ్కొని వచ్చి, అనేక విధముల పూజించెను. (దో॥ 10)

చౌ- కహ ముని ప్రభు సును బినతీ మోరీ । అస్తుతి కరౌఁ కవన బిధి తోరీ ॥
మహిమా అమిత మోరి మతి థోరీ । రబి సన్ముఖ ఖద్యోత అఁజోరీ ॥ 1 ॥
శ్యామ తామరస దామ శరీరం । జటా ముకుట పరిధన మునిచీరం ॥
పాణి చాప శర కటి తూణీరం । నౌమి నిరంతర శ్రీరఘువీరం ॥ 2 ॥
మోహ విపిన ఘన దహన కృశానుః । సంత సరోరుహ కానన భానుః ॥
నిసిచర కరి వరూథ మృగరాజః । త్రాతు సదా నో భవ ఖగ బాజః ॥ 3 ॥
అరుణ నయన రాజీవ సువేశం । సీతా నయన చకోర నిశేశం ॥
హర హృది మానస బాల మరాలం । నౌమి రామ ఉర బాహు విశాలం ॥ 4 ॥

సంశయ సర్ప గ్రసన ఉరగాదః । శమన సుకర్కశ తర్క విషాదః ॥
భవ భంజన రంజన సుర యూథః । త్రాతు సదా నో కృపా వరూథః ॥ 5 ॥
నిర్గుణ సగుణ విషమ సమ రూపం । జ్ఞాన గిరా గోతీతమనూపం ॥
అమలమఖిలమనవద్యమపారం । నౌమి రామ భంజన మహీ భారం ॥ 6 ॥
భక్త కల్పపాదప ఆరామః । తర్జన క్రోధ లోభ మద కామః ॥
అతి నాగర భవ సాగర సేతుః । త్రాతు సదా దినకర కుల కేతుః ॥ 7 ॥
అతులిత భుజ ప్రతాప బల ధామః । కలిమల విపుల విభంజన నామః ॥
ధర్మ వర్మ నర్మద గుణ గ్రామః । సంతత శం తనోతు మమ రామః ॥ 8 ॥
జదపి బిరజ బ్యాపక అబినాసీ । సబ కే హృదయఁ నిరంతర బాసీ ॥
తదపి అనుజ శ్రీ సహిత ఖరారీ । బసతు మనసి మమ కాననచారీ ॥ 9 ॥
జే జానహిఁ తే జానహుఁ స్వామీ । సగున అగున ఉర అంతరజామీ ॥
జో కోసల పతి రాజివనయనా । కరఉ సో రామ హృదయ మమ అయనా ॥ 10 ॥
అస అభిమాన జాఇ జని భోరే । మైఁ సేవక రఘుపతి పతి మోరే ॥
సుని ముని బచన రామ మన భాఏ । బహురి హరషి మునిబర ఉర లాఏ ॥ 11 ॥
పరమ ప్రసన్న జాను ముని మోహీ । జో బర మాగహు దేఉఁ సో తోహీ ॥
ముని కహ మైఁ బర కబహుఁ న జాచా । సముఝి న పరఇ ఝూఠ కా సాచా ॥ 12 ॥
తుమ్హహి నీక లాగై రఘురాఈ । సో మోహి దేహు దాస సుఖదాఈ ॥
అబిరల భగతి బిరతి బిగ్యానా । హోహు సకల గున గ్యాన నిధానా ॥ 13 ॥
ప్రభు జో దీన్హ సో బరు మైఁ పావా । అబ సో దేహు మోహి జో భావా ॥ 14 ॥

ముని పల్కెను. "ప్రభూ! నా మనవిని ఆలకింపుడు. నేను నిన్ను ఏవిధముగా స్తుతింప వలెను? నీ మహిమఅపారము. సూర్యప్రభలముందు మినుకు మినుకుమను మిణుగురు పురుగు కాంతివలె నాబుద్ధి స్వల్పము. నీలోత్పలసదృశ శ్యామశరీరా! ప్రభూ! శిరమున జటాజూటమును, తనువుపై వల్కలమును ధరించిన ఓ స్వామీ! చేతులలో ధనుర్బాణములను, కటియందు తూణీరమును పూనినవాడా! నిరంతరము నీకు నమస్కరింతును. మోహమనెడి ఘనారణ్యమును దహించుటలో అగ్నివంటివాడా! సజ్జనులనెడి కమలములను వికసింపజేయు భాస్కరుడా! రాక్షసులనెడి గజయూథములను రూపుమాపెడి సింహమా! జననమరణరూపపక్షులను సంహరించు సంచానఖగమా! సర్వదా నన్ను రక్షింపుము. కెందామరలవంటి కన్నులుగలవాడా! సుందర వేషధారీ! సీతాదేవి నేత్రచకోరములకు చంద్రునివంటివాడా! పరమశివుని స్వాంతమనెడి మానససరోవరమున విహరించు హంసరాజమా! విశాల వక్షఃస్థలము, దీర్ఘబాహువులు గలవాడా! రామా! నీకు ప్రణామములు. సందేహములనెడి సర్పములను తుదముట్టించు గరుడుడా! కఠోర తర్కజనిత

దుఃఖములను అంతరింపజేయువాడా! పునర్జన్మరాహిత్యమును ప్రసాదించువాడా! దేవతలను ఆనందింపజేయువాడా! దయామయా! నన్ను కాపాడుము. నిర్గుణసగుణవిషమ సమరూపములుగలవాడా! వాగింద్రియ జ్ఞానములకు గోచరింపనివాడా! నిరుపమా! నిర్మలా! సంపూర్ణా! దోషరహితా! అనంతా! భూభారమును తొలగించువాడా! శ్రీరామచంద్రా! నీకు ప్రణమిల్లెదను. భక్తులకు కల్పవృక్షవనమువలె సుఖములనిచ్చువాడా! కామక్రోధలోభ మదములను పాఱద్రోలువాడా! సర్వసమర్థుడా! భవసాగరమును దాటించుటలో 'సేతువు' వంటివాడా! సూర్యవంశ ధ్వజమా! శ్రీరామా! సర్వదా నన్నుబ్రోవుము. అపార భుజబల ప్రతాపములు గలవాడా! పరాక్రమధామా! కలి కల్మష భంజనా! ధర్మరక్షణ కవచమా! గుణములచే ఆనందమును గూర్చువాడా! శ్రీరామా! సర్వదా నాకు శుభములను అనుగ్రహింపుము. నీవు పవిత్ర స్వరూపుడవు, సర్వ వ్యాపివి, శాశ్వతుడవు, సకల హృదయ నివాసివి, ఖరదూషణసంహారా! సీతాలక్ష్మణులతోగూడి వనములలో సంచరించుచున్నవాడా! స్వామీ! నీవు ఈ రూపముననే నా హృదయమున సర్వదా వసింపుము. నీవు సగుణుడవనియు, నిర్గుణుడవనియు, అంతర్యామివనియు- కొందరు భావింతురు. వారిని అట్లే భావింపనిమ్ము. కాని శ్రీరామా! అందఱి హృదయములయందు వసించు నీవు నాహృదయమునందు మాత్రము కమలనేత్రుడవై అయోధ్యాపతివై వసింపుము. 'శ్రీరామచంద్రుడు నా ప్రభువు. నేనాయన సేవకుడను' అను ప్రేమాభిమానము ఎన్నడును నానుండి తొలగకుండుగాక" ముని వచనములకు శ్రీరామచంద్రుడు ప్రసన్నుడై సంతోషముతో ఆ మునిని మఱల తన హృదయమునకు హత్తుకొని పలికెను. "మునివరా! నేను మిక్కిలి ప్రసన్నుడనైతిని. నీవు ఏదైననొకవరమును కోరుకొనుము- ఇచ్చెదను." సుతీక్ష్ణముని వచించెను. "ప్రభూ! నేను ఏనాడును వరములను గూర్చి తలంపనేలేదు. ఏది సత్యమో? ఏది అసత్యమో? నేను ఎఱుగను. దాసులకు సుఖములను అనుగ్రహించు ఓ రామచంద్ర ప్రభూ! నీకు మంచిదని తోచినదానిని నాకు ప్రసాదింపుము"- శ్రీరామచంద్రుడు ఇట్లనెను. "ఓ మునీ! పరమ భక్తివైరాగ్యవిజ్ఞానములకును, సమస్తసద్గుణములకును నీవు నిధివి కాగలవు"- ముని ఇట్లు విన్నవించెను. "ప్రభువిచ్చిన వరమును నేను పొందితిని. ఇప్పుడు నాకు ఇష్టమైన వరమును ప్రసాదింపుము. (చౌ॥ 1-14)

దో- అనుజ జానకీ సహిత ప్రభు, చాప బాన ధర రామ ।
మమ హియ గగన ఇందు ఇవ, బసహు సదా నిహకామ ॥ 11 ॥

ప్రభూ! శ్రీరామా! శ్రీ సీతాలక్ష్మణులతో గూడి, ధనుర్బాణధారివై, నా నిష్కామహృదయా కాశమున చంద్రునివలె స్థిరముగా శోభిల్లు చుండుము. (నా హృదయమునుండి ఎన్నడును తొలగి పోవలదు.) (దో॥ 11)

అగస్త్యమహామునితో సమాగమము

చౌ- ఏవమస్తు కరి రమానివాసా । హరషి చలే కుంభజ రిషి పాసా ॥
బహుత దివస గుర దరసను పాఏఁ । భఏ మోహి ఏహిఁ ఆశ్రమ ఆఏఁ ॥ 1 ॥
అబ ప్రభు సంగ జాఉఁ గుర పాహీఁ । తుమ్హ కహఁ నాథ నిహోరా నాహీఁ ॥
దేఖి కృపానిధి ముని చతురాఈ । లిఏ సంగ బిహసే ద్వౌ భాఈ ॥ 2 ॥

పంథ కహత నిజ భగతి అనూపా । ముని ఆశ్రమ పహుఁచే సురభూపా ॥
తురత సుతీఛన గుర పహిఁ గయఊ। కరి దండవత కహత అస భయఊ ॥ 3 ॥
నాథ కోసలాధీస కుమారా । ఆఏ మిలన జగత ఆధారా ॥
రామ అనుజ సమేత బైదేహీ । నిసి దిను దేవ జపత హహు జేహీ ॥ 4 ॥
సునత అగస్తి తురత ఉఠి ధాఏ । హరి బిలోకి లోచన జల ఛాఏ ॥
ముని పద కమల పరే ద్వౌ భాఈ । రిషి అతి ప్రీతి లిఏ ఉర లాఈ ॥ 5 ॥
సాదర కుసల పూఛి ముని గ్యానీ । ఆసన బర బైఠారే ఆనీ ॥
పుని కరి బహు ప్రకార ప్రభు పూజా । మోహి సమ భాగ్యవంత నహిఁ దూజా॥ 6 ॥
జహఁ లగి రహే అపర ముని బృందా । హరషే సబ బిలోకి సుఖకందా ॥ 7 ॥

"అట్లే కానిమ్ము" అని వచించి, లక్ష్మీనివాసుడైన శ్రీరాముడు ప్రసన్నుడై, అచట నుండి కదలి, అగస్త్యమునికడకు బయలుదేరెను. అప్పుడు సుతీక్ష్ణుడు పలికెను." మా గురువుగారైన అగస్త్య మహర్షులను దర్శించి చాలకాలమైనది. నేను ఎంతోకాలమునుండి ఈ ఆశ్రమమునందే ఉంటిని. కనుక నేనును మీవెంట గురువుగారి కడకు వత్తును. ప్రభూ! ఇది మీరు ప్రత్యేకముగా అనుగ్రహించుట ఏమియు గాదు. ఏలనన మీరు నాహృదయమునందే వసించుచుందునని వరమును ఇచ్చియుంటిరి. కనుక మీరు నాకు తోడుగా ఉన్నట్లే." ముని చాతుర్యమునకు నవ్వుచు కృపానిధియైన శ్రీరాముడు ఆయనను తనవెంట నిడుకొనెను. దేవాదిదేవుడైన శ్రీరాముడు అనన్య భక్తినిగూర్చి ఆ మునికి వివరించుచు అగస్త్యముని ఆశ్రమమునకు జేరెను. సుతీక్ష్ణుడు ముందుగా గురువైన అగస్త్యుని కడకు వెళ్లి, దండప్రణామములను ఆచరించి, ఇట్లు వచించెను. "స్వామీ! మీరు అనుదినము స్మరించు చుండెడి ఆ శ్రీరామచంద్రుడు, కోసలాధిపతి దశరథుని కుమారుడు, జగదాధారుడు, శ్రీ సీతా లక్ష్మణసమేతుడై మీదర్శనమునకై విచ్చేసినాడు." ఇది వినగానే అగస్త్యుడు త్వరత్వరగా ఎదురేతెంచెను. శ్రీరామచంద్రుని చూడగానే ఆతని నేత్రములు ఆనందాశ్రుపూర్ణములయ్యెను. సోదరులిద్దఱును ఆ మునీశ్వరుని పాదపద్మములకు సాష్టాంగముగా ప్రణమిల్లిరి. ఋషీశ్వరుడు వారిని లేవనెత్తి హృదయమునకు హత్తుకొనెను. జ్ఞానియైన అగస్త్యుడు కుశల సమాచారములను అడిగిన పిమ్మట వారిని తోడ్కొని వచ్చి, సుఖాసీనులను గావించెను. ప్రభువును పరిపరి విధముల పూజించి, "నేడు నా వంటి అదృష్టవంతుడు ఎవ్వడును లేడు" అనెను. అక్కడి మునులందఱును ఆనంద కందుడైన శ్రీరాముని జూచి, హర్షితులైరి. (చౌ॥ 1-7)

దో-ముని సమూహ మహఁ బైఠే, సన్ముఖ సబ కీ ఓర ।
సరద ఇందు తన చితవత, మానహుఁ నికర చకోర ॥ 12 ॥

మునులసమూహమునకు అభిముఖముగా శ్రీరామచంద్రుడు ఆసీనుడైయుండెను. మునులెల్లరును శరత్పూర్ణిమనాటిచంద్రుని చకోరములవలె శ్రీరాముని ముఖచంద్రుని కన్నులార గాంచుచుండిరి. (దో॥ 12)

చౌ- తబ రఘుబీర కహా ముని పాహీఁ । తుమ్హ సన ప్రభు దురావ కఛు నాహీఁ ॥
తుమ్హ జానహు జెహి కారన ఆయఉఁ । తాతే తాత న కహి సముఝాయఉఁ ॥ 1 ॥

అబ సో మంత్ర దేహు ప్రభు మోహీ । జెహి ప్రకార మారౌఁ మునిద్రోహీ ॥
ముని ముసుకానే సుని ప్రభు బానీ । పూఛెహు నాథ మోహి కా జానీ ॥ 2 ॥
తుమ్హరెఇఁ భజన ప్రభావ అఘారీ । జానఉఁ మహిమా కఛుక తుమ్హారీ ॥
ఊమరి తరు బిసాల తవ మాయా । ఫల బ్రహ్మాండ అనేక నికాయా ॥ 3 ॥
జీవ చరాచర జంతు సమానా । భీతర బసహిఁ న జానహిఁ ఆనా ॥
తే ఫల భచ్ఛక కఠిన కరాలా । తవ భయఁ డరత సదా సౌఉ కాలా ॥ 4 ॥
తే తుమ్హ సకల లోకపతి సాఈఁ । పూఁఛెహు మోహి మనుజ కీ నాఈఁ ॥
యహ బర మాగఉఁ కృపానికేతా । బసహు హృదయఁ శ్రీ అనుజ సమేతా ॥ 5 ॥
అబిరల భగతి బిరతి సతసంగా । చరన సరోరుహ ప్రీతి అభంగా ॥
జద్యపి బ్రహ్మ అఖండ అనంతా । అనుభవ గమ్య భజహిఁ జెహి సంతా ॥ 6 ॥
అస తవ రూప బఖానఉఁ జానఉఁ । ఫిరి ఫిరి సగున బ్రహ్మ రతి మానఉఁ ॥
సంతత దాసన్హ దేహు బడాఈ । తాతేఁ మొహి పూఁఛెహు రఘురాఈ ॥ 7 ॥
హై ప్రభు పరమ మనోహర ఠాఊఁ । పావన పంచబటీ తెహి నాఊఁ ॥
దండక బన పునీత ప్రభు కరహూ । ఉగ్ర సాప మునిబర కర హరహూ ॥ 8 ॥
బాస కరహు తహఁ రఘుకుల రాయా । కీజే సకల మునిన్హ పర దాయా ॥
చలే రామ ముని ఆయసు పాఈ । తురతహిఁ పంచబటీ నిఅరాఈ ॥ 9 ॥

పిమ్మట శ్రీరామచంద్రుడు అగస్త్యునితో పలికెను. "స్వామీ! మీ దగ్గర దాచవలసిన విషయమేమియు లేదు. నేను ఇచటికి వచ్చిన కారణమును మీరు ఎఱుగుదురు. కావున నేను విపులముగా తెల్పుటలేదు. మునులను బాధించుచున్నరాక్షసులను హతమార్చుటకై తగిన మంత్రమును(సూచనలను) ప్రసాదింపుడు." ప్రభు వచనములను విని, మునీశ్వరుడు నవ్వుచు పలికెను. ప్రభూ! నాకేమితెలియునని మీరు నన్ను ఇట్లు ప్రశ్నించితిరి? ఓ పాపవినాశా! మిమ్ము భజించుచున్నందున మీ మహిమను కొంచెము ఎఱుగుదును. మీ మాయ ఒక పెద్దమేడి చెట్టు వంటిది. అనేకబ్రహ్మాండములు దానిఫలములు. ఆ ఫలములలో చరాచరములన్నియును పురుగుల వలె నివసించు చుండును. ఆ ప్రాణులు ఆ చిన్నజగత్తును తప్ప మఱేమియు ఎఱుగవు. ఆ ఫలములను కఠినకరాళకాలము తినుచుండును. ఆ కాలముగూడ నిరంతరము మీకు భయపడుచుండును. సమస్త లోకపాలకులకు స్వామివై యుండియు సామాన్య మానవుల వలె మీరు నన్నుఅడుగు చుంటిరి. ఓ దయానిధానా! మీరు సీతాలక్ష్మణసమేతులై సదా నా హృదయమునందు వసింపుడు. అవిరళభక్తి, వైరాగ్యము, సత్సాంగత్యము, మీచరణ కమలములపై అనన్య ప్రేమను నాకు ప్రసాదింపుడు. ఇదియే నేను కోరుకొను ఏకైక వరము. నీవు అఖండుడవు, అనంతుడవు, పరబ్రహ్మవు, అనుభవైకవేద్యుడవు, అని సజ్జనులు సర్వదా నిన్ను సేవింతురు. నీ నిర్గుణ రూపమునుగూడ నేను ఎఱుగుదును. అట్లే వర్ణించెదను. ఐనను దాని నుండి నామనస్సును పూర్తిగా మఱల్చి, సగుణ బ్రహ్మరూపమున శ్రీరామునిగా అవతరించిన నీ సుందరాకారమునే సర్వదా ప్రేమించెదను. నీ వెల్లప్పుడును నీ దాసులను ప్రేమతో ఆదరింతువు. అందు వలననే నీవిట్లు ప్రశ్నించితివి. ప్రభూ! ఇచటికి సమీపమున 'పంచవటి' అను ప్రదేశము గలదు. అది మనోహరమైనది, పవిత్రమైనది. ఈ

దండకారణ్యమునందలి పంచవటిని పావన మొనర్చి, దానికి గౌతమమునిభయంకరశాపమునుండి విముక్తి కల్గింపుము. రఘువరా! అచట నివసించి, మునులందఱిపై నీ దయావర్షమును గురిపింపుము." ఈ విధముగా మునియాజ్ఞను బడసి శ్రీరాముడు అచటి నుండి బయలుదేఱి 'పంచవటి'ని చేరెను. (చౌ॥ 1-9)

పంచవటీ నివాసము

దో- గీధరాజ సైం భేంట భఇ, బహు బిధి ప్రీతి బఢాఇ ।
గోదావరీ నికట ప్రభు, రహే పరన గృహ ఛాఇ ॥ 13 ॥

అచట గృధ్రరాజైన జటాయువు శ్రీరాముని గలిసెను. శ్రీరాముడు అతనితో అత్యంతమైత్రిని దృఢపఱచి, గోదావరి సమీపమున ఒక పర్ణకుటీరమును నిర్మించుకొని నివసింపసాగెను. (దో॥ 13)

చౌ- జబ తే రామ కీన్హ తహఁ బాసా । సుఖీ భఏ ముని బీతీ త్రాసా ॥
గిరి బన నదీం తాల ఛబి ఛాఏ । దిన దిన ప్రతి అతి హోహిఁ సుహాఏ ॥ 1 ॥
ఖగ మృగ బృంద అనందిత రహహీం । మధుప మధుర గుంజత ఛబి లహహీం ॥
సో బన బరని న సక అహిరాజా । జహాఁ ప్రగట రఘుబీర బిరాజా ॥ 2 ॥
ఏక బార ప్రభు సుఖ ఆసీనా । లఛిమన బచన కహే ఛలహీనా ॥
సుర నర ముని సచరాచర సాఈం । మైం పూఛఉఁ నిజ ప్రభు కీ నాఈం ॥ 3 ॥
మోహి సముఝాఇ కహహు సోఇ దేవా । సబ తజి కరౌం చరన రజ సేవా ॥
కహహు గ్యాన బిరాగ అరు మాయా । కహహు సో భగతి కరహు జెహిఁ దాయా ॥ 4 ॥

శ్రీరాముడు ఆ పంచవటిలో నివసించుచున్నప్పటినుండియు మునులు భయరహితులై హాయిగా నుండిరి. పర్వతములు, వనములు, నదీ తటాకములు దినదిన ప్రవర్ధమానములై శోభిల్లు చుండెను. పశుపక్షిసమూహములు ఆనందముగా జీవించుచుండెను. తుమ్మెదల మధుర ఝుంకారములు వీనుల విందుగావించుచుండెను. శ్రీరాముడు విరాజిల్లుచున్న ఆ వనవైభవమును నాగరాజైన ఆదిశేషుడు గూడ వర్ణింపజాలడు. ఒకసారి శ్రీరామచంద్ర ప్రభువు సుఖాసీనుడైయున్న సమయమున లక్ష్మణుడు సరళముగా ఇట్లు పలికెను. "స్వామీ! దేవతలకును, మునులకును, మానవులకును సమస్త చరాచర ప్రాణికోటికిని మీరు ప్రభువులు. నేనును 'మిమ్ము'నా ప్రభువుగా భావించుచున్నాను. అన్నింటిని త్యజించి, మీ పాదధూళినే సేవించుమార్గమును నాకు ఉపదేశింపుడు. జ్ఞానవైరాగ్యమాయాస్వరూపములను వర్ణింపుడు. మీ కృపకు పాత్రుడనగుటకు భక్తి మార్గమును అనుగ్రహింపుడు. (చౌ॥ 1-4)

దో- ఈస్వర జీవ భేద ప్రభు, సకల కహౌ సముఝాఇ ।
జాతేం హోఇ చరన రతి, సోక మోహ భ్రమ జాఇ ॥ 14 ॥

ప్రభూ! ఈశ్వరునకును జీవునకును గల భేదమును వివరముగా దెల్పుడు. దానివలన మీ చరణములపై నాకుగల భక్తి దృఢమై, శోకము, మోహము, భ్రమ తొలగిపోవును. (దో॥ 14)

చౌ- థోరేహి మహఁ సబ కహఉఁ బుఝాఈ । సునహు తాత మతి మన చిత లాఈ ॥
మైఁ అరు మోర తోర తైఁ మాయా । జెహిఁ బస కీన్హే జీవ నికాయా ॥ 1 ॥
గో గోచర జహఁ లగి మన జాఈ । సో సబ మాయా జానేహు భాఈ ॥
తెహి కర భేద సునహు తుమ్హ సోఊ । బిద్యా అపర అబిద్యా దోఊ ॥ 2 ॥
ఏక దుష్ట అతిసయ దుఖరూపా । జా బస జీవ పరా భవకూపా ॥
ఏక రచఇ జగ గున బస జాకేఁ । ప్రభు ప్రేరిత నహిఁ నిజ బల తాకేఁ ॥ 3 ॥
గ్యాన మాన జహఁ ఏకఉ నాహీఁ । దేఖ బ్రహ్మ సమాన సబ మాహీఁ ॥
కహిఅ తాత సో పరమ బిరాగీ । తృన సమ సిద్ధి తీని గున త్యాగీ ॥ 4 ॥

శ్రీరాముడు పలికెను. “నాయనా! నేను నీకు సంక్షిప్తముగా అన్ని విషయములను తెల్పుదును. నీవు మనస్సు, బుద్ధి, చిత్తములను స్థిరముగా నుంచి వినుము. నేను, నాది, నీవు, నీది అనుభావనయే మాయ. ఇదియే జీవులను తన వశమునునుంచుకొనును. సోదరా! ఇంద్రియములు, ఇంద్రియ విషయములు, మనోగతులు- ఇవి యన్నియును ‘మాయా స్వరూపములే’ అని గ్రహింపుము. ఈ మాయ రెండువిధములు. ఒకటి విద్య, మఱియొకటి అవిద్య. ఈ రెండింటికిని మధ్య గల భేదమును వినుము. వీటిలో అవిద్య దుష్టమైనది, మిక్కిలి దుఃఖ ప్రదమైనది. దీనికి వశమైన జీవుడు సంసారకూపమున పడును. రెండవది ‘విద్య’ ఇది త్రిగుణాత్మకమైనది. ప్రభు ప్రేరణచే ఇది జగత్తును సృష్టించును. దీనికి స్వశక్తి యేదియును లేదు. అభిమానము మున్నగు దోషములు ఏ మాత్రమూ లేనిదియు, అందఱిలో సమత్వబుద్ధితో పరమాత్మ రూపమునే చూచునదియు ‘జ్ఞానము’ అనబడును. సకలసిద్ధులను, మూడు గుణములను గడ్డిపోచ వలె భావించువాడే పరమ ‘విరాగి’. (చౌ॥ 1-4)

దో- మాయా ఈస న ఆపు కహుఁ, జాన కహిఅ సో జీవ ।
బంధ మోచ్ఛ ప్రద సర్బపర, మాయా ప్రేరక సీవ ॥ 15 ॥

జీవుడు ఈశ్వరాంశ, కనుక సచ్చిదానంద జ్ఞానస్వరూపుడు. కాని మాయా జనితమైన అవిద్యా (అజ్ఞాన) ప్రభావమున జీవుడు తన స్వరూపమునుగాని, ఈశ్వరునిగాని, మాయనుగాని ఎఱుంగలేకయున్నాడు. కావున వివిధ లౌకిక కర్మాసక్తుడై జీవుడు బంధములలో చిక్కుకొనుచున్నాడు. ఈ బంధముల చిజ్జడగ్రంథి నుండి విముక్తుడై మోక్షమును పొందుటకు సర్వాతీతుడు, మాయా ప్రేరకుడైన పరమేశ్వరుని అనుగ్రహము ఆవశ్యకము. దీనికి భక్తియే సాధన మార్గము. (దో॥ 15)

చౌ- ధర్మ తేఁ బిరతి జోగ తేఁ గ్యానా । గ్యాన మోచ్ఛప్రద బేద బఖానా ॥
జాతేఁ బేగి ద్రవఉఁ మైఁ భాఈ । సో మమ భగతి భగత సుఖదాఈ ॥ 1 ॥
సో సుతంత్ర అవలంబ న ఆనా । తెహి ఆధీన గ్యాన బిగ్యానా ॥
భగతి తాత అనుపమ సుఖమూలా । మిలఇ జో సంత హోఇఁ అనుకూలా ॥ 2 ॥
భగతి కి సాధన కహఉఁ బఖానీ । సుగమ పంథ మోహి పావహిఁ ప్రానీ ॥
ప్రథమహిఁ బిప్ర చరన అతి ప్రీతీ । నిజ నిజ కర్మ నిరత శృతి రీతీ ॥ 3 ॥

ఏహి కర ఫల పుని బిషయ బిరాగా । తబ మమ ధర్మ ఉపజ అనురాగా ॥
శ్రవనాదిక నవ భక్తి దృఢాహీం । మమ లీలా రతి అతి మన మాహీం ॥ 4 ॥
సంత చరన పంకజ అతి ప్రేమా । మన క్రమ బచన భజన దృఢ నేమా ॥
గురు పితు మాతు బంధు పతి దేవా । సబ మొహి కహఁ జానై దృఢ సేవా ॥ 5 ॥
మమ గున గావత పులక సరీరా । గదగద గిరా నయన బహ నీరా ॥
కామ ఆది మద దంభ న జాకేం । తాత నిరంతర బస మైం తాకేం ॥ 6 ॥

ధర్మాచరణమువలన వైరాగ్యము, యోగాభ్యాసమువలన జ్ఞానము జనించును. జ్ఞానమువలన మోక్షము లభించును. ఈ విధముగా వేదములలో తెల్పబడినది. సోదరా! నా హృదయమును త్వరగా ద్రవింపజేయునది భక్తి. ఇదియే నా భక్తులకు పరమానందమును పంచియిచ్చును. ఈ భక్తి స్వతంత్రమైనది. దీనికి ఇతరసాధనములఅవసరము లేదు. జ్ఞానవిజ్ఞానములు దీనికి అధీనములు. నాయందలి భక్తియే నిరుపమానమైనది. ఇది సర్వ సుఖములకును మూలము. కాని సజ్జనసాంగత్యము వలననే ఇది లభించును. ఇప్పుడు భక్తి సాధనరీతులను సవిస్తరముగా వర్ణింతును. ఇది సుగమమైనమార్గము. దీనిని అనుసరించినవారునన్ను అనాయాసముగా పొందుదురు. మొదట బ్రాహ్మణచరణములపై పూర్తిగా భక్తిశ్రద్ధలు కలిగియుండవలెను. వేదోక్తముగా విధులను నిర్వర్తింపవలెను. తత్ప్రభావమున విషయవాంఛలపై విరక్తి యేర్పడును. విరక్తివలన నాధర్మము (పూజ) నందు అనురాగము కల్గును. అప్పుడు శ్రవణాదినవవిధ భక్తి మార్గములయందు మనస్సు దృఢమై యుండును. మనస్సు నా లీలలయందు అనన్య ప్రేమతో నిమగ్నమగును. అట్టి నా భక్తునకు సజ్జనులపాదపద్మములపై అత్యంత ప్రేమయుండును. అతడు త్రికరణ శుద్ధి గలిగి, నియమపూర్వకముగా నన్ను భజించు చుండును, నన్నే గురువు, తల్లి, తండ్రి, సోదరుడు, పతి, దైవము, అని భావించుచు సేవించుచుండును. నా గుణములను కీర్తించునపుడు అతడు పులకితగాత్రుడగును, అతనికంఠము గద్గదమగును, నేత్రములనుండి ప్రేమాశ్రువులు ప్రవహించుచుండును. అతని యందు కామము, మదము, దంభము మొదలగునవి ఏ మాత్రమూ ఉండవు. అట్టి అనన్య భక్తునకు నేను సర్వదా వశుడనై యుందును. (చౌ॥ 1-6)

దో- బచన కర్మ మన మోరి గతి, భజను కరహిం నిఃకామ ।
తిన్హ కే హృదయ కమల మహుఁ, కరఉఁ సదా బిశ్రామ॥ 16 ॥

మనోవాక్కర్మలయందు సర్వదా నన్నే స్మరించుచు నిష్కాముడై, నన్ను భజించువాని హృదయమే నా నివాసస్థానము. (దో॥ 16)

శూర్పణఖకు శృంగభంగము

చౌ- భగతి జోగ సుని అతి సుఖ పావా । లఛిమన ప్రభు చరనన్హి సిరు నావా ॥
ఏహి బిధి గఏ కఛుక దిన బీతీ । కహత బిరాగ గ్యాన గున నీతీ ॥ 1 ॥
సూపనఖా రావన కై బహినీ । దుష్ట హృదయ దారున జస అహినీ ॥
పంచబటీ సో గఇ ఏక బారా । దేఖి బికల భఇ జుగల కుమారా ॥ 2 ॥

భ్రాతా పితా పుత్ర ఉరగారీ । పురుష మనోహర నిరఖత నారీ ॥
హోఇ బికల సక మనహి న రోకీ । జిమి రబిమని ద్రవ రబిహి బిలోకీ ॥ 3 ॥
రుచిర రూప ధరి ప్రభు పహిఁ జాఈ । బోలీ బచన బహుత ముసుకాఈ ॥
తుమ్హ సమ పురుష న మో సమ నారీ । యహ సంజోగ బిధి రచా బిచారీ ॥ 4 ॥
మమ అనురూప పురుష జగ మాహీఁ । దేఖెఉఁ ఖోజి లోక తిహుఁ నాహీఁ ॥
తాతేఁ అబ లగి రహిఉఁ కుమారీ । మను మానా కఛు తుమ్హహి నిహారీ ॥ 5 ॥
సీతహి చితఇ కహీ ప్రభు బాతా । అహఇ కుఆర మోర లఘు భ్రాతా ॥
గఇ లఛిమన రిపు భగినీ జానీ । ప్రభు బిలోకి బోలే మృదు బానీ ॥ 6 ॥
సుందరి సును మైఁ ఉన్హ కర దాసా । పరాధీన నహిఁ తోర సుపాసా ॥
ప్రభు సమర్థ కోసలపుర రాజా । జో కఛు కరహిఁ ఉనహి సబ ఛాజా ॥ 7 ॥
సేవక సుఖ చహ మాన భిఖారీ । బ్యసనీ ధన సుభ గతి బిభిచారీ ॥
లోభీ జసు చహ చార గుమానీ । నభ దుహి దూధ చహత ఏ ప్రానీ ॥ 8 ॥
పుని ఫిరి రామ నికట సో ఆఈ । ప్రభు లఛిమన పహిఁ బహురి పఠాఈ ॥
లఛిమన కహా తోహి సో బరఈ । జో తృన తోరి లాజ పరిహరఈ ॥ 9 ॥
తబ ఖిసిఆని రామ పహిఁ గఈ । రూప భయంకర ప్రగటత భఈ ॥
సీతహి సభయ దేఖి రఘురాఈ । కహా అనుజ సన సయన బుఝాఈ ॥ 10 ॥

ఈ భక్తి యోగవివరణను విని, లక్ష్మణుడు మిక్కిలి హర్షితుడై ప్రభుచరణములకు ప్రణమిల్లెను. ఈ విధముగా జ్ఞానవైరాగ్యగుణనీతి చర్చలతో కొన్నిదినములు గడచెను. రావణునకు 'శూర్పణఖ' అను చెల్లెలు గలదు. ఆమె దుష్టస్వభావురాలు, నల్లత్రాచువలె భయంకరమైనది. ఆమె ఒకనాడు పంచవటికి వచ్చి, ఆ రాజకుమారులిద్దఱిని జూచి 'కామాతుర' అయ్యెను. (కాక భుశుండి చెప్పుచున్నాడు.) ఓ గరుత్మంతుడా! ధర్మజ్ఞానహీనలై, కామాంధలైన స్త్రీలు సుందర పురుషుని చూడగనే, అతడు సోదరుడు, తండ్రి, పుత్రుడు అనువిచక్షణయే లేక మనోవైకల్యమును పొందుదురు. సూర్యకర స్పర్శతో సూర్యకాంతమణి ద్రవించి పోయినట్లు, వారు తమ మనస్సులను అరికట్టలేరు. ఆమె సుందరరూపమును దాల్చి, ప్రభువును సమీపించెను. చిఱునవ్వుతో మృదు మధురముగా ఇట్లు పలికెను. "నీవంటి పురుషుడుగాని, నావంటి స్త్రీగాని ఈ లోకమున లేరు. బ్రహ్మ బాగుగా ఆలోచించియే మన ఇద్దఱిని సమాగమపఱిచెను. ముల్లోకములలో వెదకినను నాకు ఈడుజోడైనవాడు ఎక్కడను కనపడలేదు. అందువలన ఇంతవఱకును నేను అవివాహితగనే యుంటిని. ఇప్పుడు నిన్ను చూచిన పిమ్మట నా మనస్సు కుదుట బడినది". శ్రీరామచంద్ర ప్రభువు సీతాదేవి వైపు చూచుచు (తాను భార్యాసహితుడనని సంకేతమునిచ్చుచు) 'నా తమ్ముడు పడుచువాడు' అని పరిహాసముతో పలికెను. అప్పుడామె లక్ష్మణుని యొద్దకు చేరెను. ఆమె తమ శత్రువైన రావణుని చెల్లెలని యెఱింగి, ప్రభువు వైపు చూచి, లక్ష్మణుడు చిఱునవ్వుతో ఇట్లనెను. "సుందరీ! వినుము. నేను ఆతని సేవకుడను, అస్వతంత్రుడను. అందువలన నీవు సుఖమును పొందజాలవు. ప్రభువు సమర్థుడు, అయోధ్యకు రాజు. అతడేమి చేసినను చెల్లును. సేవకుడు సుఖమును, దరిద్రుడు గౌరవమును, వ్యసన పరుడు ధనమును, వ్యభిచారి ముక్తిని, లోభి

యశమును, దురభిమానియైనదూత దౌత్యమును నెఱపుటను, కోరుట ఆకాశము పిదికి పాలను పొందవచ్చుననుకొనుటవంటిది. (అనగా గగన కుసుమమువలె అసంభవమైనది.) లక్ష్మణుని సమాధానమును విని, ఆమె మఱల శ్రీరాముని కడకు వచ్చెను. ప్రభువు ఆమెను తిరిగి లక్ష్మణునికడకు పంపెను. లక్ష్మణుడు "సిగ్గును తృణ సమానముగా వదలివేసినవాడే (లజ్జావిహీనుడే) నిన్ను వరించును." అని పలికెను. అప్పుడు ఆమె కుపితయై అవమానభారముతో శ్రీరాముని కడకు వెళ్లి, తన భయంకర రూపమును ప్రకటించెను. సీతాదేవి భయపడుటను జూచి శ్రీరాముడు లక్ష్మణునకు 'సైగ' చేసెను. (చౌ॥ 1-10)

దో- లఛిమన అతి లాఘవఁ సో, నాక కాన బిను కీన్హి।
తాకే కర రావన కహఁ, మనౌ చునౌతీ దీన్హి॥ 17 ॥

లక్ష్మణుడు మిక్కిలి లాఘవముతో ఆమె ముక్కు చెవులను కోసి, తద్వారా రావణునకు యుద్ధమునకై ఆహ్వానమును పంపినట్లు చేసెను. (దో॥ 17)

ఖర దూషణ సంహారము

చౌ- నాక కాన బిను భఇ బికరారా। జను స్రవ సైల గేరు కై ధారా॥
ఖర దూషన పహిఁ గఇ బిలపాతా। ధిగ ధిగ తవ పౌరుష బల భ్రాతా॥ 1 ॥
తెహిఁ పూఛా సబ కహేసి బుఝాఈ। జాతుధాన సుని సేన బనాఈ॥
ధాఏ నిసిచర నికర బరూథా। జను సపచ్ఛ కజ్జల గిరి జూథా॥ 2 ॥
నానా బాహన నానాకారా। నానాయుధ ధర ఘోర అపారా॥
సూపనఖా ఆగేఁ కరి లీనీ। అసుభ రూప శ్రుతి నాసా హీనీ॥ 3 ॥
అసగున అమిత హోహిఁ భయకారీ। గనహిఁ న మృత్యు బిబస సబ ఝారీ॥
గర్జహిఁ తర్జహిఁ గగన ఉడాహీఁ। దేఖి కటకు భట అతి హరషాహీఁ॥ 4 ॥
కొఉ కహ జిఅత ధరహు ద్వౌ భాఈ। ధరి మారహు తియ లేహు ఛడాఈ॥
ధూరి పూరి నభ మండల రహా। రామ బోలాఇ అనుజ సన కహా॥ 5 ॥
లై జానకిహి జాహు గిరి కందర। ఆవా నిసిచర కటకు భయంకర॥
రహేహు సజగ సుని ప్రభు కై బానీ। చలే సహిత శ్రీ సర ధను పానీ॥ 6 ॥
దేఖి రామ రిపుదల చలి ఆవా। బిహసి కఠిన కోదండ చఢావా॥ 7 ॥

ముక్కు చెవులు తెగిపోయిన ఆ రాక్షసి, ఇంకను కరాళ రూపమును దాల్చెను. తెగిన అంగముల నుండి రక్తము ఒక నల్లని కొండ నుండి గైరికధాతుధారవలె స్రవించుచుండెను. ఆమె వెక్కి వెక్కి యేడ్చుచు ఖర దూషణుల యొద్దకు వెళ్లి పల్కెను. "సోదరులారా! మీ బల పౌరుషములు వ్యర్థములు." ఖర దూషణులు అడిగిన పిమ్మట శూర్పణఖ విషయము నంతయును వివరించెను. అది వినగానే వారు తమ సైన్యములను సిద్ధపఱచిరి. రెక్కలు గల్గిన

కాటుకకొండలవలె రాక్షస సైనికులు సర్వ సన్నద్ధులై పరుగుపరుగున వచ్చిరి. వారు అనేక- ఆకృతులు గలవారై పెక్కు వాహనములపై వచ్చిరి. అసంఖ్యాకములైన వివిధాస్త్ర శస్త్రములను ధరించి యుండిరి. ముక్కు చెవులు తెగి, అమంగళ(వికృత) రూపముతో నున్న శూర్పణఖను ముందుంచుకొనివచ్చిరి. ఆసమయమున వారికి ఎన్నియో అపశకునములు పొడసూపెను. కాని చావు మూడియుండుటచే వారెల్లరును వాటిని సరకుగొనలేదు. వారు ప్రేలుచు, పెడబొబ్బలు పెట్టుచు, ఆకసమున ఎగురుచు వచ్చిరి. తమ సైన్యమును చూచుకొని, యోధులు సంబరపడిరి. "సోదరులిద్దఱిని సజీవులుగా బంధింపుడు"- అని ఒకడు పల్కగా మఱియొకడు, "వారిని చంపి, ఆ స్త్రీని తీసికొనిపొండు"-అని అనుచుండెను. ఆకసము ధూళిచే కప్పబడెను. శ్రీరాముడు లక్ష్మణుని వైపుజూచి యిట్లనెను. "భయంకర రాక్షస సైన్యములు వచ్చుచున్నవి. నీవు జానకిని తీసికొని, కొండగుహలోనికి పొమ్ము. జాగరూకతతో నుండుము". ప్రభునాజ్ఞను విని, లక్ష్మణుడు చేతులలో ధనుర్బాణములను దాల్చి, సీతాదేవితోపాటు పోయెను. శత్రుసైన్యము సమీపించుటను జూచి, శ్రీరాముడు నవ్వి, తన కోదండమును ఎక్కుపెట్టెను. (చౌ॥ 1-7)

ఛం- కోదండ కఠిన చఢాఇ సిర జట జూట బాఁధత సోహ క్యోఁ ।
మరకత సయల పర లరత దామిని కోటి సోఁ జుగ భుజగ జ్యోఁ ॥
కటి కసి నిషంగ బిసాల భుజ గహి చాప బిసిఖ సుధారి కై ।
చితవత మనహుఁ మృగరాజ ప్రభు గజరాజ ఘటా నిహారి కై ॥

ఎదురులేని తన కోదండమును ఎక్కుపెట్టి, జటాజూటమును సర్దుకొనుచున్న రామచంద్రుని భుజములు మరకతమణి పర్వతముపై కోట్ల కొలది విద్యుల్లతలతో పోరాడు రెండు సర్పముల వలె శోభిల్లు చుండెను. నడుమునకు తూణీరమును బిగించి, దీర్ఘ బాహువులతో ధనుస్సును పట్టుకొని, బాణమును సంధించి, ఎదురుగా వచ్చుచున్న మదపుటేనుగులను సింహము వలె శ్రీరాముడు ఆ రాక్షస సైన్యములను జూచెను. (ఛం)

సో- ఆఇ గఏ బగమేల, ధరహు ధరహు ధావత సుభట ।
జథా బిలోకి అకేల, బాల రబిహి ఘేరత దనుజ ॥ 18 ॥

గొప్ప రాక్షసయోధులు 'పట్టుకొనుడు, పట్టుకొనుడు' అని కేకలు వేయుచు అతివేగముగా పరుగెత్తుచు ప్రాతఃకాల బాలసూర్యుని ఒంటరిగా చూచి మందేహాది రాక్షసులు చుట్టుముట్టినట్లు వారు శ్రీరామచంద్రుని చుట్టు ముట్టిరి. [1,2]
(సో॥ 18)

---

1) మందేహాది రాక్షసులు సూర్యుని బాధించుచుందురు. సంధ్యోపాసన చేయువారు తమ సంధ్యావందన కార్యక్రమమునందు సూర్యునకు మూడు పర్యాయములు అర్ఘ్యములను సమర్పించుచుందురు. ఆ అర్ఘ్యములు బ్రహ్మాస్త్ర, బ్రహ్మదండాస్త్ర, బ్రహ్మశిరోనామకాస్త్రములై ఆ మందేహాది రాక్షసులను పాఱద్రోలును. ఆ విధముగా సూర్యునకు రాక్షసబాధ తొలగును. కనుక ఈ అర్ఘ్య ప్రదాన ప్రభావమును గ్రహించి, సంధ్యోపాసకులు అందఱును తమ సంధ్యావందనములను విధిగా ఆచరించుచుండవలెను. 'అర్ఘ్య ప్రదాన ప్రభావమును' విస్మరింపరాదు. దానిని ముఖ్య కర్తవ్యముగా భావింపవలెను. లేనిచో సూర్యుని బాధ తమకు బాధాకరముగా మాఱును. ఇది సార్వకాలిక సత్యము. సంధ్యావందనమును ఆచరింపనిచో సూర్య హత్యాపాపము వచ్చును.

2) శ్లో॥ తస్మాన్నోల్లంఘనం కార్యం, సంధ్యోపాసన కర్మణః ।
స హన్తి సూర్యం సంధ్యాయాం, నోపాస్తిం కురుతే తు యః ॥ విష్ణుపురాణం. 2/8

చౌ- ప్రభు బిలోకి సర సకహిఁ న డారీ । థకిత భఈ రజనీచర ధారీ ॥
సచివ బోలి బోలే ఖర దూషన । యహ కొఉ నృపబాలక నర భూషన ॥ 1 ॥
నాగ అసుర సుర నర ముని జేతే । దేఖే జితే హతే హమ కేతే ॥
హమ భరి జన్మ సునహు సబ భాఈ । దేఖీ నహిఁ అసి సుందరతాఈ ॥ 2 ॥
జద్యపి భగినీ కీన్హి కురూపా । బధ లాయక నహి పురుష అనూపా ॥
దేహు తురత నిజ నారి దురాఈ । జీఅత భవన జాహు ద్వౌ భాఈ ॥ 3 ॥
మోర కహా తుమ్హ తాహి సునావహు । తాసు బచన సుని ఆతుర ఆవహు ॥
దూతన్హ కహా రామ సన జాఈ । సునత రామ బోలే ముసుకాఈ ॥ 4 ॥
హమ ఛత్రీ మృగయా బన కరహీఁ । తుమ్హ సే ఖల మృగ ఖోజత ఫిరహీఁ ॥
రిపు బలవంత దేఖి నహిఁ డరహీఁ । ఏక బార కాలహు సన లరహీఁ ॥ 5 ॥
జద్యపి మనుజ దనుజ కుల ఘాలక । ముని పాలక ఖల సాలక బాలక ॥
జౌఁ న హోఇ బల ఘర ఫిరి జాహూ । సమర బిముఖ మైఁ హతఉఁ న కాహూ ॥ 6 ॥
రన చఢి కరిఅ కపట చతురాఈ । రిపు పర కృపా పరమ కదరాఈ ॥
దూతన్హ జాఇ తురత సబ కహేఉ । సుని ఖర దూషన ఉర అతి దహేఉ ॥ 7 ॥

అతిలోక సుందరుడైన శ్రీరామచంద్రుని జూచి, రాక్షససైనికులు స్తబ్ధులై ముందుకు నడువలేకపోయిరి. వారు ఆయనపై బాణములను ప్రయోగింపలేక పోయిరి. ఖరదూషణులు మంత్రులను పిలిచి ఇట్లు పలికిరి. "ఈ రాజకుమారుడెవరో మానవులలో మణిభూషణము వలెనున్నాడు. సోదరులారా! వినుడు. ఇంతవఱకు నాగులను, అసురులను, దేవతలను, మనుష్యులను, మునులను అందఱిని జయించితిమి, హతమార్చితిమి. కాని ఇట్టి సౌందర్యమూర్తిని ఎప్పుడును చూడలేదు. నిజముగా మా చెల్లెలిని కురూపిగా జేసినప్పటికిని ఇంతటి అపూర్వ సుందరుడు చంపదగినవాడుకాడు. 'ఓయీ! మానవా! నీవు దాచియుంచిన స్త్రీని మాకప్పగించి, మీరిద్దఱును ప్రాణములతో మీ ఇండ్లకు జేరుడు'అని, అతనికి నా సందేశమును వినిపించి, తిరిగి రండు"- దూతలీసందేశమును శ్రీరామునకు వినిపించిరి. అది వినగానే శ్రీరామచంద్రుడు చిఱునవ్వుతో పలికెను. మేము క్షత్రియులము. అడవులలో వేటాడెదము. మీ వంటి క్రూర మృగములను వెంటాడుచు తిరిగెదము. శత్రువు బలవంతుడైనను మేము వెనుకాడము. మృత్యు దేవత వచ్చినను పోరాడెదము, సంహరించెదము. మేము బాలురమే. కాని దుష్టులను దండింపగలము. మేము మానవులము రాక్షసులను చంపుదుము. మునులను రక్షించుచుందుము. మీకు శక్తిలేనిచో ఇంటిముఖముపట్టుడు. యుద్ధమున పాఱిపోవు వానిని నేను చంపను. రణభూమిలో కపటచాతుర్యములను ప్రకటించుట, శత్రువుపై దయజూపుట పిఱికి వాని లక్షణము". దూతలు వెళ్లి ఈ విషయమునంతయును ఖరదూషణులకు తెల్పిరి. వారామాటలను విని క్రోధముతో మండిపడిరి. (చౌ॥ 1-7)

ఛం- ఉర దహేఉ కహేఉ కి ధరహు ధాఏ బికట భట రజనీచరా ।
సర చాప తోమర సక్తి సూల కృపాన పరిఘ పరసు ధరా ॥
ప్రభు కీన్హి ధనుష టకోర ప్రథమ కఠోర ఘోర భయావహా ।
భఏ బధిర బ్యాకుల జాతుధాన న గ్యాన తెహి అవసర రహా ॥

మండిపోవుచున్న హృదయములతో వారు తమరాక్షస వీరులను ఉద్దేశించి, "పట్టుకొనుడు" అని పలికిరి. ఈ మాటను వినినంతనే భయంకరయోధులు ధనుర్బాణములను, తోమర, శక్తి, శూల, కృపాణ, పరిఘ, పరశువులు- మొదలగు ఆయుధములను పూని, రామునిపై దాడికి వెడలిరి. శ్రీరామచంద్రుడు కఠోరము, ఘోరము, భయంకరమైన ధనుష్టంకారమును గావించెను. దానిని వినగానే రాక్షసులు బధిరులై, దిక్కుతోచనివారైరి. ఆ సమయమున వారికి ఏమియు తెలియక పోయెను. (ఛం)

దో- సావధాన హోఇ ధాఏ, జాని సబల ఆరాతి ।
లాగే బరషన రామ పర, అస్త్ర సస్త్ర బహు భాఁతి ॥ 19 క ॥
తిన్హ కే ఆయుధ తిల సమ, కరి కాటే రఘుబీర ।
తాని సరాసన శ్రవన లగి, పుని ఛాఁడే నిజ తీర ॥ 19 ఖ ॥

శత్రువు మిక్కిలి బలశాలియని యెఱింగి, అతిజాగరూకతతో ఆ రాక్షసులు శ్రీరామునిపై నానా విధములైన అస్త్రశస్త్రములను కురిపింపసాగిరి. కాని శ్రీరఘువీరుడు ధనుస్సును ఆకర్ణాంతము లాగి, బాణపరంపరను ప్రయోగించి, వాటినన్నింటిని నువ్వుగింజలంతగా ముక్కలు ముక్కలు జేసెను. (దో॥ 19. క,ఖ)

ఛం-తబ చలే బాన కరాల । ఫుంకరత జను బహు బ్యాల ॥
కోపేఉ సమర శ్రీరామ । చలె బిసిఖ నిసిత నికామ ॥ 1 ॥
అవలోకి ఖరతర తీర । ముఱి చలే నిసిచర బీర ॥
భఏ క్రుద్ధ తీనిఉ భాఇ । జో భాగి రన తే జాఇ ॥ 2 ॥
తెహి బధబ హమ నిజ పాని । ఫిరె మరన మన మహుఁ ఠాని ॥
ఆయుధ అనేక ప్రకార । సనముఖ తె కరహిఁ ప్రహార ॥ 3 ॥
రిపు పరమ కోపే జాని । ప్రభు ధనుష సర సంధాని ॥
ఛాఁడే బిపుల నారాచ । లగె కటన బికట పిసాచ ॥ 4 ॥
ఉర సీస భుజ కర చరన । జహఁ తహఁ లగే మహి పరన ॥
చిక్కరత లాగత బాన । ధర పరత కుధర సమాన ॥ 5 ॥
భట కటత తన సత ఖండ । పుని ఉఠత కరి పాషండ ॥
నభ ఉడత బహు భుజ ముండ । బిను మౌలి ధావత రుండ ॥ 6 ॥
ఖగ కంక కాక సృగాల । కటకటహిఁ కఠిన కరాల ॥ 7 ॥

భయంకరసర్పములు బుసలుకొట్టుచుపోవుచున్నట్లు శ్రీరామచంద్రుని బాణములు శత్రుగణములమీదికి దూసికొనిపోవుచుండెను. శ్రీరామునిలో సమరావేశము పెఱిగినకొలదియు, ఆయనప్రయోగించిన శరములు తీక్ష్ణముగా పోసాగెను. మిక్కిలి పదునుగల ఆ బాణములధాటికి తట్టుకొనలేక రాక్షసయోధులు కాలికి బుద్ధిచెప్పిరి. అప్పుడు ఖరదూషణత్రిశిరులు క్రోధావేశముతో "యుద్ధమున పాఱివచ్చిన వారిని మేమే స్వయముగా సంహరించెదము"- అని

బిగ్గరగా అఱచిరి. తమకు చావు తప్పదని యెఱింగి, పాఱివచ్చిన వారు మఱల యుద్ధభూమికి చేరిరి. ఎదుట నిలిచి శ్రీరామునిపై అనేకవిధములైన ఆయుధములను ప్రయోగించిరి. శత్రువుల క్రోధావేశములను గ్రహించి, ప్రభువు తనధనుస్సునందు శరములను సంధించి, విడువగా పిశాచములవంటి రాక్షసులు వాటికి ఆహుతియైరి. వారి మొండెములు, తలలు, భుజములు, కరములు, కాళ్లు ముక్కలుముక్కలై, చెల్లాచెదరుగా పడిపోయెను. వారు ఆబాణములతాకిడికి తట్టుకొనలేక కేకలు పెట్టుచుండిరి. వారిమొండెములు కొండలవలె నేలగూలుచుండెను. ఆ యోధులశరీరములు ముక్కలగుచున్నను రాక్షసమాయవలన వారు మఱలలేచివచ్చుచుండిరి. ఆకసమున పెక్కు తలలు, భుజములు ఎగురుచుండెను. మొండెములు ఇటునటు పరుగెత్తుచుండెను. మాంసాహారులైన గ్రద్దలు, కాకులు మున్నగు పక్షులు, నక్కలు కూతలు పెట్టుచుండెను. (ఛం॥ 1-7)

ఛం- కటకటహిఁ జంబుక భూత ప్రేత పిసాచ ఖర్పర సంచహీఁ ।
బేతాల బీర కపాల తాల బజాఇ జోగిని నంచహీఁ ॥
రఘుబీర బాన ప్రచండ ఖండహిఁ భటన్హ కే ఉర భుజ సిరా ।
జహఁ తహఁ పరహిఁ ఉఠి లరహిఁ ధర ధరు ధరు కరహిఁ భయకర గిరా ॥ 1 ॥
అంతావరీఁ గహి ఉడత గీధ పిసాచ కర గహి ధావహీఁ ।
సంగ్రామ పుర బాసీ మనహుఁ బహు బాల గుడీ ఉడావహీఁ ॥
మారే పఛారే ఉర బిదారే బిపుల భట కహఁరత పరే ।
అవలోకి నిజ దల బికల భట తిసిరాది ఖర దూషన ఫిరే ॥ 2 ॥
సర సక్తి తోమర పరసు సూల కృపాన ఏకహి బారహీఁ ।
కరి కోప శ్రీరఘుబీర పర అగనిత నిసాచర డారహీఁ ॥
ప్రభు నిమిష మహుఁ రిపు సర నివారి పచారి డారే సాయకా ।
దస దస బిసిఖ ఉర మాఝు మారే సకల నిసిచర నాయకా ॥ 3 ॥
మహి పరత ఉఠి భట భిరత మరత న కరత మాయా అతి ఘనీ ।
సుర డరత చౌదహ సహస ప్రేత బిలోకి ఏక అవధ ధనీ ॥
సుర ముని సభయ ప్రభు దేఖి మాయానాథ అతి కౌతుక కర్యో ।
దేఖహిఁ పరసపర రామ కరి సంగ్రామ రిపుదల లరి మర్యో ॥ 4 ॥

నక్కలు కూయుచుండెను. భూతప్రేతపిశాచములు కపాలములలోని రక్తములను పీల్చుచుండెను. వీరభేతాళములు ఆ పుఱ్ఱెలపై మద్దెలలు వాయించుచుండెను. మంత్రగత్తెలు నాట్యములాడు చుండిరి. రఘువీరుని ప్రచండబాణములు యోధులఱొమ్ములను, భుజములను, తలలను తుత్తునియలు గావించెను. వారి శరీరములు నేలకొరిగియు, మఱల లేచివచ్చి పోరాడుచుండెను. 'పట్టుకొనుడు, పట్టుకొనుడు,' అని వారు కేకలు వేయుచుండిరి. రాక్షసుల నరములను రాబందులు తమ కాలిగోళ్లతో పట్టుకొని, ఎగిరిపోవుచుండెను. వాటి ఆవలికొనలను పిశాచములు

పట్టుకొని పరుగులు దీయుచుండెను. ఆ దృశ్యము సంగ్రామనగరమున బాలకులు గాలిపటములను ఎగురవేసినట్లుండెను. శ్రీరామునిబాణములచే అనేకరాక్షసవీరులు మట్టుపెట్టబడిరి. గుండెలు బ్రద్దలైన వారు నేలపై బడి మూలుగుచుండిరి. తమ సైన్యము కకావికలగుట చూచి ఖర, దూషణత్రిశిరులు శ్రీరామునితో స్వయముగా తలపడిరి. కుపితులైన అసంఖ్యాకులైన రాక్షసులు శ్రీ రఘువీరునిపై ఒక్కుమ్మడిగా బాణ, శక్తి, తోమర, త్రిశూల పరశుకృపాణాది అస్త్రములు ప్రయోగించిరి. శ్రీరామచంద్ర ప్రభువు వాటిని ఒక్కక్షణకాలముపాటు ఆపి, తనబాణములను ప్రయోగించెను. ఆ నిశాచరసేనాపతులఱొమ్ములలో పదేసిబాణములు గ్రుచ్చుకొనెను. రాక్షస యోధులు నేలకొరిగియు, మఱల లేచి వచ్చి, యుద్ధము చేయుచుండిరి. వారు చావక, అనేకమాయోపాయములను పన్నుచుండిరి. 'పోరుచున్న రాక్షసులు పదునాలుగువేలమంది, ఎదుటి పక్షమున శ్రీరాముడు ఒక్కడు మాత్రమే'-అని దేవతలు భీతిల్లుచుండిరి. దేవతల, మునుల భయమును జూచి, మాయాధీశుడైన ప్రభువు గొప్ప వినోదమును సృష్టించెను. దాని వలన శత్రుసైన్యములో ఒకరికొకరు శ్రీరాముని రూపమున కన్పింపసాగిరి. వారిలో వారే ఒకరినొకరు చంపుకొనిరి.(ఛం॥ 1-4)

దో- రామ రామ కహి తను తజహిఁ, పావహిఁ పద నిర్బాన ।
కరి ఉపాయ రిపు మారే, ఛన మహుఁ కృపానిధాన ॥ 20(క) ॥
హరషిత బరషహిఁ సుమన సుర, బాజహిఁ గగన నిసాన ।
అస్తుతి కరి కరి సబ చలే, సోభిత బిబిధ బిమాన ॥ 20(ఖ) ॥

రాక్షస సైనికులందఱిని దయానిధి యైన శ్రీరామచంద్రుడు ఒక్క క్షణములో వధించెను. వారు 'రామ రామ' యనుచు మరణించి, మోక్షమును పొందిరి.(1) దేవతలు సంతసించుచు పూలవాన గురిపించిరి. ఆకసమున దుందుభులు మ్రోగెను. శ్రీరాముని స్మరించుచు దేవతలు తమ తమ విమానములలో స్వస్థానములకరిగిరి. (దో॥ 20. క,ఖ)

చౌ- జబ రఘునాథ సమర రిపు జీతే । సుర నర ముని సబ కే భయ బీతే ॥
తబ లఛిమన సీతహి లై ఆఏ । ప్రభు పద పరత హరషి ఉర లాఏ ॥ 1 ॥
సీతా చితవ స్యామ మృదు గాతా । పరమ ప్రేమ లోచన న అఘాతా ॥
పంచబటీఁ బసి శ్రీరఘునాయక । కరత చరిత సుర ముని సుఖదాయక ॥ 2 ॥

శ్రీరాముడు యుద్ధమున రాక్షసులనందఱిని అంతమొందించి, దేవతలను, మునులను, మనుష్యులను నిర్భయులనుగా జేసెను. అప్పుడు లక్ష్మణుడు సీతాదేవిని రాముని కడకు జేర్చి, ప్రభువు యొక్క చరణములకు నమస్కరించెను. ప్రభువు అతనిని లేవనెత్తి, హృదయమునకు హత్తుకొనెను. శ్రీరామునికోమలశ్యామలశరీరమును సీతాదేవి తదేకదృష్టితో చూడసాగెను. ఎంతగా జూచినను ఆమెకు తనివి తీరకుండెను. (పిదప సంతోషమును పట్టలేక సీతాదేవి మహావీరుడును, తనపతిదేవుడైన శ్రీరామచంద్రుని పదేపదే గాఢాలింగనమొనర్చుకొనెను.)(2) ఈ విధముగా పంచవటిలో నివాసమును కొనసాగించుచు శ్రీరాముడు దేవతలను, మునులను సంతోషపఱచుచు అనేక-అద్భుత లీలావిశేషములను ప్రదర్శించెను. (చౌ॥ 1-2)

---

1) రామ రామ యన్న రారాదు పాపంబు, రామ రామ యన్న రాదు భయము,
రామ రామ యన్న రారాదు మృత్యువు, రామ రామ యనుము రక్షగొనుము.

2) శ్లో॥ బభూవ హృష్టావైదేహీ, భర్తారం పరిషస్వజే ॥
పునః పరిష్వజ్య శశిప్రభాననా! బభూవ హృష్టా జనకాత్మజా తదా ॥
వాల్మీకిరామాయణము-అరణ్యకాండము 30/40-41

శూర్పణఖ రావణునితో మొఱపెట్టుకొనుట

ధుఆఁ దేఖి ఖరదూషన కేరా । జాఇ సుపనఖాఁ రావన ప్రేరా ॥
బోలీ బచన క్రోధ కరి భారీ । దేస కోస కై సురతి బిసారీ ॥ 3 ॥
కరసి పాన సోవసి దిను రాతీ । సుధి నహిఁ తవ సిర పర ఆరాతీ ॥
రాజ నీతి బిను ధన బిను ధర్మా । హరిహి సమర్పే బిను సతకర్మా ॥ 4 ॥
బిద్యా బిను బిబేక ఉపజాఏఁ । శ్రమ ఫల పఢేఁ కిఏఁ అరు పాఏఁ ॥
సంగ తెఁ జతీ కుమంత్ర తె రాజా । మాన తె గ్యాన పాన తేఁ లాజా ॥ 5 ॥
ప్రీతి ప్రనయ బిను మద తే గునీ । నాసహిఁ బేగి నీతి అస సునీ ॥ 6 ॥

ఖరదూషణులు వినాశమగుటను జూచిన శూర్పణఖ రావణునియొద్దకు పోయి, మిక్కిలి కోపముతో లబోదిబోయనుచు గగ్గోలు పెట్టసాగెను. "నీ రాజ్యమును, కోశాగారమును, పూర్తిగా విస్మరించితివి. మద్యసేవతో మత్తిల్లి రాత్రింబవళ్లు నిద్రపోవుచుంటివి. శత్రువులు వచ్చి, మీదపడబోవుచున్నదియు నీకు పట్టకుండెను. నీతిలేని రాజ్య పరిపాలన, ధర్మహీనధనసంపాదన, భగవదర్పణముచేయని ఉత్తమ కార్యము, వివేకమును కల్గింపని విద్య మొదలగు వానివలన శ్రమయేమిగులును, కాని ఫలితము శూన్యము. 'విషయవాసనలవలన సన్న్యాసియు, దుర్బోధనలవలన రాజు, దురహంకారముచే గుణవంతుడు పతనముచెందుదురు. దురభిమానముచేజ్ఞానము, మదిరాపానమువలన లజ్జయు, ప్రేమరాహిత్యముచే స్నేహము దెబ్బతినును' అను నీతిని నేను వినియుంటిని. (ఇచట ఒక రాక్షసి నోట సత్కర్మలు, భగవదర్పణోపదేశములు వచ్చుచున్నవి. ఇది తులసీదాసు యొక్క లోకజ్ఞతను ధర్మపారీణ వైశిష్ట్యమును తెలుపు చున్నవి.) (చౌ॥ 3-6)

సో- రిపు రుజ పావక పాప, ప్రభు అహి గనిఅ న ఛోట కరి ।
అస కహి బిబిధ బిలాప, కరి లాగీ రోదన కరన ॥ 21(క) ॥

"శత్రువును, రోగమును, అగ్నిని, పాపమును, ప్రభువును, సర్పమును తక్కువ అంచనావేయరాదు." ఇట్లు చెప్పుచు ఆమె అనేకవిధముల విలపించెను. (సో॥ 21. క)

దో- సభా మాఝ పరి బ్యాకుల, బహు ప్రకార కహ రోఇ ।
తోహి జిఅత దసకంధర, మోరి కి అసి గతి హోఇ ॥ 21(ఖ) ॥

లోభ శ్చే దగుణేన కిం? పిశునతా యద్యస్తి కిం పాతకైః ?
సత్యం చే త్తపసా చ కిం? శుచి మనో యద్యస్తి తీర్థేన కిం ?
సౌజన్యం యది కిం బలేన? మహిమా యద్యస్తి కిం మణ్డనైః ?
సద్విద్యా యది కిం ధనై? రపయశో యద్యస్తికిం మృత్యునా ? - భర్తృహరి

శూర్పణఖ నిండు సభలో వ్యాకులపడుచు క్రిందపడి యేడ్చుచు రావణునితో పలికెను. ఓరీ! దశాననా! నీవు బ్రతికి యుండగ నేను ఈ స్థితికి గురికాదగునా? (దో॥ 21. ఖ)

చౌ- సునత సభాసద ఉఠె అకులాఈ । సముఝాఈ గహి బాఁహ ఉఠాఈ ॥
కహ లంకేస కహసి నిజ బాతా । కెఇఁ తవ నాసా కాన నిపాతా ॥ 1 ॥
అవధ నృపతి దసరథ కే జాఏ । పురుష సింఘ బన ఖేలన ఆఏ ॥
సముఝి పరీ మోహి ఉన్హ కై కరనీ । రహిత నిసాచర కరిహహిఁ ధరనీ ॥ 2 ॥
జిన్హ కర భుజబల పాఇ దసానన । అభయ భఏ బిచరత ముని కానన ॥
దేఖత బాలక కాల సమానా । పరమ ధీర ధన్వీ గున నానా ॥ 3 ॥
అతులిత బల ప్రతాప ద్వౌ భ్రాతా । ఖల బధ రత సుర ముని సుఖదాతా ॥
సోభా ధామ రామ అస నామా । తిన్హ కే సంగ నారి ఏక స్యామా ॥ 4 ॥
రూప రాసి బిధి నారి సఁవారీ । రతి సత కోటి తాసు బలిహారీ ॥
తాసు అనుజ కాటే శ్రుతి నాసా । సుని తవ భగిని కరహిఁ పరిహాసా ॥ 5 ॥
ఖర దూషన సుని లగే పుకారా । ఛన మహుఁ సకల కటక ఉన్హ మారా ॥
ఖర దూషన తిసిరా కర ఘాతా । సుని దససీస జరే సబ గాతా ॥ 6 ॥

ఆమెవిలాపమును విని, సభాసదులు ఉద్విగ్నులై లేచిరి. వారు శూర్పణఖబాహువులను పట్టుకొని పైకి లేపి, నిలుచుండబెట్టి సమాధాన పఱచిరి. లంకేశుడైన రావణుడు ముందుగా "నీ విషయమును తెల్పుము. నీ ముక్కు చెవులను కోసినదెవరు?" అని పలికెను. ఆమెయిట్లు ప్రత్యుత్తరము నిచ్చెను. "అయోధ్యాపతియైన దశరథుని కుమారులు, పురుష సింహులు వేటాడుటకై వనములకు వచ్చిరి. నేను వారిఉద్దేశ్యములను గ్రహించితిని. వారు భూమిపైగల రాక్షసజాతిని మట్టు బెట్టనెంచినారు. రావణా! వారి భుజ బలమును జూచి, మునులు వనములలో నిర్భయముగా మసలుకొనుచున్నారు. వారు చూచుటకు బాలకులే యైనను కాలునితో సమానులు. మహావీరులు, ధనుర్ధారులు, ఉత్తమగుణసంపన్నులు. ఆయిరువురు సోదరులబలప్రతాపములు అపారములు. వారు దుష్టులను రూపుమాపి, దేవతలను, ఋషులను కాపాడనెంచినారు. ఆ యిరువురిలో రాముడు అతిలోకసుందరుడు ఆయనతో పాటు ఒక సుందరియు గలదు. బ్రహ్మ సౌందర్యము నంతయును ఒక కుప్పగాజేసి, ఆమెను సృష్టించెను రతీదేవులు ఎందఱైనను ఆమె సౌందర్యమునకు సాటిరారు. అతని తమ్ముడు నా ముక్కు చెవులను కోసినాడు. నేను నీ సోదరినని తెలియగనే వారు నన్ను పరిహసింపసాగిరి. ఖర, దూషణులు నా ఆక్రందనను విని, వారితో పోరాడిరి. కాని వారిసమస్తసైన్యములను ఆ రాముడు ఒక్కడే ఒక్కక్షణములో హతమార్చెను." ఖర దూషణత్రిశిరులసంహారములను విని, రావణుని శరీరము కోపముతో ఉడికి పోయెను. (చౌ॥ 1-6)

దో- సూపనఖహి సముఝాఇ కరి, బల బోలెసి బహు భాఁతి ।
గయఉ భవన అతి సోచబస, నీద పరఇ నహిఁ రాతి ॥ 22 ॥

రావణుడు శూర్పణఖకు అనేకవిధములనచ్చజెప్పి, తనబలపరాక్రమములను గూర్చి బీరములు పలికెను. చింతాక్రాంతుడై అతడు తనభవనమునకు పోయెను. కాని తీవ్రమైన ఆలోచనలతో ఆతనికి ఆ రాత్రియంతయు నిద్రయే పట్టలేదు. (దో॥ 22)

చౌ- సుర నర అసుర నాగ ఖగ మాహీం । మోరే అనుచర కహఁ కొఉ నాహీం ॥
ఖర దూషన మొహి సమ బలవంతా । తిన్హహి కొ మారఇ బిను భగవంతా ॥ 1 ॥
సుర రంజన భంజన మహి భారా । జౌం భగవంత లీన్హ అవతారా ॥
తౌ మైం జాఇ బైరు హఠి కరఊం । ప్రభు సర ప్రాన తజేం భవ తరఊం ॥ 2 ॥
హోఇహి భజను న తామస దేహా । మన క్రమ బచన మంత్ర దృఢ ఏహా ॥
జౌం నరరూప భూపసుత కోఊ । హరిహఉం నారి జీతి రన దోఊ ॥ 3 ॥
చలా అకేల జాన చఢి తహవాం । బస మారీచ సింధు తట జహవాం ॥
ఇహాం రామ జసి జుగుతి బనాఈ । సునహు ఉమా సో కథా సుహాఈ ॥ 4 ॥

రావణుడు తనమనస్సులో విచారింపసాగెను. "దేవతలు, మనుష్యులు, అసురులు, నాగులు, ఖగములు- వీరిలో ఎవ్వరును నా సేవకులతోగూడ సమానులుగారు. ఖరదూషణులు బలపరాక్రమములలో నాతో సమానులే. ఆభగవంతుడుతప్ప వారిని ఎవ్వరును వధింపజాలరు. ఒక వేళ దేవతలను ఆనందింప జేయుటకును, భూభారమును తొలగించుటకును ఆ భగవంతుడే అవతరించియుండినచో, నేను తప్పక ఆతనితో వైరమునుబూని, యుద్ధముచేసెదను. ఆతని బాణముల దెబ్బలకు అసువులను వీడి, భవసాగరమును దాటెదను. ఈ తమోమయశరీరముతో భగవంతునిసేవ సాధ్యముగాదు. త్రికరణశుద్ధిగా ఇది నా దృఢనిశ్చయము. ఒకవేళ వారు మానవమాత్రులైన రాజకుమారులేయైనచో వారిని ఇద్దఱిని యుద్ధమున ఓడించి, ఆ స్త్రీని అపహరించి తెచ్చెదను. ఈ విధముగా తనలో తాననుకొని, రావణుడు ఒంటరిగా రథమునెక్కి, సముద్రతీరమునగల మారీచనివాసమునకు వెళ్లెను. (శంకరుడు పలుకుచున్నాడు) ఉమా!(1) అక్కడ శ్రీరామచంద్రుడు పన్నినయుక్తిని ఆసుందరకథను వినుము. (చౌ॥ 1-4)

దో- లఛిమన గఏ బనహిం జబ, లేన మూల ఫల కంద ।
జనకసుతా సన బోలే, బిహసి కృపా సుఖ బృంద ॥ 23 ॥

లక్ష్మణుడు కందమూల ఫలములను తీసికొని వచ్చుటకై వనమునకు వెళ్లినప్పుడు కృపానిధియైన శ్రీరామచంద్రుడు నవ్వుచు జానకితో అనెను. (దో॥ 23)

చౌ- సునహు ప్రియా బ్రత రుచిర సుసీలా । మైం కఛు కరబి లలిత నరలీలా ॥
తుమ్హ పావక మహుం కరహు నివాసా । జౌ లగి కరౌం నిసాచర నాసా ॥ 1 ॥
జబహిం రామ సబ కహా బఖానీ । ప్రభు పద ధరి హియం అనల సమానీ ॥
నిజ ప్రతిబింబ రాఖి తహం సీతా । తైసఇ సీల రూప సుబినీతా ॥ 2 ॥

1) విశేష విషయమును చెప్పదలచినపుడెల్ల పరమేశ్వరుడు పార్వతిని 'ఉమా' యని సంబోధించెను. మాయా సీత ప్రస్తావన ఇచట విశేష విషయము.

లఛిమనహూఁ యహ మరము న జానా। జో కఛు చరిత రచా భగవానా ॥
దసముఖ గయఉ జహాఁ మారీచా। నాఇ మాథ స్వారథ రత నీచా ॥ 3 ॥
నవని నీచ కై అతి దుఖదాఈ। జిమి అంకుస ధను ఉరగ బిలాఈ ॥
భయదాయక ఖల కై ప్రియ బానీ। జిమి అకాల కే కుసుమ భవానీ ॥ 4 ॥

"ప్రియా! పతివ్రతాశిరోమణీ! వినుము. నేనొక మనోహరమైన మానవలీలను చూపెదను. నేను రాక్షసులను అందఱిని సంహరించువఱకు నీవు అగ్నిదేవునికడ వసింపుము' శ్రీరామచంద్రుడు ఈ విధముగా అనునయవచనములను పలుకగానే సాధ్వి సీతాదేవి శ్రీరాముని చరణములను మనస్సున నిలుపుకొని, అగ్ని ప్రవేశము చేసెను. ఆమె తనప్రతిరూపమును మాత్రము శ్రీరాముని కడనే ఉంచెను. ఆ మాయాసీత శీలస్వభావములచే రూపనమ్రతలచే సీతాదేవిని పోలియుండెను. ఈ భగవల్లీలను లక్ష్మణుడుగూడ ఎఱుగడు. స్వార్థపరుడు, నీచుడు ఐన రావణుడు మారీచుని జేరి, శిరసా నమస్కరించెను. ధూర్తుని వినయప్రదర్శనము, అంకుశము, ధనుస్సు, సర్పము, పిల్లి మొదలగు వానివలె దుఃఖదాయకము . వేళగాని వేళ పూచిన పూలవలె దుష్టునిమెత్తనిమాటలుగూడ భయంకరములు, ఉత్పాత సూచకములు. (చౌ॥ 1-4)

రావణమారీచ సంవాదము

దో- కరి పూజా మారీచ తబ, సాదర పూఛీ బాత ।
కవన హేతు మన బ్యగ్ర అతి, అకసర ఆయహు తాత ॥ 24 ॥

మారీచుడు అతనిని పూజించి, సాదరముగా అడిగెను. "నాయనా! నీ మనస్సు ఇంతగా వ్యాకుల మగుటకు కారణమేమి? నీవు ఒంటరిగా ఏల వచ్చితివి?" (దో॥ 24)

చౌ- దసముఖ సకల కథా తెహి ఆగేఁ । కహీ సహిత అభిమాన అభాగేఁ ॥
హోహు కపట మృగ తుమ్హ ఛలకారీ । జెహి బిధి హరి ఆనౌఁ నృపనారీ ॥ 1 ॥
తెహి పుని కహా సునహు దససీసా । తే నరరూప చరాచర ఈసా ॥
తాసోఁ తాత బయరు నహిఁ కీజై। మారేఁ మరిఅ జిఆఏఁ జీజై ॥ 2 ॥
ముని మఖ రాఖన గయఉ కుమారా। బిను ఫర సర రఘుపతి మోహి మారా ॥
సత జోజన ఆయఉఁ ఛన మాహీఁ। తిన్హ సన బయరు కిఏఁ భల నాహీఁ ॥ 3 ॥
భఇ మమ కీట భృంగ కీ నాఈ । జహఁ తహఁ మైఁ దేఖఉఁ దోఉ భాఈ ॥
జౌఁ నర తాత తదపి అతి సూరా । తిన్హహి బిరోధి న ఆఇహి పూరా ॥ 4 ॥

మూర్ఖుడైన రావణుడు కథనంతయు దురభిమానముతో వినిపించి, పలికెను. "నీవు మాయలేడి రూపమును ధరించుము. నేను రాజకుమారిని మాయోపాయముచే అపహరించెదను" మారీచుడు దీనికి సమాధానమునిచ్చెను. "దశకంఠా! వినుము. అతడు మానవావతారమునెత్తిన భగవంతుడు, ఈ చరాచర జగత్తునకు ఈశ్వరుడు. నాయనా! ఆతనితో వైరము వద్దు. ఆయన సంకల్పమును అనుసరించియే జీవులజననమరణములు జరుగుచుండును. ఈ

రాజకుమారుడే విశ్వామిత్రుని యాగసంరక్షణకు బాల్యమున వచ్చియుండెను. ఆ చిఱు వయస్సులోనే అప్పుడతడు నన్ను ములికి లేని బాణముతో కొట్టియుండెను. ఆ దెబ్బతో ఒక్కక్షణములో నేను నూఱుయోజనముల దూరమున పడిపోయితిని. అందువలన అతనితో వైరము పెట్టుకొనుట శ్రేయస్కరము గాదు. ఇప్పటి నా స్థితి 'భ్రమరకీట న్యాయము' వలెనున్నది. నేను ఎటు చూచినను నాకు ఆ సోదరులే కన్పించు చున్నారు. వారు నిజముగా మానవమాత్రులేయైనచో సాటిలేని శూరులేయనవలెను. వారితో విరోధమునకు పూనుకొనుట ప్రమాదకరము.

(చౌ॥ 1-4)

దో- జెహిఁ తాడకా సుబాహు హతి, ఖండేఉ హర కోదండ ।
ఖర దూషన తిసిరా బధేఉ, మనుజ కి అస బరిబండ ॥ 25 ॥

తాటకయు, సుబాహువు ఆ రాముని చేతిలోనే మడిసిరి. శివధనుర్భంగము గావించిన మహా వీరుడతడు. ఖర, దూషణ, త్రిశిరులను హతమార్చిన వాడతడే. అట్టి అపరిమితపరాక్రమశాలి మనుష్యమాత్రుడా? (దో॥ 25)

చౌ- జాహు భవన కుల కుసల బిచారీ । సునత జరా దీన్హిసి బహు గారీ ॥
గురు జిమి మూఢ కరసి మమ బోధా । కహు జగ మోహి సమాన కో జోధా ॥ 1 ॥
తబ మారీచ హృదయఁ అనుమానా । నవహి బిరోధేఁ నహిఁ కల్యానా ॥
సస్త్రీ మర్మీ ప్రభు సఠ ధనీ । బైద బంది కబి భానస గునీ ॥ 2 ॥
ఉభయ భాఁతి దేఖా నిజ మరనా । తబ తాకిసి రఘునాయక సరనా ॥
ఉతరు దేత మోహి బధబ అభాగేఁ । కస న మరౌఁ రఘుపతి సర లాగేఁ ॥ 3 ॥
అస జియఁ జాని దసానన సంగా । చలా రామ పద ప్రేమ అభంగా ॥
మన అతి హరష జనావ న తేహీ । ఆజు దేఖిహఉఁ పరమ సనేహీ ॥ 4 ॥

కావున నీ కుటుంబ క్షేమమునాలోచించి, ఇంటికి మఱలి పొమ్ము.'' ఈమాటలకు రావణుడు భగ్గున మండిపడి, మారీచుని అనేకవిధముల తిట్టెను. "ఓరీ మూర్ఖుడా! గురువువలె నాకు జ్ఞానోపదేశము చేసెదవా? ఈ జగత్తులో నాకుసాటియగు ప్రతియోధుడు ఎక్కడున్నాడో చెప్పుము''- అప్పుడు మారీచుడు తనమనస్సులో ఇట్లనుకొనెను. "శస్త్రధారి, మర్మజ్ఞుడు, సమర్థుడైన ప్రభువు (యజమాని), మూర్ఖుడు, ధనవంతుడు, వైద్యుడు, భట్రాజు, కవి, వంటవాడు- ఈ తొమ్మిది విధములగు వారితో వైరము పూనుట మంచిదికాదు''- రెండు విధములుగను 'తనకు మరణము తథ్యము'- అని తలంచి, మారీచుడు శ్రీ రఘునాథుని శరణుజొచ్చుటయే మేలని గ్రహించెను. "రావణుని మాటను కాదన్నచో ఆదుర్మార్గుడు నన్ను చంపును. కావున రఘునాథుని బాణముచేతనే ఏల చావగూడదు?'' మనసులో ఇట్లాలోచించి, అతడు రావణుని అనుసరించెను. శ్రీరామునిచరణములపై మారీచునకు అత్యంతభక్తి గలదు. నేడు రామచంద్రప్రభుదర్శనము అగును గదాయని అతనిమనస్సున హర్షము ఉప్పొంగెను. కాని రావణునియెదుట అతడు తన సంతోషమును ప్రకటింపలేదు. (చౌ॥ 1-4)

ఛం- నిజ పరమ ప్రీతమ దేఖి లోచన సుఫల కరి సుఖ పాఇహౌఁ ।
శ్రీ సహిత అనుజ సమేత కృపానికేత పద మన లాఇహౌఁ ॥

నిర్బాన దాయక క్రోధ జా కర భగతి అబసహి బసకరీ ।
నిజ పాని సర సంధాని సో మోహి బధిహి సుఖసాగర హరీ ॥

మారీచుడు తనలో ఆలోచింపసాగెను. "నాకు పరమప్రియతముడైన స్వామిని జూచి, నా నేత్రములను సఫలమొనర్చుకొని సుఖముగానుండగలను. సీతాలక్ష్మణులతో గూడియున్న కృపాళువైన శ్రీరామచంద్రునిచరణములకు నా మనస్సును అర్పించెదను. ఆ శ్రీహరి (రాముని) ఆగ్రహముగూడ మోక్షదాయకమే. అతడు స్వతంత్రుడైనను భక్తికి వశమగును. అట్టి ఆనంద సాగరుడైన శ్రీహరి స్వయముగా బాణమును సంధించి, నన్ను వధించును. (ఛం)

దో- మమ పాఛేఁ ధర ధావత, ధరేఁ సరాసన బాన ।
ఫిరి ఫిరి ప్రభుహి బిలోకిహఉఁ, ధన్య న మో సమ ఆన ॥ 26 ॥

లేడి రూపమున ముందుకుసాగిపోవుచుండెడి నావెంట ధనుర్బాణములతో శ్రీరామచంద్ర ప్రభువు నన్ను పట్టుకొనుటకు పరుగెత్తుచు వచ్చును. అప్పుడు పదే పదే నేను వెనుకకు తిరిగి, ఆయనను దర్శించెదను. కనుక నావంటి ధన్యుడెవ్వడును ఉండడు. (దో॥ 26)

సీతాపహరణము

చౌ- తెహి బన నికట దసానన గయఊ । తబ మారీచ కపటమృగ భయఊ ॥
అతి బిచిత్ర కఛు బరని న జాఈ । కనక దేహ మని రచిత బనాఈ ॥ 1 ॥
సీతా పరమ రుచిర మృగ దేఖా । అంగ అంగ సుమనోహర బేషా ॥
సునహు దేవ రఘుబీర కృపాలా । ఏహి మృగ కర అతి సుందర ఛాలా ॥ 2 ॥
సత్యసంధ ప్రభు బధి కరి ఏహీ । ఆనహు చర్మ కహతి బైదేహీ ॥
తబ రఘుపతి జానత సబ కారన । ఉఠే హరషి సుర కాజు సఁవారన ॥ 3 ॥
మృగ బిలోకి కటి పరికర బాఁధా । కరతల చాప రుచిర సర సాఁధా ॥
ప్రభు లఛిమనహి కహా సముఝాఈ । ఫిరత బిపిన నిసిచర బహు భాఈ ॥ 4 ॥
సీతా కేరి కరెహు రఖవారీ । బుధి బిబేక బల సమయ బిచారీ ॥
ప్రభుహి బిలోకి చలా మృగ భాజీ । ధాఏ రాము సరాసన సాజీ ॥ 5 ॥
నిగమ నేతి సివ ధ్యాన న పావా । మాయామృగ పాఛేఁ సో ధావా ॥
కబహుఁ నికట పుని దూరి పరాఈ । కబహుఁక ప్రగటఇ కబహుఁ ఛపాఈ ॥ 6 ॥
ప్రగటత దురత కరత ఛల భూరీ । ఏహి బిధి ప్రభుహి గయఉ లై దూరీ ॥
తబ తకి రామ కఠిన సర మారా । ధరని పరెఉ కరి ఘోర పుకారా ॥ 7 ॥
లఛిమన కర ప్రథమహిఁ లై నామా । పాఛేఁ సుమిరెసి మన మహుఁ రామా ॥
ప్రాన తజత ప్రగటెసి నిజ దేహా । సుమిరెసి రాము సమేత సనేహా ॥ 8 ॥
అంతర ప్రేమ తాసు పహిచానా । ముని దుర్లభ గతి దీన్హి సుజానా ॥ 9 ॥

రావణుడు దండకారణ్యమును సమీపింపగనే మారీచుడు తన మాయాప్రభావమున కపట మృగమాయెను. ఆ జింక మిక్కిలి విచిత్రముగా ఉండెను. దానిని వర్ణించుటకు సాధ్యముగాదు. దాని బంగారువన్నెగల దేహము మణిఖచితమైయుండెను. ప్రత్యంగము మనోహరముగా నున్న ఆ సుందరమృగమును సీతాదేవి చూచి, పలికెను. "ప్రభూ! కృపాళూ! ఈ జింకచర్మము అతి సుందరముగా ఉన్నది. ఓ సత్యధురంధరా! దీనిని చంపి, దీనిచర్మమును తీసికొనిరండు. శ్రీరామునకు విషయమంతయు తెలిసినప్పటికిని, దేవతల కార్యమును నెఱవేర్చుటకై సంతోషముతో లేచెను. అతడు మృగమును జూచి, నడుము చుట్టును వస్త్రమును కట్టుకొని, ధనువును చేతబట్టి, బాణమును ఎక్కుపెట్టెను. శ్రీరామచంద్రుడు లక్ష్మణుని ఇట్లు హెచ్చరించెను. "సోదరా! వనములో నిశాచరులు పెక్కుమంది తిరుగుచు ఉండెదరు. నీ బుద్ధివివేకములతో నీ బలమును సమయస్ఫూర్తిని ఉపయోగించి, సీతను రక్షించుచుండుము." ప్రభువునుజూచి, జింక పాఱిపోవుచుండెను. శ్రీరాముడు ధనుస్సును ఎక్కుపెట్టి దానిని వెంబడింపసాగెను. వేదములచే 'నేతి, నేతి' యని వర్ణింపబడునట్టి వాడును, శివునిచే నిరంతరము ధ్యానింపబడువాడును అగు శ్రీరాముడు మాయామృగమువెంట పరుగెత్తుచుండెను. ఎంత ఆశ్చర్యము! ఆ జింక సమీపమున ఉన్నట్లేయుండి, దూరమగును. ఒకసారి కన్పించును. ఇంతలోనే మాయమగును. ఇట్లు కన్పించుచు మాయమగుచు పెక్కుపన్నాగములతో ఆ కాంచనమృగము ప్రభువును దూరముగా తీసికొని పోయెను. అప్పుడు శ్రీరాముడు గురిచూచి, ఒక తీవ్రమైన బాణమును సంధించెను. అది తగులగానే ఆ మృగము గావుకేకలు పెట్టుచు నేలకొరిగెను. అది మొదట 'హా లక్ష్మణా! అని అరచెను. పిమ్మట శ్రీరాముని స్మరించెను. ప్రాణత్యాగసమయమున మారీచుడు తన నిజరూపమును పొంది అనన్యభక్తితో శ్రీరామస్మరణ గావించెను. సర్వజ్ఞుడైన ప్రభువు అతని మనస్సునందలి భక్తిభావమును గ్రహించి, మునీశ్వరులకును దుర్లభమైన పరమగతిని అతనికి ప్రసాదించెను. (చౌ॥ 1-9)

దో- బిపుల సుమన సుర బరషహిఀ, గావహిఀ ప్రభు గున గాథ ।
నిజ పద దీన్హ అసుర కహుఀ, దీనబంధు రఘునాథ ॥ 27 ॥

దేవతలు పుష్పవృష్టి గురిపించిరి. ప్రభుగుణములను కొనియాడిరి. "దీనబాంధవుడైన రఘునాథుడు అసురునకు పరమపదము నొసంగెను"- అని పొగడిరి. (దో॥ 27)

చౌ- ఖల బధి తురత ఫిరే రఘుబీరా । సోహ చాప కర కటి తూనీరా ॥
ఆరత గిరా సునీ జబ సీతా । కహ లఛిమన సన పరమ సభీతా ॥ 1 ॥
జాహు బేగి సంకట అతి భ్రాతా । లఛిమన బిహసి కహా సును మాతా ॥
భృకుటి బిలాస సృష్టి లయ హోఈ । సపనెహుఀ సంకట పరఇ కి సోఈ ॥ 2 ॥
మరమ బచన జబ సీతా బోలా । హరి ప్రేరిత లఛిమన మన డోలా ॥
బన దిసి దేవ సౌంపి సబ కాహూ । చలే జహాఀ రావన ససి రాహూ ॥ 3 ॥
సూన బీచ దసకంధర దేఖా । ఆవా నికట జతీ కేఀ బేషా ॥
జాకేఀ డర సుర అసుర డెరాహీఀ । నిసి న నీద దిన అన్న న ఖాహీఀ ॥ 4 ॥

సో దససీస స్వాన కీ నాఈం। ఇత ఉత చితఇ చలా భడిహాఈం ॥
ఇమి కుపంథ పగ దేత ఖగేసా। రహ న తేజ తన బుధి బల లేసా ॥ 5 ॥
నానా బిధి కరి కథా సుహాఈ। రాజనీతి భయ ప్రీతి దేఖాఈ ॥
కహ సీతా సును జతీ గోసాఈం। బోలేహు బచన దుష్ట కీ నాఈం॥ 6 ॥
తబ రావన నిజ రూప దేఖావా। భఈ సభయ జబ నామ సునావా ॥
కహ సీతా ధరి ధీరజు గాఢా। ఆఇ గయఉ ప్రభు రహు ఖల ఠాఢా ॥ 7 ॥
జిమి హరిబధుహి ఛుద్ర సస చాహా। భఏసి కాలబస నిసిచర నాహా ॥
సునత బచన దససీస రిసానా। మన మహుం చరన బంది సుఖ మానా ॥ 8 ॥

ఆ మాయావియైన మారీచుని వధించి, రఘువీరుడు వెంటనే తిరిగి వచ్చుచుండెను. ఆయన చేతులలో ధనుర్బాణములును, నడుమున తూణీరమూ శోభిల్లుచుండెను. ఇచ్చట సీతాదేవి మారీచుడు పలికిన "హా లక్ష్మణా!" అను విలాపవచనమును విని, మిక్కిలి భయపడి లక్ష్మణునితోఇట్లనెను. "నీవు వెంటనే బయలుదేఱి వెళ్లుము. మీ అన్నగారు విపత్కర పరిస్థితికి లోనైనట్లున్నారు." లక్ష్మణుడు నవ్వి, పలికెను. "మాతా! వినుము. శ్రీరాముని బొమముడి సంకేతముతోనే సృష్టి లయమై పోవును. అట్టి స్వామి కలలోగూడ సంకటములకు లోనుగాడు." అంతట సీతాదేవి హృదయవిదారకములైన మాటలను పలుకగానే లక్ష్మణుడు శ్రీహరిప్రేరణవలన చలించి పోయెను. లక్ష్మణుడు సీతాదేవిరక్షణభారమును వనదేవతలకును, దిక్పాలురకును అప్పగించి, రావణుడుఅను చంద్రుని పాలిటికి రాహువైన శ్రీరాముడున్న చోటికి వెళ్లెను. ఇక్కడ అదనుకై పొంచి యున్న రావణుడు సన్న్యాసివేషమున సీతాదేవి ఆశ్రమమును సమీపించెను. దేవదానవులు సైతము రావణునిపేరు వినినంతనే భయకంపితులై నిద్రాహారములను మానివేయుచుందురు. అట్టి భయంకరుడైన దశకంఠుడు కుక్కవలె దొంగతనముగా ఇటునటుచూచుచువచ్చెను. (కాకభుశుండి పలుకు చున్నాడు.) గరుడుడా! చెడు త్రోవలు త్రొక్కెడి మానవునియందు తేజస్సు, బుద్ధి, బలము లేశమాత్రముగూడ ఉండవు. రావణుడు వివిధములైన కథలల్లి, సీతాదేవికి రాజనీతిని బోధించుటయే గాక, ఆమెకు భీతిగొల్పుచు, ఆమెయెడ తన ప్రేమను ప్రకటించెను. సీతాదేవి "సన్న్యాసీ! నీవు ఒక దుష్టునివలె మాట్లాడుచున్నావు." అని పల్కెను. అప్పుడు రావణుడు తన నిజస్వరూపమును జూపి, తనపేరును ప్రకటింపగానే సీతాదేవి భయకంపితయయ్యెను. కాని ధైర్యమును కూడగట్టుకొని పలికెను. "దుష్టుడా! ఆగుము. నా పతిదేవుడు వచ్చుచున్నాడు. ఒక కుందేలు ఆడుసింహమును ఆసించినట్లు రాక్షస రాజా! నీవు (నన్ను కోరి) కాలునికి వశమగు చున్నావు." సీతాదేవి వచనములను విని, రావణుడు క్రుద్ధుడాయెను. కాని మనస్సులో మాత్రము ఆమె పాదములకు వందనమాచరించి సంతోషించెను. (చౌ॥ 1-8)

దో- క్రోధవంత తబ రావన, లీన్హిసి రథ బైఠాఇ।
చలా గగనపథ ఆతుర, భయం రథ హాంకి న జాఇ॥ 28 ॥

క్రోధోన్మత్తుడైన దుష్టరావణుడు సీతాదేవిని బలవంతముగా తన రథమున కూర్చుండబెట్టుకొని, ఆతురతతో ఆకాశమార్గమున సాగిపోయెను. కాని భయవిహ్వలుడై అతడు రథమును నడుపజాలక పోయెను. (దో॥ 28)

రావణ జటాయువుల యుద్ధము

చౌ- హా జగ ఏక బీర రఘురాయా । కెహిఁ అపరాధ బిసారెహు దాయా ॥
ఆరతి హరన సరన సుఖదాయక । హా రఘుకుల సరోజ దినదాయక ॥ 1 ॥
హా లఛిమన తుమ్హార నహిఁ దోసా । సో ఫలు పాయఉఁ కీన్హేఉఁ రోసా ॥
బిబిధ బిలాప కరతి బైదేహీ । భూరి కృపా ప్రభు దూరి సనేహీ ॥ 2 ॥
బిపతి మోరి కో ప్రభుహి సునావా । పురోడాస చహ రాసభ ఖావా ॥
సీతా కై బిలాప సుని భారీ । భఏ చరాచర జీవ దుఖారీ ॥ 3 ॥
గీధరాజ సుని ఆరత బానీ । రఘుకులతిలక నారి పహిచానీ ॥
అధమ నిసాచర లీన్హేఁ జాఈ । జిమి మలేఛ బస కపిలా గాఈ ॥ 4 ॥
సీతే పుత్రి కరసి జని త్రాసా । కరిహఉఁ జాతుధాన కర నాసా ॥
ధావా క్రోధవంత ఖగ కైసేఁ । ఛూటఇ పబి పరబత కహుఁ జైసేఁ ॥ 5 ॥
రే రే దుష్ట ఠాఢ కిన హోహీ । నిర్భయ చలెసి న జానెహి మోహీ ॥
ఆవత దేఖి కృతాంత సమానా । ఫిరి దసకంధర కర అనుమానా ॥ 6 ॥
కీ మైనాక కి ఖగపతి హోఈ । మమ బల జాన సహిత పతి సోఈ ॥
జానా జరఠ జటాయు ఏహా । మమ కర తీరథ ఛాఁడిహి దేహా ॥ 7 ॥
సునత గీధ క్రోధాతుర ధావా । కహ సును రావన మోర సిఖావా ॥
తజి జానకిహి కుసల గృహ జాహూ । నాహిఁ త అస హోఇహి బహుబాహూ ॥ 8 ॥
రామ రోష పావక అతి ఘోరా । హోఇహి సకల సలభ కుల తోరా ॥
ఉతరు న దేత దసానన జోధా । తబహిఁ గీధ ధావా కరి క్రోధా ॥ 9 ॥
ధరి కచ బిరథ కీన్హ మహి గిరా । సీతహి రాఖి గీధ పుని ఫిరా ॥
చోచన్హ మారి బిదారెసి దేహీ । దండ ఏక భఇ మురుఛా తేహీ ॥ 10 ॥
తబ సక్రోధ నిసిచర ఖిసిఆనా । కాఢెసి పరమ కరాల కృపానా ॥
కాటెసి పంఖ పరా ఖగ ధరనీ । సుమిరి రామ కరి అద్భుత కరనీ ॥ 11 ॥
సీతహి జాన చఢాఇ బహోరీ । చలా ఉతాఇల త్రాస న థోరీ ॥
కరతి బిలాప జాతి నభ సీతా । బ్యాధ బిబస జను మృగీ సభీతా ॥ 12 ॥
గిరి పర బైఠె కపిన్హ నిహారీ । కహి హరి నామ దీన్హ పట డారీ ॥
ఏహి బిధి సీతహి సో లై గయఊ । బన అసోక మహఁ రాఖత భయఊ ॥ 13 ॥

సీతాదేవి విలపింపసాగెను. "ఓ జగద్విఖ్యాత-అద్వితీయ వీరుడా! రఘునాథా! ఆర్తిహరణా! శరణాగతవత్సలా! రఘువంశాంబుజ భాస్కరుడా! నీవు నాపై దయజూపకపోవుటకు నేను జేసిన అపరాధమేమి? ఓ లక్ష్మణా! ఇందు నీ దోషమేమియు లేదు. నా క్రోధఫలితమును నేను అనుభవించు చున్నాను." ఇట్లు సీతాదేవి పరిపరి విధముల శోకింపసాగెను. "అయ్యో! నాపై అపార ప్రేమగల నా నాథుడు చాల దూరముననున్నాడు. నా ఈ ఆపదను నా ప్రభువునకు విన్పించు వారెవ్వరు? యజ్ఞహవిస్సు (పురోడాశము)ను ఒక గాడిద(కుక్క) తినదలచినది." సీతాదేవి దుర్భరవిలాపమును విని, స్థావరజంగమప్రాణులన్నియును దుఃఖింపసాగెను. మార్గములో గృధ్రరాజైన జటాయువు శోకార్తయైన సీతాదేవివాణిని విని, "ఈమె నిజముగా రఘువంశ శ్రేష్ఠుడైన శ్రీరామునిపత్నియే" యని గుర్తించెను. కపిలగోవు ఒక కసాయివానిచేతికి చిక్కినట్లు ఆమె ఆ నీచనిశాచరునిచే అపహరింపబడుటను ఆ గృధ్రరాజు చూచెను. అంతట అతడు పలికెను. "బిడ్డా! సీతా! భయపడకుము. నేను ఈ రాక్షసాధముని నాశమొనరింతును."- అని ఆ పక్షి పర్వతము మీదికి వజ్రాయుధమువలె మిక్కిలి కోపముతో పరుగు పరుగున వచ్చెను. ఆ పక్షి రావణునితో పల్కెను. "ఓరీ! దుష్టుడా! నిలువుము. నన్ను గుర్తింపనట్లు ఏల నిర్భయముగా సాగిపోవుచుంటివి?" యమునివలె తనమీదికి వచ్చుచున్న జటాయువును జూచి, రావణుడు ఆలోచింప సాగెను. "ఇది మైనాక పర్వతమా? లేక గరుత్మంతుడా? గరుడునకును, ఆయన స్వామియైన విష్ణువునకును నా బలము తెలియును." కొంచెము దగ్గఱకు వచ్చిన పిదప అతడు జటాయువును గుర్తించెను. "ఇది వృద్ధ జటాయువు. నా చేతులనెడి తీర్థములో ప్రాణములను అర్పింప వచ్చినది." అనియనెను. ఈ మాట వినగానే జటాయువు క్రోధావేశముతో వేగముగా ముందునకుదూకి పలికెను. "రావణా! నా హెచ్చరిక వినుము. జానకీదేవిని వీడి, క్షేమముగా ఇంటికి పొమ్ము. లేనిచో శ్రీరాముని భయానక క్రోధాగ్నిలో నీ వంశమువారందఱును శలభములవలె భస్మమగుదురు." రావణుడేమియు పలుకలేదు. అపుడు జటాయువు క్రోధముతో ముందుకు పరుగెత్తుకొని వచ్చి, రావణుని జుట్టు పట్టుకొని అతనిని రథమునుండి క్రిందికి లాగి వైచెను. రావణుడు నేలపైబడెను. సీతాదేవిని ఒక ప్రక్కన కూర్చుండ బెట్టి, గృధ్రరాజు తిరిగి వచ్చి, ముక్కుతో పొడిచి, పొడిచి, రావణుని శరీరమును విశీర్ణమొనర్చెను. దానివలన రావణుడు ఒక గడియ సేపు మూర్ఛితుడాయెను. లజ్జితుడైన రావణుడు క్రుద్ధుడై లేచి, తనకరవాలమున జటాయువుటెక్కలను నరికెను. ఇట్లు అతి సాహసముతో, తనఅత్యద్భుత పరాక్రమముతో రావణుని ఎదుర్కొని, జటాయువు శ్రీరాముని స్మరించుచు నేలకొరిగెను. పిదప సీతాదేవిని రథముపై కూర్చుండ బెట్టుకొని, రావణుడు భయాందోళనలతో సాగిపోయెను. వలలో చిక్కిన లేడివలె సీతాదేవి విలపించుచు ఆకాశ మార్గమున పోవుచుండెను. మార్గమధ్యమున ఒక పర్వతముపై కూర్చొనియున్న వానరులను జూచి, హరినామస్మరణ చేయుచు, తనవస్త్రమును (ఆభరణముల మూటను) క్రిందికి పడవేసెను. రావణుడు సీతాదేవిని తీసికొని పోయి, అశోకవనమున ఉంచెను. (చౌ॥ 1-13)

దో- హారి పరా ఖల బహు బిధి, భయ అరు ప్రీతి దెఖాఇ।
తబ అసోక పాదప తర, రాఖిసి జతన కరాఇ ॥ 29(క) ॥

దుష్టరావణుడు ఆమెను భయపెట్టియు, వివిధములైన ప్రీతివచనములను పలికియు, సఫలుడు కాలేకపోయెను. అపుడు ఆమెను ఒక అశోకవృక్షచ్ఛాయలో రాక్షసస్త్రీల రక్షణలో ఉంచెను. (దో॥ 29.క)

నవాహ్నిక పారాయణము-ఆఱవ విరామము

దో- జెహి బిధి కపట కురంగ సంగ, ధాఇ చలే శ్రీరామ ।
సో ఛబి సీతా రాఖి ఉర, రటతి రహతి హరినామ ॥ 29(ఖ) ॥

మాయామృగము వెంట పరుగెత్తుచున్నప్పటి శ్రీరాముని రూపమును మనసున ధ్యానించుచు సీతాదేవి హరిస్మరణ గావించుచుండెను. (దో॥ 29.ఖ)

సీతాన్వేషణము

చౌ- రఘుపతి అనుజహి ఆవత దేఖీ । బాహిజ చింతా కీన్హి బిసేషీ ॥
జనకసుతా పరిహరిహు అకేలీ । ఆయహు తాత బచన మమ పేలీ ॥ 1 ॥
నిసిచర నికర ఫిరహిఀ బన మాహీఀ । మమ మన సీతా ఆశ్రమ నాహీఀ ॥
గహి పద కమల అనుజ కర జోరీ । కహెఉ నాథ కఛు మోహి న ఖోరీ ॥ 2 ॥
అనుజ సమేత గఏ ప్రభు తహవాఀ । గోదావరి తట ఆశ్రమ జహవాఀ ॥
ఆశ్రమ దేఖి జానకీ హీనా । భఏ బికల జస ప్రాకృత దీనా ॥ 3 ॥
హా గున ఖానీ జానకీ సీతా । రూప సీల బ్రత నేమ పునీతా ॥
లఛిమన సముఝాఏ బహు భాఀతీ । పూఛత చలే లతా తరు పాఀతీ ॥ 4 ॥
హే ఖగ మృగ హే మధుకర శ్రేనీ । తుమ్హ దేఖీ సీతా మృగనైనీ ॥
ఖంజన సుక కపోత మృగ మీనా । మధుప నికర కోకిలా ప్రబీనా ॥ 5 ॥
కుంద కలీ దాడిమ దామినీ । కమల సరద ససి అహిభామినీ ॥
బరున పాస మనోజ ధను హంసా । గజ కేహరి నిజ సునత ప్రసంసా ॥ 6 ॥
శ్రీఫల కనక కదలి హరషాహీఀ । నేకు న సంక సకుచ మన మాహీఀ ॥
సును జానకీ తోహి బిను ఆజూ । హరషే సకల పాఇ జను రాజూ ॥ 7 ॥
కిమి సహి జాత అనఖ తోహి పాహీఀ । ప్రియా బేగి ప్రగటసి కస నాహీఀ ॥
ఏహి బిధి ఖోజత బిలపత స్వామీ । మనహుఀ మహా బిరహీ అతి కామీ ॥ 8 ॥
పూరనకామ రామ సుఖ రాసీ । మనుజచరిత కర అజ అబినాసీ ॥
ఆగేఀ పరా గీధపతి దేఖా । సుమిరత రామ చరన జిన్హ రేఖా ॥ 9 ॥

ఇచ్చట రఘునాథుడు తనతమ్ముడైన లక్ష్మణుడు ఎదురుగా వచ్చుటను జూచి, బాహ్యముగా చింతాక్రాంతుడైనట్లు కన్పించుచు, "సోదరా! జానకిని ఒంటరిగా వదలి, నా ఆజ్ఞను ఉల్లంఘించితివా? వనములలో రాక్షసులు సంచరించుచు ఉందురు. సీత ఆశ్రమములో లేదని నా మనసు చెప్పుచున్నది." అనెను. లక్ష్మణుడు శ్రీరామునకు పాదాభివందనమొనర్చి, చేతులు జోడించి, పలికెను. "ప్రభూ! ఇందు నా దోషమేమియు లేదు" లక్ష్మణునితో గూడి శ్రీరాముడు గోదావరీ తీరమునగల తన ఆశ్రమమునకు జేరెను. జానకి లేని శూన్యమైన ఆశ్రమమును

జూచి, శ్రీరాముడు సామాన్య మానవుని వలె వ్యాకులితుడై, దైన్యముతో దుఃఖితుడాయెను. "ఓ సద్గుణఖనీ! జానకీ! రూపశీలవ్రతనియమములచే పవిత్రమైనదానా! సీతా! నీవు ఎక్కడనుంటివి?" అని విలపింపసాగెను. లక్ష్మణుడు అన్నను అనేకవిధముల ఊరడించెను. అప్పుడు ప్రభువు వృక్షలతాదులనుగూడ అడుగుచు బోయెను. "ఓ పశుపక్షులారా! భ్రమరసమూహములారా! మృగలోచనయైన సీతను మీరెక్కడనైనను చూచితిరా? పిచ్చుకలు, చిలుకలు, పావురములు, జింకలు, చేపలు, తుమ్మెదలగుంపులు, కోయిలలు, మల్లెమొగ్గలు, దానిమ్మఫలములు, మెఱుపుతీగ, కమలము, శరచ్చంద్రుడు, ఆడుత్రాచు, వరుణపాశము, మన్మథునిధనుస్సు, హంస, ఏనుగు, సింహము- ఇవియన్నియు నేడు తమ ప్రశంసలను వినుచుండెను. మారేడు పండ్లు, బంగారము, అరటి స్తంభములుగూడ సంతోషించు చుండెను. వీటి మనస్సులలో కొంచెము గూడ శంకాసంకోచములు లేవు. జానకీ! నీవు ఇచట లేనందువలన ఇవి యన్నియును నేడు రాజ్యమును పొందినంత ప్రసన్నతను సంతరించు కొన్నవి. (నీ అపూర్వరూపసంపదముందు ఇంత వఱకు అవి తమ లోపములనే వినుచుండెను. ఇపుడు నీవు లేనందువలన తమ ప్రశంసలను వినుచున్నవి.) నీవు వీటిస్పర్ధను ఎట్లు సహించుచున్నావు? త్వరగా ఏల ప్రత్యక్షము కావు?" ఈవిధముగా శ్రీరాముడు విలపించుచు, సీతాదేవిని వెదకసాగెను. ఒక మహావిషయాసక్తుడు విరహవేదనతో తనప్రియురాలిని వెదకుచున్నట్లు అతడు కన్పట్టుచుండెను. పూర్ణకాముడు, ఆనంద స్వరూపుడు, జన్మరహితుడు శాశ్వతుడు ఐన శ్రీరాముడు సామాన్య మనుష్యులవలె ప్రవర్తించుచు సంచరించుచుండెను. మార్గమున నేలపై బడియున్న గృధ్ర రాజైన జటాయువును అతడు జూచెను. జటాయువు ధ్వజకులిశాది చిహ్నములుగల భగవంతుని పాదములను స్మరించుచుండెను. (చౌ॥ 1-9)

దో- కర సరోజ సిర పరసేఉ, కృపాసింధు రఘుబీర।
నిరఖి రామ ఛబి ధామ ముఖ, బిగత భఈ సబ పీర ॥ 30 ॥

కృపాసింధువైన శ్రీరఘువీరుడు తనకరకమలములతో జటాయువుతలను ప్రేమతో నిమిరెను. శోభానిధానుడైన శ్రీరామునిముఖమును జూచినంతనే ఆతని (జటాయువు) బాధ మటు మాయమాయెను. (దో॥ 30)

చౌ- తబ కహ గీధ బచన ధరి ధీరా । సునహు రామ భంజన భవ భీరా ॥
నాథ దసానన యహ గతి కీన్హీ । తెహిఁ ఖల జనకసుతా హరి లీన్హీ ॥ 1 ॥
లై దచ్ఛిన దిసి గయఉ గోసాఈఁ । బిలపతి అతి కురరీ కీ నాఈఁ ॥
దరస లాగి ప్రభు రాఖేఉఁ ప్రానా । చలన చహత అబ కృపానిధానా ॥ 2 ॥
రామ కహా తను రాఖహు తాతా । ముఖ ముసుకాఇ కహీ తెహిఁ బాతా ॥
జా కర నామ మరత ముఖ ఆవా । అధమఉ ముకుత హోఇ శ్రుతి గావా ॥ 3 ॥
సో మమ లోచన గోచర ఆగేఁ । రాఖౌఁ దేహ నాథ కెహి ఖాఁగేఁ ॥
జల భరి నయన కహహిఁ రఘురాఈ । తాత కర్మ నిజ తేఁ గతి పాఈ ॥ 4 ॥
పరహిత బస జిన్హ కే మన మాహీఁ । తిన్హ కహుఁ జగ దుర్లభ కఛు నాహీఁ ॥
తను తజి తాత జాహు మమ ధామా । దేఉఁ కాహ తుమ్హ పూరనకామా ॥ 5 ॥

జటాయువు ధైర్యమును దెచ్చుకొని, పలికెను. "జనన మరణ భయమును పాఱద్రోలు స్వామీ! శ్రీరామా! వినుము. దశకంఠుడైన రావణుడు నాకు ఈస్థితిని కల్పించినాడు. ఆదుష్టుడే జానకీ దేవిని అపహరించుకొని పోయినాడు. స్వామీ! వాడు ఆమెను తీసికొని దక్షిణదిశకు పోయెను. సీతాదేవి క్రౌంచపక్షిశాబకమువలె విలపించుచుండెను. ప్రభూ! మీ దర్శనార్థమై ఇంతవఱకు నా ప్రాణములను చిక్కబట్టుకొని యుంటిని. కృపానిధీ! ఇప్పుడు అవి పోవుటకు సిద్ధముగా ఉన్నవి." శ్రీరాముడు పలికెను. "నాయనా! శరీరత్యాగము చేయవలదు." జటాయువు చిఱునవ్వుతో పలికెను. "అవసానదశయందు 'శ్రీరామనామమును' స్మరించువాడు అధముడైనను ముక్తుడగునని వేదములు పలుకుచున్నవి. అట్టి మీరే నా కనుల యెదుట నిలిచి యుండగా నేను ఏ కోరికనుతీర్చుకొనుటకై బ్రతుకవలెను?" అశ్రుపూర్ణనయనములతో శ్రీరాముడు పలికెను. "తండ్రీ! నీవు నీ సత్కర్మల చేతనే సద్గతిని పొందితివి. పరోపకారపారీణులైనవారికి ప్రపంచమున దుర్లభమైనది ఏదియును లేదు. నాయనా! శరీరమును త్యజించి, నీవు నా పరమపదమును చేరుము. నేను నీకు ఏమి ఇయ్యగలను? నీవు స్వయముగా పూర్ణకాముడవు. (చౌ॥ 1-5)

దో- సీతా హరన తాత జని, కహహు పితా సన జాఇ।
జౌఁ మైఁ రామ త కుల సహిత, కహిహి దసానన ఆఇ॥ 31 ॥

నాయనా! సీతాపహరణవృత్తాంతమును నీవు స్వర్గములో నున్న మా తండ్రిగారికి చెప్పవలదు. నేను నిజముగా రాముడనే యైనచో ఆ దశకంఠుడైన రావణుడే స్వయముగా తనకుటుంబముతో గూడ వెళ్లి, ఆయనకావిషయమును తెల్పును. (దో॥ 31)

చౌ- గీధ దేహ తజి ధరి హరి రూపా। భూషన బహు పట పీత అనూపా॥
స్యామ గాత బిసాల భుజ చారీ। అస్తుతి కరత నయన భరి బారీ॥ 1 ॥

జటాయువు తనగృధ్రరూపమును త్యజించి, శ్రీహరిరూపమును ధరించెను. అసమానమైన అనేక-ఆభరణములను, పీతాంబరములనూ దాల్చెను. శ్యామల శరీరము, నాలుగువిశాల భుజములును గలిగి, నేత్రములనుండి ఆనందాశ్రువులు స్రవించు చుండగా ఇట్లు స్తుతించెను. (చౌ॥ 1)

జటాయుకృతశ్రీరామస్తుతి

ఛం-జయ రామ రూప అనూప నిర్గున సగున గున ప్రేరక సహీ।
దససీస బాహు ప్రచండ ఖండన చండ సర మండన మహీ
పాథోద గాత సరోజ ముఖ రాజీవ ఆయత లోచనం।
నిత నౌమి రాము కృపాల బాహు బిసాల భవ భయ మోచనం॥ 1 ॥
బలమప్రమేయమనాదిమజమబ్యక్తమేకమగోచరం।
గోబింద గోపర ద్వంద్వహర బిగ్యానఘన ధరనీధరం॥
జే రామ మంత్ర జపంత సంత అనంత జన మన రంజనం।
నిత నౌమి రామ అకామ ప్రియ కామాది ఖల దల గంజనం॥ 2 ॥

జెహి శ్రుతి నిరంజన బ్రహ్మ బ్యాపక బిరజ అజ కహి గావహీం ।
కరి ధ్యాన గ్యాన బిరాగ జోగ అనేక ముని జెహి పావహీం ॥
సో ప్రగట కరునా కంద సోభా బృంద అగ జగ మోహఈ ॥
మమ హృదయ పంకజ భృంగ అంగ అనంగ బహు ఛబి సోహఈ ॥ 3 ॥
జో అగమ సుగమ సుభావ నిర్మల అసమ సమ సీతల సదా ।
పస్యంతి జం జోగీ జతన కరి కరత మన గో బస సదా ॥
సో రామ రమా నివాస సంతత దాస బస త్రిభువన ధనీ ॥
మమ ఉర బసఉ సో సమన సంసృతి జాసు కీరతి పావనీ ॥ 4 ॥

ఓ రామా! నీకు జయము. నీ రూపము నిరుపమానము. నీవు నిర్గుణుడవు, సగుణుడవు. నిజముగా మాయా ప్రేరకుడవు. పదితలలుగల రావణునిభుజములను ఖండించుటకు తీక్ష్ణములైన బాణములను ధరించినవాడవు. పృథ్వీభూషణా! నీలమేఘశ్యామశరీరా! కమలాస్యా! రాజీవాయతలోచనా! విశాలభుజశోభితా! భవభయముక్తి ప్రదాయకా! కృపానిధీ! రామా! నేను నీకు నిత్యము ప్రణమిల్లుచుందును. అపారబలశాలి, అనాది, అజుడు, అవ్యక్త స్వరూపుడు, అద్వితీయుడు, అగోచరుడు, గోవిందుడు, ఇంద్రియాతీతుడు, హర్షశోకాది ద్వంద్వములను హరించువాడు, విజ్ఞానఘనుడు, ధరణీధరుడు, రామనామమును జపించు సజ్జనులకును, సేవకులకును ఆత్మానందదాయకుడు, నిష్కామప్రియుడు, కామాదిదుష్టవృత్తులను రూపుమాపువాడు ఐన శ్రీరామునకు అనుదినము నమస్కరింతును. నిరంజనుడు, పరబ్రహ్మ, సర్వవ్యాపకుడు, నిర్వికారుడు, జన్మరహితుడు- అని వేదములచే కీర్తింపబడువాడును, ధ్యాన, జ్ఞాన, వైరాగ్య, యోగాదిసాధనల ద్వారా మునులచే పొందబడువాడును, కరుణామయుడును, అందాలరాశియును ఐన శ్రీహరియే స్వయముగా రాముడుగా అవతరించి, చరాచరజగత్తును మోహింప జేయుచున్నాడు. ఆ ప్రభువే నా హృదయకమలమునకు భ్రమరము. ఆయన ప్రత్యంగమునందును మన్మథసౌందర్యము విరాజిల్లుచున్నది. అతడు ఎంతటి వారికిని దుర్లభుడు, భక్తసులభుడు, నిర్మలస్వభావుడు, విషమసమశాంతమూర్తి మనోనిగ్రహముతో ఇంద్రియములను వశపఱచు కొని, దృఢసాధనచేయు యోగులకు దర్శనమిచ్చువాడు, త్రిభువన స్వామి, లక్ష్మీ నివాసుడు ఐన శ్రీరాముడు సర్వదా తనను సేవించువారికి వశమైయుండును. ఆతని పవిత్రకీర్తి సంసారదుఃఖములను నాశమొందించును. అట్టి శ్రీరామచంద్రప్రభువు నా హృదయమున నివసించుచుండుగాక- (ఛం॥ 1-4)

దో- అబిరల భగతి మాగి బర, గీధ గయఉ హరిధామ ।
తెహి కీ క్రియా జథోచిత, నిజ కర కీన్హీ రామ ॥ 32 ॥

అఖండ భక్తిని వరముగా పొంది, గృధ్రరాజు జటాయువు శ్రీ విష్ణుధామ (వైకుంఠ)మును చేరెను. శ్రీరాముడు అతనికి యథోచితముగ ఉత్తరక్రియలను స్వయముగా జరిపెను. (దో॥ 32)

చౌ- కోమల చిత అతి దీనదయాలా । కారన బిను రఘునాథ కృపాలా ॥
గీధ అధమ ఖగ ఆమిష భోగీ । గతి దీన్హీ జో జాచత జోగీ ॥ 1 ॥
సునహు ఉమా తే లోగ అభాగీ । హరి తజి హోహిఁ బిషయ అనురాగీ ॥
పుని సీతహి ఖోజత ద్వౌ భాఈ । చలే బిలోకత బన బహుతాఈ ॥ 2 ॥
సంకుల లతా బిటప ఘన కానన । బహు ఖగ మృగ తహఁ గజ పంచానన ॥
ఆవత పంథ కబంధ నిపాతా । తెహిఁ సబ కహీ సాప కై బాతా ॥ 3 ॥
దురబాసా మోహి దీన్హీ సాపా । ప్రభు పద పేఖి మిటా సో పాపా ॥
సును గంధర్బ కహఉఁ మైఁ తోహీ । మోహి న సోహాఇ బ్రహ్మకుల ద్రోహీ ॥ 4 ॥

శ్రీరామచంద్ర ప్రభువు అత్యంతకోమలహృదయుడు, దీనదయాళువు, అవ్యాజకృపాళువు. మాంసాహారియు, పక్షులలో అధముడును ఐన గృధ్రమునకును యోగులు సర్వదా ఆసించు దుర్లభమగుపరమపదమును ప్రసాదించెను. (శంకరుడు పలుకుచున్నాడు) పార్వతీ! వినుము. శ్రీహరిని స్మరింపక నిరంతరము విషయభోగములను కాంక్షించుజనులు నిజముగా దురదృష్టవంతులు. పిమ్మట సోదరులిద్దఱును సీతాదేవిని వెదకుచు ముందుకు సాగిరి. వారు దట్టమైన ఆ అడవిలో సీతను అన్వేషించుచు పోవుచుండిరి. ఆ ప్రదేశము లతలతో, వృక్షములతోగూడిన ఘనారణ్యము. అందు అనేకములైన పక్షులు, మృగములు, ఏనుగులు, సింహములు సంచరించుచుండెను. మార్గమధ్యమున శ్రీరాముడు కబంధుడను రాక్షసుని సంహరించెను. అతడు తన శాపవృత్తాంతమును రామునకు వినిపించెను. "దుర్వాసుడు నన్ను శపించెను. ఇప్పుడు మీ చరణములను దర్శించుటచే ఆ శాపమునుండి నాకు విముక్తి లభించినది"- శ్రీరాముడు ఇట్లు పలికెను. ఓ గంధర్వా! నేను వచించుమాటలను ఆలకింపుము. బ్రాహ్మణులకు శత్రువులైన వారిని నేను సహింపను. (చౌ॥ 1-4)

దో- మన క్రమ బచన కపట తజి, జో కర భూసుర సేవ ।
మోహి సమేత బిరంచి సివ, బస తాకేఁ సబ దేవ ॥ 33 ॥

త్రికరణ శుద్ధిగా భూసురోత్తములను సేవించు వారికి నేనే గాదు బ్రహ్మ, శివుడు మొదలగు దేవతలు అందఱును వశులయ్యెదరు. (దో॥ 33)

చౌ- సాపత తాడత పరుష కహంతా । బిప్ర పూజ్య అస గావహిఁ సంతా ॥
పూజిఅ బిప్ర సీల గున హీనా । సూద్ర న గున గన గ్యాన ప్రబీనా ॥ 1 ॥
కహి నిజ ధర్మ తాహి సముఝావా । నిజ పద ప్రీతి దేఖి మన భావా ॥
రఘుపతి చరన కమల సిరు నాఈ । గయఉ గగన ఆపని గతి పాఈ ॥ 2 ॥

కనుక 'శాపమిచ్చినను, దండించినను, కఠోరవచనములు పలికినను బ్రాహ్మణుడు పూజ్యుడే' అని సజ్జనులు పలికెదరు. శీలము, గుణము లేకున్నను బ్రాహ్మణుడు పూజనీయుడే. కాని గుణగణములున్నను, జ్ఞానియైనను శూద్రుడు పూజార్హుడు కాడు" శ్రీరామచంద్ర ప్రభువు కబంధునకు భక్తి మార్గమును ఉపదేశించెను. తన చరణములపై అతనికి గల భక్తికి సంతసించెను. పిమ్మట ఆ గంధర్వుడు శ్రీరామచరణములకు శిరసా నమస్కరించి, ఆకాశమార్గమున వెళ్లి పోయెను. (చౌ 1-2)

శ్రీరామునకు శబరి ఆతిథ్యము

తాహి దేఇ గతి రామ ఉదారా । సబరీ కేఀ ఆశ్రమ పగు ధారా ॥
సబరీ దేఖి రామ గృహఀ ఆఏ । ముని కే బచన సముఝి జియఀ భాఏ ॥ 3 ॥
సరసిజ లోచన బాహు బిసాలా । జటా ముకుట సిర ఉర బనమాలా ॥
స్యామ గౌర సుందర దోఉ భాఈ । సబరీ పరీ చరన లపటాఈ ॥ 4 ॥
ప్రేమ మగన ముఖ బచన న ఆవా । పుని పుని పద సరోజ సిర నావా ॥
సాదర జల లై చరన పఖారే । పుని సుందర ఆసన బైఠారే ॥ 5 ॥

ఉదారగుణములుగల శ్రీరాముడు అతనికి ముక్తిని ప్రసాదించి, శబరి ఆశ్రమమున ప్రవేశించెను. తన కడకు విచ్చేసిన శ్రీరాముని జూచిన శబరికి మతంగముని పలుకులు జ్ఞప్తికి వచ్చి, సంతోషపడెను. కమలములవంటి కన్నులు, ఆజానుబాహువులు, తలలపై జటాజూటములు, వక్షఃస్థలములపై వనమాలలు కలిగియున్న శ్యామ గౌరవర్ణ శోభితులైన ఆ సోదరులిద్దఱిని జూచి, శబరి వారిచరణములపై వ్రాలెను. ప్రభువుపై గల భక్తి పారవశ్యమున ఆమెకు నోట మాట రాలేదు. పదే పదే వారి పాదపద్మములకు నమస్కరించి, పవిత్రజలములతో వారిపాదములను గడిగి, వారిని సుఖాసీనులను గావించెను. (చౌ॥ 3-5)

దో- కంద మూల ఫల సురస అతి, దిఏ రామ కహుఀ ఆని ।
ప్రేమ సహిత ప్రభు ఖాఏ, బారంబార బఖాని ॥ 34 ॥

శబరి చక్కగా పక్వములైన ఫలములను, కందమూలములను శ్రీరామునకు కొసరి కొసరి సమర్పించెను. ప్రభువు వాటిని మెచ్చుకొనుచు తృప్తిగా ఆరగించెను. (దో॥ 34)

చౌ- పాని జోరి ఆగేఀ భఇ ఠాఢీ । ప్రభుహి బిలోకి ప్రీతి అతి బాఢీ ॥
కేహి బిధి అస్తుతి కరౌఀ తుమ్హారీ । అధమ జాతి మైఀ జడమతి భారీ ॥ 1 ॥
అధమ తే అధమ అధమ అతి నారీ । తిన్హ మహఀ మైఀ మతిమంద అఘారీ ॥
కహ రఘుపతి సును భామిని బాతా । మానఉఀ ఏక భగతి కర నాతా ॥ 2 ॥
జాతి పాఀతి కుల ధర్మ బడాఈ । ధన బల పరిజన గున చతురాఈ ॥
భగతి హీన నర సోహఇ కైసా । బిను జల బారిద దేఖిఅ జైసా ॥ 3 ॥
నవధా భగతి కహఉఀ తోహి పాహీఀ । సావధాన సును ధరు మన మాహీఀ ॥
ప్రథమ భగతి సంతన్హ కర సంగా । దూసరి రతి మమ కథా ప్రసంగా ॥ 4 ॥

తదనంతరము ఆమె చేతులు జోడించి, ప్రభువునెదుట నిలబడెను. ప్రభువును చూచుచున్న కొలదియు ఆమెలో భక్తి పొంగిపొరలుచుండెను. ఆమె పలికెను. “ప్రభూ! నేనేవిధముగా మిమ్ము స్తుతింపవలెను? ఓపాపవిమోచన! నేను నిమ్నజాతిస్త్రీని. మందబుద్ధిని, అధమురాలను, అందునా అతి నికృష్టురాలను, నేను జడమతిని.” శ్రీరాముడు పలికెను.

“భక్తురాలా! నా మాటలను వినుము. నేను కేవలము భక్తితత్పరత్వమునే గౌరవించెదను. జాతి, కులము, ధనము, బంధుత్వము, గౌరవము, గుణము, బుద్ధికౌశలము మొదలగునవి ఎన్నియున్నను భక్తిలేనివ్యక్తి నీరులేని మేఘముతో సమానము. కనుక అట్టి వారు నాప్రేమకు పాత్రులు కారు. ఇప్పుడు నేను నీకు నవవిధ భక్తులను గూర్చి తెల్పెదను. సావధానముగా విని, వానిని మనస్సున మననము చేయుము. మొదటిది సజ్జనసాంగత్యము. రెండవది. నా కథలయందనురక్తి. (చౌ॥ 1-4)

దో- గురపద పంకజ సేవా, తీసరి భగతి అమాన ।
చౌథి భగతి మమ గునగన, కరఇ కపట తజి గాన ॥ 35 ॥

అభిమానమును వదలి, గురుచరణములను సేవించుట మూడవది. మనస్ఫూర్తిగా నాగుణములను గానము చేయుట నాల్గవది. (దో॥ 35)

చౌ- మంత్ర జాప మమ ధృఢ బిస్వాసా । పంచమ భజన సొ బేద ప్రకాసా ॥
ఛఠ దమ సీల బిరతి బహు కరమా । నిరత నిరంతర సజ్జన ధరమా ॥ 1 ॥
సాతవఁ సమ మొహి మయ జగ దేఖా । మోతేఁ సంత అధిక కరి లేఖా ॥
ఆఠవఁ జథాలాభ సంతోషా । సపనెహుఁ నహిఁ దేఖఇ పరదోషా ॥ 2 ॥
నవమ సరల సబ సన ఛలహీనా । మమ భరోస హియఁ హరష న దీనా ॥
నవ మహుఁ ఏకఉ జిన్హ కేఁ హోఈ । నారి పురుష సచరాచర కోఈ ॥ 3 ॥
సొఇ అతిసయ ప్రియ భామిని మోరేఁ । సకల ప్రకార భగతి దృఢ తోరేఁ ॥
జోగి బృంద దురలభ గతి జోఈ । తో కహుఁ ఆజు సులభ భఇ సోఈ ॥ 4 ॥
మమ దరసన ఫల పరమ అనూపా । జీవ పావ నిజ సహజ సరూపా ॥
జనకసుతా కఇ సుధి భామినీ । జానహి కహు కరిబరగామినీ ॥ 5 ॥
పంపా సరహి జాహు రఘురాఈ । తహఁ హోఇహి సుగ్రీవ మితాఈ ॥
సో సబ కహిహి దేవ రఘుబీరా । జానతహూఁ పూఛహు మతిధీరా ॥ 6 ॥
బార బార ప్రభు పద సిరు నాఈ । ప్రేమ సహిత సబ కథా సునాఈ ॥ 7 ॥

రామనామమును జపించుచు నాపై దృఢ విశ్వాసము నుంచుట ఐదవ విధమైన భక్తి. ఇది వేద ప్రసిద్ధము. ఇంద్రియనిగ్రహము, శీలము, లౌకిక కర్మలయందు విరక్తి, నిరంతరము సజ్జన యోగ్యమైన కార్యాచరణమునందు తత్పరత ఆఱవ విధమైన భక్తి. జగత్తును రామమయముగా సమానభావముతో చూచుచు సజ్జనులను (భాగవతోత్తములను) నాకంటెను అధికులుగా పరిగణించుట ఏడవ విధమైన భక్తి. ప్రాప్తించిన దానితో సంతృప్తిని జెందుచు, స్వప్నమునగూడ ఇతరులదోషములనుగూర్చి తలంపకుండుట అష్టమరీతి భక్తి. అందఱితో సరళముగా నిష్కపటముగా వ్యవహరించుచు హృదయమున నాపై విశ్వాసముంచి, హర్షవిషాదములను దఱిజేరనీయకుండుట నవమరీతిభక్తి. ఈ తొమ్మిదింటిలో ఏ ఒక్క భక్తి మార్గమును అనుసరించిననుచాలును. అట్టివారు. జడమైనను, చేతనమైనను, స్త్రీయైనను, పురుషుడైనను, నా కత్యంత ప్రీతి పాత్రులు. మఱి నీలో మాత్రము ఈ నవవిధభక్తులు

సంపూర్ణముగా గలవు. కావున యోగులకును దుర్లభమైనగతి నీకు అవలీలగా సిద్ధించినది.(1) నాదర్శనఫలము నిరుపమానమైనది. దానివలన జీవుడు స్వస్వరూపమును (కైవల్యమును) పొందును. ఓ తల్లీ! గజగామినివైన సీతా సమాచారమును ఎఱిగియున్నచో తెల్పుము. శబరి పల్కెను. "ఓ రఘునాథా! మీరు పంపాసరోవరమునకు పొండు. అక్కడ సుగ్రీవునితో చెలిమి యేర్పడును. అతడు మీకు సమాచారమునంతయును తెలుపగలడు. మీరు సర్వజ్ఞులయ్యును నన్నడుగు చున్నారు." ఇట్లు పలికి, ఆమె పదే పదే ప్రభు చరణములకు ప్రణమిల్లి, మతంగ మహర్షి తనకు తెల్పిన విషయమును, తాను ప్రభువు కొఱకు ఎదురుచూచిన విధమును ఆయనకు ప్రేమ పూర్వకముగా విన్పించెను.(చౌ॥ 1-7)

ఛం-కహి కథా సకల బిలోకి హరి ముఖ హృదయఁ పద పంకజ ధరే ॥
తజి జోగ పావక దేహ హరిపద లీన భఇ జహఁ నహిఁ ఫిరే ॥
నర బిబిధ కర్మ అధర్మ బహు మత సోకప్రద సబ త్యాగహూ ॥
బిస్వాస కరి కహ దాస తులసీ రామ పద అనురాగహూ ॥

కథనంతయును దెల్పిన పిదప శబరి భగవంతుని దర్శించుచు ఆయనచరణకమలములను తనహృదయమున నిల్పుకొని, యోగాగ్నిలో తనతనువును త్యజించి, జీవులు మఱల తిరిగిరానట్టి హరిపదమున లీనమాయెను. తులసీదాసు పలుకుచున్నాడు. "మానవులారా! అనేకవిధములైన కర్మలను, అధర్మములను, మతములను త్యజింపుడు"ఇవి యన్నియును శోకప్రదములే. భక్తివిశ్వాసములతో శ్రీరామునిపదములపై అనురాగమును నిల్పుడు. (ఛం)

దో- జాతి హీన అఘ జన్మ మహి, ముక్త కీన్హి అసి నారి ।
మహామంద మన సుఖ చహసి, ఐసే ప్రభుహి బిసారి ॥ 36 ॥

నిమ్నజాతికి (శబర జాతికి) చెందిన శబరికే భక్తకల్పతరువైన ఆ ప్రభువు దయతో ముక్తిని ప్రసాదించెను. అట్టి స్వామిని మఱచి, ఓ మూర్ఖ మనసా! తుచ్ఛ సుఖములను ఏల ఆసించెదవు? (దో॥ 36)

శ్రీరాముని విరహము

చౌ- చలే రామ త్యాగా బన సోఊ । అతులిత బల నర కేహరి దోఊ ॥
బిరహీ ఇవ ప్రభు కరత బిషాదా। కహత కథా అనేక సంబాదా ॥ 1 ॥
లఛిమన దేఖు బిపిన కఇ సోభా । దేఖత కెహి కర మన నహిఁ ఛోభా ॥
నారి సహిత సబ ఖగ మృగ బృందా । మానహుఁ మోరి కరత హహిఁ నిందా ॥ 2 ॥

---

1. ఎంతనినే వర్ణింతును శబరి భాగ్యము. ॥ఎంతని॥
దాంతులు వరకాంతలు జగమంతయునిండియుండగ ॥ఎంతని॥
కనులార సేవించి, కమ్మని ఫలములనొసగి,
తనువు పులకరించి, పాదయుగమునకు మ్రొక్కి,
ఇనకుల పతి సముఖంబున పునరావృత్తి రహిత పద
మును బొందిన త్యాగరాజనుతురాలి పుణ్యంబును ॥ఎంతని॥ (త్యాగరాజ)

హమహి దేఖి మృగ నికర పరాహీం । మృగీం కహహిం తుమ్హ కహం భయ నాహీం ॥
తుమ్హ ఆనంద కరహు మృగ జాఏ । కంచన మృగ ఖోజన ఏ ఆఏ ॥ 3 ॥
సంగ లాఇ కరినీం కరి లేహీం । మానహుం మోహి సిఖావను దేహీం ॥
సాస్త్ర సుచింతిత పుని పుని దేఖిఅ । భూప సుసేవిత బస నహిం లేఖిఅ ॥ 4 ॥
రాఖిఅ నారి జదపి ఉర మాహీం । జుబతీ సాస్త్ర నృపతి బస నాహీం ॥
దేఖహు తాత బసంత సుహావా । ప్రియా హీన మోహి భయ ఉపజావా ॥ 5 ॥

శ్రీరామచంద్రుడు ఆ వనమునుండి ముందుకు సాగెను. సోదరులిద్దఱును అమితబల పరాక్రమములు గలవారు, పురుషసింహులు. ప్రభువు విరహాకులమనస్కుడైనవానివలె విరహపూరితములైన కరుణరసప్లావిత గాథలను లక్ష్మణునకు అనేకము చెప్పెను. "లక్ష్మణా! వనశోభను చూడుము. దీనిని చూచినచో ఎవనిమనస్సు క్షోభింపదు. పశుపక్షి సమూహములన్నియును వాటివాటి ఆడుజాతులతో గలిసి నన్ను గేలిసేయు చున్నట్లున్నవి. మనలను గాంచి, దుప్పులు పరుగెత్తుచుండగా చూచి, లేళ్లు వాటితో చెప్పుచున్నవి. 'మీరు భయపడకుడు. సాధారణ జింక జాతికి చెందిన వారు గావున మీరు సంతోషముగా ఉండవచ్చును. వీరు బంగారు జింకలను వెదకుటకు వచ్చినారు. (కనుక బంగారు జింకలు భయపడవలయును గాని మీరుగాదు) మగ ఏనుగులు ఆడు ఏనుగులతో పాటు పోవుచు (స్త్రీని ఎప్పుడైనను ఒంటరిగా విడిచివెళ్లరాదని) నాకు ఉపదేశమును ఇచ్చుచున్నట్లున్నవి. శాస్త్రములను ఎంతగా కష్టపడి నేర్చినను వాటిని నిరంతరము అధ్యయనము చేయుచు ఉండనిచో అవి మనలో మిగులవు. అంకిత భావముతో రాజును ఎంతగా మెలకువకలిగి సేవించుచున్నను, పూర్తిగా ఆయనను విశ్వసించుటకు వీలులేదు. అట్లే స్త్రీని గూడ మిక్కిలి గాఢముగా ప్రేమతో హృదయమున దాచుకొన్నప్పటికిని ఆమెను భద్రముగా రక్షించుకొనుచుండవలెను. లేనిచో ఆమె దూరమగును. నాయనా! ఈ మనోజ్ఞమైన వసంతవనశోభను చూడుము. ప్రియురాలి తోడులేని నాకు ఇది భయంకరముగా కన్పట్టుచున్నది. (చౌ॥ 1-5)

దో- బిరహ బికల బలహీన మోహి, జానేసి నిపట అకేల ।
సహిత బిపిన మధుకర ఖగ, మదన కీన్హ బగమేల ॥ 37(క) ॥
దేఖి గయఉ భ్రాతా సహిత, తాసు దూత సుని బాత ।
డేరా కీన్హేఉ మనహుం తబ, కటకు హటకి మనజాత ॥ 37(ఖ) ॥

ప్రియురాలి విరహములో వ్యాకులుడను, దుర్బలుడను, ఒంటరివాడను ఐన నన్ను చూచి, మన్మథుడు వనమును, పక్షులను, భ్రమరములను, తీసికొని వచ్చి, నాపై దండెత్తుచున్నాడు. కాని నేను సోదరునితోగూడియున్నట్లు అతనిదూత తెల్పినమాటలను విని, మన్మథుడు సర్వసన్నద్ధమైన తనసేనను నిలిపి, గుడారములు వేసినాడు. (దో॥ 37. క,ఖ)

చౌ- బిటప బిసాల లతా అరుఝానీ । బిబిధ బితాన దిఏ జను తానీ ॥
కదలి తాల బర ధుజా పతాకా । దేఖి న మోహ ధీర మన జాకా ॥ 1 ॥
బిబిధ భాంతి ఫూలే తరు నానా । జను బానైత బనే బహు బానా ॥
కహుం కహుం సుందర బిటప సుహాఏ । జను భట బిలగ బిలగ హోఇ ఛాఏ ॥ 2 ॥

కూజత పిక మానహుఀ గజ మాతే । ఢేక మహోఖ ఊఀట బిసరాతే ॥
మోర చకోర కీర బర బాజీ । పారావత మరాల సబ తాజీ ॥ 3 ॥
తీతిర లావక పదచర జూథా । బరని న జాఇ మనోజ బరూథా ॥
రథ గిరి సిలా దుందుభీఀ ఝరనా । చాతక బందీ గున గన బరనా ॥ 4 ॥
మధుకర ముఖర భేరి సహనాఈ । త్రిబిధ బయారి బసీఠీఀ ఆఈ ॥
చతురంగినీ సేన సంగ లీన్హేఀ । బిచరత సబహి చునౌతీ దీన్హే ॥ 5 ॥
లఛిమన దేఖత కామ అనీకా । రహహిఀ ధీర తిన్హ కై జగ లీకా ॥
ఏహి కేఀ ఏక పరమ బల నారీ । తెహి తేఀ ఉబర సుభట సోఇ భారీ ॥ 6 ॥

విశాల వృక్షములకు అల్లుకొనినతీగలు అతడు పఱచిన వితానములవలె నున్నవి. అరటి, త్రాటి చెట్లు సుందరధ్వజపతాకములవలె ఒప్పుచున్నవి. వీటిని జూచి, ధీరగంభీర మనస్సు గలవాడు మాత్రమే మోహితుడుగాడు. వివిధవృక్షములు నానావిధఫలపుష్పములతో శోభిల్లుచున్నవి. అవి వేర్వేఱు వస్త్రములను ధరించి, పెక్కు వరుసలలో నిల్చిన ధనుర్ధారులవలె ఉన్నవి. అక్కడక్కడ దూరదూరముగా ఉన్న సుందరవృక్షములు సైన్యమునకు దూరముగా వేర్వేఱుగా గుడారములు వేసికొనిన యోధులవలె ఉన్నవి. కోయిలలకూజితములు ఏనుగులఘీంకారములువలె వినబడుచున్నవి. కొంగలు, అడవి కాకులు, ఒంటెలు, కంచరగాడిదలవలెనున్నవి. నెమళ్లు, చకోరములు, పావురములు, చిలుకలు, హంసలు- ఇవియన్నియును అతనికి శ్రేష్ఠమైన వాహనములు, గుఱ్ఱములు. ఇసుకటిట్టిభములు, పూరేడుపక్షులు అతనిపదాతిదళములు. వాస్తవముగా మన్మథునిసైన్యమును వర్ణింపజాలము. పర్వతశిలలే రథములు. సెలయేఱులే నగారాలు. గోరువంకలు అతనిగుణములను గానముచేయు భట్రాజులు. భ్రమరముల గీతములు ఈ సైన్యము యొక్క భేరీలు, మేళములు. శీతలమందసుగంధిలపవనము ఆతని దూతగా వచ్చుచున్నది. ఇట్టి చతురంగబలములతో మదనుడు అందఱిని యుద్ధమునకు ఆహ్వానించుచున్నాడు. లక్ష్మణా! మన్మథుని ఈ చతురంగబలమును చూచియు, స్థిరచిత్తుడైయుండెడి వానిప్రతిష్ఠ విశ్వములో ఇనుమడించును. ఈ మదనునకు స్త్రీయే ఒక ప్రబలశక్తి. దానిని అధిగమించినవాడే మహాయోధుడు. (చౌ॥ 1-6)

దో- తాత తీని అతి ప్రబల ఖల, కామ క్రోధ అరు లోభ ।
ముని బిగ్యాన ధామ మన, కరహిఀ నిమిష మహుఀ ఛోభ ॥ 38(క) ॥
లోభ కెఀ ఇచ్ఛా దంభ బల, కామ కెఀ కేవల నారి ।
క్రోధ కెఀ పరుష బచన బల, మునిబర కహహిఀ బిచారి ॥ 38(ఖ) ॥

సోదరా! కామ క్రోధ లోభములు మూడును ప్రబలములైన దుష్టశక్తులు. ఇవి విజ్ఞాననిధులైన మునులనుగూడ క్షణమాత్రమున క్షోభింపజేయును. పేరాశలు, దంభము లోభమును ప్రబలమొనర్చునవి. కామమునకు మౌలిక బలము స్త్రీ. క్రోధమునకు బలము కఠోర వచనములు. ఈ విధముగా మునీశ్వరులు నిగ్గుదేల్చి చెప్పినారు. (దో॥ 38. క,ఖ)

చౌ- గునాతీత సచరాచర స్వామీ । రామ ఉమా సబ అంతరజామీ ॥
కామిన్హ కై దీనతా దెఖాఈ । ధీరన్హ కేఁ మన బిరతి దృఢాఈ ॥ 1 ॥
క్రోధ మనోజ లోభ మద మాయా । ఛూటహిఁ సకల రామ కీఁ దాయా ॥
సో నర ఇంద్రజాల నహిఁ భూలా । జా పర హోఇ సొ నట అనుకూలా ॥ 2 ॥
ఉమా కహఉఁ మైఁ అనుభవ అపనా । సత హరి భజను జగత సబ సపనా ॥
పుని ప్రభు గఏ సరోబర తీరా । పంపా నామ సుభగ గంభీరా ॥ 3 ॥
సంత హృదయ జస నిర్మల బారీ । బాంధే ఘాట మనోహర చారీ ॥
జహఁ తహఁ పిఅహిఁ బిబిధ మృగ నీరా । జను ఉదార గృహ జాచక భీరా ॥ 4 ॥

శివుడు పల్కుచున్నాడు. "ఓ ఉమా! శ్రీరామచంద్రుడు త్రిగుణాతీతుడు. ఈచరాచర జగత్తునకు స్వామి, సర్వాంతర్యామి. అతడు పైవిధముగా పల్కుచు కాముకులదైన్యస్థితిని వివరించెను. స్థిరచిత్తులమనస్సులలో వైరాగ్యమును దృఢతరము చేసెను. కామ, క్రోధ, లోభ, మద, మాయలు శ్రీరామునికృపగలిగిన వానినిదరిజేరవు. ఆ లీలాపురుషోత్తముడైన రామునిచే అనుగ్రహింపబడిన మనుజుడు మాయకు లోనుగాడు. ఉమా! నీకు నాఅనుభవమును చెప్పుచున్నాను. హరిభజనయే ఏకైకసత్యము. జగత్తు స్వప్నమువలె అసత్యము"- పిమ్మట శ్రీరామచంద్రప్రభువు సుందరమైన, లోతైన పంపాసరోవరతీరమును జేరెను. దాని జలములు సజ్జనుల మనస్సులవలె నిర్మలములు. నలుదెసల కట్టబడిన మెట్లు మిక్కిలి మనోజ్ఞములు. వివిధ జాతులకు చెందిన జంతువులు అందు నీరు త్రాగుచుండెను. అవి ఔదార్యముగల దాతఇంటి ముందుచేరిన అర్థులసమూహమువలెనుండెను. (చౌ॥ 1-4)

దో- పురఇని సఘన ఓట జల, బేగి న పాఇఅ మర్మ ।
మాయాఛన్న న దేఖిఐ, జైసేఁ నిర్గున బ్రహ్మ ॥ 39(క) ॥
సుఖీ మీన సబ ఏకరస, అతి అగాధ జల మాహిఁ ।
జథా ధర్మసీలన్హ కే, దిన సుఖ సంజుత జాహిఁ ॥ 39(ఖ) ॥

మాయచే కప్పబడిన జీవునకు నిర్గుణపరబ్రహ్మ కనబడనట్లు తామరాకులు విస్తరించి యుండుటవలన ఆ సరోవరమునందలి నీరు వెంటనే కనబడకుండెను. ధర్మమును ఆచరించు పురుషుడు సర్వదా సుఖముగా నుండునట్లు అచటి లోతైన జలములలో చేపలు నిరంతరము హాయిగా నుండెను. (దో॥ 39. క,ఖ)

చౌ- బికసే సరసిజ నానా రంగా । మధుర ముఖర గుంజత బహు భృంగా ॥
బోలత జలకుక్కుట కలహంసా । ప్రభు బిలోకి జను కరత ప్రసంసా ॥ 1 ॥
చక్రబాక బక ఖగ సముదాఈ । దేఖత బనఇ బరని నహిఁ జాఈ ॥
సుందర ఖగ గన గిరా సుహాఈ । జాత పథిక జను లేత బొలాఈ ॥ 2 ॥
తాల సమీప మునిన్హ గృహ ఛాఏ । చహు దిసి కానన బిటప సుహాఏ ॥
చంపక బకుల కదంబ తమాలా । పాటల పనస పరాస రసాలా ॥ 3 ॥

నవ పల్లవ కుసుమిత తరు నానా । చంచరీక పటలీ కర గానా ॥
సీతల మంద సుగంధ సుభాఊ । సంతత బహఇ మనోహర బాఊ ॥ 4 ॥
కుహూ కుహూ కోకిల ధుని కరహీం । సుని రవ సరస ధ్యాన ముని టరహీం ॥ 5 ॥

అందనేకవర్ణములుగల కమలములు వికసించి యుండెను. తుమ్మెదలగుంపులు మధుర ఝుంకారములను జేయుచుండెను. జల పక్షులు, హంసలు ప్రభువును కొనియాడుచున్నవా యనునట్లు మధురధ్వనులను కావించుచుండెను. అసంఖ్యాకములైన అచటి చక్రవాకములను, బకములను, ఇతరపక్షులను చూడవలెనేగాని వర్ణింప తరము గాదు. ఆ పక్షులకిలకిలారావములు బాటసారులను ఆహ్వానించుచున్నట్లు ఉండెను. ఆ పంపాసరోవరసమీపమున మునీశ్వరుల ఆశ్రమములు విస్తరించియుండెను. ఆ సరస్సునకు నలువైపుల వనవృక్షములు విలసిల్లుచుండెను. చంపక, వకుళ, కదంబ, తమాల, పాటల, పనస, పలాశ, మామిడి మొదలగు వివిధ వృక్షములు క్రొత్త ఆకులతో, పూవులతో శోభిల్లుచుండెను. వాటిపై తుమ్మెదల గుంపులు ఝుంకారములు సేయుచుండెను. సహజములైన చల్లని పిల్లవాయువులు సువాసనలను వెదజల్లుచు వీచుచుండెను. కోయిలలు 'కుహూ కుహూ' రావములను వినిపించుచుండెను. వాటి మధురారావములు మునీశ్వరుల ధ్యానములనుగూడ భంగపఱచుచుండెను. (చౌ॥ 1-5)

దో- ఫల భారన నమి బిటప సబ, రహే భూమి నిఅరాఇ ।
పర ఉపకారీ పురుష జిమి, నవహిం సుసంపతి పాఇ ॥ 40 ॥

పరోపకారియైన పురుషుడు సంపదలను కల్గియుండియు వినమ్రుడై వంగియుండునట్లు అచటి వృక్షములన్నియు ఫలభారములచే నేలను తాకుచుండెను. (దో॥ 40)

నారదునకు శ్రీరాముని ఉపదేశము

చౌ- దేఖి రామ అతి రుచిర తలావా । మజ్జను కీన్హ పరమ సుఖ పావా ॥
దేఖీ సుందర తరుబర ఛాయా । బైఠే అనుజ సహిత రఘురాయా ॥ 1 ॥
తహఁ పుని సకల దేవ ముని ఆఏ । అస్తుతి కరి నిజ ధామ సిధాఏ ॥
బైఠే పరమ ప్రసన్న కృపాలా । కహత అనుజ సన కథా రసాలా ॥ 2 ॥
బిరహవంత భగవంతహి దేఖీ । నారద మన భా సోచ బిసేషీ ॥
మోర సాప కరి అంగీకారా । సహత రామ నానా దుఖ భారా ॥ 3 ॥
ఐసే ప్రభుహి బిలోకఉఁ జాఈ । పుని న బనిహి అస అవసరు ఆఈ ॥
యహ బిచారి నారద కర బీనా । గఏ జహాఁ ప్రభు సుఖ ఆసీనా ॥ 4 ॥
గావత రామచరిత మృదు బానీ । ప్రేమ సహిత బహు భాఁతి బఖానీ ॥
కరత దండవత లిఏ ఉఠాఈ । రాఖే బహుత బార ఉర లాఈ ॥ 5 ॥
స్వాగత పూఁఛి నికట బైఠారే । లఛిమన సాదర చరన పఖారే ॥ 6 ॥

అత్యంత సుందరమైన ఆ సరోవరమును జూచి, శ్రీరాముడు అందు స్నానమాడి సేదదీరెను. పిమ్మట ఒక చక్కని వృక్షచ్ఛాయయందు లక్ష్మణునితోగూడి విశ్రమించెను. అచ్చటికి దేవతలు మునీశ్వరులు వచ్చి, ప్రభువును స్తుతించి, తమతమ స్థానములకు చేరుకొనిరి. దయాళువైన శ్రీరాముడు ప్రసన్నచిత్తుడై కూర్చొని, లక్ష్మణునకు రసవత్తరగాథలను వినిపింపసాగెను. భగవంతుడైన శ్రీరామచంద్రుడు విరహవ్యాకులుడగుట చూచి, నారద మహర్షి మిగుల వగచెను. "నా శాపమును స్వీకరించుటవలన గదా శ్రీరాముడు పెక్కు కష్టములను సహింపవలసివచ్చినది! నేను ఇట్టి భక్తవత్సలుని దర్శించుకొనవలెను. మఱల నాకు ఈ అవకాశము రాక పోవచ్చును.'' అని ఆలోచించి, 'మహతి'ని చేతబూని, నారదుడు శ్రీరామునికడకు వచ్చెను. అనేక రీతుల మధుర స్వరముతో ప్రేమానురాగములతో శ్రీరామలీలలను వర్ణించుచు గానము చేసెను. దండ ప్రణామములను ఆచరించిన నారదుని లేవనెత్తి, శ్రీరాముడు అతనినిహృదయమునకు హత్తుకొనెను. కుశల ప్రశ్నలు ముగిసిన పిదప ప్రభువు అతనిని తనయొద్ద కూర్చుండ బెట్టుకొనెను. లక్ష్మణుడు సాదరముగా అతని పాదములను కడిగెను. (చౌ॥ 1-6)

దో- నానా బిధి బినతీ కరి, ప్రభు ప్రసన్న జియఁ జాని ।
నారద బోలే బచన తబ, జోరి సరోరుహ పాని ॥ 41 ॥

ప్రభువు ప్రసన్నచిత్తుడని గ్రహించి నారదుడు అనేకవిధముల విజ్ఞప్తిచేయుచు, అంజలిఘటించి యిట్లు పలికెను. (దో॥ 41)

చౌ- సునహు ఉదార సహజ రఘునాయక । సుందర అగమ సుగమ బర దాయక ॥
దేహు ఏక బర మాగఉఁ స్వామీ । జద్యపి జానత అంతరజామీ ॥ 1 ॥
జానహు ముని తుమ్హ మోర సుభాఊ । జన సన కబహుఁ కి కరఉఁ దురాఊ ॥
కవన బస్తు అసి ప్రియ మోహి లాగీ । జో మునిబర న సకహు తుమ్హ మాగీ ॥ 2 ॥
జన కహుఁ కఛు అదేయ నహిఁ మోరేఁ । అస బిస్వాస తజహు జని భోరేఁ ॥
తబ నారద బోలే హరషాఈ । అస బర మాగఉఁ కరఉఁ ఢిఠాఈ ॥ 3 ॥
జద్యపి ప్రభు కే నామ అనేకా । శ్రుతి కహ అధిక ఏక తేఁ ఏకా ॥
రామ సకల నామన్హ తే అధికా । హోఉ నాథ అఘ ఖగ గన బధికా ॥ 4 ॥

"పరమోదారుడవైన రఘునాథా! సామాన్యముగా దుర్లభములైన సుఖప్రదములైన వరములను గూడ నీవు నీ భక్తులకు సులభముగా ప్రసాదించుచుందువు. స్వామీ! నీవు అంతర్యామివి. సర్వజ్ఞుడవు. ఐనను నేను నిన్నొక్క వరమునడిగెదను. దానిని అనుగ్రహింపుము''- శ్రీరాముడు పలికెను. "మునీశ్వరా! నీకు నా స్వభావము తెలియును. నేను ఎప్పుడైనను నా భక్తులకడ దేనినైనను దాచితినా? మహర్షీ! నీవు అడుగదగని నాకు ప్రియమైన వస్తువేది? నా భక్తులకు దేనినైనను ఇచ్చెదను. ఈ మాటను సంతతము విశ్వసింపుము''- అప్పుడు నారదుడు ప్రసన్న చిత్తుడై పలికెను. నేనుచొరవతో ఒక వరమును అడుగుచున్నాను. ప్రభునామములు అనంతములనియు, అవి ఒక దానికంటె మఱియొకటి శ్రేష్ఠములనియు వేదములు చెప్పుచున్నవి. కాని 'రామనామము' సర్వ శ్రేష్ఠము అగుగాక. ఈ వరమును ప్రసాదింపుడు. అది పాపములనెడిపక్షులను రూపుమాపుటలో వేటగాని వంటిది. (చౌ॥ 1-4)

దో- రాకా రజనీ భగతి తవ, రామ నామ సోఇ సోమ ।
అపర నామ ఉడగన బిమల, బసహుఁ భగత ఉర బ్యోమ ॥ 42(క) ॥
ఏవమస్తు ముని సన కహెఉ, కృపాసింధు రఘునాథ ।
తబ నారద మన హరష అతి, ప్రభు పద నాయఉ మాథ ॥ 42(ఖ) ॥

మీ భక్తియే పున్నమరాత్రి. భక్తులనిర్మలహృదయాకాశమున 'రామనామము' పూర్ణచంద్రుడై విలసిల్లుచుండగా మిగిలిన నామములు తారకలుగా ప్రకాశించు గాక." దయా సింధువైన శ్రీరాముడు "అట్లే కానిమ్ము" అని పల్కెను. నారదుడు హర్షోల్లసితమనస్కుడై ప్రభుచరణములకు ప్రణమిల్లెను. (దో॥ 42. క,ఖ)

చౌ- అతి ప్రసన్న రఘునాథహి జానీ । పుని నారద బోలే మృదు బానీ ॥
రామ జబహిఁ ప్రేరెఉ నిజ మాయా । మోహెహు మోహి సునహు రఘురాయా ॥ 1 ॥
తబ బిబాహ మైఁ చాహఉఁ కీన్హా । ప్రభు కెహి కారన కరై న దీన్హా ॥
సును ముని తోహి కహఉఁ సహరోసా । భజహిఁ జె మొహి తజి సకల భరోసా ॥ 2 ॥
కరఉఁ సదా తిన్హ కై రఖవారీ । జిమి బాలక రాఖఇ మహతారీ ॥
గహ సిసు బచ్ఛ అనల అహి ధాఈ । తహఁ రాఖఇ జననీ అరగాఈ ॥ 3 ॥
ప్రౌఢ భఏఁ తెహి సుత పర మాతా । ప్రీతి కరఇ నహిఁ పాఛిలి బాతా ॥
మోరేఁ ప్రౌఢ తనయ సమ గ్యానీ । బాలక సుత సమ దాస అమానీ ॥ 4 ॥
జనహి మోర బల నిజ బల తాహీ । దుహు కహఁ కామ క్రోధ రిపు ఆహీ ॥
యహ బిచారి పండిత మొహి భజహీఁ । పాఏహుఁ గ్యాన భగతి నహిఁ తజహీఁ ॥ 5 ॥

అంతట శ్రీ రఘువరుడు అత్యంతప్రసన్నుడని గ్రహించి, నారదుడు మృదుమధురముగా పల్కెను. "రామా! రఘునాథా! వినుము. నీవు నీ మాయను పురమాయించి, నన్ను మోహవశునిగా జేసినప్పుడు నాకు వివాహేచ్ఛ ఏర్పడెను. కాని ప్రభూ! నన్ను వివాహమాడనీయని కారణమేమి?" ప్రభువు పలికెను. "మునీశ్వరా! వినుము. నేను ప్రసన్నుడనై చెప్పుచున్నాను. సమస్తమైన ఆశలను వదలుకొని, అనన్యభక్తితో నన్ను ఆరాధించు వారిని 'తల్లి తనసంతానమునువలె' సర్వదా రక్షించెదను. శిశువు అగ్నినిగాని, సర్పమును గాని తాకుటకు ప్రయత్నించినపుడు తల్లి వానిని ఆ ప్రమాదమునుండి తప్పించును. ఆ సుతుడు పెద్దవాడైన పిమ్మటగూడ తల్లికి అతనిపై ప్రేమయుండును. కాని మునుపటి వలెగాదు. ఏలనన అతడు తల్లిపై ఆధారపడక తనను తాను రక్షించు కొనుచుండును. జ్ఞానులైన భక్తులు నాకు ప్రౌఢులైన కుమారులతో సమానులు. నీ వంటి భక్తులు నాకు శిశువులు. ఇట్టివారిభారమును నేనే వహించుచుందును. జ్ఞానులు తమబలముపైననే ఆధారపడుదురు. కామక్రోధములనెడిశత్రువులు ఇరువురికిని సమానములే. కాని ఈ శత్రువులను తుదముట్టించి, నా పరమభక్తులను రక్షించుభారము నా మీదనే యుండును. ఏలనన వారు నాపైననే భారము ఉంచుదురు. జ్ఞానులు ఆ అంతశ్శత్రువులను తామే ఎదుర్కొందురు. ఇట్లు యోచించి, విజ్ఞానులు నన్నే భజించు చుందురు. జ్ఞానమును పొందినను వారు నా భక్తిని వీడరు. (చౌ॥ 1-5)

దో- కామ క్రోధ లోభాది మద, ప్రబల మోహ కై ధారి ।
తిన్హ మహఁ అతి దారున దుఖద మాయారూపీ నారి ॥ 43 ॥

కామ, క్రోధ, లోభ, మదములు మోహమునకు ప్రబలసైన్యములు. ఇందు అత్యంత దుఃఖమును కల్గించునది 'మాయ' అనెడి తరుణి. (దో॥ 43)

చౌ- సును ముని కహ పురాన శ్రుతి సంతా । మోహ బిపిన కహుఁ నారి బసంతా ॥
జప తప నేమ జలాశ్రయ ఝూరీ । హోఇ గ్రీషమ సోషఇ సబ నారీ ॥ 1 ॥
కామ క్రోధ మద మత్సర భేకా । ఇన్హహి హరషప్రద బరషా ఏకా ॥
దుర్బాసనా కుముద సముదాఈ । తిన్హ కహఁ సరద సదా సుఖదాఈ ॥ 2 ॥
ధర్మ సకల సరసీరుహ బృందా । హోఇ హిమ తిన్హహి దహఇ సుఖ మందా ॥
పుని మమతా జవాస బహుతాఈ । పలుహఇ నారి సిసిర రితు పాఈ ॥ 3 ॥
పాప ఉలూక నికర సుఖకారీ । నారి నిబిడ రజనీ అఁధిఆరీ ॥
బుధి బల సీల సత్య సబ మీనా । బనసీ సమ త్రియ కహహిఁ ప్రబీనా ॥ 4 ॥

మునీశ్వరా! మోహరూపమైన వనమును పల్లవితము, పుష్పితము గావించుటకు 'స్త్రీ' వసంత ఋతువు వంటిది-అని. వేద పురాణములు, సజ్జనులు ప్రకటించి యుండుట లోకవిదితము. ఆ 'స్త్రీ'యే మఱల గ్రీష్మఋతువై జప, తపో నియమములనెడి జలాశయములను ఎండిపోవునట్లుగా చేయును. కామక్రోధ మద మాత్సర్యములనెడి కప్పలకు ఆలంబనమై హర్షమును గూర్చు వర్షరూప స్త్రీగూడ ఆ మాయయే. చెడు సంస్కారములనెడి కుముదములను పోషించు శరదృతువుగూడ ఆ స్త్రీయే. ధర్మములన్నియును కమలములు. మందబుద్ధియైన ఈ మాయ యనెడు స్త్రీయే హేమంత ఋతురూపమున వాటిని కష్టపెట్టును. మమత యనెడు యవాస (దురదగొండి) వనమున శిశిర ఋతువై హరితమొనర్చును. పాపములనెడి గ్రుడ్లగూబలకు సుఖమును గూర్చుటలో ఈ స్త్రీ నిబిడాంధకార నిశీధమగును. బుద్ధి, బలము, శీలము, సత్యము- అను చేపలను పట్టుకొని చంపుటకు ఈ స్త్రీ-గాలము వంటిదని విద్వాంసులు నుడివెదరు. (చౌ॥ 1-4)

దో- అవగున మూల సూలప్రద, ప్రమదా సబ దుఖ ఖానీ ।
తాతే కీన్హ నివారన, ముని మైఁ యహ జియఁ జాని ॥ 44 ॥

యౌవనములో నున్న స్త్రీ అన్ని దోషములకును మూలము. సకల బాధలకును దుఃఖములకును నిధానము. కావున మునీశ్వరా! ఇదియంతయును ఆలోచించియే నేను నిన్ను వివాహమాడనీయ లేదు- (దో॥ 44)

చౌ- సుని రఘుపతి కే బచన సుహాఏ । ముని తన పులక నయన భరి ఆఏ ॥
కహహు కవన ప్రభు కై అసి రీతీ । సేవక పర మమతా అరు ప్రీతీ ॥ 1 ॥
జే న భజహిఁ అస ప్రభు భ్రమ త్యాగీ । గ్యాన రంక నర మంద అభాగీ ॥
పుని సాదర బోలే ముని నారద । సునహు రామ బిగ్యాన బిసారద ॥ 2 ॥

సంతన్హ కే లచ్ఛన రఘుబీరా । కహహు నాథ భవ భంజన భీరా ॥
సును ముని సంతన్హ కే గున కహఊఁ । జిన్హ తే మైఁ ఉన్హ కేఁ బస రహఊఁ ॥ 3 ॥
షట బికార జిత అనఘ అకామా । అచల అకించన సుచి సుఖధామా ॥
అమితబోధ అనీహ మితభోగీ । సత్యసార కబి కోబిద జోగీ ॥ 4 ॥
సావధాన మానద మదహీనా । ధీర ధర్మగతి పరమ ప్రబీనా ॥ 5 ॥

శ్రీరామచంద్రుని మనోజ్ఞ వచనములను విని, నారదుడు పులకిత గాత్రుడాయెను. నేత్రములలో ఆనందాశ్రువులు నిండెను. ఆతడు మనస్సులో ఇట్లనుకొనెను. "సేవకునిపై ఇంతటి ప్రేమాభిమానములను చూపెడి స్వామి మఱియెవ్వరునూ లేరు. సాంసారిక భ్రమలలో పడి ఈ స్వామిని భజింపని వారు అజ్ఞానులు, మందబుద్ధులు, భాగ్యహీనులు. పిమ్మట నారదమహర్షి సాదరముగా పలికెను. "ఓ విజ్ఞాననిధానా! రామా! జనన మరణ భయమును తొలగించు స్వామీ! రఘువీరా! దయచేసి సజ్జనులలక్షణములను తెల్పగలరు." శ్రీరాముడు నుడివెను. "మునీశ్వరా! వినుము. కామక్రోధలోభమోహ మదమాత్సర్యములనెడి ఆఱు అంతశ్శత్రువులను జయించిన వారు, పాపరహితులు, నిష్కాములు, స్థిరబుద్ధులు, సర్వస్వత్యాగులు, బాహ్యాంతశ్శుద్ధిగలవారు, సుఖధాములు, అపార జ్ఞానులు, ఇచ్ఛారహితులు, అల్పాహారులు, సత్యప్రతిజ్ఞులు, కవివతంసులు, యోగులు, సావధానులు, ఇతరులను గౌరవించువారు, అభిమానరహితులు, ధైర్యవంతులు, ధర్మ మార్గాచరణకుశలురు ఐన వారు సజ్జనులు. వీరికి నేను వశుడను. (చౌ॥ 1-5)

దో- గునాగార సంసార దుఖ, రహిత బిగత సందేహ ।
తజి మమ చరన సరోజ ప్రియ, తిన్హ కహుఁ దేహ న గేహ ॥ 45 ॥

వీరు గుణనిధులు, సంసారదుఃఖరహితులు, విగతసందేహులు, ఇట్టి సజ్జనులకు నా చరణకమలములుతప్ప తమశరీరములు గాని, ఇండ్లు వాకిళ్లు గాని ప్రియములు గావు. (దో॥ 45)

చౌ- నిజ గున శ్రవన సునత సకుచాహీఁ । పర గున సునత అధిక హరషాహీఁ ॥
సమ సీతల నహిఁ త్యాగహిఁ నీతీ । సరల సుభాఉ సబహి సన ప్రీతీ ॥ 1 ॥
జప తప బ్రత దమ సంజమ నేమా । గురు గోబింద బిప్ర పద ప్రేమా ॥
శ్రద్ధా ఛమా మయత్రీ దాయా । ముదితా మమ పద ప్రీతి అమాయా ॥ 2 ॥
బిరతి బిబేక బినయ బిగ్యానా । బోధ జథారథ బేద పురానా ॥
దంభ మాన మద కరహిఁ న కాఊ । భూలి న దేహిఁ కుమారగ పాఊ ॥ 3 ॥
గావహిఁ సునహిఁ సదా మమ లీలా । హేతు రహిత పరహిత రత సీలా ॥
ముని సును సాధున్హ కే గున జేతే । కహి న సకహిఁ సారద శ్రుతి తేతే ॥ 4 ॥

వీరు తమగుణ ప్రశంసలను వినుటకు ఇష్టపడరు. కాని ఇతరుల సుగుణములను విని మిక్కిలి సంతోషపడుదురు. శత్రుభావమును చూపెడివారియందును మిత్రభావము కలిగి యుండువారియందును

సమానభావముతోనుందురు, శాంతచిత్తులు, న్యాయవర్తనులు, సరళస్వభావులు, అందఱిపైనను ప్రేమ గలిగియుందురు. జపతపోవ్రతశమదమాది నియమ పాలన నిరతులు. శ్రీ మహా విష్ణువును, గురువును, బ్రాహ్మణ చరణములను భక్తితో సేవించెదరు. శ్రద్ధయు, క్షమయు, మైత్రియు, దయయు, ప్రసన్నతయు, నాచరణములయందు గాఢానురాగము వారికి సహజములు. అట్లే వైరాగ్యము, వివేకము, వినయము, విజ్ఞానము వేదపురాణయథార్థజ్ఞానము కలిగియుందురు. దంభము, అభిమానము, అహంకారము అనునవి వారిని దఱిజేరవు. పొరపాటునగూడ అపమార్గమున అడుగిడరు. వారు నిరంతరము నా లీలలనే విందురు. వాటిని గానముచేయుదురు. నిస్వార్థముగా ఇతరులహితమునందే తత్పరులై యుందురు. మునీశ్వరా! వినుము. సాధువులగుణములను ఆ వేదములు గాని, సరస్వతీ దేవి గాని వర్ణింప జాలరు. (చౌ॥ 1-4)

ఛం- కహి సక న సారద సేష నారద సునత పద పంకజ గహే ।
అస దీనబంధు కృపాల అపనే భగత గున నిజ ముఖ కహే ॥
సిరు నాఇ బారహిఁ బార చరనన్హి బ్రహ్మపుర నారద గఏ ।
తే ధన్య తులసీదాస ఆస బిహాఇ జే హరి రంగ రఁఏ ॥

సజ్జనుల గుణములను సరస్వతీ దేవియు, శేషుడును వివరింపజాలరు.” ఈ మాటలను విని నారదుడు శ్రీరామచరణములకు ప్రణమిల్లెను. దీనబంధువు, దయాళువు ఐన ప్రభువు- ఈ విధముగా భక్తుల గుణములను తాను స్వయముగా వివరించెను. నారదుడు శ్రీరామునిపాద పద్మములకు పదే పదే నమస్కరించి, బ్రహ్మ లోకమును జేరెను. తులసీదాసు చెప్పుచున్నాడు. సంసారమునందు ఆసక్తిని వీడి, కేవలము శ్రీహరిభక్తిలోనే అనురక్తులై యుండువారు ధన్యాత్ములు. (ఛం)

దో- రావనారి జసు పావన, గావహిఁ సునహిఁ జె లోగ ।
రామ భగతి దృఢ పావహిఁ, బిను బిరాగ జప జోగ ॥ 46 (క) ॥
దీప సిఖా సమ జుబతి తన, మన జని హోసి పతంగ ।
భజహి రామ తజి కామ మద, కరహి సదా సతసంగ ॥ 46 (ఖ) ॥

రావణారియైన శ్రీరాముని పవిత్రయశమునుగూర్చి, వినెడి వారును, గానము చేయువారును, జప, యోగ, వైరాగ్యములు లేకున్నను శ్రీరామునియందు దృఢమైన భక్తిని గలిగియుందురు. యువతితనువు దీపశిఖ వంటిది. ఓ మనసా! నీవు దానికి శలభము గావలదు. విషయ సుఖములపై కోరికలను, గర్వమును, త్యజించి, శ్రీరామచంద్రుని భజింపుము. సర్వదా సజ్జనసాంగత్యమును కల్గియుండుము- (దో॥ 46. క,ఖ)

మాసపారాయణము-ఇరువది రెండవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే తృతీయ సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి అరణ్యకాండము అను తృతీయ సోపానము సమాప్తము

(అరణ్యకాండము సమాప్తము)

శ్రీ గణేశాయ నమః
శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

చతుర్థ సోపానము

కిష్కింధాకాండము

దైవప్రార్థన

శ్లో॥ కుందేందీవరసుందరావతిబలౌ విజ్ఞానధామావుభౌ
శోభాఢ్యౌ వరధన్వినౌ శ్రుతినుతౌ గోవిప్రవృందప్రియౌ ।
మాయామానుషరూపిణౌ రఘువరౌ సద్ధర్మవర్మౌ హితౌ
సీతాన్వేషణతత్పరౌ పథిగతౌ భక్తిప్రదౌ తౌ హి నః ॥ 1 ॥

మల్లెపూలవలె గౌరవర్ణ శోభితుడు లక్ష్మణుడు. నల్లకలువలవలె శ్యామవర్ణ భూషితుడు శ్రీరామచంద్రుడు. వారు బలశాలురు, విజ్ఞానఖనులు, శోభా సంపన్నులు, శ్రేష్ఠ ధనుర్ధారులు, వేదములచే స్తుతింపబడువారు. గోబ్రాహ్మణులకు ప్రియమైనవారు, మాయామానుషవిగ్రహులు, ధర్మపరిరక్షకులు అందరికిని హితమొనర్చువారు. సీతాన్వేషణతత్పరులైపథికులైయున్న ఆ శ్రీరామలక్ష్మణులిద్దఱును మనకు (లోకమునకు) నిశ్చయముగా భక్తి ప్రపత్తులను ప్రసాదించుదురుగాక. (1)

శ్లో॥ బ్రహ్మాంభోధిసముద్భవం కలిమలప్రధ్వంసనం చావ్యయం
శ్రీమచ్ఛంభుముఖేందుసుందరవరే సంశోభితం సర్వదా ।
సంసారామయభేషజం సుఖకరం శ్రీజానకీజీవనం
ధన్యాస్తే కృతినః పిబంతి సతతం శ్రీరామనామామృతమ్ ॥ 2 ॥

శ్రీరామనామామృతము వేదములనెడి సముద్రమును మథించుటవలన ఉత్పన్నమైనది, కలికల్మషములను రూపుమాపునది, శాశ్వతమైనది, పరమ శివుని యొక్క అత్యంత సుందరమైన ముఖచంద్రునియందు సర్వదా శోభిల్లునది (పరమశివునిచే సతతము జపింపబడునది), భవ (జనన మరణములనెడి) రోగముల పాలిటి దివ్యౌషధము, సుఖ ప్రదము, శ్రీ జానకీదేవికి ప్రాణప్రదమైనది. అట్టి మహిమాన్వితమైన శ్రీరామనామామృతమును ఎల్లప్పుడును ఆస్వాదించునట్టి పుణ్యాత్ములు నిజముగా ధన్యులే. (2)

సో॥ ముక్తి జన్మ మహి జాని, గ్యాన ఖాని అఘ హాని కర ।
జహఀ బస సంభు భవాని, సో కాసీ సేఇఅ కస న ॥
జరత సకల సుర బృంద, బిషమ గరల జెహిఀ పాన కియ ।
తెహి న భజసి మన మంద, కో కృపాల సంకర సరిస ॥

పార్వతీపరమేశ్వరులకు నిత్యనివాసస్థానమైన కాశీక్షేత్రము మోక్షమునకు పుట్టిల్లు, జ్ఞానమునకు గని. పాపములను హరించునట్టిది- అని ఎఱింగిన వారు ఆ క్షేత్రమును సేవింపకుండ ఎట్లుండగలరు? అనగా తప్పకసేవింతురు. సకలదేవతాగణములను దహించివేయుచున్న భయంకరవిషమును కృపాసింధువైన శంకరుడు పానముచేసి వారినికాపాడెను. ఓ మూఢమనసా! అట్టి దయామయుడైన శంకరుని నీవు ఏల భజింపవు? (సోరఠ)

హనుమద్రామ సమాగమము-సుగ్రీవునితో మైత్రి

చౌ- ఆగేఀ చలే బహురి రఘురాయా । రిష్యమూక పర్బత నిఅరాయా ॥
తహఀ రహ సచివ సహిత సుగ్రీవా । ఆవత దేఖి అతుల బల సీఀవా ॥ 1 ॥
అతి సభీత కహ సును హనుమానా । పురుష జుగల బల రూప నిధానా ॥
ధరి బటు రూప దేఖు తైఀ జాఈ । కహేసు జాని జియఀ సయన బుఝాఈ ॥ 2 ॥
పఠఏ బాలి హోహిఀ మన మైలా । భాగౌఀ తురత తజౌఀ యహ సైలా ॥
బిప్రరూప ధరి కపి తహఀ గయఊ । మాథ నాఇ పూఛత అస భయఊ ॥ 3 ॥
కో తుమ్హ స్యామల గౌర సరీరా । ఛత్రీ రూప ఫిరహు బన బీరా ॥
కఠిన భూమి కోమల పద గామీ । కవన హేతు బిచరహు బన స్వామీ ॥ 4 ॥
మృదుల మనోహర సుందర గాతా । సహత దుసహ బన ఆతప బాతా ॥
కీ తుమ్హ తీని దేవ మహఀ కోఊ । నర నారాయన కీ తుమ్హ దోఊ ॥ 5 ॥

శ్రీరఘునాథుడు ఆ పంపాసరోవరతీరమున ముందునకు సాగుచు ఋష్యమూకపర్వతమును సమీపించెను. ఆ పర్వతము మీద సుగ్రీవుడు తనమంత్రులతోగూడి, నివసించుచుండెను. అతులిత బలశాలురైన శ్రీరామలక్ష్మణులరాకను గమనించి, సుగ్రీవుడు అత్యంతభయాందోళనలకు లోనై ఇట్లు పలికెను. "ఓ ఆంజనేయా! ఈ పురుషులు ఇరువురును అపూర్వరూపబలసంపన్నులు. నీవు బ్రహ్మచారి వేషమున వారికడకు పొమ్ము. వారియథార్థమనోభావములను తెలిసికొని, సంకేతము ద్వారా నాకు తెలియజేయుము. ఒకవేళ వారు మలినమనస్కులైన వాలిచే పంపబడియున్నచో వెంటనే నేను

ఈ పర్వతమునువీడి పాఱిపోయెదను.'' హనుమంతుడు బ్రాహ్మణ వేషమును ధరించి, అచ్చటికి పోయి, వందనమాచరించి, ఈ విధముగా అడిగెను. "శ్యామ, గౌరవర్ణ తను శోభితులైన వీరులారా! మీరెవ్వరు? క్షత్రియవేషధారులై వనములలో ఏల తిరుగుచున్నారు? స్వామీ! కటికినేలపై సుకుమారమైన పాదములతో కాలినడకన సంచరించుటకుగల కారణమేమి? మీ కోమలమనోహరసుందరశరీరములు ఈ అడవులలో దుస్సహమైన ఎండను గాలిని ఎట్లు సహించుచున్నవి? మీరు బ్రహ్మ విష్ణు మహేశ్వరులలోనివారా? లేక నరనారాయణులా? (చౌపాఈ॥ 1-5)

దో- జగ కారన తారన భవ, భంజన ధరనీ భార ।
కీ తుమ్హ అఖిల భువన పతి, లీన్హ మనుజ అవతార ॥ 1 ॥

మీరు జగత్తునకు మూలకారణమై, అఖిలలోకములకు ప్రభువులైన భగవత్స్వరూపులా? లోకములను భవసాగరమునుండి ఉద్ధరించుచు, పృథ్వీభారమును బాపుటకై మానవులుగా అవతరించి వచ్చినవారా? (దోహా॥ 1)

చౌ- కోసలేస దసరథ కే జాఏ । హమ పితు బచన మాని బన ఆఏ ॥
నామ రామ లఛిమన దోఉ భాఈ । సంగ నారి సుకుమారి సుహాఈ ॥ 1 ॥
ఇహాఁ హరీ నిసిచర బైదేహీ । బిప్ర ఫిరహిఁ హమ ఖోజత తేహీ ॥
ఆపన చరిత కహా హమ గాఈ । కహహు బిప్ర నిజ కథా బుఝాఈ ॥ 2 ॥
ప్రభు పహిచాని పరేఉ గహి చరనా । సో సుఖ ఉమా జాఇ నహిఁ బరనా ॥
పులకిత తన ముఖ ఆవ న బచనా । దేఖత రుచిర బేష కై రచనా ॥ 3 ॥
పుని ధీరజు ధరి అస్తుతి కీన్హీ । హరష హృదయఁ నిజ నాథహి చీన్హీ ॥
మోర న్యాఉ మైఁ పూఛా సాఈఁ । తుమ్హ పూఛహు కస నర కీ నాఈఁ ॥ 4 ॥
తవ మాయా బస ఫిరఉఁ భులానా । తాతే మైఁ నహిఁ ప్రభు పహిచానా ॥ 5 ॥

శ్రీరామచంద్రుడు ప్రత్యుత్తరమిచ్చెను. "మేము కోసలదేశాధిపతియైన దశరథునికుమారులము. తండ్రిగారిఆజ్ఞతో వనములకు వచ్చితిమి. నా పేరు రాముడు, ఇతడు లక్ష్మణుడు. మేము సోదరులము. మాతోపాటు ఒక సుకుమారసుందరస్త్రీ యుండెడిది. ఆమె విదేహరాజైన జనకునికూతురు, నా భార్య. ఆమెను ఈ వనములో ఎవడో ఒక రాక్షసుడు అపహరించినాడు. ఓ బ్రాహ్మణోత్తమా! మేము ఆమెను వెదకుచు, తిరుగుచున్నాము. నేను మా కథను వివరించితిని. నీవు నీ వృత్తాంతమును వినిపింపుము.'' తన ఆరాధ్యదైవమైన శ్రీరాముని గుర్తించి, ఆంజనేయుడు ఆయనచరణములపై వ్రాలెను. (శివుడు పల్కుచున్నాడు) ఉమా! మారుతిఆనందానుభూతిని వర్ణింపజాలము. అతనితనువు పులకరించెను. నోటమాట పెగలకపోయెను. తనప్రభువు యొక్క సుందరసురుచిరరూపమును జూచుచు నిలబడిపోయెను. తన స్వామిని గుర్తింపగల్గినందున అతనిహృదయము ఆనందముతో ఉప్పొంగెను. పిమ్మట ధైర్యము వహించి, స్తుతించుచు పలికెను. "స్వామీ! నేనడుగుట న్యాయమే. ఏలనన చాలాకాలము తరువాత నాకు మీ దర్శనమైనది. అదియును మునివేషములలో- కనుక నా వానరబుద్ధి మిమ్ము గుర్తింపలేకపోయినది. కాని మీరు 'సర్వాంతర్యామి' అయ్యును మనుష్యమాత్రులవలె అడుగుచున్నారు. మీ మాయా ప్రభావమునకు లోనై నా ప్రభువును నేను గుర్తింపలేకపోయితిని. (చౌ॥ 1-5)

దో- ఏకు మైఁ మంద మోహబస, కుటిల హృదయ అగ్యాన ।
పుని ప్రభు మోహి బిసారెఉ, దీనబంధు భగవాన ॥ 2 ॥

నేను మందబుద్ధిని, మోహవశుడను, కుటిలహృదయుడను, అజ్ఞానిని. (కావున మిమ్ము గుర్తింపనైతిని) కాని దీనబంధూ! నన్ను మీరు మఱచినారా? ప్రభూ! (దో॥ 2)

చౌ- జదపి నాథ బహు అవగున మోరేఁ । సేవక ప్రభుహి పరై జని భోరేఁ ॥
నాథ జీవ తవ మాయాఁ మోహా । సో నిస్తరఇ తుమ్హారెహిఁ ఛోహా ॥ 1 ॥
తా పర మైఁ రఘుబీర దోహాఈ । జానఉఁ నహిఁ కఛు భజన ఉపాఈ ॥
సేవక సుత పతి మాతు భరోసేఁ । రహఇ అసోచ బనఇ ప్రభు పోసేఁ ॥ 2 ॥
అస కహి పరెఉ చరన అకులాఈ । నిజ తను ప్రగటి ప్రీతి ఉర ఛాఈ ॥
తబ రఘుపతి ఉఠాఇ ఉర లావా । నిజ లోచన జల సీఁచి జుడావా ॥ 3 ॥
సును కపి జియఁ మానసి జని ఊనా । తైఁ మమ ప్రియ లఛిమన తే దూనా ॥
సమదరసీ మొహి కహ సబ కోఊ । సేవక ప్రియ అనన్యగతి సోఊ ॥ 4 ॥

స్వామీ! నాలో పెక్కుదోషములు గలవు. మీరు యజమానులు. నేను సేవకుడను. సేవకుడు యజమానివిస్మృతికి గురికాడుగదా! ప్రభూ! మీ మాయవలన మోహితుడైన జీవుడు మీ అనుగ్రహముచేతనే తరింపగలడు. అదియును గాక ఓ రఘువీరా! 'భజన' మొదలగు సాధన రీతులను నేనెఱుగను. పుత్రుడు తనతల్లిపై విశ్వాసమును ఉంచినట్లు, సేవకుడు తనస్వామిపై విశ్వాసముంచి, నిశ్చింతగా ఉండును. సేవకుని పాలన-పోషణభారములు ప్రభువుపైననే యుండును." అని నుడివి, హనుమంతుడు వ్యాకులపాటుతో స్వామిపాదములపైబడి, నిజరూపమును ప్రకటించెను. అతని హృదయము ప్రేమతో నిండెను. రఘునాథుడు అతనిని లేవనెత్తి హృదయమునకు హత్తుకొనెను, ఆనందాశ్రువులచే తడిపి, అతనిని చల్లబఱచుచు, శ్రీరాముడు వచించెను. "ఓ వానరోత్తమా! నీవు మనస్సులో బాధపడవలదు. నాకు నీవు లక్ష్మణుని కంటెను మిక్కిలి ప్రీతిపాత్రుడవు. అందఱును నన్ను 'సమదర్శి' యందురు. కాని సేవకులే నాకు ఎక్కువ ప్రియమైనవారు. ఏలనన వారు అనన్యభక్తితో నాపైననే ఆధారపడియుందురు. (చౌ॥ 1-4)

దో- సో అనన్య జాకేఁ అసి, మతి న టరఇ హనుమంత ।
మైఁ సేవక సచరాచర, రూప స్వామి భగవంత ॥ 3 ॥

ఓ హనుమంతుడా! 'నేను సేవకుడను. ఈ జడచేతనములన్నియును భగవంతుని రూపములే' అను నిశ్చయమును గలిగి, నిశ్చలబుద్ధితో దానిపైననే దృఢముగా నుండువానిని 'అనన్య సేవకుడు' అనియందురు.

(దో॥ 3)

చౌ- దేఖి పవనసుత పతి అనుకూలా । హృదయఁ హరష బీతీ సబ సూలా ॥
నాథ సైల పర కపిపతి రహఈ । సో సుగ్రీవ దాస తవ అహఈ ॥ 1 ॥

తెహి సన నాథ మయత్రీ కీజే । దీన జాని తెహి అభయ కరీజే ॥
సో సీతా కర ఖోజ కరాఇహి । జహఁ తహఁ మరకట కోటి పఠాఇహి ॥ 2 ॥
ఎహి బిధి సకల కథా సముఝాఇ । లిఏ దుఔ జన పీఠి చఢాఈ ॥
జబ సుగ్రీవఁ రామ కహుఁ దేఖా । అతిసయ జన్మ ధన్య కరి లేఖా ॥ 3 ॥
సాదర మిలెఉ నాఇ పద మాథా । భేఁటెఉ అనుజ సహిత రఘునాథా ॥
కపి కర మన బిచార ఎహి రీతీ । కరిహహిఁ బిధి మో సన ఏ ప్రీతీ ॥ 4 ॥

స్వామి ప్రసన్నుడుగా ఉండుట చూచి, హనుమంతుడు లోలోన హర్షితుడాయెను. అతని దుఃఖము మాయమాయెను. అంతట అతడు పలికెను. "స్వామీ! ఈ పర్వతముపై సుగ్రీవుడు అను వానరరాజు ఉన్నాడు. అతడు మీకు దాసుడు. అతనితో చెలిమి చేయుడు. దీనుడైన అతనిని భయరహితుని గావింపుడు. అతడు అన్నిదిశలకును తనవానరసైన్యములను బంపి, సీతాదేవిని వెదకించును.'' ఈ విధముగా అన్ని విషయములను వివరించి, హనుమంతుడు రామలక్ష్మణులను తనవీపుపై ఎక్కించుకొని, సుగ్రీవునిచెంతకు జేర్చెను. సుగ్రీవుడు శ్రీరామచంద్రుని జూచి, తన జన్మ ధన్యమైనట్లు భావించెను. అతడు శ్రీరాముని సాదరముగా గలిసి, ఆయన చరణములకు నమస్కరించెను. రామలక్ష్మణులు ఆతనిని కౌగలించుకొనిరి. అప్పుడు కపీశ్వరుడైన సుగ్రీవుడు తన మనస్సులో "ఓ విధాతా! వీరు నాతో చెలిమి చేయుదురా?'' అని యోచించెను. (చౌ॥ 1-4)

దో- తబ హనుమంత ఉభయ దిసి, కీ సబ కథా సునాఇ ।
పావక సాఖీ దేఇ కరి, జోరీ ప్రీతి దృఢాఇ॥ 4 ॥

హనుమంతుడు ఇరుపక్షములవృత్తాంతములను వినిపించి, 'అగ్ని' సాక్షిగా ఆ ఉభయులమధ్య ప్రీతి పూర్వకముగా దృఢమైన మైత్రిని గూర్చెను. (దో॥ 4)

చౌ- కీన్హి ప్రీతి కఛు బీచ న రాఖా । లఛిమన రామ చరిత సబ భాషా ॥
కహ సుగ్రీవ నయన భరి బారీ । మిలిహి నాథ మిథిలేసకుమారీ ॥ 1 ॥
మంత్రిన్హ సహిత ఇహాఁ ఎక బారా । బైఠ రహెఉఁ మైఁ కరత బిచారా ॥
గగన పంథ దేఖీ మైఁ జాతా । పరబస పరీ బహుత బిలపాతా ॥ 2 ॥
రామ రామ హా రామ పుకారీ । హమహి దేఖి దీన్హెఉ పట డారీ ॥
మాగా రామ తురత తెహిఁ దీన్హా । పట ఉర లాఇ సోచ అతి కీన్హా ॥ 3 ॥
కహ సుగ్రీవ సునహు రఘుబీరా । తజహు సోచ మన ఆనహు ధీరా ॥
సబ ప్రకార కరిహఉఁ సెవకాఈ । జెహి బిధి మిలిహి జానకీ ఆఈ ॥ 4 ॥

ఇద్దఱిమధ్య మైత్రి ఏర్పడిన పిదప, అరమరికలు లేని అన్యోన్యస్థితి కుదురుకొనెను. అప్పుడు లక్ష్మణుడు శ్రీరామచంద్రునిగాథను సుగ్రీవాదులకు వినిపించెను. సుగ్రీవుడు కంటనీరుపెట్టి "స్వామీ! మిథిలాధీశుని కుమార్తెయగు

జానకీదేవిజాడ తప్పక దొరకగలదు'' అని పలికెను. "ఒకసారి మంత్రులతోపాటు కూర్చొని నేనిచట ఒక విషయమునుగూర్చి చర్చించుచుంటిని. అప్పుడు నిస్సహాయురాలై, దీనముగా విలపించుచు ఆకాశమార్గమున సీతాదేవి పోవుచుండుటను నేను గమనించితిని ఆమె రామా! రామా! హే రామ! అని విలపించుచు మమ్ములను జూచి, ఒక వస్త్రమును పడవేసెను.'' శ్రీరాముని కోరికపై సుగ్రీవుడు వెంటనే (ఆభరణములు గల) ఆ వస్త్రమును తెప్పించి యిచ్చెను. దానిని తనహృదయమునకు హత్తుకొని, శ్రీరామచంద్రుడు విరహతాపమునకు లోనయ్యెను. సుగ్రీవుడు పలికెను. "రఘువీరా! చింతింపకుడు. నిబ్బరముగా నుండుడు. నేను అన్నివిధముల మీ సేవలు చేసెదను. జానకీ దేవి మిమ్ము చేరునట్లు అన్ని ఉపాయములను నడిపెదను. (చౌ॥ 1-4)

దో- సఖా బచన సుని హరషే, కృపాసింధు బలసీంవ ।
కారన కవన బసహు బన, మోహి కహహు సుగ్రీవ ॥ 5 ॥

దయాసాగరుడును, అమితబలశాలియు అగు శ్రీరాముడు మిత్రుడైన సుగ్రీవుని వచనములను విని, సంతోషముతో ఇట్లనెను. "సుగ్రీవా! నీవు ఈ వనమున ఉండుటకు కారణమేమి? తెల్పుము.''- (దో॥ 5)

చౌ- నాథ బాలి అరు మైఁ ద్వౌ భాఈ । ప్రీతి రహీ కఛు బరని న జాఈ ॥
మయసుత మాయావీ తెహి నాఊఁ । ఆవా సో ప్రభు హమరేఁ గాఊఁ ॥ 1 ॥
అర్ధ రాతి పుర ద్వార పుకారా । బాలీ రిపు బల సహై న పారా ॥
ధావా బాలి దేఖి సో భాగా । మైఁ పుని గయఉఁ బంధు సఁగ లాగా ॥ 2 ॥
గిరిబర గుహాఁ పైఠ సో జాఈ । తబ బాలీఁ మోహి కహా బుఝాఈ ॥
పరిఖేసు మోహి ఏక పఖవారా । నహిఁ ఆవౌఁ తబ జానేసు మారా ॥ 3 ॥
మాస దివస తహఁ రహెఉఁ ఖరారీ । నిసరీ రుధిర ధార తహఁ భారీ ॥
బాలి హతేసి మోహి మారిహి ఆఈ । సిలా దేఇ తహఁ చలెఉఁ పరాఈ ॥ 4 ॥
మంత్రిన్హ పుర దేఖా బిను సాఈఁ । దీన్హెఉ మోహి రాజ బరిఆఈఁ ॥
బాలీ తాహి మారి గృహ ఆవా । దేఖి మోహి జియఁ భేద బఢావా ॥ 5 ॥
రిపు సమ మోహి మారేసి అతి భారీ । హరి లీన్హెసి సర్బసు అరు నారీ ॥
తాకేఁ భయ రఘుబీర కృపాలా । సకల భువన మైఁ ఫిరెఉఁ బిహాలా ॥ 6 ॥
ఇహాఁ సాప బస ఆవత నాహీఁ । తదపి సభీత రహఉఁ మన మాహీఁ ॥
సుని సేవక దుఖ దీనదయాలా । ఫరకి ఉఠీఁ ద్వౌ భుజా బిసాలా ॥ 7 ॥

సుగ్రీవుడు ప్రత్యుత్తరమిచ్చెను. "స్వామీ! వాలి, నేను అన్నదమ్ములము. మా అన్యోన్యానురాగములు వర్ణనాతీతములు. 'మయుడు' అను దానవుని కుమారుడైన 'మాయావి' అనువాడు ఒకసారి మా కిష్కింధా నగరమునకు వచ్చెను. వాడు అర్ధరాత్రి నగరద్వారమున నిలబడి, యుద్ధమునకు రమ్మని వాలిని పిలిచెను. శత్రుబలమును సహింపని వాలి వానితో యుద్ధము చేయుటకు వెడలెను. అతనిని జూచి మాయావి పిక్కబలము జూపెను. నేనును నా అన్నను అనుసరించితిని. ఆ మాయావి ఒక కొండగుహలో దూరెను. అంతట వాలి "సుగ్రీవా! ఒక పక్షము దినములు ఇచటనే యుండి నాకొఱకై నిరీక్షించుచుండుము. నేను తిరిగి రానిచో మృతిచెందినట్లు భావింపుము." అని ఆదేశించి, అతడు ఆ గుహలోనికి వెళ్లెను. ఓ ఖరారీ! నేనచట నెలదినములు అతనికై నిరీక్షించితిని. ఆ గుహనుండి రక్తము ప్రవాహముగా రాసాగెను. ఆ మాయావి వాలిని చంపినట్లు అప్పుడు నేను తలంచితిని. వాడు బయటికి వచ్చినచో నన్నును చంపును అని భావించితిని. కనుక గుహద్వారమునకు ఒక పెద్ద బండను అడ్డువేసి, పరుగెత్తుకొని వచ్చితిని. రాజులేని నగరమును జూచి, పట్టుబట్టి మంత్రులు నన్ను కిష్కింధకు రాజును చేసిరి. కాని వాలి ఆ మాయావిని చంపి, కొలదిదినముల తరువాత తిరిగి వచ్చెను. రాజ సింహాసనముపై నన్ను జూచి, అతడు మనస్సులో నాయెడ విరోధమును పెంచుకొనెను. (రాజ్యలోభముచే అతడు గుహనుండి బయటికి రాకుండ నేను గుహద్వారమును పెద్దబండతో మూసి వచ్చి, రాజ్యాధికారమును చేజిక్కించు కొంటినని అతడు తలంచెను) అతడు నన్ను శత్రువుగా భావించి, తీవ్రముగా కొట్టెను. నా సర్వస్వమును లాగికొనెను. నా భార్యనుగూడ హరించెను. ఓ కృపాళూ! రఘువీరా! అతనికి భయపడి, అన్నిలోకములలోను వ్యాకులపాటుతో తిరిగితిని. మతంగముని శాపకారణమున అతడు ఈ గిరిపైకి రాజాలడు. ఐనను నేను ఎల్లప్పుడు భయపడుచునే యుందును." సేవకుని దుఃఖగాథను విని, దీనబాంధవుడైన శ్రీరామునియొక్క భుజములు రెండును అదిరెను. (ఇది శ్రీరాముని శూరలక్షణమును, వాలిని శిక్షించుటకై అతని నిశ్చయమును సూచించును.) (చౌ॥ 1-7)

వాలి వధ

దో- సును సుగ్రీవ మారిహఉఁ, బాలిహి ఏకహిఁ బాన ।
బ్రహ్మ రుద్ర సరనాగత, గఏఁ న ఉబరిహిఁ ప్రాన ॥ 6 ॥

శ్రీరాముడిట్లు వచించెను. "సుగ్రీవా! వినుము. నేను ఒకే ఒక్కబాణముతో వాలిని వధించెదను. అతనిని బ్రహ్మరుద్రాదులుగూడ కాపాడలేరు. (దో॥ 6)

చౌ- జే న మిత్ర దుఖ హోహిఁ దుఖారీ । తిన్హహి బిలోకత పాతక భారీ ॥
నిజ దుఖ గిరి సమ రజ కరి జానా । మిత్రక దుఖ రజ మేరు సమానా ॥ 1 ॥
జిన్హ కేఁ అసి మతి సహజ న ఆఈ । తే సఠ కత హఠి కరత మితాఈ ॥
కుపథ నివారి సుపంథ చలావా । గున ప్రగటై అవగునన్హి దురావా ॥ 2 ॥
దేత లేత మన సంక న ధరఈ । బల అనుమాన సదా హిత కరఈ ॥
బిపతి కాల కర సతగున నేహా । శ్రుతి కహ సంత మిత్ర గున ఏహా ॥ 3 ॥
ఆగేఁ కహ మృదు బచన బనాఈ । పాఛేఁ అనహిత మన కుటిలాఈ ॥
జా కర చిత అహి గతి సమ భాఈ । అస కుమిత్ర పరిహరేహిఁ భలాఈ ॥ 4 ॥

సేవక సఠ నృప కృపన కునారీ । కపటీ మిత్ర సూల సమ చారీ ॥
సఖా సోచ త్యాగహు బల మోరేं । సబ బిధి ఘటబ కాజ మైंं తోరేं ॥ 5 ॥
కహ సుగ్రీవ సునహు రఘుబీరా । బాలి మహాబల అతి రనధీరా ॥
దుందుభి అస్థి తాల దెఖరాఏ । బిను ప్రయాస రఘునాథ ఢహాఏ ॥ 6 ॥
దేఖి అమిత బల బాఢీ ప్రీతీ । బాలి బధబ ఇన్హ భఇ పరతీతీ ॥
బార బార నావఇ పద సీసా । ప్రభుహి జాని మన హరష కపీసా ॥ 7 ॥
ఉపజా గ్యాన బచన తబ బోలా । నాథ కృపాం మన భయఉ అలోలా ॥
సుఖ సంపతి పరివార బడాఈ । సబ పరిహరి కరిహఉం సేవకాఈ ॥ 8 ॥
ఏ సబ రామ భగతి కే బాధక । కహహిం సంత తవ పద అవరాధక ॥
సత్రు మిత్ర సుఖ దుఖ జగ మాహీం । మాయాకృత పరమారథ నాహీం ॥ 9 ॥
బాలి పరమ హిత జాసు ప్రసాదా । మిలెహు రామ తుమ్హ సమన బిషాదా ॥
సపనేం జెహి సన హోఇ లరాఈ । జాగేం సముఝత మన సకుచాఈ ॥ 10 ॥
అబ ప్రభు కృపా కరహు ఏహి భాంతీ । సబ తజి భజను కరౌం దిన రాతీ ॥
సుని బిరాగ సంజుత కపి బానీ । బోలే బిహంసి రాము ధనుపానీ ॥ 11 ॥
జో కఛు కహెహు సత్య సబ సోఈ । సఖా బచన మమ మృషా న హోఈ ॥
నట మరకట ఇవ సబహి నచావత । రాము ఖగేస బేద అస గావత ॥ 12 ॥
లై సుగ్రీవ సంగ రఘునాథా । చలే చాప సాయక గహి హాథా ॥
తబ రఘుపతి సుగ్రీవ పఠావా । గర్జెసి జాఇ నికట బల పావా ॥ 13 ॥
సునత బాలి క్రోధాతుర ధావా । గహి కర చరన నారి సముఝావా ॥
సును పతి జిన్హహి మిలెఉ సుగ్రీవా । తే ద్వౌ బంధు తేజ బల సీంవా ॥ 14 ॥
కోసలేస సుత లఛిమన రామా । కాలహు జీతి సకహిం సంగ్రామా ॥ 15 ॥

మిత్రునిదుఃఖమును గాంచి, దుఃఖింపని వానిని జూచినచో మహాపాపము అంటును. తన కొండంతదుఃఖమును ధూళివలెను, ధూళితో సమానమైన మిత్రునిదుఃఖమును మేరు పర్వతమంతగాను చూడవలెను. సహజముగా ఇట్టి లక్షణము లేని వాడు శఠుడు, అట్టివాడు పూనిక వహించి ఎవ్వరితోనైనను మైత్రి చేసి, ఏమి ప్రయోజనము? చెడుమార్గమున బోవుచున్న మిత్రుని ఆపి, మంచిమార్గమునకు మఱల్చుట మిత్రధర్మము. ఎవ్వడైనను తనమిత్రుని గుణములనే ప్రకటింప వలయును. దోషములను దాచవలెను. సంశయములకు తావీయక ఇచ్చిపుచ్చుకొను చుండవలెను. సర్వదా అతనికి తనశక్తికొలది మేలే చేయవలెను. ఆపదకాలమునందు మిత్రుని ఎక్కువగా ఆదుకొనవలెను. ఇవి మంచిమిత్రుని లక్షణములు-అని వేదములు నుడువుచున్నవి. ఎదురుగా ఇచ్చకపుమాటలాడి, పరోక్షమున కీడు తలపెట్టు వాడు కుటిలమనస్కుడు. సోదరా! అట్టి వాని మనస్సు పామునడకవలె వంకరటింకరగా

నుండును. అట్టి కుటిలుని విడిచిపెట్టుటయే మంచిది. మూర్ఖుడగు సేవకుడు, కృపణుడైన రాజు, కులటయైన భార్య, కపటి యైన స్నేహితుడు- ఈ నలుగురు శూలములవలె దుఃఖములను కలిగించువారు. మిత్రమా! నీకు అండగా నేనున్నాను. నా బలమును విశ్వసింపుము. నీవు చింతింపవలదు. నేను అన్నివిధముల నీకు సహాయపడెదను."

అపుడు సుగ్రీవుడు, "రఘువీరా! వాలి మిక్కిలి బలశాలి. యుద్ధములో అత్యంతధీరుడు, వీరుడు" అని పలికి శ్రీరామునకు 'దుందుభి' అనురాక్షసుని ఎముకలను, సప్తతాళవృక్షములను జూపెను. శ్రీ రఘునాథుడు వాటిని అవలీలగనే పడగొట్టెను. అపారమైన శ్రీరామబలమును జూచి, సుగ్రీవునకు ఆయనపై ప్రేమ ఇనుమడించెను.ఆయన తప్పక వాలిని వధింపగలడను విశ్వాసము బలపడెను. శ్రీరాముని భగవంతునిగా ఎఱింగి, సుగ్రీవునిమనస్సు హర్షోల్లసితమయ్యెను. ప్రభుచరణములకు పదేపదే సాగిలపడెను. జ్ఞానోదయమైన సుగ్రీవుడు ఇట్లు పలికెను. "ప్రభూ! మీ కృపవలన నాకు చిత్తస్థైర్యము చేకూరినది. సుఖసంపదలు, పరివారము, వైభవము, అన్నింటికిని తిలాంజలులనిచ్చి, మీ సేవ చేసెదను. ఏలనన ఇవి అన్నియును శ్రీరాముని భజించుటకు ఆటంకములని మహాత్ములు పల్కుదురు. జగత్తులో శత్రుమిత్రులు, సుఖదుఃఖములు మొదలగు ద్వంద్వములు మాయచే ఏర్పడుచుండును. వాస్తవముగ అవిలేవు. శ్రీరామా! వాలి నాకు గొప్ప మేలునే చేసినాడు. అతని కృపవలననే శోకనివారకమగు మీ దర్శనభాగ్యము కలిగినది. ఇంతటి మేలునకు కారణమైన అతనితో స్వప్నమున యుద్ధము చేసినను మేల్కొన్న పిదప నాకు 'సిగ్గు' గల్గును. ప్రభూ! నేనన్నింటిని త్యజించి రాత్రింబవళ్లు మీ సేవలకే అంకితమగునట్లు కృపజూపుడు" సుగ్రీవుని(క్షణిక) వైరాగ్యమును జూచి,ఆతని వచనములను విని, ఆ కోదండరాముడు చిరునవ్వుతో ఇట్లనెను. "నీవు చెప్పినదంతయు నిజమే. కాని మిత్రమా! నామాట అసత్యముకానేరదు. (అనగా వాలి వధింపబడుట నీవు రాజగుట తథ్యము) కాకభుశుండి పల్కుచున్నాడు. "వైనతేయా! కోతులను ఆడించునట్లు, శ్రీరాముడు అందఱిని ఆడించును- అని వేదములు నుడువుచున్నవి." సుగ్రీవుని వెంటబెట్టుకొని ధనుర్బాణములను చేతధరించి, శ్రీరాముడు బయలుదేఱెను. అతడు వాలిని యుద్ధమునకు ఆహ్వానించుటకై సుగ్రీవుని పంపెను. శ్రీరాముని అండదండలను చూచుకొని, అతడు వాలికడకు వెళ్లి గర్జించెను. ఆ గర్జనను విని, వాలి క్రోధముతో వేగముగా పరుగు పరుగున వచ్చెను. అతని భార్యయైన తార ఆయనపాదములను పట్టుకొని ఇట్లు నచ్చజెప్పెను. "నాథా! వినుడు. సుగ్రీవునితో మైత్రి చేసిన వారిద్దఱును, అమితబలపరాక్రమశాలురు. వారు కోసలరాజైన దశరథుని పుత్రులు రామలక్ష్మణులు. యుద్ధమున వారు కాలునిగూడ జయింపగలరు. (చౌ॥ 1-15)

దో- కహ బాలీ సును భీరు ప్రియ, సమదరసీ రఘునాథ ।
జౌఀ కదాచి మోహి మారహిఀ, తౌ పుని హోఉఀ సనాథ ॥ 7 ॥

వాలిపలికెను "ఓ ప్రియురాలా! పిరికిదానా! వినుము. శ్రీ రఘునాథుడు సమదర్శి. ఒకవేళ నేను అతనిచే వధింపబడినను మోక్షప్రాప్తి కలుగును." (దో॥ 7)

చౌ- అస కహి చలా మహా అభిమానీ । తృన సమాన సుగ్రీవహి జానీ ॥
భిరే ఉభౌ బాలీ అతి తర్జా । ముఠికా మారి మహాధుని గర్జా ॥ 1 ॥
తబ సుగ్రీవ బికల హోఇ భాగా । ముష్టి ప్రహార బజ్ర సమ లాగా ॥
మైఀ జో కహా రఘుబీర కృపాలా । బంధు న హోఇ మోర యహ కాలా ॥ 2 ॥

ఏకరూప తుమ్హ భ్రాతా దోఊ । తెహి భ్రమ తేం నహిం మారేఉం సోఊ ॥
కర పరసా సుగ్రీవ సరీరా । తను భా కులిస గఈ సబ పీరా ॥ 3 ॥
మేలీ కంఠ సుమన కై మాలా । పఠవా పుని బల దేఇ బిసాలా ॥
పుని నానా బిధి భఈ లరాఈ । బిటప ఓట దేఖహిం రఘురాఈ ॥ 4 ॥

ఇట్లు పలికి దురభిమానియైన వాలి సుగ్రీవుని గడ్డిపోచక్రింద జమకట్టి వచ్చెను. ఇద్దఱును పోరుకుదిగిరి. వాలి భయంకరములైన ముష్టి ప్రహారములతో సుగ్రీవుని శరీరమును నుగ్గునుగ్గు గావించి గర్జించెను. ఆ దెబ్బలు అతనికి వజ్రఘాతములయ్యెను. సుగ్రీవుడు వ్యాకులుడై పలాయనము చిత్తగించి, రామునిచెంతజేరి పలికెను. "కృపాళూ! రఘువీరా! వాలినాకు సోదరుడుగాడు. నా పాలిటియముడు-అని చెప్పి యుంటినిగదా!" అప్పుడు శ్రీరాముడు నుడివెను. "మీ సోదరులిరువురిరూపములు ఒకేపోలిక గలిగి యున్నవి. భ్రమకారణమున నేనతనిని సంహరింపలేదు". సుగ్రీవుని శరీరమును శ్రీరాముడు తన కరస్పర్శతో వజ్రతుల్యము గావించెను. అతని బాధయంతయు మాయమయ్యెను. అప్పుడు శ్రీరాముడు సుగ్రీవుని మెడలో ఒక పూలమాల వేసి, గొప్ప బలమునిచ్చి పంపెను. ఇద్దఱిమధ్య అనేకవిధముల ద్వంద్వ యుద్ధము కొనసాగెను. శ్రీరాముడు చెట్టుచాటుననుండి అంతయు చూచుచు ఉండెను. (చౌ॥ 1-4)

దో- బహు ఛల బల సుగ్రీవ కర, హియం హారా భయ మాని ।
మారా బాలి రామ తబ, హృదయ మాఝ సర తాని ॥ 8 ॥

సుగ్రీవుడు అనేకమాయోపాయములను, బలమును ఉపయోగించెను. కాని కడకు ధైర్యమును కోల్పోయి, ప్రాణములపై ఆశ వదలుకొనెను. అప్పుడు శ్రీరాముడు బాణమును సంధించి, వాలి గుండెకు గురిచూచి కొట్టెను. (దో॥ 8)

చౌ- పరా బికల మహి సర కే లాగేం । పుని ఉఠి బైఠ దేఖి ప్రభు ఆగేం ॥
స్యామ గాత సిర జటా బనాఏం । అరున నయన సర చాప చఢాఏం ॥ 1 ॥
పుని పుని చితఇ చరన చిత దీన్హా । సుఫల జన్మ మానా ప్రభు చీన్హా ॥
హృదయం ప్రీతి ముఖ బచన కఠోరా । బోలా చితఇ రామ కీ ఓరా ॥ 2 ॥
ధర్మ హేతు అవతరేహు గొసాఈం । మారేహు మోహి బ్యాధ కీ నాఈం ॥
మైం బైరీ సుగ్రీవ పిఆరా । అవగున కవన నాథ మోహి మారా ॥ 3 ॥
అనుజ బధూ భగినీ సుత నారీ । సును సఠ కన్యా సమ ఏ చారీ ॥
ఇన్హహి కుదృష్టి బిలోకఇ జోఈ । తాహి బధేం కఛు పాప న హోఈ ॥ 4 ॥
మూఢ తోహి అతిసయ అభిమానా । నారి సిఖావన కరసి న కానా ॥
మమ భుజ బల ఆశ్రిత తెహి జానీ । మారా చహసి అధమ అభిమానీ ॥ 5 ॥

బాణము తగులగానే వాలి మిక్కిలి బాధతో నేలకొఱిగెను. కాని తన యెదుట శ్రీరామచంద్ర ప్రభువును గాంచి, లేచి కూర్చుండెను. పిమ్మట నీలమేఘశ్యాముడు, జటాజూటధారి, ఎఱ్ఱని నేత్రములు గలిగి, ధనుర్బాణములను ధరించిన భగవంతుని తదేకదృష్టితో చూచుచు, వాలి తన చిత్తమును ఆయన చరణములపై చేర్చెను. ప్రభువును గుర్తించి, తనజన్మ ధన్యమైనదని తలంచెను. అతనిహృదయము భక్తిపూర్ణమయ్యెను. కాని మాటలు కఠినములయ్యెను. అతడు శ్రీరాముని గాంచి యిట్లు నుడివెను. "స్వామీ! ధర్మరక్షణకై నీవు అవతరించితివి. ఒక వేటగాని వలె చెట్టుచాటున దాగి, బాణముతో నన్ను కొట్టితివి. నేను వైరినా? సుగ్రీవుడు నీకు ప్రియుడా? స్వామీ! ఏ అపరాధము చేసినందులకు నన్ను శిక్షించితిరి?'' శ్రీరాముడు సమాధాన మిచ్చెను. "మూర్ఖుడా! వినుము. తమ్ముని భార్య, సోదరి, కోడలు, కూతురు- వీరు నల్గురూ సమానలు. వీరిని చెడు దృష్టితో చూచినవానిని చంపుట పాపము గాదు. మూఢుడా! నీవు చాల దురభిమానము గలవాడవు. నీ భార్య చెప్పిన హితవచనములను నీవు పెడచెవిన బెట్టితివి. సుగ్రీవుడు నా భుజబలమును ఆశ్రయించినాడని తెలిసియు, దురహంకారముతో నీవు అతనిని చంపగోరితివి. (చౌ॥ 1-5)

దో- సునహు రామ స్వామీ సన, చల న చాతురీ మోరి ।
ప్రభు అజహూఁ మైఁ పాపీ, అంతకాల గతి తోరి ॥ 9 ॥

వాలి పలికెను. "శ్రీరామా! వినుము. నీవంటి స్వామికడ నా తెలివితేటలు పనికిరావు. ప్రభూ! అంత్యకాలమున నీ శరణుజొచ్చిన నేను ఇప్పుడు గూడ పాపినేనా? తెలుపుము. (దో॥ 9)

చౌ- సునత రామ అతి కోమల బానీ । బాలి సీస పరసేఉ నిజ పానీ ॥
అచల కరౌఁ తను రాఖహు ప్రానా । బాలి కహ సును కృపానిధానా ॥ 1 ॥
జన్మ జన్మ ముని జతను కరాహీఁ । అంత రామ కహి ఆవత నాహీఁ ॥
జాసు నామ బల సంకర కాసీ । దేత సబహి సమ గతి అబినాసీ ॥ 2 ॥
మమ లోచన గోచర సోఇ ఆవా । బహురి కి ప్రభు అస బనిహి బనావా ॥ 3 ॥

వాలి పలికిన వినమ్రవచనములను విని, శ్రీరాముడు అతనితలను తనచేతితో నిమిరి ఇట్లనెను. "నేను నీ శరీరమును సజీవముగా ఉంచెదను. నీవు ప్రాణములతో ఉండుము'' అందులకు వాలి "ఓ కృపానిధీ! మునులు పెక్కు జన్మలలో తీవ్ర తపస్సులొనర్చినను అవసాన దశలో వారి నోటినుండి రామనామము రాకపోవచ్చును. రామనామ ప్రభావముచే శంకరుడు కాశీ క్షేత్రమున అందఱికిని సమానముగా శాశ్వతమైన మోక్షమును ప్రసాదించుచున్నాడు. అట్టి శ్రీరఘునాథుడే నా భాగ్యవశమున నా కనులముందు స్వయముగా విరాజమానుడై యున్నాడు. ప్రభూ! ఇట్టి సంయోగము మఱలకలుగునా? (చౌ॥ 1-3)

ఛం- సో నయన గోచర జాసు గున నిత నేతి కహి శ్రుతి గావహీఁ ।
జితి పవన మన గో నిరస కరి ముని ధ్యాన కబహుఁక పావహీఁ ॥
మోహి జాని అతి అభిమాన బస ప్రభు కహేఉ రాఖు సరీరహీ ।
అస కవన సఠ హఠి కాటి సురతరు బారి కరిహి బబూరహీ ॥ 1 ॥

అబ నాథ కరి కరునా బిలోకహు దేహు జో బర మాగఊఁ ।
జెహిఁ జోని జన్మౌఁ కర్మ బస తహఁ రామ పద అనురాగఊఁ ॥
యహ తనయ మమ సమ బినయ బల కల్యానప్రద ప్రభు లీజిఏ ।
గహి బాహఁ సుర నర నాహ ఆపన దాస అంగద కీజిఏ ॥ 2 ॥

"శ్రుతులు 'నేతినేతి' యని సర్వదా నీ గుణములను కీర్తించుచుండును. ప్రాణములను, మనస్సును వశమునందుంచుకొని, సర్వేంద్రియములను విషయసుఖములనుండి మఱల్చి, నిరంతర ధ్యానమగ్నులగు మునులకు నీ దర్శనము అరుదుగా మాత్రమే లభించును. అట్టి ప్రభువైన నీవు నా కట్టెదుట నిల్చియుంటివి. నేను మిక్కిలి అభిమానినని తెలిసియు, నీవు నా శరీరమును సజీవముగా నిలుపుకొనుమని పల్కియుంటివి. కల్ప వృక్షమును నఱికి తుమ్మచెట్ల రక్షణకై కంచెను ఏర్పాటు చేయు మూర్ఖుడెవడుండును? (అనగా పూర్ణకామునిగా చేయునట్టి నిన్ను విడిచి, నశ్వరమగు శరీరమును రక్షింపుమని నిన్నే కోరుటయా?) ప్రభూ! కరుణతో నాకొక వరమును ప్రసాదింపుము. నా కర్మననుసరించి, నేను ఏజన్మనెత్తినను శ్రీరాముని పాదములపై నాకు అనురాగము నిల్చియుండుగాక. స్వామీ! కల్యాణదాయకా! వీడే నా కుమారుడు, అంగదుడు. వినయములో బలములో నాతోసరితూగగలవాడు వీనిని అనుగ్రహింపుము. దేవతలకును, మానవులకును ప్రభువైన నీవు నీ అభయహస్తముతో ఆదరించి, వీనినినీదాసునిగా జేసికొనుము. (ఛంద్॥ 1,2)

దో- రామ చరన దృఢ ప్రీతి కరి, బాలి కీన్హ తను త్యాగ ।
సుమన మాల జిమి కంఠ తే, గిరత న జానఇ నాగ ॥ 10 ॥

ఈ విధముగా శ్రీరామునిచరణకమలములయందే భక్తిభావమును దృఢముగా నిలిపి, ఏనుగు మెడలోని పూలమాల దానికి తెలియకుండగనే జాఱిపోయినట్లు వాలి అసువులు అతనికి తెలియకుండగనే అనంతాకాశములో కలిసిపోయెను. (దో॥ 10)

చౌ- రామ బాలి నిజ ధామ పఠావా । నగర లోగ సబ బ్యాకుల ధావా ॥
నానా బిధి బిలాప కర తారా । ఛూటే కేస న దేహ సఁభారా ॥ 1 ॥
తారా బికల దేఖి రఘురాయా । దీన్హ గ్యాన హరి లీన్హీ మాయా ॥
ఛితి జల పావక గగన సమీరా । పంచ రచిత అతి అధమ సరీరా ॥ 2 ॥
ప్రగట సో తను తవ ఆగేఁ సోవా । జీవ నిత్య కెహి లగి తుమ్హ రోవా ॥
ఉపజా గ్యాన చరన తబ లాగీ । లీన్హేసి పరమ భగతి బర మాగీ ॥ 3 ॥
ఉమా దారు జోషిత కీ నాఈఁ । సబహి నచావత రాము గొసాఈఁ ॥
తబ సుగ్రీవహి ఆయసు దీన్హా । మృతక కర్మ బిధివత సబ కీన్హా ॥ 4 ॥
రామ కహా అనుజహి సముఝాఈ । రాజ దేహు సుగ్రీవహి జాఈ ॥
రఘుపతి చరన నాఇ కరి మాథా । చలే సకల ప్రేరిత రఘునాథా ॥ 5 ॥

శ్రీరామచంద్రుడు వాలికి వైకుంఠపదమును అనుగ్రహించెను. (దానివలన అతడు వానర శరీరమును వీడి, పరమహంసలకును దుర్లభమైన పరమపదమును పొందెను) కిష్కింధా(నగర) వాసులు వాలిమృతితో వ్యాకులురై తికమకలకు లోనైరి. వాలిభార్య 'తార' అనేక విధముల విలపించెను. ఆమె శరీరము నేలపై నిల్వలేక పోయెను. కేశములు చెదరిపోయెను. శోక విహ్వలయైన తారకు శ్రీ రఘునాథుడు జ్ఞానోపదేశము చేసి, ఆమె అజ్ఞానమును తొలగించెను. "ఈనశ్వరమైన శరీరము పృథ్వి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము- అనుపంచభూతములతో ఏర్పడినది. అదియు నీ యెదుటనే పడియున్నది. కానీ జీవుడు నిత్యుడు. నీవు ఎవరి కొఱకు ఏడ్చుచున్నావు?" ఈ మాటలతో తారకు జ్ఞానోదయమయ్యెను వెంటనే శ్రీరామునిచరణకమలములపై వ్రాలెను. ఆయననుండి పరమభక్తిని వరముగా పొందెను. (శివుడు పల్కుచున్నాడు.) ఓ ఉమా! శ్రీరామచంద్రప్రభువు అందఱిని ఆటబొమ్మనువలె ఆడించును. శ్రీరామునిఆజ్ఞ మేరకు సుగ్రీవుడు తన అన్నయైనవాలికి విధ్యుక్తముగా అంత్యక్రియలను జరిపించెను. అప్పుడు శ్రీరామచంద్రుడు లక్ష్మణునకు "నీవు వెళ్లి సుగ్రీవుని కిష్కింధకు రాజ్యాభిషిక్తునిగావింపుము- అని ఆదేశించెను. అందఱును శ్రీరాముని చరణములకు ప్రణమిల్లి, అతని ఆజ్ఞతో కిష్కింధకు చేరిరి. (చౌ॥ 1-5)

దో- లఛిమన తురత బొలాఏ, పురజన బిప్ర సమాజ ।
రాజు దీన్హ సుగ్రీవ కహఁ, అంగద కహఁ జుబరాజ ॥ 11 ॥

లక్ష్మణుడు వెంటనే నగరవాసులను, బ్రాహ్మణులను పిలిపించి, వారి అందఱియెదుట సుగ్రీవుని రాజుగాను, అంగదుని యువరాజుగాను చేసెను. (దో॥ 11)

చౌ- ఉమా రామ సమ హిత జగ మాహీఁ । గురు పితు మాతు బంధు ప్రభు నాహీఁ ॥
సుర నర ముని సబ కై యహ రీతీ । స్వారథ లాగి కరహిఁ సబ ప్రీతీ ॥ 1 ॥
బాలి త్రాస బ్యాకుల దిన రాతీ । తన బహు బ్రన చింతాఁ జర ఛాతీ ॥
సొఇ సుగ్రీవ కీన్హ కపిరాఊ । అతి కృపాల రఘుబీర సుభాఊ ॥ 2 ॥
జానతహూఁ అస ప్రభు పరిహరహీఁ । కాహె న బిపతి జాల నర పరహీఁ ॥
పుని సుగ్రీవహి లీన్హ బొలాఈ । బహు ప్రకార నృపనీతి సిఖాఈ ॥ 3 ॥
కహ ప్రభు సును సుగ్రీవ హరీసా । పుర న జాఉఁ దస చారి బరీసా ॥
గత గ్రీషమ బరషా రితు ఆఈ । రహిహఉఁ నికట సైల పర ఛాఈ ॥ 4 ॥
అంగద సహిత కరహు తుమ్హ రాజూ । సంతత హృదయఁ ధరెహు మమ కాజూ॥
జబ సుగ్రీవ భవన ఫిరి ఆఏ । రాము ప్రబరషన గిరి పర ఛాఏ ॥ 5 ॥

(పరమేశ్వరుడు తెలుపుచున్నాడు) పార్వతీ! ప్రపంచమున శ్రీరామునివంటి హితకరుడైన గురువు, తండ్రి, తల్లి, సోదరుడు, స్వామి- ఎవ్వరును లేరు. దేవతలు, మునులు, మనుష్యులు సాధారణముగా స్వార్థదృష్టితోడనే ఇతరులను ప్రేమించెదరు. ఇంతవఱకును సుగ్రీవుడు వాలి భయముతో రాత్రింబవళ్లు గజగజ వణకిపోవుచుండెను. వాలికొట్టిన

దెబ్బలకు అతని శరీరముపై పెక్కు గాయములుండెను. అతనిహృదయము అనవరతము చింతాగ్రస్తమైయుండెను. అట్టి సుగ్రీవుని శ్రీరాముడు కపిరాజుగా జేసెను. నిజముగా రఘువీరుడు అత్యంతదయాళువు. ఈ విషయము తెలిసియు ఇట్టి ప్రభువును విస్మరించెడి జనులు ఆపదలనెడివలలో చిక్కుపడుట ఆశ్చర్యకరము గాదు. పిమ్మట శ్రీరాముడు సుగ్రీవుని బిలిచి, అతనికి అనేకవిధముల రాజనీతిని ఉపదేశించెను. అనంతరము శ్రీరామచంద్రప్రభువు ఇట్లు పలికెను. "ఓ వానరరాజా! సుగ్రీవా! వినుము. నేను పదునాలుగు సంవత్సరముల వఱకు ఏ నగరములోను ప్రవేశింపను. ఇప్పుడు గ్రీష్మఋతువు పోయి, వర్షఋతువు వచ్చినది. కావున సమీపముననే ఒక పర్వతముపై నివసించెదను. అంగదుని వెంటనిడుకొని నీవు రాజ్యపాలన చేయుచుండుము. కాని నా కార్యమును మాత్రము సర్వదా మనస్సులో ఉంచుకొనుము." పిదప సుగ్రీవుడు తనభవనమును చేరెను. శ్రీరాముడు 'ప్రవర్షణ'గిరిపై నివసింపసాగెను. (చౌ॥ 1-5)

దో- ప్రథమహిఁ దేవన్హ గిరి గుహా, రాఖెఉ రుచిర బనాఇ ।
రామ కృపానిధి కఛు దిన, బాస కరహిఁగే ఆఇ ॥ 12 ॥

కృపానిధియైన శ్రీరాముడు అచటికి వచ్చి, కొన్ని దినములు నివసించునని తెలియగానే దేవతలు ముందుగనే ఆ పర్వతమున ఒక గుహను నివాసయోగ్యముగా చేసియుంచిరి. (దో॥ 12)

వర్షశరదృతువుల వర్ణనము

చౌ- సుందర బన కుసుమిత అతి సోభా । గుంజత మధుప నికర మధు లోభా ॥
కంద మూల ఫల పత్ర సుహాఏ । భఏ బహుత జబతే ప్రభు ఆఏ ॥ 1 ॥
దేఖి మనోహర సైల అనూపా । రహే తహఁ అనుజ సహిత సురభూపా ॥
మధుకర ఖగ మృగ తను ధరి దేవా । కరహిఁ సిద్ధ ముని ప్రభు కై సేవా ॥ 2 ॥
మంగలరూప భయఉ బన తబ తే । కీన్హ నివాస రమాపతి జబ తే ॥
ఫటిక సిలా అతి సుభ్ర సుహాఈ । సుఖ ఆసీన తహాఁ ద్వౌ భాఈ ॥ 3 ॥
కహత అనుజ సన కథా అనేకా । భగతి బిరతి నృపనీతి బిబేకా ॥
బరషా కాల మేఘ నభ ఛాఏ । గరజత లాగత పరమ సుహాఏ ॥ 4 ॥

పూలతోనిండిన ఆ వనము మిక్కిలి మనోహరముగా నుండెను. తుమ్మెదలు మధుపానలాలసతో ఝంకారములు చేయుచుండెను. ప్రభువు వచ్చినప్పటి నుండియు, అచట కందమూలఫలములు, పత్రములు సమృద్ధములయ్యెను. మనస్సునకు ఆహ్లాదమును గూర్చు నిరుపమానమైన ఆ పర్వతమును చూచి, దేవదేవుడైన శ్రీరాముడు తనతమ్ముడైన లక్ష్మణునితో అచ్చటనే యుండసాగెను. దేవతలు, సిద్ధులు, మునులు అచ్చట తుమ్మెదల, పక్షుల, వన్యప్రాణుల రూపములను దాల్చి, ప్రభువును సేవించుచుండిరి. లక్ష్మీపతియగు శ్రీరామునిపాదస్పర్శచే ఆ స్థలము మిక్కిలి పునీతమై శుభప్రదమాయెను. అత్యంతకాంతిమంతమైన ఒక స్ఫటికశిలపై సోదరులిద్దఱును ఆసీనులై యుండిరి. శ్రీరామచంద్రుడు తమ్ముడైన లక్ష్మణునకు భక్తి వైరాగ్య రాజనీతివివేకములకు సంబంధించిన

అనేకకథలను నుడువుచుండెను. వర్ష ఋతువునందు ఆకాశమున మేఘములు గర్జించుచు మిక్కిలి చూడముచ్చటగా నుండెను. (చౌ॥ 1-4)

దో- లఛిమన దేఖు మోర గన, నాచత బారిద పేఖి ।
గృహీ బిరతి రత హరష జస, బిష్ను భగత కహుఁ దేఖి ॥

"లక్ష్మణా! చూడుము. వైరాగ్యమునందభిలాషగల గృహస్థుడు విష్ణుభక్తుని దర్శించినంత మాత్రముననే ఎంతగానో పొంగిపోవునట్లు మేఘదర్శనమునకు త్రుళ్లింతలిడుచు నెమళ్లు ఆనందాతిరేకమున పురులువిప్పి నాట్యమాడుచున్నవి. (దో॥ 13)

చౌ- ఘన ఘమండ నభ గరజత ఘోరా । ప్రియా హీన డరపత మన మోరా ॥
దామిని దమక రహ న ఘన మాహీఁ । ఖల కై ప్రీతి జథా థిర నాహీఁ ॥ 1 ॥
బరషహిఁ జలద భూమి నిఅరాఏఁ । జథా నవహిఁ బుధ బిద్యా పాఏఁ ॥
బూఁద అఘాత సహహిఁ గిరి కైసేఁ । ఖల కే బచన సంత సహ జైసేఁ ॥ 2 ॥
ఛుద్ర నదీఁ భరి చలీఁ తోరాఈ । జస థోరేహుఁ ధన ఖల ఇతరాఈ ॥
భూమి పరత భా ఢాబర పానీ । జను జీవహి మాయా లపటానీ ॥ 3 ॥
సమిటి సమిటి జల భరహిఁ తలావా । జిమి సదగున సజ్జన పహిఁ ఆవా ॥
సరితా జల జలనిధి మహుఁ జాఈ । హోఇ అచల జిమి జివ హరి పాఈ॥ 4 ॥

ఆకాశమున మేఘములు గంభీరముగా ఘోరగర్జనలను గావించుచున్నవి. నా ప్రియమైన సీత చెంత లేనందున నామనస్సు ఆందోళనమునకు లోనగుచున్నది. మేఘములయందు విద్యుల్లత దుష్టునిమైత్రివలె క్షణకాలమే తళుక్కుమనుచున్నది. విద్యలు అబ్బిన పిమ్మట జ్ఞానులు వినమ్రులైయున్నట్లు మేఘములు పృథ్వికి సమీపముగా వచ్చి వర్షించుచున్నవి. దుష్టులమాటలను సజ్జనులు సహించునట్లు వర్షపుచినుకులదెబ్బలను పర్వతములు ఓర్చు కొనుచున్నవి. (పర్వతములు అచలములు. వర్షములతాకిడులప్రభావము వాటిపై ఏమాత్రము ఉండదు. అట్లే దుష్టుల దురాగతములకు సజ్జనులు లేశమాత్రమును చలింపరు.) కొంచెము సంపద కల్గినంతనే అధముడు గర్వముతో మిడిసిపడునట్లు చిన్నచిన్న నదులు వరదలై పొంగి తీరములను కోయుచున్నవి. జీవుడు మాయావశుడై, మలినుడైనట్లు నీరు నేలపై బడినంతనే మలిన మగుచున్నది. సద్గుణములు ఒక్కొక్కటిగా సజ్జనునిచేరునట్లు జలములు అన్ని దిశలనుండి వచ్చి చెఱువులను చేరుచున్నవి. జీవుడు శ్రీహరిలో లీనమై, జననమరణములనుండి ముక్తుడైనట్లు నదీజలములు సాగరమున లీనమై తద్రూపమును పొందుచున్నవి. (చౌ॥ 1-4)

దో- హరిత భూమి తృన సంకుల, సముఝి పరహిఁ నహిఁ పంథ ।
జిమి పాషండ బాద తేఁ, గుప్త హోహిఁ సదగ్రంథ ॥ 14 ॥

గడ్డితో నిండిన భూమిపై పచ్చదనము వ్యాపించినది. పాషండుల ప్రచారమువలన ఉత్తమ గ్రంథములు మఱుగున బడినట్లు గడ్డిచే కప్పబడి, మార్గములు కన్పడకున్నవి. (దో॥ 14)

చౌ- దాదుర ధుని చహు దిసా సుహాఈ । బేద పఢహిఁ జను బటు సముదాఈ ॥
నవ పల్లవ భఏ బిటప అనేకా । సాధక మన జస మిలేఁ బిబేకా ॥ 1 ॥
అర్క జవాస పాత బిను భయఊ । జస సురాజ ఖల ఉద్యమ గయఊ ॥
ఖోజత కతహుఁ మిలఇ నహిఁ ధూరీ । కరఇ క్రోధ జిమి ధరమహి దూరీ ॥ 2 ॥
ససి సంపన్న సోహ మహి కైసీ । ఉపకారీ కై సంపతి జైసీ ॥
నిసి తమ ఘన ఖద్యోత బిరాజా । జను దంభిన్హ కర మిలా సమాజా ॥ 3 ॥
మహాబృష్టి చలి ఫూటి కిఆరీఁ । జిమి సుతంత్ర భఏఁ బిగరహిఁ నారీఁ ॥
కృషీ నిరావహిఁ చతుర కిసానా । జిమి బుధ తజహిఁ మోహ మద మానా ॥ 4 ॥
దేఖిఅత చక్రబాక ఖగ నాహీఁ । కలిహి పాఇ జిమి ధర్మ పరాహీఁ ॥
ఊషర బరషఇ తృన నహిఁ జామా । జిమి హరిజన హియఁ ఉపజ న కామా ॥ 5 ॥
బిబిధ జంతు సంకుల మహి భ్రాజా । ప్రజా బాఢ జిమి పాఇ సురాజా ॥
జహఁ తహఁ రహే పథిక థకి నానా । జిమి ఇంద్రియ గన ఉపజేఁ గ్యానా ॥ 6 ॥

నలుదిశలయందును మండూకధ్వనులు బ్రహ్మచారులవేదఘోషలాయనునట్లు మనోహరముగా వినవచ్చుచున్నవి. జ్ఞానమును పొందిన సాధకునిమనస్సు ఉల్లాసముతో నిండినట్లుగా వృక్షములు తొడిగిన కొత్త చిగురుటాకులతో పచ్చదనము నిండి, అవి కమనీయములై శోభించుచున్నవి. ఉత్తమునిరాజ్యములో దుష్టులపన్నాగములు నేలపాలగునట్లు జిల్లేడు, జవాస చెట్లఆకులు రాలిపోయినవి. క్రోధముచే ధర్మము అణగారిపోయినట్లు వర్షముచే ధూళి అణగిపోయినది. పరోపకారియైన పురుషునిసంపదవలె పృథ్వి సస్యశ్యామలమై శోభిల్లుచున్నది. డాంబికజనులు కూడళ్లలో గుమిగూడినయట్లు రాత్రులయందు చీకట్లలో మిణుగురు పురుగులు. మినుకుమినుకుమనుచున్నవి. విశృంఖలప్రవృత్తిగల స్త్రీలు చెడుమార్గముల పాలైనట్లు నిరాఘాటముగా సాగు కుంభ వృష్టికారణమున జలములు పంటపొలాలలో కట్టలుతెంచుకొని ప్రవహించుచున్నవి. విద్వాంసులు మదమోహ దురభిమానములను సమూలముగా రూపుమాపునట్లు తెలివైన రైతులు కలుపుమొక్కలను తీసివేయుచున్నారు. కలియుగము కాలుమోపినంతనే ధర్మము కాలికిబుద్ధిచెప్పినట్లు వర్షాకాలము ప్రారంభమైనంతనే చక్రవాకములు అదృశ్యములగుచున్నవి. హరిభక్తులమనస్సులలో కామవాసనలు ఉత్పన్నము కానట్లు ఊసరక్షేత్రములపై వర్షములుపడినను అందు గడ్డి మొలచుట లేదు. మంచి ప్రభుత్వములో ప్రజలు అన్ని విధములుగా సమృద్ధిని పొందినట్లు నానావిధ ప్రాణులతో నిండి, పృథ్వి శోభిల్లుచున్నది. జ్ఞానోదయమైనంతనే ఇంద్రియములు తమచాంచల్యమును వీడి శాంతిని పొందినట్లు, వర్ష-ఋతువు ప్రారంభముకాగానే యాత్రికులు తమప్రయాణములను మాని, తమ తమ స్థానములలో విశ్రాంతిని గైకొనుచున్నారు. (చౌ॥ 1-5)

దో- కబహుఁ ప్రబల బహ మారుత, జహఁ తహఁ మేఘ బిలాహిఁ ।
జిమి కపూత కే ఉపజేఁ, కుల సద్ధర్మ నసాహిఁ ॥ 15(క) ॥

దో- కబహుఁ దివస మహఁ నిబిడ తమ, కబహుఁక ప్రగట పతంగ।
బినసఇ ఉపజఇ గ్యాన జిమి, పాఇ కుసంగ సుసంగ ॥ 15(ఖ) ॥

కుపుత్రుడు జన్మించుటచే వంశమునందలి ఉత్తమధర్మములు భ్రష్టములైపోవునట్లు అప్పుడప్పుడు అతివేగముగావీచెడి గాలులచే మేఘములు ఛిన్నాభిన్నములగుచున్నవి. దుర్జనసాంగత్యమువలన జ్ఞానము అడుగునబడి, సత్సాంగత్యమువలన మఱల ఆ జ్ఞానము వెలుగులను విరజిమ్మునట్లు పగలు మేఘములు ఆవరించుటచే సూర్యుడు కప్పబడుటవలన అంధకారము అలము కొని, మేఘములు చెదరి పోయినంతనే సూర్యుడు వెలుగులను ప్రసాదించుచున్నాడు. (దో॥ 15. క,ఖ)

చౌ- బరషా బిగత సరద రితు ఆఈ । లఛిమన దేఖహు పరమ సుహాఈ ॥
ఫూలేఁ కాస సకల మహి ఛాఈ। జను బరషాఁ కృత ప్రగట బుఢాఈ ॥ 1 ॥
ఉదిత అగస్తి పంథ జల సోషా । జిమి లోభహి సోషఇ సంతోషా ॥
సరితా సర నిర్మల జల సోహా। సంత హృదయ జస గత మద మోహా ॥ 2 ॥
రస రస సూఖ సరిత సర పానీ । మమతా త్యాగ కరహిఁ జిమి గ్యానీ ॥
జాని సరద రితు ఖంజన ఆఏ । పాఇ సమయ జిమి సుకృత సుహాఏ ॥ 3 ॥
పంక న రేను సోహ అసి ధరనీ । నీతి నిపున నృప కై జసి కరనీ ॥
జల సంకోచ బికల భఇఁ మీనా। అబుధ కుటుంబీ జిమి ధనహీనా ॥ 4 ॥
బిను ఘన నిర్మల సోహ అకాసా। హరిజన ఇవ పరిహరి సబ ఆసా ॥
కహుఁ కహుఁ బృష్టి సారదీ థోరీ । కోఉ ఏక పావ భగతి జిమి మోరీ ॥ 5 ॥

లక్ష్మణా! చూడుము. వర్షఋతువు గడచి పోయినది. మిక్కిలి మనోహరమైన శరదృతువు అడుగిడినది. వర్షఋతువు యొక్క వార్ధక్యమునకు సూచకమా? అనునట్లు నేలపై తెల్లని కాసగడ్డి వ్యాపించి యున్నది. తృప్తిజెందిన వెంటనే లోభము శుష్కించినట్లు అగస్త్యనామకనక్షత్రము ఉదయింపగనే మార్గమునందు జలములు ఇంకిపోయెను. అరిషడ్వర్గమును జయించిన సజ్జనుల హృదయములు స్వచ్ఛములై శోభిల్లునట్లు నదీతటాకములోని జలములు నిర్మలములై తొణకిసలాడుచున్నవి. జ్ఞానియైనవాడు క్రమక్రమముగా మమతను త్యజించునట్లు నదీతటాకములయందలి జలములు తిన్నతిన్నగా ఇంకిపోవుచున్నవి. సమయము ఆసన్నము కాగానే సత్కర్మఫలములు ప్రకటితములౌనట్లు, శరదృతువు రాగానే ఖంజన(వలస) పక్షులు వచ్చి చేరుచున్నవి. భూమిపై ఎచ్చటను బురదగాని, ధూళిగాని లేదు. అందువలన నీతికోవిదుడైన రాజు గారి పరిపాలనవలె భూమి శోభిల్లుచున్నది. మూర్ఖుడైన కుటుంబయజమాని నిర్ధనుడై వ్యాకులుడైనట్లు తటాకములలో నీరు ఇంకి పోవుటచే అందలిచేపలు వ్యాకులతనొందుచున్నవి. భగవద్భక్తుడు ఆశలను త్యజించి శోభించునట్లు మేఘములులేని నిర్మలాకాశము శోభిల్లుచున్నది. నాయనా! భక్తి గలవారు అరుదుగా లభించునట్లు శరదృతువునందు చినుకులు అక్కడక్కడ పడుచున్నవి. (చౌ॥ 1-5)

దో- చలే హరషి తజి నగర నృప, తాపస బనిక భిఖారి ।
జిమి హరిభగతి పాఇ శ్రమ, తజహిఁ ఆశ్రమీ చారి ॥ 16 ॥

భగవద్భక్తిని పొందిన నాలుగు ఆశ్రమములవారు ప్రాపంచికశ్రమలను వీడినట్లు శరదృతువునందు రాజు జైత్రయాత్రకై, తాపసి తపశ్చర్యకై, వ్యాపారి వ్యాపారనిమిత్తమై, విద్వాంసులు సంపాదనకొఱకై, హర్షముతో నగరమును విడిచి పోవుచుండిరి. (దో॥ 16)

చౌ- సుఖీ మీన జే నీర అగాధా । జిమి హరి సరన న ఏకఉ బాధా ॥
ఫూలేఁ కమల సోహ సర కైసా । నిర్గున బ్రహ్మ సగున భఏఁ జైసా ॥ 1 ॥
గుంజత మధుకర ముఖర అనూపా । సుందర ఖగ రవ నానా రూపా ॥
చక్రబాక మన దుఖ నిసి పేఖీ । జిమి దుర్జన పర సంపతి దేఖీ ॥ 2 ॥
చాతక రటత తృషా అతి ఓహీ । జిమి సుఖ లహఇ న సంకరద్రోహీ ॥
సరదాతప నిసి ససి అపహరఈ । సంత దరస జిమి పాతక టరఈ ॥ 3 ॥
దేఖి ఇందు చకోర సముదాఈ । చితవహిఁ జిమి హరిజన హరి పాఈ ॥
మసక దంస బీతే హిమ త్రాసా । జిమి ద్విజ ద్రోహ కిఏఁ కుల నాసా ॥ 4 ॥

భగవదాశ్రయము పొందినవారు ఎట్టి బాధలును లేకుండ సుఖశాంతులతో నుండునట్లు లోతైన నీటిలో చేపలు హాయిగా జీవించుచున్నవి. నిర్గుణబ్రహ్మ సగుణబ్రహ్మమైయై దర్శనానందమును గూర్చినట్లు సరోవరములు వికసితకమలములతో విలసిల్లుచు, నయనానందమును కలిగించు చున్నవి. తుమ్మెదల ఝుంకారములు, నానావిధ పక్షులకలరవములు వింతవింతలై వీనులవిందు గావించుచున్నవి. దుర్జనులు ఇతరుల సంపదలను జూచి, ఈర్ష్యతో దుఃఖితులైనట్లు, రాత్రులను జూచి, చక్రవాకములు కలతచెందుచున్నవి. శివద్రోహి తృప్తియు, సుఖమూ లేక పరితపించు చుండునట్లు చాతకములు దాహముచే నిరంతరము గోలచేయుచున్నవి. సజ్జనుల దర్శనముచే పాపములంతరించి పోవునట్లు శరచ్చంద్రుని రాకవలన రాత్రులయందు వేడి చల్లారిపోవుచున్నది. పరమభక్తులు శ్రీహరిని నిర్నిమేష నేత్రులై దర్శించునట్లు చకోరములు పూర్ణచంద్రుని రెప్పవాల్చక చూచుచున్నవి. బ్రాహ్మణద్వేషమువలన కులములు నష్టములైపోవునట్లు చలివలన దోమలు, ఈగలు నశించుచున్నవి. (చౌ॥ 1-4)

దో- భూమి జీవ సంకుల రహే, గఏ సరద రితు పాఇ ।
సదగుర మిలేఁ జాహిఁ జిమి, సంసయ భ్రమ సముదాఇ ॥ 17 ॥

సద్గురువు లభించుటతో సందేహములు, భ్రమలు తొలగునట్లు, వర్షాకాలమున అంతటను వ్యాపించిన క్రిమికీటకాదులన్నియును శరదాగమముతో నశించి పోవుచున్నవి. (దో॥ 17)

లక్ష్మణుని ఆగ్రహము

చౌ- బరషా గత నిర్మల రితు ఆఈ । సుధి న తాత సీతా కై పాఈ ॥
ఏక బార కైసెహుఁ సుధి జానౌఁ । కాలహు జీతి నిమిష మహుఁ ఆనౌఁ ॥ 1 ॥

కతహుఁ రహడ జౌఁ జీవతి హోఈ । తాత జతన కరి ఆనఉఁ సోఈ ॥
సుగ్రీవహుఁ సుధి మోరి బిసారీ । పావా రాజ కోస పుర నారీ ॥ 2 ॥
జెహిఁ సాయక మారా మైఁ బాలీ । తెహిఁ సర హతౌఁ మూఢ కహఁ కాలీ ॥
జాసు కృపాఁ ఛూటహిఁ మద మోహా । తా కహుఁ ఉమా కి సపనెహుఁ కోహా ॥ 3 ॥
జానహిఁ యహ చరిత్ర ముని గ్యానీ । జిన్హ రఘుబీర చరన రతి మానీ ॥
లఛిమన క్రోధవంత ప్రభు జానా । ధనుష చఢాఇ గహే కర బానా ॥ 4 ॥

వర్షాకాలము గడచి పోయినది. నిర్మలమైన శరదృతువు వచ్చినది. కాని నాయనా! సీత జాడ తెలియలేదు. ఒక్కసారి జానకిఆచూకి తెలిసినచో యమునినైనను జయించి, క్షణములో ఆమెను దీసికొని వచ్చెదను. నాయనా! ఆమె ఎక్కడ ఉన్నను జీవించియున్నచో ప్రయత్నించి, అవశ్యముగా తీసికొని వచ్చెదను. సుగ్రీవుడు రాజ్యమును, కోశాగారమును, నగరమును, భార్యను పొంది నన్ను మఱచినట్లున్నాడు. వాలిని వధించినబాణముతోడనే రేపే ఆ మూఢుని తుదముట్టింపవలసి వచ్చును, (శివుడు పల్కుచున్నాడు) ఉమా! ఎవని అనుగ్రహముచే మదము, మోహము, క్రోధము పటాపంచలగునో అట్టి రాఘవునకు స్వప్నములోనైనను కోపము వచ్చునా? (ఇది లీలా విలాసము మాత్రమే.) శ్రీరామచంద్రునిచరణములపై భక్తిప్రపత్తులుగల జ్ఞానులుమాత్రమే ఈ లీలారహస్యమును ఎఱుంగగలరు. ప్రభువు కుపితుడగుటను జూచి లక్ష్మణుడు ధనుర్బాణములను ధరించెను. (చౌ॥ 1-4)

దో- తబ అనుజహి సముఝావా, రఘుపతి కరునా సీంవ ।
భయ దెఖాఇ లై ఆవహు, తాత సఖా సుగ్రీవ ॥ 18 ॥

కరుణాసాగరుడైన శ్రీరాముడు లక్ష్మణునితో "లక్ష్మణా! సుగ్రీవుడు మనమిత్రుడు. అతనిని కేవలము భయపెట్టి ఇక్కడికి తీసికొని రమ్ము (చంపవలదు)" అని నచ్చజెప్పి, పంపెను. (దో॥ 18)

చౌ- ఇహాఁ పవనసుత హృదయఁ బిచారా । రామ కాజు సుగ్రీవఁ బిసారా ॥
నికట జాఇ చరనన్హి సిరు నావా । చారిహు బిధి తెహి కహి సముఝావా ॥ 1 ॥
సుని సుగ్రీవఁ పరమ భయ మానా । బిషయఁ మోర హరి లీన్హెఉ గ్యానా ॥
అబ మారుతసుత దూత సమూహా । పఠవహు జహఁ తహఁ బానర జూహా ॥ 2 ॥
కహహు పాఖ మహుఁ ఆవ న జోఈ । మోరేఁ కర తా కర బధ హోఈ ॥
తబ హనుమంత బొలాఏ దూతా । సబ కర కరి సనమాన బహూతా ॥ 3 ॥
భయ అరు ప్రీతి నీతి దెఖరాఈ । చలే సకల చరనన్హి సిర నాఈ ॥
ఏహి అవసర లఛిమన పుర ఆఏ । క్రోధ దేఖి జహఁ తహఁ కపి ధాఏ ॥ 4 ॥

ఇక్కడ (కిష్కింధలో) పవనపుత్రుడైన హనుమంతుడు "సుగ్రీవుడు శ్రీరాముని కార్యమును పూర్తిగా విస్మరించినాడు" అని తలంచుచుండెను. అతడు సుగ్రీవుని యొద్దకు వెళ్లి, ప్రణమిల్లి, సామ దాన భేద దండో

పాయములను గుర్తుచేసి అతనికి నచ్చజెప్పెను. ఇదియంతయు విని సుగ్రీవుడు మిక్కిలి భీతిల్లి ఇట్లు పలికెను. "విషయ వాసనలు నా జ్ఞానమును హరించినవి. పావనీ! వానర సమూహములు ఉన్నస్థలములకు నీవు దూతలను బంపుము. ఒక పక్షమురోజులలో వారి నందఱిని ఇక్కడికి రమ్మని చెప్పుము. అట్లు రానిచో వారు నాచే మృత్యువాత పడెదరు" అప్పుడు హనుమంతుడు దూతలను పిలిచి, వారిని మిక్కిలి గౌరవించి, వారికి నయ, భయ, ప్రీతి వచనముల ద్వారా సుగ్రీవాజ్ఞను వినిపించెను. వారు ఆయనకు నమస్కరించి, వెళ్లి పోయిరి. ఇంతలో లక్ష్మణుడు నగరమున (కిష్కింధలో) ప్రవేశించెను. అతడు కోపముతోనున్నాడని గ్రహించి, వానరులందఱును అటు నిటు పరుగులు దీసిరి. (చౌ॥ 1-4)

దో- ధనుష చఢాఇ కహా తబ, జారి కరఉఁ పుర ఛార।
బ్యాకుల నగర దేఖి తబ, ఆయఉ బాలికుమార ॥ 19 ॥

అప్పుడు లక్ష్మణుడు ధనుస్సును ఎక్కుపెట్టి "ఇప్పుడే ఈ నగరమును కాల్చి, భస్మమొనర్చెదను"- అనెను. నగరమంతయు వ్యాకులపడినదని గ్రహించి, వాలి పుత్రుడైన అంగదుడు లక్ష్మణుని కడకు వచ్చెను. (దో॥ 19)

చౌ- చరన నాఇ సిరు బినతీ కీన్హీ। లఛిమన అభయ బాఁహ తెహి దీన్హీ ॥
క్రోధవంత లఛిమన సుని కానా। కహ కపీస అతి భయఁ అకులానా ॥ 1 ॥
సును హనుమంత సంగ లై తారా। కరి బినతీ సముఝాఉ కుమారా ॥
తారా సహిత జాఇ హనుమానా। చరన బంది ప్రభు సుజస బఖానా ॥ 2 ॥
కరి బినతీ మందిర లై ఆఏ। చరన పఖారి పలఁగ బైఠాఏ ॥
తబ కపీస చరనన్హి సిరు నావా। గహి భుజ లఛిమన కంఠ లగావా ॥ 3 ॥
నాథ బిషయ సమ మద కఛు నాహీఁ। ముని మన మోహ కరఇ ఛన మాహీఁ ॥
సునత బినీత బచన సుఖ పావా। లఛిమన తెహి బహు బిధి సముఝావా ॥ 4 ॥
పవన తనయ సబ కథా సునాఈ। జెహి బిధి గఏ దూత సముదాఈ ॥ 5 ॥

అతడు లక్ష్మణుని పాదములకు శిరసా ప్రణమిల్లి, ప్రార్థించెను. అప్పుడు లక్ష్మణుడతని భుజములను పట్టుకొని లేపి, 'భయపడకుము' అని అభయమిచ్చెను. లక్ష్మణునికోపమును గూర్చి విని, వానరరాజు సుగ్రీవుడు భయముతో వణికిపోయెను. హనుమంతుని జూచి, సుగ్రీవుడు "ఓ మారుతీ! నీవు తారను వెంటనిడుకొని పోయి, రాజకుమారుడైన లక్ష్మణునకు నా ప్రార్థనను విన్నవించి, ఆయన కోపమును చల్లార్చుము" అని పలికెను. హనుమంతుడు తారతో గూడి వెళ్లి, లక్ష్మణుని చరణములకు వందనమాచరించి, ప్రభువును కీర్తించెను. పిమ్మట మిగుల ప్రార్థించి, ఆయనను భవనములోనికి గొని వచ్చెను. ఆయన కాళ్ళు కడిగి మంచముపై కూర్చుండ బెట్టెను. పిదప సుగ్రీవుడతని చరణములకు ప్రణమిల్లెను. లక్ష్మణుడతని భుజములను పట్టుకొని లేపి, ఆలింగనమొనర్చుకొనెను. సుగ్రీవుడు పల్కెను. "ప్రభూ! విషయ భోగములతో సమానమగు మత్తు పదార్థము లెవ్వియును లేవు. ఇవి క్షణములో మునులకు సైతము మనో వికారములను గూర్చును. "(మేము వానరులము విషయసుఖలోలురము) సుగ్రీవుని వినయవచనములకు తృప్తి చెంది,

లక్ష్మణుని మనస్సు చల్లబడెను. సుగ్రీవునకు అతడు అనేకవిధముల ధైర్యమును గూర్చెను. అప్పుడు హనుమంతుడు దూతలను పంపిన సమాచారమును గూడ లక్ష్మణునకు వినిపించెను. (చౌ॥ 1-5)

దో- హరషి చలే సుగ్రీవ తబ, అంగదాది కపి సాథ।
రామానుజ ఆగేఁ కరి, ఆఏ జహఁ రఘునాథ॥ 20॥

లక్ష్మణుడు ముందు నడచుచుండగా సుగ్రీవుడు, అంగదాది వానరులను వెంటనిడుకొని సంతోషముతో ఆయనను అనుసరించుచు శ్రీ రఘునాథుని కడకు వచ్చెను. (దో॥ 20)

చౌ- నాఇ చరన సిరు, కహ కర జోరీ। నాథ మోహి కఛు నాహిన ఖోరీ॥
అతిసయ ప్రబల దేవ తవ మాయా। ఛూటఇ రామ కరహు జౌఁ దాయా॥ 1॥
బిషయ బస్య సుర నర ముని స్వామీ। మైఁ పావఁర పసు కపి అతి కామీ॥
నారి నయన సర జాహి న లాగా। ఘోర క్రోధ తమ నిసి జో జాగా॥ 2॥
లోభ పాఁస జెహిఁ గర న బంధాయా। సో నర తుమ్హ సమాన రఘురాయా॥
యహ గున సాధన తేఁ నహిఁ హోఈ। తుమ్హారీ కృపాఁ పావ కొఇ కోఈ॥ 3॥
తబ రఘుపతి బోలే ముసుకాఈ। తుమ్హ ప్రియ మోహి భరత జిమి భాఈ॥
అబ సోఇ జతను కరహు మన లాఈ। జెహి బిధి సీతా కై సుధి పాఈ॥ 4॥

సుగ్రీవుడు శ్రీ రఘునాథునిచరణములకు శిరసా ప్రణమిల్లి, అంజలిఘటించి ఇట్లనెను. "ప్రభూ! నాదోషమేమియును లేదు. మీ మాయ అత్యంతప్రబలమైనది. రామా! మీదయ గలిగినప్పుడే ఆ మాయనుండి జీవులకు విముక్తికలుగును. స్వామీ! దేవతలు, మునులు, మనుష్యులు, అందఱును విషయసుఖములకు బానిసలే. నేనైతే పామరుడను, అంతేగాదు పశువును, అందునా అతికామియైన వానరుడను. ఓ రఘునాథ! స్త్రీల చూడ్కులనెడి శరములకు గురికానివాడు, భయంకరక్రోధమనెడి చీకటిరాత్రులయందు జాగ్రుతి కలిగియుండెడివాడు, లోభమనెడి ఉచ్చులలో చిక్కుకొననివాడు నీతో సమానుడగును. ఈ గుణములు సాధనవలన లభ్యములు గావు. కేవలము నీ కృపవలన చాలా అరుదుగా కొందఱికిమాత్రమే లభించును." అప్పుడు శ్రీ రఘువరుడు చిఱునవ్వుతో "సోదరా! నీవు నాకు భరతునివలె ప్రీతిపాత్రుడవు. ఇపుడు సీతజాడ తెలిసికొనుటకై మనఃపూర్వకముగా యత్నింపుము" అని నుడివెను. (చౌ॥ 1-4)

వానరులచే సీతాన్వేషణము

దో- ఏహి బిధి హోత బతకహీ, ఆఏ బానర జూథ।
నానా బరన సకల దిసి, దేఖిఅ కీస బరూథ॥ 21॥

ఈ సంభాషణ కొనసాగుచుండగనే వానర యూథములనేకములు వచ్చి, అచటికి చేరెను. నలుదెసలయందు ఎచ్చట జూచినను వివిధవర్ణములుగల వానరములే కన్పించుచుండెను. (దో॥ 21)

చౌ- బానర కటక ఉమా మైం దేఖా । సో మూరుఖ జో కరన చహ లేఖా ॥
ఆఇ రామ పద నావహిం మాథా । నిరఖి బదను సబ హోహిం సనాథా ॥ 1 ॥
అస కపి ఏక న సేనా మాహీం । రామ కుసల జెహి పూఛీ నాహీం ॥
యహ కఛు నహిం ప్రభు కఇ అధికాఈ । బిస్వరూప బ్యాపక రఘురాఈ ॥ 2 ॥
ఠాఢే జహం తహం ఆయసు పాఈ । కహ సుగ్రీవ సబహి సముఝాఈ ॥
రామ కాజు అరు మోర నిహోరా । బానర జూథ జాహు చహుం ఓరా ॥ 3 ॥
జనకసుతా కహుం ఖోజహు జాఈ । మాస దివస మహం ఆఏహు భాఈ ॥
అవధి మేటి జో బిను సుధి పాఏం । ఆవఇ బనిహి సో మోహి మరాఏం ॥ 4 ॥

(శివుడు వచించుచున్నాడు.) భవానీ! నేను ఆ వానరసేనను చూచితిని. అవి అసంఖ్యాకములుగానున్నవి. లెక్కింపనెవ్వరికిని తరముగాదు. వాటిని లెక్కింపబూనినవాడు నిజముగా మూర్ఖుడే. వానరములన్నియును శ్రీరాముని చరణములకు ప్రణమిల్లెను. అవి శ్రీరాముని దర్శనముచే కృతార్థతనొందుచుండెను. అంతటి అసంఖ్యాక సైన్యములో గూడ శ్రీరాముని కుశల ప్రశ్నలకు నోచుకొనని వానరము ఒక్కటియు లేదు. ప్రభువు ప్రతి వానరమును కుశలమడిగెను. ఆయనకిది ఒక గొప్ప విషయముగాదు. ఏలనన శ్రీరఘునాథుడు విశ్వరూపుడు, సర్వవ్యాపకుడు. సుగ్రీవుని ఆజ్ఞల మేరకు ఆ వానరములు ఎక్కడివక్కడ నిలిచి పోయెను. అప్పుడతడు వారినందఱిని ఇట్లాదేశించెను. "వానరులారా! ఇది శ్రీరామచంద్రుని కార్యము. నా ఆజ్ఞ. మీరన్నిదిశలకును వెళ్లి, సీతాదేవి జాడ తెలిసి కొని రండు. సోదరులారా! ఒక్క నెలలోపల తప్పక తిరిగి రావలెను. ఈ అవధి దాటిన పిదప సీతాదేవి వార్తను తెలిసి కొనకుండా వచ్చిన వారికి నా చేతిలో మరణముతప్పదు. (చౌ॥ 1-4)

దో- బచన సునత సబ బానర, జహం తహం చలే తురంత ।
తబ సుగ్రీవం బోలాఏ, అంగద నల హనుమంత ॥ 22 ॥

సుగ్రీవాజ్ఞను విని, వానరులందఱును నలుదిశలకును వెళ్లిపోయిరి. అప్పుడు సుగ్రీవుడు అంగద, నల, హనుమదాది ప్రముఖ వీరులను పిలిచెను. (దో॥ 22)

చౌ- సునహు నీల అంగద హనుమానా । జామవంత మతిధీర సుజానా ॥
సకల సుభట మిలి దచ్ఛిన జాహూ । సీతా సుధి పూంఛేహు సబ కాహూ ॥ 1 ॥
మన క్రమ బచన సో జతన బిచారేహూ । రామచంద్ర కర కాజు సంవారేహు ॥
భాను పీఠి సేఇఅ ఉర ఆగీ । స్వామిహి సర్బ భావ ఛల త్యాగీ ॥ 2 ॥
తజి మాయా సేఇఅ పరలోక । మిటహిం సకల భవసంభవ సోకా ॥
దేహ ధరే కర యహ ఫలు భాఈ । భజిఅ రామ సబ కామ బిహాఈ ॥ 3 ॥
సోఇ గునగ్య సోఈ బడభాగీ । జో రఘుబీర చరన అనురాగీ ॥
ఆయసు మాగి చరన సిరు నాఈ । చలే హరషి సుమిరత రఘురాఈ ॥ 4 ॥

పాఛేఁ పవన తనయ సిరు నావా । జాని కాజ ప్రభు నికట బొలావా ॥
పరసా సీస సరోరుహ పానీ । కరముద్రికా దీన్హి జన జానీ ॥ 5 ॥
బహు ప్రకార సీతహి సముఝాఎహు । కహి బల బిరహ బేగి తుమ్హ ఆఎహు ॥
హనుమత జన్మ సుఫల కరి మానా । చలెఉ హృదయఁ ధరి కృపానిధానా ॥ 6 ॥
జద్యపి ప్రభు జానత సబ బాతా । రాజనీతి రాఖత సురత్రాతా ॥ 7 ॥

సుగ్రీవుడు ఇట్లు వచించెను. సర్వసమర్థులైన ఓ ధీరులారా! నీల! అంగద! హనుమంత! జాంబవంత! వినుడు. మీరందఱును దక్షిణ దిశగా పొండు. కలిసిన ప్రతివ్యక్తిని 'సీతాదేవి జాడను గూర్చి' అడుగుడు. త్రికరణశుద్ధిగా ప్రయత్నింపుడు, ఆలోచింపుడు. శ్రీరామచంద్రుని కార్యమును నెరవేర్చుడు. సూర్యకిరణముల తాపమును వీపున భరించుచు వినమ్రులై ఆయనను సేవింపవలెను. చలికి బాధపడువాడు సూర్య కిరణములకు వీపును జూపుచు సేవింపవలెను. అభిముఖులై అగ్నిని సేవింపవలెను. ప్రభువును త్రికరణశుద్ధిగా నిష్కపటముగా సేవింపవలెను. మమతాసక్తులను వీడి, పరలోక ప్రాప్తికై భగవత్సేవ చేయవలెను. దానివలన జననమరణజనిత శోకసంతాపములు అన్నియును పటాపంచలగును. సోదరులారా! మనోరథములనన్నింటిని పరిత్యజించి, శ్రీరామసేవలను కొనసాగింపవలెను. శరీరమును ధరించినందులకు శ్రీరాముని భజించుటయే గొప్పఫలము. శ్రీరామునిచరణములపై భక్తిగలవాడే గుణవంతుడు, మహాభాగ్యశాలి.'' ఈమాటలను శ్రద్ధగా విని, ఆజ్ఞలను గైకొని, నమస్కరించి,అంగదాదులందఱును, శ్రీరాముని స్మరించుచు, ప్రసన్నచిత్తులై దక్షిణదిశగా బయలుదేఱిరి. అందఱికంటెను చివర హనుమంతుడు శ్రీరామునకు ప్రణమిల్లెను. ఆయనద్వారా మాత్రమే తన కార్యము నెఱవేఱునని గ్రహించి, శ్రీరాముడు అతనిని తన యొద్దకు పిలిచెను. తన కరకమలములతో ఆతని శిరమును నిమిరెను. అతడు తనపరమభక్తుడని ఎఱింగి, తనవ్రేలిఉంగరమును తీసి అతనికి ఇచ్చి, ఇట్లు పలికెను "సీతకు ఊరట కలుగునట్లుగా అనువగు విధములనచ్చుజెప్పుము. నా బలపరాక్రమములను గూర్చియు, ఆమెకై నా విరహమును గుఱించియు తెలిపి, శీఘ్రముగా తిరిగి రమ్ము.'' ఇది విని, హనుమంతుడు తనజన్మ సఫలమైనట్లు భావించి, కృపాళువైన ప్రభువును తనహృదయమునందే నిలుపుకొని, బయలుదేఱెను. దేవతలకును రక్షకుడైన ప్రభువు అన్నింటిని ఎఱింగియు, రాజనీతిని పాటించు చున్నాడు. (రావణుడు దేవతలను బాధించుచుండుటచే వారిని రక్షించుటకై శ్రీరాముడు అవతరించెను. యుద్ధమునకు ముందుగా దూతను పంపి, శత్రు సమాచారమును తెలిసికొనుట రాజనీతి. ప్రభువు మానవ ధర్మము ననుసరించి, రాజనీతిని పాటించుచున్నాడు.) (చౌ॥ 1-7)

దో- చలే సకల బన ఖోజత, సరితా సర గిరి ఖోహ ।
రామకాజ లయలీన మన, బిసరా తన కర ఛోహ ॥ 23 ॥

అంగదాదివానరులందఱును వనములను, నదులను, చెఱువులను, పర్వతములను, లోయలను, దాటుచు 'సీతాన్వేషణ'ను కొనసాగించుచుండిరి. వారిమనస్సులు శ్రీరామకార్యసాధనయందే లగ్నమైయుండుటచే వారికి శరీరవాంఛలపైగూడ ఏ మాత్రము ధ్యాసయేలేకుండెను. (దో॥ 23)

చౌ- కతహుఁ హోఇ నిసిచర సైఁ భేటా। ప్రాన లేహిఁ ఎక ఏక చపేటా ॥
బహు ప్రకార గిరి కానన హేరహిఁ । కొఉ ముని మిలఇ తాహి సబ ఘేరహిఁ ॥ 1 ॥

లాగి తృషా అతిసయ అకులానే । మిలఇ న జల ఘన గహన భులానే ॥
మన హనుమాన కీన్హ అనుమానా । మరన చహత సబ బిను జల పానా ॥ 2 ॥
చఢి గిరి సిఖర చహూఁ దిసి దేఖా । భూమి బిబర ఏక కౌతుక పేఖా ॥
చక్రబాక బక హంస ఉడాహీఁ । బహుతక ఖగ ప్రబిసహిఁ తెహి మాహీఁ ॥ 3 ॥
గిరి తే ఉతరి పవనసుత ఆవా । సబ కహుఁ లై సోఇ బిబర దేఖావా ॥
ఆగేఁ కై హనుమంతహి లీన్హా । పైఠే బిబర బిలంబు న కీన్హా ॥ 4 ॥

వారు గిరులు, కాననములు, పరిపరివిధముల గాలించుచుండిరి. ఎవ్వడైన నొక రాక్షసుడు కంట బడినచో వానిని వారు ఒక్కదెబ్బతో హతమార్చుచుండిరి. మునులు కనబడినప్పుడు వారి చుట్టునుజేరి సీతాదేవిసమాచారమును అడిగి తెలిసికొనుచుండిరి. ఇంతలోనే ఆ అంగదాదులు మిక్కిలి దప్పిగొని వ్యాకులపాటునకు గురియైరి. ఎచ్చటను నీరుదొరకక వారు ఆ దట్టమైన అడవులలో దారితప్పి తిరుగుచుండిరి. దాహబాధచే వారందఱు మరణింతురేమో అని ఆందోళనపడి హనుమంతుడు ఒక పర్వతశిఖరమునెక్కి నలుదెసల పరికించెను. నేలపై ఒక బిలము నొద్ద ఆయనకు ఆశ్చర్యకరమైన దృశ్యము కనబడెను. ఆకందరముపైన చక్రవాక పక్షులు, కొంగలు, హంసలు మొదలగునవి ఎగురుచుండెను. పెక్కుపక్షులు లోపలికి పోవుచు వచ్చుచుండెను. పవన సుతుడు పర్వతమునుండి దిగి వచ్చి, వారందఱికిని ఆ గుహను చూపించెను. హనుమంతుని ముందిడుకొని, వానరులందఱును వెంటనే ఆ కందరమున ప్రవేశించిరి. (చౌ॥ 1-4)

స్వయంప్రభ వృత్తాంతము

దో- దీఖ జాఇ ఉపబన బర, సర బిగసిత బహు కంజ।
మందిర ఏక రుచిర తహఁ, బైఠి నారి తప పుంజ ॥ 24 ॥

వానరులందఱును ఆగుహలో ప్రవేశించి, అచట ఒక ఉపవనమును, అందొక సరోవరమును జూచిరి. వికసితసుందరకమలశోభలతో అది మనోహరముగా నుండెను. అచటనే ఒక మనోజ్ఞ మందిరము గలదు. అందొక తపస్విని కూర్చొని యుండెను. (దో॥ 24)

చౌ- దూరి తె తాహి సబన్హి సిరు నావా । పూఛేఁ నిజ బృత్తాంత సునావా ॥
తెహిఁ తబ కహా కరహు జల పానా । ఖాహు సురస సుందర ఫల నానా ॥ 1 ॥
మజ్జను కీన్హ మధుర ఫల ఖాఏ । తాసు నికట పుని సబ చలి ఆఏ ॥
తెహిఁ సబ ఆపని కథా సునాఈ । మైఁ అబ జాబ జహాఁ రఘురాఈ ॥ 2 ॥
మూదహు నయన బిబర తజి జాహూ । పైహహు సీతహి జని పఛితాహూ ॥
నయన మూది పుని దేఖహిఁ బీరా । ఠాఢె సకల సింధు కేఁ తీరా ॥ 3 ॥
సో పుని గఈ జహాఁ రఘునాథా । జాఇ కమల పద నాఏసి మాథా ॥
నానా భాఁతి బినయ తెహిఁ కీన్హీ । అనపాయనీ భగతి ప్రభు దీన్హీ ॥ 4 ॥

దూరము నుండియే అందఱును ఆమెకు నమస్కరించిరి. ఆమె అడిగిన పిమ్మట విషయము నంతయు చెప్పిరి. అప్పుడామె "ముందుగా మీరు దప్పిక తీర్చుకొనుడు. మధురములైన ఫలములను ఆరగింపుడు" అని వారితో పల్కెను. వానరులందరును స్నానములనాచరించి, తియ్యనిపండ్లను కడుపునిండా ఆరగించి, ఆమెకడకు చేరిరి. అప్పుడామె తన కథను వివరించెను. "నా పేరు స్వయంప్రభ. నేను ఇప్పుడు రఘునాథునియొద్దకు వెళ్లెదను. మీరు కన్నులను మూసికొనుడు. గుహనుండి బయటపడగలరు. సీతాదేవిని కనుగొనుటలో మీరు సఫలురయ్యెదరు. నిరాశ చెందవలదు" అని పలికెను. వారందఱును కనులు మూసికొని తెఱవగనే సముద్ర తీరమున నుండిరి. ఆ తపస్విని స్వయముగా శ్రీరాముడున్న స్థలమునకు చేరెను. ఆమె ప్రభుచరణములకు నమస్కరించి, అనేక విధముల ప్రార్థించెను. ప్రభువు ఆమెకు అచంచల భక్తిని ప్రసాదించెను. (చౌ॥ 1-4)

దో- బదరీబన కహుఀ సో గఈ, ప్రభు అగ్యా ధరి సీస।
ఉర ధరి రామ చరన జుగ, జే బందత అజ ఈస ॥ 25 ॥

నిరంతరము బ్రహ్మ రుద్రాదులచేతను సేవింపబడుచుండు పరమ పవిత్రములైన శ్రీరాముని చరణయుగమును తనమనస్సున నిలుపుకొని, తపస్విని యైన ఆ స్వయంప్రభ ప్రభువు యొక్క ఆజ్ఞను శిరసావహించి, బదరికాశ్రమమునకు వెడలిపోయెను. (దో॥ 25)

చౌ- ఇహాఀ బిచారహిఀ కపి మన మాహీఀ। బీతీ అవధి కాజు కఛు నాహీఀ ॥
సబ మిలి కహహిఀ పరస్పర బాతా। బిను సుధి లఏఀ కరబ కా భ్రాతా ॥ 1 ॥
కహ అంగద లోచన భరి బారీ। దుహుఀ ప్రకార భఇ మృత్యు హమారీ ॥
ఇహాఀ న సుధి సీతా కై పాఈ। ఉహాఀ గఏఀ మారిహి కపిరాఈ ॥ 2 ॥
పితా బధే పర మారత మోహీ। రాఖా రామ నిహోర న ఓహీ ॥
పుని పుని అంగద కహ సబ పాహీఀ। మరన భయఉ కఛు సంసయ నాహీఀ ॥ 3 ॥
అంగద బచన సునత కపి బీరా। బోలి న సకహిఀ నయన బహ నీరా ॥
ఛన ఎక సోచ మగన హోఇ రహే। పుని అస బచన కహత సబ భఏ ॥ 4 ॥
హమ సీతా కై సుధి లీన్హేఀ బినా। నహిఀ జైహైఀ జుబరాజు ప్రబీనా ॥
అస కహి లవనసింధు తట జాఈ। బైఠే కపి సబ దర్భ డసాఈ ॥ 5 ॥
జామవంత అంగద దుఖ దేఖీ। కహీఀ కథా ఉపదేస బిసేషీ ॥
తాత రామ కహుఀ నర జని మానహు। నిర్గున బ్రహ్మ అజిత అజ జానహు ॥ 6 ॥
హమ సబ సేవక అతి బడభాగీ। సంతతత సగున బ్రహ్మ అనురాగీ ॥ 7 ॥

ఇచ్చట సముద్రతీరమున వానరులందఱును ఇట్లు ఆలోచింపసాగిరి. ఇప్పటికే గడువు దాటినది. కాని కార్యము నెఱవేఱలేదు." అందఱును కూర్చొని పరస్పరము మాట్లాడు కొనసాగిరి. "సోదరా! సీతాదేవిసమాచారమును తెలిసికొనకుండ మనము కిష్కింధకు వెళ్లుటవలన ప్రయోజనమేమి? అంగదుడు సజలనయనుడై పలికెను." ఏ విధముగ నైనను మనకు మృత్యువేగతి. ఇక్కడ సీతాదేవిజాడ మనకు తెలియలేదు. అక్కడికి వెళ్లినచో కపిరాజు సుగ్రీవుని చేతిలో

మనకు చావు తప్పదు. శ్రీరాముడే నన్ను ఆదుకొనక పోయినచో మా తండ్రిగారు మృతి చెందిన వెంటనే సుగ్రీవుడు నన్ను హతమార్చియుండెడివాడు. ఇందులో నాపై సుగ్రీవుడు చూపిన దయయేమియును లేదు. ఇకమనకు మరణమే శరణ్యము. అంగదునిమాటలను వినియు వానరవీరులు ఏమియు మాఱు పలుకకుండిరి. నిశ్శబ్దము తాండవించెను. వారినేత్రములు. అశ్రు పూర్ణములాయెను. ఒక్కక్షణ కాలము వారు శోకమగ్నులైరి. చివరకు వారందఱును "యువరాజా! మనము సీతాదేవిజాడను తెలిసికొనకుండ అచటికి ఎట్లుతిరిగి వెళ్లగలము?" అని పలికి, ఆ లవణ సముద్రతీరమున కుశాసనము పఱచుకొని, కూర్చొనిరి. (నిరశనవ్రతము ద్వారా ప్రాణత్యాగమునకు సిద్ధపడిరి.) అంగదునిదుఃఖమునుజూచి, జాంబవంతుడు ఉపదేశాత్మకములైన కథలను చెప్పసాగెను. నాయనా! శ్రీరాముని మానవమాత్రునిగా తలంపవలదు. అతడు నిర్గుణ పరబ్రహ్మము, అజేయుడు, జన్మరహితుడు- అని యెఱుంగుము. మనమందఱము ఆయనసేవకులము కనుక మిక్కిలి భాగ్యశాలురము. సగుణ బ్రహ్మయునైన ఆ శ్రీరామునియందు నిరంతరము ప్రేమ గలవారము- (చౌ॥ 1-7)

దో- నిజ ఇచ్ఛాఁ ప్రభు అవతరఇ, సుర మహి గో ద్విజ లాగి ।
సగున ఉపాసక సంగ తహఁ, రహహిఁ మోచ్ఛ సబ త్యాగి॥ 26 ॥

దేవతలను, భూదేవిని, గోవులను, బ్రాహ్మణులను సంరక్షించుటకై భగవంతుడు తన ఇచ్ఛానుసారము అవతారములను ఎత్తుచుండును. అప్పుడు సగుణోపాసకులగు భక్తులందఱును సర్వ సుఖములను త్యజించి, మోక్షమునుగూడ ఆసింపక, ఆయన సేవలలోనే నిమగ్నులైయుందురు. (దో॥ 26)

సంపాతి సహకారము

చౌ- ఏహి బిధి కథా కహహిఁ బహు భాఁతీ । గిరి కందరాఁ సునీ సంపాతీ ॥
బాహెర హోఇ దేఖి బహు కీసా । మోహి అహార దీన్హ జగదీసా ॥ 1 ॥
ఆజు సబహి కహఁ భచ్ఛన కరఊఁ । దిన బహు చలే అహార బిను మరఊఁ ॥
కబహుఁ న మిల భరి ఉదర అహారా । ఆజు దీన్హ బిధి ఏకహిఁ బారా ॥ 2 ॥
డరపే గీధ బచన సుని కానా । అబ భా మరన సత్య హమ జానా ॥
కపి సబ ఉఠే గీధ కహఁ దేఖీ । జామవంత మన సోచ బిసేషీ ॥ 3 ॥
కహ అంగద బిచారి మన మాహీఁ । ధన్య జటాయూ సమ కోఉ నాహీఁ ॥
రామ కాజ కారన తను త్యాగీ । హరి పుర గయఉ పరమ బడ భాగీ ॥ 4 ॥
సుని ఖగ హరష సోక జుత బానీ । ఆవా నికట కపిన్హ భయ మానీ ॥
తిన్హహి అభయ కరి పూఛేసి జాఈ । కథా సకల తిన్హ తాహి సునాఈ ॥ 5 ॥
సుని సంపాతి బంధు కై కరనీ । రఘుపతి మహిమా బహుబిధి బరనీ ॥ 6 ॥

ఈ విధముగా జాంబవంతుడు నానా విధ గాథలను తెల్పుచుండగా ఆ సమీప గుహయందున్న సంపాతియను గృధ్రరాజు (జటాయువు అన్న) వాటి నన్నింటిని వినెను. పిమ్మట అతడు బయటకి వచ్చి, ఆ వానరములను జూచి, ఇట్లు పలికెను. "భగవంతుడు నాకు ఆహారమును ఇంటికే పంపినాడు. నేను ఈనాడు వీరందఱిని భక్షించెదను. చాలా

దినములనుండి ఆహారము లేక నేను విలవిలలాడుచున్నాను. కడుపునిండా ఆహారము దొరకక చాల కాలమైనది. నేడు విధాత ఒక్కసారే చాల ఆహారమును సమకూర్చినాడు.'' గ్రద్ద పలికిన మాటలను వినగానే వానరములు భయపడి, "ఇప్పుడు నిజముగానే మరణము ఆసన్నమైనది'' అని పలుకసాగెను. పిదప ఆగ్రద్దను చూచుటకు, వానరములన్నియు కొద్దిగా లేచి నిలబడెను. జాంబవంతుని మనస్సులో విచారము అధికమాయెను. అప్పుడు బాగుగా ఆలోచించి, అంగదుడు ఇట్లనెను. "ఆహా! జటాయువు వంటి పుణ్యాత్ముడు ఎవ్వడును లేడు అతడు పరమభాగ్యశాలి. శ్రీరాముని కార్యమునకై అసువులను వీడి, ఆ పరమ పదమునే పొందెను.'' హర్షశోకములనుగూర్చు ఈమాటలను వినగానే ఆ గృధ్రము వారిచెంతకు వచ్చెను. వానరములు మఱింతగా భయపడెను. సంపాతి వారికి ముందుగా అభయమిచ్చి, జటాయువు వృత్తాంతము నడిగెను. అపుడంగదుడు ఆ కథనంతయును వినిపించెను. సోదరుడైన జటాయువు యొక్క అద్భుతకృత్యగాథను విని, సంపాతి శ్రీరఘునాథుని మహిమను అనేక విధముల ప్రస్తుతించెను. (చౌ॥ 1-6)

దో- మొహి లై జాహు సింధుతట, దేఉఁ తిలాంజలి తాహి।
బచన సహాఇ కరబి మైఁ, పైహహు ఖోజహు జాహి ॥ 27 ॥

సంపాతి నుడివెను "నన్ను సముద్ర తీరమునకు తీసికొని పొండు. నేను నా సోదరునకు 'తిలాంజలులను' ఇచ్చెదను. ఈ సేవలకు మాఱుగా మీకు మాటసాయము చేసెదను. మీరు వెదకుచున్న సీతాదేవి జాడను తెల్పెదను. ఆమె తప్పక లభింపగలదు. (దో॥ 27)

చౌ- అనుజ క్రియా కరి సాగర తీరా। కహి నిజ కథా సునహు కపి బీరా ॥
హమ ద్వౌ బంధు ప్రథమ తరునాఈ। గగన గఏ రబి నికట ఉడాఈ ॥ 1 ॥
తేజ న సహి సక సో ఫిరి ఆవా। మైఁ అభిమానీ రబి నిఅరావా ॥
జరే పంఖ అతి తేజ అపారా। పరేఉఁ భూమి కరి ఘోర చికారా ॥ 2 ॥
ముని ఏక నామ చంద్రమా ఓహీ। లాగీ దయా దేఖి కరి మోహీ ॥
బహు ప్రకార తెహిఁ గ్యాన సునావా। దేహ జనిత అభిమాన ఛడావా ॥ 3 ॥
త్రేతాఁ బ్రహ్మ మనుజ తను ధరిహీ। తాసు నారి నిసిచర పతి హరిహీ ॥
తాసు ఖోజ పఠఇహి ప్రభు దూతా। తిన్హహి మిలేఁ తైఁ హోబ పునీతా ॥ 4 ॥
జమిహహిఁ పంఖ కరసి జని చింతా। తిన్హహి దెఖాఇ దెహేసు తైఁ సీతా ॥
ముని కఇ గిరా సత్య భఇ ఆజూ। సుని మమ బచన కరహు ప్రభు కాజూ ॥ 5 ॥
గిరి త్రికూట ఊపర బస లంకా। తహఁ రహ రావన సహజ అసంకా ॥
తహఁ అసోక ఉపబన జహఁ రహఈ। సీతా బైఠి సోచ రత అహఈ ॥ 6 ॥

సంపాతి సముద్రతీరమున తనతమ్ముడైన జటాయువునకు శ్రాద్ధతర్పణాదులను ఆచరించిన పిమ్మట తనకథను వివరింపసాగెను. "ఓ వానర వీరులారా! వినుడు. జటాయువు, నేను సోదరులము. మేము మా తొలియౌవనదశలో ఆకాశమున ఎగురుచు సూర్యుని సమీపించితిమి. జటాయువు సూర్యతేజస్సునకు తాళలేక తిరిగి వచ్చెను. నేను

అభిమానిని గాన సూర్యుని సమీపమునకు వెళ్లితిని సూర్యుని ప్రచండ కిరణ జ్వాలలకు నాఱెక్కలు మాడి పోయినవి. అప్పుడు నేను గట్టిగా అఱచుచు 'చంద్రమా' అను మునియొక్కఆశ్రమమున నేలపై పడితిని. నా స్థితిని జూచిన పిమ్మట ఆయనకు నాపై జాలికలిగెను. అతడు నాకు పెక్కు రీతుల జ్ఞాన బోధను గావించి, నా దేహాభిమానమును తొలగించెను. పిమ్మట ఆ ముని నాతో ఇట్లు పలికెను. "త్రేతాయుగమున పరబ్రహ్మ స్వయముగా మానవావతారమును దాల్చును. రాక్షస రాజైన రావణుడు అతనిభార్యను అపహరించును. ఆమెజాడను దెలిసి కొనుటకు ప్రభువు దూతలను పంపును. వారితో గలిసినప్పుడు నీవు పావనమయ్యెదవు. అప్పుడు నీఱెక్కలు తిరిగి రాగలవు. చింతింపవలదు. నీవు సీతాదేవి జాడను వారికి తెలుపుము'. ఆ ముని పలుకులు ఈనాడు సత్యములైనవి. నా మాటను విని, మీరు శ్రీరామచంద్రప్రభుకార్యమును నెఱవేర్పుడు. త్రికూట పర్వతముపై లంకానగరమున్నది. సహజముగా నిర్భయుడైన రావణుడు అక్కడ ఉన్నాడు. ఆ లంకానగరమున 'అశోకవనము' అను ఒక ఉపవనము గలదు. అందు సీతాదేవి శ్రీరామచంద్రుని స్మరించుచు శోకమగ్నురాలై కూర్చొని యున్నది. (చౌ॥ 1-6)

సముద్రమును లంఘించుటకై అంగదాదులచర్చ

దో- మైం(దేఖఉ(తుమ్హ నాహీం, గీధహి దృష్టి అపార ।
బూఢ భయఉ(న త కరతెఉ(, కఛుక సహాయ తుమ్హార ॥ 28 ॥

ఇక్కడి నుండియే ఆమెను నేను చూచుచున్నాను. మీరు చూడజాలరు. ఏలనన గ్రద్ధ దృష్టి అపారశక్తిమంతమైనది. నేను ఇప్పుడు చాల ముదుసలిని. లేనిచో మీకు కొంత తోడ్పడగలిగి యుండెడివాడను. (దో॥ 28)

చౌ- జో నాఘఇ సత జోజన సాగర । కరఇ సో రామ కాజ మతి ఆగర ॥
మోహి బిలోకి ధరహు మన ధీరా । రామ కృపాం(కస భయఉ సరీరా ॥ 1 ॥
పాపిఉ జా కర నామ సుమిరహీం(। అతి అపార భవసాగర తరహీం(॥
తాసు దూత తుమ్హ తజి కదరాఈ । రామ హృదయం(ధరి కరహు ఉపాఈ ॥ 2 ॥
అస కహి గరుడ గీధ జబ గయఊ । తిన్హ కేం(మన అతి బిసమయ భయఊ ॥
నిజ నిజ బల సబ కాహూం(భాషా । పార జాఇ కర సంసయ రాఖా ॥ 3 ॥
జరఠ భయఉ(అబ కహఇ రిఛేసా । నహిం(తన రహా ప్రథమ బల లేసా ॥
జబహిం(తిబిక్రమ భఏ ఖరారీ । తబ మైం(తరున రహేఉ(బల భారీ ॥ 4 ॥

నూఱు యోజనములవిస్తీర్ణముగల సముద్రమును లంఘింపగల్గిన మహావీరుడైన ప్రజ్ఞాశాలియే శ్రీరాముని ఈ కార్యమును సాధింపగలడు. నన్ను జూచి, మీరు ధైర్యము వహింపుడు. శ్రీరామునికృపచే నాశరీరము అతిసుందరముగా రూపొందినది. అతని నామస్మరణముచే పాపులుగూడ అపారభవసాగరమును దాటగల్గుదురు. మీరు ఆయనదూతలు. అధైర్యమును వీడి, హృదయములలో శ్రీరామచంద్రుని నిలుపుకొని కార్యసాధనకు సిద్ధముకండు." (కాకభుశుండి పలుకుచున్నాడు) ఓ ఖగరాజా! సంపాతి ఇట్లు పలికి, క్రొత్త రెక్కలతో ఎగిరి పోయిన పిమ్మట వానరులు విస్మితులైరి. అందఱును తమతమ బలములను గూర్చి తెల్పుచు సముద్రమును దాటుటకు తమసందేహములను ప్రకటించిరి.

భల్లూక రాజైన జాంబవంతుడు ఇట్లు పలికెను. "నేనిప్పుడు వృద్ధుడను. నా శరీరమున మునుపటి బలము లేశమైనను లేదు. ఖరారియైన శ్రీరాముడు వామనావతారమును దాల్చినప్పుడు నేను యువకునిగా ఉంటిని. అప్పుడు నా శరీరము బలిష్ఠమై యుండెను. (చౌ॥ 1-4)

దో- బలి బాఁధత ప్రభు బాఢేఉ, సో తను బరని న జాఇ।
ఉభయ ఘరీ మహఁ దీన్హీఁ, సాత ప్రదచ్ఛిన ధాఇ ॥ 29 ॥

బలిచక్రవర్తిని బంధించునప్పుడు ప్రభువు శరీరమును పెంచినప్పటి ఆ విరాట్ స్వరూపమును వర్ణించుటకు ఎవ్వరికిని శక్యము గాదు. కాని నేను రెండు గడియలలోనే ఆ విరాడ్రూపమునకు ఏడు ప్రదక్షిణములు గావించితిని." (దో॥ 29)

చౌ- అంగద కహఇ జాఉఁ మైఁ పారా । జియఁ సంసయ కఛు ఫిరతీ బారా ॥
జామవంత కహ తుమ్హ సబ లాయక । పఠఇఅ కిమి సబహీ కర నాయక ॥ 1 ॥
కహఇ రీఛపతి సును హనుమానా । కా చుప సాధి రహేహు బలవానా ॥
పవన తనయ బల పవన సమానా । బుధి బిబేక బిగ్యాన నిధానా ॥ 2 ॥
కవన సో కాజ కఠిన జగ మాహీఁ । జో నహిఁ హోఇ తాత తుమ్హ పాహీఁ ॥
రామ కాజ లగి తవ అవతారా । సునతహిఁ భయఉ పర్బతాకారా ॥ 3 ॥
కనక బరన తన తేజ బిరాజా । మానహుఁ అపర గిరిన్హ కర రాజా ।
సింహనాద కరి బారహిఁ బారా । లీలహిఁ నాఘఉఁ జలనిధి ఖారా ॥ 4 ॥
సహిత సహాయ రావనహి మారీ । ఆనఉఁ ఇహాఁ త్రికూట ఉపారీ ॥
జామవంత మైఁ పూఁఛఉఁ తోహీ । ఉచిత సిఖావను దీజహు మోహీ ॥ 5 ॥
ఏతనా కరహు తాత తుమ్హ జాఈ । సీతహి దేఖి కహహు సుధి ఆఈ ॥
తబ నిజ భుజ బల రాజివనైనా । కౌతుక లాగి సంగ కపి సేనా ॥ 6 ॥

అపుడు అంగదుడు ఇట్లు పల్కెను "నేను సముద్రమును దాటగలను. కాని తిరిగి వచ్చు విషయములో నాకు సందేహము గలదు" జాంబవంతుడు అతనితో పల్కెను. "నీవు అన్ని విధముల యోగ్యుడవు. కాని నీవు అందఱికిని నాయకుడవు, నిన్నెట్లు పంపగలము?" భల్లూక రాజు హనుమంతునితో ఇట్లనెను. "ఆంజనేయా! నీవెంతో బలవంతుడవు. మౌనముగా నుంటివేల? నీవు పవనపుత్రుడవు. బలమున ఆ పవనునితో సమానుడవు. బుద్ధి, వివేకము విజ్ఞానములకు నిధివి. నాయనా! విశ్వములో నీవు సాధింపలేని కఠినకార్యమేమున్నది? శ్రీరామచంద్రుని కార్యమునకే నీవు అవతరించితివి." ఇది వినగానే హనుమంతుడు పర్వతమంత పెరిగెను. ఆయన శరీరము స్వర్ణ కాంతులతో విరాజిల్లుచుండెను. అది వేఱొక మేరుపర్వతమువలె భాసించుచుండెను. హనుమంతుడు సింహమువలె గర్జించుచు పల్కెను. "నేను ఈ లవణసముద్రమును అవలీలగా లంఘించెదను. రావణుని సపరివారముగా పరిమార్చి, త్రికూట పర్వతమును ఇక్కడికి పెకలించుకొని రాగలను. జాంబవంతా! నిన్నడుగుచుంటిని. సరియైన సూచనలనిమ్ము."

జాంబవంతుడు నుడివెను. "నాయనా! నీవు వెళ్లి, సీతాదేవిని జూచి, ఆమె జాడను తెలిసికొని రమ్ము. నీవు చేయవలసినదింతమాత్రమే. తదనంతరము రాజీవలోచనుడు శ్రీరామచంద్రుడు తన భుజబలముచే తనలీలలను జూపుటకు వానరసైన్యమును తీసికొని పోయి, శత్రువుల పనిబట్టును. (చౌ॥ 1-6)

ఛం- కపి సేన సంగ సఁఘారి నిసిచర రాము సీతహి ఆనిహైఁ ।
త్రైలోక పావన సుజసు సుర ముని నారదాది బఖానిహైఁ ॥
జో సునత గావత కహత సముఝత పరమపద నర పావఈ ।
రఘుబీర పద పాథోజ మధుకర దాస తులసీ గావఈ ॥

వానర సైన్యమును తోడుగా దీసికొని శ్రీరామచంద్రుడు రాక్షసులను సంహరించి, సీతాదేవిని తీసికొని వచ్చును. అప్పుడు దేవతలు, నారదాది మహర్షులు ముల్లోకములను పవిత్రమొనర్చు భగవంతుని వైభవమును గానము చేయుదురు. దానిని విని, గానము చేసి, మనుజులు పరమపదమును జేరెదరు. శ్రీ రఘువీరుని చరణకమలములయందు విహరించు భ్రమరమైన తులసీదాసు ఆ గుణగణములను గానము చేయును. (ఛం)

దో- భవ భేషజ రఘునాథ జసు, సునహిఁ జె నర అరు నారి ।
తిన్హ కర సకల మనోరథ, సిద్ధ కరహిఁ త్రిసిరారి ॥ 30 (క) ॥

శ్రీ రఘునాథుని కీర్తి జననమరణరూపభవరోగములను రూపుమాపెడి అమోఘమైన ఔషధము. దీనిని శ్రద్ధగా వినిన స్త్రీ పురుషులందఱికిని 'త్రిశిరారి' యైన శ్రీరాముడు సర్వ మనోరథములను సిద్ధింప జేయును. (దో॥ 30.క)

సో- నీలోత్పల తన స్యామ, కామ కోటి సోభా అధిక ।
సునిఅ తాసు గున గ్రామ, జాసు నామ అఘ ఖగ బధిక ॥ 30 (ఖ) ॥

నీలోత్పలసమానశ్యామసుందరగాత్రుడును, కోటిమన్మథులనుగూడ మించు మనోహరశోభామూర్తియు, పాపములనెడి పక్షులను వేటగానివలె రూపు మాపునట్టి నామప్రభావము గలవాడును అగు శ్రీరామచంద్రుని పావనగుణగణములను నిరంతరము అవశ్యము శ్రవణము చేయవలెను. (సో॥ 30.ఖ)

మాసపారాయణము ఇరువదిమూడవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే చతుర్థ సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి కిష్కింధాకాండము

అను చతుర్థ సోపానము సమాప్తము

(కిష్కింధాకాండము సమాప్తము)

శ్రీ గణేశాయ నమః
శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

పంచమ సోపానము

సుందరకాండము

ప్రస్తుతి

శ్లో॥ శాంతం శాశ్వతమప్రమేయమనఘం నిర్వాణశాంతిప్రదం
బ్రహ్మాశంభుఫణీంద్రసేవ్యమనిశం వేదాంతవేద్యం విభుమ్ ।
రామాఖ్యం జగదీశ్వరం సురగురుం మాయామనుష్యం హరిం
వందేఽహం కరుణాకరం రఘువరం భూపాలచూడామణిమ్ ॥ 1 ॥

రఘువంశశ్రేష్ఠుడు, సర్వపాపహారియగు శ్రీరాముడను పేరుగల శ్రీహరికి నేను నమస్కరించుచున్నాను. ఆయన పరమశాంత స్వరూపుడు, శాశ్వతుడు, అప్రమేయుడు, అనఘుడు, మోక్షమును- పరమశాంతిని ప్రసాదించువాడు, బ్రహ్మ శంభు ఫణీంద్రులచే నిరంతరము సేవింప బడువాడు, వేదాంతవేద్యుడు, విభుడు, జగదీశ్వరుడు, మాయామానుషవిగ్రహుడు, కరుణాకరుడు సర్వరాజశిరోమణి వేయేల? అతడు దేవాదిదేవుడు. (1)

శ్లో॥ నాన్యా స్పృహా రఘుపతే హృదయేఽస్మదీయే
సత్యం వదామి చ భవానఖిలాంతరాత్మా ।
భక్తిం ప్రయచ్ఛ రఘుపుంగవ నిర్భరాం మే
కామాదిదోషరహితం కురు మానసం చ ॥ 2 ॥

ఓ రఘువర! నీవు సర్వాత్మ స్వరూపుడవు. నాకు నీ ప్రగాఢభక్తిని అనుగ్రహింపుము. నా మనస్సును కామాదివికార (దోష) రహితముగా జేయుము. ఓ రఘువీర! నేను నిజము వచించు చున్నాను. ఇంతకు మించి నా హృదయమున మఱియొక మనోరథమేమియును లేదు. (2)

శ్లో॥ అతులితబలధామం హేమశైలాభదేహం
దనుజవనకృశానుం జ్ఞానినామగ్రగణ్యమ్ ।
సకలగుణనిధానం వానరాణామధీశం
రఘుపతిప్రియభక్తం వాతజాతం నమామి ॥ 3 ॥

శ్రీ రఘురామునకు పరమభక్తుడైన వాయునందనుడు నిరుపమానబలసంపదలకు నిధాన మైనవాడు, మేరుపర్వతసమానతనుశోభలుగలవాడు, దానవులనెడివనములను దహించివేయుటలో అగ్నివంటివాడు, జ్ఞానులలో సర్వశ్రేష్ఠుడు, వానరులలో ప్రముఖుడు, అంతేగాదు అతడు సకలసద్గుణరాశి. అట్టి ఆంజనేయునకు నేను నమస్కరించు చున్నాను. (3)

మారుతి సముద్రమును లంఘించుట

చౌ- జామవంత కే బచన సుహాఏ । సుని హనుమంత హృదయ అతి భాఏ ॥
తబ లగి మోహి పరిఖేహు తుమ్హ భాఈ । సహి దుఖ కంద మూల ఫల ఖాఈ ॥ 1 ॥
జబ లగి ఆవౌఁ సీతహి దేఖీ । హోఇహి కాజు మోహి హరష బిసేషీ ॥
యహ కహి నాఇ సబన్హి కహుఁ మాథా । చలేఉ హరషి హియఁ ధరి రఘునాథా ॥ 2 ॥
సింధు తీర ఏక భూధర సుందర । కౌతుక కూది చఢేఉ తా ఊపర ॥
బార బార రఘుబీర సఁభారీ । తరకేఉ పవనతనయ బల భారీ ॥ 3 ॥
జేహిఁ గిరి చరన దేఇ హనుమంతా । చలేఉ సో గా పాతాల తురంతా ॥
జిమి అమోఘ రఘుపతి కర బానా । ఏహీ భాఁతి చలేఉ హనుమానా ॥ 4 ॥
జలనిధి రఘుపతి దూత బిచారీ । తైఁ మైనాక హోహి శ్రమహారీ ॥ 5 ॥

జాంబవంతుని మనోహరవచనములు హనుమంతునిహృదయమునకు మిక్కిలి ఆహ్లాదకరములాయెను. అప్పుడు అతడు పలికెను. "సోదరులారా! మీరు దుఃఖములను సహించుచు, కందమూలఫలములను భుజించుచు, నాకై నిరీక్షించుచుండుడు. నేను సీతాదేవిని చూచి, తిరిగిరాగలను. కార్యము తప్పక సఫలము కాగలదు. ఏలనన నాకు మిక్కిలి సంతోషముగా ఉన్నది.'' ఈ విధముగా పలికి, అందఱికిని నమస్కరించి, మనస్సున శ్రీరామచంద్రుని ధ్యానించుచు ఆంజనేయుడు ప్రసన్నచిత్తుడై బయలుదేఱెను. సముద్రతీరమున ఒక సుందర పర్వతముగలదు. మహాబలవంతుడైన హనుమంతుడు ఆటలలోవలె గంతులు వేయుచు అవలీలగా దానిపై నెక్కెను. మాటిమాటికిని శ్రీరఘువీరుని స్మరించుచు అతివేగముతో ఎగిరెను. అతడు కాలుమోపిన ఆ మహేంద్రపర్వతము వెంటనే పాతాళమునకు క్రుంగిపోయెను. శ్రీరామచంద్రుని అమోఘమైనబాణమురీతి హనుమంతుడు మిక్కిలి వేగముగా ఆకాశమార్గమున వెళ్ళుచుండెను. సముద్రుడు ఆయనను శ్రీరామదూతగా నెఱిగి, మైనాక పర్వతముతో పలికెను. "మైనాక! నీవు ఆతనిశ్రమను తొలగింపుము. (సముద్రమునుండి పైకి లెమ్ము నీపై అతనిని విశ్రమింప నిమ్ము.) (చౌపాఈ॥ 1-5)

దో-హనూమాన తెహి పరసా, కర పుని కీన్హ ప్రనామ ।
రామ కాజు కీన్హేఁ బిను, మోహి కహాఁ బిశ్రామ ॥ 1 ॥

హనుమంతుడు ఆమైనాక పర్వతమును చేతితో తాకి, నమస్కరించి, ఇట్లు నుడివెను. "సోదరా! శ్రీరామచంద్రునికార్యము పూర్తికానిదే నాకు విశ్రాంతి యెక్కడిది?" (దోహా॥ 1)

చౌ- జాత పవనసుత దేవన్హ దేఖా । జానైఁ కహుఁ బల బుద్ధి బిసేషా ॥
సురసా నామ అహిన్హ కై మాతా । పఠఇన్హి ఆఇ కహీ తెహిఁ బాతా ॥ 1 ॥
ఆజు సురన్హ మోహి దీన్హ అహారా । సునత బచన కహ పవనకుమారా ॥
రామ కాజు కరి ఫిరి మైఁ ఆవౌఁ । సీతా కఇ సుధి ప్రభుహి సునావౌఁ ॥ 2 ॥
తబ తవ బదన పైఠిహఉఁ ఆఈ । సత్య కహఉఁ మోహి జాన దె మాఈ ॥
కవనెహుఁ జతన దేఇ నహిఁ జానా । గ్రససి న మోహి కహేఉ హనుమానా ॥ 3 ॥
జోజన భరి తెహిఁ బదను పసారా । కపి తను కీన్హ దుగున బిస్తారా ॥
సోరహ జోజన ముఖ తెహిఁ ఠయఊ । తురత పవనసుత బత్తిస భయఊ ॥ 4 ॥
జస జస సురసా బదను బఢావా । తాసు దూన కపి రూప దెఖావా ॥
సత జోజన తెహిఁ ఆనన కీన్హా । అతి లఘు రూప పవనసుత లీన్హా ॥ 5 ॥
బదన పఇఠి పుని బాహెర ఆవా । మాగా బిదా తాహి సిరు నావా ॥
మోహి సురన్హ జెహి లాగి పఠావా । బుధి బల మరము తోర మైఁ పావా ॥ 6 ॥

పవనసుతుడైన హనుమంతుడు సాగిపోవుచుండుట చూచి, దేవతలు ఆతని బలమును, బుద్ధి వైశిష్ట్యములను పరీక్షింపదలచిరి. వారు 'సురస' అను నాగమాతను పంపిరి. ఆమె హనుమంతుని సమీపించి, ఇట్లు వచించెను. "దేవతలు నాకు ఈనాడు భోజనమును ప్రసాదించినారు." ఈ మాటలను వినగానే పావని పలికెను. "శ్రీరాముని కార్యమును నెఱవేర్చి, తిరిగి వచ్చి, సీతాదేవి సమాచారమును శ్రీరామునకు తెల్పిన పిదప నేను నీ నోటిలో ప్రవేశించెదను. తల్లీ! నేను సత్యమును వచించుచున్నాను. ఇప్పుడు నన్ను పోనిమ్ము". కాని ఏవిధముగను ఆమె ఆయనను పోనీయలేదు. అప్పుడు హనుమంతుడు "ఐతే నన్ను మ్రింగుము" అనెను. ఆమె తననోటిని ఒక యోజనము వెడల్పు చేసెను. అప్పుడతడు తన శరీరమును దానికి రెండింతలు విస్తరింప జేసెను. సురస తన నోటిని పదునాఱు యోజనముల వెడల్పు చేయగా ఆయన తన దేహమును ముప్పది రెండు యోజనములు పెంచెను. ఇట్లు సురసతన నోటిని వెడల్పుచేసినకొలదియు, ఆయన తన తనువును దానికి రెండింతలుగా పెంచుచువచ్చెను. చివరకు ఆమె నోటిని నూఱు యోజనముల వెడల్పుచేసి తెఱవగనే వాయుసూనుడు అతి సూక్ష్మరూపమును దాల్చి, అతివేగముగా ఆమె నోటిలో దూరి వెంటనే బయటికి వచ్చి, ఆమెకు నమస్కరించి, వెళ్ళుటకు అనుమతిని అడిగెను. ఆమె అనెను. "నేను నీ బుద్ధిబలకౌశలములను తెలిసికొంటిని. దాని కొఱకే దేవతలునన్ను పంపియుండిరి. (చౌ॥ 1-6)

దో-రామ కాజు సబు కరిహహు, తుమ్హ బల బుద్ధి నిధాన ।
ఆసిష దేఇ గఈ సో, హరషి చలేఉ హనుమాన ॥ 2 ॥

నీవు శ్రీరామచంద్రుని పనులనన్నింటిని నెఱవేర్చెదవు. నీవు బుద్ధిబలములకు పెన్నిధివి". ఇట్లాశీర్వదించి, సురస తననివాసమునకు మఱలిపోయెను. హనుమంతుడు ప్రసన్నచిత్తుడై ముందునకు సాగెను. (దో॥ 2)

చౌ- నిసిచరి ఏక సింధు మహుఁ రహఈ । కరి మాయా నభు కే ఖగ గహఈ ॥
జీవ జంతు జే గగన ఉడాహీఁ । జల బిలోకి తిన్హ కై పరిఛాహీఁ ॥ 1 ॥
గహఇ ఛాహఁ సక సో న ఉడాఈ । ఏహి బిధి సదా గగనచర ఖాఈ ॥
సోఇ ఛల హనూమాన కహఁ కీన్హా । తాసు కపటు కపి తురతహిఁ చీన్హా ॥ 2 ॥
తాహి మారి మారుతసుత బీరా । బారిధి పార గయఉ మతిధీరా ॥
తహాఁ జాఇ దేఖీ బన సోభా । గుంజత చంచరీక మధు లోభా ॥ 3 ॥
నానా తరు ఫల ఫూల సుహాఏ । ఖగ మృగ బృంద దేఖి మన భాఏ ॥
సైల బిసాల దేఖి ఏక ఆగేఁ । తా పర ధాఇ చఢేఉ భయ త్యాగేఁ ॥ 4 ॥
ఉమా న కఛు కపి కై అధికాఈ । ప్రభు ప్రతాప జో కాలహి ఖాఈ ॥
గిరి పర చఢి లంకా తేహిఁ దేఖీ । కహి న జాఇ అతి దుర్గ బిసేషీ ॥ 5 ॥
అతి ఉతంగ జలనిధి చహు పాసా । కనక కోట కర పరమ ప్రకాసా ॥ 6 ॥

సముద్రములో ఒక రాక్షసి (సింహిక) నివసించుచుండెను. అది తన మాయవలన ఆకాశములో ఎగురు పక్షులను పట్టుకొనుటకు ఉపాయములను పన్నుచుండెను. ఆకాశమున తిరుగుచున్న ప్రాణులనీడలను పట్టుకొనుచుండెను. అప్పుడవి ముందుకు సాగిపోలేకయుండగా వాటిని ఆకర్షించి భక్షించుచుండెను. అదే ఉపాయమును హనుమంతునిపైగూడ ప్రయోగించెను. అతడు వెంటనే దాని మాయోపాయములను కనిపెట్టెను. ధీరబుద్ధియు, వీరుడును ఐన మారుతి ఆ సింహికను హతమార్చి, సముద్రమును దాటెను. ఆవలితీరమును జేరి, అచటి వనశోభను తిలకించెను. మధులోభముచే మధుపములు రొదచేయుచుండెను. నానా విధములైన వృక్షములు ఫలపుష్పములచే విరాజిల్లుచుండెను. పశుపక్షి సమూహములను జూచి, ఆయన మనస్సు మిక్కిలి ప్రసన్న మాయెను. ఎదుటనున్న విశాలపర్వతమును జూచి, నిర్భయముగా దానిపైకి ఎక్కెను. (శివుడు పలుకు చున్నాడు) ఉమా! ఇందు హనుమంతుని గొప్పదనమేమియులేదు. ఇదియంతయును ఆప్రభుమహిమయే. ఆయన కాలునిగూడ కడతేర్చగలడు. హనుమంతుడు పర్వతముపైనుండి లంకా నగరమును జూచెను. అక్కడ వర్ణనాతీతమైన ఒక దుర్గముండెను. అది మిక్కిలి ఎత్తైనది. దానికి నాలుగువైపుల సముద్రము ఉండెను. దానిబంగారుప్రాకారములు తమతేజస్సులను వెదజల్లుచుండెను. (చౌ॥ 1-6)

ఛం-కనక కోట బిచిత్ర మని కృత సుందరాయతనా ఘనా ।
చఉహట్ట హట్ట సుబట్ట బీథీఁ చారు పుర బహు బిధి బనా ॥

గజ బాజి ఖచ్చర నికర పదచర రథ బరూథన్హి కో గనై ॥
బహురూప నిసిచర జూథ అతిబల సేన బరనత నహిం బనై ॥ 1 ॥
బన బాగ ఉపబన బాటికా సర కూప బాపీం సోహహీం ।
నర నాగ సుర గంధర్బ కన్యా రూప ముని మన మోహహీం ॥
కహుం మాల దేహ బిసాల సైల సమాన అతిబల గర్జహీం ।
నానా అఖారెన్హ భిరహిం బహు బిధి ఏక ఏకన్హ తర్జహీం ॥ 2 ॥
కరి జతన భట కోటిన్హ బికట తన నగర చహుం దిసి రచ్ఛహీం ।
కహుం మహిష మానుష ధేను ఖర అజ ఖల నిసాచర భచ్ఛహీం ॥
ఏహి లాగి తులసీదాస ఇన్హ కీ కథా కఛు ఏక హై కహీ ।
రఘుబీర సర తీరథ సరీరన్హి త్యాగి గతి పైహహిం సహీ ॥ 3 ॥

చిత్రవిచిత్రములైన మణులచేపొదగబడిన ఆప్రాకారములలోపల అనేక సుందర భవనములుండెను. వీధికూడలులు, అంగళ్లు, వీధులు, సుందరమార్గములతో అలంకరింపబడి, ఆ నగరము చూడముచ్చటగానుండెను. ఏనుగులు, గుఱ్ఱములు, రథములు, కంచరగాడిదలు, పదాతిదళములు మున్నగు వానితోగూడిన ఆ సైన్యమును ఎవరు లెక్కింపగలరు? కామరూపధారులైన రాక్షసగణములు వారిబలమైనసైన్యములు, వర్ణింపనలవిగాకున్నవి. వనములు, తోటలు, ఉపవనములు, లతానికుంజములు, తటాకములు, బావులు, సరస్సులు చూపరులకు ఆహ్లాదకరములుగా నున్నవి. మనుష్య, నాగ, దేవతా, గంధర్వ కన్యలు తమతమ రూపవిలాసవైభవములచే మునులమనస్సులనుగూడ దోచుకొనునట్లుండిరి. అక్కడక్కడ పర్వతాకారులైన మల్లులు గర్జించుచుండిరి. వారు పరస్పరము పెక్కురీతుల రెచ్చగొట్టుకొనుచు కయ్యమునకు కాలుదువ్వుచుండిరి. మహాకాయులై భయంకరముగానున్న పెక్కుమందియోధులు ఆనగరముయొక్క నలుదిక్కులను జాగరూకతతో రక్షించుచుండిరి. దుష్టులైనకొందఱు రాక్షసులు దున్నపోతులను, మనుష్యులను, ఆవులను, గాడిదలను, మేకలను భక్షించుచుండిరి. వీరందఱును శ్రీరామచంద్రుని బాణసమూహములనెడి తీర్థములలో శరీరములను త్యజించి, తప్పక సద్గతులను పొందెడివారే. కావున తులసీదాసు వీరినిగూర్చి చాల సంక్షిప్తముగా తెల్పెను. (ఛంద్॥ 1-3)

హనుమంతుని లంకానగర ప్రవేశము

దో-పుర రఖవారే దేఖి బహు, కపి మన కీన్హ బిచార ।
అతి లఘు రూప ధరౌం నిసి, నగర కరౌం పఇసార ॥ 3 ॥

అసంఖ్యాకులైన రక్షకభటులు నగరమును రక్షించుచుండుటను జూచి, మారుతి తనమనస్సులో ఇట్లు ఆలోచించుచుండెను. నేను మిక్కిలి సూక్ష్మరూపమును ధరించి, రాత్రియందు నగర ప్రవేశము చేయవలయును. (దో॥ 3)

చౌ- మసక సమాన రూప కపి ధరీ। లంకహి చలెఉ సుమిరి నరహరీ॥
నామ లంకినీ ఏక నిసిచరీ। సో కహ చలెసి మోహి నిందరీ॥ 1 ॥
జానెహి నహీం మరము సఠ మోరా। మోర అహార జహాఁ లగి చోరా॥
ముఠికా ఏక మహా కపి హనీ। రుధిర బమత ధరనీం ఢనమనీ॥ 2 ॥
పుని సంభారి ఉఠీ సో లంకా। జోరి పాని కర బినయ ససంకా॥
జబ రావనహి బ్రహ్మ బర దీన్హా। చలత బిరంచి కహా మోహి చీన్హా॥ 3 ॥
బికల హోసి తైం కపి కేం మారే। తబ జానెసు నిసిచర సంఘారే॥
తాత మోర అతి పున్య బహూతా। దేఖెఉఁ నయన రామ కర దూతా॥ 4 ॥

మశకసమానమైన సూక్ష్మరూపమును దాల్చి, మానవావతారమునుదాల్చిన విష్ణువును (శ్రీరాముని) స్మరించుచు హనుమంతుడు లంకలో ప్రవేశించెను. లంకాద్వారముపైనున్న 'లంకిణి' అను రాక్షసి "నా అనుమతి లేకుండ లోపల ప్రవేశించిన నీవు ఎవరు?" అని ప్రశ్నించెను. "మూర్ఖుడా! నా సంగతి నీవెఱుగవా? ప్రపంచములోని చోరులందఱును నాకు ఆహారము కావలసినదే." అనెను. మహాబలశాలియైన ఆంజనేయుడు దానిపైనొక్క ముష్టిఘాతమువేయగా అదిరక్తమునుగ్రక్కుచు నేలపై బడెను. మఱల ఆ రాక్షసి తనను తాను సంబాళించుకొని, లేచి నిలబడి, వినయముతో చేతులు జోడించి పలికెను." బ్రహ్మదేవుడు రావణునకు వరములను ఇచ్చి వెళ్ళునపుడు సంకేతముగా నాకొక మాట చెప్పియుండెను. ఒక వానరము నిన్ను ముష్టి ప్రహారములచే బాధించినపుడు రాక్షససంహారకాలము సమీపించినదని ఎఱుంగుము. 'నాయనా! శ్రీరాముని దూతను కన్నులార గాంచుట నా మహద్భాగ్యముగా తలంచుచున్నాను.(చౌ॥ 1-4)

దో- తాత స్వర్గ అపబర్గ సుఖ, ధరిఅ తులా ఏక అంగ।
తూల న తాహి సకల మిలి, జో సుఖ లవ సతసంగ॥ 4 ॥

నాయనా! స్వర్గమోక్షములవలన లభించు సుఖములన్నింటిని త్రాసులో ఒక ప్రక్కన ఉంచినను అవియన్నియును ఒక క్షణమాత్రము లభించిన సాధుజనసాంగత్యసుఖముతో సమానముగావు. (దో॥ 4)

చౌ- ప్రబిసి నగర కీజే సబ కాజా। హృదయఁ రాఖి కోసలపుర రాజా॥
గరల సుధా రిపు కరహిం మితాఈ। గోపద సింధు అనల సితలాఈ॥ 1 ॥
గరుడ సుమేరు రేను సమ తాహీ। రామ కృపా కరి చితవా జాహీ॥
అతి లఘు రూప ధరెఉ హనుమానా। పైఠా నగర సుమిరి భగవానా॥ 2 ॥
మందిర మందిర ప్రతి కరి సోధా। దేఖే జహఁ తహఁ అగనిత జోధా॥
గయఉ దసానన మందిర మాహీం। అతి బిచిత్ర కహి జాత సో నాహీం॥ 3 ॥

సయన కిఏఁ దేఖా కపి తేహీ । మందిర మహుఁ న దీఖి బైదేహీ ॥
భవన ఏక పుని దీఖ సుహావా । హరి మందిర తహఁ భిన్న బనావా ॥ 4 ॥

నీవు కోసలాధిపతియైన శ్రీరామచంద్రుని నీ మనస్సులో స్మరించుచు లంకలో ప్రవేశించి, నీ కార్యములనన్నింటిని నెఱవేర్చుకొనుము. (కాక భుశుండి పలుకుచున్నాడు) వైనతేయా! శ్రీరామచంద్రునికృపకుపాత్రుడైన వ్యక్తికి విషముగూడ అమృతమగును. శత్రువులు మిత్రులయ్యెదరు. సముద్రము గోష్పాదమంతయగును. అగ్ని శీతలమగును. అతనికి మేరు పర్వతముగూడ సైకతరేణుతుల్యమగును. హనుమంతుడు అతి సూక్ష్మరూపమును దాల్చి రాముని స్మరించుచు నగరమున ప్రవేశించెను. అతడు ప్రతి భవనమునందును వెదకెను. అక్కడక్కడ అసంఖ్యాకులైన యోధులుండిరి. పిదప అతివిచిత్రమై వర్ణనాతీతమైన రావణునిభవనమున అడుగిడెను. గాఢనిద్రలోనున్న రావణుని అచ్చట చూచెను. కానీ సీతాదేవిజాడ కనబడలేదు. పిదప శ్రీహరిమందిరముగల ఒక మహాభవనమును గాంచెను. (చౌ॥ 1-4)

హనుమద్విభీషణుల సమాగమము - సీతాదేవి దర్శనము

దో-రామాయుధ అంకిత గృహ, సోభా బరని న జాఇ ।
నవ తులసికా బృంద తహఁ, దేఖి హరష కపిరాఇ ॥ 5 ॥

ఆ భవనముపై శ్రీరామునిధనుర్బాణములు చెక్కబడియున్నవి. వాటిశోభలు వర్ణింపనలవికానివి. అచట నూతనములైన తులసిమొక్కలను జూచి కపివరుడు మిక్కిలి సంతసించెను. (దో॥ 5)

చౌ- లంకా నిసిచర నికర నివాసా । ఇహాఁ కహాఁ సజ్జన కర బాసా ॥
మన మహుఁ తరక కరైఁ కపి లాగా। తేహీఁ సమయ బిభీషను జాగా ॥ 1 ॥
రామ రామ తెహిఁ సుమిరన కీన్హా । హృదయఁ హరష కపి సజ్జన చీన్హా ॥
ఏహి సన హఠి కరిహఉఁ పహిచానీ। సాధు తె హోఇ న కారజ హానీ ॥ 2 ॥
బిప్ర రూప ధరి బచన సునాఏ । సునత బిభీషన ఉఠి తహఁ ఆఏ॥
కరి ప్రనామ పూఁఛీ కుసలాఈ । బిప్ర కహహు నిజ కథా బుఝాఈ ॥ 3 ॥
కీ తుమ్హ హరి దాసన్హ మహఁ కోఈ । మోరేఁ హృదయ ప్రీతి అతి హోఈ॥
కీ తుమ్హ రాము దీన అనురాగీ । ఆయహు మోహి కరన బడభాగీ॥ 4 ॥

ఆ మారుతి తనమనమున ఇట్లాలోచింపసాగెను. "ఈ లంక రాక్షసులమూకలకు నివాస స్థానము. ఇచ్చట సజ్జనులు ఉండుట ఎట్లు?" ఈ విధముగా అతడు ఆలోచించుచుండగా విభీషణుడు నిద్రనుండి మేల్కొని రామనామస్మరణ చేసెను. అందువలన అతనిని సజ్జనునిగా గుర్తించి, హనుమంతుడు మనస్సున సంతసించెను. "ఇతనితో అవశ్యముగా పరిచయము చేసికొన వలసినదే. ఏలనన సాధుజన సాంగత్యమువలన కార్యహాని ఎన్నడును జరుగదు." అని తలంచెను. బ్రాహ్మణ రూపముధరించి, హనుమంతుడతనిని పిలిచెను. ఆ పిలుపు విని విభీషణుడు

లేచి వచ్చి, ప్రణమిల్లి, కుశలమడిగి పల్కెను. "బ్రాహ్మణోత్తమా! మీ వృత్తాంతమును దెల్పుడు. మీరు హరిభక్తులలో (నారదాదులలో) ఒకరా? లేక దీనదయాళువులైన శ్రీరామచంద్రులా? నన్ను భాగ్యశాలిగా జేయుటకు విచ్చేసినారా? మిమ్ము చూచుటవలన నా హృదయమున ప్రేమ ఉప్పొంగు చున్నది. (చౌ॥ 1-4)

దో- తబ హనుమంత కహీ సబ, రామ కథా నిజ నామ ।
సునత జుగల తన పులక మన, మగన సుమిరి గున గ్రామ ॥ 6 ॥

అపుడు హనుమంతుడు శ్రీరామునికథను పూర్తిగా తెలిపి, తన పేరును వెల్లడించెను. శ్రీరాముని గుణములను స్మరించుచు ఉభయులమనస్సులు ఆనందమున తేలియాడెను. ఇరువురితనువులు ఒక్కసారిగా పులకితములయ్యెను. (దో॥ 6)

చౌ- సునహు పవనసుత రహని హమారీ । జిమి దసనన్హి మహుఁ జీభ బిచారీ ॥
తాత కబహుఁ మొహి జాని అనాథా । కరిహహిఁ కృపా భానుకుల నాథా ॥ 1 ॥
తామస తను కఛు సాధన నాహీఁ । ప్రీతి న పద సరోజ మన మాహీఁ ॥
అబ మొహి భా భరోస హనుమంతా । బిను హరికృపా మిలహిఁ నహిఁ సంతా ॥ 2 ॥
జౌఁ రఘుబీర అనుగ్రహ కీన్హా । తౌ తుమ్హ మోహి దరసు హఠి దీన్హా ॥
సునహు బిభీషన ప్రభు కై రీతీ । కరహిఁ సదా సేవక పర ప్రీతీ ॥ 3 ॥
కహహు కవన మైఁ పరమ కులీనా । కపి చంచల సబహీఁ బిధి హీనా॥
ప్రాత లేఇ జో నామ హమారా । తెహి దిన తాహి న మిలై అహారా ॥ 4 ॥

విభీషణుడు పలికెను. ఓ పవనకుమారా! ఇచ్చట నా ఉనికినిగూర్చి వినుము. నేను దంతముల మధ్య నాలుకవలె నిస్సహాయస్థితిలో నున్నాను. నాయనా! సూర్య వంశ ప్రభువైన శ్రీరామచంద్రుడు దిక్కులేని స్థితిలోనున్న నాపై అనుగ్రహము చూపునా? నా శరీరము తామసికమైనది. భగవత్ప్రాప్తి సాధనలనునేను ఎఱుగను. శ్రీరామచంద్రుని చరణకమలములపై ప్రీతియు నా మనస్సున లేదు. కాని ఆంజనేయా! ఆ ప్రభుకృపమాత్రము నా యెడగలదని నాకు గట్టి నమ్మకము ఏర్పడినది. ఏలనన శ్రీహరి కరుణలేనిదే సాధుసమాగమము జరుగదు. శ్రీ రఘునాథుని దయయున్నది గావుననే మీరు స్వయముగా వచ్చి నాకు మీ దర్శనమును గల్గించితిరి" హనుమంతుడు వచించెను. " విభీషణా! తనసేవకులపై నిరంతరము ప్రేమను ప్రసరింపజేయుటయే ప్రభువుయొక్క స్వభావము. మీరే వచింపుడు నేను ఉన్నతకులజుడనా? చంచలస్వభావముగల వానరుడను. దీనుడను, హీనుడను. ప్రాతఃకాలమున మాపేర్లు ఉచ్చరించినవారికి ఆదినమంతయు అన్నము దొరకదు. (ఈ విధముగ పలుకుట భక్తియందలి దైన్యభావము, ఆంజనేయుని భక్తికి పరాకాష్ఠ) (చౌ॥ 1-4)

దో- అస మైఁ అధమ సఖా సును, మోహూ పర రఘుబీర ।
కీన్హీ కృపా సుమిరి గున, భరే బిలోచన నీర ॥ 7 ॥

కాని మిత్రమా! "అధముడనైన నాపైగూడ శ్రీరామచంద్రుడు తనకృపను ప్రసరింపజేసెను." భగవంతునిగుణగణములను స్మరింపగానే హనుమంతునినయనములు ప్రేమాశ్రుపూరితములాయెను. (దో॥ 7)

చౌ- జానతహూఁ అస స్వామి బిసారీ । ఫిరహిఁ తె కాహె న హోహిఁ దుఖారీ ॥
ఏహి బిధి కహత రామ గున గ్రామా । పావా అనిర్బాచ్య బిశ్రామా ॥ 1 ॥
పుని సబ కథా బిభీషన కహీ । జెహి బిధి జనకసుతా తహఁ రహీ ॥
తబ హనుమంత కహా సును భ్రాతా । దేఖీ చహఉఁ జానకీ మాతా ॥ 2 ॥
జుగుతి బిభీషన సకల సునాఈ । చలెఉ పవనసుత బిదా కరాఈ ।
కరి సోఇ రూప గయఉ పుని తహవాఁ । బన అసోక సీతా రహ జహవాఁ ॥ 3 ॥
దేఖి మనహి మహుఁ కీన్హ ప్రనామా । బైఠెహిఁ బీతి జాత నిసి జామా ॥
కృస తను సీస జటా ఏక బేనీ । జపతి హృదయఁ రఘుపతి గున శ్రేనీ ॥ 4 ॥

"ఇవి యన్నియు తెలిసియు అట్టి స్వామిని మఱచి, విషయ వాసనలయందు భ్రమించువారు దుఃఖితులుగాక యుందురా?" ఈ విధముగా శ్రీరామునిమహత్త్వమును వర్ణించుచు ఆంజనేయుడు అనిర్వచనీయపరమశాంతిని పొందెను. పిమ్మట విభీషణుడు జానకీదేవి అక్కడ (లంకలో) ఏ విధముగ నున్నదియు - విపులముగా దెలిపెను. అప్పుడు హనుమంతుడు విభీషణునితో "సోదరా! నేను జానకీ మాతను దర్శింపవలెను" అని నుడివెను. విభీషణుడు అతనికి ఉపాయములనన్నింటిని తెలిపెను. హనుమంతుడు ఆయనకడ సెలవుగైకొని, అటనుండి బయలు దేఱెను. పిదప సూక్ష్మరూపమును ధరించి, సీతాదేవియున్న అశోకవనమునకు పోయెను. ఆమెను చూడగనే మారుతి తనమనస్సులోనే ఆమెకు ప్రణామములను ఆచరించెను. రాత్రియంతయు ఆమె ఒకేవిధముగా కూర్చొనియున్నట్లు గమనించెను. ఆమెశరీరము కృశించియుండెను. తలపైనికేశములు జడలుగట్టి ఒకే కొప్పుగా ఉండెను. ఆమె నిరంతరము శ్రీ రఘునాథునినామ గుణములనే స్మరించుచుండెను. (చౌ॥ 1-4)

దో- నిజ పద నయన దిఏఁ మన, రామ పద కమల లీన ।
పరమ దుఖీ భా పవనసుత, దేఖి జానకీ దీన ॥ 8 ॥

ఆమె తన దృష్టిని నిజపాదములపై నుంచి, మనస్సును మాత్రము శ్రీరాముని చరణకమలములపై నిలిపెను. ఖిన్నురాలైన జానకీదేవిని జూచి, పావనియు మిక్కిలి విచారపడెను. (దో॥ 8)

రావణుని బెదరింపు - సీత హెచ్చరిక

చౌ- తరు పల్లవ మహుఁ రహా లుకాఈ । కరఇ బిచార కరౌఁ కా భాఈ ॥
తెహి అవసర రావను తహఁ ఆవా । సంగ నారి బహు కిఏఁ బనావా ॥ 1 ॥
బహు బిధి ఖల సీతహి సముఝావా । సామ దాన భయ భేద దెఖావా ॥
కహ రావను సును సుముఖి సయానీ । మందోదరీ ఆది సబ రానీ ॥ 2 ॥

తవ అనుచరీఁ కరఉఁ పన మోరా । ఏక బార బిలోకు మమ ఓరా ॥
తృన ధరి ఓట కహతి బైదేహీ । సుమిరి అవధపతి పరమ సనేహీ॥ 3 ॥
సును దసముఖ ఖద్యోత ప్రకాసా । కబహుఁ కి నలినీ కరఇ బికాసా ॥
అస మన సముఝు కహతి జానకీ । ఖల సుధి నహిఁ రఘుబీర బాన కీ ॥ 4 ॥
సఠ సూనేఁ హరి ఆనెహి మోహీ । అధమ నిలజ్జ లాజ నహిఁ తోహీ ॥ 5 ॥

హనుమంతుడు చెట్లఆకులమధ్య దాగుకొని కూర్చుండి "ఈమె యొక్క దుఃఖమును దొలగించుటకు నేనేమి చేయవలయును?" అని ఆలోచింపసాగెను. అదే సమయమున వివిధాలంకార భూషితులైన స్త్రీలతోపాటు రావణుడు అచటికి వచ్చెను. దుష్టరావణుడు సీతాదేవికి అనేక విధముల నచ్చజెప్ప ప్రయత్నించెను. సామ, దాన, భయ భేదోపాయములతో ఆమెను తన వైపు త్రిప్పుకొనజూచెను. ఇంకను అతడు ఇట్లు నుడివెను. " ఓ సుముఖీ, బుద్ధిమతీ! వినుము. మండోదరి మున్నగు రాణులనందఱిని నీకు దాసీలనుగా జేసెదను. ఇదియే నాప్రతిజ్ఞ. ఒక్కసారి నావైపు చూడుము." జానకీదేవి తనప్రాణేశ్వరుడైన శ్రీరాముని స్మరించి, ఒక గడ్డిపోచను ముందుంచుకొని పలికెను. "ఓ దశాననా! వినుము. మిణుగురు పురుగు ప్రకాశముతో కమలము వికసించునా? నీవు మిణుగురు పురుగుతో సమానము - అని తెలిసికొనుము. దుష్టుడా! శ్రీరఘు వీరుని బాణములశక్తి నీ వెఱుగవా? శఠుడా! ఒంటరిగా నున్న నన్ను అపహరించి తీసికొని వచ్చితివి. నీచుడా! నీకు సిగ్గులేదా! (చౌ॥ 1-5)

దో- ఆపుహి సుని ఖద్యోత సమ, రామహి భాను సమాన ।
పరుష బచన సుని కాఢి అసి, బోలా అతి ఖిసిఆన ॥ 9 ॥

తనను మిణుగురుపురుగుతోడను, శ్రీరామచంద్రుని సూర్యునితోడను పోల్చుచు సీతాదేవి పలికిన కఠోరవచనములను విని, రావణుడు సిగ్గుపడుచు తనకరవాలమును గైకొని, కోపముతో పలికెను. (దో॥ 9)

చౌ- సీతా తైఁ మమ కృత అపమానా । కటిహఉఁ తవ సిర కఠిన కృపానా ॥
నాహిఁ త సపది మాను మమ బానీ । సుముఖి హోతి న త జీవన హానీ ॥ 1 ॥
స్యామ సరోజ దామ సమ సుందర । ప్రభు భుజ కరి కర సమ దసకంధర ॥
సో భుజ కంఠ కి తవ అసి ఘోరా । సును సఠ అస ప్రవాన పన మోరా ॥ 2 ॥
చంద్రహాస హరు మమ పరితాపం । రఘుపతి బిరహ అనల సంజాతం ॥
సీతల నిసిత బహసి బర ధారా । కహ సీతా హరు మమ దుఖ భారా ॥ 3 ॥
సునత బచన పుని మారన ధావా । మయతనయాఁ కహి నీతి బుఝావా ॥
కహేసి సకల నిసిచరిన్హ బోలాఈ । సీతహి బహు బిధి త్రాసహు జాఈ ॥ 4 ॥
మాస దివస మహుఁ కహా న మానా। తౌ మైఁ మారబి కాఢి కృపానా ॥ 5 ॥

"ఓ సీతా! నీవు నన్ను అవమానించితివి. ఈ కఠోర ఖడ్గముచే నీ శిరస్సును ఖండించెదను. ఓ సుముఖీ! ఇప్పటికైనను నా మాటను అంగీకరింపుము. లేనిచో ప్రాణములపై ఆశ వదలు కొనుము." సీతాదేవి నుడివెను

"ఓదశకంఠా! నీలకమలములహారమువలె సుందరములై, ఏనుగు తొండమువలె బలిష్ఠములును, విశాలములునైన నాస్వామిబాహువులు నా కంఠమును అలంకరించును. లేనిచో నీ కరవాలమైనను నాకంఠమును ఖండించును. వినుము. ఇదియే నా నిజమైన ప్రతిజ్ఞ. ఓ చంద్రహాసమా! (ఖడ్గమా!) శ్రీరామవియోగాగ్నివలన కలిగిన నాసంతాపమును చల్లార్పుము. ఖడ్గమా! నీ ధార తీక్ష్ణమైనది, శీతలమైనది, తిరుగులేనిది. నా దుర్భరదుఃఖమును హరింపుము".

సీతాదేవి పలుకులను విని రావణుడామెను చంపుటకు ఉద్యుక్తుడాయెను. అపుడు మయుని పుత్రికయైన మండోదరి అతనిని వారించుచు నీతి వాక్యములతో సమాధాన పఱచెను. రావణుడు రాక్షస స్త్రీలను బిలిచి, "మీరందఱును సీతను అనేకవిధముల భయపెట్టుడు" అని ఆజ్ఞాపించెను. " ఒక మాసములోగా నామాటలను అంగీకరింపనిచో ఈమెను నా ఖడ్గమునకు బలియిచ్చెదను. (చౌ॥ 1-5)

దో- భవన గయఉ దసకంధర, ఇహాఁ పిసాచిని బృంద ।
సీతహి త్రాస దెఖావహిఁ, ధరహిఁ రూప బహు మంద ॥ 10 ॥

ఈ విధముగా పలికి, రావణుడు తన భవనమునకు వెళ్లెను. ఇచట భయంకరాకారలైన రాక్షస స్త్రీలు సీతాదేవిని అనేక విధముల భయపెట్టసాగిరి. (దో॥ 10)

త్రిజటా స్వప్నము

చౌ- త్రిజటా నామ రాచ్ఛసీ ఏకా । రామ చరన రతి నిపున బిబేకా ॥
సబన్హౌ బోలి సునాఏసి సపనా । సీతహి సేఇ కరహు హిత అపనా ॥ 1 ॥
సపనేఁ బానర లంకా జారీ । జాతుధాన సేనా సబ మారీ ॥
ఖర ఆరూఢ నగన దససీసా । ముండిత సిర ఖండిత భుజ బీసా ॥ 2 ॥
ఏహి బిధి సో దచ్ఛిన దిసి జాఈ । లంకా మనహుఁ బిభీషన పాఈ ॥
నగర ఫిరీ రఘుబీర దోహాఈ । తబ ప్రభు సీతా బోలి పఠాఈ ॥ 3 ॥
యహ సపనా మైఁ కహఉఁ పుకారీ । హోఇహి సత్య గఏఁ దిన చారీ ॥
తాసు బచన సుని తే సబ డరీఁ । జనకసుతా కే చరనన్హి పరీఁ ॥ 4 ॥

వారిలో 'త్రిజట' అను ఒక రాక్షస స్త్రీ యుండెను. ఆమె వివేకవతి, శ్రీరామచరణములయందు అనురాగము గలది. ఆమె వారినందఱిని పిలిచి, తన స్వప్నమును గూర్చి తెలుపుచు "సీతాదేవికి సేవచేసినచో మీకు మేలు కలుగును." అని పలికెను. "ఒక వానరము లంకను పూర్తిగా కాల్చివేయుటను నేను స్వప్నమున జూచితిని. రాక్షససేనయంతయు నశించెను. రావణుడు దిగంబరుడై గాడిదనెక్కి పోవుచుండెను. అతని శిరస్సులన్నియు ముండనము గావింపబడినవి. ఇఱువది భుజములును ఖండింపబడినవి. అతడు దక్షిణదిశగా యమపురికి పోవుచుండెను. లంకారాజ్యమునకు విభీషణుడు రాజయ్యెను. శ్రీరామచంద్రుని విజయమునుగూర్చి నగరమున చాటింపు వేయబడెను. అపుడు ప్రభువు

సీతాదేవికై వార్తను పంపెను. ఈ స్వప్నము కొలది దినములలో నిజమగును. ఇది ముమ్మాటికి జరిగితీరునని నా నమ్మకము.'' ఆమె మాటలకు రాక్షస స్త్రీలందఱును భయపడి, జానకీ దేవి పాదములపై బడిరి. (చౌ॥ 1-4)

దో- జహఁ తహఁ గఈఁ సకల తబ, సీతా కర మన సోచ ।
మాస దివస బీతేఁ మోహి, మారిహి నిసిచర పోచ ॥ 11 ॥

పిమ్మట వారందఱును వేర్వేఱు దిశలకు వెళ్లిపోయిరి. సీతాదేవి తనలో తాను ఆలోచింపసాగెను. "ఒకనెల తరువాత ఈ రాక్షసాధముడు నన్ను వధించును''. (దో॥ 11)

చౌ- త్రిజటా సన బోలీఁ కర జోరీ । మాతు బిపతి సంగిని తైఁ మోరీ ॥
తజౌఁ దేహ కరు బేగి ఉపాఈ । దుసహ బిరహు అబ నహిఁ సహి జాఈ ॥ 1 ॥
ఆని కాఠ రచు చితా బనాఈ । మాతు అనల పుని దేహి లగాఈ ॥
సత్య కరహి మమ ప్రీతి సయానీ । సునై కో శ్రవన సూల సమ బానీ ॥ 2 ॥
సునత బచన పద గహి సముఝాఏసి । ప్రభు ప్రతాప బల సుజసు సునాఏసి ॥
నిసి న అనల మిల సును సుకుమారీ । అస కహి సో నిజ భవన సిధారీ ॥ 3 ॥
కహ సీతా బిధి భా ప్రతికూలా । మిలిహి న పావక మిటిహి న సూలా ॥
దేఖిఅత ప్రగట గగన అంగారా । అవని న ఆవత ఏకఉ తారా ॥ 4 ॥
పావకమయ ససి స్రవత న ఆగీ । మానహుఁ మోహి జాని హత భాగీ ॥
సునహి బినయ మమ బిటప అసోకా । సత్య నామ కరు హరు మమ సోకా ॥ 5 ॥
నూతన కిసలయ అనల సమానా । దేహి అగిని జని కరహి నిదానా ॥
దేఖి పరమ బిరహాకుల సీతా । సో ఛన కపిహి కలప సమ బీతా ॥ 6 ॥

సీతాదేవి చేతులు జోడించి, త్రిజటతో పలికెను. "మాతా! ఈ దుఃఖసమయమున నీవే నాకు తోడునీడ. ఈ నా తనువు చాలించుటకు నీవే ఏదైననొక ఉపాయమును వెంటనే దెల్పుము. ఈ విరహవేదనను ఇంక నేను భరింపజాలను. కట్టెలను దెచ్చి, చితిని బేర్చి నిప్పంటించుము. ఓ బుద్ధిమతీ! నా పతిభక్తిని నిరూపించుకొననిమ్ము. శూలములవంటి రావణుని పలుకులను నేను వినజాలను.'' సీతాదేవి మాటలనువిని, త్రిజట ఆమె పాదములపై బడి, ఆమెను సమాధాన పఱచెను. శ్రీరామచంద్రుని బలపరాక్రమములను, కీర్తిని కొనియాడెను. " ఓసుకుమారీ! వినుము. రాత్రివేళలలో అగ్ని లభింపదు.'' అని పలికి ఆమె తన నివాసమునకు వెళ్లెను. అపుడు సీతాదేవి తన మనసులో ఇట్లు ఆలోచించెను. "విధాతయే నాకు ప్రతికూలుడు ఐనాడు. ఈ స్థితిలో నేనేమి చేయగలను? నిప్పుదొరకదు. బాధ తొలగదు. ఆకాశమున నిప్పులు (తారకలు) వెలుగుచున్నవి. కాని ఒక్కటిగూడ భూమిపై బడుటలేదు. చంద్రుడు పావక (అగ్ని) మయుడైనను, నేను అభాగ్యురాలను. అని తెలిసికొని, అతడును అగ్నిని ప్రకటించుటలేదు. ఓ అశోకవృక్షమా! నీవైనను నా వినతిని ఆలకింపుము. నా శోకమును హరించి, నీ పేరును సార్థకము చేసికొనుము. నీ నూతన కోమలపల్లవములు అగ్నివలె

ఎట్టిగా నున్నవి. ఎట్టి సంకోచమును పెట్టుకొనక అగ్నినిమ్ము. నా విరహబాధను ఉపశమింపజేయుము.'' ఈ విధముగా మిక్కిలి వ్యాకులపడుచున్న సీతాదేవిని చూచిన హనుమంతుడు క్షణమొక కల్పముగా గడిపెను. (చౌ॥ 1-6)

ముద్రికా ప్రదానము - హనుమత్సందేశము

సో- కపి కరి హృదయఁ బిచార, దీన్హి ముద్రికా డారి తబ ।
జను అసోక అంగార, దీన్హ హరషి ఉఠి కర గహేఉ ॥ 12 ॥

అప్పుడు హనుమంతుడు కొద్దిసేపు ఆలోచించి, పైనుండి శ్రీరాముని ఉంగరమును సీతాదేవిముందు పడవేసెను. తన ప్రార్థనను ఆలకించి అశోకవృక్షము నిప్పుకణమును పడవేసినదని భావించి, సీతాదేవి ప్రసన్నచిత్తయై ఆ యుంగరమును తన చేతిలోనికి దీసికొనెను! (సో॥ 12)

చౌ- తబ దేఖీ ముద్రికా మనోహర । రామ నామ అంకిత అతి సుందర ॥
చకిత చితవ ముదరీ పహిచానీ । హరష బిషాద హృదయఁ అకులానీ ॥ 1 ॥
జీతి కో సకఇ అజయ రఘురాఈ । మాయా తేఁ అసి రచి నహిఁ జాఈ ॥
సీతా మన బిచార కర నానా । మధుర బచన బోలేఉ హనుమానా ॥ 2 ॥
రామచంద్ర గున బరనైఁ లాగా । సునతహిఁ సీతా కర దుఖ భాగా ॥
లాగీఁ సునైఁ శ్రవన మన లాఈ । ఆదిహు తేఁ సబ కథా సునాఈ ॥ 3 ॥
శ్రవనామృత జెహిఁ కథా సుహాఈ। కహీ సో ప్రగట హోతి కిన భాఈ ॥
తబ హనుమంత నికట చలి గయఊ । ఫిరి బైఠీఁ మన బిసమయ భయఊ । 4 ॥
రామ దూత మైఁ మాతు జానకీ । సత్య సపథ కరునానిధాన కీ ॥
యహ ముద్రికా మాతు మైఁ ఆనీ । దీన్హి రామ తుమ్హ కహఁ సహిదానీ ॥ 5 ॥
నర బానరహి సంగ కహు కైసేఁ । కహీ కథా భఇ సంగతి జైసేఁ ॥ 6 ॥

శ్రీరామనామాంకితమైన సుందరమైన ఆ ఉంగరమును ఆమె గుర్తించి, ఆశ్చర్యచకితయై తదేకదృష్టితో చూడసాగెను. హర్ష విషాదములచే హృదయమున ఆందోళన పడి ఆలోచింపసాగెను. “శ్రీ రఘునాథుడు అజేయుడు. ఆయనను ఎవ్వరూ జయింపజాలరు. ఇట్టి దివ్యమైన చిన్మయమైన అంగుళీయకమును ఎవ్వరును కల్పింపలేరు.'' అని ఆమె తర్కించుకొనుచుండగా ఆంజనేయుడు తనమధురవచనములతో శ్రీరామచంద్రుని గుణములను వర్ణింపసాగెను. వానిని విని, సీతాదేవి దుఃఖము మటుమాయమయ్యెను. ఆమె దానియందే మనసును లగ్నముచేసి, చెవులప్పగించి, వినసాగెను. పవనపుత్రుడు శ్రీరామగాథను ప్రారంభమునుండియు వినిపించెను. “శ్రవణామృతమైన ఈ మనోహరగాథను వినిపించినదెవరు? నా యెదుటకేలరారు?'' అని సీతాదేవి నుడివెను. అప్పుడు మారుతి ఆమె సమీపమునకు వచ్చెను. అంతట సీతాదేవి భయ విస్మయములతో ముఖమును ప్రక్కకు దిప్పుకొనెను అప్పుడు హనుమంతుడు వచించెను. “మాతా! జానకీదేవీ! నేను శ్రీరామచంద్రుని దూతను. కరుణానిధియైన ఆ స్వామిపై ఆన.

ఇది సత్యము తల్లీ! ఈ యుంగరమును నేనే తెచ్చితిని. ఆ ప్రభువు మీ కొఱకై దీనిని ఆనవాలుగా నాకిచ్చి పంపినారు.'' సీతాదేవి నుడివెను "నరవానరులకు సమాగమము ఎట్లు జరిగినది? తెల్పుము'' అప్పుడు ఆ పావని జరిగిన సంఘటనలనన్నింటిని పూర్తిగా వివరించెను. (చౌ॥ 1-6)

దో- కపి కే బచన సప్రేమ సుని, ఉపజా మన బిస్వాస ।
జానా మన క్రమ బచన యహ, కృపాసింధు కర దాస ॥ 13 ॥

ఆంజనేయుని ప్రేమైకవచనములను విని, ఆమెకతనిపై సంపూర్ణ విశ్వాసము కుదురుకొనెను. కృపాళువైన శ్రీరామునకు ఇతడు త్రికరణ శుద్ధిగా నిజమైన దాసుడు''. అని ఆమె తలంచెను. (దో॥ 13)

చౌ- హరిజన జాని ప్రీతి అతి గాఢీ । సజల నయన పులకావలి బాఢీ ॥
బూడత బిరహ జలధి హనుమానా । భయహు తాత మో కహుఁ జలజానా ॥ 1 ॥
అబ కహు కుసల జాఉఁ బలిహారీ । అనుజ సహిత సుఖ భవన ఖరారీ ॥
కోమలచిత కృపాల రఘురాఈ । కపి కెహి హేతు ధరీ నిఠురాఈ ॥ 2 ॥
సహజ బాని సేవక సుఖదాయక । కబహుఁక సురతి కరత రఘునాయక ॥
కబహుఁ నయన మమ సీతల తాతా । హోఇహహిఁ నిరఖి స్యామ మృదు గాతా ॥ 3 ॥
బచను న ఆవ నయన భరె బారీ । అహహ నాథ హౌఁ నిపట బిసారీ ॥
దేఖి పరమ బిరహాకుల సీతా । బోలా కపి మృదు బచన బినీతా ॥ 4 ॥
మాతు కుసల ప్రభు అనుజ సమేతా । తవ దుఖ దుఖీ సుకృపా నికేతా ॥
జని జననీ మానహు జియఁ ఊనా । తుమ్హ తే ప్రేము రామ కేఁ దూనా ॥ 5 ॥

భగవంతుని సేవకుడని తెలిసిన పిమ్మట ఆతనియెడ ఆమెప్రీతి ఇనుమడించెను. నేత్రములు ఆనందాశ్రువులతో నిండెను. తనువు పులకితమయ్యెను. సీతాదేవి వచించెను. "నాయనా! మారుతీ! నేను ప్రమాణపూర్వకముగా చెప్పుచున్నాను. విరహసముద్రములో మునిగిపోవుచున్న నన్ను రక్షించుటకు నీవు నిజముగా ఓడవైతివి. ఖరారియు, సుఖనిధానము అగు శ్రీరాముని కుశలమును, ఆయనతమ్ముడగు లక్ష్మణునిక్షేమమును ఇప్పుడు వినిపింపుము. శ్రీ రఘునాథుడు కోమల స్వభావుడు, దయాళువు. ఆంజనేయా! ఇపుడు ఆయన నాయెడ నిష్ఠురత్వమును వహించుటకు కారణమేమి? తనసేవకులకు సుఖశాంతులను గూర్చుటయే ఆయనకు సహజలక్షణము. శ్రీరఘువరుడు ఎప్పుడైనను నన్ను జ్ఞాపకము చేసికొనుచుండునా? నాయనా! నా కన్నులు వారి కోమలశ్యామలశరీరమును జూచి శాంతిని పొందునా?'' సీతాదేవి ఇట్లు నుడువుచుండగనే ఆమె నేత్రములయందు విరహాశ్రువులు నిండెను. అంతట ఆమె శోకతప్త ఆయెను. "హా నాథా! మీరు నన్ను పూర్తిగా విస్మరించినారు.'' అని పరిపరివిధముల పరితపింపసాగెను. సీతాదేవి విరహాకులిత యగుటను జూచి, హనుమంతుడు తనవినమ్రమృదువచనములను పలికెను. "తల్లీ! అత్యంత కరుణానిధియైన శ్రీరామచంద్రుడు సోదరుడైన లక్ష్మణునితో గూడి కుశలముగా ఉన్నాడు. కాని మీ విరహమువలన దుఃఖితుడై యున్నాడు. మీరు మీ మనస్సున చిన్నబుచ్చుకొనవలదు. శ్రీరామచంద్రునిపై మీకు గల ప్రేమకు రెండింతలప్రేమ ఆయనకు మీపై గలదు. (చౌ॥ 1-5)

దో- రఘుపతి కర సందేసు అబ, సుసు జననీ ధరి ధీర ।
అస కహి కపి గదగద భయఉ, భరే బిలోచన నీర ॥ 14 ॥

మాతా! ఇప్పుడు శ్రీరఘునాథుని సందేశమును నిబ్బరముగా వినుడు. "ఇట్లు వచించుచు మారుతి ప్రేమపరవశుడాయెను. అతని తనువున పులకలెత్తెను. కన్నుల నీరునిండెను. (దో॥ 14)

చౌ- కహెఉ రామ బియోగ తవ సీతా । మో కహుఀ సకల భఏ బిపరీతా ॥
నవ తరు కిసలయ మనహుఀ కృసానూ । కాల నిసా సమ నిసి ససి భానూ ॥ 1 ॥
కుబలయ బిపిన కుంత బన సరిసా । బారిద తపత తేల జను బరిసా ॥
జే హిత రహే కరత తెఇ పీరా । ఉరగ స్వాస సమ త్రిబిధ సమీరా ॥ 2 ॥
కహెహూ తేఀ కఛు దుఖ ఘటి హోఈ । కాహి కహౌఀ యహ జాన న కోఈ ॥
తత్వ ప్రేమ కర మమ అరు తోరా । జానత ప్రియా ఏకు మను మోరా ॥ 3 ॥
సో మను సదా రహత తోహి పాహీఀ । జాను ప్రీతి రసు ఎతనెహి మాహీఀ ॥
ప్రభు సందేసు సునత బైదేహీ । మగన ప్రేమ తన సుధి నహిఀ తేహీ ॥ 4 ॥
కహ కపి హృదయఀ ధీర ధరు మాతా । సుమిరు రామ సేవక సుఖదాతా ॥
ఉర ఆనహు రఘుపతి ప్రభుతాఈ । సుని మమ బచన తజహు కదరాఈ ॥ 5 ॥

"అమ్మా ఇవి శ్రీ రఘువరుని పలుకులు ' ఓ సీతా! నీ విరహకారణమున నాకు చరాచరములన్నియును ప్రతికూలములై యొప్పుచున్నవి. వృక్షముల లేలేత కిసలయములుగూడ నిప్పుకణికలైనవి. రాత్రులు కాళరాత్రులైనవి. చంద్రుడు సూర్యునివలె తపింపజేయుచున్నాడు. కలువవనములు ఈటెలవలె బాధించుచున్నవి. మేఘములు మఱుగుచున్న తైలమును వర్షించు చున్నట్లున్నవి. నా హితకారులును నన్ను బాధించు చుండిరి. శీతల మంద సుగంధ పవనములు పాముల బుసలవలె భయంకరములై తాపకారకములగుచున్నవి. ఇతరులతో చెప్పి కొనుటవలన దుఃఖము కొంచెము ఉపశమించును. కాని ఎవరితో చెప్పికొనగలను? దీనిని ఎవ్వరును అర్థము చేసికొనలేరు. ప్రియా! మన ప్రేమతత్త్వము నా మనస్సునకే తెలియును. కాని ఆ మనస్సు నీ యొద్దనే యున్నది. ఇదియే నా ప్రేమసారము- అని యెఱుంగుము.' "అమ్మా! ఇదియే ప్రభు సందేశము" ఈ మాటలను వినగానే సీతమ్మ ప్రేమాకులితయై తనశరీరస్మృతినే కోల్పోయెను. హనుమంతుడు పలికెను. "మాతా! మనస్సును చిక్కబట్టుకొనుము. సేవకులకు సుఖప్రదాతయగు శ్రీరామచంద్రుని స్మరింపుము. స్వామిమహిమను ధ్యానింపుము. కలవర పాటును త్యజింపుము.
(చౌ॥ 1-5)

దో- నిసిచర నికర పతంగ సమ, రఘుపతి బాన కృసాను ।
జననీ హృదయఀ ధీర ధరు, జరే నిసాచర జాను ॥ 15 ॥

ఈ రాక్షససమూహములు శలభములతో సమానములు. శ్రీరాముని బాణాగ్నికి అవి ఆహుతి కాగలవు. తల్లీ! ధైర్యము వహింపుము. ఈరాక్షసులు నశించినారనియే భావింపుము. (దో॥ 15)

చౌ- జౌం రఘుబీర హోతి సుధి పాఈ । కరతే నహిం బిలంబు రఘురాఈ ॥
రామ బాన రబి ఉఏం జానకీ । తమ బరూథ కహం జాతుధాన కీ ॥ 1 ॥
అబహిం మాతు మైం జాఉం లవాఈ । ప్రభు ఆయసు నహిం రామ దొహాఈ ॥
కఛుక దివస జననీ ధరు ధీరా । కపిన్హ సహిత అఇహహిం రఘుబీరా ॥ 2 ॥
నిసిచర మారి తోహి లై జైహహిం । తిహుం పుర నారదాది జసు గైహహిం ॥
హైం సుత కపి సబ తుమ్హహి సమానా । జాతుధాన అతి భట బలవానా ॥ 3 ॥
మోరేం హృదయ పరమ సందేహా । సుని కపి ప్రగట కీన్హి నిజ దేహా ॥
కనక భూధరాకార సరీరా । సమర భయంకర అతిబల బీరా ॥ 4 ॥
సీతా మన భరోస తబ భయఊ । పుని లఘు రూప పవనసుత లయఊ ॥ 5 ॥

శ్రీరామచంద్రుడు మీ సమాచారమును ఎఱిగియుండినట్లైతే వారు ఏమాత్రము ఆలస్యము (విలంబము) చేసియుండెడి వారుకారు. ఓ సీతమ్మ తల్లీ! శ్రీరాముని బాణములనెడి సూర్యుని కిరణముల ధాటికి ఈ రాక్షస సేన యనెడి చీకటి నిలువ గలదా? మాతా! నేనే మిమ్ములను ఇక్కడ నుండి తీసికొని పోయి ఉండెడి వాడను. కాని అందులకు ప్రభునాజ్ఞ లేదు. ఇది ముమ్మాటికి నిజము. జననీ! కొన్ని దినముల వఱకు ఓపిక పట్టుము. ప్రభువు వానరులతోగూడి త్వరలో ఇచ్చటికి రాగలడు. రాక్షసులను సంహరించి, మిమ్ము ఇక్కడినుండి తీసికొని వెళ్లగలడు. నారదాదిమహర్షులు ముల్లోకములలో ఆయనకీర్తిని గానము చేయుదురు.'' ఈ మాటలను విని, సీతాదేవి పలికెను. ''కుమారా! వానరులందఱును నీవలె చిన్నవారై యుందురు గదా! రాక్షసులు మిగుల బలవంతులు, యోధులు, అందుచే నాకు మిక్కిలి సంశయము కలుగుచున్నది.'' ఇది వినగానే హనుమంతుడు తన శరీరమును పెంచెను. అది బంగారువన్నె గలిగి మేరుపర్వతసమానముగా ఉండెను. మహాబలిష్ఠమై, పరాక్రమశోభితమై అది అరివీరభయంకరమై, ఒప్పుచుండెను. సీతాదేవి మనస్సు కుదుటబడెను, విశ్వాసము బలపడెను. హనుమంతుడు మఱల లఘు రూపమును ధరించెను. (చౌ॥ 1-5)

దో- సును మాతా సాఖామృగ, నహిం బల బుద్ధి బిసాల ।
ప్రభు ప్రతాప తేం గరుడహి, ఖాఇ పరమ లఘు బ్యాల ॥ 16 ॥

“జననీ! వినుడు. వానరులకు ఎక్కువగా బుద్ధి బలములు ఉండవు. కాని ప్రభుమహిమవలన చిన్నపాము గూడ గరుడుని తినివేయగలదు (అనగా మిక్కిలి దుర్బలుడు గూడ గొప్ప బలవంతుని చంపివేయగలడు) (దో॥ 16)

చౌ- మన సంతోష సునత కపి బానీ । భగతి ప్రతాప తేజ బల సానీ ॥
ఆసిష దీన్హి రామప్రియ జానా । హోహు తాత బల సీల నిధానా ॥ 1 ॥
అజర అమర గుననిధి సుత హోహూ । కరహుం బహుత రఘునాయక ఛోహూ ॥
కరహుం కృపా ప్రభు అస సుని కానా । నిర్భర ప్రేమ మగన హనుమానా ॥ 2 ॥
బార బార నాఏసి పద సీసా । బోలా బచన జోరి కర కీసా ॥
అబ కృతకృత్య భయఉం మైం మాతా । ఆసిష తవ అమోఘ బిఖ్యాతా ॥ 3 ॥

సునహు మాతు మొహి అతిసయ భూఖా । లాగి దేఖి సుందర ఫల రూఖా ॥
సును సుత కరహిఁ బిపిన రఖవారీ । పరమ సుభట రజనీచర భారీ ॥ 4 ॥
తిన్హ కర భయ మాతా మొహి నాహీఁ । జౌఁ తుమ్హ సుఖ మానహు మన మాహీఁ ॥ 5 ॥

భక్తి, ప్రతాపము, తేజస్సు, బలములతో గూడిన హనుమంతుని మాటలకు సీతాదేవి మనస్సు మిక్కిలి సంతసించెను. ఆంజనేయుడు శ్రీరామునకు అత్యంత ప్రీతిపాత్రుడని తెలిసికొని, సీతాదేవి “కుమారా! నీవు బలశీలములకు నిధివగుదువు.” అని ఆశీర్వదించెను. “నాయనా! నీవు జరామరణములు లేనివాడవై సద్గుణఖనివి అగుదువు గాక. శ్రీరఘునాథునకు అత్యంత ప్రేమ పాత్రుడవు కాగలవు. ప్రభువు నీపై కృప జూపుగాక.” ఈ మాటలను వినగానే మారుతి పూర్తిగా భక్తి పరవశుడాయెను. సీతాదేవికి మాటిమాటికి ప్రణమిల్లి, అంజలి ఘటించి యిట్లనెను. “తల్లీ! నేనిప్పుడు సఫలమనోరథుడనైతిని. మీ ఆశీర్వాదము అమోఘము. ఇది జగమెఱిగిన సత్యము. అమ్మా! ఈ మధుర ఫలవృక్షములను జూచుటతో నాకు మిక్కిలి ఆకలిగానున్నది.” సీతాదేవి పలికెను. “నాయనా! బలిష్ఠులైన రాక్షసయోధులు ఈ వనమును రక్షించుచున్నారు.” పిమ్మట హనుమంతుడు “జననీ! మీరు మనఃప్రసన్నత కలిగియున్నచో నాకీ రాక్షసులవలన భయము ఏమాత్రము లేదు.” అని వచించెను. (చౌ॥ 1-5)

దో- దేఖి బుద్ధి బల నిపున కపి, కహెఉ జానకీఁ జాహు ।
రఘుపతి చరన హృదయఁ ధరి, తాత మధుర ఫల ఖాహు ॥ 17 ॥

హనుమంతుడు బుద్ధిబలవరిష్ఠుడని గ్రహించి, జానకీదేవి ఇట్లనెను. “నాయనా! వెళ్లుము. శ్రీరామచంద్రుని చరణముల యందు నీ మనస్సును లగ్నమొనర్చి, ఈ మధురఫలములను ఆరగింపుము.” (దో॥ 17)

అశోకవన విధ్వంసము

చౌ- చలెఉ నాఇ సిరు పైఠెఉ బాగా । ఫల ఖాఏసి తరు తోరైఁ లాగా ॥
రహే తహాఁ బహు భట రఖవారే । కఛు మారేసి కఛు జాఇ పుకారే ॥ 1 ॥
నాథ ఏక ఆవా కపి భారీ । తెహిఁ అసోక బాటికా ఉజారీ ॥
ఖాఏసి ఫల అరు బిటప ఉపారే । రచ్ఛక మర్ది మర్ది మహి డారే ॥ 2 ॥
సుని రావన పఠఏ భట నానా । తిన్హహి దేఖి గర్జెఉ హనుమానా ॥
సబ రజనీచర కపి సంఘారే । గఏ పుకారత కఛు అధమారే ॥ 3 ॥
పుని పఠయఉ తెహిఁ అచ్ఛకుమారా । చలా సంగ లై సుభట అపారా ॥
ఆవత దేఖి బిటప గహి తర్జా । తాహి నిపాతి మహాధుని గర్జా ॥ 4 ॥

ఆంజనేయుడు సీతాదేవికి శిరసా ప్రణమిల్లి, వనమున ప్రవేశించెను. అక్కడ ఫలములను తినుటయే గాక వృక్షములను కూలద్రోయసాగెను. పెక్కు మంది రాక్షస యోధులు ఆ వనమునకు రక్షకులుగా ఉండిరి. వారిలో కొందఱిని అతడు హతమార్చెను. మిగిలిన వారు రావణుని యొద్దకు వెళ్లి, మొఱపెట్టుకొనిరి. “ప్రభూ! ఒక పెద్ద వానరము వచ్చి, అశోకవనమును ఛిన్నాభిన్నమొనర్చినది. పండ్లనారగించి చెట్లను నేలపాలు చేసినది. వనరక్షకులను

బాగుగా మర్దించి, దూరముగా విసరి వేసినది.'' ఈ మాటలకు కుపితుడైన రావణుడు పెక్కుమంది యోధులను పంపెను. వారిని జూచి హనుమంతుడు గర్జించెను. రాక్షసులనందఱిని మట్టుబెట్టెను. కొందఱు చావునుండి తప్పించుకొని, పలాయనము చిత్తగించిరి. పిమ్మట రావణుడు తనతనయుడైన అక్షకుమారుని బంపెను. అతడు సంగ్రామనిపుణులైన అసంఖ్యాకయోధులను వెంటనిడుకొని వచ్చెను. వారి రాకను చూచి, హనుమంతుడు ఒక వృక్షమును పెకలించి, వారిని రెచ్చగొట్టెను. అక్షకుమారుని వధించి, భయంకరముగా గర్జించెను. (చౌ॥ 1-4)

దో- కఛు మారెసి కఛు మర్దెసి, కఛు మిలఏసి ధరి ధూరీ।
కఛు పుని జాఇ పుకారే, ప్రభు మర్కట బల భూరీ ॥ 18 ॥

మారుతి రావణునిచే పంపబడిన యోధులలో కొందఱిని చంపెను, కొందఱిని మర్దించెను. మఱికొందఱిని నుగ్గునుగ్గు గావించి, మట్టిలో గలిపెను. హతశేషులు తప్పించుకొని పోయి, రావణునితో మొఱపెట్టుకొనిరి. "ప్రభూ! ఆ వానరుడు మిక్కిలి బలశాలి.'' (దో॥ 18)

చౌ- సుని సుత బధ లంకేస రిసానా । పఠఏసి మేఘనాద బలవానా ॥
మారసి జని సుత బాంధెసు తాహీ । దేఖిఅ కపిహి కహాఁ కర ఆహీ ॥ 1 ॥
చలా ఇంద్రజిత అతులిత జోధా । బంధు నిధన సుని ఉపజా క్రోధా ॥
కపి దేఖా దారున భట ఆవా । కటకటాఇ గర్జా అరు ధావా ॥ 2 ॥
అతి బిసాల తరు ఏక ఉపారా । బిరథ కీన్హ లంకేస కుమారా ॥
రహే మహాభట తాకే సంగా । గహి గహి కపి మర్దఇ నిజ అంగా ॥ 3 ॥
తిన్హహి నిపాతి తాహి సన బాజా । భిరే జుగల మానహుఁ గజరాజా ॥
ముఠికా మారి చఢా తరు జాఈ । తాహి ఏక ఛన మురుఛా ఆఈ ॥ 4 ॥
ఉఠి బహోరి కీన్హిసి బహు మాయా । జీతి న జాఇ ప్రభంజన జాయా ॥ 5 ॥

అక్షకుమారునిమరణవార్తను విని, లంకేశుడు క్రుద్ధుడై, మండిపడెను. వెంటనే అతడు తన జ్యేష్ఠకుమారుడైన 'మేఘనాదు'ని పంపుచు, అతనితో ఇట్లనెను. "కుమారా! ఆ వానరుని చంపవలదు, బంధించి తీసికొని రమ్ము. అతడెక్కడివాడో తెలిసికొందముగాక.'' ఇంద్రుని జయించిన మేఘనాదుడు మిక్కిలి బలశాలి, తమ్ముని మరణమునకు మిక్కిలి క్రుద్ధుడాయెను. ఈసారి వచ్చిన యోధుడు మిక్కిలి భయంకరుడని హనుమంతుడు గ్రహించెను. పండ్లు పటపట కొఱుకుచు గర్జించుచు ఆతనిపై విరుచుకొని పడెను. ఒక మహావృక్షమును పెకలించి, రావణుని కుమారునిపై వేసి, అతనిని విరథునిగా జేసెను. అతనితోపాటు యుద్ధము చేయుచున్న పరాక్రమ వంతులైన యోధులు కొందఱిని పట్టుకొని, శరీర బలముతో, నలిపివేసెను. మఱికొందఱిని కాళ్లతో తన్ని, చేతులతో మర్దించి హతులను గావించెను. పిమ్మట మారుతి మేఘనాదునితో తలపడెను. ఆ ఉభయులపోరాటము రెండు మదపుటేనుగులు ద్వంద్వయుద్ధము చేయుచున్నట్లుండెను. హనుమంతుడు మేఘనాదుని ఒక ముష్టిఘాతముతో క్రింద పడవేసి, ఒక వృక్షముపై నెక్కి కూర్చుండెను. మేఘనాదుడు కొంత తడవు మూర్ఛిల్లెను. అతడు తిరిగి లేచి, పెక్కు మాయలు పన్నెను. కాని అతడు పవన పుత్రుని జయింపలేక పోయెను. (చౌ॥ 1-5)

దో- బ్రహ్మ అస్త్ర తెహిఁ సాఁధా, కపి మన కీన్హ బిచార ।
జౌఁ న బ్రహ్మసర మానఉఁ, మహిమా మిటఇ అపార ॥ 19 ॥

కడకు మేఘనాదుడు బ్రహ్మాస్త్రమును ప్రయోగించెను. ఆంజనేయుడు తనమనస్సులో ఇట్లాలోచించెను. నేనీ బ్రహ్మాస్త్రమును గౌరవింపనిచో దాని అపారమహిమ వ్యర్థమగును. (దో॥ 19)

మారుతి రావణ సంవాదము

చౌ- బ్రహ్మబాన కపి కహుఁ తెహిఁ మారా । పరతిహుఁ బార కటకు సంఘారా ॥
తెహిఁ దేఖా కపి మురుఛిత భయఊ । నాగపాస బాఁధెసి లై గయఊ ॥ 1 ॥
జాసు నామ జపి సునహు భవానీ । భవ బంధన కాటహిఁ నర గ్యానీ ॥
తాసు దూత కి బంధ తరు ఆవా। ప్రభు కారజ లగి కపిహిఁ బఁధావా ॥ 2 ॥
కపి బంధన సుని నిసిచర ధాఏ । కౌతుక లాగి సభాఁ సబ ఆఏ ॥
దసముఖ సభా దీఖి కపి జాఈ । కహి న జాఇ కఛు అతి ప్రభుతాఈ ॥ 3 ॥
కర జోరేఁ సుర దిసిప బినీతా । భృకుటి బిలోకత సకల సభీతా ॥
దేఖి ప్రతాప న కపి మన సంకా । జిమి అహిగన మహుఁ గరుడ అసంకా ॥ 4 ॥

మేఘనాదుడు ప్రయోగించిన బ్రహ్మాస్త్రము తగులగానే హనుమంతుడు వృక్షమునుండి క్రింద బడెను. పడునప్పుడు ఆయన పెక్కుమందిశత్రువులను హతమొనర్చెను. వానరుడు మూర్ఛితుడగుట జూచి, మేఘనాదుడు అతనిని నాగపాశముతో బంధించి, రావణునిసభకు తీసికొని పోయెను. (శివుడు పల్కుచున్నాడు) "పార్వతీ! వినుము శ్రీరామునినామజప ప్రభావముచే మనుష్యులు సంసారబంధములనుండి విముక్తులయ్యెదరు. అట్టి రామునిబంటు బంధములలో చిక్కుపడునా? కాని తన స్వామికార్యసాఫల్యమునకై ఆంజనేయుడు బ్రహ్మాస్త్రమును గౌరవించుచు నాగపాశములలో ఒదిగియుండెను. వానరుడు బంధింపబడినాడని విని, రాక్షసులందఱును ఆవినోదమును చూచుటకు సభకు పరుగెత్తుకొని వచ్చిరి. హనుమంతుడు దశముఖునిసభను, అతని అపారైశ్వర్యములను జూచెను. దేవతలును, దిక్పాలురును, సభలో చేతులు కట్టుకొని సవినయముగా నిలబడియుండిరి. వారు క్రూరములైన రావణునిచూపులకే వణకిపోవుచుండిరి. రావణుని ప్రతాపమును చూచియు హనుమంతుడు ఏ మాత్రమూ చలింపలేదు. సర్పములమధ్య గరుడునివలె అతడు నిర్భయుడై నిలుచుండెను. (చౌ॥ 1-4)

దో- కపిహి బిలోకి దసానన, బిహసా కహి దుర్బాద ।
సుత బధ సురతి కీన్హి పుని, ఉపజా హృదయఁ బిషాద ॥ 20 ॥

దశాననుడు వాయునందనుని జూచి పరుషములాడుచు పరిహసించెను. కాని తన పుత్ర మరణము జ్ఞప్తికి రాగానే ఆతని మనస్సునందు విషాదము పొడసూపెను. (దో॥ 20)

చౌ- కహ లంకేస కవన తైఁ కీసా । కెహి కేఁ బల ఘాలెహి బన ఖీసా ॥
కీ ధౌఁ శ్రవన సునెహి నహిఁ మోహీ । దేఖఉఁ అతి అసంక సఠ తోహీ ॥ 1 ॥

మారే నిసిచర కెహిఁ అపరాధా । కహు సఠ తోహి న ప్రాన కఇ బాధా ॥
సును రావన బ్రహ్మాండ నికాయా । పాఇ జాసు బల బిరచతి మాయా ॥ 2 ॥
జాకేఁ బల బిరంచి హరి ఈసా । పాలత సృజత హరత దససీసా ॥
జా బల సీస ధరత సహసానన । అండకోస సమేత గిరి కానన ॥ 3 ॥
ధరఇ జో బిబిధ దేహ సురత్రాతా । తుమ్హ సే సఠన్హ సిఖావను దాతా ॥
హర కోదండ కఠిన జెహిఁ భంజా । తెహి సమేత నృప దల మద గంజా ॥ 4 ॥
ఖర దూషన త్రిసిరా అరు బాలీ । బధే సకల అతులిత బలసాలీ ॥ 5 ॥

లంకేశ్వరుడిట్లు పలికెను. "ఓ వానరా! నీవు ఎవడవు? ఎవనిబలము చూచుకొని నీవు నా వనములోని వృక్షముల నన్నింటిని నేలగూల్చితివి? నీవు ఎప్పుడైనను నా పేరును, కీర్తిని వినియుంటివా? అరే! శఠుడా! నీవు అత్యంత నిర్భయుడవుగా కనబడుచున్నావు. ఏ అపరాధమునకై నీవు రాక్షసులను హతమార్చితివి? మూర్ఖుడా! తెలుపుము. నీకు ప్రాణములమీద తీపిలేదా? " వాయుసూనుడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను. "దశాననా! రావణా! వినుము. శ్రీరాముని బలపరాక్రమములనుగూర్చి నీవు ఎఱుగవుగాబోలు ఆయనబలప్రభావములవలననే ప్రకృతి సమస్తబ్రహ్మాండములను సృష్టించుచున్నది. బ్రహ్మవిష్ణు మహేశ్వరులు జగత్సృష్టిస్థితి లయములను నెఱపుచుండుట ఆయన ప్రభావముననే. సహస్రఫణములుగల శేషుడు పర్వతములు, వనములుగల ఈ బ్రహ్మాండములభారమును మోయగల్గుట ఆయనవలననే. దేవతలను రక్షించుటకును, నీవంటి దుష్టులను శిక్షించుటకును ఆయనయే పెక్కు అవతారములను దాల్చుచుండును. ఆయన అమోఘమైన శివధనుస్సు విఱిచి, నీ అహంకారమును రూపుమాపెను. రాజన్యుల మదమణచెను. ఖరదూషణ త్రిశిరులను, వాలి మొదలగు బలశాలురను వధించినది ఆయనయే. (చౌ॥ 1-5)

దో- జాకే బల లవలేస తేఁ, జితెహు చరాచర ఝారి ।
తాసు దూత మైఁ జా కరి, హరి ఆనెహు ప్రియ నారి ॥ 21 ॥

మహిమాన్వితుడైన ఆయన బలములోని లవలేశ ప్రభావముననే నీవు ఈ సమస్త చరాచర జగత్తును జయింపగల్గితివి. మూర్ఖుడా! అట్టి బలపరాక్రమసంపన్నుడైన శ్రీరాముని యొక్క ధర్మపత్నిని నీవపహరించితివి. నన్ను ఆ శ్రీరామచంద్రస్వామిదూతగా ఎఱుంగుము. (దో॥ 21)

చౌ- జానఉఁ మైఁ తుమ్హారి ప్రభుతాఈ । సహసబాహు సన పరీ లరాఈ ॥
సమర బాలి సన కరి జసు పావా । సుని కపి బచన బిహసి బిహరావా ॥ 1 ॥
ఖాయఉఁ ఫల ప్రభు లాగీ భూఁఖా । కపి సుభావ తేఁ తోరెఉఁ రూఖా ॥
సబ కేఁ దేహ పరమ ప్రియ స్వామీ । మారహిఁ మోహి కుమారగ గామీ ॥ 2 ॥
జిన్హ మోహి మారా తే మైఁ మారే । తెహి పర బాఁధెఉఁ తనయఁ తుమ్హారే ॥
మోహి న కఛు బాంధే కఇ లాజా । కీన్హ చహఉఁ నిజ ప్రభు కర కాజా ॥ 3 ॥
బినతీ కరఉఁ జోరి కర రావన । సునహు మాన తజి మోర సిఖావన ॥
దేఖహు తుమ్హ నిజ కులహి బిచారీ । భ్రమ తజి భజహు భగత భయ హారీ ॥ 4 ॥

జాకేఁ డర అతి కాల డెరాఈ । జో సుర అసుర చరాచర ఖాఈ ॥
తాసోఁ బయరు కబహుఁ నహిఁ కీజై । మోరే కహేఁ జానకీ దీజై ॥ 5 ॥

నీ సామర్థ్యము నాకు తెలియనిదిగాదు. సహస్రబాహువుతో పోరాడి యుంటివి. వాలితో యుద్ధముచేసి యశమును సంపాదించితివి. (సహస్రబాహువునేపరశురాముడోడించెను. ఆ పరశురాముడు శ్రీరామునిచే ఓడింపబడెను. వాలినిన్ను తన చంకనబెట్టుకొని తిరిగెను. బ్రహ్మ ప్రమేయముతో నీకు ఆ వాలినుండి విముక్తి లభించెను. అట్టి మహాబలశాలియైన వాలిని సంహరించినవాడు శ్రీరాముడు. నేను ఆ రామప్రభుదూతను) రావణుడు హనుమంతుని నర్మగర్భిత వచనములను వినియు, విననట్లు నటించుచు ఊరకుండెను. "ఓరాక్షసరాజా! నాకు ఆకలివేసినందున హాయిగా పండ్ల నారగించితిని. వానరస్వభావముచే చెట్లపనిబట్టితిని. దుష్టరాక్షసులు నా జోలికి రాగా తగు విధముగా వారికి బుద్ధి చెప్పితిని. శరీరము మీద ఎవరికి ప్రీతి యుండదు? నీకుమారుడు మేఘనాదుడు నన్ను బంధించెను. దానికై సిగ్గుపడుటలేదు. ఏలనన నా స్వామి కార్యమును నెఱవేర్పదలచితిని. రావణా! చేతులుజోడించి ప్రార్థించెదను. అహంకారమును వీడి, నా మాటను వినుము. నీ వంశమర్యాదను కాపాడుకొనుము. భ్రమలు పెట్టుకొనక, భక్తులభయములను పాఱద్రోలునట్టి శ్రీరామచంద్రభగవానుని భజింపుము. సురాసురులను, సమస్త చరాచర జగత్తును, లయమొనర్చు కాలుడు (యముడు) గూడ ఆయనకు భయపడును. అట్టి శ్రీరామచంద్ర ప్రభువుతో వైరము వలదు. నా పలుకులను విని, జానకీదేవిని ఆయనకు అప్పగింపుము. (చౌ॥ 1-5)

దో- ప్రనతపాల రఘునాయక, కరునా సింధు ఖరారి ।
గఏఁ సరన ప్రభు రాఖిహైఁ, తవ అపరాధ బిసారి ॥ 22 ॥

ఖరునిసంహరించిన శ్రీరఘునాథుడు శరణాగతవత్సలుడు. కరుణాసాగరుడు. శరణుజొచ్చినచో నీ అపరాధములనన్నింటిని మన్నించి, నిన్ను కాపాడును. (దో॥ 22)

చౌ- రామ చరన పంకజ ఉర ధరహూ । లంకా అచల రాజు తుమ్హ కరహూ ॥
రిషి పులస్తి జసు బిమల మయంకా । తెహి ససి మహుఁ జని హోహు కలంకా ॥ 1 ॥
రామ నామ బిను గిరా న సోహా । దేఖు బిచారి త్యాగి మద మోహా ॥
బసన హీన నహిఁ సోహ సురారీ । సబ భూషన భూషిత బర నారీ ॥ 2 ॥
రామ బిముఖ సంపతి ప్రభుతాఈ । జాఇ రహీ పాఈ బిను పాఈ ॥
సజల మూల జిన్హ సరితన్హ నాహీఁ । బరషి గఏఁ పుని తబహిఁ సుఖాహీఁ ॥ 3 ॥
సును దసకంఠ కహఉఁ పన రోపీ । బిముఖ రామ త్రాతా నహిఁ కోపీ ॥
సంకర సహస బిష్ను అజ తోహీ । సకహిఁ న రాఖి రామ కర ద్రోహీ ॥ 4 ॥

శ్రీరామమూర్తి చరణకమలములను నీవు ధ్యానింపుము. లంకారాజ్యమును నిరాఘాటముగా పాలింపుము. పులస్త్యబ్రహ్మయశస్సుఅనెడి నిర్మలచంద్రునిలో నీవు కళంకముకావలదు. రామనామములేనివాణి శోభింపదు. మదమును, మోహమును వీడి, ఆలోచింపుము. వివిధాభరణభూషితయైన సర్వాంగసుందరిగూడ వస్త్రహీనయైనచో శోభింపదు. శ్రీరామునకు విముఖుడైనవాని సంపదలు, అధికారము (లోగడ ఉన్నవి ప్రస్తుతము లభించుచున్నవి, ఇకముందు లభింపనున్నవి) అన్నియును వ్యర్థములే. నిత్యజలస్రోతస్సులు లేని నదులు (వర్ష జలములపై ఆధారపడి

ప్రవహించునదులు) వర్షాకాలము ముగియగానే ఎండిపోవును. దశాననా! వినుము. నేను ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను. శ్రీరాముని ఎదిరించిన వ్యక్తిని ఎవ్వరూ రక్షింపజాలరు. కనుక ఆ ప్రభువునెడ వైరము పూనిననిన్ను వేలకొలది బ్రహ్మ విష్ణు మహేశ్వరులు గూడ కాపాడజాలరు. (చౌ॥ 1-4)

దో- మోహమూల బహు సూల ప్రద, త్యాగహు తమ అభిమాన ।
భజహు రామ రఘునాయక, కృపాసింధు భగవాన ॥ 23 ॥

మోహజనితమైన, దుఃఖప్రదమైన, తమోగుణాత్మకమైన దురభిమానమును వీడుము. రఘువంశ ప్రభువు, కృపానిధానము ఐన శ్రీరామచంద్రమూర్తిని భజింపుము. (దో॥ 23)

చౌ- జదపి కహీ కపి అతి హిత బానీ । భగతి బిబేక బిరతి నయ సానీ ॥
బోలా బిహసి మహా అభిమానీ । మిలా హమహి కపి గుర బడ గ్యానీ ॥ 1 ॥
మృత్యు నికట ఆఈ ఖల తోహీ । లాగెసి అధమ సిఖావన మోహీ ॥
ఉలటా హోఇహి కహ హనుమానా । మతిభ్రమ తోర ప్రగట మైం జానా ॥ 2 ॥
సుని కపి బచన బహుత ఖిసిఆనా । బేగి న హరహు మూఢ కర ప్రానా ॥
సునత నిసాచర మారన ధాఏ । సచివన్హ సహిత బిభీషను ఆఏ ॥ 3 ॥
నాఇ సీస కరి బినయ బహూతా । నీతి బిరోధ న మారిఅ దూతా ॥
ఆన దండ కఛు కరిఅ గోసాఁఈ । సబహీఁ కహా మంత్ర భల భాఈ ॥ 4 ॥
సునత బిహసి బోలా దసకంధర । అంగ భంగ కరి పఠఇఅ బందర ॥ 5 ॥

భక్తిజ్ఞాననీతివైరాగ్యయుక్తములైన హనుమంతుని హితోక్తులను పెడచెవిని బెట్టుచు దురభిమానియైన రావణుడు వెకిలిగా నవ్వుచు, “మాకు గొప్ప జ్ఞానియైన వానరము గురువుగా లభించినది.” అని పల్కెను. “మూర్ఖుడా! నీకు చావుమూడినది. అందులకే మాకు ఉపదేశములనిచ్చుచుంటివి.” అని రోసముతో నుడివెను. మారుతి వచించెను. “నిజమే దీనికి వ్యతిరేకముగా జరుగును. (అనగా మృత్యువు నిన్నే కబళింపనున్నది) నీ బుద్ధి నిజముగనే వక్రించినదని నేడు ప్రత్యక్షముగా తెలిసి కొంటిని” హనుమంతుని పలుకులను విని, కుపితుడైన రావణుడు ఇట్లు వచించెను. “ఎవరక్కడ? ఈ మూర్ఖుని ప్రాణములను ఏల హరింపరు?” నిశాచరులు ఈ మాటను వినగానే ఆంజనేయుని చంపుటకు ఉద్యుక్తులైరి. అదే సమయమున మంత్రులతో పాటు విభీషణుడు అక్కడికి వచ్చెను. అతడు రావణునకు శిరసా ప్రణమిల్లి, వినయముతో పలికెను. “స్వామీ! దూతను చంపరాదు. ఇది నీతివిరుద్ధము. మఱియొక శిక్షను విధింపుము. “ఈ సూచన ఉత్తమమైనది అని అందఱును పలికిరి. అదివిని రావణుడు నవ్వి “సరే! పోనిమ్ము. ఈ వానరుని అంగభంగము గావించి పంపుడు. (చౌ॥ 1-5)

దో- కపి కేఁ మమతా పూఁఛ పర, సబహి కహఉఁ సముఝాఇ ।
తేల బోరి పట బాఁధి పుని, పావక దేహు లగాఇ ॥ 24 ॥

వానరములకు వాలము ప్రాణతుల్యము. కావున నూనెలో గుడ్డలను ముంచి, వీని వాలమునకు చుట్టి, నిప్పంటించుడు. (దో॥ 24)

లంకా దహనము

చౌ- పూఁఛహీన బానర తహఁ జాఇహి । తబ సఠ నిజ నాథహి లఇ ఆఇహి ॥
జిన్హ కై కీన్హిసి బహుత బడాఈ । దేఖఉఁ మై తిన్హ కై ప్రభుతాఈ ॥ 1 ॥
బచన సునత కపి మన ముసుకానా । భఇ సహాయ సారద మైఁ జానా ॥
జాతుధాన సుని రావన బచనా। లాగే రచైఁ మూఢ సోఇ రచనా ॥ 2 ॥
రహా న నగర బసన ఘృత తేలా । బాఢీ పూఁఛ కీన్హ కపి ఖేలా ॥
కౌతుక కహఁ ఆఏ పురబాసీ। మారహిఁ చరన కరహిఁ బహు హాఁసీ ॥ 3 ॥
బాజహిఁ ఢోల దేహిఁ సబ తారీ । నగర ఫేరి పుని పూఁఛ ప్రజారీ ॥
పావక జరత దేఖి హనుమంతా । భయఉ పరమ లఘురూప తురంతా ॥ 4 ॥
నిబుకి చఢేఉ కపి కనక అటారీఁ । భఈఁ సభీత నిసాచర నారీఁ ॥ 5 ॥

వాలమును కోల్పోయిన ఈ వానరము తిరిగి వెళ్లి, తన స్వామిని వెంట బెట్టుకొని వచ్చును. ఇతడు తెగబొగడిన ఇతని ప్రభుసామర్థ్యమును చూచెదగాక. "రావణుని మాటలను వినగానే ఆంజనేయుడు మనస్సులోనే నవ్వుకొనుచు వాగ్దేవిప్రేరణతో రావణునకు ఇట్టిబుద్ధి కలిగినది." అని యనుకొనెను. రావణునిఆజ్ఞతో మూఢరాక్షసులమూకలు ఆయనవాలమునకు నిప్పంటించుటకు పూనుకొనినవి. మారుతిలీలగా తన వాలమును అపరిమితముగా పెంచెను. నగరములోని బట్టలు, నేతులు, నూనెలు మిగులలేదు. నగరవాసులు ఈ వినోదమును చూచుటకు వచ్చిరి. వారు హనుమంతుని తమ కాళ్లతో తన్నుచు గేలిసేయసాగిరి. డోళ్లు మ్రోగించుచు, చప్పట్లు గొట్టుచూ వారు ఆయనను నగరమంతయును ఊరేగించి, వాలమునకు నిప్పంటించిరి. అగ్నిజ్వాలలను జూచి, హనుమంతుడు వెంటనే లఘురూపమును దాల్చెను. బంధములను త్రెంచుకొని, ఆయన బంగారు ప్రాకారముల పై దుముకుచుపోసాగెను. ఆదృశ్యమును గాంచి, రాక్షస స్త్రీలందఱును భయపడిరి. (చౌ॥ 1-5)

దో- హరి ప్రేరిత తెహి అవసర, చలే మరుత ఉనచాస ।
అట్టహాస కరి గర్జా, కపి బఢి లాగ అకాస ॥ 25 ॥

ఆ సమయముననే భగవత్ప్రేరణచే నలుబది తొమ్మిది వాయువులును ప్రచండముగా వీవసాగెను. వాయుసుతుడు అట్టహాసము చేయుచు, గర్జించుచు ఆకాశమును తాకునంతగా పెరిగెను. (దో॥ 25)

చౌ- దేహ బిసాల పరమ హరుఆఈ । మందిర తేఁ మందిర చఢ ధాఈ ॥
జరఇ నగర భా లోగ బిహాలా । ఝపట లపట బహు కోటి కరాలా ॥ 1 ॥
తాత మాతు హా సునిఅ పుకారా । ఏహిఁ అవసర కో హమహి ఉబారా ॥
హమ జో కహా యహ కపి నహిఁ హోఈ । బానర రూప ధరేఁ సుర కోఈ ॥ 2 ॥

సాధు అవగ్యా కర ఫలు ఐసా। జరఇ నగర అనాథ కర జైసా ॥
జారా నగరు నిమిష ఏక మాహీఁ । ఏక బిభీషన కర గృహ నాహీఁ ॥ 3 ॥
తా కర దూత అనల జెహిఁ సిరిజా । జరా న సో తెహి కారన గిరిజా ॥
ఉలటి పలటి లంకా సబ జారీ । కూది పరా పుని సింధు మఝారీ ॥ 4 ॥

శరీరము దీర్ఘమైనను మిక్కిలి లాఘవముతో మారుతి ఆయా భవనముల పైన ఒక దానినుండి మఱియొక దానిమీదికి దుముకుచు పోసాగెను. నగరమంతయు మంటలలో చిక్కుకొనెను. పౌరులు వ్యాకులురైరి. అగ్నికరాళజ్వాలలు అన్ని దెసలకును వ్యాపించెను. అందఱును 'అయ్యో! అమ్మా! నాయనా!' అని విలపించుచు ఈ సమయమున మమ్ము రక్షించువారెవ్వరు? అని బిగ్గరగా ఆక్రందనలు చేయసాగిరి. "ఇతడు వానరుడు గాడు. వానరరూపమున వచ్చిన ఒక దివ్య పురుషుడని మేము ముందే దెల్పితిమి. సాధుపుంగవులను అవహేళన చేసినచో ఫలితము ఇట్లే యుండును. నగరమంతయు దిక్కులేనిదై తగులబడిపోవుచున్నది." వాయుసూనుడు నగరమునంతయును ఒక్క క్షణములో అగ్నికి ఆహుతి గావించెను. ఒక్క విభీషణునిభవనమును మాత్రము తాకలేదు. (శివుడు పలుకుచున్నాడు) పార్వతీ! అగ్నిని సృజించిన భగవంతునకు హనుమంతుడు దూత. కావున పరమభక్తుడైన మారుతికి ఆ అగ్ని ఏమాత్రము హాని కలిగింపలేదు. అటునిటు తిరుగుచు లంకనంతయును కాల్చి, చివరకు ఎగిరి సముద్రమున దూకెను. (చౌ॥ 1-4)

దో- పూఁఛ బుఝాఇ ఖోఇ శ్రమ, ధరి లఘు రూప బహోరి ।
జనకసుతా కేఁ ఆగేఁ, ఠాఢ భయఉ కర జోరి ॥ 26 ॥

వాలమును ఆశ్రయించిన అగ్ని చల్లారగా ఆంజనేయుడు అలసట దీర్చుకొని లఘురూపమును ధరించి, మఱల సీతాదేవి సమ్ముఖమునకు వచ్చి, చేతులు కట్టుకొని నిలబడెను. (దో॥ 26)

చూడామణి ప్రదానము

చౌ- మాతు మోహి దీజే కఛు చీన్హా । జైసెఁ రఘునాయక మొహి దీన్హా ॥
చూడామని ఉతారి తబ దయఊ । హరష సమేత పవనసుత లయఊ ॥ 1 ॥
కహెహు తాత అస మోర ప్రనామా । సబ ప్రకార ప్రభు పూరనకామా ॥
దీన దయాల బిరిదు సంభారీ । హరహు నాథ మమ సంకట భారీ ॥ 2 ॥
తాత సక్రసుత కథా సునాఏహు । బాన ప్రతాప ప్రభుహి సముఝాఏహు ॥
మాస దివస మహుఁ నాథు న ఆవా । తౌ పుని మోహి జిఅత నహిఁ పావా ॥ 3 ॥
కహు కపి కెహి బిధి రాఖౌఁ ప్రానా । తుమ్హహూ తాత కహత అబ జానా ॥
తోహి దేఖి సీతలి భఇ ఛాతీ । పుని మో కహుఁ సోఇ దిను సోఇ రాతీ ॥ 4 ॥

పిమ్మట ఆయన సీతాదేవితో పలికెను. "అమ్మా! శ్రీ రఘునాథునివలె మీరును ఒక ఆనవాలును దయచేయుడు." అప్పుడు సీతాదేవి తనచూడామణిని తీసి యిచ్చెను. హనుమంతుడు దానిని పరమానందముతో గైకొనెను. సీతామాత నుడివెను. "నాయనా! ప్రభువునకు నా ప్రణామములను అర్పించి, ఈ విధముగా నా వచనములను వినిపింపుము. 'ప్రభూ! మీరు పూర్ణకాములు. ఐనను దీనులయెడను, దుఃఖితులమీదను దయచూపుటయే మీ సహజ స్వభావము. నేను దీనురాలను. నా సంకటములను దూరము చేయుడు.' నాయనా! నీవు ఇంద్రపుత్రుడైన జయంతునికథను స్వామికి వినిపింపుము. ప్రభువునకు తనబాణముల ప్రతాపమును జ్ఞప్తికి దెమ్ము. ప్రభువు ఒక నెలలోపల ఇచటికి రానిచో నేను జీవించియుండను. కుమారా! నేను ప్రాణములను నిలుపుకొనుచున్న రీతిని దెల్పుము. నీవు తిరిగి వెళ్లుటకై అడుగు చున్నావు. నిన్ను జూచుటవలన నా మనస్సు కొంత స్తిమిత పడినది. ఇక మీదట మఱల నాకు అదే పగలు, అదే రాత్రి." (చౌ॥ 1-4)

దో- జనకసుతహి సముఝాఇ కరి, బహు బిధి ధీరజు దీన్హ ।
చరన కమల సిరు నాఇ కపి, గవను రామ పహిఀ కీన్హ ॥ 27 ॥

హనుమంతుడు సీతాదేవిని అనేకవిధముల ఊరడించెను. ఆమెచరణములకు శిరసా ప్రణమిల్లి, శ్రీరాముని దర్శించుటకై బయలుదేఱెను. (దో॥ 27)

చౌ- చలత మహాధుని గర్జెసి భారీ । గర్భ స్రవహిఀ సుని నిసిచర నారీ ॥
నాఘి సింధు ఏహి పారహి ఆవా । సబద కిలికిలా కపిన్హ సునావా ॥ 1 ॥
హరషే సబ బిలోకి హనుమానా । నూతన జన్మ కపిన్హ తబ జానా ॥
ముఖ ప్రసన్న తన తేజ బిరాజా । కీన్హేసి రామచంద్ర కర కాజా ॥ 2 ॥
మిలే సకల అతి భఏ సుఖారీ । తలఫత మీన పావ జిమి బారీ ॥
చలే హరషి రఘునాయక పాసా । పూఀఛత కహత నవల ఇతిహాసా ॥ 3 ॥
తబ మధుబన భీతర సబ ఆఏ । అంగద సమ్మత మధు ఫల ఖాఏ ॥
రఖవారే జబ బరజన లాగే । ముష్టి ప్రహార హనత సబ భాగే ॥ 4 ॥

మఱలి వెళ్ళునప్పుడు మారుతి మహాధ్వనితో గర్జించెను. ఆ గర్జనను వినిన రాక్షసస్త్రీలకు గర్భపాతములయ్యెను. సముద్రమును దాటి ఈవలి తీరమునకు చేరిన ఆంజనేయుడు వానరులను గాంచి, గొప్పగా హర్షధ్వనులను గావించెను. హనుమంతుని జూచిన వానరులందఱును ప్రసన్నచిత్తులై మఱల జన్మించినంతగా సంతసించిరి. హనుమంతుని ముఖము ప్రసన్నమై శరీరము తేజోమహితమై యుండెను. ఇది చూచి, రామకార్యము నెఱవేఱినదని అందఱును గ్రహించిరి. నీరులేక గిలగిలలాడు చేపలకు నీరు లభించినట్లు వాయుసుతుని దర్శనముతో వానరులందఱును అమితానందములనందిరి. సీతాన్వేషణమునుగూర్చి పరస్పరము సంభాషించుకొనుచు వారు శ్రీరామునికడకు బయలు దేఱిరి. త్రోవలో మధువనమున ప్రవేశించి, అంగదుని అనుజ్ఞతో అమృతఫలములను తనివితీర ఆరగించిరి. వనరక్షకులు వారిని ఆపుటకు ప్రయత్నింపగా ముష్టి ఘాతములతో వారిని తఱిమివేసిరి. (చౌ॥ 1-4)

దో- జాఇ పుకారే తే సబ, బన ఉజార జుబరాజ ।
సుని సుగ్రీవ హరష కపి, కరి ఆఏ ప్రభు కాజ ॥ 28 ॥

(దధిముఖుడు, ఇతర) వనపాలకులు వెళ్లి, "యువరాజు అంగదుడు మొదలగువారు మధువనమును ధ్వంసము చేసినారు" అని సుగ్రీవునితో మొఱపెట్టుకొనిరి. ఇది వినిన సుగ్రీవుడు 'వానరులు ప్రభుకార్యమును సాధించుకొని వచ్చినారు' అని తలంచి ఆనందభరితుడయ్యెను. (దో॥ 28)

చౌ- జౌఁ న హోతి సీతా సుధి పాఈ । మధుబన కే ఫల సకహిఁ కి ఖాఈ ॥
ఏహి బిధి మన బిచార కర రాజా । ఆఇ గఏ కపి సహిత సమాజా ॥ 1 ॥
ఆఇ సబన్హి నావా పద సీసా । మిలెఉ సబన్హి అతి ప్రేమ కపీసా ॥
పూఁఛీ కుసల కుసల పద దేఖీ । రామ కృపాఁ భా కాజు బిసేషీ ॥ 2 ॥
నాథ కాజు కీన్హెఉ హనుమానా । రాఖే సకల కపిన్హ కే ప్రానా ॥
సుని సుగ్రీవ బహురి తెహి మిలెఊ । కపిన్హ సహిత రఘుపతి పహిఁ చలెఊ ॥ 3 ॥
రామ కపిన్హ జబ ఆవత దేఖా । కిఏఁ కాజు మన హరష బిసేషా ॥
ఫటిక సిలా బైఠే ద్వౌ భాఈ । పరే సకల కపి చరనన్హి జాఈ ॥ 4 ॥

"వారు సీతాదేవి జాడను తెలిసికొని రానిచో మధువనమున స్వేచ్ఛగా కేరింతలు కొట్టగలరా? ఫలములను ఆరగింపగలరా?" అని సుగ్రీవుడు ఆలోచించుచుండగనే అంగదాదులందఱును అచ్చటికి విచ్చేసిరి. వారు సుగ్రీవునిపాదములకు నమస్కరించిరి. కపిరాజు సుగ్రీవుడు వారిని ప్రేమతో ఆలింగన మొనర్చుకొని, వారికుశలసమాచారములనడిగెను. వారు ఇట్లు నుడివిరి. "మీ చరణ దర్శనముచే మేమందఱము కుశలమే. శ్రీరాముని అనుగ్రహముచే వెళ్ళిన విశేషకార్యము సఫలమైనది." జాంబవంతుడు పలికెను. "స్వామీ! హనుమంతుడే ఈ కార్యమును సాధించి, వానరులందఱిప్రాణములను కాపాడెను." ఈ మాటలువినగానే సుగ్రీవుడు మఱియొకసారి హనుమంతుని కౌగిలించుకొని, వానరులందఱితో గూడి శ్రీరఘురాముని యొద్దకు చేరెను. తన కార్యమును నెఱవేర్చుకొని వచ్చిన కపులను గాంచి, శ్రీరాముడు మిక్కిలి సంతసించెను. గుహనుండి బయటికి వచ్చి, రామలక్ష్మణులు స్ఫటికశిలపై ఆసీనులైరి. వానరులందఱును వారికి పాదాభివందనముల నాచరించిరి. (చౌ॥ 1-4)

హనుమదాదులు శ్రీరామునకు సీతాసందేశమును వినిపించుట

దో- ప్రీతి సహిత సబ భేటే, రఘుపతి కరునా పుంజ ।
పూఁఛీ కుసల నాథ అబ, కుసల దేఖి పద కంజ ॥ 29 ॥

కరుణానిధియైన శ్రీరఘునాథుడు ప్రేమపూర్వకముగా వారినందఱిని ఆలింగనములతో ఆదరించి, కుశలసమాచారములనడిగెను. వారిట్లు పలికిరి. "ప్రభూ! మీ పాదపద్మముల దర్శనమైనది గావున మేమందఱము కుశలమే. (దో॥ 29)

చౌ- జామవంత కహ సును రఘురాయా । జా పర నాథ కరహు తుమ్హ దాయా ॥
తాహి సదా సుభ కుసల నిరంతర । సుర నర ముని ప్రసన్న తా ఊపర ॥ 1 ॥
సోఇ బిజఈ బినఈ గున సాగర । తాసు సుజసు త్రైలోక ఉజాగర ॥
ప్రభు కీం కృపా భయఉ సబు కాజూ । జన్మ హమార సుఫల భా ఆజూ ॥ 2 ॥
నాథ పవనసుత కీన్హి జో కరనీ । సహసహుఁ ముఖ న జాఇ సో బరనీ ॥
పవనతనయ కే చరిత సుహాఏ । జామవంత రఘుపతిహి సునాఏ ॥ 3 ॥
సునత కృపానిధి మన అతి భాఏ । పుని హనుమాన హరషి హియఁ లాఏ ॥
కహహు తాత కెహి భాఁతి జానకీ । రహతి కరతి రచ్ఛా స్వప్రాన కీ ॥ 4 ॥

జాంబవంతుడు పలికెను. "రఘునాథా! ప్రభూ! మీరు కృపజూపినవానికి తప్పక శుభములు చేకూరును. ఆతనియెడ దేవతలు, మునులు, మనుష్యులుగూడ ప్రసన్నులైయుందురు. అతడు విజయుడు, వినయశీలి, సద్గుణసంపన్నుడు అగును. అతనికీర్తి ముల్లోకములలో విరాజిల్లును. ప్రభుకృపాప్రభావమున సర్వకార్యములు సిద్ధించినవి. నేడు మా జన్మలు ధన్యములైనవి. ప్రభూ! పవనసుతుడు నెఱవేర్చిన కార్యములను వర్ణించుటకు సహస్రముఖములుగూడ చాలవు." పిమ్మట జాంబవంతుడు హనుమంతుని అద్భుతచరితమును స్వామికి వినిపించెను. అది విని కృపానిధియైన శ్రీరాముడు మిక్కిలి సంతోషించి, హనుమంతుని మఱల మఱల హృదయమునకు హత్తుకొనెను. ఇంకను ఇట్లనెను. "నాయనా! జానకి ఎట్లున్నది? ఎట్లు తనప్రాణములను రక్షించుకొనుచున్నది? తెలుపుము." (చౌ॥ 1-4)

దో- నామ పాహరూ దివస నిసి, ధ్యాన తుమ్హార కపాట ।
లోచన నిజ పద జంత్రిత, జాహిఁ ప్రాన కెహిఁ బాట ॥ 30 ॥

పావని పలికెను. "ప్రభూ! రాత్రింబవళ్లు మీ పవిత్రనామమే ఆమె ప్రాణ పంజరమునకు కాపలాదారుడు. మీ ధ్యానమే ప్రాణములను నిలుపు కవాటము. ఆమె తన నేత్రములను (చూపులను) సర్వదా తనపాదములపై నిలుపును. అదియేకవాట తాళము. మఱి ఆమె ప్రాణములు పోవుటకు దారియేది? (దో॥ 30)

చౌ- చలత మోహి చూడామని దీన్హీ । రఘుపతి హృదయఁ లాఇ సోఇ లీన్హీ ॥
నాథ జుగల లోచన భరి బారీ । బచన కహే కఛు జనకకుమారీ ॥ 1 ॥
అనుజ సమేత గహేహు ప్రభు చరనా । దీన బంధు ప్రనతారతి హరనా ॥
మన క్రమ బచన చరన అనురాగీ । కెహిఁ అపరాధ నాథ హౌఁ త్యాగీ ॥ 2 ॥
అవగున ఏక మోర మైఁ మానా । బిఛురత ప్రాన న కీన్హ పయానా ॥
నాథ సో నయనన్హి కో అపరాధా । నిసరత ప్రాన కరహిఁ హఠి బాధా ॥ 3 ॥
బిరహ అగిని తను తూల సమీరా । స్వాస జరఇ ఛన మాహిఁ సరీరా ॥
నయన స్రవహిఁ జలు నిజ హిత లాగీ । జరైఁ న పావ దేహ బిరహాగీ ॥ 4 ॥
సీతా కై అతి బిపతి బిసాలా । బినహిఁ కహేఁ భలి దీనదయాలా ॥ 5 ॥

"నేను మఱలివచ్చునపుడు జానకీమాత. ఆనవాలుగా తనచూడామణిని ఇచ్చినది." శ్రీరఘురాముడు దానిని తీసికొని తనహృదయమునకు హత్తుకొనెను. హనుమంతుడు మఱలపలికెను. "ప్రభూ! జానకీదేవి అశ్రుపూర్ణనయనయై నాతో కొన్ని మాటలు పల్కినది. 'సోదర సహితుడైన ప్రభుపాదములకు నమస్కరించి, ఇట్లనుము. 'మీరు దీనబాంధవులు శరణుజొచ్చినవారి దుఃఖములను బాపుదురు. నేను త్రికరణ శుద్ధిగా మీ చరణములయందనురక్తురాలను ప్రభూ! మీరునన్ను విస్మరించుటకు నేజేసిన అపరాధమేమి? నా దోషము మాత్రము ఒక్కటి గలదు. మీకు దూరమైన తత్ క్షణముననే నేను అసువులను వీడలేదు. ఆ దోషమును నేను ఒప్పుకొందును. కాని ప్రభూ! ఈ దోషము నేత్రములది. అవి మీ దర్శనకాంక్షతో ఈ ప్రాణములు పోకుండ గట్టిగా అడ్డుపడుచున్నవి. విరహము అగ్నివంటిది. నా శరీరము ప్రత్తితో సమానము. నాశ్వాస వాయుతుల్యము. విరహాగ్నిలో నా శరీరము ఒక్క క్షణములో కాలిపోగలదు. కాని మిమ్ములనుజూచి ఆనందింపవలెనను కోరికతో నేత్రములు సంతతధారగా అశ్రువులను ప్రవహింపజేయుచున్నవి. అగ్నికి గాలి తోడైనను ఈ అశ్రుజల ప్రభావమున ఈ శరీరము దహింపబడుటలేదు' - సీతాదేవికి వచ్చిన ఆపదలు దుర్భరములైనవి. ఓ దీన దయాళూ! వాటిని గూర్చి చెప్పకుండుటయే మంచిది. చెప్పినచో వాటికి మీరు తట్టుకొనలేరు. (చౌ॥ 1-5)

దో- నిమిష నిమిష కరునానిధి, జాహిఁ కలప సమ బీతి ।
బేగి చలిఅ ప్రభు ఆనిఅ, భుజ బల ఖల దల జీతి ॥ 31 ॥

ఓ దయానిధీ! ఆమె అక్కడ క్షణమొక యుగముగా గడుపుచున్నది. వెంటనే వెళ్లి, మీ భుజబలముచే ఆ దుష్టరాక్షసులను తునుమాడి సీతాదేవిని తోడ్కొని రండు"- (దో॥ 31)

చౌ- సుని సీతా దుఖ ప్రభు సుఖ అయనా । భరి ఆఏ జల రాజివ నయనా ॥
బచన కాయఁ మన మమ గతి జాహీ । సపనెహుఁ బూఝిఅ బిపతి కి తాహీ ॥ 1 ॥
కహ హనుమంత బిపతి ప్రభు సోఈ । జబ తవ సుమిరన భజన న హోఈ ॥
కెతిక బాత ప్రభు జాతుధాన కీ । రిపుహి జీతి ఆనిబీ జానకీ ॥ 2 ॥
సును కపి తోహి సమాన ఉపకారీ । నహిఁ కొఉ సుర నర ముని తనుధారీ ॥
ప్రతి ఉపకార కరౌఁ కా తోరా । సనముఖ హోఇ న సకత మన మోరా ॥ 3 ॥
సును సుత తోహి ఉరిన మైఁ నాహీఁ । దేఖెఉఁ కరి బిచార మన మాహీఁ ॥
పుని పుని కపిహి చితవ సురత్రాతా । లోచన నీర పులక అతి గాతా ॥ 4 ॥

సీతామాతకు వచ్చిన ఆపదలనువిని, సుఖనిధానములైన శ్రీరామునినేత్రములు అశ్రుపూర్ణములాయెను. "మనోవాక్కాయములను నాకర్పించిన వారికి కలలోనైనను ఆపదలు వచ్చునా?" అని శ్రీరాముడు నుడివెను. అందులకు హనుమంతుడు, "ప్రభూ! మీ స్మరణను, భజనను మఱచుటకంటెను వేఱొక ఆపదయేముండును? రాక్షసులు మీకొక లెక్కయా? శత్రువులను పరిమార్చి, జానకీ దేవిని శీఘ్రముగా తోడ్కొని రండు." శ్రీరామచంద్రుడు వచించెను. "హనుమా! వినుము. నాకు నీ వంటి ఉపకారి దేవతలలో గాని, మునీశ్వరులలో గాని, మానవులలో గాని లేనేలేడు. నేను నీకేమి ప్రత్యుపకారము చేయగలను? నా మనస్సుగూడ నీ ముందుకు వచ్చుటకు జంకుచున్నది. ఆలోచింపగా నీ

ఋణమునుండి విముక్తుడనుకాలేనని తోచుచున్నది.'' దేవతారక్షకుడైన శ్రీరామచంద్రుడు మాటి మాటికిని హనుమంతుని వైపుచూచుచుండెను. అతని నేత్రములు సజలములై, శరీరము పులకితమగు చుండెను. (చౌ॥ 1-4)

దో- సుని ప్రభు బచన బిలోకి ముఖ, గాత హరషి హనుమంత ।
చరన పరేఉ ప్రేమాకుల, త్రాహి త్రాహి భగవంత ॥ 32 ॥

ప్రభువచనములను విని, ఆయనప్రసన్న ముఖమును జూచి, హనుమంతుని హృదయము ఆనంద కందళితమయ్యెను, తనువు పులకితమయ్యెను, భక్తి పారవశ్యమున అతడు 'దేవా! నన్ను రక్షింపుము, రక్షింపుము' అనుచు స్వామి చరణములపై బడెను. (దో॥ 32)

చౌ- బార బార ప్రభు చహఇ ఉఠావా । ప్రేమ మగన తేహి ఉఠబ న భావా ॥
ప్రభు కర పంకజ కపి కేఁ సీసా । సుమిరి సో దసా మగన గౌరీసా ॥ 1 ॥
సావధాన మన కరి పుని సంకర । లాగే కహన కథా అతి సుందర ॥
కపి ఉఠాఇ ప్రభు హృదయఁ లగావా । కర గహి పరమ నికట బైఠావా ॥ 2 ॥
కహు కపి రావన పాలిత లంకా । కేహి బిధి దహేఉ దుర్గ అతి బంకా ॥
ప్రభు ప్రసన్న జానా హనుమానా । బోలా బచన బిగత అభిమానా ॥ 3 ॥
సాఖామృగ కై బడి మనుసాఈ । సాఖా తేఁ సాఖా పర జాఈ ॥
నాఘి సింధు హాటకపుర జారా । నిసిచర గన బధి బిపిన ఉజారా ॥ 4 ॥
సో సబ తవ ప్రతాప రఘురాఈ । నాథ న కఛూ మోరి ప్రభుతాఈ ॥ 5 ॥

ప్రభువు అతనిని లేవనెత్తుటకు మాటి మాటికిని ప్రయత్నించెను. కాని ప్రేమపరవశుడైన హనుమంతుడు లేవలేక పోయెను. ప్రభుకరకమలములు ఆయన శిరస్సుపై నుండెను. ఆ స్థితిని స్మరించినంతనే శివుడును ప్రేమవిహ్వలుడయ్యెను. శ్రీరాముని సేవించుటకై శివుడే ఆంజనేయుడుగా అవతరించి యుండెను గదా!'' మఱల తనమనస్సును కుదుటపఱచుకొని, శంకరుడు అత్యంత మనోజ్ఞమైన శ్రీరామగాథను వినిపింపసాగెను. మిక్కిలి ప్రయాసతో హనుమంతుని లేవనెత్తి ప్రభువు ఆతనిని తనఅక్కున జేర్చుకొనెను. చేయూతనిచ్చి తనకు అతి సమీపమున గూర్చుండ బెట్టుకొని ఇట్లనెను. "హనుమ! రావణపాలితలంకను, అభేద్యమైన ఆతని కోటను నీవు ఎట్లు దహించి వేసితివి? తెలుపుము'' ప్రభువు అతి ప్రసన్నుడని గ్రహించి, హనుమంతుడభిమానరహితుడై పల్కెను. "ఒక కొమ్మ నుండి మఱియొక కొమ్మపైకి ఎగురుట, దుముకుట వానరులకు సహజమే. కాని సముద్రమును లంఘించుటయు, స్వర్ణమయ లంకను దహించి వేయుటయు, దుష్టరాక్షసులను వధించుటయు, అశోకవనమును ధ్వంసము గావించుటయు మీ అనుగ్రహప్రభావముననే. స్వామీ! ఇందు నా గొప్పదనము ఏమియును లేదు. (చౌ॥ 1-5)

దో-తా కహుఁ ప్రభు కఛు అగమ నహిఁ, జా పర తుమ్హ అనుకూల ।
తవ ప్రభావఁ బడవానలహి, జారి సకఇ ఖలు తూల ॥ 33 ॥

ప్రభూ! మీ కృపకు పాత్రులైన వారికి సాధ్యము కానిది ఏదియును ఉండదు. మీ ప్రభావముచే ప్రత్తిగూడ సముద్రమునందలి బడబాగ్నిని కాల్చగలదు. (అసంభవము గూడ సంభవమే కాగలదు.) (దో॥ 33)

చౌ- నాథ భగతి అతి సుఖదాయనీ । దేహు కృపా కరి అనపాయనీ ॥
సుని ప్రభు పరమ సరల కపి బానీ । ఏవమస్తు తబ కహేఉ భవానీ ॥ 1 ॥
ఉమా రామ సుభాఉ జెహిఁ జానా । తాహి భజను తజి భావ న ఆనా ॥
యహ సంబాద జాసు ఉర ఆవా । రఘుపతి చరన భగతి సోఇ పావా ॥ 2 ॥
సుని ప్రభు బచన కహహిఁ కపిబృందా । జయ జయ జయ కృపాల సుఖకందా ॥
తబ రఘుపతి కపిపతిహి బోలావా । కహా చలైఁ కర కరహు బనావా ॥ 3 ॥
అబ బిలంబు కెహి కారన కీజే । తురత కపిన్హ కహుఁ ఆయసు దీజే ॥
కౌతుక దేఖి సుమన బహు బరషీ । నభ తేఁ భవన చలే సుర హరషీ ॥ 4 ॥

"స్వామీ! మీపై నాకు అత్యంత సుఖదాయినియైన నిశ్చల భక్తిని దయతో ప్రసాదింపుడు." భవానీ! వాయు సుతుని అత్యంత వినమ్రమైన వచనములను విని, రామచంద్ర ప్రభువు "అట్లే కానిమ్ము" అనెను. ఉమా! శ్రీరాముని స్వభావమును ఎఱిగిన వారికి ఆయనను భజించుట తప్ప మఱియొకటి ఏమియు రుచింపదు. ఈ స్వామిసేవకుల సంభాషణమును స్మరించిన వారికి, ప్రభు చరణములపై తప్పక భక్తి గలుగును. ప్రభువచనములను వినిన వానరగణము పలికెను. కృపాళువు, ఆనందకందుడు, ఐన శ్రీరామచంద్రునకు "జయము, జయము, జయము"- అప్పుడు శ్రీరాముడు రాజైన సుగ్రీవునిబిల్చి వచించెను. "ఇంక ఆలస్యమేల? లంకకు వెళ్లుటకు ఏర్పాట్లుగావింపుము. వెంటనే వానరులకు ఆజ్ఞల నిమ్ము." భగవంతుని లీలలను జూచి, దేవతలు హర్షితులై, పుష్పవృష్టిని గురిపించిరి, వారు ఆకాశ మార్గమున తమతమ స్థానములకు చేరిరి. (చౌ॥ 1-4)

సమర సన్నాహములు

దో-కపిపతి బేగి బోలాఏ, ఆఏ జూథప జూథ।
నానా బరన అతుల బల, బానర భాలు బరూథ ॥ 34 ॥

వెంటనే కపిరాజు సుగ్రీవుడు తనసేనాపతులను పిలిపించెను. వివిధవర్ణములు గలిగి అపార బలసంపన్నములైన వానరభల్లూక సమూహములు వచ్చినవి. (దో॥ 34)

చౌ- ప్రభు పద పంకజ నావహిఁ సీసా । గర్జహిఁ భాలు మహాబల కీసా ॥
దేఖీ రామ సకల కపి సేనా । చితఇ కృపా కరి రాజివ నైనా ॥ 1 ॥
రామ కృపా బల పాఇ కపిందా । భఏ పచ్ఛజుత మనహుఁ గిరిందా ॥
హరషి రామ తబ కీన్హ పయానా । సగున భఏ సుందర సుభ నానా ॥ 2 ॥
జాసు సకల మంగలమయ కీతీ । తాసు పయాన సగున యహ నీతీ ॥
ప్రభు పయాన జానా బైదేహీఁ । ఫరకి బామ అఁగ జను కహి దేహీఁ ॥ 3 ॥

జౌఁ జౌఁ సగున జానకిహి హోఈ । అసగున భయఉ రావనహి సోఈ ॥
చలా కటకు కో బరనైఁ పారా । గర్జహిఁ బానర భాలు అపారా ॥ 4 ॥
నఖ ఆయుధ గిరి పాదపధారీ । చలే గగన మహి ఇచ్ఛాచారీ ॥
కేహరినాద భాలు కపి కరహీఁ । డగమగాహిఁ దిగ్గజ చిక్కరహీఁ ॥ 5 ॥

ఆ వానర భల్లూకసైన్యములు శ్రీరామచంద్రుని చరణ కమలములకు నమస్కరించి, గర్జించినవి. శ్రీరాముడు ఆ వానరసేనను జూచి, తన కృపాదృష్టిని దానిపై ప్రసరింపజేసెను. శ్రీరాముని అనుగ్రహబలమును పొంది, వానరులు ఱెక్కలు వచ్చిన మహా పర్వతములవలె విజృంభించిరి. ప్రసన్నుడైన శ్రీరామచంద్రుడు బయలుదేఱెను. అనేకశుభశకునములు ఎదురయ్యెను. సర్వ శుభములకును ఆలవాలమైన ప్రభువు బయలుదేఱునపుడు శుభశకునములు కల్గుట సహజము. జానకీదేవికి వామపార్శ్వము అదరెను. ఆ శుభశకునమును శ్రీరాముని సమర ప్రస్థాన సూచకముగా భావించెను. అవి రావణునిపాలిటి అపశకునములు. ఆ సేనలకదలికలు వర్ణనాతీతములు. లెక్కింప సాధ్యముగాని వానరములు, భల్లూకములు గర్జనలు చేయసాగెను. నఖాయుధులై వానరులు, భల్లూక రాజులు పర్వతములను, పెకలించిన వృక్షములను మోసికొనుచు నేలపై కొన్ని, ఆకాశమున మఱికొన్ని పోవుచుండెను. వాటి సింహగర్జనలను విని, దిగ్గజములు వణకుచు ఘీంకరించెను. (చౌ॥ 1-5)

ఛం-చిక్కరహిఁ దిగ్గజ డోల మహి గిరి లోల సాగర ఖరభరే ।
మన హరష సభ గంధర్బ సుర ముని నాగ కిన్నర దుఖ టరే ॥
కటకటహిఁ మర్కట బికట భట బహు కోటి కోటిన్హ ధావహీఁ ।
జయ రామ ప్రబల ప్రతాప కోసలనాథ గున గన గావహీఁ ॥ 1 ॥
సహి సక న భార ఉదార అహిపతి బార బారహిఁ మోహఈ ।
గహ దసన పుని పుని కమఠ పృష్ఠ కఠోర సో కిమి సోహఈ ॥
రఘుబీర రుచిర ప్రయాన ప్రస్థితి జాని పరమ సుహావనీ ।
జను కమఠ ఖర్పర సర్పరాజ సో లిఖత అబిచల పావనీ ॥ 2 ॥

దిగ్గజములు ఘీంకారములు సల్పెను. భూమి కంపించెను. పర్వతములు చలించెను. సాగరములు అల్లకల్లోలములాయెను. గంధర్వులు, దేవతలు, మునులు, నాగులు, కిన్నరులు మొదలగు వారందఱును తమ దుఃఖములు తొలగిపోవునని పొంగిపోవుచుండిరి. కోట్లకొలది వానర యోధులు పండ్లు పటపట కొఱుకుచు పరుగెత్తుచుండిరి. "బల శాలియు, ప్రతాపవంతుడును ఐన శ్రీరామచంద్రునకు జయమగుగాక" అనుచు అందఱును 'జయ జయ' ధ్వానములు చేసిరి. శ్రీరామునిగుణగణములను కీర్తించిరి. సర్వ శ్రేష్ఠుడు సర్వాధిపతియైన ఆదిశేషుడుగూడ ఆ సైన్యభారమును మోయలేక మోహితుడై తడవతడవకు ఆదికూర్మమువీపును తనపండ్లతో గట్టిగా పట్టుకొనుచుండెను. అతి మనోహరమైన శ్రీరామచంద్రుని ప్రస్థానయాత్రగాథను ఆదికూర్మము వీపుపై వ్రాయుచున్నాడాయనునట్లు ఆదిశేషుడు ఆ సమయమున ఒప్పుచుండెను. (ఛం॥ 1-2)

దో- ఏహి బిధి జాఇ కృపానిధి, ఉతరే సాగర తీర ।
జహఁ తహఁ లాగే ఖాన ఫల, భాలు బిపుల కపి బీర ॥ 35 ॥

ఈ విధముగా కృపానిధియైన శ్రీరాముడు సముద్రతీరమునకు చేరెను. అసంఖ్యాకవానర భల్లూకరాజులు అక్కడక్కడ ఫలములను ఆరగించు చుండిరి. (దో॥ 35)

మండోదరి హితము పల్కుట

చౌ- ఉహాఁ నిసాచర రహహిఁ ససంకా । జబ తేఁ జారి గయఉ కపి లంకా ॥
నిజ నిజ గృహఁ సబ కరహిఁ బిచారా । నహిఁ నిసిచర కుల కేర ఉబారా ॥ 1 ॥
జాసు దూత బల బరని న జాఈ । తెహి ఆఏఁ పుర కవన భలాఈ ॥
దూతిన్హ సన సుని పురజన బానీ । మందోదరీ అధిక అకులానీ ॥ 2 ॥
రహసి జోరి కర పతి పగ లాగీ । బోలీ బచన నీతి రస పాగీ ॥
కంత కరష హరి సన పరిహరహూ । మోర కహా అతి హిత హియఁ ధరహూ ॥ 3 ॥
సముఝత జాసు దూత కఇ కరనీ । స్రవహిఁ గర్భ రజనీచర ఘరనీ ॥
తాసు నారి నిజ సచివ బోలాఈ । పఠవహు కంత జో చహహు భలాఈ ॥ 4 ॥
తవ కుల కమల బిపిన దుఖదాఈ । సీతా సీత నిసా సమ ఆఈ ॥
సునహు నాథ సీతా బిను దీన్హేఁ । హిత న తుమ్హార సంభు అజ కీన్హేఁ ॥ 5 ॥

హనుమంతుడు లంకను కాల్చివెళ్లినప్పటినుండియు లంకావాసులైన రాక్షసులు భయముతో వణకుచు తమ యిండ్లలోనే దాగుకొని, ఆలోచించుచుండిరి. "ఇపుడు రాక్షసజాతిని రక్షింపగల్గిన వారెవ్వరును లేరు. దూత బలమునకే మనము తట్టుకొనలేనప్పుడు ఇక స్వామియే స్వయముగా వచ్చినచో మనగతి యేమగును?" నగరవాసులమాటలను దూతలద్వారా విని మండోదరి మిక్కిలి వ్యాకులపడెను. ఆమె ఏకాంతమున రావణుని పాదములపై బడి, వేడుకొనుచు నీతి వచనములను పల్కెను. "ప్రాణేశ్వరా! శ్రీహరితో ద్వేషమును మానుడు. అత్యంత హితకరమైన నా మాటలను ఆలకింపుడు. అతనిదూతకృత్యములను దలచినంతనే రాక్షసస్త్రీలకు గర్భపాతములు గల్గుచున్నవి. నిజముగా మీ క్షేమమును మీరు కోరుకొనుచున్నచో మీ మంత్రి ద్వారా శ్రీరాముని ధర్మపత్నిని ఆయన కడకు చేర్చుడు. రాక్షసకులమనెడి కమలవనమును నాశమొనర్చు మంచు రాత్రి వలె సీత ఇచటికి చేరినది. నాథా! వినుడు సీతను తిరిగి అప్పగింపనిచో బ్రహ్మరుద్రాదులు గూడ మిమ్ము రక్షింపజాలరు. (చౌ॥ 1-5)

దో- రామ బాన అహి గన సరిస, నికర నిసాచర భేక ।
జబ లగి గ్రసత న తబ లగి, జతను కరహు తజి టేక ॥ 36 ॥

శ్రీరామునిబాణములు సర్పములతో సమానము. రాక్షసుల మూకలు కప్పలతో సమానము. ఆ పాములు ఈ కప్పలను కబళింపకముందే మీ పట్టుదలలు మాని, మంచిపని చేయుడు." (దో॥ 36)

చౌ- శ్రవన సునీ సఠ తా కరి బానీ । బిహసా జగత బిదిత అభిమానీ ॥
సభయ సుభాఉ నారి కర సాచా । మంగల మహుఁ భయ మన అతి కాచా ॥ 1 ॥
జౌఁ ఆవఇ మర్కట కటకాఈ । జిఅహిఁ బిచారే నిసిచర ఖాఈ ॥
కంపహిఁ లోకప జాకీఁ త్రాసా । తాసు నారి సభీత బడి హాసా ॥ 2 ॥

అస కహి బిహసి తాహి ఉర లాఈ । చలెఉ సభాఁ మమతా అధికాఈ ॥
మందోదరీ హృదయఁ కర చింతా । భయఉ కంత పర బిధి బిపరీతా ॥ 3 ॥
బైఠెఉ సభాఁ ఖబరి అసి పాఈ । సింధు పార సేనా సబ ఆఈ ॥
బూఝెసి సచివ ఉచిత మత కహహూ । తే సబ హఁసే మష్ట కరి రహహూ ॥ 4 ॥
జితెహు సురాసుర తబ శ్రమ నాహీఁ । నర బానర కెహి లేఖే మాహీఁ ॥ 5 ॥

మూర్ఖుడు, దురహంకారి, గర్విష్ఠుడు ఐన రావణుడు ఈ మాటలను విని, బిగ్గరగా నవ్వి, పరిహాసము చేయసాగెను. "స్త్రీలు స్వభావసిద్ధముగా పిఱికివారనుమాట నిజము. శుభ సమయములయందును భయపడుదురు. వీరి హృదయములు మిక్కిలి దుర్బలములు. వానర సైన్యమే వచ్చినచో వారిని భక్షించి, రాక్షసులు జీవించెదరు. లోకపాలురుగూడ నన్ను జూచి భయముతో వణకెదరు. ఇట్టి స్థితిలో నా భార్యవైన నీవు భయపడుట మిక్కిలి హాస్యాస్పదము" ఈ విధముగా పలికి, రావణుడు అతిప్రేమతో ఆమెను కౌగిలించుకొని, సభకు వెళ్ళి పోయెను. మండోదరి "ఈ సమయమున విధాత ప్రతికూలముగా ఉన్నాడు" అని మనస్సులో చింతింప సాగెను. రావణుడు సభలో ఆసీనుడగుచుండగనే శత్రుసైన్యములు సముద్రపు ఆవలతీరమునకు చేరినవి- అను వార్త వచ్చెను. అతడు "ఇప్పుడు మన కర్తవ్యమేమో తెల్పుడు" అని మంత్రులనడిగెను. వారు నవ్వుచు వచించిరి. "ఇందులో విశేషమేమున్నది? దీనికై చింతింపవలసిన పనియే లేదు. మీరు దేవతలను రాక్షసులను జయించునప్పుడుగూడ మీకు ఏ మాత్రము శ్రమయే అనిపింపలేదు గదా! ఇప్పుడు ఈ అల్పులైన నరవానరులను లెక్కచేయుట యెందులకు?" (చౌ॥ 1-5)

దో-సచివ బైద గుర తీని జౌఁ, ప్రియ బోలహిఁ భయ ఆస ।
రాజ ధర్మ తన తీని కర, హోఇ బేగిహీఁ నాస ॥ 37 ॥

మంత్రిగాని, వైద్యుడు గాని, గురువుగాని, ప్రభువు అప్రసన్నుడగుననెడి భయముతో, లేక ఏదైన నొక పారితోషికముపైగల ఆశతో ప్రియవాక్యములు, ఇచ్చకములు పల్కుచు వాస్తవములను దాచినచో క్రమముగా ఆ ప్రభువు యొక్క రాజ్యము, శరీరము, ధర్మము శీఘ్రముగా పతనమగుట తథ్యము. (దో॥ 37)

విభీషణుని హితవచనములు

చౌ- సోఇ రావన కహుఁ బనీ సహాఈ । అస్తుతి కరహిఁ సునాఇ సునాఈ ॥
అవసర జాని బిభీషను ఆవా । భ్రాతా చరన సీసు తెహిఁ నావా ॥ 1 ॥
పుని సిరు నాఇ బైఠ నిజ ఆసన । బోలా బచన పాఇ అనుసాసన ॥
జౌ కృపాల పూఁఛిహు మొహి బాతా । మతి అనురూప కహఉఁ హిత తాతా ॥ 2 ॥
జో ఆపన చాహై కల్యానా । సుజసు సుమతి సుభ గతి సుఖ నానా ॥
సో పరనారి లిలార గొసాఈఁ । తజఉ చఉథి కే చంద కి నాఈఁ ॥ 3 ॥
చౌదహ భువన ఏక పతి హోఈ । భూతద్రోహ తిష్టఇ నహిఁ సోఈ ॥
గున సాగర నాగర నర జోఊ । అలప లోభ భల కహఇ న కోఊ ॥ 4 ॥

రావణుడుగూడ ఇప్పుడా స్థితిలోనే యుండెను. మంత్రులతనికడ ముఖస్తుతిని జేయుచుండిరి. అదే సమయమున విభీషణుడు అచటికివచ్చి, అన్నకు పాదాభివందనమాచరించెను. అతడు తలవంచుకొని, సుఖాసీనుడై రావణుని అనుజ్ఞతో పల్కెను. “ఓ కృపాళూ! మీరు నా అభిప్రాయమును అడిగితిరి. కావున మీకు హితకరముగా నాకు తోచినంత వఱకు విన్నవించెదను. తనశుభములను, సుయశమును, సుబుద్ధిని, సద్గతిని, బహుముఖ సుఖములను కోరుకొనువాడు చవితి చంద్రునివలె పరస్త్రీ ముఖమును త్యజింప వలెను. (అనగా జనులు చవితి చంద్రుని చూడనట్లు పరస్త్రీముఖమునుగూడ చూడరాదు.) చతుర్దశభువనములకు ప్రభువైన వాడును జీవులయెడ శత్రుత్వమును పూనినచో అతడు తప్పక నశించును. సద్గుణనిధియైనను సర్వ సమర్థుడైనను అతడు ఏ మాత్రముగనూ లోభియైనచో వానిని ఎవ్వరును మెచ్చరు. (చౌ॥ 1-4)

దో- కామ క్రోధ మద లోభ సబ, నాథ నరక కే పంథ।
సబ పరిహరి రఘుబీరహి, భజహు భజహిఀ జెహి సంత ॥ 38 ॥

ప్రభూ! కామము, క్రోధము, లోభము, మదము-ఇవియన్నియును నరకమునకు మార్గములు. కావున వీనిని త్యజించి, సజ్జన సేవ్యుడైన శ్రీరాముని భజింపుము. (దో॥ 38)

చౌ- తాత రామ నహిఀ నర భూపాలా। భువనేస్వర కాలహు కర కాలా ॥
బ్రహ్మ అనామయ అజ భగవంతా। బ్యాపక అజిత అనాది అనంతా ॥ 1 ॥
గో ద్విజ ధేను దేవ హితకారీ। కృపా సింధు మానుష తనుధారీ ॥
జన రంజన భంజన ఖల బ్రాతా। బేద ధర్మ రచ్ఛక సును భ్రాతా ॥ 2 ॥
తాహి బయరు తజి నాఇఅ మాథా। ప్రనతారతి భంజన రఘునాథా ॥
దేహు నాథ ప్రభు కహుఀ బైదేహీ। భజహు రామ బిను హేతు సనేహీ ॥ 3 ॥
సరన గఏఀ ప్రభు తాహు న త్యాగా। బిస్వ ద్రోహ కృత అఘ జెహి లాగా ॥
జాసు నామ త్రయ తాప నసావన। సోఇ ప్రభు ప్రగట సముఝు జియఀ రావన ॥ 4 ॥

సోదరా! శ్రీరాముడు కేవలము నరేంద్రుడు గాడు. అతడు సమస్త లోకములకును, బ్రహ్మాండములకును ప్రభువు, కాలునకు మహాకాలుడు, అతడే షడ్గుణైశ్వర్యసంపన్నుడైన భగవంతుడు. వికారరహితుడు, జన్మలేనివాడు, సర్వవ్యాపకుడు, అజేయుడు, అనాది, అనంతుడు ఐన పరబ్రహ్మ, పరమాత్మ. కృపాళువైన ఆభగవంతుడు పృథ్విని, బ్రాహ్మణులను, గోవులను, దేవతలను రక్షించుటకు మానవుడై అవతరించెను. సోదరా! వినుము. అతడు తనసేవకులకు ఆనంద దాయకుడు. దుష్టులను నశింపజేయువాడు. వేదములను, ధర్మములను పరిరక్షించువాడు. అతనితో వైరముమాని, శరణువేడుము. శ్రీరఘునాథుడు శరణాగతుల దుఃఖములను రూపు మాపువాడు. స్వామీ! జానకీ దేవిని ఆ సర్వేశ్వరునకు అప్పగింపుడు. అవ్యాజకరుణాళువైన శ్రీరాముని భజింపుడు. సమస్త విశ్వమునకును ద్రోహముచేసిన పాపాత్ముడుగూడ శరణన్నచో ప్రభువాతనిని క్షమించి, రక్షించును. అతనినామమే తాపత్రయములను హరించివేయును. అట్టి భగవంతుడే మనుష్య రూపమును దాల్చి ఇట్లు వచ్చెను. ఈ విషయములను శ్రద్ధగా ఆలకింపుము. (చౌ॥ 1-4)

దో- బార బార పద లాగఉఁ, బినయ కరఉఁ దససీస ।
పరిహరి మాన మోహ మద భజహు కోసలాధీస ॥ 39(క) ॥
ముని పులస్తి నిజ సిష్య సన, కహి పఠఈ యహ బాత ।
తురత సో మైఁ ప్రభు సన కహీ, పాఇ సుఅవసరు తాత ॥ 39(ఖ) ॥

ఓ దశాననా! పదేపదే మీ పాదములనంటి విన్నవించుచున్నాను. అభిమానమునూ, మోహమునూ, మదమునూ త్యజించి, కోసలాధీశుడైన శ్రీరామచంద్రప్రభువును సేవింపుము. పులస్త్యముని తన శిష్యునిద్వారా ఈ సందేశమును పంపెను. సదవకాశము చిక్కినందున నేను ఈ మాటలను మీకు విన్నవించితిని. (దో॥ 39. క,ఖ)

చౌ- మాల్యవంత అతి సచివ సయానా । తాసు బచన సుని అతి సుఖ మానా ॥
తాత అనుజ తవ నీతి బిభూషన । సో ఉర ధరహు జో కహత బిభీషన ॥ 1 ॥
రిపు ఉతకరష కహత సఠ దోఊ । దూరి న కరహు ఇహాఁ హఇ కోఊ ॥
మాల్యవంత గృహ గయఉ బహోరీ । కహఇ బిభీషను పుని కర జోరీ ॥ 2 ॥
సుమతి కుమతి సబ కేఁ ఉర రహహీఁ । నాథ పురాన నిగమ అస కహహీఁ ॥
జహాఁ సుమతి తహఁ సంపతి నానా । జహాఁ కుమతి తహఁ బిపతి నిదానా ॥ 3 ॥
తవ ఉర కుమతి బసీ బిపరీతా । హిత అనహిత మానహు రిపు ప్రీతా ॥
కాలరాతి నిసిచర కుల కేరీ । తెహి సీతా పర ప్రీతి ఘనేరీ ॥ 4 ॥

మాల్యవంతుడను పేరుగల బుద్ధిమంతుడైన మంత్రి విభీషణుని వచనములకు ఎంతయు సంతోషించి పలికెను. “నాయనా! నీతిమంతుడైన మీ అనుజుడు విభీషణుడు నుడివిన మాటలను హృదయమున నిలుపుకొనుము.” అప్పుడు రావణుడు భగ్గున మండిపడుచు ఇట్లనెను. “ ఈ మూర్ఖులిద్దఱును శత్రుమహిమలను పొగడుచున్నారు. వీరిని నా యెదుటనుండి బయటికి పంపుటకు ఎవ్వరును లేరా?” అప్పుడు మాల్యవంతుడు తన ఇంటికి వెళ్లెను. విభీషణుడు మాత్రము చేతులు జోడించి, మఱల పలుక సాగెను. “ప్రభూ! అందఱిలోను సుబుద్ధి, దుర్బుద్ధి రెండును ఉండునని, వేద, పురాణములు వెల్లడించుచున్నవి. సుబుద్ధి ప్రబలముగా ఉన్నచోట సంపదలు సమృద్ధములై యుండును. దుర్బుద్ధి ప్రబలియున్నచోట ఆపదలు కోకొల్లలు. మీ హృదయమున కేవలము దుర్బుద్ధియే నిండియున్నది. కనుక మీరు హితుని అహితునిగా, శత్రువును మిత్రునిగా భావించు చున్నారు. (పులస్త్యుడు, మాల్యవంతుడు, నేను మీకు హితమునే పలుకుచున్నాము. మీరు మమ్ము శత్రువులుగా పరిగణించుచున్నారు. ముఖస్తుతులతో ఇచ్చకములాడు ఈ మంత్రులు నిజముగా మీకు కీడు చేయువారు, శత్రువులు. వారిని మిత్రులుగా భావించుచున్నారు) రాక్షసజాతిని నాశము చేయుటకు కాళరాత్రియైన సీతాదేవిపై ఎక్కువ ప్రీతి గల్గియున్నారు. (చౌ॥ 1-4)

దో- తాత చరన గహి మాగఉఁ, రాఖహు మోర దులార ।
సీతా దేహు రామ కహుఁ, అహిత న హోఇ తుమ్హార ॥ 40 ॥

సోదరా! దయచేసి నా మాటలను పాటింపుడని సవినయముగా మీ పాదములకు ప్రణమిల్లి ప్రార్థించుచున్నాను. సీతాదేవిని శ్రీరామునకు అప్పగింపుడు. ప్రేమతో నేనుపలికిన మాటలను ఆలకింపుడు. దీనివలన మీ కెట్టి అశుభమూ కలుగదు. పైగా మేలే జరుగును. (దో॥ 40)

చౌ- బుధ పురాన శ్రుతి సమ్మత బానీ । కహీ బిభీషన నీతి బఖానీ ॥
సునత దసానన ఉఠా రిసాఈ । ఖల తోహి నికట మృత్యు అబ ఆఈ ॥ 1 ॥
జిఅసి సదా సఠ మోర జిఆవా । రిపు కర పచ్ఛ మూఢ తోహి భావా ॥
కహసి న ఖల అస కో జగ మాహీం । భుజ బల జాహి జితా మైం నాహీం ॥ 2 ॥
మమ పుర బసి తపసిన్హ పర ప్రీతీ । సఠ మిలు జాఇ తిన్హహి కహు నీతీ ॥
అస కహి కీన్హేసి చరన ప్రహారా । అనుజ గహే పద బారహిం బారా ॥ 3 ॥
ఉమా సంత కఇ ఇహఇ బడాఈ । మంద కరత జో కరఇ భలాఈ ॥
తుమ్హ పితు సరిస భలేహిం మోహి మారా । రాము భజేం హిత నాథ తుమ్హారా ॥ 4 ॥
సచివ సంగ లై నభ పథ గయఊ । సబహి సునాఇ కహత అస భయఊ ॥ 5 ॥

పండితులకు సమ్మతములైన వేదపురాణోక్త నీతివాక్యములను విభీషణుడు పలికెను. రావణుడు ఆ మాటలు వినగానే రెచ్చిపోయి "ఓరీ దుష్టుడా! నీకీనాడు చావుమూడినది" అనెను. "శఠుడా! నీవు నా ఉప్పు, పులుసు తిని బ్రతుకుచున్నావు. కాని కృతఘ్నుడవై శత్రువును పొగడుచుంటివి. దుష్టుడా! ప్రపంచమున నా భుజబలముచే ఓడింపబడని వాడెవ్వడో తెలుపుము. నీవు నా నగరములో నివసించుచు తాపసులను ప్రేమించెదవు. మూర్ఖుడా! నా యెదుటనుండి తొలగిపొమ్ము. ఈ నీతులను వారికడనే వల్లింపుము" అని పలుకుచు రావణుడు అతనిని కాలితో తన్నెను. కాని విభీషణుడు మాత్రము పదే పదే ఆయన పాదములను పట్టుకొన సాగెను. (శివుడు పల్కుచున్నాడు) ఉమా! అపకారికిగూడ ఉపకారము చేయుట సజ్జనుల స్వభావము. విభీషణుడు పలికెను. "మీరు నాకు తండ్రివంటివారు. కనుక మీరు నన్ను తన్నినందులకు విచారము లేదు. కాని ప్రభూ! శ్రీరాముని భజించుటలోనే మీకు హితమున్నది" అని వచించి, విభీషణుడు తన మంత్రులను వెంట బెట్టుకొని ఆకాశ మార్గమున బోవుచు అందఱికిని వినబడునట్లు పలికెను. (చౌ॥ 1-5)

విభీషణ శరణాగతి

దో- రాము సత్యసంకల్ప ప్రభు, సభా కాలబస తోరి ।
మైం రఘుబీర సరన అబ, జాఉం దేహు జని ఖోరి ॥ 41 ॥

"రావణా! శ్రీరాముడు సత్యసంకల్పుడు, సర్వశక్తిసంపన్నుడైన ప్రభువు. నీ సభ మృత్యుముఖమున నున్నది. నేను శ్రీరామచంద్రుని శరణు వేడుటకై వెళ్ళుచున్నాను. నన్ను దూషింప వలదు." (దో॥ 41)

చౌ- అస కహి చలా బిభీషన జబహీం । ఆయూహీన భఏ సబ తబహీం ॥
సాధు అవగ్యా తురత భవానీ । కర కల్యాన అఖిల కై హానీ ॥ 1 ॥

రావన జబహిఁ బిభీషను త్యాగా । భయఉ బిభవ బిను తబహిఁ అభాగా ॥
చలేఉ హరషి రఘునాయక పాహీఁ । కరత మనోరథ బహు మన మాహీఁ ॥ 2 ॥
దేఖిహఉఁ జాఇ చరన జలజాతా । అరున మృదుల సేవక సుఖదాతా ॥
జే పద పరసి తరీ రిషినారీ । దండక కానన పావనకారీ ॥ 3 ॥
జే పద జనకసుతాఁ ఉర లాఏ । కపట కురంగ సంగ ధర ధాఏ ॥
హర ఉర సర సరోజ పద జేఈ । అహోభాగ్య మైఁ దేఖిహఉఁ తేఈ ॥ 4 ॥

ఈ విధముగా పలికి రామభక్తుడైన విభీషణుడు వెళ్లగానే రాక్షసులందఱి ప్రాణములును అతని వెంటనే పోయినవి. (శివుడు నుడువుచున్నాడు) భవానీ! సజ్జనులను నిరాదరించినచో వెంటనే అశుభములు కలుగును. రావణుడు విభీషణుని త్యజించిన మఱుక్షణముననే ఆ దౌర్భాగ్యుని వైభవము తిరోముఖము పట్టినది. విభీషణుడు పెక్కు మనోభీష్టములతో రఘునాథుని సన్నిధికి సంతోషముతో బయలు దేఱెను. అతడు మనసులో ఇట్లు ఆలోచించుచుండెను. “ఇప్పుడే వెళ్లి, కెందామరలవలె మృదుమనోహరములైన శ్రీరాముని పవిత్ర పాదములను దర్శించెదను. ఆ చరణ కమలములు సేవకులకు సుఖ ప్రదములు, వాటి స్పర్శ మాత్రమున మునిపత్ని అహల్య తరించినది. అవి దండకారణ్యభూములను పవిత్రమొనర్చినవి. వాటినే జానకీదేవి సర్వదా ధ్యానించుచుండును. కపటమృగమును పట్టుకొనుటకై పరుగెత్తినవియు ఆ పాదములే. శివుని మానస సరోవరమున నిరంతరము విహరించునట్టివియు ఆ పాదపద్మములే. వేయేల! మహామహిమాన్వితములైన ఆ ప్రభుచరణకమలములను కనులార నేడే చూచెదను. నేడు నా భాగ్యమును ఏమని వర్ణింతును? (చౌ॥ 1-4)

దో- జిన్హ పాయన్హ కే పాదుకన్హి, భరతు రహే మన లాఇ ।
తే పద ఆజు బిలోకిహఉఁ, ఇన్హ నయనన్హి అబ జాఇ ॥ 42 ॥

రామభక్తివాహినిలో మునకలు వేయుచు పరమపునీతుడైన భరతుడు నిరంతరము తన మనస్సులో ధ్యానించునది ఈ చరణపాదుకలనే గదా! అట్టి చరణములను నేడు నేను ప్రత్యక్షముగా చూడగలను. (దో॥ 42)

చౌ- ఏహి బిధి కరత సప్రేమ బిచారా । ఆయఉ సపది సింధు ఏహిఁ పారా ॥
కపిన్హ బిభీషను ఆవత దేఖా । జానా కోఉ రిపు దూత బిసేషా ॥ 1 ॥
తాహి రాఖి కపీస పహిఁ ఆఏ । సమాచార సబ తాహి సునాఏ ॥
కహ సుగ్రీవ సునహు రఘురాఈ । ఆవా మిలన దసానన భాఈ ॥ 2 ॥
కహ ప్రభు సఖా బూఝిఐ కాహా । కహఇ కపీస సునహు నరనాహా ॥
జాని న జాఇ నిసాచర మాయా । కామరూప కెహి కారన ఆయా ॥ 3 ॥
భేద హమార లేన సఠ ఆవా । రాఖిఅ బాఁధి మోహి అస భావా ॥
సఖా నీతి తుమ్హ నీకి బిచారీ । మమ పన సరనాగత భయహారీ ॥ 4 ॥
సుని ప్రభు బచన హరష హనుమానా । సరనాగత బచ్ఛల భగవానా ॥ 5 ॥

ఇట్లు భక్తి తత్పరుడై ఆలోచించుచు విభీషణుడు సముద్రము యొక్క ఆవలి తీరమును జేరెను. అతనిని జూచిన వానరులు అతడు శత్రుపక్షమునుండి వచ్చిన విశిష్ట దూతయని తలంచిరి. అతనికి ఒక కాపరిని ఉంచి, వారు సుగ్రీవుని యొద్దకు వెళ్లి, విషయమును తెల్పిరి. సుగ్రీవుడు శ్రీరాముని యొద్దకు వెళ్లి, "రఘునాథా! రావణుని సోదరుడైన విభీషణుడు మిమ్ము కలిసికొనుటకై వచ్చినాడు'' అని తెలిపెను. ప్రభువు అతనితో "మిత్రమా! నీ అభిప్రాయమేమి?'' అని యడిగెను. వానరరాజు సుగ్రీవుడు ఇట్లు తెలిపెను. "మహారాజా! అవధరింపుడు. నిశాచరులు మాయావులు. వారినిజస్వరూపములను తెలిసికొనుట కష్టము. వారు కామరూపధారులు. అతనిరాక యొక్క ఆంతర్యమేమో తెలియదు. ఈ దుష్టుడు మనరహస్యములను తెలిసికొనుటకై వచ్చినాడని నా అభిప్రాయము. ఇతనిని బంధించియుంచుట మంచిదని తోచుచున్నది'' అప్పుడు శ్రీరాముడు పల్కెను. మిత్రమా! నీవు తెలిపిన రాజనీతి ఒప్పుకొనదగినదే, కాని శరణుజొచ్చిన వానికి అభయమిచ్చి, కాపాడుట నా ప్రతిజ్ఞ''. శ్రీరామచంద్రప్రభువచనములను విని, హనుమంతుడు మిక్కిలి సంతసించెను. భక్తవత్సలుడైన భగవంతుడు తండ్రివలె శరణాగతుని రక్షించును. (చౌ॥ 1-5)

దో- సరనాగత కహుఁ జే తజహిఁ, నిజ అనహిత అనుమాని ।
తే నర పావఁర పాపమయ, తిన్హహి బిలోకత హాని ॥ 43 ॥

శ్రీరాముడు మఱల పలికెను. "తనకు హాని జరుగునేమోయని శంకించి, శరణాగతుని త్యజించు నట్టి వాడు నీచుడు, పాపి, అతనిని చూచుటయే మహా పాపము. (దో॥ 43)

చౌ- కోటి బిప్ర బధ లాగహిఁ జాహూ । ఆఏఁ సరన తజఉఁ నహిఁ తాహూ ॥
సనముఖ హోఇ జీవ మొహి జబహీఁ । జన్మ కోటి అఘ నాసహిఁ తబహీఁ ॥ 1 ॥
పాపవంత కర సహజ సుభాఊ । భజను మోర తెహి భావ న కాఊ ॥
జౌఁ పై దుష్టహృదయ సోఇ హోఈ । మోరేఁ సనముఖ ఆవ కి సోఈ ॥ 2 ॥
నిర్మల మన జన సో మొహి పావా । మోహి కపట ఛల ఛిద్ర న భావా ॥
భేద లేన పఠవా దససీసా । తబహుఁ న కఛు భయ హాని కపీసా ॥ 3 ॥
జగ మహుఁ సఖా నిసాచర జేతే । లఛిమను హనఇ నిమిష మహుఁ తేతే ॥
జౌఁ సభీత ఆవా సరనాఈఁ । రఖిహఉఁ తాహి ప్రాన కీ నాఈఁ ॥ 4 ॥

కోటి బ్రహ్మహత్యలు చేసిన వాడైనను నన్ను శరణుజొచ్చినచో నేను అతనికి అభయమిచ్చెదను. నా సమ్ముఖమునకు వచ్చి "శరణు'' అన్న ప్రాణియొక్క కోటిజన్మలపాపములుగూడ నశించి పోవును. నా భజనయందు ఆసక్తి లేకపోవుట పాపికి 'జన్మతః' వచ్చిన స్వభావము. నిర్మల హృదయుడైన భక్తుడే నన్ను సమీపించును. విభీషణుడు దుష్టహృదయుడేయైనచో అతడు నన్ను ఆశ్రయించెడి వాడు కాడు. కపటులు, మోసకారులు అనినచో నాకు అసహ్యము. వానరరాజా! ఒక వేళ రావణుడు అతనిని మన రహస్యములను తెలిసికొనుటకే పంపినను మనము భయపడవలసిన పనియేలేదు. మనకు ఎట్టిహానియు జరుగదు. ఏలనన మిత్రమా! ప్రపంచములోని నిశాచరులందఱిని ఈ లక్ష్మణుడు ఒకే ఒక్క క్షణములో మట్టు పెట్టగలడు. కాని భయ విహ్వలుడై నన్ను శరణు గోరిన వానిని నేను నా ప్రాణముల వలె కాపాడుదును.'' (చౌ॥ 1-4)

దో- ఉభయ భాఁతి తెహి ఆనహు, హఁసి కహ కృపానికేత ।
జయ కృపాల కహి కపి చలే, అంగద హనూ సమేత ॥ 44 ॥

కృపానిధియైన శ్రీరాముడు దరహాసముతో ఇట్లనెను. "అతడే స్థితిలోనున్నను, ఏ ఉద్దేశ్యముతో వచ్చినను వెంటనే అతనిని ఇక్కడకు తీసికొని రండు." అంగద హనుమదాదులతోగూడి వానరులు 'కృపాళువైన శ్రీరామునకు జయమగు గాక' అనుచు వెళ్లిరి. (దో॥ 44)

చౌ- సాదర తెహి ఆగేఁ కరి బానర । చలే జహాఁ రఘుపతి కరునాకర ॥
దూరిహి తే దేఖే ద్వౌ భ్రాతా । నయనానంద దాన కే దాతా ॥ 1 ॥
బహురి రామ ఛబిధామ బిలోకీ । రహేఉ ఠటుకి ఎకటక పల రోకీ ॥
భుజ ప్రలంబ కంజారున లోచన । స్యామల గాత ప్రనత భయ మోచన ॥ 2 ॥
సింఘ కంధ ఆయత ఉర సోహా । ఆనన అమిత మదన మన మోహా ॥
నయన నీర పులకిత అతి గాతా । మన ధరి ధీర కహీ మృదు బాతా ॥ 3 ॥
నాథ దసానన కర మైఁ భ్రాతా । నిసిచర బంస జనమ సురత్రాతా ॥
సహజ పాపప్రియ తామస దేహా । జథా ఉలూకహి తమ పర నేహా ॥ 4 ॥

వానరులు సాదరముగా విభీషణుని ముందుంచుకొని, శ్రీరామునికడకు వచ్చిరి. చూడ ముచ్చటగొలుపుచున్న సోదరులిద్దఱిని విభీషణుడు దూరమునుండియే చూచెను. అతడు అత్యంత సౌందర్యనిధానమైన శ్రీరామచంద్రుని రెప్పవాల్చక చూచుచు నిశ్చేష్టుడై నిలుచుండెను. ఆస్వామి ఆజానుబాహుశోభితుడు. కంజారుణలోచనుడు, కనులపండువు గావించు శ్యామసుందరుడు. శరణాగతులకు అభయప్రదాత, సింహస్కంధుడు, విశాలవక్షఃస్థలశోభితుడు ఐన ఆ ప్రభువు కోటిమన్మథసుందరాకారుడు. భగవంతుని స్వరూపమును దర్శించిన విభీషణునినయనములు ఆనందాశ్రుపూర్ణములాయెను, తనువు పులకించెను. అతడు మనస్సును పదిలపఱచుకొని, మృదుమధురముగా ఇట్లనెను. "ప్రభూ! నేను దశాననుని తమ్ముడను. ఓ సురత్రాణ పరాయణా! నేను రాక్షసవంశసంజాతుడను. నా శరీరము తామసికమైనది. గ్రుడ్లగూబకు చీకటి ప్రియమైనట్లు పాపకృత్యములు మాకు ప్రీతిపాత్రములు. (చౌ॥ 1-4)

దో- శ్రవన సుజసు సుని ఆయఉఁ, ప్రభు భంజన భవ భీర ।
త్రాహి త్రాహి ఆరతి హరన, సరన సుఖద రఘుబీర ॥ 45 ॥

'జనన మరణ భయములను రూపుమాపు వారు' -అనెడి మీ కీర్తిని విని, మిమ్ము శరణుజొచ్చుటకై వచ్చినాను. దుఃఖార్తులను ఆదుకొనెడి రఘువీరా! నన్ను రక్షింపుము. శరణాగతులకు మీరు సుఖ ప్రదాతలు, నన్ను కాపాడుడు." (దో॥ 45)

చౌ- అస కహి కరత దండవత దేఖా । తురత ఉఠే ప్రభు హరష బిసేషా ॥
దీన బచన సుని ప్రభు మన భావా । భుజ బిసాల గహి హృదయఁ లగావా ॥ 1 ॥

అనుజ సహిత మిలి ఢిగ బైఠారీ । బోలే బచన భగత భయహారీ ॥
కహు లంకేస సహిత పరివారా । కుసల కుఠాహర బాస తుమ్హారా ॥ 2 ॥
ఖల మండలీ బసహు దిను రాతీ । సఖా ధరమ నిబహఇ కెహి భాఁతీ ॥
మైం జానఉఁ తుమ్హారి సబ రీతీ । అతి నయ నిపున న భావ అనీతీ ॥ 3 ॥
బరు భల బాస నరక కర తాతా । దుష్ట సంగ జని దేఇ బిధాతా ॥
అబ పద దేఖి కుసల రఘురాయా । జౌఁ తుమ్హ కీన్హి జాని జన దాయా ॥ 4 ॥

ఈ విధముగా పలుకుచు తనముందు సాగిలపడిన విభీషణుని గాంచి, ప్రభువు మిక్కిలి హర్షముతో అతనిని లేవనెత్తెను. అతని దైన్య వచనములు ప్రభువునకు మిక్కిలి జాలి గొల్పెను. తన విశాల భుజములతో అతనిని అక్కున జేర్చుకొనెను. లక్ష్మణుడు గూడ అతనిని ఆలింగనమొనర్చుకొనెను. పిదప, విభీషణుని, సరసన గూర్చుండ బెట్టుకొని ఇట్లు అభయవచనములను పల్కెను. "ఓ లంకేశ్వరా! నీవు, నీ పరివారము, కుశలమా? నీవు నివసించు స్థానము సరియైనది కాదు. అహర్నిశలు దుష్టుల మధ్యనే నివసించు చుంటివి. మిత్రమా! ఇట్టి స్థితిలో నీవు ధర్మమును ఎట్లవలంబించెదవు? నీ ఆచార వ్యవహారములను నేనెఱుగుదును. నీవు నయకోవిదుడవు. అనీతి అనిన నీకు ఏమాత్రము గిట్టదు. నాయనా! దుష్టుల సహవాసము కంటెను నరకవాసము మంచిది. కాని విధాత ఎవ్వరికిని దుష్ట సాంగత్యమును కలిగింపకుండుగాక." విభీషణుడు నుడివెను. "ఓ రఘునాథా! మీ చరణకమలదర్శనభాగ్యముచే ఇప్పుడు నేను క్షేమముగా ఉన్నాను. నన్ను మీ భక్తునిగానెఱింగి కనికరించితిరి. (చౌ॥ 1-4)

దో- తబ లగి కుసల న జీవ కహుఁ, సపనెహుఁ మన బిశ్రామ ।
జబ లగి భజత న రామ కహుఁ, సోక ధామ తజి కామ ॥ 46 ॥

జీవుడు శోక ధామములైన విషయ వాసనలను, కోరికలను త్యజించి, శ్రీరాముని భజింపనంత వఱకును అతనికి శుభములు చేకూరవు. స్వప్నములోగూడ మనశ్శాంతి లభింపదు. (దో॥ 46)

చౌ- తబ లగి హృదయఁ బసత ఖల నానా । లోభ మోహ మచ్ఛర మద మానా ॥
జబ లగి ఉర న బసత రఘునాథా । ధరేఁ చాప సాయక కటి భాథా ॥ 1 ॥
మమతా తరున తమీ అఁధిఆరీ । రాగ ద్వేష ఉలూక సుఖకారీ ॥
తబ లగి బసతి జీవ మన మాహీఁ । జబ లగి ప్రభు ప్రతాప రబి నాహీఁ ॥ 2 ॥
అబ మైం కుసల మిటే భయ భారే । దేఖి రామ పద కమల తుమ్హారే ॥
తుమ్హ కృపాల జా పర అనుకూలా । తాహి న బ్యాప త్రిబిధ భవ సూలా ॥ 3 ॥
మైం నిసిచర అతి అధమ సుభాఊ । సుభ ఆచరను కీన్హ నహిఁ కాఊ ॥
జాసు రూప ముని ధ్యాన న ఆవా । తెహిఁ ప్రభు హరషి హృదయఁ మొహి లావా ॥ 4 ॥

ధనుర్బాణములను, తూణీరమును ధరించిన శ్రీరఘునాథుడు హృదయములో నిలిచియుండనంత వఱకును లోభము, మోహము, మదము, మత్సరము, అభిమానము మున్నగు అవగుణములు తొలగిపోవు. మమకారమనెడి చీకటిరాత్రి రాగద్వేషములనెడి గ్రుడ్లగూబలకు ఆలంబనమై నిల్చును. ప్రభువుయొక్క ప్రతాపసూర్యుడు

ఉదయించువఱకును ఆ మమతాంధకారము జీవుని మనస్సున ఆవరించియే యుండును. శ్రీరామా! మీపాదపద్మముల దర్శన ప్రభావమున నేనిపుడు క్షేమముగా ఉన్నాను. నా మహాభయమంతయును దూరమైనది. ఓ కృపాళూ! మీ దయకు పాత్రులైనవారిని తాపత్రయములు వెంటాడజాలవు. నేను అధమ స్వభావముగల రాక్షసుడను. నేనెన్నడును పుణ్యకార్యములను ఆచరింపలేదు. మీ రూపము మునీశ్వరులకును, సామాన్యముగా ధ్యానగోచరము గాదు. అట్టి మీరు స్వయముగా ప్రసన్నులై నాకు ఆలింగన సుఖానందములను అనుగ్రహించితిరి. (చౌ॥ 1-4)

దో- అహోభాగ్య మమ అమిత అతి, రామ కృపా సుఖ పుంజ ।
దేఖెఉఁ నయన బిరంచి సివ, సేబ్య జుగల పద కంజ ॥ 47 ॥

శ్రీరామా! కృపాసుఖస్వరూపా! నా భాగ్యమును ఎంతని కొనియాడెదను? బ్రహ్మ, మహేశ్వరులచే సేవింపబడు మీ చరణకమలద్వయమును దర్శించితిని. (దో॥ 47)

చౌ- సునహు సఖా నిజ కహఉఁ సుభాఊ । జాన భుసుండి సంభు గిరిజాఊ ॥
జౌఁ నర హోఇ చరాచర ద్రోహీ । ఆవై సభయ సరన తకి మోహీ ॥ 1 ॥
తజి మద మోహ కపట ఛల నానా । కరఉఁ సద్య తేహి సాధు సమానా ॥
జననీ జనక బంధు సుత దారా । తను ధను భవన సుహృద పరివారా ॥ 2 ॥
సబ కై మమతా తాగ బటోరీ । మమ పద మనహి బాఁధ బరి డోరీ ॥
సమదరసీ ఇచ్ఛా కఛు నాహీఁ । హరష సోక భయ నహిఁ మన మాహీఁ ॥ 3 ॥
అస సజ్జన మమ ఉర బస కైసేఁ । లోభీ హృదయఁ బసఇ ధను జైసేఁ ॥
తుమ్హ సారిఖే సంత ప్రియ మోరేఁ । ధరఉఁ దేహ నహిఁ ఆన నిహోరేఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు ఇట్లనెను. "మిత్రమా! వినుము. కాకభుశుండి, ఉమా మహేశ్వరులెఱిగిన నా స్వభావమును నీకు తెల్పెదను. చరాచర జగత్తునకు ద్రోహము చేసియు, భయకంపితుడై నా శరణు జొచ్చి, మదము, మోహము, మోసము, కపటము మొదలగు అవగుణములను త్యజించిన వాడు నా అనుగ్రహమున సజ్జనుడు అగును. తల్లిదండ్రులు, సోదరులు, పుత్రులు, భార్య, శరీరము, సంపదలు, మిత్రులు, పరివారములు, గృహములు మున్నగు వానిపైగల మమకారములను ఒకే త్రాడుగా పేని నాచరణములకు బంధించు వాడును (అనగా వాటన్నింటిపై గల ప్రేమను నాకు సమర్పించు వాడును) సమదర్శియు, హర్ష, శోక, భయ, వాంఛలు లేనివాడును ఐన సజ్జనుడు- లోభివాని మనస్సున ధనమువలె నా హృదయమున వసించును. నీ వంటి సజ్జనులే నాకు ప్రాణ ప్రియులు. సజ్జనుల రక్షణమునకే నేను అవతరించుచుందును. నేను అవతారములను ఎత్తుటకు మఱియొక కారణము ఏదియును లేదు. (చౌ॥ 1-4)

దో- సగున ఉపాసక పరహిత, నిరత నీతి దృఢ నేమ ।
తే నర ప్రాన సమాన మమ, జిన్హ కేఁ ద్విజ పద ప్రేమ ॥ 48 ॥

సగుణబ్రహ్మను ఉపాసించువారును, పరహితమునకై పాటుపడువారును, నీతి నియమములను దృఢముగా పాటించు వారును, బ్రాహ్మణ పాదములను సేవించు వారును నాకు ప్రాణతుల్యులు. (దో॥ 48)

చౌ- సును లంకేస సకల గున తోరేఁ । తాతేఁ తుమ్హ అతిసయ ప్రియ మోరేఁ ॥
రామ బచన సుని బానర జూథా । సకల కహహిఁ జయ కృపా బరూథా ॥ 1 ॥
సునత బిభీషను ప్రభు కై బానీ । నహిఁ అఘాత శ్రవనామృత జానీ ॥
పద అంబుజ గహి బారహిఁ బారా । హృదయఁ సమాత న ప్రేము అపారా ॥ 2 ॥
సునహు దేవ సచరాచర స్వామీ । ప్రనతపాల ఉర అంతరజామీ ॥
ఉర కఛు ప్రథమ బాసనా రహీ । ప్రభు పద ప్రీతి సరిత సో బహీ ॥ 3 ॥
అబ కృపాల నిజ భగతి పావనీ । దేహు సదా సివ మన భావనీ ॥
ఏవమస్తు కహి ప్రభు రనధీరా । మాగా తురత సింధు కర నీరా ॥ 4 ॥
జదపి సఖా తవ ఇచ్ఛా నాహీఁ । మోర దరసు అమోఘ జగ మాహీఁ ॥
అస కహి రామ తిలక తెహి సారా । సుమన బృష్టి నభ భఈ అపారా ॥ 5 ॥

ఓ లంకేశ్వరా! వినుము. నీలో అన్నియును సద్గుణములే గలవు. కనుక నీవు నాకు అత్యంత ప్రీతిపాత్రుడవు.'' శ్రీరాముని మృదుమధురవచనములను వినినవానరులు "కృపాసాగరుడైన శ్రీరామచంద్రప్రభువునకు జయమగుగాక" అని పలికిరి. కర్ణ రసాయనములైన ప్రభు వచనములను ఎంతగా వినినను విభీషణునకు తనివి తీరలేదు. అతడు మాటిమాటికి ప్రభుపాదములను పట్టుకొనుచుండెను. అపారమైనప్రేమతో అతనిహృదయము నిండిపోయెను. అప్పుడతడు ఇట్లనెను. " దేవా! చరాచరజగత్ప్రభూ! శరణాగత రక్షకా! అందఱి హృదయములను ఎఱిగిన వాడా! ఇంత వఱకును నాలోనున్న విషయవాసనలన్నియును ప్రభు చరణములపై గల భక్తి ప్రవాహమున కొట్టుకొనిపోయినవి. ఓ కృపాళూ! సదాశివుని మనస్సునందుగల అనన్యభక్తిని నాకు అనుగ్రహింపుము. శ్రీరామచంద్రప్రభువు "ఏవమస్తు'' (అట్లే కానిమ్ము) అని పల్కుచు, రణధీరుడైన ప్రభువు వెంటనే సముద్రజలములను తీసికొని రమ్మని లక్ష్మణుని ఆజ్ఞాపించెను. పిమ్మట విభీషణునితో ఇట్లనెను. "జగత్తులో నా దర్శనము అమోఘము. అది యెన్నడును నిష్ఫలము గాదు. నీకు కోరిక లేకున్నను నిన్ను 'రాజ్యాభిషిక్తుని చేయుచున్నాను.'' అనియనుచు శ్రీరాముడు అతనిని లంకారాజ్యమునకు రాజునుగా జేసెను. అంతరిక్షమునుండి అపారముగా పుష్పవర్షము గురిసెను.(1) (చౌ॥ 1-5)

దో- రావన క్రోధ అనల నిజ, స్వాస సమీర ప్రచండ ।
జరత బిభీషను రాఖేఉ, దీన్హేఉ రాజు అఖండ ॥ 49(క) ॥
జో సంపతి సివ రావనహి, దీన్హి దిఏఁ దస మాథ ।
సోఇ సంపదా బిభీషనహి, సకుచి దీన్హి రఘునాథ ॥ 49(ఖ) ॥

(1) మున్ను రావణ బాధలోర్వక విభీషణుడు మొఱపెట్టగ రామచంద్ర! ॥మున్ను॥
మన్నింతువనుచు కులబిరుదులను పొగడిన
మాటమఱచితివో? శ్రీరామచంద్ర! ॥మున్ను॥
రాజ రాజ! విరాజవాహ! రవి కుల జలధి
రాజ! రాఘవ! రామచంద్ర!
రాజీవ నేత్ర! జలజభవస్తుత త్యాగ
రాజ వందిత! రామచంద్ర! ॥మున్ను॥ (త్యాగరాజ)

రావణునిక్రోధము అగ్నివంటిది. విభీషణునిహితవచనములు చల్లనిగాలులవంటివి. అయినను ఆ వచనవాయువులచే రావణుని క్రోధాగ్ని ప్రచండమాయెను. ఆ అగ్నిజ్వాలలకు లోనైన విభీషణునితాపములను తనవచనామృతధారలచే చల్లార్చి, కరుణామూర్తియైన శ్రీరామచంద్రప్రభువు ఆతనిని రక్షించెను. అఖండరాజ్యమును అనుగ్రహించెను. తన దశశిరస్సులను బలిదానము గావించిన రావణునకు పరమశివుడు అనుగ్రహించిన సంపదను రఘునాథుడు విభీషణునకు ఇప్పుడు సంకోచపడుచు ఇచ్చెను. (తానేమియు ఇయ్యలేదని తలచెను.) (దో॥ 49. క,ఖ)

చౌ- అస ప్రభు ఛాడి భజహిఁ జె ఆనా । తే నర పసు బిను పూఁఛ బిషానా ॥
నిజ జన జాని తాహి అపనావా । ప్రభు సుభావ కపి కుల మన భావా ॥ 1 ॥
పుని సర్బగ్య సర్బ ఉర బాసీ । సర్బరూప సబ రహిత ఉదాసీ ॥
బోలే బచన నీతి ప్రతిపాలక । కారన మనుజ దనుజ కుల ఘాలక ॥ 2 ॥
సును కపీస లంకాపతి బీరా । కెహి బిధి తరిఅ జలధి గంభీరా ॥
సంకుల మకర ఉరగ ఝష జాతీ । అతి అగాధ దుస్తర సబ భాఁతీ ॥ 3 ॥
కహ లంకేస సునహు రఘునాయక । కోటి సింధు సోషక తవ సాయక ॥
జద్యపి తదపి నీతి అసి గాఈ । బినయ కరిఅ సాగర సన జాఈ ॥ 4 ॥

ఇట్టి కృపాళువైన ప్రభువును విస్మరించి, ఇతరులను భజించువారు కొమ్ములు, తోకలు లేని పశువులు. విభీషణుడు తనభక్తుడని యెఱింగి, అతనిని తనఆత్మీయునిగా జేసికొనెను. ప్రభుస్వభావము వానరులనందఱిని సంతోషపఱచెను. పిమ్మట సర్వజ్ఞుడును, సర్వ హృదయాంతర్యామియు, సమస్తరూపములలో ప్రకటితమగువాడును, సర్వరహితుడును (దేనిచేతనులిప్తుడు కానివాడును) ఉదాసీనుడును, భక్తులను అనుగ్రహించుటకై మానవశరీరమును ధరించినవాడును, రాక్షసజాతిని నిర్మూలించి, నీతిని నిలుపువాడును ఐన శ్రీరామచంద్రుడు ఇట్లనెను. “ఓ కపీశ్వరా! సుగ్రీవా! ఓలంకేశ్వరా! విభీషణా! ఈగంభీరజలధిని దాటుటయెట్లు? అనేకజాతుల మొసళ్ళు, సర్పములు, మత్స్యములు మున్నగు వానితో నిండి, అపారమైన అగాధమైన ఈ సముద్రమును దాటుట ఎంతేని కష్టము’’ లంకాధిపతి విభీషణుడు ఇట్లు నుడివెను. “ఓ రఘునాయకా! మీ బాణమొక్కటియే కోటి సముద్రములనైనను శుష్కింప జేయును. ఐనను మొట్టమొదట సముద్రుని ప్రార్థించుటయే నీతి. (చౌ॥ 1-4)

దో- ప్రభు తుమ్హార కులగుర జలధి, కహిహి ఉపాయ బిచారి ।
బిను ప్రయాస సాగర తరిహి, సకల భాలు కపి ధారి ॥ 50 ॥

ప్రభూ! మీ పూర్వజులలో 'పెద్ద'యైన సముద్రుడు ఏదేని ఒక ఉపాయమును చెప్పకపోడు. దాని వలన ఈ వానర భల్లూక సైన్యములు ఎట్టి ప్రయాసయు లేకుండ జలధిని దాటగలవు. (దో॥ 50)

చౌ- సఖా కహీ తుమ్హ నీకి ఉపాఈ । కరిఅ దైవ జౌఁ హోఇ సహాఈ ॥
మంత్ర న యహ లఛిమన మన భావా । రామ బచన సుని అతి దుఖ పావా ॥ 1 ॥

నాథ దైవ కర కవన భరోసా । సోషిఅ సింధు కరిఅ మన రోసా ॥
కాదర మన కహుఁ ఏక అధారా । దైవ దైవ ఆలసీ పుకారా ॥ 2 ॥
సునత బిహసి బోలే రఘుబీరా । ఐసెహిఁ కరబ ధరహు మన ధీరా ॥
అస కహి ప్రభు అనుజహి సముఝాఈ । సింధు సమీప గఏ రఘురాఈ ॥ 3 ॥
ప్రథమ ప్రనామ కీన్హ సిరు నాఈ । బైఠే పుని తట దర్భ డసాఈ ॥
జబహిఁ బిభీషన ప్రభు పహిఁ ఆఏ । పాఛేఁ రావన దూత పఠాఏ ॥ 4 ॥

విభీషణునిసూచనను విని, శ్రీరాముడు వచించెను. "మిత్రమా! నీవు చక్కని ఉపాయమును తెల్పితివి. దైవము తోడ్పడునేమో చూచెదను. ఈ సూచన లక్ష్మణునకు రుచింప లేదు. శ్రీరాముని మాటలను విని, అతడు మిగుల వగచి, పలికెను. "ప్రభూ! దైవము దైవము-అని అనుట ఎందుకు? మనస్సున రోషమును నింపి, జలనిధిని ఇంకిపోవునట్లు చేయుడు. పిఱికివారే దైవమును అడ్డుపెట్టుకొందురు. సోమరులే 'దైవము, దైవము' అని గగ్గోలు చేయుదురు." ఈ మాటలకు శ్రీరాముడు దరహాసము చేయుచు, "అట్లే చేసెదము, కొంచెము ఓపికపట్టుము" అని లక్ష్మణునకు సైగ చేసెను. శ్రీరాముడు ఉదధిని సమీపించి, సముద్రునకు శిరసా ప్రణమిల్లెను. పిదప తీరమున దర్భలు పఱచుకొని, కూర్చుండెను. విభీషణుడు శ్రీరాముని ఆశ్రయించుటకు లంకను వీడగనే రావణుడు అతనిని వెంబడించుటకై తనదూతలను పంపెను. (చౌ॥ 1-4)

శుకసారణుల వృత్తాంతము

దో- సకల చరిత తిన్హ దేఖే, ధరేఁ కపట కపి దేహ ।
ప్రభు గున హృదయఁ సరాహహిఁ, సరనాగత పర నేహ ॥ 51 ॥

ఆ దూతలు కపటవానరరూపములను ధరించి, జరిగినవృత్తాంతము నంతయును గమనించిరి. వారు తమమనస్సులలో ప్రభుగుణములను, శరణు జొచ్చినవారిపై ఆయన అపార ప్రేమను ప్రశంసించిరి. (దో॥ 51)

చౌ- ప్రగట బఖానహిఁ రామ సుభాఊ । అతి సప్రేమ గా బిసరి దురాఊ ॥
రిపు కే దూత కపిన్హ తబ జానే । సకల బాఁధి కపీస పహిఁ ఆనే ॥ 1 ॥
కహ సుగ్రీవ సునహు సబ బానర । అంగ భంగ కరి పఠవహు నిసిచర ॥
సుని సుగ్రీవ బచన కపి ధాఏ । బాఁధి కటక చహు పాస ఫిరాఏ ॥ 2 ॥
బహు ప్రకార మారన కపి లాగే । దీన పుకారత తదపి న త్యాగే ॥
జో హమార హర నాసా కానా । తెహి కోసలాధీస కై ఆనా ॥ 3 ॥
సుని లఛిమన సబ నికట బొలాఏ । దయా లాగి హఁసి తురత ఛోడాఏ ॥
రావన కర దీజహు యహ పాతీ । లఛిమన బచన బాచు కులఘాతీ ॥ 4 ॥

భక్తిభావనిమగ్నులగుటవలన వారు ఛద్మవేషములను మఱచి, నిజరూపములలోనే రామచంద్రుని స్వభావములను ప్రీతితో కీర్తింపసాగిరి. అప్పుడు వానరులు వారిని శత్రుదూతలుగా గుర్తించి, బంధించి, సుగ్రీవుని యొద్దకు తీసికొనిపోయిరి. సుగ్రీవుడు "వానరులారా! ఈ రాక్షసులను 'అంగభంగము గావించి' పంపుడు- అని ఆదేశించెను.

సుగ్రీవుని మాటలను వినగానే వానరులు వారిని బంధించి, సేనలచుట్టును త్రిప్పిరి. పెక్కురీతుల శిక్షించిరి. వారు గట్టిగా అరచుచున్నను వానరులు వారిని వదలిపెట్టలేదు. అప్పుడాదూతలు బిగ్గరగా 'శ్రీరామునిపై ఆన. మా ముక్కుచెవులను కొఱుకవలదు' అని అఱచిరి. వారి అరపులను విని, లక్ష్మణుడు అందఱిని తన యొద్దకు పిలిచెను. నవ్వుచు జాలిపడి ఆ దూతలను విడిపించెను. పిమ్మట పలికెను. "కులఘాతకుడైన రావణునకు ఈ ఉత్తరమును అందించి, చదువుడని తెల్పుడు. (చౌ॥ 1-4)

దో- కహేహు ముఖాగర మూఢ సన, మమ సందేసు ఉదార।
సీతా దేఇ మిలహు న త, ఆవా కాలు తుమ్హార ॥ 52 ॥

ఆ మూర్ఖరావణునకు దయతో గూడిన నా ఈ మౌఖిక సందేశమును వినిపింపుడు "సీతాదేవిని అప్పగించి, శ్రీరామునితో సంధి చేసికొనుము. లేనిచో నీకు ఈ నేలమీద నూకలుచెల్లినట్లు భావింపుము" (దో॥ 52)

చౌ- తురత నాఇ లఛిమన పద మాథా । చలే దూత బరనత గున గాథా ॥
కహత రామ జసు లంకాఁ ఆఏ । రావన చరన సీస తిన్హ నాఏ ॥ 1 ॥
బిహసి దసానన పూఁఛీ బాతా । కహసి న సుక ఆపని కుసలాతా ॥
పుని కహు ఖబరి బిభీషన కేరీ । జాహి మృత్యు ఆఈ అతి నేరీ ॥ 2 ॥
కరత రాజ లంకా సఠ త్యాగీ । హోఇహి జవ కర కీట అభాగీ ॥
పుని కహు భాలు కీస కటకాఈ । కఠిన కాల ప్రేరిత చలి ఆఈ ॥ 3 ॥
జిన్హ కే జీవన కర రఖవారా । భయఉ మృదుల చిత సింధు బిచారా ॥
కహు తపసిన్హ కై బాత బహోరీ । జిన్హ కే హృదయఁ త్రాస అతి మోరీ ॥ 4 ॥

లక్ష్మణుని చరణములకు ప్రణమిల్లి, శ్రీరాముని గుణములను కీర్తించుచు ఆ రాక్షసదూతలు వెంటనే వెళ్లిపోయిరి. శ్రీరాముని కీర్తిని కొనియాడుచు వారు లంకను జేరి, రావణునకు ప్రణమిల్లిరి. దశముఖుడు ఆ శుకసారణులను పరిహసించుచు, ఇట్లనెను. ఓరీ! శుకా! నీ కుశల సమాచారమును ఏల తెల్పవు? మృత్యువునకు చేరువగా నున్న ఆవిభీషణుని విషయమును వినిపింపుము. ఆమూర్ఖుడు రాజ్యపాలనాధికారములను పోగొట్టుకొని పోయెను. ఇప్పుడు ఆ అభాగ్యుడు యవలలోని పురుగులవలె ఐనాడు. యవలను తిరుగలిలో పోసి త్రిప్పునప్పుడు వాటితో పాటు పురుగులుగూడ నశించును. అట్లే నరవానరులతోపాటు విభీషణుడుగూడ నశించును. కాలునిచే ప్రేరితులై వచ్చిన ఆ వానరభల్లూకసైన్యములను గూర్చి తెల్పుము. సముద్రుడే దయాహృదయుడై వారిని రక్షింపకున్నచో (అడ్డులేకున్నచో) ఆ వానరభల్లూకములను మన రాక్షసులే చంపి, భక్షించియుండెడివారు. నా భయముచే విహ్వలహృదయులైన ఆ తాపసుల గూర్చి తెలుపుము. (చౌ॥ 1-4)

దో- కీ భఇ భేఁట కి ఫిరి గఏ, శ్రవన సుజసు సుని మోర।
కహసి న రిపు దల తేజ బల, బహుత చకిత చిత తోర ॥ 53 ॥

మీరు వారిని కలిసినారా? లేక వారు నాయశోవైభవములను గూర్చి విని, మఱలి వెళ్లినారా! శత్రుసేనలతేజోబలములను గుఱించి ఏల తెల్పరు? ఓరీ శుకా! నీవు చకితునిగా కన్పించు చున్నావు." (దో॥ 53)

చౌ- నాథ కృపా కరి పూఁఛెహు జైసేఁ । మానహు కహా క్రోధ తజి తైసేఁ ॥
మిలా జాఇ జబ అనుజ తుమ్హారా । జాతహిఁ రామ తిలక తెహి సారా ॥ 1 ॥
రావన దూత హమహి సుని కానా । కపిన్హ బాఁధి దీన్హే దుఖ నానా ॥
శ్రవన నాసికా కాటైఁ లాగే । రామ సపథ దీన్హేఁ హమ త్యాగే ॥ 2 ॥
పూఁఛిహు నాథ రామ కటకాఈ । బదన కోటి సత బరని న జాఈ ॥
నానా బరన భాలు కపి ధారీ । బికటానన బిసాల భయకారీ ॥ 3 ॥
జెహిఁ పుర దహెఉ హతెఉ సుత తోరా । సకల కపిన్హ మహఁ తెహి బలు థోరా ॥
అమిత నామ భట కఠిన కరాలా । అమిత నాగ బల బిపుల బిసాలా ॥ 4 ॥

దూత వచించెను. "ప్రభూ! మీరు దయతో ప్రశ్నించిన రీతిగనే నేను తెలిపెడి విషయమును గూడ కోపపడక ఆలకింపుడు. మీ సోదరుడు విభీషణుడు శ్రీరాముని కలియగనే అతనిని శ్రీరాముడు లంకారాజ్యపట్టాభిషిక్తునిగా జేసెను. మేము మీ దూతలమని తెలియగనే వానరులు మమ్ము బంధించి, మిక్కిలి బాధించిరి. వారు మా ముక్కు చెవులను కొఱుకుటకు సిద్ధపడిరి. శ్రీరామునిపై ప్రమాణము చేయుటచే వారు మమ్ము వదలిరి. మీరు శ్రీరాముని సేనను గూర్చి అడిగితిరి. ప్రభూ! వారి సేనలను వర్ణింపనెవ్వరికిని తరముగాదు. ఆ సేనయందలి వివిధ వర్ణములుగల వానరములు, భల్లూకములు అసంఖ్యాకములు. వారి ముఖములు భయంకరములు, శరీరములు దీర్ఘములు, అతిభయానకములు, మన నగరమునకు వచ్చి, అక్షకుమారుని హతమార్చి లంకను గాల్చిన వానరుని బలము మిగిలిన (అక్కడి)వారితో పోల్చినప్పుడు చాలా తక్కువ. వారు కఠినాత్ములు, అసమానయోధులు, అజేయులు, వారి బలము అపరిమితగజబలములతో సమానము. (చౌ॥ 1-4)

దో- ద్వివిద మయంద నీల నల, అంగద గద బికటాసి ।
దధిముఖ కేహరి నిసఠ సఠ, జామవంత బలరాసి ॥ 54 ॥

ద్వివిదుడు, మైందుడు, నీలుడు, నలుడు, అంగదుడు, గదుడు, వికటాస్యుడు, దధిముఖుడు, కేసరి, నిశఠుడు, శఠుడు, జాంబవంతుడు మున్నగు వారందఱును సాటిలేని పరాక్రమశాలురు. (దో॥ 54)

చౌ- ఏ కపి సబ సుగ్రీవ సమానా । ఇన్హ సమ కోటిన్హ గనఇ కొ నానా ॥
రామ కృపాఁ అతులిత బల తిన్హహీఁ । తృన సమాన త్రైలోకహి గనహీఁ ॥ 1 ॥
అస మైఁ సునా శ్రవన దసకంధర । పదుమ అఠారహ జూథప బందర ॥
నాథ కటక మహఁ సో కపి నాహీఁ । జో న తుమ్హహి జీతై రన మాహీఁ ॥ 2 ॥
పరమ క్రోధ మీజహిఁ సబ హాథా । ఆయసు పై న దేహిఁ రఘునాథా ॥
సోషహిఁ సింధు సహిత ఝష బ్యాలా । పూరహిఁ న త భరి కుధర బిసాలా ॥ 3 ॥
మర్ది గర్ద మిలవహిఁ దససీసా । ఐసెఇ బచన కహహిఁ సబ కీసా ॥
గర్జహిఁ తర్జహిఁ సహజ అసంకా । మానహుఁ గ్రసన చహత హహిఁ లంకా ॥ 4 ॥

ఈ వానరులందరును బలములో సుగ్రీవునితో సమానులు. ఇట్టివారు ఒకరిద్దఱుగాదు కోట్లకొలది గలరు. వారిని లెక్కించుట అసాధ్యము. అపారబలపరాక్రమములను గలిగి, శ్రీరామునికృపకు పాత్రులైనట్టి ఆ మహాయోధులు ముల్లోకములనుగూడ తృణప్రాయముగా చూతురు. దశాననా! వారి సేనలకు సేనానాయకులే 18,000కోట్ల మందియున్నట్లు నేను అచటి వారి నోట వింటిని. ఆసేనలోని ప్రతియోధుడును మిమ్ము జయింపగలవాడే. వారు అందఱును క్రుద్ధులై మనతో కయ్యమునకు కాలుదువ్వుచున్నారు. కాని శ్రీరాముడు వారికి ఆజ్ఞలనొసగలేదు. వారు ఇట్లు పలుకుచుండిరి. “ప్రమాదకరమైన మత్స్యములతో భయంకరసర్పములతో నిండియున్న ఈ మహాసముద్రమును ఒక్క దెబ్బతో శుష్కింపజేయుదుము. లేదా దీనిని పర్వతములతో నింపెదము. దశాననుని అణచివేసి, మట్టిలో కలిపెదము” వారందఱును సహజముగా కఠినాత్ములు. లంకానగరమును మ్రింగి వేయునట్లు వారు గర్జించెదరు, ఘీంకరించెదరు. (చౌ॥ 1-4)

దో- సహజ సూర కపి భాలు సబ, పుని సిర పర ప్రభు రామ ।
రావన కాల కోటి కహుఁ, జీతి సకహిఁ సంగ్రామ ॥ 55 ॥

ఆ వానరులు, భల్లూకములు సహజముగా శౌర్య పరాక్రమములకు నిధులు, మహా సమర వీరులు, పైగా వారికి నాయకుడు శ్రీరామచంద్రప్రభువు. రావణా! వారితో తలపడినచో కోట్ల కొలది యములుగూడ పరాజితులు కావలసినదే. (దో॥ 55)

చౌ- రామ తేజ బల బుధి బిపులాఈ । సేష సహస సత సకహిఁ న గాఈ ॥
సక సర ఏక సోషి సత సాగర । తవ భ్రాతహి పూఁఛెఉ నయ నాగర ॥ 1 ॥
తాసు బచన సుని సాగర పాహీఁ । మాగత పంథ కృపా మన మాహీఁ ॥
సునత బచన బిహసా దససీసా । జౌఁ అసి మతి సహాయ కృత కీసా ॥ 2 ॥
సహజ భీరు కర బచన దృఢాఈ । సాగర సన ఠానీ మచలాఈ ॥
మూఢ మృషా కా కరసి బడాఈ । రిపు బల బుద్ధి థాహ మైఁ పాఈ ॥ 3 ॥
సచివ సభీత బిభీషన జాకేఁ । బిజయ బిభూతి కహాఁ జగ తాకేఁ ॥
సుని ఖల బచన దూత రిస బాఢీ । సమయ బిచారి పత్రికా కాఢీ ॥ 4 ॥
రామానుజ దీన్హీ యహ పాతీ । నాథ బచాఇ జుడావహు ఛాతీ ॥
బిహసి బామ కర లీన్హీ రావన । సచివ బోలి సఠ లాగ బచావన ॥ 5 ॥

శ్రీరామచంద్రునితేజోబలపరాక్రమములు అసమానములు, బుద్ధి వైభవములు అద్భుతములు- వాటిని సహస్రముఖములుగల శేషుడు గూడ వర్ణింపజాలడు. ఒక్క బాణము తోడనే అతడు వందల కొలది సముద్రములను నిర్జలములుగా జేయగలడు. ఐనను నీతికుశలుడైన శ్రీరాముడు మీ సోదరుని ఉపాయమునడిగెను. విభీషణునిసూచన మేఱకు ఆయన దారియిమ్మని సముద్రుని ప్రార్థించుచున్నాడు. ఏలనన రాముడు దయాళువు. (కావున సముద్రుని దండించుటకు పూనుకొనలేదు) దూత పలికిన ఈ మాటలను విని, రావణుడు పరిహసించుచు బిగ్గరగా నవ్వుచూ పలికెను. “ఇంతటి బుద్ధిహీనుడగుటచేతనే అతడు వానరులను తనకు సహాయకులుగా చేసికొనెను. సహజముగా

పిఱికివాడు. కావుననే విభీషణుని మాటలను విశ్వసించి, అతడు బాలునివలె సముద్రుని వేడుకొనుచున్నాడు. ఓరీ! మూర్ఖుడా! అతని గొప్పదనమునుగూర్చి ఊరక తెగపొగడుచున్నావేల? చాలుచాలు. అతనిశక్తిబలముల స్థాయి ఎట్టిదో ఇప్పుడు నాకు తెలిసినది. విభీషణుని వంటి భీరువు అతనికి సలహాలను ఇచ్చెడి వాడైనప్పుడు విజయవైభవములు ఎట్లు ప్రాప్తించును?'' దుష్ట రావణుని మాటలు వినగానే దూతకు కోపము అధికమయ్యెను. ఇదే సరియైన సమయమని భావించి, అతడు లక్ష్మణుడిచ్చిన లేఖను రావణునకు ఇచ్చుచు, "శ్రీరాముని సోదరుడు లక్ష్మణుడు మీకొఱకై ఈ పత్రమును ఇచ్చినాడు. ప్రభూ! దీనిని చదివినచో మీ మనస్సు శాంతించును.'' అని పలికెను. మూర్ఖుడైన రావణుడు నవ్వి, దానిని ఎడమచేతితో తీసుకొని, 'చదువుము' అని మంత్రికి ఇచ్చెను. (చౌ॥ 1-5)

దో- బాతన్హ మనహి రిఝాఇ సఠ, జని ఘాలసి కుల ఖీస ।
రామ బిరోధ న ఉబరసి, సరన బిష్ను అజ ఈస ॥ 56(క) ॥
కీ తజి మాన అనుజ ఇవ, ప్రభు పద పంకజ భృంగ ।
హోహి కి రామ సరానల, ఖల కుల సహిత పతంగ ॥ 56(ఖ) ॥

(అతడు చదివెను) "ఓరీ! శఠుడా! కేవలము బీరములతోడనే నీ మనస్సును సంతృప్తి పఱచుకొనుచు, నీవంశనాశనమును కొనితెచ్చుకొనవలదు. శ్రీరామునితో వైరమును పెంచుకొని, నీవు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను శరణుజొచ్చినను వారెవ్వరును నిన్ను రక్షింపజాలరు. అభిమానమును వీడి, నీ సోదరుడైన విభీషణునివలె ప్రభుచరణకమలములకు భ్రమరము కమ్ము. లేనిచో దుష్టుడా! నీవు సపరివారముగా శ్రీరాముని బాణాగ్నికి శలభమయ్యెదవు.'' (దో॥ 56. క,ఖ)

చౌ- సునత సభయ మన ముఖ ముసుకాఈ । కహత దసానన సబహి సునాఈ ॥
భూమి పరా కర గహత అకాసా । లఘు తాపస కర బాగ బిలాసా ॥ 1 ॥
కహ సుక నాథ సత్య సబ బానీ । సముఝహు ఛాడి ప్రకృతి అభిమానీ ॥
సునహు బచన మమ పరిహరి క్రోధా । నాథ రామ సన తజహు బిరోధా ॥ 2 ॥
అతి కోమల రఘుబీర సుభాఊ । జద్యపి అఖిల లోక కర రాఊ ॥
మిలత కృపా తుమ్హ పర ప్రభు కరిహీ । ఉర అపరాధ న ఏకఉ ధరిహీ ॥ 3 ॥
జనకసుతా రఘునాథహి దీజే । ఏతనా కహా మోర ప్రభు కీజే ॥
జబ తెహిఁ కహా దేన బైదేహీ । చరన ప్రహార కీన్హ సఠ తేహీ ॥ 4 ॥
నాఇ చరన సిరు చలా సో తహాఁ । కృపాసింధు రఘునాయక జహాఁ ॥
కరి ప్రనాము నిజ కథా సునాఈ । రామ కృపాఁ ఆపని గతి పాఈ ॥ 5 ॥
రిషి అగస్తి కీఁ సాప భవానీ । రాఛస భయఉ రహా ముని గ్యానీ ॥
బంది రామ పద బారహిఁ బారా । ముని నిజ ఆశ్రమ కహుఁ పగు ధారా ॥ 6 ॥

లక్ష్మణునిలేఖాంశములను విని, రావణునిమనస్సులో భయాందోళనలు కల్గెను. కాని పైకి నవ్వుచు అందఱును వినునట్లు పలికెను. "నేలపైబడినవ్యక్తి ఆకసమునందుకొనుటకు ప్రయత్నించునట్లు ఈ లఘుతాపసి తనవాచాలతను చాటుకొనినాడు" అపుడు శుకుడు(దూత) పలికెను. "ప్రభూ! మీ అభిమానమునువీడి లక్ష్మణునిమాటలను సత్యములుగా తలంపుడు. క్రోధమును త్యజించి నా పలుకులను వినుడు. శ్రీరామునితో విరోధము మానుడు. అతడు సమస్త లోకములకు అధిపతియైనను శ్రీ రఘువీరుని స్వభావము మిక్కిలి కోమలము మీరు ఆయన కడకు వెళ్లినంతనే ఆ ప్రభువు మీపై కృప జూపును. మీ అపరాధములలో ఏ ఒక్కదానినిగూడ ఆయన తనమనస్సులో తలపడు. జానకీదేవిని శ్రీ రఘునాథునకు అప్పగింపుడు. ప్రభూ! నా ఈ విన్నపమును ఆలకింపుడు." ఇట్లు పలికిన ఆ దూతను దుష్ట రావణుడు కాలితో ఒక్క తన్ను తన్నెను. విభీషణునివలె ఆతడును రావణునకు ఒక్క దండముపెట్టి 'మహాప్రసాదము' అనుచూ కరుణాళువుఐన శ్రీరాముని యొద్దకు వెళ్లి, ప్రణమిల్లి, అతడు తన కథను వినిపించెను. ప్రభుకృపవలన అతనికి నిజస్వరూపము (మునిరూపము) ప్రాప్తించెను. (శంకరుడు పలుకుచున్నాడు) భవానీ! ఆ శుకుడు మొదట జ్ఞానియైన ఒక ముని. అగస్త్యుని శాపమున రాక్షసుడయ్యెను. ఇట్లు మునిరూపము లభించుటచే శ్రీరాముని చరణకమలములకు మాటి మాటికిని నమస్కరించి, తన ఆశ్రమమునకు వెళ్లెను. (చౌ॥ 1-6)

సముద్రుని గర్వభంగము

దో- బినయ న మానత జలధి జడ, గఏ తీని దిన బీతి ।
బోలే రామ సకోప తబ, భయ బిను హోఇ న ప్రీతి ॥ 57 ॥

మూడు దినములు గడిచినప్పటికిని జడుడైన సముద్రుడు ప్రభుప్రార్థనకు స్పందింపలేదు. అప్పుడు శ్రీరాముడు కినుకవహించి ఇట్లనెను. సామోపాయముతో ఈతడు దారికిరాడు. భయపెట్టనిదే మాటవినడు. (దో॥ 57)

చౌ- లఛిమన బాన సరాసన ఆనూ । సోషౌ఼ బారిధి బిసిఖ కృసానూ ॥
సఠ సన బినయ కుటిల సన ప్రీతీ । సహజ కృపన సన సుందర నీతీ ॥ 1 ॥
మమతా రత సన గ్యాన కహానీ । అతి లోభీ సన బిరతి బఖానీ ॥
క్రోధిహి సమ కామిహి హరికథా । ఊసర బీజ బఏ఼ ఫల జథా ॥ 2 ॥
అస కహి రఘుపతి చాప చఢావా । యహ మత లఛిమన కే మన భావా ॥
సంధానేఉ ప్రభు బిసిఖ కరాలా । ఉఠీ ఉదధి ఉర అంతర జ్వాలా ॥ 3 ॥
మకర ఉరగ ఝష గన అకులానే । జరత జంతు జలనిధి జబ జానే ॥
కనక థార భరి మని గన నానా । బిప్ర రూప ఆయఉ తజి మానా ॥ 4 ॥

లక్ష్మణా! నా ధనుర్బాణములను తెమ్ము. అగ్ని బాణమును ప్రయోగించి, ఈ సముద్రము ఎండిపోవునట్లు చేసెదను. మూర్ఖునకు విన్నవించుటయు, కుటిలుని యెడ ప్రీతి కనబఱచుటయు, సహజలోభికి ఔదార్యమునుగూర్చి ఉపదేశించుటయు, మమతాసక్తునకు జ్ఞానబోధ చేయుటయు, అత్యాశాపరునకు వైరాగ్యమునుగూర్చి వర్ణించి చెప్పుటయు, ముక్కోపికి మనోనిగ్రహమును గుఱించి నూరిపోయుటయు, కామునకు శ్రీహరికథలను

వినిపించుటయు- ఊసర క్షేత్రమున విత్తనములు చల్లినట్లు నిష్ఫలములగును.'' ఈవిధముగా పలికిన శ్రీ రఘువీరుడు తన ధనువును ఎక్కు పెట్టెను. శ్రీరాముని చర్య లక్ష్మణునకు ఎంతయు ప్రీతి కరమయ్యెను. ప్రభువు భయానకమైన అగ్నిబాణమును సంధించెను. సముద్రుని హృదయమున అగ్నిజ్వాలలు చెలరేగెను. అగ్ని బాణముచే మంటలు ప్రజ్వరిల్లిసముద్రమునందలి మొసళ్ళు, సర్పములు, చేపలు క్షోభకు లోనయ్యెను. జలచరములన్నియును మంటలలో మాడిపోవు చుండుట చూచి, సముద్రుడు బంగరు పళ్లెములో మణులను నింపుకొని, అభిమానమును వీడి, బ్రాహ్మణ వేషముతో వచ్చెను. (చౌ॥ 1-4)

దో- కాటెహిఀ పఇ కదరీ ఫరఇ, కోటి జతన కొఉ సీఀచ ।
బినయ న మాన ఖగేస సును, డాటెహిఀ పఇ నవ నీచ ॥ 58 ॥

కాకభుశుండి పలుకుచున్నాడు. గరుడుడా! కదళీ వృక్షమును ఎన్నెన్ని శ్రమలకోర్చి నీరు పోసి పెంచినను, కోసినప్పుడే అది ఫలములనిచ్చును. అట్లే నీచుడు వినయపూర్వకప్రార్థనలకంటెను, భయపెట్టినప్పుడే మాటవినును. (దో॥ 58)

చౌ- సభయ సింధు గహి పద ప్రభు కేరే । ఛమహు నాథ సబ అవగున మేరే ॥
గగన సమీర అనల జల ధరనీ । ఇన్హ కఇ నాథ సహజ జడ కరనీ ॥ 1 ॥
తవ ప్రేరిత మాయాఀ ఉపజాఏ । సృష్టి హేతు సబ గ్రంథని గాఏ ॥
ప్రభు ఆయసు జెహి కహఀ జస అహఈ । సో తెహి భాఀతి రహేఀ సుఖ లహఈ ॥ 2 ॥
ప్రభు భల కీన్హ మోహి సిఖ దీన్హీ । మరజాదా పుని తుమ్హరీ కీన్హీ ॥
ఢోల గవాఀర సూద్ర పసు నారీ । సకల తాడనా కే అధికారీ ॥ 3 ॥
ప్రభు ప్రతాప మైఀ జాబ సుఖాఈ । ఉతరిహి కటకు న మోరి బడాఈ ॥
ప్రభు అగ్యా అపేల శ్రుతి గాఈ । కరౌఀ సో బేగి జో తుమ్హహి సోహాఈ ॥ 4 ॥

సముద్రుడు భయముతో వణకుచు ప్రభుపాదములను పట్టుకొని వేడుకొనెను. "నాథా! నా అపరాధములను మన్నింపుడు. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి- ఇవియన్నియును సహజముగా జడములు. నీ ప్రేరణచే మాయ వీటినన్నింటిని సృష్టించినదని ప్రామాణికగ్రంథములు పేర్కొనుచున్నవి. ప్రభునాజ్ఞను పాలించుటచే సుఖశాంతులు సమకూరును. నాకు ఈ శిక్షనిచ్చి, ప్రభువు మేలే చేసెను. కానీ జీవులస్వభావమును, పరిమితులను ఏర్పఱిచినది మీరేగదా'' అనుచూ ఇంకనూ సముద్రుడు పల్కెను! డోలు, అనాగరికుడు, శూద్రుడు, పశువు, స్త్రీ, వీరందఱును శిక్షార్హులు. ప్రభు ప్రతాపము చేత నేను శుష్కించెదను. ఈ సైన్యము ఆవలి తీరము చేరగలదు. కాని దీని వలన నాఔన్నత్యము ప్రకటితము కాదు. (నాకు మర్యాద (పరిమితి) యుండదు) మీ ఆజ్ఞ 'అనుల్లంఘనీయము' అని వేదములు తెలుపుచున్నవి. కావున మీకు ఉచితమైన దానిని నేను చేయగలను. (చౌ॥ 1-4)

దో- సునత బినీత బచన అతి, కహ కృపాల ముసుకాఇ ।
జెహి బిధి ఉతరై కపి కటకు, తాత సో కహహు ఉపాఇ ॥ 59 ॥

సముద్రుని వినమ్రవాక్యములను విని, కృపాళువు ఐన శ్రీరామచంద్రుడు చిఱునవ్వుతో పలికెను. "నాయనా! ఈ వానర సైన్యము ఆవలి తీరమును చేరుటకు ఉపాయమును తెల్పుము"- (దో॥ 59)

చౌ- నాథ నీల నల కపి ద్వౌ భాఈ । లరికాఈం రిషి ఆసిష పాఈ ॥
తిన్హ కేం పరస కిఏం గిరి భారే । తరిహహిం జలధి ప్రతాప తుమ్హారే ॥ 1 ॥
మైం పుని ఉర ధరి ప్రభు ప్రభుతాఈ । కరిహఉం బల అనుమాన సహాఈ ॥
ఏహి బిధి నాథ పయోధి బంధాఇఅ । జెహిం యహ సుజసు లోక తిహుం గాఇఅ ॥ 2 ॥
ఏహిం సర మమ ఉత్తర తట బాసీ । హతహు నాథ ఖల నర అఘ రాసీ ॥
సుని కృపాల సాగర మన పీరా । తురతహిం హరీ రామ రన ధీరా ॥ 3 ॥
దేఖి రామ బల పౌరుష భారీ । హరషి పయోనిధి భయఉ సుఖారీ ॥
సకల చరిత కహి ప్రభుహి సునావా । చరన బంది పాథోధి సిధావా ॥ 4 ॥

సముద్రుడు ప్రత్యుత్తరమిచ్చెను. "దేవా! నీలుడు, నలుడు-అను వానరసోదరులిద్దఱికిని బాల్యమున ఒక మహర్షి 'వరము' నిచ్చెను. వారు తాకిన గొప్ప గొప్ప శైలములు గూడ మీ మహిమ వలన సముద్రముపై తేలియాడును. ప్రభు మహత్త్వమును నేను హృదయమున పదిల పఱచుకొని, నా శక్తికొలది సహాయపడుదును. ప్రభూ! ముల్లోకములలో మీ కీర్తిని అందఱూ గానము చేయునట్లు సముద్రముపై 'వారధి'ని నిర్మింపుడు. ఆ బాణముచే నా ఉత్తరతీరమున గల ('ద్రుమకుల్యము' అను స్థానమున నివసించు ఆభీరులు-అను) పాపాత్ములను రూపుమాపుడు" కృపాళువు, రణధీరుడును ఐన శ్రీరాముడు సముద్రుని వినతిని ఆలకించి, అతనిని బాధావిముక్తుని గావించెను. శ్రీరామచంద్రునిబలపరాక్రమములకు సముద్రుడు పొంగి పోయెను. ఆ దుష్టుల (ద్రుమకుల్య వాసుల) చరిత్రను ప్రభువునకు వివరించెను.(1)

సముద్రమునకు ఉత్తరతీరమున 'ద్రుమకుల్య' అను పవిత్ర ప్రసిద్ధ స్థానము గలదు. అచ్చట ఆభీరజాతివారు నివసించుచుందురు. వారు ఉగ్రదర్శనులు, ఉగ్రకర్ములు, మిక్కిలి పాపాత్ములు. వారు సముద్ర జలములను త్రాగుచుందురు. వారి సంస్పర్శను సముద్రుడు సహింపలేకుండెను. సముద్రునికోరికమేరకు శ్రీరాముడు తనబాణమును వారిపై ప్రయోగించి, ఆ పాపాత్ములను హతమార్చెను. పిమ్మట శ్రీరాముని అనుగ్రహమువలన ఆ ప్రదేశమంతయును పుష్ప ఫలభరితమై 'మరుకాంతారము' అను పేర ప్రసిద్ధి వహించెను. శ్రీరామునకు పాదాభివందన మొనర్చి, సముద్రుడు వెళ్లి పోయెను. (చౌ॥ 1-4)

---

1) ఉత్తరేణావకాశోఽస్తి కశ్చిత్ పుణ్యతమోమమ ।
'ద్రుమకుల్య' ఇతిఖ్యాతో లోకే ఖ్యాతో యథా భవాన్॥
ఉగ్రదర్శన కర్మాణో బహవస్తత్ర దస్యవః।
ఆభీర ప్రముఖాః పాపాః పిబన్తి సలిలం మమ॥
తైస్తు సంస్పర్శనం పాపైః, న సహే పాపకర్మభిః।
అమోఘః క్రియతాం రామ తత్ర తేషు శరోత్తమః॥
శ్రీమద్రామాయణము యుద్ధ- సర్గ 22
శ్లోక - 31,32,33 ॥

ఛం-నిజ భవన గవనేఉ సింధు శ్రీరఘుపతిహి యహ మత భాయఊ ।
యహ చరిత కలి మలహర జథామతి దాస తులసీ గాయఊ ॥
సుఖ భవన సంసయ సమన దవన బిషాద రఘుపతి గున గనా ॥
తజి సకల ఆస భరోస గావహి సునహి సంతత సఠ మనా ॥

సముద్రుడు తన భవనమునకు వెళ్లెను. శ్రీరఘునాథునకు ఆతని సూచన నచ్చెను. కలియుగ పాపములను దూరమొనర్చు ఈ కథను తులసీదాసు తన బుద్ధిననుసరించి, గానము జేసెను. శ్రీ రఘునాథుని గుణగణములు సుఖధామములు. అవి సందేహములను తొలగించును. విషాదములను రూపుమాపును. ఓ మూఢమనసా! నీవు సాంసారికములైన ఆశలను, విశ్వాసములను వీడి, నిరంతరము భగవంతుని గుణములశ్రవణకీర్తనములయందే నిమగ్నమగుము. (ఛం)

దో- సకల సుమంగల దాయక, రఘునాయక గున గాన ।
సాదర సునహిఀ తె తరహిఀ భవ, సింధు బినా జలజాన ॥ 60 ॥

శ్రీ రఘునాథుని గుణగానమే సర్వశుభప్రదాయకము. ఆదరానురాగములతో చేయబడు దీని శ్రవణమే అగాథభవసాగరమును దాటించు నౌక. (దో॥ 60)

మాసపారాయణము-ఇరువది నాల్గవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే

పంచమ సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి సుందరకాండము
అను పంచమ సోపానము సమాప్తము

(సుందరకాండము సమాప్తము)

శ్రీ గణేశాయ నమః

శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

షష్ఠ సోపానము

లంకా కాండము

భగవత్ప్రార్థన

శ్లో॥ రామం కామారిసేవ్యం భవభయహరణం కాలమత్తేభసింహం
యోగీంద్రం జ్ఞానగమ్యం గుణనిధిమజితం నిర్గుణం నిర్వికారమ్ ।
మాయాతీతం సురేశం ఖలవధనిరతం బ్రహ్మవృందైకదేవం
వందే కందావదాతం సరసిజనయనం దేవముర్వీశరూపమ్ ॥ 1 ॥

పృథ్వీపతి (రాజశిరోమణి)గా అవతరించిన శ్రీరామచంద్రునకు వందనమాచరించెదను. అతడు కామారియైన శివునకు ఆరాధ్యదైవము. భవభయములను దూరమొనర్చువాడు, కాలమనుమత్తేభముపాలిటిసింహము, యోగీశ్వరుడు, జ్ఞానైకగమ్యుడు, సర్వసద్గుణనిధి, అజేయుడు, నిర్గుణుడు, షడ్వికారరహితుడు, మాయాతీతుడు, దుష్టసంహారనిరతుడు, బ్రాహ్మణ బృందములకు ముఖ్యదైవము, మేఘశ్యామసుందరుడు, కమలాక్షుడు, అంతే గాదు, అతడు దేవాది దేవుడు. (1)

శ్లో॥ శంఖేంద్వాభమతీవసుందరతనుం శార్దూలచర్మాంబరం
కాలవ్యాలకరాలభూషణధరం గంగాశశాంకప్రియమ్ ।
కాశీశం కలికల్మషౌఘశమనం కల్యాణకల్పద్రుమం
నౌమీడ్యం గిరిజాపతిం గుణనిధిం కందర్పహం శంకరమ్ ॥ 2 ॥

పార్వతీ పతియైన శంకరునకు నమస్కరించుచున్నాను. అతడు శంఖ, చంద్రులవలె ధవళ వర్ణ శోభితుడు, అత్యంతతనుసౌందర్యశోభలతో విలసిల్లువాడు, వ్యాఘ్రచర్మాంబరధరుడు, భయంకరకాలసర్పములను

భూషణములుగా ధరించువాడు, గంగాధరుడు, శశాంక శేఖరుడు, కాశీనాథుడు, కలియుగపాపసమూహములను నాశమొనర్చు వాడు, పరమసుఖములను ప్రసాదించు కల్పవృక్షము, మన్మథుని భస్మమొనర్చిన వాడు, వేయేల అతడుసకలకల్యాణగుణ నిధానము, జగత్ప్రభువు. (2)

శ్లో॥ యో దదాతి సతాం శంభుః కైవల్యమపి దుర్లభమ్ ।
ఖలానాం దండకృద్యో ఽసౌ శంకరః శం తనోతు మే ॥ 3 ॥

అత్యంత దుర్లభమైన కైవల్యమునుగూడ సజ్జనులకు ప్రసాదించువాడును, దుష్టులను శిక్షించువాడును ఐన శంకరుడు నాకు సమస్తశుభములను అనుగ్రహించు గాక- (3)

(తులసీదాసు నుడువుచున్నాడు)

దో- లవ నిమేష పరమాను జుగ, బరష కలప సర చండ ।
భజసి న మన తెహి రామ కో, కాలు జాసు కోదండ ॥

ఓ మనసా! కాలమును ధనుస్సుగా, క్షణములు, నిముసములు, పరమాణువులు, సంవత్సరములు, యుగములు, కల్పములు తనప్రచండ బాణములుగా గల్గిన శ్రీరామచంద్రుని నీవేల భజింపవు? (దోహ)

వారధి నిర్మాణము

సో- సింధు బచన సుని రామ, సచివ బోలి ప్రభు అస కహేఉ ।
అబ బిలంబు కెహి కామ, కరహు సేతు ఉతరై కటకు ॥
సునహు భానుకుల కేతు, జామవంత కర జోరి కహా ।
నాథ నామ తవ సేతు, నర చఢి భవ సాగర తరహిఁ ॥

సముద్రునిసూచనను ఆదరించి, శ్రీరామచంద్రుడు తన ఆంతరంగికులతో ఇట్లనెను. "ఇప్పుడింక ఆలస్యమేల? వెంటనే వారధిని నిర్మింపుడు. వానరులందఱును సముద్రమును దాటెదరు. "జాంబవంతుడు చేతులు జోడించి, సవినయముగా ఇట్లు నుడివెను. "ఓ సూర్య వంశ భూషణమా! శ్రీరామా! ప్రభూ! మనుష్యుడు భవసాగరమును దాటుటకు మీనామమే ఒక సేతువు. (సోరఠ)

చౌ- యహ లఘు జలధి తరత కతి బారా। అస సుని పుని కహ పవనకుమారా ॥
ప్రభు ప్రతాప బడవానల భారీ । సోషేఉ ప్రథమ పయోనిధి బారీ ॥ 1 ॥
తవ రిపు నారి రుదన జల ధారా । భరేఉ బహోరి భయఉ తెహిఁ ఖారా ॥
సుని అతి ఉకుతి పవనసుత కేరీ । హరషే కపి రఘుపతి తన హేరీ ॥ 2 ॥
జామవంత బోలే దోఉ భాఈ । నల నీలహి సబ కథా సునాఈ ॥
రామ ప్రతాప సుమిరి మన మాహీఁ । కరహు సేతు ప్రయాస కఛు నాహీఁ ॥ 3 ॥

బోలి లిఏ కపి నికర బహోరీ । సకల సునహు బినతీ కఛు మోరీ ॥
రామ చరన పంకజ ఉర ధరహూ । కౌతుక ఏక భాలు కపి కరహూ ॥ 4 ॥
ధావహు మర్కట బికట బరూథా। ఆనహు బిటప గిరిన్హ కే జూథా ॥
సుని కపి భాలు చలే కరి హూహా । జయ రఘుబీర ప్రతాప సమూహా ॥ 5 ॥

అట్టి తటి ఈ చిన్న సముద్రము మీకొక లెక్కా" ఈ మాటలను విని, పవనసుతుడు ఇట్లు పలికెను- "ప్రభుపరాక్రమము బడబానలతుల్యము. అదిమొదట సముద్రుని శుష్కింపజేసినది. కానీ మీ శత్రువనితల దుఃఖాశ్రుజలములచే ఆ సముద్రము మఱల నిండినది. అందువలన ఆ జలములు క్షారములైనవి." హనుమంతునియుక్తియుక్తములైన పలుకులు విని. వానరులు శ్రీరాముని వైపు చూచి, ఆనందముతో పొంగిపోయిరి. జాంబవంతుడు నలుడు, నీలుడు అను సోదరులను బిలిచి, వారికి జరిగిన వృత్తాంతమును దెలిపి, ఇట్లు పలికెను. "మనస్సులో శ్రీరాముని మహిమను స్మరించుచు సేతువును నిర్మింపుడు. ప్రభుమహత్త్వమువలన మీకేమియు శ్రమ కలుగదు" పిదప వానరసైన్యమును బిలిచి, అతడు ఇట్లనెను. "మీ అందఱికిని నాదొక విన్నపము. మీ హృదయములలో శ్రీరామునిచరణకమలములను నిలుపుకొనుడు. భల్లూకములు, వానరులు శ్రమలేని ఈ క్రీడలో నిమగ్నులగుదురు గాక. ఓ వీరవానరయోధులారా! మీరు వెళ్లి, వృక్షములను, పర్వతములను పెకలించి తీసికొనిరండు." ఈ మాటలను విని, వానరులు, భల్లూకయోధులు, 'హుంకరించుచు' శ్రీరఘునాథునిప్రతాపమునకు 'జేజేలు' పలుకుచు వెళ్లిరి. (చౌపాఈ॥ 1-5)

దో- అతి ఉతంగ గిరి పాదప, లీలహిఁ లేహిఁ ఉఠాఇ ।
ఆని దేహిఁ నల నీలహి, రచహిఁ తె సేతు బనాఇ ॥ 1 ॥

వారు అత్యంతమహోన్నతపర్వతములను, వృక్షములను అవలీలగా మోసికొనివచ్చి, నలునకును, నీలునకును అప్పగించుచుండిరి. వెంటనే వారు అద్భుతముగా మిక్కిలి దృఢముగా చక్కనిసేతువును. నిర్మింపసాగిరి. (దో॥ 1)

చౌ- సైల బిసాల ఆని కపి దేహీఁ । కందుక ఇవ నల నీల తె లేహీఁ ॥
దేఖి సేతు అతి సుందర రచనా । బిహసి కృపానిధి బోలే బచనా ॥ 1 ॥
పరమ రమ్య ఉత్తమ యహ ధరనీ । మహిమా అమిత జాఇ నహిఁ బరనీ ॥
కరిహఉఁ ఇహాఁ సంభు థాపనా । మోరే హృదయఁ పరమ కలపనా ॥ 2 ॥
సుని కపీస బహు దూత పఠాఏ । మునిబర సకల బోలి లై ఆఏ ॥
లింగ థాపి బిధివత కరి పూజా । సివ సమాన ప్రియ మోహి న దూజా ॥ 3 ॥
సివ ద్రోహీ మమ భగత కహావా । సో నర సపనెహుఁ మోహి న పావా ॥
సంకర బిముఖ భగతి చహ మోరీ । సో నారకీ మూఢ మతి థోరీ ॥ 4 ॥

వానరులు గొప్పగొప్ప పర్వతములను తెచ్చి ఇచ్చుచుండిరి. నలుడు, నీలుడు వాటిని బంతులవలె అందుకొనుచుండిరి. లోకోత్తరమైన ఆ సేతునిర్మాణవైశిష్ట్యమును గాంచి, శ్రీరాముడు హర్షోల్లసితుడై పల్కెను. ఇక్కడి భూమి మిక్కిలి రమ్యమైనది, శ్రేష్ఠమైనది. దీనిఅపారమైన మహిమ వర్ణనాతీతము. నేనిచట పరమశివుని (శివలింగమును)

ప్రతిష్ఠించెదను. ఇది నా సంకల్పము. “శ్రీరామచంద్ర ప్రభువచనములను విని, వానరరాజు సుగ్రీవుడు దూతలను బంపగా వారు మునీశ్వరులను పిలుచుకొని వచ్చిరి. శ్రీరాముడు శివలింగమును ప్రతిష్ఠించి, యథావిధిగా పూజించి, పలికెను. “శివునివలె ప్రియమైనవారు నాకెవ్వరును లేరు. శివునకు ద్రోహము తలపెట్టి, నాకు భక్తుడనని పలికెడు వాడు స్వప్నములోగూడ నన్ను పొందజాలడు. శంకరునకు విముఖుడై నా యెడ భక్తిని ప్రకటించువాడు మూర్ఖుడు, అల్పబుద్ధి. వానికి నరకము తప్పదు. (చౌ॥ 1-4)

దో- సంకరప్రియ మమ ద్రోహీ, సివ ద్రోహీ మమ దాస ।
తే నర కరహిఁ కలప భరి, ఘోర నరక మహుఁ బాస ॥ 2 ॥

శంకరుని ప్రేమించి, నా యందు వైరము పూనువారును, శంకరునికి వైరులై నాకు దాసులగు వారును కల్పాంతమువఱకు రౌరవాది నరకయాతనలను అనుభవింతురు.[(1)] (దో॥ 2)

చౌ- జే రామేస్వర దరసను కరిహహిఁ । తే తను తజి మమ లోక సిధరిహహిఁ ॥
జో గంగాజలు ఆని చఢాఇహి । సో సాజుజ్య ముక్తి నర పాఇహి ॥ 1 ॥
హోఇ అకామ జో ఛల తజి సేఇహి । భగతి మోరి తెహి సంకర దేఇహి ॥
మమ కృత సేతు జో దరసను కరిహీ । సో బిను శ్రమ భవసాగర తరిహీ ॥ 2 ॥
రామ బచన సబ కే జియ భాఏ । మునిబర నిజ నిజ ఆశ్రమ ఆఏ ॥
గిరిజా రఘుపతి కై యహ రీతీ । సంతత కరహిఁ ప్రనత పర ప్రీతీ ॥ 3 ॥
బాంధా సేతు నీల నల నాగర । రామ కృపాఁ జసు భయఉ ఉజాగర ॥
బూడహిఁ ఆనహి బోరహిఁ జేఈ । భఏ ఉపల బోహిత సమ తేఈ ॥ 4 ॥
మహిమా యహ న జలధి కఇ బరనీ । పాహన గున న కపిన్హ కఇ కరనీ ॥ 5 ॥

రామేశ్వరమును దర్శించినవారు శరీరత్యాగమును చేసినపిమ్మట నాలోకమును (వైకుంఠమును) చేరెదరు. గంగా జలములతో శివునకు అభిషేకము చేసిన వారికి సాయుజ్యముక్తి లభించును. నిష్కాముడై కపటమును త్యజించి, శ్రీ రామేశ్వరుని సేవించినవానికి శంకరుడు నా భక్తిని ప్రసాదించును. నేను నిర్మించిన ఈ సేతువును దర్శించువాడు ఎట్టి ప్రయాసయు లేకుండగనే సంసారసాగరమును దాటును. “శ్రీరాముని వచనములను విని, అందఱి మనస్సులును ఆనందపరవశములాయెను. మునీశ్వరులు తమతమఆశ్రమములకు వెళ్లిరి. (శివుడు పల్కుచున్నాడు) గిరిజా! శరణాగతుని సర్వదా ప్రేమించుటయే శ్రీ రఘునాథునిస్వభావము. నేర్పరులైన నలుడు, నీలుడు సేతువును నిర్మించిరి. శ్రీరామునికృపచే వారియశస్సు సర్వత్ర వ్యాపించెను. తాము మునుగుటయేగాక ఇతరులనుగూడ ముంచివేయు మహాశిలలు సముద్రములో ఓడలవలె తేలిపోవుచుండెను. ఇది సముద్రునిమహిమయు గాదు, ఱాళ్ల గుణమూగాదు, వానరులకౌశలమూగాదు. అది అంతయు రామప్రభావవిశేషము. (కర్తుమ్, అకర్తుమ్, అన్యథాకర్తుం సమర్థ: = శ్రీరామ:) (1-5)

1. ‘రామేశ్వరః’ అనుసమాసమునకు పండిత వివరణము-
రామస్య ఈశ్వరః = రామేశ్వరః = శంకరుడు రామునకు దైవము.
రామః ఈశ్వరః యస్యసః = రామేశ్వరః = రాముడు శంకరునకు దైవము.

దో- శ్రీ రఘుబీర ప్రతాప తే, సింధు తరే పాషాన ।
తే మతిమంద జె రామ తజి, భజహిఀ జాఇ ప్రభు ఆన ॥ 3 ॥

శ్రీ రఘువీరునిమహిమచే జాళ్లుగూడ సముద్రముపై తేలియాడెను. అట్టి శ్రీరాముని వీడి, ఇతర ప్రభువులను గొల్చెడి వారు మంద బుద్ధులు (దో॥ 3)

చౌ- బాఁధి సేతు అతి సుదృఢ బనావా । దేఖి కృపానిధి కే మన భావా ॥
చలీ సేన కఛు బరని న జాఈ । గర్జహిఀ మర్కట భట సముదాఈ ॥ 1 ॥
సేతుబంధ ఢిగ చఢి రఘురాఈ । చితవ కృపాల సింధు బహుతాఈ ॥
దేఖన కహుఀ ప్రభు కరునా కందా । ప్రగట భఏ సబ జలచర బృందా ॥ 2 ॥
మకర నక్ర నానా ఝుష బ్యాలా । సత జోజన తన పరమ బిసాలా ॥
అఇసెఉ ఏక తిన్హహి జే ఖాహీఀ । ఏకన్హ కేఀ డర తేపి డెరాహీఀ ॥ 3 ॥
ప్రభుహి బిలోకహిఀ టరహిఀ న టారే । మన హరషిత సబ భఏ సుఖారే ॥
తిన్హ కీ ఓట న దేఖిఅ బారీ । మగన భఏ హరి రూప నిహారీ ॥ 4 ॥
చలా కటకు ప్రభు ఆయసు పాఈ । కో కహి సక కపి దల బిపులాఈ ॥ 5 ॥

నలుడు, నీలుడు సేతువును నిర్మించి, దానిని అత్యంతదృఢముగా జేసిరి. కరుణానిధియైన శ్రీరాముడు దానిని జూచి, మిక్కిలి సంతసించెను. వానరసేనలు ముందునకు నడచుచున్న తీరు వర్ణనాతీతము. వానర వీరులు గర్జించుచుండిరి. కృపాళువైన శ్రీరాముడు సేతువునెక్కి ఆ అపార జలనిధివిస్తృతిని తిలకించెను. ఆ దయామయుని దర్శించుటకై జలచరములన్నియును గుంపులు గుంపులుగా ఎగురుచు పైకి చేరుచుండెను. వానిలో నానావిధములైన మొసళ్లు, నక్రములు, చేపలు, సర్పములు గలవు. వాటి శరీరములు నూరు యోజనములప్రమాణము గలిగియుండెను. వాటిని మ్రింగగలిగిన జలజంతువులును గలవు. ఇవియు ఇతరజలచరములకు భయపడుచుండెను. ఇప్పుడు అవి పరస్పరవైరములు మాని ప్రభువును దర్శించుచుండెను. వానిని మళ్లించినను మఱలిపోకుండెను. అన్నియును సుఖానందడోలికలలో తేలియాడుచుండెను. అవి సర్వత్ర ఒక దానినొకటి ఒరసికొనియుండుటచే నీరు కనబడకుండెను. ప్రభువును దర్శించిన వాటి ఆనందమునకు అవధులు లేకుండెను. ప్రభునాజ్ఞచే వానరసైన్యము ముందునకు నడువ సాగెను. ఆ వానరసైన్యవైపుల్యము వర్ణింప నలవి కానిది. (చౌ॥ 1-5)

దో- సేతుబంధ భఇ భీర అతి, కపి నభ పంథ ఉడాహిఀ ।
అపర జలచరన్హి ఊపర, చఢి చఢి పారహి జాహిఀ ॥ 4 ॥

చూచుచుండగనే సేతువు వానరసైన్యముతో నిండిపోయెను. కొందఱు ఆకాశములో ఎగురుచు పోవుచుండిరి. మఱి కొందఱు. జలజంతువులపై గంతులువేయుచు పోవుచుండిరి. (దో॥ 4)

చౌ- అస కౌతుక బిలోకి ద్వౌ భాఈ । బిహఁసి చలే కృపాల రఘురాఈ ॥
సేన సహిత ఉతరే రఘుబీరా । కహి న జాఇ కపి జూథప భీరా ॥ 1 ॥

సింధు పార ప్రభు డేరా కీన్హా । సకల కపిన్హ కహుఁ ఆయసు దీన్హా ॥
ఖాహు జాఇ ఫల మూల సుహాఏ । సునత భాలు కపి జహఁ తహఁ ధాఏ ॥ 2 ॥
సబ తరు ఫరే రామ హిత లాగీ । రితు అరు కురితు కాల గతి త్యాగీ ॥
ఖాహిఁ మధుర ఫల బిటప హలావహిఁ । లంకా సన్ముఖ సిఖర చలావహిఁ ॥ 3 ॥
జహఁ కహుఁ ఫిరత నిసాచర పావహిఁ । ఘేరి సకల బహు నాచ నచావహిఁ ॥
దసనన్హి కాటి నాసికా కానా । కహి ప్రభు సుజసు దేహిఁ తబ జానా ॥ 4 ॥
జిన్హ కర నాసా కాన నిపాతా । తిన్హ రావనహి కహీ సబ బాతా ॥
సునత శ్రవన బారిధి బంధానా । దస ముఖ బోలి ఉఠా అకులానా ॥ 5 ॥

శ్రీరాముడును, లక్ష్మణుడును ఈ దృశ్యమును కుతూహలముతో చూచుచు, చిఱునవ్వులను చిందించుచు ముందునకు నడచుచుండిరి. వారు సేనాసహితముగ సముద్రమును దాటిరి. పరివారములన్నియును రామలక్ష్మణులతో ఆవలితీరమున విడిసినదృశ్యము వర్ణింపనెవరితరము? ఆ తీరమున శ్రీరామునకై గుడారము నిర్మింపబడెను. రుచికరములైన ఫలమూలములను భుజింపుడని వానరభల్లూకములకు ప్రభువు ఆజ్ఞను ఇచ్చెను. ఆజ్ఞను వినినంతనే వారు నలుదెసలకు పరుగెత్తిరి. శ్రీరాముని సేవకై వృక్షములన్నియును కాలగతిని, ఋతు ధర్మములను పాటింపక ఫలభరితములయ్యెను. వానరభల్లూకములు మధురఫలములను ఆరగించుచు వృక్షములను కదలించుచుండెను. వారు పర్వతశిఖరములను లంక వైపునకు విసరివేయుచుండిరి. అటు నిటు సంచరించుచు రాక్షసుడెవ్వడైనను కనబడినచో వాని చుట్టును మూగి వానితో నాట్యము చేయించుచుండిరి. వానిముక్కును, చెవులను కొఱికి, ప్రభు కీర్తిని చెప్పి, వానితో చెప్పించి, విడిచి పెట్టుచుండిరి. ముక్కు చెవులను కోల్పోయిన రాక్షసులు రావణునియొద్దకు వెళ్ళి, విషయములను వివరించిరి. సముద్రముపై సేతువును నిర్మించినారనుసమాచారమును వినగానే దశాననుడు మిక్కిలి భయపడుచు, అతివిస్మయముతో ఒక్కసారిగా పదినోళ్లతో బిగ్గరగా అఱచెను. (చౌ॥ 1-5)

దో- బాంధ్యో బననిధి నీరనిధి, జలధి సింధు బారీస ।
సత్య తోయనిధి కంపతి, ఉదధి పయోధి నదీస ॥ 5 ॥

ఏమీ! నిజముగా వననిధి, నీరనిధి, జలధి, సింధు, వారీశ, తోయనిధి, కంపతి, ఉదధి, పయోధి, నదీశులపై సేతునిర్మాణము జరిగెనా? (పదిముఖములచే సముద్రుని యొక్క పది పేర్లను పలికెను) అనగా వాస్తవముగానే సముద్రముపై వారధి కట్టినారా? - అని మిక్కిలి విస్మయముతో అడిగెను. (దో॥ 5)

రావణునకు మందోదరి విన్నపము

చౌ- నిజ బికలతా బిచారి బహోరీ । బిహఁసి గయఉ గృహ కరి భయ భోరీ ॥
మందోదరీఁ సున్యో ప్రభు ఆయో । కౌతుకహీఁ పాథోధి బఁధాయో ॥ 1 ॥
కర గహి పతిహి భవన నిజ ఆనీ । బోలీ పరమ మనోహర బానీ ॥
చరన నాఇ సిరు అంచలు రోపా । సునహు బచన పియ పరిహరి కోపా ॥ 2 ॥

నాథ బయరు కీజే తాహీ సోఁ। బుధి బల సకిఅ జీతి జాహీ సోఁ॥
తుమ్హహి రఘుపతిహి అంతర కైసా। ఖలు ఖద్యోత దినకరహి జైసా॥ 3 ॥
అతిబల మధు కైటభ జెహిఁ మారే। మహాబీర దితిసుత సంఘారే॥
జెహిఁ బలి బాఁధి సహసభుజ మారా। సోఇ అవతరెఉ హరన మహి భారా॥ 4 ॥
తాసు బిరోధ న కీజిఅ నాథా। కాల కరమ జివ జాకేఁ హాథా॥ 5 ॥

పిదప తన వ్యాకులతను గుర్తించి, తెచ్చుకొన్న నవ్వుతో భయమును కప్పిపుచ్చుకొని, అతడు తన భవనమునకు పోయెను. శ్రీరామచంద్ర ప్రభువు అవలీలగా సముద్రమునకు సేతువు గట్టి, లంకకు ఏతెంచిన విషయమును వినిన మండోదరి పతిచేతిని పట్టుకొని, అతనిని తన భవనమునకు తీసికొని పోయెను. ఆమె పతిచరణములకు ప్రణమిల్లి, భర్త మనస్సు కలుగునట్లు తన కొంగుబట్టి దీనముగా ఇట్లు ప్రార్థించెను. "ప్రాణేశ్వరా! కోపమును మాని, నా మాటలను ఆలకింపుడు. నాథా! బుద్ధిబలములస్థాయిని బట్టి, మనము జయింపగలవారితోడనే వైరము పెట్టుకొనవలెను. మీకును, శ్రీ రఘునాథునకును మధ్యగలఅంతరము దీపపుపురుగునకును, సూర్యునకును మధ్యగల అంతరము వంటిది. అత్యంతబలశాలురైన మధుకైటభులనెడి రాక్షసులను సంహరించినవాడతడు. వరాహ నరసింహ రూపములలో దితిసుతులైన హిరణ్యాక్ష, హిరణ్య కశిపులను పరిమార్చినవాడు, వామనుడై బలిచక్రవర్తిని బంధించినవాడు, పరశురాముడై సహస్ర బాహువును హతమార్చినవాడు ఐన శ్రీమహావిష్ణువే భూభారమునుబాపుటకై శ్రీరాముడుగా అవతరించినాడు. కాలము, కర్మలు, జీవులు, అతని అధీనములోనే గలవు. (నీవును జీవుడవే కావున నీకును ఆతడు ప్రభువే) కనుక ఆయనతో విరోధము మానుడు. (చౌ॥ 1-5)

దో- రామహి సౌఁపి జానకీ, నాఇ కమల పద మాథ।
సుత కహుఁ రాజ సమర్పి బన, జాఇ భజిఅ రఘునాథ॥ 6 ॥

శ్రీరామునిచరణకమలములపై తలయుంచి నమస్కరించి, జానకీదేవిని అతనికి సమర్పింపుడు. కుమారునకు రాజ్యమును అప్పగించి, వనములకు వెళ్ళి, శ్రీ రఘునాథుని సేవింపుడు. (దో॥ 6)

చౌ- నాథ దీనదయాల రఘురాఈ। బాఘుఉ సనముఖ గఏఁ న ఖాఈ॥
చాహిఅ కరన సో సబ కరి బీతే। తుమ్హ సుర అసుర చరాచర జీతే॥ 1 ॥
సంత కహహిఁ అసి నీతి దసానన। చౌథేఁపన జాఇహి నృప కానన॥
తాసు భజను కీజిఅ తహఁ భర్తా। జో కర్తా పాలక సంహర్తా॥ 2 ॥
సోఇ రఘుబీర ప్రనత అనురాగీ। భజహు నాథ మమతా సబ త్యాగీ॥
మునిబర జతను కరహిఁ జెహి లాగీ। భూప రాజు తజి హోహిఁ బిరాగీ॥ 3 ॥
సోఇ కోసలాధీస రఘురాయా। ఆయఉ కరన తోహి పర దాయా॥
జౌఁ పియ మానహు మోర సిఖావన। సుజసు హోఇ తిహుఁ పుర అతి పావన॥ 4 ॥

నాథా! శ్రీ రఘునాథుడు దీనదయాళువు. (అతడు తప్పక మిమ్ము క్షమించును) క్రూరమైన పులిగూడ శరణుజొచ్చిన వానిని (జంతువును) చంపదు. మీరు చేయవలసిన సమస్త కార్యములను చేసితిరి. దేవతలను, రాక్షసులనే గాక చరాచరప్రపంచమునంతటిని జయించినారు. దశాననా! రాజులు తమనాల్గవ దశ (వార్ధక్యము)లో రాజ్యమును వదలి, అడవులకు పోవలెనని సజ్జనులు తెల్పిన నీతివచనము. స్వామీ! మీరును వనములకు వెళ్ళి, సృష్టి స్థితి

లయకారకుడైన పరమాత్మను భజింపుడు. నాథా! మీరు మమకారములను త్యజించి, శరణాగతవత్సలుడైన శ్రీరఘువీరుని ఆరాధింపుడు. అతనికొఱకే మునీశ్వరులు తపస్సులను ఆచరింతురు, రాజులు రాజ్యములను త్యజించి, విరాగులయ్యెదరు. అట్టి కోసలాధిపతి శ్రీరాముడు మీపై దయచూపుటకై విచ్చేసి యున్నాడు. ప్రియతమా! మీరు నా మాటలను పాటించినచో పవిత్రమైన మీ ఉజ్జ్వలకీర్తి, ముల్లోకములయందును వ్యాపించును. (చౌ॥ 1-4)

దో- అస కహి నయన నీర భరి, గహి పద కంపిత గాత ।
నాథ భజహు రఘునాథహి, అచల హోఇ అహివాత ॥ 7 ॥

ఈ విధముగా పలికి, పతివ్రతయైన మండోదరి కన్నీరు పెట్టినదై, కంపితశరీరయై పతిపాదములను పట్టుకొని, మఱలనిట్లనెను. "నాథా! శ్రీ రఘునాథుని భజింపుడు, పూజింపుడు. దాని వలన నా మాంగల్యము భద్రముగా నిల్చును." (దో॥ 7)

చౌ- తబ రావన మయసుతా ఉఠాఈ । కహై లాగ ఖల నిజ ప్రభుతాఈ ॥
సును తైం ప్రియా బృథా భయ మానా । జగ జోధా కో మోహి సమానా ॥ 1 ॥
బరున కుబేర పవన జమ కాలా । భుజ బల జితేఉఁ సకల దిగపాలా ॥
దేవ దనుజ నర సబ బస మోరేం । కవన హేతు ఉపజా భయ తోరేం ॥ 2 ॥
నానా బిధి తెహి కహేసి బుఝాఈ । సభాఁ బహోరి బైఠ సో జాఈ ॥
మందోదరీం హృదయఁ అస జానా । కాల బస్య ఉపజా అభిమానా ॥ 3 ॥
సభాఁ ఆఇ మంత్రిన్హ తెహిఁ బూఝా । కరబ కవన బిధి రిపు సైం జూఝా ॥
కహహిం సచివ సును నిసిచర నాహా । బార బార ప్రభు పూఛహు కాహా ॥ 4 ॥
కహహు కవన భయ కరిఅ బిచారా । నర కపి భాలు అహార హమారా ॥ 5 ॥

రావణుడు మండోదరిని లేవనెత్తి కూర్చుండ జేసెను. ఆ దుష్టుడు తనవైభవమును గూర్చి వర్ణింపసాగెను. "ఓ ప్రియా! వినుము. నీవు అనవసరముగా భయపడుచున్నావు. ఈ జగత్తులో నాకు సరితూగగల యోధుడెవడు? యమ వరుణ వాయు కుబేరాది దిక్పాలురనే గాక మృత్యువును గూడ జయించితిని. దేవతలు, రాక్షసులు, మనుష్యులు, అందఱును నాకులోబడియున్నవారే. మఱి నీ భయమునకు కారణమేమి?" ఇట్లు రావణుడనేక విధములుగా ఆమెకు నచ్చజెప్పి, మఱల తనసభకు వెళ్లెను. మృత్యువు ఆసన్నమగుటచేతనే ఇతడింతగా గర్వపడుచున్నాడని మండోదరి భావించెను. రావణుడు సభలో మంత్రులతో ఇట్లనెను. "శత్రువుతో తలపడు ఉపాయమేమి?" మంత్రులు ప్రత్యుత్తరమిచ్చిరి. "రాక్షసరాజా! మాటి మాటికిని మమ్ము ఏల ప్రశ్నించెదరు? మీరింతగా భయపడుటకుగల కారణమేమి? మానవులు, వానరులు, భల్లూకములు మనకు ఆహారమే గదా!' (చౌ॥ 1-5)

దో- సబ కే బచన శ్రవన సుని, కహ ప్రహస్త కర జోరి ।
నీతి బిరోధ న కరిఅ ప్రభు, మంత్రిన్హ మతి అతి థోరి ॥ 8 ॥

వారు చెప్పినదంతయును విని, రావణునికుమారుడైన ప్రహస్తుడు అంజలి ఘటించి యిట్లు పలికెను. "ప్రభూ! నీతికి విరుద్ధమైన ఏ పనినీ చేయవలదు. మంత్రులందఱును అల్పబుద్ధులు (వారు సరియైన సూచనలను ఇచ్చుట లేదు.) (దో॥ 8)

చౌ- కహహిం సచివ సఠ ఠకురసొహాతీ । నాథ న పూర ఆవ ఎహి భాంతీ ॥
బారిధి నాఘి ఏక కపి ఆవా । తాసు చరిత మన మహుం సబు గావా ॥ 1 ॥
ఛుధా న రహీ తుమ్హహి తబ కాహూ । జారత నగరు కస న ధరి ఖాహూ ॥
సునత నీక ఆగేం దుఖ పావా । సచివన అస మత ప్రభుహి సునావా ॥ 2 ॥
జెహిం బారీస బంధాయఉ హేలా । ఉతరెఉ సేన సమేత సుబేలా ॥
సో భను మనుజ ఖాబ హమ భాఈ । బచన కహహిం సబ గాల ఫులాఈ ॥ 3 ॥
తాత బచన మమ సును అతి ఆదర । జని మన గునహు మోహి కరి కాదర ॥
ప్రియ బానీ జే సునహిం జె కహహీం । ఐసే నర నికాయ జగ అహహీం ॥ 4 ॥
బచన పరమ హిత సునత కఠోరే । సునహిం జె కహహిం తె నర ప్రభు థోరే ॥
ప్రథమ బసీఠ పఠఉ సును నీతీ । సీతా దేఇ కరహు పుని ప్రీతీ ॥ 5 ॥

మంత్రులందఱును ముఖస్తుతులు చేయుచున్నారు. ప్రభూ! ఇట్టి మాటలతో ప్రయోజనము ఉండదు. ఒక వానరము సముద్రమును లంఘించి వచ్చెను. దాని అద్భుతకార్యములను అందఱును ఇప్పటికిని మనస్సులలో పొగడుచున్నారు. ఆ వానరుడు సభలో మాట్లాడునప్పుడు మీకు ఎవ్వరికిని ఆకలి కాలేదా? (వానరము మీ ఆహారమే గదా?) నగరమును తగుల బెట్టుచున్నప్పుడు అతనిని పట్టుకొని మీరేల తినలేదు. మీ మంత్రులిచ్చిన సలహాలు వినుటకు బాగుగనే యున్నవి. కాని వాటి ఫలితము మిగుల దుఃఖదాయకము. అవలీలగా సముద్రముపై సేతువును నిర్మించి, సువేల పర్వతముపై తనసేనలతో చేరియున్నవాడు సామాన్య మానవుడా? మీ తృప్తికొఱకై మంత్రులందఱును గొంతులు చించుకొనుచు ఇచ్చకములను పలుకుచున్నారు. తండ్రీ! నా మాటలను సాదరముగా వినుడు. నన్ను పిఱికివానినిగా భావింపవలదు. ప్రపంచములో పెక్కుమంది ఎదుట తీయని మాటలను మాట్లాడుదురు, వినెదరు. కాని ప్రభూ! వినుటకు చేదుగా ఉన్నను పరిణామమున శుభప్రదమైన మాటలను పలికెడివారు, వినెడివారు చాల కొద్ది మంది మాత్రమే ఉందురు. నా సూచనలను ఆలకింపుడు. మొదట మీ దూతను పంపుడు, పిమ్మట సీతాదేవిని అప్పగించి, శ్రీరామునితో స్నేహము చేయుడు. (చౌ॥ 1-5)

దో- నారి పాఇ ఫిరి జాహిం జౌం, తౌ న బఢాఇఅ రారి ।
నాహిం త సన్ముఖ సమర మహి, తాత కరిఅ హఠి మారి ॥ 9 ॥

ఒకవేళ శ్రీరాముడు తనభార్యతోగూడి మఱలి పోయినచో అతనితో కలహమును పెంచవలదు. యుద్ధమే అనివార్యమైనచో ఎదుర్కొని పోరాడుడు. (దో॥ 9)

చౌ- యహ మత జౌం మానహు ప్రభు మోరా । ఉభయ ప్రకార సుజసు జగ తోరా ॥
సుత సన కహ దసకంఠ రిసాఈ । అసి మతి సఠ కెహిం తోహి సిఖాఈ ॥ 1 ॥
అబహీం తే ఉర సంసయ హోఈ । బేనుమూల సుత భయహు ఘమోఈ ॥
సుని పితు గిరా పరుష అతి ఘోరా । చలా భవన కహి బచన కఠోరా ॥ 2 ॥
హిత మత తోహి న లాగత కైసేం । కాల బిబస కహుం భేషజ జైసేం ॥
సంధ్యా సమయ జాని దససీసా । భవన చలెఉ నిరఖత భుజ బీసా ॥ 3 ॥

లంకా సిఖర ఉపర ఆగారా । అతి బిచిత్ర తహఁ హోఇ అఖారా ॥
బైఠ జాఇ తెహిఁ మందిర రావన । లాగే కిన్నర గున గన గావన ॥ 4 ॥
బాజహిఁ తాల పఖాఉజ బీనా । నృత్య కరహిఁ అపఛరా ప్రబీనా ॥ 5 ॥

ప్రభూ! మీరు నా సలహాను మన్నించినచో ప్రపంచమున మీకు రెండు విధములుగా కీర్తి లభించును.'' దశాననుడైన రావణుడు ఈ మాటలను విని, మండిపడుచు "ఓరీ మూర్ఖుడా! నీకు ఈమాటలను ఎవరునూఱి పోసిరి?" అని అఱచెను. "అప్పుడే నీ మనస్సులో భయసందేహములు కలుగుచున్నవా? వెదురు వ్రేళ్ల దగ్గర పుట్టిన పురుగు వలెనున్నావు.'' (ఇది వెదురును గూడ నాశనము చేయును,) తండ్రిగారిపరుషవచనములను విని, ప్రహస్తుడు "చావు దగ్గరపడిన వానికి మందులు రుచింపనట్లు నీకు మంచి మాటలు రుచింపవు.'' అని నిష్ఠురోక్తులను పలుకుచు ఇంటికి వెళ్లెను. సాయంకాలమైనందున దశకంఠుడు తనఇఱువది భుజములను చూచుకొనుచు తన భవనమునకు వెళ్లెను. లంకలో ఎత్తైన ఒక శిఖరముపై అతివిచిత్రమైన భవనమొకటి కలదు. అచట సంగీతనృత్యసభలు జరుగును. రావణుడు ఆ భవనమునకు చేరి, అందు ఆసీనుడయ్యెను. కిన్నరులు ఆతని గుణగణములను కీర్తించుచు గీతములను పాడసాగిరి. వీణలు, మృదంగములు, తాళములు మున్నగు వాద్యముల గోష్ఠి జరిగెను. అప్సరసలు నాట్యములాడిరి. (చౌ॥ 1-5)

దో- సునాసీర సత సరిస సో, సంతత కరఇ బిలాస ।
పరమ ప్రబల రిపు సీస పర, తద్యపి సోచ న త్రాస ॥ 10 ॥

ఈవిధముగా నిత్యము అతడు ఇంద్రవైభవములకు నూఱురెట్లుభోగములను అనుభవించుచుండెను. శ్రీరామునివంటి ప్రబలశత్రువు అతని ముంగిలి చేరియున్నను అతనికి భయమూ లేదు, చింతయును లేదు. (దో॥ 10)

చౌ- ఇహాఁ సుబేల సైల రఘుబీరా । ఉతరే సేన సహిత అతి భీరా ॥
సిఖర ఏక ఉతంగ అతి దేఖీ । పరమ రమ్య సమ సుభ్ర బిసేషీ ॥ 1 ॥
తహఁ తరు కిసలయ సుమన సుహాఏ । లఛిమన రచి నిజ హాథ డసాఏ ॥
తా పర రుచిర మృదుల మృగఛాలా । తెహి ఆసన ఆసీన కృపాలా ॥ 2 ॥
ప్రభు కృత సీస కపీస ఉఛంగా । బామ దహిన దిసి చాప నిషంగా ॥
దుహుఁ కర కమల సుధారత బానా । కహ లంకేస మంత్ర లగి కానా ॥ 3 ॥
బడభాగీ అంగద హనుమానా । చరన కమల చాపత బిధి నానా ॥
ప్రభు పాఛేఁ లఛిమన బీరాసన । కటి నిషంగ కర బాన సరాసన ॥ 4 ॥

ఇక్కడ శ్రీ రఘువీరుడు సువేలపర్వతముపై మహాయోధులుగల సైన్యముతో గూడియుండెను. ఆ పర్వతముపై ఎత్తైనమహోజ్జ్వలశిఖరమునందు పరమసుందరమైన ఒక సమతలభూమిపై లక్ష్మణుడు స్వయముగా వృక్షములలేతఆకులను, మనోహరమైన మృదుకుసుమములను తెచ్చి చక్కగా పఱచెను. వాటిపై కోమలమైన కృష్ణాజినమును ఉంచెను. కృపాళువైన శ్రీరాముడు దానిపై ఆసీనుడయ్యెను. ప్రభువు వానరరాజైన సుగ్రీవునియొడిలో తలనుంచి విశ్రమించెను. ఎడమ వైపున ధనుస్సు, కుడివైపున అమ్ములపొది యుండెను. రెండు చేతులతో బాణములను

సరిచేయుచుండెను. లంకేశుడైన విభీషణుడు ప్రభుచెవికి చేరువగాఉండి రహస్యములను మాట్లాడు చుండెను. మహాభాగ్యశాలురైన అంగదహనుమంతులు ప్రభుచరణములను ఒత్తుచుండిరి. నడుమున తూణీరమును, చేతులతో ధనుర్బాణములను ధరించి, లక్ష్మణుడు వీరాసనమున ప్రభువువెనుకనుండెను. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి కృపా రూప గున, ధామ రాము ఆసీన।
ధన్య తె నర ఏహిఁ ధ్యాన జే, రహత సదా లయలీన ॥ 11(క) ॥
పూరబ దిసా బిలోకి ప్రభు, దేఖా ఉదిత మయంక।
కహత సబహి దేఖహు ససిహి, మృగపతి సరిస అసంక ॥ 11(ఖ) ॥

కృపాసౌందర్యసద్గుణోపేతుడై శ్రీరాముడు ఇట్లు శోభిల్లుచుండెను. ఈ దృశ్యమును మనస్సులో ముద్రించుకొని, ధ్యానించువారు మిగులధన్యులు, తూర్పుదిశయందు ప్రభువు చంద్రోదయమును గాంచి, ఇట్లు నుడివెను. "సింహమువలె ఆ చంద్రుడు ఎంత నిర్భయముగా నున్నాడో చూడుడు. (దో॥ 11. క,ఖ)

చౌ- పూరబ దిసి గిరిగుహా నివాసీ। పరమ ప్రతాప తేజ బల రాసీ ॥
మత్త నాగ తమ కుంభ బిదారీ। ససి కేసరీ గగన బన చారీ ॥ 1 ॥
బిథురే నభ ముకుతాహల తారా। నిసి సుందరీ కేర సింగారా ॥
కహ ప్రభు ససి మహుఁ మేచకతాఈ। కహహు కాహ నిజ నిజ మతి భాఈ ॥ 2 ॥
కహ సుగ్రీవ సునహు రఘురాఈ। ససి మహుఁ ప్రగట భూమి కై ఝాఁఈ ॥
మారెఉ రాహు ససిహి కహ కోఈ। ఉర మహఁ పరీ స్యామతా సోఈ ॥ 3 ॥
కొఉ కహ జబ బిధి రతి ముఖ కీన్హా। సార భాగ ససి కర హరి లీన్హా ॥
ఛిద్ర సో ప్రగట ఇందు ఉర మాహీఁ। తెహి మగ దేఖిఅ నభ పరిఛాహీఁ ॥ 4 ॥
ప్రభు కహ గరల బంధు ససి కేరా। అతి ప్రియ నిజ ఉర దీన్హ బసేరా ॥
బిష సంజుత కర నికర పసారీ। జారత బిరహవంత నర నారీ ॥ 5 ॥

పూర్వ దిశయనుపర్వతగుహయందు నివసించు పరమప్రతాపవంతుడు, తేజోబల సంపన్నుడు ఐన చంద్రుడను సింహము అంధకారమనెడి మదపుటేనుగుమస్తకమును ఛేదించి, ఆకాశమనెడి వనమున నిర్భయముగా సంచరించుచున్నాడు. ఆకాశమున వెదజల్లబడిన తారలనెడి ముత్యములచే రాత్రి యనెడి స్త్రీ అలంకృతయై, మనోహరముగానున్నది. ప్రభువు మఱల పలికెను. "సోదరులారా! చంద్రునిలోని ఆ మచ్చయేమిటో మీ బుద్ధిబలముతో తెల్పుడు." సుగ్రీవుడు పలికెను. "రఘునాథా! వినుడు. చంద్రునియందు భూమినీడ ప్రతిబింబించినది." మఱియొకరు పలికిరి. "రాహువు చంద్రుని గ్రహించునప్పుడు ఆయన హృదయముపై ఆనల్లని మచ్చ ఏర్పడినది." ఇంకను వేఱొకరు ఇట్లు పలికిరి. "బ్రహ్మ దేవుడు మన్మథుని భార్యయైన రతీదేవి ముఖమును తీర్చిదిద్దునపుడు చంద్రునినుండి సారభాగమును దీసెను. దానివలన చంద్రునిలో రంధ్రమేర్పడినది. ఆ రంధ్రమే చంద్రుని హృదయమున కనబడుచున్నది. ఆకాశము యొక్క నీలచ్ఛాయ ఆ రంధ్రము నుండి గోచరించు చున్నది." శ్రీరామచంద్ర ప్రభువు ఇట్లు

పలికెను. "క్షీరాబ్ధిజాతమైన విషము చంద్రునకత్యంత ప్రియ సోదరుడు. కనుక చంద్రుడు విషమును తన హృదయమునందుంచుకొనెను. విషపూరితములైన తనకిరణపుంజములను ప్రసరింపజేసి, విరహమునకు లోనైన స్త్రీ పురుషులను కాల్చివేయుచున్నాడు. (చౌ॥ 1-5)

దో- కహ హనుమంత సునహు ప్రభు, ససి తుమ్హార ప్రియ దాస ।
తవ మూరతి బిధు ఉర బసతి, సోఇ స్యామతా అభాస ॥ 12(క) ॥

హనుమంతుడు అప్పుడు ఇట్లనెను. "ప్రభూ వినుడు చంద్రుడు మీకు ప్రియమైన దాసుడు, మీ సుందరశ్యామలమూర్తి చంద్రుని హృదయములో నివసించుచున్నది. మీ శ్యామసుందరవర్ణమే చంద్రునిలో భాసించుచున్నది. (దో॥ 12. క)

నవాహ్నికపారాయణము, ఏడవ విరామము

దో- పవన తనయ కే బచన సుని, బిహఁసే రాము సుజాన ।
దచ్ఛిన దిసి అవలోకి ప్రభు, బోలే కృపానిధాన ॥ 12(ఖ) ॥

పావని వచనములను విని జ్ఞాననిధానమైన శ్రీరాముడు నవ్వుకొనెను. పిమ్మట దక్షిణ దిశవైపు చూచి, కృపానిధియైన ఆ ప్రభువు విభీషణునితో పలికెను. (దో॥ 12. ఖ)

చౌ- దేఖు బిభీషన దచ్ఛిన ఆసా । ఘన ఘమండ దామినీ బిలాసా ॥
మధుర మధుర గరజఇ ఘన ఘోరా । హోఇ బృష్టి జని ఉపల కఠోరా ॥ 1 ॥
కహత బిభీషన సునహు కృపాలా । హోఇ న తడిత న బారిద మాలా ॥
లంకా సిఖర ఉపర ఆగారా । తహఁ దసకంధర దేఖ అఖారా ॥ 2 ॥
ఛత్ర మేఘడంబర సిర ధారీ । సోఇ జను జలద ఘటా అతి కారీ ॥
మందోదరీ శ్రవన తాటంకా । సోఇ ప్రభు జను దామినీ దమంకా ॥ 3 ॥
బాజహిఁ తాల మృదంగ అనూపా । సోఇ రవ మధుర సునహు సురభూపా ॥
ప్రభు ముసుకాన సముఝి అభిమానా । చాప చఢాఇ బాన సంధానా ॥ 4 ॥

"విభీషణా! దక్షిణదిశయందు మేఘములు దట్టముగా ఒకేచోట ఎట్లలముకొనుచున్నవో చూడుము. మెఱుపులు మిఱుమిట్లు గొలుపుచున్నవి. భయంకరమైన మేఘములు మందస్వరము లీనుచు గర్జించుచున్నవి. బహుశా వడగండ్ల వానకుఱియునేమో!" విభీషణుడు పలికెను. "ఓ కృపాళూ! వినుము. మెఱుపుగాదు, మేఘసముదాయముగాదు. లంకలో శిఖరముపై ఒక భవనము గలదు. దశకంఠుడు అక్కడ నృత్యసంగీతానందములను అనుభవించుచున్నాడు. అతడు తనశిరస్సుపై మేఘసముదాయమునుబోలిన విశాలమైన నల్లని ఛత్రమును ధరించియున్నాడు. అదియే మేఘములగుంపువలె కనబడుచున్నది. మందోదరీదేవియొక్క కర్ణాభరణములు మెఱుపులవలె తళుక్కుమనుచున్నవి. ఓ దేవాధిదేవా! అక్కడి మృదంగతాళధ్వనులే మధురముగా వినబడుచున్నవి. రావణునిఅహంకారమును గుర్తించి, ప్రభువు చిఱునవ్వుతో ధనుస్సును ఎక్కుపెట్టి బాణమును సంధించెను. (చౌ॥ 1-4)

దో- ఛత్ర ముకుట తాటంక తబ, హతే ఏకహిం బాన ।
సబ కేం దేఖత మహి పరే, మరము న కోఉ జాన ॥ 13(క) ॥
అస కౌతుక కరి రామ సర, ప్రబిసేఉ ఆఇ నిషంగ ।
రావన సభా ససంక సబ, దేఖి మహా రసభంగ ॥ 13(ఖ) ॥

ప్రభువు ఒకేబాణముతో రావణునిఛత్రమకుటమును, మండోదరి కర్ణతాటంకములను పడగొట్టెను. అందఱును చూచుచుండగనే అవి భూమిపై పడిపోయెను. అక్కడి వారికెవ్వరికిని అంతుపట్టక పోయెను. ఇట్టి చమత్కారమునొనర్చి, ఆ రామబాణము మఱలివచ్చి తూణీరములో చేరెను. ఇట్టి మహారసభంగదృశ్యమును గాంచి, రావణుని సభలోని వారందఱును భయభ్రాంతులైరి. (దో॥ 13. క,ఖ)

చౌ- కంప న భూమి న మరుత బిసేషా । అస్త్ర సస్త్ర కఛు నయన న దేఖా ॥
సోచహిం సబ నిజ హృదయ మఝారీ । అసగున భయఉ భయంకర భారీ ॥ 1 ॥
దసముఖ దేఖి సభా భయ పాఈ । బిహసి బచన కహ జుగుతి బనాఈ ॥
సిరఉ గిరే సంతత సుభ జాహీ । ముకుట పరే కస అసగున తాహీ ॥ 2 ॥
సయన కరహు నిజ నిజ గృహ జాఈ । గవనే భవన సకల సిర నాఈ ॥
మందోదరీ సోచ ఉర బసేఊ । జబ తే శ్రవనపూర మహి ఖసేఊ ॥ 3 ॥
సజల నయన కహ జుగ కర జోరీ । సునహు ప్రానపతి బినతీ మోరీ ॥
కంత రామ బిరోధ పరిహరహూ । జాని మనుజ జని హఠ మన ధరహూ ॥ 4 ॥

భూకంపమూ లేదు, గాలి వానయూ లేదు. ఏ అస్త్ర శస్త్రములును కానరావు మఱి ఈ ఛత్ర మకుటమూ, కర్ణాభరణములును ఎట్లు నేలపై రాలినవి? అందఱును దీనిని గొప్ప భయంకరాపశకునముగా తలంచిరి. సభలోని వారందఱును భయవిహ్వలురగుటను చూచి, రావణుడు కృత్రిమమైన నవ్వుతో ఇట్లు సమర్థించుకొనెను. "నాతలలు తెగిపడుటయు శుభకరమేయయినప్పుడు మకుటము క్రిందపడుట అపశకునము ఎట్లగును? నిశ్చింతగా నిర్భయులై మీమీగృహములకు వెళ్లి నిద్రింపుడు." అందఱును అతనికి ప్రణమిల్లి, గృహోన్ముఖులైరి. తనతాటంకములు నేలపై పడిపోయినప్పటినుండియు మందోదరికి విచారము అధికమాయెను. కన్నుల నీరు నిండగా చేతులు జోడించి, ఆమె రావణునితో పలికెను. "ఓ ప్రాణనాథా! నా విన్నపమును ఆలకింపుడు. శ్రీరామునితో విరోధమును మానుడు. అతడు మానవమాత్రుడను భావమును మనస్సునుండి తొలగింపుడు. (చౌ॥ 1-4)

దో- బిస్వరూప రఘుబంస మని, కరహు బచన బిస్వాసు ।
లోక కల్పనా బేద కర, అంగ అంగ ప్రతి జాసు ॥ 14 ॥

నా మాటను విశ్వసింపుడు. రఘువంశశిరోమణియైన శ్రీరామచంద్రుడు విశ్వరూపుడు. జగత్తంతయు ఆయనరూపమే. ఆయనప్రత్యంగమునందును చతుర్దశభువనములు కలవని వేదములు తెలుపుచున్నవి. (దో॥ 14)

చౌ- పద పాతాల సీస అజ ధామా । అపర లోక అంగ అంగ బిశ్రామా ॥
భృకుటి బిలాస భయంకర కాలా । నయన దివాకర కచ ఘన మాలా ॥ 1 ॥

జాసు ఘ్రాన అస్వినీకుమారా । నిసి అరు దివస నిమేష అపారా ॥
శ్రవన దిసా దస బేద బఖానీ । మారుత స్వాస నిగమ నిజ బానీ ॥ 2 ॥
అధర లోభ జమ దసన కరాలా । మాయా హాస బాహు దిగపాలా ॥
ఆనన అనల అంబుపతి జీహా । ఉతపతి పాలన ప్రలయ సమీహా ॥ 3 ॥
రోమ రాజి అష్టాదస భారా । అస్థి సైల సరితా నస జారా ॥
ఉదర ఉదధి అధగో జాతనా । జగమయ ప్రభు కా బహు కలపనా ॥ 4 ॥

విశ్వరూపుడైన శ్రీరామునకు పాతాళము చరణములు. బ్రహ్మలోకము మస్తకము. ఇతరాంగములన్నియును సమస్తలోకములకు నివాసస్థానములు. ఆయన భృకుటిసంచలనమే భయంకరకాలుడు. సూర్యచంద్రులే ఆయన నేత్రములు. కేశరాశియే మేఘసమూహము. అశ్వినీ కుమారులు ఆయన నాసారంధ్రములు. ఆయన యొక్క కనురెప్ప పాటులవలన రాత్రింబవళ్ళు ఏర్పడుచున్నవి. ఆయన చెవులు దశదిశలు అనియు, శ్వాసయే వాయువనియు ఆయనవాణియైన వేదములు నుడువుచున్నవి. లోభమే ఆయన అధరము. భయంకరమైన దంతసమూహమే మృత్యు దేవత. మాయయే అతని నవ్వు. దిక్పాలురు అతనిభుజములు. అగ్ని ముఖము, వరుణుడు నాలుక. సృష్టి స్థితి లయములు అతని నిత్య కృత్యములు. అష్టాదశ విధములైన అసంఖ్యాక వనస్పతులు అతని రోమావళి. పర్వతములే ఆతని ఎముకలు, నదులాతని నరములు. సముద్రమే ఉదరము. క్రింది ఇంద్రియములు నరకము. ఈ విధముగా ప్రభువు జగన్మయుడు. ఇంతకంటె ఎక్కువ కల్పనలతో పనిలేదు. (చౌ॥ 1-4)

దో- అహంకార సివ బుద్ధి అజ, మన ససి చిత్త మహాన ।
మనుజ బాస సచరాచర, రూప రామ భగవాన ॥ 15(క) ॥
అస బిచారి సును ప్రానపతి, ప్రభు సన బయరు బిహాఇ ।
ప్రీతి కరహు రఘుబీర పద, మమ అహివాత న జాఇ ॥ 15(ఖ) ॥

శివుడే అతని అహంకారము. బ్రహ్మ ఆతని బుద్ధి. చంద్రుడు మనస్సు. ఆతని చిత్తము విష్ణువు. చరాచర రూపుడైన భగవంతుడే మనుష్యరూపుడైన శ్రీరాముడుగా అవతరించెను. ప్రాణనాథా! వినుడు. బాగుగా ఆలోచించి, శ్రీరామునితో వైరమును మాని, ఆయనచరణములపై భక్తిని నిలుపుడు. దానివలన నా మాంగల్యము శాశ్వతముగా నిలబడును.'' (దో॥ 15. క,ఖ)

చౌ- బిహఁసా నారి బచన సుని కానా । అహో మోహ మహిమా బలవానా ॥
నారి సుభాఉ సత్య సబ కహహీఁ । అవగున ఆఠ సదా ఉర రహహీఁ ॥ 1 ॥
సాహస అనృత చపలతా మాయా । భయ అబిబేక అసౌచ అదాయా ॥
రిపు కర రూప సకల తైఁ గావా । అతి బిసాల భయ మోహి సునావా ॥ 2 ॥
సో సబ ప్రియా సహజ బస మోరేఁ । సముఝి పరా ప్రసాద అబ తోరేఁ ॥
జానిఉఁ ప్రియా తోరి చతురాఈ । ఏహి బిధి కహహు మోరి ప్రభుతాఈ ॥ 3 ॥

తవ బతకహీ గూఢ మృగలోచని । సముఝత సుఖద సునత భయ మోచని ॥
మందోదరి మన మహుఁ అస ఠయఊ । పియహి కాల బస మతిభ్రమ భయఊ ॥ 4 ॥

తన భార్యవచనములను చెవులారవినిన రావణుడు ఆమెను గేలిచేయుచు బిగ్గరగా నవ్వి, ఇట్లనెను. “ఆహా! మోహప్రభావము ఎంత బలవత్తరమైనది? స్త్రీ హృదయమున ఎనిమిది దోషములుండునని కవులు పేర్కొనిన విషయము సత్యమే గదా! సాహసము, అనృతము, చాపల్యము, మాయ, భయము, అవివేకము, అపవిత్రత, దయారాహిత్యము, అనునవియే ఈ ఎనిమిది దోషములు. నీవు నా బద్ధవిరోధి యొక్క విరాట్ స్వరూపమును కీర్తించి, నన్ను మిక్కిలి భయపెట్ట జూచితివి. కాని ప్రియా! ఇప్పుడు నీ చాతుర్యమును గ్రహించితిని. ఈచరాచరవిశ్వమంతయును నా గుప్పిటనున్నది. బ్రహ్మ శివ వరుణ కుబేరాదులందఱును నావశములోని వారు. నీ దయవలన నాకు ఇప్పుడు అది తేటతెల్లమైనది. ఈ నెపముతో నీవు నావైభవమునే వర్ణించితివి. (విశ్వరూపుడగుశత్రువు నా వశములోనున్నాడు) ఓ మృగలోచనా! నీ మాటలు మిక్కిలి గంభీరములు, భావయుక్తములు. విని అవగాహన చేసికొనిన వారికి భయము తొలగి సుఖము కలుగును”. కాలము సమీపించుటచే పతికి మతిభ్రమించినదని మందోదరి భావించెను. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి కరత బినోద బహు, ప్రాత ప్రగట దసకంధ ।
సహజ అసంక లంకపతి, సభాఁ గయఉ మద అంధ ॥ 16(క) ॥

అజ్ఞానవశమున ఈ విధమైన హాసవిలాసములతో రావణునకు తెల్లవాఱెను. సహజముగా కఠినాత్ముడును, మదాంధుడును ఐన లంకాధిపతి తనసభాభవనమున ప్రవేశించెను. (దో॥ 16. క)

సో- ఫూలఇ ఫరఇ న బేత, జదపి సుధా బరషహిఁ జలద ।
మూరుఖ హృదయఁ న చేత, జౌఁ గుర మిలహిఁ బిరంచి సమ ॥ 16(ఖ) ॥

మేఘములు అమృతజలములను వర్షించినను బెత్తముతీగ పుష్పింపదు, ఫలింపదు. అట్లే బ్రహ్మయే వచ్చి ఉపదేశించినను మూర్ఖుని హృదయమున జ్ఞానము ఉదయింపదు. (సో॥ 16. ఖ)

చౌ- ఇహాఁ ప్రాత జాగే రఘురాఈ । పూఛా మత సబ సచివ బోలాఈ ॥
కహహు బేగి కా కరిఅ ఉపాఈ । జామవంత కహ పద సిరు నాఈ ॥ 1 ॥
సును సర్బగ్య సకల ఉర బాసీ । బుధి బల తేజ ధర్మ గున రాసీ ॥
మంత్ర కహఉఁ నిజ మతి అనుసారా । దూత పఠాఇఅ బాలికుమారా ॥ 2 ॥
నీక మంత్ర సబ కే మన మానా । అంగద సన కహ కృపానిధానా ॥
బాలితనయ బుధి బల గున ధామా । లంకా జాహు తాత మమ కామా ॥ 3 ॥
బహుత బుఝాఇ తుమ్హహి కా కహఊఁ । పరమ చతుర మైఁ జానత అహఊఁ ॥
కాజు హమార తాసు హిత హోఈ । రిపు సన కరెహు బతకహీ సోఈ ॥ 4 ॥

ఇక్కడ సువేలశైలముపై శ్రీ రఘునాథుడు ప్రాతఃకాలమునే మేల్కొని, మంత్రులందఱిని రప్పించి, 'కర్తవ్య మేమో తెలుపుడు'' అని వారిని కోరెను. జాంబవంతుడు శ్రీరామునిచరణములకు మ్రొక్కి, పలికెను. "ఓ సర్వజ్ఞా! ప్రాణుల అంతఃకరణములయందు వసించువాడా! బుద్ధిబలతేజములకును, ధర్మగుణములకును నిధానమైనవాడా! వినుడు. నాకుతోచిన సలహాను ఇచ్చెదను. వాలిపుత్రుడైన అంగదుని 'దూత'గా పంపుడు'' ఈ ప్రతిపాదన అందఱికిని నచ్చెను. కృపాళువైన శ్రీరాముడు అంగదునితో పలికెను. "ఓ వాలి తనయా! బుద్ధిబలగుణనిధానమా! నాయనా! నా కార్యమునకై నీవు లంకకు ఏగుము. నీకు అంతగా ఉపదేశింప పనిలేదు. నీవు మిక్కిలి కార్య శూరుడవని నేను ఎఱుగుదును. మనపని సఫలమగునట్లును, శత్రువునకు హితమగునట్లును మాట్లాడుము. (చౌ॥ 1-4)

అంగద రాయబారము

సో- ప్రభు అగ్యా ధరి సీస, చరన బంది అంగద ఉఠేఉ ।
సోఇ గున సాగర ఈస, రామ కృపా జా పర కరహు ॥ 17(క) ॥
స్వయం సిద్ధ సబ కాజ, నాథ మోహి ఆదరు దియఉ ।
అస బిచారి జుబరాజ, తన పులకిత హరషిత హియఉ ॥ 17(ఖ) ॥

శ్రీరామచంద్ర ప్రభువుఆజ్ఞను శిరసావహించి, ఆయన చరణములకు ప్రణమిల్లి అంగదుడు పలికెను. "ప్రభూ! మీ కృపకునోచుకొనినవారు సద్గుణ నిధులయ్యెదరు. మీ కార్యములన్నియును స్వయం సిద్ధములు. స్వామీ! నన్ను ఈ పనికి నియోగించి, ఆదరించితిరి'' ఇట్లు పలుకుచుండగా అంగదుని హృదయము ఆనందతరంగితమైనది. శరీరము పులకితమైనది. (సో॥ 17. క,ఖ)

చౌ- బంది చరన ఉర ధరి ప్రభుతాఈ । అంగద చలేఉ సబహి సిరు నాఈ ॥
ప్రభు ప్రతాప ఉర సహజ అసంకా । రన బాఁకురా బాలిసుత బంకా ॥ 1 ॥
పుర పైఠత రావన కర బేటా । ఖేలత రహా సో హోఇ గై భేటా ॥
బాతహిఁ బాత కరష బఢి ఆఈ । జుగల అతుల బల పుని తరునాఈ ॥ 2 ॥
తేహిఁ అంగద కహుఁ లాత ఉఠాఈ । గహి పద పటకేఉ భూమి భవాఁఈ ॥
నిసిచర నికర దేఖి భట భారీ । జహఁ తహఁ చలే న సకహిఁ పుకారీ ॥ 3 ॥
ఏక ఏక సన మరము న కహహీఁ । సముఝి తాసు బధ చుప కరి రహహీఁ ॥
భయఉ కోలాహల నగర మఝారీ । ఆవా కపి లంకా జేహిఁ జారీ ॥ 4 ॥
అబ ధౌఁ కహా కరిహి కరతారా । అతి సభీత సబ కరహిఁ బిచారా ॥
బిను పూఛేఁ మగు దేహిఁ దిఖాఈ । జేహి బిలోక సోఇ జాఇ సుఖాఈ ॥ 5 ॥

శ్రీరామచరణములకు వందనమాచరించి, ఆయన వైభవమును హృదయమున నిలుపుకొని, అందఱికిని నమస్కరించి, అంగదుడు బయలుదేఱెను. అతనిహృదయము ప్రభుప్రతాపపూర్ణమై యుండెను. రణధీరుడైన వాలిపుత్రుడు సహజముగా నిర్భయుడు. అతడు లంకానగరమును ప్రవేశింపగనే అక్కడ ఆటలలోనున్న రావణపుత్రుడు

అతనిని కలిసికొనెను. ఆ ఇద్దఱి మధ్య మాటలుపెరిగినవి. ఇద్దఱును మిక్కిలి బలశాలురు, యువకులు. రావణకుమారుడు అంగదుని తన్నుటకై కాలెత్తెను. వెంటనే అంగదుడు వానికాలిని పట్టుకొని, గిరగిర త్రిప్పి నేలకేసి కొట్టి, అక్కడికక్కడే వానిని హతమార్చెను. రాక్షసులగుంపులు గొప్పయోధుడు వచ్చినాడని తలంచి, వారు వెంటనే పాఱిపోయిరి. భయముతో బిగ్గరగా అరవలేకపోయిరి. రావణకుమారునిమరణవార్త తెలిసియు, అందఱును మిన్నకుండిరి. ఒకరితోనొకరు రహస్యముగాగూడ సంభాషించుకొనరైరి. మునుపు లంకను గాల్చిన వానరుడే మఱలవచ్చినాడనువార్త నగరమంతయు ప్రాకెను. ఇకముందు విధాత మనకు ఎట్టి కీడు తలపెట్టునో యని అందఱును భయభ్రాంతులై విచారపడసాగిరి. అడుగకుండగనే వారు అంగదునకు రావణ సభామార్గమును జూపిరి. అంగదుని చూపులుపడినవారు అందఱును భయముతో వణకుచు శుష్కితులైరి. (చౌ॥ 1-5)

దో- గయఉ సభా దరబార తబ, సుమిరి రామ పద కంజ ।
సింహ ఠవని ఇత ఉత చితవ, ధీర బీర బల పుంజ ॥ 18 ॥

పిమ్మట ధీరవీరమహాబలుడైన అంగదుడు శ్రీరామచరణములను స్మరించుచు, సభాభవనద్వారము నొద్దకు చేరి, సింహపు ఠీవితో ఇటు నటు చూడసాగెను. (దో॥ 18)

చౌ- తురత నిసాచర ఏక పఠావా । సమాచార రావనహి జనావా ॥
సునత బిహఁసి బోలా దససీసా । ఆనహు బోలి కహాఁ కర కీసా ॥ 1 ॥
ఆయసు పాఇ దూత బహు ధాఏ । కపికుంజరహి బోలి లై ఆఏ ॥
అంగద దీఖ దసానన బైసేఁ । సహిత ప్రాన కజ్జలగిరి జైసేఁ ॥ 2 ॥
భుజా బిటప సిర సృంగ సమానా । రోమావలీ లతా జను నానా ॥
ముఖ నాసికా నయన అరు కానా । గిరి కందరా ఖోహ అనుమానా ॥ 3 ॥
గయఉ సభాఁ మన నేకు న మురా । బాలితనయ అతిబల బాఁకురా ॥
ఉఠే సభాసద కపి కహుఁ దేఖీ । రావన ఉర భా క్రోధ బిసేషీ ॥ 4 ॥

వెంటనే అతడు ఒక రాక్షసునిద్వారా రావణునకు తనరాకను ఎఱింగించెను. అది వినగానే రావణుడు పరిహసించుచు "తీసికొని రమ్ము, ఎక్కడి వానరమో చూచెదము" అనెను. రావణుని 'అనుజ్ఞ కాగానే పెక్కుమంది రాక్షసులు పరుగు పరుగున వెళ్ళి, కపికుంజరుడైన అంగదుని పిలుచుకొని వచ్చిరి. ప్రాణముగల ఒక కాటుకకొండవలెనున్న నల్లని రావణుని అంగదుడు చూచెను. అతని భుజములు వృక్షములవలెను, తలలు గిరిశిఖరములవలెను ఉండెను. శరీరముపైగల రోమావళి పెక్కుతీగలవలె ఒప్పుచుండెను. నోళ్ళు, ముక్కులు, నేత్రములు, చెవులు పర్వతగుహలవలెను, బిలములవలెను ఉండెను. మహా బలశాలియు, సాటిలేని వీరుడును ఐన వాలిసూనుడు ఏ మాత్రము జంకుగొంకులులేకుండ సభాభవనమున ప్రవేశించెను. అంగదుని గాంచి, సభాసదులందఱును లేచి నిలుచుండిరి. ఇది చూచి, రావణుని హృదయము క్రోధముతో ఉడికి పోయెను. (చౌ॥ 1-4)

దో- జథా మత్త గజ జూథ మహుఁ, పంచానన చలి జాఇ ।
రామ ప్రతాప సుమిరి మన, బైఠ సభాఁ సిరు నాఇ ॥ 19 ॥

మదపుటేనుగులమధ్య సింహమువలె నిర్భయముగా అంగదుడు సభను ప్రవేశించి, శ్రీరాముని ప్రతాపమును స్మరించుచు తలనువంచి కూర్చుండెను. (దో॥ 19)

చౌ- కహ దసకంఠ కవన తైఁ బందర । మైఁ రఘుబీర దూత దసకంధర ॥
మమ జనకహి తోహి రహీ మితాఈ । తవ హిత కారన ఆయఉఁ భాఈ ॥ 1 ॥
ఉత్తమ కుల పులస్తి కర నాతీ । సివ బిరంచి పూజెహు బహు భాఁతీ ॥
బర పాయహు కీన్హెహు సబ కాజా । జీతెహు లోకపాల సబ రాజా ॥ 2 ॥
నృప అభిమాన మోహ బస కింబా । హరి ఆనిహు సీతా జగదంబా ॥
అబ సుభ కహా సునహు తుమ్హ మోరా । సబ అపరాధ ఛమిహి ప్రభు తోరా ॥ 3 ॥
దసన గహహు తృన కంఠ కుఠారీ । పరిజన సహిత సంగ నిజ నారీ ॥
సాదర జనకసుతా కరి ఆగేఁ । ఏహి బిధి చలహు సకల భయ త్యాగేఁ ॥ 4 ॥

దశగ్రీవుడు "ఓరీ! వానరా! నీవెవ్వడవు?" అని ప్రశ్నించెను. అంగదుడు ఇట్లు ప్రత్యుత్తరము నిచ్చెను. "ఓ దశాననా! నేను రఘువీరుని దూతను. నా తండ్రి వాలికిని నీకును మైత్రియుండుటచే నీ మేలుగోరి ఇచటికి వచ్చితిని. నీది ఉత్తమవంశము. నీవు పులస్త్యమునిమనుమడవు. శివుని, బ్రహ్మను పెక్కురీతుల పూజించి యుంటివి. వారినుండి వరములను పొంది, నీ కార్యములనన్నింటిని సఫలమొనర్చుకొనియుంటివి. లోక పాలురను, సమస్తరాజన్యులను జయించితివి. రాజునను గర్వమునను, మోహకారణమునను జగజ్జననియైన సీతాదేవిని అపహరించితివి. నీకు శుభప్రదమైన వచనమును తెలిపెదను వినుము. నా మాట వినినచో శ్రీరామచంద్ర ప్రభువు నీ అపరాధములను అన్నింటిని క్షమింపగలడు. పండ్ల (దంతముల) మధ్య ఎండు గడ్డిపోచను, కంఠమున గొడ్డలిని ఉంచుకొనుము. (అనగా ఆవువలె సరళస్వభావము గలిగి, వినమ్రతతో నీదురభిమానమును త్యజించి, శరణాగతుడవుకమ్ము.) నీ భార్యలను, పరివారములను వెంటనిడుకొని, సీతాదేవిని ముందుంచి, భయమును వీడి, ప్రభువునొద్దకు పొమ్ము. (చౌ॥ 1-4)

దో- ప్రనతపాల రఘుబంసమని, త్రాహి త్రాహి అబ మోహి ।
ఆరత గిరా సునత ప్రభు, అభయ కరైగో తోహి ॥ 20 ॥

'ఓ శరణాగత రక్షకా! రఘువంశ శిరోమణీ! నన్ను రక్షింపుము, రక్షింపుము' అని వేడుకొనుము. అపుడు నీ ఆర్తనాదమును ఆలకించి, ప్రభువైన శ్రీరాముడు నిన్ను భయరహితునిగా జేయును." (దో॥ 20)

చౌ- రే కపిపోత బోలు సంభారీ । మూఢ న జానెహి మోహి సురారీ ॥
కహు నిజ నామ జనక కర భాఈ। కెహి నాతేఁ మానిఐ మితాఈ ॥ 1 ॥
అంగద నామ బాలి కర బేటా । తాసోఁ కబహుఁ భఈ హీ భేటా ॥
అంగద బచన సునత సకుచానా । రహా బాలి బానర మైఁ జానా ॥ 2 ॥
అంగద తహీఁ బాలి కర బాలక । ఉపజెహు బంస అనల కుల ఘాలక ॥
గర్భ న గయహు బ్యర్థ తుమ్హ జాయహు । నిజ ముఖ తాపస దూత కహాయహు ॥ 3 ॥

అబ కహు కుసల బాలి కహఁ అహఈ । బిహఁసి బచన తబ అంగద కహఈ ॥
దిన దస గఏఁ బాలి పహిఁ జాఈ । బూఝేహు కుసల సఖా ఉర లాఈ ॥ 4 ॥
రామ బిరోధ కుసల జసి హోఈ । సో సబ తోహి సునాఇహి సోఈ ॥
సును సఠ భేద హోఇ మన తాకేఁ । శ్రీరఘుబీర హృదయ నహిఁ జాకేఁ ॥ 5 ॥

రావణుడు పలికెను. "ఓరీ! పిల్లకోతీ! మాటలను జాగ్రత్తగా రానిమ్ము. మూర్ఖుడా! దేవతలకు నేను శత్రువునని నీ వెఱుంగవు. నీ పేరును, నీ తండ్రి పేరును చెప్పుము. నీ తండ్రికిని నాకును మైత్రి ఎట్టిది?" అంతట అంగదుడు ఇట్లనెను. "నా పేరు అంగదుడు. నేను వాలికుమారుడను. నీవెప్పుడైనను మా తండ్రిని కలిసి యుంటివా?" అంగదుని మాటలను వినినంతనే రావణుడు కొంత జంకెను. పిమ్మట ఇట్లు పలికెను. "ఆ! ఔను, ఇప్పుడు జ్ఞప్తికి వచ్చినది. 'వాలి' అని ఒక వానరము ఉండెడిది. ఓరీ! అంగదా! నీవు వాలి కొడుకువా? కులనాశకుడా! నీ కులమనెడి వెదురు సమూహములమధ్య నీవు అగ్నివలె జన్మించితివి. నీవు నీతల్లి గర్భముననున్నప్పుడే ఏల మరణింపలేదు. నీజన్మ వ్యర్థము. తాపసులకు దూతగా వచ్చినట్లు నీవే చెప్పికొంటివి. వాలి క్షేమ సమాచారములను తెల్పుము. ఇప్పుడతడు ఎక్కడనున్నాడు?" అప్పుడు అంగదుడు నవ్వి, ప్రత్యుత్తరమిచ్చెను. పది దినముల తరువాత నీవే వాలి కడకు వెళ్ళి, నీ మిత్రుని హృదయమునకు హత్తుకొని, ఆతని క్షేమసమాచారములను అడుగుదువు లెమ్ము. శ్రీరామునితో వైరముపెట్టుకొనినచో ఎట్టి క్షేమము కలుగునో అతడే నీకు తెలుపును. ఓరీ! శఠుడా! శ్రీ రఘువీరుడు ఉండని మనస్సులోనే నీభేదనీతి ప్రభావము ఏర్పడవచ్చును. (చౌ॥ 1-5)

దో- హమ కుల ఘాలక సత్య తుమ్హ, కులపాలక దససీస ।
అంధఉ బధిర న అస కహహిఁ, నయన కాన తవ బీస ॥ 21 ॥

ఓరీ! దశాననా! నిజమే. నేను కులనాశకుడను. నీవు కులరక్షకుడవు. ఈ మాటలను గ్రుడ్డి వారును, చెవిటి వారును సైతము పలుకరు. నీకు మాత్రము ఇఱువది కన్నులు, ఇఱువది చెవులును కలవు. (దో॥ 21)

చౌ- సివ బిరంచి సుర ముని సముదాఈ । చాహత జాసు చరన సేవకాఈ ॥
తాసు దూత హోఇ హమ కుల బోరా । అఇసిహుఁ మతి ఉర బిహర న తోరా ॥ 1 ॥
సుని కఠోర బానీ కపి కేరీ । కహత దసానన నయన తరేరీ ॥
ఖల తవ కఠిన బచన సబ సహఊఁ । నీతి ధర్మ మైఁ జానత అహఊఁ ॥ 2 ॥
కహ కపి ధర్మసీలతా తోరీ । హమహుఁ సునీ కృత పర త్రియ చోరీ ॥
దేఖీ నయన దూత రఖవారీ । బూడి న మరహు ధర్మ బ్రతధారీ ॥ 3 ॥
కాన నాక బిను భగిని నిహారీ । ఛమా కీన్హి తుమ్హ ధర్మ బిచారీ ॥
ధర్మసీలతా తవ జగ జాగీ । పావా దరసు హమహుఁ బడభాగీ ॥ 4 ॥

శివుడు, బ్రహ్మ, మొదలగు దేవతలును, మునీశ్వరులును, శ్రీరామునిపాదసేవలకై ఉవ్విళ్లూరు చుందురు. అతని దూతగా వచ్చిన నేను నా కులమును నాశమొందించితినా? ఇట్టి బుద్ధిగల నీ హృదయమేల ముక్కలు కాలేదు?" అంగదుని పరుష వచనములను విని, రావణుడు కన్నులెఱ్ఱజేసి పలుక సాగెను. "ఓరీ! అధముడా! నేను నీతిధర్మములను ఎఱింగినవాడను గావున నీ కఠోరవచనములను సహించితిని." అంగదుడు నుడివెను. "పర స్త్రీని దొంగిలించికొనివచ్చిన

నీ ధర్మశీలమును గూర్చి నేనును వినియుంటిని. దూత నేవిధముగా నీవు కాపాడితివో నేను స్వయముగా చూచితిని. ఓరీ! ధర్మాచరణ పరాయణా! నీటమునిగి ఏల చావవు? ముక్కుచెవులు కోయబడిన నీ చెల్లెలిని జూచి, నీవు ధర్మమును గూర్చి, ఆలోచించి, క్షమించినావా? నీ ధర్మశీలము జగద్విదితము. నీ దర్శనమైనందులకు మిక్కిలి అదృష్టవంతుడను.'' (చౌ॥ 1-4)

దో- జని జల్పసి జడ జంతు కపి, సఠ బిలోకు మమ బాహు ।
లోకపాల బల బిపుల ససి, గ్రసన హేతు సబ రాహు ॥ 22(క) ॥
పుని నభ సర మమ కర నికర, కమలన్హి పర కరి బాస ।
సోభత భయఉ మరాల ఇవ, సంభు సహిత కైలాస ॥ 22(ఖ) ॥

రావణుడు వచించెను. "ఓరీ! మూఢుడా! వానరుడా! వ్యర్థప్రలాపములను చేయవలదు. శఠుడా! నాభుజములను చూడుము. లోకపాలురవిశాలబలమనెడి చంద్రుని గ్రసించుటలో రాహువువంటివి. ఆకాశమనెడి సరోవరమున నా భుజములనెడి కమలములపై కైలాససహితముగా శివుడు హంసవలె శోభిల్లిన విషయమును నీవు వినియే యుందువు. (దో॥ 22. క,ఖ)

చౌ- తుమ్హరే కటక మాఝ సును అంగద । మో సన భిరిహి కవన జోధా బద ॥
తవ ప్రభు నారి బిరహఁ బలహీనా । అనుజ తాసు దుఖ దుఖీ మలీనా ॥ 1 ॥
తుమ్హ సుగ్రీవ కూలద్రుమ దోఊ । అనుజ హమార భీరు అతి సోఊ ॥
జామవంత మంత్రీ అతి బూఢా । సో కి హోఇ అబ సమరారూఢా ॥ 2 ॥
సిల్పి కర్మ జానహిఁ నల నీలా । హై కపి ఏక మహా బలసీలా ॥
ఆవా ప్రథమ నగరు జెహిఁ జారా । సునత బచన కహ బాలికుమారా ॥ 3 ॥
సత్య బచన కహు నిసిచర నాహా । సాఁచెహుఁ కీస కీన్హ పుర దాహా ॥
రావన నగర అల్ప కపి దహఈ । సుని అస బచన సత్య కో కహఈ ॥ 4 ॥
జో అతి సుభట సరాహెహు రావన । సో సుగ్రీవ కేర లఘు ధావన ॥
చలఇ బహుత సో బీర న హోఈ । పఠవా ఖబరి లేన హమ సోఈ ॥ 5 ॥

అంగదా! వినుము. మీ సేనలో నన్ను ఎదిరింపగల సాహసి ఎవ్వడో తెలుపుము. నీ ప్రభువు తనభార్యా విరహముతో దుర్బలుడైనాడు. ఆయనదుఃఖములో పాలుపంచుకొనిన ఆతని తమ్ముడు శక్తిహీనుడైనాడు. నీవును, సుగ్రీవుడూ నదీతీరముననున్న వృక్షములవంటివారు. (వరదలు వచ్చినచో నిలువజాలనివారు) నా తమ్ముడు విభీషణుడు ఉత్త పిటికివాడు. మంత్రి జాంబవంతుడు వృద్ధుడు. అతడును యుద్ధములో నిలువజాలడు. నలుడును, నీలుడును శిల్పకర్మను దప్పవేతేమియును ఎఱుగరు? ఐతే ఒక్క వానరుడు మాత్రము ఆ సేనలో బలిష్ఠుడు గలడు . అతడు మునుపు వచ్చి, లంకను కాల్చి వెళ్లినాడు'' ఇది వినగానే వాలి సుతుడైన అంగదుడు పలికెను. "రాక్షస రాజా! రావణా! సత్యము వచింపుము. ఆ వానరుడు నిజముగా నీ నగరమును కాల్చియుండెనా? విశ్వవిజేతయైన రావణునినగరమును ఒక చిన్నవానరము కాల్చ గలదా? ఈ మాటలు సత్యములని నమ్ముట యెట్లు? ఓ రావణా! ఉత్తమయోధుడని నీవు

పొగడిన వాడు సుగ్రీవుని పనికై పరుగెత్తు చిన్న సంచారదూత మాత్రమే. అతడు ఎక్కువ దూరము నడువగలడు. వీరుడుగాడు. కేవలము వార్తలను తెలిసికొనివచ్చుటకై అతనిని మేము పంపియుంటిమి. (చౌ॥ 1-5)

దో- సత్య నగరు కపి జారెఉ, బిను ప్రభు ఆయసు పాఇ ।
ఫిరి న గయఉ సుగ్రీవ పహిఁ, తెహిఁ భయ రహా లుకాఇ ॥ 23(క) ॥
సత్య కహహి దసకంఠ సబ, మోహి న సుని కఛు కోహ ।
కొఉ న హమారేఁ కటక అస, తో సన లరత జో సోహ ॥ 23(ఖ) ॥
ప్రీతి బిరోధ సమాన సన, కరిఅ నీతి అసి ఆహి ।
జౌఁ మృగపతి బధ మేడుకన్హి, భల కి కహఇ కొఉ తాహి ॥ 23(గ) ॥
జద్యపి లఘుతా రామ కహుఁ, తోహి బధేఁ బడ దోష ।
తదపి కఠిన దసకంఠ సును, ఛత్ర జాతి కర రోష ॥ 23(ఘ) ॥
బక్ర ఉక్తి ధను బచన సర, హృదయ దహేఉ రిపు కీస ।
ప్రతిఉత్తర సడసిన్హ మనహుఁ, కాఢత భట దససీస ॥ 23(జ) ॥
హఁసి బోలెఉ దసమౌలి తబ, కపి కర బడ గున ఏక ।
జో ప్రతిపాలఇ తాసు హిత, కరఇ ఉపాయ అనేక ॥ 23(చ) ॥

ఆ వానరుడు నిజముగా తన ప్రభువాజ్ఞలేనిదే మీ నగరమును కాల్చినాడా? ఆ భయమువలననే అతడు మఱల సుగ్రీవుని యొద్దకు రాకుండ ఎక్కడో దాగికొనినాడు. దశకంఠా! నీవు నుడువునది సత్యమే. ఆ సమాచారమును వినిన నాకు ఏ మాత్రము కోపము వచ్చుట లేదు. నిజముగా మా సేనలో నీతో పోట్లాడుటవలన ఎవ్వరికినీ శోభ చేకూరదు. ప్రేమగాని, విరోధముగాని సమానులతో పెట్టుకొనవలెను. (వియ్యానికీ కయ్యానికీ ఈడూ, జోడూ కావలెను.) ఇదియే లోక నీతి. సింహము కప్పలను చంపినచో అది సింహమునకు గొప్పదనమును తెచ్చిపెట్టునా? అట్లే నిన్ను చంపుట వలన శ్రీరామునకు గొప్పదనము రాబోదు. సరిగదా అది దోషము గూడ. ఐనను దశాననా! వినుము. క్షత్రియుల కోపము అతిభయంకరము'' వ్యంగ్యరూపధనుస్సునుండి వదలిన అంగదుని వచన బాణములు రావణునిహృదయమును కాల్చివేసెను. రావణుడు ఆ బాణములను తన ప్రత్యుత్తర వచనములనెడి పట్టుకార్లతో తీసివేయసాగెను. అతడు నవ్వుచు పలికెను. "తనను పోషించిన వాని హితమునకై పెక్కు ఉపాయములను ఆశ్రయించుట వానరుని ఉదాత్తగుణము. (దో॥ 23. క, ఖ, గ, ఘ, జ, చ)

చౌ- ధన్య కీస జో నిజ ప్రభు కాజా । జహఁ తహఁ నాచఇ పరిహరి లాజా ॥
నాచి కూది కరి లోగ రిఝాఈ । పతి హిత కరఇ ధర్మ నిపునాఈ ॥ 1 ॥
అంగద స్వామిభక్త తవ జాతీ । ప్రభు గున కస న కహసి ఏహి భాఁతీ ॥
మైఁ గున గాహక పరమ సుజానా । తవ కటు రటని కరఉఁ నహిఁ కానా ॥ 2 ॥

కహ కపి తవ గున గాహకతాఈ । సత్య పవనసుత మోహి సునాఈ ॥
బన బిధంసి సుత బధి పుర జారా । తదపి న తెహిఁ కఛు కృత అపకారా ॥ 3 ॥
సొఇ బిచారి తవ ప్రకృతి సుహాఈ । దసకంధర మైఁ కీన్హి ఢిఠాఈ ॥
దేఖిఉఁ ఆఇ జో కఛు కపి భాషా । తుమ్హరేఁ లాజ న రోష న మాఖా ॥ 4 ॥
జౌఁ అసి మతి పితు ఖాఏ కీసా । కహి అస బచన హఁసా దససీసా ॥
పితహి ఖాఇ ఖాతెఉఁ పుని తోహీ । అబహీఁ సముఝి పరా కఛు మోహీ ॥ 5 ॥
బాలి బిమల జస భాజన జానీ । హతఉఁ న తోహి అధమ అభిమానీ ॥
కహు రావన రావన జగ కేతే । మైఁ నిజ శ్రవన సునే సును జేతే ॥ 6 ॥
బలిహి జితన ఏక గయఉ పతాలా । రాఖేఉ బాఁధి సిసున్హ హయసాలా ॥
ఖేలహిఁ బాలక మారహిఁ జాఈ । దయా లాగి బలి దీన్హ ఛోడాఈ ॥ 7 ॥
ఏక బహోరి సహసభుజ దేఖా । ధాఇ ధరా జిమి జంతు బిసేషా ॥
కౌతుక లాగి భవన లై ఆవా । సో పులస్తి ముని జాఇ ఛోడావా ॥ 8 ॥

తన యజమాని సేవలో సిగ్గు విడిచి ఎక్కడైనను సరే నాట్యము చేయు వానరజాతి ధన్యము. నాట్యము చేయుచు, గంతులు వేయుచు, ప్రజలను సంతోషము పెట్టి, వానరము తన యజమానికి మేలు చేయును. ఇది దాని ధర్మనిరతికి తార్కాణము. అంగదా! మీ జాతి వారందఱును స్వామిభక్తిపరాయణులే. కావున నీ స్వామి గుణములను పొగడకుండ ఎట్లుండ గలవు? నేను సద్గుణములను ఆదరించెదను, చతురుడను. కావున నీ కఠోర వాచాలత్వమునుగూడ నేను పట్టించు కొనలేదు." అంగదుడు పలికెను. "నీ గుణగ్రహణ లక్షణము సత్యము. నాకు హనుమంతుడు వినిపించెను. అతడశోకవనమును నాశమొనర్చి, నీ పుత్రుని సంహరించి, నీ నగరమును బుగ్గి చేసెను. ఐనను నీవు గుణగ్రాహివి గనుక అతడు నీకెట్టి కీడును తలపెట్టియుండలేదు. నీ మంచి స్వభావమును, విషయములనన్నింటిని నేనిప్పుడు ప్రత్యక్షముగా చూచితిని. నీకు సిగ్గులేదు, కోపము లేదు, రోతయును లేదు." అప్పుడు రావణుడు "ఓరీ! వానరుడా! నీవింతటి బుద్ధిశాలివగుటవలననే నీ తండ్రి మృతికి కారణమైతివి." అని పల్కుచు అట్టహాసము చేసెను. అంగదుడు పలికెను. "నా తండ్రికే గాదు నీ మరణమునకును కారణమయ్యెదను. ఇప్పుడే నా మనస్సునకు ఒక విషయము తట్టినది. ఓరీ! అధమాభిమానీ! నీవు వాలినిర్మలయశస్సునకు ప్రత్యక్ష ప్రమాణమగుటచే నిన్ను చంపుట లేదు. ఓరీ! రావణా! ప్రపంచములో రావణులు ఎంతమంది కలరు? నాకు తెలిసిన రావణులను గూర్చి నేను తెలిపెదను. ఒక రావణుడు బలిచక్రవర్తిని జయించుటకై పాతాళమున కేగగా అక్కడి పిల్లలు వానిని గుఱ్ఱపుశాలలో కట్టివేసి ఆడుకొనుచు వానిని తమ కాళ్ళతో తన్నుచుండిరి. బలికి అతనిపై దయ గలిగి విడిపించెను. మఱొక రావణుని సహస్రబాహువు చూచి, జంతు విశేషముగా భావించి, పరుగెత్తి పట్టుకొనెను. కుతూహలముతో తనయింటికి తీసికొని వెళ్లగా పులస్త్యముని వానిని విడిపించెను. (చౌ॥ 1-8)

దో- ఏక కహత మొహి సకుచ అతి, రహా బాలి కీఁ కాఁఖ ।
ఇన్హ మహుఁ రావన తైఁ కవన, సత్య బదహి తజి మాఖ ॥ 24 ॥

మఱియొక రావణుని గూర్చి తెల్పుటకు నాకు సంకోచముగా నున్నది. వానిని వాలి చాలకాలము తన చంకలలో ఇరికించుకొనెను. వీరిలో నీవు ఏ రావణుడవు? కోపగింపక నిజము పలుకుము." (దో॥ 24)

చౌ- సును సఠ సోఇ రావన బలసీలా । హరగిరి జాన జాసు భుజ లీలా ॥
జాన ఉమాపతి జాసు సురాఈ । పూజెఉఁ జెహి సిర సుమన చఢాఈ ॥ 1 ॥
సిర సరోజ నిజ కరన్హి ఉతారీ । పూజెఉఁ అమిత బార త్రిపురారీ ॥
భుజ బిక్రమ జానహిఁ దిగపాలా । సఠ అజహూఁ జిన్హ కేఁ ఉర సాలా ॥ 2 ॥
జానహిఁ దిగ్గజ ఉర కఠినాఈ । జబ జబ భిరఉఁ జాఇ బరిఆఈ ॥
జిన్హ కే దసన కరాల న ఫూటే । ఉర లాగత మూలక ఇవ టూటే ॥ 3 ॥
జాసు చలత డోలతి ఇమి ధరనీ । చఢత మత్త గజ జిమి లఘు తరనీ ॥
సోఇ రావన జగ బిదిత ప్రతాపీ । సునేహి న శ్రవన అలీక ప్రలాపీ ॥ 4 ॥

రావణుడిట్లు పలికెను. ఓరీ! మూర్ఖుడా! నా భుజపరాక్రమమునుగూర్చి శివునికైలాసమునకు తెలియును. నా శిరస్సులను పుష్పములుగా ఉమాపతికి సమర్పించి పూజించితిని. నేను ఆ రావణుడను. నా శిరస్సులనెడి కమలములను పెక్కు పర్యాయములు త్రిపురారికి సమర్పించి, ఆయనను సేవించితిని. ఓరీ! శఠుడా! నా భుజ పరాక్రమము దిక్పాలురకు తెలియును. వారి హృదయములపై నేర్పఱచిన గాయములు ఈ నాటికిని ఉన్నవి. నా గుండెలగట్టితనము దిగ్గజములును ఎఱుంగును. ఏలనన నేను వాటితో తల పడినప్పుడు అవి తమభయంకరములైన కోఱలతో నా వక్షఃస్థలమును క్రుమ్మినవి. ఐనను ఒక్క మచ్చను గూడ ఏర్పఱచలేక పోయినవి. పైగా ఆ దంతములే ముల్లంగికాడలవలె ముక్కలు ముక్కలైనవి. మదపుటేనుగు ఎక్కిన చిన్న నావవలె నేను నడచునపుడు భూమి డోలాయమానమగును. జగత్ప్రసిద్ధుడైన ఆ రావణుడను నేను. ఓరీ! వ్యర్థప్రలాపీ! నా గుఱించి ఎప్పుడును విని యుండలేదా? (చౌ॥ 1-4)

దో- తెహి రావన కహఁ లఘు కహసి, నర కర కరసి బఖాన ।
రే కపి బర్బర ఖర్బ ఖల, అబ జానా తవ గ్యాన ॥ 25 ॥

అట్టి ప్రతాపశాలియైన రావణుని అల్పునిగా భావించి, ఒక మనుష్యమాత్రుని పొగడుచున్నావు. దుష్టుడా! అసభ్యవర్తనుడా? తుచ్ఛవానరుడా నీ బుద్ధి తెలిసినది.'' (దో॥ 25)

చౌ- సుని అంగద సకోప కహ బానీ । బోలు సఁభారి అధమ అభిమానీ ॥
సహసబాహు భుజ గహన అపారా । దహన అనల సమ జాసు కుఠారా ॥ 1 ॥
జాసు పరసు సాగర ఖర ధారా । బూడే నృప అగనిత బహు బారా ॥
తాసు గర్బ జెహి దేఖత భాగా । సో నర క్యోఁ దససీస అభాగా ॥ 2 ॥
రామ మనుజ కస రే సఠ బంగా । ధన్వీ కాము నదీ పుని గంగా ॥
పసు సురధేను కల్పతరు రూఖా । అన్న దాన అరు రస పీయూషా ॥ 3 ॥
బైనతేయ ఖగ అహి సహసానన । చింతామని పుని ఉపల దసానన ॥
సును మతిమంద లోక బైకుంఠా । లాభ కి రఘుపతి భగతి అకుంఠా ॥ 4 ॥

రావణుని వచనములను విని, అంగదుడు మిక్కిలి క్రుద్ధుడై పలికెను. "ఓరీ! అధముడా! దురభిమానీ! ఆలోచించుకొని మాట్లాడుము. తేజఃప్రతాపశాలియైన భార్గవ రామునిపరశువనెడి దావాగ్నికి సహస్ర బాహువుయొక్క భుజములనెడి వనము ఆహుతియైనది. ఆయన గండ్రగొడ్డలితీక్ష్ణధారాసముద్రములో అసంఖ్యాకులైన రాజులు మునిగి

పోయిరి. అట్టి పరశురాముని గర్వము శ్రీరాముని చూడగానే పాటిపోయెను. అట్టి మహితాత్ముడైన శ్రీరాముడు మానవమాత్రుడెట్లగును? మూర్ఖుడా! శ్రీరాముడు సామాన్య మానవుడా? మన్మథుడు సామాన్య ధనుర్ధారియగునా? గంగాదేవి సర్వ సాధారణ నదియా? కామధేనువు సామాన్యమైన పశువా? కల్పవృక్షమొక సాధారణ పాదపమేనా? అన్నదానము ఒక సామాన్య దానమా? అమృతమొక సాధారణ రసమా? గరుడుడు ఒక సామాన్య పక్షియా? సహస్ర ముఖుడైన శేషుడు ఒక సాధారణసర్పమా? చింతామణి ఒక సామాన్యమైన ఱాయియా? మూర్ఖుడా! వైకుంఠము ఒక సాధారణలోకమా? శ్రీ రఘురామునిపై గల అఖండభక్తి ఇతర లాభములవలె సర్వసామాన్యమైనదా? (చౌ॥ 1-4)

దో- సేన సహిత తవ మాన మథి, బన ఉజారి పుర జారి ।
కస రే సఠ హనుమాన కపి, గయఉ జో తవ సుత మారి ॥ 26 ॥

సైన్య సహితముగా నీ మదమణచి, అశోక వనమును ధ్వంస మొనర్చి, నీ 'అక్ష' కుమారుని హతమార్చి, లంకను గాల్చి, హాయిగా తిరిగి వెళ్లిన హనుమంతుడు వానరమాత్రుడనుకొంటివా? (దో॥ 26)

చౌ- సును రావన పరిహరి చతురాఈ । భజసి న కృపాసింధు రఘురాఈ ॥
జౌం ఖల భఏసి రామ కర ద్రోహీ । బ్రహ్మ రుద్ర సక రాఖి న తోహీ ॥ 1 ॥
మూఢ బృథా జని మారసి గాలా । రామ బయర అస హోఇహి హాలా ॥
తవ సిర నికర కపిన్హ కే ఆగేం । పరిహహిం ధరని రామ సర లాగేం ॥ 2 ॥
తే తవ సిర కందుక సమ నానా । ఖేలిహహిం భాలు కీస చౌగానా ॥
జబహిం సమర కోపిహి రఘునాయక । ఛుటిహహిం అతి కరాల బహు సాయక ॥ 3 ॥
తబ కి చలిహి అస గాల తుమ్హారా । అస బిచారి భజు రామ ఉదారా ॥
సునత బచన రావన పరజరా । జరత మహానల జను ఘృత పరా ॥ 4 ॥

రావణా! కపటమును వీడి, కరుణాళువైన శ్రీ రఘురాముని భజింపుము. దుష్టుడా! నీవు శ్రీరామ ప్రభువుతో ఇట్లే శత్రుత్వమును పెంచుకొన్నచో నిన్ను ఆ బ్రహ్మ రుద్రాదులును కాపాడలేరు. మూఢుడా! వ్యర్థముగా నీ గొప్పలు చెప్పికొనవలదు. శ్రీరామునితో వైరము పెంచుకొనినచో ఆయన బాణముల తాకిడితో నీ శిరస్సులన్నియు తెగి, వానరుల పాదములముందు పడును. భల్లూకములు, వానరులు నీ తలలతో బంతులాటలాడెదరు. క్రుద్ధుడైన రఘురాముడును యుద్ధములో కోపగించి భయానకబాణములను సంధించి వదలినప్పుడు నీవిట్లే ప్రగల్భములాడెదవా? ఈ విషయమును యోచించి, కృపాళువైన శ్రీరాముని భజింపుము" అంగదుని వచనములను విని, మండుచున్న అగ్ని జ్వాలలలో ఆజ్యము పోసినట్లు రావణుడు పట్టరాని క్రోధముతో అత్యుగ్రుడాయెను. (చౌ॥ 1-4)

దో- కుంభకరన అస బంధు మమ, సుత ప్రసిద్ధ సక్రారి ।
మోర పరాక్రమ నహిం సునేహి, జితేఉం చరాచర ఝారి ॥ 27 ॥

అతడు పలికెను. "మహాబలశాలియైన కుంభకర్ణుడు నాకు సోదరుడు. ఇంద్రుని జయించి, వాసికెక్కిన మేఘనాదుడు నా కుమారుడు. నేను ఈ చరాచర జగత్తునంతయును జయించితిని. నా పరాక్రమమును గూర్చి నీవు వినలేదు. (దో॥ 27)

చౌ- సఠ సాఖామృగ జోరి సహాఈ । బాంధా సింధు ఇహఇ ప్రభుతాఈ ॥
నాఘహిఁ ఖగ అనేక బారీసా । సూర న హోహిఁ తే సును సబ కీసా ॥ 1 ॥
మమ భుజ సాగర బల జల పూరా । జహఁ బూడే బహు సుర నర సూరా ॥
బీస పయోధి అగాధ అపారా । కో అస బీర జో పాఇహి పారా ॥ 2 ॥
దిగపాలన్హ మైఁ నీర భరావా । భూప సుజస ఖల మోహి సునావా ॥
జౌఁ పై సమర సుభట తవ నాథా । పుని పుని కహసి జాసు గున గాథా ॥ 3 ॥
తౌ బసీఠ పఠవత కెహి కాజా । రిపు సన ప్రీతి కరత నహిఁ లాజా ॥
హరగిరి మథన నిరఖు మమ బాహూ । పుని సఠ కపి నిజ ప్రభుహి సరాహూ ॥ 4 ॥

ఓరీ! శఠుడా! వానరులసహాయముతో నీ స్వామి సేతువును గట్టెను. ఇది యొక ఘనకార్యమా? సముద్రమును పెక్కుపక్షులు లంఘించును. కాని అవియన్నియును శూరులలో చేరవు. ఓరీ! మూర్ఖ వానరమా! వినుము. నా ఒక్కొక్క బాహువనెడి సాగరము బలమనెడి జలములతో నిండియున్నది. అందులో పెక్కుమంది వీరులైన దేవతలును, మనుష్యులును, మునిగి అసువులను వీడిరి. నా ఈ ఇఱువది అగాధ సముద్రములను దాటగల్గిన వీరుడును, శూరుడును అగు వాడెవ్వడో తెలుపుము. నేను దిక్పాలురతో వెట్టి చాకిరి చేయించుచున్నాను. నీవు ఒక రాజు కీర్తిని నాకు వినిపించుచున్నావు. నీచే పదే పదే కీర్తింపబడుచున్న గుణములను గల్గినవాడు నిజముగా యోధుడేయైనచో దూతను పంపుట యెందులకు? శత్రువునకు ప్రీతిగూర్చుటకు అతనికి సిగ్గు వేయుటలేదా? కైలాసపర్వతమునే పైకెత్తిన నా భుజములను మొదట చూడుము. ఓ మూర్ఖవానరుడా! తరువాత నీ ప్రభువును పొగడుము. (చౌ॥ 1-4)

దో- సూర కవన రావన సరిస, స్వకర కాటి జెహిఁ సీస ।
హునే అనల అతి హరష బహు, బార సాఖి గౌరీస ॥ 28 ॥

ఈ రావణునితో సమానుడగు శూరుడు ఎవ్వడో చెప్పుము. నేను స్వయముగా నా చేతులతో నా తలలను కోసి, సంతోషముగా వాటిని పెక్కు మార్లు అగ్నికి ఆహుతిగానిచ్చితిని. గౌరీ పతియైన శివుడే ఇందులకు సాక్షి. (దో॥ 28)

చౌ- జరత బిలోకెఉఁ జబహిఁ కపాలా । బిధి కే లిఖే అంక నిజ భాలా ॥
నర కేఁ కర ఆపన బధ బాఁచీ । హసెఉఁ జాని బిధి గిరా అసాఁచీ ॥ 1 ॥
సోఉ మన సముఝి త్రాస నహిఁ మోరేఁ । లిఖా బిరంచి జరఠ మతి భోరేఁ ॥
ఆన బీర బల సఠ మమ ఆగేఁ । పుని పుని కహసి లాజ పతి త్యాగేఁ ॥ 2 ॥
కహ అంగద సలజ్జ జగ మాహీఁ । రావన తోహి సమాన కోఉ నాహీఁ ॥
లాజవంత తవ సహజ సుభాఊ । నిజ ముఖ నిజ గున కహసి న కాఊ ॥ 3 ॥
సిర అరు సైల కథా చిత రహీ । తాతే బార బీస తైఁ కహీ ॥
సో భుజబల రాఖెహు ఉర ఘాలీ । జీతెహు సహసబాహు బలి బాలీ ॥ 4 ॥
సును మతిమంద దేహి అబ పూరా । కాటేఁ సీస కి హోఇఅ సూరా ॥
ఇంద్రజాలి కహుఁ కహిఅ న బీరా । కాటఇ నిజ కర సకల సరీరా ॥ 5 ॥

నా మస్తకములు అగ్నిలో కాలునప్పుడు ఒక మానవునిచే నేను మరణించుదునని నా లలాటమున బ్రహ్మ వ్రాసిన వ్రాతను జూచి, నాకు నవ్వువచ్చినది. విధాతవ్రాతలు అసత్యములు. దానిని తలచినను నాకు భయము కలుగదు. ఏలనన వృద్ధుడైన బ్రహ్మ మతిభ్రమించి, అట్లు వ్రాసియుండునని నా అభిప్రాయము. ఓరీ! శఠుడా! మర్యాద లేకుండ సిగ్గు విడిచి నీవు నా యెదుట మాటిమాటికిని వేఱొక పురుషుని వీరునిగా పొగడుటకు నీకెన్ని గుండెలు?'' అంగదుడు నుడివెను. "ఓరీ! రావణా! నీ వంటి సిగ్గుదప్పినవాడు ప్రపంచములో మఱియొకడు ఉండడు. తలవంపుల జీవనము నీకు సహజము. లేనిచో నీ గుణములను నీవే కీర్తించుకొనవు. తలలను నఱుకుకొనుట, కైలాసమునెత్తుట, ఈ రెండు విషయములే నీకు ఘనకార్యములుగా తోచుచున్నట్లున్నవి. అందులకే లెక్కలేనన్ని సార్లు వాటిని గూర్చి వర్ణించుచుంటివి. ఆ భుజముల బలమునే హృదయమున దాచికొని యుంటివి. దానివలననే సహస్ర బాహువును, బలిని, వాలిని జయించితివి. ఓరీ మందబుద్ధీ! వినుము. ఎక్కువగా వదరకుము. మస్తకములను తెగగోసికొనుటవలన ఎవ్వడైనను. శూరుడగునా? తన చేతితోడనే తన దేహమును కోసికొను గారడీవాడు (ఇంద్ర జాలికుడు) వీరుడగునా? (చౌ॥ 1-5)

దో- జరహిఁ పతంగ మోహ బస, భార బహహిఁ ఖర బృంద ।
తే నహిఁ సూర కహావహిఁ, సముఝి దేఖు మతిమంద ॥ 29 ॥

ఓరీ! బుద్ధి హీనుడా? దీపపు పురుగులు మోహవశమున అగ్నిలోబడి చనిపోవును. గాడిదలు బరువులు మోయుచు నడచును. వాటిని శూరులు, వీరులు అనియందుమా? (దో॥ 29)

చౌ- అబ జని బతబఢావ ఖల కరహీ । సును మమ బచన మాన పరిహరహీ ॥
దసముఖ మైఁ న బసీఠీఁ ఆయఉఁ । అస బిచారి రఘుబీర పఠాయఉఁ ॥ 1 ॥
బార బార అస కహఇ కృపాలా । నహిఁ గజారి జసు బధేఁ సృకాలా ॥
మన మహుఁ సముఝి బచన ప్రభు కేరే । సహేఉఁ కఠోర బచన సఠ తేరే ॥ 2 ॥
నాహిఁ త కరి ముఖ భంజన తోరా । లై జాతేఉఁ సీతహి బరజోరా ॥
జానేఉఁ తవ బల అధమ సురారీ । సూనేఁ హరి ఆనిహి పరనారీ ॥ 3 ॥
తైఁ నిసిచర పతి గర్బ బహూతా । మైఁ రఘుపతి సేవక కర దూతా ॥
జౌఁ న రామ అపమానహి డరఊఁ । తోహి దేఖత అస కౌతుక కరఊఁ ॥ 4 ॥

ఓరీ! దుష్టుడా! ఇంక వివాదమును పెంచవలదు. నా మాట వినుము. గర్వమును మానుము. నేను దూత వలె సంధిచేయుటకు రాలేదు. శ్రీ రఘువీరుడు మఱియొక ఆలోచనతో నన్ను ఇక్కడికి పంపినాడు. 'గుంట నక్కను చంపుటవలన సింహమునకు కీర్తి రాదు.' అని, కృపాళువైన శ్రీరాముడు మాటి మాటికిని అనుచుండెడి వాడు. ఓరీ! దుర్మార్గుడా! ప్రభువులవచనములఆంతర్యమును గ్రహించి, నీ కఠోర వచనములను సహించినాను. లేనిచో నీ ముఖములను అన్నింటిని భగ్నములు గావించి, సీతాదేవిని తీసికొని పోయి యుండెడి వాడను. దుష్టుడా! ఓరీ! సురవైరీ! ఒంటరిగా నున్న పరస్త్రీని దొంగిలించినప్పుడే నీ శక్తి యెట్టిదో తెలిసినది. నీవు రాక్షసరాజువు. దురభిమానివి. కాని నేను శ్రీ రఘునాథుని సేవకుడైన సుగ్రీవుని దూతను. శ్రీరాముని యశస్సునకు భంగము వాటిల్లునను భయమున నేను మిన్నకుంటిని. (చౌ॥ 1-4)

దో- తోహి పటక మహి సేన హతి, చౌపట కరి తవ గాఉఁ ।
తవ జుబతిన్హ సమేత సఠ, జనకసుతహి లై జాఉఁ ॥ 30 ॥

లేనిచో నిన్ను భూమిపై పడగొట్టి, నీ సైన్యమును హతమార్చి, నీ నగరమును నాశమొనర్చి, సీతాదేవిని, నీ కుటుంబినులను తీసికొని వెళ్లియుండెడి వాడను. (దో॥ 30)

చౌ- జౌఁ అస కరౌఁ తదపి న బడాఈ । ముఏహి బధేఁ నహిఁ కఛు మనుసాఈ ॥
కౌల కామబస కృపిన బిమూఢా । అతి దరిద్ర అజసీ అతి బూఢా ॥ 1 ॥
సదా రోగబస సంతత క్రోధీ । బిష్ను బిముఖ శ్రుతి సంత బిరోధీ ॥
తను పోషక నిందక అఘ ఖానీ । జీవత సవ సమ చౌదహ ప్రానీ ॥ 2 ॥
అస బిచారి ఖల బధఉఁ న తోహీ । అబ జని రిస ఉపజావసి మోహీ ॥
సుని సకోప కహ నిసిచర నాథా । అధర దసన దసి మీజత హాథా ॥ 3 ॥
రే కపి అధమ మరన అబ చహసీ । ఛోటే బదన బాత బడి కహసీ ॥
కటు జల్పసి జడ కపి బల జాకేఁ । బల ప్రతాప బుధి తేజ న తాకేఁ ॥ 4 ॥

ఒకవేళ నేను అట్లొనర్చినను నాకే మాత్రమూ గొప్పదనము రాబోదు. ఏలనన చచ్చినవానిని చంపుటలో పౌరుషమేమున్నది? వామమార్గమును అనుసరించువాడు, కామాతురుడు, లోభి, అత్యంత మూఢుడు, అతి దరిద్రుడు, కళంకము గలవాడు, అతి వృద్ధుడు, దీర్ఘ రోగి, నిరంతర క్రోధి, శ్రీ మహా విష్ణువునకు విముఖుడు వేదములకును, సజ్జనులకును విరోధి, అనవరతము తనశరీరపోషణచేసికొనువాడు, పరనిందాపరుడు, మహా పాపి,- ఈ పదునాలుగు మందియు బ్రతికి యున్నను చచ్చిన వారితో సమానులే. ఓరీ! దుష్టుడా! ఇట్లు భావించుటవలన నిన్ను వధింపకుంటిని. ఇప్పుడు నాకు కోపము తెప్పించవలదు.'' అంగదుని మాటలకు మండిపడుచు రావణుడు పండ్లు పటపటపట కొఱుకుచు, చేతులు నలుపు కొనుచు బిగ్గరగా అఱచెను. "ఓరీ! వానరాధమా! నీకు చావు మూడినది. 'పిట్టకొంచెము-కూత ఘనము'- అన్నట్లైనది. ఓ మూర్ఖ వానరుడా! నీవెవని బలము చూచుకొని, మిడిసిపడుచున్నావో అతనికడ బలము ప్రతాపము, బుద్ధి, తేజస్సు ఏమాత్రమూ లేవు. (చౌ॥ 1-4)

దో- అగున అమాన జాని తెహి, దీన్హ పితా బనబాస ।
సో దుఖ అరు జుబతీ బిరహ, పుని నిసి దిన మమ త్రాస ॥ 31(క) ॥
జిన్హ కే బల కర గర్బ తోహి, అఇసే మనుజ అనేక ।
ఖాహిఁ నిసాచర దివస నిసి, మూఢ సముఝు తజి టేక ॥ 31(ఖ) ॥

గుణహీనుడనియు, మానరహితుడనియు, ఎఱింగియే అతనితండ్రి అతనిని వనవాసమునకు పంపెను. ఒక వైపు ఈదు:ఖము, దానికితోడు తన భార్యావిరహ బాధ మఱియొకవైపు అహర్నిశలు నావలని భయము అతనిని పట్టి పీడించుచున్నవి. అట్టి వానిని (మానవుని) బలవంతుడనుకొని గర్వపడుచున్నావు. అట్టి మానవులను మా రాక్షసులు రాత్రింబవళ్లు భక్షించుచునేయున్నారు. నీవు హఠముమాని సరిగా ఆలోచింపుము. (దో॥ 31.క.ఖ.)

చౌ- జబ తెహిఀ కీన్హి రామ కై నిందా । క్రోధవంత అతి భయఉ కపిందా ॥
హరి హర నిందా సునఇ జొ కానా । హోఇ పాప గోఘాత సమానా ॥ 1 ॥
కటకటాన కపికుంజర భారీ । దుహు భుజదండ తమకి మహి మారీ ॥
డోలత ధరని సభాసద ఖసే । చలే భాజి భయ మారుత గ్రసే ॥ 2 ॥
గిరత సఀభారి ఉఠా దసకంధర । భూతల పరే ముకుట అతి సుందర ॥
కఛు తెహిఀ లై నిజ సిరన్హి సఀవారే । కచు అంగద ప్రబు పాస పబారే ॥ 3 ॥
ఆవత ముకుట దేఖి కపి భాగే । దినహీఀ లూక పరన బిధి లాగే ॥
కీ రావన కరి కోప చలాఏ । కులిస చారి ఆవత అతి ధాఏ ॥ 4 ॥
కహ ప్రభు హఀసి జని హృదయఀ డెరాహూ । లూక న అసని కేతు నహిఀ రాహూ ॥
ఏ కిరీట దసకంధర కేరే । ఆవత బాలితనయ కే ప్రేరే ॥ 5 ॥

రావణుడు శ్రీరామ ప్రభువును నిందించుటచే కపివరుడైన అంగదుడు మిక్కిలి క్రుద్ధుడాయెను. ఏలనన హరి హరులనిందను వినువానికి గోహత్యా పాపము వచ్చును. వానర శ్రేష్ఠుడైన అంగదుడు కోపముతో పండ్లు పటపట కొఱికెను. తన రెండు హస్తములతో వేగముగా నేలను టపటప కొట్టెను. భూమి అదిరెను. సభాసదులు క్రింద పడిరి. భయవాయుగ్రస్తులై పరుగులు దీసిరి. రావణుడు పడుచు, లేచుచు తమాయించు కొని నిలబడెను. కాని అతని సుందర కిరీటములు నేల వ్రాలెను. కొన్నింటిని తీసికొని, రావణుడు తన తలలపై ధరించెను. మఱికొన్నింటిని అంగదుడు శ్రీరామచంద్రుని కడకు విసరివేసెను. ఆ మకుటముల రాకను జూచి, వానరులు గంతులు వేయుచు అఱచిరి. "విధాతా! పగలే చుక్కలు రాలుచున్నవా? లేక రావణుడు కోపముతో అతివేగముగా నాలుగు వజ్రాయుధములను పంపెనా?" శ్రీరామచంద్ర ప్రభువు నవ్వుచు పలికెను. "భయపడకుడు. ఇవి ఉల్కలుగావు. వజ్రములు కానే కావు. రాహుకేతువులును గారు. ఇవి దశాననుని కిరీటములు, వాటిని అంగదుడు విసరివేయుటవలన అవి ఇచటికి వచ్చి పడుచున్నవి.(చౌ॥ 1-5)

దో- తరకి పవనసుత కర గహే, ఆని ధరే ప్రభు పాస ।
కౌతుక దేఖహిఀ భాలు కపి, దినకర సరిస ప్రకాస ॥ 32(క) ॥
ఉహాఀ సకోపి దసానన, సబ సన కహత రిసాఇ ।
ధరహు కపిహి ధరి మారహు, సుని అంగద ముసుకాఇ ॥ 32(ఖ) ॥

వాయుసుతుడైన ఆంజనేయుడు ఎగిరి వాటిని తన చేతులతో పట్టుకొనెను, వాటిని తీసికొని వచ్చి ప్రభువు ముందుంచెను. సూర్యప్రభలవలె ప్రకాశించుచున్న ఆ కిరీటములను భల్లూకవానరులు ఆశ్చర్యముతో తిలకించిరి. అక్కడ క్రుద్ధుడైన దశాననుడు అందఱిపై కోపపడుచు 'ఈ వానరుని పట్టుకొనుడు, చంపి వేయుడు' అని అఱచెను. అది విని అంగదుడు ఆఀ సరే! అని అనుకొని ఒక చిఱునవ్వు నవ్వెను. (దో॥ 32. క,ఖ)

చౌ- ఎహి బధి బేగి సుభట సబ ధావహు । ఖాహు భాలు కపి జహఀ జహఀ పావహు ॥
మర్కటహీన కరహు మహి జాఈ । జిఅత ధరహు తాపస ద్వౌ భాఈ ॥ 1 ॥

పుని సకోప బోలేఉ జుబరాజా । గాల బజావత తోహి న లాజా ॥
మరు గర కాటి నిలజ కులఘాతీ । బల బిలోకి బిహరతి నహిఁ ఛాతీ ॥ 2 ॥
రే త్రియ చోర కుమారగ గామీ । ఖల మల రాసి మందమతి కామీ ॥
సన్యపాత జల్పసి దుర్బాదా । భఏసి కాలబస ఖల మనుజాదా ॥ 3 ॥
యాకో ఫలు పావహిగో ఆగేఁ । బానర భాలు చపేటన్హి లాగేఁ ॥
రాము మనుజ బోలత అసి బానీ । గిరహిఁ న తవ రసనా అభిమానీ ॥ 4 ॥
గిరిహహిఁ రసనా సంసయ నాహీఁ । సిరన్హి సమేత సమర మహి మాహీఁ ॥ 5 ॥

రావణుడు మఱల పలికెను. "వీనిని చంపి, యోధులందఱును వెళ్లి, భల్లూకములను, వానరములను దొరకినచోట దొరకినట్లు పట్టుకొని, చంపుడు, తినుడు. ఈ నేలపై వానరజాతియే లేకుండునట్లు చేయుడు. ఆ తాపససోదరులిద్దఱిని బంధించి, ప్రాణములతో తీసికొని రండు" రావణుని క్రోధపూరితములైన అనుచితవచనములను విని, యువరాజైన అంగదుడు క్రుద్ధుడై పలికెను. "ఓరీ! ఈ విధముగా ప్రేలుటకు నీకు సిగ్గులేదా? లజ్జాహీనుడా! కులనాశకుడా! నీ గొంతును నీవే ఖండించుకొని చావుము. నా బలమును చూచిన తరువాతగూడ నీ గుండె పగులలేదా? ఓరీ! స్త్రీ చోరుడా! దుర్మార్గుడా! దుష్టుడా! మూర్ఖుడా! పాపాత్ముడా! కాముకుడా! సన్నిపాతవశమున దుర్భాషలాడుచున్నావు. నరభక్షకుడా! నీకు చావు మూడినది. వానరములు, భల్లూకములు నిన్ను చుట్టుముట్టి ముష్టిఘాతములు చేసినపుడు నీ పాపఫలమును అనుభవించెదవు. శ్రీరాముడు మానవుడా? ఇట్లు మాట్లాడిన నీనాలుకలు ఏల తెగిపడవు? అవి శిరస్సులతో గూడ రణభూమిలో క్రింద పడును. దీనికి సందేహమే లేదు. (చౌ॥ 1-5)

సో- సో నర క్యోఁ దసకంధ, బాలి బధ్యో జెహిఁ ఏక సర ।
బీసహుఁ లోచన అంధ, ధిగ తవ జన్మ కుజాతి జడ ॥ 33(క) ॥
తవ సోనిత కీఁ ప్యాస, తృషిత రామ సాయక నికర ।
తజఉఁ తోహి తెహి త్రాస, కటు జల్పక నిసిచర అధమ ॥ 33(ఖ) ॥

ఓరీ!దశకంఠా! ఒకే బాణముతో వాలిని వధించిన శ్రీరాముడు మానవమాత్రుడా? నీ ఇఱువది కన్నులు గూడ గ్రుడ్డివే. జడుడా! ఛీ! నీ జన్మగూడ నీచమైనదే. శ్రీరాముని బాణములు నీ రక్తమునకై దప్పిగొన్నవి. అందులకే నీ పిచ్చి పిచ్చి వాగుడును సహించి విడిచి పెట్టుచున్నాను. (సో॥ 33. క,ఖ)

చౌ- మైఁ తవ దసన తోరిబే లాయక । ఆయసు మోహి న దీన్హ రఘునాయక ॥
అసి రిస హోతి దసఉ ముఖ తోరౌఁ । లంకా గహి సముద్ర మహఁ బోరౌఁ ॥ 1 ॥
గూలరి ఫల సమాన తవ లంకా । బసహు మధ్య తుమ్హ జంతు అసంకా ॥
మైఁ బానర ఫల ఖాత న బారా । ఆయసు దీన్హ న రామ ఉదారా ॥ 2 ॥

జుగుతి సునత రావన ముసుకాఈ । మూఢ సిఖిహి కహఁ బహుత ఝుఠాఈ ॥
బాలి న కబహుఁ గాల అస మారా । మిలి తపసిన్హ తైఁ భఏసి లబారా ॥ 3 ॥
సాఁచేహుఁ మైఁ లబార భుజ బీహా । జౌఁ న ఉపారిఉఁ తవ దస జీహా ॥
సముఝి రామ ప్రతాప కపి కోపా । సభా మాఝ పన కరి పద రోపా ॥ 4 ॥
జౌఁ మమ చరన సకసి సఠ టారీ । ఫిరహిఁ రాము సీతా మైఁ హారీ ॥
సునహు సుభట సబ కహ దససీసా । పద గహి ధరని పఛారహు కీసా ॥ 5 ॥
ఇంద్రజీత ఆదిక బలవానా । హరషి ఉఠే జహఁ తహఁ భట నానా ॥
ఝపటహిఁ కరి బల బిపుల ఉపాఈ । పద న టరఇ బైఠహిఁ సిరు నాఈ ॥ 6 ॥
పుని ఉఠి ఝపటహీఁ సుర ఆరాతీ । టరఇ న కీస చరన ఏహి భాఁతీ ॥
పురుష కుజోగీ జిమి ఉరగారీ । మోహ బిటప నహిఁ సకహిఁ ఉపారీ ॥ 7 ॥

నేను నీ పండ్లను ఊడగొట్టగలను. కాని అందులకు రఘునాథుని ఆజ్ఞ లేదు. నీ తలలను పగుల గొట్టవలెనన్నంతగా, నీలంకను సముద్రములో ముంచివేయవలెనన్నంతగా కోపము వచ్చుచున్నది. నీ లంక మేడిపండు వంటిది. మీ రాక్షసులందఱును పురుగులవలె అజ్ఞానవశమున నిర్భయముగా అందు నివసించు చున్నారు. నేను వానరుడను. పండ్లను తినుటకు నాకెంతో కాలము పట్టదు. కాని ఉదారుడైన శ్రీరాముని ఆదేశము లేదు. "అంగదుని యుక్తి యుక్తములైన మాటలను విని, రావణుడు పరిహాసముతో పలికెను. "ఓరీ! మూఢుడా! ఇట్టి అబద్ధములను ఎచ్చట నేర్చితివి. వాలి సైతము ఎన్నడును ఇట్టి ప్రగల్భములను పలుక లేదు. బహుశా ఆ తాపసులతోగూడి అబద్ధములను, ప్రగల్భములను నేర్చితివేమో?" పిమ్మట అంగదుడు నుడివెను. "ఓరీ! ఇఱువది భుజముల రావణుడా! నీ పదినాల్కలను కోసి వేయనిచో నేను నిజముగా ప్రగల్భములను, అసత్యములను పలికెడి వాడనే." శ్రీరామచంద్రుని ప్రతాపమును స్మరించుచు, అంగదుడు క్రుద్ధుడై, సభామధ్యమున నేలపై పాదమును గట్టిగా మోపుచు ప్రతిజ్ఞా పూర్వకముగ ఇట్లు పలికెను. "ఓరీ శఠుడా! నీవు నాకాలిని కదిలింప గలిగినచో శ్రీరాముడు తిరిగి వెళ్ళి పోగలడు. సీతాదేవినిగూడ వదలుకొనగలడు-" రావణుడు తన యోధులతో అనెను. "ఓ వీరులారా! వినుడు. ఈ వానరుని కాళ్లను పట్టుకొని నేలపై పడగొట్టుడు" ఇంద్రజిత్తు మొదలగు పెక్కుమంది బలిష్ఠులైన యోధులు హర్షముతో ఎక్కడి వారక్కడ లేచినిలుచుండిరి. వారుతమబలమును పూర్తిగా ఉపయోగించి, కాలును కదుపుటకు పెక్కు ఉపాయములను నడిపిరి. కాలు కొంచెము గూడ కదలలేదు. మొగములను వ్రేలాడవేసికొని తిరిగి వెళ్లి తమ తమ ఆసనములపై కూర్చుండిరి. (కాక భుశుండి పలుకు చున్నాడు) ఆ దేవతా శత్రువులందఱును ఒక్క సారిగా రివ్వున లేచి వచ్చి, అతని కాలిని పట్టుకొనిరి. కాని ఓ గరుడుడా! విషయవాసనాపరుడైన మనుజుడు తన మనస్సునుండి మోహవృక్షమును కదలింపలేనట్లు వారు అంగదుని పాదమును చీమంతైనను కదలింప లేకపోయిరి. (చౌ॥ 1-7)

దో- కోటిన్హ మేఘనాద సమ, సుభట ఉఠే హరషాఇ ।
ఝపటహిఁ టరై న కపి చరన, పుని బైఠహిఁ సిర నాఇ ॥ 34(క) ॥

భూమి న ఛాండత కపి చరన, దేఖత రిపు మద భాగ ।
కోటి బిఘ్న తే సంత కర, మన జిమి నీతి న త్యాగ ॥ 34(ఖ) ॥

మేఘనాదునితో సమానమైన బలముగల అసంఖ్యాకులైన యోధులు హర్షముతో లేచి తలపడిరి. కాని అంగదుని కాలు ఏ మాత్రమూ కదలలేదు. వారందఱును సిగ్గుతో తలలు వంచుకొని, తమ తమ పీఠములపై ఆసీనులైరి. కోటి విఘ్నములు ఎదురైనను సజ్జనునిమనస్సు నీతిని వదలనట్లు అంగదుని చరణము ఆవంతైనను చలింపలేదు. ఇది చూచి శత్రువు యొక్క గర్వము అణగిపోయెను. (దో॥ 34. క,ఖ)

చౌ- కపి బల దేఖి సకల హియఁ హారే । ఉఠా ఆపు కపి కే పరచారే ॥
గహత చరన కహ బాలికుమారా । మమ పద గహేఁ న తోర ఉబారా ॥ 1 ॥
గహసి న రామ చరన సఠ జాఈ । సునత ఫిరా మన అతి సకుచాఈ ॥
భయఉ తేజహత శ్రీ సబ గఈ । మధ్య దివస జిమి ససి సోహఈ ॥ 2 ॥
సింఘాసన బైఠేఉ సిర నాఈ । మానహుఁ సంపతి సకల గఁవాఈ ॥
జగదాతమా ప్రానపతి రామా । తాసు బిముఖ కిమి లహ బిశ్రామా ॥ 3 ॥
ఉమా రామ కీ భృకుటి బిలాసా । హోఇ బిస్వ పుని పావఇ నాసా ॥
తృన తే కులిస కులిస తృన కరఈ । తాసు దూత పన కహు కిమి టరఈ ॥ 4 ॥
పుని కపి కహీ నీతి బిధి నానా । మాన న తాహి కాలు నిఅరానా ॥
రిపు మద మథి ప్రభు సుజసు సునాయో । యహ కహి చల్యో బాలి నృప జాయో ॥ 5 ॥
హతౌఁ న ఖేత ఖెలాఇ ఖెలాఈ । తోహి అబహిఁ కా కరౌఁ బడాఈ ॥
ప్రథమహిఁ తాసు తనయ కపి మారా । సో సుని రావన భయఉ దుఖారా ॥ 6 ॥
జాతుధాన అంగద పన దేఖీ । భయ బ్యాకుల సబ భఏ బిసేషీ ॥ 7 ॥

కపిరాజైన అంగదుని బలమును జూచి, రాక్షసులు తమ మనస్సులలోనే ఓటమిని అంగీకరించిరి. అపుడు వానరుని ప్రేరణతో రావణుడే స్వయముగా లేచెను. అతడు అంగదునిపాదమును పట్టుకొనుటకు సిద్ధపడగా వాలి పుత్రుడు పలికెను. "నా కాళ్లు పట్టుకొనినంత మాత్రమున నిన్ను ఎవ్వరును రక్షింపరు. ఓరీ! శఠుడా! నీవు వెళ్లి శ్రీరాముని పాదములను ఎందుకు పట్టుకొనవు?" ఇది విని మనస్సులోనే సిగ్గుపడుచు రావణుడు మఱలి పోయెను. అతడు తనతేజస్సును కోల్పోయెను. మధ్యాహ్నకాలమునందలి చంద్రునివలె అతడు కాంతిహీనుడయ్యెను. తలలు వంచుకొని తనసింహాసనముపై కూర్చుండెను. తన సంపదనంతయును పోగొట్టుకొనినవానివలె ఉండెను. (శివుడు పలుకుచున్నాడు) ఉమా! శ్రీరామచంద్రుడు జగత్తునకు ఆత్మ. అందఱి ప్రాణములకు స్వామి. అతనికి ప్రతికూలుడైన వానికి సుఖ శాంతులు ఎట్లు లభించును? ఆయనకనుసన్నలతోడనే (సంకల్ప మాత్రముననే) జగత్ సృష్టి, స్థితి, లయములు జరుగుచుండును. అతడు గడ్డిపోచను వజ్రముగను, వజ్రమును గడ్డిపోచగను మార్చగల మహిమాన్వితుడు. అతని దూతకు ప్రతిజ్ఞా భంగమెట్లగును? పిమ్మట అంగదుడు అనేకవిధముల నీతివాక్యములను పలికెను. కాని రావణుడు వాటిని పెడచెవిన బెట్టెను. ఏలనన వానికి చావు సమీపించినది. శత్రుగర్వమునణచి, అంగదుడు శ్రీరామునినిర్మలకీర్తిని

వినిపించెను. మఱల వాలిపుత్రుడు ఈ విధముగా పలుకుచు పోయెను. "ఆడుచుపాడుచు (పిల్లి ఎలుకను వలె) రణభూమిలో నిన్ను హతమార్చునంత వఱకు నా గొప్పదనమును గూర్చి నేను తెల్పను." అంగదుడు రాజసభకు రాక పూర్వమే తన కుమారుని చంపినాడను విషయము నెఱింగి, రావణుడు మిగుల దుఃఖపడెను. అంగదుని ప్రతిజ్ఞ సఫలమగుటను జూచి, రాక్షసులందఱును భయకంపితులైరి. (చౌ॥ 1-7)

దో- రిపు బల ధరషి హరషి కపి, బాలితనయ బల పుంజ ।
పులక సరీర నయన జల, గహే రామ పద కంజ ॥ 35(క) ॥
సాఁఝ జాని దసకంధర, భవన గయఉ బిలఖాఇ ।
మందోదరీఁ రావనహి, బహురి కహా సముఝాఇ ॥ 35(ఖ) ॥

శత్రుబలమును నిర్వీర్యమొనర్చి, బలశాలియైన వాలిపుత్రుడు ప్రసన్నచిత్తుడై మఱలి వచ్చి శ్రీరామచంద్రుని చరణ కమలములపై వ్రాలెను. అతనితనువు పులకించెను. కనులు ఆనందాశ్రు పూర్ణములయ్యెను. సంధ్యా సమయమైనందున రావణుడు విచార గ్రస్తుడై తన భవనమునకేగెను. మందోదరి మఱల తనపతికి ఇట్లు నచ్చజెప్పసాగెను. (దో॥ 35. క,ఖ)

చౌ- కంత సముఝి మన తజహు కుమతిహీ । సోహ న సమర తుమ్హహి రఘుపతిహీ ॥
రామానుజ లఘు రేఖ ఖచాఈ । సోఉ నహిఁ నాఘేహు అసి మనుసాఈ ॥ 1 ॥
పియ తుమ్హ తాహి జితబ సంగ్రామా । జాకే దూత కేర యహ కామా ॥
కౌతుక సింధు నాఘి తవ లంకా । ఆయఉ కపి కేహరీ అసంకా ॥ 2 ॥
రఖవారే హతి బిపిన ఉజారా । దేఖత తోహి అచ్ఛ తెహిఁ మారా ॥
జారి సకల పుర కీన్హేసి ఛారా । కహాఁ రహా బల గర్బ తుమ్హారా ॥ 3 ॥
అబ పతి మృషా గాల జని మారహు । మోర కహా కఛు హృదయఁ బిచారహు ॥
పతి రఘుపతిహి నృపతి జని మానహు । అగ జగ నాథ అతుల బల జానహు ॥ 4 ॥
బాన ప్రతాప జాన మారీచా । తాసు కహా నహిఁ మానెహి నీచా ॥
జనక సభాఁ అగనిత భూపాలా । రహే తుమ్హఉ బల అతుల బిసాలా ॥ 5 ॥
భంజి ధనుష జానకీ బిఆహీ । తబ సంగ్రామ జితెహు కిన తాహీ ॥
సురపతి సుత జానఇ బల థోరా । రాఖా జిఅత ఆఁఖి గహి ఫోరా ॥ 6 ॥
సూపనఖా కై గతి తుమ్హ దేఖీ । తదపి హృదయఁ నహిఁ లాజ బిసేషీ ॥ 7 ॥

ప్రాణేశ్వరా! బాగుగా ఆలోచించి, మీ దురాలోచనలను వీడుడు. మీకును శ్రీ రఘునాథునకును మధ్య యుద్ధము తగదు. (అతనితో యుద్ధము చేయుటకు మీరు యోగ్యులు కారు.) ఆతని తమ్ముడైన లక్ష్మణుడు గీచిన గీతనుగూడ మీరు దాటలేకపోయితిరి. ఇదియే మీ సామర్థ్యము. అతని దూతయెన్నో ఘనకార్యములాచరించెను. అట్టి ప్రభువును మీరు యుద్ధమున జయింపగలరా? ప్రాణనాథా! ఆ కపిసింహము హనుమంతుడు అవలీలగా సముద్రమును

లంఘించి, మీ లంకలో నిర్భయముగా ప్రవేశించెను. అశోకవనములోని రక్షకులను వధించి, దానిని ధ్వంసము చేసెను. మీరు చూచుచుండగనే అక్షకుమారుని వధించెను. లంకను పూర్తిగా కాల్చి బూడిద చేసెను. అప్పుడు మీ బలగర్వమేమైనది? స్వామీ! ఇప్పుడు ఈ అసత్యడంబములను పలుకవద్దు. నా మాటలను శ్రద్ధగా ఆలకింపుడు. స్వామీ! శ్రీరామచంద్రుని కేవలము ఒక రాజుగా భావింపకుడు. ఆయనను చరాచరజగత్తునకు ప్రభువుగా, అద్వితీయపరాక్రమశాలిగా ఎఱుంగుడు. అతని బాణధాటిని మారీచుడు ఎఱింగియుడెను. కాని మీరు ఆతని సలహానుగూడ వినలేదు. ఆతని మాటలను చులకనచేసితిరి. జనకునిసభలో పెక్కుమంది రాజులుండిరి. అసమాన బలశాలురైన మీరుగూడ అక్కడనే యుంటిరి. ధనుర్భంగమొనర్చి, అతడు జానకిని వివాహమాడెను. అప్పుడు యుద్ధములో అతనిని మీరేల జయింపలేదు? ఇంద్రునికుమారుడైన జయంతుడు (వాయసము) అతని బలమును కొంత యెఱుగును. శ్రీరాముడు కేవలము ఒక కంటిని మాత్రమే పోగొట్టి, అతనిని ప్రాణములతో విడిచి పెట్టెను. శూర్పణఖదుర్దశను మీరు స్వయముగా చూడనే చూచితిరి. ఐనను 'ఆతనితో పోరాడగలన'ని తలంచుటకు మీకు సిగ్గువేయుట లేదా? (చౌ॥ 1-7)

దో- బధి బిరాధ ఖర దూషనహి, లీలాఁ హత్యో కబంధ ।
బాలి ఏక సర మార్యో, తెహి జానహు దసకంధ ॥ 36 ॥

ఓదశకంఠా! విరాధుని, ఖరదూషణాదులను చంపి, లీలా మాత్రముగా కబంధుని వధించి, ఒకే బాణముతో వాలిని సంహరించిన శ్రీరాముని అవక్రపరాక్రమమును స్మరింపుడు. ఈ సంఘటనలనన్నింటిని మీరును ఎఱుగుదురు. దీనివలననైనను శ్రీరామునిమహత్త్వమును తెలిసికొనుడు. (దో॥ 36)

చౌ- జెహిఁ జలనాథ బఁధాయఉ హేలా । ఉతరే ప్రభు దల సహిత సుబేలా ॥
కారునీక దినకర కుల కేతూ । దూత పఠాయఉ తవ హిత హేతూ ॥ 1 ॥
సభా మాఝ జెహిఁ తవ బల మథా । కరి బరూథ మహుఁ మృగపతి జథా ॥
అంగద హనుమత అనుచర జాకే । రన బాఁకురే బీర అతి బాఁకే ॥ 2 ॥
తెహి కహఁ పియ పుని పుని నర కహహూ । ముధా మాన మమతా మద బహహూ ॥
అహహ కంత కృత రామ బిరోధా । కాల బిబస మన ఉపజ న బోధా ॥ 3 ॥
కాల దండ గహి కాహు న మారా । హరఇ ధర్మ బల బుద్ధి బిచారా ॥
నికట కాల జెహి ఆవత సాఈఁ । తెహి భ్రమ హోఇ తుమ్హారిహి నాఈఁ ॥ 4 ॥

అనాయాసముగా సముద్రముపై వారధిని నిర్మించి, తనసైన్యముతోగూడి సువేలపర్వతముపై దిగిన సూర్యవంశ శ్రేష్ఠుడు కరుణామయుడును ఐన శ్రీరామచంద్ర ప్రభువు మీ హితమును గోరియే తనదూతను పంపెను. ఆ దూత నిండుసభలో ఏనుగుల గుంపులో సింహమువలె మీ బలమును నిస్తేజమొనర్చెను. అట్టి హనుమంతుడు, అంగదుడు మొదలగు మహాయోధులు పెక్కుమంది ఆయనకు సేవకులుగా ఉన్నారు. అట్టి మహావీరుని మీరు మాటి మాటికిని 'మానవుడు' 'తాపసుడు' అని పలుకుచు, అభిమానగర్వమమకార భారములను మూర్ఖముగా మోయుచున్నారు. ప్రియా! నాథా! శ్రీరామునితో వైరము పూనుట దుఃఖహేతువు. కాలుని వశమగుటచే మీకు జ్ఞానోదయమగుట లేదు. కాలుడు తన దండముతో నెవ్వరినీ కొట్టడు. కాని ధర్మమును, బలమును, బుద్ధిని విచక్షణాశక్తిని హరించును. స్వామీ! కాలము ఆసన్నమైనవాడు మీవలె స్వయముగా భ్రమలో పడిపోవును. (చౌ॥ 1-4)

దో- దుఇ సుత మరే దహేఉ పుర, అజహుఁ పూర పియ దేహు।
కృపాసింధు రఘునాథ భజి, నాథ బిమల జసు లేహు ॥ 37 ॥

మీ పుత్రులు ఇరువురును చంపబడిరి. నగరము అగ్నికి ఆహుతి చేయబడెను. నాథా! అయినదేదో ఐనది. ఇప్పుడైనను మీ తప్పును దిద్దుకొని, కృపాసింధువైన రఘునాథుని భజింపుడు. నిర్మల యశస్సును పొందుడు" (దో॥ 37)

చౌ- నారి బచన సుని బిసిఖ సమానా । సభాఁ గయఉ ఉఠి హోత బిహానా ॥
బైఠ జాఇ సింఘాసన ఫూలీ । అతి అభిమాన త్రాస సబ భూలీ ॥ 1 ॥
ఇహాఁ రామ అంగదహి బొలావా । ఆఇ చరన పంకజ సిరు నావా ॥
అతి ఆదర సమీప బైఠారీ । బోలే బిహఁసి కృపాల ఖరారీ ॥ 2 ॥
బాలితనయ కౌతుక అతి మోహీ । తాత సత్య కహు పూఛఉఁ తోహీ ॥
రావను జాతుధాన కుల టీకా । భుజ బల అతుల జాసు జగ లీకా ॥ 3 ॥
తాసు ముకుట తుమ్హ చారి చలాఏ । కహహు తాత కవనీ బిధి పాఏ ॥
సును సర్బగ్య ప్రనత సుఖకారీ । ముకుట న హోహిఁ భూప గున చారీ ॥ 4 ॥
సామ దాన అరు దండ బిభేదా । నృప ఉర బసహిఁ నాథ కహ బేదా ॥
నీతి ధర్మ కే చరన సుహాఏ । అస జియఁ జాని నాథ పహిఁ ఆఏ ॥ 5 ॥

ములుకులవంటి తనభార్యపలుకులను వినియు వాటిని పట్టించుకొనక, తెల్ల వాఱగనే లేచి, యథా ప్రకారము రావణుడు తనసభాభవనమునకు చేరెను. భయమును మఱచి, గర్వముతో పొంగిపోవుచు అతడు సింహాసనముపై కూర్చుండెను. ఇక్కడ సువేలపర్వతముపై శ్రీరాముడు అంగదుని పిలిపించెను. అతడు వచ్చి శ్రీరాముని చరణ కమలములకు శిరసా ప్రణమిల్లెను. అంతట ఖరారి అతనిని సాదరముగా తన యొద్ద కూర్చుండ బెట్టుకొని, చిఱునవ్వుతో పలికెను. "ఓ వాలి పుత్రా! నాకు వినుటకు చాల కుతూహలముగా ఉన్నది. సత్యము వచింపుము. రావణుడు రాక్షసవంశశిరోమణి. అతని అతులిత భుజబలము జగత్ప్రసిద్ధము గదా! అతని నాలుగుకిరీటములను నాయొద్దకు విసరివేసితివి. నాయనా! అవి నీకెట్లు లభించినవి?"- అంగదుడు పలికెను. "ఓ సర్వజ్ఞా! శరణాగతవత్సలా! వినుడు. అవి మకుటములుగావు. అవి నాల్గును రాజ గుణములు. స్వామీ! సామ, దాన, భేద, దండోపాయములు నాల్గును రాజునందు నివసించుచుండునని వేదములు పల్కును. 'రావణుడు అధర్మపరుడు. మీచరణములు నీతిధర్మములచే శోభిల్లుచున్నవి, అని భావించియే అవి మీ యొద్దకు చేరినవి. మీ చరణములచెంత అవి శోభిల్లినవి. (చౌ॥ 1-5)

దో- ధర్మహీన ప్రభు పద బిముఖ, కాల బిబస దససీస।
తెహి పరిహరి గున ఆఏ, సునహు కోసలాధీస ॥ 38(క) ॥
పరమ చతురతా శ్రవన సుని, బిహఁసే రాము ఉదార।
సమాచార పుని సబ కహే, గఢ కే బాలికుమార ॥ 38(ఖ) ॥

దశకంఠరావణుడు ధర్మహీనుడు, ప్రభుచరణములకు విముఖుడు. కాలవశుడు. కోసలాధీశ! అందులకే ఆ గుణములు రావణుని వీడి, మిమ్ము ఆశ్రయించినవి. అంగదునివాక్చాతుర్యమునకు శ్రీరామచంద్రుడు నవ్వసాగెను. పిమ్మట వాలిసూనుడు లంకావిశేషములన్నియును తెలిపెను. (దో॥ 38. క,ఖ)

లంకపైముట్టడి - రాక్షసులతో వానర భల్లూకముల పోరాటము

చౌ- రిపు కే సమాచార జబ పాఏ। రామ సచివ సబ నికట బొలాఏ॥
లంకా బాంకే చారి దుఆరా। కెహి బిధి లాగిఅ కరహు బిచారా॥ 1॥
తబ కపీస రిచ్ఛేస బిభీషన। సుమిరి హృదయఁ దినకర కుల భూషన॥
కరి బిచార తిన్హ మంత్ర దృఢావా। చారి అనీ కపి కటకు బనావా॥ 2॥
జథాజోగ సేనాపతి కీన్హే। జూథప సకల బోలి తబ లీన్హే॥
ప్రభు ప్రతాప కహి సబ సముఝాఏ। సుని కపి సింఘనాద కరి ధాఏ॥ 3॥
హరషిత రామ చరన సిర నావహిఁ। గహి గిరి సిఖర బీర సబ ధావహిఁ॥
గర్జహిఁ తర్జహిఁ భాలు కపీసా। జయ రఘుబీర కోసలాధీసా॥ 4॥
జానత పరమ దుర్గ అతి లంకా। ప్రభు ప్రతాప కపి చలే అసంకా॥
ఘటాటోప కరి చహుఁ దిసి ఘేరీ। ముఖహిఁ నిసాన బజావహిఁ భేరీ॥

శత్రుసమాచారము పూర్తిగా తెలియవచ్చిన పిదప శ్రీరాముడు తనమంత్రులందఱిని దగ్గరకు పిలిచి పలికెను.'' లంకకు నాలుగు పెద్ద దుర్గమద్వారములున్నవి. వాటిని ముట్టడించుట యెట్లో యోచన చేయుడు అపుడు వానరరాజైన సుగ్రీవుడు, భల్లూకరాజైన జాంబవంతుడు, లంకేశుడైన విభీషణుడు సూర్యవంశభూషణుడైన శ్రీరాముని స్మరించుచు కర్తవ్యమును ఆలోచించిరి. వారు వానరసేనను నాలుగుదళములుగా విభజించిరి. వాటికి సమర్థులైన సేనాపతులను నియమించిరి. వారు (సేనాపతులు) యూధపతులనందఱిని పిలిచి, శ్రీరామచంద్రప్రభుప్రతాపమును వినిపించి ప్రోత్సహించిరి. అది విని వానరులు అందఱును సింహగర్జనలను జేయుచు పరుగులు దీసిరి. మొదట ఆనందమున శ్రీరామునిపాదములకు శిరసా ప్రణమిల్లి, 'కోసలరాజు శ్రీరామచంద్రునకు జయము, జయము'- అనుచు భల్లూకములు, వానరులు పర్వత శిఖరములను మోయుచు గర్జించుచు, గంతులు వేయుచు ముందునకు సాగిరి. లంక అజేయమైన కోట అని తెలిసియు, శ్రీరామచంద్రుని పరాక్రమప్రభావముచే వారు నిర్భయముగా వెళ్లిరి. నలుదిశలయందును వ్యాపించిన మేఘములవలె లంకకు నలువైపుల చుట్టుముట్టి, వారు నోళ్లతోడనే నగారాభేరీధ్వనులను చేయసాగిరి. (చౌ॥ 1-5)

దో- జయతి రామ జయ లఛిమన, జయ కపీస సుగ్రీవ।
గర్జహిఁ సింహనాద కపి, భాలు మహా బల సీంవ॥ 39॥

అపార బలశాలురైన భల్లూకవానరులు "శ్రీరామునకు జయము, లక్ష్మణునకు జయము, వానరరాజు సుగ్రీవునకు జయము''[1] అని గర్జించుచు సింహనాదములను గావించుచుండిరి. (దో॥ 39)

1. జయత్యతిబలో రామో లక్ష్మణశ్చమహాబలః।
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః॥
వాల్మీకి రామాయణము ॥ సుందర కాండము ॥

చౌ- లంకాఁ భయఉ కొలాహల భారీ । సునా దసానన అతి అహఁకారీ ॥
దేఖహు బనరన్హ కేరి ఢిఠాఈ । బిహఁసి నిసాచర సేన బొలాఈ ॥ 1 ॥
ఆఏ కీస కాల కే ప్రేరే । ఛుధావంత సబ నిసిచర మేరే ॥
అస కహి అట్టహాస సఠ కీన్హా । గృహ బైఠేఁ అహార బిధి దీన్హా ॥ 2 ॥
సుభట సకల చారిహుఁ దిసి జాహూ । ధరి ధరి భాలు కీస సబ ఖాహూ ॥
ఉమా రావనహి అస అభిమానా । జిమి టిట్టిభ ఖగ సూత ఉతానా ॥ 3 ॥
చలే నిసాచర ఆయసు మాగీ । గహి కర భిండిపాల బర సాఁగీ ॥
తోమర ముద్గర పరసు ప్రచండా । సూల కృపాన పరిఘ గిరిఖండా ॥ 4 ॥
జిమి అరునోపల నికర నిహారీ । ధావహిఁ సఠ ఖగ మాంస అహారీ ॥
చోఁచ భంగ దుఖ తిన్హహి న సూఝా । తిమి ధాఏ మనుజాద అబూఝా ॥ 5 ॥

ఆ నినాదములకు లంకలో ఉవ్వెత్తుగా కోలాహలములు చెలరేగినవి. దురహంకారియైన రావణుడు వాటిని విని "ఈ వానరుల సాహసమును పరికింపుడు" అనియనుచు నవ్వుకొనుచు తన నిశాచరసేనను పిలిపించెను. "కాలుని ప్రేరణతో ఈ వానరులందఱును వచ్చినట్లున్నారు. నా రాక్షసులందఱును ఆకలి గొనియున్నారు. బ్రహ్మదేవుడు మనకందఱికిని, బయటికి పోకుండా ఇంటికే ఆహారమును సమకూర్చినాడు.'' అని పలికి ఆ మూర్ఖుడు వికటాట్టహాసముతో నుడివెను. "ఓ వీరులారా! నలుదెసలకును వెళ్లుడు. భల్లూకములను వానరములను పట్టుకొని భక్షింపుడు.'' (శివుడు పల్కుచున్నాడు) భవానీ! కాళ్లను పైకెత్తి పండుకొను టిట్టిభపక్షి వంటిదే రావణుని గర్వము. (రాత్రి వేళ ఆకాశము తన మీద పడునేమోయను భయముతో టిట్టిభ పక్షి తన కాళ్లతో ఆకాశమును నిలుపగలనని గర్వపడును- అని ఒక కథ) ఆజ్ఞయైన వెంటనే నిశాచరులు పదునైన ఈటెలను, తోమరములను, ముద్గరములను ప్రచండములైన పరశువులను, త్రిశూలములను, పొడవైన కత్తులను, పరిఘలను, తదితరములైన వివిధాయుధములను, పర్వత శిఖరములను గైకొని బయలుదేఱిరి. మాంసాహారులైన పక్షులు ఎఱ్ఱని శిలలను జూచి, మాంసభ్రమతో వాటిపైబడి, తమ ముక్కులకు బాధ కల్గించుకొనునట్లు బుద్ధిలేని నరమాంసభక్షకులైన రాక్షసులు వానర సైన్యముల మీదికి పరుగులు దీసిరి. (చౌ॥ 1-5)

దో- నానాయుధ సర చాప ధర, జాతుధాన బల బీర ।
కోట కంగూరన్హి చఢి గాఏ, కోటి కోటి రనధీర ॥ 40 ॥

నానా విధములైన అస్త్రశస్త్రములను ధనుర్బాణములను ధరించి, బలశాలురు, రణధీరులు, వీరులు ఐన అసంఖ్యాకులైన రాక్షసులు కోటగోడలను ఎక్కిరి. (దో॥ 40)

చౌ- కోట కఁగూరన్హి సోహహిఁ కైసే । మేరు కె సృంగని జను ఘన బైసే ॥
బాజహిఁ ఢోల నిసాన జుఝాఊ । సుని ధుని హోఇ భటన్హి మన చాఊ ॥ 1 ॥
బాజహిఁ భేరి నఫీరి అపారా । సుని కాదర ఉర జాహిఁ దరారా ॥
దేఖిన్హ జాఇ కపిన్హ కే ఠట్టా । అతి బిసాల తను భాలు సుభట్టా ॥ 2 ॥
ధావహిఁ గనహిఁ న అవఘట ఘాటా । పర్బత ఫోరి కరహిఁ గహి బాటా ॥
కటకటాహిఁ కోటిన్హ భట గర్జహిఁ । దసన ఓఠ కాటహిఁ అతి తర్జహిఁ ॥ 3 ॥

ఉత రావన ఇత రామ దోహాఈ । జయతి జయతి జయ పరీ లరాఈ ॥
నిసిచర సిఖర సమూహ ఢహావహిం । కూది ధరహిం కపి ఫేరి చలావహిం ॥ 4 ॥

సుమేరు గిరిపై మేఘములు క్రమ్ముకొనినట్లు రాజ ప్రాసాదముల కోట గోడలు ఒప్పారెను. డోళ్లు, ఢంకాల మ్రోతలను విని, యోధులమనస్సులలో ఉత్సాహములు పెల్లుబికెను. అసంఖ్యాకములైన వాద్యఘోషలకు పిఱికివారిగుండెలు అదరుచుండెను. రాక్షసులు కొంత ముందుకు నడచి, అతికాయులైన భల్లూకవానర యోధులను గాంచిరి. వానరులు ఎత్తుపల్లములయందును, సమతలముగానుండు లోయలలోను లెక్కచేయక ఎగురుచూ పరుగెత్తుచుండుటను వారు గాంచిరి. వానరయోధులు కొండలను చేతులతో పట్టుకొని, పగులగొట్టుచు మార్గములను ఏర్పఱచుచుండిరి. పండ్లను పటపట గొఱుకుచు వానరసహజములైన భయంకర ధ్వనులతో బెదరించుచు, గర్వించుచుండిరి. శత్రువులను భయపెట్టుచుండిరి. అక్కడ రావణునకును, ఇక్కడ శ్రీరామచంద్రునకును 'జయము, జయము' అను నినాదములు మిన్నుముట్టగా యుద్ధము ప్రారంభమాయెను. రాక్షసులు కొండలను, శిఖరములను దొర్లించుచుండిరి. వానరులు ఎగిరి వాటిని పట్టుకొని, మఱల వారి మీదనే విసరి వేయుచుండిరి. (చౌ॥ 1-4)

ఛం-ధరి కుధర ఖండ ప్రచండ మర్కట భాలు గఢ పర డారహీం ।
ఝపటహిం చరన గహి పటకి మహి భజి చలత బహురి పచారహీం ॥
అతి తరల తరున ప్రతాప తరపహిం తమకి గఢ చఢి చఢి గఏ ।
కపి భాలు చఢి మందిరన్హ జహం తహం రామ జసు గావత భఏ ॥

భయంకరముగానున్న వానరభల్లూకములు పర్వతశిలలను కోటలపై విసరుచుండిరి. నిశాచరులపైకి దూకి, వారి కాళ్లను చిక్కించు కొని, గిరగిర త్రిప్పి, వారిని నేలకేసి కొట్టుచుండిరి. పరుగెత్తుకొనిపోవువారిని యుద్ధమునకు కవ్వించుచుండిరి. అతిలాఘవము, పరాక్రమముగల వానరభల్లూకములు అవలీలగా కోటలపైకి, భవనములమీదికి ఎక్కి, శ్రీరాముని యశోవైభవములను కీర్తించుచుండిరి. (ఛం)

దో- ఏకు ఏకు నిసిచర గహి, పుని కపి చలే పరాఇ ।
ఊపర ఆపు హేఠ భట, గిరహిం ధరని పర ఆఇ ॥ 41 ॥

వానర వీరులు నిశాచరయోధులను పట్టుకొని, ఎత్తైన భవనములనుండి క్రిందికి పడద్రోయుచుండిరి. క్రిందబడిన రాక్షసులు నుగ్గునుగ్గగుచుండిరి. పైగా వానరులు వారిపై దుమికి, పిడికిళ్లతో మర్దించుచుండిరి. కొన ఊపిరితో మిగిలియున్న వారుకూడా ఈ ముష్టిఘాతములకు మట్టిగఱచుచుండిరి. (దో॥ 41)

చౌ- రామ ప్రతాప ప్రబల కపిజూథా । మర్దహిం నిసిచర సుభట బరూథా ॥
చఢే దుర్గ పుని జహం తహం బానర । జయ రఘుబీర ప్రతాప దివాకర ॥ 1 ॥
చలే నిసాచర నికర పరాఈ । ప్రబల పవన జిమి ఘన సముదాఈ ॥
హాహాకార భయఉ పుర భారీ । రోవహిం బాలక ఆతుర నారీ ॥ 2 ॥
సబ మిలి దేహిం రావనహిం గారీ । రాజ కరత ఏహిం మృత్యు హంకారీ ॥
నిజ దల బిచల సునీ తెహిం కానా । ఫేరి సుభట లంకేస రిసానా ॥ 3 ॥

జో రన బిముఖ సునా మైం కానా । సో మైం హతబ కరాల కృపానా ॥
సర్బసు ఖాఇ భోగ కరి నానా । సమర భూమి భఏ బల్లభ ప్రానా ॥ 4 ॥
ఉగ్ర బచన సుని సకల డెరానే । చలే క్రోధ కరి సుభట లజానే ॥
సన్ముఖ మరన బీర కై సోభా । తబ తిన్హ తజా ప్రాన కర లోభా॥ 5 ॥

శ్రీరామునిప్రతాపప్రభావమున ప్రబలమైన వానరసేన రాక్షసయోధులను నలిపివేయుచుండెను. అక్కడక్కడ వానరులు కోటగోడలపైకెక్కి "సూర్యప్రతాపుడైన శ్రీరామచంద్రునకు జయము-జయము" అని నినాదములు చేయుచుండిరి. రాక్షసయోధులను మర్దించుచుండిరి. వాయువేగధాటికి తట్టుకొనలేక మేఘములు చెల్లాచెదరైనట్లు వానరసేనదెబ్బకు నిలువలేక రాక్షససైనికులు ఇటునటు పరుగులు దీసిరి. నగరము 'హాహాకారముల'తో నిండిపోయెను. బాలురు, స్త్రీలు ఆర్తనాదములతో అల్లాడుచుండిరి. 'రాజ్య పాలనకు మాఱుగా వీడు మృత్యువును ఆహ్వానించినాడు' అని అందఱును రావణుని తిట్టిపోయుచుండిరి. తన సేనలు 'చెల్లాచెదరు' ఐన విషయమును వినగానే రావణుడు క్రుద్ధుడై పాఱిపోవుచున్న యోధులతో ఇట్లనెను. "రణభూమికి వెన్నుచూపివచ్చినవారిని నా ఖడ్గమునకు బలియిచ్చెదను. ఇంతవఱకును నా ఉప్పుపులుసులను తిని, నానావిధభోగవిలాసములను అనుభవించినవారికి ఇప్పుడు రణభూమిలో 'ప్రాణములు తీపి' ఐనవా?" రావణునికఠోరవచనములను విని, వీరులందఱును సిగ్గుపడుచు బుసలు కొట్టుచు పోరాడసాగిరి. యుద్ధ భూమిలో పోరాడి అసువులను వీడుటవలననే వీరులకు శోభ కలుగునని తలంచి, వారు ప్రాణములపై ఆశలు వదలుకొనిరి. (చౌ॥ 1-5)

దో- బహు ఆయుధ ధర సుభట సబ, భిరహిం పచారి పచారి ।
బ్యాకుల కిఏ భాలు కపి, పరిఘ త్రిసూలన్హి మారి ॥ 42 ॥

అనేక శస్త్రాస్త్రములను దాల్చి, ఆ రాక్షస వీరులు వానరవీరులను పిల్చుచు పోరుసల్పుచుండిరి. వారు పరిఘలతో, త్రిశూలములతో కొట్టి, భల్లూక వానరములను చికాకు పఱచుచుండిరి. (దో॥ 42)

చౌ- భయ ఆతుర కపి భాగన లాగే । జద్యపి ఉమా జీతిహహిం ఆగే ॥
కోఉ కహ కహఁ అంగద హనుమంతా । కహఁ నల నీల దుబిద బలవంతా ॥ 1 ॥
నిజ దల బికల సునా హనుమానా । పచ్ఛిమ ద్వార రహా బలవానా ॥
మేఘనాద తహఁ కరఇ లరాఈ । టూట న ద్వార పరమ కఠినాఈ ॥ 2 ॥
పవనతనయ మన భా అతి క్రోధా । గర్జేఉ ప్రబల కాల సమ జోధా ॥
కూది లంక గఢ ఊపర ఆవా । గహి గిరి మేఘనాద కహుఁ ధావా ॥ 3 ॥
భంజేఉ రథ సారథీ నిపాతా । తాహి హృదయ మహుఁ మారేసి లాతా ॥
దుసరేం సూత బికల తెహి జానా । స్యందన ఘాలి తురత గృహ ఆనా ॥ 4 ॥

(శివుడు పలుకుచున్నాడు) ఉమా! వానరులు భయవ్యాకులురై పాఱిపోసాగిరి. ఐనను చివరకు వారే గెలిచెదరు. వానరులు ఇట్లడుగు చుండిరి. " హనుమంతుడు ఎక్కడ? అంగదుడెక్కడ? బలశాలురైన నల, నీల, ద్వివిదులు ఎక్కడ?" తమసేనలు వికలమైనవని తెలిసినప్పుడు ఆంజనేయుడు పశ్చిమద్వారముకడ ఉండెను. అక్కడ మేఘనాదునితో పోరాడుచుండెను. ఆ ద్వారమును పగులగొట్టుట మిగుల కష్టముగా ఉండెను. కావున పావని మనస్సు

మిక్కిలి క్రోధముతో నిండియుండెను. అప్పుడు కాలునితో సమానుడైన ఆ వానర యోధుడు గర్జించి, లంకకోటగోడపైకెగిరి, ఒక పర్వతశిలను దీసికొని మేఘనాదుని వైపు పరుగెత్తెను. అతడు మేఘనాదునిరథమును విఱుగగొట్టెను. సారథిని హతమార్చెను. మేఘనాదుని వక్షముపై తన్నెను. వ్యాకులుడైన మేఘనాదుని మఱియొక సారథి తన రథముపై చేర్చుకొని, ఇంటి ముఖముపట్టెను. (చౌ॥ 1-4)

దో- అంగద సునా పవనసుత, గఢ పర గయఉ అకేల ।
రన బాఁకురా బాలిసుత, తరకి చఢేఉ కపి ఖేల ॥ 43 ॥

పవనసుతుడు ఒంటరిగా కోటగోడపైకెక్కినాడని తెలిసి రణయోధుడైన అంగదుడు అవలీలగా ఎగురుచు ఒక్కగంతులో కోటమీదికి చేరెను. (దో॥ 43)

చౌ- జుద్ధ బిరుద్ధ క్రుద్ధ ద్వౌ బందర । రామ ప్రతాప సుమిరి ఉర అంతర ॥
రావన భవన చఢే ద్వౌ ధాఈ । కరహిఁ కోసలాధీస దోహాఈ ॥ 1 ॥
కలస సహిత గహి భవను ఢహావా । దేఖి నిసాచరపతి భయ పావా ॥
నారి బృంద కర పీటహిఁ ఛాతీ । అబ దుఇ కపి ఆఏ ఉతపాతీ ॥ 2 ॥
కపిలీలా కరి తిన్హహి డెరావహిఁ । రామచంద్ర కర సుజసు సునావహిఁ ॥
పుని కర గహి కంచన కే ఖంభా । కహేన్హి కరిఅ ఉతపాత అరంభా ॥ 3 ॥
గర్జి పరే రిపు కటక మఝారీ । లాగే మర్దై భుజ బల భారీ ॥
కాహుహి లాత చపేటన్హి కేహూ । భజహు న రామహి సో ఫల లేహూ ॥ 4 ॥

శత్రువులను ఎదిరించి పోరాడుచు, యోధులిద్దఱును మహావేశముతో శ్రీరాముని ప్రతాపమును స్మరించుచు పరుగెత్తుకొని పోయి, రావణుని ప్రాసాదముమీదికి చేరిరి. అక్కడ వారు 'శ్రీరామునకు జయము జయము' అని పలుకసాగిరి. వారు కలశములతోపాటు భవనమును ధ్వంసము చేసిరి. ఇది చూచి, రాక్షసరాజు రావణుడు భయభ్రాంతుడాయెను. స్త్రీలు తమగుండెలపై బాదుకొనుచు "అయ్యో! ఇదిగో! ఇప్పుడీ రెండు వానరములును ఒక్కుమ్మడిగా వచ్చినవి. ఎట్టి ఉత్పాతములను కల్గించునో- అని గగ్గోలుపెట్టసాగిరి. వారిద్దఱును కపిచేష్టలతో ఆ స్త్రీలను భయపెట్టిరి. శ్రీరామునిపావనయశమును వినిపించిరి. మఱల బంగారు స్తంభములను చేతులతో పట్టుకొని "ఇప్పుడు ఉపద్రవమును ప్రారంభించెదము"- అనియనిరి. వారు గర్జించుచు శత్రుసేనల మధ్యలో దూకి, బలీయములైన తమ బాహువులచే వారిని మర్దింప సాగిరి. కొందఱిని కాళ్లతో తన్నిరి. చేతులతో కొందఱిచెంపలను వాయించిరి. 'మీరు శ్రీరాముని భజింపరు. దానికి ఇదియే శాస్తి" అని నుడువుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఏక ఏక సోఁ మర్దహిఁ, తోరి చలావహిఁ ముండ ।
రావన ఆగేఁ పరహిఁ తే, జను ఫూటహిఁ దధి కుండ ॥ 44 ॥

రాక్షసులతలలను హేలగా పరస్పరము ఢీకొట్టించిరి. ఆ తలలను రావణునియొద్ద పడునట్లు విసరివేసిరి. అవి పెఱుగుకుండలవలె పగులుచుండెను. (దో॥ 44)

చౌ- మహా మహా ముఖిఆ జే పావహిం । తే పద గహి ప్రభు పాస చలావహిం ॥
కహఇ బిభీషను తిన్హ కే నామా । దేహిం రామ తిన్హహూ నిజ ధామా ॥ 1 ॥
ఖల మనుజాద ద్విజామిష భోగీ । పావహిం గతి జో జాచత జోగీ ॥
ఉమా రామ మృదుచిత కరునాకర । బయర భావ సుమిరత మోహి నిసిచర ॥ 2 ॥
దేహిం పరమ గతి సో జియం జానీ । అస కృపాల కో కహహు భవానీ ॥
అస ప్రభు సుని న భజహిం భ్రమ త్యాగీ । నర మతిమంద తె పరమ అభాగీ ॥ 3 ॥
అంగద అరు హనుమంత ప్రబేసా । కీన్హ దుర్గ అస కహ అవధేసా ॥
లంకాం ద్వౌ కపి సోహహిం కైసేం । మథహిం సింధు దుఇ మందర జైసేం ॥ 4 ॥

ఆ ఇరువురు వానరులును ప్రముఖరాక్షసయోధులను పట్టుకొని వారి కాళ్లను చిక్కించుకొని గిరగిరత్రిప్పుచు, శ్రీరామునిచెంత పడునట్లు వారిని విసరి వేయుచుండిరి. విభీషణుడు వారివారి పేర్లను ప్రభువునకు తెలుపుచుండెను. ప్రభువు వారికి తన ధామమును (వైకుంఠమును) అనుగ్రహించుచుండెను. బ్రాహ్మణులను చంపి, తినెడువారైనఆ నరమాంసభక్షకులు, యోగులు కోరుకొనునట్టి సద్గతిని పొందుచుండిరి. (శివుడు తెల్పుచున్నాడు) పార్వతీ! శ్రీరాముడు కోమలచిత్తుడు. కరుణానిధి. "రాక్షసులు వైరభావముతోనైనను సరే నా స్మరణ చేయుచుండెడివారుగదా!" అని తలంచి, ప్రభువు వారికి సర్వోత్తమగతిని (ముక్తిని) ప్రసాదించెను. భవానీ! ఇట్టి కృపాళువు ఎవరున్నారు? తెల్పుము. ప్రభువు యొక్క ఇట్టి ఉదారస్వభావమును ఎఱింగియు, మోహకారణముగ సాంసారికభ్రమలను వీడక ప్రభువును భజింపనివాడు మిక్కిలి మందబుద్ధి, భాగ్యహీనుడు" అయోధ్యాపతియైన శ్రీరాముడు (సుగ్రీవవిభీషణాదులతో) పలికెను." అంగదుడు, హనుమంతుడు కోటలోపలికి ప్రవేశించిరి. వారిద్దఱును లంకను విధ్వంసము చేయుచున్నప్పుడు రెండు మందరాచలములు సముద్రమును మథించుచున్నట్లు శోభిల్లు చున్నారు. (చౌ॥ 1-4)

దో- భుజ బల రిపు దల దలమలి, దేఖి దివస కర అంత ।
కూదే జుగల బిగత శ్రమ, ఆఏ జహం భగవంత ॥ 45 ॥

తమబాహుబలములచే శత్రుసేనలను నుగ్గునుగ్గుగావించి, ఆ వానరవీరులిద్దఱును సాయం సమయమగుటవలన యుద్ధముచేయుట మాని, అవలీలగా దూకుచు శ్రీరామచంద్ర ప్రభువునొద్దకు వచ్చిరి. (దో॥ 45)

చౌ- ప్రభు పద కమల సీస తిన్హ నాఏ । దేఖి సుభట రఘుపతి మన భాఏ ॥
రామ కృపా కరి జుగల నిహారే । భఏ బిగతశ్రమ పరమ సుఖారే ॥ 1 ॥
గఏ జాని అంగద హనుమానా । ఫిరే భాలు మర్కట భట నానా ॥
జాతుధాన ప్రదోష బల పాఈ । ధాఏ కరి దససీస దోహాఈ ॥ 2 ॥
నిసిచర అనీ దేఖి కపి ఫిరే । జహం తహం కటకటాఇ భట భిరే ॥
ద్వౌ దల ప్రబల పచారి పచారీ । లరత సుభట నహిం మానహిం హారీ ॥ 3 ॥
మహాబీర నిసిచర సబ కారే । నానా బరన బలీముఖ భారే ॥
సబల జుగల దల సమబల జోధా । కౌతుక కరత లరత కరి క్రోధా ॥ 4 ॥

ప్రాబిట సరద పయోద ఘనేరే । లరత మనహుఁ మారుత కే ప్రేరే ॥
అనిప అకంపన అరు అతికాయా । బిచలత సేన కీన్హి ఇన్హ మాయా ॥ 5 ॥
భయఉ నిమిష మహఁ అతి అఁధిఆరా । బృష్టి హోఇ రుధిరోపల ఛారా ॥ 6 ॥

వారు ప్రభువుచరణకమలములకు శిరసా ప్రణమిల్లిరి. ఆ ఇద్దఱు వీరులను జూచి, శ్రీరామచంద్రుడు మిక్కిలి ప్రసన్నచిత్తుడై, వారిపై తనకృపాదృష్టిని ప్రసరింపజేసెను. వారు ప్రశాంతిని బొంది ఆనందభరితులైరి. హనుమంతుడు, అంగదుడు రణరంగమునుండి వెళ్లినారని యెఱింగి, భల్లూకవానరయోధులు అందఱును తమ గుడారములకు చేరిరి. ప్రదోషకాలమునందు బలమధికమగుటచే రాక్షసులు అప్పుడు రావణునకు 'జయము-జయము' అని, నినాదములు చేయుచు వానరులపై బడిరి. రాక్షససేనలు వచ్చుటను జూచి, వానరులు మఱల రణభూమికి చేరి, పండ్లు పటపట కొఱుకుచు అన్ని వైపులనుండియు శత్రువులను ఎదుర్కొనిరి. వారు ఒకరిని మఱియొకరు కవ్వించుకొనుచు పోరాడిరి. ఎవ్వరును వెనకంజవేయలేదు. నిశాచరులందఱును నల్లనివారు, అత్యంతవీరులు, అట్లే వానరులు విశాలదృఢకాయులు, అనేకవర్ణముల వారు. ఇరుసైన్యములును ప్రబలమైనవే. యోధులును సములే. వారు అత్యుత్సాహములతో విజృంభించి పోరాడుచుండిరి. వారిపోరాటము వర్షశరదృతుమేఘములు వాయుప్రేరణతో పరస్పరము తలపడుచున్నట్లు ఉండెను. తమ సైన్యములబలము సన్నగిల్లుట చూచి, అనిపుడు, అకంపనుడు, అతి కాయుడు-అను సేనాపతులు మాయోపాయములకు దిగిరి. ఒక్క క్షణములో నిబిడాంధకారము వ్యాపించెను. వారు రక్తము, రాళ్లు, బూడిదను వానరసేనలపై వర్షింప సాగిరి. (చౌ॥ 1-6)

దో- దేఖి నిబిడ తమ దసహుఁ దిసి, కపిదల భయఉ ఖభార ।
ఏకహి ఏక న దేఖఈ, జహఁ తహఁ కరహిఁ పుకార ॥ 46 ॥

దశదిశలయందును కాఱుచీకట్లు క్రమ్ముకొనుట జూచి, వానరసేనలు చెల్లాచెదరయ్యెను. ఒకరికొకరు కన్పింపకుండిరి. అంతటను అరపులే వినబడుచుండెను. (దో॥ 46)

చౌ- సకల మరము రఘునాయక జానా । లిఏ బోలి అంగద హనుమానా ॥
సమాచార సబ కహి సముఝాఏ । సునత కోపి కపికుంజర ధాఏ ॥ 1 ॥
పుని కృపాల హఁసి చాప చఢావా । పావక సాయక సపది చలావా ॥
భయఉ ప్రకాస కతహుఁ తమ నాహీఁ । గ్యాన ఉదయఁ జిమి సంసయ జాహీఁ ॥ 2 ॥
భాలు బలీముఖ పాఇ ప్రకాసా । ధాఏ హరష బిగత శ్రమ త్రాసా ॥
హనూమాన అంగద రన గాజే । హాఁక సునత రజనీచర భాజే ॥ 3 ॥
భాగత భట పటకహిఁ ధరి ధరనీ । కరహిఁ భాలు కపి అద్భుత కరనీ ॥
గహి పద డారహిఁ సాగర మాహీఁ । మకర ఉరగ ఝష ధరి ధరి ఖాహీఁ ॥ 4 ॥

శ్రీ రఘునాథుడీ రహస్యమును గుర్తించెను. అంగదుని, హనుమంతుని పిలిచి, విషయమును వివరించెను. అది వినగానే ఆ కపివీరులిద్దఱును కోపావేశములతో రణరంగమునకు పరుగెత్తిరి. పిమ్మట కృపాళువైన శ్రీరాముడు నవ్వి, ధనుస్సును ఎక్కుపెట్టి, అగ్నిబాణమును వేసెను. అంతటను వెలుగులు ప్రసరించెను. జ్ఞానోదయముతో సందేహములు దూరమైనట్లు చీకట్లు మాయమైపోయెను. భల్లూకములు, వానరములు వెలుగులను జూచి, శ్రమ, భయము తొలగినవారై

ప్రసన్న చిత్తులై, సమరభూమికి సాగి పోయిరి. ఇంతలోనే హనుమంతుడు, అంగదుడు రణ గర్జనల నొనర్చుచుహుంకారములతో అచటికి రానేవచ్చిరి. వారిగర్జనలకు భీతిల్లి, నిశాచరులు కాలికి బుద్ధిచెప్పిరి. వానరులు పాఱిపోవుచున్నరాక్షసయోధులను పట్టుకొని, నేలకేసికొట్టుచుండిరి. అనేకాద్భుతయుద్ధనైపుణ్యములను ప్రదర్శించుచుండిరి. వారు రాక్షసులకాళ్లను చిక్కించుకొని, వారిని గిరగిర త్రిప్పుచు సముద్రములో పడవేయుచుండిరి. అచట వారిని మొసళ్లు, పాములు, చేపలు తినివేయుచుండెను. (చౌ॥ 1-4)

దో- కఛు మారే కఛు ఘాయల, కఛు గఢ చఢే పరాఇ।
గర్జహిఁ భాలు బలీముఖ, రిపు దల బల బిచలాఇ ॥ 47 ॥

ఈ విధముగా కొందఱు రాక్షసులు మరణించిరి, కొందఱు గాయపడిరి. మఱి కొందఱు పాఱిపోయి, కోటగోడలనెక్కిరి. తమబలములతో శత్రుసైన్యములను కకావికలొనర్చి, వానరభల్లూకవీరులు రణోత్సాహముతో గర్జించిరి. (దో॥ 47)

చౌ- నిసా జాని కపి చారిఉ అనీ। ఆఏ జహాఁ కోసలా ధనీ ॥
రామ కృపా కరి చితవా సబహీ। భఏ బిగతశ్రమ బానర తబహీ ॥ 1 ॥
ఉహాఁ దసానన సచివ హఁకారే। సబ సన కహేసి సుభట జే మారే ॥
ఆధా కటకు కపిన్హ సంఘారా। కహహు బేగి కా కరిఅ బిచారా ॥ 2 ॥
మాల్యవంత అతి జరఠ నిసాచర। రావన మాతు పితా మంత్రీ బర ॥
బోలా బచన నీతి అతి పావన। సునహు తాత కఛు మోర సిఖావన ॥ 3 ॥
జబ తే తుమ్హ సీతా హరి ఆనీ। అసగున హోహిఁ న జాహిఁ బఖానీ ॥
బేద పురాన జాసు జసు గాయో। రామ బిముఖ కాహుఁ న సుఖ పాయో ॥ 4 ॥

బాగుగా ఆరాత్రి ప్రొద్దు పోయిన పిమ్మట నాలుగు దళముల వానరులును కోసలాధిపతి శ్రీరాముని కడకు చేరిరి. శ్రీరాముని చల్లనిచూపు వారిపై ప్రసరింపగానే వారు తమశ్రమలనే మఱచిపోయిరి. అక్కడ రావణుడు తన ఆంతరంగికులను బిలిచి, "వానరులు మనసైన్యములలో సగభాగమును హతమార్చిరి. పెక్కుమంది రాక్షసవీరులు రణరంగమునకు బలియైరి. వెంటనే కర్తవ్యమును దెల్పుడు" అని యడిగెను. రావణునకు మాతామహుడును, మంత్రివరేణ్యుడును ఐన మాల్యవంతుడను వృద్ధరాక్షసుడు చక్కని నీతి వాక్యములను ఇట్లు వచించెను. "నాయనా! నా ఉపదేశమును కొంచెమాలకింపుము. నీవు సీతను అపహరించి తెచ్చినప్పటినుండియు ఎదురైన అపశకునములకు లెక్కయే లేదు. వేదపురాణములచే ప్రస్తుతింపబడిన శ్రీరామచంద్రుడు మహామహితాత్ముడు. ఆయనను కాదనినవాడెవ్వడును బ్రతికి బట్టకట్టలేదు. (చౌ॥ 1-4)

దో- హిరన్యాచ్ఛ భ్రాతా సహిత, మధు కైటభ బలవాన।
జెహిఁ మారే సోఇ అవతరెఉ, కృపాసింధు భగవాన ॥ 48(క) ॥

హిరణ్యాక్షుని, అతనిసోదరుడైన హిరణ్యకశిపుని చంపినవాడును, మధుకైటభులను సంహరించిన వాడును ఐన శ్రీహరియే ఇప్పుడు శ్రీరాముడుగా అవతరించినాడు. (దో॥ 48. క.)

మాసపారాయణము-ఇఱువది ఐదవ విరామము

దో- కాలరూప ఖల బన దహన, గునాగార ఘనబోధ ।
సివ బిరంచి జెహి సేవహిఁ, తాసోఁ కవన బిరోధ ॥ 48(ఖ) ॥

అతడు కాలస్వరూపుడు. దుష్టసమూహమనెడి వనమును భస్మమొనర్చుటయందు అగ్నితుల్యుడు. గుణనిధి, జ్ఞానఖని, బ్రహ్మరుద్రాదులు అతనిని సేవింతురు. అతనితో వైరమేల? (దో॥ 48. ఖ)

చౌ- పరిహరి బయరు దేహు బైదేహీ । భజహు కృపానిధి పరమ సనేహీ ॥
తాకే బచన బాన సమ లాగే । కరిఆ ముహ కరి జాహి అభాగే ॥ 1 ॥
బూఢ భఏసి న త మరతేఉఁ తోహీ । అబ జని నయన దేఖావసి మోహీ ॥
తెహిఁ అపనే మన అస అనుమానా । బధ్యో చహత ఏహి కృపానిధానా ॥ 2 ॥
సో ఉఠి గయఉ కహత దుర్బాదా । తబ సకోప బోలేఉ ఘననాదా ॥
కౌతుక ప్రాత దేఖిఅహు మోరా । కరిహఉఁ బహుత కహౌఁ కా థోరా ॥ 3 ॥
సుని సుత బచన భరోసా ఆవా । ప్రీతి సమేత అంక బైఠావా ॥
కరత బిచార భయఉ భినుసారా । లాగే కపి పుని చహూఁ దుఆరా ॥ 4 ॥
కోపి కపిన్హ దుర్ఘట గఢు ఘేరా । నగర కోలాహలు భయఉ ఘనేరా ॥
బిబిధాయుధ ధర నిసిచర ధాఏ । గఢ తే పర్బత సిఖర ఢహాఏ ॥ 5 ॥

కావున వైరమును మాని, వైదేహిని ఆయనకు అప్పగింపుము. దయాసాగరుడును, పరమస్నేహశీలియునైన శ్రీరాముని భజింపుము. “రావణునకీమాటలు బాణములవలె గ్రుచ్చుకొనెను. అతడిట్లనెను. “ఓరీ! దౌర్భాగ్యుడా! నీ ముఖానికి మసిపూసికొని వెళ్లు. దానిని నాకు చూపకుము. ముసలి వాడవు గావున నిన్ను చంపక వదలివేయుచున్నాను. ఇకమీదట నాకు కన్పింపవలదు. దూరముగా వెళ్లిపో” మాల్యవంతుడు తన మనస్సులో “కృపానిధియైన శ్రీరామునిచేతిలో వీనికి చావుతప్పదు” అని యనుకొనుచు రావణుని దుర్భాషలకు బాధపడుచు వెళ్లి పోయెను. పిమ్మట మేఘనాదుడు క్రోధావేశముతోనిట్లనెను. “తండ్రీ! రేపు ఉదయమున నేను చేయబోవు ఘనకార్యములను చూడుడు. నేను మాటలు చెప్పను. క్రియ చేసి చూపింతును. ఇప్పుడు ఎంత చెప్పినను తక్కువయే” పుత్రుని వచనములను విని, వానిపై రావణునకు నమ్మకము ఏర్పడెను. ప్రేమతో అతనిని తన యొడిలో కూర్చుండ బెట్టుకొనెను. వారు సమాలోచనములను చేయుచుండగనే తెల్లవాఱెను. వానరులు మఱల నాలుగు ద్వారములకడ గుమిగూడిరి. వారు దుర్గమమైన కోటలను ముట్టడించిరి. నగరమున కోలాహలములు చెలరేగెను. రాక్షససైనికులు వివిధశస్త్రాస్త్రములతో కోటలపైకెక్కి పర్వత శిఖరములను శత్రు సైనికులపై విసరి వేసిరి. (చౌ॥ 1-5)

ఛం-ఢాహే మహీధర సిఖర కోటిన్హ బిబిధ బిధి గోలా చలే ।
ఘహరాత జిమి పబిపాత గర్జత జను ప్రలయ కే బాదలే ॥
మర్కట బికట భట జుటత కటత న లటత తన జర్జర భఏ ।
గహి సైల తెహి గఢ పర చలావహిఁ జహఁ సో తహఁ నిసిచర హఏ ॥

వారు అసంఖ్యాకములైన పర్వతశిఖరములను విసరివేసిరి. నానావిధమారణాయుధములను ప్రయోగించిరి. అవి వజ్రాయుధములవలె దిక్కులను పిక్కటిల్ల జేయుచు గర్జాధ్వనులతో వచ్చెను. యోధులు ప్రళయకాలగర్జనలను గావించిరి. భయంకర వానరయోధులు శత్రువులతో తలపడిరి. గాయపడినను, శరీరము జర్జరీ భూతమైనను వారు ఒడలేదు. ఓటమినంగీకరింప లేదు. వారు ఆశిఖరములనే చేతులతో పట్టుకొని, కోటమీదికి విసరి వేయుచుండిరి. రాక్షసులు అక్కడికక్కడే మరణించుచుండిరి. (ఛం)

దో- మేఘనాద సుని శ్రవన అస, గఢు పుని ఛేంకా ఆఇ।
ఉతర్యో బీర దుర్గ తేం, సన్ముఖ చల్యో బజాఇ॥ 49 ॥

వానరులు వచ్చి మఱల కోటను ముట్టడించినారని విని, మేఘనాదుడు కోట క్రింది భాగమునకు వచ్చి, ఢంకాలను మ్రోగించుచు వారిని ఎదుర్కొనెను. (దో॥ 49)

మేఘనాదుని భీకరసమరము

చౌ- కహఁ కోసలాధీస ద్వౌ భ్రాతా। ధన్వీ సకల లోక బిఖ్యాతా॥
కహఁ నల నీల దుబిద సుగ్రీవా। అంగద హనూమంత బల సీంవా॥ 1 ॥
కహాఁ బిభీషను భ్రాతాద్రోహీ। ఆజు సబహి హఠి మారఉఁ ఓహీ॥
అస కహి కఠిన బాన సంధానే। అతిసయ క్రోధ శ్రవన లగి తానే॥ 2 ॥
సర సమూహ సో ఛాడై లాగా। జను సపచ్ఛ ధావహిఁ బహు నాగా॥
జహఁ తహఁ పరత దేఖిఅహిఁ బానర। సన్ముఖ హోఇ న సకే తెహి అవసర॥ 3 ॥
జహఁ తహఁ భాగి చలే కపి రీఛా। బిసరీ సబహి జుద్ధ కై ఈఛా॥
సో కపి భాలు న రన మహఁ దేఖా। కీన్హేసి జెహి న ప్రాన అవసేషా॥ 4 ॥

అతడు బిగ్గరగా అరచుచు పలికెను. "సమస్త లోకములలో ధనుర్ధారులుగా ప్రసిద్ధి గాంచిన సోదరులైన ఆ ఇద్దఱు కోసలరాజకుమారు లెక్కడ? నల, నీల, ద్వివిద, సుగ్రీవులును, అపార బలశాలురైన అంగద హనుమదాదులును ఎక్కడ? ఆ భ్రాతృద్రోహి విభీషణుడెక్కడ? నేడు వీరినందఱిని తప్పక చంపెదను." ఇట్లు పలికి, భయంకరములైన బాణములను సంధించి, ధనుస్సును ఆకర్ణాంతము లాగెను. బాణముల వర్షమును గురిపించెను. అవి రెక్కలున్న సర్పములవలె వేగముగా సాగిపోవుచుండెను. వానరులు ఎక్కడివారక్కడనే పడిపోవుచుండిరి. ఆ సమయమున అతనిని ఎదిరించువారు ఎవ్వరును అక్కడ లేకుండిరి. భల్లూకవానరులు నలుదెసలకును పాఱిపోయిరి. పోరాటవిషయమునే మఱచిరి. రణభూమిలో వారు మూర్ఛితులై, ప్రాణావశిష్టులై యుండిరి. (చౌ॥ 1-4)

దో- దస దస సర సబ మారెసి, పరే భూమి కపి బీర।
సింహనాద కరి గర్జా, మేఘనాద బల ధీర॥ 50 ॥

పిమ్మట మేఘనాదుడు ఒక్కొక్కరిపై పదేసి బాణములను ప్రయోగించెను. వానర వీరులందఱును నేలపై పడిపోయిరి. అప్పుడు ప్రబలుడైన ధీర మేఘనాదుడు సింహగర్జన చేయసాగెను. (దో॥ 50)

చౌ- దేఖి పవనసుత కటక బిహాలా। క్రోధవంత జను ధాయఉ కాలా॥
మహాసైల ఎక తురత ఉపారా। అతి రిస మేఘనాద పర డారా॥ 1 ॥

ఆవత దేఖి గయఉ నభ సోఈ । రథ సారథీ తురగ సబ ఖోఈ ॥
బార బార పచార హనుమానా । నికట న ఆవ మరము సో జానా ॥ 2 ॥
రఘుపతి నికట గయఉ ఘననాదా । నానా భాఁతి కరేసి దుర్బాదా ॥
అస్త్ర సస్త్ర ఆయుధ సబ డారే । కౌతుకహీఁ ప్రభు కాటి నివారే ॥ 3 ॥
దేఖి ప్రతాప మూఢ ఖిసిఆనా । కరై లాగ మాయా బిధి నానా ॥
జిమి కోఉ కరై గరుడ సైఁ ఖేలా । డరపావై గహి స్వల్ప సపేలా ॥ 4 ॥

తమ సైన్యమంతయును వ్యాకులపాటునకు గురియైనట్లు గమనించి, పవనసూనుడు అతిక్రోధముతో సాక్షాత్తు కాలునివలె శత్రువులమీదికి పరుగుదీసెను. అందఱును చూచుచుండగనే అతడు మిగుల క్రుద్ధుడై ఒక మహాపర్వతమును పెకలించి ఎత్తి, మేఘనాదునిపై కోపముతో విసరి వేసెను. తనమీదికి వచ్చుచున్న పర్వతమును జూచి అతడు ఆకాశమునకు ఎగిరెను. అంతట రథము ముక్కలాయెను. సారథి హతుడయ్యెను. గుఱ్ఱములు మరణించెను. హనుమంతుడతనిని మాటి మాటికిని యుద్ధమునకు రెచ్చగొట్టెను. కాని హనుమంతుని బల రహస్యమును ఎఱిగిన వాడు గావున మేఘనాదుడు అతని కడకు రాలేదు. పిమ్మట మేఘనాదుడు శ్రీరాముని కడకు వచ్చి, పెక్కురీతుల దుర్భాషలాడెను. అతడు శ్రీరామునిపై అనేకశస్త్రాస్త్రములను, ఆయుధములను ప్రయోగించెను. కాని ప్రభువు వాటినన్నింటిని అవలీలగా వమ్ముగావించెను. శ్రీరాముని బలపరాక్రమములను జూచి, ఆ మూర్ఖుడు లజ్జితుడై, నానావిధములగు మాయలు పన్నెను. అతనిప్రయత్నము 'చిన్న పామును చేత బట్టుకొని గరుడుని బెదరించినట్లు' ఉండెను. (చౌ॥ 1-4)

దో- జాసు ప్రబల మాయా బస, సివ బిరంచి బడ ఛోట ।
తాహి దిఖావఇ నిసిచర, నిజ మాయా మతి ఖోట ॥ 51 ॥

తన మాయ చేత బ్రహ్మరుద్రాది మహామహులనే వశపఱచుకొనగలిగిన శ్రీరామచంద్రప్రభువుపై దుష్ట బుద్ధియైన ఆ నిశాచరుడు తనరాక్షసమాయలను ప్రయోగించెను. (దో॥ 51)

చౌ- నభ చఢి బరష బిపుల అంగారా । మహి తే ప్రగట హోహిఁ జలధారా ॥
నానా భాఁతి పిసాచ పిసాచీ । మారు కాటు ధుని బోలహిఁ నాచీ ॥ 1 ॥
బిష్టా పూయ రుధిర కచ హాడా । బరషఇ కబహుఁ ఉపల బహు ఛాడా ॥
బరషి ధూరి కీన్హేసి అఁధిఆరా । సూఝ న ఆపన హాథ పసారా ॥ 2 ॥
కపి అకులానే మాయా దేఖేఁ । సబ కర మరన బనా ఏహి లేఖేఁ ॥
కౌతుక దేఖి రామ ముసుకానే । భఏ సభీత సకల కపి జానే ॥ 3 ॥
ఏక బాన కాటీ సబ మాయా । జిమి దినకర హర తిమిర నికాయా ॥
కృపాదృష్టి కపి భాలు బిలోకే । భఏ ప్రబల రన రహహిఁ న రోకే ॥ 4 ॥

ఆకాశమునకెగిరి ఆ ఇంద్రజిత్తు నిప్పుల వర్షమును కురిపింపసాగెను. భూమినుండి జలధారలు బయటికి చిమ్మునట్లు చేసెను. నానా విధములైన పిశాచములు నాట్యము చేయుచు 'చంపుడు, నఱుకుడు' అని అఱవ సాగెను. ఒక్కొక్కసారి అతడు మలమూత్రములను చీము, నెత్తురు, వెంట్రుకలు, ఎముకలు మొదలగు వానిని వర్షించుచుండెను.

మఱియొక సారి ఎడతెగని ఱాళ్లవర్షమును కురిపించుచుండెను. వేఱొకతరి ధూళిని గురిపించి, 'తమ చేతులనే తాము చూడలేనంతగా' చీకటిని సృష్టించెను. ఈ మాయలకు వానరులు తికమకలపాలై 'ఈ దెబ్బతో అందఱును మరణించుట తథ్యము' అని భావించిరి. ఈ దృశ్యమును జూచి, శ్రీరాముడు ఒక చిఱునవ్వు నవ్వెను. వానరులందఱును భయభ్రాంతులైనట్లు గ్రహించి, సూర్యుడు చిమ్మచీకట్లను పాఱద్రోలినట్లు ఒకేఒక బాణముతో వానిమాయలనన్నింటిని పటాపంచలు గావించెను. పిమ్మట భల్లూక వానరములపై తనకృపాదృష్టిని ప్రసరింపజేసెను. వారు మఱల శక్తిసంపన్నులై నిలువరింప రాని ఆవేశముతో పోరాడుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఆయసు మాగి రామ పహిం, అంగదాది కపి సాథ ।
లచిమన చలే క్రుద్ధ హోఇ, బాన సరాసన హాథ ॥ 52 ॥

శ్రీరాముని ఆజ్ఞను పొంది, లక్ష్మణుడు ధనుర్బాణములను గైకొని, క్రుద్ధుడై అంగదాది వానర ప్రముఖులతో బయలుదేఱెను. (దో॥ 52)

చౌ- ఛతజ నయన ఉర బాహు బిసాలా । హిమగిరి నిభ తను కఛు ఏక లాలా ॥
ఇహాఁ దసానన సుభట పఠాఏ । నానా అస్త్ర సస్త్ర గహి ధాఏ ॥ 1 ॥
భూధర నఖ బిటపాయుధ ధారీ । ధాఏ కపి జయ రామ పుకారీ ॥
భిరే సకల జోరిహి సన జోరీ । ఇత ఉత జయ ఇచ్ఛా నహిఁ థోరీ ॥ 2 ॥
ముఠికన్హ లాతన్హ దాతన్హ కాటహిఁ । కపి జయసీల మారి పుని డాటహిఁ ॥
మారు మారు ధరు ధరు ధరు మారూ । సీస తోరి గహి భుజా ఉపారూ ॥ 3 ॥
అసి రవ పూరి రహీ నవ ఖండా । ధావహిఁ జహఁ తహఁ రుండ ప్రచండా ॥
దేఖహిఁ కౌతుక నభ సుర బృందా । కబహుఁక బిసమయ కబహుఁ అనందా ॥ 4 ॥

అతని కన్నులు నిప్పులు కురియుచుండెను. వెడల్పైన వక్షస్థలముతో, దీర్ఘబాహువులతో హిమాలయ పర్వతమువలెనున్న అతనిగౌరవర్ణశరీరకాంతి ఎఱుపెక్కెను. రావణుడును మేఘనాదునకు బాసటగా సమరయోధులను కొందఱిని పంపెను. వారనేక శస్త్రాస్త్రములను దీసికొని, ఒక్కుమ్మడిగా రణరంగమున దూకిరి. 'శ్రీరామచంద్రునకు జయము జయము' అనుచు వానరులు పర్వతములను, వృక్షములను నఖములను ఆయుధములుగా జేసికొని వారిని ముప్పు తిప్పలు పెట్టుచుండిరి. వానరులును, రాక్షసులును ప్రబలమైన విజయ కాంక్షలతో వీరోచితముగా పోరాడుచుండిరి. వానరులు రాక్షసులపై విరుచుకొని పడి వారిని పిడికిళ్లతో పొడిచిరి, కాళ్ళతో తన్నిరి, పండ్లతో కొఱికిరి, కొట్టి కొట్టి బాధించిరి. "కొట్టుడు, కొట్టుడు, పట్టుకొని చంపుడు, చంపుడు, తలలు నఱకుడు, భుజములను ఖండింపుడు'' ఇట్టి అఱుపులతో నవఖండములు నిండిపోయెను. తలలులేని మొండెములు అటునిటు పఱుగెత్తుచుండెను. దేవతలు ఆకాశము నుండి ఈ దృశ్యములను వినోదముగా చూచుచుండిరి. వారికి విస్మయానందములు కలుగు చుండెను. (చౌ॥ 1-4)

దో- రుధిర గాడ భరి భరి జమ్యో, ఊపర ధూరి ఉడాఇ ।
జను అఁగార రాసిన్హ పర, మృతక ధూమ రహ్యో ఛాఇ ॥ 53 ॥

రణ భూమి రక్తసిక్తమయ్యెను. దానిపై ధూళి క్రమ్ముకొని నిప్పులపై బూడిద కప్పినట్లుండెను. (దో॥ 53)

లక్ష్మణుడు మూర్ఛిల్లుట-

చౌ- ఘాయల బీర బిరాజహిఁ కైసే । కుసుమిత కింసుక కే తరు జైసే ॥
లఛిమన మేఘనాద ద్వౌ జోధా । భిరహిఁ పరసపర కరి అతి క్రోధా ॥ 1 ॥
ఏకహి ఏక సకఇ నహిఁ జీతీ । నిసిచర ఛల బల కరఇ అనీతీ ॥
క్రోధవంత తబ భయఉ అనంతా । భంజెఉ రథ సారథీ తురంతా ॥ 2 ॥
నానా బిధి ప్రహార కర సేషా । రాచ్ఛస భయఉ ప్రాన అవసేషా ॥
రావన సుత నిజ మన అనుమానా । సంకర భయఉ హరిహి మమ ప్రానా ॥ 3 ॥
బీరఘాతినీ ఛాడిసి సాఁగీ । తేజ పుంజ లఛిమన ఉర లాగీ ॥
మురుఛా భఈ సక్తి కే లాగేఁ । తబ చలి గయఉ నికట భయ త్యాగేఁ ॥ 4 ॥

గాయపడిన యోధులు పూలతోనిండిన మోదుగుచెట్లవలె ఒప్పుచుండిరి. లక్ష్మణుడును, మేఘనాదుడును (ఇరువురును) సమాన యోధులే. వారు అత్యంతావేశములతో పరస్పరము ఒడలు మఱచి, పోరాడుచుండిరి. రాక్షసుడైన మేఘనాదుడు మోసమునకును, అధర్మమునకును ఒడిగట్టుచుండెను. అనంతుడైన (శేషుడు) లక్ష్మణుడు భీకరకోపాకృతితో ఇంద్రజిత్తు రథమును భగ్నమొనర్చి, సారథిని కొట్టి క్రింద పడిపోవునట్లు చేసెను. అతని ప్రహారములకు ఇంద్రజిత్తుప్రాణములు అన్నుబట్టెను. "ఇప్పుడు తీవ్ర సంకటపరిస్థితి వచ్చిపడినది. ఇతని చేతిలో నా ప్రాణములు దక్కవు" అని భావించి రావణ పుత్రుడు 'వీరఘాతిని' అను శక్తిని ప్రయోగించెను. తేజోరాశియైన ఆ శక్తి లక్ష్మణుని వక్షమునకు తగిలెను. లక్ష్మణుడు మూర్ఛితుడాయెను. అప్పుడు మేఘనాదుడు నిర్భయముగా అతనిని సమీపించెను. (చౌ॥ 1-4)

దో- మేఘనాద సమ కోటి సత, జోధా రహే ఉఠాఇ ।
జగదాధార సేష కిమి, ఉఠై చలే ఖిసిఆఇ ॥ 54 ॥

మేఘనాదునితో సమానమైన బలముగల అసంఖ్యాకయోధులు లక్ష్మణుని ఎత్తుకొనిపోవుటకు ప్రయత్నించిరి. కాని జగదాధారుడైన ఆదిశేషుని అవతారమును ఎవరెత్తగలరు? వారు సిగ్గుతో వెనుదిరిగిరి. (దో॥ 54)

చౌ- సును గిరిజా క్రోధానల జాసూ । జారఇ భువన చారిదస ఆసూ ॥
సక సంగ్రామ జీతి కో తాహీ । సేవహిఁ సుర నర అగ జగ జాహీ ॥ 1 ॥
యహ కౌతూహల జానఇ సోఈ । జా పర కృపా రామ కై హోఈ ॥
సంధ్యా భఇ ఫిరి ద్వౌ బాహనీ । లగే సఁభారన నిజ నిజ అనీ ॥ 2 ॥
బ్యాపక బ్రహ్మ అజిత భువనేస్వర । లఛిమన కహాఁ బూఝ కరునాకర ॥
తబ లగి లై ఆయఉ హనుమానా । అనుజ దేఖి ప్రభు అతి దుఖ మానా ॥ 3 ॥

జామవంత కహ బైద సుషేనా । లంకా౦ రహఇ కొ పఠఈ లేనా ॥
ధరి లఘు రూప గయఉ హనుమంతా । ఆనేఉ భవన సమేత తురంతా ॥ 4 ॥

(శివుడు పల్కుచున్నాడు) గిరిజా! వినుము. లక్ష్మణుని క్రోధాగ్ని పదునాలుగులోకములను భస్మమొనర్పగలదు. సమస్త స్థావరజంగమ ప్రాణులు, దేవతలు, మనుష్యులు, అతనిని సేవించుచుందురు. అట్టి మహావీరుని యుద్ధమున ఎవరు జయింపగలరు? శ్రీరామునికృపకు పాత్రుడైనవాడే ఈ అద్భుత లీలలను తెలిసికొనగలడు. సాయంసమయమగుటచే ఉభయపక్షములవారును యథాస్థానములకు చేరిరి. సేనాపతులు తమతమసేనలను కూడగట్టుకొనసాగిరి. సర్వవ్యాపకుడును, పరబ్రహ్మయు, అజేయుడును, సకలభువనాధిపతియు, కరుణానిధియు ఐన శ్రీరాముడు 'లక్ష్మణుడు ఎక్కడ? అని యడిగెను. అప్పటికే హనుమంతుడు లక్ష్మణుని అచటికి తీసికొనివచ్చియుండెను. తన తమ్ముని స్థితిని జూచి, శ్రీరాముడు మిగుల దుఃఖితుడాయెను. జాంబవంతుడిట్లనెను. "లంకలోసుషేణుడు అనువైద్యుడు గలడు. అతనిని ఇచటికి ఎవరు తీసికొని రాగలరు?" వెంటనే హనుమంతుడు సూక్ష్మరూపియై వెళ్లి, ఇంటితో గూడ అతనిని తీసికొని వచ్చెను. (చౌ॥ 1-4)

దో- రామ పదారబింద సిర, నాయఉ ఆఇ సుషేన ।
కహా నామ గిరి ఔషధీ, జాహు పవనసుత లేన ॥ 55 ॥

సుషేణుడు శ్రీరామునిపాదపద్మములకు శిరసా ప్రణమిల్లెను. అతడు ఒక పర్వతము పేరును, దానిపై నుండెడి ఒక ఓషధినామమును దెలిపి, "ఆంజనేయా! నీవు వెళ్లి, ఆ ఓషధిని తీసికొని రమ్ము" అని పలికెను. (దో॥ 55)

ఓషధికై హనుమంతుడు వెడలుట - కాలనేమిని హతమార్చుట

చౌ- రామ చరన సరసిజ ఉర రాఖీ । చలా ప్రభంజన సుత బల భాషీ ॥
ఉహా౦ దూత ఏక మరము జనావా । రావను కాలనేమి గృహ ఆవా ॥ 1 ॥
దసముఖ కహా మరము తెహి౦ సునా । పుని పుని కాలనేమి సిరు ధునా ॥
దేఖత తుమ్హహి నగరు జెహి౦ జారా । తాసు పంథ కో రోకన పారా ॥ 2 ॥
భజి రఘుపతి కరు హిత ఆపనా । ఛా౦డహు నాథ మృషా జల్పనా ॥
నీల కంజ తను సుందర స్యామా । హృదయ౦ రాఖు లోచనాభిరామా ॥ 3 ॥
మై౦ తై౦ మోర మూఢతా త్యాగూ । మహా మోహ నిసి సూతత జాగూ ॥
కాల బ్యాల కర భచ్ఛక జోఈ । సపనెహు౦ సమర కి జీతిఅ సోఈ ॥ 4 ॥

వాయుసుతుడైన హనుమంతుడు "సరే! ఇప్పుడే తీసికొనిరాగలను" అనియనుచు-తన హృదయమున శ్రీరాముని పాదసరోజములను స్మరించుచు ఓషధికై బయలుదేఱెను. అక్కడ ఒక దూత రావణునకు ఈ వృత్తాంతమునంతయు వివరించెను. దశముఖుడు 'కాలనేమి' అను రాక్షసునియింటికి వెళ్లి, విషయమును వివరించి, సహాయమడిగెను. కాలనేమి తననెత్తి బాదుకొనుచు పలికెను. "మార్గమధ్యములో ఇప్పుడా హనుమంతుని ఆపగలవాడెవ్వడు? నీ కనులముందే అతడు లంకను కాల్చలేదా? శ్రీ రఘునాథుని ఆరాధించి, హాయిగా ఉండుము. ప్రభూ! ఈ మిథ్యాప్రగల్భములను మానుము. నేత్రానందకరుడు నీలోత్పలశ్యామసుందరుడు ఐన శ్రీరాముని నీ

హృదయమున నిలుపుకొనుము. నేను, నీవు, అనెడి భేదభావమును, మమత్వమును, మూఢత్వమును త్యజింపుము. నీవు మహామోహములో నిద్రించుచున్నావు. ఇప్పుడైనను దానినుండి మేల్కొనుము. కాలసర్పమునుగూడ కబళింపగలవానిని కలలో నైనను యుద్ధమున ఎవడు జయింపగలడు.?'' (చౌ॥ 1-4)

దో- సుని దసకంఠ రిసాన అతి, తెహిఁ మన కీన్హ బిచార।
రామ దూత కర మరౌఁ బరు, యహ ఖల రత మల భార॥ 56॥

ఈ మాటలను వినినంతనే రావణుడు మిక్కిలి క్రుద్ధుడాయెను. అప్పుడు కాలనేమి తన మనస్సులో ఇట్లనుకొనెను. "ఈ దుష్టుడు పాపకృత్యములలో మునిగినాడు. నేను శ్రీరామునిదూతచేతిలో మృతిచెందుటయే మేలు." (దో॥ 56)

చౌ- అస కహి చలా రచిసి మగ మాయా । సర మందిర బర బాగ బనాయా ॥
మారుతసుత దేఖా సుభ ఆశ్రమ । మునిహి బూఝి జల పియౌఁ జాఇ శ్రమ ॥ 1 ॥
రాచ్ఛస కపట బేష తహఁ సోహ । మాయాపతి దూతహి చహ మోహ ॥
జాఇ పవనసుత నాయఉ మాథా । లాగ సో కహై రామ గున గాథా ॥ 2 ॥
హోత మహా రన రావన రామహిఁ । జితిహహిఁ రామ న సంసయ యా మహిఁ ॥
ఇహాఁ భఏఁ మైఁ దేఖఉఁ భాఈ । గ్యానదృష్టి బల మొహి అధికాఈ ॥ 3 ॥
మాగా జల తెహిఁ దీన్హ కమండల । కహ కపి నహిఁ అఘాఉఁ థోరేఁ జల ॥
సర మజ్జన కరి ఆతుర ఆవహు । దిచ్ఛా దేఉఁ గ్యాన జెహిఁ పావహు ॥ 4 ॥

ఇట్లాలోచించి కాలనేమి ఆంజనేయుడు వెళ్లుచున్నమార్గములో మాయలు పన్నెను. ఒక అందమైన వనమును, అందు ఒక సరోవరమును, మందిరమును కల్పించెను. పవనసుతుడు ఆశ్చర్యకరమైన ఒక సుందర-ఆశ్రమమును గాంచి, 'ఇక్కడ మునియనుమతితో దాహము తీర్చుకొని బడలికను తొలగించు కొందును' అని తలంచెను. కాలనేమి అచట కపటముని వేషముతో ఉండెను. అతడు తనమాయచేత మాయాపతియైన శ్రీరామునిదూతను మోహింప జేయదలచెను. పావని ఆయనకు నమస్కరించెను. ఆ రాక్షసుడు శ్రీరామునిగుణములను గానముచేయుచు ఇట్లు పల్కెను. "రామరావణులమధ్య ఘోరమైన యుద్ధము జరుగుచున్నది. శ్రీరాముడు గెలుచును. ఇందు సందేహము లేదు. సోదరా! నాజ్ఞాన దృష్టితో ఇక్కడినుండియే అన్నింటిని చూచుచున్నాను.'' హనుమంతుడతనిని నీరడుగగానే అతడు తన కమండలమును ఇచ్చెను. హనుమంతుడు "ఈ కొంచెము జలముతో నా దాహము తీరదు" అని పలికెను. కాలనేమి "ఈ చెఱువులో స్నానము చేసిరమ్ము. నేను నీకు దీక్షను ఇచ్చెదను.'' నీకు జ్ఞానోదయమగును అని పలికెను. (చౌ॥ 1-4)

దో- సర పైఠత కపి పద గహా, మకరీఁ తబ అకులాన।
మారీ సో ధరి దిబ్య తను, చలీ గగన చఢి జాన॥ 57॥

హనుమంతుడు సరోవరమున దిగగానే అతి శీఘ్రముగా ఒక మొసలి ఆయన పాదమును గట్టిగా ఒడిసిపట్టుకొనెను. మారుతి దానిని చంపి వేసెను. అది దివ్యశరీరమును దాల్చి అప్సరసయై విమానముపై ఆకాశ మార్గమున వెళ్లెను. (దో॥ 57)

చౌ- కపి తవ దరస భఇఉఁ నిష్పాపా । మిటా తాత మునిబర కర సాపా ॥
ముని న హోఇ యహ నిసిచర ఘోరా । మానహు సత్య బచన కపి మోరా ॥ 1 ॥
అస కహి గఈ అపఛరా జబహీఁ । నిసిచర నికట గయఉ కపి తబహీఁ ॥
కహ కపి ముని గురదఛినా లేహూ । పాఛేఁ హమహి మంత్ర తుమ్హ దేహూ ॥ 2 ॥
సిర లంగూర లపేటి పఛారా । నిజ తను ప్రగటేసి మరతీ బారా ॥
రామ రామ కహి ఛాడేసి ప్రానా । సుని మన హరషి చలేఉ హనుమానా ॥ 3 ॥
దేఖా సైల న ఔషధ చీన్హా । సహసా కపి ఉపారి గిరి లీన్హా ॥
గహి గిరి నిసి నభ ధావత భయఊ । అవధపురీ ఊపర కపి గయఊ ॥ 4 ॥

ఆ సుందరి వెళ్లుచు ఇట్లు పలికెను. "ఓ వానరా! నీ దర్శనమువలన నాకు పాపవిముక్తి కలిగినది. నాకు మునీశ్వరుడిచ్చిన శాపముకూడ తొలగినది. ఓ కపీశ్వరా! ఇతడు మునిగాడు ఘోరరాక్షసుడు నా మాట సత్యము, నమ్ముము" అట్లు పలికి ఆ అప్సరస వెళ్లిపోయిన పిమ్మట హనుమంతుడు ఆరాక్షసుని కడకు వచ్చి ఇట్లనెను "ఓ మునీశ్వరా మొదట మీరు గురుదక్షిణ స్వీకరింపుడు. ఉపదేశమును ఆ పిమ్మట చేయవచ్చును" ఆంజనేయుడు అతనితలచుట్టును వాలమునుచుట్టి అతనిని నేలకేసి కొట్టెను. మరణ సమయమున కాలనేమి తననిజరూపమును దాల్చి 'రామ రామ' అనుచు ప్రాణములను వదిలెను. అతనినోటినుండి రామనామమును విని మారుతి ప్రసన్న మనస్కుడయ్యెను. అచ్చట నుండి బయలు దేఱి, ఆ పర్వతము పైకి చేరెను. కాని ఓషధిని గుర్తింపలేకపోయెను. అప్పుడు హనుమంతుడు ఆ పర్వతమునే పెకలించుకొని, రాత్రికి రాత్రే దానిని దీసికొని ఆకాశమార్గమున బయలు దేఱెను. ఆయన ప్రయాణము అయోధ్యా నగరము మీదుగా సాగుచుండెను. (చౌ॥ 1-4)

సంజీవనీ పర్వతమును తీసికొని వచ్చు మారుతితో భరతుని సమాగమము

దో- దేఖా భరత బిసాల అతి, నిసిచర మన అనుమాని ।
బిను ఫర సాయక మారేఉ, చాప శ్రవన లగి తాని ॥ 58 ॥

ఆకాశమున ఒక బృహత్స్వరూపము వెళ్లుచుండగా దానిని భరతుడు గాంచెను. అతడొక రాక్షసుడై యుండవచ్చునని అనుమానించెను. ధనుస్సును ఆకర్ణాంతములాగి, ములికిలేని బాణమును వదలెను. (దో॥ 58)

చౌ- పరేఉ మురుఛి మహి లాగత సాయక । సుమిరత రామ రామ రఘునాయక ॥
సుని ప్రియ బచన భరత తబ ధాఏ । కపి సమీప అతి ఆతుర ఆఏ ॥ 1 ॥
బికల బిలోకి కీస ఉర లావా । జాగత నహిఁ బహు భాఁతి జగావా ॥
ముఖ మలీన మన భఏ దుఖారీ । కహత బచన భరి లోచన బారీ ॥ 2 ॥
జెహిఁ బిధి రామ బిముఖ మోహి కీన్హా । తెహిఁ పుని యహ దారున దుఖ దీన్హా ॥
జౌఁ మోరేఁ మన బచ అరు కాయా । ప్రీతి రామ పద కమల అమాయా ॥ 3 ॥

తౌ కపి హోఁఉ బిగత శ్రమ సూలా । జౌం మో పర రఘుపతి అనుకూలా ॥
సునత బచన ఉఠి బైఠ కపీసా । కహి జయ జయతి కోసలాధీసా ॥ 4 ॥

ఆ బాణము యొక్క ధాటికి సంజీవని పర్వతమును దీసికొని వచ్చుచున్న హనుమంతుడు 'రామా! రామా! రఘుపతీ!' అనుచు నేలపై బడి మూర్ఛితుడాయెను. ఈ ప్రియవచనములను వినిన వెంటనే భరతుడు మిక్కిలి ఆతురతతో పరుగెత్తుకొని హనుమంతునికడకు వచ్చెను. వికలుడైన ఆ మారుతిని జూచి భరతుడు అతనిని తనహృదయమునకు హత్తుకొనెను. అతనికి స్పృహ తెప్పించుటకై పెక్కు ప్రయత్నములను జేసెను. కాని స్పృహరాలేదు. భరతునిముఖము వెలవెలబోయెను. మనస్సులో బాధ పడెను, కన్నుల నీరు నిండెను. అతడిట్లనెను. "విధాత నన్ను శ్రీరామునకు విముఖునిగా జేసెను. మఱల ఈ ఆపదగూడ సంభవించినది. త్రికరణశుద్ధిగా నాకు శ్రీరామునిచరణకమలములయందు నిశ్చలమైన భక్తి యున్నచో, శ్రీరామచంద్రునికృప నాపై ప్రసరించుచున్నచో, ఈ వానరుడు శ్రమనుండియు ఈ బాధనుండియు బయటపడుగాక". ఈ మాటలు చెవిన బడినంతనే కపీశ్వరుడైన హనుమంతుడు అయోధ్యానాథుడైన శ్రీరామచంద్రునకు 'జయము, జయము' అనియనుచు లేచి కూర్చొనెను. (చౌ॥ 1-4)

సో - లీన్హ కపిహి ఉర లాఇ, పులకిత తను లోచన సజల ।
ప్రీతి న హృదయఁ సమాఇ, సుమిరి రామ రఘుకుల తిలక ॥ 59 ॥

భరతుడు పావనిని తన హృదయమునకు హత్తుకొనెను. అతని శరీరము పులకించెను. నేత్రములలో ఆనందాశ్రువులు నిండెను. రఘువంశతిలకుడైన శ్రీరామచంద్రుని స్మరణముతో అతని హృదయము ప్రేమతో నిండిపోయెను. (సో॥ 59)

చౌ- తాత కుసల కహు సుఖనిధాన కీ । సహిత అనుజ అరు మాతు జానకీ ॥
కపి సబ చరిత సమాస బఖానే । భఏ దుఖీ మన మహుఁ పఛితానే ॥ 1 ॥
అహహ దైవ మైం కత జగ జాయఉఁ । ప్రభు కే ఏకహు కాజ న ఆయఉఁ ॥
జాని కుఅవసరు మన ధరి ధీరా । పుని కపి సన బోలే బలబీరా ॥ 2 ॥
తాత గహరు హోఇహి తోహి జాతా । కాజు నసాఇహి హోత ప్రభాతా ॥
చఢు మమ సాయకు సైల సమేతా । పఠవౌం తోహి జహఁ కృపానికేతా ॥ 3 ॥
సుని కపి మన ఉపజా అభిమానా । మోరేం భార చలిహి కిమి బానా ॥
రామ ప్రభావ బిచారి బహోరీ । బంది చరన కహ కపి కర జోరీ ॥ 4 ॥

భరతుడు పలికెను. "నాయనా! తమ్ముడైన లక్ష్మణుడును, తల్లి జానకీ దేవియు, శ్రీరామచంద్ర ప్రభువూ క్షేమమే గదా!" హనుమంతుడు సంక్షిప్తముగా జరిగిన కథనంతయును దెలిపెను. దానిని విని, భరతుడు దుఃఖితుడై మనస్సులోనే పశ్చాత్తాపపడెను. "ఓ దేవా! నేనీ ప్రపంచములో ఎందులకు జన్మించితిని? శ్రీరాముని కార్యములలో ఒక్కదానికిగూడ నేను ఉపయోగపడలేక పోయితిని." పరిస్థితులు తనకు అనుకూలముగా లేవని యెఱింగి, ధైర్యము వహించి, పరాక్రమశాలియైన భరతుడు హనుమంతునితో పలికెను. "నాయనా! నీవు అక్కడికి చేరుటలో ఆలస్యమగును. తెల్లవాఱినచో నీప్రయత్నము సఫలముగాక పోవచ్చును. కావున పర్వతముతో గూడ నా బాణముపై అధిరోహించుము.

నేను కృపానిధియైన శ్రీరాముడున్న చోటికి నిన్ను చేర్చెదను. ఈ మాటలను విని "నా బరువుతో ఈ బాణము ఎట్లు పోగలదు." అని మారుతి మనస్సున సందేహించెను. కాని శ్రీరామచంద్ర ప్రభావమును తలచి కొని, భరతుని పాదములను ఆరాధించి, చేతులు మోడ్చి పలికెను. (చౌ॥ 1-4)

దో- తవ ప్రతాప ఉర రాఖి ప్రభు, జైహఉఁ నాథ తురంత ।
అస కహి ఆయసు పాఇ పద, బంది చలెఉ హనుమంత ॥ 60(క) ॥
భరత బాహు బల సీల గున, ప్రభు పద ప్రీతి అపార ।
మన మహుఁ జాత సరాహత, పుని పుని పవనకుమార ॥ 60(ఖ) ॥

"ప్రభూ! మీ ప్రతాపమును నా హృదయమున నిడుకొని, నేను వేగముగా వెళ్లగలను." అని పలికి, భరతుని ఆజ్ఞను గైకొని, అతనిచరణములకు ప్రణమిల్లి, హనుమంతుడు బయలుదేరెను. భరతుని భుజ బలమును, గుణశీలములను, శ్రీరామచంద్రప్రభుచరణములపై ఆతనికిగల అపారప్రేమను మాటి మాటికిని ప్రశంసించుచు పావని ముందునకు సాగెను. (దో॥ 60. క,ఖ)

లక్ష్మణునకై శ్రీరాముని ఆవేదన

చౌ- ఉహాఁ రామ లఛిమనహి నిహారీ । బోలే బచన మనుజ అనుసారీ ॥
అర్ధ రాతి గఇ కపి నహిఁ ఆయఉ । రామ ఉఠాఇ అనుజ ఉర లాయఉ ॥ 1 ॥
సకహు న దుఖిత దేఖి మోహి కాఊ । బంధు సదా తవ మృదుల సుభాఊ ॥
మమ హిత లాగి తజెహు పితు మాతా । సహెహు బిపిన హిమ ఆతప బాతా ॥ 2 ॥
సో అనురాగ కహాఁ అబ భాఈ । ఉఠహు న సుని మమ బచ బికలాఈ ॥
జౌఁ జనతెఉఁ బన బంధు బిఛోహూ । పితా బచన మనతెఉఁ నహిఁ ఓహూ ॥ 3 ॥
సుత బిత నారి భవన పరివారా । హోహిఁ జాహిఁ జగ బారహిఁ బారా ॥
అస బిచారి జియఁ జాగహు తాతా । మిలఇ న జగత సహోదర భ్రాతా ॥ 4 ॥
జథా పంఖ బిను ఖగ అతి దీనా । మని బిను ఫని కరిబర కర హీనా ॥
అస మమ జివన బంధు బిను తోహీ । జౌఁ జడ దైవ జిఆవై మోహీ ॥ 5 ॥
జైహఉఁ అవధ కవన ముహు లాఈ । నారి హేతు ప్రియ భాఇ గఁవాఈ ॥
బరు అపజస సహతెఉఁ జగ మాహీఁ । నారి హాని బిసేష ఛతి నాహీఁ ॥ 6 ॥
అబ అపలోకు సోకు సుత తోరా । సహిహి నిఠుర కఠోర ఉర మోరా ॥
నిజ జననీ కే ఏక కుమారా । తాత తాసు తుమ్హ ప్రాన అధారా ॥ 7 ॥
సౌఁపెసి మోహి తుమ్హహి గహి పానీ । సబ బిధి సుఖద పరమ హిత జానీ ॥
ఉతరు కాహ దైహఉఁ తెహి జాఈ । ఉఠి కిన మోహి సిఖావహు భాఈ ॥ 8 ॥
బహు బిధి సోచత సోచ బిమోచన । స్రవత సలిల రాజివ దల లోచన ॥
ఉమా ఏక అఖండ రఘురాఈ । నర గతి భగత కృపాల దేఖాఈ ॥ 9 ॥

అక్కడ లక్ష్మణుని స్థితిని జూచి, శ్రీరాముడు సామాన్య మానవునివలె పరితాపమునకు లోనగుచు పలికెను. “అర్ధరాత్రి గడిచినది, హనుమంతుడు ఇంకను రాలేదు” అంతట అతడు లక్ష్మణుని అక్కున జేర్చుకొని, మఱల మఱల వగచుచు పల్కెను. “సోదరా! నీవు నన్నెప్పుడును దుఃఖితునిగా చూడకుంటివి. నా దుఃఖభారమును ఎల్లప్పుడును నీపై వేసికొనుచుంటివి. నీ స్వభావము మిక్కిలి కోమలమైనది. నన్ను సుఖపెట్టుటకై నీవు తల్లిదండ్రులను గూడ వీడి వచ్చితివి. వనములలో శీతవాత-ఆతపబాధలనుగూడ ఓర్చుకొంటివి. ఆకలి దప్పులను సైతము విస్మరించి, ప్రేమతో నన్ను సేవించుచు వచ్చితివి. సోదరా! ఇప్పుడా ప్రేమ ఏమైనది? నా వ్యాకులవచనములను వినిగూడ నీవు ఏలలేవవు? నాతో మాట్లాడవేమి? ఇప్పుడు నేను మిక్కిలి దుఃఖితుడనై యున్నాను. సోదరా! నీవు ఆదర్శసేవాపరాయణుడవు. వనవాసమున అహర్నిశలు అన్నివిధముల నీవు నాకు కుడిభుజముగానుంటివి. అట్టి నిరుపమాన సోదరుడవైన నీ వియోగము ఈ వనవాసమున సంభవించునని ఊహకైనను అందినచో తండ్రిగారి ఆజ్ఞను కూడ తలదాల్చి, యుండెడివాడను గాను.[1] సంతానము, సంపద, భార్య, ఇల్లు పరివారము మొదలగునవి అన్నియును ప్రపంచములో పదే పదే లభించుచుండును, దూరమగు చుండును. కాని నాయనా! జగత్తులో నీవంటి సహోదరుడుమాత్రము లభింపడు.[2] ఈ విషయమును ఆలోచించి లెమ్ము. సోదరా! జడుడైన విధాత ఒక వేళ నన్ను జీవితునిగా ఉంచినచో నీవు లేని నా జీవితము ఱెక్కలులేని పక్షివలె, మణిలేని సర్పమువలె, తొండములేని గజరాజువలె దీనము, దుఃఖ ప్రదము అగును. భార్య కారణముగ తమ్ముని పోగొట్టుకొని, నేనేముఖము పెట్టుకొని అయోధ్యకు చేరగలను? స్త్రీని కాపాడుకొనలేక పోయితినను అపకీర్తినైనను సహించియుండెడివాడను. సోదరుని కోల్పోవుట కంటెను. స్త్రీని కోల్పోవుట ఎక్కువ హానికరము గాదు. నాయనా! ఇప్పుడు నా కఠోరహృదయము ఈ అపకీర్తిని, భ్రాతృశోకమును రెండింటిని సహింపవలసియున్నది. సుమిత్రాదేవికి నీవు అద్వితీయ పుత్రుడవు, ముద్దుల కుమారుడవు. ఆమెకు ప్రాణతుల్యుడవు. నేను అన్నివిధముల సుఖకారకుడననియు, హితైషిననియు తెలిసి, తల్లి సుమిత్రాదేవి నిన్ను నాకప్పగించినది. ఇప్పుడు వెళ్లి, ఆమెకు నేనేమి సమాధానమును చెప్పగలను? సోదరా! నీవు స్పృహను పొంది, నాకు తగినసలహాను ఏల ఇయ్యవు?” భక్తులు తనను స్మరించినంతమాత్రముననే వారిశోకములను తొలగించు శ్రీరాముడే పెక్కుభంగుల శోకించెను. కమలదళములవంటి ఆయనకన్నులనుండి అశ్రువులు ప్రవహించెను. (శివుడు పల్కుచున్నాడు) పార్వతీ! శ్రీ రఘునాథుడు అఖండుడు, అద్వితీయుడు. భక్తవత్సలుడైన భగవంతుడు తనలీలలను మనుష్యునిగా ప్రదర్శించు చున్నాడు. (చౌ॥ 1-9)

సో- ప్రభు ప్రలాప సుని కాన, బికల భఏ బానర నికర ।
ఆఇ గయఉ హనుమాన, జిమి కరునా మహఁ బీర రస ॥ 61 ॥

శ్రీరామచంద్రప్రభువిలాపవచనములను ఆలకించి, వానరసమూహములు మిక్కిలి వికలములయ్యెను. ఇంతలో హనుమంతుడు సంజీవని పర్వతముతో రానేవచ్చెను. కరుణరసముతో వీరరసము చేరినట్లాయెను. (సో॥ 61)

1. సోదర ప్రేమాతిరేకముచే శ్రీరాముడు ఇట్లు పల్కుచున్నాడేగాని కలలో సైతము అతడు పిత్రాజ్ఞను ఉల్లంఘించెడివాడు కానేకాడు.!
2. దేశే దేశే కళత్రాణి, దేశే దేశే చ బాంధవాః తం తు దేశం నపశ్యామి, యత్ర భ్రాతా సహోదరః ॥ వాల్మీకి రామాయణము ॥యుద్ధ 102/ 12,13

చౌ- హరషి రామ భేఁటేఉ హనుమానా । అతి కృతగ్య ప్రభు పరమ సుజానా ॥
తురత బైద తబ కీన్హి ఉపాఈ । ఉఠి బైఠే లఛిమన హరషాఈ ॥ 1 ॥
హృదయఁ లాఇ ప్రభు భేటేఉ భ్రాతా । హరషే సకల భాలు కపి బ్రాతా ॥
కపి పుని బైద తహాఁ పహుఁచావా । జెహి బిధి తబహిఁ తాహి లఇ ఆవా ॥ 2 ॥
యహ బృత్తాంత దసానన సునేఊ । అతి బిషాద పుని పుని సిర ధునేఊ ॥
బ్యాకుల కుంభకరన పహిఁ ఆవా । బిబిధ జతన కరి తాహి జగావా ॥ 3 ॥
జాగా నిసిచర దేఖిఅ కైసా । మానహుఁ కాలు దేహ ధరి బైసా ॥
కుంభకరన బూఝా కహు భాఈ । కాహే తవ ముఖ రహే సుఖాఈ ॥ 4 ॥
కథా కహీ సబ తెహిఁ అభిమానీ । జెహి ప్రకార సీతా హరి ఆనీ ॥
తాత కపిన్హ సబ నిసిచర మారే । మహా మహా జోధా సంఘారే ॥ 5 ॥
దుర్ముఖ సురరిపు మనుజ అహారీ । భట అతికాయ అకంపన భారీ ॥
అపర మహోదర ఆదిక బీరా । పరే సమర మహి సబ రనధీరా ॥ 6 ॥

శ్రీరాముడు సంతుష్టుడై హనుమంతుని ఆలింగనము చేసికొనెను. ప్రభువు అత్యంతకృతజ్ఞుడు, విజ్ఞాని, వైద్యుడైన సుషేణుడు వెంటనే చికిత్స చేయగా లక్ష్మణుడు స్పృహలోనికి వచ్చి, హర్షితుడై యథారీతిగా కూర్చొనెను. శ్రీరామచంద్రుడు ప్రేమపారవశ్యముతో తమ్ముని గాఢాలింగనము చేసికొనెను. వానర భల్లూకములు మిక్కిలి సంతసించెను. పిమ్మట మారుతి వైద్యుని యథారీతి హాయిగా ఇంటికి చేర్చివచ్చెను. ఈ సమాచారమునంతయును విని, రావణుడు అతివిషాదముతో తలలను బాదుకొనెను. వ్యాకులితుడై కుంభకర్ణుని యొద్దకు వెళ్ళి, వివిధోపాయముల ద్వారా అతనిని నిద్రనుండి మేల్కొల్పెను. సాక్షాత్తు మృత్యువే శరీరధారణచేసి వచ్చినదా? అనునట్లు కుంభకర్ణుడు మేల్కొని రావణుని అడిగెను. "సోదరా! తెలుపుము. నీ ముఖములు వాడిపోయినవేల?" దురభిమానియైన రావణుడు తాను సీతను అపహరించి తీసికొనివచ్చిన విధమును, తదాదిగా జరిగిన వృత్తాంతములను తెలిపి, ఇట్లనెను. "సోదరా! వానరులు రాక్షసులనందఱిని మట్టిగరపించిరి. గొప్పగొప్ప యోధులనుగూడ మట్టుపెట్టిరి. దుర్ముఖుడు, దేవాంతకుడు, నరాంతకుడు, మహాయోధులైన అతికాయుడు, అకంపనుడు, మహోదరుడు మొదలగు రణధీరులు, వీరులు అందఱును రణరంగమున నేలకొరిగిరి. (చౌ॥ 1-6)

కుంభకర్ణుని వధ

దో- సుని దసకంధర బచన తబ, కుంభకరన బిలఖాన ।
జగదంబా హరి ఆని అబ, సఠ చాహత కల్యాన ॥ 62 ॥

దశాననుని వచనములను విని, కుంభకర్ణుడు మిక్కిలి విచారముతో నుడివెను. "మూర్ఖుడా! జగన్మాతయైన జానకీదేవిని అపహరించి, ఇప్పుడునీకుమేలు జరుగునని తలంచుచున్నావా? (దో॥ 62)

చౌ- భల న కీన్హ తైఁ నిసిచర నాహా । అబ మోహి ఆఇ జగాఏహి కాహా ॥
అజహూఁ తాత త్యాగి అభిమానా । భజహు రామ హోఇహి కల్యానా ॥ 1 ॥
హైఁ దససీస మనుజ రఘునాయక । జాకే హనూమాన సే పాయక ॥
అహహ బంధు తైఁ కీన్హి ఖోటాఈ । ప్రథమహిఁ మోహి న సునాఏహి ఆఈ ॥ 2 ॥
కీన్హేహు ప్రభు బిరోధ తేహి దేవక । సివ బిరంచి సుర జాకే సేవక ॥
నారద ముని మోహి గ్యాన జో కహా । కహతేఉఁ తోహి సమయ నిరబహా ॥ 3 ॥
అబ భరి అంక భేఁటు మోహి భాఈ । లోచన సుఫల కరౌఁ మైఁ జాఈ ॥
స్యామ గాత సరసీరుహ లోచన । దేఖౌఁ జాఇ తాప త్రయ మోచన ॥ 4 ॥

ఓ రాక్షసరాజా! నీవు చేసినది మంచిపనిగాదు. ఇప్పుడు నన్నేల మేల్కొల్పితివి? నాయనా! ఇప్పటికైనను అహంకారమును వీడి శ్రీరాముని భజింపుము. దశాననా! నీకు శుభమగును. హనుమంతునివంటి సేవకులుగల శ్రీరఘునాథుడు సామాన్య మానవుడా? సోదరా! నీవు చేసినది ఘోరమైన తప్పిదము. మొదటనే ఈ సంగతిని నాకేల తెలుపలేదు? శివుడు, బ్రహ్మ మొదలగు దేవతలచే సేవింపబడు దేవదేవునితో నీవు వైరము పెట్టుకొంటివి. నారదుడు నాకు చేసిన జ్ఞానోపదేశములను నీకు వివరించి యుండెడివాడను. కాని ఇప్పుడు సమయము మించిపోయినది. సోదరా! చివరిసారిగా నన్ను గాఢముగా ఆలింగనము చేసికొనుము. నేను వెళ్ళి, నా కన్నులను సార్థకముచేసికొందును. తాపత్రయములను రూపుమాపువాడును, శ్యామలగాత్రుడును, కమలనేత్రుడును ఐన శ్రీరాముని దర్శింతును.”

(చౌ॥ 1-4)

దో- రామ రూప గున సుమిరత, మగన భయఉ ఛన ఏక ।
రావన మాగేఉ కోటి ఘట, మద అరు మహిష అనేక ॥ 63 ॥

శ్రీరామచంద్రుని రూపగుణములను స్మరించుచు కుంభకర్ణుడు ఒక్క క్షణకాలముపాటు భక్తి పరవశుడాయెను. పిదప రావణుడు కుంభకర్ణునికొఱకై అసంఖ్యాకములైన దున్నపోతులను, మదిరా భాండములను తెప్పించెను.

(దో॥ 63)

చౌ- మహిష ఖాఇ కరి మదిరా పానా । గర్జా బజ్రాఘాత సమానా ॥
కుంభకరన దుర్మద రన రంగా । చలా దుర్గ తజి సేన న సంగా ॥ 1 ॥
దేఖి బిభీషను ఆగేఁ ఆయఉ । పరేఉ చరన నిజ నామ సునాయఉ ॥
అనుజ ఉఠాఇ హృదయఁ తేహి లాయో । రఘుపతి భక్త జాని మన భాయో ॥ 2 ॥
తాత లాత రావన మోహి మారా । కహత పరమ హిత మంత్ర బిచారా ॥
తేహిఁ గలాని రఘుపతి పహిఁ ఆయఉఁ । దేఖి దీన ప్రభు కే మన భాయఉఁ ॥ 3 ॥
సును సుత భయఉ కాలబస రావన । సో కి మాన అబ పరమ సిఖావన ॥
ధన్య ధన్య తైఁ ధన్య బిభీషన । భయహు తాత నిసిచర కుల భూషన ॥ 4 ॥
బంధు బంస తైఁ కీన్హ ఉజాగర । భజేహు రామ సోభా సుఖ సాగర ॥ 5 ॥

దున్నపోతులను భక్షించి, మదిరను పానముచేసి, అతడు వజ్రఘాతమువలె గర్జించెను. మదోన్మత్తుడైన కుంభకర్ణుడు రణోత్సాహముతో కోటను వీడి, బయటికి వచ్చెను. తన సేనను గూడ వెంటబెట్టుకొనలేదు. కుంభకర్ణునిజూచి, విభీషణుడు ముందుకు వచ్చి, తన పేరు చెప్పికొని, అతని చరణములపై వ్రాలెను. తమ్ముడైన విభీషణుని లేవనెత్తి కుంభకర్ణుడు అతనిని అక్కున జేర్చుకొనెను. అతడు శ్రీరఘునాథుని భక్తుడని యెఱింగి మిక్కిలి సంతసించెను. విభీషణుడు నుడివెను. "అన్నా! పరమ హితకరమైన సలహాను ఇచ్చినందున రావణుడు నన్ను కాలితో తన్నెను. ఆ బాధతో నేను శ్రీ రఘునాథుని శరణుజొచ్చితిని. ప్రభువునన్ను ఆర్తునిగా ఎఱింగి, ఆత్మీయునిగా భావించి, ఆశ్రయమునిచ్చెను." కుంభకర్ణుడు పలికెను. "నాయనా! వినుము. రావణుడు మృత్యుముఖమునకు చేరువగా ఉన్నాడు. అతడు మరణించుట తథ్యము. ఇప్పుడు సౌమ్యములైన నీ హితవచనములను వినునా? విభీషణా! నీవు ముమ్మాటికిని ధన్యుడవు. రాక్షసకులభూషణుడవు. సుందరసుఖనిధానుడైన శ్రీరాముని భజించి, సోదరా! మన వంశముయొక్క పరువు ప్రతిష్ఠలను ఇనుమడింపజేసితివి. (చౌ॥ 1-5)

దో- బచన కర్మ మన కపట తజి, భజెహు రామ రనధీర ।
జాహు న నిజ పర సూఝ మోహి, భయఉఁ కాలబస బీర ॥ 64 ॥

త్రికరణశుద్ధిగా కపటములేనివాడవై రణధీరుడైన శ్రీరాముని సేవింపుము. సోదరా! నేనైతే ప్రాణములపై ఆశవదలుకొన్నాను. నాకు తనవారెవరో పెఱవారెవరో తెలియుట లేదు. నీవు ఇప్పుడు, ఇక వెళ్లుము." (దో॥ 64)

చౌ- బంధు బచన సుని చలా బిభీషన । ఆయఉ జహఁ త్రైలోక బిభూషన ॥
నాథ భూధరాకార సరీరా । కుంభకరన ఆవత రనధీరా ॥ 1 ॥
ఏతనా కపిన్హ సునా జబ కానా । కిలకిలాఇ ధాఏ బలవానా ॥
లిఏ ఉఠాఇ బిటప అరు భూధర । కటకటాఇ డారహిఁ తా ఊపర ॥ 2 ॥
కోటి కోటి గిరి సిఖర ప్రహారా । కరహిఁ భాలు కపి ఏక ఏక బారా ॥
ముర్యో న మను తను టర్యో న టార్యో । జిమి గజ అర్క ఫలని కో మార్యో ॥ 3 ॥
తబ మారుతసుత ముఠికా హన్యో । పర్యో ధరని బ్యాకుల సిర ధున్యో ॥
పుని ఉఠి తేహిఁ మారెఉ హనుమంతా । ఘుర్మిత భూతల పరేఉ తురంతా ॥ 4 ॥
పుని నల నీలహి అవని పఛారేసి । జహఁ తహఁ పటకి పటకి భట డారేసి ॥
చలీ బలీముఖ సేన పరాఈ । అతి భయ త్రసిత న కోఉ సముహాఈ ॥ 5 ॥

సోదరుడైన కుంభకర్ణునివచనములను విని, విభీషణుడు త్రిజగద్భూషణుడైన శ్రీరాముని చేరువకుచేరి నుడివెను. "ప్రభూ! పర్వతాకారుడును, రణధీరుడును ఐన కుంభకర్ణుడు వచ్చుచున్నాడు". ఈ మాటలను విన్నంతనే శక్తిశాలురైన వానరులు, హర్షధ్వనులతో సమరాంగణమునకు పరుగులు పెట్టిరి. వారు పండ్లు కొఱుకుచు, వృక్షములను, పర్వతములను పెకలించి, అతనిపై వేయసాగిరి. భల్లూకవానరములు ఒక్కొక్కసారి పెక్కు పర్వత శిఖరములను అతనిపై విసరిరి. కాని కించిత్తైనను అతని మనస్సు చలింపలేదు. శరీరము కదలలేదు. అర్కఫలములచే (జిల్లేడు కాయలచే) కొట్టబడిన ఏనుగువలె నిశ్చలముగా నుండెను. అప్పుడు పవనపుత్రుడు అతనికి ఒక్క ముష్టిఘాతమును రుచిచూపించెను. దానిచే అతడు నేలపైబడి, వ్యాకులుడై తలబాదుకొనెను. పిదప లేచి అతడు హనుమంతుని కొట్టెను. దానిచే నతడు గిరగిర తిరిగి నేలపై బడెను. ఆ పిమ్మట కుంభకర్ణుడు నలుని, నీలుని,నేలపై పడగొట్టెను. ఇతర

యోధులను అందఱిని ఒకరి తరువాత ఒకరిని పట్టుకొని నేలపై విసరివేసెను. కపి సేనయంతయు పాఱిపోయెను. భయభ్రాంతులై వారిలో ఎవ్వరును అతనిని ఎదుర్కొనుటకు సాహసింపరైరి. (చౌ॥ 1-5)

దో- అంగదాది కపి మురుఛిత, కరి సమేత సుగ్రీవ ।
కాంఖ దాబి కపిరాజ కహుఁ, చలా అమిత బల సీంవ ॥ 65 ॥

సుగ్రీవుడు, అంగదుడు మొదలగువారినందఱిని మూర్ఛితులనుగాజేసి, అపారబలశాలియైన కుంభకర్ణుడు వానరరాజైన సుగ్రీవుని తనచంకలో ఇరికించుకొని పోయెను. (దో॥ 65)

చౌ- ఉమా కరత రఘుపతి నరలీలా । ఖేలత గరుడ జిమి అహిగన మీలా ॥
భృకుటి భంగ జో కాలహి ఖాఈ । తాహి కి సోహఇ ఐసి లరాఈ ॥ 1 ॥
జగ పావని కీరతి బిస్తరిహహిఁ । గాఇ గాఇ భవనిధి నర తరిహహిఁ ॥
మురుఛా గఇ మారుతసుత జాగా । సుగ్రీవహి తబ ఖోజన లాగా ॥ 2 ॥
సుగ్రీవహు కై మురుఛా బీతీ । నిబుకి గయఉ తెహి మృతక ప్రతీతీ ॥
కాటేసి దసన నాసికా కానా । గరజి అకాస చలెఉ తెహిఁ జానా ॥ 3 ॥
గహేఉ చరన గహి భూమి పఛారా । అతి లాఘవఁ ఉఠి పుని తెహి మారా ॥
పుని ఆయఉ ప్రభు పహిఁ బలవానా । జయతి జయతి జయ కృపానిధానా ॥ 4 ॥
నాక కాన కాటే జియఁ జానీ । ఫిరా క్రోధ కరి భఇ మన గ్లానీ ॥
సహజ భీమ పుని బిను శ్రుతి నాసా । దేఖత కపి దల ఉపజీ త్రాసా ॥ 5 ॥

(శివుడు పలుకుచున్నాడు) భవానీ! సర్పసమూహములమధ్య గరుడునివలె శ్రీరఘునాథుడు మానవలీలలను ప్రదర్శించుచున్నాడు. తన బొమముడితోడనే కాలునిగూడ కబళించి వేయగల ప్రభువునకు ఇట్టి యుద్ధము ఒక లెక్కలోనిదా? భగవంతుడు జగమును పావనమొనర్చు తనయశస్సును ఈ సమరముద్వారా విస్తరింపజేసెను. దానిని గానము చేసెడివారు భవసాగరమును దాటగలరు. మూర్ఛనుండి తేరుకొనిన వాయునందనుడు సుగ్రీవునకై వెదకెను. ఇంతలో స్పృహనుపొందిన సుగ్రీవుడు కుంభకర్ణుని చంకలోనుండి జారెను. అతడు మరణించి యుండెనని కుంభకర్ణుడు తలచియుండెను. కాని సుగ్రీవుడు అతని, ముక్కు చెవులను కొఱికి ఘోరముగా గర్జించి, ఆకాశమునకెగిరెను. అప్పుడు సుగ్రీవుడు తప్పించుకొనినాడుఅనువిషయమును కుంభకర్ణుడు గ్రహించెను. వెంటనే అతడు సుగ్రీవునికాలుపట్టుకొని నేలకేసి కొట్టెను. బలశాలియైన సుగ్రీవుడు శీఘ్రముగాలేచి, అతనిని కొట్టి, ప్రభువునొద్దకు వచ్చి, "కృపానిధియైన ప్రభువునకు 'జయము జయము' అని పలికెను. తన ముక్కుచెవులు కొఱుకబడినవని తెలిసికొనిన కుంభ కర్ణుడు మిక్కిలి బాధపడెను. అతి క్రుద్ధుడై, మార్గమునుండి మఱలివచ్చెను. సహజముగా భయంకరాకృతిగలయతడు ముక్కు చెవులు లేక పోవుటచే ఇంకను వికృతముగా కనబడెను. అతనిని జూచిన వానరసైన్యము భయభ్రాంతమాయెను. (చౌ॥ 1-5)

దో- జయ జయ జయ రఘుబంస మని, ధాఏ కపి దై హూహా।
ఏకహి బార తాసు పర, ఛాడేన్హి గిరి తరు జూహా ॥ 66 ॥

"రఘువంశమణికి జయము జయము" అని జయజయ ధ్వానములనుగావించుచు వానరులందఱును పరుగెత్తి, 'హోహోహూహూ' అనుచు అందఱును ఒక్కసారిగా వృక్షములను, పర్వతములను కుంభకర్ణుని మీదికి విసరిరి. (దో॥ 66)

చౌ- కుంభకరన రన రంగ బిరుద్ధా। సన్ముఖ చలా కాల జను క్రుద్ధా ॥
కోటి కోటి కపి ధరి ధరి ఖాఈ। జను టీడీ గిరి గుహాఁ సమాఈ ॥ 1 ॥
కోటిన్హ గహి సరీర సన మర్దా। కోటిన్హ మీజి మిలవ మహి గర్దా ॥
ముఖ నాసా శ్రవనన్హి కీఁ బాటా। నిసరి పరాహిఁ భాలు కపి ఠాటా ॥ 2 ॥
రన మద మత్త నిసాచర దర్పా। బిస్వ గ్రసిహి జను ఏహి బిధి అర్పా ॥
మురే సుభట సబ ఫిరహిఁ న ఫేరే। సూఝ న నయన సునహిఁ నహిఁ టేరే ॥ 3 ॥
కుంభకరన కపి ఫౌజ బిడారీ। సుని ధాఈ రజనీచర ధారీ ॥
దేఖీ రామ బికల కటకాఈ। రిపు అనీక నానా బిధి ఆఈ ॥ 4 ॥

మూర్తీభవించిన వీరరసమా? అనునట్లున్న కుంభకర్ణుడు వారియెదుట నడచుచు కాలుడే క్రుద్ధుడై వచ్చుచున్నట్లు ఒప్పెను. అతడు అసంఖ్యాక వానరులను ఒకరి తరువాత మఱియొకరిని పట్టుకొని, భక్షింపసాగెను. మిడుతలదండు పర్వతగుహలోనికి పోవుచున్నట్లు వారతనిముఖములోనికి ప్రవేశించిరి. లెక్కలేనంత మంది వానరులను పట్టుకొని, అతడు తన దేహముతో అణచివేసెను. కొందఱిని చేతులతో నలిపి మట్టిలో గలిపెను. పొట్టలోనికి పోయిన వానరులు, భల్లూకములు అతనినోరు, ముక్కు చెవులనుండి బయటికి వచ్చి, పరుగెత్తసాగిరి. విధాత సమస్తవిశ్వమును తనకప్పగించినట్లును, దానిని తాను మ్రింగుచున్నట్లును భావించుచు కుంభకర్ణుడు రణోన్మత్తుడై గర్వించెను. యోధులందఱును వెన్ను చూపి పరుగులు దీసిరి. తిరిగి రమ్మన్నను వారు రారైరి. ఎవ్వరినీ చూడరైరి. ఎవ్వరిమాటలనూ వినరైరి. కుంభకర్ణుడు వానరసేనను చెల్లాచెదరు చేసినాడని విని, రాక్షససేన ఉత్సాహముతో ముందునకు దూసికొనిపోవుచుండెను. తమ సైన్యము కలవరపాటుతో చెదరిపోయినట్లును, శత్రుసైన్యము ముందడుగు వేయుచున్నట్లును శ్రీరాముడు గమనించెను. (చౌ॥ 1-4)

దో- సును సుగ్రీవ బిభీషన, అనుజ సఁభారేహు సైన।
మైఁ దేఖఉఁ ఖల బల దలహి, బోలే రాజివనైన ॥ 67 ॥

అప్పుడు కమలనయనుడైన శ్రీరాముడు పలికెను. "సుగ్రీవా! విభీషణా! లక్ష్మణా! వినుడు మీరు సేనలను సమాయత్తపఱచుడు. నేనీ దుష్టుని శక్తిని, వాని సైన్యబలమును చూచెదను. (దో॥ 67)

చౌ- కర సారంగ సాజి కటి భాథా। అరి దల దలన చలే రఘునాథా ॥
ప్రథమ కీన్హి ప్రభు ధనుష టఁకోరా। రిపు దల బధిర భయఉ సుని సోరా ॥ 1 ॥

సత్యసంధ ఛాఁడే సర లచ్ఛా । కాలసర్ప జను చలే సపచ్ఛా ॥
జహఁ తహఁ చలే బిపుల నారాచా । లగే కటన భట బికట పిసాచా ॥ 2 ॥
కటహిఁ చరన ఉర సిర భుజదండా । బహుతక బీర హోహిఁ సత ఖండా ॥
ఘుర్మి ఘుర్మి ఘాయల మహి పరహీఁ । ఉఠి సంభారి సుభట పుని లరహీఁ ॥ 3 ॥
లాగత బాన జలద జిమి గాజహిఁ । బహుతక దేఖి కఠిన సర భాజహిఁ ॥
రుండ ప్రచండ ముండ బిను ధావహిఁ । ధరు ధరు మారు మారు ధుని గావహిఁ ॥ 4 ॥

చేతిలో శారఙ్గధనువును, నడుమున తూణీరమును ధరించి, శ్రీరఘునాథుడు శత్రుసేనను పరిమార్చుటకు బయలుదేఱెను. ప్రభువు మొదట ధనుష్టంకారమును గావించెను. దాని భయంకరధ్వనితో శత్రుసైనికులు బధిరులైరి. సత్యప్రతిజ్ఞుడైన శ్రీరాముడు శరములను పరంపరగా ప్రయోగించెను. అవి రెక్కలున్న కాలసర్పములవలె నలుదెసల దూసికొనిపోయెను. వాటి శక్తికి ఘోరరాక్షసయోధులు ముక్కలు ముక్కలైరి కాళ్లు, వక్షములు, మస్తకములు, భుజదండములు తెగిపడెను. పెక్కుమంది రాక్షసులు గిరగిర తిరుగుచు నేలకొరిగిరి. కొందఱుయోధులు మఱలలేచి, పోరాడుచుండిరి. వారందఱును బాణములు తగులగానే మేఘములవలె గర్జించుచుండిరి. పెక్కుమంది రాక్షసయోధులు బాణములను అల్లంతదూరమున చూడగానే పలాయనము చిత్తగించుచుండిరి. శిరస్సులులేని మొండెములు భయంకరముగా ఎగిరెగిరిపోవుచుండెను. తెగిన తలలు 'పట్టుకో, పట్టుకో, చంపుము చంపుము' అని కేకలు వేయుచుండెను. (చౌ॥ 1-4)

దో- ఛన మహుఁ ప్రభు కే సాయకన్హి, కాటే బికట పిసాచ ।
పుని రఘుబీర నిషంగ మహుఁ, ప్రబిసే సబ నారాచ ॥ 68 ॥

శ్రీరామచంద్రప్రభువు విడిచిన బాణములు క్షణకాలములో ఆ ఘోరరాక్షసులను ముక్కలు ముక్కలుగావించి, మఱలివచ్చి, ప్రభువుయొక్క తూణీరమున ప్రవేశించెను. (దో॥ 68)

చౌ- కుంభకరన మన దీఖ బిచారీ । హతి ఛన మాఝ నిసాచర ధారీ ॥
భా అతి క్రుద్ధ మహాబల బీరా । కియో మృగనాయక నాద గఁభీరా ॥ 1 ॥
కోపి మహీధర లేఇ ఉపారీ । డారఇ జహఁ మర్కట భట భారీ ॥
ఆవత దేఖి సైల ప్రభు భారే । సరన్హి కాటి రజ సమ కరి డారే ॥ 2 ॥
పుని ధను తాని కోపి రఘునాయక । ఛాఁడే అతి కరాల బహు సాయక ॥
తను మహుఁ ప్రబిసి నిసరి సర జాహీఁ । జిమి దామిని ఘన మాఝ సమాహీఁ ॥ 3 ॥
సోనిత స్రవత సోహ తన కారే । జను కజ్జల గిరి గేరు పనారే ॥
బికల బిలోకి భాలు కపి ధాఏ । బిహఁసా జబహిఁ నికట కపి ఆఏ ॥ 4 ॥

కుంభకర్ణుడు తనలో "నాకనులయెదుటనే శ్రీరాముడు ఒక్కక్షణములో రాక్షససేనను పూర్తిగా హతమార్చెను." అని అనుకొనుచు అత్యంత క్రుద్ధుడై, భీకరముగా సింహనాదమొనర్చెను. పర్వతములను పెకలించి, వానరములపై

వేయుచుండెను. అది గమనించిన ప్రభువు ఆ పర్వతములను తన బాణములతో పొడిపొడిగావించి, దూరముగా పడిపోవునట్లు చేయుచుండెను. పిదప శ్రీ రఘువీరుడు అతిక్రుద్ధుడై ధనుస్సును ఎక్కుపెట్టి, అత్యంత భయానకములైన బాణములను పెక్కింటిని ప్రయోగించెను. ఆ ఆశుగములు (బాణములు) కుంభకర్ణుని శరీరములోనికి 'విద్యుల్లతలు మేఘములలోనికి ప్రవేశించునట్లు' చొచ్చుకొని పోవుచుండెను. కుంభకర్ణుని నల్లనిశరీరమునుండి కారెడి రక్తపు జాలులు నల్లని కాటుక కొండనుండి స్రవించు గైరికధాతు ప్రవాహములవలెనుండెను. అతడు వికలుడగుట చూచి వానర భల్లూకములు అతని మీదికి దాడికి వెడలుచుండెను. వానరములు సమీపింపగనే అతడు వికటాట్టహాసము చేయుచుండెను. (చౌ॥ 1-4)

దో- మహానాద కరి గర్జా, కోటి కోటి గహి కీస।
మహి పటకఇ గజరాజ ఇవ, సపథ కరఇ దససీస ॥ 69 ॥

ఘోరగర్జనలనుజేయుచు, అతడు అసంఖ్యాకములైన వానరములను పట్టుకొని, మదపుటేనుగువలె నేలకేసి కొట్టుచుండెను. 'రావణునకు జయము, జయము' అని బిగ్గరగా అరచుచుండెను. (దో॥ 69)

చౌ- భాగే భాలు బలీముఖ జూథా। బృకు బిలోకి జిమి మేష బరూథా ॥
చలే భాగి కపి భాలు భవానీ। బికల పుకారత ఆరత బానీ ॥ 1 ॥
యహ నిసిచర దుకాల సమ అహఈ। కపికుల దేస పరన అబ చహఈ ॥
కృపా బారిధర రామ ఖరారీ। పాహి పాహి ప్రనతారతి హారీ ॥ 2 ॥
సకరున బచన సునత భగవానా। చలే సుధారి సరాసన బానా ॥
రామ సేన నిజ పాఛేఁ ఘాలీ। చలే సకోప మహా బలసాలీ ॥ 3 ॥
ఖైఁచి ధనుష సర సత సంధానే। ఛూటే తీర సరీర సమానే ॥
లాగత సర ధావా రిస భరా। కుధర డగమగత డోలతి ధరా ॥ 4 ॥
లీన్హ ఏక తెహిఁ సైల ఉపాటీ। రఘుకులతిలక భుజా సోఇ కాటీ ॥
ధావా బామ బాహు గిరి ధారీ। ప్రభు సోఉ భుజా కాటి మహి పారీ ॥ 5 ॥
కాటేఁ భుజా సోహ ఖల కైసా। పచ్ఛహీన మందర గిరి జైసా ॥
ఉగ్ర బిలోకని ప్రభుహి బిలోకా। గ్రసన చహత మానహుఁ త్రైలోకా ॥ 6 ॥

తోడేలును జూచిన గొఱ్ఱెలవలె ఆ వానరభల్లూకములు కుంభకర్ణునిజూచి, పరుగులు దీయసాగెను. (శివుడు పలుకుచున్నాడు) భవానీ! వానరభల్లూకములు చెల్లాచెదరై ఆర్తనాదములతో పిక్కబలము చూపెను. వారు " ఓ కృపానిధీ! ఖరారీ! ప్రణతార్తిహరా! శ్రీరామా! ఈనిశాచరుడు వానరలోకమును సర్వనాశనము చేయుటకై వచ్చిన కాటకమువలె ఉన్నాడు. మమ్ము రక్షింపుము, రక్షింపుము'' అని ఆర్తితో వేడుకొనిరి. వారిదీనాలాపములనువినిన భగవంతుడు ధనుర్బాణములను ధరించి, వానరభల్లూకసేనను తన వెంట నిడుకొని, ముందునకు సాగెను. ధనుస్సును లాగి, నూఱుబాణములను ఒక్కసారి ప్రయోగింపగా అవి ఆ రాక్షసునిశరీరమున గ్రుచ్చుకొనెను. బాణములు తగులగానే కుంభకర్ణుడు క్రోధావేశముతో శ్రీరామునివైపు వేగముగా దూసికొని రాసాగెను. అతని వేగమునకు పర్వతములు గిరగిర

తిరిగెను. భూమి కంపించెను. కుంభకర్ణుడొకపర్వతమును చేతబట్టి వచ్చుచుండెను. రఘువీరుడు వాని ఆభుజమును ఖండించెను. అప్పుడతడు ఎడమచేతితో పర్వతమునెత్తికొని వచ్చుచుండెను. ప్రభువు ఆతనిఎడమచేతిని గూడ ముక్కలు ముక్కలుగావించి అతనిని నేలపై పడగొట్టెను. భుజములను కోల్పోయిన ఆ దుష్టరాక్షసుడు తెక్కలుతెగిన మందరాచలమువలె ఒప్పుచుండెను. ముల్లోకములను మ్రింగివేయునంతటిక్రూరదృష్టితో అతడు ప్రభువును జూచెను. (చౌ॥ 1-6)

దో- కరి చిక్కార ఘోర అతి, ధావా బదను పసారి ।
గగన సిద్ధ సుర త్రాసిత, హా హా హేతి పుకారి ॥ 70 ॥

అతిఘోరముగా కేకలుపెట్టుచు అతడు నోరు తెఱచుకొని ముందునకు పరుగెత్తెను. ఆకాశమున సిద్ధులు, దేవతలు భయభ్రాంతులకులోనై హాహాకారములు చేసిరి. (దో॥ 70)

చౌ- సభయ దేవ కరునానిధి జాన్యో । శ్రవన ప్రజంత సరాసను తాన్యో ॥
బిసిఖ నికర నిసిచర ముఖ భరెఉ । తదపి మహాబల భూమి న పరెఉ ॥ 1 ॥
సరన్హి భరా ముఖ సన్ముఖ ధావా । కాల త్రోన సజీవ జను ఆవా ॥
తబ ప్రభు కోపి తీవ్ర సర లీన్హా । ధర తే భిన్న తాసు సిర కీన్హా ॥ 2 ॥
సో సిర పరెఉ దసానన ఆగేఁ । బికల భయఉ జిమి ఫని మని త్యాగేఁ ॥
ధరని ధసఇ ధర ధావ ప్రచండా । తబ ప్రభు కాటి కీన్హ దుఇ ఖండా ॥ 3 ॥
పరే భూమి జిమి నభ తేఁ భూధర । హేఠ దాబి కపి భాలు నిసాచర ॥
తాసు తేజ ప్రభు బదన సమానా । సుర ముని సబహిఁ అచంభవ మానా ॥ 4 ॥
సుర దుందుభీఁ బజావహిఁ హరషహిఁ । అస్తుతి కరహిఁ సుమన బహు బరషహిఁ ॥
కరి బినతీ సుర సకల సిధాఏ । తేహీ సమయ దేవరిషి ఆఏ ॥ 5 ॥
గగనోపరి హరి గున గన గాఏ । రుచిర బీరరస ప్రభు మన భాఏ ॥
బేగి హతహు ఖల కహి ముని గఏ । రామ సమర మహి సోభత భఏ ॥ 6 ॥

దేవతలు భీతచిత్తులైనట్లు ఎఱింగి, దయాళువైన రఘునాథుడు ధనుస్సును ఆకర్ణాంతములాగి, రాక్షసుని ముఖమును బాణములతో నింపెను. ఐనను మహాబలుడైన ఆ రాక్షసుడు నేలగూలలేదు. ముఖమునిండా బాణములు గ్రుచ్చుకొనియున్నను మృత్యువే సజీవమైన తూణీరముగా వచ్చుచున్నట్లు అతడు ప్రభువుముందునకు వేగముగా ఏతెంచెను. అప్పుడు ప్రభువు క్రుద్ధుడై ఒక తీవ్రమైన బాణముతో వాని తలను మొండెమునుండి వేఱుచేసెను. ఆ కుంభకర్ణుని శిరస్సు ఎగిరిపోయి, రావణుని ముందుపడెను. దానిని జూచి దశాననుడు మణిని పోగొట్టుకొన్న సర్పమువలె హతాశుడయ్యెను. తలలేని కుంభకర్ణుని కళేబరము రణరంగమున పఱుగెత్తుచుండెను. దాని భారమునకు భూమి క్రుంగిపోయెను. రామచంద్రప్రభువు దానిని రెండు ముక్కలుగా జేసెను. ఆ రెండు ఖండములును ఆకాశమునుండి రెండు పర్వతములు కూలిపోయినట్లు నేలపై పడిపోయెను. వాటిక్రిందబడి పెక్కుమంది భల్లూకవానరులు, నిశాచరులు నలిగిపోయిరి. ఆ శరీరఖండములనుండి ఒక తేజస్సు వెడలి, శ్రీరామునిలో లీనమాయెను. ఆ దృశ్యమునుగాంచి, దేవతలును, మునులును ఆశ్చర్యచకితులైరి. దేవతలు హర్షముతో దుందుభులను మ్రోగించిరి. శ్రీరామునిగుణములను

కీర్తించుచు పుష్పములను వర్షించిరి. అనేక స్తోత్రములను చేసి, దేవతలు వెళ్లిన పిదప దేవర్షి నారదుడు విచ్చేసెను. అతడు ఆకసమున నిలబడి, భగవంతుని వీర్యపరాక్రమములను, దివ్యగుణములను గానము చేసెను, ప్రభువు ప్రసన్నుడాయెను. 'ఆలసింపక దుష్టరావణునిగూడ సంహరింపుడు' అని పలికి నారదుడు వెళ్ళిపోయెను. ఆసమయమున శ్రీరామచంద్రుడు సమరాంగణమున దివ్యతేజస్సులతో విరాజిల్లెను. (చౌ॥ 1-6)

ఛం-సంగ్రామ భూమి బిరాజ రఘుపతి అతుల బల కోసల ధనీ ।
శ్రమ బిందు ముఖ రాజీవ లోచన అరున తన సోనిత కనీ ॥
భుజ జుగల ఫేరత సర సరాసన భాలు కపి చహు దిసి బనే ।
కహ దాస తులసీ కహి న సక ఛబి సేష జెహి ఆనన ఘనే ॥

అతులితబలధాముడైన కోసలపతి శ్రీరామచంద్రుడు రణరంగమున విరాజమానుడైయుండెను. ఆయన ముఖముపై శ్రమబిందువులు రుచిరములైయుండెను. కమలములవంటిలోచనములు ఎఱ్ఱబాఱెను. తనువుపై రక్తబిందువులు ఒప్పుచుండెను. కరద్వయమున ధనుర్బాణములు తిరుగుచుండెను. నలువైపులయందును వానరభల్లూకములచే పరివేష్టితుడై యుండెను. అప్పటి ప్రభు సౌందర్యమును వేయిముఖములుగల ఆదిశేషుడుగూడ వర్ణింపజాలడని తులసీదాసునుడువుచున్నాడు. (ఛం)

దో- నిసిచర అధమ మలాకర, తాహి దీన్హ నిజ ధామ ।
గిరిజా తే నర మందమతి, జే న భజహిఁ శ్రీరామ ॥ 71 ॥

(శివుడు పలుకుచున్నాడు) గిరిజా! నీచనిశాచరుడును, పాపాలపుట్టయు ఐన కుంభకర్ణునకును శ్రీరాముడు పరమపదమును అనుగ్రహించెను. అట్టి స్వామిని భజింపనివాడు నిజముగా మందబుద్ధియని భావింపవలెను. (దో॥ 71)

లక్ష్మణ మేఘనాదుల సమరము

చౌ- దిన కేఁ అంత ఫిరీఁ ద్వౌ అనీ । సమర భఈ సుభటన్హ శ్రమ ఘనీ ॥
రామ కృపాఁ కపి దల బల బాఢా । జిమి తృన పాఇ లాగ అతి డాఢా ॥ 1 ॥
ఛీజహిఁ నిసిచర దిను అరు రాతీ । నిజ ముఖ కహేఁ సుకృత జెహి భాఁతీ ॥
బహు బిలాప దసకంధర కరఈ । బంధు సీస పుని పుని ఉర ధరఈ ॥ 2 ॥
రోవహిఁ నారి హృదయ హతి పానీ । తాసు తేజ బల బిపుల బఖానీ ॥
మేఘనాద తెహి అవసర ఆయఉ । కహి బహు కథా పితా సముఝాయఉ ॥ 3 ॥
దేఖేహు కాలి మోరి మనుసాఈ । అబహిఁ బహుత కా కరౌఁ బడాఈ ॥
ఇష్టదేవ సైఁ బల రథ పాయఉఁ । సో బల తాత న తోహి దెఖాయఉఁ ॥ 4 ॥

ఏహి బిధి జల్పత భయఉ బిహానా । చహుఁ దుఆర లాగే కపి నానా ॥
ఇత కపి భాలు కాల సమ బీరా । ఉత రజనీచర అతి రనధీరా ॥ 5 ॥
లరహిఁ సుభట నిజ నిజ జయ హేతూ । బరని న జాఇ సమర ఖగకేతూ ॥ 6 ॥

సాయంసమయమగుటవలన ఉభయసేనలును తమతమ శిబిరములకు జేరెను. ఆనాటియుద్ధమున యోధులు మిక్కిలి అలిసిపోయిరి. కాని అగ్నిసహాయమున గడ్డిపోచలుగూడ బాగుగా ప్రజ్వరిల్లునట్లు శ్రీరామునికృపవలన వానరసేనలబలము ప్రబలమాయెను. చేసిన ఘన (పుణ్య) కార్యములను గూర్చి తామే స్వోత్కర్షతో నిరంతరము చెప్పికొనుటవలన ఆపుణ్యఫలములు నశించి పోవునట్లు రాక్షసులబలము క్రమముగా క్షీణించుచుండెను. రావణుడు కుంభకర్ణునిశిరస్సును తనగుండెకు మాటిమాటికిని హత్తుకొనుచు మిక్కిలి విలపింపసాగెను. స్త్రీలు కుంభకర్ణునితేజస్సును, బలమును విశేషముగా వర్ణించుచు తమ గుండెలను బాదుకొనుచు ఏడువసాగిరి. అదే సమయమున మేఘనాదుడు అచటికి వచ్చి ధైర్యోత్సాహములను గూర్చు పెక్కుకథలను విన్పించి, రావణునకు ఊరట గూర్చుచు ఇట్లు పలికెను. "రేపు నా పరాక్రమమును చూడుడు. ఇప్పుడే నన్ను నేనేల ప్రశంసించుకొనవలెను? నా ఇష్టదైవమునుండి నేను పొందిన బలమును రథమును మీకింతవఱకు చూపలేదు. ఈ విధముగా అతడు ప్రగల్భములను పలుకుచుండగా తెల్లవాఱెను. లంకయొక్క నాలుగుద్వారములకడ వానరసైన్యములు సమీకరించియుండెను. కాలునివలె ప్రళయ భయంకరులైన భల్లూకవానరులీవైపునను, అత్యంతరణధీరులైన రాక్షససైనికులావైపునను యుద్ధసన్నద్ధులై యుండిరి. ఉభయపక్షముల యోధులును విజయకాంక్షతో వీరోచితముగా పోరాడుచుండిరి. ఓ గరుడుడా! అట్టి భీకర యుద్ధమును వర్ణింపజాలము. (చౌ॥ 1-6)

దో- మేఘనాద మాయామయ, రథ చఢి గయఉ అకాస ।
గర్జేఉ అట్టహాస కరి, భఇ కపి కటకహి త్రాస ॥ 72 ॥

మేఘనాదుడు తనఇష్టదైవమునుండిపొందిన మాయారథమునెక్కి, ఆకసమునకు ఎగిరెను, అట్టహాసముతో గర్జించెను. ఆ గర్జనలను విని, వానరసేనలు భయకంపితములయ్యెను. (దో॥ 72)

చౌ- సక్తి సూల తరవారి కృపానా । అస్త్ర సస్త్ర కులిసాయుధ నానా ॥
డారఇ పరసు పరిఘ పాషానా । లాగేఉ బృష్టి కరై బహు బానా ॥ 1 ॥
దస దిసి రహే బాన నభ ఛాఈ । మానహుఁ మఘా మేఘ ఝురి లాఈ ॥
ధరు ధరు మారు సునిఅ ధుని కానా । జో మారఇ తెహి కోఉ న జానా ॥ 2 ॥
గహి గిరి తరు అకాస కపి ధావహిఁ । దేఖహిఁ తెహి న దుఖిత ఫిరి ఆవహిఁ ॥
అవఘట ఘాట బాట గిరి కందర । మాయా బల కీన్హేసి సర పంజర ॥ 3 ॥
జాహిఁ కహాఁ బ్యాకుల భఏ బందర । సురపతి బంది పరే జను మందర ॥
మారుతసుత అంగద నల నీలా । కీన్హేసి బికల సకల బలసీలా ॥ 4 ॥
పుని లఛిమన సుగ్రీవ బిభీషన । సరన్హి మారి కీన్హేసి జర్జర తన ॥
పుని రఘుపతి సైఁ జూఝై లాగా । సర ఛాఁడఇ హోఇ లాగహిఁ నాగా ॥ 5 ॥

బ్యాల పాస బస భఏ ఖరారీ । స్వబస అనంత ఏక అబికారీ ॥
నట ఇవ కపట చరిత కర నానా । సదా స్వతంత్ర ఏక భగవానా ॥ 6 ॥
రన సోభా లగి ప్రభుహిఁ బఁధాయో । నాగపాస దేవన్హ భయ పాయో ॥ 7 ॥

మేఘనాదుడు శక్తి, శూలము, ఖడ్గము, కృపాణము, మున్నగు అస్త్రశస్త్రములను, వజ్రాయుధ తుల్యములగు వివిధాయుధములను శత్రుసైన్యములపై ప్రయోగించెను. పరశువు, పరిఘ, శిలలు, మున్నగువాటిని, వివిధశరములను వర్షింపసాగెను. ఆకాశమును మఖకార్తెలో మేఘములు కప్పివేసినట్లు, ఇంద్రజిత్తుబాణములు దశదిశలను కప్పివేసెను. 'పట్టుకొనుము, పట్టుకొనుము, చంపుము, చంపుము' అను అఱపులుఅంతట వినబడుచుండెను. కాని ఇంద్రజిత్తుమాయవలన ఆ శస్త్రాస్త్రములను ప్రయోగించెడి ఇంద్రజిత్తుమాత్రము ఎవ్వరికిని కనబడుటలేదు. ఆ ఇంద్రజిత్తునకు మాత్రము అందఱును కనబడుచుండిరి. పర్వతములను, వృక్షములను గైకొని, వానరవీరులు ఆకసమునకెగిరిరి. కాని ఎవ్వరును కనబడనందున నిరాశతో మఱలివచ్చిరి. తనమాయాప్రభావమున మేఘనాదుడు దుర్గమములైన లోయలను, మార్గములను, కొండగుహలను శరపంజరములలో బంధించెను. వానరులు దిక్కుతోచక ఇంద్రునకు పర్వతములు బందీలైనట్లు మిక్కిలి వ్యాకులపాటునకు లోనైరి. మేఘనాదుడు పవనసుతుడైన హనుమంతుని, అంగదుని, నలుడు, నీలుడు మొదలగు బలశాలురైన మహా యోధులందఱిని కలవరపఱచెను. పిదప లక్ష్మణుని, సుగ్రీవుని, విభీషణుని, తన బాణములతో బాధించి, వారి శరీరములను జర్జరితములుగాజేసెను. పిదప అతడు శ్రీరఘునాథునితో యుద్ధము చేయసాగెను. అతడు వదలిన బాణములు సర్పములై వచ్చిపడుచుండెను. స్వతంత్రుడు అనంతుడు, అఖండుడు, నిర్వికారుడు, ఖరారియైన శ్రీరాముడు లీలగా నాగపాశబద్ధుడయ్యెను. శ్రీరామచంద్రుడు సర్వదా స్వతంత్రుడు, అద్వితీయుడైన భగవంతుడు అతడు ఒక నటునివలె అనేక ప్రకారముల లీలావిలాసములను ప్రదర్శించుచుండును. కనుక యుద్ధమునకు శోభను గూర్చుటకై ప్రభువు తనకుతానై ఇప్పుడు నాగపాశమునకు కట్టుబడెను. ఆ దృశ్యమును గాంచి, దేవతలు భయపడిరి. (చౌ॥ 1-7)

దో- గిరిజా జాసు నామ జపి, ముని కాటహిఁ భవ పాస ।
సో కి బంధ తర ఆవఇ, బ్యాపక బిస్వ నివాస ॥ 73 ॥

(శివుడు పలుకుచున్నాడు) ఓ గిరిజా! రామనామమును జపించినంత మాత్రముననే మునులు భవ బంధములనుండి విముక్తులయ్యెదరు. సర్వవ్యాపకుడును, జగన్నివాసుడును ఐన అట్టి ప్రభువు ఎవరి బంధములకైనను చిక్కునా? (దో॥ 73)

చౌ- చరిత రామ కే సగున భవానీ । తర్కి న జాహిఁ బుద్ధి బల బానీ ॥
అస బిచారి జే తగ్య బిరాగీ । రామహి భజహిఁ తర్క సబ త్యాగీ ॥ 1 ॥
బ్యాకుల కటకు కీన్హ ఘననాదా । పుని భా ప్రగట కహఇ దుర్బాదా ॥
జామవంత కహ ఖల రహు ఠాఢా । సుని కరి తాహి క్రోధ అతి బాఢా ॥ 2 ॥
బూఢ జాని సఠ ఛాఁడేఉఁ తోహీ । లాగెసి అధమ పచారై మోహీ ॥
అస కహి తరల త్రిసూల చలాయో । జామవంత కర గహి సోఇ ధాయో ॥ 3 ॥

మారిసి మేఘనాద కై ఛాతీ । పరా భూమి ఘుర్మిత సురఘాతీ ॥
పుని రిసాన గహి చరన ఫిరాయో । మహి పఛారి నిజ బల దేఖరాయో ॥ 4 ॥
బర ప్రసాద సో మరఇ న మారా । తబ గహి పద లంకా పర డారా ॥
ఇహాఁ దేవరిషి గరుడ పఠాయో । రామ సమీప సపది సో ఆయో ॥ 5 ॥

శర్వాణీ! సగుణస్వరూపుడైన శ్రీరామునిలీలలు వాక్కునకును, బుద్ధికిని అతీతములు. దీనిని గ్రహించియే తత్త్వజ్ఞానులును, విరాగులును తర్కములజోలికిపోక శ్రీరాముని ఆరాధించెదరు. మేఘనాదుడు వానరసైన్యములను తికమకల పాలుచేసెను. పిమ్మట అందఱికిని కనబడుచు దుర్భాషలాడసాగెను. అప్పుడు జాంబవంతుడు "ఓరీదుష్టుడా! నిలువుము." అనిపలికెను. ఈ మాటను విని, మేఘనాదుడుక్రుద్ధుడై "ఓరీ మూర్ఖుడా! ముసలివాడవని నిన్ను నేను వదలివేసితిని. ఇప్పుడు నన్ను కవ్వించుచున్నావు." అని పలికి నిశితమైన త్రిశూలమును ప్రయోగించెను. జాంబవంతుడు ఆత్రిశూలమును చేతితో పట్టుకొని, ముందునకు పరుగెత్తి, దానితోడనే అతని వక్షస్థలముపై దెబ్బతీసెను. దేవతలకు శత్రువైన మేఘనాదుడు ఆదెబ్బకు గిరగిర తిరిగి నేలపై వ్రాలెను. జాంబవంతుడు క్రుద్ధుడై, అతని కాలిని చిక్కించుకొని, గిరగిర త్రిప్పి, నేలకేసికొట్టి తన బలమును ప్రదర్శించెను. కాని ఇంద్రజిత్తు కొట్టబడినను వరప్రభావమున చావలేదు. జాంబవంతుడు అతని కాలిని చిక్కించుకొని లంకలోనికి విసరివేసెను. ఇంతలో దేవర్షినారదుడు శ్రీరామునికడకు గరుడుని పంపెను. (చౌ॥ 1-5)

దో- ఖగపతి సబ ధరి ఖాఏ, మాయా నాగ బరూథ।
మాయా బిగత భఏ సబ, హరషే బానర జూథ ॥ 74(క) ॥
గహి గిరి పాదప ఉపల నఖ, ధాఏ కీస రిసాఇ।
చలే తమీచర బికలతర, గఢ పర చఢే పరాఇ ॥ 74(ఖ) ॥

పక్షిరాజైన గరుత్మంతుడు మాయారచిత సర్పములనన్నింటిని పట్టుకొని తినివేసెను. అప్పుడు వానరులందఱును మాయావిముక్తులై, ప్రసన్నులైరి. పర్వతములను వృక్షములను, ఱాళ్లను, నఖములను ఆయుధములుగా గలిగి, వానరులు క్రుద్ధులై యుద్ధ భూమికి పరుగెత్తిరి. రాక్షసులు వారి ధాటికి తట్టుకొనలేక వ్యాకుల పాటుతో పాఱిపోయి కోటలపైకెక్కిరి. (దో॥ 74 క,ఖ)

చౌ- మేఘనాద కై మురఛా జాగీ । పితహి బిలోకి లాజ అతి లాగీ ॥
తురత గయఉ గిరిబర కందరా । కరౌఁ అజయ మఖ అస మన ధరా ॥ 1 ॥
ఇహాఁ బిభీషన మంత్ర బిచారా । సునహు నాథ బల అతుల ఉదారా ॥
మేఘనాద మఖ కరఇ అపావన । ఖల మాయావీ దేవ సతావన ॥ 2 ॥
జౌఁ ప్రభు సిద్ధ హోఇ సో పాఇహి । నాథ బేగి పుని జీతి న జాఇహి ॥
సుని రఘుపతి అతిసయ సుఖ మానా । బోలే అంగదాది కపి నానా ॥ 3 ॥

లఛిమన సంగ జాహు సబ భాఈ । కరహు బిధంస జగ్య కర జాఈ ॥
తుమ్హ లఛిమన మారెహు రన ఓహీ । దేఖి సభయ సుర దుఖ అతి మోహీ ॥ 4 ॥
మారెహు తెహి బల బుద్ధి ఉపాఈ । జెహిం ఛీజై నిసిచర సును భాఈ ॥
జామవంత సుగ్రీవ బిభీషన । సేన సమేత రహెహు తీనిఉ జన ॥ 5 ॥
జబ రఘుబీర దీన్హి అనుసాసన । కటి నిషంగ కసి సాజి సరాసన ॥
ప్రభు ప్రతాప ఉర ధరి రనధీరా। బోలే ఘన ఇవ గిరా గంభీరా ॥ 6 ॥
జౌం తెహి ఆజు బధేం బిను ఆవౌం । తౌ రఘుపతి సేవక న కహావౌం ॥
జౌం సత సంకర కరహిం సహాఈ । తదపి హతఉం రఘుబీర దోహాఈ ॥ 7 ॥

మేఘనాదుడు మూర్ఛనుండి లేవగానే తండ్రిని జూచి సిగ్గుపడెను. "నేను 'అజేయయజ్ఞము'ను జేసెదను"- అని సంకల్పము చేసి, వెంటనే ఒక పర్వతగుహలోనికి వెళ్లెను. ఇక్కడ విభీషణుడు శ్రీరామునకు సలహానిచ్చెను. "అతులిత బలశాలీ! ఉదారగుణనిధీ! ప్రభూ! దుష్టుడును మాయావియు ఐన మేఘనాదుడు అపవిత్ర యజ్ఞమును జేయుచున్నాడు. ఆ యజ్ఞము ఫలించినచో అతనిని జయించుట కష్టము."- ఈ మాటలను విని, రఘునాథుడు మిక్కిలి సంతుష్టుడై అంగదాదివానరులనుబిలిచి పలికెను. "వానర వీరులారా! మీరందఱును లక్ష్మణునితో వెళ్లి, ఆయజ్ఞమును ధ్వంసము చేయుడు. లక్ష్మణా! నీవు వానిని యుద్ధములో సంహరింపుము. భయభ్రాంతులకు లోనైన దేవతలను జూచి నేను మిక్కిలి విచార పడుచున్నాను. సోదరా! నీ బలము, బుద్ధి, ఉపాయములచే ఆ రాక్షసుని ఏదొక విధముగా తుదముట్టింప వలెను. జాంబవంతా! సుగ్రీవా! విభీషణా! మీరు ముగ్గురును మీమీసేనలతోగూడి ఇతనికి తోడుగా చనుడు"- శ్రీరామునిఆజ్ఞమేరకు రణధీరుడైన లక్ష్మణుడు నడుమునకు తూణీరమును కట్టుకొని, ధనుర్బాణములను చేబూని, శ్రీరాముని ప్రతాపమును మనస్సులో నిలుపుకొని, మేఘగంభీరస్వరముతో ఇట్లనెను. "నేను శ్రీ రఘునాథునకు నిజమైన సేవకుడనేఐనచో ఆ దుష్టుని వధింపక మఱలిరాను. రఘు వీరునిపై శపథము చేయుచున్నాను. ఆ శంకరుడే అతనికి తోడై నిలిచినను మేఘనాదునకు నా చేతిలో చావు తప్పదు." (చౌ॥ 1-7)

మేఘనాదుని వధ

దో- రఘుపతి చరన నాఇ సిరు, చలెఉ తురంత అనంత ।
అంగద నీల మయంద నల, సంగ సుభట హనుమంత ॥ 75 ॥

శ్రీ రఘునాథుని చరణములకు శిరసా ప్రణమిల్లి, శేషావతారుడైన లక్ష్మణుడు వెంటనే రణభూమికి చేరెను. అతనితోపాటు అంగదుడు, నలుడు, నీలుడు, మైందుడు, హనుమంతుడు మొదలగు మహా యోధులు వెళ్లిరి. (దో॥ 75)

చౌ- జాఇ కపిన్హ సో దేఖా బైసా । ఆహుతి దేత రుధిర అరు భైంసా ॥
కీన్హ కపిన్హ సబ జగ్య బిధంసా । జబ న ఉఠఇ తబ కరహిం ప్రసంసా ॥ 1 ॥
తదపి న ఉఠఇ ధరేన్హి కచ జాఈ । లాతన్హి హతి హతి చలే పరాఈ ॥
లై త్రిసూల ధావా కపి భాగే । ఆఏ జహం రామానుజ ఆగే ॥ 2 ॥

ఆవా పరమ క్రోధ కర మారా । గర్జ ఘోర రవ బారహిఁ బారా ॥
కోపి మరుతసుత అంగద ధాఏ । హతి త్రిసూల ఉర ధరని గిరాఏ ॥ 3 ॥
ప్రభు కహఁ ఛాఁడెసి సూల ప్రచండా । సర హతి కృత అనంత జుగ ఖండా ॥
ఉఠి బహోరి మారుతి జుబరాజా । హతహిఁ కోపి తెహి ఘాఉ న బాజా ॥ 4 ॥
ఫిరే బీర రిపు మరఇ న మారా । తబ ధావా కరి ఘోర చికారా ॥
ఆవత దేఖి క్రుద్ధ జను కాలా । లఛిమన ఛాడే బిసిఖ కరాలా ॥ 5 ॥
దేఖసి ఆవత పబి సమ బానా । తురత భయఉ ఖల అంతరధానా ॥
బిబిధ బేష ధరి కరఇ లరాఈ । కబహుఁక ప్రగట కబహుఁ దురి జాఈ ॥ 6 ॥
దేఖి అజయ రిపు డరపే కీసా । పరమ క్రుద్ధ తబ భయఉ అహీసా ॥
లఛిమన మన అస మంత్ర దృఢావా । ఏహి పాపిహి మైఁ బహుత ఖెలావా ॥ 7 ॥
సుమిరి కోసలాధీస ప్రతాపా । సర సంధాన కీన్హ కరి దాపా ॥
ఛాడా బాన మాఝ ఉర లాగా । మరతీ బార కపటు సబ త్యాగా ॥ 8 ॥

వానరులు వెళ్లి చూడగా మేఘనాదుడు దున్నపోతులను ఆహుతిగా ఇచ్చుచుండెను. రక్తముతో హోమము చేయుచుండెను. వానరులు వానియజ్ఞమును ధ్వంసమొనర్చిరి. ఐనను అతడు యజ్ఞ పీఠము నుండి లేవలేదు. అప్పుడు వారు అతనిని వ్యంగ్యముగా పొగడదొడగిరి. ఈ వ్యంగ్యోక్తులకును అతడు చలింపకుండెను. అప్పుడు వారతనికేశములను పట్టుకొని, కాళ్లతో తన్ని పరుగెత్తిరి. త్రిశూలముతో అతడు వారిని వెంబడింపగా వారు లక్ష్మణుని కడకు చేరిరి. మేఘనాదుడు మిక్కిలి క్రోధావేశములతో భయంకరముగా గర్జించెను. పవనసుతుడును, అంగదుడును, కోపముతో వానిని ఎదుర్కొనిరి. అతడు వారిగుండెలపై త్రిశూలముతో కొట్టి నేలపై పడిపోవునట్లు చేసెను. అనంతరము అతడు త్రిశూలమును లక్ష్మణునిపై విసరెను. అనంతుడైన ఆ లక్ష్మణుడు త్రిశూలమును తనబాణముతో కొట్టి, రెండు ముక్కలు గావించెను. హనుమంతుడును, అంగదుడును, క్రోధముతో అతనిని కొట్టసాగిరి. ఎంతగా కొట్టినను అతనికి దెబ్బతగులుటలేదు. ఏవిధముగను అతడు తమచేతులలో మరణింపడని భావించి, ఆ వానర వీరులందఱును తిరిగి వచ్చిరి. అతడు ఘోరముగా గర్జించుచు ముందునకు వచ్చెను. క్రుద్ధుడై మృత్యువువలె వచ్చుచున్న అతనిని జూచి, లక్ష్మణుడు అతనిపై తీక్ష్ణములైన బాణములను వదలెను. వజ్రతుల్యములైన ఆ బాణములు వచ్చుటను జూచి, వెంటనే అతడు అంతర్ధాన మాయెను. మాయతో వివిధ రూపములను ధరించి, యుద్ధము చేయసాగెను. ఒక్కొక్కసారి ప్రకటితుడగుచుండెను. మఱియొకపర్యాయము దాగుకొనుచుండెను. శత్రువు అజేయుడని తెలిసి, వానరులు భయపడుచుండిరి. కోపోద్రిక్తుడైన లక్ష్మణుడు" ఇంక ఈ పాపితో ఆటలు చాలును. వీనిని ఇప్పుడు చంపుటయే యుక్తము" అని తలంచెను. శ్రీరాముని ప్రభావమును తలంచుకొని, లక్ష్మణుడు వీరోచిత దర్పముతో బాణమును సంధించి, వదలెను. అది సూటిగా వెళ్లి మేఘనాదుని గుండెలో గ్రుచ్చుకొనెను. మరణ సమయమున అతడు కపటమును త్యజించెను. (చౌ॥ 1-8)

దో- రామానుజ కహఁ రాము కహఁ, అస కహి ఛాఁడెసి ప్రాన ।
ధన్య ధన్య తవ జననీ, కహ అంగద హనుమాన ॥ 76 ॥

(అతని హృదయములో ఈ భావము కలిగెను) "రాముని తమ్ముడు లక్ష్మణుడు ఎక్కడ? రాముడెక్కడ?" అనుచు అతడు అసువులు వీడెను. అంగదుడును, హనుమంతుడును ఇట్లు పలికిరి. "నీ తల్లి ధన్యురాలు. ధన్యురాలు. నీవు లక్ష్మణుని చేతిలో మరణించితివి. మరణసమయమున రామలక్ష్మణనామములను స్మరించితివి" (దో॥ 76)

చౌ- బిను ప్రయాస హనుమాన ఉఠాయో । లంకా ద్వార రాఖి పుని ఆయో ॥
తాసు మరన సుని సుర గంధర్బా । చఢి బిమాన ఆఏ నభ సర్బా ॥ 1 ॥
బరషి సుమన దుందుభీఁ బజావహిఁ । శ్రీరఘునాథ బిమల జసు గావహిఁ ॥
జయ అనంత జయ జగదాధారా । తుమ్హ ప్రభు సబ దేవన్హి నిస్తారా ॥ 2 ॥
అస్తుతి కరి సుర సిద్ధ సిధాఏ । లఛిమన కృపాసింధు పహిఁ ఆఏ ॥
సుత బధ సునా దసానన జబహీఁ । మురుఛిత భయఉ పరేఉ మహి తబహీఁ ॥ 3 ॥
మందోదరీ రుదన కర భారీ । ఉర తాడన బహు భాఁతి పుకారీ ॥
నగర లోగ సబ బ్యాకుల సోచా । సకల కహహిఁ దసకంధర పోచా ॥ 4 ॥

హనుమంతుడు మేఘనాదుని కళేబరమును అనాయాసముగ తీసికొని పోయి, లంకాద్వారముకడనుంచి తిరిగి వచ్చెను. మేఘనాదుని మరణవార్తవిని, దేవతలును, గంధర్వాదులును విమానములపై ఆకాశ మార్గమున వచ్చిరి. వారు దుందుభులను మ్రోగించుచు పూలను వర్షించిరి. శ్రీ రఘునాథుని నిర్మల కీర్తిని గానము చేసిరి. "ఓ అనంతా! నీకు జయము. ఓ జగదాధారా! నీకు జయము. ప్రభూ! మీరు మహావిపత్తు నుండి దేవతలను ఉద్ధరించితిరి." దేవతలు, సిద్ధులు మొదలగువారును స్తుతులొనర్చి, వెళ్లినపిమ్మట లక్ష్మణుడు దయాళువైన శ్రీరాముని చెంతకు వచ్చెను. రావణుడు తన కుమారునిమరణవార్తను వినగానే మూర్ఛితుడై నేలపై పడెను. మందోదరి గుండెలు బాదుకొనుచు అనేకవిధముల విలపించెను. లంకా నివాసులందఱును 'అయ్యో! పాపము' అని రోదించుచు శోక విహ్వలురైరి. రావణుడు పరమనీచుడని తిట్టసాగిరి. (చౌ॥ 1-4)

దో- తబ దసకంఠ బిబిధి బిధి, సముఝాఈఁ సబ నారి ।
నస్వర రూప జగత సబ, దేఖహు హృదయఁ బిచారి ॥ 77 ॥

అప్పుడు దశకంఠుడైన రావణుడు స్త్రీలనందఱిని ఓదార్చెను. "దృశ్యమానమగు బాహ్యజగత్తంతయు నశించునదియే. ఈ విషయమును గ్రహించి, ధైర్యమును వహింపుడు"- అనెను. (దో॥ 77)

చౌ- తిన్హహి గ్యాన ఉపదేసా రావన । ఆపున మంద కథా సుభ పావన ॥
పర ఉపదేస కుసల బహుతేరే । జే ఆచరహిఁ తె నర న ఘనేరే ॥ 1 ॥
నిసా సిరాని భయఉ భినుసారా । లగే భాలు కపి చారిహుఁ ద్వారా ॥
సుభట బోలాఇ దసానన బోలా । రన సన్ముఖ జా కర మన డోలా ॥ 2 ॥
సో అబహీఁ బరు జాఉ పరాఈ । సంజుగ బిముఖ భఏఁ న భలాఈ ॥
నిజ భుజ బల మైఁ బయరు బఢావా । దేహఉఁ ఉతరు జో రిపు చఢి ఆవా ॥ 3 ॥

అస కహి మరుత బేగ రథ సాజా । బాజే సకల జుఝాఊ బాజా ॥
చలే బీర సబ అతులిత బలీ । జను కజ్జల కై ఆంధీ చలీ ॥ 4 ॥
అసగున అమిత హోహిఁ తెహి కాలా । గనఇ న భుజబల గర్బ బిసాలా ॥ 5 ॥

రావణుడు వారికి జ్ఞానోపదేశము గావించెను. అతడు నీచుడైనను, ఆతనిఉపదేశము మాత్రము హితమును గూర్చునదియై పవిత్రమైనదిగా ఉండెను. లోకములో ఇతరులకు ఉపదేశములనిచ్చువారికి లోటు లేదు. కాని తమ ఉపదేశములను తాము ఆచరించువారు మాత్రము తక్కువగా ఉందురు. రాత్రి గడచినది, తెల్లవాఱినది. భల్లూకవానరులు మఱల లంకయొక్క నాలుగుద్వారములనొద్ద చేరిరి. దశముఖుడు క్రుద్ధుడై తన వీర యోధులను పిలిచి ఇట్లనెను. "యుద్ధములో శత్రుసేనలను జూచి, మనస్సులో భీతిల్లుచు తటపటాయించువారు ఇప్పుడే వెనుదిఱుగుట మంచిది. రణరంగమునకు వచ్చిన పిదప వెన్ను చూపుట తగదు. నేను నా భుజబలమును నమ్మి వైరమును పెంచుకొన్నాను. మనపై దండెత్తి వచ్చిన శత్రువునకు తగినసమాధానమును నేనే ఇయ్యగలను." ఇట్లు పలికి వాయువేగముతో సాగిపోగల తనరథమును సిద్ధముగావింపజేసెను. యుద్ధభేరీలు మ్రోగినవి. అసమానబలశాలురైన వీరులు కాటుక తుఫానువలె బయలుదేఱిరి. ఆ సమయమున పొడసూపిన అపశకునములకు అంతులేకుండెను. కాని తనభుజబలగర్వమున రావణుడు వాటిని లెక్క చేయకుండెను. (చౌ॥ 1-5)

ఛం-అతి గర్బ గనఇ న సగున అసగున స్రవహిఁ ఆయుధ హాథ తే ।
భట గిరత రథ తే బాజి గజ చిక్కరత భాజహిఁ సాథ తే ॥
గోమాయ గీధ కరాల ఖర రవ స్వాన బోలహిఁ అతి ఘనే ।
జను కాలదూత ఉలూక బోలహిఁ బచన పరమ భయావనే ॥

అత్యంత గర్వ కారణమున అతడు శుభాశుభ శకునములను ఏమాత్రమూ పట్టించుకొనలేదు. చేతుల నుండి ఆయుధములు జారిపడెను. యోధులు తమతమ రథములనుండి క్రిందపడిరి. గుఱ్ఱములు సకిలించుచును, ఏనుగులు ఘీంకరించుచును యుద్ధభూమిని వీడి, పాఱిపోయెను. నక్కలు, రాబందులు, తీవ్రస్వరముతో కర్ణకఠోరముగా కూయసాగెను. కుక్కలు అంతులేకుండ మొఱుగుచుండెను. గ్రుడ్లగూబలు కాలునిదూతలాయుననట్లు భయంకరశబ్దములు చేయుచుండెను. భీకరములైన ఈ అపశకునములన్నియును మృత్యువుయొక్క రాకను సూచించుచుండెను. (ఛం)

దో- తాహి కి సంపతి సగున సుభ, సపనేహుఁ మన బిశ్రామ ।
భూత ద్రోహ రత మోహబస, రామ బిముఖ రతి కామ॥ 78 ॥

ప్రాణులయెడ వైరముపూనువాడును, మోహమునకు వశుడగువాడును శ్రీరామునకు విముఖుడును, కామమునకు దాసుడును అగువాడు కలలోగూడ శుభశకునములను, సంపదలను, మనశ్శాంతిని ఎన్నడునూ, ఏ విధముగనూ పొందజాలడు. (దో॥ 78)

రావణుడు వానరయోధులతో తలపడుట

చౌ- చలెఉ నిసాచర కటకు అపారా । చతురంగినీ అనీ బహు ధారా ॥
బిబిధి భాఁతి బాహన రథ జానా । బిపుల బరన పతాక ధ్వజ నానా ॥ 1 ॥
చలే మత్త గజ జూథ ఘనేరే । ప్రాబిట జలద మరుత జను ప్రేరే ॥
బరన బరన బిరదైత నికాయా । సమర సూర జానహిఁ బహు మాయా ॥ 2 ॥
అతి బిచిత్ర బాహినీ బిరాజీ । బీర బసంత సేన జను సాజీ ॥
చలత కటక దిగసింధుర డగహీఁ । ఛుభిత పయోధి కుధర డగమగహీఁ ॥ 3 ॥
ఉఠీ రేను రబి గయఉ ఛపాఈ । మరుత థకిత బసుధా అకులాఈ ॥
పనవ నిసాన ఘోర రవ బాజహిఁ । ప్రలయ సమయ కే ఘన జను గాజహిఁ ॥ 4 ॥
భేరి నఫీరి బాజ సహనాఈ । మారూ రాగ సుభట సుఖదాఈ ॥
కేహరి నాద బీర సబ కరహీఁ । నిజ నిజ బల పౌరుష ఉచ్చరహీఁ ॥ 5 ॥
కహఇ దసానన సునహు సుభట్టా । మర్దహు భాలు కపిన్హ కే ఠట్టా ॥
హౌఁ మారిహఉఁ భూప ద్వౌ భాఈ । అస కహి సన్ముఖ ఫౌజ రెఁగాఈ ॥ 6 ॥
యహ సుధి సకల కపిన్హ జబ పాఈ । ధాఏ కరి రఘుబీర దోహాఈ ॥ 7 ॥

అపారమైన నిశాచరసేన ముందునకుసాగెను. చతురంగబలములు అనేకదళములుగా విభజింపబడెను. ఆ దళములు వివిధవాహనములను, రథములను, విమానములను, నానావర్ణములధ్వజపతాకములను కలిగి యుండెను. మదపుటేనుగుల గుంపులు పవన ప్రేరితములైన వర్షాకాలమేఘములవలె వడివడిగా కదలుచుండెను. వీరులు చిత్రవిచిత్రములైన దుస్తులను ధరించి యుండిరి. వారు అందఱును రణవిద్యాకుశలురు, మాయావులు. సేన అత్యంత విచిత్రముగను, వీర వసంతుడే తన సైన్యముతో వచ్చినట్లుగనుఉండెను. ఆ సేన నడచుచుండుట చూచి, దిగ్గజములే త్రుళ్లిపడుచుండెను. సముద్రము అల్లకల్లోలమాయెను. పర్వతములు కంపించెను. సేనలు నడుచునప్పుడు చెలరేగుచున్న ధూళి సూర్యుని కప్పి వేయుచుండెను. అకస్మాత్తుగా గాలి ఆగిపోయెను. పృథ్వి వ్యాకులతనొందెను. ప్రళయకాలమేఘములు గర్జించినట్లు డోళ్లు, నగారాలు భయంకరముగా మ్రోగింపబడెను. నగారాలు, మేళములు, సన్నాయిలు యోధులకు ఉత్సాహమును ఇనుమడింప జేయు 'కదన కుతూహల' రాగమును ఆలపించుచుండెను. వీరులందఱును సింహనాదములను జేయుచు తమతమబలపౌరుషములను ప్రకటించుచుండిరి. అప్పుడు దశకంఠుడు తన సేనలను సంబోధించుచు ఇట్లు పలికెను. "ఉత్తమ మహాయోధులారా! వినుడు. భల్లూక వానరసమూహములను మర్దించి, నలిపివేయుడు. నేను ఆ యిద్దఱు రాజకుమారులను హతమార్చెదను." ఇట్లనుచు అతడు తనసైన్యమును ముందునకు నడిపెను. ఈ వార్త తెలియగనే వానరులు 'శ్రీరామునకు జయము, జయము' అనుచు రణరంగమున దూకిరి.(1) (చౌ॥ 1-7)

1) రఘువంశ సుధాంబుధి చంద్రశ్రీ రామరాజ రాజేశ్వరా! ॥రఘు॥
అఘమేఘమారుత శీకరా! అఘమేఘ మారుత శీకరా! ॥రఘు॥

ఛం-ధాఏ బిసాల కరాల మర్కట భాలు కాల సమాన తే ।
మానహుఀ సపచ్ఛ ఉడాహిఀ భూధర బృంద నానా బాన తే ॥
నఖ దసన సైల మహా్ద్రుమాయుధ సబల సంక న మానహీఀ ।
జయ రామ రావన మత్త గజ మృగరాజ సుజసు బఖానహీఀ ॥

కాలునితోసమానులైన భీకరభల్లూకవానరులు పెక్కురంగులుగల తెక్కలపర్వతములవలె ఎగురసాగిరి. నఖములు, దంతములు, పర్వతములు, వృక్షములు వారి శస్త్రాస్త్రములు. వారు గొప్ప బలశాలురు, నిర్భయులు. రావణుడనెడి మదపుటేనుగుపాలిటిసింహమైన శ్రీరామునకు జయజయ నాదములను బల్కుచు ఆతని యశో వైభవములను గానము చేయుచుండిరి. (ఛం)

దో- దుహు దిసి జయ జయకార కరి, నిజ నిజ జోరీ జాని ।
భిరే బీర ఇత రామహి, ఉత రావనహి బఖాని ॥ 79 ॥

ఇరుపక్షముల వారును జయ జయ ధ్వానములు చేయుచు, తమతమప్రతివీరులతో యుద్ధము చేయసాగిరి. ఈపక్షమున భల్లూకవానరులు శ్రీరామచంద్రుని, ఆపక్షమున రక్కసుల మూకలు రావణుని, కొనియాడుచు పరస్పరము భయంకరముగా పోరాడసాగిరి. (దో॥ 79)

చౌ- రావను రథీ బిరథ రఘుబీరా । దేఖి బిభీషన భయఉ అధీరా ॥
అధిక ప్రీతి మన భా సందేహా । బంది చరన కహ సహిత సనేహా ॥ 1 ॥
నాథ న రథ నహిఀ తన పద త్రానా । కెహి బిధి జితబ బీర బలవానా ॥
సునహు సఖా కహ కృపానిధానా। జెహిఀ జయ హోఇ సా స్యందన ఆనా ॥ 2 ॥
సౌరజ ధీరజ తెహి రథ చాకా । సత్య సీల దృఢ ధ్వజా పతాకా ॥
బల బిబేక దమ పరహిత ఘోరే । ఛమా కృపా సమతా రజు జోరే ॥ 3 ॥
ఈస భజను సారథీ సుజానా। బిరతి చర్మ సంతోష కృపానా ॥
దాన పరసు బుధి సక్తి ప్రచండా। బర బిగ్యాన కఠిన కోదండా ॥ 4 ॥
అమల అచల మన త్రోన సమానా । సమ జమ నియమ సిలీముఖ నానా॥
కవచ అభేద బిప్ర గుర పూజా । ఏహి సమ బిజయ ఉపాయ న దూజా ॥ 5 ॥
సఖా ధర్మమయ అస రథ జాకేఀ । జీతన కహఀ న కతహుఀ రిపు తాకేఀ ॥ 6 ॥

రావణుడు రథముపై నుండెను. శ్రీరాముడు రథములేకుండ ఉండుట చూచి, విభీషణుడు భీతిల్లి, అధైర్యమునకు లోనయ్యెను. ప్రేమాతిశయమువలన ఆతని మనస్సులో సంశయము గలిగి, శ్రీరామునకు పాదాభివందనమొనర్చి, ఇట్లు పలికెను. "ప్రభూ! మీకు రథము లేదు. శరీర రక్షణకు కవచమూ లేదు. కాళ్లకు

పాదరక్షలును లేవు. బలశాలియు, వీరుడునుఐన రావణుని ఎట్లు జయింపగలరు?"- కృపాళువైన శ్రీరాముడు పలికెను. "మిత్రమా! వినుము. విజయమును పొందుటకు అవసరమైన రథము వేఱొకటి గలదు. పరాక్రమము, ధైర్యము ఆ రథమునకు చక్రములు, సత్యశీల (సదాచార)ములే దానిదృఢమైన ధ్వజపతాకములు. బలము, వివేకము, దమము, పరోపకారము అను నాలుగూ దాని గుఱ్ఱములు. క్షమ, దయ, సమతా సూత్రములతో అవి రథమునకు పూన్చబడును. భగవద్భజన (ఆరాధన)యే ఆ రథమునకు సమర్థుడైన సారథి. వైరాగ్యమే డాలు. సంతోషమే ఖడ్గము. దానమే పరశువు. బుద్ధియే ప్రచండశక్తి. ఉత్తమవిజ్ఞానమే కఠోరధనుస్సు. సర్వదోషములనుండియు విముక్తమైన స్థిరమైన మనస్సే తూణీరము. శమము, యమనియమములే బాణ సమూహములు. బ్రాహ్మణుల, గురువుల పూజయే అభేద్యకవచము. విజయమునకు ఇట్టి రథముతో సమానమైన సాధనము మఱియొకటి లేదు.మిత్రుడా! ధర్మమయమైన ఇట్టి రథముగలవానిని ఎవ్వరును జయింప జాలరు. అట్టివానికి శత్రువుకూడ ఉండడు. (యుద్ధసమయమున భగవంతుడు విభీషణునకిచ్చిన ఈ ఉపదేశము అపూర్వము.) (చౌ॥ 1-6)

దో- మహా అజయ సంసార రిపు, జీతి సకఇ సో బీర ।
జాకేఁ అస రథ హోఇ దృఢ, సునహు సఖా మతి ధీర ॥ 80(క) ॥
సుని ప్రభు బచన బిభీషన, హరషి గహే పద కంజ ।
ఏహి మిస మొహి ఉపదేసెహు, రామ కృపా సుఖ పుంజ ॥ 80(ఖ) ॥
ఉత పచార దసకంధర, ఇత అంగద హనుమాన ।
లరత నిసాచర భాలు కపి, కరి నిజ నిజ ప్రభు ఆన ॥ 80(గ) ॥

ఓ ధీరమతీ! మిత్రమా! ఇట్టి దృఢమైనరథముగలబలశాలి జననమరణరూపమైన గొప్ప అజేయశత్రువునుగూడ గెలువగలడు." శ్రీరామచంద్ర ప్రభువచనములను విని, విభీషణుడు ప్రసన్నచిత్తుడై, ఆయనపాదపద్మములపై మోకరిల్లి, ఇట్లనెను. "కృపానిధీ! సుఖనిధానా! శ్రీరామా! ఈ నెపముతో నాకొక అమూల్యమైన మహోపదేశమును ప్రసాదించితిరి. ఆ పక్షమున రావణుడు యుద్ధసన్నద్ధుడై వానర భల్లూకయోధులను రెచ్చగొట్టుచుండెను. ఈ పక్షమున అంగదుడు, ఆంజనేయుడు ప్రతియోధులను కవ్వించుచు యుద్ధమునకు సిద్ధముగా ఉండిరి. రాక్షసులు, భల్లూక వానరులు తమ తమ ప్రభువులకు 'జయ జయ ధ్వానములను' పల్కుచు పోరాడుచుండిరి. (దో॥ 80. క,ఖ,గ.)

చౌ- సుర బ్రహ్మాది సిద్ధ ముని నానా । దేఖత రన నభ చఢే బిమానా ॥
హమహూ ఉమా రహే తెహిఁ సంగా । దేఖత రామ చరిత రన రంగా ॥ 1 ॥
సుభట సమర రస దుహు దిసి మాతే । కపి జయసీల రామ బల తాతే ॥
ఏక ఏక సన భిరహిఁ పచారహిఁ । ఏకన్హ ఏక మర్ది మహి పారహిఁ ॥ 2 ॥
మారహిఁ కాటహిఁ ధరహిఁ పఛారహిఁ । సీస తోరి సీసన్హ సన మారహిఁ ॥
ఉదర బిదారహిఁ భుజా ఉపారహిఁ । గహి పద అవని పటకి భట డారహిఁ ॥ 3 ॥
నిసిచర భట మహి గాడహిఁ భాలూ । ఊపర ఢారి దేహిఁ బహు బాలూ ॥
బీర బలీముఖ జుద్ధ బిరుద్ధే । దేఖిఅత బిపుల కాల జను క్రుద్ధే ॥ 4 ॥

బ్రహ్మాది దేవతలు, సిద్ధులు, మునులు ఆకాశమున విమానములలో కూర్చొని, యుద్ధ దృశ్యములను దర్శించుచుండిరి. (శివుడు నుడువుచున్నాడు.) "ఉమా! నేనును వారితోపాటు శ్రీరాముని రణరంగ విశేషములను, శౌర్య ప్రదర్శనలీలలను తిలకించుచుంటిని. ఇరుపక్షముల వీరయోధులు రణోన్మత్తులై యుండిరి. వానరులు జయశీలురు. ఏలనన వారికి ధర్మ స్వరూపుడైన శ్రీరామునిబలము గలదు. ఉభయ పక్షముల యోధులు పరస్పరము కవ్వించుకొనుచు ఒకరి నొకరు అణచి వేయుచు, నేలపై పడగొట్టుచుండిరి. వారు కొట్టుచు, కొఱుకుచు, పట్టుకొనుచు, నేలకేసి కొట్టుచు పోరుసల్పుచుండిరి. తలలను నఱికి, వాటిచే వాటిని డీకొట్టించుచు, వైరి శిరములను పగులగొట్టుచుండిరి. పొట్టలను చీల్చివేయుచుండిరి. భుజములను నఱుకుచుండిరి. యోధుల కాళ్లను చిక్కించుకొని, నేలకేసి బాదుచుండిరి. భల్లూకములు నిశాచరులను చంపి, భూమిలో పాతి పెట్టి, పైన ఇసుకతో కప్పుచుండిరి. శత్రువులను యుద్ధమునకు ప్రేరేపించుచు మిక్కిలి క్రుద్ధమైన మృత్యువువలె కన్పట్టు చుండిరి. (చౌ॥ 1-4)

ఛం-క్రుద్ధే కృతాంత సమాన కపి తన స్రవత సోనిత రాజహీఁ ।
మర్దహిఁ నిసాచర కటక భట బలవంత ఘన జిమి గాజహీఁ ॥
మారహిఁ చపేటన్హి డాటి దాతన్హ కాటి లాతన్హ మీజహీఁ ।
చిక్కరహిఁ మర్కట భాలు ఛల బల కరహిఁ జెహిఁ ఖల ఛీజహీఁ ॥ 1 ॥
ధరి గాల ఫారహిఁ ఉర బిదారహిఁ గల అఁతావరి మేలహీఁ ।
ప్రహ్లాదపతి జను బిబిధ తను ధరి సమర అంగన ఖేలహీఁ ॥
ధరు మారు కాటు పఛారు ఘోర గిరా గగన మహి భరి రహీ ।
జయ రామ జో తృన తే కులిస కర కులిస తే కర తృన సహీ ॥ 2 ॥

శరీరములపై రక్తము ఓడికలుగట్టుచుండగా వానరులు క్రుద్ధులై భయంకరకాలసదృశులై కన్పట్టు చుండిరి. వారు బలశాలురైన వీర రాక్షససేనలోని యోధులను నలిపి, అణచి వేయుచుండిరి. మేఘములవలె గర్జించుచు వారిని గద్దించుచు చెంపలువాయించుచుండిరి. దంతములతో కొఱుకుచుండిరి. వారిని పడద్రోసి, కాళ్లతో త్రొక్కుచుండిరి. భల్లూక వానరులు 'ఛీత్కారముల' జేయుచు దుష్టరాక్షసులను చంపి వేయుటకు బలప్రదర్శన చేయుచుండిరి. నిశాచర యోధుల దవడలను పట్టుకొని, చీల్చివేయుచుండిరి. వారి ఱొమ్ములను చీల్చి, ప్రేగులను మెడలలో వేసికొనుచుండిరి. రణోత్సాహభరితులైన వానరులు ప్రహ్లాదునకుస్వామియైన నృసింహుడే పెక్కురూపములను ధరించి రణమొనర్చుచున్నట్లు కనబడుచుండిరి. 'పట్టుకొనుడు, చంపుడు, కొఱుకుడు, నలుపుడు' మొదలగు భీకర శబ్దములు భూమ్యాకాశములయందు నిండెను. 'తృణమును వజ్రాయుధముగాను, వజ్రాయుధమును తృణముగాను చేయసమర్థుడైన శ్రీరామచంద్రునకు జయము' అని పల్కుచుండిరి. (ఛం॥ 1,2)

దో- నిజ దల బిచలత దేఖెసి, బీస భుజాఁ దస చాప ।
రథ చఢి చలెఉ దసానన, ఫిరహు ఫిరహు కరి దాప ॥ 81 ॥

దశముఖుడైన రావణుడు తనసైన్యము తత్తరపడుటచూచి తనఇఱువది బాహువులతో పది ధనుర్బాణములను ధరించి, రథముపైనెక్కి గర్వముతో (యుద్ధభూమినుండి పాఱిపోవుచున్న తన సైన్యమును తిరిగి రణరంగమునకు మఱలించుటకై) 'రండు, రండు' అని అఱచుచు ముందునకు సాగెను. (దో॥ 81)

చౌ- ధాయఉ పరమ క్రుద్ధ దసకంధర । సన్ముఖ చలే హూహ దై బందర ॥
గహి కర పాదప ఉపల పహారా । డారేన్హి తా పర ఏకహిం బారా ॥ 1 ॥
లాగహిం సైల బజ్ర తన తాసూ । ఖండ ఖండ హోఇ ఫూటహిం ఆసూ ॥
చలా న అచల రహా రథ రోపీ । రన దుర్మద రావన అతి కోపీ ॥ 2 ॥
ఇత ఉత ఝపటి దపటి కపి జోధా । మర్దై లాగ భయఉ అతి క్రోధా ॥
చలే పరాఇ భాలు కపి నానా । త్రాహి త్రాహి అంగద హనుమానా ॥ 3 ॥
పాహి పాహి రఘుబీర గోసాఈం । యహ ఖల ఖాఇ కాల కీ నాఈం ॥
తేహిం దేఖే కపి సకల పరానే । దసహుం చాప సాయక సంధానే ॥ 4 ॥

అత్యంతక్రుద్ధుడైన దశకంధరుడు పరుగెత్తుచు ముందునకుసాగెను. యుద్ధతత్పరులైన వానరులు హుంకరించుచు అతనిముందుకు పోయిరి. వారు వృక్షములను, ఱాళ్లను, పర్వతములను తీసికొని, ఒక్కుమ్మడిగా రావణునిపై విసరి వేసిరి. వజ్రసదృశమైన అతని దేహమునకు తగులగానే అవి ముక్కలు ముక్కలాయెను. రణోన్మత్తుడైన రావణుడు మిక్కిలి క్రోధావేశములతో బుసలుకొట్టుచు, రథమునాపి నిశ్చలుడై నిలబడెను. ఏ మాత్రము కదలలేదు. అతడు మిక్కిలిక్రుద్ధుడై, ఇటునటు తిరుగుచు శత్రువులపై విరుచుకొనిపడి, వానర యోధులను నలిపివేయుచుండెను. పెక్కుభల్లూకవానరములు "అంగదా! ఆంజనేయా! రక్షింపుడు, రక్షింపుడు'' అని మొఱపెట్టుకొనుచు తోకలెత్తుకొని, పరుగులుదీయుచుండెను. "ఓ రఘునాథా! ప్రభూ! రక్షింపుము. యమునివలె ఈ దుష్టుడు మమ్ములను భక్షించుచున్నాడు'' అని ఆక్రందించుచుండెను. వానరులందఱును పాఱిపోవుట చూచి, రావణుడు తన పది ధనుస్సులపై బాణములను ఎక్కుపెట్టెను. (చౌ॥ 1-4)

ఛం-సంధాని ధను సర నికర ఛాడేసి ఉరగ జిమి ఉడి లాగహీం ।
రహే పూరి సర ధరనీ గగన దిసి బిదిసి కహం కపి భాగహీం ॥
భయో అతి కోలాహల బికల కపి దల భాలు బోలహిం ఆతురే ।
రఘుబీర కరునా సింధు ఆరత బంధు జన రచ్ఛక హరే ॥

రావణుడు ధనుస్సులపై అనేకబాణములను సంధించి, ఒకేసారి వాటిని వదలెను. అవి సర్పములవలె ఎగురుచు పోయి, ఆ వానరులకు తగిలెను. భూమ్యాకాశములయందును, ఎనిమిది దిశలలోను బాణములు నిండిపోయెను. వానరభల్లూకము లెక్కడికి వెళ్లగలవు? కనుక అచట కోలాహలము చెలరేగెను. వారు భయముతో ఆర్తనాదములు చేయసాగిరి. 'ఓ రఘువీరా! కరుణాసింధూ! దీనబంధూ! భక్త రక్షకా! ఆర్తత్రాణపరాయణా! శ్రీహరీ! రక్షింపుము రక్షింపుము' అని ప్రార్థించిరి. (ఛం)

దో- నిజ దల బికల దేఖి కటి, కసి నిషంగ ధను హాథ।
లఛిమన చలే క్రుద్ధ హోఇ, నాఇ రామ పద మాథ॥ 82 ॥

తనసైన్యములు వికలమగుట చూచి, లక్ష్మణుడు నడుమున తూణీరమును ధరించి, ధనుస్సును చేతబట్టి, శ్రీరాముని చరణములకు మ్రొక్కి, కుపితుడై రణరంగమున అడుగిడెను. (దో॥ 82)

చౌ- రే ఖల కా మారసి కపి భాలూ। మోహి బిలోకు తోర మైఀ కాలూ ॥
ఖోజత రహేఉఀ తోహి సుతఘాతీ। ఆజు నిపాతి జుడావఉఀ ఛాతీ ॥ 1 ॥
అస కహి ఛాడెసి బాన ప్రచండా। లఛిమన కిఏ సకల సత ఖండా॥
కోటిన్హ ఆయుధ రావన డారే। తిల ప్రవాన కరి కాటి నివారే ॥ 2 ॥
పుని నిజ బానన్హ కీన్హ ప్రహారా। స్యందను భంజి సారథీ మారా॥
సత సత సర మారే దస భాలా। గిరి సృంగన్హ జను ప్రబిసహిఀ బ్యాలా ॥ 3 ॥
పుని సత సర మారా ఉర మాహీఀ। పరేఉ ధరని తల సుధి కఛు నాహీఀ ॥
ఉఠా ప్రబల పుని మురుఛా జాగీ। ఛాడిసి బ్రహ్మ దీన్హి జో సాఀగీ ॥ 4 ॥

అతడు రావణుని సమీపించి, ఇట్లనెను. “ ఓరీ! దుష్టుడా! భల్లూక వానరులను ఏల కొట్టెదవు? నాతో పోరాడుము. నేను నీ పాలిట మృత్యువును''. రావణుడు పలికెను.'' “ఓరీ! నా పుత్రుని వధించినవాడా! నేను నిన్నేవెదకుచుంటిని. నేడు నిన్ను చంపి నా మనస్సునకు ఊరట గల్గింతును.'' అనంతరము అతడు ప్రచండ బాణవర్షమును గురిపించెను. వాటినన్నింటిని లక్ష్మణుడు ముక్కలు ముక్కలుగావించెను. అప్పుడు రావణుడు బాణములను అసంఖ్యాకముగా ప్రయోగించెను. లక్ష్మణుడు వాటినన్నింటిని నువ్వులవలె తుత్తునియలుగా జేసెను. పిమ్మట లక్ష్మణుడు రావణుని తనబాణములతో కొట్టెను. అతని రథమును ముక్కలుగావించి, సారథిని చంపివేసెను. అతని పదితలలలో ప్రతి శిరస్సుపై నూటేసి బాణములను వేసెను. పర్వత శిఖరములలో పాములు ప్రవేశించినట్లు అవి అతని శిరస్సులలో దూరెను. పిదప లక్ష్మణుడు అతని వక్షస్థలమున వందలకొలది బాణములను ప్రయోగించెను. రావణుడు స్పృహనుకోల్పోయి నేలపై పడెను. మూర్ఛనుండి తేరుకొనిన పిమ్మట అతడు బ్రహ్మతనకు ఇచ్చిన 'శక్తి'ని వదలెను (చౌ॥ 1-4)

ఛం-సో బ్రహ్మ దత్త ప్రచండ సక్తి అనంత ఉర లాగీ సహీ।
పర్యొ బీర బికల ఉఠావ దసముఖ అతుల బల మహిమా రహీ॥
బ్రహ్మాండ భవన బిరాజ జాకేఀ ఏక సిర జిమి రజ కనీ।
తెహి చహ ఉఠావన మూఢ రావన జాన నహిఀ త్రిభుఅన ధనీ॥

బ్రహ్మదత్తమైన ఆ'ప్రచండశక్తి' లక్ష్మణుని గుండెలమధ్య గ్రుచ్చుకొనెను. వీరుడైన లక్ష్మణుడు వికలుడై పడిపోయెను. అపుడు దశకంఠుడు అతనిని ఎత్తుకొని పోవ ప్రయత్నించెను. లక్ష్మణుని నిరుపమానబలము చెక్కుచెదరక యథాతథముగ నుండెను. ఆ ప్రచండశక్తిగాని, రావణుని ప్రయత్నముగాని లక్ష్మణుని బలముముందు ఏ మాత్రము పనిచేయలేకపోయెను. మహామహితాత్ముడైన వేయి శీర్షములుగల ఆ ఆదిశేషుని ఒకే ఒక్క మస్తకముపై బ్రహ్మాండమనెడి

భవనము ధూళికణమువలె విలసిల్లుచుండును. అట్టి ఆదిశేషునిఅవతారమైన లక్ష్మణుని ఎత్తుటకు మూఢరావణుడు పూనుకొనెను. లక్ష్మణుడు ముల్లోకములకును ప్రభువని అతడెరుగడు. (ఛం॥)

దో- దేఖి పవనసుత ధాయఉ, బోలత బచన కఠోర।
ఆవత కపిహి హన్యో తెహిం, ముష్టి ప్రహార ప్రఘోర ॥ 83 ॥

నేలపై పడియున్న లక్ష్మణుని జూచిన పిమ్మట పవనసుతుడు రావణునివైపు మఱలి కఠోరవచనములను పల్కుచు అతని మీదికి పరుగెత్తెను. మారుతి వచ్చుచుండగనే రావణుడు అతనికి భయంకరమైన ఒక ముష్టి ప్రహారము నిచ్చెను. (దో॥ 83)

చౌ- జాను టేకి కపి భూమి న గిరా । ఉఠా సంభారి బహుత రిస భరా ॥
ముఠికా ఏక తాహి కపి మారా । పరేఉ సైల జను బజ్ర ప్రహారా ॥ 1 ॥
మురుఛా గై బహోరి సో జాగా । కపి బల బిపుల సరాహన లాగా ॥
ధిగ ధిగ మమ పౌరుష ధిగ మోహీ । జౌం తైం జిఅత రహేసి సురద్రోహీ ॥ 2 ॥
అస కహి లఛిమన కహుం కపి ల్యాయో । దేఖి దసానన బిసమయ పాయో ॥
కహ రఘుబీర సముఝు జియం భ్రాతా । తుమ్హ కృతాంత భచ్ఛక సుర త్రాతా ॥ 3 ॥
సునత బచన ఉఠి బైఠ కృపాలా । గఈ గగన సో సకతి కరాలా ॥
పుని కోదండ బాన గహి ధాఏ । రిపు సన్ముఖ అతి ఆతుర ఆఏ ॥ 4 ॥

ఆ పిడికిలిదెబ్బకు హనుమంతుడు క్రిందపడకుండ నిలువరించుకొని, మోకాళ్లపై కూర్చుండెను. అతి క్రోధావేశముతో లేచి, అతడు రావణునకు ఒక ముష్టిఘాతమునిచ్చెను. దానితో అతడు వజ్రప్రహారమున పడిపోవు పర్వతమువలె క్రిందబడెను. మూర్ఛనుండి తేరుకొని లేచిన పిదప అతడు హనుమంతునిగొప్ప బలమును కొనియాడసాగెను. అప్పుడు హనుమంతుడిట్లనెను. "ఓ సురద్రోహీ! నీవింకను జీవించి యుండుట నాకును, నా పౌరుషమునకును తీరని కళంకము." ఈ విధముగా పలికి, హనుమంతుడు లక్ష్మణుని దీసికొని, శ్రీ రఘునాథుని యొద్దకు వెళ్లెను. రావణుడు ఈ దృశ్యమును జూచి, మిక్కిలి ఆశ్చర్యపడెను. (ఏలనన రావణుడు తన ఇఱువది చేతులతో గూడ లక్ష్మణుని ఎత్తుటకు సమర్థుడు కాలేక పోయెను. కాని ఆంజనేయుడు అతనిని అవలీలగా ఎత్తుకొని పోవుటను జూచి, రావణుడు ఆశ్చర్యపడెను.) అంతట శ్రీ రఘురాముడు పలికెను. "సోదరా! నీవు మృత్యువునుగూడ మ్రింగెడివాడవు. దేవతలను సైతము రక్షింపగలవాడవు." శ్రీరాముని వచనములను వినగానే లక్ష్మణుడు లేచి కూర్చుండెను. ఆ భయంకరశక్తి ఆకాశమునకు చేరెను. లక్ష్మణుడు మఱల ధనుర్బాణములను గైకొని , పరుగుపరుగున వెళ్లి, శత్రువునెదుర్కొనెను. (చౌ॥ 1-4)

ఛం-ఆతుర బహోరి బిభంజి స్యందన సూత హతి బ్యాకుల కియో।
గిర్యో ధరని దసకంధర బికలతర బాన సత బేధ్యో హియో ॥
సారథీ దూసర ఘాలి రథ తెహి తురత లంకా లై గయో।
రఘుబీర బంధు ప్రతాప పుంజ బహోరి ప్రభు చరనన్హి నయో॥

లక్ష్మణుడు అతిశీఘ్రముగా రావణునిరథమును ముక్కలుచేసి, సారథిని హతమార్చెను. రావణుని వ్యాకులపఱచెను. నూఱుబాణములతో రావణుని వక్షస్థలమును చీల్చెను. దానితో అతడు అతి వ్యాకులుడై నేలపై బడెను. అంతట మఱియొక సారథి అతనిని రథమున కూర్చుండబెట్టుకొని, లంకకు దీసికొని పోయెను. మహాప్రతాపశాలియైన లక్ష్మణుడు శ్రీరామచంద్రునిజేరి, ఆయన పాదములకు ప్రణమిల్లెను. (ఛం)

దో- ఉహాఁ దసానన జాగి కరి, కరై లాగ కఛు జగ్య ।
రామ బిరోధ బిజయ చహ, సఠ హఠ బస అతి అగ్య ॥ 84 ॥

మూర్ఛనుండి తేరుకొనిన రావణుడు ఒక యజ్ఞమును చేయనారంభించెను. మూర్ఖుడు, అజ్ఞానియైన అతడు శ్రీరామునితో వైరమును బూని, విజయకాంక్షతో పట్టుబట్టి, యజ్ఞమును కొనసాగించుచుండెను. (దో॥ 84)

చౌ- ఇహాఁ బిభీషన సబ సుధి పాఈ । సపది జాఇ రఘుపతిహి సునాఈ ॥
నాథ కరఇ రావన ఏక జాగా । సిద్ధ భఏఁ నహిఁ మరిహి అభాగా ॥ 1 ॥
పఠవహు నాథ బేగి భట బందర । కరహిఁ బిధంస ఆవ దసకంధర ॥
ప్రాత హోత ప్రభు సుభట పఠాఏ । హనుమదాది అంగద సబ ధాఏ ॥ 2 ॥
కౌతుక కూది చఢే కపి లంకా । పైఠే రావన భవన అసంకా ॥
జగ్య కరత జబహీఁ సో దేఖా । సకల కపిన్హ భా క్రోధ బిసేషా ॥ 3 ॥
రన తే నిలజ భాజి గృహ ఆవా । ఇహాఁ ఆఇ బక ధ్యాన లగావా ॥
అస కహి అంగద మారా లాతా । చితవ న సఠ స్వారథ మన రాతా ॥ 4 ॥

యజ్ఞముయొక్క పొగను జూచిన విభీషణుడు వెంటనే శ్రీరామునితో ఇట్లుపలికెను. "ప్రభూ! రావణుడు ఒక యజ్ఞమును చేయుచున్నాడు. అది సిద్ధించినచో ఆ దుష్టుని చంపుట కష్టము. స్వామీ! వెంటనే వానరయోధులను పంపుడు. వారువెళ్లి, ఆ యజ్ఞమును ధ్వంసమొనర్చినచో దశాననుడు మఱల యుద్ధమునకు రాగలడు''. ప్రాతఃకాలమున ప్రభువు తనవీరయోధులను యజ్ఞమును ధ్వంసము చేయుటకు పంపెను. హనుమంతుడు, అంగదుడు, మొదలగువారందఱును పరుగెత్తుచు పోయిరి. వానరులు అవలీలగా ఎగురుచు వెళ్లి, లంకను జేరిరి. రావణభవనములో నిర్భయముగా ప్రవేశించిరి. అతడు యజ్ఞమును చేయుచుండుట చూచి, వానర వీరులు క్రుద్ధులై పల్కిరి. "ఓరీ! సిగ్గులేని వాడా! రణభూమి నుండి పాఱిపోయి వచ్చి, ఇక్కడ కొంగ జపము చేయుచున్నావా?'' ఇట్లు పలికి అంగదుడు అతనిని కాలితో తన్నెను. ముష్టిఘాతములతో మర్యాదచేసెను. కాని అతడు వీరివైపు కన్నెత్తియైనను చూడలేదు. ఆ దుష్టుని మనస్సు స్వార్థముతో నిండియున్నది గదా! (చౌ॥ 1-4)

ఛం-నహిఁ చితవ జబ కరి కోప కపి గహి దసన లాతన్హ మారహీఁ ।
ధరి కేస నారి నికారి బాహేర తేఽతిదీన పుకారహీఁ ॥
తబ ఉఠేఉ క్రుద్ధ కృతాంత సమ గహి చరన బానర డారఈ ।
ఏహి బీచ కపిన్హ బిధంస కృత మఖ దేఖి మన మహుఁ హారఈ ॥

రావణుడు వారి వైపు చూడకుండుటచే వానరులు కుపితులై, అతనిని పండ్లతో కొఱికిరి, కాళ్లతో తన్నిరి. స్త్రీలను కొప్పుపట్టుకొని, బయటికి ఈడ్చుకొని వచ్చిరి. వారు అతిదీనముగా విలపింపసాగిరి. అప్పుడు రావణుడు కాలునివలె క్రుద్ధుడై లేచి, వానరుల కాళ్లు పట్టుకొని నేలపై కొట్టసాగెను. ఈ లోగా వానరులు అతని యజ్ఞమును ధ్వంసమొనర్చిరి. ఇది చూచి రావణునిధైర్యము సడలెను. (ఛం)

దో- జగ్య బిధంసి కుసల కపి, ఆఏ రఘుపతి పాస ।
చలెఉ నిసాచర క్రుద్ధ హోఇ, త్యాగి జివన కై ఆస ॥ 85 ॥

యజ్ఞమును ధ్వంస మొనర్చిన పిమ్మట రణ కోవిదులైన వానరులు శ్రీ రఘునాథుని యొద్దకు వచ్చిరి. ఆ నిశాచరుడు క్రోధాగ్నిలో మండుచు తన జీవితముపై ఆశలువదలు కొనెను. (దో॥ 85)

రామ రావణ యుద్ధము

చౌ- చలత హోహిఁ అతి అసుభ భయంకర । బైఠహిఁ గీధ ఉడాఇ సిరన్హ పర ॥
భయఉ కాలబస కాహు న మానా । కహేసి బజావహు జుద్ధ నిసానా ॥ 1 ॥
చలీ తమీచర అనీ అపారా । బహు గజ రథ పదాతి అసవారా ॥
ప్రభు సన్ముఖ ధాఏ ఖల కైసేఁ । సలభ సమూహ అనల కహఁ జైసేఁ ॥ 2 ॥
ఇహాఁ దేవతన్హ అస్తుతి కీన్హీ । దారున బిపతి హమహి ఏహిఁ దీన్హీ ॥
అబ జని రామ ఖేలావహు ఏహీ । అతిసయ దుఖిత హోతి బైదేహీ ॥ 3 ॥
దేవ బచన సుని ప్రభు ముసుకానా । ఉఠి రఘుబీర సుధారే బానా ॥
జటా జూట దృఢ బాఁధేఁ మాథే । సోహహిఁ సుమన బీచ బిచ గాథే ॥ 4 ॥
అరున నయన బారిద తను స్యామా । అఖిల లోక లోచనాభిరామా ॥
కటితట పరికర కస్యో నిషంగా । కర కోదండ కఠిన సారంగా ॥ 5 ॥

రావణుడు బయలుదేఱుసమయమున పెక్కుఅపశకునములు ఎదురయ్యెను. గ్రద్దలు అటునిటు తిరుగుచు అతనితలలపై కూర్చొనుచుండెను. మృత్యువు ఆసన్నమగుచుండుటచే అతడు వాటిని లెక్క చేయలేదు. 'యుద్ధ భేరీలు మ్రోగింపుడు' అని అఱచెను. పెక్కు ఏనుగులు, రథములు, అశ్వములు, కాల్బలములునుగల వాని అపారములైన చతురంగబలములు యుద్ధోన్ముఖములై బయలు దేఱెను. శలభములు అగ్ని వైపు పరుగెత్తినట్లు ఆ దుష్ట రాక్షసులు తమ నాశము కొఱకు స్వయముగా ప్రభు సమ్ముఖమునకు పరుగులుదీయుచు వచ్చిరి. ఈలోగా దేవతలందఱును అచటికి చేరి, ప్రభువును ప్రార్థించిరి. "శ్రీరామా! ఇతడు మమ్ములను మిక్కిలి బాధించినాడు. ఇక వీనిని ఇంక ఎక్కువగా ఆడింపవలదు త్వరగా వధింపుము. జానకీదేవి మిక్కిలి దుఃఖితురాలైయున్నది" దేవతల వచనములను విని, శ్రీరామచంద్ర ప్రభువు ఒక చిఱునవ్వు చిందించెను. పిమ్మట లేచి, తనబాణములు సిద్ధము చేసికొనెను. తలపై జటాజూటమును సవరించుకొనెను. వాటిమధ్యగల పూవులు అతిమనోహరముగా ఉండెను. ఆయన నేత్రములు ఎఱ్ఱబాఱియుండెను. ఆయన యొక్క మేఘశ్యామలశరీరశోభలు లోకమునకు నేత్రానందమును గూర్చుచుండెను. నడుమున తూణీరమును, చేత కోదండమును (ధనుస్సును) ధరించెను. (చౌ॥ 1-5)

ఛం-సారంగ కర సుందర నిషంగ సిలీముఖాకర కటి కస్యో ।
భుజదండ పీన మనోహరాయత ఉర ధరాసుర పద లస్యో ॥
కహ దాస తులసీ జబహిఁ ప్రభు సర చాప కర ఫేరన లగే ।
బ్రహ్మాండ దిగ్గజ కమఠ అహి మహి సింధు భూధర డగమగే ॥

శ్రీ రాముడు చేతిలో కోదండమును, నడుమున తూణీరమును దాల్చెను. పరిపుష్టములైన భుజదండములతో మనోహరవిశాలవక్షస్థలముపై భృగుమహర్షిపదచిహ్నములతో ప్రభువు శోభిల్లుచుండెను. ధనుర్బాణములను చేపట్టి, త్రిప్పగనే బ్రహ్మాండములు, దిగ్గజములు, ఆది కూర్మము, శేషుడు, పృథ్వి, సముద్రములు, పర్వతములు అన్నియు డోలాయమానములాయెనని తులసీదాసు పలుకుచున్నాడు. (ఛం)

దో- సోభా దేఖి హరషి సుర, బరషహిఁ సుమన అపార ।
జయ జయ జయ కరునానిధి, ఛబి బల గున ఆగార ॥ 86 ॥

శ్రీరామచంద్రప్రభుశోభలను జూచి, దేవతలు ప్రసన్నచిత్తులై, పూలవానను అపరిమితముగా కురిపించిరి. శోభాశక్తిగుణముల నిధానము, కరుణాళువు ఐన ప్రభువునకు 'జయము, జయము' అనుచు నినాదముల జేసిరి. (దో॥ 86)

చౌ- ఏహీఁ బీచ నిసాచర అనీ । కసమసాత ఆఈ అతి ఘనీ ॥
దేఖి చలే సన్ముఖ కపి భట్టా । ప్రలయకాల కే జను ఘన ఘట్టా ॥ 1 ॥
బహు కృపాన తరవారి చమంకహిఁ । జను దహఁ దిసి దామినీఁ దమంకహిఁ ॥
గజ రథ తురగ చికార కఠోరా । గర్జహిఁ మనహుఁ బలాహక ఘోరా ॥ 2 ॥
కపి లంగూర బిపుల నభ ఛాఏ । మనహుఁ ఇంద్రధను ఉఏ సుహాఏ ॥
ఉఠఇ ధూరి మానహుఁ జలధారా । బాన బుంద భై బృష్టి అపారా ॥ 3 ॥
దుహుఁ దిసి పర్బత కరహిఁ ప్రహారా । బజ్రపాత జను బారహిఁ బారా ॥
రఘుపతి కోపి బాన ఝరి లాఈ । ఘాయల భై నిసిచర సముదాఈ ॥ 4 ॥
లాగత బాన బీర చిక్కరహీఁ । ఘుర్మి ఘుర్మి జహఁ తహఁ మహి పరహీఁ ॥
స్రవహిఁ సైల జను నిర్ఝర భారీ । సోనిత సరి కాదర భయకారీ ॥ 5 ॥

ఈ లోపున అత్యంత ఘనమైన నిశాచర సైన్యము యుద్ధావేశముతో అతివేగముగా రణభూమికి వచ్చెను. వానరయోధులు ప్రళయకాలమేఘసమూహములవలె వారిని ఎదుర్కొనిరి. అనేకకృపాణములు, ఖడ్గములు అన్ని దిశలయందును తళుకులీనుచు మెఱయుచుండెను. ఏనుగుల ఘీంకారములు, గుఱ్ఱముల సకిలింపులు, రథచక్రముల శబ్దములు, మేఘగర్జనలవలె మిక్కిలి భయమును గొల్పుచుండెను. వానరుల లాంగూలములు (వాలములు) ఆకాశమును కప్పివేసి, సుందరమైన ఇంద్రధనుస్సులు ఉదయించి నట్లుండెను. జలధారలు పైకి ఉబుకుచున్నట్లు రణధూళి ఎగురుచుండెను. బాణపరంపరలు వర్షధారలవలె కురియుచుండెను. ఉభయపక్షములనుండి పర్వత ప్రహారములు నిరంతర వజ్రపాతములవలె ఒప్పుచుండెను. శ్రీరఘునాథుడు క్రుద్ధుడై తనశరములను పరంపరగా

ప్రయోగించెను. అవి నిశాచరసేనలను గాయపఱచెను. రామబాణములతాకిడికి తట్టుకొనలేక రాక్షసవీరులు ఛీత్కారముల జేయుచు, గిరిగిర తిరుగుచు మూర్ఛితులై నేలకొరుగుచుండిరి. పర్వతములనుండి జలపాతములవలె వారిశరీరములనుండి రక్తములు ప్రవహించుచుండెను. పిఱికివారిని భయభ్రాంతులకు లోనుగావించుచు నెత్తుటేరులు ప్రవహించు చుండెను. (చౌ॥ 1-5)

ఛం-కాదర భయంకర రుధిర సరితా చలీ పరమ అపావనీ ।
దోఉ కూల దల రథ రేత చక్ర అబర్త బహతి భయావనీ ॥
జలజంతు గజ పదచర తురగ ఖర బిబిధ బాహన కో గనే ।
సర సక్తి తోమర సర్ప చాప తరంగ చర్మ కమఠ ఘనే ॥

పిఱికివారిని భయపెట్టుచు అపవిత్రరక్తనదీప్రవాహములు కొనసాగుచుండెను. రెండు దళములును ఈ రక్తనదికి తీరములు. రథములు ఇసుక తిన్నెలు. చక్రములు ఆవృత్తములు. ఈ నది అత్యంత భయంకరమైనది. ఏనుగులు, గుఱ్ఱములు, గాడిదలు, భటులు, వివిధవాహనములు ఈ నదియందలి అసంఖ్యాక జలజంతువులు. బాణ, శక్తి, తోమరములు సర్పములు, ధనుస్సులు తరంగములు, డాళ్లు (డాలు+లు) తాబేళ్ళు- (ఛం)

దో- బీర పరహిఁ జను తీర తరు, మజ్జా బహు బహ ఫేన ।
కాదర దేఖి డరహిఁ తహఁ, సుభటన్హ కే మన చేన ॥ 87 ॥

నదీప్రవాహవేగమునకు తటమునందలి మహావృక్షములు పడిపోవుచున్నట్లు మహావీరులు పెక్కుమంది నేలగూలుచుండిరి. వారియెముకలయందుండు మజ్జ నుఱుగుగా నుండెను. పిఱికివారు ఈ దృశ్యములను జూచి భయపడుచుండిరి. ధైర్యము గలవారు ఆనందించుచుండిరి. (దో॥ 87)

చౌ- మజ్జహిఁ భూత పిసాచ బెతాలా । ప్రమథ మహా ఝోటింగ కరాలా ॥
కాక కంక లై భుజా ఉడాహీఁ । ఏక తె ఛీని ఏక లై ఖాహీఁ ॥ 1 ॥
ఏక కహహిఁ ఐసెఉ సౌఁఘాఈ । సఠహు తుమ్హార దరిద్ర న జాఈ ॥
కహఁరత భట ఘాయల తట గిరే । జహఁ తహఁ మనహుఁ అర్ధజల పరే ॥ 2 ॥
ఖైంచహిఁ గీధ ఆఁత తట భఏ । జను బంసీ ఖేలత చిత దఏ ॥
బహు భట బహహిఁ చఢే ఖగ జాహీఁ । జను నావరి ఖేలహిఁ సరి మాహీఁ ॥ 3 ॥
జోగిని భరి భరి ఖప్పర సంచహిఁ । భూత పిసాచ బధూ నభ నంచహిఁ ॥
భట కపాల కరతాల బజావహిఁ । చాముండా నానా బిధి గావహిఁ ॥ 4 ॥
జంబుక నికర కటక్కట కట్టహిఁ । ఖాహిఁ హుఆహిఁ అఘాహిఁ దపట్టహిఁ ॥
కోటిన్హ రుండ ముండ బిను డొల్లహిఁ । సీస పరే మహి జయ జయ బొల్లహిఁ ॥ 5 ॥

భూత పిశాచ భేతాళులును, భయంకరమైన వెంట్రుకలుగల దయ్యములును, ప్రమథగణములును ఈసమరనదిలో స్నానముచేయుచుండిరి. కాకులు, గ్రద్దలు చనిపోయిన వారిభుజములను నోటగఱచుకొని,

ఎగిరిపోవుచుండెను. అవి ఒకదానినుండి మఱియొకటి లాగుకొని తినుచుండెను. "ఓరీ మూర్ఖులారా! ఇన్ని కళేబరములు పుష్కలముగా ఇచ్చట పడియుండగా మీ దారిద్ర్యము తీరుటలేదా?'' అనుపలుకులు వినబడుచుండెను. గాయపడిన వీరులు ఈరక్తనదీతీరమున మూల్గుచు పడియుండిరి. వారి ఆర్తిని చూచినచో వారు అర్ధజలములో ఉంచబడినట్లు కనబడిరి. (మృత్యువాసన్నమైనప్పుడు అర్ధజలములో అనగా సగముశరీరము నీటిలోను, తక్కిన సగము తీరమునందును ఉంచినట్లుండిరి,) నదీతీరమున నుండు బెస్తవారు గాలమును లాగినట్లు రాబందులు ప్రేగులను లాగుచుండెను. పెక్కుమంది యోధుల కళేబరములు ఈ నదీప్రవాహమున కొట్టుకొనిపోవుచుండెను. వాటిపై పక్షులు కూర్చొనియుండెను. ఆ పక్షులు నదిలో నౌకావిహారము సలుపుచున్నట్లుండెను. యోగినులు (భూత పిశాచములు) పుఱ్ఱెలలో రక్తమును సేకరించుచుండిరి. భూతపిశాచములపత్నులు ఆకాశమున నాట్యము సేయుచున్నట్లు ఉండిరి. చాముండులు యోధుల పుఱ్ఱెలతో తాళములు వేయుచు నానావిధములగు పాటలు పాడుచుండిరి. నక్కలగుంపులు శవములను కొఱుకుచు 'కటకట' శబ్దములను చేయుచుండెను. అవి వాటిని భక్షించుచు పలురకములైన శబ్దములను చేయుచు, కూతలు కూయుచుండెను. కడుపులు నిండగా ఒక దానినొకటి గద్దించుచుండెను. తలలులేని అసంఖ్యాకములైన మొండెములు యుద్ధభూమిలో పఱుగులు పెట్టుచుండెను. తలలు నేలపై దొర్లుచు జయజయ ధ్వానములను కావించుచుండెను. (చౌ॥ 1-5)

ఛం- బొల్లహిఀ జొ జయ జయ ముండ రుండ ప్రచండ సిర బిను ధావహీఀ ।
ఖప్పరిన్హ ఖగ్గ అలుజ్ఝి జుజ్ఝహిఀ సుభట భటన్హ ఢహావహీఀ ॥
బానర నిసాచర నికర మర్దహిఀ రామ బల దర్పిత భఏ ।
సంగ్రామ అంగన సుభట సోవహిఀ రామ సర నికరన్హి హఏ ॥

తెగినతలలు జయజయ నాదములు చేయుచుండగా, తలలులేని మొండెములు పఱుగులు దీయు చుండెను. పక్షులు పుఱ్ఱెలకై పరస్పరము కలహించు కొనుచుండెను. యోధులు ఇతర యోధులను పడగొట్టు చుండిరి. శ్రీరామునిబలమును జూచుకొని దర్పితులైన వానరులు రాక్షసులను నలిపివేయుచుండిరి. శ్రీరామునిబాణ సమూహములతాకిడికి గురియైన యోధులు యుద్ధభూమిలో దీర్ఘనిద్రలో మునిగి పోవుచుండిరి. (ఛం)

దో- రావన హృదయఀ బిచారా, భా నిసిచర సంఘార ।
మైఀ అకేల కపి భాలు బహు, మాయా కరౌఀ అపార ॥ 88 ॥

రావణుడు తీవ్రవిచారములో పడెను. "రాక్షసులందఱును నిహతులైరి. నేనొక్కడనే మిగిలి యుంటిని. వానర భల్లూకములు అనేకములున్నవి. కావున ఇప్పుడు అపారమైన మాయను కల్పించి పోరాడెదను.'' (దో॥ 88)

చౌ- దేవన్హ ప్రభుహి పయాదేఀ దేఖా । ఉపజా ఉర అతి ఛోభ బిసేషా ॥
సురపతి నిజ రథ తురత పఠావా । హరష సహిత మాతలి లై ఆవా ॥ 1 ॥
తేజ పుంజ రథ దిబ్య అనూపా । హరషి చఢే కోసలపుర భూపా ॥
చంచల తురగ మనోహర చారీ । అజర అమర మన సమ గతికారీ ॥ 2 ॥

రథారూఢ రఘునాథహి దేఖీ । ధాఏ కపి బలు పాఇ బిసేషీ ॥
సహీ న జాఇ కపిన్హ కై మారీ । తబ రావన మాయా బిస్తారీ ॥ 3 ॥
సో మాయా రఘుబీరహి బాఁచీ । లఛిమన కపిన్హ సో మానీ సాఁచీ ॥
దేఖీ కపిన్హ నిసాచర అనీ । అనుజ సహిత బహు కోసలధనీ ॥ 4 ॥

రథములేకుండ రణరంగమున నేలపై నిలబడి, యుద్ధము చేయుచున్న ప్రభువును దేవతలు చూచిరి. వారిహృదయములు మిగుల క్షోభించెను. ఇంద్రుని ఆజ్ఞతో మాతలి వెంటనే ఒకరథమును తీసికొని వచ్చెను. నిరుపమానమైన, తేజోమయమైన ఆ దివ్యరథమును కోసలాధిపతియైన శ్రీరాముడు హర్షముతో అధిరోహించెను. దానికి పూన్చబడిన గుఱ్ఱములు మనోహరమైనవి. అవి చంచలములు. అజరామరములు, అంతే గాదు, మనోవేగముతో సాగిపోవునవి. రఘువీరుడు రథారూఢుడగుటను జూచి, వానరులు విశేషమైన బలమును పొంది, హర్షోల్లాసములతో పరుగెత్తుకొనివచ్చిరి. వానరుల దెబ్బలకు తట్టుకొనలేక రావణుడు తన మాయను విస్తరింప జేసెను. ఆమాయలు శ్రీరఘురాముని ముందు ఏమియు పని చేయజాలక పోయెను. లక్ష్మణుడును, వానరులును ఆ మాయలను నిజమని నమ్మిరి. మాయా ప్రభావమున ఆ వానరులు నిశాచర సైన్యమున పెక్కుమంది రామలక్ష్మణులను గాంచిరి. (చౌ॥ 1-4)

ఛం-బహు రామ లఛిమన దేఖి మర్కట భాలు మన అతి అపడరే ।
జను చిత్ర లిఖిత సమేత లఛిమన జహఁ సో తహఁ చితవహిఁ ఖరే ॥
నిజ సేన చకిత బిలోకి హఁసి సర చాప సజి కోసల ధనీ ।
మాయా హరీ హరి నిమిష మహుఁ హరషీ సకల మర్కట అనీ ॥

వానరులు పెక్కుమంది రామ లక్ష్మణులను జూచి, మిథ్యా భయములకు లోనైరి. లక్ష్మణునితో గూడ ఎక్కడి వారక్కడ భ్రమకులోనై, చిత్రములలోని బొమ్మలవలె నిలబడిపోయిరి. తనసేనలు ఆశ్చర్య చకితులగుట జూచి, కోసలాధిపతి నవ్వి, బాణములను సంధించి, క్షణములో ఆ మాయను తొలగించెను. సమస్త వానరులును ప్రసన్నులైరి. (ఛం)

దో- బహురి రామ సబ తన చితఇ, బోలే బచన గఁభీర ।
ద్వందజుద్ధ దేఖహు సకల, శ్రమిత భఏ అతి బీర ॥ 89 ॥

అనంతరము అందఱి వైపు చూచుచు శ్రీరాముడు గంభీరముగా పల్కెను. "వీరులైన మీరందఱును చాల డస్సి యుంటిరి. కావున నాకును రావణునకును మధ్య జరుగబోవు ద్వంద్వ యుద్ధమును జూడుడు. (దో॥ 89)

చౌ- అస కహి రథ రఘునాథ చలావా । బిప్ర చరన పంకజ సిరు నావా ॥
తబ లంకేస క్రోధ ఉర ఛావా । గర్జత తర్జత సన్ముఖ ధావా ॥ 1 ॥
జీతేహు జే భట సంజుగ మాహీఁ । సును తాపస మైఁ తిన్హ సమ నాహీఁ ॥
రావన నామ జగత జస జానా । లోకప జాకేఁ బందీఖానా ॥ 2 ॥
ఖర దూషన బిరాధ తుమ్హ మారా । బధేహు బ్యాధ ఇవ బాలి బిచారా ॥
నిసిచర నికర సుభట సంఘారేహు । కుంభకరన ఘననాదహి మారేహు ॥ 3 ॥

ఆజు బయరు సబు లేఉఁ నిబాహీ । జౌఁ రన భూప భాజి నహిఁ జాహీ ॥
ఆజు కరఉఁ ఖలు కాల హవాలే । పరెహు కఠిన రావన కే పాలే ॥ 4 ॥
సుని దుర్బచన కాలబస జానా । బిహఁసి బచన కహ కృపానిధానా ॥
సత్య సత్య సబ తవ ప్రభుతాఈ । జల్పసి జని దెఖాఉ మనుసాఈ ॥ 5 ॥

ఈ విధముగా పలికి, శ్రీ రఘునాథుడు బ్రాహ్మణచరణకమలములను మనస్సులో స్మరించుచు వారికి శిరసా ప్రణమిల్లి, రథమును ముందునకు నడిపెను. అపుడు రావణుడు క్రోధముతో మండిపడుచు గర్జించుచు ముందుకు వచ్చి పలికెను. "ఓరీ! తాపసీ! వినుము. నేను యుద్ధములో నీచే విజితులైన యోధుల వంటివాడను కాను. నా పేరు రావణుడు. నా యశస్సు జగద్విదితము. దిక్పాలురు సైతము నా చేతిలో బందీలు. నీవు ఖర, దూషణ, త్రిశిరులను, విరాధుని గూడ వధించితివి. పాపము, వాలిని వేటగానివలె చెట్టు చాటుననుండి చంపితివి. గొప్ప గొప్ప నిశాచర వీరులను సంహరించితివి. కుంభకర్ణ, మేఘనాదుల ప్రాణములను దీసితివి. ఓరీ! రాకుమారా! నేడు నీవు యుద్ధ రంగమునుండి పాఱిపోకుండ నిలిచియున్నచో ఆ పగను అంతయును తీర్చుకొందును. ఈనాడు నిజముగా నేను నిన్ను యమునకు అప్పగించెదను. ఏలనన నీవు కఠినాత్ముడైన రావణునిపాలబడితివి." రావణునిదుర్భాషలను విని, వాడు యముని కదీనుడైనాడని భావించి, కృపాళువైన శ్రీరాముడు నవ్వి, ఇట్లనెను "నీవు చెప్పినట్లు నీ గొప్పదన మంతయు సత్యమే. కాని ఇంక ప్రేలకుము. నీ పౌరుషమును జూపుము. (చౌ॥ 1-5)

ఛం-జని జల్పనా కరి సుజసు నాసహి నీతి సునహి కరహి ఛమా ।
సంసార మహఁ పూరుష త్రిబిధ పాటల రసాల పనస సమా ॥
ఎక సుమనప్రద ఎక సుమన ఫల ఎక ఫలఇ కేవల లాగహీఁ ।
ఎక కహహిఁ కహహిఁ కరహిఁ అపర ఎక కరహిఁ కహత న బాగహీఁ ॥

నిరర్థకముగా వాగుచు నీ కీర్తిని పాడుచేసికొనవద్దు. క్షమింపుము. నీకు నీతిని గఱపుచున్నాను. వినుము. ప్రపంచములో మూడు విధములగు పురుషులున్నారు. వారు గులాబీ, మామిడి, పనస చెట్లవంటివారు. గులాబీ కేవలము పూవులను మాత్రమే ఇచ్చును. మామిడి పూవుల(పూత)ను, పండ్లను గూడ ఇచ్చును. పనస కేవలము పండ్లను ఇచ్చును. అట్లే పురుషులలో కొందఱు మాట్లాడెదరు (కాని వారుక్రియా శూన్యులు) మఱికొందఱు మాట్లాడెదరు, వాటిని ఆచరించెదరు. మూడవ వర్గము వారు మాట్లాడరు కాని చేసి చూపించెదరు (క్రియా శూరులు.) (ఛం)

దో- రామ బచన సుని బిహఁసా, మోహి సిఖావత గ్యాన ।
బయరు కరత నహిఁ తబ డరే, అబ లాగే ప్రియ ప్రాన ॥ 90 ॥

శ్రీరాముని వచనములను విని, రావణుడు నవ్వి, ఇట్లనెను. "నీవు నాకు జ్ఞానబోధ చేయుచుంటివా? మొదట నాతో వైరము పూని, ఏ మాత్రము భయములేక యుద్ధమునకు సిద్ధమైతివి. ఇప్పుడు నీకు ప్రాణములపై తీపి ఏర్పడినదా?" (దో॥ 90)

చౌ- కహి దుర్బచన క్రుద్ధ దసకంధర । కులిస సమాన లాగ ఛాఁడై సర ॥
నానాకార సిలీముఖ ధాఏ । దిసి అరు బిదిసి గగన మహి ఛాఏ ॥ 1 ॥
పావక సర ఛాఁడెఉ రఘుబీరా । ఛన మహుఁ జరే నిసాచర తీరా ॥
ఛాడిసి తీబ్ర సక్తి ఖిసిఆఈ । బాన సంగ ప్రభు ఫేరి చలాఈ ॥ 2 ॥
కోటిన్హ చక్ర త్రిసూల పబారై । బిను ప్రయాస ప్రభు కాటి నివారై ॥
నిఫల హోహిఁ రావన సర కైసేఁ । ఖల కే సకల మనోరథ జైసేఁ ॥ 3 ॥
తబ సత బాన సారథీ మారెసి । పరెఉ భూమి జయ రామ పుకారెసి ॥
రామ కృపా కరి సూత ఉఠావా । తబ ప్రభు పరమ క్రోధ కహుఁ పావా ॥ 4 ॥

ఇట్లు కటువుగా పలికి, రావణుడు కుపితుడై వజ్రతుల్యమైన బాణములను ప్రయోగించెను. అనేకాకారములుగల ఆ బాణములు దిశావిదిశలయందును, భూమ్యాకాశములయందును సర్వత్ర నిండెను. శ్రీరఘునాథుడు ఆగ్నేయాస్త్రము ప్రయోగింపగా అది రావణుని బాణములను అన్నింటిని ఒక్కక్షణములో భస్మమొనర్చెను. అప్పుడతడు లజ్జితుడై కోపముతో తీక్ష్ణమైన ఒక 'శక్తి'ని వదలెను. శ్రీరామచంద్రుడు ఒక బాణముతో దానిని త్రిప్పికొట్టెను. రావణుడు అసంఖ్యాకములైన చక్రములను త్రిశూలములను రాముని మీదికి పంపెను. కాని ప్రభువు వాటినన్నింటిని అనాయాసముగా ముక్కలు ముక్కలుగా జేసెను. ఖలుని మనోరథములవలె రావణునిబాణములు అన్నియును నిష్ఫలములాయెను. పిమ్మట అతడు నూఱు బాణములతో రాముని రథసారథియైన మాతలిని కొట్టెను. అతడు 'శ్రీరామునకు జయము' అనుచు క్రిందికొరిగెను. శ్రీరాముడు కృపతో సారథిని లేపెను, పిమ్మట ప్రభువు మిక్కిలి క్రుద్ధుడయ్యెను. (చౌ॥ 1-4)

ఛం-భఏ క్రుద్ధ జుద్ధ బిరుద్ధ రఘుపతి త్రోన సాయక కసమసే ।
కోదండ ధుని అతి చండ సుని మనుజాద సబ మారుత గ్రసే ॥
మందోదరీ ఉర కంప కంపతి కమఠ భూ భూధర త్రసే ।
చిక్కరహిఁ దిగ్గజ దసన గహి మహి దేఖి కౌతుక సుర హఁసే ॥

శ్రీరాముడు శత్రువుపై క్రుద్ధుడుకాగా తూణీరములోని బాణములు తమంతట తామే బయటికి వచ్చుటకు త్వరపడుచుండెను. శ్రీరాముని ప్రచండమైన ధనుష్టంకారమును విని, నరభక్షకులైన రాక్షసులందఱును వాతగ్రస్తులై, వణకి పోవుచుండిరి. మందోదరి హృదయము కంపించెను. సముద్రములు కల్లోలితములైనవి. ఆదికూర్మము చలించెను. భూమి అదిరెను. పర్వతములుద్రక్కదలెను. దిగ్గజములు మిక్కిలి భీతిల్లి దంతములతో నేలను పట్టుకొని, ఘీంకారములు సల్పుచుండెను. ఈ అద్భుతములను చూచి, దేవతలు సంబరపడిరి. (ఛం)

దో- తానెఉ చాప శ్రవన లగి, ఛాఁడే బిసిఖ కరాల ।
రామ మారగన గన చలే, లహలహాత జను బ్యాల ॥ 91 ॥

ధనుస్సును ఆకర్ణాంతము లాగి శ్రీరామచంద్రుడు అనేక భయానకబాణములను ప్రయోగించెను. అవి సర్ప సదృశములై వేగముగా సాగిపోయెను. (దో॥ 91)

చౌ- చలే బాన సపచ్ఛ జను ఉరగా । ప్రథమహిఁ హతెఉ సారథీ తురగా ॥
రథ బిభంజి హతి కేతు పతాకా । గర్జా అతి అంతర బల థాకా ॥ 1 ॥
తురత ఆన రథ చఢి ఖిసిఆనా । అస్త్ర సస్త్ర ఛాఁడేసి బిధి నానా ॥
బిఫల హోహిఁ సబ ఉద్యమ తాకే । జిమి పరద్రోహ నిరత మనసా కే ॥ 2 ॥
తబ రావన దస సూల చలావా । బాజి చారి మహి మారి గిరావా ॥
తురగ ఉఠాఇ కోపి రఘునాయక । ఖైఁచి సరాసన ఛాఁడే సాయక ॥ 3 ॥
రావన సిర సరోజ బనచారీ । చలి రఘుబీర సిలీముఖ ధారీ ॥
దస దస బాన భాల దస మారే । నిసరి గఏ చలె రుధిర పనారే ॥ 4 ॥
స్రవత రుధిర ధాయఉ బలవానా । ప్రభు పుని కృత ధను సర సంధానా ॥
తీస తీర రఘుబీర పబారే । భుజన్హి సమేత సీస మహి పారే ॥ 5 ॥
కాటతహీఁ పుని భఏ నబీనే । రామ బహోరి భుజా సిర ఛీనే ॥
ప్రభు బహు బార బాహు సిర హఏ । కటత ఝుటితి పుని నూతన భఏ ॥ 6 ॥
పుని పుని ప్రభు కాటత భుజ సీసా । అతి కౌతుకీ కోసలాధీసా ॥
రహే ఛాఇ నభ సిర అరు బాహూ । మానహుఁ అమిత కేతు అరు రాహూ ॥ 7 ॥

ఆ బాణములు ఱెక్కలుగల సర్పములవలె పరుగు పరుగున బోయెను. మొదట ప్రభువు రావణుని సారథిని, గుఱ్ఱములను సంహరించెను. పిమ్మట రథమును ముక్కలు ముక్కలుగావించి, ధ్వజపతాకములను ధ్వంసమొనర్చెను. రావణుడు బిగ్గరగా గర్జించెను. కాని అతనిగుండెబలము సన్నగిల్లెను. వెంటనే క్రుద్ధుడై మఱియొక రథముపైనెక్కి వివిధాస్త్రశస్త్రములను ప్రయోగింపసాగెను. కాని అతని ప్రయత్నములన్నియును వమ్మగుచుండెను. పరద్రోహమునందు నిరతుడైనవానిప్రయత్నములన్నియును నిష్ఫలములగుట సహజమే గదా! అప్పుడు రావణుడు పది త్రిశూలములను వదలగా శ్రీరాముని నాలుగు గుఱ్ఱములును దెబ్బతిని క్రిందపడెను. శ్రీరాముడు గుఱ్ఱములను లేవనెత్తి, క్రుద్ధుడై ధనుస్సునెక్కుపెట్టి ఆకర్ణాంతము లాగి బాణములను వదలెను. రావణుని శిరస్సులనెడి కమలవనములో శ్రీరాముని బాణములనెడి తుమ్మెదలగుంపులు చరింపసాగెను. శ్రీరాముడు రావణుని ఒక్కొక్క తలపై పదేసి బాణములను ప్రయోగింపగా అవి ఇటునుండి అటు దూసికొని పోయెను. శిరస్సులనుండి రక్తధారలు ప్రవహించుచుండెను. బలశాలియైన రావణుడు ఆరక్తధారలతోడనే పరుగుపరుగున రామునిమీదికి వచ్చెను. ఇంతలో ప్రభువు మఱల ధనుస్సును ఎక్కుపెట్టి ముప్పది శరములను ప్రయోగించి ఆతని ఇఱువది భుజములను, పది శిరస్సులను ఖండించి, నేలపై బడగొట్టెను. కాని ఆ శిరస్సులును, భుజములును వెంటనే మఱల ఉత్పన్నములాయెను. శ్రీరాముడు మఱల వాటిని ఖండించెను. ఎప్పటివలె వెంటనే అవి మఱల ఉత్పన్నము లాయెను. ఈ విధముగా శ్రీరాముడు మఱల మఱల వాటిని ఖండించుచుండుటయు, వెంట వెంటనే అవి పుట్టుకొని వచ్చుచుండుటయు పెక్కుమాఱులు జరిగెను. ఇట్లు శ్రీరాముడు పెక్కు పర్యాయములు తన లీలా విలాసములను ప్రదర్శించెను. ఖండింపబడిన తలలు, భుజములు ఆకాశమును గప్పి, అసంఖ్యాక రాహుకేతువులుగా కన్పించెను. (చౌ॥ 1-7)

ఛం-జను రాహు కేతు అనేక నభ పథ స్రవత సోనిత ధావహీం ।
రఘుబీర తీర ప్రచండ లాగహిం భూమి గిరన న పావహీం ॥
ఏక ఏక సర సిర నికర ఛేదే నభ ఉడత ఇమి సోహహీం ।
జను కోపి దినకర కర నికర జహఁ తహఁ బిధుంతుద పోహహీం ॥

పెక్కుమంది రాహుకేతువులు ఆకాశమునజేరి రక్తమును ప్రవహింపజేసి పరుగెత్తుచున్నారా యనునట్లుండెను. శ్రీ రఘువీరుని ప్రచండమైన బాణములు నిరంతరము తగులుచుండుటచే అవి క్రింద బడుట లేదు. శ్రీరాముని ప్రతిబాణమునకు గ్రుచ్చుకొనియున్న తలలసమూహములు ఆకాశమున తీవ్ర సూర్యకిరణములకు గ్రుచ్చుకొనియున్న రాహువుల సముదాయమువలె కనబడుచుండెను. (ఛం)

దో- జిమి జిమి ప్రభు హర తాసు సిర, తిమి తిమి హోహిం అపార ।
సేవత బిషయ బిబర్ధ జిమి, నిత నిత నూతన మార ॥ 92 ॥

విషయభోగములను అనుభవించిన కొలది వాటిపై కాంక్ష పెఱిగినట్లే ప్రభువు ఆ శిరస్సులను ఖండించిన కొలదియు అవి అపారముగా పెఱిగి పోవుచుండెను. (దో॥ 92)

చౌ- దసముఖ దేఖి సిరన్హ కై బాఢీ । బిసరా మరన భఈ రిస గాఢీ ॥
గర్జేఉ మూఢ మహా అభిమానీ । ధాయఉ దసహు సరాసన తానీ ॥ 1 ॥
సమర భూమి దసకంధర కోప్యో । బరషి బాన రఘుపతి రథ తోప్యో ॥
దండ ఏక రథ దేఖి న పరేఊ । జను నిహార మహుఁ దినకర దురేఊ ॥ 2 ॥
హాహాకార సురన్హ జబ కీన్హా । తబ ప్రభు కోపి కారముక లీన్హా ॥
సర నివారి రిపు కే సిర కాటే । తే దిసి బిదిసి గగన మహి పాటే ॥ 3 ॥
కాటే సిర నభ మారగ ధావహిం । జయ జయ ధుని కరి భయ ఉపజావహిం ॥
కహఁ లఛిమన సుగ్రీవ కపీసా । కహఁ రఘుబీర కోసలాధీసా ॥ 4 ॥

శిరస్సులు పునరుత్పన్నములగుచుండుటచే రావణుడు తనమృత్యు భయమును మఱచిపోయెను. మహా దురభిమానియు, మూర్ఖుడును, ఐన రావణుడు గర్జించుచు పదిధనుస్సులను ఒక్కసారిగా, ఎక్కుపెట్టి ఆకర్ణాంతము లాగి బాణముల వర్షమును గురిపించి, శ్రీరఘునాథుని రథమును కప్పివేసెను. ఒక్క క్షణ కాలముపాటు మంచుతో కప్పబడిన సూర్యునివలె రథము కన్పడలేదు. దేవతలు హాహా కారములు చేసిరి. అప్పుడు ప్రభువు క్రుద్ధుడై ధనుస్సును ఎక్కుపెట్టి తనబాణములతో శత్రుశరములను తొలగించి, అతని మస్తకములను ఖండించి, అన్ని దిశలయందును, పృథివ్యాకాశములయందును పఱచెను. ఖండింపబడిన శిరస్సులు ఆకాశమార్గమున పరుగెత్తుచు జయ జయ ధ్వానములను గావించుచు అందఱి హృదయములలో భయోత్పాతములను గలిగించెను. ఆ తలలు "లక్ష్మణుడు ఎక్కడ? వానర రాజు సుగ్రీవుడెక్కడ? కోసల పతి రఘువీరుడెక్కడ?" అని గద్దించు చుండెను. (చౌ॥ 1-4)

ఛం-కహఁ రాము కహి సిర నికర ధాఏ దేఖి మర్కట భజి చలే ।
సంధాని ధను రఘుబంసమని హఁసి సరన్హి సిర బేధే భలే ॥
సిర మాలికా కర కాలికా గహి బృంద బృందన్హి బహు మిలీఁ ।
కరి రుధిర సరి మజ్జను మనహుఁ సంగ్రామ బట పూజన చలీఁ ॥

'రాముడెక్కడ' అని అఱచుచు ఖండింపబడిన రావణుని తలలు ఆకాశమున ఎగురుచుండెను. వాటిని జూచి, వానరులు పాఱిపోయిరి. అప్పుడు రఘుకులమణి శ్రీరాముడు ధనుస్సును ఎక్కుపెట్టి, నవ్వుచు బాణములకు ఆ శిరస్సులను గ్రుచ్చి,మాలలుగా జేసెను. అప్పటి ఆదృశ్యము దుర్గాదేవియే రాక్షస సంహారమునకై పెక్కుమంది చెలులతోగూడిన కాళికగా ఆకపాలమాలికలను చేతబట్టి, రక్తనదిలో స్నానమాచరించి, సంగ్రామమను వటవృక్షమును పూజించుటకై బయలుదేఱినదా? అన్నట్లు ఉండెను. (ఛం)

దో- పుని దసకంఠ క్రుద్ధ హోఇ, ఛాఁడీ సక్తి ప్రచండ ।
చలీ బిభీషన సన్ముఖ, మనహుఁ కాల కర దండ ॥ 93 ॥

పిమ్మట దశాననుడు క్రుద్ధుడై ఒక ప్రచండశక్తిని విభీషణుని పైకి వదలెను. అది యమదండమా? అనునట్లు విభీషణుని మీదికి వచ్చుచుండెను. (దో॥ 93)

చౌ- ఆవత దేఖి సక్తి అతి ఘోరా । ప్రనతారతి భంజన పన మోరా ॥
తురత బిభీషన పాఛేఁ మేలా । సన్ముఖ రామ సహేఉ సోఇ సేలా ॥ 1 ॥
లాగి సక్తి మురుఛా కఛు భఈ । ప్రభు కృత ఖేల సురన్హ బికలఈ ॥
దేఖి బిభీషన ప్రభు శ్రమ పాయో । గహి కర గదా క్రుద్ధ హోఇ ధాయో ॥ 2 ॥
రే కుభాగ్య సఠ మంద కుబుద్ధే । తైఁ సుర నర ముని నాగ బిరుద్ధే ॥
సాదర సివ కహుఁ సీస చఢాఏ । ఏక ఏక కే కోటిన్హ పాఏ ॥ 3 ॥
తెహి కారన ఖల అబ లగి బాఁచ్యో । అబ తవ కాలు సీస పర నాచ్యో ॥
రామ బిముఖ సఠ చహసి సంపదా । అస కహి హనేసి మాఝ ఉర గదా ॥ 4 ॥

శ్రీరాముడు శరణాగతులను రక్షించెదనని ప్రతిజ్ఞ చేసియుండెను. కావున విభీషణుని వెనుకకు పొమ్మని తానే ముందుకువచ్చి, శ్రీరాముడు అతిభయంకరముగా వచ్చుచున్న ఆ శక్తిని ఎదిరించెను. ప్రభువు ఆశక్తి తాకిడికి కొంతతడవు మూర్ఛిల్లినట్లు లీలలను ప్రదర్శించెను. కాని దేవతలుమాత్రము ఆ లీలలను తెలిసికొనలేక వ్యాకులత నొందిరి. విభీషణుడు ప్రభువు యొక్క శ్రమను జూచి, తానే గదను చేబూని క్రుద్ధుడై ముందుకు పరుగెత్తుచు పలికెను. "ఓరీ! దౌర్భాగ్యుడా! నీచుడా! నీవు నర సుర ముని నాగులందఱితో విరోధమును పెట్టుకొంటివి. సాదరముగా శివునకు నీతలలను అర్పించితివి. అందువలన ఒక్కొక్క శిరస్సునకు మాఱుగా పెక్కు శిరస్సులను పొందుచుంటివి. దుష్టుడా! ఆ కారణమువలన ఇప్పటివఱకును నీవు రక్షింపబడితివి. ఇప్పుడు మృత్యువు నీతలపై నాట్యము చేయుచున్నది. శఠుడా! నీవు రామునకు విరోధివై సుఖ సంపదలను కోరుకొనుచున్నావా?" అని పలికి విభీషణుడు రావణుని వక్షస్థలమున గదతో కొట్టెను. (చౌ॥ 1-4)

ఛం-ఉర మాఝు గదా ప్రహార ఘోర కఠోర లాగత మహి పర్యో।
దస బదన సోనిత స్రవత పుని సంభారి ధాయో రిస భర్యో ॥
ద్వౌ భిరే అతిబల మల్లజుద్ధ బిరుద్ధ ఏకు ఏకహి హనై।
రఘుబీర బల దర్పిత బిభీషను ఘాలి నహిం తా కహుం గనై ॥

కఠోరమైన గదాప్రహారమువలన రావణునిరొమ్ముకు మిక్కిలి బలమైన దెబ్బతగిలెను. అతడునేలపై బడెను. పదిముఖములనుండియు రక్తముప్రవహించెను. కాని అతడు తమాయించుకొని క్రుద్ధుడై ముందుకు పరుగెత్తెను. ఇద్దఱును మిక్కిలి బలశాలురే. పరస్పరము ఎదుర్కొని మల్లయుద్ధము కావించిరి. శ్రీ రఘువీరునిబలప్రభావమున విభీషణుడు జగత్ప్రసిద్ధబలశాలియైన రావణుని ఏమాత్రమూ లెక్కచేయలేదు. (ఛం)

దో- ఉమా బిభీషను రావనహి, సన్ముఖ చితవ కి కాఉ।
సో అబ భిరత కాల జ్యోం, శ్రీరఘుబీర ప్రభాఉ ॥ 94 ॥

(శివుడు పలుకుచున్నాడు) ఉమా! ఇంతకుముందు విభీషణుడు ఎప్పుడైనను రావణునివైపు కన్నెత్తి చూడగలిగి యుండెనా? కాని ఇప్పుడు ఆ విభీషణుడే కాలునివలె అతనిని ఎదిరించుచున్నాడు. ఇది శ్రీ రఘువీరుని ప్రతాప ప్రభావము. (దో॥ 94)

చౌ- దేఖా శ్రమిత బిభీషను భారీ। ధాయఉ హనూమాన గిరి ధారీ ॥
రథ తురంగ సారథీ నిపాతా। హృదయ మాఝు తేహి మారేసి లాతా ॥ 1 ॥
ఠాఢ రహా అతి కంపిత గాతా। గయఉ బిభీషను జహం జనత్రాతా ॥
పుని రావన కపి హతేఉ పచారీ। చలేఉ గగన కపి పూంఛ పసారీ ॥ 2 ॥
గహిసి పూంఛ కపి సహిత ఉడానా। పుని ఫిరి భిరేఉ ప్రబల హనుమానా ॥
లరత అకాస జుగల సమ జోధా। ఏకహి ఏకు హనత కరి క్రోధా ॥ 3 ॥
సోహహిం నభ ఛల బల బహు కరహీం। కజ్జల గిరి సుమేరు జను లరహీం ॥
బుధి బల నిసిచర పరఇ న పార్యో। తబ మారుత సుత ప్రభు సంభార్యో ॥ 4 ॥

విభీషణుడు మిక్కిలి అలిసియున్నట్లు గ్రహించిన హనుమంతుడు చెంతనున్న ఒక పర్వతమునుగైకొని పరుగుపరుగున వచ్చెను. దానితో అతడు రావణుని రథమును, గుఱ్ఱములను, సారధిని కొట్టి, క్రింద పడవేసి, అతని రొమ్ముపై కాలితో తన్నెను. కాలితన్నులవలన రావణునిశరీరము వణకసాగెను. ఐనను అతడు నిలదొక్కుకొనెను. ఇంతలో శరణాగత రక్షకుడగు శ్రీరామునికడకు విభీషణుడు వెళ్లెను. రావణుడు మఱల యుద్ధమునకు పిలుచుచు హనుమంతుని కొట్టెను. ఆంజనేయుడు తనవాలమును పెంచి, ఆకాశమున కెగిరెను. రావణుడతని వాలమును పట్టుకొనెను. హనుమంతుడు అతనితోపాటు పైకెగిరెను. మహాబలశాలియైన మారుతి ఆకాశమునందే రావణునితో పోరాడసాగెను. ఆఇద్దఱు యోధులు ఆకాశమున పోరాడుచు ఒకరినొకరు కొట్టుకొనసాగిరి. తమతమబలములను యుక్తి

ప్రయుక్తులను ప్రదర్శించిరి. ఒక కాటుక కొండయు సుమేరుగిరియు పరస్పరము ఢీకొనుచున్నట్లు శోభిల్లిరి. బుద్ధి బలములచేగూడ రాక్షసుని పడగొట్టుటకు సాధ్యముకాక పోవుటచే పవనసుతుడు ప్రభువును స్మరించెను. (చౌ॥ 1-4)

ఛం-సంభారి శ్రీరఘుబీర ధీర పచారి కపి రావను హన్యో ।
మహి పరత పుని ఉఠి లరత దేవన్హ జుగల కహుఁ జయ జయ భన్యో ॥
హనుమంత సంకట దేఖి మర్కట భాలు క్రోధాతుర చలే ।
రన మత్త రావన సకల సుభట ప్రచండ భుజ బల దలమలే ॥

ధీరుడైన హనుమంతుడు శ్రీ రఘురాముని స్మరించి యుద్ధమునకు రావణుని పిలిచెను. ఇద్దఱును నేలపై పడుచు లేచుచు పోరాడుచుండిరి. ఈ దృశ్యమును గాంచుచు దేవతలు ఉభయులకును (భయముతో రావణునకును భక్తితో ఆంజనేయస్వామికిని) 'జయము, జయము' అని పలికిరి. హనుమంతుని సంకటస్థితిని జూచి, భల్లూకవానరులు క్రుద్ధులై పరుగెత్తుకొనివచ్చిరి. కాని రణమదోన్మత్తుడైన రావణుడు యోధులందఱిని తన ప్రచండభుజములతో అణచివేసెను. (ఛం)

దో- తబ రఘుబీర పచారే, ధాఏ కీస ప్రచండ ।
కపి బల ప్రబల దేఖి తెహిఁ, కీన్హ ప్రగట పాషండ ॥ 95 ॥

అప్పుడు శ్రీ రఘువీరుడు పిలువగానే ప్రచండవీరులైన వానరులు పరుగెత్తుకొనివచ్చిరి. ప్రబలమైన వానర సైన్యమును జూచి, రావణుడు తన మాయను ప్రదర్శించెను. (దో॥ 95)

చౌ- అంతరధాన భయఉ ఛన ఏకా । పుని ప్రగటే ఖల రూప అనేకా ॥
రఘుపతి కటక భాలు కపి జేతే । జహఁ తహఁ ప్రగట దసానన తేతే ॥ 1 ॥
దేఖే కపిన్హ అమిత దససీసా । జహఁ తహఁ భజే భాలు అరు కీసా ॥
భాగే బానర ధరహిఁ న ధీరా । త్రాహి త్రాహి లఛిమన రఘుబీరా ॥ 2 ॥
దహఁ దిసి ధావహిఁ కోటిన్హ రావన । గర్జహిఁ ఘోర కఠోర భయావన ॥
డరే సకల సుర చలే పరాఈ । జయ కై ఆస తజహు అబ భాఈ ॥ 3 ॥
సబ సుర జితే ఏక దసకంధర । అబ బహు భఏ తకహు గిరి కందర ॥
రహే బిరంచి సంభు ముని గ్యానీ । జిన్హ జిన్హ ప్రభు మహిమా కఛు జానీ ॥ 4 ॥

ఒక్క క్షణము అతడు అంతర్ధానమయ్యెను. పిమ్మట ఆ దుష్టుడు తనఅనేక రూపములను ప్రకటించెను. శ్రీరాముని సైన్యములోని భల్లూకవానరులందఱికిని రావణుడు వేర్వేఱుగా అంతటను కనిపించెను. అసంఖ్యాకులైన రావణులను జూచి, భల్లూకవానరులు భయముతో ఇటునటు పాఱిపోయిరి. వారి ధైర్యము సడలెను. వారు "ఓ లక్ష్మణా! ఓ రఘువీరా! రక్షింపుడు, రక్షింపుడు" అని అఱచుచు పాఱిపోవుచుండిరి. దశదిశలయందును కోట్లాదిరావణులు పరుగిడుచు భయంకరగర్జనలను గావించుచుండిరి. దేవతలందఱును భీతిల్లుచు "సోదరా! ఇపుడు గెలుపునపై మనము

ఆశలు వదలుకొనవలసినదే.'' అనియనుచు పరుగెత్తిరి. "మునుపు ఒక్క రావణుడే దేవతలపై విజయమును సాధించెను. ఇప్పుడు పెక్కుమంది రావణులైరి. కనుక మనము పర్వతగుహలను ఆశ్రయింపవలసినదే. అక్కడ బ్రహ్మ, శివుడు, జ్ఞానులైనమునులు నిర్భయులై యుండిరి. ఏలనన వారు ప్రభుమహిమనెఱిగినవారు. (చౌ॥ 1-4)

ఛం-జానా ప్రతాప తె రహే నిర్భయ కపిన్హ రిపు మానే ఫురే ।
చలె బిచలి మర్కట భాలు సకల కృపాల పాహి భయాతురే ॥
హనుమంత అంగద నీల నల అతిబల లరత రన బాఁకురే ।
మర్దహిఁ దసానన కోటి కోటిన్హ కపట భూ భట అంకురే ॥

వారు ప్రభుప్రతాపమునుగూర్చి తెలిసినవారే. కనుక నిర్భయముగా నిలువగలిగిరి. వానరులు నిజముగనే అసంఖ్యాకులైన రావణులు ఉన్నట్లు తలంచిరి. వారు విచలితులై 'ఓ కృపాళూ! రక్షింపుము' అని అఱచుచు భయాతురులై పాఱిపోవుచుండిరి. అత్యంత బలశాలురు, రణకోవిదులును ఐన హనుమంతుడు, అంగదుడు, నలుడు, నీలుడు సాహసముతో పోరాడుచుండిరి. వారు కపటరూపభూమినుండి అంకురించిన కోట్ల కొలది మాయా రావణులను నలిపినలిపి వేసిరి. (ఛం)

దో- సుర బానర దేఖే బికల, హఁస్యో కోసలాధీస ।
సజి సారంగ ఏక సర, హతే సకల దససీస॥ 96 ॥

సురలు, వానరులు వ్యాకులురగుటచూచి, కోసలాధిపతి శ్రీరాముడు దరహాసముచేసి, శార్జ్గధనువునెక్కుపెట్టి, మాయా రావణులందఱిని ఒకే బాణముతో మట్టుపెట్టెను. (దో॥ 96)

చౌ- ప్రభు ఛన మహుఁ మాయా సబ కాటీ । జిమి రబి ఉఏఁ జాహిఁ తమ ఫాటీ ॥
రావను ఏకు దేఖి సుర హరషే । ఫిరే సుమన బహు ప్రభు పర బరషే ॥ 1 ॥
భుజ ఉఠాఇ రఘుపతి కపి ఫేరే । ఫిరే ఏక ఏకన్హ తబ టేరే ॥
ప్రభు బలు పాఇ భాలు కపి ధాఏ । తరల తమకి సంజుగ మహి ఆఏ ॥ 2 ॥
అస్తుతి కరత దేవతన్హి దేఖేఁ । భయఉఁ ఏక మైఁ ఇన్హ కే లేఖేఁ ॥
సఠహు సదా తుమ్హ మోర మరాయల । అస కహి కోపి గగన పర ధాయల ॥ 3 ॥
హాహాకార కరత సుర భాగే । ఖలహు జాహు కహఁ మోరేఁ ఆగే ॥
దేఖి బికల సుర అంగద ధాయో । కూది చరన గహి భూమి గిరాయో ॥ 4 ॥

సూర్యోదయముతో అంధకారము పటాపంచలైనట్లు ప్రభువు ఒక్క క్షణములో మాయను పూర్తిగా అంత మొందించెను. ఇప్పుడు ఒకే రావణుడుండుట చూచి, దేవతలు ప్రశాంత చిత్తులై, ప్రభువుపై పుష్పవర్షమును గురిపించిరి. శ్రీ రఘునాథుడు చేతులుచాచి, అభయమునిచ్చుచు వానరులందఱిని పిలిచెను. వారు ఒకరినొకరు పిలుచుకొనుచు

అందఱును ప్రభువుబలమును పొంది, రణోత్సాహముతో అక్కడికి పరుగు పరుగున జేరిరి. దేవతలు శ్రీరాముని స్తుతించిరి. అంత రావణుడు "నేను ఒంటరి వాడనని ఈ దేవతలు భావించుచున్నారు." (వీరిని హతమార్చుటకు నేనొక్కడనే చాలునని వీరెరుగరు) అని ఆలోచించి, "ఓ మూర్ఖులారా! మీరు ఎల్లప్పుడును నాదెబ్బలకు లోనగుచుండువారే!" అని పల్కుచు క్రోధావేశముతో అతడు ఆకాశమార్గమున వారిపైకి ఉరికెను. హాహాకారములు చేయుచు దేవతలు పాఱిపోయిరి. రావణుడు పలికెను. "ఓ దుష్టులారా! నానుండి తప్పించుకొని, మీరెక్కడికి పోగలరు?" దేవతలు వ్యాకులురై యుండుట చూచి, అంగదుడు ఎగిరిపోయి, రావణుని కాలు చిక్కించుకొని, వానిని భూమిపై విసరి వేసెను. (చౌ॥ 1-4)

ఛం-గహి భూమి పార్యో లాత మార్యో బాలిసుత ప్రభు పహిఁ గయో ।
సంభారి ఉఠి దసకంఠ ఘోర కఠోర రవ గర్జత భయో ॥
కరి దాప చాప చఢ़ాఇ దస సంధాని సర బహు బరషఈ ।
కిఏ సకల భట ఘాయల భయాకుల దేఖి నిజ బల హరషఈ ॥

అంగదుడు అతనిని పట్టుకొని భూమిపై పడవేసి కాళ్లతో తన్నెను. పిదప అతడు ప్రభువు నొద్దకువచ్చెను. రావణుడు తమాయించుకొని లేచిన పిదప భయంకరముగా గర్జింపసాగెను. పిమ్మట బలదర్పితుడై పది చేతులతో ధనుస్సులనెక్కుపెట్టి బాణములను అసంఖ్యాకముగా వర్షింపసాగెను. వానర యోధులనందఱిని గాయపఱచెను. వారు వ్యాకులపాటునకులోనైరి. రావణుడు తనబలమును చూచుకొని పొంగిపోయెను. (ఛం)

దో- తబ రఘుపతి రావన కే, సీస భుజా సర చాప ।
కాటే బహుత బఢే పుని, జిమి తీరథ కర పాప ॥ 97 ॥

అప్పుడు రఘువీరుడు రావణుని తలలను, భుజములను ధనుర్బాణములను ఖండించెను. కాని తలలు భుజములు తీర్థస్థానములలో చేసిన పాపములవలె మరలమరల పెఱుగజొచ్చెను. (దో॥ 97)

చౌ- సిర భుజ బాఢి దేఖి రిపు కేరీ । భాలు కపిన్హ రిస భఈ ఘనేరీ ॥
మరత న మూఢ కటెహుఁ భుజ సీసా । ధాఏ కోపి భాలు భట కీసా ॥ 1 ॥
బాలితనయ మారుతి నల నీలా । బానరరాజ దుబిద బలసీలా ॥
బిటప మహీధర కరహిఁ ప్రహారా । సోఇ గిరి తరు గహి కపిన్హ సో మారా ॥ 2 ॥
ఏక నఖన్హి రిపు బపుష బిదారీ । భాగి చలహిఁ ఏక లాతన్హ మారీ ॥
తబ నల నీల సిరన్హి చఢ़ి గయఊ । నఖన్హి లిలార బిదారత భయఊ ॥ 3 ॥
రుధిర దేఖి బిషాద ఉర భారీ । తిన్హహి ధరన కహుఁ భుజా పసారీ ॥
గహే న జాహిఁ కరన్హి పర ఫిరహీఁ । జను జుగ మధుప కమల బన చరహీఁ ॥ 4 ॥

కోపి కూది ద్వౌ ధరేసి బహోరీ । మహి పటకత భజె భుజా మరోరీ ॥
పుని సకోప దస ధను కర లీన్హే । సరన్హి మారి ఘాయల కపి కీన్హే॥ 5 ॥
హనుమదాది మురుఛిత కరి బందర । పాఇ ప్రదోష హరష దసకంధర ॥
మురుఛిత దేఖి సకల కపి బీరా । జామవంత ధాయఉ రనధీరా ॥ 6 ॥
సంగ భాలు భూధర తరు ధారీ । మారన లగే పచారి పచారీ ॥
భయఉ క్రుద్ధ రావన బలవానా । గహి పద మహి పటకఇ భట నానా ॥ 7 ॥
దేఖి భాలుపతి నిజ దల ఘాతా । కోపి మాఝ ఉర మారెసి లాతా॥ 8 ॥

శత్రువుయొక్క తలలు, భుజములు మఱల పెఱుగుటచూచి, భల్లూకవానరములు మిక్కిలి క్రుద్ధములాయెను. "ఈ మూర్ఖుని తలలు, భుజములు తెగినను ఇతడు మరణించుటలేదు." అని మిగులవగచిరి. అంగదుడు, మారుతి, నలుడు, నీలుడు, సుగ్రీవుడు, ద్వివిదుడు మొదలగు మహాబలశాలురు అతనిపై వృక్షములను, పర్వతములను విసరివేసిరి. అతడు ఆ వృక్షములను, పర్వతములను పట్టుకొని, వాటితోడనే వానరములను కొట్టెను. ఒకడు అతనిశరీరమును గోళ్లతో చీరి పరుగెత్తెను. మఱియొకడు అతనిని కాళ్లతో తన్నెను. అపుడు నలుడు, నీలుడు రావణుని తలలపైనెక్కి గోళ్లతో అతని లలాటములను చీల్చిరి. లలాటములనుండి రక్తము ప్రవించుచుండుట జూచి అతడు మిక్కిలి బాధపడెను. వారిని పట్టుకొనుటకు అతడు చేతులు చాచెను. కాని వారు అతనికి అందలేదు. కమలవనముపై భ్రమరములు తిరుగుచున్నట్లు అతని చేతులు పైపైననే తిరుగుచుండెను. చివరకు అతడు క్రోధముతో వారిపైకి దూకి పట్టుకొనెను. కాని నేలకేసి కొట్టకముందే వారు అతని చేతులను మెలిపెట్టి తప్పించుకొనిపోయిరి. పిదప అతడు తన చేతులతో పది ధనుస్సులు పట్టుకొని, బాణములతో కొట్టి వానరములను గాయపఱచెను. హనుమదాదివానరులందఱిని మూర్ఛితులను గావించి, సంధ్యా సమయమగుటచే రావణుడు సంతసించెను. వానరులందఱును మూర్ఛపోవుట చూచి, రణధీరుడైన జాంబవంతుడు పరుగెత్తుకొని రావణునిమీదికి వచ్చెను. అతని అనుచరభల్లూకములు పర్వతములను వృక్షములను దీసికొని, రావణుని పిలిచి, పిలిచి కొట్టసాగిరి. శక్తిశాలియైన రావణుడు భల్లూకములకాళ్ళను పట్టుకొని , వారిని కోపముతో నేలకేసి కొట్టసాగెను. జాంబవంతుడు తనసైన్యము విధ్వంసమగుచుండుట చూచి, క్రుద్ధుడై అతని ఱొమ్ముపై కాలితో తన్నెను. (చౌ॥ 1-8)

ఛం-ఉర లాత ఘాత ప్రచండ లాగత బికల రథ తే మహి పరా ।
గహి భాలు బీసహుఁ కర మనహుఁ కమలన్హి బసే నిసి మధుకరా ॥
మురుఛిత బిలోకి బహోరి పద హతి భాలుపతి ప్రభు పహిఁ గయో ।
నిసి జాని స్యందన ఘాలి తెహి తబ సూత జతను కరత భయో ॥

జాంబవంతుని కాలితాకిడికి బాధకలిగి రావణుడు వికలుడై, భూమిపై పడెను. అతడు తన ఇఱువది చేతులతో భల్లూకములను పట్టుకొనియుండెను. అవి రాత్రులయందు భ్రమరములు కమలములలో చిక్కుకొనినట్లుండెను. అతడు మూర్ఛితుడైనాడని గమనించి, అతనిని కాలితో తన్ని, భల్లూకరాజైన జాంబవంతుడు ప్రభువుకడకు వెళ్లెను. రాత్రియైనదని తెలిసికొని, సారథి రావణుని రథముపై చేర్చుకొని, అతనిని మేల్కొలుపుటకు ప్రయత్నించెను. (ఛం)

దో- మురుఛా బిగత భాలు కపి, సబ ఆఏ ప్రభు పాస ।
నిసిచర సకల రావనహి, ఘేరి రహే అతి త్రాస ॥ 98 ॥

మూర్ఛనుండి తేరుకొనిన భల్లూకవానరములన్నియును ప్రభువునొద్దకు చేరెను. అక్కడ నిశాచరులందఱును భయగ్రస్తులై రావణుని చుట్టును జేరిరి. (దో॥ 98)

మాసపారాయణము-ఇఱువది ఆఱవ విరామము

త్రిజట సీతాదేవిని ఓదార్చుట

చౌ- తేహీ నిసి సీతా పహిఁ జాఈ । త్రిజటా కహి సబ కథా సునాఈ ॥
సిర భుజ బాఢి సునత రిపు కేరీ । సీతా ఉర భఇ త్రాస ఘనేరీ ॥ 1 ॥
ముఖ మలీన ఉపజీ మన చింతా । త్రిజటా సన బోలీ తబ సీతా ॥
హోఇహి కహా కహసి కిన మాతా । కెహి బిధి మరిహి బిస్వ దుఖదాతా ॥ 2 ॥
రఘుపతి సర సిర కటెహుఁ న మరఈ । బిధి బిపరీత చరిత సబ కరఈ ॥
మోర అభాగ్య జిఆవత ఓహీ । జేహిఁ హౌఁ హరి పద కమల బిఛోహీ ॥ 3 ॥
జెహిఁ కృత కపట కనక మృగ ఝూఠా । అజహుఁ సో దైవ మోహి పర రూఠా ॥
జెహిఁ బిధి మొహి దుఖ దుసహ సహాఏ । లఛిమన కహుఁ కటు బచన కహాఏ ॥ 4 ॥
రఘుపతి బిరహ సబిష సర భారీ । తకి తకి మార బార బహు మారీ ॥
ఐసెహుఁ దుఖ జో రాఖ మమ ప్రానా । సోఇ బిధి తాహి జిఆవ న ఆనా ॥ 5 ॥
బహు బిధి కర బిలాప జానకీ । కరి కరి సురతి కృపానిధాన కీ ॥
కహ త్రిజటా సును రాజకుమారీ । ఉర సర లాగత మరఇ సురారీ ॥ 6 ॥
ప్రభు తాతే ఉర హతఇ న తేహీ । ఏహి కే హృదయఁ బసతి బైదేహీ ॥ 7 ॥

అదేరాత్రి త్రిజట సీతాదేవియొద్దకు వచ్చి, ఆమెకు యుద్ధ విషయములను వినిపించెను. శత్రు శిరములు, భుజములు పెఱుగుచున్న సమాచారమును విని సీతాదేవి, మిక్కిలి భయాందోళనలకు గురియయ్యెను. ఆమె ముఖము వాడిపోయెను. మనస్సు చింతాక్రాంతమయ్యెను. సీతాదేవి త్రిజటతో ఇట్లనెను. "మాతా! ఏమి జరుగనున్నదో? ఏల చెప్పవు? విశ్వమునకే దుఃఖకారకుడైన ఇతడు ఎట్లు మరణించును? శ్రీ రఘునాథుని బాణములచే అతనితలలు తెగిపోవుచున్నను అతడు మరణించుట లేదు. విధాతలీలలన్నియును విపరీతముగానున్నవి. నా దురదృష్టమువలననే అతడు బ్రతుకగల్గుచున్నాడు. అదియే నన్ను శ్రీహరి చరణములనుండి వేఱుచేసినది. నా దౌర్భాగ్యకారణముననే అచటికి కపట స్వర్ణమృగమువచ్చినది. ఆ దైవమే ఇంతవఱకు నాపై క్రుద్ధుడైయున్నాడు. నేను ఈ దుఃఖములను తట్టుకొనియుండుటకు విధివైపరీత్యమే కారణము. నేను కఠినవచనములతో లక్ష్మణుని బాధపెట్టుట, శ్రీ రఘునాథుని విరహబాణములు నన్ను మాటిమాటికిని కొట్టుచుండుట, ఇప్పటిసంకటపరిస్థితులలోగూడ నా ప్రాణములు ఇంకను పోకుండుట, వీటన్నింటికిని ఆ దైవమే కారణము. ఆ రావణుడు ఇంకను జీవించియుండుటకును ఆ దైవమే కారణము, వేఱెవ్వరునుగాదు. " కృపాళువైన శ్రీరాముని మాటిమాటికిని స్మరించుచు జానకీదేవి పరిపరివిధముల విలపింపసాగెను.

త్రిజట పలికెను. "ఓరాజకుమారీ! వినుము. హృదయమునందు బాణము తగిలినంతటనే దేవతలకు శత్రువైన రావణుడు మరణించును. కాని అతని హృదయమున వైదేహి నివసించుచున్నది. (నీవు నివసించుచున్నావు) కావున శ్రీరామచంద్ర ప్రభువు అతని హృదయముపై కొట్టుటలేదు. (చౌ॥ 1-7)

ఛం-ఎహి కే హృదయఁ బస జానకీ జానకీ ఉర మమ బాస హై।
మమ ఉదర భుఅన అనేక లాగత బాన సబ కర నాస హై॥
సుని బచన హరష బిషాద మన అతి దేఖి పుని త్రిజటాఁ కహా।
అబ మరిహి రిపు ఎహి బిధి సునహి సుందరి తజహి సంసయ మహా॥

(ప్రభువు ఆలోచించుచున్నాడు) "ఇతని హృదయములో జానకీదేవి యున్నది. జానకీ హృదయమున నా నివాసమున్నది. నా ఉదరములో అనేక భువనములున్నవి. కావున రావణునిహృదయమున బాణము తగిలినచో సర్వనాశనమగును'' త్రిజట పలికిన ఈ మాటలు వినగానే సీతాదేవి మనస్సున హర్షవిషాదములు ముసురుకొనెను. ఇది చూచి త్రిజట మఱలపల్కెను. "ఓసుందరీ! నీ మిథ్యా సందేహమును వీడుము. శత్రువు ఏ విధముగా మరణించునో వినుము.'' (ఛం)

దో- కాటత సిర హోఇహి బికల, ఛుటి జాఇహి తవ ధ్యాన।
తబ రావనహి హృదయ మహుఁ, మరిహహిఁ రాము సుజాన॥ 99॥

తనతలలు మాటిమాటికిని తెగిపడుచుండుటవలన రావణుడు వికలమనస్కుడై నీ ధ్యాసమఱచి పోవును. అపుడంతర్యామియైన శ్రీరాముడు అతని (రావణుని) హృదయముపై బాణము వేయును.'' (దో॥ 99)

చౌ - అస కహి బహుత భాఁతి సముఝాఈ। పుని త్రిజటా నిజ భవన సిధాఈ॥
రామ సుభాఉ సుమిరి బైదేహీ। ఉపజీ బిరహ బిథా అతి తేహీ॥ 1॥
నిసిహి ససిహి నిందతి బహు భాఁతీ। జుగ సమ భఈ సిరాతి న రాతీ॥
కరతి బిలాప మనహిఁ మన భారీ। రామ బిరహఁ జానకీ దుఖారీ॥ 2॥
జబ అతి భయఉ బిరహ ఉర దాహూ। ఫరకేఉ బామ నయన అరు బాహూ॥
సగున బిచారి ధరీ మన ధీరా। అబ మిలిహహిఁ కృపాల రఘుబీరా॥ 3॥
ఇహాఁ అర్ధనిసి రావను జాగా। నిజ సారథి సన ఖీఝన లాగా॥
సఠ రనభూమి ఛడాఇసి మోహీ। ధిగ ధిగ అధమ మందమతి తోహీ॥ 4॥
తేహిఁ పద గహి బహు బిధి సముఝావా। భోరు భఏఁ రథ చఢి పుని ధావా॥
సుని ఆగవను దసానన కేరా। కపిదల ఖరభర భయఉ ఘనేరా॥ 5॥
జహఁ తహఁ భూధర బిటప ఉపారీ। ధాఏ కటకటాఇ భట భారీ॥ 6॥

ఈ విధముగా అనేకవచనములతో సీతాదేవిని ఊరడించి, త్రిజట తననివాసమునకేగెను. శ్రీరామచంద్రుని స్వభావమును దలచుకొని జానకీదేవిహృదయమున భరింపరానివిరహవ్యథ కలిగెను. ఆమె రాత్రిని, చంద్రుని పరిపరి

విధముల నిందించుచు పలికెను. "రాత్రులు యుగములవలె దీర్ఘములగు చున్నవి, కడచుట కష్టముగా నున్నది." శ్రీరామవియోగవ్యథకులోనై జానకీదేవి లోలోన మిక్కిలి పరితపించెను. విరహాగ్ని అధికమగుచుండగా ఆమె ఎడమకన్ను, భుజము అదిరెను. అది శుభసూచకమని తలంచి, కృపాళువైన రఘువీరుడు తనను కలిసికొనునని, భావించి, ఆమె ధైర్యము వహించెను. అక్కడ అర్ధరాత్రి సమయమున రావణుడు మూర్ఛనుండి తేరుకొని, తన సారథిపై కోపముతో పలుకసాగెను. "ఓరీ మూర్ఖుడా! నీవు నన్ను రణరంగమునుండి వేఱుచేసితివి. అధముడా! జడుడా! ఛీ!ఛీ! ధిక్కారము" అతడు రావణుని పాదములను పట్టుకొని, 'క్షమింపుడు' అనుచు పదేపదే ప్రార్థించెను. తెల్లవాఱగనే రావణుడు రథముపైనెక్కి మఱల రణభూమికి పరుగులుదీసెను. రావణుడు వచ్చినవార్తను వినగానే వానరులలో రణోత్సాహము చెలరేగెను. వారెక్కడెక్కడనుండియో పర్వతములను, వృక్షములను పెకలించుకొని, కోపముతో పండ్లు గొఱుకుచు పరుగెత్తికొనివచ్చిరి. (చౌ॥ 1-6)

రావణవధ-మందోదరి విలాపము

ఛం-ధాఏ జొ మర్కట బికట భాలు కరాల కర భూధర ధరా ।
అతి కోప కరహిం ప్రహార మారత భజి చలే రజనీచరా ॥
బిచలాఇ దల బలవంత కీసన్హ ఘేరి పుని రావను లియో ।
చహుం దిసి చపేటన్హి మారి నఖన్హి బిదారి తను బ్యాకుల కియో ॥

భయంకరులు, వీరులునైన వానరభల్లూకములు పర్వతములను చేతబట్టి పరుగుపరుగునవచ్చి, కోపముతో రాక్షసులను చావమోదుచుండిరి. వారు కొట్టుటచే రాక్షసులు ధైర్యముసడలి పిక్కబలము చూపిరి. ఆ విధముగా శత్రుయోధులను విచలితులనుగాజేసి, వానరులు రావణుని చుట్టుముట్టిరి. నాలుగువైపులజేరి, చెంపలు వాయించుచు, కొట్టుచు, తిట్టుచు, గోళ్లతో ఱక్కుచు అతని శరీరమును గాయపఱచి, వారు అతనిని మిక్కిలి వ్యాకులపఱచిరి. (ఛం)

దో- దేఖి మహా మర్కట ప్రబల, రావన కీన్హ బిచార ।
అంతరహిత హోఇ నిమిష మహుం, కృత మాయా బిస్తార ॥ 100 ॥

మహాప్రబలురైన వానరులను జూచి, రావణుడు విచారముతో అంతర్ధానమాయెను. తన మాయను ఒక్క క్షణములో విస్తరింపజేసెను. (దో॥ 100)

ఛం-జబ కీన్హ తెహిం పాషండ । భఏ ప్రగట జంతు ప్రచండ॥
బేతాల భూత పిసాచ । కర ధరేం ధను నారాచ ॥ 1 ॥
జోగిని గహేం కరబాల । ఎక హాథ మనుజ కపాల ॥
కరి సద్య సోనిత పాన । నాచహిం కరహిం బహు గాన ॥ 2 ॥

ధరు మారు బోలహిం ఘోర । రహా పూరి ధుని చహుం ఓర ॥
ముఖ బాఇ ధావహిం ఖాన । తబ లగే కీస పరాన ॥ 3 ॥
జహం జాహిం మర్కట భాగి । తహం బరత దేఖహిం ఆగి ॥
భఏ బికల బానర భాలు । పుని లాగ బరషై బాలు ॥ 4 ॥
జహం తహం థకిత కరి కీస । గర్జెఉ బహురి దససీస ॥
లఛిమన కపీస సమేత । భఏ సకల బీర అచేత ॥ 5 ॥
హా రామ హా రఘునాథ । కహి సుభట మీజహిం హాథ ॥
ఏహి బిధి సకల బల తోరి । తెహిం కీన్హ కపట బహోరి ॥ 6 ॥
ప్రగటేసి బిపుల హనుమాన । ధాఏ గహే పాషాన ॥
తిన్హ రాము ఘేరే జాఇ । చహుం దిసి బరూథ బనాఇ ॥ 7 ॥
మారహు ధరహు జని జాఇ । కటకటహిం పూంఛ ఉఠాఇ ॥
దహం దిసి లంగూర బిరాజ । తెహిం మధ్య కోసలరాజ ॥ 8 ॥

అతడు మాయాశక్తిని విస్తరింపజేయగనే భయంకరభేతాళభూతపిశాచములు చేతులలో ధనుర్బాణములను ధరించి, ప్రకటితులైరి. యోగినులు ఒక చేతితో కత్తినిబూని, మఱియొక చేతితో మానవ కపాలములను బూనుచు వాటియందలి సద్యోరక్తమును డ్రాగుచు, నాట్యములతో పాటలు పాడుచుండిరి. "పట్టుకొనుము, వధింపుము" అను భీకర శబ్దములు అన్ని దిశలయందును ప్రతిధ్వనించెను. వారు నోళ్ళు తెఱచి, మ్రింగుటకు ప్రయత్నించుచుండిరి. అపుడు వానరులు పాఱిపోసాగిరి. వారు పాఱిపోయిన ప్రదేశములయందెల్లెడల అగ్ని జ్వాలలను గాంచిరి. ఇట్లు వానరభల్లూకములు వ్యాకులపాటునకు లోనుకాగా రావణుడు ఇసుకను కురిపించెను. కపటోపాయములచే అతడు వానరులను స్తంభింపజేసి గర్జించెను. లక్ష్మణ సుగ్రీవాదులతోసహా వీరులందఱును స్పృహానుగోల్పోయిరి. "హా రామా! హా రఘునాథా!" అనుచు ఆ మహాయోధులందఱును ఏమియుతోచక చేతులునలుపుకొనుచుండిరి. ఈ విధముగా వారిని దుర్బలులగావించి, రావణుడు మఱియొక మాయను సృష్టించెను. ఆ మాయా ప్రభావమున అసంఖ్యాకులైన హనుమంతులు పాషాణములను చేతబట్టి ప్రకటితులైరి. వారందఱును వేలసంఖ్యలో గుమిగూడి శ్రీరాముని చుట్టుముట్టిరి. వాలములను ఎత్తుకొని, పండ్లుగొఱుకుచు వారు "వధింపుము, పట్టుకొనుము' పోనియ్యవద్దు," అని అఱచుచుండిరి. వారివాలములు దశదిశలయందును విలసిల్లుచుండెను. వారివాలవలయములమధ్య కోసల రాజు శ్రీరాముడు విరాజమానుడయ్యెను. (చౌ॥ 1-8)

ఛం-తెహిం మధ్య కోసలరాజ సుందర స్యామ తన సోభా లహీ ।
జను ఇంద్రధనుష అనేక కీ బర బారి తుంగ తమాలహీ ॥
ప్రభు దేఖి హరష బిషాద ఉర సుర బదత జయ జయ జయ కరీ ।
రఘుబీర ఏకహిం తీర కోపి నిమేష మహుం మాయా హరీ ॥ 1 ॥

మాయా బిగత కపి భాలు హరషే బిటప గిరి గహి సబ ఫిరే ।
సర నికర ఛాడే రామ రావన బాహు సిర పుని మహి గిరే ॥
శ్రీరామ రావన సమర చరిత అనేక కల్ప జో గావహీం ।
సత సేష సారద నిగమ కబి తెఉ తదపి పార న పావహీం ॥ 2 ॥

ఆ వాలములమధ్య శ్యామసుందరగాత్రుడై, కోసలరాజు అనేకములైన హరివిల్లులమధ్య ఎత్తైన తమాల వృక్షమువలె శోభిల్లుచుండెను. ప్రభువును గాంచి, దేవతలు హర్షవిషాదహృదయులై 'జయ జయ ధ్వానములను' జేసిరి. అప్పుడు శ్రీ రఘువీరుడు క్రుద్ధుడై ఒక్క క్షణములో ఒకే బాణముతో రావణుని మాయను హరించెను. మాయ తొలగిపోయిన పిమ్మట భల్లూక వానరులు ప్రసన్నచిత్తులైరి. వారు వృక్షములను, పర్వతములను దీసికొని మఱల యుద్ధ రంగమునకు ఏతెంచిరి. శ్రీరాముడు బాణ పరంపరను ప్రయోగింపగా రావణునిశిరస్సులు, భుజములు తెగి క్రిందబడెను. శ్రీరామరావణ యుద్ధమును వందలకొలది శేషులుగాని, శారదాది దేవతలుగాని, వేదములుగాని, కడకు కవీశ్వరులుగాని కల్పములకొలది వర్ణించినను దానిని సమగ్రముగా తెలుపజాలరు. (ఛం॥ 1,2)

దో- తాకే గున గన కఛు కహే, జడమతి తులసీదాస ।
జిమి నిజ బల అనురూప తే, మాఛీ ఉడఇ అకాస॥ 101(క) ॥
కాటే సిర భుజ బార బహు, మరత న భట లంకేస ।
ప్రభు క్రీడత సుర సిద్ధ ముని, బ్యాకుల దేఖి కలేస॥ 101 (ఖ) ॥

అల్పశక్తిగల ఒక దోమ అనంతాకాశమును కొలుచుటకు పూనుకొనినట్లు మందబుద్ధియైన తులసీదాసు ఆ అపూర్వయుద్ధవిశేషములలో కొన్నింటిని వర్ణించెను. శిరస్సులు, భుజములు పెక్కుపర్యాయములు తెగిపడినను వీరుడైన రావణుడు చావలేదు. శ్రీరామచంద్రునకు అదియొక లీలమాత్రమే కాని మునులు, సిద్ధులు దేవతలు ఆ దృశ్యములను జూచి, శ్రీరాముడు క్లేశములకు లోనైనాడని భావించి, వ్యాకులపడిరి. (దో॥ 101 క.ఖ)

చౌ- కాటత బఢహీం సీస సముదాఈ । జిమి ప్రతి లాభ లోభ అధికాఈ ॥
మరఇ న రిపు శ్రమ భయఉ బిసేషా । రామ బిభీషన తన తబ దేఖా ॥ 1 ॥
ఉమా కాల మర జాకీం ఈఛా । సో ప్రభు జన కర ప్రీతి పరీఛా ॥
సును సరబగ్య చరాచర నాయక । ప్రనతపాల సుర ముని సుఖదాయక ॥ 2 ॥
నాభికుండ పియూష బస యాకేం । నాథ జిఅత రావను బల తాకేం ॥
సునత బిభీషన బచన కృపాలా । హరషి గహే కర బాన కరాలా ॥ 3 ॥
అసుభ హోన లాగే తబ నానా । రోవహీం ఖర సృకాల బహు స్వానా ॥
బోలహీం ఖగ జగ ఆరతి హేతూ । ప్రగట భఏ నభ జహఀ తహఀ కేతూ ॥ 4 ॥
దస దిసి దాహ హోన అతి లాగా । భయఉ పరబ బిను రబి ఉపరాగా ॥
మందోదరి ఉర కంపతి భారీ । ప్రతిమా స్రవహీం నయన మగ బారీ ॥ 5 ॥

ధనలాభము కలిగినకొలదియు లోభము అధికమైనట్లు ఖండింపబడిన కొలదియు రావణుని శిరస్సులు పెఱుగుచు వచ్చెను. శత్రువు చనిపోవుటలేదు. శ్రమ అధికమగుచుండెను. అప్పుడు శ్రీరామచంద్రుడు విభీషణుని వైపు చూచెను. (శివుడు పలుకుచున్నాడు) ఓ ఉమా! ఇచ్ఛామాత్రముననే మృత్యువునుగూడ సమయింపజేయగల శ్రీరాముడు తన భక్తులప్రేమను పరీక్షించుచున్నాడు. విభీషణుడు పలికెను. "ఓ సర్వజ్ఞా! చరాచర ప్రభూ! శరణాగత సంరక్షకా! దేవతలకును, మునులకును సుఖములను ప్రసాదించువాడా! వినుడు. రావణునినాభికుండములో అమృతకలశమున్నది. ప్రభూ! దానిప్రభావమున అతడు జీవించియున్నాడు.'' విభీషణుని వచనములను విని, కృపాళువైన శ్రీరాముడు ప్రసన్నుడై భీషణశరమును చేతబట్టెను. అప్పుడనేక విధముల అపశకునములాయెను. పెద్ద సంఖ్యలో గాడిదలు, నక్కలు, కుక్కలు ఏడువ సాగెను. దుఃఖములను సూచించుచు పక్షులు కూసెను. ఆకాశములో అంతటను తోకచుక్కలు కనబడెను. అన్నిదిశలయందును అగ్నిజ్వాలలు ప్రజ్వలించెను. పర్వదినము (అమావాస్య) కాకున్నను సూర్యగ్రహణము సంభవించెను. మందోదరి హృదయము మిగులకంపించెను. విగ్రహముల నేత్రములనుండి అశ్రుధారలు స్రవించెను. (చౌ॥ 1-5)

ఛం-ప్రతిమా రుదహిం పబిపాత నభ అతి బాత బహ డోలతి మహీ ।
బరషహిం బలాహక రుధిర కచ రజ అసుభ అతి సక కో కహీ ॥
ఉతపాత అమిత బిలోకి నభ సుర బికల బోలహిం జయ జఏ ।
సుర సభయ జాని కృపాల రఘుపతి చాప సర జోరత భఏ ॥

ప్రతిమలు రోదించుచుండెను. ఆకాశమునుండి వజ్రపాతము సంభవించెను. వాయువులు అత్యంత ప్రచండములై వీవసాగెను. పృథ్వి డోలాయమానమగుచుండెను. మేఘములు రక్తమును, వెంట్రుకలను, ధూళులను వర్షించుచుండెను. లెక్కింపసాధ్యముకానన్ని అపశకునములు పొడసూపెను. అంతులేని ఉత్పాతములనుజూచి, ఆకాశమున దేవతలు వికలులైరి. 'జయజయధ్వానములు' చేసిరి. దేవతలు భయభ్రాంతులగుట చూచి, కృపాళువైన రఘునాథుడు ధనుస్సున బాణములను సంధించెను. (ఛం)

దో- ఖైంచి సరాసన శ్రవన లగి, ఛాడే సర ఏకతీస ।
రఘునాయక సాయక చలే, మానహుం కాల ఫనీస ॥ 102 ॥

ధనుస్సును ఆకర్ణాంతములాగి, శ్రీ రఘువీరుడు ఒకేసారి ముప్పదియొక్క బాణములను వదిలెను. అవి కాలసర్పములవలె వెళ్లెను. (దో॥ 102)

చౌ- సాయక ఏక నాభి సర సోషా । అపర లగే భుజ సిర కరి రోషా ॥
లై సిర బాహు చలే నారాచా । సిర భుజ హీన రుండ మహి నాచా ॥ 1 ॥
ధరని ధసఇ ధర ధావ ప్రచండా । తబ సర హతి ప్రభు కృత దుఇ ఖండా ॥
గర్జెఉ మరత ఘోర రవ భారీ । కహాం రాము రన హతౌం పచారీ ॥ 2 ॥
డోలీ భూమి గిరత దసకంధర । ఛుభిత సింధు సరి దిగ్గజ భూధర ॥
ధరని పరేఉ ద్వౌ ఖండ బఢాఈ । చాపి భాలు మర్కట సముదాఈ ॥ 3 ॥

మందోదరి ఆగే(భుజ సీసా । ధరి సర చలే జహా(జగదీసా ॥
ప్రబిసే సబ నిషంగ మహు జాఈ । దేఖి సురన్హ దుందుభీ(బజాఈ ॥ 4 ॥
తాసు తేజ సమాన ప్రభు ఆనన । హరషే దేఖి సంభు చతురానన ॥
జయ జయ ధుని పూరీ బ్రహ్మండా । జయ రఘుబీర ప్రబల భుజదండా ॥ 5 ॥
బరషహి(సుమన దేవ ముని బృందా । జయ కృపాల జయ జయతి ముకుందా ॥ 6 ॥

ఒక బాణము రావణుని నాభియందలి అమృతభాండమును శుష్కింపజేసెను. మిగిలిన ముప్పది బాణములు అతని పదిశిరస్సులను, ఇఱువది చేతులను ఖండించి, వాటిని తమతో పాటు తీసికొనిపోయెను. శిరస్సులు, భుజములు లేని మొండెము నేలపై నాట్యమాడసాగెను. మొండెము ప్రచండవేగముతో పరుగెత్తుచుండగా భూమి కంపించెను. అప్పుడు ప్రభువు ఒక బాణముతో దానిని రెండు ముక్కలుగాజేసెను. మరణ సమయమున రావణుడు గర్జించుచు రాముడెక్కడ? రాముడెక్కడ? నేను అతనిని యుద్ధమున చంపవలెను' అని పలికెను. దశకంధరుడు పడిపోగానే భూమి దద్దరిల్లెను. సముద్రములు, నదులు, దిగ్గజములు, పర్వతములు క్షోభించెను. మొండెము యొక్క రెండు ముక్కలును తమ క్రిందబడిన భల్లూక వానరములను అణచివేసెను. శ్రీరాముని బాణములన్నియును రావణుని భుజములను, మస్తకములను మందోదరి ముందుంచి, తిరిగివచ్చి రామునితూణీరమున జేరెను. ఈ దృశ్యమునంతయును గాంచి, దేవతలు దుందుభులను మ్రోగించిరి. రావణుని తేజస్సు ప్రభుముఖమున ప్రవేశించెను. దీనిని గాంచి, శివుడు, బ్రహ్మయు ప్రసన్నులైరి. బ్రహ్మండమంతయును 'జయజయధ్వానములతో మాఱుమ్రోగెను. "ప్రబలభుజదండములుగల శ్రీరఘువీరునకు జయము జయము, కృపాళువైన ముకుందునకు జయము జయము." అనుచు దేవతలు, మునులు, పుష్పములను వర్షించిరి.(1) (చౌ॥ 1-6)

ఛం-జయ కృపా కంద ముకుంద ద్వంద హరన సరన సుఖప్రద ప్రభో।
ఖల దల బిదారన పరమ కారన కారునీక సదా బిభో ॥
సుర సుమన బరషహి(హరష సంకుల బాజ దుందుభి గహగహీ ।
సంగ్రామ అంగన రామ అంగ అనంగ బహు సోభా లహీ ॥ 1 ॥
సిర జటా ముకుట ప్రసూన బిచ బిచ అతి మనోహర రాజహీ(।
జను నీలగిరి పర తడిత పటల సమేత ఉడుగన భ్రాజహీ(॥
భుజదండ సర కోదండ ఫేరత రుధిర కన తన అతి బనే ।
జను రాయమునీ(తమాల పర బైఠీ(బిపుల సుఖ ఆపనే ॥ 2 ॥

1) సరససామదానభేదదండచతుర సాటి దైవమా వేగబ్రోవవే ॥సరస॥
పరమ శాంభవాగ్రేసరుండననుచు పలుకు రావణుడు తెలియలేక పోయె ॥సరస॥ (త్యాగరాజ)

(శ్రీరాముని వారు ఇట్లు స్తుతించిరి) "ఓ కరుణానిధీ! మోక్షప్రదాయకా! ముకుందా! రాగద్వేషములు, హర్ష శోకములు, జనన మరణములు మొదలగు ద్వంద్వములను హరించువాడా! శరణాగతులకు సుఖ ప్రదాతా! ప్రభూ! ఖలులసమూహమును నాశమొనర్చువాడా! కారణకారణా! కరుణామయా! సర్వసమర్థా! శాశ్వతా! నీకు 'జయమగుగాక' ఇట్లు స్తుతించుచు దేవతలు ఆనందాతిరేకముతో పూలవానకురిపించిరి. ఘనమైన నగారాలను మ్రోగించిరి. సంగ్రామరంగమున విజేతయైన శ్రీరామచంద్రుని అందచందములు కోటిమన్మథ సౌందర్యములను మించి ప్రకాశించుచుండెను. శ్రీరాముని జటామకుటముపై అలరారుచున్న పుష్పములు అత్యంత మనోహర శోభలను విరజిమ్ముచుండెను. శ్రీరాముని మేనికాంతులు నీలగిరి శోభలవలెను, జటా జూటచ్ఛటలు విద్యుల్లతా ప్రభలవలెను, జటలపై విలసిల్లుచున్న పుష్పద్యుతులు నక్షత్రశోభలవలెను మనోహరములై భాసిల్లుచుండెను. శ్రీరాముడు తన బాహువులతో ధనుర్బాణములను త్రిప్పుచుండెను. శ్యామసుందరుని మేనిపైగల రక్తబిందువులు తమాల వృక్షముపై నిశ్చలముగా హాయిగా కూర్చునియున్న రాయముని పక్షులవలె మనోజ్ఞములై అలరారుచుండెను. (ఛం)

దో- కృపాదృష్టి కరి బృష్టి ప్రభు, అభయ కిఏ సుర బృంద ।
భాలు కీస సబ హరషే, జయ సుఖ ధామ ముకుంద ॥ 103 ॥

శ్రీరామచంద్ర ప్రభువుతనకృపాదృష్టివర్షముతో దేవతలకు అభయమొసంగెను. వానరులందఱును. హర్షోల్లాసములతో "ఓ సుఖ నిధానా! ముకుంద! నీకు జయము జయము" అని పలికిరి. (దో॥ 103)

చౌ- పతి సిర దేఖత మందోదరీ । మురుఛిత బికల ధరని ఖసి పరీ ॥
జుబతి బృంద రోవత ఉఠి ధాఈం । తెహి ఉఠాఇ రావన పహిం ఆఈం ॥ 1 ॥
పతి గతి దేఖి తె కరహిం పుకారా । ఛూటే కచ నహిం బపుష సంభారా ॥
ఉర తాడనా కరహిం బిధి నానా । రోవత కరహిం ప్రతాప బఖానా ॥ 2 ॥
తవ బల నాథ డోల నిత ధరనీ । తేజ హీన పావక ససి తరనీ ॥
సేష కమఠ సహి సకహిం న భారా । సో తను భూమి పరేఉ భరి ఛారా ॥ 3 ॥
బరున కుబేర సురేస సమీరా । రన సన్ముఖ ధరి కాహుం న ధీరా ॥
భుజబల జితెహు కాల జమ సాఈం । ఆజు పరెహు అనాథ కీ నాఈం ॥ 4 ॥
జగత బిదిత తుమ్హారి ప్రభుతాఈ । సుత పరిజన బల బరని న జాఈ ॥
రామ బిముఖ అస హాల తుమ్హారా । రహా న కోఉ కుల రోవనిహారా ॥ 5 ॥
తవ బస బిధి ప్రపంచ సబ నాథా । సభయ దిసిప నిత నావహిం మాథా ॥
అబ తవ సిర భుజ జంబుక ఖాహీం । రామ బిముఖ యహ అనుచిత నాహీం ॥ 6 ॥
కాల బిబస పతి కహా న మానా । అగ జగ నాథు మనుజ కరి జానా॥ 7 ॥

తన భర్త శిరస్సులను చూడగనే మందోదరి శోక విహ్వలయై మూర్ఛిల్లి, పడిపోయెను. తక్కిన రాణులు విలపించుచు లేచి పరుగిడి ఆమెను లేవనెత్తి, రావణుని కళేబరము నొద్దకు తీసికొని వచ్చిరి. తమ పతికి పట్టిన

ఈ దుఃస్థితిని జూచి, వారు బిగ్గఱగా వాపోవుచు విలవిలలాడిరి. వారి కొప్పులు చెదరిపోయెను, శరీరములపై స్పృహ లేకుండెను. గుండెలపై బాదుకొనుచు, విలపించుచు వారు అనేక విధముల రావణుని ప్రతాపమును ప్రస్తుతించిరి. "ఓ నాథా! నీ బలమునకు నిత్యము పృథ్వి గడగడలాడుచుండెను. సూర్యచంద్రాగ్నులు నీ ముందు తేజో విహీనులగుచుండిరి. శేషుడు, కూర్మము గూడ నీ భారమును మోయ జాలకుండిరి. అట్టి నీ మహోన్నత శరీరము అయ్యో! ధూళి ధూసరితమై నేలపై బడియున్నది. ఇంద్ర వాయు వరుణ కుబేరులలో ఎవ్వరును యుద్ధములో నిన్ను ఎదురించుటకు సాహసింపకుండిరి. స్వామీ! నీవు నీభుజబలముచే మృత్యువును, యమధర్మరాజునుగూడ జయించితివి. అట్టి నీవు ఇప్పుడు దిక్కులేని స్థితిలో పడియుంటివి. నీప్రతాపము జగద్విదితము. నీపుత్రులబలము, కుటుంబసభ్యుల పరాక్రమము వర్ణనాతీతము. జగత్ప్రభువైన శ్రీరామచంద్రునితో వైరముపెట్టుకొనుటచే నీకీదుఃస్థితి దాపురించినది. నేడు నీ వంశములో నీకై విలపించు వారు ఎవ్వరును మిగుల లేదు. నాథా! విధాత సృష్టి యంతయును నీ యధీనములో ఉండెను. దిక్పాలురు నీకు భయపడి నీ ముందు తలలు వంచుకొనుచుండిరి. కాని నేడు నీ శిరస్సులను, భుజములను అయ్యయ్యో!! నక్కలు తినుచున్నవి. శ్రీరాముని విరోధికి ఇట్టి గతి పట్టుట అనుచితము గాదు. నాథా! కాలుని వశమైయుండుటచే నీవు ఎవ్వరి మాటలనూ వినకుంటివి. చరాచర సృష్టికి ప్రభువైన పరమాత్మను మానవ మాత్రునిగా భావించితివి. (చౌ॥ 1-7)

ఛం-జాన్యో మనుజ కరి దనుజ కానన దహన పావక హరి స్వయం ।
జెహి నమత సివ బ్రహ్మాది సుర పియ భజెహు నహిఁ కరునామయం ॥
ఆజన్మ తే పరద్రోహ రత పాపౌఘమయ తవ తను అయం ।
తుమ్హహూ దియో నిజ ధామ రామ నమామి బ్రహ్మ నిరామయం ॥

దైత్యలోకమనెడివనమును కాల్చి, భస్మమొనర్చుటకు అగ్నియైన శ్రీరాముని సామాన్య మానవుడనుకొంటివి. బ్రహ్మరుద్రాది దేవతలచే సేవింపబడు, కరుణామయుడైన శ్రీరాముని నీవు భజింప కుంటివి. పుట్టినది మొదలుకొని ఈ శరీరము ఇతరులకు ద్రోహము చేయుటలోనే నిమగ్నమై యుండెను. ఇది అనేక పాపములకు కూడలి. ఐనను శ్రీరాముడు నీకు తనలోకమున స్థానమును ప్రసాదించెను. అట్టి నిర్వికార పరబ్రహ్మకు నేను ప్రణమిల్లుచున్నాను. (శ్రీరామునియెడ నీవు పరమద్రోహమునకు ఒడిగట్టినను రాగద్వేషములకు అతీతుడైన ఆకృపాళువు నీకు పరమగతిని ప్రాప్తింపజేయుట ఆయన నిర్వికారస్వభావమునకు పరమతార్కాణము). (ఛం)

దో- అహహ నాథ రఘునాథ సమ, కృపాసింధు నహిఁ ఆన ।
జోగి బృంద దుర్లభ గతి, తోహి దీన్హి భగవాన ॥ 104 ॥

అహో! నాథా! యోగులకుకూడ దుర్లభమైన పరమపదమును నీకు అనుగ్రహించిన భగవంతుడే ఆ శ్రీరాముడు. అట్టి దయాళువు మఱియొకడు లేనే లేడు." (దో॥ 104)

చౌ- మందోదరీ బచన సుని కానా । సుర ముని సిద్ధ సబన్హి సుఖ మానా ॥
అజ మహేస నారద సనకాదీ । జే మునిబర పరమారథబాదీ ॥ 1 ॥

భరి లోచన రఘుపతిహి నిహారీ । ప్రేమ మగన సబ భఈ సుఖారీ ॥
రుదన కరత దేఖీం సబ నారీ । గయఉ బిభీషను మన దుఖ భారీ ॥ 2 ॥
బంధు దసా బిలోకి దుఖ కీన్హా । తబ ప్రభు అనుజహి ఆయసు దీన్హా ॥
లఛిమన తేహి బహు బిధి సముఝాయో । బహురి బిభీషన ప్రభు పహిం ఆయో ॥ 3 ॥
కృపాదృష్టి ప్రభు తాహి బిలోకా । కరహు క్రియా పరిహరి సబ సోకా ॥
కీన్హి క్రియా ప్రభు ఆయసు మానీ । బిధివత దేస కాల జియం జానీ ॥ 4 ॥

మందోదరి వచనములను చెవులార విని, దేవతలు, సిద్ధులు, మునులు సంతసించిరి. బ్రహ్మ, పరమ శివుడు, నారదమహర్షి, సనకాది మహామునులు ఇతర తత్త్వజ్ఞులు మొదలగు వారందఱును శ్రీ రఘునాథుని కన్నులపండువుగా జూచి, ప్రేమమగ్నులై, తన్మయులై అపారమైన ఆనందమును అనుభవించిరి. తన కుటుంబ స్త్రీలు అందఱును విలపించుటను జూచి, విభీషణుడు మిక్కిలి దుఃఖితుడై వారి యొద్దకు వెళ్లెను. సోదరుని ఈస్థితిని జూచి, అతడు మిగుల బాధపడెను. ప్రభువు యొక్క ఆజ్ఞ మేరకు లక్ష్మణుడు విభీషణుని పెక్కురీతుల ఓదార్చెను. అపుడు విభీషణుడు ప్రభువు నొద్దకు వచ్చెను. ప్రభువు తనకరుణాపూరిత దృష్టితో అతనిని జూచి పలికెను. "ఇప్పుడు శోకమును వీడి, రావణునకు అంత్యక్రియలను నెఱపుము. ప్రభువు యొక్క ఆజ్ఞను శిరసావహించి, దేశకాలపరిస్థితులను గమనించి, విభీషణుడు విధ్యుక్తముగా రావణునకు అంత్యక్రియలను జరిపెను. (చౌ॥ 1-4)

దో- మందోదరీ ఆది సబ, దేఇ తిలాంజలి తాహి ।
భవన గఈం రఘుపతి గున, గన బరనత మన మాహి ॥ 105 ॥

మందోదరి మొదలగు రాణులందఱును రావణునకు తిలాంజలులనిచ్చి, మనస్సులో శ్రీరాముని దివ్యగుణములను కొనియాడుచు తమభవనములకు చేరిరి. (దో॥ 105)

విభీషణుడు రాజ్యాభిషిక్తుడగుట

చౌ- ఆఇ బిభీషన పుని సిరు నాయో । కృపాసింధు తబ అనుజ బొలాయో ॥
తుమ్హ కపీస అంగద నల నీలా । జామవంత మారుతి నయసీలా ॥ 1 ॥
సబ మిలి జాహు బిభీషన సాథా । సారేహు తిలక కహేఉ రఘునాథా ॥
పితా బచన మైం నగర న ఆవఉం । ఆపు సరిస కపి అనుజ పఠావఉం ॥ 2 ॥
తురత చలే కపి సుని ప్రభు బచనా । కీన్హీ జాఇ తిలక కీ రచనా ॥
సాదర సింహాసన బైఠారీ । తిలక సారి అస్తుతి అనుసారీ ॥ 3 ॥
జోరి పాని సబహీం సిర నాఏ । సహిత బిభీషన ప్రభు పహిం ఆఏ ॥
తబ రఘుబీర బోలి కపి లీన్హే । కహి ప్రియ బచన సుఖీ సబ కీన్హే ॥ 4 ॥

అంత్యక్రియలు ముగిసినపిమ్మట విభీషణుడు వచ్చి ప్రభువునకు పాదాభివందనమాచరించెను. కృపానిధానమైన శ్రీరాముడు లక్ష్మణుని బిలిచి పలికెను. "నీవు, వానరరాజైన సుగ్రీవుడు, అంగదుడు, నలుడు, నీలుడు, జాంబవంతుడు,

హనుమంతుడు అందఱును నీతి కుశలురు. మీరు విభీషణునితో గూడి పోయి, అతనిని రాజ్యాభిషిక్తుని గావింపుడు.'' పిమ్మట విభీషణునితో, "తండ్రిగారి ఆజ్ఞమేరకు నేను స్వయముగా నగరములోనికి రారాదు. కాని నాతో సమానులైన వానరులను, నా అనుజుడైన లక్ష్మణుని పంపుచున్నాను'' అని పలికెను. ప్రభు వచనములను వినగానే వానరులు వెంటనే వెళ్లి, రాజ్యపట్టాభిషేకమునకు ఏర్పాట్లుగావించిరి. విభీషణుని సాదరముగా సింహాసనముపై కూర్చుండ బెట్టి, రాజ్యాభిషిక్తునిగా జేసి, సందర్భోచితముగా శ్లాఘించిరి. పిమ్మట అంజలి ఘటించి, అందఱును ఆయనకు నమస్కరించిరి. విభీషణునితోపాటు అందఱును ప్రభువు నొద్దకు వచ్చిరి. శ్రీ రఘువీరుడు వానరులను పిలిచి, వారిని తన మధురవచనములతో సంతృప్తి పఱచెను. (చౌ॥ 1-4)

ఛం-కిపి సుఖీ కహి బానీ సుధా సమ బల తుమ్హారేఁ రిపు హయో ।
పాయో బిభీషన రాజ తిహుఁ పుర జసు తుమ్హారో నిత నయో ॥
మోహి సహిత సుభ కీరతి తుమ్హారీ పరమ ప్రీతి జో గాఇహైఁ ।
సంసార సింధు అపార పార ప్రయాస బిను నర పాఇహైఁ ॥

"మీ బలపరాక్రమములవలననే రావణునియంతటి శత్రువుగూడ వధింపబడెను. విభీషణుడు రాజయ్యెను. మీ యశస్సు ముల్లోకములలో చిరస్థిరముగా నుండును. అమృతప్రాయములైన ఇట్టి మధురవచనములతో వారినందఱిని సంతృప్తి పఱచెను. నాతోపాటు మీ బలపరాక్రమ యశోవైభవములను గూడ ప్రేమ పూర్వకముగా గానము చేయువారు ఎట్టి శ్రమయులేకుండగనే అపారభవసాగరమును దాటెదరు. (ఛం)

దో- ప్రభు కే బచన శ్రవన సుని, నహిఁ అఘాహిఁ కపి పుంజ।
బార బార సిర నావహిఁ, గహహిఁ సకల పద కంజ॥ 106 ॥

ప్రభువచనములను ఎంతగా విన్నను వానరులకు తనివితీరలేదు. వారందఱును మాటిమాటికి ప్రభు చరణములకు శిరసా ప్రణమిల్లిరి. (దో॥ 106)

చౌ- పుని ప్రభు బోలి లియఉ హనుమానా । లంకా జాహు కహేఉ భగవానా ॥
సమాచార జానకిహి సునావహు । తాసు కుసల లై తుమ్హ చలి ఆవహు ॥ 1 ॥
తబ హనుమంత నగర మహుఁ ఆఏ । సుని నిసిచరీ నిసాచర ధాఏ ॥
బహు ప్రకార తిన్హ పూజా కీన్హీ । జనకసుతా దెఖాఇ పుని దీన్హీ ॥ 2 ॥
దూరిహి తే ప్రనామ కపి కీన్హా । రఘుపతి దూత జానకీఁ చీన్హా ॥
కహహు తాత ప్రభు కృపానికేతా । కుసల అనుజ కపి సేన సమేతా ॥ 3 ॥
సబ బిధి కుసల కోసలాధీసా । మాతు సమర జీత్యో దససీసా ॥
అబిచల రాజు బిభీషన పాయో । సుని కపి బచన హరష ఉర ఛాయో ॥ 4 ॥

పిదప ప్రభువు హనుమంతుని బిలిచి ఇట్లనెను. "నీవు లంకకు వెళ్లి, విషయమునంతయును జానకీదేవికి తెలుపుము. ఆమె క్షేమసమాచారములనుగూడ తెలిసికొని రమ్ము''- పిమ్మట హనుమంతుడు నగరమునకు వెళ్లెను.

ఆ విషయము నెఱిగిన రాక్షస స్త్రీ పురుషులందఱును ఆయనకు స్వాగతము పలుకుటకై పరుగెత్తుకొనివచ్చిరి. హనుమంతుని అనేకవిధముల గౌరవించి, జానకీదేవిని చూపించిరి. హనుమంతుడు సీతామాతకు దూరముగానుండి నమస్కరించెను. జానకీదేవి అతనిని శ్రీరాముని ప్రత్యేకదూతగా ఎఱింగి పలికెను. "నాయనా! తెలుపుము. కృపానిధియైన నా స్వామి, సోదరుడు లక్ష్మణుడు, వానరసేనతో సహా కుశలమే గదా?"- హనుమంతుడు పలికెను. "మాతా! కోసలాధీశుడును తక్కిన వారందఱును అన్ని విధముల కుశలమే. ప్రభువు యుద్ధములో దశాననుని సంహరించెను. అఖండ లంకారాజ్యమునకు ఇప్పుడు విభీషణుడు రాజు". హనుమంతుని మాటలను విని, సీతాదేవిహృదయము ఆనందభరితమాయెను. (చౌ॥ 1-4)

ఛం-అతి హరష మన తన పులక లోచన సజల కహ పుని పుని రమా ।
కా దేఉఁ తోహి త్రైలోక మహుఁ కపి కిమపి నహిఁ బానీ సమా ॥
సును మాతు మైఁ పాయో అఖిల జగ రాజు ఆజు న సంసయం ।
రన జీతి రిపుదల బంధు జుత పస్యామి రామమనామయం ॥

శ్రీ జానకీదేవిహృదయము హర్షభరితమాయెను. ఆమెశరీరము పులకరించెను. నేత్రములు ఆనందాశ్రువులతో నిండెను. పదే పదే ఇట్లు పలికెను. "హనుమ! నేను నీకేమి ఇయ్యగలను? ఇట్టి సంతోషకరమైన సమాచారము ముల్లోకములలో ఏదియును లేదు." హనుమంతుడు పలికెను. "అమ్మా! వినుడు. సంగ్రామములో శత్రుసేనలను జయించి, సోదరునితో సహా నిర్వికారుడైయున్న శ్రీరాముని చూచి, నేను నిస్సందేహముగా విశ్వమునకే ఆధిపత్యము వహించిన వాడనైతిని.- (ఇట్టి ప్రబల శత్రువును వధించినను కోమలస్వభావుడైన శ్రీరామచంద్రప్రభువు నిర్వికారుడై ఉన్నాడని ఆంజనేయస్వామి వచించెను.) (ఛం)

దో-సును సుత సదగున సకల తవ, హృదయఁ బసహుఁ హనుమంత ।
సానుకూల కోసలపతి, రహహుఁ సమేత అనంత ॥ **107** ॥

జానకీ దేవి పలికెను. "కుమారా! వినుము. నీ హృదయము సర్వసద్గుణములకును నివాసమైయుండు గాక. అనంత(లక్ష్మణ)సహితుడైన కోసలాధిపతి నీయెడల సదాప్రసన్నుడై యుండుగాక. (దో॥ 107)

చౌ- అబ సోఇ జతన కరహు తుమ్హ తాతా । దేఖౌఁ నయన స్యామ మృదు గాతా ॥
తబ హనుమాన రామ పహిఁ జాఈ । జనకసుతా కై కుసల సునాఈ ॥ **1** ॥
సుని సందేసు భానుకులభూషన । బోలి లిఏ జుబరాజ బిభీషన ॥
మారుతసుత కే సంగ సిధావహు । సాదర జనకసుతహి లై ఆవహు ॥ **2** ॥
తురతహిఁ సకల గఏ జహఁ సీతా । సేవహిఁ సబ నిసిచరీఁ బినీతా ॥
బేగి బిభీషన తిన్హహి సిఖాయో । తిన్హ బహు బిధి మజ్జన కరవాయో ॥ **3** ॥
బహు ప్రకార భూషన పహిరాఏ । సిబికా రుచిర సాజి పుని ల్యాఏ ॥
తా పర హరషి చఢీ బైదేహీ । సుమిరి రామ సుఖధామ సనేహీ ॥ **4** ॥

బేతపాని రచ్ఛక చహు పాసా । చలే సకల మన పరమ హులాసా ॥
దేఖన భాలు కీస సబ ఆఏ । రచ్ఛక కోపి నివారన ధాఏ ॥ 5 ॥
కహ రఘుబీర కహా మమ మానహు । సీతహి సఖా పయాదేఁ ఆనహు ॥
దేఖహుఁ కపి జననీ కీ నాఈఁ । బిహసి కహా రఘునాథ గొసాఈఁ ॥ 6 ॥
సుని ప్రభు బచన భాలు కపి హరషే । నభ తే సురన్హ సుమన బహు బరషే ॥
సీతా ప్రథమ అనల మహుఁ రాఖీ । ప్రగట కీన్హి చహ అంతర సాఖీ ॥ 7 ॥

వత్సా! ఇప్పుడీకన్నులతో ప్రభువు యొక్క కోమలశ్యామలశరీరమును దర్శించు ఉపాయమును జూడుము. “అపుడు హనుమంతుడు శ్రీరాముని యొద్దకు వెళ్లి, జానకీదేవి కుశల సమాచారమును దెలిపెను. సూర్యవంశ భూషణుడైన శ్రీరాముడు సీతాదేవి సందేశమును విని, యువరాజైన అంగదుని లంకాధిపతియైన విభీషణుని పిలిచి, “మీరు పావనితోపాటు వెళ్లి, జానకీదేవిని సాదరముగా తీసికొని రండు”- అని పలికెను. వెంటనే వారు సీతాదేవి కడకేగిరి. రాక్షస స్త్రీలందఱును వినమ్ర భావముతో సీతాదేవికి సేవలొనర్చుచుండిరి. విభీషణుడు వెంటనే వారందఱికిని తగుసూచనలను ఇచ్చెను. వారు ఆమెకు సంప్రదాయానుసారముగా స్నానము చేయించి, ఆమెను వివిధాభరణములతో అలంకరించిరి. ఒక అందమైన పల్లకీని అలంకరించి, తీసికొని వచ్చిరి. సుఖనిధానమై, ప్రియతముడైన శ్రీరామచంద్రప్రభువును స్మరించుచు సీతాదేవి ఆనందముగా ఆ పల్లకీని ఎక్కెను. వేత్రహస్తులైన రక్షకభటులు పరమోల్లాసముతో నాలుగు వైపుల నడిచిరి. భల్లూక వానరములు సీతాదేవిని దర్శించుటకై ముందుకు రాగా భటులు వారిని వారించిరి. అప్పుడు శ్రీ రఘువీరుడు పలికెను. “మిత్రమా! నా మాటలను వినుము. సీతాదేవిని కాలినడకతోడనే రానిమ్ము. దాని వలన వానరులందఱును ఆమెను తల్లివలె చూడగలరు.” అనంతరము ఆ ప్రభువు దరహాసము చేసెను. ప్రభు వచనములను విని, భల్లూక వానరములు ప్రసన్నచిత్తులైరి. ఆకాశమునుండి దేవతలు పూలను వర్షించిరి. నిజమైన సీతాదేవి అగ్నిదేవునికడ ఉంచబడెను. సర్వసాక్షియైన శ్రీరాముడు ఇప్పుడు ఆమెను ప్రకటిత మొనర్పదలచెను. (చౌ॥ 1-7)

అవనిజాతకు అగ్నిపరీక్ష

దో- తెహి కారన కరునానిధి, కహే కఛుక దుర్బాద ।
సునత జాతుధానీఁ సబ, లాగీఁ కరై బిషాద ॥ 108 ॥

ఈ కారణముచే కరుణానిధియైన శ్రీరాముడు కొన్ని పరుషవచనములను లీలగా నుడివెను. ఆ మాటలకు రాక్షస్త్రీలందఱును దుఃఖితలైరి. (దో॥ 108)

చౌ- ప్రభు కే బచన సీస ధరి సీతా । బోలీ మన క్రమ బచన పునీతా ॥
లఛిమన హోహు ధరమ కే నేగీ । పావక ప్రగట కరహు తుమ్హ బేగీ ॥ 1 ॥
సుని లఛిమన సీతా కై బానీ । బిరహ బిబేక ధరమ నితి సానీ ॥
లోచన సజల జోరి కర దోఊ । ప్రభు సన కఛు కహి సకత న ఓఊ ॥ 2 ॥

దేఖి రామ రుఖ లఛిమన ధాఏ । పావక ప్రగటి కాఠ బహు లాఏ ॥
పావక ప్రబల దేఖి బైదేహీ । హృదయఁ హరష నహిఁ భయ కఛు తేహీ ॥ 3 ॥
జౌఁ మన బచ క్రమ మమ ఉర మాహీఁ । తజి రఘుబీర ఆన గతి నాహీఁ ॥
తౌ కృసాను సబ కై గతి జానా । మో కహుఁ హోఉ శ్రీఖండ సమానా ॥ 4 ॥

ప్రభు వచనములను శిరసావహించి, మనోవాక్కర్మలచే పరమ పవిత్రురాలైన సీతాదేవి పలికెను. "లక్ష్మణా! ఈ ధర్మరక్షణకార్యమునందు నీవు నాకు సహాయకుడవుగా ఉండుము. వెంటనే అగ్నిని ప్రజ్వరిల్ల జేయుము." విరహము, వివేకము, ధర్మము, నీతియుక్తములైన సీతాదేవి పలుకులను వినగానే లక్ష్మణుని కన్నులనుండి దుఃఖాశ్రువులు దొరలెను. చేతులు జోడించి మౌనముగా నిలబడిమిన్నకుండెను- శ్రీరాముని సంకేతమును గమనించి, లక్ష్మణుడు వెంటనే కట్టెలను దెచ్చి, అగ్నిని ప్రజ్వలింప జేసెను. ప్రజ్వలింపజేయబడిన అగ్నిని జూచి సీతాదేవి ప్రసన్న చిత్తురాలాయెను. లేశమాత్రమైనను భయపడక ఆమెయిట్లు వచించెను. మనోవాక్కర్మలచే నా హృదయము సర్వధర్మజ్ఞుడైన శ్రీ రఘువీరుని మాత్రమే ఆశ్రయించియున్నచో అందఱి మనస్సులను ఎఱింగిన అగ్ని దేవుడా! నీవు చందనము వలె చల్లబడుము." (చౌ॥ 1-4)

ఛం-శ్రీఖండ సమ పావక ప్రబేస కియో సుమిరి ప్రభు మైథిలీ ।
జయ కోసలేస మహేస బందిత చరన రతి అతి నిర్మలీ ॥
ప్రతిబింబ అరు లౌకిక కలంక ప్రచండ పావక మహుఁ జరే ।
ప్రభు చరిత కాహుఁ న లఖే నభ సుర సిద్ధ ముని దేఖహిఁ ఖరే ॥ 1 ॥
ధరి రూప పావక పాని గహి శ్రీ సత్య శ్రుతి జగ బిదిత జో ।
జిమి ఛీరసాగర ఇందిరా రామహి సమర్పీ ఆని సో ॥
సో రామ బామ బిభాగ రాజతి రుచిర అతి సోభా భలీ ।
నవ నీల నీరజ నికట మానహుఁ కనక పంకజ కీ కలీ ॥ 2 ॥

శ్రీరామచంద్రప్రభుచరణములు ఆ మహాదేవునిచే సర్వదా పూజలనందుకొనుచుండును. అవి సీతాదేవికి అత్యంత ప్రీతిపాత్రములు. అట్టి పవిత్ర పాదపద్మములను స్మరించుచు "కోసలాధిపతికి జయము' అని పల్కుచు సీతాదేవి అగ్నిలో ప్రవేశింపగనే అది చందనము వలె చల్లదనమును వహించెను. అంతట సీతాదేవి ప్రతిబింబము బింబములో గలిసెను. లౌకికకళంకము ఆ ప్రచండాగ్నిలో భస్మమాయెను. ప్రభులీలారహస్యమెవ్వరికిని గోచరముగాలేదు. దేవతలు సిద్ధులు మునులుగూడ ఆకసమునుండి చూచుచుండిరి. అప్పుడు అగ్నిదేవుడు స్వయముగా ఆకృతిని దాల్చి, వేదప్రకటితమైన, జగత్ప్రసిద్ధమైన వాస్తవ 'శ్రీ'ని (సీతాదేవిని) తనయొడిలో కూర్చుండబెట్టుకొని వచ్చి, క్షీరసాగరుడు లక్ష్మీదేవిని విష్ణుమూర్తికి సమర్పించినట్లు, సీతాదేవిని శ్రీరామచంద్రునకు సమర్పించెను. సీతాదేవి శ్రీరాముని వామభాగమున సుశోభితయయ్యెను. ఆమెయొక్క పరమశోభ అతిమనోజ్ఞమయ్యెను. నవవికసితనీలకమలముసరసన బంగారు కమలముకుళము (మొగ్గ) వలె ఆమె శోభిల్లెను. (ఛం॥ 1,2)

దో- బరషహిఁ సుమన హరషి సుర, బాజహిఁ గగన నిసాన ।
గావహిఁ కిన్నర సురబధూ, నాచహిఁ చఢీఁ బిమాన ॥ 109(క) ॥
జనకసుతా సమేత ప్రభు, సోభా అమిత అపార ।
దేఖి భాలు కపి హరషే, జయ రఘుపతి సుఖ సార ॥ 109(ఖ) ॥

హర్షోల్లాసములతో దేవతలు పుష్పములను వర్షించిరి. ఆకాశమున దుందుభులు మ్రోగెను. కిన్నరులు గానము చేసిరి. విమానములయందు నిలిచి, దివ్యాంగనలు నాట్యములాడిరి. శ్రీ జానకీదేవితోగూడిన శ్రీరామచంద్రుని అపారసౌందర్యమును దర్శించి, భల్లూక వానరులు సంతోషమును పట్టజాలక పోయిరి. 'సుఖనిధి' యైన 'రఘురామునకు జయము జయము' అని పలికిరి. (దో॥ 109. క,ఖ)

చౌ- తబ రఘుపతి అనుసాసన పాఈ । మాతలి చలేఉ చరన సిరు నాఈ ॥
ఆఏ దేవ సదా స్వారథీ । బచన కహహిఁ జను పరమారథీ ॥ 1 ॥
దీన బంధు దయాల రఘురాయా। దేవ కీన్హి దేవన్హ పర దాయా ॥
బిస్వ ద్రోహ రత యహ ఖల కామీ । నిజ అఘ గయఉ కుమారగగామీ ॥ 2 ॥
తుమ్హ సమరూప బ్రహ్మ అబినాసీ । సదా ఏకరస సహజ ఉదాసీ ॥
అకల అగున అజ అనఘ అనామయ। అజిత అమోఘసక్తి కరునామయ ॥ 3 ॥
మీన కమఠ సూకర నరహరీ। బామన పరసురామ బపు ధరీ ॥
జబ జబ నాథ సురన్హ దుఖు పాయో । నానా తను ధరి తుమ్హఇఁ నసాయో ॥ 4 ॥
యహ ఖల మలిన సదా సురద్రోహీ । కామ లోభ మద రత అతి కోహీ ॥
అధమ సిరోమని తవ పద పావా । యహ హమరేఁ మన బిసమయ ఆవా ॥ 5 ॥
హమ దేవతా పరమ అధికారీ। స్వారథ రత ప్రభు భగతి బిసారీ ॥
భవ ప్రబాహఁ సంతత హమ పరే । అబ ప్రభు పాహి సరన అనుసరే ॥ 6 ॥

పిమ్మట శ్రీ రఘురాముని అనుమతిగైకొని, ఇంద్రునిరథసారథియగు మాతలి ప్రభుచరణములకు ప్రణమిల్లి సురపురికి జేరెను. తదనంతరము స్వకార్యఫలనిరతులైన దేవతలు వచ్చి, తత్త్వజ్ఞానులవలె, పరోపకారులరీతి మాట్లాడిరి. "ఓ దీనబంధూ! కృపాళూ! శ్రీ రఘునాథా! దేవా! మీరు దేవతలపై మిగుల కృప జూపితిరి. ఈ దుష్టరావణుడు విశ్వద్రోహి, కామాతురుడు, కుపథవర్తనుడు తాను చేసికొనిన మహా పాపములకు తగినఫలమును పొందినాడు. మీరు సమరూపులు, పరబ్రహ్మ స్వరూపులు, నాశరహితులు, నిత్యులు, రసానందైక స్థితులు, శత్రుమిత్రభావములకు అతీతులు, అఖండస్వరూపులు, గుణాతీతులు, జన్మరహితులు, అనఘులు, నిర్వికారులు, అజేయులు, అమోఘశక్తిశాలురు, కరుణామయులు, మీరు మత్స్య కూర్మ వరాహ నారసింహ వామన పరశురామావతారములను స్వీకరించియుంటిరి. ప్రభూ! దేవతల సంకటనివారణమునకై అనేకావతారములనెత్తి, మీరు వారిని రక్షించితిరి. ఈ దుష్టుడు మహాపాపి, దేవతలకు నిత్యశత్రువు, కామ, లోభ, మద నిరతుడు. అతి క్రోధనుడు, ఇట్టి అధమాధమునకు మీరు పరమ పదమును ప్రసాదించితిరి. ఇది జగదాశ్చర్యకరము. దేవతలమైన మేము ఉత్తమ-అధికారములను కలిగియున్నను స్వార్థపరులమై నీ భక్తిని మఱచి, నిరంతరము భవసాగర ప్రవాహములో మునకలు వేయుచున్నాము. ప్రభూ! ఇప్పుడు మేము మీకు శరణాగతులము. మమ్ము ఆదుకొనుడు." (చౌ॥ 1-6)

దో- కరి బినతీ సుర సిద్ధ సబ, రహె జహఁ తహఁ కర జోరి।
అతి సప్రేమ తన పులకి బిధి, అస్తుతి కరత బహోరి ॥ 110 ॥

ఈ విధముగా ప్రార్థించి, దేవతలు అంజలి ఘటించి, ఎక్కడి వారక్కడనే నిలబడి పోయిరి. అప్పుడు బ్రహ్మ దేవుడు పులకిత శరీరుడై, అత్యంత భక్తి ప్రపత్తులతో స్వామిని స్తుతింప సాగెను. (దో॥ 110)

బ్రహ్మస్తుతి

ఛం-జయ రామ సదా సుఖధామ హరే । రఘునాయక సాయక చాప ధరే ॥
భవ బారన దారన సింహ ప్రభో । గున సాగర నాగర నాథ బిభో ॥ 1 ॥
తన కామ అనేక అనూప ఛబీ । గున గావత సిద్ధ మునీంద్ర కబీ ॥
జసు పావన రావన నాగ మహా । ఖగనాథ జథా కరి కోప గహా ॥ 2 ॥
జన రంజన భంజన సోక భయం । గతక్రోధ సదా ప్రభు బోధమయం ॥
అవతార ఉదార అపార గునం । మహి భార బిభంజన గ్యానఘనం ॥ 3 ॥
అజ బ్యాపకమేకమనాది సదా । కరునాకర రామ నమామి ముదా ॥
రఘుబంస బిభూషన దూషన హా । కృత భూప బిభీషన దీన రహా ॥ 4 ॥
గున గ్యాన నిధాన అమాన అజం । నిత రామ నమామి బిభుం బిరజం ॥
భుజదండ ప్రచండ ప్రతాప బలం । ఖల బృంద నికంద మహా కుసలం ॥ 5 ॥
బిను కారన దీన దయాల హితం । ఛబి ధామ నమామి రమా సహితం ॥
భవ తారన కారన కాజ పరం । మన సంభవ దారున దోష హరం ॥ 6 ॥
సర చాప మనోహర త్రోన ధరం । జలజారున లోచన భూపబరం ॥
సుఖ మందిర సుందర శ్రీరమనం । మద మార ముధా మమతా సమనం ॥ 7 ॥
అనవద్య అఖండ న గోచర గో । సబరూప సదా సబ హోఇ న గో ॥
ఇతి బేద బదంతి న దంతకథా । రబి ఆతప భిన్నమభిన్న జథా ॥ 8 ॥
కృతకృత్య బిభో సబ బానర ఏ । నిరఖంతి తవానన సాదర ఏ ॥
ధిగ జీవన దేవ సరీర హరే । తవ భక్తి బినా భవ భూలి పరే ॥ 9 ॥
అబ దీనదయాల దయా కరిఐ । మతి మోరి బిభేదకరీ హరిఐ ॥
జెహి తే బిపరీత క్రియా కరిఐ । దుఖ సో సుఖ మాని సుఖీ చరిఐ ॥ 10 ॥
ఖల ఖండన మండన రమ్య ఛమా । పద పంకజ సేవిత సంభు ఉమా ॥
నృప నాయక దే బరదానమిదం । చరనాంబుజ ప్రేమ సదా సుభదం ॥ 11 ॥

"సదా సుఖధామా! హరీ! ధనుర్బాణధారీ! రఘునాయకా! శ్రీరామా! నీకు జయము "ప్రభూ! నీవు జననమరణ రూపగజములకు సింహమువంటి వాడవు. సద్గుణసాగరుడవు. సర్వ సమర్థుడవు. నీవు కోటిమన్మథ సుందరాకారుడవు.

సిద్ధులు, మునులు, కవులు నీ గుణములను నిరంతము గానముచేయుచుందురు. నీయశస్సు ఉజ్జ్వలమైనది. రావణుడను మహాసర్పమును అవలీలగా క్రోధావేశముతో హతమార్చిన గరుత్మంతుడవు, ప్రభూ! సేవకులకు ఆనందప్రదాయకుడవు, శోకభయనాశకుడవు, క్రోధరహితుడవు, నిత్య జ్ఞాన స్వరూపుడవు. నీ అవతారము ఉదార-అపారదివ్యగుణశోభితము. పృథ్వీ భారమును తొలగించునది. జ్ఞాననిధానము, అవతారము దాల్చినను మీరునిత్యులు, జన్మరహితులు, సర్వవ్యాపకులు, అద్వితీయులు, అనాది. ఓ కరుణాకరా! శ్రీరామా! మిక్కిలి హర్షముతో నీకు ప్రణమిల్లు చున్నాను. రఘువంశ భూషణా! దుష్టరాక్షససంహారకా! సమస్తదోషాపహారీ! దీనుడై శరణుజొచ్చిన విభీషణుని రాజుగా జేసితివి. జ్ఞానగుణనిధానా! నిరభిమానీ! అజ! సర్వ వ్యాపీ! నిర్వికారా! శ్రీరామా! నీకు నమస్కారములు. నీ భుజ దండ ప్రతాప బలములు ప్రచండములైనవి. దుష్టసమూహములను మట్టుపెట్టుటలో నిరుపమానుడవు. దీనులపై అవ్యాజ కరుణ జూపుచు వారికి శుభములను గూర్చువాడవు. ఓ శోభానిధానా! జానకీసహితుడవై విలసిల్లు నీకు నమస్కారములు. నీవు సంసారసాగరమునుండి ఎల్లరను తరింపజేయువాడవు. కారణ(మాయ) కార్యముల (జగత్తు)లకు అతీతుడవు. మనస్సులయందుత్పన్నములగు దారుణ దోషములను హరించువాడవు. మంజులతూణీరధనుర్బాణధారీ! జలజారుణలోచనా! రాజశిరోమణీ! సుఖనిధానా! సుందరశ్రీరమణా! నీవు మమతాహంకారకామములను నశింపజేయువాడవు. అనవద్యుడవు, అఖండుడవు, ఇంద్రియములకు గోచరము కానివాడవు. అన్ని రూపములును నీవేయైనను ఏ రూపమునను ఒదుగనివాడవు, అని వేదములు తెలుపుచున్నవి. ఇది కల్పితము గాదు. సూర్యుడును, సూర్యకాంతియు ఒకటేయైనను వేర్వేరైనట్లు, నీవు జగత్తునందు భిన్నుడవు, అభిన్నుడవు, ఓ సర్వవ్యాపకప్రభూ! ఈ వానరులందఱును కృతార్థులు. సాదరముగా మీముఖశోభలను దర్శించుచున్నారు. మా అమరజీవనము దివ్యశరీరము వ్యర్థములు. ఏలనన మేము మీయెడ భక్తిని మఱచి, సంసార విషయలంపటులమైతిమి. ఓ దీనశరణ్యా! విపరీతక్రియలను ఆచరించుచు విభేదములను సృష్టించు నా బుద్ధిని దయతో హరింపుము. దుఃఖమునే సుఖమని భావించి అందులోమునిగితేలుచున్నాను. నీవు దుష్టసంహారకుడవు. పృథ్వికి మనోహరాలంకారమైనవాడవు. మీ చరణకమలములను సర్వదా శివపార్వతులు సేవింతురు. ఓ రాజాధిరాజా! మీ పాదపద్మములను సేవించునట్టి అనన్యభక్తిని నాకు ప్రసాదింపుడు." (ఛం॥ 1-11)

దో- బినయ కీన్హి చతురానన, ప్రేమ పులక అతి గాత ।
సోభాసింధు బిలోకత, లోచన నహీం అఘాత ॥ 111 ॥

అత్యంతభక్తితో పులకితగాత్రుడై బ్రహ్మదేవుడు ప్రార్థన చేసెను. అతని నేత్రములు ఆనందాశ్రుపూరితములాయెను. శ్రీరాముని సౌందర్యమును ఎంతగా దర్శించుచున్నను ఆయనకు తనివి తీరుటలేదు. (దో॥ 111)

చౌ- తేహి అవసర దసరథ తహఁ ఆఏ । తనయ బిలోకి నయన జల ఛాఏ ॥
అనుజ సహిత ప్రభు బందన కీన్హా । ఆసిరబాద పితాఁ తబ దీన్హా ॥ 1 ॥
తాత సకల తవ పున్య ప్రభాఊ । జీత్యోఁ అజయ నిసాచర రాఊ ॥
సుని సుత బచన ప్రీతి అతి బాఢీ । నయన సలిల రోమావలి ఠాఢీ ॥ 2 ॥

రఘుపతి ప్రథమ ప్రేమ అనుమానా । చితఇ పితహి దీన్హెఉ దృఢ గ్యానా ॥
తాతే ఉమా మోచ్ఛ నహిఁ పాయో । దసరథ బేద భగతి మన లాయో ॥ 3 ॥
సగునోపాసక మోచ్ఛ న లేహీఁ । తిన్హ కహుఁ రామ భగతి నిజ దేహీఁ ॥
బార బార కరి ప్రభుహి ప్రనామా । దసరథ హరషి గఏ సురధామా ॥ 4 ॥

అదే సమయమున దశరథుడు అచటికి విచ్చేసెను. పుత్రులను చూడగానే ఆయన కన్నులు చెమర్చెను. రామ లక్ష్మణులిద్దఱును తండ్రికి ప్రణమిల్లిరి. అతడు వారిని ఆశీర్వదించెను. శ్రీరాముడిట్లనెను. "తండ్రీ మీ పుణ్య ప్రభావముననే నేను అజేయుడైన రాక్షసరాజును జయించితిని.'' పుత్రునివచనములను విని, అతని ప్రేమ ఇనుమడించెను. కన్నులు సజలములాయెను. శరీరము రోమాంచమాయెను. దశరథుని జీవిత కాల ప్రేమను స్మరించుకొని, శ్రీ రఘునాథుడు ఆయనకు తన నిజరూపజ్ఞానమును ప్రసాదించెను. దశరథుడు భేదభక్తియందు తనమనస్సును లగ్నము చేసెను. అందువలన ఓ ఉమా! ఆయనకు కైవల్యము లభింపలేదు. సగుణరూపమును ఉపాసించు భక్తులు మోక్షమును కాంక్షింపరు. వారికి ప్రభువు తన భక్తిని ప్రసాదించును. ప్రభువునకు మాటి మాటికిని నమస్కరించి, దశరథుడు సంతుష్టుడై దేవలోకమునకు వెళ్లెను. (చౌ॥ 1-4)

దో- అనుజ జానకీ సహిత ప్రభు, కుసల కోసలాధీస ।
సోభా దేఖి హరషి మన, అస్తుతి కర సుర ఈస ॥ 112 ॥

సీతాలక్ష్మణసమేతుడైన కోసలాధీశుని పరమశోభలను గాంచి, సురరాజైన ఇంద్రుడు హర్షాతిరేకముతో స్తుతింప సాగెను. (దో॥ 112)

ఇంద్రుడు శ్రీరాముని స్తుతించుట

ఛం-జయ రామ సోభా ధామ । దాయక ప్రనత బిశ్రామ ॥
ధృత త్రోన బర సర చాప । భుజదండ ప్రబల ప్రతాప ॥ 1 ॥
జయ దూషనారి ఖరారి । మర్దన నిసాచర ధారి ॥
యహ దుష్ట మారెఉ నాథ । భఏ దేవ సకల సనాథ ॥ 2 ॥
జయ హరన ధరనీ భార । మహిమా ఉదార అపార ॥
జయ రావనారి కృపాల । కిఏ జాతుధాన బిహాల ॥ 3 ॥
లంకేస అతి బల గర్బ । కిఏ బస్య సుర గంధర్బ ॥
ముని సిద్ధ నర ఖగ నాగ । హఠి పంథ సబ కేఁ లాగ ॥ 4 ॥
పరద్రోహ రత అతి దుష్ట । పాయో సో ఫలు పాపిష్ట ॥
అబ సునహు దీన దయాల । రాజీవ నయన బిసాల ॥ 5 ॥
మొహి రహా అతి అభిమాన । నహిఁ కోఉ మోహి సమాన ॥
అబ దేఖి ప్రభు పద కంజ । గత మాన ప్రద దుఖ పుంజ ॥ 6 ॥

కొఉ బ్రహ్మ నిర్గున ధ్యావ। అబ్యక్త జెహి శ్రుతి గావ॥
మొహి భావ కోసల భూప। శ్రీరామ సగున సరూప॥ 7॥
బైదేహి అనుజ సమేత। మమ హృదయఁ కరహు నికేత॥
మొహి జానిఐ నిజ దాస। దే భక్తి రమానివాస॥ 8॥

ఓ శోభానిధీ! శరణాగత వత్సలా! శ్రేష్ఠ తూణీర ధనుర్బాణధారీ! ప్రబల ప్రతాప శోభిత భుజ బలశాలీ! శ్రీ రామా! 'నీకు జయము' నీవు ఖరదూషణాదిరాక్షసులను జయించినవాడవు. ప్రభూ! రాక్షసరాజైన రావణునివధించి, దేవతలకు ఆత్మీయుడవుగా నిలిచితివి. పృథ్వీభారమునుబాపువాడా! అపారమహిమాన్వితా! నీకు జయము. ఓ రావణారీ! కృపాళూ! నీవు రాక్షసులను మట్టి కలిపించితివి. నీకు జయము. లంకేశుడు అతిమదోన్మత్తుడై దేవతలను, గంధర్వులను అతని అధీనులనుగా చేసికొనెను. మునులను, సిద్ధులను, మనుష్యులను, పక్షులను, నాగులను నిర్దాక్షిణ్యముగా తఱిమి తఱిమి కొట్టెను. ఆ దుష్టుడు ఇతరులందఱికిని ద్రోహము చేయుటలోనే నిరతుడై యుండెను. అతడు ఆ పాపఫలమును అనుభవించినాడు. ఓ దీనదయాళూ! కమలములవలె విశాలనయనములుగలవాడా! 'నాతో సమానబలసంపదలు గలవాడెవ్వడును లేడని నేను మిగుల గర్వపడుచుంటిని. మీ పాదపద్మ దర్శనముచే ఆ గర్వము తొలగిపోయినది. 'అవ్యక్తము' అని వేదములచే పొగడబడిన నిర్గుణ పరబ్రహ్మను కొందఱు ఉపాసింతురు. కాని శ్రీరామా! నాకు మాత్రము సగుణస్వరూపుడైన శ్రీరాముడే పరమ దైవము. శ్రీ జానకీదేవితో లక్ష్మణస్వామితోగూడి మీరు నా హృదయమున వసింపుడు. ఓ శ్రీనివాసా! నన్ను మీ సేవకునిగా భావించి, మీ భక్తిని అనుగ్రహింపుడు. (ఛం॥ 1-8)

ఛం- దే భక్తి రమానివాస త్రాస హరన సరన సుఖదాయకం।
సుఖ ధామ రామ నమామి కామ అనేక ఛబి రఘునాయకం॥
సుర బృంద రంజన ద్వంద భంజన మనుజ తను అతులితబలం।
బ్రహ్మాది సంకర సేబ్య రామ నమామి కరునా కోమలం॥

ఓ రమాపతీ! శరణాగతులభయమును తొలగించి, వారికి సుఖములను ప్రసాదించువాడా! నీ భక్తిని అనుగ్రహింపుడు. ఓ సుఖనిధానా! కోటిమన్మథసుందరా! రఘుకులశిరోమణీ! రామచంద్రా! నీకు నమస్కారము. దేవతలకు ఆనందమును గూర్చువాడా! జన్మమృత్యుసుఖదుఃఖాదిద్వంద్వములను రూపుమాపువాడా! మాయామానుషవిగ్రహా! అతులితబలశాలీ! బ్రహ్మరుద్రాదులచే సేవింపబడువాడా! కరుణామూర్తీ! కోమలస్వభావా! శ్రీరామా! నీకు ప్రణమిల్లెదను. (ఛం)

దో- అబ కరి కృపా బిలోకి మొహి, ఆయసు దేహు కృపాల।
కాహ కరౌఁ సుని ప్రియ బచన, బోలే దీనదయాల॥ 113॥

ఓ కృపాళూ! నాపై నీ కరుణా దృష్టిని ప్రసరింపజేసి, నా కర్తవ్యమును దెలుపుడు." ఇంద్రుని ప్రియ వచనములను విని, దీనదయాళువైన ప్రభువు నుడివెను. (దో॥ 113)

చౌ- సును సురపతి కపి భాలు హమారే । పరే భూమి నిసిచరన్హి జె మారే ॥
మమ హిత లాగి తజే ఇన్హ ప్రానా । సకల జిఆఉ సురేస సుజానా ॥ 1 ॥
సును ఖగేస ప్రభు కై యహ బానీ । అతి అగాధ జానహిఁ ముని గ్యానీ ॥
ప్రభు సక త్రిభుఅన మారి జిఆఈ । కేవల సక్రహి దీన్హి బడాఈ ॥ 2 ॥
సుధా బరషి కపి భాలు జిఆఏ । హరషి ఉఠే సబ ప్రభు పహిఁ ఆఏ ॥
సుధాబృష్టి భై దుహు దల ఊపర । జిఏ భాలు కపి నహిఁ రజనీచర ॥ 3 ॥
రామాకార భఏ తిన్హ కే మన । ముక్త భఏ ఛూటే భవ బంధన ॥
సుర అంసిక సబ కపి అరు రీఛా । జిఏ సకల రఘుపతి కీఁ ఈఛా ॥ 4 ॥
రామ సరిస కో దీన హితకారీ । కీన్హే ముకుత నిసాచర ఝారీ ॥
ఖల మల ధామ కామ రత రావన । గతి పాఈ జో మునిబర పావ న ॥ 5 ॥

"ఓ దేవేంద్రా! వినుము. రాక్షసులచే కొట్టబడిన భల్లూకవానరులందఱును రణభూమిలో బడియున్నారు. వీరు నాకు తోడ్పడుటకై తమ ప్రాణములనొడ్డిరి. వీరిని బ్రతికింపుము. (కాకభుశుండి పలుకుచున్నాడు) గరుడుడా వినుము. ప్రభువచనములు అత్యంత నిగూఢములు, గంభీరములు. జ్ఞానులైన మునులే వాటినిగ్రహింపగలరు. శ్రీరామచంద్ర ప్రభువు ముల్లోకములను సమయింప జేసి, తిరిగి బ్రతికింపగలరు. కాని ఇంద్రుని ఔన్నత్యమును నిలుపదలచెను. ఇంద్రుడు అమృతమును వర్షింపజేసి, భల్లూక వానరులను బ్రతికించెను. అందఱును లేచి, ఆనందముతో ప్రభువు నొద్దకు వచ్చిరి. అమృతవర్షము ఉభయపక్ష బలములపై కురిసినను కేవలము భల్లూక వానరులే జీవించిరి. రాక్షసులు పునర్జీవితులు కాలేదు. ఏలనన చనిపోవునపుడు రాక్షసులమనస్సులలో శ్రీరాముని ఆకారము నిలిచియుండెను. కావున వారు భవబంధ విముక్తులైరి. కాని భల్లూక వానరులు దైవాంశ సంభూతులు. కనుక రఘుపతికోరికననుసరించి వారు ఉజ్జీవితులైరి. రాక్షసులందఱికిని ముక్తిని ప్రసాదించిన శ్రీరామచంద్రునివంటిదీనజనసంరక్షకులెవరున్నారు? దుష్టుడును, మహాపాపియు, కామాతురుడును ఐనప్పటికిని రావణుడు రామానుగ్రహమున మునీశ్వరులుగూడ పొందజాలని పరమగతిని పొందగలిగెను. (చౌ॥ 1-5)

దో- సుమన బరషి సబ సుర చలే, చఢి చఢి రుచిర బిమాన ॥
దేఖి సుఅవసర ప్రభు పహిఁ, ఆయఉ సంభు సుజాన ॥114(క)॥
పరమ ప్రీతి కర జోరి జుగ, నలిన నయన భరి బారి ।
పులకిత తన గదగద గిరాఁ, బినయ కరత త్రిపురారి ॥114(ఖ) ॥

దేవతలు పుష్పవృష్టిని గురిపించి, తమ విమానములపై వెళ్లి పోయిరి. ఇదియే తగిన సమయమని భావించి, విజ్ఞానియైన శివుడు శ్రీరాముని కడకు ఏతెంచెను. అత్యంత భక్తితో చేతులు మోడ్చి, తన నేత్రకమలములనుండి ఆనందాశ్రువులు పెల్లుబుకుచుండగా పులకిత గాత్రుడై, గద్గద కంఠముతో త్రిపురారియైన శివుడు విన్నపము చేయసాగెను. (దో॥ 114. క,ఖ)

పరమశివుని విన్నపము

ఛం- మామభిరక్షయ రఘుకుల నాయక । ధృత బర చాప రుచిర కర సాయక ॥
మోహ మహా ఘన పటల ప్రభంజన । సంసయ బిపిన అనల సుర రంజన ॥ 1 ॥
అగున సగున గున మందిర సుందర । భ్రమ తమ ప్రబల ప్రతాప దివాకర ॥
కామ క్రోధ మద గజ పంచానన । బసహు నిరంతర జన మన కానన ॥ 2 ॥
బిషయ మనోరథ పుంజ కంజ బన । ప్రబల తుషార ఉదార పార మన ॥
భవ బారిధి మందర పరమం దర । బారయ తారయ సంసృతి దుస్తర ॥ 3 ॥
స్యామ గాత రాజీవ బిలోచన । దీన బంధు ప్రనతారతి మోచన ॥
అనుజ జానకీ సహిత నిరంతర । బసహు రామ నృప మమ ఉర అంతర ॥ 4 ॥
ముని రంజన మహి మండల మండన । తులసిదాస ప్రభు త్రాస బిఖండన ॥ 5 ॥

"ఓ రఘువంశశిరోమణీ! మీ దివ్యహస్తములతో ధనుర్బాణములను ధరించి, నన్ను రక్షింపుడు, మోహమనెడి మేఘ సమూహములకు మీరు ప్రభంజనస్వరూపులు. సంశయ వనములకు మీరు అగ్నికల్పులు. దేవతలకు ఆనందప్రదాతలు. మీరు నిర్గుణులు, సగుణులు, దివ్యగుణ సంపన్నులు. పరమసుందరులు భ్రమయనెడి అంధకారమునకు ప్రచండభానుసదృశులు. కామక్రోధమదములనెడి గజయూధములను సంహరించుటలో సింహసమానులు. ఈ సేవకునిమనోవనమున నిత్యము విహరింపుడు. విషయవాసనాసమూహములనెడి కమలవనమునకు మీరు మంచువంటివారు, ఉదారులు, మనస్సునకు అగోచరులు. భవసాగరమును మథించుటయందు మందరాచలసదృశులు. మాభయములను తొలగించి, దుస్తరసంసారసాగరమును దాటింపుడు. ఓ శ్యామసుందరా! కమలదళవిశాలనేత్రా! దీనబంధూ! ప్రణతార్తిహరా! శ్రీరామచంద్రా! సహోదరుడైన లక్ష్మణునితో, జానకీదేవితోగూడి నాహృదయమున వసింపుడు. మీరు మునీశ్వరులకుఆనందదాయకులు, పృథ్వికే అలంకారమైనవారు. భయనివారకులు. తులసీదాసునకు ప్రభువులు. (ఛం॥ 1-5)

దో- నాథ జబహిఁ కోసలపురీఁ, హోఇహి తిలక తుమ్హార ।
కృపాసింధు మైఁ ఆఉబ, దేఖన చరిత ఉదార ॥ 115 ॥

ఓ ప్రభూ! అయోధ్యా నగరమునందు మీ పట్టాభిషేకసమయమున నేనచటికి వచ్చి మీ మహోదార లీలా విలాసములను గాంచెదను." (దో॥ 115)

చౌ- కరి బినతీ జబ సంభు సిధాఏ । తబ ప్రభు నికట బిభీషను ఆఏ ॥
నాఇ చరన సిరు కహ మృదు బానీ । బినయ సునహు ప్రభు సారంగపానీ ॥ 1 ॥
సకుల సదల ప్రభు రావన మార్యో । పావన జస త్రిభువన బిస్తార్యో ॥
దీన మలీన హీన మతి జాతీ । మో పర కృపా కీన్హి బహు భాఁతీ ॥ 2 ॥
అబ జన గృహ పునీత ప్రభు కీజే । మజ్జను కరిఅ సమర శ్రమ ఛీజే ॥
దేఖి కోస మందిర సంపదా । దేహు కృపాల కపిన్హ కహుఁ ముదా ॥ 3 ॥

సబ బిధి నాథ మోహి అపనాఇఅ । పుని మోహి సహిత అవధపుర జాఇఅ ॥
సునత బచన మృదు దీనదయాలా । సజల భఏ ద్వౌ నయన బిసాలా ॥ 4 ॥

ఇట్లు ప్రార్థించి, పరమశివుడు కైలాసమునకేగెను. పిమ్మట విభీషణుడు ప్రభువుచెంతకు వచ్చి, పాదములకు ప్రణమిల్లి, ఇట్లు మృదువచనములు పలికెను. "ఓ శారఙ్గపాణీ! నా వినతిని ఆలకింపుడు. మీరు రావణుని, అతని పరివారములను సంహరించితిరి. మీ విమలయశస్సును ముల్లోకములలో విస్తరింపజేసితిరి. నావంటిదీనుని, పాపిని, మంద బుద్ధిని రాక్షసుని అనేకవిధముల కనికరించితిరి. ప్రభూ! ఇప్పుడు ఈ సేవకుని గృహమునకు ఒక్కసారి దయచేసి, పావనమొనర్చుడు. స్నానముచేసి, సమరశ్రమను దీర్చుకొనుడు. కృపాళూ! ఈకోశాగారమును, ధనమును, భవనమును, సంపదలనుజూచి, మీ యిష్టప్రకారము వాటిని భల్లూక వానరులకు కానుకలుగా ఇచ్చివేయుడు. స్వామీ! నన్ను మీవానిగా పరిగణించి, మీతో పాటు అయోధ్యానగరమునకు కొనిపొండు'' విభీషణుని వినమ్రవచనములను విని, దీనదయాళువైన ప్రభువిశాలనేత్రములు ప్రేమాశ్రువులతో నిండెను. (చౌ॥ 1-4)

దో- తోర కోస గృహ మోర సబ, సత్య బచన సును భ్రాత ।
భరత దసా సుమిరత మోహి, నిమిష కల్ప సమ జాత ॥116 (క) ॥
తాపస బేష గాత కృస, జపత నిరంతర మోహి ।
దేఖౌఁ బేగి సో జతను కరు, సఖా నిహోరఉఁ తోహి ॥116 (ఖ) ॥
బీతేఁ అవధి జాఉఁ జౌఁ, జిఅత న పావఉఁ బీర ।
సుమిరత అనుజ ప్రీతి ప్రభు, పుని పుని పులక సరీర ॥116(గ) ॥
కరేహు కల్ప భరి రాజు తుమ్హ, మోహి సుమిరేహు మన మాహిఁ ।
పుని మమ ధామ పాఇహహు, జహాఁ సంత సబ జాహిఁ ॥116(ఘ)॥

శ్రీరాముడు నుడివెను. "సోదరా! వినుము నీసంపద, భవనములు, మొదలగునవి అన్నియును నావియే. ఇది నిజము. కాని భరతునిస్థితి నాతలంపునకు వచ్చినప్పుడెల్ల ప్రతిక్షణము నాకు ఒక యుగముగా గడచుచున్నది. తాపసివేషములో కృశించినశరీరముతో అతడు అనుక్షణము నా నామమునే జపించుచున్నాడు. సఖా! నేను అతనిని త్వరగా చూచెడి ఉపాయమును ఆలోచింపుము. మిత్రమా! ఇదియే నా ప్రార్థన. ఈపదునాలుగు సంవత్సరముల అవధి ముగిసినపిదప వెళ్లినచో నా సోదరుని సజీవునిగా చూడలేను.'' తనతమ్ముడైన భరతుని ప్రేమను గూర్చి తలంచినకొలదియు ప్రభువు శరీరము పదేపదే రోమాంచిత మాయెను. శ్రీరాముడు మఱల పలికెను. "విభీషణా! నీవు ఈ కల్పాంతమువఱకును నా నామమును స్మరించుచు రాజ్యపాలన చేయుచుండుము. పిమ్మట సజ్జనులు మరణానంతరము పొందెడి పరమధామమును చేరెదవు''. (దో॥ 116 క,ఖ,గ,ఘ)

పుష్పకముపై శ్రీరాముడు సపరివారముగా అయోధ్యకు బయలుదేరుట

చౌ- సునత బిభీషన బచన రామ కే । హరషి గహే పద కృపాధామ కే ॥
బానర భాలు సకల హరషానే । గహి ప్రభు పద గున బిమల బఖానే ॥ 1 ॥

బహురి బిభీషన భవన సిధాయో । మని గన బసన బిమాన భరాయో ॥
లై పుష్పక ప్రభు ఆగేం రాఖా । హంసి కరి కృపాసింధు తబ భాషా ॥ 2 ॥
చఢి బిమాన సును సఖా బిభీషన । గగన జాఇ బరషహు పట భూషన ॥
నభ పర జాఇ బిభీషన తబహీ । బరషి దిఏ మని అంబర సబహీ ॥ 3 ॥
జోఇ జోఇ మన భావఇ సోఇ లేహీం । మని ముఖ మేలి డారి కపి దేహీం ॥
హంసే రాము శ్రీ అనుజ సమేతా । పరమ కౌతుకీ కృపా నికేతా ॥ 4 ॥

శ్రీరామచంద్రుని పలుకులు వినగానే విభీషణుడు ప్రసన్నచిత్తుడై, దయానిధియైన శ్రీరాముని పాదములకు ప్రణమిల్లెను. భల్లూకవానరులందఱును సంతోషముతో ప్రభుపాదములను పట్టుకొని, ఆయననిర్మలగుణములను కీర్తించిరి. తదనంతరము విభీషణుడు తన భవనముచేరి, మణులతో వినూత్న వస్త్రములతో విమానమును నింపెను. పిదప ఆ పుష్పక విమానమును తెచ్చి ప్రభువు ముందుంచెను. అపుడు దయాసింధువైన శ్రీరాముడు నవ్వుచు పలికెను. "మిత్రమా! విభీషణా! విమానముపైనెక్కి, ఆకాశమునుండి వస్త్రములను, భూషణములను వర్షించుము." వెంటనే విభీషణుడు ఆకాశమునుండి మణులను, వస్త్రములను వెదజల్లెను. వానరులు తమకు ఇష్టమైన వాటిని తీసికొనిరి. మణులను తినదగిన పదార్థములుగా భావించి, వాటిని తమ నోటనుంచుకొనిరి. నిజమును గ్రహించి, ఉమిసిరి. ఈ లీలావినోదములనుజూచి, సీతారామ లక్ష్మణులు ఆనందించిరి. (చౌ॥ 1-4)

దో- ముని జెహి ధ్యాన న పావహిం, నేతి నేతి కహ బేద ।
కృపాసింధు సోఇ కపిన్హ సన, కరత అనేక బినోద ॥117॥ (క) ॥
ఉమా జోగ జప దాన తప, నానా మఖ బ్రత నేమ ।
రామ కృపా నహిం కరహిం తసి, జసి నిష్కేవల ప్రేమ ॥117 (ఖ)॥

మునీశ్వరులు తమ ధ్యానములద్వారాకూడా శ్రీరాముని దర్శింపజాలరు. వేదములు ఆయనను 'నేతి నేతి' అని వర్ణించినవి. అట్టి కృపానిధియైన పరమాత్మ వానరులతో పలువిధముల వినోదములను గావించెను. (శివుడు పలుకుచున్నాడు) ఉమా! నిర్మలభక్తితో లభించు శ్రీరాముని కృప నానావిధములైన యోగజపదాన తపోయజ్ఞవ్రత నియమములచేతను లభింపదు. (దో॥ 117 క,ఖ)

చౌ- భాలు కపిన్హ పట భూషన పాఏ । పహిరి పహిరి రఘుపతి పహిం ఆఏ ॥
నానా జినస దేఖి సబ కీసా । పుని పుని హంసత కోసలాధీసా ॥ 1 ॥
చితఇ సబన్హి పర కీన్హి దాయా । బోలే మృదుల బచన రఘురాయా ॥
తుమ్హరేం బల మైం రావను మార్యో । తిలక బిభీషన కహం పుని సార్యో ॥ 2 ॥
నిజ నిజ గృహ అబ తుమ్హ సబ జాహూ । సుమిరెహు మోహి డరపహు జని కాహూ॥
సునత బచన ప్రేమాకుల బానర । జోరి పాని బోలే సబ సాదర ॥ 3 ॥
ప్రభు జోఇ కహహు తుమ్హహి సబ సోహా । హమరేం హోత బచన సుని మోహా ॥
దీన జాని కపి కిఏ సనాథా । తుమ్హ త్రైలోక ఈస రఘునాథా ॥ 4 ॥

సుని ప్రభు బచన లాజ హమ మరహీఀ । మసక కహూఀ ఖగపతి హిత కరహీఀ ॥
దేఖి రామ రుఖ బానర రీఛా । ప్రేమ మగన నహిఀ గృహ కై ఈఛా ॥ 5 ॥

భల్లూకవానరులు వస్త్రములను, ఆభరణములను దీసికొని, వాటిని ధరించి, శ్రీరఘునాథునికడకు వచ్చిరి. అనేకజాతుల వానరులను జూచి, కోసలపతి శ్రీరాముడు మాటిమాటికి నవ్వుకొనెను. శ్రీరఘునాథుడు తనకృపాదృష్టిని అందఱిపై ప్రసరింపజేసి, మృదుమధురస్వరముతో ఇట్లనెను. "సోదరులారా! మీ బల పరాక్రమములవలననే నేను రావణుని వధించి, విభీషణుని రాజును గావించితిని. ఇప్పుడు మీరు మీ గృహములకు చేరుడు. అక్కడనన్ను స్మరింపుడు. ఎవ్వరికిని భయపడవలదు." ఈ మాటలను వినినంతనే వానరులు ప్రేమ విహ్వాలురై, చేతులు జోడించి, సాదరముగా పలికిరి. "ప్రభూ! మీరేమిచెప్పినను అది మీకే తగును. కాని మీ మాటలను విని, మేము మోహవశులమైతిమి. శ్రీరఘునాథా! మీరు ముల్లోకములకును ప్రభువులు, వానరులమైన మమ్ము దీనులనుగా ఎఱింగి, మాకు మీ అండదండలను సమకూర్చితిరి. ప్రభువచనములను విని, మేము సిగ్గుపడుచున్నాము. ఎప్పుడైనను దోమలు గరుడునకు సహాయపడగలవా?" శ్రీరాముని ముఖ కమలమును జూచి భల్లూక వానరులు ప్రేమవిహ్వాలురైరి. తమ ఇండ్లకు వెళ్లుటకు వారికి ఏ మాత్రము ఇష్టములేదు. (చౌ॥ 1-5)

దో- ప్రభు ప్రేరిత కపి భాలు సబ, రామ రూప ఉర రాఖి ।
హరష బిషాద సహిత చలే, బినయ బిబిధ బిధి భాషి ॥118(క)॥
కపిపతి నీల రీఛపతి, అంగద నల హనుమాన ।
సహిత బిభీషన అపర జే, జూథప కపి బలవాన ॥118(ఖ)॥
కహి న సకహిఀ కఛు ప్రేమ బస, భరి భరి లోచన బారి ।
సన్ముఖ చితవహిఀ రామ తన, నయన నిమేష నివారి ॥118(గ)॥

కాని ప్రభునాజ్ఞను శిరసావహించి, భల్లూక వానరులు శ్రీరాముని రూపమును తమ హృదయములలో నిలుపుకొని, అనేకవిధముల ప్రార్థించి, హర్షవిషాదములతో తమతమ నివాసములకు జనిరి. వానరరాజు సుగ్రీవుడు, నలుడు, నీలుడు, భల్లూకరాజు జాంబవంతుడు, అంగదుడు, హనుమంతుడు, విభీషణుడు, మహాబలశాలురైన ఇతరసేనాపతులు ఏమియు చెప్పలేక మిన్నకుండిరి. ప్రేమ వశమున కన్నులలో నీరు నిండగా ఱెప్పలార్పక శ్రీరాముని తదేక దృష్టితో చూచుచుండిరి. (దో॥ 118 క,ఖ,గ)

చౌ- అతిసయ ప్రీతి దేఖి రఘురాఈ । లీన్హే సకల బిమాన చఢాఈ ॥
మన మహుఀ బిప్ర చరన సిరు నాయో । ఉత్తర దిసిహి బిమాన చలాయో ॥ 1 ॥
చలత బిమాను కొలాహల హోఈ । జయ రఘుబీర కహఇ సబు కోఈ ॥
సింహాసన అతి ఉచ్చ మనోహర । శ్రీ సమేత ప్రభు బైఠే తా పర ॥ 2 ॥
రాజత రాము సహిత భామినీ । మేరు సృంగ జను ఘన దామినీ ॥
రుచిర బిమాను చలెఉ అతి ఆతుర । కీన్హీ సుమన బృష్టి హరషే సుర ॥ 3 ॥
పరమ సుఖద చలి త్రిబిధ బయారీ । సాగర సర సరి నిర్మల బారీ ॥
సగున హోహిఀ సుందర చహుఀ పాసా । మన ప్రసన్న నిర్మల నభ ఆసా ॥ 4 ॥

కహ రఘుబీర దేఖు రన సీతా । లఛిమన ఇహాఁ హత్యో ఇఁద్రజీతా ॥
హనూమాన అంగద కే మారే । రన మహి పరే నిసాచర భారే ॥ 5 ॥
కుంభకరన రావన ద్వౌ భాఈ । ఇహాఁ హతే సుర ముని దుఖదాఈ ॥ 6 ॥

శ్రీ రఘునాథుడు వారిగాఢప్రేమను జూచి, వారందఱిని విమానములో కూర్చుండుడనెను. సీతాలక్ష్మణులతో తానును ఆ విమానమున ఆసీనుడయ్యెను. తదనంతరము మనస్సులోనే బ్రాహ్మణులకు నమస్కరించి, ఉత్తరదిశగా వెళ్లుటకు విమానమునకు ఆజ్ఞనిచ్చెను. పుష్పకవిమానము మిక్కిలి కోలాహలముతో చూడముచ్చట గొల్పుచు బయలుదేఱగానే అందఱును 'శ్రీరఘువీరునకు జయము, జయము' అని నినాదములను గావించిరి. విమానములో ఒక ఎత్తైన మనోహరసింహాసనముపై సీతాదేవితోగూడి, శ్రీరామచంద్రుడు విరాజిల్లుచుండెను. పత్నీసమేతుడైన శ్రీరాముడు సుమేరుపర్వతముపై విద్యుల్లతతో గూడిన మేఘమువలె శోభిల్లెను. ఆ సుందరవిమానము అతివేగముగా వెళ్లుచుండెను. దేవతలు ప్రసన్నులై పూలను వర్షించిరి. శీతలమందసుగంధపవనములు ఆహ్లాదకరముగా వీవసాగెను. సముద్రనదీతటాకముల జలములు నిర్మలములాయెను. నలుదెసల శుభశకునములు పొడసూపెను. అందఱి మనస్సులు ప్రసన్నములాయెను. ఆకాశము, దిక్కులు స్వచ్ఛములై విలసిల్లుచుండెను. శ్రీరఘునాథుడు ఇట్లనెను. "ఓ సీతా! ఈరణభూమిని చూడుము. ఇంద్రుని జయించిన మేఘనాదుడు ఇచ్చట లక్ష్మణునిచే సంహరింపబడెను. హనుమంతునిచే, అంగదునిచే హతులైన నిశాచరవీరులు ఈ యుద్ధభూమిలో నేలపాలైరి. దేవతలను, మునులను బాధించు రావణ కుంభకర్ణులు ఇచటనే హతులైరి. (చౌ॥ 1-6)

దో- ఇహాఁ సేతు బాఁధ్యో అరు, థాపేఉఁ సివ సుఖ ధామ ।
సీతా సహిత కృపానిధి, సంభుహి కీన్హ ప్రనామ ॥119 (క)॥
జహఁ జహఁ కృపాసింధు బన, కీన్హ బాస బిశ్రామ ।
సకల దెఖాఏ జానకిహి, కహే సబన్హి కే నామ ॥119 (ఖ)॥

"నేనిచట వారధిని నిర్మించితిని. సుఖధాముడైన పరమేశ్వరుని ఇచటనే ప్రతిష్ఠించితిని." ఇట్లు పలికి కృపానిధి శ్రీరాముడు సీతాసమేతుడై మహాదేవుడైన శ్రీరామేశ్వరునకు ప్రణమిల్లెను. కృపానిధియైన శ్రీరాముడు వనములలో తాను నివసించిన ప్రదేశములను, విశ్రమించిన స్థలములను సీతాదేవికి చూపించుచు, వాటిపేర్లను గూడ తెలిపెను.

(దో॥ 119 క,ఖ)

చౌ- తురత బిమాన తహాఁ చలి ఆవా । దండక బన జహఁ పరమ సుహావా ॥
కుంభజాది మునినాయక నానా । గఏ రాము సబ కేఁ అస్థానా ॥ 1 ॥
సకల రిషిన్హ సన పాఇ అసీసా । చిత్రకూట ఆఏ జగదీసా ॥
తహఁ కరి మునిన్హ కేర సంతోషా । చలా బిమాను తహాఁ తే చోఖా ॥ 2 ॥
బహురి రామ జానకిహి దెఖాఈ । జమునా కలి మల హరని సుహాఈ ॥
పుని దేఖీ సురసరీ పునీతా । రామ కహా ప్రనామ కరు సీతా ॥ 3 ॥

తీరథపతి పుని దేఖు ప్రయాగా । నిరఖత జన్మ కోటి అఘ భాగా ॥
దేఖు పరమ పావని పుని బేనీ । హరని సోక హరి లోక నిసేనీ ॥ 4 ॥
పుని దేఖు అవధపురీ అతి పావని । త్రిబిధ తాప భవ రోగ నసావని ॥ 5 ॥

పుష్పకవిమానము త్వరగా అగస్త్యాదిమునులు నివసించు దండకారణ్యమునకు జేరెను. శ్రీరాముడు ఆయాస్థానములయందు ఋషీశ్వరుల ఆశీర్వాదములను స్వీకరించి, చిత్రకూటమును జేరెను. అచట మునీశ్వరులను ప్రసన్నులనుగావించెను. పిమ్మట, విమానమును వేగముగా ముందునకు పోనిచ్చెను. అనంతరము శ్రీ సీతారాములు కలియుగ పాపములను కడిగివేయు యమునానదిని దర్శించిరి. తదుపరి పవిత్రగంగానదిని దర్శించి, శ్రీరాముడు "సీతా! ఈమెకు నమస్కరింపుము దర్శనమాత్రమున అనేక జన్మలసంచితపాపములనుగూడ ప్రక్షాళనచేయు తీర్థరాజమైన ప్రయాగను తిలకింపుము. శోకములను హరించునదియు, శ్రీహరిపదమునకు సోపానమైనదియుఐన త్రివేణీసంగమమును దర్శింపుము. పిమ్మట తాపత్రయములను, భవరోగములను రూపు మాపునట్టి పవిత్ర-అయోధ్యానగరము అదిగో! కనబడుచున్నది, తిలకింపుము. (చౌ॥ 1-5)

దో- సీతా సహిత అవధ కహుఁ, కీన్హ కృపాల ప్రనామ ।
సజల నయన తన పులకిత, పుని పుని హరషిత రామ ॥120(క)॥
పుని ప్రభు ఆఇ త్రిబేనీఁ, హరషిత మజ్జను కీన్హ ।
కపిన్హ సహిత బిప్రన్హ కహుఁ, దాన బిబిధ బిధి దీన్హ ॥120 (ఖ)॥

కృపాళువైన శ్రీరామచంద్రుడును, సీతాదేవియు అయోధ్యానగరమునకు నమస్కరించిరి. వారి నేత్రములు ఆనందాశ్రుపూర్ణములయ్యెను. శరీరములు పులకితములయ్యెను. వారు పదేపదే మిగుల హర్షోల్లాసములను ప్రకటించిరి. త్రివేణీసంగమమున ప్రభువు వానరములతోసహా స్నానములనాచరించెను. బ్రాహ్మణులకు అనేకదానములను ఒనర్చెను. (దో॥ 120. క,ఖ)

చౌ- ప్రభు హనుమంతహి కహా బుఝాఈ । ధరి బటు రూప అవధపుర జాఈ ॥
భరతహి కుసల హమారి సునాఏహు । సమాచార లై తుమ్హ చలి ఆఏహు ॥ 1 ॥
తురత పవనసుత గవనత భయఊ । తబ ప్రభు భరద్వాజ పహిఁ గయఊ ॥
నానా బిధి ముని పూజా కీన్హీ । అస్తుతి కరి పుని ఆసిష దీన్హీ ॥ 2 ॥
ముని పద బంది జుగల కర జోరీ । చఢి బిమాన ప్రభు చలే బహోరీ ॥
ఇహాఁ నిషాద సునా ప్రభు ఆఏ । నావ నావ కహఁ లోగ బొలాఏ ॥ 3 ॥
సురసరి నాఘి జాన తబ ఆయో । ఉతరేఉ తట ప్రభు ఆయసు పాయో ॥
తబ సీతాఁ పూజీ సురసరీ । బహు ప్రకార పుని చరనన్హి పరీ ॥ 4 ॥
దీన్హి అసీస హరషి మన గంగా । సుందరి తవ అహివాత అభంగా ॥
సునత గుహా ధాయఉ ప్రేమాకుల । ఆయఉ నికట పరమ సుఖ సంకుల ॥ 5 ॥
ప్రభుహి సహిత బిలోకి బైదేహీ । పరేఉ అవని తన సుధి నహిఁ తేహీ ॥
ప్రీతి పరమ బిలోకి రఘురాఈ । హరషి ఉఠాఇ లియో ఉర లాఈ ॥ 6 ॥

శ్రీరామచంద్రుడు హనుమంతుని ఇట్లాదేశించెను. "నీవు బ్రహ్మచారివేషమున అయోధ్యానగరమునకు వెళ్లుము. అచ్చట భరతునకు మా క్షేమములను దెలిపి, అతని క్షేమసమాచారములను తెలిసికొనిరమ్ము." వెంటనే పవనసుతుడు అయోధ్యకు బయలుదేఱెను. ప్రభువు భరద్వాజమహర్షికడకు వెళ్లెను. మహర్షి నిండుమనస్సుతో ప్రభువును అనేకవిధముల పూజించి, స్తుతించి, ఆశీర్వదించెను. శ్రీరామచంద్రప్రభువు భరద్వాజమునికి పాదాభివందనములనాచరించి, ఆయనను వీడ్కొని విమానమునెక్కి, ముందునకు సాగెను. ఇక్కడ నిషాదరాజు ప్రభుని ఆగమన వార్తనువిని " నావ ఎక్కడ? నావ ఎక్కడ?" అనియనుచు తన వారిని పిలిచెను. ఇంతలో విమానము గంగానదిని దాటి ఆ నదీతీరమున దిగెను. సీతాదేవి గంగాదేవిని అనేకవిధముల పూజించి, ఆమె పాదములపై వ్రాలెను. ప్రసన్నమనస్కురాలైన గంగానది "ఓ సుందరీ! నీ సౌభాగ్యము శాశ్వతమగుగాక" అని ఆశీస్సులను పలికెను. నిషాదరాజైన గుహుడు భగవంతుడు నదీతీరమునకు చేరినాడని విని, ప్రేమపరవశుడై, పరుగెత్తుకొని వచ్చి, ప్రభువును సమీపించి, పరమానందభరితుడయ్యెను. జానకీసమేతుడైన శ్రీరామునిజూచి గుహుడు ఆనందాతిరేకముతో భూమిపై సాగిలపడెను. అతనికి శరీరముపై ధ్యాసయేలేదు. శ్రీరఘునాథుడు అతనిప్రేమపారవశ్యమునుగాంచి లేవనెత్తి, ప్రసన్నత్వముతో హృదయమునకు హత్తుకొనెను. (చౌ॥ 1-6)

ఛం- లియొ హృదయఀ లాఇ కృపా నిధాన సుజాన రాయఀ రమాపతీ ।
బైఠారి పరమ సమీప బూఝీ కుసల సో కర బీనతీ ॥
అబ కుసల పద పంకజ బిలోకి బిరంచి సంకర సేబ్య జే ।
సుఖ ధామ పూరనకామ రామ నమామి రామ నమామి తే ॥ 1 ॥
సబ భాఀతి అధమ నిషాద సో హరి భరత జ్యోఀ ఉర లాఇయో ।
మతిమంద తులసీదాస సో ప్రభు మోహ బస బిసరాఇయో ॥
యహ రావనారి చరిత్ర పావన రామ పద రతిప్రద సదా ।
కామాదిహర బిగ్యానకర సుర సిద్ధ ముని గావహిఀ ముదా ॥ 2 ॥

విజ్ఞాన శిరోమణియు, లక్ష్మీపతియు, కృపానిధానమునైన శ్రీరామచంద్రుడు నిషాదరాజును అక్కునజేర్చుకొని, తన ప్రక్కనే కూర్చుండ బెట్టుకొని, కుశల సమాచారములను అడిగెను. గుహుడు ఇట్లు విన్నవించెను. " ఓ ప్రభూ! బ్రహ్మ పరమేశ్వరులచే సేవింపబడు మీచరణ కమలములదర్శనముచే నేనిప్పుడు కుశలిని. ఓ సుఖధామా! పూర్ణకామా! శ్రీరామా! మీకు నమస్కారములు". అనేక విధముల అతిసామాన్యుడైన నిషాదుని శ్రీరామచంద్రప్రభువు తనసోదరుడైన భరతునివలె అక్కునజేర్చుకొనెను. తులసీదాసు చెప్పుచున్నాడు. "మందబుద్ధినైన నేను మోహవశమున అట్టి కరుణామూర్తియైన స్వామిని మఱచితిని. రావణశత్రువైన శ్రీరాముని యొక్క ఈ పవిత్రచరిత్రము సర్వదా శ్రీరాముని చరణములపై అనురాగమును కల్గించును. ఇది కామాది- అంతశ్శత్రువులను నాశనమొనరించును. భగవత్స్వరూపజ్ఞానమును గూర్చును. దేవతలు, సిద్ధులు, మునులు, దీనిని ఆనందముతో గానము చేయుదురు. (ఛం॥ 1,2)

దో- సమర బిజయ రఘుబీర కే, చరిత జె సునహిఀ సుజాన ।
బిజయ బిబేక బిభూతి నిత, తిన్హహి దేహిఀ భగవాన ॥121(క)॥

యహ కలికాల మలాయతన, మన కరి దేఖు బిచార ।
శ్రీరఘునాథ నామ తజి, నాహిన ఆన అధార ॥121(ఖ)॥

శ్రీరఘువీరుని సమరవిజయగాథను వినునట్టి సజ్జనులకును, భగవంతుడు శాశ్వతముగా సంపదలను, జయమును, వివేకమును అనుగ్రహించును. ఓ మనసా! ఆలోచింపుము. ఈ కలియుగము. పాపముల పుట్ట. ఇందు శ్రీ రఘునాథుని నామస్మరణము తప్ప జీవులకు వేఱొక తరణోపాయమేలేదు. (దో॥ 121 క,ఖ)

మాసపారాయణము-ఇఱువది ఏడవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే
షష్ఠః సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి లంకాకాండము అను షష్ఠ సోపానము సమాప్తము

(లంకాకాండము సమాప్తము)

❊ ❊ ❊

నాస్తి వేదసమం శాస్త్రం, నాస్తి శాంతిమయం సుఖమ్ ।
నాస్తి శాంతిపరం జ్యోతిః నాస్తి రామాయణాత్ పరమ్ ॥
నాస్తి క్షమా సమం సారం, నాస్తి కీర్తి సమం ధనమ్ ।
నాస్తి జ్ఞానసమోలాభో నాస్తి రామాయణాత్ పరమ్ ॥

❊ ❊ ❊

శ్రీ గణేశాయ నమః

శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

సప్తమ సోపానము

ఉత్తరకాండము

భగవత్స్తుతి

శ్లో॥ కేకీకంఠాభనీలం సురవరవిలసద్విప్రపాదాబ్జచిహ్నం
శోభాఢ్యం పీతవస్త్రం సరసిజనయనం సర్వదా సుప్రసన్నమ్ ।
పాణౌ నారాచచాపం కపినికరయుతం బంధునా సేవ్యమానం
నౌమీడ్యం జానకీశం రఘువరమనిశం పుష్పకారూఢరామమ్ ॥ 1 ॥

పుష్పక విమానమును అధిరోహించి యున్నవాడును, రఘువంశశిరోమణియు, జానకీనాథుడునగు శ్రీరామచంద్రప్రభువునకు నిరంతరము నమస్కరించుచుందును. ఆ మహితాత్ముడు మయూరకంఠశోభాసదృశమైన హరితనీలవర్ణుడు, దేవతలలో శ్రేష్ఠుడు, బ్రాహ్మణోత్తముడైన భృగుమహర్షి యొక్క పాదపద్మముల చిహ్నములు హృదయమున విలసిల్లువాడు, శోభాసంపన్నుడు, పీతాంబరధారి, కమలనయనుడు, చేతులయందు ధనుర్బాణములను ధరించియున్నవాడు, వానరసమూహములతో ఒప్పుచున్నవాడు, సహోదరుడైన లక్ష్మణస్వామిచే సేవింపబడుచున్నవాడు, స్తుతింపదగినవాడు. అంతేగాదు అతడు సర్వకాలములయందును నిరంతరము చిఱునవ్వులను చిందించుచు ప్రసన్నుడై యుండెడి జగత్ప్రభువు. (1)

శ్లో॥ కోసలేంద్రపదకంజమంజులౌ కోమలావజమహేశవందితౌ ।
జానకీకరసరోజలాలితౌ చింతకస్య మనభృంగసంగినౌ ॥ 2 ॥
కుందఇందుదరగౌరసుందరం అంబికాపతిమభీష్టసిద్ధిదమ్ ।
కారుణీకకలకంజలోచనం నౌమి శంకరమనంగమోచనమ్ ॥ 3 ॥

కోసలేంద్రుడైన శ్రీరామచంద్రప్రభు పాదపద్మములు మిక్కిలి మనోహరములు, అతి సుకుమారములు, బ్రహ్మ, పరమశివులచే సర్వదా సేవింపబడుచుండునవి. జానకీదేవి యొక్క సుతిమెత్తనికరకమలములచే నిరంతరము లాలింపబడుచుండునవి. స్మరించువారిమనస్సులనెడి తుమ్మెదలకు ఆశ్రయములైనవి. మహామహిమోపేతములైన ఆ ప్రభుచరణకమలములు నా మనోభృంగమునకును ఆశ్రయమిచ్చుగాక. (2)

కామ వికారములనుండి ముక్తిని ప్రసాదించు (అరిషడ్వర్గములను పాఱద్రోలి ముక్తిని అనుగ్రహించు) నట్టి ఆ పరమశివునకు నమస్కరించుచున్నాను. అతడు మల్లెపూవులు, చంద్రుడు, శంఖమువలె శ్వేతవర్ణ శోభితుడు, జగజ్జనని పార్వతీదేవికి స్వామి, భక్తుల కోరికలను సిద్ధింప జేయువాడు. మనోహరమైన కమలనయనశోభితుడు, అంతేగాదు దీనులను, దుఃఖితులను కనికరముతో కాపాడు కారుణ్యమూర్తి. (3)

అయోధ్యలో శ్రీరామ భరత సమాగమము

దో- రహా ఏక దిన అవధి కర, అతి ఆరత పుర లోగ।
జహఁ తహఁ సోచహిఁ నారి నర, కృస తన రామ బియోగ॥
సగున హోహిఁ సుందర సకల, మన ప్రసన్న సబ కేర।
ప్రభు ఆగవన జనావ జను, నగర రమ్య చహుఁ ఫేర॥
కౌసల్యాది మాతు సబ, మన అనంద అస హోఇ।
ఆయఉ ప్రభు శ్రీ అనుజ జుత, కహన చహత అబ కోఇ॥
భరత నయన భుజ దచ్ఛిన, ఫరకత బారహిఁ బార।
జాని సగున మన హరష అతి, లాగే కరన బిచార॥

శ్రీరామచంద్రుడు అయోధ్యకు తిరిగి వచ్చుటకు ఒక్కదినము మాత్రమే వ్యవధియుండెను. కావున నగరప్రజలు ఆ ప్రభుదర్శనమునకై ఆతురతతో ఎదురుచూచుచుండిరి. శ్రీరాముని వియోగముచే స్త్రీపురుషులందఱును వసివాడి యుండిరి. "శ్రీరాముడింకను ఏల తిరిగి రాలేదు?" అని తమలో తాము చర్చించుకొనుచుండిరి. అంతలోనే శుభ శకునములాయెను. నగరప్రజలు ప్రసన్నులైరి. ప్రభువు యొక్క ఆగమనమును సూచించుచున్నవా? అనునట్లు నగరము నాలుగు వైపుల శోభలు విరజిమ్ముచుండెను. శ్రీరామచంద్రప్రభువు సీతాలక్ష్మణసమేతుడై వచ్చుచున్నాడని ఎవరో తెలుపుచున్నట్లు కౌసల్యాది రాజమాతలు మానసోల్లాసములను పొందిరి. భరతునకు కుడి భుజము, కుడి కన్ను అదరెను. అది శుభశకునముగా భావించి, అతడు మనస్సులో మిక్కిలి సంతసించెను. కాని వెంటనే అతడిట్లు తలంపసాగెను. (దోహా)

చౌ- రహేఉ ఏక దిన అవధి అధారా। సముఝత మన దుఖ భయఉ అపారా॥
కారన కవన నాథ నహిఁ ఆయఉ। జాని కుటిల కిధౌఁ మొహి బిసరాయఉ॥ 1 ॥
అహహ ధన్య లఛిమన బడభాగీ। రామ పదారబిందు అనురాగీ॥
కపటీ కుటిల మోహి ప్రభు చీన్హా। తాతే నాథ సంగ నహిఁ లీన్హా॥ 2 ॥

జౌఁ కరనీ సముఝై ప్రభు మోరీ । నహిఁ నిస్తార కలప సత కోరీ ॥
జన అవగున ప్రభు మాన న కాఊ । దీన బంధు అతి మృదుల సుభాఊ ॥ 3 ॥
మోరే జియఁ భరోస దృఢ సోఈ । మిలిహహిఁ రామ సగున సుభ హోఈ ॥
బీతేఁ అవధి రహహిఁ జౌఁ ప్రానా । అధమ కవన జగ మోహి సమానా ॥ 4 ॥

"నా ప్రాణములకు ఆధారమైన వ్యవధి ఒక్కదినము మాత్రమే మిగిలియున్నది" ఇట్లు ఆలోచించుచుండగనే భరతునిమనస్సు మిక్కిలి దుఃఖాక్రాంతమయ్యెను. "స్వామి ఇంకను రాకుండుటకుగల కారణమేమి? నన్ను కుటిలునిగా భావించి మఱచిపోయెనా? శ్రీరాముని చరణకమలములనాశ్రయించుకొనియున్న లక్ష్మణుడు ఎంత ధన్యుడు? ఆహా! ఎంత భాగ్యశాలి? ప్రభువు నన్ను కపటిగాను, కుటిలునిగాను భావించి యుండవచ్చును. అందువలననే అతడు నన్ను తనతో పాటు తీసికొని పోలేదు. నా కృత్యములను ఆయన తనమనస్సులో పెట్టుకొన్నచో ఎన్ని కల్పములవఱకైనను నాకు నిష్కృతి యుండదు. కాని ప్రభువు తనసేవకులదోషములను ఎన్నడును లెక్కింపడు. అతడు దీనజనబంధువు. ఆయన స్వభావము అతి కోమలము. శ్రీరామచంద్ర ప్రభువు తప్పకరాగలడని నా మనస్సు విశ్వసించుచున్నది. ఏలనన అన్నియు శుభశకునములే యగుచున్నవి. కాని గడువు ముగిసినపిమ్మటగూడ నేను ప్రాణములతో మిగిలి యున్నచో నా వంటి అధముడెవ్వడును ఉండడు, ఉండబోడు. (చౌపాఈ॥ 1-4)

దో- రామ బిరహ సాగర మహఁ, భరత మగన మన హోత ।
బిప్ర రూప ధరి పవన సుత, ఆఇ గయఉ జను పోత ॥ 1 (క) ॥
బైఠే దేఖి కుసాసన, జటా ముకుట కృస గాత ।
రామ రామ రఘుపతి జపత, స్రవత నయన జలజాత ॥ 1 (ఖ) ॥

భరతునిమనస్సు శ్రీరామునివిరహసముద్రమున మునిగిపోవుచుండగా రక్షించుటకు వచ్చిన ఓడవలె హనుమంతుడు బ్రాహ్మణవేషముతో వచ్చెను. దుర్బలశరీరుడై జటామకుటధారియై నిరంతరము 'రామరామ' అని జపించుచు అశ్రువులను గార్చుచు కుశాసనముపై కూర్చున్న భరతుని ఆంజనేయుడు చూచెను. (దో॥ 1. క,ఖ)

చౌ- దేఖత హనూమాన అతి హరషేఉ । పులక గాత లోచన జల బరషేఉ ॥
మన మహఁ బహుత భాఁతి సుఖ మానీ । బోలేఉ శ్రవన సుధా సమ బానీ ॥ 1 ॥
జాసు బిరహఁ సోచహు దిన రాతీ । రటహు నిరంతర గున గన పాఁతీ ॥
రఘుకుల తిలక సుజన సుఖదాతా । ఆయఉ కుసల దేవ ముని త్రాతా ॥ 2 ॥
రిపు రన జీతి సుజస సుర గావత । సీతా సహిత అనుజ ప్రభు ఆవత ॥
సునత బచన బిసరే సబ దూఖా । తృషావంత జిమి పాఇ పియూషా ॥ 3 ॥
కో తుమ్హ తాత కహాఁ తే ఆఏ । మోహి పరమ ప్రియ బచన సునాఏ ॥
మారుత సుత మైఁ కపి హనుమానా । నాము మోర సును కృపానిధానా ॥ 4 ॥
దీనబంధు రఘుపతి కర కింకర । సునత భరత భేఁటేఉ ఉఠి సాదర ॥
మిలత ప్రేమ నహిఁ హృదయఁ సమాతా । నయన స్రవత జల పులకిత గాతా ॥ 5 ॥

కపి తవ దరస సకల దుఖ బీతే । మిలే ఆజు మోహి రామ పిరీతే ॥
బార బార బూఝీ కుసలాతా । తో కహుఁ దేఉఁ కాహ సును భ్రాతా॥ 6 ॥
ఏహి సందేస సరిస జగ మాహీఁ । కరి బిచార దేఖేఉఁ కఛు నాహీఁ ॥
నాహిన తాత ఉరిన మైఁ తోహీ । అబ ప్రభు చరిత సునావహు మోహీ ॥ 7 ॥
తబ హనుమంత నాఇ పద మాథా । కహే సకల రఘుపతి గున గాథా ॥
కహు కపి కబహుఁ కృపాల గొసాఈఁ । సుమిరహిఁ మోహి దాస కీ నాఈఁ ॥ 8 ॥

భరతుని జూడగనే హనుమంతుడు అమితానందమునొందెను. శరీరము పులకితమయ్యెను. కన్నుల ప్రేమాశ్రువులు స్రవింపసాగెను. మనస్సు ఆనందమగ్నము కాగా అతడు వీనులవిందు గావించుచు మధురవచనములను పలికెను. "శ్రీరామచంద్రుని వియోగములో మీరు రాత్రింబవళ్ళు చింతాక్రాంతులైయున్నారు. ఆయనమహోన్నతగుణములనే మీరు సంతతము స్మరించుచున్నారు. ఆ మహానుభావుడు భక్తులకు సుఖప్రదుడు, దేవతలకును మునులకును రక్షకుడు, అట్టి రఘువంశశిరోమణి అదిగో! క్షేమముగా రానే వచ్చినాడు. యుద్ధమున శత్రువులను పరిమార్చి, సీతాలక్ష్మణసమేతుడై ఆప్రభువు నగరమునకు విచ్చేయుచున్నాడు. ఆయనపవిత్రకీర్తిని దేవతలు గానముచేయుచున్నారు." ఈ మాటలను, వినగానే దప్పిగొన్నవాడు అమృతము లభింపగా దాహార్తిని మఱచినట్లు భరతుడు తనదుఃఖమునంతయును మఱచి, ఇట్లు పలికెను. "ఓ మహాత్మా! మీరు ఎవరు? ఎక్కడనుండి వచ్చుచున్నారు? అమృత ప్రాయములైన వచనములను నాకు వినిపించితిరి." మారుతి ప్రత్యుత్తరమును ఇచ్చెను. "కృపానిధీ! నేను పవన పుత్రుడను, వానరుడును, నాపేరు హనుమంతుడు. దీనబంధువైన శ్రీరామునకు నేను దాసుడను." ఇది వినగానే భరతుడు లేచి, సాదరముగా హనుమంతుని కౌగిలించుకొనెను. ఆగాఢాలింగనమున హృదయమున ప్రేమ ఉప్పొంగెను, ఆనందాశ్రువులు స్రవించెను. గాత్రము పులకితమయ్యెను. భరతుడు నుడివెను. "ఆంజనేయా! నీ దర్శనమాత్రమున నా దుఃఖములన్నియును దూరములైనవి. ఏలనన నీ పలుకులద్వారా నా రాముని చూచినట్లైనది." మాటి మాటికిని కుశలములను అడుగుచు భరతుడు "సోదరా! శుభవార్తను వినిపించి, నీవొనర్చిన ఈ యుపకారమునకు మాఱుగా నీకు నేను ఏమీయగలను? ఆలోచించి చూడగా ఈ సందేశముతో సరితూగగలవస్తువు ఈ జగత్తులోనే లేదని తోచుచున్నది. కావున ఎట్టిపరిస్థితిలోను నేను ఋణవిముక్తుడను కాలేను. ఇప్పుడు ప్రభుచరితమును వినిపింపుము." అని పలికెను. అపుడు హనుమంతుడు భరతునిచరణములకు ప్రణమిల్లి, రఘుపతియైన శ్రీరాముని గుణ గాథనంతయును వినిపించెను. భరతుడు అడిగెను. "వాయుసుతా! దయాళువైన శ్రీరాముడు ఎప్పుడైనను నన్ను తనసేవకునిగా జ్ఞాపకము ఉంచుకొనెనా? (చౌ॥ 1-8)

ఛం-నిజ దాస జ్యోఁ రఘుబంసభూషన కబహుఁ మమ సుమిరన కర్యో ।
సుని భరత బచన బినీత అతి కపి పులకి తన చరనన్హి పర్యో ।
రఘుబీర నిజ ముఖ జాసు గున గన కహత అగ జగ నాథ జో ।
కాహే న హోఇ బినీత పరమ పునీత సదగున సింధు సో ॥

రఘుకులభూషణుడైన శ్రీరాముడు ఎన్నడైనను నన్ను తనదాసునివలె తలచుకొనెనా?" భరతుని వినమ్రవచనములను విని, హనుమంతుడు పులకితగాత్రుడై ఆయనపాదములపై బడెను. మనస్సున అతడు

ఇట్లనుకొనెను. "చరాచర జగత్తునకు స్వామియైన శ్రీ రఘునాథుడు భరతునిగుణసమూహములనే నిరంతరము వర్ణించుచుండును. అట్టి భరతుడు వినయమునకును, పరమపవిత్రసద్గుణములకును నిలయుడేలకాకుండును?
(ఛంద్)

దో- రామ ప్రాన ప్రియ నాథ తుమ్హ, సత్య బచన మమ తాత ।
పుని పుని మిలత భరత సుని, హరష న హృదయఁ సమాత ॥ 2(క) ॥

హనుమంతుడు పలికెను. "ప్రభూ! శ్రీరామునకు మీరు బహిఃప్రాణము. నా పలుకులు నిజము." ఇది వినగానే భరతుడు ఆయనను పదే పదే కౌగిలించుకొనుచు పట్టలేని ఆనందమును అనుభవించెను. (దో॥ 2. క)

సో- భరత చరన సిరు నాఇ, తురిత గయఉ కపి రామ పహిఁ ।
కహీ కుసల సబ జాఇ, హరషి చలేఉ ప్రభు జాన చఢి ॥ 2(ఖ) ॥

భరతునిచరణములకు ప్రణమిల్లి, హనుమంతుడు వెంటనే శ్రీరామునియొద్దకు వచ్చి, ఆయనకు భరతుని క్షేమ సమాచారములను దెలిపెను. అప్పుడు శ్రీరామచంద్రప్రభువు ప్రసన్నుడై, విమానమునధిరోహించి, అయోధ్యకు బయలుదేఱెను. (సోరఠ॥ 2. ఖ.)

చౌ- హరషి భరత కోసలపుర ఆఏ । సమాచార సబ గురహి సునాఏ ॥
పుని మందిర మహఁ బాత జనాఈ । ఆవత నగర కుసల రఘురాఈ ॥ 1 ॥
సునత సకల జననీఁ ఉఠి ధాఈఁ । కహి ప్రభు కుసల భరత సముఝాఈఁ ॥
సమాచార పురబాసిన్హ పాఏ । నర అరు నారి హరషి సబ ధాఏ ॥ 2 ॥
దధి దుర్బా రోచన ఫల ఫూలా । నవ తులసీ దల మంగల మూలా ॥
భరి భరి హేమ థార భామినీ । గావత చలిఁ సింధురగామినీ ॥ 3 ॥
జే జైసెహిఁ తైసెహిఁ ఉఠి ధావహిఁ । బాల బృద్ధ కహఁ సంగ న లావహిఁ ॥
ఏక ఏకన్హ కహఁ బూఝహిఁ భాఈ । తుమ్హ దేఖే దయాల రఘురాఈ ॥ 4 ॥
అవధపురీ ప్రభు ఆవత జానీ । భఈ సకల సోభా కై ఖానీ ॥
బహఇ సుహావన త్రిబిధ సమీరా । భఇ సరజూ అతి నిర్మల నీరా ॥ 5 ॥

భరతుడానందముతో (నందిగ్రామమునుండి) అయోధ్యానగరమునకు వచ్చి, విషయములను గురువుగారికి వినిపించెను. శ్రీ రఘురాముడు క్షేమముగా నగరమునకు వచ్చుచున్నాడని రాజ భవనములోని వారందఱికిని తెల్పెను. ఈ విషయము చెవులబడినంతటనే రాజమాతలు లేచి, ఆనందముతో ఉప్పొంగిపోవుచు పరుగుపరుగున భరతునికడకు వచ్చిరి. భరతుడు ప్రభువు యొక్క కుశలములను తెలిపి, వారిని తృప్తిపఱచెను. నగరవాసులును ఈ సంతోషవార్తను వినినంతనే హర్షోల్లాసములతో పరుగులుదీయుచు అచటికి వచ్చిరి. సౌభాగ్యవతులైన స్త్రీలు శ్రీరామునకు స్వాగతమును పలుకుటకై పెఱుగు, గరికెలు, గోరోజనము, పండ్లు, పూలు, పవిత్రములైన తులసీదళములు మొదలగు మంగళద్రవ్యములను బంగారుపళ్లెరములలో దీసికొని, మంగళగీతములను గానముచేయుచు ఉన్నవారున్నట్లే బయలు

దేఱిరి. ఆవేగ వశమున పిల్లలను, వృద్ధులనుగూడ తమవెంట తీసికొనిపోవుట మఱచిపోయిరి. "సోదరా! నీవు కృపాళువైన శ్రీరఘునాథుని చూచితివా?'' అని ఒకరినొకరు అడుగుచుండిరి. ప్రభువుయొక్క ఆగమన వార్తను విని, అయోధ్యానగరము సకలసౌందర్యనిధియయ్యెను. సరయూనదీ జలములు నిర్మలములాయెను. శీతలమందసుగంధపవనములు వీవసాగెను. (చౌ॥ 1-5)

దో- హరషిత గుర పరిజన అనుజ, భూసుర బృంద సమేత ।
చలే భరత మన ప్రేమ అతి, సన్ముఖ కృపానికేత ॥ 3(క) ॥
బహుతక చఢీఀ అటారిన్హ, నిరఖహిఀ గగన బిమాన ।
దేఖి మధుర సుర హరషిత, కరహిఀ సుమంగల గాన ॥ 3(ఖ) ॥
రాకా ససి రఘుపతి పుర, సింధు దేఖి హరషాన ।
బఢ్యో కొలాహల కరత జను, నారి తరంగ సమాన ॥ 3(గ) ॥

గురువైన వసిష్ఠుడు, ఆత్మీయులైన కుటుంబసభ్యులు, తమ్ముడైన శత్రుఘ్నుడు, బ్రాహ్మణ సమూహములు వెంటరాగా భరతుడు మిక్కిలి ప్రసన్నహృదయుడై కృపాధాముడైన శ్రీరామునకు స్వాగతమిచ్చుటకు భక్తిపరిపూర్ణుడై బయలుదేఱెను. స్త్రీలు మేడలమీద, మిద్దెలపైన చేరి, విమానమునకై ఆకసము వైపు నిరీక్షించుచుండిరి. ఇంతలో ఆ విమానము రానేవచ్చెను. దానిని చూడగానే వారు ఆనందపరవశులై మధురస్వరములతో మంగళగీతములను పాడిరి. పూర్ణచంద్రదర్శనమున సముద్రమువలె శ్రీరఘుపతిని గాంచిన అయోధ్యానగరము కోలాహలముతో ఉప్పొంగిపోయెను. ఇటునటు పరుగిడుచున్న స్త్రీలు ఆ సముద్రపుటలలవలె విలసిల్లిరి. (దో॥ 3. క,ఖ,గ)

చౌ- ఇహాఀ భానుకుల కమల దివాకర । కపిన్హ దెఖావత నగర మనోహర ॥
సును కపీస అంగద లంకేసా । పావన పురీ రుచిర యహ దేసా ॥ 1 ॥
జద్యపి సబ బైకుంఠ బఖానా । బేద పురాన బిదిత జగు జానా ॥
అవధపురీ సమ ప్రియ నహిఀ సోఊ । యహ ప్రసంగ జానఇ కోఉ కోఊ ॥ 2 ॥
జన్మభూమి మమ పురీ సుహావని । ఉత్తర దిసి బహ సరజూ పావని ॥
జా మజ్జన తే బినహిఀ ప్రయాసా । మమ సమీప నర పావహిఀ బాసా ॥ 3 ॥
అతి ప్రియ మోహి ఇహాఀ కే బాసీ । మమ ధామదా పురీ సుఖ రాసీ ॥
హరషే సబ కపి సుని ప్రభు బానీ । ధన్య అవధ జో రామ బఖానీ ॥ 4 ॥

విమానములో ఆసీనుడైయున్న సూర్యవంశభూషణుడైన శ్రీరాముడు వానరులకు మనోహరమైన అయోధ్యానగరమును చూపించుచుండెను. "ఓ సుగ్రీవా! అంగదా! లంకాపతి విభీషణా! వినుడు. ఈ అయోధ్యానగరము అతిపవిత్రమైనది. ఈ దేశము అతిసౌభాగ్యవంతమైనది. అందఱును వైకుంఠమును పొగడెదరు. అది వేదపురాణప్రసిద్ధము, జగద్విదితము. కాని నాకుమాత్రము వైకుంఠముకంటెను అయోధ్యానగరమే మిగులప్రీతిపాత్రము. ఈ రహస్యమును కొద్దిమంది మాత్రమే యెఱుంగుదురు. ఈ సుందరనగరము నా జన్మభూమి. దీనికి ఉత్తరమున

పవిత్ర సరయూనది ప్రవహించును. దీనియందు స్నానములనాచరించువారు అనాయాసముగా నన్ను సమీపింతురు. (సామీప్యముక్తిని పొందెదరు.) అయోధ్యావాసులు నాకు అత్యంతప్రియులు. ఈ పురము సర్వసుఖములకును కాణాచి. ఇది నా పరమపదమును ప్రాప్తింపజేయును.'' ప్రభు వచనములను విని, వానరులు ప్రసన్నచిత్తులైరి. శ్రీరామచంద్రప్రభువుయొక్క ప్రశంసలకు నోచుకొనిన ఈ అయోధ్యానగరము మిక్కిలి ధన్యమైనది'' అనిరి.(చౌ॥ 1-4)

దో- ఆవత దేఖి లోగ సబ, కృపాసింధు భగవాన।
నగర నికట ప్రభు ప్రేరెఉ, ఉతరెఉ భూమి బిమాన ॥ 4(క) ॥
ఉతరి కహెఉ ప్రభు పుష్పకహి, తుమ్హ కుబేర పహిఁ జాహు ।
ప్రేరిత రామ చలెఉ సో, హరషు బిరహు అతి తాహు ॥ 4(ఖ) ॥

ప్రజలందఱును తనను దర్శించుటకై పరుగెత్తుచు వచ్చుచుండుటను జూచి, కృపాసింధువైన శ్రీరామచంద్రప్రభువు నగరసమీపమున క్రిందికి దిగవలసినదిగా విమానమునాదేశించెను. అప్పుడది భూమిపైన దిగెను. అందఱును విమానమునుండి దిగినపిదప "నీవు కుబేరుని కడకు వెళ్లుము'' అని పుష్పకమును ఆదేశించెను. శ్రీరాముని ఆజ్ఞమేరకు అది అలకాపురి దిశగా బయలు దేఱెను. తనయజమానికడకువెళ్లుచున్నాననుసంతోషము, శ్రీరాముని వీడి వెళ్లుచున్నందులకు విరహవేదన కలుగగా అది తిన్నగా ముందునకు సాగెను. (దో॥ 4. క,ఖ)

చౌ- ఆఏ భరత సంగ సబ లోగా । కృస తన శ్రీరఘుబీర బియోగా ॥
బామదేవ బసిష్ఠ మునినాయక। దేఖే ప్రభు మహి ధరి ధను సాయక ॥ 1 ॥
ధాఇ ధరే గుర చరన సరోరుహ। అనుజ సహిత అతి పులక తనోరుహ ॥
భేఁటి కుసల బూఝీ మునిరాయా। హమరేఁ కుసల తుమ్హారిహిఁ దాయా ॥ 2 ॥
సకల ద్విజన్హ మిలి నాయఉ మాథా । ధర్మ ధురంధర రఘుకులనాథా ॥
గహే భరత పుని ప్రభు పద పంకజ । నమత జిన్హహి సుర ముని సంకర అజ ॥ 3 ॥
పరే భూమి నహిఁ ఉఠత ఉఠాఏ । బర కరి కృపాసింధు ఉర లాఏ ॥
స్యామల గాత రోమ భఏ ఠాఢే । నవ రాజీవ నయన జల బాఢే ॥ 4 ॥

ప్రజలందఱును భరతుని అనుసరించి వచ్చిరి. శ్రీ రఘువీరునియెడబాటుచే వారిదేహములు కృశించియుండెను. వామదేవుడు, వసిష్ఠుడు మొదలగు మునీశ్వరులను జూచి, ప్రభువు ధనుర్బాణములను నేలపై నుంచి, సోదరుడైన లక్ష్మణునితోగూడి పరుగిడుచు వెళ్ళి, గురువుగారి పాదపద్మములకు ప్రణమిల్లెను. వారిదేహములు అణువణువునను రోమాంచితములయ్యెను. ముని శ్రేష్ఠుడైన వసిష్ఠుడు వారిని ఆలింగనము చేసికొని, కుశలమడిగెను. "మీ కృపవలన మేము క్షేమమే'' అని ప్రభువు పలికెను. ధర్మధురంధరుడైన రఘుకులస్వామి బ్రాహ్మణులనందఱిని కలిసి, వారికెల్లరకును ప్రణమిల్లెను. దేవతలు మునులు బ్రహ్మరుద్రాదులు సేవించు ప్రభుపాదములకు భరతుడు ప్రణమిల్లెను. పాదములపై వ్రాలియున్న భరతుడు ఎంత లేపినను లేవలేదు. అపుడు కృపానిధియైన శ్రీరాముడు బలవంతముగా అతనిని లేవనెత్తి తన హృదయమునకు హత్తుకొనెను. అతనిశ్యామలశరీరము పులకితమయ్యెను. నవనీరజసమమైన నేత్రములయందు ఆనందాశ్రువులు నిండెను. (చౌ॥ 1-4)

ఛం-రాజీవ లోచన స్రవత జల తన లలిత పులకావలి బనీ ।
అతి ప్రేమ హృదయఁ లగాఇ అనుజహి మిలే ప్రభు త్రిభుఅన ధనీ ॥
ప్రభు మిలత అనుజహి సోహ మో పహిఁ జాతి నహిఁ ఉపమా కహీ ।
జను ప్రేమ అరు సింగార తను ధరి మిలే బర సుషమా లహీ ॥ 1 ॥
బూఝత కృపానిధి కుసల భరతహి బచన బేగి న ఆవఈ ।
సును సివా సో సుఖ బచన మన తే భిన్న జాన జొ పావఈ ॥
అబ కుసల కౌసలనాథ ఆరత జాని జన దరసన దియో ।
బూడత బిరహ బారీస కృపానిధాన మొహి కర గహి లియో॥ 2 ॥

కమలములవంటి కన్నులనుండి ప్రేమాశ్రువులు ప్రవహింపసాగెను. శరీరము పులకించెను. ముల్లోకములకును స్వామియైన శ్రీరామచంద్రప్రభువు తమ్ముడగు భరతుని అత్యంత ప్రేమతో హృదయమునకు హత్తుకొనెను. సోదరునితో కలియుసమయమున ఆ ప్రభుశోభను వర్ణించుట నాతరము గాదు. ప్రేమవాత్సల్యములు ఆకృతిదాల్చినట్లుండెను. దయానిధియైన స్వామి భరతుని కుశల ప్రశ్నలడిగెను. కాని ఆనంద పారవశ్యముచే భరతుని నోట మాటరాలేదు. (శివుడు పల్కుచున్నాడు) పార్వతీ! వినుము. భరతుని సుఖము మనోవాక్కులకు అతీతము. అది అనుభవైక వేద్యము. భరతుడు పలికెను. “కోసలాధీశా! నన్ను ఆర్తునిగా గుర్తించి, దర్శన మొసంగినారు. కావున నేను ఇప్పుడుకుశలినే. విరహసముద్రములో మునిగిపోవుచున్న నన్ను కృపాళువులై చేయూత నిచ్చి కాపాడితిరి. (ఛం॥ 1-2)

దో- పుని ప్రభు హరషి సత్రుహన, భేఁటే హృదయఁ లగాఇ ।
లఛిమన భరత మిలే తబ, పరమ ప్రేమ దొఉ భాఇ ॥ 5 ॥

పిమ్మట శ్రీరామచంద్ర ప్రభువు ప్రసన్నతతో శత్రుఘ్నుని అక్కున జేర్చుకొనెను. లక్ష్మణుడును, భరతుడును అత్యంత ప్రేమతో పరస్పరము ఆలింగనమొనర్చుకొనిరి. (దో॥ 5)

చౌ- భరతానుజ లఛిమన పుని భేఁటే । దుసహ బిరహ సంభవ దుఖ మేటే ॥
సీతా చరన భరత సిరు నావా । అనుజ సమేత పరమ సుఖ పావా ॥ 1 ॥
ప్రభు బిలోకి హరషే పురబాసీ । జనిత బియోగ బిపతి సబ నాసీ ॥
ప్రేమాతుర సబ లోగ నిహారీ । కౌతుక కీన్హ కృపాల ఖరారీ ॥ 2 ॥
అమిత రూప ప్రగటే తెహి కాలా । జథా జోగ మిలె సబహి కృపాలా ॥
కృపాదృష్టి రఘుబీర బిలోకీ । కిఏ సకల నర నారి బిసోకీ ॥ 3 ॥
ఛన మహిఁ సబహి మిలే భగవానా । ఉమా మరమ యహ కాహుఁ న జానా ॥
ఏహి బిధి సబహి సుఖీ కరి రామా । ఆగేఁ చలే సీల గున ధామా ॥ 4 ॥
కౌసల్యాది మాతు సబ ధాఈ । నిరఖి బచ్ఛ జను ధేను లవాఈ ॥ 5 ॥

పిదప లక్ష్మణుడు శత్రుఘ్నుని కౌగిలించుకొని వియోగజనితమైన దుస్సహదుఃఖమును దూరమొనర్చెను. అనంతరము భరతశత్రుఘ్నులు సీతాదేవిచరణములకు ప్రణమిల్లి, పరమానంద భరితులైరి. శ్రీరామచంద్ర ప్రభువును గాంచి, అయోధ్యావాసులు ఆనందజలధిలో ఓలలాడిరి. వారివిరహజనితదుఃఖము మటుమాయమయ్యెను. ప్రేమ విహ్వలురైన వారిని జూచి దయాళువైన శ్రీరాముడు ఒక లీలనుప్రదర్శించెను. ఒకే సమయమున ప్రభువు అనేక రూపములలో ప్రకటితుడై ప్రతివ్యక్తికిని ఒకేసమయమున వారివారి యోగ్యతలకు అనుగుణముగ దర్శనమిచ్చెను. శ్రీరఘువీరుని దయాదృష్టిచే స్త్రీపురుషులందఱును శోకరహితులైరి. ఒక్క క్షణముననే భగవంతుడు అందఱిని ఆనందింప చేసెను. ఉమా! ప్రతి యొక్కరును 'ప్రభువు మొట్ట మొదట తననే కలిసికొన్నాడు' అని భావించిరి. ఎవ్వరును ఈ లీలా రహస్యమును ఎఱుగరు. శీల గుణనిధానమైన శ్రీరామచంద్రుడు ఈ విధముగా సుఖసంతోషములను పంచియిచ్చి, ముందుకు నడిచెను. ఇంతలో కౌసల్యాది రాజమాతలు ప్రభువును జూచి, తమ వత్సములకై పరుగెత్తు గోవులవలె త్వరపడుచు వచ్చిరి. (చౌ॥ 1-5)

ఛం-జను ధేను బాలక బచ్ఛ తజి గృహఁ చరన బన పరబస గఈఁ ।
దిన అంత పుర రుఖ స్రవత థన హుంకార కరి ధావత భఈఁ ॥
అతి ప్రేమ ప్రభు సబ మాతు భేటీఁ బచన మృదు బహుబిధి కహే ।
గఇ బిషమ బిపతి బియోగ భవ తిన్హ హరష సుఖ అగనిత లహే ॥

నూతనముగా ప్రసవించినగోవులు దూడలను ఇంటికడనే వదలి, మనస్సులు వాటిపైననే ఉన్నను, వనమున గడ్డిమేసి, సాయంసమయమున దూడలను చేరుటకు తహతహ పడుచుండును. అప్పుడు వాటి పొదుగులయందు పాలుగారుచుండగా 'అంబా' అని అఱచుచు ఆఆవులు పరుగులుదీయుచు వచ్చునట్లు రాజమాతలు వారికడకు వచ్చిరి. ప్రభువు అత్యంత ప్రేమానురాగములతో తల్లులనందఱిని కలిసి, అనేకవిధముల మృదుమధుర వచనములను పలికెను. వియోగముచే ఉత్పన్నమైన భయానకవిపత్తు దూరమై, వారికి అపార సుఖసంతోషములు ప్రాప్తించెను. (ఛం)

దో- భేటెఉ తనయ సుమిత్రాఁ, రామ చరన రతి జాని ।
రామహి మిలత కైకఈ, హృదయఁ బహుత సకుచాని ॥ 6(క) ॥
లఛిమన సబ మాతన్హ మిలి, హరషే ఆసిష పాఇ ।
కైకఇ కహఁ పుని పుని మిలే, మన కర ఛోభు న జాఇ ॥ 6(ఖ) ॥

శ్రీరామునిచరణములకే అంకితమైన లక్ష్మణుని సుమిత్రాదేవి అక్కున జేర్చుకొనెను. కైకేయి మనస్సుమాత్రము శ్రీరాముని కలియునపుడు మిక్కిలి సంకోచమునకు లోనయ్యెను. లక్ష్మణుడు తల్లులందఱికిని ప్రణమిల్లి, వారి ఆశీస్సులను పొంది, ఆనందించెను. అతడు కైకేయితో మాటిమాటికి కలిసినను ఆమెమానసికక్షోభ(పరితాపము) మాత్రము తొలగలేదు. (దో॥ 6. క.ఖ)

చౌ- సాసున్హ సబని మిలీ బైదేహీ । చరనన్హి లాగి హరషు అతి తేహీ ॥
దేహిఁ అసీస బూఝి కుసలాతా । హోఇ అచల తుమ్హార అహివాతా ॥ 1 ॥

సబ రఘుపతి ముఖ కమల బిలోకహిం । మంగల జాని నయన జల రోకహిం ॥
కనక థార ఆరతీ ఉతారహిం । బార బార ప్రభు గాత నిహారహిం ॥ 2 ॥
నానా భాంతి నిఛావరి కరహీం । పరమానంద హరష ఉర భరహీం ॥
కౌసల్యా పుని పుని రఘుబీరహి । చితవతి కృపాసింధు రనధీరహి ॥ 3 ॥
హృదయం బిచారతి బారహిం బారా । కవన భాంతి లంకాపతి మారా ॥
అతి సుకుమార జుగల మెరె బారే । నిసిచర సుభట మహాబల భారే ॥ 4 ॥

జానకీదేవి తనఅత్తలనందఱిని కలిసి, అమితానందముతో వారిపాదములకు అభివాదము చేసెను. వారు ఆమెకుశలములనడిగి "నిత్య సుమంగళీ భవ" అని ఆశీర్వదించిరి. తల్లులందఱును శ్రీరఘునాథుని ముఖకమలమును జూచుచుండిరి. అది శుభసమయమని తెలిసికొని, అశ్రువులను ఆపుకొనుచుండిరి. బంగారు పళ్లెములలో హారతులెత్తిరి. మాటిమాటికిని ప్రభుదివ్య మంగళవిగ్రహమును తనివితీర దర్శించుచుండిరి. వారు ప్రభువునకు అనేకవిధముల కాన్కలను సమర్పించిరి. హృదయములు పరమానందభరితములయ్యెను. కౌసల్యాదేవి దయాసాగరుడు, రణధీరుడు ఐన రఘువీరుని పదేపదే కన్నులార చూచుచుండెను. నాకుమారులిద్దఱును అత్యంత సుకుమారులు. ఆ రాక్షసులు మిక్కిలి పరాక్రమశాలురు, యోధులు. వారిని, ఆ దుష్ట రావణుని వీరు ఎట్లు వధించియుండ వచ్చును?" అని ఆమె ఆలోచించుచుండెను. (చౌ॥ 1-4)

దో- లఛిమన అరు సీతా సహిత, ప్రభుహి బిలోకతి మాతు ।
పరమానంద మగన మన, పుని పుని పులకిత గాతు ॥ 7 ॥

సీతాలక్ష్మణసహితుడైన శ్రీరామచంద్రుని గాంచుచు, కౌసల్యాదేవి ఆనందడోలికలలో ఊగి పోయెను. ఆమెతనువు మాటిమాటికిని పులకాంకితమయ్యెను. (దో॥ 7)

చౌ- లంకాపతి కపీస నల నీలా । జామవంత అంగద సుభసీలా ॥
హనుమదాది సబ బానర బీరా । ధరే మనోహర మనుజ సరీరా ॥ 1 ॥
భరత సనేహ సీల బ్రత నేమా । సాదర సబ బరనహిం అతి ప్రేమా ॥
దేఖి నగరబాసిన్హ కై రీతీ । సకల సరాహహిం ప్రభు పద ప్రీతీ ॥ 2 ॥
పుని రఘుపతి సబ సఖా బొలాఏ । ముని పద లాగహు సకల సిఖాఏ ॥
గుర బసిష్ట కులపూజ్య హమారే । ఇన్హ కీ కృపాం దనుజ రన మారే ॥ 3 ॥
ఏ సబ సఖా సునహు ముని మేరే । భఏ సమర సాగర కహం బేరే ॥
మమ హిత లాగి జన్మ ఇన్హ హారే । భరతహు తే మొహి అధిక పిఆరే ॥ 4 ॥
సుని ప్రభు బచన మగన సబ భఏ । నిమిష నిమిష ఉపజత సుఖ నఏ ॥ 5 ॥

లంకాపతి విభీషణుడు, వానరరాజు సుగ్రీవుడు, నలుడు, నీలుడు, జాంబవంతుడు, అంగదుడు, హనుమంతుడు, మొదలగు ప్రముఖవానరోత్తములందఱును సుందర మానవాకృతులను ధరించిరి. వారందఱును

భరతునిస్నేహసౌశీల్యస్వభావములను, అతని వ్రతనియమదీక్షాపటిమలను మిక్కిలి ప్రేమాదరములతో కొనియాడిరి. నగరవాసులప్రేమ వినయశీలములు చూచి, ప్రభువునెడ వారికిగల భక్తి విశ్వాసములను మెచ్చుకొనిరి. పిదప శ్రీ రఘునాథుడు తన మిత్రులందఱిని పిలిచి, "వసిష్ఠ మునీశ్వరుని చరణములకు నమస్కరింపుడని సూచించుచు, వీరు మనకులగురువులు, పూజ్యులు, వీరికృపచేతనే యుద్ధములో రాక్షసులు హతులైరి."- అని పలికెను. "మునీశ్వరా! వీరందఱును నా మిత్రులు. సంగ్రామసాగరమునుండి గట్టెక్కుటకు వీరు నాకు ఓడలవలె తోడ్పడిరి. నాహితముకొఱకు వారు తమ ప్రాణములను సైతము పణముగా పెట్టిరి. వీరు నాకు భరతునికంటెను ఎక్కువగా ప్రీతి పాత్రులు" అని పలికెను. ప్రభువచనములను విని, వారందఱును భక్తిపరవశులైరి. ఈ విధముగా వారు అనుక్షణము నూతనసుఖములను అనుభవించిరి. (చౌ॥ 1-5)

దో- కౌసల్యా కే చరనన్హి, పుని తిన్హ నాయఉ మాథ।
ఆసిష దీన్హే హరషి తుమ్హ, ప్రియ మమ జిమి రఘునాథ ॥ 8(క) ॥
సుమన బృష్టి నభ సంకుల, భవన చలే సుఖకంద।
చఢీ అటారిన్హ దేఖహిం, నగర నారి నర బృంద ॥ 8(ఖ) ॥

పిమ్మట ఆ వానరులు కౌసల్యాదేవి చరణములకు ప్రణమిల్లిరి. ఆమె ప్రసన్నురాలై, ఆశీర్వదించి, 'మీరందరును నాకు రఘునాథునితో సమానముగా ప్రియమైనవారు" అని పలికెను. ఆనంద కందుడగు శ్రీరఘునాథుడు తనభవనమునకు పోవునపుడు ఆకాశము పుష్పవృష్టిచే నిండి పోయెను. నగరవాసులు మేడలపై నుండి, మిద్దెల మీద నుండి ప్రభువును దర్శించుచుండిరి. (దో॥ 8. క,ఖ)

చౌ- కంచన కలస బిచిత్ర సంవారే। సబహిం ధరే సజి నిజ నిజ ద్వారే ॥
బందనవార పతాకా కేతూ। సబన్హి బనాఏ మంగల హేతూ ॥ 1 ॥
బీథీం సకల సుగంధ సించాఈం। గజమని రచి బహు చౌక పురాఈం ॥
నానా భాంతి సుమంగల సాజే। హరషి నగర నిసాన బహు బాజే ॥ 2 ॥
జహం తహం నారి నిఛావరి కరహీం। దేహిం అసీస హరష ఉర భరహీం ॥
కంచన థార ఆరతీం నానా। జుబతీం సజేం కరహిం సుభ గానా ॥ 3 ॥
కరహిం ఆరతీ ఆరతిహర కేం। రఘుకుల కమల బిపిన దినకర కేం ॥
పుర సోభా సంపతి కల్యానా। నిగమ సేష సారదా బఖానా ॥ 4 ॥
తేఉ యహ చరిత దేఖి ఠగి రహహీం। ఉమా తాసు గున నర కిమి కహహీం ॥ 5 ॥

వారు స్వర్ణకలశములను చిత్రవిచిత్రములుగా అలంకరించి, తమతమ గుమ్మములయందుంచిరి. మంగళతోరణములతో ధ్వజపతాకములతో గృహములను అలంకరించిరి. వీధులలో సుగంధ ద్రవ్యములతో కలాపి చల్లిరి. ప్రాంగణములు గజముత్యములతో అలంకరింపబడెను. అనేకవిధములైన శుభప్రదములగు అలంకారములు చేయబడెను. హర్షముతో నగరమున ఢంకాలు మ్రోగింపబడెను. ప్రభువు నడచుమార్గమున ప్రతిప్రదేశమునందును

స్త్రీలు కాన్కలను సమర్పించిరి. ఆనందహృదయలై ఆశీర్వాదములను పలికిరి. సౌభాగ్యవతులైన యువతులు బంగారుపళ్లెములతో అనేకవిధములగుహారతులను ఇచ్చుచు, మంగళగీతములు పాడిరి. దుఃఖములను హరించువాడును, సూర్యవంశమనెడి కమలవనమును వికసింపజేసెడి సూర్యుడును ఐన శ్రీరామునకు హారతులెత్తిరి. ఆ నగర సౌందర్యములను, వైభవములను, సౌభాగ్యములను, వేదములును, శేషుడును, సరస్వతీ దేవియు మాత్రమే వర్ణింపగలరు. కాని వారు గూడ ఈ దృశ్యములను గాంచి చకితులైరి. ఓ ఉమా! మనుష్యులు వాటిని ఎట్లు వర్ణింపగలరు? (చౌ॥ 1-5)

దో- నారి కుముదినీఁ అవధ సర, రఘుపతి బిరహ దినేస ।
అస్త భఏఁ బిగసత భఈఁ, నిరఖి రామ రాకేస ॥ 9(క) ॥
హోహిఁ సగున సుభ బిబిధి బిధి, బాజహిఁ గగన నిసాన ।
పుర నర నారి సనాథ కరి, భవన చలే భగవాన ॥ 9(ఖ) ॥

అయోధ్యయను సరోవరమున వనితలనెడి కలువలు శ్రీరామవిరహమనెడి సూర్యతాపముచే వసివాడినవి. ఇప్పుడు ఆ విరహతాపమును దూరముచేయు శ్రీ రఘునాథుడనెడి పూర్ణచంద్రుని కిరణస్పర్శచే ఆ కలువలు వికసించెను. అనేకములైన శుభశకునములయ్యెను. ఆకాశమున నగారాలధ్వనులు నిండెను. నగరమునందలి స్త్రీ పురుషులందఱిని ధన్యులనుగా జేసి, శ్రీరామచంద్రుడు తనభవనమునకేగెను. (దో॥ 9. క,ఖ)

చౌ- ప్రభు జానీ కైకఈ లజానీ । ప్రథమ తాసు గృహ గఏ భవానీ ॥
తాహి ప్రబోధి బహుత సుఖ దీన్హా। పుని నిజ భవన గవన హరి కీన్హా॥ 1 ॥
కృపాసింధు జబ మందిర గఏ । పుర నర నారి సుఖీ సబ భఏ ॥
గుర బసిష్ట ద్విజ లిఏ బులాఈ। ఆజు సుఘరీ సుదిన సముదాఈ ॥ 2 ॥
సబ ద్విజ దేహు హరషి అనుసాసన। రామచంద్ర బైఠహిఁ సింఘాసన ॥
ముని బసిష్ట కే బచన సుహాఏ । సునత సకల బిప్రన్హ అతి భాఏ ॥ 3 ॥
కహహిఁ బచన మృదు బిప్ర అనేకా । జగ అభిరామ రామ అభిషేకా ॥
అబ మునిబర బిలంబ నహిఁ కీజై । మహారాజ కహఁ తిలక కరీజై ॥ 4 ॥

(శివుడు పలుకుచున్నాడు) ఓ భవానీ! కైకేయి మిక్కిలి లజ్జితురాలైనదనువిషయమును ప్రభు వెఱుంగును. కావున ప్రభువు మొదట ఆమెభవనమునకు వెళ్లెను. ఆమెను అనేకవిధముల ఓదార్చి, పూర్తిగా తృప్తిపఱచెను. పిమ్మట ఆ కృపానిధి తనభవనమునకు వెళ్లెను. శ్రీరాముడు తన భవనమున ప్రవేశింపగనే అయోధ్యయందలి స్త్రీ పురుషులు సంతుష్టులైరి. గురువైన వసిష్ఠుడు బ్రాహ్మణులను పిలిచి, "ఈనాడు ఈవేళ శకునములన్నియును శుభావహములైయున్నవి. శ్రీరామచంద్రుడు సింహాసనమును అధిష్ఠించుటకు మీరందఱును అనుజ్ఞనొసంగుడు" అని వారిని ప్రార్థించెను. వసిష్ఠమహర్షి పలికినమధురవచనములను విని, బ్రాహ్మణులందఱును పరమానందమును పొందిరి. వారు మృదుమధురముగా ఇట్లు పలికిరి. "శ్రీరామచంద్రుని రాజ్యాభిషేకము విశ్వమునకే ఆనందదాయకము. మునీశ్వరా! ఇంక ఏ మాత్రమూ ఆలసింపక శ్రీరాముని పట్టాభిషిక్తునిగా జేయుడు" అని యనిరి. (చౌ॥ 1-4)

దో- తబ ముని కహెఉ సుమంత్ర సన, సునత చలెఉ హరషాఇ ।
రథ అనేక బహు బాజి గజ, తురత సఁవారే జాఇ ॥ 10(క) ॥
జహఁ తహఁ ధావన పఠఇ పుని, మంగల ద్రబ్య మగాఇ ।
హరష సమేత బసిష్ట పద, పుని సిరు నాయఉ ఆఇ ॥ 10(ఖ) ॥

అంతట వసిష్ఠమహాముని సుమంత్రునితో పట్టాభిషేకమునకు తగినఏర్పాట్లు చేయుమని పలికెను. అతడు హర్షముతో వెళ్లెను. అనేకరథగజతురగములు అలంకరింపబడెను. పిమ్మట సుమంత్రుడు నలుదిశలకును దూతలను పంపి, మంగళద్రవ్యములను తెప్పించెను. పిమ్మట ఆనందముతో అతడు వసిష్ఠునికడకేగి, ఆయనచరణములకు ప్రణమిల్లెను. (దో॥ 10. క,ఖ)

నవాహ్నికపారాయణము-ఎనిమిదవ విరామము

శ్రీరామ పట్టాభిషేకము

చౌ- అవధపురీ అతి రుచిర బనాఈ । దేవన్హ సుమన బృష్టి ఝరి లాఈ ॥
రామ కహా సేవకన్హ బులాఈ । ప్రథమ సఖన్హ అన్హవావహు జాఈ ॥ 1 ॥
సునత బచన జహఁ తహఁ జన ధాఏ । సుగ్రీవాది తురత అన్హవాఏ ॥
పుని కరునానిధి భరతు హఁకారే । నిజ కర రామ జటా నిరుఆరే ॥ 2 ॥
అన్హవాఏ ప్రభు తీనిఉ భాఈ । భగత బఛల కృపాల రఘురాఈ ॥
భరత భాగ్య ప్రభు కోమలతాఈ । సేష కోటి సత సకహిఁ న గాఈ ॥ 3 ॥
పుని నిజ జటా రామ బిబరాఏ । గుర అనుసాసన మాగి నహాఏ ॥
కరి మజ్జన ప్రభు భూషన సాజే । అంగ అనంగ దేఖి సత లాజే ॥ 4 ॥

అయోధ్యా నగరము మిక్కిలి అందముగా అలంకరింపబడెను. దేవతలు నిరంతరము పుష్పవృష్టి కురిపించుచుండిరి. శ్రీరామచంద్రుడు సేవకులను పిలిచి, "మొదట నా మిత్రులకు స్నానములను చేయింపుడు" అని పలికెను. ప్రభువచనములను వినగానే ఎక్కడివారక్కడ పరుగెత్తుకొని పోయి, సుగ్రీవాదులకు స్నానములు చేయించిరి. పిదప కరుణాళువు శ్రీరాముడు భరతుని పిలిచి, తన మృదువైన కరకమలములతో స్వయముగా అతని జటాజూటమును విప్పి దువ్వెను. ఆ సమయమున రామునిహృదయమున భరతునియెడ గూడుకట్టికొనియున్న అపారప్రేమ ఉప్పొంగుచుండెను. పిమ్మట భక్తవత్సలుడైన రఘునాథుడు తనముగ్గురుసోదరులకును స్నానములను జేయించెను. భరతునిభాగ్యమును ప్రభుకారుణ్యమును ఎంతమంది శేషులైనను వర్ణింపజాలరు. పిమ్మట శ్రీరాముడు తనజటాజూటమును విప్పుకొని, గురునాజ్ఞప్రకారము స్నానమునాచరించెను. స్నానానంతరము భూషణములను ధరించెను. ప్రభువుయొక్క ప్రత్యంగము కోటిమన్మథసౌందర్యములనుగూడ త్రోసిరాజని శోభించెను. (చౌ॥ 1-4)

దో- సాసున్హ సాదర జానకిహి, మజ్జన తురత కరాఇ ।
దిబ్య బసన బర భూషన, అఁగ అఁగ సజే బనాఇ ॥ 11(క) ॥

రామ బామ దిసి సోభతి, రమా రూప గున ఖాని।
దేఖి మాతు సబ హరషీఁ, జన్మ సుఫల నిజ జాని ॥ 11(ఖ) ॥
సును ఖగేస తెహి అవసర, బ్రహ్మా సివ ముని బృంద।
చఢి బిమాన ఆఏ సబ, సుర దేఖన సుఖకంద ॥ 11(గ) ॥

ఇక్కడ సీతాదేవిని అత్తగార్లు వెంటనే సాదరముగా స్నానముచేయించి, దివ్య వస్త్రములను ధరింపజేసి, ప్రత్యంగమును ఆభరణములచే అలంకరింపజేసిరి. శ్రీరామునివామభాగమున సుగుణాలరాశియైన సీతాదేవి శోభిల్లెను. వారిని జూచి తల్లులు తమజన్మలు ధన్యములైనవని తలంచుచు సంతసించిరి. కాకభుశుండి పలుకుచున్నాడు. ఓ పక్షిరాజా! గరుడుడా! వినుము. అదే సమయమున బ్రహ్మదేవుడు, శివుడు, మునిబృందములు, విమానములపైవచ్చినదేవతలు, ఆనందకందుడగు భగవంతుని దర్శనమునకై విచ్చేసిరి. (దో॥ 11.క,ఖ,గ)

చౌ- ప్రభు బిలోకి ముని మన అనురాగా। తురత దిబ్య సింఘాసన మాగా ॥
రబి సమ తేజ సొ బరని న జాఈ। బైఠే రామ ద్విజన్హ సిరు నాఈ ॥ 1 ॥
జనకసుతా సమేత రఘురాఈ। పేఖి ప్రహరషే ముని సముదాఈ ॥
బేద మంత్ర తబ ద్విజన్హ ఉచారే। నభ సుర ముని జయ జయతి పుకారే ॥ 2 ॥
ప్రథమ తిలక బసిష్ట ముని కీన్హా। పుని సబ బిప్రన్హ ఆయసు దీన్హా ॥
సుత బిలోకి హరషీఁ మహతారీ। బార బార ఆరతీ ఉతారీ ॥ 3 ॥
బిప్రన్హ దాన బిబిధి బిధి దీన్హే। జాచక సకల అజాచక కీన్హే ॥
సింఘాసన పర త్రిభుఅన సాఈఁ। దేఖి సురన్హ దుందుభీఁ బజాఈఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రుని గాంచి, వసిష్ఠమహర్షి ప్రేమపరవశుడాయెను. వెంటనే ఆయన ఒక దివ్య సింహాసనమును దెప్పించెను. అది సూర్యతేజస్సును మించి ప్రకాశించుచుండెను. దాని సౌందర్యము వర్ణనాతీతము. శ్రీరామచంద్రప్రభువు బ్రాహ్మణులకు నమస్కరించి, ఆ సింహాసనముపై ఆసీనుడయ్యెను. జనకసుతయైన సీతతోగూడిన శ్రీరామచంద్రుని జూచి, మునులు అత్యంత హర్షోల్లాసములతో విలసిల్లిరి. బ్రాహ్మణులు వేదమంత్రములను పఠించిరి. ఆకాశమునుండి దేవతలు, మునులు 'శ్రీరామునకు జయము, జయము' అను నినాదములను గావించిరి. మొట్టమొదట వసిష్ఠమహాముని శ్రీరామునకు తిలకము దిద్దెను. పిమ్మట బ్రాహ్మణులందఱిని 'తిలకమునుంచుడ'ని ఆదేశించెను. పుత్రునిపట్టాభిషేక మహోత్సవమును జూచి, తల్లులు అత్యంతానందమునొందిరి. వారు మాటిమాటికిని మంగళహారతులనెత్తిరి. బ్రాహ్మణులకు అనేకదానములనొసంగిరి. అర్థులకు తృప్తికరముగా దానములనిచ్చిరి. ముల్లోకములకును ప్రభువగు శ్రీరామచంద్రుడు సింహాసనముపై విరాజిల్లుచుండగా ఆవైభవమునుగాంచి, దేవతలు నగారాలను మ్రోగించిరి. (చౌ॥ 1-4)

ఛం-నభ దుందుభీఁ బాజహిఁ బిపుల గంధర్బ కిన్నర గావహీఁ।
నాచహిఁ అపఛరా బృంద పరమానంద సుర ముని పావహీఁ ॥

భరతాది అనుజ బిభీషనాంగద హనుమదాది సమేత తే ।
గహేం ఛత్ర చామర బ్యజన ధను అసి చర్మ సక్తి బిరాజతే ॥ 1 ॥
శ్రీ సహిత దినకర బంస భూషన కామ బహు ఛబి సోహఈ ।
నవ అంబుధర బర గాత అంబర పీత సుర మన మోహఈ ॥
ముకుటాంగదాది బిచిత్ర భూషన అంగ అంగన్హి ప్రతి సజే ।
అంభోజ నయన బిసాల ఉర భుజ ధన్య నర నిరఖంతి జే ॥ 2 ॥

ఆకాశమున దుందుభిధ్వానములు వీనులవిందుగా వినిపించెను. గంధర్వులు కిన్నరులు ప్రభువుయొక్క యశోవైభవములను కీర్తించుచుండిరి. దివ్యాంగనలు నాట్యములు చేయుచుండిరి. దేవతలు, మునులు పరమానందభరితులైరి భరతలక్ష్మణశత్రుఘ్నులును విభీషణుడు, అంగదుడు, హనుమంతుడు, సుగ్రీవుడును వరుసగా ఛత్రము, చామరములు, వ్యజనము, ధనుస్సు, ఖడ్గము, డాలు, శక్తినిగైకొని ప్రభువును సేవించుచుండిరి.(1) సూర్యవంశభూషణుడైన శ్రీరామచంద్రుడు సీతాదేవితోగూడి కోటిమన్మథులసౌందర్యములతో శోభిల్లుచుండెను. సజలమేఘమువలెనున్న ప్రభువుయొక్క సుందరనీలశరీరముపై శోభిల్లుపీతాంబరము దేవతలమనస్సులను గూడ ముగ్ధమొనర్చెను. మస్తకమున కిరీటము, బాహువులయందు భుజకీర్తులు మొదలగు అద్భుతాభరణములు సర్వాంగములయందును అలంకరింపబడియుండెను. ప్రభువుయొక్క కమలదళములవంటి విశాలనేత్రములను, విపులవక్షస్థలమును, పొడవైన బాహువులను దర్శించు మానవులజన్మములు ధన్యములు. (ఛం॥ 1,2)

దో- వహ సోభా సమాజ సుఖ, కహత న బనఇ ఖగేస ।
బరనహిం సారద సేష స్రుతి, సో రస జాన మహేస ॥ 12(క) ॥
భిన్న భిన్న అస్తుతి కరి, గఏ సుర నిజ నిజ ధామ ।
బందీ బేష బేద తబ, ఆఏ జహఁ శ్రీరామ ॥ 12(ఖ) ॥
ప్రభు సర్బగ్య కీన్హ అతి, ఆదర కృపానిధాన ।
లఖేఉ న కాహూఁ మరమ కఛు, లగే కరన గున గాన ॥ 12(గ) ॥

(కాకభుశుండి పలుకుచున్నాడు) ఓ పక్షి రాజా! గరుడుడా! ఆ దృశ్యశోభ, ఆ సమాజ ప్రత్యేకత, ఆ సందర్భ వైశిష్ట్యము వర్ణనాతీతములు. వాటిని నేను వర్ణింపజాలను. వేదములు, శేషుడు, సరస్వతీదేవి దీనిని నిరంతరము వర్ణించుచుందురు. ఆ దృశ్యానందము పరమేశ్వరునకే యెఱుక. దేవతలు అందఱును వివిధరీతుల స్తుతించి, తమతమ స్థానములకు వెళ్లిపోయిరి. అప్పుడు వేదపురుషులు వందిమాగధులవేషములలో వచ్చిరి. కృపానిధియు, సర్వజ్ఞుడును ఐన ప్రభువు వారిని సాదరముగా ఆహ్వానించెను. ఈ వచ్చినవారు వేదపురుషులు అను రహస్యమును ప్రభువు తప్ప ఎవ్వరును ఎఱుంగరు. వారు ప్రభుగుణములను గానము చేయసాగిరి. (దో॥ 12. క,ఖ,గ)

---

1) కనుగొంటిని శ్రీరాముని నేడు కనుగొంటిని
ఇనకులమందు ఇంపుగాను పుట్టిన ఇలలోన సీతానాయకుని నేడు ॥కను॥
భరతలక్ష్మణశత్రుఘ్నులును గొలువపవమానసుతుడు పాదముల బట్టధీరులైన
సుగ్రీవప్రముఖులు వినుతిసేయ త్యాగరాజనుతుని నేడు ॥కను॥ (త్యాగరాజ)

వేద పురుషులు శ్రీరాముని స్తుతించుట

ఛం-జయ సగున నిర్గున రూప రూప అనూప భూప సిరోమనే ।
దసకంధరాది ప్రచండ నిసిచర ప్రబల ఖల భుజ బల హనే ॥
అవతార నర సంసార భార బిభంజి దారున దుఖ దహే ।
జయ ప్రనతపాల దయాల ప్రభు సంజుక్త సక్తి నమామహే ॥ 1 ॥
తవ బిషమ మాయా బస సురాసుర నాగ నర అగ జగ హరే ।
భవ పంథ భ్రమత అమిత దివస నిసి కాల కర్మ గునని భరే ॥
జే నాథ కరి కరునా బిలోకే త్రిబిధి దుఖ తే నిర్బహే ।
భవ ఖేద ఛేదన దచ్ఛ హమ కహుఁ రచ్ఛ రామ నమామహే ॥ 2 ॥
జే గ్యాన మాన బిమత్త తవ భవ హరని భక్తి న ఆదరీ ।
తే పాఇ సుర దుర్లభ పదాదపి పరత హమ దేఖత హరీ ॥
బిస్వాస కరి సబ ఆస పరిహరి దాస తవ జే హోఇ రహే ।
జపి నామ తవ బిను శ్రమ తరహిఁ భవ నాథ సో సమరామహే ॥ 3 ॥
జే చరన సివ అజ పూజ్య రజ సుభ పరసి మునిపతినీ తరీ ।
నఖ నిర్గతా ముని బందితా త్రైలోక పావని సురసరీ ॥
ధ్వజ కులిస అంకుస కంజ జుత బన ఫిరత కంటక కిన లహే ।
పద కంజ ద్వంద ముకుంద రామ రమేస నిత్య భజామహే ॥ 4 ॥
అబ్యక్తమూలమనాది తరు త్వచ చారి నిగమాగమ భనే ।
షట కంధ సాఖా పంచ బీస అనేక పర్న సుమన ఘనే ॥
ఫల జుగల బిధి కటు మధుర బేలి అకేలి జెహి ఆశ్రిత రహే ।
పల్లవత ఫూలత నవల నిత సంసార బిటప నమామహే ॥ 5 ॥
జే బ్రహ్మ అజమద్వైతమనుభవగమ్య మనపర ధ్యావహీఁ ।
తే కహహుఁ జానహుఁ నాథ హమ తవ సగున జస నిత గావహీఁ ॥
కరునాయతన ప్రభు సదగునాకర దేవ యహ బర మాగహీఁ ॥
మన బచన కర్మ బికార తజి తవ చరన హమ అనురాగహీఁ ॥ 6 ॥

ఓ సగుణనిర్గుణరూపా! నిరుపమలావణ్యభూషితా! ఓ రాజశిరోమణీ! నీకు జయము. నీవు రావణాది ప్రచండప్రబలదుష్టరాక్షసులను నీ బాహుబలముచే వధించితివి. నీవు మానవావ తారమును దాల్చి, సంసారభారమును బాపి, దారుణ దుఃఖములను భస్మమొనర్చితివి. ఓ దయాళూ! ప్రణతపాలా! ప్రభూ! నీకు జయము. శక్తి(సీతాదేవి)తో గూడిన సర్వసమర్థుడవగు నీకు మేము నమస్కరించుచున్నాము. (1) శ్రీహరీ! నీ దుస్తరమైనమాయకు వశులై దేవతలు, రాక్షసులు, నాగులు, మనుష్యులు చరాచరజీవులందఱును కాలకర్మగుణములచే నిండిన జనన మరణరూపభవాటవిలో రాత్రింబవళ్లు పరిభ్రమించుచుందురు. స్వామీ! మీ కృపాదృష్టి ప్రసరించినవారు తాపత్రయములనుండి విముక్తులయ్యెదరు. జననమరణక్లేశములను ఛేదించుటలో దక్షుడవైన శ్రీరామా! మమ్ము రక్షింపుము. నీకు నమస్కరించెదము. (2)శ్రీహరీ! మిథ్యాజ్ఞానాభిమానమత్తులై భవహారిణియైన నీ భక్తికి నోచుకొననివారు దుర్లభమైన పదవిని (మానవజన్మను) పొందియు, పదవీ భ్రష్టులగుచుండుటను మేము చూచుచున్నాము. కాని ఆశలన్నింటిని త్యజించి, నీపై విశ్వాసముఉంచి, నీకు దాసులగువారు కేవలము నీనామజపముచేతనే ఎట్టిశ్రమయు లేకుండ భవసాగరమును తరించెదరు- అట్టినిన్ను స్మరించుచున్నాము. (3) నీ చరణములు పరమేశ్వరునకును, బ్రహ్మకును పూజ్యములు. వాటి మంగళప్రదధూళిస్పర్శమాత్రముననే గౌతమమహర్షిధర్మపత్ని అహల్య ఉద్ధరింపబడినది. ఆ పవిత్రచరణనఖములనుండి ఉద్భవించిన గంగానది ఋషులచే గౌరవింపబడి ముల్లోకములను పావనమొనర్చుచున్నది. వజ్రాయుధము, ధ్వజము, అంకుశము, కమలము మొదలగు దివ్యచిహ్నములుగల ఈ పాదములకు వనభూములలో తిరుగుటవలన కంటకములగుర్తులు ఏర్పడినవి. అట్టి పాదములను ఓ ముకుందా! రమాపతీ! శ్రీరామా! మేము సర్వదా భజించెదము. (4) ఈ సంసారవృక్షమునకు పరబ్రహ్మవైన నీవే మూలము. నీస్వరూపము అవ్యక్తము, అనాది (శాశ్వతము). ఈ సంసారవృక్షస్వరూపమునందును నీవే విరాజమానుడవై యున్నావు. ఈ వృక్షమునకు చతుర్విధ (ధర్మార్థకామమోక్షములనెడి) పురుషార్థములు నాల్గును కవచములు. దీనికి షడ్భావవికారములు (జాయతే-స్తి వర్ధతే విపరిణమతే-పక్షీయతే వినశ్యతే! (నిరుక్త 1/1/2) ఉత్పత్తి, అస్తిత్వము, వృద్ధి, విపరిణామము, అపక్షయము, వినాశము -అను) ఆఱును స్కంధములు. జడచేతనాత్మకమైన ఈ జగత్తునకు ఇఱువదియైదు (పంచవింశతి) తత్త్వములు (పంచమహాభూతములు, పంచ తన్మాత్రలు, దశేంద్రియములు, మనోబుద్ధ్యహంకారచిత్తములు అను ఇఱువదినాలుగును జడములు, చేతనుడైన జీవుడు ఒక్కడు- వెరసి ఇఱువదియైదు తత్త్వములు-) శాఖలు. అసంఖ్యాకములైన భోగ్యవస్తువులు పత్రములు, పుష్పములు. భోగము, మోక్షము అనురెండును ద్వివిధఫలములు. ధర్మ, మోక్షరూపఫలము మధురము, శాశ్వతము. అర్థ, కామఫలము కటువు, క్షణికము. మాయ అనెడి లత ఈ జగద్వృక్షమునందు అంతటను అల్లుకొనియుండును. ఇది భగవంతుని ఆశ్రయించి, తదధీనమున ఉండును. భగవంతునకు ప్రపన్నులైనవారు ఈ మాయను అధిగమింపగలరు. (మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే ॥ (గీత. 7/14) ఈమాయా విస్తృతి నిత్యనూతనముగా జరుగుచునే యుండును- అని వేదములు, ఆగమములు పేర్కొనుచున్నవి. ఈ సంసారవృక్షరూపమున నీవే విలసిల్లుచున్నావు.(1) సంసారవృక్షరూపుడవైన ఓ రామా! నీకు నమస్కారము. (5) పరబ్రహ్మను జన్మరహితుడనియు, అద్వైతుడనియు, మనస్సునకు గోచరముకానివాడనియు,

1) అంతా రామమయం జగమంతా రామమయం ॥అంతా॥
అంతరంగమున ఆత్మారాముడనంతరూపముల వింతలు సల్పగ ॥అంతా॥
సోమ సూర్యులును, సురలు తారలును ఆ మహాంబుధులు నవనీజంబులు ॥అంతా॥
అండాండంబులు, పిండాండంబులు, బ్రహ్మాండంబులు, బ్రహ్మలు మొదలుగ
నదులు వనంబులు నానామృగములు, విదితకర్మములు, వేదశాస్త్రములు ॥అంతా॥ (రామదాసు)

అనుభవగమ్యుడనియు కొందఱు భావించి, ధ్యానింతురు. అట్లు తలంచువారిని తలంపనిండు. కాని మేము మాత్రము నిత్యము నీ సగుణ యశోవైభవములనే, గానము చేయుచుందుము. ఓ కరుణానిధీ! సద్గుణ రాశీ! ప్రభూ! నిర్వికారులమై, త్రికరణశుద్ధిగా సర్వదా నీచరణములనే భక్తితో సేవించుచుండునట్లు వరములను గోరుచున్నాము. (ఛం॥ 1-6)

దో- సబ కే దేఖత బేదన్హ, బినతీ కీన్హి ఉదార ।
అంతర్ధాన భఏ పుని, గఏ బ్రహ్మ ఆగార ॥ 13(క) ॥
బైనతేయ సును సంభు తబ, ఆఏ జహఁ రఘుబీర ।
బినయ కరత గదగద గిరా, పూరిత పులక సరీర ॥ 13(ఖ)॥

అందఱి సమక్షమున వేదపురుషులు ప్రభువును ఇట్లు ప్రార్థించి, బ్రహ్మలోకమునకు వెళ్లిరి. (కాకభుశుండి పలుకుచున్నాడు) ఓ గరుడుడా! వినుము. వేదపురుషులు వెళ్ళిన పిదప శివుడు శ్రీరాముని సన్నిధికి వచ్చెను. పులకితగాత్రుడై గద్గదస్వరముతో ఇట్లు స్తుతింపసాగెను. (దో॥ 13. క,ఖ)

పరమేశ్వరుడు శ్రీరాముని స్తుతించుట

ఛం - జయ రామ రమారమనం సమనం । భవ తాప భయాకుల పాహి జనం ।
అవధేస సురేస రమేస బిభో । సరనాగత మాగత పాహి ప్రభో ॥ 1 ॥
దససీస బినాసన బీస భుజా । కృత దూరి మహా మహి భూరి రుజా ।
రజనీచర బృంద పతంగ రహే । సర పావక తేజ ప్రచండ దహే ॥ 2 ॥
మహి మండల మండన చారుతరం । ధృత సాయక చాప నిషంగ బరం ।
మద మోహ మహా మమతా రజనీ । తమ పుంజ దివాకర తేజ అనీ ॥ 3 ॥
మనజాత కిరాత నిపాత కిఏ । మృగ లోగ కుభోగ సరేన హిఏ ।
హతి నాథ అనాథని పాహి హరే । బిషయా బన పావఁర భూలి పరే ॥ 4 ॥
బహు రోగ బియోగన్హి లోగ హఏ । భవదంఘ్రి నిరాదర కే ఫల ఏ ।
భవ సింధు అగాధ పరే నర తే । పద పంకజ ప్రేమ న జే కరతే ॥ 5 ॥
అతి దీన మలీన దుఖీ నితహీఁ । జిన్హ కేఁ పద పంకజ ప్రీతి నహీఁ ॥
అవలంబ భవంత కథా జిన్హ కేఁ । ప్రియ సంత అనంత సదా తిన్హ కేఁ ॥ 6 ॥
నహిఁ రాగ న లోభ న మాన మదా । తిన్హ కేఁ సమ బైభవ వా బిపదా ।
ఏహి తే తవ సేవక హోత ముదా । ముని త్యాగత జోగ భరోస సదా ॥ 7 ॥
కరి ప్రేమ నిరంతర నేమ లిఏఁ । పద పంకజ సేవత సుద్ధ హిఏఁ ।
సమ మాని నిరాదర ఆదరహీ । సబ సంత సుఖీ బిచరంతి మహీ ॥ 8 ॥

మునిమానస పంకజ భృంగ భజే । రఘుబీర మహా రనధీర అజే ।
తవ నామ జపామి నమామి హరీ । భవ రోగ మహాగద మాన అరీ ॥ 9 ॥
గున సీల కృపా పరమాయతనం । ప్రనమామి నిరంతర శ్రీరమనం ।
రఘునంద నికందయ ద్వంద్వఘనం । మహిపాల బిలోకయ దీన జనం ॥ 10 ॥

"ఓ రామా! రమారమణా! నీకు జయము. ఓ భవతాపవిదారకా! పునర్జన్మ భయ పీడితులైన జనులను రక్షింపుము. ఓ అయోధ్యాపతీ! దేవదేవా! రమానాథా! విభూ! ప్రభూ! శరణాగతుడను, నన్ను రక్షింపుము. పదితలలు, ఇఱువదిభుజములుగల రావణుని అవలీలగా వధించితివి. భువిలోని భయానకరోగములనన్నింటిని రూపుమాపు శ్రీరామా! నిశాచరశలభములన్నియును నీ బాణాగ్నిలో ప్రచండతేజస్సులో భస్మమైనవి. నీవు ఈ భూమండలమునకు ఒక మనోహర భూషణమైనవాడవు. ఉత్తమమైన ధనుర్బాణములను, తూణీరమును ధరించినవాడవు. నీతేజస్సనెడి సూర్యకిరణసమూహము. అహంకారమోహమమకారములనెడి అంధకారములను దూరమొనర్చును. మన్మథుడనెడి వేటగాడు మనుష్యులనెడి మృగములహృదయములపై భోగేచ్ఛాబాణములతో గొట్టుచున్నాడు. శ్రీహరీ! మీరు ఆ వేటగానిని వధించి, విషయవాంఛలనెడి వనములలో సంచరించెడి పామరజనులను రక్షింపుడు. మీ చరణకమలములను నిరాదరణచేసిన ఫలితముగా జనులు అనేకరోగవియోగములచే కొట్టబడుచున్నారు. మీ పాదపద్మములను ప్రేమింపని వారు అగాధభవసాగరమున మునిగియుందురు. సర్వదా వారత్యంతదీనులు, మలినులు, దుఃఖితులు. కాని మీ లీలావిలాసకథను ఆశ్రయించువారు సజ్జనులు. భగవత్ప్రీతిపాత్రులు. రాగ లోభాభిమానమదములు వారిని దఱిజేరవు. సంపద, ఆపద, రెండును వారికి సమానములే. అందువలననే మునులు యోగసాధనపై విశ్వాసమును వీడి, నిశ్చింతగా ఆనందముతో మీ సేవకులయ్యెదరు. వారు ప్రేమాదరములతో, నియమనిష్ఠలతో, పవిత్రహృదయములతో నిరంతరము నీ చరణకమలములనే సేవించెదరు. వారు ఆదరనిరాదరములను సమముగా భావింతురు. అట్టి సజ్జనులందఱును ఈ భువిపై హాయిగా సంచరింతురు. మునిమానసపంకజ భృంగమా! రణధీర! అజేయా! రఘువీరా! నిన్ను భజించెదను. నీ నామమును జపించెదను. హరీ! నీకు ప్రణమిల్లెదను. నీవు భవరోగములకు దివ్యౌషధమైనవాడవు. అభిమానమునకు వైరివి. నీ గుణములను ఎవ్వరును వర్ణింపజాలరు. నీవు గుణశీలములకును కృపకును పరమనిధానము. లక్ష్మీపతీ! నిరంతరము నీకు ప్రణమిల్లెదను. రఘునందనా! జననమరణసుఖదుఃఖ రాగద్వేషాది ద్వంద్వములను నాశముచేయుము. ఓ మహీపాలా! ఈ దీనసేవకునిపై నీ కృపాదృష్టిని ప్రసరింప జేయుము. (ఛం॥ 1-10)

దో- బార బార బర మాగఉఁ, హరషి దేహు శ్రీరంగ ।
పద సరోజ అనపాయనీ, భగతి సదా సతసంగ ॥ 14(క) ॥
బరని ఉమాపతి రామ గున, హరషి గఏ కైలాస ।
తబ ప్రభు కపిన్హ దివాఏ, సబ బిధి సుఖప్రద బాస ॥ 14(ఖ) ॥

నీ పదకమలములయందు అనన్యభక్తియు, నీ భక్తులసత్సాంగత్యమూ నాకు నిరంతరము కలుగు గాక- అని పదే పదే నిన్ను ప్రార్థించుచున్నాను. లక్ష్మీశా! ప్రసన్నుడవై నాకు ఈవరమును ప్రసాదింపుము." శ్రీరామచంద్రునిమహోన్నతగుణవైభవములను వర్ణించి, ఉమాపతి, మహాదేవుడు హర్షముతో కైలాసమునకు ఏగెను. పిమ్మట ప్రభువు వానరులకు సుఖప్రదమైన నివాస స్థానములను ఏర్పాటు చేసెను. (దో॥ 14. క,ఖ)

చౌ- సును ఖగపతి యహ కథా పావనీ । త్రిబిధ తాప భవ భయ దావనీ ॥
మహారాజ కర సుభ అభిషేకా । సునత లహహిఀ నర బిరతి బిబేకా ॥ 1 ॥
జే సకామ నర సునహిఀ జె గావహిఀ । సుఖ సంపతి నానా భిధి పావహిఀ ॥
సుర దుర్లభ సుఖ కరి జగ మాహీఀ । అంతకాల రఘుపతి పుర జాహీఀ ॥ 2 ॥
సునహిఀ బిముక్త బిరత అరు బిషఈ । లహహిఀ భగతి గతి సంపతి నఈ ॥
ఖగపతి రామ కథా మైఀ బరనీ । స్వమతి బిలాస త్రాస దుఖ హరనీ ॥ 3 ॥
బిరతి బిబేక భగతి దృఢ కరనీ । మోహ నదీ కహఀ సుందర తరనీ ॥
నిత నవ మంగల కౌసలపురీ । హరషిత రహహిఀ లోగ సబ కురీ ॥ 4 ॥
నిత నఇ ప్రీతి రామ పద పంకజ । సబ కేఀ జిన్హహి నమత సివ ముని అజ ॥
మంగన బహు ప్రకార పహిరాఏ । ద్విజన్హ దాన నానా బిధి పాఏ ॥ 5 ॥

(కాకభుశుండి పలుకుచున్నాడు) ఓ గరుడా! వినుము. ఈ కథ శ్రోతలను పునీతులను గావించుటయే గాక వారిదైవిక, దైహిక, భౌతికపాపములను, జననమరణభయములను, భవ బాధలను తొలగించును. శ్రీరామచంద్రునిరాజ్యపట్టాభిషేకవర్ణనను నిష్కామభావముతో భక్తిశ్రద్ధలతో వినిన మానవులు జ్ఞాన వైరాగ్యములను పొందగలరు. సకామభావముతో ఈ కథను గానము చేయువారు, వినువారు అనేక సుఖసంపదలను పొందెదరు. వారు దేవతలకును దుర్లభమైన సుఖములను అనుభవించి, అంత్యకాలమున రఘురామునిపరమపదమును చేరుదురు. జీవన్ముక్తులు, విరాగులు, విషయలోలురు ఈ కథను విన్నచో వారు క్రమముగా భక్తిని, ముక్తిని, సంపదలను పొందెదరు. ఓ పక్షిరాజా! నేను నా బుద్ధిననుసరించి, ఇంతవఱకు శ్రీరామగాథను వినిపించితిని. ఇది జననమరణభయమును, దుఃఖములను రూపుమాపును. ఈకథ వైరాగ్యవివేకములను, భక్తిని సుదృఢమొనర్చి, మోహనదిని దాటించు చక్కనినౌక. అయోధ్యలో నిత్యనూతన మహోత్సవములు జరుగుచుండెను. అన్నివర్గములప్రజలు ఆనందముగానుండిరి. మహాదేవుడు, బ్రహ్మ, మునీశ్వరులు సర్వదా సేవించుచుండెడి శ్రీరామచరణములపై ప్రజలకు నిత్యనూతనముగా భక్తితత్పరత్వములు వర్ధిల్లుచుండెను. బ్రాహ్మణులకు అనేకదానములు ఒసంగ బడెను. అర్థులకు నానా విధములైన వస్త్రాభరణములు ఇయ్యబడెను. (చౌ॥ 1-5)

దో- బ్రహ్మానంద మగన కపి, సబ కేఀ ప్రభు పద ప్రీతి ।
జాత న జానే దివస తిన్హ, గఏ మాస షట బీతి ॥ 15 ॥

వానరులు బ్రహ్మానందమగ్నులైరి. ప్రభుచరణములయందే వారికి అనన్యభక్తి స్థిరపడెను. రాత్రింబవళ్లు గడచి పోవుటయు వారు గమనింపరైరి. చూచుచుండగనే ఆఱు మాసములు దొర్లి పోయెను. (దో॥ 15)

చౌ- బిసరే గృహ సపనేహుఀ సుధి నాహీఀ । జిమి పరద్రోహ సంత మన మాహీఀ ॥
తబ రఘుపతి సబ సఖా బోలాఏ । ఆఇ సబన్హి సాదర సిరు నాఏ ॥ 1 ॥
పరమ ప్రీతి సమీప బైఠారే । భగత సుఖద మృదు బచన ఉచారే ॥
తుమ్హ అతి కీన్హి మోరి సేవకాఈ । ముఖ పర కేహి బిధి కరౌఀ బడాఈ ॥ 2 ॥

తాతే మోహి తుమ్హ అతి ప్రియ లాగే । మమ హిత లాగి భవన సుఖ త్యాగే ॥
అనుజ రాజ సంపతి బైదేహీ । దేహ గేహ పరివార సనేహీ ॥ 3 ॥
సబ మమ ప్రియ నహిఁ తుమ్హహి సమానా । మృషా న కహఉఁ మోర యహ బానా ॥
సబ కేఁ ప్రియ సేవక యహ నీతీ । మోరేఁ అధిక దాస పర ప్రీతీ ॥ 4 ॥

వారు స్వగృహములను విస్మరించిరి. సజ్జనులమనస్సులలో పరద్రోహచింత రానట్లు వారికి స్వప్నములోగూడ ఇంటిధ్యాస కలుగుట లేదు. అంతట ఒకనాడు శ్రీ రఘునాథుడు మిత్రులందఱిని పిలిచెను. వారందఱును వచ్చి, సాదరముగా ప్రణమిల్లిరి. శ్రీరాముడు అత్యంత ప్రేమతో వారిని తనదగ్గర కూర్చుండబెట్టుకొని, భక్తులకు సుఖప్రదమైన అత్యంతమృదుమధుర వచనములను పలికెను. "మీరు నాకు ఎంతో సేవచేసియుంటిరి. మీ యెదుట మిమ్ము ఎట్లు ప్రశంసింపవలెను? నాహితముకొఱకు మీరు ఇండ్లను, కుటుంబములను, సర్వసుఖములను త్యజించియుంటిరి. అందువలన మీరు నాకెంతో ప్రియమైనవారు. నాకు నా సోదరులును, రాజ్యమూ, సంపదయు, జానకీదేవియు, నా శరీరము, ఇల్లు, కుటుంబమూ, మిత్రులు వీరందఱును ప్రియమైన వారే. కాని వారు మీ తరువాతనే. నేను సత్యము వచించెదను. ఇది నాకు సహజము. ప్రతియజమానియు తనసేవకుని ప్రేమతో చూడవలెననుట సాధారణ నియమము. కాని నాకు దాసులపైగల ప్రేమ విశిష్టమైనది. (చౌ॥ 1-4)

సుగ్రీవాదులకు వీడ్కోలు

దో- అబ గృహ జాహు సఖా సబ, భజేహు మోహి దృఢ నేమ ।
సదా సర్బగత సర్బహిత, జాని కరేహు అతి ప్రేమ ॥ 16 ॥

మిత్రులారా! ఇప్పుడు మీరు మీ గృహములకు తరలి పొండు. దృఢమైన నియమముతో నన్ను భజింపుడు. నన్ను సర్వవ్యాపకునిగా, సర్వహితకరునిగా భావించి, ప్రేమింపుడు. (దో॥ 16)

చౌ- సుని ప్రభు బచన మగన సబ భఏ । కో హమ కహాఁ బిసరి తన గఏ ॥
ఏకటక రహే జోరి కర ఆగే । సకహిఁ న కఛు కహి అతి అనురాగే ॥ 1 ॥
పరమ ప్రేమ తిన్హ కర ప్రభు దేఖా । కహా బిబిధి బిధి గ్యాన బిసేషా ॥
ప్రభు సన్ముఖ కఛు కహన న పారహిఁ । పుని పుని చరన సరోజ నిహారహిఁ ॥ 2 ॥
తబ ప్రభు భూషన బసన మగాఏ । నానా రంగ అనూప సుహాఏ ॥
సుగ్రీవహి ప్రథమహిఁ పహిరాఏ । బసన భరత నిజ హాథ బనాఏ ॥ 3 ॥
ప్రభు ప్రేరిత లఛిమన పహిరాఏ । లంకాపతి రఘుపతి మన భాఏ ॥
అంగద బైఠ రహా నహిఁ డోలా । ప్రీతి దేఖి ప్రభు తాహి న బోలా ॥ 4 ॥

ప్రభువచనములను వినగానే అందఱును ప్రేమవిహ్వలులైరి. "మేము ఎవరము? ఎక్కడ నున్నాము?" అనియు వారు ఎఱుగరైరి. వారికి తమ శరీరములపైననే ధ్యాస లేకుండెను. ప్రభువు నెదుట చేతులు జోడించి, ఱెప్పవాల్చక

చూడసాగిరి. ప్రేమాతిరేకమువలన వారికి నోట మాట రాకుండెను. ప్రభువు వారిప్రేమాధిక్యమును గమనించి, వారికి పెక్కురీతుల విశేషజ్ఞానమును బోధించెను. స్వామియెదుట వారు ఏమియు పలుకజాలక మిన్నకుండిరి. మాటి మాటికిని ప్రభు చరణములవైపే చూచుచుండిరి. అంతట ప్రభువు నిరుపమానసౌందర్యశోభితములైన భూషణములను, వివిధవర్ణములుగలవస్త్రములను తెప్పించెను. భరతుడు స్వయముగా వస్త్రభూషణములతో సుగ్రీవుని అలంకరించెను. పిమ్మట ప్రభునాదేశముననుసరించి, లక్ష్మణుడు విభీషణుని వస్త్రభూషణాలంకృతునిగా జేసెను. రఘునాథుని మనస్సు మిక్కిలి తృప్తి చెందెను. అంగదుడు కూర్చొనియే యుండెను. అతడు తనస్థలమునుండి ఏమాత్రమూ కదలకయుండెను. అతని ప్రగాఢప్రేమను గ్రహించి, ప్రభువు అతనిని పిలువలేదు. (చౌ॥ 1-4)

దో- జామవంత నీలాది సబ, పహిరాఏ రఘునాథ ।
హియఁ ధరి రామ రూప సబ, చలే నాఇ పద మాథ ॥ 17(క) ॥
తబ అంగద ఉఠి నాఇ సిరు, సజల నయన కర జోరి ।
అతి బినీత బోలేఉ బచన, మనహుఁ ప్రేమ రస బోరి ॥ 17(ఖ) ॥

జాంబవంతుడు, నలుడు,నీలుడు మొదలగు వారినందఱిని శ్రీ రఘునాథుడు స్వయముగా వస్త్రభూషణములతో అలంకరించెను. వారందఱును తమహృదయములలో శ్రీరామచంద్రుని రూపమునే నిలుపుకొని, ప్రభుచరణములకు ప్రణమిల్లి వెళ్ళిపోయిరి. అప్పుడంగదుడు లేచి, నతమస్తకుడై, సజలనేత్రుడై చేతులు జోడించి, మిక్కిలి వినయముతో ప్రేమార్ద్రహృదయుడై మధురముగ ఇట్లనెను. (దో॥ 17. క,ఖ)

చౌ- సును సర్బగ్య కృపా సుఖ సింధో । దీన దయాకర ఆరత బంధో ॥
మరతీ బేర నాథ మోహి బాలీ । గయఉ తుమ్హారేహి కోఁఛేఁ ఘాలీ ॥ **1** ॥
అసరన సరన బిరదు సంభారీ । మోహి జని తజహు భగత హితకారీ ॥
మోరేఁ తుమ్హ ప్రభు గుర పితు మాతా । జాఉఁ కహాఁ తజి పద జలజాతా ॥ **2** ॥
తుమ్హహి బిచారి కహహు నరనాహా । ప్రభు తజి భవన కాజ మమ కాహా ॥
బాలక గ్యాన బుద్ధి బల హీనా । రాఖహు సరన నాథ జన దీనా ॥ **3** ॥
నీచి టహల గృహ కై సబ కరిహఉఁ । పద పంకజ బిలోకి భవ తరిహఉఁ ॥
అస కహి చరన పరేఉ ప్రభు పాహీ । అబ జని నాథ కహహు గృహ జాహీ ॥ **4** ॥

"ఓ సర్వజ్ఞా! కృపాసాగరా! సుఖనిధానా! దీనదయాళూ! దుఃఖజనబంధూ! ప్రభూ! వినుడు. అసువులు వీడునపుడు మా తండ్రిగారైన వాలి నన్ను మీ చేతులలో పెట్టిపోయెను. కావున ఓ భక్త మందారమా! అశరణ శరణ్యులు' అను మీ బిరుదమును మనస్సులో ఉంచుకొని, నన్ను వీడకుడు, నాకు ప్రభువు, గురువు, తల్లియు, తండ్రియు అన్నియు మీరే. మీ చరణకమలములను వదలి నేనెక్కడికి వెళ్ళను? ఓ మహారాజా! మీరే ఆలోచించి వచింపుడు. ప్రభువైన మిమ్ము వదలి ఇంటిలో నాకేమి పని? జ్ఞానము, బుద్ధి, బలము లేని ఈ పసివానిని దీనుని, సేవకుని మీ శరణుజొచ్చిన వానినిగా భావింపుడు. నేను మీ ఇంటిలో చిన్నసన్నపనులనుసైతము చేయుదును. మీ చరణ కమలములను సేవించుచు,

దర్శించుచు భవసాగరమును దాటెదను.'' ఇట్లు పలికి, అంగదుడు ప్రభుపాదపద్మములపై వ్రాలెను. "ప్రభూ! నన్ను రక్షింపుడు. నన్ను ఇంటికి వెళ్లుమని ఆజ్ఞాపింపకుడు'' అని నుడివెను. (చౌ॥ 1-4)

దో- అంగద బచన బినీత సుని, రఘుపతి కరునా సీంవ ।
ప్రభు ఉఠాఇ ఉర లాయఉ, సజల నయన రాజీవ ॥ 18(క) ॥
నిజ ఉర మాల బసన మని, బాలితనయ పహిరాఇ ।
బిదా కీన్హి భగవాన తబ, బహు ప్రకార సముఝాఇ ॥ 18(ఖ) ॥

అంగదుని వినమ్రవచనములను విని, కరుణానిధియగు శ్రీరామచంద్రుడు అతనిని లేవనెత్తి, తనహృదయమునకు హత్తుకొనెను. ప్రభు నేత్రకమలములయందు ప్రేమాశ్రువులు నిండెను. తన వక్షఃస్థలమునందలి మాలను, అనేక వస్త్రములను, మణులను అంగదునకు అలంకరించి, అతనికి అనేకవిధముల నచ్చజెప్పి, శ్రీరాముడు అతనికి వీడ్కోలును ఇచ్చెను. (దో॥ 18. క,ఖ)

చౌ- భరత అనుజ సౌమిత్రి సమేతా । పఠవన చలే భగత కృత చేతా ॥
అంగద హృదయఁ ప్రేమ నహిఁ థోరా । ఫిరి ఫిరి చితవ రామ కీఁ ఓరా ॥ 1 ॥
బార బార కర దండ ప్రనామా । మన అస రహన కహహిఁ మోహి రామా ॥
రామ బిలోకని బోలని చలనీ । సుమిరి సుమిరి సోచత హఁసి మిలనీ ॥ 2 ॥
ప్రభు రుఖ దేఖి బినయ బహు భాషీ । చలేఉ హృదయఁ పద పంకజ రాఖీ ॥
అతి ఆదర సబ కపి పహుఁచాఏ । భాఇన్హ సహిత భరత పుని ఆఏ ॥ 3 ॥
తబ సుగ్రీవ చరన గహి నానా । భాఁతి బినయ కీన్హే హనుమానా ॥
దిన దస కరి రఘుపతి పద సేవా । పుని తవ చరన దేఖిహఉఁ దేవా ॥ 4 ॥
పున్య పుంజ తుమ్హ పవనకుమారా । సేవహు జాఇ కృపా ఆగారా ॥
అస కహి కపి సబ చలే తురంతా । అంగద కహఇ సునహు హనుమంతా ॥ 5 ॥

భక్తితో నిండిన అంగదుని సేవలను గుర్తించి, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు అతని వెంట కొంత దూరము వెళ్ళి, అతనిని వీడ్కొలిపిరి. అంగదుని హృదయము ప్రేమపూర్ణమై యుండెను. అతడు మాటి మాటికి వెనుదిరిగి, శ్రీరాముని జూచుచు, ప్రణామములను సమర్పించుచు వెళ్లుచుండెను. శ్రీరామచంద్రుడు తనను నిలిపి, 'అయోధ్యలోనే ఉండుము' అని పలుకునను విశ్వాసము అతని మనస్సులో ఉండెను. శ్రీరాముని చూపులను, పలుకులను, నడకలను, దరహాసములను, తలచి తలచి, అంగదుడు ప్రేమవిహ్వలుడాయెను. కాని ప్రభువుయొక్క మనోభావములను ఎఱింగి, పెక్కు వినయవచనములను పలుకుచు ప్రభుచరణకమలములను తనమనస్సున నిలుపుకొని, అంగదుడు వెడలిపోయెను. వానరులందఱికిని అత్యంతాదరముతో వీడ్కోలునిచ్చి, భరతుడు, అతని సోదరులు తిరిగివచ్చిరి. పిమ్మట హనుమంతుడు సుగ్రీవుని పాదములకు నమస్కరించి, వినమ్రముగా ఇట్లనెను. "ప్రభూ! నేను ఒక పదిదినములు

శ్రీరాముని సేవలలో గడిపి, మఱల మీ పాదములసన్నిధికి చేరెదను.'' సుగ్రీవుడు సమాధానమును ఇచ్చెను. "ఓ ఆంజనేయా! నీవు పుణ్యరాశివి. (శ్రీరామచంద్రుడు నిన్ను తనసేవలలో నిలుపుకొనెను) వెళ్లి, దయానిధియైన శ్రీరామచంద్రుని సేవించుచుండుము.'' పిమ్మట వానరులందఱును వెంటనే బయలుదేఱిరి. అంగదుడు పల్కెను. "మారుతీ! వినుము. (చౌ॥ 1-5)

దో- కహేహు దండవత ప్రభు సైఁ, తుమ్హహి కహఉఁ కర జోరి ।
బార బార రఘునాయకహి, సురతి కరాఏహు మోరి ॥ 19(క) ॥
అస కహి చలెఉ బాలిసుత, ఫిరి ఆయఉ హనుమంత ।
తాసు ప్రీతి ప్రభు సన కహీ, మగన భఏ భగవంత ॥ 19(క) ॥
కులిసహు చాహి కఠోర అతి, కోమల కుసుమహు చాహి ।
చిత్త ఖగేస రామ కర, సముఝి పరఇ కహు కాహి ॥ 19(గ) ॥

చేతులు జోడించి, నిన్ను ప్రార్థించెదను. ప్రభువునకు నా ప్రణామములను దెల్పుము. అప్పుడప్పుడు నన్ను ప్రభువునకు జ్ఞాపకముచేయుచుండుము.'' ఈ విధముగా పలికి, వాలి పుత్రుడైన అంగదుడు ప్రయాణమయ్యెను. హనుమంతుడు తిరిగి వచ్చి, అంగదునిఅనన్యభక్తిని గూర్చి ప్రభువునకు నివేదించెను. అది విని భగవంతుడు అమితానందము నొందెను. (కాక భుశుండి పలుకుచున్నాడు) ఓ గరుడుడా! శ్రీరాముని హృదయము వజ్రముకంటెను కఠినము. పూవులకంటెను కోమలము. ఈ విషయమును ఎవరెరుంగుదురు? మీరే తెల్పుడు. (వజ్రాదపి కఠోరాణి, మృదూని కుసుమాదపి) (దో॥ 19. క,ఖ,గ)

చౌ- పుని కృపాల లియో బోలి నిషాదా। దీన్హే భూషన బసన ప్రసాదా ॥
జాహు భవన మమ సుమిరన కరేహూ। మన క్రమ బచన ధర్మ అనుసరేహూ ॥ 1 ॥
తుమ్హ మమ సఖా భరత సమ భ్రాతా । సదా రహేహు పుర ఆవత జాతా ॥
బచన సునత ఉపజా సుఖ భారీ । పరెఉ చరన భరి లోచన బారీ ॥ 2 ॥
చరన నలిన ఉర ధరి గృహ ఆవా। ప్రభు సుభాఉ పరిజనన్హి సునావా ॥
రఘుపతి చరిత దేఖి పురబాసీ। పుని పుని కహహిఁ ధన్య సుఖరాసీ ॥ 3 ॥
రామ రాజ బైఠేఁ త్రైలోకా। హరషిత భఏ గఏ సబ సోకా ॥
బయరు న కర కాహూ సన కోఈ । రామ ప్రతాప బిషమతా ఖోఈ ॥ 4 ॥

పిమ్మట కృపాళువైన శ్రీరామచంద్రప్రభువు నిషాదరాజును పిలిపించి, వస్త్రాభరణములను ప్రసాదరూపముగా సమర్పించి పలికెను. "ఇప్పుడు మీరు ఇంటికి వెళ్లి, నన్ను స్మరించుచు త్రికరణ శుద్ధిగా ధర్మమును ఆచరింపుడు. మీరు నా మిత్రులు. భరతునితోసమానులు. తఱచుగా అయోధ్యకు వచ్చుచుండవలెను.'' ఈ మాటలు వినినంతనే నిషాదరాజునకు అపరిమితానందము గల్గెను. నేత్రములు ప్రేమాశ్రువులతో నిండెను. ఆతడు ప్రభుచరణములపై

వ్రాలెను. శ్రీరామచంద్ర ప్రభుచరణకమలములను తనహృదయమున నిలుపుకొని, అతడు తనఇంటికి చేరెను. అచట తన కుటుంబ సభ్యులందఱికిని ప్రభుస్వభావమును గూర్చి వినిపించెను. శ్రీ రఘునాథునిలీలలను జూచిన అయోధ్యావాసులందఱును "సర్వసుఖములరాశియైన శ్రీరామచంద్రుడు ధన్యుడు" అని మాటి మాటికిని తలంచు కొనుచుండిరి. శ్రీరాముడు సింహాసనాసీనుడగుటచే సర్వలోకములును సంతసించెను. వారిశోకసంతాపములు మటుమాయములయ్యెను. వైరభావమునకేమాత్రమూ తావులేని సోదరభావముతో వారు మసలుకొనుచుండిరి. శ్రీరామచంద్రుని మహిమచే అందఱును పరస్పరప్రేమానురాగములతో తమ జీవితములను కొనసాగించుచుండిరి. (చౌ॥ 1-4)

రామ రాజ్యము

దో- బరనాశ్రమ నిజ నిజ ధరమ, నిరత బేద పథ లోగ ।
చలహిఁ సదా పావహిఁ సుఖహి, నహిఁ భయ సోక న రోగ ॥ 20 ॥

రామరాజ్యమునందు ప్రజలందఱును తమతమవర్ణాశ్రమనియమములను అనుసరించి, ధర్మతత్పరులై యుండిరి, వేదమార్గమున సంచరించుచు సుఖులై యుండిరి. భయము, రోగము, శోకము అనునవి వారికి తెలియకుండెను. (దో॥ 20)

చౌ- దైహిక దైవిక భౌతిక తాపా । రామ రాజ నహిఁ కాహుహి బ్యాపా ॥
సబ నర కరహిఁ పరస్పర ప్రీతీ । చలహిఁ స్వధర్మ నిరత శ్రుతి నీతీ ॥ 1 ॥
చారిఉ చరన ధర్మ జగ మాహీఁ । పూరి రహా సపనెహుఁ అఘ నాహీఁ ॥
రామ భగతి రత నర అరు నారీ । సకల పరమ గతి కే అధికారీ ॥ 2 ॥
అల్పమృత్యు నహిఁ కవనిఉ పీరా । సబ సుందర సబ బిరుజ సరీరా ॥
నహిఁ దరిద్ర కొఉ దుఖీ న దీనా । నహిఁ కొఉ అబుధ న లచ్ఛన హీనా ॥ 3 ॥
సబ నిర్దంభ ధర్మరత పునీ । నర అరు నారి చతుర సబ గునీ ॥
సబ గునగ్య పండిత సబ గ్యానీ । సబ కృతగ్య నహిఁ కపట సయానీ ॥ 4 ॥

శ్రీరాముని పాలనమున ఎవ్వరును దైవిక, దైహిక, భౌతిక తాప(త్రయ)ములకు లోను కాకుండిరి. జనులెల్లరును పరస్పరప్రేమానురాగములతో వేదోక్తనీతిమార్గతత్పరులై, తమతమ ధర్మములను నిర్వహించుచుండిరి. ధర్మము నాల్గుపాదములపై (సత్యము, శౌచము, దయ, దానము-అను వానిపై) పరిపూర్ణముగా నడచుచుండెను. స్వప్నములోనైనను పాపమనునదియే కానరాకుండెను. స్త్రీ పురుషులు రామభక్తిలో లీనమైయుండిరి. రామానుగ్రహమున అయోధ్యావాసులు అందఱును పరమపదమునకు పాత్రులై యుండిరి. ప్రజలెవ్వరును అకాల మృత్యువునకు గురి కాకుండిరి. ఎవ్వరికిని ఎట్టి బాధలును లేకుండెను. అందఱి శరీరములును స్వాస్థ్యము, సౌందర్యము కలిగియుండెను. రామరాజ్యమున దరిద్రులు, దీనులు, దుఃఖితులు, మూర్ఖులు, శుభలక్షణహీనులు ఏమాత్రము లేకుండిరి. అందఱును దంభరహితులై, ధర్మపరాయణులై, పుణ్యాత్ములై యుండిరి. స్త్రీ పురుషులెల్లరును నీతినిపుణులు, గుణవంతులు. గుణములను సముచితముగాఆదరించెడివారు. వారు పండితులు, జ్ఞానులు, కృతజ్ఞులు, కపటమునెఱగని వారు. (చౌ॥ 1-4)

దో- రామ రాజ నభగేస సును, సచరాచర జగ మాహిఁ।
కాల కర్మ సుభావ గున, కృత దుఖ కాహుహి నాహిఁ ॥ 21 ॥

(కాకభుశుండి పలుకుచున్నాడు) పక్షిరాజా! వినుము. రామరాజ్యమునందు చేతనాచేతన జగత్తులోని కాల, కర్మ, స్వభావగుణజనితములైన దుఃఖములెవ్వరినీ బాధింపకుండెను. (దో॥ 21)

చౌ- భూమి సప్త సాగర మేఖలా। ఏక భూప రఘుపతి కోసలా ॥
భుఅన అనేక రోమ ప్రతి జాసూ। యహ ప్రభుతా కఛు బహుత న తాసూ ॥ 1 ॥
సో మహిమా సముఝత ప్రభు కేరీ। యహ బరనత హీనతా ఘనేరీ ॥
సోఉ మహిమా ఖగేస జిన్హ జానీ। ఫిరి ఏహిఁ చరిత తిన్హహుఁ రతి మానీ ॥ 2 ॥
సోఉ జానే కర ఫల యహ లీలా। కహహిఁ మహా మునిబర దమసీలా ॥
రామ రాజ కర సుఖ సంపదా। బరని న సకఇ ఫనీస సారదా ॥ 3 ॥
సబ ఉదార సబ పర ఉపకారీ। బిప్ర చరన సేవక నర నారీ ॥
ఏకనారి బ్రత రత సబ ఝారీ। తే మన బచ క్రమ పతి హితకారీ ॥ 4 ॥

సప్తసముద్రములమధ్యగల భూములన్నింటికిని కోసలపతి శ్రీరఘునాథుడే ఏకచ్ఛత్రాధిపతిగానుండెను. భగవంతుని ప్రతిరోమమునందును అనేకబ్రహ్మాండములున్నవి. అట్టి ప్రభువునకు సప్తసముద్రవలయితసప్తద్వీపములపై అధికారముండుట గొప్పగాదు. పైగా ప్రభు మహిమను ఎఱింగిన వారికి ఇట్లు వర్ణించి చెప్పుట స్వల్పవిషయముగా కన్పించును. కాని గరుడా! ఆ రామునిమహత్త్వమునెఱింగినవారికిగూడ ఈ లీలలపైనను ప్రేమాదరములుండును. ఈ మహిమను తెలిసికొనుటవలన గలుగుఫలము ఈ లీలలను అనుభవించుటయేయని సంయమీంద్రులు నుడువుదురు. రామరాజ్యమునందలిసుఖసంపదలను శేషుడును సరస్వతీదేవియు వర్ణింపజాలరు. అచటి స్త్రీపురుషులందఱును ఉదారులు, పరోపకారులు, బ్రాహ్మణచరణములను సేవించువారు. పురుషులు ఏకపత్నీవ్రతులు, స్త్రీలు త్రికరణశుద్ధిగా పతిహితమునకై పాటుపడువారు. (చౌ॥ 1-4)

దో- దండ జతిన్హ కర భేద జహఁ, నర్తక నృత్య సమాజ।
జీతహు మనహి సునిఅ అస, రామచంద్ర కేఁ రాజ ॥ 22 ॥

శ్రీరామచంద్రునిపాలనలో 'దండము' సన్న్యాసుల చేతులలోనే యుండెడిది. 'భేదము' అను పదము కేవలము నర్తక సమాజములలో రాగ, తాళముల యందే వినబడు చుండెది. 'జయము' అను పదము కేవలము మనస్సును జయించుట (కామక్రోధాది వికారములను జయించుట) అనుసందర్భమున మాత్రమే ప్రయోగింప బడుచుండెడిది. (దో॥ 22)

చౌ- ఫూలహిఁ ఫరహిఁ సదా తరు కానన। రహహిఁ ఏక సంగ గజ పంచానన ॥
ఖగ మృగ సహజ బయరు బిసరాఈ। సబన్హి పరస్పర ప్రీతి బఢాఈ ॥ 1 ॥

కూజహిం ఖగ మృగ నానా బృందా। అభయ చరహిం బన కరహిం అనందా ॥
సీతల సురభి పవన బహ మందా। గుంజత అలి లై చలి మకరందా ॥ 2 ॥
లతా బిటప మాగేం మధు చవహీం। మనభావతో ధేను పయ స్రవహీం ॥
ససి సంపన్న సదా రహ ధరనీ। త్రేతాం భఇ కృతజుగ కై కరనీ ॥ 3 ॥
ప్రగటీం గిరిన్హ బిబిధి మని ఖానీ। జగదాతమా భూప జగ జానీ ॥
సరితా సకల బహహిం బర బారీ। సీతల అమల స్వాద సుఖకారీ ॥ 4 ॥
సాగర నిజ మరజాదాం రహహీం। డారహిం రత్న తటన్హి నర లహహీం ॥
సరసిజ సంకుల సకల తడాగా। అతి ప్రసన్న దస దిసా బిభాగా ॥ 5 ॥

వనములలోని వృక్షములు అన్నికాలములయందును పుష్పఫలభరితములై యుండెను. ఏనుగులు, సింహములు పరస్పరవైరములు మాని, ప్రేమతో మసలుకొనుచుండెను. పక్షులును, వన్యమృగములును సహజవైరములను మఱచి, నిర్భయముగా కలిసి మెలిసి తిరుగుచుండెను. పక్షులు మధురముగా కూయుచుండెను. నానావిధ పశుసమూహములు భయరహితముగా సంచరించుచు ఉల్లాసముగా ఉండెను. శీతలమందసుగంధపవనములు అంతటను వీచుచుండెను. భ్రమరములు పుష్పమకరందపానములచే మత్తిల్లి, ఝుంకారములు సేయుచుండెను. లతలు, వృక్షములు కోరినంతనే తేనెలను కురియుచుండెను. గోబృందములు సమృద్ధిగా పాలనిచ్చుచుండెను. భూములు పాడిపంటలతో తులతూగుచుండెను. త్రేతాయుగములో కృతయుగ లక్షణములు ప్రత్యక్షమగు చుండెను. సమస్తజగత్తునకుప్రభువైన శ్రీరాముడు సాక్షాత్తుగా ఆ పరమాత్మయేయని యెఱింగి, పర్వతములు అనేకములైన మణులను ఒసంగుచుండెను. నదులన్నియును ఉత్తమ, శీతల, నిర్మల సుఖ ప్రదములైన మధుర జలములతో ప్రవహించుచుండెను. సాగరములు తమపరిధిలోనుండి మనుష్యులకై తీరములయందు రత్నములను చేర్చుచుండెను. తటాకము (సరస్సు)లన్నియును కమలములతో విలసిల్లుచుండెను. దశ దిశలయందుగల సర్వప్రదేశములలోను ఆనందము వెల్లివిరియుచుండెను. (చౌ॥ 1-5)

దో- బిధు మహి పూర మయూఖన్హి, రబి తప జెతనెహి కాజ।
మాగేం బారిద దేహిం జల, రామచంద్ర కేం రాజ ॥ 23 ॥

శ్రీరామరాజ్యములో చంద్రుడు తనచల్లని అమృతమయకిరణములను పృథ్వియందు అంతటను ప్రసరింపజేయుచుండెను. సూర్యుడు అవసరమగునంత వేడినే ఒసంగుచుండెను. మేఘములు వలసినమేరకు వర్షములను కురియుచుండెను. (దో॥ 23)

చౌ- కోటిన్హ బాజిమేధ ప్రభు కీన్హే। దాన అనేక ద్విజన్హ కహం దీన్హే ॥
శ్రుతి పథ పాలక ధర్మ ధురంధర। గునాతీత అరు భోగ పురందర ॥ 1 ॥
పతి అనుకూల సదా రహ సీతా। సోభా ఖాని సుసీల బినీతా ॥
జానతి కృపాసింధు ప్రభుతాఈ। సేవతి చరన కమల మన లాఈ ॥ 2 ॥

జద్యపి గృహఁ సేవక సేవకినీ । బిపుల సదా సేవా బిధి గునీ ॥
నిజ కర గృహ పరిచరజా కరఈ । రామచంద్ర ఆయసు అనుసరఈ ॥ 3 ॥
జెహి బిధి కృపాసింధు సుఖ మానఇ । సొఇ కర శ్రీ సేవా బిధి జానఇ ॥
కౌసల్యాది సాసు గృహ మాహీఁ । సేవఇ సబన్హి మాన మద నాహీఁ ॥ 4 ॥
ఉమా రమా బ్రహ్మాది బందితా । జగదంబా సంతతమనిందితా ॥ 5 ॥

శ్రీరామచంద్రప్రభువు పెక్కు అశ్వమేధయాగములను జేసి, బ్రాహ్మణులకు అనేకదానముల నొసంగెను. ఆయన వైదికమార్గపరిరక్షకుడై, ధర్మధురంధరుడై, త్రిగుణాతీతుడై అలరారుచుండెను. ఐశ్వర్యమున శ్రీరామునకు ఇంద్రుడుగూడ సాటికాజాలడు. సౌందర్యరాశి, సుశీల, వినయశోభితయైన సీతాదేవి సదా పతి మనస్సును ఎఱింగి ప్రవర్తించుచుండెను. దయానిధియైన శ్రీరామచంద్రునిమహిమను ఆమె యెఱుంగును. శ్రీరాముని చరణ కమలములకు ఆమె తనమనస్సును అంకిత మొనర్చి, సేవించుచుండెను. గృహమున కుశలురైన సేవాపరాయణులైన పెక్కుమంది దాసదాసీజనులు ఉన్నను సీతాదేవి తనపతిసేవలను తానే నిర్వర్తించుకొనుచుండెను. కృపానిధియైన శ్రీరాముని ఆజ్ఞలను పాలించుచు ఆయనకు ఆమె సుఖానందములను గూర్చుచుండెను. సేవా విధులలో ఆమె మిక్కిలి సమర్థురాలు. గర్వము గాని, అహంకారముగాని లేకుండ ఆమె కౌసల్యాదేవి మొదలగు అత్తగార్లకు చక్కని సపర్యలను చేయుచుండెను. శివుడు పలుకుచున్నాడు. ఓ ఉమా! బ్రహ్మాది దేవతలకు పూజ్యురాలు, సంతతము అనిందిత, దోషరహిత, జగజ్జనని యైన రమాదేవియే సీతాదేవి. (చౌ॥ 1-5)

దో- జాసు కృపా కటాచ్ఛు సుర, చాహత చితవ న సోఇ ।
రామ పదారబింద రతి, కరతి సుభావహి ఖోఇ ॥ 24 ॥

దేవతలందఱును ఆమెకృపాకటాక్షములను కోరుకొనుచున్నను, ఆమె వారిని కన్నెత్తియైనను చూడదు. అట్టి లక్ష్మీదేవి తనసహజచాంచల్యములనుగూడ మఱచి శ్రీరామచంద్రప్రభుచరణ కమలములయందు అచంచలప్రేమ కలిగియుండెను. (దో॥ 24)

చౌ- సేవహిఁ సానుకూల సబ భాఈ । రామచరన రతి అతి అధికాఈ ॥
ప్రభు ముఖ కమల బిలోకత రహహీఁ । కబహుఁ కృపాల హమహి కఛు కహహీఁ ॥ 1 ॥
రామ కరహిఁ భ్రాతన్హ పర ప్రీతీ । నానా భాఁతి సిఖావహిఁ నీతీ ॥
హరషిత రహహిఁ నగర కే లోగా । కరహిఁ సకల సుర దుర్లభ భోగా ॥ 2 ॥
అహనిసి బిధిహి మనావత రహహీఁ । శ్రీ రఘుబీర చరన రతి చహహీఁ ॥
దుఇ సుత సుందర సీతాఁ జాఏ । లవ కుస బేద పురానన్హ గాఏ ॥ 3 ॥
దోఉ బిజఈ బినఈ గున మందిర । హరి ప్రతిబింబ మనహుఁ అతి సుందర ॥
దుఇ దుఇ సుత సబ భ్రాతన్హ కేరే । భఏ రూప గున సీల ఘనేరే ॥ 4 ॥

సోదరులందఱును శ్రీరామునిపాదపద్మములను మిగులప్రేమతో సేవించుచుండిరి. కృపాళువైన ప్రభువు ఎప్పుడేయాజ్ఞను ఇచ్చునోయని నిరీక్షించుచుండిరి. శ్రీరాముడుగూడ సోదరులపై ఎంతేని అనురాగము గలిగియుండెను.

వారికి అనేకరీతుల అనువగు నీతిమార్గములను బోధించుచుండెను. నగరవాసులు ప్రసన్నచిత్తములతో దేవతలకును దుర్లభమైన సౌఖ్యములను అనుభవించుచుండిరి. శ్రీరామచంద్రప్రభుచరణములపై భక్తిని ప్రసాదింపుమని నిరంతరము వారు బ్రహ్మదేవుని ప్రార్థించుచుండిరి. సీతాదేవికి, 'లవకుశులు' అను ఇరువురు (కవల) కుమారులు ఉదయించిరి. వారు రణకోవిదులు, వినయమునకును సద్గుణములకును నిధానములు, అత్యంత సుందరులు. శ్రీరామునకు ప్రతిబింబములు. శ్రీరాముని సోదరులకును ఒక్కొక్కరికి ఇద్దఱేసి కుమారులు కలిగిరి. వారందఱును సుందరులు, సుశీలురు, సద్గుణ సంపన్నులు. (చౌ॥ 1-4)

దో- గ్యాన గిరా గోతీత అజ, మాయా మన గున పార ।
సోఇ సచ్చిదానంద ఘన, కర నర చరిత ఉదార ॥ 25 ॥

శ్రీరాముడు జ్ఞానమునకును, వాక్కునకును, ఇంద్రియములకును, అగోచరమైనవాడు, జన్మరహితుడు మాయకును, మనస్సునకును, త్రిగుణములకును అతీతుడైన సచ్చిదానంద పరబ్రహ్మ. అతడు మానవునిగా మనోహర లీలలను ప్రదర్శించుచు అందఱిని ఆహ్లాదపఱచుచుండెను. (దో॥ 25)

చౌ- ప్రాతకాల సరఊ కరి మజ్జన । బైఠహిఁ సభాఁ సంగ ద్విజ సజ్జన ॥
బేద పురాన బసిష్ట బఖానహిఁ । సునహిఁ రామ జద్యపి సబ జానహిఁ ॥ 1 ॥
అనుజన్హ సంజుత భోజన కరహీఁ । దేఖి సకల జననీఁ సుఖ భరహీఁ ॥
భరత సత్రుహన దోనఉ భాఈ । సహిత పవనసుత ఉపబన జాఈ ॥ 2 ॥
బూఝహిఁ బైఠి రామ గున గాహా । కహ హనుమాన సుమతి అవగాహా ॥
సునత బిమల గున అతి సుఖ పావహిఁ । బహురి బహురి కరి బినయ కహావహిఁ ॥ 3 ॥
సబ కేఁ గృహ గృహ హోహిఁ పురానా । రామచరిత పావన బిధి నానా ॥
నర అరు నారి రామ గున గానహిఁ । కరహిఁ దివస నిసి జాత న జానహిఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు ఉషఃకాలమునందే సరయూనదిలో స్నానములనాచరించి, బ్రాహ్మణులతో సజ్జనులతో సభాసీనుడగుచుండును. వసిష్ఠమహర్షి వేదపురాణములను పఠించును. సర్వజ్ఞుడైన శ్రీరాముడు వాటిని శ్రద్ధగా వినును. ప్రభువు సోదరులతోగూడి భుజించుచుండును. ఈ దృశ్యము మాతలకు నయనానందమును గూర్చును. భరతశత్రుఘ్నులిద్దఱును హనుమంతునితో గలిసి, ఉపవనములకు వెళ్లెదరు. అచటగూర్చొని, శ్రీరామచంద్రుని లోకోత్తరకథలను అడిగెదరు. హనుమంతుడు తనబుద్ధి బలముననుసరించి, ప్రభుగుణగానమున నిమగ్నుడగు చుండును. ప్రభువు యొక్క నిర్మలగుణములను విని, సోదరులిద్దఱును అతి ప్రసన్నులై వాటిని మాటిమాటికిని తెల్పుమని సవినయముగా ప్రార్థింతురు. నగరవాసులఇండ్లలో పౌరాణికగాథలు శ్రీరాముని పవిత్రకథలు అనేకములువినబడుచుండును. స్త్రీపురుషులందఱును శ్రీరామునిగుణ విశేషములను ప్రస్తుతించుచు, ఆనందమగ్నులై రాత్రింబవళ్లు గడచిపోవుటను గమనింపకుండిరి. (చౌ॥ 1-4)

దో- అవధపురీ బాసిన్హ కర, సుఖ సంపదా సమాజ ।
సహస సేష నహిఁ కహి సకహిఁ, జహఁ నృప రామ బిరాజ ॥ 26 ॥

శ్రీరామచంద్రుడు విరాజమానుడైయున్న అయోధ్యాపురమునందలి జనులసుఖసంపదలను వేలకొలది శేషులుసైతము వర్ణింప జాలరు. (దో॥ 26)

చౌ- నారదాది సనకాది మునీసా । దరసన లాగి కోసలాధీసా ॥
దిన ప్రతి సకల అజోధ్యా ఆవహిఁ । దేఖి నగరు బిరాగు బిసరావహిఁ ॥ 1 ॥
జాతరూప మని రచిత అటారీఁ । నానా రంగ రుచిర గచ ధారీఁ ॥
పుర చహుఁ పాస కోట అతి సుందర । రచే కఁగూరా రంగ రంగ బర ॥ 2 ॥
నవ గ్రహ నికర అనీక బనాఈ । జను ఘేరీ అమరావతి ఆఈ ॥
మహి బహు రంగ రచిత గచ కాఁచా । జో బిలోకి మునిబర మన నాచా॥ 3 ॥
ధవల ధామ ఊపర నభ చుంబత । కలస మనహుఁ రబి ససి దుతి నిందత ॥
బహు మని రచిత ఝరోఖా భ్రాజహిఁ । గృహ గృహ ప్రతి మని దీప బిరాజహిఁ ॥ 4 ॥

నారదాదిమహర్షులును, సనకాదిమునీశ్వరులును, కోసలాధీశుడగు శ్రీరాముని దర్శనమునకై నిత్యము అయోధ్యకు ఏతెంచుచుండిరి. నగర వైభవమును జూచి, వారు తమ వైరాగ్యమును గూడ మఱచుచుండిరి. బంగారుమణులతో నిర్మింపబడిన పైఅంతస్థులు, చిత్రవిచిత్ర వర్ణములతో కనువిందుగావించుచున్న భవనములలోపలిభాగములు, సందర్శకులను ఆకర్షించు చుండెను. నగరమునకు నాలుగువైపులయందునుగల సుందరప్రాకారములపై వివిధవర్ణములతో చిత్ర విచిత్రములైన బురుజులు నిర్మింపబడియుండెను. నవగ్రహములు అసంఖ్యాకబలములతో గూడి అమరావతీనగరమును చుట్టియున్నారా? అనునట్లుగ అవి శోభిల్లుచుండెను. అనేక వర్ణముల స్ఫటికశిలలుపఱచబడినవీధులను, కూడళ్లను గాంచి మునీశ్వరులమనస్సులును ఆనందహేలలలో తేలియాడుచుండెను. ధవళకాంతులను విరజిమ్ము సౌధములు ఆకాశమును ముద్దాడుచుండెను. వాటిపైగల కలశములు తమకాంతులచే సూర్యచంద్రులనుగూడ అధఃకరించుచుండెను. భవనములయందలి కిటికీలు మణిఖచితములై యుండెను. ప్రతి గృహములో మణులు దీపకాంతులను విరజిమ్ముచుండెను. (చౌ॥ 1-4)

ఛం-మని దీప రాజహిఁ భవన భ్రాజహిఁ దేహరీఁ బిద్రుమ రచీ ।
మని ఖంభ భీతి బిరంచి బిరచీ కనక మని మరకత ఖచీ ॥
సుందర మనోహర మందిరాయత అజిర రుచిర ఫటిక రచే ।
ప్రతి ద్వార ద్వార కపాట పురట బనాఇ బహు బజ్రన్హి ఖచే ॥

భవనములలో మణులదీపద్యుతులు దేదీప్యమానముగా వెలుగుచుండెను. పగడములచే పొదగబడిన కడపలకాంతులు కన్నులకు మిఱుమిట్లుగొలుపుచుండెను. మణిస్తంభములు, మరకతములతో విలసిల్లు బంగారుగోడలు, అతిసుందరములై బ్రహ్మదేవుని శిల్పకౌశలమును ప్రకటించుచుండెను. భవనములు అతిసుందరములు, మనోజ్ఞములు, అతివిశాలములు. వాటి ప్రాంగణములు అత్యంత రుచిరస్ఫటికనిర్మితములు. ప్రతిద్వారకవాటము వివిధవజ్రములచే పొదగబడి, బంగారముతో నిర్మింపబడి యుండెను. (ఛం)

దో- చారు చిత్రసాలా గృహ, గృహ ప్రతి లిఖే బనాఇ ।
రామ చరిత జే నిరఖముని, తే మన లేహిఁ చోరాఇ ॥ 27 ॥

ప్రతియింటిలో చిత్రశాలలు గలవు. వాటిలో శ్రీరామునిలోకోత్తరలీలలు రమణీయకుడ్యములపై మనోజ్ఞముగా చిత్రితములై యుండెను. అవి మునులచిత్తములనుగూడ ఆకర్షించుచుండెను. అనగా వాటిని చూచి మునులు భగవల్లీలలయందు మునిగి, తమ ధ్యాసలనే మఱచిపోవుచుండిరి. (దో॥ 27)

చౌ- సుమన బాటికా సబహిఀ లగాఈఀ । బిబిధ భాఀతి కరి జతన బనాఈఀ ॥
లతా లలిత బహు జాతి సుహాఈఀ । ఫూలహిఀ సదా బసంత కి నాఈఀ ॥ 1 ॥
గుంజత మధుకర ముఖర మనోహర । మారుత త్రిబిధి సదా బహ సుందర ॥
నానా ఖగ బాలకన్హి జిఆఏ । బోలత మధుర ఉడాత సుహాఏ ॥ 2 ॥
మోర హంస సారస పారావత । భవనని పర సోభా అతి పావత ॥
జహఀ తహఀ దేఖహిఀ నిజ పరిఛాహీఀ । బహు బిధి కూజహిఀ నృత్య కరాహీఀ ॥ 3 ॥
సుక సారికా పఢావహిఀ బాలక । కహహు రామ రఘుపతి జనపాలక ॥
రాజ దుఆర సకల బిధి చారూ । బీథీఀ చౌహట రుచిర బజారూ ॥ 4 ॥

ప్రజలు నానావిధపుష్పవాటికలను పెంచియుండిరి. వాటియందనేకజాతులకు చెందిన మనోహరలతలు పుష్పించి, సర్వదా వసంత-ఋతుశోభలను వెలార్చుచుండెను. వాటిపై వ్రాలిన తుమ్మెదలు మధురఝుంకారములను వినిపించుచుండెను. శీతలమందసుగంధపవనములు ఎల్లవేళల వీచుచుండెను. బాలురు అనేకవర్ణములపక్షులను పెంచుచుండిరి. అవి మధురముగా కూయుచుండెను. ఎగురునపుడు వాటి సౌందర్యము ఇనుమడించుచుండెను. భవనములపై అతి సుందరములైన నెమళ్లు, హంసలు, కొంగలు, పావురములు, మణిఖచితకుడ్యములపై తమ ప్రతిబింబములను జూచుకొనుచు, కూజితములనొనర్చుచు, నాట్యములాడుచుండెను. బాలురు చిలుకలకును, గోర్వంకలకును "రఘుపతి రాఘవ రాజారామ్, పతిత పావన సీతారామ్" అను పాటను నేర్పుచుండిరి. రాజభవనప్రవేశద్వారములు అతిసుందరములు. వీధులు, కూడళ్లు, అంగళ్లు అతిమనోహరములు. (చౌ॥ 1-4)

ఛం-బాజార రుచిర న బనఇ బరనత బస్తు బిను గథ పాఇఏ ।
జహఀ భూప రమానివాస తహఀ కీ సంపదా కిమి గాఇఏ ॥
బైఠే బజాజ సరాఫ బనిక అనేక మనహుఀ కుబేర తే ।
సబ సుఖీ సబ సచ్చరిత సుందర నారి నర సిసు జరఠ జే ॥

సాక్షాత్తు లక్ష్మీపతియే అక్కడి పరిపాలకుడు అగుటవలన వస్తువులన్నియు సమృద్ధములై యుండెను. నానావిధసంపదలకును కొదువలేకుండెను. కనుక సమస్తవస్తువులును సమృద్ధిగా ఉచితముగా (మూల్యముతో పనిలేకుండ) లభ్యమగుచుండెను. అక్కడి సంపదలును, అంగళ్ల సౌందర్యములును, వర్ణనాతీతములు. వస్త్రవ్యాపారులు, వెండి, బంగారు వర్తకులు కుబేరులవలె ఉండిరి. స్త్రీ పురుషులును, బాలురును, వృద్ధులును, అందఱును సచ్చరిత్రులై, అందచందములు గలిగి హాయిగానుండిరి. (ఛం)

దో- ఉత్తర దిసి సరజూ బహ, నిర్మల జల గంభీర ।
బాఀధే ఘాట మనోహర, స్వల్ప పంక నహిఀ తీర ॥ 28 ॥

అయోధ్యకు ఉత్తరదిశయందు సరయూనది ప్రవహించుచున్నది. అందలి జలములు నిర్మలములు, గంభీరములు,మధురములు. ఘట్టములు అతిసుందరములు. తీరములయందు ఏమాత్రము బురదయే లేకుండెను. (దో॥ 28)

చౌ- దూరి ఫరాక రుచిర సో ఘాటా । జహఁ జల పిఅహిఁ బాజి గజ ఠాటా ॥
పనిఘట పరమ మనోహర నానా । తహాఁ న పురుష కరహిఁ అస్నానా ॥ 1 ॥
రాజఘాట సబ బిధి సుందర బర । మజ్జహిఁ తహాఁ బరన చారిఉ నర ॥
తీర తీర దేవన్హ కే మందిర । చహుఁ దిసి తిన్హ కే ఉపబన సుందర ॥ 2 ॥
కహుఁ కహుఁ సరితా తీర ఉదాసీ । బసహిఁ గ్యాన రత ముని సన్న్యాసీ ॥
తీర తీర తులసికా సుహాఈ । బృంద బృంద బహు మునిన్హ లగాఈ ॥ 3 ॥
పుర సోభా కఛు బరని న జాఈ । బాహెర నగర పరమ రుచిరాఈ ॥
దేఖత పురీ అఖిల అఘ భాగా । బన ఉపబన బాపికా తడాగా ॥ 4 ॥

కొద్ది దూరమున ఒక విశాలమైన ఘట్టము గలదు. అక్కడ గజాశ్వముల సమూహములు నీరు త్రాగుటకై వచ్చును. స్త్రీలు నీరు తీసికొని పోవుటకు వేఱుగా అనేకఘట్టములు గలవు. అవి మిక్కిలి మనోహరములు. పురుషులచట స్నానములు చేయరు. అన్నిటికంటెను సుందరమైనది, శ్రేష్ఠమైనది రాజఘట్టము. అచట అన్ని వర్ణములపురుషులు స్నానము చేసెదరు. సరయూ తీరముల యందు అనేక దేవాలయములు గలవు. వాటికి నాలుగు వైపుల సుందరోద్యానములు గలవు. సరయూనదీతీరమున అచ్చటచ్చట విరాగులైన మునులు, సన్న్యాసులును నివసించుచుందురు. వారు సర్వదా జ్ఞానవిషయనిరతులైయుందురు. నదీతీరములయందు వారు తులసిమొక్కలను నాటిరి. అయోధ్యానగరశోభ వర్ణనాతీతము. నగరమువెలుపలగూడ అంతటి సౌందర్యమే అలరారుచున్నది. అయోధ్యానగరసౌందర్యదర్శనమాత్రముననే సకలపాపములు తాపములు ఉపశమించును. అది వనములు, ఉపవనములు, వాపీకూపతటాకములచే సుశోభితమై విలసిల్లుచున్నది. (ఛం॥ 1-4)

ఛం-బాపీఁ తడాగ అనూప కూప మనోహరాయత సోహహీఁ ।
సోపాన సుందర నీర నిర్మల దేఖి సుర ముని మోహహీఁ ॥
బహు రంగ కంజ అనేక ఖగ కూజహిఁ మధుప గుంజారహీఁ ।
ఆరామ రమ్య పికాది ఖగ రవ జను పథిక హంకారహీఁ ॥

వాపీకూపతటాకములు మిక్కిలి శోభాసంపన్నములై యున్నవి. అవి అతివిశాలములై మనోహరముగానున్నవి. వాటిసుందరసోపానములను నిర్మలజలములను జూచి, దేవతలు మునులుగూడ ముగ్ధులగుచుండిరి. తటాకములయందు వివిధవర్ణములుగల కమలములు వికసించుచుండెను. పెక్కుపక్షులు కలరవములు చేయుచుండెను. భ్రమరములు ఝుంకారములను గావించుచుండెను. కోకిలలు మొదలగు పక్షులు తమ మధురస్వరములతో రమణీయములైన ఆ వనములకు బాటసారులను ఆహ్వానించుచున్నవా? అనునట్లుండెను. (ఛం)

దో- రమానాథ జహఁ రాజా, సో పుర బరని కి జాఇ।
అనిమాదిక సుఖ సంపదా, రహీఁ అవధ సబ ఛాఇ ॥ 29 ॥

సాక్షాత్తు లక్ష్మీపతి ప్రభువుగా నున్న ఆ నగరమును వర్ణించుటకెవరితరము? అణిమాది-అష్టసిద్ధులకును, సుఖసంపదలకును, ఆ పురము నెలవైయుండెను. (దో॥ 29)

చౌ- జహఁ తహఁ నర రఘుపతి గున గావహిఁ। బైఠి పరసపర ఇహఇ సిఖావహిఁ॥
భజహు ప్రనత ప్రతిపాలక రామహి। సోభా సీల రూప గున ధామహి ॥ 1 ॥
జలజ బిలోచన స్యామల గాతహి। పలక నయన ఇవ సేవక త్రాతహి ॥
ధృత సర రుచిర చాప తూనీరహి। సంత కంజ బన రబి రనధీరహి॥ 2 ॥
కాల కరాల బ్యాల ఖగరాజహి। నమత రామ అకామ మమతా జహి ॥
లోభ మోహ మృగజూథ కిరాతహి। మనసిజ కరి హరి జన సుఖదాతహి॥ 3 ॥
సంసయ సోక నిబిడ తమ భానుహి। దనుజ గహన ఘన దహన కృసానుహి ॥
జనకసుతా సమేత రఘుబీరహి। కస న భజహు భంజన భవ భీరహి ॥ 4 ॥
బహు బాసనా మసక హిమ రాసిహి। సదా ఏకరస అజ అబినాసిహి ॥
ముని రంజన భంజన మహి భారహి। తులసిదాస కే ప్రభుహి ఉదారహి ॥ 5 ॥

అచటి ప్రజలందఱును శ్రీరామునిగుణములనే కీర్తించుచుండిరి. శరణాగతరక్షకుడు, రూపగుణశీల శోభాయుతుడు ఐన శ్రీరాముని భజింపుడని ఒకరికొకరు ఉపదేశములను చేయుచుండిరి. ఇంకను వారు ఇట్లు నుడువుచుండిరి." కమలనేత్రుడు శ్యామసుందరుడు ఐన ప్రభువును భజింపుడు. తనభక్తులను కంటికిఱెప్పవలె కాపాడెడి ఆ ప్రభువును భజింపుడు. అతడు సుందరములైన ధనుర్బాణములను, తూణీరమును ధరించిన వాడు, సజ్జనులనెడి కమలవనమును వికసింపజేయు సూర్యుడు, మృత్యువనెడి భయంకరసర్పమును కబళించుఖగరాజు, స్వార్థభావరహితులై ప్రణమిల్లినవారిఅహంకారమమకారములను దూరముచేయు ప్రభువు, లోభము, మోహము అను మృగములను రూపుమాపు వేటగాడు, కామమనెడి గజమును పరిమార్చెడి సింహము, సేవకులకు సుఖములను చేకూర్చుచు, వారి శోకసంకటములనెడి చిమ్మ చీకట్లను పటాపంచలొనర్చు సూర్యుడు, రాక్షసులనెడి వనమును భస్మమొనర్చుటలో అగ్నితుల్యుడు. జననమరణభయమును దూరమొనర్చునట్టి జానకీరాముని భజింపుడు. అనేకపూర్వజన్మవాసనలనెడి దోమలను నాశమొనర్చు హిమరాశియైన శ్రీరాముని సేవింపుడు. సదా పరిణామరహితుడు, జన్మమృత్యువులు లేనివాడు, మునులకు బ్రహ్మానందమును గూర్చువాడు, పృథ్వీభారమును బాపువాడు, ఉదారగుణసంపన్నుడునై తులసీదాసునకు ప్రభువగు శ్రీ సీతారామచంద్రుని స్మరింపుడు." (చౌ॥ 1-5)

దో- ఏహి బిధి నగర నారి నర, కరహిఁ రామ గున గాన।
సానుకూల సబ పర రహహిఁ, సంతత కృపానిధాన ॥ 30 ॥

ఈ విధముగా నగరప్రజలందఱును శ్రీరామచంద్రునిగుణములను గానము చేయుచుండిరి. కృపానిధియైన శ్రీరాముడు వారియెడల అత్యంతప్రసన్నుడై యుండెను. (దో॥ 30)

చౌ- జబ తే రామ ప్రతాప ఖగేసా । ఉదిత భయఉ అతి ప్రబల దినేసా ॥
పూరి ప్రకాస రహెఉ తిహుఁ లోకా । బహుతేన్హ సుఖ బహుతన మన సోకా ॥ 1 ॥
జిన్హహి సోక తే కహఉఁ బఖానీ । ప్రథమ అబిద్యా నిసా నసానీ ॥
అఘ ఉలూక జహఁ తహాఁ లుకానే । కామ క్రోధ కైరవ సకుచానే ॥ 2 ॥
బిబిధ కర్మ గున కాల సుభాఊ । ఏ చకోర సుఖ లహహిఁ న కాఊ ॥
మత్సర మాన మోహ మద చోరా । ఇన్హ కర హునర న కవనిహుఁ ఓరా ॥ 3 ॥
ధరమ తడాగ గ్యాన బిగ్యానా । ఏ పంకజ బికసే బిధి నానా ॥
సుఖ సంతోష బిరాగ బిబేకా । బిగత సోక ఏ కోక అనేకా ॥ 4 ॥

(కాకభుశుండి తెలుపుచున్నాడు) ఓ పక్షిరాజా! గరుడుడా! శ్రీరామచంద్రునిప్రభుత్వమనెడి ప్రచండసూర్యోదయమైనప్పటినుండియు ముల్లోకములయందంతటను నిరుపమానప్రకాశము నిండెను. దీనివలన పెక్కుమందికి సుఖము, ఇతరులకు దుఃఖము కలిగెను. దుఃఖితులైన వారిని గూర్చి వివరింతును. (ముల్లోకములును ప్రకాశమానములు కాగానే) అవిద్యయను రాత్రి అంతరించెను. పాపములనెడి గ్రుడ్లగూబలు ఎక్కడివక్కడ దాగుకొనెను. కామక్రోధములనెడి కుముదములు ముకుళించుకొనెను. బంధకారకములగు వివిధకర్మలు, గుణములు, కాలస్వభావములు అనెడి చకోరపక్షులు సుఖములను కోల్పోయెను. అభిమానము, మోహము, మదము, మత్సరము అనెడి చోరులు తమ చాతుర్యమును చూపుటకు అవకాశమే లేకుండెను. కాని ధర్మమనెడి సరోవరమున జ్ఞానవిజ్ఞానములనెడి నానావిధ కమలములు వికసించెను. సుఖ సంతోషములు, వివేక వైరాగ్యములు అను చక్రవాక పక్షులు శోకరహితములాయెను. (చౌ॥ 1-4)

దో- యహ ప్రతాప రబి జాకేఁ, ఉర జబ కరఇ ప్రకాస ।
పఛిలే బాఢహిఁ ప్రథమ జే, కహే తె పావహిఁ నాస ॥ 31 ॥

ఎవరి హృదయకమలములపై శ్రీరామభద్రుని ప్రభుత్వమనెడి సూర్యకిరణములు ప్రసరించునో వారిలో ధర్మము, జ్ఞానవిజ్ఞానములు, వివేకవైరాగ్యములు, సుఖసంతోషములు పెంపొందును, అవిద్య, పాపము, కామ క్రోధములు, కాల కర్మగుణ స్వభావములు అంతరించును. (దో॥ 31)

సనకాదులు శ్రీరాముని దర్శించుట

చౌ- భ్రాతన్హ సహిత రాము ఏక బారా । సంగ పరమ ప్రియ పవనకుమారా॥
సుందర ఉపబన దేఖన గఏ । సబ తరు కుసుమిత పల్లవ నఏ॥ 1 ॥
జాని సమయ సనకాదిక ఆఏ । తేజ పుంజ గున సీల సుహాఏ ॥
బ్రహ్మానంద సదా లయలీనా । దేఖత బాలక బహుకాలీనా ॥ 2 ॥

రూప ధరేఁ జను చారిఉ బేదా । సమదరసీ ముని బిగత బిభేదా ॥
ఆసా బసన బ్యసన యహ తిన్హహీఁ । రఘుపతి చరిత హోఇ తహఁ సునహీఁ ॥ 3 ॥
తహఁ రహే సనకాది భవానీ । జహఁ ఘటసంభవ మునిబర గ్యానీ ॥
రామ కథా మునిబర బహు బరనీ। గ్యాన జోని పావక జిమి అరనీ ॥ 4 ॥

ఒకసారి శ్రీరామచంద్రప్రభువు సోదరులను వెంటబెట్టుకొని, హనుమంతునితో గూడి, అందమైన ఒక ఉపవనమును జూచుటకు వెళ్లెను. ఆ తోటలోని వృక్షములన్నియును సుమశోభితములై యుండెను. అవి చిగురుటాకులతో రమణీయములై యుండెను. అది సరియైన సమయమని గ్రహించి, సనకాది మహామునులచ్చటికేతెంచిరి. వారుతేజోరాసులు, సద్గుణశీలసంపన్నులు, సర్వదా బ్రహ్మానందనిమగ్నులు. చూచుటకు బాలురవలెనున్నను జ్ఞానవయోవృద్ధులు, చతుర్వేదములే సాక్షాత్కరించినట్లుండిరి. ఆ మునులు సమదృష్టిగలవారు, భేదభావములకు అతీతులు, (సర్వత్ర బ్రహ్మమునే దర్శించువారు.) దిసమొలలవారు. శ్రీ రఘునాథుని కథా ప్రసంగములు జరుగు చోట వారు వాటిని ప్రత్యక్షముగా వినుచుందురు. అది వారి స్వభావము (శివుడు పలుకుచున్నాడు) శర్వాణీ! సనకాదిమునులు అంతకుముందు అగస్త్యుని ఆశ్రమమునకు వెళ్లియుండిరి. అచ్చట అగస్త్యమహాముని వారికి శ్రీరామునిగాథను వివిధరీతుల వర్ణించి చెప్పియుండెను. శ్రీరామకథాశ్రవణమువలన వారిలో 'రామ దర్శనాభిలాష' పెల్లుబికెను. ఆ కోరికతో వారు శ్రీరాముని జూడవచ్చిరి. అరణి అగ్నిని ఉత్పన్నము చేయునట్లు రామకథలు జ్ఞానోదయమును కలిగించును. (చౌ॥ 1-4)

దో- దేఖి రామ ముని ఆవత, హరషి దండవత కీన్హ।
స్వాగత పూఁఛి పీత పట, ప్రభు బైఠన కహఁ దీన్హ॥ 32 ॥

శ్రీరాముడు సనకాదిమునులను చూడగానే వారికి సాష్టాంగప్రణామములను ఆచరించి, కుశలములనడిగి, వారికి (కూర్చొనుటకు) ఆసనముగా తనపట్టు పీతాంబరమును పఱచెను. (దో॥ 32)

చౌ- కీన్హ దండవత తీనిఉఁ భాఈ । సహిత పవనసుత సుఖ అధికాఈ ॥
ముని రఘుపతి ఛబి అతుల బిలోకీ । భఏ మగన మన సకే న రోకీ ॥ 1 ॥
స్యామల గాత సరోరుహ లోచన । సుందరతా మందిర భవ మోచన ॥
ఎకటక రహే నిమేష న లావహీఁ । ప్రభు కర జోరేఁ సీస నవావహీఁ ॥ 2 ॥
తిన్హ కై దసా దేఖి రఘుబీరా। స్రవత నయన జల పులక సరీరా ॥
కర గహి ప్రభు మునిబర బైఠారే। పరమ మనోహర బచన ఉచారే॥ 3 ॥
ఆజు ధన్య మైఁ సునహు మునీసా । తుమ్హరేఁ దరస జాహిఁ అఘ ఖీసా ॥
బడే భాగ పాఇబ సతసంగా । బినహిఁ ప్రయాస హోహిఁ భవ భంగా ॥ 4 ॥

తదనంతరము హనుమంతునితోగూడి ముగ్గురుసోదరులును వారికి దండప్రణామముల నాచరించిరి. అందఱును ప్రసన్నులైరి. శ్రీ రఘురాముని నిరుపమానసౌందర్యము వారి మనస్సులను దోచెను. ఆ దర్శనానందములో వారు పరవశులైయుండిరి. మనసులు వారి అధీనములో లేకుండెను. భవభయమును పాఱద్రోలు నట్టి శ్యామశరీరుడు,

కమలనయనుడు, సౌందర్యరాశియునైన శ్రీరామచంద్రుని వారు ఱెప్పలార్పక తనివిదీరజూచుచు నిలబడిపోయిరి. అంజలి ఘటించి, ప్రభువు వారియెదుట వినమ్రుడై నిలిచియుండెను. వారిప్రేమపారవశ్యస్థితిని చూచి, రఘురాముని కన్నులలో ప్రేమాశ్రువులు నిండెను. తనువు రోమాంచమయ్యెను. ప్రభువు వారిచేతులను బట్టుకొని కూర్చుండబెట్టి, మధురముగా పలికెను. "మునీశ్వరులారా! నేడు నేను ధన్యుడను. మీ దర్శనమాత్రముననే పాపములన్నియును నశించును. సజ్జనులసాంగత్యము మహద్భాగ్యవశమున లభించును. దానివలన ఎట్టిశ్రమయు లేకుండగనే జననమరణచక్రము భంగమగును. (చౌ॥ 1-4)

దో- సంత సంగ అపబర్గ కర, కామీ భవ కర పంథ।
కహహిఀ సంత కబి కోబిద, శ్రుతి పురాన సదగ్రంథ ॥ 33 ॥

సజ్జనుల సాంగత్యము మోక్షమును ప్రసాదించును. కాముకుల సాంగత్యము భవబంధములలో చిక్కుపడజేయును. సజ్జనులు, కవులు, పండితులు, వేదపురాణాదిగ్రంథములు ఇట్లే నుడువుచుండుట లోకవిదితము. (దో॥ 33)

చౌ- సుని ప్రభు బచన హరషి ముని చారీ। పులకిత తన అస్తుతి అనుసారీ ॥
జయ భగవంత అనంత అనామయ। అనఘ అనేక ఏక కరునామయ ॥ 1 ॥
జయ నిర్గున జయ జయ గున సాగర । సుఖ మందిర సుందర అతి నాగర ॥
జయ ఇందిరా రమన జయ భూధర । అనుపమ అజ అనాది సోభాకర ॥ 2 ॥
గ్యాన నిధాన అమాన మానప్రద। పావన సుజస పురాన బేద బద ॥
తగ్య కృతగ్య అగ్యతా భంజన। నామ అనేక అనామ నిరంజన ॥ 3 ॥
సర్బ సర్బగత సర్బ ఉరాలయ । బససి సదా హమ కహుఀ పరిపాలయ ॥
ద్వంద బిపతి భవ ఫంద బిభంజయ । హృది బసి రామ కామ మద గంజయ ॥ 4 ॥

శ్రీరామచంద్రప్రభువచనములను విని, నలుగురు మునీశ్వరులును హర్షించిన వారై, పులకిత గాత్రులై స్తుతింపసాగిరి. "భగవన్! మీకు జయము. మీరు అనంతులు, నిర్వికారులు, అనఘులు, అనేకరూపములు గల్గియున్నను మీరద్వితీయులు. కరుణామయులు, త్రిగుణరహితా! గుణసాగరా! మీకు జయము. మీరు సుఖధాములు, సుందరులు, కడుసమర్థులు. ఓ ఇందిరారమణా! భూధరా! మీకు జయము. మీరు నిరుపమానులు, జన్మరహితులు, అనాది, సౌందర్య నిధులు. జ్ఞానమునకు ఆధారులు. అహంభావము, మదము లేనివారు. గౌరవయశస్సులను గూర్చువారు. వేదపురాణములు మీ పావనయశోవైభవములను స్తుతించుచుండును. మీరు తత్త్వజ్ఞులు, సేవకుల సేవలను గుర్తించువారు. అజ్ఞానమును పాఱద్రోలువారు. నిరంజనులు, మీకనేక నామములున్నను నామమునకు అతీతులు. సర్వరూపులు, సర్వవ్యాప్తులు. అందఱి హృదయములలో నివసించియుండువారు. మమ్ము పాలింపుడు. రాగద్వేషములు, హర్షవిషాదములు, జన్మమృత్యువులు మొదలగు ద్వంద్వములనుండియు, సంసారవ్యామోహములనుండియు మమ్ము కాపాడుడు. శ్రీ రామా! మీరు మా హృదయములలో నివసించి, కామమును, మదమును తొలగింపుడు. (చౌ॥ 1-4)

దో- పరమానంద కృపాయతన, మన పరిపూరన కామ ।
ప్రేమ భగతి అనపాయనీ, దేహు హమహి శ్రీరామ ॥ 34 ॥

ఓ పరమానంద స్వరూపా! కృపానిధానా! మనోభీష్ట ప్రదాతా! శ్రీరామా! మాకు మీ నిశ్చలభక్తిని ప్రసాదింపుడు. (దో॥ 34)

చౌ- దేహు భగతి రఘుపతి అతి పావని । త్రిబిధి తాప భవ దాప నసావని ॥
ప్రనత కామ సురధేను కలపతరు । హౌఇ ప్రసన్న దీజై ప్రభు యహ బరు ॥ 1 ॥
భవ బారిధి కుంభజ రఘునాయక । సేవత సులభ సకల సుఖ దాయక ॥
మన సంభవ దారున దుఖ దారయ । దీనబంధు సమతా బిస్తారయ ॥ 2 ॥
ఆస త్రాస ఇరిషాది నివారక । బినయ బిబేక బిరతి బిస్తారక ॥
భూప మౌలి మని మండన ధరనీ । దేహి భగతి సంసృతి సరి తరనీ ॥ 3 ॥
ముని మన మానస హంస నిరంతర । చరన కమల బందిత అజ సంకర ॥
రఘుకుల కేతు సేతు శ్రుతి రచ్ఛక । కాల కరమ సుభాఉ గున భచ్ఛక ॥ 4 ॥
తారన తరన హరన సబ దూషన । తులసిదాస ప్రభు త్రిభువన భూషన ॥ 5 ॥

ఓ రఘునాథా! మాకు మీ నిర్మలభక్తిని ప్రసాదింపుడు. అది మమ్ము అత్యంత పవిత్రులనుగా చేయును, తాపత్రయములనుండియు, జననమరణక్లేశములనుండియు రక్షించును. శరణుజొచ్చినవారికోరికలను దీర్చు కామధేనువు, కల్పతరువు ఐన ప్రభూ! ప్రసన్నుడవై మాకు ఈ వరమును ప్రసాదింపుము. ఓ రఘునాథా! మీరు జన్మమృత్యురూపసముద్రమును శుష్కింపజేయుటయందు అగస్త్యులవంటివారు. సేవకులకు సులభుడవు, సుఖప్రదాతవు. దీనబంధూ! మనోజనితదుస్సహదుఃఖములను రూపుమాపువాడవు. మాలో సమదృష్టిని విస్తరింపజేయుడు. ఆశాభయములను, ఈర్ష్యను తొలగించి, మీరు వినయవివేకవైరాగ్యములను విస్తరింపజేయువారు. రాజమకుటమణీ! పృథ్వీ భూషణమా! జనన మరణ నిరంతర ప్రవాహమును దాటుటకు నౌకయైన మీ పరమభక్తిని ప్రసాదింపుడు. మునిమానససరోవరహంసమా! బ్రహ్మ శివులకును మీ చరణకమలములు పూజనీయములు. రఘువంశశిరోమణీ! నీవు వేదమర్యాదలను రక్షించువాడవు, కాల, కర్మ, స్వభావ, గుణబంధములనుండి ముక్తిని ప్రసాదించువాడవు, సంసారసాగరమునుండి తరింపజేయువాడవును, ముక్తిస్వరూపుడవును నీవే. నీవు సర్వదోషములను తొలగించువాడవు. తులసీదాసునకు స్వామివి. త్రిభువనములకును అలంకారమైన వాడవు." (చౌ॥ 1-5)

దో- బార బార అస్తుతి కరి, ప్రేమ సహిత సిరు నాఇ ।
బ్రహ్మ భవన సనకాది గే, అతి అభీష్ట బర పాఇ ॥ 35 ॥

ఈ విధముగా స్వామిని అనేకవిధముల స్తుతించి, భక్తి ప్రపత్తులతో ప్రణమిల్లి, తాము కోరుకొనిన వరములను పొంది, సనకాది మహామునులు బ్రహ్మలోకమునకు చేరిరి. (దో॥ 35)

చౌ- సనకాదిక బిధి లోక సిధాఏ । భ్రాతన్హ రామ చరన సిరు నాఏ ॥
పూఛత ప్రభుహి సకల సకుచాహీం । చితవహిం సబ మారుతసుత పాహీం ॥ 1 ॥
సునీ చహహిం ప్రభు ముఖ కై బానీ । జో సుని హోఇ సకల భ్రమ హానీ ॥
అంతరజామీ ప్రభు సభ జానా । బూఝత కహహు కాహ హనుమానా ॥ 2 ॥
జోరి పాని కహ తబ హనుమంతా । సునహు దీనదయాల భగవంతా ॥
నాథ భరత కఛు పూంఛన చహహీం । ప్రస్న కరత మన సకుచత అహహీం ॥ 3 ॥
తుమ్హ జానహు కపి మోర సుభాఊ । భరతహి మోహి కఛు అంతర కాఊ ॥
సుని ప్రభు బచన భరత గహె చరనా । సునహు నాథ ప్రనతారతి హరనా ॥ 4 ॥

సనకాదిమునులు బ్రహ్మలోకమునకు వెళ్లిన పిదప సోదరులందఱును శ్రీరామచంద్రునకు శిరసా ప్రణమిల్లిరి. (ఒక విషయమును గూర్చి) ప్రభువునడుగుటకు సంకోచించుచు ఆసోదరులు మారుతి వైపు చూచిరి. అన్ని భ్రమలను నివారించు ప్రభువాణిని 'ఆయన ముఖతః' వినదలిచిరి. అంతర్యామియైన ప్రభువునకు అన్నియు తెలియును. ఐనను ఆయన 'మారుతీ! విషయమేమి? తెలుపుము-' అని పలికెను. అపుడు వాయుసుతుడు చేతులు జోడించి, ఇట్లనెను. "దీనదయాళూ! ప్రభూ! భరతులవారేదియో అడుగదలచినారు. కాని అడుగుటకు వారిమనస్సు సంకోచ పడుచున్నది." శ్రీరామచంద్రుడు నుడివెను. "హనుమా! నీవు నాస్వభావమును ఎఱుగుదువు. నాకును భరతునకును మధ్య ఎట్టి భేదమూలేదు." ప్రభు వచనములను విని, భరతుడు ఆయన పాదములను పట్టుకొని వచించెను. "ప్రభూ! శరణాగత దుఃఖహరణా! వినుము. (చౌ॥ 1-4)

సోదరులకు శ్రీరాముని ఉపదేశము

దో- నాథ న మోహి సందేహ కఛు, సపనెహుం సోక న మోహ ।
కేవల కృపా తుమ్హారిహి, కృపానంద సందోహ ॥ 36 ॥

ప్రభూ! ఎట్టి సందేహము గాని, శోక మోహములు గాని, స్వప్నములోగూడ నాకు కలుగవు. దయానిధీ! ఆనంద స్వరూపా! ఇది కేవలము మీ కృపాఫలమే. (దో॥ 36)

చౌ- కరఉం కృపానిధి ఏక ఢిఠాఈ । మైం సేవక తుమ్హ జన సుఖదాఈ ॥
సంతన్హ కై మహిమా రఘురాఈ । బహు బిధి బేద పురానన్హ గాఈ ॥ 1 ॥
శ్రీముఖ తుమ్హ పుని కీన్హి బడాఈ । తిన్హ పర ప్రభుహి ప్రీతి అధికాఈ ॥
సునా చహఉం ప్రభు తిన్హ కర లచ్ఛన । కృపాసింధు గున గ్యాన బిచచ్ఛన ॥ 2 ॥
సంత అసంత భేద బిలగాఈ । ప్రనతపాల మోహి కహహు బుఝాఈ ॥
సంతన్హ కే లచ్ఛన సును భ్రాతా । అగనిత శ్రుతి పురాన బిఖ్యాతా ॥ 3 ॥
సంత అసంతన్హి కై అసి కరనీ । జిమి కుఠార చందన ఆచరనీ ॥
కాటఇ పరసు మలయ సును భాఈ । నిజ గున దేఇ సుగంధ బసాఈ ॥ 4 ॥

ఐనప్పటికిని ఓ దయానిధానా! సాహసించి ఒక విన్నపమును జేసెదను. నేను మీ సేవకుడను. మీరు సేవకులకు సుఖప్రదాతలు. రఘునాథా! వేదపురాణములు సజ్జనుల మహత్త్వమును గూర్చి మిగుల ప్రస్తుతించినవి. మీరుగూడ 'మీ ముఖతః' వారిని ప్రశంసించితిరి. వారిపై మీ ప్రేమ అపారము. ప్రభూ! నేను సజ్జనులలక్షణములను వినగోరెదను. మీరు దయానిధులు, జ్ఞాన గుణ సముద్రులు. శరణాగతరక్షకా! సాధు-అసాధువులలోగల భేదములను వివరింపుడు." శ్రీరాముడు పలికెను. "సోదరులారా! వినుడు. సజ్జనుల లక్షణములు అనేకములు. అవి వేదపురాణములలో ప్రసిద్ధములు. సజ్జనులు చందనవృక్షమువంటివారు. దుర్జనులు గొడ్డలివంటివారు. గొడ్డలి చందనవృక్షమును నఱికివేయును. కాని! చందనవృక్షము తనను నఱికినగొడ్డలికే తన సువాసనను గూర్చును. (చౌ॥ 1-4)

దో- తాతే సుర సీసన్హ చఢత, జగ బల్లభ శ్రీఖండ।
అనల దాహి పీటత ఘనహిఁ, పరసు బదన యహ దండ ॥ 37 ॥

ఈ స్వాభావికగుణములవలననే చందనము అందఱికిని ప్రియమైనది. అది దైవశిరస్సులను గూడ అధిరోహించును. కాని అప్రియమైనందున గొడ్డలి ముఖమును నిప్పున గాల్చి, సమ్మెటతో గొట్టెదరు. (దో॥ 37)

చౌ- బిషయ అలంపట సీల గునాకర। పర దుఖ దుఖ సుఖ సుఖ దేఖే పర॥
సమ అభూతరిపు బిమద బిరాగీ। లోభామరష హరష భయ త్యాగీ ॥ 1 ॥
కోమలచిత దీనన్హ పర దాయా। మన బచ క్రమ మమ భగతి అమాయా॥
సబహి మానప్రద ఆపు అమానీ। భరత ప్రాన సమ మమ తే ప్రానీ॥ 2 ॥
బిగత కామ మమ నామ పరాయన। సాంతి బిరతి బినతీ ముదితాయన ॥
సీతలతా సరలతా మయత్రీ। ద్విజ పద ప్రీతి ధర్మ జనయత్రీ॥ 3 ॥
ఏ సబ లచ్ఛన బసహిఁ జాసు ఉర। జానేహు తాత సంత సంతత ఫుర ॥
సమ దమ నియమ నీతి నహిఁ డోలహిఁ। పరుష బచన కబహూఁ నహిఁ బోలహిఁ ॥ 4 ॥

సజ్జనులు విషయవాసనాలోలురు గారు. వారు సుశీలసద్గుణాకరులు. ఇతరులదుఃఖములను తమదుఃఖములుగా, ఇతరుల సుఖములను తమ సుఖములుగా భావించెదరు. వారు అన్నిటి యందును, అన్ని చోట్లను అన్ని సమయములయందును సమత్వము కలిగి యుందురు. వారి మనస్సులలో శత్రుత్వము ఉండదు. వారు అభిమానరహితులు, విరాగులు. వారిలో లోభము, క్రోధము, హర్షము, భయము లేశమాత్రముగూడ ఉండవు. వారి హృదయములు కోమలములు, దీనులయెడ, దుఃఖితులపైనను దయచూపుదురు. మనోవాక్కర్మలచే నాపై నిష్కపటభక్తిని గల్గి యుందురు. వారు స్వయముగా అభిమాన రహితులై ఇతరులను సమ్మానించెదరు. భరతా! ఇట్టి సజ్జనులు నాకు ప్రాణతుల్యులు. వారికి ఎట్టి కోరికలును ఉండవు. వారు నా నామస్మరణమునందే నిరతులు. సజ్జనులు శాంతి, వైరాగ్యము, వినయము, ప్రసన్నత కలిగి యుందురు. వారిలో శీతలత్వము, సరళత, అందఱియెడ మిత్రభావము, బ్రాహ్మణభక్తి ఉండును. ఇదియే ధర్మమునకు మూలము. సోదరా! ఈ లక్షణములు గల వారిని సజ్జనులుగా భావింపుము. వారు శమ, దమ, నియమ, నీతి మార్గములనుండి ఎన్నడునూ వైదొలగరు. వారెప్పుడును పరుష వచనములను పలుకరు. (చౌ॥ 1-4)

దో- నిందా అస్తుతి ఉభయ సమ, మమతా మమ పద కంజ ।
తే సజ్జన మమ ప్రానప్రియ, గున మందిర సుఖ పుంజ ॥ 38 ॥

నిందాస్తుతులను సమానముగా భావించువారు, నా పాదపద్మములయందు అనన్యప్రేమ కలిగియుండువారు సజ్జనులు. వారు నాకు ప్రాణసములు. గుణధాములు, ఆనందస్వరూపులు. (దో॥ 38)

చౌ- సునహు అసంతన్హ కేర సుభాఊ । భూలెహుఁ సంగతి కరిఅ న కాఊ ॥
తిన్హ కర సంగ సదా దుఖదాఈ । జిమి కపిలహి ఘాలఇ హరహాఈ ॥ 1 ॥
ఖలన్హ హృదయఁ అతి తాప బిసేషీ । జరహిఁ సదా పర సంపతి దేఖీ ॥
జహఁ కహుఁ నిందా సునహిఁ పరాఈ । హరషహిఁ మనహుఁ పరీ నిధి పాఈ ॥ 2 ॥
కామ క్రోధ మద లోభ పరాయన । నిర్దయ కపటీ కుటిల మలాయన ॥
బయరు అకారన సబ కాహూ సోఁ । జో కర హిత అనహిత తాహూ సోఁ ॥ 3 ॥
ఝూఠఇ లేనా ఝూఠఇ దేనా । ఝూఠఇ భోజన ఝూఠ చబేనా ॥
బోలహిఁ మధుర బచన జిమి మోరా । ఖాఇ మహా అహి హృదయ కఠోరా ॥ 4 ॥

ఇక దుర్జనుల లక్షణములను వినుము. పొరపాటునగూడ వారితో సాంగత్యము చేయరాదు. వారి సహవాసము దుఃఖములకు కారణము. దుర్లక్షణములుగల గోవుతో కలిసి తిరుగుటవలన మంచి కపిలగోవుగూడ అట్లే మాఱును. దుష్టులైన వారి హృదయములయందు సంతాపమధికము. వారు ఇతరులసుఖసంపదలను జూచి, అసూయ పడెదరు. ఎప్పుడైనను ఇతరులను గూర్చిన నిందలను విన్నచో త్రోవలో నిధి దొరికినంతగ సంతోష పడెదరు. వారు కామక్రోధలోభమదపరాయణులు. నిర్దయులు, కపటులు, కుటిలురు, పాపిష్ఠులు. వారు అకారణముగా ఇతరులతో వైరము పూనెదరు. మేలుచేసినవారికే కీడు తలపెట్టెదరు. వారి ఆదానప్రదానములన్నియును సత్యదూరములు, స్వార్థదృష్టితో చేయబడునవి. అనృతమే వారిభోజనము. వారు అన్ని విషయములయందును అనృతమే పలికెదరు. నెమలికూత (క్రేంకారము)మధురము. కాని దాని ఆహారము మహావిషసర్పములు. అట్లే దుర్జనుల మాటలు మిక్కిలి మధురములు. కాని వారి హృదయములు మిగులవిషపూరితములు, కఠినములు. (చౌ॥ 1-4)

దో- పర ద్రోహీ పర దార రత, పర ధన పర అపబాద ।
తే నర పాఁవర పాపమయ, దేహ ధరేఁ మనుజాద ॥ 39 ॥

దుష్టులు ఇతరులతో నిష్కారణముగా వైరముపూనెదరు. పరస్త్రీలయందును, ధనమునందును ఆసక్తులైయుందురు. పరులు నిందలపాలైనచో సంతోషపడుచుందురు. వారు నీచులు, పాపాత్ములు, మానవశరీరములను ధరించిన రాక్షసులు. (దో॥ 39)

చౌ- లోభఇ ఓఢన లోభఇ డాసన । సిస్నోదర పర జమపుర త్రాస న ॥
కాహూ కీ జౌఁ సునహిఁ బడాఈ । స్వాస లేహిఁ జను జూడీ ఆఈ ॥ 1 ॥

జబ కాహూ కై దేఖహిం బిపతీ । సుఖీ భఏ మానహుఁ జగ నృపతీ ॥
స్వారథ రత పరివార బిరోధీ। లంపట కామ లోభ అతి క్రోధీ ॥ 2 ॥
మాతు పితా గుర బిప్ర న మానహిం । ఆపు గఏ అరు ఘాలహిం ఆనహిం ॥
కరహిం మోహ బస ద్రోహ పరావా । సంత సంగ హరి కథా న భావా ॥ 3 ॥
అవగున సింధు మందమతి కామీ। బేద బిదూషక పరధన స్వామీ ॥
బిప్ర ద్రోహ పర ద్రోహ బిసేషా । దంభ కపట జియఁ ధరేఁ సుబేషా ॥ 4 ॥

దుర్మార్గులకు లోభమే దుప్పటి, లోభమే పఱుపు. (లోభములోనే మునిగి యుందురు.) ఆహార మైథునములయందే నిరతులైయుందురు. యమలోకభయము వారికిఉండదు. ఇతరుల అభివృద్ధిని చూచినను, విన్నను జ్వర పీడితులవలె నిట్టూర్పులు వదలెదరు. ఇతరులకు విపత్తు కల్గినపుడు చూచినను, విన్నను విశ్వమున కంతటికిని రాజైనంతగా సంతోషింతురు. వారు కటికి స్వార్థపరులు. వారు కామలోభలంపటులై, మిక్కిలి క్రోధస్వభావులై, తమ కుటుంబ సభ్యులతోగూడ విరోధము కల్గి యుందురు. వారు తల్లిదండ్రులను, గురువులను, బ్రాహ్మణులను అంతే గాదు ఎవ్వరినీ గుర్తింపరు, గౌరవింపరు. తాము నశించుటయే గాక ఇతరులను గూడ నష్టపఱచెదరు. మోహవశమున ఇతరులతో వైరము వహింతురు. వారికి సజ్జనసాంగత్యమునగాని, హరికథలయందుగాని అభిలాషయేయుండదు. వారు దుర్గుణసాగరులు. మందబుద్ధులు, కాముకులు, వేదములను దూషించువారు. పరధనములనుకబళించువారు. బ్రాహ్మణులకును, విశేషముగా దేవతలకును, కడకు పరమాత్మకును ద్రోహము చేయుదురు. వారి హృదయము దంభ కపటపూరితము. వంచన చేయుటయే వారి స్వభావము. వారు పయోముఖ విషకుంభములు. చూచుటకు సజ్జనుల వలె కన్పింతురు. (చౌ॥ 1-4)

దో- ఐసే అధమ మనుజ ఖల, కృతజుగ త్రేతాఁ నాహిం ।
ద్వాపర కఛుక బృంద బహు, హోఇహహిం కలిజుగ మాహిం ॥ 40 ॥

ఇట్టి అధములు, దుష్టులైన మనుజులు. కృతయుగమునందును, త్రేతాయుగమునందును ఉండరు. ద్వాపరయుగములో స్వల్పముగా ఉండెదరు. కాని కలియుగములో వీరు కోకొల్లలు. వీరి సంఖ్యఅపారము, అగణ్యము. (దో॥ 40)

చౌ- పర హిత సరిస ధర్మ నహిం భాఈ । పర పీడా సమ నహిం అధమాఈ ॥
నిర్నయ సకల పురాన బేద కర । కహేఉఁ తాత జానహిం కోబిద నర ॥ 1 ॥
నర సరీర ధరి జే పర పీరా । కరహిం తె సహహిం మహా భవ భీరా ॥
కరహిం మోహ బస నర అఘ నానా । స్వారథ రత పరలోక నసానా ॥ 2 ॥
కాలరూప తిన్హ కహఁ మైం భ్రాతా । సుభ అరు అసుభ కర్మ ఫల దాతా ॥
అస బిచారి జే పరమ సయానే । భజహిం మోహి సంసృత దుఖ జానే ॥ 3 ॥
త్యాగహిం కర్మ సుభాసుభ దాయక । భజహిం మోహి సుర నర ముని నాయక ॥
సంత అసంతన్హ కే గున భాషే। తే న పరహిం భవ జిన్హ లఖి రాఖే ॥ 4 ॥

సోదరా! పరోపకారముతో సమానమైన ధర్మము లేనే లేదు. ఇతరులకు కీడు చేయుటకంటెను వేఱొక పాపమే లేదు. నాయనా! వేదపురాణములలో తెలుపబడిన విషయములను నీకు సంగ్రహముగా వినిపించితిని. పండితులు వీటిని ఎఱుగుదురు. మానవశరీరములను పొందియు ఇతరులకు కీడు తలపెట్టువారు జననమరణచక్రములో పరిభ్రమించుచు, క్లేశములను అనుభవింపవలసియుండును. మనుష్యులు మోహవశమున స్వార్థములో మునిగి, పెక్కు పాపములను చేయుచుందురు. అందువలన వారు సద్గతులను పొందజాలరు. పైగా నరకయాతనలకు గుఱియగుదురు. సోదరా! నేను వారికి యమునితో సమానుడను. వారి మంచి, చెడుకర్మలకు తగినఫలములను ఒసంగెదను. దీనిని ఎఱింగి జ్ఞానులు, సంసారము దుఃఖ రూపమని తెలిసికొని, నన్ను భజింతురు. శుభాశుభఫలములనిచ్చు కర్మలను వదలి, వారు దేవతలకును, మనుష్యులకును, మునీశ్వరులకును అధి దేవతనైన నన్ను భక్తితో భజింతురు. ఇంత వరకును సజ్జన దుర్జనుల లక్షణములను తెల్పితిని. ఈ జనుల గుణదోషములను ఎఱింగిన వారు జననమరణచక్రములో పడరు. (చౌ॥ 1-4)

దో- సునహు తాత మాయా కృత, గున అరు దోష అనేక।
గున యహ ఉభయ న దేఖిఅహిఁ, దేఖిఅ సో అబిబేక ॥ 41 ॥

నాయనా! వినుము. లోకములోని గుణ దోషములు అన్నియును మాయాకల్పితములే. ఈ రెండింటిని చూడకుండుటయే వివేకము. వాటిని చూచుట అవివేకము. (దో॥ 41)

చౌ- శ్రీముఖ బచన సునత సబ భాఈ । హరషే ప్రేమ న హృదయఁ సమాఈ ॥
కరహిఁ బినయ అతి బారహిఁ బారా । హనూమాన హియఁ హరష అపారా ॥ 1 ॥
పుని రఘుపతి నిజ మందిర గఏ । ఏహి బిధి చరిత కరత నిత నఏ ॥
బార బార నారద ముని ఆవహిఁ । చరిత పునీత రామ కే గావహిఁ ॥ 2 ॥
నిత నవ చరిత దేఖి ముని జాహీఁ । బ్రహ్మలోక సబ కథా కహాహీఁ ॥
సుని బిరంచి అతిసయ సుఖ మానహిఁ । పుని పుని తాత కరహు గున గానహిఁ ॥ 3 ॥
సనకాదిక నారదహి సరాహహిఁ । జద్యపి బ్రహ్మ నిరత ముని ఆహహిఁ ॥
సుని గున గాన సమాధి బిసారీ । సాదర సునహిఁ పరమ అధికారీ ॥ 4 ॥

'శ్రీరామచంద్రప్రభుముఖతః' ఈ వచనములను విన్నపిదప సోదరులందఱును ప్రసన్న చిత్తులైరి. ప్రేమతో వారిహృదయములుప్పొంగెను. పదేపదే తమ ఆనందములను ప్రకటించిరి. ముఖ్యముగా ఆంజనేయునకు పట్టరానిఆనందము కలిగెను. పిమ్మట ప్రభువు తన భవనమునకేగెను. ఈ విధముగా ప్రభువు ప్రతిదినము నూతనములైన లీలలను చూపించుచునేయుండెను. నారదముని తఱచుగా అయోధ్యకు వచ్చి, పరమపావనమైన శ్రీరామచరితమును గానమొనర్చుచుండెను. నారదమహర్షి ప్రతిదినము ప్రభువుయొక్క నూతనలీలలను జూచి, బ్రహ్మలోకమున కేగి, వాటిని వర్ణించుచుండెను. బ్రహ్మ దేవుడు వాటిని విని, పరమానందమునొందుచు ఇట్లు పల్కుచుండెను. "నాయనా! శ్రీరాముని గుణములను మాటి మాటికిని తెలుపుము'' సనకాదిమునులు నారదుని ప్రశంసించుచుండిరి. వారు బ్రహ్మనిష్ఠాగరిష్ఠులైనను శ్రీరామునిగుణప్రశంసలను వినినప్పుడు బ్రహ్మ సమాధిని మఱచి, శ్రద్ధగా వినుచుండిరి. ఈ కథకు వారు సరియైన శ్రోతలు. (చౌ॥ 1-4)

దో- జీవనముక్త బ్రహ్మపర, చరిత సునహిం తజి ధ్యాన।
జే హరి కథాం న కరిహిం రతి, తిన్హ కే హియ పాషాన॥ 42 ॥

సనకాదిమునులవంటి జీవన్ముక్తులు, బ్రహ్మనిష్ఠాగరిష్ఠులుగూడ తమబ్రహ్మసమాధిని మాని ప్రభుదివ్యచరిత్రమును వినుచుండగా శ్రీహరికథలను ప్రేమతో విననివారిహృదయములు నిజముగా పాషాణ సదృశములే. (దో॥ 42)

పౌరులకు శ్రీరాముని హిత బోధ

చౌ- ఏక బార రఘునాథ బొలాఏ। గుర ద్విజ పురబాసీ సబ ఆఏ॥
బైఠే గుర ముని అరు ద్విజ సజ్జన। బోలే బచన భగత భవ భంజన॥ 1 ॥
సునహు సకల పురజన మమ బానీ। కహఉఁ న కఛు మమతా ఉర ఆనీ॥
నహిం అనీతి నహిం కఛు ప్రభుతాఈ। సునహు కరహు జో తుమ్హహి సోహాఈ॥ 2 ॥
సోఇ సేవక ప్రియతమ మమ సోఈ। మమ అనుసాసన మానై జోఈ॥
జౌం అనీతి కఛు భాషౌం భాఈ। తౌ మోహి బరజహు భయ బిసరాఈ॥ 3 ॥
బడే భాగ మానుష తను పావా। సుర దుర్లభ సబ గ్రంథన్హి గావా॥
సాధన ధామ మోచ్ఛ కర ద్వారా। పాఇ న జేహిం పరలోక సఁవారా॥ 4 ॥

ఒకసారి శ్రీరామచంద్రుడు గురువైన వసిష్ఠ మహర్షిని, బ్రాహ్మణులను ఇతర పుర ప్రముఖులను పిలిపించెను. సభలో గురువుగారు, మునులు, బ్రాహ్మణులు, సోదరులు, ఇతర సజ్జనులు యోగ్యతానుసారము కూర్చొని యుండగా భవభయబాధలను తొలగించు శ్రీరాముడిట్లనెను. "ఓ పౌరులారా! వినుడు. నేను కేవలము మీమీది మమకారముతో మాత్రమే చెప్పుట లేదు. నేను తెల్పునది నీతిబాహ్యమైనదియుగాదు. అధికారముతోడనూ తెల్పుట లేదు. నేను పలికెడి మాటలను సావధానముగా వినుడు. పిదప మీ ఇష్టము ప్రకారము చేయుడు. నా ఆజ్ఞను పాలించు వారు నాకు సేవకులు, ప్రియులు. సోదరులారా! నేను పలికెడి వచనములలో దోషమున్నచో నన్ను నిస్సంకోచముగా ఆపుడు. మహాభాగ్యవశమున ఈ మానవజన్మ లభించినది. ఈ దేహము దేవతలకును దుర్లభమని ప్రామాణిక శాస్త్రగ్రంథములలో పేర్కొనబడినది. ఇది ధర్మార్థ కామ (త్రివర్గ) సాధనకు ఉపకరణము, మోక్షమునకు ద్వారము. ఇట్టి శరీరమును పొందియు భగవత్ప్రాప్తికై ప్రయత్నింపనివాడు- (చౌ॥ 1-4)

దో- సో పరత్ర దుఖ పావఇ, సిర ధుని ధుని పఛితాఇ।
కాలహి కర్మహి ఈస్వరహి, మిథ్యా దోష లగాఇ॥ 43 ॥

పరలోకమున దుఃఖమును అనుభవించును. నెత్తి బాదుకొనుచు 'లబో దిబో' యనును. పిదప 'కుయ్యో! మొఱ్ఱో' అనుచు, పశ్చాత్తాప పడును. కాలమును, కర్మను, పైగా భగవంతుని వ్యర్థముగా నిందించును. (దో॥ 43)

చౌ- ఏహి తన కర ఫల బిషయ న భాఈ । స్వర్గఉ స్వల్ప అంత దుఖదాఈ ॥
నర తను పాఇ బిషయఁ మన దేహీఁ । పలటి సుధా తే సఠ బిష లేహీఁ ॥ 1 ॥
తాహి కబహుఁ భల కహఇ న కోఈ । గుంజా గ్రహఇ పరస మని ఖోఈ ॥
ఆకర చారి లచ్ఛ చౌరాసీ । జోని భ్రమత యహ జివ అబినాసీ ॥ 2 ॥
ఫిరత సదా మాయా కర ప్రేరా । కాల కర్మ సుభావ గున ఘేరా ॥
కబహుఁక కరి కరునా నర దేహీ । దేత ఈస బిను హేతు సనేహీ ॥ 3 ॥
నర తను భవ బారిధి కహుఁ బేరో । సన్ముఖ మరుత అనుగ్రహ మేరో ॥
కరనధార సదగుర దృఢ నావా । దుర్లభ సాజ సులభ కరి పావా ॥ 4 ॥

సోదరులారా! ఈ శరీరప్రాప్తికి ఫలములు విషయభోగములు గావు. స్వర్గ సుఖభోగములు గూడ అత్యల్పములు. పరిణామమున అవి దుఃఖప్రదములు. కావున మానవశరీరమును పొందినను విషయలోలురైనమూర్ఖులు అమృతమును వదలి, విషమును పానముచేసినవారగుదురు. 'పరుసవేది'ని పోగొట్టుకొని, గురువిందనాశ్రయించు వానిని మూఢుడు, అవివేకి అని అందురు. నాశరహితుడైన జీవుడు నాలుగువిధములైన ఎనుబదినాలుగులక్షలజీవరాసులలో పరిభ్రమించుచుండును. మాయా ప్రేరితుడై, కాలకర్మస్వభావగుణములకు వశుడై, ఈ జీవుడు వివిధయోనులలో జన్మించుచుండును. జీవుని ఈ దయనీయస్థితినిజూచి, నిర్హేతుక దయాళువైన భగవంతుడు వీనికి ఒక్కొక్కప్పుడు మానవశరీరమును ఇచ్చుచుండును. భవసాగరమును దాటుటకు ఈ మానవశరీరము ఒక నావవంటిది. నా అనుగ్రహమే అనుకూలపవనము. సద్గురువు ఈ నావకు కర్ణధారుడు. ఇట్టి దుర్లభ సాధనములు భగవత్కృపవలననే సులభముగా ప్రాప్తించును. (చౌ॥ 1-4)

దో- జో న తరై భవ సాగర, నర సమాజ అస పాఇ ।
సో కృత నిందక మందమతి, ఆత్మాహన గతి జాఇ ॥ 44 ॥

ఇట్టి సాధనములు లభించినప్పటికిని భవసాగరమునుండి తరించుటకు ప్రయత్నింపనివాడు మందబుద్ధి, కృతఘ్నుడు. అతడు ఆత్మఘాతకుడు పొందెడి గతిని చేరును. (దో॥ 44)

చౌ- జౌఁ పరలోక ఇహాఁ సుఖ చహహూ । సుని మమ బచన హృదయఁ దృఢ గహహూ ॥
సులభ సుఖద మారగ యహ భాఈ । భగతి మోరి పురాన శ్రుతి గాఈ ॥ 1 ॥
గ్యాన అగమ ప్రత్యూహ అనేకా । సాధన కఠిన న మన కహుఁ టేకా ॥
కరత కష్ట బహు పావఇ కోఊ । భక్తి హీన మోహి ప్రియ నహిఁ సోఊ ॥ 2 ॥
భక్తి సుతంత్ర సకల సుఖ ఖానీ । బిను సతసంగ న పావహిఁ ప్రానీ ॥
పున్య పుంజ బిను మిలహిఁ న సంతా । సతసంగతి సంసృతి కర అంతా ॥ 3 ॥
పున్య ఏక జగ మహుఁ నహిఁ దూజా । మన క్రమ బచన బిప్ర పద పూజా ॥
సానుకూల తెహి పర ముని దేవా । జో తజి కపటు కరఇ ద్విజ సేవా ॥ 4 ॥

మీరు ఇహ పరలోకములయందుగూడ సుఖములను గోరుకొన్నచో నా మాటలను విని, వాటిని దృఢముగా మనస్సులలో నిలుపుకొనుడు. సోదరులారా! నేను పేర్కొనిన ఈ భక్తిమార్గము 'అతి సులభము, సుఖ ప్రదము' అని వేదములును, పురాణములును తెలుపుచున్నవి. జ్ఞానమార్గము సుగమము గాదు. దానిసాధనలో అనేకవిఘ్నములు ఎదురగుచుండును. జ్ఞానమార్గసాధన కఠినము. దానిలో మనస్సుకు ఆలంబనము దొరకదు. అతికష్టముమీద ఏ యొక్కరికో జ్ఞానము లభ్యమగును. కాని భక్తిరహితమైన జ్ఞానమార్గసాధన నాకు ప్రియముగాదు. భక్తి స్వతంత్ర సాధనము. అన్ని సుఖములకును అది నిధానము. కాని సజ్జనసాంగత్యము లేనిదే ప్రాణులకు ఇది లభింపదు. పుణ్య సమూహము లేకుండ సజ్జన సాంగత్యము ప్రాప్తింపదు. సత్సాంగత్యమే జనన మరణ చక్రమునుండి ప్రాణికోటికి ముక్తిని కలిగించును. మనోవాక్కర్మలచే (త్రికరణ శుద్ధిగా) బ్రాహ్మణులను పూజించుటతో సమానమైన పుణ్యకార్యము ప్రపంచమున మఱియొకటి లేదు. కపటమును వదలి, బ్రాహ్మణసేవచేయువానియెడల మునులు దేవతలుగూడ ప్రసన్నులయ్యెదరు. (చౌ॥ 1-4)

దో- ఔరఉ ఏక గుపుత మత, సబహి కహఉఁ కర జోరి ।
సంకర భజన బినా నర, భగతి న పావఇ మోరి ॥ 45 ॥

మఱియొక రహస్యవిశేషము గలదు. వినయముతో దానిని ప్రకటించుచున్నాను. శంకరుని భజింపకుండ మానవుడు నా భక్తిని పొందలేడు. అనగా రామానుగ్రహము లభించుటకై శివపూజ ముఖ్యకర్తవ్యము. (దో॥ 45)

చౌ- కహహు భగతి పథ కవన ప్రయాసా । జోగ న మఖ జప తప ఉపవాసా ॥
సరల సుభావ న మన కుటిలాఈ । జథా లాభ సంతోష సదాఈ ॥ 1 ॥
మోర దాస కహాఇ నర ఆసా । కరఇ తౌ కహహు కహా బిస్వాసా ॥
బహుత కహఉఁ కా కథా బఢాఈ । ఏహి ఆచరన బస్య మైఁ భాఈ ॥ 2 ॥
బైర న బిగ్రహ ఆస న త్రాసా । సుఖమయ తాహి సదా సబ ఆసా ॥
అనారంభ అనికేత అమానీ । అనఘ అరోష దచ్ఛ బిగ్యానీ ॥ 3 ॥
ప్రీతి సదా సజ్జన సంసర్గా । తృన సమ బిషయ స్వర్గ అపబర్గా ॥
భగతి పచ్ఛ హఠ నహిఁ సఠతాఈ । దుష్ట తర్క సబ దూరి బహాఈ ॥ 4 ॥

భక్తిమార్గమును అనుసరించుటలో కష్టమేమున్నది? తెల్పుడు. ఇందులో యోగమవసరమే లేదు. యజ్ఞ, జప, తపములతోగాని, ఉపవాసములతోగాని పనియే లేదు. కేవలము సరళ స్వభావము కావలెను. మనస్సులో కపటము ఉండరాదు. లభించినదానితో తృప్తిపడుచుండవలెను. నా(భగవంతుని) సేవకుడనని తెలుపుకొనుచు ఇతరులను నమ్మినచో నాపై విశ్వాసము ఎట్లుండును? ఇంతకంటె ఎక్కువగా చెప్పవలసినది ఏమున్నది? సోదరులారా! నేను చెప్పబోవు దానిని ఆచరించెడివారికే నేను వశుడనగుదును. ఎవ్వరినీ ద్వేషింపనివాడు, ఎవ్వరితోడను పోట్లాడని వాడు, ఆశాభయములు లేనివాడు- ఇనట్టి వానికి సర్వత్ర సుఖమే లభించును. నిష్కామ కర్మల నాచరించు వాడు, ఇంటిపై మమకారము లేనివాడు, గర్వము లేని వాడు, పాప రహితుడు, క్రోధహీనుడు, భక్తిభావమునందు దృఢచిత్తుడు,

భగవత్తత్త్వమును ఎఱిగినవాడు, సజ్జన సాంగత్యమునందు ఆసక్తి గలవాడు, విషయ సుఖములనే గాక స్వర్గమును ముక్తిని గూడ తృణ ప్రాయముగా జూచువాడు, భక్తి మార్గమును వీడని వాడు, అన్యమతములను దూషింపని వాడు, సర్వవిధ కుతర్కములను త్యజించు వాడు- (చౌ॥ 1-4)

దో- మమ గున గ్రామ నామ రత, గత మమతా మద మోహ।
తా కర సుఖ సోఇ జానఇ, పరానంద సందోహ ॥ 46 ॥

నా గుణములను కీర్తించుట యందును, నా నామజపము నందును లీనమైయుండువాడు, అట్లే మమతా మద మోహములకతీతుడైన వాడు- పరమాత్మ స్వరూపము నెఱింగి, ఆత్మానందము పొందును. ఆ ఆత్మానందము అనుభవైకవేద్యము. ఆ తీపి తినే వారికే తెలియును.(1) (దో॥ 46)

చౌ- సునత సుధాసమ బచన రామ కే। గహే సబని పద కృపాధామ కే ॥
జనని జనక గుర బంధు హమారే । కృపా నిధాన ప్రాన తే ప్యారే ॥ 1 ॥
తను ధను ధామ రామ హితకారీ । సబ బిధి తుమ్హ ప్రనతారతి హారీ ॥
అసి సిఖ తుమ్హ బిను దేఇ న కోఊ । మాతు పితా స్వారథ రత ఓఊ ॥ 2 ॥
హేతు రహిత జగ జుగ ఉపకారీ । తుమ్హ తుమ్హార సేవక అసురారీ ॥
స్వారథ మీత సకల జగ మాహీం । సపనేహుఁ ప్రభు పరమారథ నాహీం ॥ 3 ॥
సబ కే బచన ప్రేమ రస సానే । సుని రఘునాథ హృదయఁ హరషానే ॥
నిజ నిజ గృహ గఏ ఆయసు పాఈ । బరనత ప్రభు బతకహీ సుహాఈ ॥ 4 ॥

శ్రీరాముడు పలికిన అమృతవచనములను విని, అందఱును ఆయనపాదములకు ప్రణమిల్లి, ఇట్లు పలికిరి. "ఓ కృపానిధానా! మీరే మా తల్లిదండ్రులు. గురువు, సోదరులు, అన్నియు మీరే. మీరు మాకు ప్రాణములకంటెను ప్రియమైనవారు. శరణాగతులదుఃఖములను నివారించు ఓ శ్రీరామా! మీరే మాసిరిసంపదలు, ఇల్లూ వాకిలీ మీరే. మీరే మాహితైషులు. ఇట్టి అమృతోపదేశమును మీరు తప్ప మఱియొకరు ఈయలేరు. తల్లిదండ్రులుగూడ స్వార్థపరులే. ఓ అసురారీ! ప్రపంచములో ఎట్టి కారణమూ లేకుండ మేలుచేయువారు ఇద్దఱే. మీరు, మీ భక్తులు, మిగిలినవారందఱును స్వప్రయోజనములను ఆసించియే మైత్రి చేయుదురు. ప్రభూ! స్వప్నమునందును వారికి పరమార్థ భావము రాదు." ప్రేమపూర్ణములైన వారివచనములను విని, శ్రీరామచంద్రుని హృదయము మిక్కిలి ప్రసన్నమయ్యెను. పిమ్మట ప్రభునాజ్ఞగైకొని, ఆ మధురోపదేశ వచనములను స్మరించుచు అందఱును తమతమ గృహములకు ఏగిరి. (చౌ॥ 1-4)

---

1. రామనామమే లడ్డంట
   అది తినే వారికే తీపంట

దో- ఉమా అవధబాసీ నర, నారి కృతారథ రూప ।
బ్రహ్మ సచ్చిదానంద ఘన, రఘునాయక జహఁ భూప ॥ 47 ॥

(శివుడు పలుకుచున్నాడు) ఓ ఉమా! అయోధ్యావాసులైన స్త్రీ పురుషులందఱును కృతార్థులు. ఏలనన వారి ప్రభువే స్వయముగా పరమానంద స్వరూపుడైన శ్రీరఘునాథుడు గదా! (దో॥ 47)

శ్రీరామునకు వసిష్ఠుని విన్నపము

చౌ- ఏక బార బసిష్ట ముని ఆఏ । జహాఁ రామ సుఖధామ సుహాఏ ॥
అతి ఆదర రఘునాయక కీన్హా । పద పఖారి పాదోదక లీన్హా ॥ 1 ॥
రామ సునహు ముని కహ కర జోరీ । కృపాసింధు బినతీ కఛు మోరీ ॥
దేఖి దేఖి ఆచరన తుమ్హారా । హోత మోహ మమ హృదయఁ అపారా ॥ 2 ॥
మహిమా అమితి బేద నహిఁ జానా । మైఁ కెహి భాఁతి కహఉఁ భగవానా ॥
ఉపరోహిత్య కర్మ అతి మందా । బేద పురాన సుమ్రృతి కర నిందా ॥ 3 ॥
జబ న లేఉఁ మైఁ తబ బిధి మోహీ । కహా లాభ ఆగేఁ సుత తోహీ ॥
పరమాతమా బ్రహ్మ నర రూపా । హోఇహి రఘుకుల భూషన భూపా ॥ 4 ॥

ఒకసారి వసిష్ఠమహాముని సుఖధాముడైన శ్రీరామునియొద్దకు వచ్చెను. రఘునాథుడు ఆయనను మిక్కిలి ఆదరముతో గౌరవించి, ఆయనకాళ్లు కడిగి, ఆ పాదోదకమును గ్రోలెను. వసిష్ఠముని చేతులు జోడించి, పలికెను. "ఓ కృపాళూ! శ్రీరామా! నా విన్నపమును ఆలకింపుడు. మీరు ఆచరించుచున్న మానవోచితకార్యములను జూచి, నా హృదయము అపార మోహమగ్నమగుచున్నది. హే భగవన్! మీ మహిమ అపారము. దానిని వేదములుగూడ తెల్పజాలవు. నేనేవిధముగ తెలిసికొనగలను? పురోహితుని పని అతి నిమ్న శ్రేణికి చెందినది. వేద పురాణ స్మృతులుగూడ దానిని నిందించును. రఘువంశమునకు పురోహిత కార్యమును నేను స్వీకరింపక ముందు బ్రహ్మదేవుడు నాతో పలికెను. 'కుమారా! నీవీ పనిని స్వీకరింపుము. దీని వలన నీకు మున్ముందు లాభము కలుగును. పరమాత్మయే స్వయముగా మానవరూపముతో రఘుకుల భూషణుడై జన్మించును.' (చౌ॥ 1-4)

దో- తబ మైఁ హృదయఁ బిచారా, జోగ జగ్య బ్రత దాన ।
జా కహుఁ కరిఅ సో పైహఉఁ, ధర్మ న ఏహి సమ ఆన ॥ 48 ॥

అప్పుడు నేను మనస్సులో ఆలోచించితిని. జనులు ఎవరి కొఱకు యోగములు, యజ్ఞములు, వ్రతములు, దానములు మున్నగు ధర్మకార్యములను చేయుదురో అట్టి పరమాత్మను నేను ఈ పురోహిత కార్యమువలన పొందగలుగునప్పుడు దీనివంటి మఱియొక ధర్మము ఉండదు. (దో॥ 48)

చౌ- జప తప నియమ జోగ నిజ ధర్మా । శ్రుతి సంభవ నానా సుభ కర్మా ॥
గ్యాన దయా దమ తీరథ మజ్జన । జహఁ లగి ధర్మ కహత శ్రుతి సజ్జన ॥ 1 ॥

ఆగమ నిగమ పురాన అనేకా । పఢే సునే కర ఫల ప్రభు ఏకా ॥
తవ పద పంకజ ప్రీతి నిరంతర । సబ సాధన కర యహ ఫల సుందర ॥ 2 ॥
ఛూటఇ మల కి మలహి కే ధోఏఁ । ఘృత కి పావ కొఇ బారి బిలోఏఁ ॥
ప్రేమ భగతి జల బిను రఘురాఈ । అభిఅంతర మల కబహుఁ న జాఈ ॥ 3 ॥
సోఇ సర్బగ్య తగ్య సోఇ పండిత । సోఇ గున గృహ బిగ్యాన అఖండిత ॥
దచ్ఛ సకల లచ్ఛన జుత సోఈ। జాకేఁ పద సరోజ రతి హోఈ ॥ 4 ॥

జపతపోనియమములు, యోగములు, వర్ణాశ్రమధర్మములు, విధ్యుక్తములైన అనేకశుభ కర్మలు, జ్ఞానము, దయ, దమము, తీర్థ స్నానములు- క్షేత్రసందర్శనములు మున్నగునవి ధర్మములని వేదములయందును, సజ్జనులచేతనుచెప్పబడినవి. ప్రభూ! వీటిని ఆచరించుటవలనను, అనేకతంత్రములవలనను, వేదములను పురాణములను అధ్యయనముచేయుటవలనను, వినుట చేతను కలుగు ముఖ్యమైన ఫలమూ, సర్వసాధనలవలన కలిగెడి ఫలమూ ఒక్కటే. అదేమనగా మీ చరణకమలములపై నిరంతరభక్తి కలిగియుండుట. ముఱికితో కడిగినచో ముఱికి తొలగునా? నీటిని చిలికినచో నేయి లభించునా? అట్లే రఘునాథా! ప్రేమ, భక్తి అనెడి నీరు లేకుండా అంతః కరణమునందలి 'అజ్ఞాన మనెడి మైల' తొలగదు. మీ చరణ కమలములపై భక్తి కుదురుకొనిన వాడే సర్వజ్ఞుడు, తత్త్వజ్ఞుడు, పండితుడు అతడే సద్గుణనిధానము, అఖండవిజ్ఞాని, సులక్షణ యుక్తుడు, దక్షుడు. (చౌ॥ 1-4)

దో- నాథ ఏక బర మాగఉఁ, రామ కృపా కరి దేహు ।
జన్మ జన్మ ప్రభు పద కమల, కబహుఁ ఘటై జని నేహు ॥ 49 ॥

ప్రభూ! శ్రీరామా! మిమ్ము ఒక్క వరమును గోరెదను. కృపతో ప్రసాదింపుడు. మీ చరణ కమలములపై నాకుగల భక్తి జన్మజన్మాంతరములయందును తరుగకుండుగాక." (దో॥ 49)

చౌ- అస కహి ముని బసిష్ట గృహ ఆఏ । కృపాసింధు కే మన అతి భాఏ ॥
హనూమాన భరతాదిక భ్రాతా । సంగ లిఏ సేవక సుఖదాతా ॥ 1 ॥
పుని కృపాల పుర బాహెర గఏ । గజ రథ తురగ మగావత భఏ ॥
దేఖి కృపా కరి సకల సరాహే । దిఏ ఉచిత జిన్హ జిన్హ తెఇ చాహే ॥ 2 ॥
హరన సకల శ్రమ ప్రభు శ్రమ పాఈ । గఏ జహాఁ సీతల అవఁరాఈ ॥
భరత దీన్హ నిజ బసన డసాఈ । బైఠే ప్రభు సేవహిఁ సబ భాఈ ॥ 3 ॥
మారుతసుత తబ మారుత కరఈ । పులక బపుష లోచన జల భరఈ ॥
హనూమాన సమ నహిఁ బడభాగీ । నహిఁ కొఉ రామ చరన అనురాగీ ॥ 4 ॥
గిరిజా జాసు ప్రీతి సెవకాఈ । బార బార ప్రభు నిజ ముఖ గాఈ ॥ 5 ॥

ఈ విధముగా పలికి, వసిష్ఠ మహర్షి తన నివాసమునకు వెళ్లెను. ఆయన హృదయమునందలి మనోభావములు దయాసింధువైన శ్రీరామునకు అత్యంత ప్రీతిని గూర్చెను. పిమ్మట సేవకులకు సుఖప్రదుడైన శ్రీరామచంద్రుడు

హనుమంతుని, భరతాది సోదరులను తనవెంట తోడ్కొని, నగరము వెలుపలికి వెళ్లి, రథములను, ఏనుగులను, గుఱ్ఱములను అచటికి తెప్పించెను. అచటివారిని కృపతో చూచి, ప్రేమతో అందఱిని ప్రశంసించెను. వాటిని ప్రజలకు కోరిన విధముగా ఇచ్చివేసెను. సమస్త శ్రమలను దూరము చేయు ప్రభువు రథ గజ తురగములను ఇచ్చివేయుటచే డస్సినవాడై, చల్లని మామిడి తోపునీడలో విశ్రమించెను. భరతుడచ్చట తన వస్త్రమును పఱచెను. ప్రభువు దానిపై ఆసీనుడయ్యెను. సోదరులందఱును సేవలు చేయసాగిరి. పావని వీవనతో వీచుచుండెను. అతని శరీరము పులకితమయ్యెను. కన్నులలో ఆనందాశ్రువులు నిండెను. (శివుడు పలుకుచున్నాడు) ఓ గిరిజా! శ్రీరాముని చరణ కమలములను ఆశ్రయించిన హనుమంతుని కంటెను భాగ్యశాలి ఎవ్వరును లేరు. అతని ప్రేమను, సేవలను ప్రభువు స్వయముగా మాటి మాటికిని కొనియాడెను. (చౌ॥ 1-5)

నారదుడు శ్రీరాముని స్తుతించుట

దో- తెహిం అవసర ముని నారద, ఆఏ కరతల బీన।
గావన లగే రామ కల, కీరతి సదా నబీన ॥ 50 ॥

ఆ సమయముననే నారదమహర్షి మహతిని చేతబూని, అచ్చటికి వచ్చెను. శ్రీరామచంద్రునియొక్క నిత్యనూతనమనోహరకీర్తిని గానము చేయసాగెను.(1) (దో॥ 50)

చౌ- మామవలోకయ పంకజ లోచన । కృపా బిలోకని సోచ బిమోచన ॥
నీల తామరస స్యామ కామ అరి । హృదయ కంజ మకరంద మధుప హరి ॥ 1 ॥
జాతుధాన బరూథ బల భంజన । ముని సజ్జన రంజన అఘ గంజన ॥
భూసుర ససి నవ బృంద బలాహక । అసరన సరన దీన జన గాహక ॥ 2 ॥
భుజ బల బిపుల భార మహి ఖండిత । ఖర దూషన బిరాధ బధ పండిత ॥
రావనారి సుఖరూప భూపబర । జయ దసరథ కుల కుముద సుధాకర ॥ 3 ॥
సుజస పురాన బిదిత నిగమాగమ । గావత సుర ముని సంత సమాగమ ॥
కారునీక బ్యలీక మద ఖండన । సబ బిధి కుసల కోసలా మండన ॥ 4 ॥
కలి మల మథన నామ మమతాహన । తులసిదాస ప్రభు పాహి ప్రనత జన ॥ 5 ॥

“ఓ కమలనయనా! దయతో నన్ను కనికరింపుము. ఓ శోక విమోచనా! నాపై మీ కృపాదృష్టిని ప్రసరింప జేయుము. నీవు నీలకమలములవలె శ్యామసుందరుడవు. మన్మథశత్రువైన శివుని హృదయ కమలమునందలి ప్రేమ మకరందమును ఆస్వాదించుమధుపమవు. రాక్షసబలములను నశింపజేయువాడవు. మునులకును, సజ్జనులకును ఆనందమును గూర్చువాడవు. పాపములను రూపుమాపువాడవు. బ్రాహ్మణసమూహములనెడి సస్యములపై వర్షించు సజలమేఘసమూహమువంటివాడవు. అశరణశరణ్యుడవు. దీనజనపాలకుడవు. నీ అతులపరాక్రమముచే భూభారమునుబాపువాడవు. ఖరదూషణవిరాధులను వధించిన సమర్థుడవు. పరమానంద స్వరూపుడవు. రావణారీ! రాజ

1. నారద గానలోలా! నతజనపరిపాలా!
నీరద సమనీలా! నిరుపమగుణశీలా ॥నారద॥ (త్యాగరాజ)

శిరోమణీ! దశరథకులకుముదసుధాకరా! నీకు జయము. నీ కీర్తిని వేద పురాణములును, తంత్రశాస్త్రములును ప్రస్తుతించినవి. ఆ కీర్తి దేవతల, మునుల, సజ్జనుల సభలలో గానము చేయబడుచుండును. నీవు కరుణాకరుడవు, దురభిమానమును దూరముచేయువాడవు, సర్వసమర్థుడవు. అయోధ్యకే అలంకారమైన వాడవు. కలియుగ పాపములను రూపుమాపువాడవు. ఓ తులసీదాస ప్రభూ! నీ నామస్మరణము మమకారమును హరించి వేయును. శరణుజొచ్చిన నన్ను రక్షింపుము. (చౌ॥ 1-5)

దో- ప్రేమ సహిత ముని నారద, బరని రామ గున గ్రామ ।
సోభాసింధు హృదయఀ ధరి, గఏ జహాఀ బిధి ధామ ॥ 51 ॥

శ్రీరామచంద్రునిగుణములను కీర్తించిన పిమ్మట నారదమహాముని శోభాసింధువైన శ్రీరాముని తన హృదయమున నిలుపుకొని, బ్రహ్మలోకమునకు వెళ్లెను. (దో॥ 51)

చౌ- గిరిజా సునహు బిసద యహ కథా। మైఀ సబ కహీ మోరి మతి జథా ॥
రామ చరిత సత కోటి అపారా । శ్రుతి సారదా న బరనై పారా ॥ 1 ॥
రామ అనంత అనంత గునానీ । జన్మ కర్మ అనంత నామానీ ॥
జల సీకర మహి రజ గని జాహీఀ । రఘుపతి చరిత న బరని సిరాహీఀ ॥ 2 ॥
బిమల కథా హరి పద దాయనీ । భగతి హోఇ సుని అనపాయనీ ॥
ఉమా కహిఉఀ సబ కథా సుహాఈ । జో భుసుండి ఖగపతిహి సునాఈ ॥ 3 ॥
కఛుక రామ గున కహేఉఀ బఖానీ । అబ కా కహౌఀ సో కహహు భవానీ ॥
సుని సుభ కథా ఉమా హరషానీ । బోలీ అతి బినీత మృదు బానీ ॥ 4 ॥
ధన్య ధన్య మైఀ ధన్య పురారీ । సునేఉఀ రామ గున భవ భయ హారీ ॥ 5 ॥

(శివుడు పలుకుచున్నాడు) ఓ గిరిజా! వినుము. నా బుద్ధికి తోచినట్లు ఉజ్జ్వలమైన ఈ కథను నీకు వినిపించితిని. శ్రీరాముని గాథలు అసంఖ్యాకములు. అనంతములు, అపారములు. వేదములు గాని, వాగ్దేవిగాని వాటిని వర్ణించుట అశక్యము. శ్రీరామచంద్రప్రభువు అనంతుడు. ఆయన గుణములు అనంతములు, ఆయన జన్మలు, కర్మలు, నామములు అనంతములు. జల శీకరములను, పృథ్వీ రజఃకణములను లెక్కింప వచ్చునేమోగాని శ్రీరాముని లీలలను ఎంతగా వర్ణించినను పూర్తిగా ప్రకటింపజాలము. ఈ పావన నిర్మలగాథ శ్రీహరిపరమపదమును ప్రాప్తింప జేయును. దీని శ్రవణమున హృదయమునందు అచంచలభక్తియేర్పడును. ఉమా! కాకభుశుండి గరుడునకు వినిపించిన కథను నేను నీకు తెలిపితిని. నేను శ్రీరాముని గుణములను కొన్నింటినే వివరించితిని. భవానీ! ఇప్పుడు నేనేమి చెప్పవలెను? శ్రీరామునికల్యాణప్రదమైనగాథను విని, పార్వతీ దేవి ప్రసన్నురాలయ్యెను. ఆమె అత్యంత వినయముతో మృదు మధురముగా ఇట్లనెను. "ఓ త్రిపురారీ! జన్మమృత్యుభయములను హరించు శ్రీరామునిచరిత్రమును విన్ననేను ధన్యురాలను, కృతార్థురాలను. (చౌ॥ 1-5)

దో- తుమ్హరీ కృపాఀ కృపాయతన, అబ కృతకృత్య న మోహా ।
జానేఉఀ రామ ప్రతాప ప్రభు, చిదానంద సందోహా ॥ 52(క) ॥
నాథ తవానన ససి స్రవత, కథా సుధా రఘుబీర ।
శ్రవన పుటన్హి మన పాన కరి, నహిఀ అఘాత మతిధీర ॥ 52(ఖ) ॥

ఓ దయాళూ! మీ కృపవలననే కృతకృత్యురాలనైనాను. మోహరహితనైతిని. ప్రభూ! సచ్చిదానంద స్వరూపుడగు శ్రీరామునిప్రతాపమును దెలిసికొంటిని. నాథా! మీ ముఖచంద్రుడు శ్రీరఘువీర కథామృతమును వర్షించును. ఓ మహాత్మా! ఆ కథాసుధను ఎంతగా గ్రోలినను నాకు తనివితీరుట లేదు. ఈ కథామృతమును మీరు నిరంతరముగా వర్షించుచుండుడు, నేను దానిని ఆస్వాదించుచునే యుందును. (దో॥ 52. క,ఖ)

చౌ- రామ చరిత జే సునత అఘాహీఀ । రస బిసేష జానా తిన్హ నాహీఀ ॥
జీవనముక్త మహాముని జేఊ । హరి గున సునహిఀ నిరంతర తేఊ ॥ 1 ॥
భవ సాగర చహ పార జో పావా । రామ కథా తా కహఀ దృఢ నావా ॥
బిషఇన్హ కహఀ పుని హరి గున గ్రామా । శ్రవన సుఖద అరు మన అభిరామా ॥ 2 ॥
శ్రవనవంత అస కో జగ మాహీఀ । జాహి న రఘుపతి చరిత సోహాహీఀ ॥
తే జడ జీవ నిజాత్మక ఘాతీ । జిన్హహి న రఘుపతి కథా సోహాతీ ॥ 3 ॥
హరిచరిత్ర మానస తుమ్హ గావా । సుని మైఀ నాథ అమితి సుఖ పావా ॥
తుమ్హ జో కహీ యహ కథా సుహాఈ । కాగభసుండి గరుడ ప్రతి గాఈ ॥ 4 ॥

శ్రీరామకథా శ్రవణమున తృప్తులైనట్లు చెప్పెడివారిని ఆ కథా విశేషరసమును అనుభవింపని వారుగా భావింపవలెను. జీవన్ముక్తులైన మునులుగూడ భగవంతుని గుణరసమాధుర్యములను నిరంతరము ఆస్వాదించుచునేయుందురు. భవసాగరమును దాటగోరువారికి శ్రీరామ గాథ దృఢమైన నౌక వంటిది. విషయలోలురకును శ్రీహరిగుణపుంజములు చెవులకింపుగా మానసోల్లాసములను గూర్చును. చెవులుండియు శ్రీరాముని మధురగాథను విని ఆనందింప లేనివాడెవడు? ఆకథ రుచింపనివాడు నిజముగా జడుడు, ఆత్మ ఘాతకుడు. నాథా! మీరు 'శ్రీరామచరితమానసము'ను గానము చేసితిరి. దానిని విన్న నా ఆనందమునకు హద్దులు లేవు. ఈ కమ్మనికథను కాకభుశుండి గరుడునకు చెప్పినాడని మీరు నాకు తెల్పితిరి. ఇప్పుడు వారి సంవాదమును నాకు వివరింపుడు. (చౌ॥ 1-4)

కాకభుసుండి వృత్తాంతము

దో- బిరతి గ్యాన బిగ్యాన దృఢ, రామ చరన అతి నేహ ।
బాయస తన రఘుపతి భగతి, మోహి పరమ సందేహ॥ 53 ॥

కాకి జన్మ నెత్తినను కాకభుశుండి వైరాగ్యమునందును, జ్ఞానవిజ్ఞానములయందును దృఢ చిత్తము గలవాడయ్యెను. అతనికి శ్రీరఘునాథుని భక్తి అబ్బెను. ఈ విషయమున నాకు మిక్కిలి సందేహము గలుగుచున్నది. (దో॥ 53)

చౌ- నర సహస్ర మహ సునహు పురారీ । కొఉ ఎక హోఇ ధర్మ బ్రతధారీ ॥
ధర్మసీల కోటిక మహఁ కోఈ । బిషయ బిముఖ బిరాగ రత హోఈ ॥ 1 ॥
కోటి బిరక్త మధ్య శ్రుతి కహఈ । సమ్యక గ్యాన సకృత కొఉ లహఈ ॥
గ్యానవంత కోటిక మహ కోఊ । జీవనముక్త సకృత జగ సోఊ ॥ 2 ॥
తిన్హ సహస్ర మహుఁ సబ సుఖ ఖానీ । దుర్లభ బ్రహ్మలీన బిగ్యానీ ॥
ధర్మసీల బిరక్త అరు గ్యానీ । జీవనముక్త బ్రహ్మపర ప్రానీ ॥ 3 ॥
సబ తే సో దుర్లభ సురరాయా । రామ భగతి రత గత మద మాయా ॥
సో హరిభగతి కాగ కిమి పాఈ । బిస్వనాథ మోహి కహహు బుఝాఈ ॥ 4 ॥

ఓ త్రిపురారీ! వినుడు. వేయి మంది మనుష్యులలో ధర్మ పథమున నడచువాడు ఎవడో ఒక్కడు మాత్రమే ఉండును. అట్టి ధర్మ పరాయణులలో కోటి మందికి ఒక్కడు మాత్రమే విషయ వాంఛా విముఖుడై విరాగియైయుండును. అట్టికోటి మంది విరాగులలో ఒక్కడు మాత్రమే 'సమ్యక్' జ్ఞానమును పొందును. అట్టి జ్ఞానులలో కోటికొక్కడు మాత్రమే జీవన్ముక్తుడగును. అట్టి వేయి మంది జీవన్ముక్తులలో సుఖనిధానమైన బ్రహ్మనందమునమగ్నుడైనపురుషుడు అరుదుగా మాత్రమే లభించును. ధర్మపరాయణులు, విరక్తులు, జ్ఞానులు, జీవన్ముక్తులు, బ్రహ్మైక్యమును బొందిన వారు- వీరందఱిలో దురభిమానమునుండియు మాయనుండియు ముక్తుడై, శ్రీరామ భక్తిలో లీనమైన ప్రాణి మిక్కిలి అరుదుగా నుండును. ఓ విశ్వనాథా! అట్టి దుర్లభమైన హరిభక్తిని కాకభుశుండి యెట్లు పొందెను? నాకు విశదముగా తెలుపుడు. (చౌ॥ 1-4)

దో- రామ పరాయన గ్యాన రత, గునాగార మతి ధీర ।
నాథ కహహు కెహి కారన, పాయఉ కాక సరీర ॥ 54 ॥

నాథా! శ్రీరామచంద్రునిపై ఆసక్తుడు, జ్ఞాననిరతుడు, గుణనిధి, స్థిరచిత్తుడు ఐన భుశుండుడు కాకి రూపమును పొందుటకు కారణమేమి? (దో॥ 54)

చౌ- యహ ప్రభు చరిత పవిత్ర సుహావా । కహహు కృపాల కాగ కహఁ పావా ॥
తుమ్హ కెహి భాఁతి సునా మదనారీ । కహహు మోహి అతి కౌతుక భారీ ॥ 1 ॥
గరుడ మహాగ్యానీ గున రాసీ । హరి సేవక అతి నికట నివాసీ ॥
తెహిఁ కెహి హేతు కాగ సన జాఈ । సునీ కథా ముని నికర బిహాఈ ॥ 2 ॥
కహహు కవన బిధి భా సంబాదా। దోఉ హరిభగత కాగ ఉరగాదా ॥
గౌరి గిరా సుని సరల సుహాఈ । బోలే సివ సాదర సుఖ పాఈ ॥ 3 ॥

ధన్య సతీ పావన మతి తోరీ । రఘుపతి చరన ప్రీతి నహిఀ థోరీ ॥
సునహు పరమ పునీత ఇతిహాసా । జో సుని సకల లోక భ్రమ నాసా ॥ 4 ॥
ఉపజఇ రామ చరన బిస్వాసా । భవ నిధి తర నర బినహిఀ ప్రయాసా ॥ 5 ॥

ఓ కృపాళూ! శ్రీరామచంద్రుని యొక్క ఈ దివ్య మైన మనోహర చరిత్రమును ఆ కాకభుశుండి ఎవరి నుండి పొందెను. ఓ మదనాంతకా! దానిని మీరు ఏ విధముగా వింటిరి? దానిని వినవలెనను కుతూహలము నాలో మెండుగానున్నది. గరుత్మంతుడు గొప్పజ్ఞాని, సద్గుణరాశి, హరిభక్తుడు, ఆ శ్రీహరికి వాహనము, అతి సన్నిహితుడు. ఆయన ఋషులను, మునులను, వదలి, కాకభుశుండి యొద్ద ఈ కథను ఏల వినెను? కాకభుశుండి గరుడుడు అను ఇరువురు భక్తులమధ్య పరస్పర సంభాషణము ఏ విధముగా జరిగెను?" పార్వతీదేవియొక్క సరళమైన, మనోహరములైన పలుకులను విని, శివుడు సంతోషించి, సాదరముగా పలికెను. "ఓ సతీ! నీవు ధన్యురాలవు. నీ బుద్ధి మిక్కిలి పవిత్రమైనది. శ్రీ రఘుపతిచరణములయెడ నీభక్తి అనన్యమైనది. ఇప్పుడా పరమపవిత్రగాథను వినుము. దానిని వినుటవలన దుః ఖములు, భ్రమలు తొలగిపోవును. పైగా శ్రీరామునిచరణములపై విశ్వాసము ఏర్పడును. మనుష్యుడు అనాయాసముగా సంసార సముద్రమును దాటగలుగును. (చౌ॥ 1-5)

దో- ఐసిఅ ప్రస్న బిహంగపతి, కీన్హి కాగ సన జాఇ ।
సో సబ సాదర కహిహఉఀ, సునహు ఉమా మన లాఇ ॥ 55 ॥

ఉమా! నీవు నన్ను ప్రశ్నించిన విధముగనే పక్షి రాజైన గరుడుడుగూడ కాకభుశుండి యొద్దకు వెళ్లి, ఆయనను ప్రశ్నించెను. నేను దానిని సాదరముగా తెలిపెదను. సావధానముగా వినుము. (దో॥ 55)

చౌ- మైఀ జిమి కథా సునీ భవ మోచని । సో ప్రసంగ సును సుముఖి సులోచని ॥
ప్రథమ దచ్ఛ గృహ తవ అవతారా । సతీ నామ తబ రహా తుమ్హారా ॥ 1 ॥
దచ్ఛ జగ్య తవ భా అపమానా । తుమ్హ అతి క్రోధ తజే తబ ప్రానా ॥
మమ అనుచరన్హ కీన్హ మఖ భంగా । జానహు తుమ్హ సో సకల ప్రసంగా ॥ 2 ॥
తబ అతి సోచ భయఉ మన మోరేఀ । దుఖీ భయఉఀ బియోగ ప్రియ తోరేఀ ॥
సుందర బన గిరి సరిత తడాగా । కౌతుక దేఖత ఫిరఉఀ బెరాగా ॥ 3 ॥
గిరి సుమేర ఉత్తర దిసి దూరీ । నీల సైల ఏక సుందర భూరీ ॥
తాసు కనకమయ సిఖర సుహాఏ । చారి చారు మోరే మన భాఏ ॥ 4 ॥
తిన్హ పర ఏక ఏక బిటప బిసాలా । బట పీపర పాకరీ రసాలా ॥
సైలోపరి సర సుందర సోహా । మని సోపాన దేఖి మన మోహా ॥ 5 ॥

జనన మరణముల నుండి ముక్తిని గూర్చు ఈ కథను నేను ఏ విధముగా వింటినో దానిని గూడ వినుము. ఓ సుముఖీ! సులోచనా! మొదట నీ అవతారము దక్షుని యింట జరిగెను. అప్పటి నీ నామము 'సతి'. దక్షుని యజ్ఞ వాటికయందు నీకు అవమానము జరుగుట వలన నీవు క్రుద్ధురాలవై యోగాగ్నిలో ప్రాణములను త్యజించితివి. నా

అనుచరులు యజ్ఞమును ధ్వంసమొనర్చిరి. ఆ కథలన్నియును నీవెఱింగినవే. అప్పుడు నా మనస్సు అతిచింతాక్రాంతమైయుండుటచే నీ వియోగ దుఃఖమును అనుభవించితిని. విరక్తుడనై, ఉదాసీనభావముతో నేను సుందరములైన వనముల యందును, పర్వతముల యందును, నదీ తటాకముల దృశ్యములను జూచుచు తిరుగుచుంటిని. సుమేరు పర్వతమునకు ఉత్తర దిశయందు అతి దూరమున ఒక అందమైన నీలపర్వతము గలదు. దాని యొక్క నాలుగు శిఖరములును స్వర్ణమయములు. అవి నాకు ఎంతయో నచ్చినవి. ఆనాల్గు శిఖరములపై వరుసగా విశాల వటవృక్షము, రావి, జువ్వి, మామిడి వృక్షములును గలవు. పర్వతముపై ఒక మనోహర సరస్సుగూడ కలదు. వాటిలోగల మణిమయసోపానములు మనస్సులను ముగ్ధ మొనర్చును. (చౌ॥ 1-5)

దో- సీతల అమల మధుర జల, జలజ బిపుల బహురంగ ।
కూజత కల రవ హంస గన, గుంజత మంజుల భృంగ ॥ 56 ॥

ఆ సరోవరజలము శీతలము, నిర్మలము, మధురము. దానిలో అనేకవర్ణముల కమలములు వికసించి యున్నవి. హంసలగణములు మధురముగా కలరవములనుగావించుచున్నవి. తుమ్మెదలు ఝుంకారములు సలుపుచున్నవి. (దో॥ 56)

చౌ- తెహి గిరి రుచిర బసఇ ఖగ సోఈ । తాసు నాస కల్పాంత న హోఈ ॥
మాయా కృత గున దోష అనేకా । మోహ మనోజ ఆది అబిబేకా ॥ 1 ॥
రహే బ్యాపి సమస్త జగ మాహీం । తెహి గిరి నికట కబహుఁ నహిఁ జాహీం ॥
తహఁ బసి హరిహి భజఇ జిమి కాగా । సో సును ఉమా సహిత అనురాగా ॥ 2 ॥
పీపర తరు తర ధ్యాన సో ధరఈ । జాప జగ్య పాకరి తర కరఈ ॥
ఆఁబ ఛాఁహ కర మానస పూజా । తజి హరి భజను కాజు నహిఁ దూజా ॥ 3 ॥
బర తర కహ హరి కథా ప్రసంగా । ఆవహిఁ సునహిఁ అనేక బిహంగా ॥
రామ చరిత బిచిత్ర బిధి నానా । ప్రేమ సహిత కర సాదర గానా ॥ 4 ॥
సునహిఁ సకల మతి బిమల మరాలా । బసహిఁ నిరంతర జే తెహిఁ తాలా ॥
జబ మైఁ జాఇ సో కౌతుక దేఖా । ఉర ఉపజా ఆనంద బిసేషా ॥ 5 ॥

ఆ మనోహర పర్వతము మీద ఈ పక్షి(కాకభుశుండి) నివసించును. కల్పాంతమునందుగూడ అది చిరంజీవియే. మాయారచితములై విశ్వవ్యాప్తములైన అనేకగుణదోషములును, మోహము, కామము మొదలగు అంతశ్శత్రువులును ఆ పర్వతమును దఱిజేరవు. అక్కడ నివసించు ఆ కాకభుశుండి హరిభజనచేయురీతిని శ్రద్ధగా వినుము. అది రావి చెట్టు క్రింద కూర్చొని, ధ్యానము చేయును. జువ్విచెట్టు నీడలో జపయజ్ఞములను ఆచరించును. ఆమ్ర వృక్షచ్ఛాయలలో మానస పూజలొనర్చును. హరిభజన చేయుట తప్ప దానికి మఱియొక పనియే లేదు. వటవృక్షము క్రింద అది హరికథా ప్రసంగములను గావించును. ఆ కథలను వినుటకై అక్కడ అనేకపక్షులు గుమిగూడును. ప్రేమాదరములతో అది అనేక విధములుగా శ్రీరామగాథను గానము చేయును. విశుద్ధ బుద్ధిగల హంసలు సర్వదా ఆ సరోవరమునందు నివసించుచు ఆ కథను వినుచుండును. అక్కడికి వెళ్లి, ఆ దృశ్యమును చూడగా నా మనస్సు ఆనందతరంగితమయ్యెను.(చౌ॥ 1-5)

దో- తబ కఛు కాల మరాల తను, ధరి తహఁ కీన్హ నివాస ।
సాదర సుని రఘుపతి గున, పుని ఆయఉఁ కైలాస ॥ 57 ॥

నేను కొంత కాలము హంసశరీరమును ధరించి, అచట నివసించితిని. శ్రీ రఘునాథునికథను శ్రద్ధగా విని, తిరిగి కైలాసమునకు వచ్చితిని. (దో॥ 57)

చౌ- గిరిజా కహెఉఁ సో సబ ఇతిహాసా । మైఁ జెహి సమయ గయఉఁ ఖగ పాసా ॥
అబ సో కథా సునహు జెహి హేతూ । గయఉ కాగ పహిఁ ఖగ కుల కేతూ ॥ 1 ॥
జబ రఘునాథ కీన్హి రన క్రీడా । సముఝత చరిత హోతి మొహి బ్రీడా ॥
ఇంద్రజీత కర ఆపు బంధాయో । తబ నారద ముని గరుడ పఠాయో ॥ 2 ॥
బంధన కాటి గయో ఉరగాదా । ఉపజా హృదయఁ ప్రచండ బిషాదా ॥
ప్రభు బంధన సముఝత బహు భాఁతీ । కరత బిచార ఉరగ ఆరాతీ ॥ 3 ॥
బ్యాపక బ్రహ్మ బిరజ బాగీసా । మాయా మోహ పార పరమీసా ॥
సో అవతార సునెఉఁ జగ మాహీఁ । దేఖెఉఁ సో ప్రభావ కఛు నాహీఁ ॥ 4 ॥

ఓ గిరిజా! నేను కాకభుశుండి యొద్దకు వెళ్లినప్పటి వృత్తాంతమును నీకు విన్పించితిని. పక్షి రాజైన గరుత్మంతుడు భుశుండి కడకేగిన కారణమును వివరించెదను. రఘుపతి మేఘనాదుని చేతిలో తనకు తానే బంధింపబడినప్పటి లీలలను దలచినప్పుడు నాకు మిక్కిలి బిడియము గలిగినది. ఆ సమయమున నారదమహర్షి గరుడుని పంపెను. సర్పభక్షకుడైన గరుడుడు ప్రభు బంధములను తొలగించునపుడు అతని మనస్సులో ప్రగాఢమైన విచారము కలిగెను. ప్రభు బంధములను జ్ఞప్తికి దెచ్చుకొని, గరుడుడు అనేక విధముల ఆలోచింప సాగెను. "సర్వవ్యాపకుడు, నిర్వికారుడు, వాగధిపతి, మాయాతీతుడు ఐన పరమేశ్వరుడు ఈ జగత్తున అవతరించినాడని విన్నాను. కాని ఆ అవతార ప్రభావమునేమాత్రమూ చూడలేదు. (చౌ॥ 1-4)

దో- భవ బంధన తే ఛూటహిఁ, నర జపి జా కర నామ ।
ఖర్బ నిసాచర బాఁధెఉ, నాగపాస సోఇ రామ ॥ 58 ॥

శ్రీరామ నామమును జపించుటచే మనుష్యుడు భవబంధములనుండి విముక్తులగుదురు. అట్టి మహిమాన్వితుడైన శ్రీరాముడు ఒకరాక్షసాధమునినాగపాశముచే బంధింపబడుట ఆశ్చర్యకరము". (దో॥ 58)

చౌ- నానా భాఁతి మనహి సముఝావా । ప్రగట న గ్యాన హృదయఁ భ్రమ ఛావా ॥
ఖేద ఖిన్న మన తర్క బఢాఈ । భయఉ మోహబస తుమ్హరిహిఁ నాఈ ॥ 1 ॥
బ్యాకుల గయఉ దేవరిషి పాహీఁ । కహెసి జో సంసయ నిజ మన మాహీఁ ॥
సుని నారదహి లాగి అతి దాయా । సును ఖగ ప్రబల రామ కై మాయా ॥ 2 ॥

జో గ్యానిన్హ కర చిత అపహరఈ । బరిఆఈం బిమోహ మన కరఈ ॥
జెహిం బహు బార నచావా మోహీ । సోఇ బ్యాపీ బిహంగపతి తోహీ ॥ 3 ॥
మహామోహ ఉపజా ఉర తోరేం । మిటిహి న బేగి కహే ఖగ మోరేం ॥
చతురానన పహిం జాహు ఖగేసా । సోఇ కరెహు జెహి హోఇ నిదేసా ॥ 4 ॥

గరుడుడు తన మనస్సును కుదుటబఱచుకొనుటకు ప్రయత్నించెను. కాని జ్ఞానోదయము కాక పోవుటచే ఆయనహృదయము భ్రమతోనిండిపోయెను. భ్రమోత్పన్నమైన దుఃఖము అతనిని బాధించెను. మనస్సులోకుతర్కమధికమై అతడు నీ వలెనే మోహావిష్టుడయ్యెను. వ్యాకులుడై నారద మహర్షి యొద్దకు వెళ్ళి, తన మనస్సులోని సందేహమును ఆయనకు తెలిపెను. నారదునకు అతనిపై జాలి కలిగి ఇట్లు పలికెను. "ఓ గరుడుడా! వినుము. శ్రీరామునిమాయ అతి ప్రబలమైనది. అది జ్ఞానుల చిత్తములనుగూడ భ్రమలకులోను గావించి, వారి మనస్సులను మోహవశము గావించును. ఆ మాయ నన్నుగూడ పలుమాఱులు మోహావేశపరునిగా జేసెను. అదియే నీలోగూడ వ్యాపించినది. ఓ గరుడా! నీ హృదయమును ఆవరించిన మోహము నా మాటలతో తొలగిపోవునది గాదు. కావున పక్షిరాజా! నీవు బ్రహ్మదేవుని యొద్దకు వెళ్ళి, అతని ఆజ్ఞను అనుసరింపుము. (చౌ॥ 1-4)

దో- అస కహి చలే దేవరిషి , కరత రామ గున గాన ।
హరి మాయా బల బరనత, పుని పుని పరమ సుజాన ॥ 59 ॥

ఇట్లు పలికి, నారద మహర్షి శ్రీరాముని గుణములను కీర్తించుచు శ్రీహరి మాయాప్రభావమును మాటి మాటికిని వర్ణించుచు పోయెను. (దో॥ 59)

చౌ- తబ ఖగపతి బిరంచి పహిం గయఊ । నిజ సందేహ సునావత భయఊ॥
సుని బిరంచి రామహి సిరు నావా। సముఝి ప్రతాప ప్రేమ అతి ఛావా॥ 1 ॥
మన మహుం కరఇ బిచార బిధాతా । మాయా బస కబి కోబిద గ్యాతా ॥
హరి మాయా కర అమితి ప్రభావా । బిపుల బార జెహిం మోహి నచావా ॥ 2 ॥
అగ జగమయ జగ మమ ఉపరాజా । నహిం ఆచరజ మోహ ఖగరాజా ॥
తబ బోలే బిధి గిరా సుహాఈ । జాన మహేస రామ ప్రభుతాఈ ॥ 3 ॥
బైనతేయ సంకర పహిం జాహూ । తాత అనత పూఛహు జని కాహూ ॥
తహం హోఇహి తవ సంసయ హానీ । చలెఉ బిహంగ సునత బిధి బానీ॥ 4 ॥

పక్షిరాజైన గరుడుడు బ్రహ్మదేవుని కడకేగి, తన సందేహమును ప్రకటించెను. దానిని విని, బ్రహ్మ శ్రీరామచంద్రునకు మనస్సులోనే నమస్కరించెను. ప్రభుప్రతాపమును స్మరింపగానే అతని హృదయము ప్రేమతో నిండిపోయెను. "కవులును, పండితులును, జ్ఞానులును అందఱు మాయాధీనులే గదా!" అని అతడు లోలోన ఆలోచింపసాగెను. భగవంతునిమాయాప్రభావము అపారము. అదినన్నే పలుమారులు ఆటపట్టించినది. సమస్తజడచేతనజగత్తు నేను సృష్టించినదే. అట్టి నేనే మాయామోహితుడనైతిని. ఇక పక్షిరాజు మోహితుడగుటలో

ఆశ్చర్యమేమున్నది? బ్రహ్మదేవుడిట్లనెను. "ఓ గరుడుడా! శ్రీరామునిమహిమను ఆ పరమేశ్వరుడు బాగుగా ఎఱుంగును. కావున నీవు మహేశునికడకు పొమ్ము. నాయనా! ఎవ్వరినీ ఏమియు అడుగవలదు. నీ సందేహమును అతడే తొలగింపగలడు''. బ్రహ్మ వచనములను విని, గరుడుడు అచట నుండి నాకొఱకు బయలు దేఱెను. (చౌ॥ 1-4)

దో- పరమాతుర బిహంగపతి, ఆయఉ తబ మో పాస ।
జాత రహేఉఁ కుబేర గృహ, రహిహు ఉమా కైలాస ॥ 60 ॥

మిక్కిలి ఆతురతతో గరుడుడు నా యొద్దకు వచ్చెను. ఉమా! నేను కుబేరుని కడకు పోవుచుంటిని. నీవాసమయమున కైలాస పర్వతమున ఉంటివి. (దో॥ 60)

చౌ- తెహిఁ మమ పద సాదర సిరు నావా । పుని ఆపన సందేహ సునావా ॥
సుని తా కరి బినతీ మృదు బానీ । ప్రేమ సహిత మైఁ కహేఉఁ భవానీ ॥ 1 ॥
మిలేహు గరుడ మారగ మహఁ మోహీ । కవన భాఁతి సముఝావౌఁ తోహీ ॥
తబహిఁ హోఇ సబ సంసయ భంగా । జబ బహు కాల కరిఅ సతసంగా ॥ 2 ॥
సునిఅ తహాఁ హరి కథా సుహాఈ । నానా భాఁతి మునిన్హ జో గాఈ ॥
జెహి మహుఁ ఆది మధ్య అవసానా । ప్రభు ప్రతిపాద్య రామ భగవానా ॥ 3 ॥
నిత హరి కథా హోత జహఁ భాఈ । పఠవఉఁ తహాఁ సునహు తుమ్హ జాఈ ॥
జాఇహి సునత సకల సందేహా । రామ చరన హోఇహి అతి నేహా ॥ 4 ॥

గరుడుడు సాదరముగా నాకు ప్రణమిల్లి, తనసందేహమును వినిపించెను. మధుర వచనములతో సాగినఅతనివిన్నపమును నేను విని, ప్రేమతో అతనితో ఇట్లు పలికితిని. "ఓ గరుడుడా! నేను కుబేరుని కడకు వెళ్లు చుండగా నీవు నన్ను కలిసితివి. మార్గమధ్యమున నేను నీకు ఎట్లు ఉపదేశింపగలను? చాలాకాలము సజ్జనసాంగత్యమును నెరపినగాని సందేహములు దూరము గావు. అక్కడ మునీశ్వరులు అనేకవిధముల కీర్తించు మనోజ్ఞములైన హరికథలను విన వలెను. సోదరా! నిత్యము,నిరంతరము హరికథాప్రసంగములు జరుగు తావునకు నిన్ను పంపెదను. నీవు అచటికి వెళ్లి వినుము. అక్కడ ఆదిమధ్యాంతములయందుగూడ శ్రీరామచంద్రుడే ప్రతిపాదింపబడిన ప్రభువు. ఆ ప్రసంగశ్రవణమే నీ సందేహములను దూరమొనర్చును, నీకు శ్రీరాముని చరణములయందు అనన్యప్రేమ కలిగించును. (చౌ॥ 1-4)

దో- బిను సతసంగ న హరి కథా, తెహి బిను మోహ న భాగ ।
మోహ గఏఁ బిను రామ పద, హోఇ న దృఢ అనురాగ ॥ 61 ॥

సత్సాంగత్యము లేకుండ హరికథాశ్రవణము ప్రాప్తింపదు. హరికథలను విననిదే మోహము దూరముగాదు. మోహరహితుడు కానివానికి శ్రీరామచంద్రునిచరణములపై గాఢమైన భక్తి కుదురుకొనదు. (దో॥ 61)

చౌ- మిలహిం న రఘుపతి బిను అనురాగా । కిఏం జోగ తప గ్యాన బిరాగా ॥
ఉత్తర దిసి సుందర గిరి నీలా । తహం రహ కాకభుసుండి సుసీలా ॥ 1 ॥
రామ భగతి పథ పరమ ప్రబీనా । గ్యానీ గున గృహ బహు కాలీనా ॥
రామ కథా సో కహఇ నిరంతర । సాదర సునహిం బిబిధ బిహంగబర ॥ 2 ॥
జాఇ సునహు తహం హరి గున భూరీ । హోఇహి మోహ జనిత దుఖ దూరీ ॥
మైం జబ తెహి సబ కహా బుఝాఈ । చలెఉ హరషి మమ పద సిరు నాఈ ॥ 3 ॥
తాతే ఉమా న మైం సముఝావా । రఘుపతి కృపాం మరము మైం పావా ॥
హోఇహి కీన్హ కబహుం అభిమానా । సో ఖోవై చహ కృపానిధానా ॥ 4 ॥
కఛు తెహి తే పుని మైం నహిం రాఖా । సముఝఇ ఖగ ఖగహీ కై భాషా ॥
ప్రభు మాయా బలవంత భవానీ । జాహి న మోహ కవన అస గ్యానీ ॥ 5 ॥

యోగము, తపము, జ్ఞానము, వైరాగ్యము మొదలగునవి ఎన్నియున్నను ఆయనపై ప్రేమానురాగములు లేనిదే శ్రీరఘునాథుని అనుగ్రహము లభ్యముగాదు. కావున సత్సాంగత్యమునకై ఉత్తరదిశకు వెళ్లుము. అచ్చట ఒక అందమైన నీలగిరి కలదు. అక్కడ పరమసుశీలుడైన కాకభుశుండి నివసించుచున్నాడు. ఆయన రామభక్తినిరతుడు, జ్ఞాని, గుణనిధి, వయోవృద్ధుడు. ఆయన నిరంతరము శ్రీరామునికథలను వివరించుచుండును. నానావిధ సుందర పక్షులు ఆ గాధలను శ్రద్ధగా వినుచుండును. అచటికి వెళ్లి నీవు శ్రీహరిగుణములనుగూర్చి వినుము. దానివలన మోహజనితమైన నీ దుఃఖము దూరమగును'' నేను ఈ విధముగా అతనికి నచ్చజెప్పగా గరుడుడు నాకు ప్రణమిల్లి, ప్రసన్నచిత్తుడై వెళ్లెను. ఓ ఉమా! శ్రీ రఘునాథుని కృపవలన నేను గరుడునిమోహమును ఎఱింగియుంటిని. కావున నేను స్వయముగా ఉపదేశమును ఇయ్యలేదు. అతడు ఎప్పుడైనను గర్వపడి యుండవచ్చును. అందువలన దయానిధి శ్రీరాముడు అతనిని దూరముగా ఉంచదలిచెను. మఱియొక కారణమేమనగా ఒకపక్షి భాషను మఱియొక పక్షి మాత్రమే సూటిగా గ్రహింపగలదు. భవానీ! ప్రభువుమాయ మిక్కిలి బలవత్తరమైనది. అట్టి మాయలో మోహితుడు కానివాడెవ్వడు? (చౌ॥ 1-5)

దో- గ్యానీ భగత సిరోమని, త్రిభువనపతి కర జాన ।
తాహి మోహ మాయా నర, పావఁర కరహిం గుమాన ॥ 62 (క) ॥

గరుడుడు ఉత్తమ జ్ఞాని, భక్త శిరోమణి, ముల్లోకములకును స్వామియైన భగవంతునకు వాహనము . అట్టి వాడుసైతము మాయామోహితుడయ్యెను. ఇక నరాధములైన అల్పమానవుల విషయము చెప్పనేల? కాని లోకములో సహజముగా మానవులు మూర్ఖులై, దురభి మానపూరితులగుచుందురు. (దో॥ 62. క,)

మాసపారాయణము - ఇఱువది ఎనిమిదవ విరామము

దో- సివ బిరంచి కహుం మోహఇ, కో హై బపురా ఆన ।
అస జియఁ జాని భజహిం ముని, మాయా పతి భగవాన ॥ 62(ఖ) ॥

ఈ మాయ పరమేశ్వరుని, బ్రహ్మనుగూడ మోహితులనుగా జేయుచున్నప్పుడు ఇక పామరులైన ఇతరులసంగతి చెప్పనేల? ఈ విషయమును గ్రహించియే మునీశ్వరులు మాయాపతియైన ఆ సర్వేశ్వరుని భజించెదరు. (దో॥ 62. ఖ)

చౌ- గయఉ గరుడ జహఀ బసఇ భుసుండా । మతి అకుంఠ హరి భగతి అఖండా ॥
దేఖి సైల ప్రసన్న మన భయఊ। మాయా మోహ సోచ సబ గయఊ ॥ 1 ॥
కరి తడాగ మజ్జన జలపానా । బట తర గయఉ హృదయఀ హరషానా ॥
బృద్ధ బృద్ధ బిహంగ తహఀ ఆఏ । సునై రామ కే చరిత సుహాఏ ॥ 2 ॥
కథా అరంభ కరై సోఇ చాహా । తేహీఀ సమయ గయఉ ఖగనాహా ॥
ఆవత దేఖి సకల ఖగరాజా । హరషేఉ బాయస సహిత సమాజా ॥ 3 ॥
అతి ఆదర ఖగపతి కర కీన్హా । స్వాగత పూఛి సుఆసన దీన్హా ॥
కరి పూజా సమేత అనురాగా । మధుర బచన తబ బోలేఉ కాగా ॥ 4 ॥

అఖండమైన హరిభక్తియు, నిశ్చలమైన బుద్ధియుగల కాకభుశుండి నివసించు ప్రదేశమునకు గరుత్మంతుడు వెళ్లెను. ఆ పర్వతమును జూచినంతనే అతనిమనస్సు ప్రశాంతమయ్యెను. ఆయనలోని మాయ, మోహము, శోకము అంతరించెను. గరుడుడు చెఱువులో స్నానమాచరించి, నీటిని సేవించి, ప్రసన్నచిత్తముతో వటవృక్షచ్ఛాయకు చేరెను. శ్రీరామునిసుందరమనోహర చరిత్రమును వినుటకు వయోవృద్ధ పక్షులన్నియును గుమిగూడి యుండెను. కాకభుశుండి శ్రీరామ వృత్తాంతప్రవచనమును ఆరంభింపబోవుచుండెను. ఇంతలో పక్షిరాజైన వైనతేయుడు అచటికి చేరెను. గరుత్మంతునిరాకను గమనించిన కాకభుశుండి మొదలగు పక్షులన్నియును మిక్కిలి సంతోషించెను. భుశుండి గరుడుని మిగుల గౌరవించి, కుశలసమాచారములను నడపి, సముచిత రీతిగా ఆసీనుని జేసెను. ఆయనను చక్కగా పూజించి, మృదుమధురముగా ఇట్లు పలికెను. (చౌ॥ 1-4)

దో- నాథ కృతారథ భయఉఀ మైఀ, తవ దరసన ఖగరాజ ।
ఆయసు దేహు సో కరౌఀ అబ, ప్రభు ఆయహు కెహి కాజ ॥ 63(క) ॥
సదా కృతారథ రూప తుమ్హ, కహ మృదు బచన ఖగేస ।
జెహి కై అస్తుతి సాదర, నిజ ముఖ కీన్హి మహేస ॥ 63(ఖ) ॥

“ప్రభూ! పక్షిరాజా! మీ దర్శనముచే నేను ధన్యుడనైతిని. మీఆనను నేను శిరసావహింతును. మీరాకకు కారణమేమి?” అప్పుడు గరుత్మంతుడు మృదుమధురముగా ఇట్లనెను. “మహాదేవుడే స్వయముగా ప్రశంసించిన మీరు సర్వదా కృతార్థులే. (దో॥ 63. క,ఖ)

సంక్షిప్త రామాయణము

చౌ- సునహు తాత జెహి కారన ఆయఉఀ । సో సబ భయఉ దరస తవ పాయఉఀ ॥
దేఖి పరమ పావన తవ ఆశ్రమ । గయఉ మోహ సంసయ నానా భ్రమ ॥ 1 ॥

అబ శ్రీరామ కథా అతి పావని । సదా సుఖద దుఖ పుంజ నసావని ॥
సాదర తాత సునావహు మోహీ । బార బార బినవఉఁ ప్రభు తోహీ ॥ 2 ॥
సునత గరుడ కై గిరా బినీతా । సరల సుప్రేమ సుఖద సుపునీతా ॥
భయఉ తాసు మన పరమ ఉఛాహా । లాగ కహై రఘుపతి గున గాహా ॥ 3 ॥
ప్రథమహిఁ అతి అనురాగ భవానీ । రామచరిత సర కహేసి బఖానీ ॥
పుని నారద కర మోహ అపారా । కహేసి బహురి రావన అవతారా ॥ 4 ॥
ప్రభు అవతార కథా పుని గాఈ । తబ సిసు చరిత కహేసి మన లాఈ ॥ 5 ॥

నాయనా! వినుము. నేను వచ్చినపని ఇచటికి రాగానే పూర్తియైనది. మీదర్శనముగూడ లభించినది. మీ పవిత్రమైన ఆశ్రమమును చూచినంతనే నా మోహము, సందేహములు, నానా విధ భ్రమలు తొలగిపోయినవి. దుఃఖములను రూపుమాపి సర్వదా సుఖప్రదమైన శ్రీరామచంద్రుని పునీతగాధను సాదరముగా వినిపింపుడని నేను మాటిమాటికిని విన్నవించు కొనుచున్నాను. గరుత్మంతుని వినయ పూర్వకమైన, సరళమైన, ప్రేమపూర్వకమైన, సుఖప్రదపవిత్రవాణిని విని, కాకభుశుండిలో ఉత్సాహము పెల్లుబికెను. అతడు శ్రీరఘురాముని గుణములను ప్రకటించు వృత్తాంతమును తెలుపసాగెను. భవానీ! మొదటనతడు రామచరితమనెడి మానససరోవరమును వర్ణించెను. పిదప నారదుని మోహమును గూర్చియు, రావణజననమును గూర్చియు తెల్పెను. పిమ్మట అతడు ప్రభువుయొక్క అవతారగాధను గానముచేసెను. పిదప మనస్ఫూర్తిగా శ్రీరాముని బాల్యలీలలను వర్ణించెను. (చౌ॥ 1-5)

దో- బాలచరిత కహి బిబిధి బిధి, మన మహఁ పరమ ఉఛాహ ।
రిషి ఆగవన కహేసి పుని, శ్రీరఘుబీర బిబాహ ॥ 64 ॥

పరమోత్సాహముతో శ్రీరామునిబాల్యలీలలను దెల్పి, అయోధ్యకు విశ్వామిత్రుని రాకను శ్రీ సీతారాములవివాహమును వర్ణించెను. (దో॥ 64)

చౌ- బహురి రామ అభిషేక ప్రసంగా । పుని నృప బచన రాజ రస భంగా ॥
పురబాసిన్హ కర బిరహ బిషాదా । కహేసి రామ లఛిమన సంబాదా ॥ 1 ॥
బిపిన గవన కేవట అనురాగా । సురసరి ఉతరి నివాస ప్రయాగా॥
బాలమీక ప్రభు మిలన బఖానా । చిత్రకూట జిమి బసే భగవానా ॥ 2 ॥
సచివాగవన నగర నృప మరనా । భరతాగవన ప్రేమ బహు బరనా॥
కరి నృప క్రియా సంగ పురబాసీ । భరత గఏ జహఁ ప్రభు సుఖ రాసీ ॥ 3 ॥
పుని రఘుపతి బహుబిధి సముఝాఏ । లై పాదుకా అవధపుర ఆఏ ॥
భరత రహని సురపతి సుత కరనీ । ప్రభు అరు అత్రి భేంట పుని బరనీ ॥ 4 ॥

తదనంతరము శ్రీరాముని రాజ్యపట్టాభిషేక ప్రసంగము, దశరథ మహారాజు చేసిన వాగ్దానము వలన రాజ్యాభిషేకము భంగమగుట, పిమ్మట నగరవాసుల విరహవిషాదములు, శ్రీరామలక్ష్మణ సంవాదమును వినిపించెను.

శ్రీరామునివనగమనము, నావికునిభక్తి, గంగానదిని దాటుట, ప్రయాగలో నివాసము, వాల్మీకితో ప్రభువు యొక్క సమాగమము, చిత్ర కూటములో నివాసము మున్నగు ఘట్టములను వివరించెను. పిమ్మట సుమంత్రుడు అయోధ్యకు మఱలి వెళ్లుట, దశరథ మహారాజు స్వర్గస్థుడగుట, భరతుడయోధ్యకు చేరుట, భరతుడు రామభక్తిపరవశుడగుట, సవిస్తరముగా దెలిపెను. దశరథునిఅంత్యక్రియలను జరిపిన పిమ్మట భరతుడు అయోధ్యా వాసులతో గూడి, సుఖనిధానమగు శ్రీరాముని యొద్దకు వెళ్లుట, అంతట శ్రీ రఘునాథుడు అతనికి అనేకవిధములనచ్చజెప్పుట. భరతుడు శ్రీరఘురాముని పాదుకలను గైకొని, అయోధ్యకు తిరిగి వచ్చుట. భరతుడు నందిగ్రామమునందున్నరీతిని, ఇంద్రపుత్రుడైన జయంతునిదుశ్చేష్టనూ, శ్రీరాముడు అత్రిమహర్షిని దర్శించుటను వర్ణించెను. (చౌ॥ 1-4)

దో- కహి బిరాధ బధ జెహి బిధి, దేహ తజీ సరభంగ ।
బరని సుతీఛన ప్రీతి పుని, ప్రభు అగస్తి సతసంగ ॥ 65 ॥

విరాధవధ, శరభంగుని దేహత్యాగములను వర్ణించిన పిదప సుతీక్ష్ణుని ప్రేమానురాగములను, అగస్త్యశ్రీరామ సత్సంగ ప్రసంగములను వర్ణించెను. (దో॥ 65)

చౌ- కహి దండక బన పావనతాఈ । గీధ మఇత్రీ పుని తెహిఁ గాఈ ॥
పుని ప్రభు పంచబటీఁ కృత బాసా । భంజీ సకల మునిన్హ కీ త్రాసా ॥ 1 ॥
పుని లఛిమన ఉపదేస అనూపా । సూపనఖా జిమి కీన్హి కురూపా ॥
ఖర దూషన బధ బహురి బఖానా । జిమి సబ మరము దసానన జానా ॥ 2 ॥
దసకంధర మారీచ బతకహీ । జెహి బిధి భఈ సో సబ తెహిఁ కహీ ॥
పుని మాయా సీతా కర హరనా । శ్రీరఘుబీర బిరహ కఛు బరనా ॥ 3 ॥
పుని ప్రభు గీధ క్రియా జిమి కీన్హీ । బధి కబంధ సబరిహి గతి దీన్హీ ॥
బహురి బిరహ బరనత రఘుబీరా । జెహి బిధి గఏ సరోబర తీరా ॥ 4 ॥

అనంతరము కాకభుశుండి గరుడునకు, ప్రభువుదండకారణ్యమును పావనమొనర్చుటను, గృధ్రరాజైన జటాయువుతో మైత్రి చేయుటను వివరించెను. ప్రభువు పంచవటిలో నివసించి, మునులకు రాక్షసభయమును తొలగించిన విధమును దెలిపెను. పిమ్మట ప్రభువు లక్ష్మణునకు ఇచ్చిన ఉపదేశమును వివరించెను. శూర్పణఖను కురూపిని జేసిన విషయమును, ఖరదూషణ త్రిశిరులను వధించిన కథలను వర్ణించెను. రావణునకు ఈ సమాచారము తెలిసినరీతి, రావణ మారీచుల సంభాషణములను, రావణుడు మాయాసీతను అపహరించినభంగిని తెల్పెను. సంగ్రహముగా శ్రీరాముని విరహమును గూడ వర్ణించెను. పిదప ప్రభువు ఏవిధముగా జటాయువు అంత్యక్రియలను చేసినదియు, కబంధుని వధించినదియు, శబరికిముక్తిని ఇచ్చినదియు వర్ణించెను. తరువాత ప్రభువు యొక్క విరహ వర్ణనము ఆయన పంపాసరోవరమును చేరుటను తెలిపెను. (చౌ॥ 1-4)

దో- ప్రభు నారద సంబాద కహి, మారుతి మిలన ప్రసంగ ।
పుని సుగ్రీవ మితాఈ, బాలి ప్రాన కర భంగ ॥ 66(క) ॥

కపిహి తిలక కరి ప్రభు కృత, సైల ప్రబరషన బాస ।
బరనన బర్షా సరద అరు, రామ రోష కపి త్రాస ॥ 66(ఖ) ॥

శ్రీరామునకును నారదునకును మధ్య జరిగిన సంవాదమును, మారుతి రామ లక్ష్మణులను కలిసికొనుట, సుగ్రీవునితో మైత్రి, వాలివధ మున్నగు విషయములను వర్ణించెను. సుగ్రీవుని వానరులకు రాజుగాజేసి, ప్రభువు ప్రవర్షణ పర్వతముపై నుండుటను, వర్ష శరదృతువుల వర్ణనలను తెలిపెను. శ్రీరాముడు సుగ్రీవుని కోపించుట, సుగ్రీవుడు భయమునకు లోనగుట మొదలగు కథలను వినిపించెను. (దో॥ 66 క,ఖ)

చౌ- జెహి బిధి కపిపతి కీస పఠాఏ । సీతా ఖోజ సకల దిసి ధాఏ ॥
బిబర ప్రబేస కీన్హ జెహి భాఁతీ । కపిన్హ బహోరి మిలా సంపాతీ ॥ 1 ॥
సుని సబ కథా సమీరకుమారా । నాఘత భయఉ పయోధి అపారా ॥
లంకాఁ కపి ప్రబేస జిమి కీన్హా । పుని సీతహి ధీరజు జిమి దీన్హా ॥ 2 ॥
బన ఉజారి రావనహి ప్రబోధీ । పుర దహి నాఘెఉ బహురి పయోధీ ॥
ఆఏ కపి సబ జహఁ రఘురాఈ । బైదేహీ కీ కుసల సునాఈ ॥ 3 ॥
సేన సమేతి జథా రఘుబీరా । ఉతరే జాఇ బారినిధి తీరా ॥
మిలా బిభీషన జెహి బిధి ఆఈ । సాగర నిగ్రహ కథా సునాఈ ॥ 4 ॥

పిమ్మట సుగ్రీవునిపంపున వానరములన్నియును సీతాన్వేషణకై వేర్వేఱుదిశలకు వెళ్లిన విధమును, హనుమదాదులు బిలములో ప్రవేశించినరీతిని, వారు సంపాతిని కలిసిన విధానమును వినిపించెను. సంపాతివలన కథనంతయు వినిన హనుమంతుడు సముద్రమును దాటి లంకలో ప్రవేశించినపద్ధతిని, సీతాదేవిని ఓదార్చిన విషయమును వర్ణించెను. అశోకవనమును ధ్వంసమొనర్చి, హనుమంతుడు రావణునకు బుద్ధి చెప్పి, లంకను కాల్చిన వృత్తాంతమును దెల్పెను. పిమ్మట మారుతి సముద్రమును దాటి, తిరిగిరాగా వానరులందఱును శ్రీరామచంద్ర ప్రభువునొద్దకు వచ్చి, సీతాదేవి కుశలసమాచారమును వినిపించినదియు వివరించెను. అనంతరము వానరసేనతోపాటు శ్రీరామచంద్రప్రభువు సముద్ర తీరమునకు చేరుట, విభీషణుడు శరణుజొచ్చుట, ప్రభువు సముద్రుని గర్వమణచుట మొదలగు కథలనన్నింటిని వివరించెను. (చౌ॥ 1-4)

దో- సేతు బాంధి కపి సేన జిమి, ఉతరీ సాగర పార ।
గయఉ బసీఠీ బీరబర, జెహి బిధి బాలికుమార ॥ 67(క) ॥
నిసిచర కీస లరాఈ, బరనిసి బిబిధ ప్రకార ।
కుంభకరన ఘననాద కర, బల పౌరుష సంఘార ॥ 67(ఖ) ॥

శ్రీరాముడు వారధిని నిర్మించి, వానరసేనతోగూడి, సముద్రమునుదాటి, లంకలో ప్రవేశించుట, అంగదుడు దూతగావెళ్లుట మున్నగువిషయములను దెల్పెను. పిమ్మట నిశాచరులకును, వానరులకును మధ్యజరిగిన భయంకరసంగ్రామమును వర్ణించెను. కుంభకర్ణమేఘనాదుల బలపౌరుషములను, వారివధలనుగూర్చి తెల్పెను. (దో॥ 67 క,ఖ)

చౌ- నిసిచర నికర మరన బిధి నానా । రఘుపతి రావన సమర బఖానా ॥
రావన బధ మందోదరి సోకా । రాజ బిభీషన దేవ అసోకా ॥ 1 ॥
సీతా రఘుపతి మిలన బహోరీ । సురన్హ కీన్హి అస్తుతి కర జోరీ ॥
పుని పుష్పక చఢి కపిన్హ సమేతా । అవధ చలే ప్రభు కృపా నికేతా ॥ 2 ॥
జెహి బిధి రామ నగర నిజ ఆఏ । బాయస బిసద చరిత సబ గాఏ ॥
కహేసి బహోరి రామ అభిషేకా । పుర బరనత నృపనీతి అనేకా ॥ 3 ॥
కథా సమస్త భుసుండ బఖానీ । జో మైం తుమ్హ సన కహీ భవానీ ॥
సుని సబ రామ కథా ఖగనాహా । కహత బచన మన పరమ ఉఛాహా ॥ 4 ॥

రాక్షసులందఱిని తుదముట్టించిన విధమును, శ్రీరామచంద్రప్రభువు రావణునితో యుద్ధమొనర్చిన రీతిని సమగ్రముగ వర్ణించెను. రావణసంహారము, మండోదరీవిలాపము, విభీషణునిరాజ్యపట్టాభిషేకము, దేవతలశోకనివారణము మొదలగు ఘట్టములను వర్ణించి, సీతారాములపునస్సమాగమమునుగూర్చి తెల్పెను. దేవతలు అంజలిఘటించి, శ్రీరాముని స్తుతించిన విధమును, ప్రభువు పుష్పకవిమానముపై వానరులతోగూడి సకుటుంబముగా అయోధ్యకు చేరినరీతిని వర్ణించెను. శ్రీరామచంద్ర ప్రభువు రాజ్య పట్టాభిషిక్తుడైన పద్ధతిని, ఆయన లీలలను అన్నింటిని కాకభుశుండి గరుడునకు వివరముగా తెల్పెను. (శివుడు పలుకుచున్నాడు) భవానీ! అనేక విధములుగా రాజనీతి చర్చలను, అయోధ్యాపుర విశేష వర్ణనలను నేను నీకు తెల్పిన విధముగా కాక భుశుండి గరుత్మంతునకు వివరించెను. ఆగాథనంతయును వినిన గరుడుడు అమితోత్సాహముతో పలికెను. (చౌ॥ 1-4)

సో- గయఉ మోర సందేహా, సునేఉఁ సకల రఘుపతి చరిత ।
భయఉ రామ పద నేహా, తవ ప్రసాద బాయస తిలక ॥ 68(క) ॥
మోహి భయఉ అతి మోహా, ప్రభు బంధన రన మహుఁ నిరఖి ।
చిదానంద సందోహా, రామ బికల కారన కవన ॥ 68(ఖ) ॥

"నేను శ్రీరామచంద్రుని వృత్తాంతమునంతయును వింటిని. నా సందేహములన్నియును దూరమాయెను. ఓ వాయసకుల శిరోమణీ! మీ దయవలన శ్రీరాముని చరణకమలములపై నా భక్తి దృఢమయ్యెను. రణాంగణమున ప్రభువు నాగపాశబద్ధుడై యుండుటనుజూచి, నేను మిక్కిలి మోహావిష్టుడనైతిని. సచ్చిదానందఘనుడైన శ్రీరామచంద్రుడు వ్యాకులపాటునకు లోనైన రీతిని తెలిసికొన గోరితిని. (సో॥ 68 క,ఖ)

చౌ- దేఖి చరిత అతి నర అనుసారీ । భయఉ హృదయఁ మమ సంసయ భారీ ॥
సోఇ భ్రమ అబ హిత కరి మైం మానా । కీన్హ అనుగ్రహ కృపానిధానా ॥ 1 ॥
జో అతి ఆతప బ్యాకుల హోఈ । తరు ఛాయా సుఖ జానఇ సోఈ ॥
జౌం నహిం హోత మోహ అతి మోహీ । మిలతేఉఁ తాత కవన బిధి తోహీ ॥ 2 ॥

సునతేఉఁ కిమి హరి కథా సుహాఈ । అతి బిచిత్ర బహు బిధి తుమ్హ గాఈ ॥
నిగమాగమ పురాన మత ఏహా । కహహిఁ సిద్ధ ముని నహిఁ సందేహా ॥ 3 ॥
సంత బిసుద్ధ మిలహిఁ పరి తేహీ । చితవహిఁ రామ కృపా కరి జేహీ ॥
రామ కృపాఁ తవ దరసన భయఊ । తవ ప్రసాద సబ సంసయ గయఊ ॥ 4 ॥

అతి సామాన్య మానవునివలె ప్రవర్తించిన ప్రభువుయొక్క చరితమును జూచి, నా హృదయమున గొప్ప సంశయము కలిగియుండెను. ఆ భ్రమ నాపాలిటగొప్పవరమైనదని తలంచుచున్నాను. కృపానిధియైన శ్రీరామచంద్ర ప్రభువు నాపై అనుగ్రహమును ప్రసరింప జేసెను. ఎండలో మిక్కిలి వెతచెందిన వ్యక్తియే వృక్షచ్ఛాయవలన మిక్కిలి ఆనందానుభూతిని పొందగలడు. నాయనా! నాకు ఈ ప్రబలమైన మోహము కలుగకున్నచో నిన్ను ఎట్లు కలిసెడివాడను? అత్యంత విచిత్రమైన సుందరరామకథను వినుట ఎట్లు సంభవించెడిది? మీరు అనేకరీతుల దానిని మధురముగా గానము చేసితిరి. నిజమైన పవిత్రసజ్జనులసమాగమము శ్రీరామునికృపాపాత్రులకే తప్పక లభించునని వేదశాస్త్రపురాణములు, సిద్ధులు, మునులు పేర్కొనిన విషయము ప్రసిద్ధము. ఇందు సందేహమునకు తావేలేదు. శ్రీరాముని కరుణవలననే మీ దర్శనమైనది. మీ దయవలన నా సందేహములు తొలగినవి. (చౌ॥ 1-4)

దో- సుని బిహంగపతి బానీ, సహిత బినయ అనురాగ ।
పులక గాత లోచన సజల, మన హరషేఉ అతి కాగ ॥ 69(క) ॥
శ్రోతా సుమతి సుసీల సుచి, కథా రసిక హరి దాస ।
పాఇ ఉమా అతి గోప్యమపి, సజ్జన కరహిఁ ప్రకాస ॥ 69(ఖ) ॥

పక్షిరాజైన గరుడునియొక్క సవినయప్రేమార్ద్రవచనములను విని, కాకభుశుండి తనువు పులకించెను, కన్నులలో ఆనందాశ్రువులు నిండెను. మనస్సు హర్షముతో ఉప్పొంగెను. ఓ ఉమా! సద్బుద్ధి గలిగి, సుశీలురై, పవిత్రగాథలయందు ప్రేమగలవారై, హరిభక్తులైన శ్రోతలకు సత్పురుషులు అత్యంతగోప్యములైన విషయములనుగూడ తెలిపెదరు. (దో॥ 69. క,ఖ)

మాయా ప్రభావము

చౌ- బోలేఉ కాకభుసుండ బహోరీ । నభగ నాథ పర ప్రీతి న థోరీ ॥
సబ బిధి నాథ పూజ్య తుమ్హ మేరే । కృపాపాత్ర రఘునాయక కేరే ॥ 1 ॥
తుమ్హహి న సంసయ మోహ న మాయా । మో పర నాథ కీన్హి తుమ్హ దాయా ॥
పఠఇ మోహ మిస ఖగపతి తోహీ । రఘుపతి దీన్హి బడాఈ మోహీ ॥ 2 ॥
తుమ్హ నిజ మోహ కహీ ఖగ సాఈఁ । సో నహిఁ కఛు ఆచరజ గోసాఈఁ ॥
నారద భవ బిరంచి సనకాదీ । జే మునినాయక ఆతమబాదీ ॥ 3 ॥
మోహ న అంధ కీన్హ కెహి కేహీ । కో జగ కామ నచావ న జేహీ ॥
తృస్నాఁ కెహి న కీన్హ బౌరాహా । కెహి కర హృదయ క్రోధ నహిఁ దాహా ॥ 4 ॥

కాకభుశుండి పక్షిరాజుపై అపారప్రేమ కల్గియున్నవాడగుటవలన మఱల ఇట్లు పలికెను. "ఓ ప్రభూ! మీరు సర్వవిధముల నాకు ఆరాధ్యులు, శ్రీరఘునాథుని కృపాపాత్రులు. నిజముగా మీకు ఎట్టి సందేహములునూ ఉండవు, మీలో మోహమునకు చోటే ఉండదు, మీరు మాయావశులు కానేకారు. మీరు నాపై ఎంతయో కృపచూపితిరి. ఓ పక్షిరాజా! మోహమను నెపముతో శ్రీ రఘు నాథుడు మిమ్ము నా యొద్దకు పంపి, నన్ను ఉన్నతుని గావించెను. ఓ ఖగరాజా! మీరు మీ మోహమును గూర్చి తెలిపితిరి. ఇందులో ఆశ్చర్యపడవలసినది ఏ మాత్రమును లేదు. ఆత్మతత్త్వమర్మజ్ఞులును, దానిని ఉపదేశింపగలవారునుఐన బ్రహ్మ, శివుడు, నారదుడు, సనకాది మహామునులుగూడ మోహవశులైరి. ఈ చరాచరజగత్తులో మోహాంధుడు కాని వాడెవడు? కామమునకు దాసుడుకాని వాడెవడు? తృష్ణోన్మాదమునకు లోనుకానివాడెవడు? క్రోధము ఎవని హృదయమును దహింపదు? (చౌ॥ 1-4)

దో- గ్యానీ తాపస సూర కబి, కోబిద గున ఆగార ।
కెహి కై లోభ బిడంబనా, కీన్హి న ఏహిం సంసార ॥ 70(క) ॥
శ్రీ మద బక్ర న కీన్హ కెహి, ప్రభుతా బధిర న కాహి ।
మృగలోచని కే నైన సర, కో అస లాగ న జాహి ॥ 70(ఖ) ॥

ఎంతటి జ్ఞానియు, తపస్వియు, శూరుడును, వీరుడును, కవియును, పండితుడును, కడకు గుణనిధియైనను ఈ జగత్తులో లోభమునకు లోనైనచో నవ్వులపాలుకావలసినదే. సంపదలచే గర్వోన్మత్తుడు కానివాడెవ్వడు? అధికారమదముచే బధిరుడు కానివాడ్వెడు? మృగనయనల చూపులనెడి తూపు (బాణము)లచే కొట్టబడని వాడెవ్వడు? (దో॥ 70. క,ఖ)

చౌ- గున కృత సన్యపాత నహిం కేహీ । కోఉ న మాన మద తజెఉ నిబేహీ ॥
జోబన జ్వర కెహి నహిం బలకావా । మమతా కెహి కర జస న నసావా ॥ 1 ॥
మచ్ఛర కాహి కలంక న లావా । కాహి న సోక సమీర డొలావా ॥
చింతా సాంపిని కో నహిం ఖాయా । కో జగ జాహి న బ్యాపీ మాయా ॥ 2 ॥
కీట మనోరథ దారు సరీరా । జెహి న లాగ ఘున కో అస ధీరా ॥
సుత బిత లోక ఈషనా తీనీ । కెహి కై మతి ఇన్హ కృత న మలీనీ ॥ 3 ॥
యహ సబ మాయా కర పరివారా । ప్రబల అమితి కో బరనై పారా ॥
సివ చతురానన జాహి డెరాహీం । అపర జీవ కెహి లేఖే మాహీం ॥ 4 ॥

రజస్తమోగుణముల సన్నిపాతమునుండి ఎవడు తప్పించు కొనగలడు? అభిమానమదములచే తాకబడనివాడెవ్వడు? యౌవనజ్వరము ఎవ్వనిని ఉన్మత్తునిగా చేయలేదు? మమతచే కీర్తిని కోల్పోనివాడెవడు? ఈర్ష్యాద్వేషములచే కళంకితుడు కానివాడెవ్వడు? శోకమను వాయువు ఎవ్వరిని చలింపజేయలేదు? చింతాసర్పదష్టుడు కానివాడెవడు? జగత్తులో మాయకు వశుడు కాని వాడెవడు? కోరిక అనునది ఒక కీటకము. శరీరమొక కఱ్ఱ. ఈ కఱ్ఱశరీరము కోరికయనెడి పురుగుచే తొలచబడని ధీరచిత్తుడెవడు? పుత్రులు, ధనము, లోక ప్రతిష్ఠ అనెడి

ఈషణత్రయముచే ఎవని బుద్ధి మలినము గాదు? ఇవియన్నియును మాయ యొక్క ప్రబల-అపార పరివారములు. వీటిని పూర్తిగా వర్ణించుట ఎవరితరము? బ్రహ్మరుద్రాదులును వీటికి భయపడుదురు, ఇంక ఇతరులొక లెక్కా? (చౌ॥ 1-4)

దో- బ్యాపి రహేఉ సంసార మహుఁ, మాయా కటక ప్రచండ ।
సేనాపతి కామాది భట, దంభ కపట పాషండ ॥ 71(క) ॥
సో దాసీ రఘుబీర కై, సముఝేఁ మిథ్యా సోపి ।
ఛూట న రామ కృపా బిను, నాథ కహఉఁ పద రోపి ॥ 71(ఖ) ॥

మాయ యొక్క ప్రచండసైన్యము జగత్తంతయు వ్యాపించును. కామ క్రోధాదులు దాని సేనా పతులు. దంభము, కపటము, పాషండత్వము దాని యోధగణము. కాని ఈ మాయ రఘువీరునకు దాసి. ఇదియంతయు మిథ్యయని గ్రహించినను శ్రీరాముని కృపలేనిదే ఈ మాయ వదలదు. ప్రభూ! ఈ మాటలను నేను ప్రమాణపూర్వకముగా చెప్పుచున్నాను. (దో॥ 71. క,ఖ)

చౌ- జో మాయా సబ జగహి నచావా । జాసు చరిత లఖి కాహుఁ న పావా ॥
సోఇ ప్రభు భ్రూ బిలాస ఖగరాజా । నాచ నటీ ఇవ సహిత సమాజా ॥ 1 ॥
సోఇ సచ్చిదానంద ఘన రామా । అజ బిగ్యాన రూప బల ధామా ॥
బ్యాపక బ్యాప్య అఖండ అనంతా । అఖిల అమోఘసక్తి భగవంతా ॥ 2 ॥
అగున అదభ్ర గిరా గోతీతా । సబదరసీ అనవద్య అజీతా ॥
నిర్మమ నిరాకార నిరమోహా । నిత్య నిరంజన సుఖ సందోహా ॥ 3 ॥
ప్రకృతి పార ప్రభు సబ ఉర బాసీ । బ్రహ్మ నిరీహ బిరజ అబినాసీ ॥
ఇహాఁ మోహ కర కారన నాహీఁ । రబి సన్ముఖ తమ కబహుఁ కి జాహీఁ ॥ 4 ॥

ఈ మాయ సమస్త ప్రపంచమును ఒక ఆట ఆడించును. దీని గతిని ఎవ్వరును తెలియజాలరు. ఓ ఖగరాజా! అట్టి మాయ శ్రీరామచంద్రప్రభుకనుసన్నలను అనుసరించి, తన పరివారముతో సహా నర్తకివలె ఆడును. శ్రీ రఘువీరుడు సచ్చిదానందఘనుడు, జన్మరహితుడు, విజ్ఞాన స్వరూపుడు, రూపబలగుణధాముడు, సర్వవ్యాపకుడు, సర్వరూపుడు, అఖండుడు, అనంతుడు, సంపూర్ణుడు, అమోఘశక్తిమంతుడు, షడ్గుణైశ్వర్య సంపన్నుడు. అతడు నిర్గుణుడు, సర్వోత్తముడు, వాక్కునకును, ఇంద్రియములకును గోచరము కానివాడు, సర్వదర్శి, దోష రహితుడు, అజేయుడు, మమతారహితుడు, నిరాకారుడు, మోహస్పర్శయే లేనివాడు, నిత్యుడు, మాయాతీతుడు, సుఖ నిధానము, ప్రకృతికతీతుడు, సర్వసమర్థుడు, అందఱి హృదయములలో ఉండువాడు, ఇచ్ఛారహితుడు, నిర్మలుడు, శాశ్వతుడైన పరబ్రహ్మ. అట్టి శ్రీరాముని యందు మోహమునకు తావే ఉండదు. సూర్యునికడకు అంధకారము రాగలదా? (చౌ॥ 1-4)

దో- భగత హేతు భగవాన ప్రభు, రామ ధరేఉ తను భూప ।
కిఏ చరిత పావన పరమ, ప్రాకృత నర అనురూప ॥ 72(క) ॥

జథా అనేక బేష ధరి, నృత్య కరఇ నట కోఇ ।
సోఇ సోఇ భావ దెఖావఇ, ఆపున హోఇ న సోఇ ॥ 72(ఖ) ॥

భగవంతుడైన శ్రీరామచంద్రప్రభువు తనభక్తులకై రాజుగా అవతరించి, సామాన్యమానవుని వలె పరమపవిత్రలీలావిలాసములను ప్రదర్శించెను. ఒకనటుడు పెక్కు (పాత్రల) వేషములు వేసి, నృత్యములు చేయును. ఆయా వేషములకు తగినట్లు భావములను ప్రకటించును. కాని అతడు ఆ పాత్రలలో ఏ ఒక్కటియు కాడు. అట్లే పరమాత్మ మానవరూపమును ధరించి, మానవునివలె ప్రవర్తించినను తాను మానవుడు కాడు. (దో॥ 72. క,ఖ)

చౌ- అసి రఘుపతి లీలా ఉరగారీ । దనుజ బిమోహని జన సుఖకారీ ॥
జే మతి మలిన బిషయబస కామీ । ప్రభు పర మోహ ధరహిఀ ఇమి స్వామీ ॥ 1 ॥
నయన దోష జా కహఀ జబ హోఈ । పీత బరన ససి కహుఀ కహ సోఈ ॥
జబ జెహి దిసి భ్రమ హోఇ ఖగేసా । సో కహ పచ్ఛిమ ఉయఉ దినేసా ॥ 2 ॥
నౌకారూఢ చలత జగ దేఖా । అచల మోహ బస ఆపుహి లేఖా ॥
బాలక భ్రమహిఀ న భ్రమహిఀ గృహాదీ । కహహిఀ పరస్పర మిథ్యాబాదీ ॥ 3 ॥
హరి బిషఇక అస మోహ బిహంగా । సపనెహుఀ నహిఀ అగ్యాన ప్రసంగా ॥
మాయాబస మతిమంద అభాగీ । హృదయఀ జమనికా బహుబిధి లాగీ ॥ 4 ॥
తే సఠ హఠ బస సంసయ కరహీఀ । నిజ అగ్యాన రామ పర ధరహీఀ ॥ 5 ॥

ఓ ఖగరాజా! శ్రీ రఘునాథుని ఈ లీల రాక్షసులను విశేషముగా మోహితులను జేసెను. భక్తులకు సుఖములను గూర్చెను. ప్రభూ! గరుడా! మూర్ఖులు, విషయలోలురు, కాముకులైనవారు మాత్రమే రామచంద్రప్రభువుపై మోహము నారోపించెదరు. నేత్రదోషము, కామెర్లవ్యాధి యున్నవాడు మాత్రమే చంద్రుడు పచ్చగానున్నాడని పల్కును. వైనతేయా! దిక్కులనుగూర్చిన జ్ఞానము లేనివాడు సూర్యుడు పడమట ఉదయించునని తెల్పును. నావపై కూర్చున్నవాడు ప్రపంచము సాగిపోవుచున్నట్లు తలంచును. మోహగ్రస్తుడై తాను నిశ్చలుడైయున్నట్లు భావించును. బాలుడు చక్రాకారములో తిరుగుచుండును. ఇండ్లు తిరుగవు. కాని వారు అది నమ్మరు. మిథ్యావాదములు సేయుచు పరస్పరము ఒకరి నొకరు నిందించు కొందురు. ఓ గరుడుడా! శ్రీహరి విషయమున మోహకల్పన అట్టిదే. స్వప్నములో గూడ అజ్ఞానము అతనిని అంటదు. మాయలో పడియున్నవారు, మందబుద్ధులు, భాగ్యహీనులు, మాయ యనెడితెఱచే కప్పబడిన మూర్ఖులు, మొండిగా సందేహములను ప్రకటించుచు తమ అజ్ఞానమును శ్రీరామునిపై ఆరోపించెదరు. (చౌ॥ 1-5)

దో- కామ క్రోధ మద లోభ రత, గృహాసక్త దుఖరూప ।
తే కిమి జానహిఀ రఘుపతిహి, మూఢ పరే తమ కూప ॥ 73(క) ॥
నిర్గున రూప సులభ అతి, సగున జాన నహిఀ కోఇ ।
సుగమ అగమ నానా చరిత, సుని ముని మన భ్రమ హోఇ ॥ 73(ఖ) ॥

కామక్రోధలోభమదములయందు నిమగ్నులైన వారు, దుఃఖరూపమగు సంసార వ్యామోహములో చిక్కుకొనినవారు, శ్రీ రఘునాథుని ఎట్లు తెలిసికొనగలరు? ఆ మూఢులు అజ్ఞానాంధకారకూపములో పడియుందురు. భగవంతుని నిర్గుణరూపము సులభము. కాని సగుణరూపలీలాతత్త్వము నెఱుంగుట కష్టము. పరమేశ్వరుని సగుణోపాసన సరళమగుటవలన సుగమము. కాని ఆయన లీలారహస్యములను తెలిసికొనుట అగమము (క్లిష్టము). ఏలనన సగుణ లీలలను చూచియు, వినియు మునులమనస్సులుగూడ ఒక్కొక్కప్పుడు భ్రమలకు గురియగుచుండును. (దో॥ 73. క,ఖ)

భుసుండి మోహము - శ్రీరాముని ప్రభావము

చౌ- సును ఖగేస రఘుపతి ప్రభుతాఈ । కహఉఁ జథామతి కథా సుహాఈ ॥
జెహి బిధి మోహ భయఉ ప్రభు మోహీ । సోఉ సబ కథా సునావహుఁ తోహీ ॥ 1 ॥
రామ కృపా భాజన తుమ్హ తాతా । హరి గున ప్రీతి మోహి సుఖదాతా ॥
తాతే నహిఁ కఛు తుమ్హహి దురావఉఁ । పరమ రహస్య మనోహర గావఉఁ ॥ 2 ॥
సునహు రామ కర సహజ సుభాఊ। జన అభిమాన న రాఖహిఁ కాఊ ॥
సంసృత మూల సూలప్రద నానా । సకల సోక దాయక అభిమానా ॥ 3 ॥
తాతే కరహిఁ కృపానిధి దూరీ । సేవక పర మమతా అతి భూరీ ॥
జిమి సిసు తన బ్రన హోఇ గోసాఈఁ । మాతు చిరావ కఠిన కీ నాఈఁ ॥ 4 ॥

ఓ ఖగరాజా! శ్రీ రఘునాథుని ప్రాభవమునుగూర్చి వినుము. నేను నా బుద్ధిననుసరించి ఆ సుందరకథను తెలిపెదను. నేను ఒకప్పుడు మోహావిష్టుడనై ఉంటిని. ఆకథను వివరించెదను. నాయనా! నీవు శ్రీరామునికృపకు పాత్రుడవు. భగవద్గుణములయందు ప్రీతిగలవాడవు. అందుచే నీవు నాకు సుఖప్రదుడవు. కావున నీయొద్ద ఏమాత్రమూ దాచక అతిగోప్యమైన మనోహరచరిత్రమును వర్ణించెదను. శ్రీరామచంద్రుని సహజ స్వభావమును వినుము. ఆయన ఎల్లప్పుడునూ తనసేవకులలో అభిమానమును ఏమాత్రమూ ఉండనీయడు, ఏలనన దురభిమానమే జననమరణములకు మూలకారణము. అది అనేక క్లేశములను, శోకములను కలిగించును. కృపానిధియైన శ్రీరాముడు భక్తులను గర్వమునకు దూరముగా ఉంచును. ఏలనన భక్తులపై ప్రభువునకు అపారమైన అనురాగము. మహాత్మా! బాలుని శరీరముపై గాయము కలిగినప్పుడు తల్లి కఠిన హృదయముతో దానికి శల్యచికిత్స చేయును. (చౌ॥ 1-4)

దో- జదపి ప్రథమ దుఖ పావఇ, రోవఇ బాల అధీర ।
బ్యాధి నాస హిత జననీ, గనతి న సో సిసు పీర ॥ 74(క) ॥
తిమి రఘుపతి నిజ దాస కర, హరహిఁ మాన హిత లాగి ।
తులసిదాస ఐసే ప్రభుహిఁ, కస న భజహు భ్రమ త్యాగి ॥ 74(ఖ) ॥

బాలుడు మొదట (శల్యచికిత్సాసమయమున) ధైర్యమును కోల్పోయి, దుఃఖముతో ఏడ్చినను రోగనివారణమునకై తల్లి వానిరోదనను పట్టించుకొనదు. అదే విధముగా శ్రీ రఘునాథుడు తన భక్తునిమేలుకొఱకు అతని గర్వమును హరించును. ఓ మనసా! భ్రమలను వీడి, అట్టి ప్రభువును ఏల భజింపవు? అని తులసీదాసు నుడువుచున్నాడు. (దో॥ 74. క,ఖ)

చౌ- రామ కృపా ఆపని జడతాఈ। కహఉఁ ఖగేస సునహు మన లాఈ ॥
జబ జబ రామ మనుజ తను ధరహీఁ। భక్త హేతు లీలా బహు కరహీఁ ॥ 1 ॥
తబ తబ అవధపురీ మైఁ జాఊఁ। బాలచరిత బిలోకి హరషాఊఁ ॥
జన్మ మహోత్సవ దేఖఉఁ జాఈ। బరష పాఁచ తహఁ రహఉఁ లోభాఈ ॥ 2 ॥
ఇష్టదేవ మమ బాలక రామా। సోభా బపుష కోటి సత కామా ॥
నిజ ప్రభు బదన నిహారి నిహారీ। లోచన సుఫల కరఉఁ ఉరగారీ ॥ 3 ॥
లఘు బాయస బపు ధరి హరి సంగా। దేఖఉఁ బాలచరిత బహు రంగా ॥ 4 ॥

ఓ ఖగేశ్వరా! శ్రీరామునికృపనుగూర్చియు, నా మూర్ఖత్వమునుగూర్చియు తెలిపెదను, సావధానముగా వినుము. శ్రీరామచంద్రుడు మానవరూపమును దాల్చి, భక్తులకై అనేకలీలలను ప్రదర్శించుసమయమున నేను అయోధ్యకు వెళ్లెదను. ఆయనబాల్యలీలలను చూచి, సంతసించెదను. అచ్చట ఆయనజన్మదినమహోత్సవములను జూచెదను. ఆయన బాల్య లీలలకు ముగ్ధుడనై, ఐదు సంవత్సరములను అచటనే గడిపెదను. బాలరూపుడైన శ్రీరాముడు నాకు ఇష్టదైవము. అతనితనువు కోటిమన్మథసౌందర్యశోభితము. గరుడుడా! నా స్వామిముఖవర్చస్సును గాంచి నా కన్నులను సఫలమొనర్చు కొందును. చిన్న కాకి ఆకారమును ధరించి, ప్రభువు చేయు బాల్యక్రీడలను చూచెదను. (చౌ॥ 1-4)

దో- లరికాఈఁ జహఁ జహఁ ఫిరహిఁ, తహఁ తహఁ సంగ ఉడాఉఁ।
జూఠని పరఇ అజిర మహఁ, సో ఉఠాఇ కరి ఖాఉఁ ॥ 75(క) ॥
ఏక బార అతిసయ సబ, చరిత కిఏ రఘుబీర।
సుమిరత ప్రభు లీలా సోఇ, పులకిత భయఉ సరీర ॥ 75(ఖ) ॥

బాల్యమున శ్రీరాముడు తిరిగెడు అన్నిప్రదేశములయందును నేనును ఎగిరెదను. ప్రాంగణములో పడిన ఆతనిఎంగిలిని తినెదను. ఒకసారి శ్రీ రఘువీరుడు లోకోత్తరచరిత్రను సృష్టించెను. "ప్రభువు యొక్క ఆ లీలలను తలచుకొనినంతనే కాకభుశుండి తనువు పులకరించెను. (దో॥ 75. క,ఖ)

చౌ- కహఇ భుసుండ సునహు ఖగనాయక। రామచరిత సేవక సుఖదాయక ॥
నృపమందిర సుందర సబ భాఁతీ। ఖచిత కనక మని నానా జాతీ ॥ 1 ॥
బరని న జాఇ రుచిర అఁగనాఈ। జహఁ ఖేలహిఁ నిత చారిఉ భాఈ ॥
బాలబినోద కరత రఘురాఈ। బిచరత అజిర జనని సుఖదాఈ ॥ 2 ॥
మరకత మృదుల కలేవర స్యామా। అంగ అంగ ప్రతి ఛబి బహు కామా ॥
నవ రాజీవ అరున మృదు చరనా। పదజ రుచిర నఖ ససి దుతి హరనా ॥ 3 ॥
లలిత అంక కులిసాదిక చారీ। నూపుర చారు మధుర రవకారీ ॥
చారు పురట మని రచిత బనాఈ। కటి కింకిని కల ముఖర సుహాఈ ॥ 4 ॥

భుశుండి మరల పల్కుచున్నాడు. “ఓ ఖగరాజా! వినుడు. శ్రీరామునిచరితము సేవకులకు అత్యంత సుఖానంద దాయకము. అయోధ్యానగరరాజభవనము అత్యంత సుందరము. అది స్వర్ణ నిర్మితమై, నానారత్నఖచితమై, విరాజిల్లు చున్నది. నిత్యము సోదరులు నలుగురు ఆడుకొను ఆ ప్రాంగణశోభలు వర్ణనాతీతములు. తల్లులకు ఆనందమునుగూర్చుచు బాల్యవినోదక్రీడలలో తేలియాడుచు శ్రీ రఘునాథుడు అచట సంచరించుచుండెను. నీలమణిసమానమైన శ్యామ సుందరశరీరమునందలి ప్రత్యంగమునందును మన్మథశోభలు విలసిల్లుచుండెను. నవ రాజీవారుణమృదుచరణకాంతులు, మృదుమనోహరములైన ఆకాలి(వ్రేళ్లు, ఆహ్లాదమును గొలుపుచుండెను. పాదపద్మములయందలి వజ్రాంకుశధ్వజకమలచిహ్నములు మిక్కిలి మనోజ్ఞములు. చరణములయందలి మంజులమంజీరధ్వనులు వీనులకు విందుగూర్చుచుండెను. మణిఖచిత స్వర్ణమయమేఖలా దీధితులుమిఱుమిట్లు గొలుపుచుండెను. ఆ బాలరాముని శోభలు వర్ణింపనెవరి తరము?(1) (చౌ॥ 1-4)

దో- రేఖా త్రయ సుందర ఉదర, నాభీ రుచిర గఁభీర ।
ఉర ఆయత భ్రాజత బిబిధి, బాల బిభూషన చీర ॥ 76 ॥

అతని ఉదరమునగల త్రివళులు త్రిరేఖావిలసితములు. నాభి సుందరమై గంభీరమైనది. విశాల వక్షఃస్థలము వస్త్రాభరణ శోభితము. (దో॥ 76)

చౌ- అరున పాని నఖ కరజ మనోహర । బాహు బిసాల బిభూషన సుందర ॥
కంధ బాల కేహరి దర గ్రీవా । చారు చిబుక ఆనన ఛబి సీఁవా ॥ 1 ॥
కలబల బచన అధర అరునారే । దుఇ దుఇ దసన బిసద బర బారే ॥
లలిత కపోల మనోహర నాసా । సకల సుఖద ససి కర సమ హాసా ॥ 2 ॥
నీల కంజ లోచన భవ మోచన । భ్రాజత భాల తిలక గోరోచన ॥
బికట భృకుటి సమ శ్రవన సుహాఏ । కుంచిత కచ మేచక ఛబి ఛాఏ ॥ 3 ॥
పీత ఝీని ఝుగులీ తన సోహీ । కిలకని చితవని భావతి మోహీ ॥
రూప రాసి నృప అజిర బిహారీ । నాచహిఁ నిజ ప్రతిబింబ నిహారీ ॥ 4 ॥
మొహి సన కరహిఁ బిబిధి బిధి క్రీడా । బరనత మోహి హోతి అతి బ్రీడా ॥
కిలకత మోహి ధరన జబ ధావహిఁ । చలఉఁ భాగి తబ పూప దేఖావహిఁ ॥ 5 ॥

ఎఱ్ఱని అరచేతులు, అంగుళులు నఖములు అతి మనోహరములు. దీర్ఘభుజములపై ఆకర్షణీయములైన భూషణములు అలరారుచుండెను. సింహకిశోరసదృశ భుజస్కంధములు, శంఖమువంటి కంఠము, మనోజ్ఞమైన చుబుకము, ముఖలాలిత్యములు వర్ణింపనలవికానివి. ముద్దులొలుకు మాటలు, ఎఱ్ఱని మధురాధరములు, స్వచ్ఛములైన దంతకాంతులు, నిగ్గుటద్దములవంటి కమ్రకపోలములు, సంపెంగవంటి మనోహరమైన నాసిక, చంద్రకిరణముల వలె

1. భావయామి గోపాలబాలంమనస్సేవితం తత్పదం చింతయేయం సదా ॥భావ॥
కటి ఘటిత మేఖలా ఖచిత మణిఘంటికాపటలనినదేన విభ్రాజమానం
కుటిల పదఘటిత సంకుల శింజితేన తం చటుల నటనా సముజ్జ్వల విలాసం ॥భావ॥ అన్నమాచార్య

ఆహ్లాదకరమైన చక్కని చిఱునవ్వు, నీల కమలములవలె కమనీయములైన కన్నులశోభలు, భవ మోచనములు. లలాటమున చక్కగా దిద్దబడిన గోరోచనతిలకశోభలు, ధనురాకార శోభితములైన కనుబొమలు, శృంగారములనువిరజిమ్ము శ్రవణవిలాసములు, మనోజ్ఞములైన కుటిలకుంతలములు, పసుపుపచ్చని అంగరఖాఅందచందములు, ఆయనశరీరశోభా వైభవములను ఇనుమడింపజేయుచుండెను. అతని కేరింతలు, చూపులు, నాట్యములు నా మనస్సుకు గిలిగింతలు పెట్టినవి. దశరథ మహారాజుప్రాసాదప్రాంగణములో విహరించు సౌందర్య రాశి శ్రీరామచంద్రుడు తన నీడనుజూచుచు గంతులువేయుచుండెను. నాతో ఆయన అనేక బాల్యక్రీడలను ఆడుచుండెడివాడు. వాటిని వర్ణించుటకు నాకు బిడియము కలుగుచున్నది. కేరింతలు కొట్టుచు నన్ను పట్టుకొనుటకు అతడు నా వెంటపడుచుండెను. పక్షి స్వభావమున నేను పరుగెత్తు చుంటిని. నా కతడు అప్పాలు చూపుచు పిలుచుచుండెను.(చౌ॥ 1-5)

దో- ఆవత నికట హఁసహిఁ ప్రభు, భాజత రుదన కరాహిఁ ।
జాఉఁ సమీప గహన పద, ఫిరి ఫిరి చితఇ పరాహిఁ ॥ 77(క) ॥
ప్రాకృత సిసు ఇవ లీలా, దేఖి భయఉ మొహి మోహా ।
కవన చరిత్ర కరత ప్రభు, చిదానంద సందోహ ॥ 77(ఖ) ॥

నేను సమీపించునపుడు ప్రభువు నవ్వుచుండెను. నేను దూరముగా వెళ్లినచో ఏడ్చుచుండెను. నేనతనిచరణములను స్పృశించుటకు వెళ్లినప్పుడు భయమును నటించుచు వెనుకకు పోవుచుండెను. నావైపు చూచి, పరుగెత్తుచుండెను. సచ్చిదానంద ఘనుడగు ఈ ప్రభువు సాధారణ బాలకులవలె లీలలను ప్రదర్శించుచున్నాడేల? అని నాకు మోహము కలుగుచుండెను. (దో॥ 77. క,ఖ)

చౌ- ఎతనా మన ఆనత ఖగరాయా । రఘుపతి ప్రేరిత బ్యాపీ మాయా ॥
సో మాయా న దుఖద మొహి కాహీఁ । ఆన జీవ ఇవ సంసృత నాహీఁ ॥ 1 ॥
నాథ ఇహాఁ కఛు కారన ఆనా । సునహు సో సావధాన హరిజానా ॥
గ్యాన అఖండ ఏక సీతాబర । మాయా బస్య జీవ సచరాచర ॥ 2 ॥
జౌఁ సబ కేఁ రహ గ్యాన ఏకరస । ఈస్వర జీవహి భేద కహహు కస ॥
మాయా బస్య జీవ అభిమానీ । ఈస బస్య మాయా గునఖానీ ॥ 3 ॥
పరబస జీవ స్వబస భగవంతా । జీవ అనేక ఏక శ్రీకంతా ॥
ముధా భేద జద్యపి కృత మాయా । బిను హరి జాఇ న కోటి ఉపాయా ॥ 4 ॥

ఓ ఖగరాజా! ఈ సందేహడోలికలలో ఊగిసలాడుచున్న నన్ను మాయ ఆవరించెను. కాని ఆ మాయ నాకు దుఃఖప్రదము కాదు. ఇతర జీవులనువలె నన్నుఅది సంసారచక్రమున పడవేయునది కాదు. ప్రభూ! దీనికి మఱియొక కారణమున్నది. శ్రీహరి వాహనమైన ఓ గరుడుడా! సావధానముగా వినుము. సీతాపతియైన శ్రీరాముడు అఖండుడు, అద్వితీయుడు, జ్ఞానస్వరూపుడు. జడచేతన (చరాచర) జీవులన్నియును మాయకు వశమైయుండునవియే. జడ చేతన జీవులకు అఖండ జ్ఞానమే యున్నచో ఈశ్వరునకును, జీవునకును గల భేదమేమి? గర్వితమతియైన జీవుడు మాయకు అధీనుడు. సత్త్వరజస్తమోగుణయుక్తమైన మాయ ఈశ్వరాధీనము. జీవుడు పరాధీనుడు. (మాయకువశుడు)

భగవంతుడు స్వాధీనుడు. జీవులనేకులు. లక్ష్మీపతియైన ఈశ్వరుడు ఒక్కడే. మాయవలన ఏర్పడిన ఈ భేదము అసత్యమేయైనను హరికృపలేకుండ కోట్లాది ఉపాయములతో గూడ అది సమసి పోదు. (చౌ॥ 1-4)

దో- రామచంద్ర కే భజన బిను, జో చహ పద నిర్బాన ।
గ్యానవంత అపి సో నర, పసు బిను పూంఛ బిషాన ॥ 78(క) ॥
రాకాపతి షోడస ఉఅహిం, తారాగన సముదాఇ ।
సకల గిరిన్హ దవ లాఇఅ, బిను రబి రాతి న జాఇ ॥ 78(ఖ) ॥

శ్రీరామచంద్రుని భజింపక ముక్తిని కోరుకొను మనుష్యుడు జ్ఞానియైనను తోకయు, కొమ్ములునులేని పశువుతో సమానుడు. సమస్త తారాగణములతోగూడి, పదునారు కళలతో అలరారు పూర్ణచంద్రుడుఉదయించినను, పర్వతారణ్యములను కార్చిచ్చు దహించినను, సూర్యుడు ఉదయింపనిదే రాత్రి అంతము కాదు గదా!
(దో॥ 78. క,ఖ)

చౌ- ఐసేహిం హరి బిను భజన ఖగేసా । మిటఇ న జీవన్హ కేర కలేసా ॥
హరి సేవకహి న బ్యాప అబిద్యా । ప్రభు ప్రేరిత బ్యాపఇ తెహి బిద్యా ॥ 1 ॥
తాతే నాస న హోఇ దాస కర । భేద భగతి బాఢఇ బిహంగబర ॥
భ్రమ తేం చకిత రామ మొహి దేఖా । బిహంసే సో సును చరిత బిసేషా ॥ 2 ॥
తెహి కౌతుక కర మరము న కాహూం । జానా అనుజ న మాతు పితాహూం ॥
జాను పాని ధాఏ మొహి ధరనా । స్యామల గాత అరున కర చరనా ॥ 3 ॥
తబ మైం భాగి చలెఉం ఉరగారీ । రామ గహన కహం భుజా పసారీ ॥
జిమి జిమి దూరి ఉడాఉం అకాసా । తహం భుజ హరి దేఖఉం నిజ పాసా ॥ 4 ॥

ఓ గరుడుడా! ఇదే విధముగా హరిభజన లేకుండ జీవుడు దుఃఖ (పంచక్లేశముల) నివృత్తి పొందలేడు గదా! విద్యయు, అవిద్యయు మాయారూపములు. హరిసేవకునిపై అవిద్యారూపమాయ ఆవరింపదు. ప్రభుప్రేరణచే అతనిలో విద్యారూపజ్ఞానము ఉదయించును. ఓ ఖగరాజా! అందువలన హరిసేవకుడు నశింపడు. భేదభక్తి (సేవ్యసేవక సంబంధము) ఏర్పడును. నేను భ్రమలో పడి, ఆశ్చర్యచకితుడనై యుండుటను జూచి, శ్రీరామచంద్రుడు నవ్వెను. ఆ విశిష్టలీలావిలాస ఘట్టమును గూర్చియు వినుము. ఈ కౌతుకలీలారహస్యమును ఆయనసోదరులు గాని, తల్లిదండ్రులుగాని ఎఱుగరు. అంతే గాదు ఇతరులెవ్వరును ఎఱుగరు. శ్యామసుందరుడు, అరుణ కరచరణుడు ఐన బాలరాముడు మోకాళ్లపై దోగాడుచు నన్ను పట్టుకొనుటకు ప్రయత్నించెను. ఓ ఖగరాజా! నేను అప్పుడు పరుగెత్తితిని. శ్రీరాముడు నన్ను పట్టుకొనుటకు తనభుజములను చాపెను. నేనాకాశమున ఎగిరిన కొలదియు శ్రీరాముని బాహువులను నా సమీపముననే చూచుచుంటిని. ఇది భగవంతుని సర్వవ్యాపకత్వమును సూచించుచున్నది. (చౌ॥ 1-4)

దో- బ్రహ్మలోక లగి గయఉఁ మైఁ, చితయఉఁ పాఛ ఉడాత ।
జుగ అంగుల కర బీచ సబ, రామ భుజహి మోహి తాత ॥ 79(క) ॥
సప్తాబరన భేద కరి, జహాఁ లగేఁ గతి మోరి ।
గయఉఁ తహాఁ ప్రభు భుజ నిరఖి, బ్యాకుల భయఉఁ బహోరి ॥ 79(ఖ) ॥

అంతట నేను ఎగురుచు బ్రహ్మలోకమునకు వెళ్లితిని. అప్పుడు నేను వెనుదిరిగి చూడగా శ్రీరాముని బాహువులు నాకు కేవలము రెండంగుళముల దూరములోనే ఉండెను. పృథ్వి, జలము మొదలగు ఏడు ఆవరణములను దాటి, నాశక్తిని అనుసరించి, నేను ఎక్కడికి వెళ్లినను నా వెనుకనే ప్రభుబాహువులు ఉండుట చూచి, నేను వ్యాకులపాటునకు గుఱియైతిని. (దో॥ 79. క,ఖ)

చౌ- మూదేఉఁ నయన త్రసిత జబ భయఊఁ । పుని చితవత కోసలపుర గయఊఁ ॥
మోహి బిలోకి రామ ముసుకాహీఁ । బిహఁసత తురత గయఉఁ ముఖ మాహీఁ ॥ 1 ॥
ఉదర మాఝ సును అండజ రాయా । దేఖేఉఁ బహు బ్రహ్మాండ నికాయా ॥
అతి బిచిత్ర తహఁ లోక అనేకా । రచనా అధిక ఏక తే ఏకా ॥ 2 ॥
కోటిన్హ చతురానన గౌరీసా । అగనిత ఉడగన రబి రజనీసా ॥
అగనిత లోకపాల జమ కాలా । అగనిత భూధర భూమి బిసాలా ॥ 3 ॥
సాగర సరి సర బిపిన అపారా । నానా భాఁతి సృష్టి బిస్తారా ॥
సుర ముని సిద్ధ నాగ నర కిన్నర । చారి ప్రకార జీవ సచరాచర ॥ 4 ॥

భయముతో కన్నులను మూసికొంటిని. మఱల కన్నులు తెఱవగానే అయోధ్యానగరమున నుంటిని. నన్ను జూచి శ్రీరాముడు ఒక దరహాసము చేసెను. అతడు నవ్వగానే ఆకర్షితుడనై నేను ఆయన నోటిలో ప్రవేశించితిని. ఖగరాజా! వినుము. నేను అతనిఉదరములో అనేకబ్రహ్మాండ సమూహములను జూచితిని. అందులో పెక్కు విలక్షణములైన లోకములు ఒకదానికంటె మఱియొకటి మిన్నగా నుండెను. కోట్లాది చతుర్ముఖబ్రహ్మలు, పరమేశ్వరులు, అసంఖ్యాకములైన తారలు, సూర్యచంద్రులు, లెక్కకు మిక్కిలిగానున్న లోకపాలురు. యములు, కాలములు, అసంఖ్యాకపర్వతములు, విశాలమైన పృథ్వి, లెక్కలేనన్ని సముద్రములు, నదులు, తటాకములు, వనములు, నానావిధసృష్టివిచిత్రములను జూచితిని. దేవతలు, మునులు, సిద్ధులు, నాగులు, కిన్నరులు, మానవులు, చతుర్విధస్థావరజంగమ జీవులను గాంచితిని. (చౌ॥ 1-4)

దో- జో నహిఁ దేఖా నహిఁ సునా, జో మనహూఁ న సమాఇ ।
సో సబ అద్భుత దేఖేఉఁ, బరని కవని బిధి జాఇ ॥ 80(క) ॥
ఏక ఏక బ్రహ్మాండ మహుఁ, రహఉఁ బరష సత ఏక ।
ఏహి బిధి దేఖత ఫిరఉఁ మైఁ, అండ కటాహ అనేక ॥ 80(ఖ) ॥

ఇది వరలో ఎన్నడును కని,విని, ఊహకందని ఆశ్చర్యకరమైన సృష్టిని జూచితిని. వాటిని ఎట్లు వర్ణింపగలను? ఒక్కొక్క బ్రహ్మాండములో నేను వందేసి సంవత్సరములుంటిని. ఆ విధముగా నేను అనేక బ్రహ్మాండములను చూచుచు సంచరించితిని. (దో॥ 80. క,ఖ)

చౌ- లోక లోక ప్రతి భిన్న బిధాతా । భిన్న బిష్ను సివ మను దిసిత్రాతా ॥
నర గంధర్బ భూత బేతాలా । కిన్నర నిసిచర పసు ఖగ బ్యాలా ॥ 1 ॥
దేవ దనుజ గన నానా జాతీ । సకల జీవ తహఁ ఆనహి భాఁతీ ॥
మహి సరి సాగర సర గిరి నానా । సబ ప్రపంచ తహఁ ఆనఇ ఆనా ॥ 2 ॥
అండకోస ప్రతి ప్రతి నిజ రూపా । దేఖెఉఁ జినస అనేక అనూపా ॥
అవధపురీ ప్రతి భువన నినారీ । సరజూ భిన్న భిన్న నర నారీ ॥ 3 ॥
దసరథ కౌసల్యా సును తాతా । బిబిధ రూప భరతాదిక భ్రాతా ॥
ప్రతి బ్రహ్మండ రామ అవతారా । దేఖఉఁ బాలబినోద అపారా ॥ 4 ॥

ప్రతిలోకమునందును వేర్వేఱు బ్రహ్మలు, శివులు, విష్ణువులు, మనువులు, దిక్పాలురు, గంధర్వులు, కిన్నరులు, మనుష్యులు, భూత భేతాళాది రాక్షసులు, సర్పములు, పశుపక్షులు మొదలగు అనేక దేవతా దైత్యాది గణములుండెను. జీవులందఱును వేర్వేఱు విధములుగా ఉండిరి. అనేకములైన భూములు, నదులు, సముద్రములు, సరస్సులు, పర్వతములు అన్నియును ప్రత్యేకతగలవియే. ప్రతిబ్రహ్మాండమునను నారూపమును జూచితిని. అనేకములైన అపూర్వవస్తువులను గాంచితిని. ప్రతిభువనమునందును. వేర్వేఱు అయోధ్యానగరములు, సరయూనదులు, స్త్రీ పురుషులు ఉండిరి. నాయనా! వినుము. దశరథుడు, కౌసల్యాదేవి, భరతాది సోదరులును అనేకరూపములను గలిగియుండిరి. నేను ప్రతిబ్రహ్మాండమున శ్రీరాముని అవతారమును అతని అపార బాల్యక్రీడలను చూచుచు తిరుగుచుంటిని. (చౌ॥ 1-4)

దో- భిన్న భిన్న మైఁ దీఖ సబు, అతి బిచిత్ర హరిజాన ।
అగనిత భువన ఫిరెఉఁ ప్రభు, రామ న ధేఖెఉఁ ఆన ॥ 81(క) ॥
సొఇ సిసుపన సొఇ సోభా, సొఇ కృపాల రఘుబీర ।
భువన భువన దేఖత ఫిరఉఁ, ప్రేరిత మోహ సమీర ॥ 81(ఖ) ॥

ఓ హరివాహనా! నేను ప్రతిబ్రహ్మాండమును ఇతర బ్రహ్మాండములకంటెను వేఱుగా, విచిత్రముగా ఉండుట గమనించితిని. నేను అసంఖ్యాకములైన బ్రహ్మాండములలో తిరిగితిని. కాని శ్రీరామచంద్రప్రభుని ఆకారములను మాత్రము వేర్వేఱుగా చూడలేదు. అవి ఒకే విధముగా ఉండెను. అన్నిచోట్ల యందును అదే బాల్యము, అదే సౌందర్యము, దయాళువైన ఆ రఘువీరుడే. ఈ విధముగా మోహమనెడి వాయువుచే కొట్టబడి, అన్ని భువనములను జూచుచు తిరిగితిని. (దో॥ 81. క,ఖ)

చౌ- భ్రమత మోహి బ్రహ్మాండ అనేకా । బీతే మనహుఀ కల్ప సత ఏకా ॥
ఫిరత ఫిరత నిజ ఆశ్రమ ఆయఉఀ । తహఀ పుని రహి కఛు కాల గవాఀయఉఀ ॥ 1 ॥
నిజ ప్రభు జన్మ అవధ సుని పాయఉఀ । నిర్భర ప్రేమ హరషి ఉఠి ధాయఉఀ ॥
దేఖఉఀ జన్మ మహోత్సవ జాఈ । జెహి బిధి ప్రథమ కహా మైఀ గాఈ ॥ 2 ॥
రామ ఉదర దేఖెఉఀ జగ నానా । దేఖత బనఇ న జాఇ బఖానా ॥
తహఀ పుని దేఖెఉఀ రామ సుజానా । మాయా పతి కృపాల భగవానా ॥ 3 ॥
కరఉఀ బిచార బహోరి బహోరీ । మోహ కలిల బ్యాపిత మతి మోరీ ॥
ఉభయ ఘరీ మహఀ మైఀ సబ దేఖా । భయఉఀ భ్రమిత మన మోహ బిసేషా ॥ 4 ॥

ఈ విధముగా అనేక బ్రహ్మాండములయందు పరిభ్రమించుచు నూఱు కల్పములను గడిపితిని. ఇట్లు సంచరించుచు నా ఆశ్రమమునకు వచ్చి, కొంతకాలము అచట గడిపితిని. నా స్వామి అయోధ్యానగరమున అవతరించిన విషయమును విని, భక్తి నిరతుడనై, నిర్భరప్రేమతో ప్రసన్నతతో లేచి, పరుగెత్తితిని. అచట నేను మొదట సవిస్తరముగా తెలిపినట్లు శ్రీరామజననమహోత్సవమును జూచితిని. శ్రీరామచంద్రుని ఉదరమున అనేకలోకములను గాంచితిని. వాటిని చూడవలెనేగాని వర్ణింపనలవిగాదు. అక్కడ మాయాపతియైన శ్రీరామచంద్ర ప్రభువును మఱల దర్శించితిని. నేను మాటిమాటికిని ఆలోచించుచుంటిని. కాని నాబుద్ధి మోహమనెడి ఊబిలో కూరుకొనియుండెను. ఒక రెండుగడియలలో ఈవిచిత్రములనన్నింటిని గాంచితిని. మనస్సును మోహమావరించియుండుటచే నేను అలసిపోయితిని. అలౌకికమైన ప్రభులీలలను జూచి నాబుద్ధి భ్రమకు గురియయ్యెను. (చౌ॥ 1-4)

దో- దేఖి కృపాల బికల మోహి, బిహఀసే తబ రఘుబీర ।
బిహఀసతహీఀ ముఖ బాహెర, ఆయఉఀ సును మతిధీర ॥ 82(క) ॥
సోఇ లరికాఈ మో సన, కరన లగే పుని రామ ।
కోటి భాఀతి సముఝావఉఀ, మను న లహఇ బిశ్రామ ॥ 82(ఖ) ॥

నేను డస్సినది గమనించి, శ్రీరామచంద్రప్రభువు నవ్వెను. ఓ ధీరబుద్ధీ! గరుడుడా! అవధరింపుము. ప్రభువునవ్వగానే నేను ఆయన నోటినుండి బయటికి వచ్చితిని. ప్రభువు మఱల నాతో ఆ బాల్యక్రీడలనే ఆడసాగెను. అనేకవిధముల నామనస్సునకు నచ్చజెప్పుకొంటిని. కాని మనశ్శాంతి లభింపకుండెను. (దో॥ 82 క,ఖ)

చౌ- దేఖి చరిత యహ సో ప్రభుతాఈ । సముఝత దేహ దసా బిసరాఈ ॥
ధరని పరెఉఀ ముఖ ఆవ న బాతా । త్రాహి త్రాహి ఆరత జన త్రాతా ॥ 1 ॥
ప్రేమాకుల ప్రభు మోహి బిలోకీ । నిజ మాయా ప్రభుతా తబ రోకీ ॥
కర సరోజ ప్రభు మమ సిర ధరెఊ । దీనదయాల సకల దుఖ హరెఊ ॥ 2 ॥

కీన్హ రామ మొహి బిగత బిమోహా । సేవక సుఖద కృపా సందోహా ॥
ప్రభుతా ప్రథమ బిచారి బిచారీ । మన మహఀ హోఇ హరష అతి భారీ ॥ 3 ॥
భగత బఛలతా ప్రభు కై దేఖీ । ఉపజీ మమ ఉర ప్రీతి బిసేషీ ॥
సజల నయన పులకిత కర జోరీ । కీన్హిఉఀ బహు బిధి బినయ బహోరీ ॥ 4 ॥

ప్రభువుయొక్క ఈ బాల్యలీలలనుజూచి, ఆయనయుదరములో నేను దర్శించిన ప్రభుమహిమలను దలంచుకొని, నా శరీరస్పృహనే కోల్పోయితిని. 'ఓ ఆర్తజనరక్షకా! నన్ను 'కావుకావు' (కాపాడుము') మనియఱచుచు నేలపై వ్రాలితిని. నేను పలుకజాలకయుంటిని. నేను ప్రేమ విహ్వాలుడనగుటను జూచి, ప్రభువు తనమాయామహిమను నిలిపివేసెను. దీనదయాళువైన ప్రభువు తనకరకమలములను నా శిరస్సుపై నుంచెను. నా దుఃఖమును పూర్తిగా తొలగించెను. సేవకులకు సుఖప్రదుడు, కృపానిధియైన శ్రీరాముడు నన్ను మోహవిముక్తునిగావించెను. నేను ఆయనయొక్క పూర్వవైభవమును తలంచుకొనినప్పుడు నా మనస్సు హర్షాతిరేకమును పొందెను. భక్తులయెడ ప్రభువుయొక్క అనురాగమును గాంచి, నాహృదయములో అపారప్రేమ ఉత్పన్నమాయెను. నేత్రములయందు ఆనందాశ్రువులు నిండగా, శరీరము రోమాంచితముకాగా అంజలిఘటించి, అనేకవిధములుగా విన్నవించుకొంటిని. (చౌ॥ 1-4)

దో- సుని సప్రేమ మమ బానీ, దేఖి దీన నిజ దాస ।
బచన సుఖద గంభీర మృదు, బోలే రమానివాస ॥ 83(క) ॥
కాకభుసుండి మాగు బర, అతి ప్రసన్న మొహి జాని ।
అనిమాదిక సిధి అపర రిధి, మోచ్ఛ సకల సుఖ ఖాని ॥ 83(ఖ) ॥

ప్రేమ పూర్వకమైన నావాణిని విని, తన సేవకుడనైన నా దీనావస్థను గమనించి, లక్ష్మీ నివాసుడైన శ్రీరాముడు సుఖదములైన తనకోమలగంభీరవచనములను పలికెను. "ఓ కాకభుశుండీ! నేను అత్యంతప్రసన్నుడనైతిని. నన్ను ఏదైననొకవరమునడుగుము. అణిమాద్యష్టసిద్ధులు, ఎనలేని సంపదలు, సమస్త సుఖములకు పరాకాష్ఠయైన మోక్షము (దో॥ 83, క,ఖ)

చౌ- గ్యాన బిబేక బిరతి బిగ్యానా । ముని దుర్లభ గున జే జగ నానా ॥
ఆజు దేఉఀ సబ సంసయ నాహీఀ । మాగు జో తోహి భావ మన మాహీఀ ॥ 1 ॥
సుని ప్రభు బచన అధిక అనురాగేఉఀ । మన అనుమాన కరన తబ లాగేఉఀ ॥
ప్రభు కహ దేన సకల సుఖ సహీ । భగతి ఆపనీ దేన న కహీ ॥ 2 ॥
భగతి హీన గున సబ సుఖ ఐసే । లవన బినా బహు బింజన జైసే ॥
భజన హీన సుఖ కవనే కాజా । అస బిచారి బోలేఉఀ ఖగరాజా ॥ 3 ॥
జౌఀ ప్రభు హోఇ ప్రసన్న బర దేహూ । మో పర కరహు కృపా అరు నేహూ ॥
మన భావత బర మాగఉఀ స్వామీ । తుమ్హ ఉదార ఉర అంతరజామీ ॥ 4 ॥

జ్ఞానము, వివేకము, వైరాగ్యము, విజ్ఞానము, (తత్త్వజ్ఞానము) మునీశ్వరులకును దుర్లభములైన పెక్కు అద్భుత గుణములు – మొదలగు వాటినన్నింటిని నేను నీకు ప్రసాదించెదను. ఇందు సందేహమేమాత్రము లేదు. నీ కిష్టములైన వరములను కోరుకొనుము.'' ప్రభువచనములను వినిన నేను ప్రేమవిహ్వాలుడనైతిని. నా మనస్సున ఇట్లాలోచించితిని. "ప్రభువు అన్నిసుఖములను ఇచ్చెదనని పల్కెను. కాని తనభక్తిని ప్రసాదించెదననియనలేదు. ఉప్పులేకున్నచో ఏ భోజన పదార్థమూ భోజ్యముకానట్లు భక్తిలేనిదే ఏ గుణముగాని, సుఖముగాని నిష్ఫలమే. భజనలేని యేసుఖమూ ప్రయోజనకారిగాదు.'' ఓ ఖగరాజా! బాగుగాఆలోచించి, నేను ఇట్లంటిని. "ప్రభూ! మీరు ప్రసన్నులై కృపతో నాకు వరమిచ్చినచో నేను నాకిష్టమైనవరమును కోరుకొందును. మీరు ఉదారులు. నేను ప్రకటింపకయే నా మనస్సులోని మాటను గ్రహింపగలరు. (చౌ॥ 1-4)

దో- అబిరల భగతి బిసుద్ధ తవ, శ్రుతి పురాన జో గావ ।
జెహి ఖోజత జోగీస ముని, ప్రభు ప్రసాద కోఉ పావ ॥ 84(క) ॥
భగత కల్పతరు ప్రనత హిత, కృపా సింధు సుఖ ధామ ।
సోఇ నిజ భగతి మోహి ప్రభు, దేహు దయా కరి రామ ॥ 84(ఖ) ॥

ఓ వాంఛాకల్పతరువూ! శరణాగతహితైషీ! కృపాసాగరా! సుఖనిధానా! శ్రీరామా! దయతో మీపై నాకు అనన్యభక్తిని ప్రసాదింపుడు. ఈ ప్రగాఢ నిష్కామభక్తిని శ్రుతులు, పురాణములు వేనోళ్ల కీర్తించుచుండును. యోగీశ్వరులైన మునులు దీనిని అన్వేషించుచు సంచరింతురు. మీ కృపకు పాత్రుడైన ఏఒక్కరో దీనిని పొందగలరు. (దో॥ 84 క,ఖ)

చౌ- ఏవమస్తు కహి రఘుకులనాయక । బోలే బచన పరమ సుఖదాయక ॥
సును బాయస తైఁ సహజ సయానా । కాహే న మాగసి అస బరదానా ॥ 1 ॥
సబ సుఖ ఖాని భగతి తైఁ మాగీ । నహిఁ జగ కోఉ తోహి సమ బడభాగీ ॥
జో ముని కోటి జతన నహిఁ లహహీఁ । జే జప జోగ అనల తన దహహీఁ ॥ 2 ॥
రీఝేఉఁ దేఖి తోరి చతురాఈ । మాగెహు భగతి మోహి అతి భాఈ ॥
సును బిహంగ ప్రసాద అబ మోరేఁ । సబ సుభ గున బసిహహిఁ ఉర తోరేఁ ॥ 3 ॥
భగతి గ్యాన బిగ్యాన బిరాగా । జోగ చరిత్ర రహస్య బిభాగా ॥
జానబ తైఁ సబహీ కర భేదా । మమ ప్రసాద నహిఁ సాధన ఖేదా ॥ 4 ॥

"ఏవమస్తు (అట్లే యగుగాక)'' అని పలికి రఘువీరుడు పరమానందకరమైన వచనములను ఇట్లు పలికెను. " ఓ వాయసమా! వినుము. నీవు సహజముగనే చతురుడవు. లేనిచో ఇట్టి వరమును కోరుకొనవు. సర్వ సుఖములకును గనియైన భక్తినడిగితివి. ప్రపంచములో నీవంటి భాగ్యశాలి ఎవ్వరును లేరు. జపయోగాగ్నులలో తమశరీరములను తప్తమొనర్చిన మునులు కోటి ప్రయత్నములు చేసినను వారికి ఇట్టి భాగ్యము అబ్బదు. నీ విచక్షణాచాతుర్యమునకు నేను ప్రసన్నుడనైతిని. నీవు భక్తిని కోరితివి. ఓ విహంగమా! వినుము. నా కృపచే సర్వశుభగుణములును నీ హృదయములో నెలకొనియుండును. భక్తి జ్ఞాన విజ్ఞాన వైరాగ్యయోగములు, నా లీలలు, వాటి రహస్యవిభాగములు, వీటి వైవిధ్యములనన్నింటిని నా అనుగ్రహమువలన సమగ్రముగా తెలిసికొనగలవు. నీకు సాధనలో ఎట్టి శ్రమయు ఉండదు. (చౌ॥ 1-4)

దో- మాయా సంభవ భ్రమ సబ, అబ న బ్యాపిహహిఁ తోహి ।
జానెసు బ్రహ్మ అనాది అజ, అగున గునాకర మోహి ॥ 85(క) ॥
మోహి భగత ప్రియ సంతతత, అస బిచారి సును కాగ ।
కాయఁ బచన మన మమ పద, కరెసు అచల అనురాగ ॥ 85(ఖ) ॥

మాయచే ఉత్పన్నములగు భ్రమలు నిన్ను తాకనైనతాకవు. నన్ను అనాదిగా, జన్మరహితునిగా, ప్రకృతిగుణరహితునిగా, గుణాతీతునిగా, దివ్యగుణాకరునిగా, పరబ్రహ్మగా ఎఱుంగుము. ఓ వాయసమా! వినుము. భక్తులు నాకు సర్వదా ప్రీతి పాత్రులు. ఇట్లు తలంచి, నీవు త్రికరణశుద్ధిగా నా చరణములయందే అచంచలమైన అనురాగమును కలిగియుండుము. (దో॥ 85 క,ఖ)

చౌ- అబ సును పరమ బిమల మమ బానీ । సత్య సుగమ నిగమాది బఖానీ ॥
నిజ సిద్ధాంత సునావఉఁ తోహీ । సును మన ధరు సబ తజి భజు మోహీ ॥ 1 ॥
మమ మాయా సంభవ సంసారా । జీవ చరాచర బిబిధి ప్రకారా ॥
సబ మమ ప్రియ సబ మమ ఉపజాఏ । సబ తే అధిక మనుజ మొహి భాఏ ॥ 2 ॥
తిన్హ మహఁ ద్విజ ద్విజ మహఁ శ్రుతిధారీ । తిన్హ మహుఁ నిగమ ధరమ అనుసారీ ॥
తిన్హ మహఁ ప్రియ బిరక్త పుని గ్యానీ । గ్యానిహు తే అతి ప్రియ బిగ్యానీ ॥ 3 ॥
తిన్హ తే పుని మొహి ప్రియ నిజ దాసా । జెహి గతి మోరి న దూసరి ఆసా ॥
పుని పుని సత్య కహఉఁ తోహి పాహీఁ । మొహి సేవక సమ ప్రియ కోఉ నాహీఁ ॥ 4 ॥
భగతి హీన బిరంచి కిన హోఈ । సబ జీవహు సమ ప్రియ మొహి సోఈ ॥
భగతివంత అతి నీచఉ ప్రానీ । మోహి ప్రానప్రియ అసి మమ బానీ ॥ 5 ॥

ప్రస్తుతము సత్యమైన, సుగమమైన, వేదస్తుత్యమైన నా నిర్మలవాణిని వినుము. నీకు నానిశ్చిత సిద్ధాంతమును తెలిపెదను. దానిని మనస్సులో నిలుపుకొని, తక్కినవాటిని విస్మరించి, నన్నే భజింపుము. విశ్వమంతయును నా మాయవలననే ఉత్పన్నమైనది. ఇందు నానావిధజడచేతన ప్రాణులున్నవి. అవియన్నియును నాకు ప్రియమైనవి. ఏలనన అవియన్నియును నా సృష్టియే, కాని మనుష్యులు ఈయన్నింటికంటెను నాకు ప్రీతిపాత్రులు. వారిలో బ్రాహ్మణులు, అందును వేదములను బాగుగా ఎఱింగినవారు, వారిలోను వేదోక్తధర్మములను అనుసరించువారు, వారియందును వైరాగ్యసంపన్నులు నాకు అత్యంతప్రీతిపాత్రులు. విరాగులలో జ్ఞానులు, వారిలోను విజ్ఞానులు (తత్త్వజ్ఞులు) నాకు మిక్కిలి ప్రేమాస్పదులు. పరతత్త్వజ్ఞానులు విజ్ఞానులకంటెను ఎక్కువ ప్రేమభాజనులు, వేఱే వాంఛలు లేకుండా నన్నే ఆశ్రయించు నాసేవకులు నాకు అత్యంతప్రియతములు. ఇది నాసిద్ధాంతము. భక్తిభావములేనివాడు బ్రహ్మయంతటి వాడైనను సరే! నాకు ఇతర సామాన్య జీవులతో సమానుడే. కాని అనన్యభక్తిగల అల్పప్రాణులుగూడ నాకు ప్రాణతుల్యులు. ఇది నాకు సహజము. (చౌ॥ 1-5)

దో- సుచి సుసీల సేవక సుమతి, ప్రియ కహు కాహి న లాగ ।
శ్రుతి పురాన కహ నీతి అసి, సావధాన సును కాగ ॥ 86 ॥

పవిత్రుడు, సుశీలుడు ఐన సద్బుద్ధిగలసేవకుని ఎవ్వడు ప్రేమింపడు? వేదములు, పురాణములు ఈ నీతినే ఉద్ఘోషించుచున్నవి. ఓ కాకరాజమా! సావధానముగా వినుము. (దో॥ 86)

చౌ- ఏక పితా కే బిపుల కుమారా । హోహిఁ పృథక గున సీల అచారా ॥
కొఉ పండిత కొఉ తాపస గ్యాతా । కొఉ ధనవంత సూర కొఉ దాతా ॥ 1 ॥
కొఉ సర్బగ్య ధర్మరత కోఈ । సబ పర పితహి ప్రీతి సమ హోఈ ॥
కొఉ పితు భగత బచన మన కర్మా । సపనెహుఁ జాన న దూసర ధర్మా ॥ 2 ॥
సో సుత ప్రియ పితు ప్రాన సమానా । జద్యపి సో సబ భాంతి అయానా ॥
ఏహి బిధి జీవ చరాచర జేతే । త్రిజగ దేవ నర అసుర సమేతే ॥ 3 ॥
అఖిల బిస్వ యహ మోర ఉపాయా । సబ పర మోహి బరాబరి దాయా ॥
తిన్హ మహఁ జో పరిహరి మద మాయా । భజై మోహి మన బచ అరు కాయా ॥ 4 ॥

ఒక తండ్రికి చాలామంది కుమారులు గలరు. వారి గుణములు, స్వభావములు, ఆచరణలు వేర్వేఱుగా ఉండును. ఒకడు విద్వాంసుడు, మఱియొకడు తపస్వి, వేఱొకడు జ్ఞాని, ఇంకొకడు ధనవంతుడు, మఱియొకడు శూరుడు, వీరుడు, వేఱొకడు దాత, ఒకడు సర్వజ్ఞుడు, అన్యుడు ధర్మాత్ముడు. కాని తండ్రిప్రేమ వీరందఱిపై ఒకేమాదిరిగానుండును. వీరిలో ఒకడు మనో వాక్కర్మలచే తండ్రియెడ భక్తిశ్రద్ధలు గలవాడు, స్వప్నములోగూడ ఇతరధర్మమును ఎఱుగనివాడు. అట్టివాడు తండ్రికి ప్రాణతుల్యుడు. అతడు అన్నివిధముల మూర్ఖుడైనను సరే అతడు తండ్రికి మిక్కిలి ప్రియమైనవాడు. ఆ విధముగనే పశుపక్ష్యాదులు దేవమనుష్యాసురులతోసహా జడచేతనప్రాణులుగల ప్రపంచమంతయు నా సృష్టియే. కావున అన్నింటిపైనను నా ప్రేమ సమానమే. కాని వీరిలో మదమును, మాయను త్యజించి, మనోవాక్కాయములచే నన్నే భజించువాడు- (చౌ॥ 1-4)

దో- పురుష నపుంసక నారి వా, జీవ చరాచర కోఇ ।
సర్బ భావ భజ కపట తజి, మోహి పరమ ప్రియ సోఇ ॥ 87(క) ॥

ఆ వ్యక్తి పురుషుడైనను, స్త్రీ యైనను లేదా తదన్యుడైనను లేక జడ చేతన ప్రాణులలో ఏదైనను కపట ప్రపంచమును వీడి, అన్నియును 'నేనే' (శ్రీరాముడే) అని భావించి, భజించువాడు నాకు అత్యంత ప్రియుడు. (దో॥ 87 క)

సో- సత్య కహఉఁ ఖగ తోహి, సుచి సేవక మమ ప్రానప్రియ ।
అస బిచారి భజు మోహి, పరిహరి ఆస భరోస సబ ॥ 87(ఖ) ॥

ఓ వాయసమా! నిష్కామసేవకుడు నాకు ప్రాణప్రియుడు. కావున ఇతర-ఆశావిశ్వాసములను వదలి నన్నే భజింపుము. (సో॥ 87 ఖ)

చౌ- కబహూఁ కాల న బ్యాపిహి తోహీ । సుమిరెసు భజెసు నిరంతర మోహీ ॥
ప్రభు బచనామృత సుని న అఘాఉఁ । తను పులకిత మన అతి హరషాఉఁ ॥ 1 ॥
సో సుఖ జానఇ మన అరు కానా । నహిఁ రసనా పహిఁ జాఇ బఖానా ॥
ప్రభు సోభా సుఖ జానహిఁ నయనా । కహి కిమి సకహిఁ తిన్హహి నహిఁ బయనా ॥ 2 ॥
బహు బిధి మొహి ప్రబోధి సుఖ దేఈ । లగే కరన సిసు కౌతుక తేఈ ॥
సజల నయన కఛు ముఖ కరి రూఖా । చితఇ మాతు లాగీ అతి భూఖా ॥ 3 ॥
దేఖి మాతు ఆతుర ఉఠి ధాఈ । కహి మృదు బచన లిఏ ఉర లాఈ ॥
గోద రాఖి కరావ పయ పానా । రఘుపతి చరిత లలిత కర గానా ॥ 4 ॥

కాలమునిన్నేమియు చేయలేదు నిరంతరమునన్నే స్మరించుచు భజింపుము.'' ప్రభువుయొక్క అమృతతుల్యములగువచనములను ఎంతగా విన్నను నాకు తనివి తీరలేదు. నా శరీరము పులకితమయ్యెను. మనస్సు ఆనందవీధిలో విహరించెను. ఆ సుఖము కేవలము మనస్సునకును చెవులకే తెలియును. నాలుకతో దానిని వర్ణింపలేము. ప్రభుసౌందర్య వైభవము కేవలము కన్నులకే ఎఱుక. కాని అవి చెప్పలేవు. వాటికి మాటలు రావు. నన్ననేకవిధముల సమాధానపఱచి, సంతోష పఱచి, ప్రభువు మఱల తనబాల్య క్రీడలను చేయసాగెను. ప్రభువు కన్నులలో నీరు నింపుకొని, బుంగమూతితో తల్లివైపు చూచి ఏడ్వసాగెను. తల్లి అతనికి ఆకలియైనదని గ్రహించి హృదయమునకు హత్తుకొనెను. తన యొడిలోనికి చేర్చుకొని, పాలియ్యసాగెను. శ్రీ రఘునాథుని మనోహరలీలలను కీర్తింపసాగెను. (చౌ॥ 1-4)

సో- జేహి సుఖ లాగి పురారి, అసుభ బేష కృత సివ సుఖద ।
అవధపురీ నర నారి, తెహి సుఖ మహుఁ సంతత మగన ॥ 88(క) ॥
సోఈ సుఖ లవలేస, జిన్హ బారక సపనెహుఁ లహెఉ ।
తే నహిఁ గనహిఁ ఖగేస, బ్రహ్మసుఖహి సజ్జన సుమతి ॥ 88(ఖ) ॥

సుఖప్రదుడు, మంగళస్వరూపుడు ఐన త్రిపురారి (శివుడు) విలక్షణమైన వేషమును ధరించి, అనుభవించు సుఖములోనే అయోధ్యలోని స్త్రీ పురుషులందఱును సర్వదా నిమగ్నులై యుండిరి. ఖగరాజా! ఒక్కసారి స్వప్నములోనైనను ఆ సుఖమును లేశమాత్రము అనుభవించు సజ్జనులు బ్రహ్మానందమునుగూడ కోరుకొనరు. (సో॥ 88, క,ఖ)

చౌ- మైఁ పుని అవధ రహెఉఁ కఛు కాలా । దేఖెఉఁ బాలబినోద రసాలా ॥
రామ ప్రసాద భగతి బర పాయఉఁ । ప్రభు పద బంది నిజాశ్రమ ఆయఉఁ ॥ 1 ॥
తబ తే మోహి న బ్యాపీ మాయా । జబ తే రఘునాయక అపనాయా ॥
యహ సబ గుప్త చరిత మైఁ గావా । హరి మాయాఁ జిమి మోహి నచావా ॥ 2 ॥
నిజ అనుభవ అబ కహఉఁ ఖగేసా । బిను హరి భజన న జాహిఁ కలేసా ॥
రామ కృపా బిను సును ఖగరాఈ । జాని న జాఇ రామ ప్రభుతాఈ ॥ 3 ॥

జానేఁ బిను న హోఇ పరతీతీ । బిను పరతీతి హోఇ నహిఁ ప్రీతీ ॥
ప్రీతి బినా నహిఁ భగతి దిఢాఈ । జిమి ఖగపతి జల కై చికనాఈ ॥ 4 ॥

గరుడా! నేను కొద్దికాలమువఱకు అయోధ్యలోనే యుంటిని. అక్కడ నేను శ్రీరాముని రసానందశోభితములైన పెక్కు బాల్యలీలలను జూచితిని. శ్రీరాముని కృపవలన భక్తిని వరముగా పొందితిని. తదనంతరము ప్రభుచరణములకు వందనమాచరించి, నా ఆశ్రమమునకు తిరిగి వచ్చితిని. శ్రీరఘునాథుడు నన్ను తనవానినిగా జేసికొనినప్పటినుండియు, ఆయనమాయ నన్ను ఆవరింపలేదు. శ్రీహరిమాయ నన్నాడించిన రహస్యచరిత్రను నేను వర్ణించితిని. ఓ ఖగరాజా! ఇప్పుడు నేను నా అనుభవములను తెల్పెదను వినుము. హరిభజన లేకుండ (పంచ) క్లేశములు దూరములుగావు. శ్రీరాముని దయలేనిదే ప్రభుమహిమను గూర్చినజ్ఞానము లభ్యముగాదు. అతని మహిమ తెలియనిదే ప్రభువుపై విశ్వాసము కుదురుకొనదు. విశ్వాసములేనిదే ప్రేమ కలుగదు. తైలము లేనిదే జలమునకు చిక్కదనము రానట్లు ప్రీతి, స్నేహము లేనిదే భక్తి దృఢముగాదు. (చౌ॥ 1-4)

సో- బిను గుర హోఇ కి గ్యాన, గ్యాన కి హోఇ బిరాగ బిను ।
గావహిఁ బేద పురాన, సుఖ కి లహిఅ హరి భగతి బిను ॥ 89(క) ॥
కొఉ బిశ్రామ కి పావ, తాత సహజ సంతోష బిను ।
చలై కి జల బిను నావ, కోటి జతన పచి పచి మరిఅ ॥ 89(ఖ) ॥

గురువులేనిదే జ్ఞానము లభ్యమగునా? వైరాగ్యము లేకుండ జ్ఞానము సంభవమా? వేదపురాణములు పేర్కొనినట్లు హరిభక్తిలేనిదే సుఖము ప్రాప్తింపదు. నాయనా గరుడుడా! సహజమైన సంతోషము లేనిదే శాంతి లభ్యముగాదు. ప్రాణములకు తెగించి, ఎన్ని ప్రయత్నములు చేసినను నీరు లేనిదే నావ నడువజాలదు. (సో॥ 89 క,ఖ)

చౌ- బిను సంతోష న కామ నసాహీఁ । కామ అఛత సుఖ సపనేహుఁ నాహీఁ ॥
రామ భజన బిను మిటహిఁ కి కామా । థల బిహీన తరు కబహుఁ కి జామా ॥ 1 ॥
బిను బిగ్యాన కి సమతా ఆవఇ । కొఉ అవకాస కి నభ బిను పావఇ ॥
శ్రద్ధా బినా ధర్మ నహిఁ హోఈ । బిను మహి గంధ కి పావఇ కోఈ ॥ 2 ॥
బిను తప తేజ కి కర బిస్తారా । జల బిను రస కి హోఇ సంసారా ॥
సీల కి మిల బిను బుధ సేవకాఈ । జిమి బిను తేజ న రూప గొసాఁఈ ॥ 3 ॥
నిజ సుఖ బిను మన హోఇ కి థీరా । పరస కి హోఇ బిహీన సమీరా ॥
కవనిఉ సిద్ధి కి బిను బిస్వాసా । బిను హరి భజన న భవ భయ నాసా ॥ 4 ॥

తృప్తిలేనిదే కామవాసనలు నశింపవు. వాంఛలున్నంతవఱకు స్వప్నములోగూడ హాయి చేకూరదు. శ్రీరాముని భజింపనిదే కోరికలు నశింపవు. భూమిలేనిదే చెట్టు నిలద్రొక్కుకొనునా? తత్త్వజ్ఞానములేనిదే సమభావము అసంభవము. ఆకాశములేకుండ అవకాశము ఉండునా? నిశ్చయాత్మకమైన శ్రద్ధలేనిదే ధర్మాచరణము సాధ్యముగాదు. పృథ్వీతత్త్వము లేనియెడల గంధము లభించునా? తపస్సు లేనిదే తేజస్సు విస్తరిల్లునా? జలతత్త్వములేనిదే ప్రపంచములో రుచి

ప్రాప్తించునా? జ్ఞానులకు సేవలు చేయనిదే శీలము ఏర్పడునా? అగ్ని తత్త్వము లేనిదే రూపము లభింపదు. ఆత్మానందము అభావమైనచో మనస్సు స్థిరముగాదు. వాయు తత్త్వములేనిదే స్పర్శ సంభవముగాదు. విశ్వాసము లేనిదే ఏదియు సిద్ధింపదు. అట్లే హరిభజనలేనిచో జన్మ మృత్యుభయములు తొలగవు. (చౌ॥ 1-4)

దో- బిను బిస్వాస భగతి నహిఁ, తెహి బిను ద్రవహిఁ న రాము ।
రామ కృపా బిను సపనెహుఁ, జీవ న లహ బిశ్రాము ॥ 90(క) ॥

విశ్వాసములేనిదే భక్తి యేర్పడదు. భక్తితో సేవింపనిదే శ్రీరామునిహృదయము ద్రవింపదు. శ్రీరాముని కృపలేనిదే కలలోగూడ శాంతి లభింపదు. (దో॥ 90 క)

సో- అస బిచారి మతి ధీర, తజి కుతర్క సంసయ సకల ।
భజహు రామ రఘుబీర, కరునాకర సుందర సుఖద ॥ 90(ఖ) ॥

ఓ ధీరమతీ! ఈ విధముగా ఆలోచించి, కుతర్కములను, సందేహములను వదలి, సుందరుడు, సుఖదాయకుడు, కరుణానిధియైన శ్రీరాముని భజింపుము. (సో॥ 90, ఖ)

భగవంతుని అపార మహిమ

చౌ- నిజ మతి సరిస నాథ మైఁ గాఈ । ప్రభు ప్రతాప మహిమా ఖగరాఈ ॥
కహెఉఁ న కఛు కరి జుగుతి బిసేషీ । యహ సబ మైఁ నిజ నయనన్హి దేఖీ ॥ 1 ॥
మహిమా నామ రూప గున గాథా । సకల అమిత అనంత రఘునాథా ॥
నిజ నిజ మతి ముని హరి గున గావహిఁ । నిగమ సేష సివ పార న పావహిఁ ॥ 2 ॥
తుమ్హహి ఆది ఖగ మసక ప్రజంతా । నభ ఉడాహిఁ నహిఁ పావహిఁ అంతా ॥
తిమి రఘుపతి మహిమా అవగాహా । తాత కబహుఁ కొఉ పావ కి థాహా ॥ 3 ॥
రాము కామ సత కోటి సుభగ తన । దుర్గా కోటి అమిత అరి మర్దన ॥
సక్ర కోటి సత సరిస బిలాసా । నభ సత కోటి అమిత అవకాసా ॥ 4 ॥

ఖగరాజా! నా శక్తిననుసరించి, శ్రీరామచంద్రప్రభుప్రతాపమును మహిమలనుగూర్చి గానముచేసితిని. ఇందులో దేనినిగూర్చియు నేను కల్పించిచెప్పలేదు. అంతయు ఉన్నది ఉన్నట్లుగా చూచినదానినే తెల్పితిని. శ్రీ రఘునాథునిమహిమలు, నామములు, రూపములు, గుణములు అన్నియును అపారములు, అనంతములు. శ్రీరాముడు స్వయముగా అనంతుడు. మునులు తమతమ బుద్ధిబలములననుసరించి, శ్రీహరి గుణములను కీర్తించెదరు. వేదములు, శేషుడు, శివుడుగూడ వాటిని పూర్తిగా గ్రహింపలేరు. సూక్ష్మజీవియైన దోమ మొదలుకొని మీ (గరుత్మంతుని) వఱకును ఱెక్కలుగల ప్రాణులన్నియును ఆకాశమున ఎగురగలవు. కాని ఆకాశముయొక్క అంతమును చూడలేవు. అట్లే శ్రీరఘునాథుని మహిమను అందఱును తమ తమ బుద్ధిబలములను అనుసరించి, అవగాహన చేసికొందురు. కాని

దానిలోతులను పూర్తిగా కనుగొనలేరు. శ్రీరాముడు కోటిమన్మథసుందరాకారుడు. శత్రువులను పరిమార్చుటలో అనంతకోటి దుర్గామాతలశక్తిగలవాడు. ఐశ్వర్యమున ఆయన కోటి ఇంద్రులతో సమానుడు. అసంఖ్యాకములైన ఆకాశములు పట్టనంత విస్తృతమహిమగలవాడు. (చౌ॥ 1-4)

దో- మరుత కోటి సత బిపుల బల, రబి సత కోటి ప్రకాస ।
ససి సత కోటి సుసీతల, సమన సకల భవ త్రాస ॥ 91(క) ॥
కాల కోటి సత సరిస అతి, దుస్తర దుర్గ దురంత ।
ధూమకేతు సత కోటి సమ, దురాధరష భగవంత ॥ 91(ఖ) ॥

శ్రీరాముడు కోట్లకొలది వాయువులకంటెను మహాబలుడు. ప్రకాశమున అసంఖ్యాక సూర్యులను మించినవాడు. చల్లదనమున లెక్కలేనంతమంది చంద్రుల కంటెను అధికుడు, సమస్త భయనివారకుడు, భయంకరమైన మృత్యు దేవతవలె ఆయన దుస్తరమైనవాడు. లోకమునకు ఎదిరింపశక్యముగానివాడు. దుర్గమమైనవాడు, అంతములేనివాడు. నూఱుకోట్ల అగ్నిదేవతలకంటెను ప్రబలుడు. (దో॥ 91 క,ఖ)

చౌ- ప్రభు అగాధ సత కోటి పతాలా। సమన కోటి సత సరిస కరాలా ॥
తీరథ అమిత కోటి సమ పావన। నామ అఖిల అఘ పూగ నసావన ॥ 1 ॥
హిమగిరి కోటి అచల రఘుబీరా । సింధు కోటి సత సమ గంభీరా ॥
కామధేను సత కోటి సమానా । సకల కామ దాయక భగవానా ॥ 2 ॥
సారద కోటి అమిత చతురాఈ। బిధి సత కోటి సృష్టి నిపునాఈ ॥
బిష్ను కోటి సమ పాలన కర్తా । రుద్ర కోటి సత సమ సంహర్తా ॥ 3 ॥
ధనద కోటి సత సమ ధనవానా। మాయా కోటి ప్రపంచ నిధానా ॥
భార ధరన సత కోటి అహీసా । నిరవధి నిరుపమ ప్రభు జగదీసా ॥ 4 ॥

శతకోటి పాతాళములకంటెను గంభీరమైన (లోతైన)వాడు. కోట్లకొలది యములకంటెను భయంకరుడు. అనంతకోటితీర్థ స్థానములకంటెను అత్యంతపవిత్రుడు. ఆ ప్రభునామమే సర్వ పాపములను అంతరింపజేయును. శ్రీ రఘువీరుడు కోటిహిమాలయములకంటెను సుస్థిరుడు. గాంభీర్యమున అనేకమహాసముద్రములను మించినవాడు. ఆ భగవానుడు దాతృత్వమున శతకోటికామధేనువులకంటెను అధికుడు, బుద్ధి కౌశలమున కోటి సరస్వతీదేవతలకంటెను కోవిదుడు. కోట్ల కొలది బ్రహ్మదేవులను మించిన సృష్టి రచనా నిపుణుడు, కోట్ల కొలది విష్ణువులను మించిన లోక సంరక్షకుడు, శతకోటి రుద్రులను మించిన సంహర్త. నూఱుకోట్లకుబేరులను మించిన మహా ధనవంతుడు. అనేక మాయలతో సృష్టికి ఆధారభూతుడు. భూభార నిర్వహణలో కోట్లకొలది శేషులకంటెను అధికుడు. జగదీశుడైన శ్రీరామచంద్రప్రభువు నిరవధికుడు, నిరుపమానుడు. (చౌ॥ 1-4)

ఛం-నిరుపమ న ఉపమా ఆన రామ సమాన రాము నిగమ కహై।
జిమి కోటి సత ఖద్యోత సమ రబి కహత అతి లఘుతా లహై॥

ఏహి భాఁతి నిజ నిజ మతి బిలాస మునీస హరిహి బఖానహీఁ ।
ప్రభు భావ గాహక అతి కృపాల సప్రేమ సుని సుఖ మానహీఁ ॥

శ్రీరామచంద్రుడు నిరుపమానుడు, ఆయనతో పోల్చదగినది ఈ జగత్తున లేనేలేదు. ఆయనకు ఆయనయే సాటి. సూర్యకాంతిని కోటి దీపపుపురుగులతో సమానమని పోల్చినను ఆ వర్ణన (పోలిక) సరిపోదు. మీదు మిక్కిలి అది సూర్యునిందయే యగును. అట్లే మునీశ్వరులు తమ తమ బుద్ధిబలములననుసరించి, శ్రీరాముని ఎంతగా వర్ణించినను అది సరిపోదు. ఐనను మునీశ్వరులు భగవంతుని గూర్చి యథాశక్తి గానముచేయుచునేయుందురు. భగవంతుడు అతికృపాళువు. భక్తుల భావగ్రాహి. కావున సాదరముగా ఆ వర్ణనలను విని, ఆనందించును. (ఛం)

దో- రాము అమిత గున సాగర, థాహ కి పావఇ కోఇ ।
సంతన్హ సన జస కిఛు సునేఉఁ, తుమ్హహి సునాయఉఁ సోఇ ॥ 92(క) ॥

శ్రీరామచంద్రుడు అనంతగుణసాగరుడు. అతనిగాంభీర్యమును ఎవ్వరును కొలువ జాలరు? నేను సజ్జనుల ద్వారా విన్న దానిని మీకు విన్పించితిని. (దో॥ 92. క)

సో- భావ బస్య భగవాన, సుఖ నిధాన కరునా భవన ।
తజి మమతా మద మాన, భజిఅ సదా సీతా రవన ॥ 92(ఖ) ॥

సుఖనిధియు, కరుణాళువు ఐన భగవంతుడు భావవశుడు, కావున మమకారము, మదము, గర్వము వీడి, శ్రీ జానకీనాథుని భజింపవలెను. (సో॥ 92. ఖ)

చౌ- సుని భుసుండి కే బచన సుహాఏ । హరషిత ఖగపతి పంఖ ఫులాఏ ॥
నయన నీర మన అతి హరషానా । శ్రీరఘుపతి ప్రతాప ఉర ఆనా ॥ 1 ॥
పాఛిల మోహ సముఝి పఛితానా । బ్రహ్మ అనాది మనుజ కరి మానా ॥
పుని పుని కాగ చరన సిరు నావా । జాని రామ సమ ప్రేమ బఢావా ॥ 2 ॥
గుర బిను భవ నిధి తరఇ న కోఈ । జౌఁ బిరంచి సంకర సమ హోఈ ॥
సంసయ సర్ప గ్రసేఉ మోహి తాతా । దుఖద లహరి కుతర్క బహు బ్రాతా ॥ 3 ॥
తవ సరూప గారుడి రఘునాయక । మోహి జిఆయఉ జన సుఖదాయక ॥
తవ ప్రసాద మమ మోహ నసానా । రామ రహస్య అనూపమ జానా ॥ 4 ॥

కాకభుశుండియొక్క మృదుమధుర వచనములను విని, ఖగరాజైన గరుడుడు మిక్కిలి ప్రసన్నచిత్తుడై తన ఱెక్కలను విప్పి, విదలించుకొనెను. అతని కనులలో ఆనందాశ్రువులు నిండెను. మనస్సు హర్షముతో పొంగిపోయెను. అతడు శ్రీ రఘునాథుని ప్రతాపమును తన హృదయమున నింపుకొనెను. మునుపటి మోహమును స్మరించుకొని పశ్చాత్తప్తుడయ్యెను. అనాదియైన పరబ్రహ్మను సామాన్యమానవునిగా తలంచితినని చింతింపసాగెను. గరుడుడు కాకభుశుండిచరణములకు పదే పదే ప్రణమిల్లి, అతనిని శ్రీరామునితో సమానునిగా భావించి, ప్రేమవిహ్వలుడాయెను. ఎవ్వరైనను బ్రహ్మమహేశ్వరుల యంతటి గొప్పవారైనను గురుకృప లేనిదే తరింప లేరు. గరుడుడు పల్కుచున్నాడు.

"నాయనా! సంశయసర్పదష్టుడనైన నన్ను అనేకకుతర్కములు బాధించుచుండెను. భక్తులకు సుఖమునిచ్చు శ్రీరామచంద్రుడనెడి గారుడ మంత్రము మీ రూపమున ఆ విషమును తొలగించెను. మీ దయవలన నా అజ్ఞానము నశించెను. నిరుపమానమైన రామరహస్యజ్ఞానము ప్రాప్తించెను. (చౌ॥ 1-4)

భుసుండి పూర్వ జన్మ వృత్తాంతము

దో- తాహి ప్రసంసి బిబిధి బిధి, సీస నాఇ కర జోరి ।
బచన బినీత సప్రేమ మృదు, బోలెఉ గరుడ బహోరి ॥ 93(క) ॥
ప్రభు అపనే అబిబేక తే, బూఝుఉఁ స్వామీ తోహి ।
కృపాసింధు సాదర కహహు, జాని దాస నిజ మోహి ॥ 93(ఖ) ॥

పిమ్మట వైనతేయుడు భుశుండిని పెక్కు విధముల ప్రశంసించి, శిరసా ప్రణమిల్లి, అంజలి ఘటించి, ప్రేమపూర్వకముగా వినయవచనములతో ఇట్లనెను. "ఓ ప్రభూ! అజ్ఞానినైన నేను మిమ్ము ఒక ప్రశ్నను అడిగెదను. దయాసాగరా! నన్ను మీదాసునిగా భావించి, సాదరముగా నా ప్రశ్నకు సమాధానమును దయసేయుడు.
(దో॥ 93. క,ఖ)

చౌ- తుమ్హ సర్బగ్య తగ్య తమ పారా । సుమతి సుసీల సరల ఆచారా ॥
గ్యాన బిరతి బిగ్యాన నివాసా । రఘునాయక కే తుమ్హ ప్రియ దాసా ॥ 1 ॥
కారన కవన దేహ యహ పాఈ । తాత సకల మొహి కహహు బుఝాఈ ॥
రామ చరిత సర సుందర స్వామీ । పాయహు కహాఁ కహహు నభగామీ ॥ 2 ॥
నాథ సునా మైఁ అస సివ పాహీఁ । మహా ప్రలయహుఁ నాస తవ నాహీఁ ॥
ముధా బచన నహిఁ ఈస్వర కహఈ । సోఉ మోరేఁ మన సంసయ అహఈ ॥ 3 ॥
అగ జగ జీవ నాగ నర దేవా । నాథ సకల జగు కాల కలేవా ॥
అండ కటాహ అమిత లయ కారీ । కాలు సదా దురతిక్రమ భారీ ॥ 4 ॥

మీరు సర్వజ్ఞులు, బ్రహ్మవిదులు, మాయాతీతులు, బుద్ధిమంతులు, సుశీలురు, సరళ స్వభావులు, జ్ఞానవిజ్ఞానవైరాగ్యసంపన్నులు, శ్రీరఘురామునిప్రియదాసులు. మీరు కాకి శరీరమును పొందుటకు కారణమేమి? నాకు విశదీకరింపుడు స్వామీ! భుశుండీ! మీరీ సుందర 'రామచరిత మానసమనెడి సరోవరమును' ఎచ్చట పొందితిరి? తెల్పుడు. మహాప్రళయకాలమునందుగూడ మీకు నాశములేదని పరమేశ్వరుడు తెల్పినాడు. శివుడసత్యమాడడు. కావున ఈ విషయమును తెల్పుడు. ప్రభూ! దేవతలు, నాగులు, మనుష్యులు మొదలగు స్థావరజంగములతో గూడిన జగత్తంతయు కాలునిచే కబళింపబడును. అసంఖ్యాకములైన బ్రహ్మాండములనుగూడ కాలము కబళించును. ఇది అనివార్యము. (చౌ॥ 1-4)

సో- తుమ్హహి న బ్యాపత కాల, అతి కరాల కారన కవన ।
మోహి సో కహహు కృపాల, గ్యాన ప్రభావ కి జోగ బల ॥ 94(క) ॥

అట్టి భయంకరుడైన కాలుడు నిన్ను ఏ మాత్రము ప్రభావితునిగా చేయకుండుటకు గల కారణమేమి? కృపాళువూ! ఇది జ్ఞాన ప్రభావమా? యోగ బలమా? (సో॥ 94. క)

దో- ప్రభు తవ ఆశ్రమ ఆఏఁ, మోర మోహ భ్రమ భాగ ।
కారన కవన సో నాథ సబ, కహహు సహిత అనురాగ ॥ 94(ఖ) ॥

ప్రభూ! మీ ఆశ్రమమునకు రాగానే నామోహము, భ్రమ దూరమైనవి. దీనికి కారణమేమి? దయచేసి, ప్రేమతో దెల్పుడు. (దో॥ 94. ఖ)

చౌ- గరుడ గిరా సుని హరషేఉ కాగా । బోలేఉ ఉమా పరమ అనురాగా ॥
ధన్య ధన్య తవ మతి ఉరగారీ । ప్రస్న తుమ్హారి మోహి అతి ప్యారీ ॥ 1 ॥
సుని తవ ప్రస్న సప్రేమ సుహాఈ । బహుత జనమ కై సుధి మోహి ఆఈ ॥
సబ నిజ కథా కహఉఁ మైఁ గాఈ । తాత సునహు సాదర మన లాఈ ॥ 2 ॥
జప తప మఖ సమ దమ బ్రత దానా। బిరతి బిబేక జోగ బిగ్యానా ॥
సబ కర ఫల రఘుపతి పద ప్రేమా। తెహి బిను కోఉ న పావఇ ఛేమా ॥ 3 ॥
ఏహిఁ తన రామ భగతి మైఁ పాఈ । తాతే మోహి మమతా అధికాఈ ॥
జెహి తేఁ కఛు నిజ స్వారథ హోఈ । తెహి పర మమతా కర సబ కోఈ ॥ 4 ॥

(శివుడు పల్కుచున్నాడు) ఓ ఉమా! గరుడుని వచనములను విని, కాకభుశుండి ప్రసన్నచిత్తుడై, అనురాగపూర్వకముగా పలికెను. "ఓ గరుడుడా! మీరు ధన్యజీవులు. అట్టి మీసద్బుద్ధికి ధన్యవాదములు. మీ ప్రశ్నలు మెచ్చుకొనదగినవి. మీ ప్రేమపూర్వకములైన ఈ ప్రశ్నలను వినినంతనే నా పూర్వజన్మలు అనేకము స్మరణకు వచ్చినవి. వాటి కథలను వినిపించెదను. శ్రద్ధాదరములతో మనసుపెట్టి వినుడు. జపతపోయజ్ఞశమదమవ్రతదానవైరాగ్య వివేకయోగ విజ్ఞానములఫలము శ్రీరామచరణములయందలి అనురాగ ప్రాప్తి. అది లేకుండ ఎవ్వరును శుభమును పొంద జాలరు. నేనీ కాకి శరీరముతోనే భక్తిని పొందియుంటిని. కావున దీనిపై నాకు మక్కువ అధికము. తమకు లాభ ప్రదమైన దానిపై మమకారము ఉండుట అందఱికిని సహజము. (చౌ॥ 1-4)

సో- పన్నగారి అసి నీతి, శ్రుతి సమ్మత సజ్జన కహహిఁ ।
అతి నీచహు సన ప్రీతి, కరిఅ జాని నిజ పరమ హిత ॥ 95(క) ॥
పాట కీట తేఁ హోఇ, తెహి తేఁ పాటంబర రుచిర ।
కృమి పాలఇ సబు కోఇ, పరమ అపావన ప్రాన సమ ॥ 95(ఖ) ॥

గరుడుడా! "అతి స్వల్పప్రాణియైనను తమకు పరమహితమును గూర్చునదియైనచో ఎవ్వరైనను దానిని సాదరముగా ప్రేమతో గౌరవింపవలెను." అనునది వేద సమ్మతమైన నీతి. సజ్జనులుగూడ దానిని పాటింతురు. పట్టుదారము ఒక పురుగునుండి వచ్చును. దాని వలన అత్యంత సుందరమైన పట్టువస్త్రములు నేయబడును. కావున అపవిత్రమైన పురుగునుగూడ జనులు ప్రాణసమానముగా పెంచుదురు. (సో॥ 95. క,ఖ)

చౌ- స్వారథ సాఁచ జీవ కహుఁ ఏహా । మన క్రమ బచన రామ పద నేహా ॥
సోఇ పావన సోఇ సుభగ సరీరా । జో తను పాఇ భజిఅ రఘుబీరా ॥ **1** ॥
రామ బిముఖ లహి బిధి సమ దేహీ । కబి కోబిద న ప్రసంసహిఁ తేహీ ॥
రామ భగతి ఎహిఁ తన ఉర జామీ । తాతే మోహి పరమ ప్రియ స్వామీ ॥ **2** ॥
తజఉఁ న తన నిజ ఇచ్ఛా మరనా । తన బిను బేద భజన నహిఁ బరనా ॥
ప్రథమ మోహఁ మొహి బహుత బిగోవా । రామ బిముఖ సుఖ కబహుఁ న సోవా ॥ **3** ॥
నానా జనమ కర్మ పుని నానా । కిఏ జోగ జప తప మఖ దానా ॥
కవన జోని జనమెఉఁ జహఁ నాహీఁ । మైఁ ఖగేస భ్రమి భ్రమి జగ మాహీఁ ॥ **4** ॥
దేఖెఉఁ కరి సబ కరమ గోసాఈఁ । సుఖీ న భయఉఁ అబహిఁ కీ నాఈఁ ॥
సుధి మొహి నాథ జన్మ బహు కేరీ । సివ ప్రసాద మతి మోహఁ న ఘేరీ ॥ **5** ॥

మనోవాక్కర్మలచే శ్రీరామునిపై భక్తికలిగియుండుటయే జీవునకు నిజమైనకర్తవ్యము. శ్రీరాముని భజించుశరీరమే సుందరమైనది, పవిత్రమైనది. శ్రీరామునకు విముఖుడైనవ్యక్తికి బ్రహ్మశరీరమే లభించినను అతనిని కవులు, పండితులు ప్రశంసింపరు. ఈ శరీరముతోడనే నాకు శ్రీరామ ప్రభువుపై భక్తి జనించెను. అందువలన ఓ స్వామీ! నాకు ఇది అత్యంతప్రియమైనది. నా మృత్యువు నా ఇచ్ఛతో కలుగునని భగవంతుని వరము. ఐనను ఈ శరీరమును త్యజింపను. ఏలనన శరీరములేకుండా హరిభజనచేయుట సాధ్యము కాదని వేదములు పేర్కొనుచున్నవి. మొదట మోహము నన్ను దుర్దశలపాలు చేసినది. శ్రీరాముని ఆశ్రయింపకుండుటచే నేను సుఖముగా నిద్రింపలేక పోయితిని. అనేకజన్మలలో నేను అనేకవిధములైన యోగ, జప, తపోయజ్ఞదానాది కర్మలను ఆచరించితిని. ఓ ఖగరాజా! నేను పెక్కుయోనులలో జన్మించి, వివిధ కర్మలను ఆచరించితిని. కాని ఇప్పటి సుఖము నాకెప్పుడును లభింపలేదు. నాకు ఇప్పుడు పూర్వ జన్మల స్మృతిగలదు. ఏలనన శివునికృపవలన నాబుద్ధి మోహమునకు లోనుగాలేదు. (చౌ॥ 1-4)

దో- ప్రథమ జన్మ కే చరిత అబ, కహఉఁ సునహు బిహగేస ।
సుని ప్రభు పద రతి ఉపజఇ, జాతేఁ మిటహిఁ కలేస ॥ **96(క)** ॥
పూరుబ కల్ప ఏక ప్రభు, జుగ కలిజుగ మల మూల ।
నర అరు నారి అధర్మ రత, సకల నిగమ ప్రతికూల ॥ **96(ఖ)** ॥

ఓ ఖగరాజా! వినుము. నేను నా పూర్వజన్మకథను తెలిపెదను. దానిని విన్నవారికి ప్రభు చరణములపై ప్రీతి యేర్పడును. దానిద్వారా సాంసారిక క్లేశములన్నియును తొలగును. ప్రభూ! పూర్వమొకకల్పములో పాపకూపమైన కలియుగము ప్రారంభమాయెను. అందు స్త్రీ పురుషులు అధర్మములో మునిగి వేదవిరుద్ధమార్గములయందు ప్రవర్తించుచుండిరి. (దో॥ 96. క,ఖ)

చౌ- తెహిఁ కలిజుగ కోసలపుర జాఈ । జన్మత భయఉఁ సూద్ర తను పాఈ ॥
సివ సేవక మన క్రమ అరు బానీ । ఆన దేవ నిందక అభిమానీ ॥ 1 ॥
ధన మద మత్త పరమ బాచాలా। ఉగ్రబుద్ధి ఉర దంభ బిసాలా ॥
జదపి రహేఉఁ రఘుపతి రజధానీ । తదపి న కఛు మహిమా తబ జానీ ॥ 2 ॥
అబ జానా మైఁ అవధ ప్రభావా। నిగమాగమ పురాన అస గావా ॥
కవనెహుఁ జన్మ అవధ బస జోఈ । రామ పరాయన సో పరి హోఈ ॥ 3 ॥
అవధ ప్రభావ జాన తబ ప్రానీ । జబ ఉర బసహిఁ రాము ధనుపానీ ॥
సో కలికాల కఠిన ఉరగారీ । పాప పరాయన సబ నర నారీ ॥ 4 ॥

అట్టి కలియుగమున నేను అయోధ్యానగరమున ఒకశూద్రునిగా జన్మించితిని. మనోవాక్కర్మలచే నేను శివభక్తుడనై ఇతరదేవతలను నిందించుచుంటిని. అతిగర్వితుడనై, ధనమదోన్మత్తుడనై, వాచాలునిగా, ఉగ్రబుద్ధిగలవానినిగా ఉంటిని. నా హృదయమున 'దంభము' అధికముగానుండెను. శ్రీరఘునాథునిఅయోధ్యానగరమునందున్నప్పటికిని నేను దానిమాహాత్మ్యమును ఎఱుగకుంటిని. ఇప్పుడే నాకు అయోధ్యవైశిష్ట్యము తెలిసినది. ఏ జన్మలో నైనను అయోధ్యలో నివసించిన వాడు శ్రీరామునిపై అవశ్యముగా అనురక్తుడగునని వేదశాస్త్రపురాణములు తెలుపుచున్నవి. చేత ధనుర్బాణములను ధరించిన కోదండరాముని తన హృదయమునందు నిలుపుకొనినవాడే అయోధ్య-ఔన్నత్యమును తెలిసికొనగల్గును. గరుడుడా! కలికాలము చాల కలుషితమైనది. అందు స్త్రీ పురుషులందఱును పాపకర్మనిరతులు. (చౌ॥ 1-4)

కలియుగ లక్షణములు

దో- కలిమల గ్రసే ధర్మ సబ, లుప్త భఏ సదగ్రంథ ।
దంభిన్హ నిజ మతి కల్పి కరి, ప్రగట కిఏ బహు పంథ ॥ 97(క) ॥
భఏ లోగ సబ మోహబస, లోభ గ్రసే సుభ కర్మ ।
సును హరిజాన గ్యాన నిధి, కహఉఁ కఛుక కలిధర్మ ॥ 97(ఖ) ॥

కలియుగపాపములవలన ధర్మములన్నియును నశించెను. సద్గ్రంథములన్నియును మఱుగునబడెను. పాషండులు తమవిపరీతబుద్ధులతో వివిధసంప్రదాయములను కల్పించిరి. జనులందఱును మోహమునకు అధీనులైరి. లోభము సత్కర్మలను మ్రింగి వేసెను. ఓ జ్ఞాననిధీ! హరి వాహనా! వినుము. నేను కొన్ని కలియుగ లక్షణములను దెల్పెదను. (దో॥ 97. క,ఖ)

చౌ- బరన ధర్మ నహిఁ ఆశ్రమ చారీ। శ్రుతి బిరోధ రత సబ నర నారీ ॥
ద్విజ శ్రుతి బేచక భూప ప్రజాసన। కొఉ నహిఁ మాన నిగమ అనుసాసన ॥ 1 ॥
మారగ సోఇ జా కహుఁ జోఇ భావా। పండిత సోఇ జో గాల బజావా ॥
మిథ్యారంభ దంభ రత జోఈ। తా కహుఁ సంత కహఇ సబ కోఈ ॥ 2 ॥
సోఇ సయాన జో పరధన హారీ। జో కర దంభ సో బడ ఆచారీ ॥
జో కహ ఝూఁఠ మసఖరీ జానా। కలిజుగ సోఇ గునవంత బఖానా ॥ 3 ॥
నిరాచార జో శ్రుతి పథ త్యాగీ। కలిజుగ సోఇ గ్యానీ సో బిరాగీ ॥
జాకేఁ నఖ అరు జటా బిసాలా। సోఇ తాపస ప్రసిద్ధ కలికాలా ॥ 4 ॥

కలియుగమున వర్ణాశ్రమధర్మములు అడుగంటును. స్త్రీ పురుషులు వేదవిరుద్ధముగా ప్రవర్తింతురు. బ్రాహ్మణులు వేదములను అమ్ముకొందురు. రాజులు ప్రజలను పీడించుచు తినివేయుచుందురు. వేద, శాస్త్ర బోధనలను ఎవ్వరును గౌరవింపరు. ఎవరికి ఏది ఇష్టమో వారికి అదియే ధర్మము. బిగ్గరగా అఱచువాడే పండితుడు. ఆడంబరముగా జీవించువానిని, ఆపాదమస్తకము కపటముతోకూడియుండువానిని ప్రజలు సజ్జనునిగా భావింతురు. ఏయుపాయము ద్వారా ఐనను ఇతరులధనములను అపహరించువాడే చతురుడు. కపటవర్తనుడే ఆచారపరుడు. అసత్యములాడుచూ వాటిని పరిహాసముగా ప్రకటించువాడు కలియుగములో గుణవంతుడుగా చెల్లుబడి యగును. ఆచారహీనుడును, వేదమార్గమును త్యజించు వాడును, పొడవుగా గోళ్లను, జడలను పెంచుకొను వాడును జ్ఞానిగా, విరాగిగా, తాపసిగా ప్రసిద్ధికెక్కును. (చౌ॥ 1-4)

దో- అసుభ బేష భూషన ధరేఁ, భచ్ఛాభచ్ఛ జె ఖాహిఁ।
తెఇ జోగీ తెఇ సిద్ధ నర, పూజ్య తె కలిజుగ మాహిఁ ॥ 98(క) ॥

అశుభ (అమంగళ కరములైన) వేషభూషణములను ధరించువాడును, తినదగినవి, తినగూడనివి అను విచక్షణ లేక అన్నింటిని తినెడువాడును, ఐనట్టి వాడే యోగి, సిద్ధుడు, కలియుగములో పూజ్యుడు.

(దో॥ 98. క)

సో- జే అపకారీ చార, తిన్హ కర గౌరవ మాన్య తెఇ।
మన క్రమ బచన లబార, తెఇ బకతా కలికాల మహుఁ ॥ 98(ఖ) ॥

ఇతరులకు అపకారముచేయువారే ఎక్కువగా గౌరవింప బడుదురు. మనోవాక్కర్మలచే అసత్య ప్రలాపములాడువారు గొప్పవక్తలు. (సో॥ 98. ఖ)

చౌ- నారి బిబస నర సకల గోసాఈఁ। నాచహిఁ నట మర్కట కీ నాఈఁ ॥
సూద్ర ద్విజన్హ ఉపదేసహిఁ గ్యానా। మేలి జనేఊ లేహిఁ కుదానా ॥ 1 ॥
సబ నర కామ లోభ రత క్రోధీ। దేవ బిప్ర శ్రుతి సంత బిరోధీ ॥
గున మందిర సుందర పతి త్యాగీ। భజహిఁ నారి పర పురుష అభాగీ ॥ 2 ॥

సౌభాగినీం బిభూషన హీనా। బిధవన్హ కే సింగార నబీనా ॥
గుర సిష బధిర అంధ కా లేఖా। ఏక న సునఇ ఏక నహిం దేఖా ॥ 3 ॥
హరఇ సిష్య ధన సోక న హరఈ। సో గుర ఘోర నరక మహుం పరఈ ॥
మాతు పితా బాలకన్హి బొలావహిం। ఉదర భరై సోఇ ధర్మ సిఖావహిం ॥ 4 ॥

పురుషులందఱు స్త్రీలకువశులై గారడీవానిచేతిలో కోతులవలె ఆడుచుందురు. శూద్రులు బ్రాహ్మణులకు జ్ఞానోపదేశము చేసెదరు. మెడలో యజ్ఞోపవీతములనుధరించి, అపవిత్ర దానములను స్వీకరించెదరు. జనులందఱును కామక్రోధలోభపరాయణులై యుందురు. వారు దేవతలను, బ్రాహ్మణులను, వేదములను, సజ్జనులను ద్వేషించెదరు. అభాగినులైన స్త్రీలు, సర్వగుణసంపన్నుడును, సుందరుడైన పతిని వదలి, పరపురుషునిచెంత చేరుచుందురు. ముత్తైదువలశరీరములపై ఆభరణములుండవు. కాని విధవలు నిత్యమూ నూతన శృంగారములను చేసికొనుచుందురు. గురుశిష్యుల సంబంధము గ్రుడ్డి, చెవిటి వారిమధ్యగలసంబంధమువంటిది. గురువునకు జ్ఞానదృష్టి యుండదు. శిష్యుడు గురూపదేశమును వినడు. శిష్యుని ధనమును అపహరించి, వానిని శోకమునకుగుఱిచేయు గురువులు కొల్లలుగా ఉందురు.వారు ఘోర నరకముల పాలగుదురు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉదరపోషణమునకు ఉపయోగపడు ధర్మములనే బోధించెదరు. (చౌ॥ 1-4)

దో- బ్రహ్మ గ్యాన బిను నారి నర, కహహిం న దూసరి బాత।
కౌడీ లాగి లోభ బస, కరహిం బిప్ర గుర ఘాత ॥ 99(క) ॥
బాదహిం సూద్ర ద్విజన్హ సన, హమ తుమ్హ తే కఛు ఘాటి।
జానఇ బ్రహ్మ సో బిప్రబర, ఆంఖి దెఖావహిం డాటి ॥ 99(ఖ) ॥

స్త్రీ పురుషులు ఒక వైపు బ్రహ్మ జ్ఞానమునుగూర్చి తప్ప వేఱేమియు మాట్లాడరు. మఱొక వైపు వారు లోభమున ఒకపైసా కొఱకే బ్రాహ్మణునైనను, గురువునైనను హత్యచేయుటకు వెనుకాడరు. శూద్రులు బ్రాహ్మణులతో "మేము మీకంటె తక్కువా?" అని గర్వముతో గ్రుడ్లురిమి గద్దించెదరు, వాదములకు దిగెదరు. "బ్రహ్మమును దెలిసినవాడే బ్రాహ్మణుడు" అని వితండవాదములకు దిగుచుందురు. (దో॥ 99. క,ఖ)

చౌ- పర త్రియ లంపట కపట సయానే। మోహ ద్రోహ మమతా లపటానే ॥
తెఇ అభేదబాదీ గ్యానీ నర। దేఖా మైం చరిత్ర కలిజుగ కర ॥ 1 ॥
ఆపు గఏ అరు తిన్హహూ ఘాలహిం। జే కహుం సత మారగ ప్రతిపాలహిం ॥
కల్ప కల్ప భరి ఏక ఏక నరకా। పరహిం జె దూషహిం శ్రుతి కరి తరకా ॥ 2 ॥
జే బరనాధమ తేలి కుమ్హారా। స్వపచ కిరాత కోల కలవారా ॥
నారి ముఈ గృహ సంపతి నాసీ। మూడ ముడాఇ హోహిం సన్యాసీ ॥ 3 ॥
తే బిప్రన్హ సన ఆపు పుజావహిం। ఉభయ లోక నిజ హాథ నసావహిం ॥
బిప్ర నిరచ్ఛర లోలుప కామీ। నిరాచార సఠ బృషలీ స్వామీ ॥ 4 ॥

సూద్ర కరహిఁ జప తప బ్రత నానా । బైఠి బరాసన కహహిఁ పురానా ॥
సబ నర కల్పిత కరహిఁ అచారా । జాఇ న బరని అనీతి అపారా ॥ 5 ॥

పరస్త్రీలయందు ఆసక్తులు, కపటప్రవర్తనలో నిపుణులు, మోహము, ద్రోహము, మమకారములలో మునిగిన వారే "అభేదవాదులు"గా, 'బ్రహ్మజ్ఞానులు'గా ప్రసిద్ధివహింతురు. నేను కలియుగములో ఈ విశేషములనన్నింటిని జూచితిని. జనులు తాము స్వయముగా భ్రష్టులగుటయే గాక సన్మార్గమున నడచువారినిగూడ భ్రష్టపఱచుదురు. వారు కుతర్కములతో వేదశాస్త్రములను దూషించెదరు. ప్రతికల్పమునందును నరకయాతనలను అనుభవింతురు. నీచవర్ణస్థులైన నూనెలను అమ్ముకొనెడివారు, కుమ్మరులు, కుక్కమాంసములను భక్షించెడి చండాలురు, భిల్లులు, కోలులు, మద్యములను అమ్ముకొనెడి వారు- వీరందఱును భార్య చనిపోయినపిదపగాని, సంపదలను కోల్పోయినతరువాతగాని, తలగొరిగించుకొని సన్న్యాసులయ్యెదరు. వారు బ్రాహ్మణులచేతను పూజలందుకొందురు. ఈ విధముగా తమచేతులారా అధోగతిపాలై, ఇహపరలోకములకు దూరమగుదురు. బ్రాహ్మణులు విద్యాహీనులై, లోభులై, విషయాసక్తులై, ఆచారహీనులై, మూర్ఖులై నీచజాతి స్త్రీలను, వ్యభిచారిణులను వివాహమాడెదరు. శూద్రులు నానావిధములైన జపతపోవ్రతాదులను జేసి, ఉన్నతాసనమున గూర్చుండి, పురాణ ప్రవచనములను గావింతురు. మనుష్యులందఱును తమఇచ్ఛానుసారము మంచి చెడ్డలను మఱచి, విచ్చలవిడిగా ప్రవర్తింతురు. కలియుగమున ప్రబలెడి అపారమైన అవినీతిని వర్ణింప ఎంత వారికిని తరము గాదు. (చౌ॥ 1-5)

దో- భఏ బరన సంకర కలి, భిన్నసేతు సబ లోగ ।
కరహిఁ పాప పావహిఁ దుఖ, భయ రుజ సోక బియోగ ॥ 100(క) ॥
శ్రుతి సమ్మత హరి భక్తి పథ, సంజుత బిరతి బిబేక ।
తెహిఁ న చలహిఁ నర మోహ బస, కల్పహిఁ పంథ అనేక ॥ 100(ఖ) ॥

కలియుగమున జనులందఱును వర్ణసంకరులై మర్యాదలను ఉల్లంఘించెదరు. వారు పాపములను జేసి, తత్ఫలితముగా దుఃఖములను, భయములను, రోగములను, శోకములను, ప్రియవస్తువియోగములను పొందెదరు. మనుష్యులు మోహవశమున వేదసమ్మతమైన జ్ఞాన వైరాగ్యయుక్తమైన హరిభక్తిమార్గమున కాలుమోపరు. వారు నిరర్థకముగా క్రొత్త సంప్రదాయములను కల్పనచేసెదరు. (దో॥ 100. క,ఖ)

ఛం-బహు దామ సఁవారహిఁ ధామ జతీ । బిషయా హరి లీన్హి న రహి బిరతీ ॥
తపసీ ధనవంత దరిద్ర గృహీ । కలి కౌతుక తాత న జాత కహీ ॥ 1 ॥
కులవంతి నికారహిఁ నారి సతీ । గృహ ఆనహిఁ చేరి నిబేరి గతీ ॥
సుత మానహిఁ మాతు పితా తబ లౌఁ । అబలానన దీఖ నహీఁ జబ లౌఁ ॥ 2 ॥
ససురారి పిఆరి లగీ జబ తేఁ । రిపురూప కుటుంబ భఏ తబ తేఁ ॥
నృప పాప పరాయన ధర్మ నహీఁ । కరి దండ బిడంబ ప్రజా నితహీఁ ॥ 3 ॥
ధనవంత కులీన మలీన అపీ । ద్విజ చిన్హ జనేఉ ఉఘార తపీ ॥
నహిఁ మాన పురాన న బేదహి జో । హరి సేవక సంత సహీ కలి సో ॥ 4 ॥

కబి బృంద ఉదార దునీ న సునీ । గున దూషక బ్రాత న కోపి గునీ ॥
కలి బారహిం బార దుకాల పరై । బిను అన్న దుఖీ సబ లోగ మరై ॥ 5 ॥

కుహనాసన్న్యాసులు ధనమును సేకరించి, తమకై గృహములను నిర్మించుకొని, వాటిని అలంకరింప జేయుదురు. వారు విషయభోగలాలసులు. వారిలో వైరాగ్యము ఏ మాత్రమూ ఉండదు. కపటతాపసులు సంపన్నులయ్యెదరు. గృహస్థులు దరిద్రులయ్యెదరు. నాయనా! నిజముగా కలియుగలీలలు విచిత్రములు, అవర్ణనీయములు. జనులు పతివ్రతలైన తమ కులసతులను వెళ్ల గొట్టి, కులమర్యాదలను మంటగలిపి, దాసీలను చేరదీసెదరు. పుత్రులు తమభార్యల ముఖములను చూడనంతవఱకే తల్లిదండ్రులను గౌరవింతురు. క్రమముగా ఆ పుత్రులకు తమవారు శత్రువులయ్యెదరు. ఆలివైపు వారు ఆత్మబంధువులగుదురు. రాజులు పాపాత్ములై ధర్మములను విస్మరింతురు. నిత్యమూ ప్రజలను పీడించి వారిని దుర్దశలపాలుచేయుచుందురు. ధనవంతులు నీచ జాతివారైనను కులీనులుగా గౌరవింపబడుదురు. యజ్ఞోపవీతములు మాత్రమే బ్రాహ్మణులకు గుర్తు. దిగంబరత్వము తాపసులకు గుర్తు. వేదపురాణములపై విశ్వాసము లేనివారు హరి భక్తులుగా, సజ్జనులుగా చెలామణియగుచుందురు. కవులకు ఉదారముగా ఆశ్రయమిచ్చి, గౌరవించువారుమాత్రము మచ్చునకైనను కనబడరు. ఇతరులగుణములను దోషములుగా చూపెడివారు కోకొల్లలు. కాని వారిలో నిజమైన గుణవంతులెవ్వరును కానరారు. కలియుగమున తఱచుగా కఱవు కాటకములు సంభవించుచుండును. జనులలో ఆకలి చావులు మిక్కుటముగా నుండును. (ఛం॥ 1-5)

దో- సును ఖగేస కలి కపట హఠ, దంభ ద్వేష పాషండ ।
మాన మోహ మారాది మద, బ్యాపి రహే బ్రహ్మండ ॥ 101(క) ॥
తామస ధర్మ కరహిం నర, జప తప బ్రత మఖ దాన ।
దేవ న బరషహిం ధరనీం, బఏ న జామహిం ధాన ॥ 101(ఖ) ॥

ఓ ఖగరాజా! వైనతేయా! వినుము. కలియుగమున కపటము, హఠము, దంభము, ద్వేషము, పాషండత్వము, అభిమానము, కామము, మదము, మోహము మొదలగునవి విశ్వమంతయు వ్యాపించును. మనుష్యులు జపతపోయజ్ఞవ్రతదానాదిధర్మములు తామసభావములతో ఆచరింతురు. దేవతలు భూమిపై వానలను కురిపింపరు. నాటినవిత్తనములు మొలకెత్తవు. (దో॥ 101. క,ఖ)

ఛం- అబలా కచ భూషన భూరి ఛుధా । ధనహీన దుఖీ మమతా బహుధా ॥
సుఖ చాహహిం మూఢ న ధర్మ రతా । మతి థోరి కఠోరి న కోమలతా ॥ 1 ॥
నర పీడిత రోగ న భోగ కహీం । అభిమాన బిరోధ అకారనహీం ॥
లఘు జీవన సంబతు పంచ దసా । కలపాంత న నాస గుమాను అసా ॥ 2 ॥
కలికాల బిహాల కిఏ మనుజా । నహిం మానత క్వౌ అనుజా తనుజా ॥
నహిం తోష బిచార న సీతలతా । సబ జాతి కుజాతి భఏ మగతా ॥ 3 ॥

ఇరిషా పరుషాచ్ఛర లోలుపతా। భరి పూరి రహీ సమతా బిగతా ॥
సబ లోగ బియోగ బిసోక హఏ। బరనాశ్రమ ధర్మ అచార గఏ ॥ 4 ॥
దమ దాన దయా నహిఁ జానపనీ। జడతా పరబంచనతాతి ఘనీ ॥
తను పోషక నారి నరా సగరే। పరనిందక జే జగ మో బగరే ॥ 5 ॥

స్త్రీలు శిరోజములను కత్తిరించుకొని వాటిని చిత్ర విచిత్రములుగా అలంకరించుకొందురు. వారు ఎన్నడును తృప్తి జెందరు. అనేక వస్తువులపై లాలస ఉండుటవలన ధనహీనలై దుఃఖముల పాలగుదురు. వారు మూర్ఖత్వమువలన వ్యర్థ సుఖములను ఆసించెదరు. ధర్మముపై వారి మనస్సులు లగ్నముగావు. వారు అల్పబుద్ధులు, కఠినాత్ములు అయ్యెదరు. కోమలత్వము వారిలో లేశమాత్రమూ ఉండదు. మనుష్యులు రోగపీడితులు అగుదురు. వారికి సుఖమనునదియే యుండదు. దురభిమానముతో వారు నిష్కారణవైరమును పూనుదురు. వారిజీవితకాలము క్షణికమైనను వారి గర్వముమాత్రము కల్పాంతమువఱకును ఉండును. కలియుగము మానవులజీవితములను తలక్రిందులుగావించును. జనులు తమ చెల్లెండ్రను, కూతుండ్రను సైతము పవిత్రముగా గౌరవింపరు. ఎక్కడనూ, ఎవ్వరిలోనూ సంతోషమూ, వివేకమూ మనశ్శాంతియూ మచ్చునకైనను కనబడవు. అన్ని జాతులవారును యాచకవృత్తిని అవలంబింతురు. ఈర్ష్య, పరుషవచనములనుబల్కుట, లోభము అనునవి జనులలో సంపూర్ణముగా ఉండును. సమతాభావములు ఉండవు. ప్రజలందఱును వియోగములను, అంతులేని దుఃఖములను అనుభవింతురు. వర్ణాశ్రమ ధర్మములు అడుగంటును. దమము, దానము, దయ, సానుభూతి కలికమునకైనను కానరావు. మూర్ఖత్వము, మోసము పెచ్చు పెఱుగును. శరీరపోషణయందే స్త్రీ పురుషులు ఆసక్తిని కనబఱచెదరు. జగత్తునందంతటను పరులను నిందించువారే దర్శనమిచ్చెదరు. (ఛం॥ 1-5)

దో- సును బ్యాలారి కాల కలి, మల అవగున ఆగార ।
గునఉఁ బహుత కలిజుగ కర, బిను ప్రయాస నిస్తార ॥ 102(క) ॥
కృతజుగ త్రేతాఁ ద్వాపర, పూజా మఖ అరు జోగ ।
జో గతి హోఇ సో కలి హరి, నామ తే పావహిఁ లోగ ॥ 102(ఖ) ॥

ఓ పన్నగాంతకా! గరుడుడా! వినుము. కలియుగము పాపములకును, అవగుణములకును నిలయము. కాని ఈ కలియుగమున ఒక గొప్పగుణముగూడ లేకపోలేదు. ఎట్టి శ్రమలేకయే జనులకు జననమరణములనుండి విముక్తి లభించును. సత్య (కృత) త్రేతా, ద్వాపర యుగములయందు యోగ, యజ్ఞ, పూజలవలన ప్రాప్తించెడిగతి, కలియుగమున జనులకు కేవలము భగవన్నామస్మరణవలననే లభించును. (దో॥ 102 క,ఖ)

చౌ- కృతజుగ సబ జోగీ బిగ్యానీ। కరి హరి ధ్యాన తరహిఁ భవ ప్రానీ ॥
త్రేతాఁ బిబిధ జగ్య నర కరహీఁ। ప్రభుహి సమర్పి కర్మ భవ తరహీఁ ॥ 1 ॥
ద్వాపర కరి రఘుపతి పద పూజా। నర భవ తరహిఁ ఉపాయ న దూజా ॥
కలిజుగ కేవల హరి గున గాహా। గావత నర పావహిఁ భవ థాహా ॥ 2 ॥

కలిజుగ జోగ న జగ్య న గ్యానా । ఏక అధార రామ గున గానా ॥
సబ భరోస తజి జో భజ రామహి । ప్రేమ సమేత గావ గున గ్రామహి ॥ 3 ॥
సోఇ భవ తర కఛు సంసయ నాహీం । నామ ప్రతాప ప్రగట కలి మాహీం ॥
కలి కర ఏక పునీత ప్రతాపా । మానస పున్య హోహిం నహిం పాపా ॥ 4 ॥

కృత యుగమునందు ఎల్లరును యోగులై, విజ్ఞానులై యుందురు. వారు దైవధ్యానముచే భవసాగరమును దాటెదరు. త్రేతాయుగమున ప్రజలు వివిధ యజ్ఞములను ఆచరించి, తమ కర్మలనన్నింటిని ప్రభువునకు సమర్పించి, సంసారసాగరమునుండి తరించెదరు. ద్వాపరయుగమున భగవంతుని చరణములను పూజించి, జనులు భవబంధములనుండి విముక్తి పొందెదరు. ఈ విషయమున ఇంతకంటెను వేఱుఉపాయమేలేదు. కలియుగమున శ్రీహరిగుణములను గానముచేసి, జనులు జననమరణచక్రమునుండి ముక్తిని పొందెదరు. కలియుగమున యోగము, యజ్ఞము, జ్ఞానము అనువాటిద్వారా శ్రమపడవలసిన అవసరము లేదు. కేవలము శ్రీరాముని గుణకీర్తనమే ముక్తికి పరమసాధనము. (కలౌ సంకీర్తనాన్ముక్తిః) కావున యోగము మొదలగువాని ప్రసక్తి లేకయు శ్రీరాముని భజించువాడు, అనన్యభక్తితో ప్రభుగుణగణములను గానమొనర్చువాడు భవసాగరమునుండి అవలీలగా బయటపడగలడు. ఇందు సందేహములేదు. కలియుగమున నామమహిమ గొప్పది. మానసికపుణ్యముండును గాని, మానసికపాపము ఉండదు. ఇది కలియుగమునందలి వైశిష్ట్యము. (చౌ॥ 1-4)

దో- కలిజుగ సమ జుగ ఆన నహిం, జౌం నర కర బిస్వాస ।
గాఇ రామ గున గన బిమల, భవ తర బినహిం ప్రయాస ॥ 103(క) ॥
ప్రగట చారి పద ధర్మ కే, కలి మహుం ఏక ప్రధాన ।
జేన కేన బిధి దీన్హేం, దాన కరఇ కల్యాన ॥ 103(ఖ) ॥

మానవుడు విశ్వాసము కలిగియున్నచో కలియుగముతో సమానమైన యుగములేదు. ఏలనన శ్రీరాముని నిర్మలగుణ గణములను స్మరించి, ఎట్టి ప్రయాసయు లేకుండగనే సంసారసాగరమును దాటగలడు. ధర్మమునకు సత్యము, దయ, తపము, దానము అనునాలుగు చరణములును ప్రసిద్ధములు. కలియుగమున 'దానము' అనుచరణమే ముఖ్యమైనది. దానమును ఏ విధముగా చేసినను అది శుభ ఫలితమునే ఇచ్చును. (దో॥ 103 క,ఖ)

చౌ- నిత జుగ ధర్మ హోహిం సబ కేరే । హృదయం రామ మాయా కే ప్రేరే ॥
సుద్ధ సత్వ సమతా బిగ్యానా । కృత ప్రభావ ప్రసన్న మన జానా ॥ 1 ॥
సత్వ బహుత రజ కఛు రతి కర్మా । సబ బిధి సుఖ త్రేతా కర ధర్మా ॥
బహు రజ స్వల్ప సత్వ కఛు తామస । ద్వాపర ధర్మ హరష భయ మానస ॥ 2 ॥
తామస బహుత రజోగున థోరా। కలి ప్రభావ బిరోధ చహుం ఓరా ॥
బుధ జుగ ధర్మ జాని మన మాహీం । తజి అధర్మ రతి ధర్మ కరాహీం ॥ 3 ॥
కాల ధర్మ నహిం బ్యాపహిం తాహీ । రఘుపతి చరన ప్రీతి అతి జాహీ ॥
నట కృత బికట కపట ఖగరాయా । నట సేవకహి న బ్యాపఇ మాయా॥ 4 ॥

శ్రీరాముని మాయాప్రేరణవలన అందఱి హృదయములలో అన్ని యుగములధర్మములును నిత్యము ప్రకాశించుచుండును. శుద్ధసత్త్వగుణము సమత్వము, విజ్ఞానము, మనఃప్రసన్నత అనునవి కృతయుగ ప్రభావములని తెలిసికొనవలెను. సత్త్వగుణము అధికముగా ఉండి, అది కొంత రజోగుణమిశ్రితమైనచో, అది త్రేతాయుగ లక్షణము. దీని ప్రభావము వలన కర్మలయందు ప్రీతి, సర్వవిధసుఖములనుకోరుట జరుగును. రజోగుణము ఎక్కువగా నుండి, సత్త్వ గుణము చాలా కొద్దిగానుండి, కొంతతమోగుణము గూడ మిశ్రితమై, హర్షము, భయము కలుగుచుండుట ద్వాపరయుగలక్షణము, తమోగుణము అధికముగా ఉండి కొద్దిగా రజోగుణము మిశ్రితమై నలుదెసల వైరము, ప్రతీకారము వ్యాపించుట కలియుగ ప్రభావము. పండితులైన వారు యుగ ధర్మములనుగూర్చి బాగుగా ఆలోచించి, అధర్మమును త్యజించి, ధర్మమును ఆచరించెదరు. శ్రీరఘునాథుని చరణములపై అత్యంతప్రీతిగలవానిని యుగధర్మములు ఏ మాత్రమును అంటవు. ఓ ఖగరాజా! ఇంద్రజాలికుడు ప్రదర్శించుమాయ చూచువారికే అనూహ్యమైనది. కాని అతని ఉపాయములు అతనిసేవకులను ప్రభావితము చేయవు. (చౌ॥ 1-4)

దో- హరి మాయా కృత దోష గున, బిను హరి భజన న జాహిఀ।
భజిఅ రామ తజి కామ సబ, అస బిచారి మన మాహిఀ ॥ 104(క) ॥
తెహిఀ కలికాల బరష బహు, బసెఉఀ అవధ బిహగేస ।
పరెఉ దుకాల బిపతి బస, తబ మైఀ గయఉఀ బిదేస ॥ 104 (ఖ) ॥

శ్రీహరిమాయాప్రేరితములైన గుణదోషములు దూరమగుటకు హరినిభజించుటతప్ప మఱియొక మార్గము లేదు. మనస్సులో ఇట్లాలోచించి, కోరికలన్నింటిని త్యజించి, నిష్కామ భావముతో శ్రీరాముని భజింపవలెను. ఓ ఖగరాజా! వైనతేయా! ఈ కలియుగమున నేను అనేక వత్సరములు అయోధ్యానగరమున నివసించితిని. అక్కడ కఱవు సంభవింపగా ఆపదలకు గుఱియై ఇతర దేశములకు వెళ్లితిని. (దో॥ 104. క,ఖ)

భుసుండికి శివుని శాపము

చౌ- గయఉఀ ఉజేనీ సును ఉరగారీ । దీన మలీన దరిద్ర దుఖారీ ॥
గఏఀ కాల కఛు సంపతి పాఈ । తహఀ పుని కరఉఀ సంభు సెవకాఈ ॥ 1 ॥
బిప్ర ఏక బైదిక సివ పూజా । కరఇ సదా తెహి కాజు న దూజా ॥
పరమ సాధు పరమారథ బిందక । సంభు ఉపాసక నహిఀ హరి నిందక ॥ 2 ॥
తెహి సేవఉఀ మైఀ కపట సమేతా । ద్విజ దయాల అతి నీతి నికేతా ॥
బాహిజ నమ్ర దేఖి మొహి సాఈఀ । బిప్ర పఢావ పుత్ర కీ నాఈఀ ॥ 3 ॥
సంభు మంత్ర మొహి ద్విజబర దీన్హా । సుభ ఉపదేస బిబిధ బిధి కీన్హా ॥
జపఉఀ మంత్ర సివ మందిర జాఈ । హృదయఀ దంభ అహమితి అధికాఈ ॥ 4 ॥

ఓ పన్నగాశనా! ఖగరాజా! వినుము. నేను దీనుడనై, ఉదాసీనుడనై, దరిద్రుడనై, దుఃఖితుడనై, ఉజ్జయినీ నగరమునకు వెళ్లితిని. కొంత కాలము అచట గడిపి, కొంత ధనమును సంపాదించి, పరమ శివుని ఆరాధింప సాగితిని. అక్కడ ఒక బ్రాహ్మణుడు వైదికపద్ధతిలో శివుని పూజించుచుండెను. అహర్నిశలు శివుని పూజించుటయే అతని పని. అతడు పరమసాధువు, పరమార్థమును ఎఱిగిన వాడు, శివునియుపాసకుడు. కాని విష్ణునింద చేయకుండెను. నేను కపటభావముతో అతనిని సేవించుచు ఉంటిని. ఆ బ్రాహ్మణుడు అతిదయాళువు. నీతిమంతుడు . గరుడుడా! నా 'పైపై' వినయమును జూచి, అతడు నన్ను తనపుత్రునివలె భావించి, బోధించుచుండెను. ఆ బ్రాహ్మణుడు నాకు శివమంత్రమునే గాక అనేకపవిత్ర విషయములను ఉపదేశించెను. నేను ప్రతి దినము దేవాలయమునకు వెళ్లి, శివమంత్రమును జపించుచుంటిని. కాని నా హృదయమున డంబాహంకారములు నిండియుండెను. (చౌ॥ 1-4)

దో- మైం఼ ఖల మల సంకుల మతి, నీచ జాతి బస మోహా।
హరి జన ద్విజ దేఖేం఼ జరఉం఼, కరఉం఼ బిష్ను కర ద్రోహ ॥ 105(క) ॥

నేను పాపబుద్ధిని, దుష్టుడను, నీచుడను, ఆకారణమున మోహవశుడనై హరిభక్తులను, బ్రాహ్మణులను చూడగనే కోపముతో మండిపడుచుంటిని. భగవంతుడైన విష్ణువును వైరభావముతో చూచుచుండెడివాడను. (దో॥ 105. క)

సో- గుర నిత మోహి ప్రబోధ, దుఖిత దేఖి ఆచరన మమ ।
మొహి ఉపజఇ అతి క్రోధ, దంభిహి నీతి కి భావఈ ॥ 105(ఖ) ॥

గురువుగారు నా ప్రవర్తనను జూచి, బాధపడుచుండిరి. వారు నాకు నిత్యము సదుపదేశములను ఇచ్చుచుండిరి. కాని నేను వారిఉపదేశములను పెడచెవిన పెట్టుచుంటిని. రాను రాను నాకు కోపము అధికము కాజొచ్చెను. గర్విమైన వానికి నీతి వాక్యములు చెవికెక్కునా? (సో॥ 105. ఖ)

చౌ- ఏక బార గుర లీన్హ బొలాఈ । మోహి నీతి బహు భాం఼తి సిఖాఈ ॥
సివ సేవా కర ఫల సుత సోఈ । అబిరల భగతి రామ పద హోఈ ॥ 1 ॥
రామహి భజహిం఼ తాత సివ ధాతా । నర పావం఼ర కై కేతిక బాతా ॥
జాసు చరన అజ సివ అనురాగీ । తాసు ద్రోహం఼ సుఖ చహసి అభాగీ ॥ 2 ॥
హర కహుం఼ హరి సేవక గుర కహేఊ । సుని ఖగనాథ హృదయ మమ దహేఊ ॥
అధమ జాతి మైం఼ బిద్యా పాఏం఼ । భయఉం఼ జథా అహి దూధ పిఆఏం఼ ॥ 3 ॥
మానీ కుటిల కుభాగ్య కుజాతీ । గుర కర ద్రోహ కరఉం఼ దిను రాతీ ॥
అతి దయాల గుర స్వల్ప న క్రోధా । పుని పుని మోహి సిఖావ సుబోధా ॥ 4 ॥
జెహి తే నీచ బడాఈ పావా । సో ప్రథమహిం఼ హతి తాహి నసావా ॥
ధూమ అనల సంభవ సును భాఈ । తెహి బుఝావ ఘన పదవీ పాఈ ॥ 5 ॥
రజ మగ పరీ నిరాదర రహఈ । సబ కర పద ప్రహార నిత సహఈ ॥
మరుత ఉడావ ప్రథమ తెహి భరఈ । పుని నృప నయన కిరీటన్హి పరఈ ॥ 6 ॥

సును ఖగపతి అస సముఝి ప్రసంగా। బుధ నహిఁ కరహిఁ అధమ కర సంగా ॥
కబి కోబిద గావహిఁ అసి నీతీ। ఖల సన కలహ న భల నహిఁ ప్రీతీ ॥ 7 ॥
ఉదాసీన నిత రహిఅ గొసాఈఁ। ఖల పరిహరిఅ స్వాన కీ నాఈఁ ॥
మైఁ ఖల హృదయఁ కపట కుటిలాఈ। గుర హిత కహఇ న మోహి సోహాఈ ॥ 8 ॥

ఒక దినమున గురువుగారు నన్ను పిలిచి, "పుత్రా! శివుని సేవాఫలము నిరంతరము శ్రీరాముని చరణములపై భక్తి కుదురుకొనుటయే'' అని అనేకవిధముల నీతి గఱపెను. నాయనా! శివుడు, బ్రహ్మయు శ్రీరాముని భజించెదరు. ఇక మానవమాత్రులసంగతి అడుగనేల? బ్రహ్మ, పరమేశ్వరుల యంతటివారుగూడ శ్రీరామునిచరణసేవయందు ఆసక్తులు. అట్టి ఆ ప్రభువుతో వైరముపూని నీవు సుఖమును ఆసించుచున్నావా?'' శివుడు హరిసేవకుడని గురువు గారు పలికెను. ఓ ఖగరాజా! ఈ మాట వినగానే నా హృదయము కోపాగ్నిలో దహించుకొనిపోయెను. జాతిచేత అనర్హుడనైన నాకు గురువుగారు విద్యలను నేర్పుట పామునకు పాలుపోసినట్లైనది. గర్వపోతును, కుటిలుడను, దౌర్భాగ్యుడను, కుజాతివాడను ఐన నేను రాత్రింబవళ్లు గురువునకే ద్రోహము తలపెట్టితిని. కాని గురువుగారు అత్యంతదయాళువులు. కావున ఆయన ఏమాత్రము కోపపడలేదు. ఆయన అనుక్షణము చక్కనిజ్ఞానమును బోధించుచుండెను. నీచుడు తనకు ఔన్నత్యమునుగూర్చినవానికే హాని చేకూర్చును. సోదరా! వినుము. పొగ నిప్పునుండి ఉత్పన్నమగును. కాని అదేపొగ మేఘముగా రూపొంది, తాను వర్షించినజలముతో ఆ నిప్పును ఆర్పివేయును. ధూళి మార్గములోపడి, అవమానము పాలై సర్వదా అందఱిపాదములచే త్రొక్క బడును. కాని గాలివలన ఆ ధూళి ఎత్తునకు (పైకి) ఎగిరినప్పుడు అది ఆ గాలినే చుట్టుముట్టి రాజుల కండ్లలోను, కిరీటముపైనను పడును. ఓ ఖగరాజా! వినుము. ఈ ప్రసంగమును గ్రహించిన బుద్ధిమంతులు అధములతో సాంగత్యము చేయరు. దుష్టులతో కలహముగాని, స్నేహముగాని, చేయుట తగదని పండితశ్రేష్ఠులు నీతిగఱపెదరు. ఖలునియెడ ఎల్లప్పుడును తటస్థునివలెనే ఉండ వలెను. అతనిని కుక్కనువలె దూరముగా ఉంచవలెను. నేను దుష్టుడను, కపటిని, కుటిలుడను, గురువుగారు నాకు హితవచనములనే నుడువుచుండిరి. కాని అవి నాకు రుచింపకుండెను. (చౌ॥ 1-8)

దో- ఏక బార హర మందిర, జపత రహేఉఁ సివ నామ।
గుర ఆయఉ అభిమాన తేఁ, ఉఠి నహిఁ కీన్హ ప్రనామ ॥ 106(క) ॥
సో దయాల నహిఁ కహేఉ కఛు, ఉర న రోష లవలేస।
అతి అఘ గుర అపమానతా, సహి నహిఁ సకే మహేస ॥ 106(ఖ) ॥

ఒక దినము నేను శివాలయములో శివనామమును జపించుచుంటిని. అదే సమయమున గురువుగారు అచటికి విచ్చేసిరి. కాని గర్వితమతినై నేను లేవలేదు. పైగా ఆయనకు నమస్కరింపలేదు. గురువుగారు దయానిధులు. నాదౌష్ట్యమును చూచియు, ఆయన ఏమియును అనలేదు. ఆయనహృదయములో ఆవంతయు కోపములేకుండెను. కాని గురువును నిరాదరించుట మహాపాపము. మహాదేవుడు దీనిని సహింపలేకపోయెను. (దో॥ 106. క,ఖ)

చౌ- మందిర మాఝు భఈ నభబానీ । రే హతభాగ్య అగ్య అభిమానీ ॥
జద్యపి తవ గుర కేం నహిం క్రోధా । అతి కృపాల చిత సమ్యక బోధా॥ 1 ॥
తదపి సాప సఠ దైహఉం తోహీ । నీతి బిరోధ సోహాఇ న మోహీ ॥
జౌం నహిం దండ కరౌం ఖల తోరా । భ్రష్ట హోఇ శ్రుతిమారగ మోరా ॥ 2 ॥
జే సఠ గుర సన ఇరిషా కరహీం । రౌరవ నరక కోటి జుగ పరహీం ॥
త్రిజగ జోని పుని ధరహిం సరీరా । అయుత జన్మ భరి పావహిం పీరా ॥ 3 ॥
బైఠ రహేసి అజగర ఇవ పాపీ । సర్ప హోహి ఖల మల మతి బ్యాపీ ॥
మహా బిటప కోటర మహుం జాఈ । రహు అధమాధమ అధగతి పాఈ ॥ 4 ॥

మందిరము లోపలనుండి ఒక అదృశ్యవాణి ఇట్లు పలికెను. "ఓరీ! దౌర్భాగ్యుడా! మూర్ఖుడా! దురభిమానీ! నీ గురువు మిక్కిలి దయామయుడు గావున నిన్ను కోపగింపలేదు. ఆయన పరిపూర్ణ జ్ఞాని. ఐనను శఠుడా! నేను నిన్ను శపించెదను. నీతి బాహ్యమైనపని నాకు రుచింపదు. దుష్టుడా! నిన్ను దండింపనిచో వైదికనిష్ఠానియమములను ఉల్లంఘించినట్లు అగును. గురువునెడ ఈర్ష్యాళువైనమూర్ఖుడు కోట్లకొలదియుగములవఱకు రౌరవనరకయాతనలకు గుఱియగును. తరువాత పశుపక్ష్యాది యోనులలో జన్మించును. వేలకొలది జన్మలలో దుఃఖములననుభవించును. ఓరీ! పాపీ! నీవు గురువుగారిముందు కొండచిలువవలె కూర్చొని యుంటివి. నీ బుద్ధి పాప పంకిలమైనది. కావున నీవు సర్పమువై, నీచాతినీచముగా అధోగతిపాలై, పెద్ద చెట్టుతొఱ్ఱలో పడియుండెదవు. (చౌ॥ 1-4)

దో- హాహాకార కీన్హ గుర, దారున సుని సివ సాప ।
కంపిత మోహి బిలోకి అతి, ఉర ఉపజా పరితాప ॥ 107(క) ॥
కరి దండవత సప్రేమ ద్విజ, సివ సన్ముఖ కర జోరి ।
బినయ కరత గదగద స్వర, సముఝి ఘోర గతి మోరి ॥ 107(ఖ) ॥

భయంకరమైన ఆ శివునిశాపమును విని, గురువుగారు 'హాహా కారము' చేసెను. వణకుచున్న నన్ను చూచి, అతని హృదయములో దుఃఖము ఉప్పొంగెను. నా విహ్వలస్థితిని గమనించి, ఆ బ్రాహ్మణుడు శివునకు భక్తితో దండప్రణామములను ఆచరించి అంజలి ఘటించి, గద్గద కంఠముతో స్తుతింప సాగెను. (దో॥ 107. క,ఖ)

పరమేశ్వరస్తవము

ఛం-నమామీశమీశాన నిర్వాణరూపం । విభుం వ్యాపకం బ్రహ్మ వేదస్వరూపం ॥
నిజం నిర్గుణం నిర్వికల్పం నిరీహం । చిదాకాశమాకాశవాసం భజేஉహం ॥ 1 ॥
నిరాకారమోంకారమూలం తురీయం । గిరా గ్యాన గోతీతమీశం గిరీశం ॥
కరాలం మహాకాల కాలం కృపాలం । గుణాగార సంసారపారం నతోஉహం ॥ 2 ॥

తుషారాద్రి సంకాశ గౌరం గభీరం । మనోభూత కోటి ప్రభా శ్రీ శరీరం ॥
స్ఫురన్మౌలి కల్లోలినీ చారు గంగా। లసద్భాలబాలేందు కంఠే భుజంగా ॥ 3 ॥
చలత్కుండలం భ్రూ సునేత్రం విశాలం। ప్రసన్నాననం నీలకంఠం దయాలం ॥
మృగాధీశచర్మాంబరం ముండమాలం । ప్రియం శంకరం సర్వనాథం భజామి ॥ 4 ॥
ప్రచండం ప్రకృష్టం ప్రగల్భం పరేశం । అఖండం అజం భానుకోటిప్రకాశం ॥
త్రయఃశూల నిర్మూలనం శూలపాణిం। భజేఽహం భవానీపతిం భావగమ్యం ॥ 5 ॥
కలాతీత కల్యాణ కల్పాంతకారీ । సదా సజ్జనానందదాతా పురారీ ॥
చిదానందసందోహ మోహాపహారీ। ప్రసీద ప్రసీద ప్రభో మన్మథారీ ॥ 6 ॥
న యావద్ ఉమానాథ పాదారవిందం । భజంతీహ లోకే పరే వా నరాణాం ॥
న తావత్సుఖం శాంతి సంతాపనాశం । ప్రసీద ప్రభో సర్వభూతాధివాసం ॥ 7 ॥
న జానామి యోగం జపం నైవ పూజాం । నతోఽహం సదా సర్వదా శంభు తుభ్యం ॥
జరా జన్మ దుఃఖౌఘ తాతప్యమానం । ప్రభో పాహి ఆపన్నమామీశ శంభో॥ 8 ॥

ఓ మోక్ష స్వరూపా! ఓ విభూ! సర్వవ్యాపకా! బ్రహ్మస్వరూపా! వేదమూర్తీ! ఈశాన్య దిశాధీశా! పరమేశ్వరా! నీకు నమస్కారములు. నీవు స్వస్వరూపస్థితుడవు. (మాయాతీతుడవు.) నిర్గుణుడువు. నిర్వికల్పుడవు. ఇచ్ఛారహితుడవు. చిదాకాశరూపుడవు. (చిత్తము ఆకాశమువలె స్వచ్ఛము నిర్మలము, ఉదారగుణసంపన్నము, విశాలము ఐన వాడవు.) ఆకాశమే వస్త్రముగాగలవాడవు (దిగంబరుడవు) ఐన నిన్ను భజించెదను. (1) నిరాకారుడవు. ఓంకారమునకు నిలయమైనవాడవు. తురీయుడవు. (సర్వదా సమాధినిష్ఠలోనుండువాడవు) వాక్కునకును, ఇంద్రియములకును, జ్ఞానమునకును అగోచరుడవు, కైలాసపతివి, భయంకరుడవు, మహామృత్యుంజయుడవు, కృపాళుడవు. గుణనిధివి. సంసారమునకు అతీతుడవు. పరమేశ్వరా! నీకు నా ప్రణామములు. (2) హిమాలయమువలె తెల్లనికాంతిగలవాడవు. గంభీరుడవు. కోటిమన్మథశోభలతో విలసిల్లువాడవు. నీ శిరమున జటాజూటము, సుందరతరంగములతో గంగానదియు విరాజిల్లుచున్నవి. లలాటమున చంద్రకళ, కంఠమున సర్పములు శోభిల్లుచున్నవి. (3) చలించుకుండలములు, సుందరమైనభ్రుకుటి, విశాలములైన నేత్రములు, మనోజ్ఞములైయున్నవి. ప్రసన్నముఖముతో, నీలగళముతో ఒప్పెడి నీవు దయామయుడవు. వ్యాఘ్రచర్మమును, కపాలమాలికలను ధరించియున్నవాడవు. అందఱికిని ప్రియమైనవాడవు. అట్టి నీకు ప్రణమిల్లుచున్నాను. (4) శ్రేష్ఠుడవు, తేజస్వివి, పరమేశ్వరుడవు, అఖండుడవు, జన్మరహితుడవు, ప్రచండుడవు, కోటిసూర్యప్రభాభాసితుడవు, తాపత్రయనివారకుడవు, త్రిశూలధారివి, భావగమ్యుడవు, భవానీపతివి. అట్టి సర్వ శుభంకరా! శంకరా! నీకు నమస్కారములు. (5) సకలకళాపూర్ణుడవు, కల్యాణస్వరూపుడవు, కల్పాంతమొనర్చు వాడవు, సజ్జనులకు ఆనందప్రదాతవు. త్రిపురారివి, చిదానందరాశివి, మోహనాశకుడవు. కామారివి, ప్రభూ! ప్రసన్నుడవుగమ్ము. (6) ఓ ఉమాపతీ! నీ చరణ కమలములను భజింపనివారికి ఇహ పరలోకములయందు సుఖశాంతులు ఉండవు, వారి సంతాపములు తొలగి పోవు. సర్వప్రాణిహృదయములయందుండువాడవు. ప్రభూ! ప్రసన్నుడవు గమ్ము. (7) నేను యోగము, జపము, పూజలు ఎఱుగను. శంభో! సర్వదా నీకు ప్రణమిల్లెదను. జరామరణ దుఃఖములతో తపించుచు శరణుజొచ్చినవాడనైన నన్ను ఈ దుఃఖములనుండి రక్షింపుము. ఈశ్వరా! శంభో! నీకు ప్రణామములు. (8) (ఛం)

శ్లో॥ రుద్రాష్టకమిదం ప్రోక్తం విప్రేణ హరతోషయే ।
యే పఠంతి నరా భక్త్యా తేషాం శంభుః ప్రసీదతి ॥ 1 ॥

శంకరుడు ప్రసన్నుడగుటకై ఈ రుద్రాష్టకము ద్వారా ఆ బ్రాహ్మణుడు ఆ పరమేశ్వరుని స్తుతించెను. భక్తితో దీనిని పఠించుమానవులను పరమశివుడు అనుగ్రహించును. (శ్లో॥ 9)

దో- సుని బినతీ సర్బగ్య సివ, దేఖి బిప్ర అనురాగు ।
పుని మందిర నభబానీ, భఇ ద్విజబర బర మాగు ॥ 108(క) ॥
జౌఁ ప్రసన్న ప్రభు మో పర, నాథ దీన పర నేహు ।
నిజ పద భగతి దేఇ ప్రభు, పుని దూసర బర దేహు ॥ 108(ఖ) ॥
తవ మాయా బస జీవ జడ, సంతత ఫిరఇ భులాన ।
తెహి పర క్రోధ న కరిఅ ప్రభు, కృపా సింధు భగవాన ॥ 108(గ) ॥
సంకర దీనదయాల అబ, ఎహి పర హోహు కృపాల ।
సాప అనుగ్రహ హోఇ జెహిఁ, నాథ థోరెహిఁ కాల ॥ 108(ఘ) ॥

సర్వజ్ఞుడైన శివుడు ఈ స్తుతిని విని, బ్రాహ్మణునిభక్తివిశ్వాసములను గ్రహించెను. అపుడు మందిరమునుండి అశరీరవాణి "ఓ ద్విజశ్రేష్ఠా వరమును కోరుకొనుము." అని పలికెను. బ్రాహ్మణుడు పలికెను. "ఓ ప్రభూ! నా యెడ మీరు ప్రసన్నులైనచో ఈ దీనునిపై కృప యుంచి, మొదట మీ చరణములపై భక్తిని ప్రసాదింపుడు. పిమ్మట రెండవవరమును అనుగ్రహింపుడు. ప్రభూ! ఈ జడప్రాణి మీమాయకు వశుడై నిత్యము నిరంతరము అజ్ఞానముతో తిరుగు చుండును. కృపాసాగరా! ఇతనిపై కోపింపకుడు. ఓ దీనదయాళూ! శంకరా! ఈతనిని కనికరించి, శాప విముక్తి త్వరగా కలుగునట్లు అనుగ్రహింపుడు. (దో॥ 108. క,ఖ,గ,ఘ)

చౌ- ఎహి కర హోఇ పరమ కల్యానా । సోఇ కరహు అబ కృపానిధానా ॥
బిప్రగిరా సుని పరహిత సానీ । ఏవమస్తు ఇతి భఇ నభబానీ ॥ 1 ॥
జదపి కీన్హ ఎహిఁ దారున పాపా । మైఁ పుని దీన్హి కోప కరి సాపా ॥
తదపి తుమ్హారి సాధుతా దేఖీ । కరిహఉఁ ఎహి పర కృపా బిసేషీ ॥ 2 ॥
ఛమాసీల జే పర ఉపకారీ । తే ద్విజ మొహి ప్రియ జథా ఖరారీ ॥
మోర శ్రాప ద్విజ బ్యర్థ న జాఇహి । జన్మ సహస అవస్య యహ పాఇహి॥ 3 ॥
జనమత మరత దుసహ దుఖ హోఈ । ఎహి స్వల్పఉ నహిఁ బ్యాపిహి సోఈ ॥
కవనెఉఁ జన్మ మిటిహి నహిఁ గ్యానా । సునహి సూద్ర మమ బచన ప్రవానా ॥ 4 ॥

రఘుపతి పురీఁ జన్మ తవ భయఊ। పుని తైఁ మమ సేవాఁ మన దయఊ॥
పురీ ప్రభావ అనుగ్రహ మోరేఁ। రామ భగతి ఉపజిహి ఉర తోరేఁ॥ 5 ॥
సును మమ బచన సత్య అబ భాఈ। హరితోషన బ్రత ద్విజ సేవకాఈ॥
అబ జని కరహి బిప్ర అపమానా। జానెసు సంత అనంత సమానా॥ 6 ॥
ఇంద్ర కులిస మమ సూల బిసాలా। కాలదండ హరి చక్ర కరాలా॥
జో ఇన్హ కర మారా నహిఁ మరఈ। బిప్రద్రోహ పావక సో జరఈ॥ 7 ॥
అస బిబేక రాఖెహు మన మాహీఁ। తుమ్హ కహఁ జగ దుర్లభ కఛు నాహీఁ॥
ఔరఉ ఏక ఆసిషా మోరీ। అప్రతిహత గతి హోఇహి తోరీ॥ 8 ॥

ఓ కృపానిధీ! ఇతనికి హితమును గూర్చుడు "పరహితార్థపూర్ణములైన బ్రాహ్మణవచనములను విని, ఆ అదృశ్యవాణి 'అట్లే కానిమ్ము' అనెను. "ఇతని ఘోరపాపములను జూచి, (ఇతనికి) తగిన శాపము నిచ్చితిని. కాని నీ సాధుత్వమును, సరళవచనములను గమనించి, ఓ బ్రాహ్మణుడా! క్షమాశీలుడు, పరోపకారియునైన వానిపై, ఖరారియైన శ్రీరామునివలె నేను కృపను ప్రసరింపజేసెదను. నాశాపము వ్యర్థముగాదు. ఇతనికి వేయి జన్మలు తప్పవు. కాని జనన మరణ దు:ఖములు ఇతనిని బాధింపవు. ఏ జన్మలోనూ ఇతనిజ్ఞానము లుప్తముగాబోదు" అని పిదప ఆ అదృశ్యవాణి నాతో (భుశుండితో) ఇట్లనెను. "ఓ శూద్రా! వినుము. ఇప్పటి నీజన్మ రఘునాథుని (అయోధ్యా) నగరముననే ఐనది. పైగా నీ మనస్సును నా సేవయందే నిమగ్నమొనర్చితివి. నగరప్రభావమునను, నా అనుగ్రహమువలనను నీ హృదయమున రామభక్తి ఉదయించును. నా వచనములు సత్యములు. వత్సా! బ్రాహ్మణ సేవయే శ్రీహరిని సంతృప్తిపఱచు వ్రతము. ఇంక ఎప్పుడును, ఏ విధముగను బ్రాహ్మణులను నిరాదరింపవలదు. సజ్జనుడు అనంతుడైన భగవంతునివంటివాడని ఎఱుంగుము. ఇంద్రునివజ్రాయుధముతోను, నాత్రిశూలముతోను, కాలునిదండముతోను, శ్రీహరికరాళచక్రముతోను మృతిచెందనివాడు విప్రద్రోహమనెడి అగ్నిలో మాడి మసియగును. ఈ వివేకమును మనస్సునందుంచుకొనుము. ప్రపంచములో నీకు దుర్లభమైనదేదియు ఉండదు. మఱియొక వరమునిచ్చుచున్నాను. నా ఆశీః ప్రభావమున నీ వెక్కడికైనను అప్రతిహతముగా సంచరింపవచ్చును. (చౌ॥ 1-8)

దో- సుని సివ బచన హరషి గుర, ఏవమస్తు ఇతి భాషి।
మోహి ప్రబోధి గయఉ గృహ, సంభు చరన ఉర రాఖి॥ 109(క)॥
ప్రేరిత కాల బింధి గిరి, జాఇ భయఉఁ మైఁ బ్యాల।
పుని ప్రయాస బిను సో తను, తజెఉఁ గఏఁ కఛు కాల॥ 109(ఖ)॥
జోఇ తను ధరఉఁ తజఉఁ పుని, అనాయాస హరిజాన।
జిమి నూతన పట పహిరఇ, నర పరిహరఇ పురాన॥ 109(గ)॥
సివఁ రాఖీ శ్రుతి నీతి అరు, మైఁ నహిఁ పావా క్లేస।
ఏహి బిధి ధరెఉఁ బిబిధి తను, గ్యాన న గయఉ ఖగేస॥ 109(ఘ)॥

పరమశివునివచనములను విని, గురువు ప్రసన్నచిత్తుడై "అట్లేయగును" అని పలికి, నాకు నచ్చజెప్పెను. తదనంతరము అతడు శివునిచరణములను స్మరించుచు తనఇంటికి వెళ్లెను. విధి ప్రేరితుడనై నేను వింధ్యాచలమున సర్పమునైతిని. కాని కొలదికాలముతరువాత అనాయాసముగనే ఆ శరీరమును త్యజించితిని. ఓ హరివాహనా! ఖగరాజా! మనుజుడు ప్రాతవస్త్రమును వదలి, నూతనవస్త్రమును ధరించునట్లు నేను ఆయాజన్మలశరీరములనన్నింటిని అనాయాసముగా అవలీలగా త్యజించితిని. ఈ విధముగా శివుడు వేదమర్యాదలను నిలిపెను. నాకు క్లేశములుగూడ ఎదురుకాలేదు. ఓ పక్షిరాజా! నానాయోనులలో జన్మించి, వివిధ శరీరములను ధరించినను దైవానుగ్రహమున నా జ్ఞానము లుప్తము కాలేదు. (దో॥ 109. క,ఖ,గ,ఘ)

చౌ- త్రిజగ దేవ నర జోఇ తను ధరఉఁ । తహఁ తహఁ రామ భజన అనుసరఉఁ ॥
ఏక సూల మొహి బిసర న కాఊ । గుర కర కోమల సీల సుభాఊ ॥ 1 ॥
చరమ దేహ ద్విజ కై మైఁ పాఈ । సుర దుర్లభ పురాన శ్రుతి గాఈ ॥
ఖేలఉఁ తహూఁ బాలకన్హ మీలా । కరఉఁ సకల రఘునాయక లీలా ॥ 2 ॥
ప్రౌఢ భఏఁ మొహి పితా పఢావా । సమఝఉఁ సునఉఁ గునఉఁ నహిఁ భావా ॥
మన తే సకల బాసనా భాగీ । కేవల రామ చరన లయ లాగీ ॥ 3 ॥
కహు ఖగేస అస కవన అభాగీ । ఖరీ సేవ సురధేనుహి త్యాగీ ॥
ప్రేమ మగన మొహి కఛు న సోహాఈ । హారేఉ పితా పఢాఇ పఢాఈ ॥ 4 ॥
భఏ కాలబస జబ పితు మాతా । మైఁ బన గయఉఁ భజన జనత్రాతా ॥
జహఁ జహఁ బిపిన మునీస్వర పావఉఁ । ఆశ్రమ జాఇ జాఇ సిరు నావఉఁ ॥ 5 ॥
బూఝఉఁ తిన్హహి రామ గున గాహా । కహహిఁ సునఉఁ హరషిత ఖగనాహా ॥
సునత ఫిరఉఁ హరి గున అనుబాదా । అబ్యాహత గతి సంభు ప్రసాదా ॥ 6 ॥
ఛూటీ త్రిబిధి ఈషనా గాఢీ । ఏక లాలసా ఉర అతి బాఢీ ॥
రామ చరన బారిజ జబ దేఖౌఁ । తబ నిజ జన్మ సఫల కరి లేఖౌఁ ॥ 7 ॥
జెహి పూఁఛఉఁ సోఇ ముని అస కహఈ । ఈస్వర సర్బ భూతమయ అహఈ ॥
నిర్గున మత నహిఁ మోహి సోహాఈ । సగున బ్రహ్మ రతి ఉర అధికాఈ ॥ 8 ॥

దేవతల, మనుష్యుల, జన్మలనెత్తినను, పశువుగా, పక్షిగా జన్మించినను, శ్రీరాముని భజనను మాత్రము వీడలేదు. కాని ఒక్క విషయముమాత్రము నన్ను సర్వదా బాధించుచునేయుండెను. గురువు గారి కోమల, సుశీల స్వభావమును నేను ఎప్పుడును మఱువలేదు. వేదపురాణములలో పేర్కొనబడినట్లు దేవతలకును లభ్యముగాని బ్రాహ్మణశరీరమును నేను చివరిజన్మలో పొందితిని. ఆ ద్విజదేహమున శ్రీరామునివిశిష్ట లీలలనన్నింటిని స్మరించుచు తోడి బాలకులతో కలిసియాడుచుంటిని. నా విద్యావయస్సునకనుగుణముగా లౌకికవిద్యలలో నన్ను మా పితృపాదులు ప్రవేశపెట్టిరి. నేను వాటిని ఎంతగావిన్నను, ఆలోచించినను, అర్థము చేసికొనుటకు ప్రయత్నించినను ఆవిద్యలు నాకు రుచింపలేదు. నా

మనస్సునుండి సాంసారిక వాసనలు దూరమైనవి. కేవలము శ్రీరాముని చరణసేవలయందే నా మనస్సులగ్నమైనది. వైనతేయా! నీవే తెల్పుము. కామధేనువును త్యజించి, గాడిదను సేవించు దౌర్భాగ్యుడెవ్వడైనను ఉండునా? శ్రీరాముని ప్రేమలో మునిగిన నాకు ఏదియును రుచింపలేదు. తండ్రి గారు నన్ను చదివించి అలసిపోయిరి. నా తల్లిదండ్రులు గతించిన పిమ్మట నేను భక్తరక్షకుడైన శ్రీరామునిభజించుటకు వనమునకు వెళ్లితిని. అచ్చట ప్రతిమునీశ్వరుని ఆశ్రమమును దర్శించి, వినమ్రుడనై వారికి నమస్కరించితిని. గరుడుడా! వారినుండి శ్రీరామునిగుణగాథలను వినుచు ఆనందించుచుంటిని. ఈ విధముగా నేను సర్వదా శ్రీహరి గుణగణములను వినుచు ఆ వనమునందంతటను శివానుగ్రహముచే నిరాటంకముగా తిరిగితిని. ఈషణ త్రయములు నానుండి పాఱిపోయినవి. నా హృదయములో ఒకే ఒక కోరిక ప్రబలమాయెను. శ్రీరామచంద్రుని చరణకమలములను జూచి, నా జన్మను సార్థకము చేసికొనదలచితిని. నేను ఏ మునీశ్వరుని అడిగినను, "ఈశ్వరుడు సర్వభూతమయుడు" అని తెల్పిరి. కాని నాకినిర్గుణోపాసన నచ్చలేదు. నా హృదయమున సగుణబ్రహ్మపై ప్రీతి అధికమాయెను. (1-8)

దో- గుర కే బచన సురతి కరి, రామ చరన మను లాగ ।
రఘుపతి జస గావత ఫిరఉఁ, ఛన ఛన నవ అనురాగ ॥ 110(క) ॥
మేరు సిఖర బట ఛాయాఁ, ముని లోమస ఆసీన ।
దేఖి చరన సిరు నాయఉఁ, బచన కహేఉఁ అతి దీన ॥ 110(ఖ) ॥
సుని మమ బచన బినీత మృదు, ముని కృపాల ఖగరాజ ।
మొహి సాదర పూఁఛత భఏ, ద్విజ ఆయహు కేహి కాజ ॥ 110(గ) ॥
తబ మైఁ కహా కృపానిధి, తుమ్హ సర్బగ్య సుజాన ।
సగున బ్రహ్మ అవరాధన, మోహి కహహు భగవాన ॥ 110(ఘ) ॥

గురువుగారివచనములను స్మరించుటచే నామనస్సు శ్రీరామునిచరణములయందు లగ్నమాయెను. అనుక్షణము నేను ప్రవృద్ధమానభక్తినిరతితో శ్రీ రఘునాథునియశమును కీర్తించుచు సంచరించుచుంటిని. క్రమ క్రమముగా నాలో శ్రీరామునిపై భక్తి ప్రగాఢమగుచుండెను. సుమేరు పర్వతశిఖరమున ఒక వటవృక్షచ్ఛాయలో కూర్చొనియున్న 'లోమశ'మునిని గాంచి, అతని పాదములకు ప్రణమిల్లి, సవినయముగా దీనుడనై ప్రార్థించితిని. ఓ ఖగరాజా! నా వినమ్రకోమలవచనములను విని, దయాళువైన ఆ ముని నావచనములకు సంబరపడి పల్కెను. "ఓ బ్రాహ్మణోత్తమా! మీరేపనిపై ఇచ్చటికేతెంచితిరి?" నేను సమాధానమును ఇచ్చితిని. "ఓ దయానిధీ! మీరు సర్వజ్ఞులు, సజ్జనులు. నాకుసగుణబ్రహ్మోపాసనప్రక్రియను తెల్పుడు. (దో॥ 110. క,ఖ,గ,ఘ)

చౌ- తబ మునీస రఘుపతి గున గాథా । కహే కఛుక సాదర ఖగనాథా ॥
బ్రహ్మగ్యాన రత ముని బిగ్యానీ । మోహి పరమ అధికారీ జానీ ॥ 1 ॥
లాగే కరన బ్రహ్మ ఉపదేసా । అజ అద్వైత అగున హృదయేసా ॥
అకల అనీహ అనామ అరూపా । అనుభవ గమ్య అఖండ అనూపా ॥ 2 ॥

మన గోతీత అమల అబినాసీ । నిర్బికార నిరవధి సుఖ రాసీ ॥
సో తైం తాహి తోహి నహిం భేదా । బారి బీచి ఇవ గావహిం బేదా ॥ 3 ॥
బిబిధి భాంతి మోహి ముని సముఝావా । నిర్గున మత మమ హృదయం న ఆవా ॥
పుని మైం కహెఉం నాఇ పద సీసా । సగున ఉపాసన కహహు మునీసా ॥ 4 ॥
రామ భగతి జల మమ మన మీనా । కిమి బిలగాఇ మునీస ప్రబీనా ॥
సోఇ ఉపదేస కహహు కరి దాయా । నిజ నయనన్హి దేఖౌం రఘురాయా ॥ 5 ॥
భరి లోచన బిలోకి అవధేసా । తబ సునిహఉం నిర్గున ఉపదేసా ॥
ముని పుని కహి హరికథా అనూపా । ఖండి సగున మత అగున నిరూపా ॥ 6 ॥
తబ మైం నిర్గున మత కర దూరీ । సగున నిరూపఉం కరి హఠ భూరీ ॥
ఉత్తర ప్రతిఉత్తర మైం కీన్హా । ముని తన భఏ క్రోధ కే చీన్హా ॥ 7 ॥
సును ప్రభు బహుత అవగ్యా కిఏం । ఉపజ క్రోధ గ్యానిన్హ కే హిఏం ॥
అతి సంఘరషన జౌం కర కోఈ । అనల ప్రగట చందన తే హోఈ ॥ 8 ॥

ఓ ఖగరాజా! అప్పుడా మునీశ్వరుడు శ్రీ రఘునాథుని గుణవైభవములనుగూర్చి సాదరముగా కొన్ని కథలను దెలిపెను. బ్రహ్మ జ్ఞానతత్పరుడు, బ్రహ్మజ్ఞానములో లీనమైనవాడును ఐన అతడు నన్ను అర్హునిగా గుర్తించి, బ్రహ్మోపదేశమును చేయసాగెను. "పరబ్రహ్మ జన్మరహితుడు, అద్వితీయుడు, నిర్గుణుడు, అందటి హృదయములలోనుండువాడు, అకలస్వరూపుడు, (పెఱుగుట, తఱుగుట లేనివాడు) ఇచ్ఛారహితుడు, నామరూపరహితుడు, అనుభవైకవేద్యుడు, అఖండుడు, నిరుపమానుడు, మనస్సునకును ఇంద్రియములకును అతీతుడు, నిర్మలుడు, నాశరహితుడు, నిర్వికారుడు, నిరవధికుడు, సుఖనిధానుడు, నీటికిని నీటిఅలలకును భేదము లేనట్లు అతనికిని నీకును భేదము లేదు. అతడే నీవు, (తత్ త్వమసి) అని వేదములు పేర్కొనుచున్నవి" అని యిట్లు 'లోమశ' మహాముని నాకనేకవిధముల బోధించెను. కాని నిర్గుణ బ్రహ్మయందు నా మనస్సు నిలువలేదు. మునిచరణములకు ప్రణమిల్లి, నేను పలికితిని. "మునీశ్వరా! నాకు సగుణబ్రహ్మోపాసననుగూర్చి తెల్పుడు. ఏలనన శ్రీరామభక్తియనెడి జలములో నా మనస్సు చేపవలెనున్నది. ప్రాజ్ఞుడవైన ఓ మునీశ్వరా! ఇట్టిదశలో అది యెట్లు వేఱుకాగలదు? కావున దయతో శ్రీ రఘునాథునిదర్శించుమార్గమును ఉపదేశింపుడు. మొదట అయోధ్యాపతియైన శ్రీ రఘువరుని కన్నులార చూచి, తరువాత నిర్గుణబ్రహ్మనుగూర్చిన ఉపదేశమును విందును." నేనిట్లు పలుకగా ఆ మహాముని మఱల నిరుపమానములైన శ్రీహరి కథలను వినిపించి, సగుణమార్గమును ఖండించి, నిర్గుణమార్గమును ప్రతిపాదించెను. అప్పుడు నేను నిర్గుణ మార్గమును త్రోసిపుచ్చి, పట్టుదలతో సగుణమార్గమును ప్రతిపాదింప బూనితిని. నేను ఉత్తరప్రత్యుత్తరములను ఈయసాగితిని. అప్పుడు మునియందు క్రోధచిహ్నములు పొడసూపెను. ప్రభూ! వినుడు. మిక్కిలి అవజ్ఞకు గుఱియైనప్పుడు జ్ఞానులహృదయములయందుగూడ కోపముఉత్పన్నమగును చందనపుచెక్కనుగూడ ఎక్కువ రాపిడిపెట్టినచో దాని నుండియు అగ్ని ఉత్పన్నమగును. (చౌ॥ 1-8)

దో- బారంబార సకోప ముని, కరఇ నిరూపన గ్యాన ।
మైం అపనేం మన బైఠ తబ, కరఉం బిబిధి అనుమాన ॥ 111(క) ॥

క్రోధ కి ద్వైత బుద్ధి బిను, ద్వైత కి బిను అగ్యాన।
మాయాబస పరిఛిన్న జడ, జీవ కి ఈస సమాన ॥ 111(ఖ) ॥

మునీశ్వరుడు మాటి మాటికిని క్రుద్ధుడగుచు జ్ఞాననిరూపణ చేయుచుండెను. నేను లోలోపల ఇట్లు తర్కించుకొనుచుంటిని "ద్వైత బుద్ధి లేనిదే కోపముండునా? అజ్ఞానము లేనిదే ద్వైతబుద్ధి యుండునా? మాయాధీనుడై భగవంతుని నుండి వేఱైనజడజీవుడు ఈశ్వరునితో సమానము కాగలడా? (దో॥ 111. క,ఖ)

చౌ- కబహుఁ కి దుఖ సబ కర హిత తాకేఁ। తెహి కి దరిద్ర పరస మని జాకేఁ ॥
పరద్రోహీ కీ హోహిఁ నిసంకా। కామీ పుని కి రహహిఁ అకలంకా ॥ 1 ॥
బంస కి రహ ద్విజ అనహిత కీన్హేఁ। కర్మ కి హోహిఁ స్వరూపహి చీన్హేఁ ॥
కాహూ సుమతి కి ఖల సంగ జామీ। సుభ గతి పావ కి పరత్రియ గామీ ॥ 2 ॥
భవ కి పరహిఁ పరమాత్మా బిందక। సుఖీ కి హోహిఁ కబహుఁ హరినిందక ॥
రాజు కి రహఇ నీతి బిను జానేఁ। అఘ కి రహహిఁ హరిచరిత బఖానేఁ ॥ 3 ॥
పావన జస కి పున్య బిను హోఈ। బిను అఘ అజస కి పావఇ కోఈ ॥
లాభు కి కిఛు హరి భగతి సమానా। జెహి గావహిఁ శ్రుతి సంత పురానా ॥ 4 ॥
హాని కి జగ ఏహి సమ కిఛు భాఈ। భజిఅ న రామహి నర తను పాఈ ॥
అఘ కి పిసునతా సమ కఛు ఆనా। ధర్మ కి దయా సరిస హరిజానా ॥ 5 ॥
ఏహి బిధి అమితి జుగుతి మన గునఊఁ। ముని ఉపదేస న సాదర సునఊఁ ॥
పుని పుని సగున పచ్ఛ మైఁ రోపా। తబ ముని బోలెఉ బచన సకోపా ॥ 6 ॥
మూఢ పరమ సిఖ దేఉఁ న మానసి। ఉత్తర ప్రతిఉత్తర బహు ఆనసి ॥
సత్య బచన బిస్వాస న కరహీ। బాయస ఇవ సబహీ తే డరహీ ॥ 7 ॥
సఠ స్వపచ్ఛ తవ హృదయఁ బిసాలా। సపది హోహి పచ్ఛీ చండాలా ॥
లీన్హ శ్రాప మైఁ సీస చఢాఈ। నహిఁ కఛు భయ న దీనతా ఆఈ ॥ 8 ॥

ఇతరులమేలును కోరెడివానికి ఎన్నడైనను దుఃఖము కలుగునా? పరుసవేది కలిగియున్న వానిని దారిద్ర్యము బాధించునా? ఇతరులతో వైరమును పూనువాడు నిర్భయుడై యుండునా? కామియైన వాడు కళంక రహితుడగునా? బ్రాహ్మణుని బాధించిన వానివంశము నిలుచునా? తన (ఆత్మ) స్వరూపమును ఎఱిగినవాడు కర్మలయందు ఆసక్తుడైయుండునా? దుష్టులసాంగత్యము చేయుచున్నవానికి సుబుద్ధి కలుగునా? పరస్త్రీగమనము చేసినవానికి సద్గతి లభించునా? పరమాత్మతత్త్వమును ఎఱిగినవాడు జననమరణరూపచక్రములో పడునా? భగవంతుని నిందించెడువాడు సుఖపడునా? నీతితెలియకుండగనే రాజ్యము నిలుచునా? శ్రీహరి చరితమును గానము చేసినచో పాపములుండునా? పుణ్యకర్మలను చేయనిదే పవిత్రయశము ప్రాప్తమగునా? పాపము చేయనిదే అపయశము ప్రాప్తించునా? వేదములు, పురాణములు, సజ్జనులు గానము చేయు హరిభక్తిని మించిన లాభము మఱియొకటి యుండునా? సోదరా!

ప్రపంచములో మానవుడై జన్మించియు, శ్రీరామునిభజన చేయనిచో కలిగెడిహానితో సమానమైనది ఏదైననున్నదా? చాడీలు చెప్పుటకంటెను మఱియొక పాపమున్నదా? దయతో తుల్యమగు ధర్మము గలదా?'' హరివాహనా! గరుడుడా! ఈ విధముగా నేను తర్కించుకొనుచు ముని యుపదేశములను సాదరముగా విననైతిని. నేను పదేపదే సగుణోపాసనపక్షమున వాదించుచుండగా మునీశ్వరుడు కుపితుడై పలికెను. "ఓరీ మూర్ఖుడా! నేను నీకు ఉత్తమోత్తమమైన ఉపదేశమును ఇచ్చుచున్నను నీవు దానిని విశ్వసింపక పిడివాదము చేయుచుంటివి. నా సత్యవచనములపై నీకు విశ్వాసముకుదురుకొనలేదు. కాకివలె అన్నింటి యందును సంశయాత్ముడవైయుంటివి. నీ అభిప్రాయము మీదనే నీకు ఎక్కువ పట్టుదల యున్నది. నీవు వెంటనే చండాలపక్షియైన 'కాకి'వి కమ్ము'' నేను మునిశాపమును వినయముతో స్వీకరించితిని. దానివలన నాకు భయము గాని దైన్యముగాని కలుగలేదు. (చౌ॥ 1-8)

దో- తురత భయఉఁ మైఁ కాగ తబ, పుని ముని పద సిరు నాఇ ।
సుమిరి రామ రఘుబంస మని, హరషిత చలెఉఁ ఉడాఇ ॥ 112 (క) ॥
ఉమా జె రామ చరన రత, బిగత కామ మద క్రోధ ।
నిజ ప్రభుమయ దేఖహిఁ జగత, కెహి సన కరహిఁ బిరోధ ॥ 112 (ఖ) ॥

మునీశ్వరుని శాపప్రభావమున వెంటనే నేను కాకినైతిని. పిమ్మట ఆయనచరణములకు నమస్కరించి, రఘుకులశ్రేష్ఠుడైన శ్రీరాముని స్మరించుచు హర్షముతో ఎగిరి పోయితిని. (శివుడు పలుకుచున్నాడు) ఉమా! శ్రీరాముని చరణములయందు అనురక్తులును, కామము, అభిమానము, క్రోధము మున్నగువాటిని కలిగియుండని వారును, జగత్తంతయు రామ మయముగా చూచెదరు. మఱి వారికి ఎవరిపై ద్వేషముండును? (దో॥ 112. క,ఖ)

చౌ- సును ఖగేస నహిఁ కఛు రిషి దూషన । ఉర ప్రేరక రఘుబంస బిభూషన ॥
కృపాసింధు ముని మతి కరి భోరీ । లీన్హీ ప్రేమ పరిచ్ఛా మోరీ ॥ 1 ॥
మన బచ క్రమ మోహి నిజ జన జానా । ముని మతి పుని ఫేరీ భగవానా ॥
రిషి మమ మహత సీలతా దేఖీ । రామ చరన బిస్వాస బిసేషీ ॥ 2 ॥
అతి బిసమయ పుని పుని పఛితాఈ । సాదర ముని మోహి లీన్హ బొలాఈ ॥
మమ పరితోష బిబిధి బిధి కీన్హా । హరషిత రామమంత్ర తబ దీన్హా ॥ 3 ॥
బాలకరూప రామ కర ధ్యానా । కహెఉ మోహి ముని కృపానిధానా ॥
సుందర సుఖద మోహి అతి భావా । సో ప్రథమహిఁ మైఁ తుమ్హహి సునావా ॥ 4 ॥
ముని మోహి కఛుక కాల తహఁ రాఖా । రామచరితమానస తబ భాషా ॥
సాదర మోహి యహ కథా సునాఈ । పుని బోలే ముని గిరా సుహాఈ ॥ 5 ॥
రామచరిత సర గుప్త సుహావా । సంభు ప్రసాద తాత మైఁ పావా ॥
తోహి నిజ భగత రామ కర జానీ । తాతే మైఁ సబ కహెఉఁ బఖానీ ॥ 6 ॥

రామ భగతి జిన్హ కేఁ ఉర నాహీఁ । కబహుఁ న తాత కహిఅ తిన్హ పాహీఁ ॥
ముని మోహి బిబిధి భాఁతి సముఝావా । మైఁ సప్రేమ ముని పద సిరు నావా ॥ 7 ॥
నిజ కర కమల పరసి మమ సీసా। హరషిత ఆసిష దీన్హ మునీసా ॥
రామ భగతి అబిరల ఉర తోరేఁ । బసిహి సదా ప్రసాద అబ మోరేఁ ॥ 8 ॥

కాకభుశుండి పలికెను. “ఖగరాజా! గరుడుడా! వినుడు. శాపమిచ్చుటలో ‘లోమశ’ మహర్షి తప్పిదమేమియులేదు. రఘుకులభూషణుడైన శ్రీరాముడు అందఱి హృదయములకును స్ఫూర్తి ప్రదాత. దయాసాగరుడైన శ్రీరాముడు మునిబుద్ధిని భ్రమింపజేసి, నా భక్తిని పరీక్షించెను. మనోవాక్కర్మలచే ప్రభువు నన్ను తనసేవకునిగా గుర్తించి, ముని బుద్ధిని మఱల మార్చెను. ఋషి నా సహనమును, సౌశీల్యమును, శ్రీరాముని చరణములపై నాకు గల విశ్వాసమును గ్రహించెను. ముని అతి విస్మయముతో మాటి మాటికిని పశ్చాత్తాప పడెను. నన్ను ప్రేమాదరములతో పిలిచెను. నన్ను అనేకవిధముల సంతుష్టునిగా చేసి, ప్రసన్నచిత్తుడై నాకు తారక (రామ) మంత్రమును ఉపదేశించెను. దయానిధియైన ముని నాకు బాలస్వరూపుడైన శ్రీరామునిధ్యానవిధిని నేర్పెను. సుందరము, సుఖ ప్రదమూ అగు ఈ ధ్యానము నాకు మిక్కిలి రుచించెను. దానిని నేను నీకు ఇది వఱకే వినిపించితిని. ముని కొంతకాలము నన్ను అచటనే ఉండనిచ్చెను. పిదప ‘రామ చరితమానసము’ను వర్ణించెను. సాదరముగా నాకు ఈ కథను వినిపించి, మఱల మధుర వచనములను పలికెను. “నాయనా! రహస్యమైన సుందరమైన ఈ ‘రామచరిత మానసము’ అను సరోవరమును నేను శివుని అనుగ్రహముచే పొందితిని. నిన్ను నిజమైన శ్రీరామభక్తునిగా గుర్తించి, నీకు ఈ చరిత్రమును సవిస్తరముగా తెలిపితిని. హృదయమున రామ భక్తి కుదురుకొనని వానికి దీనిని ఎప్పుడును తెలుపరాదు.” మునీశ్వరుడు నాకు పెక్కురీతుల అనేకవిషయములను బోధించెను. నేను భక్తిపూర్వకముగా ఆయనచరణములకు నమస్కరించితిని. తన చల్లని కరకమలములతో నాతలను నిమురుచు హర్షముతో మునీశ్వరుడు “నా కృపచే నీ హృదయమున సర్వదా రామభక్తి ప్రగాఢమగుచుండును.” అని ఆశీర్వదించెను. (చౌ॥ 1-8)

దో- సదా రామ ప్రియ హోహు తుమ్హ, సుభ గున భవన అమాన ।
కామరూప ఇచ్ఛామరన, గ్యాన బిరాగ నిధాన ॥ 113(క) ॥
జెహిఁ ఆశ్రమ తుమ్హ బసబ పుని, సుమిరత శ్రీభగవంత ।
బ్యాపిహి తహఁ న అబిద్యా, జోజన ఏక ప్రజంత ॥ 113(ఖ) ॥

నీవు సర్వదా శ్రీరామునకు ప్రీతిపాత్రుడవగుదువు. శుభగుణములు నీలో కుదురుకొనును. నీవు కామరూపుడవు, మానరహితుడవు, జ్ఞానవైరాగ్యములకు నిధివి అయ్యెదవు. ఇచ్ఛా మృత్యువును కలిగియుండెదవు. భగవంతుని స్మరించుచు నీవు నివసించు ఆశ్రమమునకు ఒక యోజనము లోపల ‘అవిద్య’ అనగా మాయామోహప్రభావములు ఉండవు. (దో॥ 113. క,ఖ)

చౌ- కాల కర్మ గున దోష సుభాఊ । కఛు దుఖ తుమ్హహి న బ్యాపిహి కాఊ ॥
రామ రహస్య లలిత బిధి నానా। గుప్త ప్రగట ఇతిహాస పురానా ॥ 1 ॥

బిను శ్రమ తుమ్హ జానబ సబ సోఊ । నిత నవ నేహ రామ పద హోఊ ॥
జో ఇచ్ఛా కరిహహు మన మాహీఁ । హరి ప్రసాద కఛు దుర్లభ నాహీఁ ॥ 2 ॥
సుని ముని ఆసిష సున మతిధీరా । బ్రహ్మగిరా భఇ గగన గఁభీరా ॥
ఏవమస్తు తవ బచ ముని గ్యానీ । యహ మమ భగత కర్మ మన బానీ ॥ 3 ॥
సుని నభగిరా హరష మోహి భయఊ । ప్రేమ మగన సబ సంసయ గయఊ ॥
కరి బినతీ ముని ఆయసు పాఈ । పద సరోజ పుని పుని సిరు నాఈ ॥ 4 ॥
హరష సహిత ఏహిఁ ఆశ్రమ ఆయఉఁ । ప్రభు ప్రసాద దుర్లభ బర పాయఉఁ ॥
ఇహాఁ బసత మోహి సును ఖగ ఈసా । బీతే కలప సాత అరు బీసా ॥ 5 ॥
కరఉఁ సదా రఘుపతి గున గానా । సాదర సునహిఁ బిహంగ సుజానా ॥
జబ జబ అవధపురీఁ రఘుబీరా । ధరహిఁ భగత హిత మనుజ సరీరా ॥ 6 ॥
తబ తబ జాఇ రామ పుర రహఊఁ । సిసులీలా బిలోకి సుఖ లహఊఁ ॥
పుని ఉర రాఖి రామ సిసురూపా । నిజ ఆశ్రమ ఆవఉఁ ఖగభూపా ॥ 7 ॥
కథా సకల మైఁ తుమ్హహి సునాఈ । కాగ దేహ జెహిఁ కారన పాఈ ॥
కహిఉఁ తాత సబ ప్రస్న తుమ్హారీ । రామ భగతి మహిమా అతి భారీ ॥ 8 ॥

కాల, కర్మ, గుణ, దోష, స్వభావ జనితములైన దుఃఖములు నిన్ను ఆవరింపవు. ఇతిహాస పురాణములలో రామరహస్యములు కొన్ని గుప్తములు మఱి కొన్ని ప్రకటితములు. అవియన్నియును ఎట్టి శ్రమలేకయే నీకు కరతలామలకములగును. శ్రీరామునిచరణములపై నీ అనురాగము నిత్యనూతనముగా ప్రవృద్ధమానమగుచుండును. నీవు మనస్సున కోరినవన్నియును శ్రీహరికృపచే సులభముగా లభ్యములగును." ఓవైనతేయా! గరుడా! వినుము. 'లోమశ' మహర్షి ఆశీర్వాదమును విని, ఆకాశమునుండి గంభీరమైన బ్రహ్మవాణి ఇట్లు వినబడెను. "ఓ జ్ఞానీ! మునీ! నీ వచనములు సత్యములగును. ఇతడు మనోవాక్కర్మలచే నా భక్తుడు." ఆకాశవాణిని విని నేను హర్షించి, రామునియెడ ప్రేమమగ్నుడనైతిని. నా సందేహములు తొలగిపోయెను. తదనంతరము మునియాజ్ఞగైకొని, ఆతనిచరణకమలములకు పదే పదే ప్రణమిల్లి, హర్షోల్లాసములతో నేను ఈ ఆశ్రమమునకు వచ్చితిని. శ్రీరామునికృపచే నేను దుర్లభమైనవరమును పొందితిని. ఓ ఖగరాజా! నేను ఇచట ఇఱువది యేడు కల్పములనుండి నివసించుచుంటిని. శ్రీ రఘునాథుని గుణములను నిరంతరము గానముచేయుచుందును. జ్ఞానులైన పక్షులు ఆ గుణములను ప్రీతితో విනును. శ్రీ రఘువీరుడు భక్తులహితమునకై అయోధ్య యందు మానవావతారమును దాల్చినప్పుడు నేను ఆనగరమునకు వెళ్ళుచునే యుందును. ప్రభుబాల్యలీలలను గాంచి సంతోషించెదను. ఖగరాజా! శ్రీరాముని బాలరూపమును హృదయమున నిలుపుకొని, తిరిగి నా ఆశ్రమమునకు వచ్చెదను. నేను కాకి రూపమును పొందిన కథనంతయును నీకు వినిపించితిని. నాయనా! నీ ప్రశ్నలన్నింటికి ప్రత్యుత్తరమిచ్చితిని. నిజముగా రామభక్తిమహిమ మహోన్నతమైనది. (చౌ॥ 1-8)

దో- తాతే యహ తన మోహి ప్రియ, భయఉ రామ పద నేహ ।
నిజ ప్రభు దరసన పాయఉఁ, గఏ సకల సందేహ ॥ 114(క) ॥

ఈ కాకి రూపముననే నాకు శ్రీరామునిచరణములపై భక్తి ఏర్పడెను. ఈ రూపమునందే నాకు ప్రభుదర్శనము కలిగెను. నా సందేహములు అన్నియును దూరమాయెను. కావున ఈ రూపము నాకు అత్యంత ప్రియమైనది. (దో॥ 114. క)

మాసపారాయణము - ఇఱువది తొమ్మిదవ విరామము

భక్తి మార్గ వైశిష్ట్యము

దో- భగతి పచ్ఛ హఠ కరి రహెఉఁ, దీన్హి మహారిషి సాప ।
ముని దుర్లభ బర పాయఉఁ, దేఖహు భజన ప్రతాప ॥ 114 (ఖ) ॥

పట్టుదలతో నేను భక్తిమార్గమును అనుసరించితిని. దానివలన 'లోమశ' మహర్షి నన్ను శపించెను. కాని కడకు మునీశ్వరులకును దుర్లభమైన వరమును నేను పొందితిని. దైవభజన మహిమ అట్టిది. (దో॥ 114. ఖ)

చౌ- జే అసి భగతి జాని పరిహరహీం । కేవల గ్యాన హేతు శ్రమ కరహీం ॥
తే జడ కామధేను గృహఁ త్యాగీ । ఖోజత ఆకు ఫిరహిఁ పయ లాగీ ॥ 1 ॥
సును ఖగేస హరి భగతి బిహాఈ । జే సుఖ చాహహిఁ ఆన ఉపాఈ ॥
తే సఠ మహాసింధు బిను తరనీ। పైరి పార చాహహిఁ జడ కరనీ ॥ 2 ॥
సుని భుసుండి కే బచన భవానీ । బోలెఉ గరుడ హరషి మృదు బానీ ॥
తవ ప్రసాద ప్రభు మమ ఉర మాహీఁ । సంసయ సోక మోహ భ్రమ నాహీఁ ॥ 3 ॥
సునెఉఁ పునీత రామ గున గ్రామా । తుమ్హరీ కృపాఁ లహెఉఁ బిశ్రామా ॥
ఏక బాత ప్రభు పూఁఛఉఁ తోహీ । కహహు బుఝాఇ కృపానిధి మోహీ ॥ 4 ॥
కహహిఁ సంత ముని బేద పురానా । నహిఁ కఛు దుర్లభ గ్యాన సమానా ॥
సోఇ ముని తుమ్హ సన కహెఉ గొసాఈఁ । నహిఁ ఆదరెహు భగతి కీ నాఈఁ ॥ 5 ॥
గ్యానహి భగతిహి అంతర కేతా । సకల కహహు ప్రభు కృపా నికేతా ॥
సుని ఉరగారి బచన సుఖ మానా । సాదర బోలెఉ కాగ సుజానా ॥ 6 ॥
భగతిహి గ్యానహి నహిఁ కఛు భేదా । ఉభయ హరహిఁ భవ సంభవ ఖేదా॥
నాథ మునీస కహహిఁ కఛు అంతర । సావధాన సోఉ సును బిహంగబర ॥ 7 ॥
గ్యాన బిరాగ జోగ బిగ్యానా । ఏ సబ పురుష సునహు హరిజానా ॥
పురుష ప్రతాప ప్రబల సబ భాఁతీ । అబలా అబల సహజ జడ జాతీ ॥ 8 ॥

ఇట్టి భక్తిమహిమను ఎఱింగియు, దానిని విస్మరించి, కేవలము జ్ఞానమునకై శ్రమలతో సాధన చేయువారు తమఇంటిలోని కామధేనువును కాదని, పాలకై జిల్లేడుచెట్టును వెదకుచు తిరుగు వారగుదురు. ఖగరాజా! హరిభక్తిని వీడి, ఇతరోపాయములచే సుఖములను పొందగోరు జనులు మూర్ఖులు. ఆ జడులు ఓడ లేకుండగనే మహాసముద్రమును దాటబూనువారు (శివుడు పలుకుచున్నాడు) ఓ భవానీ! కాకభుశుండివచనములను విని, గరుత్మంతుడు ప్రసన్నచిత్తుడై మృదుమధురముగా కాకభుశుండితో ఇట్లు పలికెను. "ఓ ప్రభూ! మీ కృపవలన శ్రీరాముని పవిత్ర గుణములను వింటిని, శాంతిని పొందితిని. నా మనస్సున సందేహము, శోకము, మోహము భ్రమలు ఏ మాత్రమూ లేవు. ప్రభూ! మిమ్ము ఒకమాట అడిగెదను. దయానిధీ! నాకు విశదీకరింపుడు. జ్ఞానముతో సమానముగా దుర్లభమైనది ఏదియును లేదని, సజ్జనులు, మునులు, వేద పురాణములు తెల్పుట సువిదితము ఆ జ్ఞానమునే మీకు మునీశ్వరుడు విశదీకరించి యుండెను. కాని మీరు భక్తిమార్గమును వలె దానిని ఆదరింపలేదు. ఓ ప్రభూ! కృపానిధీ! జ్ఞానభక్తిమార్గముల భేదమేమి? ఇది యంతయు నాకు వివరింపుడు.'' ఖగరాజువచనములను విని, జ్ఞానియైన కాకభుశుండి సంతోషించి, సాదరముగా పలికెను. "భక్తి జ్ఞానములలో భేదమేమియు లేదు. ఈ రెండును సాంసారిక దుఃఖములను బాపును. కాని మునీశ్వరులు ఈ రెండింటి మధ్య కొంత భేదమున్నట్లు పేర్కొందురు. ఖగశ్రేష్ఠా! సావధానముగా వినుము. జ్ఞానము, యోగము, వైరాగ్యము, విజ్ఞానము- ఇవి యన్నియును పురుషవర్గమునకు చెందినవి. పురుషుని యందు ప్రతాపము ప్రబలమై యుండును. 'మాయ' స్త్రీ వర్గమునకు జెందినది. ఆమె స్వభావతః అబల. జన్మతః జడము (ప్రకృతి స్వరూపిణి). (చౌ॥ 1-8)

దో- పురుష త్యాగి సక నారిహి, జో బిరక్త మతి ధీర ।
న తు కామీ బిషయాబస, బిముఖ జో పద రఘుబీర ॥ 115 (క) ॥

కాని వైరాగ్యవంతుడు, ధీరబుద్ధియుఐన పురుషుడే స్త్రీఆకర్షణలకులోనుగాడు. విషయలంపటుడు, కాముకుడు, రఘువీరునకు విముఖుడు స్త్రీకి అధీనుడై యుండును. (దో॥ 115. క)

సో- సోఉ ముని గ్యాననిధాన, మృగనయనీ బిధు ముఖ నిరఖి ।
బిబస హోఇ హరిజాన, నారి బిష్ను మాయా ప్రగట ॥ 115 (ఖ) ॥

అట్లే జ్ఞానఖనులైన మునులుగూడ 'మృగనయన'యు చంద్రముఖియు ఐన స్త్రీని చూచి, ఆమెకు అధీనులయ్యెదరు. గరుడుడా! విష్ణుభగవానునిమాయయే సాక్షాత్తు స్త్రీరూపమున ప్రకటితమగును. (సో॥ 115. ఖ)

చౌ- ఇహాఁ న పచ్ఛపాత కఛు రాఖఉఁ । బేద పురాన సంత మత భాషఉఁ ॥
మోహ న నారి నారి కేఁ రూపా । పన్నగారి యహ రీతి అనూపా ॥ 1 ॥
మాయా భగతి సునహు తుమ్హ దోఊ। నారి బర్గ జానఇ సబ కోఊ ॥
పుని రఘుబీరహి భగతి పిఆరీ । మాయా ఖలు నర్తకీ బిచారీ ॥ 2 ॥
భగతిహి సానుకూల రఘురాయా । తాతే తెహి డరపతి అతి మాయా ॥
రామ భగతి నిరుపమ నిరుపాధీ। బసఇ జాసు ఉర సదా అబాధీ ॥ 3 ॥

తెహి బిలోకి మాయా సకుచాఈ । కరి న సకఇ కఛు నిజ ప్రభుతాఈ ॥
అస బిచారి జే ముని బిగ్యానీ । జాచహిఁ భగతి సకల సుఖ ఖానీ ॥ 4 ॥

నేను పక్షపాతవైఖరితో చెప్పుటలేదు. వేదపురాణములు, సజ్జనులు నుడివిన ప్రామాణిక సిద్ధాంతమునే తెల్పుచున్నాను. ఒక స్త్రీ మఱియొక స్త్రీ రూపమును జూచి మోహము చెందదు. ఇది విలక్షణమైన రీతి. మాయ, భక్తి ఈరెండును స్త్రీ వర్గమునకు చెందినవనుట సుప్రసిద్ధము. శ్రీ రఘువీరునకు ప్రియమైనది భక్తి. మాయ కేవలము నర్తకిమాత్రమే. శ్రీరాముడు విశేషముగా భక్తిని ఆదరించును. కావున మాయ ఆయనకు భయపడును, నిరుపమ, నిరుపాధికమైన రామభక్తిని హృదయములో నింపుకొనినవానిని జూచి, మాయ భయపడును. ఆతనిపై మాయ తన ప్రభావమును చూపజాలదు. ఇట్లు యోచించియే విజ్ఞానులైన మునులు సమస్తసుఖములకు ఖనియైన భక్తిమార్గమునకే మొగ్గు చూపుదురు. (చౌ॥ 1-4)

దో- యహ రహస్య రఘునాథ కర, బేగి న జానఇ కోఇ ।
జో జానఇ రఘుపతి కృపాఁ, సపనెహుఁ మోహ న హోఇ ॥ 116(క) ॥
ఔరఉ గ్యాన భగతి కర, భేద సునహు సుప్రబీన ।
జో సుని హోఇ రామ పద, ప్రీతి సదా అబిఛీన ॥ 116(ఖ) ॥

ఈ రామభక్తిరహస్యమును ఎవ్వరును త్వరగా గ్రహింపజాలరు. శ్రీ రఘునాథుని కృపచే ఈ రహస్యవిషయమును తెలిసికొనినవానిని కలలోగూడ మోహము తాకజాలదు. ధీరమతీ! గరుడుడా! జ్ఞానభక్తి మార్గములమధ్య మఱియొకరహస్యమున్నది. దానిని వినుటవలన శ్రీరామునిచరణములయందు అవిచ్ఛిన్నమైన (అఖండమైన) భక్తి జనించును. (దో॥ 116. క,ఖ)

చౌ- సునహు తాత యహ అకథ కహానీ । సముఝత బనఇ న జాఇ బఖానీ ॥
ఈస్వర అంస జీవ అబినాసీ । చేతన అమల సహజ సుఖ రాసీ ॥ 1 ॥
సో మాయాబస భయఉ గొసాఈఁ । బఁధ్యో కీర మరకట కీ నాఈఁ ॥
జడ చేతనహి గ్రంథి పరి గఈ । జదపి మృషా ఛూటత కఠినఈ ॥ 2 ॥
తబ తే జీవ భయఉ సంసారీ । ఛూట న గ్రంథి న హోఇ సుఖారీ ॥
శ్రుతి పురాన బహు కహెఉ ఉపాఈ । ఛూట న అధిక అధిక అరుఝాఈ ॥ 3 ॥
జీవ హృదయఁ తమ మోహ బిసేషీ । గ్రంథి ఛూట కిమి పరఇ న దేఖీ ॥
అస సంజోగ ఈస జబ కరఈ । తబహుఁ కదాచిత సో నిరుఅరఈ ॥ 4 ॥
సాత్త్విక శ్రద్ధా ధేను సుహాఈ । జౌఁ హరి కృపాఁ హృదయఁ బస ఆఈ ॥
జప తప బ్రత జమ నియమ అపారా । జే శ్రుతి కహ సుభ ధర్మ అచారా ॥ 5 ॥
తెఇ తృన హరిత చరై జబ గాఈ । భావ బచ్ఛ సిసు పాఇ పేన్హాఈ ॥
నోఇ నిబృత్తి పాత్ర బిస్వాసా । నిర్మల మన అహీర నిజ దాసా ॥ 6 ॥

పరమ ధర్మమయ పయ దుహి భాఈ । అవటై అనల అకామ బనాఈ ॥
తోష మరుత తబ ఛమాఁ జుడావై । ధృతి సమ జావను దేఇ జమావై॥ 7 ॥
ముదితాఁ మథై బిచార మథానీ । దమ అధార రజు సత్య సుబానీ॥
తబ మథి కాఢి లెఇ నవనీతా । బిమల బిరాగ సుభగ సుపునీతా॥ 8 ॥

నాయనా! ఈ అకథనీయకథను వినుము. ఇది అనుభవైకవేద్యము. వర్ణించుటకు అలవి గానిది. జీవుడు ఈశ్వరుని అంశయే. కావున అతడు శాశ్వతుడు, చేతనుడు, నిర్మలుడు, స్వభావతః సుఖనిధానము. స్వామీ! అట్టి జీవుడు మాయావశుడై, చిలుకవలె, కోతివలె తనకుతానై బంధములలో చిక్కుపడుచుండును. ఈ విధముగా జడచేతనములు ముడివడియున్నవి. ఆ ముడి అసత్యమేయైనను దానినుండి బయటపడి ముక్తిని పొందుట మిక్కిలికష్టము. ఆకారణమున జీవుడు జననమరణచక్రములో చిక్కుపడును. ఆ ముడి విడువదు. అతనికి సుఖము అబ్బదు. ఈ విషయమున వేదపురాణములు పెక్కు ఉపాయములను సూచించినవి. కాని ఆ ముడినుండి విముక్తిలభింపదు. పైగా అది ఇంకను గట్టిపడును. జీవునిహృదయములో మోహమనెడి అజ్ఞానాంధకారము దట్టముగా అలముకొనియుండును. దానివలన ముడి కనబడదు. ఇక ఆముడి ఎట్లు విడివడును. మునుముందు చెప్పబడురీతిగా ఈశ్వరానుగ్రహమున పరిస్థితులు అనుకూలించినచో ఆ ముడి ఎప్పుడో ఒకప్పుడు విడి పోవును. భగవత్కృపచే సాత్త్వికశ్రద్ధయనెడి అందమైన ఆవు హృదయమనెడి ఇంటిలో నివసించినచో, అది వేదోక్తమైన జపతపోవ్రతయమనియమాదికల్యాణప్రదమైన ధర్మాచరణమను పచ్చనిగడ్డిని మేసినప్పుడు ఆస్తికభావములనెడి దూడలను పొంది, దానిపొదుగునుండి పాలు రాసాగును. నివృత్తి మార్గము (విషయవాసనా ప్రపంచమునుండి ముక్తి) ఆవు వెనుక కాళ్లకు కట్టుత్రాడు. విశ్వాసమే దోహన పాత్ర. నిర్మలమైనమనస్సే పాలను పితికెడిదాసుడు(దోగ్ధ). సోదరా! ఈ విధముగా పరమధర్మమయక్షీరములను పిదికి, వాటిని నిష్కామభావమనెడి 'మంటపై' బాగుగా కాగబెట్టవలెను. క్షమాసంతోషములనెడి వాయువులు ఆపాలను చల్లార్చును. ధైర్యము, శమము వాటిని పెఱుగుగా జేయును. తత్త్వవిచారమనెడి కవ్వమునకు దమమనెడిస్తంభమును ఆలంబనముగా జేసి, ప్రసన్నత్వమనెడికుండలో ఆ కవ్వమును చేర్చి, సత్యము, మధురవచనములనెడి త్రాడును ఆ కవ్వమునకు చుట్టవలెను. పిదప ఆ త్రాడు సహాయమున కవ్వముతో ఆ పెఱుగును మథింపవలెను. అపుడు దానినుండి వైరాగ్యమనెడి శుద్ధమనోహర పవిత్రమైన వెన్న వచ్చును. (చౌ॥ 1-8)

దో- జోగ అగిని కరి ప్రగట తబ, కర్మ సుభాసుభ లాఇ ।
బుద్ధి సిరావై గ్యాన ఘృత, మమతా మల జరి జాఇ ॥ 117(క) ॥
తబ బిగ్యానరూపినీ, బుద్ధి బిసద ఘృత పాఇ ।
చిత్త దిఆ భరి ధరై దృఢ, సమతా దిఅటి బనాఇ ॥ 117(ఖ) ॥
తీని అవస్థా తీని గున, తెహి కపాస తేఁ కాఢి ।
తూల తురీయ సఁవారి పుని, బాతీ కరై సుగాఢి ॥ 117(గ) ॥

అప్పుడు యోగాగ్ని (మనస్సును భగవంతుని యందు లయమొనర్చుట) యందు శుభాశుభ కర్మలనెడి ఇంధనములతో ఆ వెన్నను కాచవలెను. మమతయనెడి మఱికి మాడిపోయి, జ్ఞానమనెడి నెయ్యిమిగులును. అప్పుడు నిశ్చలబుద్ధితో దానిని చల్లార్చ వలెను. విజ్ఞానరూపమైన బుద్ధి స్వచ్ఛమైన ఆ సద్యోఘృతమును పొంది, చిత్తమను

ప్రమిదలో నింపవలెను. సమతయను సెమ్మెను సిద్ధపరచి, దానిపై ఈ ప్రమిదెను భద్రముగా నుంచవలెను. జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలును, సత్త్వరజస్తమోగుణములును అనెడి ప్రత్తినుండి తురీయావస్థ యనెడి శుభ్రమైన దూదిని తీసి, దానితో చక్కనివత్తిని సిద్ధపఱచ వలెను. దానిని (ఆ వత్తిని) జ్ఞానమనెడి నేతితో తడుపవలెను.

(దో॥ 117. క,ఖ,గ)

సో-ఏహి బిధి లేసై దీప, తేజ రాసి బిగ్యానమయ।
జాతహిఀ జాసు సమీప, జరహిఀ మదాదిక సలభ సబ ॥ 117(ఘ) ॥

ఈ విధముగా తత్త్వజ్ఞానమనెడి తేజోమయమైనదీపమును వెలిగింపవలెను. దానిని సమీపింపగనే మదము మొదలగు అరిషడ్వర్గములనెడి శలభము(దీపపు పురుగు)లు మసియై పోవును. (సో॥ 117. ఘ)

చౌ- సోహమస్మి ఇతి బృత్తి అఖండా । దీప సిఖా సోఇ పరమ ప్రచండా ॥
ఆతమ అనుభవ సుఖ సుప్రకాసా। తబ భవ మూల భేద భ్రమ నాసా ॥ 1 ॥
ప్రబల అబిద్యా కర పరివారా । మోహ ఆది తమ మిటఇ అపారా ॥
తబ సోఇ బుద్ధి పాఇ ఉఀజిఆరా । ఉర గృహఀ బైఠి గ్రంథి నిరుఆరా ॥ 2 ॥
ఛోరన గ్రంథి పావ జౌఀ సోఈ । తబ యహ జీవ కృతారథ హోఈ ॥
ఛోరత గ్రంథి జాని ఖగరాయా । బిఘ్న అనేక కరఇ తబ మాయా॥ 3 ॥
రిద్ధి సిద్ధి ప్రేరఇ బహు భాఈ। బుద్ధిహి లోభ దిఖావహిఀ ఆఈ ॥
కల బల ఛల కరి జాహిఀ సమీపా । అంచల బాత బుఝావహిఀ దీపా ॥ 4 ॥
హోఇ బుద్ధి జౌఀ పరమ సయానీ । తిన్హ తన చితవ న అనహిత జానీ॥
జౌఀ తెహి బిఘ్న బుద్ధి నహిఀ బాధీ । తౌ బహోరి సుర కరహిఀ ఉపాధీ ॥ 5 ॥
ఇంద్రీఀ ద్వార ఝరోఖా నానా । తహఀ తహఀ సుర బైఠే కరి థానా ॥
ఆవత దేఖహిఀ బిషయ బయారీ । తే హఠి దేహిఀ కపాట ఉఘారీ ॥ 6 ॥
జబ సో ప్రభంజన ఉర గృహఀ జాఈ । తబహిఀ దీప బిగ్యాన బుఝాఈ ॥
గ్రంథి న ఛూటి మిటా సో ప్రకాసా । బుద్ధి బికల భఇ బిషయ బతాసా ॥ 7 ॥
ఇంద్రిన్హ సురన్హ న గ్యాన సోహాఈ । బిషయ భోగ పర ప్రీతి సదాఈ ॥
బిషయ సమీర బుద్ధి కృత భోరీ। తెహి బిధి దీప కో బార బహోరీ ॥ 8 ॥

"సోహమస్మి" (పరబ్రహ్మమే నేను) ఇది అఖండమైన జ్యోతి. అదియే జ్ఞానదీపముయొక్క ప్రచండదీపశిఖ. ఆత్మజ్ఞానమనెడి సుఖప్రదమైన సముజ్జ్వలప్రకాశము వ్యాపించినప్పుడు సంసార బంధములకు మూలకారణమైన భేదరూపభ్రమలు తొలగిపోవును. అవిద్య యొక్క ప్రబల పరివారమైన మోహము మొదలగు తమస్సులు పటాపంచలగును. అప్పుడు ఆ విజ్ఞాన రూపమగు బుద్ధి ఆత్మానుభవ ప్రకాశమును పొంది, హృదయమనెడి ఇంటిలో

కూర్చొని, జడచేతనగ్రంధిని విప్పివేయును. ఈ విజ్ఞాన రూపమగు బుద్ధి ఈ జడచేతన గ్రంధిని విప్పగలిగినచో ఆ జీవుడు కృతార్థుడగును. కాని ఖగరాజా! గరుడుడా! ఆ ముడి విడిపోవుచున్నట్లు తెలియగనే మాయ మఱల అనేక విఘ్నములను కల్పించును. అది బుద్ధి సిద్ధులనెడి పెక్కు అంతరాయములను పంపును. అవి వచ్చి బుద్ధిని ప్రలోభపఱచును. అవి కళలు, బలము, మోసములు అనెడి రూపములతో సమీపించి, తమ కొంగుగాలితో జ్ఞానరూపశిఖను ఆర్పివేయును. ఒకవేళ బుద్ధి వికసించినచో ఇవియు తనకు హానిని గూర్చునవియని తెలిసికొని, వాటివైపే చూడడు. ఇట్లు మాయ కల్గించు విఘ్నములచే బుద్ధిబాధింపబడనిచో దేవతలు విఘ్నములను సృష్టించెదరు. హృదయమనెడి గృహమునకు ఇంద్రియములనెడి వాతాయనములు (కిటికీలు) కలవు. అట్టి ప్రతిగవాక్షము(కిటికీ)పై దేవతలు కూర్చుందురు. విషయములనెడి వాయువులు వచ్చుటను గమనింపగానే వారు ఆ కిటికీలను పట్టుబట్టి తెఱచెదరు. హృదయమనెడి ఇంటిలోనికి ఆ పెనుగాలులు ప్రవేశింపగనే విజ్ఞాన దీపము ఆఱిపోవును. ముడి విడిపోదు సరిగదా! ఆత్మానుభవ ప్రకాశముగూడ ఆఱిపోవును. విషయపవనములచే బుద్ధి వికలమైపోవును. చేసినసాధనయంతయు వమ్మైపోవును. ఏలనన ఇంద్రియములకును, వాటిఅధిష్ఠానదేవతలకును జ్ఞానము రుచింపదు. వారికి విషయభోగముల యందే సర్వదా ఆసక్తి మెండు. బుద్ధియు విషయభోగములచే కొట్టబడినచో జ్ఞానదీపము మఱల ఏ విధముగా ప్రజ్వరిల్లును? (చౌ॥ 1-8)

దో- తబ ఫిరి జీవ బిబిధి బిధి, పావఇ సంసృతి క్లేస।
హరి మాయా అతి దుస్తర, తరి న జాఇ బిహగేస ॥ 118(క) ॥
కహత కఠిన సముఝత కఠిన, సాధత కఠిన బిబేక।
హోఇ ఘునాచ్ఛర న్యాయ జౌఁ, పుని ప్రత్యూహ అనేక ॥ 118(ఖ) ॥

జ్ఞానదీపము ఆఱిపోవుటవలన జీవుడు మఱల వివిధములైన జననమరణపరంపరలలో క్లేశములపాలగును. ఖగరాజా! హరిమాయను తప్పించుకొనుట మిక్కిలి కష్టము. దానిని దాటుట అసాధ్యము ఈ వివేకమును(జ్ఞానమును) గ్రహించుట, వ్యక్త పఱచుట, సాధన చేయుటగూడ కష్టము. ఘుణాక్షరన్యాయమున అట్టి జ్ఞానముప్రాప్తించినను దానిని రక్షించుకొనుటలో అనేక కష్టములున్నవి. (దో॥ 118. క,ఖ)

చౌ- గ్యాన పంథ కృపాన కై ధారా। పరత ఖగేస హోఇ నహిఁ బారా ॥
జో నిర్బిఘ్న పంథ నిర్బహఈ। సో కైవల్య పరమ పద లహఈ ॥ 1 ॥
అతి దుర్లభ కైవల్య పరమ పద। సంత పురాన నిగమ ఆగమ బద ॥
రామ భజత సోఇ ముకుతి గోసాఈఁ। అనఇచ్ఛిత ఆవఇ బరిఆఈఁ ॥ 2 ॥
జిమి థల బిను జల రహి న సకాఈ। కోటి భాఁతి కోఉ కరై ఉపాఈ ॥
తథా మోచ్ఛ సుఖ సును ఖగరాఈ। రహి న సకఇ హరి భగతి బిహాఈ ॥ 3 ॥
అస బిచారి హరి భగత సయానే। ముక్తి నిరాదర భగతి లుభానే ॥
భగతి కరత బిను జతన ప్రయాసా। సంసృతి మూల అబిద్యా నాసా ॥ 4 ॥
భోజన కరిఅ తృపితి హిత లాగీ। జిమి సో అసన పచవై జఠరాగీ ॥
అసి హరిభగతి సుగమ సుఖదాఈ। కో అస మూఢ న జాహి సోహాఈ ॥ 5 ॥

జ్ఞానమార్గము అసిధారావ్రతముతో సమానము. ఓఖగేశా! ఈ మార్గమునందలి సాధకులదీక్ష ఎప్పుడైనను సడలవచ్చును. ఈ మార్గమును నిర్విఘ్నముగా అనుసరించువారే అతిదుర్లభమైన పరమపదమును చేరుదురు. కైవల్యమును పొందుట అత్యంతక్లిష్ట కార్యమని సజ్జనులు, వేద శాస్త్ర పురాణములు, ప్రాజ్ఞులు నుడివెదరు. కాని ఓ మహాత్మా! దుర్లభమైన ఆ ముక్తియే రాముని భజించుటవలన కోరకున్నను లభించును. ఆధారము లేనిదే ఆధేయము నిలువదు. ఎన్ని ఉపాయములు పన్నినను, నేల లేనిదే నీరు నిలువదు. అట్లే భగవద్భక్తి లేనిదే మోక్షసుఖము స్థిరముగానుండదు. ఈ విషయమును గ్రహించి, దక్షులైన హరిభక్తులు భక్తిమార్గమునే కోరుకొనుచు, ముక్తిపై ధ్యాసను ఉంచరు. ఎట్టి యత్నమూ, శ్రమయు లేకుండగనే జననమరణ పరంపరకు కారణమైన అవిద్య భక్తితత్పరులనుండి దూరమగును. భోజనము చేసినచో కడుపు నిండును. సంతృప్తి కల్గును. ఆ భుజించినపదార్థము మనప్రయత్నము లేకుండగనే జఠరాగ్నిచే జీర్ణము కావింపబడును. అట్లే హరిభక్తి సంతృప్తి కలిగించును. అది సులభము, సుఖ ప్రదము. ఇది రుచింపని వాడు నిజముగా మూఢుడే. (చౌ॥ 1-5)

దో- సేవక సేబ్య భావ బిను, భవ న తరిఅ ఉరగారి ।
భజహు రామ పద పంకజ, అస సిద్ధాంత బిచారి ॥ 119 (క) ॥
జో చేతన కహఁ జడ కరఇ, జడహి కరఇ చైతన్య ।
అస సమర్థ రఘునాయకహి, భజహిఁ జీవ తే ధన్య ॥ 119 (ఖ) ॥

ఓ ఉరగారీ! గరుడుడా! 'నేను సేవకుడను, శ్రీరామచంద్రప్రభువు నాకు స్వామి' అను భావము లేనిదే సంసారసాగరమును దాటుట సంభవమేగాదు. ఈ సిద్ధాంతమును విశ్వసించి, శ్రీరామ చరణకమలములను భజింపుము. చేతనమును జడముగను, జడమును చేతనముగను జేయుటకు సమర్థుడైన రఘునాథుని భజించు వారలు ధన్యులు. (దో॥ 119. క,ఖ)

చౌ- కహెఉఁ గ్యాన సిద్ధాంత బుఝాఈ । సునహు భగతి మని కై ప్రభుతాఈ ॥
రామ భగతి చింతామని సుందర । బసఇ గరుడ జాకే ఉర అంతర ॥ 1 ॥
పరమ ప్రకాస రూప దిన రాతీ । నహిఁ కఛు చహిఅ దిఆ ఘృత బాతీ ॥
మోహ దరిద్ర నికట నహిఁ ఆవా । లోభ బాత నహిఁ తాహి బుఝావా ॥ 2 ॥
ప్రబల అబిద్యా తమ మిటి జాఈ। హారహిఁ సకల సలభ సముదాఈ ॥
ఖల కామాది నికట నహిఁ జాహీఁ । బసఇ భగతి జాకే ఉర మాహీఁ ॥ 3 ॥
గరల సుధాసమ అరి హిత హోఈ । తెహి మని బిను సుఖ పావ న కోఈ ॥
బ్యాపహిఁ మానస రోగ న భారీ । జిన్హ కే బస సబ జీవ దుఖారీ ॥ 4 ॥
రామ భగతి మని ఉర బస జాకేఁ । దుఖ లవలేస న సపనెహుఁ తాకేఁ ॥
చతుర సిరోమని తెఇ జగ మాహీఁ । జే మని లాగి సుజతన కరాహీఁ ॥ 5 ॥
సో మని జదపి ప్రగట జగ అహఈ । రామ కృపా బిను నహిఁ కొఉ లహఈ ॥
సుగమ ఉపాయ పాఇబే కేరే । నర హతభాగ్య దేహిఁ భటభేరే ॥ 6 ॥

పావన పర్బత బేద పురానా । రామ కథా రుచిరాకర నానా ॥
మర్మీ సజ్జన సుమతి కుదారీ । గ్యాన బిరాగ నయన ఉరగారీ ॥ 7 ॥
భావ సహిత ఖోజఇ జో ప్రానీ । పావ భగతి మని సబ సుఖ ఖానీ ॥
మోరేం మన ప్రభు అస బిస్వాసా । రామ తె అధిక రామ కర దాసా॥ 8 ॥
రామ సింధు ఘన సజ్జన ధీరా । చందన తరు హరి సంత సమీరా॥
సబ కర ఫల హరి భగతి సుహాఈ । సో బిను సంత న కాహూఁ పాఈ ॥ 9 ॥
అస బిచారి జోఇ కర సతసంగా। రామ భగతి తెహి సులభ బిహంగా ॥ 10 ॥

ఓ ఖగరాజా! నేను జ్ఞానమార్గసిద్ధాంతమును విశదీకరించితిని. ఇప్పుడు భక్తియనెడి మణి మహిమనుగూర్చి వినుము. రామభక్తి మహిమాన్వితమైన సుందరచింతామణి. దీనిని హృదయమున ధరించువాడు స్వయముగా అహర్నిశలు ప్రకాశమానుడగును. అతనికి నేయి, వత్తి, దీపము అవసరము లేదు. మోహమనెడి దారిద్ర్యము అతనిని సమీపింప జాలదు. ఏలనన ఈ చింతామణి స్వయంప్రకాశకము. లోభమనెడి వాయువు దానిని ఆర్పజాలదు. దానికాంతితో అవిద్యయనెడి గాఢాంధకారము పటాపంచలగును. మదాదిదీపపుపురుగుల సమూహము పరాజితమగును. భక్తి పరిపూర్ణహృదయునిచెంతకు కామక్రోధాదిదుష్టులు రానేరారు. అతనికి విషముగూడ అమృతమువంటిదేయగును, శత్రువు మిత్రుడగును. ఆ భక్తిమణిలేనిచో ఎవ్వడును సుఖశాంతులను పొందజాలడు. లోకమును పీడించునట్టి మానసజాడ్యములు శ్రీరామభక్తి యనెడి మణిని హృదయమున ధరించిన వానిని ఏమాత్రము పీడింపజాలవు. కలలోగూడ అతనిని దు:ఖములంటవు. ఈ మణికై ప్రయత్నించువారు ఉత్తమోత్తములు, దక్షులు. ఈ మణి జగత్తులో ప్రత్యక్షముగనే యున్నను శ్రీరాముని అనుగ్రహములేనిదే అది ఎవ్వరికిని లభ్యము గాదు. అది సులభముగా ప్రాప్తించునదియేయైనను భాగ్య హీనులు దానియెడ నిరాదరణమును చూపుచు క్లిష్ట మార్గములను అనుసరింతురు. వేదపురాణములు పవిత్రపర్వతములు. శ్రీరాముని వివిధ గాథలు ఆ పర్వతమునందలి అందచందాలగనులు. ఈ గనులమర్మములు సజ్జనులకే ఎఱుక. పదునైనబుద్ధి ఈగనిని త్రవ్వి ఆ మణిని వెలికిదీయు గునపము. గరుడుడా! జ్ఞాన వైరాగ్యములు ఆయన నేత్రములు. ప్రేమతో అన్వేషించు వారే సుఖనిధియైన ఆభక్తి మణిని పొందగలరు. ప్రభూ! శ్రీరామునికంటెను ఆయనభక్తులే గొప్పవారని నా విశ్వాసము. శ్రీరాముడు జలనిధియైనచో ధీరులైన సజ్జనులు జలదములు. శ్రీహరి చందనవృక్షమైనచో సజ్జనులు గంధవహులు (వాయువులు). అనన్యమైన హరిభక్తియే అన్నిసాధనలఫలము. సత్పురుషులసహకారము లేనిదే ఎవ్వరును దానిని పొందలేరు. గరుడుడా! ఇట్లు యోచన చేసి, సత్సాంగత్యము చేయువారికే శ్రీరామభక్తి సులభముగా లభించును. (చౌ॥ 1-10)

దో- బ్రహ్మ పయోనిధి మందర, గ్యాన సంత సుర ఆహిఁ ।
కథా సుధా మథి కాఢహిఁ, భగతి మధురతా జాహిఁ ॥ 120(క) ॥
బిరతి చర్మ అసి గ్యాన మద, లోభ మోహ రిపు మారి ।
జయ పాఇఅ సో హరి భగతి, దేఖు ఖగేస బిచారి ॥ 120 (ఖ) ॥

బ్రహ్మ (వేదములు) ఒక సముద్రము. జ్ఞానమే ఒక మందరాచలము. సజ్జనులే దేవతలు. ఈ సముద్రమును మథించువారు రామకథ' యనెడి అమృతమును వెలికితీయగలరు. ఆ కథామృతములో భక్తిమాధుర్యము మిళితమై యుండును. వైరాగ్యమనుడాలుతో తనరక్షణ చేసి కొనుచు జ్ఞానమనెడి ఖడ్గముతో మదమోహలోభాది శత్రువులను సంహరించి, విజయమును సాధించునది శ్రీహరిభక్తియే. ఖగరాజా! ఆలోచింపుము. (దో॥ 120. క,ఖ)

సప్త ప్రశ్నలు - సమాధానములు

చౌ- పుని సప్రేమ బోలెఉ ఖగరాఊ । జౌఁ కృపాల మొహి ఊపర భాఊ ॥
నాథ మోహి నిజ సేవక జానీ । సప్త ప్రస్న మమ కహహు బఖానీ ॥ 1 ॥
ప్రథమహిఁ కహహు నాథ మతిధీరా । సబ తే దుర్లభ కవన సరీరా ॥
బడ దుఖ కవన కవన సుఖ భారీ । సోఉ సంఛేపహిఁ కహహు బిచారీ ॥ 2 ॥
సంత అసంత మరమ తుమ్హ జానహు । తిన్హ కర సహజ సుభావ బఖానహు ॥
కవన పున్య శ్రుతి బిదిత బిసాలా । కహహు కవన అఘ పరమ కరాలా ॥ 3 ॥
మానస రోగ కహహు సముఝాఈ । తుమ్హ సర్బగ్య కృపా అధికాఈ ॥
తాత సునహు సాదర అతి ప్రీతీ । మైఁ సంఛేప కహఉఁ యహ నీతీ ॥ 4 ॥
నర తన సమ నహిఁ కవనిఉ దేహీ । జీవ చరాచర జాచత తేహీ ॥
నరక స్వర్గ అపబర్గ నిసేనీ । గ్యాన బిరాగ భగతి సుభ దేనీ ॥ 5 ॥
సో తను ధరి హరి భజహిఁ న జే నర । హోహిఁ బిషయ రత మంద మంద తర ॥
కాఁచ కిరిచ బదలేఁ తే లేహీఁ । కర తే డారి పరస మని దేహీఁ ॥ 6 ॥
నహిఁ దరిద్ర సమ దుఖ జగ మాహీఁ । సంత మిలన సమ సుఖ జగ నాహీఁ ॥
పర ఉపకార బచన మన కాయా । సంత సహజ సుభాఉ ఖగరాయా ॥ 7 ॥
సంత సహహిఁ దుఖ పరహిత లాగీ । పరదుఖ హేతు అసంత అభాగీ ॥
భూర్జ తరూ సమ సంత కృపాలా । పరహిత నితి సహ బిపతి బిసాలా ॥ 8 ॥
సన ఇవ ఖల పర బంధన కరఈ । ఖాల కఢాఇ బిపతి సహి మరఈ ॥
ఖల బిను స్వారథ పర అపకారీ । అహి మూషక ఇవ సును ఉరగారీ ॥ 9 ॥
పర సంపదా బినాసి నసాహీఁ । జిమి ససి హతి హిమ ఉపల బిలాహీఁ ॥
దుష్ట ఉదయ జగ ఆరతి హేతూ । జథా ప్రసిద్ధ అధమ గ్రహ కేతూ ॥ 10 ॥
సంత ఉదయ సంతత సుఖకారీ । బిస్వ సుఖద జిమి ఇందు తమారీ ॥
పరమ ధర్మ శ్రుతి బిదిత అహింసా । పర నిందా సమ అఘ న గరీసా ॥ 11 ॥

హర గుర నిందక దాదుర హోఈ । జన్మ సహస్ర పావ తన సోఈ ॥
ద్విజ నిందక బహు నరక భోగ కరి । జగ జనమఇ బాయస సరీర ధరి ॥ 12 ॥
సుర శ్రుతి నిందక జే అభిమానీ । రౌరవ నరక పరహిఁ తే ప్రానీ ॥
హోహిఁ ఉలూక సంత నిందా రత । మోహ నిసా ప్రియ గ్యాన భాను గత ॥ 13 ॥
సబ కై నిందా జే జడ కరహీఁ । తే చమగాదుర హోఇ అవతరహీఁ ॥
సునహు తాత అబ మానస రోగా । జిన్హ తే దుఖ పావహిఁ సబ లోగా ॥ 14 ॥
మోహ సకల బ్యాధిన్హ కర మూలా । తిన్హ తే పుని ఉపజహిఁ బహు సూలా ॥
కామ బాత కఫ లోభ అపారా। క్రోధ పిత్త నిత ఛాతీ జారా ॥ 15 ॥
ప్రీతి కరహిఁ జౌఁ తీనిఉ భాఈ । ఉపజఇ సన్యపాత దుఖదాఈ ॥
బిషయ మనోరథ దుర్గమ నానా । తే సబ సూల నామ కో జానా ॥ 16 ॥
మమతా దాదు కండు ఇరషాఈ । హరష బిషాద గరహ బహుతాఈ॥
పర సుఖ దేఖి జరని సోఇ ఛఈ । కుష్ట దుష్టతా మన కుటిలఈ ॥ 17 ॥
అహంకార అతి దుఖద డమరుఆ। దంభ కపట మద మాన నెహరుఆ ॥
తృస్నా ఉదరబృద్ధి అతి భారీ । త్రిబిధి ఈషనా తరున తిజారీ ॥ 18 ॥
జుగ బిధి జ్వర మత్సర అబిబేకా । కహఁ లగి కహౌఁ కురోగ అనేకా ॥ 19 ॥

అనంతరము ఖగరాజైన గరుడుడు ప్రేమతో పలికెను. కృపాళూ! "మీకు నాపై ప్రేమయున్నచో ప్రభూ! నన్ను మీ సేవకునిగా భావించి, నా 'ఏడు ప్రశ్నలకు' సమాధానములను దయచేయుడు. (1) మిక్కిలి దుర్లభమైన జన్మఏది? (2) అన్నింటి కంటెను ఘోరమైన దుఃఖమేది? (3) అన్నింటి కంటెను గొప్ప సుఖమేది? (4) సజ్జనుల లక్షణములును, దుర్జనుల స్వభావములును ఎట్టివి? వాటి మధ్యగల భేదమేమి? (5) శ్రుతులలో పేర్కొనబడిన గొప్ప పుణ్యకార్యమేది? (6) భయంకరమైన పాపకార్యమేది? (7) మానసిక రోగము లెట్టివి? మీరు సర్వజ్ఞులు. నాపై అపారకృపాళువులు. ఈ విషయములను అన్నింటిని వివరింపుడు'' కాకభుశుండి ఇట్లు పలికెను. "నాయనా! నేను సంక్షిప్తముగా తెలుపబోవునీతిని అత్యంతప్రేమాదరములతో ఆలకింపుము. (1) మానవ జన్మ దుర్లభమైనది. దీనితో సమానమైనజన్మ ఏదియును లేదు. చరాచర (జడ చేతన) ప్రాణులన్నియును ఈ జన్మను కోరుకొనును. ఈ మానవజన్మ నరకము, స్వర్గము మోక్షములకు సోపానము. ఇది మంగళకరములైన భక్తిజ్ఞానవైరాగ్యములను సిద్ధింపజేయునది. ఇట్టి జన్మ ప్రాప్తించినను శ్రీహరిని భజింపక తుచ్ఛములైన విషయభోగములలో మునిగియుండు మనుజులు చేతనున్నపరుసవేదిని పాఱవైచి, గాజుముక్కకై వెదకుమూఢులవంటివారు. (2) జగత్తులో దారిద్ర్యమునకు మించిన దుఃఖమే లేదు. (3) సత్సాంగత్యమునకు సమానమైన సుఖమేదియును లేదు. ఖగేశ్వరా! (4) మనోవాక్కాయములచే పరోపకారమొనర్చుటయే సజ్జనులకు సహజ స్వభావము. సజ్జనులు ఇతరులహితముకొఱకు ఎట్టి దుఃఖములనైనను సహింతురు. కాని భాగ్యహీనులైన దుర్జనులు ఇతరులను దుఃఖపెట్టుటకై తాము ఎట్టి శ్రమలనైనను ఓర్చుకొందురు. దయాళువులైన సత్పురుషులు భూర్జవృక్షములవలె ఇతరుల మేలుకొఱకు ఎంతటి కష్టములనైనను ఓర్చుకొందురు, అందులకై తమ చర్మమునొలిచి యైనను ఆపదలకు తట్టుకొని, తమ ప్రాణములను సైతము ఆహుతిగా జేసెదరు. కాని దుష్టులు జనుపనారవలె ఇతరులను బంధించెదరు. తమకు ఎట్టి ప్రయోజనమూ లేకున్నను నిష్కారణముగా పాములవలె, ఎలుకలరీతి ఇతరులకు హాని గూర్తురు. వడగండ్లు

పంటలను పాడు చేసి, తాము కఱిగిపోవునట్లు దుష్టులు ఇతరుల సంపదలను నష్టపఱచి, తామును నశించెదరు. అధమగ్రహముగా ప్రసిద్ధమైన కేతువు యొక్క ఉదయము వలె దుష్టులఅభివృద్ధి ప్రపంచమునకు దుఃఖహేతువు అగును. సూర్య చంద్రుల ఉదయము సమస్త విశ్వమునకు సుఖదాయకమైనట్లు సజ్జనుల అభ్యుదయము సమస్త మానవాళికిని సుఖప్రదము. (5) 'అహింసా పరమో ధర్మః' అనునది వేదప్రమాణ వచనము. (6) ఇతరులను నిందించుట వంటి మహా పాప కృత్యము మఱియొకటి లేదు. శంకరుని, తన గురువును నిందించిన వాడు కప్పగా వేయిజన్మల నెత్తును. బ్రాహ్మణనింద చేసినవాడు పెక్కునరకయాతనలను అనుభవించి, పిమ్మట కాకియై జన్మించును. దేవతలను, వేదములను నిందించునట్టి అహంకారియైన జీవుడు రౌరవ నరకములోబడి కొట్టుకొనుచుండును. సజ్జననిందానిరతులైనవారు గ్రుడ్లగూబలుగా జన్మింతురు. వాటికి అజ్ఞానరూపమైన రాత్రియే ప్రియమైనది. జ్ఞానరూపసూర్యోదయమును వారు చూడజాలరు. అందఱినీ నిందించుజడులు గబ్బిలములుగా జన్మింతురు. నాయనా! (7) ఇప్పుడు మానసిక రోగములనుగూర్చి వినుము. మోహమే సమస్త రోగములకును మూలము. దాని వలన మఱల అనేకబాధలు కలుగును. కామము వాత రోగము. అపారమైన లోభమే కఫవ్యాధి. క్రోధమే ఒక మహాపైత్య రోగము. అది సర్వదా హృదయమును దహించును. కామ క్రోధ లోభములు (కఫ, వాత, పిత్తములు) అనెడి ఈ ముగ్గురు సోదరులును ఒక చోట కూడియున్నచో దుఃఖప్రదమైన 'సన్నిపాత రోగము' ఉత్పన్నమగును. విషయ భోగములపైగల అంతులేని మక్కువయే వివిధ బాధలకును మూలము. వాటి పేర్లను పేర్కొనుట కష్టము. అవి అనంతములు. మమతయే తామరవ్యాధి. ఈర్ష్య అనునది గజ్జి, హర్ష విషాదములు కంఠమాల రోగములు. ఇతరుల సుఖములను జూచి అసూయపడుటయే క్షయరోగము. దౌష్ట్యము, మనఃకుటిలతలే కుష్ఠ వ్యాధి, అహంకారము అత్యంత బాధాకరమైన 'డమరు' (కీళ్లనొప్పుల)వ్యాధి. దంభము, కపటము, మదము, దురభిమానము నరముల రోగములు. తృష్ణయనునది జలోదరవ్యాధి- పుత్రులకును, ధనమునకును, కీర్తి ప్రతిష్ఠలకును (ఈషణత్రయమునకు) ఆరాటపడుటయే ప్రబలములైన ఉష్ణ (వరుసజ్వర)వ్యాధులు, మత్సరము, అవివేకము అనునవి రెండు విధములగు జ్వరములు. వాస్తవముగా ఇంకను అసంఖ్యాకములైన రోగములు గలవు. వాటికి అంతములేదు. (చౌ॥ 1-19)

దో- ఏక బ్యాధి బస నర మరహిఁ, ఏ అసాధి బహు బ్యాధి ॥
పీడహిఁ సంతత జీవ కహుఁ, సో కిమి లహై సమాధి ॥ 121 (క) ॥
నేమ ధర్మ ఆచార తప, గ్యాన జగ్య జప దాన ।
భేషజ పుని కోటిన్హ నహిఁ, రోగ జాహిఁ హరిజాన ॥ 121 (ఖ) ॥

ఏ ఒక్క రోగముతోనైనను మనుష్యుడు మరణించును. అసాధ్యములైన ఇన్ని రోగములు అతనిని నిరంతరము పట్టి పీడించునపుడు ఆ నిర్భాగ్యుడు పరమశాంతినెట్లు పొందును? నియమము, ధర్మము, ఉత్తమ కార్యాచరణము, తపము, జ్ఞానము, యజ్ఞము, జపము, దానము మున్నగు వాటి రూపములలో ఈ రోగములకు పెక్కు ఔషధములు గలవు. కాని ఖగరాజా! వీటితో ఆ రోగములు పూర్తిగా నయముగావు. (దో॥ 121. క,ఖ)

చౌ- ఏహి బిధి సకల జీవ జగ రోగీ । సోక హరష భయ ప్రీతి బియోగీ ॥
మానస రోగ కఛుక మైఁ గాఏ । హహిఁ సబ కేఁ లఖి బిరలేన్హ పాఏ ॥ 1 ॥
జానే తే ఛీజహిఁ కఛు పాపీ । నాస న పావహిఁ జన పరితాపీ ॥
బిషయ కుపథ్య పాఇ అంకురే । మునిహు హృదయఁ కా నర బాపురే ॥ 2 ॥

రామ కృపాఀ నాసహిఀ సబ రోగా । జౌఀ ఎహి భాఀతి బనై సంజోగా ॥
సదగుర బైద బచన బిస్వాసా । సంజమ యహ న బిషయ కై ఆసా ॥ 3 ॥
రఘుపతి భగతి సజీవన మూరీ । అనూపాన శ్రద్ధా మతి పూరీ ॥
ఎహి బిధి భలేహిఀ సో రోగ నసాహీఀ । నాహిఀ త జతన కోటి నహిఀ జాహీఀ ॥ 4 ॥
జానిఅ తబ మన బిరుజ గోసాఀఈ । జబ ఉర బల బిరాగ అధికాఈ ॥
సుమతి ఛుధా బాఢఇ నిత నఈ । బిషయ ఆస దుర్బలతా గఈ ॥ 5 ॥
బిమల గ్యాన జల జబ సో నహాఈ । తబ రహ రామ భగతి ఉర ఛాఈ ॥
సివ అజ సుక సనకాదిక నారద । జే ముని బ్రహ్మ బిచార బిసారద ॥ 6 ॥
సబ కర మత ఖగనాయక ఏహా । కరిఅ రామ పద పంకజ నేహా ॥
శ్రుతి పురాన సబ గ్రంథ కహాహీఀ । రఘుపతి భగతి బినా సుఖ నాహీఀ ॥ 7 ॥
కమఠ పీఠ జామహిఀ బరు బారా । బంధ్యా సుత బరు కాహుహి మారా ॥
ఫూలహిఀ నభ బరు బహుబిధి ఫూలా । జీవ న లహ సుఖ హరి ప్రతికూలా ॥ 8 ॥
తృషా జాఇ బరు మృగజల పానా । బరు జామహిఀ సస సీస బిషానా ॥
అంధకారు బరు రబిహి నసావై । రామ బిముఖ న జీవ సుఖ పావై ॥ 9 ॥
హిమ తే అనల ప్రగట బరు హోఈ । బిముఖ రామ సుఖ పావ న కోఈ ॥ 10 ॥

ఈ విధముగా జీవులందఱును రోగ పీడితులే. వారందఱును శోకము, హర్షము, భయము, ప్రీతి, వియోగము మొదలగు ద్వంద్వములచే ఇంకను దుఃఖితులయ్యెదరు. నేను కొన్ని మానసిక రోగములనే వర్ణించితిని. ఈ రోగములందఱిని బాధించినను కొందఱు మాత్రమే వీటిని గుర్తింప గల్గుదురు. జీవులకు విశేషమైన తాపమును గల్గించు ఈ రోగములను గుర్తించినచో కొంత ఉపశమనము గలుగును. కాని పూర్తిగా అవి నశింపవు. విషయములనెడి అపథ్యములవలన మునులహృదయములలోగూడ అవి అంకురించును. ఇక సాధారణమానవులసంగతి చెప్పనేల? శ్రీరామునికృపచే ముందు పేర్కొనినట్లు సజ్జనులసంయోగము గల్గినచో అన్ని రోగములును ఉపశమించును. సద్గురువనెడి వైద్యునిపై విశ్వాసమును ఉంచవలెను. విషయవాంఛలుండరాదు. ఇదియే పథ్యము. శ్రీ రఘునాథునిపైగలభక్తి సంజీవనిమూలిక. శ్రద్ధతో గూడిన బుద్ధి అనుపానము. ఈ విధముగా ఆరోగములు నశించును. లేనిచో ఎన్ని ఉపాయములతోనైనను వాటిని నిర్మూలించుట అసాధ్యము. హృదయమున వైరాగ్యము అనెడి బలము పుంజుకొనినప్పుడు, ఉత్తమబుద్ధియనెడి ఆకలి నిరంతరము అధికమగుచున్నప్పుడు, విషయవాంఛలు దుర్బలమైనప్పుడు, మనస్సు రోగరహితమైనదని తెలిసి కొనవలెను. రోగరహితుడైన మానవుడు నిర్మల జ్ఞానమనెడి జలములలో స్నానము చేసినప్పుడు, అతనిహృదయములో శ్రీరామభక్తి పరిపూర్ణమగును. శ్రీరాముని పదకమలములయందు భక్తి కలిగియుండుటయే తరణోపాయమని శివుడు, బ్రహ్మ, శుకుడు, నారదుడు, సనకాది మునులు మొదలగు బ్రహ్మజ్ఞానులు అభిప్రాయపడుదురు. శ్రీ రఘునాథుని యందు భక్తి లేనిచో సుఖము ఉండదని వేద పురాణాది గ్రంథములు తెలుపుచున్నవి. ఒక వేళ తాబేలు వీపుపై వెంట్రుకలు మొలిచిన మొలువవచ్చును, గొడ్రాలికి కొడుకు కలిగి హంతకుడు కావచ్చును, ఆకాశమున పెక్కు విధములైన పూలు వికసింపవచ్చును, (అనగా ఇట్టి

అసంభవములైనవి సంభవము కావచ్చును.) కాని హరికి విముఖుడైన జీవునకు ఎట్టి సుఖమూ కలుగనే కలుగదు. మృగతృష్ణలోని నీటితో దాహము తీరవచ్చును, కుందేటిశిరముపై కొమ్ములు మొలవవచ్చును, అంధకారము సూర్యకాంతిని కప్పివేయవచ్చును. మంచునుండి అగ్ని పుట్టవచ్చును. కాని శ్రీరామునియెడ విముఖుడు ఐన వాడు ఎన్నడును, ఎప్పటికిని సుఖమును పొందజాలడు. (చౌ॥ 1-10)

దో- బారి మథేఁ ఘృత హోఇ బరు, సికతా తే బరు తేల ।
బిను హరి భజన న భవ తరిఅ, యహ సిద్ధాంత అపేల ॥ 122(క) ॥
మసకహి కరఇ బిరంచి ప్రభు, అజహి మసక తే హీన ।
అస బిచారి తజి సంసయ, రామహి భజహిఁ ప్రబీన ॥ 122(ఖ) ॥

నీటిని చిలికి నెయ్యి తీయవచ్చును. ఇసుకనుండి తైలము తీయవచ్చును. కాని హరిని సేవింపనిదే సంసారసాగరమునుండి తరించుట దుర్లభము. ఇది తిరుగులేని సిద్ధాంతము. ప్రభువు సంకల్పించినచో దోమనుగూడ బ్రహ్మనుగా చేయగలడు. బ్రహ్మను సైతము దోమకంటెను తుచ్ఛప్రాణిగా చేయగలడు. ఇట్లు ఆలోచించి, ప్రతిభగలయోగ్యులు సందేహములను వీడి శ్రీరాముని భజించెదరు. (దో॥ 122. క,ఖ)

శ్లో॥ వినిశ్చితం వదామి తే న అన్యథా వచాంసి మే ।
హరిం నరా భజంతి యేఽతిదుస్తరం తరంతి తే ॥ 122(గ) ॥

నేను నీకు ఒక పరమసిద్ధాన్తమును తెలిపెదను. భక్తి పరిపూర్ణులై శ్రీహరిని భజించెడి వారు అతి దుస్తరమైన సంసారసాగరమును అవలీలగా దాటగలరు. ఈ నావచనములు నిత్యసత్యములు. (శ్లో॥ 122. గ)

చౌ- కహెఉఁ నాథ హరి చరిత అనూపా । బ్యాస సమాస స్వమతి అనురూపా ॥
శ్రుతి సిద్ధాంత ఇహఇ ఉరగారీ । రామ భజిఅ సబ కాజ బిసారీ ॥ 1 ॥
ప్రభు రఘుపతి తజి సేఇఅ కాహీ । మొహి సే సఠ పర మమతా జాహీ ॥
తుమ్హ బిగ్యానరూప నహిఁ మోహా । నాథ కీన్హి మో పర అతి ఛోహా ॥ 2 ॥
పూఁఛిహు రామ కథా అతి పావని । సుక సనకాది సంభు మన భావని ॥
సత సంగతి దుర్లభ సంసారా । నిమిష దండ భరి ఏకఉ బారా ॥ 3 ॥
దేఖు గరుడ నిజ హృదయఁ బిచారీ । మైఁ రఘుబీర భజన అధికారీ ॥
సకునాధమ సబ భాఁతి అపావన । ప్రభు మొహి కీన్హ బిదిత జగ పావన ॥ 4 ॥

ఓ ప్రభూ! నేను శ్రీహరి యొక్క మహిమాన్విత చరితమును సందర్భానుసారముగ కొన్ని చోట్ల విపులముగను, మఱికొనిచోట్ల సంక్షిప్తముగను యథాశక్తి వర్ణించితిని. ఓ ఉరగారీ! సర్వ లౌకిక విషయములను త్యజించి, శ్రీరాముని భజింపవలెనని శ్రుతులు పేర్కొనుచున్నవి. నా వంటి మూర్ఖునిపైగూడ తనఅపారకృపను ప్రసరింపజేసిన శ్రీ రఘునాథుని కాదని మఱి యెవ్వరిని సేవించెదవు? ప్రభూ! మీరు విజ్ఞానరూపులు. మోహమనునది మీ దఱిదాపులకును

రాదు. మీరు నాపై ఎంతయో దయచూపితిరి. శుకమహర్షికిని, శివునకును, సనకాది మునులకును గూడ ఆనందదాయకమైన అతిపవిత్రమైన శ్రీరాముని గాథను తెలుపుమని నన్నడిగితిరి. ప్రపంచములో సజ్జనసాంగత్యము ఒక గడియయైనను, కడకు ఒక క్షణమైనను లభించుట దుర్లభము- ఓ ఖగరాజా! నేను శ్రీరాముని భజించుటకు నిజముగా అర్హుడనా? మీరే యోచింపుడు. నేను పక్షులలో అధముడను, అపవిత్రుడను, ఐనను జగన్నాథుడైన శ్రీరామచంద్రప్రభుగాథను తెల్పుట ద్వారా సంపూర్ణ జగత్తును పవిత్రమొనర్చు వానినిగా ప్రభువు నన్ను అనుగ్రహించెను. (చౌ॥ 1-4)

దో- ఆజు ధన్య మైఀ ధన్య అతి, జద్యపి సబ బిధి హీన ।
నిజ జన జాని రామ మొహి, సంత సమాగమ దీన ॥ 123(క) ॥
నాథ జథామతి భాషెఉఀ, రాఖెఉఀ నహిఀ కఛు గోఇ ।
చరిత సింధు రఘునాయక, థాహ కి పావఇ కోఇ ॥ 123(ఖ) ॥

కాకభుశుండి ఇంకను తెల్పుచున్నాడు. నేను అన్ని విధములుగ అధముడనైనను నేడు ధన్యుడనైతిని. ఏలనన శ్రీరామచంద్రుడు నన్ను తనసేవకునిగా భావించి, నాకు మీవంటి సత్పురుషుల సాంగత్యమును కలిగించెను. నేను అత్యంతధన్యుడను. ప్రభూ! నేను నాబుద్ధిబలమునను సరించి, శ్రీరామచరితమును యథాశక్తి వినిపించితిని. దేనినీ దాచలేదు. ఐనను శ్రీ రఘువీరునిచరితము ఒకసముద్రమువంటిది, అపారమైనది. దాని లోతును ఎవ్వరును కనుగొన జాలరు. (దో॥ 123. క,ఖ)

చౌ- సుమిరి రామ కే గున గన నానా। పుని పుని హరష భుసుండి సుజానా ॥
మహిమా నిగమ నేతి కరి గాఈ । అతులిత బల ప్రతాప ప్రభుతాఈ ॥ 1 ॥
సివ అజ పూజ్య చరన రఘురాఈ । మో పర కృపా పరమ మృదులాఈ ॥
అస సుభాఉ కహుఀ సునఉఀ న దేఖఉఀ । కెహి ఖగేస రఘుపతి సమ లేఖఉఀ ॥ 2 ॥
సాధక సిద్ధ బిముక్త ఉదాసీ । కబి కోబిద కృతగ్య సన్యాసీ ॥
జోగీ సూర సుతాపస గ్యానీ । ధర్మ నిరత పండిత బిగ్యానీ ॥ 3 ॥
తరహిఀ న బిను సేఏఀ మమ స్వామీ । రామ నమామి నమామి నమామీ॥
సరన గఏఀ మో సే అఘ రాసీ । హోహిఀ సుద్ధ నమామి అబినాసీ ॥ 4 ॥

శ్రీరామునిగుణగణములను స్మరించుచు విజ్ఞుడైన భుశుండి మాటిమాటికిని ఆనందాబ్ధిలో ఓలలాడెను. వేదములు ఆయనమహిమను 'నేతి నేతి'యని కీర్తించినవి. అతనిబలము, ప్రతాప పరాక్రమములు, ప్రభుత, సాటిలేనివి. శివుడు, బ్రహ్మయు రఘువీరుని చరణములను పూజనీయములుగా భావించిరి. అట్టి రఘునాథుడు నాపై కృప జూపెను. ఇది ఆయన కోమల స్వభావ స్థితి. ఇట్టి ఉదాత్త స్వభావ శోభితుని ఎక్కడను కనలేదు, వినలేదు. కావున ఓఖగేశ్వరా! శ్రీ రఘునాథునివంటిప్రభువును ఎట్లు ఊహింపగలను. సాధకుడు, సిద్ధుడు, జీవన్ముక్తుడు, విరక్తుడు, కవి, విద్వాంసుడు, కర్మధర్మమర్మజ్ఞుడు, సన్న్యాసి, యోగి, శూరుడు, వీరుడు, తపస్వి, ధర్మతత్పరుడు, పండితుడు, తత్త్వజ్ఞాని మొదలగు వారు ఎవ్వరైనను శ్రీరామునిసేవాభజనలను చేయనిదే తరింప లేరు. నేను అట్టి శ్రీరామునకు మాటి మాటికిని నమస్కరించెదను. నా వంటి పాపాత్ములును ఆయనను శరణుజొచ్చినచో పుణ్యాత్ములగుదురు. అట్టి శ్రీరామ చంద్రునకు నేను ప్రణమిల్లుదును. (చౌ॥ 1-4)

దో- జాసు నామ భవ భేషజ, హరన ఘోర త్రయ సూల ।
సో కృపాల మోహి తో పర, సదా రహఉ అనుకూల ॥ 124(క) ॥
సుని భుసుండి కే బచన సుభ, దేఖి రామ పద నేహ ।
బోలేఉ ప్రేమ సహిత గిరా, గరుడ బిగత సందేహ ॥ 124(ఖ) ॥

శ్రీరామనామము జననమరణవ్యాధులకు దివ్యౌషధము. తాపత్రయదుఃఖములను రూపు మాపును. అట్టి కృపాళువైన శ్రీరామచంద్రుడు నాపైనను, మీపైనను కృపజూపుగాక. కాక భుశుండి యొక్క మంగళకరవచనములను విని, శ్రీరాముని చరణములపై ఆయనకు గల అపూర్వభక్తిని జూచి, సందేహరహితుడై గరుడుడు ప్రేమతో ఇట్లనెను. (దో॥ 124. క,ఖ)

చౌ- మైఁ కృతకృత్య భయఉఁ తవ బానీ । సుని రఘుబీర భగతి రస సానీ ॥
రామ చరన నూతన రతి భఈ । మాయా జనిత బిపతి సబ గఈ ॥ 1 ॥
మోహ జలధి బోహిత తుమ్హ భఏ । మో కహఁ నాథ బిబిధ సుఖ దఏ ॥
మో పహిఁ హోఇ న ప్రతి ఉపకారా । బందఉఁ తవ పద బారహిఁ బారా ॥ 2 ॥
పూరన కామ రామ అనురాగీ । తుమ్హ సమ తాత న కోఉ బడభాగీ ॥
సంత బిటప సరితా గిరి ధరనీ । పర హిత హేతు సబన్హ కై కరనీ ॥ 3 ॥
సంత హృదయ నవనీత సమానా । కహా కబిన్హ పరి కహై న జానా ॥
నిజ పరితాప ద్రవఇ నవనీతా । పర దుఖ ద్రవహిఁ సంత సుపునీతా ॥ 4 ॥
జీవన జన్మ సుఫల మమ భయఊ । తవ ప్రసాద సంసయ సబ గయఊ ॥
జానెహు సదా మోహి నిజ కింకర । పుని పుని ఉమా కహఇ బిహంగబర ॥ 5 ॥

"శ్రీరఘువీరుని భక్తి రసవాహినిలో ఓలలాడిన మీ వాణిని విని. నేను కృతార్థుడనైతిని. శ్రీరాముని చరణములపై నాకు పరమభక్తి నెలకొనినది. మాయాజనితములైన ఆపదలన్నియును తొలగి పోయినవి. మోహసముద్రములో మునిగిపోవుచున్న నాకు మీరు నౌక యైతిరి. నాకు అనేక విధముల సుఖ, శాంతులను ప్రసాదించితిరి. దీనికి నేనేమి ప్రత్యుపకారము చేయగలను? మీ చరణములకు పదే పదే వందనములనాచరించెదను. మీరు పూర్ణకాములు. శ్రీరామునకు ప్రీతిపాత్రులు. నాయనా! మీవంటిభాగ్యశాలురు ఎవరు? సజ్జనులు, వృక్షములు, నదులు, పర్వతములు, భూమి- ఇవి యన్నియును పరులకు హితములనే చేకూర్చును. సజ్జనుల హృదయములు వెన్న వంటివని కవులు పేర్కొనిరి. కాని నిజముగా వారికి సరిగా చెప్పుట చేతగాలేదు. ఏలనన వెన్న తాను తప్తమైనప్పుడే కఱుగును. కాని సజ్జనులహృదయములు ఇతరులు బాధలకు గురియైనప్పుడును కఱుగును. నా జన్మ, జీవనము సఫలమైనవి. మీ కృపవలననాసందేహములు అన్నియును తొలగినవి. సర్వదా నన్ను మీసేవకునిగా భావింపుడు. శివుడు పలుకుచున్నాడు ఉమా! ఖగరాజైన గరుడుడు మాటి మాటికిని ఇట్లు పలికెను. (చౌ॥ 1-5)

దో- తాసు చరన సిరు నాఇ కరి, ప్రేమ సహిత మతిధీర ।
గయఉ గరుడ బైకుంఠ తబ, హృదయఁ రాఖి రఘుబీర ॥ 125(క) ॥

గిరిజా సంత సమాగమ, సమ న లాభ కఛు ఆన ।
బిను హరి కృపా న హోఇ సో, గావహిం బేద పురాన ॥ 125(ఖ) ॥

కాకభుశుండిచరణములకు ప్రేమపూర్వకముగా నమస్కరించి, హృదయమున శ్రీరఘువీరుని ప్రతిష్ఠించుకొని, ధీరబుద్ధియైన గరుత్మంతుడు వైకుంఠమునకు వెళ్లెను. శివుడు పల్కుచున్నాడు. ఓ గిరిజా! సజ్జనసమాగమమును మించిన లాభమేమియును లేదు. కాని హరికృపావిశేషమువలననే ఇది లభ్యము. వేదపురాణములు ఇట్లే చెప్పుచున్నవి.(దో॥ 125. క,ఖ)

శ్రీ రామకథాశ్రవణఫలము

చౌ- కహెఉం పరమ పునీత ఇతిహాసా । సునత శ్రవన ఛూటహిం భవ పాసా ॥
ప్రనత కల్పతరు కరునా పుంజా । ఉపజఇ ప్రీతి రామ పద కంజా ॥ 1 ॥
మన క్రమ బచన జనిత అఘ జాఈ । సునహిం జె కథా శ్రవన మన లాఈ ॥
తీర్థాటన సాధన సముదాఈ । జోగ బిరాగ గ్యాన నిపునాఈ ॥ 2 ॥
నానా కర్మ ధర్మ బ్రత దానా । సంజమ దమ జప తప మఖ నానా ॥
భూత దయా ద్విజ గుర సేవకాఈ । బిద్యా బినయ బిబేక బడాఈ ॥ 3 ॥
జహఁ లగి సాధన బేద బఖానీ । సబ కర ఫల హరి భగతి భవానీ ॥
సో రఘునాథ భగతి శ్రుతి గాఈ । రామ కృపాఁ కాహూఁ ఎక పాఈ ॥ 4 ॥

పరమపవిత్రమైన శ్రీరామచరితమును తెల్పితిని. దీనిని వినినంతనే సంసారబంధము లన్నియు తెగిపోవును. శరణాగతులకు కల్పవృక్షమూ, కరుణామూర్తియునైన శ్రీరామునిపాదపద్మములయందు ప్రీతియు గల్గును. మనస్సును, చెవులను లగ్నమొనర్చి, ఈ కథను విన్నవారికి మనోవాక్కర్మలచే ఉత్పన్నమైన పాపములన్నియును నశించిపోవును. తీర్థయాత్రలు మొదలగు సాధనలు, యోగ వైరాగ్య జ్ఞాన కౌశలములు, నానావిధ ధర్మకర్మలు, వ్రతములు, దానములు, సంయమ, దమ, జప తపో యజ్ఞములు ప్రాణి కోటిపై కనికరము, బ్రాహ్మణులను గురువులను సేవించుట, విద్యావినయవివేకాదిసాధనలఫలము శ్రీహరిభక్తియే. భవానీ! శ్రుతులలో వర్ణింపబడిన శ్రీరామునిపైఅనన్యభక్తి ప్రభుఅనుగ్రహముచేమాత్రమే ఏ ఒక్కరికో అబ్బును. (చౌ॥ 1-4)

దో- ముని దుర్లభ హరి భగతి నర, పావహిం బినహిం ప్రయాస ।
జే యహ కథా నిరంతర, సునహిం మాని బిస్వాస ॥ 126 ॥

ఉత్తమోత్తమమైన ఈ పుణ్యకథను నిత్యము, నిరంతరము గాఢమైన భక్తివిశ్వాసములతో వినెడివారు మునీశ్వరులకును దుర్లభమైన హరిభక్తిని అనాయాసముగా పొందగలరు. (దో॥ 126)

చౌ- సోఇ సర్బగ్య గునీ సోఇ గ్యాతా । సోఇ మహి మండిత పండిత దాతా ॥
ధర్మ పరాయన సోఇ కుల త్రాతా । రామచరన జా కర మన రాతా ॥ 1 ॥

నీతి నిపున సోఇ పరమ సయానా । శ్రుతి సిద్ధాంత నీక తెహిఀ జానా ॥
సోఇ కబి కోబిద సోఇ రనధీరా । జో ఛల ఛాడి భజఇ రఘుబీరా ॥ 2 ॥
ధన్య దేస సో జహఀ సురసరీ । ధన్య నారి పతిబ్రత అనుసరీ ॥
ధన్య సో భూపు నీతి జో కరఈ । ధన్య సో ద్విజ నిజ ధర్మ న టరఈ ॥ 3 ॥
సో ధన ధన్య ప్రథమ గతి జాకీ । ధన్య పున్య రత మతి సోఇ పాకీ ॥
ధన్య ఘరీ సోఇ జబ సతసంగా । ధన్య జన్మ ద్విజ భగతి అభంగా ॥ 4 ॥

శ్రీరాముని చరణసేవలయందు అనురక్తుడైనవాడే సర్వజ్ఞుడు, జ్ఞాని, గుణనిధి. అతడే భువికి భూషణము, విద్వాంసుడు, దాత, ధర్మపరాయణుడు, వంశరక్షకుడు. త్రికరణశుద్ధిగా శ్రీ రఘువీరుని భజించువాడు నీతికోవిదుడు. పరమబుద్ధిశాలి. అతడే వైదికసిద్ధాన్తములను ఎరిగినవాడు. అతడే కవి, విద్వాంసుడు, రణధీరుడు. దివ్యనది గంగ ప్రవహించు దేశమే ధన్యము. పతివ్రతా ధర్మములను అనుసరించెడి స్త్రీలే ధన్యులు. నీతి నియమములచే పరిపాలనచేయు రాజులే పరమధన్యులు. తమధర్మములను ఆచరించెడి బ్రాహ్మణులే ధన్యులు. దాన ధర్మములకు వినియోగపడు ధనసంపదలే సార్థకములు. పుణ్యకార్యతత్పరమైన బుద్ధియే బుద్ధి. సజ్జన సాంగత్యము కలిగిన క్షణమే క్షణము. బ్రాహ్మణ భక్తి గల జన్మయే జన్మ. (చౌ॥ 1-4)

దో- సో కుల ధన్య ఉమా సును, జగత పూజ్య సుపునీత ।
శ్రీరఘుబీర పరాయన, జెహిఀ నర ఉపజ బినీత ॥ 127 ॥

ఉమా! వినుము. శ్రీరామభక్తిపరాయణులు జన్మించువంశమే ధన్యము. అది జగత్తులో పరమపూజ్యము, అత్యంత పవిత్రము. (దో॥ 127)

చౌ- మతి అనురూప కథా మైఀ భాషీ। జద్యపి ప్రథమ గుప్త కరి రాఖీ ॥
తవ మన ప్రీతి దేఖి అధికాఈ । తబ మైఀ రఘుపతి కథా సునాఈ ॥ 1 ॥
యహ న కహిఅ సఠహీ హఠసీలహి । జో మన లాఇ న సున హరి లీలహి ॥
కహిఅ న లోభిహి క్రోధిహి కామిహి । జో న భజఇ సచరాచర స్వామిహి॥ 2 ॥
ద్విజ ద్రోహిహి న సునాఇఅ కబహూఀ । సురపతి సరిస హోఇ నృప జబహూఀ ॥
రామ కథా కే తెఇ అధికారీ । జిన్హ కేఀ సతసంగతి అతి ప్యారీ ॥ 3 ॥
గుర పద ప్రీతి నీతి రత జేఈ । ద్విజ సేవక అధికారీ తేఈ ॥
తా కహఀ యహ బిసేష సుఖదాఈ । జాహి ప్రానప్రియ శ్రీరఘురాఈ॥ 4 ॥

భవానీ! నేను నా బుద్ధిబలముతో ఈ కథను వినిపించితిని. ఇంతవఱకును దీనిని రహస్యముగా ఉంచి యుంటిని. కాని నీలో రామభక్తి పెంపొందుట జూచి, నీ వైశిష్ట్యమును గుర్తించి, శ్రీరామ చరితమును వివరించితిని. శఠునకును, హఠస్వభావముగల వానికిని, శ్రీహరి లీలలను మనస్ఫూర్తిగా విననివానికిని, ఈ గాథను తెలుపరాదు. లోభి, క్రోధి, కామి, మొదలగు వారికిని, శ్రీరామునిభజింపనివారికిని, ఈ కథను వివరింపరాదు. దేవేంద్రునితో సమానుడగు

ఐశ్వర్యవంతుడైనను బ్రాహ్మణద్వేషియైనచో అతనికి ఈ పుణ్యకథను ఎన్నడును తెలుపరాదు. సత్సాంగత్యముపై భక్తిశ్రద్ధలుగలవారే ఈ రామకథాశ్రవణమునకు అర్హులు. గురు చరణములయందు ప్రీతిగలవారు, నీతిపరులు, బ్రాహ్మణులను సేవించువారు ఈ కథా శ్రవణమునకు పాత్రులు. తనప్రాణములతో సమానముగా శ్రీ రఘునాథుని ప్రేమించువ్యక్తికి ఈ చరితము మిక్కిలి సుఖప్రదాయకము. (చౌ॥ 1-4)

దో- రామ చరన రతి జో చహ, అథవా పద నిర్బాన।
భావ సహిత సో యహ కథా, కరఉ శ్రవన పుట పాన ॥ 128 ॥

శ్రీరాముని చరణములయందు అనురాగముగలవాడును, మోక్షపదమును కాంక్షించువాడును, అమృతతుల్యమగు ఈ కథను తనచెవులార గ్రోలును. (దో॥ 128)

చౌ- రామ కథా గిరిజా మైం బరనీ। కలి మల సమని మనోమల హరనీ ॥
సంసృతి రోగ సజీవన మూరీ। రామ కథా గావహిం శ్రుతి సూరీ ॥ 1 ॥
ఎహి మహం రుచిర సప్త సోపానా। రఘుపతి భగతి కేర పంథానా ॥
అతి హరి కృపా జాహి పర హోఈ। పాఉం దేఇ ఎహిం మారగ సోఈ ॥ 2 ॥
మన కామనా సిద్ధి నర పావా। జే యహ కథా కపట తజి గావా ॥
కహహిం సునహిం అనుమోదన కరహీం। తే గోపద ఇవ భవనిధి తరహీం ॥ 3 ॥
సుని సబ కథా హృదయ అతి భాఈ। గిరిజా బోలీ గిరా సుహాఈ ॥
నాథ కృపాం మమ గత సందేహా। రామ చరన ఉపజేఉ నవ నేహా ॥ 4 ॥

ఓ గిరిజా! కలియుగ పాపములను అంతరింప జేయునదియు, మనోమాలిన్యములను హరింప జేయునదియును ఐన శ్రీరామ చరితమును తెల్పితిని. ఈ రామ కథ జనన మరణరూపవ్యాధిని నివారించు సంజీవనీమూలిక. ఈ కథను వేదములు, విద్వాంసులు వేనోళ్ల ప్రస్తుతించుచున్నారు. ఇందులో మనోహరములైన సప్తసోపానములు గలవు. ఇవి శ్రీ రఘునాథునిపై భక్తినికలిగించు మార్గములు. శ్రీహరికృపకు పాత్రులైనవారే ఈమార్గమున అడుగిడగలరు. కపటమును త్యజించి (త్రికరణ శుద్ధిగా) ఈ కథాగానముచేసినవారిమనోరథములు సిద్ధించును. ఈ కథను వినెడి వారికిని, వినిపించువారికిని, విశ్వసించెడివారికిని, సంసారసాగరము గోష్పాదమంతగా అగును. (యాజ్ఞ వల్క్యుడు పలుకుచున్నాడు.) కథనంతయు వినినపిదప పార్వతీహృదయము అతి ప్రసన్నమాయెను. ఆ దేవి మృదుమధురముగా ఇట్లు పలికెను. "స్వామీ! మీకృపచే నాసందేహములు పటాపంచలయ్యెను. శ్రీరాముని చరణకమలములపై అనన్యభక్తి జనించెను. (చౌ॥ 1-4)

దో- మైం కృతకృత్య భఇఉం అబ, తవ ప్రసాద బిస్వేస।
ఉపజీ రామ భగతి దృఢ, బీతే సకల కలేస ॥ 129 ॥

ఓ విశ్వనాథా! మీ దయవలన నేను కృతార్థురాలనైతిని. నాలో దృఢమైనరామభక్తి ఉదయించెను. నాక్లేశములన్నియును దూరమయ్యెను.'' (దో॥ 129)

చౌ- యహ సుభ సంభు ఉమా సంబాదా । సుఖ సంపాదన సమన బిషాదా ॥
భవ భంజన గంజన సందేహా । జన రంజన సజ్జన ప్రియ ఏహా ॥ 1 ॥
రామ ఉపాసక జే జగ మాహీం । ఏహి సమ ప్రియ తిన్హ కేం కఛు నాహీం ॥
రఘుపతి కృపాం జథామతి గావా । మైం యహ పావన చరిత సుహావా ॥ 2 ॥
ఏహిం కలికాల న సాధన దూజా । జోగ జగ్య జప తప బ్రత పూజా ॥
రామహి సుమిరిఅ గాఇఅ రామహి । సంతత సునిఅ రామ గున గ్రామహి ॥ 3 ॥
జాసు పతిత పావన బడ బానా । గావహిం కబి శ్రుతి సంత పురానా ॥
తాహి భజహి మన తజి కుటిలాఈ । రామ భజేం గతి కేహిం నహిం పాఈ ॥ 4 ॥

ఉమాశంకరుల ఈ సంభాషణము శోకనాశకము, లోకకల్యాణ కారకము. సర్వసుఖప్రదము. ఇది జననమరణరాహిత్యమును గూర్చును. సందేహములను దూరముచేయును. భక్తులకు ఆనందమును ప్రసాదించును. ఇది జనమనోరంజకము. సజ్జనులకు అత్యంతప్రియము, ప్రపంచములో శ్రీరాముని ఉపాసించువారికి శ్రీరామచరితమువలె ప్రియమును గూర్చునది ఈ లోకములో ఏదియును ఉండదు. (తులసీదాసు పలుకుచున్నాడు.) నేను ఈ పవిత్ర సుందర కథను యథాశక్తి గానముచేసితిని. ఈ కలియుగమున యోగము, యజ్ఞము, జపము, తపము, వ్రతము, అర్చనము, మొదలగుసాధనమార్గములేవియు శ్రీరామునికథవలె ఉత్తమోత్తమ ఫలములను ఈయజాలవు. కేవలము శ్రీరాముని స్మరించుట, శ్రీరామునిగుణగానము చేయుట, నిరంతరము శ్రీరామునిగుణగణములనుగూర్చి వినుటయే మానవాళికి పరమకర్తవ్యము. పతితులనుగూడ పవిత్రమొనర్చెడివాడుగా (పతితపావనుడుగా) కీర్తిగాంచినవాడు ఆ శ్రీరామచంద్రప్రభువు. ఈవిధముగా సజ్జనులు, కవులు, వేదపురాణములు లోకమునకు ఉపదేశించుచుండుట జగద్విదితము. కావున ఓ మనసా! కపటమునుమాని శ్రీ రఘునాథుని భజింపుము. శ్రీరాముని భజించినచో మోక్షమును పొందని వారెవ్వరు? (చౌ॥ 1-4)

ఛం-పాఈ న కేహిం గతి పతిత పావన రామ భజి సును సఠ మనా ।
గనికా అజామిల బ్యాధ గీధ గజాది ఖల తారే ఘనా ॥
ఆభీర జమన కిరాత ఖస స్వపచాది అతి అఘరూప జే ।
కహి నామ బారక తేపి పావన హోహిం రామ నమామి తే ॥ 1 ॥
రఘుబంస భూషన చరిత యహ నర కహహిం సునహిం జె గావహీం ॥
కలి మల మనోమల ధోఇ బిను శ్రమ రామ ధామ సిధావహీం ॥
సత పంచ చౌపాఈం మనోహర జాని జో నర ఉర ధరై ।
దారున అబిద్యా పంచ జనిత బికార శ్రీరఘుబర హరై ॥ 2 ॥

సుందర సుజాన కృపా నిధాన అనాథ పర కర ప్రీతి జో।
సో ఏక రామ అకామ హిత నిర్బానప్రద సమ ఆన కో॥
జాకీ కృపా లవలేస తే మతిమంద తులసీదాసహూఁ।
పాయో పరమ బిశ్రాము రామ సమాన ప్రభు నాహీఁ కహూఁ॥ 3 ॥

ఓ మూర్ఖ మనసా! పతిత పావనుడైన శ్రీరాముని భజించి, పరమపదమును పొందనివారెవ్వరు? ఒక గణిక (పింగళ) అజామీళుడు, వ్యాధుడు (వాల్మీకి), గ్రద్ద (జటాయువు), గజము(గజేంద్రుడు) మొదలగు ప్రాణులనే గాక పెక్కుమంది దుష్టులనుగూడ శ్రీరాముడు తరింప జేసెను. ఆభీరులు, యవనులు, కిరాతులు, ఖసులు, చండాలురు మొదలగుఅత్యంతపాపులుగూడ శ్రీరామ నామమును స్మరించి, పవిత్రులైరి. అట్టి శ్రీరామచంద్రునకు నేను నమస్కరించెదను. (1) రఘు వంశ భూషణుడైన శ్రీరాముని ఈ చరిత్రమును వర్ణించువారును, వక్తలును, శ్రోతలును, గానము చేయువారును కలియుగపాపములను, మనోమాలిన్యములను ప్రక్షాళనమొనర్చుకొని, అనాయాసముగా, నేరుగా రామధామమును జేరుదురు. వేయేల? ఈ రామాయణమునందలి '5100' చౌపాఈలను మనోహరమైనవిగా గ్రహించి, హృదయమున స్థిరముగా చేర్చుకొనినవారు దారుణ-అవిద్యాజనితములైన పంచవికారములను (అవిద్య, అస్మిత, రాగ, ద్వేష, అభినివేశ క్లేశములను) అరిషడ్వర్గములను (కామక్రోధలోభమోహ మదమాత్సర్యములనెడి వికారములను) శ్రీరాముడు నిర్మూలించును. (2) సౌందర్యనిధి, సుజ్ఞాని, దయాపయోధి, అనాథరక్షకుడు-అను విశిష్టగుణశోభితుడు శ్రీరాముడు మాత్రమే. నిష్కామ భక్తిని, కల్యాణగుణములను ఆయనవలె ప్రసాదించువాడును, సంసారబంధములనుండి విముక్తిని కల్గించు వాడును మఱియొకడు లేడు. అతనిలేశమాత్రమైన కృపచేతనే, మంద బుద్ధినైన నేను తులసీదాసును పరమశాంతికి నోచుకొంటిని. అట్టి శ్రీరామచంద్రుని వంటి ప్రభువు "న భూతో న భవిష్యతి". (ఛం॥ 3)

దో- మో సమ దీన న దీన హిత, తుమ్హ సమాన రఘుబీర।
అస బిచారి రఘుబంస మని, హరహు బిషమ భవ భీర॥ 130(క)॥
కామిహి నారి పిఆరి జిమి, లోభిహి ప్రియ జిమి దామ।
తిమి రఘునాథ నిరంతర, ప్రియ లాగహు మోహి రామ॥ 130(ఖ)॥

ఓ రఘువీరా! నా వంటి దీనుడు ఎవ్వడును ఉండడు. నీ వంటి దీనజనరక్షకుడును లేడు. ఇట్లు యోచించి, ఓ రఘువంశమణీ! నా జననమరణరూపభయానకభవసంకటములను అంతరింప జేయుము. కాముకునకు స్త్రీ, లోభికి ధనము అత్యంత ప్రీతికరమైనట్లు రఘునాథా! శ్రీరామా! నీవు నాకు నిరంతరము మిక్కిలి ప్రీతికరుడవు (ప్రియమును గూర్చువాడవు) కమ్ము. (దో॥ 130. క,ఖ)

శ్లో॥ యత్పూర్వం ప్రభుణా కృతం సుకవినా శ్రీశంభునా దుర్గమం
శ్రీమద్రామపదాబ్జభక్తిమనిశం ప్రాప్త్యై తు రామాయణమ్।

మత్వా తద్రఘునాథనామనిరతం స్వాంతస్తమఃశాంతయే
భాషాబద్ధమిదం చకార తులసీదాసస్తథా మానసమ్ ॥ 1 ॥

సర్వ సమర్థుడును, మహాకవివతంసుడును ఐన శ్రీ శంకరుడు శ్రీరామచరణకమలముల యందు అనన్యమైనభక్తికలిగి, అది నిరంతరము తనమనస్సునందు కుదురుకొనుటకై దుర్లభమైన ఈ మానస రామాయణమును పూర్వమే రచించెను. తులసీదాసు ఈ మానస రామాయణమును రామనామమహత్త్వ పరిపూర్ణముగా భావించి, తనఅంతఃకరణమునందలి అజ్ఞానాంధకారమును అంతరింపజేసికొనుటకై ఈ మానసమును భాషాబద్ధమొనర్చెను. (1)

పుణ్యం పాపహరం సదా శివకరం విజ్ఞానభక్తిప్రదం
మాయామోహమలాపహం సువిమలం ప్రేమాంబుపూరం శుభమ్ ।
శ్రీమద్రామచరిత్రమానసమిదం భక్త్యావగాహంతి యే
తే సంసారపతంగఘోరకిరణైర్దహ్యంతి నో మానవాః ॥ 2 ॥

ఈ రామచరితమానసము అత్యంత పుణ్యప్రదము, సమస్తపాపహరము, సర్వదా మంగళ కరము, అనన్య భక్తిజ్ఞానములను ప్రసాదించునది, మాయామోహమాలిన్యములను నశింప జేయునది, నిర్మల ప్రేమజలపరిపూర్ణము, సర్వ శుభ ప్రదము. ఈ మానస సరోవరమున భక్తి పూర్వకముగా మునకలు వేయువారు సాంసారికక్లేశములనెడి ప్రచండసూర్యకిరణములచే దహింపబడక పరమశాంతిని పొందెదరు. (2)

మాసపారాయణము - ముప్పదియవ విరామము

నవాహ్నికపారాయణము - తొమ్మిదవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే
సప్తమః సోపానః సమాప్తః
కలియుగ పాపములను నశింపజేయు శ్రీరామచరితమానమునందలి ఉత్తరకాండము అను సప్తమ సోపానము సమాప్తము

(ఉత్తరకాండము సమాప్తము)

శ్లో॥ చరితం రఘునాథస్య, శతకోటి ప్రవిస్తరమ్ ।
ఏకైకమక్షరం ప్రోక్తం, మహా పాతక నాశనమ్ ॥

ఓమ్ తత్ సత్

ఈ కావ్య విశేషములనుగూర్చి

ఒక్కమాట

పరంపరాగతమైన భారతీయసంస్కృతి అవగాహనమునకును దానిపరిరక్షణమునకును శ్రీ మద్రామాయణ భగవద్గీతలు పట్టుగొమ్మలు. భగవంతుడు స్వయముగా శ్రీరామచంద్రుడై అవతరించి, తన ఆదర్శజీవితముద్వారా మానవధర్మములను, వాటివిలువలను లోకమునకు చాటెను. ఈ రామావతారవైశిష్ట్యమును ప్రకటించునదియే శ్రీమద్రామాయణము. ఆ భగవంతుడే మఱల ద్వాపరయుగమున శ్రీకృష్ణుడుగా అవతరించి, అర్జునుని నిమిత్తముగా జేసికొని, లోకమునకు తనదివ్యప్రబోధమును గావించెను. ఆదివ్యోపదేశమే 'శ్రీమద్భగవద్గీత' శ్రీమద్రామాయణ భగవద్గీతలు లోకమునకు రెండు కన్నుల వంటివి. ఇందలి ఉపదేశములు సమస్తమానవాళికిని సర్వకాలములయందును ఆదర్శప్రాయములు, ఆచరణీయములు.

ఆదికవియైన వాల్మీకిమహర్షి శ్రీరామావతారతత్త్వమును శ్రీమద్రామాయణముగా సంస్కృతమున రచించి, లోకమునకందించెను. అది విశ్వవ్యాప్తమై మిక్కిలి ప్రశస్తిని పొందెను. కాని అది సంస్కృతమున రచింపబడుటచే అందలి విశేషములు పండితులకు మాత్రమే గ్రాహ్యములు. కాని మహాకవి శ్రీ గోస్వామి తులసీదాసు 'శ్రీరామచరిత మానసమును వ్యవహారభాషయైన అవధిభాషలో రచించుటచే అది పండితులకును, పామరులకును సులభగ్రాహ్యమైనది. ఇది సరళమైన సుందరమైన మధురరచన. హాయిగా గానము చేసికొనుటకు అనువైనది. ఇందలి 'దోహా'లు 'సోరఠ'లు 'చౌపాఈ'లు 'ఛంద్'లు పరమానందదాయకములు. ఇవి పండితులకును పనిచెప్పును. పామరులనూ రంజింపజేయును. అంతేగాదు ఆ పరమశివునిగూడ ఆనందింపజేసి, ఆయనఆశీస్సులకును పాత్రములైనవి. ఇందలి శబ్దాలంకారములు, అర్థాలంకారములు నిరుపమానములు. అంత్యప్రాసల, అనుప్రాసల అందచందములు అత్యంతమనోహరములు.

శ్రీరామచరితమానసమునందలి పాత్రపోషణము అమోఘము, సహజసుందరము. దంపతుల అన్యోన్యానురాగములు, మాతాసుతులవాత్సల్యములు, పితాపుత్రసంబంధములు, సోదరులసౌహార్దములు, స్త్రీ పురుషుల మర్యాదా జీవనములు, మన్ననలు, పాలకులయెడ ప్రజల భక్తి విశ్వాసములు, ప్రభువుల ప్రజానురాగములు ఇందు సమయోచితముగా సరసముగా వర్ణింపబడినవి.

శ్రీరాముడు ఈ మహాకావ్యమునకు కథానాయకుడు. ధర్మపరిరక్షణకై భగవంతుడే రఘువంశమున కౌసల్యా దశరథులపుణ్యఫలముగా వారికి పుత్రుడై అవతరించెను. ఆయన భగవదవతారమేయైనను లోకమునకు ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడుగా తనలీలలను ప్రదర్శించెను. ఆయన లీలావిలాసములు వినిన వారికిని, చదివిన వారికిని, స్మరించిన వారికిని హృదయములయందు పవిత్ర భావములను కలిగించును. శ్రీరామచంద్రుడు సద్గుణ సముద్రుడు. ఆయన ప్రతిచర్యయు అనుసరణీయము. మాతాపితరులయెడ భక్తి, గురువులయెడ వినయ విధేయతలు, ఏకపత్నీవ్రతనియమము, భ్రాతృప్రేమ, మిత్రులయెడ అనురాగము. శరణాగత వాత్సల్యము, ప్రజాను రాగము మొదగునవి ఆయనకు సహజగుణములు.

శ్రీరాముని వెన్నంటివచ్చిన ఆదిశేషునిఅవతారమే శ్రీలక్ష్మణస్వామి. శ్రీరామునిపాదపద్మసేవయే తనకర్తవ్యమని భావించి, అతడు అందు పరవశుడు అగుచుండును. విశ్వామిత్రునియాగసంరక్షణసమయమునను, శ్రీరామునివనవాసకాలమునను లక్ష్మణుడు నిరంతరము అంకితభావముతో భ్రాతృసేవలొనర్చినతీరు అత్యద్భుతము. శ్రీరామలక్ష్మణులపరస్పరప్రేమానురాగములు అపూర్వములు. వనవాసమునకు సన్నద్ధుడగుచున్న రాముని అనుసరించుటకై లక్ష్మణుడు ఆయనతో విన్నవించుకొనిన తీరు, అట్లే లక్ష్మణుడు మూర్ఛిల్లినప్పుడు అతనికై శ్రీరాముడు పొందిన వేదన, వారిపరస్పరప్రేమానురాగములకు ప్రబలతార్కాణములు.

భరతుడు శ్రీరామునకు ప్రియసోదరుడేగాక పరమభక్తుడుగూడ. తల్లి కైకేయిమోహకారణముగ కోసల రాజ్యాధికారము తనచేతికందినను దానిని తృణప్రాయముగా త్యజించి, కౌసల్యామాతసమక్షమునను, నిండు సభలో వసిష్ఠాదిమహాపురుషులయెదుటను అతడు ప్రకటించిన పరితాపవచనములు ఆయనహృదయస్వచ్ఛతను వెల్లడించుచున్నవి. ఇంకను చిత్రకూటమున రామునిముందు అతడు ప్రకటించినవేదన, శ్రీరామునిపాదుకలకు పట్టముగట్టుట అనునవి శ్రీరామునియెడ భరతునిఅనన్య భక్తికిని, నిస్వార్థబుద్ధికిని నిదర్శనములు. నంది గ్రామమున ఆయన ఆచరించిన తపోనిష్ఠానియమములు మహామునులకును ఆదర్శప్రాయములు.

అవనిజాత సీత మహాసాధ్వి. నిస్సంగనిష్ఠాజీవనవిధానములతో వాసికెక్కిన జనకునిగారాలబిడ్డ. ఆమె మహాలక్ష్మీదేవి అవతారము. శివధనుర్భంగముగావించిన శ్రీరామునిమెడలో వరమాల వేసి, రామపత్నియై వాసికెక్కిన 'వనితామణి'. కన్న తల్లిదండ్రులకును, ఆశీర్వదించి, ఆదరించిన అత్తమామలకును ప్రేమపాత్రురాలై, అందఱి మన్ననలను చూరగొనిన ఉత్తమురాలు. కౌసల్యాదేవి అనుమతిని, శ్రీరాముని ఆమోదమును పొంది, ఆయనవెంట వనములకు నడిచిన పతిసేవాపరాయణ. మునీశ్వరులసేవలతో, మునిపత్నులఆశీస్సులతో పరమపునీతయైన ఆదర్శనారీశిరోమణి. విధివశమున రావణాపహరణమునకు గురియైనను, విధిలేక పరులపంచన అశోకవనములో అవస్థలపాలైనను, పతికి దూరముగా కాలము గడుపవలసివచ్చినను చెక్కుచెదరని సౌశీల్యముతో అగ్నిపరీక్షలో నిగ్గుదేలిన వనితారత్నము. రామానుగ్రహముతో, మారుతిగావించిన సేవలతో కష్టాలకడలిని దాటి, అయోధ్యను జేరి, భర్తృ సహధర్మచారిణియై, శ్రీరామపట్టమహిషిగా వాసిగాంచిన సీతామాత నారీలోకమునకే ఆదర్శప్రాయురాలు.

ఆంజనేయుడు వాయునందనుడు, అంజనాదేవి ముద్దుల బిడ్డడు. శ్రీరామచంద్రస్వామికి పరమభక్తుడు. పరమ శివుని అంశతో ఈ నేలపై అడుగిడిన కారణజన్ముడు. రామలక్ష్మణులను తన భుజములపై నిలుపుకొని, వారిని ఋశ్యమూక పర్వతమునకు జేర్చి, రామసుగ్రీవులకు మైత్రిని గూర్చిన మహాపురుషుడు. సుగ్రీవునిసచివునిగా మసలుచు, వాలివధానంతరము సుగ్రీవునకు కర్తవ్యమును జ్ఞప్తికిదెచ్చి, రామకార్యమునకు తోడ్పడిన పుణ్యమూర్తి. శ్రీరామచంద్రప్రభువు ఒసంగిన అంగుళీయకమును గొని, అంగదాదులతో గూడి, సీతాన్వేషణకు నడుము బిగించినవాడు. స్వయంప్రభ సూచనతో, సంపాతిసహకారముతో అంగదాదులప్రోత్సాహముతో వివిధపరీక్షలలో నెగ్గి, వారిధిని దాటిన వీరాధివీరుడు. లంకిణిని హతమార్చి, లంకలో ప్రవేశించి, అకలంకదీక్షతో అశోకవనమున అడుగిడి రామాంగుళీయకమును సీతామాతకు సమర్పించి, ఆమె ఆశీస్సులనందుకొనినవాడు. అశోకవనమును ధ్వంసమొనర్చి, రాక్షసులను పరిమార్చి, రావణుని హెచ్చరించి, లంకను గాల్చి, అనుయాయులతో రామసమక్షమున నిల్చి, సీతామాత శిరోభూషణమును ఆ ప్రభువునకర్పించిన ధన్యజీవుడతడు. రావణవధలో శ్రీరామవిజయగాథలో వీరోచితపాత్రను నిర్వహించిన ఆ మహామహుడు చిరస్మరణీయుడు. అతడు శ్రీరఘువీరునిప్రశంసలకు పాత్రుడైనవాడు. అంతేగాదు శ్రీరామునిఆలింగనసుఖములకు నోచుకొని, బ్రహ్మానందమును అనుభవించినవాడతడు. శ్రీరామునిసేవలతో పరమపునీతుడైన ఆ పవనసుతుడు సర్వదా సర్వారాధ్యుడు.

శ్రీమన్నారాయణునిఅనుగ్రహమునకు పాత్రులైన శతరూపాస్వాయంభువమనువులు ఈలోకమున కౌసల్యాదశరథులై జన్మించిరి. శ్రీహరిఅవతారమైన శ్రీరాముని తనబంగారు కడుపునగన్న ధన్యాత్మురాలు కౌసల్యామాత. శ్రీరాముడవతరించిన వెంటనే అతడు తనచతుర్భుజరూపమున ఆ కన్నతల్లికి దర్శనమిచ్చెను. అప్పుడామె బ్రహ్మానందభరితురాలయ్యెను. అనంతరము ఆమెకోరికమేరకు అతడు ముద్దులుమూటగట్టు శిశువుగా మాఱి ఆమెఒడిని జేరెను. ఆయన లీలావిలాసములను దర్శించి, ఆ తల్లి మురిసిపోయెను. వచ్చియు రాని బుడి బుడి నడకలతో తన ముందు తారాడు ఆ బాలరామునకు తన చల్లని చేతులతో గోరుముద్దలు తినిపించుచు ఆయనను లాలించి,

పాలించిన కృతార్థురాలు ఆ కౌసల్యామాత. తూగుటుయ్యేలలో తన చిన్నారి రామన్నను పరుండబెట్టి, కమ్మని జోలపాటలు పాడుచు, జోకొట్టుచు పరవసించి పోయిన అదృష్టవంతురాలు ఆ రామజనని. యాగరక్షణ నిమిత్తముగా తన వెంటవచ్చిన శ్రీరాముని మేల్కొలుపుచు విశ్వామిత్రుడు "కౌసల్యా సుప్రజా రామ" అని సంబోధించెను. ఆ కమ్మని పిలుపు నేటికిని ఇంటింటా మాఱుమ్రోగుచు కౌసల్యామాతకీర్తిని సమస్తలోకములలో చిరస్థిరము గావించుచున్నది. శ్రీరామునివనగమనసమయమున ఆమె పడిన మనోవేదన వర్ణనాతీతము. వెళ్లవలదన్నచో పతియాజ్ఞను మీఱినట్లగును. దానివలన పాపములంటును. 'వెళ్లుము' అనుటకు పుత్రవాత్సల్యము అడ్డువచ్చును. ఎట్టకేలకు ఈ డోలాయమానస్థితినుండి బయటపడి, పతియాజ్ఞను తలదాల్చి, వనగమనమునకు రాముని అనుమతించెను. భరతుడు తనముందునిల్చి, రామునికై పరిపరివిధముల పరితపించుచుండగా గుండెను దిటవు చేసికొని, విజ్ఞతతో ఆ తల్లి అతనిని ఓదార్చినతీరు అతిశ్లాఘనీయము. సీతాదేవిపై ఆమెకుగలవాత్సల్యము లోకమునకే ఆదర్శము. వేయేల సర్వదా సర్వథా మన రామజననిజన్మ ధన్యము.

తులసీదాసమహాకవి చిత్రించిన పాత్రలలో సుమిత్రాదేవిపాత్ర పరిధినిబట్టి చిన్నది. ఉదాత్తగుణప్రభావమున మిన్నయైనది. లక్ష్మణశత్రుఘ్నుల కన్నతల్లియైన సుమిత్ర తన సాధుస్వభావముచేతను, సత్ప్రవర్తనకారణమునను లోకమున మన్ననలను పొందిన మహితాత్మురాలు. సీతారాములను సేవించుటకై వనగమనమునకు అనుమతిని గోరిన లక్ష్మణునకు సుమిత్రామాత ఒసంగిన ఉపదేశములు అత్యద్భుతములు అపూర్వములు ఆదర్శప్రాయములు.

"శ్రీరాముని తండ్రిగా భావింపుము. సీతమ్మను తల్లిగా సేవింపుము. అడవిని అయోధ్యగా తలంపుము. నిరంతరము వారి సేవలలోనే ఆనందమును అనుభవింపుము"- అను ఈ పల్కులు ఆమెసహనసౌశీల్యములకు మచ్చుతునకలు. తన సుతులలో లక్ష్మణస్వామిని రామునిసేవలకును, శత్రుఘ్నుని భరతునిసేవలకును నియోగించిన త్యాగమూర్తి మన సుమిత్రామాత.

జన్మసార్థక్యమునకై శ్రీహరినిగూర్చి తపమొనర్చి, దైవానుగ్రహమునకు పాత్రుడైన స్వాయంభువమనువు దశరథుడుగా జన్మించెను. పరాక్రమమునను రణకౌశలమునను సాటిలేనివాడు ఆ కోసలదేశాధిపతి. ఇంద్రునకును సాయపడగలిగిన సమరవీరుడు సత్యవాక్యపరిపాలకుడు ఆ అయోధ్యాప్రభువు. పెద్దలమాటలను, గురువచనములను గౌరవించువాడు. వసిష్ఠునిసూచనపై విశ్వామిత్రునివెంట రామలక్ష్మణులను పంపి, యాగరక్షణకు తోడ్పడినవాడు. విధివశమున కైకేయికుతంత్రములకు బలియై, విలవిలలాడినను ఆడినమాటను తప్పని సత్యసంధుడు. మునీశ్వరునిశాపఫలితముగ అంతులేని పుత్రశోకమునకు గురియై, స్వర్గమునలంకరించిన పుణ్యపురుషుడు అతడు. అవతారమూర్తియైన శ్రీరామచంద్రునకు తండ్రియైన దశరథుడు సుచరిత్రుడు.

సూర్యవంశమునకు కులగురువైన వసిష్ఠమహర్షి ఋషిపరంపరలో జగద్విఖ్యాతినందినవాడు. ఈయనకు అన్ని విధములుగ తగినఇల్లాలు అరుంధతీదేవి. కలకాలము ఈ పవిత్రదంపతులు నూతన వధూవరులకు ఆరాధ్యులు. వసిష్ఠుడు వేదశాస్త్రపురాణధర్మమర్మజ్ఞుడు. సందర్భోచితముగా ధర్మప్రబోధము చేయుటలో సమర్థుడు. పుత్రప్రేమచే వెనుక ముందాడుచున్న దశరథునకు హితవచనములను పలికి, విశ్వామిత్రునివెంట రామలక్ష్మణులను పంపుటలో ప్రముఖపాత్ర వహించినవాడు. సీతారామకల్యాణోత్సవసమయమున గురుస్థానమును అలంకరించి, తన ఆశీస్సులను అందించిన ఋషిపుంగవుడు. దశరథుడు స్వర్గస్థుడై విపత్కరపరిస్థితులేర్పడగా సమయోచితముగా కార్యములను చక్కగా నడిపించినవాడు. శోకవిహ్వలుడైన భరతునకు హితోపదేశమును గావించి, ఆయనను ఓదార్చినవాడు. భరతునివెంట చిత్రకూటమునకు వెళ్ళి, శ్రీరాముని పిత్రాజ్ఞాపరిపాలనదీక్షకును, భరతుని అనన్య భక్తి తత్పరతకును భంగమురాకుండ సమన్వయమార్గమును సూచించి, సమస్యాపరిష్కారమునకు తోడ్పడినవాడు. శ్రీరాముడు దుష్టులను

శిక్షించి, సపరివారముగా అయోధ్యకు విచ్చేసినపిదప శ్రీరామపట్టాభిషేకమహోత్సవమును జరిపించి, లోకకల్యాణమునకు సహాయపడినవాడు ఈ వసిష్ఠమహాముని.

శ్రీరామచరితమానసములో విశ్వామిత్రునిపాత్ర విశిష్టమైనది. యాగరక్షణనెపముతో రామలక్ష్మణులను వెంటబెట్టుకొనివెళ్లి, వారికి 'బల-అతిబల' అను విద్యలను అందించుటయేగాక వివిధశస్త్రాస్త్రప్రయోగములలో వారిని ప్రవీణులును గావించినవాడు ఈ గాధిసుతుడు. యజ్ఞానంతరము రామలక్ష్మణులతో మిథిలకు చేరి, శ్రీరామునిచే శివధనుర్భంగము గావింపజేసిన మహనీయుడితడు. సీతారాములకల్యాణమహోత్సవమును జరిపించి, మిథిలా-అయోధ్యావాసుల మన్ననలను పొందిన మహామహర్షి ఇతడు.

'కర్మయోగి'గా ఖ్యాతివహించిన, మిథిలాధిపతియైన జనకమహారాజు రాజన్యులలో రాణకెక్కినవాడు. అవనిజాతయైన సీతమ్మకు తండ్రి. 'శివధనుర్భంగము గావించిన వానినే సీతవరించును'- అని ప్రతిజ్ఞాపూర్వకముగా ప్రకటించి, శ్రీరాముని శౌర్యపరాక్రమములను లోకమునకు విదితమొనర్చినవాడు. పరశురాముని కోపతాపములకు కలతచెందియు, కథసుఖాంతమగుటతో శ్రీరామవిజయమునకు సంతసించినవాడు. సమర్థులగు దూతలద్వారా దశరథుని సపరివారముగా ఆహ్వానించి, వారికి సకలమర్యాదలతో స్వాగతముపలికిన సౌజన్యమూర్తి. జగన్మోహనముగా కన్నుల పండువుగా శ్రీ సీతారామకల్యాణమహోత్సవమును జరిపించి, సమస్తలోకములకును ఆనందమును గూర్చిన మహాపురుషుడు. తన సాధుస్వభావముచే దశరథాదుల మన్ననలనందిన జనకమహారాజు మహనీయుడు. భరతుడు చిత్రకూటమునకు జేరినప్పుడు తానును సపరివారముగా అచటికేగి, శ్రీరామలక్ష్మణ భరతశత్రుఘ్నుల మనోభావములకు అనుగుణముగా ధర్మవచనములను బలికి, అందఱి గౌరవాదరములను చూరగొనిన ధీశాలి.

శృంగబేరపురపాలకుడైన గుహుడు శ్రీరామవనవాససమయమున చూపిన భక్తితాత్పర్యములు, కావించిన మర్యాదాసహకారములు అపూర్వములు. వనవాసియేయైనను ఆతనిరామసేవలు ఆదర్శప్రాయములు. అతడు భరతునకు తోడ్పడినరీతియు ప్రశంసనీయము. భరద్వాజమహర్షి తనఆశ్రమమునకు విచ్చేసిన శ్రీరామునకు సాదరముగా పల్కిన ఆశీస్సులు, భరతునకొసంగిన అతిథి మర్యాదలు అమోఘములు. శ్రీ సీతారామలక్ష్మణులను ఆదరించుటలోను, వారినివాసస్థానమును నిర్దేశించుటలోను వాల్మీకిమహర్షి నిర్వహించినపాత్ర విస్మరింపరానిది. అత్రిమహర్షి గావించిన రామస్తుతి, సీతామాతకు అనసూయాదేవి ఉపదేశించిన పతివ్రతాధర్మములు చిరస్మరణీయములు. శరభంగమహర్షి, సుతీక్ష్ణముని, అగస్త్యమహాముని తమ ఆశీస్సులతో శ్రీరాముని ఆదరించి, వారు తరించిన తీరు ప్రశంసార్హము.

పరమభక్తురాలైన శబరి మిక్కిలి భక్తిప్రపత్తులతో రామలక్ష్మణులకొనర్చిన అతిథిసేవలు అపూర్వములు. వానరరాజైన సుగ్రీవుడు శ్రీరామునితో పరస్పరమైత్రీసహకారములకు ఒడంబడి, వాలివధానంతరము కిష్కింధకు రాజై, వానరపరివారములతో సీతాన్వేషణ కొనసాగించుట అతని కృతజ్ఞతకు నిదర్శనము. హనుమదాదుల ద్వారా సీతజాడ తెలియగా వారధినిర్మాణములోను, రామరావణయుద్ధములోను యథాశక్తి సేవలందించిన సుగ్రీవుని జన్మ ధన్యము. వాలిపుత్రుడైన అంగదుడు రావణునితో జరిపిన దౌత్యము రాక్షసులకు దడపుట్టించినది, 'రామదండు'కు సంతోషమును గూర్చినది. శ్రీహరిభక్తుడైన విభీషణుడు తన అన్నయైన రావణునకు చేసిన హితబోధలు విస్మరింపరానివి. అతడు శ్రీరాముని శరణుజొచ్చినవిధము, శ్రీరామునివాత్సల్యమునకు పాత్రుడైన రీతి, ధర్మస్వరూపుడైన శ్రీరామునివిజయమునకు రణరంగమున సహకరించిన పద్ధతి వర్ణనాతీతములు.

రాక్షసకులసంజాతయైనను ధర్మమునే అనుసరించుచుండెడి త్రిజట తనస్వప్నవృత్తాంతమును వినిపించుట ద్వారా రాక్షసపరిచారికలకు భయమును కలిగించిన విధము, సీతమ్మకు ఊరట కల్గించిన పద్ధతి మఱువరానివి. జటాయువు పక్షియేయైనను సీతాపహరణసమయమున రావణుని ఎదుర్కొని పోరుసల్పిన తీరు, రామునిసుఖ కరస్పర్శకు తేరుకొని ఆయనను స్తుతించి, పరమపదమును పొందిన విధము ప్రాతఃస్మరణీయములు. జటాయువు సోదరుడైన సంపాతియొనర్చిన రామసేవలు విస్మరింపరానివి. ఆయా సందర్భములలో సమయానుకూలముగా సుమంత్రుడొనర్చిన సేవలు లోకప్రసిద్ధములు. గంగానదిని దాటించుటలో శ్రీసీతారామలక్ష్మణులకు నావికుడు యుక్తితో భక్తితో పాదప్రక్షాళనాది సేవలందించిన విధము అత్యద్భుతము, పరమానందదాయకము. వనములలో శ్రీసీతారామలక్ష్మణులకును, భరతునకును, అయోధ్యావాసులకును, మిథిలానగరప్రజలకును కోలులు, భిల్లులు చేసిన అతిథిమర్యాదలు, అందించిన సహకారములు అత్యద్భుతములు. శ్రీసీతారాముల అందచందములను, రూపరేఖావయోవైభవవిలాసములను జూచి ఆనందించుటకై తహతహపాటుతో వచ్చినను, ఆయాపల్లెలప్రజలు శ్రీ సీతారామలక్ష్మణులకు భక్తితోనొనర్చిన సహకారములుగూడ ఎల్లకాలమూ గుర్తుపెట్టుకొనదగినవి.

పాత్రపోషణలో తులసీదాసు మహాకవి సిద్ధహస్తుడు. అతడు శ్రీసీతారామలక్ష్మణభరతాదిపాత్రలను తీర్చిదిద్దిన విధముగనే రావణకుంభకర్ణ మేఘనాద ఖరదూషణత్రిశిర శూర్పణఖ మారీచాది రాక్షసపాత్రలను గూడ యథోచితముగ చిత్రించెను. తారా, మండోదరీ, సునయనాదేవి మొదలగు స్త్రీ పాత్రలను రూపొందించుటలోగూడ ఆయన తగిన శ్రద్ధను కనబఱచెను.

వాల్మీకిరామాయణమహాకావ్యమును ఆధారముగా జేసికొనియు, తనకాలమున ప్రచారములోనున్న ఇతర రామాయణగాథావిశేషములను పరిశీలించియు, ప్రజలఅభీష్టములను అనుసరించియు, తన 'రామచరితమానసము' నందు అదనముగా కొన్ని సన్నివేశములను చిత్రించినట్లు తులసీదాసు మహాకవియే స్వయముగా ప్రస్తావించెను. తదనుగుణముగ (1) సతీదేవిభ్రమ, పార్వతీపరమేశ్వరుల వివాహము (2) నారదునిమోహము (3) శతరూపాస్వాయంభువమనువుల ప్రస్తావనము (4) ప్రతాపభానుని చరిత్రము (5) దేవతలపన్నాగము (6) సీతారామలక్ష్మణులచే వాల్మీకిసందర్శనము (7) జనకమహారాజు చిత్రకూటమునకు వెళ్ళి, వనవాసమునన్న సీతారామలక్ష్మణులను పరామర్శించుట (8)భరతకూపమున సర్వతీర్థ నిమజ్జనము (9) మాయా సీతాకల్పనము (10) లంకలో మారుతి విభీషణుని కలియుట (11) సంజీవనిపర్వతమును తీసికొనివచ్చుచున్న హనుమంతునితో భరతునిసమాగమము (12) కాకభుశుండివృత్తాంతము మొదలగు సన్నివేశములు ఇందు అదనముగా చోటుచేసికొనినవి. సీతారాములవివాహమునకు ముందుగనే పరశురామునిఆగమనము, వనవాసమునకు వెళ్ళుచున్న సీతారామలక్ష్మణులను నావికుడు గంగను దాటించుట మున్నగునవి సందర్భోచితముగ ఇందు చేయబడిన మార్పులు.

గోస్వామితులసీదాసు నిజముగా ఒక మహాకవి. మహితాత్ముడైన శ్రీరాముని లీలావిలాసములవలె ఈ కవియొక్క సరసరచనాస్వారస్యములన్నియును పాఠకహృదయములకు మహానందమును గూర్చును. ఈకవి కావించిన ప్రకృతివర్ణనలు అపూర్వములు, ఇతడు వర్ణించిన నగరములకాంతిహేలలు, వనశోభలవైభవములు, ఉద్యానవనలాలిత్యములు, ఋతువుల రామణీయకములు కనులకు మిఱుమిట్లు గొల్పునవి. సీతారామకల్యాణ మహోత్సవ వైభవములు చూడముచ్చట గొలుపునవి, పారవశ్యములను పంచియిచ్చునవి. ఈ కవిగంటమున ఆవిష్కృతమైన 'రామరావణయుద్ధవర్ణనము రణభీరువులగుండెలకు దడపుట్టించునది, యుద్ధవీరులగుండెలలో సమరోత్సాహమును నింపునది. వేయేల ఆ రామరావణ యుద్ధమునకు ఆ రామరావణ యుద్ధమే సాటి. 'ఈ కవి వర్ణనాపటిమ ఆయన కీర్తి కిరీటమున 'ఒక కలికితురాయి'యై విలసిల్లుచున్నది.

మహిమాన్వితములైన శ్రీరాముని దివ్యలీలావిలాసములను భజించుటలో అందఱును మునిఁగిరి. భక్తితో పరవసించిన స్వాయంభువమనువు, పరమశివుడు, బ్రహ్మ, ఇంద్రాది దేవతలు ఆ ప్రభువును నుతించిరి. అత్రి, శరభంగుడు, సుతీక్ష్ణుడు, అగస్త్యుడు, నారదుడు, సనకాది మహర్షులెల్లరును తన్మయులై శ్రీరాముని కొనియాడిరి. మహాభక్తులైన శబరి, జటాయువు శ్రీరాముని కీర్తించిరి. వేదపురుషులు ప్రస్తుతించిరి. కాకభుశుండిగురువు పరమశివుని స్తుతించెను. శ్రీరామచరితమానసమున తులసీదాసమహాకవిగంటమునుండి జాలువాఱిన ఈ స్తోత్రములన్నియును అద్భుతములు, అమోఘములు. అవి అన్నికాలములకును ఆనందమును పంచియిచ్చు అమృతజలధులు.

ఈ మహాకవి రసవత్తరరచన చేయుచునే తాత్త్విక చర్చలను తక్కువ చేయలేదు. సుజన దుర్జన లక్షణములను విస్పష్టము గావించెను. కలియుగలక్షణములను కన్నులకు గట్టించెను. జ్ఞానభక్తిమార్గములవైశిష్ట్యములను తేటతెల్లము గావించెను. సాకార నిరాకార పరమాత్మ తత్త్వములను చక్కగా వింగడించి, వివరించెను.

భగవల్లీలలన్నియును లోకకల్యాణార్థమై ప్రదర్శితములగుచుండును. కొందఱు ఆ లీలలను ప్రవచించుచుందురు. మఱికొందఱు ఆ లీలాప్రవచనములను శ్రవణము చేసి ఆనందించుచుందురు. మఱికొందఱు ఆ లీలాగానములతో పరమానందభరితులగుచుందురు. భగవత్సేవలలో నిమగ్నులైన వారందఱును పారవశ్యములను పొందుచు కడకు దైవానుగ్రహముచే పరమపదప్రాప్తికి నోచుకొందురు. భగవత్సేవాసాధనమార్గములలో భక్తిమార్గము మిక్కిలి సులభమైనది. అందువలననే "మోక్ష సాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసీ" అను ప్రసిద్ధి ఏర్పడినది.

ఎనుబదినాలుగులక్షల జీవరాసులలో మానవజన్మ ఉత్తమోత్తమమైనది. ఈ జన్మ లభించుట మిక్కిలి దుర్లభము. భగవంతుడు ప్రాణికోటిని అనుగ్రహింపదలచియే ఆయాప్రాణులకు తనపరమపదమును ప్రసాదించుటకై మానవజన్మను ఇచ్చుచుండును. నవవిధభక్తిరీతులలో సాధనచేయువారికి ఉపయోగపడుటకై అనన్యభక్తి సంపన్నుడైన గోస్వామి తులసీదాస మహాకవి శ్రీరామచరిత మానసమును రచించెను. అది భక్తి భండారము. భక్తులు పెక్కుమంది యుందురు. కవులును చాలా మంది ఉండవచ్చును. కాని మహాభక్తులైన కవులు అరుదుగా మాత్రమే ఉందురు. అట్టి మహాభక్తకవివతంసులలో మనగోస్వామితులసీదాసు ఒకవులుగడిగిన ఆణిముత్యము. అట్టివాడు 'నభూతో నభవిష్యతి'. ఆ మహామహుడు ఈలోకమున జన్మించుటయు, అపూర్వమైన శ్రీరామచరితమానసమును రచించి లోకమునకు అందించుటయు సమస్త మానవాళియు, అందును భారతీయులు చేసికొనిన అనంత పుణ్యఫలము.

భక్తి తరంగములను పరవళ్లు త్రొక్కించి, అజరామరుడైన శ్రీగోస్వామి తులసీదాసు మహాకవికి శతకోటి సాష్టాంగ దండప్రణామములు. మధుర భావరత్నాకరమైన 'శ్రీరామచరిత మానసము' అను మహాకావ్యమునకు అనంతమంగళ నీరాజనములు.

శ్లో॥ శ్రీరామకృతి కర్తారం, భక్తలోక శిరోమణిమ్ ।
వందేఽహం తులసీదాసం, మహాకవివతంసకమ్ ॥

- - - ❀ - - -

శ్రీరామశలాకా ప్రశ్నావళి

శ్రీరామచరితమానసముపై ప్రేమానురాగములుగల మహానుభావులకు శ్రీరామశలాకాప్రశ్నావళిని గూర్చి ఎక్కువగా వివరింపవలసిన పనిలేదు. 'మానస' అభిమానులందఱికిని దీనిమహిమను గూర్చియు, ప్రయోజనమును గుఱించియు బహుశా తెలిసియేయుండును. కావున దాని స్వరూపమును మాత్రము రూపొందించి, ప్రశ్నోత్తర విధానమును, తదుత్తరఫలవిశేషములను ఉల్లేఖించుట జరిగినది. 'శ్రీరామశలాకాప్రశ్నావళి' స్వరూపము ఈ విధముగా గలదు.

సు	ప్ర	ఉ	బి	హో	ము	గ	బ	సు	ను	బి	ఘ	ధి	ఇ	ద
ర	రు	ఫ	సి	సి	రహిం	బస	హి	మం	ల	న	ల	య	న	అం
సుజ	సో	గ	సు	కు	మ	స	గ	త	న	ఇ	ల	ధా	బే	నో
త్య	ర	న	కు	జో	మ	రి	ర	ర	అ	కీ	హో	సం	రా	య
పు	సు	థ	సీ	జె	ఇ	గ	మ ⊛	సం	క	రే	హో	స	స	ని
త	ర	త	ర	స	హుం	హ	బ	బ	ప్ర	చి	స	హిం	స	తు
మ	కా	ా	ర	ర	మ	మి	మీ	మ్హా		జా	హూ	హీం	ా	ా
తా	రా	రే	రీ	హ్యా	కా	ఫ	ఖా	జూ	ఈ	ర	రా	పూ	ద	ల
ని	కో	జో	గో	న	ము	జి	యం	నే	మని	క	జ	ప	స	ల
హి	రా	మి	స	రి	గ	ద	న్మ	ఖ	మ	ఖి	జి	మ	త	జం
సిం	ఖ	ను	న	కో	మి	నిజ	ర్క	గ	ధు	ధ	సు	కా	స	ర
గు	బ	మ	అ	రి	ని	మ	ల	ా	న	ఢ	తీ	న	క	భ
నా	పు	వ	అ	ా	ర	ల	ా	ఏ	తు	ర	న	ను	వై	థ
సి	హుం	సు	మ్హ	రా	ర	స	స	ర	త	న	ఖ	ా	జ	ా
ర	ా	ా	లా	ధీ	ా	రీ	ా	హూ	హీం	ఖా	జూ	ఈ	రా	రే

ఈ రామ శలాకా ప్రశ్నావళి ద్వారా తమకు ఇష్టమైన ప్రశ్నకు సమాధానమును పొందదలచిన వారు మొట్ట మొదట శ్రీరామచంద్రభగవానుని ధ్యానింపవలెను. పిమ్మట శ్రద్ధా విశ్వాసములతో తమకు ఇష్టమైన ప్రశ్నను మనస్సునందు అనుకొనుచు ప్రశ్నావళి చక్రమునందలి ఏదేని ఒక గడిలో వ్రేలును గాని, ఒక శలాక (పుల్ల)ను గాని ఉంచవలెను. ఆ గడి యందలి అక్షరమును వేఱుగా ఒక కాగితముపైన గాని, పలకపైన గాని వ్రాసికొనవలెను. ఆ గడిని శుభ్రముగా ఉంచుచు దానిలో పెన్సిలుతో ఒక గుర్తును ఉంచవలెను. ఆ గుర్తును ఉంచినగడిని వదలి, ప్రక్క గడినుండి తొమ్మిదవ గడిలోని అక్షరమును మొదట విడిగా వ్రాసియుంచుకొనిన అక్షరముప్రక్కన వ్రాసికొనవలెను. ఇట్లు ప్రతి తొమ్మిదవ గడిని గుర్తించుచు ఆ గడియందలి అక్షరమును వ్రాసికొనుచు ముందుకు సాగవలెను. ఈ ప్రక్రియను మొదట గుర్తించిన గడి వచ్చువఱకు కొనసాగింపవలెను. దానితో ఒక చౌపాఈ పూర్తియగును. ఈ చౌపాఈలో కోరుకొనిన ప్రశ్నకు సమాధానము లభించును. ఆయా గడులలో ఏ గడియందైనను ఒక దీర్ఘ చిహ్నము (ా) గాని, రెండేసి అక్షరములు గాని ఉండవచ్చును. రెండక్షరములున్నను ఆ గడిని ఒక గడి క్రిందనే గుర్తింపవలెను. దీర్ఘ చిహ్నము (ా) గల గడిని వదలక, దానిని ఒక గడిగా గుర్తించి, ఆ దీర్ఘ చిహ్నము (ా)ను అంతకు ముందున్న అక్షరముతో కలిపి వ్రాసికొనవలెను.

ఉదాహరణమునకు :- ఏదైననొక ప్రశ్నకు సమాధానముగా ఈ రామశలాకాప్రశ్నావళియందలి ఒక 'చౌపాఈ'ని పరిశీలింతము. ఒక వ్యక్తి శ్రీరామచంద్రభగవానుని ధ్యానించుచు తన ప్రశ్నను మనస్సున అనుకొనుచు ప్రశ్నావళి చదరములో గుర్తునుంచిన 'మ' అను అక్షరముపై వ్రేలును ఉంచెననుకొందము. ఇంతకు ముందు తెలుపబడిన రీతిననుసరించి, ప్రతి తొమ్మిదవ గడిలోని అక్షరమును వ్రాసికొనుచు పోగా ఈ క్రింది 'చౌపాఈ' వచ్చును.

1) హోఇహి సోఇ జొ రామ రచి రాఖా । కో కరి తర్క బఢావై సాఖా ॥

ఈ 'చౌపాఈ' బాలకాండాంతర్గతమైనది. శివపార్వతుల సంవాదములోనిది. ఈ 'చౌపాఈ' యొక్క సారాంశమే కోరుకొనిన ప్రశ్నకు ఫలరూపసమాధానము. దీనిని బట్టి 'కార్యము సఫలము అగుటలో సందేహము' ఉన్నట్లు తెలియుచున్నది. కనుక ఆకార్యసాఫల్య భారమును భగవంతునిపై ఉంచుట శ్రేయస్కరము.

ఈ 'చౌపాఈ' గాక 'శ్రీరామ శలాకా ప్రశ్నావళిలో ఇంకను ఎనిమిది (8) 'చౌపాఈ'లు గలవు. వాటి స్థానములు.

ఫలములు ఇట్లు పేర్కొనబడుచున్నవి. మొత్తము తొమ్మిది చౌపాఈలు.

2) సును సియ సత్య అసీస హమారీ । పూజిహి మన కామనా తుమ్హారీ ॥

స్థానము : ఈ 'చౌపాఈ' బాలకాండమున శ్రీసీతాదేవి గౌరీపూజ చేయుసందర్భములోనిది. గౌరీదేవి సీతాదేవిని ఆశీర్వదించెను.

ఫలము : పృచ్ఛకుని ప్రశ్న ఉత్తమమైనది. కార్యము సిద్ధించును.

3) ప్రబిసి నగర కీజే సబ కాజా । హృదయఁ రాఖి కోసల పుర రాజా ॥

స్థానము : ఈ 'చౌపాఈ' సుందరకాండమున హనుమంతుడు లంకలో ప్రవేశించు సందర్భములోనిది.

ఫలము : భగవంతుని స్మరించి కార్యారంభము చేయుము. కార్యసాఫల్యము కలుగును.

4) ఉఘరహిఁ అంత న హోఇ నిబాహూ । కాలనేమి జిమి రావన రాహూ ॥

స్థానము : ఈ చౌపాఈ బాలకాండములో ఆరంభమునందలి సత్సంగవర్ణనసందర్భములోనిది.

ఫలము : ఈ కార్యమున మేలు లేదు. కార్యసాఫల్యమగుట సందేహము.

5) బిధి బస సుజన కుసంగత పరహీఁ । ఫని మని సమ నిజ గున అనుసరహీఁ ॥

స్థానము : ఈ చౌపాఈ గూడ బాలకాండములో ఆరంభమునందలి సత్సంగవర్ణనసందర్భములోనిది.

ఫలము : దుష్టుల సాంగత్యమును వీడుము. కార్యము సఫలమగుట సందేహము.

6) ముద మంగలమయ సంత సమాజూ । జో జగ జంగమ తీరథ రాజూ ॥

స్థానము : ఈ 'చౌపాఈ' బాలకాండమున సజ్జనసమాజరూపతీర్థమును వర్ణించుసందర్భములోనిది.

ఫలము : ప్రశ్న ఉత్తమమైనది – కార్యము సిద్ధించును.

7) గరల సుధా రిపు కరహిఁ మితాఈ । గోపద సింధు అనల సితలాఈ ॥

స్థానము : ఈ 'చౌపాఈ' సుందరకాండములో శ్రీ ఆంజనేయస్వామి లంకానగరములో ప్రవేశించు సందర్భములోనిది.

ఫలము : ప్రశ్న మిక్కిలి శ్రేష్ఠమైనది. కార్యము సిద్ధించును.

8) బరున కుబేర సురేస సమీరా । రన సన్ముఖ ధరి కాహుఁ న ధీరా ॥

స్థానము : ఈ 'చౌపాఈ' లంకాకాండమున రావణునిమరణానంతరము మందోదరి విలపించు సందర్భములోనిది.

ఫలము : కార్యము పూర్తియగుట సందేహము.

9) సుఫల మనోరథ హోహు తుమ్హారే । రాము లఖను సుని భఏ సుఖారే ॥

స్థానము : ఈ 'చౌపాఈ' బాలకాండమున పుష్పవాటికనుండి రామలక్ష్మణులు పుష్పములను గొనివచ్చినపిదప వారికి విశ్వామిత్రుడు ఒసగు ఆశీర్వాదము.

ఫలము : ప్రశ్న మిక్కిలి ఉత్తమమైనది. కార్యము సిద్ధించును.

ఈ విధముగా రామశలాకా ప్రశ్నావళిలో తొమ్మిది (9) 'చౌపాఈ'లు గలవు. వాటిలో అన్ని విధములగు ప్రశ్నలకు సమాధానములు లభించును.

- ఓమ్ తత్సత్ -

శ్రీరామాయణహారతి

ఆరతి శ్రీరామాయనజీ కీ । కీరతి కలిత లలిత సియ పీ కీ ॥

గావత బ్రహ్మాదిక ముని నారద । బాలమీక బిగ్యాన బిసారద ।
సుక సనకాది సేష అరు సారద । బరని పవనసుత కీరతి నీకీ ॥ 1 ॥

గావత బేద పురాన అష్టదస । ఛవో సాస్త్ర సబ గ్రంథన కో రస ।
ముని జన ధన సంతన కో సరబస । సార అంస సమ్మత సబహీ కీ ॥ 2 ॥

గావత సంతత సంభు భవానీ । అరు ఘటసంభవ ముని బిగ్యానీ ।
బ్యాస ఆది కబిబర్జ బఖానీ । కాగభుసుండి గరుడ కే హీ కీ ॥ 3 ॥

కలిమల హరని బిషయ రస ఫీకీ । సుభగ సింగార ముక్తి జుబతీ కీ ।
దలన రోగ భవ మూరి అమీ కీ । తాత మాత సబ బిధి తులసీ కీ ॥ 4 ॥

ఆనంద రామాయణాంతర్గత

శ్రీ రామాష్టకమ్

సుగ్రీవమిత్రం పరమం పవిత్రం, సీతాకళత్రం నవమేఘగాత్రమ్ ।
కారుణ్య పాత్రం శతపత్రనేత్రం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 1 ॥

సంసారసారం నిగమప్రచారం, ధర్మావతారం హృతభూమిభారమ్ ।
సదావికారం సుఖసింధుసారం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 2 ॥

లక్ష్మీనివాసం జగతాం నివాసం, లంకావినాశం భువనప్రకాశమ్ ।
భూదేవవాసం శరదిందుహాసం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 3 ॥

మందారమాలం వచనే రసాలం, గుణైర్విశాలం హతసప్తతాలమ్ ।
క్రవ్యాదకాలం సురలోకపాలం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 4 ॥

వేదాంతగానం సకలైస్సమానం, హృతారిమానం త్రిదశప్రధానమ్ ।
గజేంద్రయానం విగతావసానం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 5 ॥

శ్యామాభిరామం నయనాభిరామం, గుణాభిరామం వచనాభిరామమ్ ।
విశ్వప్రణామం కృతభక్తకామం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 6 ॥

లీలాశరీరం రణరంగధీరం, విశ్వైకసారం రఘువంశహారమ్ ।
గంభీరనాదం జితసర్వవాదం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 7 ॥

ఖలే కృతాంతం స్వజనే వినీతం, సామోపగీతం మనసా ప్రతీతమ్ ।
రాగేణగీతం వచనాదతీతం, శ్రీరామచంద్రం సతతం నమామి ॥ 8 ॥

శ్రీరామచంద్రస్య వరాష్టకం త్వాం, మయేరితం దేవి! మనోవిశుద్ధయే ।
పఠంతి శృణ్వంతి గృణంతి భక్త్యా, తే స్వీయకామాన్ ప్రలభన్తి నిత్యమ్ ॥ 9 ॥

శ్రీరామమంగళాశాసనమ్

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాబ్ధయే ।
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్ ॥ 1 ॥

వేదవేదాంతవేద్యాయ మేఘశ్యామలమూర్తయే ।
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్ ॥ 2 ॥

విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః ।
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్ ॥ 3 ॥

పితృభక్తాయ సతతం భ్రాతృభిః సహ సీతయా ।
నందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్ ॥ 4 ॥

త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే ।
సేవ్యాయ సర్వయమినాం ధీరోదాత్తాయ మంగళమ్ ॥ 5 ॥

సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణే ।
సంసేవ్యాయ సదా భక్త్యా స్వామినే మమ మంగళమ్ ॥ 6 ॥

దండకారణ్యవాసాయ ఖరదూషణశత్రవే ।
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్ ॥ 7 ॥

సాదరం శబరీదత్తఫలమూలభిలాషిణే ।
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మంగళమ్ ॥ 8 ॥

హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే ।
వాలిప్రమథనాయాస్తు మహాధీరాయ మంగళమ్ ॥ 9 ॥

శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘితసింధవే ।
జితరాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్ ॥ 10 ॥

విభీషణకృతే ప్రీత్యా లంకాభీష్టప్రదాయినే ।
సర్వలోకశరణ్యాయ శ్రీరాఘవాయ మంగళమ్ ॥ 11 ॥

ఆగత్య నగరీం దివ్యామభిషిక్తాయ సీతయా ।
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్ ॥ 12 ॥

బ్రహ్మాదిదేవసేవ్యాయ బ్రహ్మణ్యాయ మహాత్మనే ।
జానకీప్రాణనాథాయ రఘునాథాయ మంగళమ్ ॥ 13 ॥

శ్రీసౌమ్యజామాతృమునేః కృపయాస్మానుపేయుషే ।
మహతే మమ నాథాయ రఘునాథాయ మంగళమ్ ॥ 14 ॥

మంగళాశాసనపరైః మదాచార్యపురోగమైః ।
సర్వైశ్చ పూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్ ॥ 15 ॥

రమ్యజామాతృమునినా మంగళాశాసనం కృతమ్ ।
త్రైలోక్యాధిపతిః శ్రీమాన్ కరోతు మంగళం సదా ॥ 16 ॥